ఈనాడు
అల్లూరి సీతారామరాజు
గురువారం 11 డిసెంబరు 2025 5

చూడకుండా వెళ్తే మోసుకెళ్లాల్సిందే!

ముంచంగిపుట్టు మండలంలోని సుజనపేట గ్రామ సమీపంలో కల్వర్టు కూలి మూడేళ్లు గడుస్తున్నా మరమ్మతులు చేపట్టలేదు. ఇక్కడ ఏమాత్రం ఆదమరిచినా ప్రాణాలు గాల్లో కలిసిపోయే ప్రమాదం ఉంది. మరమ్మతులు చేపట్టాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని సర్పంచి రమేష్ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సమయాల్లో కుమ్మరిపుట్టు వద్ద నాటుపడవపై ప్రమాదమని తెలిసినా రాకపోకలు సాగించాల్సి వస్తోందన్నారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

13న జాతీయ లోక్ అదాలత్

పాడేరు, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్ ఈనెల 13న నిర్వహిస్తున్నట్లు ఎస్పీ అమిత్ బర్దార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. మోటార్, ప్రమాద బీమా, బ్యాంకు చెక్‌బౌన్స్, కుటుంబ తగాదాల కేసులను ఇరువర్గాల సమ్మతితో జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉందని చెప్పారు. పాడేరు, చింతపల్లి, నర్సీపట్నం, అరకు ప్రాంతాల్లోని ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ న్యాయస్థానాల్లో ఉదయం 10 గంటల నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం కానుందని చెప్పారు. మరిన్ని వివరాలకు సమీప పోలీస్‌స్టేషన్లను సంప్రదించాలని సూచించారు.

మరింత హంగులు.. సరికొత్త సొబగులు!

ఈనాడు డిజిటల్, పాడేరు

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకొస్తున్నాయి. గతనెలలో విశాఖపట్నంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు మన్యంలోని పర్యాటక రంగ అభివృద్ధికి ఉన్న అవకాశాలను వివరించారు. దీంతో పలు సంస్థలు ఇక్కడ ప్రాజెక్టుల ఏర్పాటుకు ముందుకొచ్చాయి. కారవాన్ పార్క్, అరకు కాఫీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, బొర్రాగుహలు, లంబసింగి ప్రాంతాల్లో రిసార్టులు ఏర్పాటు చేసేందుకు పలు సంస్థలు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. దీంతో మన్యంలోని గిరిజనులకు సొంత ప్రాంతంలోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నాయి.

1 అరకు, లంబసింగి ప్రాంతాల్లో కారవాన్ పార్కులు ఏర్పాటు చేసేందుకు 'వైజాగ్ రిక్రియేషన్స్' సంస్థ ముందుకు వచ్చింది. ఇందుకు అవసరమైన భూములను రాష్ట్ర ప్రభుత్వం లీజు విధానంలో సమకూర్చుతుంది. అతి త్వరలో భూములు కేటాయించనున్నారు. రూ. 15 కోట్లతో ఈ పార్క్ ఏర్పాటు చేయనున్నారు. సుమారు 130 మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

2 డ్రీమ్‌లైనర్స్, శ్రీనివాస్ కారవాన్స్ సంస్థలు సైతం కారవాన్లు అద్దెకు ఇస్తామని ఎంఓయూ కుదుర్చుకున్నాయి. ఈ రెండు సంస్థలు రూ.27 కోట్ల పెట్టుబడి పెట్టనున్నాయి. వీటిద్వారా సుమారు 100 మందికి ఉద్యోగ ఉపాధి లభించనుంది.

ట్రయల్‌రన్‌లో భాగంగా లంబసింగి వచ్చిన వాహనం

3 అరకు కాఫీకి ముఖ్యమంత్రి చంద్రబాబునే నేరుగా బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. ఎక్కడకు వెళ్లినా.. సీఎంనే నేరుగా అరకు కాఫీ విశిష్టతను అక్కడి ప్రతినిధులకు వివరిస్తున్నారు. దీనికి సంబంధించి అరకు గోల్డ్ కాఫీ పేరుతో ఎక్స్‌పీరియెన్స్ సెంటర్ పెట్టేందుకు ఓ సంస్థ ముందుకొచ్చింది. మన్యంలో అరకు కాఫీ ఎలా పండుతుంది? పండ్లను ఎలా సేకరిస్తారు? దాన్ని ప్రాసెసింగ్ చేసే విధానం, పొడి తయారు చేయడం వంటివి నేరుగా పర్యాటకులకు చూపిస్తారు. దాదాపు రూ. రెండు కోట్లతో ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు కానుంది.

4 విశాఖ జిల్లాలోని పలు ప్రాంతాలతోపాటు.. అరకు, లంబసింగి పర్యాటక ప్రాంతాల్లో సినిమా షూటింగ్‌లు క్రమంగా సీజన్ల వారీగా జరుగుతున్నాయి. ఇలాంటి ప్రదేశాల్లో నవతరం సినీ స్టూడియో సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఎంఓయూ కుదుర్చుకుంది. కానీ ఎక్కడ నెలకొల్పుతారని ఇంకా స్పష్టత రాలేదు. బొర్రాగుహలు, అనంతగిరి ప్రాంతాల్లో హోటళ్లు, రిసార్టులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి

త్వరలో మరిన్ని పెట్టుబడులు: సీఐఐ సదస్సు తరవాత అల్లూరి సీతారామరాజు జిల్లాలో పర్యాటకంగా పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయి. ఇప్పటి వరకు రూ. 50 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు పలు సంస్థలు వచ్చాయి. లంబసింగి, వంజంగి, అరకు, మారేడుమిల్లి వంటి ప్రాంతాల్లో రిసార్టులు, హోటళ్లు, కారవాన్ పార్కులు పెట్టేందుకు ఆసక్తి చూపారు. వీటికి స్థల పరిశీలన జరుగుతోంది. త్వరలో పర్యాటకంలో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు రానున్నారు. – దాసు, జిల్లా పర్యాటక శాఖ అధికారి, అల్లూరి జిల్లా

డిజి'డల్' తూనిక కేంద్రాలు

వారపు సంతల్లో యథేచ్ఛగా దోపిడీ

హుకుంపేట, న్యూస్‌టుడే: మన్యంలోని వారపు సంతల్లో డిజిటల్ తూనికల యంత్రాల కేంద్రాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అన్నింటినీ డిజిటలైజ్ చేశామని చెబుతోంది. వీటిని వినియోగించడంలో తీవ్ర నిర్లక్ష్యం చూపుతోంది. దీని ఫలితంగా ఆరుగాలం కష్టపడి పండించిన సరకులు వారపు సంతకు తీసుకొచ్చి విక్రయిస్తున్న రైతులు.. దళారులు, వ్యాపారులచేతిలో మోసపోతున్నారు. వ్యాపారులు తప్పుడు తూకంతో కనికట్టు చేసి నిలువు దోపిడీ పాల్పడుతున్నారు. వీటిని అరికట్టాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. మన్యంలోని అతి పెద్ద సంతల్లో హుకుంపేట వారపు సంత ఒకటి. ఏటా సీజన్‌లో రూ.కోట్ల వ్యాపారం జరుగుతోంది. వారపు సంతల్లో మైదాన ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారులు బల్ల కాటాలతో, స్థానిక వ్యాపారులు ఎలక్ట్రికల్ చేతి కాటాలను ఉపయోగించి పంట కొనుగోలు చేస్తారు. ఈ సీజన్‌లో పిప్పళ్లు, కాఫీ, పసుపు, మిరియాల బస్తాకు తరుగు పేరుతో 2 కేజీలు తీస్తే, బెల్లు కాటాల ద్వారా మరో మూడు కేజీలు బస్తాకు తగ్గిస్తున్నారు.

✦ పాడేరు ఐటీడీఏ పరిధిలోని హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు, మినుములూరు, బొయితిలి, గుత్తులపుట్టు, జి.మాడుగుల వారపు సంతల్లో 2014-15లో డిజిటల్ తూనిక కేంద్రాలు ఏర్పాటు చేసి కాటాలు అమర్చడం మర్చిపోయారు అధికారులు. దీంతో ఏళ్ల తరబడిగా ఆ కేంద్రాలు పనికిరాకుండా పోయాయి. సంబంధిత అధికారులు సంతల్లో అప్పుడప్పుడు తనిఖీలు చేసి చేతులు దులుపుకొంటున్నారు.

యంత్రాలు ఏర్పాటు చేయాలి... వారపు సంతల్లో డిజిటల్ తూనికల యంత్రాలు ఏర్పాటు చేయాలి. వ్యాపారుల మోసాలు అరికట్టాలి. బల్ల, చేతి కాటాలు సంతల్లో లేకుండా చర్యలు తీసుకోవాలి. – కె.బొంజుబాబు, రైతు

హుకుంపేటలో నిరుపయోగంగా డిజిటల్ కేంద్రం

అతిథి పంటలకు అందలం

స్ట్రాబెరీ

డ్రాగన్‌ఫ్రూట్

అవకాడో

లిచీ పండ్లు

చింతపల్లి, న్యూస్‌టుడే: విశాఖ మన్యంలో ఒకప్పుడు పనస, మామిడి, కమలా, అరటి వంటి సాధారణ పండ్లు లభించేవి. కానీ ఇప్పుడు స్ట్రాబెరీ, అవకాడో, లిచీ, డ్రాగన్ వంటి విదేశాల్లో అరుదుగా లభించే భిన్నమైన పండ్లు ఇక్కడ లభిస్తున్నాయి. అధిక సంఖ్యలో మన్యానికి వస్తున్న పర్యాటకులను ఆకర్షించడం కోసం కొందరు వ్యాపారులు, అభ్యుదయ రైతులు భిన్నమైన పంటల సాగుకు శ్రీకారం చుట్టారు. ఇలా ప్రారంభమైనదే స్ట్రాబెరీ, డ్రాగన్, లిచీ, అవకాడో వంటి పండ్లసాగు. ఈ పండ్లు మన్యం వాతావరణానికి అనుకూలమని శాస్త్రవేత్తలు పరిశోధనల్లో గుర్తించారు. ఈ క్రమంలోనే యాపిల్ సాగుకు శ్రీకారం చుట్టినా అది విఫలమైంది. ఇది మినహా మిగిలిన పంటలన్నీ విజయవంతంగా ఫలితాలు ఇస్తున్నాయి. దీంతో ప్రభుత్వం ఉపాధి హామీ నిధులతోపాటు ఉద్యానశాఖ ద్వారా అనేక రాయితీలు ప్రకటిస్తోంది. దీంతో రైతులు మన్యంలో స్ట్రాబెరీ, లిచీ, అవకాడో, డ్రాగన్ వంటి పండ్లసాగుకు ముందుకొస్తున్నారు. తాజాగా ఈ అతిథి పంటలు మన్యానికి పరిచయమైన ఇవి.. ఇప్పుడు కాఫీ, మిరియాల తరహాలోనే అందలం ఎక్కుతున్నాయి.

ఎట్టెట్టా.. ఎర్రబెండ!



మాలిపుట్టులో సాగుచేసిన ఎర్ర బెండకాయలు

బెండకాయలు ఆకుపచ్చ రంగులోవి అందరూ చూసే ఉంటారు. ఎరుపు వర్ణంలో ఉండే బెండకాయలను సైతం గిరిజన రైతులు సాగు చేపడుతున్నారు. ఆంధ్రా, ఒడిశా సరిహద్దు ప్రాంతంలోని గిరి రైతులు ప్రయోగాత్మకంగా వీటి సాగు చేపట్టి విక్రయిస్తున్నారు. ముంచంగిపుట్టు మండలంలోని బోడిపుట్టు, గూడమాలిపుట్టు, పనస, గత్తురమండ, వనబసింగి గ్రామాల్లో గిరిజనులు ఎర్ర బెండసాగు చేపట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. – న్యూస్‌టుడే, ముంచంగిపుట్టు

రాయితీపై ప్రాసెసింగ్ యూనిట్లు

పాడేరు, న్యూస్‌టుడే: గిరిజన ఉత్పత్తుల్లో పోషకాలతోపాటు వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం పాడేరు డివిజన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజర్ (ఎఫ్‌పీఎస్)లతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉందని, మిరియాలు, పసుపు పంటలకు కూడా మంచి పేరుందని తెలిపారు. రైతులు దళారులకు పంటలు అమ్మడం వల్ల నష్టపోతున్నారన్నారు. రాయితీపై ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఏయే డివిజన్లలో ఎన్ని ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయో సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. ఉద్యాన అధికారి బాలకర్ణ, ఐటీడీఏ పీహెచ్ఓ రాజేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్నకు 16 పొత్తులు

సాధారణంగా మొక్కజొన్న మొక్కకు ఒక పొత్తు, కొన్ని సందర్భాల్లో రెండు, మూడు వస్తుంటాయి. కొయ్యూరు మండలం మఠంభీమవరం పంచాయతీ పి.ఎల్.కొత్తూరు గ్రామంలో నాగేశ్వరరావుకు చెందిన జొన్నతోటలో ఏకంగా 16 పొత్తులు కాసి అబ్బురపరుస్తోంది. గోకవరం నుంచి హైబ్రిడ్ విత్తనాలు తెచ్చి వేయగా అందులోని రెండు మొక్కలు 16 చిన్న పొత్తులు చొప్పున కాశాయని నాగేశ్వరరావు తెలిపారు. దీనిపై చింతపల్లి ఉద్యాన పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త చెట్టి బిందును 'న్యూస్‌టుడే' సంప్రదించగా.. కొన్నిరకాల హైబ్రిడ్ విత్తనాలతోపాటు భూమిలో పోషకాల శాతం అధికమైనప్పుడు ఇలా మొక్కలకు అధిక పొత్తులు వచ్చేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు.

– కొయ్యూరు, న్యూస్‌టుడే

నైపుణ్యం.. విజయ సోపానం

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే

నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్యాలే విజయసోపానాలుగా మారాయి. పరిశ్రమలు, సంస్థల అవసరాలకు తగ్గట్టు నైపుణ్యాలు పెంచుకోవడం తప్పనిసరిగా మారింది. మారుమూల గ్రామాలకు చెందిన యువత బయట ప్రపంచంలో రాణించలేక పోవడానికి నైపుణ్యాలు లేకపోవడమే పెద్ద అవరోధంగా మారింది. ఈ లోటు తీర్చేలా ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) అందిస్తున్న శిక్షణ, ఉపాధి అవకాశాలు గిరిజన యువతకు వరంగా మారాయి. కూటమి ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఓ 'స్కిల్‌హబ్' ఏర్పాటు చేసి, యువతకు నచ్చిన రంగాల్లో శిక్షణ ఇస్తూ వారిని తీర్చిదిద్దుతోంది.

శిక్షణ పొందుతున్న యువత

గిరిజన యువత తక్కువ శిక్షణతో, త్వరగా జీవితంలో స్థిరపడే కోర్సులవైపు మొగ్గు చూపుతున్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ పాడేరులో ఏర్పాటు చేసిన 'స్కిల్‌హబ్'లో ఇలాంటి కోర్సుల్లో ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించి సంబంధిత సంస్థల్లో ఉపాధి అవకాశాలు (ప్లేస్‌మెంట్స్) కల్పిస్తున్నారు. ముఖ్యంగా నిర్మాణ రంగం, ఎలక్ట్రీషియన్, హెల్త్ కేర్, ఐటీ, అకౌంట్స్, ఈ-కామర్స్, డ్రైవింగ్, టైలరింగ్ వంటి రంగాల్లో ఎక్కువమంది శిక్షణ పొందుతున్నారు.

నిరుద్యోగుల వివరాలివీ..

పట్టభద్రులు	30 వేలమంది పైగా
పీజీ	రెండు వేలకు పైగా
బీఎడ్, డైట్	4 వేల వరకూ
ఇంటర్మీడియట్	20 వేలకు పైగా
పదో తరగతి	30 వేలకు పైగా
పాలిటెక్నిక్, ఐటీఐ	రెండువేల మంది

అర్హులైన యువతకు ప్రయోజనం: జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా డిమాండు ఉన్న రంగాల్లో అర్హులైన యువతకు శిక్షణను అందిస్తున్నాం. దీంతో వారంతా దిగ్గజ సంస్థల్లో స్థిరపడుతున్నారు. అర్హులను ఎంపిక చేసి ఎప్పటికప్పుడు శిక్షణ అందించి ఉపాధి కల్పించడం ద్వారా నిరుద్యోగ సమస్య కొంత వరకూ తీరుతోంది. భవిష్యత్తులో మరిన్ని శిక్షణ కార్యక్రమాల ద్వారా అవకాశాలు పెంచే చర్యలు తీసుకుంటాం. – రోహిణి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రోగ్రాం అధికారి

నైపుణ్యాభివృద్ధి సంస్థ కల్పించిన అవకాశాలు

శిక్షణకు రిజిస్ట్రేషన్ పొందినవారు	వివిధ విభాగాల్లో శిక్షణ పూర్తి చేసుకున్నవారు	ఉపాధి అవకాశాలకు రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు	ఉపాధి పొందినవారు
1051 మంది	900కు పైగా	3581 మంది	500 మంది వరకు

అన్ని నంబర్లూ కస్టమర్ కేర్ కాదు!

అనంతగిరి, న్యూస్‌టుడే

● అనంతగిరి మండలానికి చెందిన ఓ వ్యక్తి తన ఇంట్లో ఫ్రిడ్జ్ మరమ్మతులకు గురైందని ఆన్‌లైన్‌లో కనిపించిన ఫోన్ నంబరుకు ఫోన్ చేశాడు. కొంత సర్వీస్ ఛార్జి చెల్లించాలని చెప్పడంతో చెల్లించాడు. కొద్దిరోజులు చూసినప్పటికీ ఎవరూ మరమ్మతులకు రాకపోవడం, ఫోన్‌కు స్పందించకపోవటంతో మోసపోయానని గ్రహించాడు.

● ముంచంగిపుట్టు ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ఇంట్లో టీవీ మరమ్మతులకు గురైందని గూగుల్‌లో కనిపించిన నంబరుకు ఫోన్ చేయగా.. వాట్సప్‌లో లింక్ వస్తుందని.. దానిని ఓపెన్ చేసి కంప్లయింట్ రిజిస్టర్ చేయాలని చెప్పారు. ఇదేదో మోసంలా ఉందని గ్రహించిన వ్యక్తి జాగ్రత్తపడ్డాడు.

ఇంట్లో ఏదైనా ఎలక్ట్రానిక్ వస్తువు మరమ్మతుకు గురైన వెంటనే క్షణం ఆలోచించకుండా గూగుల్‌లో తయారీ సంస్థకు చెందిన కస్టమర్ కేర్ నంబరు కోసం వెతుకుతాం. నంబరు దొరికిన వెంటనే అది నిజమైన నంబరా.. కాదా.. అని ఆలోచించకుండా వెంటనే కాల్ చేస్తాం. అవతలి వ్యక్తులు సైతం నిజమైన కస్టమర్ కేర్‌లా మాట్లాడుతూ.. సర్వీసు పొందాలంటే కంప్లయింట్ రిజిస్టర్ చేయాలని.. దానికోసం ఫోన్‌కు వచ్చే లింక్‌ను తెరిచి రిజిస్టర్ చేసుకోవాలని చెబుతారు. క్లిక్ చేసిన వెంటనే ఖాతాలో సొమ్ము ఖాళీ అవుతుంది. ఇది పూర్తిగా సైబర్ నేరగాళ్ల వ్యూహం. ప్రముఖ కంపెనీల పేరుతో నకిలీ కాల్ సెంటర్ల నంబర్లను ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉంచుతున్నారు.

ఏం చేయాలంటే.. ✦ కస్టమర్ కేర్‌ను సంప్రదించాలనుకుంటే నేరుగా గూగూల్, సామాజిక మధ్యమాలను ఆశ్రయించకూడదు.

✦ వస్తువులను కొనుగోలు చేసినప్పుడు తయారీ సంస్థలు ఇచ్చే వారంటీ కార్డు, బిల్లుల మీద ఉండే నంబర్లను మాత్రమే సంప్రదించాలి.

✦ బ్యాంకుకు సంబంధించిన నంబరు కావాలంటే డెబిట్, క్రెడిట్ కార్డు మీద, లేదా సమీపంలోని శాఖలకు వెళ్లి సంప్రదించాలి

✦ కస్టమర్ కేర్‌ను సంప్రదించాక వివరాల నమోదు, రిఫండ్ పేరుతో పంపించే లింక్‌లను నమ్మొద్దు.

✦ ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా మోసపోతే ఆలస్యం చేయకుండా 1930 నంబరును లేదా పోలీసులను ఆశ్రయించాలి. పోగొట్టుకున్న డబ్బు వెంటనే రికవరీ చేయడానికి వీలు పడుతుంది.

తగ్గని గోదావరి

దేవీపట్నం, న్యూస్‌టుడే: గండిపోశమ్మ ఆలయం వద్ద గోదావరి నిలకడగా కొనసాగుతోంది. వారం రోజులకు పైగా అమ్మవారి ఆలయంతోపాటు దుకాణాలు వరద ముంపులోనే ఉన్నాయి. అమ్మవారి దర్శనానికి వస్తున్న భక్తులు కొండపై నుంచే మొక్కులు చెల్లించుకుని వెళ్తున్నారు. దండంగి నుంచి పోశమ్మగండి వైపునకు రహదారిపై వరద నీరు తగ్గకపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అమ్మవారి ఆలయం నుంచి బుధవారం ఓ పర్యాటక బోటులో సందర్శకులు పాపికొండల అందాలను తిలకించడానికి వెళ్లారని కంట్రోల్ రూం అధికారులు తెలిపారు.

మోత నుంచి మోక్షం

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయిలో విద్యార్థులకు పుస్తకాల బరువు తగ్గించాలని కూటమి ప్రభుత్వం సెమిస్టర్ విధానం అమల్లోకి తెచ్చింది. ఒకటి నుంచి పదో తరగతి వరకు ఏడాదికి రెండు సెమిస్టర్ల విధానానికి శ్రీకారం చుట్టింది. తద్వారా విద్యార్థులకు బండెడు పుస్తకాల మోత తప్పింది. ముందుగా చెప్పినట్టే పాఠశాలల ప్రారంభం రోజున సెమిస్టర్ 1 పుస్తకాలు అందించగా.. తాజాగా రెండో విడత పాఠ్య పుస్తకాలు అందజేశారు.

■ 1, 2 తరగతులకు సెమిస్టర్‌కు తెలుగు, ఆంగ్లం, గణితం కలిపి ఒకటి, వర్క్‌బుక్ మరొకటి చొప్పున రెండు పుస్తకాలు మాత్రమే ఉన్నాయి.

■ 3 నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఆంగ్లం, కలిపి ఒకటి, గణితం, పరిసరాల విజ్ఞానం కలిపి మరొక పుస్తకంగా ముద్రించారు. ఆరు నుంచి 9వ తరగతి వరకు తెలుగు, ఆంగ్లం, రసాయన శాస్త్రాలు కలిపి ఒకటి, సాంఘిక శాస్త్రంలో చరిత్ర, భూగోళం, అర్థ, పౌర శాస్త్రాలతో కలిపి ఇంకో పుస్తకం రూపొందించారు.

■ 'అల్లూరి జిల్లాలోని 2948 పాఠశాలల్లో 1,81,000 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరందరికీ సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాలు అందించేందుకు మండల కేంద్రాలకు పంపించామ'ని డీఈవో బ్రహ్మాజీరావు తెలిపారు. సెమిస్టర్ విధానంలో విద్యార్థులపై ఒత్తిడి తగ్గి సులభంగా చదువుకుంటారన్నారు.

SKYCAS, Etcherla
(Affiliated to ANGRAU & Accredited by I CAR)
తే 12-12-2025 దీ నాడు ANGRAU వారు గుంటూరు LAMలో Ag. B.Sc (Hons) కౌన్సిలింగ్ నిర్వహించుచున్నారు. ఈ కౌన్సిలింగ్‌లో EAMCET Registered & Un Registered విద్యార్థులకు అవకాశము కలదు.
ఫీజు రీయంబర్స్‌మెంట్ వర్తిస్తుంది
పూర్తి వివరాలకు సంప్రదించండి
Cell: 93906 11904

నూరు.. మాచ్‌ఖండ్ జోరు

ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాల ఉమ్మడి నిర్వహణలోని మాచ్‌ఖండ్ జలవిద్యుత్కేంద్రంలో దాదాపు నాలుగు నెలల అనంతరం శతశాతం విద్యుత్తు ఉత్పాదనను సిబ్బంది, ఇంజినీర్లు సాధించారు. అత్యంత పురాతన జలవిద్యుత్కేంద్రం కావడంతో జనరేటర్లు నిత్యం మరమ్మతులతో సతమతమవుతున్నాయి. ఈ ఏడాది ఆగస్టు 5న నాలుగో నంబరు జనరేటరు మరమ్మతులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకున్నారు. రెండురోజులపాటు శతశాతం విద్యుదుత్పత్తి జరిగింది. అనంతరం రెండో నంబరు జనరేటరుకు చెందిన ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో మళ్లీ అయిదు జనరేటర్లకు ఉత్పాదన దిగజారిపోయింది. అనంతరం దాదాపు రూ.40 లక్షల వ్యయంతో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు పూర్తిచేసి.. ఈ నెల 8న రెండో నంబరు జనరేటరు వినియోగంలోకి తీసుకున్నారు. గత రెండు రోజులపాటు పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం ఆరు జనరేటర్ల సహాయంతో మొత్తం 120 మెగావాట్ల చొప్పున రోజుకు 2.8 మిలియన్ యూనిట్లను ఉత్పత్తి జరుపుతున్నారు. నాలుగు నెలల విరామం తరువాత పూర్తిస్థాయిలో విద్యుత్తు ఉత్పాదన జరుపుతున్న సందర్భంగా ప్రాజెక్టు ఇంజినీర్లు, ఉద్యోగులను ఏపీజెన్‌కో జలవిద్యుత్తు సంచాలకుడు సుజయ్‌కుమార్, మాచ్‌ఖండ్ ఎస్ఈ ఎ.వి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఈఈ జనరేషన్ బి.గోవిందరాజు అభినందించారు.



తిరిగెళ్లేటప్పుడూ తప్పనిసరి

'ముఖ హాజరు'పై ప్రత్యేక దృష్టి

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల 'ముఖ ఆధారిత హాజరు'పై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా విద్యాశాఖ తాజాగా నిర్వహించిన పరిశీలనలో సగానికి పైగా ఉపాధ్యాయులు హాజరు సక్రమంగా నమోదు చేయడం లేదని తేలింది. ఉదయం 9.10 గంటలకు 'ఇన్ కమ్' హాజరు, మధ్యాహ్నం 3.30 గంటల తర్వాత 'అవుట్ కమ్' హాజరు నమోదు కావాల్సి ఉంది. ఉన్నత పాఠశాలల్లో సాయంత్రం 4 గంటల తర్వాత నమోదు చేయాలి.

● జిల్లావ్యాప్తంగా మూడు వేల మంది ఉపాధ్యాయులు ప్రభుత్వ, మండల పరిషత్, గిరిజన సంక్షేమశాఖ, కస్తూర్బా బాలికా విద్యాలయాలు, ఏకలవ్య పాఠశాలల్లో పనిచేస్తున్నారు. ఉదయం వేళలో హాజరు ఓ క్రమపద్ధతిలో నమోదు చేస్తున్న ఉపాధ్యాయులు.. సాయంత్రం అంతగా పట్టించుకోరనే ఉద్దేశంతో 'అవుట్ కమ్' హాజరును వదిలేస్తున్నారు. తాజా గణాంకాల ప్రకారం అల్లూరి జిల్లాలో 850 మందికి పైగా ఉపాధ్యాయులు అవుట్ కమ్ ఫేషియల్ నమోదు చేయడం లేదనే విషయాన్ని విద్యాశాఖ గుర్తించింది.

● విద్యాశాఖ నిబంధనల ప్రకారం ఉదయంతోపాటూ సాయంత్రం సక్రమంగా హాజరు నమోదు చేయాల్సి ఉంది. ఇప్పటివరకూ విద్యాశాఖ ప్రస్తుతం మధ్యాహ్నం హాజరునే ప్రామాణికంగా తీసుకునేది. ఇప్పుడు సాయంత్రం వేళ హాజరుపై దృష్టి సారించడంతో ఉపాధ్యాయుల్లో ఆందోళన నెలకొంది.

● జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు, సుదూర గ్రామాలకు ఈనాటికీ సెల్ సంకేతాలు అందవు. ఇలాంటి ప్రదేశాల్లో ఫేషియల్ హాజరు నమోదుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం సంకేతాలు అందని ప్రాంతాలకు ప్రత్యేక మినహాయింపు ఇవ్వాలని అక్కడి గురువులు కోరుతున్నారు.

జిల్లాస్థాయి ఎంపిక పోటీలు

పాడేరు, న్యూస్‌టుడే: జాతీయ పెసా మహోత్సవ క్రీడా పోటీల్లో భాగంగా బుధవారం పాడేరులో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ అధికారి జగన్మోహన్‌రావు తెలిపారు. మారథాన్ విభాగంలో పి.శివాజీ, డి.ఆనందరాజు, పి.నీలవేణి, ఎస్.మంజుల, ఎల్.జ్యోతి, కబడ్డీ విభాగంలో ఎం.కార్తిక్, లోకనాథ్, పి.హేజేకియా, యు.అనిల్, కె.గణేష్, కె.చందుబాబు, పి.మల్లికార్జున్, ఎస్.మంజుల, అనిత, నీలవేణి, పి.జ్యోతి, కె.ఝాన్సీ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈనెల 23 నుంచి 24వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు వీరు ఎంపికైనట్లు పేర్కొన్నారు. జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్, పాడేరు డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

ఎంపికైన క్రీడాకారులతో జగన్మోహన్‌రావు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

తెదేపా కార్యకర్తపై వైకాపా నాయకుల దాడి

చికిత్స పొందుతున్న వేణుగోపాలరెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శిరీషాదేవి, తెదేపా నేతలు

రంపచోడవరం, గంగవరం, న్యూస్‌టుడే: గంగవరం మండలం పిడతమామిడి గ్రామంలో తెదేపా కార్యకర్త రెడ్డి వేణుగోపాలరెడ్డిపై డీసీసీబీ మాజీ డైరెక్టర్, వైకాపా నాయకులు యెజ్జు వెంకటేశ్వరరావుతోపాటు మరో నలుగురు వ్యక్తులు కత్తితో దాడికి పాల్పడ్డారు. తీవ్ర గాయాలపాలైన వేణుగోపాలరెడ్డిని కుటుంబ సభ్యులు పిడతమామిడి పీహెచ్‌సీలో చేర్చగా.. వైద్యులు గంగవరం పీహెచ్‌సీకి.. అక్కడి నుంచి రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు. క్షతగాత్రుడు వేణుగోపాలరెడ్డి రంపచోడవరంలో విలేకరులతో మాట్లాడారు. తాను తెదేపాలో చురుకైన పాత్ర పోషిస్తూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముర్ల రామకృష్ణారెడ్డిని సర్పంచి అభ్యర్థిగా నిలపాలని పార్టీ అధిష్ఠానానికి చెప్పడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నానన్నారు. దీంతో తమపై కక్ష కట్టిన మాజీ డీసీసీబీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు, యెజ్జు రామకృష్ణ, తుమ్మల చిట్టిబాబు, బలిజ వీరబాబు, జగ్గు నూకయ్య దాడికి దిగారన్నారు. నలుగురిలో రామకృష్ణ అనే వ్యక్తి కత్తితో మెడపై నరికేందుకు ప్రయత్నించగా తాను చెయ్యి ఎత్తి అడ్డుపెట్టగా చేయిపై గాయమైందన్నారు. వెంటనే అక్కడి నుంచి పారిపోయానన్నారు.

అనంత బాబు ప్రోత్సాహంతోనే: ఎమ్మెల్యే

రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెదేపా కార్యకర్త వేణుగోపాలరెడ్డిని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి బుధవారం రాత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్యచేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు ప్రోత్సాహంతోనే ఈ దాడి జరిగిందన్నారు. యెజ్జు వెంకటేశ్వరరావు గతంలో డీసీసీబీ డైరెక్టర్‌గా పనిచేసి రూ.కోట్ల కాజేశారని ఆరోపించారు. దాడి ఘటనపై వెంటనే దర్యాప్తు చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎస్సై వెంకటేష్‌ను కోరారు. తెదేపా సీనియర్ నాయకులు పాము అర్జున్, కనిగిరి రాంబాబు ఉన్నారు.

అదనంగా ఒడిశా నీటి వాడకం

సీలేరు, న్యూస్‌టుడే: బలిమెల జలాశయం నిర్వహణ, నీటి వాడకంపై ఆంధ్రా, ఒడిశా అధికారులు బుధవారం చిత్రకొండ ఓహెచ్‌పీసీ అతిథిగృహంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం బలిమెల జలాశయంలో 78.40 టీఎంసీల నీరుండగా.. జోలాపుట్‌లో 28.54 టీఎంసీల నీరుందని, మొత్తం 106.94 టీఎంసీలుందని లెక్కలు తేల్చారు. రాబోయే నెలలో సుమారు 6 టీఎంసీల వరకూ రెండు జలాశయాల్లోకి చేరే అవకాశముందని లెక్కగట్టారు. మొత్తం సుమారు 112.94 టీఎంసీల్లో ఒడిశా 43.86, ఏపీ జెన్‌కో 69.08 టీఎంసీలు వాడుకోవడానికి నిర్ణయించారు. నవంబర్ నెలలో ఏపీ 4.13, ఒడిశా 6.86 టీఎంసీలు వాడుకున్నట్లు తెలిపారు. దీని ప్రకారం ఒడిశా అదనంగా 2.72 టీఎంసీల నీటిని వాడుకున్నట్లు లెక్కలు తేల్చారు. ఈ నీటి సంవత్సరంలో ఇప్పటివరకూ ఏపీ 20.35, ఒడిశా 45 56 టీఎంసీలు వినియోగించుకున్నట్లు తేల్చారు. ఒడిశా జలవనరుల శాఖ నుంచి ముఖ్యనిర్మాణ ఇంజినీరు తృపాకుమార్ పాత్రో, పర్యవేక్షక ఇంజినీర్లు సనోజ్ సాహూ, ఏపీ జెన్‌కో తరపున ఇన్‌ఛార్జి ఎస్ఈ డి.చినకామేశ్వరరావు, డీఈఈ జయపాల్, ఏఈఈ చింతాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సమీక్షలో ఇరు రాష్ట్రాల అధికారులు

5జీ @ అంగన్‌వాడీ

కష్టాలకు తెర

అచ్యుతాపురం, నెహ్రూచౌక్ (అనకాపల్లి), నక్కపల్లి, న్యూస్‌టుడే

అంగన్‌వాడీ కేంద్రాల్లో పాత ఫోన్లతో యాప్‌ల నిర్వహణలో సిబ్బంది పడుతున్న కష్టాలకు తెరపడినట్లే. వీరికి అవసరమైన నూతన ఫోన్లను ప్రభుత్వం కేటాయించగా, ఇవి అన్ని సీడీపీఓ కార్యాలయాలకు చేరుకున్నాయి. కొద్దిరోజుల్లోనే ఉద్యోగుల చేతుల్లోకి రానున్నాయి.

అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులను ప్రతిరోజూ పోషణ ట్రాకర్, బాల సంజీవని యాప్‌లో ఫొటోలు తీసి అప్‌లోడ్ చేస్తుంటారు. టేక్‌హోం రేషన్ ఇచ్చినప్పుడు బాలింతలు, గర్భిణులు, మూడేళ్లలోపు పిల్లల తల్లులకు ఫేస్‌యాప్‌లు తీయాలి. కేంద్రాల్లో చేరే చిన్నారులు, గర్భిణుల, స్టాకు వివరాలను యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు ఉంటుంది. ఏరోజుకారోజు ప్రీ స్కూల్ టైం టేబుల్ వివరాలు ఇందులో వస్తుంటాయి. వీటి ఆధారంగానే చిన్నారులతో కృత్యాలు చేయించాల్సి ఉంటుంది. వీటి నిర్వహణకు 2019లో 4జీ సేవలతో పనిచేసే స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. ఇవి త్వరగా మరమ్మతుకు గురికావడం, నెట్‌వర్క్ నెమ్మదించడంతో తదితర సమస్యల కారణంగా వర్కర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్య పరిష్కరించాలని, కొత్త ఫోన్లు అందించాలంటూ కొద్దినెలల కిందట వర్కర్లు ఆందోళనలు చేశారు. ఈ సమస్య పరిష్కారంలో భాగంగా కూటమి ప్రభుత్వం కొత్త సెల్‌ఫోన్లు ఏర్పాటు చేసింది. ఇప్పటికే వీటిని జిల్లాల నుంచి సీడీపీఓ కార్యాలయాలకు పంపించారు. అనకాపల్లి జిల్లాలో 1908 కేంద్రాల్లో పనిచేసే వర్కర్లతోపాటు పర్యవేక్షకులకు కలిపి మొత్తం 1991 సెల్‌ఫోన్లు వచ్చాయి. వీటి రాకతో యాప్‌ల నిర్వహణలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులకు చాలా వరకు పరిష్కారం దొరుకుతుంది.

ఫోన్‌లో ఫొటో తీస్తున్న వర్కరు

జిల్లాలో ఇలా..

సీడీపీఓ కార్యాలయాలు	9
అంగన్‌వాడీ కేంద్రాలు	1908
పర్యవేక్షకులు	83

పరిష్కారం లభించినట్లే

ఇంతవరకు పాత సెల్‌ఫోన్లతోనే యాప్‌లు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వీరంతా పడుతున్న ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం కొత్త చరవాణులను కేటాయించింది. ఇవన్నీ ప్రాజెక్టు కార్యాలయాలకు చేరుకున్నాయి. ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా వీటి పంపిణీ చేస్తారు. ఇదంతా వారంలో పూర్తవుతుంది. దీనివల్ల ఇంతవరకు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం లభించినట్లే.

– ఎన్.సూర్యలక్ష్మి, జిల్లా స్త్రీ శిశుసంక్షేమాధికారి

ఈ ఆశ.. అంత గగనమా!!

కీలక ప్రాంతాలకు విమాన సర్వీసులేవీ?

విశాఖ నుంచి పెరుగుతున్న డిమాండ్

ఈనాడు, విశాఖపట్నం: విశాఖ విమానాశ్రయం నుంచి వివిధ నగరాలకు రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికుల సంఖ్య పెరుగుతోంది. ఇక్కడి నుంచి గోవా, పుణె, కోయంబత్తూరు, కొచ్చి తదితర నగరాలకు సర్వీసులు నడపాలని ప్రయాణికులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. విమానాశ్రయ అభివృద్ధి కమిటీ సమావేశాల్లోనూ వాటి గురించి చర్చిస్తున్నారు. ఆ తర్వాత వాటి గురించి పట్టించుకోవడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రయాణికులు ఇక్కడి నుంచి ఇతర నగరాలకు వెళ్లి వేరే అంతర్జాతీయ సర్వీసులు అందుకుంటున్నారు.

★ 2019-2020లో దేశీయంగా 25,37,748 మంది రాకపోకలు సాగించారు. కొవిడ్ సమయంలో రాకపోకలు భారీగా తగ్గినా.. తర్వాత మళ్లీ పరిస్థితి ఆశాజనకంగా మారింది. 2024-25లో ఆ సంఖ్య 28,33,007కు చేరింది.

ఉత్తరాంధ్ర, ఒడిశా ప్రజలకు..

విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఎక్కువగా నగరంతో పాటు ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఒడిశాలోని రాయగడ, కొరాపుట్, గంజాం, గజపతి తదితర జిల్లాల ప్రజలకు ఆ రాష్ట్రంలోని భువనేశ్వర్ విమానాశ్రయంతో పోలిస్తే విశాఖే దగ్గర. దీంతో ఇక్కడి నుంచి ఏ నగరానికి సర్వీసులు ప్రారంభించినా.. ఆక్యుపెన్సీ రేషియో పెరుగుతుంది.

★ గతంలో గోవా, పుణెలకు సర్వీసులు నడిచేవి. అప్పట్లో వాటిలో 80 నుంచి 90 శాతం సీట్లు నిండేవి. గతేడాది జనవరిలో గోవా, అక్టోబరులో పుణె సర్వీసు నిలిచిపోయాయి.

★ ప్రస్తుతం విశాఖ నుంచి వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్న సర్వీసుల్లో ఆక్యుపెన్సీ సంతృప్తికరంగా ఉంది. ప్రస్తుతం ఇక్కడి నుంచి హైదరాబాద్‌కు ఎనిమిది, ముంబయికి ఒక సర్వీసు రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రస్తుతమున్న డిమాండ్ దృష్ట్యా మరిన్ని సర్వీసులు అవసరం.

నిలిచిన అంతర్జాతీయ సర్వీసులు

గతంలో విశాఖ నుంచి కౌలాలంపూర్ (మలేసియా), బ్యాంకాక్‌కు నేరుగా సర్వీసులు నడిచేవి. తక్కువ ధరలో ఆయా ప్రాంతాలకు వెళ్లి వచ్చేందుకు వీలుగా ఉండేది. గతంలో ఓసారి ఈ సర్వీసులు నిలిపివేయాలని ఎయిర్‌లైన్స్ యాజమాన్యం భావించగా.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చొరవతో కొద్దిరోజులు కొనసాగించారు. అయినప్పటికీ ఈ ఏడాది మే నుంచి ఆయా సర్వీసులు నిలిచిపోయాయి.

అందుకేనా..

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ప్రయాణికుల సంఖ్య తగ్గుతున్నా ఎప్పటికప్పుడు సర్వీసులు పెరుగుతున్నాయి. విశాఖ నుంచి ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ.. ఆ స్థాయిలో సర్వీసులు ఉండటం లేదు. కొద్ది నెలల్లో భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి రానున్నందునే ఎవరూ పట్టించుకోవట్లేదనే విమర్శలు వస్తున్నాయి.

స్రబ్‌టైఫస్ పై ఇంటింటా అవగాహన

గంగవరం, న్యూస్‌టుడే: కొత్తగా వచ్చిన స్రబ్‌టైఫస్ వ్యాధిపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ... దీని లక్షణాలపై ఇంటింటికి తిరుగుతూ వైద్యాధికారిణి భావన, ఎంపీడీవో వై.లక్ష్మణరావు, వైద్యారోగ్యశాఖ, సచివాలయ సిబ్బంది గ్రామస్థులకు అవగాహన కల్పించారు. పాతగంగవరం, కొత్తగంగవరం గ్రామాల్లో బుధవారం ఇంటింటా తిరుగుతూ వ్యాధి లక్షణాలను వివరించారు. లక్షణాలు కనిపిస్తే వెంటనే స్థానిక పీహెచ్‌సీలో సంప్రదించాలన్నారు. ఈ వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా ఇంటింటా ఏసీఎం శాతం ద్రావణాన్ని పిచికారీ చేయించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సచివాలయ, వైద్యారోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గంగవరంలో ద్రావణం పిచికారీ చేయిస్తున్న వైద్యాధికారిణి, ఎంపీడీవో

ఆటో బోల్తా

అనంతగిరి, న్యూస్‌టుడే: అనంతగిరి- శృంగవరపుకోట రహదారిలో బొడ్డవర గ్రామ సమీపంలో బుధవారం ఆటో అదుపుతప్పి లోయలోకి బోల్తా పడింది. బ్రేకులు పనిచేయకపోవటంతో ప్రమాదం జరిగి ఉండవచ్చని స్థానికులు చెప్పారు. లోయలోకి బోల్తా పడిన ఆటోను స్థానికులు, ఆటోయూనియన్ సభ్యులతో కలిసి బయటకు తీశారు. ప్రయాణికులెవ్వరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తహసీల్దార్ వీరభద్రాచారి పేర్కొన్నారు. రొంపిల్లి పంచాయతీ గుంజెం గ్రామాన్ని బుధవారం ఆయన సందర్శించారు. గ్రామంలో గిరిజన కుటుంబాలు ఇళ్లు కట్టుకునేందుకు స్థలాలను పరిశీలించారు. పాఠశాల భవనం మంజూరుకు కృషి చేస్తామన్నారు. గ్రామస్థులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. సర్పంచి చిరంజీవి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

స్థలాలను పరిశీలిస్తున్న తహసీల్దారు

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

కొయ్యూరు, న్యూస్‌టుడే: పెదమాకవరం- రామరాజుపాలెం మధ్యలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు, మరో ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. కంపరేగుల గ్రామానికి చెందిన పనసల రాజు, సత్తిబాబు, రామరాజుపాలెంకు చెందిన లోతా రాజుబాబు కంపరేగుల నుంచి బైక్‌పై రామరాజుపాలెం వస్తున్నారు. పెదమాకవరం- రామరాజుపాలెం మధ్య మలుపులో బైక్ అదుపుతప్పి పడిపోయారు. రాజుకు తీవ్రగాయాలవగా.. మిగిలిన ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. రాజును కృష్ణదేవిపేట పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స అనంతరం నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

డ్రైనేజీ గోతిలో పడిన బాలిక

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జి.మాడుగులలోని గాంధీనగర్‌లో నిర్మిస్తున్న డ్రైనేజీలో పడి ఓ బాలిక గాయాలపాలైంది. గ్రామ సమీపం నుంచి జాతీయ రహదారి 516-ఈ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. బుధవారం ఓ బాలిక అటుగా వెళ్లి ప్రమాదవశాత్తు గోతిలో పడిపోయింది. పైకప్పు వేయకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని, వెంటనే పైకప్పులు నిర్మించాలని గ్రామస్థులు కోరారు.

గాంధీనగర్ వద్ద గోతిలో పడిన బాలిక

ప్రత్యేక ఉప కలెక్టర్‌పై విచారణ

ఈనాడు, విశాఖపట్నం, పద్మనాభం, న్యూస్‌టుడే: చెరువులకు రక్షణగా ఉండాల్సిన రెవెన్యూ యంత్రాంగం గత ప్రభుత్వంలో వైకాపా నేతలకు దాసోహమైంది. పద్మనాభం మండలంలో జలవనరులను ప్రైవేటు భూములుగా మార్చేశారు. ఈ నేపథ్యంలో నాటి తహసీల్దార్ ఎంవీఎస్ లోకేశ్వరరావుపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వం ఆదేశించింది. సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్‌ను విచారణాధికారిగా నియమించింది. లోకేశ్వరరావు ప్రస్తుతం అల్లూరి జిల్లా పాడేరులోని గిరిజన సంక్షేమశాఖలో ప్రత్యేక ఉప కలెక్టరుగా ఉన్నారు.

మినుము విత్తనాల పంపిణీ

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: మండలంలోని రైతులకు 3,200 కేజీల మినుము విత్తనాలు బుధవారం పంపిణీ చేసినట్లు వ్యవసాయాధికారి చక్రధర్ తెలిపారు. ముందుగా దరఖాస్తు చేసుకున్న రైతులకు వీటిని అందించామన్నారు. రైతులు విత్తనాలు సద్వినియోగంచేసుకుని, మంచి దిగుబడులు సాధించాలని సూచించారు.

ట్రాక్టరు పైనుంచి జారిపడి యువకుడి దుర్మరణం

మెంటాడ, న్యూస్‌టుడే: సిమెంటు ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టరు పైనుంచి యువకుడు జాడి అదే వాహనం చక్రం కింద పడడంతో అక్కడికక్కడే మృతిచెందిన ఘటన మెంటాడ మండలం గుర్ల గ్రామ సమీపంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. ఆంధ్ర పోలీసుల వివరాల ప్రకారం... అనంతగిరి మండలం రొంపల్లి పంచాయతీ మూలవలసకు చెందిన కోటపర్తి గణేష్, రామవరపు ఎర్రయ్య, మరో వ్యక్తి గజపతినగరం నుంచి అనంతగిరి మండలంలోని కోటపర్తివలసకు సిమెంటు ఇటుకల లోడుతో ట్రాక్టరుపై వెళ్తున్నారు. గుర్ల సమీపానికి వచ్చేసరికి ఇంజనుపై కూర్చున్న గణేష్(18) అదుపుతప్పి జారి పడ్డాడు. ట్రాక్టరు చక్రం అతని తలపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గణేష్‌కు తల్లి ఉన్నారు.

సామాజిక వనరుల నిర్వహణకు కమిటీ

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: గ్రామసభ నిర్వహించి గ్రామంలో సామాజిక వనరుల నిర్వహణ కమిటీ ఏర్పాటు చేసినట్లు చెరుకుంపాలెం సర్పంచి నాగేశ్వరరావు తెలిపారు. ఈ కమిటీ అధ్యక్షుడిగా కడ బాల ఆనంద్, కార్యదర్శిగా రెడ్డి పద్మ, కోశాధికారిగా జర్త కృష్ణారెడ్డిల తోపాటు 11 మంది సభ్యులను ఎన్నుకున్నామన్నారు. గ్రామసభలో సంబంధిత అధికారులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

ఎటపాక, న్యూస్‌టుడే: జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశ పరీక్షకు జిల్లా పరిధిలో ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎటపాక నవోదయ విద్యాలయం ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కె.టి.ప్రసాద్ బుధవారం తెలిపారు. ఈ నెల 13న జరగనున్న ఈ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 3493 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, మొత్తం 16 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

పటిష్ఠంగా వంద రోజుల ప్రణాళిక అమలు

విద్యార్థినులతో మాట్లాడుతున్న చెల్లయ్య

అనంతగిరి, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళికను పటిష్ఠంగా అమలు చేయాలని జిల్లా ఉప విద్యాశాఖాధికారి చెల్లయ్య అన్నారు. అనంతగిరి బాలికల పాఠశాల- 2 ను బుధవారం ఆయన సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడి పాఠ్యాంశాలు ఎంత వరకు పూర్తయ్యాయో అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అభ్యసనా సామర్థ్యాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నూతనంగా విధుల్లోకి చేరిన ఉపాధ్యాయులకు తరల్, ఎఫ్ఎల్ఎన్ శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మండల విద్యాశాఖాధికారులు బాలాజీ, నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ఆయనను సత్కరించారు. ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ, ఉపాధ్యాయులు మల్లేశ్వరావు, సన్యాసిరావు, రాంబాబు, రామకృష్ణ, పడాల్, అచ్చిబాబు, రఘు తదితరులు పాల్గొన్నారు.

వైద్యులపై చర్యలు తీసుకోవాలి

చింతూరు: వైద్యుల నిర్లక్ష్యం వల్లనే తన పాప మృతి చెందిందని, దీనికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని గూగూరు గ్రామానికి చెందిన దూబి మనోజ్, చిలకమ్మ బుధవారం ఐటీడీఏ పీవో శుభం నొఖ్వాల్‌కు ఫిర్యాదు చేశారు. గత నెల 25న రెండు నెలల పాపను తీసుకుని చింతూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చినప్పుడు వైద్యులు తక్షణమే స్పందించలేదన్నారు.

నగరంలో 'బే సిటీ'!

★ పర్యాటక ప్రాంతాల అనుసంధానం

★ 40 చ.కి.మీ. పరిధిలో అభివృద్ధి దిశగా ప్రణాళిక

★ ఈ నెల 12న సీఎం చంద్రబాబు సమీక్ష

ఈనాడు, విశాఖపట్నం: గమ్య నగరం విశాఖను ప్రపంచస్థాయిలో అభివృద్ధి చేసేందుకు వ్యూహాత్మక ప్రణాళిక సిద్ధమవుతోంది. అంతర్జాతీయంగా ప్రముఖ నగరాల సరసన చేర్చేందుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇందుకు ఇక్కడి వనరులను సద్వినియోగం చేసుకొని 'బే సిటీ' దిశగా కసరత్తు సాగుతోంది.

★ నీతిఆయోగ్ ఆధ్వర్యంలో 'విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఈఆర్‌డీఏ) ఇందుకు ప్రణాళిక రచిస్తోంది. విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) కీలక పాత్ర పోషించనుంది. ఈ ప్రాజెక్టును ఎలా ముందుకు తీసుకువెళ్లాలనే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ఈ నెల 12న చర్చించనున్నారు.

తీరంలో.. అనేక రకాలుగా..

★ విశాఖ తీరాన్ని ఆధారంగా చేసుకొని 'బే సిటీ' అభివృద్ధి చేస్తారు. నగర పరిధిలోని 40 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని ఎంపిక చేశారు. ఇదంతా దాదాపుగా సాగర తీరానికి సమీపంలోనే ఉంది.

★ ప్రస్తుతం ఆర్‌కేబీచ్, రుషికొండ బీచ్‌లు రద్దీగా ఉంటున్నాయి. సందర్శకులు వీటి వద్దకే కాకుండా మిగిలిన ప్రాంతాలకు వెళ్లేలా కొత్తగా ఐదు బీచ్‌లను అందుబాటులోకి తెస్తారు. పర్యాటక వసతులు మెరుగుపరచనున్నారు.

★ తొట్లకొండ, పావురాలకొండ, రుషికొండ, కైలాసగిరి, శిల్పారామం ప్రాంతాలను అనుసంధానిస్తూ ప్రణాళికలు రచిస్తున్నారు.

★ రుషికొండను జల క్రీడల హబ్‌గా అభివృద్ధి చేస్తారు. ఇక్కడ ఇప్పటికే రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థతో కలిసి రెండు ఎకరాల్లో జల విన్యాసాల కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు పూర్తయ్యాయి. కయాకింగ్, స్కూబా డైవింగ్, సర్ఫింగ్ వంటివి ఉంటాయి.

ఎక్కడెక్కడ ఎలా అనే వివరాలతో..

40 చ.కి.మీ. విస్తీర్ణం.. అందులో ప్రణాళికపై సీఎంకు వివరించేందుకు పూర్తిస్థాయి నివేదిక సిద్ధం అయింది. ఆ పరిధిలో నిర్మిత భవనాలు, ఖాళీ స్థలాలు, ప్రభుత్వ స్థలాలు, అక్కడ ఏ రకమైన నిర్మాణాలున్నాయి, ఆ భూముల తాజా స్థితిని అందులో వివరించారు. రిజిస్ట్రేషన్‌శాఖ లెక్కల ప్రకారం మార్కెట్ విలువ ఆ ప్రాంతాల్లో ఎంతుందో పేర్కొన్నారు. ఎక్కడైనా వివాదాలుంటే ఆ వివరాలూ సిద్ధం చేశారు. ఇప్పటికే పర్యాటక ప్రాంతాల్లో ఎంత భూమి ఉంది, అక్కడ ఏ రకమైన కార్యకలాపాలు చేయొచ్చో పేర్కొన్నారు. తీరానికి చేరువగా నిర్మించే భవనాలు, నిర్మాణాల తీరు మార్చడం వంటి వాటిపైనా చర్చించనున్నారు.

రగ్గుల వితరణ

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: విశాఖపట్నం అల్లూరి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బలియగుడ, కరకవలస గ్రామాల్లో రగ్గులు అందజేశారు. గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర, వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు ప్రభాకర్‌రావు ఆయా గ్రామాల్లో పర్యటించి 500 రగ్గులు పంపిణీ చేశారు. గిరిజన సంఘం నాయకులు బుజ్జిబాబు, రామారావు, పంచాయతీ నాయకులు జోషి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

కరకవలసలో రగ్గులు పంపిణీ చేస్తున్న ప్రభాకర్‌రావు, సురేంద్ర తదితరులు

కుక్కల దాడిలో గొర్రెల మృతి

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: పోతంగి పంచాయతీ కోసంగి గ్రామంలో గొర్రెల మందపై మంగళవారం రాత్రి కుక్కలు దాడి చేశాయి. గ్రామంలోని మతం భగవాన్‌కు చెందిన పశువులశాలలో ఉన్న గొర్రెల మందపై కుక్కలు గుంపుగా దాడి చేయగా.. తొమ్మిది గొర్రెలు మృతి చెందాయి. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

ఘనంగా జాతీయ మానవహక్కుల దినోత్సవం

రంపచోడవరం ఆసుపత్రిలో గర్భిణులకు రగ్గులు, రొట్టెలు, అందిస్తున్న ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి

రంపచోడవరం, న్యూస్‌టుడే: మానవ హక్కుల దినోత్సవం అంటే కేవలం సభలు.. సమావేశాలకు పరిమితం కాదని ఆపద, బాధలో ఉన్న వారికి అండగా నిలబడటమేనని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి పేర్కొన్నారు. జాతీయ మానవహక్కుల దినోత్సవాన్ని బుధవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు మెహర్‌బాబాగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గర్భిణులకు పలు సేవా కార్యక్రమాలు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఛైర్మన్ బొజ్జిరెడ్డి చేతులమీదుగా గర్భిణులకు రొట్టెలు, పండ్లు, రగ్గులను అందజేశారు. మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు, దేవీపట్నం రైతు అధికార ప్రతినిధి దాకారపు సత్యనారాయణ పాల్గొన్నారు.

చింతూరు, న్యూస్‌టుడే: స్థానిక డిగ్రీ కళాశాలలో బుధవారం మానవ హక్కుల దినోత్సవాన్ని బుధవారం కళాశాలలో నిర్వహించారు. ప్రిన్సిపల్ రత్నమాణిక్యం రాజ్యాంగం కల్పించిన హక్కులపై విద్యార్థులకు వివరించారు. అధ్యాపకులు పద్మ, శకుంతల, హారతి, శైలజ తదితరులు పాల్గొన్నారు.



చింతూరు డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రత్నమాణిక్యం

మూగ 'మనసు ప్రశాంతం'

సాగర్‌నగర్‌కు చెందిన ఫహీమ్ ప్రతి రోజు ఉద్యోగ రీత్యా ఆర్కే బీచ్ వరకు ద్విచక్ర వాహనంలో వెళుతుంటారు. మార్గమధ్యలో దాదాపు ఎనిమిది కిలోమీటర్ల పరిధిలో పలు చోట్ల ఆగుతూ మూగజీవుల ఆకలి తీర్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకు బిస్కెట్లు, గింజలు, భోజనం, నీళ్ల సీసాలు, చిన్నచిన్న గ్లాసులు రెండు బ్యాగుల్లో తీసుకువెళుతుంటారు. గత ఐదేళ్లుగా ఇలా చేస్తున్న సేవతో ఎంతో ప్రశాంతత కలుగుతుందని ఈయన సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

– ఈనాడు, విశాఖపట్నం

సామాజిక, ఆర్థిక అభివృద్ధి లక్ష్యం

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: కుటుంబాల సామాజిక, ఆర్థిక అభివృద్ధే విజన్ బిల్డింగ్ కార్యక్రమం లక్ష్యమని వెలుగు డీపీఎం కనకారావు అన్నారు. విజన్ బిల్డింగ్ కార్యక్రమం రెండో విడతకు అరకులోయ మండలం ఎంపికకాగా.. నిర్దేశిత లక్ష్యాలపై బుధవారం వెలుగు కార్యాలయంలో గ్రామ, మండల సమాఖ్య ఈసీ సభ్యులు, వీఓలు, సీసీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కనకారావు, లైవ్‌లీవుడ్ మేనేజరు ప్రభాకర్‌రావు పాల్గొని సిబ్బందికి సూచనలు అందించారు. ఏపీఎం కృష్ణారావు, ఎల్‌సీ దాసు, సీసీలు ఆనంద్, మంగళన్న, తదితరులు హాజరయ్యారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రాజెక్టు మేనేజరు కనకారావు

పోగొట్టుకున్న ఫోన్లు చేతికొచ్చాయ్!

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు తిరిగి చేతికి అందడంతో ఆనందంగా ఉందని బాధితులు హర్షం వ్యక్తం చేశారు. అనకాపల్లిలోని జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన 11వ మొబైల్ రికవరీ మేళాలో 759 సెల్‌ఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్‌సిన్హా మాట్లాడుతూ 2022 నుంచి ఇప్పటి వరకు 11 మొబైల్ రికవరీ మేళాలు నిర్వహించి 4,086 ఫోన్లు బాధితులకు అందజేశామన్నారు. వీటి విలువ రూ. 6.77కోట్లు ఉంటుందన్నారు.

చరవాణిని అందజేస్తున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	121	120
లైవ్	148	140
డ్రెస్డ్	215	250
స్కిన్‌లెస్	244	260

ఇక్కడో కాలువుండాలి!

సాగునీటి వనరుల ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోంది. పంట కాలువలు పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి. పాయకరావుపేటలోని వై కూడలి సమీపంలో ఉన్న కాలువ చూస్తే ఎవ్వరైనా అరటి తోట అనే అనుకుంటున్నారు. కాలువ గట్టు పక్కన ఉన్నవారు దీనిలో అరటిమొక్కలను పెంచుతున్నారు. ఇక్కడ కాలువ రూపురేఖలు మాయమవడంతో మొత్తం చెట్లు, పిచ్చి మొక్కలే దర్శనమిస్తున్నాయి. దీంతో అన్నదాతలకు ఆవేదనే మిగులుతోంది.

– పాయకరావుపేట, న్యూస్‌టుడే



JOBS
హైదరాబాద్/ గుంటూరులోని CCTV కంపెనీకి ఫ్రెషర్స్ కావలెను, శాలరీ: 14000/-. సంప్రదించండి: 9731722666, 9731567105.

మారు తాళంతో మాయం చేస్తాడు..!

ద్విచక్రవాహనాల చోరీ కేసులో నిందితుల అరెస్టు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), కోటగుమ్మం, న్యూస్‌టుడే : తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నగరం, కోనసీమ జిల్లా ఆత్రేయపురం ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలు చోరీ చేసిన కీలక నిందితుడితోపాటు మరో ఇద్దరిని రాజమహేంద్రవరం మూడోపట్టణ పోలీసులు అరెస్టు చేసి 29 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మూడోపట్టణ పోలీసుస్టేషన్‌లో మధ్య మండల డీఎస్పీ శ్రీకాంత్, సీఐ అప్పారావు బుధవారం వివరాలు వెల్లడించారు. క్వారీమార్కెట్ కూడలిలో వాహన తనిఖీ చేస్తుండగా పారిపోతున్న వ్యక్తిని పట్టుకుని విచారించారు. అల్లూరి జిల్లా దేవీపట్నం మండలంలోని ఇందుకూరుపేటకు చెందిన సబ్బు వీరబాబు నగరంలోని పుష్కర్‌ఘాట్‌లో ఉన్న ఓ హోటల్‌లో నైట్‌బాయ్‌గా ఉంటూ.. పగలు వెల్డింగ్ పని చేస్తున్నాడు. నగరంలోని వివిధ ప్రాంతాలతోపాటు, ఆత్రేయపురం మండలంలోని వాడపల్లిలో ద్విచక్రవాహనాలను మారు తాళం చెవితో చోరీ చేశాడు. అనంతరం తన స్నేహితులైన కోసూరి పవన్ కుమార్ (కొయ్యూరు మండలం మఠంభీమవరం), జార్తాని అప్పన్న (అచ్యుతాపురం)లకు విక్రయించాడు. నగరంలోని మూడు, రెండో పట్టణ పోలీసుస్టేషన్లు, ఆత్రేయపురం పోలీసుస్టేషన్లలో ద్విచక్రవాహన చోరీ కేసులు నమోదయ్యాయి.

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు 89853 66570 | అరకులోయ: 63034 86346 | రంపచోడవరం: 94908 77172

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ?: చావడికోట పంచాయతీ పరిధిలోని చెక్కవాడ నుంచి తుర్రవాడ వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. రాళ్లు లేచిపోయి ప్రమాదకరంగా ఉంది. **– సోమిరెడ్డి, తుర్రవాడ**

✓: చెక్కవాడ నుంచి తుర్రవాడ రహదారిని పునర్నిర్మించడానికి చర్యలు చేపడతాం. – చైతన్య, డీఈఈ, గి.సం. ఇంజినీరింగ్ విభాగం

పెదబయలు, న్యూస్‌టుడే: ?: పెదబయలు నుంచి బంగారుమెట్ట వరకు ప్రధాన రహదారికిరువైపులా కోతకు గురై ప్రమాదకరంగా మారింది. మరమ్మతులు చేయాలి. **– రాజేష్, కిత్తుకొండ**

✓: మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపాము. నిదులు విడుదలవుతున్నాయి. ప్రాధాన్యత ప్రకారం పనులు చేస్తాం. **– శ్రీదేవి, ఆర్‌అండ్‌బీ జేఈ, పాడేరు**

ఆరోగ్య కేంద్రాలకు మోక్షం!

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

వైకాపా ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన హెల్త్ వెల్‌నెస్ కేంద్రాల నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. గత ప్రభుత్వం నిధుల మంజూరులో తాత్సారం చేయడంతో గ్రామ స్థాయిలో ఆరోగ్య పరిరక్షణ అటకెక్కింది. ఎంఎల్‌హెచ్‌పీ, సిబ్బంది అరకొర వసతుల నడుమ విధులు నిర్వహించాల్సి వస్తోంది. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం అసంపూర్తి నిర్మాణాలను పూర్తి చేసేందుకు చొరవ తీసుకుంది. తాజాగా నిధులు మంజూరు చేయడంతో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. డుంబ్రిగుడ మండలవ్యాప్తంగా 16 సచివాలయాల పరిధిలో 13 కేంద్రాలకు అప్పట్లో నిధులు మంజూరయ్యాయి. వీటిలో ఒక్కటి కూడా పూర్తికాలేదు. కూటమి ప్రభుత్వం చొరవతో ఏడు ఆరోగ్య కేంద్రాలకు నిధులు మంజూరయ్యాయి. అరుకు, కురిడి, గుంటసీమ, కొల్లాపుట్టు, కొర్రాయి, గుంటగన్నెల, సాగరలో ఆరోగ్య కేంద్రాలకు నిధులు మంజూరయ్యాయి. కంద్రుం, కించుమండ, కితలంగిలో ఆరోగ్య కేంద్రాలున్నాయి. కొత్తగా కొర్రాలో నిర్మించేందుకు నిధులు మంజూరు చేశారు.

కొర్రాయిలో పూర్తవుతున్న ఆరోగ్య కేంద్రం

మార్చినాటికి పూర్తి

అసంపూర్తిగా మిగిలిన ఆరోగ్య కేంద్రాలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టెండర్ దశ ప్రక్రియ పూర్తయితే పనులు ప్రారంభిస్తాం. వచ్చే ఏడాది మార్చి నెలకల్లా ఆయా కేంద్రాలను పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

– అజయ్, పంచాయతీరాజ్ శాఖ ఏఈఈ, డుంబ్రిగుడ

'పది' పరీక్షల వేళ.. ప్రధానోపాధ్యాయుల కొరత

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మండలంలోని కొన్ని పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు లేకుండానే కొనసాగుతున్నాయి. త్వరలో పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న సమయంలో పాఠశాలలను పర్యవేక్షించాల్సిన ప్రధానోపాధ్యాయుల పోస్టులు ఇన్‌ఛార్జిలతో కాలక్షేపం చేస్తున్నారు. దీని ప్రభావం ఆయా పాఠశాలల ప్రగతిపై పడే అవకాశం ఉంది. మారేడుమిల్లిలోని బాలుర, బాలికల ఆశ్రమ పాఠశాలలతోపాటు, బోదులూరు, బొడ్లంక, దేవరపల్లి, తాడేపల్లి పాఠశాలల్లో పదో తరగతి వరకు ఉన్నాయి. వీటిలో మారేడుమిల్లి బాలుర, బాలికల ఆశ్రమ పాఠశాలలతోపాటు, బోదులూరు ఆశ్రమ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు లేక ఇన్‌ఛార్జిలతో నడుస్తున్నాయి. బోదులూరులో ప్రధానోపాధ్యాయురాలు గత సంవత్సరమే పదవీ విరమణ చేయగా, ఇప్పటివరకు భర్తీ చేయలేదు. మారేడుమిల్లిలోని బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే బదిలీపై వేరే పాఠశాలకు వెళ్లినా, ఇప్పటివరకు దీనిని భర్తీ చేయలేదు. ఇక బాలుర ఆశ్రమ పాఠశాలకు ఇటీవల వరకు పనిచేసిన ఉపాధ్యాయుడికి రంపచోడవరం పీఎంఆర్సీ ఏటీవోగా అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఇక్కడ వేరే ఉపాధ్యాయుడికి తాత్కాలిక బాధ్యతలు అప్పగించారు. దీనిపై మారేడుమిల్లి మండల విద్యాశాఖ అధికారి ముత్యాలరావు వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. పది పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించడానికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

ఈ-చలానా చెల్లించాలి

కొయ్యూరు, న్యూస్‌టుడే: ఈనెల 13న లోక్ అదాలత్ ఉన్న నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న ఈ- చలానాలను సత్వరమే చెల్లించాలని కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు పేర్కొన్నారు. 2024, 2025 సంవత్సరాలకు సంబంధించి ఈ-చలానాలు చాలావరకు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీనిపై సీఐతోపాటు ఎస్సై కిశోర్‌వర్మ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

కల్వర్టుల వద్ద కష్టం

పెదబయలు నుంచి పాడేరు వెళ్లే మార్గంలో పలుచోట్ల కల్వర్టులు దీనావస్థలో ఉన్నాయి. కొన్నిచోట్ల కనీసం రక్షణ గోడలు లేవు. మలుపులు, ప్రమాదకర ప్రదేశాల్లో ఈ పరిస్థితి ఉన్నా కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయకపోవడం గమనార్హం. ముసిడిపుట్టు, అరడకోట, చుట్టుమెట్టకు సమీపంలో కల్వర్టుల వద్ద పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. గలగండ వద్ద రక్షణ గోడ సగానికిపైగా కూలిపోయింది. ఇక్కడ పలుమార్లు ప్రమాదాలు జరిగినా అధికారుల్లో చలనం లేకపోవడం గమనార్హం. కొద్దినెలలుగా ఇదే పరిస్థితి ఉన్నా.. ఆర్‌అండ్‌బీ అధికారులు కనీసం పట్టించుకోవడంలేదు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

– పెదబయలు, న్యూస్‌టుడే

గలగండ సమీప కల్వర్టుపై శిథిలమైన రక్షణ గోడలు

బావిలో చెట్టు

వనబసింగి పంచాయతీ టొంగికోట గ్రామంలో బావిలో చెట్టు పెరిగింది. బావి లోపల గోడపై మొలకెత్తిన మొక్కను తుంచకుండా గ్రామస్థులు సంరక్షించడంతో అది ఎత్తుగా పెరిగింది. బావి పరిసరాల్లో నీడను ఇస్తోంది. చెట్ల ఆకులు రాలి నీటిలో పడుతుండటంతో ఆ నీటిని గ్రామస్థులు గృహనిర్మాణాలు, సాగు భూములకు వినియోగిస్తున్నారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

టొంగికోటలో బావిలో పెరిగిన చెట్టు

ఇష్టానుసార పార్కింగ్‌తో ఇక్కట్లు

అరకులోయ ప్రధాన రహదారిలోని సినిమాహాల్ సమీపంలో మద్యం దుకాణం వద్ద సగం రోడ్డును ఆక్రమిస్తూ వాహనాలు నిలిపి వేస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మార్గంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

– అరకులోయ, న్యూస్‌టుడే

చురుగ్గా జాతీయ రహదారి నిర్మాణం

ఆంధ్రాకశ్మీర్ లంబసింగి నుంచి తాజంగి మీదుగా 516-ఈ జాతీయ రహదారి నిర్మాణ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. రాజమహేంద్రవరం నుంచి అల్లూరి జిల్లాను కలుపుతూ విజయనగరం వరకూ జాతీయ రహదారి నిర్మాణం జరుగుతోంది. ఇప్పటికే కొయ్యూరు మండలం కాకరపాడు నుంచి గూడెంకొత్తవీధి, చింతపల్లి మండలాల మీదుగా లంబసింగి వరకూ వంద కిలోమీటర్ల రహదారి విస్తరణ పూర్తయ్యింది. కొన్ని చోట్ల వంతెనల పనులు జరుగుతున్నాయి. మరో రీచ్‌గా లంబసింగి నుంచి తాజంగి, జి.మాడుగుల మీదుగా పాడేరు వరకూ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. కొద్దిరోజులపాటు ఈ పనులు మందకొడిగా సాగినప్పటికీ ప్రస్తుతం మళ్లీ జోరందుకున్నాయి. లంబసింగి నుంచి తాజంగి మీదుగా ఈ రహదారి నిర్మాణం పూర్తయితే పాడేరు వెళ్లే దూరం తగ్గుతుంది. పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉంటుంది.

– చింతపల్లి, న్యూస్‌టుడే

లంబసింగి- తాజంగి మధ్య విస్తరణ పనులు

అవీ ఇవీ

■ రహదారులకు నిధుల మంజూరుకు వినతి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: మండలంలో రహదారులు అధ్వానంగా ఉన్నాయని, పక్కా రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని తెదేపా సీనియర్ నాయకులు గబ్బాడ తాతారావు బుధవారం కలెక్టర్ దినేష్‌కుమార్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. అమీనాబాద, వాతంగి నుంచి కొత్తవారివీధి వరకు, మద్దిబందల కూడలి నుంచి మద్దిబందల గ్రామం మీదుగా చికిలింత కాలనీ వరకు, మద్దిబందల నుంచి లోతాటవీధి వరకు, చికిలింత నుంచి పెదరోలంపొడు మీదుగా వాతంగి వరకు తారురోడ్లను నిర్మించాలని కోరారు. రోడ్లు లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

■ ఉపాధ్యాయుడి మృతికి సంతాపం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చిన్నగెడ్డ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు పల్లి వెంకటరమణయ్య (56) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. కొయ్యూరు మండలం చిట్టెంపాడు పంచాయతీ రామన్నపాలెంకు చెందిన వెంకటరమణయ్య గత కొంతకాలంగా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఎంఈవో ప్రసాద్, ఉపాధ్యాయులు సంతాపం తెలియజేశారు.

■ ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: సమాజంలో శాంతియుత మార్గాన్ని ప్రభోదించేదే క్రైస్తవమని, ప్రతిఒక్కరూ ఇతరుల పట్ల ప్రేమ, దయ కలిగి ఉండాలని రెవ. జాషువా జార్జ్ అన్నారు. మండల పాస్టర్ల ఫెలోషిప్, మడికి గాస్పెల్ మ్యూజిక్ బృందం ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. స్థానిక మాసిదోనియా ప్రార్థనా మందిరం ఆవరణలో నిర్వహించిన ఈ వేడుకలకు మండల పాస్టర్ల ఫెలోషిప్ అధ్యక్షుడు రెవ. శామ్యూల్ అధ్యక్షత వహించారు. మండలంలోని పలు క్రైస్తవ సంఘాల పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్న ఈ వేడుకల్లో ప్రత్యేకంగా ఆలపించిన గీతాలు, సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. గోకవరంలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఎండీ నామా శ్రీనివాసరావు, వరప్రసాద్, సీఈవో కందుల బాబ్జీ పాల్గొని, మండలంలోని పాస్టర్లకు నూతన వస్త్రాలు బహూకరించి సత్కరించారు. మారేడుమిల్లి సర్పంచి కొండా జాకబ్, మండల ఫెలోషిప్ ప్రతినిధులు ఇన్నా ఆనంద్, పాల్‌బుజ్జిబాబు, బిషప్ శ్రీకాంత్, సీహెచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

■ సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

జి.మాడుగుల, న్యూస్‌టుడే: సొలభం పంచాయతీ వంజంగిపాడులో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులకు సర్పంచి హనుమంతరావు, కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. ఇంజినీరింగ్ అధికారి మాణిక్యం, మాజీ ఎంపీపీ గంగరాజు, పెసా కమిటీ ఉపాధ్యక్షుడు రామకృష్ణ, కూటమి నాయకులు రామరాజు, బాలకృష్ణ, అబ్బాయిదొర తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న సర్పంచి తదితరులు

■ తపాలా బీమాపై అవగాహన కార్యక్రమాలు

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు ప్రాంత ప్రజలందరికీ తపాలా జీవిత బీమాపై ఈనెల 18, 19, 20 తేదీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పాడేరు సబ్ డివిజన్ ఐ.పి. వై.దిలీప్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు ఉప తపాలా శాఖ కేంద్రాల పరిధిలో 76 బ్రాంచిల్లో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు.

బాల్యవివాహాలు భవిష్యత్తుకు అవరోధం

ముంచంగిపుట్టులో అవగాహన ర్యాలీలో విద్యార్థులు, అధికారులు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: బాల్యవివాహాలు భవిష్యత్తుకు అవరోధమని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి విమలకుమారి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాల్యవివాహాలతో కలిగే అనర్థాలపై అధ్యాపకులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్యవివాహాల నియంత్రణకు యువతీయువకులు సహకరించాలని కోరారు. మాదకద్రవ్యాల వినియోగం, ఆత్మ రక్షణలో కలిగే అనర్థాలను వివరించారు. బాల్యవివాహాల నిర్మూలనకు వంద రోజుల ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని సమన్వయకర్త సురేష్ చెప్పారు. మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమశాఖ పాడేరు డీసీపీయూ యూనిట్ అధికారులు, వెలుగు ఏపీఎం కళావతి, పోలీసులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాజేశ్వరి, కళాశాల ప్రిన్సిపల్ కేకేదొర తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను నిర్మూలించే బాధ్యత అందరిపై ఉందని తహసీల్దారు బాలాజీ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, వర్కర్లతో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దారు బాలాజీ మాట్లాడుతూ గ్రామాల్లో బాల్యవివాహాల నిర్మూలనకు అంగన్‌వాడీ కేంద్రాలే కీలకమన్నారు. ఎంపీడీవో ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి బాలిక చదువుపై దృష్టిపెట్టి వివిధ చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సై వెంకటరావు మాట్లాడుతూ బాల్య వివాహాలు ఎక్కడైనా జరిపించినా, పాల్గొన్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సీడీపీవో ఉమా పాల్గొన్నారు.

రంపచోడవరంలో మాట్లాడుతున్న తహసీల్దారు బాలాజీ

సాంకేతికతతో అభివృద్ధి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: డిజిటల్ ఎడ్యుకేషన్‌పై విద్యార్థులు పట్టు సాధించాలని ప్రిన్సిపల్ విజయభారతి అన్నారు. చింతపల్లి డిగ్రీ కళాశాలలో పీఎం ఉషా స్కీంలో భాగంగా నిర్వహిస్తున్న డిజిటల్ ఎడ్యుకేషన్ సెమినార్ బుధవారం ప్రారంభమైంది. సాంకేతికతను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం (వరంగల్) విశ్రాంత ప్రొఫెసర్ శర్మ, వీఎస్ వేలూరి, నందికొట్కూరు కాలేజీ అధ్యాపకుడు పరమశివుడు, సుధీర, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసపాత్రుడు, పీఎం ఉషా కోఆర్డినేటర్ రమణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సెమినార్‌లో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ విజయభారతి

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్.. చిత్రంలో ఐటీడీఏ పీవో

విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహిద్దాం

పాడేరు, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులను చిన్నచూపు చూడరాదని, వారిని ప్రోత్సహిద్దామని కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక కాఫీ హౌస్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. స్వయం ఉపాధి పథకాలు, రాయితీతో రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ మాట్లాడుతూ.. దివ్యాంగులు హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు కలెక్టర్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. సహాయ కలెక్టర్ సాహిత్, జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ డైరెక్టర్ కె.కవిత, ఐసీడీఎస్ పీడీ ఝాన్సీ రామ్ పడాల్ పాల్గొన్నారు.

వన్‌ధన్ వికాస్ కేంద్రాలకు నిధులు

చింతపల్లి, న్యూస్‌టుడే: వన్‌ధన్ వికాస్ కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడు వంతల దేవదాసు అన్నారు. లంబసింగి పంచాయతీ జల్లూరి మెట్ట గ్రామంలో వీడీవీకేను బుధవారం పరిశీలించారు. జిల్లాలో 70 వరకూ వన్‌ధన్ వికాస కేంద్రాలకు కేంద్రం పుష్కలంగా నిధులను మంజూరు చేస్తున్నా.. వాటిని వినియోగంలోకి తీసుకురావడంలో యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. వెలుగు ఏపీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

జల్లూరి మెట్టలో కేంద్రాన్ని పరిశీలిస్తున్న దేవదాసు తదితరులు

రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి తదితరులు

కొయ్యూరు, న్యూస్‌టుడే: నీటిని ఒడిసిపట్టి సద్వినియోగం చేసుకొంటే మంచి పంటలు పండించుకోవచ్చని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గిడ్డి ఈశ్వరి అన్నారు. కొయ్యూరులో వాటర్‌షెడ్ మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఫారంపాండ్ వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో వాటర్‌షెడ్ పథకాన్ని అమలు చేయడానికి రూ.వంద కోట్లతో ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. రైతు శ్రేయస్సే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. జీడిపిక్కలకు గిట్టుబాటు ధర కల్పించాలని కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదించామన్నారు. ఉపాధి పథక ఏపీడీ లాలం సీతయ్య, ఎంపీడీవో ప్రసాదరావు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీరామ్మూర్తి, వాటర్‌షెడ్ పథక పీవో శంకర్, పీఏసీఎస్ ఛైర్మన్ సాంబశివరావు, డైరెక్టర్లు ఆర్.చంద్రరావు, సత్తిబాబు, తెదేపా మండల అధ్యక్షుడు కె.చంద్రరావు, ప్రధాన కార్యదర్శి దొరబాబు, సర్పంచులు బాలరాజు, సింహాచలం, త్రినాథమూర్తి పడాల్ పాల్గొన్నారు.

కొయ్యూరు, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని ఈశ్వరి పిలుపునిచ్చారు. మండలంలోని కూటమి నేతలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. మండలంలోని నేతలంతా ఒక్కతాటిపైకి రావాలన్నారు. ప్రస్తుతం ఎక్కడా వర్గ భేదాల్లేవన్నారు. ఏ సమస్య ఉన్నా నేరుగా చెప్పాలన్నారు. ఈ ప్రాంతంలో కొన్నిచోట్ల కూటమి నేతలను అధికారులు విస్మరిస్తున్నారని తెదేపా బీసీ విభాగం రాష్ట్ర నాయకులు గోవిందరావు ఆరోపించారు. తెదేపా మండల అధ్యక్షుడు చంద్రరావు, ప్రధాన కార్యదర్శి దొరబాబు, పీఏసీఎస్ ఛైర్మన్ సాంబశివరావు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీరామ్మూర్తి, బి.సత్యవతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ విభజనపై గ్రామసభ

వై.రామవరం, న్యూస్‌టుడే: వై.రామవరం మండలంలోని 17 పంచాయతీలను రెండు భాగాలుగా విభజించి దిగువ భాగం వై.రామవరం, ఎగువ భాగాన్ని గుర్తేడు మండలంగా విభజిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీనిలోభాగంగా బుధవారం బొడ్డగండి పంచాయతీ విభజనపై గ్రామసభ నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి దయానంద్ సమక్షంలో నిర్వహించిన ఈ గ్రామసభలో గుర్తేడు మండలంలో బొడ్డగండి పంచాయతీని కలిపే విషయమై చర్చించారు. గ్రామసభలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు వారి అభిప్రాయాలు తెలియజేశారు. గ్రామసభలో చర్చించిన విషయాలను ఉన్నతాధికారులకు విన్నవిస్తామని ఎంపీడీఓ బాపన్నదొర తెలిపారు. ఎంపీటీసీ సభ్యుడు వెంకటరమణ, సర్పంచి సంధ్యారాణి, డిప్యూటీ ఎంపీడీవో రాజు, ప్రజలు పాల్గొన్నారు.

డొంకరాయి గ్రామసభలో మాట్లాడుతున్న వెంకటరమణ

పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

రంపచోడవరం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని, దీనిలో భాగంగానే 'పాఠశాల సామాజిక తనిఖీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక పీఎమ్మార్సీ సమావేశ మందిరంలో బుధవారం 'పాఠశాల సామాజిక తనిఖీ' కార్యక్రమంపై సీఎంఆర్టీలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని సక్రమంగా అమలు చేయాలన్నారు. సీఎంవో బి.మంగిరెడ్డి, జీసీడీవో దూడ శాంతిమతి, బొండ్ల వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు

లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి కోర్టు ఆవరణలో డిసెంబరు 13న జరిగే మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ కోర్టు న్యాయమూర్తి డి.శ్రీభరణి బుధవారం తెలిపారు. కోర్టు చుట్టూ వాయిదాలకు తిరిగే అవసరం లేకుండా కేసులు రాజీ చేసుకోవచ్చన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూములను ఆక్రమించే ప్రయత్నం చేసినా, వారికి సహకరించినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ అన్నాజీరావు హెచ్చరించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. జీకే వీధిలో సర్వే నంబర్ 87లో ఉన్న ప్రభుత్వ భూమిలో కొందరు నిర్మాణాలు చేపట్టేందుకు గోతులు తవ్వినట్లు సమాచారం వచ్చిందన్నారు. దీనిని పరిశీలించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వీఆర్‌ఓలు లింగాలు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

15, 16 తేదీల్లో విచారణ

రంపచోడవరం, న్యూస్‌టుడే: గతనెల 18న పాములేరు పంచాయతీ కొండవాడ గ్రామసమీపంలో పోలీసులు, మావోయిస్టుల కాల్పుల ఘటనకు సంబంధించి విచారణను నిర్వహిస్తున్నట్టు సబ్‌కలెక్టర్ శుభం నొఖ్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15న మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక సబ్‌కలెక్టర్, సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ కార్యాలయంలో విచారణ జరగనుంది. అలాగే గత నెల 19న మారేడుమిల్లి మండలం జి.ఎం.వలస అటవీప్రాంతంలో జరిగిన కాల్పులకు సంబంధించి ఈ నెల 16న మధ్యాహ్నం 12 గంటలకు విచారణ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ విచారణకు మృతి చెందిన మావోయిస్టుల కుటుంబ సభ్యులు, పోలీసు అధికారులు, పంచనామాదారులు, పంచనామాలో పాల్గొన్న వైద్యులు హాజరుకావాలని సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ ఆదేశించారు.

కాశీపట్నం వంకాయలకు గిరాకీ

కాశీపట్నంలో బుధవారం జరిగిన సంతలో వంకాయలకు గిరాకీ నెలకొంది. వర్షాల కారణంగా వంగ తోటలు పోవడంతో అధిక ధర పలుకుతున్నాయి. కేజీ రూ.80 నుంచి రూ.100 వరకు పలికింది. ఎరువులు వేయకుండా పండించిన వంకాయలను కొనుగోలు చేసేందుకు మైదాన ప్రాంతాల నుంచి వ్యాపారులు తరలివచ్చారు.

– అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే

సంతకు వచ్చిన వంకాయలు →

ఆహార భద్రతపై అవగాహన

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: ఆహార భద్రతపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రింతాడ సర్పంచి బి.లక్ష్మి పేర్కొన్నారు. అసరాడలో పంటల సాగుపై బుధవారం అవగాహన కల్పించారు. ఎరువులు పంపిణీ చేశారు. రైతులు ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి గిరిబాబు, వ్యవసాయ సహాయకురాలు సౌందర్య, డైరెక్టర్ శరభన్నదొర, కూటమి నాయకులు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై ఎరువులు పంపిణీ చేస్తున్న సర్పంచి తదితరులు

పరిశుభ్రత.. ప్రతిఒక్కరి బాధ్యత

సీలేరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో పరిశుభ్రతను ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శంకర్‌రావు అన్నారు. దుప్పిలవాడ పంచాయతీ బూసుకొండలో ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం ముగింపు సందర్భంగా బుధవారం ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్‌తో అనర్థాలు వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

బూసుకొండలో ర్యాలీ

తెదేపా బలోపేతమే ధ్యేయం

జి.మాడుగుల, న్యూస్‌టుడే: బూత్‌స్థాయిలో తెదేపాను బలోపేతం చేయాలని ఏఎంసీ ఛైర్‌పర్సన్ లక్ష్మి పేర్కొన్నారు. జి.మాడుగుల మండలం వంతాల, కుంబిడిసింగి, జి.మాడుగుల పంచాయతీలోని పలు బూత్‌లను బుధవారం పరిశీలించారు. పార్టీ బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. తెదేపా నాయకులు చిట్టిబాబు, కొండలరావు, నారాయణరాజు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జి.మాడుగులలో మాట్లాడుతున్న ఏఎంసీ ఛైర్‌పర్సన్ లక్ష్మి, నేతలు

అనుమానాస్పద వ్యక్తులపై సమాచారమివ్వండి

సీలేరు, న్యూస్‌టుడే: అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారమివ్వాలని సీలేరు ఎస్సై యాసీన్ పేర్కొన్నారు. స్థానిక ఐటీఐ కూడలి వద్ద సీఆర్పీఎఫ్ బలగాలతో బుధవారం వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాల రికార్డులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయకపోతే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించాలని, రహదారి నిబంధనలు పాటించాలని సూచించారు. అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని పేర్కొన్నారు. నిషేధిత వస్తువుల రవాణా నేరమని చెప్పారు.

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలతో బాధిత కుటుంబాలు కకావికలమవుతున్నాయని ఎస్సై సురేష్ పేర్కొన్నారు. రింతాడ జాతీయ రహదారి కూడలిలో బుధవారం వాహన తనిఖీలు నిర్వహించి.. లైసెన్స్, ఇన్సూరెన్స్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపేవారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు.

రింతాడలో వాహనచోదకులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై సురేష్

(c) eenadu

ఈనాడు
అమరావతి
గుంటూరు
గురువారం డిసెంబరు 11, 2025

‘ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన’ నేడు

గుంటూరులోని శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహణ

ఈనాడు, అమరావతి: విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ‘ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన’ నిర్వహిస్తోంది. గుంటూరు లక్ష్మీపురంలోని శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం ఉదయం 9.30 గంటలకు ఈ మెగా సైన్స్ ఫెయిర్ ప్రారంభమవుతుంది. గుంటూరు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ముఖ్యఅతిథిగా హాజరై ఉదయం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. జేసీ సర్వేశ్వర్ ట్రోఫీ చేయనున్నారు సాయంత్రం విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ ప్రాజెక్టులతో పాల్గొంటున్నారు. సుమారు 100 ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారు. విద్యార్థులు వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహించడం ‘ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన’ ముఖ్య ఉద్దేశం.

ట్రాఫిక్ జాంజాటం

గుంటూరు నగరంలో తూర్పు పశ్చిమ ప్రాంతాల రాకపోకలకు ప్రధానమైన శంకరవిలాస్ వంతెన పనుల కారణంగా ట్రాఫిక్ అంతా కంకరగుంట అండర్‌పాస్ వైపు మళ్లించారు. అసలే ఇరుకైన అండర్‌పాస్ వద్ద రద్దీ సమయాల్లో ట్రాఫిక్‌జాంతో గంటల తరబడి వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. ట్రాఫిక్ సిబ్బంది లేక ఈ పరిస్థితి ఎదురవుతోందని ప్రయాణికులు వాపోతున్నారు. - **ఈనాడు, అమరావతి**

ఇది మహిళల గ్రంథాలయం

గ్రంథాలయంలోని అరల్లో అందుబాటులో ఉంచిన పుస్తకాలు

అవును మీరు చూస్తున్నది నిజమే... ఆడపిల్లల చదువు ఎందుకన్న రోజుల్లోనే మహిళల కోసం ప్రత్యేక గ్రంథాలయాన్ని స్థాపించి ఆదర్శంగా నిలిచారు కళలకాణాచి తెనాలి గ్రంథాలయ శాఖ అధికారులు. దీన్ని 1972లో కొత్తపేట మహిళా మండలి భవనంలో ప్రారంభించారు. పుస్తకాల మీద ఆసక్తి ఉన్న వారు ఇక్కడికి వచ్చి చదువుకుంటారు. కొందరు ఇంటికి కూడా తీసుకెళ్లి అభ్యాసం చేస్తారు. దీని ఇంకొక ప్రత్యేకత ఏమిటంటే... ఇటీవల రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు ఈ భవనం కేంద్రంగా మెప్మా విభాగ ఉద్యోగులు ఎస్‌హెచ్‌జీ సభ్యులకు సేవలందిస్తున్నారు. నిత్యం వందలాది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ నేర్పిస్తూ ఉపాధిగా నిలుస్తున్నారు. గ్రంథాలయానికి ఇవి అదనపు హంగులు. కొత్తపేటకు చెందిన 66 ఏళ్ల గోలి నాగేశ్వరమ్మ క్రమం తప్పకుండా గ్రంథాలయానికి వచ్చి ఆసక్తి ఉన్న పుస్తకాలు వెతికి తీసుకుని చదువుకుంటారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని గ్రంథాలయ అధికారిణి కడియాల సుజాత కోరుతున్నారు. పురుషులు సైతం దీన్ని ఉపయోగించుకోవచ్చు. దీనితోపాటు జిల్లా కేంద్రంలోని బృందావనం గార్డెన్స్, తాడికొండలో మహిళా గ్రంథాలయాలు నడుస్తున్నాయి.

- న్యూస్‌టుడే, తెనాలి (కొత్తపేట)

తిరగని మీటర్.. ఆగని మోటార్!

గుంటూరు నగరపాలికలో నీటి లెక్కల్లో మాయ

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, గుంటూరు (నగరపాలక సంస్థ)

మీటర్లు తిరగడం లేదు.. మోటార్లు ఆగడం లేదు.. గుంటూరు నగరపాలక సంస్థలో నీటి సరఫరా మాటున లెక్కల్లో భారీ మాయాజాలం జరుగుతోంది. ఉన్న భవనాలకు పెట్టిన మీటర్లకు పొంతన లేకపోవడం సమస్యను జటిలం చేస్తోంది. చివరకు ఆ పెట్టినవీ పనిచేయకపోవడం, రీడర్లు చెప్పిందే వేదంగా మారడంతో జీఎంసీ ఆదాయానికి భారీగా గండి పడుతోంది.

‘రీడర్లా’ మజాకా..

ఉన్న 3,672 నీటి మీటర్లలోనూ సగానికి పైగా పనిచేయడం లేదన్నది బహిరంగరహస్యం. వీటిని మరమ్మతులు చేయడానికీ సిబ్బంది మీనమేషాలు లెక్కిస్తున్నారు. కేవలం నోటిమాటతో కాకిలెక్కలు చెప్పి యాజమాన్యాలకు లబ్ధి చేకూర్చి జీఎంసీ ఆదాయానికి మాత్రం గండికొడుతున్నారు.

పదో వంతూ తిరిగి రావట్లే..

గుంటూరు నగరపాలక సంస్థలో 57 డివిజన్లు ఉన్నాయి. మొత్తం 10లక్షల మంది జనాభా నివసిస్తున్న జీఎంసీలో గృహ, వాణిజ్య, పారిశ్రామిక, సంస్థాగత, ఇతర అవసరాల కోసం రోజుకు 211 ఎంఎల్‌డీ రావాటర్ అవసరం ఉంది. శుద్ధి జలమైతే 169 ఎంఎల్‌డీ కావాలి. ప్రస్తుతం 157.20 ఎంఎల్‌డీ సామర్థ్యం మాత్రమే జీఎంసీ కలిగి ఉండగా.. 142 ఎంఎల్‌డీ మేర సరఫరా అవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. నీటి సేకరణ, శుద్ధి, సరఫరా.. ఇలా అన్ని వ్యవస్థలతో కలిపితే ఏటా రూ.కోట్లలో ఖర్చు చేస్తుండడం గమనార్హం. ఇందులో పదో వంతు కూడా తిరిగి నీటి పన్ను కింద కార్పొరేషన్ వసూలు చేయలేకపోతోంది.

లెక్కలే చెబుతున్నాయ్..

జీఎంసీలో మొత్తం 2,15,298 అసెస్మెంట్లు ఉండగా ఇందులో గృహ వినియోగ కనెక్షన్లు 1,07,893 మాత్రమే. ఇందులోనూ 1,04,221 కనెక్షన్లకు మీటర్లు లేవు. నగరంలో అపార్ట్‌మెంట్లే 5వేలకు పైగా ఉండగా, ఇతర వాణిజ్య సముదాయాలు, ఆస్పత్రులు, విద్యాలయాలు.. రెట్టింపు ఉంటాయన్నది బహిరంగ రహస్యం. వీటికి రెసిడెన్షియల్ తరహాలో నామమాత్రపు ధరకు నీటిని సరఫరా చేస్తుండడం గమనార్హం.

ప్రక్షాళన చేస్తేనే..

ఏ భవనమైనా వెయ్యి లీటర్ల వరకు నామమాత్రపు రుసుమే ఉంటుంది. వాణిజ్య, వ్యాపార సంస్థలకూ ఇదే రీతిన ఉండడంతో జీఎంసీకి నష్టం తప్పడం లేదు. ప్రభుత్వ సంస్థల నుంచీ భారీగా బకాయిలు ఉండటం తెలిసిందే. ఈ స్థితిలో మీటర్లూ మొక్కుబడిగా మారడంతో కార్పొరేషన్ నష్టపోవాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు ప్రక్షాళనపై దృష్టి పెట్టాలి.

ఇదే స్ఫూర్తితో నిలవండి

ఉప్పుటూరి చినరాములు సేవా ట్రస్ట్‌కు సీఎం ప్రశంసలు



పుల్లడిగుంట (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: పుల్లడిగుంటలో మాజీ జడ్పీటీసీ సభ్యురాలు ఉప్పుటూరి సీతామహాలక్ష్మి జ్ఞాపకార్థం అన్న క్యాంటీన్ స్థాపించి పేదలకు అన్నదానం చేస్తున్న ఉప్పుటూరి చినరాములు సేవా ట్రస్ట్ ఛైర్మన్ చినరాములును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అభినందించారు. బుధవారం తన కార్యాలయానికి పిలిపించుకుని సేవా కార్యక్రమాలపై ఆరా తీశారు. తన కుమారుడు, ఎన్నారై రామ్‌చౌదరి ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని దాత వివరించారు. అదే స్ఫూర్తితో పేదలకు అండగా నిలవాలని సీఎం ఆయనకు సూచించారు.

వృథాగా నీరు.. చూస్తేగా వారు..

గుంటూరు నగరం ఇన్నర్ రింగు రోడ్డు ఎన్టీఆర్ కూడలిలోని తాగునీటి పైప్‌లైన్‌కు రంధ్రాలు పడి రెండు రోజులుగా నీరంతా వృథా అవుతోంది. నగరపాలక సంస్థ సిబ్బంది పైపులైను సరిచేసి వృథాను అరికట్టాల్సి ఉంది.

- **ఈనాడు, అమరావతి**

పల్లెలకు.. రవాణా వెలుగులు!

గుంటూరు రీజియన్‌లో 40కొత్త బస్సులకు ప్రతిపాదన

ఈనాడు, అమరావతి

ప్రజావసరాలకు అనుగుణంగా అధికారులు ‘పల్లె వెలుగు’లకు ప్రయత్నిస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆర్టీసీ బస్సు సర్వీసులను పెంచడంపై దృష్టి పెట్టారు. ప్రస్తుతం ఉన్న వాటికి అదనంగా మరో 40 కావాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదించారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే మార్చికల్లా మంజూరయ్యే అవకాశం ఉంటుందని అంచనా. అవి వస్తే గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో సేవలు మెరుగుపడనున్నాయి.

గుంటూరు ఆర్టీసీ రీజియన్ పరిధిలో మొత్తం 5 డిపోలు ఉన్నాయి. ఇక్కడి నుంచి నిత్యం 1.20 లక్షల మంది ప్రయాణికులు, సరాసరి 1.45 లక్షల

కిలోమీటర్ల మేర ప్రయాణిస్తుంటారు. బాపట్ల జిల్లాలో 4 డిపోల పరిధిలో 75 వేల మంది రాకపోకలు సాగిస్తుంటారు. గుంటూరు నుంచి తెనాలి, పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల, బాపట్ల జిల్లాలోని పర్చూరు మార్గాల్లో వెళ్లే ప్రయాణికుల సంఖ్య అధికం. ఇక్కడ బస్ పాస్ మీద ప్రయాణించే విద్యార్థులు ఎక్కువగా ఉన్న క్రమంలో అదనపు సర్వీసుల అవసరం ఉంటోంది. ఆ మేరకు ఏర్పాటు చేయడానికి ప్రస్తుతం సరిపడా బస్సులు లేవు.

ఇదీ పరిస్థితి..

ప్రస్తుతం గుంటూరు రీజియన్‌లో మొత్తం 394 బస్సులు ఉన్నాయి. ఇందులో 299 ఆర్టీసీ బస్సులు కాగా.. 95 అద్దెవి. వీటిలో 231 పల్లెవెలుగు సర్వీసులు, 53 ఎక్స్‌ప్రెస్‌లు కాగా మిగతా వాటిలో అల్ట్రా పల్లెవెలుగు, సూపర్ లగ్జరీ తదితరాలున్నాయి. అయితే పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఉమ్మడి జిల్లాలో ఎక్కువగా వినియోగిస్తుంటారు. వీటి పరంగానే ప్రస్తుతం అవసరం అధికం.

అంచనాలు అప్పుడే..

ఈ ఏడాది ఆగస్టు 15న ప్రభుత్వం స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించింది. అప్పుడే మహిళా ప్రయాణికుల రద్దీ, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మరో 40 బస్సులు కావాలని అధికారులు ప్రతిపాదించారు. ఇందులో ఎక్కువగా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులే ఉన్నాయి. మంగళగిరి, గుంటూరు-2 డిపోలకూ మరో 150 ఎలక్ట్రిక్ బస్సులు కావాలని ప్రతిపాదించారు. దీనిపై గుంటూరు ఆర్ఎం సామ్రాజ్యం మాట్లాడుతూ రీజియన్ పరిధిలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని, కొత్త బస్సులు వచ్చాక మరింత మెరుగ్గా సేవలు అందిస్తామని చెప్పారు. గుంటూరు డిపోలో దాత సాయంతో గంటకు 2వేల లీటర్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

అలనాటి భవనం.. నేటికీ రాజసం

ఈ పురాతన భవనం 1912లో నిర్మించారు. 113 ఏళ్లు అయినా చెక్కు చెదరకుండా నేటికీ రాజసం ఉట్టిపడుతూ గుంటూరు జిల్లా కలెక్టరేట్‌గా ప్రజలకు సేవలందిస్తోంది. పూర్తిగా రాతితో నిర్మించిన ఈ భవనాన్ని కాపాడుకునేందుకు గతంలో పనిచేసిన కలెక్టర్ కోన శశిధర్ ఆధ్వర్యంలో గోడలు, పైకప్పును ప్రత్యేకంగా శాండ్ ప్లాస్టింగ్ టెక్నాలజీతో ఆధునికీకరించారు. ఆ తర్వాత వచ్చిన కలెక్టర్లు ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా లిఫ్ట్, ఇతర హంగులు కల్పించి చారిత్రక భవనం రూపురేఖలు చెదరిపోకుండా కాపాడుతూ వచ్చారు.

- ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, కలెక్టరేట్

భళాకృతులు...

పనికిరాని వస్తువులు, రోజు వారీగా వచ్చే వివిధ వ్యర్థాలతో చక్కని కళాకృతులు తయారు చేసి సృజన చాటారు ఆ విద్యార్థులు. విజయవాడ పీబీ సిద్ధార్థ కళాశాలలో జరుగుతున్న అమరావతి బాలోత్సవంలో భాగంగా బుధవారం నిర్వహించిన ‘బెస్ట్ ఫ్రం వేస్ట్’ ప్రదర్శనలో రెండు వందల వరకు ప్రదర్శించి భళా అనిపించారు.

– విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

ప్లాస్టిక్ వ్యర్థాలతో పెట్రోలు

ప్లాస్టిక్ వ్యర్థాలతో పెట్రోలు ఉత్పత్తి చేయొచ్చని కె.సృజన్(8వ తరగతి) పేర్కొన్నాడు. పైరాలిసిస్ విధానం ద్వారా ఒక రాగి పాత్ర, దానికి ఒక పాత ట్యూబ్ ఏర్పాటు చేశాడు. రాగి పాత్రలో వేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు కరిగేలా స్టౌవ్ ఏర్పాటు చేశాడు. దీని పక్కనే ఉన్న కండెన్సర్ ద్రవరూపంలోకి మారుస్తుంది. తర్వాత ఇది పెట్రోలు, డీజిల్‌గా మారుతుంది. కొంత గ్యాస్ కూడా ఉత్పత్తి అవుతుందని సృజన్ వివరించారు.

మొక్క పెరగడానికి రక్షణగా..

8వ తరగతి చదువుతున్న లాస్య.. ఒక పాత టైరు చుట్టూ మట్టి పోసి అందులో మొక్క నాటింది. పాత పైపును ఏర్పాటు చేసి దానికి సీసా పెట్టింది. సీసాలో నీరు పోయగానే మొక్కకు వెళ్లేలా పైపు ఏర్పాటు చేసింది. మరోవైపు దెబ్బతిన్న రెండు కుండీలను మనిషి ఆకారంలా తయారు చేసి దీనికి ఓ టోపీ పెట్టింది. ఇలా పనికి రాని సామగ్రితో మొక్కకు రక్షణ ఏర్పాటు చేయవచ్చని తెలిపింది.

ఇనుప తీగలతో విద్యుత్తు సరఫరా

9వ తరగతి చదువుతున్న జి.ఫణింద్ర.. వృథాగా పడి ఉన్న ఇనుప తీగలతో ఒక పెట్టెలా తయారు చేసి వ్యర్థాలు వేశాడు. దీని పక్కన సౌర పలకలు ఏర్పాటు చేశాడు. దీని ద్వారా వచ్చిన విద్యుత్తుతో వ్యర్థాలను దహనం చేసేందుకు యంత్రం ఏర్పాటు చేశాడు. కాల్చినప్పుడు వచ్చే విద్యుత్తు, సౌర పలకల ద్వారా వచ్చే విద్యుత్తు నిల్వ ఉంచేందుకు బ్యాటరీ ఏర్పాటు చేశాడు. రహదారుల పక్కన పారిశుద్ధ్య సిబ్బంది వ్యర్థాలను దహనం చేయడం కంటే ఇలా చేస్తే రెండు రూపాల్లో విద్యుత్తు ఉత్పత్తి చేయొచ్చని వివరించాడు.

కళలకు జీవం: విజయవాడ పీబీ సిద్ధార్థ కళాశాలలో బుధవారం బాలోత్సవ్‌లో ఆకృతులను తీర్చిదిద్దుతున్న బాలికలు

పవర్ లిఫ్టింగ్‌లో సత్తా

చంద్రిక

తాడేపల్లి, న్యూస్‌టుడే: టర్కీలో ఈనెల 2నుంచి 10వరకు జరిగిన ఏషియన్ సీనియర్ ఎక్యూప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఏపీ తరఫున పాల్గొన్న మంగళగిరికి చెందిన అంతర్జాతీయ క్రీడాకారిణి బొలినేని చంద్రిక ప్లస్ 84 కేజీల విభాగంలో ఓవరాల్ కాంస్య పతకం సాధించినట్లు ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయ భాస్కర్‌రావు, షేక్ సంధాని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. స్క్వాడ్ విభాగంలో వెండి, బెంచ్‌ప్రెస్, డెడ్‌లిఫ్ట్ విభాగాల్లో కాంస్య పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు.

దీక్షబూని.. తరలగా!

విద్యుద్దీప కాంతుల్లో ఇంద్రకీలాద్రి

సిద్ధమైన హోమగుండం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

దుర్గమ్మ సన్నిధిలో నేటి నుంచి ఈ నెల 15 వరకు నిర్వహించనున్న భవానీ దీక్షల విరమణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం ఉదయం 6 గంటలకు ప్రధాన ఆలయం నుంచి కలశ జ్యోతులను తెస్తారు. నిర్ణయించిన ముహూర్తానికి కనకదుర్గానగర్‌లో హోమగుండాల్లో అగ్ని ప్రతిష్ఠాపనతో విరమణ మహోత్సవం మొదలవుతుంది. గిరిప్రదక్షిణ పూర్తి చేసి క్యూలైన్లో ఉన్న భవానీ దీక్షాధారులను దర్శనానికి అనుమతిస్తారు. నూతన అన్నదాన భవనం మొదటి అంతస్తులో 110 స్టాండ్ల వద్ద ఇరుముడి పాయింట్లు ఏర్పాటు చేశారు.

తెనాలి జిల్లా ఆసుపత్రికి రోగుల తాకిడి

ఆసుపత్రిలో సిద్ధం చేసిన ప్రత్యేక వార్డు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలి జిల్లా ఆసుపత్రికి స్క్రబ్ టైఫస్ జ్వర అనుమానిత లక్షణాలు కలిగిన వారి తాకిడి రోజురోజుకూ పెరుగుతోంది. వేమూరు, పొన్నూరు, తెనాలి నియోజకవర్గాల నుంచి వస్తున్న రోగులకు వైద్యులు ఇక్కడ రక్తపరీక్షలు చేస్తున్నారు. స్క్రబ్ టైఫస్ నిర్ధారణ కోసం వీటిని గుంటూరు జీజీహెచ్‌కు పంపిస్తున్నారు. అక్కడి వారు పరీక్షించి పాజిటివ్ లేదా నెగిటివ్ అని ప్రకటిస్తున్నారు. ఇప్పటికే తెనాలి జిల్లా ఆసుపత్రికి వచ్చిన వారిలో ఒకరికి పాజిటివ్ అని రావడంతో ప్రత్యేక వార్డులో ఉంచి చికిత్స అందిస్తున్నారు. వారి స్వగ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించడంతో పాటు పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నారు.

ఇద్దాంలే.. తొందరేంటి!

- మెప్మా రికార్డు అప్పగింతలో జాప్యం
- కాగితాలకే పరిమితమైన విచారణ

న్యూస్‌టుడే, పొన్నూరు

బ్యాంకు అధికారులు రికార్డును ఏడాదిగా అప్పగించకుండా కాలయాపన చేస్తున్నారు. అయినా వారిపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పొన్నూరు పట్టణం నిడుబ్రోలు 8వ వార్డుకు చెందిన నిమ్మకాయల సంధ్య 14 ఏళ్లు ఆర్పీగా పని చేశారు. మెప్మాలో బినామీ గ్రూపులు ఏర్పాటు చేసి రూ.లక్షలు స్వాహా చేశారని గతేడాది జులైలో ఆర్పీ సంధ్య మెప్మా జిల్లా ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారులు మెప్మాలో జరిగిన అక్రమాలపై విచారణ చేయమని ఇద్దరు అధికారులకు బాధ్యతలు అప్పగించారు.

సంతకాలు చెరిపేసి..

సదరు అధికారులు బ్యాంకుకు వెళ్లి విచారణ చేస్తారనే అనుమానం వచ్చింది. సిటీ మిషన్ మేనేజర్ మానుకొండ మేరి జ్యోత్స్న, 27వ వార్డు ఆర్పీ పఠాన్ రిజ్వాన్ ఇద్దరూ కలిసి ఓ బ్యాంకు వెళ్లారు. ఇద్దరూ

పొన్నూరు అర్బన్ పోలీస్‌స్టేషన్

బినామీ గ్రూపునకు సంబంధించిన రికార్డులను పరిశీలించాలని అధికారులను కోరారు. మెప్మా అధికారులపై ఉన్న నమ్మకంతో బ్యాంకు అధికారులు రికార్డును అప్పగించారు. బ్యాంకు అధికారులు లేని సమయంలో సిటీ మిషన్ మేనేజర్ చేసిన సంతకాలను, మెప్మా అధికారి, ఆర్పీ ఇద్దరూ కలిసి ఉమ్మితో తుడిపేసినట్లు ఆర్పీ సంధ్య గతేడాది జులై 26న పొన్నూరు అర్బన్ పోలీసుస్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆర్పీ సంధ్య ఇచ్చిన ఫిర్యాదుతో సీఎంఎం, ఆర్పీపై కేసు నమోదు చేసినట్లు అప్పటి సీఐ భాస్కర్ ప్రకటించారు.

రికార్డు ఎక్కడ..

అప్పటి పోలీసు అధికారులు బ్యాంకు రికార్డు, సీసీ ఫుటేజీలను అందజేయమని బ్యాంకు అధికారులకు నోటీసులు జారీ చేశారు. అప్పటి అధికారి బదిలీపై వెళ్లడంతో కేసు విచారణ కాగితాలకే పరిమితం చేశారు. ఇప్పటివరకు బ్యాంకు అధికారులు రికార్డు, సీసీ ఫుటేజీలను అందజేయలేదు. ఇప్పటికే మెప్మాలో బినామీ పేర్లతో మెప్మా అధికారులు, ఆర్పీలు, వైకాపా మహిళా నేతలు కలిసి రూ.6 కోట్లు రుణాలను స్వాహా చేశారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు స్పందించి రికార్డులను స్వాధీనం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

★ **నోటీసులకు స్పందించకుంటే చర్యలు:** ఎల్.వీరనాయక్, పొన్నూరు అర్బన్ సీఐ

రికార్డులు అందజేయమని బ్యాంకు అధికారులకు నోటీసులు ఇచ్చాం. వాటికి స్పందించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

30 లక్షల మందికి ఓపీడీ సేవలు

మంగళగిరి ఎయిమ్స్ ఘనత

తాడేపల్లి, న్యూస్‌టుడే: ఓపీడీ సేవల్లో గుంటూరు జిల్లా మంగళగిరి ఎయిమ్స్ ఘనత చాటింది. రోగులకు 2019 మార్చి నుంచి సేవలను ప్రారంభించిన ఈ సంస్థ. బుధవారం నాటికి 30 లక్షల మందికి ఓపీడీ సేవలు అందించింది. ఈ మేరకు వైద్యశాల వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. రూ.10కే ఆంధ్రప్రదేశ్‌పాటు పొరుగు రాష్ట్రాలకు చెందిన రోగులకు నాణ్యమైన అధునాత వైద్యం అందించామని, గత ఆరు నెలల్లోనే 5 లక్షల ఓపీడీ కన్సల్టేషన్‌లు నమోదయ్యాయని పేర్కొన్నారు.

జీఎంసీ పాలకవర్గ అత్యవసర సమావేశం రేపు

నగరపాలకసంస్థ: నగరపాలక సంస్థ పాలకవర్గం అత్యవసర సమావేశం శుక్రవారం సాయంత్రం 4 గంటలకు కౌన్సిల్ హాల్‌లో ఉంటుందని మేయర్ కోవెలమూడి రవీంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో జీఎంసీ సమీపంలోని 11 గ్రామ పంచాయతీలను (లాలుపురం, చల్లావారిపాలెం, వెంగళాయపాలెం, మల్లవరం, చినపలకలూరు, దాసుపాలెం, తురకపాలెం, తోకవారి పాలెం, గోర్లవారిపాలెం, ఓబులునాయుడుపాలెం, జొన్నలగడ్డ) విలీనం చేసే ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపేందుకు తీర్మానంపై చర్చించనున్నారు. దీంతో పాటు ప్రభుత్వ స్థలాల్లో దీర్ఘకాలికంగా నివాసాలు ఉంటున్న ప్రగతినగర్, యానాదికాలనీలను క్రమబద్ధీకరించేందుకు నిర్ణయం తీసుకోనున్నారు.

రెండో దశ సమీకరణకు రైతులు సానుకూలం

- మొదటి దశ భూములతో పాటు వీటినీ అభివృద్ధి చేస్తాం
- రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ

తుళ్లూరు, న్యూస్‌టుడే: ‘రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా చేపట్టిన రెండో దశ భూ సమీకరణకు రైతులు సానుకూలంగా ఉన్నారు. ఈ భూములను కూడా మొదటి దశ భూములతోపాటే అభివృద్ధి చేస్తాం. పూలింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే టెండర్లు పిలిచి అభివృద్ధి పనులు చేపడతాం’ అని పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ స్పష్టం చేశారు. బుధవారం గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, సీఆర్డీఏ అదనపు కమిషనర్ ఏ.భార్గవ తేజతో కలిసి ఆయన పర్యటించారు. భూ సమీకరణపై రైతుల సందేహాలు నివృత్తి చేసేందుకు గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014-19 మధ్య రాజధానికి బృహత్ ప్రణాళికల రూపకల్పన, కోర్టు కేసులు, 2019లో వైకాపా ప్రభుత్వం రావడం తదితర కారణాలతో అమరావతి నిర్మాణంలో కొంత జాప్యం జరిగిందని, ప్రస్తుతం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు.



మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్‌కు తమ భూముల పత్రాలు అందజేస్తున్న రైతులు

ముందుకొచ్చి.. భూములిచ్చి..

గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు తమ భూములు ఇచ్చి ఉదారత చాటారు. మైనేని సత్యనారాయణ 5 ఎకరాలు, నిడదవోలు శివపార్వతి 4 ఎకరాలు, పిన్నక తరుణ్ సాయి 2 ఎకరాల చొప్పున భూమి ఇచ్చారు. సంబంధిత దస్తావేజులను మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, సీఆర్డీఏ అదనపు కమిషనర్ ఏ.భార్గవ తేజలకు అందజేశారు. నోటిఫికేషన్‌కు ముందే రైతులు ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇవ్వటానికి ముందుకు రావటం శుభపరిణామం అని మంత్రి అభినందించారు.

అన్నదాతలు ఏమన్నారంటే..

గత వైకాపా ప్రభుత్వం అమరావతిపై కక్ష గట్టి 3 రాజధానులంటూ తిప్పలు పెట్టింది. కూటమి ప్రభుత్వం రాజధానికి చట్టబద్ధత కల్పించే అంశంపై స్పష్టత ఇవ్వాలి. ★ భూముల ధరలు పెరిగినందున తమకు వార్షిక ప్యాకేజీని, వార్షిక కౌలును పెంచాలి. ★ కేటాయించే ప్లాట్లు ఎక్కడ ఇస్తారు. ఎప్పటి అభివృద్ధి చేసి ఇస్తారు. ఎలాంటి సంస్థలు మా ప్రాంతానికి వస్తాయో చెప్పాలి. ★ గ్రామంలోని భూములు ఏడాదికి మూడు పంటలు పండుతున్నాయి. వాటిని పరిశీలించి జరీబు ప్యాకేజీ ఇప్పించాలి. ★ గ్రామంలో భూమి లేని నిరుపేదలు, వ్యవసాయ కూలీలకు ఇచ్చే సామాజిక పింఛన్లను ఖర్చులకు అనుగుణంగా పెంచి ఇవ్వాలని రైతులు కోరారు. ఆయా అంశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ భరోసా ఇచ్చారు.

(c) eenadu

బాలలు భళా

సోలో శాస్త్రీయ నృత్యం

విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో అమరావతి బాలోత్సవం ఉత్సాహంగా కొనసాగుతోంది. రెండోరోజు బుధవారం ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు సందడి చేశారు. చిత్రలేఖనం పోటీల్లో సృజన చాటారు. మరో వేదికపై తెలుగు భాష ఔన్నత్యం, గొప్పతనాన్ని ఆవిష్కరించారు. పద్యాలు చెబుతూ వాటికి భావాలు వివరించారు. వివిధ కథలు చెప్పి భళా అనిపించారు. బృందాలుగా ఏర్పడి లయబద్ధంగా కోలాటం ఆడుతూ ఆకట్టుకున్నారు. జానపద నృత్యాలతో అలరించారు. దేశభక్తి, అభ్యుదయ గీతాలు ఆలపించారు. వివిధ వేషధారణలు ధరించి ఆకట్టుకున్నారు. - న్యూస్‌టుడే, విజయవాడ సిటీ,

బాలల ఆనందహేల...

ఆకట్టుకున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

చిత్రాలు వేస్తూ..

చిన్నారుల సృజనకు పట్టం.. లలితకళా ఉత్సవం

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: బాలల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఏటా లలితకళా ఉత్సవం నిర్వహిస్తున్నామని శ్రీవెంకటేశ్వర బాలకుటీర్ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ నన్నపనేని మంగాదేవి తెలిపారు. ఏటీ అగ్రహారం జేకేసీ లైన్‌లోని ఎంఎస్‌ఆర్ కన్వెన్షన్ హాల్‌లో శ్రీవెంకటేశ్వర బాలకుటీర్ 28వ లలితకళా ఉత్సవాలు బుధవారం నిర్వహించారు. [illegible] జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. [illegible] ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధుమూర్తి మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకత పెంపొందించడంలో లలిత కళలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఏఎన్‌యూ ఇన్‌ఛార్జి వీసీ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు మాట్లాడుతూ ఈ ఉత్సవాలు ఏఐ యుగంలో కళల విలువను గుర్తు చేస్తున్నాయని ప్రశంసించారు. [illegible] వెనిగండ్ల పద్మజ ప్రకృతి పరిరక్షణలో విద్యార్థుల పాత్రను ప్రస్తావించారు. కైవల్య విజ్ఞానంతో పాటు కళలు కూడా అవసరమని, జిజ్ఞాసను విడిచి పెట్టరాదని సందేశమిచ్చారు. సీఏవో రఘురాం మాట్లాడుతూ విలువలతో కూడిన విద్య ప్రాముఖ్యతను గుర్తుచేశారు.

రాజేశ్వర్‌శర్మ, వెనిగండ్ల పద్మజ, కైవల్యరెడ్డిలకు పురస్కారాలు అందజేస్తున్న మంగాదేవి, మధుమూర్తి, గంగాధరరావు

సీపీఎస్ రద్దు చేయాల్సిందే

కలెక్టరేట్ ఎదుట ఆత్మగౌరవ సభలో ఉద్యోగుల నినాదాలు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ సీపీఎస్ యూఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బుధవారం ఆత్మగౌరవ సభ చేపట్టారు. సభకు సంఘ జిల్లా అధ్యక్షుడు డి.తిరుమలరెడ్డి అధ్యక్షత వహించి ప్రసంగించారు. రాష్ట్రంలోని ఉద్యోగులకు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానంలో పదవీ విరమణ పొందిన వారికి రూ.1,200 నుంచి రూ.1,400 మాత్రమే పింఛను వస్తుందన్నారు. సీపీఎస్ విధానం అత్యంత లోపభూయిష్టంగా ఉందని, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ ఉద్యోగులకు మంచి పింఛను ఇవ్వాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న ఓపీఎస్ విధానాన్ని కోల్పోవడం బాధాకరమన్నారు. భవిష్యత్తులో పోరాటం చేసే అన్ని సంఘాలను సమన్వయం చేసుకుని ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామన్నారు. ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు బాజీ, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బసవలింగారావు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.సాంబశివరావు.. ఆత్మగౌరవ సభకు సంఘీభావం తెలిపి ప్రసంగించారు. సభ అనంతరం కలెక్టరేట్‌లో డీఆర్వో ఖాజావలికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఏపీ సీపీఎస్ యూఎస్ ప్రధాన కార్యదర్శి దయానందకుమార్, నాయకులు కిశోర్, సైదావలి,

సంస్థాగత సంస్కరణలతో ప్రగతికి ఊతం

పంచాయతీరాజ్ ఉద్యోగుల్లో పదోన్నతుల సంతోషం

మాట్లాడుతున్న ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: 'రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ పంచాయతీరాజ్ శాఖలో సంస్థాగత సంస్కరణలకు తెరతీశారు. [illegible] ఇదే తొలిసారి. ఈ ప్రక్రియలో [illegible] భాగస్వామిని చేసినందుకు కృతజ్ఞతలు. 10 వేల మందికి పైగా ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వడం సాధారణ విషయం కాదు..' అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ అన్నారు. గుంటూరు జిల్లా [illegible] సమీపంలోని సీకే కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగులతో పవన్‌కల్యాణ్ మాట-మంతీ [illegible] నిర్వహించారు. వేదికపై కుర్చీల్లో కాకుండా పీటలు ఏర్పాటు చేయడంతో పవన్‌కల్యాణ్‌తో పాటు ఉన్నతాధికారులు వాటిపై కూర్చున్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగుల కృషితో గ్రామాలకు రూ.811 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. రూ.1,007 కోట్ల పన్ను డిమాండ్ అసెస్‌మెంట్ చేశారన్నారు. ప్రభుత్వం నుంచి రూ.400 కోట్లు స్టాంపు డ్యూటీ వచ్చేలా చూస్తామన్నారు. పంచాయతీల్లో చెత్త, వ్యర్థాల సేకరించేందుకు ట్రైసైకిళ్లు, ఇతర సామగ్రి కొనుగోళ్లకు ఉప ముఖ్యమంత్రి రూ.88 కోట్లు కేటాయించారు. [illegible] గుంటూరు జిల్లాకు చెందిన పంచాయతీ కార్యదర్శి శ్రుతి మాట్లాడుతూ 1, 2, 4 జోన్ల ఉద్యోగులకు పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేశారన్నారు. జోన్-3 ఉద్యోగులు పదోన్నతులపై కోర్టుకు వెళ్లడంతో నిలుపుదల చేశారని, వేరే జోన్ల వారితో చూసుకుంటే నష్టపోతున్నందున జీరో సర్వీసు పెట్టాలని కోరారు. కమిషనర్ కృష్ణతేజ మాట్లాడుతూ హైకోర్టుకు వెళ్లిన ఉద్యోగులతో మాట్లాడగా.. 37 మంది [illegible] కేసు ఉపసంహరించుకున్నారు. [illegible]

అన్ని జిల్లాల నుంచి హాజరు..

సీకే కన్వెన్షన్‌కు 26 జిల్లాల నుంచి రెండు వేల మంది ఉద్యోగులు హాజరవడంతో కోలాహలం నెలకొంది. [illegible] వెంకట్రావు, ఎన్.బుజ్జి తదితరులు పవన్‌కల్యాణ్‌ని సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శిక్షణ సంస్థ కమిషనర్ ముత్యాలరాజు, కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూలో ముగిసిన యువజనోత్సవాలు

జేకేసీ కళాశాల విద్యార్థులతో ఇన్‌ఛార్జి వీసీ గంగాధర్, శివరామ్‌ప్రసాద్, సింహాచలం

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గత మూడురోజులుగా నిర్వహిస్తున్న యువజనోత్సవాలు బుధవారంతో ముగిశాయి. గుంటూరు జేకేసీ కళాశాల ఛాంపియన్‌షిప్‌ను దక్కించుకోగా.. ఏఎన్‌యూ ఆర్ట్స్ కళాశాల రెండో స్థానంలో నిలిచింది. ముగింపు వేడుకలకు నృత్య దర్శకుడు పండు ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఏఎన్‌యూలో విద్యనభ్యసించడం గొప్ప అవకాశమని ఆయన అన్నారు. విద్యార్థులు నిరంతర సాధనతో ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని సూచించారు. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్, రెక్టార్ శివరామ్‌ప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలం, ప్రిన్సిపాళ్లు లింగరాజు, వీరయ్య, తేజోమూర్తి, ఓఎస్‌డీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వీరే..

యువజనోత్సవాల్లో భాగంగా విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొన్నారు. లైట్ వోకల్ సోలో, క్లాసికల్ వోకల్‌లో పలకలూరులోని విజ్ఞాన్ కళాశాల విద్యార్థిని మైథిలి, క్లాసికల్ ఇన్‌స్ట్రుమెంటల్ పోటీ, జానపద కచేరిలో జేకేసీ కళాశాల విద్యార్థి బాలు, వెస్ట్రన్ వోకల్ సోలో పోటీలో ఏఎన్‌యూ సైన్స్ కళాశాల విద్యార్థి జాషువా, భారతీయ బృంద పాటల పోటీలో జేకేసీ కళాశాల తనూష బృందం, గ్రూప్ సాంగ్స్ వెస్ట్రన్ పోటీలో గుంటూరు సిమ్స్ ఫార్మసీ కళాశాలకు చెందిన క్షేత్రిమయుమ్ బృందం, జానపద బృంద నృత్య పోటీలో జేకేసీ కళాశాలకు చెందిన దలిని గ్రూప్, క్లాసికల్ డ్యాన్స్ పోటీలో ఏఎన్‌యూ ఆర్ట్స్ కళాశాల విద్యార్థిని శ్రీయ మొదటి బహుమతులు సాధించారు. క్విజ్‌లో ఏఎన్‌యూ వ్యాయామ కళాశాలకు చెందిన శ్రేయశంకర్ బృందం, డిబేట్‌లో ఆర్ట్స్ కళాశాల జాక్విలిన్, ఉపన్యాసంలో సిమ్స్ కళాశాలకు చెందిన ఆస్మ, ఒన్ యాక్ట్ ప్లే లో జేకేసీ కళాశాల విద్యార్థిని విరూపాక్ష, స్కిట్‌లో ఆర్ట్స్ కళాశాల సత్యరామకృష్ణ బృందం, మైమ్స్‌లో వ్యాయామ కళాశాల మనోజ్ బృందం, మిమిక్రీలో ఏఎన్‌యూ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి రాజేశ్వరరావు, స్పాట్ పెయింటింగ్‌లో ఆర్ట్స్ కళాశాల విద్యార్థి వరప్రసాద్ విజేతలుగా నిలిచారు. పోస్టర్ మేకింగ్, కార్టూనింగ్‌లో ఆర్కిటెక్చర్ కళాశాల విద్యార్థి భానుప్రకాష్, మట్టి బొమ్మల విభాగంలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థి సంతోష్, ముగ్గుల పోటీలో జేకేసీ కళాశాల విద్యార్థి ఉమామహేశ్వరరావు, స్పాట్ ఫొటోగ్రఫీలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థి షేక్ ఇంతియాజ్ గెలుపొందారు.

13న మెగా లోక్‌అదాలత్

గుంటూరులీగల్, న్యూస్‌టుడే: ఈ నెల 13న మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు జిల్లా జడ్జి నాగరాజ తెలిపారు. జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో స్వల్ప క్రిమినల్ కేసులతో పాటు ఇతర సివిల్, వాహన ప్రమాద కేసులను కూడా రాజీ మార్గంలో పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. లోక్‌అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకుంటే కక్షిదారులకు మేలు జరుగుతుందని, సత్వర న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు.

పత్తికి మద్దతు ధర ప్రకటించకుంటే ఉద్యమం

ధర్నాలో మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం పత్తికి రూ.12వేల మద్దతు ధర ప్రకటించాలని, లేదంటే ఉద్యమం తప్పదని సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు హెచ్చరించారు. సీపీఐ, ఏఐకేఎస్‌ల ఆధ్వర్యంలో పత్తి రైతుల సమస్యలు పరిష్కరించాలని సీసీఐ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర లభించక పత్తి రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తుపాన్లు, అధిక వర్షాలు, తెగుళ్లతో ఎకరానికి దిగుబడి 10 క్వింటాళ్ల నుంచి 3, 4 క్వింటాళ్లకు పడిపోయి రైతులు నష్టాల్లో కూరుకుపోయారన్నారు. రైతుల కష్టాలు పట్టించుకోకుండా సీసీఐ తేమ శాతం పేరుతో పత్తిని తిరస్కరించడం అన్యాయమన్నారు. రైతులు ప్రస్తుతం క్వింటా రూ.6వేలకు ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. పత్తి రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి మాల్యాద్రి, నగర కార్యదర్శి అరుణ్‌కుమార్, రంగారెడ్డి, శివాజీ తదితరులు ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం పత్తి రైతుల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీసీఐ జనరల్ మేనేజర్ రాజేంద్రప్రసాద్‌కు నేతలు అందజేశారు.

డీఆర్‌డీఏ ఇన్‌ఛార్జి ప్రాజెక్టు డైరెక్టరుగా విజయలక్ష్మి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: డీఆర్‌డీఏ ఇన్‌ఛార్జి ప్రాజెక్టు డైరెక్టర్‌గా వి.విజయలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు డిప్యుటేషన్‌పై పీడీగా బాధ్యతలు స్వీకరించిన టి.వి.విజయలక్ష్మిని ఆమె మాతృ శాఖకు వెనక్కి పంపడంతో మంగళవారం విధుల నుంచి రిలీవ్ అయ్యారు. దీంతో మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయలక్ష్మిని ఇన్‌ఛార్జి పీడీగా నియమిస్తూ కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం నగరంలోని స్వశక్తి భవన్ సముదాయంలో విజయలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు.

SATTENAPALLE MUNICIPALITY : SATTENAPALLE
e-Procurement Tender Notice

Tender Notice No.25/2025-26/E1/SAPMPLTY, Dt.10-12-2025

1	No.of works	10 Nos
2	Total Value of Works	53.55 Lakhs
3	Bid Document Download Starting Date	11/12/2025 11:00AM
4	Bid Document Download End Date	26/12/2025 1:00PM
5	Last Date & Time for receipt of bids	26/12/2025 2:00PM
6	Bid Opening Date	26/12/2025 3:00PM

Further details can be seen @ e-Procurement market place at www.tender.apeprocurement.gov.in

Sd/- Commissioner, SATTENAPALLE MUNICIPALITY : SATTENAPALLE

నేటి నుంచి పశువుల్లో పిండోత్పత్తి, పిండ మార్పిడిపై శిక్షణ

జిల్లాపరిషత్తు(గుంటూరు): గుంటూరుకు సమీపంలోని పశు పరిశోధన స్థానం లాంఫాంలో పశువుల్లో పిండోత్పత్తి, పిండ మార్పిడి అంశంపై జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమం ఈనెల 11 నుంచి 20వ తేదీ వరకు జరగనుందని లాంఫాం అధిపతి, ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ ఎం.ముత్తారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన శాస్త్రవేత్తలు పాల్గొంటున్నారు. దేశంలోని సుమారు 20 కోట్ల గోజాతిలో 75- 80 శాతం దేశవాళీ ఆవులు ఉన్నాయన్నారు. భారత ప్రభుత్వం 'రాష్ట్రీయ గోకుల్ మిషన్' కార్యక్రమం ద్వారా దేశవాళీ ఆవుల్లో పాల దిగుబడిని పెంచడానికి చేపట్టిన [illegible] క్రమం పిండోత్పత్తి, పిండ మార్పిడి జీవ సాంకేతిక ప్రక్రియ అని పేర్కొన్నారు. అక్టోబరు 2022లో మొదటి దశ శిక్షణ కార్యక్రమం నిర్వహించగా.. రెండో దశ శిక్షణ కార్యక్రమాన్ని ఈనెల 11 నుంచి పది రోజులు నిర్వహించనున్నట్లు వివరించారు.

అమరావతిలో పీపీపీ విధానంలో అభివృద్ధి

ప్రపంచ, ఆసియా అభివృద్ధి బ్యాంకుల ప్రతినిధులతో చర్చిస్తున్న సీఆర్డీఏ అధికారులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంలో పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్య విధానంలో ప్రాజెక్టుల ఎంపిక, వాటి ప్రాథమిక పరిశీలన ప్రమాణాల నిర్ధారణ తదితర అంశాలపై బుధవారం రాయపూడి సమీపంలోని సీఆర్డీఏ కార్యాలయంలో ప్రపంచ, ఆసియా అభివృద్ధి బ్యాంకుల ప్రతినిధులు అధికారులు, గుత్తేదారుల ప్రతినిధులతో చర్చలు జరిపారు. టెక్నికల్ మిషన్‌లో భాగంగా వరుసగా ఆరో రోజు పలు అంశాలపై సెషన్లు నిర్వహించారు. పీపీపీ విధానం, స్టేక్ హోల్డర్ కన్సల్టేషన్ తదితర అంశాలపై సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు, అదనపు కమిషనర్ ఏ.భార్గవ తేజలు వివరించారు.

◆ పీపీపీ విధానంలో సవాళ్లు, లోపాలు, సామర్థ్యాలు, ప్రాజెక్టుల గుర్తింపు, వాటిని సిద్ధం చేయడంలో సాధ్యాసాధ్యాలపై సమావేశంలో చర్చించారు. ఏపీ సీఆర్డీఏ కేవలం పబ్లిక్ ఫైనాన్సింగ్‌పై ఆధారపడకుండా నగర అభివృద్ధి రంగాలైన క్రీడలు, మీడియా సిటీ, మెడికల్ టూరిజం, వాల్యూ చైన్, వ్యవసాయం, హార్టికల్చర్, పర్యాటకం, వారసత్వ ప్రాంతాలు, కాలుష్యం రహిత రంగాల్లో పీపీపీ అవకాశాలపై దృష్టిసారించిందని సీఆర్డీఏ అధికారులు వివరించారు.

◆ ఈ కార్యక్రమంలో వరల్డ్ బ్యాంక్ టాస్క్ టీమ్ లీడర్ జెరాల్డ్ ఒలివర్, లీడ్ ఎకనామిస్ట్ డా.మార్సిన్ పియాట్‌కోవ్‌స్కీ, సీనియర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ స్పెషలిస్ట్ మార్క్ అలెగ్జాండర్ గిబ్లెట్, ఐఎఫ్‌సీ స్పెషలిస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ హర్షా ఖుబ్చందాని తదితరులు పాల్గొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూపు, GNT, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట, బేబి కేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 91540 85588, 91549 35588

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

ప్రైడ్ ప్రోజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16ఎ॥ ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ. రోడ్‌ఫేసింగ్ CRDA, RERA 50% బ్యాంక్ లోన్. గ॥ 21500/- Hyma Prasad ✆ 9959645468

గుంటూరు, పేరేచర్ల NRI ITకాలేజి ప్రక్కన ORR కి మధ్య APCRDA ప్లాట్లుకలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

WANTED

GENERAL

గుంటూరులో ప్లే స్కూల్ కోసం డూప్లెక్స్ లేదా 500 గజాలు ఉన్న Independent House ఇల్లు లీజ్‌కు కావలెను. Cell: 9667899196

TO LET

TRIPLEX VILLA
Luxury A Type 4 BHK Villa for Rent and available in Premium Gated Community Raintree Park. Opp Nagarjuna University.
9848112678

JOBS

Panini Granites Pvt. Ltd., Guntur - Vacancies A reputed Granite Export Unit invites applications for the following positions: 1. Accounts 2. Marketing & Blocks Marking 3. Quality Supervisor Eligibility: Any Graduate, 0-3 years experience Salary: Rs.15,000 - Rs.25,000 Send CV to: contact@paninigranites.com Contact: 8008511287

Wanted exp female Telecallers in educational consultancy in lakshmipuram, Guntur. Sal:10 to 15k. Qual: Degree. 90529 75353.

Jayalakshmi Nexa Hiring for Autonagar Guntur. Good opertunity for Freshers / Experienced. Whatsapp: 91007 87054.

కావలెను: Vicks & Tide కంపెని నందు పనిచేయుటకు Sales Executives & Delivery Boys ★ Location: Guntur & Sattenapalli ★ Attractive Salary + Incentives. ✆ 97051 23436, 95812 34542.

గుంటూరు, లక్ష్మీపురం నందు క్రొత్తగా ప్రారంభించిన బోటిక్ నందు పనిచేయుటకు Sitching వర్క్ వచ్చిన లేడీస్ కావలెను. 80192 08772.

ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో రైతుల వద్ద వారు పండించిన సరుకు కొని లారీలలో లోడింగ్ చేయించుటకు ఫీల్డ్ స్టాఫ్ కావలెను . 77310 66066

30-65Yrs బ్యాంక్ అనుబంధ సంస్థలో జీతం+Inc 35వేలు టీంమేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్. Q:10th, డిగ్రీ. రిటైర్డ్ బిజినెస్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మ్యూచువల్‌ఫండ్స్. నోటార్గెట్. ✆ 90524 70111

SHO కు MLT, DMLT,BSc - MLT, ANM, GNM లు కావలెను. జీతం 8-10 వేలు. సంప్ర: SHO, 2/1 బ్రాడీపేట, గుంటూరు. ✆: 98483 91212.

రఘు రామ్ క్లినిక్, బ్రాడీపేట, గుంటూరు నందు పని చేయుటకు అనుభవమున్న ల్యాబ్ టెక్నీషియన్స్, ల్యాబ్ శాంపిల్ బాయ్స్, కావలెను 95508 92787.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

మంగళగిరిలో కొత్తగా ప్రారంభించిన భారత పెట్రోలియం బంకులో పనిచేయుటకు పంపు గర్ల్స్ మరియు స్వీపర్స్ కావలెను. ఫోన్ : 98495 82369.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50) టెలీకాలర్స్ (10) DDOలు (10) కావలెను. 99920 82456.

SECURITY GUARDS

సెక్యూరిటిగార్డులు కావలెను. నరసరావుపేటలో 30రోజులు పనిచేయుటకు. రోజుకి రూ॥ 550/- . ఏజ్: 20-50. ✆ 80994 44758/ 63012 23697.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	48,555
అమ్మకాలు:	47,152
నిల్వలు:	13,892

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ..ల్లో)

334	10,000-17,200
నంబర్ 5	11,500-15,500
341	10,500-16,500
సూపర్10	11,500-16,000

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-15,700
బాడిగ	10,500-16,700
దేవనూరు డీలక్స్	11,000-16,500
ఆర్మూర్	10,500-12,800

ఏసీ కామన్ వెరైటీ

334	10,500-17,000
నంబర్ 5	11,000-15,300
341	11,000-16,400
4884	11,500-14,300

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	11,000-14,800
బాడిగ	10,000-16,900
దేవనూరు డీలక్స్	10,500-16,000
తాలు	5,200-7,600

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఏపీఎస్పీ ఆరో బెటాలియన్‌కు సీఎం రాక 16న

క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్‌జిందాల్

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంగళగిరి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్‌కు ఈ నెల 16వ తేదీ ముఖ్యమంత్రి చంద్రబాబు రానున్నారు. ఏపీ పోలీసుశాఖ నిర్వహించిన కానిస్టేబుల్ చివరి పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేయనున్నారు. ఇందుకుగానూ చేపట్టాల్సిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, తెనాలి సబ్‌కలెక్టర్ సంజనాసింహా, ఎస్పీ వకుల్‌జిందాల్ ఇతర అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు.

పరిశోధనా రంగంలో సహకారానికి ఒప్పందం

ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న సంస్థల ప్రతినిధులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో ముందుకు సాగుతున్న ఏపీ ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ పరిశోధనలను విస్తృత పరిచేందుకు ముందడుగు వేస్తోంది. రాష్ట్రంలో పేరున్న విద్యా సంస్థగా గుర్తింపు పొందిన శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీతో బుధవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. వర్సిటీ వీసీ ఆచార్య సతీష్ కుమార్, రిజిస్ట్రార్ ప్రేమ కుమార్, శ్రీవిష్ణు గ్రూప్ ఛైర్మన్ డా.రవిచంద్ర రాజగోపాల్ పరస్పరం ఎంఓయూ పత్రాలపై సంతకాలు చేశారు. అయిదేళ్ల పాటు కొనసాగనున్న ఈ ఒప్పందంలో పరిశోధనలు, కార్యశాలల నిర్వహణ, ఫండింగ్, విద్యాసంబంధిత కార్యకలాపాలు వంటి కీలక అంశాల్లో రెండు సంస్థల మధ్య సహకారం కొనసాగనుంది.

ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీ

మంత్రి లోకేశ్‌తో మోహనకృష్ణ

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ మారుతుందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పేర్కొన్నారు. అమెరికా పర్యటనలో మంత్రి నారా లోకేశ్‌తో కలిసి ఆయన పాల్గొంటున్నారు. మోహనకృష్ణ మాట్లాడుతూ ఏపీ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేయాలన్న లక్ష్యంతో అమెరికాలో మంత్రి లోకేశ్ చేపట్టిన పర్యటనకు అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు దిగ్గజ కంపెనీల సీఈవోలతో వరుస సమావేశాలు జరిపి పెట్టుబడులు రప్పించేందుకు మంత్రి లోకేశ్ చేస్తున్న శ్రమ, పడుతున్న కష్టం అభినందనీయమన్నారు. గూగుల్ సంస్థ సీఈవో సుందర్ పిచాయ్‌తో భేటీ జరపడంతో విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు ముందుకొచ్చారు. విశాఖలో ఏఐ డేటా సెంటర్ ప్రాజెక్టు పనుల ప్రారంభంపై చర్చించారు. లోకేశ్‌తో కలిసి అమెరికా పర్యటన దిగ్విజయంగా జరగడం సంతోషంగా ఉందని మోహనకృష్ణ వెల్లడించారు.

తుళ్లూరులో జాతీయ సమైక్యత శిబిరం 13న

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: లింగ వివక్షకు వ్యతిరేకంగా ఈనెల 13న జిల్లాలోని తుళ్లూరులో జాతీయ సమైక్యత శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హాజరు కానున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్‌ను ఆదేశిస్తూ రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సీఈవో వాకాటి కరుణ ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో డీఆర్‌డీఏ, వెలుగు అధికారులు తుళ్లూరులో ఏర్పాట్లు చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, రిటైల్ ధర - 152, చికెన్ విత్‌స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

బాలుర క్రికెట్ జట్టు ఎంపిక 14న

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: ఈనెల 14న అండర్-12 బాలుర జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం త్రీమెన్ కమిటీ సభ్యులు మనోజ్ సాయి, మహతిశంకర్, సుధాకర్ బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అరండల్‌పేట 10వ లైను మూడో అడ్డరోడ్డులోని మాజేటి గురవయ్య పాఠశాల క్రీడా మైదానంలో పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఉదయం 7.30 గంటలకు సొంత క్రికెట్ కిట్ బ్యాగ్ తీసుకొచ్చి రిపోర్టు చేయాలన్నారు. 2013, సెప్టెంబరు 1వ తేదీ తర్వాత జన్మించిన వారు అర్హులని, జనన ధ్రువీకరణపత్రంతో హాజరుకావాలని సూచించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

తెనాలి

•తెనాలి •పొన్నూరు

ఇంజినీరింగ్ పరీక్షలు ప్రారంభం

ఇంజినీరింగ్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆచార్య సుబ్బారావు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాల, బాపట్లలోని ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం నుంచి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మూడో ఏడాదిలో మొదటి సెమిస్టర్, నాలుగో ఏడాది మొదటి సెమిస్టర్, మూడో ఏడాదిలో రెండో సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించారు. ఏఎన్‌యూలోని పరీక్షా కేంద్రాన్ని పరీక్షల విభాగం సమన్వయకర్త ఆచార్య సుబ్బారావు తనిఖీ చేశారు.

మూడో రైల్వేలైన్ పనుల పరిశీలన

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: విజయవాడ-చెన్నై మార్గంలో తెనాలి నుంచి గూడూరు వరకు నిర్మించిన మూడో రైల్వేలైన్‌ను దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాత్సవ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. తెనాలి నుంచి సాగిన ప్రత్యేక రైలులో కిటికీ నుంచి ఆయన ట్రాక్‌ను చూస్తూ ప్రయాణించారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం: 1100
అత్యల్పం: 800
సగటు: 900

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పొన్నూరు పట్టణ పరిధిలోని డీసీఈ కాలనీలో వీధి దీపం వెలగడం లేదు. దీపాన్ని బాగు చేసే విధంగా చర్యలు చేపట్టాలి.
- కె.శ్రీనివాస్, డీసీఈ కాలనీ, పి.నాగరాజు, పాత పొన్నూరు

✔ సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తాం.
- షేక్ హసీనా, పురపాలక సంఘం సహాయ ఇంజినీరు

? పొన్నూరు పట్టణ పరిధిలోని శాంతినగర్‌లో మురుగు నీటి కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. **- ఎస్.డేవిడ్, 18వ వార్డు**

✔ వ్యర్థాలను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం.
- పోతురాజు, ప్రజారోగ్యశాఖ అధికారి

★ 'మేమున్నాం... మీకు తోడుగా' శీర్షిక ఈనాడులో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పట్టణ పరిధిలోని 18వ వార్డులో రెండు రోజులుగా పేరుకుపోయిన చెత్తను కార్మికులు తొలగించారు. ★ పాత పొన్నూరులో పాడైపోయిన వీధి దీపాన్ని బాగు చేశారు. **- పొన్నూరు, న్యూస్‌టుడే**

స్పందన

ట్రాఫిక్ ఇక్కట్లకు తెరపడేదెన్నడు?

దస్త్రాల్లోనే ప్రత్యేక పోలీస్‌స్టేషన్

తెనాలి ప్రధాన కూడలి గాంధీచౌక్‌లో వాహనాల రద్దీ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

ఆంధ్రా ప్యారిస్.. తెనాలిలో ట్రాఫిక్ ఇక్కట్లు దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి. తెనాలి పురపాలక సంఘం ఏర్పడి నూరేళ్లు అయిన సందర్భంగా 2010వ సంవత్సరంలో నిర్వహించిన శతాబ్ది ఉత్సవాల సమయంలో ఇక్కడ ప్రత్యేకంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, సిబ్బందిని నియమించాలన్న ప్రతిపాదనలు వచ్చాయి. ఇప్పటికీ 15 ఏళ్లు గడిచినా ఈ అంశం కార్యరూపం దాల్చలేదు. తెనాలి పట్టణ కేంద్రంలో 2 లక్షలకుపైగా జనాభా నివసిస్తోంది. పదుల సంఖ్యలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు ఉండగా వివిధ వ్యాపారాలకు కూడలిగా మారింది. నిత్యం 2 వేలకు పైగా ఆటోలతో పాటు వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. అయితే సిబ్బంది కొరత వల్ల పర్యవేక్షణ లేకపోవడంతో పాటు ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావడం లేదు. కొద్ది రోజుల క్రితం తెనాలి సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో అనుబంధ విభాగాలు, సంస్థల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సలహా సంఘ సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలు, క్షేత్రస్థాయి సమస్యల తీరు ఇలా ఉంది. ఈ విషయాలపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

◆ రోజూ ఉదయం 7.30 గంటల నుంచి 9.30 గంటల వరకు విద్యాసంస్థల బస్సుల రాకపోకలు, విద్యార్థులను తల్లిదండ్రులు బడులకు పంపించడం, కార్యాలయాలకు వెళ్లాల్సిన ఉద్యోగులు.. ఇలా అందరూ ఒకేసారి రోడ్ల మీదకు వచ్చే సమయంలో ట్రాఫిక్ నిలిచిపోతుంది. పోలీసులు ఆ సమయం తర్వాత రంగంలోకి వస్తున్నారు.

◆ మార్కెట్, గంగానమ్మపేట తదితర ప్రాంతాల్లో రద్దీ సమయాల్లో భారీ వాహనాలు రోడ్ల మీద ఉంటున్నాయి.

◆ వాణిజ్య సముదాయాల్లో పార్కింగ్ కోసం ఏర్పాటు చేసిన సెల్లార్లు వాటికి ఉపయోగించడం లేదు.

◆ రద్దీ ప్రాంతాల్లో ఉన్న కల్యాణ మండపాలు, వేదికలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు లేవు.

◆ షరాఫ్‌బజార్‌లోని శ్రీఆంజనేయస్వామి దేవస్థానం రోడ్డు, జైన్ మందిరం వీధి, మాజేటి నాగేశ్వరరావు వీధి తదితర రోడ్లపై పూర్తిగా వాహనాలు ఉంటున్నాయి.

◆ దాదాపు ఆరు ఇరుకు రోడ్లను వన్‌వేలుగా మార్చి బోర్డులు ఏర్పాటు చేశారు. కానీ, అమలు కావడం లేదు.

◆ ప్రధాన రహదారులపై మురుగు కాలువలు దాటి ముందుకు వచ్చినా.. ఆక్రమణల తొలగింపు తూతూ మంత్రంగా సాగుతోంది.

◆ మార్కెట్, మెయిన్‌రోడ్డు, గాంధీచౌక్ తదితర ప్రధాన రహదారుల వెంట గతంలో పేయింట్‌తో గీత గీసి అది దాటి రోడ్డు మీదకు వాహనాలు నిలపకూడదు అంటూ అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం ఆ పేయింటూ లేదు.. వారి ఆదేశాలు అమలు కావడం లేదు.

మెరుగైన సేవలకు స్మార్ట్‌ఫోన్లు దోహదం

అంగన్‌వాడీ కార్యకర్తకు స్మార్ట్‌ఫోన్ అందజేస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

పెదకాకాని, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ఇస్తున్న స్మార్ట్ ఫోన్లు దోహదపడతాయని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తెలిపారు. పెదకాకాని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆయన స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేశారు. అనంతరం పెదకాకాని, చేబ్రోలు, పొన్నూరు మండలాల్లో కొత్తగా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టులకు ఎంపికైన తొమ్మిది మందికి నియామక పత్రాలు అందించి అభినందనలు తెలిపారు.

వినతుల స్వీకరణ..

ప్రజల నుంచి వినతులు అందిన వెంటనే సంబంధిత సమస్యలను అధికారులు త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తెలిపారు. పెదకాకాని తెదేపా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. భూ సమస్యలు, ఇళ్ల స్థలాలు, సీసీ రోడ్లు, స్తంభాలు, పింఛన్ల వంటి పలు సమస్యలపై 58 అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించి ఆయా శాఖల అధికారులకు అందజేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు.

ఆరోగ్య శిబిరం నిర్వహణ

అవగాహన కల్పిస్తున్న వైద్యులు, సిబ్బంది

చేబ్రోలు, న్యూస్‌టుడే: చేబ్రోలు మండలంలోని శేకూరులో వేజండ్ల పీహెచ్‌సీ వైద్యాధికారి బాబూరావు ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. శేకూరుకు చెందిన ఒక మహిళకు స్క్రబ్ టైఫస్ నిర్ధారణైనట్లు తెలియడంతో గ్రామస్థుల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో గ్రామంలో జ్వరాలపై సర్వే నిర్వహించారు. సంబంధిత మహిళకు జ్వరంతోపాటు ఇతర వ్యాధులు ఉండటంతోనే ర్యాపిడ్ టెస్టులో పాజిటివ్ అని వచ్చిందని బాబూరావు తెలిపారు.

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్‌తో ఎవరూ భయపడొద్దని, సకాలంలో చికిత్స తీసుకోవడం ద్వారా నివారించవచ్చని నందులపేట యూపీహెచ్‌సీ వైద్యాధికారి వేముల ప్రియాంక పేర్కొన్నారు. బుధవారం స్థానికంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇప్పటివరకు తెనాలి పరిసర ప్రాంతాల్లో స్క్రబ్ టైఫస్ వచ్చినట్లు నిర్ధారణ కాలేదని ఆమె వివరించారు.

పక్కాగా కార్యాచరణ ప్రణాళిక అమలు

మాట్లాడుతున్న మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ, చిత్రంలో ఇతర అధికారులు

తెనాలి టౌన్: ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల సామర్థ్యాలు బలోపేతం చేసేందుకు 75 రోజుల కార్యాచరణ ప్రణాళిక, పదో తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీనారాయణ, జయంతిబాబు స్పష్టం చేశారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం ప్రధానోపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రణాళికల విధి విధానాలు, లక్ష్యాలను వివరించారు.

కొడాలి వీరయ్య సేవలు చిరస్మరణీయం

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యే ఆనందబాబు తదితరులు

తెనాలి(కొత్తపేట), : వైద్యుడిగా, ప్రజాప్రతినిధిగా వేమూరు మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ కొడాలి వీరయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు కొనియాడారు. తెనాలిలోని శ్యామల రత్నమ్మ, డాక్టర్ మేజర్ వుల్లక్కి స్మారక ఐఎంఏ తెనాలి అసోసియేషన్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన వీరయ్య సంస్మరణ సభలో వారు పాల్గొని మాట్లాడారు. తెనాలి అమరావతి కాలనీలోని పార్కుకు కొడాలి వీరయ్య పార్కుగా నామకరణం చేసినట్లు వారు తెలిపారు. అంతకుముందు వీరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించారు. పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, నన్నపనేని సుధాకర్, వాసిరెడ్డి నాగేశ్వరప్రసాద్, వాసిరెడ్డి రవి, ప్రియబాంధవి, అప్పసాని రాజేష్, విజయబాబు పాల్గొన్నారు.

విద్యార్థినుల సమస్యలపై ఆరా

విద్యార్థినులతో మాట్లాడుతున్న సీఐ, ఎస్సై, సిబ్బంది

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి మండలం అంగలకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గ్రామీణ సర్కిల్ సీఐ నాయబ్ రసూల్, ఎస్సై ఆనంద్, సిబ్బంది బుధవారం పరిశీలించారు. ఇంటర్ విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలపై ఆరా తీశారు. ప్రతి శనివారం మహిళా పోలీసు పర్యటన, సమస్యలు ఏమైనా ఉంటే ఆమెకు తెలియజేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయిని అనురాధ, ఉపాధ్యాయులతోనూ మాట్లాడారు. కొద్ది రోజుల క్రితం మంత్రి నాదెండ్ల మనోహర్ పాఠశాలను సందర్శించిన క్రమంలో రాకపోకల సందర్భంగా మార్గమధ్యలో కొంత మంది ఆకతాయిల వల్ల తాము ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థినులు ఫిర్యాదు చేశారు. దీంతో కొన్ని రోజులుగా పోలీసులు పలు ప్రాంతాల్లో నిఘా ఉంచి పలువురికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ క్రమంలో పాఠశాలనూ సందర్శించి, అందరికీ పోలీసుల ఫోన్ నంబర్లు ఇచ్చారు.

పాఠశాలల్లో సామగ్రి సర్దుబాటు

కొల్లిపర, న్యూస్‌టుడే: ప్రాథమిక పాఠశాలల విలీనంతో సామగ్రి సర్దుబాటు దిశగా అధికారులు చర్యలు చేపడుతున్నారు. నమూనా ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుతో సమీపంలోని ప్రాథమిక పాఠశాలలు 1, 2 తరగతులకే పరిమితమయ్యాయి. 3, 4, 5 తరగతుల విద్యార్థులను మోడల్ పాఠశాలలకు మార్చారు. దీంతో మౌలిక వసతుల సమస్యను అధికారులు గుర్తించారు. సమస్యను అధిగమించేందుకు తక్కువగా విద్యార్థులున్న పాఠశాలల్లోని సామగ్రిని అవసరమైన బడులకు సర్దుబాటు చేస్తున్నారు.

పూర్తయిన వంతెన నిర్మాణం

పొన్నూరు, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని 16వ వార్డు శ్రీనగర్‌కాలనీలో సాగునీటి కాలువపై ఎట్టకేలకు వంతెన నిర్మాణం పూర్తయింది. ఇక్కడ వారధి ప్రమాదకరంగా మారడంతో గత వైకాపా పాలనలో నూతన వంతెన నిర్మాణ పనులకు ప్రతిపాదనలు వెళ్లాయి. నిధులు మంజూరు చేశామని అప్పటి నేతలు గొప్పగా చెప్పినా.. పనులు ప్రారంభం కాలేదు. దీంతో ఆ మార్గంలో రాకపోకలు నిర్వహించే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.9 లక్షలు మంజూరు చేశారు. నిధులు మంజూరు చేసి నెలలు గడుస్తున్నా పనులు మొదలుకాకపోవడంతో 'నిధులిచ్చారు.. పనులు మరిచారు' శీర్షికన ఈ ఏడాది సెప్టెంబరు 26న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన పురపాలక సంఘం అధికారులు వెంటనే పనులు ప్రారంభించి రెండున్నర నెలల్లో పూర్తిచేశారు.

ఫొటోగ్రఫీ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సురేష్‌కుమార్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: తెలంగాణలోని కామారెడ్డి జిల్లా గాంధారిలో నిర్వహించిన 'జాతీయ ఫొటోగ్రఫీ వర్క్‌షాప్'లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (ఏఎన్‌యూ) విద్యార్థులు సత్తా చాటారు. డిప్లొమా ఇన్ ఫొటోగ్రఫీ చేస్తున్న విద్యార్థులు కొప్పుల గోపాలరావు, నక్క వెంకట లక్ష్మి నారాయణ ఉత్తమ ఫొటోగ్రాఫర్ అవార్డులు పొందారు. డిసెంబరు 6, 7 తేదీల్లో తెలంగాణ ఫొటోగ్రఫీ అకాడమీ, వివిడ్ ఫొటోగ్రఫీ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటో టూర్‌లో భాగంగా ఏఎన్‌యూ విద్యార్థులు తీసిన చిత్రాలు అవార్డులు సాధించాయి. ఈ సందర్భంగా విద్యార్థులను ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సురేష్‌కుమార్ అభినందించారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ జ్యోతిర్మయి, అధ్యాపకులు తమ్మా శ్రీనివాసరెడ్డి, భాస్కర్‌రావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి మండలం కొలకలూరులో రూ.12.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు కొలకలూరు-2 ఎంపీటీసీ కాలిశెట్టి ఫణికుమార్ బుధవారం శంకుస్థాపన చేసి ప్రారంభించారు. మాజీ ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అభినందన వేడుక

తెనాలి టౌన్: తెనాలి ఎన్జీవో అసోసియేషన్ నూతన కార్యవర్గ అభినందన వేడుక మంగళవారం రాత్రి నిర్వహించారు. తహసీల్దార్ గోపాలకృష్ణతో పాటు వివిధ విభాగాల అధికారులు హాజరై అభినందనలు తెలిపారు.

ఊపందుకున్న ధాన్యం కొనుగోళ్లు

కొల్లిపర, న్యూస్‌టుడే

ధాన్యం బస్తాలను లారీలోకి ఎక్కిస్తున్న హమాలీలు

తెనాలి నియోజకవర్గ వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. కూటమి ప్రభుత్వం చేపట్టిన పకడ్బందీ చర్యలతో ధాన్యం సేకరణ సాఫీగా సాగుతోంది. మధ్యలో ప్రతికూల వాతావరణం, సంక్లిష్ట పరిస్థితులు, సాంకేతిక సమస్యలు ఏర్పడినా వాటన్నింటినీ అధిగమిస్తూ అధికారులు కొనుగోళ్లు చేపడుతున్నారు. కొల్లిపర మండల పరిధిలో గతేడాది కొనుగోలు చేసిన లక్ష్యాన్ని సైతం అధిగమించారు. అక్కడ గతంలో 5,200 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే ప్రస్తుత సీజన్‌లో ఇప్పటికే 4,734 మె.ట సేకరించారు. మరో 2,695 మె.ట కొనుగోళ్లకు రైతులకు టోకెన్లు పంపిణీ చేశారు. తెనాలి రూరల్ పరిధిలో 2,480 మె.ట సేకరించగా మరో 426 మె.ట సేకరించాల్సి ఉంది. నాయకులు, అధికారుల పనితీరు పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

తుది దశలో వరికోతలు: కొల్లిపర, తెనాలి రూరల్ మండలాల్లో వరికోతలు తుది దశకు చేరుకున్నాయి. కొల్లిపర మండల పరిధిలో 14,890 ఎకరాల్లో వరి సాగవుతోంది. కుంచవరం, అత్తోట, శిరిపురం, దావులూరు గ్రామాలతో పాటు తెనాలి రూరల్ మండలంలోని కొలకలూరులో కొంతమేర వరి కోతలు జరగాల్సి ఉంది.

వివరాలు (మెట్రిక్ టన్నుల్లో..)

మండలం	లక్ష్యం	జరిగిన కొనుగోళ్లు	చేయాల్సినవి	మొత్తం
కొల్లిపర	5,000	4,734	2,695	7,429
తెనాలి రూరల్	5,000	2,480	426	2,906

మానవ హక్కులపై అవగాహన ఉండాలి

మాట్లాడుతున్న షేక్ బాజీ

పొన్నూరు, న్యూస్‌టుడే: సమాజంలోని ప్రతి ఒక్కరికి మానవ హక్కులపై అవగాహన ఉండాలని పొన్నూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజీ పేర్కొన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని లయన్స్ క్లబ్‌లో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం చట్టపరమైన మార్గాలు ఉన్నాయని, వాటిని ఉల్లంఘించినప్పుడు న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: హక్కులు, బాధ్యతలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని, రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమాన ప్రాధాన్యత ఇచ్చిందని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు వేజళ్ల ఉమామహేశ్వర్ తెలిపారు. బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా తెనాలి మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పురపాలక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యాయవాది పద్మావతి, ప్రధానోపాధ్యాయిని భారతి, మహబూబ్, సరళ, విజయ్ పాల్గొన్నారు.

క్రైమ్ కార్నర్

మేనల్లుడి ఆత్మహత్య కేసులో మేనమామ అరెస్ట్

పెదకాకాని, న్యూస్‌టుడే: మేనల్లుడు ఆత్మహత్య చేసుకునేలా మోసానికి పాల్పడిన మేనమామను బుధవారం అరెస్ట్ చేసినట్లు సీఐ నారాయణస్వామి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన షేక్ జబ్బార్ తాను వ్యాపారం చేసుకోవడానికి సాయం చేయాలంటూ అదే గ్రామంలోని మేనల్లుడైన షేక్ అహ్మద్‌ని కోరాడు. దీంతో అహ్మద్ తన ఇంటిని గుంటూరులోని ప్రైవేటు బ్యాంకులో తాకట్టు పెట్టి రూ.4 లక్షలు తెచ్చి ఇచ్చాడు. రెండు నెలలు వాయిదాలు సక్రమంగా కట్టిన జబ్బార్ తర్వాత తెలంగాణకు వెళ్లిపోయాడు. దీంతో బ్యాంకు అధికారులు వాయిదాలు కట్టాలని మేనల్లుడిపై ఒత్తిడి తెచ్చారు. మనస్తాపానికి గురైన అతను ఇంట్లో ఫ్యాన్‌కి ఉరివేసుకొని కొన్ని రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నారు.

వివాహిత బలవన్మరణం

పెదకాకాని, న్యూస్‌టుడే: ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బుధవారం తక్కెళ్లపాడులో జరిగింది. ఎస్సై మిరాజ్ కథనం ప్రకారం.. అచ్చంపేట మండలం శ్రీనివాసతండాకు చెందిన భూక్య సిద్దూ నాయక్, జ్యోతిబాయికి 13 ఏళ్ల క్రితం వివాహమైంది. కుమారుడు, కుమార్తె సంతానం. ఆరేళ్ల క్రితం ఉపాధి కోసం తక్కెళ్లపాడు వచ్చారు. భర్త కుటుంబ పోషణను పట్టించుకోవడం లేదని మంగళవారం రాత్రి భార్య నిలదీయగా ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. మనస్తాపానికి గురైన ఆమె ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది.

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: సంగం జాగర్లమూడి మలుపులో ఎదురెదురుగా వచ్చిన రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు గాయపడిన ఘటనపై గ్రామీణ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు.

భర్త వేధిస్తున్నాడని ఫిర్యాదు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: భర్త వేధిస్తున్నాడని గుడివాడకు చెందిన మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామీణ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు.

రౌడీ షీటర్ల బైండోవర్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలువురు రౌడీషీటర్లను తహసీల్దార్ గోపాలకృష్ణ వద్ద బుధవారం బైండోవర్ చేయగా, తీరు మార్చుకోవాలని స్పష్టం చేశారు.

12న పొన్నూరులో జాబ్ మేళా

పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగులతో పాటు ఇతర ప్రాంతాల్లోని యువత కోసం పొన్నూరు పట్టణంలోని వెలగా నాగేశ్వరరావు ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 12న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ బుధవారం ఆవిష్కరించారు. జాబ్ మేళాలో మొత్తం 32 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నట్లు చెప్పారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్, ఫార్మసీ అర్హత కలిగిన వారికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నట్లు వెల్లడించారు. వివరాలకు 9908565667, 9666545975 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ సరికాదు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: వైకాపా హయాంలో మంజూరు చేసిన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలనే కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని 74 వేల మంది వ్యతిరేకిస్తూ సంతకాలు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు చేపట్టిన సంతకాల సేకరణ ప్రతులను బుధవారం గుంటూరుకు తరలించారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
పొన్నూరు బ్రాంచ్, 15-1-85, జిబిసి రోడ్డు, పొన్నూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522124.
ఫోన్ : 8925952628, ఇ-మెయిల్ ఐడి : iob2628@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com నందు గల ఇ-వేలం ఫ్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: 1. మెస్సర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఫెర్టిలైజర్స్, ప్రొప్రయిటర్ : నున్న శ్రీనివాసరావు, షాప్ నెం.23-26-5, షరఫ్ బజార్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎదురుగా, పొన్నూరు, గుంటూరు జిల్లా - 522124, ఆంధ్రప్రదేశ్. 2. నున్న శ్రీనివాసరావు (ఋణగ్రహీత & తనఖాదారు), తండ్రి : రామయ్య, అన్నపర్రు, పెదనందిపాడు మండలం, గుంటూరు జిల్లా - 522235, ఆంధ్రప్రదేశ్.

బకాయి మొత్తం : తేది.30.09.2025 నాటికి రూ.6,07,866.20/-, NPA తేది. 22.11.2022, డిమాండ్ నోటీసు తేది : 03.12.2022,

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.30.11.2022 నాటికి రూ.3,62,938.20/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: 18-03-2023

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.18.03.2023 నాటికి రూ.3,75,260.20/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు

స్థిరాస్తి వివరములు: ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, పొన్నూరు మున్సిపాలిటీ, నిడుబ్రోలు, బ్లాక్-9, కరణంగారి బజారు దగ్గర, సమీప డి.నెం.9-9-2, ప్లాట్ నెం.240/2 వద్ద 187 చ॥గ॥ల నివాస స్థల విస్తీర్ణంలో సెమి-ఫినిష్డ్ క్రింది అంతస్తుతో కూడిన ఆర్‌సిసి ఫ్రేమ్డ్ నివాస భవనం యావత్తు ఆస్తి. కామన్ హద్దులు: తూర్పు : మున్సిపల్ రోడ్డు, దక్షిణం: కాట్రగడ్డ గోపాలరావు గారి ఆస్తి, పడమర : సాయిబాబా గుడి ట్రస్ట్ ఆస్తి, ఉత్తరం: నన్నపనేని శివన్నారాయణ గారి ఆస్తి.

రిజర్వుధర: రూ.18,90,000/- ధరావత్తు ధర : రూ.1,89,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

వేలం తేది మరియు సమయం: తేది.26-12-2025, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల వరకు మరియు https://baanknet.com ఫ్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.com పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 22-12-2025, సాయంత్రం 5.00 గంటలలోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి ఋణభారములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.11-12-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:11-12-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.22-12-2025, సా॥ 5.00 గం॥ల వరకు

* (ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : URL: https://baanknet.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, పొన్నూరు బ్రాంచ్, 15-1-85, జీబీసి రోడ్డు, పొన్నూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522124. ఫోన్ : 8925952628 లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network, రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.BAANKNET@psballiance.com (Website: https://baanknet.com) (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 10-12-2025, ప్రదేశం : పొన్నూరు సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

(c) eenadu

బాలలు భళా

సోలో శాస్త్రీయ నృత్యం

విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో అమరావతి బాలోత్సవం ఉత్సాహంగా కొనసాగుతోంది. రెండోరోజు బుధవారం ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు సందడి చేశారు. చిత్రలేఖనం పోటీల్లో సృజన చాటారు. మరో వేదికపై తెలుగు భాష ఔన్నత్యం, గొప్పతనాన్ని ఆవిష్కరించారు. పద్యాలు చెబుతూ వాటి భావాలు వివరించారు. వివిధ కథలు చెప్పి భళా అనిపించారు. బృందాలుగా ఏర్పడి లయబద్ధంగా కోలాటం ఆడుతూ ఆకట్టుకున్నారు. జానపద నృత్యాలతో అలరించారు. దేశభక్తి, అభ్యుదయ గీతాలు ఆలపించారు. వివిధ వేషధారణలు ధరించి ఆకట్టుకున్నారు. - న్యూస్‌టుడే, విజయవాడ సిటీ

బాలల ఆనందహేల...

ఆకట్టుకున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

చిత్రాలు వేస్తూ..

చిన్నారుల సృజనకు పట్టం.. లలితకళా ఉత్సవం

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: బాలల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఏటా లలితకళా ఉత్సవం నిర్వహిస్తున్నామని శ్రీవెంకటేశ్వర బాలకుటీర్ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ నన్నపనేని మంగాదేవి తెలిపారు. ఏటీ అగ్రహారం జేకేసీ రోడ్డులోని ఎన్‌టీఆర్ కన్వెన్షన్ హాల్లో శ్రీవెంకటేశ్వర బాలకుటీర్ 28వ లలితకళా ఉత్సవాలు బుధవారం నిర్వహించారు. వ్యవస్థాపకుల్లో ఒకరైన ప్రముఖ చిత్రకారుడు జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. రావెల సాంబశివరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు కృష్ణకుమారి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధుమూర్తి మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకత పెంపొందించడంలో లలితకళలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఏఎన్‌యూ ఇన్‌ఛార్జి వీసీ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు మాట్లాడుతూ ఈ ఉత్సవాలు ఏఐ యుగంలో కళల విలువను గుర్తు చేస్తున్నాయని ప్రశంసించారు. ఈ ఏడాది మంగాదేవి విశిష్ట సేవా పురస్కారం విరాల రాజేశ్వరరావుకు, మాలతీ ప్రమదా సాహితీ పురస్కారం వెనిగండ్ల పద్మజకు, ప్రతిభా పల్లవ పురస్కారం కంచాల శైలజ రెడ్డికి అందజేశారు. రాష్ట్ర స్థాయి సంగీత, సాహిత్య పోటీల విజేతలను సన్మానించారు. డాక్టర్ విరాల రాజేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి సాహిత్య సమీక్షలు నిర్వహించాలని సూచించారు. వెనిగండ్ల పద్మజ ప్రకృతి పరిరక్షణలో విద్యార్థుల పాత్రను ప్రస్తావించారు. శైలజ విజ్ఞానంతో పాటు కళలు కూడా అవసరమని, జిజ్ఞాసను విడిచి పెట్టరాదని సందేశమిచ్చారు. సీవోవో రమణరావు మాట్లాడుతూ విలువలతో కూడిన విద్య ప్రాముఖ్యతను గుర్తుచేశారు.

రాజేశ్వరరావు, వెనిగండ్ల పద్మజ, శైలజారెడ్డిలకు పురస్కారాలు అందజేస్తున్న మంగాదేవి, మధుమూర్తి, గంగాధరరావు

సీపీఎస్ రద్దు చేయాల్సిందే

కలెక్టరేట్ ఎదుట ఆత్మగౌరవ సభలో ఉద్యోగుల నినాదాలు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ సీపీఎస్ యూఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బుధవారం ఆత్మగౌరవ సభ చేపట్టారు. ఏపీ సీపీఎస్ సంఘ జిల్లా అధ్యక్షుడు డి.తిరుమలరెడ్డి అధ్యక్షత వహించి ప్రసంగించారు. రాష్ట్రంలోని ఉద్యోగులకు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానంలో పదవీ విరమణ పొందిన వారికి రూ.1,200 నుంచి రూ. 1,400 మాత్రమే పింఛను వస్తుందన్నారు. సీపీఎస్ విధానం అత్యంత లోపభూయిష్టంగా ఉందని, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ ఉద్యోగులకు మంచి పింఛను ఇవ్వాలని కోరారు. ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న ఓపీఎస్ విధానాన్ని కోల్పోవడం బాధాకరమన్నారు. భవిష్యత్తులో పోరాటం చేసే అన్ని సంఘాలను సమన్వయం చేసుకుని ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామన్నారు. ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు బాజీ, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బసవలింగారావు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.సాంబశివరావు.. ఆత్మగౌరవ సభకు సంఘీభావం తెలిపి ప్రసంగించారు. సభ అనంతరం కలెక్టరేట్‌లో డీఆర్వో ఖాజావలికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఏపీ సీపీఎస్ యూఎస్ ప్రధాన కార్యదర్శి దయానందకుమార్, నాయకులు కిశోర్, సైదావలి,

సంస్థాగత సంస్కరణలతో ప్రగతికి ఊతం

పంచాయతీరాజ్ ఉద్యోగుల్లో పదోన్నతుల సంతోషం

మాట్లాడుతున్న ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: 'రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ పంచాయతీరాజ్ శాఖలో సంస్థాగత సంస్కరణలకు తెరతీశారు. నా ఇన్నేళ్ల సర్వీసులో ఉద్యోగులతో మాట-మంతి వంటి కార్యక్రమం నిర్వహించడం ఇదే తొలిసారి. ఈ ప్రక్రియలో నన్ను భాగస్వామిని చేసినందుకు కృతజ్ఞతలు. 10 వేల మందికి పైగా ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వడం సాధారణ విషయం కాదు'.. అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ అన్నారు. మంగళగిరికి సమీపంలోని సీకే కన్వెన్షన్ హాల్లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగులతో పవన్‌కల్యాణ్ మాట-మంతి పేరిట బుధవారం సమావేశమయ్యారు. వేదికపై కుర్చీలు కాకుండా పీటలు ఏర్పాటు చేయడంతో పవన్‌కల్యాణ్‌తో పాటు ఉన్నతాధికారులు వాటిపై కూర్చున్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగుల కృషితో గ్రామాలకు రూ.811 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. రూ.1,007 కోట్ల పన్ను డిమాండ్ అసెస్‌మెంటు చేశారన్నారు. ప్రభుత్వం నుంచి రూ.400 కోట్లు స్టాంప్ డ్యూటీ వచ్చేలా చూస్తామన్నారు. పంచాయతీల్లో చెత్త, వ్యర్థాలు సేకరించేందుకు ట్రైసైకిళ్లు, ఇతర సామగ్రి కొనుగోళ్లకు ఉపముఖ్యమంత్రి రూ.83 కోట్లు కేటాయించారని, ఉద్యోగులు ప్రస్తావించిన సమస్యలకు జవాబుగా చెప్పారు. గుంటూరు జిల్లాకు చెందిన పంచాయతీ కార్యదర్శి ఝాన్సీ మాట్లాడుతూ 1, 2, 4 జోన్ల ఉద్యోగులకు పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేశారన్నారు. జోన్-3 ఉద్యోగులు పదోన్నతులపై కోర్టుకు వెళ్లడంతో నిలుపుదల చేశారని, వేరే జోన్ల వారితో చూసుకుంటే నష్టపోతున్నందున జీరో సర్వీసు పెట్టాలని కోరారు. కమిషనర్ కృష్ణతేజ మాట్లాడుతూ హైకోర్టుకు వెళ్లిన ఉద్యోగులతో మాట్లాడారు.. 37 మంది కేసు వెనక్కు తీసుకున్నారని, మిగిలిన నలుగురితోనూ మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో ప్రస్తావించిన సమస్యలపై పవన్‌కల్యాణ్, కమిషనర్ కృష్ణతేజ స్పందించి నిర్ణీత కాలంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అన్ని జిల్లాల నుంచి హాజరు..

సీకే కన్వెన్షన్‌కు 26 జిల్లాల నుంచి రెండు వేల మంది ఉద్యోగులు హాజరవడంతో కోలాహలం నెలకొంది. సమావేశం అనంతరం భారీగా పదోన్నతులు కల్పించినందుకు కృతజ్ఞతగా ఏపీ పీఆర్ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షుడు కె.ఎస్.వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి వై.వి.డి.ప్రసాద్, నేతలు డి.వెంకట్రావు, ఎన్.బుజ్జి తదితరులు పవన్‌కల్యాణ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శిక్షణ సంస్థ కమిషనర్ ముత్యాలరాజు, కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూలో ముగిసిన యువజనోత్సవాలు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గత మూడురోజులుగా నిర్వహిస్తున్న యువజనోత్సవాలు బుధవారంతో ముగిశాయి. గుంటూరు జేకేసీ కళాశాల ఛాంపియన్‌షిప్‌ను దక్కించుకోగా.. ఏఎన్‌యూ ఆర్ట్స్ కళాశాల రెండో స్థానంలో నిలిచింది. ముగింపు వేడుకలకు నృత్య దర్శకుడు పండు ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఏఎన్‌యూలో విద్యనభ్యసించడం గొప్ప అవకాశమని ఆయన అన్నారు. విద్యార్థులు నిరంతర సాధనతో ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని సూచించారు. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్, రెక్టార్ శివరామ్‌ప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలం, ప్రిన్సిపాళ్లు లింగరాజు, వీరయ్య, తేజోమూర్తి, ఓఎస్‌డీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జేకేసీ కళాశాల విద్యార్థులతో ఇన్‌ఛార్జి వీసీ గంగాధర్, శివరామ్‌ప్రసాద్, సింహాచలం

విజేతలు వీరే..

యువజనోత్సవాల్లో భాగంగా విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొన్నారు. లైట్ వోకల్ సోలో, క్లాసికల్ వోకల్‌లో పలకలూరులోని విజ్ఞాన్ కళాశాల విద్యార్థిని మైథిలి, క్లాసికల్ ఇన్‌స్ట్రుమెంటల్ పోటీ, జానపద కచేరిలో జేకేసీ కళాశాల విద్యార్థి బాలు, వెస్ట్రన్ వోకల్ సోలో పోటీలో ఏఎన్‌యూ సైన్స్ కళాశాల విద్యార్థి జాషువా, భారతీయ బృంద పాటల పోటీలో జేకేసీ కళాశాల తనూష బృందం, గ్రూప్ సాంగ్స్ వెస్ట్రన్ పోటీలో గుంటూరు సిమ్స్ ఫార్మసీ కళాశాలకు చెందిన క్షేత్రిమయుమ్ బృందం, జానపద బృంద నృత్య పోటీలో జేకేసీ కళాశాలకు చెందిన దలిని గ్రూప్, క్లాసికల్ డ్యాన్స్ పోటీలో ఏఎన్‌యూ ఆర్ట్స్ కళాశాల విద్యార్థిని శ్రీయ మొదటి బహుమతులు సాధించారు. క్విజ్‌లో ఏఎన్‌యూ వ్యాయామ కళాశాలకు చెందిన శ్రేయశంకర్ బృందం, డిబేట్‌లో ఆర్ట్స్ కళాశాల జాక్విలిన్, ఉపన్యాసంలో సిమ్స్ కళాశాలకు చెందిన అస్మ, ఒన్ యాక్ట్ ప్లే లో జేకేసీ కళాశాల విద్యార్థిని విరూపాక్ష, స్కిట్‌లో ఆర్ట్స్ కళాశాల సత్యరామకృష్ణ బృందం, మైమ్స్‌లో వ్యాయామ కళాశాల మనోజ్ బృందం, మిమిక్రీలో ఏఎన్‌యూ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి రాజేశ్వరరావు, స్పాట్ పెయింటింగ్‌లో ఆర్ట్స్ కళాశాల విద్యార్థి వరప్రసాద్ విజేతలుగా నిలిచారు. పోస్టర్ మేకింగ్, కార్టూనింగ్‌లో ఆర్కిటెక్చర్ కళాశాల విద్యార్థి భానుప్రకాష్, మట్టి బొమ్మల విభాగంలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థి సంతోష్, ముగ్గుల పోటీలో జేకేసీ కళాశాల విద్యార్థి ఉమామహేశ్వరరావు, స్పాట్ ఫొటోగ్రఫీలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థి షేక్ ఇంతియాజ్ గెలుపొందారు.

13న మెగా లోక్‌అదాలత్

గుంటూరులీగల్, న్యూస్‌టుడే: ఈ నెల 13న మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు జిల్లా జడ్జి నాగరాజ తెలిపారు. జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో స్వల్ప క్రిమినల్ కేసులతో పాటు ఇతర సివిల్, వాహన ప్రమాద కేసులను కూడా రాజీ మార్గంలో పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. లోక్‌అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకుంటే కక్షిదారులకు మేలు జరుగుతుందని, సత్వర న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు.

సాంకేతికతతో విద్యా ప్రమాణాల మెరుగు

బ్రోచర్ విడుదల చేస్తున్న జశుబాయి హీరాభాయ్ చౌధరి, ప్రిన్సిపల్ డాక్టర్ విద్యాధర తదితరులు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: సాంకేతికతతో విద్యాప్రమాణాలు మెరుగుపడతాయని ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) వైస్ ప్రెసిడెంట్ జశుభాయి హీరాభాయ్ చౌధరి అన్నారు. చోడవరం చిప్స్ ఫార్మసీ కళాశాలలో 'ఆధార్ ఎనేబుల్డ్ బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్' అమలుపై బుధవారం నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ వ్యవస్థ పూర్తిస్థాయిలో అమలైతే హాజరు నమోదు ప్రక్రియ పూర్తి పారదర్శకత, కచ్చితత్వంతో సాగుతుందన్నారు. అనంతరం చిప్స్ కళాశాలలో జనవరిలో జరిగే అంతర్జాతీయ సదస్సు 'ఇన్నోవేటివ్ ఫార్మా-2026'కు సంబంధించిన బ్రోచర్‌లను విడుదల చేశారు. పీసీఐ ఐటీ విభాగం ఛైర్మన్ సత్యమూర్తి, నిరంజన్‌బాబు, ప్రిన్సిపల్ డాక్టర్ విద్యాధర, వెంకటరమణ, ప్రసాదరావు, పలు ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపళ్లు పాల్గొన్నారు.

'ప్రభుత్వం మాటలకు.. చేతలకు పొంతన లేదు'

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేస్తామన్న ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలను వీధిపాలు చేసిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు విమర్శించారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ భవనం వద్ద ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రావాల్సిన రాయితీలను విడుదల చేయాలని కోరుతూ చేపట్టిన ఆందోళన బుధవారం నాటికి ఏడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రితో కలసి నిరసన దీక్ష శిబిరం వద్దకు వచ్చి సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వం చెబుతున్న మాటలకు..చేతలకు పొంతన లేకుండాపోయిందన్నారు.

శిబిరం వద్ద మాట్లాడుతున్న శ్రీనివాసరావు

SATTENAPALLE MUNICIPALITY : SATTENAPALLE
e-Procurement Tender Notice

Tender Notice No.25/2025-26/E1/SAPMPLTY, Dt.10-12-2025

1	No.of works	10 Nos
2	Total Value of Works	53.55 Lakhs
3	Bid Document Download Starting Date	11/12/2025 11:00AM
4	Bid Document Download End Date	26/12/2025 1:00PM
5	Last Date & Time for receipt of bids	26/12/2025 2:00PM
6	Bid Opening Date	26/12/2025 3:00PM

Further details can be seen @ e-Procurement market place at **www.tender.apeprocurement.gov.in**

Sd/- Commissioner, SATTENAPALLE MUNICIPALITY : SATTENAPALLE

మట్టి అక్రమ తవ్వకాలకు పాల్పడితే కఠిన చర్యలు

ఫిరంగిపురం: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకం పనులు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపిన వివరాల మేరకు ఫిరంగిపురం మండలం అమీనాబాద్ గ్రామ పరిధిలో మట్టి అక్రమ తవ్వకం పనులు జరుగుతున్నాయని సమాచారం అందిందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, గ్రామ రెవెన్యూ సిబ్బంది కలిసి మంగళవారం రాత్రి మట్టి తీత పనులు పరిశీలించామన్నారు. అక్కడ ఒక జేసీబీ కనిపించిందన్నారు. దాన్ని స్వాధీనం చేసుకుని రెవెన్యూ అధికారులకు అప్పగించామన్నారు. మట్టి తీత పనులు గురించి జిల్లా భూగర్భ గనులు శాఖ అధికారుల సమగ్ర విచారణ కోరామన్నారు. ఏజీ అనిల్‌బాబు, ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, ఏవో ఆదినారాయణ, గ్రామ రెవెన్యూ సిబ్బంది రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో పీపీపీ విధానంలో అభివృద్ధి

ప్రపంచ, ఆసియా అభివృద్ధి బ్యాంకుల ప్రతినిధులతో చర్చిస్తున్న సీఆర్డీఏ అధికారులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంలో పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్య విధానంలో ప్రాజెక్టుల ఎంపిక, వాటి ప్రాథమిక పరిశీలన ప్రమాణాల నిర్ధారణ తదితర అంశాలపై బుధవారం రాయపూడి సమీపంలోని సీఆర్డీఏ కార్యాలయంలో ప్రపంచ, ఆసియా అభివృద్ధి బ్యాంకుల ప్రతినిధులు అధికారులు, గుత్తేదారుల ప్రతినిధులతో చర్చలు జరిపారు. టెక్నికల్ మిషన్‌లో భాగంగా వరుసగా ఆరో రోజు పలు అంశాలపై సెషన్లు నిర్వహించారు. పీపీపీ విధానం, స్టేక్ హోల్డర్ కన్సల్టేషన్ తదితర అంశాలపై సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు, అదనపు కమిషనర్ ఏ.భార్గవ తేజలు వివరించారు.

◆ పీపీపీ విధానంలో సవాళ్లు, లోపాలు, సామర్థ్యాలు, ప్రాజెక్టుల గుర్తింపు, వాటిని సిద్ధం చేయడంలో సాధ్యాసాధ్యాలపై సమావేశంలో చర్చించారు. ఏపీ సీఆర్డీఏ కేవలం పబ్లిక్ ఫైనాన్సింగ్‌పై ఆధారపడకుండా నగర అభివృద్ధి రంగాలైన క్రీడలు, మీడియా సిటీ, మెడికల్ టూరిజం, వాల్యూ చైన్, వ్యవసాయం, హార్టికల్చర్, పర్యాటకం, వారసత్వ ప్రాంతాలు, కాలుష్యం రహిత రంగాల్లో పీపీపీ అవకాశాలపై దృష్టిసారించిందని సీఆర్డీఏ అధికారులు వివరించారు.

◆ ఈ కార్యక్రమంలో వరల్డ్ బ్యాంక్ టాస్క్ టీమ్ లీడర్ జెరాల్డ్ ఒలివర్, లీడ్ ఎకనామిస్ట్ డా. మార్సిన్ పియాట్‌కోవ్స్కీ, సీనియర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ స్పెషలిస్ట్ మార్క్ అలెగ్జాండర్ గిబ్లెట్, ఐఎఫ్‌సీ స్పెషలిస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ హర్షా ఖుబ్చందాని తదితరులు పాల్గొన్నారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్, GNT, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట, బేబి కేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 91540 85588, 91549 35588

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

ప్రైడ్ ప్రోజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16ఏ|| ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ. రోడ్‌ఫేసింగ్ CRDA, RERA 50% బ్యాంక్ లోన్, గ|| 21500/- Hyma Prasad ✆ 9959645468

గుంటూరు, పేరేచర్ల NRI ITకాలేజి ప్రక్కన ORR కి మధ్య APCRDA ప్లాట్లుకలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

WANTED

GENERAL

గుంటూరులో ప్లే స్కూల్ కోసం డూప్లెక్స్ లేదా 500 గజాలు ఉన్న Independent House ఇల్లు లీజ్‌కు కావలెను. Cell: 9667899196

TO LET

TRIPLEX VILLA
Luxury A Type 4 BHK Villa for Rent and available in Premium Gated Community Raintree Park. Opp Nagarjuna University.
9848112678

JOBS

Panini Granites Pvt. Ltd., Guntur - Vacancies A reputed Granite Export Unit invites applications for the following positions: 1. Accounts 2. Marketing & Blocks Marking 3. Quality Supervisor Eligibility: Any Graduate, 0-3 years experience Salary: Rs.15,000 - Rs.25,000 Send CV to: contact@paninigranites.com Contact: 8008511287

Wanted exp female Telecallers in educational consultancy in lakshmipuram, Guntur. Sal:10 to 15k. Qual: Degree. 90529 75353.

Jayalakshmi Nexa Hiring for Autonagar Guntur. Good opertunity for Freshers / Experienced. Whatsapp: 91007 87054.

కావలెను: Vicks & Tide కంపెని నందు పనిచేయుటకు Sales Executives & Delivery Boys ★ Location: Guntur & Sattenapalli ★ Attractive Salary + Incentives. ✆ 97051 23436, 95812 34542.

గుంటూరు, లక్ష్మీపురం నందు క్రొత్తగా ప్రారంభించిన బోటిక్ నందు పనిచేయుటకు Sitching వర్క్ వచ్చిన లేడీస్ కావలెను. 80192 08772.

ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో రైతుల వద్ద వారు పండించిన సరుకు కొని లారీలలో లోడింగ్ చేయించుటకు ఫీల్డ్ స్టాఫ్ కావలెను . 77310 66066

30-65Yrs బ్యాంక్ అనుబంధ సంస్థలో జీతం+Inc 35వేలు టీంమేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్. Q:10th, డిగ్రీ. రిటైర్డ్ బిజినెస్ ఇన్సూరెన్స్ ఏజంట్స్ మ్యూచువల్‌ఫండ్స్. నోటార్గెట్. ✆90524 70111

SHO కు MLT, DMLT,BSc - MLT, ANM, GNM లు కావలెను. జీతం 8-10 వేలు. సంప్ర: SHO, 2/1 బ్రాడీపేట, గుంటూరు. ✆: 98483 91212.

రఘు రామ్ క్లినిక్, బ్రాడీపేట, గుంటూరు నందు పని చేయుటకు అనుభవమున్న ల్యాబ్ టెక్నిషియన్స్, ల్యాబ్ శాంపిల్ బాయ్స్, కావలెను 95508 92787.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

మంగళగిరిలో కొత్తగా ప్రారంభించిన భారత పెట్రోలియం బంకులో పనిచేయుటకు పంపు గర్ల్స్ మరియు స్వీపర్స్ కావలెను. ఫోన్ : 98495 82369.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50) టెలీకాలర్స్ (10) DDDలు (10) కావలెను. 99920 82456.

SECURITY GUARDS

సెక్యూరిటిగార్డులు కావలెను. నరసరావుపేటలో 30రోజులు పనిచేయుటకు. రోజుకి రూ॥ 550/- . ఏజ్: 20-50. ✆ 80994 44758/ 63012 23697.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	48,555
అమ్మకాలు:	47,152
నిల్వలు:	13,892

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ..ల్లో)

334	10,000-17,200
నంబర్ 5	11,500-15,500
341	10,500-16,500
సూపర్10	11,500-16,000

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-15,700
బాడిగ	10,500-16,700
దేవనూరు డీలక్స్	11,000-16,500
ఆర్మూర్	10,500-12,800

ఏసీ కామన్ వెరైటీ

334	10,500-17,000
నంబర్ 5	11,000-15,300
341	11,000-16,400
4884	11,500-14,300

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	11,000-14,800
బాడిగ	10,000-16,900
దేవనూరు డీలక్స్	10,500-16,000
తాలు	5,200-7,600

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

91.9FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఏపీఎస్పీ ఆరో బెటాలియన్‌కు సీఎం రాక 16న

క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్‌జిందాల్

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంగళగిరి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్‌కు ఈ నెల 16వ తేదీ ముఖ్యమంత్రి చంద్రబాబు రానున్నారు. ఏపీ పోలీసుశాఖ నిర్వహించిన కానిస్టేబుల్ చివరి పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేయనున్నారు. ఇందుకుగానూ చేపట్టాల్సిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, తెనాలి సబ్‌కలెక్టర్ సంజనాసింహా, ఎస్పీ వకుల్‌జిందాల్ ఇతర అధికారులతో కలసి బుధవారం పరిశీలించారు.

పరిశోధనా రంగంలో సహకారానికి ఒప్పందం

ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న సంస్థల ప్రతినిధులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో ముందుకు సాగుతున్న ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ పరిశోధనలను విస్తృత పరిచేందుకు ముందడుగు వేస్తోంది. రాష్ట్రంలో పేరున్న విద్యా సంస్థగా గుర్తింపు పొందిన శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీతో బుధవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. వర్సిటీ వీసీ ఆచార్య సతీష్ కుమార్, రిజిస్ట్రార్ ప్రేమ కుమార్, శ్రీవిష్ణు గ్రూప్ ఛైర్మన్ డా.రవిచంద్ర రాజగోపాల్ పరస్పరం ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేశారు. అయిదేళ్ల పాటు కొనసాగనున్న ఈ ఒప్పందంలో పరిశోధనలు, కార్యశాలల నిర్వహణ, ఫండింగ్, విద్యాసంబంధిత కార్యకలాపాలు వంటి కీలక అంశాల్లో రెండు సంస్థల మధ్య సహకారం కొనసాగనుంది.

ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీ


మంత్రి లోకేశ్‌తో మోహనకృష్ణ

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ మారుతుందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పేర్కొన్నారు. అమెరికా పర్యటనలో మంత్రి నారా లోకేశ్‌తో కలిసి ఆయన పాల్గొంటున్నారు. మోహనకృష్ణ మాట్లాడుతూ ఏపీ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేయాలన్న లక్ష్యంతో అమెరికాలో మంత్రి లోకేశ్ చేపట్టిన పర్యటనకు అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు దిగ్గజ కంపెనీల సీఈవోలతో వరుస సమావేశాలు జరిపి పెట్టుబడులు రప్పించేందుకు మంత్రి లోకేశ్ చేస్తున్న శ్రమ, పడుతున్న కష్టం అభినందనీయమన్నారు. గూగుల్ సంస్థ సీఈవో సుందర్ పిచాయ్‌తో భేటీ జరపడంతో విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు ముందుకొచ్చారు. విశాఖలో ఏ1 డేటా సెంటర్ ప్రాజెక్టు పనుల ప్రారంభంపై చర్చించారు. లోకేశ్‌తో కలిసి అమెరికా పర్యటన దిగ్విజయంగా జరగడం సంతోషంగా ఉందని మోహనకృష్ణ వెల్లడించారు.

తుళ్లూరులో జాతీయ సమైక్యత శిబిరం 13న

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: లింగ వివక్షకు వ్యతిరేకంగా ఈనెల 13న జిల్లాలోని తుళ్లూరులో జాతీయ సమైక్యత శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హాజరు కానున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్‌ను ఆదేశిస్తూ రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సీఈవో వాకాటి కరుణ ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో డీఆర్‌డీఏ, వెలుగు అధికారులు తుళ్లూరులో ఏర్పాట్లు చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో ౹కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, రిటైల్ ధర - 152, చికెన్ విత్‌స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

బాలుర క్రికెట్ జట్టు ఎంపిక 14న

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: ఈనెల 14న అండర్-12 బాలుర జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం త్రీమెన్ కమిటీ సభ్యులు మనోజ్ సాయి, మహతిశంకర్, సుధాకర్ బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అరండల్‌పేట 10వ లైను మూడో అడ్డరోడ్డులోని మాజేటి గురవయ్య పాఠశాల క్రీడా మైదానంలో పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఉదయం 7.30 గంటలకు సొంత క్రికెట్ కిట్ బ్యాగ్ తీసుకొచ్చి రిపోర్టు చేయాలన్నారు. 2013, సెప్టెంబరు 1వ తేదీ తర్వాత జన్మించిన వారు అర్హులని, జనన ధ్రువీకరణపత్రంతో హాజరుకావాలని సూచించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

? పొలకంపాడులోని ప్రధాన రహదారి మార్జిన్ కోతకు గురై ప్రమాదభరితంగా ఉంది. నిత్యం ఈ మార్గంలో పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. - సాంబశివరావు

✔ ఇంజినీరింగ్ సిబ్బందిని పంపి సమస్యను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. - అలీంబాషా, కమిషనర్, నగరపాలక సంస్థ, మంగళగిరి - న్యూస్‌టుడే, తాడేపల్లి

జీతాలు చెల్లించాలని నిరసన

తుళ్లూరు: పెండింగ్ జీతాలు చెల్లించాలని తుళ్లూరులో పని విరామ సమయంలో పారిశుద్ధ్య కార్మికులు నిరసన తెలిపారు. 10వ తేదీ వచ్చినా రాజధాని పారిశుద్ధ్య కార్మికులకు సీఆర్డీఏ జీతాలు చెల్లించకపోవడం దారుణమని రాజధాని కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షుడు ఎం. రవి విమర్శించారు.

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

వ్యర్థాల తొలగింపు

స్పందనకు వందనం

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండ గ్రామం స్వరాజ్ నగర్ మురుగు కాలువలో వ్యర్థాలు చేరాయి. అందులో ఉన్న తాగు నీటి పైపులైన్‌కు లీకులు ఏర్పడ్డాయి. ఈ సమస్యపై ఈ నెల 9న 'కలుషిత నీటి దిక్కు' శీర్షిక 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన ఎంపీడీవో సమత వాణి పంచాయతీ కార్మికులతో ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. పైపులైన్ మరమ్మతులు చేయించారు.

భూములిస్తాం.. భరోసా ఇవ్వండి

సమావేశానికి హాజరైన గ్రామస్థులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధానిలో రెండో విడత భూ సమీకరణకు సంబంధించి వడ్డమాను గ్రామంలో బుధవారం మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ గ్రామస్థులతో సమావేశమయ్యారు. తమ భూ సమీకరణకు అనుకూలమేనని, కానీ తమ అభ్యర్థనలు పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమరావతి నిర్మాణం కోసం భూములు ఇచ్చే ప్రతి రైతుకు మేలు జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. రైతులు ఇచ్చిన ప్రతి అభిప్రాయాన్ని నోట్ చేసుకుని పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సీఆర్డీఏ అదనపు కమిషనర్ ఏ.భార్గవ తేజ, తుళ్లూరు మండలం తెదేపా అధ్యక్షుడు ధనేకుల వెంకట సుబ్బారావు, మైనేని హరి తదితరులు పాల్గొన్నారు.

రాయితీలు ఇవ్వాలి..

భూములు ఇచ్చిన రైతులకు 15 సంవత్సరాలు కౌలు ఇవ్వాలి. చదువుకొనే విద్యార్థులకు ఫీజుల్లో ప్రత్యేక రాయితీలు ఇవ్వాలి. ప్లాట్లపై బ్యాంకు రుణాలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. - పారా రమాదేవి

నిర్దిష్ట సమయంలో పూర్తి చేయండి

ప్రభుత్వాలు మారినా రాజధాని నిర్మాణ పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేసేలా భరోసా ఇవ్వాలి. రైతుల బ్యాంకు రుణాలు మాఫీ చేయాలి. - అల్లపూర్ల చంద్రరావు

అన్నదాతలకు వరంగా మారేనా..?

ఏళ్లుగా పూర్తికాని ఎత్తిపోతల పథకం ● అన్నదాతలకు తప్పని తిప్పలు

పెదనందిపాడు, న్యూస్‌టుడే

నిరుపయోగంగా పంప్‌హౌస్

రైతులకు సాగునీరు అందించే దిశ పెదనందిపాడు మండలం ఉప్పలపాడు సమీపంలో ఓగేరువాగు వద్ద నిర్మిస్తున్న అన్నవరం ఎత్తిపోతల -2 పథకం పనులు ఏళ్ల తరబడి నుంచి కొనసాగుతుండటంతో రైతులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. రాష్ట్ర నీటి పారుదల సంస్థ ఆధ్వర్యంలో రూ.7.20 కోట్ల ఖర్చుతో నాలుగు గ్రామాలకు చెందిన రైతులకు సాగునీరు అందించేందుకు 2018లో పనులు చేపట్టారు. అప్పటి నుంచి పథకం పనులు పూర్తికాక రైతులు సాగునీటి కోసం ఏటా ఎదురు చూడక తప్పడం లేదు. ఈ ఏడాది అయినా పథకం పనులు పూర్తి చేసి సాగునీరు అందించాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

✱ పథకం పూర్తయితే అన్నవరానికి 553 ఎకరాలు, పాలపర్రు 720 ఎకరాలు, ఉప్పలపాడు 68 ఎకరాలు, రాజాపాలెం 59ఎకరాలకు సాగు నీరు అందుతుంది. రైతులకు సమృద్ధిగా పంటలు పండేందుకు వీలు కలుగుతుంది.

85 శాతం పనులు పూర్తి..

ఈ పథకానికి 60 అడుగుల ఎత్తు, 15 అడుగుల వెడల్పు గల బావిని నిర్మించారు. 3 మోటార్లను అమర్చారు. 7 కిలోమీటర్ల పొడవున పైపులైన్ వేశారు. 85 శాతం పనులు పూర్తి చేశారు. ఇంకా 3 కిలోమీటర్ల పొడవున పైపులైన్ వేయవలసి ఉంది.

నెరవేరని దాత ఆశయం..

ఎత్తిపోతల పథకం నిర్మాణానికి అన్నవరానికి చెందిన గజేశుని వెంకటరామయ్య 50 సెంట్ల పొలాన్ని ఉచితంగా అందజేసి ఉదారత చాటారు. పనులు ఇన్నేళ్లుగా పూర్తి కాకపోవడంతో ఆయన ఆశయానికి గండి కొట్టినట్లు అయ్యిందని రైతులు వాపోతున్నారు.

మార్చి నాటికి పనులు పూర్తిచేస్తాం

మార్చి 2026 నాటికి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తాం. ప్రస్తుతం పొలాల్లో పైరులు ఉండటంతో పైపులు వేసేందుకు అవకాశం లేదు. - గోపి, ఏఈ, నీటిపారుదల అభివృద్ధి సంస్థ, చిలకలూరిపేట

రూ.20 లక్షల సీఎస్‌ఆర్ నిధులతో మరుగుదొడ్లు

తాడేపల్లి: తాడేపల్లిలో రూ.12 లక్షలు, వడ్డేశ్వరంలో రూ.8 లక్షలతో జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నెస్లే సంస్థకు చెందిన సీఎస్ఆర్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లను బుధవారం ప్రారంభించారు. మంత్రి నారా లోకేశ్ సూచనల మేరకు ఆధునిక సౌకర్యాలతో వీటిని నిర్మించారు. ఆ సంస్థ జనరల్ మేనేజర్ వసీం, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు జోజప్ప, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక విద్యుత్తు అదాలత్ 12న

తాడేపల్లి: మంగళగిరిలోని చిల్లపల్లి నాగేశ్వరరావు కల్యాణ మండపంలో ఈ నెల 12వ తేదీ ప్రత్యేక విద్యుత్తు అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సంజీవరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు జరిగే అదాలత్‌లో సీజీఆర్ఎఫ్ ఛైర్మన్ వీకే విక్టర్ ఇమ్మాన్యుయేల్ హాజరవుతారు. మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల పరిష్కారం కోసం లోక్ అదాలత్‌కు హాజరు కావాలని కోరారు.

కావలెను

మంగళగిరి వి.టి.జె.యం & ఐ.వి.టి.ఆర్ డిగ్రీ కళాశాల నందు కంప్యూటర్ సబ్జెక్టు బోధించుటకు M.Sc Computers /MCA అర్హత గల అధ్యాపకులు కావలెను. మీ అర్హత పత్రాలతో ది.20-12-2025 లోగా కళాశాలలో ప్రిన్సిపల్ వి.టి.జె.యం & ఐ.వి.టి.ఆర్ డిగ్రీ కళాశాల, మంగళగిరి. అడ్రస్‌కు పంపగలరు. ఫోన్ నెం: 97056 18919కు సంప్రదించగలరు.

స్క్రబ్ టైఫస్‌పై అవగాహన

దుగ్గిరాల, న్యూస్‌టుడే: తీవ్ర తలనొప్పి, శరీర నొప్పులు(ఒళ్లు నొప్పులు), జ్వరం, చర్మంపై దద్దుర్లు తదితర లక్షణాలు ఉంటే వెంటనే ఆరోగ్య కార్యకర్తల్ని సంప్రదించాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అబ్దుల్ రెహమాన్ అన్నారు. బుధవారం ఆసుపత్రిలో స్క్రబ్‌టైఫస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్య సలహాలు, చికిత్స తీసుకుంటే ఎటువంటి ప్రమాదం ఉండదని, నిర్లక్ష్యం చేస్తే ఇబ్బంది ఏర్పడుతుందని అన్నారు. సమాజ ఆరోగ్య అధికారి సునీత, భాగ్యలలిత తదితరులున్నారు.

కౌశల్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

డీఈవో రేణుకతో ఎంపికైన విద్యార్థులు

కాకుమాను, న్యూస్‌టుడే: కాకుమాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు కౌశల్ పరీక్షల జిల్లా స్థాయిలో పాల్గొన్నారు. ఆ పరీక్షల్లో ప్రతిభ చూపించారు. విద్యార్థులు విలియంబాబు, కీర్తన, ప్రియాంకలు రాష్ట్ర స్థాయిలో జరిగే పరీక్ష పోటీలకు వారు ఎంపికయ్యారు. కౌశల్ జిల్లా సమన్వయకర్త, గణిత ఉపాధ్యాయుడు గొల్లపూడి రవీంద్రబాబు, విద్యార్థులను డీఈవో రేణుక అభినందించారు. ఈ నెల 27వ తేదీ తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు. ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రావు విద్యార్థులను అభినందించారు.

నేటి నుంచి ఉపాధ్యాయుల క్రీడా పోటీలు

మేడికొండూరు, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖ సారథ్యంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు క్రికెట్, ఉపాధ్యాయునులకు త్రోబాల్ పోటీలు నిర్వహించనున్నారు. గుంటూరు సబ్ డివిజన్ పరిధిలో ఆయా పోటీలు గురువారం ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం పేరేచర్ల ఎస్‌జీవీఆర్, సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డోసపాడు గ్రౌండ్‌ను ఎంపిక చేశారు. మండలాలకు ఒకటి చొప్పున 10 క్రికెట్ జట్లు ఉన్నాయని, విజేతలకు బహుమతులు ప్రదానం ఉంటుందని జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కోఆర్డినేటర్ టంకశాల మల్లయ్య చౌదరి తెలిపారు.

అంతర పంటలతో అదనపు ఆదాయం

పంటను పరిశీలిస్తున్న రాజకుమారి, సిబ్బంది

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: అంతర పంటలతో రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ కె.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. వైవిధ్య పంటలు, ఆయా రకాల అంతర పంటలు వేసుకుంటే వచ్చే ప్రయోజనాలను సిబ్బందికి వివరించారు. ఈ క్రమంలో మేరువ లక్ష్మారెడ్డికి చెందిన మిరప చేలో వేసిన అంతర పంటల గురించి వివరించారు. వీటి వల్ల తెగుళ్లను ఏ విధంగా నియంత్రించవచ్చో తెలియజేశారు. పత్తిగ్రామంలో తాము రూ.3 వేల నుంచి రూ.5 వేల ఆదాయం పొందుతున్నట్లు పలువురు రైతులు అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమాదేవి, వెంకటేశ్వర్లు, అన్నామణి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. ❖ తక్కెళ్లపాడు, సిరంగిపాలెం గ్రామాల్లో మండల ఏవో వాసంతి 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో పాల్గొని వరికోతల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రైతు భరోసా కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు.

ఆకట్టుకున్న బాలానందం

తాడేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక అరవింద ఉన్నత పాఠశాలలో బుధవారం 'బాలానందం' కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. బాలలు సంగీతం, పాటలు, బెంగాల్ శాస్త్రీయనృత్యం, తెలుగు, ఇంగ్లిష్ నాటికలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ముఖ్యఅతిథిగా నన్నపునేని నాగేశ్వరరావు హాజరయ్యారు. డైరెక్టర్ ఇంద్రాణి పాల్గొన్నారు. విద్యార్థులకు సామాజిక అంశాలతోపాటు వివిధ రాష్ట్రాల సంస్కృతులపై అవగాహన కలిగేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు

అశ్రునివాళి

ఆదర్శ గృహిణి, మా ఇంటి దైవం, మా పాలిట కల్పవల్లిగా క్రమశిక్షణతో కూడిన విలువలు మాకు నేర్పి, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, మా ఇంటిని బృందావనంగా తీర్చిదిద్దారు. దివికేగిన మా అమ్మ మధ్య లేకున్నప్పటికీ అనునిత్యం మీ స్మృతులను స్మరించుకుంటూనే ఉంటాం. మీ ఆత్మ శాంతికై భగవంతుని ప్రార్థిస్తూ..

కీ.శే. బుర్రి అరుణజ్యోతి గారు
కీ.శే. బుర్రి సుబ్బారావు గారి ధర్మపత్ని
జననం: 01-07-1954 మరణం: 30-11-2025

కుమారులు	కోడళ్ళు	మనుమరాండ్రు	మనుమలు
బుర్రి శరత్‌బాబు	మాధవి	ఝాన్సిక	కోమల్ సుభాష్
బుర్రి స్వరూప్‌కుమార్	ఉషశ్రీ	రాజీరసజ్ఞ	సుజిత్‌కుమార్
బుర్రి హరికృష్ణ	రాజీవ్	మోహనరూప	జయ కృష్ణన్ స్వామి

పెద్దకర్మ : ది. 11-12-2025 గురువారం ఐరా ఫంక్షన్ హాల్, తాడేపల్లి నందు జరుపబడును

బహిరంగ పత్రిక ప్రకటన

మా క్లయింట్ వీర్నాల బాలాజీ నుంచి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా మాక్లయింట్ తెలంగాణ రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా వనస్థలిపురం కాపురస్తుడు వీర్నాల నాంచారయ్య గారి కుమారుడు వీర్నాల బాలాజీ గారు, గుంటూరు జిల్లా మేడికొండూరు మండలంలోని వరగాని గ్రామ నివాసి బొడపాటి భక్తవత్సలరావు గారి కుమారుడు బొడపాటి శ్రీనివాసరావు దగ్గర 0-90 సెంట్లు మెట్ట భూమి ఉంది దాని కొనుగోలు చేయు నిమిత్తం ది 1-6-24 న అన్ రిజిష్టర్ విక్రయ బయానా అగ్రిమెంట్ ద్వారా అడ్వాన్సు చెల్లించి ఉన్నారు. మిగతా క్రయధనం రెడీగా ఉన్నదని బొడపాటి శ్రీనివాసరావు రిజిష్టర్ లీగల్ నోటీసు పంపినారు. రిజిష్టరు లీగల్ నోటీసు తీసుకొని కూడ స్పందించలేదు. కనుక మాక్లయింట్ వీర్నాల బాలాజీ గారు సత్తెనపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో దావా వేసినారు. దావా నెంబరు OS 761/2025 గా నమోదు అయినది. కనుక దావా పెండింగ్‌లో ఉన్నందున దావా షెడ్యూల్‌పై ఎటువంటి అమ్మకాలు, కొనుగోళ్ళు జరపరాదు. షెడ్యూలు ఆస్తి కోర్టు పరిధిలో ఉన్నందున అట్లు జరిపిన అవి చెల్ల నేరవు, వాటిని అతిక్రమించి ఈ దిగువ షెడ్యూలు ఆస్థిపై అమ్మకాలు కొనుగోళ్ళు జరిగిన యెడల అట్లు జరిపిన వారిపై, జరిపించిన వారిపై చట్టపరమైన తగు చర్యలు తీసుకొనబడును.

షెడ్యూల్ ఆస్థి :- గుంటూరు రెవెన్యూ డివిజన్ డిస్ట్రిక్ నరసరావుపేట రిజియన్ డిస్ట్రిక్ సత్తెనపల్లి సబ్ డిస్ట్రిక్ మేడికొండూరు రెవెన్యూ మండలం వరగాని పంచాయితీ ఏరియా, వరగాని గ్రామం D.No: 95 కు య 0.90 సెంట్ల మెట్ట భూమికి హద్దులు. తూర్పు: షేక్ మస్తాన్ ప్రాపర్టీ; దక్షిణం: పేషం నాగశ్వరరావు ప్రాపర్టీ; పడమర: బొడపాటి వీర రాజేశ్వరరావు ప్రాపర్టీ; ఉత్తరం: తుమ్మల కామేశ్వరరావు ప్రాపర్టీ. పై తెలిపిన హద్దుల మధ్య 0-90 సెంట్లు మెట్ట భూమి.

ఇట్లు: ముప్పాళ్ళ సత్య సాయిబాబు, ఓగేటి గిరీష్‌కుమార్, న్యాయవాదులు
అరండల్‌పేట, గుంటూరు, సెల్: 93941 14442

బహిరంగ ప్రకటన

నా క్లయింటు వాకా శ్రీరాంబాబు గారి భార్య వెంకటేశ్వరమ్మ, రామ్‌జీ నగర్, 4వ వీధి, పివిఆర్ ప్రిస్టేజ్ అపార్ట్మెంట్, చిల్డ్రన్స్ పార్క్ దగ్గర, ఆదిత్యా నగర్, నెల్లూరు-524002 గారి సంజాయిషీ పొంది యావన్మందికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా:-

నాక్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని (1) లేటు అనమర్లపూడి పున్నయ్యగారి కుమారుడు వెంకటేశ్వర్లు, (2) అనమర్లపూడి వెంకటేశ్వర్లు గారి భార్య శివపార్వతి, (3) అనమర్లపూడి వెంకటేశ్వర్లు గారి కుమారుడు మణి కుమార్ నుండి కొనుగోలు చేయుటకు మూజువాణిగా విక్రయ ఒప్పందము చేసుకొని యున్నారు. సదరు విక్రయదారులకు ఆస్తి దఖలు ద.నెం. 2157/2016, తేది.21-04-2016, యస్.ఆర్.ఓ తాడికొండ ద్వారా సంక్రమించినది. సదరు ఆస్తికి లింకు దస్తావేజులు (1) దఖలు ద.నెం. 1561/1984, యస్.ఆర్.ఓ మంగళగిరి, (2) విక్రయ ద.నెం. 612/1957, యస్.ఆర్.ఓ తాడికొండ అయివున్నవి.

మొదటగా షెడ్యూలు దాఖలా ఆస్తి అనమర్లపూడి భిక్షం గారి కుమారుడు వీరయ్య గారికి విక్రయ ద.నెం.612/1957, తేది. 01-06-1957, ఎస్.ఆర్.ఓ తాడికొండ ద్వారా చెందినది. తదుపరి వీరయ్య గారు దఖలు ద.నెం. 1561/1984, తేది. 02-05-1984, ఎస్.ఆర్.ఓ మంగళగిరి ద్వారా షెడ్యూలు దాఖలా ఆస్తిని తన తదనంతరము మరియు తన భార్య వెంకాయమ్మ తదనంతరము తన తమ్ముడు పున్నయ్య గారి కుమారుడు వెంకటేశ్వర్లు గారికి చెందజేసి యున్నారు. సదరు అనమర్లపూడి వెంకటేశ్వర్లు గారు విక్రయ ద.నెం. 612/1957, దఖలు ద.నెం. 1561/1984 లోని కాగితములు చిరిగిపోవు స్థితిలో వున్నవి, కావున సదరు దస్తావేజులు మొత్తం పేజీలు చిరిగి పోకుండా లామినేషన్ చేయించియున్నారు. తదుపరి సదరు వెంకటేశ్వర్లు గారు తన తదనంతరము మరియు తన రెండవభార్య శివపార్వతి గార్ల తదనంతరము తన కుమారుడు మణికుమార్‌కు షెడ్యూలు దాఖలా ఆస్తి చెందు విధముగా దఖలు ద.నెం. 2157/2016 రిజిష్టరు చేసియున్నారు. ఆ విధంగా షెడ్యూలు ఆస్తి పైవార్ల సంపూర్ణ, స్వాధీనహక్కు భుక్తములలో ఉన్నదని, సదరు దస్తావేజులు దుర్వినియోగం చేయలేదు అని, సదరు ఆస్తి నిర్వివాద అస్తి అని, పై విషయములన్ని వాస్తవములు, యదార్థములని నా క్లయింటును నమ్మించియున్నారు.

నాక్లయింటు సదరు విషయములను నమ్మి విక్రయ దస్తావేజు పొందబోవుచున్నారు, మరియు సదరు విక్రయ దస్తావేజు ద్వారా ఏదైనా నేషనలైజ్డ్ బ్యాంకు ప్రైవేటు బ్యాంకు, ఇతర ఋణసంస్థల నుండి గానీ, వ్యక్తుల నుండి గానీ ఋణమును పొందగోరుచున్నారు. సదరు ఆస్తియొక్క విక్రయం పైన, తనఖా పైనా ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ ఈబహిరంగ ప్రకటన తేది నుంచి వారం రోజులలోగా నాకు లిఖిత పూర్వకంగా తెలియజేయవలెను. తదుపరి క్లయిములు నా క్లయింటును గానీ, సదరు ఋణదాతలైన నేషనలైజ్డ్ బ్యాంకు, ప్రైవేటు బ్యాంకు, ఇతర ఋణ సంస్థలనుగానీ, వ్యక్తులనుగానీ బైండు చేయజాలవు.

షెడ్యూలు: గుంటూరు రి.డి., తాడికొండ సబ్.డి., తాడికొండ రెవిన్యూ మండలం, కంతేరు గ్రామ పంచాయితీ, కంతేరు గ్రామం తాలూకు డి.నెం.48/ఎ1, 49/ఎ1, య.0.76 1/2 సెంట్లు శేరీ మెరకు భూమికి హద్దులు: తూర్పు:- వెంకా వెంకటరెడ్డి, బొత్సా శివరామిరెడ్డి, తమ్మా బాలకుమారి గార్ల భూమి హద్దు, దక్షిణం:- తియ్యగూర పాండురంగారెడ్డి గారి భూమి హద్దు, పడమర:- ఉప్పాల సీతమ్మ వగైరాల భూమి హద్దు, ఉత్తరం:- తమ్మా బాలకుమారి వగైరాల భూమి హద్దు.

మంగళగిరి, ది.11-12-2025. ఇట్లు, వాకా రామగోపాల్ గౌడ్, న్యాయవాది, డోర్ నెం.1-443, కొత్తపేట, మంగళగిరి-522503 సెల్ నెం: 98481 16475.

గుంటూరు వాహినిలో పూడిక తొలగింపు

వింజనంపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: వింజనంపాడు గ్రామంలో గుంటూరు వాహిని డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ ఉప్పుటూరి తిరుపతిరావు సమక్షంలో గుంటూరు వాహినిలో పూడిక తొలగింపు పనులు బుధవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు సూచనల మేరకు పనులు చేపట్టామని తెలిపారు. రైతులకు సంవత్సరం పొడవునా అవాంతరాలు ఏర్పడకుండా నీరు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మార్కెట్ యార్డు వైస్‌ఛైర్మన్ నార్నెబాబు, సర్పంచి నార్నె రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ ఉప్పుటూరి సుజాత, మాజీ సర్పంచి గుంటుపల్లి చింపిరయ్యలు పాల్గొన్నారు.

'వసతిగృహాల్లో అన్నీ సమస్యలే.. సారూ..'

దుగ్గిరాల, న్యూస్‌టుడే: 'కళాశాల వసతి గృహం వరండాల్లో లైట్లు వెలగడం లేదు. మరుగుదొడ్లు దయనీయంగా ఉన్నాయి. దుర్వాస భరించలేకున్నాం. వసతిగృహంలో వార్డెన్ తరపున ఓ ప్రైవేటు వ్యక్తి అజమాయిషీ ఎక్కువైంది ' అని పలువురు విద్యార్థులు జనసేన నాయకుల వద్ద వాపోయారు. దుగ్గిరాలలోని ఎస్సీ బాలుర వసతిగృహాన్ని బుధవారం రాత్రి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు పరిశీలించారు. జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, మండల అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు పసుపులేటి సాయిచైతన్య తదితరులతో కలిసి ఆయన ఇక్కడికి వచ్చారు. ఒకే ప్రాంగణంలో బాలురకు, కళాశాల విద్యార్థులకు వేర్వేరు అంతస్తుల్లో వసతి ఉంది. ఈ సందర్భంగా వారు వసతులపై ఆరా తీయగా.. చికెన్ వండకుండా కొంత బంగాళదుంపలు వేస్తున్నారని, అన్నం కూడా సరిపడినంత ఉండడం లేదని పలువురు వారికి వివరించారు. అనంతరం బాలికల వసతి గృహాన్ని జనసేన మహిళా నాయకులు పరిశీలించారు. మాజీ ఎంపీపీ వెనిగళ్ల శ్రీకృష్ణప్రసాద్ తదిరతరులు పాల్గొన్నారు.

అమరావతి రైతుల పోరాటం స్ఫూర్తిదాయకం

కార్యక్రమంలో గోవింద సత్యనారాయణ తదితరులు

తుళ్లూరు: గత వైకాపా ప్రభుత్వంపై అమరావతి రైతులు, మహిళలు చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్, అనకాపల్లి తెదేపా ఇన్‌ఛార్జి పి.గోవింద సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన మందడం గచ్చు సెంటర్‌లో జరిగిన ఆలూరి వారి దేవర అంకమ్మ తల్లి పూజా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అఖండ సాయినామ ప్రచార సమితి బృందం చేసిన సాయి నామ సంకీర్తన ఆకట్టుకుంది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అధికారుల తప్పిదం.. అందని ఫలం

మేడికొండూరు, న్యూస్‌టుడే: అధికారులు తప్పిదం లబ్ధిదారులకు ఒక్కోసారి ఇబ్బందులు తెచ్చిపెడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ నేపథ్యంలో దానికి సంబంధించి మేడికొండూరు మండలం భీమినేనివారిపాలేనికి చెందిన మద్దినేని రాధారాణికి మొదటి విడతలో రూ.5 వేలు జమ అయ్యాయి. రెండో విడత లబ్ధి అందలేదు. ఆన్‌లైన్లో పరిశీలించగా 'పర్సన్ డైడ్' అని రాసి ఉంది. కానీ ఆమె జీవించే ఉన్నారు. సంబంధిత అధికారులు స్పందించి తప్పిదాన్ని సరి చేయాలని ఆమె బంధువులు విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఏవో లక్ష్మీ 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ తగదు

తాడేపల్లి, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు తన ఆలోచన తీరు మార్చుకోవాలని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు. మెడికల్ కళాశాలలు, వైద్యశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మంగళగిరి నియోజకవర్గ నుంచి 66,380 సంతకాలను సేకరించినట్లు వారు తెలిపారు. వీటిని జిల్లా పార్టీ కార్యాలయానికి పంపేందుకుగాను బుధవారం మంగళగిరిలో ర్యాలీ నిర్వహించి గుంటూరు తరలివెళ్లారు.

గొట్టిపాడు గ్రామ సంఘ అధ్యక్షురాలి ఎన్నిక

ప్రత్తిపాడు(కాకుమాను), న్యూస్‌టుడే: గొట్టిపాడులో గ్రామ సంఘ అధ్యక్ష పదవులకు బుధవారం సమావేశం నిర్వహించారు. గతంలో కూడా గ్రామ సంఘం అధ్యక్ష ఎన్నిక కోసం సమావేశాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నప్పటికీ అక్కడ గ్రూపులలోని వర్గపోరు వల్ల నిలిచిపోయింది. తాజాగా గ్రామ సంఘ అధ్యక్షురాలిగా ఆలపాటి సుగుణ, కార్యదర్శిగా సాదినేని నాగరాజకుమారిని ఎన్నుకున్నటు ఏపీఎం లాజర్ తెలిపారు. కోశాధికారిగా నాగండ్ల ప్రశాంతిని ఎన్నుకున్నారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

లేమల్లెపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: లేమల్లెపాడు గ్రామంలోని యూపీ స్కూల్‌లో వాసిరెడ్డి వెంకటాద్రి అంతర్జాతీయ సాంకేతిక విశ్వవిద్యాలయం విద్యార్థులు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో బుధవారం సేంద్రియ వ్యవసాయంపై స్థానిక కర్షకులకు అవగాహన కల్పించారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ యోగేంద్రకుమార్, సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ గంగాదేవిలు హాజరయ్యారు.

సర్వేలు సకాలంలో పూర్తి చేయండి

పెదనందిపాడు: సచివాలయ సిబ్బంది సర్వేలు సకాలంలో పూర్తి చేసి లక్ష్యం నెరవేర్చాలని మండల ప్రత్యేకాధికారి ప్రసూన అన్నారు. బుధవారం ఆమె పెదనందిపాడు సచివాలయాన్ని, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. దస్త్రాలను పరిశీలించారు. స్క్రబ్ టైఫస్ కేసులపై ఆరా తీశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు, ఇతర సిబ్బందితో సమావేశమయ్యారు.

బంగారు ఆభరణాల అపహరణ

తాడేపల్లి, న్యూస్‌టుడే: వడ్డేశ్వరంలోని ఓ నివాసంలో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఏపీఎస్పీ ఆరో బెటాలియన్‌లో పని చేసిన విశ్రాంత ఏఆర్ఎస్ఐ జాన్ వెంకటరత్నం ఈ నెల 3వ తేదీ కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌లోని తన కుమారుని వద్దకు వెళ్లారు. బుధవారం తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయి. లోపలకి వెళ్లి చూడగా సుమారు 50 గ్రాముల బంగారు ఆభరణాలు కనిపించలేదు. ఎస్ఐ కాజావలి ఘటనా ప్రదేశాన్ని పరిశీలించి విచారణ జరుపుతున్నారు.

నల్లబర్లి పొగాకు సాగు చేయొద్దు

పెదనందిపాడు: నల్లబర్లి పొగాకు సాగును ప్రభుత్వం నిషేధించిందని రైతులు సాగు చేస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదని తహసీల్దార్, మండల టాస్క్‌ఫోర్స్ ఛైర్మన్ హేనాప్రియ అన్నారు. వరగాని, గోగులమూడిలలో కొంతమంది రైతులు నల్లబర్లి పొగాకు నాట్లు వేస్తున్నారని తెలుసుకుని బుధవారం హుటాహుటిన అధికారులతో కలసి అక్కడకు చేరుకున్నారు. పొగాకు మొక్కల మూటలను స్వాధీనం చేసుకుని కఠిన చర్యలు తీసుకుంటామని రైతులను హెచ్చరించారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, మందడం శాఖ
बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
అనుబంధం-7 వేలం ద్వారా అమ్మకపు ప్రకటన

ప్రకటన

దిగువ తెలిపిన వ్యక్తులు వారి ఋణఖాతాలలోని బకాయిలను చెల్లించడంలో విఫలమైనారని ఇందుమూలంగా తెలియజేయడమైనది. వారికి రిజిస్టర్డ్ పోస్టుద్వారా పంపిన నోటీసులు అందజేయబడకుండా బ్యాంకుకు వాపసు వచ్చినాయి. కావున తమ బకాయిలు మరియు ఇతర ఛార్జిలు 26-12-2025లోగా చెల్లించి, తనఖా ఆస్తుల్ని విడిపించుకోవల్సిందిగా వారిని కోరడమైనది. లేనిపక్షంలో 27-12-2025న ఉ.గం. 10.00లకు బ్యాంకు ఆవరణలో బకాయిదారుయొక్క ఖర్చులతో బహిరంగవేలంలో బ్యాంకుద్వారా సదరు ఆస్తులు విక్రయించబడును. లేదా బ్యాంకుయొక్క సొంత నిర్ణయంమేరకు ఏవిధమైన తదుపరి నోటీసు లేకుండానే ఏదేని తదుపరి రోజున విక్రయించబడును.

క్రమ సంఖ్య	ఋణం తీసుకున్న తేది	ఋణఖాతా	బకాయిదారు పేరు మరియు చిరునామా
1	02-05-2025	57160600014329	పులి సుబ్బారావు s/o సుధాకర్‌రావు, ఇంటినెం. 2-148, ఉద్దండరాయునిపాలెం, తుళ్లూరు మండలం, గుంటూరుజిల్లా - 522 503.
2	26-03-2025	57160600014083	పులి సుబ్బారావు s/o సుధాకర్‌రావు, ఇంటినెం.2-148, ఉద్దండరాయునిపాలెం, తుళ్లూరు మండలం, గుంటూరుజిల్లా - 522 503.
3	29-07-2021	57160600004551	షేక్ జానిభాషా s/o బుడేసాహెబ్, ఇంటినెం.4-17, రాయపూడిగ్రామం, తుళ్లూరు.

తేదీ : 10-12-2025 బ్రాంచి మేనేజర్

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
పొన్నూరు బ్రాంచ్, 15-1-85, జిబిసి రోడ్డు, పొన్నూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522124.
ఫోన్ : 8925952628, ఇ-మెయిల్ ఐడి : iob2628@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: 1. మెస్సర్స్ ఆర్‌డి చప్పల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ కొత్తపల్లి రామిరెడ్డి (ఋణగ్రహీత), డి.నెం.1-7-1ఎ, మెయిన్ రోడ్డు, బస్ స్టాండ్ ఎదురుగా, ప్రత్తిపాడు గ్రామం & పంచాయితీ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522019. 2. శ్రీ గౌరక నాగిరెడ్డి, తండ్రి : సుబ్బారెడ్డి (తనఖాదారు), డి.నెం.25-21-202, కొండా వెంకటప్పయ్య కాలనీ, గుంటూరు టౌన్ & జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522002.

బకాయి మొత్తం : తేది.30.09.2025 నాటికి రూ.34,45,868.72/-, NPA తేది. 30.04.2013, డిమాండ్ నోటీసు తేది : 12.02.2016,

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.12.02.2016 నాటికి రూ.9,45,106/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: 23-05-2016

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.23.05.2016 నాటికి రూ.9,99,683/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు

స్థిరాస్తి వివరములు: ఆంధ్రప్రదేశ్ - 522019, గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, ప్రత్తిపాడు గ్రామం మరియు పంచాయితీ, సమీప డి.నెం.1-8, డి.నెం.221 & 222, ప్లాట్ నెం.19 వద్ద 120 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ నివాస స్థలం యావత్తు ఆస్తి. కామన్ హద్దులు: తూర్పు : 20 అ॥ల వెడల్పు గల రోడ్డు - 27'-0", దక్షిణం: ప్లాట్ నెం.20 స్థలం - 40'-0", పడమర : ప్లాట్ నెం.13 - 27'-0", ఉత్తరం: బృందావనం శ్రీ కృష్ణమాచార్యులు మరియు ఇతరులు - 40'-0".

రిజర్వుధర: రూ.4,32,000/- ధరావత్తు ధర : రూ.43,200/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

వేలం తేది మరియు సమయం: తేది.26-12-2025, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల వరకు మరియు https://baanknet.com ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.com పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 22-12-2025, సాయంత్రం 5.00 గంటలలోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసినంత వరకు ఎలాంటి ఋణభారములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.11-12-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:11-12-2025 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.22-12-2025, సా॥ 5.00 గం॥ల వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : URL: https://baanknet.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, పొన్నూరు బ్రాంచ్, 15-1-85, జిబిసి రోడ్డు, పొన్నూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522124. ఫోన్ : 8925952628 లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network, రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.BAANKNET@psballiance.com (Website: https://baanknet.com) (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 10-12-2025, ప్రదేశం : పొన్నూరు సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

గుంటూరు తూర్పు

పత్తి కొనుగోలు కేంద్రాల్లో జూట్ బోరాలను స్వీకరించాలి

సీసీఐ జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: పత్తి కొనుగోలు కేంద్రాల్లో జూట్ బోరాలను తక్షణం స్వీకరించాలని సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో జూట్ బోరాల నిలిపివేతను వ్యతిరేకిస్తూ బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ జూట్ బోరాల స్వీకరణ నిలిపివేయడం వల్ల వేల మంది కార్మికులు, చిన్న, పెద్ద వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా పత్తి బోరాలు కుడుతూ 2,500 మంది కార్మికులు జీవనం సాగిస్తున్నారని, 250 మంది వ్యాపారులు ఈ రంగంపై ఆధారపడి ఉన్నారన్నారు. డిసెంబరు 8 నుంచి జూట్ బోరాల స్వీకరణ నిలిపివేయడంతో వారి జీవనోపాధి దెబ్బతిన్నదని పేర్కొన్నారు. అనంతరం సీసీఐ జనరల్ మేనేజర్ రాజేంద్ర షాకు వినతిపత్రం అందజేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, సహాయ కార్యదర్శి చిన తిరుపతయ్య, నగర కార్యదర్శి అరుణ్‌కుమార్, యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ జైద్, ప్రధాన కార్యదర్శి వలి, కోశాధికారి ఆరిఫ్, నూతలపాటి చిన్న తదితరులు పాల్గొన్నారు.

నాగవల్లీ దళార్చన..

గుంటూరు సాంస్కృతికం: శ్రీరామనామక్షేత్రం 99వ శ్రీరామ కోటి మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ప్రసన్నాంజనేయ స్వామికి బుధవారం సహస్ర నాగవల్లీ దళార్చన చేశారు.

ధర వరలు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 33, వంగ 18, బెండ 37, పచ్చిమిర్చి 41, కాకర 30, క్యారెట్ 38, క్యాబేజీ 24, బీర 34, దొండ 35, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్లు 44, దోస 25, పొట్ల 30, చామదుంప 22, మునగ 10, గోంగూర 10, తోటకూర 10, చుక్కకూర 14, కొత్తిమీర 25, బీట్‌రూట్ 35, కీర 30, క్యాప్సికం 69, అల్లం 80, ఫ్రెంచి బీన్స్ 54, సొర 13, అరటి 8. - **న్యూస్‌టుడే, పట్నంబజారు**

కొరవడిన నిఘా.. పేట్రేగుతున్న ఆకతాయిలు

పట్టించుకోని పోలీసు యంత్రాంగం

పట్టాభిపురం, నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే

రోడ్లపై ఆకతాయిలు గొడవలు పడి గుంపుగా చేరారిలా...

నగరంలో పోలీస్ నిఘా కొరవడింది. పెట్రోలింగ్ నిర్వహణ, నైట్ బీట్లు అంతంతమాత్రమే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా గత వైకాపా పాలన విచ్చలవిడి వాసనలు పోలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అప్పట్లో పోలీసులు.. వైకాపా నాయకులకు దాసోహమనడంతో గంజాయి, మాదకద్రవ్యాలు ఏరులై పారాయి. కొందరు యువకులు నాయకుల అనుచరులుగా మారి అడ్డదిడ్డంగా వ్యవహరించారు. మద్యం, గంజాయికి అలవాటు పడ్డ ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. పోలీసుల నిఘా కొరవడడంతో ఇప్పటికీ ఈ ముఠాల ఆగడాలు కొనసాగుతున్నాయి. పలుమార్లు గొడవలు పెరిగిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నా అతీగతీ లేదు. అమరావతి రాజధాని నగరం కావడం.. మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధుల తాకిడి పెరగడంతో బందోబస్తు విధులే పోలీసులకు సరిపోతుంది. దీంతో ఆకతాయిలకు స్వేచ్ఛ వచ్చి నేరాలు పెరుగుతున్నాయి.

ఇవిగో ఉదాహరణలు..

❑ గత ప్రభుత్వంలో పెద్ద నాయకులు, చోటా నాయకులు కూడా రోడ్లపై జన్మదిన వేడుకలు నిర్వహించడం ప్రారంభించారు. డీజేలతో హంగామా, మద్యం తాగడం, బాణసంచా కాల్చడం.. కేకలు వేయడం సాధారణమైపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక కొంత తగ్గినా.. కొన్నిచోట్ల అదే ధోరణి కొనసాగుతోంది.

❑ నెల క్రితం శివనాగరాజు కాలనీలో కూరగాయలు అమ్ముకునేందుకు వెళ్తున్న దంపతుల్ని అడ్డగించిన ఆకతాయిలు దౌర్జన్యం చేసి నగదు గుంజుకెళ్లారు.

❑ శారదాకాలనీ, రాజీవ్‌గాంధీనగర్, సంజీవయ్యనగర్, వసంతరాయపురం తదితర ప్రాంతాల్లో ఆకతాయిలు గుంపులుగా చేరి మద్యం మత్తులో గొడవలు పడుతున్నారు.

❑ నాయీబ్రాహ్మణ కాలనీ రెండోలైన్‌లో కొందరు అర్ధరాత్రి ఓ యువకుడిని తీసుకొచ్చి చితకబాదారు. రహదారికి అడ్డంగా బైక్‌లు పెట్టి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించారు. ఈప్రాంతానికి ఇతర ప్రాంతాల నుంచి కూడా గంజాయి ముఠాలు వచ్చి గొడవలు సృష్టిస్తున్నారు.

❑ మిర్చియార్డు పరిసర ప్రాంతాలు, రెడ్డి కళాశాల ప్రాంగణం, రామిరెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో గంజాయి బ్యాచ్ ఆగడాలు కొనసాగుతున్నాయి.

❑ ఇన్నర్ రింగ్‌రోడ్డు, స్వర్ణభారతినగర్, సీఆర్ నగర్, అడవి తక్కెళ్లపాడు, నల్లపాడు రోడ్డు, వెంగళాయపాలెం, ఓబులనాయుడు పాలెం తదితర ప్రాంతాల్లో పోలీసు నిఘా ఉండటం లేదు. ఘటనలు జరిగినప్పుడు పోలీసులు వెళ్లి హడావుడి చేసి చేతులు దులిపేసుకుంటున్నారు. రోజువారీ పోలీస్ బీట్లు నిరంతరం ఉండేలా అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతూ..

❑ మారుతీనగర్, తుపాన్‌నగర్, సాయినగర్, నర్సిరెడ్డిపాలెం, రత్నగిరినగర్, అడవితక్కెళ్లపాడు ప్రాంతాల్లో కొందరు యువకులు మాఫీలా తయారై రోడ్లపై వాహనాలు అడ్డంగా నిలిపేస్తున్నారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే బాలికలపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్నారు.

❑ మహిళా కళాశాల వద్ద ఆకతాయిలు ద్విచక్రవాహనాలపై తిరుగుతూ హడావిడి సృష్టిస్తున్నారు.

❑ పొన్నూరు రోడ్డు హుస్సేన్‌నగర్, ఐపీడీకాలనీ, ఎల్ఆర్‌కాలనీ ఉడా రోడ్డు కూడలి, నల్లచెరువు ఎక్స్‌టెన్షన్, లాంచెస్టర్ రోడ్డు, ఏటుకూరు రోడ్డు, సూర్యదేవర ఎస్టేట్ ప్రాంతాల్లో పోకిరీలు మద్యం తాగి మహిళలు, యువతులను వేధిస్తున్నారు.

కనుల పండువగా అయ్యప్పస్వామి పడిపూజ

మండపానికి అలంకారం

పట్నంబజారు, న్యూస్‌టుడే: పాతగుంటూరు పార్కు సెంటర్‌లో బుధవారం అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవాలు కనుల పండువగా జరిగాయి. ఉదయం గణపతి పూజ నిర్వహించారు. రాత్రి 7గంటలకు డేగల విశ్వేశ్వరరావు గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ వేడుకలు జరిగాయి. 5 మండపాలు, 11 రకాల అభిషేకాలతో అయ్యప్పస్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. డప్పు శ్రీను ఆలపించిన అయ్యప్ప గీతాలు భక్తుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. పడిపూజ వేడుకల్లో పెద్ద సంఖ్యలో అయ్యప్పలు, భవానీలు పాల్గొని భజనలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

ఎన్ఎస్ఎస్ శిబిరంలో పరిసరాల పరిశుభ్రం

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వ మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ధాత్రికుమారి ఆధ్వర్యంలో గుండారావుపేట చెక్కబజారు, జెండా చెట్టు వీధి పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో స్థానికులు రాజేష్, వార్డు సచివాలయం పరిపాలన కార్యదర్శులు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

వీధిని శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు

డీఈవో రేణుకకు సత్కారం

డీఈవో రేణుకను సత్కరిస్తున్న ఎంఈవోలు ఖాసిం, ఖుద్దూస్, పక్కన డీఈవోకో కార్యదర్శి తిరుమలేష్, ఉపవిద్యాశాఖాధికారి ఏసురత్నం, ఏపీ వెంకటరెడ్డి తదితరులు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖాధికారిణి సీవీ రేణుక బదిలీపై ప్రకాశం జిల్లాకు వెళ్తున్నందున బుధవారం అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపవిద్యాశాఖాధికారి ఏసురత్నం, డీఈవోకో కార్యదర్శి తిరుమలేష్, ఎల్లారెడ్డి, ఏపీ వెంకటరెడ్డి, ఎంఈవోలు ఖుద్దూస్, ఖాసిం తదితరులు పాల్గొన్నారు. బుధవారం గుంటూరు డీఈవోగా రేణుక రిలీవ్‌కాగా గురువారం ప్రకాశం జిల్లాలో బాధ్యతలు స్వీకరించనున్నారు. గుంటూరు నూతన డీఈవోగా ప్రస్తుతం నెల్లిబాబు గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో లబ్ధిదారులకు రూ.కోట్లు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. క్యాంప్ కార్యాలయంలో ఆయన ముగ్గురు లబ్ధిదారులకు రూ.1.58 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల్ని పంపిణీ చేశారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఏ ఒక్కరికీ వైద్య సేవలు దూరం కాకూడదన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నారని పేర్కొన్నారు.

సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి

విజేతల్ని అభినందిస్తున్న చలమయ్య కాలేజీ కార్యదర్శి సూర్యనారాయణ, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

పట్నంబజారు, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని చలమయ్య కాలేజీ కార్యదర్శి కర్నూరి సూర్యనారాయణ అన్నారు. జిజీవిష క్రీస్తు సాయి విద్యా సంస్థల వారు ప్రపంచంలో పరివర్తన రావాలంటే ముందు నీలో మార్పు రావాలి' అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో చలమయ్య కాలేజీ విద్యార్థులు జిల్లా స్థాయిలో బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం కాలేజీలో నిర్వహించిన అభినందన సభలో ఆయన విజేతల్ని అభినందించి మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో నైతిక విలువలు దిగజారుతున్నాయని, వీటిని సమూలంగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. కాలేజీ ప్రిన్సిపల్ మహంకాళి శ్రీనివాసరావు మాట్లాడుతూ దైనందిన జీవితంలో ముందు మనలో మార్పుకు నాంది పలకాలన్నారు. కార్యక్రమంలో ఎన్.ఎల్.సుబ్బిద, ఎ.శ్రీధర్, వై.చంద్రశేఖర్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలన సర్వేకు పార్టీలు సహకరించాలి

మాట్లాడుతున్న ఏసీ ఓబులేసు

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: ప్రత్యేక ఓటర్ల జాబితా పరిశీలన సర్వేలో భాగంగా ఎలక్ట్రోల్ మ్యాపింగ్‌కు రాజకీయ పార్టీలు సహకరించాలని అదనపు కమిషనర్ ఓబులేసు కోరారు. బుధవారం ఏసీ ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ఇతర అర్బన్ నియోజకవర్గాలతో పోల్చితే గుంటూరు తూర్పు, పశ్చిమలో 40 శాతం మ్యాపింగ్ పూర్తికి సహకరించిన పార్టీ ప్రతినిధులను అభినందించారు. పార్టీలు పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకుని వివరాలు తమకు అందించాలని కోరారు. సర్వే వేగవంతానికి సహకరించాలన్నారు. సమావేశంలో డీసీపీ సూరజ్‌కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్.ఓంకార్(తెదేపా), హెచ్.రామకృష్ణ(భాజపా), డి.జానీబాషా(వైకాపా), బి.సునీల్‌కుమార్(ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), తాతా సేవాకుమార్(ఆమ్‌ఆద్మీపార్టీ), ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ బాలాజీబాషా, డిప్యూటీ తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

స్పందనకు వందనం

★ మద్దిరాలకాలనీ ప్రధాన రోడ్లలో చెత్తకుప్పలు రెండు రోజులుగా తీయకుండా వదిలేయడంతో వీధులు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికులు శంకరరావు 'మేమున్నాం.. మీకుతోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ ఆయూబ్‌ఖాన్‌కు తెలియజేయడంతో ట్రాక్టరును పంపి చెత్త కుప్పలు తీయించి డంపింగ్ యార్డుకు తరలించారు.

★ జాకీర్‌హుస్సేన్‌నగర్ 2వలైన్ సైడుకాల్వలో పూడికలు చేరి మురుగునీరు పారుదలకు ఆటంకం కలుగుతోందని స్థానికుడు సమద్ 'మేమున్నాం.. మీకుతోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో సిబ్బందిని పంపి కాల్వల్లో పూడికలు తీయించారు. - **నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే**

డీఆర్‌డీఏ పీడీపై విచారణకు ఆదేశం

గోరంట్ల: పీజీఆర్ఎస్‌లో నమోదైన ఓ అర్జీపై కలెక్టర్ ఆదేశాల మేరకు కేఆర్ఆర్‌సీ ఉప కలెక్టర్ గంగాధర్ విచారణ చేపట్టనున్నారు. సదరు ఫిర్యాదుపై అర్జీదారు, డీఆర్‌డీఏ పీడీని ఈ నెల 15న విచారణకు హాజరుకావాలని గంగాధర్ నోటీసులు జారీ చేశారు. ఫిర్యాదుదారు తన వద్దనున్న ఆధారాలు తీసుకుని విచారణకు రావాలని సూచించారు.

14న యూటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం

కరపత్రం ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: యూటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం ఈ నెల 14న ఆదివారం చేబ్రోలు ఆర్‌వీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖరరావు, ఎం.కళాధర్‌లు తెలిపారు. బుధవారం యూటీఎఫ్ కార్యాలయంలో కౌన్సిల్‌కు సంబంధించిన ఆహ్వాన కరపత్రికను రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కేఎస్ఎస్ ప్రసాద్‌లు ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయ వర్గ సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర సహాధ్యక్షురాలు కుసుమకుమారి, జిల్లా సహాధ్యక్షులు వెంకటేశ్వర్లు, కోశాధికారి దోలా తదితరులు పాల్గొన్నారు.

బాట ధ్వంసమైంది.. స్పందన కరవైంది

మణిపురం బ్రిడ్జికి ఇరువైపులా ఉన్న పుట్‌పాత్ శిథిలావస్థకు చేరింది. కాశాంబయ్యలో హోల్‌సేల్ వస్త్ర దుకాణ సముదాయం, ఆస్పత్రులు, కాలేజీలు ఉండటంతో నిత్యం జిల్లా నలుమూలల నుంచి ప్రజలు బస్టాండుకు వచ్చి వంతెన వైపు నుంచి నడుస్తూ కాకాని రోడ్డు వైపు వెళ్తుంటారు. పగుళ్లు ఇచ్చిన పుట్‌పాత్‌ల కారణంగా పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. దాదాపు రెండేళ్ల నుంచి పుట్‌పాత్‌లు అధ్వానంగా ఉన్నా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన పుట్‌పాత్‌లకు మరమ్మతులు చేయించాల్సిన అవసరం ఉంది. - **పట్నంబజారు, న్యూస్‌టుడే**

కాలువ బాగైంది.. దారి పాడైంది..

స్థానిక రాజీవ్‌గాంధీనగర్ 7వ లైన్లో సైడుకాల్వల నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. రహదారి గోతుల మయంగా మారడంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. కాల్వల నిర్మాణ సమయంలో ట్రాక్టర్లు తిరగడంతో రహదారి పాడైందని, వెంటనే నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. - **నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే**

వద్దంటే వినరు.. అక్కడే పెడతారు

నగర ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నిబంధనల్ని అమలు చేయడంలో ట్రాఫిక్ పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కొత్తపేటలోని బసవపున్నయ్య ఆస్పత్రి సెంటర్‌లో వాహనాలు నిలపరాదని ట్రాఫిక్ పోలీసులు నోపార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే రూ.1,050 జరిమానా విధిస్తామని బోర్డుల్లో సూచించారు. కొందరు ద్విచక్ర వాహనదారులు నిబంధనల్ని తుంగలో తొక్కి ఏకంగా నో పార్కింగ్ బోర్డుల ఎదుటే వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. **పట్నంబజారు, న్యూస్‌టుడే**

బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌లను సద్వినియోగం చేసుకోవాలి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ శ్రీనివాసులు, సీపీ రాంబాబు తదితరులు

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: అనధికార నిర్మాణాలు, లేఔట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌లకు దరఖాస్తు చేసుకోవాలని మేయర్ కోవెలమూడి రవీంద్ర సూచించారు. బుధవారం కమిషనర్ శ్రీనివాసులుతో కలిసి పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలతో నగరంలో సుందరీకరణతో పాటు అనధికారిక హోర్డింగులు ఉంటాయన్నారు. ప్రభుత్వ ఆదేశాలను క్షేత్రస్థాయిలో అధికారులు, కార్యదర్శులు పక్కాగా అమలు చేయాలన్నారు. బీపీఎస్‌పై సందేహాల నివృత్తికి పట్టణ ప్రణాళిక విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ డెస్క్(80960 84343)లో సంప్రదించాలని సూచించారు. ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో ఉన్నతాధికారులకు పంపే ముందు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలన్నారు. నగరంలో జరుగుతున్న ఇంటింటి సర్వేలో ఇప్పటివరకు 2352 భవనాలు బీపీఎస్‌కు దరఖాస్తు చేసుకోవాలని గుర్తించామని, భవన యజమానులు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కార్యదర్శి బీపీఎస్ దరఖాస్తులపై రిజిస్టర్ నిర్వహించాలని ఆదేశించారు. నగరంలో ప్రకటన బోర్డులను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు. అనంతరం బీపీఎస్‌పై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో సీపీ రాంబాబు, డీసీపీ సూరజ్‌కుమార్, ఏసీపీలు పాల్గొన్నారు.

ఐదుగురు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్టు

హిందూపురం, న్యూస్‌టుడే: తాళం వేసిన ఇళ్లు ఎక్కడెక్కడ ఉన్నాయో పగలంతా రెక్కీలు నిర్వహించి, రాత్రివేళల్లో చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యులున్న అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.40లక్షలు విలువచేసే బంగారు, వెండి ఆభరణాలు, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం జిల్లా ఎస్పీ సతీశ్‌కుమార్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులకు వివరాలు తెలిపారు. గుంటూరుకు చెందిన ప్రస్తుతం పరిగి మండలం గొల్లపల్లిలో ఉంటున్న నిందితుడు రత్నరాజు జైళ్లలో పరిచయమైన వారితో ముఠా ఏర్పాటు చేశాడు. అలా ఏర్పడిన ముఠాలోని సభ్యులే హిందూపురం గ్రామీణ మండలం హనుమేపల్లికి చెందిన ఎస్ఎన్ బాబుప్రసాద్, సంతేబిదనూరు గంగారాజు, సురేశ్, కర్ణాటకలోని గౌరిబిదనూరుకు చెందిన సిద్ధిక్‌సాబ్. వీరందరూ పగలు రెక్కీలు జరిపి రాత్రులు చోరీలకు పాల్పడేవారు. హిందూపురం పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలో 2023 నుంచి ఇప్పటివరకు అనేక ఇళ్లల్లో దొంగతనాలు చేశారు. పాత నేరస్థులపై నిఘా ఉంచిన నేపథ్యంలో ఈ ముఠా బయటపడింది. నిందితుల నుంచి రూ.40లక్షలు విలువచేసే 30.9 తులాల బంగారు నగలు, 3.020 కేజీల వెండి సామగ్రి, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామని, ప్రధాన నిందితుడు రత్నరాజుపై కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లో 55 కేసులు నమోదైనట్లు ఎస్పీ వివరించారు. చోరీ సొత్తును ఎవరూ కొనకూడదని, కొన్నవారిపై కఠినచర్యలు తప్పవన్నారు.

బహిరంగ పత్రిక ప్రకటన

మా క్లయింట్ వీర్నాల బాలాజీ నుంచి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా మాక్లయింట్ తెలంగాణ రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా వనస్థలిపురం కాపురస్తుడు వీర్నాల నాంచారయ్య గారి కుమారుడు వీర్నాల బాలాజీ గారు, గుంటూరు జిల్లా మేడికొండూరు మండలంలోని వరగాని గ్రామ నివాసి బొడపాటి భక్తవత్సలరావు గారి కుమారుడు బొడపాటి శ్రీనివాసరావు దగ్గర 0-90 సెంట్లు మెట్ట భూమి ఉంది దాని కొనుగోలు చేయు నిమిత్తం ది 1-6-24 న అన్ రిజిస్టర్ విక్రయ బయానా అగ్రిమెంట్ ద్వారా అడ్వాన్సు చెల్లించి ఉన్నారు. మిగతా క్రయధనం రెడీగా ఉన్నదని బొడపాటి శ్రీనివాసరావు రిజిష్టర్ లీగల్ నోటీసు పంపినారు. రిజిష్టరు లీగల్ నోటీసు తీసుకొని కూడ స్పందించలేదు. కనుక మాక్లయింట్ వీర్నాల బాలాజీ గారు సత్తెనపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో దావా వేసినారు. దావా నెంబరు OS 761/2025 గా నమోదు అయినది. కనుక దావా పెండింగ్‌లో ఉన్నందున దావా షెడ్యూల్‌పై ఎటువంటి అమ్మకాలు, కొనుగోళ్ళు జరపరాదు. షెడ్యూలు ఆస్థి కోర్టు పరిధిలో ఉన్నందున అట్లు జరిపిన అవి చెల్ల నేరవు, వాటిని అతిక్రమించి ఈ దిగువ షెడ్యూలు ఆస్థిపై అమ్మకాలు కొనుగోళ్ళు జరిగిన యెడల అట్లు జరిపిన వారిపై, జరిపించిన వారిపై చట్టపరమైన తగు చర్యలు తీసుకొనబడును.

షెడ్యూల్ ఆస్థి :- గుంటూరు రెవెన్యూ డివిజన్ డిస్ట్రిక్ నరసరావుపేట రీజియన్ డిస్ట్రిక్ సత్తెనపల్లి సబ్ డిస్ట్రిక్ మేడికొండూరు రెవెన్యూ మండలం వరగాని పంచాయితీ ఏరియా, వరగాని గ్రామం D.No: 95 కు య 0.90 సెంట్ల మెట్ట భూమికి హద్దులు. **తూర్పు:** షేక్ మస్తాన్ ప్రాపర్టీ; **దక్షిణం:** పేషం నాగశ్వరరావు ప్రాపర్టీ; **పడమర:** బొడపాటి వీర రాజేశ్వరరావు ప్రాపర్టీ; **ఉత్తరం:** తుమ్మల కామేశ్వరరావు ప్రాపర్టీ. పై తెలిపిన హద్దుల మధ్య 0-90 సెంట్లు మెట్ట భూమి.

ఇట్లు: **ముప్పాళ్ళ సత్య సాయిబాబు, ఓగేటి గిరీష్‌కుమార్,** న్యాయవాదులు
అరండల్‌పేట, గుంటూరు, సెల్: 93941 14442

ప్రజల కనీస అవసరాలు తీర్చండి

మాట్లాడుతున్న దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వినయ్‌కుమార్

పట్నంబజారు, న్యూస్‌టుడే: ప్రజల రోజువారి కనీస అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వినయ్‌కుమార్ అన్నారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం డీబీఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మానవ హక్కులు, కనీస అవసరాలైన రక్షిత మంచి నీరు, స్వచ్ఛమైన గాలి, గృహవసతి, విద్య వివక్షకు తావు లేకుండా జీవనోపాధి కల్పించే విధంగా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలన్నారు. మానవ హక్కుల కార్యకర్త కొండపల్లి సాల్మన్‌పాల్ మాట్లాడుతూ దేశంలో పేదరికం, అసమానతలను తొలగించి సమాజంలో ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములుగా ఉండేలా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. సమావేశంలో పొందుగల ప్రకాష్, ఉగ్గం సాంబశివరావు, బుస్సా రత్నప్రసాద్, ఎం.సుధా పాల్గొన్నారు.

కబ్జా కోరల్లో.. నడకదారి

ఫుట్‌పాత్ ఆక్రమించి వ్యాపారాలు

న్యూస్‌టుడే, గుంటూరు నగరం

నడకదారిలో హోటల్

నగరంలో రద్దీగా ఉండే రహదారుల పక్కన పాదచారుల కోసం నిర్మించిన నడక మార్గాలు కబ్జాకు గురవుతున్నాయి. ఫుట్‌పాత్‌లు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నా పట్టించుకునేవారు లేరు. నగర పరిధిలోని బస్టాండ్ సమీపంలో, కొత్తపేటలో, పొన్నూరు రోడ్డు తదితర ప్రాంతాల్లో ఉన్న నడకదారులు పూర్తిగా ఆక్రమణకు గురయ్యాయి. ప్రజలు నడుద్దామన్నా ఫుట్‌పాత్‌లు కనపించని పరిస్థితి. రూ.లక్షలు ఖర్చు చేసి ప్రజల కోసం నిర్మించిన నడకదారులు వారికి ఉపయోగపడడం లేదు. ట్రాఫిక్‌లో ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన నడకదారులు అందుబాటులో లేకపోవడంతో పాదచారులు రోడ్లపైన నడవాల్సి వస్తోంది.

కొన్ని సమయాల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. పొన్నూరు రోడ్డులో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ మార్గంలో రహదారి విస్తరించిన సమయంలో రోడ్డుకు ఒకవైపు నడకదారి నిర్మించారు. నయారా పెట్రోలు బంకు దగ్గర నుంచి బుడంపాడు బైపాస్ రోడ్డు వరకు రెండు కి.మీ మేర ఫుట్‌పాత్ నిర్మించారు. ప్రస్తుతం ఈ నడక దారిలో ఇష్టారాజ్యంగా ఆక్రమణలు వెలిశాయి.

సొంత ఆస్తిలా అద్దెలకిస్తూ..

కొందరు హోటల్స్, టీదుకాణాలు, బడ్డీ కొట్లు ఏర్పాటు చేశారు. కొందరు వ్యాపారులు ఫుట్‌పాత్ సొంత ఆస్తిలా ఉపయోగించుకుంటున్నా ట్రాఫిక్ పోలీసులు, నగరపాలక సంస్థ సిబ్బంది పట్టించుకోవడం లేదు. ఫుట్ పాత్‌పైనే పాత సామగ్రి నిల్వ చేస్తున్నారు. కొందరు వ్యాపారులు నడకదారి ఆక్రమించి రేకుల షెడ్లు నిర్మించి అద్దెలకిస్తున్నారు. పాదచారుల కోసం నిర్మించిన నడకదారిలో ఆక్రమణలు తొలగించి నగరవాసులకు ఉపయోగపడేలా అధికారులు చర్యలు కోరుతున్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హోమ్ లోన్ సెంటర్ (RACPC), డోర్ నెం.26-1-52, కన్నవారి తోట, గుంటూరు-522004

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు

(I) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : శ్రీ ఇమ్మడి లీలా వీరాంజనేయులు, తండ్రి : రాంబాబు, డోర్ నెం.54-22-3790, ఫ్లాట్ నెం.302, సప్తగిరి హైట్స్, RTC కాలనీ, సందివెలుగు రోడ్, గుంటూరు- 522001.
NPA Account Nos : 1) Home Loan A/c No.38370856831, 2) SBI Suraksha Loan A/c No.38386311732, 3) Insta Home Topup Loan A/c No.41232062082

(II) బకాయి మొత్తం: తేది.25.11.2025 నాటికి మొత్తం రూ.34,57,627/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల యాభై ఏడు వేల ఆరు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) + పైన పేర్కొన్న మొత్తానికి కాంట్రాక్టువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీతో కలిపి ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు, మొ॥వితో కలిపి చెల్లించవలెను.

(III) డిమాండ్ నోటీసు తేది: 25.11.2025 — NPA తేది: 24.11.2025

షెడ్యూలు ఆస్తి వివరములు

శ్రీ ఇమ్మడి లీలా వీరాంజనేయులు, తండ్రి : రాంబాబు గారికి చెందిన ఆస్తి.

షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు డి నెం.549/A1, 549/A2 నందు విస్తీర్ణం 857 చ॥గ॥లులోని (సమీప డోర్ నెం.15-15-25) "సప్తగిరి హైట్స్" అను పేరు మరియు స్టైలితో అపార్ట్‌మెంట్ నిర్మించబడినది. హద్దులు : తూర్పు : 30 అ॥ల వెడల్పు రోడ్డు - 92'10", దక్షిణం : పుట్టి సాంబశివరావు గారికి చెందిన ఆస్తి - 83'00", పడమర : కర్రి సుబ్బారావు, కట్టా అప్పారావు గార్లకు చెందిన ఆస్తి - 92'10", ఉత్తరం : కోట బుల్లయ్య గారికి చెందిన ఆస్తి - 83'00".
ఈ హద్దుల యందు విస్తీర్ణం 857 చ॥గ॥లు లేదా 716.56 చ॥మీ॥లులోని స్థలం.

షెడ్యూల్-బి : పైన చెప్పబడిన ఎ-షెడ్యూల్ ఆస్తి నందు అవిభాజ్యమైన, నిర్దిష్టపరచని మరియు విభజించని వాటాతో ఉన్న స్థలం విస్తీర్ణం 42.85 చ॥గ॥లు లేదా 35.82 చ॥మీ॥లులోని "సప్తగిరి హైట్స్" మూడవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1130 చ॥అ॥లుతో (కామన్ ఏరియాతో కలిపి) నెం.302 తో ఉన్న ఒక ఫ్లాట్ దాని సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు ఈజీమెంట్స్, అనుబంధాల హక్కులతో మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు ఒక కార్ పార్కింగ్ సదుపాయంతో సహా నిర్మించబడినది. హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై & లిఫ్ట్.
(సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3304/2019, తేది.08.04.2019 ప్రకారం)

పైన చెప్పబడిన ఋణగ్రహీత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుంటూరు బ్రాంచ్ (0844), గుంటూరు వారి నుండి ఋణము పొందియున్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారం నిరర్థక ఖాతాగా పరిగణించబడినది. బ్యాంకువారు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించిన డిమాండ్ నోటీసులు తిరిగి వచ్చినందున / ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీచేయడమగుచున్నది. కావున మీరు పైన పేర్కొన్న మొత్తమును ఈ పత్రికా ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా వడ్డీ & ఇతర ఖర్చులతో కలిపి మొత్తమును చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకుకు చెల్లించవలసిన బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది: 25.11.2025, ప్రదేశం: గుంటూరు — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

గుంటూరు పశ్చిమ

వైద్యులు బాధ్యతగా పని చేయాలి

విభాగాల అధిపతులతో సమీక్షిస్తున్న సూపరింటెండెంట్ రమణ

నగరంపాలెం, న్యూస్‌టుడే: రెండు నెలలుగా జీజీహెచ్‌లో నమోదైన మరణాలపై సమీక్ష చేసినట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణ తెలిపారు. జీజీహెచ్‌లో నెలవారీ మరణాల సంఖ్యపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ రమణ మాట్లాడుతూ జనరల్ మెడిసిన్, చిన్నపిల్లలు, నరాలు, అత్యవసర వైద్యసేవల విభాగం వైద్యులు శ్రద్ధగా పని చేయాలని సూచించారు. తురకపాలెం మెలియాయిడోసిస్, స్క్రబ్ టైఫస్ వంటి వ్యాధులు సంభవించిన వైద్యులు ప్రత్యేక దృష్టితో పరిశీలించాలన్నారు. మంగళవారం అన్ని విభాగాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ 24 గంటల్లో మరణ కేసులకు సంబంధించి కేస్ షీట్లు ఎంఆర్‌డీ విభాగానికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు ఉమారాణి, దేవకుమార్, బిందు నర్మద, రాధికారాణి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

వ్యర్థాల తొలగింపు: గుండారావుపేట చెత్తల బజారులోని ప్రధాన వీధుల్లో వ్యర్థాలు, చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి చెత్త, వ్యర్థాలు తొలగించారు.

కాలువల్లో పూడికతీత: నల్లచెరువు ప్రధాన వీధుల్లోని కాలువల్లో మురుగు పేరుకుపోయింది. దుర్వాసన భరించలేకున్నాం. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ చందు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తీయించి సమస్య పరిష్కరించారు. - న్యూస్‌టుడే, నగరంపాలెం

స్పందనకు వందనం

కృష్ణనగర్ రైతుబజారులో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో):



టమాట 31, వంగ 28, బెండ 37, పచ్చిమిర్చి 41, కాకర 45, బీర 49, క్యాలీఫ్లవర్ 25, క్యాబేజీ 24, క్యారెట్ 38, దొండ 35, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుడు 44, దోస 25, సొర 20, పొట్ల 30, అరటికాయ 10, పెద్దచిక్కుడు 56, చామదుంప 22, మునగ 10, బీట్‌రూట్ 37, కీరదోస 34, బీన్స్ 84, క్యాప్సికమ్ 68, కొత్తిమీర 20, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 25, అల్లం 80, వెల్లుల్లి 110. - న్యూస్‌టుడే, పట్టాభిపురం

కొరవడిన నిఘా.. పేట్రేగుతున్న ఆకతాయిలు

పట్టాభిపురం, నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరంలో పోలీసు నిఘా కొరవడింది. పెట్రోలింగ్ నిర్వహణ, వైట్ బీట్లు అంతంతమాత్రమే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా గత వైకాపా పాలన విచ్చలవిడి వాసనలు పోలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అప్పట్లో పోలీసులు.. వైకాపా నాయకులకు దాసోహమవడంతో గంజాయి, మత్తుపదార్థాలు ఏరులై పారాయి. కొందరు యువకులు నాయకుల అండదండలతో మరీ అడ్డదిడ్డంగా వ్యవహరించారు. మద్యం, గంజాయికి అలవాటు పడ్డ ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. పోలీసుల నిఘా కొరవడడంతో ఇప్పటికీ ఆ ముఠాల ఆగడాలు కొనసాగుతున్నాయి. పలుమార్లు గొడవలు పెరిగిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నా ఫలితం లేదు. అమరావతి రాజధాని నగరం కావడం.. మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధుల తాకిడి పెరగడంతో బందోబస్తు విధులే పోలీసులకు సరిపోతుంది. దీంతో ఆకతాయిలకు స్వేచ్ఛ వచ్చి నేరాలు పెరుగుతున్నాయి.

పట్టించుకోని పోలీసు యంత్రాంగం

రోడ్డుపై ఆకతాయిలు గొడవలు పడి గుంపుగా చేరారిలా...

ఇవిగో ఉదాహరణలు..

❑ గత ప్రభుత్వంలో పెద్ద నాయకులు, చోటా నాయకులు కూడా రోడ్లపై జన్మదిన వేడుకలు నిర్వహించడం ప్రారంభించారు. డీజేలతో హంగామా, మద్యం తాగడం, బాణసంచా కాల్చడం.. కేకలు వేయడం సాధారణమైపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక కొంత తగ్గినా.. కొన్నిచోట్ల ఇదే ధోరణి కొనసాగుతోంది.

❑ నెల క్రితం శివనాగరాజు కాలనీలో కూరగాయలు అమ్ముకునేందుకు వెళ్తున్న దంపతులను అడ్డగించిన ఆకతాయిలు దౌర్జన్యం చేసి నగదు గుంజుకొన్నారు.

❑ శారదాకాలనీ, రాజీవ్‌గాంధీనగర్, సంజీవయ్యనగర్, వసంతరాయపురం తదితర ప్రాంతాల్లో ఆకతాయిలు గుంపులుగా చేరి మద్యం మత్తులో గొడవలు పడుతున్నారు.

❑ నాయీబ్రాహ్మణ కాలనీ రెండోలైన్‌లో కొందరు అర్ధరాత్రి ఓ యువకుడిని తీసుకొచ్చి చితకబాదారు. రహదారికి అడ్డంగా బైక్‌లు పెట్టి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించారు. ఈ ప్రాంతానికి ఇతర ప్రాంతాల నుంచి కూడా కొందరు గంజాయి ముఠాలు వచ్చి గొడవలు సృష్టిస్తున్నారు.

❑ మిర్చియార్డు పరిసర ప్రాంతాలు, రెడ్డి కళాశాల ప్రాంగణం, రామిరెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో గంజాయి బ్యాచ్ ఆగడాలు కొనసాగుతున్నాయి.

❑ ఇన్నర్ రింగ్‌రోడ్డు, స్వర్ణభారతినగర్, సీఆర్ నగర్, అడవి తక్కెళ్లపాడు, నల్లపాడు రోడ్డు, వెంగళాయపాలెం, ఓబులనాయుడుపాలెం తదితర ప్రాంతాల్లో పోలీసు నిఘా ఉండటం లేదు. ఘటనలు జరిగినప్పుడు పోలీసులు వెళ్లి హెచ్చరికలు చేసి చేతులు దులిపేసుకుంటున్నారు. రోజువారీ పోలీస్ బీట్లు నిరంతరం ఉండేలా అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతూ..

❑ మారుతీనగర్, తుపాన్‌నగర్, సాయినగర్, నర్సిరెడ్డిపాలెం, రత్నగిరినగర్, ఆదిత్యకృష్ణ వంటి ప్రాంతాల్లో కొందరు యువకులు ముఠాగా తయారై రోడ్లపై వాహనాలు అడ్డంగా నిలిపేస్తున్నారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే బాలికలపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్నారు.

❑ మహిళా కళాశాల వద్ద ఆకతాయిలు ద్విచక్రవాహనాలపై తిరుగుతూ హడావిడి సృష్టిస్తున్నారు.

❑ పొన్నూరు రోడ్డు హుస్సేన్‌నగర్, ఐపీడీకాలనీ, ఎల్ఆర్‌కాలనీ ఉడా రోడ్డు కూడలి, నల్లచెరువు ఎక్స్‌టెన్షన్, లాంచెస్టర్ రోడ్డు, ఏటుకూరు రోడ్డు, సూర్యదేవర ఎస్టేట్ ప్రాంతాల్లో పోకిరీలు మద్యం తాగి మహిళలు, యువతులను వేధిస్తున్నారు.

12 నుంచి గరికపాటి ప్రవచనాలు

గుంటూరు సాంస్కృతికం: గుళ్లపల్లి సుబ్బారావు సేవా సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు గరికపాటి నరసింహారావు ప్రవచనాలు ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ సమన్వయకర్త గుళ్లపల్లి రామచంద్రరావు, సాహిత్య పరిశోధకుడు పారా అశోక్‌కుమార్ బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈనెల 12, 13, 14 తేదీల్లో గార్డెన్స్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రోజూ సాయంత్రం 6 నుంచి 8.30 గంటల వరకు ప్రవచనాలు జరుగుతాయన్నారు. 12న దేవాలయం వెబ్‌సైట్, మొబైల్ అప్లికేషన్, యూట్యూబ్ ఛానళ్లను నరసింహారావు, కుమార్ పుష్ప్ అదితి కొత్త సుబ్రహ్మణ్యం ప్రారంభిస్తారన్నారు.

14న యూటీఎఫ్ కౌన్సిల్ సమావేశం

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: యూటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం ఈ నెల 14న ఆదివారం చేబ్రోలు ఆర్‌వీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖరరావు, ఎం.కళాధర్ తెలిపారు. బుధవారం యూటీఎఫ్ కార్యాలయంలో కౌన్సిల్‌కు సంబంధించిన ఆహ్వాన కరపత్రికను రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. వెంకటేశ్వర్లు, కేఎస్ఎస్ ప్రసాద్‌లు ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయ వర్గ సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర సహాధ్యక్షురాలు కుసుమ కుమారి, జిల్లా సహాధ్యక్షులు వెంకటేశ్వర్లు, కోశాధికారి దౌలా తదితరులు పాల్గొన్నారు.

ఉపన్యాసాలు దంచి.. ప్రశంసలు పొంది..

బహుమతులు అందుకున్న విద్యార్థినులతో ప్రిన్సిపల్ మాలతి

విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపల్ ప్రమీల కుమారి తదితరులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో చంద్రమౌళీనగర్‌లోని భాష్యం ఎంఐఐటీ పాఠశాలలో బుధవారం నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీలకు అనూహ్య స్పందన లభించింది. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు సెల్‌ఫోన్ వల్ల కలిగే ఉపయోగాలు, అనర్థాల గురించి వివరించారు. నిహారిక(తొమ్మిదో తరగతి) ప్రథమ, సాన(ఏడో తరగతి) ద్వితీయ, చక్రిక తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు ప్రిన్సిపల్ మాలతి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

నారాయణ పాఠశాలలో..

స్తంభాలగరువులోని నారాయణ పాఠశాలలోనూ 'ఈనాడు' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. విద్యార్థులు సెల్‌ఫోన్ల వినియోగం గురించి అభిప్రాయాలు తెలియజేశారు. అవసరానికి మించి సెల్‌ఫోన్ వాడడం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు. కౌశిక(తొమ్మిదో తరగతి) ప్రథమ, ప్రణీత(ఎనిమిదో తరగతి) ద్వితీయ, పూజిత(ఏడో తరగతి) తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు ప్రిన్సిపల్ ప్రమీలకుమారి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

వదిలేసిన చెట్ల కొమ్మల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

కొమ్మల తొలగింపు పనుల్ని పర్యవేక్షిస్తున్న వెంకటప్పయ్య

పట్టాభిపురం, న్యూస్‌టుడే: నరికేసి.. వదిలేసిన చెట్ల కొమ్మల్ని ఎట్టకేలకు నగరపాలక సంస్థ అధికారులు తొలగించారు. 'ఈనాడు'లో 'చెట్ల కొమ్మల్ని నరికేసి..రోడ్డుపై వదిలేసి' శీర్షికన బుధవారం కథనం ప్రచురితమైంది. కృష్ణనగర్ తొమ్మిదో లైనులో చెట్ల కొమ్మల్ని నరికేసి వదిలేయడం వల్ల ఎండిపోయి వాహనచోదకులు కళ్లల్లో దుమ్ము, ధూళి పడి ఇబ్బందులు పడుతున్నారని కథనంలో ప్రస్తావించాం. దీనికి కార్పొరేషన్ అధికారులు స్పందించారు. శానిటరీ అధికారులు వాటిని తొలగించేలా చర్యలు తీసుకున్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటప్పయ్య ట్రాక్టర్‌లో చెట్ల కొమ్మల్ని సిబ్బందితో తరలింపజేయించారు. ఆ ప్రాంతంలో రోడ్లను ఊడ్చి శుభ్రం చేయించారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

సమస్యలుంటే నేరుగా తెలియజేయండి

ఎమ్మెల్యే మాధవికి సమస్యలు విన్నవించుకుంటున్న ప్రజలు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా సేవలందిస్తున్నామని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఆమె ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. కార్యకర్తలతో పాటు పలువురు ప్రజలు తమ సమస్యల్ని విన్నవించారు. మహిళా గ్రీవెన్స్‌లో వచ్చిన సమస్యల్ని అరండల్‌పేట, నగరంపాలెం సీఐలకు తెలియజేసి వెంటనే పరిష్కరించాలని సూచించారు. బృందావన్ గార్డెన్స్, ప్రధాన రహదారి, గెలాక్సీ బార్ రోడ్డు విస్తరణ పనుల్లో ప్రజల ఆస్తులకు ఎక్కువ నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 43వ డివిజన్ ప్రధాన రహదారి విస్తరణ పనులు చేపట్టాలని, వేళాంగిణినగర్ ఒకటో లైను రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, చాకలిగుంట ఆక్రమణల నుంచి రక్షించేందుకు ప్రహరీ నిర్మించాలని అధికారులకు సూచించారు.

చేసిన పని మాత్రమే శాశ్వతం: వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని ఎమ్మెల్యే గళ్లా మాధవి స్పష్టం చేశారు. 18వ డివిజన్‌లో ఆమె తెదేపా నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సంపాదన కోసం రాజకీయాల్లోకి వస్తే ఎక్కువ కాలం నిలబడలేరన్నారు. ప్రతి కార్యకర్త సమస్యల్ని స్వేచ్ఛగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పదవి శాశ్వతం కాదని, పార్టీ కోసం చేసిన పని మాత్రమే శాశ్వతంగా ఉంటుందన్నారు. ఎన్నికల తర్వాత కూడా పని చేసేవారే నిజమైన కార్యకర్తలని, అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

పరిష్కారం చూపిందే అసలైన కవిత్వం


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రామారావు, నరసింహారావు తదితరులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: సామాజిక రుగ్మతలకు పరిష్కారం చూపిందే అసలైన కవిత్వమని పలువురు సాహితీరంగ ప్రముఖులు అన్నారు. బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై బుధవారం కళావిపంచి సంస్థ ఆధ్వర్యంలో నూతలపాటి సాంబయ్య రచించిన 'కవితా స్రవంతి.. సామాజిక స్వరం' కవితల పుస్తకావిష్కరణ సభ జరిగింది. సభకు లంకా లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. సాహితీ విశ్లేషకుడు బీరం సుందరరావు పుస్తక సమీక్ష చేశారు. ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి, నాటకకర్త డాక్టర్ కేవీ వేణు, విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ వాసిరెడ్డి సత్యనారాయణ వరప్రసాద్, రామరాజు ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు, పొన్నూరు కళాపరిషత్ అధ్యక్షుడు సూరపనేని ఆంజనేయులు నాయుడు ప్రసంగించారు. తొలుత ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ నాటక పరిషత్ అధ్యక్షుడు బుద్ధాల వెంకట రామారావు కవితల పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం శ్రీరమణ కళానిలయం గుంటూరు వారి నిర్వహణలో సుఖమంచి కోటేశ్వరరావు రచనకు, పోగర్తి నాగేశ్వరరావు దర్శకత్వం వహించిన మాతృత్వం నాటిక ప్రదర్శితమైంది. కార్యక్రమాలను మల్లికార్జునరావు, భాగి శివశంకరశాస్త్రి, జె.రాధాకృష్ణ పర్యవేక్షించారు.

భక్తిశ్రద్ధలతో నాగవల్లీ దళార్చన

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీరామనామక్షేత్రం 99వ శ్రీరామకోటి మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రసన్నాంజనేయ స్వామికి బుధవారం సహస్ర నాగవల్లీ దళార్చన చేశారు. ఆలయ ధర్మకర్తలు రాగం వెంకట లీలాసుందరి, బెల్లంకొండ మస్తాన్‌రావు దంపతుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతున్నాయి. విద్యాభారతి సదనంలో ప్రసన్నాంజనేయ స్వామికి సహస్ర నాగవల్లీ దళార్చన నిర్వహించారు. కోగంటి వెంకట లక్ష్మీనరసింహ అప్పలాచార్యులు హనుమత్ వైభవంపై ఉపన్యాసం, నాగవల్లీ దళార్చన, ఆండాళ్ వైభవంపై ధనకుదరం సీతారామానుజాచార్యులు, వేదవ్యాస శ్రీరామ భట్టర్ భాగవతార్ భక్త కుచేల హరికథ గానం జరిగాయి. స్వరరాగ సుధ సంస్థ ఆధ్వర్యంలో కేవీ సాయిబాబా బృందం మహా సంకీర్తన జరిగింది. ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన పలు పోటీల విజేతలకు పోలిశెట్టి శ్రీహరిప్రసాదరావు బహుమతులు ప్రదానం చేశారు. ఆంజనేయస్వామి తిరువీధి ఉత్సవం ఆలయ మాడ వీధుల్లో వైభవంగా జరిగింది.

బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌లను సద్వినియోగం చేసుకోవాలి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మేయర్ రవీంద్ర, కమిషనర్ శ్రీనివాసులు, సీపీ రాంబాబు తదితరులు

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: అనధికార నిర్మాణాలు, లేఔట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌లకు దరఖాస్తు చేసుకోవాలని మేయర్ కోవెలమూడి రవీంద్ర సూచించారు. బుధవారం కమిషనర్ శ్రీనివాసులుతో కలిసి పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో సమావేశమయ్యారు. మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలతో నగరంలో సుందరీకరణతో పాటు అనధికారిక హోర్డింగులు ఉంటాయన్నారు. బీపీఎస్‌పై సందేహాల నివృత్తికి పట్టణ ప్రణాళిక విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ డెస్క్(80960 84343)లో సంప్రదించాలని సూచించారు. ఇంటింటి సర్వేలో ఇప్పటివరకు 2352 భవనాలు బీపీఎస్‌కు దరఖాస్తు చేసుకోవాలని గుర్తించామని, భవన యజమానులు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం బీపీఎస్‌పై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. సీపీ రాంబాబు, డీసీపీ సూరజ్‌కుమార్, ఏసీపీలు పాల్గొన్నారు.

పోలీసులపై నిందలు.. విలేకరి సహా ముగ్గురి అరెస్టు

అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ అరవింద్

పట్టాభిపురం, న్యూస్‌టుడే: తన కారుపై తానే దాడి చేయించుకుని ఆ పని సీఐ చేయించారని పోలీసులపై తప్పుడు కేసులు పెట్టించిన ఘటనలో విలేకరితో సహా ముగ్గుర్ని పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను గుంటూరు పశ్చిమ వలయ డీఎస్పీ అరవింద్ తెలియజేశారు. పట్టాభిపురం ఠాణా పరిధిలోని కృష్ణనగర్ రెండో లైనులోని సాయితేజ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న విలేకరి కన్నెగంటి అరుణ్‌బాబు కొంత మంది రౌడీలను నియమించుకుని సొంతంగా తన కారుపై తానే ధ్వంసం చేయించుకుని తుళ్లూరు సీఐ మాతంగి శ్రీనివాసరావు ఈ పని చేయించారని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. జర్నలిస్ట్ అరుణ్‌బాబు ఇంటిపై రౌడీమూకలు దాడి చేశారని, హత్య చేయడాని స్కెచ్ వేశారని, పోలీసులే రౌడీలుగా మారారని తప్పుడు ప్రచారం చేశారు. అంతేగాకుండా ఆయనపై పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి సీఐ మాతంగి శ్రీనివాసరావు.. తన ప్రమేయం లేదని, ఈ విషయాలపై వాస్తవాలు నిగ్గు తేల్చాలని పోలీసుల్ని కోరారు. పోలీసులు దర్యాప్తు చేయగా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. తన కారుపై దాడి చేయించుకుంది అరుణ్‌బాబేనని, ఇందుకు కారంపూడి మండలం ఒప్పిచర్లకు చెందిన పొంగులూరి అన్వేష్, ఏటీ అగ్రహారానికి చెందిన కారుకుట్ల సుధీర్‌కుమార్ సహకరించారని పోలీసుల దర్యాప్తులో తేలింది. విలేకరి అరుణ్‌బాబుతో పాటు మిగిలిన ఇద్దరినీ అరెస్టు చేశారు. పలు పోలీస్ స్టేషన్లలో ఆయనపై తొమ్మిది కేసులు నమోదయ్యాయని డీఎస్పీ అరవింద్ తెలిపారు. గతంలోనూ అరుణ్‌బాబు అధికారులను బ్లాక్‌మెయిల్ చేసి వసూళ్లు చేశారన్నారు. సీఐ గంగా వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజ్‌కుమార్ ఆ ముగ్గుర్ని అరెస్టు చేసిన వారిలో ఉన్నారు.

'ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి'

గోరంట్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే నిర్ణయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపసంహరించుకోవాలని మాజీ మంత్రి, వైకాపా జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు డిమాండ్ చేశారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైకాపా చేపట్టిన సంతకాల సేకరణ ప్రతులను బుధవారం ఆయన నివాసం నుంచి బృందావన్ గార్డెన్స్‌లోని పార్టీ కార్యాలయానికి ప్రదర్శనగా తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై ఇప్పటికే పలు విధాలుగా నిరసన తెలుపుతూ అధికారులకు వినతిపత్రాలు సమర్పించామన్నారు. గుంటూరు పశ్చిమతో పాటుగా తాడికొండ, మంగళగిరి, పొన్నూరు, తెనాలి, ప్రత్తిపాడు, గుంటూరు తూర్పు నియోజకవర్గాల్లో సేకరించిన సంతకాల సేకరణ ప్రతులను కూడా పార్టీ కార్యాలయానికి తీసుకొచ్చారు. ఈ నెల 15న జిల్లా కార్యాలయం నుంచి తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయానికి వాటిని తరలించనున్నట్లు తెలిపారు.

డీఈవో రేణుకకు సత్కారం

రేణుకను సత్కరిస్తున్న ఎంఈవోలు ఖాసిం, ఖుద్దూస్, పక్కన తిరుమలేష్, ఏసురత్నం, ఏసీ వెంకటరెడ్డి తదితరులు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖాధికారిణి సీవీ రేణుక బదిలీపై ప్రకాశం జిల్లాకు వెళ్తున్నందున బుధవారం అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపవిద్యాశాఖాధికారి ఏసురత్నం, డీసీఈబీ కార్యదర్శి తిరుమలేష్, ఎగ్జామినేషన్స్ ఏసీ వెంకటరెడ్డి, ఎంఈవోలు ఖుద్దూస్, ఖాసిం తదితరులు పాల్గొన్నారు. బుధవారం గుంటూరు డీఈవోగా రేణుక రిలీవ్‌కాగా గురువారం ప్రకాశం జిల్లాలో బాధ్యతలు స్వీకరించనున్నారు. గుంటూరు నూతన డీఈవోగా వస్తున్న సలీంబాషా గురువారం ఇక్కడ బాధ్యతలు స్వీకరించనున్నారు.

మానవ హక్కులపై అవగాహన

మాట్లాడుతున్న అదనపు జిల్లా జడ్జి నాగరాజ

గుంటూరులీగల్, న్యూస్‌టుడే: మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా జైలులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెండో అదనపు జిల్లా జడ్జి వై.నాగరాజ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఖైదీలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. చట్ట ప్రకారం అర్హులైన పేదవారు ఉచిత న్యాయ సహాయం పొందవచ్చన్నారు. ఖైదీలకు కూడా రాజ్యాంగం కొన్ని హక్కులను కల్పించిందన్నారు. వాటిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మానవ హక్కులను కాపాడటానికి అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు. లోక్‌అదాలత్ కార్యదర్శి జడ్జి జియావుద్దీన్, జైలు అధికారులు, న్యాయవాదులు, అధికారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీ డీసీఎంఎస్ ఛైర్మన్లు సచివాలయంలో మంత్రి అచ్చెన్నాయుడును బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర డీసీఎంఎస్‌ల ఛైర్మన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్రాణం హరిబాబు నాయుడు, వివిధ జిల్లాల డీసీఎంఎస్‌ల ఛైర్మన్లు చాగంటి మురళీకృష్ణ, కాశీరెడ్డి(ప్రకాశం), బండి శివరామకృష్ణ(కృష్ణా) పాల్గొన్నారు.

డీఆర్‌డీఏ పీడీపై విచారణకు ఆదేశం

గోరంట్ల, న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్‌లో నమోదైన ఓ అర్జీపై కలెక్టర్ ఆదేశాల మేరకు కేఆర్ఆర్‌సీ ఉప కలెక్టర్ గంగరాజు విచారణ చేపట్టనున్నారు. సదరు ఫిర్యాదుపై అర్జీదారుడు, డీఆర్‌డీఏ పీడీని ఈ నెల 15న విచారణకు హాజరుకావాలని గంగరాజు నోటీసులు జారీ చేశారు. ఫిర్యాదుదారు తన వద్దనున్న ఆధారాలు తీసుకుని విచారణకు రావాలని సూచించారు.

ప్రకటన/నోటీసు

నా క్లయింటు అయిన బొమ్మవరం నాగేశ్వరరెడ్డి, తండ్రి మునీశ్వరరెడ్డి, నివాసం ఫ్లాట్ నెం.106, వెస్ట్ ఆపార్ట్‌మెంట్స్, శ్రీలక్ష్మీనగర్ కాలనీ, మణికొండ, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం అను వారు యిచ్చిన వివరముల మేరకు యిందు మూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటు షెడ్యూలు ఆస్తిని అనగా పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, రింగురోడ్డు, 8వ వార్డు, డోరు నెం. 14-2-130దు కాపురస్తులు (1) దువ్వూరి (లేటు) యేసురాజు గారి కుమారుడు దువ్వూరి జాన్‌వంశీ, (2) దువ్వూరి (లేటు) యేసురాజు గారి కుమార్తె దువ్వూరి దివ్య గారల తాలూకు దిగువ షెడ్యూలులో చూపిన ఆస్తిని నా క్లయింట్ విక్రయఖరారు పొంది, వారికి కొంత సొమ్మును బయానాగా యిచ్చియున్నారు. సదరు క్రయ విక్రయము గురించి ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు వున్నచో ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 15 రోజుల లోపు లిఖిత పూర్వకంగా తగు ఆధారములతో తిరుగు రశీదుతో కూడిన రిజిష్టరు పోస్టు ద్వారా నాకు తెలుపవలెను. గడువు దరిమిలా వచ్చు అభ్యంతరములు నా క్లయింటును బైండు చేయజాలవు.

షెడ్యూలు : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, ప్రస్తుతం కొరిటెపాడు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, గోరంట్ల గ్రామ పంచాయితీ, ప్రస్తుతం గుంటూరు కొత్త మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన కొరిటెపాడు గ్రామ డి.నెం.107దు దాఖలా చ.గ. 261.77లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు :** అ.30-0లు వెడల్పు గల రోడ్డు, అ.38-0లు, **దక్షిణం:** గద్దె వీరమ్మ గారి ఆస్తి అ.60-0లు, **పడమర :** ఉడతా శేషయ్య గారి ఆస్తి అ.37-0లు, **ఉత్తరం:** మాదాసు రామచంద్రరావు గారి ఆస్తి, అ.62-9లు, యీ నాలుగు హద్దుల మధ్య చ.గ. 261.77లు లేక చ.మీ. 218.86ల్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము.

V.V.S.S.P. Ravi Sankar, Advocate
D.No. 14-20-17, Kotavari Building,
Gandhinagar, Vijayawada-520 003
Cell No. : 94401 58755
గుంటూరు, తేది : 10-12-2025

బహిరంగ పత్రిక ప్రకటన

మా క్లయింట్ వీర్నాల బాలాజీ నుంచి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ తెలంగాణ రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా వనస్థలిపురం కాపురస్తుడు వీర్నాల నాంచారయ్య గారి కుమారుడు వీర్నాల బాలాజీ గారు, గుంటూరు జిల్లా మేడికొండూరు మండలంలోని వరగాని గ్రామ నివాసి బొడపాటి భక్తవత్సలరావు గారి కుమారుడు బొడపాటి శ్రీనివాసరావు దగ్గర 0-90 సెంట్లు మెట్ట భూమి ఉంది దాని కొనుగోలు చేయు నిమిత్తం ది 1-6-24 న అన్ రిజిష్టర్ విక్రయ బయానా అగ్రిమెంట్ ద్వారా అడ్వాన్సు చెల్లించి ఉన్నారు. మిగతా క్రయధనం రెడీగా ఉన్నదని బొడపాటి శ్రీనివాసరావు రిజిష్టర్ లీగల్ నోటీసు పంపినారు. రిజిష్టరు లీగల్ నోటీసు తీసుకొని కూడ స్పందించలేదు. కనుక మా క్లయింట్ వీర్నాల బాలాజీ గారు సత్తెనపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో దావా వేసినారు. దావా నెంబరు OS 761/2025 గా నమోదు అయినది. కనుక దావా పెండింగ్‌లో ఉన్నందున దావా షెడ్యూల్‌పై ఎటువంటి అమ్మకాలు, కొనుగోళ్లు జరపరాదు. షెడ్యూలు ఆస్థి కోర్టు పరిధిలో ఉన్నందున అట్లు జరిపిన అవి చెల్ల నేరవు, వాటిని అతిక్రమించి ఈ దిగువ షెడ్యూలు ఆస్థిపై అమ్మకాలు కొనుగోళ్ళు జరిగిన యెడల అట్లు జరిపిన వారిపై, జరిపించిన వారిపై చట్టపరమైన తగు చర్యలు తీసుకొనబడును.

షెడ్యూల్ ఆస్థి :- గుంటూరు రెవెన్యూ డివిజన్ డిస్ట్రిక్ నరసరావుపేట రీజియన్ డిస్ట్రిక్ సత్తెనపల్లి సబ్ డిస్ట్రిక్ మేడికొండూరు రెవెన్యూ మండలం వరగాని పంచాయితీ ఏరియా, వరగాని గ్రామం D.No: 95 కు య 0.90 సెంట్ల మెట్ట భూమికి హద్దులు. **తూర్పు:** షేక్ మస్తాన్ ప్రాపర్టీ; **దక్షిణం:** పేషం నాగశ్వరరావు ప్రాపర్టీ; **పడమర:** బొడపాటి వీర రాజేశ్వరరావు ప్రాపర్టీ; **ఉత్తరం:** తుమ్మల కామేశ్వరరావు ప్రాపర్టీ. పై తెలిపిన హద్దుల మధ్య 0-90 సెంట్లు మెట్ట భూమి.

ఇట్లు: **ముప్పాళ్ళ సత్య సాయిబాబు, ఒగేటి గిరీష్‌కుమార్,** న్యాయవాదులు
అరండల్‌పేట, గుంటూరు, సెల్: 93941 14442

శిథిల భవనంలో పని చేసేదెలా..?

శిథిలావస్థకు చేరిన సంక్షేమ భవన్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరులోని సంక్షేమ శాఖల కార్యాలయాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో దానిని ఖాళీ చేయాలని ఇంజినీరింగ్ నిపుణులు సూచించి దశాబ్దకాలమైంది. పైఅంతస్తు స్లాబ్ పెచ్చులూడి ఉద్యోగులపై పడడంతో జిల్లా ఎస్సీ, బీసీ కార్పొరేషన్లతో పాటు విద్య, సంక్షేమ మౌలిక సదుపాయాల సంస్థ ఎస్ఈ కార్యాలయం, జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సమన్వయకర్తల కార్యాలయాలతో పాటు గ్రౌండ్ ఫ్లోర్‌లోని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాలను అధికారులు, ఉద్యోగులు ఖాళీ చేసి బయటకు వెళ్లారు. జిల్లా సాంఘిక, బీసీ సంక్షేమ శాఖల కార్యాలయాలను ఇక్కడే కొనసాగిస్తున్నారు. రోజూ ఎక్కడో ఒకచోట స్లాబ్ పెచ్చులూడి కింద పడుతుండడంతో ఉద్యోగులు భయపడుతూ విధులు నిర్వహిస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ఎనిమిదేళ్ల కిందట ఖాళీ చేసి వెళ్లిన జిల్లా ఎస్సీ కార్పొరేషన్, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాలకు అద్దెలు చెల్లించేందుకు గత వైకాపా ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో ఆ రెండు కార్యాలయాలను తిరిగి మళ్లీ సంక్షేమ భవన్‌కు తరలించారు. ఎస్సీ కార్పొరేషన్‌ని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసి ఉద్యోగులను సర్దుబాటు చేశారు. అయితే వర్షాలు కురిసినపుడు పైఅంతస్తులోని గోడలు, స్లాబ్‌లు కూలిపోతుండటంతో కింది ఫ్లోర్‌లోని సిబ్బంది భయపడుతున్నారు. సురక్షిత భవనంలో విధులు నిర్వహించేలా చూడాలని ఉద్యోగులు కోరుతున్నారు.

స్థానిక సంస్థల ఖాళీలకు ఉప ఎన్నికలు నేడు

జిల్లాపరిషత్తు: ఉమ్మడి గుంటూరు జిల్లాలో పంచాయతీరాజ్ స్థానిక సంస్థల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఉప ఎన్నికల నిర్వహణకు ఆదేశించడంతో అధికారులు ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం 10 గంటలకు ఫిరంగిపురం వైస్ ఎంపీపీ, పల్నాడు జిల్లా మాచవరం ఎంపీపీ, రాజుపాలెం మండల పరిషత్తు కో-ఆప్షన్ సభ్యుడు, బాపట్ల జిల్లా వేమూరు మండల పరిషత్తు కో-ఆప్షన్ సభ్యుడి స్థానాలకు ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికలు నిర్వహించనున్నారు. ◆ మాచవరం ఎంపీపీ ఎన్నికకు హాజరయ్యే ఎంపీటీసీ సభ్యులకు రక్షణ కల్పించాలని గురజాల వైకాపా మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, పార్టీ నాయకులు హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేయడంతో విచారించిన న్యాయస్థానం రక్షణ కోసం జిల్లా ఎస్పీని కలవాలని సూచించింది.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

పట్టాభిపురం: గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని పట్టాభిపురం పోలీసులు అరెస్టు చేశారు. ప్రగతినగర్‌కు చెందిన షేక్ నాగూర్ సైదా, బాలాజీ నగర్‌కు చెందిన షేక్ బాబూల్ రేయాన్ శ్యామలానగర్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్నారు. అటువైపు పెట్రోలింగ్‌కు వెళ్లిన పోలీసుల్ని చూసి ఆ ఇద్దరు పారిపోతున్నారు. దీంతో సీఐ గంగా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఒడిశాకు చెందిన కృష్ణ నుంచి గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు అంగీకరించారు. నాగుల్‌మీరాతో కలిసి విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో ఆ ఇద్దరి నుంచి గంజాయి, రెండు సెల్‌ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాగుల్‌మీరా పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

నూతన శాఖ ప్రారంభోత్సవ ఆహ్వానం
ESTD : 1914
THE ELURU CO-OP URBAN BANK
TECU BANK
ది ఏలూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్
1st Floor, D.No.5-91-10/2 Guntur Branch
మా కస్టమర్లకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు ఇప్పుడు మరింత చేరువగా మా 8 వ బ్రాంచ్ మన గుంటూరు నగరంలో
ది.11-12-2025, గురువారం ఉ॥గం॥ 11.15 ని॥లకు

అంబికా ప్రసాద్ చైర్మన్
అతిథులు :
డా॥ పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయమంత్రి
శ్రీ మొహమ్మద్ నసీర్ అహ్మద్, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు
శ్రీమతి గల్లా మాధవి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు
శ్రీ కోవెలమూడి రవీంద్ర బాబు, గుంటూరు నగర మేయర్
శ్రీ అంబికా కృష్ణ, ఏలూరు మాజీ శాసన సభ్యులు, ఆం.ప్ర.రాష్ట్ర బి.జె.పి. శాశ్వత సభ్యులు
శ్రీ ఎన్.వి.ఆర్. ఆనంద్ బాబు, అడిషనల్ రిజిస్ట్రార్ (సేవలు), సహకార సంఘముల కమీషనర్
KALYANI ADS
గుంటూరు బ్రాంచ్, ఫోన్ : 9247535228
డి.నెం.5-91-10/2, 1వ అంతస్తు, 4వ లైను, హరిహర సినిమాస్ రోడ్డు, లక్ష్మీపురం, గుంటూరు-7.

(c) eenadu

దీక్షబూని.. తరలగా!

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

దుర్గమ్మ సన్నిధిలో నేటి నుంచి ఈనెల 15 వరకు నిర్వహించనున్న భవానీ దీక్షల విరమణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం ఉదయం 6 గంటలకు ప్రధాన ఆలయం నుంచి కలశ జ్యోతులను వెలిగించి, నిర్ణయించిన ముహూర్తానికి కనకదుర్గ నగర్‌లో హోమగుండంలో అగ్ని ప్రతిష్ఠాపనతో విరమణ మహోత్సవం మొదలవుతుంది. గిరిప్రదక్షిణ పూర్తి చేసి క్యూలైన్లలో ఉన్న భవానీ దీక్షాదారులను దర్శనానికి అనుమతిస్తారు.

ఇరుముడి సమర్పణ: నూతన అన్నదాన భవనం మొదటి అంతస్తులో 110 స్టాండ్ల వద్ద ఇరుముడి పాయింట్లు ఏర్పాటు చేశారు. కనకదుర్గ నగర్‌లో రెండు, గోశాల పక్కన ఒక హోమగుండం వద్ద దీక్ష విరమణ చేసిన వారు నేతి కొబ్బరికాయలు సమర్పించే ఏర్పాట్లు చేశారు. 300 మంది గురుభవానీలు షిఫ్టుల వారీగా సహకరిస్తారు.

34.50 లక్షల లడ్డూలు

దేవస్థానం అధికారులు లడ్డూలు ముందుగా సిద్ధం చేశారు. కనకదుర్గానగర్‌లో 14 ప్రసాదాల విక్రయ కౌంటర్లు, రైల్వేస్టేషన్, బస్టాండ్, ఘాట్ రోడ్డు, దిగువన మరో నాలుగుచోట్ల కౌంటర్లు సమకూర్చారు.

భవానీల ఆకలి తీర్చేలా..

ఇరుముడి సమర్పించిన భవానీ దీక్షాదారులకు ఎలివేటెడ్ క్యూలైన్ కాంప్లెక్సులో ఉదయం అల్పాహారం, పాలు, మధ్యాహ్నం అన్నప్రసాదం, సాయంత్రం అల్పాహారం, పాలు ఇస్తారు.

హోమగుండం సిద్ధం

సుజలం: గిరిప్రదక్షిణ, క్యూలైన్లు, హోల్డింగ్ ఏరియాల్లో భక్తుల దాహార్తి తీర్చేలా 15 లక్షల వాటర్ బాటిల్స్ సిద్ధం చేశారు. **స్వచ్ఛ సైన్యం:** గిరిప్రదక్షిణ మార్గం, ఘాట్లు, క్యూలైన్లు, ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు 2,177 మందికి.. మూడు షిఫ్టుల్లో విధులు కేటాయించారు. **పుణ్యస్నానాలు:** సీతమ్మవారి పాదాలు, భవానీ ఘాట్ వద్ద జల్లు స్నానాలకు సిద్ధం చేశారు.. 800 షవర్లు పెట్టారు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు 14 గదులను సమకూర్చారు. **తలనీలాలు:** తాత్కాలిక కేశఖండనశాల, ఘాట్ల వద్ద తలనీలాల సమర్పణకు 850 మంది క్షురకులను నియమించారు.

సమస్యా.. జేసీకి చెప్పండి

ఈనాడు ఆధ్వర్యంలో 'డయల్ యువర్ జాయింట్ కలెక్టర్' రేపు

ఈనాడు మీతోడు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ నెల 12న 'ఈనాడు' ఆధ్వర్యంలో జరుగును 'డయల్ యువర్ జాయింట్ కలెక్టర్' కార్యక్రమం ద్వారా రైతులు, ప్రజల సమస్యలను నేరుగా జేసీ మల్లారపు నవీన్‌కు చెప్పుకోవచ్చు. ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు.. ఎన్నిసార్లు రైతు సేవా కేంద్రానికి వెళ్లినా అధికారులు పట్టించుకోకపోవడం.. దళారుల పెత్తనం.. లారీలు, గోనె సంచుల కొరత.. రీసర్వేలో లోపాలు.. రెవెన్యూ సమస్యలు.. అధికారుల అలసత్వం, సమస్యలపై ఎన్ని ఫిర్యాదులు చేసినా సరైన సమాధానం ఇవ్వకుండానే అర్జీలు మూసివేయడం వంటి పరిధిలోకి వచ్చే సమస్య లేవైనా నేరుగా సంయుక్త కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' మీకు కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా పై నంబరుకు సూచించిన సమయానికి ఫోన్ చేయడమే.

- ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

82476 93551 | 12.12.2025 శుక్రవారం | ఉదయం 10.30 నుంచి 11.30 వరకు

దక్కని రొక్కం... దాగని దుఃఖం

అన్నదాత సుఖీభవ అందక పలువురి వేదన

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం- న్యూస్‌టుడే, మోపిదేవి

“అన్నదాత సుఖీభవ సొమ్ములు జమ కాలేదని పలువురు రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. వివిధ కారణాలతో చాలా మందికి డబ్బులు ఖాతాల్లో పడలేదు. అర్హులైనా ప్రభుత్వ సాయం అందలేదని అర్జీలు పెడుతున్నారు. ఈ ఏడాది ఆగస్టు నుంచి నవంబరు వరకు 40 మంది పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. జిల్లాలో దాదాపు 2 వేల మందిపైగా రైతులు మండల వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.”

ఇబ్బందులు ఇవీ.. ఆధార్ లింక్ కాకపోవడం.. పొలం సాగులో.. సర్వే చేసినప్పుడు వారి పేరు చేర్చకపోవడం.. ఈకేవైసీ చేయించుకోకపోవడం.. కుటుంబంలో వేరొకరికి డబ్బులు జమకావడం.. ఆదాయపన్ను చెల్లింపుదారులుగా నమోదవడం.. సీలింగ్ భూముల జాబితాలో ఉండటం..

లబ్ధిదారులు ఇలా... (రూ.కోట్లు)

పథకం	లబ్ధిదారులు	సొమ్ము
అన్నదాత సుఖీభవ	1,33,856	66.93
పీఎం కిసాన్	1,07,809	21.58

“ఇప్పటికే రూ.88.49 కోట్లు జమ.. ప్రతి రైతుకు పెట్టుబడి సాయంగా ఏటా.. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద రూ.14 వేలు.. కేంద్రం పీఎం కిసాన్ కింద రూ.6 వేలు అందిస్తుంది. తాజాగా నవంబరులో 1.33 లక్షల మందికి రూ.88.49 కోట్లు పడ్డాయి.”

ప్రభుత్వమే ఆదుకోవాలి

- వడ్డీ సుందరమ్మ, పెదప్రోలు

మాకు 30 ఏళ్ల కిందట చల్లపల్లి రాజా వారి మిగులు భూములను 20 సెంట్లు చొప్పున ఇచ్చారు. గతేడాది నుంచి జమకాలేదు. అర్జీ పెట్టి అధికారులను అడిగితే ఆన్‌లైన్‌లో సీలింగ్ భూముల వివరాలు తొలగించారన్నారు. సీలింగ్ భూముల రైతులకు సొమ్ము పడదని చెబుతున్నారు. మా గ్రామంలో చాలా మంది ఈతరహా భూములున్న వారే. ప్రభుత్వమే ఆదుకోవాలి.

ఆధార్ అనుసంధానంలో జాప్యంతో..

- శిరిగిరి వెంకటేశ్వరమ్మ, తోట్లవల్లూరు

పాసు పుస్తకం.. పట్టా ఉన్నాయి. పథకానికి అర్హులమని అధికారులు చెబుతున్నా సకాలంలో ఆధార్ లింక్ అవక డబ్బులు జమకాలేదన్నారు. ఇలాంటి సమస్యల కోసం ప్రత్యేకంగా అర్జీలు తీసుకుంటామని.. వచ్చే విడతలో రెండూ కలిపి జమ అవుతాయని చెబుతున్నారు.

పరిష్కారానికి చర్యలు: పద్మావతి, జిల్లా వ్యవసాయాధికారిణి

డబ్బులు పడనివారు రైతు సేవా కేంద్రాలకెళ్లి కారణం తెలుసుకోవచ్చు. వివిధ కారణాలతో సొమ్ము జమకాలేదని అర్జీలు వస్తున్నాయి. పరిశీలించి ఎందుకు జమకాలేదో వెంటనే తెలియజేస్తున్నాం. కొందరు అర్హులైనా డబ్బులు పడని వారికి త్వరలో గ్రీవెన్స్ మాడ్యూల్ ఓపెన్ కానుంది. అందులో ఇలాంటి ఫిర్యాదులు పరిష్కారమవుతాయి.

స్వాగత వీచిక.. సగర్వ వేదిక

కలంకారీ కార్పెట్లకు అంతర్జాతీయ గుర్తింపు

కలంకారీ హస్తకళల్లో కార్పెట్లకు ప్రత్యేక స్థానం ఉంది. ఇంటీరియర్ డెకరేటర్‌గా వినియోగించే వీటికి అంతర్జాతీయంగా ఆదరణ లభిస్తోంది. పెడనలో రూపుదిద్దుకునే ఈ కార్పెట్లను దేశ విదేశాల్లో విక్రయిస్తుంటారు. ఇంటికి అదనపు అందాన్ని తీసుకొస్తూ ఈ కార్పెట్లు భారతీయ సంస్కృతికి ప్రతిరూపంగా నిలుస్తున్నాయి.

వివిధ సైజుల్లో...: కార్పెట్లు 1.50×2 అడుగుల సైజ్ నుంచి 6×9 అడుగుల సైజు వరకు ఉంటాయి. ఇంటీరియర్ డిజైనర్లు ఇటీవల కలంకారీ కార్పెట్లను ఎక్కువగా సిఫార్సు చేస్తున్నారు. కశ్మీర్, ఇతర రాష్ట్రాల ఉత్పత్తులతో పోల్చితే అందుబాటు ధర, ప్రకృతి సిద్ధమైన రంగులతో రూపుదిద్దుకోవడం ప్రధాన కారణం. హస్తకళా ప్రియులు పూజ, యోగా మ్యాట్‌లుగా ఈ కార్పెట్లను వినియోగిస్తుంటారు. లివింగ్ రూం, బెడ్ రూం, స్టడీరూముల్లోనూ ఉపయోగిస్తుంటారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కలంకారీ కార్పెట్ల వినియోగం గణనీయంగా పెరిగింది. పశ్చిమ భారత దేశం నుంచి ఉత్పత్తిదారులకు ఆర్డర్లు భారీగా వస్తున్నాయి.

వరంగల్ నుంచి విక్రయాలు

వరంగల్‌లో కొంతమంది కలంకారీ కార్పెట్ల వర్తకాన్ని భారీ స్థాయిలో చేస్తున్నారు. అక్కడ కొత్తవాడలో నేతన్నలు మగ్గాలపై ఉత్పత్తి చేసే కార్పెట్లను పెడనకు తీసుకొచ్చి కలంకారీ ప్రింటింగ్ చేస్తారు. పెడనలో రూపుదిద్దుకుంటున్న వీటిని వరంగల్ తరలించి అక్కడి నుంచి దేశ విదేశాలకు ఎగుమతులు చేస్తున్నారు. వరంగల్ నుంచి వచ్చిన కోరా కార్పెట్లు రంగురంగుల కలంకారీగా మారేందుకు కనీసం రెండు నెలలు పడుతుంది. ప్రభుత్వ సంస్థలు కూడా వివిధ సందర్భాల్లో బహుమతులుగా వీటిని ఎంపిక చేస్తున్నాయి.

– పెడన, న్యూస్‌టుడే

భళాకృతులు...

పనికిరాని వస్తువులు, రోజు వారీగా వచ్చే వివిధ వ్యర్థాలతో చక్కని కళాకృతులు తయారు చేసి సృజన చాటారు ఆ విద్యార్థులు. విజయవాడ పీబీ సిద్ధార్థ కళాశాలలో జరుగుతున్న అమరావతి బాలోత్సవంలో భాగంగా బుధవారం నిర్వహించిన 'బెస్ట్ ఫ్రం వేస్ట్' ప్రదర్శనలో రెండు వందల వరకు ప్రదర్శించి భళా అనిపించారు.

– విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

ప్లాస్టిక్ వ్యర్థాలతో పెట్రోలు

ప్లాస్టిక్ వ్యర్థాలతో పెట్రోలు ఉత్పత్తి చేయొచ్చని కె.సృజన్(8వ తరగతి) పేర్కొన్నాడు. పైరాలిసిస్ విధానం ద్వారా ఒక రాగి పాత్ర, దానికి ఒక పాత ట్యూబ్ ఏర్పాటు చేశాడు. రాగి పాత్రలో వేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు కరిగేలా స్టౌవ్ ఏర్పాటు చేశాడు. దీని పక్కనే ఉన్న కండెన్సర్ ద్రవరూపంలోకి మారుస్తుంది. తర్వాత ఇది పెట్రోలు, డీజిల్‌గా మారుతుంది. కొంత గ్యాస్ కూడా ఉత్పత్తి అవుతుందని సృజన్ వివరించారు.

మొక్క పెరగడానికి రక్షణగా..

8వ తరగతి చదువుతున్న లాస్య.. ఒక పాత టైరు చుట్టూ మట్టి పోసి అందులో మొక్క నాటింది. పాత పైపును ఏర్పాటు చేసి దానికి సీసా పెట్టింది. సీసాలో నీరు పోయగానే మొక్కకు వెళ్లేలా పైపు ఏర్పాటు చేసింది. మరోవైపు దెబ్బతిన్న రెండు కుండీలను మనిషి ఆకారంలా తయారు చేసి దీనికి ఓ టోపీ పెట్టింది. ఇలా పనికి రాని సామగ్రితో మొక్కకు రక్షణ ఏర్పాటు చేయవచ్చని తెలిపింది.

ఇనుప తీగలతో విద్యుత్తు సరఫరా

9వ తరగతి చదువుతున్న జి.ఫణీంద్ర.. వృథాగా పడి ఉన్న ఇనుప తీగలతో ఒక పెట్టెలా తయారు చేసి వ్యర్థాలు వేశాడు. దీని పక్కన సౌర పలకలు ఏర్పాటు చేశాడు. దీని ద్వారా వచ్చిన విద్యుత్తుతో వ్యర్థాలను దహనం చేసేందుకు యంత్రం ఏర్పాటు చేశాడు. కాల్చినప్పుడు వచ్చే విద్యుత్తు, సౌర పలకల ద్వారా వచ్చే విద్యుత్తు నిల్వ ఉంచేందుకు బ్యాటరీ ఏర్పాటు చేశాడు. రహదారుల పక్కన పారిశుద్ధ్య సిబ్బంది వ్యర్థాలను దహనం చేయడం కంటే ఇలా చేస్తే రెండు రూపాల్లో విద్యుత్తు ఉత్పత్తి చేయొచ్చని వివరించాడు.

కళలకు జీవం: విజయవాడ పీబీ సిద్ధార్థ కళాశాలలో బుధవారం బాలోత్సవ్‌లో ఆకృతులను తీర్చిదిద్దుతున్న బాలికలు

ప్రభవించిన ఘనచరిత..

దక్షిణ భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా పెనుగంచిప్రోలులోని శ్రీతిరుపతమ్మ అమ్మవారి దేవాలయానికి వందేళ్ల క్రితమే 90 అడుగుల ఇనుప ప్రభ ఉంది. ప్రతి ఏడాది చిన్న తిరునాళ్లలో అమ్మవారికి ఇనుప ప్రభోత్సవం జరగడం ఆనవాయితీగా వస్తోంది. దీన్ని చూసేందుకు వేలాది మంది భక్తులు తెలుగు రాష్ట్రాల నుంచి తరలివస్తారు. పెనుగంచిప్రోలులో 16వ శతాబ్దంలో అమ్మవారు యోగాగ్ని ప్రవేశం చేశాక దేవాలయం నిర్మించారని చరిత్ర చెబుతోంది. అనంతరం 1925లో అమ్మవారికి 90 అడుగుల ఇనుప ప్రభను గ్రామస్థుల వితరణతో అధికారులు చేయించారు. అప్పట్లో మద్రాసు నుంచి అవసరమైన సామగ్రి తీసుకొచ్చి ఆలయం వద్దనే దీన్ని తయారు చేశారు. పూర్తిగా ఇనుముతో తయారు చేసిన దాన్ని రైతులు తమ ఎద్దులు కట్టి నడిపించేవారు. అనంతరం విద్యుత్తు లైన్లు వచ్చాక ప్రభోత్సవాన్ని ఆలయం చుట్టూ వరకే పరిమితం చేశారు. పాతది పాడైపోవడంతో 2019లో కొత్త ఇనుప ప్రభను సుమారు 90 అడుగుల ఎత్తుతో తయారు చేయించినట్లు ఆలయ ఈఈ రమా తెలిపారు. అప్పటి నుంచి అమ్మవారి తిరునాళ్లల్లో కొత్త దానిపై ఉత్సవ విగ్రహాలను ఉంచి ఆలయం చుట్టూ ప్రభోత్సవం నిర్వహించారు.

– పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే

ఆలస్యమైంది... ఆవేదనే మిగిలింది!

కానూరు అయాన్ డిజిటల్ జోన్ సెంటర్‌లో టెట్-2025 పరీక్ష మొదటిరోజు పరీక్ష హాజరయ్యేందుకు వచ్చిన ఓ అభ్యర్థిని సుమారు 10 నిమిషాలు ఆలస్యంగా పరీక్షా కేంద్రానికి చేరుకుంది. పరీక్ష నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది ఆమెకు అనుమతి నిరాకరించారు. తాను హైదరాబాద్ నుంచి కేవలం పరీక్ష రాసేందుకు వచ్చాననీ.. దయచేసి అనుమతి ఇవ్వండని పోలీసులను, సిబ్బందిని ఎంత అభ్యర్థించినా.. వారు నిబంధనల ప్రకారం అనుమతి ఇవ్వటం కుదరదని చెప్పారు. దాదాపు 45 నిమిషాలపాటు అభ్యర్థిని గేటు వద్ద నిల్చొని వేచిచూసింది. చివరకు చేసేదేమీ లేక కన్నీటి పర్యంతమై నిరాశగా వెనుదిరిగింది.

- ఈనాడు, కృష్ణా

లోపలకు పంపండి సార్.. ప్లీజ్...

విమాన ప్రయాణికులకు మెరుగైన సేవలు

మాట్లాడుతున్న డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి, పక్కన అంకిత్, శ్రీహరిరావు, డీఎస్పీ ధర్మేంద్ర

గన్నవరం గ్రామీణం: విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు విమానాశ్రయ డైరెక్టర్ ఎమ్. లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. ఇండిగో సర్వీసుల సంక్షోభంపై బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విమానాశ్రయం మీదుగా 22 స్వదేశీ, మూడు విదేశీ విమానాలు రాకపోకలు సాగిస్తుంటే అందులో 16 స్వదేశీ, మూడు విదేశీ సర్వీసులను ఇండిగో సంస్థ నిర్వహిస్తోంది. వాటిలోనూ ఎయిర్‌బస్ సర్వీసులైన దిల్లీ, ముంబయి సర్వీసులకే సంక్షోభం తలెత్తగా విజయవాడ విమానాశ్రయంలో ఏ అసౌకర్యం కలగలేదన్నారు. ఒక్కరోజు ముంబయి సర్వీసు, ఈ నెల 11 వరకు మాత్రమే దిల్లీ సర్వీసును రద్దు చేసినట్లు సంస్థ ప్రకటించిందన్నారు. సంక్షోభాన్ని తగ్గించేందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ ఆధ్వర్యంలో ఏఏఐ కసరత్తు చేస్తోందనీ.. ఎంపీ బాలశౌరి ఆదేశాలతో ప్రయాణికులకు మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లోనూ మెరుగైన సేవలందించేందుకు పౌర విమానయాన శాఖ కృషి చేస్తుందని లక్ష్మీకాంతరెడ్డి పేర్కొన్నారు. ఏఏఐ అధికారులు అంకిత్, శ్రీహరిరావు, డీఎస్పీ ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మీదికొస్తే బండి.. బతుకు తెల్లారేనండి

వివిధ పనులు నిమిత్తం నగరానికి వలస వచ్చే కూలీలు, గూడు లేని అనాథలు చలిలో వణుకుతూ విజయవాడ నగరంలో రహదారుపై నిద్రపోతున్నారు. కురుస్తున్న మంచు నుంచి శరీరాన్ని రక్షించుకోవడానికి కనీసం దుప్పటి కూడా లేక వణుకుతూ ప్లాస్టిక్ కవర్లు, గోనె సంచులు చుట్టుకుని రహదారులపై నిద్రపోతున్నారు. వర్షం కురిస్తే వీరి బాధలు వర్ణనాతీతం. ఏదైనా వాహనం అదుపుతప్పి దూసుకొచ్చిందంటే పదుల సంఖ్యలో ప్రాణాలు పోయే పరిస్థితి ఉంది. గతంలో బెంజిసర్కిల్‌లో అర్ధరాత్రి ఓ బస్సు అదుపుతప్పి డివైడర్ పైకి దూసుకు రావడంతో నిద్రపోతున్న ఐదుగురు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి వారికి కేవలం ఆధార్ కార్డు చూపిస్తే నగరంలో ప్రభుత్వం ఉచితంగా భోజనం, నిద్రపోవడానికి వసతి గృహాలు అందుబాటులో ఉన్నాయన్న విషయం చాలా మందికి కూడా తెలియదు.

- ఈనాడు అమరావతి

ఉద్యోగమేళా సద్వినియోగం చేసుకోండి

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ ఉదయం 9 గంటలకు మచిలీపట్నం ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ బాలాజీ తన ఛాంబర్‌లో గోడపత్రిక ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగమేళాలో డెక్కన్ ఫైన్ కెమికల్స్ ఇండియా లిమిటెడ్, జోయాలుక్కాస్ జ్యువెలరీ, యాక్సిస్ బ్యాంక్, టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, క్వెస్ కార్ప్ లిమిటెడ్, రిలయన్స్ డిజిటల్, గోల్డ్‌ప్రిన్స్ జ్యువెలరీ, అపోలో ఫార్మసీ, జస్ట్ డయల్ లిమిటెడ్ తదితర కంపెనీలు పాల్గొంటాయన్నారు. 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఫార్మసీ పూర్తి చేసిన 18- 35 ఏళ్ల యువత ఉద్యోగాలకు అర్హులన్నారు. జిల్లా ఉపాధి అధికారి డి.విక్టర్‌బాబు, నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్‌లు మాట్లాడుతూ ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు https:///naipunyam.ap.gov.in/use-registration లింక్‌లో తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావాలని సూచించారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్ బాలాజీ తదితరులు

ఇతర వివరాలకు 99664 89796, 63006 18985, 99895 19495 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఆకర్షణీయ వల.. ఆశపడితే విలవిల

“సామాజిక మాధ్యమాల్లో ఆకర్షించే ప్రకటనలు.. లాభాల ఆశ చూపి నిలువునా ముంచుతున్నారు. ప్రముఖుల బోగస్ ఇంటర్వ్యూలు, కృత్రిమ మేధస్సు ఆధారిత వీడియోలను వాట్సప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లో మోసపూరిత ప్రకటనలను పోస్ట్ చేస్తున్నారు. వీటిని నమ్మి చాలా మంది తమ సొమ్ము పోగొట్టుకుంటున్నారు. తొలుత కొంత మొత్తం నగదు జమ చేసి, నమ్మకం కలిగిస్తున్నారు. తర్వాత ఎక్కువ మొత్తం డబ్బు పెట్టుబడి రూపేణా జమ చేయించుకుని సొమ్ము స్వాహా చేస్తున్నారు.”

ఏకంగా రూ.60 లక్షలు... మాచవరం పరిధిలో ఓ వ్యక్తిని టెలిగ్రామ్ గ్రూప్‌లో చేర్చారు. ఆన్‌లైన్‌లో స్టాక్ ట్రేడింగ్ చేస్తే.. భారీ లాభమని నమ్మించాడు. నిజమని నమ్మి.. మోసగాళ్లు సూచించిన సైట్‌లో పేరు రిజిస్టర్ చేసుకున్నాడు. ప్రక్రియ పూర్తవగానే కన్ఫర్మేషన్ మెయిల్ వచ్చింది. కొన్ని బ్యాంకు ఖాతాల నెంబర్లు పంపారు. వ్యాపారం నిమిత్తం వాటిలో లావాదేవీలు చేయాలని సూచించగా.. తొమ్మిది రోజుల్లో దశల వారీగా రూ.60 లక్షలు పంపాడు. నగదు జమవగానే మోసగాళ్లు పత్తా లేరు. చేసేదిలేక నగరవాసి పోలీసులను ఆశ్రయించాడు.

అనుమానం రాకుండా...

★ సామాజిక మాధ్యమాల్లో ఆకర్షణీయ ప్రకటనలు చూసి భారీగా పెట్టుబడులు పెడుతున్నారు. ★ తొలుత.. మోసగాళ్లు లింక్ పంపి యాప్ డౌన్‌లోడ్ చేయిస్తారు. ★ వందల మంది ఈ యాప్‌లో లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు చూపిస్తారు. ★ మీ పేరుతో ఖాతా తెరిచి పెట్టుబడి పెట్టిస్తారు. ★ మొదట రూ.వందల్లో పెట్టించి రూ.వేలల్లో లాభం ఇచ్చి.. దానిని తీసుకునే వీలు కల్పిస్తారు. ★ ఆపై రూ.లక్షల్లో పెట్టుబడి పెట్టించి రూ.కోట్లలో ఆదాయం ఉంటుందని నమ్మిస్తారు. ★ తర్వాత ఒక్కసారిగా సైబర్ నేరగాళ్లు మీ ఖాతా నుంచి డబ్బులు విత్‌డ్రా కాకుండా ఆపేస్తారు. ★ ఇదేమని అడిగితే ఏదో సాకు చెప్పి మళ్లీ రూ.లక్షలు పెట్టుబడి పెట్టిస్తారు. వాలెట్‌లో డబ్బున్నా తీసుకోలేరంతే.

– ఈనాడు, అమరావతి

అప్రమత్తతతోనే నివారణ...

★ సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలు చూసి మోసపోవద్దు. ఆ సంస్థ వివరాలను పరిశీలించి నిర్ణయించుకోవాలి. ★ భారీ పెట్టుబడి పెట్టేటప్పుడు కంపెనీ కార్యాలయాలను నేరుగా సందర్శించాలి. ★ ఒకవేళ ఏదైనా గ్రూప్‌లో మీ ఆమోదం లేకుండా కలిపితే బయటకొచ్చేయాలి. ★ పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తూ రూ.లక్షల్లో సంపాదించవచ్చని ప్రకటనలు, జాయినింగ్ ఫీజు అని డబ్బులు అడిగితే చెల్లించొద్దు.

మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేద్దాం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : పురాణ కాలం నుంచే మానవ హక్కుల పరిరక్షణ ఉందని బీబీఏ అధ్యక్షుడు ఎ.కె.బాషా పేర్కొన్నారు. బెజవాడ బార్ అసోసియేషన్‌లో బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను జీవిస్తూ ఇతరులు కూడా జీవించేలా బతకడమే మానవ హక్కులను కాపాడడం అని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులే మానవ హక్కులని చెప్పారు. బీబీఏ మాజీ అధ్యక్షుడు మట్టా జయకర్ మాట్లాడుతూ.. దేశంలో తొలి మానవ హక్కుల కమిటీ.. బెజవాడ బార్ అసోసియేషన్ మాత్రమే అని అన్నారు. గతంలో కర్నాటి రామ్మోహనరావు నేతృత్వంలో హక్కులను కాపాడడంలో బీబీఏ ప్రముఖ పాత్ర పోషించిందని తెలిపారు. అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ కమిటీ అధ్యక్షుడు ఎ.ఎస్.ఎస్.రాంప్రసాద్ మాట్లాడుతూ. . దేశంలో అడవులను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతోందని విమర్శించారు. పౌర హక్కుల నాయకుడు ఎస్.ఎస్.బోస్ మాట్లాడుతూ.. గతంలో తాను నక్సలైట్లకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేశానని గుర్తు చేశారు. కార్యక్రమంలో పిచుక శ్రీనివాస్, సతీష్, వై.సీతారాం, కె.వి.రంగారావు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల దారి మళ్లింపు

గొల్లపూడి, న్యూస్‌టుడే : భవానీ దీక్షల నేపథ్యంలో విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిపై వచ్చే వాహనాలను ట్రాఫిక్ పోలీసులు మళ్లించనున్నారు. ఏలూరు, విశాఖపట్నం, గుంటూరు వైపు వెళ్లే వాహనాలను గొల్లపూడి వద్ద నుంచి పశ్చిమ బైపాస్ మీదుగా పంపిస్తారు. అలాగే తాడేపల్లి, హైకోర్టు, రాష్ట్ర సచివాలయానికి వెళ్లే వాహనాలను సైతం గొల్లపూడి వద్ద నుంచే పంపించనున్నారు. కృష్ణానదిపై నూతనంగా నిర్మించిన వంతెన మీదుగా వాహనాలు అమరావతి వైపు వెళ్లనున్నాయి. ఈ విషయం వాహన చోదకులకు తెలిసేలా ట్రాఫిక్ పోలీసులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

(c) eenadu

చట్టాలపై అవగాహన అవసరం

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: రాజ్యాంగం ప్రతి పౌరునికి హక్కులతో పాటు బాధ్యతలు కూడా కేటాయించిందని జిల్లా జడ్జి జి.గోపీ అన్నారు. జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చాటుకున్న వారికి బుధవారం నగరంలోని న్యాయ సేవా సదన్‌లో బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎవరికి వారు తమ హక్కులు వినియోగించుకుంటూనే ఇతరుల హక్కులకు భంగం కలిగించకుండా బాధ్యతగా ఉండాలన్నారు. విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు చట్టాల గురించి కూడా తెలుసుకోవాలన్నారు. న్యాయమూర్తులు బాబూనాయక్, కేవీఆర్ కృష్ణయ్య, న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు వీవీ పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

బహుమతి అందజేస్తున్న జిల్లా జడ్జి, న్యాయమూర్తులు, న్యాయవాదుల సంఘ అధ్యక్షులు

నాణ్యత లేని ఆహారం పెడుతున్నారు..

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంస్థల్లో ఆహార లోపాలను గుర్తించడానికే జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు జె.కృష్ణకిరణ్ చెప్పారు. పులిగడ్డ గురుకులంలోని విద్యార్థులకు ఆహారం తయారీకి వినియోగించే వస్తు సామగ్రిని బుధవారం ఆయన పరిశీలించారు. 'నాణ్యత లేని ఆహారం పెడుతున్నారు. నీళ్ల మజ్జిగ, అన్నం మెత్తగా ఉంటోంద'ని విద్యార్థులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అధికారులు ప్రసన్న, విశ్వనాథ, ఈశ్వరరావు, శేఖర్ సింగ్ తదితరులు ఉన్నారు.

గురుకులంలో ఆహార పదార్థాల నాణ్యతపై విద్యార్థుల్ని ఆరా తీస్తున్న కృష్ణకిరణ్

మంత్రి అచ్చెన్నాయుడిని కలిసిన డీసీఎంఎస్ ఛైర్మన్

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి అచ్చెన్నాయుడిని ఉమ్మడి కృష్ణా జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీఎంఎస్) ఛైర్మన్ బండి రామకృష్ణ బుధవారం విజయవాడలోని మంత్రిని కలిసి సత్కరించారు. మంత్రి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం సహకార మార్కెటింగ్ సొసైటీలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, వాటికి పూర్వ వైభవం తీసుకువచ్చేలా ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రామకృష్ణ మాట్లాడుతూ సహకార మార్కెటింగ్ శాఖ బలోపేతానికి తనవంతు సహకారం అందిస్తామని మంత్రికి తెలిపారు. గుంటూరు డీసీఎంఎస్ ఛైర్మన్ వి.హరిబాబునాయుడు, ప్రకాశం, ఏలూరు జిల్లాలకు చెందిన మురళీకృష్ణ, కసిరెడ్డి తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

మంత్రితో రామకృష్ణ

రాష్ట్రాన్ని నాశనం చేసింది జగన్ కాదా?

వైకాపా నేతలపై మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: 'వైకాపా పాలనలో రాష్ట్రాన్ని అన్ని విధాలా నాశనం చేసింది జగన్‌మోహన్ రెడ్డి కాదా..? జగన్ లాంటి అరాచక నేతకు అధికారమిస్తే వైకాపా నేతలు బిల్డప్ ఇవ్వడం సిగ్గు చేటు' అని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. 'రూ.43 వేల కోట్ల ప్రజల సొమ్మును బొక్కేసిన జగన్.. 8 వేల ఐస్లా పేదల విలువ మించిన మాజీ మంత్రి పేర్ని నాని కోస్తున్నారు హాస్యాస్పదంగా ఉంది. మద్యం కుంభకోణంలో వైకాపా నేతల గుట్టు రట్టవుతుండడం.. రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం కృషి చేస్తుండటాన్ని జీర్ణించుకోలేక ప్రభుత్వంపై వైకాపా అక్కసు వెళ్లగక్కుతోంద'ని మంత్రి కొల్లు బుధవారం ఓ ప్రకటనలో ధ్వజమెత్తారు. ఇండిగో విమానయాన సంస్థ సంక్షోభాన్ని తెదేపా నాయకులకు ఆపాదించేలా పేర్ని నాని వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు. వైరల్ ఫ్లయింగ్ సమాధానాన్ని తగ్గించడం ప్రయాణికుల భద్రత కోసం తీసుకున్న నిర్ణయాన్ని, దానిని రాజకీయం చేయడం వైకాపా అజ్ఞానానికి నిదర్శనమని కొల్లు విమర్శించారు.

తెదేపా నాయకులపై కేసు కొట్టివేత

అవనిగడ్డ: 2023లో నాగాయలంక మండలంలో ఒక దళిత వ్యక్తిని రేపల్లె పోలీసులు అర్ధరాత్రి అదుపులోకి తీసుకువెళ్లగా అడ్డువచ్చిన బాధ్యుని తోసి వేయడంతో ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమెను స్థానిక తెదేపా నాయకులు అండగా నిలిచి ఆస్పత్రిలో చేర్పించడంతోపాటు అవనిగడ్డ పోలీసులు తెదేపా నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, కర్రా సుధాకర్, దున్నా రాజేష్, కొల్లూరి ఇమానియేల్, తాతంశెట్టి పోతురాజు, మరో 16 మందిపై క్రిమినల్ కేసు నమోదుచేసి, అప్పట్లో కోర్టుకు హాజరు పరిచారు. సాక్షులను విచారించిన మీదట రుజువు కాలేదంటూ బుధవారం స్థానిక జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి కేసును కొట్టివేస్తూ తీర్పు ఇచ్చారు.

దేవాదాయ శాఖలో పదోన్నతులు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: ఉమ్మడి కృష్ణా జిల్లాలోని పలు ఆలయాల్లో వివిధ విధులు నిర్వహిస్తున్న 11 మంది జూనియర్ అసిస్టెంట్లకు గ్రేడ్-3 ఈవోలుగా తాత్కాలిక ప్రాతిపదికన పదోన్నతి ఇస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈవో గ్రేడ్-3 పోస్టులు నేరుగా భర్తీ చేయాల్సిన కోటాలో ఉన్నప్పటికీ ఖాళీల దృష్ట్యా జూనియర్ అసిస్టెంట్లకు తాత్కాలిక పద్ధతిలో పదోన్నతులు కల్పించారు. పదోన్నతి పొందిన వారంతా పోస్టింగుల విషయమై కృష్ణా, ఎన్టీఆర్ జిల్లా దేవాదాయ శాఖాధికారుల వద్ద హాజరు కావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పదోన్నతి పొందినవారు వీరే..

★ బి.వీరకోటేశ్వరరావు (రామలింగేశ్వరస్వామి, మచిలీపట్నం రాబర్ట్‌సన్ పేట) ★ ఎస్.కృష్ణప్రసాద్ (వేణుగోపాల స్వామి, గొడుగుపేట) ★ కె.సత్యనారాయణ (మదనగోపాలస్వామి, పెడకళ్లేపల్లి, మోపిదేవి) ★ టి.చెన్నకేశవ (సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, మోపిదేవి) ★ టి.శివకుమారి (అలివేలు మంగా సమేత వెంకటేశ్వరస్వామి, మంటాడ, పమిడిముక్కల) ★ పి.వెంకటమురళీ (విఘ్నేశ్వరస్వామి, గుడివాడ) ★ కె.మురళీకృష్ణా (కొండలమ్మ అమ్మవారు, వెమవరం, గుడ్లవల్లేరు) ★ వి.రాఘవరావు (సీతారామ స్వామి, తాడిగడప) ★ ఎస్.అర్జున్‌రావు (అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వర, గవర్నర్‌పేట, విజయవాడ) ★ కె.రామకృష్ణారావు (కాళీమాత అమ్మవారు, కృష్ణలంక, విజయవాడ) ★ బి.వెంకట సుబ్బారావు (నున్నలోని ఆలయాలు)

సృజనశీలురు..

విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో అమరావతి బాలోత్సవం ఉత్సాహంగా కొనసాగుతోంది. రెండోరోజు బుధవారం ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు సందడి చేశారు. చిత్రలేఖనం పోటీల్లో సృజన చాటారు. మరో వేదికపై తెలుగు భాష ఔన్నత్యం, గొప్పతనాన్ని ఆవిష్కరించారు. పద్యాలు చెబుతూ వాటికి భావాలు వివరించారు. వివిధ కథలు చెప్పి భళా అనిపించారు. బృందాలుగా ఏర్పడి లయబద్ధంగా కోలాటం ఆడుతూ ఆకట్టుకున్నారు. జానపద నృత్యాలతో అలరించారు. దేశభక్తి, అభ్యుదయ గీతాలు ఆలపించారు. వివిధ వేషధారణలు ధరించి ఆకట్టుకున్నారు.

- న్యూస్‌టుడే, విజయవాడ సిటీ

మరిన్ని చిత్రాలు.. www.eenadu.net లో చూడవచ్చు

శాస్త్రీయ నృత్యం

బాలికల ఆనందహేల...

కోలాటం ఆడుతూ...

ఆకట్టుకున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

చిత్రాలు వేస్తూ..

బృంద గీతాలాపన

టెట్‌కు 1013 మంది హాజరు

హాల్‌టికెట్ల నంబర్లు చూసుకుంటున్న అభ్యర్థులు

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: జిల్లాలోని రెండు కేంద్రాల్లో బుధవారం నిర్వహించిన టెట్‌కు 1013 మంది అభ్యర్థులు హాజరయ్యారు. కానూరు ఐయాన్ డిజిటల్ జోన్‌లో 955కి 910 మంది, పెడన మండలం నందమూరు వాసవి ఇంజినీరింగ్ కళాశాలలో 113కు 93 మంది హాజరైనట్లు జిల్లా విద్యా శాఖ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. మూడవ కేంద్రమైన గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో టెట్ జరగలేదు.

మద్దతు ధరతోపాటు బోనస్ ప్రకటించాలి

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: ధాన్యం, పత్తి, మొక్కజొన్న, అరటి తదితర పంటలకు కేంద్రం ప్రకటించిన మద్దతు ధరతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలని సీపీఐ, ఏపీ రైతు సంఘ నాయకులు డిమాండ్ చేశారు. సీపీఐ, రైతు సంఘ సంయుక్త ఆధ్వర్యాన బుధవారం రైతు సమస్యలపై ధర్నాచౌక్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆయా పక్షాల ప్రతినిధులు అడ్డాడ ప్రసాద్, గుత్తికొండ రామారావు, లింగం ఫిలిప్ తదితరులు మాట్లాడుతూ వర్షాల కారణంగా నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉదాసీనతతో ఉద్యానవన పంటలతో పాటు ఆక్వా రైతుల పరిస్థితి దయనీయంగా తయారైందన్నారు. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేయడంతో పాటు వారికి బ్యాంకు రుణాలు ఇచ్చేలా చూడాలన్నారు. తాము ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన ప్రధాన సమస్యలను తక్షణం పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరారు. పలువురు సీపీఐ, రైతు సంఘ నాయకులు, కార్యకర్తలు నిరసనలో పాల్గొన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ కలెక్టర్ బాలాజీకి సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు.

నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ, ఏపీ రైతు సంఘ ప్రతినిధులు

ప్రథమ చికిత్స వరకే పరిమితం కావాలి

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే: జిల్లాలో ఆర్‌ఎంపీలు కేవలం ప్రాథమిక చికిత్స వరకే పరిమితం కావాలని డీఎంహెచ్‌వో డా.యుగంధర్ సూచించారు. ఆ శాఖ కార్యాలయంలో బుధవారం జిల్లాలోని ఆర్‌ఎంపీలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రథమ చికిత్సా కేంద్రాల్లో చేయకూడని వాటి గురించి వివరించారు. ఎటువంటి ఇంజిక్షన్లు, ఐవీ ఫ్లూయిడ్స్‌ను రోగులకు ఎక్కించకూడదన్నారు. రోగులను కేంద్రాల్లో చేర్చుకుని ఎటువంటి చికిత్సలు నిర్వహించకూడదన్నారు. రోగులకు ప్రథమ చికిత్స అనంతరం అవసరాన్ని బట్టి ప్రభుత్వాసుపత్రులకు పంపించాలని సూచించారు. ఇటీవల వెలుగుచూస్తున్న స్క్రబ్‌టైఫస్ వ్యాధి లక్షణాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షల గురించి అవగాహన కల్పించారు. ఈ వ్యాధిపై డీఎంహెచ్‌వో స్వయంగా రచించి స్వరపర్చిన గేయాన్ని విన్పించారు. ఈ గేయాన్ని క్షేత్ర స్థాయి వరకు చేరవేయాలని కోరారు. జిల్లా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్‌ఎంపీలు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీలకు దిశానిర్దేశం చేస్తున్న డీఎంహెచ్‌వో డా.యుగంధర్

స్క్రబ్ టైఫస్‌తో మహిళ మృతి

పెడన, న్యూస్‌టుడే: కృత్తివెన్ను మండలం అడ్డపర్రకు చెందిన గోదామణి(55) స్క్రబ్ టైఫస్‌తో మృతి చెందారు. ఈనెల 6న మచిలీపట్నం ప్రభుత్వ ఆస్పత్రికి రాగా పరీక్షల అనంతరం 8వ తేదీన వ్యాధి నిర్ధారణ అయ్యింది. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న ఆమె బుధవారం సాయంత్రం మృతి చెందారు. మహిళ మృతిపై కుటుంబ సభ్యులు కొద్దిసేపు ఆస్పత్రి వద్ద ఆందోళన చేశారు. వైద్యసేవల్లో నిర్లక్ష్యం వల్లే మృతి చెందినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 139, 148, 159 చికెన్ విత్ స్కిన్ - 264 చికెన్ స్కిన్‌లెస్ - 274.

మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

ఉయ్యూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలో మాణిక్యాలుంటాయని, వారిని గుర్తించి ప్రతిభను వెలికి తీయాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పేర్కొన్నారు. ఉయ్యూరులోని ఏజీఎస్‌జీఎస్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఉన్నత పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఆటల, సాంస్కృతిక పోటీలు నేటితో ముగిశాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో అన్ని సదుపాయాలు, సౌకర్యాలు సమృద్ధిగా ఉన్నాయని.. యువత సద్వినియోగించుకోవాలని చెప్పారు. ఆరోగ్యకరమైన పోటీతత్వంతో నైపుణ్యత సాధించి క్రీడల్లో యువత రాణించాలని కోరారు. కార్యక్రమానికి కళాశాల కన్వీనరు తాతినేని శ్రీహరిరావు అధ్యక్షత వహించారు. ఉయ్యూరు పురపాలక సంఘం ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ(నాని), డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివనాథ్, ప్రత్యేకాధికారి సత్యనారాయణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బుచ్చిరెడ్డి, డైరెక్టర్ జి.జె.పి.వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లోని విజేతలు...

ఉయ్యూరు ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో రెండు రోజులుగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతులిచ్చారు. బాలుర ఖోఖోలో మొదటి స్థానాన్ని గుడివాడ ఎస్‌పీఎస్ ఎంహెచ్ పాఠశాల, ద్వితీయ స్థానాన్ని జమిగోల్వేపల్లి జడ్పీ పాఠశాల సాధించాయి. బాలికల ఖోఖోలో యలమర్రు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రథమ, తలగడ పాఠశాల ద్వితీయ స్థానం పొందాయి. వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానాన్ని తోటపల్లి హీలింగ్ ప్యారడైజ్ పాఠశాల, ద్వితీయ స్థానాన్ని మొవ్వ ఎస్.ఎం.కె. పాఠశాలలు సాధించాయి. పాటల పోటీలో ఉయ్యూరు అమరవాణి పాఠశాల ప్రథమస్థానం పొందింది. కబడ్డీలో బాలుర విభాగంలో ప్రథమస్థానాన్ని తలగడదీవి జడ్పీ పాఠశాల, ద్వితీయ స్థానాన్ని మొవ్వ ఎస్ఎంకె పాఠశాల, బాలికల విభాగంలో ప్రథమ స్థానం, తలగడదీవి జడ్పీ పాఠశాల, ద్వితీయస్థానాన్ని తాడంకి జడ్పీ పాఠశాలలు కైవసం చేసుకున్నాయి. ఫోక్ డాన్స్‌లో ప్రథమ స్థానంలో తోటపల్లి హీలింగ్ పాఠశాల, ద్వితీయస్థానంలో ఉయ్యూరు శ్రీశ్రీనివాస అక్షరాలయ నిలిచాయి.

కబడ్డీలో జిల్లా స్థాయిలో బాలుర ప్రథమ స్థానం సాధించిన తలగడదీవి జట్టు

బహిరంగ పత్రిక ప్రకటన

నా క్లయింట్ నండూరి శ్రీనివాసరావు కుమారుడు నండూరి సీతారామాంజనేయులు నుంచి సంజాయిషి పొంది ఉమ్మడి కృష్ణా జిల్లా యావన్మందికి బహిరంగంగా తెలియచేయుట ఏమనగా నాక్లయింట్ నండూరి సీతారామాంజనేయులు ఉద్యోగార్థిగా LIFE IS BEAUTIFUL ADVISORY SERVICES Red No: 94/24 Vissannapet లో D.B.M HEAD & HEAD OFFICE INCHARGE గా JOB లో జాయిన్ అయినాడు ఆ post కు బాధ్యతలు office staff సక్రమంగా పని చేస్తున్నారా లేదా మరియు Adminstration Office కు రోజువారి లావాదీలు గురించి తెలియచేయటం మాత్రమే LIFE IS BEAUTIFUL ADVISORY SERVICES ఆర్థిక వ్యవహారలకు నాక్లయింట్‌కు ఎలాంటి బాధ్యతలేదు కంపెనీలో క్లైంట్/ఏజెంట్స్ కట్టిన సొమ్ములు కంపెనీ పేరు ప్రఖ్యాతలు, పబ్లిసిటీ అడ్వర్టైజ్‌మెంట్ ద్వారా వచ్చినవే కాని నాక్లయింటుకు ఎటువంటి బాధ్యత లేదు. కంపెనీకి సంబంధించిన అన్ని రకాల ఆర్థిక లావాదేవీలు ఛైర్మన్ గారు స్వయంగా చూసుకునేవారు ది: 28.10.2025న LIFE IS BEAUTIFUL ADVISORY SERVICES CHAIRMAN గారు అకాల మరణం చెందినారు. ఆరోజు తరువాత నుంచి కంపెనీ ఆర్థిక లావాదేవీలు వారి కుటుంబసభ్యులు నిర్వహిస్తున్నారు. అనగా భార్య, పిల్లలు. నాక్లయింటుకు కంపెనీతో సంబంధించిన ఎటువంటి లావాదేవీలకు సంబంధం లేదు /బాధ్యతలేదు. నా క్లయింట్ పై ఎటువంటి భౌతిక దాడులుగాని, రాజకీయ ఒత్తిడులు గాని చేసినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును.

ఇట్లు: ముప్పాళ్ళ సత్యసాయిబాబు, అడ్వకేట్, గుంటూరు. సెల్: 93941 14442.

ఉప ముఖ్యమంత్రి చొరవతో రోడ్ల అభివృద్ధి

వేమవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: రహదారుల అభివృద్ధికి తక్షణం స్పందించి నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవ అభినందనీయమని గుడివాడ, పెడన ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం గుడివాడ-పెడన నియోజకవర్గాల పరిధిలోని వేమవరం నుంచి గూడూరు మండలం నాగవరాన్ని కలిపే రహదారి అభివృద్ధికి రూ.1.31 కోట్లతో నిర్మించనున్న రహదారి నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామస్థుడొకరు సమస్యను పవన్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి తక్షణం కలెక్టర్‌ను పంపి పరిస్థితిని తెలుసుకుని వెంటనే నిధులు విడుదల చేశారన్నారు. ఈ సందర్భంగా గుడివాడ ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.11 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. గుడివాడ నియోజకవర్గం అభివృద్ధికి తనతో కలసి నడుస్తున్న ఎమ్మెల్యేలు కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్‌రాజాల సహకారం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన బాధ్యులు బూరగడ్డ శ్రీకాంత్, ఏఎంసీ ఛైర్మన్ పొట్లూరి రవికుమార్, కొండాలమ్మగుడి ఛైర్మన్ ఈడే మోహన్, డీసీ ఛైర్మన్ మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాము. చిత్రంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

రూ.5.20 లక్షల నగదు.. 5 తులాల బంగారం ఆహుతి

బంటుమిల్లి, న్యూస్‌టుడే: బంటుమిల్లి డిగ్రీ కళాశాల సమీపంలో బుధవారం విద్యుదాఘాతం జరిగి బంటుమిల్లి కోటేశ్వరరావుకు చెందిన తాటాకు ఇల్లు దగ్ధం అయ్యింది. పెద్ద కుమారుడు శ్రీను భవానీ దీక్ష తీసుకున్నారు. ఇరుముడి పూజ నిమిత్తం అందరూ స్థానిక గుడికి వెళ్లారు. ఉదయం 9 గంటల సమయంలో ఇంట్లో షార్ట్ సర్క్యూట్ జరిగి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. సొంత భూమి కొనుగోలు చేయడానికి కూడబెట్టుకున్న రూ.5.20 లక్షల నగదు, 5 తులాల బంగారం కాలి బూడిదవడంతో కోటేశ్వరరావు, లక్ష్మి దంపతులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం, ఇంట్లో సామగ్రి, ఆధార్ తదితర పత్రాలు సైతం అగ్నికి ఆహుతయ్యాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. స్థానికులు, సమీప బంధువులు వచ్చి వారికి ధైర్యం చెప్పారు.

కాలిపోయిన నగదు, ఆధార్ తదితర పత్రాలు

రోదిస్తున్న బాధితులను ఓదారుస్తున్న స్థానికులు

సీసీ ఫుటేజ్‌పై వంశీ పిటిషన్ 12కు వాయిదా

పటమట, న్యూస్‌టుడే: సత్యవర్ధన్ కేసులో తనను అరెస్టు చేసిన సమయంలో పటమట పోలీస్ స్టేషన్‌లో సీసీ ఫుటేజ్ ఇవ్వాలని గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైకాపా నేత వల్లభనేని వంశీ వేసిన పిటిషన్ బుధవారం విచారణకు రాగా..విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి ఈనెల 12కు వాయిదా వేశారు. దీంతోపాటు ఇదే కేసులో నిందితులుగా ఉన్న తేలప్రోలు రాము(ఏ3), వజ్రకుమార్(ఏ6)లను ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పటమట పోలీసులు వేసిన పిటిషన్‌పై నిందితుల తరపు న్యాయవాది కౌంటర్ దాఖలు చేశారు. దీంతో ఈ పిటిషన్‌ను ఈనెల 12కు వాయిదా వేశారు. తేలప్రోలు రాము(ఏ3), వజ్రకుమార్(ఏ6) దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కూడా న్యాయమూర్తి ఈనెల 12కు వాయిదా వేశారు.

'ఇంటి నుంచి ఆహారానికి అనుమతించండి'

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో అరెస్టు అయి గుంటూరు కారాగారంలో రిమాండ్‌లో ఉన్న రోనక్.. తాజాగా ఇంటి నుంచి భోజనం అనుమతించాలని మరో పిటిషన్ దాఖలు చేశారు. ఇది బుధవారం విజయవాడలోని ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చింది. జైన మతాచారాల ప్రకారం ప్రత్యేక ఆహార నియమాలు పాటిస్తామని, వీటిని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఉల్లి, వెల్లుల్లి ముట్టమని, ఈ నేపథ్యంలో ఇంటి నుంచి ఆహారాన్ని అనుమతించాలని కోరారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని గుంటూరు జైలు అధికారులకు కోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి వాదనల నిమిత్తం కేసును ఈనెల 12వ తేదీకి వాయిదా వేశారు.

కొండలరావు బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు

ఈనాడు - అమరావతి: అగ్నిమాపక శాఖలో వెబ్‌సైట్, యాప్ తయారీ, ట్యాబ్‌ల కొనుగోలులో అక్రమాల కేసులో కొండలరావు (ఏ4) దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. ఈ పిటిషన్ బుధవారం ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయాధికారి భాస్కరరావు.. తీర్పు నిమిత్తం ఈనెల 15కి వాయిదా వేశారు.

91.9 FM Vijayawada
ఈఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU e Classifieds

AUTO
VEHICLES FOR SALE
In as is Where is Condition 2024 Model Maruti EECO 5STR Ac Car, R.No:AP 40CR 3293, Sundaram Finance Ltd, VJA. ✆ 94409 09851

BUSINESS SERVICES
బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆83338 33368
బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.
బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేటుసంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆81422 92071

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EDUCATION
విజయవాడలో BPT / B.Sc. మెడికల్ ల్యాబ్ / డిప్లమో ఇన్ MLT, అనస్తీషియా, కార్డియాక్, డయాలసిస్, రేడియోగ్రఫీ, మెడికల్ ఇమేజింగ్ కోర్సులు. అర్హత: ఇంటర్. CQ / MQ సీట్లు - తక్కువ ఫీజు. స్కాలర్‌షిప్ / హాస్టల్స్ కలవు. ✆ 88866 54339.

PEOPLE CARE
OLD AGE HOME
గాయిత్రి గ్రూపు, VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబి కేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆99590 21122, 96038 42233

REAL ESTATE
LAND FOR SALE
LAND FOR SALE
రొయ్యల సాగు భూమి విక్రయానికి కృష్ణా జిల్లా, గుడివాడ డివిజన్, కైకలూరు మండలం, సీతనపల్లి గ్రామంలో ఉన్న సర్వే నంబర్లు 23-2, 23-3, 23-4, 23-5 కలిపి మొత్తం 5.55 1/2 ఎకరాల రొయ్యల సాగు భూమి విక్రయానికి ఉంది. ఆసక్తి ఉన్న కొనుగోలుదారులు సంప్రదించండి. సతీష్.సి.హెచ్ కాంటాక్ట్ నెంబర్: +91-8978739620

PLOT FOR SALE
4 గ్ర. గోల్డ్ ప్రీ. బండిపాలెంలో 60అ. రోడ్డుకు, ఇళ్ళ దగ్గర పంచాయతీ ప్లాట్లు & 12 గ్ర. గోల్డ్‌ప్రీ. కంచికచర్ల- అమరావతి ORRకి 200మీ లోపు CRDA ప్లాట్లు. రి.జి.ప్రీ ✆88018 03689

ప్రైడ్ ప్రోజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16ఎ|| ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ. రోడ్‌ఫేసింగ్ CRDA, RERA 50% బ్యాంక్ లోన్, గ|| 21500/- Hyma Prasad ✆99596 45468

PROPERTY FOR SALE
3 BHK Flat For Sale in High School Road RR Gardens Patamata Vijayawada Interested can Call 76758 55717

TO LET
TRIPLEX VILLA
Luxury A Type 4 BHK Villa for Rent and available in Premium Gated Community Raintree Park. Opp Nagarjuna University. 9848112678

JOBS
విజయవాడలోని ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ. ✆ 90323 15316
ప్రముఖ లిఫ్ట్/ ఎలివేటర్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను Q: డిగ్రీ, కమ్యునికేషన్ స్కిల్స్ & మార్కెటింగ్ అనుభవం తప్పనిసరి. మంచి వాక్‌చాతుర్యం/ చురుకుదనం గల యువకులు కావలెను. జీతం+ ఇన్సెంటివ్స్+ ఎకామిడేషన్ కూడా కలదు. ✆ 90305 54778.
నూతనముగా ప్రారంభించిన ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థకు రిటైర్డ్ స్టేట్, సెంట్రల్ ఎంప్లాయీస్, బ్యాంకర్స్ ఆడిటర్స్ కావలెను. ✆ 99120 24720

విజన్ ఆటోమొబైల్స్ అపె ఆటోషోరూము NTR జిల్లా విజయవాడ, నందిగామ, నూజివీడు నందు పనిచేయుటకు 3 వీలర్ మార్కెట్ నందు కనీసము 5 సం|| అనుభవము ఉన్న *1.సేల్స్‌మేనేజరు - 5 *2.సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-18 *3.సేల్స్ టీంలీడర్స్-10 *4. అకౌంటెంట్లు-1 టాలీ అకౌంటింగ్ ప్యాకేజీలో అనుభవము, అకౌంటింగ్ రంగములో 4సం|| అనుభవము ఉన్న అకౌంటెంట్లు కావలెను. *5.సేల్స్ రిసెప్షనిస్ట్- 5 *6.సర్వీసు మేనేజరు (డిప్లమో/ ITI)-2 *7.సర్వీసు సూపర్‌వైజర్లు-5 (డిప్లమో/ ITI) పైన తెలిపిన పోస్టులకు అభ్యర్థి అనుభవమును బట్టి జీతము నిర్ణయించబడును. సం/- మొబైల్/ వాట్సాప్‌నెం: 77999 09050/ 77999 09066

కావలెను
అమేయ ప్లాంటేషన్స్, విజయవాడ వారికి డిగ్రీ / MBA చదివి హిందీ & ఇంగ్లీష్‌లో అనర్గళంగా మాట్లాడగలిగినవారు CRM Executives గా చేయుటకు కావలెను. లేడీస్ & జెంట్స్. జీతం : 20k+ ఇన్సెంటివ్ : 7399667777

విజయవాడ ప్రముఖ ఆఫీసులో లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం: 15000/-. ఇంటర్వ్యూ: 12-12-25 ఒక్కరోజు మాత్రమే. ✆ 99590 13764, 90525 37386
మహిళా (హెల్పర్) 10th P/F ఏలూరురోడ్డు సీతారాంపురం ఫ్లైవుడ్ & డోర్స్ షాపులో పనిచేయుటకు కావలెను. జీతం:12000/-. 9:30 to7:30. ✆ 92472 88381
వంటమాస్టర్: వెజ్-నాన్‌వెజ్ పచ్చళ్ళు మరియు స్వీట్స్ / హాట్స్ చేయుటలో అనుభవం గల వంటమాస్టర్స్ కావలెను. సంప్ర: విజయవాడ. ✆ 63091 44323.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹ 1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

పోటీతత్వంతో ఉత్తమ ఫలితాలు

లేడియాంప్తిల్ కళాశాలలో విజేతలతో అధ్యాపకులు

విద్యార్థినుతో నారాయణ కళాశాల ప్రిన్సిపల్ తదితరులు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: పోటీతత్వం ఉత్తమ ఫలితాలు చాటుకునేందుకు దోహదపడుతుందని వక్తలు పేర్కొన్నారు. నగరంలోని వివిధ కళాశాలల్లో 'ఈనాడు', ఈటీవీ ఆధ్వర్యంలో నగరంలోని ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. కృత్రిమ మేధ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించగా ఆయా కళాశాలలకు చెందిన ఇంటర్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. లేడియాంప్తిల్ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో సీహెచ్ సాయికీర్తి, ఎస్‌కే ఖతీజా(ఇంటర్ ప్రథమ), కె.నిఖిత(ఇంటర్ ద్వితీయ)లు విజేతలుగా నిలిచారు. వారికి అధ్యాపకులు ఎన్.విజయశ్రీ, పి.లక్ష్మీమనోహరం, లంకిశెట్టి హరనాథ్‌బాబు, వి.సుందరలక్ష్మి తదితరులు బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మి వారికి అభినందనలు తెలిపారు.

★ నారాయణ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో బి.సుమనాగమల్లీశ్వరి, ఎ.యోషితభాను, ఎం.నిషాబానిన్‌లు విజేతలుగా నిలిచారు. వారికి ప్రిన్సిపల్ ఎన్.సతీష్, అధ్యాపకులు ఎం.సాయినాథ్, సీహెచ్ ప్రవీణ్‌లు బహుమతులు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందనకు వందనం

★నగరంలోని బీసీ బాలికల విద్యాలయం పక్కన, పోతేపల్లి వెళ్లే దారిలో చెత్త మేట వేసుకుపోయింది. తరచూ అక్కడ వ్యర్థాలతో నిండిపోవడంతో విద్యార్థులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించి, చెత్త వేయకుండా హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ★ నగరంలోని పరాసుపేట సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాల ప్రాంతంలోని డ్రైన్‌లో పూడిక తొలగించకపోవడంతో మురుగు పారుదలకు ఆటంకంగా మారిందని స్థానికులు అధికారులకు వివరించడంతో స్పందించి ఆయన పూడిక తొలగింపునకు చర్యలు తీసుకున్నారు.

– న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

నందమూరులో సజావుగా టెట్

పెడన, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) బుధవారం నందమూరు వాసవీ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రారంభమయ్యింది. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 వరకు జరిగిన మొదటి షిఫ్ట్‌లో 113కు 93 మంది అభ్యర్థులు హాజరయ్యారని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ డా.బీఆర్ఎస్ రెడ్డి చెప్పారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వద్దంటూ సంతకాల సేకరణ

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన సంతకాల సేకరణలో మచిలీపట్నం నియోజకవర్గంలో 64 వేల సంతకాలు సేకరించినట్లు మచిలీపట్నం వైకాపా ఇన్‌ఛార్జి పేర్ని కిట్టు తెలిపారు. మచిలీపట్నంలోని పలు డివిజన్ల నుంచి సంతకాలు చేసిన పత్రాలను బుధవారం సేకరించారు. వాటితో మచిలీపట్నంలో వైకాపా శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

ధరవరలు

రైతుబజారు కూరగాయల ధరలు (కిలో రూ.ల్లో) కిలో టమాటా 37, వంగ 20, బెండ 42, పచ్చిమిర్చి 44, కాకర 37, క్యాబేజీ 24, క్యారెట్ 42, దొండ 31, బంగాళదుంప 30, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 48, దోస 30, సొర 25,20, అరటికాయ 7,8, చిక్కుళ్లు 47, బీర 42, చామదుంప 26, మునగ 20/18, కంద 40, బీట్‌రూట్ 40, కీరదోస 32, బీన్స్ 90, క్యాప్సికం 72, అలసందలు 45, చిలకడదుంప 40, కొత్తిమీర 17/08, పుదీనా 15/05. గురువారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరల వర్తిస్తాయి.

సినిమాలు

రేవతి: రివాల్వర్ రీటా
మినీరేవతి: ప్రేమంటే
సిరికృష్ణ: రాజు వెడ్స్ రాంబాయి
సిరివెంకట్: ఆంధ్రాకింగ్ తాలూకా

- న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

పేదల పెన్నిధి.. సీఎం సహాయనిధి

రెండు నియోజకవర్గాల్లో 779 మందికి రూ.7.59 కోట్ల లబ్ధి

మచిలీపట్నం(గొడుగుపేట), గూడూరు, న్యూస్‌టుడే

చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, నాయకులు

కూటమి ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేస్తోంది. దానికి అనుగుణంగా బడ్జెట్‌లో నిధులు కూడా కేటాయిస్తోంది. ఎన్టీఆర్ వైద్యసేవలో అనేక వ్యాధులకు ఉచిత వైద్యం అందిస్తున్నారు. కొన్ని వ్యాధులకు ఈ పథకం వర్తించకపోవడంతో పాటు కొందరు రోగులు.. అమలుకాని ఆసుపత్రుల్లో చికిత్స పొందడం వంటి కారణాల వల్ల ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి వారు కూడా ఆర్థిక సమస్యలు ఎదుర్కోకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వం సీఎం సహాయ నిధి ద్వారా ఎన్నో పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తోంది.

నియోజకవర్గం	బాధితులు	ఇచ్చిన మొత్తం (రూ.ల్లో)
మచిలీపట్నం	455	5,01,14,215
పెడన	324	2,58,63,958

బందరు, పెడన నియోజకవర్గాల్లో సీఎం సహాయ నిధిలో భాగంగా ఇప్పటి వరకు 779 మందికి రూ.7.59 కోట్లు పంపిణీ చేయగా.. మరి కొందరికి ఎల్‌వోసీలు అందజేశారు. ఫలానా అనారోగ్య సమస్యతో చికిత్స పొందామని సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేస్తే చాలు.. వారికి సాయం అందజేస్తున్నారు. ఇటీవల మంత్రి కొల్లు రవీంద్ర ఒక్క రోజులోనే 26 మంది లబ్ధిదారులకు రూ.15 లక్షలకు పైగా అందజేశారు. దరఖాస్తు చేసుకున్న రోజుల వ్యవధిలోనే మంజూరు పత్రాలు అందజేయడంతో పాటు నగదు కూడా బాధితులకు పంపిణీ చేయడంతో ఎక్కువమంది ముఖ్యమంత్రి సహాయనిధిని ఆశ్రయిస్తున్నారు. కేవలం సహాయ నిధి కోసమే ఎమ్మెల్యే కార్యాలయాల్లో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటున్నారు.

✦ పెడన నియోజకవర్గంలో బంటుమిల్లి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వారికి రూ.68.66 లక్షలు అందించగా కృత్తివెన్ను మండలంలో రూ.63.91 లక్షలు, గూడూరులో రూ.55.03 లక్షలు, పెడన మండలంలో రూ.42.48 లక్షలు, పెడన పట్టణంలో రూ.28.53 లక్షలకు పైగా పంపిణీ చేశారు.

అందరు వినియోగించుకోవాలి

వైద్యం అందక ఎవ్వరూ ఇబ్బంది పడకూడదన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. వైద్య ఖర్చుల నిమిత్తం సాయం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికీ సహాయనిధి వర్తింపజేస్తున్నాం. గతంతో పోల్చుకుంటే అధిక సంఖ్యలో బాధితులకు సాయం అందించడం జరిగింది. అందరూ వినియోగించుకోవాలని కోరుతున్నాం. స్థానిక కూటమి నాయకులను సంప్రదించడమే కాకుండా నేరుగా వచ్చినా కార్యాలయంలో అన్ని వివరాలు చెబుతారు. **- కొల్లు రవీంద్ర, మంత్రి**

నెలలు తరబడి ఎదురు చూడాల్సిన పనిలేదు

వైకాపా ప్రభుత్వంలో కొందరికే వర్తింపజేయడం, వారు కూడా నెలతరబడి ఎదురు చూడాల్సి వచ్చేది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత దరఖాస్తు చేసుకున్న వెంటనే జాప్యం లేకుండా సీఎం సహాయనిధికి సిఫార్సు చేసి త్వరితగతిన సాయం అందించడం జరుగుతోంది. పేదలు ఎవరిని సంప్రదించాలా అని ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేరుగా కార్యాలయానికి వచ్చినా అన్ని వివరాలతో దరఖాస్తు చేసి సాయం అందించేలా కృషి చేస్తాం. **- కాగిత కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే, పెడన**

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలోని పంపుల చెరువు ప్రాంతంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ పాడైపోవడంతో దాని స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. బుధవారం ట్రాన్స్‌ఫార్మర్‌ను కూడా తీసుకువచ్చినట్లు మచిలీపట్నం ఈఈ జి.గోవిందరావు తెలిపారు. ఈ పనుల్లో భాగంగా గురువారం బందరు మండలంలోని అరిశేపల్లి, సుల్తానగరం గ్రామాలతో పాటు నగరంలోని గొడుగుపేట, రాజుపేట, చలరాస్తా కూడలి పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ఆయా ప్రాంతాల ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

ఆరోగ్య కేంద్రంలో వసతులపై ఆరా

సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో యుగంధర్

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని శారదానగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డీఎంహెచ్‌వో పి.యుగంధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ, అందుబాటులో ఉన్న వసతులపై ఆరా తీయడంతో పాటు రికార్డులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అందరూ సమయపాలన పాటించాలని సూచించారు. పారిశుద్ధ్య కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలన్నారు. త్వరలో నిర్వహించే పల్స్‌పోలియోను విజయవంతం చేయాలన్నారు. వివిధ అంశాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు.

ప్రొఫెషనల్ సంస్థల్లో సభ్యత్వంతో మేలు

పోతిరెడ్డిపాలెం (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: ప్రొఫెషనల్ సంస్థల్లో సభ్యత్వం తీసుకోవడం వల్ల డిప్లొమా, ఇంజినీరింగ్ విద్యార్థులకు మేలు జరుగుతుందని ఐఎస్‌టీఈ జాతీయ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ టీఎస్ఎస్ బాలాజీ అన్నారు. మచిలీపట్నం ఉత్తర మండలం పోతిరెడ్డిపాలెంలోని వైజేఆర్‌డీఎంఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ప్రొఫెషనల్ బాడీస్ ఫర్ డిప్లొమా అండ్ ఇంజినీరింగ్ స్టూడెంట్స్ అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నాగజ్యోతి, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ నాంచారయ్య, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

తెదేపా, భాజపాలు నిందలు వేయడం సరికాదు: పేర్ని

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: మచిలీపట్నం బైపాస్ రోడ్డు రింగ్ సెంటర్‌లో మంగళవారం తెదేపా, భాజపాలు కలహించుకోవడానికి తాను కారణమని కొల్లు రవీంద్ర అనుచరుడు ఆరోపించడం సరికాదని వైకాపా జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని తెలిపారు. బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ రింగ్ సెంటర్‌ను రాజీవ్‌గాంధీ సర్కిల్‌గా 2006లో మచిలీపట్నం పురపాలక సంఘంలో తీర్మానం చేశారన్నారు. 2018లో ఎన్టీఆర్ మార్గ్ పేరిట మున్సిపాలిటీలో తీర్మానం చేశామని తెదేపా నాయకులు చెప్పడంపై స్పందిస్తూ మున్సిపల్ రికార్డులు తనిఖీ చేయాల్సి ఉందన్నారు. వాజ్‌పేయీ, ఎన్టీఆర్ పరువు తీసేలా భాజపా, తెదేపాలు ప్రవర్తించవద్దని హితవు పలికారు.

హక్కుల పరిరక్షణకు న్యాయస్థానాల అండ

ప్రదర్శనలో న్యాయమూర్తి కేవీఆర్ కృష్ణయ్య, ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: మానవ హక్కుల పరిరక్షణకు న్యాయ స్థానాలు అండగా ఉన్నాయని జిల్లా న్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య అన్నారు. జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం నగరంలోని లేడియాంప్తిల్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పౌరుల హక్కులకు భంగం వాటిల్లినప్పుడు తగు ఆధారాలతో మానవ హక్కుల కోర్టును ఆశ్రయించవచ్చని అన్నారు. ఎలాంటి కోర్టు ఫీజులు లేకుండా తగు పరిహారం పొందవచ్చన్నారు. ప్రిన్సిపల్ పీఎస్‌జీఎన్ లక్ష్మి, ఎన్ఎస్ఎస్ పీవో అధికారి లంకిశెట్టి హరనాథ్, అధ్యాపకులు సుందరలక్ష్మి, విజయశ్రీ, మృదుల, రత్న, సురేషన్ తదితరులు పాల్గొన్నారు.

గుట్టలు తొలగించేనా?

నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన చెట్ల కొమ్మల వ్యర్థాలతో పాటు చెత్త తీసుకెళ్లి చల్లపల్లి బైపాస్‌లో రోడ్డు పక్కన గుట్టలుగా వేసి వదిలేశారు. అవి రోడ్డుపైకి చొచ్చుకురావడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఇలాగే వదిలేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అధికారులు వాటిని తొలగించాలని కోరుతూ కొందరు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు అందించారు. ఇప్పటికైనా తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్**

పట్టించుకోకుంటే ప్రమాదం

నగరంలోని చెమ్మనగిరి పేట నుంచి బలరామునిపేట యతి రాజభవనం వైపు వెళ్లే సీసీ రోడ్డు ఛిద్రమై ప్రమాదకరంగా మారింది. మలుపులో ఇరువైపులా పగిలిపోయింది. దీంతో స్థానికుతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. నిత్యం ప్రజల రాకపోకలతో రద్దీగా ఉండే రహదారి కావడంతో మరమ్మతులు చేయాలని అనేకసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్**

భక్తితో పడిపూజ

గూడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రాయవరం చేనేత కార్మికుల కాలనీలో అరుణ్‌కుమార్‌శర్మ నేతృత్వంలో బుధవారం అయ్యప్ప పడి పూజ భక్తితో నిర్వహించారు. స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జూనం వెంకటకృష్ణారావు, జగదీశ్వరి, రామ్‌సుకుమార్, జయశ్రీల పూజ చేశారు.

సీఎం సహాయ నిధితో భరోసా

వెంకటేశ్వరరావుకు చెక్కు అందిస్తున్న కూటమి నాయకులు

నెలకుర్రు(మచిలీపట్నం రూరల్): సీఎం సహాయ నిధి నుంచి బాధితులకు సాయం అందించే విషయంలో కూటమి ప్రభుత్వం పార్టీ రహితంగా చర్యలు చేపట్టడంపై హర్షం వ్యక్తమవుతోంది. మచిలీపట్నం దక్షిణ మండలం నెలకుర్రుకు గ్రామ వైకాపా నాయకుడు బొమ్మసాని వెంకటేశ్వరరావు అనారోగ్యంతో విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఈ నేపథ్యంలో అతడు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం రూ.1,54,527 మంజూరు చేసింది. కూటమి నాయకులు బుధవారం వెంకటేశ్వరరావుకు చెక్కు అందజేశారు. మచిలీపట్నం మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ పిచ్చేశ్వరరావు, తెదేపా నాయకుడు శ్రీనివాస్, సర్పంచి నరేష్ పాల్గొన్నారు.

పల్స్‌పోలియో విజయవంతం చేయాలి

బంటుమిల్లి: బంటుమిల్లి ఐసీడీఎస్ కార్యాలయం వద్ద మండల వైద్యాధికారి పవన్‌కుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలకు పల్స్ పోలియోలో భాగంగా బుధవారం ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ నెల 21న జరిగే పల్స్‌పోలియో విజయవంతం చేయాలని, ప్రతి చిన్నారికి చుక్కలు వేయాలని అన్నారు.

12న ఎంఈవోలకు శిక్షణ

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా స్థాయిలో ఈ నెల 12న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎంఈవోలకు మచిలీపట్నం కృష్ణవేణి ఐటీఐ కళాశాల ప్రాంగణంలో ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్ఎస్ జిల్లా సహిత విద్య సమన్వయకర్త కె.ఏడుకొండలు తెలిపారు. సమగ్ర శిక్షా ద్వారా ప్రత్యేక అవసరాల గల పిల్లలకు అమలవుతున్న కార్యక్రమాలపై ఎంఈవో-1, 2లకు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు.

ఆస్తి తగాదా విషయంలో తమ్ముళ్లపై దాడి.. ముగ్గురి అరెస్టు

చినపాండ్రాక (కృత్తివెన్ను): ఆస్తి తగాదా విషయంలో తమ్ముళ్లపై దాడికి పాల్పడిన అన్న, అతని ఇద్దరి కొడుకులపైనా ఎస్సై ఎ.పైడిబాబు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఎస్ఐ కథనం ప్రకారం.. కృత్తివెన్ను మండలం చినపాండ్రాక పంచాయతీలోని రామాపురంలో ఓ వృద్ధురాలికి 1.70 ఎకరాల భూమి ఉంది. ఆమెకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. ఈ భూమి ఉమ్మడి ఆస్తి కావడంతో పంపకాల విషయంలో ముగ్గురు అన్నదమ్ముల మధ్య గొడవ జరిగింది. వృద్ధురాలి రెండో కుమారుడైన తమ్ము వీరాంజనేయులుకు శివనాగరాజు, శ్రీనివాస్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ముగ్గురూ కలిసి వీరాంజనేయులు తమ్ముళ్లయిన నరసింహస్వామిని, రామకృష్ణరాజును కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. గాయపడిన వీరిద్దర్నీ స్థానికుల సాయంతో మల్లేశ్వరం పీహెచ్‌సీకి, అనంతరం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి పంపారు. తర్వాత మెరుగైన చికిత్స కోసం విజయవాడ జీజీహెచ్‌కు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు హత్యాయత్నానికి పాల్పడిన వీరాంజనేయులు, అతని కుమారులు శివనాగరాజు, శ్రీనివాస్‌లను అరెస్టు చేసి బంటుమిల్లి కోర్టుకు హాజరుపర్చారు. కోర్టు ఆ ముగ్గురికి 15 రోజులు రిమాండు విధించి మచిలీపట్నం సబ్‌జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

భక్తుల అవస్థలు పట్టవా?

పైడమ్మ ఉత్సవాల్లో కరవైన సౌకర్యాలు

న్యూస్‌టుడే, పెడన

అంతరాలయంలో భక్తుల రద్దీ

పెడనలో జరుగుతున్న పైడమ్మ తల్లి ఉత్సవాల్లో భక్తులకు అవస్థలు తప్పడం లేదు. దేవాదాయ శాఖ అధికారులు ఏటా ఆదాయ వృద్ధిపై ఉన్న ధ్యాస సౌకర్యాల కల్పనపై పెట్టడం లేదన్న విమర్శలు ఎదుర్కొంటున్నారు. కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

పైడమ్మ తల్లి వేడుకలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. 16వ శతాబ్దంలో అమ్మవారు ఇక్కడ వెలిసినట్లు స్థలపురాణం చెబుతోంది. అమ్మవారి వంశీయులు ఆలయంలో పూజలు నిర్వహించడం అనాదిగా వస్తోంది. 11 రోజులు జరిగే ఈ ఉత్సవాలకు లక్షకు పైగా భక్తులు తరలి వస్తారని అంచనా. ఆ స్థాయిలో సౌకర్యాలు లేకపోవడం భక్తులకు అసౌకర్యంగా మారింది. ఆలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని అధికారులు వేలంలో గుత్తేదారుకు రూ.15 లక్షలకు అప్పగించారు. తద్వారా గతేడాది కంటే రూ.3 లక్షలు అధికంగా ఆదాయం సమకూరింది. ఇక్కడ వివిధ రకాల స్టాళ్లను ఏర్పాటు చేయడంతో ఆలయం చుట్టూ ప్రభలను తిప్పేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతేడాది రూ.10 ఉన్న ప్రత్యేక దర్శనాన్ని ఈ ఏడాది రూ.25లకు పెంచారు. ఉచిత ప్రసాద వితరణకు దాతలపై ఆధారపడుతున్నారు. ఈ ఏడాది వివిధ హక్కులకు టెండర్లను కూడా దాదాపు రెట్టింపు చేశారు. ప్రసాద విక్రయ కౌంటర్‌కు రూ.54 వేలు నుంచి ఒక్కసారిగా రూ.1.02 లక్షలకు పెంచారు. ఫలితంగా ధరలు పెరిగి భక్తులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. శిడిబండి ఆలయం చుట్టూ తిప్పినందుకు రూ.200లకు బదులు రూ.300లకు పైగా వసూలు చేస్తున్నట్లు సమాచారం. వాహనాలను తిప్పితే నిర్దేశిత మొత్తానికి బదులు గుత్తేదారు అధికంగా వసూలు చేస్తున్నట్లు సమాచారం.

పార్కింగ్ లేక ఇక్కట్లు : వాహనాలతో ఇక్కడకు వచ్చే భక్తులు పార్కింగ్ లేక అవస్థలు పడుతున్నారు. మున్సిపల్, దేవాదాయశాఖ అధికారులు ఈ సౌకర్యాన్ని కల్పించాల్సి ఉంది. ఉత్సవాలు 8వ రోజుకు చేరుకుంటున్నా ఆ దిశగా ఇప్పటి వరకు చర్యలు చేపట్టలేదు. శుక్రవారం నుంచి రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది.

అధిక మొత్తంలో వేలం.. : దేవాదాయ, మున్సిపల్ శాఖలు ఈ ఏడాది ఉత్సవాల ద్వారా రూ.30 లక్షల వరకు ఆదాయం పొందాయి. ఆ దిశగా భక్తులకు కల్పించిన సౌకర్యాలు మాత్రం లేవు. ఆలయం వద్ద తాగునీటి సౌకర్యాన్ని అరకొరగా కల్పించారు. వైద్యుడు లేకుండానే ఒక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం గమనార్హం. ఇతర ఆలయాల నుంచి వచ్చిన సిబ్బంది భక్తులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు. దీనిపై ఆలయ ఈవో వెంకట కృష్ణారావు స్పందిస్తూ భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

దుర్గమ్మ దర్శనానికి పయనం

బంటుమిల్లి నుంచి దుర్గమ్మ దర్శనానికి వెళుతున్న భవానీలు

బంటుమిల్లి, న్యూస్‌టుడే: బంటుమిల్లికి చెందిన సుమారు 18 మంది భవానీలు బుధవారం స్థానిక కనకదుర్గమ్మ గుడి వద్ద పూజలు చేసి ఇరుముడి కట్టుకున్నారు. అనంతరం సాయంత్రం విజయవాడ అమ్మవారి దర్శనానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. సుమారు 90 కి.మీ మేర 3 రోజుల పాటు వీరి యాత్ర సాగనుంది

మాట్లం(కృత్తివెన్ను): మండలంలోని మాట్లం నుంచి 32 మంది భవానీలు ఇరుముడులు కట్టుకుని విజయవాడ శ్రీకనకదుర్గమ్మ కొండకు బయలుదేరి వెళ్లారు.

అమ్మవారికి పూజలు

పెడన, న్యూస్‌టుడే: పెడన గ్రామ దేవత పైడమ్మ తల్లి వార్షిక తిరునాళ్లు బుధవారం నాటికి 7వ రోజుకు చేరుకున్నాయి. భక్తులు భారీగా తరలి వస్తున్నారు. ఉత్సవ ప్రాంగణానికి వెళ్లే గూడూరు రోడ్డు రద్దీగా మారింది. శిడి బొమ్మ ఊరేగింపు ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ఆలయ ఈవో గోవాడ వెంకట కృష్ణారావు, ధర్మకర్త దాసు వాయునందనరావు, ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణకు ఆలయం వద్ద పోలీసు ఔట్‌పోస్ట్ ఏర్పాటు చేశారు. అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని సిద్ధం చేసి సిబ్బందిని అందుబాటులో ఉంచారు.

వృద్ధులకు రగ్గుల పంపిణీ

పెడన, న్యూస్‌టుడే: ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్, మానవతా స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో పెడనలో బుధవారం 100 మంది వృద్ధులు, అనాథలకు రగ్గులు పంపిణీ చేశారు. స్థానిక విఘ్నేశ్వర ప్రార్థనా మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు బండారు ఆనందప్రసాద్, స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పేరిశెట్టి నాగరవి తదితరులు పాల్గొన్నారు. విద్యావేత్త అనుమకొండ గౌరీప్రసాద్, పిచ్చుక ఫణి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత

బంటుమిల్లి: ప్రతి ఒక్కరు సేవా దృక్పథం అలవాటు చేసుకోవాలని ఎస్ఐ గణేష్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ముల్లపర్రు ఆర్‌సీఎం చర్చి ఏరియాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పవద్దని చెప్పారు.

సీపీఆర్‌పై అవగాహన అవసరం

మాట్లాడుతున్న ఉపకులపతి ఆచార్య రాంజీ

మచిలీపట్నం(కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: విద్యార్థులు సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాంజీ సూచించారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యాన బుధవారం విశ్వవిద్యాలయంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. రాంజీ మాట్లాడుతూ గుండెపోటు వచ్చిన వ్యక్తికి వెంటనే సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చన్నారు. ఇండియన్ మెడికల్ అసోషియేషన్‌కు చెందిన వైద్యులు సీపీఆర్ వల్ల కలిగే అమూల్య ప్రయోజనాలను వివరించడంతో పాటు ఏవిధంగా చేయాలనే విధానాన్ని డెమో ద్వారా ప్రదర్శించారు. ముఖ్యంగా యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఫార్మసీ, బీటెక్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. మెడికల్ అసోసియేషన్ వైద్యులు బృందావన శ్రీనివాసాచార్య, శివప్రసాద్, పూర్ణచంద్రరావు, కేశవకృష్ణలతో పాటు సత్యసాయి సేవాసమితి ప్రతినిధులు ఆంజనేయకుమార్, వరప్రసాద్, మనోహర్, శైలజ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కట్టమంచి రామలింగారెడ్డి సేవలు ఎనలేనివి

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: ప్రతిభావంతుడైన సాహితీవేత్త, విద్యావేత్త కట్టమంచి రామలింగారెడ్డి అని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వేములపల్లి రవికుమార్ అన్నారు. రామలింగారెడ్డి బరోడా సంస్థానాధిపతి శాయాజీరావు గైక్వాడ్ స్ఫూర్తితో అమెరికాలో విద్యాభ్యాసం చేయడంతోపాటు బరోడా కళాశాల వైస్ ప్రిన్సిపల్‌గా పనిచేశారని అన్నారు. పండితుడు, వక్త, రచయిత, హేతువాది, ఆదర్శవాది, రాజనీతిజ్ఞుడుగా ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. ఉపగ్రంథాలయ అధికారి బీరం వెంకటరమణ, సిబ్బంది, పాఠకులు రామలింగారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.

ప్రథమ వర్ధంతి

జననం 04-11-1943 మరణం 22-12-2024

కీ॥శే॥ శ్రీమతి గరికిపాటి అన్నపూర్ణ (బేబి) గారు
W/o. (లేటు) శ్రీ గరికిపాటి నాగేశ్వరరావు గారు
District Extension & Media Officer, Krishna District, మచిలీపట్నం.

ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు అందరికీ పంచి, మంచికి మారుపేరుగా నిలిచి, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించి నీవు మా నుండి దూరమై సంవత్సర కాలము గడిచిననూ నీ జ్ఞాపకాలు మరువలేనివి. నీ జ్ఞాపకాలు మా మదిలో పదిలం. నీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాము.

కుమారులు: గరికిపాటి శ్రీనివాసరావు B.E (CS) కోడళ్ళు: మాలతి B.E (CS) కుమార్తె బలివాడ శ్రీలక్ష్మి M.Sc.
గరికిపాటి శ్రీధరరావు B.E (CS) పద్మజ M.B.B.S, DOMS అల్లుడు బలివాడ జయకుమార్ I.R.S
మనుమడు, మనుమరాండ్రు మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

సంవత్సరీకము: ది. 11-12-2025 గురువారం శ్రీకౌస్తుభ, కొబ్బరితోట, కలెక్టరు ఆఫీసు వెనుక, డో.నెం. 20-149, మచిలీపట్నంలో మా స్వగృహమునందు జరుగును. కావున తెలియపరచడమైనది. ✆ 99599 05554

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

ఆర్వోబీల నిర్మాణానికి స్థల పరిశీలన

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : విజయవాడ- విశాఖపట్నం రైల్వే మార్గంలో బాపులపాడు మండల పరిధిలోని 332, 338 రైల్వే లెవల్ క్రాసింగుల వద్ద ఆర్వోబీల నిర్మాణానికి వీలుగా కార్యాచరణ ప్రారంభమైంది. ఇందులో భాగంగా రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, రైల్వే శాఖ అధికారులు బుధవారం క్షేత్ర పరిశీలన చేశారు. గుడివాడ ఆర్డీవో బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో బృందం వీరవల్లి, కొయ్యూరు గ్రామాల్లో పర్యటించింది. తహసీల్దార్ మురళీకృష్ణ, మండల సర్వేయర్ పజీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

? కంకిపాడు మండలంలో కీలకమైన తెన్నేరు-కోమటిగుంట, ఉప్పులూరు-ఈడుపుగల్లు రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. **- కృష్ణారావు, తెన్నేరు.**

✔ కోమటిగుంట-తెన్నేరు రహదారి పనులు చేపట్టాం. వర్షాల వల్ల మధ్యలో పనులకు అంతరాయం ఏర్పడింది. త్వరలోనే మరమ్మతులు పూర్తి చేస్తాం. ఉప్పులూరు-ఈడుపుగల్లు రహదారి అభివృద్ధికి రూ.4.10 కోట్లు మంజూరయ్యాయి. పనులు త్వరలో ప్రారంభిస్తాం. రహదారిని అందుబాటులోకి తీసుకొస్తాం. **- ఏఈఈ, ఆర్‌అండ్‌బీ.**

✦ కానూరు మహదేవపురం కాలనీ 7వ రోడ్డులో కొన్ని రోజులుగా వీధిదీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు రామ్మోహనరావు 'మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై స్పందించిన మున్సిపల్ ఇంజినీర్ భూషణం సిబ్బందిని పంపి దీపాలకు మరమ్మతులు చేయించారు. **- న్యూస్‌టుడే, కానూరు**

స్పందనకు వందనం

ఐక్యతే కొండంత బలం

గన్నవరం గ్రామీణం: ఐక్యత కొండంత బలమని.. విద్యార్థి దశలోనే సోదరభావం, ఐకమత్యం, సామాజిక సహకారం, నైతిక విలువలను పెంపొందించుకోవాలని పౌర విమానయాన శాఖ అధికారులు జె.రామారావు, తన్నీరు శ్రీహరిరావు అన్నారు. గన్నవరం వీఏస్ సెయింట్ జాన్స్ పాఠశాలలో పౌర విమానయాన సంస్థ సత్సంబంధ సంపుటి వ్యవస్థాపక దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. సంపుటి లక్ష్యాలు, ప్రాధాన్యతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బ్రదర్ సంతోష్ కుమార్, సంపుటి అధ్యక్షుడు మహ్మద్ ఫిరోజ్ పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలి

యనమలకుదురు, న్యూస్‌టుడే : విద్యార్థులు చిన్ననాటి నుంచే నైపుణ్యాలు అలవర్చుకోవాలని రాష్ట్ర గౌడ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంటి శివరామప్రసాద్ తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతల సాయంతో ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించారు. గత సంవత్సరం పదిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. ఐటీఐ, క్రీడల్లో బహుమతులు సాధించిన 15 మందిని సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.శిరీష, దాతలు మల్లేశ్వరరావు, వై.శ్రీను, డి.శ్రీను, కె.దేవి, రామచంద్రరావు, వెంకటేశ్వరరావు, కుమార్ పాల్గొన్నారు.

బహుమతి ప్రదానోత్సవంలో గౌడ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ శివరామప్రసాద్, ప్రిన్సిపల్ శిరీష తదితరులు

ఏపీ ఎన్జీవో ఉయ్యూరు తాలుకా అధ్యక్షుడిగా వెంకటేశ్వరరావు

ఉయ్యూరు(గ్రామీణం, న్యూస్‌టుడే : ఏపీ ఎన్జీవో ఉయ్యూరు నూతన కార్యవర్గానికి బుధవారం ఎన్నిక నిర్వహించారు. ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన కేవీ రావు, సహాయ అధికారి రాజేంద్ర తెలిపారు. అధ్యక్షుడిగా బొల్లా.వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా మీగడ శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షుడిగా వై.శ్రీకృష్ణ, ఉపాధ్యక్షులుగా బి.వి.వి.ఆర్. నాగేంద్రరావు, వి.రామనంథు, కె.శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శులుగా సీహెచ్ శ్రీనివాసరావు, కె.బుజ్జిబాబు, కె.కృష్ణమోహన్‌రావు, కోశాధికారిగా కేబీవీఎన్ మల్లేశ్వరస్వామి, మహిళా విభాగం సంయుక్త కార్యదర్శిగా వి.వి.హిమజతో కూడిన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు.

నూతన కార్యవర్గం

నెరవేరనున్న సొంత భవనం కల

పురపాలిక కార్యాలయానికి 70 సెంట్ల స్థలం కేటాయింపు

కానూరు, పోరంకి, తాడిగడప, న్యూస్‌టుడే

తాడిగడప పురపాలిక ఏర్పాటు అయిన 60 నెలలకు సొంత భవనం సాకారం అయ్యేలా అడుగులు పడిపడిగా పడుతున్నాయి. పురపాలికకు సొంత భవన నిర్మాణానికి కృష్ణా కలెక్టర్ పోరంకి బీజేఆర్‌నగర్‌లోని సర్వే నంబరు 367లో ఉన్న 70 సెంట్ల స్థలాన్ని కేటాయించారు. ఎంతో కాలంగా సొంత భవనం లేక పోరంకిలోని కమిషనర్ కార్యాలయంలోనే కమిషనర్, ఇతర శాఖల అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. భవనం ఇరుకుగా ఉన్నప్పటికీ వేరే గత్యంతరం లేక ఇక్కడే వారి విధులు నిర్వహిస్తున్నారు. భవనం నిర్మిస్తే ఇబ్బందులు తొలగుతాయని అధికారులు చెబుతున్నారు.

గతంలో సఫలం కానీ ప్రయత్నాలు: 2021 నుంచి తాడిగడప పురపాలిక సంఘానికి సొంత భవనం ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేశారు. చేపల కుంటి సమీపంలోని చెత్త డంపింగ్ యార్డ్ స్థలం.. కానూరులో కొన్ని కామన్ సైట్లను పరిశీలించారు. ఇవి స్థలం కాలోపోవడంతో పోరంకి, నిడమానూరు రోడ్డు ఓ భవనాన్ని అద్దెకు తీసుకునేందుకు ప్రయత్నించి వదిలేశారు.

కేటాయించిన స్థలం

పురపాలిక సమాచారం..	
సర్కిల్: కానూరు, తాడిగడప, పోరంకి, యనమలకుదురు	
జనాభా: 2 లక్షలు పైనే	వార్డులు: 38
మొత్తం పురపాలిక సిబ్బంది: సుమారు 500	

కూటమి ప్రభుత్వంలో..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పురపాలిక సొంత భవనంపై దృష్టి సారించారు. ప్రస్తుతం కమిషనర్ షేక్ నజీర్ ఆయనతో కలిసి పలుమార్లు కలెక్టర్ డీకే బాలాజీ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లారు. ఆయన రెవెన్యూ అధికారుల సూచనలు, సలహాలతో పురపాలిక సొంత భవనానికి 70 సెంట్ల స్థలాన్ని కేటాయించారు.

ప్రభుత్వానికి నివేదిక పంపాం..

తాడిగడప పురపాలిక సంఘం సొంత భవనం ఏర్పాటుకు కలెక్టర్ 70 సెంట్ల స్థలం కేటాయించారు. ఈ స్థలంపై ప్రభుత్వం అనుమతి నిమిత్తం ప్రిన్సిపల్ సెక్రటరీకి పంపించాం. అనుమతి రాగానే నిర్మాణ పనులపై దృష్టి సారిస్తాం. నూతన సంవత్సరంలో భవనం సాకారమవుతుందని ఆశిస్తున్నాం. **- షేక్ నజీర్, కమిషనర్, తాడిగడప పురపాలక సంఘం**

విద్యార్థినికి ఆర్థిక సాయం

గన్నవరం (గ్రామీణం, న్యూస్‌టుడే : గన్నవరం వీకేఆర్ కళాశాలలో డిగ్రీ చదువుతున్న విద్యార్థిని జాహ్నవికి కళాశాల ఫీజు నిమిత్తం స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రూ.12 వేలను బుధవారం ఆర్థిక సాయంగా అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు గొట్టం వెంకటరామిరాజు ఆధ్వర్యంలో రోటేరియన్లు సర్రా సీతారామారావు, జి.వెంకట్రావు, పూర్వ విద్యార్థుల సీతారామ వెంకట సత్య సుబ్రహ్మణ్యం, మండవ సూర్యనారాయణ సంయుక్తంగా ఆ సాయాన్ని అందజేసినట్లు ప్రకటనలో తెలిపారు.

మహిళ జీవనోపాధికి ఆసరా

పెనమలూరు: పెదపులిపాక గ్రామానికి చెందిన గిలకల్లు లక్ష్మి జీవనోపాధి కోసం బిలీ ప్రసాద్ ఛారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు తోపుడు బండి అందజేశారు. నాయకులు కోయ ఆనంద్, కమ్మిలిని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణంపై కార్యశాల

మద్దూరు (కంకిపాడు) : గంగూరులోని ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కంకిపాడు మండలం మద్దూరులో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా బుధవారం రహదారుల నిర్మాణంపై కార్యశాల ఏర్పాటు చేశారు. సిమెంట్, తారు, మెటల్, కంకర, రోడ్ రహదారుల పునరుద్ధరణకు అవసరమైన ముడి సరుకు, అంచనా, మన్నిక తదితర అంశాలపై విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. 'కాలుష్యం-ఆరోగ్య సంరక్షణ'పై ప్రదర్శన నిర్వహించారు. వారంపాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించనున్నట్లు పీవో వెంకటేశ్వరరావు తెలిపారు. సమన్వయకర్తలు జి.రాజు, పి.టి.కృష్ణయ్య, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి (హెచ్‌వోడీ) శివరామకృష్ణ, సర్పంచి పి.రాందాస్ పాల్గొన్నారు.

కంకిపాడు (గ్రామీణం): విద్యార్థి దశలో అలవడే సేవా లక్షణాలు భవిష్యత్తులో మంచి ఫలితాలిస్తాయని పీబీ సిద్ధార్థ కళాశాల అధ్యాపకులు అన్నారు. బుధవారం మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు.

మొక్కలు పెంచాలి

ఉయ్యూరు: ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని మిలియన్ మొక్కల సంస్థ సలహాదారు డాక్టర్ దేవికారాణి సూచించారు. ఉయ్యూరు జడ్పీ పాఠశాలలో ఆ సంస్థ తరపున రూ.20 వేల విలువైన మహాబిల్వం, పనస, ఉసిరి, రుద్రాక్ష వంటి వంద మొక్కలను పిల్లలతో నాటించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూసార పరీక్షల ప్రాధాన్యంపై అవగాహన

పెనమలూరు, న్యూస్‌టుడే: భూసార పరీక్షల ప్రాధాన్యతపై జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డిస్ట్రిక్ట్ రిసోర్స్ సెంటర్, వ్యవసాయశాఖాధికారులు బుధవారం అవగాహన కల్పించారు. రిసోర్స్ సెంటర్ ఏవో పద్మజారాణి మాట్లాడుతూ భూసార పరీక్షలు నిర్వహించడం ద్వారా సాగుభూమి స్థితిగతులు తెలుస్తాయన్నారు. వీటిని అనుసరించి పంటలను పండించడం, వ్యవసాయశాఖ అధికారుల సూచనలను పాటిస్తూ ఎరువులను వినియోగించడం ద్వారా భూమి ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందన్నారు. వణుకూరులో జిల్లా వ్యవసాయశాఖాధికారి పద్మావతి ఆధ్వర్యంలో క్షేత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. వ్యవసాయశాఖాధికారి శైలజ, సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : గన్నవరం అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నానని, అవసరమైతే ఎంతైనా తగ్గుతానని, రాజకీయాలు మాత్రం ఎవరితోనూ రాజీపడే ప్రసక్తే లేదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. బుధవారం బొమ్ములూరులో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రం, సీసీ రోడ్డు, డ్రెయిన్ల తదితర అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించి మాట్లాడారు. విలువలతో కూడిన రాజకీయం, ప్రజలకు మేలు చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజా సంపదను దోచుకోవడానికి కాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గన్నవరంలో గణనీయమైన పురోగతి సాకారం చేశామన్నారు. గ్రామాభివృద్ధికి మొదటి నుంచి సహకారమందిస్తున్న ముసునూరి కుటుంబీకుల దాతృత్వం అభినందనీయమన్నారు. సర్పంచి కాటూరి విజయభాస్కర్ నేతృత్వంలో బొమ్ములూరులో ప్రజోపయోగ పనులు కార్యరూపం దాల్చాయన్నారు. రాష్ట్ర మాల, కమ్మ కార్పొరేషన్ల డైరెక్టర్లు దయాల రాజేశ్వరరావు, చిరుమామిళ్ల సూర్యం, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి చలమలశెట్టి రమేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు

గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న విప్ యార్లగడ్డ వెంకట్రావు

తోటివారిని ఆదరించాలి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ తోటివారిని ప్రేమించి ఆదరించాలని.. అదే ప్రభువు మాటని మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక కాటూరు రోడ్డులోని హోసన్న ప్రార్థనా మందిరంలో బుధవారం జరిగిన పాస్టర్స్ ఫెలోషిప్ క్రిస్మస్ వేడుకల్లో వైవీబీ అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో ఉయ్యూరు పురపాలక సంఘం ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ(నాని), మండల పాస్టర్స్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జాయ్ డేనియల్, కె.రాజారావు, గౌరవాధ్యక్షుడు ఎం.రాజేష్, పాల్గొన్నారు.

వసతి గృహాల్లో వైద్య శిబిరాలు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని దావాజీగూడెంలోని ఎస్సీ, బీసీ బాలికల వసతి గృహాల్లో బుధవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. స్థానిక వసతిగృహాల తనిఖీకి విచ్చేసిన విప్, గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు పలువురు విద్యార్థినులు చర్మ వ్యాధులతో బాధపడుతున్నట్లు చెప్పగా సత్వరమే వైద్య పరీక్షలు చేయించాలని ఆయన ఆదేశించారు. దీంతో గుడివాడ ప్రాంతీయ వైద్యశాలకు చెందిన డా.సుగుణ ఆధ్వర్యంలోని వైద్య బృందం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు అందించారు.

12న అంగన్‌వాడీల ధర్నా

గన్నవరం గ్రామీణం : వేతనాల పెంపు సహా దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 12న గన్నవరం ప్రాజెక్టు కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు ఆ సంఘ నాయకులు తెలిపారు. బుధవారం ఐసీడీఎస్ సీడీపీవో మంగమ్మకు నోటీసు అందించారు. కార్యక్రమంలో రాణి, రమాదేవి పాల్గొన్నారు.

కాలనీకి కృష్ణా జలాలు తెప్పించరూ..

తాడిగడప శివారులో ఉన్న ఎస్టీబీఎల్ కాలనీలోని మంచినీటి ట్యాంకులో నీరు దుర్వాసన వస్తున్నాయని కాలనీ వాసులు వాపోతున్నారు. 15 ఏళ్ల కిందట ఈ కాలనీలో 200 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వారంతా ఈ మంచినీటి ట్యాంకులోని నీటినే ఉపయోగిస్తున్నారు. గత కొంతకాలంగా నీరు రంగుమారి ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు వాపోతున్నారు. తమ కాలనీ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై నుంచి తాడిగడప నుంచి పెదపులిపాకకు కృష్ణా జలాల పైప్‌లైన్ వెళ్తుందని.. ఆ పైప్‌లైన్ నుంచి తమ కాలనీలోని మంచినీటి ట్యాంకుకు కనెక్షన్ ఇవ్వాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తాడిగడప(కానూరు)**

చిత్రం మార్చి.. సరిపుచ్చి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్నా కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పాత వాసనలు ఇంకా పోవడం లేదు. ముఖ్యంగా మండల కేంద్రమైన బాపులపాడులోని మూడు గ్రామ సచివాలయాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. గతంలో బాపులపాడు- 2 సచివాలయంలో మాజీ సీఎం జగన్ చిత్రాలతో కూడిన కరపత్రాలు, గోడపత్రికలు భారీగా బయటపడటం చర్చనీయాంశంగా మారింది. తాజాగా బాపులపాడు- 3 సచివాలయ భవనంపై జగన్ ఫొటోను తీసివేసి దానిపై చంద్రబాబు ఫొటో అతికించిన అధికారులు, దాని కింద ఉన్న నవరత్నాలు పథకానికి సంబంధించిన పేరుని అలాగే ఉంచడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. **- న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్**

రివ్యూ పిటిషన్ వేయడంలో జాప్యంపై నిరసన

ఉయ్యూరుగ్రామీణం, న్యూస్‌టుడే : సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులు రెండు ఏళ్లలోపు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పై రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయకుండా జాప్యం చేస్తుందని నిరసనగా యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆందోళన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఎం.సురేశ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ ఉయ్యూరు డివిజన్ బాధ్యుడు, జిల్లా కార్యదర్శి పి.వి.రమణ, మండల అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్‌కుమార్ తదితరులు మాట్లాడారు. అంతకముందు ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు.

తహసీల్దార్ సురేశ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రమణ, మనోహర్, శ్రీనివాసరావు

డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన

పెనమలూరు, న్యూస్‌టుడే: స్థానిక 15వ వార్డులో సీసీ డ్రెయిన్ నిర్మాణానికి బుధవారం గ్రామ సర్పంచి లింగాల భాస్కరరావు శంకుస్థాపన చేశారు. దీని నిర్మాణానికి రూ.5.70 లక్షలు కేటాయించారని ఆయన తెలిపారు. నిర్మాణ పనులు ప్రారంభించి వెంటనే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు చిగురుపాటి శ్రీనివాస్, గ్రామకార్యదర్శి అహ్మద్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఇమాం మొహిద్దీన్ స్థానికులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న సర్పంచి భాస్కరరావు, అధికారులు

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పెనమలూరు, న్యూస్‌టుడే: బస్సులో నుంచి జారి పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పులూరి కోటేశ్వరరావు (64) వణుకూరు నివాసి. ఇతను ఈనెల 8న కిరాణా వస్తువులు తీసుకు రావడానికి పటమట వెళ్లారు. తిరిగి బస్సులో ఇంటికి బయల్దేరారు. వణుకూరు సమీపంలో బస్సు ఫుట్‌పాత్‌పైకి నిల్చొని ఉన్నా క్రమంలో ప్రమాదవశాత్తు కింద పడిపోయారు. దీంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. బుధవారం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

స్నేహితుడిపై దాడి చేసిన యువకులపై కేసు

పెనమలూరు, న్యూస్‌టుడే: డబ్బులు ఇవ్వలేదని స్నేహితుడిపై దాడి చేసిన యువకులపై పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. బొడ్డు చైతన్య ప్లంబర్ పనులు చేస్తూ యనమలకుదురులో ఉంటున్నారు. ఈనెల 8న సాయంత్రం స్నేహితులు కన్నా, సన్నీతో కలిసి స్థానిక ఎన్టీఆర్ బస్టాప్ వద్దకు వెళ్లి తిరిగి ఒంటరిగా ఇంటికి వెళ్తున్నాడు. చైతన్య చిన్ననాటి స్నేహితులు దినేష్, పవన్, మరి కొందరు ఇతని ద్విచక్ర వాహనాన్ని అడ్డుకొన్నారు. తమకు డబ్బులు కావాలంటూ అడగడంతో చైతన్య తన వద్ద నగదు లేదని చెప్పాడు. దీంతో వారంతా చైతన్యపై దాడి చేసి తీవ్రంగా కొట్టారు. చికిత్స పొందిన అనంతరం బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దాడి చేసిన వారిపై కేసు నమోదు చేశారు.

వ్యభిచార గృహంపై దాడి

పెనమలూరు, న్యూస్‌టుడే: కానూరు తులసీనగర్‌లో నిర్వహిస్తున్న వ్యభిచార గృహంపై మంగళవారం అర్ధరాత్రి పెనమలూరు పోలీసులు దాడి చేశారు. వ్యభిచార గృహం నిర్వహిస్తున్న ఓ మహిళతో పాటు ఇద్దరు యువతులు, ఇద్దరు విటులను పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు.

సకాలంలో రైతులకు రుణాలు

పోరంకి, న్యూస్‌టుడే : రైతులకు సకాలంలో రుణాలు అందించి వారిని ప్రోత్సహించాలని కృష్ణా జిల్లా కోఆపరేటివ్ బ్యాంకు సీఈవో శ్యామనోహర్ తెలిపారు. బుధవారం పోరంకి సహకార సొసైటీ బ్యాంకులో ఛైర్మన్ మంచినేని పరమేష్, మేనేజర్ కోటేశ్వరరావులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు వడ్డీ వెనక్కి ఇవ్వటం జరిగిందన్నారు. గత వారం తుపాను వల్ల ఇబ్బంది పడుతున్న రైతులకు ధాన్యం తడవకుండా పట్టాలు అందించామని ఛైర్మన్ ఆయనకు వివరించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఛైర్మన్ పరమేష్‌తో మాట్లాడుతున్న కోఆపరేటివ్ బ్యాంకు సీఈవో శ్యాం మనోహర్

భాజపా మోర్చా అధ్యక్షుడిగా షాజహాన్

సాయిపురం(ఉయ్యూరుగ్రామీణం), న్యూస్‌టుడే : ఉయ్యూరు మండలం భాజపా మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా సాయిపురం గ్రామానికి చెందిన షేక్ షాజహాన్‌ను నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం జిల్లా అధ్యక్షుడు షేక్ చిన్నా... ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. షాజహాన్ మాట్లాడుతూ నరేంద్రమోదీ నాయకత్వాన్ని బలపరుస్తూ, మైనార్టీలో భాజపాను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

పదేళ్ల అవస్థలకు తెర

తెన్నేరు (కంకిపాడు), న్యూస్‌టుడే : వన్నేరు మురుగు కాలువపై తెన్నేరు పరిధిలోని ఆంగ్లేయుల కాలంలో నిర్మించిన వంతెన పదేళ్ల కిందట పాక్షికంగా దెబ్బతింది. అప్పటి నుంచి మరమ్మతులు చేస్తుండగా. 2022లో కొంత భాగం కూలింది. ఆర్టీసీ బస్‌లు, వాహనాల రాకపోకలకు అనువుగా రబ్బీష్‌తో నింపారు. ఇటీవల వర్షాలకు మట్టి జారిపోయి మళ్లీ కుంగింది. ఈ సమస్యను ఎమ్మెల్యే బోడే ప్రసాద్.. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో రూ.80 లక్షలు ప్రత్యేక నిధులు మంజూరు చేశారు. దీంతో ముందుగా వంతెన నిర్మాణం పనులు చేపట్టారు. మిగిలిన నిధులతో రైల్వే గేటు నుంచి గ్రామంలోకి సిమెంట్ రహదారి నిర్మాణం చేపట్టనున్నారు. పదేళ్ల అవస్థలకు తెర పడడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వంతెన పనుల్లో కార్మికులు

విజిలెన్స్ దాడులు.. రూ.9.44 లక్షల జరిమానా

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు పట్టణం, మండల గ్రామాల్లో బుధవారం విద్యుత్తు విజిలెన్స్ బృందాలు గృహాలు, వాణిజ్య సముదాయాలపై దాడులు నిర్వహించారు. విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు వాసు, ఆ శాఖ ఉయ్యూరు విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు సుధాకర్‌ల నేతృత్వంలో 32 బృందాలు, 2615 గృహ సర్వీసులను, 108 వాణిజ్య సముదాయాలను తనిఖీ చేశారు. 334 సర్వీసులకు రూ.9.44 లక్షలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా విద్యుత్తు చౌర్యం నేరమని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయా అధికారులు చెప్పారు. తనిఖీల్లో ఉయ్యూరు డీఈఈ హేమకుమార్, గ్రామీణ ఏఈ నాగేశ్వరరావు, డివిజన్‌లోని పలువురు డీఈఈలు, ఏఈఈ తదితరులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ గన్నవరం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, గన్నవరం.

ఇ.పి.నెం.19/2022 ఓ.యస్.నెం.1622/2019

బిట్వీన్ :

కగ్గా శివ సాగర్, తండ్రి: రామచంద్రరావు, వయస్సు 40 సం.లు, నివాసం: డోర్. నెం. 27-56/4, రామ రాజయ్య నగర్, విజయవాడ-12 యన్.టి.ఆర్ జిల్లా. --- **డి.హెచ్.ఆర్.**

మరియు

నక్కా ఏడుకొండలు, తండ్రి: లేటు కోటేశ్వరరావు, వయస్సు 59 సం.లు, నివాసం: రామ రాజయ్య నగర్, విద్యాధరపురం, విజయవాడ- 12, యన్.టి.ఆర్ జిల్లా. --- **జె.డి.ఆర్.**

ఈ నెంబరు ఇ.పి. నందు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం డి.హెచ్.ఆర్ కు జె.డి.ఆర్ యొక్క స్థిరాస్తి ద్వారా డిక్రీ బాకీ వసూలు కొరకు ఇ.పి. దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు సదరు జె.డి.ఆర్ యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో గల జె.డి.ఆర్ యొక్క ఆస్తిని వేలం వేయుటకు శ్రీ కోర్టు వారు ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు కోర్టు వారి ఆదేశము ప్రకారము ది. 02-01-2026 వ తేదీన ఉదయం గం. 10.30 ని॥లకు సదరు గౌరవ కోర్టు హాలు నందు వేలం వేయబడును. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొని పాట పాడుకొనగలరని యావన్మందికీ తెలియజేయుటమైనది.

షెడ్యూలు : కృష్ణా జిల్లా, విజయవాడ (తూర్పు) జిల్లా, రిజిస్ట్రారు, గన్నవరం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా గన్నవరం మండలం, బుద్దవరం గ్రామం, బుద్దవరం గ్రామ పంచాయతీ పరిధిలోని, డాక్యుమెంటు నెం. 4802/2019 ఆర్.యస్. నెం. 263 దాఖలాయ. 1.27 సెంట్లు వ్యవసాయ భూమికి **హద్దులు: తూర్పు:** నక్కా కోటేశ్వరరావు గారి భూమి, **దక్షిణం:** చింతపల్లి సీతారామయ్య గారి భూమి, **పడమర:** మాగంటి శివ రామకృష్ణప్రసాద్ గారి భూమి, **ఉత్తరం:** నక్కా రామారావు గారి భూమి.

DHR Value: Rs. 25,00,000/-; Ameena Value: Rs. 56,00,000/-

Market Value : Rs. 69,85,000/-

నోట్: మిగతా వివరముల కొరకు అమీన గారిని సంప్రదించగలరు.

వేలం తేది: 02-01-2026 తదుపరి వాయిదా ది. 19-01-2026.

బై ఆర్డర్ ఆఫ్ కోర్టు: **బాపట్ల వెంకట స్వామి**

అడ్వకేట్, గన్నవరం. సెల్ నెం. 9346391035.

అడ్వకేట్ ఫర్ డిహెచ్.ఆర్

మమ్మల్ని పట్టించుకోండి సారూ..

అవస్థలు పడుతున్న 30 మంది విద్యార్థులు

గొల్లగూడెం (కంకిపాడు), న్యూస్‌టుడే

మండలంలోని గొల్లగూడెం మండల పరిషత్ పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులు ప్రభుత్వం కల్పించే కనీస వసతులకు దూరమయ్యారు. వైకాపా పాలనలో చేపట్టిన అస్తవ్యస్త విధానాల ప్రభావం దీనికి ప్రధాన కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇక్కడ వందేళ్ల కిందట ఆర్‌సీఎం సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటైంది. 2021లో ఎయిడెడ్ పాఠశాలల రద్దు ఉత్తర్వులతో ఇక్కడి విద్యార్థులు ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో ఉండే పునాదిపాడు ఎంపీపీ పాఠశాల చేరారు. నిత్యం చిన్నారులు అంత దూరం రద్దీగా ఉండే రహదారిపై రాకపోకలు చేయడం ప్రమాదకరమని గ్రామస్థులు విద్యాశాఖ అధికారులకు తెలియజేశారు. దీంతో ఆర్‌సీఎం భవనంలోనే ఎంపీపీ పాఠశాలకు అనుమతి ఇచ్చి ఇద్దరు ఉపాధ్యాయులను నియమించారు.

★ ఆర్‌సీఎం సంస్థ గత నాలుగేళ్లుగా తమ భవనాన్ని అప్పగించాలని ఒత్తిడి తీసుకువస్తుందని సమాచారం. సమస్య పరిష్కారానికి గ్రామంలోని ఆరు సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని ఎంపీపీ పాఠశాల నిర్మాణానికి కేటాయిస్తూ పాలకవర్గం తీర్మానం చేసింది. ★ మండల విద్యా శాఖ కొత్త భవనం నిర్మాణానికి ప్రతిపాదన పంపింది. ఇంతవరకు నిధులు మంజూరు చేయలేదు. నిబంధనల ప్రకారం ప్రస్తుతం పాఠశాల నడుపుతున్న ఆర్‌సీఎం భవనానికి మరమ్మతులు, మరుగుదొడ్లు, మంచినీరు తదితర కనీస వసతులకు నిధులు మంజూరుకు అవకాశం లేదు. దీంతో దాతల సహకారంతో అందుబాటులోకి వచ్చిన వసతులతో సరి పెట్టుకుంటున్నారు.

ఆర్‌సీఎం స్కూల్ పాత భవనం

మూడేళ్లుగా తిరుగుతున్నాం..

ఆరు సెంట్ల ప్రభుత్వ స్థలంలో కనీసం మూడు గదులతో పాఠశాల భవనం నిర్మించాలని సంబంధిత అధికారులను రాత పూర్వకంగా కోరాం. మండల, డివిజన్, జిల్లా విద్యా శాఖ కార్యాలయాలకు కనీసం 50 సార్లు వెళ్లి సమస్య గురించి వివరించాం. కొత్త భవనం నిర్మాణానికి నిధుల కేటాయింపునకు అనుమతి లేదని ఇటీవల స్పష్టం చేశారు. 30 మంది విద్యార్థులకు పాఠశాల నిర్మించడంపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టాలి. **- నత్తా వెంకటేశ్వరరావు, పాఠశాల అభివృద్ధి కమిటీ బాధ్యుడు**

ప్రకటన

నాక్లయింటు కృష్ణాజిల్లా, తేలప్రోలు మండలం, ఉంగుటూరు, డోరు నెం.4-33రు కాపురస్థులు యర్రారెడ్డి సీతారెడ్డి గారి కుమారుడు శివశంకర్ రెడ్డి గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా, విజయవాడ రూరల్ మండలం, సున్న గ్రామము డోరు నెం.7-43రు కాపురస్థులు తొగడి భద్రయ్య గారి కుమారుడు హనుమంతరావు గారికి చెందిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని కొనదలచి కొంతపైకము బయనాగా చెల్లించి అగ్రిమెంట్ పొందియున్నారు. ఈ దిగువ షెడ్యూలు ఆస్థి మరియు మరి కొంత ఆస్థి తులిమిల్లి చిన వెంకయ్య గారికి క్రయదస్తావేజు నెం.3011/1983రుగా సంక్రమించగా, తదుపరి వారు ఏవిధములైన ఏర్పాట్లు చేయకుండానే పరమపదించినారనియూ, వారి మరణాంతరము వారి ముఖ్యసన్నిహిత వారసులు మేమే అని వేరెవ్వరూ లేరని తెలుపుతూ వారి భార్య చిట్టెమ్మ, కుమారులు ఏడుకొండలు, శ్రీనివాసరావు గారలు జాయింటుగా స్వాధీనపరచుకొని తదుపరి ది॥28-11-2005వ తేదీన చిట్టెమ్మ, ఏడుకొండలు గారలు కలిసి వారికి గల జాయింటు హక్కును మరియొక కుమారుడైన శ్రీనివాసరావు గారికి దఖలు పరచి అందుకు నిదర్శనముగా దఖలు దస్తావేజు నెం.9652/2005రుగా రిజిస్టరు చేయించినారనియూ, తదుపరి శ్రీనివాసరావు గారు ది॥01-01-2021వ తేదీన కొంత ఆస్థిని అనగా ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని కొత్త రజనీకుమారి గారికి విక్రయ దస్తావేజు నెం.2/2021రుగా విక్రయించినారనియూ, తదుపరి వీరు ది॥26-12-2024వ తేదీన తొగడి హనుమంతరావు గారికి విక్రయించి వారి పేరున విక్రయదస్తావేజు నెం.11157/2024రుగా రిజిస్టరు చేయించినారని తెలియచేయుచూ నాక్లయింటుకి విక్రయించదలచి, విక్రయ అగ్రిమెంటు ఇచ్చియున్నారని తెలియజేయుచున్నారు. అయితే పైన తెలిపిన దఖలు దస్తావేజు నెం.9652/2005రు నందు కొన్ని తప్పులు దొర్లినందున ఆ తప్పులు సవరించుచూ సవరణ దస్తావేజు నెం.2501/2020రుగా రిజిస్టరు చేయించినారని తెలిజేయుచున్నారు. కనుక ఈ దిగువ షెడ్యూలు ఆస్థిపై ఎవరికైనను ఏవిధములైన చెల్లదగు అభ్యంతరములు కోర్టు జప్తులు, ఇంజక్షన్లు, భాగలబ్ధ తగాదాలు వగైరాలు ఏదైనా వున్నచో ఈ ప్రకటన తేదీ నుండి 14 రోజులలోపు ఈ దిగువ తెలిపిన అడ్రస్ నకు రిజిస్టరు పోస్టు తిరుగుటపా ద్వారా పంపవలసినది, లేనిచో అభ్యంతరములు లేవని ఎంచి నా క్లయింటు పైన తెలిపిన వారికి పూర్తి క్రయధనమును చెల్లించి వారిచే సంబంధిత రిజిస్ట్రారు వారి ఆఫీసులో క్రమమైన విక్రయదస్తావేజును నాక్లయింటు రిజిస్టరు చేయించుకొనగలరు. తదుపరి వచ్చు క్లయిములు, అభ్యంతరములు నా క్లయింటును ఏవిధముగాను బైండు చేయజాలవు. ఆస్థిషెడ్యూలు: ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ రూరల్ మండలం, సున్న గ్రామము, ఆర్.ఎస్ నెం.641-2ఎ-2రు దాఖలా స్థిరాస్తికి హద్దులు:తూర్పు: లోకల్ బైపాస్ రోడ్డు. దక్షిణము: తులిమిల్లి ఏడుకొండలు గారి ఆస్థి. పడమర: యర్రారెడ్డి నాగేశ్వరరెడ్డి గారి ఆస్థి. ఉత్తరము: తులిమిల్లి శ్రీనివాసరావు గారి ఆస్థి. పై నాలుగు హద్దుల మధ్య చ.గ 242.21ర్లు లేక చ.మీ 202.51ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము అందలి యావత్తు ఈజ్‌మెంటు హక్కులతో సహా.

పి. రామమోహనరావు, దామ లక్ష్మణ కుమార్, అడ్వకేట్స్

డోరు నెం.23-2-1, సత్యనారాయణపురం, విజయవాడ-11, సెల్: 9392114922

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

వెంకటేశ్వరునికి సహస్ర కలశాభిషేకం

డోకిపర్రు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని డోకిపర్రు శ్రీభూసమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం స్వామి వారికి సహస్రకలశ పూజ, అభిషేకాలు నిర్వహించారు. మహాశాంతి హోమం, పూర్ణాహుతి, రథోత్సవం నిర్వహించారు.

మర్యాద పూర్వకంగా నడుచుకోవాలి



సిబ్బందికి సూచనలు చేస్తున్న డీఎస్పీ ధీరజ్‌వినీల్

నందివాడ(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: సమస్యలతో స్టేషన్‌కు వచ్చే పిటిషనర్లతో మర్యాదపూర్వకంగా నడచుకోవాలని డీఎస్పీ ధీరజ్ వినీల్ పేర్కొన్నారు. బుధవారం ఆయన నందివాడ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. క్రైం, రికవరీ ఇతర రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, శాంతిభద్రతల విషయంలో రాజీ పడకూడదని సూచించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఎస్.ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు : 80085 74684 అవనిగడ్డ: 80085 74679

? గుడివాడ పట్టణం మందపాడు శివారు కాలనీలో తీగజాతి మొక్కలు అల్లుకుని రాత్రి వేళల్లో విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతుంది. - **గూడవల్లి కూమారి, స్థానికురాలు** ✔ సమస్యను పరిష్కరిస్తాం. - **విద్యుత్తు ఏఈ ఉషారాణి**

? గుడివాడ పట్టణం చౌదరిపేట కేటీఆర్ కళాశాల రహదారి వద్ద కాలువలో పేరుకుపోయిన పూడిక తొలగించకపోవడంతో మురుగు నిలిచి దుర్వాసన వస్తుంది. - **శ్రీకాంత్, స్థానికుడు** ✔ సిబ్బందిని పంపించి పూడికను తొలగిస్తాం. - **సహాయ కమిషనర్ పి.శ్రీనివాసరావు**

? గుడివాడ పట్టణం చౌదరిపేటలో ఇళ్ల మధ్య ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రిక స్థానికులకు ప్రమాదంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి. - **పి.రాఘవులు, ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి** ✔ ఇళ్ల మధ్య ఉన్న విద్యుత్తు నియంత్రిక సమస్యను వెంటనే పరిష్కరిస్తాం. - **విద్యుత్తు ఏఈ ఉషారాణి**

– గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే

◆ **పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే:** మండలంలోని జుజ్జువరం 2వ వార్డు నుంచి 5వ వార్డు వరకు దాదాపు 200 మీటర్ల మేర రోడ్డు లేక ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. విషయాన్ని మేమున్నాం మీకు తోడుగా ద్వారా పంచాయతీ కార్యదర్శి సుధాకర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన పంచాయతీలో నిధుల లభ్యతను బట్టి రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు.

ధాన్యం ఆరబోతకు అన్నదాతల కష్టాలు

యంత్రాలతో కోసిన వరి ధాన్యంలో తేమశాతం పోవడానికి రైతులు పలు ప్రధాన రోడ్ల వెంబడి పరదాలపై ఆరబెట్టుకుంటున్నారు. ఘంటసాల-రామానగరం ప్రధాన ఆర్అండ్‌బీ రోడ్డు పక్కన 2 కిలోమీటర్ల పొడవునా పలువురు రైతులు ఇలా అష్టకష్టాలు పడుతున్నారు. రైతుభరోసా కేంద్రాలలో నమోదైన తేమశాతాన్నే మిల్లర్లు పరిగణనలోకి తీసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు పేర్కొంటున్నారు. ఎండకుదురు, మల్లాయిచిట్టూరు, దేవరకోట, తదితర గ్రామాల వెంబడి రోడ్డు పక్కన ధాన్యం ఆరబోసుకుంటూ తేమశాతం తగ్గేలా కృషి చేస్తున్నారు. - **ఘంటసాల, న్యూస్‌టుడే**

చెట్లను నరికేసి.. కలప అమ్మేసి..

ఎవరూ పట్టించుకోరులే అనే ధీమాతో ఆర్‌సీ శాఖకు చెందిన రెండు మామిడి చెట్లను నరికేసి కలప అమ్ముకున్న వైనం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే... కోసూరుపాలేనికి చెందిన ఓ రైతు తన పొలంలోని మామిడిచెట్లను తొలగించే క్రమంలో కరకట్ట పక్కనున్న రెండుచెట్లను కూడా కలిపి నరికేశారు. నరికేసిన రెండు చెట్లు దాదాపు 20 టన్నులకు పైగా తూగిందని తెలుస్తోంది. ఈ అంశంపై ఆర్‌సీ ఇన్‌ఛార్జి ఏఈ హరీష్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఈ సంఘటన మంగళవారం జరిగినట్లు తెలిసింది. సహ ఉద్యోగిని పంపా. కొమ్మలు మాత్రమే కొట్టారని, క్షేత్రస్థాయిలో పరిశీలించి చెబుతున్నానని బదులిచ్చాడు. కానీ, రెండు చెట్లు పూర్తిగా కొట్టేసినట్లు తెలిసింది. పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

- **కోసూరుపాలెం (మోపిదేవి), న్యూస్‌టుడే**

హిందూ సమ్మేళనానికి నూతన కమిటీ ఎంపిక

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఈనెల 28న సనాతన ధర్మ పరిరక్షణ కొరకు జరగనున్న హిందూ సమ్మేళనానికి నూతన కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షులుగా ఎస్వీఎల్ క్రాంతి కళాశాలల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా డాక్టర్ తుంగల శ్రీనివాసరావు, బొల్లా శ్రీరావమ్మ, అన్నపరెడ్డి వీరకుమారి, కోడూరు సత్యనారాయణ, సూరగం జగన్‌మోహన్‌రావు, తుర్లపాటి రామమోహన్‌రావు, కార్యదర్శిగా గోపాల్, సహాయ కార్యదర్శిగా పాకలపాటి రామచంద్రరావు, భూక్యా మంగా, దోవా ఆదిశేషు, కోశాధికారిగా వేముల నరసింహారావు, తుంగల వెంకటగిరి, కార్యవర్గ సభ్యులను ఎంపిక చేశారు. ఈ కమిటీ పర్యవేక్షణలో ఈనెల 28న హిందూ సమ్మేళనం జరుగుతుందన్నారు.

లింగారెడ్డిపాలెం విద్యార్థినుల ప్రతిభ

అతిథులతో కడవకొల్లు అర్చన, కడవకొల్లు హేమాంజలి, లక్ష్మీ, లాలిత్య

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: ఉయ్యూరులో నిర్వహించిన పోటీలలో పాల్గొన్న లింగారెడ్డిపాలెం విద్యార్థులు ప్రతిభ కనబరచి నగదు బహుమతులు గెలుచుకున్నారు. ఈ పోటీలలో 'ఇంపాక్ట్ ఆఫ్ సోషల్ మీడియా ఆన్ స్టూడెంట్స్' అనే అంశంపై వ్యాసరచన పోటీలో విద్యార్థినులు కడవకొల్లు అర్చన ప్రథమ, కడవకొల్లు హేమాంజలి ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారు. 8, 9 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలో కడవకొల్లు హేమాంజలి, లక్ష్మి, లాలిత్య ద్వితీయ బహుమతి గెలుచుకున్నారని ప్రధానోపాధ్యాయిని నాగరత్న కుమారి తెలిపారు. వీరు జానపద, దేశభక్తి గీతాల పోటీలో గ్రూప్‌గా పాల్గొని తృతీయ బహుమతి అందుకున్నారన్నారు.

సమస్యల పరిష్కారానికి యంత్రాంగం చొరవ చూపాలి

ప్రజా దర్బార్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

నాగాయలంక, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ప్రజా దర్బార్ విజయవంతంగా జరుగుతోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. బుధవారం నాగాయలంక ఎంపీడీవో కార్యాలయంలో పలు గ్రామాల ప్రజలు మొత్తం 22 అర్జీలను ఆయనకు సమర్పించారు. వాటిని ఎమ్మెల్యే, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో చర్చించి పరిష్కారాలు సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ అధికారుల సేవలు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం సమస్యలు తమ దృష్టిలోకి వచ్చినపుడే సాధ్యమైనంత మేరకు సత్వర పరిష్కారాలు చూపాలని సూచించారు. ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దారు సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఆర్అండ్‌బీ శాఖ డీఈఈ ఎం.రమేష్, ఇరిగేషన్ శాఖ డీఈఈ బీబీఎస్ గణపతి, ఏఈఈలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పేదల వైద్యానికి ప్రాధాన్యం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చెప్పారు. బుధవారం ఆయన కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 44 మందికి మంజూరైన రూ.40,00,639 సహాయం చెక్కులను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

హక్కులు అందరికీ సమానం

మాట్లాడుతున్న జడ్జి జి.సుబ్రహ్మణ్యం

గుడివాడ, న్యూస్‌టుడే: భారత దేశంలో నివశించే పౌరులందరికీ ప్రాథమిక హక్కులతో పాటు, మానవ హక్కులు కూడా సమానమని, వీటిని అనుభవించడానికి జాతి, కుల, మత, వర్గ, లింగ బేధాలు ఉండవని 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. స్థానిక మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఎన్‌పీఎస్ పురపాలక ఉన్నత పాఠశాలలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈసదస్సులో ఆయన మాట్లాడుతూ సమాజంలోని అందరూ స్వచ్ఛమైన గాలిని పీల్చే హక్కు, చిత్రహింసల నుంచి పరిరక్షించుకునే హక్కు, ప్రతీ ఒక్కరూ బడి ఈడులో బడిలో ఉండి విద్యను పొందే హక్కు కలిగి ఉన్నారన్నారు. వీటికి భంగం కలిగితే కోర్టులను ఆశ్రయించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్.ఐ లోవరాజు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకంతో ఎన్నో నష్టాలు

ఘంటసాలలో ప్రదర్శన చేస్తున్న బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు

ఘంటసాల, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ వాడకంతో ఎన్నో నష్టాలు సంభవిస్తాయని బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. బుధవారం ఘంటసాల పంచాయతీ కార్యాలయం వద్ద పరిశుభ్రత చేశారు. పంచాయతీ ఆవరణలో ఈవో టి.జయలక్ష్మి మొక్కలు నాటారు. స్థానిక పీహెచ్‌సీ వద్ద, యు.ఐ.ఆర్ గొరిపాటి స్కూల్ వద్ద పరిసరాలను బాగుచేశారు. డాక్టర్ సి.సుధారాణి, డాక్టర్ ఎం.ఉషారాణి, డాక్టర్ ఏజే స్వర్ణలత, స్వచ్ఛ ఘంటసాల కార్యకర్తలు గొరిపాటి సురేష్, వడ్డమాని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

టెట్ మినహాయింపు కోరుతూ నిరసన

యూటీఎఫ్ నేతల నిరసన ప్రదర్శన

గుడివాడ, న్యూస్‌టుడే: విద్యా హక్కు చట్టం అమలులోకి రాక ముందు నియమితులైన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కే.ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద బుధవారం నిరసన ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ కృష్ణా జిల్లా అధ్యక్షుడు షౌకత్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి బి.కనకారావు, నేతలు నీలం ప్రభాకర రావు, దుర్గా ప్రసాద్, చలసాని శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు లక్ష్మీపురంలో శంకుస్థాపనలు

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో గురువారం అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు తెలిపారు. గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులు, రైతు సేవా కేంద్రం ప్రారంభం వంటి చేయనున్నట్లు తెలిపారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ దారుణం

వ్యానుకు జెండా ఊపుతున్న కొడాలి నాని

గుడివాడ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం ఆనాడు 17 వైద్య కళాశాలల్ని మంజూరు చేస్తే నేటి కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించడం దారుణమని మాజీ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) పేర్కొన్నారు. మండలంలోని లింగవరంలోని కే కన్వెన్షన్‌లో పార్టీ సేకరించిన కోటి సంతకాల పత్రాలను జిల్లా కార్యాలయానికి తరలించే వాహనానికి ఆయన జెండా ఊపారు. తనకు ఆరోగ్యం బాగోక పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్నానని, మరో ఆరు నెలల్లో కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై ప్రజలతో కలిసి ఉద్యమం చేస్తామన్నారు. పార్టీ నేతలు దుక్కిపాటి శశి భూషణ్, గొర్ల శ్రీను, ఎం.వి.నారాయణ రెడ్డి, మెండా కిరణ్, మట్టా జాన్ విక్టర్, మహ్మద్ ఖాసీం, మెరుగుమాల కాళీ తదితరులు పాల్గొన్నారు.

లింగ వివక్షత తగదు

పామర్రు: జిల్లా వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ హరిహరనాథ్ బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో లింగవివక్షతపై మాట్లాడారు. స్త్రీలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పురుషులతో సమానంగా ఉద్యోగాలు చేస్తున్నారని వారిపై వివక్షత చూపకూడదని చెప్పారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. డీపీఎంలు వివేక, సత్యభామ, సుధాకర్, మధు పాల్గొన్నారు.

నాంచారయ్యనాయుడుకు సన్మానం

నాంచారయ్య నాయుడును సన్మానిస్తున్న దృశ్యం

చల్లపల్లి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్‌కు హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమితులైన ప్రముఖ న్యాయవాది, జనసేన లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాసు నాంచారయ్య నాయుడును చల్లపల్లి జనసేన నేత అనుముకొండ పూర్ణచంద్రశేఖరరావు ఆధ్వర్యంలో పూలదండలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, నాటక అకాడమీ డైరెక్టర్ పైడిపాముల స్వప్న, ఎం.సరస్వతి, రాజేశ్వరరావు, కైతేపల్లి దాస్ పాల్గొన్నారు.

జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ

ఉపాధ్యాయులతో హర్షిత్ చౌదరి

గుడివాడ, న్యూస్‌టుడే: గుంటూరులో నిర్వహించిన జాతీయ ఓపెన్ కరాటే పోటీలలో గుడివాడ గౌతమ్ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి ఎం.హర్షిత్ చౌదరి 14 సంవత్సరాలలోపు బాలుర కుమితే విభాగంలో ద్వితీయ స్థానం సొంతం చేసుకున్నాడు. విజేతను, కోచ్ ఎన్.వెంకటేశ్వరరావును ప్రిన్సిపల్ కె.జ్యోతి, సత్యరామ్, లక్ష్మీప్రసాద్, ప్రశాంతిలు అభినందించారు.

హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు

వడ్లమన్నాడు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: ప్రజలకిచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గుడ్లవల్లేరు, వడ్లమన్నాడు, డోకిపర్రు, మామిడికోళ్ల గ్రామాలలో రూ.1.41 కోట్లతో ఏర్పాటు చేయనున్న మైక్రో వాటర్‌ఫిల్టర్ల బిగింపునకు సంబంధించిన శంకుస్థాపనల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వడ్లమన్నాడులో రైతులకు సబ్సిడీ మినుము విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, తెదేపా నేతలు చేకూరి జగన్మోహన్‌రావు, వల్లభనేని రంగబాబు, పోలవరపు వెంకట్రావ్, చాపరాల రాజా పాల్గొన్నారు.

రహదారికి మోక్షం

కార్యక్రమంలో లింగమనేని, పార్టీనాయకులు

కోసూరు(కూచిపూడి), న్యూస్‌టుడే: ఏడేళ్లుగా అధ్వాన స్థితిలో ఉన్న కోసూరు కొండవరం రహదారికి రూ.2.5 కోట్లు మంజూరయ్యాయి. బుధవారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టరు లింగమనేని రామలింగేశ్వరరావు, స్థానిక తెదేపా అధ్యక్షుడు దేవినేని రమేష్ అభివృద్ధి పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నాయకులు దళపతి రావు, సురేష్, తుమ్మల రాజబాబు పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రకటించిన ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి

ఉప తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రకటించిన ధర ప్రకారం రైతుల నుంచి ధాన్యం సక్రమంగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కమిటీ నేతలు తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. నాయకులు ఆవుల బసవయ్య, రేపల్లె యోగప్రకాష్, సింహాద్రి వెంకటేశ్వరరావు, బత్తిన రాజగోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువకు సాగునీరు విడుదల

వెంకటపురం (మోపిదేవి), న్యూస్‌టుడే: 11/1 బ్రాంచి కాల్వకు సాగునీరు విడుదల చేశారు. 9వ తేదీన ఈనాడు దినపత్రికలో 'సాగునీరు లేక రైతుల ఇక్కట్లు' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి జలవనరుల శాఖ అధికారులు సాగునీరు విడుదల చేశారు. దీంతో 600 ఎకరాల రైతులు పొలం పనుల్లో నిమగ్నమయ్యారు.

వరకట్న వేధింపులపై ఫిర్యాదు

గుడివాడ: భర్త అధిక కట్నం కోసం నిత్యం శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడంటూ ఓ యువతి గుడివాడ టూటౌన్ పోలీసులను బుధవారం ఆశ్రయించింది. బేతవోలుకు చెందిన యువతి బాపట్లకు చెందిన సందీప్‌ను 2021లో వివాహం చేసుకుంది. వీరికి ఒక ఆడ పిల్ల జన్మించింది. ఇటీవల తన భర్త తరచూ అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని ఆమె తన పుట్టింటికి వచ్చి కుటుంబ సభ్యులతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఏఎస్ఐ నరసింహారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రూ.60 వేల టెలికం తీగెలు దోచేశారు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పట్టణంలో రోడ్లు, డ్రెయిన్ల అభివృద్ధిలో భాగంగా రోడ్ల పక్కన చేసిన తవ్వకాలలో బయట పడిన టెలికం తీగెలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుని పోయారని గుడివాడ టూటౌన్ పోలీసులకు బీఎస్ఎన్ఎల్ ఇంజినీరు ఊటుకూరి బాలసుబ్రహ్మణ్యం బుధవారం ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద చేసిన తవ్వకాలలో బయటపడిన బీఎస్ఎన్ఎల్ కేబుల్స్ రూ. 60 వేల విలువగలవి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుని పోయారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని మెరుగైన చికిత్సకు తరలిస్తుండగా మృతి చెందిన ఘటన గుడ్లవల్లేరులో చోటుచేసుకుంది. స్థానికుడైన షేక్ రాజా(47) పాలప్యాకెట్లు వేసుకుని జీవిస్తుంటాడు. మంగళవారం రాత్రి స్థానిక కేడీసీసీ బ్యాంక్ ఎదురుగా ఉన్న టీస్టాల్ వద్ద టీ తాగి ప్రధాన రహదారిపైకి వచ్చాడు. మచిలీపట్నం నుంచి గుడివాడ వెళ్తున్న బైకర్ అత్యంత వేగంగా వచ్చి రాజాను గుద్దడంతో ఎగిరి రోడ్డుకు అటు నుంచి ఇటు వైపు పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. విజయవాడకు 108లో తరలిస్తుండగా రాత్రి మార్గమధ్యంలో మృతి చెందాడు.

కృష్ణానదిలో పడి యువకుడు..



సీతారాం (పాత చిత్రం)

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : ప్రమాదవశాత్తు కృష్ణానదిలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన తోట్లవల్లూరు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం... గోగంటి ప్రభు సీతారాం(25) వారం రోజుల కిందట ఇంటిలో నుంచి వెళ్లిపోయినట్లు తండ్రి శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. జాలర్లు కృష్ణానదిలో చేపల వేటకు వెళ్లినప్పుడు సీతారాం మృతదేహం కనపడింది. చేతికి వచ్చిన కుమారుడు ప్రమాదవశాత్తు మృతిచెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు. శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్సై అవినాష్ తెలిపారు.

అవనిగడ్డలో విస్తృతంగా తనిఖీలు

అవనిగడ్డ జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తింటున్న జక్కంపూడి కృష్ణకిరణ్

అవనిగడ్డ, న్యూస్‌టుడే: రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు జక్కంపూడి కృష్ణకిరణ్ బుధవారం అవనిగడ్డ మండలంలో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో ఆహార తనిఖీలు నిర్వహించారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని బాగుందని చెప్పారు. ఈ సందర్భంగా వంట ఏజన్సీ దంపతులు చింతలపూడి భాగ్యలక్ష్మి, సాయిలను ప్రశంసించి సత్కరించారు. నాగాయలంక ఎంఎల్ఎస్ పాయింట్‌కు వెళ్లి తనిఖీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళతానన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పాలు, గుడ్లు స్టాకు 4 రోజులుగా లేవంటున్నారని, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వివరణ కోరతామన్నారు. మోపిదేవి మండలంలో ఇద్దరు అంగన్‌వాడీ కార్యకర్తలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. ఆయన వెంట పీడీఎస్ డీటీలు శ్రీనివాసరావు (మొవ్వ), కాశింబాబు (అవనిగడ్డ) ఎంఈవోలు శివశంకర్‌రావు, పిచ్చయ్య, ఐసీడీఎస్ ఇన్‌ఛార్జి సీడీపీవో సహనాజ్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

మోపిదేవి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు పాలు, గుడ్లు, బాలామృతం సరిగా రావటం లేదని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కృష్ణకిరణ్ తెలిపారు. మోపిదేవి మండలంలో పలుచోట్ల రికార్డులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇద్దరు అంగన్‌వాడీ కార్యకర్తలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు.

21వ వర్ధంతి

కీ॥శే॥ అన్నే మధుసూదనరావు గారు, తోట్లవల్లూరు

మరణం : 11-12-2004

మా అందరి అభివృద్ధికై అహర్నిశలు శ్రమించి మా జీవితాలకు పూలబాటవేసిన అమృతమూర్తి

శ్రీ అన్నే మధుసూదనరావు గారు

మా నుండి దూరమై నేటికి 21 సంవత్సరాలు గడిచినా మీ జ్ఞాపకాలు మా హృదయాలలో సదా చిరస్మరణీయం. మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కుటుంబ సభ్యులు

విద్య, వ్యక్తిత్వమే ముఖ్యం

మాట్లాడుతున్న పామర్తి వెంకటనారాయణ

నిడుమోలు (కూచిపూడి), న్యూస్‌టుడే: విద్య, వ్యక్తిత్వ వికాసాలే యువత విజయానికి మూలమని విశ్రాంత ఉపాధ్యాయుడు పామర్తి వెంకటనారాయణ అన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కూచిపూడి శాఖ ఆధ్వర్యంలో నిడుమోలు, కోసూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లోని పదోతరగతి విద్యార్థులకు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడంపై అవగాహన కల్పించారు. నరసింహ ఫణీంద్ర, పిట్టు శ్రీనివాసరావు, తాళ్లూరి మోహనకృష్ణ, మాతంగి కిషోర్, ప్రధానోపాధ్యాయులు కాసాని అరుణ, టి.వెంకటరమణి, వి.సమాధానరావు పాల్గొన్నారు.

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

పామర్రు: అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రూపొందించిన పదో తరగతి మోడల్ పరీక్షా పేపర్లను సద్వినియోగం చేసుకోవాలని యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శొంఠి అంకరవి అన్నారు. బుధవారం స్థానిక కంచర్ల రామారావు జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉచితంగా వాటిని అందించారు.

పౌష్టికాహారం అందించడమే ట్రస్ట్ లక్ష్యం

పౌష్టికాహారం అందిస్తున్న ట్రస్టు నిర్వాహకులు

భట్లపెనుమర్రు (కూచిపూడి), న్యూస్‌టుడే: గర్భిణులకు పౌష్టికాహారం, బాలల అభ్యున్నతికి సహకారం అందచేయటమే లక్ష్యంగా భట్లపెనుమర్రులో నూతనంగా స్థాపించిన పింగళి వెంకయ్య రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు ఛైర్మన్ చలసాని బలరామయ్య కృషి చేస్తున్నారని ట్రస్టు సీఈఓ డాక్టర్ తలశిల మల్లికార్జున వరప్రసాదరావు తెలిపారు. గ్రామంలో బుధవారం గర్భిణులు, బాలింతలకు, బాలలకు పౌష్టికాహారం అందచేసినట్లు తలశిల చెప్పారు. సర్పంచి మట్టా ఇందిర, మొవ్వ ఎంపీపీ కొండేటి ఇందిర చందు దంపతులు, పంచాయతీ కార్యదర్శి వి.ప్రభుకుమార్, ట్రస్టు సిబ్బంది లక్ష్మణరావు, పి.గీతాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

గుడివాడ మెయిన్ బ్రాంచ్ (00841), కృష్ణా జిల్లా

సంక్షిప్త డిమాండు నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు)

(I) ఋణగ్రహీతల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీమతి పేరాలి రాణీ సంధ్య, భార్య: టీ.వి.ఎస్. శేషగిరి, డి.నెం.4-33, ముబారక్ సెంటర్, గుడివాడ, కృష్ణా జిల్లా-521301 2) శ్రీ పేరాలి తిరుమల వెంకట శివ శేషగిరి, తండ్రి: సూర్యనారాయణ, డి.నెం.4-33, ముబారక్ సెంటర్, గుడివాడ, కృష్ణా జిల్లా-521301

(II) చెల్లించవలసిన బాకీ మొత్తము: తేది.02.12.2025 నాటికి హౌసింగ్ లోన్ ఖాతా నెం.38869013329 కు చెంది రూ.26,91,680/- + సురక్ష లోన్ ఖాతా నెం.38950110635 కు చెంది రూ.78,679/, మొత్తం రూ.27,70,359/- (అక్షరాలా ఇరవై ఏడు లక్షల డెబ్బై వేల మూడు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు తేదీ.03.12.2025 నుండి పైన పేర్కొన్న మొత్తంపై ఒప్పంద రేటు ప్రకారం భవిష్యత్ వడ్డీ మరియు ఇతర ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైనవి.

(III) NPA తేది: 30.11.2025 డిమాండ్ నోటీసు తేది : 02.12.2025

(IV) స్థిరాస్తి వివరములు: తేది 25.10.2019 నాటి సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.6327/2019 ప్రకారం: ఎ-షెడ్యూల్ ఆస్తి: కృష్ణా జిల్లా, గుడివాడ మండలం, వలివర్తిపాడు గ్రామం, ఆర్.ఎస్.నెం.296/1,2,3,4 మరియు 298/ఎ, సమీప డి.నెం.5-125 లోని 10,027 చ.గజాలలో అవిభాజ్యపు వాటా 49 చ॥గ॥లు. హద్దులు: తూర్పు: సెగు సుబ్బమ్మ మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: అక్కి చెన్న కేశవరావు మరియు ఇతరుల ఆస్తి, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: నల్లమోతు వెంకటేశ్వరరావు మరియు ఇతరుల ఆస్తి.

'బి-షెడ్యూల్ ఆస్తి: 1040 చ॥అ॥ల విస్తీర్ణంలో "స్కంధ అపార్ట్‌మెంట్"గా పిలువబడే ఒక అపార్ట్‌మెంట్ భవనం నిర్మించబడింది మరియు గ్రౌండ్ ఫ్లోర్ (మొదటి అంతస్తు), సి-బ్లాక్‌లో ఫ్లాట్ నెం.103, రెండు పడక గదులతో సహా 100 చ॥అ॥ల పార్కింగ్ స్థలంతో కూడిన కామన్ ఏరియా. హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై మరియు ఫ్లాట్ నెం.104, పడమర: ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై మరియు ఫ్లాట్ నెం.102.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు భారతీయ స్టేట్ బ్యాంక్, గుడివాడ బ్రాంచ్ (00841), కృష్ణా జిల్లా వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణగ్రహీతలు ఋణము యొక్క నియమ, నిబంధనలను అనుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు బట్వాడా కాకుండా తిరిగి వచ్చినందున పత్రికా ముఖంగా మీకు నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత పైన పేర్కొన్న మొత్తములను ఇప్పటి నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేనియెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూరిటీపై SARFAESI చట్టం, 2002లోని నిబంధనలు అమలు చేసేందుకు, చర్యలు చేపట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అగు దిగువ సంతకందారునకు అధికారం కలదు.

ఉద్దేశించబడిన చట్టంలో మరియు లేదా అమలులో ఉన్న ఏ ఇతర చట్టం క్రింద మాకు లభించే ఏ ఇతర హక్కులకు భంగం కలుగకుండా ఇవి జారీచేయడమైనది.

తేది : 02.12.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుడివాడ భారతీయ స్టేట్ బ్యాంక్

(c) eenadu

విద్యుత్కాంతులతో ఇంద్రకీలాద్రి ధగధగ

దీక్షబూని.. తరలగా!

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

దుర్గమ్మ సన్నిధిలో నేటి నుంచి ఈనెల 15 వరకు నిర్వహించనున్న భవానీ దీక్షల విరమణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం ఉదయం 6 గంటలకు ప్రధాన ఆలయం నుంచి కలశ జ్యోతులను తెస్తారు. నిర్ణయించిన మహామండపానికి కనకదుర్గనగర్‌లో హోమగుండంలో అగ్ని ప్రతిష్ఠాపనతో విరమణ మహోత్సవం మొదలవుతుంది. గిరిప్రదక్షిణ పూర్తి చేసి క్యూలైన్లో ఉన్న భవానీ దీక్షాధారులను దర్శనానికి అనుమతిస్తారు. **ఇరుముడి సమర్పణ:** నూతన అన్నదాన భవనం మొదటి అంతస్తులో 110 స్టాండ్ల వద్ద ఇరుముడి పాయింట్లు ఏర్పాటు చేశారు. కనకదుర్గనగర్‌లో రెండు, గోశాల పక్కన ఒక హోమగుండం వద్ద దీక్ష విరమణ చేసిన వారు నేతి కొబ్బరికాయలు సమర్పించేలా ఏర్పాట్లు చేశారు. 300 మంది గురుభవానీలు షిఫ్టుల వారీగా సహకరిస్తారు. **సుజలం:** గిరిప్రదక్షిణ, క్యూలైన్లు, హోల్డింగ్ ఏరియాల్లో భక్తుల దాహార్తి తీర్చేలా 15 లక్షల వాటర్ బాటిళ్లు సిద్ధం చేశారు. **స్వచ్ఛ స్వేచ్ఛం:** గిరిప్రదక్షిణ మార్గం, ఘాట్లు, క్యూలైన్లు, ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు 2,177 మందికి.. మూడు షిఫ్టుల్లో విధులు కేటాయించారు. **పుణ్యస్నానాలు:** సీతమ్మవారి పాదాలు, భవానీ ఘాట్ వద్ద జల్లు స్నానాలకు సిద్ధం చేశారు.. 800 షవర్లు పెట్టారు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు 14 గదులను సమకూర్చారు. **తలనీలాలు:** తాత్కాలిక కేశఖండనశాల, ఘాట్ల వద్ద తలనీలాల సమర్పణకు 850 మంది క్షురకులను నియమించారు.

34.50 లక్షల లడ్డూలు

దేవస్థానం అధికారులు లడ్డూలు ఘనంగా సిద్ధం చేశారు. కనకదుర్గానగర్‌లో 14 ప్రసాదాల విక్రయ కౌంటర్లు, రైల్వేస్టేషన్, బస్టాండ్, ఘాట్ రోడ్డు, దిగువన మరో నాలుగుచోట్ల కౌంటర్లు సమకూర్చారు.

భవానీల ఆకలి తీర్చేలా..

ఇరుముడి సమర్పించిన భవానీ దీక్షాధారులకు ఎలివేటెడ్ క్యూలైన్ కాంప్లెక్స్‌లో ఉదయం అల్పాహారం, పాలు, మధ్యాహ్నం అన్నప్రసాదం, సాయంత్రం అల్పాహారం, పాలు ఇస్తారు.

హోమగుండం సిద్ధం

మొర్సుమిల్లి దారి.. మేలుకోకుంటే అంతేమరి!

రక్షణ గోడలు విరిగిపోయాయి.. పిల్లర్లు ధ్వంసమయ్యాయి. ఏ క్షణమైనా కూలేలా ఉన్న ఈ వంతెనపై ప్రయాణం దినదిన గండంలా మారింది. మైలవరం మండలం మొర్సుమిల్లి సమీపంలో రాజు

పాలెం నుంచి మధిర వెళ్లే దారిలో నందికొండ కాలువపై ఉన్న ఈ వంతెన చాలాకాలం నాటిది. దీనిని కూలగొట్టి కొత్త వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.
- ఈనాడు, అమరావతి

వీడని చిక్కులు.. దక్కని రూకలు

సాంకేతిక ఇక్కట్లతో 3,050 మంది రైతుల దరిచేరని సుఖీభవ

ఈనాడు, అమరావతి

అన్ని అర్హతలు ఉన్నా జిల్లాలో చాలా మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం సొమ్ము జమ కాలేదు. హౌస్ హోల్డ్ మ్యాపింగ్, ఈకేవైసీ, బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం కాకపోవడం వంటి సాంకేతిక కారణాలతో పథకానికి దూరమయ్యారు. మొదటి విడత జమ సమయంలో మాదిరిగా ప్రత్యేక గ్రీవెన్స్ పెట్టి సమస్యలు పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

★ దరఖాస్తులు: 2,42,826
★ అర్హత: 1,21,679 మంది
★ జమైన రైతులు: 1,18,629

అన్నీ ఉన్నా అందని సాయం...

☆ పెనుగంచిప్రోలు రైతు గడిపుడి గోపీనాథ్ 3, ఆయన తండ్రి 2.4 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఇద్దరికి వేరుగా రేషన్ కార్డులతోపాటు అన్ని అర్హతలున్నాయి. అయినా, పీఎం కిసాన్, సుఖీభవ.. రూ.14వేలు జమ కాలేదు. ఇదే తరహాలో పంచాయతీ పరిధిలో పదుల సంఖ్యలో రైతులున్నారు. ☆ ఎ.కొండూరు మండలం రామచంద్రాపురం రైతు కొప్పుల వెంకటేశ్వరరావు, మరీదు అనసూయ, మరీదు చిన్నారావు, బొలగాని గోపి, బొలగాని వెంకటేశ్వరరావు తదితర రైతులకు అన్ని అర్హతలున్నా నగదు జమకాలేదు. పెట్టుబడి ఖర్చు భారంగా మారుతోందని రైతులు వాపోతున్నారు.

సాంకేతిక కారణాలు... ☆ భూమి రికార్డులకు ఆధార్ అనుసంధానం లేకపోవడం, ఒక రైతుకు బదులు మరో రైతు ఆధార్ అనుసంధానం కావడం, ఈ-పంట నమోదు, ఈకేవైసీ చేయించుకోక పోవడంతో ఎక్కువ మంది పథకానికి దూరమయ్యారు. ☆ వేర్వేరు కుటుంబాల వివరాలన్నీ ఒకే హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌లో నమోదు కావడంతో వారిలో ఒక్కరికే నగదు జమయ్యాయి. ☆ కొందరు రైతుల బ్యాంకు ఖాతాలు ఆధార్‌తో అనుసంధానం కాలేదు. కొన్ని బ్యాంకు ఖాతాలు సైతం క్రియాశీలకంగా (యాక్టివ్) లేవు. ☆ భూ యజమానులు మరణించడం.. యాజమాన్య హక్కులు కుటుంబ సభ్యులకు బదిలీ కాకపోవడం.

ఆర్ఎస్‌కేల్లో అవకాశం..

మొదటి విడత జమ చేసినప్పుడు ప్రభుత్వం ప్రత్యేక గ్రీవెన్స్ ఆహ్వానించి సమస్యలు పరిష్కరించింది. ప్రస్తుతం ఆ అంశంపై ఇప్పటి వరకు స్పష్టత రాలేదు. ☆ దీనిపై జిల్లా వ్యవసాయాధికారి విజయకుమారి మాట్లాడుతూ ‘రైతులు అర్హత నిర్ధారించే పత్రాలతో రైతు సేవా కేంద్రాలకు వెళ్లి వ్యవసాయ సహాయకులకు సమర్పించాలి. పరిశీలించి అర్హత ఉంటే అర్హుల జాబితాలో చేరుస్తారని’ తెలిపారు.

స్వాగత వీచిక.. సగర్వ వేదిక

కలంకారీ కార్పెట్లకు అంతర్జాతీయ గుర్తింపు

కలంకారీ హస్తకళల్లో కార్పెట్లకు ప్రత్యేక స్థానం ఉంది. ఇంటీరియర్ డెకరేటర్‌గా వినియోగించే వీటికి అంతర్జాతీయంగా ఆదరణ లభిస్తోంది. పెడనలో రూపుదిద్దుకునే ఈ కార్పెట్లను దేశ విదేశాల్లో విక్రయిస్తుంటారు. ఇంటికి అదనపు అందాన్ని తీసుకొస్తూ ఈ కార్పెట్లు భారతీయ సంస్కృతికి ప్రతిరూపంగా నిలుస్తున్నాయి.

వివిధ సైజుల్లో...: కార్పెట్లు 1.50×2 అడుగుల సైజ్ నుంచి 6×9 అడుగుల సైజు వరకు ఉంటాయి. ఇంటీరియర్ డిజైనర్లు ఇటీవల కలంకారీ కార్పెట్లను ఎక్కువగా సిఫార్సు చేస్తున్నారు. కశ్మీర్, ఇతర రాష్ట్రాల ఉత్పత్తులతో పోల్చితే అందుబాటు ధర, ప్రకృతి సిద్ధమైన రంగులతో రూపుదిద్దుకోవడం ప్రధాన కారణం. హస్తకళా ప్రియులు పూజ, యోగా మ్యాట్‌లుగా ఈ కార్పెట్లను వినియోగిస్తుంటారు. లివింగ్ రూం, బెడ్ రూం, స్టడీరూముల్లోనూ ఉపయోగిస్తుంటారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కలంకారీ కార్పెట్ల వినియోగం గణనీయంగా పెరిగింది. పశ్చిమ భారత దేశం నుంచి ఉత్పత్తిదారులకు ఆర్డర్లు భారీగా వస్తున్నాయి.

వరంగల్ నుంచి విక్రయాలు

వరంగల్‌లో కొంతమంది కలంకారీ కార్పెట్ల వర్తకాన్ని భారీ స్థాయిలో చేస్తున్నారు. అక్కడ కొత్తవాడలో నేతన్నలు మగ్గాలపై ఉత్పత్తి చేసే కార్పెట్లను పెడనకు తీసుకొచ్చి కలంకారీ ప్రింటింగ్ చేస్తారు. పెడనలో రూపుదిద్దుకుంటున్న వీటిని వరంగల్ తరలించి అక్కడి నుంచి దేశ విదేశాలకు ఎగుమతులు చేస్తున్నారు. వరంగల్ నుంచి వచ్చిన కోరా కార్పెట్లు రంగురంగుల కలంకారీగా మారేందుకు కనీసం రెండు నెలలు పడుతుంది. ప్రభుత్వ సంస్థలు కూడా వివిధ సందర్భాల్లో బహుమతులుగా వీటిని ఎంపిక చేస్తున్నాయి.
– పెడన, న్యూస్‌టుడే

భళాకృతులు...

పనికిరాని వస్తువులు, రోజు వారీగా వచ్చే వివిధ వ్యర్థాలతో చక్కని కళాకృతులు తయారు చేసి సృజన చాటారు ఆ విద్యార్థులు. విజయవాడ పీబీ సిద్ధార్థ కళాశాలలో జరుగుతున్న అమరావతి బాలోత్సవంలో భాగంగా బుధవారం నిర్వహించిన ‘బెస్ట్ ఫ్రం వేస్ట్’ ప్రదర్శనలో రెండు వందల వరకు ప్రదర్శించి భళా అనిపించారు.
– విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

ప్లాస్టిక్ వ్యర్థాలతో పెట్రోలు

ప్లాస్టిక్ వ్యర్థాలతో పెట్రోలు ఉత్పత్తి చేయొచ్చని కె.సృజన్(8వ తరగతి) పేర్కొన్నాడు. పైరాలిసిస్ విధానం ద్వారా ఒక రాగి పాత్ర, దానికి ఒక పాత ట్యూబ్ ఏర్పాటు చేశాడు. రాగి పాత్రలో వేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు కరిగేలా స్టవ్ ఏర్పాటు చేశాడు. దీని పక్కనే ఉన్న కండెన్సర్ ద్రవరూపంలోకి మారుస్తుంది. తర్వాత ఇది పెట్రోలు, డీజిల్‌గా మారుతుంది. కొంత గ్యాస్ కూడా ఉత్పత్తి అవుతుందని సృజన్ వివరించారు.

మొక్క పెరగడానికి రక్షణగా..

8వ తరగతి చదువుతున్న లాస్య.. ఒక పాత టైరు చుట్టూ మట్టి పోసి అందులో మొక్క నాటింది. పాత పైపును ఏర్పాటు చేసి దానికి సీసా పెట్టింది. సీసాలో నీరు పోయగానే మొక్కకు వెళ్లేలా పైపు ఏర్పాటు చేసింది. మరోవైపు దెబ్బతిన్న రెండు కుండీలను మనిషి ఆకారంలా తయారు చేసి దీనికి ఓ టోపీ పెట్టింది. ఇలా పనికి రాని సామగ్రితో మొక్కకు రక్షణ ఏర్పాటు చేయవచ్చని తెలిపింది.

ఇనుప తీగలతో విద్యుత్తు సరఫరా

9వ తరగతి చదువుతున్న జి.ఫణీంద్ర.. వృథాగా పడి ఉన్న ఇనుప తీగలతో ఒక పెట్టెలా తయారు చేసి వ్యర్థాలు వేశాడు. దీని పక్కన సౌర పలకలు ఏర్పాటు చేశాడు. దీని ద్వారా వచ్చిన విద్యుత్తుతో వ్యర్థాలను దహనం చేసేందుకు యంత్రం ఏర్పాటు చేశాడు. కాల్చినప్పుడు వచ్చే విద్యుత్తు, సౌర పలకల ద్వారా వచ్చే విద్యుత్తు నిల్వ ఉంచేందుకు బ్యాటరీ ఏర్పాటు చేశాడు. రహదారుల పక్కన పారిశుద్ధ్య సిబ్బంది వ్యర్థాలను దహనం చేయడం కంటే ఇలా చేస్తే రెండు రూపాల్లో విద్యుత్తు ఉత్పత్తి చేయొచ్చని వివరించాడు.

కళలకు జీవం: విజయవాడ పీబీ సిద్ధార్థ కళాశాలలో బుధవారం బాలోత్సవ్‌లో ఆకృతులను తీర్చిదిద్దుతున్న బాలికలు

ఆకర్షణీయ వల.. ఆశపడితే విలవిల

సామాజిక మాధ్యమాల్లో ఆకర్షించే ప్రకటనలు.. లాభాల ఆశ చూపి నిలువునా ముంచుతున్నారు. ప్రముఖుల బోగస్ ఇంటర్వ్యూలు, కృత్రిమ మేధస్సు ఆధారిత వీడియోలను వాట్సప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లో మోసపూరిత ప్రకటనలను పోస్ట్ చేస్తున్నారు. వీటిని నమ్మి చాలా మంది తమ సొమ్ము పోగొట్టుకుంటున్నారు. తొలుత కొంత మొత్తం నగదు జమ చేసి, నమ్మకం కలిగిస్తున్నారు. తర్వాత ఎక్కువ మొత్తం డబ్బు పెట్టుబడి రూపేణా జమ చేయించుకుని సొమ్ము స్వాహా చేస్తున్నారు.

ఏకంగా రూ.60 లక్షలు... మాచవరం పరిధిలో ఓ వ్యక్తిని టెలిగ్రామ్ గ్రూప్‌లో చేర్చారు. ఆన్‌లైన్‌లో స్టాక్ ట్రేడింగ్ చేస్తే.. భారీ లాభమని నమ్మించాడు. నిజమని నమ్మి.. మోసగాళ్లు సూచించిన సైట్‌లో పేరు రిజిస్టర్ చేసుకున్నాడు. ప్రక్రియ పూర్తవగానే కన్ఫర్మేషన్ మెయిల్ వచ్చింది. కొన్ని బ్యాంకు ఖాతాల నెంబర్లు పంపారు. వ్యాపారం నిమిత్తం వాటిలో లావాదేవీలు చేయాలని సూచించగా.. తొమ్మిది రోజుల్లో దశల వారీగా రూ.60 లక్షలు పంపాడు. నగదు జమవగానే మోసగాళ్లు పత్తా లేరు. చేసేదిలేక నగరవాసి పోలీసులను ఆశ్రయించాడు.

అనుమానం రాకుండా...

★ సామాజిక మాధ్యమాల్లో ఆకర్షణీయ ప్రకటనలు చూసి భారీగా పెట్టుబడులు పెడుతున్నారు. ★ తొలుత.. మోసగాళ్లు లింక్ పంపి యాప్ డౌన్‌లోడ్ చేయిస్తారు. ★ వందల మంది ఈ యాప్‌లో లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు చూపిస్తారు. ★ మీ పేరుతో ఖాతా తెరిచి పెట్టుబడి పెట్టిస్తారు. ★ మొదట రూ.వందల్లో పెట్టించి రూ.వేలల్లో లాభం ఇచ్చి.. దానిని తీసుకునే వీలు కల్పిస్తారు. ★ ఆపై రూ.లక్షల్లో పెట్టుబడి పెట్టించి రూ.కోట్లలో ఆదాయం ఉంటుందని నమ్మిస్తారు. ★ తర్వాత ఒక్కసారిగా సైబర్ నేరగాళ్లు మీ ఖాతా నుంచి డబ్బులు విత్‌డ్రా కాకుండా ఆపేస్తారు. ★ ఇదేమని అడిగితే ఏదో సాకు చెప్పి మళ్లీ రూ.లక్షలు పెట్టుబడి పెట్టిస్తారు. వాలెట్‌లో డబ్బున్నా తీసుకోలేరంతే. – ఈనాడు, అమరావతి

అప్రమత్తతతోనే నివారణ...

★ సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలు చూసి మోసపోవద్దు. ఆ సంస్థ వివరాలను పరిశీలించి నిర్ణయించుకోవాలి. ★ భారీ పెట్టుబడి పెట్టేటప్పుడు కంపెనీ కార్యాలయాలను నేరుగా సందర్శించాలి. ★ ఒకవేళ ఏదైనా గ్రూప్‌లో మీ ఆమోదం లేకుండా కలిపితే బయటకొచ్చేయాలి. ★ పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తూ రూ.లక్షల్లో సంపాదించవచ్చని ప్రకటనలు, జాయినింగ్ ఫీజు అని డబ్బులు అడిగితే చెల్లించొద్దు.

ప్రభవించిన ఘనచరిత..

దక్షిణ భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా పెనుగంచిప్రోలులోని శ్రీతిరుపతమ్మ అమ్మవారి దేవాలయానికి వందేళ్ల క్రితమే 90 అడుగుల ఇనుప ప్రభ ఉంది. ప్రతి ఏడాది చిన్న తిరునాళ్లలో అమ్మవారికి ఇనుప ప్రభోత్సవం జరగడం ఆనవాయితీగా వస్తోంది. దీన్ని చూసేందుకు వేలాది మంది భక్తులు తెలుగు రాష్ట్రాల నుంచి తరలివస్తారు. పెనుగంచిప్రోలులో 16వ శతాబ్దంలో అమ్మవారు యోగాగ్ని ప్రవేశం చేశాక దేవాలయం నిర్మించారని చరిత్ర చెబుతోంది. అనంతరం 1925లో అమ్మవారికి 90 అడుగుల ఇనుప ప్రభను గ్రామస్థుల వితరణతో అధికారులు చేయించారు. అప్పట్లో మద్రాసు నుంచి అవసరమైన సామగ్రి తీసుకొచ్చి ఆలయం వద్దనే దీన్ని తయారు చేశారు. పూర్తిగా ఇనుముతో తయారు చేసిన దాన్ని రైతులు తమ ఎద్దులు కట్టి నడిపించేవారు. అనంతరం విద్యుత్తు లైన్లు వచ్చాక ప్రభోత్సవాన్ని ఆలయం చుట్టూ వరకే పరిమితం చేశారు. పాతది పాడైపోవడంతో 2019లో కొత్త ఇనుప ప్రభను సుమారు 90 అడుగుల ఎత్తుతో తయారు చేయించినట్లు ఆలయ ఈఈ రమా తెలిపారు. అప్పటి నుంచి అమ్మవారి తిరునాళ్లల్లో కొత్త దానిపై ఉత్సవ విగ్రహాలను ఉంచి ఆలయం చుట్టూ ప్రభోత్సవం నిర్వహించారు.
– పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే

మీదికొస్తే బండి.. బతుకు తెల్లారేనండి

వివిధ పనులు నిమిత్తం నగరానికి వలస వచ్చే కూలీలు, గూడు లేని అనాథలు చలిలో వణుకుతూ విజయవాడ నగరంలో రహదారుపై నిద్రపోతున్నారు. కురుస్తున్న మంచు నుంచి శరీరాన్ని రక్షించుకోవడానికి కనీసం దుప్పటి కూడా లేక వణుకుతూ ప్లాస్టిక్ కవర్లు, గోనె సంచులు చుట్టుకుని రహదారులపై నిద్రపోతున్నారు. వర్షం కురిస్తే వీరి బాధలు వర్ణనాతీతం. ఏదైనా వాహనం అదుపుతప్పి దూసుకొచ్చిందంటే పదుల సంఖ్యలో ప్రాణాలు పోయే పరిస్థితి ఉంది. గతంలో బెంజిసర్కిల్‌లో అర్ధరాత్రి ఓ బస్సు అదుపు తప్పి డివైడర్ పైకి దూసుకు రావడంతో నిద్రపోతున్న ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి వారికి కేవలం ఆధార్ కార్డు చూపిస్తే నగరంలో ప్రభుత్వం ఉచితంగా భోజనం, నిద్రపోవడానికి వసతిగృహాలు అందుబాటులో ఉన్నాయన్న విషయం చాలామందికి కూడా తెలియదు. - ఈనాడు అమరావతి

పేద కడుపు చల్లగా!

జిల్లాకు చేరిన గోధుమ పిండి, జొన్నలు...

ఈనాడు, అమరావతి: వైకాపా పాలనలో బియ్యం, అరకొరగా పంచదార పంపిణీతో ఐదేళ్లు గడిచిపోయింది. కూటమి సర్కారు మాత్రం పౌర సరఫరాల వ్యవస్థలో సంస్కరణల దిశగా నడుస్తోంది. ఇప్పటి వరకు బియ్యం, పంచదార సరఫరా చేస్తుండగా కొత్త ఏడాదిలో గోధుమపిండి, జొన్నలు అందించేందుకు రంగం సిద్ధం చేసింది. ఆ మేరకు ఇప్పటికే గిడ్డంగుల్లో సరకు నిల్వ చేశారు.

✪ రేషన్ కార్డులు: 5,90,933
✪ చౌకదుకాణాలు: 957
✪ సిద్ధమైన గోధుమ పిండి: 198
✪ జొన్నలు: 100 (టన్నుల్లో)

సదవకాశం... బహిరంగ విపణిలో కిలో గోధుమ పిండి రూ.65 ఉంది. ప్రభుత్వం మాత్రం రూ.16లకే కార్డుదారులకు ఇవ్వనుంది. ఒక్కో కార్డుకు ఒక కిలో ప్యాకెట్ ఇస్తారు. దీంతో కార్డుదారులకు మంచి రాయితీ దక్కనుంది. జిల్లాలో కార్డుదారులకు.. 300 టన్నులు అవసరం. మొదటి నెల కార్డుదారుల ఆసక్తి మేరకు ముమ్మందు సరఫరా పెంచనున్నారు.



జొన్నలు ఇలా... జొన్నలు కార్డుకు 2-3 కిలోలు ఇవ్వనున్నారు. కార్డుదారులకు ఉచితంగా ఇస్తున్న బియ్యాన్ని మినహాయించి జొన్నలు సరఫరా చేస్తారు. ★ ఉదాహరణకు.. 20 కిలోల బియ్యం ఇచ్చే కార్డుదారుడికి... మూడు కిలోల బియ్యం మినహాయించి.. 17 కిలోల బియ్యం, 3 కిలోల జొన్నలు ఉచితంగా ఇస్తారు. మధుమేహ బాధితులకు ఈ నిర్ణయం ఊరటనిస్తుంది.

విమాన ప్రయాణికులకు మెరుగైన సేవలు

మాట్లాడుతున్న డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి తదితరులు

గన్నవరం గ్రామీణం: విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు విమానాశ్రయ డైరెక్టర్ ఎమ్.లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. ఇండిగో సర్వీసుల సంక్షోభంపై బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విమానాశ్రయం మీదుగా 22 స్వదేశీ, మూడు విదేశీ విమానాలు రాకపోకలు సాగిస్తుంటే అందులో 16 స్వదేశీ, మూడు విదేశీ సర్వీసులను ఇండిగో సంస్థ నిర్వహిస్తోంది. వాటిలోనూ ఎయిర్‌బస్ సర్వీసులైన దిల్లీ, ముంబయి సర్వీసులకే సంక్షోభం తలెత్తగా విజయవాడ విమానాశ్రయంలో ఏ అసౌకర్యం కలగలేదన్నారు. ఒక్క రోజు ముంబయి సర్వీసు, ఈ నెల 11 వరకు మాత్రమే దిల్లీ సర్వీసును రద్దు చేసినట్లు సంస్థ ప్రకటించిందన్నారు. సంక్షోభాన్ని తగ్గించేందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ ఆధ్వర్యంలో ఏఏఐ కసరత్తు చేస్తోందనీ.. ఎంపీ బాలశౌరి ఆదేశాలతో ప్రయాణికులకు మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లోనూ మెరుగైన సేవలందించేందుకు పౌర విమానయాన శాఖ కృషి చేస్తుందని లక్ష్మీకాంతరెడ్డి పేర్కొన్నారు. ఏఏఐ అధికారులు అంకిత్, శ్రీహరిరావు, డీఎస్పీ ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

టెట్ పరీక్షలు ప్రారంభం

విజయవాడ సిటీ: ఉపాధ్యాయ అర్హత పరీక్షలు(టెట్)-2025 బుధవారం ప్రారంభమయ్యాయి. జిల్లాకు సంబంధించి తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో స్వర్ణభారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్, టెక్నాలజీ కళాశాల కేంద్రంలో జరిగిన ఆన్‌లైన్ పరీక్షకు 158 మంది అభ్యర్థులకుగాను 141 మంది హాజరయ్యారు. 17 మంది గైర్హాజరయ్యారని డీఈవో యు.వి.సుబ్బారావు తెలిపారు.

బాధ్యత మరిచి.. బరి తెగించి..

సభ పరువుతీసిన వైకాపా

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో పాలక పక్షం అడ్డగోలుగా వ్యవహరించింది. ఆ పార్టీ సభ్యులు సభ పరువుపోయేలా వ్యవహరించారు. కౌన్సిల్ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం జరగ్గా, ప్రశ్నోత్తరాల తర్వాత ఎజెండాపై చర్చ జరిగింది. ఆ సమయంలో వైద్యకళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నట్లు 88కే కింద వైకాపా అత్యవసర ప్రతిపాదన తేగా, తెదేపా అభ్యంతరం వ్యక్తం చేసింది. మేయర్, వైకాపా సభ్యులు ఎదురుదాడికి దిగారు. రాష్ట్రప్రభుత్వ విధానంపై కౌన్సిల్లో చర్చించాల్సిన అవసరం లేదని తెదేపా ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి, ఆ పార్టీ కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, జాస్తి సాంబశివరావు అడ్డుతగిలారు. ప్రతిగా ఇరుపక్షాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ప్రతిపాదనల ప్రతులను తెదేపా సభ్యులు చించి గాల్లోకి ఎగరేశారు. మైక్ కట్ చేయడంతో..ఆగ్రహించిన పాలకపక్షం సభ్యులు జై జగన్..జోహార్ వైఎస్సార్..అంటూ పెద్ద ఎత్తున నినాదాలు, అరుపులు, కేకలతో సభలో గందరగోళం సృష్టించి, వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం మేయర్ పోడియం వద్దకు చేరి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. తెదేపా సభ్యులు మాట్లాడకుండా మైక్‌ను మేయర్ కట్ చేయించారు. అదే సమయంలో వైకాపా సభ్యులు హ్యాండ్‌మైక్ తీసుకుని బిగ్గరగా ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. దీంతో ఆగ్రహించిన తెదేపా కార్పొరేటర్ ఉషారాణి డిప్యూటీ మేయర్ వద్ద ఉన్న హ్యాండ్‌మైక్ లాక్కుని ప్రైవేటీకరణ వ్యతిరేక ప్రతిపాదిత ప్రతులను చించేశారు. దీంతో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజారెడ్డి వేగంగా ఉషారాణి వద్దకు వెళ్లి కలియబడ్డారు. మైక్ లాక్కునేందుకు కిందపడేశారు. ఇద్దరూ కింద పడి దాడి చేసుకుంటూ దుర్భాషలాడుకున్నారు. దీంతో సభ గందరగోళంగా మారింది. విరామం తర్వాత కార్పొరేటర్ ఉషారాణిని సస్పెండ్ చేస్తున్నట్లు మేయర్ ప్రకటించారు. మార్షల్స్‌తో బయటకు పంపేందుకు యత్నించగా, తెదేపా సభ్యులు అడ్డుకున్నారు. ఆపై సభలో క్షమాపణ చెప్పాలంటూ వైకాపా డిమాండ్ చేసింది. గొడవకు డిప్యూటీ మేయర్ శ్రీశైలజారెడ్డి కారణమంటూ ఆమె కూడా క్షమాపణలు చెప్పాలని తెదేపా డిమాండ్ చేసింది. దీంతో సభలో వాగ్వాదం జరిగింది. మార్షల్స్ చేత ఉషారాణిని బయటకు పంపేందుకు యత్నించగా, వెళ్లకపోవడంతో తదుపరి కౌన్సిల్ సమావేశానికి రాకుండా ఆమెను సస్పెండ్ చేస్తున్నట్లు మేయర్ ప్రకటించారు.

వైకాపా, తెదేపా కార్పొరేటర్ల వాగ్వాదం

హ్యాండ్‌మైక్ వినియోగించడంపై తెదేపా, వైకాపా సభ్యుల తోపులాట

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు
ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

(c) eenadu

సృజనశీలురు..

శాస్త్రీయ నృత్యం

విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో అమరావతి బాలోత్సవం ఉత్సాహంగా కొనసాగుతోంది. రెండోరోజు బుధవారం ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు సందడి చేశారు. చిత్రలేఖనం పోటీల్లో సృజన చాటారు. మరో వేదికపై తెలుగు భాష వైభవాన్ని, గొప్పతనాన్ని ఆవిష్కరించారు. పద్యాలు చెబుతూ వాటికి భావాలు వివరించారు. వివిధ కథలు చెప్పి భళా అనిపించారు. బృందాలుగా ఏర్పడి లయబద్ధంగా కోలాటం ఆడుతూ ఆకట్టుకున్నారు. జానపద నృత్యాలతో అలరించారు. దేశభక్తి, అభ్యుదయ గీతాలు ఆలపించారు. వివిధ వేషధారణలు ధరించి ఆకట్టుకున్నారు.
- న్యూస్‌టుడే, విజయవాడ సిటీ

మరిన్ని చిత్రాలు www.eenadu.net లో చూడవచ్చు

బాలికల ఆనందహేల..

కోలాటం ఆడుతూ..

ఆకట్టుకున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

చిత్రాలు వేస్తూ..

బృంద గీతాలాపన

ఎన్‌ఎంయూ రాష్ట్ర మహాసభలు రేపు

విజయవాడ (గాంధీనగర్): ప్రజా రవాణా శాఖలో కార్మికుల సంక్షేమానికి కృషి చేసే నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ (ఎన్‌ఎంయూ) ఆధ్వర్యంలో ఈ నెల 12న తేదీన విజయవాడలో నిర్వహించే ద్వితీయ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి. వి.రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నూతన కమిటీ ఎన్నిక, ఉద్యోగుల పదోన్నతులు, ఖాళీల భర్తీ, పాత పింఛను విధానం (ఓపీఎస్) అమలు, కొత్త బస్సుల కొనుగోలు, గతంలో రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌లో ఉన్న సర్వీసు నిబంధనలు ప్రజా రవాణా శాఖలో కొనసాగించడంతో పాటు మరో 23 అంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నట్లు తెలిపారు. వీటిపై తీర్మానాలు చేసి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఈ సభలకు మంత్రులు రాంప్రసాద్‌రెడ్డి, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామమోహన్‌రావు, ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, అధికారులు, నాయకులు పాల్గొంటారని తెలిపారు. కార్మికులు మహా సభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

హక్కుల పరిరక్షణకు కృషి చేద్దాం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: పురాణ కాలం నుంచే మానవ హక్కుల పరిరక్షణ ఉందని బీసీవీ అధ్యక్షుడు ఎ.కె.బాషా పేర్కొన్నారు. బెజవాడ బార్ అసోసియేషన్‌లో బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను జీవిస్తూ ఇతరుల కూడా జీవించేలా బతకడమే మానవ హక్కులను కాపాడడం అని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులే మానవ హక్కులని చెప్పారు. బీసీవీ మాజీ అధ్యక్షుడు మట్టా జయకర్ మాట్లాడుతూ.. దేశంలో తొలి మానవ హక్కుల కమిటీ.. బెజవాడ బార్ అసోసియేషన్ మాత్రమే అని అన్నారు. గతంలో కర్నాటి రామ్మోహనరావు నేతృత్వంలో హక్కులను కాపాడేందుకు బీసీవీ ప్రముఖ పాత్ర పోషించిందని తెలిపారు. అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ కమిటీ అధ్యక్షుడు ఎ.ఎస్.ఎస్.రాంప్రసాద్ మాట్లాడుతూ.. దేశంలో అడవులను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతోందని విమర్శించారు. పౌర హక్కుల నాయకుడు ఎస్.ఎస్.బోస్ మాట్లాడుతూ.. గతంలో తాను నక్సలైట్లకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేశానని గుర్తు చేశారు. కార్యక్రమంలో పిచుక శ్రీనివాస్, సతీష్, వై.సీతారాం, కె.వి.రంగారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎ.కె.బాషా. వేదికపై శ్రీనివాస్, జయకర్, రంగారావు, రాంప్రసాద్

దీక్షాధారులతో మర్యాదగా వ్యవహరించాలి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: భవానీ దీక్షాధారులతో విధుల్లో ఉన్న సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సీపీ రాజశేఖరబాబు సూచించారు. భవానీ దీక్షల విరమణ నేపథ్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బందోబస్తుకు వచ్చిన సిబ్బందికి బుధవారం సీపీ దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీక్షల విరమణ బందోబస్తును 71 సెక్టార్లుగా విభజించామని చెప్పారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన 4,129 మంది సిబ్బంది మూడు షిఫ్టుల్లో విధులు నిర్వర్తిస్తారన్నారు. అన్ని ముఖ్య పాయింట్ల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో డీసీపీలు కృష్ణకాంత్ పటేల్, లక్ష్మీనారాయణ, షిరీన్ బేగం, ప్రసాద్, ఆనంద్‌బాబు, ఏడీసీపీ రామకృష్ణ పాల్గొన్నారు.

సిబ్బందికి దిశానిర్దేశం చేస్తున్న సీపీ రాజశేఖరబాబు, డీసీపీ కృష్ణకాంత్ పటేల్ తదితరులు

మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: భవానీ దీక్షాదారుల మౌలిక వసతులపై దృష్టి పెట్టాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ ఇలక్కియా సూచించారు. భవానీ దీక్షల విరమణ నేపథ్యంలో బుధవారం క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పరిస్థితి సమీక్షించారు. కనకదుర్గానగర్‌లో ఇరుముడి పాయింట్లు, హోమగుండాలు, అన్నప్రసాద పంపిణీ, ప్రసాదాల కౌంటర్లలో క్యూలైను తదితరాలకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గిరిప్రదక్షిణ మార్గం, ఘాట్లు, తాత్కాలిక కేశఖండన శాల, క్యూలైన్లలో తాగునీరు, క్లోక్ రూమ్, సెల్ ఫోన్ భద్రతా కౌంటర్ల ఏర్పాటు చేయాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో మూడు షిఫ్టుల్లో విధులు నిర్వర్తించేందుకు సమన్వయ శాఖల బృందాలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దేవస్థానం అధికారులు, పోలీసు, రెవెన్యూ, కార్పొరేషన్ తోపాటు ఇతర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఈవో శీనానాయక్, ఆర్డీవో కావూరి చైతన్య, ఈఈలు కోటేశ్వరరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లపై చర్చిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ ఇలక్కియా, ఈవో శీనానాయక్, ఆర్డీవో చైతన్య

వాహనాల దారి మళ్లింపు

గొల్లపూడి, న్యూస్‌టుడే: భవానీ దీక్షల నేపథ్యంలో విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిపై వచ్చే వాహనాలను ట్రాఫిక్ పోలీసులు మళ్లించనున్నారు. ఏలూరు, విశాఖపట్నం, గుంటూరు వైపు వెళ్లే వాహనాలను గొల్లపూడి వద్ద నుంచి పశ్చిమ బైపాస్ మీదుగా పంపిస్తారు. అలాగే తాడేపల్లి, హైకోర్టు, రాష్ట్ర సచివాలయానికి వెళ్లే వాహనాలను సైతం గొల్లపూడి వద్ద నుంచే పంపించనున్నారు. కృష్ణానదిపై నూతనంగా నిర్మించిన వంతెన మీదుగా వాహనాలు అమరావతి వైపు వెళ్లనున్నాయి. ఈ విషయం వాహన చోదకులకు తెలిసేలా ట్రాఫిక్ పోలీసులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

గొల్లపూడి వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

మహారాష్ట్ర 14వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు సన్నిధానము, విజయవాడ
GWOP నెం. 89/2025

Between:
గెత్తం రాజేష్ బాబు, తండ్రి: పాల్, వయస్సు: 42 సంవత్సరములు, నివాసము: 18-102, ... గొల్లపూడి, ... 521 225 ... పిటీషనర్

మరియు

Nil ... రెస్పాండెంట్

[illegible]

విజయవాడ సిటీ, భవానీపురం, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, డోర్ నెం. 76-14-42, అసెస్మెంట్ నెం. 1073032919, ప్లాట్ నెం.41, ఆర్.ఎస్.నెం.45, 115 చ.గ. స్థలమునకు హద్దులు: తూర్పు: రోడ్, దక్షిణం: ప్లాట్ నెం. 42, పడమర: ప్లాట్ నెం. 24, ఉత్తరం: ప్లాట్ నెం. 40.
// కోర్టు వారి అనుమతిన //
Yeedi Rama, Advocate
Panuku Legal Associates,
27-37-47, Panuku Complex, Vijayawada - 520 002
Ph. No: 98482 28933

ఎలక్ట్రిక్ లోకో షెడ్.. రైల్వేకు వెన్నెముక

విజయవాడలోనే మరమ్మతులు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే

రైలు ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలు చేర్చడంలో ఇంజిన్ల పాత్ర కీలకం. నిర్వహణ లోపంతో మార్గమధ్యలో ఏమైనా జరిగితే భారీ మూల్యమే చెల్లించుకోవాల్సి వస్తుంది. అలాంటి ఇంజిన్ల నిర్వహణను విజయవాడలో చేపడుతున్నారు. అదే 'ఎలక్ట్రిక్ లోకో షెడ్' (ఈఎల్‌ఎస్).

✦ వన్‌టౌన్ పాల ఫ్యాక్టరీ సమీపంలో దీన్ని ఏర్పాటు చేశారు. దక్షిణ మధ్య రైల్వేలోనే ప్రసిద్ధిగాంచిన ఈ లోకో షెడ్డులో నిత్యం రైలు ఇంజిన్లను సిబ్బంది మరమ్మతులు చేస్తారు. 1981లో 100 లోకోమోటివ్(రైలు ఇంజిన్ల) నిర్వహణకు రూ.2.40 కోట్లతో నిర్మించారు. మొత్తం 1.28 లక్షల చదరపు మీటర్ల వైశాల్యం గల అతిపెద్ద లోకో షెడ్డు ఇది. ✦ 1980 సంవత్సరంలో రైళ్లు ఎక్కువగా బొగ్గు, డీజిల్ ఇంజిన్లతో నడిచేవి. అనంతరం ఎలక్ట్రిక్ ఇంజిన్లు వచ్చాయి. నిర్వహణ పనుల్లో భాగంగా రైలు విజయవాడకు చేరుకోగానే ఇంజిన్లను లోకో షెడ్డుకు తరలిస్తారు. అక్కడ వివిధ విభాగాల అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు.

✦ ఒక్కో రైలు ఇంజిన్ మరమ్మతులు చేయడానికి సుమారు రెండు రోజుల సమయం పడుతుంది. ప్రస్తుతం 300లకు పైగా ఇంజిన్లకు మరమ్మతులు చేస్తున్నారు. ఇక్కడ అత్యాధునిక ఇంజిన్లకు సైతం నిర్వహణ చేస్తారు. ఇంజిన్ బట్టి ఇన్ని లక్షల కిలోమీటర్లు తిరిగిన తర్వాత, 60 రోజుల నుంచి నిర్వహణ చేయాల్సి ఉంటుంది. ✦ ప్రస్తుతం అత్యాధునిక సాంకేతికత సహాయంతో సీనియర్ డీఈఈ మునిరెడ్డి పర్యవేక్షణలో డీఈఈ ఎన్.గురు శ్రీనివాస్ సారథ్యంలో ఇంజిన్ల నిర్వహణ పనులు విజయవంతంగా కొనసాగుతున్నాయి. మరమ్మతుల అనంతరం అధికారులు పరిశీలించిన తర్వాత బయటకు పంపుతారు.

★ సిబ్బంది : 600 మంది
★ కాంట్రాక్ట్ : 125 మంది
★ ఇంజిన్లు : సుమారు 300 (విజయవాడ డివిజన్‌వి)

ఇంజిన్‌కు మరమ్మతులు చేస్తున్నారిలా..

జగన్మాత సేవలో హైకోర్టు న్యాయమూర్తి దంపతులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జునరావు దంపతులు బుధవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. దేవస్థానం సూపరింటెండెంట్ చందు శ్రీనివాస్ వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

☛ భవానీ దీక్షల విరమణ మహోత్సవాల చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్‌గా ఎన్.వి.ఎస్.ఎన్ మూర్తి భవానీ దీక్ష విరమణ మహోత్సవాల చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్‌గా ఎన్.వి.ఎస్.ఎన్. మూర్తిని నియమిస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ బుధవారం ఉత్తర్వులు ఇచ్చారు.

జస్టిస్ మల్లికార్జునరావు దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న శ్రీనివాస్

17న పింఛనర్ల దినోత్సవం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఈ నెల 17వ తేదీన నగరంలోని స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో 'ఆల్ ఇండియా పెన్షనర్స్ డే' కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఎంప్లాయీస్ అసోసియేషన్ విజయవాడ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించనున్నట్టు నగర ఇన్‌ఛార్జి అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.హనుమంతరావు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెంకాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 139, 148, 159 చికెన్ విత్ స్కిన్ - 264 చికెన్ స్కిన్‌లెస్ - 274.

బహిరంగ పత్రిక ప్రకటన

నా క్లయింట్ నండూరి శ్రీనివాసరావు కుమారుడు నండూరి సీతారామాంజనేయులు నుంచి సంజాయిషి పొంది ఉమ్మడి కృష్ణా జిల్లా యావన్మందికి బహిరంగంగా తెలియచేయుట ఏమనగా నాక్లయింట్ నండూరి సీతారామాంజనేయులు ఉద్యోగార్థిగా LIFE IS BEAUTIFUL ADVISORY SERVICES Red No: 94/24 Vissannapet లో D.B.M HEAD & HEAD OFFICE INCHARGE గా JOB లో జాయిన్ అయినాడు ఆ post కు బాధ్యతలు office staff సక్రమంగా పని చేస్తున్నారా లేదా మరియు Adminstration Office కు రోజువారి లావాదీలు గురించి తెలియచేయటం మాత్రమే LIFE IS BEAUTIFUL ADVISORY SERVICES ఆర్థిక వ్యవహారలకు నాక్లయింట్‌కు ఎలాంటి బాధ్యతలేదు కంపెనీలో క్లైంట్/ఏజెంట్స్ కట్టిన సొమ్ములు కంపెనీ పేరు ప్రఖ్యాతలు, పబ్లిసిటీ అడ్వర్టైజ్‌మెంట్ ద్వారా వచ్చినవే కాని నాక్లయింటుకు ఎటువంటి బాధ్యత లేదు. కంపెనీకి సంబంధించిన అన్ని రకాల ఆర్థిక లావాదేవీలు ఛైర్మన్ గారు స్వయంగా చూసుకునేవారు ది: 28.10.2025న LIFE IS BEAUTIFUL ADVISORY SERVICES CHAIRMAN గారు అకాల మరణం చెందినారు. ఆరోజు తరువాత నుంచి కంపెనీ ఆర్థిక లావాదేవీలు వారి కుటుంబసభ్యులు నిర్వహిస్తున్నారు. అనగా భార్య, పిల్లలు. నాక్లయింటుకు కంపెనీతో సంబంధించిన ఎటువంటి లావాదేవీలకు సంబంధం లేదు /బాధ్యతలేదు. నా క్లయింట్ పై ఎటువంటి భౌతిక దాడులుగాని, రాజకీయ ఒత్తిడులు గాని చేసినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును.

ఇట్లు: ముప్పాళ్ళ సత్యసాయిబాబు, అడ్వకేట్, గుంటూరు. సెల్: 93941 14442.

ఏటా ఇదే తంతు.. కర్షకుడిదే కాటా ఖర్చు

40 కిలోల బస్తాకు రూ.25 వసూలు

మైలవరం, న్యూస్‌టుడే

అన్నదాతలు ప్రభుత్వ కేంద్రాల్లో పంట అమ్మినా.. కాటా ఖర్చు వారి నెత్తినే పడుతోంది. పేరుకు ప్రభుత్వం నామమాత్ర ధరలిస్తున్నట్లు చెబుతున్నా.. ప్రతి ఏటా అది ప్రకటనలకే పరిమితమవుతోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఖరీఫ్‌కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతుండగా, కాటా ఖర్చుల తిప్పలు మొదలయ్యాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు. కొన్నేళ్లుగా సర్కారు కర్షకుల నుంచి ధాన్యాన్ని సొసైటీలు, డీసీఎంఎస్‌ల ద్వారా పౌర సరఫరాల శాఖ కొనుగోళ్లు చేస్తోంది. గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల సిబ్బంది ఆయా లావాదేవీలను పరిశీలిస్తున్నారు. నెల రోజులుగా జిల్లా వ్యాప్తంగా కేంద్రాలు తెరవగా కాటాలు ముమ్మరంగా సాగుతున్నాయి. తుపాను హెచ్చరికల నుంచి బయటపడి ఊపిరి పీల్చుకున్న రైతులు ధాన్యాన్ని కోసి, కేంద్రాలు కేటాయించిన స్థలాల్లో ఆరబెట్టుకుంటున్నారు. జిల్లాలోనే మైలవరం, తిరువూరు నియోజకవర్గాల్లో అత్యధికంగా వరి సాగవుతోంది.

రూ.3 కోట్లకుపైగా చెల్లింపులు

నిబంధనల మేరకు తేమ శాతం ఉన్న రైతుల ధాన్యాన్ని 40 కిలోల సంచుల్లో నింపి కాటాలేస్తున్నారు. ఒక్కో సంచికి రూ.25ల చొప్పున కూలీలకు చెల్లిస్తున్నారు. కాటా ఖర్చులు చెల్లిస్తామంటేనే కొనుగోళ్లు సాగుతున్నాయి. ఎకరానికి సరాసరి 35 బస్తాల దిగుబడులకు గానూ 70 సంచులు అవసరమవుతున్నాయి. అంటే ఎకరానికి రూ.1,750లు చెల్లించాల్సి వస్తోంది. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 60 వేల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఆ ఎగుమతులకు లక్షల గన్నీ సంచులను కాటాలు వేయగా, ఒక్కో సంచికి రూ.25ల చొప్పున రైతులు కూలీలకు చెల్లించారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. గత మూడు, నాలుగు సంవత్సరాలుగా ఇదే తంతు నడుస్తోందని పలువురు అన్నదాతలు వాపోతున్నారు.

ధాన్యాన్ని లారీలోకి లోడు చేస్తున్న కూలీలు

జిల్లాలో సాగు విస్తీర్ణం	సుమారు 60 వేల ఎకరాలు
దిగుబడుల అంచనా	ఎకరానికి సరాసరి 35 బస్తాలు
కొనుగోలు కేంద్రాలు	148
కొనుగోళ్ల లక్ష్యం	1.5 లక్షల మెట్రిక్ టన్నులు
ఇప్పటి వరకు..	60,924 మెట్రిక్ టన్నులు

బ్యాంకు ఖాతాల్లో జమవుతోంది

జిల్లాలో మంగళవారం నాటికి 60,924 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమవుతున్నాయి. క్వింటాకు రూ.22ల చొప్పున కాటా ఖర్చులు, ట్రాక్టర్లలో తరలిస్తే టన్నుకు రూ.350ల చొప్పున రవాణా ఖర్చులు నెలరోజుల్లోపే వారి ఖాతాల్లో పడుతున్నాయి. - సతీష్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజరు

ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో 50 ఏళ్ల వారోత్సవాలు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉర్దూ అకాడమీ ఏర్పడి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఉర్దూ అకాడమీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్ తెలిపారు. పాతబస్తీ పంజా సెంటర్‌లోని ముసాఫిర్ ఖానా బుధవారం ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఫరూఖ్ షుబ్లీతో పాటు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అకాడమీ చరిత్రలో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఉర్దూ భాషాభివృద్ధికి నూతన అధ్యాయం లిఖిస్తున్నారని చెప్పారు. అకాడమీ ఉద్యోగుల్లో పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఉద్యోగులంతా ప్రభుత్వానికి కుటుంబ సభ్యులని పేర్కొన్నారు. ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు ఉర్దూ అకాడమీ వారోత్సవాలను నిర్వహిస్తామని, అందుకు సంబంధించిన గోడ పత్రికలను త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ సీహెచ్ శ్రీధర్, అకాడమీ సెక్రటరీ గౌసపీర్, ఏపీఎస్ఎంఎఫ్‌సీ ఎండీ యాకూబ్ బాషా, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఛైర్మన్ షుబ్లీ.. పక్కన మంత్రి ఫరూక్ తదితరులు

ఎండోమెంటు జూనియర్ అసిస్టెంట్లకు పదోన్నతులు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం : ఉమ్మడి కృష్ణా జిల్లాలోని పలు ఆలయాల్లో విధులు నిర్వహిస్తున్న 11 మంది జూనియర్ అసిస్టెంట్లకు గ్రేడ్-3 ఈవోలుగా తాత్కాలిక ప్రాతిపదికన పదోన్నతి ఇస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్రేడ్-3 పోస్టులు నేరుగా భర్తీ చేయాల్సిన కోటాలో ఉన్నప్పటికీ ఖాళీల దృష్ట్యా జూనియర్ అసిస్టెంట్లకు తాత్కాలిక పద్ధతిలో ఉద్యోగోన్నతులు కల్పించారు. పదోన్నతి పొందిన వారంతా పోస్టింగుల విషయమై కృష్ణా, ఎన్టీఆర్ జిల్లా దేవాదాయ శాఖాధికారుల వద్ద హాజరు కావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ★ ఎస్.అర్జున్‌రావు (అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వర, గవర్నర్‌పేట), ★ కె.రామకృష్ణారావు(కాళీమాత అమ్మవారు, కృష్ణలంక)లకు పదోన్నతి లభించింది.

మైనర్లను రక్షించిన రైల్వే పోలీసులు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: విజయవాడ డివిజన్ పరిధిలో ఈ నెల 8, 9 తేదీల్లో అక్రమ రవాణాకు గురైన బాలలను రక్షించి నిందితులను పట్టుకున్నట్లు విజయవాడ ఆర్పీఎఫ్ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైలు నంబరు 18189 ఎక్స్‌ప్రెస్‌లో ఒంగోలు-నెల్లూరు మధ్య నిర్వహించిన ఆపరేషన్‌లో ఒడిశా నుంచి తమిళనాడుకు అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు బాలలను రక్షించామని చెప్పారు. విజయవాడలోని 6వ నంబరు ప్లాట్‌ఫాంపై ఇంట్లో నుంచి పారిపోయిన 13 ఏళ్ల బాలుడిని రక్షించి చైల్డ్‌లైన్ 1098 సిబ్బందికి అప్పగించినట్లు తెలిపారు.

విజిలెన్స్ విచారణ.. కొలిక్కి

విజయవాడ క్రీడలు: శాప్ అధికారిణి ఎస్వీ రమణ, రాష్ట్ర జూడో సంఘంపై గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న విజిలెన్స్ విచారణ పూర్తికానుంది. గతంలో రాష్ట్ర ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఆర్కే పురుషోత్తం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ విచారణ ముగింపు దశకు చేరుకుంది. మెడికల్ కోటా, గ్రామ సచివాలయాలు, పశు సంవర్ధక శాఖలో నకిలీ క్రీడా ధ్రువపత్రాలతో ఉద్యోగాలు పొందారనే ఫిర్యాదు మేరకు విజిలెన్స్ విచారణ చేపట్టింది.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

సీసీ ఫుటేజ్‌పై వంశీ పిటిషన్ 12కు వాయిదా

పటమట, న్యూస్‌టుడే: సత్యవర్ధన్ కేసులో తనను అరెస్టు చేసిన సమయంలో పటమట పోలీస్ స్టేషన్‌లో సీసీ ఫుటేజ్ ఇవ్వాలని గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైకాపా నేత వల్లభనేని వంశీ వేసిన పిటిషన్ బుధవారం విచారణకు రాగా..విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి ఈనెల 12కు వాయిదా వేశారు. దీంతోపాటు ఇదే కేసులో నిందితులుగా ఉన్న తేలప్రోలు రాము(ఏ3), వజ్రకుమార్ (ఏ6)లను ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పటమట పోలీసులు వేసిన పిటిషన్‌పై నిందితుల తరఫు న్యాయవాది కౌంటర్ దాఖలు చేశారు. దీంతో ఈ పిటిషన్‌ను ఈనెల 12కు వాయిదా వేశారు. తేలప్రోలు రాము(ఏ3), వజ్రకుమార్(ఏ6) దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కూడా న్యాయమూర్తి ఈనెల 12కు వాయిదా వేశారు.

'ఇంటి నుంచి ఆహారానికి అనుమతించండి'

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో అరెస్టు అయి గుంటూరు కారాగారంలో రిమాండ్‌లో ఉన్న రోనక్.. తాజాగా ఇంటి నుంచి భోజనం అనుమతించాలని మరో పిటిషన్ దాఖలు చేశారు. ఇది బుధవారం విజయవాడలోని ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చింది. జైన మతాచారాల ప్రకారం ప్రత్యేక ఆహార నియమాలు పాటిస్తామని, వీటిని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఉల్లి, వెల్లుల్లి ముట్టమని, ఈ నేపథ్యంలో ఇంటి నుంచి ఆహారాన్ని అనుమతించాలని కోరారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని గుంటూరు జైలు అధికారులకు కోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి వాదనల నిమిత్తం కేసును ఈనెల 12వ తేదీకి వాయిదా వేశారు.

కొండలరావు బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు

ఈనాడు - అమరావతి: అగ్నిమాపక శాఖలో వెబ్‌సైట్, యాప్ తయారీ, ట్యాబ్‌ల కొనుగోలులో అక్రమాల కేసులో కొండలరావు (ఏ4) దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. ఈ పిటిషన్ బుధవారం ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చింది. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయాధికారి భాస్కరరావు.. తీర్పు నిమిత్తం ఈనెల 15కి వాయిదా వేశారు.

EENADU e Classifieds

AUTO
VEHICLES FOR SALE
In as is Where is Condition 2024 Model Maruti EECO 5STR Ac Car, R.No:AP 40CR 3293, Sundaram Finance Ltd, VJA. ✆ 94409 09851

BUSINESS SERVICES
బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆83338 33368
బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.
బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్‌సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆81422 92071

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EDUCATION
విజయవాడలో BPT / B.Sc. మెడికల్ ల్యాబ్ / డిప్లమో ఇన్ MLT, అనస్తీషియా, కార్డియాక్, డయాలసిస్, రేడియోగ్రఫీ, మెడికల్ ఇమేజింగ్ కోర్సులు. అర్హత: ఇంటర్. CQ / MQ సీట్లు - తక్కువ ఫీజు. స్కాలర్‌షిప్ / హాస్టల్స్ కలవు. ✆ 88866 54339.

PEOPLE CARE
OLD AGE HOME
గాయత్రి గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబి కేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆99590 21122, 96038 42233

REAL ESTATE
LAND FOR SALE
LAND FOR SALE
రొయ్యల సాగు భూమి విక్రయానికి కృష్ణా జిల్లా, గుడివాడ డివిజన్, కైకలూరు మండలం, సీతనపల్లి గ్రామంలో ఉన్న సర్వే నంబర్లు 23-2, 23-3, 23-4, 23-5 కలిపి మొత్తం 5.55 1/2 ఎకరాల రొయ్యల సాగు భూమి విక్రయానికి ఉంది. ఆసక్తి ఉన్న కొనుగోలుదారులు సంప్రదించండి.
సతీష్.సి.హెచ్
కాంటాక్ట్ నెంబర్: +91-8978739620

PLOT FOR SALE
4 గ్ర. గోల్డ్ ప్రే. బండిపాలెంలో 60అ. రోడ్డుకు, ఇళ్ళ దగ్గర పంచాయతీ ప్లాట్లు & 12 గ్ర. గోల్డ్‌ప్రే. కంచికచర్ల- అమరావతి ORRకి 200మీ లోపు CRDA ప్లాట్లు. రి.జి.ప్రే ✆88018 03689

వైడ్ ప్రోజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16ఎ|| ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ. రోడ్‌ఫేసింగ్ CRDA, RERA 50% బ్యాంక్ లోన్. గ|| 21500/- Hyma Prasad ✆99596 45468

PROPERTY FOR SALE
3 BHK Flat For Sale in High School Road RR Gardens Patamata Vijayawada Interested can Call 76758 55717

TO LET
TRIPLEX VILLA
Luxury A Type 4 BHK Villa for Rent and available in Premium Gated Community Raintree Park. Opp Nagarjuna University.
9848112678

JOBS
విజయవాడలోని ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ. ✆ 90323 15316
ప్రముఖ లిఫ్ట్/ ఎలివేటర్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను Q: డిగ్రీ, కమ్యూనికేషన్ స్కిల్స్ & మార్కెటింగ్ అనుభవం తప్పనిసరి. మంచి వాక్‌చాతుర్యం/ చురుకుదనం గల యువకులు కావలెను. జీతం+ ఇన్సెంటివ్స్+ ఎకామిడేషన్ కూడా కలదు. ✆ 90305 54778.
నూతనముగా ప్రారంభించిన ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థకు రిటైర్డ్ స్టేట్, సెంట్రల్ ఎంప్లాయిస్, బ్యాంకర్స్ ఆడిటర్స్ కావలెను. ✆ 99120 24720

విజన్ ఆటోమొబైల్స్ అపె ఆటోషోరూము NTR జిల్లా విజయవాడ, నందిగామ, నూజివీడు నందు పనిచేయుటకు 3 వీలర్ మార్కెట్ నందు కనీసము 5 సం|| అనుభవము ఉన్న * 1.సేల్స్‌మేనేజరు - 5 *2.సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-18 *3.సేల్స్ టీంలీడర్స్-10 *4. అకౌంటెంట్లు-1 టాలీ అకౌంటింగ్ ప్యాకేజీలో అనుభవము, అకౌంటింగ్ రంగములో 4సం|| అనుభవము ఉన్న అకౌంటెంట్లు కావలెను. *5.సేల్స్ రిసెప్షనిస్ట్- 5 *6.సర్వీసు మేనేజరు (డిప్లమో/ ITI)-2 *7.సర్వీసు సూపర్‌వైజర్లు-5 (డిప్లమో/ ITI) పైన తెలిపిన పోస్టులకు అభ్యర్థి అనుభవమును బట్టి జీతము నిర్ణయించబడును. సం/- మొబైల్/ వాట్సాప్‌నెం: 77999 09050/ 77999 09066

కావలెను
అమేయ ప్లాంటేషన్స్, విజయవాడ వారికి డిగ్రీ / MBA చదివి హిందీ & ఇంగ్లీష్ లో అనర్గళంగా మాట్లాడగలిగినవారు CRM Executives గా చేయుటకు కావలెను. లేడీస్ & జెంట్స్. జీతం : 20k+ ఇన్సెంటివ్ : 7399667777

విజయవాడ ప్రముఖ ఆఫీసులో లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం: 15000/-. ఇంటర్వ్యూ: 12-12-25 ఒక్కరోజు మాత్రమే. ✆ 99590 13764, 90525 37386
మహిళా (హెల్పర్) 10th P/F ఏలూరురోడ్డు సీతారాంపురం ఫైఫుడ్ & డ్రింక్స్ షాపులో పనిచేయుటకు కావలెను. జీతం:12000/-. 9:30 to7:30. ✆ 92472 88381
వంటమాస్టర్: వెజ్-నాన్‌వెజ్ పచ్చళ్ళు మరియు స్వీట్స్ / హాట్స్ చేయుటలో అనుభవం గల వంటమాస్టర్స్ కావలెను. సంప్ర: విజయవాడ. ✆ 63091 44323.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

తిరువూరు

• తిరువూరు • మైలవరం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

? గంపలగూడెం మండలం తోటమూల సమీపంలోని కట్లేరుపై హైలెవల్ వంతెన నిర్మించలేదు. దీంతో వర్షాకాలం వరదలు వచ్చినపుడు ప్రజల రాకపోకలకు రోజుల తరబడి ఆటంకం ఏర్పడుతోంది. సమస్య పరిష్కరించండి. - **మురళీకృష్ణ, ఉద్యోగి**

✔ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు దస్త్రం ప్రభుత్వం వద్ద ఉంది. నిధులు మంజూరవ్వగానే పనులు చేపడతాం. - **ఒ.అచ్చారావు, ఆర్అండ్‌బీ ఏఈ, గంపలగూడెం** – న్యూస్‌టుడే, గంపలగూడెం

? జి.కొండూరు తహసీల్దార్ కార్యాలయం పక్కన పులివాగులో కలిసే మురుగు కాలువలో చెత్తచెదారం పేరుకున్నాయి. - **కల్యాణ్ (గ్రామస్థుడు** ✔ పారిశుద్ధ్య కార్మికులతో పూడిక తీయిస్తాం. - **బసవ లింగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, జి.కొండూరు

స్పందనకు వందనం

✦ తిరువూరు 15వ వార్డులోని డ్రెయిన్లలో పూడిక పేరుకుందని స్థానికుడు రవికుమార్ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. శానిటరీ అధికారి సంతోష్ స్పందించి పారిశుద్ధ్య కార్మికులను పంపించి డ్రెయిన్లను శుభ్రం చేయించారు. ✦ తిరువూరు 17వ వార్డులో డ్రెయిన్లలో వ్యర్థాలు పేరుకున్నాయని, దీంతో మురుగు పారుదలకు ఇబ్బందిగా ఉందని స్థానికుడు బాబురావు సమస్యను అధికారులకు తెలిపారు. శానిటరీ అధికారి స్పందించి పారిశుద్ధ్య కార్మికులతో పూడిక తీయించి బ్లీచింగ్ చల్లించారు. – న్యూస్‌టుడే, తిరువూరు టౌన్

✦ రెడ్డిగూడెం 7వ వార్డులోని డ్రెయిన్‌లో పూడిక పేరుకుందని స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం...మీకు తోడుగా' ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పంచాయతీ కార్యదర్శి ఎస్.రామారావు స్పందించి బుధవారం కార్మికులను పంపి పూడిక తీయించారు. – న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

జాతీయ స్థాయి గుర్తింపు

మైలవరం, న్యూస్‌టుడే : తోలుకోడులోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరానికి జాతీయ స్థాయి గుర్తింపు దక్కింది. జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా స్థానికులకు ఆరోగ్య సిబ్బంది అందిస్తున్న సేవలు, విధి నిర్వహణలో అంకితభావం అంశాల్లో నూటికి 91.68 శాతం సాధించడం ద్వారా గుర్తింపు వచ్చినట్లు చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రియాంక తెలిపారు.

వినియోగదారులకు చేరువగా సేవలు

రెడ్డిగూడెం: వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరింత చేరువగా బీఎస్ఎన్ఎల్ సేవలను విస్తరింపజేస్తున్నట్లు బీఎస్ఎన్ఎల్ టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు మైకు బాబురావు తెలిపారు. బుధవారం రెడ్డిగూడెం మండలం నాగులూరులోని బీఎస్ఎన్ఎల్ టవర్‌ను తెదేపా నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు.

స్టడీ మెటీరియల్ అందజేత

రెడ్డిగూడెం: యూటీఎఫ్ రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను రంగాపురంలోని డాక్టర్. బీఆర్. అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల, కేజీబీవీలోని పది విద్యార్థులకు దాత ఎంఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరెడ్డి బుధవారం పంపిణీ చేశారు. యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి డి.ప్రకాష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తబిత, కేజీబీవీ ఎస్‌వో శ్యామల, సుబ్బారెడ్డి, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు వేతనాలు రాక ఇబ్బందులు

విస్సన్నపేట: మెగా డీఎస్సీ- 2025 ద్వారా ఉద్యోగం సాధించిన ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలని డెమొక్రాటిక్ పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కె.కోటేశ్వరరావు, ఆర్వీఎస్ రామకృష్ణారావు కోరారు. గత మూడు నెలలుగా వేతనాలు అందక వారంతా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు అవసరం

ఇబ్రహీంపట్నం న్యూస్‌టుడే : గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా మారిందని, దాని పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలని ఇబ్రహీంపట్నం గ్రామీణ మండల సర్పంచులు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు జోత్స్న అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు సైతం పరిష్కారం కాలేదని ఆవేదన చెందారు. ఆర్థిక సంఘ నిధులు వెచ్చించి మధ్యలో నిలిచిన పనులను పూర్తి చేయాలని కోరారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అసైన్డు భూములపై హక్కులు కల్పించాలి

మైలవరం, న్యూస్‌టుడే : అర్హులైన పేదల సాగులో ఉన్న అసైన్డు భూములపై, వారికే హక్కులు కల్పించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కోట కల్యాణ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన భూలబ్ధిదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో ప్రభుత్వ, రెవెన్యూ పోరంబోకు భూములు సాగు చేస్తున్న పేదలకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. నాయకులు రావుల సుబ్బారావు, వెంకటరెడ్డి, సుధాకర్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రోత్సాహం.. తుది పరీక్షలకు సన్నద్ధం

గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న పదో తరగతి విద్యార్థులకు సెలవు దినాల్లో కూడా మధ్యాహ్న భోజనం పెడుతున్నారు. పది తుది పరీక్షలకు వీరు పూర్తి స్థాయిలో సన్నద్ధమయ్యేలా బడుల్లో ప్రస్తుతం వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 6 నుంచి వచ్చే ఏడాది మార్చి 15 వరకు పది విద్యార్థులకు సెలవులు ఉండవు. దీంతో సెలవు రోజుల్లో పాఠశాలకు వచ్చేవారికి మధ్యాహ్న భోజనం వడ్డించాలని విద్యా శాఖ ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే ఇబ్రహీంపట్నం గ్రామీణ మండలంతో పాటు కొండపల్లి పురపాలిక పరిధిలోని అయిదు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 7వ తేదీ నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

గుంటుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

సంక్రాంతి మూడు రోజుల మినహా..

వంద రోజుల ప్రణాళిక అమలు సమయంలో ఆదివారం, క్రిస్మస్, రెండో శనివారం తదితర సెలవులు 14 రాగా.. సంక్రాంతి సెలవులు 9 ఉన్నాయి. పది విద్యార్థులకు సంక్రాంతి మూడు రోజులు మినహా మిగిలిన రోజుల్లో అదనపు తరగతులు నిర్వహించనున్నారు. ఇలా 20 రోజుల పాటు మధ్యాహ్న భోజనం అమలు కానుంది. వంద రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిరోజు ఉదయం 8 నుంచి 9 వరకు, సాయంత్రం 4 నుంచి 5 వరకు ఉపాధ్యాయులు అదనపు తరగతులు ఏర్పాటు చేస్తున్నారు. ఆదివారం, ఇతర సెలవు దినాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించి మధ్యాహ్నం భోజనం పెట్టి విద్యార్థులను ఇళ్లకు పంపిస్తామని మూలపాడు జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం డేవిడ్ రాక్ ఫెల్లర్ తెలిపారు.

పోటీ పడ్డారు.. బహుమతులు సాధించారు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : ఉపన్యాస పోటీల్లో ప్రతిభ చాటిన పలువురు విద్యార్థులు బహుమతులు సాధించారు. 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభ పోటీల్లో భాగంగా బుధవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. ఇందులో 9వ తరగతి విద్యార్థిని కె. వ్యోమకేష్, 8వ తరగతి విద్యార్థిని ఎస్. శరణ్య, 9వ తరగతి విద్యార్థిని జి. పూజిత వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయురాలు ఆర్.శోభ, ఉపాధ్యాయులు కాత్యాయని, రవికుమార్, లక్ష్మిపతి రావు తదితరులు బహుమతులు అందజేశారు.

గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

పంట వ్యర్థాలు భూమికి సహజ పోషకాలు

కలగర: మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారిణి విజయకుమారి

రంగాపురం : ధాన్యం పరిశీలిస్తున్న సుశీలాదేవి తదితరులు

కేతనకొండలో..

గంపలగూడెం, విస్సన్నపేట, న్యూస్‌టుడే : పర్యావరణ పరిరక్షణతో పాటు భూసారాన్ని కాపాడుకునేందుకు పంటల అవశేషాలను భూమిలో కలియదున్నాలని జిల్లా వ్యవసాయాధికారి డి.ఎం.ఎఫ్.విజయకుమారి సూచించారు. విస్సన్నపేట మండలం కలగరలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పంట అవశేషాలు భూమికి సహజ పోషకాలని చెప్పారు. ఏడీఏ కె.శశికళ, అధికారులు ఎస్‌కే.టిప్పుసుల్తాన్, బి.నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం:** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జె.సుశీలాదేవి తెలిపారు. రంగాపురం, నాగులూరులో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ఏవో డి.శ్రీనివాసరావు, ఏఈవో బీజీ, ఆర్ఐ జె.పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం (గ్రామీణం) :** కేతనకొండ, కొటికలపూడిలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వనరుల శాఖ ఎస్ఎం డైరెక్టర్ మోహన్ పాల్గొన్నారు. ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి తేమ శాతం తగ్గించేందుకు ధాన్యం ఆరబోతలో అనుసరించాల్సిన పద్ధతులను రైతులకు వివరించారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా నిల్వ ఉండేలా చర్యలు

అధికారులతో సమీక్షిస్తున్న తిరువూరు ఎమ్మెల్యే శ్రీనివాసరావు

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే : రబీలో సాగు చేసే ఆరుతడి పంటలకు తడులు అందించేందుకు నీటి ఎద్దడి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చెరువుల్లో నీరు నిల్వ ఉండేలా చూడాలని ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు నీటి పారుదల శాఖల అధికారులకు సూచించారు. తిరువూరులోని తన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని కాల్వలు, చెరువులకు జరుగుతున్న అభివృద్ధి పనులు, మరమ్మతులు, భవిష్యత్తులో చేయాల్సిన పనులపై చర్చించారు. ఎన్నెస్పీ తిరువూరు, విస్సన్నపేట సబ్ డివిజన్ డీఈఈలు రామదాసు, విజయలక్ష్మి, ఏఈఈలు సునీత నాగలక్ష్మి, మహేష్ బాబు, లోకేశ్వరి పాల్గొన్నారు.

తిరువూరు టౌన్ న్యూస్‌టుడే : ప్రజలకు నిత్యం ఎదురయ్యే సమస్యలను తెలుసుకోవడానికి ఎమ్మెల్యే శ్రీనివాసరావు తిరువూరులో బుధవారం పర్యటించారు. పలువురితో మాట్లాడి ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

మర్యాద పూర్వక కలయిక

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే : తిరువూరు పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సెక్టార్- 1 ఎస్సై విశ్వశాతకర్ణి స్థానిక ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావును బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు.

మానవ హక్కులకు భంగం వాటిల్లరాదు

గంపలగూడెం, న్యూస్‌టుడే : భారత రాజ్యాంగం ద్వారా లభించిన హక్కులకు భంగం వాటిల్లకుండా ప్రజలు పరస్పరం గౌరవించుకోవాలని తిరువూరు న్యాయస్థానం జూనియర్ అదనపు సివిల్ జడ్జి కె.సూర్యతేజ సూచించారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని తోటమూల విశిష్ట జూనియర్, డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ హక్కులను కాపాడుకునేలా నడుచుకోవాలని సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్.వెంకటరెడ్డి, ఏపీపీ ఎస్‌కే.బడేమియా, సీనియర్ న్యాయవాదులు ఎస్.జనార్దనరావు, ఆర్.శ్రీనివాసరావు, పలువురు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న న్యాయమూర్తి సూర్యతేజ, పక్కన న్యాయవాదులు

కళాకారులను ఆదుకోవాలని వినతి

కొండపల్లి, న్యూస్‌టుడే : కొండపల్లి కొయ్య బొమ్మల కళాకారులను ఆదుకోవాలని హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పి.హరిప్రసాద్‌ను మైలవరం జనసేన నాయకులు కోరారు. బుధవారం విజయవాడలో ఛైర్మన్‌ను వారు మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడారు. అక్కల రామ్మోహనరావు, సీహెచ్ సురేష్, యర్రంశెట్టి సాంబశివరావు, రమేష్, మహేష్ పాల్గొన్నారు.

ఎత్తు పెంచండి.. ఇబ్బందులు తీర్చండి

స్థానిక బీసీ కాలనీ సమీపంలోని పంచాయతీ కుళాయి తక్కువ ఎత్తులో ఉందని, దీంతో నీరు పట్టుకొనేందుకు ఇబ్బందిగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ఇళ్ల వద్దే కుళాయి ఉన్న నీరు పట్టుకోవాలంటే అవస్థలు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. అధికారులు స్పందించి కుళాయి ఎత్తు పెంచి, ప్లాట్‌ఫాం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, జి.కొండూరు**

పశువుల సంచారం.. పట్టించుకోని యంత్రాంగం

తిరువూరులోని ప్రధాన రహదారులపై పశువుల సంచారం రోజు రోజుకు పెరుగుతోంది. దీంతో రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో అవి అకస్మాత్తుగా మీదకు వచ్చి ప్రమాదాలకు గురవుతున్నారు. వీటిని నియంత్రించాలని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకుని రోడ్లపై పశువులు సంచరించకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, తిరువూరు టౌన్**

ఇలా వెళ్తే ప్రమాదమే..

విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాలు వ్యతిరేక మార్గంలో వస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. గొల్లపూడి పరిధిలో నిత్యం లారీలు, టిప్పర్లు, ఆటోలు, ద్విచక్ర వాహనదారులు వ్యతిరేక మార్గంలోనే వెళ్తున్నారు. దీంతో అవస్థలు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు స్పందించి ఆ విధంగా వెళ్లే వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, గొల్లపూడి**

సాయంత్రమైతే తిప్పలే..

సాయంత్రమైతే మైలవరం బస్టాండ్ ప్రయాణికుల చిందులతో, రణగొణ అరుపులతో నిండిపోతోంది. విద్యాసంస్థల నుంచి వచ్చే విద్యార్థులు, ఇళ్లకు వెళ్లే ఉద్యోగులతో బస్టాండ్ ప్రాంగణం కిటకిటలాడుతోంది. ఈ నేపథ్యంలో పరిమిత బస్సులతో జనాలు అవస్థలు పడుతున్నారు. సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఎక్కుతుంటే, కండక్టర్ నిలబడేందుకూ జాగా దొరకడం లేదు. ఇదే తంతు నిత్యకృత్యంగా మారుతోందని, సాయంత్రం వేళలో బస్సులు పెంచాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, మైలవరం**

దారిలో గుంత.. ప్రయాణానికి చింత

వెలగలేరులో యూనియన్ బ్యాంకు సమీపంలో రహదారి మధ్యలో గుంతలు ఏర్పడి ప్రయాణానికి అవస్థలు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూజివీడు వరకు వెళ్లే కృష్ణా జలాల పైపులైన్ లీకై రోడ్డుపై పెద్ద గుంత ఏర్పడిందని వాపోతున్నారు. దీంతో భారీ వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగించేటప్పుడు పాదచారులు, ద్విచక్ర వాహనదారులపై మురుగు నీరు పడుతున్నాయని పలువురు అసహనానికి గురవుతున్నారు. సమస్యపై స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులకు మొర పెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, జి.కొండూరు**

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

మైలవరం, న్యూస్‌టుడే : స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ముగ్గురు జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల వ్యాయామోపాధ్యాయుడు తెలిపారు. కృష్ణా విశ్వవిద్యాలయం అంతర కళాశాలల పోటీల్లో ప్రతిభ చాటిన చివరి ఏడాది బీఎస్సీ విద్యార్థిని సీత, పురుషుల విభాగంలో మొదటి బీఏ విద్యార్థి హ్యాపీ, ద్వితీయ బీకాం విద్యార్థి జాన్‌వెస్లీ ఎంపికైనట్లు పీడీ చెప్పారు. వీరిని ప్రిన్సిపల్ పి.రంగారావు, అధ్యాపకులు బుధవారం అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ రంగారావు

రాష్ట్ర స్థాయి కౌశల్ సైన్స్..

ఎంపికైన వారితో ఉపాధ్యాయులు

కొండపల్లి: రాష్ట్ర స్థాయి కౌశల్ సైన్స్ టాలెంట్ పోటీలకు కొండపల్లి జడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను పాఠశాల హెచ్ఎం హేమలత, ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు.

విస్సన్నపేట ఎంపీపీ ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి

గంపలగూడెం, విస్సన్నపేట, న్యూస్‌టుడే : విస్సన్నపేట మండల పరిషత్ నూతన అధ్యక్షుల ఎన్నికను గురువారం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నిక నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి, తిరువూరు ఆర్డీవో కె.మాధురి బుధవారం పరిశీలించారు. ఎన్నిక నిర్వహణ ప్రత్యేక పరిశీలకురాలిగా జిల్లా సంయుక్త కలెక్టరు ఎస్.ఇలక్కియా హాజరుకానున్నారు. విస్సన్నపేట మండలంలో 17 మంది ఎంపీటీసీలు ఉన్నారు. ఎంపీపీ పదవిని ఎస్సీ జనరల్‌కు కేటాయించారు.

అధికారులతో కలిసి పర్యవేక్షిస్తున్న ఆర్డీవో మాధురి

రైతులకు నష్టపరిహారం అందించండి

గంపలగూడెం, తిరువూరు: మొంథా తుపానుకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ కోరారు. తిరువూరులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ కేంద్రాల్లో నిబంధనలను సవరించి ధాన్యం, మొక్కజొన్న, పత్తిలను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. నాయకులు కృష్ణయ్య, నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

తిరువూరులో సీపీఐ నాయకుల ధర్నా

'వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు'

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నియోజకవర్గంలో చేపట్టిన కార్యక్రమంలో 65 వేల సంతకాలు సేకరించినట్లు వైకాపా తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి నల్లగట్ల స్వామిదాసు తెలిపారు. ఈ మేరకు బుధవారం సంతకాల పత్రాలను తిరువూరులోని ఆ పార్టీ కార్యాలయం నుంచి విజయవాడలోని జిల్లా కార్యాలయానికి ప్రదర్శనగా తీసుకెళ్లారు.

కొండపల్లి, న్యూస్‌టుడే : మైలవరం నియోజకవర్గంలో సేకరించిన సంతకాల ప్రదర్శన ముగింపు కార్యక్రమాన్ని కొండపల్లిలో నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 60 వేల సంతకాలు పూర్తి చేశామని వైకాపా యువ నాయకుడు జోగి రాజీవ్ తెలిపారు. అనంతరం జెండా ఊపి సంతకాల ప్రతులను విజయవాడకు తరలించారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే : రాష్ట్ర ఉర్దూ అకాడమీ ద్వారా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జీవితకాల సాఫల్య అవార్డు పొందిన కాచవరం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మహమ్మద్ ఇర్ఫాన్ పాషాను బుధవారం జరిగిన మండల పరిషత్తు సమావేశంలో ఘనంగా సత్కరించారు. ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, ఎంపీడీవో శకుంతల, తహసీల్దారు వెంకటేశ్వర్లు, ఎంఈవో పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

ఇర్ఫాన్ పాషాను సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

పాడి రైతులకు బోనస్ పంపిణీ

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే : కృష్ణా మిల్క్ యూనియన్ తిరువూరు క్లస్టర్ పరిధిలోని పాల ఉత్పత్తిదారుల సంఘాల్లోని సభ్యులకు 2025-26 ఏడాదికి సంబంధించి రెండో విడత బోనస్‌ను తిరువూరు మండలం లక్ష్మీపురం పాల శీతల కేంద్రంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. జిల్లా పాలకవర్గ సభ్యుడు బి.రామచంద్రరావు, జిల్లా ట్రస్ట్ సభ్యుడు పి.సత్యనారాయణ, జిల్లా ఫీడ్ కమిటీ సభ్యుడు సూరయ్య, మేనేజర్ దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

జి.కొండూరు, న్యూస్‌టుడే : చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన ఇది. పోలీసుల సమాచారం మేరకు.. జి.కొండూరు మండలం ఆత్కూరుకు చెందిన దడదాసుల అఖిల్‌రాకేష్(25) కొండపల్లి పారిశ్రామికవాడలోని ఓ ఫార్మా కంపెనీలో మిషన్ ఆపరేటర్‌గా పని చేస్తుంటాడు. బెట్టింగ్‌కు అలవాటు పడి తీర్చలేనంత అప్పులు చేయడంతో మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో సోమవారం పురుగు మందు తెచ్చుకుని గ్రామ శివారులోని పొలంలోకి వెళ్లి దాన్ని తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. తండ్రి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు జి.కొండూరు ఎస్సై కె.సతీష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కృష్ణానదిలో గుర్తు తెలియని మృతదేహం

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ఫెర్రీ సమీపంలోని కృష్ణానదిలో గుర్తు తెలియని మృతదేహం కొట్టుకురావడం మత్స్యకారులు బుధవారం సాయంత్రం గుర్తించారు. నది మధ్యలో మృతదేహం ఉండటంతో ఆ విషయాన్ని పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందికి తెలిపారు. అప్పటికే రాత్రి కావడంతో మృతదేహాన్ని బయటకు తీసేందుకు వీలులేక పోలీసులు కార్యక్రమాన్ని గురువారం రోజుకు వాయిదా వేసినట్లు మత్స్యకారులు చెప్పారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

శ్రద్ధాంజలి

మంచికి మారుపేరుగా, అందరి హృదయాలలో నిలిచిన మీరు భౌతికంగా మాకు దూరమైనా మీ మధుర స్మృతులు మా మదిలో సదా పదిలం. మీ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

శ్రీ కంకట మోహనరావు గారు (విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు), సెక్రటరీ, APSGREA, VSPT

ప్రత్తిపాటి ధనరాజు Rtd. హెడ్ మాస్టారు | పెటేటి కృష్ణయ్య మాజీ D.T.F. స్టేట్ ప్రెసిడెంట్ | అప్పికట్ల కుమార్
ఫిరంగి ప్రియయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ APSGREA, VSPT | మేసిపాం ఆదాం Rtd. L.F.L (H.M) | గండ్రపు బుజ్జయ్య Rtd. APSRTC D.C(E) NZD.
కాశీ నరసింహారావు అసోసియేట్ అధ్యక్షులు APSGREA, VSPT | కారుమంచి దేవదానయ్య Rtd. L.F.L (H.M) | పాపబత్తిని శేషయ్య ఉపాధ్యక్షులు APSGREA, VSPT
జువ్వనపూడి భాస్కరరావు Rtd. ఫార్మసిస్ట్ సూపర్‌వైజర్ | కట్ల ఉషాకుమారి S.A. Eng Z.P.H.S | పల్లి సోము దాసు టీచర్
నలజాల నూకరాజు Rtd. L.F.L (H.M) ప్రెసిడెంట్, APSGREA, VSPT | విశ్వనాథపల్లి బాలాజీ S.A. సోషల్, K.R.పర్రు | K.J.V. భూషణం S.A. సోషల్, ZPHS
J.T. రాజేంద్రప్రసాద్ కోశాధికారి, APSGREA, VSPT | కన్నెల కృష్ణమోహన్ S.A. P.S. పుట్రేల | బొర్రు విజయకుమార్ విజయ ఆర్ట్స్
కలపాల ముత్యాల్ Rtd. ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ | తామాడ అరుణ టీచర్ | అప్పికట్ల నిరీక్షణరావు Real Estate
ఉన్నంపల్లి నాగేశ్వరరావు Rtd. టీచర్ | జుజ్జవరపు జాషువా S.A. తెలుగు, ZPHS, పుట్రేల | లామ్ చార్లెస్ Real Estate
నూతక్కి సురేష్‌బాబు తహసీల్దార్, నందిగామ | రావూరి నరసింహారావు S.A. తెలుగు, ZPHS, విస్సన్నపేట | నర్గిరికొండ నాగేశ్వరరావు కారం మిల్లు

(c) eenadu

నందిగామ

•నందిగామ •జగ్గయ్యపేట

విద్యార్థి అభ్యున్నతిలో క్రీడా స్ఫూర్తి ప్రధానం

విజేతలకు బహుమతులు అందజేసిన కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య తదితరులు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రీడాస్ఫూర్తి కలిగి ఉండాలని కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం పేర్కొన్నారు. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో స్థానిక బాలుర హైస్కూల్లో మూడు రోజులుగా నిర్వహిస్తున్న బాలబ్బె తన్నస్పర్ధ 14వ క్రీడోత్సవంలో ఆయన బహుమతులు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ బాలల్లో నైపుణ్యం తీసుకురావడానికి తాతయ్య చేస్తున్న కృషి మార్గదర్శకమన్నారు. తాతయ్య మాట్లాడుతూ తాను చేపట్టిన క్రీడోత్సవాన్ని విజయవంతం చేయడంలో విద్యార్థులు, క్రీడోపాధ్యాయుల కృషి గొప్పదని, ఈ మేరకు దశాబ్దిపూర్తి క్రీడలు ప్రేరణ కలిగించాయని తెలిపారు. జూనియర్ విభాగం విజేతలకు అంతర్జాతీయ వెయిట్‌లిఫ్టింగ్ విజేత గెలిచిన ఆదంసాబ్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ ఛైర్మన్ శ్రీరాంసుబ్బారావు, నాయకులు శ్రీరాంచిన బాబు, కొత్తమాసు మల్లికార్జునరావు, దూళిపాళ లక్ష్మణరావు, కొణిజేటి రామలక్ష్మి, కనూరి కిశోర్, గుంజపల్లి వెంకటావ్ తదితరులు పాల్గొన్నారు.

★ క్రీడోత్సవంలో చేసు, తపోవన్ పాఠశాలలు వరుస స్థానాల్లో నిలిచాయి. సీనియర్ బాలుర కబడ్డీలో చేసు, విజ్ఞాన్, జూనియర్ బాలుర కబడ్డీలో ఆదిత్య, తపోవన్, జూనియర్ బాలుర ఖోఖోలో చేసు, న్యూహోప్, సీనియర్ బాలుర వాలీబాల్‌లో న్యూహోప్, తపోవన్, సీనియర్ బాలికల కబడ్డీలో చేసు, తపోవన్ పాఠశాల, జూనియర్ బాలికల ఖోఖోలో చేసు, బాలుర రగ్బీలో తపోవన్, జూనియర్ బాలికల షటిల్‌లో ఎస్‌ఆర్‌వీఎం, శ్రీచైతన్య, సీనియర్ బాలికల షటిల్‌లో లిటిల్ ఏంజెల్స్, తపోవన్, జూనియర్ బాలుర షటిల్‌లో చేసు, తపోవన్, సీనియర్ బాలుర షటిల్‌లో తపోవన్, సిటీ సెంట్రల్ పాఠశాలలు వరుస స్థానాల్లో నిలిచాయి.

సమన్వయంతో పని చేయాలి

మాట్లాడుతున్న ఆర్డీవో బాలకృష్ణ, పక్కన ఏసీపీ తిలక్, ఈవో మహేశ్వరరెడ్డి

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: శ్రీగోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి, సహదేవత రంగులోత్సవంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ కోరారు. ఈసందర్భంగా ఉత్సవాలపై అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్, రెవెన్యూ, విద్యుత్తు, పోలీస్, అగ్నిమాపక, దేవాదాయ శాఖ అధికారులు ఆయా శాఖల పరిధిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆయన మాట్లాడుతూ జనవరి 5న పెనుగంచిప్రోలు నుంచి అమ్మవారు, సహదేవతల 11 విగ్రహాలు రంగుల కోసం జగ్గయ్యపేటకు తీసుకెళ్తారని.. తిరిగి జనవరి 29న తీసుకొస్తారని చెప్పారు. అమ్మవారి ప్రాంగణంలో నాణ్యత ఉండాలని చెప్పారు. ఆలయ అధికారులు పోలీస్ వారితో సమన్వయం చేసుకొని ఉత్సవాలు జరిగే అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. దీనికి అనుగుణంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయాలని కోరారు. రహదారుల అభివృద్ధి చేయాలని, బారికేడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. పెద్ద తిరునాళ్లలో అమ్మవారి కళ్యాణం, దీక్షా స్వాములు తిరుముడి సమర్పణ, భోజనాల దగ్గర పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండ పంచాయతీ, దేవాదాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తాటాకు పందిళ్లు, దుకాణాలు ఏర్పాటుకు అనుమతులు ఇవ్వకూడదన్నారు. కార్యక్రమంలో నందిగామ ఏసీపీ బాలగంగాధర తిలక్, ఆలయ ఈవో మహేశ్వరరెడ్డి, ఈఈ రమాదేవి, తహసీల్దార్ శంకర్‌రావు, ఎంపీడీవో శ్రీను, ఆర్‌అండ్‌బీ డీఈ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఇతరుల హక్కులకు భంగం కలిగించకూడదు

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రియాజ్

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్ సూచించారు. బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా నందిగామ చైతన్య డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ హక్కులుంటాయని, ఇతరుల హక్కులకు భంగం కలిగించకూడదని చెప్పారు. విద్యార్థులు చట్టాల గురించి అవగాహన పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, కోశాధికారి షేక్ ఆజాద్, కార్యవర్గ సభ్యుడు వేల్పుల కిషోర్, న్యాయవాదులు పెసరమల్లి సురేష్, కొమ్మినేని మౌళేశ్వరరావు, గుర్రాల వెంకటరత్నం, షేక్ దాదాసాహెబ్, ఎ.బాలాజీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు

చందర్లపాడు, న్యూస్‌టుడే: తుర్లపాడు, చందర్లపాడు గ్రామాల మధ్య పంచాయతీరాజ్ రహదారి అభివృద్ధికి రూ.3.84 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. అధ్వానంగా మారిన రోడ్డుతో రాకపోకలు ఇబ్బందిగా మారాయి. గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులపై 'ఈనాడు'లో పలు పర్యాయాలు కథనాలు ప్రచురితమైన సంగతి పాఠకులకు విదితమే. దీనిపై స్పందించిన ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించారు. ఏడు కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంపై ఎన్టీఆర్ ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు మేకల సుధాకర్‌లు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, ఎంపీ కేశినేని శివనాథ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

అమ్మ చెంతకు వెళ్లడానికీ అవస్థలే..!

తిరుపతమ్మ ఆలయ రోడ్డు ఆక్రమణలతో ట్రాఫిక్ కష్టాలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే

పెనుగంచిప్రోలు శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లే రోడ్డులో ట్రాఫిక్ సమస్యలతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారికి ఇరువైపులా ఆక్రమణలతో మరింత ఇరుకుగా తయారైంది. ఎదురుగా మరో వాహనం వస్తే తప్పుకోవడానికి వీలుకాని పరిస్థితి నెలకొంది. నిత్యం వందల వాహనాలు ఈ దారిలోనే ప్రయాణించడంతో కొన్ని సందర్భాల్లో వాహనాలు నిలిచిపోతున్నా ఆలయ అధికారులు, పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదు.

★ స్థానిక పోలీస్‌స్టేషన్ సెంటర్ నుంచి అమ్మవారి ఆలయం వరకు అర కిలోమీటరు పొడవైన రోడ్డు ఉంది. జిల్లా పరిషత్తు పరిధిలో ఉన్న రోడ్డుకి ఇరువైపులా వ్యాపారాలు నిర్వహిస్తుంటారు. ఇరుకు రోడ్డులో ఆక్రమణలు పెరుగుతున్నా.. జిల్లా పరిషత్తు అధికారులు పట్టించుకోవట్లేదు. గత తెదేపా ప్రభుత్వంలో విజయవాడ రోడ్డులో చెరువు కట్ట నుంచి పోలీస్ స్టేషన్ వరకు, పాత సినిమా హాలు సెంటర్ వరకు ఆర్ అండ్‌బీ రహదారులను విస్తరించారు. గ్రామస్థులు సహకారంతో 33 అడుగుల రోడ్డుగా విస్తరించడంతో రాకపోకలకు అనువుగా మారింది. పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి ఆలయం వరకు వెళ్లే రోడ్డులో కష్టంగా ఉంటుంది. ప్రతి శుక్ర, ఆదివారాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు వాహనాల్లో ఆలయానికి వస్తుంటారు. పలు డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు ఆలయం వరకు వెళ్లి తిరిగి వెళ్తుంటాయి. దీని వల్ల ఒక బస్సు వెళ్తుంటే.. మరో వాహనం వస్తే తప్పుకోవడానికి వీలు కావట్లేదు.

ఆలయానికి వెళ్లే మార్గంలో ఆగిన వాహనాలు

రహదారులు అభివృద్ధి చేయాలి

★ గ్రామంలోకి రాకుండానే విజయవాడ వైపు నుంచి వచ్చే భక్తులు సుబ్బాయిగూడెం రోడ్డు నుంచి మైత్రీ రోడ్డు ఉంది. దీన్ని అభివృద్ధి చేస్తే నేరుగా వాహనాలు గుడి వద్దకు వెళ్తాయి. ★ కాజ్‌వే నుంచి మునేరు పక్క నుంచి ఆలయం వరకు సిమెంట్ రోడ్డు నిర్మిస్తే రాకపోకలకు ఇబ్బందులు తప్పుతాయి. దీనిపై ఆలయ అధికారులు, పాలకులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పోలీస్ స్టేషన్ సెంటర్‌లోనే కష్టాలు

పోలీస్‌స్టేషన్ సెంటర్‌లోనే ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుంది. ఈ ప్రాంతంలో రోడ్డును ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేశారు. రోడ్డుపైనే తోపుడు బండ్లు పెట్టి వ్యాపారాలు చేస్తున్నారు. రోడ్డుపైనే వాహనాలు పెడుతున్నారు. ముఖ్యమైన రోడ్లలోనే ఆటోస్టాండ్‌లు ఏర్పాటు చేశారు. ఇక్కడే పార్కింగ్ చేస్తున్నారు. దీనివల్ల రోడ్డు మలుపులో వాహనాలు వెళ్లడానికి వీలుకాని పరిస్థితుల్లో ట్రాఫిక్ స్తంభించిపోతుంది.

విజేతలకు అభినందన

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా బనగానపల్లెలో ఈనెల 7న ఆంధ్రప్రదేశ్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో కోలా ఫ్రాంక్ సమక్షంలో నిర్వహించిన కరాటే ఛాంపియన్‌షిప్‌లో జగ్గయ్యపేటకు చెందిన వారియర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారు. సిహెచ్.అభినవ్, పి.అభిషేక్, సిహెచ్.గౌతమ్ హర్ష, పి.మోక్షజ్ఞ పతకాలు సాధించారు. ఈ సందర్భంగా వారు బుధవారం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యను మర్యాదపూర్వకంగా కలవగా.. వారిని అభినందించారు. కార్యక్రమంలో కరాటే పూజ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యాన్ని పెంచే పరిశ్రమలను తరిమికొట్టాలి

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: కాలుష్యాన్ని పెంచే ఫార్మా కంపెనీల వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు, వాటిని వెంటనే తరిమికొట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని విస్సన్నపేటయనగర్, శాంతినగర్‌లలో సీపీఎం నాయకులు బుధవారం పర్యటించారు. కాలుష్యం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాసాగర్‌లోని ఫార్మా కంపెనీల వల్ల జగ్గయ్యపేటలోని విస్సన్నపేటయనగర్, శాంతి నగర్, డేవిడ్‌నగర్, టీచర్స్‌కాలనీ, షేర్‌మహమ్మద్‌పేట, సాయినగర్ తదితర ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. భూగర్భ జలాలు కలుషితం కావడం వల్ల కనీసం నీరు వాడుకోవడానికి వీలులేకుండా పోయిందన్నారు. దీంతో చర్మ, కిడ్నీ, క్యాన్సర్ వ్యాధుల బారిన పడుతున్నారని చెప్పారు. ఈ పరిశ్రమలను తొలగించేవరకు స్థానిక ప్రజలతో కలిసి సీపీఎం ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నాగమణి, నాగేశ్వరరావు, వి.వి.రాంప్రసాద్, రాజేశ్వరి, శేషు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మండల ఖాజీ నియామకం

జుజ్జూరు(వీరులపాడు), న్యూస్‌టుడే: వీరులపాడు మండల ఖాజీగా కరీముల్లాను నియమిస్తూ మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఉర్దూ అకాడమీ ఛైర్మన్ షిబ్లీ ఆయనకు బుధవారం విజయవాడలో నియామకపత్రాన్ని అందజేశారు. తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు, డీసీ ఛైర్మన్ కాపా రాంబాబుకు కరీముల్లా కృతజ్ఞతలు తెలిపారు.

రైతుల సమస్యలు పరిష్కరించండి

మంత్రి అచ్చెన్నాయుడును కలిసిన కోగంటి బాబు తదితరులు

కంచికచర్ల, న్యూస్‌టుడే: పత్తి కొనుగోలులో నిబంధనలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోగంటి బాబు వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడును కోరారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రి అచ్చెన్నాయుడుకు విజయవాడలోని ఆయన కార్యాలయంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. పెసలు, మొక్కజొన్నలు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలు విన్న మంత్రి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ఆధ్యాత్మిక విలువల పెంపునకు దీక్ష దోహదం

అయ్యప్ప పడి పూజలో పాల్గొన్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

కంచికచర్ల, న్యూస్‌టుడే : అయ్యప్ప దీక్ష సన్మార్గంలో నడిచేలా విలువలు నేర్పుతూ, జీవితానికి సరైన అర్థం చెబుతుందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. కంచికచర్ల శివసాయి క్షేత్రంలో బుధవారం నిర్వహించిన మహా పడి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒక్కరూ నియమ నిష్ఠతో జీవించడమే అయ్యప్ప దీక్ష అర్థమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక విలువల పెంపునకు దోహదం చేస్తాయని చెప్పారు. ఆలయ ప్రధాన అర్చకుడు కె.పద్మనాభ నంబూద్రి (పప్పా స్వామి) నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అయ్యప్పలు భారీగా పాల్గొన్నారు.

ప్రకృతి సాగుపై శిక్షణ

నందిగామ గ్రామీణం: మండలంలోని పెద్దవరం, చెర్వుకొమ్ముపాలెం గ్రామాల్లో బుధవారం ఏపీసీఎన్‌ఎఫ్ ఆధ్వర్యంలో ప్రకృతి విధానంలో పంటల సాగుపై విజయవాడ నుంచి వచ్చిన ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్సు పర్సన్లకు (ఐసీఆర్పీ) శిక్షణ ఇచ్చారు. పెద్దవరంలో రైతు శ్రీనివాసనాయక్ ఇరవై సెంట్లలో ఏటీఎం విధానంలో సాగుచేస్తున్న పంటలు, చెర్వుకొమ్ముపాలెంలోని రైతు శ్రీనివాసరావు ఆయిదు ఎకరాల్లో ప్రకృతి విధానంలో సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. సస్యరక్షణకు ఉపయోగించే కషాయాల తయారీపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఏపీసీఎన్‌ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజరు వై.శంకర్‌నాయక్, మార్కెటింగ్ అధికారి అంజిరెడ్డి, స్థానిక ఐసీఆర్పీ శ్రీనివాసనాయక్ తదితరులు పాల్గొన్నారు.

టెట్ పరీక్షపై రివ్యూ పిటిషన్ వేయాలి

ఆర్డీవో కార్యాలయం వద్ద యూటీఎఫ్ నాయకుల నిరసన

నందిగామ, న్యూస్‌టుడే: స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద బుధవారం ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య(యూటీఎఫ్) నాయకులు నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ ఏవో రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా సంఘం జిల్లా సహాధ్యక్షుడు మన్నేపల్లి కృష్ణయ్య, కార్యదర్శులు జిల్లేపల్లి సుధానంద్, బొద్దుకోలు రమణయ్య మట్లాడుతూ విద్యాహక్కు చట్టానికి వెంటనే సవరణ చేయాలని కోరారు. సుప్రీంకోర్టు టెట్ పరీక్షపై ఇచ్చిన తీర్పుపై కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రివ్యూ పిటిషన్లు దాఖలు చేయాలన్నారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు రెండేళ్లలోపు టెట్ పరీక్ష తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలని, లేకపోతే సర్వీసు నుంచి తొలగించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని చెప్పారు. దీనివల్ల రాష్ట్రంలో ఎంతో మంది ఉపాధ్యాయుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తగు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘ ఆడిట్ కమిటీ కన్వీనర్ మహేశ్వర వెంకటేశ్వరరావు, మండలాల నాయకులు అల్లిక నరసింహారావు, బెనర్జీ లక్ష్మీనారాయణ, ఫణీంద్రకుమార్, రామారావు, శ్రీనివాసరావు, కుమారస్వామి, రామారావు, సత్యం, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా కదిలి..పనులు చేపట్టి..

గొట్టుముక్కల హిందూ శ్మశానవాటిక మెరక పనులు

గొట్టుముక్కల(కంచికచర్ల) : గొట్టుముక్కలలో శ్మశానవాటికల అభివృద్ధి పనులు చురుకుగా సాగుతున్నాయి. గ్రామ తెదేపా నాయకుడు గోగినేని అమర్నాథ్ ఆర్థిక సహకారంతో వాటిల్లోని కంప చెట్లను తొలగించి మెరక చేయడం, హిందూ శ్మశానవాటికకు ప్రహరీ నిర్మాణం వంటి పనులు చేపట్టారు. హిందూ శ్మశానవాటిక అభివృద్ధి పనులకు గ్రామస్థులు కొందరు ఆర్థిక సహకారం అందించినట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇప్పుడు పనులు చేపట్టడం సంతోషంగా ఉందని గ్రామస్థులు తెలిపారు.

హిందూ సమ్మేళన సభా ప్రాంగణానికి భూమిపూజ

జగ్గయ్యపేట: ఈనెల 14న జగ్గయ్యపేటలో నిర్వహించనున్న హిందూ సమ్మేళన సభకు నిర్దేశించిన కోదాడ రోడ్డు సిటీ సెంట్రల్ స్కూల్ క్రీడా ప్రాంగణ స్థలంలో బుధవారం ఆహ్వాన కమిటీ ప్రతినిధులు భూమి పూజ నిర్వహించారు. నాగకృష్ణశర్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు కోలపల్లి బుల్లిబాబు, బాలగంగాధర్ తిలక్, చంద్రశేఖర్, నీలిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

మునేటి కాలువలో నీరేదీ?

రబీ పంటలపైనే అన్నదాతల ఆశలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

రబీలో వేస్తున్న పంటలకు సాగునీటి కోసం అన్నదాతలు ఎదురుచూస్తున్నారు. అధిక వర్షాలతో ఖరీఫ్ పంటలు చేతికందక, దిగుబడి లేక నష్టపోయారు. ఈ నష్టాల నుంచి తేరుకోవడానికి రబీ పంటలపై ఆశలు పెంచుకున్నారు. తీరా మునేటి కాలువకు నీరు సరఫరా నిలిచి ఈ పంటలను ఎలా దక్కించుకోవాలని ఆవేదన చెందుతున్నారు. సన్న, చిన్నకారు రైతులు, కౌలు రైతుల నుంచి ఎకరానికి రూ.వెయ్యి వసూలు చేస్తున్నారు. ఖరీఫ్ నష్టాల నుంచి ఇంకా తేరుకోని కర్షకులు మునేటిలో ఇసుక కట్టపోయించడానికి సొమ్ములు ఇవ్వాల్సి రావడం మరో భారంగా మారింది.

వత్సవాయి మండలం పోలంపల్లివద్ద మునేటి ఆనకట్ట నుంచి మునేటి ప్రధాన కాలువ వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ మండలాల వరకు విస్తరించింది. ఈ కాలువ ఆయకట్టులో 20 వేల ఎకరాల్లో మెట్ట, మాగాణి పంటలు సాగు చేస్తున్నారు. అధిక వర్షాలకు వరి, పత్తి పంటలు దెబ్బతిన్నాయి. రైతులకు పెట్టుబడి ఖర్చులూ రాలేదు. ఈ నష్టాన్ని పూడ్చుకోవడానికి రబీ పంటగా మొక్కజొన్న సాగుచేస్తున్నారు. మిర్చి సాగవుతోంది. ఈ పరిస్థితుల్లో పోలంపల్లి డ్యాం వద్ద మునేటిలో తెలంగాణ పరిధిలో ఇసుక కట్టకు గండిపడింది. ఈ గండి పూడ్చడానికి ఇరిగేషన్‌శాఖ అధికారులు రూ.71 లక్షలు మంజూరు చేయాలని ప్రతిపాదించారు. తెలంగాణ రైతులు తమకు నష్టపరిహారం చెల్లిస్తేనే గండి పూడ్చనిస్తామని చెబుతున్నారు. ఇసుక కట్టను ఏర్పాటు చేస్తేనే మన ప్రాంతంలోని రైతులకు సాగునీరు అందుతుంది. అయితే కట్ట గండి పూడ్చడానికి నిధులు మంజూరు కాలేదని జలవనరుల శాఖ వర్గాలు తెలిపాయి.

మాగల్లు వద్ద మునేరులో అడుగంటిన నీరు

ఎకరానికి రూ.వెయ్యి వసూలు

మునేటి ప్రధాన కాలువ ఆయకట్టులో రబీలో సాగుచేస్తున్న పంటలను కాపాడేందుకు ఇసుక కట్టను పోయించడానికి ఎకరానికి రూ.వెయ్యి వసూలు చేస్తున్నారు. పది ఎకరాలు సాగు చేస్తున్న రైతు రూ.10 వేలు చెల్లిస్తున్నారు. ఏటిపట్టు గ్రామాలైన మాగల్లు, సోమవరం, కొండూరు, రామిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో కొందరు రైతు నాయకులు రూ.లక్షల్లో సొమ్ములు వసూలు చేసి నీటిసంఘాల అధ్యక్షులకు అందజేస్తున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ఇసుక కట్టను తాత్కాలికంగా ఏర్పాటు చేసినా రైతులపై భారం తగ్గుతుంది. మిర్చి, మొక్కజొన్న పంటలకు నీటి తడులు అవసరమని, ప్రభుత్వ నిధులు మంజూరుకు జాప్యం అవుతుందని..ఎకరానికి రూ.వెయ్యి చెల్లించామని రైతులు చెప్పారు. ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్‌శాఖ అధికారులు స్పందించి ఇసుకకట్టను యుద్ధప్రాతిపదికన పూడ్చడంతోపాటు వారబందీ పద్ధతిలో కాలువ చివరి ఆయకట్టుకు నీరందేలా పర్యవేక్షించాలని కర్షకులు కోరుతున్నారు.

శివాలయం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

ఈనాడు కథనానికి స్పందన

ఆలయంలో రాతి స్తంభాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ సౌమ్య

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ శుక శ్యామలాంబ సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయంలో (శివాలయం) సీజీఎఫ్ నిధులు రూ.1.30 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆదేశించారు. ఈనెల 9న 'ఈనాడు'లో 'శివయ్యా..క్షమించు!' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆమె స్పందించారు. శివాలయాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న ఉపాలయాలను పరిశీలించారు. శివాలయ గర్భాలయంలో గోడలకు పాతరంగులు, సున్నం తొలగించి శిల్పకళా వైభవం కనిపించేలా చేస్తున్న పనులను వీక్షించారు. గర్భాలయంలో సున్నితమైన పనులను నిపుణుల పర్యవేక్షణలో చేస్తున్నామని అర్చకులు వివరించారు. పురాతన రాతి స్తంభాలు, నందీశ్వరుని విగ్రహాలను పరిశీలించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త వాసిరెడ్డి మురళీరాఘవకుమార్ తన సొంత నిధులతో నిర్మించే ప్రహరీ పనులు, శివాలయ మారేడు వనంలో నిర్మించిన కార్యాలయ భవనాలను పరిశీలించారు. శివాలయ పురాతన కోనేరును సంరక్షించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈవో కంచర్ల సురేష్, వేదపండితులు దండిభొట్ల బాలకృష్ణశాస్త్రి, వైఎస్ ఆర్కే ప్రసాద్‌తో పనులపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అర్చకులు ఆమెకు వేదాశీర్వచనాలు పలికారు.

గోనె సంచులు సరఫరా

మాగల్లు రైతు సేవా కేంద్రం వద్ద గోనెసంచులు దింపుతున్న కార్మికులు

మాగల్లు (నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని మాగల్లు సొసైటీకి బుధవారం గోనెసంచులు పంపారు. ఈనెల 10న 'ఈనాడు'లో 'వరి రైతుల్లో కలవరం' శీర్షికన ప్రచురితమైన కథనానికి రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు స్పందించారు. మునగచర్ల రాధికా శ్రీనివాస రైస్ మిల్లు నుంచి 8 వేల గోనె సంచులను పంపారు. మాగల్లు రైతుసేవా కేంద్రంలో వీటిని రైతులకు అందుబాటులో ఉంచారు. రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, ధాన్యం విక్రయించిన రైతులకు రెండు రోజుల్లో సొమ్ములు బ్యాంకు ఖాతాలకు జమవుతున్నాయని సొసైటీ అధ్యక్షుడు సూరంపల్లి అప్పారావు, కార్యదర్శి ఎం.పూర్ణచంద్రావు తెలిపారు.

సస్యరక్షణ చర్యలతో తామరపురుగుల నివారణ

మిర్చి పైరు పరిశీలిస్తున్న కో-ఆర్డినేటర్ రవికిశోర్, ఏడీఏ భవానీ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మిర్చి పైర్లలో తామర పురుగుల వృద్ధి చెందడంతో నష్టం వాటిల్లుతుందని గరికపాడు కేవీకే సమన్వయకర్త ఎం.రవికిశోర్ తెలిపారు. అనిగండ్లపాడులో మిర్చి పైర్లను బుధవారం పరిశీలించారు. అనంతరం ఉద్యాన పంటల్లో యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ తామర పురుగుల నివారణకు పురుగుల మందులు విపరీతంగా పిచికారి చేయటంతో లాభం కన్నా నష్టం వాటిల్లుతుందన్నారు. సమగ్ర రక్షణ చర్యలతో తామర పురుగుల ఉద్ధృతిని తగ్గించవచ్చని తెలిపారు. ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ కె.లక్ష్మీకళ మాట్లాడుతూ తామర పురుగులు, మామిడి తోటల్లో తేనే మంచు పురుగుల నివారణ చర్యలు వివరించారు. కార్యక్రమంలో డీడీఏ వెంకటేశ్వర్లు, ఏడీఏ సి.భవాని, ఉద్యాన అధికారిణి నీలిమ తదితరులు పాల్గొన్నారు.

18న సెమీక్రిస్మస్ వేడుకలు

కరపత్రాలు ప్రదర్శిస్తున్న సేవకులు

నందిగామ, న్యూస్‌టుడే: స్థానిక నూతన యేరూషలేం ప్రార్థనా మందిరంలో బుధవారం సేవకుల సదస్సు నిర్వహించారు. దీనిలో ఈనెల 18న నిర్వహించనున్న సెమీ క్రిస్మస్ వేడుకల కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా సంఘ అధ్యక్షుడు ఎమ్.డేవిడ్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన శాంతి, ప్రేమ మార్గంలో నడుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రతినిధులు లాల్‌బహదూర్‌శాస్త్రి, జయరాజు, జోసఫ్, వినీల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది, పక్కన నిర్వాహకులు, నాయకులు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: ముచ్చింతాలలో జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు టీడీ జనార్దన్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మేరకు సుమారు 570 మంది రోగులకు వైద్యసేవలందించి మందులు పంపిణీ చేశారు. వీరిలో 280 మందికి కంటి పరీక్షలు చేయగా 160 మందికి కళ్లజోళ్లు అవసరమని నిర్ధారించారు. 68 మందికి కంటి శుక్లాల శస్త్రచికిత్సలు చేయాలని నిర్ణయించగా త్వరలో శంకర్ నేత్రాలయంలో చేయించి కళ్లజోళ్లు అందిస్తామని సంస్థ సమన్వయకర్త కట్టా వెంకట నరసింహారావు తెలిపారు. సుమారు 290 మందికి సాధారణ వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేగినేటి గోపాలకృష్ణమూర్తి, మండల తెదేపా అధ్యక్షుడు చింతల వెంకటసీతారామయ్య, మాజీ సర్పంచి జిల్లేపల్లి సుధీర్‌బాబు, నాయకులు నలజాల రాజు, పొన్నం నరసింహారావు, గుజ్జర్లపూడి వెంకటేశ్వర్లు, బాబూరావు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

గృహ హింస కేసు నమోదు

కంచికచర్ల, న్యూస్‌టుడే : అదనపు కట్నం తీసుకురావాలంటూ భర్త తనను హింసిస్తున్నాడని వివాహిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు గృహ హింస కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి.విశ్వనాథ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం..కంచికచర్లకు చెందిన డి.సుధారాణికి, ఎ.కొండూరు మండలం చీమలపాడుకు చెందిన రవికి పది సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి సంతానం లేరు. గత కొద్దికాలంగా భర్త రవి అదనపు కట్నం తేవాలంటూ తనను శారీరకంగా హింసిస్తున్నాడని సుధారాణి బుధవారం కంచికచర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆమేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

పాల ఉత్పత్తిదారులకు నగదు పంపిణీ

వత్సవాయి, జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: కృష్ణామిల్క్ యూనిట్ చిల్లకల్లు క్లష్టర్ పరిధిలోని వత్సవాయి మండలం మంగొల్లు పాలసహకార సంఘంలో సభ్యులకు అధ్యక్షుడు నరేష్ 10 శాతం ధర వ్యత్యాస నగదును అందజేశారు. 1,150 మంది సభ్యులకు రూ.2.35 లక్షల మొత్తాన్ని పంపిణీ చేశారు.

పెనుగంచిప్రోలు: ముళ్లపాడు గ్రామంలో పాల కేంద్రంలో బుధవారం ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ చేశారు. పాలు పోస్తున్న 174 మంది రైతులకు రూ.1,79,990 అందజేశారు. పాల విక్రయాలకు రూ.100 వస్తే.. రూ.10 చొప్పున బోనస్ ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు, పాలకేంద్రం అధ్యక్షుడు కొత్తపల్లి రామనాథం, సూపర్‌వైజర్ రామకృష్ణ, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

? పట్టణంలోని పెద్దశివాలయం వీధుల్లో డ్రెయినేజీ పూడికలు తీసి వదిలేశారు. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. **-స్థానికులు** ✔ వెంటనే స్పందించిన ఆయన సిబ్బందితో పూడిక తొలగిస్తాం. **- వెంకటకృష్ణారావు, మున్సిపల్ కమిషనర్** ?పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో చెత్త కుప్పలు వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. **- స్థానికులు** ✔ వెంటనే సిబ్బందితో చెత్త కుప్పలు తొలగిస్తాం. **- వెంకటకృష్ణారావు, మున్సిపల్ కమిషనర్** –న్యూస్‌టుడే, జగ్గయ్యపేట గ్రామీణం

(c) eenadu

విజయవాడ తూర్పు

బాల్య వివాహ రహిత పోస్టర్ ఆవిష్కరణ

నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బాల్య వివాహ రహిత ఏపీ పోస్టర్‌ను రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి బుధవారం ఆవిష్కరించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి, డైరెక్టర్ వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, ఎన్టీఆర్ కలెక్టరేట్

ధరవరలు

వంకాయలు-20/30, టమాటా-34, బెండ-44, పచ్చిమిర్చి-42, కాకర-36, బీర-44/50, క్యాలీ ఫ్లవర్-22/25, క్యాబేజీ-24, క్యారెట్-42, దొండ-32, బంగాళదుంప-29, ఉల్లిపాయలు-24, గోరుచిక్కుడు-48, దోస-34, సొర-25/20, పొట్ల-35, అరటికాయ-7/8, చామదుంప-26, అల్లం-80, మునగ-20/18, ఆకు కూరలు (కట్ట)-3, కంద-40, బీట్‌రూట్-40, కీరదోస-34, బీన్స్-82/90, క్యాప్సికమ్-70, చింతకాయలు-60, నిమ్మ (డజను)-12/18, కొత్తిమీర-8/15, పుదీనా-5/15, ముల్లంగి-10, పచ్చిమామిడి-20/22 (నిన్నటిది). నగరంలోని రైతు బజార్లలో ఈ ధరలు (రూ.లో) వర్తిస్తాయి. - ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ

ప్రధాన రహదారులను అభివృద్ధి చేస్తాం

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ప్రధాన రహదారులన్నింటినీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. బల్లెం వారి వీధి, టవర్ క్లైవ్ రోడ్డు, మహానాడు మార్గాలను విస్తరించి నిర్మాణాలను చేపట్టేలా చేస్తున్నామన్నారు. మూడో డివిజన్ కామినేని నగర్ పార్కు ఏరియాలో ఎమ్మెల్యే బుధవారం పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం సుమారు రూ.20 లక్షలతో చేపట్టిన పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాయకులు తాడి బాబూరావు, గద్దె రమేష్, పేరేపి ఈశ్వర్, యలమంచిలి పండు, సూరిబాబు, గుత్తికొండ మోహన్‌రావు, బండి సాయి కోమలి, రాజనాల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

పటమట, న్యూస్‌టుడే: మహిళల ఆర్థిక స్వావలంబనకు కేశినేని ఫౌండేషన్ కృషి చేస్తుందని ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ కేశినేని జానకిలక్ష్మి తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని 61 మంది మహిళా సమాఖ్య సభ్యులు హైదరాబాద్ ఎన్‌ఐఆర్‌డీలో ఐదు రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ తీసుకున్నారు. బుధవారం వారిని జానకిలక్ష్మి కలిసి శిక్షణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ శిక్షణను వినియోగించుకుని జీవనోపాధి మెరుగుపర్చుకోవాలని ఆమె సూచించారు. ఎన్‌ఐఆర్‌డీ సీనియర్ కన్సల్టెంట్ మహ్మద్ ఖాన్, ప్రొఫెసర్ కతిరేషన్, ఎన్టీఆర్ జిల్లా ఎన్‌ఐఆర్‌డీ కోఆర్డినేటర్ సొంగా సంజయ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ వివరాలు తెలుసుకుంటున్న జానకిలక్ష్మి

వక్ఫ్ ఆస్తుల నమోదు గడువు పెంచాలి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: వక్ఫ్ ఆస్తులను ఉమ్మీద్ పోర్టల్‌లో నమోదు ప్రక్రియ గడువు పెంచాలని సీఈవో మహ్మద్ అలీకి ముస్లిం ఐక్యకార్యాచరణ సమితి కన్వీనర్ షేక్ మున్నీర్ అహ్మద్ నేతృత్వంలో ముస్లిం పెద్దలు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఉమ్మీద్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడానికి గడువు డిసెంబరు 6తో ముగిసిందని చాలా వక్ఫ్ ఆస్తులు ఈ పోర్టల్ నమోదు కాని విషయాన్ని అధికారులు పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

ఇళ్ల కేటాయింపులో జాప్యంపై అసహనం

కౌన్సిల్ సమావేశంలో గందరగోళం.. వాగ్వాదం

తెదేపా మహిళా కార్పొరేటర్లను నెట్టేస్తున్న డిప్యూటీ మేయర్ శైలజారెడ్డి, వైకాపా సభ్యులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పేదల ఇళ్ల కేటాయింపులో జాప్యంపై సీపీఎం సభ్యుడు బోయి సత్యబాబు ప్రశ్నకు అధికారుల సమాధానాలు గందరగోళంగా మారాయి. ఈ వ్యవహారం అధికార, విపక్షాల మధ్య వాగ్వాదానికి దారి తీశాయి. కౌన్సిల్లో బుధవారం పేదల ఇళ్లపై సభ్యుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. ఇళ్లను త్వరలో అప్పగిస్తామంటూ హౌసింగ్, టిడ్కో అధికారులు సభ దృష్టికి తెచ్చినా సీపీఎం, వైకాపాలు అసహనం వ్యక్తం చేశాయి. జగనన్న కాలనీల్లో 60 వేల ఇళ్లు మంజూరుకాగా, ఏడేళ్లయినా ఒక్కటి అర్హులకు అప్పగించ లేదని సీపీఎం సభ్యుడు సత్యబాబు పేర్కొన్నారు. ఇళ్లు వస్తాయని వడ్డీకి తెచ్చి డబ్బులు కట్టిన పేదలు ఇబ్బందులు పడుతున్నారని, కొందరికి ఇళ్లు ఇవ్వకుండా రద్దు చేశారన్నారు. టిడ్కో ఇళ్లు ఇప్పటికీ కేటాయించలేదని వైకాపా సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. మేయర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదలు చెల్లించిన సొమ్ములో తమ ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ.25 కోట్లు తిరిగి ఇచ్చిందని చెప్పుకొచ్చారు. మేయర్ వ్యాఖ్యలను తెదేపా తిప్పికొట్టింది. వైకాపా కార్పొరేటర్లు జానారెడ్డి, శర్వాణిమూర్తి మాట్లాడుతూ ఇళ్లు ఇప్పిస్తామని కొందరు మోసం చేస్తున్నారని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను కొందరు వెనక్కి తీసుకుంటున్నారంటూ మేయర్, వైకాపా కార్పొరేటర్లు ఆరోపించారు. వారి ఆరోపణలను తెదేపా సభ్యులు తిప్పికొట్టారు. దీంతో వాగ్వాదం జరిగింది. అధికారులు వివరణ ఇస్తూ పూర్తిచేసిన ఇళ్లకు మౌలిక వసతులు కల్పిస్తున్నామని, 15 రోజుల్లో కొన్ని, మార్చిలో మరి కొన్ని ఇళ్లు అప్పగిస్తామని తెలిపారు.

పేరుపై గందరగోళం.. 27వ డివిజన్లోని ఓ కల్యాణమండపానికి చిట్యాల ఐలమ్మ పేరు పెట్టి బోర్డు తగిలించారు. దాన్ని కొందరు తొలగించారంటూ వైకాపా సభ్యులు కౌన్సిల్లో తీవ్ర రగడ చేశారు. బోర్డు ఎందుకు తీశారంటూ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపాదన ప్రభుత్వానికి పంపామని ఆయన బదులిచ్చారు. దీంతో వైకాపా కార్పొరేటర్లంతా మేయర్ పోడియం వద్దకు చేరి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన నినాదాలు చేశారు. అధికారంలోకి వచ్చాక, పలు తీర్మానాలను ప్రభుత్వానికి పంపి రద్దు చేయిస్తామంటూ మేయర్ బెదిరింపు ధోరణి ప్రదర్శించారు. ఆపై రంగా తదితర విగ్రహాలపై వాగ్వాదాలు సాగాయి.

నినాదాలు చేస్తున్న తెదేపా, భాజపా కార్పొరేటర్లు

వాహన డిపోలో అక్రమాలపై.. వాహన డిపో అక్రమాలపై తెదేపా, వైకాపా సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు, సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రూ.42 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన వాహనాలు ఏమయ్యాయని తెదేపా కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ ప్రశ్నించారు. డిపోలోని ఆయిల్ బంకును మూసివేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. వాహనాలకు జీపీఎస్ విధానం లేకపోవడంతో ఇంధనం దొంగిలిస్తున్నారని ఆరోపించారు. వైకాపా సభ్యులు మద్దతు పలికారు. మహాప్రస్థానం వాహనాలను నడపకపోవడంపై తెదేపా సభ్యులు ప్రశ్నించారు. వాహన డిపోకు ఏటా రూ.21 కోట్లు వెచ్చించడంపై సభ్యులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాహన డిపో నిర్వహణపై వైకాపా కార్పొరేటర్ జానారెడ్డి ఆరోపించారు.

కలుషితనీటిపై చర్చ.. పలు డివిజన్లలో తాగునీరు రంగు మారి, కలుషితంగా వస్తుందంటూ తెదేపా ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి పేర్కొన్నారు. తాగునీరు కలుషితంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మేయర్ భాగ్యలక్ష్మి, వైకాపా కార్పొరేటర్లు తెలిపారు. నీటి ట్యాంకులు శుభ్రం చేయడం లేదని పలువురు కార్పొరేటర్లు పేర్కొన్నారు. పాతపైపులు మార్చి సమస్య పరిష్కరిస్తామని కమిషనర్ వెల్లడించారు.

దుకాణాల బకాయిలు.. వాణిజ్య సముదాయాల్లోని దుకాణాల అద్దెల బకాయిలు రూ.26 కోట్లు ఉండడంపై తెదేపా ప్రశ్నించింది. చాలా మంది రూ.5-20 లక్షల మేర బకాయిలు ఉన్నారని తెలిపారు. కరోనా సమయంలో వసూలు చేయకపోవడంతో బకాయిలు పేరుకుపోయాయని మేయర్ సమర్థించారు.

కార్పొరేషన్ కబుర్లు

* భవానీదీక్షల విరమణకు వచ్చే భక్తులకు అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తిచేసినట్లు నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. పలు స్నానఘాట్లు, కెనాల్‌రోడ్డు, వినాయకుడి ప్రాంతాల్లో ఆయన బుధవారం పర్యటించి అధికారులకు పలు సూచనలు చేశారు. గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.
* నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు కార్యదర్శులకు స్వచ్ఛభారత్-ప్లాస్టిక్ రహిత నగరమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులు సూచించారు. బుధవారం నగరంలోని సూర్యారావుపేటలో వార్డు కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నగరాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

- న్యూస్‌టుడే, విజయవాడ నగరపాలక సంస్థ

భవానీ దీక్షల విరమణకు వైద్యారోగ్య సిబ్బంది సన్నద్ధం

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: గురువారం నుంచి విజయవాడ ఇంద్రకీలాద్రిపై జరిగే భవానీదీక్షల విరమణకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సన్నద్ధమైంది. గిరి ప్రదక్షిణ జరిగే ప్రాంతాల్లో 30 వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.ఎం.సుహాసిని బుధవారం తెలిపారు. కార్పొరేషన్ వద్ద ఆరు పడకలతో, ఇంద్రకీలాద్రిపై ఓంకారం టర్నింగ్ వద్ద మూడు పడకల ఆసుపత్రి ఏర్పాటు చేశామన్నారు. తొమ్మిది అంబులెన్సులు అందుబాటులో ఉంచామని చెప్పారు. మొత్తం 510 మంది వైద్య రోగ్య సిబ్బంది మూడు షిఫ్ట్‌ల పని చేయనున్నారని ఆమె వివరించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

నాయకత్వం అంటే బాధ్యత

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : నాయకత్వం అంటే బాధ్యతతో కూడిన సేవాభావం అని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి అల్లం శ్రీనివాసరావు అన్నారు. సిద్ధార్థ మహిళా కళాశాల ఆధ్వర్యంలో భౌతిక శాస్త్ర విభాగం నాయకత్వం అనే అంశంపై జాతీయ స్థాయి సదస్సు బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాసరావు మాట్లాడుతూ మంచి నాయకత్వ లక్షణాలు ఉన్నవారికి సమాజంలో గుర్తింపు, గౌరవం దక్కుతాయన్నారు. విద్య మనిషికి విజ్ఞానం, ప్రగతి అందిస్తుందని తెలిపారు. విద్యార్థి దశ ఎంతో కీలకమని, భవిష్యత్తును నిర్దేశిస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వీవీఎస్ కుమార్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి ఎం.గీతామాధురి తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న శ్రీనివాసరావు

రక్తదాతల్లో మహిళలే అధికం

రక్తదాన శిబిరం వద్ద అతిథులు

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : రక్తదానం చేసేవారిలో మహిళలే అత్యధికంగా ఉన్నారని జాతీయ సేవా పథకం రాష్ట్ర అధికారి డాక్టర్ ఎం.సుధాకర్ అన్నారు. సిద్ధార్థ మహిళా కళాశాల జాతీయ సేవా పథకం, రెడ్‌క్రాస్ సొసైటీ, డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైద్యకళాశాల, న్యూబ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వీవీఎస్ కుమార్, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఎస్.మదన్‌మోహన్, పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల వైద్యులు డాక్టర్ వి.కల్యాణ్‌చక్రవర్తి, పి.కల్యాణి, కళాశాల జాతీయ సేవాపథకం అధికారిణులు కె.సరళ, టి.నాగరాణి, పి.భారతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు, సోదరులు వచ్చి 341 యూనిట్లు రక్తదానం చేశారు.

ఉపాధ్యాయ బృందానికి క్రికెట్ కిట్ అందజేత

పటమట: ఉపాధ్యాయుల ఆరోగ్యం, శారీరక దృఢత్వం మెరుగుకు రాష్ట్ర విద్యా శాఖ చేపడుతున్న క్రీడా కార్యక్రమాలు ప్రశంసనీయమని తెదేపా నాయకుడు గద్దె క్రాంతికుమార్ తెలిపారు. తూర్పు నియోజకవర్గం తరఫున ఉపాధ్యాయుల క్రికెట్ జట్టుకు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సూచన మేరకు బుధవారం పటమటలోని గోవిందరాజుల పాఠశాల ప్రాంగణంలో క్రికెట్ కిట్‌ను గద్దె క్రాంతి కుమార్ సొంత నిధులతో కొనుగోలు చేసి అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం ఎం.శ్రీనివాసరావు, డీఎస్ఎం మోడల్ ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం జె.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

వర్సిటీ క్రికెట్ టోర్నీ ప్రారంభం

పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఫాదర్ రెక్స్ యాంజిలో, ఫాదర్ మెల్కియార్, ఫాదర్ కిరణ్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక నలంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం ఆంధ్రా లయోలా కళాశాల మైదానంలో కృష్ణా వర్సిటీ అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం జరిగిన మ్యాచ్‌లో పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టు 137 పరుగుల ఆధిక్యంతో కృష్ణా వర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన పీబీ సిద్ధార్థ జట్టు నిర్ణీత 18 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా వర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టు 14.3 ఓవర్లలో 67 పరుగులకే కుప్పకూలింది. ప్రత్యర్థి బౌలర్ హర్షవర్ధన్ మూడు వికెట్లు కూల్చాడు. మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్‌లో కృష్ణా వర్సిటీ ఫార్మసీ కళాశాల జట్టు రెండు వికెట్ల తేడాతో కృష్ణా వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల జట్టు నిర్ణీత 18 ఓవర్లలో 134 పరుగులు చేసింది. బదులుగా 135 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన వర్సిటీ ఫార్మసీ కళాశాల జట్టు 17.2 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి లక్ష్యాన్ని ఛేదించింది. ఆంధ్రా లయోలా కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రెక్స్ యాంజిలో, ప్రిన్సిపల్ ఫాదర్ ఎస్.మెల్కియార్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ కిరణ్‌లు అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, పోటీల కార్యనిర్వాహక కమిటీ ఛైర్‌పర్సన్ ఎం.అనూరాధ, కార్యనిర్వాహక కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు, లయోలా కళాశాల పీడీ ఎం.చౌడయ్య పాల్గొన్నారు.

భక్తుల రద్దీ నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు

అధికారులకు సూచనలు చేస్తున్న సీపీ రాజశేఖరబాబు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణ కోసం ఏర్పాటు చేసిన హోల్డింగ్ ఏరియా, క్యూలైన్లలో భక్తులను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు సీపీ రాజశేఖరబాబు తెలిపారు. ఈనెల 11 నుంచి 15 వరకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిర్వహించనున్న భవానీ దీక్షల విరమణ ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా బుధవారం సీతమ్మ వారి పాదాల సెంటరు సమీపంలోని హోల్డింగ్ ఏరియా, తాత్కాలిక కేశఖండన శాల, క్యూలైన్లను సీపీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.. హోల్డింగ్ ఏరియా నుంచి క్యూలైన్లలో ప్రవేశించేటప్పుడు కంపార్టుమెంట్ విధానంలో పంపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మోడల్ గెస్ట్ హౌస్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సీసీ కెమెరాల ద్వారా ఇచ్చే సూచనలను క్షేత్రస్థాయి అధికారులు పాటించాలన్నారు. సమస్యలు తలెత్తిన సంబంధిత అధికారులు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో డీసీపీలు కృష్ణకాంత్ పటేల్, లక్ష్మీనారాయణ, ఏడీసీపీ రామకృష్ణ, ఏసీపీ దుర్గారావు, పవన్ కుమార్, వన్‌టౌన్ సీఐ గురుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలైన క్రీడాకారులతో వరప్రసాద్, షైనీ టోమ్స్, అంకమ్మరావు

తైక్వాండో పోటీల్లో పతకాలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఉత్తరప్రదేశ్‌లో గత నెల 21 నుంచి 23వ తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయి కేడెట్, సీనియర్ తైక్వాండో పోటీల్లో గుణదలలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు పలు పతకాలు కైవసం చేసుకున్నారని స్కూల్ ప్రధానోపాధ్యాయిని సిస్టర్ షైనీ టోమ్స్ తెలిపారు. అండర్-14 కేటగిరీ పూమ్‌సేలో తలపడి 16 పసిడి, అయిదు రజత, నాలుగు కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు. ఆర్.అఖిలేష్ ఏడు పసిడి, రెండు రజత, ఒక కాంస్యం, యు.గణేష్‌కుమార్ నాలుగు పసిడి, ఒక రజత, ఒక కాంస్యం, జె.మోహన్ శివనాగసాయి మూడు పసిడి, ఒక రజత, ఒక కాంస్యం, జి.జోషిత రెండు పసిడి, ఒక రజత, ఒక కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం స్కూల్‌లో పతకాలు గెలుపొందిన క్రీడాకారులను పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ ఎం.వరప్రసాద్, కోచ్ ఎం.అంకమ్మరావు అభినందించారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

పతకాలు సాధించిన విద్యార్థులతో కోచ్ మధుసూదనరావు, రాజేంద్రప్రసాద్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: గుంటూరులో ఈనెల 7న నిర్వహించిన జాతీయ కరాటే పోటీల్లో నగరంలోని జేకే గోజుర్యూ కరాటే అకాడమీ విద్యార్థులు సత్తా చాటి పతకాలు కైవసం చేసుకున్నారని కోచ్ టి.మధుసూదనరావు తెలిపారు. వ్యక్తిగత కటాలో బి.తన్విశ్‌కుమార్, వై.సుహాన్ పసిడి, వై.జౌసిక్, ఎ.అక్షిత్ రజత, సీహెచ్ తస్విక రీనా కాంస్య పతకాలు సొంతం చేసుకోగా.. కుమితేలో వై.సుహాన్, ఎ.అక్షిత పసిడి, వై.జౌసిక్, బి.తన్వేశ్‌కుమార్ రజత పతకాలు సాధించారు. బుధవారం అకాడమీలో పతకాలు గెలుపొందిన విద్యార్థులను పలువురు అభినందించారు.

విజేతలకు అభినందన

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : కృష్ణా విశ్వవిద్యాలయం ఇటీవల నిర్వహించిన కృష్ణాతరంగ్ పోటీల్లో వరసగా ఏడోసారి ఓవరాల్ ఛాంపియన్‌గా పీబీ సిద్ధార్థ కళాశాల నిలిచిందని ప్రిన్సిపల్ మేకా రమేశ్, డైరెక్టర్ వేమూరి బాబూరావు తెలిపారు. విజేతలుగా నిలచిన విద్యార్థులను బుధవారం కళాశాలలో అభినందించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ 16 అంశాల్లో ప్రథమ, ఐదింటిలో ద్వితీయ, రెండింటిలో తృతీయ స్థానాల్లో నిలిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో కల్చరల్ కమిటీ కన్వీనర్ బి.జయప్రకాశ్, కో-ఆర్డినేటర్ ఎం.శివరంజని, పీటీఎస్ఆర్‌కే ప్రసాదరావు, జి.నాగశశాంక, డి.శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ప్రిన్సిపల్ రమేశ్, డైరెక్టర్ బాబూరావు తదితరులు

15న ఉమ్మడి కృష్ణా జిల్లా బాడీ బిల్డింగ్ పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లా బాడీ బిల్డింగ్ సంఘం ఆధ్వర్యంలో న్యూరాజరాజేశ్వరపేట రైల్వే గేటు వద్ద గల ఆర్‌సీఎం చర్చి ప్రాంగణంలో ఈనెల 15న ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహిస్తామని ఆ సంఘం కార్యదర్శి పోతబత్తుల దుర్గారావు తెలిపారు. పవర్ ఫిట్‌నెస్ జిమ్ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా జిమ్ నిర్వాహకుడు ఉగ్గిన వెంకటేష్ ఈ పోటీలను నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఆసక్తిగల బాడీ బిల్డర్లు 15వ తేదీన ఉదయం 11 గంటల్లోపు హాజరవ్వాలన్నారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన బిల్డర్లకు వ్యక్తిగత పతకాలు, నగదు బహుమతులు అందజేస్తామని వివరించారు. మరిన్ని వివరాలకు ఫోన్ 99850 08615, 81433 92937 నంబర్లలో సంప్రదించాలన్నారు.

స్నానఘాట్ల వద్ద ఏర్పాట్లు

తాత్కాలిక మరుగుదొడ్లు సిద్ధం

భవానీఘాట్‌లో జల్లు స్నానాలకు..

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణ పురస్కరించుకుని భవానీ, పున్నమిఘాట్‌ల వద్ద అధికారులు ఏర్పాట్లు చేశారు. దూర ప్రాంతాలు, వివిధ జిల్లాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేశారు. స్నానాలు చేసేందుకు వీలుగా జల్లు స్నానాలకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. పున్నమి, భవానీఘాట్‌ల వద్ద పరిసరాలు అపరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య కార్మికులు శుభ్రం చేస్తున్నారు. దుర్గమ్మ మాల ధరించి దూర ప్రాంతాల నుంచి బస్సులు, కార్లు, వాహనాల్లో వచ్చే భక్తులు వారి వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు వీలుగా భవానీఘాట్ వద్ద పార్కింగ్ స్థలాన్ని కేటాయించారు. కనకదుర్గ పైవంతెన, జాతీయ రహదారి మీదుగా వారంతా వాహనాల్లో ఘాట్ వద్దకు వచ్చేలా నిర్ణయించారు. పోలీసులు, వివిధ శాఖల అధికారులు విధుల్లోకి వచ్చారు. విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేశారు.

21వ వర్ధంతి

కీ॥శే॥ అన్నే మధుసూదనరావు గారు, తోట్లవల్లూరు

మరణం : 11-12-2004

మా అందరి అభివృద్ధికై అహర్నిశలు శ్రమించి మా జీవితాలకు పూలబాటవేసిన అమృతమూర్తి

శ్రీ అన్నే మధుసూదనరావు గారు

మా నుండి దూరమై నేటికి 21 సంవత్సరాలు గడిచినా మీ జ్ఞాపకాలు మా హృదయాలలో సదా చిరస్మరణీయం. మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కుటుంబ సభ్యులు

దాడి కేసులో 6 నెలల జైలు శిక్ష

పటమట: తలపై రాయితో దాడి చేసిన కేసులో నిందితుడికి 6 నెలల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ బుధవారం ఒకటో అదనపు చీఫ్ జుడిషల్ మేజిస్ట్రేట్ ఎం.ఎస్.కరీముల్లా తీర్పునిచ్చారు. 2021 మే 25న గుణదల రైల్వే కట్ట వద్ద కొంతమంది క్రికెట్ ఆడుతుండగా బంతి వచ్చి ఫిర్యాదుదారుకు తగిలింది. దీంతో వారిని ప్రశ్నించగా మురళీనగర్‌కు చెందిన నరసింహారావు రాయితో ఫిర్యాదుదారుడి తలపై కొట్టాడు. తలకు గాయం అవడంతో మాచవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. న్యాయస్థాన విచారణలో నరసింహారావుపై నేరం రుజువు కావడంతో నిందితుడికి 6 నెలల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.

చోరీ నగదు స్వాధీనం

రైల్వేస్టేషన్: విజయవాడ డివిజన్ పరిధిలో ఈనెల 9న 17243 నంబరు రైలులో జరిగిన దొంగతనం కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు రైల్వే అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన రూ.54 వేల సొత్తు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా విజయవాడ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ షణ్ముగ వడివేల్ ఆర్పీఎఫ్ సిబ్బందిని అభినందించారు.

అశ్రునివాళి

కీ॥శే॥ బుర్రి అరుణజ్యోతి గారు

కీ॥శే॥ బుర్రి సుబ్బారావు గారి ధర్మపత్ని

జననం: 01-07-1954 మరణం : 30-11-2025

ఆదర్శ గృహిణి, మా ఇంటి దైవం, మా పాలిట కల్పవల్లిగా క్రమశిక్షణతో కూడిన విలువలు మాకు నేర్పి, మా ఉన్నతికై అహర్నిశలు శ్రమించి, మా ఇంటిని బృందావనంగా తీర్చిదిద్దారు. దివికేగిన మీరు భౌతికంగా మా మధ్య లేకున్నప్పటికీ అనునిత్యం మీ స్మృతులను స్మరించుకుంటూనే ఉంటాం. మీ ఆత్మ శాంతికై భగవంతుని ప్రార్థిస్తూ..

కుమారులు	కోడళ్ళు	మనుమరాండ్రు	మనుమలు
బుర్రి శరత్‌బాబు	మాధవి	ఝాన్సికి	కోమల్ సుభాష్
బుర్రి స్వరూప్‌కుమార్	ఉషశ్రీ	రాజీరసజ్ఞ	సుజిత్‌కుమార్
బుర్రి హరికృష్ణ	రాజీవ్	మోహనరూప	జయ కృష్ణన్ స్వామి

పెద్దకర్మ : ది. 11-12-2025 గురువారం ఐరా ఫంక్షన్ హాల్, తాడేపల్లి నందు జరుపబడును

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

పోషకాహార పునరావాస కేంద్రం పరిశీలన

విజయవాడ పాతాసుపత్రి: విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న పోషకాహార పునరావాస కేంద్రాన్ని(న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్-ఎన్ఆర్‌సీ)ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎం.సుహాసిని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరు నెలల నుంచి ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల పోషకాహార లోపం కలిగిన చిన్నారులు 12 మంది ఉన్నట్టు గుర్తించారు. వారికి అందుతున్న సేవల గురించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి ఆరా తీశారు. అనంతరం ప్రసాదంపాడు, రామవరప్పాడు, నున్న ప్రాంతాల్లోని పీహెచ్‌సీలను తనిఖీ చేశారు. రిజిస్టర్‌లు, సిబ్బంది సమయపాలన అంశాలను పరిశీలించారు.

(c) eenadu

విజయవాడ పశ్చిమ

భవానీ దీక్షల విరమణకు వైద్య ఆరోగ్య సిబ్బంది సన్నద్ధం

విజయవాడ వైద్యం: భవానీదీక్షల విరమణకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సన్నద్ధమైంది. గిరి ప్రదక్షిణ జరిగే ప్రాంతాలలో 30 వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. ఎం.సుహాసిని బుధవారం తెలిపారు. కార్పొరేషన్ వద్ద ఆరు పడకలతో, ఇంద్రకీలాద్రిపై ఓంకారం టర్నింగ్ వద్ద మూడు పడకల ఆసుపత్రి ఏర్పాటు చేశామన్నారు. తొమ్మిది అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచామని చెప్పారు. మొత్తం 510 మంది వైద్యారోగ్య సిబ్బంది మూడు షిఫ్ట్‌ల్లో పని చేయనున్నారని ఆమె వివరించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

వర్సిటీ క్రికెట్ టోర్నీ ప్రారంభం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక నలంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం ఆంధ్ర లయోలా కళాశాల మైదానంలో కృష్ణా వర్సిటీ అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం జరిగిన మ్యాచ్‌లో పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టు 137 పరుగుల ఆధిక్యంతో కృష్ణా వర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన పీబీ సిద్ధార్థ జట్టు నిర్ణీత 18 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా వర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టు 14.3 ఓవర్లలో 67 పరుగులకే కుప్పకూలింది. ప్రత్యర్థి బౌలర్ హర్షవర్ధన్ మూడు వికెట్లు కూల్చాడు. మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్‌లో కృష్ణా వర్సిటీ ఫార్మసీ కళాశాల జట్టు రెండు వికెట్ల తేడాతో కృష్ణా వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల జట్టు నిర్ణీత 18 ఓవర్లలో 134 పరుగులు చేసింది. బదులుగా 135 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన వర్సిటీ ఫార్మసీ కళాశాల జట్టు 17.2 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి లక్ష్యాన్ని ఛేదించింది. ఆంధ్ర లయోలా కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రెక్టర్ యాంజలో, ప్రిన్సిపల్ ఫాదర్ ఎస్.మెల్కియార్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ కిరణ్‌లు అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, పోటీల కార్యనిర్వాహక కమిటీ ఛైర్‌పర్సన్ ఎం.అనూరాధ, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరావు, లయోలా కళాశాల పీడీ ఎం.చౌదయ్య తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం

☛ భవానీపురం హెచ్‌బీ కాలనీలో పిచ్చి మొక్కలు భారీగా పెరిగి దోమల బెడద అధికంగా ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన పారిశుద్ధ్య అధికారులు పిచ్చి మొక్కలు తొలగించి దోమల వ్యాప్తి నివారణలో భాగంగా ఫాగింగ్ చేయించారు.

☛ విద్యాధరపురం పున్నమిఘాట్ వద్ద ఉన్న లోటస్ అపార్ట్‌మెంట్‌ల వద్ద చెత్త తీయడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన పారిశుద్ధ్య అధికారులు చెత్త తీయించారు. **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

? పాతబస్తీ అర్జున వీధి బుద్ధా వెంకన్న ఇంటికి సమీపంలో దుర్గ గుడి గోడ వైపు చెత్త వేస్తున్నారు. **- సావిత్రి, స్థానికురాలు.**
✔ చర్యలు తీసుకుంటాం. **- సురేంద్రనాథ్, స్థానిక శానిటరీ అధికారి**
? కేఆర్ మార్కెట్ గద్దె బొమ్మ కూడలి వద్ద రోడ్డుపై గుంతలు కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. **- వరప్రసాద్, స్థానికుడు**
✔ గుంతలు పూడ్చి వేస్తాం. **- శ్రీనివాస్, సర్కిల్-I, ఈఈ**
? నెహ్రూబొమ్మ కూడలి గణేష్ టీస్టాల్ వద్ద రోడ్డుపై ట్రాఫిక్ వల్ల ఇబ్బందులు పడుతున్నాం. **- సాయిలక్ష్మి, స్థానికురాలు**
✔ పరిశీలిస్తాం. **- ఓంకార్, ఎస్.ఐ, I ట్రాఫిక్ పోలీసు స్టేషన్, విజయవాడ** - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

జాతీయ స్థాయి హ్యాకథాన్ నేడు

చిట్టినగర్: పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం జాతీయ స్థాయి హ్యాకథాన్ నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.శరవణకుమార్ తెలిపారు. విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, ఆలోచనలు, జట్టు సహకారం, సమస్య పరిష్కార సామర్థ్యం పెంపొందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు నేర్చుకున్న పరిజ్ఞానాన్ని ప్రత్యక్ష ప్రాజెక్టుల ద్వారా ఆవిష్కరించే గొప్ప అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన జాతీయ విద్యా విధానం నైపుణ్యం ఆధారిత వృత్తి విద్యను విద్యలో ప్రధానంగా చేర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వివరించారు. ఈ హ్యాకథాన్‌కు పలు రాష్ట్రాల నుంచి విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

విస్తరిస్తే.. రాజమార్గమే..

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే

ఎర్రకట్ట పైవంతెన

విజయవాడ నగరంలోని ప్రధాన రోడ్లను ఎర్రకట్ట పైవంతెన కలుపుతుంది. మధ్య, తూర్పు నియోజకవర్గాలకు నగర వాసులకు సులభంగా రాకపోకలు సాగించేందుకు ఇది వీలుగా ఉంటుంది. పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న ఈ మార్గం.. పక్క జిల్లాలకు రాకపోకలకు అనుకూలం. మొత్తం ఏడు కిలోమీటర్ల పొడవు. ఈపైవంతెన మీదుగా చిట్టినగర్ సొరంగ మార్గం నుంచి గొల్లపూడి ద్వారా హైదరాబాద్‌కు రోజూ వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలు సైతం బీఆర్టీఎస్ రోడ్డు ప్రాంతానికి రావడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ మార్గాన్ని విస్తరిస్తే నగరంలో ట్రాఫిక్ కష్టాలు తీరుతాయి. ఇరుకుగా మారడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహన చోదకులు వాపోతున్నారు.

2014లో గత తెదేపా ప్రభుత్వం కసరత్తు..

సుమారు 6.5 కిలోమీటర్ల మేర రూ.88 కోట్లతో ఎర్రకట్ట పైవంతెన విస్తరణ చేపట్టాలని 2017లో తెదేపా ప్రభుత్వ హయాంలో అధికారులు అంచనా వేశారు. అప్పటికే ఈ మార్గంలోని రెండు వంతెనలు దెబ్బతిన్నాయని, వాటి స్థానంలో కొత్తవి నిర్మించి నాలుగు వరుసల రోడ్డు విస్తరణకు అప్పటి రైల్వే అధికారులు నుంచి కూడా సుముఖత వ్యక్తం చేశారు. కాని 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పట్టించుకోలేదు.

భూసేకరణకు ఇబ్బంది అంటున్న అధికారులు

గత తొమ్మిది నెలల కిందట కలెక్టర్ జి.లక్ష్మీశ, నగర మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, ఆర్‌అండ్‌బీ అధికారులు, కార్పొరేషన్ ఇంజినీరింగ్ అధికారులు, రైల్వేశాఖ అధికారులు కలిసి ఎర్రకట్ట విస్తరణ సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. కేంద్రీయ విద్యాలయం ప్రారంభం ఎర్రకట్ట నుంచి చిట్టినగర్ కూడలి వరకు కలెక్టర్ స్వయంగా పరిశీలించి భూసేకరణ పై చర్చించారు. భూసేకరణ ఇబ్బంది అవుతుందని కలెక్టర్ భావించినట్లు సమాచారం. పైగా రెండు కొత్త వంతెనలు కూడా నిర్మించాలని, మొత్తం వ్యయాన్ని ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పినట్లు తెలిసింది. తర్వాత దాని ఊసే లేదు.

☛ ఇటీవల జరిగిన జిల్లా యంత్రాంగం సమావేశంలో కూడా పశ్చిమ బైపాస్ త్వరలో అందుబాటులోకి వస్తుండడంతో ఎర్రకట్ట విస్తరణ అవసరం లేదనే అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. ఎమ్మెల్యే సుజనా చౌదరి, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్.. దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

పోషకాహార పునరావాస కేంద్రం పరిశీలన

టీకా నిల్వలు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో సుహాసిని

విజయవాడ పాతాసుపత్రి: విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న పోషకాహార పునరావాస కేంద్రాన్ని(న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్-ఎన్‌ఆర్‌సీ)ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎం.సుహాసిని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరు నెలల నుంచి ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల పోషకాహార లోపం కలిగిన చిన్నారులు 12 మంది ఉన్నట్లు గుర్తించారు. వారికి అందుతున్న సేవల గురించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి ఆరా తీశారు. వారికి చిన్నారుల ఉండాల్సిన బరువు, పెట్టాల్సిన ఆహారం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రసూతి విభాగం, రాయపరపాడు, నున్న ప్రాంతాల్లోని పీహెచ్‌సీలను తనిఖీ చేశారు. రిజిస్టర్లు, సిబ్బంది సమయపాలన అంశాలను పరిశీలించారు. వ్యాధి నిరోధక టీకాల రిజిస్టర్ చూసి పలువురు లబ్ధిదారులకు ఫోన్ చేసి వివరాలను సేకరించారు.

వక్ఫ్ ఆస్తుల నమోదు ప్రక్రియ గడువు పెంచాలి

బోర్డు సీఈవో మహ్మద్ అలీకి వినతిపత్రం అందజేస్తున్న మున్నీర్ అహ్మద్ తదితరులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: వక్ఫ్ ఆస్తులు ఉమీద్ పోర్టల్‌లో నమోదు ప్రక్రియ గడువు పెంచాలని సీఈవో మహ్మద్ అలీకి ముస్లిం ఐక్యకార్యాచరణ సమితి కన్వీనర్ షేక్ మున్నీర్ అహ్మద్ నేతృత్వంలో ముస్లిం పెద్దలు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఉమ్మీద్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడానికి గడువు డిసెంబరు 6తో ముగిసిందని చాలా వక్ఫ్ ఆస్తులు ఈ పోర్టల్ నమోదు కాని విషయాన్ని అధికారులు పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. నమోదు ప్రక్రియలో ఓటీపీ, లాగిన్ వైఫల్యాలు కారణంగా తరచూ నిలిచి పోతోందని తెలిపారు. మ్యాపింగ్ సాధనం కూడా సరిగా పనిచేయడం లేదని ఈ విషయాలను పరిగణనలోకి తీసుకొని గడువు పెంచేందుకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ కృషి చేయాలని కోరారు.

స్నానఘాట్‌ల వద్ద ఏర్పాట్లు

సిద్ధంగా తాత్కాలిక మరుగుదొడ్లు

భవానీఘాట్‌లో జల్లు స్నానాలు

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీదీక్షల విరమణ పురస్కరించుకుని భవానీ, పున్నమిఘాట్‌ల వద్ద అధికారులు ఏర్పాట్లు చేశారు. దూర ప్రాంతాలు, వివిధ జిల్లాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేశారు. స్నానాలు చేసేందుకు వీలుగా జల్లు స్నానాల ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. పున్నమి, భవానీఘాట్‌ల వద్ద పరిసరాలు అపరిశుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేస్తున్నారు. దుర్గమ్మ మాల ధరించి దూర ప్రాంతాల నుంచి బస్సులు, కార్లు, వాహనాల్లో వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ చేసేందుకు వీలుగా భవానీఘాట్ వద్ద పార్కింగ్ స్థలాన్ని కేటాయించారు. కనకదుర్గ పైవంతెన, జాతీయ రహదారి మీదుగా వారంతా వాహనాల్లో ఘాట్ వద్దకు వచ్చేలా నిర్ణయించారు. పోలీసు, వివిధ శాఖల అధికారులు విధుల్లోకి వచ్చారు. విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేశారు.

భక్తుల రద్దీ నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు

అధికారులకు సూచనలిస్తున్న సీపీ రాజశేఖరబాబు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణ కోసం ఏర్పాటు చేసిన హోల్డింగ్ ఏరియా, క్యూలైన్లలో భక్తులను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు సీపీ రాజశేఖరబాబు తెలిపారు. ఈనెల 11 నుంచి 15 వరకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిర్వహించనున్న భవానీ దీక్షల విరమణ ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా బుధవారం సీతమ్మ వారి పాదాల సెంటర్ సమీపంలోని హోల్డింగ్ ఏరియా, తాత్కాలిక కేశఖండన శాల, క్యూలైన్లను సీపీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.. హోల్డింగ్ ఏరియా నుంచి క్యూలైన్లలో ప్రవేశించేటప్పుడు కంపార్ట్‌మెంట్ విధానంలో పంపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మోడల్ గెస్ట్ హౌస్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి కెమెరాల ద్వారా పర్యవేక్షించాలని సూచించారు. క్షేత్రస్థాయి అధికారులు పాటించాల్సిన విధివిధానాలపై సూచనలు చేశారు. సమస్యలు తలెత్తిన సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో డీసీపీలు కృష్ణకాంత్ పటేల్, లక్ష్మీనారాయణ, ఏడీసీపీ రామకృష్ణ, ఏసీపీ దుర్గారావు, పవన్ కుమార్, వన్‌టౌన్ సీఐ గురుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి శిబిరాలు సిద్ధం

గిరిప్రదక్షిణ మార్గంలో..

చిట్టినగర్, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణకు తరలి వచ్చే భవానీలకు దాహార్తి తీర్చేందుకు తాగునీటి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకున్నారు. ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు భవానీలు, భక్తులు కృష్ణానదిలో స్నానమాచరించి ఇరుముడితో గిరి ప్రదక్షిణ చేస్తారు. గిరి చుట్టూ తిరిగే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నగరపాలక సంస్థ అధికారులు మొబైల్ మరుగుదొడ్లు, తాగునీటి కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారు. రోడ్లపై గుంతలకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేశారు.

ఎల్‌ఓసీ పత్రం అందజేత

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురం 43వ డివిజన్‌లో నివాసం ఉంటున్న వెంకట సత్యనారాయణకు ఎమ్మెల్యే సుజనాచౌదరి సహకారంతో ఎల్‌ఓసీ మంజూరైంది. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయనకు చికిత్స నిమిత్తం రూ. 4 లక్షలు ఎల్‌ఓసీని భవానీపురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, నాయకులు బుధవారం అందజేశారు.

రైల్వే పార్కుకు మోక్షం కలిగేనా?

రైల్వేస్టేషన్ సమీపంలోని బొగ్గు లైను రైల్వే కాలనీ పార్కు అధికారుల పర్యవేక్షణ లోపించడంతో నిరుపయోగంగా మారింది. పార్కు వినియోగంలో లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. కొందరు రాత్రులు గంజాయి, మద్యం తాగి గొడవ చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. కాలనీలో సుమారు 200లకు పైగా కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. పార్కులో రైల్వే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఉదయం, సాయంత్రం వాకింగ్ చేయడంతో పాటు పిల్లలు ఆడుకునేందుకు సౌకర్యంగా ఉండేదని చెబుతున్నారు. ప్రస్తుతం పిచ్చి మొక్కలు పెరిగి.. విషసర్పాలు సంచరిస్తున్నాయని.. క్రీడా పరికరాలు తుప్పు పట్టాయని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పార్కును వినియోగంలోకి తేవాలని రైల్వే ఉద్యోగులు కోరుతున్నారు.

- పెజ్జోనిపేట, న్యూస్‌టుడే

పర్యవేక్షణ లోపం.. నిధులు మాయం..

విద్యాధరపురం, న్యూస్‌టుడే

నాలుగు స్తంభాల సెంటరు సమీపంలో సిమెంట్ రోడ్డుకు సన్నాహాలు

నాలుగు స్తంభాల సెంటర్ సమీపంలోని తణుకువారి వీధిలో పైపులైన్ లీకులకు మరమ్మతులు చేయకుండా సిమెంట్ రోడ్డు వేసేందుకు డస్టు తోలారు. ఈ ప్రాంతంలో పైపులైన్లు ముప్పై ఏళ్ల కిందట వేసినవి కావడంతో లీకులు ఏర్పడుతున్నాయి. పైపులైను లీకులు భూగర్భ డ్రెయినేజీ కనెక్షన్లు అన్ని పరిశీలన చేసిన తర్వాత మాత్రమే సిమెంట్ రోడ్డు వేయాల్సి ఉంటుంది. ఇంజినీరింగ్ విభాగపు అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితి పరిశీలించకుండా రోడ్డు వేస్తే తర్వాత బీటలు వారి పగుళ్లు వచ్చాయి. నిత్యం తాగునీరు లీకై రోడ్డు మీదకు వస్తోందని స్థానికులు చెబుతున్నారు. నీటి సరఫరా, భూగర్భ డ్రెయినేజీ, రోడ్ల నిర్మాణ విభాగాల అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో సిమెంట్ రోడ్డు వేసిన వెంటనే పగలగొట్టి కనెక్షన్లు ఇస్తున్నారు.

★ **ఈ విషయంపై ఏఈ జాస్మిన్‌ను సంప్రదించగా..** క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన తర్వాత రోడ్డు వేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూగర్భ డ్రెయినేజీ కనెక్షన్లు పూర్తి చేసేందుకు సమయం ఇచ్చారన్నారు. పైపులైన్లకు మరమ్మతులు చేసిన తర్వాత రోడ్డు పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

రహదారికి మరమ్మతులు

గత కొన్నాళ్లుగా అధ్వానంగా ఉన్న ఊర్మిళానగర్ నుంచి కబేళా వరకు ఉన్న రహదారిని అభివృద్ధి చేశారు. దీంతో రాకపోకల సమయంలో వాహనచోదకులు, పాదచారులు ఇబ్బందులు పడ్డారు. దీనిపై పలుమార్లు కథనాలు కూడా ప్రచురితమయ్యాయి. ప్రస్తుతం భవానీదీక్షల విరమణ నేపథ్యంలో నగరపాలక సంస్థ అధికారులు రాకపోకలకు వీలుగా రహదారికి మరమ్మతులు చేయించారు.

- న్యూస్‌టుడే, భవానీపురం

ఇళ్ల కేటాయింపులో జాప్యంపై అసహనం

కౌన్సిల్ సమావేశంలో గందరగోళం.. వాగ్వాదం

తెదేపా మహిళా కార్పొరేటర్లను నెట్టేస్తున్న డిప్యూటీ మేయర్ శైలజారెడ్డి, వైకాపా సభ్యులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పేదల ఇళ్ల కేటాయింపులో జాప్యంపై సీపీఎం సభ్యుడు బోయి సత్యబాబు ప్రశ్నకు అధికారుల సమాధానాలు గందరగోళంగా మారాయి. ఈ వ్యవహారం అధికార, విపక్షాల మధ్య వాగ్వాదానికి దారి తీశాయి. కౌన్సిల్లో బుధవారం పేదల ఇళ్లపై సభ్యుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. ఇళ్లను త్వరలో అప్పగిస్తామంటూ హౌసింగ్, టిడ్కో అధికారులు సభ దృష్టికి తెచ్చినా సీపీఎం, వైకాపాలు అసహనం వ్యక్తం చేశాయి. జగనన్న కాలనీల్లో 60 వేల ఇళ్లు మంజూరుకాగా, ఏడేళ్లయినా ఒక్కటి అర్హులకు అప్పగించ లేదని సీపీఎం సభ్యుడు సత్యబాబు పేర్కొన్నారు. ఇళ్లు వస్తాయని వడ్డీకి తెచ్చి డబ్బులు కట్టిన పేదలు ఇబ్బందులు పడుతున్నారని, కొందరికి ఇళ్లు ఇవ్వకుండా రద్దు చేశారన్నారు. టిడ్కో ఇళ్లు ఇప్పటికీ కేటాయించలేదని వైకాపా సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. మేయర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదలు చెల్లించిన సొమ్ములో తమ ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ.25 కోట్లు తిరిగి ఇచ్చిందని చెప్పుకొచ్చారు. మేయర్ వ్యాఖ్యలను తెదేపా తిప్పికొట్టింది. వైకాపా కార్పొరేటర్లు జానారెడ్డి, శర్వాణిమూర్తి మాట్లాడుతూ ఇళ్లు ఇప్పిస్తామని కొందరు మోసం చేస్తున్నారని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను కొందరు వెనక్కి తీసుకుంటున్నారంటూ మేయర్, వైకాపా కార్పొరేటర్లు ఆరోపించారు. వారి ఆరోపణలను తెదేపా సభ్యులు తిప్పికొట్టారు. దీంతో వాగ్వాదం జరిగింది. అధికారులు వివరణ ఇస్తూ పూర్తిచేసిన ఇళ్లకు మౌలిక వసతులు కల్పిస్తున్నామని, 15 రోజుల్లో కొన్ని, మార్చిలో మరి కొన్ని ఇళ్లు అప్పగిస్తామని తెలిపారు.

నినాదాలు చేస్తున్న తెదేపా, భాజపా కార్పొరేటర్లు

పేరుపై గందరగోళం.. 27వ డివిజన్లోని ఓ కల్యాణమండపానికి చిట్యాల ఐలమ్మ పేరు పెట్టి బోర్డు తగిలించారు. దాన్ని కొందరు తొలగించారని వైకాపా సభ్యులు కౌన్సిల్లో తీవ్ర రగడ చేశారు. బోర్డు ఎందుకు తీశారంటూ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపాదన ప్రభుత్వానికి పంపామని ఆయన బదులిచ్చారు. దీంతో వైకాపా కార్పొరేటర్లంతా మేయర్ పోడియం వద్దకు చేరి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన నినాదాలు చేశారు. అధికారంలోకి వచ్చాక, పలు తీర్మానాలను ప్రభుత్వానికి పంపి రద్దు చేయిస్తామంటూ మేయర్ బెదిరింపు ధోరణి ప్రదర్శించారు. ఆపై రంగా తదితర విగ్రహాలపై వాగ్వాదాలు సాగాయి.

వాహన డిపోలో అక్రమాలపై.. వాహన డిపో అక్రమాలపై తెదేపా, వైకాపా సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు, సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రూ.42 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన వాహనాలు ఏమయ్యాయని తెదేపా కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ ప్రశ్నించారు. డిపోలోని ఆయిల్ బంక్‌ను మూసివేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. వాహనాలకు జీపీఎస్ విధానం లేకపోవడంతో ఇంధనం దొంగిలిస్తున్నారని ఆరోపించారు. వైకాపా సభ్యులు మద్దతు పలికారు. మహాప్రస్థానం వాహనాలను నడపకపోవడంపై తెదేపా సభ్యులు ప్రశ్నించారు. వాహన డిపోపై ఏటా రూ.21 కోట్లు వెచ్చించడంపై సభ్యులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాహన డిపో నిర్వీర్యమైందని వైకాపా కార్పొరేటర్ జానారెడ్డి ఆరోపించారు.

కలుషితనీటిపై చర్చ.. పలు డివిజన్లలో తాగునీరు రంగు మారి, కలుషితంగా వస్తుందంటూ తెదేపా ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి పేర్కొన్నారు. తాగునీరు కలుషితంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మేయర్ భాగ్యలక్ష్మి, వైకాపా కార్పొరేటర్లు తెలిపారు. నీటి ట్యాంకులు శుభ్రం చేయడం లేదని పలువురు కార్పొరేటర్లు పేర్కొన్నారు. పాతపైపులు మార్చి సమస్యల పరిష్కరిస్తామని కమిషనర్ వెల్లడించారు.

దుకాణాల బకాయిలు.. వాణిజ్య సముదాయాల్లోని దుకాణాల అద్దెల బకాయిలు రూ.26 కోట్లు ఉండడంపై తెదేపా ప్రశ్నించింది. చాలా మంది రూ.5-20 లక్షల మేర బకాయిలు ఉన్నారని తెలిపారు. కరోనా సమయంలో వసూలు చేయకపోవడంతో బకాయిలు పేరుకుపోయానని మేయర్ సమర్థించారు.

రైలు నుంచి జారి పడి ప్రయాణికుడి మృతి

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: రాయనపాడు రైల్వేస్టేషన్ వద్ద బుధవారం ప్రమాదవశాత్తు రైలు నుంచి జారి పడి ఒక ప్రయాణికుడు మృతి చెందినట్లు జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ పి.పార్థసారథి తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 35 ఏళ్లు ఉంటాయని, 5.9 అడుగులు ఎత్తు ఉన్నట్లు చెప్పారు. తెలుపు, నీలం రంగు టీషర్టు, నీలం రంగు ప్యాంట్ ధరించాడని.. ఆధారాలు లభించకపోవడంతో అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వివరాలు తెలిస్తే విజయవాడ రైల్వేస్టేషన్‌లోని జీఆర్పీ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

బెదిరించిన వ్యాపారిపై కేసు

భవానీపురం, న్యూస్‌టుడే: బెదిరించిన వ్యాపారిపై భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి.. కొత్తపేట ఆంజనేయ వాగుకు చెందిన కారిపి సాయికుమార్ కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. నాలుగేళ్ల కిందట మాదాల హరికృష్ణతో అతనికి పరిచయం ఏర్పడింది. భవానీపురంలో హేమ గ్యాస్ కంపెనీ నిర్వహిస్తున్నట్లు, నెలకు రూ.10 లక్షలు ఆదాయం వస్తున్నట్లు హరికృష్ణ చెప్పి.. కంపెనీలో భాగస్వామిగా చేరాలని సాయికుమార్‌ను కోరాడు. దీంతో రూ.లక్షల్లో హరికృష్ణకు రెండేళ్ల కిందట సాయికుమార్ ఇచ్చాడు. అనంతరం కంపెనీలో భాగస్వామ్యం ఇవ్వలేదు. అక్టోబరు 25న హరికృష్ణ ఇంటికి సాయికుమార్ వెళ్లగా.. అతను మరికొందరితో కలిసి దాడికి పాల్పడ్డాడు. దీంతో సాయికుమార్ పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేశారు.

అత్తింటి వేధింపులపై..

చిట్టినగర్, న్యూస్‌టుడే: అత్తింటి వేధింపులు భరించలేక వివాహిత పోలీసులను ఆశ్రయించారు. కొత్తపేట, పోతిన ఆదియ్యవీధికి చెందిన ఝాన్సీకి బాపట్ల జిల్లా, చిన్నపల్లి గ్రామానికి చెందిన ఏల్చూరి పెదబాబుతో 2016లో పెద్దల సమక్షంలో వివాహమైంది. వారికి ఇద్దరు సంతానం. భర్త వ్యవసాయం చేస్తుంటారు. ఈ నేపథ్యంలో భార్య పొలం పనులకు రావడం లేదని కొన్నాళ్లుగా వేధిస్తున్నారు. ఇంటి నుంచి గెంటేయడంతో పుట్టింటికి వెళ్లింది. అయిన వేధింపులు ఆగడం లేదని కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

క్యాలెండరు ఆవిష్కరిస్తున్న చర్చి కమిటీ సభ్యులు

సెమీ క్రిస్మస్ ఆరాధన

విద్యాధరపురం, న్యూస్‌టుడే: కుమ్మరిపాలెం సెంటరు సమీపంలోని షాలేం మినిస్ట్రీస్ చర్చిలో బుధవారం సెమీ క్రిస్మస్ ఆరాధన నిర్వహించారు. బైబిల్ పరీక్షను నిర్వహించగా వంద మంది పాల్గొన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.10 వేలు, ద్వితీయ రూ.5 వేలు, తృతీయ రూ.3 వేలు అందజేశారు. అనంతరం 2026 సంవత్సరం క్యాలెండరు ఫాదర్ సత్యవేదం, పాస్టర్ ఆనందరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో చర్చి కమిటీ సభ్యులు క్షేమాబాయి, లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

అశ్రునివాళి



ఆదర్శ గృహిణి, మా ఇంటి దైవం, మా పాలిట కల్పవల్లిగా క్రమశిక్షణతో కూడిన విలువలు మాకు నేర్పి, మా ఉన్నతికై అహర్నిశలు శ్రమించి, మా ఇంటిని బృందావనంగా తీర్చిదిద్దారు. దివికేగిన మీరు భౌతికంగా మా మధ్య లేకున్నప్పటికీ అనునిత్యం మీ స్మృతులను స్మరించుకుంటూనే ఉంటాం. మీ ఆత్మ శాంతికై భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ బుర్రి అరుణజ్యోతి గారు
కీ॥శే॥ బుర్రి సుబ్బారావు గారి ధర్మపత్ని
జననం: 01-07-1954 మరణం : 30-11-2025

కుమారులు	కోడళ్ళు	మనుమరాండ్రు	మనుమలు
బుర్రి శరత్‌బాబు	మాధవి	ఝాన్సిక	కోమల్ సుభాష్
బుర్రి స్వరూప్‌కుమార్	ఉష‌శ్రీ	రాణిరసజ్ఞ	సుజిత్‌కుమార్
బుర్రి హరికృష్ణ	రాజీవ్	మోహనరూప	జయ కృష్ణన్ స్వామి

పెద్దకర్మ : ది. 11-12-2025 గురువారం విరా ఫంక్షన్ హాల్, తాడేపల్లి నందు జరుపబడును

బాల్య వివాహ రహిత పోస్టర్ ఆవిష్కరణ

ఎన్టీఆర్ కలెక్టరేట్: నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బాల్య వివాహ రహిత ఏపీ పోస్టర్‌ను రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి బుధవారం ఆవిష్కరించారు.

టెలికాం సలహా కమిటీ సభ్యుడికి సన్మానం

భవానీపురం: టెలికాం సలహా కమిటీ సభ్యుడిగా నియమితులైన తనుబుద్ధి చంద్రశేఖర్‌రెడ్డిని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు బుధవారం సన్మానించారు.

'వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు'

భవానీపురం: రాష్ట్ర ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం తగదని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. నియోజకవర్గంలో సేకరించిన సంతకాలను భవానీపురం నుంచి జిల్లా కార్యాలయానికి బుధవారం పంపించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ.. నియోజకవర్గం వ్యాప్తంగా 65 వేల మందికి పైగా ప్రజల నుంచి సంతకాలను సేకరించామని చెప్పారు. అనంతరం భవానీపురంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు.

మాట్లాడుతున్న వెలంపల్లి, పక్కన మేయర్ భాగ్యలక్ష్మి, నాయకులు

(c) eenadu

విజయవాడ మధ్య

15న ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు

విజయవాడ క్రీడలు: ఎన్టీఆర్ జిల్లా బాడీ బిల్డింగ్ సంఘం ఆధ్వర్యంలో న్యూరాజరాజేశ్వరపేట రైల్వే గేటు వద్ద గల ఆర్‌సీఎం చర్చి ప్రాంగణంలో ఈనెల 15న ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహిస్తామని ఆ సంఘం కార్యదర్శి పోతబత్తుల దుర్గారావు తెలిపారు. పవర్ ఫిట్‌నెస్ జిమ్ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా జిమ్ నిర్వాహకుడు ఉగ్గిన వెంకటేష్ ఈ పోటీలను నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఆసక్తిగల బాడీ బిల్డర్లు 15వ తేదీన ఉదయం 11 గంటల్లోపు హాజరవ్వాలన్నారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన బిల్డర్లకు వ్యక్తిగత పతకాలు, నగదు బహుమతులు అందజేస్తామని వివరించారు. మరిన్ని వివరాలకు ఫోన్ 99850 08615, 81433 92937 నంబర్లలో సంప్రదించాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
సీతారాంపురం–63036 11232, పాయకాపురం– 90631 44761

కాల్వలో పూడిక తొలగింపు

స్పందనకు వందనం

సీతారాంపురం, న్యూస్‌టుడే : గులాబీ తోట చెర్రీ బార్ వెనుక వీధిలోని సైడు కాల్వలో పూడిక తీయడం లేదు. దోమలు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా..'కు సమాచారం అందించారు. దీనిపై ఈ నెల 9వ తేదీన 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన వీఎంసీ ఏఎంవోహెచ్ బాబూ శ్రీనివాసన్. తమ సిబ్బందితో సైడు కాల్వలోని పూడిక తొలగింపజేశారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

తైక్వాండో పోటీలో పతకాలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఉత్తరప్రదేశ్‌లో గత నెల 21 నుంచి 23వ తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయి కేడెట్, సీనియర్ తైక్వాండో పోటీల్లో గుణదలలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు పలు పతకాలు కైవసం చేసుకున్నారని స్కూల్ ప్రధానోపాధ్యాయిని సిస్టర్ షైనీ టోమ్స్ తెలిపారు. అండర్-14 కేటగిరీ పూమ్‌సేలో తలపడి 16 పసిడి, అయిదు రజత, నాలుగు కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు. ఆర్.అఖిలేష్ ఏడు పసిడి, రెండు రజత, ఒక కాంస్యం, యు.గణేష్‌కుమార్ నాలుగు పసిడి, ఒక రజత, ఒక కాంస్యం, జె.మోహన్ శివనాగసాయి మూడు పసిడి, ఒక రజత, ఒక కాంస్యం, జి.జోషిత రెండు పసిడి, ఒక రజత, ఒక కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం స్కూల్‌లో పతకాలు గెలుపొందిన క్రీడాకారులను పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ ఎం.వరప్రసాద్, కోచ్ ఎం.అంకమ్మరావు అభినందించారు.

ఇళ్ల కేటాయింపులో జాప్యంపై అసహనం

కౌన్సిల్ సమావేశంలో గందరగోళం.. వాగ్వాదం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పేదల ఇళ్ల కేటాయింపులో జాప్యంపై సీపీఎం సభ్యుడు బోయి సత్యబాబు ప్రశ్నకు అధికారుల సమాధానాలు గందరగోళంగా మారాయి. ఈ వ్యవహారం అధికార, విపక్షాల మధ్య వాగ్వాదానికి దారి తీశాయి. కౌన్సిల్లో బుధవారం పేదల ఇళ్లపై సభ్యుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. ఇళ్లను త్వరలో అప్పగిస్తామంటూ హౌసింగ్, టిడ్కో అధికారులు సభ దృష్టికి తెచ్చినా సీపీఎం, వైకాపాలు అసహనం వ్యక్తం చేశాయి. జగనన్న కాలనీల్లో 60 వేల ఇళ్లు మంజూరుకాగా, ఏడేళ్లయినా ఒక్కటి అర్హులకు అప్పగించ లేదని సీపీఎం సభ్యుడు సత్యబాబు పేర్కొన్నారు. ఇళ్లు వస్తాయని వడ్డీకి తెచ్చి డబ్బులు కట్టిన పేదలు ఇబ్బందులు పడుతున్నారని, కొందరికి ఇళ్లు ఇవ్వకుండా రద్దు చేశారన్నారు. టిడ్కో ఇళ్లు ఇప్పటికీ కేటాయించలేదని వైకాపా సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. మేయర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదలు చెల్లించిన సొమ్ములో తమ ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ.25 కోట్లు తిరిగి ఇచ్చిందని చెప్పుకొచ్చారు. మేయర్ వ్యాఖ్యలను తెదేపా తిప్పికొట్టింది. వైకాపా కార్పొరేటర్లు జానారెడ్డి, శర్వాణీమూర్తి మాట్లాడుతూ ఇళ్లు ఇప్పిస్తామని కొందరు మోసం చేస్తున్నారని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను కొందరు వెనక్కి తీసుకుంటున్నారంటూ మేయర్, వైకాపా కార్పొరేటర్లు ఆరోపించారు. వారి ఆరోపణలను తెదేపా సభ్యులు తిప్పికొట్టారు. దీంతో వాగ్వాదం జరిగింది. అధికారులు వివరణ ఇస్తూ పూర్తిచేసిన ఇళ్లకు మౌలిక వసతులు కల్పిస్తున్నామని, 15 రోజుల్లో కొన్ని, మార్చిలో మరి కొన్ని ఇళ్లు అప్పగిస్తామని తెలిపారు.

పేరుపై గందరగోళం.. 27వ డివిజన్లోని ఓ కల్యాణమండపానికి చిట్యాల ఐలమ్మ పేరుపెట్టి బోర్డు తగిలించారు. దాన్ని కొందరు తొలగించారంటూ వైకాపా సభ్యులు కౌన్సిల్లో తీవ్ర రగడ చేశారు. బోర్డు ఎందుకు తీశారంటూ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపాదన ప్రభుత్వానికి పంపామని ఆయన బదులిచ్చారు. దీంతో వైకాపా కార్పొరేటర్లంతా మేయర్ పోడియం వద్దకు చేరి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన నినాదాలు చేశారు. అధికారంలోకి వచ్చాక, పలు తీర్మానాలను ప్రభుత్వానికి పంపి రద్దు చేయిస్తామంటూ మేయర్ బెదిరింపు ధోరణి ప్రదర్శించారు. ఆపై రంగా తదితర విగ్రహాలపై వాగ్వాదాలు సాగాయి.

తెదేపా మహిళా కార్పొరేటర్లను నెట్టేస్తున్న డిప్యూటీ మేయర్ శైలజారెడ్డి, వైకాపా సభ్యులు

నినాదాలు చేస్తున్న తెదేపా, భాజపా కార్పొరేటర్లు

వాహన డిపోలో అక్రమాలపై.. వాహన డిపో అక్రమాలపై తెదేపా, వైకాపా సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు, సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రూ.42 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన వాహనాలు ఏమయ్యాయని తెదేపా కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ ప్రశ్నించారు. డిపోలోని ఆయిల్ బంక్‌ను మూసివేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. వాహనాలకు జీపీఎస్ విధానం లేకపోవడంతో ఇంధనం దొంగిలిస్తున్నారని ఆరోపించారు. వైకాపా సభ్యులు మద్దతు పలికారు. మహాప్రస్థానం వాహనాలను నడపకపోవడంపై తెదేపా సభ్యులు ప్రశ్నించారు. వాహన డిపోపై ఏటా రూ.21 కోట్లు వెచ్చించడంపై సభ్యులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాహన డిపో నిర్వీర్యమైందని వైకాపా కార్పొరేటర్ జానారెడ్డి ఆరోపించారు.

కలుషితనీటిపై చర్చ.. పలు డివిజన్లలో తాగునీరు రంగు మారి, కలుషితంగా వస్తుందంటూ తెదేపా ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి పేర్కొన్నారు. తాగునీరు కలుషితంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మేయర్ భాగ్యలక్ష్మి, వైకాపా కార్పొరేటర్లు తెలిపారు. నీటి ట్యాంకులు శుభ్రం చేయడం లేదని పలువురు కార్పొరేటర్లు పేర్కొన్నారు. పాతపైపులు మార్చి సమస్యల పరిష్కరిస్తామని కమిషనర్ వెల్లడించారు.

దుకాణాల బకాయిలు.. వాణిజ్య సముదాయాల్లోని దుకాణాల అద్దెల బకాయిలు రూ.26 కోట్లు ఉండడంపై తెదేపా ప్రశ్నించింది. చాలా మంది రూ.5-20 లక్షల మేర బకాయిలు ఉన్నారని తెలిపారు. కరోనా సమయంలో వసూలు చేయకపోవడంతో బకాయిలు పేరుకుపోయాయని మేయర్ సమర్థించారు.

ఉచిత లీగల్ ఎయిడ్ సెల్ ప్రారంభం

గాంధీనగర్, న్యూస్‌టుడే : మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా హ్యూమన్ రైట్స్ కమిషన్, దహించు అగ్ని అంతర్జాతీయ పరిచర్యలు సంయుక్తంగా ఉచిత లీగల్ ఎయిడ్ సెల్‌ను ప్రారంభిస్తున్నట్లు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఉపాధ్యక్షుడు బిషప్ థామస్ తెలిపారు. బుధవారం స్థానిక ఓ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద, మధ్య తరగతి ప్రజలకు సేవలను మరింత విస్తృతం చేస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా క్రిస్మస్ సందర్భంగా నిరుపేదలు, అనాథలు, వృద్ధులకు రూ.15లక్షల విలువైన వస్త్రాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో సంస్థ సభ్యులు కె.రాజకుమార్, బెజ్జం సురేష్‌బాబు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు చౌర్యం.. నేరం

మధురానగర్, న్యూస్‌టుడే : విద్యుత్తు చౌర్యం సామాజిక నేరమని, దీన్ని పూర్తిస్థాయిలో నివారించాల్సిన అవసరం ఉందని విజిలెన్స్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.విజయకుమారి పేర్కొన్నారు. బుధవారం మధురానగర్ విద్యుత్తు సెక్షన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. 47 మంది అధికారులు, 50 మంది సిబ్బందితో కలిసి 47 బృందాలుగా ఏర్పడి 3,779 సర్వీసులను తనిఖీ చేశారు. తీసుకున్న లోడ్ కన్నా అదనంగా వాడుతున్న 220 సర్వీసులకు రూ.3.16 లక్షల జరిమానా విధించారు. మంజూరు చేసిన కేటగిరి కాకుండా వేరే కేటగిరిలో వాడుతున్న ఆరు సర్వీసులకు రూ.48వేలు జరిమానా విధించారు. విజయవాడ టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.రవీంద్రబాబు, డిప్యూటీ ఈఈలు, ఏఈలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యుత్తు చౌర్యంపై ఫిర్యాదులను 83310 20537 లేదా 83310 14951 నంబర్లకు నేరుగా లేదా వాట్సాప్ ద్వారా సంప్రదించాలని ఈఈ విజయకుమారి పేర్కొన్నారు.

వృద్ధులకు ఉచిత వైద్యశిబిరం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ వృద్ధాప్యంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని లక్ష్మీ ఫౌండేషన్ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ పూజిత యలమంచిలి పేర్కొన్నారు. మధుమేహం, రక్తపోటు విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం గవర్నర్‌పేటలోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఎన్టీఆర్ ట్రస్టు సహకారంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. లక్ష్మీ ఫౌండేషన్ ఆసుపత్రి, మాక్సీవిజన్, దుహిత డెంటల్ ఆసుపత్రి, హియరింగ్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేశారు. ఎన్టీఆర్ ట్రస్టు ఉచితంగా మందులు అందించింది. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వేమూరు బాబూరావు, మోతుకూరి వెంకటేశ్వరరావు, లక్ష్మీ ఫౌండేషన్ ట్రస్టు సభ్యులు మైనేని సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సూచనలిస్తున్న డాక్టర్ పూజిత

విద్యార్థులకు అండగా పీ-4 పథకం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : మధ్య తరగతి కుటుంబాలకు వ్యాపారం, వైద్యం నిమిత్తమే కాకుండా చదువుకు కూడా పీ-4 పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఇంటర్ విద్యార్థినులు షేక్ ఫరాహ సుల్తాన, షేక్ సుహాన, షేక్ నఫీస, రెండో తరగతి విద్యార్థులు షేక్ నజ్మ, షేక్ అజ్మల్‌ల కుటుంబాలకు ఆర్థిక చేయూతనిచ్చారు. బుధవారం అజిత్‌సింగ్‌నగర్‌లో తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు సదరు విద్యార్థులకు రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం అందించారు. ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకునేలా చదవాలని సూచించారు. లక్ష్యం సాధనలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వపరంగా పేద, మధ్య తరగతి కుటుంబాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 30వ డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జి ఘంటా కృష్ణమోహన్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ గౌస్ బాషా, రహీం, నాగుల్ మీరా, సుభాని, యాకుబ్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందుకున్నవారితో ఎమ్మెల్యే ఉమా

కళాసంస్థల సేవలు స్ఫూర్తిదాయకం

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : కళాకారులకు వేదాంతం కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ అందిస్తున్న సేవలు అనిర్వచనీయమని పోలవరపు సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు గోళ్ళ నారాయణరావు అన్నారు. దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో బుధవారం వేదాంతం కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ 45వ వార్షికోత్సవం నిర్వహించారు. వేదాంతం పార్థసారథి శిష్య, ప్రశిష్యులతో కూచిపూడి నాట్య ప్రదర్శన నిర్వహించారు. గాన కోకిల, కళారత్న కుమార సూర్యనారాయణ, వయోలిన్ విద్వాన్ పాణ్యం దక్షిణామూర్తిలను సన్మానం చేశారు. గాత్రంతో వేదాంతం దుర్గాభవాని, పి.శాంతి, మల్లెల స్వర్ణగౌరీలు కీర్తనలను ఆలపించారు. కార్యక్రమంలో రామలింగశాస్త్రి, రాధేశ్యాం, పాండురంగశర్మ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణామూర్తిని సత్కరిస్తున్న పార్థసారథి తదితరులు

అలరించిన సినీ సంగీత విభావరి

కార్యక్రమంలో గాయకులు, కళా సంస్థల నిర్వాహకులు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ అంబేడ్కర్ వర్ధంతి పురస్కరించుకుని గాంధీనగర్‌లోని కౌతాపూర్ణానంద కళా వేదికపై బుధవారం సినీ సంగీత విభావరి నిర్వహించారు. డా.బి.ఆర్.అంబేడ్కర్ సాంస్కృతిక సామాజిక సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. గాయకులు కె.డేవిడ్ రాజు, ఎ.జయప్రభ, పి.శ్రీనివాసరావు, మారేపల్లి జోషి, మల్లీశ్వరి, సుమలత సినీ గేయాలు ఆలపించి ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమంలో పరుచూరి విజయలక్ష్మి, చింతకాయల చిట్టిబాబు, బి.వీరభద్రరావు, ప్రసూన రామన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణాలకు ఆటంకం

చుట్టుగుంట కూడలిలో ఇలా..

నగరంలోని బి.ఆర్.టి.ఎస్. రోడ్డు, కారల్ మార్క్స్ రోడ్డులోని ముఖ్యమైన కూడళ్లలోకి సాయంత్రం వేళల్లో ఆవులు వస్తున్నాయి. వాహనాలకు అడ్డు పడుతుండడంతో చోదకులు ఇబ్బంది పడుతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు వాటిని కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గవర్నర్‌పేట

వీధి దీపాలు వెలిగించరూ..

రాధానగర్ ప్రధాన రహదారిలోని విద్యుత్తు స్తంభాలకు ఉన్న వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికే పలుమార్లు విద్యుత్తు శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినా.. తమ పరిధి కాదంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేషన్ విద్యుత్తు విభాగం అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పాయకాపురం

ఖాళీ స్థలాలతో ఇక్కట్లు

రాజీవ్‌నగర్ ఆయుర్వేద పరిశోధన కేంద్రం సమీపంలో పశ్చిమ బైపాస్‌కు వెళ్లే దారిలో ఖాళీ స్థలాలు అధికంగా ఉన్నాయి. వాటిలో వర్షపునీరు, డ్రైనేజీ నీరు చేరుతుండటంతో దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఆ నీరంతా ఇంకిపోయి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తీవ్రమైన దుర్వాసన వస్తోందని, సంబంధిత అధికారులు స్పందించి.. వ్యర్థ నీటిని తోడించాలని. . పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పాయకాపురం

శాశ్వత సేవలు అందించాలి

గుప్తాను సత్కరిస్తున్న క్లబ్ సభ్యులు

కేదారేశ్వరపేట, న్యూస్‌టుడే : వాసవీ క్లబ్ సభ్యులు ఐక్యతతో ముందుకు సాగుతూ శాశ్వత సేవలు అందించాలని.. అప్పుడే క్లబ్ కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయని వాసవీ క్లబ్స్ అంతర్జాతీయ మాజీ అధ్యక్షుడు వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. బుధవారం లోటస్ ల్యాండ్ మార్క్‌లో నిర్వహించిన క్లబ్ నూతన కార్యవర్గ సమావేశానికి ఆయన విచ్చేసి మాట్లాడారు. అభాగ్యుల పట్ల ఆప్యాయత చూపాలని, సమాజ సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని సూచించారు. జిల్లా గవర్నర్‌గా మాజేటి హరిప్రసాద్, క్యాబినెట్ కార్యదర్శిగా ఎస్.సూర్యప్రకాశరావు, సేవల క్యాబినెట్ కార్యదర్శిగా వై.సురేష్‌కుమార్, కోశాధికారిగా కేశవ రామారావు, వైస్ గవర్నర్‌గా ఎం.గోపాలకృష్ణ, రీజనల్ ఛైర్‌పర్సన్స్‌గా ఎస్.వి.సుబ్బారావు, ఎస్.సురేష్‌కుమార్, పి.మోహిత్, జి.నిరంజనరావు, ఎ.అశోక్‌కుమార్ నియమితులయ్యారు. సభ్యులు ప్రసాద్, ఆదిశేషు పాల్గొన్నారు.

అర్హులకు 'అన్నదాత సుఖీభవ' వర్తింపజేయాలి

గాంధీనగర్: కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేయాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. సీపీఐ, రైతుల సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌లో 50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పిందన్నారు. కనీసం పండించిన పంటను నిల్వ చేసుకునేందుకు గోనె సంచులు కూడా అందించలేదని విమర్శించారు. స్థానిక మార్కెట్ కమిటీ అధికారులు దళారులతో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. తేమ శాతం అధికంగా ఉంది, ధాన్యం రంగు మారిందని సాకులు చెబుతూ.. నష్టానికి అమ్ముకునేలా చేస్తున్నారని దుయ్యబట్టారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, కె.వి.భాస్కరరావు, ఎం.సాంబశివరావు, తాడి పైడయ్య, కొట్టు రమణారావు పాల్గొన్నారు.

కోటేశ్వరరావు, దుర్గారావు, వీరభద్రరావు తదితరుల నిరసన

నోటీసు

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి కమ్ మహిళా సెషన్స్ జడ్జి వారి కోర్టు, విజయవాడ

CRL.A.No. 109 OF 2023

BETWEEN:
గొల్లపూడి అరుణ్ కుమార్ మరియు ఇతరులు ...అప్పెల్లంట్స్
Vs
మోటుపల్లి శైలజ ... రెస్పాండెంట్

మోటుపల్లి శైలజ, తండ్రి: అహోబలరావు, వయసు 46 సం.లు, డోర్.నెం.43-106/1-19, హనుమాన్ స్ట్రీట్, ఆంధ్రప్రభ కాలనీ, విజయవాడ ... రెస్పాండెంట్

మీరు పై అప్పీలులో రెస్పాండెంట్ అయి ఉన్నారు. పై అప్పీలు మీ హాజరు కొరకై 05.01.2026వ తేదీన వాయిదా అయి ఉన్నది. ది.05.01.2026న మీరు స్వయముగా కానీ లేదా వకీలు గారి ద్వారా కానీ ఉదయం 10 గంటల 30 నిమిషములకు మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి కమ్ మహిళా సెషన్స్ జడ్జి వారి కోర్టు, విజయవాడ నందు హాజరు కావలయును. లేని యెడల, పై అప్పీలు మీ పరోక్షములో తీర్మానం చేయబడును. ఈ నోటీసు మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి కమ్ మహిళా సెషన్స్ జడ్జి వారి కోర్టు, విజయవాడ వారి ఉత్తర్వుల ప్రకారం జారి చేయటమైనది.

వాయిదా తేది : 05-01-2026
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
సుంకర రాజేంద్ర ప్రసాద్
ఎస్. రమేష్ బాబు
న్యాయవాదులు
విజయవాడ
తేది:10-12-2025

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

సూర్యారావుపేట : ఓ వ్యక్తి అనారోగ్యంతో ఆత్మహత్య చేసుకున్నట్లు సూర్యారావుపేట పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. అరండల్‌పేట సంజీవయ్యకాలనీకి చెందిన చిలకరాజు కృష్ణారావు (55) గతంలో ఫ్లెక్సీలు ముద్రించే దుకాణంలో పనిచేశారు. మధుమేహం, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. ఇటీవల కామెర్లు, గుండె జబ్బులు బయటపడడంతో మదనపడుతున్నారు. బుధవారం తెల్లవారుజామున అనారోగ్యంతో ఇబ్బంది పడగా.. ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నించగా ఆయన వారించారు. ఉదయం 9 గంటల సమయంలో భార్య లీలాకృష్ణను గుడికి పంపించారు. కొద్దిసేపటి తర్వాత ఆమె ఇంటికి రాగా.. భర్త కనిపించలేదు. డాబాపైన గదిలో ఆయన ఉరేసుకోగా.. బంధువుల సాయంతో కిందకుదించారు. హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు సూర్యారావుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలిక అదృశ్యంపై కేసు

మధురానగర్: తమ కుమార్తె కనిపించడం లేదని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుణదల పోలీసులు కేసు నమోదు చేశారు. మధురానగర్‌కు చెందిన ఓ బాలిక (17) ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. ప్రతి రోజూ ఉదయం 7.30 గంటలకు కళాశాలకు వెళ్లి, తిరిగి సాయంత్రం వస్తుంటారు. సోమవారం రాత్రి 10.30 గంటలైనా ఇంటికి రాకపోవడంతో ఆమె కోసం వెతికారు. బాలిక సంచి ఇంటి మెట్ల వద్ద ఉండడంతో.. అనుమానంపై మేడ పైకి వెళ్లి చూశారు. అక్కడ ఒక యువకుడితో కనిపించగా.. తండ్రి మందలించారు. మంగళవారం కళాశాలకు వెళ్లకుండా ఇంటి వద్దే ఉన్న బాలిక.. మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయారు. యువకుడిపై అనుమానం వ్యక్తం చేస్తూ గుణదల పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బాల్య వివాహ రహిత ఏపీ పోస్టర్‌ను రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి బుధవారం ఆవిష్కరించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి, డైరెక్టర్ వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, ఎన్టీఆర్ కలెక్టరేట్

జగన్ పరామర్శ

కేదారేశ్వరపేట, న్యూస్‌టుడే : అనారోగ్యంతో బాధపడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్‌పర్సన్ జమల పూర్ణమ్మను బుధవారం మాజీ ముఖ్యమంత్రి జగన్ పరామర్శించారు. లోటస్ ల్యాండ్ మార్క్‌లోని నివాసానికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన పర్యటనతో భారీగా జనం వస్తారనుకున్నా పెద్దగా స్పందన లేకపోవడం గమనార్హం. మీడియాతో మాట్లాడకుండానే అభివాదం చేసుకుంటూ వెనుదిరిగారు. ఎమ్మెల్సీ తలశిల రాఘురామ్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైకాపా జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొలిమెట్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

పూర్ణమ్మతో మాట్లాడుతున్న జగన్

మానవ హక్కులపై అవగాహన

మాచవరం, న్యూస్‌టుడే : స్థానిక సాంఘిక సంక్షేమ ప్రభుత్వ గురుకుల డిగ్రీ కళాశాల(మహిళలు)లో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం కళాశాల ఐక్యూఏసీ, మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు కె.రమేష్.. ప్రాథమిక హక్కులు, విధులను వివరించారు. ప్రిన్సిపల్ వి.నీరజ, వైస్ ప్రిన్సిపల్ కె.బాలకృష్ణ, ఐక్యూఏసీ సమన్వయకర్త అరుణ, మహిళా సాధికారత విభాగ సమన్వయకర్త సుధారాణి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

☛ ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్రాంత డీఎస్పీ ఇ.అశోక్‌కుమార్‌గౌడ్ ప్రసంగించారు. రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి, బాలసుబ్రహ్మణ్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అశోక్‌కుమార్‌గౌడ్

అశ్రునివాళి

ఆదర్శ గృహిణి, మా ఇంటి దైవం, మా పాలిట కల్పవల్లిగా క్రమశిక్షణతో కూడిన విలువలు మాకు నేర్పి, మా ఉన్నతికై అహర్నిశలు శ్రమించి, మా ఇంటిని బృందావనంగా తీర్చిదిద్దారు. దివికేగిన మీరు భౌతికంగా మా మధ్య లేకున్నప్పటికీ అనునిత్యం మీ స్మృతులను స్మరించుకుంటూనే ఉంటాం. మీ ఆత్మ శాంతికై భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ బుర్రి అరుణజ్యోతి గారు
కీ॥శే॥ బుర్రి సుబ్బారావు గారి ధర్మపత్ని
జననం: 01-07-1954 మరణం : 30-11-2025

కుమారులు	కోడళ్ళు	మనుమరాండ్రు	మనుమలు
బుర్రి శరత్‌బాబు	మాధవి	ఝాన్సిక	కోమల్ సుభాష్
బుర్రి స్వరూప్‌కుమార్	ఉషశ్రీ	రాణిరసజ్ఞ	సుజిత్‌కుమార్
బుర్రి హరికృష్ణ	రాజీవ్	మోహనరూప	జయ కృషన్ స్వామి

పెద్దకర్మ : ది. 11-12-2025 గురువారం ఐరా ఫంక్షన్ హాల్, తాడేపల్లి నందు జరుపబడును

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హోమ్ లోన్ సెంటర్-1 (ఆర్ఎసిపిసి-1), కె.కె.టవర్స్, మొదటి అంతస్థు, యం.జి.రోడ్డు, విజయవాడ-520 010, యన్‌టిఆర్ జిల్లా.

Appendix – IV –A
[See Provison to rule 8(6) R/w 9(1)]

స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది.12-01-2026

బకాయి మొత్తం: ది.11-04-2025 నాటికి రూ.43,24,214/- ... రూ.43,48,217/-

రిజర్వు ధర: రూ.35,01,000/- ధరావత్తు: రూ.3,50,100/- బిడ్ పెంపుదల: రూ.10,000/-
ఇ-వేలం తేదీ & సమయం: 12-01-2026 ఉ గం. 11.00 ల నుండి సా గం. 04.00 ల వరకు

A/c No:30733231487, IFSC Code: SBIN0011098, Name of the Bank, SBI, SARC, (HLC-1), Vijayawada, NTR District
https://www.baanknet.com
M/s PSB Alliance PVT Ltd., +91 8291220220
Agencies:8885556787 & 955017866
తేది : 09-12-2025
సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

23,171 మంది స్మార్ట్ కార్డులకు దూరం

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

రేషన్ పంపిణీలో అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి కూటమి ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డు వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రారంభంలో సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి వీటిని పంపిణీ చేశారు. తరవాత డీలర్ల వద్ద ఉంచి డిపోల వద్దకు వచ్చిన వారికి అందించారు. జిల్లాలో 24 మండలాల పరిధిలో 5,32,346 స్మార్ట్ రేషన్ కార్డులకు 5,09,175 పంపిణీ చేశారు. ఇంకా 23,171 మిగిలిపోయాయి. వీటిని తీసుకోవడానికి ముందుకు రాకపోవడంతో వీటిని ప్రభుత్వానికి సరెండర్ చేయనున్నారు. కార్డుల్లో ఉన్న చిరునామాల్లో లేకపోవడంతో లబ్ధిదారులను గుర్తించడం అధికారులకు కష్టంగా మారింది.

» చాలామంది పాత రేషన్ కార్డు నంబరు ఆధారంగా డిపోల వద్దకు వెళ్లి రేషన్ తీసుకుంటున్నారు. కొత్త రేషన్ కార్డు, పాత రేషన్ కార్డు నంబరు ఒక్కటే కావడం వల్ల స్మార్ట్ రేషన్ కార్డు తీసుకోవడం లేదు. ప్రస్తుతం ఉన్న ప్రాంతంలోనే ఈ నంబరు ఆధారంగా బియ్యం, పంచదార తీసుకుంటున్నారు.

» ఈనెల 15లోగా ఇంకా స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోలేని వారు తక్షణమే తీసుకోవాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మూర్తి పేర్కొన్నారు. మిగిలిన కార్డులను ప్రభుత్వానికి సరెండర్ చేస్తే తరవాత తీసుకోవడం ఇబ్బందిగా మారుతుందన్నారు. కొత్త రేషన్ కార్డులు కావలసిన వారు సమీప సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

బజ్జన్న.. బొజ్జన్నకొండ అభివృద్ధి!

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

రూ.7.5 కోట్ల కేంద్ర నిధులు ఏమాయే?

దేవుడు వరమిచ్చినా.. పూజారి కరుణించలేదన్న చందంగా ఉంది బొజ్జన్నకొండ అభివృద్ధి పరిస్థితి. కేంద్రప్రభుత్వం కొన్నేళ్ల క్రితం పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు విడుదల చేసింది. కానీ.. ఈ నిధులు వినియోగించుకోవడంలో నాటి వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. దీంతో బొజ్జన్నకొండ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారైంది.

నిరుపయోగంగా మారిన వసతుల కేంద్రం

➤ అనకాపల్లి పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న బొజ్జన్నకొండ కేంద్ర ప్రభుత్వ పురావస్తు శాఖ పరిధిలో ఉంది. కొండపైన, గుహలోపల శిల్పసంపద, బుద్ధుని విగ్రహాలు, ధ్యాన మందిరాలు, బౌద్ధ భిక్షువుల ఆవాసాలు ఆకట్టుకుంటాయి. ప్రాచీన బౌద్ధ శిల్పకళా సంస్కృతిలో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరొందిన ఈ ప్రదేశం ప్రస్తుతం అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతోంది. దీనికి పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేయాలని మూడేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం రూ. 7.5 కోట్లు విడుదల చేసింది.

★ కేంద్ర నిధులతో ధ్యానమందిరం, వసతుల కేంద్రం, లేజర్‌షో, సౌండ్ అండ్ లైటింగ్ షో, పార్కు, రహదారులు, లైట్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. ఈ పనులను అప్పట్లో ఉన్న వైకాపా ప్రభుత్వానికి అప్పగించింది. కొన్ని పనులు చేసిన గత సర్కారు మధ్యలో వదిలేసింది. దీంతో పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. రూ. 1.27 కోట్లతో నిర్మించిన వసతుల కేంద్రం నిరుపయోగంగా మారింది. లేజర్ షో ఏర్పాటు చేసినా.. ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదు. రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన సౌరవిద్యుత్తు దీపాలకు రక్షణ లేకపోవడంతో అవికాస్తా దొంగలపాలయ్యాయి. పర్యాటకులకు మార్గనిర్దేశం చేసేలా లైట్ అండ్ సౌండ్ సిస్టమ్ ఏర్పాటు పనులు మొదలు పెట్టనే లేదు. పనుల్లో నిర్వహణ లోపం అడుగడుగునా కళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది. వచ్చిన పర్యాటకులకు కనీసం తాగేందుకు నీరు లేని పరిస్థితి దాపురించింది.

★ పర్యాటక సీజన్ ప్రారంభమై నెల దాటుతున్నా.. ప్రజల తాకిడి అంతంతమాత్రంగానే ఉంది. ఈ కొండకు రోడ్డు గుంతలమయంగా మారడం. క్వారీల లారీలు అధికవేగంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించడంతో పర్యాటకులు వచ్చేందుకు ఆసక్తి చూపడంలేదు. **గతంలో రోజూ సుమారు 300 మంది వరకు వచ్చేవారు. ప్రస్తుతం వంద మంది కూడా రాని పరిస్థితి ఏర్పడింది.**

ముందుకు కదలని దస్త్రాలు..

కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో బొజ్జన్నకొండను అభివృద్ధి చేసేందుకు సవివర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) రూపొందించాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో.. జిల్లా పర్యాటక శాఖ అధికారులు పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించారు. ఇవి పంపించి.. ఏడు నెలలు పైనే అవుతున్నా దస్త్రాలు ముందుకు కదలడం లేదు.

అడ్డదిడ్డంగా ఆపితే బాదుడే!

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పోలీసులు చర్యలు ముమ్మరం చేశారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో వాహనాలను ఇష్టం వచ్చినట్లు ఆపడంతో సమస్య తలెత్తుతోందని గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ చేస్తున్న వాహనాలకు భారీ జరిమానా విధిస్తున్నారు.

అనకాపల్లిలోని ప్రధాన రహదారి, పూడిమడక రోడ్డు, పెరుగుబజార్, ఎన్టీఆర్ ఆసుపత్రి ఏరియా, పెరుగుబజార్, నెహ్రూచౌక్, రింగురోడ్డు ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. సాయంత్రం వేళల్లో మరింత పెరుగుతుంది. ఈ సమయంలో ద్విచక్రవాహనాలు. కార్లు, ఆటోలను ఇష్టం వచ్చినట్లుగా పార్కింగ్ చేస్తున్నారు. ఇప్పటివరకు హెచ్చరికలు జారీచేస్తున్న ట్రాఫిక్ పోలీసులు ఇక నుంచి భారీ జరిమానా విధించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా స్పెషల్‌డ్రైవ్ చేపట్టి రాంగ్ పార్కింగ్ చేస్తున్న వాహనాలకు ఏకంగా రూ. 1535 జరిమానా విధించారు.

★ ట్రాఫిక్ సమస్య తీవ్రతకు వాహనాల రాంగ్ పార్కింగే కారణమని గుర్తించాం. ఇప్పటి వరకు హెచ్చరికలు జారీ చేసినా మార్పురావడం లేదు. ఇక నుంచి జరిమానాలు విధించాలని నిర్ణయించాం. గతంలో రూ. 1000 ఉండేది. దీన్ని రూ. 1535కి పెంచారు. దీన్ని వాహనదారులు గుర్తించాలి.

– వెంకట నారాయణ, అనకాపల్లి ట్రాఫిక్ సీఐ

5జీ @ అంగన్‌వాడీ

అచ్యుతాపురం, నెహ్రూచౌక్ (అనకాపల్లి), నక్కపల్లి, న్యూస్‌టుడే

కష్టాలకు తెర

అంగన్‌వాడీ కేంద్రాల్లో పాత ఫోన్లతో యాప్‌ల నిర్వహణలో సిబ్బంది పడుతున్న కష్టాలకు తెరపడనుంది. వీరికి అవసరమైన నూతన ఫోన్లను ప్రభుత్వం కేటాయించగా, ఇవి అన్ని సీడీపీఓ కార్యాలయాలకు చేరుకున్నాయి. కొద్దిరోజుల్లో ఉద్యోగుల చేతుల్లోకి రానున్నాయి.

అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ప్రతిరోజూ పోషణ ట్రాకర్, బాల సంజీవని యాప్‌లో ఫొటోలు తీసి అప్‌లోడ్ చేస్తుంటారు. టీహెచ్‌ఆర్ రేషన్ ఇచ్చినప్పుడు బాలింతలు, గర్భిణులు, మూడేళ్లలోపు పిల్లల తల్లులకు ఫేస్‌యాప్‌లో తీయాలి. కేంద్రాల్లో చేరే చిన్నారులు, గర్భిణులు, స్థానిక వివరాలను యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో ఏరోజుకారోజు ప్రీ స్కూల్ టైం టేబుల్ వివరాలు ఇందులో వస్తుంటాయి. వీటి ఆధారంగానే చిన్నారులతో కృత్యాలు చేయించాల్సి ఉంటుంది. వీటి నిర్వహణకు 2019లో 4జీ సేవలతో పనిచేసే స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. ఇవి త్వరగా మరమ్మతుకు గురికావడం, నెట్‌వర్క్ నెమ్మదించడంతో తదితర సమస్యల కారణంగా వర్కర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్య పరిష్కరించాలని, కొత్త ఫోన్లు అందించాలంటూ కొద్దిరోజుల క్రితం వర్కర్లు ఆందోళనలు చేశారు. ఈ సమస్య పరిష్కారంలో భాగంగా కూటమి ప్రభుత్వం కొత్త సెల్‌ఫోన్ల ఏర్పాటు చేసింది. ఇప్పటికే వీటిని జిల్లా నుంచి సీడీపీఓ కార్యాలయాలకు పంపించారు. అనకాపల్లి జిల్లాలో 1908 కేంద్రాల్లో పనిచేసే వర్కర్లతోపాటు పర్యవేక్షకులకు కలిపి మొత్తం 1991 సెల్‌ఫోన్లు వచ్చాయి. వీటి రాకతో యాప్‌ల నిర్వహణలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులకు చాలా వరకు పరిష్కారం దొరుకుతుంది.

ఫోన్‌లో ఫొటో తీస్తున్న ఉద్యోగిని

జిల్లాలో ఇలా..
సీడీపీఓ కార్యాలయాలు: 9
అంగన్‌వాడీ కేంద్రాలు: 1908
పర్యవేక్షకులు: 83

పరిష్కారం లభించినట్లే

ఇంతవరకు పాత సెల్‌ఫోన్లతోనే యాప్‌ల నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వీరంతా పడుతున్న ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం కొత్త చరవాణులను కేటాయించింది. ఇవన్నీ ప్రాజెక్టు కార్యాలయాలకు చేరుకున్నాయి. ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా వీటి పంపిణీ చేస్తారు. ఇదంతా వారంలో పూర్తవుతుంది. దీనివల్ల ఇంతవరకు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం లభించినట్లే.

– ఎన్.సూర్యలక్ష్మి, జిల్లా స్త్రీ శిశుసంక్షేమాధికారి

అతివకు ఆర్థిక ఆసరా

అనకాపల్లి గ్రామీణం, నక్కపల్లి, న్యూస్‌టుడే

స్వయం ఉపాధి, ఆర్థికాభివృద్ధిలో నానాటికీ ఎదుగుతున్న స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు ప్రభుత్వం మరింత చేయూతనిస్తోంది. నూతనంగా ఏర్పాటైన సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ ప్రకటించిన సర్కార్ త్వరలో ఆయా సంఘాల ఖాతాలకు నిధులను జమ చేయనుంది.

జిల్లాలో ప్రస్తుతం 40,128 సంఘాల పరిధిలో 4,42,541 మంది సభ్యులుగా ఉన్నారు. ఇందులో కొన్ని మాత్రమే కొత్త సంఘాలు కాగా మిగిలినవన్నీ పాతవే. పొదుపు ఆధారంగా ఆయా సంఘాలకు గరిష్ఠంగా రూ. 20 లక్షల వరకు రుణాలు తీసుకుని స్వయం ఉపాధి, వ్యవసాయం, పాడి తదితర వాటికి వినియోగిస్తున్నారు. సీఎం చంద్రబాబు తొలుత నుంచి సంఘాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో నూతన సంఘాలు ఏర్పాటైన వాటికి గతంలోలా రివాల్వింగ్ ఫండ్ అందించారు. వైకాపా పాలనలో ఈ ప్రోత్సాహం ఆగిపోయింది. తిరిగి తగిన తోడ్పాటుకు రాష్ట్ర వ్యాప్తంగా రెండు వేల కొత్త సంఘాలకు కూటమి ప్రభుత్వం రూ.మూడు కోట్లు ప్రకటించింది. దీని ద్వారా ఒక్కో సంఘానికి రూ. 15 వేలు రానుంది.

ఒక్కో మండలంలో ఏర్పడే సంఘాలు
★ నక్కపల్లి 6. ★ అనకాపల్లి, సబ్బవరం, రావికమతం 4
★ బుచ్చెయ్యపేట, గొలుగొండ, నర్సీపట్నం 3
★ రాంబిల్లి, దేవరాపల్లి 2
★ అచ్యుతాపురం, చీడికాడ, చోడవరం, రోలుగుంట, ఎలమంచిలి 1

ఇలా జిల్లా పరిధిలో గతేడాది ఆగస్టు నుంచి ఈ ఏడాది నవంబరు మధ్య 14 మండలాల్లో ఏర్పడిన 36 సంఘాలు రూ. 5.4 లక్షల రివాల్వింగ్ ఫండ్ పొందనున్నాయి. త్వరలో ఈ సొమ్ము ఆయా సంఘాల ఖాతాలకు చేరనుంది.

దీని ద్వారా సంఘాలకు కొత్తగా రుణ సదుపాయం పొందేందుకు అవసరమైన కనీస పొదుపు ఉంటుంది. ఫలితంగా ఆర్థిక వృద్ధికి ఉపయోగపడనుంది.

ఆర్థికంగా ఎదగాలి

ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహం సంఘాల అభివృద్ధికి ఎంతో మేలు చేస్తుంది. ప్రకటించిన మొత్తం ఆయా ఖాతాలకు త్వరలోనే చేరుతుంది. వీటి ద్వారా రుణాలు పొందితే సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలి. ఇందుకు తమ సిబ్బంది అవసరమైన సహాయ సహకారాలు ఇస్తారు. ఇప్పటికే ఉన్న సంఘాల సభ్యులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కృషిచేయాలి.

– డాక్టర్ కె.శచీదేవి, డీఆర్‌డీఏ పీడీ

అందుబాటులోకి మ్యాజిక్ డ్రైన్లు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో 24 మ్యాజిక్ డ్రైన్లు అందుబాటులోకి వచ్చాయి. మురుగు సమస్యను పరిష్కరించడంలో భాగంగా ఉపాధి హామీ పథకంలో వీటిని నిర్మించారు. వీటి వల్ల మురుగు సమస్యకు పరిష్కారం లభించనుంది. ఇటీవల కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో మరో 24 కాలువల నిర్మాణాలకు ప్రతిపాదనలు చేపట్టాలని జిల్లా అధికారులు మార్పు సప్త అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు ఏ గ్రామంలో నిర్మాణాలు చేపట్టాలో అన్న విషయాలపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల పరిధిలో వీటిని అందుబాటులోకి తెస్తే, మురుగు, వర్షపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

చీడికాడలో పూర్తయిన నిర్మాణం

ఇక్కడో కాలువ ఉండాలి!

పాయకరావుపేట వై కూడలి సమీపంలో ఉన్న కాలువ చూస్తే ఎవరైనా అరటి తోట అనే అనుకుంటున్నారు. కాలువ గట్టు పక్కన ఉన్న వారు దీనిలో అరటిమొక్కలను పెంచుతున్నారు. ఇక్కడ కాలువ రూపురేఖలు మాయమవడంతో మొత్తం చెట్లు, పిచ్చిమొక్కలే దర్శనమిస్తున్నాయి. దీంతో అన్నదాతలకు వేదనే మిగులుతోంది. – పాయకరావుపేట, న్యూస్‌టుడే

ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : ఈనెల 12న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విశాఖ పర్యటనకు పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆదేశించారు. బుధవారం ఉదయం ఆయన కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సమావేశమై, పలు సూచనలు చేశారు. ఎక్కడా సమన్వయ లోపం లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆ రోజు కాగ్నిజెంట్ క్యాంపస్ భూమి పూజ, ఐటీ సంస్థల ప్రతినిధుల సమావేశం, విశాఖ ఎకనామిక్ రీజియన్‌పై సమీక్ష... తదితర కార్యక్రమాల్లో సీఎం పాల్గొంటారన్నారు.

★ అనంతరం కలెక్టర్, సీపీ శంఖబ్రత బాగ్చీ, ఇతర అధికారులు సీఎం పర్యటించే ప్రాంతాలకు చేరుకుని.. క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు పరిశీలించారు. జేసీ మయూర్‌అశోక్, కమిషనర్ కేతన్‌గార్గ్, డీసీపీ మణికంఠ, ఆర్డీఓ సంగీత్ మాథుర్, తదితరులు పాల్గొన్నారు.

నగర పోలీసు కమిషనర్‌తో కలిసి ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

గొలుగొండ కేజీబీవీ ప్రిన్సిపల్ సస్పెన్షన్

బాలిక గర్భం దాల్చిన ఘటనలో ఉన్నతాధికారుల చర్యలు

గొలుగొండ, న్యూస్‌టుడే

గొలుగొండ కస్తూర్బాగాంధీ విద్యాలయంలో (కేజీబీవీ) బాలిక గర్భం దాల్చిన ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపల్ సుధను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ చేశారని మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ తెలిపారు. కలెక్టరు ఆదేశాల మేరకు అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. బాలిక గర్భం దాల్చడానికి కారకుడైన యువకుడిని గుర్తించి అతనిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి...

కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఓ బాలిక గర్భందాల్చిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలిక తండ్రి చనిపోగా, తల్లి మరో వివాహం చేసుకోవడంతో... అమ్మమ్మ చేరదీసి గొలుగొండ కేజీబీవీ చేర్పించింది. ప్రస్తుతం పదో తరగతి చదువుతోంది. ప్రిన్సిపల్ అనుమతితో ఈ విద్యార్థిని ప్రతి ఆదివారం మండలంలో మారుమూల మైదాన గిరిజన గ్రామంలో నివాసం ఉంటున్న తన అమ్మమ్మ ఇంటికి వెళ్తున్నట్లు ఇక్కడి వారు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బాలిక వసతిగృహంలో తరచూ వాంతులు చేసుకోవడంతో సిబ్బంది ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించారు. వైద్యులు అయిదు నెలల గర్భిణిగా నిర్ధారించారు. ఈ వ్యవహారం బయటకు పొక్కకుండా ప్రిన్సిపల్ మంగళవారం రాత్రి కుటుంబ సభ్యులను రప్పించి గుట్టుగా వారితో ఇంటికి పంపించారు. తాను కూడా ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. మొత్తం వ్యవహారం బయటకు పొక్కడంతో బాలికాభివృద్ధి అధికారి (జీసీడీఓ) జెమీమా బుధవారం విద్యాలయానికి వచ్చి పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారు. నర్సీపట్నం గ్రామీణ సీఐ రేవతమ్మ వెంటనే విచారణ చేపట్టారు. బాలిక గర్భం దాల్చడానికి ఆమె స్వగ్రామానికి చెందిన యువకుడు సతీష్ (19) కారణమని గుర్తించి, అతనిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

తరచూ వివాదాలే..

కేజీబీవీలో ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సుధ తరచూ వివాదాస్పదంగా వ్యవహరిస్తున్నారు. వారం రోజులు క్రితం అర్ధరాత్రి వరకు పిల్లలకు భోజనం పెట్టలేదని వార్తలు వచ్చాయి. గత ఆదివారం తల్లిదండ్రులు పిల్లలను చూసేందుకు వస్తే వారిని లోపలకు రానీకుండా గేట్లు మూయించడంతో వారంతా ఆందోళన చేశారు.

నైపుణ్యం పెంచేలా.. అక్షరం నేర్చేలా..

పాయకరావుపేట, న్యూస్‌టుడే: కొంతమంది తరగతులు మారుతున్నా...చదువులో వెనుకంజే...ఐదో తరగతికి వచ్చినా అంకెలు గుర్తించలేరు. లెక్కలు చేయలేరు. ఈ నేపథ్యంలో ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేందుకు 75 రోజుల ప్రణాళిక అమలుకు శ్రీకారం చుట్టారు. దీనిలోభాగంగా ఈ నెల 8 నుంచి ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీ గ్యారంటీలో (ఎఫ్‌ఎల్‌ఎన్‌లో) భాగంగా ప్రతి రోజూ పాఠ్యాంశాల బోధన జరుగుతోంది.

రాజగోపాలపురం పాఠశాలలో ఎఫ్‌ఎల్‌ఎన్ పాఠాల బోధన

ఎఫ్‌ఎల్‌ఎన్ మెటీరియల్ పంపిణీ: జిల్లాలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు ఇప్పటికే ఎఫ్‌ఎల్‌ఎన్ మెటీరియల్ అందించాం. దీనిలోభాగంగా ఇప్పటికే కార్యాచరణ అమలు చేస్తున్నాం. ప్రతి విద్యార్థుల్లో పఠన, గణన సామర్థ్యాల పెంపే లక్ష్యంగా బోధన ఉంటోంది. – అప్పారావు నాయుడు, డీఈఓ

మధ్యాహ్నం నుంచి...

» ఎఫ్‌ఎల్‌ఎన్ పాఠాలు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3.30 గంటల వరకు నేర్పిస్తారు. చదవడం, రాయడం, గణితంపై అవగాహన కల్పిస్తారు. ఉదయం తొమ్మిది నుంచి రోజువారీ పాఠ్యాంశాల బోధన చేస్తారు.

» తెలుగు అక్షరాలు, పదాలు గుర్తించడం (మధ్యాహ్నం 1.10 నుంచి 1.40). » 1.40 నుంచి 2.10 గంటల వరకు ఆంగ్లంపై పట్టు సాధించేందుకు అవసరమైన శిక్షణ.

» 2.15 నుంచి 2.55 వరకు గణితంలో మెలకువలు, చతుర్విధ ప్రక్రియలపై అవగాహన. » 2.55 నుంచి 3.20 వరకు పరీక్షల నిర్వహణ, కృత్యాలు చేయడం నేర్పిస్తారు.

» 3.20 నుంచి 3.35 గంటల వరకు రివిజన్, ఇంటి పని ఇస్తారు. » 1,2వ తరగతులకు బోధన ఒకలా, 3, 4, 5 తరగతులకు మరోవిధంగా బోధన ఉంటోంది. విద్యార్థుల స్థాయిని బట్టి ఎ, బి, సి, డిలుగా వర్గీకరించారు. దానికనుగుణంగానే బోధన చేస్తున్నారు. వచ్చే ఏడాది మార్చిలోపు లక్ష్యాలను చేరుకోవాల్సి ఉంది. విద్యార్థుల్లో మార్పు తీసుకురావాల్సి ఉంది.

14 వరకు ఇళ్ల దరఖాస్తుల స్వీకరణ

అనకాపల్లి, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన- గ్రామీణ్ పథకం కింద గృహాల నిమిత్తం చేస్తున్న సర్వేను ఈనెల 14 వరకు పొడిగించినట్లు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని సచివాలయాల్లో సమయం ముగిసిందని సిబ్బంది చెబుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఈనెల 14 వరకు ఇళ్లు, ఇంటి స్థలం కోసం దరఖాస్తులు తీసుకోవాలన్నారు. వాస్తవానికి గతనెల 30తో సమయం ముగిసిందన్నారు. అనేకమంది అర్హులు ఉన్నందున సమయం పొడిగించారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో స్థలం ఉన్న వారికి ఇల్లు, స్థలం లేనివారికి స్థలంతో పాటు ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు.

SKYCAS, Etcherla
(Affiliated to ANGRAU & Accredited by I CAR)
తే 12-12-2025 దీ నాడు ANGRAU వారు గుంటూరు LAMలో Ag. B.Sc (Hons) కౌన్సిలింగ్ నిర్వహించుచున్నారు. ఈ కౌన్సిలింగ్‌లో EAMCET Registered & Un Registered విద్యార్థులకు అవకాశము కలదు.
ఫీజు రీయంబర్స్‌మెంట్ వర్తిస్తుంది
పూర్తి వివరాలకు సంప్రదించండి
Cell: 93906 11904

ఇద్దరు రేషన్ డీలర్లపై కేసుల నమోదు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: తూకంలో అక్రమాలకు పాల్పడుతున్న ఇద్దరి రేషన్ డీలర్లపై కేసులు నమోదు చేసినట్లు తూనికలు, కొలతలు శాఖ నర్సీపట్నం ఇన్‌స్పెక్టర్ అనురాధ తెలిపారు. పట్టణంలోని రేషన్ దుకాణాల్లో బుధవారం సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాయకరావుపేట పరిధిలో రేషన్ దుకాణాలపై పెద్దఎత్తున ఫిర్యాదులు వచ్చాయన్నారు. తనిఖీల్లో తూకం యంత్రాల వినియోగంలో అక్రమాలు గుర్తించామన్నారు. లింగాలతోట కాలనీ, మంగవరం రోడ్డులోని రెండు దుకాణాలు తనిఖీలు చేశామన్నారు. వీటిలో ప్రభుత్వం పంపిణీ చేసిన ఈ-పోస్‌కు అనుసంధానం చేయాల్సిన తూనిక యంత్రానికి బదులు అనధికార యంత్రాలను వినియోగిస్తున్నట్లు తేలిందన్నారు. రేషన్ డీలర్లు ఎవరైనా అనధికారిక యంత్రాలను వాడినా, తక్కువ తూకంతో బియ్యం ఇచ్చినా కఠినచర్యలు తప్పవని పేర్కొన్నారు.

మంగవరం రోడ్డులోని రేషన్ దుకాణంలో తనిఖీ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ అనురాధ

ప్రత్యేక అవసరాల పిల్లలకు అండ

కలెక్టరేట్, న్యూస్‌టుడే

జిల్లాలో ఉన్న భవిత కేంద్రాల్లో శిక్షణ పొందుతున్న ప్రత్యేక అవసరాల పిల్లలకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. వీరికి రావలసిన వివిధ రకాల భత్యాలను ఇటీవల విడుదల చేసింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐదు నెలలకు సంబంధించి వివిధ రకాల భత్యాలను తాజాగా విడుదలయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 991 మంది పిల్లలకు సంబంధించి వివిధ రకాల భత్యాల కింద రూ.18,39,500 మంజూరు చేసింది. జిల్లాలో 24 భవిత కేంద్రాల్లో 480 మంది పిల్లలు ఉన్నారు. ప్రత్యేక ఉపాధ్యాయులు 46, ఫిజియోథెరపిస్టులు నలుగురు, ఆయాలు 24, సహాయకులు 27 మంది ఉన్నారు.

చెల్లింపు ఇలా: ★ ఎస్కార్ట్ అలవెన్స్ కింద 167 మందికి, రవాణా భత్యం కింద 222 మందికి, ఇంటి వద్ద ఉంటున్న 141 మందికి, స్టైఫండ్ కింద 461 మందికి సంబంధించి భత్యాలు విడుదల చేశారు.

★ ప్రతినెలా కేంద్రాలకు వచ్చే బాలికలకు రూ.800, బాలురకు రూ. 600 రవాణ ఖర్చుల కింద అందిస్తున్నారు. సహాయకుల భృతి ఏడాదికి రూ. 6 వేలు, బాలికలు ఉపకార వేతనం కింద ఏడాదికి రూ. 2 వేలు, ఇంటివద్దనే చదువుతున్న వారికి నెలకు రూ.600 అందిస్తున్నారు. 24 భవిత కేంద్రాల్లో నలుగురు ఫిజియోథెరపిస్టుల సహాయంతో ప్రత్యేక అవసరాల పిల్లలకు సేవలు అందిస్తూ సాధారణ పిల్లలు మాదిరిగానే వీరిని తీర్చిదిద్దుతున్నారు.

★ భవిత కేంద్రాలకు వచ్చే పిల్లలకు ప్రభుత్వం 5 నెలల భత్యాలు విడుదల చేసిందని సహిత విద్య సమన్వయకర్త రామకృష్ణ తెలిపారు.

పోగొట్టుకున్న ఫోన్లు చేతికొచ్చాయ్!

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు తిరిగి చేతికి అందడంతో ఆనందంగా ఉందని బాధితులు హర్షం వ్యక్తం చేశారు. అనకాపల్లిలోని జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన 11వ మొబైల్ రికవరీ మేళాలో 759 సెల్‌ఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్‌సిన్హా మాట్లాడుతూ 2022 నుంచి ఇప్పటి వరకు 11 మొబైల్ రికవరీ మేళాలు నిర్వహించి 4,086 ఫోన్లు బాధితులకు అందజేశామన్నారు. వీటి విలువ రూ. 6.77కోట్లు ఉంటుందన్నారు. ఐటీ కోర్ సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వివిధ రాష్ట్రాల నుంచి వీటిని రాబట్టారన్నారు. ఐటీ కోర్ సీఐ బెండి వెంకటరావు, ఎస్సై సురేష్‌బాబు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. మొబైల్ పోగొట్టుకుంటే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసుకోవచ్చని, స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేదన్నారు. ఈ ఏడాదిలో మూడు మేళాలు నిర్వహించి బాధితులకు చరవాణిలు అందజేశామని తెలిపారు. అదనపు ఎస్పీలు దేవ ప్రసాద్, మోహనరావు పాల్గొన్నారు.

చరవాణి అందజేస్తున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Vizianagaram Branch-II, Vizianagaram,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. ROMALA CHANDRA SEKHAR** S/o Romala Demudu as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Anakapalli District, Sabbavaram Sub-District, Sabbavaram Mandalam, Iruvada Gram panchayat and village accounts zeriothy dry land covered by 1B Khata No.326, LPM No.1834, R S No.138-2-G, as per document S. No.138-2-H, an extent of Ac.0.34 cents or 1645.6 Sq. yards or 1375.886 Sq. meters, 1B Khata No.1012, LPM No.1836, R S No.138-2-I, as per document S. No.138-2-I, Ac.0.29½ cents or 1427.8 Sq. yards or 1193.783 Sq. meters, 1B Khata No.1013, LPM No.1850, R S No.138-2-I, as per document S. No.138-2-I an extent of Ac.0.20 cents or 968 Sq. yards or 899.344 Sq. meters totalling 4041.4 Sq. yards or 3379.01 Sq. meters into a single bit bounded by: **EAST :** Road; **SOUTH :** Dry land of Pennam Satish Kumar and Singampalli Mohana Krishna etc.,; **WEST :** Dry land of Romala Chandra Sekhar and Balireddy Madhava Rao; **NORTH :** Dry land of Balireddy Simhachalam Naidu etc.,

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu bazar, Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Mobile No.9885166648
Dt.09-12-2025 Mail: sreenivaskoduri@gmail.com

ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలి

అనకాపల్లిలో ఆర్డీఓకు వినతిపత్రం ఇస్తున్న ప్రతినిధులు

నెహ్రూచౌక్ (అనకాపల్లి), అచ్యుతాపురం, నక్కపల్లి, పాయకరావుపేట,న్యూస్‌టుడే: ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వత్సవాయి శ్రీలక్ష్మి కోరారు. ఈ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం అనకాపల్లిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీఎస్సీలో ఉత్తీర్ణులై వీరంతా ఉద్యోగాల్లో చేరారని, ఇప్పుడు వీరిని టెట్ పరీక్ష రాయమనడం సరికాదన్నారు. టెట్‌ను 2010లో ప్రవేశపెట్టి అమల్లోకి తీసుకువచ్చినందున ఉపాధ్యాయులను దీని నుంచి మినహాయించాల్సిందేనన్నారు. అనంతరం ఆర్డీఓ షేక్ ఆయీషాకు వినతిపత్రం అందజేశారు. సంఘ ప్రతినిధులు ప్రకాష్, నడిగట్ల శేషుకుమార్, నాగమణి, చింతాడ వెంకటరమణ, బాబూరారావు, రవి, శంకర్ పాల్గొన్నారు. అచ్యుతాపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం సాయంత్రం దీనిపై ఉపాధ్యాయులతో కలిసి యూటీఎఫ్ మండల కార్యదర్శి ఆర్.రవికుమార్ నిరసనకు దిగారు. అనంతరం తహసీల్దార్ వరహాలరావుకు వినతిపత్రం అందించారు. సంఘ నాయకులు మారిశెట్టి వెంకట అప్పారావు, మహిమారావు, గణేష్, సలీం, కొండబాబు, అరుణ, సత్యనారాయణ పాల్గొన్నారు. నక్కపల్లిలో యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గారా రాజబాబు, కళింగ సతీష్, ఆధ్వర్యంలో తహసీల్దారుకు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు డీఆర్‌కే శాస్త్రి, ఆర్.చిరంజీవి, పంపనబోయిన వెంకటరావు, సీహెచ్ సత్యనారాయణమూర్తి, నానాజీ, జకీర్ అలీ, దేవానంద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. పేటలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దారు మహేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు కె.ఎస్.ఆర్.కె.రాజు మాట్లాడుతూ 30 ఏళ్ల సర్వీసు ఉన్న ఉపాధ్యాయులు మళ్లీ టెట్ రాస్తేనే ఉపాధ్యాయ వృత్తికి అర్హులు అనే మాటకు అర్థం లేదన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి కట్టా లోవరాజు, శ్రీరామచంద్రమూర్తి, ప్రసూనాంబ, అపర్ణ, అప్పారావు, చంటి తదితరులు పాల్గొన్నారు.

బోధనపై ఆరా!

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతనిప్పుల అగ్రహారం జడ్పీ పాఠశాలను బుధవారం అకడమిక్ మోనటరింగ్ టీం సందర్శించింది. ఎంఈవోలు శ్రీదేవి, కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏడుగురు ఉపాధ్యాయులు, విద్యార్థులపై ఆరా తీశారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి అభ్యాసన సామర్థ్యాలు, నోట్‌బుక్, వర్క్‌బుక్‌పై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న బోధనపై చర్చించారు. ప్రధానంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల సామర్థ్యాలపై వివరాలు సేకరించారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. ఈ నివేదికను డీఈవో కార్యాలయంకు అందిస్తామని ఎంఈవో కోటేశ్వరరావు తెలిపారు.

ఈ ఆశ.. అంత గగనమా!!

ఈనాడు, విశాఖపట్నం: విశాఖ విమానాశ్రయం నుంచి వివిధ నగరాలకు రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికుల సంఖ్య పెరుగుతోంది. ఇక్కడి నుంచి గోవా, పుణె, కోయంబత్తూరు, కొచ్చి తదితర నగరాలకు సర్వీసులు నడపాలని ప్రయాణికులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. విమానాశ్రయ అభివృద్ధి కమిటీ సమావేశాల్లోనూ వాటి గురించి చర్చిస్తున్నారు. ఆ తర్వాత వాటి గురించి పట్టించుకోవట్లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రయాణికులు ఇక్కడి నుంచి ఇతర నగరాలకు వెళ్లి దేశీయ, అంతర్జాతీయ సర్వీసులు అందుకుంటున్నారు.

కీలక ప్రాంతాలకు విమాన సర్వీసులేవీ?

విశాఖ నుంచి పెరుగుతున్న డిమాండ్

★ 2019-2020లో దేశీయంగా 25,37,748 మంది రాకపోకలు సాగించారు. కొవిడ్ సమయంలో రాకపోకలు భారీగా తగ్గినా.. తర్వాత మళ్లీ పరిస్థితి ఆశాజనకంగా మారింది. 2024-25లో ఆ సంఖ్య 28,33,007కు చేరింది.

ఉత్తరాంధ్ర, ఒడిశా ప్రజలకు..

విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఎక్కువగా నగరంతో పాటు ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఒడిశాలోని రాయగడ, కొరాపుట్, గంజాం, గజపతి తదితర జిల్లాల ప్రజలకు ఆ రాష్ట్రంలోని భువనేశ్వర్ విమానాశ్రయంతో పోలిస్తే విశాఖే దగ్గర. దీంతో ఇక్కడి నుంచి ఏ నగరానికి సర్వీసులు ప్రారంభించినా.. ఆక్యుపెన్సీ రేషియో పెరుగుతుంది.

★ గతంలో గోవా, పుణెలకు సర్వీసులు నడిచేవి. అప్పట్లో వాటిలో 80 నుంచి 90 శాతం సీట్లు నిండేవి. గతేడాది జనవరిలో గోవా, అక్టోబరులో పుణె సర్వీసు నిలిచిపోయాయి.

★ ప్రస్తుతం విశాఖ నుంచి వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్న సర్వీసుల్లో ఆక్యుపెన్సీ సంతృప్తికరంగా ఉంది. ప్రస్తుతం ఇక్కడి నుంచి హైదరాబాద్‌కు ఎనిమిది, ముంబయికి ఒక సర్వీసు రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రస్తుతమున్న డిమాండ్ దృష్ట్యా మరిన్ని సర్వీసులు అవసరం.

నిలిచిన అంతర్జాతీయ సర్వీసులు

గతంలో విశాఖ నుంచి కౌలాలంపూర్ (మలేసియా), బ్యాంకాక్‌కు నేరుగా సర్వీసులు నడిచేవి. తక్కువ ధరలో ఆయా ప్రాంతాలకు వెళ్లి వచ్చేందుకు వీలుగా ఉండేది. గతంలో ఓసారి ఈ సర్వీసులు నిలిపివేయాలని ఎయిర్‌లైన్స్ యాజమాన్యం భావించగా.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడి చొరవతో కొద్దిరోజులు కొనసాగించారు. అయినప్పటికీ ఈ ఏడాది మే నుంచి ఆయా సర్వీసులు నిలిచిపోయాయి.

అందుకేనా..

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ప్రయాణికుల సంఖ్యకు తగ్గట్టుగా ఎప్పటికప్పుడు సర్వీసులు పెరుగుతున్నాయి. విశాఖ నుంచి ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ.. ఆ స్థాయిలో సర్వీసులు ఉండటం లేదు. కొద్ది నెలల్లో భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి రానున్నందునే ఎవరూ పట్టించుకోవట్లేదనే విమర్శలు వస్తున్నాయి.

పరారైన బాలల ఆచూకీ గుర్తింపు

తల్లిదండ్రులకు అప్పగించిన విద్యార్థులతో సీఐ నరసింగరావు

రాంబిల్లి, న్యూస్‌టుడే: జిల్లాలో కలకలం రేపిన పదో తరగతి విద్యార్థుల అదృశ్యం కేసును 24 గంటలు గడవక ముందే పోలీసులు ఛేదించారు. ముమ్మరంగా గాలించిన పోలీసు బృందాలు వారిని క్షేమంగా పట్టుకొని తల్లిదండ్రులకు అప్పగించారు. రాంబిల్లి మండలంలోని భాగవతుల చారిటబుల్ ట్రస్టు (బీసీటీ) పాఠశాలకు చెందిన ఆరుగురు పదోతరగతి విద్యార్థులను క్షేమంగా పట్టుకొని బుధవారం వారి తల్లిదండ్రులకు అప్పగించారు. పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజనం చేసిన విద్యార్థులు ఉపాధ్యాయులు, యాజమాన్యానికి కనిపించకుండా పారిపోయారు. వారంతా ఇళ్లకు వెళ్లిపోయి ఉంటారని సాయంత్రం వరకు యాజమాన్యం భావించింది. వారి తల్లిదండ్రులకు ఫోన్‌చేసిన తరవాత రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్పీ తుహిన్‌సిన్హా ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 12 పోలీసు బృందాలు ఆ విద్యార్థుల కోసం రైల్వేస్టేషన్లు, ఆర్టీసీ కాంప్లెక్స్‌ల్లో జల్లెడపట్టాయి. పాఠశాల ఉపాధ్యాయులు వీరి కోసం గాలించారు. అనకాపల్లి రైల్వేస్టేషన్‌లో విశాఖ ఎక్స్‌ప్రెస్ ఎక్కేందుకు ప్రయత్నించిన విద్యార్థులను జీటీఈ అడ్డుకోవడంతో అక్కడే ఉండిపోయారు. ఈ దృశ్యాలను సీసీ కెమెరాల ఫుటేజీలో గుర్తించిన పోలీసులు పట్టణంలో తీవ్రంగా గాలించారు. రైల్వేస్టేషన్ నుంచి అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియానికి చేరుకున్న విద్యార్థులు రాత్రి అక్కడే నిద్రించారు. ఎన్టీఆర్ స్టేడియంలో ఉన్న విద్యార్థులను గుర్తించి పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చామని సీఐ సీహెచ్.నరసింగరావు చెప్పారు. అనంతరం వారి తల్లిదండ్రులకు అప్పగించామని చెప్పారు.

మాపిల్లలు చేసింది తప్పే.. క్షమించండి

మా పిల్లలు పాఠశాల నుంచి పారిపోవడం తప్పే. వారిని క్షమించి పది పరీక్షలు దగ్గరపడుతుండడంతో ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని బీసీటీ సంస్థ కార్యదర్శి బి.శ్రీరామూర్తి, పాఠశాల ప్రిన్సిపల్ బి.మురళీమోహనరావు నాయుడును తల్లిదండ్రులు కోరారు. విద్యార్థులను కొంత కాలం ఇంటి వద్దే ఉంచి వారి భవిష్యత్తుపై అవగాహన కల్పించి పాఠశాలకు తీసుకురావాలని కార్యదర్శి చెప్పారు. పారిపోయిన విద్యార్థులు క్షేమంగా దొరకడంతో వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఎందుకు పాఠశాల నుంచి వెళ్లిపోయిందీ పోలీసులు ప్రశ్నించి వివరాలు నమోదు చేశారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. వరప్రసాద్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.77028 77188,
ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 8330952080

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత: మెస్సర్స్ శశి వర్ధని ఆగ్రో ఫుడ్స్, మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీమతి వర్రి రమణమ్మ & పార్ట్‌నర్ : శ్రీమతి వర్రి చినబుల్లి, డోర్ నెం.13-101/1, జోగినాధుని పాలెం గ్రామం, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా - 531116. శ్రీమతి వర్రి రమణమ్మ, భర్త : శ్రీ శ్రీనివాసరావు, డోర్ నెం.13-101/1, జోగినాధుని పాలెం గ్రామం, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా - 531116. శ్రీ వర్రి అప్పల నాయుడు, తండ్రి : శ్రీ సూర్య నారాయణ, డోర్ నెం.13-101/1, జోగినాధుని పాలెం గ్రామం, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా - 531116. శ్రీమతి వర్రి చినబుల్లి, భర్త : శ్రీ అప్పల నాయుడు, డోర్ నెం.13-101/1, జోగినాధుని పాలెం గ్రామం, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా - 531116. శ్రీ వర్రి తాతాలు, తండ్రి : శ్రీ సూర్య నారాయణ, డోర్ నెం.13-107/1, జోగినాధుని పాలెం గ్రామం, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా - 531116. డిమాండ్ నోటీసు తేది: 16-08-2019

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.16-08-2019 నాటికి రూ.3,68,75,001/- + తేది.17.08.2019 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.08-12-2025 నాటికి రూ.6,53,05,339/- + తేది.09.12.2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూలు ఆస్తి వివరములు:

ఆస్తి నెం.1 : శ్రీ వర్రి అప్పల నాయుడు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి : విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నం మండలం & మున్సిపాలిటీ, బ్లాక్ నెం.09, వార్డు నెం.09, సర్వే నెం.476/2 లోని 398.00 చ॥గ॥లు (నికర స్థలం ఏరియా 300.20 చ॥గ॥లు మరియు రోడ్డు విస్తరణ ఏరియా 97.80 చ॥గ॥లు) స్థల విస్తీర్ణంలో డోర్ నెం.13-1-104తో గల ఒక అంతస్తుతో కూడిన ఇంటి యావత్తు ఆస్తి టైటిల్ డీడ్ నెం.4832/2015, తేది.06.11.2015 ప్రకారం శ్రీ వర్రి అప్పల నాయుడు, తండ్రి : సూర్యనారాయణ గారికి చెందినది. హద్దులు : తూర్పు: పోతురాజు అప్పారావు గారి ఇల్లు (53.00 అ॥లు), పడమర : వర్రి స్వామి నాయుడు గారి ఇల్లు (53.00 అ॥లు), ఉత్తరం : రోడ్డు & సిహెచ్. శ్రీరాములు గారి ఇల్లు (68.50 అ॥లు), దక్షిణం : వర్రి దేవుళ్ళమ్మ గారి ఇల్లు (68.50 అ॥లు).

రిజర్వు ధర : రూ.41,40,000/- ధరావత్తు : రూ.4,14,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 29-12-2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:11-12-2025 నుండి 28-12-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:08-12-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గిట్టుబాటు ధర దక్కక వేదన

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: పంటలకు కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న మద్దతు ధరతోపాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి అందజేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేసి, ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ రైతులు గిట్టుబాటు ధరలు లేక తీవ్ర ఆవేదనలో ఉన్నారన్నారు. ప్రతినిధులు పరమేశ్వరి, పద్మేంద్రకుమార్, కోరిబిల్లి శంకరరావు, దేవుడుబాబు, వియ్యపు రాజు పాల్గొన్నారు.

ప్రతినిధుల నిరసన ప్రదర్శన

20న అటల్‌మోదీ సుపరిపాలన యాత్ర

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అటల్ మోదీ సుపరిపాలన యాత్ర ఈనెల 20న అనకాపల్లి చేరుకుంటుందని భాజపా జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు తెలిపారు. అనకాపల్లిలోని పార్టీ కార్యాలయంలో బుధవారం తెదేపా జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబుతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 11న యాత్ర ప్రారంభమై 20న అనకాపల్లి వస్తుందన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ ఆధ్వర్యంలో వాజ్‌పేయీ విగ్రహాన్ని జలగలమదుం పైవంతెన వద్ద ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కూటమి పార్టీల ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు. భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు పలకా రవి, జనసేన నాయకులు హరి పాల్గొన్నారు.

నాయకులతో కలిసి మాట్లాడుతున్న పరమేశ్వరరావు

హక్కులకు భంగం కలిగితే కోర్టుల నుంచి రక్షణ

ఎలమంచిలిలో ర్యాలీ

ఎలమంచిలి, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి వ్యక్తికి మానవ హక్కుల స్వేచ్ఛ ఉందని, దీనికి భంగం కలిగితే కోర్టును ఆశ్రయించవచ్చని అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.రమేష్ అన్నారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో బుధవారం ఆయన ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి సమాజంలో మానవ హక్కులు ఉన్నాయని, ప్రపంచవ్యాప్తంగా మత, లింగ, జాతి బేధాలు లేకుండా అందరికీ వర్తిస్తాయన్నారు. మన రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం కలిగితే స్వతంత్రంగా న్యాయస్థానానికి తెలియపరిస్తే సరైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి ఎల్.వి.రామకృష్ణ, సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఈఈఎంటీ పరీక్షలో తురువోలు విద్యార్థి ప్రతిభ

ప్రసన్నకుమార్‌తో హెచ్ఎం

చీడికాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ఈఈఎంటీ ప్రతిభ పరీక్షలో చీడికాడ మండల తురువోలు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి సుంకర ప్రసన్నకుమార్ రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపాడు. ఈ పరీక్షలో ప్రసన్నకుమార్ మొదటి స్థానంలో నిలిచినట్లు ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణారావు వెల్లడించారు. త్వరలో నిర్వహించనున్న మెయిన్స్‌లో ఎంపికైతే రూ. 40 వేల ఉపకార వేతనం లభిస్తోందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థిని ప్రధానోపాధ్యాయుడితో పాటు ఉపాధ్యాయులు జి.పి.ఎ.నాయుడు పలువురు అభినందించారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక ఋణం ఇప్పించబడును. ✆ 9908545224.

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 9121314141.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ మం. గోవిందపురం రోడ్డు, హైవేకి 1/2km తా.రోడ్డు ఫేసింగ్, 9ఎకరాలు కొబ్బరితోట &13ఎకరాలు 100' రోడ్డు ఉన్న స్థలం సేల్. ✆ 9440255187

PLOT FOR SALE

BHOGAPURAM

సంక్రాంతి ఆఫర్ సేల్స్. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వైజాగ్ పరిధిలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ దగ్గర VMRDA, చెల్లూరు NH-26 దగ్గర్లో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్స్‌లో ప్లాట్లు కంపెనీ ధరలో అమ్మబడును. ఈ అవకాశం సంక్రాంతి వరకు మాత్రమే. Phone No: 9492342274 / 8074112636.

GENERAL

Urgent sale two VUDA Plots for sale near Gollalapalem (V), Sabbavaram (M) total 350+350=700 Sqyds south facing ✆ 9347929479.

JOBS

Wanted Chartered Certified Accountant or Chartered Accountant for BVK With 2Years Experience in Financial Accounting. Apply on or Before 14-12-2025. Mail: bvkvsp@gmail.com. ✆ 90146 46936.

బుద్ధ శివాజీ గారి పెట్రోల్ బంక్
Prop. Buddha Vindhyadevi
Bharat Petroleum
WANTED STAFF
Opening Shortly
TULASAMMA ENTERPRISES
AUTHORISED DEALER FOR BPCL
Ph: 90003 57788
Gavarapalem South-2, NH-16, Near Diet College, Anakapalli.

అర్జెంటుగా కావలెను, కాంట్రాక్ట్/ ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, రికార్డ్ & జూనియర్ అసిస్టెంట్స్ డేటా & కంప్యూటర్ ఆపరేటర్స్, అటెండర్స్ డ్రైవర్స్ Q:10th, ఇంటర్, ITI, ఆల్ బి.టెక్, ఎనీ డిగ్రీ ఎనీ డిప్లొమా M/F జీ: 20 to 45K ✆ 9030022830.

వైజాగ్ నేవల్‌డాక్‌యార్డ్‌లో పని చేయుటకు వర్కర్స్ కావలెను. జీతం: 15,000/- 8 Hrs. Duty. Day Shift. PVC ఉండవలెను. ✆ 9441085598.

గృహిణులకు ఉద్యోగావకాశం. వైజాగ్‌లో నివసిస్తున్న గృహిణులు, స్త్రీలకు ప్రాధాన్యత. సంవత్సరానికి 6-12 లక్షలు సంపాదించుకొనే అవకాశం. అర్హత: ఇంటర్ & ఆపైన. చక్కగా తెలుగు మాట్లాడాలి, ఇంగ్లీషు, హిందీ వస్తే ప్రాధాన్యత. ✆ 9492342274.

ప్రముఖ సంస్థలో పనిచేయుటకు టెలీకాలర్స్ - 5 & 30 సం॥ పైబడిన హౌస్‌వైవ్స్ -5 కావలెను. ఇంటర్వ్యూ: 11, 12, 13 Dec. ✆ 9014737483.

హైదరాబాద్‌లో పనిచేయడానికి M/F కేర్‌టేకర్స్‌కావలెను. జీతం: 20,000+ భోజనము+వసతి. ఈ జీతం నెల 20లోపు జాయిన్ అయిన వారికి మాత్రమే. +91 76809 22316.

వైజాగ్‌లో ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35వ యువతి యువకులు కావలెను. జీతం 10000-13500 ఫుడ్‌రూము 9704637370, 9949904532.

ప్రైవేటు బ్యాంకులలోకి 10th, ఇంటర్, All (డిగ్రీ, B.Tech, Dip. & ITI) కావలెను. Sal:18-25K Age: 35లోపు, స్పాట్ జాయిన్. ✆ 7995439539.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ వైజాగ్ బ్రాంచ్‌లో 40 సం॥లు పైబడి M/F మార్కెటింగ్‌కు, ఏజెంట్లు, AGMsగా వర్క్ చేయడానికి రిటైర్డ్ పర్సన్స్ కావలెను. (MFI+ఇన్సెంటివ్స్ T&C). Contact Ph: 93980 33529.

వెల్ సెటిల్ ఉద్యోగ అవకాశం. * డిప్యూటీ మేనేజర్ : M/F. స్టేట్/ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయీస్, బ్యాంకింగ్, ఎల్ఐసీ, గవర్నమెంట్ టీచర్స్, రైల్వే, ఎనీ బిజినెస్ పర్సన్స్ అర్హులు. జీతం: 55,000/- + 25,000/- ఇన్సెంటివ్ (కంపెనీ నిబంధనల ప్రకారం) వయస్సు: 30+, మినిమం డిగ్రీ. ✆ 7330811149.

FACULTY/ TEACHERS

Wanted Teachers I-V Mat, Eng, Sci, PT/ FT, Sal: 10K- 20K Tutors 5PM-7PM. Sal: 3K- 5K Anubav EM School, Opp: Maddilapalem. Contact Ph: 9848686863.

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డులు కావలెను. గాజువాక, అనకాపల్లి, గోపాలపట్నం ఏరియాల్లో 30 రోజులు పని చేయుటకు రోజుకి రూ॥ 550/-. వయస్సు: 20-50 సం॥ ✆ 9963157250 / 9381533726.

సెక్యూరిటీగార్డులు కావలెను RTC కాంప్లెక్స్, జగదాంబ ఏరియాలో 30రోజులు పనిచేయుటకు. రోజుకి రూ॥ 550/-. వయస్సు: 20-50 సం॥. సంప్ర: 9603216460, 6301352727.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

483 కేజీల రేషన్ బియ్యం పట్టివేత

రోలుగుంట, న్యూస్‌టుడే: మండలంలోని కె.నాయుడిపాలెం సమీపంలో అక్రమంగా తరలిస్తున్న కోటా బియ్యాన్ని బుధవారం రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. గ్రామంలోని వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద సుమారు 10 గోనె సంచుల్లో నింపిన 483 కేజీల బియ్యాన్ని అక్రమంగా తరలించడానికి సిద్ధం చేస్తున్నట్టు సమాచారం అందటంతో తహసీల్దార్ నాగమ్మ, ఆర్.ఐ. రామమూర్తి వీఆర్వో గోవర్ధన్ ఇతర సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని బస్తాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న రత్నంపేటకు చెందిన పెనుగొండ సోమరాజును అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు. అక్కడి నుంచి పౌరసరఫరాల గోదాముకు తరలించారు. నిందితుడు సోమరాజుపై '6ఏ' కేసు నమోదు చేసినట్లు తహసీల్దార్ నాగమ్మ తెలిపారు.

పట్టుకున్న బియ్యంతో తహసీల్దార్ నాగమ్మ, సిబ్బంది

'సెజ్‌కు మరోసారి భూములిచ్చేది లేదు'

అనితకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: సెజ్ కోసం మరోసారి భూములు ఇచ్చేదిలేదని మత్స్యకారులు తేల్చి చెప్పారు. సెజ్ పరిశ్రమల కోసం భూములు ఇవ్వాలని కోరుతూ ఏపీఐఐసీ ఎస్‌డీసీ అనిత బుధవారం అచ్యుతాపురంలో రైతులతో సమావేశమయ్యారు. ఇప్పటికే సెజ్ కారణంగా సర్వం కోల్పోయామని, ఇప్పుడు మరోసారి భూములివ్వలేమని రైతులు, మత్స్యకార నాయకులు తేల్చిచెప్పారు. సెజ్ రెండు దశల్లో భూములు ఇచ్చినా పూడిమడక పేరు చెబితే ఉపాధి లభించలేదన్నారు. నాయకులు మేరుగు రాజుబాబు, వాసుపల్లి శ్రీను, ఉమ్మిడి అప్పారావు, జగన్, చేపల తాతయ్య పాల్గొన్నారు.

16న సీఎంతో మత్స్యకారుల సమావేశం

నక్కపల్లి, న్యూస్‌టుడే: బల్క్‌డ్రగ్ పార్కు సమస్యపై ఈ నెల 16న సీఎం చంద్రబాబుతో మత్స్యకారులు సమావేశం కానున్నట్లు తెలియవచ్చింది. మంత్రి అనిత వీరిని సీఎం వద్దకు తీసుకువెళ్తానని హామీ ఇవ్వడంతో, వీరంతా తాత్కాలికంగా ఆందోళన విరమించిన విషయం తెలిసిందే. సీఎం అవకాశం ఇవ్వడంతో మత్స్యకారుల బృందాన్ని మంత్రి తీసుకెళ్లనున్నారు. ఇదే విషయాన్ని స్థానిక మత్స్యకార నాయకులు తమ వారికి తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

దిలీప్‌కుమార్ (పాతచిత్రం)

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై పెనుగొల్లు వద్ద ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతిచెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఏఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం... లింగరాజుపాలెంకు చెందిన ఏడిద దిలీప్ కుమార్ (20), నలమాటి జగన్, ఎస్.రాయవరానికి చెందిన జితేంద్ర స్నేహితులు. వీరు ముగ్గురూ బుధవారం తెల్లవారుజామున ద్విచక్ర వాహనంపై పెనుగొల్లులో ఉన్న మరో స్నేహితుడి టీ దుకాణానికి వెళ్లారు. అక్కడ టీ తాగి ద్విచక్ర వాహనంపై రోడ్డు దాటుతుండగా, ఎలమంచిలి నుంచి తుని వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం వీరి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గురిని స్థానికులు అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ దిలీప్‌కుమార్ మృతిచెందాడు. జగన్, జితేంద్రలను మెరుగైన చికిత్స కోసం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

కూలీ అనుమానాస్పద మృతి

కశింకోట, న్యూస్‌టుడే: కశింకోట మండలం కొత్తపల్లికి చెందిన కుర్రు నారాయణరావు (54) అనుమానాస్పదంగా మృతి చెందారు. సీఐ అల్లు స్వామినాయుడు అందించిన సమాచారం మేరకు.. ఈ గ్రామానికి చెందిన నారాయణరావు సిమెంట్ కర్మాగారంలో కూలీగా పనిచేస్తున్నాడు. ఈనెల 8న రాత్రి విధులు ముగించుకొని బైక్‌పై ఇంటికి వస్తుండగా గ్రామ శివారులో గుర్తుతెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. అతనిని అనకాపల్లి ప్రాంతీయాసుపత్రికి తరలించి అక్కడ ప్రథమ చికిత్స అనంతరం విశాఖ కేజీహెచ్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. భార్య సూర్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబసభ్యులకు అందజేశారు. పోస్టుమార్టం సమయంలో శరీరంపై గాయాల స్వభావాన్ని పరిశీలించి అనుమానాస్పద కేసుగా భావిస్తున్నారు.. పోలీసులు సాంకేతిక విశ్లేషణ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

స్కేటింగ్ పోటీల్లో విద్యార్థికి కాంస్యం

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీల్లో అనకాపల్లికి చెందిన విద్యార్థి **వీరమాచనేని శ్రీసూర్య లాస్యంత్** కాంస్య పతకం సాధించాడు. ఈనెల 5 నుంచి విశాఖలో జరుగుతున్న పోటీల్లో ప్రతిభ కనబరిచాడు. తల్లిదండ్రులు రామకృష్ణ, పుష్ప, శిక్షకులు పవన్‌కుమార్ ఆనందం వ్యక్తం చేశారు.

టిడ్కో కాలనీలో యువకుడి వీరంగం
11 బైకులు ధ్వంసం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా ఎలమంచిలి టిడ్కో కాలనీలో ప్రియురాలి కోసం వచ్చిన ఒక యువకుడు మంగళవారం అర్ధరాత్రి వీరంగం సృష్టించాడు. హైదరాబాద్‌కు చెందిన తొర్రి కార్తిక్‌కు ఎలమంచిలి టిడ్కో కాలనీలో నివాసం ఉంటున్న యువతితో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైంది. మూడేళ్లగా వీరు ప్రేమించుకుంటున్నారు. ఆ తరవాత వీరి మధ్య ఏర్పడిన వివాదం కారణంగా ఆమె వివాహం చేసుకోనని చెప్పడంతో హైదరాబాద్ నుంచి ఆయన ఇక్కడికి వచ్చాడు. ఆమె నివాసం ఉంటున్న కాలనీ బ్లాక్ వద్ద నిలిపి ఉంచిన 11 బైక్‌లను ధ్వంసం చేసి ఇక్కడే ఉన్న ఒక కారు, ఆటో అద్దాలు పగలగొట్టాడు. కాలనీ యువకులు ఇతనిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్సై సావిత్రి మంగళవారం రాత్రి కేసు నమోదు చేశారు. తమ వాహనాలు ధ్వంసం చేశాడని వాహనదారులు కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కంకర తరలిస్తున్న ట్రాక్టర్ స్వాధీనం

రాంబిల్లి, న్యూస్‌టుడే: జెడ్.చింతువ రెవెన్యూలో సర్వే నం. 115లో ఉన్న కొండ ప్రాంతంలో కంకరను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు సీజ్ చేశారు. కంకర తరలింపులపై ఈ నెల 9న 'కొండలను తొలిచేస్తున్నా... కదలరు' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంపై సీఐ సీహెచ్.నరసింగరావు స్పందించారు. కంకరతో వెళ్తున్న ట్రాక్టర్‌ను బుధవారం పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదుచేసి తహసీల్దారుకు నివేదించామని సీఐ చెప్పారు. కంకర తవ్వకాలు ఎక్కడ చేపట్టినా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

చికెన్ ధరలు
(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	121	120
లైవ్	148	140
డ్రెస్డ్	215	250
స్కిన్‌లెస్	244	260

(c) eenadu

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: రాజా వెడ్స్ రాంబాయి, సత్యనారాయణ స్క్రీన్-2: స్కూల్ లైఫ్, పద్మినియా: ప్రేమంటే, శిల్పినియా: అమరకావ్యం, రామచంద్ర: జనతాబార్, సత్యనారాయణ స్క్రీన్-1: ఆంధ్ర కింగ్ తాలూకా, వెంకటేశ్వర: బిజినెస్ మేన్, అచ్యుతాపురం: ఎస్‌టీబీఎల్ స్క్రీన్-1 ఆంధ్ర కింగ్ తాలూకా, స్క్రీన్-2: రివాల్వర్ రీటా

నేడు ఎలమంచిలి ఎంపీపీ ఎన్నిక

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ ఎన్నిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కొండలరావు తెలిపారు. మండలంలో ఏడు ఎంపీటీసీ స్థానాలకు వైకాపాకు-4 సభ్యులు మృతిచెందారు. మిగిలిన ఆరుగురికి ఎన్నిక సమాచారం అందించారు. జేసీ జాహ్నవి, ప్రిసైడింగ్ అధికారి పి.కె.వి.ప్రసాద్ పర్యవేక్షణలో ఎన్నిక నిర్వహిస్తామని తెలిపారు.

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

నక్కపల్లి, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం సందడిగా సాగాయి. విద్యార్థులు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శివయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించే దిశగా శ్రమించాలని సూచించారు. పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థుల నృత్యాలు

అటకెక్కిన కిట్లు.. కొండెక్కిన నీటి పరీక్షలు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే

కలుషిత తాగునీటి ద్వారా 99 శాతం వ్యాధులు సంక్రమిస్తాయని వైద్యులు చెబుతున్నా.. స్వచ్ఛమైన నీటిని అందించడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. మున్సిపాలిటీ నుంచి పంచాయతీ వరకు తాగునీటి శుద్ధతపై దృష్టి పెట్టడంలేదు.

ప్రభుత్వం నీటి నాణ్యత పరీక్ష కిట్లు పంచాయతీలకు సరఫరా చేసింది. అత్యధిక పంచాయతీల్లో అవి నిరుపయోగంగా మారాయి. ఈ కిట్లు ద్వారా ట్యాంకులు, బోర్లలో నీటిని పరీక్షించాలి. వీటిని ఉపయోగించకపోవడంతో అటకెక్కాయి. ఈ కిట్లను కేంద్రం పంపిణీ చేసింది. ఎలమంచిలి నియోజకవర్గంలో 92 పంచాయతీలకు వీటిని అందించి శిక్షణ ఇచ్చినా ప్రయోజనం మాత్రం కనిపించడంలేదు.

నీటి నాణ్యతను కొలిచే రసాయనాలు

సచివాలయంలో ఇంజినీరింగ్ సహాయకులకు ఈ బాధ్యత అప్పగించారు. ఆరు నెలలకు ఒకసారి అయినా వీటితో పరీక్షలు నిర్వహించడంలేదు. కనీసం వీటిని ఎలా వినియోగించాలో కొందరిలో అవగాహన లోపిస్తోంది. చాలా పంచాయతీల్లో కిట్లు కాలం చెల్లాయి. ప్రజలు కలుషిత నీరే దిక్కవుతోంది. కొన్ని పంచాయతీల్లో ట్యాంకులు మరమ్మతులకు గురయ్యాయి. మరికొన్ని మెట్లు కూలిపోవడంతో వీటి శుభ్రత ప్రశ్నార్థకమవుతోంది.

రక్షిత నీటిని అందించాలి: ప్రతి పంచాయతీకి నీటి పరీక్ష కిట్లను సరఫరా చేశాం. పంచాయతీల పరిధిలో ఇంజినీరింగ్ సహాయకులు క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించి ప్రజలకు రక్షిత మంచి నీటిని అందించే బాధ్యత తీసుకోవాలి. త్వరలో కొత్తకిట్లు పంపిణీ చేయడంతో పాటు ఉన్న వాటితో క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తాం. **– చిరంజీవి, ఏఈ**

శ్రితజన పోషక గోవిందా!

ఉపమాకలో త్వరలో నిత్యాన్నదానం

నక్కపల్లి, న్యూస్‌టుడే

ఉపమాక శ్రీవారి భక్తులకు నిత్యాన్నదాన వితరణ కల త్వరలోనే నెరవేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. తిరుమలలో ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ జరిపిన సమీక్షలో అన్నదాన అంశం ప్రస్తావనకు వచ్చింది. ఉపమాకలోనూ ప్రసాద వితరణకు తొందరలోనే ముహూర్తం కుదరనుంది. 1600 ఏళ్ల చరిత్ర కలిగిన ఉపమాక కలియుగ వైకుంఠంగా.. ఉత్తరాంధ్ర భక్తుల కొంగుబంగారంగా బాసిల్లుతోంది. తెదేపా హయాంలో ఎమ్మెల్యేగా వంగలపూడి అనిత కృషితో సీఎం చంద్రబాబునాయుడు 2016లో టీటీడీలో విలీనం చేశారు. అప్పటినుంచి ఈ గుడికి మరింత ప్రాచుర్యం లభించింది. ఏటా వార్షిక కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించడంతోపాటు, వార్షిక బ్రహ్మోత్సవాలు, ధనుర్మాస వేడుకలు ఇతర కార్యక్రమాలను తగు రీతిలో చేస్తున్నారు. ప్రస్తుతం ఆలయానికి భక్తుల రద్దీ

గరుడాద్రి సహిత ఉపమాక వెంకన్న ఆలయం

పెరుగుతున్నా, మరింత అభివృద్ధి చెందాలంటే మరిన్ని సదుపాయాలు కల్పించాలి. ఇందుకు నిత్యాన్నదానం ఎంతో ఉపకరిస్తుంది.

■ విలీన ఆలయాల్లో అన్నప్రసాదాలు తయారు చేసే పోటు సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్ణయించారు. ■ ఉపమాక ఆలయంలో గతంలో దాతల సాయంతో వారానికోసారి అన్నదానం నిర్వహించినా.. తర్వాత ఆగిపోయింది. ప్రధానంగా ఇక్కడ అర్చకులతోపాటు, పోటు సిబ్బంది కొరతా ఉంది. తాజా ప్రతిపాదనతో ఈ సమస్యలూ తీరతాయని ఆలయ వర్గాలు భావిస్తున్నాయి.

■ వెంకన్న ఆలయానికి ఎక్కువగా ఉత్తరాంధ్రతో పాటు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలనుంచి భక్తులు వస్తుంటారు. పురాతన ఆలయం, గరుడాద్రి పర్వతంపై మూలవిరాట్, చుట్టూ పచ్చదనంతో కూడిన తటాకాలు భక్తులను ఎంతగానో ఆకర్షిస్తుంటాయి.

■ నిత్యాన్నదానంతోపాటు భక్తులకు వసతి సదుపాయాన్ని కల్పించగలిగితే ఈ ఆలయం రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల సరసన చేరుతుందనడంలో సందేహంలేదు.

■ ఆలయాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయాలంటూ హోంమంత్రి వంగలపూడి అనిత కొద్దిరోజుల కిందట తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడిని కలిసి మాట్లాడగా సానుకూలంగా స్పందించారు. తితిదే ఇంజినీరింగ్ అధికారులు ఉపమాక వచ్చి పరిశీలించి వెళ్లారు. అభివృద్ధి పనులు త్వరగా మొదలయ్యేలా మంత్రి అనిత ప్రత్యేక చొరవ చూపితే పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న నక్కపల్లికి ఉపమాక వెంకన్నకు ఆలయం తలమానికం కానుంది.

■ ప్రశాంతంగా ఉత్సవాన్ని నిర్వహించాలి

మునగపాక, న్యూస్‌టుడే: గణపర్తిలో గౌరీ పరమేశ్వరుల ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ ధనుంజయరెడ్డి సూచించారు. బుధవారం ఎస్సై ప్రసాదరావుతో కలిసి ఆయన గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈనెల 13న ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. సర్పంచి చదరం గణేష్‌నాయుడు, రామానాగేశ్వరరావు, అప్పలనాయుడు, చంద్రమోహన్, కొండలరావు పాల్గొన్నారు.

■ బాలుడి అదృశ్యం

నక్కపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని మసలా లవానిపాలేనికి చెందిన బాలుడు అదృశ్యమైనట్లు సీఐ జె.మురళి బుధవారం తెలిపారు. గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలుడు ఇంటి నుంచి మంగళవారం అలిగి వెళ్లి పోయాడు. గాలించిన కుటుంబ సభ్యులు ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

■ ప్రణాళిక అమలు తప్పనిసరి

ఎస్.రాయవరం: ఒకటి నుంచి అయిదో తరగతి విద్యార్థులంతా చదవడం, రాయడం తప్పనిసరిగా నేర్చుకునేలా తయారు చేసిన గ్యారంటీ ఫౌండేషనల్ లిటరసీ ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని ఎంఈఓ-2 శ్రీరామ్మూర్తి సూచించారు. ధర్మవరం - అగ్రహారం జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.

■ విద్యార్థులకు సామాజిక బాధ్యత అవసరం

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు సామాజిక సేవా భావంతో మెలగాలని తహసీల్దార్ మహేశ్వరరావు పేర్కొన్నారు. అరట్లకోటలో శ్రీప్రకాష్ విద్యాసంస్థలు ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ శిబిరం ముగింపు వేడుకల్లో తహసీల్దార్ పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల వల్ల గ్రామాల్లో అక్షరాస్యత, వ్యాధులపై అవగాహన వంటి విషయాలు తెలుస్తాయన్నారు. ఇలాంటి శిబిరాలు అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసేలా పాఠశాల యాజమాన్యం చొరవ తీసుకోవాలన్నారు. సర్పంచి అప్పలనర్స, ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, భానుమూర్తి పాల్గొన్నారు.

అ వీ ఇ వీ

● పంటకోత ప్రయోగాలపై శిక్షణ

నక్కపల్లి, న్యూస్‌టుడే: పంటకోతల ప్రయోగాలపై రైతు సేవా కేంద్రాల సిబ్బందికి వ్యవసాయాధికారి ఉమాప్రసాద్ బుధవారం శిక్షణ ఇచ్చారు. వేంపాడు, రేబాక, దోసలపాడు, కాగిత గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చేపట్టారు. పంటకోత ప్రయోగాలు చేయించారు. రేబాకలో రైతులకు భూసార పరీక్ష కార్డులు పంపిణీ చేశారు.

● విద్యార్థుల స్థాయిని గుర్తించండి

కోటవురట్ల, న్యూస్‌టుడే: విద్యార్థి స్థాయిని గుర్తించడానికి పరీక్షలు నిర్వహించాలని ఎంఈఓ రామారావు ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులతో ఎమ్మార్సీ భవనంలో బుధవారం సమావేశమయ్యారు. సీఆర్పీలు, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

మునగపాక: ప్రతి విద్యార్థి మూడో తరగతి పూర్తయ్యేసరికి చదవడం, రాయడం పూర్తిస్థాయిలో నేర్పించాలని ఎంఈఓ వేణుగోపాలరావు సూచించారు. మునగపాకలో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఎంఈఓ -2 బుద్ధ శివనాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● జీవ ఎరువులతో చీడపీడలకు విముక్తి

కశింకోట, న్యూస్‌టుడే: రైతులంతా జీవ ఎరువులను వినియోగించి పంటలకు చీడపీడల నుంచి విముక్తి కల్పించాలని ఏఓ ఎం.స్వప్న రైతులకు సూచించారు. జి.భీమవరంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు.

● రహదారి పనులు ప్రారంభం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: దిబ్బపాలెం నుంచి చోడవరం మండల ముద్దుర్తి రహదారి పనులను సర్పంచి పీలా ఉష, అప్పారావు దంపతులు బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ రూ.45 లక్షల నిధులు మంజూరు చేయించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు. తెదేపా మండల శాఖ అధ్యక్షుడు కర్రి సన్యాసినాయుడు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కశింకోట, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల రహదారులకు రూ. 16 కోట్లు మంజూరైనట్లు మండల తెదేపా అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు తెలిపారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద ఈ నిధుల మంజూరుకు కృషి చేశారన్నారు.

● నైపుణ్యాలు పెంచుకోండి

అనకాపల్లి పట్టణం: అధ్యాపకులు సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆంధ్రా విశ్వవిద్యాలయ ఆచార్యులు ఎం.శశి సూచించారు. పట్టణంలోని దాడి వీరునాయుడు డిగ్రీ కళాశాలలో ఏయూ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా మూడురోజుల పాటు నిర్వహించిన శిక్షణ బుధవారంతో ముగిసింది. కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ అధ్యాపకులంతా అన్ని రకాల కోర్సులపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేష్, వైస్ ప్రిన్సిపల్ దయామాధురి పాల్గొన్నారు. శిక్షణ పొందిన అధ్యాపకులకు ధ్రువపత్రాలు అందజేశారు.

కాలువలో తాగునీటి పైపులు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో కాలువల్లో తాగునీటి పైపులతో జలాలు కలుషితం అవుతున్నాయి. కుళాయిల ద్వారా సరఫరా అవుతున్న నీళ్లన్నీ వాసన వస్తున్నాయి. వీరంతా కుళాయిల మీదే ఆధారపడ్డారు. కాలువల్లో ఉన్న పైపులకు రంధ్రాల పడి మురుగు తాగునీటితో కలిసి సరఫరా అవుతోంది. ఈ నీటిని తాగలేకపోతున్నామని కాలనీ వాసులు ఎన్నిసార్లు చెబుతున్నా అధికారులు స్పందించలేదు.

ఎన్టీఆర్ కాలనీలో కాలువలో నుంచి వేసిన పైపులైన్

అసంపూర్తిగా పరిశోధన భవనం

అనకాపల్లి, న్యూస్‌టుడే : వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలోని ప్రయోగశాలల భవనం అసంపూర్తిగా నిలిచిపోయింది. ఇక్కడ పరిశోధనలు శిథిల భవనాలు, ఇరుకు గదుల్లో నిర్వహిస్తున్నారు. అందుకే రూ. 3.47 కోట్లతో అన్ని పరిశోధనలు ఒకేచోట నిర్వహించే విధంగా సముదాయం నిర్మించాలని నిర్ణయించారు. ఈమేరకు భవన నిర్మాణ పనులు చేపట్టారు. స్లాబ్, గోడల నిర్మాణం పూర్తి చేసి సగంలోనే నిలిపివేశారు. ఇక్కడ చెరకు పంటపై రాష్ట్ర స్థాయిలో పరిశోధనలు నిర్వహిస్తారు. భూసార పరీక్ష కేంద్రం కూడా ఉంది. ద్రవ, పొడి రూపంలో జీవన ఎరువులు ఉత్పత్తి చేస్తారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు అనువైన వరి, మినుము, పెసర, కంది, మొక్కజొన్న వంటి పలు పంటలపైన పరిశోధనలు నిర్వహిస్తారు. ఆధునిక సాగు పద్ధతులపై తరచూ రైతులకు, వ్యవసాయాధికారులకు శిక్షణ ఇస్తుంటారు. బెల్లంపై జాతీయ స్థాయిలో పరిశోధనలు నిర్వహిస్తుంటారు. బెల్లం తయారీతో పాటు విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపైనా పరిశోధనలు చేస్తుంటారు. బెల్లం పొడి, పాకం, కేకులు, కుకీస్, గవ్వలు, చాక్లెట్లు వంటివి ఇక్కడ తయారీ చేస్తుంటారు. వీటన్నింటికి ఉపయోగపడేవిధంగా పరిశోధన కాంప్లెక్స్ నిర్మించాలని భావించారు. దీనిపై ఏడీఆర్ ముకుందరావును వివరణ కోరగా నిధులు మంజూరు చేయాలని ఉన్నతాధికారులను కోరినట్లు చెప్పారు.

పూర్తికాని పరిశోధన కాంప్లెక్స్

పచ్చిక బయలు కాదిది..

పాయకరావుపేట, న్యూస్‌టుడే: మాసాహెబ్ పేటలోని చెరువు పచ్చిక బయలుగా మారింది. గ్రామానికి చెందిన పంట భూములకు ఈ నీరు ఆధారం. కొంతకాలంగా దీని అభివృద్ధికి దృష్టి సారించకపోవడంతో పచ్చని గడ్డి పెరిగిపోయింది. నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయింది. దీంతో నీటి ప్రవాహానికి ఆటంకాలు వస్తున్నాయి. అధికారులు స్పందించి చెరువుకు కొత్త రూపు తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.

మాసాహెబ్‌పేటలో చెరువు

మానవ హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. నెహ్రూచౌక్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో సర్వేజన ఐక్యవేదిక సంస్థ అధ్యక్షులు కోరిబిల్లి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. డీవీఎంసీ సభ్యులు రేబాక మధు తదితరులు పాల్గొన్నారు. డైట్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వైకుంఠరావు మానవహక్కుల ప్రాధాన్యాన్ని వివరించారు. సమసమాజస్థాపనకు కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

కశింకోట: కశింకోట జడ్పీ బాలికోన్నత పాఠశాలలో మానవ హక్కుల ప్రాధాన్యం, పరిరక్షణపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. విజేతలకు మానవహక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర డైరెక్టర్ సన్నీ జేమ్స్, సర్పంచి మంత్రి జయరజని, హెచ్ఎం ఎం.ఎస్.స్వర్ణకుమారి బహుమతులు అందజేశారు.

కశింకోటలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జేమ్స్ తదితరులు

వినతులన్నీ పరిష్కరిస్తాం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలిలో కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని రెవెన్యూ డివిజన్ సాధన సమితి ప్రతినిధులు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్‌ను కోరారు. ఎలమంచిలిలో బుధవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి భారీగా వినతులు వచ్చాయి. రెవెన్యూ డివిజన్‌పై వచ్చిన వినతులపై ఆయన స్పందిస్తూ డివిజన్ ఏర్పాటుపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. రెవెన్యూ పరమైన సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని వీటిని సత్వరం పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. నాయకులు రమేష్ నాయుడు, కొఠారు శ్రీనివాసరావు, కరణం రవికుమార్, పిట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న ప్రతినిధులు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో అర్హులందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి అవసరమైన ప్రభుత్వ స్థలాలు గుర్తించాలని ఎమ్మెల్యే విజయకుమార్ ఆదేశించారు. అచ్యుతాపురం వన్‌స్టాప్ కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి మండలంలో ఇళ్ల స్థలాల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయన్నది గుర్తించాలన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

తాగునీటి సమస్యలు పరిష్కరించకుంటే ఎలా...?

అనధికార వసూలుపై తహసీల్దార్‌కు చెబుతున్న జడ్పీటీసీ సభ్యురాలు ఉమాదేవి

కోటవురట్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో సమస్యలు పరిష్కరించకపోతే రానున్న వేసవిలో తాగునీరు ఎలా అందిస్తారని పలువురు ప్రజాప్రతినిధులు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావును నిలదీశారు. కోటవురట్ల మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఎంపీపీ అప్పలనాయుడు అధ్యక్షతన ఉప ఎంపీడీఓ కూర్మారావు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇంటింటి కుళాయిల పనులు అసంపూర్తిగానే వదిలేయడమే కాకుండా, తాగునీటి సమస్య ఉన్న గ్రామాల్లో కనీసం ట్యాంకులైనా నిర్మించకపోతే, ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడరా అని సర్పంచి లింగన్ననాయుడు, ఎంపీటీసీ సభ్యులు సూర్యారావు ఏఈ శ్రీనివాసరావును ప్రశ్నించారు. క్వారీల దగ్గర స్టాల్‌ను ఏర్పాటు చేసి, అనధికారికంగా వినియోగదారుల నుంచి నగదు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని తహసీల్దార్ తిరుమలబాబును జడ్పీటీసీ సభ్యురాలు సిద్దాబత్తుల ఉమాదేవి అడిగారు. విచారణ చేయిస్తానని ఆయన చెప్పారు. కోటవురట్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో గైనిక్ వైద్యాధికారులు అందుబాటులో ఉండేలా చూడాలని పందూరు సర్పంచి జగదీష్ కోరారు. రాయితీపై అందించే సోలార్ పరికరాలు ఇళ్లపై ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు చెప్పాలని విద్యుత్తు సంస్థ ఏఈ పరమేశ్వరరావు కోరారు.

● పేటలో ఆక్రమణల తొలగింపు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పేటలో ఆక్రమణల తొలగింపు మొదలైంది. ఇటీవల రెండు దఫాలుగా పేట పర్యటనకు వచ్చిన హోంమంత్రి వంగలపూడి అనిత ఆక్రమణల తొలగింపునకు ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న దుకాణాలు తక్షణమే తీయించాలని ఆదేశించారు. దీనిపై స్పందించిన అధికార యంత్రాంగం విద్యుత్తు కనెక్షన్లు తొలగించారు. ప్రస్తుతం పీహెచ్‌సీ వద్ద ఉన్న దుకాణాలు తీయిస్తున్నారు.

● కార్మిక సమస్యలపై పోరాడతాం

అచ్యుతాపురం, కొత్తూరు (అనకాపల్లి): కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేస్తున్నామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, కార్యదర్శి రొంగలి రాము తెలిపారు. జనవరి 4న విశాఖలో అఖిల భారత సీఐటీయూ మహాసభ నిర్వహణకు బుధవారం అచ్యుతాపురంలో విరాళాలు సేకరించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు వీవీ శ్రీనివాసరావు, గంటా శ్రీరామ్ అనకాపల్లిలో విరాళాలు సేకరించారు.

● ప్రమాదకర కొమ్మల తొలగింపు

అనకాపల్లి పట్టణం: రింగురోడ్డులోని డివైడర్‌పై కొనో కార్పస్ మొక్కలు భారీగా పెరిగాయి. చలికాలంలో వీటి నుంచి వచ్చే గాలి పీలిస్తే ప్రజలు అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందని గుర్తించి వీటి కొమ్మలు తొలగిస్తున్నట్లు జోనల్ కమిషనర్ చక్రవర్తి తెలిపారు.

మా భూములు తీసుకోవద్దు

నక్కపల్లి, న్యూస్‌టుడే: మండలంలో ఏర్పాటు చేస్తున్న స్టీల్‌ప్లాంటు నిమిత్తం అదనపు సేకరణకు తమ భూములు తీసుకోవద్దంటూ నెల్లిపూడికి చెందిన పలువురు రైతులు కోరారు. వీరంతా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు ఆధ్వర్యంలో తహసీల్దారు ఆర్.నరసింహమూర్తిని నక్కపల్లిలో బుధవారం కలిసి వినతి పత్రం అందించారు. ఇప్పటికే ప్లాంట్ నిమిత్తం 2020 ఎకరాలు ఇచ్చారని, టౌన్‌షిప్ పేరుతో నెల్లిపూడి పరిధిలో మరో 440 ఎకరాలు తీసుకోవడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఎం.రాజేశ్, టి.పేర్రాజు, టి.అప్పలరాజు, ఎం.రమేశ్‌రాజు, కె.నానాజీ, జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

కొత్తూరు (అనకాపల్లి): దిబ్బపాలెంలో బుధవారం ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు విల్లూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ వైద్యులు సుమారు 150 మందికి శిబిరంలో పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. సుమారు 20 మందిని కంటి చికిత్సల కోసం ఎంపిక చేశారు. శిబిరాన్ని అనకాపల్లి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణ సందర్శించి నిర్వాహకులను అభినందించారు. సర్పంచి పీలా ఉష, విల్లూరి హరికృష్ణ, చదరం నాగేశ్వరరావు, పీలా అప్పారావు పాల్గొన్నారు.

వ్యసనాలతో జీవితం నాశనం

పాయకరావుపేట: విద్యార్థులు చెడు నడతకు దూరంగా ఉండాలని ఎస్సై పురుషోత్తం తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. యువత వ్యసనాలకు బానిసలు కాకూడదన్నారు. గంజాయి రవాణాలోనూ భాగస్వాములైతే భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలకంగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ అయిన శ్రీ శిలపరశెట్టి వెంకటపరమేశ్వరరావు, S/o Late S. A. నాయుడు, R/o తిమ్మరాజుపేట గ్రామం & పోస్టు, అచ్యుతాపురం మండలం, అనకాపల్లి జిల్లా, వారు పొందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం జారీ చేయుచున్న బహిరంగ ప్రకటన.

విశాఖపట్నం జిల్లా, పెదగంట్యాడ మండలం, పెదగంట్యాడ పంచాయతీ, అయ్యన్నపాలెం కాపురస్థులైన 1) మొల్లి గురుమూర్తి (S/o Late పెద అప్పన్న), 2) మొల్లి అప్పన్న (S/o Late గురన్న), 3) మొల్లి శ్రీనివాసయాదవ్ (S/o late అప్పలస్వామి), 4) శ్రీమతి కోన విమల (D/o Late మొల్లి అప్పలస్వామి) ఈ క్రింది షెడ్యూల్ ఆస్తిని మా క్లయింటుకు విక్రయిస్తామని నమ్మబలికి, మా క్లయింట్ నుండి సెంటు 1కి రూ.92,000/- ధర నిర్ణయించుకొని మా క్లయింటుకు విక్రయిస్తామని నమ్మబలికి మా క్లయింట్ వద్ద నుండి పురోణి అడ్వాన్స్ తీసుకొనియున్నారు. మరలా బ్యాలన్స్ నగదులో కొంత నగదు చెల్లించియున్నారు. తదుపరి పైన తెలిపినవారు మా క్లయింట్ పేరున వ్రాసి ఇచ్చిన పురోణి షరతులు ప్రకారం ఈ క్రింది తెలిపిన ఆస్తిని కొలతలు కొలిపించుకుని, ఆ కొలతల ప్రకారం మిగిలిన పురోణి బ్యాలన్స్ నగదును తీసుకుని మా క్లయింట్ పేరున రిజిస్ట్రేషన్ చేస్తామని ఒప్పుకున్నప్పటికీన్నీ, పైన తెలిపిన వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేయకుండా కావాలని కాలయాపన చేస్తున్నారు.

ఈ విషయం మీద మా క్లయింట్ సంబంధిత వ్యక్తులకు లీగల్ నోటీస్ జారీ చేసినప్పటికీ వారు అసత్య ఆరోపణలతో రిప్లై ఇవ్వడం తప్ప ఒప్పుకున్న పురోణి షరతులకు అనుగుణంగా వ్యవహరించలేదు. అలాగే మా క్లయింట్ పేరున వ్రాసి ఇచ్చిన పురోణి ఇంకా పెండింగ్‌లో ఉన్నప్పటికీ, పైన తెలిపిన నలుగురు వ్యక్తులు ఈ క్రింది తెలిపిన షెడ్యూలు ఆస్తిని ఇతర వ్యక్తులకు అధిక ధరకు అమ్ముజూపుటకు ప్రయత్నాలు చేస్తున్నట్లు మా క్లయింట్ దృష్టికి వచ్చినది.

అందువలన ప్రజలకు ప్రజలు యావన్మందికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ మరియు పై పేర్కొన్న విక్రేతల మధ్య ఒప్పందం అమల్లోనే కొనసాగుచున్నది. పై షెడ్యూల్ ఆస్తిపై మా క్లయింటుకు చట్టపరమైన కొనుగోలు హక్కులు నెలకొన్నవి. కావున ఈ క్రింది షెడ్యూల్ ఆస్తిని ఇతరులు ఎవరు కొనుగోలు చేసినను, కొనుగోలు చేయడం, టోకెన్ అడ్వాన్సులు ఇచ్చి ఏవిధమైన ఒప్పందములు కుదుర్చుకొనిను అవి చట్ట ప్రకారం చెల్లుబాటు కావని తెలియజేయుచున్నాము. ఇతరులెవరైనా ఈ క్రింది షెడ్యూల్ ఆస్తిని కొనుగోలు చేసినన్నూ, లేదా లావాదేవీలు చేసినన్నూ తమ స్వంత బాధ్యతపై చేసుకున్నట్లే భావించబడును మరియు సదరు లావాదేవీలు మా క్లయింట్‌పై ఎట్టి పరిస్థితుల్లోనూ బంధింపజాలవు. మరియు వారిపై చట్టపరమైన అనగా సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకోబడుననీ ఈ ప్రకటన ద్వారా ముందస్తుగా తెలియజేయుచున్నాము.

షెడ్యూల్ ఆస్తి: అనకాపల్లి జిల్లా, నక్కపల్లి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధి మరియు మండలం, పెద్ద దొడ్డిగల్లు పంచాయతీ మరియు గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 120/3ఎ, 120/3బి, 130/1, 130/2, 130/4, 130/4బి, 119/3ఎ, 119/3బి లలో కలిపి మొత్తం పొలం విస్తీర్ణం ఎకరాలు 05-24 1/2 సెంట్లు, సర్వే నంబర్ 120/4ఎ లో ఎకరాలు 02-00 విస్తీర్ణం గల భూమి. సర్వే నంబర్ 119/2ఎ లో ఎకరాలు 0-70 సెంట్లు విస్తీర్ణం గల భూమి. సర్వే నంబర్ 130/4ఎ లో ఎకరాలు 0-37 సెంట్లు, మరియు సర్వే నంబర్ 130/5లో ఎకరాలు 0-37 సెంట్లు మొత్తం వెరసి య. 08.68 1/2 సెంట్లు విస్తీర్ణం గల భూమి.

ఇట్లు: శరగడం అప్పలనాయుడు (అడ్వకేట్)
హరిపాలెం గ్రామం,
అచ్యుతాపురం మండలం, అనకాపల్లి జిల్లా. సెల్ : 9966660694

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పాయకరావుపేటలోని భూమి కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు వేస్తున్నారు. సాగునీటి ప్రవాహానికి ఆటంకాలు వస్తున్నాయి. – సూర్యనారాయణ, పాయకరావుపేట, ✓: కాలువలో చెత్త వేయకుండా చర్యలు చేపడతాం. – కె.డేవిడ్, ఈవో

ఎలమంచిలి: రేగుపాలెంలో కాలువలు లేక ఇబ్బంది పడుతున్నాం. రోడ్డుకు రెండు వైపులా కాలువలు నిర్మించాలి.– వి.కుమార్, రేగుపాలెం ✓: కాలువల నిర్మాణాన్ని నిధులు రాగానే ప్రారంభిస్తాం. – రాజాన మహాలక్ష్మి, సర్పంచి

అనకాపల్లి,: గవరపాలెం వేగివారివీధిలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. – వేగి రాము, అనకాపల్లి ✓: కుక్కలను పట్టుకొని కు.ని. శస్త్రచికిత్సలు చేయిస్తాం. – కె.చక్రవర్తి, జోనల్ కమిషనర్

చిన్నారులకు సకాలంలో టీకాలు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: చిన్నారులకు టీకాలు సకాలంలో వేయడంతోపాటు వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయాలని జిల్లా అధికారి చంద్రశేఖర్ దేవ్ తెలిపారు. అచ్యుతాపురం పీహెచ్‌సీని బుధవారం ఆయన తనిఖీ చేశారు. వెదురువాడ ఆర్అండ్ఆర్ కాలనీలో టీకాల వేస్తున్న విధానాన్ని తనిఖీ చేశారు. ఈనెల 21న జరిగే పల్స్‌పోలియో కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. వైద్యాధికారిణులు శ్రావ్య, లిఖిత, సీహెచ్ఓ కృపాచార్యులు పాల్గొన్నారు.

టీకాల నిల్వలను పరిశీలిస్తున్న జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి

సమస్యలపై అధికారుల నిలదీత

పాయకరావుపేట, న్యూస్‌టుడే: సమస్యలపై సకాలంలో స్పందించడం లేదంటూ మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు అధికారులపై ధ్వజమెత్తారు. మూడు నెలలకోసారి జరిగే సమావేశాల్లో కనిపించడం తప్ప గ్రామాలను సందర్శించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలాధ్యక్షురాలు ఇసరపు పార్వతి అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో వెంకటనగరం సర్పంచి వంకా రమణ మాట్లాడుతూ తీరప్రాంత గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా రొయ్యల చెరువుల తవ్వుతున్నారని, దీనిపై ఫిర్యాదు చేసినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదంటూ మత్స్యశాఖ అధికారులను ప్రశ్నించారు. కుక్కలు, కోతుల బెడదతో అన్ని వర్గాలు ఇబ్బంది పడుతున్నారని శ్రీరాంపురం సర్పంచి గారా కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. యూరియా కొరతతో రైతులు ఇబ్బందిపడినా వ్యవసాయశాఖ, సచివాలయ సిబ్బంది ఏమాత్రం పట్టించుకోలేదని ఎంపీటీసీ సభ్యులు సతీష్‌రాజు ప్రశ్నించారు. మొంథా తుపాను కారణంగా తమలపాకు తోటల పరిహారం జాబితాలో అనర్హులకు స్థానం కల్పించారంటూ మాసాహెబ్‌పేట ఎంపీటీసీ సభ్యుడు దివాణం పేర్కొన్నారు. సమావేశానికి హాజరు కాని అధికారులపైనా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సచివాలయ సిబ్బంది పనితీరు గాడిలో పెట్టేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. జడ్పీటీసీ సభ్యుడు లంకా సూరిబాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు ధనిశెట్టి మాధవి, తహసీల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తున్న వెంకటనగరం సర్పంచి రమణ

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

నేవీ అధికారులకు వివరాలను తెలియజేస్తున్న తహసీల్దారు వెంకటరమణ

నేవల్ స్టోరేజీ ఏర్పాటుకు స్థల పరిశీలన

మాకవరపాలెం: నేవల్ స్టోరేజీ ఏర్పాటు నిమిత్తం మండలంలోని రాచపల్లిలోని 150 ఎకరాల ఖాళీ భూములను నేవల్ డాక్‌యార్డు అధికారులు బుధవారం పరిశీలించారు. కలెక్టర్ విజయ్‌కృష్ణన్ ఆదేశాలతో అనువైన వాటి కోసం రాంబిల్లి, సబ్బవరం, తదితర ప్రాంతాల్లోనూ వీరు స్థలాలను పరిశీలించారు. రాచపల్లిలో దీనిని ఏర్పాటు చేయదలచినట్లయితే అవసరమైన రోడ్లు, రైల్వేలైన్, జాతీయ రహదారుల ఏర్పాటు గురించి మ్యాప్ ద్వారా మండల తహసీల్దారు వెంకటరమణ డాక్‌యార్డ్ కమాండర్లు సతీష్, వర్మలకు వివరించారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య **ఆడి 1:** రివాల్వర్ రీటా, జనతా బార్, స్కూల్ లైఫ్, రాజు వెడ్స్ రాంబాయి, **ఆడి 2:** ది గర్ల్ ఫ్రెండ్, రాజు వెడ్స్ రాంబాయి, నాట్ ఆల్ మూవీస్ ఆర్ ది సేమ్ డ్యూయల్, **ఆడి 3:** ఆంధ్రా కింగ్ తాలుకా, **ఆడి 4:** జూటోపియా, ఆంధ్రా కింగ్ తాలుకా, **బంగార్రాజు:** ప్రీ వెడ్డింగ్‌షో, **రాజు:** జింగిరి.
చోడవరం: శ్రీసాయిలక్ష్మి: ఆంధ్రా కింగ్ తాలుకా సాయిలక్ష్మి: శివ, **పూర్ణా:** రాజు వెడ్స్ రాంబాయి

మ్యాజిక్‌డ్రైన్ల ప్రారంభం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం నిధులతో దిబ్బిడి గ్రామంలో నిర్మించిన మ్యాజిక్ డ్రైన్‌ను బుధవారం ఏపీడీ శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయోగాత్మకంగా మండలానికి ఒకటి చొప్పున ఇటువంటి డ్రైన్ నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు. మ్యాజిక్ డ్రైన్లతో తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఏపీఓ వరహాలబాబు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

సాగులో యాంత్రీకరణ రైతుల ఆదరణ

నియోజకవర్గంలో వరికోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. మాడుగులలోని జలాశయాల పరిధిలో సుమారుగా 12,000 ఎకరాల్లో వరి సాగయింది. ఇటీవల వ్యవసాయంలో యాంత్రీకరణ కారణంగా కూలీల కొరత సమస్య నుంచి ఇది ఉపశమనం కలిగింది.
– న్యూస్‌టుడే, మాడుగుల గ్రామీణం

▼ తాజాగా మండలంలోని పలు గ్రామాల్లో వరిక్షేత్రాల్లో కంబైండ్ హార్వెస్టర్ల గర్జనలు వినిపిస్తున్నాయి. ఖర్చు ఆదా మాత్రమే కాకుండా తక్కువ సమయంలో అధిక ఖచ్చితత్వంతో కోత పూర్తయ్యే ఈ పద్ధతి రైతులకు ఎంతో అనుకూలంగా మారింది. సంప్రదాయ పద్ధతిలో కోతకు కనీసం 5-7 రోజులు పడుతుండగా, ఆధునిక పద్ధతులతో ఆపని అంతా కొన్ని గంటల్లోనే పూర్తవుతున్నాయి. దీంతో వాతావరణంలో చోటుచేసుకునే అకాల మార్పులకు పంట పాడవకుండా సురక్షితంగా గోదాములకు తరలించే అవకాశం ఉంది.

▼ కొత్త తరం రైతులు మాత్రమే కాకుండా వయోవృద్ధులు కూడా ఈ పద్ధతిని స్వాగతిస్తున్నారు. శ్రమ, ఖర్చులు తగ్గి, దిగుబడి నష్టాలు నివారించగలగడం ఈ మార్పులకు ప్రధాన కారణాలు. ప్రభుత్వం హార్వెస్టర్లను మరింత అందుబాటులోకి తీసుకొచ్చి, సబ్సిడీలు పెంచడం, అద్దె ధరల నియంత్రణకు చర్యలు తీసుకుంటే సాగులో యాంత్రీకరణ మరింత వేగం పుంజుకునే అవకాశముందని రైతులు భావిస్తున్నారు.

పంట కోస్తున్న యంత్రం

కుక్కల నియంత్రణ దిశగా కదలిక

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే

కుక్కకాటు ఘటనల నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా వాటిని సత్వరమే పునరావాసానికి తరలించి సంతాన నియంత్రణ శస్త్రచికిత్సలు చేసి, వాటిని విద్యాలయాలు, బస్టాండులు, క్రీడా సముదాయాలు, ఆసుపత్రులు తదితర ప్రదేశాల్లో సంచరించకుండా కట్టడి చేయాలని నవంబరు 7న సుప్రీంకోర్టు మార్గదర్శకాలిచ్చింది. వీధి కుక్కలు సంచరించే ప్రాంతాలను గుర్తించేందుకు గడువునూ విధించింది. ఈ మార్గదర్శకాలను ఆచరణలోకి తెచ్చేందుకు నర్సీపట్నం పురపాలక సంఘం అధికారులు కార్యాచరణ రూపొందించారు.

✦ పట్టణంలోని పదిహేడు సచివాలయాల పరిధిలోని పారిశుద్ధ్య కార్యదర్శుల పర్యవేక్షణలో ఉద్యోగులు ఈనెల 13న నిర్వహించిన సర్వేలో 765 వీధి కుక్కల సంచారాన్ని గుర్తించారు. ఈ ఏడాది జనవరి-మే మధ్య 244 శునకాలను పట్టుకుని వాక్సినేషన్, సంతాన నిరోధక శస్త్రచికిత్సలు చేయించిన సంగతి తెలిసిందే. మిగతా 521 శునకాలకు ఇప్పుడు వ్యాక్సినేషన్, సంతాన నిరోధక శస్త్రచికిత్సలు (స్టెరిలైజేషన్) చేయిస్తారు.

శునకానికి శస్త్రచికిత్స చేస్తున్న వైద్యులు

✦ ఒక్కో కుక్కను పట్టుకోవడానికి రూ.150 చొప్పున రూ.78,150, పశువైద్యుల పర్యవేక్షణలో శస్త్రచికిత్సలు చేయించేందుకు, ఐదు రోజుల పాటు వాటికి ఆశ్రయం కల్పించి ఆహారం అందించేందుకు, తరలింపు వాహనం, సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.లక్ష వెచ్చించేందుకు ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో సభ్యులంతా ఆమోదం తెలిపారు. వీటిని నియంత్రించేందుకు అధికారులు ముందుకు రావడం పట్ల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

✦ పట్టణంలో 28 వార్డులు ఉన్నాయి. ఎంపిక చేసిన వార్డుల్లో కుక్కలకు ఆహారం అందించేందుకు ఫీడింగ్ జోన్లు ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. పెదబొడ్డేపల్లిలోని పాత పంచాయతీ కార్యాలయాన్ని కుక్కల శస్త్రచికిత్స కేంద్రంగా ఏర్పాటు చేయడం తెలిసిందే. ఒకేసారి ఇరవై శునకాలను ఆశ్రయం కల్పించేందుకు వసతులు ఉన్నాయి. దాదాపు రూ.4లక్షలు వెచ్చించి ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడం ఉపయుక్తంగా ఉంది.

✦ మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ సుప్రీంకోర్టు మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తామన్నారు. మూడు నెలల్లో వీటిని సంపూర్ణంగా కట్టడి చేయాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నారు. పౌరులు జనావాసాల్లో వీధి కుక్కలకు ఆహారమివ్వొద్దని సూచించారు.

లోక్ అదాలత్ 13న

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మాడుగుల కోర్టు ఆవరణలో ఈ నెల 13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాడుగుల జూనియర్ సివిల్‌జడ్జి ఎన్.లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో ఆమె పోలీస్ అధికారులు, న్యాయవాదులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ప్రజల్లో లోక్‌అదాలత్‌పై అవగాహన కల్పించాలని కోరారు. సత్వర కేసులు పరిష్కారానికి పోలీసు అధికారులు సహకరించాలన్నారు. ట్రాఫిక్ పెండింగ్ చలానాల మీద కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న లావణ్య

కొత్తపెంటలో కంటి వైద్యశిబిరం నేడు

దేవరాపల్లి: మండలంలోని కొత్తపెంటలో ఉచిత కంటి వైద్యశిబిరం గురువారం జరగనుంది. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఎల్.వి.ప్రసాదు కంటి ఆసుపత్రి వారి సహకారంతో దీనిని ఏర్పాటు చేశారు. స్థానిక పుల్లూరు నారాయణదాసు ఆశ్రమ ప్రాంగణంలో జరిగే ఈ కంటి వైద్యశిబిరంలో కంటి సమస్యతో బాధపడుతున్న వారంతా ఉచిత వైద్య పరీక్ష చేయించుకోవచ్చని నిర్వాహకుల తరఫున తరపున సర్పంచి రొంగలి వెంకటరావు తెలిపారు.

మహాసభలకు విరాళాల సేకరణ

నర్సీపట్నం: విశాఖ నగరంలో నిర్వహించనున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలకు ఆ సమాఖ్య నాయకులు బుధవారం విరాళాలు సేకరించారు. దుకాణాలు, బస్టాండు, ఇందిరా మార్కెట్ తదితర చోట్ల వీటిని సేకరించారు. సభలను విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని ఎంపీడీవో కొంకి అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి ప్రసాద్‌పాత్రుడు తెలిపారు. అంతేకాకుండా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు ఈ వ్యాధి నివారణకు ముందు జాగ్రత్తలు తీసుకొనే విధంగా అవగాహన కల్పించాలని వైద్యాధికారులు సూచించారు.

తగ్గిన పొగమంచు.. పెరిగిన చలి

చీడికాడ, న్యూస్‌టుడే: మండలంలో చలి తీవ్రత పెరిగింది. రోజురోజుకి ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి. జనం చలికి గజగజ వణికిపోతున్నారు. మన్యం ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న చీడికాడ మండలంలో పలు గిరిజన గ్రామాల్లో చలి ప్రభావం ఎక్కువగా ఉంది. ఉదయం ఎనిమిది గంటల వరకు చలి తగ్గడం లేదు. అయితే కొద్ది రోజులుగా ఉక్కిరిబిక్కిరి చేస్తున్న పొగమంచు బుధవారం కాస్త తగ్గింది.

పార్టీలో పనిచేసిన వారికి గుర్తింపు

దేవరాపల్లి: కాణిపాకం పాలక మండలి సభ్యురాలిగా నియమితులైన రైవాడ మాజీ సర్పంచి చల్లా కృష్ణవేణిని రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పీవీజీ కుమార్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఆమె తన భర్త నానాజీతో కలిసి పీవీజీ కుమార్ దంపతులను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని శాలువాతో సత్కరించి కాణిపాకం దేవస్థానం డైరీని అందజేశారు. తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణతో పనిచేసిన వారికి ఏదో ఒకరోజు పార్టీ నుంచి తగిన గుర్తింపు వస్తుందనే దానికి ఇదే నిదర్శనమన్నారు.

వేతనాల పెంపు కోసం 12న ధర్నా

చోడవరం పట్టణం: అంగన్‌వాడీ వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపడుతున్నట్లు అంగన్‌వాడీ యూనియన్ నాయకులు కొండమ్మ, మహలక్ష్మి పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేడ్కర్ భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 నుంచి వేతనాలు పెరగలేదన్నారు.

లక్ష్యాలను పూర్తి చేయండి

కె.కోటపాడు : పాడి పశువులలో లింగనిర్ధారణ వీర్యం లక్ష్యాలను పూర్తి చేయాలని ప్రాంతీయ పశువైద్యశాల(కె.కోటపాడు) వెటర్నరీ ఏడీ దినేశ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో బుధవారం సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. లింగనిర్ధారణ వీర్యం డోసు ఖరీదు రూ.150 కాగా 90 శాతం ఆడపెయ్యిలు పుడతాయన్నారు. పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. పశువైద్యులు సింహాచలం, ఎర్రునాయుడు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నివారించాలి

రోలుగుంట: మారుతున్న సమాజానికి అనుగుణంగా సమాజంలో ఆడపిల్లలూ అన్నిరంగాల్లోనూ రాణించాలని రావికమతం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హైమావతి పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో 'బాల్య వివాహ ముక్తభారత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త రూప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

చోడవరం గ్రామీణం: జాతీయ సేవా పథంలో భాగంగా నర్సయ్యపేట గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం బుధవారంతో ముగిసింది. సర్పంచి ఉగ్గిన గౌరీశంకరి పాల్గొని మాట్లాడుతూ విద్యతో పాటు దేశసేవలో, మానవసేవలో భాగస్వామ్యం అయినప్పుడు దేశం అభివృద్ధి చెందుతున్నారు. స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు సర్పంచి గౌరీశంకరి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, విశ్రాంత అధ్యాపకుడు దేముడు, అధ్యాపకులు నారాయణరావు, మాల్యాద్రి, మల్లిబాబు, రాము, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని జాతీయ సేవా విభాగం రెండో యూనిట్ ప్రత్యేక శిబిరం బుధవారం నుంచి గబ్బాడలో మొదలైంది. వారితో పాటు విద్యార్థులంతా గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టనున్నారు. పాఠశాలలో మొక్కలు నాటారు. సర్పంచి ఈర్లె రాజేశ్వరి, ప్రోగ్రాం అధికారి మజ్జి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

నర్సీపట్నం: రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ స్థానిక సబ్ కలెక్టరేట్ ఎదుట బుధవారం సీపీఐ నాయకులు ధర్నా చేపట్టారు. మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు బాలేపల్లి వెంకట రమణ మాట్లాడుతూ భూమిలేని కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ, బ్యాంకు రుణాలు ఇతర పథకాలన్నీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరకు అదనంగా ప్రభుత్వం బోనస్ కలిపి ధాన్యం కొనుగోలు చేయాలని, రైతు సమస్యలన్నీ పరిష్కరించేందుకు సర్కారు చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఐ నాయకులు అప్పలరాజు, గంగాభవానీ, రావు జగ్గారావు, గురుబాబు, అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

రక్షించేందుకు చి'వరి' ప్రయత్నం

రోలుగుంట, న్యూస్‌టుడే: ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కోతల సీజన్ మొదలవడంతో గింజల్ని రక్షించుకునేందుకు అన్నదాతలు తుదిదశ పనులు ముమ్మరం చేస్తున్నారు.

పొలంలో నీటిని మళ్లిస్తున్న రైతు

ఇందులోభాగంగానే పొలంలో గింజలు పాడవకుండా చర్యలు చేపడుతున్నారు. ఈ మండలంలో 24పంచాయతీలకు సంబంధించి ఖరీఫ్‌లో సాధారణ విస్తీర్ణం సగటున 5వేల ఎకరాలు కాగా ఈ సీజన్లో అదనంగా 500ఎకరాల్లో పెరిగిందని వ్యవసాయాధికారి చిరంజీవి తెలిపారు. చాలాచోట్ల కోతదశలోనే అకాలవర్షాల ప్రభావం అక్కడక్కడా కనిపించడంతో పొలాల్లో చేరిన నీరు తగ్గుముఖం పట్టడంలేదు. తద్వారా గింజలు రంగుమారి మార్కెట్‌లో ధర ఆశించినంత రాదేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

నిరుపయోగంగా వసతిగృహం

చౌడువాడలో వసతిగృహ భవనం నిరుపయోగంగా ఉంది. ఇక్కడ 2015 వరకు ఎస్సీ, ఎస్టీలకు సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహం కొనసాగింది. విద్యార్థులు లేకపోవడం వల్ల అధికారులు 2015లో భవనాన్ని ఎత్తివేశారు. చౌడువాడ ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి పది తరగతుల వరకు 378 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రాథమిక పాఠశాలలో సుమారు 90 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇక్కడ వసతిగృహం లేక దూరంగా ఉన్న ఇళ్ల నుంచి రాకపోకలు సాగించాల్సి వస్తుండటంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ప్రత్యేక వసతిగృహాన్ని ఇక్కడ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, కె.కోటపాడు

పరిసరాల శుభ్రతపై అవగాహన

పరిసరాలు శుభ్రం చేసి బ్లీచింగ్ వేస్తున్న విద్యార్థులు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సాగరం కాలనీలో జాతీయసేవాపథం ప్రత్యేక శిబిరం అయిదవ రోజు గ్రామంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా వీధులన్నీ వాలంటీర్లు, పరిశుభ్రం చేసి, బ్లీచింగ్ జల్లారు. అనంతరం మండల ప్రైమరీ స్కూలు సాగరం కాలనీ విద్యార్థులు, వాలంటీర్లు దేశభక్తి గేయాల ఆలాపన, థింసా నృత్య ప్రదర్శనతో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, సర్పంచి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

పీ-4పై అధికారులతో సమీక్ష

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హౌసింగ్, సమగ్ర శిక్షా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన్ 2.0 యాప్‌లో రిజిస్ట్రేషన్లు అప్లోడ్ చేయడం, ఇతర విషయాలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయమార్కెట్ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు, నాలుగు మండలాల హౌసింగ్, సర్వశిక్ష అభియాన్ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే, అధికారులు

గంజాయి రవాణా కేసులో ఇద్దరికి జైలు

మాకవరపాలెం: మాకవరపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో 2023లో గంజాయి తరలిస్తూ పట్టుబడిన ఇద్దరికి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ విశాఖపట్నం న్యాయస్థానం న్యాయమూర్తి ఎం.వెంకటనారాయణ బుధవారం తీర్పు వెలువరించారని ఎస్సై ధామోదరనాయుడు తెలిపారు. తమిళనాడుకి చెందిన ఎ6, ఎ7. గోవిందరాజ్ సెల్వరాజ్, రాజమణి మూడేళ్ల జైలు, రూ.5వేల జరిమానం విధించారన్నారు. నిందితులను పట్టుకున్న ఎస్సై రామకృష్ణారావు, కేసు దర్యాప్తు చేసిన దామోదర నాయుడును ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారు.

శిక్షణార్థులకు నూతన సర్వే యంత్రం

మాకవరపాలెం, న్యూస్‌టుడే: స్థానిక నేక్ కేంద్రంలో సర్వేయర్లగా శిక్షణ పొందుతున్న వారికి ఉపయోగకరమైన థియోడలిట్ సర్వేయింగ్ పరికరాన్ని ట్రేడ్ అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్ బి.స్టాన్లీ సొంత నిధులతో కొనుగోలు చేశారు. యంత్రాన్ని తహసీల్దారు బి.వెంకటరమణ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కేంద్రం ఇన్‌ఛార్జి ఆర్.బి.ప్రదీప్, ఏపీఎస్ఎస్‌డీసీ కోఆర్డినేటర్ నాగరాజు, శ్రీనివాస్, జమీల్ పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణకు కృషి

చోడవరం, న్యూస్‌టుడే: పిల్లలకు చట్టపరమైన రక్షణ ఉందని స్థానిక సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) వి.గౌరీశంకరరావు అన్నారు. చదువుతో పాటు చట్టాల పట్ల అవగాహన కలిగేలా అందరం శ్రద్ధ చూపాలని ఆయన అన్నారు. మానవ హక్కుల పరిరక్షణ దినం సందర్భంగా అంకుపాలెంలోని ఏడమ్స్ స్కూల్‌లో బుధవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన సివిల్ జడ్జి గౌరీశంకరరావు మాట్లాడుతూ పిల్లల్ని సత్ప్రవర్తన పేరుతో తీవ్రంగా దండించడం లాంటి చర్యలు మంచివికావని ఆయన పేర్కొన్నారు. ఏడమ్స్ స్కూల్ కరస్పాండెంట్ బద్రీమహంతి ఫాల్గున్, ప్రిన్సిపల్ హరిత, ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సివిల్ జడ్జి వి.గౌరీశంకరరావు

నర్సీపట్నం: మానవ హక్కుల ఉల్లంఘన తీవ్ర నేరమని స్థానిక అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోహిత్ పేర్కొన్నారు. మానవ హక్కుల దినం పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి, న్యాయవాది నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో న్యాయమూర్తి రోహిత్ పక్కన ప్రిన్సిపల్ పద్మావతి

మాడుగుల గ్రామీణం : ప్రతి ఒక్కరూ మానవహక్కులపై అవగాహన ఉండాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శాస్త్రి అన్నారు. ప్రపంచ మానవహక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

రహదారులకు మహర్దశ

దేవరాపల్లి, చీడికాడ, న్యూస్‌టుడే: రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చొరవ చూపింది. వాహనచోదకులు ఇబ్బందులు గుర్తించిన మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన పంచాయతీ రాజ్‌శాఖ నుంచి నియోజకవర్గంలోని చీడికాడ, కె.కోటపాడు, దేవరాపల్లి మండలాల్లోని పలు రహదారుల నిర్మాణానికి 21.561 కిలోమీటర్లకు రూ.9.28 లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతినిధులు బుధవారం పేర్కొన్నారు.

నిధులు మంజూరైన రోడ్లు..

చీడికాడ: జైతవరం కూడలి నుంచి దిబ్బపాలెం మీదుగా దండిసురవరం రోడ్డుకు రూ.92 లక్షలు. మంచాల-కోనాం ఆర్అండ్‌బీ రోడ్డు ఎం.గదబూరు వరకు రూ.37 లక్షలు.

అధ్వానంగా వాలాబు ఆర్అండ్‌బీ రోడ్డు

కె.కోటపాడు: గొండుపాలెం నుంచి రొంగలినాయుడుపాలెం వరకు రూ.1.68 కోట్లు.

దేవరాపల్లి: పినకోట ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి కోనాం వీఏప వాలాబు రోడ్డుకు రూ.6.31 కోట్ల నిధులను మంజూరు చేశారు.

విద్యుత్తు ఏఈగా వెంకటరమణ

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: విద్యుత్తు వడ్డాది సెక్షన్ ఏఈగా ముమ్మిన వెంకటరమణ నియమితులయ్యారు. ఆయన బుధవారం విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేసిన రాజు పాడేరుకు బదిలీపై వెళ్లారు. అక్కడ నుంచి వెంకటరమణ బదిలీపై వచ్చారు. ముందుగా స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసి అనంతరం ఈపీడీసీఎల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సిబ్బంది, స్థానిక నాయకులు గ్రంథాలయ పరిషత్తు డైరెక్టరు శ్రీరామమూర్తి తదితరులు ఆయన్ని కలిసి అభినందనలు తెలిపారు. మండలంలో విద్యుత్తు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెంకటరమణ తెలిపారు.

కోతుల నుంచి రక్షణ కల్పించాలి

రావికమతం, న్యూస్‌టుడే: రావికమతం ఎస్సీ బాలికల వసతి గృహంలోని విద్యార్థినులకు కోతుల బారి నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ తహసీల్దారు ఎస్వీ అంబేడ్కర్‌కు సీపీఎం నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. రావికమతం, వి.మాడుగుల మండలాల పరిధిలోని చీమలపాడు, అజేయపురం, కల్యాణపులోవ, పెదగరువు, రాయిపాడు తదితర గిరిజన గ్రామాల్లోని దాదాపు 50 మంది గిరిజన బాలికలు ఇక్కడ బస చేస్తున్నారు. వారిలో కోతుల దాడిలో ఆదివారం రాత్రి ఇద్దరు గాయపడటంతో బాలికల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారని అక్కడి పరిసరాల్లో కోతులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సీపీఎం నాయకులు గోవిందరావు, విద్యార్థి తల్లిదండ్రుల కమిటీ నాయకులు పాంగి సూరిబాబు తదితరులు కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కె.కోటపాడు, న్యూస్‌టుడే: చౌడువాడలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రం బుధవారం ప్రారంభించారు. దీనిని సర్పంచి దాడి ఎరుకునాయుడు, పీఏసీఎస్ ఛైర్మన్ రాజి నారాయణమూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ బత్తిన సత్యనారాయణమూర్తి, కుంచా అంజిబాబు, గొర్లె శంకరరావు, ఈర్లె దేముడుబాబు పాల్గొన్నారు.

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

రోలుగుంట, న్యూస్‌టుడే: ?: బుచ్చెంపేట పక్షుల చెరువు గట్టుచుట్టూ ఏర్పాటుచేసిన సిమెంట్ బల్లల వద్ద పిచ్చి మొక్కలు పెరిగిపోయి విషసర్పాలకు నిలయంగా మారాయి. దీనిపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలి. – రామునాయుడు, బుచ్చెంపేట. ✓: ఈ సమస్య ఇప్పటికే పలువురు స్థానికులు మా దృష్టికి తీసుకొచ్చారు. పిచ్చిమొక్కలు తొలగించి చర్యలు తీసుకుంటాం. – చంద్ర, సర్పంచి, బుచ్చెంపేట

కె.కోటపాడు, న్యూస్‌టుడే: ?: బోకంవానిపాలెం వద్ద పెద్దగెడ్డపై కాజ్‌వే నిర్మించాలి వర్షాకాలంలో గెడ్డ పొంగి ప్రవహించడంతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. – అప్పారావు, బోకంవానిపాలెం. ✓: సమస్య మా దృష్టికి వచ్చింది. ఇక్కడ కాజ్‌వే నిర్మాణం విషయాన్ని పరిశీలిస్తాం. – సుమతి, మండల ఇంజినీరు, కె.కోటపాడు

రోలుగుంట, న్యూస్‌టుడే: ?: మా గ్రామంనుంచి శరభవరం వెళ్లే రహదారికి ఇరువైపులా పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగిపోయాయి. ఇక్కడ సర్పాల సంచారం కారణంగా ఈ మార్గంలో నడిచి విద్యార్థులు, మహిళలు ఆందోళన చెందుతున్నారు. – స్థానికుడు. ✓: ఇప్పటికే ఒకటి, రెండు పర్యాయాలు గ్రామానికి చెందిన కొంతమంది యువకులు శ్రమదానంతో తొలగించారు. మళ్లీ పెరిగిపోయాయి. తప్పకుండా సమస్య పరిష్కారంపై దృష్టి సారిస్తాం. – వంశీ, సర్పంచి, కొంతలం

జిల్లా స్థాయిలో పోటీల్లో సత్తా

రావికమతం, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి పారా స్పోర్ట్స్ మీట్‌లో రావికమతం దివ్యాంగ విద్యార్థులు సత్తా చాటారు. అండర్-17, అండర్-20 బాలురు, బాలికల విభాగాల్లో 12 మంది బంగారు పతకాలు సాధించగా మరో ముగ్గురు రజతం, కాంస్య పతకాలు అందుకున్నారు. అనకాపల్లిలోని ఏఎంఎల్ కళాశాలలో జిల్లా స్థాయి పారా స్పోర్ట్స్ మీట్ జరిగింది. మండంలోని వివిధ జడ్పీ హైస్కూళ్లు, కేజీబీవీలకు చెందిన 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మేడివాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి మానసిక దివ్యాంగ విద్యార్థి గట్టా బాబూరావు అండర్-17 బాలుర విభాగంలో 100 మీటర్ల పరుగు పందెం, జావెలిన్ త్రో, షాట్‌పుట్ క్రీడాంశాల్లో ప్రథమ స్థానంలో నిలిచాడు. గర్నికం కేజీబీవీకి చెందిన రాజాన మానస, సుంకర దివ్య మణికంఠ, చైతన్య, హేమ దుర్గ వివిధ పోటీల్లో పతకాలు సాధించారు. కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి కొట్యాడ రాము, జులుమూరు ధనలక్ష్మి, మల్లేటి ఆనంద్, వేపాడ దుర్గ పలు విభాగాల్లో విజేతలుగా నిలిచారు. మరుపాక ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి రౌతు తనూజ్ అండర్-17 వీల్ ఛైర్ త్రోబాల్‌లో ప్రథమ విజేతగా నిలిచాడు. జిల్లాస్థాయి పారా స్పోర్ట్స్ మీట్‌లో బంగారం, సిల్వర్, బ్రౌజ్ మెడల్ సాధించిన దివ్యాంగ విద్యార్థులు జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావు నాయుడు, సమగ్ర శిక్ష అదనపు పథక సంచాలకులు పి.అప్పారావు, సమగ్ర శిక్ష సహిత విద్య సమన్వయకర్త బి.రామకృష్ణ నాయుడు చేతుల మీదుగా పతకాలు, సర్టిఫికెట్లు అందుకున్నారు. జిల్లా స్పోర్ట్స్ మీట్‌లో రావికమతం మండలం నుంచి అత్యధిక పతకాలు సాధించడానికి కృషి చేసిన ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాథనాయుడు, సరోజినిలను ఎంఈవో లింగమూర్తి, ఎంఈవో-2 బ్రహ్మాజీ, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

వీల్‌ఛైర్ త్రోబాల్‌లో బంగారు పతకం సాధించిన రౌతు తనూష్

వీధి కుక్కలకు రేబిస్ టీకాలు

మాడుగుల గ్రామీణం: మండలంలోని పలువురు బాటసారులపై వీధికుక్కలు మంగళవారం వీధికుక్కలు దాడిచేశాయి. దీనిపై కలెక్టర్ ఆదేశాల మేరకు పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి బి.రామ్మోహనరావు బుధవారం మాడుగులలో పర్యటించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కొంకి అప్పారావు, పంచాయతీ సిబ్బందితో పశువైద్యశాల సిబ్బంది టీకాలు వేశారు. సుమారుగా 15 వీధి కుక్కలకు టీకాలు వేశారు. కుక్కకాటుకు గురైన వారిని పరామర్శించారు..

మత్తు పదార్థాల జోలికి పోవద్దు

చీడికాడ, న్యూస్‌టుడే: బావిభారత పౌరులైన విద్యార్థులు అందరూ క్రమశిక్షణలో చక్కగా చదువుకోవాలని, మత్తు పదార్థాల జోలికి పోవద్దని చీడికాడ ఎస్సై సతీష్ సూచించారు. ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు చీడికాడ మండలం మంచాల ఏపీ ఆదర్శ పాఠశాలలో 'సంకల్పం' అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎవరైనా గంజాయి రవాణా, సాగు తదితర చర్యలకు పాల్పడితే కఠిన శిక్షలుంటాయని హెచ్చరించారు. గంజాయి ఆనవాళ్లు ఎక్కడ కనిపించినా 1972 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.



(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1 **రాజు వెడ్స్ రాంబాయి**
స్క్రీన్-2 - **ఆంధ్ర కింగ్ తాలూకా**

రేపు కాలభైరవ జయంతి

పెదగాడి (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం పెదగాడి గ్రామంలో కొలువైన స్వర్ణాకర్షణ కాలభైరవ స్వామి ఆలయంలో శుక్రవారం కాలభైరవ జయంతి వైభవంగా జరుగుతుందని విశ్వసాయి గురూజీ తెలిపారు. ఆ రోజు ఉదయం 8గంటల నుంచి రుద్ర పాశుపత అష్టోత్తర సుగంధ ద్రవ్య అభిషేకం, సహస్రనామార్చన, అఖండ హారతి, తదితర వైదిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

19న ఎన్జీవోల సంఘం కార్యవర్గ ఎన్నిక

సబ్బవరం, న్యూస్‌టుడే: ఈనెల 19వ తేదీన సబ్బవరం ఏపీఎన్జీవోల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక జరుగుతుందని అనకాపల్లి జిల్లా అడ్‌హక్ కమిటీ ఛైర్మన్ పేల సూర్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఎన్నికల షెడ్యూల్‌ను గత నెల 20వ తేదీన ఎన్నికల అధికారి కె.శ్రీనివాసరావు విడుదల చేశారన్నారు. ఈ నెల 12వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. అదే రోజు పరిశీలించి ఆమోదించిన నామినేషన్లను ప్రకటిస్తారన్నారు. ఈ నేపథ్యంలో సబ్బవరం తాలూకా యూనిట్ (సబ్బవరం, పరవాడ మండలాలు) పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ ఈ ప్రక్రియలో పాల్గొనాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలం బల్జిపాలెం నుంచి నారపాడు వరకు సుమారు 3 కి.మీ. రహదారి శిథిలమై రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - **ఆర్.శ్రీనివాసరావు, బల్జిపాలెం,** ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **బి.సూర్యకుమారి, ఎంపీపీ, సబ్బవరం**

?: సబ్బవరం మండల ప్రధాన కేంద్రంలో తాగునీరు క్లోరినేషన్ చేయకుండా సరఫరా చేస్తున్నారు. - **జె.శ్రీనివాసరావు, సబ్బవరం** ✓: వెంటనే పరిశీలించి క్లోరినేషన్ ప్రక్రియ చేపడతాం. - **పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం**

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం మరిశవానిపాలెం చెరువు రహదారికి మరమ్మతులు చేపట్టకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. - **రవి, స్థానికుడు** ✓: ప్రతిపాదనలు పంపాం. నిధులు వచ్చిన వెంటనే పనులు చేపడతాం. - **లలిత, ఏఈ, ఆర్అండ్‌బి**

పెందుర్తి, న్యూస్‌టుడే: ?: పెందుర్తి నటరాజ్ థియేటర్ వెనుక ప్రాంతంలో 167ఎ/7 స్తంభానికి ఉన్న వీధిదీపం వెలగక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. - **అనంత్, పెందుర్తి,** ✓: త్వరలో మరమ్మతు చేయించి సమస్య పరిష్కరిస్తాం. - **సోమేశ్, వీధిదీపాల నిర్వహణ ఏఈ, 96వ వార్డు**

వేపగుంట, న్యూస్‌టుడే : ?: వేపగుంట ఎస్సీకాలనీలో కాలువలు శిథిలమై వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. - **బాబూరావు, ఎస్సీకాలనీ, వేపగుంట** ✓: ఇంజినీరింగు అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కరిస్తాం. - **అప్పలనాయుడు, ఏఎంహెచ్‌వో, జోన్-8**

క్రీడల్లో రాణించి.. పతకాలు సాధించి...

పరవాడ, న్యూస్‌టుడే

పరవాడ మండలంలోని పలు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో క్రీడల్లో తర్ఫీదు పొందుతూ నైపుణ్యాలు పెంచుకుని సత్తా చాటుతున్నారు. లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మైదానం వేదికగా ఈనెల 9వ తేదీన సింహాద్రి ఎన్టీపీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో సత్తా చాటి కప్‌లు, జ్ఞాపికలు అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురి మనోగతం వారి మాటల్లోనే..

వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

■ అమ్మ, నాన్నల ప్రోత్సాహంతో చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించా. క్రీడల్లో ఆల్‌రౌండర్ కావడమే లక్ష్యంగా సాధన చేస్తున్నా. లంకెలపాలెం జడ్పీ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్నా. తండ్రి సూర్యారావు ఫార్మాలో కార్మికుడు. తల్లి దేవి కార్మికురాలు. ఎన్టీపీసీ క్రీడా పోటీల్లో పరుగు, లాంగ్‌జంప్, కబడ్డీలో ప్రథమ, ఖోఖో, 4x100 రిలేలో ద్వితీయ స్థానం సాధించి 5 జ్ఞాపికలు పొందడం సంతోషాన్నిచ్చింది. - **జుత్తాడ సంధ్య**

■ బాల్యం నుంచి క్రీడలంటే ఇష్టం. స్వగ్రామం పెదముషిడివాడ. చదువుతో పాటు మూడేళ్లుగా ఆటలకు ప్రాధాన్యమిచ్చి సాధన చేస్తున్నా. నాన్న వెంకటరమణ ఆటోడ్రైవర్. తల్లి కనకమహాలక్ష్మి గృహిణి. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్నా. ఎన్టీపీసీ కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచా. జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించా. వాలీబాల్ పోటీల్లో రెండో స్థానం సాధించా. మున్ముందు క్రీడల్లో మరింత రాణించి ప్రొ-కబడ్డీ ఆడడమే లక్ష్యం. - **సేనాపతి దినేష్‌కుమార్**

■ చదువుతో పాటు క్రీడలు అవసరమని ఉపాధ్యాయులు చెప్పడంతో ఆసక్తి పెంచుకున్నా. పినమడక జిల్లా పరిషత్తు హైస్కూల్లో 9వతరగతి చదువుతున్నా. స్వగ్రామం డొండాక. తండ్రి నూకరాజు పెయింటర్. తల్లి చినతల్లి కంపెనీలో కార్మికురాలు. త్రోబాల్ పోటీల్లో పట్టు సాధించి రాణిస్తున్నా. నాలుగేళ్లుగా సాధన చేస్తూ క్రీడా పోటీల్లో పాల్గొంటున్నా. గతేడాది జరిగిన ఎన్టీపీసీ కబడ్డీ, త్రోబాల్ పోటీల్లో ద్వితీయస్థానం సాధించా. మున్ముందు క్రీడల్లో దేశం తరఫున ఆడాలన్నదే లక్ష్యం. - **కరణం లహరి**

■ పరవాడ జడ్పీ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్నా. స్వగ్రామం గొర్లెవానిపాలెం. తండ్రి తిరుమలరావు పార్లర్‌లో కార్మికుడు. తల్లి జ్యోతి గృహిణి. ఎన్టీపీసీ షాట్‌పుట్, లాంగ్‌జంప్ పోటీల్లో ప్రథమస్థానం సాధించా. 200 మీటర్ల పరుగు పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచా. గతేడాది పోటీల్లో 200 మీటర్ల పరుగులో ప్రథమ, 800 మీటర్ల పరుగులో, షాట్‌పుట్, లాంగ్‌జంప్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచా. క్రీడల్లో మరింత శ్రమించి జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యం. - **కార్తీక్**

మహిళా సాధికారతకు కృషి

పరవాడ, న్యూస్‌టుడే: మహిళా సాధికారత, సుస్థిరత సాధించడమే 'సెర్ప్' లక్ష్యమని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పి.వెంకటరమణ అన్నారు. పరవాడ మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం 2026-27 వార్షిక ప్రణాళిక (విజన్-1)పై ఏర్పాటు చేసిన 4రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆరోగ్యం, విద్య, సామాజిక భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వెలుగు ఏపీఎం బి.రంగారావు, సీసీలు గణేశ్, అబ్దుల్, విజయకుమారి, పైడమ్మ, గ్రామ సంఘాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న డీపీఎం వెంకటరమణ

క్రీడల్లో ప్రతిభావంతులకు అభినందన

పరవాడ, న్యూస్‌టుడే: ఈనెల 9వ తేదీన లంకెలపాలెం మైదానంలో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో పరవాడ మండలం తానాం గురుకుల బాలికలు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన బాలికలు ఖోఖోలో (ప్రథమ), కబడ్డీ (ద్వితీయ), రిలే పరుగు(ప్రథమ), షాట్‌పుట్ (ప్రథమ), 200 మీటర్ల పరుగు (ద్వితీయ), లాంగ్‌జంప్(తృతీయ) స్థానాల్లో విజయం సాధించినట్లు పీఈటీ గౌరీ తెలిపారు. ఈ మేరకు బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సంబంధిత విద్యార్థులను ప్రిన్సిపల్ రమామోహిని తదితరులు అభినందించారు. సహాయ ప్రిన్సిపల్ పి.చంద్రకళ, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ రమామోహిని

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

సబ్బవరం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి చట్టాల గురించి అవగాహన పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని సబ్బవరం సీఐ రామచంద్రరావు అన్నారు. ఆర్కిడ్ స్కూల్‌లోని 14-18 సంవత్సరాల మధ్య వయసు గల విద్యార్థులకు బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చూపే మార్గంలో పయనించి మంచి ప్రవర్తనతో మెలగాలని అన్నారు. బాలికలు, మహిళలు ప్రయాణాల్లో ఇబ్బందులకు గురైతే 100కు ఫోన్ చేయాలని, సైబర్ నేరాల నియంత్రణ, రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఎస్.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ రామచంద్రరావు

ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

సబ్బవరం, న్యూస్‌టుడే: 88వ వార్డు పరిధి వెదుళ్ల నరవలోని ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురవుతున్న నేపథ్యంలో తహసీల్దార్ బి.చిన్నికృష్ణ ఆదేశాల మేరకు ఆర్ఐ వీరయ్య ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం ఆ ప్రదేశంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. అదే విధంగా కబ్జాకు గురవుతున్న బంజరు భూమిలో కూడా బోర్డు పెట్టారు. సంబంధిత బోర్డులను ఎవరైనా తొలగిస్తే కఠిన చర్యలు తప్పవని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

శిథిల మార్గానికి మోక్షమెప్పుడో?

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలోని ఐసీడీఎస్, పంచాయతీరాజ్ తదితర కార్యాలయాలకు వెళ్లే రహదారి శిథిలమైంది. ఎక్కడికక్కడ గోతులు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ మార్గాన్ని బీటీ రోడ్డుగా మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

మాజీ ఎమ్మెల్యేకు నివాళి

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మాజీ ఎమ్మెల్యే పైలా అప్పలనాయుడు వర్ధంతి బుధవారం పరవాడ సంతబయలు వద్ద నిర్వహించారు. స్థానిక నాయకులు అప్పలనాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

ముమ్మరంగా వరికోతలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలంలో వరికోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్‌లో వర్షాలు విస్తారంగా పడటంతో పంట ఆశాజనకంగా ఎదుగుదల కనిపించింది. పరవాడ, రావాడ, కలపాక, స్వయంభూవరం, తానాం, భరణికం తదితర గ్రామాల్లో సుమారు 350 ఎకరాల్లో రైతులు వరిపంట వేశారు. పంట కోత దశకు రావడంతో రైతులు గ్రామాల్లో ముమ్మరంగా వరికోతలు చేపట్టి కుప్పలుగా వేస్తున్నారు. ఇదిలా ఉంటే చెరువుల్లో ప్రస్తుతం నీరు పుష్కలంగా ఉన్నందున రబీసాగు చేయనున్నట్లు రైతులు చెబుతున్నారు.

అ వీ ఇ వీ

■ మానవ హక్కుల దినోత్సవం

కృష్ణానగర్(వేపగుంట), న్యూస్‌టుడే: కృష్ణానగర్‌లోని ఇండో హ్యూమన్‌రైట్స్ కేర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మానవహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. సంస్థ ఛైర్మన్ రాజాన ప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వక్తలు మానవ హక్కుల గురించి వివరించారు. అనంతరం సంస్థ ఆధ్వర్యంలో కృష్ణానగర్ నుంచి పెందుర్తి వరకు, నగరంలోని పలు ప్రాంతాల్లో బిచ్చగాళ్లకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. కాలుష్యరహిత సమాజం కోసం సంస్థ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. రాజు, ఎం.అప్పారావు, ఆర్.ఇషిత, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

■ బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

పెందుర్తి, న్యూస్‌టుడే: ఓ బాలిక అదృశ్యమైనట్లు పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపారు. ఆ వివరాలిలా.. సంబంధిత బాలిక జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలోని మేనత్త ఇంట్లో నివాసం ఉంటోంది. ఈ క్రమంలో ఇంట్లో పనులు సక్రమంగా చేయడం లేదని మందలించగా ఆమె 2025 సెప్టెంబరు 23వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయింది. అప్పటి నుంచి ఎంత గాలించినా ఆచూకీ లభించకపోవడంతో బాలిక తల్లి పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదృశ్యం కేసు నమోదు చేసి ఎస్ఐ దేముడునాయుడుకు దర్యాప్తు బాధ్యతలు అప్పగించినట్లు సీఐ పేర్కొన్నారు.

■ 'రికార్డుల తారుమారు'పై విచారణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ కలెక్టరేట్ ఎఫ్-సెక్షన్‌లో రికార్డుల తారుమారు వ్యవహారంపై జిల్లా సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్ బుధవారం నిర్వహించిన విచారణకు నాటి అధికారులు హాజరయ్యారు. హాజరైన వారిలో ధర్మ చంద్రారెడ్డి, డి.అనిత, ప్రమీలా గాంధీ, సుబ్బారావు ఉన్నారు. వీరంతా ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో ఉప కలెక్టర్లగా పని చేస్తున్నారు. అలాగే డీటీలుగా పని చేస్తున్న బి.రవికుమార్, కె.విజయభాస్కర్, ఆర్వీ.మురళీధరరావు హాజరయ్యారు. అందరి వాంగ్మూలాలను జేసీ నమోదు చేశారు. ఆయా వివరాలను ప్రభుత్వానికి అందజేయనున్నారు. ★ అలాగే భీమిలి మండల తహసీల్దార్ కార్యాలయంలో 2020లో అ.ని.శా జరిపిన ఆకస్మిక తనిఖీల నేపథ్యంలో అభియోగాలు ఎదుర్కొన్న వారిపైనా జేసీ విచారణ చేశారు. విచారణకు అప్పటి తహసీల్దార్‌తో సహా 21 మంది ఉద్యోగులు హాజరయ్యారు. వారి వాంగ్మూలాలను జేసీ నమోదు చేశారు.

రైతులు భూమిని రక్షించుకోవాలి

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: రైతులు రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించుకుని భూమిని రక్షించుకోవాలని వ్యవసాయ శాఖ ఏడీఏ మాణిక్యాంబ సూచించారు. పెందుర్తి మండలం రాంపురం గ్రామంలో బుధవారం ఏవో చంద్రావతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాణిక్యాంబ తదితరులు మాట్లాడారు. భూమి పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ రెడ్డి నారాయణరావు, ఏఈవో సలోమి, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ మాణిక్యాంబ

పాఠశాలకు వాటర్ ఫిల్టర్ వితరణ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం భరణికం పంచాయతీ బాపడపాలెం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలకు బుధవారం ఎన్టీపీసీ ఉద్యోగి రాజలింగం తన సొంత నిధులు వెచ్చించి వాటర్ ఫిల్టర్ వితరణగా అందజేశారు. ఈ మేరకు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వాటర్ ఫిల్టర్‌ను ఉపాధ్యాయుడు గంగాధరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

వాటర్‌ఫిల్టర్ అందజేస్తున్న ఎన్టీపీసీ ఉద్యోగి రాజలింగం

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

పెందుర్తి, న్యూస్‌టుడే: సమాజంలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి రామలక్ష్మి పేర్కొన్నారు. 'బాల్యవివాహ ముక్త్ భారత్' కార్యక్రమంలో భాగంగా బుధవారం పెందుర్తి మండలం రాంపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ★ పురుషోత్తపురం సమీప మహతి పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ డి.మానస పాల్గొని విద్యార్థులకు బాల్య వివాహ చట్టంపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

రాంపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, తదితరులు

ప్రతిజ్ఞ చేస్తున్న మహతి పాఠశాల విద్యార్థులు

శిరస్త్రాణంతో చోదకులకు రక్షణ

అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ నరసింగరాజు

పురుషోత్తపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చునని పెందుర్తి ట్రాఫిక్ ఎస్ఐ నరసింగరాజు పేర్కొన్నారు. పురుషోత్తపురం వద్ద బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత నియమాలు, శిరస్త్రాణం ఆవశ్యకతపై వాహన చోదకులకు అవగాహన కల్పించారు.

జగన్మాతకు జేజేలు

ఎస్ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురం గ్రామంలో కొలువైన కనకదుర్గ అమ్మవారికి మంగళవారం రాత్రి జ్యోతులతో ఆరాధన జరిగింది. ఆలయ ధర్మకర్త కాయితి ఎర్రిబాబు ఆధ్వర్యంలో మహిళలు దీపాలతో గ్రామంలో ఊరేగింపు చేపట్టారు. అమ్మవారి గరగలతో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద అర్చకులు జగన్మాతకు ప్రత్యేక పూజలు చేసి హారతులిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

హోరాహోరీగా టేబుల్ టెన్నిస్ పోటీలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ వర్సిటీ వేదికగా దక్షిణ మండల (సౌత్‌జోన్) అంతర విశ్వవిద్యాలయాల మహిళల టేబుల్ టెన్నిస్ (టీటీ పోటీలు) హోరాహోరీగా జరుగుతున్నాయి. రెండోరోజు బుధవారం కేరళ వ్యవసాయ, గుల్బర్గా (కర్ణాటక) విశ్వవిద్యాలయాల జట్లపై గీతం వర్సిటీ, ఏయూ, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయాల జట్లు విజయం సాధించాయని గీతం క్రీడా విభాగ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, విశాఖ టీటీ అసోసియేషన్ అధ్యక్షుడు డీవీఎస్‌వై శర్మ, కోచ్ వి.దినేష్‌కుమార్ తెలిపారు. ఈ నెల 11న జరిగే ఫైనల్స్ పోటీల్లో విజేతలుగా నిలిచే జట్లు త్వరలో ఉస్మానియా విశ్వవిద్యాలయం (తెలంగాణ)లో జరగనున్న ఏఐయూ అఖిల భారత మహిళల టీటీ ఛాంపియన్ షిప్ పోటీలకు అర్హత సాధిస్తాయని పేర్కొన్నారు.

ఎదురుచూపులు ఇంకెన్నాళ్లు!

టిడ్కో గృహాలు అందక లబ్ధిదారుల ఆందోళన

వేపగుంట, న్యూస్‌టుడే

■ నేను కూలి చేసుకుని వేపగుంటలో ఓ అద్దె ఇంటిలో నివశిస్తున్నా. 2014లో టిడ్కో ఇంటి కోసం జీవీఎంసీకి రూ.50వేలు చెల్లించా. నేటికీ ఇల్లు దక్కలేదు. దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. - **జ్యోతి, వేపగుంట**

■ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెదేపా హయాంలో టిడ్కో గృహం కోసం జీవీఎంసీకి నేను చెల్లించిన డబ్బులు తిరిగిచ్చేశారు. తర్వాత లబ్ధిదారులందరికీ ఉచితంగా ఇళ్లు మంజూరు చేస్తామని జగన్ సర్కారు ప్రకటించినా కార్యరూపం దాల్చలేదు. - **శ్రీదేవి, నాయుడుతోట**

చీమలాపల్లిలో అసంపూర్తిగా నిలిచిపోయిన టిడ్కో ఇళ్ల సముదాయం

★ చీమలాపల్లిలో మూడు విభాగాల్లో 1200 ఇళ్లు నిర్మించాలని నిర్ణయించి 2014లో పనులు ప్రారంభించారు. అందులో 300 చదరపు అడుగుల విభాగంలో 144 ఇళ్లు, 365 చదరపు అడుగుల విభాగంలో 240, 430 చదరపు అడుగుల విభాగంలో 816 ఇళ్లు తొలిదశలో ప్రారంభించి 80శాతం పూర్తి చేశారు. తర్వాత జగన్ సర్కారు అధికారంలోకి రావడంతో వీటిని నిర్లక్ష్యంగా వదిలేశారు.

★ జీవీఎంసీ జోన్-8 పరిధిలో సుమారు 4వేల టిడ్కో ఇళ్లు మంజూరు చేసేందుకు అప్పటి తెదేపా ప్రభుత్వం లబ్ధిదారులను గుర్తించింది. వాటిలో 1200 ఇళ్లు 95వవార్డు పరిధి చీమలాపల్లిలోనే కేటాయించారు. ఆ మేరకు 2014లో ప్రభుత్వం పనులు ప్రారంభించి లబ్ధిదారులకు అర్హత పత్రాలు కూడా అందజేసింది. 2019లో వైకాపా ప్రభుత్వం వచ్చాక టిడ్కో గృహాలను పూర్తిగా గాలికొదిలేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇటీవల టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ ఈ గృహాల స్థితిగతులను పరిశీలించి వెంటనే పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించినా కార్యరూపం దాల్చక పోవడంతో ఎదురు చూపులు ఇంకెన్నాళ్లు అంటూ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ ఈ విషయం జోన్-8 జోనల్ కమిషనర్ శంకర్రావు వద్ద ప్రస్తావించగా.. ఉన్నతాధికారులకు పూర్తిస్థాయి నివేదిక పంపించామని, అక్కడి నుంచి ఆదేశాలు రాగానే పనులు చేపట్టి లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అందజేస్తామని పేర్కొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India A Government of India Undertaking

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8 (6) నిబంధనలతో చదివే
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, భీమవరం** (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ **"ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే"** పద్ధతి ద్వారా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి** చెల్లించవలసిన బకాయి సొమ్ము **దిగువ తెలిపిన మొత్తము** + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు **తేది.30.12.2025** ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

తణుకు బ్రాంచ్ (49970) **ఫోన్ నెం.08819-228699 , 223299**

1) ఋణగ్రహీత : 1) **మెస్సర్స్ సత్య అగ్రిటెక్,** డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. **2) శ్రీ బలుసు పద్మనాభం, మేనేజింగ్ పార్ట్‌నర్, మెస్సర్స్ సత్య అగ్రిటెక్,** డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. **3) శ్రీమతి బలుసు వెంకటరత్నం, తండ్రి : వెంకటరావు, పార్ట్‌నర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్,** డి.నెం.1-53, పసలపూడి (గ్రా.), ఉండ్రాజవరం (మం.,), పిన్-534156.,
4) శ్రీమతి బలుసు లలిత, భర్త : శ్రీ బలుసు పద్మానాభం, పార్ట్‌నర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. **5) అలపాటి దేవికరాణి, భర్త : నెక్కలపూడి రమణ, పార్ట్‌నర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్,** సి-407, ప్యాలస్ హైట్స్, టోల్ గేట్ దగ్గర, శివాజీనగర్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం, పిన్-530046.

బకాయి మొత్తం : రూ.9,55,46,983/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు

స్థిరాస్తి వివరములు : ఆస్థి నెం.-1 : ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/1, 2, 4, 5, 6, 7, 8, 18, 19 & 78/2, 3, 4 లలో ఉన్న ఎ.2.82 సెంట్లు రెసిడెన్షియల్ సెమి అర్బన్ ఖాళీ భూమి యావత్తు ఆస్తి **శ్రీ బలుసు పద్మనాభం, తండ్రి : వెంకటరావు** గారి పేరున ఉన్నది.

ఐటమ్ నెం.1 : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/18లో ఉన్న ఎ 0.22 సెంట్లు భూమి యావత్తు ఆస్తి నకు **హద్దులు : ఉత్తరం :** శ్రీ గుండం శివ రామిరెడ్డి గారి ద్వారా హక్కుదారునికి అమ్మిన భూమి, **తూర్పు :** శ్రీ గుండం శివ రామిరెడ్డి గారి ద్వారా హక్కుదారునికి అమ్మిన భూమి, **దక్షిణం :** రోడ్, **పడమర :** శ్రీ పోతల చిన్నోడు గారి భూమి.

ఐటమ్ నెం.2ఎ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం సందు మొత్తం ఎ 0.66 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/8లో ఎ 0.30 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/18లో ఎ.0.22 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/1లో ఎ 0.10 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/2లో ఎ 0.04 సెంట్ల భూమి. **హద్దులు : తూర్పు :** శ్రీ బొడ్డు సింహాచలం మరియు శ్రీ [illegible]

[illegible]

రిజర్వు ధర: రూ.3,54,64,000/- **ధరావత్తు: రూ.35,46,400/-** **బిడ్ పెంపుదల మొత్తం: రూ.3,55,000/-**

ఇ-వేలం తేది మరియు సమయం: 30.12.2025 మ.12.00 గం.నుండి సా.5.00 గం.వరకు
(10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

ఇ-వేలమునకు సంబంధించిన వివరముల కొరకు https://baanknet.com లింకును సందర్శించగలరు. మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in [illegible] https://baanknet.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(లు), హామీదారు(లు)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తు ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 10.12.2025, ప్రదేశం : భీమవరం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

అంగన్‌వాడీలకు తీపికబురు

ఉమ్మడి జిల్లాకు 5354 కొత్త సెల్‌ఫోన్లు

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఎప్పటి నుంచో నిరీక్షిస్తున్న అంగన్‌వాడీలకు కొత్త స్మార్ట్ ఫోన్లు ఉమ్మడి అనంత జిల్లాకు చేరాయి. రెండు జిల్లాలకు కలిపి 5354 మొబైళ్లు వచ్చాయి. సామ్‌సంగ్ కంపెనీకి చెందిన ఏజెన్సీ నుంచి నేరుగా క్షేత్ర స్థాయిలోని ఐసీడీఎస్ ప్రాజెక్టులకు సరఫరా అయ్యాయి. రెండు మూడు రోజుల్లో అంగన్‌వాడీ కార్యకర్తలకు పంపిణీ చేసే ప్రక్రియ మొదలు కానుంది. ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త, సూపర్‌వైజర్, బ్లాక్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ (బీపీసీ)లకు సెల్‌ఫోన్లను ఇవ్వనున్నారు. అనంత జిల్లాకు 2,404, శ్రీసత్యసాయి జిల్లాకు 2,950 ప్రకారం చేరాయి.

5జి నెట్‌వర్క్‌తో..

అంగన్‌వాడీలు ప్రతి రోజూ బాల సంజీవని, పోషణ్ ట్రాకర్, మాతృవందన యోజన.. తదితర యాప్‌ల ఆధారంగా విధులు నిర్వర్తించాలి. పిల్లల పోషణ, బరువు, ఎత్తు కొలతలు.. వంటి వాటిని నమోదు చేయాలి. స్మార్ట్ ఫోన్ లేనిదే పని జరగని పరిస్థితి ఉంది. గత వైకాపా ప్రభుత్వం ఇదే కంపెనీ మొబైళ్లు ఇచ్చినా పట్టుమని ఆరు నెలలు పని చేయలేదు. 2జీ ఫోన్లను ఇవ్వడంతో సమస్యలు తలెత్తాయి. దీంతో నాలుగేళ్లుగా నానా అవస్థలు పడుతున్నారు. ఈనేపథ్యంలో ప్రస్తుతం 64 జీబీ మెమరీ కార్డు, 5జి నెట్‌వర్క్ కలిగిన స్మార్ట్‌ఫోన్లను ఇవ్వనున్నారు.

టెట్‌కు 866 మంది హాజరు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే : ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)లు బుధవారం ఆరంభమయ్యాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 7 కేంద్రాల్లో జరిగాయి, మొదటి రోజు 866 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 940 మందిని కేటాయించగా 74 మంది గైర్హాజరయ్యారు. అనంతలక్ష్మి, గేట్స్, సీవీ రామన్, ఎస్ఆర్ఐటీ, ఎస్వీఐటీ, నేషనల్ చర్చ్, తాడిపత్రి ఇంజినీరింగ్ కళాశాలల్లో పరీక్షలు నిర్వహించారు. ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలు పరీక్షలు జరిగాయి. రెండు విడతల్లో కలిపి 92.13 శాతం హాజరయ్యారు.

పప్పుసెనగ పండేనా?

- అన్నదాతల్లో తెగులు గుబులు
- పురుగు ఉద్ధృతితో దిగుబడిపై ప్రభావం

కణేకల్లు మండలం ఎన్.హనుమాపురంలో తెగులు సోకిన పప్పుసెనగ పంట

న్యూస్‌టుడే, ఉరవకొండ, కణేకల్లు

ఎన్నో ఆశలతో పప్పుసెనగ పంట సాగు చేసిన అన్నదాతలను వాతావరణంలో మార్పులు నట్టేటా ముంచేలా ఉన్నాయి. ఎంతో శ్రమించి, రూ.వేలల్లో పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటకు చీడపీడలు ఆశిస్తున్నాయి. దీనివల్ల ఆశించిన దిగుబడి దక్కక.. పెట్టుబడి కూడా వచ్చేలా లేదని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనంతపురం జిల్లాలోని నల్లరేగడి నేలల్లో రబీ సీజన్‌లో పప్పుసెనగ పంట సుమారు 1.20 లక్షల ఎకరాల్లో సాగైంది. గతేడాది కంటే సాగు విస్తీర్ణం తగ్గినప్పటికీ ఉరవకొండ, గుంతకల్లు, కణేకల్లు, తాడిపత్రి తదితర ప్రాంతాల్లో సాగు పెరిగింది. ఇప్పటికే రైతులకు ఎకరాకు రూ.15 వేల వరకు పెట్టుబడి పెట్టారు.

సాధారణంగా ఎకరాకు రూ.6 నుంచి 10 బస్తాల దిగుబడి రావాల్సి ఉంది. ఈసారి 2 బస్తాలకు మించి వచ్చే పరిస్థితులు కనిపించడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అకస్మాత్తుగా ఎండుతూ..

ఆశాజనకంగా ఉన్న పంటకు అకస్మాత్తుగా ఎండు తెగులు ఆశిస్తోంది. దీంతో మొక్కలు ఎండుముఖం పట్టాయి. ప్రతికూల వాతావరణ ప్రభావంతో పచ్చపురుగు ఆశించి ఆకులను తినేస్తోంది. ఖరీదైన మందులు పిచికారీ చేసినా నియంత్రణ కావడం లేదని రైతులు వాపోతున్నారు. మరోవైపు పురుగు మందుల దుకాణాదారులు నాసిరకం మందులు అధిక ధరలకు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలాగైతే కనీసం పెట్టుబడులు కూడా దక్కేలా లేవు. ఇక కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయం. కాపు దశలో ఉన్న పంటను ఎలా కాపాడుకోవాలో తెలియక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

సస్యరక్షణ చర్యలతోనే నివారణ

-ఉమామహేశ్వరమ్మ, జిల్లా వ్యవసాయాధికారిణి

జిల్లాలోని పప్పుసెనగ పంటకు ఎండు తెగులు సోకుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. క్షేత్రస్థాయికి వెళ్లి రైతులకు సలహాలు, సూచనలు అందించాలని ఏఓలను ఆదేశించాం. ఎండుతెగులు నియంత్రణకు కాపర్ ఆక్సీక్లోరైడ్.. లీటరు నీటికి 3 గ్రాముల పొడిని కలిపి పిచికారీ చేయాలి. ప్రాథమిక దశలోనే తెగులు సోకిన మొక్కలు తొలగిస్తే వ్యాప్తి తగ్గుతుంది. పచ్చపురుగు నివారణకు ఫ్లూబెండమైడ్ ఎకరాకు 125 గ్రాములు ఇమామెక్టిన్ బెంజాయెట్ 90 గ్రాముల చొప్పున పిచికారీ చేస్తే తెగుళ్లు నియంత్రించవచ్చు.

సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక లోపం

గార్లదిన్నె స్టేషన్‌లో ఆగిన కుర్లా ఎక్స్‌ప్రెస్

అనంతపురం (రైల్వే), న్యూస్‌టుడే: సిగ్నలింగ్ వ్యవస్థలో తలెత్తిన సాంకేతిక లోపంతో కుర్లా ఎక్స్‌ప్రెస్ రైలు గార్లదిన్నె సమీపంలో బుధవారం మధ్యాహ్నం ఆగిపోయింది. 2 గంటలకు గార్లదిన్నె స్టేషన్ సమీపానికి చేరుకున్న రైలు ఎదురుగా స్తంభంపై ఎరుపు, ఆకుపచ్చ రెండు రంగుల లైట్లు వెలుగుతుండటంతో లోకో పైలట్ రైలును ఆపేశాడు. సాధారణంగా ఆకుపచ్చ రంగు లైటు వెలిగితే రైలును ముందుకు నడపాలని సంకేతం. ఎరుపు లైటు వెలిగితే ఆపాలని సంకేతం. కానీ గార్లదిన్నె సమీపంలో సిగ్నల్ వ్యవస్థ సరిగా పని చేయకపోవడంతో రెండు రంగుల లైట్లు వెలిగాయి. దీంతో రైలు వెళ్లాలా లేక ఆపాలా? అనే సందేహం రావడంతో లోకోపైలట్ ఆపేశాడు. సుమారు 20 నిమిషాల తర్వాత సిగ్నల్స్‌ను సరి చేసిన తర్వాత రైలును అనంతపురానికి పంపారు. ఈ రైలు లోకమాన్యతిలక్ నుంచి కోయంబత్తూరుకు వెళుతుండగా (11013) ఈ ఘటన చోటు చేసుకుంది. భద్రతా విభాగంలో అధికారులు నిర్లక్ష్యం వ్యవహరించడంతో ఇలాంటి పొరపాట్లు జరుగుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు.

గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద రహదారిపై వరుస కట్టిన పత్తి వాహనాలు

తీరాయి బారులు.. తప్పవు బాధలు

గుత్తి, న్యూస్‌టుడే: అన్నదాతలు ఆరుగాలం శ్రమించి.. అప్పులు చేసి.. పెట్టుబడి పెట్టి.. పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కని పరిస్థితులు నెలకొన్నాయి. పైగా పంట ఉత్పత్తులను విక్రయించాలంటే పడరాని పాట్లు పడాల్సిన దుస్థితి. కనీసం పెట్టుబడి వ్యయం కూడా చేతికి అందడం లేదని పత్తి రైతులు వాపోతున్నారు. ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ కర్షకులు బుధవారం తెల్లవారుజామునే గుత్తిలోని మార్కెట్ యార్డు బాట పట్టారు. వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు తాము పండించిన పత్తిని వాహనాల్లో తరలించారు. పత్తి లోడు వాహనాలతో వచ్చిన రైతులు కొనుగోలు అధికారుల కోసం నిరీక్షించారు. తమ ఇళ్లలో నిల్వ ఉంచుకున్న పత్తిని గుత్తిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి తరలిస్తున్నారు. దీంతో పత్తికొండ రోడ్డు పొడవునా వాహనాలు బారులు తీరాయి. నిబంధనల పేరుతో సీసీఐ అధికారులు కొనుగోలుకు నిరాకరిస్తుండటంతో రైతులు గత వారమే రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు.

మరొకరికి 'స్క్రబ్ టైఫస్' పాజిటివ్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: 'స్క్రబ్ టైఫస్' మహమ్మారి క్రమేణా అలజడి రేపుతోంది. ఇన్నాళ్లూ జ్వర ప్రభావం లేదని భావించారు. రెండు రోజులుగా బాధితుల సంఖ్య తెరపైకి వస్తోంది. మొన్న ఇద్దరు బాలికలకు స్క్రబ్ టైఫస్ జ్వరం సోకినట్లు నిర్ధారణ అయింది. తాజాగా.. మరొకరికి పాజిటివ్ తేలింది. హిందూపురం మండలం కిరికెర గ్రామానికి చెందిన మహిళకు ఈ జ్వరం సోకినట్లు నిర్ధారించారు. ప్రస్తుతం అనంతపురం సర్వజన ఆస్పత్రి ఐసీయూలో ఆమె చికిత్స పొందుతున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి దాకా 102 మంది అనుమానితుల నుంచి రక్తనమూనాలను సేకరించారు. వారిలో ఆరుగురికి పాజిటివ్ ఉన్నట్లు తేలింది. ఇప్పటి దాకా రాప్తాడు, అనంత నగరం, గుమ్మఘట్ట, మడిగుబ్బ, హిందూపురం ప్రాంతాల నుంచి పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి.

అవగాహన కార్యక్రమాలు ఏవీ?

స్క్రబ్ టైఫస్ అంటువ్యాధి కాదు. అయినా.. ప్రజల్లో భయం వెంటాడుతోంది. మహమ్మారి చాపకింద నీరులా పాకుతోంది. ఇలాంటి తరుణంలో ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాల్సి ఉంది. ఈమేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ ఎక్కడా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న దాఖలాలు లేవు. మరోవైపు డెంగీ, మలేరియా, గన్యా.. వంటి విష జ్వరాలు పెరుగుతున్నాయి. స్క్రబ్ టైఫస్ లక్షణాలు కొన్ని విష జ్వరాల తరహాలోనే ఉంటాయి. అనుమానితుల నుంచి రక్తనమూనాలు తీయడంలో పీహెచ్‌సీ, సీహెచ్‌సీల సిబ్బంది బాగా వెనుకబడ్డారు. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, అక్టోబరు నుంచి ఈ జ్వర ప్రభావం కనిపిస్తోంది. ఇప్పటి దాకా కేవలం 102 నమూనాలే పరీక్షించడం గమనార్హం.

దేవాదాయశాఖలో ఇంటి దొంగలు

- పలు ఆలయాల్లో సిబ్బంది చేతివాటం
- కఠిన చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు విఫలం

- ఉరవకొండ కేంద్రంగా ఉన్న గవి మఠానికి కర్ణాటకలోని తుమకూరులో వాణిజ్య భవన సముదాయం ఉంది. కొన్నేళ్లుగా అద్దె సొమ్మును మఠం ఖాతాలో జమ చేయడం లేదు. చర్యలు తీసుకోవాలని మూడేళ్లుగా ఆర్‌జేసీ స్థాయి అధికారి ఆదేశాలిస్తున్నా ఇక్కడి అధికారుల్లో స్పందన లేదు. అక్రమార్కులతో కుమ్మక్కయ్యారనే ఆరోపణలకు బలం చేకూర్చేలా అధికారుల తీరు ఉండటం గమనార్హం.
- గతేడాది డిసెంబరులో ఓ భక్తురాలు తన నగలన్నింటినీ మూటకట్టి పెన్నహోబిలం ఆలయ హుండీలో వేశారు. ఈఏడాది మార్చిలో హుండీలో కానుకలు లెక్కిస్తుండగా నగల మూట మాయమైనట్లుగా పూజారి గుర్తించారు. విషయం బయటకు పొక్కడంతో దొంగిలించిన బంగారు మూటను మళ్లీ హుండీలో వేశారు. ఇంత జరిగినా ఆలయ ఈవో ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం. 50 రోజుల తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇప్పటివరకు సమగ్ర విచారణ చేయకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
- 2023, సెప్టెంబరులో కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయంలో చీఫ్ సెక్యూరిటీ అధికారే హుండీలో నగదు దోచుకోవడం కలకలం రేపింది. భద్రతా అధికారిగా ఉన్న కృష్ణారెడ్డి సుమారు 8 సార్లు హుండీలో దొంగతనం చేసినట్లు సీసీ కెమెరాల్లో రికార్డయింది. చోరీ జరిగిన వెంటనే సీసీటీవీలు పరిశీలించకపోవడం, నిందితుడు పారిపోయేందుకు అవకాశం ఇవ్వడంపై ఇప్పటికీ స్పష్టత లేదు.
- కదిరి గ్రామీణం పరిధిలోని గంగమ్మ ఆలయంలో ఏకంగా ఈవో మురళీకృష్ణ అమ్మవారి నగలను కాజేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. గుడిలో 5 కిలోల వెండి, చీరలు, విలువైన వస్తువులను తీసుకెళుతుండగా భక్తులు పట్టుకున్నారు.

ఈనాడు, అనంతపురం: కంచే చేను మేసిన చందంగా ఆలయాలను పరిరక్షించాల్సిన దేవాదాయశాఖలోని కొందరు అధికారులు, సిబ్బందే అక్రమాలకు తెగపడుతున్నారు. నిస్సిగ్గుగా చోరీలకు పాల్పడుతూ సదరు శాఖకు తలవొంపులు తీసుకొస్తున్నారు. ఉన్నతాధికారుల ఉదాసీనత, నిర్లక్ష్యం కారణంగానే కిందిస్థాయి సిబ్బంది రెచ్చిపోతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఉమ్మడి అనంత జిల్లాలోని ప్రముఖ ఆలయాల్లో ఇటీవల జరిగిన ఘటనలే ఇందుకు నిదర్శనం. ఆలయాన్ని కాపాడాల్సిన భద్రత అధికారే హుండీని దోచేయడం.. ఈవో స్థాయి అధికారే దొంగతనానికి పాల్పడటం వంటి ఘటనలు దేవాదాయశాఖకు మాయని మచ్చగా మిగిలిపోతున్నాయి. తాము దేవుడికి విరాళంగా ఇచ్చిన సొమ్ము, అభరణాలు భద్రంగా ఉంటాయనే నమ్మకం భక్తుల్లో రోజురోజుకు సన్నగిల్లుతోంది.

అక్రమాలపై ఉదాసీనత

పలుచోట్ల ఈవోల కనుసన్నల్లోనే అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతోపాటు రాజకీయ సిఫార్సులతో ఆలయాల్లో తిష్టవేసిన కొందరు కిందిస్థాయి సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వారి అవినీతిపై చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులు సైతం వెనకాడుతున్నారు. పలుచోట్ల ఈవోలు వారితో చేతులు కలిపి అందినకాడికి దేవుడి సొమ్మును దోచుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఇటీవల జరిగిన ఘటనల్లో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొక్కుబడిగా కేసులు నమోదు చేసి పూర్తిస్థాయిలో విచారించకుండానే చేతులు దులుపుకొంటున్నారు.

తాడిపత్రి మండలం ఆవుల తిప్పాయపల్లిలో అధ్వానంగా మారిన రోడ్డు

గ్రామీణ రహదారులకు మహర్దశ

భారీగా నిధుల కేటాయింపు

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: అనంత జిల్లాలో గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టనుంది. పల్లెపండగ 2.0 పేరుతో ప్రభుత్వం పంచాయతీ రహదారులకు నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర మూలధన పెట్టుబడులపై ప్రత్యేక సహాయపథకం (సాస్కీ) కింద నిధులు కేటాయించింది. 27 రహదారులకు రూ.85.05 కోట్లు మంజూరయ్యాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించారు. ఈ నిధులతో తారు, సిమెంటు రోడ్లు నిర్మించనున్నారు.

జియో పోర్టల్ ద్వారా సర్వే

దెబ్బతిన్న రహదారులను జియో పోర్టల్ ద్వారా గుర్తించి, అభివృద్ధికి ఎంపిక చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ నిధులతో పాటు ఈ ఏడాది, వచ్చే ఏడాది రుణాలు, పూర్వోదయం, రాయలసీమ ప్యాకేజీ నిధులను ఈ పనులకు అనుసంధానం చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మంజూరు (రూ.కోట్లలో) ఇలా..

గుంతకల్లు మండలానికి 3.92, గుత్తి 6.62, కళ్యాణదుర్గం 11, ఆత్మకూరు 2.97, కణేకల్లు 4.19, బొమ్మనహాళ్ 5.66, శింగనమల 2.38, గార్లదిన్నె 3.66, బుక్కరాయసముద్రం 3.88, యాడికి 4.48, తాడిపత్రి 3.08, వజ్రకరూరు 6.16, ఉరవకొండ 4.13, బెళుగుప్ప మండలానికి 9.39 వెచ్చించనున్నారు.

ధర్మవరంలో నేడు వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ

మధ్యప్రదేశ్ సీఎం మోహన్‌యాదవ్ రాక

సభాస్థలిని పరిశీలిస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్ తదితరులు

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరంలో భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ ఏర్పాట్లను బుధవారం భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్ పరిశీలించారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కూడలి వద్ద ఏర్పాటు చేసిన వాజ్‌పేయీ కాంస్య విగ్రహాన్ని గురువారం మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఆవిష్కరించనున్నారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో బహిరంగ సభ జరగనుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, భాజపా ముఖ్య నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి శ్రేణులు పాల్గొననున్నారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మవరం నుంచి అటల్ మోదీ సుపరిపాలన యాత్ర ప్రారంభిస్తున్నామన్నారు. 2087 మంది పదోతరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తామన్నారు. మాధవ్ మాట్లాడుతూ వాజ్‌పేయీ విగ్రహావిష్కరణకు ప్రజలు తరలిరావాలన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం ప్రాంత అభివృద్ధికి పాటుపడుతున్నారని కొనియాడారు. మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు, భాజపా జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, దేవానంద్, సాకే ఓబిలేసు, జింకా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సిమెంటు పెచ్చు... ఎవరి మీదైనా పడొచ్చు

న్యూస్‌టుడే, ఉరవకొండ: ఐదు తరగతులు... ఉన్నది ఒకే గది.!! అది కూడా పూర్తిగా శిథిలమైంది. దీంతో నిత్యం విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. ఉరవకొండ మండలం రాచర్లతండా ప్రాథమిక పాఠశాలలో ఒకే గదిలో బోధిస్తున్నారు. పైకప్పు పూర్తిగా శిథిలమైంది. పెచ్చులూడి పడతాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బయట వరండా వద్ద ఎక్కడికక్కడ నెర్రలు వచ్చాయి. ఐదేళ్లుగా ఈ భవనం ఆధునికీకరణకు కనీస చర్యలు చేపట్టిన దాఖలాల్లేవు. తరగతుల నిర్వహణకు ప్రత్యామ్నాయ అవకాశాలు లేకపోవడంతో ఉపాధ్యాయులు ప్రమాదకర స్థితిలో బోధన చేయాల్సి వస్తోంది. తాత్కాలికంగా రేకుల షెడ్డు లాంటిది ఏర్పాటు చేసి అందులో తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం

- మల్లారెడ్డి, ఉప విద్యాధికారి

ఇటీవల మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో నియోజకవర్గంలోని పాఠశాలల్లో మరమ్మతులకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపాం. నిధులు రాగానే ఈ పాఠశాలకు మొదటి ప్రాధాన్యంగా మరమ్మతులు చేయించి విద్యార్థుల ఇబ్బందులు తీరుస్తాం.

అనంతపురం డిపోలో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే ప్రాంతం

ఈ-బస్సులు వచ్చేస్తున్నాయ్!

ఇక డీజిల్ వాహనాలకు కాలం చెల్లినట్లే

డిపో : అనంతపురం	
రానున్న ఈ-బస్సులు	: 50
ప్రస్తుతం ఉన్న బస్సులు	: 104

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే : ఆర్టీసీలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టనున్నారు. ప్రయోగాత్మకంగా ఇంధన కొరతను అధిగమించడానికి ఈ-బస్సులను తీసుకురానున్నారు. రాబోయే రోజుల్లో రహదారులపై ఈ-బస్సులు రయ్ రయ్ అంటూ సేవలు అందివ్వనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన జిల్లాలకు మాత్రమే ఈ-బస్సులను మొదట అందజేస్తారు. ఆతర్వాత దశలవారీగా ఇతర అత్యవసరం అయిన డిపోలకు స్క్రాబ్ అయిన వాటి స్థానంలో కొత్తవి అందజేస్తారు. ఉమ్మడి అనంతపురం ప్రాతిపదికన పరిగణనలోకి తీసుకొని మొదట అనంతపురానికి మాత్రమే ఇవ్వాలని నిర్ణయించారు.

అనంత డిపోలో ఛార్జింగ్ స్టేషన్లు

ఈ-బస్సులు ఉంచడానికి నిబంధనల ప్రకారం కనీసం ఎకరా స్థలం ఉండాలి. అనంతపురం డిపోలో స్థలం ఉన్నా కూడా ఇప్పటికే షెడ్లు ఏర్పాటు చేశారు. ఈక్రమంలో కొంత స్థలం తక్కువ అయ్యే అవకాశం ఉండటంతో ప్రస్తుతం తర్జన భర్జన పడుతున్నారు. ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. డిపోలో ఖాళీగా ఉన్న ప్రదేశంలో ప్రహరీ చుట్టూ ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంది. అయితే కొంత స్థలం తక్కువ వస్తుంటంతో ఏమి చేయాలని తర్జన భర్జన పడుతున్నారు.

- ఆర్ఎం కార్యాలయం సమీపంలో ఖాళీ ప్రదేశం ఉన్నా అక్కడ ఏర్పాటు చేయడానికి రక్షణ ఉండదన్న యోచనలో ఉన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రధాన కేంద్రాలకు రూట్లు అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలోని అన్ని ప్రధాన కేంద్రాలకు ఈ-బస్సులను అనంతపురం డిపో కేంద్రంగా రూట్లు ఏర్పాటు చేయబోతున్నారు.

ఏయే మార్గాల్లో తిప్పుతారంటే?

అనంతపురం పరిధిలోని తాడిపత్రి, గుంతకల్లు, గుత్తి, ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం, శ్రీసత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, హిందూపురం ప్రాంతాలకు ఈ-బస్సులు వెళ్లే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

అత్యవసరం ఉన్న డిపోలకు సర్దుబాటు

అనంతపురం జిల్లాలోని అన్ని డిపోల్లో 15 ఏళ్లు దాటిన ఆర్టీసీ బస్సులను తుక్కుకు పంపనున్నారు. అనంతపురం డిపోలో ఇటీవలే నాలుగు బస్సులను తుక్కుకు పంపారు. ఏప్రిల్, మే నెలల్లో మరో 3 బస్సులకు 15 ఏళ్లు పూర్తవుతాయి. ఆలోగా ఈ-బస్సులు వచ్చే అవకాశం ఉంది. గడువు ముగిసిన బస్సులను వినియోగించకుండా ఉంటారో.. ఆ డిపోలకు అనంతపురంలో మిగులులో ఉన్న డీజిల్ బస్సులను సర్దుబాటు చేయనున్నారు.

రాబోయేది అనంతపురానికి మాత్రమే..

-శ్రీలక్ష్మి, జిల్లా ప్రజారవాణా అధికారిణి

రాబోయే రోజుల్లో ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే కొత్తవి రాబోతున్నాయి. గడువు ముగిసిన డీజిల్ బస్సులు ఉండవు. అనంతపురానికి మాత్రమే ఈ-బస్సులు రాబోతున్నాయి. ఇంకా విధి విధానాలు రావాల్సి ఉంది.

అరటి ఎగుమతులకు సహకరించండి

గుంతకల్లు డీఆర్ఎంను కోరిన కలెక్టర్

గుంతకల్లు, న్యూస్‌టుడే: జిల్లాలో పండిన అరటిని ఉత్తర భారతదేశంలోని రాష్ట్రాలకు ఎగుమతి చేసేందుకు రైల్వే నుంచి సహకారం అందించాలని గుంతకల్లు డీఆర్ఎంను జిల్లా కలెక్టర్ ఆనంద్ కోరారు. బుధవారం గుంతకల్లు వెళ్లిన కలెక్టర్ డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాను కలిశారు. జిల్లా రైతులు పండిస్తున్న అరటిని ముంబయి, దిల్లీకి రవాణా చేయడానికి అధిక వ్యయం అవుతుండటంతో వ్యాపారులు ముందుకు రావడం లేదని కలెక్టర్ తెలిపారు. రైల్వే ద్వారా తక్కువ ఖర్చుతో ఇతర రాష్ట్రాలకు రవాణా చేయగలిగితే వ్యాపారులు ఆసక్తి చూపుతారని, ఇక్కడి రైతులకు మంచి ధర లభిస్తుందని వివరించారు. ఏటా కనీసం 10 లక్షల టన్నుల అరటిని ఉత్తర భారతదేశానికి ఎగుమతి చేసేందుకు సహకారం అందించాలని కోరారు. ఇదే క్రమంలో ప్రస్తుతం ఉన్న రవాణా ఛార్జీలను కాస్త తగ్గిస్తే రైతులకు ఉపయుక్తంగా ఉంటుందని విన్నవించారు. ఇందుకు డీఆర్ఎం సానుకూలంగా స్పందించి రైల్వే తరపున సహకారం అందించడానికి అంగీకరించినట్లు తెలుస్తోంది.

(c) eenadu

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు(గురువారం) ఉదయం 10 గంటలకు శ్రీవారికి ఆర్జిత కల్యాణం. 6 గంటలకు సాధారణ దర్శనం. 7 నుంచి తొమ్మిది గంటల మధ్య స్వర్ణకవచ, అభిషేక పూజలు ఉంటాయి. తర్వాత 9 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8.30 వరకు భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుంది.

అధిక లాభాలంటూ.. అమాంతం దోపిడీ!

సైబర్ నేరగాళ్ల వలలో పలువురు విలవిల

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే : కష్టపడి సంపాదించిన డబ్బును ఒక్క క్లిక్‌తో సైబర్ మోసగాళ్ల పాలవుతోంది. ఇటీవల ఇన్వెస్టు మెంటు ఫ్రాడ్, ఏపీకే ఫైళ్ల మోసాలు అధికంగా జరుగుతున్నాయి. వాట్సప్ ద్వారా వచ్చే ఎస్బీఐ రివార్డ్స్, పీఎం కిసాన్ సబ్సిడీలే కాకుండా ప్రభుత్వ లేదా బ్యాంకింగ్ ఆఫర్ల పేరిట వచ్చే ఏపీకే ఫైల్స్‌పై క్లిక్ చేయడం చాలా ప్రమాదకరం. అలా చేయడం వల్ల ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా వ్యక్తిగత సమాచారం హ్యాకర్ల చేతికి వెళ్లే అవకాశం ఉంది.

● హ్యాకర్లు తయారు చేసిన ఏపీకే ఫైళ్లలో మాల్‌వేర్ లేదా స్పైవేర్‌లు ఉంటాయి. ఇన్‌స్టాల్ చేసిన వెంటనే ఫోన్‌లో ఉన్న ఎస్ఎంఎస్, బ్యాంకింగ్ ఓటీపీ, పాస్‌వర్డులు గుర్తిస్తాయి. స్క్రీన్ రికార్డింగ్, కీ లాగింగ్ వంటివి చేస్తూ బ్యాంక్ యాప్‌లను మోసపూరితంగా యాక్సెస్ చేస్తాయి. అలాగే యూపీఐ యాప్‌లు ద్వారా డబ్బులు లాగేస్తారు.

▶ అనంత నగరానికి చెందిన ఓ ప్రైవేటు ఉద్యోగికి ఇటీవల స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల కోసం చూస్తుండగా.. ఫేస్‌బుక్‌లో ఏ4 ఆనంద్ రాఠీ స్టాక్ గ్రూప్ అని కనపడింది. అందులో చేరాడు. మోసగాళ్లు బ్లాక్ ట్రేడింగ్‌లో మార్గనిర్దేశం చేసి, లాభాలు వస్తాయని నమ్మబలికారు. ‘ ఫుజియామా పవర్ సిస్టమ్స్’లో పెట్టుబడి పెట్టాలంటూ ప్రోత్సహించారు. తొలుత రూ.10 లక్షలు పంపమని అడిగారు. రెండు గంటల తర్వాత రూ.3 లక్షలు లాభాలు పొందారనీ... డ్రా చేసుకోవడానికి మరో రూ.7.8 లక్షలు పంపమని డిమాండ్ చేశారు. దీంతో మోసపోయానని గుర్తించిన బాధితుడు బ్యాంకు ఖాతాను పరిశీలించగా మొత్తం నగదు కాజేశారు.

▶ నగరానికి చెందిన ఓ ఉద్యోగి విధుల్లో ఉండగా వాట్సప్‌కు ‘పీఎం కిసాన్’ పేరుతో ‘ఏపీకే’ ఫైల్ వచ్చింది. దాన్ని క్లిక్ చేశాడు. కాసేపటికి తన బ్యాంకు ఖాతా హ్యాక్ అయినట్లు గుర్తించాడు. అప్పటికే రూ.18 వేలు తన ఖాతా నుంచి మరో ఖాతాకు బదిలీ అయింది.

మూడు నెలల్లో 200లకు పైగా...

అనంతపురం జిల్లాలో ఈ ఏడాది ఆగస్టు నుంచి డిసెంబరు మొదటి వారం వరకు 73 ఏపీకే ఫైల్స్, 128 ఇన్వెస్టుమెంటు ఫ్రాడ్ కేసులు రిజిస్టర్ అయ్యాయి. అవగాహన ఉన్న వారే ఫిర్యాదులు చేస్తున్నారు. కొందరు ఫిర్యాదు చేయడానికి ముందుకు రావడం లేదు.

అనవసర యాప్‌లు, ఫైళ్ల జోలికెళ్లొద్దు

ప్రజల అవసరాలను ఆసరా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. పలు ఫైల్స్, లింక్‌లను పంపుతుంటారు. వాటిని క్లిక్ చేస్తే వినియోగదారుడి ఖాతా ఖాళీ అయినట్లే. వాటిని గుర్తించి డిలీట్ చేయాలి. ఏదైనా సైబర్ నేరం జరిగితే 1930 అనే నంబరుకు ఫిర్యాదు చేయాలి. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. సైబర్‌క్రైమ్. జీవోవీ.ఇన్ అనే వెబ్‌సైటు ద్వారా సైబర్ నేరాన్ని నివేదించవచ్చు.

- జగదీశ్, ఎస్పీ, అనంతపురం జిల్లా

సేంద్రియ సాగు శ్రేయస్కరం

రైతులకు పరికరాలు అందజేసిన టింబక్టు ప్రతినిధులు

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: సేంద్రియ సాగు శ్రేయస్కరమని, రైతులంతా ఆ దిశగా దృష్టి సారించాలని టింబక్టు కలెక్టివ్ వ్యవస్థాపకులు మేరీ వట్టమల్లి, ఈడీ సుబ్బు పేర్కొన్నారు. మండల కేంద్రానికి సమీపంలోని సంస్థ కేంద్ర కార్యాలయ ఆవరణలో ముస్టికోవెల పంచాయతీలోని మూడు గ్రామాలు, రామగిరి మండల రైతులు 46 మందికి తుంపర సేద్యపు పరికరాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక్కో యూనిట్‌కు రాయలసీమ వాటర్ ప్రాజెక్టు కార్యక్రమం ద్వారా అందించామన్నారు. ఒక్కో యూనిట్‌లో 41 పైపులు, స్ప్రింక్లర్లు ఉంటాయన్నారు. యూనిట్ ధర రూ. 35,600 కాగా అందులో ప్రభుత్వ రాయితీ 50 శాతం పోను మిగతా సొమ్ములో రైతు వాటాగా రూ. 4450 చెల్లించగా, సంస్థ ద్వారా రూ.13,350 చెల్లించామన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రోగ్రాం మేనేజర్ మహేష్, శ్రీకాంత్, రమేష్, అక్కిన్ మేనేజర్ మహిత, జయశ్రీ, ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

చెక్కు అందజేస్తున్న పరిటాల శ్రీరామ్

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలోని ఎనుములవారి పల్లి గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త గంగులప్ప జూన్‌లో రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. తెదేపా సభ్యత్వం ఉండటంతో ప్రమాద బీమా కింద రూ. 5 లక్షలు మంజూరైంది. బుధవారం అనంతపురంలో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ చేతుల మీదుగా గంగులప్ప భార్య రాములమ్మకు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి మనోహర్, నాయకులు నరసింహులు, మల్లికార్జున పాల్గొన్నారు.

నేడు సీపీఐ వందేళ్ల సంబరం

ఆజాద్‌నగర్ (అనంతపురం),న్యూస్‌టుడే: అనంతపురం జిల్లా కేంద్రంలో గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) వందేళ్ల వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించనున్నాయి. నగరంలోని లలిత కళా పరిషత్ వేడుకలకు వేదిక కానుంది. ఈ వేడుకల్లో పాల్గొనడానికి జాతీయ అగ్రనాయకులతో పాటు రాష్ట్ర నాయకులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీష్ బుధవారం నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అనంతపురంలో సీపీఐ సమితి ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో సమాజ మార్పునకు కృషి చేసిన యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మానం చేస్తామన్నారు. వేడుకలకు కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు.

పీఏబీఆర్‌కు తగ్గిన ఇన్‌ఫ్లో



రెండు గేట్ల ద్వారా దిగువకు వెళ్తున్న నీరు

ఉరవకొండ, న్యూస్‌టుడే: పీఏబీఆర్‌కు ఇన్‌ఫ్లో తగ్గింది. బుధవారం లింకు కాలువ, హంద్రీనీవా ద్వారా కేవలం 250 క్యూసెక్కుల మాత్రమే జలాశయంలోకి చేరాయి. రెండు గేట్ల ద్వారా దిగువకు 460 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగింది. కుడికాలువ ఎస్కేప్‌ఛానల్ ద్వారా ఎంపీఆర్‌కు 150 క్యూసెక్కులు వెళ్తున్నాయి. ప్రస్తుతం జలాశయంలో 5.180 టీఎంసీల నీరు నిల్వ ఉందని జలాశయం అధికారులు తెలిపారు.

21న హిందూ సమ్మేళనం

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరంలో ఈనెల 21న హిందూ సమ్మేళనం నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రచార గోడపత్రాలను ఎన్డీఏ కార్యాలయంలో బుధవారం విశ్వహిందూ పరిషత్ నాయకులతో కలసి మంత్రి సత్యకుమార్‌యాదవ్ ఆవిష్కరించారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నామని విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచెర్ల వేణుగోపాల్ అన్నారు. కార్యక్రమంలో సమ్మేళన నిర్వహణ కార్యదర్శి సీకే వివేకానంద, శింగనమల కిశోర్, భాజపా జాతీయ కార్యవర్గ సభ్యుడు అంబటి సతీష్ పాల్గొన్నారు.

కోర్టు నిర్వహణలో ఉద్యోగుల పాత్ర కీలకం

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు తదితరులు

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే : కోర్టు నిర్వహణలో ఉద్యోగుల పాత్ర కీలకమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు అన్నారు. ఆయన బుధవారం జిల్లా కోర్టులోని తన చాంబర్‌లో న్యాయశాఖ ఉద్యోగుల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు మాట్లాడుతూ ఉద్యోగులు ఐక్యతతో తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. హక్కులను కాపాడుకుంటూ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. కక్షిదారులకు న్యాయ సహాయం సులభంగా అందేలా ఉద్యోగులు కృషి చేయాలన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పదోన్నతుల కోసం కృషి చేస్తామన్నారు. న్యాయశాఖ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు అశోక్‌రెడ్డి, నారాయణ, మహబూబ్‌బాష, రాధాకృష్ణ, కెంచజ్జ, ప్రసాద్, గోపాలకృష్ణ, నాగప్ప, సూర్యనారాయణ, సందీప్, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు, గోవింద తదితరులు పాల్గొన్నారు.

కసాపురం ఆలయ మాస్టర్‌ప్లాన్‌పై ఆరా

కసాపురంలో ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్, ఈవో

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : కసాపురంలో నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయాన్ని కలెక్టర్ ఓ.ఆనంద్ సందర్శించి ఆలయాభివృద్ధి మాస్టర్ ప్లాన్‌పై చర్చించారు. ఆలయం వెనక ఉన్న మురుగు కాలువను పరిశీలించారు. నిధుల విషయమై ఈవో విజయరాజు కలెక్టర్‌కు వివరించారు. ఉచిత దర్శనం కోసం ఏర్పాటు చేసిన ఇనుప లైన్‌ను తొలగించి స్టీల్‌లైన్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్నదాన సత్రాన్ని పరిశీలించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ఆలయాధికారులు పాల్గొన్నారు.

పగలు రెక్కీ.. రాత్రివేళ చోరీలు

● ఐదుగురు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్టు ● రూ.40లక్షల విలువైన నగలు, వెండి సామగ్రి స్వాధీనం

నిందితుల వివరాలు తెలుపుతున్న ఎస్పీ సతీశ్‌కుమార్, చిత్రంలో డీఎస్పీ, సీఐలు

హిందూపురం, న్యూస్‌టుడే: తాళం వేసిన ఇళ్లు ఎక్కడెక్కడ ఉన్నాయో పగలంతా రెక్కీలు నిర్వహించి, రాత్రివేళల్లో చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యులున్న అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.40లక్షలు విలువచేసే బంగారు, వెండి ఆభరణాలు, మూడు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం జిల్లా ఎస్పీ సతీశ్‌కుమార్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులకు వివరాలు తెలిపారు. గుంటూరుకు చెందిన ప్రస్తుతం పరిగి మండలం గొల్లపల్లిలో ఉంటున్న నిందితుడు రత్నరాజు జైళ్లలో పరిచయమైన వారితో ముఠా ఏర్పాటు చేశాడు. అలా ఏర్పడిన ముఠాలోని సభ్యులే హిందూపురం గ్రామీణ మండలం హనుమేపల్లికి చెందిన ఎస్ఎన్ బాబుప్రసాద్, సంతేబిదనూరు గంగారాజు, సురేశ్, కర్ణాటకలోని గౌరిబిదనూరుకు చెందిన సిద్ధిక్‌సాబ్. వీరందరూ పగలు రెక్కీలు జరిపి రాత్రులు చోరీలకు పాల్పడేవారు. హిందూపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో 2023 నుంచి ఇప్పటివరకు అనేక ఇళ్లల్లో దొంగతనాలు చేశారు. పాత నేరస్థులపై నిఘా ఉంచిన నేపథ్యంలో ఈ ముఠా బయటపడింది. నిందితుల నుంచి రూ. 40 లక్షలు విలువచేసే 30.9 తులాల బంగారు నగలు, 3.020 కేజీల వెండి సామగ్రి, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామని, ప్రధాన నిందితుడు రత్నరాజుపై కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లో 55 కేసులు నమోదైనట్లు ఎస్పీ వివరించారు. చోరీ సొత్తును ఎవరూ కొనకూడదని, కొన్నవారిపై కఠినచర్యలు తప్పవన్నారు. ప్రజలు ఇళ్లు, వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ముఠా అరెస్టులో కీలకపాత్ర పోషించిన డీఎస్పీ మహేశ్, అప్‌గ్రేడ్ సీఐ అంజనేయులు, ఎస్సై మునిప్రతాప్, సీఐలు రాజగోపాలనాయుడు, అబ్దుల్‌కరీం, ఎస్సైలు శ్రీధర్, తులసి, సిబ్బంది శివప్రసాద్, సుబ్రహ్మణ్యం, షెక్షావలి, జనార్దన్, రవిలను ఎస్పీ అభినందించి రివార్డులు అందజేశారు. సమావేశంలో గ్రామీణ సీఐ జనార్దన్ పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకొన్న బంగారు, వెండి ఆభరణాలు

రైతులను మోసం చేసిన వ్యాపారికి రిమాండ్

వ్యాపారిని చూపుతూ వివరాలను వెల్లడిస్తున్న ఎస్సై శివ

బెళుగుప్ప(ఉరవకొండ), న్యూస్‌టుడే: రైతుల వద్ద అరువు విధానంలో పప్పుసెనగ, దనియాలు కొనుగోలు చేసి సుమారు రూ. 2.68 కోట్ల డబ్బు ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతున్న బెళుగుప్పకు చెందిన వ్యాపారి విక్రమ్‌ను బుధవారం అరెస్టు చేసినట్లు బెళుగుప్ప ఎస్సై శివ పేర్కొన్నారు. రైతులు చేసేదేమి లేక మార్చిలో బెళుగుప్ప స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సదరు వ్యాపారిపై అప్పట్లోనే కేసు నమోదైంది. పోలీసులు వ్యాపారి కదలికలపై నిఘా పెట్టి బుధవారం గుండ్లపల్లి క్రాస్ వద్ద అరెస్టుచేసి కోర్టులో హాజరు పరచగా జడ్జి రిమాండుకు ఆదేశించినట్లు ఎస్సై వివరించారు. కేసు దర్యాప్తులో పోలీసు కానిస్టేబుళ్లు మహమ్మద్‌బాష, నాగభూషణ కీలకంగా వ్యవహరించారు.

నేడు, రేపు ఆహార కమిషన్ సభ్యురాలి పర్యటన

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వ ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం జిల్లాకు రానున్నారు. ఈ విషయాన్ని ఐసీడీఎస్ ఇన్‌ఛార్జి పీడీ చల్లా లలిత తెలిపారు. ఈనెల 9,10వ తేదీల్లో ఆమె శ్రీసత్యసాయి జిల్లాలో పర్యటించారు. ఇదే నెల 11,12వ తేదీల్లో అనంత జిల్లాలోని పలు ప్రాంతాలను పరిశీలిస్తారు. 11న ఆత్మకూరు, బెళుగుప్ప, కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాలు, 12న పామిడి, గుత్తి, పెద్దవడుగూరు ప్రాంతాలను తిరుగుతారు. ఇక్కడ అంగన్‌వాడీ కేంద్రాలు, వసతి గృహాలు, గురుకులాలు, పాఠశాలలు, చౌకధాన్యపు దుకాణాలు.. తదితర వాటిలో అమలు అవుతున్న ఆహార సంక్షేమ పథకాలను పరిశీలించనున్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్పీ

గోడపత్రాలు విడుదల చేస్తున్న ఎస్పీ జగదీశ్, ఏఐవైఎఫ్ నాయకులు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే : మనిషి ఆరోగ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఎస్పీ జగదీశ్ బుధవారం పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా యువతలో వేగంగా పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం, గుట్కా, గంజాయి, మద్యం వంటి చెడు వ్యసనాల ప్రభావాన్ని అరికట్టే కార్యక్రమంలో భాగంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ‘హలో యువత మేలుకో- చెడు వ్యసనాల నుంచి నిన్ను నువ్వు కాపాడుకో’ పేరుతో ప్రచారం చేయనుంది. ఈ నేపథ్యంలో ప్రచార పోస్టర్లను ఎస్పీ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..మత్తు పదార్థాల వినియోగం, వాటి అనర్థాలపై ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం తమ శాఖ ద్వారా పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తోందన్నారు. సామాజిక బాధ్యతతో యువజన, ప్రజా సంఘాలు సైతం తమ వంతు అవగాహన కల్పించడం ప్రశంసనీయమన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోశ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కళాశాల, గ్రామం, నగరాల్లో యువజన విద్యార్థి వర్గాల్లో విస్తృత ప్రచారం ప్రారంభిస్తామన్నారు. ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు ఆనంద్, కార్యదర్శి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సురేంద్ర, తేజ పాల్గొన్నారు.

అగ్రికల్చర్ ఏడీకి బెదిరింపులు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఏసీబీ ఇన్‌ఫార్మర్ పేరుతో అనంతపురం అగ్రికల్చర్ అసిస్టెంటు డైరెక్టరు (ఏడీఏ)ను బెదిరిస్తున్న ఓ వ్యక్తిని రెండో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల మేరకు.. ఏడీఏ మహబూబ్ అల్తాఫ్ అలీఖాన్‌కు నాలుగు రోజుల నుంచి గార్లదిన్నె మండలం కోటంక గ్రామానికి చెందిన గాండ్ల సురేశ్ ఫోన్ చేసి ఏసీబీ అధికారులకు ఇన్‌ఫార్మర్‌గా పనిచేస్తున్నానని పరిచయం చేసుకున్నాడు. ‘నగరంలో కళ్యాణదుర్గం రోడ్డులో మూడు ఆటోల్లో రవాణా చేస్తున్న నిత్యావసర వస్తువులను సక్రమంగా తనిఖీ చేయకుండా లంచం తీసుకుని మీరు వదిలిపెట్టారు’ నీ మీద ఏసీబీ నిఘా’ పెట్టిందని, ఏసీబీ నుంచి తప్పించుకోవాలంటే నాకు డబ్బులు ఇవ్వాలనీ లేకపోతే అధికారులకు పట్టిస్తానని బెదిరింపు కాల్స్ చేశాడు. బుధవారం కూడా మరో సారి ఫోన్‌లో బెదిరించాడు. దీంతో ఏడీఏ టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

‘విద్యావ్యతిరేక విధానాల్ని తిప్పికొడదాం’

ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐఎస్‌బీ నాయకులు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే : విద్యారంగ పరిరక్షణకు ఉద్యమం చేపడదామని ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీ, ఏఐఎస్‌బీ నేతలు పిలుపునిచ్చారు. అఖిలభారత విద్యార్థి బ్లాక్ (ఏఐఎస్‌బీ) 3వ రాష్ట్ర మహాసభలు బుధవారం అనంత నగరంలో ఆరంభమయ్యాయి. ఆర్ట్స్ కళాశాల నుంచి ఎల్కేపీ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎల్కేపీలో జరిగిన మహాసభల్లో ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సుందరరామరాజు, జయవర్ధన్, ఏఐఎస్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి పృధ్వీ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. సమాజంలో విద్యార్థి సంఘాలు కీలకంగా వ్యవహరించాలన్నారు. విద్యారంగంపై ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకించాలన్నారు. విద్యార్థులు, ప్రభుత్వానికి సంఘాలు వారధిగా నిలవాలన్నారు. నాయకులు రాజేంద్రప్రసాద్, పోతులయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, రామచంద్ర, విజయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అప్పులు తీర్చలేక రైతు ఆత్మహత్య



నరసింహారెడ్డి

తాడిమర్రి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పూలఓబయపల్లి గ్రామంలో రైతు శెట్టిపల్లి నరసింహారెడ్డి (58) అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కృష్ణవేణి తెలిపారు. రైతుకు గ్రామంలో ఆరు ఎకరాల పొలం ఉంది. గత నాలుగేళ్లుగా పంటలు సాగు చేయగా నష్టాలు వచ్చాయని మదనపడేవాడు. పంటల సాగుకు చేసిన అప్పులు ఎక్కువ కావడంతో వాటిని తీర్చలేక బుధవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయనకు భార్య కాంతమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రాజ్యాంగంపై అవగాహన అవసరం



ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గేయానంద్

ఎస్కేయూ, న్యూస్‌టుడే: రాజ్యాంగాన్ని అవగాహన చేసుకొన్నప్పుడే పరిరక్షించుకోగమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని న్యాయశాస్త్ర విభాగంలో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ‘రాజ్యాంగాన్ని అర్థం చేసుకొందాం’ అనే అంశంపై సదస్సు జరిగింది. వక్తలుగా మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, మానవహక్కుల వేదిక రాష్ట్రనాయకులు చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమర్థవంతమైన రాజ్యాంగంతోనే దేశాభివృద్ధి చెందుతుందన్నారు. నవంబరు 26 నుంచి జనవరి 26 వరకు రాజ్యాంగంపై జేవీవీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు. రాజ్యాంగాన్ని రూపొందించుకోవడానికి ముందు సుదీర్ఘంగా స్వాతంత్ర్య పోరాటం జరిగిందన్నారు. 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. న్యాయశాస్త్ర విభాగం కో-ఆర్డినేటర్ శ్రీరాములు, జేవీవీ నాయకులు వీరరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బాలికపై లైంగిక వేధింపులు

పోలీసుల అదుపులో నిందితుడు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం నగరంలో ఓ కాలనీకి చెందిన బాలికపై తండ్రి వయసున్న ఓ వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. ఓ కాలనీకి చెందిన బాలిక ఎనిమిదో తరగతి చదువుతోంది. బాలిక పది రోజుల కిందట కిరాణా కొట్టుకు వెళ్లి ఇంటికి వెళ్తుండగా, మునీర్ అనే వ్యక్తి అమ్మాయిని ఆపాడు. కాసేపు మాట్లాడిన తర్వాత బాలికను అసభ్యకరంగా తాకుతూ వేధింపులకు గురిచేశాడు. ఇంటికి వెళ్లిన బాలిక మరుసటి రోజు ఇంట్లో ముభావంగా ఉంటూ పాఠశాలకు వెళ్లేందుకు నిరాకరించి ఏడవడం ప్రారంభించింది. దీంతో తల్లి ఏమి జరిగిందని అడిగింది. బాలిక అసలు విషయం వివరించింది. విషయం బయటకు పొక్కితే పరువు పోతుందని ఎవరికీ తెలియనీయలేదు. కుటుంబ సభ్యులు, బంధువుల సహకారంతో బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు స్థానికంగా ఉన్న సీసీ ఫుటేజీలను స్వాధీనం చేసుకున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి భవన నిర్మాణ గుత్తేదారుడు కాగా, అతడు కాంట్రాక్టు తీసుకున్న పనులకు బాలిక తల్లిదండ్రులు పనులకు వెళ్తుంటారు. పోలీసులు గుత్తేదారుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

బాలుడిపై పోక్సో కేసు నమోదు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రికి చెందిన ఓ బాలిక గర్భం దాల్చి ప్రసవించిన ఘటనలో ఆమెను మోసం చేసిన బాలుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై గౌస్ మహమ్మద్ తెలిపారు. ప్రేమ పేరుతో సదరు బాలుడు బాలికను మోసం చేయడంతో, ఇటీవల ఆమె గర్భం దాల్చి బిడ్డకు జన్మనిచ్చింది. ఈవిషయం తెలుసుకున్న ఛైల్డ్‌లైన్ సంస్థ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా సదరు బాలుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆసుపత్రిపై దాడి ఘటనలో సచివాలయ ఉద్యోగి అరెస్టు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం నగరంలోని సాయినగర్ మూడో క్రాస్‌లో గత నెలలో శ్రీనివాస మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిపై దాడి జరిగిన ఘటన కేసులో మరొకరిని టూటౌన్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ధ్వంసం చేసిన వారిలో కొందరు ఇప్పటికే రిమాండ్‌లో ఉండగా, కంబదూరు మండల కేంద్రానికి చెందిన సాకే ఆంజనేయులు పరారీలో ఉన్నాడు. ఇతడు ఉరవకొండ మండలం పీసీ ప్యాపిలీలో గ్రామ సచివాలయంలో హార్టికల్చర్ అసిస్టెంటుగా విధులు నిర్వహిస్తున్నాడు. నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి జిల్లా కోర్టు ఎదుట హాజరు పరచగా, కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.

EENADU eClassifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

REAL ESTATE

HOUSE FOR SALE

అనంతపురం సాక్షి Office Opposite ఉన్న రాజహంస స్వీట్‌హోమ్స్ నందు House No.28. స్థలం 3.85 Cents 1750 Sqft Construction 3 BHK Duplex House అమ్మబడును. ✆: 9948266888

WANTED

హిందూపూర్ చుట్టూ లేఅవుట్‌కు అనువైన 10 నుండి 15 ఎకరాల భూమి అవసరం. ✆ : 9663614614

JOBS

ప్రముఖ SML షోరూంలో మండలాల వారీగా పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్, ఎలక్ట్రిషియన్స్ కావలెను. అనంతపురం. ✆ : 7075183999, 7075184999

Online Mktg. Executive (F) - Degree, అనుభవం 1-3, కంప్యూటర్ జ్ఞానం తప్పనిసరి, Sales Executive (M) - ఫీల్డ్ వర్క్, Degree /MBA. అనుభవం 1 & above Yrs. ఉన్న అభ్యర్థులు అవసరం. # మెరైన్ వాటర్ సొల్యూషన్స్ కంపెనీ, ✆ : 9100703123.

అనంతపురం నందు పనిచేయుటకు యువతి/యువకులు కావలెను. Qualification: డిగ్రీ, 8,000 to 25,000. Contact: 8500242049.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU THE CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

DISTRICT PROCUREMENT COMMITTEE
SRI SATHYA SAI DISTRICT

Short Tender Notification No. 12/2025

Sealed Tenders are invited from the reputed Firms/Authorized Distributors for supply of the following items to the Area Hospital Dharmavaram, Sri Sathya Sai District.

Sl.No.	Name of the Component	No.of items required	To be utilized in the Departments of
1.	Medical Equipment	23 items	All departments in Area Hospital Dharmavaram

The Tenders forms can be obtained from the office of the DCHS, Sri Sathya Sai District opposite to Super Speciality Hospital, Puttaparthy, Sri Sathya Sai District from **12-12-2025 to 19-12-2025 at 02.59 PM** on payment of Rs. 5,000/- by way of Demand Draft in favour of Medical Superintendent, Area Hospital Dharmavaram, Sri Sathya Sai District. The tendr details and other Terms and Conditions have been uploaded in the District **website:** www.srisathyasai.ap.gov.in (Notices-Tenders)

Sd/- Dr. B.Madhusudan., M.S., G.S.:
I/c District Coordinator of Hospital Services,
Sri Sathya Sai District, Puttaparthi.

Sd/- M.Mourya Bharadwaj, I.A.S.,
Joint Collector & Chairman,
District Procurement Committee,
Sri Sathya Sai District.

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

జాతిపిత జీవితం ఆదర్శప్రాయం

ఉరవకొండ, న్యూస్‌టుడే: జాతిపిత మహాత్మాగాంధీ జీవితం అందరికీ ఆదర్శ ప్రాయమని వైకాపా ఎమ్మెల్సీ శివరామిరెడ్డి పేర్కొన్నారు. షేక్షానుపల్లిలో సర్పంచి లింగన్న సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన జాతిపిత విగ్రహాన్ని ఎమ్మెల్సీ బుధవారం ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. సర్పంచులు రామాంజనేయులు, వంశీకృష్ణ, తిరుపాల్, ఎంపీపీ నరసింహులు, ఎంపీటీసీ సభ్యుడు రామలింగప్ప, ఏఎంసీ మాజీ ఛైర్మన్ రమణ, నాయకులు తిప్పారెడ్డి, విజయ్‌కుమార్, ఎర్రిస్వామి, రామచంద్ర, సత్యప్ప, బుశప్ప పాల్గొన్నారు.

ప్రవర్తన మార్చుకోండి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇప్పటికే పలు ఘటనలు, కేసుల్లో ఉన్నవారు ప్రవర్తన మార్చుకోవాలని లేకపోతే చర్యలు తప్పవని పట్టణ, గ్రామీణ పోలీసు స్టేషన్ సీఐలు హరినాథ్, గణేష్ హెచ్చరించారు. మున్సిపాలిటీ పరిధిలోని కురాకులతోటలో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు.

కురాకులతోట గ్రామంలో మాట్లాడుతున్న సీఐలు హరినాథ్, గణేష్

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: ఉరవకొండ పట్టణంలో వీరశైవనగర్ ప్రధాన వీధిలో ప్రైవేటు కళాశాలకు వెళ్లే చోట చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రత నెలకొంది. వెంటనే పంచాయతీ సిబ్బంది దానిని తొలగించాలి. **-అంజన్న, ఉరవకొండ**

సమాధానం: ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి, శుభ్రత చర్యలు చేపట్టేలా పంచాయతీ అధికారులకు ఆదేశాలు ఇస్తాం.
-రవిప్రసాద్, ఎంపీడీవో, ఉరవకొండ
– న్యూస్‌టుడే, ఉరవకొండ

సమస్య: అపిలేపల్లిలో శ్రీరామిరెడ్డి నీటి ట్యాంకు వద్ద పిచ్చిమొక్కలతో అపరిశుభ్రంగా మారింది. వెంటనే శుభ్రం చేయించగలరు.
-రామాంజినేయులు, గ్రామస్థుడు

సమాధానం: నీటి సరఫరా లేకపోవడంతో అపరిశుభ్రత నెలకొంది. త్వరలో ట్యాంకులో చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేయిస్తాం.
- లక్ష్మీశంకర్ ఇన్‌ఛార్జి ఎంపీడీఓ

సమస్య: బండమీపల్లిలో అంగన్‌వాడీ కేంద్రానికి సొంత భవనం నిర్మించాలి.
-గంగాధర, గ్రామస్థుడు

సమాధానం: సొంత భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. మంజూరవగానే పనులు చేయిస్తాం. **-పద్మావతి, సీడీపీవో**

సమస్య: మహంతపురంలో పశువుల తాగు నీటి తొట్టిలు నిరుపయోగంగా మారింది. వెంటనే శుభ్రంచేసి నీటితో నింపాలి.
-తెతెలు, మహంతపురం

సమాధానం: పరిశీలించి తొట్టిలో నీటిని నింపుతాం. **-మురళీధర్, ఏపీవో**
– న్యూస్‌టుడే, కుందుర్పి

ద్విచక్రవాహనం చోరీ

కళ్యాణదుర్గం గ్రామీణం: ఆర్టీటీ ఆస్పత్రి వద్ద నరేంద్ర అనే వ్యక్తి నిలిపి ఉంచిన ద్విచక్రవాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఏదైనా.. తగ్గేదేలే

■ అధిక లోడుతో వెళ్తున్న వాహనాలు
■ తరచూ జరుగుతున్న ప్రమాదాలు

"**న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం:** నిత్యం ప్రజలతో రద్దీగా ఉన్న ప్రాంతాల్లో టిప్పర్లు, ట్రాక్టర్ల డ్రైవర్లు ఇష్టానుసారంగా వాహనాలు నడుపుతుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నిత్యం బళ్లారి, మొలకాల్మూరు, కణేకల్లు, అనంతపురం ప్రధాన రహదారిపై పదుల సంఖ్యలో వాహనాలు అధిక లోడుతో వేగంగా రాకపోకలు సాగిస్తుండటంతో దారులు ధ్వంసమవుతున్నాయి. గతంలో డ్రైవర్ల నిర్లక్ష్య వల్ల అనేక ప్రమాదాలు కూడా జరిగాయి. అయినా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో డ్రైవర్లు మరింత రెచ్చిపోతున్నారు. ప్రతిరోజూ పదుల సంఖ్యలో ట్రాక్టర్లు నిండుగా బండరాళ్లను వేసుకుని వేగంగా వెళుతున్నారు. స్పీడ్ బ్రేకర్లు ఉన్నప్పటికీ వేగంలో మాత్రం మార్పు లేకపోవడంతో రాళ్లు నడిరోడ్డుపై పడిపోతూ.. ప్రమాదాలకు కారణం అవుతున్నాయి."

రాళ్లను ఎత్తుగా పేర్చుకుని వెళ్తున్న ట్రాక్టరు

ఇటీవల బళ్లారి రోడ్డులో సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిని రాళ్లను తరలిస్తున్న ట్రాక్టర్ వెనుక నుంచి ఢీకొనడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఏడాది కిందట గుమ్మఘట్ట మండలం ఎస్.హొసళ్లి సమీపంలో ముందు వెళ్తున్న ఇసుక ట్రాక్టర్ నుంచి పడిన రేణువులు ద్విచక్ర వాహనదారుడి కళ్లలో పడటంతో ప్రమాదానికి గురై ఇద్దరు మృత్యువాత పడ్డారు. లక్ష్మీబజారులో ఆర్టీసీ ఉద్యోగి విధులకు హాజరవుతుండగా ట్రాక్టర్ నుంచి బండరాయి పడటంతో అక్కడికక్కడే మృతిచెందాడు.

నిత్యం ఇష్టారాజ్యంగా రవాణా...

ఒక్కో ట్రాక్టరు, టిప్పర్‌పై రాళ్లు గోపురంగా పేర్చి అతివేగంతో వెళ్తుండటంతో అవి కిందపడి ప్రమాదాలు జరుగుతున్నాయి. వెనుక వచ్చే వాహనాలకు సైడ్ ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్నారు. పగలురాత్రి తేడా లేకుండా ఎల్లప్పుడూ అధిక లోడుతో వెళ్తున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

- విశ్వనాథ్‌రెడ్డి, ఎంవీఐ, రాయదుర్గం

ఇప్పటికే ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు పైకప్పు వేసుకోవాలని సూచించాం. అధికలోడు, వేగంతో వెళ్లే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. పట్టణంలో రాష్ డ్రైవింగ్ చేయకుండా డ్రైవర్లకు అవగాహన కల్పిస్తాం.

సాంకేతిక బోధన మేలు

కుందుర్పి, న్యూస్‌టుడే: సాంకేతికత కూడిన బోధనతో విద్యార్థులకు ఎక్కువ జ్ఞానంతో మేలు చేకూరుతుందని.. జిల్లా ఉప విద్యాధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలోని ఎనుములదొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాల్ ల్యాబ్‌ను (ట్యాబ్‌ల ద్వారా విద్యాబోధన) ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

అధికారుల స్వాధీనంలోకి స్థలం

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: గోవిందవాడలో పశువైద్యశాలకు వైకాపా నాయకులు కబ్జాచేసిన ఆ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకొని.. బుధవారం ఆ స్థలాన్ని తహసీల్దార్ మునివేలు, శిక్షణ ఎస్సై నవీన్‌కుమార్, పశువైద్యాధికారి వెంకటరెడ్డి స్వాధీనం చేసుకున్నారు.

డి.హీరేహాళ్: డి.హీరేహాళ్‌లో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణ స్థలాన్ని కళ్యాణదుర్గం ఆర్డీవో వసంతబాబు, డీఈఈ రవిశంకర్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. స్థలాలు కోల్పోయిన భూ యజమానులతోనూ మాట్లాడారు.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, వాటిని ఈనాడుతో పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.

అర్హత: డిగ్రీ, **వయస్సు:** 30 సంవత్సరాల లోపు

అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, బీసీ సామాజిక - రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.

న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు

కూడేరు

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తిగలవారు 13-12-2025 తేదీన (శనివారం) మధ్యాహ్నం 2 గం.లకు ఈ కింది చిరునామాలో రాతపరీక్షకు హాజరు కాగలరు.

గతంలో హాజరైనవారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్
C/o ఈనాడు కార్యాలయం, బెంగళూరు రోడ్, రాప్తాడు, అనంతపురం జిల్లా

నిధుల మంజూరుకు మంత్రి హామీ: కాలవ

రాయదుర్గం, బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: రాయదుర్గం పట్టణాభివృద్ధికి రూ.23 కోట్లు మంజూరు చేసేందుకు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అమరావతిలోని సీఆర్డీఏ కార్యాలయంలో బుధవారం ఆయన మంత్రిని కలిసి రాయదుర్గం పట్టణాభివృద్ధి నిర్దేశించిన ప్రణాళికపై చర్చించారు. 2024 నవంబర్‌లో సీఎం చంద్రబాబు నేమకల్లులో ఇచ్చిన హామీ మేరకు పట్టణాభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు చేయాలని కోరారు. దశలవారీగా నిధులు ఇవ్వనున్నట్లు ఆయన హామీ ఇచ్చారని కాలవ పేర్కొన్నారు.

మంత్రి నారాయణకు విజ్ఞప్తి చేస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

క్రీడాభివృద్ధికి చేయూత: బొమ్మనహాళ్ ప్రాంతాల్లోని విద్యార్థుల విద్యతోపాటు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వ విప్ శ్రీనివాసులు చేయూత ఇస్తున్నట్లు ఆయన కుమార్తె గౌతమి పేర్కొన్నారు. ఇటీవల ఉద్దేహాళ్ పాఠశాలలో ఓ సమావేశంలో విద్యార్థులకు క్రికెట్ కిట్లు ఇస్తానని ఇచ్చిన హామీ మేరకు బుధవారం ఆమె వాటిని హెచ్‌ఎం ఆదిశేషయ్య, ఎంఈవోలు ఈరన్న, మల్లికార్జునలకు పంపిణీ చేశారు.

పుర ఛైర్మన్ ఎన్నికకు వేళాయె

■ కొనసాగుతున్న ప్రలోభాల పర్వం

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ స్థానానికి గురువారం ఉదయం 11 గంటలకు కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారి వసంతబాబు సమక్షంలో ఎన్నిక నిర్వహించనున్నారు. కార్యాలయానికి 200 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. 24 మంది కౌన్సిలర్లకు, ఇద్దరు ఎక్స్ అఫిషియో సభ్యులను మాత్రమే కౌన్సిల్ హాల్‌లోకి రావడానికి అనుమతి ఉంటుందని, చరవాణులు తీసుకుని రావద్దని అధికారులు తెలిపారు. ఇప్పటికే సభ్యులందరిని ఆహ్వానించినట్లు కమిషనర్ వంశీకృష్ణభార్గవ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

పట్టణం అంతటా ఉత్కంఠ

మున్సిపాలిటీ ఎన్నికలకు మూడు నెలల ముందు అనుహ్యంగా ఛైర్మన్ ఎన్నిక జరుగుతోంది. అధికార, ప్రతిపక్షాలు ఛైర్మన్ స్థానం దక్కించుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు ప్రారంభించాయి. పట్టణంలో మొత్తం 24 వార్డులు ఉండగా 13 మంది తెదేపా, కాగా ఇప్పటికే వైకాపాలో 13 మంది కౌన్సిలర్లు ఉన్నారు.

తమవైపు తిప్పుకోవాలని..

ఎన్నిక ఉత్కంఠంగా మారుతున్న క్రమంలో ఇరు పార్టీలూ ప్రలోభాల పర్వం మొదలైంది. వైకాపా కౌన్సిలర్, కూటమి వర్గీయుల ఒకరితో మరొకరు చరవాణుల్లో ప్రలోభాలకు గురిచేసి తమవైపు తిప్పుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. దీనికి సంబంధించిన ఆడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఇరు పార్టీల మద్దతు సంఖ్య సమానం కావడంతో ఛైర్మన్ ఎన్నికపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

హిందూ సమ్మేళన సన్నాహక ర్యాలీ

రాయదుర్గం, న్యూస్‌టుడే: ఈనెల13న జరుగనున్న హిందూ సమ్మేళన సభను విజయవంతం చేయాలని కోరుతూ పట్టణంలో బుధవారం ఉదయం సన్నాహక ర్యాలీ ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శాంతినగర్ నుంచి వినాయక కూడలి, కోట, లక్ష్మీబజారు, కణేకల్లు రోడ్డులోని జూనియర్ కళాశాల వరకు వందలాది మంది ద్విచక్రవాహనాలతో ర్యాలీలో పాల్గొన్నారు.

భోజనశాల పైకప్పు శిథిలం

ఉరవకొండలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల భోజనశాల పైకప్పు దెబ్బతింది. గోడలు నెర్రలు వచ్చాయి. భోజనాలలో ఏర్పాటు చేసిన బండలు కుంగిపోతున్నాయి. ఈ విద్యాలయంలోని సుమారు 650 మంది విద్యార్థినులు నిత్యం భోజనం చేస్తారు. తినేటపుడు పెచ్చులూడి మీద పడినా, ఏదైనా అనుకోని ఘటన చోటుచేసుకున్నా పెద్ద ప్రమాదం చవిచూడాల్సి వస్తుంది. సమస్య తీవ్రతను గురుకులాల అధికారులకు తెలిపినా మరమ్మతులు చేయడం లేదు. దీనిపై గురుకులాల జిల్లా సమన్వయకర్త విజయలక్ష్మి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ మరమ్మతు పనులు చేసేలా తగు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, ఉరవకొండ**

మురుగు.. తీరు మారదా?

రాయదుర్గం పట్టణంలోని శాంతినగర్ నుంచి సిద్ధేశ్వర కాలనీకి వెళ్లే దారిలో రోడ్డుపైనే మురుగు ప్రవహిస్తుండటంతో ప్రజలు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. ప్రధాన కాలువ ఇరువైపుల ఆక్రమించి ఇళ్లు, నిర్మించడం, కల్వర్టు, కాలువ పూడి పోవటంతో రోడ్డుపై మురుగు ప్రవహిస్తోంది. ఈ దుర్గంధం నుంచే ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఈ విషయమై మున్సిపల్ ఏఈ నరసింహులు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ కాలవను పరిశీలించి మురుగు ప్రవహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, రాయదుర్గం**

రోడ్డెక్కిన చెత్తకుండీ!

రాయదుర్గం పట్టణం కణేకల్లు రోడ్డులోని ఓ రెస్టారెంట్ ఎదురుగా చెత్తకుండీ (డస్ట్‌బిన్) రోడ్డెక్కింది. ఇది గతంలో విద్యుత్తు స్తంభానికి ఆనుకుని ఉండేది. అక్కడ ఇటీవల ఓ దుకాణం ఏర్పాటు చేసే సమయంలో చెత్తకుండీని రోడ్డు పక్కకు జరిపారు. దీంతో అప్పటి నుంచి రోడ్డు పక్కనే ఉంటోంది. దీనివల్ల అనంతపురం వైపు నుంచి పాత బస్టాండు వచ్చే వాహనాలు మళ్లించుకునేందుకు చోదకులు అవస్థలు పడుతున్నారు. ఈ సమయంలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సంబంధిత అధికారులు కుండీని సరైన చోటికి తరలించాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం

జీవాలు తాగేదెట్లా?

విడపనకల్లులోని పశువైద్యశాలలోని పశువుల తాగునీటి తొట్టెలో అపరిశుభ్రత నెలకొంది. పశువులు ఈ నీరు తాగడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. అపరిశుభ్రత వల్ల పశువులకు రోగాలు వచ్చే ప్రమాదం ఉంది. వెంటనే తాగునీటి తొట్టెను శుభ్రం చేయించడానికి అధికారులు చొరవ తీసుకోవాలి. **- న్యూస్‌టుడే, విడపనకల్లు**

విగ్రహావిష్కరణను విజయవంతం చేద్దాం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహావిష్కరణను విజయవంతం చేసేలా కృషి చేద్దామని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపురామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆదినారాయణ, కళ్యాణదుర్గం అసెంబ్లీ ఇన్‌ఛార్జి ముప్పూరి దేవరాజు, జిల్లా కార్యదర్శి రామకృష్ణతో కలిసి ఆయన మాట్లాడారు.

సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు దీక్షలు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మా సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు దీక్షలు విరమించేది లేదని శ్రీరామిరెడ్డి నీటి పథకం కార్మికులు తెలిపారు. వారు స్థానిక తహసీల్దారు కార్యాలయం సమీపంలో చేపడుతున్న రిలేదీక్షలు బుధవారంతో 24వ రోజుకు చేరుకున్న సందర్భంగా యూనియన్ జిల్లా కోశాధికారి వన్నూరుస్వామి, కార్మికులు అల్లాబకాష్, సంప్ప, శంకర్ప, చంద్ర, సురేష్ పాల్గొన్నారు.

శుద్ధజల వినియోగంతో ఆరోగ్యం

కుందుర్పి, న్యూస్‌టుడే: శుద్ధజలం వినియోగంతోనే సంపూర్ణారోగ్యం పొందవచ్చని నాబార్డు వాటర్‌షెడ్ కో ఆర్డినేటర్ రామయ్య శెట్టి పేర్కొన్నారు. మందలపల్లిలో బుధవారం నాబార్డు సంస్థ, ఏఎఫ్ ఎకాలజీ ప్రాజెక్టు భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన శుద్ధజల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి హసీనాఅతావుల్లా, వాటర్‌షెడ్ ఛైర్మన్ తిప్పేస్వామి, నాబార్డ్ వాటర్‌షెడ్ అధికారులు అనిల్‌రెడ్డి, రామకృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు సునీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

గుర్తుతెలియని వ్యక్తుల దాడి

కంబదూరు: కదిరిదేవరపల్లికి చెందిన రైతు వెంకటేశులపై మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి దాడిచేసి పరారయ్యారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

బొమ్మనహాళ్: కురువళ్లికి చెందిన జయలక్ష్మి(23) బళ్లారి విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందినట్లు ఎస్సై నబిరసూల్ తెలిపారు. ఈమె గతనెల 17న పురుగుమందు తాగారు. కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆరుగురు జూదరుల అరెస్టు

బ్రహ్మసముద్రం: ముప్పలకుంటలో బుధవారం జూద స్థావరాలపై సీఐ నీలకంఠేశ్వర్, ఎస్సైలు నరేంద్రకుమార్, లోకేష్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి ఆరుగురితోపాటు రూ.36,020 నగదు స్వాధీనం చేసుకున్నారు.

తెదేపాతోనే అభివృద్ధి సాధ్యం

రాంనగర్(అనంతపురం), కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే : తెదేపాతోనే పేదలందరికీ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి ఫలాలు అందుతాయని కళ్యాణదుర్గం మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ గౌతమి పేర్కొన్నారు. బుధవారం అనంతపురంలో జిల్లా తెదేపా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు సమక్షంలో పార్టీ తీర్థం పుచుకున్నారు. ఆమెకు కండువా కప్పి తెదేపాలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కళ్యాణదుర్గం పట్టణం అభివృద్ధి చెందాలంటే ఒక్క తెదేపాతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు. అనంతరం అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్, ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ తెదేపాలో కుల రాజకీయాలకు తావులేదన్నారు. రెండ్రోజులుగా తెదేపా కౌన్సిలర్లను కులం పేరు చెప్పి రాజకీయ లబ్ధికి వాడుకోవాలని చూశారని, మా నాయకులను కూడా వైకాపా మండల కన్వీనర్లు సామాజిక మాధ్యమాల్లో బెదిరిస్తున్నారని, ఇంతకంటే దౌర్భాగ్యం మరోకటి లేదని మండిపడ్డారు. అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడంతో ప్రజలంతా గట్టిగా బుద్ధి చెప్పినా వైకాపా నాయకులకు సిగ్గు రాలేదన్నారు. నీచరాజకీయాలు మానుకోవాలని సూచించారు.

తెదేపా కండువా వేసుకున్న కౌన్సిలర్ గౌతమితో జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఎమ్మెల్యే సురేంద్రబాబు తదితరులు

సాగు ఖర్చు తగ్గించుకోండి

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: అన్నదాతలు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి సాగు ఖర్చులను తగ్గించుకోవాలని రాష్ట్ర సీటీఐవో లక్ష్మానాయక్, సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ నవీన్‌కుమార్, నరేంద్ర పేర్కొన్నారు. బుధవారం గోవిందవాడ, తారకాపురం గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగైన మిరప పంటలను పరిశీలించిన సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్ఎఫ్ఏ ఖ్యాతి, వంశీ, చందు, వన్నూరు, ఆర్‌వైఎస్ఎస్ దీనేష్ రైతులు పాల్గొన్నారు.

బోరంపల్లిలో అవగాహన కల్పిస్తున్న వీరభద్రారెడ్డి

కళ్యాణదుర్గం గ్రామీణం: ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని ప్రకృతి వ్యవసాయ నిపుణులు వీరభద్రారెడ్డి అన్నారు. బుధవారం బోరంపల్లిలో లక్ష్మీదేవికి చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఏఎఫ్ ఎకాలజీ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు.

ఉరవకొండ, న్యూస్‌టుడే: కంది రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఏవో రామకృష్ణుడు పేర్కొన్నారు. బుధవారం పెద్ద ముష్టూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడారు.

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలం కడదరబెంచి, డోనేకల్లు గ్రామ పొలాల్లో ఏవో పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఎంపీఈఓ సోమశేఖర్, రైతులు పాల్గొన్నారు.

వజ్రకరూరు, న్యూస్‌టుడే: పీసీ ప్యాపిలిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కేవీకే రెడ్డిపల్లి సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ బీకె కిషోర్‌రెడ్డి మాట్లాడారు. ఏఓ మధుకర్, చందన, ఎంపీఈఓ గంగన్న, నాగన్న పాల్గొన్నారు.

పీఏబీఆర్‌కు జల కళ

పర్యాటకుల సందడి

చెట్లకింద సేదదీరుతున్న పట్టణవాసులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: పీఏబీఆర్ నీటితో కళకళలాడుతోంది. ప్రస్తుతం 5.2 టీఎంసీల నిల్వ ఉంది. గతంలో కంటే నీటి నిల్వ మెరుగ్గా ఉంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన పర్యాటకులు జలాశయం ప్రాంతంలో సందడిగా గడపడానికి తరలివస్తున్నారు. అక్కడ నీటి నిల్వను చూస్తూ.. పరిసరాల్లో సరదాగా సేద తీరుతున్నారు. వెంట తెచ్చుకున్న వంటకాలతోపాటు అక్కడ చేపలు, మాంసాహారాలు వండుకుని సహపంక్తి భోజనాలు చేస్తున్నారు. నగరాలు, పట్టణాలకు చెందిన పర్యాటకులు ఆ ప్రదేశాల్లో తిరుగుతూ పిల్లలకు వివిధ మొక్కలు, చెట్ల గురించి చెబుతున్నారు. దీంతో వారం రోజులుగా జలాశయం పరిసరాల్లో సందడి నెలకొంది.

స్క్రబ్ టైఫస్ భయంతో తాళ్లకెరలో శుద్ధిచర్యలు

గుమ్మఘట్ట, న్యూస్‌టుడే: పల్లెల్లో అక్కడక్కడ స్క్రబ్ టైఫస్ అనుమానిత కేసులు వస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి సందేష్ పేర్కొన్నారు. మండలంలోని తాళ్లకెరకు చెందిన ఓ బాలికకు ఈ లక్షణాలు ఉన్నట్లు జిల్లా కేంద్రంలోని వైద్యశాలలో తేలడంతో బుధవారం మండలాధికారులు ఆ గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. బాలిక ఇళ్లు గ్రామ శివారులో పొలాలకు దగ్గర్లో ఉండటంతో స్క్రబ్ టైఫస్‌కు కారణమైన పురుగు కుట్టి ఉంటుందని నిర్ధారించారు. ఆ ఇంటి పరిసరాల్లోని సుమారు 100 ఇళ్లలో సర్వే చేసి శుద్ధి చర్యలు చేపట్టారు. గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు వ్యాధిపై సూచనలు చేశారు. జ్వరాలు వస్తే అశ్రద్ధ చేయరాదని, వెంటనే వైద్యులను సంప్రదించి పలు పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రజాక్‌వలి, ఎంపీడీఓ జయరాములు, ఆర్ఐ రామాంజినేయులు, మలేరియా సబ్ యూనిట్ అధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని నిరసన

ఉరవకొండ, న్యూస్‌టుడే: టెట్ విషయంలో మినహాయింపు ఇవ్వాలని బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టినట్లు యూటీఎఫ్ జిల్లా సహ అధ్యక్షుడు రామప్ప చౌదరి పేర్కొన్నారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు శేఖర్, సంజీవకుమార్, రాజశేఖర్, ప్రతినిధులు ఉమాపతి, ప్రసన్నకుమార్, లక్ష్మీనారాయణ, రఘు, బండయ్య, నాగరాజు, శ్రీనివాసగుప్తా, జయరామ్, శ్రీధర్, వెంకట, పోతప్ప పాల్గొన్నారు.

'విలేజ్ హెల్త్ క్లినిక్'లు పూర్తిచేయండి: కలెక్టర్

వజ్రకరూరు, న్యూస్‌టుడే: విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రాగులపాడు, కొనకొండ్ల గ్రామాలలో ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలను పరిశీలించి, 15 రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశాలిచ్చారు. రెండు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. రాగులపాడులో హెల్త్ క్లినిక్ భవనానికి ప్రహరీ నిర్మించాలని ప్రజలు కోరారు. కొనకొండ్లలో 1వ వార్డులో తాగునీరు, విద్యుత్తు స్తంభాలు, రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. కొనకొండ్లలో భూమి సమస్య విషయంలో వీఆర్‌ఓను పిలిచి సమస్యలపై ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంతకల్ ఆర్డీఓ ఎబీవీఎస్పీఈ శ్రీనివాస్, డీఎల్‌డీఓ విజయలక్ష్మి, ఎంపీడీఓ శివాజీరెడ్డి, ఏఈ మణిభూషన్, డాక్టర్ తేజస్వీ, ఎస్సై నాగస్వామి పాల్గొన్నారు.

రాగులపాడులో 'విలేజ్ హెల్త్ క్లినిక్' భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ఆనంద్, అధికారులు

మానవ హక్కుల హననం.. అభివృద్ధికి నిరోధకం

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: మానవ హక్కులను హరిస్తే అభివృద్ధిని అడ్డుకున్నట్లేనని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం కేటీఎస్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. అధ్యాపకులు ఫరీసా ఫిర్దోస్, బాబు, లక్ష్మీనారాయణ, విజయ్, హరి, రఘు, ఎన్ఎస్ఎస్ పీవోలు నారాయణ, కోదండరాములు, దొడ్డ నాగప్ప పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ

ఉరవకొండ: ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజనీతిశాస్త్ర విభాగాధిపతి సిరాజ్అలీఖాన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంలో ప్రిన్సిపల్ ఆదినారాయణ మాట్లాడారు. అధ్యాపకులు అయ్యన్న, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే: పిల్లలపల్లిలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు.

(c) eenadu

గుంతకల్లు

• గుంతకల్లు • శింగనమల • తాడిపత్రి

అసంపూర్తిగా ఆసుపత్రి భవనం

ఆసుపత్రి ఎప్పుడు పూర్తవుతుందో?

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గుత్తి మండలంలోని పెద్దొడ్డి గ్రామంలో గత కొన్నేళ్ల నుంచి ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణం ఆగిపోయింది. దీంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. గుత్తేదారుకు సకాలంలో బిల్లులు అందకపోవడంతో పనులు పూర్తిగా వదిలేశారు. ప్రస్తుతం నిర్మాణం ముళ్లపొదల్లో దర్శనమిస్తోంది. అధికారులు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

సీసీ దారులు నాణ్యతగా నిర్మించండి

అలంకరాయునిపేటలో రహదారి పరిశీలిస్తున్న ఎంపీడీవో భాస్కర్

శింగనమల(బుక్కరాయసముద్రం), న్యూస్‌టుడే: రహదారులు నాణ్యతగా నిర్మించాలని, లేదంటే బిల్లులు మంజూరు చేయనని గుత్తేదారులకు, ఇంజినీర్లకు ఎంపీడీవో భాస్కర్ హెచ్చరించారు. బుధవారం అలంకరాయునిపేట గ్రామంలో రూ.47 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రహదారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో దశలవారీగా సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మిస్తామన్నారు. అనంతరం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: మండల పరిధిలోని బొమ్మలాటపల్లి అంబేడ్కర్‌కాలనీ ప్రభుత్వ పాఠశాల ఎదురుగా విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా మారింది. - నరేంద్ర, బొమ్మలాపల్లి

సమాధానం: విద్యుత్తుశాఖ అధికారులతో మాట్లాడి, చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. -లింగానాయక్, ఎంఈవో

- న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం

కాలనీల్లో సమస్యలు.. పట్టని అధికారులు!

➠ దారుణంగా కల్వర్టులు, రహదారులు ➠ ప్రజలకు తప్పని తిప్పలు

అంజుమన్ కాలనీలో శిథిలమైన కల్వర్టు

గుంతకల్లు, న్యూస్‌టుడే: గుంతకల్లు నడిబొడ్డునున్న మండీ బజార్, అంజుమన్, సోఫియా కాలనీల ప్రజలు పలు సమస్యలతో సతమతమవుతున్నారు. ఐదేళ్లుగా ప్రధాన రోడ్లకు మరమ్మతులు లేవు. దీనిపై పలు కౌన్సిల్ సమావేశాల్లో లేవనెత్తున్నా పట్టించుకోని పరిస్థితి కొనసాగుతూ వచ్చింది. కాలనీల పరిధిలో ఉండే ఉపరితల ట్యాంకు పైభాగం కూలిపోయింది. నీటి పంపింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన విద్యుత్తు మోటార్లలో ఒకటి పని చేయడం లేదు. ఇక్కడి జనరేటర్ వినియోగంలో లేదు.

పురపాలిక : గుంతకల్లు
కాలనీలు
మండీబజార్, అంజుమన్, సోఫియా కాలనీలు
నివాస గృహాలు
1,500
జనాభా
4,000

క్షేత్రస్థాయిలో పరిస్థితి

అంజుమన్ కాలనీలోని రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. ఈమార్గంలో నిత్యం వాహనరాకపోకలు ఎక్కువగా ఉంటాయి. ఇలాంటి రహదారిలో తరచూ ప్రమాదాలు జరగుతున్నా ఎవరికీ పట్టడం లేదని జనం ఆరోపిస్తున్నారు. ప్రధానంగా మురుగు కాలువపై నిర్మించిన కల్వర్టు శిథిలావస్థకు చేరడంతో వాహనాలు ఇరుక్కుపోతుంటాయి.

★ ప్రధాన రహదారి నుంచి మండీబజారు రోడ్డులోకి వెళ్లే రోడ్డు పరిస్థితి కూడా అంతే. మురుగు కాలువపై కొందరు అక్రమనిర్మాణాలు చేపట్టడంతో పారిశుద్ధ్య పనులకు తీవ్ర అవరోధంగా మారిందని కార్మికులు వాపోతున్నారు. మరోవైపు ఆయా కాలనీల్లోని పోలీసు క్వార్టర్లు సైతం అధ్వానంగా ఉన్నాయి. కాలనీవాసుల ఆహ్లాదం కోసం ఏర్పాటు చేసిన ఉద్యానం ఆలనాపాలన కర్వై బోసిపోతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీల ప్రగతికి పాటుపడాలని పలువురు కోరుతున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

- షబానా, డీఈ, గుంతకల్లు మున్సిపాలిటీ

రోడ్డు మరమ్మతులు చేసేందుకు కౌన్సిల్‌లో తీర్మానించారు. గుత్తేదారు వెంటనే పనులు చేపట్టేవిధంగా చూస్తాం. పారిశుద్ధ్య పనులకు అక్కరకు వచ్చే యంత్రాలను వినియోగంలోకి తేవడానికి, విద్యుత్తు మోటారుకు మరమ్మతులు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, వాటిని **ఈనాడుతో** పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.

అర్హత: డిగ్రీ, **వయసు:** 30 సంవత్సరాల లోపు

అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక - రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.

న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు

తాడిపత్రి గ్రామీణం, గుంతకల్లు గ్రామీణం

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తిగలవారు 13-12-2025 తేదీన (శనివారం) మధ్యాహ్నం 2 గం.లకు ఈ కింది చిరునామాలో రాతపరీక్షకు హాజరు కాగలరు.

గతంలో హాజరైనవారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్

C/o ఈనాడు కార్యాలయం, బెంగుళూరు రోడ్, రాప్తాడు, అనంతపురం జిల్లా

సేంద్రియం.. నేల సురక్షితం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: పంటల సాగులో సేంద్రియ ఎరువులను ఉపయోగించి నేల ఆరోగ్యాన్ని సంరక్షించుకుందామని రేకులకుంట వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త విజయ్‌శంకర్‌బాబు పిలుపునిచ్చారు. మృత్తికా దినోత్సవం సందర్భంగా పరిశోధనా కేంద్రంలో రైతులకు నేల సంరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. రసాయనిక ఎరువులను ఎక్కువగా ఉపయోగిస్తే నేల ఆరోగ్యం క్షీణించి భూసారం తగ్గిపోతుందన్నారు. సేంద్రియ ఎరువులైనాన ఘన, ద్రవ జీవామృత ఎరువులు ఉపయోగిస్తే పెట్టుబడులు తగ్గడంతో పాటు దిగుబడులు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు నటరాజ్, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆత్మీయ సమావేశం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: అనంతపురం పట్టణంలో నిర్వహించే సీపీఐ శత వసంతాల వేడుకలను, పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని పార్టీ నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన బుక్కరాయసముద్రంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ నగరంలోని 11న లలితకళా పరిషత్ కళావేదికలో 10 గంటల నుంచి సీపీఐ యోధుల కుటుంబాల ఆత్మీయ సమావేశం నిర్వహించి, వారి సేవలను గుర్తు చేసుకునే విధంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రామకృష్ణ, వెంకటరాముడు, బాషా తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు వద్దు.. చదువే ముద్దు

సమావేశంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: చిన్న వయసులో పెళ్లి చేసుకుంటే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుందని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి అన్నారు. బుధవారం పెద్దవడుగూరులోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆమెతో పాటు చైల్డ్ లైన్ జిల్లా సమన్వయకర్త కృష్ణమాచార్య, మండల విద్యాధికారులు రాముడు, గురుప్రసాద్, ఆరోగ్య సీహెచ్‌వో వెంకటలక్ష్మీ, పీహెచ్ఎన్ నాగవేణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నాగేశ్వరీ, వెంకటలక్ష్మి, పాఠశాల ప్రిన్సిపల్ ఉష తదితరులు పాల్గొని మాట్లాడుతూ మారుతున్న కాలంలో తల్లిదండ్రులు ఆడపిల్లల బాధ్యత నుంచి తప్పించుకోవడం కోసం బాల్యవివాహాలను చేస్తున్నారని అన్నారు. ఆపదలో ఉన్న ఆడపిల్లలు గళం విప్పి ముందుకొస్తే వివరాలు గోప్యంగా ఉంచడంతో పాటు వారికి అన్ని శాఖల తరుపున రక్షణ కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అనంతరం 'బాల్యవివాహాలతో జీవితం అక్కడే నిలిచిపోతుంది' అనే నాటికను బాలికలు ప్రదర్శించారు.

బడి పిల్లలకు కలెక్టర్ పాఠాలు

పాఠశాలలో భోజనం చేస్తున్న కలెక్టర్

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులో సరోజినీ నాయుడు పురపాలిక బాలికల ఉన్నత పాఠశాలను బుధవారం కలెక్టర్ ఓ.ఆనంద్ తనిఖీ చేశారు. పదోతరగతి సీ సెక్షన్‌కు వెళ్లి మాస్టార్‌గా మారి బాలికలకు గణిత పాఠ్యాంశాలను బోధించారు. సబ్జెక్టుల సిలబస్ ఎంత వరకు పూర్తయిందని హెచ్ఎం శంకరయ్యను అడిగి తెలుసుకున్నారు. గణితంలో త్రికోణమితి చాప్టర్‌లో ఒక ప్రశ్నను బోర్డుపై రాసి లెక్కను పూర్తి చేయాలని సూచించగా కొందరు బాలికలు మాత్రమే ప్రశ్నకు సమాధానం రాశారు. మిగతా బాలికలు రాలేకపోయారు, సబ్జెక్టు పరంగా అభివృద్ధిలోకి తీసుకుని రావాలని సంబంధిత ఉపాధ్యాయినికి, హెచ్ఎంకు సూచించారు. పాలిటెక్నిక్ కళాశాల పూర్తిగా దెబ్బతినిందని, తాత్కాలికంగా ఖాళీగా ఉన్న రైల్వే తెలుగు మాధ్యమ స్కూల్‌ను కేటాయించాలని తెదేపా మండల ఇన్‌ఛార్జి గుమ్మనూరు నారాయణస్వామి, ప్రిన్సిపల్ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై రైల్వే డీఆర్ఎంతో మాట్లాడతామని కలెక్టర్ వివరించారు. మధ్యాహ్నం భోజనం పిల్లలతో కలిసి చేశారు. ఆర్డీవో శ్రీనివాస్, డీడీవో విజయలక్ష్మి, ఎంఈవో-2 సుబ్బరాయుడు, నాయకులు పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగులకు వైద్యపరీక్షలు

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలోని రెవెన్యూ ఉద్యోగులకు బుధవారం వైద్యపరీక్షలు జరిగాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శిబిరాన్ని నిర్వహించారు. హైదరాబాదుకు చెందిన ఓమ్నిటెక్ ఆసుపత్రి సిబ్బంది ఇక్కడ వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యాలయ ఉద్యోగులతో పాటు వీఆర్వోలు, వీఆర్ఏలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉద్యోగులకు వైద్యులు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు.

తాత్కాలిక గదులు కేటాయించండి

గుంతకల్లు, న్యూస్‌టుడే: శిథిలావస్థలోకి చేరిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు తాత్కాలికంగా నిర్వహించడానికి రైల్వే పాఠశాలను కేటాయించాలని గదులను వినియోగించుకోవడానికి అనుమతులు కావాలని తెదేపా నాయకులు జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను కోరారు. బుధవారం ఆయన గుంతకల్లు వచ్చిన సందర్భంగా తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణస్వామి సత్కరించి సమస్యలను వివరించారు. పాలిటెక్నిక్ కళాశాల సొంత భవనాలను నిర్మించే వరకు రైల్వే పాఠశాల గదుల్లో నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మైనార్టీ మహిళల జూనియర్ కళాశాల మరమ్మతులకు చొరవచూపేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సినీల్ విందే అధ్యక్షుడు మస్తాన్‌ప్ప, తెదేపా నాయకులు పైబులు, నందీశ్వర్, ప్రతాప్, భాజపా నాయకులు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గుత్తి ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉంచిన వాహనాలు

పంచాయతీలకు చెత్తతరలింపు వాహనాలు

గుత్తి, న్యూస్‌టుడే: పల్లెల్లో స్వచ్ఛతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. దీంతో గుత్తి మండలంలోని గ్రామాల్లో చెత్తను ఊరిబయట నిర్మించిన సంపదకేంద్రాలకు తరలించేందుకు వీలుగా ప్రభుత్వం పంచాయతీలకు వాహనాలను అప్పగించనుంది. ఈ క్రమంలో బుధవారం లారీలో వచ్చిన వాహనాలను ఎంపీడీవీ కార్యాలయ ఆవరణలో ఉంచారు. ప్రతి పంచాయతీ ఒక వాహనం చొప్పున మొత్తం 23 పంచాయతీలలోని హరిత రాయబారులకు ఇవ్వనున్నారు. అధికారులు హరిత రాయబారులతో గ్రామ కార్యదర్శులు ప్రతిరోజు చెత్తను సందప కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు.

రేపు వాజ్‌పేయీ విగ్రహ ప్రతిష్ఠ

గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న భాజపా నాయకులు

గుంతకల్లు, న్యూస్‌టుడే : వాజ్‌పేయీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో రోడ్ల నిర్మాణం విషయంలో తీసుకున్న నిర్ణయాలతో గుంతకల్లు ప్రాంతం అభివృద్ధి చెందిందని భాజపా నాయకులు అన్నారు. అనంతపురంలో ఈనెల 12న జరగనున్న వాజ్‌పేయీ విగ్రహప్రతిష్ఠా కార్యక్రమానికి చెందిన గోడపత్రాలను నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో తారు రోడ్లు నిర్మించి గ్రామాలు అభివృద్ధి చెందడానికి అవకాశం ఏర్పడిందని తెలిపారు. విగ్రహప్రతిష్ఠా కార్యక్రమానికి గుంతకల్లు నుంచి పెద్దసంఖ్యలో తరలివెళ్లాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు రమేశ్, అశోక్‌నాయక్, నాయకులు రామాంజనేయులు, సూర్యనారాయణ, రాఘవేంద్రప్రసాద్, మహేశ్వర్, నారాయణరెడ్డి, లావణ్య పాల్గొన్నారు.

తాడిపత్రి, న్యూస్‌టుడే: వాజ్‌పేయీ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అనంతపురం జిల్లా కేంద్రంలో విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు భాజపా నాయకులు తెలిపారు. బుధవారం అటల్- మోదీ సుపరిపాలన యాత్రపై గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన ప్రధాని పనిచేసి దేశానికి అనేక సేవలందించారని తెలిపారు. అలాగే ప్రధాని మోదీ అధికారంలో ఉండి పథకాలను ప్రతి పేదవారికి అందేలా పనిచేశారని వివరించారు. పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొని విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు, నాయకులు అమరవాణి, వీరభద్రయ్య, చెన్నారంగనాయకులు, రంగనాథ రెడ్డి, గంగాధర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్స్ కాలనీలో ఉండేదెలా..!

కాలనీలో ఇళ్ల ముంగిట ఖాళీ స్థలాల్లో నిలిచిన వర్షం నీరు

తాడిపత్రి పట్టణం, న్యూస్‌టుడే: తాడిపత్రి పట్టణంలోని టీచర్స్ కాలనీ సమస్యలకు నిలయంగా మారింది. వర్షం నీరు ఇళ్ల ముందరున్న ఖాళీ స్థలాల్లో నెలలుగా నిలిచి ఉండడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముళ్లచెట్లతో నిండి విష పురుగులు సంచరిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. పలు వీధుల్లో సీసీ రహదారులు సైతం కరవయ్యాయి. సంబంధిత అధికారులు స్పందించి పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

పురపాలిక అభివృద్ధే లక్ష్యం

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న జేసీ అస్మిత్‌రెడ్డి

తాడిపత్రి: తాడిపత్రి పురపాలిక అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక జేసీ నాగిరెడ్డి మున్సిపల్ కాంప్లెక్స్ సమీపంలో నూతనంగా వ్యాపార గృహ సముదాయాన్ని నిర్మించేందుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖాళీ ప్రదేశాల్లో భవనాలు నిర్మించి పురపాలికకు ఆదాయం వచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు. ప్రస్తుతం రూ.75లక్షల నిధులతో ఈ సముదాయాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. దీంతో మున్సిపాలిటీకి ఏటా 4లక్షలకు పైగా ఆదాయం వస్తుందని అన్నారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్మెన్లు షెక్షావలి, తళారి అరుణ, పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

అవార్డు అందుకున్న యువ రైతుకు సత్కారం

శంకర్‌నాయక్‌ను సత్కరిస్తున్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు జితేంద్రగౌడ్

గుంతకల్లు: మండలంలోని నక్కన దొడ్డి తండాకు చెందిన యువరైతు జాతీయ స్థాయి పురస్కారాన్ని అందుకోవడం మండల ప్రజలు గర్వించదగిన విషయమని మాజీ ఎమ్మెల్యే, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు జితేంద్రగౌడ్ అన్నారు. రెండు రోజుల కిందటే దిల్లీలో ఇక్రిశాట్ సంస్థ నుంచి పురస్కారాన్ని అందుకుని బుధవారం గుంతకల్లు వచ్చారు. ఈ సందర్భంగా శాలువతో సత్కరించి, కేకును కట్‌చేసి పంచారు. నూతన కంది, వేరుసెనగ విత్తనాలతో పంట పండించడంతో పాటు పలువురు రైతులకు విత్తనాలనూ పంపిణీ చేసి అధిక దిగుబడి సాధించినందుకు పురస్కారం లభించింది. కార్యక్రమంలో తెదేపా నాయకులు తులసీరాం, శవయ్య, రంగా, లక్ష్మీదేవి, సురేంద్ర, సుధాకర్‌గౌడ్, మాధవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల జప్తు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: మండలంలోని కొండూరు సమీపంలో ఉన్న పెన్నానది పరివాహక ప్రాంతం నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను జప్తు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీసు సిబ్బందితో వెళ్లి జప్తు చేశామన్నారు. పట్టుబడిన ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించి, ట్రాక్టర్ డ్రైవర్లపై కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేసినట్లు ఎస్సై వివరించారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ

యాడికి, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికులు బాగుంటే మనమందరం బాగుంటామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణశెట్టి అన్నారు. బుధవారం క్లబ్ ఆధ్వర్యంలో సిలారు రాజశేఖర్, ప్రసాద్‌లు కలిసి మండలంలోని రాయలచెరువు పంచాయతీలో పనిచేసే కార్మికులకు దుస్తులు, దుప్పట్లు అందించారని తెలిపారు. కార్యక్రమంలో రవిప్రసాద్, సత్యనారాయణ, కులశేఖర్ నాయుడు, అల్లాబకష్, కూచి సూర్యనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కులను గౌరవించండి

సదస్సులో ప్రసంగిస్తున్న న్యాయమూర్తి మంజుల

గుంతకల్లు, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులకు ఎట్టిపరిస్థితిల్లో భంగం వాటిల్లకూడదని గుంతకల్లు జ్యుడీషియల్ మొదటి తరగతి న్యాయమూర్తి సి.మంజుల అన్నారు. పట్టణంలోని సిద్ధార్థనగర్‌లో బుధవారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం జరిగింది. సదస్సులో న్యాయమూర్తి ప్రసంగిస్తూ ఒకరినొకరు గౌరవించుకుంటే తమ హక్కులకు అన్యాయం జరిగిందనే అంశం ఉత్పన్నం కాదని పేర్కొన్నారు. ఈనెల 13న న్యాయస్థానంలో లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామన్నారు. న్యాయవాదులు నాగరాజు, తిమ్మప్ప, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

గుంతకల్లు: మానవ హక్కులను గౌరవించడం సమాజంలోని అందరి బాధ్యతని స్థానిక ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యుడు లక్ష్మయ్య అన్నారు. బుధవారం కళాశాలలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మానవహారాన్ని ఏర్పాటు చేసి తామంతా హక్కుల పరిరక్షణకు పాటుపడతామంటూ ప్రమాణం చేయించామని వివరించారు. విద్యార్థులు మానవ హక్కుల నినాదాలను రాసి ప్రదర్శించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్ శర్మ, అధ్యాపకులు జమీలాబీబీ, గోపినాయక్, నారాయణ, బాలకృష్ణ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలి

గుంతకల్లు, న్యూస్‌టుడే: ప్రస్తుతం ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను టెట్ నుంచి ప్రభుత్వం మినహాయించాలని ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య గుంతకల్లు శాఖ నాయకులు పేర్కొన్నారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపి ఆర్డీఓ శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకులు రాఘవేంద్ర, రాజ్‌కుమార్, రామాంజనేయులు, శ్రీనివాసులు, రవిబాబు, శంకరయ్య, ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

యాడికి: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. యాడికి మండలం లక్ష్మంపల్లికి చెందిన బండి శ్రీనివాసులు(56) రాయలచెరువులోని ఎస్బీఐ బ్యాంకులో పని చూసుకుని తిరిగి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో వస్తున్న సమయంలో వేగంగా వచ్చిన మరో ద్విచక్ర వాహనం ఢీకొంది. తీవ్ర గాయాలైన శ్రీనివాసుల్ని వైద్యం నిమిత్తం అనంతపురం ఆసుపత్రిలో చేర్చారు.

శునకాలు పట్టివేత షురూ!

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులో బుధవారం కుక్కల పట్టివేత కార్యక్రమం ప్రారంభమైంది. హరియాణ రాష్ట్రం స్నేహ ఏజెన్సీ సంస్థ శునకాలను పట్టుకుని వాటికి అనంతపురంలో సంతానం కలగకుండా ఆపరేషన్, టీకాలు వేసిన తరువాత ఇక్కడ వదిలి వెళ్తారని అధికారులు తెలిపారు. మొదటి రోజు పలు చోట్ల కుక్కలను బంధించి బోనులో వేశారు.

ఘనంగా కల్వరి క్రిస్మస్ వేడుకలు

గుంతకల్లు పట్టణం: గుంతకల్లు రైల్వే మైదానంలో బుధవారం రాత్రి కల్వరి టెంపుల్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ పాస్టర్ సతీశ్‌కుమార్ హాజరై ప్రసంగించారు. భారీ సంఖ్యలో క్రైస్తవ సోదరులు హాజరయ్యారు. చిన్నారులు ఏసుక్రీస్తు పాటలు, సంకీర్తనలతో అలరించారు.

పేరు మార్పు

KOTTA RAMOHANREDDY తండ్రి పేరు KOTTA VENKATANARAYANA REDDY పుట్టినతేది: 01-01-1970, చిరునామా: ఇంటి నెంబరు 1/18A, Kundanakota (Vi), Yadiki (M), Anantapuramu (Dist), Andhra Pradesh - 515408. ఇకమీదట KOTTA RAMAMOHAN REDDY అని మార్చుకోవడమైనది.

KOTTA RAMOHANREDDY

వృథాగా.. వ్యవసాయ గోదాము

బుక్కరాయసముద్రం మండల పరిధిలోని రెడ్డిపల్లి పశుసంవర్ధకశాఖ శిక్షణా కేంద్రం ఎదుట 8 ఏళ్ల క్రితం నిర్మించిన వ్యవసాయశాఖ గోదామును వృథాగా మారుతోంది. విత్తన పంపిణీ సమయంలో ధాన్యం, ఎరువులు నిల్వ చేయడానికి దాదాపుగా రూ.4 కోట్లు ఖర్చుచేసి ఈ గోదాము నిర్మించారు. ప్రారంభంలో కొద్దిరోజులు మాత్రమే వినియోగించారు. రానురాను తాళాలు వేస్తుండటంతో నిరుపయోగంగా మారింది. దీంతో చుట్టూ ముళ్ల కంపచెట్లు ఏపుగా పెరిగాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గోదాముని వాడుకలోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం**

గుంతల దారితో అగచాట్లు

గుంతకల్లులోని కసాపురం రోడ్డులో రైల్వే బ్రిడ్జి దాటిన తరువాత గుంతలు పడిన సిమెంటు రోడ్డు మరమ్మతులకు నోచుకోవటం లేదు. నాలుగేళ్ల క్రితం కేబుల్ తీగలు వేయడానికి రోడ్డుకు ఒక వైపున తవ్వకాలు చేపట్టారు. పనుల తరువాత గుంతలను పూడ్చివేశారు. సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టలేదు. రద్దీ సమయంలో గుంతలతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్, ఆర్‌అండ్‌బీ అధికారులు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

ప్రాంగణం లేక పాట్లు

తాడిపత్రిలోని యల్లనూరు రోడ్డులో బస్టాండు లేకపోవడంతో రహదారిపైనే ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు. పుట్లూరు, తిమ్మంపల్లి గ్రామాలకు వెళ్లే వారు నిత్యం వందల సంఖ్యలో ప్రయాణాలు చేస్తున్నారు. దీంతో బస్సులు వచ్చే వరకు ఎండకి, వానకి ఉంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. దీనిపై 'న్యూస్‌టుడే' ఆర్టీసీ డీఎం మురళీధర్ సంప్రదించగా.. దీన్ని ఉన్నతాధికారులకు తెలియజేసి ప్రాంగణ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. **-న్యూస్‌టుడే, తాడిపత్రి**

ధాన్యం ఆరబోతకూ తిప్పలే

మండల పరిధిలోని పలు గ్రామాలకు వెళ్లే ప్రధానదారుల్లో కొందరు రైతులు మొక్కజొన్న, ధాన్యం ఆరబోస్తుండటంతో వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం రైతులు వరి, మొక్కజొన్న పంటలను నూర్పిడి చేస్తున్నారు. ఈ ధాన్యం రహదారులపైనే రోజుల తరబడి ఆరబోస్తున్నారు. ఎక్కడా ధాన్యం ఆరబోతకు స్థలాలు లేకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉంటుంది. రాత్రివేళ ప్రయాణం సాగించే వారికి కుప్పలు గుర్తించకుంటే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం**

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, GUNTAKAL.
O.S.No. 327/2022

Between:-
Bank of Baroda, Rly Station, Road, Guntakal
Reptd, by its Branch Manager, ...Plaintiff
And
1. P.Jyothi,
2. D.Veera Babu. ....Defendants

TO D1 & D2.
1. P.Jyothi W/o P.Chakravarthi, R/o D.No. 13-183, Vijayanagar Colony, Guntakal-515801 Mandal, Mobile No. 9963115845
2. D.Veera Babu S/o D.Chennakesavulu, R/o D.No. 17/267, Undekar Street, Guntakal-515801.

ప్రతివాదులకు సమన్లు

పై దావాను వాది దావాలో కనపరచిన లోను (Loan) మొత్తం రాబట్టుకొనుటకు గాను దాఖలు చేసియున్నారు. పై దావా మీ యొక్క హాజరు కొరకు వాయిదా 12-12-2025 తేదీన వేయబడినది. కావున మీకు ఏమైనా అక్షేపణలు ఉన్న యెడల పై తేదీన ఉదయం 10.30 గంllలకు పై కోర్టు నందు స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరు అయి తెలుపుకొనవచ్చును. లేని యెడల పై దావాను మీ పరోక్షం నందు తీర్మానం చేయబడును.

వాయిదా: 12-12-2025
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

ఇట్లు : మాదినేని రవిశంకర్, వాది తరపున అడ్వకేట్, గుంతకల్లు. Cell No: 9247832306

(c) eenadu

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సాయం

చెక్కు అందజేస్తున్న ఎస్కేయూ ఇన్‌ఛార్జి వీసీ అనిత

ఎస్కేయూ, న్యూస్‌టుడే: ఎస్కేయూలోని బోధనేతర ఉద్యోగి కేశవ్‌కుమార్ ఇటీవల మరణించారు. ఆయన కుటుంబానికి బోధనేతర ఉద్యోగులు తమ వేతనం నుంచి రూ. లక్ష సాయం చేశారు. ఇన్‌ఛార్జి వీసీ అనిత, రిజిస్ట్రార్ రమేష్‌బాబు చేతుల మీదుగా చెక్కు అందజేశారు. బోధనేతర ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిప్పయ్య, ఉపాధ్యక్షుడు నాగ మునీంద్ర, ప్రధాన కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియం.. నేల సురక్షితం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: పంటల సాగులో సేంద్రియ ఎరువులను ఉపయోగించి నేల ఆరోగ్యాన్ని సంరక్షించుకుందామని రేకులకుంట వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త విజయ్‌శంకర్‌బాబు పిలుపునిచ్చారు. మృత్తిక దినోత్సవం సందర్భంగా పరిశోధనా కేంద్రంలో రైతులకు నేల సంరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. రసాయనిక ఎరువులను ఎక్కువగా ఉపయోగిస్తే నేల ఆరోగ్యం క్షీణించి భూసారం తగ్గిపోతుందన్నారు. సేంద్రియ ఎరువులైనాన మన, ద్రవ జీవామృత ఎరువుల ఉపయోగాన్ని పెట్టుబడులు తగ్గడంతో పాటు దిగుబడులు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు నటరాజ్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఆత్మకూరు: 9701452321,
ఎస్కే, జేఎన్‌టీయూ: 8008573005
శారదానగర్: 8008573049

సమస్య: ఆదర్శనగర్ 12వ రెవెన్యూ వార్డులో చెత్త అంతా పడేస్తున్నారు. - **రాజారావు**

సమాధానం: చెత్తను తొలగిస్తాం.

సమస్య: హౌసింగ్ బోర్డు కాలనీలోని ప్రైవేటు క్లినిక్ వద్ద కాలువలో కంప చెట్లు పెరిగాయి. - **వంశీకృష్ణ**

సమాధానం: ముళ్ల కంపలను తొలగించి మురుగు నీరు సక్రమంగా వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటాం

(పై ప్రశ్నలకు నగరపాలక ఇన్‌ఛార్జి ఎంహెచ్ఓ పావని సమాధానాలు ఇచ్చారు.)

—న్యూస్‌టుడే, అశోక్‌నగర్, కమలానగర్

ఎక్కడపడితే అక్కడ వాహనాలు

రైల్వేస్టేషన్‌లో పార్కింగ్ ఇబ్బందులు

న్యూస్‌టుడే: అనంతపురం (మూడోరోడ్డు)

రైల్వే స్టేషన్‌లో వాహనాలను అడ్డగోలుగా నిలిపి వెళుతున్నారు. శ్రీనివాసనగర్ వైపు ఉన్న భవనం ఓ వైపు నిర్మాణ పనులు సాగుతున్నాయి. మరో పక్కన నుంచి ప్రయాణికులు స్టేషన్‌లోకి వెళ్లాల్సి ఉంది. ఇదిలా ఉండగా స్టేషన్ ఆవరణలోనే సైకిల్ స్టాండు ఏర్పాటు చేశారు. గతంలో ముఖద్వారం కుడి వైపు ఓ పక్కన ఉండేది. ప్రస్తుతం ప్రధాన భవనం ఎదుట ఏర్పాటు చేశారు. కానీ అన్ని వాహనాలు అక్కడే ఉంచడం లేదు. సుమారు 300 వాహనాలకు పైగా ఆవరణలో ఎక్కడ పడితే అక్కడ నిలిపి వెళుతున్నారు.

పార్సిల్ బుకింగ్ కార్యాలయం వద్ద వాహనాలు

ఉద్యోగుల బదిలీలతో..

అనంతపురం నుంచి సత్యసాయి జిల్లా ఏర్పాటు అయిన తర్వాత అధిక ఉద్యోగులను పుట్టపర్తిలోని జిల్లా కార్యాలయాలకు బదిలీ చేశారు. వీరందరూ అనంతపురంలోనే నివాసం ఉంటున్నారు. ఉదయం విధులకు వెళ్లే సమయంలో స్టేషన్ ఆవరణలో వాహనాలు ఆపి వెళుతున్నారు. సాయంత్రం రైలు దిగిన తర్వాత తీసుకెళ్తున్నారు. రోజూ వారి ప్రయాణాలు సాగించే వారు అధికంగా వాహనాలు పార్కింగ్ చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు.

● దీనికి తోడు ప్రస్తుతం సైకిల్ స్టాండును స్టేషన్ ఆవరణలో మధ్య భాగంలో ఏర్పాటు చేయడంతో స్టేషన్‌కు వచ్చే కార్లు, ఇతర వాహనాలు తిరగడానికి కూడా స్థలం సరిపోవడం లేదు. దీనికి తోడు గతంలో సైకిల్ స్టాండు ఉన్న ప్రాంతంలో రైల్ కోచ్ రెస్టారెంట్ ఏర్పాటు చేశారు.

రెస్టారెంట్‌కు వచ్చే వారి వాహనాలతో

రెస్టారెంట్‌కు వచ్చిన వినియోగదారులు ఆవరణలోనే కార్లను నిలిపి వేసుకొని కూర్చోవడంతో స్థలం ఇరుకుగా మారిపోయింది. రైల్ కోచ్‌కు ఏర్పాటు కొత్తగా నిర్మిస్తున్న ప్రధాన భవనం ఎదుట ఉండటంతో వాహనాలు తిరిగే స్థలం బాగా తగ్గిపోయింది. దీనికి తోడు సైకిల్ స్టాండును జీఆర్పీ స్టేషన్ సమీపంలోని ఖాళీ ప్రాంతంలో ఏర్పాటు చేస్తే వాహనాల రాకపోకలకు అనుకూలంగా ఉంటుందని ప్రయాణికులు అంటున్నారు. వీటి ఏర్పాటులో ఇంజినీర్లు తీసుకున్న నిర్ణయం సరికాదని బాధితులు వాపోతున్నారు.

నిరసన తెలుపుతున్న ఏఐటీయూసీ నాయకులు

'సీఐ ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకోం'

కమలానగర్, న్యూస్‌టుడే: అంబులెన్స్ డ్రైవర్ల విషయంలో కొంతమంది తప్పుడు ఆరోపణలు చేయటం సరికాదని ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు చిరంజీవి, కార్యదర్శి కృష్ణుడు పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ సర్వజన సుపత్రి వద్ద ఏఐటీయూసీ అంబులెన్స్ డ్రైవర్ల సంఘం నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది అంబులెన్స్ డ్రైవర్ల మధ్య చిచ్చుపెట్టే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఇందులో రెండో పట్టణ పోలీసు స్టేషన్ సీఐ ఒక వర్గం అంబులెన్స్ డ్రైవర్లకు వత్తాసు పలుకుతూ మరో వర్గం వారిపై బెదిరింపులకు పాల్పడటం ఎంతని ప్రశ్నించారు. కుటుంబ జీవనం కోసం అంబులెన్స్లు నడుపుతున్న డ్రైవర్లను ఇబ్బందులు పెట్టాలని చూస్తే ఊరుకునేదిలేదన్నారు.

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే : గంగ : **అమరకావ్యం**, గాయత్రి : **కాంత**, తరగిణి : **దురంధర్**, గౌరి, త్రివేణి, నీలిమ, ఎస్వీ సినిమా, శాంతి, సుధ : **అఖండ-2**.

నగరంలో నేడు

కమలానగర్: అఖండ-2 చిత్రం విడుదల సందర్భంగా నగరంలో బైకు ర్యాలీ నిర్వహించనున్న బాలయ్య అభిమానులు

● కమ్యూనిస్టు పార్టీ 100 ఏళ్ల వేడుకలో భాగంగా లలితకళా పరిషత్‌లో పార్టీ అమరవీరుల కుటుంబ సభ్యులకు సన్మానకార్యక్రమం. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా, జాతీయ కార్యదర్శి రామకృష్ణ హాజరుకానున్నారు.

పోక్సో చట్టంపై అవగాహన అవసరం

రాప్తాడు, న్యూస్‌టుడే: పోక్సో చట్టంపై నేటి యువత అవగాహన పెంచుకోవాలని డీఎస్పీ మహబూబ్ బాషా పేర్కొన్నారు. బుధవారం రాప్తాడు మండలం ప్రసన్నాయపల్లి, నవేర నర్సింగ్ కాలేజీ, మైనార్టీ కాలనీల్లో మహిళలపై జరుగుతున్న నేరాలు, పోక్సో కేసులు గురించి రాప్తాడు పోలీసులు, శక్తి టీం వారు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైంగిక దాడుల నుంచి బాలికలను సంరక్షించడానికి పోక్సో చట్టాన్ని అమల్లోకి తెచ్చారన్నారు. ఈ చట్టాన్ని తెలుసుకునేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలని కోరారు.

సీపీఐ ఆత్మీయ సమావేశం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: అనంతపురం పట్టణంలో నిర్వహించే సీపీఐ శత వసంతాల వేడుకలను, పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని పార్టీ నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన బుక్కరాయసముద్రంలో పార్టీ కేడర్ సమావేశంలో మాట్లాడుతూ నగరంలోని 11న లలితకళా పరిషత్ కూడలిలో 10 గంటలకు నుంచి సీపీఐ యోధుల కుటుంబాల ఆత్మీయ సమావేశం నిర్వహించి, వారి సేవలను గుర్తు చేస్తూ వీరుల త్యాగం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రామకృష్ణ, వెంకటరాముడు, బాషా తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మహర్దశ

కనగానపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మహర్దశ పట్టిందని, వైకాపా ప్రభుత్వంలో గుంతలు పడిన రోడ్లకు కనీసం ప్యాచ్‌లు కూడా వేయలేని వారు ఇపుడు మాట్లాడుతున్నారని రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. బుధవారం మండలంలోని సీసీ కోట నుంచి తూంచర్ల మీదుగా తగరకుంట వరకు చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులను స్థానికులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన రోడ్ల నిర్మాణ పనులు ఇప్పుడు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో రంగం పేట నుంచి తగరకుంట వరకు 13.4 కిలో మీటర్ల మెరుగు చర్యలు తీసుకోవాలన్నారు. తగరకుంట నుంచి కేకే అగ్రహారం వరకు 86 లక్షలతో ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. తగరకుంటలో 24 గంటలు విద్యుత్తు సరఫరా మేర రూ.6.40 కోట్లతో ఏబీబీ నిధులతో తారు రోడ్డుకల్వర్టుల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. త్వరతగతిన రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించినట్లు చెప్పారు. తూంచెర్లలో నిర్మించిన పర్మీ కంపోస్టు యూనిట్‌ను పరిశీలించి గ్రామ పంచాయతీ ఆదాయం పెంచేందుకు వర్మీ కంపోస్టు యూనిట్‌లో మరింతగా ఉండేలా ఆర్‌ఈఎస్‌ఎస్ పథకం ద్వారా శ్రీపేస్ వ్యవస్థను ప్రారంభించారన్నారు. ఎంపీడీఓ అనిల్‌కుమార్, తహసీల్దార్ ప్రసాద్‌డీ సీఎంఎస్ డైరెక్టర్ నెట్టెం వెంకటేశ, మార్కెట్ యార్డు చైర్మన్ సుధాకర్ నాయుడు, మండల కన్వీనర్ యాతం పోతలయ్య, సర్పంచులు రేణుక, మాదవరావు, రామాంజినేయులు, ఆదెప్ప, బాలశివ పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

తెదేపాతోనే అభివృద్ధి సాధ్యం

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: తెదేపాతోనే పేదలందరికీ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పలాలు అందుతాయని కళ్యాణదుర్గం మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ గౌతమి పేర్కొన్నారు. బుధవారం అనంతపురంలో జిల్లా తెదేపా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆమెకు కండువా కప్పి తెదేపాలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కళ్యాణదుర్గం పట్టణం అభివృద్ధి చెందాలంటే ఒక్క తెదేపాతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు. అనంతరం అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్, ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ తెదేపాలో కుల రాజకీయాలకు తావులేదన్నారు. రెండోజులుగా తెదేపా కౌన్సిలర్లను కలం పేరు చెప్పి రాజకీయ లబ్ధి వాడుకోవాలని చూశారని, మా నాయకులను కూడా వైకాపా వారు అడ్డుకున్నారని, ఇతకంటే దౌర్జన్యం మరొకటి లేదని మండిపడ్డారు. అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడంతో ప్రజలంతా గట్టిగా బుద్ధి చెప్పినా వైకాపా నాయకులకు సిగ్గు రాలేదన్నారు. నీచరాజకీయాలు మానుకోవాలని సూచించారు.

తెదేపా కండువా వేసుకున్న కౌన్సిలర్ గౌతమితో జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్, ఎమ్మెల్యే సురేంద్రబాబు తదితరులు

జేఎన్‌టీయూ సహాయాచార్యులకు అవార్డులు

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూలోని ఇద్దరు సహాయాచార్యులకు ఉత్తమ పరిశోధన పత్ర సమర్పణ పురస్కారాలు దక్కాయి. మెకానికల్ విభాగానికి చెందిన కళ్యాణిరాధ, ఓంప్రకాష్‌లు సంయుక్తంగా పరిశోధన పత్రాలు రూపొందించారు. ఇంటర్ నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ అడ్వాన్స్‌డ్ ఫిజిక్స్ ఇంజినీరింగ్ ఇన్నోవేషన్ అండ్ సస్టెయినబుల్ టెక్నాలజీస్-2025 సదస్సుకు పరిశోధన పత్రాలు సమర్పించారు. పురస్కారాలు అందిన సందర్భంగా జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, ప్రిన్సిపల్ చెన్నారెడ్డి అభినందించారు.

సహాయాచార్యులు కళ్యాణిరాధ, ఓంప్రకాష్‌లను అభినందిస్తున్న జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు

మురుగు.. కనుమరుగు

అశోక్‌నగర్, న్యూస్‌టుడే: కొద్దిపాటి వర్షం వస్తే చాలు ఆ రోడ్డు అంతా మురుగు నీటితో నిండిపోయేది. గంట తర్వాత మురుగు వెళ్లినా కంపు దుర్వాసన మాత్రం తగ్గదని స్థానికులు వాపోతున్నారు. దీనిపై 'ఈనాడు'లో గతంలో పలుమార్లు కథనాలు ప్రచురితం అయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కదలిక వచ్చింది. టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని నిర్ణయించినా మళ్లీ ఆగిపోవడంతో అక్టోబరు 18న 'అభివృద్ధి పనులకు గ్రహణం' అనే శీర్షికన కథనం ప్రచురితం కావడంతో రూ.10లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించి పూర్తి చేశారు.

పూర్తయిన సిమెంటు రోడ్డు, కాలువ నిర్మాణం

నగరంలో నేటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు

అనంత సాంస్కృతికం: శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నగరంలోని హెచ్ఎల్సీ కాలనీలో శ్రీశారదామాత 173వ జయంతి ఉత్సవాలు ఈనెల 11న గురువారం సమితి ప్రాంగణంలో వైభవంగా జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 6.30కు సుప్రభాతంతో ఉత్సవం ప్రారంభమై వేద పఠనం, సామూహిక భజనలు, 9గంటలకు శ్రీశారద రామకృష్ణుల విశేష పూజ, 10.15కు శారదా మాత చరితామృత పఠనం, 10.30కు శ్రీనృత్య కళానిలయం నృత్య గురువు సంధ్యామూర్తి ఆధ్వర్యంలో భక్తి గీతాలాపనలు, ప్రముఖుల ఉపన్యాసాలు, పేద మహిళలకు వస్త్రదానం జరుగుతుంది. 1.00కు కూడేరు జాగృతి ఆదర్శ పాఠశాల చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, 1.30కు రామకృష్ణ శరణం, సాయంత్రం 5 గంటలకు సామూహిక భజనలు, 6.30కు శ్రీనృత్య కళానిలయం చిన్నారుల నృత్య ప్రదర్శన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులు ఆయా కార్యక్రమంలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

శాశ్వత తపాలా కార్యాలయ భవనాలు నిర్మించండి

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: అనంతపురం పార్లమెంట్ పరిధిలోని కూడేరు, కంబదూరు, గుత్తి మండలాల్లో తపాలాశాఖకు సంబంధించిన స్థలాలున్నాయి. తపాలా కార్యాలయాలు శాశ్వత భవనాలు నిర్మించాలని పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ కోరారు. బుధవారం లోక్‌సభలో ఎంపీ మాట్లాడుతూ మండలాల్లో శాశ్వత భవనాలు లేవు. తపాలా సేవలు కోసం దూర ప్రాంతాలకు ప్రజలు వెళ్లాల్సి వస్తోందని ఎంపీ ఆందోళన వ్యక్తం చేశారు. పలు మండలాల్లో సొంత స్థలాలు ఉన్న ప్రతిక్ భవనాలు నిర్మించలేదన్నారు. ఆ స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయని, తపాలా కార్యాలయాలు మార్పులతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్ర కమ్యూనికేషన్ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం మంత్రి స్పందించారని, కూడేరు, గుత్తి, కంబదూరు మండలాల్లో స్థలాలు ఉన్నాయని, శాశ్వత భవనా నిర్మాణాలపై అధికారులతో సమీక్షించి, తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారని ఎంపీ తెలియజేశారు.

మత్తురహిత సమాజాన్ని నిర్మిద్దాం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలోని ఈగల్ క్లబ్‌ల నోడల్ అధికారులకు డ్రగ్స్ -గంజాయి నియంత్రణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో డీటీసీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీటీసీ డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి, జూనియర్ కళాశాలల ప్రాంతీయ తనిఖీ అధికారి వెంకటరమణ నాయక్, ఈగల్ నోడల్ ఆఫీసర్ జయపాల్‌రెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు. డ్రగ్స్, గంజాయి వాడకం వల్ల కలిగే ఆరోగ్య, మానసిక, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాల గురించి వివరించారు. 'ఈగల్ టోల్ నంబర్ 1972 ద్వారా గోప్యంగా సమాచారాన్ని అందించవచ్చన్నారు. ఈగల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల ద్వారా డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాలను విద్యార్థులకు చేరవేయాలని సూచించారు. ఎక్సైజ్ ఎస్సై జయనరసింహ, ఈగల్ సెల్ అనంతపురం ఆర్ ఎస్సై హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో డీటీసీ డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి, అధికారి వెంకటరమణ నాయక్

మురుగు పారుదలకు అవరోధం

నగరంలోని హౌసింగ్‌బోర్డుకాలనీ స్పందన క్లినిక్ సెంటర్ సమీపంలో మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. మురుగు కాలువల్లో చెత్తా చెదారంతో పేరుకుపోయింది. ఎక్కడ మురిన తీవ్ర దుర్వాసన వస్తోంది. ముళ్ళుముసుకొని వెళ్లే పరిస్థితి ఉంది. మురుగు కాలువలో పిచ్చి మొక్కలు పెరిగి మురుగు పారకుండా అడ్డుకుంటోంది. ఇదే ప్రాంతంలో కంపచెట్లు విద్యుత్తు తీగలను తాకుతూ ప్రమాదంగా మారింది. పిచ్చి మొక్కలను తొలగించి సమస్యను పరిష్కరించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే: కమలానగర్

కంపు బాధ తప్పించండి!

నిత్యం వందలాది మంది సచివాలయానికి పలు పనుల కోసం వెళుతుంటారు. సచివాలయం పక్కనే సామూహిక మరుగుదొడ్డి ఉంది. ప్రజలు అక్కడకు వెళ్లగానే ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. నగరంలోని రాణినగర్‌లోని 15వ వార్డు సచివాలయం వద్ద ఇలాంటి పరిస్థితి ఉంది. ప్రజాతోపాటు ఉద్యోగులకు కూడా విధులు నిర్వహించడం ఇబ్బందికరంగా ఉంది. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

-న్యూస్‌టుడే, అశోక్‌నగర్

రూ.3.74 లక్షల పొడి మందుల అమ్మకాలు నిలుపుదల

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే: ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో తనిఖీల్లో భాగంగా బుధవారం అనంతపురం నగరంలోని గుత్తి వ్యవసాయ సబ్ డివిజన్ ఏడీఏ వెంకట్రాముడు, అనంతపురం గ్రామీణ మండల వ్యవసాయాధికారి వెంకటేష్‌కుమార్ తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్ రోడ్డులోని పలు దుకాణాలను విస్తృతంగా తనిఖీలు చేశారు. దుకాణాల్లో లైసెన్సులు, ప్రధాన 'ఓ'లు, ఎరువులు, పురుగు మందులు, పొడి మందులు, విత్తనాల నిల్వలు, రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, మందులు, ఎరువులకు అనుమతులు ఉన్నాయా? లేదాన్నది క్షుణంగా పరిశీలించారు. భాస్కర్ అగ్రి సొల్యూషన్ దుకాణంలో నాగార్జున ఫర్టిలైజర్ కంపెనీకి చెందిన నీళ్లలో కలిపే పొడి మందులకు సంబంధించిన పొరం 'ఓ'ను లైసెన్సులో తప్పనిసరిగా పొందపరచాలి. అది లేకపోవడంతో సదరు దుకాణంలో రూ.3,74,324 విలువైన 3.4 మెట్రిక్ టన్నుల పొడిమందుల అమ్మకాలు నిలుపుదల చేశామని ఏడీఏ వెంకట్రాముడు తెలిపారు. రసాయన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ అమ్మరాదన్నారు. బిల్లు పై రైతు సంతకం ఉండాలని డీలర్లకు సూచించారు. లైసెన్సులు గడువులోపు రెన్యూవల్ చేసుకోవాలని, ఒకవేళ దుకాణం, గోదాములు మార్చితే లైసెన్సులో మార్పులు చేసుకోవాలన్నారు.

పొడి మందులు పరిశీలిస్తున్న ఏడీఏ వెంకట్రాముడు, ఏవో వెంకటేష్‌కుమార్

కూరగాయల ధరలు

అరవిందనగర్:(పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లలో) టమాటాలు 25, రెండోరకం 20, ఉల్లిగడ్డలు 25, రెండోరకం 15, బంగాళాదుంపలు 40, మిరపకాయలు30, బెండకాయలు25, వంకాయలు25, మునగ20, బీట్‌రూట్40, బీరకాయలు40, కాకరకాయలు40, చౌకకాయలు40, క్యాప్సికం40, చిక్కుడుకాయలు40, క్యారెట్60, బీన్స్ 50, క్యాబేజీ 35, అల్లం70.

మాట్లాడుతున్న అనంత వెంకట్రామిరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, మేయర్ వసీం తదితరులు

'వైద్య రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు'

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: కూటమి పాలనలో వైద్యరంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైకాపా ఆధ్వర్యంలో అక్టోబరు 10న ప్రారంభించిన బుధవారం సంతకాల ప్రతులతో వైకాపా జిల్లా కార్యాలయానికి ర్యాలీతో చేరుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా అధికారంలో లేకపోయినా ప్రజాసమస్యలపై పోరాటం చేస్తూనేవున్నామన్నారు. అనంతపురం నియోజకవర్గంలో 84,339 మంది ప్రజలు కోటి సంతకాల సేకరణలో భాగస్వామ్యం అయ్యారన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ చైర్మన్ గిరిజమ్మ, మేయర్ వసీం, వైకాపా అనంతపురం జిల్లా పరిశీలకులు నరేష్‌రెడ్డి, నగర అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

Change of Name

I, Amileneni Surendrababu, S/o Amileneni Venkatappa, residing at Door No. 6-5-959, Brindavanam, Sri Nagar Colony, Anantapur Town, Anantapur District, Andhra Pradesh - 515001, do hereby declare that I have changed my name from Amileneni Surendrababu (Old Name) to Amileneni Surendrababu (New Name) with effect. Hereafter, I shall be known and called as Amileneni Surendrababu for all purposes.

ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలి

గుంతకల్లు, న్యూస్‌టుడే: ప్రస్తుతం ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను టెట్ నుంచి ప్రభుత్వం మినహాయించాలని ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య గుంతకల్లు శాఖ నాయకులు పేర్కొన్నారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపి ఆర్డీఓ శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకులు రామచేంద్ర, రాజకుమార్, రామాంజనేయులు, శ్రీనివాసులు, రవిబాబు, శంకరయ్య, ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

విద్యార్థులకు సూచనలిస్తున్న ఎంఈవోలు నరసింహా రెడ్డి, రామాంజనేయులు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: రానున్న పది పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంఈవోలు నరసింహా రెడ్డి, రామాంజనేయులు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం పదోతరగతి విద్యార్థులకు సూచనలందించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తీర్ణత శాతం పెంచడంతో పాటు మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా 100రోజుల ప్రణాళికను తయారు చేసిందన్నారు. ఈ ప్రణాళికకు అనుగుణంగా విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటించాలన్నారు. నిత్యం పాఠశాలలో ప్రత్యేక తరగతులకు విద్యార్థులు హాజరు కావాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులను సూచించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే జీవితాలు ఆటో.. ఇటో!

అశోక్‌నగర్, న్యూస్‌టుడే: నగరంలో నిబంధనలకు విరుద్ధంగా ఆటోల్లో సామగ్రి తరలిస్తున్నారు. ఆటో అదుపుల ఇరుకుగా ఉండటంతో ఇరువైపులా అడుగులు పొడవైతే ఇనుప కడ్డీలు, ఇతరత్రా సామగ్రిని తరలిస్తున్నారు. ఆటోకు వెనకా.. ముందు వెళ్లే వాహనదారులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. ఇనుప చువ్వలు శరీరంలోకి దూసుకెళ్లే ప్రమాదం లేకపోలేదు. ఒక్కోసారి వాహనాలు తోలే వారు ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ప్రమాదం తప్పదు.

● ప్రధానంగా నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి శ్రీకంఠం మీదుగా, కమలానగర్ నుంచి పాతూరు, పీటీసీ రోడ్డు మీదుగా, విద్యుత్తునగర్ కూడలి మీదుగా, పాతూరు మార్కెట్ మీదుగా, బసవన్న కట్ట మీదుగా పవర్ ఆఫీసు వైపు ఆటోల్లో ఇనుప కడ్డీలు, రేకులు, గరండాలు, ఇతర సామగ్రి తీసుకెళ్లే సమయంలో ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పైగా పేర్కొనవి అన్ని రద్దీ ప్రదేశాలు కావడంతో ఒక్కో సారి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది.

మలుపుల్లో తిరిగేదెలా..

ఇక్కడ వెళుతున్న ఆటోకు ముందు, వెనుక ఆటో కంటే ఎక్కువ ప్రదేశాన్ని ఆక్రమించి రేకును తీసుకెళుతున్నారు. హౌసింగ్ బోర్డు నుంచి విద్యుత్తు నగర్ కూడలి దాటి అరవిందనగర్ మలుపుల్లో వెళుతుండటంతో ఎప్పుడు ఏతరహా ప్రమాదం ఏర్పడుతుందో అన్న పరిస్థితి ఏర్పడింది. నిత్యం నగరంలో పలు వాహనాలు ఇలానే వెళుతుంటాయి.

ఇనుప గరండాలతో జరభద్రం..

నగరంలోని పలు దుకాణాల నుంచి కడ్డీలను, ఇనుప గరండాలను ఆటోల్లో తరలిస్తుంటారు. ఆ వాహనాలు నగరం మధ్యలోనే ఉంటుండటంతో పలు ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం నుంచి వాటిని స్వగ్రామాలకు తరలిస్తారు. ఇనుప గరండాలను ఆటోలకు కట్టుకొని తరలిస్తారు. అవి తేగి కింద పడినా ఆటో వెనుక వస్తున్న వారు, ఎవరైనా ద్విచక్రవాహనాలు వెళుతూ తగిలినా ప్రమాదాలు భారిన పడాల్సి ఉంటుంది.



ఈనాడు అన్నమయ్య

గురువారం డిసెంబరు 11, 2025

బ్రహ్మ మలచిన ద్వీపం

బ్రహ్మంగారి మఠంలోని బ్రహ్మం సాగర్ జలాశయం పూర్తి సామర్థ్యంతో కళకళలాడుతోంది. ప్రస్తుతం 16 టీఎంసీలు ఉండటంతో జలాశయం మధ్యలోని కొండల చుట్టూ నీళ్లు చేరాయి. దీంతో ఆ ప్రాంతం చిన్నపాటి ద్వీపాన్ని తలపిస్తోంది. జలాశయానికి సమీపంలోనే పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవ సమాధి అయిన క్షేత్రం ఉండటంతో నిత్యం భక్తులు వస్తుంటారు. వీరిలో పలువురు జలాశయాన్ని సందర్శిస్తున్నారు. గతంలో ఇక్కడ పర్యాటకులు, బోటు షికారు ఉండేవి. గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో అవి మూలన చేరాయి. కూటమి ప్రభుత్వం తిరిగి పట్టాలెక్కిస్తే సందర్శకులకు ఆహ్లాదం కలుగుతుంది. స్థానికులకు ఉపాధి దొరుకుతుందని పలువురు కోరుతున్నారు. - ఈనాడు, కడప, న్యూస్‌టుడే, బ్రహ్మంగారి మఠం

టెట్‌కు 23 మంది అభ్యర్థుల గైర్హాజరు

రాయచోటి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)ను జిల్లాలోని రాయచోటి, మదనపల్లెలోని రెండు కేంద్రాల్లో బుధవారం నిర్వహించారు. మదనపల్లెలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో షిఫ్ట్-2 కింద పరీక్ష నిర్వహించగా వంద మంది అభ్యర్థులకు గాను 86 మంది హాజరయ్యారు. రాయచోటిలోని భాస్కర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ కళాశాలలో షిఫ్ట్-1 కింద నిర్వహించిన పరీక్షకు 101 మందికిగాను 92 మంది హాజరయ్యారు. మొత్తంమీద 23 మంది గైర్హాజరయ్యారని డీఈవో కె.సుబ్రహ్మణ్యం తెలిపారు. పరీక్ష కేంద్రాలను డీఈవో, డిప్యూటీ డీఈవోలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీ చేశాయి.

మిగిలింది ఆ ఇద్దరు!

నకిలీ మద్యం కేసులో కొనసాగుతున్న అరెస్టులు

నిందితుడు అన్బురాసు

ఈనాడు, కడప, న్యూస్‌టుడే, ములకలచెరువు: ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ సంచలనం రేపింది. అక్రమార్కులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపేలా పటిష్ఠ చర్యలు చేపట్టింది. దీంతో అరెస్టుల పరంపర కొనసాగుతోంది. ఇప్పటికే 31 మంది నిందితులను ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. తాజాగా కీలక నిందితుడు కేసులో ఏ 19గా ఉన్న అన్బురాసు(బాలు)ను ములకలచెరువు ఎక్సైజ్ పోలీసులు బెంగళూరులో బుధవారం అరెస్టు చేశారు. ఇతను తెదేపా బహిష్కృత నాయకుడు జయచంద్రారెడ్డి ఇంటిలో పనిచేసేవారు. అన్బురాసు దాదాపు రెండు నెలల పాటు ఎక్సైజ్ పోలీసులకు చిక్కకుండా పరారీలో ఉన్నారు. ఎట్టకేలకు ఆతన్ని మదనపల్లె ఎక్సైజ్ కార్యాలయానికి తీసుకొచ్చి విచారించారు. పలు కీలక విషయాలను రాబట్టారు. తంబళ్లపల్లె కోర్టు న్యాయాధికారి ఉమర్ ఫరూక్ ఎదుట హాజరు పరిచారు. 14 రోజులు రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు మదనపల్లె సబ్ జైలుకు నిందితుడిని తరలించారు.

నకిలీ మద్యం తయారీ కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ సోదరుడితో పాటు.. కింగ్‌పిన్‌గా వ్యవహరించిన జనార్దన్‌రావు సోదరులను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో జయచంద్రారెడ్డి, ఆయన బావమర్ది గిరిధర్‌రెడ్డి మాత్రమే ఇంకా పరారీలో ఉన్నారు. వీరి కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. దీంతో వారు కోర్టులో లొంగిపోవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు ప్రచారం సాగుతోంది.

జోగి కస్టడీకి పిటిషన్ దాఖలు

ఇదిలా ఉంటే ములకలచెరువుతో పాటు ఇబ్రహీంపట్నం కేసులో నిందితులుగా ఉన్న వైకాపా మాజీ మంత్రి జోగి రమేష్, ఆయన సోదరుడు జోగి రాములను కస్టడీకి కోరుతూ ఎక్సైజ్ పోలీసులు తంబళ్లపల్లె కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

చెరువుల బంధాన్ని తెంపేస్తున్నారు

ఇష్టారీతిన ఆక్రమణలు | **పట్టించుకోని అధికారులు**

బలిజపల్లె చెరువు వంకలో మట్టి.. రాళ్లు పోసి ఆక్రమించారిలా..

గాలివీడు, న్యూస్‌టుడే: 'భూ'తోళ్ల ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదు. ఆక్రమార్కులు పేట్రేగిపోతున్నారు. కొండలు, గుట్టలు, కాలువ గట్టులు, జల వనరులను చెరబడుతున్నారు. గాలివీడు మండలం పరిధిలో ఖాళీ జాగా కనిపిస్తే చాలు పాగా వేస్తున్నారు. ముఖ్యంగా అనుసంధాన చెరువుల బంధాన్ని తెంపేస్తున్నారు. ఎక్కడికక్కడ ఆక్రమిస్తున్నారు. వరద జలాలు చెరువులను చేరకుండా సాగు సమస్యలకూ కారణమవుతున్నారు. అయినా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పటిష్ఠ చర్యలకు ఉపక్రమించడం లేదు. వినతులు వచ్చినప్పుడు నామమాత్రపు చర్యలతో సరిపెడుతున్నారు.

చెరబట్టినా.. చలించరా!

గాలివీడు మండల పరిధిలోని గాలివీడు, తూముకుంట, గోపనపల్లె, తలముడిపి, అరవీడు, గోరాన్‌చెరువు, తూముకుంట చెరువులు గ్రామాలకు అతి సమీపంలో ఉన్నాయి. గోపనపల్లె నుంచి బలిజపల్లె చెరువుకు సంబంధించి ఒక్కొక్కచోట ఒక్కో వెడల్పుతో వంకలున్నాయి. గోరాన్ చెరువు నుంచి గాలివీడు పెద్ద చెరువుకు అనుసంధాన వంకలు ఉన్నాయి. పెద్ద చెరువు వంక పలుచోట్ల ఆక్రమణదారుల కన్ను పడింది. మట్టి, రాళ్లు పోసి ఆక్రమిస్తున్నారు. బలిజపల్లె చెరువు వంకనూ చెరబట్టారు. ఇప్పటికే ఆ ప్రాంతాన్ని చదును చేశారు. గాలివీడు పెద్దచెరువు అలుగు రెండు వైపులా ఆక్రమించి ఏకంగా నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. తూముకుంట నేరేడు చెరువునూ ఆక్రమించేందుకు పోటీ పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువులు, పోరంబోకు భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

హాకీ కోలాహలం

పులివెందుల, న్యూస్‌టుడే: అండర్-17 రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు పులివెందులలోని క్రీడా ప్రాంగణంలో రెండో రోజైన బుధవారం సందడిగా కొనసాగాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులు విజయం కోసం హోరాహోరీ తలపడ్డారు.

బుల్లిపిట్ట.. బుజ్జిపిట్ట.. కనిపించేదెప్పుడంట!

నాలుగు దశాబ్దాలుగా దాగుడు మూతలు

సిద్దవటం, న్యూస్‌టుడే: శతాబ్దాల కిందట అంతరించిపోయిందని అంతర్జాతీయ పక్షిదళ సంస్థ ప్రకటించిన నేపథ్యంలో సిద్దవటం అటవీ రేంజ్‌లో అనూహ్యంగా కలివికోడి కనిపించింది. కొన్ని రోజులకే చనిపోయింది. ఆ తర్వాత నుంచి ఆచూకీ గుర్తించేందుకు సుమారు 39 ఏళ్లుగా అన్వేషణ సాగుతూనే ఉంది. ఇప్పటి వరకు సుమారు రూ. 50 కోట్ల వరకు ఖర్చు అయింది. అయినా ఇంకా ప్రత్యక్షంగా కనిపించలేదు. ఇటీవల ఇతర రాష్ట్రాలకు చెందిన పక్షి ప్రేమికులు కూత రికార్డు చేశారు. అంతర్జాలంలో పోస్టు చేయడం.. అది కాస్తా సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడం చర్చనీయాంశంగా మారింది.

● సిద్దవటం రేంజ్ పరిధి అటూరు మండలంలోని కొండూరు బీట్ అటవీ ప్రాంతంలో 1986 జనవరి 26న అరుదైన కలివికోడి కనిపించింది. కొన్ని రోజులకే మృతిచెందింది. ● ఆ జాతి పక్షులను తిరిగి కనిపెట్టి సంతతిని పెంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ, రాయల్, లండన్ సొసైటీలు నడుం బిగించాయి. ● పాద ముద్రల సేకరణ, కెమెరాలతో ఫొటోల చిత్రీకరణ, కూత రికార్డు, మరికొన్ని రకాలుగా అన్వేషణ పనులు సాగిస్తున్నారు. ● 2002లో సీనియర్ పక్షి శాస్త్రవేత్త జగన్నాథం సిద్దవటం రేంజ్‌లో కలివికోడి కూతను రికార్డు చేశారు. తర్వాత నుంచి ఎలాంటి ఆనవాళ్లు కనిపించలేదు. ● జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారులు కొత్తగా అడ్వాన్స్ ఆడియో మాత్ అనే అధునాతన పరికరాలతో ప్రయోగాత్మకంగా గాలింపు చర్యలు చేపట్టారు. నిక్షిప్తమైన డేటాను పదిహేను రోజులకోసారి పరిశీలిస్తున్నారు.

కలివికోడి లేదని చెప్పలేం

కలివికోడి ఆచూకీ గుర్తించేందుకు అన్వేషిస్తున్నాం. పక్షి ఏదో ఒక ప్రాంతంలో కచ్చితంగా ఉంటుంది. గోదావరి నుంచి పెన్నానది వరకు ఎక్కడైనా ఉండే అవకాశం ఉంది. ఇటీవల ప్రైవేట్ వ్యక్తులు రికార్డు చేసి అంతర్జాలంలో ఉంచినది కలివికోడి కూతగా నిర్ధారణ కాలేదు. అనుమతి లేకుండా ఎవరైనా అటవీ ప్రాంతంలోకి వెళ్లి గాలింపు చర్యలు చేపట్టినా, కెమెరాలతో ఫొటోలు తీసినా నేరమవుతుంది. **- వినీత్ కుమార్, డీఎఫ్‌వో, కడప**

లక్షణం.. మేకపోతు గాంభీర్యం

సాధారణంగా మేకపోతులు రూ. వేలల్లో ధర పలుకుతుంటాయి. రామసముద్రం మండలం తిరుమలరెడ్డిపల్లెకు చెందిన అన్సర్‌బాషా అనే రైతు జమునాపురి హైబ్రిడ్ రకం మేకల పెంపకం చేపట్టారు. ఏడాది వయస్సున్న ఈ మేకపోతును మైసూరు మార్కెట్‌లో రూ. లక్షకు కొనుగోలు చేశారు. జాతి ఉత్పత్తి పెంపు కోసం(బ్రీడింగ్) ఈ పోతును ఉపయోగిస్తున్నారు. యాభై కిలోల వరకు బరువు పెరుగుతుందని.. వయస్సు పెరిగితే ధర మరీ ఎక్కువగా ఉంటుందని సదరు రైతు తెలిపారు. **- న్యూస్‌టుడే, రామసముద్రం**

పాడి రైతులకు రాయితీ దాణా దన్ను

చిన్నమండెం, న్యూస్‌టుడే: పశుగ్రాసం కొరతను అరికట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. యాభై శాతం రాయితీపై విత్తనాలు, రాయితీపై దాణా అందిస్తోంది. మొదటి విడతలో జిల్లావ్యాప్తంగా 419 టన్నులను పశువుల సంఖ్య ఆధారంగా అన్ని ప్రాంతాలకు సరఫరా చేసింది. ప్రస్తుతం రెండో విడత కింద 430 టన్నులను పెంపకందారులకు అందిస్తోంది. ప్రతి రైతుకు విడతల వారీగా మూడు నెలలకు సరిపడా ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని ఆ మేరకు సరఫరా చేస్తోంది. బస్తా పూర్తి ధర రూ. 1,110.. రాయితీ పోను రైతు చెల్లించాల్సింది రూ. 555 మాత్రమేనని జేడీ గుణశేఖరపిళ్లై తెలిపారు. రాయితీ దాణా వినియోగంతో పాల దిగుబడి, వెన్న శాతం పెరుగుతుందని పశువైద్యాధికారులు చెబుతున్నారు.

దాణా బస్తాలు అందుకున్న పోషకులతో డీడీ మాలకొండయ్య

ఒంటిమిట్ట చెరువులో జాంబవంతుడు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: శ్రీరామ దివ్యక్షేత్రం ఒంటిమిట్టను పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని తితిదే నిర్ణయించింది. అందుకుగాను భక్తుల మది దోచేలా చెరువు మధ్యలో 108 అడుగుల రాముడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తొలుత భావించింది. అది కార్యరూపం దాల్చలేదు. రామాలయం గోపురాల కంటే ఎత్తులో చేపట్టరాదని భావించి వెనక్కి తగ్గారు. తాజాగా ఒంటిమిట్ట చెరువులో ఏర్పాటుకు రూ. 16.50 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ నిర్మాణంపై సివిల్ విభాగం సాంకేతిక నిపుణులు ప్రస్తుతం కసరత్తు చేస్తున్నారు. కడప-రేణిగుంట జాతీయ రహదారి, చెన్నై-ముంబయి రైలు మార్గం మధ్యలో చెరువు ఉంది.



విద్యార్థినులు చేయగలేని సాహసం గలదే

వాల్ క్లైంబింగ్ చేస్తున్న విద్యార్థినులు

కడప విద్య, న్యూస్‌టుడే: ముదితల్ నేర్వగ రాని విద్య గలదే ముద్దార నేర్పించినన్.. అని నిరూపించారు కడప నగరం కోటిరెడ్డి మహిళా కళాశాల(ఎస్‌కేఆర్, ఎస్‌కేఆర్)కు చెందిన పావని, జాహ్నవి అనే విద్యార్థినులు. పర్వతారోహణ, రివర్ క్రాసింగ్ వంటి అంశాల్లో ప్రతిభ చూపారు. ధైర్యం ప్రదర్శించి పర్వతారోహణను పూర్తిచేశారు. ట్రెక్కింగ్, రాపెల్లింగ్, వాల్ క్లైంబింగ్, రక్ - సాక్ క్లైంబింగ్, ప్యాకింగ్ వంటి విషయాలపై అవగాహన పెంపొందించుకున్నారు. ఇందుకు మనాలిలోని అడ్వెంచర్ క్యాంప్ వేదికైంది. ఈ ఇద్దరు విద్యార్థినులు విశ్వవిద్యాలయ స్థాయిలో నిర్వహించిన ఎంపికల్లో సత్తా చాటారు. నవంబరు 22 నుంచి డిసెంబరు 1 వరకు సాగిన శిక్షణకు హాజరయ్యారు. మొత్తంగా 65 కిలో మీటర్ల ట్రెక్కింగ్, ఎనిమిది వేల అడుగుల ఎత్తైన పర్వతారోహణను పూర్తి చేశారు. సాహస కృత్యాలను విజయవంతంగా పూర్తిచేసుకుని జిల్లాకు తిరిగి చేరుకున్నారు.

అడ్వెంచర్ క్యాంప్‌లో విద్యార్థిని సాహసం

సాహస ప్రయాణాన్ని ఆస్వాదించాను

అడ్వెంచర్ క్యాంప్‌లో అనేక కొత్త విషయాలు నేర్చుకున్నాను. రాక్ క్లైంబింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్నాను. పర్వత ప్రమాదాలు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలు నేర్చుకున్నాను. సహచరులతో కలిసి ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ సాహస ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తిచేశాను. **- పావని, బీఎస్సీ తృతీయ సంవత్సరం**

భయాన్ని జయించాను

రాపెల్లింగ్ సాధనలో భయాన్ని జయించి దిగువకు సురక్షితంగా దిగడం నేర్చుకున్నాను. అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలో తెలుసుకున్నాను. వాల్ క్లైంబింగ్‌లో మంచి నైపుణ్యం సాధించాను. ఎత్తైన ప్రాంతాలకు అలవాటు పడే సామర్థ్యం పెరిగింది. **- జాహ్నవి, బీఎస్సీ తృతీయ సంవత్సరం**

దివ్యాంగులకు ఉచిత ప్రయాణ భరోసా

చిన్నమండెం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు పలు పథకాలు ప్రవేశపెట్టింది. అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛను నగదును రూ. 6 వేలకు పెంచింది. వాహనాలు వాడే దివ్యాంగులకు ఇంధన రాయితీ ప్రకటించింది. ఉచితంగా మూడు చక్రాల సైకిళ్లు, మోటార్ సైకిళ్లు అందిస్తోంది. వీటితో పాటు ఇప్పటి వరకు 50 శాతం రాయితీపై ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న వీరికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. జిల్లాలోని 30 మండలాల్లో అన్ని కేటగిరీలు కలిపి 26,449 మంది దివ్యాంగులు పింఛను పొందుతున్నారు. వీరిలో పురుషులు 15,368 మంది, మహిళలు 11,081 మంది ఉన్నారు. ఆర్టీసీ 40 శాతం వైకల్యం, వంద శాతం వినిపించకపోవడం, వంద శాతం అంధత్వం, మానసిక వైకల్యం ఉన్న వారికి నాలుగు రకాల పాసులు జారీ చేస్తోంది. వీరు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్‌లో 50 శాతం రాయితీపై ప్రయాణం చేసేవారు ఇందులో 50 శాతం రాయితీ కింద బస్సు పాసులు సుమారు ఎనిమిది వేల మంది వరకు పొందినట్లు సంఘం నాయకులు చెబుతున్నారు. అయితే మహిళలు స్త్రీ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకొంటున్నారు.

స్త్రీ శక్తి పథకాన్ని దివ్యాంగులైన మహిళలు పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇకపై పురుషులకూ ఈ పథకాన్ని వర్తింపజేస్తామని ప్రకటించారు. ఈ మేరకేఉ ఆర్టీసీ అధికారులు సంస్థపై ఏ మేర భారం పడుతుందోనన్న లెక్కలు వేసి నివేదిక ఇచ్చే పనిలో ఉన్నట్లు సమాచారం.

సర్వత్రా హర్షం

ఉన్న పురుషులకు కూడా పథకం వర్తింపజేస్తుండడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

పీఠం ముడి వీడింది!

మేయర్ ఎన్నికపై హైకోర్టు ఆదేశాలు

ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

కడప నగరపాలక, న్యూస్‌టుడే: కడప నగర మేయర్ ఎన్నిక నిర్వహించాలని ఆదేశిస్తూ హైకోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేయడంతో ఉత్కంఠకు తెర పడింది. గురువారం ఎన్నికల నిర్వహణ పక్కా అని తేలడంతో వైకాపా మేయర్ అభ్యర్థి ఎంపికకు తెర తీసింది. తెదేపా తరపున బరిలో నిలవడం లేదని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఈ నిర్ణయంతో వైకాపా అభ్యర్థి మేయర్‌గా ఎంపిక కావడం లాంఛనంగా మారినట్లైంది.

వైకాపా అభ్యర్థిగా పాకా సురేష్

మూడు నెలల మేయర్ పదవిని వైకాపా నాయకులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో ఆ పార్టీలో ఈ పదవిపై రాజకీయ వేడి పెరిగింది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి 47వ డివిజన్ కార్పొరేటర్ పాకా సురేష్ ఆ పార్టీ అగ్రనాయకులతో పాటు కార్పొరేటర్లతో మంతనాలు సాగిస్తూ వచ్చారు. కొందరు తీవ్రంగా వ్యతిరేకించి ఇతరులను తెర పైకి తేవడం ఆ పార్టీలో రాజకీయంగా కాక పెంచింది. చివరికి ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథరెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, నియోజకవర్గ బాధ్యుడు అంజాద్‌బాషా, మాజీ మేయర్ సురేష్‌బాబు పాకా అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు.

విద్యుత్తు సమస్యలా!

కాలు కదపకుండానే పరిష్కరించుకోవచ్చు

మైదుకూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు సమస్యలపై నేరుగా అధికారుల వద్దకు వెళ్లి ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేదు. ఫోన్ చేసినా స్పందించలేదని బాధపడాల్సిన పని లేదు. అందుబాటులోకి తెచ్చిన డయల్ యువర్ సీఎండీ, కాల్ సెంటర్, వాట్సప్ ద్వారా ఫిర్యాదులు చేయొచ్చు. మన సమస్యలను కాలు కదపకుండానే పరిష్కరించుకోవచ్చు. అందుకు ఇవీ మార్గాలు.

నేరుగా సీఎండీ దృష్టికి

దక్షిణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేసే అవకాశాన్ని ఆ సంస్థ కల్పించింది. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు 8977716661కు ఫోన్ చేసి సమస్యలపై ఫిర్యాదులు చేయొచ్చు. ఈ మేరకు ఆ సంస్థ అంతర్జాలంలో పేర్కొన్నారు.

కాల్ సెంటర్ ద్వారా

విద్యుత్తు నియంత్రికల పనిచేయలేదా.. లోవోల్టేజీ సమస్యను ఎదుర్కొంటున్నారా.. విద్యుత్తు తీగలు దిగువకు వేలాడుతున్నాయా.. విద్యుత్తు తీగ తెగిపోయిందా.. స్తంభాలు పడిపోయాయా, విద్యుత్తు ప్రమాదం చోటు చేసుకుందా! ఇలాంటి సమస్యలపై 1912 నంబరుకు ఫోన్ చేయడం ద్వారా పరిష్కారం పొందే అవకాశం ఉంది. 24 గంటలూ ఈ సేవలు పొందవచ్చు.

వాట్సప్‌తోనూ

విద్యుత్తు పంపిణీ సంస్థ వాట్సప్ ద్వారా ఫిర్యాదులనూ స్వీకరిస్తోంది. సదరు సేవల కోసం వినియోగదారులు 9133331912కు ఫిర్యాదు చేయొచ్చు. ఇతర అత్యవసర సేవలకు 8374331912 నంబరుకు సమాచారం పంపవచ్చు.

పదిలమైన ఫలితాలకు ప్రణాళిక

కడప విద్య, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది మార్చి 16 నుంచి పదో తరగతి పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. దీంతో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యాశాఖాధికారులు ప్రణాళిక రూపొందించారు. పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకాలు కూడా చేపట్టనున్నారు.

అభ్యసనలో కడప నగరంలోని నగరపాలక ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులు

జిల్లాలో పదో తరగతి విద్యార్థులు: 28,110 (బాలురు: 14,416.. బాలికలు: 13,694 మంది)

ఇదీ కార్యాచరణ అమలు

● ఉదయం 8 నుంచి 9 గంటల వరకు రెమెడియల్ తరగతులు. ● 9.15 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నాలుగు సెషన్స్‌లో నాలుగు సబ్జెక్ట్‌ల బోధన. ● సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకూ ప్రతిరోజూ ఒక సబ్జెక్ట్‌లో పరీక్ష నిర్వహణ. ● శని, ఆదివారాలు, సెలవు రోజుల్లోనూ ఈ ప్రణాళిక అమలు చేస్తారు. ● జనవరి 13, 14, 15 తేదీల్లో మాత్రమే సెలవులు ఇచ్చారు.

కొత్తగా అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు

జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయుల కొరత తీర్చేలా అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించనున్నారు. జిల్లాలో 42 మంది స్కూల్ అసిస్టెంట్లు, 12 మంది ఎస్జీటీల స్థానంలో వీరు సేవలందిస్తారు. కార్యాచరణ ప్రణాళిక అములులో భాగంగా విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించనుండటంతో వీరి నియామకంతో మిగతా తరగతులకు ఎటువంటి ఇబ్బందులుండవు.

మెరుగైన ఫలితాలు సాధిస్తాం



పదో తరగతిలో ఈ విద్యాసంవత్సరం మెరుగైన ఫలితాలు సాధించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళికను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పక్కాగా అమలుచేస్తాం. వెనుకబడిన విద్యార్థులు బాగా చదివేలా, నిరంతరం పర్యవేక్షణ కొనసాగేలా చేస్తాం. **- షంషుద్దీన్, కడప జిల్లా విద్యాశాఖాధికారి**

ఆ ఊళ్లు మునిగి ఐదేళ్లు!

తాళ్లప్రొద్దుటూరు గ్రామాన్ని ఖాళీ చేస్తున్న ముంపు వాసులు(పాత చిత్రం)

కొండాపురం, న్యూస్‌టుడే: గండికోట ప్రాజెక్ట్‌లో గత వైకాపా ప్రభుత్వం నీటి మట్టం పెంచింది. దీంతో రెండో విడత ముంపు గ్రామాలైన తాళ్లప్రొద్దుటూరు, ఎర్రగుడి, చామలూరు గ్రామాల్లోకి నీరు చేరింది. 2020 డిసెంబరు 10న ముంపు గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. దీంతో నిర్వాసితులు ఊళ్లను ఖాళీ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. తాళ్లప్రొద్దుటూరు గ్రామస్థులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, పునరావాస కాలనీల్లో మౌలిక వసతులు కల్పించిన తర్వాతే ఖాళీ చేస్తామని సుమారు 63 రోజులు ధర్నా చేశారు. నాడు నిర్వాసితుల బాధను పట్టించుకోకుండా ఇళ్లను ఖాళీ చేయించారు. గ్రామాలు ఖాళీ చేసి పునరావాస కాలనీల్లో నిర్వాసితులు చేరినా గత ప్రభుత్వం పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించలేదు. అలాగే కొందరు నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ పరిహారం సొమ్ములు కూడా అందలేదు. కూటమి ప్రభుత్వంలోనైనా కాలనీల్లో అభివృద్ధి చేయాలని, పరిహారం అందనివారికి మంజూరు చేయాలని ఆయా గ్రామాల నిర్వాసితులు కోరుతూనే ఉన్నారు.

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్డ్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు. ఆకాంక్షించండి వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు...

ప్రకటనల కొరకు సంప్రదించండి :
కడప : 99899 97626
మదనపల్లి : 80080 01768
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

జాయింట్ ఎల్పీఎంకు దరఖాస్తుల ఆహ్వానం

ఆదర్శ్ రాజేంద్రన్, జాయింట్ కలెక్టర్

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాలో సొంత భూమి కలిగిన యజమానులు జాయింట్ ఎల్పీఎం విభజనకు దరఖాస్తులను ఈ నెల 31వ తేదీలోపు పంపుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ బుధవారం పత్రికా ప్రకటనలో కోరారు. ఎల్పీఎం దరఖాస్తులను సమీప సచివాలయాలు, మీ సేవ కేంద్రాల్లో సమర్పించవచ్చన్నారు. డిసెంబరు 31 వరకు దరఖాస్తు రుసుం రూ.50 ఉంటుందన్నారు. తర్వాత రూ.550 అవుతుందన్నారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా భూ రికార్డులు పక్కాగా పెట్టుకోవాలన్నారు. జిల్లాలో భూ యజమానులు అందరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన

సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు సుదర్శననాయుడు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్‌కు సంబంధించి సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలన్నారు. ఇందులో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని, ఎస్ఎస్‌సీ యాక్షన్ ప్లాన్‌లో సెలవు దినాలు మినహాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఆదినారాయణ, ఉపాధ్యక్షురాలు హేమలత, నాయకులు రవిప్రకాశ్, విజయకుమార్, శంకరకుమారి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పీఎంశ్రీ పథకంతో మెరుగైన సౌకర్యాలు

అధికారులతో మాట్లాడుతున్న సమగ్ర శిక్షా ఏపీసీ డాక్టర్ ఎస్.అనురాధ

రాజంపేట, న్యూస్‌టుడే: పీఎం స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు, అభివృద్ధి పనులు సాగుతున్నాయని సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ ఎస్.అనురాధ తెలిపారు. ఈ మేరకు ఈ పథకం కింద ఎంపికైన రాజంపేట బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలను బుధవారం ఆమె తనిఖీ చేశారు. అక్కడ జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ పథకం కింద మంజూరైన పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీఎంవో కరుణాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కరకట్టలేక.. ప్రమాదాలు అరికట్టలేక

● రూ.38 కోట్లతో పనులు ప్రారంభం ● వర్షాలతో అటకెక్కిన రక్షణ గోడ నిర్మాణం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని నరసరాంపేట, ధర్మాపురం, గాంధీనగర్, గాండ్లవీధి, ఆంజనేయస్వామి గుడి వీధి ప్రాంతాలు ఏటా వర్షాకాలంలో గుంజనేటికి వచ్చే వరదల తాకిడికి ముంపునకు గురవుతుంటాయి. ఈ ప్రాంతాల్లో 2005 నుంచి ఇప్పటిదాకా అనేక నివాసాలు వరదల్లో కొట్టుకుపోయాయి. ప్రాణనష్టం జరగలేదు గానీ, ఏటా వర్షాకాలంలో అక్కడి ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతకాల్సి వస్తోంది. ఈనాడు వరుస కథనాలకు స్పందించిన కూటమి ప్రభుత్వం రూ.38 కోట్లతో గుంజనేటికి రక్షణ గోడ నిర్మాణ పనులు మంజూరు చేసింది.

● ఈ ఏడాది అక్టోబరులో గుంజనేటి రక్షణ గోడ పనులు ప్రారంభించారు. మళ్లీ వర్షాలు రావడంతో పనులు తాత్కాలికంగా నిలిపేశారు. ఇక్కడ నివాసాలు కోల్పోయిన వారు తమకు రక్షణ ఎప్పుడని ప్రశ్నిస్తున్నారు.

● ఏటి వారగా నివాసాలున్న వారు ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయపడుతున్నారు. ఇటీవల దిత్వా తుపాను రైల్వేకోడూరుపై పెద్దగా ప్రభావం చూపలేదు. దీంతో ఈ ఏడాది ఇప్పటికి ప్రమాదం తప్పినట్లయింది. కానీ ఈ నెలాఖరు వరకు వాతావరణ పరిస్థితులు ఎలా ఉంటాయనేది సంశయాత్మకంగా మారుతోంది.

గుంజనేటి వరదల ధాటికి నరసరాంపేటలో దెబ్బతింటున్న నివాసాలు

ప్రత్యామ్నాయం లేదు

గుంజనేటి పరివాహక ప్రాంతాల్లో సుమారు వెయ్యి వరకు నివాసాలు ఉంటాయి. ఎప్పుడో పూర్వం నుంచి ప్రజలు అక్కడే నివశిస్తున్నారు. అక్కడి నుంచి వెళ్లిపోవడానికి వారికి ప్రత్యామ్నాయం లేదు. ప్రభుత్వ అధికారులు వర్షాల వేళ వారికి పునరావాసం కల్పించడం మినహా సురక్షిత ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు, ఇళ్లు కేటాయించే పరిస్థితి లేదు. అందువల్ల ప్రభుత్వం త్వరగా రక్షణ గోడ నిర్మిస్తే కొన్ని ప్రాంతాలకైనా రక్షణ ఉంటుందని అక్కడివారు భావిస్తున్నారు.

అక్టోబరులో రక్షణ గోడ పనులు ప్రారంభించారు.. వర్షాలు రావడంతో అవి ఆగిపోయాయి

కొత్త సంవత్సరంలో పూర్తి చేస్తాం

ఈ నెల పూర్తయితే తరువాత వర్షాలు ఉండవు. జనవరి నుంచి పునాదుల నిర్మాణ పనులు చేపడతాం. గుంజనేటిలో నిలిచిన నీటిని మోటార్ల ద్వారా పక్కకు పంపి పనులు ప్రారంభిస్తాం. మూడు, నాలుగు నెలల్లో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. వర్షాల వల్ల పనులు తాత్కాలికంగా ఆలస్యమవుతున్నాయి. లేదంటే ఇప్పటికే సగం గోడ నిర్మాణం పూర్తయ్యేది. - **చెంగల రాయుడు, నీటిపారుదల శాఖ ఈఈ, రాజంపేట**

స్క్రబ్ టైఫస్‌పై అవగాహన అవసరం

ర్యాలీ చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఖలీలుల్లాఖాన్ పేర్కొన్నారు. బుధవారం మదనపల్లె పట్టణంలోని రామారావుకాలనీ యూపీహెచ్‌సీలో సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. చిగ్గర్ అనే చిన్న కీటకం కాటు వల్ల వచ్చే ఇన్ఫెక్షన్ కారణంగా జ్వరంబారిన పడతారన్నారు. లక్షణాలు ఉన్న వారు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. వీటితోపాటు సీజనల్ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. వైద్యులు ఉమాదేవక్క, సీహెచ్‌ఓ సోమలి, ఎంఎల్‌హెచ్‌పీ ఈ రామచంద్ర, పర్యవేక్షకులు రమాదేవి, ఆరోగ్య సహాయకులు కిరణ్, కవిత, లావణ్య, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాల కట్టడికి 'బాల్ వివాహ్ ముక్త్'

రాయచోటి, న్యూస్‌టుడే: దేశంలో జరుగుతున్న బాల్య వివాహాలు అరికట్టేందుకే ప్రభుత్వం 'బాల్ వివాహ్ ముక్త్-100 రోజుల కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి హైమవతి తెలిపారు. బుధవారం రాయచోటిలోని సమత స్వచ్ఛంద సేవ సంస్థ సమన్వయంతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బాల్య వివాహాలు సామాజిక దురాచారమని బాలికలు బాల్యాన్ని కోల్పోవడమే కాకుండా విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధి, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం మార్చి 8వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి బి.వినోద్‌కుమార్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీనరసయ్య, గుడ్ నైబర్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నాగేశ్వరరావు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు ఖాళీ భవనాల పరిశీలన

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి బుధవారం పరిశీలించారు. మదనపల్లె జిల్లా కేంద్రం కానున్న నేపథ్యంలో కార్యాలయాల ఏర్పాటుకు అవసరమైన భవనాల కోసం అన్వేషిస్తున్నారు.

అధికారులతో పట్టుగూళ్ల కేంద్రంలోని గదుల వివరాలు తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి

ప్రస్తుతం పరిపాలన పరంగా అనుకూలమైన భవనాలు అందుబాటులో ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. పట్టణంలోని బెంగళూరు రహదారిలోని పట్టుగూళ్ల ఉత్పత్తి కేంద్రం భవనాలను పరిశీలించారు. ఇందులో ఖాళీ గదుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ శాఖలకు అవసరమైన జిల్లా స్థాయి కార్యాలయాల నిర్మాణం నిత్యం ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ సంస్థలకు సంబంధించిన ఖాళీగా ఉన్న భవనాలపై దృష్టి సారించారు. ఇప్పటికే సబ్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. డీఆర్వో, ఆర్డీవో కార్యాలయాలతోపాటు వివిధ శాఖలకు భవనాలు కేటాయించాలి. రెవెన్యూ శాఖకు సంబంధించిన తాత్కాలికంగా కార్యాలయాలను బెంగళూరు రహదారిలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. ఈ ప్రాంతంలో అదే విధంగా ఖాళీగా ఉన్న పీజీ వసతిగృహంపై ఆరా తీశారు. హంద్రీ-నీవా ఇంజినీరింగ్ భవనంతోపాటు ఇతరత్రా ఎక్కడెక్కడ ప్రభుత్వానికి సంబంధించిన ఖాళీ భవనాలపై దృష్టి పెట్టారు. నిరుపయోగంగా ఉన్న భవనాలను గుర్తించి వివరాలు ఇవ్వాలని తహసీల్దార్ కిశోర్‌కుమార్, ఆర్ అండ్ బీ ఇంజినీర్లను సబ్ కలెక్టర్ సూచించారు. భవనాలకు సంబంధించిన స్కెచ్ వేసి వెంటనే నివేదిక ఇవ్వాలని మండల సర్వేయర్ సుబ్రహ్మణ్యంను ఆదేశించారు.

పోలీసు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం: ఎస్పీ

మాట్లాడుతున్న ఎస్పీ ధీరజ్

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాలో పనిచేస్తున్న పోలీసుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని ఈ ఛాంబర్‌లో నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసుశాఖ తరఫున సంక్షేమ పథకాలను వేగవంతం చేసిందన్నారు. 24 గంటలు పోలీసులు విధి నిర్వహణలో ఉంటారన్నారు. అలాంటి సమయంలో ఏదైనా జరిగినప్పుడు ఆరోగ్య బీమా అవసరమన్నారు. బ్యాంకులు ఉద్యోగులకు కల్పిస్తున్న అత్యుత్తమ ఆరోగ్య బీమా పాలసీలపై బ్యాంకు అధికారుల ద్వారా తెలుసుకున్నారు. త్వరలోనే ప్రత్యేక సెమినార్ ఏర్పాటు చేస్తామని, అవగాహన సదస్సులో పోలీసులకు సంబంధించిన ఆరోగ్య బీమా పథకాలను తెలియజేయనున్నారు. పోలీసు కుటుంబాలు క్షేమంగా ఉండాలనేది తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ త్రినాథ్ రావు, ఆర్ఐ వెల్ఫేర్ పెద్దయ్య, సీసీ ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఈ-చలానాలు చెల్లించండి

రాయచోటి, న్యూస్‌టుడే: వాహనదారులపై వేసిన పెండింగ్ ఈ-చలానాలను ఎలాంటి అపరాధ రుసుం లేకుండా చెల్లించవచ్చని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ప్రకటనలో పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 13వ తేదీ శనివారం జరగబోయే జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న ఈ-చలానాలను చెల్లించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించుకోవచ్చనే ఉన్నత లక్ష్యంతో ప్రభుత్వం ఈ అవకాశం కల్పించిందన్నారు. పెండింగ్ ఈ-చలానాల గురించి తెలుసుకోవాలని ఈచలాన్.పరివాహన్.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఆయన తెలియజేశారు.

వైకాపా పాపమే రాజంపేటకు శాపం

జిల్లా కేంద్రం కోరుతూ ఐకాస రిలే దీక్షలు


చేయీ చేయీ కలిపి నినాదాలు చేస్తున్న ఐకాస నాయకులు

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేటలో ఇంత అనిశ్చితికి నాడు వైకాపా పాలకులే కారణమని, ప్రజలు ఇంతగా రగిలిపోవడానికి కారణం వైకాపా పాపమేనని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు ధ్వజమెత్తారు. రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ ఐకాస బుధవారం తలపెట్టిన రిలే దీక్షలను ఆయన ప్రారంభించారు. గతంలో పార్లమెంటు కేంద్రాలను మార్చాలని వైకాపా భావించినప్పుడు అన్ని అర్హతలున్న రాజంపేటను జిల్లా కేంద్రం చేసి ఉంటే నేడు ఈ పరిస్థితి ఉండేదికాదన్నారు. రాజంపేట ప్రాంత వైకాపా నాయకులు కేవలం ఘోషణలకు పరిమితమయ్యారేగాని ప్రజల గురించి పట్టించుకోలేదని విమర్శించారు. గతంలో చేసిన తప్పిదానికి రాజంపేట ప్రజలకు వైకాపా నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఐకాస నాయకుడు పూల భాస్కర్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం తప్పిదం వల్లే రాజంపేటకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఈ ప్రాంత వైకాపా నాయకులు ముందు తమ పదవులకు రాజీనామా చేసి ప్రజా ఉద్యమాల్లోకి రావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐకాస నాయకులు అతికారి కృష్ణ, డాక్టర్ సి.సుధాకర్, పూల భాస్కర్, ఎ.ప్రభాకర్ నాయుడు, చిట్వేలి రవికుమార్, సికిందర్, చల్లా సుధాకర్‌బాబు, శివప్రసాద్, ఈశ్వరయ్య, చింతల శివ, రాజశేఖర్, నరసయ్య, పెంచలయ్య, డీఎస్.రావు తదితరులు మొదటి రోజు రిలే దీక్షల్లో కూర్చున్నారు.

ప్రకృతి వ్యవసాయ సూత్రాలను రైతులకు తెలుపుదాం

మాట్లాడుతున్న డీపీఎం వెంకట మోహన్

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంలో అనుసరించాల్సిన సూత్రాలను రైతులకు తెలియజేయాలని జిల్లా ప్రకృతి వ్యవసాయాధికారి బి.వెంకట మోహన్ తెలిపారు. పట్టణంలో జరుగుతున్న ఎఫ్ఎంటీ అండ్ ఐసీఆర్పీల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం విస్తరించడంలో ఐసీఆర్పీల పాత్ర కీలకమన్నారు. రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తూ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. వరి, వేరుసెనగ పంటల సాగు విధానంపై రైతులకు తెలియజేయాలన్నారు. విత్తన గుళికల వాడకం, మిశ్రమ పంటల సాగుపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ పంటలు సాగు చేయడం వల్ల తక్కువ విస్తీర్ణంలోనే ఎక్కువ దిగుబడి ఇచ్చే రకాలను సాగులోకి తీసుకురావచ్చని ఆయన చెప్పారు. అనంతరం మాదవరం గ్రామంలో ఫీల్డ్ విజిట్ కార్యక్రమం కింద రైతులతో ముఖాముఖిగా మాట్లాడి ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ చిరంజీవి, ఐసీఆర్పీలు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఎన్జీవో సంఘం జిల్లా కార్యవర్గం ఏర్పాటు

నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను సత్కరిస్తున్న ఎన్జీవో నేతలు, ఉద్యోగులు

రాయచోటి, న్యూస్‌టుడే: ఎన్జీవో సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఎన్జీవో హోంలో నిర్వహించిన ఎన్నికల్లో ఒక్కో పోస్టుకు ఒక్కో నామినేషన్ మాత్రమే వచ్చాయి. దీంతో ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన రాఘవులు, రమేష్, ప్రసాద్‌యాదవ్ నూతన కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సహాధ్యక్షుడుగా డి.వి.శివా రెడ్డి, ఉపాధ్యక్షులుగా పి.మహదేవ, ఈ.నరసింహులు, పి.సిద్ధయ్య, సి.గణేష్, డి.ధీరజ్, వై.స్వర్ణలత, కార్యదర్శిగా జె.శ్రీనివాసన్, కార్యనిర్వాహక కార్యదర్శిగా కె.హరిప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా వై.రాజశేఖర్ రెడ్డి, వైవీ వంశీ ప్రసాద్, కె.సందీప్‌కుమార్‌రెడ్డి, బి.విజయలక్ష్మి, వి.జ్యోతి, సంయుక్త కార్యదర్శిగా జి.నాగేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి కేవీ రాఘవులు ప్రకటించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి నిత్యపూజయ్య, సిద్ధయ్య, పద్మనాభరావు, ఆర్.జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది లక్ష్యాలను పూర్తి చేయాలి

మాట్లాడుతున్న అదనపు డీఎంహెచ్‌వో ఎల్.రాధిక

రాయచోటి, న్యూస్‌టుడే: వైద్య సిబ్బందికి నిర్ధేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ ఎల్.రాధిక తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో హెచ్ఐవీ బాధితులను గుర్తించి వారిని ఏఆర్‌టీ కేంద్రాల్లో నమోదు చేయాలన్నారు. పాజిటివ్ వచ్చిన వారు క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలన్నారు. ఉమ్మడి జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి భాస్కర్ మాట్లాడుతూ.. స్వచ్ఛంద సంస్థలతో కలిసి హెచ్ఐవీ పాజిటివ్ వచ్చిన వారికి క్షయ వ్యాధి పరీక్షలు చేయాలన్నారు. హెచ్ఐవీపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డాక్టర్ టీఎస్ సతీష్‌రామ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకట సుబ్బయ్య, ప్రణీత్, ప్రసాద్, సిలార్, ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ల ఆదాయం పెంపుపై దృష్టి

పీలేరు, న్యూస్‌టుడే : మార్కెట్ కమిటీల ఆదాయం పెంపుకోసం త్వరలో అన్నమయ్య జిల్లాలోని మార్కెట్ కమిటీల ఉద్యోగులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు చేస్తామని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి తాగ్యరాజు తెలిపారు. బుధవారం పీలేరు మార్కెట్ కమిటీని ఆయన తనిఖీ చేసి రుసుముల వసూళ్లపై కార్యదర్శి హరినాథ్‌తో మాట్లాడారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పది మార్కెట్ కమిటీలున్నాయని, వీటి పరిధిలో ఉన్న చెక్‌పోస్టుల వద్ద నిఘా ఉంచి రుసుములు చెల్లించకుండా వెళ్తున్న లారీలను, ఇతర వాహనాలను పట్టుకుని జరిమానా విధిస్తామన్నారు. జిల్లాలో రైతులు తమ ఉత్పత్తులను గిట్టుబాటు ధరకు విక్రయించుకునేందుకు పీలేరు, రైల్వేకోడూరులో నూతనంగా రైతు బజారులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

'మీ డబ్బు.. మీ హక్కు'పై ర్యాలీ

రాయచోటి, న్యూస్‌టుడే: మీ డబ్బు.. మీ హక్కు కార్యక్రమంపై ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు బుధవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. బ్యాంకుల సేవలను ఖాతాదారులు వినియోగించుకోవాలని కోరారు. రుణ గ్రహీతలు, డిపాజిట్ దారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఖాతాదారులు మరణించిన, ఇతర కారణాల వల్ల దీర్ఘకాలికంగా ఖాతాలలో ఉన్న డబ్బులు పొందడానికి అవసరమైన పత్రాలు సమర్పించి తిరిగి పొందవచ్చన్నారు. బ్యాంకుల్లో నిర్వహణ లేని ఖాతాలకు సంబంధించి సరైన వివరాలు అందజేస్తే రిజర్వు బ్యాంకు నుంచి అనుమతి తీసుకుని వారికి మళ్లీ ఆ నిధులను అప్పగిస్తామని చెప్పారు. రీజనల్ మేనేజర్ సుశాంత్‌కుమార్, ఎల్డీఎం ఆంజనేయులు, మేనేజర్లు వినోద్‌కుమార్‌రాజు, సదాశివారెడ్డి, మెప్మా అధికారులు అల్లాబకాస్, అబ్బాస్, నవీన్, శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు

రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు

రామాపురం, న్యూస్‌టుడే: రైతులు పండించిన పంటలను రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని నీలకంఠరావుపేట పంచాయతీలో రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యవసాయశాఖలో 20 పథకాల గురించి వివరించారు. ఈ-క్రాప్ తప్పకుండా చేయించుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకోవాలన్నారు. రబీ పంటల సాగుపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి నాగమణి, ఉప సర్పంచి మహబూబ్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి శివకుమార్

అదృశ్యమై.. హత్యకు గురై..?

నరసింహులు

స్టేషన్ వద్ద వేచి ఉన్న నరసింహులు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : మదనపల్లె మండలం మాలేపాడు పంచాయతీ రామాపురం గ్రామానికి చెందిన నరసింహులు (35) హత్యకు గురైనట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు తెలిసింది. వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్న నరసింహులుకు భార్య విజయలక్ష్మి, పిల్లలు యమున, త్రిష, హితేష్ ఉన్నారు. అతను గత అక్టోబరు 27న మదనపల్లెకు వెళ్తున్నట్లు చెప్పి ఇంట్లో నుంచి ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. అదే రోజు ఫోన్ చేసి తాను మదనపల్లె మండలం సీటీఎం పంచాయతీలోని గడ్డ ఎత్తుపల్లెకు చెందిన నాగరాజుతో కలసి ఉన్నట్లు భార్యకు చెప్పాడు. ఆ తరువాత నుంచి అతను ఇంటికి రాకపోవడం, సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ ఉండటం, ఎక్కడ వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో భార్య విజయలక్ష్మి నవంబరు 20న పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని ద్విచక్ర వాహనం ఆర్టీసీ బస్టాండులో పార్కింగ్‌లో ఉండటాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. దీంతో ఈ నెల 3వ తేదీన అదృశ్యం కేసు నమోదు చేశారు. పోలీసులు గడ్డఎత్తుపల్లెకు చెందిన నాగరాజును అదుపులోకి తీసుకుని విచారణ చేశారు. చంద్రగిరి సమీపాన మామిడితోపులో మృతదేహాన్ని పూడ్చిపెట్టినట్లు తెలుసుకున్నారు. చంద్రగిరికి వెళ్లేందుకు స్టేషన్ వద్దకు రావాలని నరసింహులు భార్య విజయలక్ష్మికి పోలీసులు తెలపడంతో ఆమె బంధువులతో కలిసి బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చింది. తన భర్త హత్యకు గురైనట్లు పోలీసులు తెలిపినట్లు ఆమె విలేకరుల ఎదుట వాపోయారు. కడపలో జరుగుతున్న ఫైరింగ్ శిక్షణకు సీఐ, ఎస్ఐ అక్కడికి వెళ్లడంతో బాధిత కుటుంబ సభ్యులు పోలీసు స్టేషన్ వద్ద నిరీక్షించి.. సాయంత్రం వెనుదిరిగారు. ఈ విషయమై రూరల్ సీఐ కళావెంకటరమణను వివరణ కోరగా కేసు విచారణ చేస్తున్నామని, మృతదేహాన్ని వెలికితీస్తే గాని నిర్ధారణకు రాలేమన్నారు.

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

యతిన్ చందన్‌ను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్వీ జూనియర్ కళాశాలకు చెందిన సి.యతిన్ చందన్ జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ ఎస్ఎన్ శ్రీనివాసులు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6, 7, 8వ తేదీల్లో గుంటూరు జిల్లాలోని మోదుకూరులో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-19 రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపడంతో ఈ అవకాశం లభించిందని చెప్పారు. జనవరిలో మహారాష్ట్రలో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో అతను పాల్గొంటారని వివరించారు. కళాశాల డైరెక్టర్ వసుంధర, పీడీ పుల్లారావు ఇతర అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు.

జిల్లా క్రికెట్ జట్టుకు మదనపల్లె విద్యార్థి..

తారీశ్

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : మదనపల్లెలోని దిల్లీ ఇంటర్నేషనల్ పబ్లిక్ సీబీఎస్ఈ పాఠశాల 11వ తరగతి విద్యార్థి తారీశ్ అండర్-17 జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ఛైర్ పర్సన్లు అమృత, శ్రీదేవి తెలిపారు. బుధవారం పీలేరులో జరిగిన అండర్-17 డివిజన్ స్థాయి క్రికెట్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ చూపి జిల్లా జట్టుకు ఎంపికయ్యాడన్నారు. ఈ విద్యార్థి గురువారం చిత్తూరులో జరిగే అంతర జిల్లాల క్రికెట్ పోటీల్లో పాల్గొంటాడన్నారు. ప్రిన్సిపల్ షహానాజ్‌ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు మహమ్మద్‌అలీ, భానుప్రకాశ్‌లు అభినందించారు.

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS
REAL ESTATE

BIRTHDAY GREETINGS

HOUSE FOR SALE
ఇల్లు అమ్మబడును, ఇండిపెండెంట్ ఇల్లు (గ్రౌండ్‌ఫ్లోర్ & ఫస్ట్‌ఫ్లోర్), కడప. సంప్రదించండి: 9963451132

SECOND SALE
కడప టౌన్‌లో సూపర్‌మార్కెట్ ఫర్నీచర్ సేల్‌కు కలదు. 29+ ఎక్స్‌ట్రా ర్యాక్స్, 1 క్యాష్ కౌంటర్, 1 బిల్ కౌంటర్, 3 ఫ్రిజ్స్, 6 పెద్ద జబ్బులు, 1(4+1)ఫ్రిజ్ టోర్, 1 ఆఫీస్ టేబుల్, 6 షాపింగ్ బాస్కెట్స్, 3 ప్రకటనబోర్డ్స్. మొత్తం: 3,50,000. ☎ 9966019872, 9491037836.

JOBS
కడపలోని ప్రముఖ హాస్పిటల్‌కు నర్సింగ్ స్టాఫ్, ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. Contact: 9014808283.
ప్రముఖ SMLపోరేషన్‌కు ... Cont: 7075183999, 7075184999.

CHANGE OF NAME
I, Surasura Ramesh, S/o Surasura Venkata Ramana, R/o D.No.36/304, ST Colony, Chinnachowk, Kadapa City, YSR Kadapa Dist., A.P. I have changed my Daughter name from S.Vaishnavi Priya (Old Name) to Surasura Vaishnavi Priya (New Name), D/o Surasura Ramesh for future all purposes.

గమనిక

BUSINESS SERVICES

BUSINESS OFFER
... ☎ 7382114647.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే
Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

మదనపల్లె
•మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

ఆహ్లాదం.. అందనంత దూరం
❖ ఉద్యానవనం నిర్మించేదెన్నడు..?

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : బి.కొత్తకోటలోని పోలీసు నివాస గృహ సముదాయం వద్ద ఉద్యానవన నిర్మాణం అసంపూర్తిగా ఆగిపోయింది. గత ఏడాది ఉద్యానవన నిర్మాణం కోసం నగర పంచాయతీ అధికారులు భూమిని చదును చేయించి పనులు ప్రారంభించినప్పటికీ పోలీసు శాఖ అభ్యంతరంతో నిలిపివేశారు. దాదాపు 30 వేలకు పైబడిన జనాభా కలిగిన పట్టణంలో ఇప్పటి వరకు ఉదయం, సాయంత్ర వేళల్లో ఆహ్లాదంగా గడపడానికి ఎక్కడా ఒక్క ఉద్యానం లేదు. స్థానిక ప్రజల నుంచి అందిన అభ్యర్థనలను పరిగణలోకి తీసుకున్న నగర పంచాయతీ కమిషనర్ జీవీ పల్లవి పోలీసు నివాస గృహ సముదాయం వద్ద ఖాళీగా ఉన్న భూమిని ఉద్యానవనం కోసం ఎంపిక చేశారు. దాదాపు 50 సెంట్లకు పైగా ఉన్న ఈ ప్రభుత్వ భూమికి మట్టిని తోలి చదును చేశారు. అనంతరం మొక్కలను నాటి అక్కడ కుర్చీలను ఏర్పాటు చేయాలని భావించారు. ఈ లోగా తమశాఖకు చెందిన భూమిలో ఉద్యానవన నిర్మాణాన్ని చేపట్టవద్దని అప్పట్లో స్థానిక పోలీసు అధికారులు అభ్యంతరం తెలిపారు. భూమి ఎవరిది అయినప్పటికీ ఉద్యాన వనం నిర్మాణం ప్రజలకు ప్రయోజనకరమని స్థానికులు సర్దిచెప్పినప్పటికీ పోలీసు అధికారులు వెనక్కి తగ్గలేదు. అప్పట్నుంచీ ఉద్యానవనం కోసం చదును చేసిన భూమి నిరుపయోగంగా పడి ఉంది. మరో వైపు పట్టణంలో ఎక్కడా ఉద్యానవనం లేకపోవడంపై.. నిర్మించేందుకు కూడా అనువైన స్థలం లేదు. దీంతో పోలీసు అధికారుల తీరుపై పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. స్థానిక నగర పంచాయతీ, పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఉద్యానవనం పూర్తయ్యేలా చూడాలని పట్టణవాసులు కోరుతున్నారు. ఈ విషయంపై స్థానిక సీఐ గోపాల్‌రెడ్డి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ఉద్యానవన నిర్మాణం ఆగిపోయిన విషయం తనకు తెలియదని, భూమి వివరాలను ఆరా తీసి తదుపరి చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.

ఉద్యానవనం నిర్మాణానికి చదును చేసిన భూమి

శౌచాలయం.. శోచనీయం
+ ప్రాతిపాదనలకే మరుగుదొడ్ల నిర్మాణం పరిమితం
+ మదనపల్లె ఆర్టీసీ బస్టాండ్‌లో దుస్థితి

బస్టాండులోని మరుగుదొడ్లు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే : మదనపల్లె ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం మరుగుదొడ్ల ఏర్పాటులో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. వాటి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపి ఏళ్లు గడుస్తున్నా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు.. ఒకటికి, రెంటికీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలుగు నెలల కిందట రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించింది. దీంతో మహిళా ప్రయాణికుల సంఖ్య గతంతో పోల్చుకుంటే నాలుగింతలు పెరిగింది. అయితే అధికారులు ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. పది వేల మంది ప్రయాణం కోసం నిత్యం బస్టాండుకు వచ్చి వెళ్తున్నారని అధికారుల అంచనా. బస్టాండ్‌లో మూడు మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయి. అత్యవసరమైనప్పుడు మహిళలు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. అవసరమైన మూత్రశాలలు లేక పోగా, ఉన్న ఒక్క దానిలో నీటి సౌకర్యం కరవైంది. ఉమ్మడి అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, బళ్లారి, కర్నూలు వంటి జిల్లాలకు మదనపల్లె బస్టాండ్ మీదుగా బస్సులు తిరుగుతున్నాయి. ఆర్టీసీ బస్టాండు నిర్మించినప్పుడు మూడు మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేశారు. నేటికీ వాటి సంఖ్య పెంచకపోవడంతో ప్రయాణికులకు సమస్యలు ఎదురవుతున్నాయి. ఇప్పటికైనా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని మహిళా ప్రయాణికులు కోరుతున్నారు. దీనిపై రెండో డిపో మేనేజరు అమరనాథ్‌ను వివరణ కోరగా రెండేళ్ల కిందట సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి ప్రతిపాదనలు పంపాం. యాజమాన్యం నుంచి అనుమతి రాలేదు. రాగానే పనులు చేపడతామన్నారు.

తంబళ్లపల్లె ఎంపీపీ ఎన్నిక నేడు

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే : తంబళ్లపల్లె ఎంపీపీ ఎన్నిక గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బాపూజీ పట్నాయక్ తెలిపారు. తంబళ్లపల్లె ఎంపీపీగా ఉన్న అనసూయమ్మ తన పిల్లలు విదేశాల్లో ఉండటంతో.. అక్కడికి వెళ్లాలని నిర్ణయించుకుని అక్టోబరు 13వ తేదీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఎంపీటీసీ సభ్యులు ఆమోదంతో కోసువారిపల్లె ఎంపీటీసీ సభ్యురాలు శ్యామలమ్మను ఇన్‌ఛార్జి ఎంపీపీగా అక్టోబరు 27న ఎంపీడీవో ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా ఈ నెల 11న ఎంపీపీ ఎన్నిక నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నియోజకవర్గ ప్రత్యేక అధికారి అమరనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఎంపీపీ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎస్సై ఉమామహేశ్వర్‌రెడ్డి బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM to 1 PM)
మదనపల్లె : 8008574955
పీలేరు : 8008574958
తంబళ్లపల్లె : 7989663199

?: మండలంలోని మడికయ్యల శివాలయం వీధి విస్తరణ ప్రాంతంలో మురుగు రోడ్డుపై పారుతోంది. దుర్వాసన వస్తోంది. దోమల నిలయంగా మారి ప్రజలు జ్వరాలబారిన పడుతున్నారు. - మాధవ్, మడికయ్యల శివాలయం

✓: వెంటనే పారిశుద్ధ్య సిబ్బందితో కాలువ శుభ్రం చేయిస్తాం. బ్లీచింగ్ చల్లిస్తాం. - తాజ్‌మస్రూర్, ఎంపీడీవో, మదనపల్లె

?: పట్టణంలోని ఆంజనేయస్వామి గుడికి వెళ్లే మార్గంలో కాలువల్లో పూడిక పేరుకుని దుర్వాసన వస్తోంది. కాలువ దోమలకు నిలయంగా మారింది. - హరినాయుడు, ఆంజనేయ గుడి వీధి

✓: పారిశుద్ధ్య సిబ్బందితో పూడిక తీయిస్తాం.. మురుగు సాఫీగా కదిలేలా చర్యలు తీసుకుంటాం. ఫాగింగ్ చేయిస్తాం. - ప్రమీళ, కమిషనర్, పురపాలక సంఘం, మదనపల్లె

?: ఈశ్వరమ్మకాలనీలోని చెంబుకూరురోడ్డులో కాలువలో చెత్త చెదారం వేస్తున్నారు. - మనోహర్, చెంబుకూరురోడ్డు

✓: కాలువలు శుభ్రం చేయిస్తాం. - భారతి, డిప్యూటీ ఎంపీడీవో, మదనపల్లె. - న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

13న హిందూ సమ్మేళన సభ

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే : నిమ్మనపల్లె వారపుసంత ఆవరణలో ఈ నెల 13న హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన సభ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విశిష్ట అతిథి పూజ్యశ్రీ మాతాంగానందగిరి స్వామీజీ ముఖ్య అతిథి నెల మల్లేశ్వరస్వామి ఆలయ దేవస్థానం ధర్మకర్త చిన్నరెడ్డప్ప, వక్త ఆంధ్రప్రదేశ్ ప్రాంత ప్రచారక్ విజయ ఆదిత్య వస్తున్నట్లు చెప్పారు.

సకాలంలో విద్యుత్తు బిల్లులు చెల్లించండి

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే : సకాలంలో విద్యుత్తు బిల్లులు చెల్లిస్తే సర్‌ఛార్జి భారం ఉండదని, అందువల్ల వినియోగదారులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా బిల్లు వచ్చిన వెంటనే చెల్లించాలని ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ రెవెన్యూ విభాగం జనరల్ మేనేజరు సురేంద్ర పేర్కొన్నారు. బుధవారం స్థానిక విద్యుత్తు శాఖ రెవెన్యూ కార్యాలయాన్ని తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడువు తేదీ తర్వాత చెల్లిస్తే సర్‌ఛార్జి భారం తరువాత బిల్లులో వస్తుందన్నారు. బాధ్య ఏఏఓ బాబాజాన్, జేఏఓ గణేశ్‌బాబు పాల్గొన్నారు.

దారి సమస్య పరిశీలన

గుర్రంకొండ, న్యూస్‌టుడే : మండలంలోని శెట్టివారిపల్లె పంచాయతీ అరిగెలవారిపల్లెలో చాలా కాలంగా ఉన్న దారి సమస్యను బుధవారం రాయచోటి ఆర్డీవో శ్రీనివాసులు పరిశీలించారు. ఇరువర్గాలను పిలిచి విచారించారు. పట్టా భూమా..? లేక దరఖాస్తు భూమా..? అని పరిశీలించి పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని తహసీల్దారు లక్ష్మీప్రసన్నను ఆదేశించారు. మరోసారి సామరస్యంగా ఇరు వర్గాలతో మాట్లాడాలని, అందుకు ఒప్పుకోకపోతే నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పరమేశ్వర్‌రెడ్డి, ఏఎస్‌ఐ బొజ్జానాయక్, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యవర్గం ఏర్పాటు

పెద్దమండ్యం,న్యూస్‌టుడే : యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఫయాజ్, ప్రధాన కార్యదర్శిగా బాబు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు జాబిర్, సురేందర్ రెడ్డి, షేక్ హసన్, శివకుమార్, వెంకటస్వామి, మదన్, నటరాజ్, ఖాదర్‌వలి, పద్మజ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించండి

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే : రాకపోకలు సాగించేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని పీటీఎం ఎస్‌ఐ పరమేశ్వర నాయక్ ఆటో డ్రైవర్లకు సూచించారు. బుధవారం స్థానిక పోలీసు స్టేషన్ వద్ద ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆటోలో రికార్డులను ఉంచుకోవాలని, లైసెన్సు లేకుండా వాహనాలు నడపరాదని, పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లరాదని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

మదనపల్లె చిన్నారి ప్రతిభ

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : మదనపల్లెలోని విజయభారతి ఇంగ్లిషు మీడియం హైస్కూల్‌లో రెండో తరగతి చదువుతున్న ఎన్.ఎస్. నిశ్చిత, యశ్వంత్‌ల కుమార్తె సాయి నిహీరాకు కలామ్స్ వరల్డ్ రికార్డు గుర్తింపు లభించిందని పాఠశాల ఛైర్మన్ డాక్టర్ ఎన్.సేతు తెలిపారు. మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అకాడమీలో ఈ నెల 3వ తేదీన నిర్వహించిన కలామ్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చిన్నారి నిమిషంలో 170 పంచులు విసిరి రికార్డు సృష్టించిందన్నారు. ఇందుకు గాను కలామ్స్ వరల్డ్ రికార్డు నిర్వాహకుడు కుమార్‌వేల్ నుంచి ధ్రువపత్రం, జ్ఞాపిక వచ్చిందన్నారు. చిన్న వయస్సులోనే వరల్డ్ రికార్డు సొంతం చేసుకోవడంపై ఛైర్మన్ ఎన్. సేతు, కరాటే మాస్టర్ మణిసాయి, ప్రధానోపాధ్యాయిని రాణి, ఉపాధ్యాయులు అభినందించారు.

తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : నకిలీ భూపత్రాలను సృష్టించి తమ భూమిని ఇతరులకు రెవెన్యూ అధికారులు హక్కు కల్పించారని బి.కొత్తకోట దర్గావీధికి చెందిన ఎస్.అస్లాంబాషాతో పాటు కుటుంబ సభ్యులు ఆరోపించారు. బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అస్లాంబాషా మాట్లాడుతూ పట్టణంలోని కనగిరి కుంట సమీపంలో తమకు వారసత్వంగా 6.14 ఎకరాల భూమి సంక్రమించిందని, అందులో 1.95 ఎకరాల భూమి హంద్రీ-నీవా కాలువ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి తాము పరిహారాన్ని పొందినట్లు తెలిపారు. మిగిలిన భూమిని గత ఏడాది డిసెంబరులో అప్పటి తహసీల్దారు, ఆర్‌ఐ, వీఆర్వోలు కలిసి ఇతరుల పేరుతో ఆన్‌లైన్ చేశారని, అనంతరం ఇతరుల రిజిస్ట్రేషన్‌కు సహకరించారని ఆరోపించారు తమకు న్యాయస్థానం నుంచి ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ ఖాతరు చేయకుండా భూమిని ఆన్‌లైన్ చేశారని, తప్పును సరిదిద్ది తమకు న్యాయం చేయాలని స్థానిక తహసీల్దారు బావాజాన్‌ను బాధితులు చుట్టుముట్టారు. ఈ విషయంపై స్థానిక తహసీల్దారు మాట్లాడుతూ బాధితుల ఫిర్యాదు మేరకు రికార్డులు పరిశీలించి సమగ్ర నివేదికను మదనపల్లె సబ్ కలెక్టర్‌కు పంపుతామని హామీ ఇచ్చారు.

స్వామిత్వ సర్వేపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

సర్వేను పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ అమరనాథ్‌రెడ్డి

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే : తంబళ్లపల్లె మండలంలో సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది స్వామిత్వ సర్వేపై దృష్టి సారించాలని, నిర్లక్ష్యం వహించిది లేదని స్పెషల్ ఆఫీసర్ అమరనాథ్‌రెడ్డి హెచ్చరికలు చేశారు. బుధవారం తంబళ్లపల్లెలో సచివాలయ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వామిత్వ సర్వే త్వరగా పూర్తి చేయాలని, పంచాయతీల ఆర్థిక లావాదేవీలు పూర్తిగా ఆన్‌లైన్‌లోనే జరగాలని ఆదేశించారు. పంచాయతీల ఆదాయ వనరులు పెంపుతో పాటు పన్ను వసూళ్లపై దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లోని సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అనంతరం తంబళ్లపల్లె సిద్ధారెడ్డిగారిపల్లెలో స్వామిత్వ సర్వేలో ఆయన పాల్గొని సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. గ్రామాల్లో పరిసరాలు శుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీవో మారుతీకుమార్, కార్యదర్శులు ఉన్నారు.

స్పందించారు.. పరిష్కరించారు

● మండలంలోని కొత్తిండ్లు పంచాయతీ రంగారెడ్డికాలనీలో అధికారులు వీధి దీపాలను మరమ్మతులు చేపట్టారు. వీధి దీపాలు వెలగకపోవడంతో స్థానికులు 'మేమున్నాం...మీకుతోడుగా'కు సమాచారం తెలిపారు. ఈ నెల 8న 'ఈనాడు'లో సమస్యపై వార్త ప్రచురితం కావడంతో కార్యదర్శి స్పందించారు.

● మండలంలోని బెంగళూరు రోడ్డు పప్పిరెడ్డిగారిపల్లె వద్ద పంచాయతీ కార్మికులు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ ప్రాంతంలో చెత్తకుప్పలు పేరుకుపోవడంపై గ్రామస్థులు 'ఈనాడు' దృష్టికి తీసుకొచ్చారు. సమస్యపై ఈ నెల 8న 'మేమున్నాం... మీకుతోడుగా'లో వార్త ప్రచురితం కావడంతో ఎంపీడీవో తాజ్‌మస్రూర్ స్పందించారు.

● మండలంలోని సీటీఎం రోడ్డు బాలాజీ కాలనీలో రోడ్డుపై గుంతలను తాత్కాలిక మరమ్మతులు చేశారు. సమస్యను కాలనీ వాసులు 'మేమున్నాం.. మీకుతోడుగా'కు సమాచారం ఇచ్చారు. దీనిపై నవంబరు 7న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీంతో పంచాయతీ అధికారులు స్పందించి తాత్కాలిక పనులు చేపట్టారు. - న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

అటల్ సందేశ్ సుపరిపాలన యాత్ర

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : అటల్ బిహారీ వాజ్‌పేయీ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా దేశ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న అటల్ సందేశ్ సుపరిపాలన యాత్రను జయప్రదం చేయాలని భాజపా జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్, జాతీయ నాయకుడు నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక భాజపా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 14న మదనపల్లెలో వాజ్‌పేయీ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కిరణ్, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, నాయకులు ఫరీద్‌ఖాన్, రవికుమార్, పూలనాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రామసముద్రం: మాట్లాడుతున్న నాయకుడు నరసింహారెడ్డి

రామసముద్రం : మదనపల్లెలో ఈ నెల 14వ తేదీన జరగనున్న వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భాజపా జాతీయ నాయకుడు నరసింహారెడ్డి కోరారు. బుధవారం రామసముద్రంలో భాజపా మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు అనందకుమార్ నాయుడు, కృష్ణమూర్తి, ద్వారకానాథరెడ్డి, నవీన్, మధుసూదన్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రికి విన్నపం

ముఖ్యమంత్రికి సమస్యలు విన్నవిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : మదనపల్లెను జిల్లా చేసిన నేపథ్యంలో ఇక్కడి సమస్యలను ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు విన్నవించారు. మంగళవారం రాత్రి అమరావతిలో ముఖ్యమంత్రిని కలిసి పలు సమస్యలు వివరించారు. జిల్లా ఏర్పాటైన తర్వాత అవసరమైన భవనాలు, మార్కెట్‌యార్డు స్థలం సేకరణ తదితర అంశాలపై విన్నవించారు. మదనపల్లెలోని సమస్యలన్నింటినీ ఒక నివేదికను తయారు చేసి ముఖ్యమంత్రికి అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఎస్టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

ఖాదర్‌వలి

జయరాంరెడ్డి

ములకలచెరువు, న్యూస్‌టుడే : ములకలచెరువు మండల ఎస్టీయూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బుధవారం ములకలచెరువు ఎస్టీయూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మండల ఎస్టీయూ అధ్యక్షుడిగా ఖాదర్‌వలి, ప్రధాన కార్యదర్శిగా జయరాంరెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా రఘుతులశా, గౌరవ అధ్యక్షుడిగా బట్టా రాములు, గౌరవ సలహాదారుగా శంకరయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎస్టీయూ నాయకులు సన్మానించి అభినందించారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారించడంలో ముందుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అమరనాథ్‌రెడ్డి, రాజారెడ్డి, శ్రీరాములు, కృష్ణారెడ్డి, నౌషాద్, మల్లికార్జున, భాస్కర్‌రెడ్డి, రామాంజులు, ఈశ్వరయ్య, శ్రీధర్‌బాబు ఉన్నారు.

బస్టాండును శుభ్రంగా ఉంచకపోతే చర్యలు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే : మదనపల్లె ఆర్టీసీ బస్టాండును శుభ్రంగా ఉంచాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని రెండో డిపో మేనేజరు బి.అమర్‌నాథ్ సిబ్బందికి హెచ్చరికలు చేశారు. బుధవారం స్థానిక ఆ డిపో కార్యాలయంలో పారిశుద్ధ్య సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ బస్సు ప్రయాణ ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో బస్ స్టేషన్ మేనేజరు పి. వి.రమణ, కార్యాలయ అధికారి గణేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతలో వస్తున్న నూతన మార్పులపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : సాంకేతికతలో వస్తున్న నూతన మార్పులపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్ అన్నారు. బుధవారం చిత్తూరు జిల్లా పలమనేరు మహిళా పాలిటెక్నిక్ కళాశాల, శ్రీసత్యసాయి జిల్లా కదిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు విశ్వవిద్యాలయ సందర్శనకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిశోధన పద్ధతులు, ప్రాక్టికల్స్‌లో ఇంజినీరింగ్ నైపుణ్యాలు, సాంకేతిక పురోగతి గురించి విద్యార్థులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. ఇలాంటి సందర్శన వల్ల పాలిటెక్నిక్ విద్యార్థులకు బీటెక్, ఎంటెక్ కోర్సులు ఏవిధంగా ఉంటాయో తెలుస్తుందన్నారు. అనంతరం మిట్స్‌లోని ల్యాబ్‌లు, పరిశోధన విభాగాలు, సాంకేతిక వసతులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సీనియర్ అధ్యాపకురాలు దీప, విభాగాధిపతులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ పవన్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మారుతీప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

అధ్యాపకులకు గూగుల్ మీట్ ద్వారా శిక్షణ

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : స్థానిక ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం నుంచి అధ్యాపకులకు గూగుల్ మీద్ ద్వారా శిక్షణ నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి తెలిపారు. కళాశాలలో మేధోసంపత్తి సెల్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో 'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఏఐ, మిషన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, క్యాంటమ్ కంప్యూటింగ్ ఫర్ ఎంబెడెడ్ అండ్ ఐఓటీ సిస్టం' అనే అంశంపై అధ్యాపకులకు గూగుల్ మీట్ ద్వారా శిక్షణ ఉంటుందన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు ఆన్‌లైన్ ద్వారా ఇచ్చే శిక్షణను అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మేరకు గోడపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రామ్మోహన్‌రెడ్డి, అధ్యక్షుడు నాగమల్లారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాయుడు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణను అడ్డుకోవడమే లక్ష్యం

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకోవడమే తమ అభిమతమని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ప్రైవేటీకరణ కాకుండా అన్ని మెడికల్ కళాశాలలను ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టాలన్నది తమ లక్ష్యమన్నారు. బుధవారం వాల్మీకిపురంలో ఏర్పాటు చేసిన వైకాపా కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ప్రజా ఉద్యమం, కోటి సంతకాల సేకరణ గోడ పత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు.

మదనపల్లె గ్రామీణ : వైద్యకళాశాలను కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం ద్వారా ప్రైవేటు పరం చేయడం సిగ్గుచేటని నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త నిసార్ అహమ్మద్ విమర్శించారు. బుధవారం వైకాపా ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యకళాశాల ప్రైవేటు పరం చేయడాన్ని నిరసిస్తూ సేకరించిన కోటి సంతకాల ప్రతులను రాయచోటి వైకాపా జిల్లా కార్యాలయానికి తరలించారు.

ఉర్దూ అకాడమీ ఉద్యోగుల సమస్యలపై వినతి

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం విజయవాడలోని రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ మహమ్మద్ ఫరూక్ శుబ్లీని అన్నమయ్య జిల్లా ఉర్దూ అకాడమీ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందించారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఛైర్మన్ మహమ్మద్ ఫరూక్ శుబ్లీకి ఉర్దూ అకాడమీ ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉర్దూ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తమ వంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉర్దూ ఉద్యోగుల సంఘం నాయకులు హబీబ్, ఖాజా, షరీఫ్, జావీద్, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

హిందూ సమాజాన్ని చైతన్యం చేయాలి

మాట్లాడుతున్న ఆర్ఎస్ఎస్ కార్యవర్గ సభ్యుడు ఎం.రాజశేఖర్,

పెద్దమండ్యం, న్యూస్‌టుడే : భారత దేశానికి హిందూ ధర్మం ఆత్మప్రాణమని, అందువల్ల హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని ఆర్ఎస్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి రాజశేఖర్ అన్నారు. బుధవారం పెద్దమండ్యంలోని భవానీ శంకర్ ఆలయ ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హిందువులు తమ ధర్మాన్ని, కర్తవ్యాన్ని గుర్తించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సభ్యులు మోహన్, శశిధర్‌రెడ్డి, రమణ, గంగిరెడ్డి, శివారెడ్డి, శ్రీరాములు, రామకృష్ణారెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

హిందూ సమ్మేళనంపై ప్రచారం

పీలేరు, న్యూస్‌టుడే : ఈనెల 14న ఆదివారం పీలేరు ఆర్టీసీ బస్టాండు సమీపంలో నిర్వహించనున్న 'హిందూ సమ్మేళనం'లో హిందువులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కార్యకర్తలు బుధవారం పీలేరు చుట్టుపక్కల గ్రామాల్లో ప్రచారం చేశారు. కాకులారంపల్లె పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో పాదయాత్రగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు ఇచ్చి సమ్మేళనంలో పాల్గొనాలని ఆహ్వానించారు.

వీధిలో మురుగు.. వేసేదెలా అడుగు

కలికిరి మండలం గుండ్లూరు ప్రధాన వీధిలో మురుగు పారుతుండటంతో పారిశుద్ధ్యం లోపిస్తోంది. ఈ గ్రామంలో సీసీ రోడ్లు నిర్మించినా.. ఇరువైపులా కాలువలు ఏర్పాటు చేయకపోవడం, ఉన్న కాలువలు అస్తవ్యస్తంగా మారడంతో వీధి మార్గం మురుగుతో అధ్వానంగా మారింది. పారిశుద్ధ్యం లోపించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కాలువల నిర్మాణానికి, పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సమస్యను ఎంపీడీవో భానుమూర్తిరావు దృష్టికి తీసుకెళ్లగా కాలువల నిర్మాణానికి అధికారులకు నివేదికలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, కలికిరి

ప్రశాంతంగా అయ్యప్ప గ్రామోత్సవం నిర్వహిద్దాం
అదనపు ఎస్పీ వెంకటాద్రి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : మదనపల్లె పట్టణంలో గురువారం నిర్వహించనున్న అయ్యప్పస్వామి గ్రామోత్సవాన్ని ప్రశాంతంగా జరిగేలా చూడాలని జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి కోరారు. బుధవారం మదనపల్లెలో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మదనపల్లె ప్రశాంత వాతావరణానికి మారుపేరన్నారు. పట్టణంలో జరిగే అయ్యప్పస్వామి గ్రామోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే గ్రామోత్సవానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రధాన కూడళ్లలోనూ పోలీసు బందోబస్తు ఉంటుందని ఆయన వివరించారు. ప్రజలు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐలు మహమ్మద్ రఫీ, రాజారెడ్డి, కళా వెంకటరమణ, ఎస్ఐలు అన్సర్‌బాషా, చంద్రమోహన్, హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలు హాజరయ్యారు. అనంతరం మదనపల్లె డీఎస్పీ కార్యాలయం నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన స్థలాన్ని ఆయన పరిశీలించారు.

భూ పంపిణీ కోరుతూ ఆందోళన

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే : అసైన్డ్‌కు చెందిన ఇరిగేషన్ సీలింగ్ భూములను పేదలకు పంచాలని రాష్ట్ర కార్మిక సంఘం కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట రైతు కూలీలతో కలసి కార్మిక సంఘం బుధవారం ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా గ్రామాల్లో వలసలు నివారించడానికి భూ పంపిణీ చేపట్టాలని డిమాండు చేశారు. గత వైకాపా పాలనలో భూ పంపిణీ చేపట్టకుండా నిర్లక్ష్యం చేసినందునే ఆ ప్రభుత్వాన్ని కూలీలు సాగనంపారన్నారు. భూ కబ్జాదారులు ఆక్రమించుకున్న భూములు స్వాధీనం చేసుకుని, వాటిని వెంటనే పేదలకు పంచాలని విజ్ఞప్తి చేశారు. దళితులకు సైతం భూమిని పట్టాలుగా అందజేయాలని కోరారు. అనంతరం కూలీలు తహసీల్దారు శ్రీరాములు నాయక్‌కు వినతి పత్రం అందజేశారు.

ధ్యానం, భగవద్గీత చదవడం అవసరం

ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తున్న బోధకులు బాలాజీ

పీలేరు, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ రోజూ ధాన్యం, భగవద్గీత పఠనం చేయాలని, తద్వారా మంచి మార్గంలో జీవించేందుకు దోహదపడుతుందని ఆధ్యాత్మిక బోధకులు ఏఎన్ బాలాజీ అన్నారు. బుధవారం పీలేరు ఆర్య వైశ్య కల్యాణ మండపంలో జరిగిన ధ్యాన జ్ఞాన సప్తాహంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మనం ప్రకృతితో మమేకం కావాలని, వృక్షం, పక్షి, జంతు జాతికి, ప్రకృతి మాతకు వందనం చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ భగవద్గీతను ఒకసారైన పఠం చేయాలని, అందులోని సారాంశాన్ని గ్రహించి ఆచరించాలని సూచించారు. కార్యక్రమంలో పీలేరు మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకుడు సుధీర్, సురేంద్రనాథరెడ్డి, డాక్టర్ రవిశంకరరెడ్డి, భగవాన్, రెడ్డెన్న పాల్గొన్నారు.

స్త్రీశక్తి పథకం వర్తింపజేయాలని విన్నపం

పెద్దతిప్పసముద్రం: స్త్రీ శక్తి పథకం అంతర్‌రాష్ట్ర సరిహద్దులోని రాష్ట్రానికి చెందిన అయిదు పంచాయతీల మహిళలకు వర్తింపచేయాలని కోరుతూ మహిళలు ఆర్టీసీ-1వ డిపో మేనేజరుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. మండలంలోని మద్దయ్యగారిపల్లె, కాట్నగల్లు, కందుకూరు, పట్టెంవాండ్లపల్లె, కమ్మచెరువు పంచాయతీల మీదుగా రాష్ట్రానికి చెందిన రెండు ఆర్టీసీ బస్సులు కర్ణాటకలోకి చేరుకుని నడుస్తున్నాయి. తమకు స్త్రీ శక్తి పథకాన్ని ఆర్టీసీ బస్సుల్లో వర్తింపచేయాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో … మహిళలు తెలిపారు. ఆర్టీసీ యాజమాన్యం సమస్యను పరిశీలించి, సరిహద్దు మహిళలకు స్త్రీ శక్తి పథకాన్ని వర్తింపచేయాలని కోరుతున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

రాయచోటి
• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

విద్యార్థుల విరాళాల సేకరణ

విరాళాలు సేకరిస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

చిట్వేలి (పుల్లంపేట), న్యూస్‌టుడే: దేశ రక్షణలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలందిస్తున్న సైనిక సంక్షేమ నిధికి బుధవారం ఎన్‌సీసీ విద్యార్థులు విరాళాలు సేకరించారు. 30వ ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి ఆదేశాల మేరకు చిట్వేలి ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ ట్రూప్ కమాండర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ డే సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్ల స్వచ్ఛంద విరాళాలు సేకరించారు. కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు దుర్గారాజు ప్రారంభించారు. సేకరించి ఈ విరాళాలను జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయానికి చేరవేస్తామన్నారు.

ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లు

రాజంపేట, న్యూస్‌టుడే: కేవలం రూ.5కే పేద ప్రజల ఆకలిని అన్న క్యాంటీన్లు తీరుస్తున్నాయని, ఎంతో మంది నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం రాగానే అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. స్థానిక అన్న క్యాంటీన్‌ని బుధవారం ఆయన పరిశీలించారు. పేదలతో కలిసి భోజనం చేస్తూ సమస్యలను, భోజనం ఎలా ఉందనే విషయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.

భోజనం చేస్తూ వివరాలు తెలుసుకుంటున్న చమర్తి జగన్‌మోహన్‌రాజు

కుక్కలు చంపుతున్నా పట్టించుకోరా!

◆ మొద్దునిద్ర వీడని అధికార యంత్రాంగం
◆ సర్వోన్నత న్యాయస్థానం తీర్పు పట్టని సిబ్బంది

ఈ చిన్నారి పేరు **సార..** పట్టణంలోని నాయబ్‌సాబ్ వీధిలో ఇంటి ముందు ఒంటరిగా ఆడుకుంటున్న సారా అనే రెండేళ్ల చిన్నారిపై వీధి కుక్కలు దాడి చేశాయి. శరీరంపై ఇష్టానుసారం కరిచి గాయపరిచాయి. ముఖంపై ఉన్న కండను లాగిపడేశాయి. ఇంతలో కుటుంబ సభ్యులు చిన్నారి కేకలు విని కుక్కలను తరిమేశారు. హుటాహుటిన అసుపత్రికి తరలించారు. చిన్నారి ముఖానికి ప్లాస్టిక్ సర్జరీ చేయాల్సి వచ్చింది. వైద్యానికి సుమారు. రూ.1.50 లక్షలు ఖర్చయింది. సమయానికి కుటుంబ సభ్యులు చూడకపోయి ఉంటే చిన్నారిని కుక్కలు చంపేసేవని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

● రాయచోటి పట్టణానికి చెందిన ఫాజిల్ రెండ్రోజుల క్రితం కుక్కలు వెంటపడడంతో వాటి నుంచి తప్పించుకోవడానికి వేగంగా ద్విచక్ర వాహనంపై వెళ్తూ గోడను ఢీకొని మృత్యువాత పడ్డాడు. ఈ దృశ్యాలన్నీ సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి.

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో కొంత కాలంగా వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గత అయిదేళ్లలో వీటి సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. గ్రామాలతో పాటు పట్టణాల్లో కుక్కల సంతతి ఎక్కువయింది. వాటిని కట్టడి చేసే వ్యూహాలను వేటినీ ఆచరణలో పెట్టకపోవడంతో వందల నుంచి వేల సంఖ్యకు చేరాయి. వీధుల్లో గుంపులుగా సంచరిస్తూ దాడులకు తెగబడుతున్నాయి. ద్విచక్ర వాహన చోదకులు, స్థానికంగా ఉన్న చిన్నారులపై దాడులు చేస్తున్నాయి.

● జిల్లా వ్యాప్తంగా 2024 అధికారిక లెక్కల ప్రకారం మొత్తం కుక్కల సంతతి సుమారు 1.75 లక్షలు, వీటిలో యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేసిన కుక్కలు పదహారు వేలు. గతేడాది కుక్కకాటుకు గురైన వారి సంఖ్య 4,774. రోజూ సగటున 12 మంది కుక్క కాటుకు గురవుతున్నారు.

జిల్లా కేంద్రంలో ఇలా.. జిల్లా కేంద్రమైన రాయచోటిలో వీధి కుక్కల సంతతి విపరీతంగా పెరిగిపోయింది. అధికారిక లెక్కల ప్రకారం సుమారు 700. అయితే అంతకు నాలుగింతలు శునకాలు జిల్లా కేంద్రంలో ఉన్నాయి. వీధి కుక్కల నియంత్రణకు పురపాలక అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో కుక్కల దాడుల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. అయినప్పటికీ అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదు. రోజూ ఎక్కడో ఒకచోట ప్రజలపై కుక్కల దాడులు చేస్తున్నాయి.

మదనపల్లె మార్గంలో కుక్కల గుంపు

చర్యలు తీసుకుంటాం

పురపాలకలో శునకాల సంతతి నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. విజయవాడలోని ఓ సంస్థతో వీధి కుక్కల నియంత్రణ విషయమై ఇప్పటికే మాట్లాడటం జరిగింది. తొందరలోనే కుక్కలకు 'యాంటీ బర్త్ కంట్రోల్' కార్యక్రమం ప్రారంభిస్తాం. ప్రతి కుక్కకు రేబిస్ టీకా వేసేలా చర్యలు తీసుకుంటాం.

- రవి, పురపాలక కమిషనర్, రాయచోటి

సుప్రీంకోర్టు ఆదేశాలివి

● పాఠశాలలు, ఆసుపత్రులు, క్రీడా సముదాయాలు, బస్టాండులు, రైల్వేస్టేషన్లు వంటి బహిరంగ ప్రదేశాల నుంచి వీధి కుక్కలను వెంటనే తొలగించి వాటిని నిర్దేశిత షెల్టర్లకు తరలించాలి.

● బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కలకు ఆహారం అందించడం చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

● ప్రజల భద్రత, పరిశుభ్రత కోసం జన సమ్మర్ద ప్రాంతాల నుంచి కుక్కలను తరలించాలని ఆదేశించింది.

● కుక్కల కాటు ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో దూకుడుగా ఉండే కుక్కలను గుర్తించి ప్రత్యేక షెల్టర్లలో పెట్టాలి. సంతాన నియంత్రణ, శస్త్రచికిత్సలు, రేబిస్ టీకాలు 100 శాతం వేయించాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

● సుప్రీంకోర్టు ఆదేశానుసారం వీధి కుక్కల నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు అన్ని నగర, పురపాలకల్లో వీధి కుక్కల కట్టడికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే.. అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కుక్కల దాడులు పెరిగిపోతున్నాయి.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

చిన్నమండెం, న్యూస్‌టుడే: చిన్నమండెం భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు ఏర్పాటు చేశారు. గెలుపొందిన వారికి బహుమతులను ఎంఈవోలు శివానాయక్, ఆంజనేయులు నాయుడు, బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం విజయభాస్కర్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈవోలు మాట్లాడుతూ.. దివ్యాంగుల పట్ల ప్రేమ, గౌరవం, ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొనేలా చూడాలని తల్లితండ్రులకు సూచించారు. మండలంలోని దివ్యాంగ విద్యార్థులకు భవిత కేంద్రంలో వారానికి రెండు రోజులు ఫిజియోథెరపీ చేస్తున్నారన్నారు. ఐఈఆర్టీ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ధనుంజయ, ఎంఐఎస్ సమన్వయకర్త మురళీమోహనరాజు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

చిన్నమండెం భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న ఎంఈవోలు

గ్రామస్థాయి నుంచే బలోపేతం భాజపా లక్ష్యం

నాయకులతో మాట్లాడుతున్న ఆనంద్ గజపతి రాజు

సంబేపల్లె, న్యూస్‌టుడే: గ్రామస్థాయి నుంచే పార్టీని బలోపేతం చేయడమే కార్యకర్తలు లక్ష్యంగా పెట్టుకోవాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద గజపతి రాజు అన్నారు. బుధవారం సంబేపల్లెలో మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను గ్రామస్థాయిలోకి తీసుకువెళ్లి ప్రజలకు చేరువయ్యేలా ప్రతి కార్యకర్త కృషి చేసి తద్వారా పార్టీ బలోపేతానికి తోడ్పాటునందించాలన్నారు. పార్టీ అభివృద్ధికి చేపట్టిన కార్యాచరణ గురించి నాయకులకు, కార్యకర్తలకు వివరించారు. కార్యక్రమం భాజపా జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ పిలుపు మేరకు, మండల ఇన్‌ఛార్జి డాక్టర్ పాలగిరి శ్రీనివాస రాజు పర్యవేక్షణలో మండల కన్వీనర్ రేపన శివ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించగా, సాయికుమార్ రాజు, వెంకటేష్, ఇబ్రహీం, పర్వతరెడ్డి, సలావుద్దీన్, అల్లాబకాష్, రెడ్డెప్ప నాయుడు, రాజు, జగదీష్ పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, SHAIK ABUBAKAR SIDDIQ, MY PASSPORT No: H 5326788, R/o D.No: 4/48/3, USMAN NAGAR, RAJAMPET TOWN AND MANDAL, ANNAMAYYA DIST, A.P. - 516115. HAS CHANGED MY FATHER NAME IN MY PASSPORT FROM SHAIK MEHBOOB BASHA (OLD NAME) TO SHAIK MAHABOOB BASHA (NEW NAME) & MY MOTHER NAME FROM SHAIK AISHA (OLD NAME) TO SHAIK RIHANA (NEW NAME).

CHANGE OF NAME
I, ABBISETTY SUBBAIAH (OLD NAME), S/o ABBISETTY CHINNAIAH, R/o: D.No:3, GANDLAPALLI VILLAGE, CHINTHARAJUPALLE POST, VONTIMITTA MANDAL, Y.S.R. KADAPA DISTRICT, ANDHRA PRADESH - 516152. I CHANGED MY NAME TO ABBISETTY SUBRAMANYAM. HENCEFORTH I WILL BE KNOWN AS ABBISETTY SUBRAMANYAM.

పాస్‌పోర్ట్ పోయినది
Passport No: K3610539 వెలిచలమల చాన్ బాషు, S/o వన్నూర్ సాహెబ్, D.No. 9/3A, మంగళపల్లి, కుర్నూతల గ్రామము & పోస్టు, లక్కిరెడ్డిపల్లె మండలం, అన్నమయ్య జిల్లా, Pin : 516257, A.P., India అను నాకు సంబంధించిన పాస్‌పోర్ట్ నేను 15.11.2025వ తేదీన మా స్వగ్రామము మంగళపల్లి నుండి ఆటోలో లక్కిరెడ్డిపల్లెకు వస్తుండగా మార్గమధ్యంలో పోయినది. కావున దొరికిన వారు క్రింది సెల్ నెంబర్‌కు తెలియజేసి తగిన పారితోషికం పొందగలరని మనవి.
Cell : 9502735244

పిల్లలకు సదుపాయాలు

లక్కిరెడ్డిపల్లె: ప్రత్యేక అవసరాల పిల్లలకు ఇచ్చే రవాణా భత్యం సద్వినియోగం చేసుకోవాలని ఎంపీవోలు చక్రేనాయక్, వెంకట సుబ్బయ్య తెలిపారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ప్రకటన
ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా కక్షిదారుడైన శ్రీ మలసాని వెంకట సుబ్బారెడ్డి, తండ్రి క్రిష్టారెడ్డి, గాలివీడు టౌన్ & మండలం నందు 09.12.2025వ తేదీన జిరాక్స్‌కు వెళ్తూ దస్తావేజు పోగొట్టుకున్నారు. కావున ఎవ్వరికైనా దొరికి ఉన్న యెడల నాకు కానీ, నా కక్షిదారునికి గాని చేర్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును. లక్కిరెడ్డిపల్లె SROలో రిజిస్టర్ అయిన దస్తావేజు వివరము డాక్యుమెంట్ నెం : 1610/1991, తేదీ : 28-08-1991.
ఇట్లు : బి.శ్రీనివాసరెడ్డి, అడ్వకేట్, రాయచోటి. Cell : 988557168

రూ.70 వేల ఆర్థిక సాయం

చిట్వేలి (పుల్లంపేట): అనారోగ్యంతో ఇటీవల మృతిచెందిన సురేష్ కుటుంబానికి రూ.70 వేల ఆర్థిక సాయం అందించినట్లు రాజుకుంట సర్పంచి గుత్తి నరసింహులు తెలిపారు. సురేష్ మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించామన్నారు. గతంలో అనారోగ్యంతో ఉన్న సమయంలో రూ.50 వేల ఆర్థిక సాయం చేశామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు సురేష్, సుబ్రహ్మణ్యం, రమణయ్య, నాగేశ్వరరావు, పెంచలయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు డెస్కుల వితరణ

రామాపురం: మండలంలోని కుమ్మరిపల్లె పంచాయతీలోని సూరకవాండ్లపల్లె ప్రాథమిక పాఠశాలకు సోలార్ గ్రీన్ కో సంస్థ ఆధ్వర్యంలో 12 డెస్కులు, 3 టేబుళ్లు, 5 కుర్చీలు వితరణ చేయడం జరిగిందని మేనేజర్ బాషా తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెదేపా మండల అధ్యక్షుడు సురేంద్రరెడ్డి హాజరయ్యారు. సోలార్ సంస్థ వారు పాఠశాలకు మౌలిక సదుపాయాలు సమకూర్చడం అభినందనీయమన్నారు. శుద్ధినీటి కేంద్రం, ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు తోర్పాటునందించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రధానాపాధ్యాయుడు శ్రీనివాసులు, ప్రదీప్‌రెడ్డి, దేవదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: సమాజంలో జరిగే నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని లక్కిరెడ్డిపల్లె సీఐ టీవీ కొండారెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ఆదర్శ పాఠశాల, మద్దిరేవుల ఈడిగపల్లె గ్రామ సచివాలయంలో ప్రజలు, విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఓటీపీ వచ్చింది చెప్పండి అని చెబితే తక్షణం వారిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని సూచించారు. ఎస్సై రవీంద్రబాబు, క్రైం టీం పీరమ్మ, గీత, సాగర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, మహిళ పోలీస్ నందిని, ప్రిన్సిపల్ రమేష్, బాబుల్‌రెడ్డి, వంశీకృష్ణ, ఆంజనేయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యానికి ఉపయోగమేగా

రాజంపేట, న్యూస్‌టుడే: మనిషి నిత్య జీవితంలో ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే మన లక్ష్యాలను చేరుకోగలమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం తెలిపారు. ఎన్ఎస్ఎస్-2 యూనిట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా బుధవారం డిగ్రీ కళాశాలలో యోగా, పోషకాహారం, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగాతో ఆరోగ్యం, ఆలోచన శక్తి పెరుగుతుందని, మెదడు చురుగ్గా పనిచేస్తుందని చెప్పారు. కలుషిత ఆహారాలు తీసుకోవడం కారణంగా చాలా సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి వెంకట నరసయ్య, అధ్యాపకులు డాక్టర్ ఎన్.చంద్రమోహన్, ఎన్.బి.శివరామిరెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం

ఎంఈవోగా రాజేంద్రప్రసాద్

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : మండల విద్యాశాఖాధికారిగా బి.రాజేంద్రప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఎంఈవో-2 రెడ్డయ్య, శంకర్, ఉపాధ్యాయులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల్లో సమస్యలను తమ దృష్టికి తీసుకుస్తే పరిష్కారం చేస్తామని తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా నిత్యం ప్రభుత్వ పాఠశాలను పర్యవేక్షిస్తానన్నారు. ప్రైవేట్ పాఠశాలలో కనీస వసతులు ఏర్పాటు చేయాలన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవన్నారు.

ఉచిత వైద్య శిబిరం రేపు

సుండుపల్లి, న్యూస్‌టుడే: సుండుపల్లి ఆనందనగర్‌లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని తెదేపా మండలాధ్యక్షులు సి.రమేష్ నాయుడు, ఆయన సోదరుడు తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సి.మహేష్‌నాయుడు తెలిపారు. తిరుపతి రమాదేవి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో 23 రకాల జబ్బులకు వైద్య సేవలందిస్తారని, శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి ఎన్‌టీఆర్ వైద్య సేవల ద్వారా ఉచిత సేవలు అందిస్తారని తెలిపారు. అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్, ఆరోగ్యశ్రీ కార్డులు, చరవాణి తీసుకు రావాలని మండల ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆలయ ఛైర్మన్‌కు సన్మానం

సంబేపల్లె, న్యూస్‌టుడే: దేవరరాయి నల్ల గంగమ్మ ఆలయ ఛైర్మన్‌గా నియామకమైన కూనాసి సుబ్బరాజు యాదవ్‌ను బుధవారం సంబేపల్లె సహకార పరపతి సంఘం ఉద్యోగులు, తెదేపా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంబేపల్లె సింగిల్‌విండో అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి సుబ్బరాజు యాదవ్‌ను శాలువతో సత్కరించి పూలమాల వేసి ఘనం సన్మానించారు. కూటమి ప్రభుత్వం బీసీలకు పదవులిచ్చి సముచిత స్థానం కల్పిస్తోందన్నారు. నాయకులు రవీంద్రరెడ్డి, వేణుగోపాల్ నాయుడు, యుగళం సిద్ధారెడ్డి, బసిరెడ్డి, శేషాద్రిరెడ్డి, హేమంత్ పాల్గొన్నారు.

ప్రతిభకు పురస్కారం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని గురుదేవ వశిష్ఠ జూనియర్ కళాశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. కృత్రిమ మేధ (ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు అనే అంశంపై ఉపన్యాస పోటీల్లో పాల్గొన్నారు. వీరిలో ద్వితీయ సంవత్సరానికి చెందిన ఎస్.భవ్యశ్రీ, డి.పార్వతి, ఎం.మాన్య విజేతలుగా నిలిచారు. ప్రిన్సిపల్ రమేష్ వారికి బహుమతులు అందజేశారు. అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపన్యసిస్తున్న విద్యార్థిని

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ రమేష్, అధ్యాపకులు

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: పాడి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ సుబ్బనరసయ్య నాయుడు తెలిపారు. రాజంపేట మండలం చుండువారిపల్లిలో ఏపీ రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు సుధీర్ సహకారంతో బుధవారం ఉచిత పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. పశువుల సంరక్షణకు రాయితీతో గోకులం షెడ్లు, పశువుల దాణా, వ్యాధులకు ఉచిత మందులు అందజేస్తున్నారని, ప్రతి పంచాయతీలో పశువైద్యులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రాజ తిమ్మారెడ్డి పశువైద్యశాఖ ఉప సంచాలకులు డాక్టర్ విజయభాస్కర్, సహాయ సంచాలకులు డాక్టర్ ప్రతాప్, సర్పంచి సుబ్బలక్షుమ్మ, పశువైద్యులు భాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.

శిబిరంలో పాడి రైతులకు మందులు అందజేస్తున్న యార్డు ఛైర్మన్ సుబ్బనరసయ్య నాయుడు, వైద్యులు

రాయచోటి వద్దు.. రాజంపేట ముద్దు

రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని ర్యాలీ చేస్తున్న ఐకాస నాయకులు, విద్యార్థులు

పుల్లంపేట, న్యూస్‌టుడే : జిల్లా కేంద్రంగా రాయచోటి వద్దని రాజంపేట కావాలని పుల్లంపేట ఐకాస నాయకులు అన్నారు. బుధవారం ఎస్‌బీవీడీ సభా సంస్థల క్రీడా ప్రాంగణం నుంచి ఐకాస నాయకులు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పుల్లంపేట పురవీధుల్లో కొనసాగింది. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి రాజంపేట జిల్లా కేంద్రంగా ఉంటే కలుగు ప్రయోజనాలపై ఐకాస నాయకులు వివరించారు.

రాజంపేట జిల్లాకు ఎమ్మార్పీఎస్ ధర్నా

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ఎంపిక చేయాలంటూ బుధవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వెంబడి రాధాకృష్ణ, నగిరిపాటి చెంగయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా చేపట్టారు. పట్టణంలోని పాత బస్టాండు వద్ద జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. రాయచోటి జిల్లా కేంద్రంగా ఉండడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. అందరికీ అనుకూలంగా ఉండే రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలంటూ నినాదాలు చేశారు. ఇదే అంశంపై మండల పరిధిలోని ఎంపీటీసీ సభ్యులు బండారు మల్లికార్జున, పుష్పలత, సుబ్రహ్మణ్యం, మహేశ్వరరెడ్డి తదితరులు తహసీల్దారు అమర్‌నాథ్‌కు వినతి ప్రతం అందజేశారు.

జిల్లా కేంద్ర సాధకుడికి క్షీరాభిషేకం

చిన్నమండెం, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటినే కొనసాగేలా కృషి చేసిన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి చాకిబండలో క్షీరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సచివాలయం ముందు తెదేపా నాయకులు అర్షద్, ఆనందరెడ్డిల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిల చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. అన్నమయ్య జిల్లా నుంచి మదనపల్లె మరో జిల్లాగా అవుతున్నా రాయచోటే అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉండడంలో మంత్రి కీలకపాత్ర పోషించారని కొనియాడారు.

చాకిబండలో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి రాంప్రసాద్‌రెడ్డిలకు క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

దంత పరిరక్షణతో ఆరోగ్యం

సుండుపల్లి, న్యూస్‌టుడే: మానవ జీవితంలో దంత పరిరక్షణపైనే ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని సుండుపల్లి స్కంద దంత వైద్యశాల నిర్వాహకుడు డాక్టర్ ఉదయ్‌కాంత్ పేర్కొన్నారు. సుండుపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం మానవత ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరంలో 90 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. బాల్యం నుంచే పిల్లలు అవగాహనతో దంత ధావనం శాస్త్రీయ పద్ధతిలో చేయాలని చేసి చూపించారు. తినే ఆహారం నమిలి తినాలన్నా, నోటి దుర్వాసన లేకుండా ఉండాలన్నా, ముఖం అందంగా ఉండాలన్నా దంతాల ఆరోగ్యంపైనే ఆధారపడి ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు పేస్ట్, బ్రష్‌లు అందజేశారు. మానవత సంస్థ కన్వీనరు ఆర్.కృష్ణమరాజు, కో-కన్వీనరు ఆర్.నాగేశ్వరరావు, అధ్యక్షులు ఎస్.లక్ష్మయ్య నాయుడు, జిల్లా కోశాధికారి జె.హరికుమార్, డైరెక్టరు ఎన్.రవీంద్రనాథరెడ్డి, మండల కోశాధికారి కె.నరసింహులు, పాఠశాల హెచ్‌ఎం ప్రకాష్ నాయక్, పలువురు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

రాజంపేటలో న్యాయ కళాశాల ప్రారంభం

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేటలోని అన్నమాచార్య విశ్వవిద్యాలయ న్యాయ కళాశాలను బుధవారం రాజంపేట 3వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎస్.ప్రవీణ్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ అడ్వకేట్ పి.హనుమంత నాయుడు బుధవారం ప్రారంభించారు. న్యాయవాది విధులు, లా విద్య ప్రాధాన్యం, ప్రతి పౌరుడికి చట్టాలపై ప్రాథమిక అవగాహన ఎంత అవసరమో వివరించారు. నేటి యువత అన్ని రంగాల్లో ఆసక్తి చూపుతున్నప్పటికీ న్యాయ విద్య వైపు ఎక్కువగా మొగ్గు చూపడం శుభపరిణామమన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ రిజిస్ట్రార్, రాజకీయ నాయకులు, ఉన్నత స్థాయి పదవుల్లో ఉన్న వారు న్యాయ విద్యను అభ్యసించాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంత నాయుడు మాట్లాడుతూ.. జిల్లాలో ఇది తొలి కళాశాల కావడం గర్వకారణమన్నారు. అన్నమయ్య విశ్వవిద్యాలయ ఛాన్స్‌లర్ సి.గంగిరెడ్డి, వైస్ ఛాన్స్‌లర్ సాయిబాబారెడ్డి, వైస్ ఛైర్మన్ సి.ఎల్లారెడ్డి, రిజిష్ట్రార్ ఎన్.మల్లికార్జునరావులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న రాజంపేట 3వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎస్.ప్రవీణ్‌కుమార్

సహకార సంఘం సభ్యుల ప్రమాణ స్వీకారం

రాజంపేట: రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెదేపా నియోజవకర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. స్థానిక ఏబీ చంద్రారెడ్డి కల్యాణమండపంలో బుధవారం మన్నూరు సహకార సంఘ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. సంఘం ఛైర్మన్‌గా ఎం.సుబ్రహ్మణ్యం నాయుడు, డైరెక్టర్లుగా ఎస్.పరుశురాం, బండారు రెడ్డిశేఖర్‌గౌడ్ ప్రమాణం చేశారు. రైతుల అభ్యున్నతికి తోడ్పాటు అందించే సహకార సంఘాలను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం కొత్త కమిటీలను వేసిందని చెప్పారు. రైతులకు మేలు జరిగేలా సంఘం నాయకుడు పనిచేయాలని, ప్రభుత్వానికి మరింత మంచిపేరు తేవాలని కోరారు.

ఆ రహదారులకు రూ.5.21 కోట్లు

సుండుపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం 2.0 పేరిట రాష్ట్ర మూల ధన పెట్టుబడులపై ప్రత్యేక సహాయ పథకం (సాస్కీ)లో మండలంలోని రెండు రహదారులకు రూ.5.21 కోట్లు కేటాయించింది. తిమ్మసముద్రం వయా చింతలయ్యగారిపల్లి, బింగివాండ్లపల్లి రహదారికి రూ.3.6 కోట్లు, సుండుపల్లి-చీనేపల్లి ప్రధాన రహదారి అగ్రహారం నుంచి ఏటిగడ్డరాచపల్లి, పెద్దబలిజపల్లి, గుట్టకాడ బలిజపల్లి మీదుగా సామసేనిగడ్డ హరిజనవాడ రహదారికి రూ.1.61 కోట్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ రహదారుల దుస్థితిపై గతంలో ఈనాడులో పలు కథనాలు ప్రచురించడంతో పాటు ఆ ప్రాంత ప్రజా ప్రతినిధులు, నాయకులు, మాజీ ప్రతినిధులు అధికార పార్టీ నాయకుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. అగ్రహారం సోమసేనిగడ్డ హరిజనవాడ రహదారి మంజూరుకు జనసేన నాయకుడు రామా శ్రీనివాసులు పలుమార్లు మంత్రులు, అధికారులకు విన్నవించారు. ఈ ప్రాంత ప్రజలు, తెదేపా నియోజకవర్గ బాధ్యుడు చమర్తి జగన్మోహన్‌రాజు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో నిధుల మంజూరుకు మార్గం సుగమమం అయింది.

గుంతలమయంగా ఉన్న తిమ్మసముద్రం-బింగివాండ్లపల్లి రహదారి

(c) eenadu

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

సమీక్షిస్తున్న ఐజీ త్రిపాఠి

మార్టూరు, పర్చూరు, న్యూస్‌టుడే: శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు తప్పవని గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని ఆయన సూచించారు. బుధవారం రాత్రి మార్టూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ బి.ఉమామహేశ్వర్‌తో కలిసి బాపట్ల, రేపల్లె, చీరాల డీఎస్పీలు, ఆయా పోలీస్‌స్టేషన్ల సీఐలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పనిచేయాలని, ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. బాపట్ల, చీరాల, రేపల్లె డీఎస్పీలు గోగినేని రామాంజనేయులు, మొయిన్, శ్రీనివాసరావు, పలువురు సీఐలు పాల్గొన్నారు.

'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నేడు

గుంటూరులోని శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహణ

KL (DEEMED TO BE UNIVERSITY)

ఈనాడు, అమరావతి: విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. గుంటూరు లక్ష్మీపురంలోని శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం ఉదయం 9.30 గంటలకు ఈ మెగా సైన్స్ ఫెయిర్ ప్రారంభమవుతుంది. గుంటూరు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ముఖ్యఅతిథిగా హాజరై ఉదయం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి చేతులమీదుగా సాయంత్రం విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ ప్రాజెక్టులతో పాల్గొంటున్నారు. సుమారు 100 ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారు. విద్యార్థులను వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహించడం 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' ముఖ్య ఉద్దేశం.

బోధనలో మేటి.. పరిశోధనలో ఘనాపాటి

సృజనాత్మక ఆలోచనలతో ఆచార్యుల ఆవిష్కరణలు

న్యూస్‌టుడే, బాపట్ల

పలువురు ఆచార్యులు బోధన చేస్తూనే పరిశోధన రంగంలోనూ తమదైన ముద్ర వేస్తున్నారు. సృజనాత్మక ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలు చేపడుతున్నారు. పరిశోధనలకు దేశ, విదేశాల్లో పేటెంట్‌లు సాధిస్తున్నారు. పురస్కారాలు అందుకుంటున్నారు.

12 పేటెంట్‌లు

బాపట్ల ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ **గోపాలకృష్ణమూర్తి** మూడు దశాబ్దాలుగా ఫార్మసీ విద్యలో బోధన..పరిశోధన రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్నారు. చౌకైన ఔషధాల తయారీకి కృషి చేస్తున్నారు. పరిశోధనలు చేసి నూతన ఔషధ సమ్మేళనాలు రూపొందించారు. కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ నుంచి ఇప్పటి వరకు 12 ఔషధ సమ్మేళనాలకు పేటెంట్‌లు సాధించారు. వీటిలో పది మన దేశం ఉంచి వచ్చాయి. జర్మనీ, యూకే నుంచి ఒకటి చొప్పున పేటెంట్ సాధించారు. ఆయన రూపొందించిన మరో ఆరు సమ్మేళనాలు పేటెంట్‌లు పొందే దశలో ఉన్నాయి. గుండె జబ్బులు, మధుమేహం, బీపీ, హెపటైటిస్ తదితర వ్యాధులకు సంబంధించి సరికొత్త ఔషధ సమ్మేళనాలపై పరిశోధనలు చేస్తున్నారు. ఇటీవల సీఎం చంద్రబాబు చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడిగా, జేఎన్‌టీయూ కాకినాడ నుంచి ఉత్తమ పరిశోధకుడిగా పురస్కారాలు అందుకున్నారు.

విద్యార్థులతో ప్రయోగాలు చేయిస్తున్న ప్రిన్సిపల్ గోపాలకృష్ణమూర్తి

జర్మనీ నుంచి పేటెంట్

మానం సుకన్య ఇదే కళాశాలలో పదేళ్లుగా సహాయ ఆచార్యురాలిగా పని చేస్తున్నారు. బోధన చేస్తూనే పరిశోధనలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఔషధాలు రక్తంలో పూర్తిగా వెళ్లి కలిసేలా పరిశోధనలు చేశారు. చిన్నపేగుల్లోని పొర వంద శాతం ఔషధాన్ని రక్తంలోకి వెళ్లకుండా అడ్డుకుంటుంది. కేవలం 40 నుంచి 50 మాత్రమే రక్తంలో కలుస్తుంది. మిగతాది నిరుపయోగంగా మారుతుంది. దీని వల్ల ఎక్కువ మొత్తంలో ఔషధం తీసుకోవాల్సి ఉంటుంది. సుకన్య చేసిన పరిశోధనల ద్వారా అనారోగ్య సమస్యలతో బాధపడే వారు తీసుకునే ఔషధం చిన్నపేగుల్లోని పొరను దాటుకుని 80 శాతం రక్తంలో కలిసేలా నూతన సమ్మేళనాన్ని రూపొందించారు. దీనివల్ల రోగికి వేగంగా ఉపశమనం లభిస్తుంది. ఈ సమ్మేళనానికి జర్మనీ నుంచి పేటెంట్ లభించింది.

గుండెపోటును నిరోధించే ఔషధ ఫార్ములా

బాపట్ల ఫార్మసీ కళాశాలలో 21 ఏళ్లుగా ఆచార్యుడిగా పని చేస్తున్న **వి.సాయి కిషోర్** ఫార్మారంగంలో పరిశోధనలు చేస్తూ ఇప్పటి వరకు 135 పరిశోధన పత్రాలు సమర్పించారు. అర్ధరాత్రి, వేకువన గుండెపోటు కారకాలను నిరోధించే ఔషధ ఫార్ములా రూపొందించి కేంద్ర శాస్త్రసాంకేతిక మంత్రిత్వ శాఖ నుంచి పేటెంట్ సాధించారు. ఆయన తయారు చేసిన ఔషధంతో కూడిన క్యాప్సుల్‌ను రాత్రి ఎనిమిది గంటల సమయంలో వేసుకుంటే వేకువన రెండు నుంచి ఉదయం ఆరు గంటల వరకు గుండెపోటును సమర్థంగా అడ్డుకుంటుందని నిరూపించారు. ఇటీవల భారత నైపుణ్యాలు సామర్థ్యాల మండలి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు. ఫార్మస్యూటికల్ సైన్సెస్‌కు సంబంధించి నాలుగు పుస్తకాలు రాశారు.

అటవీ శాఖలో చేతివాటం

కలప అక్రమ తరలింపులో ఓ అధికారి హస్తం

న్యూస్‌టుడే, బాపట్ల

జిల్లా అటవీ శాఖకు పూర్తిస్థాయి అధికారి లేకపోవడంతో అటవీ భూముల్లో చెట్లకు రక్షణ లేకుండాపోయింది. రేంజ్ అధికారి గత్యేడాది నుంచి లంచం తీసుకుంటూ ఇటీవల అనిశా అధికారులకు పట్టుబడిపోవడంతో ప్రకాశం డీఎఫ్‌వోకు తాత్కాలికంగా బాపట్ల బాధ్యతలు అప్పగించారు. ఆయన ఎక్కువగా ఒంగోలులోనే ఉంటారు. దీనినే అవకాశంగా తీసుకున్న ఓ అధికారి వృక్ష సంపదపై కన్నేశారు. ముత్తాయపాలెం అటవీ భూముల్లో తన మనుషుల ద్వారా యంత్రాలతో యూకలిప్టస్ చెట్లు నరికించి ట్రాక్టర్లలో కలపను వేరే చోటుకు పంపించారు. ఈ క్రమంలో ట్రాక్టర్లలో తరలుతున్న కలపను స్థానికులు అడ్డుకోవడంతో అక్రమ రవాణా గుట్టు రట్టయింది.

తరలించటానికి నరికిన కలప

ఓ అధికారి ప్రణాళిక ప్రకారం అడవిలోకి తన మనుషులను రప్పించారు. వారి ద్వారా చెట్టు నరికించారు. రాత్రులు, అర్ధరాత్రి సమయంలో కలపను ట్రాక్టర్లలో బయటకు తరలించి రూ.లక్షల్లో సొమ్ము చేసుకున్నారు.

☛ ముత్తాయపాలెం అటవీ భూముల్లో వందల ఎకరాల్లో యూకలిప్టస్ చెట్లు ఉన్నాయి. కలపకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. ఫారెస్ట్ గార్డులు అటవీ భూముల్లో తిరుగుతూ పర్యవేక్షణ చేస్తారు. ఒక్క చెట్టు నరికినా అటవీశాఖ నిబంధనల ప్రకారం నేరంగా పరిగణిస్తారు. అలాంటిది ఏకంగా వందల సంఖ్యలో చెట్లను యంత్రాలతో కోయిస్తూ కలపను ట్రాక్టర్లలో తరలిస్తుంటే అటవీశాఖ సిబ్బంది గుర్తించలేదంటే వారి తీరు అర్థమవుతోంది.

డీఎఫ్‌వోకు నివేదిక

చివరి ట్రాక్టర్ అడ్డుకోకపోతే, రామనగర్‌వాసుల కంట పడకపోతే చెట్లు నరికివేత, కలప అక్రమ రవాణా విషయం వెలుగులోకి వచ్చేది కాదు. కలపలోడుతో వెళుతున్న ట్రాక్టర్‌ను స్థానికులు పట్టుకోవటంతో కథ అడ్డం తిరిగింది. విషయం ఉన్నతాధికారులకు తెలిసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్‌ఛార్జి రేంజర్ అడవిలోకి వెళ్లి నరికిన చెట్ల సంఖ్య వివరాలు సేకరించి ఇన్‌ఛార్జి డీఎఫ్‌వోకు నివేదిక పంపించారు. ఒక ట్రాక్టర్‌లో కలప మాత్రమే పట్టుబడింది. వేరేచోట మరో ట్రాక్టర్ కలప దాచారని, దానిని స్వాధీనం చేసుకున్నట్లు చెబుతున్నారు. సామాన్యులు ఎవరూ అడవుల్లోకి వెళ్లి పెద్దసంఖ్యలో చెట్లు నరికే సాహసం చేయరని, దీని వెనుక అటవీశాఖ అధికారి హస్తం ఉందని సమాచారం. దీనిపై ఇన్‌ఛార్జి డీఎఫ్‌వో వినోద్‌కుమార్ బాపట్ల వచ్చి సమగ్ర విచారణ చేస్తే చెట్లు నరికి, కలప తరలింపు వెనుక ఎవరున్నారన్న విషయం వెలుగులోకి వస్తుంది.



ట్యాంకుపై విమానం.. కదలని ప్రయాణం!

బాపట్ల సంజయ్‌గాంధీ కాలనీలో దేవరకొండ వీరరాఘవయ్య అనే వ్యక్తి తన గృహంపై నీటి ట్యాంకును పెట్టించి విమానం బొమ్మ ఏర్పాటు చేయించారు. అటుగా వెళ్లేవారికి ఇంటిపై నుంచి విమానం ఎగురుతున్నట్లు కనిపిస్తుండటంతో ఆసక్తిగా తిలకిస్తున్నారు. కొత్తగా ఉంటుందని గ్లోబ్ రూపంలో ట్యాంకును కట్టించి బొమ్మను తయారు చేయించినట్లు బ్యాంకు ఉద్యోగి అయిన వీరరాఘవయ్య తెలిపారు.

- న్యూస్‌టుడే, బాపట్ల, బాపట్లవెస్ట్

విద్యార్థులకు ప్రధానితో మాట్లాడే అవకాశం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో విద్యార్థులు నేరుగా మాట్లాడే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోంది. బాలల్లో పరీక్షలపై ఉన్న భయం, ఒత్తిడి తగ్గించి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు జాతీయస్థాయిలో 'పరీక్షా పే చర్చా' కార్యక్రమం ఏటా నిర్వహిస్తుండగా తొమ్మిదో విడత జనవరి 2026లో జరగనుంది. విద్యార్థులు తమ ప్రశ్నలు, సందేహాలు, అనుభవాలు, పరీక్షల సన్నద్ధత సంబంధించిన అభిప్రాయాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా వివరించవచ్చు. త్వరలో పరీక్షల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో వాటికి ఎలా సన్నద్ధమవ్వాలి, విద్యార్థులు ఎదుర్కొనే సవాళ్లు వాటిని ఎలా అధిగమించాలి? విద్యార్థుల ఆకాంక్షలు.. వాటిని చేరుకోవడానికి అనుసరించాల్సిన మార్గాలు, పరీక్షల సమయంలో ప్రశాంతంగా ఎలా ఉండాలి? తదితర అంశాలపై చర్చ జరుగుతుంది. ప్రశ్న గరిష్ఠంగా 500 అక్షరాలలోపు ఉండాలి.

రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న విద్యార్థులు

రిజిస్ట్రేషన్ కొరకు innovateindia1.mygov.in వెబ్‌సైట్‌కి వెళ్లాలి. అనంతరం పార్టిసిపేట్ బటన్‌పై క్లిక్ చేసి ఆప్షన్ ఎంచుకోవాలి. మొబైల్ లేదా ఈ మెయిల్ ద్వారా లాగిన్ అయ్యి వివరాలు నమోదు చేయాలి. అక్కడ ఇచ్చే చిన్న మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి. పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలు లభిస్తాయి. విజేతలకు ప్రధానితో నేరుగా మాట్లాడే అవకాశం, ఎగ్జామ్ వారియర్స్ కిట్లు బహుమతిగా లభిస్తాయి. రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ 11 జనవరి 2026, అర్హులు 6 నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులు అర్హులు.

పగలే వెన్నెల ఉండదిక

వీధి దీపాలకు స్మార్ట్ మీటర్లు

నరసరావుపేట, సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పట్టణాలు, గ్రామాల్లో చాలాచోట్ల పగలే విద్యుత్తు దీపాలు వెలుగుతూ కనిపిస్తుంటాయి.


సాంకేతిక పరిజ్ఞాన ప్రక్రియను ప్రారంభిస్తున్న సీఎండీ పుల్లారెడ్డి

ఒకసారి వీధి దీపం ఆన్ అయితే మళ్లీ ఆఫ్ కాని పరిస్థితి చాలాచోట్ల ఉంటుంది. తద్వారా విద్యుత్తు వృథా అవుతుంది. పగలే వెన్నెల ఇక కనిపించకుండా సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్తు వృథాకు అడ్డుకట్ట వేసేందుకు ఏపీసీపీడీసీఎల్ చర్యలు తీసుకుంది. పల్నాడు, బాపట్ల జిల్లాల్లో నూతన పరిజ్ఞానాన్ని అమలు చేసేందుకు రంగం సిద్ధమైంది.

జిల్లా	స్మార్ట్‌మీటర్లు
పల్నాడు	2,567
బాపట్ల	2,724
సీఆర్‌డీఏ	1,816

వీధి దీపాలన్నింటికి స్మార్ట్ మీటర్లు అమర్చారు. వాటిని రాష్ట్ర, జిల్లా కార్యాలయాలకు అనుసంధానం చేశారు. వీధి దీపాల పరిధిలోని నివాసగృహాల రీడింగ్ తీయాలన్నా.. సరఫరా నిలుపుదల చేయాలన్నా.. ఆన్ అండ్ ఆఫ్‌కు వీధి దీపం వద్దకు విద్యుత్తు ఉద్యోగులు, మున్సిపల్, పంచాయతీ సిబ్బంది వెళ్లాల్సిన అవసరం లేదు. కార్యాలయం నుంచే ఆన్ అండ్ ఆఫ్ చేయవచ్చు. సాయంత్రం 6 గంటలకు వీధి దీపాలన్నింటిని ఒకేసారి ఆన్ చేసేలా.. మరుసటిరోజు ఉదయం 6 గంటలకు ఆఫ్ చేసేలా సాంకేతిక పరిజ్ఞానానికి రూపకల్పన చేశారు. దీపాలకు స్మార్ట్‌మీటర్ల ఏర్పాటుతో విద్యుత్తు వృథాను అరికట్టే చర్యలను విజయవాడలో ప్రయోగాత్మకంగా అమలు చేశారు. అది విజయవంతం కావడంతో ఏపీసీపీడీసీఎల్ పరిధి అంతటా అమలుకు చర్యలు తీసుకున్నారు.

స్థానిక సంస్థల ఖాళీలకు ఉప ఎన్నికలు నేడు

గుంటూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాలో పంచాయతీరాజ్ స్థానిక సంస్థల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఉప ఎన్నికల నిర్వహణకు ఆదేశించడంతో అధికారులు ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం 10 గంటలకు గుంటూరు జిల్లా ఫిరంగిపురం వైస్ ఎంపీపీ, పల్నాడు జిల్లా మాచవరం ఎంపీపీ, రాజుపాలెం మండల పరిషత్తు కో-ఆప్షన్ సభ్యుడు, బాపట్ల జిల్లా వేమూరు మండల పరిషత్తు కో-ఆప్షన్ సభ్యుడి స్థానాలకు ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికలు నిర్వహించనున్నారు.

● ఫిరంగిపురం ఎన్నికకు పీవోగా డ్వామా పీడీ వి.శంకర్, మాచవరం పీవోగా పిడుగురాళ్ల ఏడీఏ బి.శ్రీకృష్ణదేవరాయలు, రాజుపాలెం పీవోగా పల్నాడు జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ బి.నారదముని, వేమూరు పీవోగా రేపల్లె డీడీవో పి.పద్మ నియమితులయ్యారు. గురువారం ఉదయం 10 నుంచి 11 గంటల లోపు మొత్తం ఎంపీటీసీ సభ్యుల్లో 1/2వ వంతు సభ్యులుంటే కోరం సరిపోతుంది. అప్పుడు ఎన్నిక ప్రక్రియను నిర్వహిస్తారు. కోరం చాలకుంటే ఈనెల 12వ తేదీకి వాయిదా వేసి ఎన్నికల సంఘానికి నివేదిక సమర్పించాలని పీవోలను ఆదేశించారు.

● మాచవరం ఎంపీపీ ఎన్నికకు హాజరయ్యే ఎంపీటీసీ సభ్యులకు రక్షణ కల్పించాలని గురజాల వైకాపా మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు రాష్ట్ర హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేయడంతో విచారించిన న్యాయస్థానం రక్షణ కోసం జిల్లా ఎస్పీని కలవాలని సూచించింది. న్యాయస్థానం ఉత్తర్వులు ఎస్పీ, కలెక్టర్లకు చేరడంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

సేవలు అందించేలా.. మహిళలు ఎదిగేలా..

బాపట్లలో డిజి లక్ష్మి కియోస్క్ కేంద్రం ప్రారంభించేలా సన్నాహాలు

ఎంపికైన వారికి కేటాయించిన కియోస్క్

న్యూస్‌టుడే, రేపల్లెఅర్బన్

ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళ వ్యాపారవేత్తగా ఎదగాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పం. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘ సభ్యులు ప్రజలకు డిజిటల్ సేవలు అందించి తద్వారా ఆర్థికంగా స్థిరపడాలనే ఉద్దేశంతో డిజి లక్ష్మీ పథకానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా తొలుత జిల్లాకు ఒకటి ప్రయోగాత్మకంగా కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ) కియోస్క్‌ను ఏర్పాటు చేయనున్నారు. జిల్లాలో 180 స్లమ్ లెవెల్ ఫెడరేషన్ (ఎస్ఎల్ఎఫ్)లు ఉన్నాయి. 150 మంది సభ్యులు సీఎస్‌సీ ఐడీలో జనరేట్ అయ్యారు. ఒక స్లమ్ లెవెల్ ఫెడరేషన్‌కు 25 నుంచి 30 వరకు స్వయం సహాయక సంఘాలు ఉంటాయి. ఒక ఎస్ఎల్ఎఫ్‌కు ఒక డీజి లక్ష్మిని ఎంపిక చేస్తారు. వీరు 250-300 ఇళ్ల పరిధిలో మీ సేవా కేంద్రాల తరహాలో సేవలు అందిస్తారు. ఈ క్రమంలో జిల్లాలో 180 కియోస్క్ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. బాపట్లలో ఏర్పాటు చేసిన కియోస్క్ కేంద్రాన్ని ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

అందించే సేవలు ఇవీ : విద్యుత్తు బిల్లు, ఆస్తి, నీటి పన్ను, రైలు, బస్సు, సినిమా టికెట్లు, టెలీఫోన్ బిల్లు, ఈ-శ్రమ్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బ్యాంకు రుణాలు, బీమా, పెట్టుబడులు, చెల్లింపులు, వ్యవసాయం, ఆరోగ్యం తదితర 250 రకాల సేవలు ప్రజలు పొందే అవకాశం ఉంది. తద్వారా ప్రతి నెలా రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు ఆదాయం ఆర్జించే అవకాశం ఉంది. కియోస్క్, ప్రింటర్ తదితర పరికరాల కొనుగోలుకు రూ.2.92 లక్షలు బ్యాంకు రుణం ఇస్తారు. దీన్ని కేంద్రం నిర్వాహకులు వాయిదాల పద్ధతిలో చెల్లించాలని బాపట్ల జిల్లా మెప్మా పీడీ ఆనంద సత్యపాల్ తెలిపారు.

బాలలు భళా

కోలాటం ఆడుతూ...

విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో అమరావతి బాలోత్సవం ఉత్సాహంగా కొనసాగుతోంది. రెండోరోజు బుధవారం ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు సందడి చేశారు. చిత్రలేఖనం పోటీల్లో సృజన చాటారు. మరో వేదికపై తెలుగు భాష ఔన్నత్యం, గొప్పతనాన్ని ఆవిష్కరించారు. పద్యాలు చెబుతూ వాటికి భావాలు వివరించారు. వివిధ కథలు చెప్పి భళా అనిపించారు. బృందాలుగా ఏర్పడి లయబద్ధంగా కోలాటం ఆడుతూ ఆకట్టుకున్నారు. జానపద నృత్యాలతో అలరించారు. దేశభక్తి, అభ్యుదయ గీతాలు ఆలపించారు. వివిధ వేషధారణలు ధరించి ఆకట్టుకున్నారు. **- న్యూస్‌టుడే, విజయవాడ సిటీ**

ఆకట్టుకున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

నేటి నుంచి పశువుల్లో పిండోత్పత్తిపై శిక్షణ

గుంటూరు, న్యూస్‌టుడే: గుంటూరుకు సమీపంలోని పశు పరిశోధన స్థానం లాంఫాంలో పశువుల్లో పిండోత్పత్తి, పిండ మార్పిడి అంశంపై జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమం ఈనెల 11 నుంచి 20వ తేదీ వరకు జరగనుందని లాంఫాం అధిపతి, ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ ఎం.ముత్తారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన శాస్త్రవేత్తలు పాల్గొంటారన్నారు. దేశంలోని సుమారు 20 కోట్ల గోజాతిలో 75- 80 శాతం దేశవాళీ ఆవులు ఉన్నాయన్నారు. భారత ప్రభుత్వం 'రాష్ట్రీయ గోకుల్ మిషన్' అనే కార్యక్రమం ద్వారా దేశవాళీ ఆవుల్లో పాల దిగుబడిని పెంచడానికి చేపట్టిన వినూత్న కార్యక్రమం పిండోత్పత్తి, పిండ మార్పిడి జీవ సాంకేతిక ప్రక్రియ అని పేర్కొన్నారు. అక్టోబరు 2022లో మొదటి దశ శిక్షణ కార్యక్రమం నిర్వహించగా.. రెండో దశ శిక్షణ కార్యక్రమాన్ని ఈనెల 11 నుంచి పది రోజులు నిర్వహించనున్నట్లు వివరించారు.

తుళ్లూరులో జాతీయ సమైక్యత శిబిరం 13న

గుంటూరు, న్యూస్‌టుడే: లింగ వివక్షకు వ్యతిరేకంగా ఈనెల 13న జిల్లాలోని తుళ్లూరులో జాతీయ సమైక్యత శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హాజరు కానున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్‌ను ఆదేశిస్తూ రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సీఈవో వాకాటి కరుణ ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో డీఆర్‌డీఏ, వెలుగు అధికారులు తుళ్లూరులో ఏర్పాట్లు చేస్తున్నారు.

బాలుర క్రికెట్ జట్టు ఎంపిక 14న

గుంటూరు క్రీడలు: ఈనెల 14న అండర్-12 బాలుర జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం త్రీమెన్ కమిటీ సభ్యులు మనోజ్ సాయి, మహతిశంకర్ తెలిపారు. అరండల్‌పేట 10వ లైను మూడో అడ్డరోడ్డులోని మాజేటి గురవయ్య పాఠశాల క్రీడా మైదానంలో పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఉదయం 7.30 గంటలకు సొంత క్రికెట్ కిట్ బ్యాగ్ తీసుకొచ్చి రిపోర్టు చేయాలన్నారు. 2013, సెప్టెంబరు 1 తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు.

పింఛను అందేలా.. ధీమాగా ఉండేలా..

కర్షకులకు కేంద్రం బాసట

న్యూస్‌టుడే, చందోలు (పిట్టలవానిపాలెం)

కర్షకులకు వృద్ధాప్యంలో బాసటగా నిలిచేలా కేంద్రం పీఎం కిసాన్ మాన్‌ధన్ యోజన పేరిట పింఛను సదుపాయం కల్పిస్తోంది. దీనిపై సరైన అవగాహన లేక రైతులు ముందుకు రావడం లేదు. వ్యవసాయ సిబ్బంది క్షేత్రస్థాయిలో పథకం ప్రయోజనాలను అన్నదాతలకు వివరిస్తేనే లక్ష్యం నెరవేరడంతో పాటు రైతులకు ఉపయుక్తంగా ఉంటుంది.

అర్హతలు ఇవి.. 18-40 ఏళ్ల మధ్య వయసు ఉండి 5 ఎకరాల్లోపు సొంత భూమి ఉన్న రైతులు ఈ పథకానికి అర్హులు. పన్ను చెల్లించే వారు, ఎక్కువ భూములు కలిగిన వారు అనర్హులు. జిల్లాలో గత పదేళ్లుగా యువరైతులు ఎక్కువగా పంటలు సాగు చేస్తున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు వ్యవసాయంపై మక్కువతో ఉద్యోగం వదిలేసి ఆధునిక పద్ధతులను అనుసరిస్తూ పంటలు సాగు చేస్తున్నారు.

ప్రీమియం చెల్లింపు ఇలా.. ఈ పథకానికి అర్హులైన రైతులు ప్రతి నెలా రూ.55 నుంచి రూ.200 వరకు ప్రీమియం చెల్లించాలి. వయసును బట్టి ప్రీమియం పెరుగుతుంది. 19 ఏళ్ల వయసు కలిగిన యువ రైతు రూ.55 కడితే ప్రభుత్వం మరో రూ.55 కలిపి రూ.110 చెల్లిస్తుంది. వివిధ వయసుల వారు చెల్లించిన మొత్తానికి సమాన మొత్తం కేంద్రం చెల్లిస్తుంది. 60 ఏళ్ల వరకు ప్రీమియం చెల్లించాలి. తర్వాత నెలకు రూ.3 వేలు చొప్పున పింఛను లభిస్తుంది. ఒక వేళ బీమా కట్టిన రైతు చనిపోతే అతని భార్యకు రూ.1500 పింఛను వచ్చేలా పథకంలో నిబంధనలు రూపొందించారు. పీవీపాలెం వ్యవసాయాధికారి సత్యానంద్ మాట్లాడుతూ పీఎం కిసాన్ మాన్‌ధన్‌పై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

కృత్యాధార.. సృజన భళా..!

వినూత్న బోధనతో చిన్నారుల భవితకు బాటలు

కొరిశపాడు, రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే

ఆటలతోపాటు పాఠాలు బోధిస్తూ కృత్యాధార విధానంలో చిన్నారులకు వినూత్న పద్ధతులను ప్రభుత్వం అవలంబిస్తోంది. 'సక్షం' పేరుతో అంగన్‌వాడీ కేంద్రాలకు టీవీలను సరఫరా చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు చిన్నారులను కేంద్రంలో ఉంచేలా ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా కేంద్రాలను ఎంపిక చేసి రెండు విడతల్లో టీవీలను అందజేయనుంది.

ప్రతిపాదనలు చేశాం

ప్రభుత్వ సూచనల మేరకు తొలి విడతలో కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపిక చేశాం. జిల్లాలో 261 కేంద్రాలకు ఇప్పటికే అందజేశాం. దృశ్య, శ్రవణ పరికరాల వల్ల చిన్నారుల హాజరు శాతం పెరిగింది. రెండో విడతకు 418 కేంద్రాలకు ప్రతిపాదనలు చేశాం.

- రాధామాధవి, పీడీ, ఐసీడీఎస్

తల్లిదండ్రుల ఆసక్తి..

దృశ్య శ్రవణ పరికరాల ద్వారా బోధన చేయడంతో కేంద్రాల్లో పిల్లల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో పనులకు వెళ్లే తల్లిదండ్రులు చిన్నారులను కేంద్రాల్లో విడిచిపెట్టి వెళ్తున్నారు. గతంలో పిల్లలు మధ్యలోనే ఇంటికి వచ్చే పరిస్థితి ఉండేది. ప్రస్తుతం ఇది తగ్గుముఖం పట్టింది. భవనాలు బాగున్న వాటిని మాత్రమే టీవీలు ఉంచేందుకు ఎంపిక చేశారు. దీంతో తల్లిదండ్రులు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపడానికి ఆసక్తి చూపుతున్నారు.

ఆహ్లాదకర వాతావరణం..

కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక సౌకర్యాలు కల్పించింది. అక్షర మాల, చిత్రాలతో పదాలు పరిచయం, టీవీల్లో కథలు, పాటలు, నృత్యాలు చూపుతూ చిన్నారులకు ఆసక్తి కలిగేలా బోధన చేస్తున్నారు. మిగిలిన కేంద్రాల్లోనూ ఇదే విధంగా సౌకర్యాలను కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.

జిల్లాలో 1888 కేంద్రాలు..

బాపట్ల జిల్లాలో 25 మండలాల్లో 9 ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. అందులో 1888 అంగన్‌వాడీ కేంద్రాల్లో 21,335 మంది 3-6 వయసు చిన్నారులు ఉన్నారు. మొదటి దశలో 261 సక్షం కేంద్రాలుగా ఎంపిక చేసి టీవీలు అందించారు. రెండో దశ కోసం 418 కేంద్రాలకు టీవీలు అందించాలని ప్రతిపాదనలు చేశారు. ఇందులో అమృతలూరు సెక్టార్ 63, బాపట్ల 74, ఇంకొల్లు 13, కొరిశపాడు 11, పల్లపట్ల 11, పర్చూరు 15, రేపల్లె 8, సంతమాగులూరు 9, వేటపాలెం 57 ఉన్నాయి.

రైతులను ఇబ్బంది పెడితే సహించం: కలెక్టర్

మాట్లాడుతున్న వినోద్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలులో రైతులను మిల్లర్లు ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదని కలెక్టర్ వినోద్‌కుమార్ హెచ్చరించారు. వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో కలెక్టరేట్ నుంచి ఆయన బుధవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆర్ఎస్‌కేలకు తెచ్చిన ధాన్యానికి ధ్రువీకరణ ఇవ్వకపోతే అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. తేమ శాతం విషయంలో మోసాలకు పాల్పడి మిల్లర్లు తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తే ప్రభుత్వం డెకాయ్ ఆపరేషన్ చేపట్టి కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రతి రైస్‌మిల్లుకు మూడు సీసీ కెమెరాలు అమర్చాలని ఆదేశించారు. వీటిని ఆన్‌లైన్ ద్వారా కలెక్టరేట్‌కు అనుసంధానం చేయాలని చెప్పారు. జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాలపై రెండ్రోజుల్లో స్పష్టత వస్తుందని పేర్కొన్నారు. కస్టోడియన్ అధికారులకు ఇచ్చిన లాగిన్ వారి వద్దే ఉంచాలని లేకుంటే తొలగిస్తామని పేర్కొన్నారు. రైతులు ధాన్యం విక్రయించిన వెంటనే వారికి నగదు చెల్లించేలా ట్రక్ షీట్‌లో వివరాలు పొందుపరచాలన్నారు. ప్రతి వాహనానికి జీపీఎస్ తప్పనిసరి అని చెప్పారు. వేమూరు మండలంలో యూరియా అధికంగా వినియోగించడంపై ఆరా తీశారు. జేసీ భావన, వ్యవసాయ శాఖ డీడీ అన్నపూర్ణ, పౌరసరఫరాల సంస్థ డీఎం శ్రీలక్ష్మి, మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ పాల్గొన్నారు.

అధిక దిగుబడినిచ్చే వంగడాలు అందించాలి

బాపట్ల వ్యవసాయ పరిశోధనా స్థానం ద్వారా రైతులకు అధిక దిగుబడినిచ్చే వంగడాలు అందించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. వ్యవసాయ పరిశోధనా స్థానాన్ని ఆయన బుధవారం సందర్శించారు. శాస్త్రవేత్తలు చేస్తున్న పరిశోధనలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 14 రకాల వరి వంగడాలు ఇక్కడి నుంచి ఉత్పత్తి చేయడం అభినందనీయమన్నారు. ప్రధాన శాస్త్రవేత్త కృష్ణవేణి మాట్లాడుతూ అధిక పోషకాలు ఉన్న ఎర్ర, నల్ల బియ్యం రకాల వంగడాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు.

(c) eenadu

వర్ణాల వరి.. పరిస్థితులు అనుకూలిస్తే రైతుకు సిరి..

బాపట్ల నియోజకవర్గంలో ఓ వైపు ఖరీఫ్‌లో వేసిన వరిపైరు కోతకు వచ్చి ఉండగా మరోవైపు రైతులు రబీలో దాళ్వా వరి నాట్లు వేయిస్తున్నారు. కర్లపాలెం మండలం సమ్మెటవారిపాలెంలో ఓ వైపు వరిపైరు పసిడివర్ణంలో మెరిసిపోతుండగా మరోవైపు ఇటీవల వేసిన నాట్లు లేత ఆకుపచ్చగా ఉండి కనువిందు చేస్తున్నాయి. –న్యూస్‌టుడే, బాపట్లటౌన్

ధర్మసత్రం నిర్మాణానికి రూ.25 లక్షల విరాళం

నిర్మాణంలో ఉన్న ధర్మసత్రం

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: పట్టణంలోని భీమావారిపాలెంలో కంబాల రంగయ్య సత్రం 1823లో ఏర్పాటైంది. బాటసారులు విశ్రాంతి తీసుకుని ఆహారం తినేందుకు దీనిని నిర్మించారు. సత్రం నిర్వహణకు దాత రంగయ్య వ్యవసాయ భూమి ఇచ్చారు. కాలక్రమేణా సత్రం భవనం శిథిలావస్థకు చేరింది. అందరికీ ఉపయోగపడేలా ధర్మ సత్రానికి కొత్త భవనం నిర్మించేందుకు మాజీ ఎమ్మెల్సీ, భాజపా జాతీయ కౌన్సిల్ సభ్యుడు అన్నం సతీష్ ప్రభాకర్ ముందుకొచ్చారు. రూ.25 లక్షల విరాళం అందించారు. విరాళంతో సత్రానికి రెండంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారు. సత్రం నిర్మాణానికి ఎంత ఖర్చయినా తానే భరిస్తానని సతీష్ చెప్పారని కంబాల రంగయ్య ధర్మ సత్రం ధర్మకర్త సత్యనారాయణ తెలిపారు.

SATTENAPALLE MUNICIPALITY : SATTENAPALLE
e-Procurement Tender Notice

Tender Notice No.25/2025-26/E1/SAPMPLTY, Dt.10-12-2025

1	No.of works	10 Nos
2	Total Value of Works	53.55 Lakhs
3	Bid Document Download Starting Date	11/12/2025 11:00AM
4	Bid Document Download End Date	26/12/2025 1:00PM
5	Last Date & Time for receipt of bids	26/12/2025 2:00PM
6	Bid Opening Date	26/12/2025 3:00PM

Further details can be seen @ e-Procurement market place at **www.tender.apeprocurement.gov.in**

Sd/- Commissioner, SATTENAPALLE MUNICIPALITY : SATTENAPALLE

ఆర్.సి.నెం.1051/2021/ఎ1 పురపాలక సంఘ కార్యాలయం, చీరాల. తేది.10.12.2025.

బహిరంగ వేలం నోటీసు

1) పబ్లిక్ హెల్త్ వాటర్ ట్యాంక్ కాంప్లెక్స్ హైస్కూల్ రోడ్డు నందు గల షాపు రూము నెం. 4 మరియు 6 2) [illegible] 3) [illegible] 4) [illegible]	తేది. 19.12.2025 ఉదయం 11.00గం	ధరావత్తు రూ. 1,00,000/- [illegible]
5) [illegible]	తేది. 19.12.2025 ఉదయం 11.00గం	రూ. 3,00,000/- [illegible]
6) [illegible]	తేది. 19.12.2025 ఉదయం 11.00గం	రూ. 5,00,000/- [illegible] వేలం జరుగు సమయములో చెల్లించవలెను.

మునిసిపల్ కార్యాలయం నందు జరుగు వేలంపాట వివరములు/నిబంధనలు కార్యాలయము పనిదినములలో రెవిన్యూ అధికారి/రెవిన్యూ ఇన్స్పెక్టర్/ఎ1 మరియు ఎ2 వారి నుండి తెలుసుకొనవచ్చును.

సం/- కమీషనరు, చీరాల పురపాలక సంఘం

గమనిక: బహిరంగ వేలము పాటలు వాయిదా వేయు అధికారము కమీషనరు వారికి కలదు.

పల్లెల్లో విరిసి.. క్రీడల్లో మెరిసి..!

రాష్ట్ర స్థాయి లాంగ్‌జంప్, జూడో, ఈతలో సత్తా

చెరుకూరు, నాగులపాలెం (పర్చూరు), కారంచేడు, న్యూస్‌టుడే

వారంతా గ్రామీణ ప్రాంత విద్యార్థులు. చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారు. వ్యాయామోపాధ్యాయుల సూచనలు పాటిస్తూ కఠోర శిక్షణతో జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటుతున్నారు. వారే చెరుకూరు జడ్పీ ఉన్నత పాఠశాల, కారంచేడు వైఎన్ ఉన్నత పాఠశాల, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులపాఠశాల విద్యార్థులు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన పోటీల్లో రాణించారు. ప్రభుత్వ కొలువులు సాధించడమే లక్ష్యమంటున్నారు.

ఎస్సైగా ఊరికి పేరు..

వైఎన్ ఉన్నతపాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నా. క్రీడల్లో రాణించినవారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఉంటుందని తెలుసుకున్నా. ఈత సాధన చేశా. తొలి ప్రయత్నంలో రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో పాల్గొని బహుమతి సాధించా. భవిష్యత్తులో ఈతలో రాణించి పోలీస్‌శాఖలో ఎస్సై ఉద్యోగం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నా. తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకొస్తా. **- శక్తి, 9వతరగతి**

దేశ సేవలో పాల్గొనాలని..

మా తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. చదువుతో పాటు క్రీడల్లోరాణిస్తే ప్రభుత్వ ఉద్యోగాలు సులభంగా వస్తాయని క్రీడలవైపు మొగ్గు చూపా. 100 మీటర్ల పరుగు పందెంలో జిల్లాలో రెండోస్థానం, లాంగ్‌జంప్‌లో మొదటిస్థానాన్ని సాధించా. రాష్ట్రస్థాయి పోటీలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచా. దేశరక్షణలో భాగంగా సైన్యంలో సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నా. మంచి ఉద్యోగం సాధించి తల్లిదండ్రులను బాగా చూసుకుంటా. **- మహేష్, 10వతరగతి**

ఉపాధ్యాయురాలు అవుతా..

వైఎన్ ఉన్నతపాఠశాల తొమ్మిదో తరగతి చదువుతున్నా. క్రీడలు అంటే ఇష్టం. జూడోలో సాధన చేశా. ఇటీవల జరిగిన ఎస్‌జీఎఫ్ పోటీల్లో జిల్లాస్థాయిలో రాణించా. కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాను. చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉపాధ్యాయురాలిగా స్థిరపడాలనేది లక్ష్యంగా పెట్టుకున్నా. **- కావ్య, 9వతరగతి**

దేశానికి ఆడటమే లక్ష్యం

డాక్టర్‌బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకులపాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నా. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. హైజంప్, లాంగ్ జంప్‌లో సాధన చేశా. జిల్లాస్థాయిలో హైజంప్, లాంగ్ జంప్ పోటీల్లో ప్రతిభ చాటాను. శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్ర పోటీల్లో ఉత్తమ ప్రదర్శనతో బహుమతి సాధించా. క్రీడల్లో దేశం తరుపున పాల్గొనటమే లక్ష్యంగా పెట్టుకున్నా. **- సులక్షణ, 9వతరగతి**

నేటి నుంచి అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీలు

పోటీలకు సిద్ధమైన క్రీడా ప్రాంగణం

ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం కేవీకే ఆర్, ఎంకేఆర్ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో గురువారం నుంచి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 48వ అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీలకు వేదిక కానుంది. మూడు రోజుల పాటు నిర్వహించనున్న పోటీల్లో విశ్వవిద్యాలయ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన 460 క్రీడాకారులు పాల్గొంటారని ప్రిన్సిపల్, పీడీ డాక్టర్ శివప్రసాద్ తెలిపారు.

బాపట్లలో ఆయుష్ ప్రాంతీయ శిక్షణ సంస్థ ఏర్పాటుకు వినతి

కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

బాపట్ల, న్యూస్‌టుడే: ఆయుష్ విధానాలపై విస్తృతమైన శిక్షణ ఇచ్చేందుకు బాపట్లలో ప్రాంతీయ శిక్షణ సంస్థ ఏర్పాటు చేయాలని కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్‌కు ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ బుధవారం వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు యోగా, సంప్రదాయ ఆయుష్ చికిత్సలు అందుబాటులోకి తీసుకురావటానికి బాపట్లకు యోగా ఆయుష్ వెల్‌నెస్ కేంద్రాన్ని మంజూరు చేయాలన్నారు. తన విజ్ఞప్తిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

పంటల ఉత్పాదకత పెరగాలి

బాపట్ల, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగంలో పంటల ఉత్పాదకత పెరగాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనపై కలెక్టరేట్లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన బుధవారం మాట్లాడారు. జనాభా పెరుగుదలకు తగినట్లుగా వ్యవసాయ ఉత్పత్తులు అధికం కావాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 41 అంశాల్లో పురోగతి సాధిస్తే ప్రజల తలసరి ఆదాయం పెరుగుతుందన్నారు. ఉద్యానపంటల సాగు విస్తీర్ణం ఈ ఏడాది 500 హెక్టార్లు పెంచాలని లక్ష్యంగా నిర్దేశించగా 60 శాతం కూడా జరగకపోవటంపై ఉద్యానశాఖ అధికారులను నిలదీశారు. నూరు శాతం లక్ష్యం సాధించాలని ఆదేశించారు. సీపీవో షాలెంరాజు, వ్యవసాయ శాఖ డీడీ అన్నపూర్ణ, మార్కెటింగ్ శాఖ ఏడీ రమేష్‌బాబు, మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ, పశుసంవర్ధక శాఖ జేడీ వేణుగోపాల్, మత్స్యశాఖ డీడీ గాలిదేముడు, డీఎం శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రహదారులు.. మారనున్న రూపురేఖలు

20 కిలోమీటర్లకు రూ.10 కోట్లు మంజూరు

చీరాల అర్బన్, వేటపాలెం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెండో విడత గ్రామీణ రహదారుల నిర్మాణానికి అధికంగా నిధులు మంజూరు చేస్తోంది. గత ఏడాది అక్టోబరులో జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి రోడ్లను నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. తాజాగా నియోజకవర్గంలోని చీరాల, వేటపాలెం మండలాల్లో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ప్రత్యేక కృషితో పలు రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. మంజూరైన రూ.10 కోట్లతో వేటపాలెం నుంచి తిమ్మసముద్రం వెళ్లే రోడ్డులో 3.21 కిలోమీటర్ల రహదారి కోసం రూ1.77 కోట్లు, చీరాల మండలం దండుబాట నుంచి రంగప్పనాయుడు పాలెం వరకు రూ1.78 కోట్లు, ఈపూరుపాలెం గవినివారిపాలెం నుంచి పుల్లాయిపాలెం మీదుగా వెదుళ్లపల్లి వరకు 3.55 కిలోమీటర్లకు రూ.2.06 కోట్లు, గాంధీనగర్ నుంచి కొత్తనగర్ వరకు రూ.1.53 కోట్లు, స్వర్ణ రోడ్డు నుంచి స్తంభాలరేవు రహదారి వరకు రూ1.41 కోట్లు, పాత చీరాల చెన్నకేశవస్వామి ఆలయం నుంచి దండుబాట వరకు 0.29 కోట్లు, వాడరేవు నుంచి బుర్లవారిపాలెం వయా కీర్తివారిపాలె రూ.0.62 కోట్లు, బోయినవారిపాలెం నుంచి ఏసోబు నగర్ వరకు రూ.0.28 కోట్లతో రోడ్లు నిర్మించనున్నారు.

నామ్ రహదారి విస్తరణకు..

అద్దంకి పట్టణంలో నామ్‌రహదారిపై ఇలా

అద్దంకి, న్యూస్‌టుడే: నామ్ ఎక్స్‌ప్రెస్ రహదారి విస్తరణలో భాగంగా భూపరిహారానికి ప్రభుత్వం రూ.3.44 కోట్లు మంజూరు చేసింది. 2008లో రెండు తెలుగురాష్ట్రాల్లో విస్తరించిన నార్కట్‌పల్లి-అద్దంకి-మేదరమెట్ల(నామ్) రహదారి నిర్మాణం, విస్తరణకు రూ.212 కోట్లు కేటాయించారు. నిర్ణీత గడువులో రహదారి విస్తరణ పూర్తి అయింది. గుత్తేదారు టోల్ వసూలు చేసుకుంటున్నారు. మండలంలోని గోపాలపురం, చక్రాయపాలెం, సంతమాగులూరు మండలం ఏల్చూరులో కొంత భాగం విస్తరణ చేపట్టాల్సి ఉంది. దీనికి సంబంధించి భూములు కోల్పోతున్న వారికి పరిహారం చెల్లింపులో గత వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో జాప్యం నెలకొంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవతో నామ్ రహదారి రూ.3.44 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు ఇవ్వడంతో దీర్ఘకాలికంగా ఉన్న నామ్‌రహదారి విస్తరణ పనులు ఊపందుకోనున్నాయి.

మహిళా కార్మికుల భద్రతే ధ్యేయం

జెండా ఊపి ప్రచార యాత్ర ప్రారంభిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: రొయ్యల పరిశ్రమల్లో పని చేసే మహిళా కార్మికుల భద్రత, సంక్షేమం కోసం ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. రొయ్యల కంపెనీల్లో మహిళా కార్మికుల భద్రతపై అవగాహన కార్యక్రమాల కోసం మత్స్య, కార్మిక శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార యాత్ర వాహనాన్ని పచ్చజెండా ఊపి ఆయన బుధవారం ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర సామాజిక భద్రతా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఇ-శ్రమ పోర్టల్, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్‌ధన్, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన, ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకాల గురించి వివరించాలన్నారు. మత్స్యశాఖ డీడీ గాలిదేముడు, ఏడీ కృష్ణ కిషోర్, కంపెనీల ఇన్‌స్పెక్టర్ త్రినాథరావు, కార్మిక శాఖ సహాయ అధికారి సాయిజ్యోతి, సార్డ్ డైరెక్టర్ సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఏఐల నిర్మాణంతో జిల్లా ప్రగతి

బాపట్ల, న్యూస్‌టుడే: జాతీయ రహదారుల నిర్మాణం బాగుంటే జిల్లా అభివృద్ధి వేగంగా జరుగుతుందని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణ పనులపై కలెక్టర్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాడరేవు-పిడుగురాళ్ల 167ఏ ఎన్‌హెచ్‌ను వేగంగా పూర్తి చేయాలన్నారు. గుంటూరు-నిజాంపట్నం గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే, నిడుబ్రోలు-చందోలు రోడ్డు నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలన్నారు. రేపల్లె-నిజాంపట్నం రహదారి నిర్మాణ వివరాలు ఇవ్వకపోవటంపై డీఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌస్ బోటింగ్ కోసం పేరలి కాలువ గట్లపై ముళ్ల చెట్ల తొలగింపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. డీఎంహెచ్‌వో విజయమ్మ, ఎస్సీ సంక్షేమాధికారి రాజాదిబోరా పాల్గొన్నారు.

91.9FM Vijayawada 91.9 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact **80080 03297**

సీపీఎస్ రద్దు చేయాల్సిందే

ఆత్మగౌరవ సభలో సీపీఎస్ ఉద్యోగులు

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ సీపీఎస్ యూఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బుధవారం ఆత్మగౌరవ సభ చేపట్టారు. సభకు సంఘ జిల్లా అధ్యక్షుడు డి.తిరుమలరెడ్డి అధ్యక్షత వహించి ప్రసంగించారు. రాష్ట్రంలోని ఉద్యోగులకు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానంలో పదవీ విరమణ పొందిన వారికి రూ.1,200 నుంచి రూ.1,400 మాత్రమే పింఛను వస్తుందన్నారు. సీపీఎస్ విధానం అత్యంత లోపభూయిష్టంగా ఉందని, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ ఉద్యోగులకు మంచి పింఛను ఇవ్వాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న ఓపీఎస్ విధానాన్ని కోల్పోవడం బాధాకరమన్నారు. భవిష్యత్తులో పోరాటం చేసే అన్ని సంఘాలను సమన్వయం చేసుకుని ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామన్నారు. ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు బాజీ, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బసవలింగారావు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.సాంబశివరావు.. ఆత్మగౌరవ సభకు సంఘీభావం తెలిపి ప్రసంగించారు. సభ అనంతరం కలెక్టరేట్‌లో డీఆర్వో ఖాజావలికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఏపీ సీపీఎస్ యూఎస్ ప్రధాన కార్యదర్శి దయానందకుమార్, నాయకులు కిశోర్, సైదావలి, శివన్నారాయణ, మున్నీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

రొయ్యల సాగుపై జాగ్రత్తలు అవసరం

మాట్లాడుతున్న మత్స్యశాఖ ఏడీ కృష్ణకిషోర్

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: రొయ్యల సాగులో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవటం ద్వారా ఈహెచ్‌పీ, తెల్లరెట్ట వ్యాధి బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మత్స్యశాఖ ఏడీ కృష్ణకిశోర్ అన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో సాగుదారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆక్వా రైతులు తమ చెరువులను తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వీరికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పథకాలు అందుతాయన్నారు. రొయ్యల పరిశ్రమల్లో కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రామకృష్ణ అన్నారు. కార్మిక శాఖ అధికారి సాయిజ్యోతి, వైద్యాధికారులు గోపీనాథ్, ఏఈ సునీల్‌కుమార్, ప్రధాన శాస్త్రవేత్త కుమారన్, ఆనందరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా బాచిన

హనుమంతరావు

అద్దంకి, జె.పంగులూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో భారత ప్రభుత్వం తరపున వ్యాజ్యాలు వాదించేందుకు బాపట్ల జిల్లా జె.పంగులూరుకు చెందిన న్యాయవాది బాచిన హనుమంతరావును కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ నియమించింది. ఆయన మూడు సంవత్సరాల పాటు ఈ పదవిలో ఉంటారు. ఈయన గతంలో హైకోర్టు న్యాయవాద సంఘం కార్యదర్శిగా, పలు జాతీయ బ్యాంకులకు ప్యానల్ అడ్వకేట్‌గా వ్యవహరించారు.

పారదర్శకంగా లావాదేవీలు

బాపట్ల: పొదుపు సంఘాల నగదు లావాదేవీలు పారదర్శకంగా నిర్వహించటానికి ప్రభుత్వం మన డబ్బులు- మన లెక్కలు అనే యాప్ ప్రవేశపెట్టిందని డీఆర్డీఏ పీడీ లవన్న అన్నారు. డీఆర్డీఏ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘాల పొదుపు, బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు, చెల్లించిన నగదు, బకాయిల వివరాలు యాప్‌లో నమోదు చేయాలన్నారు. గ్రామ సంఘం సహాయకులు తమ పరిధిలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా పని చేయాలని పేర్కొన్నారు. డీపీఎం రవికుమార్, ఏపీఎంలు సురేష్, చిన్నయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పీజీఆర్‌ఎస్ కంట్రోల్ రూమ్ తనిఖీ

బాపట్ల: పీజీఆర్‌ఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను కలెక్టర్ వినోద్‌కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజల నుంచి వస్తున్న అర్జీలు, పరిష్కారంపై ఆరా తీశారు. ఆయా శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో సమన్వయం చేస్తున్న తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. డీఆర్వో గంగాధర్ గౌడ్, సీపీవో షాలెంరాజు, మెప్మాపీడీ ఆనంద్ సత్యపాల్ తదితరులు ఉన్నారు.

పింఛనుదారులకు అవగాహన సదస్సు

బాపట్లటౌన్: ఈనెల 12న రక్షణ సేవ పింఛనుదారులకు పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో అవగాహన సదస్సు జరుగుతుందని జిల్లా సైనిక సంక్షేమశాఖ అధికారిణి ఆర్.గుణశీలా బుధవారం తెలిపారు. ఈ అవగాహన సదస్సులో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలోని రక్షణశాఖ పింఛనుదారులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలన్నారు.

పరిశుభ్రతలో ప్రథమ స్థానమే లక్ష్యం

బాపట్ల, న్యూస్‌టుడే: పరిశుభ్రతలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల ప్రచార ముగింపు కార్యక్రమాన్ని బుధవారం కలెక్టరేట్లో నిర్వహించారు. మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణలో ఉత్తమ సేవలందించిన కార్మికులను కలెక్టర్ సత్కరించారు. పారిశుద్ధ్య కార్మికులు గొప్ప సేవలు అందిస్తున్నారని వారి ఆరోగ్య సంరక్షణకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఏపీడీ శివనారాయణ, డీఈ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, రిటైల్ ధర - 152, చికెన్ విత్‌స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

వాహనం అదుపుతప్పి యువకుడి దుర్మరణం

నాగులుప్పలపాడు: ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. ఉప్పుగుండూరు సమీపంలో బుధవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం తిమ్మనపాలెం ఎస్సీ కాలనీకి చెందిన బోజేపల్లి కోటయ్య (32)... వ్యక్తిగత పని నిమిత్తం ఉప్పుగుండూరు వచ్చి బుధవారం రాత్రి స్వగ్రామానికి తిరుగు పయనమయ్యారు. బైపాస్ సమీపంలోని శీతలగిడ్డంగి వద్ద ఆయన ద్విచక్ర వాహనం అదుపుతప్పి... రహదారి పక్కనున్న చెట్టును బలంగా ఢీకొంది. తీవ్రగాయాలు కావడంతో ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని ఒంగోలు ఆసుపత్రికి తరలించారు. కోటయ్యకు మూడు రోజుల క్రితమే తొలి సంతానంగా పాప జన్మించింది.

తల్లిదండ్రులను హత్య చేసిన కుమారుడికి జీవితఖైదు

బాపట్ల: తల్లిదండ్రులను హత్య చేసిన కేసులో కుమారుడు పాగోలు కిరణ్‌చంద్రకు జీవితఖైదు విధిస్తూ బాపట్ల ఆరో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కె.శ్యామ్‌బాబు బుధవారం తీర్పునిచ్చారు. అప్పికట్లకు చెందిన అతడు చీరాలలో తపాలా శాఖలో ఉద్యోగం చేస్తున్నాడు. తల్లిదండ్రులు ఆస్తిని తనకు కాకుండా సోదరికి రాస్తారన్న అనుమానంతో తరుచుగా వారితో గొడవలకు దిగేవాడు. ఆస్తి ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించేవాడు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడైన తండ్రి తమ తదనంతరం ఆస్తి రాస్తామని చెప్పినా కుమారుడు ఒప్పుకోలేదు. గతేడాది డిసెంబరు 14న అర్ధరాత్రి గ్రామంలో ఇంట్లో నిద్రిస్తున్న తల్లిదండ్రులు పాగోలు విజయభాస్కర్, వెంకట సాయికుమారిలపై రోకలిబండతో కిరణ్ చంద్ర విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేశాడు. మృతుల కుమార్తె మునిపల్లి లోకకల్యాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాపట్ల గ్రామీణ పోలీసులు నిందితుడిపై హత్య కేసు నమోదు చేశారు. సర్కిల్ సీఐ హరికృష్ణ దర్యాప్తు ప్రారంభించి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. కోర్టులో కేసు విచారణ ముగిసింది. పోలీసులు సమర్పించిన సాక్ష్యాలతో నిందితుడే అఘాయిత్యానికి పాల్పడినట్లు రుజువైంది. నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.పదివేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారాం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్, GNT, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట, బేబి కేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 91540 85588, 91549 35588

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

ప్రైడ్ ప్రోజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16ఏ|| ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ. రోడ్‌ఫేసింగ్ CRDA, RERA 50% బ్యాంక్ లోన్, గ|| 21500/- Hyma Prasad ✆9959645468

గుంటూరు, పేరేచర్ల NRI ITకాలేజి ప్రక్కన ORR కి మధ్య APCRDA ప్లాట్లుకలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

WANTED

GENERAL

గుంటూరులో ప్లే స్కూల్ కోసం డూప్లెక్స్ లేదా 500 గజాలు ఉన్న Independent House ఇల్లు లీజ్‌కు కావలెను. Cell: 9667899196

TO LET

TRIPLEX VILLA Luxury A Type 4 BHK Villa for Rent and available in Premium Gated Community Raintree Park. Opp Nagarjuna University. **9848112678**

JOBS

Panini Granites Pvt. Ltd., Guntur - Vacancies A reputed Granite Export Unit invites applications for the following positions: 1. Accounts 2. Marketing & Blocks Marking 3. Quality Supervisor Eligibility: Any Graduate, 0-3 years experience Salary: Rs.15,000 - Rs.25,000 Send CV to: contact@paninigranites.com Contact: 8008511287

Wanted exp female Telecallers in educational consultancy in lakshmipuram, Guntur. Sal:10 to 15k. Qual: Degree. 90529 75353.

Jayalakshmi Nexa Hiring for Autonagar Guntur. Good opertunity for Freshers / Experienced. Whatsapp: 91007 87054.

కావలెను: Vicks & Tide కంపెని నందు పనిచేయుటకు Sales Executives & Delivery Boys ★ Location: Guntur & Sattenapalli ★ Attractive Salary + Incentives. ✆ 97051 23436, 95812 34542.

గుంటూరు, లక్ష్మీపురం నందు క్రొత్తగా ప్రారంభించిన బోటిక్ నందు పనిచేయుటకు Sitching వర్క్ వచ్చిన లేడీస్ కావలెను. 80192 08772.

ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో రైతుల వద్ద వారు పండించిన సరుకు కొని లారీలలో లోడింగ్ చేయించుటకు ఫీల్డ్ స్టాఫ్ కావలెను. 77310 66066

30-65Yrs బ్యాంక్ అనుబంధ సంస్థలో జీతం+Inc 35వేలు టీంమేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్. Q:10th, డిగ్రీ. రిటైర్డ్ బిజినెస్ ఇన్సూరెన్స్ ఏజంట్స్ మ్యూచువల్‌ఫండ్స్. నోటార్గెట్. ✆90524 70111

SHO కు MLT, DMLT,BSc - MLT, ANM, GNM లు కావలెను. జీతం 8-10 వేలు. సంప్ర: SHO, 2/1 బ్రాడీపేట, గుంటూరు. ✆: 98483 91212.

రఘు రామ్ క్లినిక్, బ్రాడీపేట, గుంటూరు నందు పని చేయుటకు అనుభవమున్న ల్యాబ్ టెక్నీషియన్స్, ల్యాబ్ శాంపిల్ బాయ్స్, కావలెను 95508 92787.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/- 5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/- ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

మంగళగిరిలో కొత్తగా ప్రారంభించిన భారత పెట్రోలియం బంకులో పనిచేయుటకు పంపు గర్ల్స్ మరియు స్వీపర్స్ కావలెను. ఫోన్ : 98495 82369.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50) టెలీకాలర్స్ (10) DDOలు (10) కావలెను. 99920 82456.

SECURITY GUARDS

సెక్యూరిటిగార్డులు కావలెను. నరసరావుపేటలో 30రోజులు పనిచేయుటకు. రోజుకి రూ|| 550/- ఏజ్: 20-50. ✆ 80994 44758/ 63012 23697.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

ఈనాడు దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు Cell: 80085 10541 ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి Cell: 80085 14589

అవగాహన కల్పిస్తున్న సీడీపీవో సుచిత్ర

హాజరైన విద్యార్థినులు

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

పోషకాహారంతో మెరుగైన ఆరోగ్యం

ఇసుకపల్లి (రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే: పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సీడీపీవో సుచిత్ర అన్నారు. రేపల్లె శ్రీ షిరిడీ సాయి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత- ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బెల్లంతో చేసిన చిక్కీలు, కోడిగుడ్లు, పాలు క్రమం తప్పకుండా తీసుకుంటే రక్తహీనతకు గురికాకుండా ఉంటారన్నారు. తాజా ఆకుకూరలు, కూరగాయలు, కాలానుగుణంగా పండ్లు తినాలని తెలిపారు. చిరుతిళ్లు వివిధ రకాల చిప్స్, పానీపూరీ, శీతల పానీయాలు, ఐస్‌క్రీం, వేపుళ్లతో చేసిన వంటకాలకు దూరంగా ఉండాలన్నారు. వాటిని తినడం వల్ల వ్యాధి నిరోధకశక్తి క్షీణించి అనారోగ్యానికి గురవుతారని చెప్పారు. కౌమార దశలో విద్యార్థినుల్లో వచ్చే శారీరక మార్పులు, వ్యక్తిగత పరిశుభ్రతకు పాటించాల్సిన పద్ధతులపై చార్టుల రూపంలో అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని అందరూ గ్రహించాలని చెప్పారు. చిన్ననాటి నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగాలని కోరారు. ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరి, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

రేపల్లె: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రాజశేఖర్

మత్తు పదార్థాలు అలవాటైతే భవిష్యత్తు అంధకారం

రేపల్లె అర్బన్, చందోలు (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్తు అంధకారమవుతుందని రేపల్లె, చందోలు ఎస్సైలు రాజశేఖర్, శివకుమార్ అన్నారు. రేపల్లె విశాఖ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు, చందోలు, రెడ్డిపాలెం కూడలిలో యువతకు, ఖాజీపాలెం, అల్లూరులో విద్యార్థులకు ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, డ్రగ్స్, సైబర్ నేరాలపై బుధవారం అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నేరస్థుల్లో ఎక్కువ మంది మత్తుకు బానిసైన వారే ఉంటున్నారని తెలిపారు. చెడు అలవాట్లున్న వారికి దూరంగా ఉండాలని క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగాలని సూచించారు. సిబ్బంది శోమశేఖర్, వీరాంజనేయులు, అరుణ పాల్గొన్నారు.

నేల ఆరోగ్యంతోనే మేలైన దిగుబడి

నగరం, న్యూస్‌టుడే: నేల ఆరోగ్యంగా ఉంటేనే మేలైన ఉత్పత్తులు సాధించవచ్చని ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ అచ్యుతరాజు అన్నారు. బోరమాదిగపల్లిలో బుధవారం నిర్వహించిన రైతు సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. రసాయన ఎరువుల వాడకం వల్ల నేల సహజ స్వభావాన్ని కోల్పోతుందన్నారు. వాటి వాడకం వీలైనంత వరకు తగ్గించాలన్నారు. రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకురాలు లక్ష్మి, ఏవో రమేష్ మాట్లాడుతూ సారవంతమైన నేల లక్షణాలను రైతులు ముందుగా తెలుసుకోవాలన్నారు. సహజ సిద్ధంగా ఉన్న లక్షణాలను నాశనం చేసే వ్యవసాయ పద్ధతులను వీడాలని సూచించారు. ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏరువాక శాస్త్రవేత్త అచ్యుతరాజు

గ్రామస్థులకు కంటి పరీక్షలు

నడింపల్లి (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని గూడవల్లి ఎల్వీ ప్రసాద్ నేత్రవైద్యశాల ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం నడింపల్లిలో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి గ్రామస్థులకు కంటి పరీక్షలు చేశారు. సమస్య ఉన్నవారిని గుర్తించి వారికి తదుపరి పరీక్షలకు సిఫార్సు పత్రాలు అందించారు. దాదాపు రెండు వందల మందికి పరీక్షలు నిర్వహించారు.

నేర్చుకుంటూ.. ఆచరిస్తూ

వృత్తి విద్యా కోర్సుల్లో రాణిస్తున్న విద్యార్థినులు

గుళ్లపల్లి, కనగాల (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే

విద్యార్థి దశ నుంచే ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూనే జీవితంలో స్థిరపడేలా కేంద్ర ప్రభుత్వం పీఎంశ్రీ పాఠశాలల్లో వృత్తి విద్యను ప్రవేశ పెట్టింది. ఆరో తరగతి నుంచి పదో తరగతి చదివే విద్యార్థులకు అర్హులు. చెరుకుపల్లి మండలం గుళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల పీఎంశ్రీ కింద వృత్తి విద్యా కోర్సుల్లో భాగంగా ఆహారం భద్రత కోర్సుకు సంబంధించి ఇప్పటికే క్షేత్రస్థాయిలో విద్యార్థులు పర్యటనలు చేసి మూడు, ఐదు నక్షత్రాల హోటళ్లలో కిచెన్ విభాగంలో ఆహార తయారీని దగ్గరుండి గమనించారు. దీంతో ఇటీవల పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించగా కోర్సును అభ్యసిస్తున్న బాలికలు తాము నేర్చుకున్న అంశాలను ఆహార తయారీలో చూపి అబ్బుర పరిచారు. తద్వారా తమ జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుంటున్నారు.

పానీపూరీ తినడం మానేశాం

ఈ కోర్సు ద్వారా ఆరోగ్యం ప్రాధాన్యం తెలిసింది. నిత్య జీవితంలో మిల్లెట్స్, నట్స్ విని యోగం ఎంత అవసరమో తెలుసుకున్నాం. ఇంటి వద్ద అమ్మ పెట్టిన తినలేదు. ఇప్పుడు వాటిని తీసుకుంటున్నాం. బయట ఆహారం తీసుకోవడం మానేశాం. పానీపూరి, ప్యాకెట్‌లో ఆహారానికి దూరంగా ఉంటున్నాం. ఈ ఫుడ్ ఫెస్టివల్‌లో చిరుధాన్యాలతో తయారు చేసే ఆహారాన్ని ప్రదర్శనకు ఉంచాం. తేనె ప్రయోజనాలను వివరించాం. **- స్వాతి, నందిని, పది విద్యార్థినులు**

ఆతిథ్య రంగంలో స్థిరపడతాం

తక్కువ నూనెతో, నూనే లేకుండా ఆరోగ్యకరమైన ఆహారం తయారీపై దృష్టి పెట్టాం. పండ్ల విభాగంలో శుచిగా, శుభ్రంగా.. ఆరోగ్యంగా ఉండేలా ఫ్రూట్ సలాడ్ తయారు చేశాం. శరీరానికి పండ్ల ద్వారా అందే శక్తి.. వాటి ద్వారా అందే విటమిన్లతో రోజంతా ఉత్సాహం ఉంటుంది. నూనె లేకుండా ఆహారం తయారీ మా లక్ష్యం. ఆతిథ్య రంగంలో స్థిరపడతాం. కొత్త వంటలతో ఈ రంగంలో గుర్తింపు పొందుతాం. **- సోఫియా, జానీహీరా, హీనా**

ఉద్యోగ శిక్షణ తరగతులు ప్రారంభం

నగరం, న్యూస్‌టుడే: గ్రామీణ విద్యార్థులకు మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కళాశాలలో డిఫెన్స్ అకాడమీ ఏర్పాటు చేసినట్లు కళాశాల కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చియ్య చౌదరి తెలిపారు. డిఫెన్స్ అకాడమీ ప్రారంభోత్సవంలో ఆయన విద్యార్థులకు దుస్తులు అందించారు. ప్రిన్సిపల్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ డిఫెన్స్ అకాడమీలో ఇంటర్ విద్యార్థులకు మాత్రమే అవకాశం కల్పించామన్నారు. ఈ ఏడాది 20 మందికి ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ విభాగాల్లో ఉద్యోగాలు పొందేందుకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఇంటర్మీడియట్ విభాగం ప్రిన్సిపల్ రెడ్డినాయుడు, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

రేపల్లె అర్బన్, కావూరు (చెరుకుపల్లి (గ్రామీణ): రేపల్లె మండలం విశ్వేశ్వరం, చోడాయపాలెంలో 80 మంది తుపాను బాధితులకు, చెరుకుపల్లి మండలం కావూరు వినయాశ్రమం వద్ద మురుగు కాలువ కట్టపై నివసించే 20 మందికి బుధవారం సిఫార్డ్ సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసరాలు అందజేశారు. సంస్థ ప్రతినిధి రవిప్రదీప్, కమ్మ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, నాగరాజు, శివరామకృష్ణ, ఎస్టీ సెల్ నేత నాగేశ్వరరావు, కావూరు ఏపీసీఎస్ ఛైర్‌పర్సన్ మండవ తాతాజీ పాల్గొన్నారు.

రేషన్ దుకాణంపై కేసు

కర్లపాలెం, న్యూస్‌టుడే: కర్లపాలెం పంచాయతీ పరిధిలో రేషన్ దుకాణం- 12లో అధికారులు తనిఖీ చేసి బియ్యం నిల్వల్లో తేడా ఉండటంతో 6ఏ కేసు నమోదు చేశారు. బియ్యం 260 కేజీలు తక్కువగా ఉండటంతో సదరు రేషన్ డీలర్ తాతపూడి మహిమపై కేసు నమోదు చేసినట్లు సీఎస్ డీటీ ఫణికుమార్ తెలిపారు.

నిలిచిపోయి.. చతికిలబడి

మండలంలోని చందోలు నీలి బంగారయ్య జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. గత వైకాపా ప్రభుత్వం రెండో విడత నాడు-నేడు కింద పాఠశాల నిర్మాణానికి రూ. 35 లక్షలు మంజూరు చేసింది. రెండు అంతస్తుల వరకు స్లాబ్ వేసి వదిలేశారు. ఈ విషయమై ఎంఈవో శివబాబు మాట్లాడుతూ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, చందోలు (పిట్టలవానిపాలెం)**

రహదారుల అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు

బాపట్ల, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో 20 కి.మీ. మేర గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.10 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కర్లపాలెం మండలం నాగారాజుపాలెం రోడ్డుకు రూ.1.78 కోట్లు, చందోలు వయా జడవల్లి పొన్నూరు రహదారికి రూ.1.47 కోట్లు, ఖాజీపాలెం వయా పరిశావరిపాలెం మీదుగా కొత్తపాలేనికి రోడ్డు నిర్మాణానికి రూ.1.27 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. తారకరామ ఎస్టీ కాలనీ నుంచి కర్లపాలెం ఎంవీరాజుపాలెం రోడ్డుకు రూ.1.43 కోట్లు, గణపవరం ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి ఎంవీరాజుపాలెం దండుబాట మార్గానికి రూ. 99 లక్షలు, పెదగొల్లపాలెం వయా గణపవరం- నక్కలవారిపాలెం రోడ్డుకు రూ.60 లక్షలు, పెదపులుగువారిపాలెం నుంచి మర్రికట్టవ రహదారికి రూ.42 లక్షలు, 216 ఎన్‌హెచ్‌ను కలిపే కేబీపాలెం రోడ్డుకు రూ. 11 లక్షలు, సుబ్బారెడ్డిపాలెం మార్గానికి రూ.91 లక్షలు, నరసాయపాలెం పైలబాట రోడ్డుకు రూ.52 లక్షలు మంజూరైనట్లు తెలిపారు.

రైస్ మిల్లుల్లో తనిఖీలు

బాపట్ల, న్యూస్‌టుడే: పడమర బాపట్లలో సుబ్రహ్మణ్యేశ్వర ట్రేడర్స్‌లో ఆర్డీవో గ్లోరియా, తహసీల్దారు సలీమా బుధవారం తనిఖీలు చేశారు. మిల్లుకు వచ్చిన ధాన్యం, సీఎంఆర్‌లో మిల్లింగ్ చేసి ఉత్పత్తి చేసిన బియ్యం, గోనె సంచులు ఇతర వివరాలు సేకరించారు. ఆర్డీవో మాట్లాడుతూ ధాన్యం తేమ శాతం యంత్రం సరిగా పని చేసేలా చూసుకోవాలని చెప్పారు. ధాన్యం, బియ్యం నిల్వల వివరాలు పరిశీలించారు.

బియ్యం పరిశీలిస్తున్న ఆర్డీవో గ్లోరియా, తహసీల్దారు సలీమా

అసంపూర్తి పనులు.. ప్రజల అవస్థలు

వైకాపా ప్రభుత్వ హయాంలో మండల పరిధిలో 12 చోట్ల రైతు భరోసా కేంద్రాలు నిర్మించాలని ప్రతిపాదించారు. కొన్నిచోట్ల పనులు స్థల సేకరణ దశలో ఆగిపోయాయి. మరికొన్నిచోట్ల పునాదుల దశ వరకు పనులు జరిగాయి. చేసిన పనులకు గుత్తేదారులకు సకాలంలో బిల్లులు మంజూరు కాకపోవడంతో వారు పనులు నిలిపివేశారు. జంపని-2 సచివాలయం వద్ద అసంపూర్తిగా ఉన్న ఆర్బీకే పునాదుల్లో చెట్లు మొలిచాయి. అక్కడ పాములు సంచరిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు చొరవతీసుకుని కనీసం పిచ్చి మొక్కలు తొలగించాలని కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ రాజ్ శాఖ ఏఈ బదరీనారాయణ వివరణ కోరగా నిర్మాణాలు కొనసాగించే విషయంపై ఉన్నతాధికారుల నుంచి తమకు ఎలాంటి సమాచారం లేదన్నారు. **- న్యూస్‌టుడే, పెరవలి (వేమూరు)**

నిర్లక్ష్యం ఎగబాకింది

పోతుమర్రు నుంచి చంపాడు వెళ్లే మార్గంలో రేపల్లె డ్రెయిన్ వద్ద విద్యుత్తు నియంత్రిక పైకి పిచ్చిమొక్కలు ఎగబాకుతున్నాయి. నియంత్రిక రోడ్డు పక్కనే ఉండడం వల్ల పశువులు పొరపాటున అటు వైపు వెళ్తే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి పిచ్చిమొక్కలు తొలగించాలని కోరుతున్నారు. ఈ విషయంపై వేమూరు విద్యుత్తు ఉప కేంద్రం ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యుత్తు సహాయకుడితో మాట్లాడి, సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, వేమూరు**

వెళ్తే రాలేం.. వస్తే పోలేం

మండల పరిధిలోని వెదుళ్లపల్లి- మురకుండపాడు- కంకటపాలెం రోడ్డు దారుణంగా దెబ్బతింది. రహదారి గోతులమయంగా మారి వాహనదారులు రాకపోకలు సాగించటానికి ఇబ్బంది పడుతున్నారు. రాత్రుళ్లు గోతులు కనిపించక ఎక్కడ పడతామోనని వాహనదారులు భయపడుతున్నారు. సమస్యను ఆర్అండ్‌బీ డీఈ అరుణ దృష్టికి తీసుకెళ్లగా రహదారి మరమ్మతులకు ప్రతిపాదనలు రూపొందించి నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి పంపించామన్నారు. త్వరలో మరమ్మతులు చేపట్టి గోతులు పూడ్చి తారు వేసి ప్రజలు పడుతున్న ఇబ్బందులు పరిష్కరిస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే: కంకటపాలెం (బాపట్ల)**

మొక్క మానైతే.. వంతెన అధోగతే!

పిట్టలవానిపాలెం మండలం చందోలు వద్ద తెనాలి డ్రెయిన్‌పై ఉన్న వంతెన దిమ్మెలపై మొక్కలు ఏపుగా పెరిగాయి. దీని వేర్లు కట్టడంలోకి దిగడంతో వంతెన శిథిలమవుతోంది. కొన్ని ఏళ్లగా మొక్కలు పెరుగుతున్నా వీటిని తొలగించే వారు కరవయ్యారు. అధికారులు స్పందించి మొక్కలు తొలగించి వంతెనకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చందోలు (పిట్టలవానిపాలెం)**

మానవ హక్కుల దినోత్సవం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. మానవ హక్కుల ప్రాధాన్యతను ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ నరసయ్య తెలిపారు. సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం, భావ ప్రకటన తదితర అంశాలను రాజనీతిశాస్త్ర అధ్యాపకురాలు సుభాషిణి వివరించారు. విధులు సక్రమంగా నిర్వహించినప్పుడే హక్కులను సాధించుకోవచ్చన్నారు. పలువురు విద్యార్థులు మానవ హక్కులు, విధుల గురించి మాట్లాడారు. అధ్యాపకులు కోటేశ్వరరావు, బాలగురవయ్య తదితరులు పాల్గొన్నారు.

50 మందికి క్రీడా దుస్తులు అందజేత

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె గిరిజన బాలుర సంక్షేమ పాఠశాలలోని 50 మంది విద్యార్థులకు బుధవారం స్థానిక ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఏపీటీఎఫ్, వాకర్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు అందజేశారు. ఏపీటీఎఫ్ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సోషలిజం, డాక్టర్ రాజేంద్రప్రసాద్, తేలప్రోలు శ్రీనివాసరావు, హరిప్రసాద్, సుబ్బారావు, రవి, ప్రసాదరావు, సురేష్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు, పీఈటీ లక్ష్మీనరసింహారావు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: అయ్యప్పస్వామి దీక్షల్లో భాగంగా స్థానిక దేవస్థానం వద్ద బుధవారం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. గురుస్వామి అక్కల హరి ఆధ్వర్యంలో స్వామికి అభిషేకాలు నిర్వహించారు. స్వామి ఉత్సవ విగ్రహాన్ని ట్రాక్టర్‌పై అలంకరించి దేవస్థానం వద్ద నుంచి పురవీధుల్లో ఊరేగించారు. అయ్యప్ప నామస్మరణం గ్రామంలో మారుమోగింది.

పతకాలు సాధించడం అభినందనీయం

బాపట్ల, న్యూస్‌టుడే: జాతీయ, రాష్ట్ర మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చూపి పతకాలు గెలవడం అభినందనీయమని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు గెలిచి దేశ ప్రతిష్ఠ పెంచాలన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనటం ద్వారా శారీరక దారుఢ్యం మెరుగుపడుతుందన్నారు.

ప్రతిభ వెలికి తీసేందుకే పోటీలు

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: బాపట్ల బాష్యం పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చేందుకు 240 మంది విద్యార్థులకు బుధవారం ఆక్సిస్ బ్యాంగ్ ఆధ్వర్యంలో వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు త్వరలో బహుమతులు అందజేస్తామని జోనల్ ఇన్‌ఛార్జి హృదయరాజ్ తెలిపారు. ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంట వ్యర్థాలు కాల్చొద్దు

గుళ్లపల్లి (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా పర్యావరణం దెబ్బతింటుందని మండల వ్యవసాయాధికారి ఫరూక్ అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం చెరుకుపల్లి, గుళ్లపల్లిలో రైతులతో ఆయన సమావేశం నిర్వహించారు. వరి కోతల అనంతరం రబీలో విత్తుకోవడానికి రైతులు వరి వ్యర్థాలను కాలుస్తున్నారన్నారు. దీని వల్ల గాలిలో కార్బన్‌డైయాక్సైడ్ శాతం పెరుగుతుందన్నారు. దూళి పేరుకుపోయి ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందన్నారు. పంట వ్యర్థాలను కాల్చకుండా పొలంలోనే దుక్కి చేయడం ద్వారా భూసారం పెరుగుతుందన్నారు. ఏఈవోలు రామకృష్ణ, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

కొడాలి వీరయ్య సేవలు చిరస్మరణీయం

తెనాలి(కొత్తపేట), అమృతలూరు: వైద్యుడిగా, ప్రజాప్రతినిధిగా వేమూరు మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ కొడాలి వీరయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు కొనియాడారు. తెనాలిలోని శ్యామల రత్నమ్మ, డాక్టర్ మేజర్ వుల్లక్కి స్మారక ఐఎంఏ తెనాలి అసోసియేషన్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన వీరయ్య సంస్మరణ సభలో వారు పాల్గొని మాట్లాడారు. అంతకుముందు వీరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించారు. పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి పాల్గొన్నారు. అమృతలూరు మండలం వామనగుంట పాలెంలో వీరయ్య వర్ధంతి నిర్వహించారు.

విద్యార్థులతో ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యే ఆనందబాబు తదితరులు

వ్యాయామ ఉపకరణాల బహూకరణ

కొల్లూరు, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయినిగా విధులు నిర్వహించిన విశ్రాంత ఉపాధ్యాయిని కొడాలి రాజ్యలక్ష్మి ఆ పాఠశాలలోని విద్యార్థులు వ్యాయామం చేసేందుకు రూ.16 వేలు వెచ్చించి వ్యాయామ ఉపకరణాలను బుధవారం బహూకరించారు. ప్రధానోపాధ్యాయుడు రజనీకాంత్ రెడ్డి, వ్యాయామోపాధ్యాయుడు నాగేశ్వరరావు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

శారదాదేవి జయంత్యుత్సవాలు

బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎంజీ రోడ్డు రామకృష్ణ భక్త సేవా సమాజం ఆధ్వర్యంలో శారద జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అమ్మవారికి గురువారం లక్ష కంకుమార్చన చేయనున్నారు. పాటకచేరి, కూచిపూడి నృత్య కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అఖండ హారతికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.


అలంకృత శారదాదేవి, రామకృష్ణ మూలవిరాట్‌లు

విద్యార్థి చేతికి గుచ్చుకున్న గాలం ముల్లు తొలగింపు

బాపట్ల, న్యూస్‌టుడే: కాకుమాను మండలం రేటూరుకు చెందిన విద్యార్థి కొమరగిరి వెంకట క్రాంతికుమార్ ఇంటి వద్ద ఆటలు ఆడుతుండగా ప్రమాదవశాత్తూ చేతికి చేపల గాలం ముల్లు గుచ్చుకుంది. ముల్లు చేతి లోపలికి దిగి రక్తస్రావం కావడంతో తల్లిదండ్రులు అతడిని చికిత్స నిమిత్తం బాపట్ల ప్రాంతీయ ఆసుపత్రికి బుధవారం రాత్రి తీసుకు వచ్చారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ సిద్ధార్థ నేతృత్వంలో వైద్యుల బృందం శస్త్రచికిత్స చేసి విద్యార్థి చేతి నుంచి ముల్లు తొలగించారు.

కీవాల్ నిర్మించండి

నందిరాజుతోట ప్రధాన రోడ్డు కీవాలు దెబ్బతింది. మొంథా తుపానుకు రోడ్డును అంటిపెట్టుకుని ఉన్న ఇసుక పక్కనే ఉన్న కాలువ లోకి కొట్టుకు పోవటంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనదారులు ఇటీవల ఇద్దరు పడి గాయపడ్డారని స్థానికులు తెలిపారు. పంచాయతీ సిబ్బంది రోడ్డుకు మరమ్మతులు నిర్వహించాలని గ్రామస్థులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, నందిరాజుతోట (బాపట్ల టౌన్)

పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

బాపట్ల: రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరుతూ కలెక్టర్ వినోద్‌కుమార్‌ను సీపీఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ బుధవారం వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ధాన్యం, పత్తి, మొక్కజొన్న, అరటి పంటలకు కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధరకు తోడు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

తాబేళ్ల సంరక్షణతో తీరానికి అభయం

అటవీ శాఖ కన్జర్వేటర్ ఐకేవీ రాజు

నెల్లూరు (అటవీ విభాగం): తీర ప్రాంత మనుగడకు ఆలివ్‌రిడ్లీ తాబేళ్లు కీలకంగా వ్యవహరిస్తాయని గుంటూరు సర్కిల్ ఫారెస్ట్ కన్జర్వేటరు ఐకేవీ రాజు పేర్కొన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం వివిధ తీర ప్రాంత జిల్లాల అటవీ శాఖ అధికారులు, మత్స్య, మెరైన్ శాఖల సిబ్బంది, గ్రీన్ టీ స్వచ్ఛంద సంస్థ సభ్యులకు నెల్లూరు నగరంలోని ఓ కన్వెన్షన్ హాలులో తాబేళ్ల పరిరక్షణపై ప్రాంతీయ వర్క్ షాపు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సముద్రంలోని నాచు తిని, పగడపు దిబ్బలను కదిలించి చేపలకు ఆక్సిజన్ అందేలా తాబేళ్లు ఉపయోగపడతాయన్నారు. వీటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోకి అక్రమంగా తమిళనాడుకు చెందిన జాలర్లు హైస్పీడ్ బోట్లతో వేట సాగిస్తున్నారని, దీంతో మత్స్యకారుల వలలు తెగిపోవడమే కాకుండా తాబేళ్లు మృతి చెందుతున్నాయన్నారు. నిబంధనలు అతిక్రమించే వారిపై మత్స్య శాఖ, మెరైన్, అటవీ శాఖలు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలన్నారు. సముద్ర తాబేళ్లు, ఇతర జంతువుల నమూనా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో తిరుపతి, ప్రకాశం, శ్రీకాకుళం, బాపట్ల, విజయనగరం, సూళ్లూరుపేట డీఎఫ్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

ఆటో చోదకుడిపై దాడి

కొల్లూరు, న్యూస్‌టుడే: ఆటో నడుపుతూ వెళ్తున్న కొల్లూరుకు చెందిన అడపాల సందీప్‌ను మంగళవారం రాత్రి స్థానిక గౌడపాలెం వద్ద కొందరు వ్యక్తులు అడ్డగించి కర్రలు, ఇనుప రాడ్లతో తీవ్రంగా గాయపరిచారు. విషయం తెలుసుకున్న అతని కుటుంబ సభ్యులు 108 వాహనంలో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కొల్లూరుకు చెందిన గాదె దుర్గారావు మరి కొందరితో కలిసి తనపై దాడి చేశాడని సందీప్ వైద్యశాలలో పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహిస్తున్నట్లు సీఐ వీరాంజనేయులు తెలిపారు.

వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ

కొల్లూరు, న్యూస్‌టుడే: క్రాపకు చెందిన వృద్ధురాలు తలశిల రాజ్యలక్ష్మి తన మెడలోని సుమారు ఐదు సవర్ల బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తి లాక్కెళ్లాడని బుధవారం పోలీసులను ఆశ్రయించింది. పోలీసుల వివరాల మేరకు.. రాజ్యలక్ష్మి ఇల్లు పొలాల పక్కనే ఉంటుంది. ఈ నేపథ్యంలో వరి నూర్పిడులు పూర్తైన తర్వాత రైతులు వ్యర్థాలకు నిప్పు పెట్టడంతో వెలువడిన పొగ ఆమె నివాసంతో పాటు చుట్టుపక్కల నివాసాలను దట్టంగా కమ్మేసింది. దీనిని అదునుగా భావించిన గుర్తు తెలియని వ్యక్తి బాధితురాలి ఇంటి తలుపు కొట్టాడు. ఆమె బయటకు రాగానే మెడలోని బంగారు గొలుసును లాక్కెళ్లాడు. ఘటనపై విచారణ నిర్వహిస్తున్నట్లు సీఐ వీరాంజనేయులు తెలిపారు.


శ్రద్ధాంజలి

అనుక్షణం కుటుంబ శ్రేయస్సు కోసం పాటుపడిన మీరు మా నుండి దూరమైనా మీ మధురస్మృతులు సదా మా మదిలో పదిలం. దైవ సన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ...

కీ॥శే॥ తుంగల వెంకటేశ్వర్లు గారు
మరణం: 27-11-2025

భార్య: తుంగల నాంచారమ్మ
కుమారుడు - కోడలు:
T.శివాజీ - నాగలక్ష్మి
కుటుంబ సభ్యులు
మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ: ది: 11-12-2025 (గురువారం)న భట్టిప్రోలు మండలం పెదవలికూటివారిపాలెం గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును. సెల్: 9866530408.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

భృగుబండ బ్రాంచి-02431
డి.నెం.2-103, వార్డు నెం.5, మెయిన్ రోడ్డు, భృగుబండ, సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522403, ఫోన్: 9010484321, Email: ubin0802433@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు)/ సహహామీదారు(లు) [illegible] రూ.47,62,805.40 [illegible] 05-05-2025 [illegible] 30-12-2025 [illegible]

ఇ-వేలం తేది మరియు సమయం: 30-12-2025 ఉ. 12.00 గం.ల నుండి సా. 5.00 గం.లు (10 ని.ల ఆటోమేటిక్ పొడిగింపుతో)

ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు)/ సహ-హామీదారు(లు) పేర్లు: శ్రీ తేజ శ్యామ్‌సన్, తండ్రి: దే.సాధు సుందరరావు [illegible]

స్థిరాస్తి వివరములు
ఆంధ్రప్రదేశ్-522101, బాపట్ల జిల్లా, [illegible]

రిజర్వుధర: రూ.42,11,000/- ధరావత్తు సొమ్ము: రూ.4,22,000/- బిడ్ పెంపుదల: రూ.43,000/-

విక్రయమునకు సంబంధించిన నియమ నిబంధనల వివరముల కొరకు దయచేసి బ్యాంక్ సంబంధించిన లింక్ www.unionbankofindia.co.in/https://baanknet.com ను దర్శించగలరు.

ప్రదేశం: భృగుబండ, తేది: 10-12-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

భక్తిశ్రద్ధలతో పడిపూజ

పూజలో పాల్గొన్న మాలధారులు, కళాకారులు

దండుబాట సెంటర్(చీరాల), చినగంజాం న్యూస్‌టుడే: స్థానిక రెడ్డిక యూత్ ఆధ్వర్యంలో హరిప్రసాదనగర్‌లో అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప, దుర్గా భవానీ మాలధారులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. పార్వతి, పరమేశ్వరుని అలంకరణలో కళాకారుల నృత్యరూపాలు ఆకట్టుకున్నాయి. ❖ సోపిరాల అయ్యప్పస్వామి ఆలయం వద్ద అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ టీఎస్ఆర్ ఆంజనేయులు, నరహరి బుజ్జాయి, వెంకటేశ్వరరావు, రాఘవయ్య పాల్గొన్నారు.

వైభవంగా గంధ మహోత్సవం

చినగంజాం, న్యూస్‌టుడే: రాజుబంగారుపాలెం పంచాయతీ పరిధిలోని అమీన్‌నగర్‌లో 60వ గంధ మహోత్సవం బుధవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. శ్రీవారి భక్త బృందం ఆధ్వర్యంలో ట్రాక్టరుపై జెండాలను మహత్తుల్లా దర్గా వద్దకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. రుద్రమాంబపురం గ్రామానికి చెందిన శ్రీవీరాంజనేయ మ్యూజికల్, కోలాట ప్రదర్శన భక్తులను, స్థానికులను ఆకట్టుకుంది. పూజల అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

ఊరేగింపులో భక్తులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

? కొరిశపాడు గ్రామంలో ఎస్సీ కాలనీ ఎదుట రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. చెత్తను తొలగించాలి. -స్థానికులు, కొరిశపాడు. ✔ వెంటనే సిబ్బందితో చెత్తను తొలగించి సమస్యను పరిష్కరిస్తాం. -దుర్గా, పంచాయతీ కార్యదర్శి, కొరిశపాడు -న్యూస్‌టుడే,కొరిశపాడు (మేదరమెట్ల)

? కారంచేడు - ఆదిపూడి రహదారి గుంతల మయంగా ఉండటంతో రాత్రి వేళల్లో ప్రయాణాలు సాగించాలంటే ఇబ్బందిగా ఉంది. వెంటనే గుంతలు పూడ్చాలి. -సురేష్, కారంచేడు. ✔ రహదారి మరమ్మతుల నిమిత్తం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. -శ్రీకాంత్, ఏఈ, ఆర్‌అండ్‌బీ -న్యూస్‌టుడే, కారంచేడు

? చినగొల్లపూడి గ్రామంలోని డ్రైనేజీల్లో చెత్తాచెదారాలు పేరుకుపోయి మురుగునీరు పారుదల లేక దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. వెంటనే పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలి. -స్థానికులు, చినగొల్లపూడి, పర్చూరు మండలం ✔ రెండ్రోజుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి బ్లీచింగ్ చల్లిస్తాం. -కృష్ణమోహన్, పంచాయతీ కార్యదర్శి, చినగొల్లపూడి. -న్యూస్‌టుడే, పర్చూరు.

పొరపాటే.. గ్రహపాటై..!

ఆస్తుల కొనుగోలులో అవగాహన లేక అవస్థలు

రిజిస్ట్రేషన్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న బాధితులు

అద్దంకి, మార్టూరు, న్యూస్‌టుడే: అద్దంకి మండలం ధేనువకొండకు చెందిన వ్యక్తి నాలుగేళ్ల క్రితం 18 సెంట్ల భూమిని కొనుగోలు చేశారు. కోవిడ్ సమయంలో రిజిస్ట్రేషన్ జరగక, అగ్రిమెంట్ పైనే ఇంతకాలం కొనసాగింది. తీరా రిజిస్టర్ చేయించుకునేందుకు ప్రయత్నించగా సదరు యజమాని మాట మార్చాడు. భూమిని అమ్మిన వ్యక్తి ఆ స్థలం ఎప్పుడో అమ్మానంటూ నీళ్లు నమలాడు. భూమి కొలతలు పరిశీలించగా 12 సెంట్లు మాత్రమే ఉండటంతో బాధితుడు రెవిన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాడు. ఇలాంటి పొరపాట్లతో జిల్లాలో మరికొందరు బాధితులు సకాలంలో రిజిస్ట్రేషన్ చేయించుకోలేక కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

ఇవి పరిశీలించుకోవాలి..

భూమి కొనుగోలు సమయంలో సర్వేయర్‌ను తీసుకెళ్లాలి. సర్వే నంబరు ఏ డివిజన్‌లో ఉందో సరి చూసుకోవాలి. కొనుగోలు చేసిన భూమి సర్వే నంబరు అమ్మిన వారి పేరుతో 1బీ వస్తుందో లేదో పరిశీలించుకోవాలి. 'మీ భూమి' వెబ్‌సైట్‌లో భూమి యాజమాన్యపు హక్కుపత్రం, అడంగల్ సరిచూసుకోవాలి. దీనిద్వారా ఆస్తి అమ్మకందారు పేరుతో ఉందో లేదో తెలుస్తుంది. విక్రయ దస్తావేజు రాసుకునే సమయానికి విద్యుత్తు, నీటి, ఆస్తి పన్నులు, ఇతర బకాయిలు లేకుండా చూసుకోవాలి. నిషేధిత భూముల జాబితాలో ఉన్నాయోమో పరిశీలించుకోవాలి. 1బీ వివరాలు సరిపోయినా.. ఏ రకానికి చెందిన భూమో రెవిన్యూ కార్యాలయంలో సెటిల్‌మెంటు ల్యాండ్ రికార్డు(ఎస్‌ఎల్‌ఆర్) సెటిల్‌మెంటు ఫెయిర్ అడంగల్(ఎస్ఎఫ్ఏ) పరిశీలించాలి. అనుభవదారుకు విక్రయించిన వ్యక్తికి ఎలా సంక్రమించింది (వారసత్వమా, కొనుగోలా), ఇంకెవరికైనా విక్రయించారా, రిజిస్టరు అగ్రిమెంటు రాశారా, జీపీఏ(జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ) చేశారా అనేది ఈసీ(తాకట్టు లేని సర్టిఫికెట్) ద్వారా పరిశీలించుకుని ఇతర వివాదాలున్నాయోమో సమగ్రంగా తెలుసుకోవాలి. భూమి కొనుగోలు చేసినపుడు దస్త్రాల్లోని హద్దులు సక్రమంగా ఉండాలి. తేడా ఉంటే ఈసీలో కనిపించవు. అలాంటి సమయంలో కొనుగోలు చేసిన భూమిని ఇతరులకు ఆ వ్యక్తి అమ్ముకునే అవకాశం లేకపోలేదు. అమ్మకందారు వద్ద పూర్వపు ఒరిజినల్ పత్రాలు తీసుకుని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్త్రాలతో సరిపోల్చుకోవాలి. ఆ ఆస్తి వివరాలు సన్నిహితులు, తెలిసిన వారి ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అమ్మకందారుకు ఇచ్చే డబ్బులు చెక్కురూపంలో ఇచ్చినట్లయితే డిజిటల్ రూపంలో ఉంటుంది. అదే ఒక్కోసారి అవసరం కూడా అవుతుంది.

అవగాహన అవసరం

వ్యవసాయ భూములు, ఇళ్లస్థలాలు కొనుగోలు చేసిన వారు వీలైనంత తక్కువ సమయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. క్రయవిక్రయాల సమయంలో అనుసరించాల్సిన విధానాలు తెలియని చాలా మంది అవగాహన లేక ఇబ్బంది పడుతున్నారు. ఆస్తులు కొనుగోలు చేసేవారు అన్ని రకాలుగా పరిశీలించుకోవాలి. అవగాహన, ముందస్తు పరిశీలన తప్పనిసరి. వెబ్‌ల్యాండ్, సర్వే నంబరు, విస్తీర్ణం పరిశీలించుకున్న తరువాతనే కొనుగోలు చేయాలి.

- పి.చంద్రశేఖర్‌నాయుడు, ఆర్డీవో, చీరాల

నూతన ఆలయాలకు నిధులివ్వండి

పర్చూరు, మార్టూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. బుధవారం రాత్రి రాష్ట్ర సచివాలయంలో మంత్రి ఛాంబర్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో దేవాలయాల పునర్నిర్మాణానికి సీజీఎఫ్ నిధులు రూ. 11కోట్లు మంజూరు చేయటంపై ఏలూరి కృతజ్ఞతలు తెలిపారు. నూతన ఆలయాల నిర్మాణానికి నిధులు విడుదలను ఎమ్మెల్యే ఏలూరి కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. మంత్రిని కలిసినవారిలో ఎమ్మెల్యేలు ఏలూరి, ముత్తుమల అశోక్‌రెడ్డి, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజులు ఉన్నారు.

మంత్రి ఆనంతో ఎమ్మెల్యేలు ఏలూరి, అశోక్‌రెడ్డి, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన

ఏలూరికి జ్ఞాపిక అందజేత

తెదేపా కేంద్ర కార్యాలయంలో మండలస్థాయి నాయకులకు జరిగిన శిక్షణా తరగతుల్లో వివిధ అంశాలపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొని శిక్షణ ఇచ్చారు. భవిష్యత్తులో మండలస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే విధానాలను వివరించారు. నాయకులు, కార్యకర్తలకు శిక్షణ ఇచ్చిన ఎమ్మెల్యే ఏలూరికి బుధవారం పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, తెదేపా మానవవనరుల విభాగం ఛైర్మన్ వేపాడ చిరంజీవిరావు జ్ఞాపికను అందించారు.

కాలువల్లో పూడిక తీత

స్పందనకు వందనం

రాచపూడి(మేదరమెట్ల), న్యూస్‌టుడే: రాచపూడి గ్రామంలో బ్రహ్మంగారి దేవాలయం సమీపంలో మురుగునీరు నిలుస్తోంది. సమస్యను పరిష్కరించాలని ప్రచురితమైన కథనానికి పంచాయతీ కార్యదర్శి నరేంద్ర స్పందించారు. కాలువను పరిశీలించి పూడిక తీసేందుకు చర్యలు చేపట్టారు.

చెత్త తొలగింపు

వేటపాలెం, న్యూస్‌టుడే: సర్వోదయకాలనీకి వెళ్లే దారిలో చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని బుధవారం ఈనాడులో ప్రచురితమవగా స్పందించిన పంచాయతీ కార్యదర్శి సురేంద్ర సిబ్బందిని పంపి చెత్తను తొలగించారు.

దివ్యాంగులకు అండగా ఉంటాం

చీరాల, న్యూస్‌టుడే: దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వారికి అందేలా చూసి అండగా ఉంటామని ఆర్డీవో చంద్రశేఖరనాయుడు పేర్కొన్నారు. దివ్యాంగుల పోరాటసమితి ఆధ్వర్యంలో బుధవారం అంబేడ్కర్ భవనంలో దివ్యాంగులు ఆత్మగౌరవ, హక్కుల సాధన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రోత్సాహం అందిస్తే ఎన్నో అద్భుతాలు సాధిస్తారని చెప్పారు. సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసు మాట్లాడుతూ రూ. 10వేలు పింఛను అందజేయాలని, నివేశస్థలం, పక్కాగృహం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సునీత, డాక్టర్ సుబ్బారావు, బి.శ్యామ్యుల్, ఏ. బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్డీవో చంద్రశేఖరనాయుడు

విద్యార్థులు హక్కులు తెలుసుకోవాలి

అద్దంకి, న్యూస్‌టుడే : విద్యార్థి దశ లోనే హక్కులతో పాటు బాధ్యతలు తెలుసుకోవాలని న్యాయవాదులు మహమ్మద్ రఫీ, మార్తా శ్రీను, ధనుంజయరావు అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా పట్టణం లోని శ్రీహర్షిణి డిగ్రీ కళాశాల వద్ద న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయపరమైన సమస్యలు ఉంటే ఉచిత న్యాయసహాయం అందించేందుకు మండల న్యాయసేవాధికార సంస్థ పని చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

మేదరమెట్ల, న్యూస్‌టుడే: రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యతని హెల్ప్ సంస్థ డైరెక్టర్ బీవీ సాగర్ అన్నారు. అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా మేదరమెట్లలోని హెల్ప్ టీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన బుధవారం పాల్గొని మాట్లాడారు.

కొడవలివారిపాలెం(కారంచేడు), న్యూస్‌టుడే : మండల పరిధి కొడవలివారిపాలెంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రపంచ మానవహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. 30 రకాల హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాలు పటిష్ఠంగా ఉండాలి

అద్దంకి, న్యూస్‌టుడే : పొదుపు సంఘాలు పటిష్ఠంగా ఉన్నప్పుడే మహిళలు ఆర్థికంగా ఎదుగుతారని వెలుగు ఏపీఎం జ్యోతి ప్రసాద్‌బాబు అన్నారు. వెలుగు కార్యాలయం వద్ద ఈసీ సభ్యులకు విజన్ బిల్డింగ్‌పై శిక్షణా కార్యక్రమం బుధవారం జరిగింది. ఏపీఎం మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలు క్రమంతప్పకుండా సమావేశాలు నిర్వహించడం ద్వారా రుణాల కంతుల చెల్లింపుల్లో ఇబ్బందులు ఉండవన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎల్‌సీ కోరె విజయభాస్కర్, సీసీలు విజయరాణి, బ్రహ్మయ్య, వెంకయ్య, ఏసు, మండల సమాఖ్యప్రతినిధులు కరిమూన్, భారతి, అంజమ్మ, మాలతి, అకౌంటెంట్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీఎం జ్యోతి ప్రసాద్‌బాబు

నాణ్యమైన విద్యాబోధన చేయాలి

ఇసుకదర్శి(మార్టూరు), న్యూస్‌టుడే : విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయాలని ఎంఈవో వస్రామ్‌నాయక్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం ఇసుకదర్శిలోని ప్రభుత్వ పాఠశాలలను మండల అకడమిక్ ఫోరం కమిటీ సభ్యులు తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యాసామర్థ్యాలను, పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎంఈవో-2 కె.ప్రేమలత, పాఠశాల ఉపాధ్యాయులు, అకడమిక్ ఫోరం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆపదలో ఆసరాగా శక్తి యాప్

దేశాయిపేట (వేటపాలెం), న్యూస్‌టుడే: ఆపదలో ఉన్న మహిళలకు శక్తియాప్ రక్షణగా నిలుస్తోందని పలువురు పేర్కొన్నారు. బుధవారం ఐటీఐ కాలనీ, నీలకంఠపురం పాఠశాలల్లో చీరాల డివిజన్ శక్తి బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు శక్తి యాప్, చట్టాలపై అవగాహన కల్పించారు. ఎస్సై హరిబాబు, కానిస్టేబుల్ సుబ్బారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రోచర్లు ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు, పోలీసులు, విద్యార్థులు

ఉపాధ్యాయుల నిరసన ర్యాలీ

అద్దంకి, చీరాల అర్బన్, న్యూస్‌టుడే: టెట్ పరీక్షపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటీషన్లు వెంటనే వేయాలని కోరుతూ పట్టణంలో ఉపాధ్యాయులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు రెండు సంవత్సరాలలోపు టెట్ పరీక్ష తప్పనిసరిగా ఉత్తీర్ణత కావాలని, లేకుంటే సర్వీస్ నుంచి తొలగించాలన్న సుప్రీం కోర్టు తీర్పుతో లక్ష మంది ఉపాధ్యాయుల భవితవ్యం ప్రమాదంలో పడిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో చంద్రశేఖరనాయుడుకి వినతి పత్రాన్ని అందజేశారు. ❖ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ నేతలు బంగ్లారోడ్డు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు బి.పూర్ణచంద్రరావు, రామారావు, జే.బాబూరావు, సోమేపల్లి హనుమంతరావు, బీవీ.రత్నం, చంద్రశేఖర్, గంగాధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

14న కంటి వైద్య శిబిరం

కారంచేడు, న్యూస్‌టుడే : ఏలూరి ఛారిటబుల్‌ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణసంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14న ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయ సిబ్బంది బుధవారం తెలిపారు. యార్లగడ్డ కల్యాణ మండపంలో ఉదయం 8నుంచి 2 వరకు జరిగే శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాలనీలో మౌలిక వసతులు

అద్దంకి, న్యూస్‌టుడే: మినీ బైపాస్ నిర్మాణంలో భాగంగా శింగరకొండ పాలెం సమీపంలో నిర్వాసితులకు కేటాయించిన స్థలాల వద్ద విద్యుత్తు స్తంభాలు, నియంత్రికలు ఏర్పాటు చేస్తున్నారు. రెండు రోజులుగా ఈ పనులు జరుగుతున్నాయి. మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో పనులు వేగంగా అందుకున్నాయి. మొత్తం 17 విద్యుత్తు స్తంభాలు, రెండు నియంత్రికలు, మూడు కిలోమీటర్లు లైను లాగే పనులు చేపట్టినట్లు డీఈఈ దామోదరం తెలిపారు.

దీపం వెలగదు.. పేరు కనిపించదు

దర్బార్‌రోడ్డు (చీరాల అర్బన్), న్యూస్‌టుడే: మూడేళ్ల క్రితం పట్టణంలోని ప్రధాన కూడళ్ల పేర్లు తెలిపే బోర్డులు ఎల్‌ఈడీ దీపాలతో పలు ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారు. కొత్తవారు ఆయా ప్రాంతాల పేర్లు తెలుసుకోవడం సులభం అయ్యింది. కొన్నాళ్లుగా ఇవి మరమ్మతులకు గురికావడంతో వెలగక అలంకారప్రాయంగా మారాయి. ముంతావారి సెంటరు, ముక్కొణపు పార్కు, గడియారస్తంభం, మసీదుసెంటరుల్లో ఉన్న వీటిని బుధవారం రాత్రి 'న్యూస్‌టుడే' పరిశీలించింది. ఒక్క చోట కూడా వెలగలేదు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

గడియారస్తంభం కూడలిలో వెలగని ఎల్‌ఈడీ బోర్డు

ఆలయాల భూముల పరిశీలన

అద్దంకి, న్యూస్‌టుడే : దేవాదాయశాఖ అధీనంలోని ఆలయాలు, వాటి పరిసరాల్లోని స్థలాలు, భూములను బాపట్ల దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఏ.సూర్యప్రకాశరావు బుధవారం పరిశీలించారు. ఉత్తర అద్దంకి సర్వే నంబరు 1038లో మొత్తం 12 దేవాలయాల పరిధిలో 4.49 ఎకరాల భూములు ఉన్నట్లు గతంలో పని చేసిన అధికారులు దస్త్రాల్లో నమోదు చేశారు. దీంతో మూడు సంవత్సరాల నుంచి ప్రైవేటు భూములు, స్థలాలు రిజిస్టర్ కావటం లేదు. ఉత్తరఅద్దంకి భవానీకూడలి, కాకానిపాలెం సరిహద్దుల్లోని ప్రజలు ఆగ్రహించారు. అధికారులకు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి కూడా తీసుకెళ్లారు. ఆయన సూచన మేరకు రెవిన్యూ అధికారులు సర్వే నిర్వహించి హద్దులు తేల్చారు. కేవలం ఎనిమిది దేవాలయాల పరిధిలో 1.19 ఎకరాల భూమి మాత్రమే దేవాదాయశాఖ అధీనంలో ఉన్నట్లు తేల్చారు. నివేదికను దేవాదాయశాఖ కమిషనర్‌కు అందించారు. ఈ అంశంపై స్వీయ పరిశీలన చేయాల్సిందిగా సహాయ కమిషనర్ జే.సూర్యప్రకాశరావును దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశించారు. ఆమేరకు ఆయా భూములను రిశీలించిన అధికారులు పూర్తి నివేదికను దేవాదాయశాఖ కమిషనర్‌కు అందిస్తామని చెప్పారు.

ఇంజిన్ ఆడితేనే.. మొక్క బతికేది

కొరిశపాడు (మేదరమెట్ల), న్యూస్‌టుడే: కొరిశపాడు సమీపంలోని రైతులు కొద్దిరోజుల క్రితం పొగాకు, మొక్కజొన్న మొక్కలు నాటారు. వాటిని బతికించుకోవడం కోసం రైతులు ఎంతో శ్రమ పడుతున్నారు. పమిడిపాడు మేజర్ నుంచి తమ్మవరం వైపు ఒక కాలువ వస్తుంది. అందులో నీటిని ఇంజిన్లతో తోడి, పైపుల సహాయంతో తరలిస్తున్నారు. కాలువ వద్ద నుంచి సుమారు 800 మీటర్లకు పైగా పైపుల నుంచి నీటిని తరలిస్తున్నారు. మొక్కలు బతకాలి అంటే శ్రమ తప్పదని రైతులు తెలిపారు.

ముగిసిన వాలీబాల్ శిక్షణ

శింగరకొండ (అద్దంకి), న్యూస్‌టుడే : శింగరకొండ కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీకళాశాల వద్ద ఈనెల 9 నుంచి జరుగుతున్న ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వాలీబాల్ జట్టు శిక్షణ బుధవారం సాయంత్రం ముగిసింది. గురువారం కాకినాడలో జరగనున్న అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల వాలీబాల్ పోటీల్లో పాల్గొనేందుకు క్రీడాకారులు బయల్దేరారు. విశ్వవిద్యాలయం జట్టులో కేఆర్‌కే ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడాకారులు వి.చెన్నయ్య, కె.అశోక్, ఎం.లెనిన్‌బాబు ఉన్నారు. క్రీడాకారులను డాక్టర్ వి.మోహనరావు, టి.సుశీల అభినందించారు.

ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వాలీబాల్ క్రీడాకారులు

ఆటోనగర్ స్థలాలు కార్మికులకే ఇవ్వాలి

చీరాల, న్యూస్‌టుడే : ఆటో నగర్ స్థలాలు కార్మికులకే కేటాయించాలని డిమాండ్ చేస్తు ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బుధవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 1990ప్రాంతంలో ఈపూరుపాలెం వద్ద ఆటోనగర్ ఏర్పాటు చేసిందన్నారు. అప్పటి నుంచి తామే దీనిని కాపాడుతున్నట్లు తెలిపారు. ఇపుడు ఈ స్థలాన్ని కార్మికులకు కాకుండా బయట వ్యక్తులకు కేటాయిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.కొండయ్య, భాషా, బుడేసాహెబ్, రామిరెడ్డి, జిలాని తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

బల్లికురవ, న్యూస్‌టుడే: విద్యార్థులు సాంకేతిక రంగంలో కూడా రాణించాలని బల్లికురవ తహసీల్దార్ రవినాయక్ పేర్కొన్నారు. బల్లికురవ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎంవీ ఫౌండేషన్ అధ్వర్యంలో 10 కంప్యూటర్లను బుధవారం అందజేశారు. ఇటీవల ఈ ప్రతిభ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన 31మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రవినాయక్ మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఎంపీడీవో కుసుమ కుమారి మాట్లాడుతూ దాతల సాయంతో అందజేస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్, ఎంవీ ప్రతినిధి హరిహరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

అడుసుమల్లి(పర్చూరు), న్యూస్‌టుడే : అడుసుమల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు బుధవారం యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బండి బిక్షాలు మోడల్ పరీక్షా పత్రాలను అందజేశారు. యూటీఎఫ్ పరీక్షా పత్రాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఉపాధ్యాయులు రాఘువరెడ్డి, శ్రీనివాసరావు, రవికుమార్ పాల్గొన్నారు.

అవీ ఇవీ

పంట అవశేషాలు కాల్చవద్దు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: పంట అవశేషాలను కాల్చడం వల్ల నేల ఆరోగ్యాన్ని కోల్పోతుందని వ్యవసాయాధికారి డి.సుబ్బారెడ్డి రైతులకు సూచించారు. మండలంలోని రామకూరు, భగవాన్‌రాజుపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు తగు సూచనలు చేశారు. అనంతరం వరి పంటను పరిశీలించారు. పంట అవశేషాలు కాల్చడం వల్ల కలిగే నష్టాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకుడు హరిబాబు, రైతులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ సదస్సు

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: చీరాల ఎంపీడీవో కార్యాలయంలో రెండు రోజులుగా జరుగుతున్న సుస్థిర లక్ష్యాలపై శిక్షణ సదస్సు బుధవారం ముగిసింది. 13 మండలాలకు చెందిన గ్రామాల కార్యదర్శులు, సర్పంచులు, ఇతర అధికారులకు లింగ సమానత్వం, పరిశుభ్ర నీరు, పారిశుద్ధ్యం, ఆర్థికాభివృద్ధి అంశాలపై శిక్షణ అందించారు. డీడీవో పద్మావతి, ఎంపీడీవో విజయ, ఇతర అధికారులు పర్యవేక్షించారు.

అద్దంకిలో అరకు కాఫీ

అద్దంకి, న్యూస్‌టుడే : అద్దంకి పురపాలక సంఘం పరిధిలో అరకు కాఫీని అందుబాటులోకి తీసుకురానున్నట్లు మెప్మా సీఎంఎం సత్యవతి అన్నారు. బుధవారం ఉదయం పురపాలక కమిషనర్ డి.రవీంద్రతో మాట్లాడారు. ఎన్నెస్పీ కార్యాలయం సమీపంలోని అన్న క్యాంటీన్ పరిసరాల్లోని ఖాళీ ప్రదేశంలో అరకు కాఫీ కౌంటర్ ఏర్పాటుకు ప్రతిపాదించారు.

సస్యరక్షణ చేపట్టాలి

కుంకుబాడు(అద్దంకి), న్యూస్‌టుడే : రబీలో మొక్కజొన్న పంట సాగుచేసిన రైతులు ఆరంభం నుంచే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యానశాఖాధికారి ఎస్.దీప్తి అన్నారు. మండలంలోని కుంకుబాడు, కొటికలపూడి గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటను పరిశీలించారు. పంట సాగు చేసిన 30 రోజుల్లోపు యూరియా స్థానంలో నానోయూరియా ఎకరాకు 500 మిల్లీలీటర్లు పిచికారీ చేయాలన్నారు.

సీఈసీలో న్యాయ విజ్ఞాన సదస్సు

చీరాల అర్బన్: అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని చీరాల ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రధానాచార్యుడు జగదీష్ అధ్యక్షత వహించారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకం

పర్చూరు, న్యూస్‌టుడే : మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకమని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదనరెడ్డి, పర్చూరు, చీరాల నియోజకవర్గాల పరిశీలకులు మోదుగుల బసవపున్నారెడ్డి చెప్పారు. బుధవారం కోటి సంతకాల ముగింపు కార్యక్రమం సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు.

ఉద్యోగుల క్రిస్మస్ వేడుకలు

కారంచేడు, న్యూస్‌టుడే : స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఉద్యోగుల ఐక్య క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ జి.నాగరాజు, ఎంపీడీవో కె.నేతాజీలు కేక్ కోసి ఉద్యోగులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తమ తోటివారిపట్ల ప్రతి ఒక్కరూ దయ, కరుణ కలిగి ఉండాలన్నారు. పాస్టర్లు, సంఘపెద్దలు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

వేటపాలెం: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన విద్యార్థినులు దాక్షిణ్య, గీతా మాధురి, పావని ప్రియలు జీవిత బీమా సంస్థ ప్రకటించిన ఉపకారవేతనాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రధానాచార్యుడు కె.జగదీష్ బాబు తెలిపారు. వీరికి ఏడాదికి రూ.30వేలు చొప్పున నాలుగేళ్లపాటు వస్తుందన్నారు. ఆయా విభాగాధిపతులు అభినందించారు.

పెరిగిన పొగాకు నారు ధరలు

అద్దంకి, న్యూస్‌టుడే: బర్లీ పొగాకు సాగు చేయొద్దని ప్రభుత్వ అధికారుల ప్రకటించినప్పటికీ రైతులు మాత్రం వదలడం లేదు. జె.పంగులూరులో రైతులు నారు మూట రూ.ఏడు వేలకు కొనుగోలు చేశారు.

12 మందికి కొలువులు

శింగరకొండ (అద్దంకి), న్యూస్‌టుడే : నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన జాబ్‌మేళాలో శింగరకొండ కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు 12 మందికి కొలువులు దక్కాయి. మొత్తం 20మంది హాజరు కాగా 12 మంది ఎంపికైనట్లు ఇన్‌ఛార్జి ప్రధానాచార్యులు డాక్టర్ వి.ప్రసాద్ తెలిపారు. చెన్నైకు చెందిన బీఎస్‌జీ ఎంటర్‌ప్రైజెస్ సంస్థలో పని చేసేందుకు ఆసక్తి కనబరిచినట్లు చెప్పారు. ఎంపికైన విద్యార్థులను జేకేసీ సమన్వయకర్త డాక్టర్ ఎన్.షర్మిలారాణి, ప్లేస్‌మెంటు అధికారి శిఖామణి, గంగాధర్, జేకేసీ మెంటార్ వినుకొండ రమేష్, నైపుణ్యాభివృద్ధి సంస్థ సమన్వయకర్త ఎస్‌కె.మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులను అభినందించారు.

ఎంపికైన వారితో కళాశాల యాజమాన్యం

13న ఈశ్వరీమహాదేవి ఆరాధన

అద్దంకి, న్యూస్‌టుడే : శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మనుమరాలు ఈశ్వరీమహాదేవి ఆరాధన ఈనెల 13న జరుగుతుందని దేవస్థాన అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పొన్నపల్లి బ్రహ్నానందం తెలిపారు. బుధవారం ఆలయం వద్ద ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. శ్రీనివాసాచారి, వీరబ్రహ్మాచారి, శ్రీనివాసరావు, ఆంజనేయరాజు, వెంకటసుబ్బారావు పాల్గొన్నారు.

ఆహ్వానపత్రిక ఆవిష్కరణ

అభ్యసన సామగ్రి అందజేత

పుస్తకాలు అందుకుంటున్న విద్యార్థినులు

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: ఈపూరుపాలెం జడ్పీ బాలుర, బాలికోన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 139 మంది విద్యార్థులకు బుధవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో బోధనాభ్యసన సామగ్రి అందజేశారు. విద్యార్థులు వీటిని చదివి మంచి మార్కులు సాధించాలని నేతలు సుబ్బారావు, మీర్జాన్, శ్రీనివాసులు, సూరిబాబు, నరసింహారావు, పూర్ణశంకరరావు, ప్రధానోపాధ్యాయులు ఏవీ సుబ్బారావు, హనోరా సూచించారు.

క్రైం కార్నర్

భార్య ఫిర్యాదుతో భర్తపై కేసు

అద్దంకి, న్యూస్‌టుడే: మద్యానికి బానిసై నిరంతరం మానసికంగా, శారీరకంగా చిత్రహింసలు పెడుతున్న భర్త కాలేషావలిపై భార్య అబీదా బుధవారం ఫిర్యాదు చేసింది. అద్దంకి శ్రీనగర్‌కు చెందిన అబీదాకు టంగుటూరు మండలం కారుమంచికి చెందిన కాలేషావలితో 16 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. మంగళవారం రాత్రి కూడా మద్యం మత్తులో దాడి చేయడంతో రక్తగాయమైందని భార్య ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ రవి తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

యద్దనపూడి, న్యూస్‌టుడే : పురుగుమందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈనెల 1న గ్రామానికి చెందిన వి.వెంకటేశ్వరరావు(36) భార్యతో గొడవ పడి పురుగుమందు సేవించి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన స్థానికులు గుంటూరు జీజీహెచ్‌లో చేర్పించారు. చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎస్సై రత్నకుమారి తెలిపారు.

యువతి అదృశ్యం?

దేవరపల్లి(పర్చూరు) : మండల పరిధిలోని దేవరపల్లి గ్రామానికి చెందిన ఓ యువతి బుధవారం ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. కొంతకాలం క్రితం సామాజిక మాధ్యమాల్లో పరిచయమైన వ్యక్తితో వెళ్లిపోయినట్లు విశ్వసనీయ సమాచారం. యువతి అదృశ్యంపై తమకు ఫిర్యాదు అందలేదని పర్చూరు పోలీసులు తెలిపారు.

మొరాయించిన గ్రానైట్ పలకల లారీ

బల్లికురవ, న్యూస్‌టుడే: మండలంలోని బల్లికురవ-కొణిదెన రహదారిలో ఎత్తిపోతల పథకం వద్ద నూతన కల్వర్టు నిర్మాణం జరుగుతోంది. ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసిన రహదారిలో బుధవారం గ్రానైట్ పలకలు తరలించే లారీ మొరాయించింది. సాయంత్రం వరకు లారీని తొలగించకపోవటంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. నాణ్యతలేని మట్టి వల్లనే తరచూ సమస్యగా మారిందని స్థానికులు వాపోయారు.

గొర్రె పిల్లలపై కుక్కల దాడి

నాగండ్ల (ఇంకొల్లు), న్యూస్‌టుడే: నాగండ్లలో కుక్కల దాడిలో 8 గొర్రెపిల్లలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన మేకల అంజన గొర్రెలు మేపుకుంటూ జీవనం సాగిస్తోంది. మంగళవారం అర్ధ రాత్రి సమయంలో పిల్లలను కుక్కలు దాడిచేసి చంపేశాయి. సంఘటనా స్థలాన్ని సర్పంచి కంచుగంటి పద్మ, మాజీ జడ్పీటీసీ సభ్యుడు వీరగంధం పరిశీలించి కుక్కల దాడి విషయాన్ని పశు వైద్యాధికారికి తెలియజేశారు.

రక్తం చూడని రోజుందా..!

☛ అతివేగంతో ప్రమాదాలు ☛ సర్వేలతోనే అధికారుల కాలయాపన
☛ నిత్య ప్రమాదాలతో కుటుంబాలు ఛిద్రం

అతివేగం.. పొగమంచు.. దీనికితోడు కొందరు మద్యం తాగి వాహనాలు నడపడం.. మానవ తప్పిదాలు వెరసి నిత్యం ఏదో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం రోడ్డు భద్రతా వారోత్సవాలు, అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నా ప్రమాదాలు మాత్రం తగ్గడం లేదు.
న్యూస్‌టుడే, పుత్తూరు

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గత మూడేళ్లలో జరిగిన ప్రమాదాల వివరాలు

సంవత్సరం	ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
2022-23	812	292	852
2023-24	912	312	986
2024-25	895	335	1055

■ వడమాలపేట మండలం తడుకు రైల్వే స్టేషన్ వద్ద నవంబరు 12న సాయంత్రం రోడ్డు పక్కన నిలబడి ఉండగా కర్నూలు నుంచి తిరుత్తణికి సిమెంట్ లోడ్‌తో వెళ్తున్న లారీ అతివేగంగా ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారు.

■ పుత్తూరు బైపాస్ రోడ్డులో తమిళనాడుకు చెందిన ఇద్దరు ద్విచక్ర వాహనంపై శ్రీకాళహస్తి వాయులింగేశ్వరుడ్ని దర్శించుకుని వస్తుండగా వారిని లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు.

■ నగరి మండలం తడుకుపేట వద్ద రెండు కార్లు ఢీకొన్న ఘటనలో తిరుచానూరుకు చెందిన ఇద్దరు, తమిళనాడుకు చెందిన ఒకరు మృతి చెందడంతో ఆ కుటుంబాల్లో విషాదం నెలకొంది.

■ ఇటీవల పుత్తూరు బైపాస్ రోడ్డులో ట్రాక్టర్ అపసవ్య దిశలో వస్తూ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు విద్యార్థులను ఢీకొనగా ఇద్దరూ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు.

తడుకుపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నుజ్జయిన కారు(పాత చిత్రం)

డేంజర్ జోన్లు..

■ తిరుపతి- చెన్నై హైవేలో కేఎల్ఎం సర్కిల్ నుంచి తమిళనాడు సరిహద్దు వరకు నిత్యం చిన్నాచితకా ప్రమాదాలు ఎక్కడో ఓచోట జరుగుతునే ఉన్నాయి.
■ తిరుపతి-చెన్నై హైవేకు అనుసంధానంగా ఉన్న పూతలపట్టు-నాయుడుపేట హైవేలో కేఎల్ఎం జంక్షన్ నుంచి కలెక్టరేట్ సహా పశ్చిమాన సి.మల్లవరం, చంద్రగిరి తొండవాడ, ముంగిళిపట్టు, ఆర్సీపురం జంక్షన్, పేరూరు, కొంగరవారిపల్లె, గడ్డకిందపల్లె, పనబాకం, రమణప్పగారిపల్లె, రంగంపేట క్రాస్ వద్ద ఇదే పరిస్థితి.

పనుల జాప్యమూ ఓ కారణం..

జాతీయ రహదారుల అభివృద్ధి, విస్తరణ పనులు దక్కించుకున్న గుత్తేదారుల తప్పిదాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. పనులు అస్తవ్యస్తంగా చేపట్టడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. నాలుగు లైన్ల రోడ్డు మార్గం వల్ల అతివేగంగా వాహనాలు నడుపుతున్నారు. ఆయా ప్రమాదాల్లో పలువురు మృత్యువాత పడుతుండగా, మరికొందరు క్షతగాత్రులవుతున్నారు. ఫలితంగా ప్రమాదాల సంఖ్య అధికమవుతోంది.

పెట్రోలింగ్ సిబ్బందిని అప్రమత్తం చేస్తాం..

ఆర్అండ్‌బీ, మోటారు వాహనాల తనిఖీ అధికారులు, తాము సర్వే చేశాం. ప్రమాద ప్రాంతంలో బోర్డుల ఏర్పాటు చేస్తాం. జాతీయ రహదారుల్లో వేగనియంత్రికలు ఏర్పాటు చేయరాదనే నిబంధన ఉంది. నిత్యం సాయంత్రం తనిఖీ చేసి మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తున్నాం.
- రవికుమార్, డీఎస్పీ, పుత్తూరు

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మాట్లాడుతున్న 20సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, పక్కన కలెక్టర్ సుమిత్‌కుమార్, మేయర్ అముద

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూర్చాలని 20 సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ కోరారు. కలెక్టరేట్‌లో బుధవారం జరిగిన 20 సూత్రాల కార్యక్రమాల అమలుపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా జిల్లాలో 2.90 లక్షల మందికి రూ.486 కోట్లు ఖర్చు చేశాం. అనీమియా ముక్తభారత్‌లో భాగంగా 19 నుంచి 45 ఏళ్ల లోపు వారికి వైద్య పరీక్షల లక్ష్యాన్ని అధిగమించాలి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరగాలి. మాతాశిశు మరణాలు తగ్గించాలి. పాఠశాలల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన శస్త్రచికిత్సలు చేయించాలి. సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు అమలు చేయాలి. అమృత్ పథకం ద్వారా అడవిపల్లె రిజర్వాయర్ నుంచి చిత్తూరు నగరానికి తాగునీటి సరఫరా పనులు జరుగుతున్నాయని' తెలిపారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ 'స్వర్ణ కుప్పం-2029 సాకారానికి చర్యలు చేపట్టాం. ఉపాధి నిధులతో జిల్లాలో రూ.150 కోట్లతో సీసీ రహదారులు, గోకులం షెడ్లు తదితర పనులు 80 శాతం పూర్తిచేశాం. పలు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిపై ప్రభుత్వానికి నివేదిక పంపాము' పేర్కొన్నారు. మేయర్ అముద, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాణ్యత.. నవ్యత.. చరిత

ట్రెండ్‌కు అనుగుణంగా కలంకారీ వస్త్రోత్పత్తులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: హస్తకళలకు ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తిలో కలంకారీ వస్త్రోత్పత్తులకు డిమాండ్ పెరుగుతోంది. మార్పులకు తగ్గట్టుగా మహిళా కళాకారులు తమదైన నేర్పుతో అద్భుతమైన డిజైన్లతో ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా కళాకారులు చారిత్రక పట్టులతో నాణ్యత.. నవ్యతతో తయారుచేస్తున్న వస్త్రోత్పత్తులకు ఆదరణ పెరుగుతోంది.

కళాకారుల్లో నేర్పు..: కలంకారీ అంటే ఇతిహాస ఘట్టాలు, పక్షులు, తీగజాతులు, గజరాజులు, నాట్య మయూరాలు వంటి చిత్రాలకు డిమాండ్ ఉంటూ వచ్చింది. వీటికి డిమాండ్ ఉన్నా తక్కువ మోతాదులో మాత్రమే అమ్ముడవుతున్నాయి. కాస్త మార్పుతో ట్రెండ్‌కు తగ్గట్టుగా కలంకారీ చీరలు, చుడిదార్లు, పంజాబీ డ్రెస్‌లకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం ఎక్కువ మంది కళాకారులు ఇలాంటి వస్త్రోత్పత్తులను తయారు చేస్తూ ఉపాధి పొందుతున్నారు. తాజాగా చరవాణి సంచులు, చేతి సంచులు, కార్యాలయ బ్యాగులు, ప్రయాణాలకు అవసరమైన బ్యాగులకు ఆదరణ లభిస్తోంది.

వస్త్రాలపై డిజైన్లు వేస్తున్న మహిళలు

పర్యావరణ పరిరక్షణ..: ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంతగా తగ్గించాలంటూ ప్రభుత్వాలు స్పష్టం చేస్తూ వస్తున్నాయి. ప్లాస్టిక్, రెగ్జిన్‌లకు బదులుగా గోనె సంచులతో తయారయ్యే సంచులకు కలంకారీ కళను మేళవించి స్థానికంగా ఉన్న భానోదయా కలంకారీ సంస్థ అద్భుతంగా తయారు చేస్తున్నారు.

అంగన్‌వాడీలకు 4616 చరవాణులు

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సేవల్ని మరింత వేగంగా అందించేందుకు ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం చరవాణులను అందించనుంది. ఉమ్మడి జిల్లాలోని 24 ప్రాజెక్టు పరిధిలో 4616 మందికి సామ్‌సంగ్ కంపెనీకి చెందిన 5జీ సెల్‌ఫోన్‌లను ఇవ్వనున్నారు. ఒక్కో సెల్‌ఫోన్‌ను రూ.12,500 వెచ్చించి కొనుగోలు చేశారు. రెండు రోజుల క్రితం సీడీపీవో కార్యాలయాలకు చేరుకున్నాయి. వాటిని ప్రజా ప్రతినిధుల ద్వారా ఆయా నియోజకవర్గాల్లో పంపిణీ చేయనున్నారు. చిత్తూరు జిల్లాలో 12 ఐసీడీఎస్ ప్రాజెక్టులుండగా వాటి పరిధిలో 2420 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిలో 625 మినీ కేంద్రాలు కాగా, 1795 ప్రధాన కేంద్రాలు. వీటితో పాటు సూపర్‌వైజర్లకు కలిపి మొత్తం 2452 సెల్‌ఫోన్లు జిల్లాకు చేరాయి.

ఎట్టెట్టా..
ఇది చీమల పుట్టా

ఉన్నపళంగా చూస్తే కంటికి కూడా సరిగా కనిపించని చీమలు ఏకంగా 10 అడుగుల ఎత్తు.. మూడు అడుగుల వెడల్పు గల పెద్ద పుట్టనే నిర్మించాయి. గుడిపాల పోలీసు స్టేషన్ సమీప చిత్తూరు-వేలూరు ప్రధాన రహదారి పక్కన ఉంది. నాలుగేళ్లలోనే ఈ స్థాయిలో నిర్మించుకుందని స్థానికులు తెలిపారు.
-ఈనాడు, చిత్తూరు

పాండవుల గూళ్లు..
అలనాటి ఆనవాళ్లు

ద్వాపర యుగంలో పాండవులు వనవాసానికి వచ్చినప్పుడు బైరెడ్డిపల్లె మండలం బాపలనత్తం అటవీ ప్రాంతంలోని గుట్టపై గూళ్లు నిర్మించారని స్థానికులు చెబుతుంటారు. ఆ గూళ్లలోనే పాండవులు జీవనం సాగించారని అంటుంటారు. మనుషులు ఎత్తలేని 10 నుంచి 15 అడుగుల పొడవు, వెడల్పు కలిగిన రాళ్లతో వాటిని నిర్మించడం ఆశ్చర్యానికి గురిచేస్తాయి. వీటిలో కొన్నింటికి అంతరంగిక గదిలాంటి నిర్మాణం, లోపలికి వెళ్లడానికి ప్రవేశ ద్వారంగా పెద్ద రంధ్రాలున్నాయి. రెండు దశాబ్దాల కిందటి వరకు వందల సంఖ్యలో ఉన్న గూళ్లు ప్రస్తుతం పదుల సంఖ్యలోనే ఉన్నాయి. స్థానికులు ఇళ్ల నిర్మాణాలు, ఇతర అవసరాలకు వీటిని ధ్వంసం చేస్తున్నారు. పురావస్తుశాఖ వీటిపై సమగ్ర అధ్యయనం చేసి కాపాడాల్సిన అవసరం ఉంది.
- న్యూస్‌టుడే, బైరెడ్డిపల్లె

గంగల ప్రాభవం..
జాతర వైభవం

శ్రీకాళహస్తిలో ఏడు గంగల జాతర అంగరంగ వైభవంగా సాగుతోంది. ముక్కంటి ఆలయానికి అనుబంధంగా ఉన్న ఏడుగంగల అమ్మవారి ఆలయంలో అర్ధరాత్రి అమ్మవారికి విశేష అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. బుధవారం వేకువ జామున ఏడుగంగలు పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో కొలువుదీరారు. పెళ్లి మండపం పొన్నాలమ్మ, బేరివారి మండపం ముత్యాలమ్మ, గాంధీవీధి అంకమ్మ, కొత్తపేట భువనేశ్వరి, జయరామారావు వీధి కావమ్మ, సన్నిధివీధి అంకాళమ్మ, తేరువీధి నల్లగంగమ్మ అమ్మవార్లకు విశేష రీతిలో అలంకరణలు చేశారు. ఆయా గంగమ్మ కమిటీల నిర్వాహకులు పోటా పోటీగా గంగమ్మలను, వెనుక ప్రభలను ముస్తాబు చేసి ఊరేగించారు. రాత్రి పట్టణంలోని ఏడుగంగల ఆలయం వద్ద ఏడు గంగల అమ్మవార్లు నిమజ్జనంతో జాతర ఉత్సవాలను ముగించారు.
- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

ప్రశాంతంగా ప్రారంభమైన టెట్

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: టెట్ జిల్లాలో బుధవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైందని డీఈవో వరలక్ష్మి తెలిపారు. ఉదయం నిర్వహించిన పరీక్షకు 540మంది అభ్యర్థులకు.. 486మంది, మధ్యాహ్నం 260 మందికి.. 236మంది హాజరయ్యారని పేర్కొన్నారు.

టికెట్లు..
గందరగోళ ఇక్కట్లు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: వాయులింగేశ్వరుని దర్శనార్థం వచ్చే భక్తులకు టికెట్లతో ఇబ్బందులు తలెత్తకూడదని అధికారులు చేస్తున్న ప్రయోగాత్మక నిర్ణయాలను దళారులు వాళ్లకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. స్వామి, అమ్మవార్ల దర్శనాలకు రూ.500 టికెట్‌తో అంతరాలయ దర్శనాలు అందుబాటులోకి తీసుకువచ్చారు. దళారుల ఆటకట్టించేందుకు వీలుగా ఆన్‌లైన్ ద్వారా ఇచ్చేలా చర్యలు చేపట్టారు. ఇందుకు భక్తులు ఆధార్ జిరాక్స్‌లు అందజేయాల్సి ఉంది. తెల్లకాగితంపై కంప్యూటర్ ద్వారా ప్రింట్‌అవుట్ తీసిన టికెట్‌ను భక్తులకు అందజేస్తున్నారు. కొందరు దళారులు రెండు ఇలాంటి ఆన్‌లైన్ టికెట్లు తీసుకోవడం, వాటి వెనుక ఆధార్ జిరాక్స్‌లను ఉంచుకుని దర్శనాలకు తీసుకెళ్తున్నారు. రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు సిబ్బంది తెల్లకాగితాలను చూసి పంపేస్తున్నారు. ఒక దఫా స్కాన్ అయిన టికెట్లను మళ్లీ వచ్చే విషయాన్ని సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.

గోడు విని.. గూడు నిలబెట్టి

⏭ రూ.85.06 కోట్ల బకాయిల చెల్లింపునకు కసరత్తు
⏭ వైకాపా హయాంలో కక్షపూరితంగా నిలిపేసిన వైనం

వి.కోట మండలం పాపేపల్లిలో లబ్ధిదారుడి ఇంటి వద్ద గృహ నిర్మాణ శాఖ సిబ్బంది

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చాక నాటి తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అర్ధాంతరంగా నిలిపేసింది. చివరకు పేదల గృహ నిర్మాణాలపైనా తన ప్రతాపం చూపింది. అప్పట్లో మంజూరైన ఇళ్లకు బిల్లులు చెల్లించకుండా కక్ష తీర్చుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఈ పథకంపై దృష్టి సారించింది. ప్రస్తుతం వాటికి బిల్లులు చెల్లించేందుకు కసరత్తు జరుగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తోన్న కుప్పంలో ఇటీవల మరోదఫా సర్వే చేశారు. తొలుత వీరికి బిల్లులు మంజూరు కానున్నాయి.

51,827 మందికి లబ్ధి

ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకంలో బిల్లులు రాని లబ్ధిదారులకు ఆ మొత్తం వచ్చేలా చర్యలు చేపట్టారు. అప్పట్లో ఒక్కో ఇంటికి రూ.2 లక్షలు, ఎస్సీ, ఎస్టీలకు రూ.2.50 లక్షలు చెల్లించేలా నిర్ణయం తీసుకున్నారు. 2019లో తెలుగుదేశం అధికారం కోల్పోయే నాటికి తిరుపతి జిల్లాలో 23,484 గృహ నిర్మాణాలకు రూ.39.06 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. చిత్తూరులో 28,343 ఇళ్లకు రూ.46 కోట్లు రావాలి. మొత్తంగా 51,827 మందికి రూ.85.06 కోట్లు చెల్లించాలి.

చిత్తూరు జిల్లాలో
బిల్లులు రావాల్సిన ఇళ్లు 28,343
బకాయిలు రూ.46 కోట్లు

యాప్‌లో నమోదు..

గతేడాది ఆయా గృహాల వద్దకు వెళ్లి ప్రస్తుత స్థితిని తెలిపేలా యాప్‌లో వివరాలు నమోదు చేశారు. ఒకవేళ బిల్లు రాకున్నా పేదలే సొంతంగా డబ్బు ఖర్చు పెట్టుకుని పూర్తి చేయించుకుని ఉంటే ఆ వివరాలు కూడా పొందుపరిచారు. 2019 నాటికి గృహ నిర్మాణ స్థితి, ఇప్పుడు పూర్తయిన ఇంటి ఫొటోను అప్‌లోడ్ చేశారు. సర్కార్ నుంచి రావాల్సిన మిగతా మొత్తాన్ని పేదల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇప్పటికీ పూర్తి కాని లబ్ధిదారుల ఖాతాలు క్రియాశీలకంగా ఉన్నాయా? లేదా? అని తెలుసుకోవడానికి తొలుత వారి ఖాతాల్లో ఒక్క రూపాయి జమ చేయనున్నారు. ఎలాంటి ఇబ్బంది లేదనుకుంటే మిగతా మొత్తం విడుదల చేయనున్నారు. రెండు- మూడు నెలల్లో నగదును గృహ నిర్మాణదారులకు చెల్లించాలని కసరత్తు చేస్తున్నారు.

క్వారీ.. నిబంధనలకు గోరీ..!

« అనుమతులు గోరంత « అక్రమాలు కొండంత

పుంగనూరు, పలమనేరు, న్యూస్‌టుడే: అనుమతులు తీసుకుంది గోరంత.. అక్రమంగా తవ్వి తరలించేది కొండంత అన్న చందంగా జిల్లాలో క్వారీల నిర్వహణ సాగుతోంది. ఎవరైనా ఫిర్యాదులు చేస్తే తప్ప జిల్లాలోని భూగర్భ గనులశాఖ అధికారులు తనిఖీలు చేసే పరిస్థితి లేదు. క్షేత్రస్థాయిలో పట్టించుకోవాల్సిన రెవెన్యూ, ఇతర శాఖలు పట్టనట్లు వ్యవహరించడంతో అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. ఈ క్రమంలోనే జిల్లాలో అనుమతులు ఉన్న, అనధికారికంగా నడుపుతున్న క్వారీలను గుర్తించాలని రెండు నెలల కిందట కలెక్టరు సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గ్రానైట్ క్వారీల్లో మైన్స్, రెవెన్యూ, పోలీస్‌శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. ఉల్లంఘనలకు పాల్పడిన సంస్థల నుంచి జరిమానా, సీనరేజీ వసూళ్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

తేల్చడంలో జాప్యం

జిల్లాలో మొత్తం 433 క్వారీలకు అనుమతులు ఉండగా వాటిలో 210 క్వారీల్లో మాత్రమే తవ్వకాలు జరుగుతున్నాయి.
■ వాటికి సరిహద్దులుగా నాటిన రాళ్లు పలుచోట్ల కనిపించకపోవడంతో అక్రమణలు ఏమైనా జరిగాయా..? లేదా..? అని తేల్చడంలో జాప్యం జరుగుతోంది.
■ చిత్తూరు డివిజన్‌లో 30, పలమనేరు డివిజన్‌లో 8 క్వారీల్లో ఉల్లంఘనలు చోటుచేసుకున్నాయి.
■ పరిధికి మించి తవ్విన వాటిలో నగరిలో 13, వెదురుకుప్పం-5, రామకుప్పం-3, తవణంపల్లె-3, ఎస్ఆర్‌పురం, ఐరాల, వి.కోట, పూతలపట్టులో రెండేసి, పుంగనూరు, చౌడేపల్లె, కుప్పంలో, మరో మూడుచోట్ల ఒక్కొక్కటి గుర్తించారు.

యజమానులకు నోటీసులు ఇచ్చాం

పలమనేరు ఏడీ మైన్స్ పరిధిలో 8 మంది లీజుదారులకు నోటీసులు ఇచ్చాం. ఆయా క్వారీల్లో రీసర్వే చేస్తున్నాం. నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే కఠినచర్యలు తీసుకుంటాం.
- సత్యనారాయణ, ఏడీ, గనుల శాఖ, పలమనేరు

తిరుపతికి ఔటర్ రింగ్‌రోడ్డు

సర్వే ప్రక్రియను ప్రారంభించిన తుడా

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక నగరం తిరుపతి భవిష్యత్తు అవసరాలు, ట్రాఫిక్ నియంత్రణ కోసం తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) ఔటర్‌రింగ్ రోడ్డు ప్రతిపాదనలు తెరపైకి తెచ్చింది. తుడా ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి అధికారులతో కలిసి బుధవారం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. తిరుపతి గ్రామీణ, చంద్రగిరి, రామచంద్రాపురం, రేణిగుంట, వడమాలపేట మండలాలను కలుపుతూ ఔటర్ రింగ్ రోడ్డు పేరుతో (కొత్త మాస్టర్ ప్లాన్ రోడ్డు) నిర్మాణానికి సర్వే ప్రారంభించారు. గతంలో సీఎం చంద్రబాబు వైకుంఠ మాల పేరుతో చేపట్టదలచిన ఔటర్ రింగ్‌రోడ్ ప్రతిపాదనలకు తిరిగి కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వ భూములు ఎక్కువగా వినియోగిస్తూ ఔటర్‌రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడంపై దృష్టిసారించారు.

ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూములు పరిశీలిస్తున్న తుడా ఛైర్మన్ సి.దివాకర్ రెడ్డి, అధికారులు

90 కి.మీ. పరిధిలో..

వడమాలపేట సమీపం నుంచి అప్పలాయగుంట, అనుప్పల్లి, రామచంద్రాపురం, పనపాకం, ఐతేపల్లి, నారావారిపల్లి, కల్యాణి డ్యామ్, జూపార్క్, అలిపిరి, కరకంబాడి రోడ్డు మీదుగా మల్లవరం, పాదిరేడు తదితర ప్రాంతాలు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 10 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. మంగళవారం శ్రీవారిని 70,901 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.3.96 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

పదివేల టోకెన్ల జారీ: శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు బుధవారం 10 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి గురువారం ఉదయం 11 నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం జరగనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు మరో రెండువేల టోకెన్లు జారీ చేశారు.

బిర్యానీ.. ప్రాణాలకు మీదకు తెచ్చింది

కళాశాల పైనుంచి కిందపడిన ఇంటర్ విద్యార్థి

చంద్రగిరి: అగరాల సమీపంలోని కార్పొరేట్ కళాశాల వసతిగృహం రెండో అంతస్తు నుంచి కిందపడిన ఓ విద్యార్థి అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఘటన చోటుచేసుకుంది. కళాశాలతోపాటు వసతిగృహం నిర్వహిస్తుండగా ఇంటర్ ద్వితీయసంవత్సరం చదువుతున్న మహిధర్‌రెడ్డి, హర్షవర్ధన్, శ్రావణ్, ప్రథమ సంవత్సరం చదువుతున్న తేజేష్, దినేష్‌లు మంగళవారం రాత్రి జాతీయ రహదారిలోని హోటల్‌లో బిరియాని తినేందుకు వసతిగృహం కిటికీ కమ్మీలు ఊడతీసి నాలుగో అంతస్తు నుంచి పైపుల ద్వారా రెండో అంతస్తుకు చేరుకున్నారు. ఈక్రమంలో మహిధర్‌రెడ్డి కిందపడి తీవ్రంగా గాయపడటంతో వెంటనే అంబులెన్స్‌లో రుయా ఆసుపత్రికి తరలించారు. ఎస్సై అనిత, ఏఎస్సై నాగమణి కళాశాలకు చేరుకుని పరిశీలించారు. ఘటనపై వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి, చెంగల్‌రెడ్డి, వినోద్, ప్రేమ్‌కుమార్, యశ్వంత్‌రెడ్డి తదితరులు బుధవారం కళాశాల ఎదుట ఆందోళన చేశారు. విద్యార్థులకు భద్రత, రుచికరమైన ఆహారం అందించడంలేదని ఆరోపించారు. విద్యార్థులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

ప్రయాస లేకుండా చేతికి పత్రం

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన వారు ఏటా జీవన ప్రమాణ పత్రం పొందాలి. వాటి కోసం పింఛనుదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ నానా తంటాలు పడేవారు. ఆ పద్ధతికి స్వస్తి పలికేందుకు కేంద్ర ప్రభుత్వం 'జీవన్ ప్రయాణ్ యాప్'ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దాని ద్వారా సులువుగా ధ్రువపత్రాన్ని పొందేలా ప్రణాళిక సిద్ధం చేసింది.

ధ్రువపత్రం పొందడం ఇలా..

⏩ యాప్‌లో ఆధార్ సంఖ్య, చరవాణి నంబరు, ఈ మెయిల్ ఐడీ నమోదు చేయగానే పింఛనుదారుల పూర్తి వివరాలు ప్రత్యక్షమవుతాయి. ⏩ పేరు, పీపీవో సంఖ్య, బ్యాంకు డిపార్ట్‌మెంట్, పింఛను మంజూరు ఏజెన్సీ వివరాలు పొందుపరచాలి. ⏩ తర్వాత ఫేస్ స్కాన్ చేస్తే లైవ్ సర్టిఫికెట్ జనరేట్ అనే సందేశం వస్తుంది. ⏩ గతంలో జీవన పత్రం పొందిన వారు వివరాలను కొత్తగా నమోదు చేయాల్సి ఉంటుంది.

రిజిస్ట్రేషన్ విధానం ఇదీ...

⏩ గూగుల్ ప్లే స్టోర్‌లో 'జీవన్ ప్రయాణ్' యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ⏩ ఆధార్, చరవాణి నంబరు, ఈ మెయిల్ ఐడీ నమోదు చేసి లాగిన్ అవ్వాలి. ⏩ చరవాణికి వచ్చిన ఓటీపీ ఎంటర్ చేయగానే ముఖ ధ్రువీకరణ అడుగుతుంది. ⏩ అనంతరం పచ్చటి గీతతో సర్కిల్ వచ్చి సక్సెస్ అనే సందేశం వస్తే రిజిస్ట్రేషన్ పూర్తయినట్లే.

వీరికి ఊరట..

గూడూరు, సూళ్లూరుపేట, సత్యవేడు ఇతర దూర ప్రాంతాల నుంచి వృద్ధులు ఈ పత్రాల కోసం సమీప పట్టణాలకు వస్తుంటారు. యాప్ రావడంతో వారికి ప్రయాస తగ్గనుంది.

మూడు ప్రత్యేక కౌంటర్లు..

డిసెంబర్‌లోగా కేంద్ర, ఫిబ్రవరిలోగా రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులు పత్రాలు సమర్పించాలి. తిరుపతి జిల్లా ఖజానా కార్యాలయంలో జనవరి నుంచి 3 నమోదు కేంద్రాలు, యూనియన్ ప్రతినిధులు వేరేగా కౌంటర్లు ఏర్పాటు చేస్తారు. **- లక్ష్మీకర్ రెడ్డి, డీటీఓ**

జిల్లాలో వివరాలు..
ఉప ఖజానా కార్యాలయాలు - 12
పింఛనుదారులు - 17,626

104FM Tirupati ఈ FM 104 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
లీగల్ ప్రకటనలు
ఈనాడు క్లాసిఫైడ్స్
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
పదవీ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
జి.ఎస్.టి. 5% అదనం
ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

పోస్టరు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్ తదితరులు

22 నుంచి 27 వరకు మిషన్ శక్తి కార్యక్రమాలు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: మహిళా భద్రత, రక్షణ-సాధికారత కోసం ఈ నెల 22 నుంచి 27 వరకు నియోజకవర్గ స్థాయిలో మిషన్ శక్తి కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో బుధవారం జరిగిన సమావేశంలో మిషన్ శక్తి బృంద సభ్యులతో కలిసి కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళలపై హింసను అరికట్టి వారు ఆర్థికంగా, సామాజికంగా సాధికారత సాధించేలా కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. ఐసీడీఎస్ పీడీ వెంకటేశ్వరి, డీఎంహెచ్‌వో సుధారాణి, డీఈవో వరలక్ష్మి పాల్గొన్నారు.

పట్టు సాగు విస్తరణ లక్ష్యాలు అధిగమించాలి

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లాలో పట్టు సాగు విస్తరణ లక్ష్యాలను అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని పట్టు పరిశ్రమ శాఖ జేడీ పద్మమ్మ ఆదేశించారు. స్థానిక గంగాసాగరంలోని ఏడీ కార్యాలయంలో బుధవారం అధికారులతో సమీక్షించారు.

ప్రోత్సాహక నగదు రూ.2 కోట్లు విడుదల.. పట్టు రైతులకు శుభవార్త. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పట్టు గూళ్ల ఉత్పత్తి రైతులకు ప్రోత్సాహక నగదు కింద అందజేసేందుకు రూ.2 కోట్లు విడుదలయ్యాయి. ప్రభుత్వం పట్టుగూళ్లకు కిలోకు రూ.50 చొప్పున ప్రోత్సాహక నగదు అందజేస్తోందని జేడీ పద్మమ్మ తెలిపారు.

కంగుంది.. వీధి నాటకం బాగుంది

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: దక్షిణాది రాష్ట్రాలకే కంగుంది వీధి నాటకాలు తలమానికంగా నిలుస్తున్నాయి. జమీందారుల పాలనలో ప్రారంభమైన ఈ నాటక కళ.. గల్లీ నుంచి దిల్లీ వరకు ప్రాచుర్యం పొందింది. ఇంటికో కళాకారుడు అన్నట్లు తయారై తమ ప్రదర్శనలతో శెభాష్ అనిపించుకుంటున్నారు కుప్పం మండలం కొత్తయిండ్లు గ్రామస్థులు. ఇక్కడి యువత సాఫ్ట్‌వేర్ కొలువులు, ఇతర ఉద్యోగాల్లో స్థిరపడినా.. నాటకాలను మాత్రం మరిచిపోకుండా ప్రదర్శిస్తుండటం గమనార్హం.

వీధి నాటకం ప్రదర్శిస్తున్న గ్రామస్థులు

మహాభారత ఉత్సవాలకు డిమాండ్..

త్రిరాష్ట్ర కూడలిలో అటు తమిళనాడు.. ఇటు కర్ణాటక.. ఆంధ్రాలో ఏటా వేసవిలో మహాభారత ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీ. ఈ ఉత్సవాల్లో భాగంగా 18 రోజుల పాటు మహాభారత పర్వాలకు సంబంధించిన నాటకాలను ప్రదర్శించేందుకు కొత్తయిండ్లు వీధి నాటక కళాకారులకు మంచి డిమాండ్ ఉంటుంది.

కళలను రక్షించుకునేందుకే...

నేను బెంగళూరులోని ఓ బ్యాంకులో పని చేస్తున్నా. నెలకు రూ.70 వేలు జీతం తీసుకుంటున్నా. అంతరించిపోతున్న కళలను ఆదరించాలనే లక్ష్యంతో వీధి నాటకాలపై పట్టు సాధించా. మా ఇంట్లో ఐదు తరాలుగా నాటకాల్లో రాణిస్తున్నారు. ఆదాయం రాకపోయినా.. కళలను సంరక్షించుకోవాలనే లక్ష్యంతోనే ప్రదర్శనలు చేస్తున్నా. - హేమాద్రి, బ్యాంకు ఉద్యోగి

ఏయే నాటకాలు ప్రదర్శిస్తారంటే...

సతీసావిత్రి, సత్యహరిశ్చంద్ర, జయంతి, జయలీల, కాంతామణి నాటకాలతో పాటు మహాభారతం, రామాయణ ప్రదర్శనలు చేస్తూ గ్రామస్థులు మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

చిన్నారులకు ప్రత్యేక శిక్షణ

వీధి నాటకాలకు ప్రసిద్ధి గాంచిన కంగుందిని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ గుర్తించింది. సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పది మంది చిన్నారులను ఎంపిక చేసి వారికి ప్రతి నెలా రూ.3 వేల చొప్పున పారితోషికాన్ని అందిస్తున్నారు. ఈ విద్యార్థులకు నాటకాలపై శిక్షణ ఇచ్చేందుకు ముగ్గురు గురువులకు రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకు ప్రతి నెలా గౌరవ వేతనం ఇస్తున్నారు.

జిల్లాలో ఎస్సైల బదిలీ

పలువురు పీఎస్ఐలకు పోస్టింగ్

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: జిల్లాలో ఎస్సైలను బదిలీ చేస్తూ బుధవారం ఎస్పీ తుషార్ డూడి ఉత్తర్వులు జారీ చేశారు. రెగ్యులర్ ఎస్సైలను బదిలీ చేయడంతో పాటు శిక్షణ నిమిత్తం వివిధ పోలీసు స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న ప్రొబెషనరీ ఎస్సైలకు వివిధ స్టేషన్‌లలో విధులు కేటాయించారు.

ప్రొబెషనరీ ఎస్సైలు

ఎస్సై	ప్రస్తుత సర్కిల్	బదిలీ స్థానం
వి. మణికంటేశ్వరరెడ్డి	పుంగనూరు రూరల్	ఎన్. ఆర్. పేట
కె. బి. చందనప్రియ	చిత్తూరు ఈస్ట్	బైరెడ్డిపల్లి
కె. మధుసూదన్	కల్లూరు	రొంపిచెర్ల
బి. జయశ్రీ	పలమనేరు రూరల్	ఐరాల
ఎ. మారెప్ప	పలమనేరు రూరల్	పంజాణి
వి. అశోక్‌కుమార్	చిత్తూరు వెస్ట్	చిత్తూరు తాలూకా
ఎన్. రమేష్	కార్వేటినగరం	సోమల
ఎన్. మల్లికార్జున	నగరి రూరల్	నింద్ర
డి. తేజస్విని	చిత్తూరు వెస్ట్	కార్వేటినగరం

రెగ్యులర్ ఎస్సైలు

ఎస్. షేక్షావలి	సోమల	వి. కోట
కె. నాగసౌజన్య	ఎన్. ఆర్. పేట	చిత్తూరు డీటీసీ
కె. శివశంకర్	సోమల	చిత్తూరు మహిళా
బి. సుబ్బారెడ్డి	రొంపిచెర్ల	చిత్తూరు క్రైం
ఎ. చిరంజీవి	తవణంపల్లె	చిత్తూరు 1వ పట్టణం
డి. శ్రీనివాసులు	గుడిపాల	సదుం
టి. వెంకటసుబ్బయ్య	వెదురుకుప్పం	చిత్తూరు వీఆర్
పి. శ్రీనివాసరావు	చిత్తూరు వీఆర్	చిత్తూరు డీటీసీ
హెచ్. నాయక్	చిత్తూరు వీఆర్	తవణంపల్లె
జి. నవీన్‌బాబు	చిత్తూరు వీఆర్	వెదురుకుప్పం
కె. ఎస్. పార్థసారథి	చిత్తూరు వీఆర్	చిత్తూరు క్రైం
ఎన్. మునికృష్ణ	చిత్తూరు వీఆర్	చిత్తూరు క్రైం

అతివ.. ఆర్థిక స్వావలంబన

రాణిస్తున్న మహిళలు

పుత్తూరు, న్యూస్‌టుడే: ఒకప్పుడు మహిళలు వంటింటికే పరిమితమయ్యే వారు.. ఎక్కడో కొన్ని చదువుకున్న మహిళలు మాత్రం ఉద్యోగాలు, వ్యాపారాలు సాగించి రాణించేవారు.. నేడు కాలం మారింది.. స్వయం సహాయక సంఘాల ప్రోత్సాహంతో ప్రతి మహిళా ఆర్థికంగా స్థిరపడి ఇంటి యజమానికి సమానంగా సంపాదించి కుటుంబ జీవన ప్రమాణాలు పెరిగేందుకు దోహదపడుతున్నారు.. పుత్తూరు పట్టణ పరిధిలో పలువురు మహిళలు వ్యాపారాల్లో రాణిస్తూ ఆర్థికంగా బలపడి ఆదర్శంగా నిలిచారు.

కట్టెల బ్యాగుల తయారీతో..

గేటుపుత్తూరులోని గుండ్లపుత్తూరుకు చెందిన చంద్రశేఖర్, శివపూర్ణ భార్యాభర్తలు. పనులకు వెళ్తే గానీ పూట గడవని దయనీయ స్థితి. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నేపథ్యంలో శివపూర్ణ రాస్ సంఘంలో సభ్యురాలిగా చేరి పొదుపు చేశారు. రాస్ సంస్థ నిర్వహిస్తున్న చేతివృత్తుల శిక్షణలో భాగంగా టైలరింగ్ నేర్చుకున్నారు. తర్వాత చిన్నచిన్న పనులు చేస్తూ వచ్చారు. అనంతరం ఆమె బ్యాంకులో రుణం పొంది కట్టెల బ్యాగులు తయారు చేయడం మొదలు పెట్టారు. తర్వాత ఆమె ఆదాయం రెట్టింపైంది. తీసుకున్న రుణం సకాలంలో చెల్లించడంతో ఆమెకు బ్యాంకు అధికారులు కట్టెల బ్యాగులు తయారు చేసే యంత్రం కొనుగోలుకు రుణం మంజూరు చేశారు. ప్రస్తుతం ఆమె తయారు చేసిన ఈ బ్యాగులు పుత్తూరు, తిరుపతి పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. నెలకు రూ.20 వేలు ఆదాయం సంపాదిస్తూ ఆర్థికంగా ఎదిగి నిలదొక్కుకున్నానని ఆమె పేర్కొన్నారు.

ఆర్యా వర్క్స్‌తో..

పుత్తూరు పట్టణం బెస్తవీధికి చెందిన జయసుధ పదేళ్ల క్రితం ఇబ్బందులు పడేవారు. 2008లో స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా చేరి పొదుపు ప్రారంభించారు. ఆర్యావర్క్స్ నేర్చుకున్నారు. అలా నేర్చుకున్నాక బ్యాంకులో రూ.4.50 లక్షల రుణం తీసుకుని వ్యాపారం ప్రారంభించారు. ప్రస్తుతం ఆమె అన్ని ఖర్చులు పోను నెలకు రూ.25 వేలు ఆదాయం ఆర్జిస్తున్నారు. మరో ఇద్దరికి ఉపాధి కల్పించి ఆదర్శంగా నిలిచారు. నేడు కుటుంబం ఎలాంటి ఆర్థిక సమస్య లేకుండా ఆనందంగా గడుపుతున్నానని జయసుధ పేర్కొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

ఆలయం ఎదుట సినీనటి శ్రియ

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని బుధవారం సుప్రభాతసేవలో సినీనటి శ్రియ దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో ఐపీఎస్ అధికారి విశాల్ గున్ని, కర్ణాటక మాజీ మంత్రి కె.ఈశ్వరప్ప, తితిదే బోర్డు సభ్యుడు నరేష్‌కుమార్ దర్శించుకున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీ భూమినాథన్, అధికారులు

అంతరాయంలోనూ ప్రయాణికులకు సేవలు

రేణిగుంట, న్యూస్‌టుడే: ఇండిగో సంస్థలో ఏర్పడిన సంక్షోభ కారణంగా ఏర్పడిన అంతరాయంలోనూ తాము, ఇండిగో సంస్థ ప్రయాణికులకు సేవలు అందించినట్లు రేణిగుంట విమానాశ్రయ సంచాలకుడు భూమినాథన్ తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 5, 6 తేదీల్లో ఇండిగో విమానాల రాకపోకల్లో తీవ్ర అంతరాయాలు చోటుచేసుకున్నట్లు తెలిపారు. ఆ సమయంలో ప్రయాణికులకు భోజనం, నీరు, సీటింగ్, వసతి, పూర్తి రీఫండ్, క్యాబ్‌లు, అవసరమైన ప్రత్యామ్నాయ ప్రయాణ సౌకర్యాలు వంటి సేవలను ఏఏఐ, ఇండిగో కలిసి అందించినట్లు వివరించారు. డిసెంబర్ 7వ తేదీ నుంచి ఇండిగో కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకుని, అన్ని షెడ్యూల్ విమానాలు నడుస్తున్నట్లు తెలిపారు. బుధవారం ఇక్కడి పరిస్థితిని డీజీసీఏ నుంచి డీడీజీ దొరైరాజ్ ప్రత్యేకంగా పరిశీలించారన్నారు. ఆక్యుపెన్సీ కారణంగా ఇండిగో సంస్థ సాయంత్రం వేళల్లో హైదరాబాద్ నుంచి ఇక్కడికి రాకపోకలు సాగించే సర్వీసును రద్దు చేసినట్లు తెలిపారు. సమావేశంలో సీఐఎస్ఎఫ్ సీఏఎస్‌వో అనురాగ్‌యాదవ్, విమానాశ్రయ అధికారులు హేమంత్ కశ్యప్, ప్రణయ్‌రెడ్డి, మన్‌దీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ఉద్యమంలా విస్తరించాలి

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయాన్ని ఉద్యమంలా విస్తరించాలని ప్రకృతి వ్యవసాయ పథకం జిల్లా పథక మేనేజరు వాసు పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా కార్యాలయంలో క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. అనంతరం తవణంపల్లె మండలం పల్లెవేరులో ప్రకృతి వ్యవసాయం పంటలు, పొలంలో బీజామృతం, ద్రవ జీవామృతం తయారీని పరిశీలించారు.

నగదు జమకాని అర్చకులు 12న హాజరుకావాలి

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: ధూపదీప నైవేద్య పథకం (డీడీఎన్ఎస్) ద్వారా జిల్లాలోని 99 మంది అర్చకులకు నగదు అందలేదు. నగదు జమలో నెలకొన్న సాంకేతిక సమస్యల పరిష్కారం నిమిత్తం ఈ నెల 12న చిత్తూరులోని జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయంలో సమావేశం జరగనుంది. అర్చకులు తప్పక ఈ సమావేశానికి హాజరుకావాలని జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షుడు వేణుగోపాల్ బుధవారం ఓ ప్రకటనలో కోరారు.

ఉద్యాన రైతులకు రాయితీపై యాంత్రీకరణ పరికరాలు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లాలోని ఉద్యాన రైతులకు రాయితీపై యాంత్రీకరణ పరికరాలు అందజేస్తామని ఉద్యాన శాఖ డీడీ మధుసూదనరెడ్డి బుధవారం తెలిపారు. యాంత్రీకరణ పథకం కింద 50 శాతం రాయితీపై మినీ ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, పవర్ స్ప్రేయర్లు, ట్రాక్టర్‌తో నడిచే స్ప్రేయర్లు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ పథకానికి నిధుల కొరత లేదని, పరికరాలు కావలసిన రైతులు రైతు సేవా కేంద్రాల సహాయకులు, ఉద్యానశాఖ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

సేవలు ఎలా ఉన్నాయి.. గణేశా..?

దేవాలయాల్లో అందిస్తున్న సేవలపై భక్తుల నుంచి అభిప్రాయ సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సాధారణంగా ఏవైనా ఫిర్యాదులు ఉంటే భక్తులు ఆలయంలోని ఫిర్యాదుల పెట్టెలో వేస్తుంటారు. తాజాగా ప్రభుత్వ ఆదేశాలతో కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో దర్శనానంతరం భక్తుల నుంచి సిబ్బంది ఫోన్ నంబర్లు సేకరిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రవేశించినప్పటి నుంచి దర్శనం ముగిసి బయటకు వచ్చే వరకు సేవలు ఎలా ఉన్నాయని తెలుసుకునేందుకు తొలిగా వారి నంబర్లు సేకరిస్తున్నారు. ఇందుకు ఆలయ ప్రాంగణంలో ముగ్గురు సిబ్బందిని నియమించారు. **-ఈనాడు, చిత్తూరు, న్యూస్‌టుడే, కాణిపాకం**

డిస్కం ఉద్యోగుల కార్యవర్గ ఎన్నిక

చౌడేపల్లె, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యుత్తు ఉద్యోగుల సంఘం 327(ఐఎన్‌టీయూసీ) తిరుపతి డిస్కం పరిధిలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవీ రాఘవరెడ్డి తెలిపారు. బుధవారం బోయకుండ వద్ద డిస్కం పరిధిలోని ఉమ్మడి చిత్తూరు, కడప, నెల్లూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల డిస్కం సర్వసభ్య సమావేశం జరిగింది. అధ్యక్షుడిగా లక్ష్మీకాంత్ రెడ్డి (కర్నూలు), కార్యదర్శిగా ఆర్.మురళిధర్(తిరుపతి), వర్కింగ్ అధ్యక్షుడిగా ప్రహ్లాద ఆచారి(అనంతపురం), కోశాధికారిగా ఎ.గోపీనాథ్(నెల్లూరు), ఉపాధ్యక్షుడిగా ఎం.వెంకటాచలపతి(కడప) ఎన్నికైనట్లు ప్రకటించారు.

జీఆర్‌టీలో డాజ్లింగ్ డైమండ్ ఉత్సవాలు

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: ఆకర్షణీయమైన ఆభరణాల బ్రాండ్లతో వినియోగదారులను మరింత ఆకట్టుకొనేందుకు జీఆర్‌టీ జ్యువెలర్స్ 'ది డాజ్లింగ్ డైమండ్ ఫెస్టివల్'ను ఘనంగా ఆవిష్కరించింది. ఈ సీజన్‌లో ఆకర్షణీయమైన ఆఫర్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించింది. డైమండ్, అన్‌కట్ డైమండ్ విలువపై (సాలిటైర్స్ మినహా) 25% వరకు ఆకర్షణీయమైన తగ్గింపును, అలాగే ప్లాటినం ఆభరణాల మేకింగ్ ఛార్జీలపై ఫ్లాట్ 30% తగ్గింపును పొందవచ్చని, ఇతర విభాగాల్లోనూ రాయితీలు అందుపుచ్చుకోవాలని సంస్థ ఎండీలు ఆనంద్ అనంత పద్మనాభన్, రాధాకృష్ణన్‌లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

గ్రామాలకు నిరంతర వెలుగులు: సీజీఎం

చిత్తూరు(మిట్టూరు), వెదురుకుప్పం, న్యూస్‌టుడే: పట్టణాలు, గ్రామాల్లోనూ త్రీఫేజ్ విద్యుత్తు సరఫరాతో నిరంతర వెలుగులు రానున్నాయని ఎస్పీడీసీఎల్ సీజీఎం రమణాదేవి పేర్కొన్నారు. ఆర్డీఎస్ఎస్ (రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టారు స్కీమ్) పథకం ద్వారా త్రీఫేజ్ విద్యుత్తు సరఫరాకు జిల్లాలో శరవేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. వెదురుకుప్పం మండలం గొడుగుచింత, చవటకుంట ఫీడర్ల పరిధిలో నిర్మించిన లైన్లకు సరఫరా(ఛార్జింగ్)ను బుధవారం ప్రారంభించామన్నారు. 15 గ్రామాలకు త్రీఫేజ్ విద్యుత్తు అందుబాటులోకి వచ్చిందని చెప్పారు.

రోడ్డు దాటాలంటే.. వాహనం తడవాల్సిందే

తవణంపల్లె మండలం వెంగంపల్లి వద్ద ఐరాల వెళ్లే మార్గంలో ప్రధాన రోడ్డు చెరువు నీటితో నిండింది. వర్షాలకు గ్రామం వద్ద ఉన్న చెరువు పొంగిపొర్లుతోంది. నీరు ప్రధాన రోడ్డుపై పారుతుండటంతో వాహన చోదకులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- ఈనాడు, చిత్తూరు

కుప్పంలో ఇంతే.. ప్రజలకు చింతే!

ప్రభుత్వ కార్యాలయాలను పార్కింగ్ స్థలాలుగా మార్చేసుకుంటున్నారు కొందరు ఉద్యోగులు. మరికొందరు ఎలక్ట్రిక్ వాహనాలను ఛార్జింగ్ చేసుకుంటున్నారు. కుప్పం మండల కార్యాలయంలో సమావేశపు గది సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలను ఇలా పార్కింగ్ చేయడంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు పడాల్సి వచ్చింది.
- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

క్లికర్‌తో క్లిక్..

❖ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై దృష్టి
❖ లీప్ యాప్‌లో తల్లిదండ్రులకు హోంవర్క్

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: తరగతి గదిలో బోధన ఎంత మంది విద్యార్థులు ఏ స్థాయిలో విన్నారో.. విన్నదాన్ని ఏ మేరకు అవగాహన చేసుకున్నారో.. పాఠం మరోసారి బోధించాలా?.. ఎవరికి మరోసారి బోధన అవసరం.. తదితర అంశాలను, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు తెలుసుకోవడానికి విద్యాశాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వినియోగిస్తున్న లీప్ యాప్‌ను అనుసంధానం చేసి వారి చరవాణికి నోటిఫికేషన్లు ఇవ్వనున్నారు. ఆ నోటిఫికేషన్‌లో తరగతి గదిలో పాఠ్య బోధనను చూపనున్నారు. విద్యార్థులు, మొబైల్ నోటిఫికేషన్ ద్వారా సంక్షిప్త సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ఇది విద్యార్థి మదింపు తెలుసుకోవడానికి వీలుంటుంది. అందులో భాగంగా బుధవారం చిత్తూరు నగరంలోని సంతపేట నగరపాలకోన్నత పాఠశాల, తవణంపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా పరిశీలించారు. తిరుపతి, గూడూరు పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. ఇతర పాఠశాలల్లో దశల వారీగా అమలు చేయనున్నారు. అభివృద్ధి చెందిన దేశాల పాఠశాలల్లో ఈ విధానాన్ని ఇప్పటికే అమలు చేస్తున్నారు. తరగతి గదిలో బోధనను క్లికర్ ఆధారంతో తల్లిదండ్రులు కూడా తమ పిల్లల స్థాయి అంచనా వేయడానికి వీలుంటుంది.


తిరుపతిలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రయోజనాలు ఇలా..

- తరగతిలోని ప్రతి విద్యార్థి స్పందన తెలుసుకోవచ్చు.
- పిల్లల అభ్యసన సామర్థ్యం, అవగాహన స్థాయిపై అంచనా వేయొచ్చు.
- తప్పు జవాబు చెప్పిన విద్యార్థికి అవసరమైతే ఆ పాఠ్యాంశాన్ని మరోసారి బోధించాలి.

రేపు పారా ఒలింపిక్ క్రీడా పోటీలు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: దివ్యాంగ పిల్లలకు చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పారా ఒలింపిక్ క్రీడా పోటీలను జిల్లా స్థాయిలో ఈ నెల 12న నగరంలోని మెసానికల్ మైదానంలో నిర్వహించనున్నట్లు సమగ్ర శిక్షా ఏపీసీ వెంకటరమణ బుధవారం తెలిపారు. అండర్-17, 20 విభాగాల్లో 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 1,500 మీటర్ల పరుగు పందెం, జావెలిన్ త్రో, షాట్‌పుట్, హైజంప్, లాంగ్ జంప్ పోటీలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే దివ్యాంగ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కోటి సంతకాల పత్రాలు అందజేత

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైకాపా చేపట్టిన కోటి సంతకాల పత్రాలను బుధవారం జిల్లా పార్టీ కార్యాలయానికి చేరవేశారు. మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరు నియోజకవర్గంలో సేకరించిన సంతకాల పత్రాలతోపాటు ఇతర నియోజకవర్గాల సమన్వయకర్తలు సేకరించిన పత్రాలను జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డికి అందజేశారు.

పత్రాలను వైకాపా జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డికి అందజేస్తున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులు

సౌర ఫలకాల ఏర్పాటు షురూ..!

- రెండు కంపెనీల ఎంపిక
- ఎస్సీ, ఎస్టీల ఆవాసాల్లో 22 వేల సర్వీసులు
- ఎస్పీడీసీఎల్ కసరత్తు

న్యూస్‌టుడే, చిత్తూరు (మిట్టూరు)

వినియోగదారుల విద్యుత్తు బిల్లులు తగ్గించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్యఘర్ పథకానికి శ్రీకారం చుట్టింది.. ఇంటి పైకప్పుపై సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకునే ఓసీ, బీసీ సర్వీసుదారులకు రాయితీ అందిస్తోంది.. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సౌర ఫలకాలు అమర్చుతోంది.. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ సర్వీసులకు సౌర ఫలకాల ఏర్పాటుకు రెండు కంపెనీలను ఎంపిక చేశారు. . విద్యుత్తు శాఖ చిత్తూరు అర్బన్, రూరల్ డివిజన్లకు క్రాంప్టన్ కంపెనీ, పుంగనూరు డివిజన్‌కు సరళ ఇన్‌ఫ్రాను ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులు ఎంపిక చేశారు.

ఇక వేగవంతమే..

సౌర విద్యుత్తుపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది. దీన్ని ప్రజలకు చేరువ చేయాలన్నదే పీఎం సూర్యఘర్ పథకం లక్ష్యం. ఎస్సీ, ఎస్టీ విద్యుత్తు వినియోగదారులకు పీఎం సూర్యఘర్ పథకంలో ఉచితంగా సౌర ఫలకాల ఏర్పాటు వేగవంతం కానుంది. దీనికి 26 వేల మంది విద్యుత్తు సర్వీసుదారులు ఆసక్తి చూపారు. ఈ మేరకు అంగీకార పత్రాలను విద్యుత్తు శాఖ అధికారులకు అందజేశారు.

జిల్లాలో ఎస్సీ, ఎస్టీల గృహ సర్వీసులు..

- మొత్తం: 84,150
- అంగీకార పత్రాలు అందజేసినవారు: 26,200 మంది

త్వరలో కంపెనీలతో సమీక్ష..

సౌర ఫలకాల ఏర్పాటుకు ఎంపికైన కంపెనీల ప్రతినిధులతో త్వరలో సమావేశం నిర్వహిస్తాం. గ్రామాల వారీగా సేకరించిన అంగీకార పత్రాలు కంపెనీలకు అందజేస్తాం. ఫలకాల ఏర్పాటు ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకుంటాం.
- ఇస్మాయిల్ అహ్మద్, ఎస్ఈ

బాలిక అపహరణ, అత్యాచారం కేసులో 20 ఏళ్ల జైలు


మణి

చిత్తూరు(న్యాయవిభాగం), న్యూస్‌టుడే: బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ బుధవారం స్థానిక జిల్లా పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎం.శంకరరావు తీర్పు చెప్పారు. ప్రత్యేక పీపీ మోహనకుమారి కథనం మేరకు వెదురుకుప్పం మండలం కాపుమొండి వెంగనపల్లెకు చెందిన మణి(32) మేస్త్రీ. అదే మండలానికి చెందిన ఓ బాలికతో పరిచయం పెంచుకుని ప్రేమిస్తున్నానని, తను చెప్పిన మాట వినకపోతే మీ తల్లిదండ్రులను చంపేస్తానని బెదిరించాడు. 2020 డిసెంబరు 10న తన ద్విచక్ర వాహనంలో భాకరాపేట వేంకటేశ్వరస్వామి ఆలయానికి ఆ బాలికను తీసుకెళ్లి అక్కడ బలవంతంగా పెళ్లి చేసుకుని ఆపై పలుమార్లు శారీరకంగా అనుభవించాడు. ఆ బాలిక ఈ విషయాన్ని తన తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా తెలియజేయాలని ప్రయత్నించగా ఫోన్ పగలగొట్టాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు వెదురుకుప్పం పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టి నిందితుడు మణిని అరెస్టు చేసి అతడిపై పోక్సో కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. పూర్వాపరాలు పరిశీలించాక నేరం రుజువు కావడంతో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.4,500 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. బాధితురాలికి ఒక లక్ష రూపాయలు నష్ట పరిహారం ప్రభుత్వం తరపున అందజేయాలని కలెక్టర్‌ను ఆదేశిస్తూ ఆ తీర్పులో పేర్కొన్నారు. కోర్టు లైజనింగ్ ఆఫీసర్‌గా రామచంద్ర వ్యవహరించారు.


10వ వర్ధంతి
మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన
కీ॥శే॥ డా॥ కంటేపులి జనార్ధన్ గారు
మా నుండి దూరమై నేటికి 10సం॥ లు గడిచినను
మీ జ్ఞాపకాలు మా మదిలో పదిలం. మీ పవిత్ర ఆత్మకు
శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ...
భార్య: డా॥ కంటేపులి సుగుణమ్మ
Retd. R.M.O, Govt. Maty. Hospital, Tirupati
కుమారుడు: కె.రిషి అరవింద్ M.Tech.,
కోడలు: కె.కరుణశ్రీ B.Tech.,
కుమార్తెలు: అల్లుళ్ళు:
డా॥ కె.సుజన - డా॥ జి.సురేష్
M.D., OBG. M.D., STD & Derm
డా॥ కె.శృతిభాగ్యం - డా॥ బి.శ్రీనివాసరావు
M.S., Opth. M.D., SVIMS
మనుమలు- మనుమరాండ్రు
కీ॥శే॥ డా॥ కంటేపులి జనార్ధన్ గారు
Retd. Regional Director, Medical & Health Services, Guntur
జననం: 07.10.1949 - మరణం: 11.12.2015

EENADU eClassifieds

EDUCATION
LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 93812 87629.

FINANCIAL SERVICES
INTEREST FREE TRADE Loans Arranged from Shriram and Kapil Chits & 2nd Mortgage Loans also arranged. Ph: 70136 98363.

JOBS
తిరుపతిలోని ప్రముఖ కంపెనీకి బిజినెస్, రిటైర్డ్‌పర్సన్స్, వివాహితులు & యువత కావలెను. Age: 30 to 65, Qua: Inter to PG ✆ 7675095860

తిరుపతిలో గవర్నమెంట్ సెక్టార్‌లో నడుపు ఎలక్ట్రికల్ కన్‌స్ట్రక్షన్ వర్క్‌లో పనిచేయుటకు ఎలక్ట్రీషియన్స్ కావలెను. Con: 95421 94369.

మార్కెటింగ్ సేల్స్‌మెన్ & MIS సిస్టమ్ ఆపరేటర్ కావలెను. శ్రీ వినాయక ఏజెన్సీస్, చిత్తూరు, తిరుపతి. వయస్సు: 20 నుండి 25 రియల్‌మీ, నోకియా, ఇన్‌ఫినిక్స్, నాయిస్, mi. Cont: 9704707019, 9885211199.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

12న పిల్లలకు ఉచిత వైద్య శిబిరం

చిత్తూరు(జిల్లా పంచాయతీ), గుడిపాల, న్యూస్‌టుడే: పిల్లల గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించి ఈ నెల 12న(శుక్రవారం) ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నామని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ బుధవారం తెలిపారు. గుడిపాల మండలం బొమ్మసముద్రం పీహెచ్‌సీ ఆవరణలో ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 2 వరకు బెంగళూరు వైదేహీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సహకారంతో వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. 18 ఏళ్ల లోపు పిల్లలకు గుండె, శ్వాసకోశ సంక్రమణ తదితర వ్యాధులు ఉన్న వారికి పరీక్షలు నిర్వహిస్తారని, అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్స చేస్తారని ఆయన వివరించారు.

వెలిగిన వీధి దీపాలు

స్పందనకు వందనం

పట్టణ శివారులోని ఇందిరమ్మ కాలనీలో వీధిదీపాలు వెలగని సమస్యపై అధికారులు స్పందించి మరమ్మతులు చేసి వెలిగించారు. కొన్నిచోట్ల కొత్త దీపాలు అమర్చారు. - న్యూస్‌టుడే, నగరి

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, వెదురుకుప్పం: సమస్య: పచ్చికాపల్లం కూడలిలో ఓ ప్రైవేటు టెలికాం సంస్థ కేబుల్ ఏర్పాటుకు తీసిన గోతులు పూడ్చకపోవడంతో తిప్పలు పడుతున్నాం. **-మార్కొండారెడ్డి, స్థానికుడు**

సమాధానం: సంబంధిత సంస్థకు సమాచారం ఇచ్చి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూస్తాం. **-వెంకటేశు, పంచాయతీ కార్యదర్శి**

న్యూస్‌టుడే, పాలసముద్రం: సమస్య: గంగమాంబపురం పంచాయతీ పరిధి దళితవాడలో తాగునీటి వృథా అరికట్టాలి. **-గ్రామస్థుడు**

సమాధానం: పైపులైనుకు మరమ్మతు చేయించి నీటి వృథా అరికడతాం. **-సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి**

న్యూస్‌టుడే, బంగారుపాళ్యం: సమస్య: చిత్తూరు-పలమనేరు హైవేలో మాధవనగర్ నుంచి బంగారుపాళ్యం వరకు ఏర్పాటు చేసి సూచిక బోర్డులు వంగిపోయాయి **-రాజేష్, వాహన చోదకుడు**

సమాధానం: ఆర్అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సూచిక బోర్డులు సరిచేయిస్తాం. **-శ్రీనివాసులు, సీఐ**

సీఆర్ రెడ్డి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న ట్రస్టు సభ్యులు, విద్యార్థులు

బహుముఖ ప్రజ్ఞాశాలి సీఆర్ రెడ్డి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్య, సాహిత్య, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసిన మహనీయులు కట్టమంచి రామలింగారెడ్డి అని సీఆర్ రెడ్డి స్మారక ట్రస్ట్ సమన్వయకర్త శ్రీధర్‌రెడ్డి అన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి సీఆర్‌రెడ్డి జయంతి సందర్భంగా బుధవారం స్థానిక బీవీరెడ్డి పార్కులోని ఆయన సమాధి వద్ద నివాళులర్పించారు. కలెక్టర్ బంగ్లా వద్దనున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా వాసి అయిన సీఆర్‌రెడ్డి జీవితాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. అనంతరం విజయం జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో వక్తలు ప్రసంగించారు. కట్టమంచి బాలకృష్ణారెడ్డి, ఉమాపతిరెడ్డి, సహదేవనాయుడు, భాస్కర్, శ్రీనివాసమూర్తి, అరుణకుమారి, మల్లిఆచారి, మునస్వామి తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరులోనే వాహన ఫిట్‌నెస్ కేంద్రం

పుత్తూరు: స్థానిక ఎంవీఐ కార్యాలయంలో ఉన్న వాహన ఫిట్‌నెస్ కేంద్రం బంగారుపాళ్యానికి తరలించడం వల్ల వాహనదారులు ఇబ్బందులను రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి ఈ కేంద్రం ఇక్కడే ఉండేలా ఆదేశాలిచ్చారని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయబాబు బుధవారం తెలిపారు. తాను ఈ మేరకు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశానన్నారు.

సన్మార్గంలో నడవాలి.. చిత్తూరు(సంతపేట): సమసమాజ స్థాపనకు ప్రతిఒక్కరూ సన్మార్గంలో నడవాలని ప్రవచనకర్త రాధా మనోహర్‌దాస్ కోరారు. చిత్తూరు నారాయణి సేవా సమితి ఆధ్వర్యంలో నాగయ్య కళాక్షేత్రంలో భజగోవిందంపై ప్రవచన కార్యక్రమం బుధవారం కొనసాగింది.

ప్రత్యేకత చాటుతున్నారు

● నైతిక విలువలకు ప్రాధాన్యం
● సేవా రంగాల్లో రాణింపు

న్యూస్‌టుడే, చిత్తూరు(సంతపేట)

ఒకవైపు ఇంటి పనులు, మరోవైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ.. సమాజంలో ప్రత్యేకంగా నిలబడుతున్నారు మహిళలు. కుటుంబాన్ని, విధుల్ని సమతూకం చేస్తూనే తమ ప్రత్యేకత చాటుతున్నారు.. ఉరుకులు పరుగుల జీవితంలో నిరంతర కృషి, పట్టుదలతో ఆసక్తి ఉన్న రంగాల్లో తమదైన ముద్ర వేస్తున్నారు మహిళలు.

బాలలతో అనురాధ

నీతి కథలు బోధిస్తూ..

గృహిణిగా ఇంటి పట్టున ఉంటున్న ఈ మహిళ.. ఇంటి నుంచే భావిభారత పౌరుల్లో విలువల్ని తీర్చిదిద్దుతున్నారు చిత్తూరు నగరం ఉషానగర్ కాలనీకి చెందిన అనురాధ. బాల్యం నుంచే పిల్లలకు నైతిక విలువలు బోధించాలనే ఉద్దేశంతో గత 30 ఏళ్లుగా ఇంటి వద్ద బాలవికాస్ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. నైతిక విలువలు, నీతికథలు, మానవీయ విలువల గురించి పిల్లలకు తెలియజేస్తున్నారు. వేసవిలో చిత్రలేఖనం, సంగీతం, యోగాలో శిక్షణను అందిస్తున్నారు. శిబిరం ముగింపులో భాగంగా పిల్లలకు పోటీలను నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేస్తున్నారు. ఇంకా ఏటా 25 మంది బాలికలకు ఉపకార వేతనాలు అందిస్తున్నారు. నేటి బాలలే రేపటి పౌరులని.. దేశాభివృద్ధిలో భాగస్వాములని.. ఉత్తమ సమాజ నిర్మాణం కోసం తనవంతు పాత్ర పోషిస్తానని అంటున్నారు అనురాధ.

సోదరిపై అభిమానంతో సాహిత్య సేవ

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న విమల

తెలుగు భాషపై సోదరికి ఉన్న అభిమానానికి గుర్తుగా. సాహిత్య సేవ చేస్తున్నారు చిత్తూరు నగరానికి చెందిన విమల. వృత్తి రీత్యా ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలైన తను.. ప్రవృత్తిగా సాహిత్య సేవ చేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ కవి సమ్మేళనాల్లో పాల్గొని అనేక అవార్డులు అందుకున్నారు. తెలుగు భాషకు సేవ చేయాలన్న సంకల్పం ఉన్న అక్క గీతాంజలి భౌతికంగా లేకున్నా ఆమె లక్ష్యాల్ని ముందుకు తీసుకెళ్తున్నారు. సోదరి పేరిట ఏటా గీతాంజలి స్మారక పురస్కారాలు ప్రదానం చేస్తున్నారు. తెలుగు భాషకు సేవ చేస్తున్న రచయితల్ని సన్మానించి పురస్కారాల్ని అందిస్తున్నారు. ఇంకా నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం జిల్లా అధ్యక్షురాలిగా యువ రచయిత్రులను ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తూ భాషా సామర్థ్యాల్ని వెలికితీస్తున్నారు. నవ రచయిత్రులను తయారు చేయడమే తన ఆశయమని చెబుతున్నారు విమల.

సత్తాచాటి గణతంత్ర పరేడ్‌కు ఎంపికై..

ఎన్‌సీసీ శిక్షణ ఎంతో కఠినమైనది. గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొనడం ప్రతిఒక్క ఎన్‌సీసీ కేడెట్ ఆశయం. ఎన్‌సీసీ శిబిరంలో చేరి ప్రతిభ చూపి గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు ఎంపికైంది పవిత్ర. చిత్తూరు నగరంలోని పీవీకేఎన్ ప్రభుత్వ కళాశాలలో బీకాం తృతీయ సంవత్సరం చదువుతోంది. రైఫిల్ షూటింగ్, డ్రిల్, మ్యాప్ రీడింగ్, ట్రెక్కింగ్ ఇతర అంశాల్లో ప్రతిభ చూపి జాతీయ స్థాయి శిబిరానికి అర్హత సాధించింది. రాష్ట్రంలో పలు ఎన్‌సీసీ బెటాలియన్‌లు ఉన్నాయి. దిల్లీలో జరిగే పరేడ్‌కు రాష్ట్రం నుంచి ఎంపికైన వారిలో పవిత్ర ఒకరు.

మురారి హర్షవర్ధన్‌ను అభినందిస్తున్న బలిజ సంఘ నాయకులు

హర్షవర్ధన్ సాహసం ప్రశంసనీయం

పుత్తూరు, న్యూస్‌టుడే: గేటుపుత్తూరుకు చెందిన స్కేటింగ్ కోచ్ ప్రతాప్ సారథ్యంలో కంటిచూపులేని మురారి హర్షవర్ధన్ స్కేటింగ్‌లో వరల్డ్ రికార్డు సాధించడం అభినందనీయమని బలిజ సంఘ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆ బాలుడిని వారు ఘనంగా సత్కరించారు. చూపు లేకున్నా స్కేటింగ్‌లో నంగిలి నుంచి 220 కిమీ స్కేటింగ్ చేయడం గొప్ప విషయమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. బలిజ సంఘ నాయకులు గోపీరాయల్, రాజేంద్ర, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి భారతి

మానవ హక్కులపై అవగాహన అవసరం

చిత్తూరు(న్యాయవిభాగం), న్యూస్‌టుడే: మానవ హక్కులపై అవగాహన అవసరమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి భారతి పేర్కొన్నారు. మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక దొడ్డిపల్లెలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. మానవ హక్కులను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని, వాటికి భంగం కలిగించరాదని స్పష్టం చేశారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సదస్సులో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ వైద్యుడిపై విచారణ

విచారణాధికారి హనుమంతరావుకు వినతిపత్రం అందజేస్తున్న ఎన్జీవో అసోసియేషన్ సభ్యులు

ఐరాల, న్యూస్‌టుడే: స్థానిక పీహెచ్‌సీ వైద్యుడు రెడ్డెప్ప సిబ్బందిని వేధిస్తున్నారని జిల్లా అధికారులకు ఫిర్యాదులు అందడంతో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ హనుమంతరావు బుధవారం ఇక్కడకు వచ్చి విచారణ చేపట్టారు. సిబ్బంది సెలవు కావాలంటే డబ్బులు అడుగుతున్నారని, రాత్రి వేళ ఏఎన్ఎంలకు డ్యూటీలు వేస్తున్నారని, దురుసుగా ప్రవర్తిస్తున్నారని వచ్చిన ఆరోపణలపై విచారించారు. ఎన్జీవో అసోసియేషన్ చిత్తూరు తాలూకా అధ్యక్షుడు భానుప్రకాష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ మరోసారి దీనిపై విచారణాధికారికి వినతిపత్రం అందజేశారు. విచారణలో సిబ్బంది పేర్కొన్న వివరాలు ఉన్నతాధికారులకు తెలియజేస్తానని డీఐవో తెలిపారు.

హక్కులు, విధులపై అవగాహన తప్పనిసరి

పుత్తూరు, న్యూస్‌టుడే: విద్యార్థినులు హక్కులు, విధుల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గాలి సురేష్‌బాబు పేర్కొన్నారు. పుత్తూరు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. న్యాయవాది అనురాధ, కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ భారతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. * పిల్లరిపట్టు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపల్ ఎన్వీరమణ మాట్లాడారు. తిరుపతి హ్యూమన్ రైట్స్ సొసైటీ ఛైర్మన్ శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సాగర్‌రెడ్డి, కార్యదర్శి రవికుమార్, విభాగాధిపతులు కిషోర్‌కుమార్, అమర్‌నాథ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠ

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: జానకారపల్లె సమీప పోలీస్ క్వార్టర్స్‌లో ఓంశక్తి అమ్మవారి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ బుధవారం వైభవంగా నిర్వహించారు. శిథిలావస్థకు చేరిన ఈ ఆలయాన్ని హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలలో స్థానికులు జీర్ణోద్ధరణ చేశారు. ఈ సందర్భంగా హోమాది క్రతువులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

జ్యోత్స్నను అభినందిస్తున్న హెచ్ఎం మంగపతి, ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు ఎంపిక

పుత్తూరు, న్యూస్‌టుడే: రాచపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థిని జ్యోత్స్న కొవెల్ క్విజ్ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికైందని హెచ్ఎం మంగపతి పేర్కొన్నారు. పాఠశాలలో బుధవారం ఆ విద్యార్థినిని ఆయన అభినందించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపడంతో తిరుపతి డీఈవో కేవీఎన్ కుమార్ నుంచి జ్ఞాపిక, ప్రశంసాపత్రం, నగదు అవార్డు అందుకుందన్నారు. తమ పాఠశాల విద్యార్థిని రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. జ్యోత్స్నకు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

ప్రాణం పోయేలా ఉంది..!

స్థానిక పంచాయతీ కోటమిట్ట హెచ్‌పీ గ్యాస్ గోదాము క్రాస్ వద్దనున్న బస్‌షెల్టర్ ప్రమాదకరంగా మారింది. పైకప్పులోని కమ్మీలు పూర్తిగా బయటకు కనిపిస్తూ ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక ప్రయాణికులు, విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. ఈ షెల్టర్ వద్ద చిత్తూరు, పాలసముద్రం, బలిజ కండ్రిగకు వెళ్లే ప్రయాణికులు, కళాశాల విద్యార్థులు, జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు నీడ కోసం వేచిఉంటారు. ప్రస్తుతం వర్షాలు కురవడంతో నీరు కారడమే కాక అది ఏక్షణమైనా కూలేందుకు సిద్ధంగా ఉంది.

- న్యూస్‌టుడే, పాలసముద్రం

మొక్క ఎండకుండా.. చోదకుడు తడవకుండా

ఊరూరా తిరిగి మొక్కలు విక్రయించి జీవించే వెంకట్రామకృష్ణ తన వ్యాపారాభివృద్ధికి వినూత్నంగా ఆలోచించాడు. చిన్నపాటి ద్విచక్ర వాహనం వెనక ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన ట్రేలో పలు రకాల మొక్కలు ఉంచి విక్రయిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో అవి ఎండకు, వానకు తడుస్తుండటంతో ఇబ్బంది పడ్డాడు. దీంతో వర్షం నుంచి తనకు. ఎండ నుంచి తనతోపాటు మొక్కలకు సైతం నీడ అందించి మొక్కలను రక్షించుకునేందుకు వాహనం పైభాగంలో ప్రత్యేకంగా తయారుచేసిన షీటు ఏర్పాటు చేయించుకున్నాడు. దీంతో ఇటు తనతో పాటు తను విక్రయించే మొక్కలకు రక్షణగా ఉందని కాణిపాకం వద్ద కనిపించిన ఈ చిరు వ్యాపారి తెలిపాడు. **- ఈనాడు, చిత్తూరు**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగన్మోహన్

'యువత మత్తు జోలికెళ్లొద్దు'

చిత్తూరు (వైద్యవిభాగం): సరదా కోసం కొందరు, నిషా కోసం మరికొందరు మత్తు జోలికి వెళ్లి బానిసలుగా మారి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఎమ్మెల్యే జగన్మోహన్ కోరారు. మురకంబట్టు అపోలో విశ్వవిద్యాలయంలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై బుధవారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. మత్తు పదార్థాలు తీసుకుంటే తల్లిదండ్రులకు అవమానమే కాక వారి ఆశలు నీరుగార్చే స్థితికి దిగజారిపోతారన్నారు. టూటౌన్ సీఐ నెట్టికంఠయ్య, చిత్తూరు తాలూకా సీఐ నిత్యబాబు మాట్లాడారు. పోలీసులు, యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ వితరణ.. బంగారుపాళ్యం: బోడబండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ రూపొందించిన స్టడీ మెటీరియల్ ఆ గ్రామానికి చెందిన వెంకటేశ్ బుధవారం వితరణగా అందజేశారని హెచ్ఎం నిర్మల తెలిపారు. సభ్యులు మొగిలయ్య, మాజీ సర్పంచి వెంకటప్ప, ఉపాధ్యాయులు గుణశేఖర్, అబ్దుల్లా పాల్గొన్నారు.

అవగాహన కల్పించండి.. పెనుమూరు: ఉపాధి పథకంలో రైతులు ఉద్యాన పంటల సాగుపై ఆసక్తి చూపేలా అవగాహన కల్పించాలని ఏపీడీ ధనలక్ష్మి కోరారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో నీలకంఠేశ్వర్‌రెడ్డి, ఏపీవో గుణశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు అధిగమిస్తే సర్వతోముఖాభివృద్ధి.. వడమాలపేట: సమస్యలు అధిగమిస్తే సర్వతోముఖాభివృద్ధి సాధించవచ్చునని వెలుగు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శోభన్‌బాబు పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఆదర్శ గ్రామాల ఏర్పాటుపై జరుగుతున్న శిక్షణ పరిశీలించారు. డీపీఎం వెంకటేశ్వర్లు, ఏపీఎం చంద్రబాబు పాల్గొన్నారు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ ఆర్బిట్రేటర్, చిత్తూరు

ARC 11/2024

M/s Dhana Lakshmi Srinivasan Chit Funds (A) Pvt. Ltd., Chittoor Rep. its Branch Manager **- Disputant**

Vs

C.Ravi and others **- Opponents**

To: Opponent 2: K.Bhaskar Reddy, S/o K.Rama Raja Reddy, Hindu, aged about 36 years, Prop. M/s Raja Associates & Durga Net Centre, D.No. 10-163, Gandhi Road Extention, GRN Commercial Complex, Chittoor-517001, Residing at C-142, Perumallapalli (V), Yadamarri (P&M), Chittoor District-517422.

Opponent 3: A.M.Karunakaran, S/o A.M.Kasi Viswanadhan, Hindu, aged about 40 years, Residing at D.No. 14-879, Musafir Khan Street, Chittoor, Pin: 517001.

డిస్‌ప్యూటెంట్ బాకీ మొత్తం రూ.83,083/- రాబట్టుకొనుటకు గాను మీపై దావా దాఖలు చేసిన డిస్‌ప్యూటెంట్‌లో Opponent 2 & 3 అయిన మీరు తేదీ **27-12-2025** ఉదయం 10.30 గంటలకు The Hon'ble Deputy Registrar of Chits, O/o District Registrar, Registrar & Stamps Department, Old Collectrate Compound, Greamspet, Chittoor నందు మీరు హాజరై ఏటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు లేని యెడల మీపై దావా పరోక్షంగా తీర్మానించబడును.

By Order
O/o The Hon'ble Deputy Registrar of Chits, Old Collectrate Compound, Greamspet, Chittoor.

సీఎం రమేష్‌కు చిత్రపటం అందజేస్తున్న ఈవో

గణనాథుడి సేవలో ప్రముఖులు

కాణిపాకం: శ్రీవరసిద్ధి వినాయకస్వామిని బుధవారం ప్రముఖులు దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్.. కుటుంబ సమేతంగా స్వామి వారిని వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం అనంతరం వారికి స్వామివారి చిత్రపటం, శేషవస్త్రం, తీర్థప్రసాదాలు వారికి అందజేశారు. ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈవో పెంచల కిశోర్, ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్ వాసు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయుడు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ.. వడమాలపేట: కన్యకాపురం ఎస్టీ కాలనీలో రూ.20 లక్షలు ఉపాధి హామీ నిధులతో సీసీరోడ్డు నిర్మాణానికి బుధవారం ఎంపీడీవో శేషగిరిరావు భూమిపూజ చేశారు. పీఆర్ ఏఈ నాగేంద్ర, జడ్పీటీసీ సభ్యుడు మురళీధర్‌రెడ్డి, నాయకులు ధనంజేయులు నాయుడు, మునికృష్ణ, కుమార్, ఉదయ్, సుబ్రహ్మణ్యం నాయుడు, చెంగమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

శీతాకాలంలో జాగ్రత్తలు పాటించాలి.. చిత్తూరు(సంతపేట): శీతాకాలంలో ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని మాజీ కౌన్సిలర్ పార్థసారథి నాయుడు కోరారు. స్థానిక ఇరువారం సమీప క్రిస్టియన్ లెప్రసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బుధవారం ఆయన దుప్పట్లు వితరణ చేశారు. ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

గిట్టుబాట ధర కల్పించాలి.. పుత్తూరు: రైతుల పంటలకు గిట్టుబాట ధర కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తులసీరాజన్ కోరారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. రైతు సంఘం నాయకులు కేశవులు, మహీధర్, తిరుపాలయ్య, సీపీఐ నాయకులు సర్దార్, శివ, కృష్ణారెడ్డి, చంద్రబాబు, నవీన్, అన్బు పాల్గొన్నారు.

సహకార సంఘాన్ని పరిశీలించిన డీసీవో.. నగరి, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయం సహకార సంఘాన్ని జిల్లా సహకారశాఖ అధికారి లక్ష్మి బుధవారం సందర్శించారు. సహకార సంఘ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల, జనరిక్ మందులు దుకాణాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

అలరించిన విచిత్ర వేషధారణ

కార్వేటినగరం, న్యూస్‌టుడే: బంగారమ్మ ఆలయంలో గంగమ్మ జాతర పురస్కరించుకుని విశ్రాంత ఉద్యోగులు, యువకులు విచిత్ర వేషధారణలతో గ్రామంలో బుధవారం సందడి చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగులు, యువకులు.. బండ, శక్తి, తోటి వేషధారణలు ధరించి గ్రామంలో కోలాహలంగా కనిపించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్లై, ఉపాధ్యక్షుడు రంగనాథం మొదలియార్, విశ్రాంత ఉద్యోగులు సుబ్రహ్మణ్యం రాజు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

చిత్తూరు గ్రామీణ: రైతుల పంటలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించి, వారి ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజన్ కోరారు. మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పనలో ప్రభుత్వం వైఫల్యం చెందిందంటూ బుధవారం అర్బన్ తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.

'వైద్యకళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలి'

నగరి: రాష్ట్రంలో వైద్యకళాశాలలు ప్రైవేటు పరం చేయడం తగదని, ప్రభుత్వమే నిర్వహించాలని మాజీ మంత్రి రోజా పేర్కొన్నారు. వైకాపా ఆధ్వర్యంలో 'ప్రైవేటు కళాశాలలు వద్దు, ప్రభుత్వమే ముద్దు' నినాదంతో నియోజకవర్గంలో సేకరించిన సంతకాల పత్రాలు బుధవారం తిరుపతికి తరలిస్తున్నామని ఆమె తెలిపారు. నగరి, పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్లు నీలమేఘం, హరి, వైస్ ఛైర్మన్లు బాలన్, జయప్రకాష్, శంకర్ పాల్గొన్నారు. **గంగాధరనెల్లూరు:** మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, నియోజకవర్గ వైకాపా బాధ్యురాలు కృపాలక్ష్మి, నియోజకవర్గ పరిశీలకులు పృథ్వీరెడ్డి జీడీనెల్లూరు నుంచి సంతకాల సేకరణ ప్రతులు జిల్లా నేతలకు అందించడానికి ఏర్పాటు చేసిన వాహనాన్ని ప్రారంభించారు.

ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలి

తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసనలో యూటీఎఫ్ నాయకులు

పుత్తూరు, న్యూస్‌టుడే: సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులందరూ టెట్ రాయాలని ఉత్తర్వులు ఇవ్వడం సరికాదని, దీన్ని వెంటనే రద్దు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు డిమాండ్ చేశారు. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. డివిజినల్ కన్వీనర్ దాసరి మునెయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 2011 నుంచి నియమితులైన ఉపాధ్యాయులు టెట్ రాసి విధుల్లో చేరారని, అంతకు ముందు ఉద్యోగంలో చేరిన వారికి మినహాయింపు ఇవ్వాలన్నారు. ఏపీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయాలని కోరారు. అనంతరం రెవెన్యూ సిబ్బందికి వినతి అందజేశారు. జిల్లా సహాధ్యక్షులు గీత, కార్యదర్శి శేఖర్, జిల్లా, డివిజన్, మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

మద్యానికి డబ్బు ఇవ్వలేదని ఆత్మహత్య

యాదమరి, న్యూస్‌టుడే: మద్యానికి డబ్బులివ్వలేదన్న మనస్తాపంతో పాచిగుంటకు చెందిన రాము కుమారుడు రాజేష్(27) బుధవారం విషం తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కుటుంబీకులు అతడిని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారని, కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొని వ్యక్తి మృతి

వెంకటేష్ (పాత చిత్రం)

యాదమరి: తమిళనాడు రాష్ట్రం పరదరామి సమీప వరదారెడ్డిపల్లికి చెందిన వెంకటేష్(37) యాదమరి నుంచి తన స్వగ్రామానికి తన ద్విచక్ర వాహనంపై మంగళవారం రాత్రి బయల్దేరాడు. నారాయణపురం వద్ద కలప దుంగలు లోడ్ చేసిన ట్రాక్టర్ సిగ్నల్ వేయకుండా, నల్లరంగు ప్లాస్టిక్ కవర్‌తో కప్పి నిర్లక్ష్యంగా రోడ్డుపైనే నిలిపారు. దీన్ని గమనించని వెంకటేష్ తన ద్విచక్ర వాహనంతో ట్రాక్టరు వెనక ఢీకొన్నాడు. తలకు శిరస్త్రాణం ధరించినా తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేశామని ఎస్సై ఈశ్వర్ తెలిపారు.

భర్తకు భోజనం తీసుకెళ్తూ..

నాగమ్మ (పాతచిత్రం)

గంగాధరనెల్లూరు: స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన మూర్తి కూలి. ఆయన భార్య నాగమ్మ(44) అతడికి భోజనం తీసుకుని వెళ్తుండగా నీవా నది సమీపాన పాతరోడ్డులో గుర్తుతెలియని వ్యక్తి నడుపుతున్న ట్రాక్టర్ ఢీకొని తీవ్రగాయాలై పడిపోయింది. స్థానికులు ఆమెను చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

ట్రాక్టర్ స్వాధీనం

కార్వేటినగరం: గుండుగాని హరిజనవాడకు చెందిన డ్రైవర్ మితిమీరిన వేగంతో ట్రాక్టర్ నడుపుతుండ టంతో గాండ్లమిట్ట కూడలిలో బుధవారం నిలువరించి స్వాధీనం చేసుకున్నామని ఏఎస్సై గోవిందస్వామి తెలిపారు.

దాడి చేసిన వారిపై కేసు

కార్వేటినగరం: గాజంకి గ్రామానికి చెందిన నరసింహారెడ్డికి, లోకనాథంరెడ్డికి భూమి విషయమై గొడవలు ఉండటమేకాక నగరి ఆర్డీవో కోర్టులో కేసు నడుస్తోంది. ఇటీవల ఇద్దరు ట్రాక్టర్ తీసుకుని తగదా ఉన్న పొలంలో దున్నడానికి వెళ్లి ఘర్షణ పడ్డారు. గమనించిన అదే గ్రామానికి చెందిన చిన్నబ్బ సర్దిచెప్పేందుకు యత్నించగా ఆగ్రహించిన వారిరువురు అతడిపై, అతడి భార్య రేవతిపై దాడి చేశారని, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఏఎస్సై గోవిందస్వామి తెలిపారు.

లారీని వెనక నుంచి ఢీకొన్న బస్సు

తొమ్మిది మందికి గాయాలు

వి.కోట: కుప్పం డిపో బస్సు విజయవాడ నుంచి ప్రయాణికులతో వస్తోంది. రాజుపేట రోడ్డు సమీపంలో జీడిమిట్ట వద్ద ముందు వస్తున్న లారీ ఒక్కసారిగా ఆగిపోవడంతో బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న హోసూర్‌కు చెందిన రాధా, జయమ్మ, రాధాక్రిష్ణ, తిరుపతికి చెందిన రేఖ, చిన్నారి సుమంత్, నగరికి చెందిన జ్యోతి, సురేష్, కుప్పానికి చెందిన శ్రీజ, కడపకు చెందిన పార్థసారథిలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం కుప్పానికి తరలించి కేసు నమోదు చేశామని సీఐ సోమశేఖర్‌రెడ్డి తెలిపారు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ ఆర్బిట్రేటర్, చిత్తూరు

ARC No. 15/2024

M/s Dhana Lakshmi Srinivasan Chit Funds (A) Pvt. Ltd., Chittoor Rep. its Branch Manager **- Disputant**

Vs

R.Kartheeka Naidu and others **- Opponents**

To: Opponent 1: R.Kartheeka Naidu, S/o R.Ganapathi Naidu, Hindu, aged about 34 years, Residing at D.No. 3-11, Ammagaripalle, Oddepalli, Puthalapattu, Chittoor District, Pin: 517124, Cell No: 9160734999.

Opponent 4: C.Vanaja, W/o R.Kartheeka Naidu, Hindu, aged about 32 years, Residing at D.No. 3-11, Ammagaripalle, Oddepalli, Puthalapattu, Chittoor District, Pin: 517124, Cell No: 9160734999.

డిస్‌ప్యూటెంట్ బాకీ మొత్తం రూ.9,07,408/- రాబట్టుకొనుటకు గాను మీపై దావా దాఖలు చేసిన డిస్‌ప్యూటెంట్‌లో Opponent 1 & 4 అయిన మీరు తేదీ **27-12-2025** ఉదయం 10.30 గంటలకు The Hon'ble Deputy Registrar of Chits, O/o District Registrar, Registrar & Stamps Department, Old Collectrate Compound, Greamspet, Chittoor నందు మీరు హాజరై ఏటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు లేని యెడల మీపై దావా పరోక్షంగా తీర్మానించబడును.

By Order
O/o The Hon'ble Deputy Registrar of Chits, Old Collectrate Compound, Greamspet, Chittoor.

(c) eenadu

పలమనేరు
•పలమనేరు •కుప్పం •పుంగనూరు

స్వయం ఉపాధితో జీవన ప్రమాణాల పెంపు

ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

శాంతిపురం, న్యూస్‌టుడే: మహిళలు స్వయం ఉపాధితో కుటుంబాల జీవన ప్రమాణాలను పెంపొందించుకోవాల్సిందిగా తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మండల సచివాలయంలో 'షీ లీడ్స్ ఆంధ్ర' స్వయం ఉపాధి అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా గ్రామీణ మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించాలని కోరారు. ప్రభుత్వ తోడ్పాటుతో స్వయం ఉపాధి శిక్షణ, రుణ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, మాజీ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, కార్మిక సంక్షేమ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ విశ్వనాథనాయుడు, మండల సహకార బ్యాంకు ఛైర్మన్ గోపాల్, రెస్కో, కడా డైరెక్టర్లు అనసూయ, సుగుణమ్మ, చంద్ర, మణి, మంజునాథ్, శ్యామల, రమేష్, ఏపీఎం శ్రీనివాసులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

కట్టమంచి రామలింగారెడ్డికి నివాళి

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని కామందిరంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో విద్యావేత్త కట్టమంచి రామలింగారెడ్డి చిత్రపటానికి బుధవారం మన నివాళులు అర్పించారు. సి.ఆర్. రెడ్డి విద్యావేత్తగా, కవిగా ప్రసిద్ధిగాంచారని సంస్థ అధ్యక్షుడు తులసీనాథంనాయుడు పేర్కొన్నారు. సి.ఆర్. రెడ్డి పలు రచనలు చేసి గుర్తింపు తెచ్చుకున్నారని వివరించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప, యుగంధర్‌బాబు, ఆనందబేన్, చంద్రశేఖరయ్య, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న తులసీనాథంనాయుడు

విద్యార్థులకు స్థానికంగానే అవకాశాలు

ట్రోఫీ ప్రదానం చేస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సాంకేతిక విద్య అభ్యసిస్తున్న వారికి స్థానికంగా అవకాశాలు మెండుగా ఉన్నాయని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. స్థానిక కుప్పం ప్రభుత్వ వైసీ జేమ్స్ యెన్ పాలిటెక్నిక్ కళాశాలలో ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు. గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పీకేఎం ఉడా ఛైర్మన్ డా.సురేష్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్ కుమార్, పురపాలిక మాజీ ఛైర్మన్ డా.సుధీర్, ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికి ప్రాధాన్యం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పం నియోజకవర్గ ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. స్థానిక ప్రాంతీయ ఆస్పత్రిలో బెంగళూరు మహవీర్ జైన్ ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత డయాబెటిస్ ఫుట్ చెకప్ శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరంలో చక్కెర స్థాయి, రక్తపోటు, నరాల పరీక్ష, రక్త ప్రసరణ పరీక్షలు నిర్వహించి సూచనలు చేశారు. కార్యక్రమంలో పీకేఎం ఉడా ఛైర్మన్ డా.సురేష్‌బాబు, ప్రాంతీయ ఆస్పత్రి వైస్ ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, నాయకులు, వైద్యులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్తు సరఫరాయే లక్ష్యం

● 'న్యూస్‌టుడే'తో ఈఈ శ్రీనివాస మూర్తి

పుంగనూరు, న్యూస్‌టుడే: వినియోగదారులకు అంతరాయం లేని, నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు ముమ్మర చర్యలు తీసుకుంటున్నామని ఆ సంస్థ ఈఈ శ్రీనివాస మూర్తి తెలిపారు. 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో పలు అంశాలపై మాట్లాడారు.

? **న్యూస్‌టుడే:** పల్లె ప్రాంతాల్లో 24 గంటల సరఫరా తీసుకుంటున్న చర్యలేమిటి?

✓ **ఈఈ:** రీవాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం (ఆర్‌డీఎస్ఎస్) ద్వారా పుంగనూరు, పలమనేరు, సదుం సబ్ డివిజన్ల పరిధిలోని 354 ఫీడర్లలో 50 పనులు పూర్తి చేశాం. దీంతో మూడు ఫేజ్‌లలో విద్యుత్తు సరఫరా చేస్తున్నాం. మిగిలిన ఫీడర్లలో మార్చి నెలాఖరులోగా పూర్తి చేస్తాం.

? వ్యవసాయ సర్వీసుల మంజూరులో జాప్యం జరుగుతోందని రైతులు ఆరోపిస్తున్నారు?

✓ మొదట్లో సమస్య ఉన్నా.. తర్వాత జాప్యాన్ని నివారించాం. విడతల వారీగా సర్వీసులు మంజూరు చేస్తూ ఈ ఏడాది 1,225 ఇచ్చాం. మీ-సేవలో హెచ్‌పవర్ ఒకటికి రూ. 1060 చొప్పున చెల్లించి దరఖాస్తు చేసుకున్న రైతులకు నిబంధనల ప్రకారం మంజూరు చేస్తున్నాం.

? సౌర విద్యుత్తు వినియోగంపై సరైన అవగాహన కల్పించడం లేదనే ఆరోపణలున్నాయి?

? వేలాడే తీగలు, ఇనుప స్తంభాలను మార్చడం లేదనే ఆరోపణలున్నాయి?

● రూ.3 కోట్లతో 800 స్తంభాలను మార్చాం. తీగలు సరిచేశాం. మరో 500 స్తంభాలు మార్పు చేస్తాం. ఏ గ్రామంలో తీగలు వేలాడుతున్నా వెంటనే మార్చుతాం.

✓ దీనిపై ప్రదర్శనలు, సదస్సులు నిర్వహించాం. కరపత్రాలతో అవగాహన కల్పించాం. ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల్లో సౌర ప్లాంట్లు ఏర్పాటు చేసి వ్యవసాయ రంగానికి సరఫరా చేయనున్నాం. ప్రతి మండలానికి 100 యూనిట్లు ఉత్పత్తి చేయాల్సి ఉండగా ఇప్పటివరకు ముందుకు వస్తున్నారు.

? ప్రభుత్వరంగ సంస్థల నుంచి విద్యుత్తు బకాయిలు పేరుకుపోయాయి?

✓ 12 ప్రభుత్వరంగ సంస్థల నుంచి రూ.170 కోట్ల బకాయిలు వసూలు కావాల్సి ఉంది. ప్రతి సంస్థకు నోటీసులు ఇస్తున్నాం. విద్యుత్తు ఛార్జీల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాం.

అదనపు లోడ్ క్రమబద్ధీకరణకు ఎప్పటివరకు గడువుంది?

✓ మొదట 30 శాతం ఇవ్వగా.. ప్రస్తుతం 50 శాతం రాయితీతో నెలాఖరులోగా అదనపు లోడ్‌ను క్రమబద్ధీకరించుకోవచ్చు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: ? పట్టణంలోని భజంత్రీ వీధిలో మురుగు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. - మునెయ్య, పలమనేరు

● సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - ఎన్నీ రమణారెడ్డి, కమిషనర్

కుప్పం, న్యూస్‌టుడే: ? పట్టణ ప్రధాన రహదారి ప్రభుత్వ బాలుర పాఠశాల సమీపంలో తాగునీటి పైపు విరిగి నీరు వృథాగా పోతోంది. - కుట్టి, కుప్పం

● మరమ్మతులు చేయించి, నీటి వృథా అరికడతాం. - శ్రీనివాసరావు, కమిషనర్

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? బోడేవారిపల్లె పంచాయతీ మరసనపల్లెలో రోడ్డుపై మురుగు ప్రవహిస్తోంది. - కనమయ్య, మరసనపల్లె

● సమాధానం: పారిశుద్ధ్య చర్యలు చేపడుతాం. - మల్లికార్జునరెడ్డి, పంచాయతీ కార్యదర్శి

పిచ్చిమొక్కల తొలగింపు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గూడూరుపల్లె ప్రాథమిక పాఠశాల పరిసరాలను సర్పంచి రమణ, పంచాయతీ కార్యదర్శి లోకేశ్ బుధవారం శుభ్రం చేయించారు. 'ఈనాడు'లో 'పాఠశాలకు ప్రహరీ నిర్మించరూ?' శీర్షికన కథనం ప్రచురితం కాగా స్పందించారు. ఆవరణలోని పిచ్చిమొక్కలు తొలగించి, ప్రహరీ నిర్మిస్తామని తెలిపారు.

మురుగు కాలువలు శుభ్రం

సోమల, న్యూస్‌టుడే: ఆవులపల్లెలో కాలువలు అధ్వానంగా ఉన్నాయని 'మేమున్నాం మీకుతోడుగా'లో ప్రచురించగా.. పంచాయతీ కార్యదర్శి మునికుమార్ స్పందించారు. సిబ్బందితో శుభ్రం చేయించారు.

వి.కోట, పెద్దపంజాణి ఎస్ఐల బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరించిన షేక్షావలి

వి.కోట, పెద్దపంజాణి, న్యూస్‌టుడే: వి.కోట ఎస్ఐగా షేక్షావలి, పెద్దపంజాణి ఎస్ఐగా ఎ.మారెప్ప బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడటానికి కృషి చేస్తామని, సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

భూసార పరిరక్షణతో పలు ప్రయోజనాలు

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న లక్ష్మీప్రసన్న

పలమనేరు, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు వ్యవసాయంలో కీలకంగా ఉన్న భూసార పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా వనరుల కేంద్రం ఏవో లక్ష్మీప్రసన్న అన్నారు. పలమనేరు సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహంలో విద్యార్థినులకు భూసార పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలమనేరు వ్యవసాయాధికారిణి సంధ్య, ఆత్మ బీటీఎం సుకుమార్, ప్రిన్సిపల్ ప్రశాంతి పాల్గొన్నారు. **బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే:** రైతులు ఏటా భూసార పరీక్షలు చేయించుకోవాలని ఏవో మాధవి పేర్కొన్నారు. కడపనత్తం జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం భూసార పరీక్ష ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని మాంచాల పాల్గొన్నారు.

11 మందికి సీఎం సహాయనిధి మంజూరు

గుడుపల్లె, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న 11 మంది లబ్ధిదారులకు సీఎం నారా చంద్రబాబు నాయుడు చొరవతో మంజూరైన సహాయనిధి పేద కుటుంబాలకు ఊరట ఇచ్చిందని కుప్పం ఏఎంసీ ఛైర్మన్ జి.ఎం.రాజు అన్నారు. బుధవారం స్థానిక తెదేపా కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో రూ.6.85 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

గుడుపల్లె: లబ్ధిదారులతో మండల తెదేపా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం తదితరులు

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

పుంగనూరు, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణను కూటమి ప్రభుత్వం ఆపాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఇందుకోసం కోటి సంతకాలు సేకరించామని చెప్పారు. బుధవారం సంతకాల ప్రతులను జిల్లా కేంద్రానికి తరలించారు. కార్యక్రమంలో పురపాలక ఛైర్మన్ అలీం బాషా, నాయకులు పాల్గొన్నారు. **పలమనేరు, న్యూస్‌టుడే:** పలమనేరులో జరిగిన సంతకాల సేకరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

కల్లూరు, న్యూస్‌టుడే: తిరుపతి అమర హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం కల్లూరు జడ్పీ బంగ్లాలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో వైద్యులు గాంధీ, కిరణ్మయి 90 మందికి వైద్యపరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎనిమిది మందిని మెరుగైన వైద్యపరీక్షలకు ఎంపిక చేశారు. మండల సింగిల్ విండో అధ్యక్షుడు ధనుంజయ నాయుడు, తెదేపా మండల నాయకులు కుమార్ రెడ్డి, రమేష్, మహేష్, నూరుబాషా, అష్రఫ్, మునిరత్నం, అన్వర్, సర్దార్ పాల్గొన్నారు.

మైక్‌సెట్ వితరణ

పుంగనూరు, న్యూస్‌టుడే: స్థానిక బీఆర్ ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలకు రూ.20వేలు విలువ చేసే డిజిటల్ మైక్‌సెట్‌ను పూర్వ విద్యార్థి, విశ్రాంత డీఎస్పీ సుకుమార్ బాబు బుధవారం వితరణ చేశారు. దాతకు ప్రిన్సిపల్ కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థినుల సందర్శన

మదనపల్లె విద్య: సాంకేతికత మార్పులపై అవగాహన పెంచుకోవాలని మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్ అన్నారు. బుధవారం పలమనేరు మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు.

ఏకగ్రీవ ఎన్నిక

చౌడేపల్లె: స్థానిక దాసరి కుల గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సంతోష్ గోవింద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర దాసరి రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు పూసల రవి తెలిపారు.

స్టడీ మెటీరియల్ అందజేత

బంగారుపాళ్యం: బోడబండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ స్టడీ మెటీరియల్ ఆ గ్రామానికి చెందిన వెంకటేశ్ బుధవారం వితరణగా అందజేశారని హెచ్‌ఎం నిర్మల తెలిపారు. యూటీఎఫ్ సభ్యులు మొగిలయ్య, మాజీ సర్పంచి వెంకటప్ప, ఉపాధ్యాయులు గుణశేఖర్, అబ్దుల్లా పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన అవసరం

మట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి కృష్ణవంశీ

పుంగనూరు: ప్రజలకు హక్కులపై అవగాహన ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి కృష్ణవంశీ అన్నారు. బుధవారం బీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ దయానందరాజు, ఎస్సై హరిప్రసాద్, రోటరీ క్లబ్ జిల్లా ప్రతినిధి డా.శరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఏఎంసీ ఛైర్మన్


వినతి పత్రం ఇస్తున్న రాజన్న

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీని అభివృద్ధి చేయడానికి సహకరించాలని పలమనేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజన్న కోరారు. మంగళవారం ఆయన విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌గా అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. సీఎం సానుకూలంగా స్పందించారని రాజన్న బుధవారం తెలిపారు.

ఆక్రమణలపై దళిత నాయకుల నిరసన

గంగవరం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన స్థలం ఆక్రమణలపై బుధవారం మండల దళిత నాయకులు రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. గతంలో ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా పది సెంట్ల భూమిని కేటాయించగా అందులో కొంత స్థలంలో అంబేద్కర్ భవనం నిర్మించామన్నారు. దాని పక్కనున్న స్థలాన్ని కొందరు ఆక్రమించారు. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు మునిరత్నం, రెడ్డెప్ప, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ద్రవిడలో మానవ హక్కుల దినోత్సవం

ప్రచార పత్రాలు ఆవిష్కరిస్తున్న అకడమిక్ డీన్ ఆచార్య శ్యామల తదితరులు

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయంలో బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరేశలింగం ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ప్రచారపత్రాలను ఆవిష్కరించారు. అకడమిక్ డీన్ ఆచార్య శ్యామల, న్యాయవాది అమరనాథ్, మహిళా పోలీస్ ప్రవల్లిక, ప్రిన్సిపల్ విజయ వర్ధిని, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జయలలిత, అధికారులు సరస్వతి, హర్షవర్ధన్, వెంకటస్వామి, హరికృష్ణ, మారియప్పన్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల బలోపేతానికి శిక్షణ

సదుం, న్యూస్‌టుడే: గ్రామస్థాయి మహిళా సంఘాల బలోపేతానికి విజన్ బిల్డింగ్ శిక్షణలు దోహదపడతాయని డీఆర్‌డీఏ పీడీ శ్రీదేవి అన్నారు. బుధవారం సదుం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన విజన్ బిల్డింగ్‌పై శిక్షణలో ఆమె మాట్లాడారు. గ్రామస్థాయిలో ప్రణాళికా సామర్థ్యాలు, విజన్ బిల్డింగ్, వనరుల వర్తింపు, వినియోగంపై సంఘమిత్రలకు సూచనలిచ్చారు. అనంతరం సదుంలో రూ.10లక్షలతో నిర్మిస్తున్న ధోబీఘాట్‌ను పరిశీలించారు.

కట్టి నాలుగేళ్లు.. ప్రారంభానికి ఇంకెన్నాళ్లు?

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన గోదామును ప్రారంభించక వదిలేయడంతో పిచ్చిమొక్కలు కప్పేస్తున్నాయి. నాలుగేళ్ల కిందట రూ.40 లక్షలతో చప్పిడిపల్లె వద్ద రైతులు ధాన్యాన్ని నిల్వ చేసుకోవడానికి గోదాము నిర్మించారు. పనులు పూర్తయినా మౌలిక వసతులు, విద్యుత్ సదుపాయం లేకపోవడంతో ఇది నిరుపయోగంగా మారింది.

మురుగు ఇలా.. నడిచేదెలా..?

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: బైరెడ్డిపల్లె మండలం బాపలనత్తంలో పారిశుద్ధ్యం లోపించి పరిసరాలు దుర్గంధంగా మారాయి. గ్రామంలో సిమెంటు రోడ్లు నిర్మించినా కాలువల నిర్మాణ పనులు విస్మరించారు. దీంతో ప్రజలు ఇళ్లలోని మురుగునీరు, వ్యర్థాలను రోడ్లపైకి వదిలేస్తున్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాల సమీపంలో రోడ్డుపై ప్రవహించే మురుగులోనే విద్యార్థులు నిత్యం నడక సాగించాల్సి వస్తోంది. అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

జల్లుపడితే చిత్తడే

సోమల, న్యూస్‌టుడే: సోమల మండలంలోని పెద్ద ఉప్పరపల్లె- నంజంపేట మార్గం గుంతలమయమైంది. కొద్దిపాటి వర్షం పడినా నీరు గుంతల్లో నిల్వ ఉండి రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు శాశ్వత పరిష్కారానికి చొరవ తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వాటర్‌షెడ్ పనులతో భూగర్భజలాలు వృద్ధి

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: వాటర్ షెడ్ల వల్ల భూగర్భ జలాలు పెరుగుతున్నాయని ఎంపీడీవో మధుసూదన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బండకిందపల్లెలో వాటర్‌షెడ్ పథకంలో జరిగిన పనులను పరిశీలించారు. మూడు గ్రామాల పరిధిలో రూ.4.3కోట్లతో 204 గుంతలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాటర్ షెడ్ ఏపీడీ తేజశ్విని, ఏపీవో బాలమురళి, సర్పంచి అప్సర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

కమిటీల ఏర్పాటుపై సమీక్ష

పుంగనూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గ కమిటీల ఏర్పాటుపై బుధవారం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి సమీక్షించారని పుంగనూరు జేఎస్పీ ఇన్‌ఛార్జి చిన్నారాయల్ తెలిపారు. సోమశేఖర్, రమణ, శివ తదితరులు పాల్గొన్నారు.

పోలియో మహమ్మారిని తరిమేద్దాం

అధికారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో అప్పాజీ

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఐదేళ్లలోపు చిన్నారులకు ఈ నెల 21న పోలియో చుక్కలు విధిగా వేయించి, పోలియో మహమ్మారిని తరిమేద్దామని ఎంపీడీవో అప్పాజీ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో విద్య, వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్షించారు. అధికారులు, సిబ్బంది సెలవులు పెట్టరాదన్నారు. సకాలంలో కేటాయించిన ప్రదేశానికి చేరుకుని ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో నటరాజరెడ్డి, వైద్యులు సృజన, తేజశ్రీ, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

అధికారులతో శిక్షణ కలెక్టర్ నరేంద్ర పడాల్

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై జిల్లా శిక్షణ కలెక్టర్ నరేంద్ర పడాల్ బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు.

అకస్మాత్తుగా ఆగిన లారీ

- వెనుక నుంచి ఢీకొన్న బస్సు
- తొమ్మిది మందికి గాయాలు

లారీని ఢీకొన్న బస్సు

వి.కోట, న్యూస్‌టుడే: లారీ అకస్మాత్తుగా ఆగడంతో వెనుక వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో తొమ్మిది మంది ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఘటన వి.కోట మండలంలో బుధవారం ఉదయం చోటుచేసుకొంది. సీఐ సోమశేఖర్‌రెడ్డి కథనం మేరకు.. కుప్పం డిపో బస్సు విజయవాడ నుంచి ప్రయాణికులతో వస్తోంది. రాజుపేట రోడ్డు సమీపంలో జీడిమిట్ట వద్ద ముందు వస్తున్న వస్తున్న లారీ ఒక్కసారిగా ఆగిపోవడంతో బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న హోసూర్‌కు చెందిన రాధా, జయమ్మ, రాధాక్రిష్ణ, తిరుపతికి చెందిన రేఖ, చిన్నారి సుమంత్, నగరికి చెందిన జ్యోతి, సురేష్, కుప్పానికి చెందిన శ్రీజ, కడపకు చెందిన పార్థసారథిలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం కుప్పానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కార్పెంటర్ దుర్మరణం

శాంతిపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మఠం వద్ద కుప్పం- పలమనేరు జాతీయ రహదారిపై బుధవారం జరిగిన ప్రమాదంలో కార్పెంటర్ మరణించారు. పోలీసుల కథనం మేరకు.. వి.కోట మండలం దాసార్లపల్లెకు చెందిన చంద్రశేఖర్ (31) ద్విచక్ర వాహనంపై శాంతిపురం వైపు వస్తుండగా. . కుప్పం వైపు వెళ్తున్న ఐషర్ వాహనం ఢీకొంది. తీవ్రగాయాలై అతడు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

వ్యక్తిపై దాడి: తీవ్రగాయాలు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పెంచుపల్లి గ్రామానికి చెందిన దళితుడు జనార్దన్‌పై కొండ సముద్రం గ్రామానికి చెందిన అంజప్ప, అతని కుమారుడు శివ దాడి చేసి గాయపరిచారని బాధితుడు పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జనార్దన్‌ను మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి అశోక్ పరామర్శించారు. ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

కారును ఢీకొన్న ద్విచక్ర వాహనం

శాంతిపురం: గుండిశెట్టిపల్లెలో కుప్పం- పలమనేరు జాతీయ రహదారిపై బుధవారం జరిగిన ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడ్డారు. వి.కోట మండలం నాగిరెడ్డిపల్లెకు చెందిన జేసీబీ డ్రైవర్ మంజునాథ్ ద్విచక్ర వాహనంపై కుప్పం వైపు వెళుతూ.. గుండిశెట్టిపల్లె వైపు వస్తున్న కారును ఢీకొన్నాడు. ఈ ఘటనలో మంజునాథ్ రోడ్డుపై ఎగిరి పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో కుప్పం ఆస్పత్రికి తరలించారు.

అందని సలహాలు.. నష్టాలే మిగులు..!

శాంతిపురం, న్యూస్‌టుడే: కుప్పం, పలమనేరు, పుంగనూరు ప్రాంత రైతులు వేలాది ఎకరాల్లో ఉద్యాన పంటలను సాగు చేస్తున్నారు. కూరగాయలు, పూలు, మొక్కజొన్నను విస్తారంగా సాగు చేశారు. ఇటీవల వర్షాలు, ప్రస్తుతం మంచు తీవ్రతతో పంటలకు చీడపీడల బెడద అధికమైంది.

మండల స్థాయిలో ఉద్యాన అధికారులు, గ్రామాల్లో వ్యవసాయ సహాయకులు ఉన్నా.. సలహాలు అందించే వారు కరవయ్యారని రైతన్నలు వాపోతున్నారు. చాలా చోట్ల రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని ఆరోపిస్తున్నారు.

ప్రైవేటు దందా

తెగుళ్లతో దెబ్బతిన్న పంటలను కాపాడుకోవడానికి రైతులు ప్రైవేటు వ్యాపారులపై ఆధారపడుతున్నారు. దుకాణదారులు ఇచ్చే మందులు.. వారి సలహాలతో రూ.వేలల్లో ఖర్చు చేసినా.. ప్రయోజనం శూన్యం.

మాడిపోయిన మొక్కజొన్న పైర్లను చూపుతున్న నాగరాజు

మొక్కజొన్న రైతు ఆవేదన

శాంతిపురం మండలం తుమ్మిశి రోడ్డుకు చెందిన నాగరాజు అరెకరాలో మొక్కజొన్నను సాగు చేశారు. కలుపు నివారణ కోసం మందు పిచికారీ చేశాడు. కలుపుతో పాటు మొక్కజొన్న పైరు కూడా ఎండిపోయాయి. దీనిపై దుకాణదారుడిని ప్రశ్నిస్తే నిర్లక్ష్య సమాధానం ఎదురైందని అతడు తెలిపారు. నెల రోజుల పంట దెబ్బతిందని వాపోయారు.

గంగవరం.. ఆదాయంలో ఎగసి..

పలమనేరు, న్యూస్‌టుడే: ఒకప్పుడు చిన్న పంచాయతీగా ఉన్న గంగవరం ఇప్పుడు పట్టణ సంస్కృతిని సంతరించుకుని పట్టణంలా కనిపిస్తోంది. పలమనేరు, గంగవరం రెండూ వేర్వేరు మండలాలు. అయితే పలమనేరు కంటే గంగవరం వాణిజ్య సముదాయాలతో వేగంగా అభివృద్ధి చెందుతోంది. పేరుకు పంచాయతీ అయినా రూ.కోట్లలో పన్నులు వసూలవుతున్నాయి.

పలమనేరు పట్టణ సరిహద్దులు లయన్స్ క్లబ్‌తో ముగుస్తుంది. అక్కడి నుంచి గంగవరం పంచాయతీ మొదలవుతుంది. పంచాయతీలో నిర్మాణాలు చేపడితే పన్నులు తగ్గుతాయని వ్యాపారులు అక్కడే తమ సముదాయాలను నిర్మిస్తున్నారు. స్థిరాస్తి వ్యాపారాలు కూడా ఇక్కడే ఎక్కువ.

గంగవరం పురాతన పాఠశాల వెనుక భవనాలు

పెండింగ్‌లో విలీన ప్రక్రియ

గంగవరం పంచాయతీని పలమనేరు మున్సిపాలిటీలో విలీనం చేసే ప్రక్రియ పెండింగ్‌లో ఉంది. ఇందుకోసం మున్సిపల్ పాలకవర్గం తీర్మానం చేయాలి. ఈ పంచాయతీకి చెందిన కొన్ని వీధులు పలమనేరు పట్టణంలోనే ఉన్నాయి. రొంటకుంట్ల, బోయవీధిలోని కొంత భాగం పట్టణంలో ఉన్నాయి. కొన్ని వీధులను మున్సిపల్ సిబ్బందే శుభ్రం చేస్తుంటారు. పలమనేరు పేరుతో ఉన్న కళాశాలలు, చాలా వరకు గంగవరంలోనే ఉన్నాయి. ప్రైవేటు కళాశాలల నుంచి వచ్చే పన్నులు పంచాయతీకే చేరతాయి. ఈ పంచాయతీని పలమనేరులో కలిపితే నెలకు రూ.1.5 కోట్లకు ఆదాయం పెరగనుంది. పలమనేరు పట్టణానికి మూడు వైపులా అడవి ఉండటంతో గంగవరం వైపు పట్టణం విస్తరిస్తోంది.

(c) eenadu

మనోహరం.. జగన్మోహనుడి దర్శనం

స్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహిస్తున్న అర్చకులు

ర్యాలి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: ప్రసిద్ధి గాంచిన ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజైన బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. పండితుడు శ్రీనివాసుల వెంకటాచార్యులు నేతృత్వంలో అర్చకస్వాములు శ్రీదేవి, భూదేవి సమేత జగన్మోహినీ కేశవమూర్తికి హోమ తిరుమంజనాదులు నిర్వహించారు. రుత్వికులు వెండి పళ్లేల్లో పవిత్రాలను శిరస్సుపై ఉంచుకుని వేదపారాయణం, మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగించారు. పాలకమండలి ఛైర్మన్ మెర్ల నాగేశ్వరావు, ఈవో భాగవతుల వెంకటరమణ మూర్తి దంపతులు స్వామివార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. గురువారం పవిత్రోత్సవాలు పరిసమాప్తం అవుతాయి.

మురుగు దారిలో ముప్పుతిప్పలు

అమలాపురం బస్టాండ్ నుంచి ఈదరపల్లి వంతెన మార్గంలో పెట్రోలు బంకుల ఎదుట మురుగు ముంచెత్తుతోంది. డ్రెయిన్ల నుంచి రహదారిపై ప్రవహిస్తోంది. ఆ మార్గంలో రాకపోకలకు జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు వచ్చే సమయంలో వాటిని తప్పించుకునేందుకు విద్యార్థినులు ఇలా అవస్థలకు గురయ్యారు. -న్యూస్‌టుడే, కోనసీమ

ఖర్చు పెరిగి.. దిగుబడి తగ్గి

అప్పుల ఊబిలో వరి రైతులు

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

ఆరుగాలం కష్టపడి సేద్యం చేస్తున్న అన్నదాతకు చివరికి చేతిచమురు వదులుతోంది. ఈ ఖరీఫ్ సీజన్‌లో మొదటి నుంచీ తెగుళ్ల బెడద, భారీ వర్షాల కారణంగా పంటకు నష్టం జరిగింది. చిరుపొట్ట, ఈనిక దశల్లో మొంథా తుపానుతో దిగుబడిపై ప్రభావం పడింది. అష్టకష్టాలు పడి మాసూళ్లు పూర్తి చేశారు. దిగుబడి తగ్గి దిగాలు చెందుతున్నారు.

ఐ.పోలవరం మండలంలో పంటకోత ప్రయోగం

ఎకరాకు పెట్టుబడి వ్యయం ఇలా.. (రూ.లలో)

నారుమడి సిద్ధం చేసేందుకు	1000
విత్తనాలు	1450
దమ్ముకు (3 సార్లు)	4500
గట్టులంకలు	1600
ఆకుతీత	3200
వరినాట్లు	4000
ఎరువులు, పురుగుమందులు	8000
కూలీలకు	4000
వరి కోత (యంత్రంతో)	6400
మొత్తం	34,150

దయనీయ పరిస్థితి...

ఐ.పోలవరం మండలం కేశనకుర్రుకు చెందిన కౌలు రైతు పి.వీరబాబు రెండెకరాల్లో వరిసాగు చేశారు. ఈనిక దశలో మొంథా తుపాను కారణంగా వరికంకులు తాలుగా మారిపోయాయి. 21 బస్తాల దిగుబడి మాత్రమే వచ్చింది. రైతుకు ఎకరాకు 10 బస్తాలు పోనూ రూ.15 వేలు నష్టం వచ్చింది. రైతులు ఆర్‌ఎస్‌కేలు, ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం విక్రయిస్తున్నారు. పెట్టుబడులు రాక.. చాలా మంది లబోదిబోమంటున్నారు. ఈ సీజన్‌లో ఎకరాకు సరాసరి 34 బస్తాల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. పంటకోత ప్రయోగాల్లో 20-25 బస్తాల దిగుబడి మించ లేదని చెబుతున్నారు.

రూ.281 కోట్లు నష్టం..

జిల్లాలో 1.69 లక్షల ఎకరాలు ఖరీఫ్ సాగు చేపట్టగా.. 4.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. వాస్తవానికి 3.16 లక్షల టన్నులకు మించి వచ్చే అవకాశం లేదు. సుమారు 1.19 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి తగ్గుతుందన్నమాట. దీని విలువ ప్రస్తుత మద్దతు ధర ప్రకారం. . రూ.281 కోట్లు.

నిండా మునిగిన కౌలు రైతులు

ఈ ఖరీఫ్ సీజన్‌లో కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఎకరాకు 20 బస్తాలు పండితే భూయజమానికి 10 బస్తాలు పోనూ మిగిలిన 10 బస్తాలకు రూ.17,000 వస్తుంది. పెట్టుబడి రూ.34,150తో పోల్చితే ఇంకా రూ.17 వేలు నష్టం వస్తోంది.

కబ్జాలు చూడండి.. కష్టాలు తీర్చండి

ఉమ్మడి జిల్లాలో కాలువలపై 929 ఆక్రమణలు

‘డ్రెయిన్ల ఆక్రమణలతో నాలుగు నియోజకవర్గాల పరిధిలోని నీరు దిగువకు వెళ్లక రెండు పంట కాలాల్లో వరి చేలు ముంపునకు గురవుతున్నాయి.’
-అక్టోబరు 29న అల్లవరం మండల బెండమూర్లంక వద్ద సీఎం చంద్రబాబుతో రైతులు

‘సుమారు 26 కి.మీ పొడవున్న మలికిపురం మండలంలోని శంకరగుప్తం డ్రెయిన్‌లో 8 కి.మీ మేర పూడిక తీయకపోవడం (డ్రెడ్జింగ్) వల్ల వేల ఎకరాల కొబ్బరి పంట నాశనమైంది.’
- ఇటీవల మలికిపురం మండలంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

అమలాపురం చిన్నవంతెన వద్ద కుమ్మరి కాలువపై ఆక్రమణలు

ఈనాడు పరిశీలన

ఈనాడు, అమలాపురం; న్యూస్‌టుడే, ముమ్మిడివరం

ఏటా ప్రకృతి విపత్తులు, ముంపుతో కోనసీమ జిల్లాలోని తీరప్రాంత మండలాల్లో దాదాపు 22 వేల ఎకరాలు సాగుకు దూరమవుతోంది. ఉమ్మడి జిల్లాలో డ్రెయిన్లపై ఏకంగా 929 ఆక్రమణలున్నట్లు ఇటీవల అధికారులు గుర్తించారు.

ఉమ్మడి తూర్పులో డ్రెయిన్లు ఇలా..

ప్రధాన డ్రెయిన్లు..	16
మధ్యతరహా..	36
చిన్నతరహా..	200కు పైగా

తీరం.. పంటకు దూరం

● శంకరగుప్తం, వాసాలతిప్ప, వృద్ధ గౌతమి, కూనవరం మురుగు కాలువల్లో పూడిక తీయాలి. ● ఐ.పోలవరం మండలం కేశనకుర్రులోని పెరు మాళ్లరాజు కాలువ కబ్జాలతో బక్కచిక్కింది. ఇరువైపులా రెండు కి.మీ మేర ఆక్వా చెరువులు ఉన్నాయి. వీటిలోని సిల్టును డ్రెయిన్‌లోకి మళ్లించడంతో పూడిపోయి 1,500 ఎకరాలపై ముంపు ప్రభావం కనిపిస్తోంది. ● ముమ్మిడివరం మండలం అయినాపురంలో ఇరుమండ కాలువ కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టేశారు. ● ఉప్పలగుప్తం మండలంలోని కాలువలలో పూడికలు తొలగించక ఏటా రెండు వేల ఎకరాల్లో పంట విరామమే. చల్లపల్లి, జగ్గరాజు, కూనవరం, సరిపల్లిలో ముంపునీరు తరలించే రాచకోడు డ్రెయిన్‌లో కబ్జాలు పెరిగాయి. గోపవరంలోని సౌత్, నార్త్ పీకలేర్లు, ఉప్పలగుప్తంలోని గొరగనమూడి, వానపల్లిపాలెంలోని పాయకరావు కోడు డ్రెయిన్లదీ ఇదే పరిస్థితి. కూనవరం స్ట్రెయిట్ కట్ మేజర్ డ్రెయిన్ నుంచి సముద్రంలో కలిసేచోట పర్రభూములను ఆక్రమించి చెరువులు వేశారు. సముద్ర జలాలు వానపల్లిపాలెం, ఎన్.కొత్తపల్లిలోని వరి చేలల్లోకి వచ్చేస్తున్నాయి. గ్రోయిన్ల నిర్మాణం అవసరం. ● అమలాపురంలోని కుమ్మరి కాలువపైనా పెద్ద ఎత్తున ఆక్రమణన్నాయి.

ముమ్మిడివరం మండలం అయినాపురంలో ఇరుమండ డ్రెయిన్.. దీనిని పూడ్చి కొబ్బరితోట వేశారు

కాలువలపై ఆక్రమణలు

కోనసీమ..	874
కాకినాడ..	34
తూర్పు..	21

రూ.685 కోట్లతో ప్రతిపాదనలు...

టేకి, తుల్యభాగ, వశిష్ఠ, వైనతేయ పరిధిలో డ్రెడ్జింగ్, నిర్మాణాలు, ఆక్రమణల తొలగింపు, ఆధునికీకరణ పనులకు రూ.685 కోట్లు అవసరమని ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే ప్రారంభిస్తాం.
-కిశోర్, ఈఈ, డ్రెయిన్స్ విభాగం, కాకినాడ

సౌకర్యాల కల్పనే సవాల్!

పారిశ్రామిక వాడలను వెంటాడుతున్న మౌలిక వసతుల సమస్య

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామిక వాడలను అభివృద్ధి చేయాలని ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశిస్తున్నా, క్షేత్ర స్థాయిలో సమస్యలు వెంటాడుతున్నాయి. నియోజకవర్గానికో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేస్తామని ప్రకటించిన వైకాపా తర్వాత దాని గురించే ఆలోచించలేదు. కూటమి వచ్చాక 5 నెలల క్రితం ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లు ఏర్పాటుకు శ్రీకారం చుట్టినా.. పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు.

నడక దారీ కరవే..

అమలాపురం నియోజకవర్గం పరిధిలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటుకు ఉప్పలగుప్తం పంచాయతీ పరిధిలోని వడ్డివారిపేటలో సుమారు 6 ఎకరాలు కేటాయించారు. ఇక్కడ క్వాయర్ ఆధారిత పరిశ్రమలు స్థాపించే విధంగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనికి రూ.13.50 కోట్లతో భవన నిర్మాణాలకు అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యాయి. అక్కడికి వెళ్లేందుకు సరైన మార్గం సైతం లేదు. వడ్డివారిపేట నుంచి పావురాలకోడు డ్రెయిన్ గట్టును ఆనుకుని సుమారు రెండున్నర కిలోమీటర్లు నడిచి అక్కడికి చేరుకోవాలి. రహదారి నిర్మాణానికి భూమి సేకరించాలి. రోడ్డు నిర్మాణం, భూమి మెరక పనులకు అంచనాలు రూపొందించాల్సి ఉంది. వీటికి అదనంగా నిధులు అవసరం.

ఉప్పలగుప్తం మండలం పరిధిలో ఎంఎస్‌ఎంఈ పార్కు ఏర్పాటుకు కేటాయించిన భూమి

ద్రాక్షారామలో రూ.11.50 కోట్లతో..

రామచంద్రపురం నియోజకవర్గానికి ద్రాక్షారామలో ఈ ఏడాది మేలో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ(ఎంఎస్‌ఎంఈ)ల పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీనికి రూ.11.50 కోట్లు అవసరమని నిర్ణయించారు. 6 నెలలు కావొస్తున్నా నిర్మాణ పనులు పునాది దశ దాట లేదు.

● కేశవరంలోని భూమిలో గ్రావెల్ తరలింపుతో భారీ గుంతలు ఏర్పడ్డాయి. దానిని సాధారణ స్థితికి తెచ్చేందుకు భారీగా వెచ్చించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అది సరైన స్థలం కాదని నిర్ణయించారు.

● కొత్తపేటలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉండటంతో వేరే స్థలం చూడాలని అధికారులు కోరారు.

జిల్లాలో ప్రాంతాల వారీగా భూముల వివరాలు

నియోజకవర్గం	ప్రాంతం	విస్తీర్ణం (ఎకరాల్లో)
రామచంద్రపురం	ద్రాక్షారామ	3.99
అమలాపురం	ఉప్పలగుప్తం	6.83
మండపేట	కేశవరం	24.84
కొత్తపేట	కొత్తపేట	1.16

త్వరలో అందుబాటులోకి

ద్రాక్షారామ ఎంఎస్‌ఎంఈ పార్కులో నిర్మాణ పనులు ఇటీవల ప్రారంభించాం. ఇక్కడ నిల్వ ఉన్న బ్యాక్ వాటర్ తొలగింపు పనులు చేపట్టాం. భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి పారిశ్రామికవేత్తలకు అందుబాటులోకి తీసుకువస్తాం. ఉప్పలగుప్తం మండలంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం రూ.13.50 కోట్లు విడుదల చేసింది. త్వరలోనే టెండర్లు పిలుస్తాం.
-రమణారెడ్డి, ఏపీఐఐసీ, జోనల్ మేనేజర్

పోరు.. హోరు

సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలు కాకినాడ జేఎన్‌టీయూ క్రీడా మైదానంలో బుధవారం ఉత్సాహంగా ప్రారంభ మయ్యాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన సుమారు 138 జట్లు టోర్నీలో తలపడుతున్నాయి. సుమారు 2 వేల మంది క్రీడాకారులు హాజరయ్యారు. **- ఈనాడు, కాకినాడ**

రెవెన్యూ డివిజన్ కొనసాగుతుంది

మంత్రి సుభాష్‌కు సీఎం చంద్రబాబు హామీ

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం రెవెన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి (డీఎస్పీ) కార్యాలయం యథాతథంగా రామచంద్రపురం కేంద్రంగానే కొనసాగుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు హామీ ఇచ్చారు. ఈ విషయమై సీఎం చంద్రబాబును అమరావతిలో మంత్రి సుభాష్ బుధవారం ప్రత్యేకంగా కలిసి పలు అంశాలను ప్రస్తావించారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ రామచంద్రపురం రెవెన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయాలు అక్కడే కొనసాగుతాయని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళనలు చెందవద్దని భరోసానిచ్చారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు కేటాయిస్తానని సీఎం హామీ ఇచ్చారని మంత్రి ఒక ప్రకటనలో వెల్లడించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుతో రెవెన్యూ డివిజన్‌పై మాట్లాడుతున్న మంత్రి సుభాష్

ఇసుక రీచ్‌లకు టెండర్లు

అమలాపురం కలెక్టరేట్: ఉచిత ఇసుక విధానం పారదర్శకంగా అమలు చేయాలని కలెక్టర్ మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో నాలుగు సెమీ మెకనైజ్డ్ రీచ్‌లకు ఈ నెల 12 నుంచి టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. 18న గుత్తేదారులను నిర్ణయిస్తామన్నారు. వీటిలో మెర్లపాలెం, కపిలేశ్వరపురం, ఆలమూరు, జొన్నాడ రీచ్‌లు ఉన్నాయన్నారు.

మీ బడి ఎలా ఉంది..?

సర్వే నిర్వహిస్తున్న ప్రభుత్వం

న్యూస్‌టుడే, అల్లవరం

పాఠశాలలు:	1573
సీఆర్‌ఎంటీలు:	87
క్లస్టర్లు:	87

మీ పాఠశాలకు ప్రహరీ ఉందా? ప్రవేశ ద్వారం బాగుందా? మధ్యాహ్న భోజనం ఎక్కడ వండుతున్నారు? వంట శాల వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతున్నారా? మరుగుదొడ్లు, వాష్ బేసిన్ అందుబాటులో ఉన్నాయా?.. విద్యాలయాల్లో సదుపాయాలు, సమస్యలపై ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో కొన్ని ప్రశ్నలు ఇవి. ఈ సమాచారం ఆధారంగా పాఠశాలకు ఒకటి నుంచి నాలుగు వరకు స్థానాలు కేటాయిస్తారు. మండల, జిల్లా పరిషత్తు, ఎయిడెడ్, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో ఈ సర్వే జరుగుతోంది. సమగ్రశిక్షా ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సీఆర్‌ఎంటీలతో ఈ సర్వే చేస్తున్నారు. వారి పరిధిలోని పాఠశాలను పరిశీలించి సమగ్ర వివరాలను ప్రత్యేక యాప్‌లో పొందుపరుస్తున్నారు.

అల్లవరంలోని ఓ పాఠశాలలో తనిఖీలు నిర్వహిస్తున్న సీఆర్‌ఎంటీలు

ఈ అంశాల్లో పరిశీలన..

గదుల్లో వెలుతురు, విద్యుత్తు సదుపాయం, సరిపడా ఫ్యాన్లు ఉన్నాయా, స్విచ్ బోర్డులు ఎంత ఎత్తులో ఉన్నాయనే అంశాలను ఆరా తీస్తున్నారు. గ్రీన్ చాక్ బోర్డులు, విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవసరమైన బల్లలు, కుర్చీలు, వ్యర్థాల నిర్వహణ, బడితోట, ఆర్వో ప్లాంట్ పనితీరు, బడి పరిసరాల్లో ప్రమాదాలకు ఆస్కారం ఉన్న కట్టడాలు, గుంతలు, విద్యుత్తు పరికరాలతో పాటు, పరీక్షల నిర్వహణ, అదనపు తరగతులు, దూరప్రాంత విద్యార్థుల కోసం తీసుకుంటున్న చర్యలను పరిశీలిస్తున్నారు.

తల్లిదండ్రుల కమిటీ సమక్షంలో..

తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు, సభ్యులు, ప్రధానోపాధ్యాయుల సమక్షంలో సీఆర్‌ఎంటీలు ఆడిట్ వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నారు. వీటి ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటాం. **-సుబ్రహ్మణ్యం, సీఎంవో, సమగ్రశిక్షా**

సేవలు మరింత స్మార్ట్

న్యూస్‌టుడే, అల్లవరం

అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది పోషణ్ ట్రాకర్, బాల సంజీవిని తదితర యాప్‌లను రోజూ వినియోగిస్తున్నారు. వైకాపా ప్రభుత్వం ఇచ్చిన 4జీ స్మార్ట్ ఫోన్లు మొరాయించడంతో తీవ్ర ఇబ్బందులు పడేవారు. టీహెచ్‌ఆర్, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన, పిల్లల హాజరు, బరువు, ఎత్తు, రోజువారీ కేంద్రం నిర్వహణ తదితర వివరాల నమోదుకు ఇబ్బందులు ఎదురయ్యేవి. ప్రస్తుతం అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జీ సాంకేతికతతో పనిచేసే స్మార్ట్ ఫోన్లు అందిస్తున్నారు. జిల్లాలోని ఏడు ప్రాజెక్టుల పరిధిలో 1726 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. సిబ్బందికి అందించేందుకు జిల్లాకు 1802 చరవాణులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

ఈ వారంలోనే పంపిణీ

స్మార్ట్ ఫోన్లను ఈ వారంలో కార్యకర్తలకు స్థానిక ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా అందిస్తాం. వీటిని అన్ని ప్రాజెక్టు కార్యాలయాలకు చేరవేశాం. కంపెనీ ప్రతినిధులు వచ్చి అన్ని రకాల యాప్‌లను నిక్షిప్తం చేస్తామని తెలిపారు. **-కనకదుర్గ, ఐసీడీఎస్ పీడీ**

కనీసం రూ.15 వేలు ఉండాల్సిందే!

మద్దతు ధరపై కోనసీమ రైతులు

న్యూస్‌టుడే, అంబాజీపేట

కొబ్బరికి మద్దతు ధర కోసం కోనసీమ రైతులు ఎదురు చూస్తున్నారు. ఈ నెలలో దిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులు, ఉన్నతాధికారులతో కొబ్బరికి మద్దతు ధర పెంపుపై సమావేశం నిర్వహించనున్నారు. క్వింటాకు కనీసం రూ.15 వేలు మద్దతు ధర నిర్ణయించాలని ఇక్కడి రైతులు డిమాండ్ చేస్తున్నారు. కమిషన్ ఫర్ అగ్రికల్చర్ కాస్ట్ అండ్ ప్రైస్ (సీఏసీపీ) చేసిన సిఫార్సులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కొబ్బరికి మద్దతు ధర నిర్ణయిస్తుంది. మంత్రివర్గం నిర్ణయం మేరకు గత ఏడాది డిసెంబరు 21న క్వింటా కొబ్బరికి (మిల్లింగ్ కోప్రా) రూ.422 పెంచి రూ.11,582, బంతి కొబ్బరికి రూ. 100 పెంచి రూ.12,100 చొప్పున మద్దతు ధరలను కేంద్రం నిర్ణయించింది. ఇప్పుడు మిల్లింగ్ కోప్రా క్వింటాకు రూ.15 వేలు, బంతి కొబ్బరికి రూ.18 వేలు ధర ప్రకటిస్తేనే గిట్టుబాటవుతుందని రైతులు అంటున్నారు.

అంబాజీపేట మార్కెట్‌లో మిల్లింగ్ కొబ్బరి

సాగు ఖర్చుల భారం..

ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో కొత్త కొబ్బరి ధర క్వింటాకు రూ.17,500 పలుకుతోంది. ధరలు పతనమైనప్పుడు నాఫెడ్ ద్వారా కేంద్రాలు ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేస్తారు. జిల్లాలో 1.26 లక్షల ఎకరాల్లో కొబ్బరి పంట విస్తరించి ఉంది. సాగుతోపాటు కొత్త కొబ్బరి తయారీకి రైతులకు వివిధ రకాల ఖర్చులు పెరిగిపోయాయి. కార్మికులకు వేతనాలు అధికంగా చెల్లించాల్సి వస్తోంది. దిగుబడి కూడా తగ్గడంతో వెయ్యి కాయల నుంచి 80 నుంచి 85 కిలోల కొబ్బరి మాత్రమే ఉత్పత్తి అవుతోంది. గతంలో 100 నుంచి 120 కిలోల దిగుబడి వచ్చేది. క్వింటాకు కనీసం రూ.15 వేలు మద్దతు ధర నిర్ణయించాలని కోనసీమ కొబ్బరి రైతులు కోరుతున్నారు.

చక్కదిద్దాల్సినవి చాలానే..!

అన్నవరం ఈవోకు సమస్యల నివేదన

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో పరిస్థితులు చక్కదిద్దాల్సినవీ చాలానే ఉన్నాయి. ఏడాది వ్యవధిలో ఎన్నో సమస్యలతో పాలన గాడితప్పింది. ఉద్యోగులు, ఈవో మధ్య సమన్వయం కొరవడింది. ఆలయానికి వచ్చే భక్తులు సౌకర్యాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఐవీఆర్ కాల్స్ ద్వారా భక్తుల నుంచి సేకరిస్తున్న అభిప్రాయంలో ఇదే విషయం స్పష్టమవుతుంది. సంతృప్తి స్థాయి చాలా తక్కువగా ఉన్న రెండు ప్రధానాలయాల్లో మెరుగైన సేవలందించాలని కమిషనర్ ఇచ్చిన ఆదేశాల్లో అన్నవరం ఆలయం ఒకటి.

సంతకం చేసి బాధ్యతలు స్వీకరిస్తున్న త్రినాథరావు

● ఉద్యోగులతో సమన్వయం చేసుకోవాలి. ● భక్తులకు సంతృప్తిగా స్వామి దర్శనం దక్కేలా ప్రణాళిక చేయాలి. ● స్త్రీశక్తి పథకంతో ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో రవాణా, వసతి మెరుగుపర్చాలి. ● దళారులను అరికట్టాలి. ● అధిక ధరలు నియంత్రించాలి. ● వివాహాలు చేసుకునేవారికి సౌకర్యాలు కల్పించాలి. వారి నుంచి ప్రైవేటు గుత్తేదారులు అధిక సొమ్ము వసూలు చేయకుండా చర్యలు చేపట్టాలి. ● రూ.1,500, రూ.2,000 వ్రతమండపాలను అదనంగా ఏర్పాటు చేయాలి. ● నాణ్యమైన ప్రసాదం అందించాలి. ● పారిశుద్ధ్యం మెరుగుపడాలి. ● నిత్యాన్నదానంలో ఆలస్యం లేకుండా భోజనాలు అందించాలి. ● భద్రతపై దృష్టిపెట్టాలి. పలు విభాగాల అధికారుల కంప్యూటర్లను అనధికారికంగా ఓ పొరుగుసేవల ఉద్యోగి పర్యవేక్షించడం ఇటీవల చర్చనీయాంశమైంది. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి సీసీ కెమెరాల పర్యవేక్షణ వెళ్లింది. ఇటువంటి పరిస్థితులకు ఆస్కారం లేకుండా సత్వరమే చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

యథావిధిగా విమాన సర్వీసులు

కోరుకొండ: రాజమహేంద్రవరం నుంచి ఇండిగో విమాన కార్యకలాపాలు యథావిధిగా జరుగుతున్నాయని విమానాశ్రయం డైరెక్టరు ఎన్‌కే శ్రీకాంత్ తెలిపారు. రోజువారీ 9 సర్వీసులు నడుస్తున్నాయన్నారు. ఆపరేషను పరిమితుల కారణంగా దిల్లీ ఎయిర్‌బస్ విమాన రాకపోకలను ఈనెల 11 వరకు రద్దు చేశారన్నారు.

WANTED DISTRIBUTORS
THE SUPREME INDUSTRIES LTD A WELL REPUTED PLASTIC PIPE MANUFACTURING COMPANY REQUIRES DISTRIBUTORS/ DEALERS FOR BELOW DISTRICTS
1. EAST GODAVARI
2. WEST GODAVARI
3. NELLORE
CONTACT
Supreme People who know plastics best
Email: mk_channamsetti@supreme.co.in
9000822522

శ్రద్ధాంజలి
మా సంఘ మాజీ అధ్యక్షులు శ్రీ పొట్టుపోతు రామాంజనేయ తాతారావు గారి స్మృతికి చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని....
జననం: 1-01-1964 మరణం: 30-11-2025
పెద్దకార్యం: ది. 11-12-2025 గురువారం, బోడసకుర్రులో జరుగును.
ది. కోనసీమ డ్రై & వాటర్ కోకోనట్ పర్యాయమణి అసోసియేషన్, అంబాజీపేట

వాడపల్లి రహదారి విస్తరణకు పచ్చజెండా

భూసేకరణకు సమాయత్తం

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రధాన రహదారిని విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రతి శనివారం ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ఆర్టీసీ బస్సులు 60కిపైగా వస్తున్నాయి. ప్రైవేటు వాహనాలు వేలాదిగా వస్తుండటంతో ఇరుకు రహదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు జిల్లా కలెక్టర్, ఆర్డీవో, దేవాదాయ ఉన్నత అధికారులు చర్చించారు. ఈ విషయాన్ని సంబంధిత మంత్రి వద్ద ప్రస్తావించడంతో సానుకూలంగా స్పందించారు. అవసరమైన భూమిని సేకరించేందుకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గోవింద నగర్ కొత్త వంతెన నుంచి వజ్ర కూడలి, గోశాల వరకు ఉన్న 1.2 కి.మీ మేర రహదారిని 10 మీటర్ల నుంచి 18 మీటర్ల వెడల్పున విస్తరించాలని యోచిస్తున్నారు. దేవాదాయ భూమి కాకుండా 27 మంది రైతులకు చెందిన 3.748 ఎకరాలు అవసరమని గుర్తించారు. డివైడర్, సెంట్రల్ లైటింగ్‌తో రెండు వరుసలుగా నిర్మించేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల ఉప ముఖ్యమంత్రి రూ.7 కోట్లు నిధులు ఇవ్వడంతో జొన్నాడ వంతెన నుంచి వాడపల్లి వరకు ఏటిగట్టు మీదుగా మరో రోడ్డు వేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

వాడపల్లి కొత్త వంతెన నుంచి వజ్రకూడలి వరకు ఉన్న రహదారి (డ్రోన్ చిత్రం)

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

వెరికోస్ వెయిన్స్ (సిరల వాపు) ఫైల్స్ & ఫిస్టుల సమస్యలకు
మొట్టమొదటిసారిగా
అత్యాధునికమైన లేజర్ చికిత్స

ఎటువంటి కోత లేకుండా లేజర్ చికిత్స
Dr. Nitin Rimmalapudi, M.S.
Laser & Laparoscopic Surgeon
అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి
93 922 922 00
APEX HOSPITALS LASER CENTRE
ప్రకాష్ నగర్, రాజమండ్రి | 0883-2449191

(c) eenadu

నిజరూప దర్శనం.. భక్తజన పావనం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఏటా ధనుర్మాసోత్సవాలకు ముందు నిర్వహించే తిరుమంజన సేవలో భాగంగా వాడపల్లి వెంకన్నస్వామి బుధవారం నిజరూప దర్శనం ఇచ్చారు. ఆలయం గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించింది. ఎర్రచందన కొయ్యలో ఉద్భవించిన మూలమూర్తిని దర్శించిన భక్తులు తన్మయత్వం పొందారు. వేలాది మంది స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తొలుత ఐశ్వర్య లక్ష్మీహోమం, గోపూజ, అష్టోత్తర శతనామావళి, నిత్య కల్యాణం, బాలభోగం, నివేదన తదితర కార్యక్రమాలను కనులపండువగా నిర్వహించారు.

పూజల్లో పాల్గొన్న భక్తజనం (అంతర చిత్రం) నిజరూప దర్శనంలో వేంకటేశ్వరుడు

జీఎస్టీ తగ్గింపుతో మామిడితాండ్ర పరిశ్రమలకు ఊరట

సర్పవరం (కరప): జీఎస్టీ తగ్గింపు ద్వారా చిన్న, మధ్య తరహా మామిడి తాండ్ర పరిశ్రమలకు ఊరట లభించిందని, పిఠాపురం పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకంగా ఉంటుందని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ అన్నారు. ఢిల్లీలో బుధవారం ఆయన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని, మామిడి తాండ్రపై జీఎస్టీ తగ్గించడంపై కృతజ్ఞతలు తెలిపారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు మామిడి తాండ్ర పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, రూ.400 కోట్ల టర్నోవర్ కలిగిన ఈ పరిశ్రమ ద్వారా సుమారు 15 వేల మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారని ఆమెకు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచనలు, ప్రభుత్వ జోక్యంతో జీఎస్టీని తగ్గించాలనే విజ్ఞప్తి మేరకు మామిడి తాండ్ర పరిశ్రమలను ఆదుకునేలా జీఎస్టీని తగ్గించడం శుభపరిణామమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగేందుకు ఇది దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో మాట్లాడుతున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

ఒకటి కాదు.. రెండు మొసళ్లు!

అయినవిల్లి, న్యూస్‌టుడే: ముక్తేశ్వరం రేవు సమీపంలో ఇటుక బట్టీల నిమిత్తం మట్టి తవ్వేయడంతో సుమారు ఆరుఎకరాల విస్తీర్ణంలో ఏర్పడిన భారీ గుంతలో మొసలి సంచరిస్తున్న విషయం తెలిసిందే. ఇక్కడ రెండు మొసళ్లు ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారికి కిలోమీటరు దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో మనుషుల సంచారం తక్కువ. ఇటీవల వచ్చిన వరదల కారణంగా ఇందులోకి మొసళ్లు చేరి ఉంటాయని చెబుతున్నారు. ఇక్కడి చెరువులో మొసలి ఉందన్న విషయం బుధవారం 'ఈనాడు'లో ప్రచురితం కావడంతో పలువురు అక్కడికి వెళ్లి పరిశీలించారు. అటవీ శాఖ అధికారులు ఆరా తీశారు.

చెరువులో సంచరిస్తున్న మొసలి

జిల్లాల్లో వేద పాఠశాలల ఏర్పాటుకు కృషి

శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వంతో మాట్లాడి జిల్లాకో వేదపాఠశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పెడపర్తి శ్రీపార్వతి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఆయన కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. 41 రోజులుగా సాగుతున్న మహాకోటి బిల్వార్చన, కుంకుమార్చన, చండీయాగం, రుద్రయాగం, నవగ్రహయాగాల్లో ఆఖరిరోజు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భవిష్యత్తు తరాలకు వేదపండితులను తయారు చేసుకోవాలన్నారు. జిల్లాకు వేదపాఠశాలను ప్రభుత్వం నడిపేలా ప్రోత్సహించాలన్నారు. ఇంజినీర్లు, డాక్టర్లను తయారుచేసినట్లే వేదపండితులను కూడా తయారు చేసుకోవాలన్నారు. హిందూ సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి రాబోయే తరాలకు అందించాలనే ఉద్దేశంతో పూజలు నిర్వహించినట్లు చెప్పారు. వేదపాఠశాలలు ఆర్థిక ఇబ్బందుల్లో పడుతున్నాయన్నారు. ప్రభుత్వం కూడా ఆర్థికంగా ఆదుకునేలా కృషి చేస్తానన్నారు. కొన్ని ఆలయాల్లో ఫీజులు కూడా పెట్టే పరిస్థితి లేదన్నారు.

పెడపర్తిలో మాట్లాడుతున్న సభాపతి అయ్యన్నపాత్రుడు

ఉపాధి.. యువత అభ్యున్నతి

● జాబ్‌మేళాలతో అవకాశాలు కల్పిస్తున్న మంత్రి

● ఏడాదిన్నర కాలంలో 40 ఏర్పాట్లు.. 3,620 మందికి అవకాశం

న్యూస్‌టుడే, రామచంద్రపురం

చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఉపాధి మేళాలకు శ్రీకారం చుట్టారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రామచంద్రపురం నియోజకవర్గం నుంచే ఎంపిక శిబిరాలు ప్రారంభించారు. గత ఏడాది జులై 20న రామచంద్రపురంలోని వీఎస్ఎం కళాశాలలో మెగా జాబ్‌మేళా ఏర్పాటుచేసి సుమారు 1000 మందికిపైగా యువతకు పలు కంపెనీల్లో ఉపాధి కల్పించారు. నియోజకవర్గంలో 7 మెగా జాబ్‌మేళాలు నిర్వహించి మొత్తం 2,300 మందికి ఉపాధి కల్పించారు. అనంతరం మండపేట రోడ్డులోని ఆర్డీవో కార్యాలయం సమీపంలో అద్దె భవనాన్ని తీసుకుని దాన్ని ఉపాధి భవనంగా మార్చేశారు. ఇందులో ఇప్పటివరకు 33 మేళాలు నిర్వహించి 1,320 మందికి ఉద్యోగావకాశాలు కల్పించారు.

నెలలో రెండు లేదా మూడు..

ప్రతి నెలా రెండు లేదా మూడు మేళాలను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో నిర్వహించేలా ఏర్పాట్లుచేశారు. ఉపాధి భవనంలో ప్రత్యేకంగా ఓ వ్యక్తిని పీఆర్వోగా నియమించి పలు కంపెనీలతో సంప్రదింపులు చేస్తూ ఉద్యోగావకాశాలు చూపుతున్నారు.

101 మందికి కార్పొరేట్ విద్య..

మంత్రి సుభాష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని 101 మంది నిరుపేద విద్యార్థులను ఎంపికచేసి వారికి ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల్లో ఉచిత విద్య అందిస్తున్నారు. పాఠశాలల్లో 20 మంది, కళాశాలల్లో 81 మంది తమకు ఇష్టమైన విద్యా సంస్థల్లో.. ఎంపికచేసుకున్న కోర్సులు అభ్యసిస్తున్నారు. వీరికి పలు రంగాల్లోని దాతలు రూ.25 లక్షలు సమకూర్చగా రూ.35 లక్షల నిధులను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ తరపున సమకూర్చి మొత్తం రూ.60 లక్షలతో విద్యావకాశాలు కల్పిస్తున్నారు.



మెగా జాబ్ మేళాలో ఉద్యోగావకాశాలు పొందిన అభ్యర్థులు (పాతచిత్రం)

మళ్లీ అవకాశం..

మేళాలో ఉద్యోగాలకు ఎంపికైనవారు అనివార్య కారణాలు, దూరాభారంతో చేరకపోతే వారికి తదుపరి నిర్వహించే మేళాలో అవకాశం కల్పిస్తున్నారు. ఇలా నియోజకవర్గంలోని ఆసక్తి, అర్హత కలిగిన యువతకు అవకాశం కల్పిస్తున్నారు. ఏడాదికి రూ.4.5 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు గరిష్ఠ వేతనంగా పొందుతున్నవారు 500 మంది వరకు వీరిలో ఉన్నారు.

అర్హతలున్నవారికి అవకాశాలు..

నియోజకవర్గ ప్రజలకు అండగా నిలవాలని భావించి వారికి అవకాశాలు కల్పిస్తున్నాను. చదువుకున్న ప్రతి ఒక్కరూ వారికి తగిన అర్హతలతో ఉద్యోగాల్లో చేరుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సూచనలు తీసుకుంటూ యువతకు అవకాశాలు కల్పిస్తున్నాం..

- వాసంశెట్టి సుభాష్, కార్మిక శాఖ మంత్రి

ఆంధ్రా శబరిమలలో ప్రజ్ఞానంద బాలసరస్వతిస్వామి పూజలు

శంఖవరం, న్యూస్‌టుడే: పెనుగొండ వాసవీ శాంతిధాం పీఠాధిపతి ప్రజ్ఞానంద బాలసరస్వతి స్వామి బుధవారం ఆంధ్రా శబరిమల అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు. ఆలయ వ్యవస్థాపకులు కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణ అంతా పరిశీలించి భవిష్యత్తులో ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో అయ్యప్పమాలధారులు వచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆవరణలో అన్నదానం జరిగింది.

అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకాలు చేస్తున్న ప్రజ్ఞానంద బాలసరస్వతిస్వామి

రుమటాలజిస్ట్ చెన్నై నుండి రాక

డా॥ కవిత M.D, DNB, D.M., SCE (Rheumatology)

కీళ్ళ వాతం, గౌట్, SLE, APLA మొ॥ వ్యాధుల చికిత్సా నిపుణులు

డాక్టరు గారు తేది: 13-12-2025 (శనివారం) విచ్చేయుచున్నారు

అపాయింట్‌మెంట్ కొరకు: 98854 22345, 96662 61803, 08816-223728

అభిరామ్ హాస్పిటల్స్ వాటర్ ట్యాంక్ దగ్గర, జె.పి.రోడ్, భీమవరం

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

జోనల్ ఆఫీస్-హైదరాబాద్: 3-6-289, మొదటి అంతస్తు, కరీం మంజిల్, ఓల్డ్ MLA క్వార్టర్స్ రోడ్డు, హైదర్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500029. ఫోన్: 040-23287211 / 244 / 262.

లీజుకు ఆవరణ సేకరణ కొరకు ప్రకటన

బ్యాంక్ ఆఫ్ బరోడా, జోనల్ ఆఫీస్, హైదరాబాద్ వారు ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లా, వాకలపూడి లో తమ బ్రాంచిను ఏర్పాటు చేయడానికి బ్యాంక్ అవసరాలకు అనుగుణంగా తగినంత విద్యుత్ సహా అన్ని సౌకర్యాలతో కూడిన, **1500-1800 చదరపు అడుగుల** ఏరియా గల గ్రౌండ్ ఫ్లోర్‌లోని భవనం కోసం యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ల నుండి ఆఫర్లను బ్యాంక్ వారు ఆహ్వానిస్తున్నారు. ఈ ఆవరణలు వెంటనే లేదా మూడు నెలల లోపు స్వాధీనం చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. ఆసక్తి గలవారు తమ ఆఫర్లను "టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్ బిడ్" అని సూచించిన రెండు వేర్వేరు సీల్డ్ కవర్లలో పైన పేర్కొన్న చిరునామాకు **ది.24.12.2025** లోపు పంపాలి. ప్రభుత్వ రంగ సంస్థలు / ప్రభుత్వ విభాగాలకు చెందిన భవనాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. పూర్తి వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల కోసం, దయచేసి మా వెబ్‌సైట్ **www.bankofbaroda.com** లోని టెండర్స్ సెక్షన్‌ను సందర్శించండి. ఎటువంటి కారణం చెప్పకుండా ఏ ఆఫర్‌నైనా అంగీకరించే లేదా తిరస్కరించే హక్కు బ్యాంక్‌కు ఉంది.

దరఖాస్తు సమర్పించడానికి చివరి తేదీ & సమయం: **24.12.2025, మధ్యాహ్నం 03:00 గంటల వరకు.**

తేది: 10-12-2025, స్థలం: హైదరాబాద్ — జనరల్ మేనేజర్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్

పురపాలక సంఘ కార్యాలయం, మండపేట

ఆర్.ఓ.సి. నెం.84/2022 - A1 — దీ: 09-12-2025

టెండర్ కమ్ బహిరంగ వేలం నోటీసు

మండపేట పురపాలక సంఘమునకు చెందిన వివిధ ప్రాంతములలోని **11 షాపులకు** బహిరంగ వేలం మరియు **26 షాపులకు** టెండర్ కమ్ బహిరంగ వేలం గెజిట్ 14/2013, ది.11-02-2013 నిబంధనల మేరకు మరియు జి.ఓ.ఎమ్.ఎస్. నెం.56, ది.05-02-2011, జి.ఓ.ఎమ్.ఎస్.నెం.68, ది.31-05-2022లను అనుసరించి స్వాధీనపరచిన కాలము నుండి 3 సంవత్సరముల కాలమునకు లీజుకు ఇచ్చుటకు **ది:18-12-2025** గురువారం ఉదయం **గం.11.00**లకు పురపాలక సంఘ కార్యాలయము నందు నిర్వహించబడును. టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించు షాపులకు టెండర్ షెడ్యూల్‌ను **తేది.15-12-2025 నుండి 17-12-2025 మధ్యాహ్నం గం.12-00**లలోపు రూ.100/-లు చెల్లించి, **తేది.17-12-2025**న మధ్యాహ్నం **గం.3-00** ల నుండి టెండర్ షెడ్యూల్ తీసుకొనవలెను. టెండర్ కమ్ బహిరంగ వేలం నందు పాల్గొను పాటదారులు ధరావత్తు, సాల్వెన్సీ, సాల్వెన్సీకి చెందిన ఇ.సి. మరియు దస్తావేజు నకళ్లు మొదలగునవి సీల్డ్ టెండర్లు **తేది: 18-12-2025 ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.00 గంటలలోపు** మునిసిపల్ కమిషనర్ ఛాంబర్ వద్ద వుండే సీల్డ్ టెండరు పెట్టెలో వేయవలెను. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళలలో రెవెన్యూ విభాగం నందు స్వయంగా తెలుసుకొనవచ్చును.

కమిషనర్
మండపేట పురపాలక సంఘం

SALE PUBLICATION

IN THE COURT OF THE 3rd ADDL. DISTRICT JUDGE, BHIMAVARAM
E.P.No. 96/2022 in Arbitration Case No. 29/2019

Between:
The Citizen Co-operative Society Ltd, having its Office at D.No. 11-14-336 & 337, Siri Nagar Colony. LB Nagar, Hyderabad - 500 074, T.S., Ph: 040-42617061 rep, by it General Manager ... Petitioner /Claimant

AND

1. Gudala Bhavani @ Gogulamanda Bhavani, W/o. Rajesh Khanna, Occ: Government teacher, H.No. 225, Street No. 400. Municipal Employees Colony, Dirusumarru Road, Bhimavaram-1, W.G.Dt.
2. Gogulamanda Rajesh Khanna, S/o. Dharma Rao, R/o. H.No. 225, Street No. 400, Municipal Employees Colony, Dirusumarru Road, Bhimavaram-1, W.G.Dt.
3. Irrinki Nagaraju, S/o. Krishna Murthy, R/o. H.No. 19-11-12/4, Badugavari Street, Bhimavaram-1, W.G Dt. ...JDRs/Respondents

పై నెంబరు డిక్రీ బాకీకి గాను 1వ JDR / 1వ రెస్పాండెంట్ తాలూకు యీ దిగువ E.P. షెడ్యూలు దాఖలా 1 to 4 అయిటము ఆస్తులను ది. 05-01-2026 సం॥రం॥ తేదీ ఉదయం 10.30 ని॥ల నుండి పై కోర్టులో శ్రీ కోర్టు వారు వేలంపాట జరిపించెదరు. కావలసినవారు సదరు వేలం పాటలో పాల్గొని వేలంపాట పాడుకొనవచ్చును.

వేలం జరుగబోయే ఆస్తుల వివరాలు

E.P. SCHEDULE BELONGS TO THE 1ST JDR/1ST RESPONDENT.

1st ITEM: 121.45 Sq. yds. of House site in R.S.No.480/2 of Katari Nagar Bhimavaram situated wherein bearing the D.No.19-19-7 with RCC roof G.F. Building Bhimavaram and Bhimavaram Sub-Division, West Godavari District within the follow boundaries:
East: Dondapati Jeevan Babu 26'.6" (common passage), **South:** House of Perumalla Jayalakshmi 40'.9", **West:** House of Talluri Elisha Rao etc., 26'.6', **North:** Ganireddy Trinadh etc., 41'.9".

2nd ITEM: 145.2 Sq. yds. of house site in R.S. No. 31/2 with RCC roof GF Building situated therein bearing the D.No. 2-25-24 of Bhimavaram and Bhimavaram Sub-Division, West Godavari District, within the following Boundaries.
East: Konala Venkanna, **South:** Land of Lokanti Seshaveni in the same R.S. number to some extent 3 ft. width of passage to some extent, **West:** Vanama Raju in the same RS number, **North:** Land of Vanama Raju.

3rd ITEM: 242.00 Sq. yds. of house site in R.S.No. 508 and 509 of Bhimavaram Town situated therein bearing the Door No 19-16-132, Plot No.6 of Bhimavaram Sub-Division, West Godavari District, within the following Boundaries.
East: Akula Venkata Swamy 64'.00", **South:** 33' width of Joint passage 34'.8", **West:** site of the party 64'.10", **North:** Pachigolla Jayarama Lakshmi 34'.8".

4th ITEM: 217.8 Sq. yds. of vacant house site in R.S.No. 508 and 509 situated therein bearing the Door No.19-16-132, in Plot No.5 of Bhimavaram Town, Bhimavaram Sub-Division, West Godavari District within the following Boundaries:
East: Site of party 64'.10", **South:** 33' width of Joint passage 30'.1", **West:** Grandhi Suryanarayana 65'.7", **North:** Boddu Mohana Rao and Pachilanka Vijayarama Lakshmi 30'.1".

Field Asst, Value	DHR Value	Sub-Registrar value
1st item: Rs. 40,00,000-00	1st item: Rs. 20,00,000-00	1st item: Rs. 27,92,500-00
2nd item: Rs. 30,00,000-00	2nd item: Rs. 25,00,000-00	2nd item: Rs. 47,51,400-00
3rd item: Rs. 40,00,000-00	3rd item: Rs. 25,00,000-00	3rd item: Rs. 48,47,000-00
4th item: Rs. 35,00,000-00	4th item: Rs. 20,00,000-00	4th item: Rs. 43,56,000-00

Sd/- **K.V. Suryanarayana, Vegesna Karthik Pavan**
Advocates for DHR/claimant, Bhimavaram

మాతాశిశు మరణాలను నివారించాలి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రసవ సమయంలో మాతా శిశుమరణాలు సంభవించకుండా వైద్యులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఇటీవల జిల్లాలో ప్రసవ సమయంలో అయిదుగురు గర్భిణులు మృతి చెందడం విచారకరమన్నారు. ఈ మరణాలకు కారణాలపై వైద్యారోగ్య శాఖ అధికారులు విచారణ చేసి పూర్తి నివేదిక అందించాలని సూచించారు. నిపుణులైన వైద్యులు మాత్రమే ప్రసవాలు నిర్వహించాలని సూచించారు. సమయానికి వైద్యం అందక పోవడం, పోషకాహార లోపం వల్ల రక్తహీనత బారినపడటం వంటివి మాతృ మరణాలకు కారణమన్నారు. జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి దుర్గారావు దొర, డీసీహెచ్ఎస్ కార్తీక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వైద్యారోగ్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

17,073 కేసులు పరిష్కరించాం

● 13న జాతీయ లోక్ అదాలత్ ● జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

కోటగుమ్మం, కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తెలిపారు. రాజమహేంద్రవరంలోని జిల్లా కోర్టు ఆవరణలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మితో కలిసి ఆమె మాట్లాడారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగిన క్రిమినల్, సివిల్ కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ ఏడాది జరిగిన మూడు జాతీయ లోక్ అదాలత్‌లలో 756 సివిల్, 547 రోడ్డు ప్రమాదాల కేసులు, 15,431 రాజీపడ దగ్గ క్రిమినల్ కేసులు, 518 ప్రీ లిటిగేషన్ కేసులతో సహా మొత్తం 17,073 కేసులు పరిష్కరించినట్లు వివరించారు. పరిష్కరించిన సొమ్ము విలువ రూ.100.99 కోట్లు అని వివరించారు. 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌కు 46 బెంచ్‌లు ఏర్పాటు చేశామని, హైకోర్టు ఆదేశాల మేరకు ట్రాఫిక్ చలానాలు సైతం ఇందులో పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ లోక్ అదాలత్‌లో 18,035 కేసులు రాజీ చేసేందుకు గుర్తించామన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత, డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీలక్ష్మి

ఇక అభివృద్ధికి రాజమార్గం..

● స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా మండపేటకు గుర్తింపు

మండపేట, న్యూస్‌టుడే: ప్రత్యేక గ్రేడ్ మున్సిపాలిటీగా అన్ని అర్హతలు ఇప్పటికే సొంతం చేసుకున్న మండపేట మున్సిపాలిటీ స్థాయిని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో పట్టణ సర్వతోముఖాభివృద్ధికి మార్గం సుగమం కానుంది. స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా స్థాయి పెంచుతూ పురపాలక శాఖ బుధవారం జీవో నం 266 విడుదల చేసింది. నవంబర్ 29వ తేదీన జరిగిన కౌన్సిల్ సమావేశంలో దీనిపై ప్రత్యేక తీర్మానం చేయగా కేవలం 12 రోజుల్లోనే ప్రభుత్వం నుంచి సానుకూలంగా ఉత్తర్వులు రావడంతో పట్టణంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. స్థాయి పెరగడంతో నిధుల మంజూరు కూడా పెరిగి ఆ మేరకు పట్టణం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

పంచాయతీ నుంచి ప్రస్థానం..

మండపేట మున్సిపల్ కార్యాలయం

మాండవ్యపురం నుంచి ఆంగ్లేయుల పాలనలో మండపేట పంచాయతీగా రూపాంతరం చెందిన పట్టణం 1958 అక్టోబర్ ఒకటో తేదీన 3వ గ్రేడ్ మున్సిపాలిటీగా గుర్తింపు పొందింది. 1980లో 2వ గ్రేడ్‌కు స్థాయి పెంచారు. ప్రస్తుతం 30 వార్డులుగా విస్తరించి జనాభా 83 వేలకు చేరింది. పట్టణంలో 18,451 అసెస్మెంట్లతో అన్ని రకాల పన్నులు, అద్దెలు కలిపి సుమారు రూ.11 కోట్ల వరకు ఆదాయం వస్తోంది.

పెరగనున్న ఉద్యోగులు, వసతులు

స్థాయి పెంపుతో సిబ్బంది, వసతులు మరింతగా పెరగనున్నాయి. ప్రస్తుతం 174 పోస్టులు ఉన్నాయి. కమిషనర్, మేనేజర్, డీఈఈ, ఏఈలు ఇద్దరు, అకౌంటెంట్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, పట్టణ ప్రణాళిక అధికారి, సూపర్‌వైజర్లు ఇద్దరు, శానిటరీ సూపర్‌వైజరు, హెల్త్ అసిస్టెంట్, వంటి పోస్టులు ఉండగా స్పెషల్ గ్రేడుతో పెద్ద పదవుల్లో వారిని నియమించనున్నారు.

జనాభా ప్రాతిపదికన నియామకాలు..

ప్రస్తుతం మండపేటలో జనాభా, ఆదాయాన్ని బట్టి సిబ్బంది సంఖ్య పెంచుతారు. గ్రాంట్లు పెరిగి పట్టణం మరింత అభివృద్ధి చెందుతుంది. - టి.వి.రంగారావు, మున్సిపల్ కమిషనర్, మండపేట

డీఈఓ బాధ్యతల స్వీకరణ

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖాధికారిగా పి.నాగేశ్వరరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు డీఈఓగా విధులు నిర్వహించిన షేక్ సలీంబాషాను గుంటూరు జిల్లా డీఈఓగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఇక్కడ ఏడీగా పనిచేస్తున్న నాగేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాను విద్యారంగంలో అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌ను కలిశారు. నాగేశ్వరరావును సమగ్ర శిక్షా ఏపీసీ జి.మమ్మీ, డీసీఈబీ కార్యదర్శి బి.హనుమంతరావు, జిల్లా సైన్సు అధికారి జీవీఎస్ సుబ్రహ్మణ్యం, సమగ్ర శిక్షా సెక్టోరియల్ అధికారులు బీవీవీ సుబ్రహ్మణ్యం, పి.రాంబాబు, ఎంవీవీ సత్యనారాయణ, డీఈఓ కార్యాలయ ఏడీ నక్కా సురేష్ తదితరులు అభినందించారు.

బాధ్యతలు స్వీకరించిన పి.నాగేశ్వరరావు

సమన్వయంతోనే ప్రభల ఉత్సవం విజయవంతం

అంబాజీపేట, న్యూస్‌టుడే: వచ్చే నెల 16న నిర్వహించే జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని సమన్వయంతో విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్, డీఎస్పీ సుంకర మురళీమోహన్ అన్నారు. మొసలపల్లి పంచాయతీ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ బి.చినబాబు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని ఈ ఏడాది సంక్రాంతి పండుగ కంటే ముందే కూటమి ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించి జీవో తెస్తుందని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రాచీన చరిత్ర కలిగిన ఈ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాలని తాను, రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ పొడపాటి తేజస్వి ఇటీవల సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ల దృష్టికి తీసుకెళ్లగా అంగీకరించారన్నారు. ఉత్సవానికి విఘాతం కలిగించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఆర్డీవో శ్రీకర్ తెలిపారు. ఉత్సవంలో పోలీసుల పాత్ర కీలకంగా ఉంటుందని డీఎస్పీ మురళీమోహన్ అన్నారు. సంక్రాంతి ప్రభలపై సినిమా, రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పి.గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు, రాష్ట్ర జలవనరుల కార్పొరేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మట్టపర్తి బాలభారతి, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు బూడిద వరలక్ష్మి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ, వాసుదేవానంద భారతిస్వామి, ఏకాదశ రుద్రుల గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

మారు తాళంతో మాయం చేస్తాడు..!

● ద్విచక్రవాహనాల చోరీ కేసులో నిందితుల అరెస్టు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), కోటగుమ్మం, న్యూస్‌టుడే : రాజమహేంద్రవరం నగరం, డా. బీఆర్‌అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం ప్రాంతాల్లో ద్విచక్రవాహనాలు చోరీ చేసిన కీలక నిందితుడితోపాటు మరో ఇద్దరిని రాజమహేంద్రవరం మూడోపట్టణ పోలీసులు అరెస్టు చేసి 29 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మూడోపట్టణ పోలీసుస్టేషన్‌లో మధ్య మండల డీఎస్పీ శ్రీకాంత్, సీఐ అప్పారావు బుధవారం వివరాలు వెల్లడించారు. క్వారీమార్కెట్ కూడలిలో వాహన తనిఖీ చేస్తుండగా పారిపోతున్న వ్యక్తిని పట్టుకుని విచారించారు. అల్లూరి జిల్లా దేవీపట్నం మండలంలోని ఇందుకూరుపేటకు చెందిన సబ్బు వీరబాబు నగరంలోని పుష్కర్‌ఘాట్‌లో ఉన్న ఓ హోటల్‌లో నైట్‌బాయ్‌గా ఉంటూ.. పగలు వెల్డింగ్ పని చేస్తున్నాడు. నగరంలోని వివిధ ప్రాంతాలతోపాటు, ఆత్రేయపురం మండలంలోని వాడపల్లిలో ద్విచక్రవాహనాలను మారు తాళం చెవితో చోరీ చేశాడు. అనంతరం తన స్నేహితులైన కోసూరి పవన్ కుమార్(కొయ్యూరు మండలం మటంభీమవరం), జార్గాని అప్పన్న (అచ్యుతపురం)లకు విక్రయించాడు. నగరంలోని మూడు, రెండో పట్టణ పోలీసు స్టేషన్లు, ఆత్రేయపురం పోలీసు స్టేషన్లలో ద్విచక్రవాహన చోరీ కేసులు నమోదయ్యాయి.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీకాంత్, చిత్రంలో సీఐ అప్పారావు

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	17,500
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

92.7 FM Rajamahendravaram — ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు — సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

కాకినాడ జిల్లా, శంఖవరం మండలం, సిద్ధావారిపాలెంలో ఎ.3-24 సెం. వ్యవసాయ భూమి అమ్మకం. ఎకరం 20 లక్షలు. డైరెక్ట్ పార్టీలు మాత్రమే సంప్ర॥ ✆ 99859 61222.

JOBS

హైదరాబాద్‌లో పనిచేయడానికి M/F కేర్‌టేకర్స్ కావలెను. జీతం: 20,000+ భోజనము+వసతి. ఈ జీతం నెల 20లోపు జాయిన్ అయిన వారికి మాత్రమే. +91 76809 22316.

వైజాగ్‌లో ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35వ యువతి యువకులు కావలెను. జీతం 10000-13500 ఫుడ్‌రూము 9704637370, 9949904532.

★ టెలికాలర్స్ M/F ★ కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. Opp: దానవాయిపేట మున్సిపల్ స్కూల్, రాజమండ్రి. జీతం: 12,000 to 25,000/-. ✆ 93461 45948.

అన్ని అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో స్కూల్స్, బ్యాంక్స్, హస్పటల్స్‌కి సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, క్లర్క్స్, హౌస్‌కీపింగ్ కావలెను. Q:10th- డిగ్రీ, MBA, ITI, B.టెక్. జీ:18K - 28K. ✆9121044796, 9573635594.

FACULTY/ TEACHERS

Wanted Teachers for Maths. MSN E.M. High School, Karanamgari junction, Ashok Nagar, Kakinada, Contact Cell: 98858 72666.

నెక్ సూచించిన కోడిగుడ్డ ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారంగేటు ధర రూ. 6-50 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



గృహ నిర్మాణాల సర్వేపై సందేహాలున్నాయా?

'ఈనాడు' ఆధ్వర్యంలో మామిడికుదురు మండల గృహ నిర్మాణ శాఖ ఏఈఈ కె.అయ్యప్ప నాయుడుతో ఫోన్ ఇన్ కార్యక్రమం జరగనుంది. పక్కా ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి సర్వే వివరాలు, వాటి మార్గదర్శకాలు, ఇళ్ల నిర్మాణాలకు ఎన్‌వోసీ పత్రాలు, పాత బిల్లుల పెండింగ్ తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను లబ్ధిదారులు వివరించాలి.

నేడు 11వ తేది (గురువారం), సమయం: ఉదయం 10 నుంచి 11 గంటల వరకు

ఫోన్ చేయాల్సిన నంబరు: 97015 92766 – న్యూస్‌టుడే, మామిడికుదురు

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

రూ.13.71 కోట్లతో 35 ఆరోగ్య కేంద్రాలు

కొత్తపేట, న్యూస్‌టుడే: కొత్తపేట నియోజకవర్గానికి రూ.13.71 కోట్లతో విశాల్ ఆరోగ్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మొత్తం 35 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, 2 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు మంజూరయినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ లేఖ ద్వారా తెలియజేశారని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. బుధవారం వాడపాలెంలోని తెదేపా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, ఆధునిక వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ నిర్మాణాలు పూర్తయితే నియోజకవర్గ ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట:90323 93884

స్పందనకు వందనం

తాగునీటి వృథా నివారణకు చర్యలు

మామిడికుదురు: గ్రామంలోని గాంధీ బొమ్మ సమీపంలో ప్రధాన రహదారి పక్కన పైపు దెబ్బ తిని తాగు నీరు వృథా అవుతోందని స్థానికులు చెప్పిన సమస్యను సంబంధిత ఏఈఈ జయశ్రీ, పంచాయతీ కార్యదర్శి కృష్ణాజీ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. పైపునకు మరమ్మతులు చేయించి నీరు సజావుగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

వ్యర్థాల తొలగింపు

రావులపాలెం పట్టణం: స్థానిక కొత్తకాలనీలో రోడ్డు చెంతన చెత్త పేరుకుపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు తెలిపారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

ఆత్రేయపురం: వద్దిపర్రులో చెత్త పేరుకుపోవడంతో ఇబ్బందులు పడుతున్నామంటూ స్థానికులు తెలిపిన సమస్యను సర్పంచి జుజ్జవరపు శ్యామల వద్ద ప్రస్తావించగా కార్మికులను పంపి శుభ్రం చేయించారు.

ఆక్రమణలు.. అడ్డంకులు

కైకాలపేటలో రహదారి చెంత తొలగని పూరిళ్లు

న్యూస్‌టుడే, మామిడికుదురు

ఏళ్ల కాలం తర్వాత ఎట్టకేలకు 216 జాతీయ రహదారిలోని బైపాస్ పనులు పూర్తయినా మామిడికుదురు మండలం పాశర్లపూడిలోని కైకాలపేట వద్ద అనుసంధానమయ్యే చోట ఇంకా కొలిక్కిరాలేదు. పనులు పూర్తికాని చోట అడ్డంగా మట్టి గుట్టలు పెట్టినా వాహన చోదకులు వాటిని తప్పించుకుని రాకపోకలు సాగిస్తుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. రహదారి పొడవునా వ్యాపారులు, రైతులు ధాన్యాన్ని ఆరబెడుతుండడంతో వాహనాల రాకపోకలు ప్రమాదకరంగా సాగుతున్నాయి. అక్కర ఆక్రమణలో ఉన్న పూరిళ్లను తొలగించాల్సి ఉంది.

వీడని తాత్సారం..

కత్తిపూడి నుంచి ఒంగోలు వరకు ఉన్న 216 జాతీయ రహదారిలో భాగంగా మామిడికుదురు మండలం పాశర్లపూడి నుంచి రాజోలు మండలం శివకోటి వరకు

కొద్దిమేర పూర్తికాని బైపాస్

21 కిలోమీటర్ల మేర చేపట్టిన బైపాస్ రోడ్డు పనులు 2019 నాటికి పూర్తి కావాల్సి ఉంది. స్థల సేకరణలో ఎదురైన సమస్యల కారణంగా తాత్సారం నెలకొంది. ఎట్టకేలకు వాటినన్నింటినీ పరిష్కరించినప్పటికీ కైకాలపేట వద్ద అనుసంధానం చేసేచోట అడ్డంకులు తొలగలేదు. ఆక్రమణల్లో ఉన్న పూరిళ్లను తొలగిస్తే తమకు నివేశన స్థలాలు ఇచ్చి న్యాయం చేయాలని ఆయా కుటుంబాల వారు మొరపెట్టుకుంటున్నారు. రెవెన్యూ, ఎన్‌హెచ్ అధికారులు సమస్యలను పరిష్కరించి బైపాస్‌ను పూర్తి స్థాయిలో ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

పాశర్లపూడిలోని కైకాలపేట వద్ద బైపాస్‌కు అడ్డంగా మట్టిగుట్టలు

త్వరలో పూర్తి చేస్తాం..

బైపాస్ రహదారి పనులను త్వరలోనే పూర్తి చేసేందుకు కార్యాచరణ చేస్తున్నాం. ఆక్రమణల తొలగింపు ప్రక్రియ కూడా జరుగుతుంది. ఇతర సమస్యలను కూడా పూర్తిగా చక్కదిద్దుతాం.

– వెంకటరమణ, ఏఈఈ, ఎన్‌హెచ్

సంక్రాంతి సంబరాలకు పకడ్బందీ ఏర్పాట్లు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: జనవరి 11 నుంచి 13 వరకు మూడు రోజులపాటు జరగనున్న సంక్రాంతి సంబరాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ కమిటీ సభ్యులకు తహసీల్దారు టీఆర్ రాజేశ్వరరావు సూచించారు. ఆయన బుధవారం కమిటీ సభ్యులతో కలిసి పడవ, ఈత, ముగ్గులు, గాలిపటాల పోటీలు నిర్వహించనున్న లొల్ల లాకులు, ఆత్రేయపురం, ఉచ్చిలి తదితర ప్రాంతాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. పరిసరాల్లో కాలువ గట్ల వెంబడి ఉన్న చెత్తాచెదారాలను తొలగించాలని సూచించారు. పోటీల్లో వెయ్యి మందికి పైగా క్రీడాకారులు పాల్గొననున్న దృష్ట్యా ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు కూసంపూడి రామకృష్ణంరాజు, తెలుగు యువత అధ్యక్షుడు వెచ్చా అనిల్‌కుమార్, కూటమి నాయకుడు గణపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

చిత్రీకరణ సందడి

పి.గన్నవరం, న్యూస్‌టుడే: రాంకీ మీడియా ప్రయివేటు లిమిటెడ్ బ్యానర్‌పై కోనసీమలో రూపుదిద్దుకుంటున్న 'రాజీ నో కాంప్రమైజ్' సినిమా షూటింగ్ 70 శాతం పూర్తయినట్లు దర్శకుడు గెద్దాడ సత్యవెంకట్ తెలిపారు. బుధవారం పి.గన్నవరం మండలం నాగుల్లంక శివారు గుర్భులంకలో హీరోయిన్ జయశ్రీపై పాట చిత్రీకరించారు. కుటుంబ కథాచిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రం షూటింగ్ 80 శాతం పూర్తిగా గ్రామీణ వాతావరణంలో మిగిలిన 20 శాతం పట్టణ వాతావరణంలో పూర్తిచేస్తామన్నారు. వచ్చే వేసవిలో ఈ చిత్రం విడుదల చేస్తామని తెలిపారు. హీరో, హీరోయిన్లుగా రాంకీ, జయశ్రీతోపాటు ప్రముఖ నటులు రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్ వంటి తారాగణం నటిస్తున్నారు.

'పది' విద్యార్థుల ఇళ్లకు వెళ్లి అవగాహన

కొత్తపేట: తరగతులకు హాజరుకాని పదో తరగతి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి కారణాలు అడిగి తెలుసుకుని పాఠశాలకు వచ్చే విధంగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు చైతన్యవంతులను చేస్తున్నారు. వంద రోజుల శిక్షణతో నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులంతా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నారని ప్రధానోపాధ్యాయిని కె.ఉషారాణి తెలిపారు. పిల్లలను పాఠశాలకు పంపించేందుకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించామన్నారు. దొడపనేని భాస్కరరావు, అనంతలక్ష్మి, ఉమామహేశ్వరరావు, మహాపు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచ్చిలి కార్యదర్శికి పదోన్నతి

ఆత్రేయపురం: ఉచ్చిలి పంచాయతీ కార్యదర్శి పడాల సత్యనారాయణరెడ్డికి గ్రేడ్-1 కార్యదర్శిగా పదోన్నతి లభించింది. ఈయనను బ్రహ్మపుర పంచాయతీ కార్యదర్శిగా నియమించారు.

మానవ హక్కులకు కోర్టుల రక్ష

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ప్రమీలారాణి

రాజోలు, న్యూస్‌టుడే: మానవ హక్కులను రక్షించడానికి కోర్టులు ఉన్నాయని రాజోలు సీనియర్ సివిల్ జడ్జి ఎం.ప్రమీలారాణి అన్నారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ వి.సాయిబాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మానవుడు జీవించే హక్కు, సమానత్వం, వాక్ స్వాతంత్ర్య హక్కులను న్యాయస్థానాలు పరిరక్షిస్తాయన్నారు. మానవ హక్కులను ఎవ్వరూ ఉల్లంఘించరాదని, వాటిని చట్టం పరిధిలో వినియోగించాలని హితవు పలికారు. న్యాయవాదులు మైలవరపు శ్రీదేవి, జె.హెచ్.సాగర్, ఉప ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, చంద్రబోస్, ఉమాశంకర్, నల్లి రాజు, దయాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామివారి నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌లో బౌరంపేట్‌కు చెందిన కిలారు సోమశేఖర్, దివ్యతేజ దంపతులు రూ.1,11,111 విరాళాన్ని బుధవారం అందజేశారు. వీరికి స్వామివారి చిత్రపటం అందజేసి దేవస్థానం అర్చకుడు అభినందించారు.

దాతకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న అర్చకుడు

అంతర్వేదిలో ఎమ్మెల్సీ పూజలు

ఎమ్మెల్సీ గోపీమూర్తికి స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఆలయ అధికారి

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామిని ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి బుధవారం దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అర్చకులు స్వాగతం పలికి వేదాశీర్వచనం చేశారు. స్వామివారి చిత్రపటం, ప్రసాదాన్ని ఆలయ అధికారి రాంబాబు అందించారు. ఉపాధ్యాయులు నల్లి విశ్వనాధ్, రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

సిద్ధివినాయకస్వామి ఆలయంలో ఆర్డీవో..

అయినవిల్లి, న్యూస్‌టుడే: సిద్ధివినాయకస్వామివారిని అమలాపురం ఆర్డీవో కె.మాధవి కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం దర్శించుకుని పూజలు చేశారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకుడు వినాయకరావు వేదాశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు.

విద్యుత్తు, తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి

మలికిపురం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని విద్యుత్తు, తాగు నీటి సమస్యలను నూరుశాతం పరిష్కరించి ప్రజలకు సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. గుబ్బలపాలెం, పడమటిపాలెం, తూర్పుపాలెం, గొల్లపాలెంలో బుధవారం ట్రాన్స్‌ఫార్మర్లు, తాగునీటి ట్యాంకుల నిర్మాణానికి ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ గ్రామాల్లో ఏర్పాటు చేసిన 100 కేవీ విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించారు. తూర్పుపాలెంలో పీఏసీ సొసైటీ అధ్యక్షుడు యెనుముల సూర్యనారాయణమూర్తి(సూరిబాబు) అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ లో వోల్టేజీ సమస్య పరిష్కారానికి 200కు పైగా ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సర్పంచులు ఆకుల మాధవీగాంధీ, గుబ్బల మురళీవెంకటసత్యనారాయణ, మండపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ● నియోజకవర్గంలో రూ.27 కోట్లతో 20 ప్రాజెక్టు రోడ్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ చెప్పారు. విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు.

రాజోలు: కూనవరం, చింతలపల్లిలో తాగునీటి ట్యాంకుల నిర్మాణాలకు ఎమ్మెల్యే వరప్రసాద్ భూమి పూజ చేశారు. మాజీ డిప్యూటీ స్పీకర్ ఏవీ సూర్యనారాయణరాజు, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య, ఎంపీపీ కడలి శ్రీదుర్గ, గుబ్బల శ్రీనివాస్, గుండుబోగుల పెద్దకాపు, సూరిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పడమటిపాలెంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దేవ

నానో ఎరువులు వాడాలి

ఆత్రేయపురం: యూరియా, డీఏపీ కొరత వల్ల ప్రత్యామ్నాయంగా నానో ఎరువులు వాడుకోవచ్చని కొత్తపేట సహాయ వ్యవసాయ సంచాలకుడు ఎంవీ రామారావు సూచించారు. ఆయన బుధవారం ఆత్రేయపురం తదితర గ్రామాల్లో స్థానిక వ్యవసాయాధికారి పద్మావతియయ్యతో కలిసి డ్రోన్ ద్వారా పిచికారీ చేసే విధానాన్ని పరిశీలించి రైతులకు సూచనలిచ్చారు. వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహంలో పరిస్థితులపై ఆరా

మామిడికుదురు, న్యూస్‌టుడే: స్థానికంగా ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని తహసీల్దార్ పి.సునీల్‌కుమార్ బుధవారం పరిశీలించారు. 'పెట్టింది తినండి.. అడగొద్దు మెను' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన ఆయన అక్కడి విద్యార్థులతో మాట్లాడారు. భోజనాలు, వసతి సౌకర్యాలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నిర్దేశించిన విధంగా భోజనాలు సమకూర్చాలని, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఇన్‌ఛార్జి సంక్షేమాధికారి ప్రవీణ్‌కుమార్, సిబ్బందికి ఆయన సూచించారు. ఆర్.ఐ. ఇబ్రహీం ఆయన వెంట ఉన్నారు.

వసతి గృహంలో తహసీల్దారు సునీల్‌కుమార్

పంట కాలువ ఇలా.. నీరు పారేదెలా?

గొంది - గుడిమూలలో ఉన్న పంట కాలువ (ఛైర్ ఛానల్) పిచ్చి మొక్కలు, గుర్రపుడెక్కతో నిండిపోయి నీరు పారడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సఖినేటిపల్లి నుంచి గొంది వరకు ఉన్న ఈ కాలువ కింద వందలాది ఎకరాల్లో వరి, ఇతర పంటలు సాగు చేస్తున్నారు. అధికారులు స్పందించి కాలువను బాగు చేయాలని కోరుతున్నారు. దీనిపై జలవనరుల శాఖ జేఈ సురేష్‌బాబుని వివరణ కోరగా కాలువ ఆధునికీకరణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, సఖినేటిపల్లి

కొబ్బరి చెట్లే.. విద్యుత్తు స్తంభాలు..

మామిడికుదురు మండలం మాకనపాలెం కాలువ గట్టు సమీపంలోని నివాసిత ప్రాంతంలో ఇటీవల వచ్చిన మొంథా తుపాను కారణంగా విద్యుత్తు స్తంభం విరిగి పడిపోయింది. తీగలను పక్కనున్న కొబ్బరి చెట్టుకు తాత్కాలికంగా కట్టారు. గాలి గట్టిగా వీచినప్పుడు, కొబ్బరాకులు రాలి పడుతున్నప్పుడు తీగ తెగిపోతుందేమోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత ఏఈ వెంకటేశ్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే అక్కడ స్తంభం ఏర్పాటు చేయించి తీగలను చక్కదిద్దుతామన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

గుంతలుపడి.. రాళ్లుతేలి..

అయినవిల్లి కాలువగట్టు రహదారి గుంతలు పడి రాళ్లుతేలి అధ్వానంగా తయారయింది. రెండు కిలోమీటర్ల మేర ఈ దారిలో రాకపోకలకు అక్కడి కాలనీ ప్రజలు, వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి రామచంద్రరావు దృష్టికి తీసుకువెళ్లగా రహదారిని పరిశీలించి మరమ్మతులు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, అయినవిల్లి

శిథిల కట్టడం.. ప్రమాదకరం

ఆత్రేయపురంలో నిరుపయోగంగా ఉన్న పాత పీహెచ్‌సీ పెంకుటిల్లును తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రస్తుతం వినియోగంలో ఉన్న కొత్త భవనం పెంకుటిల్లు వెనుక ఉండటంతో ఎవరికీ కనిపించడం లేదు. ఆసుపత్రికి వచ్చిన రోగులు పలువురు దీని పరిసరాల్లో తిరుగుతున్నారు. శిథిలమైన కలప, పెంకులు ఊడి పడుతుండటంతో ప్రమాదకరంగా ఉంది. ఈ విషయాన్ని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సౌమ్య వద్ద ప్రస్తావించగా కట్టడాన్ని తొలగించాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

సంపద కేంద్రం.. పశువులకు నిలయం

అంబాజీపేట మండలం ముక్కామలలో వంతెన సమీపంలో నిర్మించిన సంపద సృష్టి కేంద్రం ఇది. 2020లో రూ.8.59 లక్షలు మంజూరుకాగా రూ. 2.39 లక్షలు వెచ్చించి పిల్లర్లు నిర్మించారు. తదుపరి నిధులు ఇవ్వకపోవడంగో పూర్తికాలేదు. ప్రస్తుతం ఈ కేంద్రాన్ని పశువుల శాలగా వినియోగిస్తున్నారు. దీనిపై ఉపాధి హామీ పథకం ఏపీవో అడపా వెంకటకృష్ణను వివరణ కోరగా ఉన్నతాధికారులకు వివరించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

అవీ ఇవీ అన్నీ

'దేవస్థానంలో పనిచేయకుండానే జీతాలు'

రావులపాలెం పట్టణం: వాడపల్లి దేవస్థానంలో చాలా మందికి పనిచేయకుండానే జీతాలు ఇస్తున్నారని వైకాపా జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ఆరోపించారు. రావులపాలెంలోని వైకాపా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాడపల్లి ఆలయాన్ని తెలుగుదేశం పునరావాస కేంద్రంగా మార్చేశారన్నారు. ఎమ్మెల్యే బండారుకు బినామీగా ఉండి ఎక్కువ డబ్బులు వసూలు చేసేవారికి బోర్డు సభ్యులుగా వేశారని ఆరోపించారు. ఆలయం వద్ద గజేంద్రుడి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పి కనీసం మత్స్యకారులకు బోర్డులో స్థానం కల్పించలేదన్నారు.

పాలకమండలి సభ్యుడు సలాదికి సత్కారం

ఆలమూరు: వాడపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా నియమితుడైన మండల తెదేపా ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావును తెదేపా నాయకులు బుధవారం సత్కరించారు. పెదపళ్ల తెదేపా అధ్యక్షుడు ఎన్.వెంకటేష్, జె.వేంకటేశ్వర్రావు, జి.గణేష్, సయ్యద్ అషాంవలీ పాల్గొన్నారు.

భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నన్నేషాహుస్సేన్

మామిడికుదురు: భాజపా మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నగరానికి చెందిన నన్నేషాహుస్సేన్ నియమితులయ్యారు. ఈ మేరకు మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్‌బాషా నుంచి సమాచారం వచ్చినట్లు బుధవారం ఆయన వెల్లడించారు. పార్టీ పురోభివృద్ధికి తనవంతు కృషిని కొనసాగిస్తానన్నారు. పలువురు ఆయన్ని అభినందించారు.

మత్తుపదార్థాలకు యువత బానిస కావొద్దు

రావులపాలెం గ్రామీణం: ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువత మత్తుపదార్థాలకు బానిస కాకుండా జాగ్రత్త పడాలని రావులపాలెం సి.ఐ శేఖర్‌బాబు అన్నారు. ఊబలంక జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం సైబర్ క్రైమ్, డ్రగ్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

పసుపల్లిలో అగ్నిప్రమాదం

అంబాజీపేట, న్యూస్‌టుడే: పసుపల్లి శివారు యార్లగడ్డవారిపాలెంలో బుధవారం యార్లగడ్డ వెంకట్రావుకు చెందిన తాటాకింట్లో గ్యాస్ సిలిండరు వైపు నుంచి వచ్చిన మంటలు ఎగిసిపడటంతో ఇల్లు దగ్ధమైంది. గృహోపకరణాలతోపాటు ఇంటి ఆవరణలోని స్కూటీ కాలిబూడిదయింది. అమలాపురం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు.

త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

మామిడికుదురు, న్యూస్‌టుడే: అప్పనపల్లి పరిధి సాకావారిపేటలో బుధవారం ఓ కారు అదుపు తప్పి పక్కనున్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టడంతో విరిగి పడిపోయింది. ద్విచక్ర వాహనంపై ఎదురుగా వస్తున్న ఇద్దరు యువకులు గమనించి పక్కనే ఉన్న తోటలోకి వెళ్లిపోయారు. ప్రాణాపాయం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

'మాదిగలకు న్యాయం చేసింది చంద్రబాబే'

మామిడికుదురు, అంబాజీపేట, రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణతో మాదిగలకు న్యాయం చేసి సీఎం చంద్రబాబు అండగా నిలిచారని మామిడికుదురు, అంబాజీపేట, రావులపాలెంలో తెదేపా ఎస్సీ నాయకులు అన్నారు. సీఎం చంద్రబాబుపై ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్ అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకుంటే తగిన గుణపాఠం చెబుతామన్నారు. పాశర్లపూడిలో తెదేపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు, అంబాజీపేటలో ఎమ్మార్పీఎస్ నాయకుడు నేదునూరి రాజ్‌కుమార్ ఇంటి వద్ద సమావేశంలో రాష్ట్ర తెదేపా ఎస్సీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు, జిల్లా ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి చుట్టుగుళ్ళ కిషోర్, మంద రాజేష్, రావులపాలెంలో తెదేపా రాష్ట్ర హెచ్ఆర్‌డీ సభ్యుడు ఎన్.వీర్రాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు యార్లగడ్డ మమ్ము తదితరులు ఎమ్మెల్సీ ఇజ్రాయెల్ వ్యాఖ్యలపై ధ్వజమెత్తారు.

డ్వాక్రా మహిళలు భవిష్యత్తును మెరుగుపరచుకోవాలి

మలికిపురం, న్యూస్‌టుడే: డ్వాక్రా మహిళలు పొదుపు చేసుకున్న సొమ్ముతోపాటు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సాయంతో ఎదిగారని, భవిష్యత్తులో మరింత మెరుగైన విధానాలతో ఆర్థికంగా స్థిరపడాలని రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టరు బందెల పద్మ అన్నారు. మలికిపురంలోని వెలుగు కార్యాలయంలో విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు బుధవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు.

వైద్య కళాశాలలపై వైకాపా అసత్య ప్రచారం

మలికిపురం, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల విషయంలో వైకాపా అసత్య ప్రచారంతో కూటమి ప్రభుత్వంపై బురద జల్లుతోందని భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు మాలే శ్రీనివాసనగేశ్ అన్నారు. మలికిపురంలో బుధవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేస్తున్నట్లు కూటమి ప్రభుత్వం ఎక్కడా ప్రకటన చేయలేదన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం రూ.1,550 కోట్లు సాయం చేస్తే అప్పటి సీఎం జగన్ వాటిని దారి మళ్లించారని ఆరోపించారు. విశాఖ ప్యాలెస్‌కు మాత్రం రూ.500 కోట్లు ఖర్చు చేశారని ఎద్దేవా చేశారు. భాజపా మలికిపురం మండల శాఖ అధ్యక్షుడు మేడిచర్ల చాణక్య, ఇందుకూరి అచ్యుతరామరాజు తదితరులు పాల్గొన్నారు.

'బోధన సమయాన్ని వృథా చేస్తున్న ప్రభుత్వం'

సఖినేటిపల్లి: పాఠశాలల్లో ఉపాధ్యాయులకు మొబైల్ యాప్‌లతో బోధన సమయాన్ని ప్రభుత్వం వృథా చేస్తోందని ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి తెలిపారు. సఖినేటిపల్లిలో పర్యటించిన ఆయన పలు పాఠశాలలను పరిశీలించారు.

హక్కుల అమలుపై అవగాహన ఉండాలి

మలికిపురం: రాజ్యాంగంలోని హక్కులను అమలు చేయించుకోవడంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేడిద రాజేశ్ అన్నారు. నియోజకవర్గ పరిరక్షణ చైతన్య సమితి ఆధ్వర్యంలో కేశనపల్లిలో సీసీఎఫ్ సొసైటీలో మంద సత్యనారాయణ అధ్యక్షతన బుధవారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. చైతన్య సమితి అధ్యక్షుడు నల్లి ప్రసాదరావు, థామస్, తాడి శివాజీ, ఆనందరావు, దేవ రామదాసు, ఎడ్ల శ్రీనివాస్, ఆకుమర్తి భూషణం, ముత్యాల శ్రీనివాస్, వెంకట్, బాలాజీ, రత్నంరాజు, సత్యానందం, పవన్, రాచెల్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

రాజోలు: ఇటీవల సంభవించిన మొంథా తుపాను వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని కోరుతూ సీపీఐ, రైతు సంఘాలు బుధవారం తాటిపాక మార్కెట్ యార్డ్ దగ్గర నిరసన వ్యక్తం చేశాయి. నష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం రాజోలు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన తాతారావు, దేవ సురేష్‌బాబు, గెడ్డం ప్రభాకరరావు, దీపాటి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తాటిపాక మార్కెట్ యార్డ్ వద్ద సీపీఐ, రైతు సంఘాల నిరసన

పాఠశాలకు ప్రముఖుల చిత్రాల బహూకరణ

మలికిపురం, న్యూస్‌టుడే: గూడపల్లి పల్లిపాలెంలోని జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు కోరుకొండ రవి, నల్లి రవిరాజు, కలిగితి రాజు, ఎస్‌ఎంసీ ఛైర్మన్ కొల్లు శేషారావు, మాజీ ఛైర్మన్ దొంగ ఏడుకొండలు, రేకపల్లి వెంకటేశ్వరరావులు బుధవారం పాఠశాలకు ప్రముఖుల చిత్రాలను బహూకరించారు. స్వాతంత్ర్య సమరయోధులు, ప్రసిద్ధి చెందిన కవులు, వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన శాస్త్రవేత్తలకు సంబంధించిన 37 చిత్రపటాలను ప్రధానోపాధ్యాయుడు ఎ.రామచంద్రరావుకు అందజేశారు. సర్పంచి పెచ్చెట్టి నరసింహస్వామి, ఎంపీటీసీ సభ్యుడు కొల్లు నరసింహారావు అభినందించారు.

ప్రధాన సమస్యలు.. వీడని బాధలు

● పరిష్కారం కోరుతున్న ప్రజలు
● రాజోలు మండల పరిషత్తు సమావేశం నేడు

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలు మండల ప్రజలను పలు సమస్యలు వేధిస్తున్నాయి. దీర్ఘ కాలంగా పరిష్కారం కాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధాన సమస్యలపై గురువారం జరగనున్న మండల పరిషత్తు సమావేశంలో చర్చించి పరిష్కార మార్గాలు చూపాలని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, ప్రజాప్రతినిధులను ప్రజలు వేడుకుంటున్నారు.

సమస్యలు ఇవీ..

● మండలంలోని 16 గ్రామాల్లో ఎక్కడా డంపింగ్ యార్డ్ లేదు. నిత్యం సేకరించే వ్యర్థాలను తరలించేందుకు స్థలం లేక రహదారుల పక్కనే వేస్తున్నారు. నియోజకవర్గ కేంద్రమైన రాజోలులో నెల రోజులుగా వ్యర్థాలు రహదారుల పక్కనే దర్శనమిస్తున్నాయి. దుర్వాసనతో ప్రయాణికులు, స్థానికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ● పంట, మురుగు కాలువలు దుర్భరంగా ఉన్నాయి. కాలువల్లో పూడిక తీయకపోవడంతో వ్యర్థాలు అడ్డుపడి సాగు, మురుగు నీరు ముందుకు సాగక రైతులు అవస్థలు పడుతున్నారు. ● పలు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి అధికంగా ఉంది. రెండు, మూడు రోజులకోసారి తాగునీరు సరఫరా చేస్తుండటంతో శివారు ప్రాంతాల ప్రజలు దాహంతో అల్లాడిపోతున్నారు. ఇటీవల మంజూరైన తాగునీటి ట్యాంకుల నిర్మాణాన్ని వేగవంతం చేసి ఆచరణలోకి తెస్తే కొంత వరకు దాహార్తిని తీర్చవచ్చు. ● బైపాస్, ప్రధాన రహదారుల్లో ఇటీవల వాహన ప్రమాదాలు అధికమయ్యాయి. దీనిపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి వేగ నియంత్రణ చర్యలు చేపట్టాలి. ● బి.సావరం నుంచి కడలి, రాజోలు గ్యాస్ కంపెనీ రోడ్డు, సోంపల్లి శివాలయం రోడ్డు అధ్వానంగా తయారవడంతో విద్యార్థులు యాతన పడుతున్నారు. రహదారులు నిరించేలోగా మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రాజోలులో ఓ వీధిలో పేరుకుపోయిన వ్యర్థాలు

మాదిగల ఆత్మీయ సమావేశం విజయవంతానికి పిలుపు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: జనవరి 25వ తేదీన జరిగే జిల్లా మాదిగల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మర రాఘవ అన్నారు. రావులపాలెంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, ఎంఈఎఫ్, అనుబంధ సంఘాలతో రాజకీయ పార్టీలకతీతంగా భారీ స్థాయిలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరవుతారన్నారు.

CHANGE OF NAME

I, **THARAPATLA RAJIV** (NEW NAME), S/o THARAPATLA VENU PRASAD, Previously called **THARAPATLA RAJEEV** (Old Name), Resident of D.No.3-71/1, Ravulapadu Village, Ravulapalem Mandal, Dr. B.R.Ambedkar Konaseema District. Now changed my name from **THARAPATLA RAJEEV** (Old Name) To **THARAPATLA RAJIV** (New Name). Hence further I will be called with my New Name **THARAPATLA RAJIV** for all Purpose.

ప్రకటన



మట్టా రామ మూర్తి, S/o ధనుము, డా॥ B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, కొమరాడ గ్రామ కాపురస్థులు మట్టా శ్రీనివాస రావు ఇచ్చిన ప్రకటన. మా తండ్రిగారైన మట్టా రామ మూర్తి గారు ది.20-12-1995న మామిడికుదురు మండలం, కొమరాడ గ్రామంలో అనారోగ్య కారణంగా మృతి చెందినారు. మా తండ్రి గారి మరణం గ్రామ పంచాయతీ రికార్డుల్లో నమోదు కాలేదు. దీనిపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 15 రోజులలో తెలియజేయగలరు.

మట్టా శ్రీనివాస రావు
S/o రామ మూర్తి, 77801 00501
కొమరాడ, మామిడికుదురు మండలం
డా॥ B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

రైతు సమస్యలు పరిష్కరించాలి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: సీడ్ బిల్లు ముసాయిదాపై జాతీయ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సూచనలు పరిగణలోకి తీసుకుని పార్లమెంటులో పెట్టాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కె.సత్తిబాబు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కుంపట్ల వరుణ్‌బాబు ఆధ్వర్యంలో బుధవారం అమలాపురం పట్టణం సూర్యనగర్ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కుడుపూడి సత్యనారాయణ, యాళ్ల రామారావు, బులిసత్తియ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

కాట్రేనికోన: మండల పరిధిలో వివిధ సొసైటీలలో కొంతమంది రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని డీసీసీబీ ఏజీఎం దేశంశెట్టి ఏసుబాబు పేర్కొన్నారు. సొసైటీల్లో రుణాలు పెండింగ్ ఉన్న ఇళ్లకు బుధవారం వెళ్లి త్వరితగతిన చెల్లించాలని కోరారు. రైతులంతా రుణాలు చెల్లించాలని కోరుతూ సొసైటీ ఉద్యోగులు ఫ్లకార్డులు పట్టుకుని కాట్రేనికోనలో ర్యాలీ నిర్వహించారు.

టెట్‌కు 132 మంది హాజరు

కాట్రేనికోన, న్యూస్‌టుడే : చెయ్యేరులోని శ్రీనివాస స్వయం ప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం నుంచి ప్రారంభమైన టెట్ పరీక్షకు మొదటిరోజు 150 మందికి 132 మంది హాజరయ్యారని కళాశాల ప్రతినిధులు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమస్య: అమలాపురం నల్లాగార్డెన్స్ ఖాళీస్థలంలో పంది చనిపోవడంతో దుర్వాసన వస్తోంది. దానిని తొలగించేలా చర్యలు తీసుకోవాలి. **-బాబి, స్థానికుడు.**

సమస్య: సూర్యనగర్‌లో మురుగుకాలువపై దుంగలు, చెత్తకొమ్మలు పడేశారు. మురుగు ముందుకు కదలడం లేదు. **-కొండ, స్థానికుడు**

సమస్య: మున్సిపల్‌కాలనీలో రోడ్డుపై చెత్త, చెట్ల వ్యర్థాలను పడేశారు. అటుగా వెళ్లే వాహనదారులు, స్థానికులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. **-స్టాలిన్, ప్రయాణికుడు**

సమస్య: కార్మికనగర్‌ వెళ్లే రహదారిలోని మురుగుకాలువలో చెత్త పేరుకుపోయి అధ్వానంగా మారింది. **-సుధాకర్, వ్యాపారి**

పరిష్కారం: నల్లాగార్డెన్స్, సూర్యనగర్, మున్సిపల్‌కాలనీ, కార్మికనగర్‌లో సమస్యలపై సచివాలయ కార్యదర్శులు స్పందించారు. వారు మున్సిపల్ సిబ్బందితో వాటిని తొలగింపజేశారు. **-న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం**

ఉ 10 - మ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

అమలాపురం పట్టణం: 79939 35935,
గ్రామీణం: 91000 20948
అల్లవరం: 91548 46718 ,
ముమ్మిడివరం: 80085 74166
కాట్రేనికోన: 79950 67044
ఉప్పలగుప్తం: 91548 46716

తవ్వేశారు.. వదిలేశారు..!

చిన్నపిల్లల పార్కు పరిస్థితి ఇదీ..

న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

అమలాపురంలోని సుబ్బారాయుడు చెరువు వద్ద ఉన్న చిన్నపిల్లల పార్కును అభివృద్ధి పేరిట మూడు నెలల క్రితం తవ్వేశారు. పురపాలక సంఘ పరిధిలోని ఈ పార్కు, నడక దారి, పరికరాల ఏర్పాటుకు రూ.10 లక్షల చొప్పున కేటాయించారు. ఇటీవల గోడలకు రూ.10 లక్షలతో రంగులు వేసి, అందమైన చిత్రకళతో నింపారు. ప్రస్తుతం పనులు చేస్తుండటంతో అవి పాడయ్యాయి. పనులు నిలిచిపోవడంతో పార్కు అందుబాటులో లేకుండాపోయింది.

సుబ్బారాయుడు చెరువు వద్ద పార్కు పరిస్థితి

సదుపాయాలు అంతంతమాత్రం

ఈ పార్కులో సదుపాయాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. చిన్నపిల్లలు ఆడేందుకు అధిక సంఖ్యలో వెళ్తుంటారు. మహిళలు, వృద్ధులు వాకింగ్ చేస్తుంటారు. పిల్లల కోసం ఊయలలు, తిరుగుడు బల్లలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. విద్యుత్తు దీపాలు, వాకింగ్ ట్రాక్, సేద తీరేందుకు కుర్చీలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

గతంలో ఉద్యానంలో రూ. లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఆట వస్తువులు, బల్లలు, జంతువుల బొమ్మలు పాడయ్యాయి. ఇక్కడ ఫౌంటైన్ జాడలేదు.

త్వరలో మరమ్మతులు

అమలాపురం చినపిల్లల పార్కులో రూ.20 లక్షతో పనులు చేయిస్తున్నాం. గుత్తేదారుడికి ఆరోగ్యం బాగాలేక మూడు నెలల నుంచి పనులు జరగలేదు. పిల్లలు ఆడుకునే ప్రాంతంలో ఇసుక వేయిస్తాం. సిబ్బందితో పిచ్చిమొక్కలు తొలగించేలా, ట్రాక్ తడిపేలా ఆదేశిస్తాం. **-సత్యనారాయణ, మున్సిపల్ డీఈ**

ఆహ్లాదంగా.. సౌకర్యంగా..

ఆటపరికరాల వద్ద పిల్లల సందడి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురంలోని చంద్రబాబు ఉద్యానంలో సరైన వసతులు లేక గతంలో ఇక్కడికి వచ్చే వారు ఇబ్బందులు పడేవారు. మురుగు కాలువలో పడి ప్రమాదాలు సైతం జరిగాయి. ఈ సమస్యలపై 'ఈనాడు'లో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్, అధికారులు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. దీంతో ఇక్కడికి వచ్చే మహిళలు, వృద్ధులు, పిల్లల సంఖ్య పెరుగుతోంది. పురపాలక సంఘం పరిధిలోని ఈ ఉద్యానంలో ఆహ్లాదం కలిగించేలా జంతువుల బొమ్మలు, చిన్న పిల్లలు ఆడుకునేందుకు ఊయలలు, తిరుగుడు బల్లలు ఏర్పాటు చేస్తున్నారు. రూ.20 లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన పిల్లల ఆట పరికరాలు, మురుగుకాలువపై బల్లలు, యోగా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

మురుగుకాలువపై సిమెంటు పలకల ఏర్పాటు

సంక్రాంతికి కిరాణా కిట్లు

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి పౌరసరఫరాల శాఖ ద్వారా యానాంతో పాటు మిగిలిన 29 నియోజకవర్గాల ప్రజలకు సంక్రాంతికి ఆయుదు రకాల ఆహార తయారీ వస్తువులతో కిరాణా కిట్ ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సరకులు సంచిలో నాలుగు కిలోల బియ్యం, ఒక కిలో చొప్పున పంచదార, కందిపప్పు, 300 గ్రాముల నెయ్యి, లీటరు సన్‌ఫ్లవర్ ఆయిల్ పంపిణీ చేయనున్నారు. రాష్ట్రంలో 3.69 లక్షల రేషన్ కార్డులకు పొంగల్ కిట్ పంపిణీ చేయనుండగా యానాంలో 16,462 మందికి దక్కనున్నాయి. రూ.750 విలువైన ఈ కిట్‌ల పంపిణీ జనవరి 3న ప్రారంభించనున్నారు.

పవన్‌కల్యాణ్ చొరవతో వృద్ధుడికి బ్యాటరీ సైకిల్

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: తాటిపాకకు చెందిన కొమ్ముల త్రినాధరావు.. ఇటీవల రాజోలులో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను కలిసి బ్యాటరీ సైకిల్ అందించాలని విన్నవించారు. కలెక్టర్ మహేష్‌కుమార్‌తో మాట్లాడిన పవన్‌కల్యాణ్.. వాహన ప్రమాదం కారణంగా కాళ్లు పనిచేయని వృద్ధుడు త్రినాధరావుకు బ్యాటరీ సైకిల్ అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అధికారులు మంజూరు చేసిన బ్యాటరీ సైకిల్‌ను జనసేన నాయకులు పేరూరు వై.జంక్షన్ వద్ద గురువారం అందజేశారు. కార్యక్రమంలో పిండి రాజా, పోలిశెట్టి నాయుడు, పిండి సురేష్, రొక్కాల నాగేశ్వరరావు, నాగా సుబ్బారావు, ఐలా నాగేశ్వరరావు, లింగోలు కృష్ణ, డి. చంటి, మోటుపల్లి వీరభద్రరావు, పిండి అక్షయకుమార్ పాల్గొన్నారు.

వాహనం అందిస్తున్న జనసేన నాయకులు

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

కాట్రేనికోన, న్యూస్‌టుడే: ఉప్పూడిలోని బేథని ఆంగ్లమాధ్యమ పాఠశాల వార్షికోత్సవం ప్రిన్సిపల్ సిస్టర్ ఎలిజబెత్‌రాణి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించారు. డీఈవో షేక్ సలీం భాషా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సిస్టర్ సుజియా, పొలిమేర జయరావు తదితరులు మాట్లాడారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ప్రభుత్వమే వైద్య కళాశాలలు నిర్మించాలి

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రభుత్వమే వైద్య కళాశాలలు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మాజీ మంత్రి, వైకాపా అమలాపురం పార్లమెంట్ కోఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడాన్ని నిరసిస్తూ భట్నవిల్లిలోని ఆయన ఇంటి వద్ద కోటి సంతకాల ప్రజా ఉద్యమం కాగితాల ప్రదర్శనను జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, మాజీ ఎంపీ చింతా అనురాధ, నియోజకవర్గ కోఆర్డినేటర్లు డాక్టర్ పినిపే శ్రీకాంత్, గొల్లపల్లి సూర్యారావు, పొన్నాడ సతీష్, పిల్లి సూర్యప్రకాష్, గన్నవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దారి.. గుంతలుగా మారి

కూనవరం- పేరాయిచెరువు రహదారి రెండు కిలోమీటర్ల మేర గుంతలమయంగా మారింది. వానపల్లిపాలెం, ఎన్.కొత్తపల్లి గ్రామాలకు చేరుకోవడానికి దగ్గర దారి కావడంతో ఎక్కువ మంది వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నారు. కూనవరం స్ట్రెయిట్ కట్‌ను ఆనుకుని ఉన్న ఈ రహదారిని పునర్ నిర్మించి కష్టాలు తీర్చాలని పలువురు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం**

నిలిచిన భవన నిర్మాణం

అమలాపురం మండలం చిందాడగరువులోని ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్‌నెస్ భవనమిది. నిర్మాణ పనులు నిలిచిపోయి ఏడాది నుంచి అసంపూర్తిగానే దర్శనమిస్తోంది. చుట్టూ పిచ్చిమొక్కలు మొలుస్తున్నాయి. ప్రస్తుతం వైద్య సిబ్బంది దీనికి సమీపంలోని పాఠశాల భవనంలో అరకొర వసతుల మధ్య విధులు నిర్వహిస్తున్నారు. నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. **–న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం**

ఎప్పుడు తొలగిస్తారో..?

అమలాపురం పట్టణంలోని రావులచెరువు మురుగుకాలువలో పూడికలు పేరుకుపోయాయి. అందులో పడిన చెట్లకొమ్మలను వదిలేయడంతో మురుగు కదలక దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. పురపాలక అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **–న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం**

ఎదురుగా వాహనం వస్తే వణుకే!

ముమ్మిడివరం మండలంలోని చినకొత్తలంక- కొత్తలంక రహదారి ఇరుకుగా ఉండడంతో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. ఇరువైపులా తుప్పలు పెరిగిపోవడంతో మార్జిన్ ఎంత వరకు ఉందో తెలియడం లేదు. దీంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు తప్పుకోవడానికి ఇబ్బందులు పడాల్సి వస్తోంది. తుప్పలను తొలగిస్తే కొంత వరకు ఇబ్బందులు తీరుతాయని స్థానికులు చెబుతున్నారు. **–న్యూస్‌టుడే, ముమ్మిడివరం**

సలీం బాషా సేవలు ప్రశంసనీయం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో అంకిత భావంతో అందించే సేవలే ఏ ఉద్యోగికైనా తగిన గుర్తింపునిస్తాయని జిల్లా రవాణాశాఖ అధికారి దేవిశెట్టి శ్రీనివాస్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ఎం.దుర్గారావు దొర పేర్కొన్నారు. ఇక్కడ జిల్లా విద్యాశాఖాధికారిగా పనిచేసి బదిలీపై గుంటూరు డీఈఓగా వెళ్తున్న షేక్ సలీంబాషాకు ముమ్మిడివరంలో కార్యాలయ ఏడీ నక్కా సురేష్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన వీడ్కోలు సభలో వారు మాట్లాడారు. జిల్లాను విద్యారంగంలో ముందుకు తీసుకెళ్లేందుకు సలీంబాషా విశేష కృషి చేశారన్నారు. ప్రస్తుత డీఈఓ నాగేశ్వరరావు, డీసీఈబీ కార్యదర్శి బి.హనుమంతరావు, ఉప విద్యాశాఖాధికారులు పి,రామలక్ష్మణమూర్తి, గుబ్బల సూర్యప్రకాశరావు, జిల్లా ఫైనాన్సు అధికారి జీవీఎస్ సుబ్రహ్మణ్యం, సమగ్ర శిక్షా ఏఎంవో పి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సలీం బాషాను సన్మానిస్తున్న అధికారులు

హక్కుల పరిరక్షణకు బాధ్యత వహించాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ రహంతుల్లా సూచించారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు హాలు వద్ద బుధవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు వడ్డి నాగేశ్వరరావు, ఏజీపీ కాశి సిద్ధార్థకుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి రహంతుల్లా

అమలాపురం గ్రామీణం: మానవ హక్కులపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని పేరూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి సూచించారు. స్థానిక పాఠశాలలో భట్లపాలెం బీవీసీ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె.దుర్గారావు, టి.పవన్, సత్యనారాయణ, రఘుకిరణ్, శివప్రసాద్, శ్రీనుబాబు, రవిసుధీర్ పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా

దస్త్రాలు పరిశీలిస్తున్న డీఎస్పీ ప్రసాద్

అల్లవరం, న్యూస్‌టుడే: అమలాపురం డివిజన్ వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు అమలాపురం డీఎస్పీ టీఎస్ఆర్‌కె ప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన వార్షిక తనిఖీల్లో భాగంగా అల్లవరం పోలీస్ స్టేషన్‌లో దస్త్రాలు పరిశీలించారు. డివిజన్‌లో గంజాయి అమ్మకాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. అమలాపురం గ్రామీణ సీఐ ప్రశాంత్ కుమార్, ఎస్సై సంపత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

2,329 సౌర విద్యుత్తు కనెక్షన్లు జారీ

యానాం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా పుదుచ్చేరి వ్యాప్తంగా ఇంత వరకు 2,329 మందికి సోలార్ కనెక్షన్లు ఇచ్చినట్లు కేంద్ర మంత్రి శ్రీపాద యశోనాయక్ తెలిపారు. పార్లమెంటు సమావేశాల సందర్భంగా పుదుచ్చేరి కాంగ్రెస్ ఎంపీ వి.వైథిలింగం అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు.

వీటికి పరిష్కారం ఎప్పుడు..?

నేడు అమలాపురం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని పలు గ్రామాల్లో వైకాపా ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసిన తాగునీటి ట్యాంకులు ఇప్పటికీ పూర్తి కాలేదు. వీటి గురించి ప్రతి మండల పరిషత్తు సమావేశంలో ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నా.. ఫలితం లేదు. దీంతో పాటు పలు సమస్యలపై ప్రజాప్రతినిధులు ప్రస్తావిస్తున్నప్పటికీ అధికారులు మొక్కుబడి సమాధానాలతో సరిపెడుతున్నారు. నేడు మరోసారి సర్వసభ్య సమావేశం జరగనుంది.

32కు ఒక్కటీ పూర్తికాలేదు..!

గత ప్రభుత్వంలో, ఇటీవల మండలంలోని 22 గ్రామాల పరిధిలో 32 తాగునీటి ట్యాంకులు మంజూరయ్యాయి. ఈ పనులు నత్తనడకన సాగుతున్నాయి. సుమారు రెండేళ్లు గడుస్తున్నా.. ఇప్పటికీ పనులు పూర్తి కాని పరిస్థితి నెలకొంది. మరో మూడు నెలల్లో వేసవి సమీపిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. గుత్తేదారులు పనులు చేయడం లేదంటూ కాలం వెల్లదీస్తున్నారు. సమనస, రంగాపురం, వన్నెచింతలపూడి, చిందాడగరువు, తాండవపల్లి గ్రామాలతోపాటు పలు చోట్ల ట్యాంకులు పూర్తికాలేదు.

భవన నిర్మాణాలు అంతేనా..

వైకాపా పాలనలో సచివాలయం, హెల్త్ వెల్‌నెస్, రైతు సేవా కేంద్రాల భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. అందులో చాలా వరకు నిర్మాణాలు పూర్తికాలేదు. ● సమనసలో ఆయుష్మాన్‌భారత్ హెల్త్ వెల్‌నెస్ కేంద్రం పునాది దశలోనే ఉంది. ఓ సామాజిక భవనంలో అరకొర వసతుల మధ్య విధులు నిర్వహిస్తున్నారు. ● చిందాడగరువులో ఆయుష్మాన్‌భారత్ హెల్త్ వెల్‌నెస్ కేంద్రం భవన నిర్మాణం నిలిచిపోయి పిచ్చిమొక్కలతో దర్శనమిస్తోంది. ● వన్నెచింతలపూడిలోని రైతు సేవా కేంద్రం పనులు రెండేళ్లు నిలిచిపోయాయి. ● బండారులంక, ఇందుపల్లి-2 రైతుసేవా కేంద్రాలు చివరి దశలో నిలిచిపోయాయి.

రంగాపురంలో నత్తనడకన తాగునీటి ట్యాంకు నిర్మాణం

విద్యుత్తు సమస్యలు తీరేదెన్నడో..

గ్రామాల్లోని విద్యుత్తు సమస్యలపై ఇటీవల ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు వినతులు స్వీకరించారు. ఆ సమయంలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి వినతులొచ్చాయి. లోటవోల్టేజీ, విద్యుత్తు స్తంభాలు, నియంత్రికలను ఏర్పాటు చేయాలని విన్నవించారు. మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో అనేక విద్యుత్తు సమస్యలను ప్రజాప్రతినిధులు లేవనెత్తారు. ఈసారి ఎంతవరకు హామీ లభిస్తుందో చూడాలి.

విద్యతోనే ఉజ్వల భవిత

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: చదువుతోనే ఉజ్వల భవిత సాధ్యమని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. గొల్లవిల్లి చిక్కం సత్తిరాజు మెమోరియల్ జూనియర్ కళాశాలలో డా.చిక్కం ఉమామహేశ్వరరావు అధ్యక్షతన బుధవారం జరిగిన రజతోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. 25 ఏళ్లుగా కళాశాల అందించిన విద్యాసేవలు ప్రశంసనీయమన్నారు. ప్రధాన రహదారి నుంచి కళాశాల వరకు రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో మెట్ల రమణబాబు, అల్లాడ సోంబాబు, నాగ మానస, చిక్కం రాజేంద్రప్రసాద్, చిక్కం భీముడు, ఉమేష్, నాగులపల్లి రాజు తదితరుల పాల్గొన్నారు.

వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందరావు

ఓటరు జాబితాలు అప్పగింత

యానాం, న్యూస్‌టుడే: యానాంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర తనిఖీ ప్రక్రియ(ఎస్ఐఆర్) సాగుతోంది. పోలింగ్ బూత్ మారిన, గైర్హాజరైన, చనిపోయిన ఓటర్ల వివరాల తనిఖీ కోసం రాజకీయ పార్టీల ఏజెంట్లకు బూత్‌ల వారీగా జాబితాల అప్పగించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించే ప్రక్రియలో భాగంగా ఓటర్ల వివరాల్ని అందజేస్తున్నట్లు ఓటర్ల నమోదు అధికారి అంకిత్‌కుమార్ తెలిపారు.

బాల్యవివాహాలతో ఎన్నో అనర్థాలు

కాట్రేనికోన, న్యూస్‌టుడే : కాట్రేనికోన జడ్పీఉన్నత పాఠశాలలో హెచ్ఎం.రేఖపల్లి అంబ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్యవివాహాలు, బాలికా సంరక్షణ చట్టాలపై అవగాహన బుధవారం సమావేశం నిర్వహించారు. బాల్యవివాహాల కారణంగా ఏర్పడే సమస్యలను వివరించారు. అలర్ట్ ఎన్‌జీవో సంస్థ ప్రతినిధి ఆర్.తులసి, పెద్దిరాజు, జగన్నాథ్, సాయిబాబు, నవీన్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు అవగాహన

ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తంలో స్త్రీ శక్తి భవనంలో బుధవారం ఏపీఎం అయితాబత్తుల సురేంద్ర ఆధ్వర్యంలో మండల వెలుగు సమాఖ్య సభ్యులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. 42 గ్రామ సంఘాల అధ్యక్షులు, 17 పంచాయతీల వీవోఏలు పాల్గొన్నారు

చిత్రీకరణ సందడి

పి.గన్నవరం, న్యూస్‌టుడే: రాంకీ మీడియా ప్రయివేటు లిమిటెడ్ బ్యానర్‌పై కోనసీమలో రూపుదిద్దుకుంటున్న 'రాజీ నో కాంప్రమైజ్' సినిమా షూటింగ్ 70 శాతం పూర్తయినట్టు దర్శకుడు గెద్దాడ సత్య వెంకట్ తెలిపారు. బుధవారం పి.గన్నవరం మండలం నాగుల్లంక శివారు గుడ్డాయిలంకలో హీరోయిన్ జయశ్రీపై పాట చిత్రీకరించారు. కుటుంబ కథాచిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రం షూటింగ్ 80 శాతం పూర్తిగా గ్రామీణ వాతావరణంలో మిగిలిన 20 శాతం పట్టణ ప్రాంతంలో పూర్తి చేస్తామన్నారు.

యానాం క్రీడాకారులకు పతకాలు

యానాం, న్యూస్‌టుడే: ఈజిప్ట్‌లో జరుగుతున్న బయాథిల్, ట్రైయాథిల్, లేజర్ రన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీలో ఇద్దరు సాయ్ క్రీడాకారులు పతకాలు సాధించారు. వరుసగా రెండో ఏడాది సాయ్ క్రీడాకారులు పతకాలు సాధించినట్లు యానాం సెంటర్ ఇన్‌ఛార్జి యు.ఉదయకుమార్ తెలిపారు. 32 దేశాల నుంచి 900 మంది క్రీడాకారులు పాల్గొంటున్న ఈ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. శనివారం వరకు జరిగే ఈ పోటీల్లో స్విమ్మింగ్ కోచ్ రవితేజ గ్రంధి నేతృత్వంలో వీసం వెంకట నాగసాయి, ప్రేమ్‌కుమార్, బి.పురానందీశ్వరరాజు యానాం నుంచి పాల్గొంటున్నారు. యానాం సాయ్ సెంటర్ పూర్వ విద్యార్థి దండు వెంకటేష్ మిక్స్‌డ్ రిలే పోటీలో బ్రాంజ్, జూనియర్ మెన్ బయాథిల్ పోటీలో సిల్వర్ పతకాలు సాధించారు. అండర్-15 విభాగంలో వీసం వెంకట నాగసాయి కాంస్య పతకం సాధించారు. ఈ పోటీలకు భారత్ నుంచి వెళ్లిన ఏడేళ్ల యశ్వశర్మ అతి పిన్నవయస్కుడు కావడం విశేషం.

నాగసాయి, వెంకటేష్‌తో శిక్షకులు రవితేజ గ్రంధి తదితరులు

ముగిసిన సామాజిక తనిఖీ

యానాం: సమగ్ర శిక్షా అభియాన్ యానాం పాఠశాలల్లో వినియోగిస్తున్న నిధుల గురించి పాండిచ్చేరి విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ అభ్యర్థుల బృందం నిర్వహించిన సామాజిక తనిఖీ బుధవారంతో ముగిసింది. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా కేటాయిస్తున్న నిధుల్ని ఏ విధంగా వెచ్చిస్తున్నారన్న అంశంపై 130 ప్రశ్నలతో తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల్ని, విద్యార్థులతో పీహెచ్‌డీ అభ్యర్థులు ఎస్.కిషన్, జయప్రకాష్ కాట్లే, జీజేపీ మహాజన్, ఎస్.రమాకాంత్ మాట్లాడారు. వీరికి సమగ్ర శిక్ష అధికారి కమిడి ప్రభాకరరావు సహకరించారు.

క్రమశిక్షణతో చదవాలి

అమలాపురం పట్టణం: విద్యార్థినులు క్రమశిక్షణ విద్యాభ్యాసం చేస్తూ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆర్డీవో మాధవి తెలిపారు. అమలాపురంలోని వడ్డిగూడెం సాంఘిక సంక్షేమ వసతిగృహంలో ఇంటర్మీడియట్ విద్యార్థినులకు ప్రేరణ తరగతులను ఆర్డీవో మాధవి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్ష్యం స్పష్టంగా నిర్దేశించుకుని ఏ కోర్సులో, ఏ రంగంలో చేరాలన్నది తెలుసుకోవాలన్నారు. జిల్లా పౌరసరఫరా శాఖ అధికారి అడపా ఉదయ్‌భాస్కర్ మాట్లాడుతూ మంచినీళ్లు ఎక్కువగా తాగాలని, తేలికపాటి ఆహారం తినడం అలవాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం గత ఏడాది అధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి పి.జ్యోతిలక్ష్మీదేవి బహుమతులు అందజేశారు. సంక్షేమ అధికారులు టి.భగవాన్, మేరిరత్నం, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్డీవో మాధవి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఎన్టీఆర్ మార్గ్, అమలాపురం బ్రాంచ్, అమలాపురం, తూర్పుగోదావరి జిల్లా

సంక్షిప్త డిమాండ్ నోటీసు
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు 2002.)

I) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: (1) శ్రీ ఇసుమర్తి వీర భద్రరావు, తండ్రి : వెంకటేశ్వరరావు, డోర్‌నెం. 5-3-64/4, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి గుడివద్ద, అమలాపురం, తూర్పుగోదావరి జిల్లా (2) శ్రీ ఇసుమర్తి దుర్గా, C/o. వీరభద్రరావు, డోర్‌నెం. 5-3-64/4, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి గుడివద్ద, అమలాపురం, తూర్పుగోదావరి జిల్లా

II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: H.L. 40025570065, Suraksha 40035947941

III) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.01-12-2025 తేది నాటికి మొత్తం రూ.28,96,622/- (అక్షరాల ఇరువైఎనిమిది లక్షల తొంబైఆరువేల ఆరువందల ఇరవైరెండు రూపాయలు) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, కాస్ట్ ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.

IV) డిమాండ్ నోటీసు తేది : 03-12-2025 NPA Date : 01-12-2025.

V) ఆస్తి వివరములు : శ్రీ ఇసుమర్తి వీరభద్రరావు, తండ్రి : వెంకటేశ్వరరావు
డాక్యుమెంట్లలో పేర్కొన్నబడిన స్టాకు, పుస్తకములు, స్వీకరించదగిన వస్తువులు, స్పేర్ పార్టులు, స్వీకరించుటకు అనువైన ప్లాంట్ & మిషనరీలు మొదలైనవి. (సెక్షన్ బి)

షెడ్యూల్ ఏ: తూర్పుగోదావరి జిల్లా, అమలాపురం ఎస్.ఆర్.వో. కామనగరువు పంచాయతీ మరియు అమలాపురం మండలం, (1) ఆర్.ఎస్.నెం. 696లో 6616.28 చ॥గ॥లు (2) ఆర్.ఎస్ నెం. 698/1లో 1040.6 చ॥గ॥లు మొత్తం : 7656.88చ॥గ॥లో డి.టి.సి.పి. కాకినాడ వారిచే అప్రూవ్ చేయబడిన లేఅవుట్ ఎల్.పి.నెం. 64/2016. అందులో ప్లాట్ నెం 6, 7ల విస్తీర్ణం 504.89 చ॥గ॥లు మరియు ప్లాట్ నెం 8లో 248.88 చ॥గ॥లు మొత్తం 753.77 చ॥గ॥లు విస్తీర్ణమునకు **సరిహద్దులు : తూర్పు :** 33 అడుగుల వెడల్పు కలిగిన రోడ్డు; **దక్షిణం :** ఎల్.పి నెం. 51/2016 ద్వారా అప్రూవ్ చేయబడిన ప్లాట్ నెం.3 స్థలం, 64'; **పడమర :** ప్లాట్ నెం 4 మరియు 5 స్థలం 71' మరియు ప్లాట్ నెం 3 స్థలం 35' మొత్తం 106'; **ఉత్తరం :** లేఅవుట్ ప్లాట్ నెం.6 కాంపౌండ్ వాల్ 4". విభజించబడి పేర్కొనబడని 47.11 చ॥గ॥లు

షెడ్యూల్ బి: 900 చ॥అడుగుల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాతో కలిపి) కలిగి వున్న ఐశ్వర్య ఎన్‌క్లేవ్ (స్టిల్ +గ్రౌండ్ ఫ్లోర్ + 4 అంతస్తులుగల)లో మొదటి అంతస్థులోని ఫ్లాట్ నెం.బి-3. మొత్తం 'షెడ్యూల్ ఏ' లో నిర్మించబడిన ఆస్తికి సరిహద్దులు : **తూర్పు:** కామన్ కారిడార్. **దక్షిణం :** మెట్లు మరియు లిఫ్ట్, **పడమర :** ఓపెన్ స్కై, **ఉత్తరం :** ఓపెన్ స్కై.

పైన చెప్పబడిన ఋణ గ్రహీత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎన్టీఆర్ మార్గ్, అమలాపురం బ్రాంచ్, అమలాపురం, తూర్పుగోదావరి జిల్లా వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసుకు సంబంధించిన తిరుగు రశీదులు/ ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 10-12-2025
ప్రదేశం : అమలాపురం

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

మండపేట

•మండపేట •రామచంద్రపురం

మాదిగల ఆత్మీయ సమావేశం విజయవంతానికి పిలుపు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: జనవరి 25వ తేదీన జరిగే జిల్లా మాదిగల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మర రాఘవ అన్నారు. రావులపాలెంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, ఎంఈఎఫ్, అనుబంధ సంఘాలతో రాజకీయ పార్టీలకు అతీతంగా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నాయకులు యాకోబు, నాగరాజు, ముప్పిడి రాజు, చిరంజీవి, చంద్రశేఖర్, పోసిపోయిన రాజు, ప్రేమ్‌కుమార్, సంజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి పోటీలకు పక్కా ఏర్పాట్లు చేయాలి

ఆత్రేయపురం: జనవరి 11 నుంచి 13 వరకు మూడు రోజులపాటు జరగనున్న సంక్రాంతి సంబరాల నిర్వహణకు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ కమిటీ సభ్యులకు తహసీల్దారు టీఆర్ రాజేశ్వరరావు సూచించారు. ఆయన బుధవారం కమిటీ సభ్యులతో కలిసి పడవ, ఈత, ముగ్గులు, గాలి పటాల పోటీలు నిర్వహించనున్న లొల్ల లాకులు, ఆత్రేయపురం, ఉచ్చిలి తదితర ప్రాంతాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. పరిసరాల్లో కాలువ గట్ల వెంబడి ఉన్న చెత్తాచెదారాలను తొలగించాలని సూచించారు. పోటీల్లో వెయ్యి మందికి పైగా క్రీడాకారులు పాల్గొననున్న దృష్ట్యా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

మండపేట: 80085 74183 రామచంద్రపురం: 80085 74191
కపిలేశ్వరపురం: 97044 16418 పామర్రు: 80085 74228
ద్రాక్షారామ : 80085 74192 ద్వారపూడి : 91543 96553

డ్రెయినేజీ శుభ్రం చేశారు

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరం మండలం లొల్ల రామారావుపేటలో డ్రెయినేజీలో వ్యర్థాలు పేరుకుని మురుగునీరు నిలిచింది. సమస్యను 'మేమున్నాం.. మీకుతోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి ఎ. గోవిందరాజులు దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై కార్యదర్శి స్పందించి పారిశుద్ధ్య కార్మికులతో డ్రెయినేజీలో చెత్తకుప్పలు తొలగించారు.

వ్యర్థాలు తొలగించారు..

సమస్య: మండపేట మండలం ఇప్పనపాడు గ్రామం లింగరాజుపేట వీధిలో రహదారి పక్కన వ్యర్థాలు వేయడంతో దుర్వాసన వస్తోంది. అధికారులు చర్యలు తీసుకోవాలి.
–కె.కృష్ణమోహన్, ఇప్పనపాడు

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి ఎస్ఎన్‌వీ.పద్మావతికి తెలియజేయగా సిబ్బందిని పంపి వ్యర్థాలను తొలగించారు.

కిల్కారి.. కాబోయే అమ్మకు ఉపకారి

రాయవరం, న్యూస్‌టుడే: మాతాశిశుమరణాల రేటును కనిష్ఠ స్థాయికి తగ్గించడం, ఆరోగ్య వంతమైన సమాజం లక్ష్యంగా కేంద్రం ప్రవేశపెట్టిన 'కిల్కారీ' (చిన్నారి చిరునవ్వు) ప్రక్రియ మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో చురుగ్గా సాగుతోంది. ప్రధానంగా గర్భిణులు, బాలింతలు చరవాణి ద్వారా ఆరోగ్య సూచనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పథకాలకు సంబంధించిన వివరాలు మాతృభాషలో వాయిస్ సందేశం ద్వారా విన్పిస్తున్నారు. వీటిపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక బృందాలు స్థానిక వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగులతో కలిసి గ్రామాల్లో ఇంటింటా పర్యటిస్తున్నాయి.

ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 10 వరకు వివరాలు

మండలం/ పట్టణం	గర్భిణులు	బాలింతలు
రామచంద్రపురం యూపీహెచ్‌సీ	230	178
మండపేట యూపీహెచ్‌సీ	309	315
కపిలేశ్వరపురం	678	558
రాయవరం	685	622
మండపేట గ్రామీణం	998	802
రామచంద్రపురం గ్రామీణం	897	743
కె.గంగవరం	917	820

సేవలు పొందాలంటే..

● గర్భిణులు, బాలింతల చరవాణిలో 'కిల్కారీ' పేరుతో '911600103660' నంబరును 'సేవ్' చేస్తారు. ఏడాది పాటు నెలకో సారి వారు ఎంచుకున్న భాషలో వాయిస్ సందేశం వస్తుంది. గర్భదారణ దశ నుంచి బిడ్డ ఏడాది వయసు వచ్చే వరకు ఆరోగ్య సలహాలు అందుతాయి. ● జాతీయ ఆరోగ్య మిషన్ అనుసంధానంతో 'కిల్కారీ' సేవలు ఉచితంగా లభిస్తాయి. ● నమోదు చేసుకున్న నంబరు నుంచి '14423'కు ఫోన్‌చేసి ఈ సేవలు పొందవచ్చు. కిల్కారీ-2 ఫోన్‌కాల్‌ను ఏదైనా కారణంతో స్వీకరించలేకపోతే మరో సారి ఫోన్‌చేసి పొందొచ్చు.

ఇవీ ఉపయోగాలు..

✦ గర్భిణిగా మొదటి నెల నుంచి, బిడ్డ పుట్టిన తర్వాత ఏడాది వరకు అనేక రకాలుగా వైద్యసేవలు అవసరం అవుతాయి. ✦ వారానికి ఒకసారి చొప్పున 72 వారాలు సమాచారం ఇస్తారు. ✦ వీటి ద్వారా ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవచ్చు. సందేహాలు ఉంటే గ్రామాల్లోని ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల ద్వారా సమాచారం పొందచ్చు. ✦ సమస్యలు ఉంటే ముందే గుర్తించొచ్చు.

వెదురుపాకలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

సద్వినియోగం చేసుకోవాలి..

మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లోని 17 పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీల్లో 4,787 మంది గర్భిణులు, 4,056 మంది బాలింతలు ఉన్నారు. గర్భిణికి పిండ దశ, బిడ్డ వయసుకు అనుగుణంగా, బాలింతలకు వేర్వేరుగా సులువుగా అర్థమయ్యేలా డా. అనిత పేరుతో వాయిస్ సందేశాలు వస్తాయి. అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలి.
- డా.కె.సత్యనారాయణ, డిప్యూటీ డీఎంహెచ్‌వో

12న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

మండపేట, న్యూస్‌టుడే: ఈనెల 12న స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తెలిపారు. వివిధ సంస్థల ద్వారా నియామకం చేపట్టనున్నట్లు చెప్పారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, డిప్లమా, ఐటిఐ, డిగ్రీ, బీటెక్, పీజీ చదివిన 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. వివరాలకు 8096889858 నెంబరుకు సంప్రదించాలన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ప్రయోజనం

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఏడిదసావరం గ్రామంలో బుధవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వరి దుబ్బుల మోడులను కాల్చడం వల్ల భూమికి కలిగే నష్టాలను రైతులకు వివరించారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా రైతులు అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయాధికారి కె. ప్రభాకర్ కోరారు. వ్యవసాయ విస్తరణ అధికారి వనము బాలకృష్ణ, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

23న పాస్టర్స్ ఫెలోషిప్ క్రిస్మస్ వేడుకలు

రాయవరం: రాయవరం మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఈ నెల 23న ఐక్య క్రిస్మస్ వేడుకలను నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు జె.సాల్మన్‌రాజు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చెల్లూరు గ్రామంలో జరిగే క్రిస్మస్ వేడుకలకు అఖిల భారత బిషప్, పాస్టర్స్ ఫెలోషిప్ జాతీయ ప్రధాన కార్యదర్శి డా.డానియల్ పాల్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, ఏపీఐడీసీ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ, పారిశ్రామికవేత్త సురేష్ కుమార్ ముఖ్య అతిధులుగా హాజరుకానున్నారని తెలిపారు. క్రైస్తవ సోదరులు ఈ వేడుకల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

గంధం సునీతకు పుష్పగుచ్ఛం అందిస్తున్న బార్ అసోసియేషన్ నాయకులు

జిల్లా ప్రధాన న్యాయమూర్తితో భేటీ

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురంలో జిల్లా కోర్టు ప్రారంభమై ఏడాది పూర్తయిన నేపథ్యంలో బుధవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వుండవిల్లి గోపాలరావు, మాజీ అధ్యక్షుడు పిల్లి మురళి, సీనియర్ న్యాయవాదులు ముషిని సర్వారాయుడు, పోలిశెట్టి శ్రీనివాస్ తదితరులు ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీతను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాజమహేంద్రవరంలో ఆమెను కలిసి స్థానిక కోర్టు ఏర్పాటు, ఏడాదిలో ముఖ్యమైన తీర్పులు, బార్ అసోసియేషన్ పనితీరును వివరించారు. న్యాయవాదులు వాకలపూడి జయశంకర్, సూరంపూడి సత్యనారాయణ, సురేష్‌కుమార్, సన్నపు కుమార్‌స్వామి, చిన్నం వీర్రెడ్డి, పిల్లా పృథ్వీరామయ్య, చోడె జాన్‌రత్నం తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థుల ఇళ్లకు వెళ్లి అవగాహన

కొత్తపేట: తరగతులకు హాజరుకాని పదో తరగతి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి కారణాలు అడిగి తెలుసుకుని పాఠశాలకు వచ్చే విధంగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు చైతన్యవంతులను చేస్తున్నారు. వంద రోజుల శిక్షణతో నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులంతా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నారని ప్రధానోపాధ్యాయులు కె.ఉషారాణి తెలిపారు. పిల్లలను పాఠశాలకు పంపాల్సిందిగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించామన్నారు. చోడపనీడి భాస్కరరావు, అనంతలక్ష్మీ, ఉమామహేశ్వరరావు, మాహుపు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రహదారులు నాణ్యంగా నిర్మించాలని ఆదేశం

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ల

రాయవరం, న్యూస్‌టుడే: మాచవరం గ్రామంలో ఎంజీఎన్నార్జీఎస్ నిధులతో నిర్మిస్తున్న డ్రెయినేజీలు, సీసీ రహదారుల పనులను రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పరిశీలించారు. బుధవారం స్థానిక దేవుడు మాన్యం కాలనీలో నిర్మిస్తున్న సిమెంటు రహదారులకు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, త్వరితగతిన పనులు పూర్తిచేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పట్టణ తెదేపా అధ్యక్షుడు మత్సా నాగు, గ్రామశాఖ అధ్యక్షుడు మేడపాటి రవీంద్రారెడ్డి, రొంగల సత్యనారాయణ, నల్లమిల్లి వెంకటరెడ్డి, కర్రి వెంకటరెడ్డి, శెట్టి రవి, తీగరెడ్డి ప్రశాంత్, పీఆర్ జేఈ నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంచనాల కమిటీ సమావేశంలో..

మండపేట: రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు మంగళవారం వెలగపూడిలో నిర్వహించిన అంచనాల కమిటీ సమావేశంలో ఛైర్మన్ హోదాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, ర.భ.శాఖ అధికారులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.

మార్కెటింగ్ మెలకువలపై చైతన్య సదస్సు

కె.గంగవరంలో మహిళా సమాఖ్య సభ్యులకు శిక్షణ

పామర్రు, న్యూస్‌టుడే: మహిళా సంఘాల్లోని సభ్యులు వ్యక్తిగతంగా పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి సమాయత్తం కావాలని ప్రధాన శిక్షకుడు ఎ.సామ్యేలు కోరారు. మండలంలోని మహిళా సంఘాలు, సెర్ప్ సభ్యులు, గ్రామ సంఘం నాయకులకు వీవోఏల లక్ష్య నిర్మాణంపై బుధవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మహిళలకు పలు సూచనలు చేశారు. సంఘాల తరపున తయారుచేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ మెలకువలపై అవగాహన కల్పించారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జి.దుర్గాదేవి, సభ్యులు వరలక్ష్మి, మంగాదేవి, కార్యాలయం అధికారి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ గ్రేడ్‌గా అప్‌గ్రేడ్ చేయడంపై వేగుళ్ల హర్షం

మండపేట: మండపేట మున్సిపాలిటీని స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయడంపై రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్రంలో కొన్ని మున్సిపాలిటీలను అప్‌గ్రేడ్ చేసిన నేపథ్యంలో మండపేటను కూడా అలా చేయడానికి కావలసిన అర్హతలు ఉన్నాయని తెలుపుతూ గత నెలలో కౌన్సిల్ చేసిన తీర్మానం కాపీని ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని స్వయంగా కలిసి వివరించడంతో ఆయన ఆదేశాలపై వెంటనే అనుమతి వచ్చిందన్నారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మరిన్ని నిధులు సమకూరి పట్టణం త్వరగా అభివృద్ధి చెందుతుందన్నారు.

ఐటీఎస్‌వో పోటీ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

ద్రాక్షారామ: ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి దేశవ్యాప్తంగా నిర్వహించిన ఇంటర్నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ (ఐటీఎస్‌వో) పోటీ పరీక్షలో ద్రాక్షారామ శ్రీచైతన్య పాఠశాలకు చెందిన 399 విద్యార్థులు ప్రతిభతో రెండో దశకు అర్హత సాధించారని ప్రిన్సిపల్ లీలాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో బుధవారం వారితో పాటు శిక్షణనిచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈనెల 28న జరిగే పరీక్షకు వీరంతా హాజరవుతారని రీజినల్ ఇన్‌ఛార్జి నరేష్ వివరించారు. కార్యక్రమంలో ప్రైమరీ ఇన్‌ఛార్జి నీలిమ, డీన్ భూపతిరాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో

పంట వ్యర్థాలు కాల్చొద్దు..

పామర్రు, న్యూస్‌టుడే: పంట వ్యర్థాలను పొలంలోనే మంట పెడుతున్నారు. అలా కాల్చితే పర్యావరణ కాలుష్యమే కాకుండా భూమి నిస్సారంగా మారుతుంది. దీన్ని మానుకోవాలని ఏవో ఎ.సద్గురుమూర్తి రైతులకు సూచించారు. బుధవారం కె.గంగవరం మండలం యండగండి, పామర్రులలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఆయన ఆధ్వర్యంలో జరిగింది. గడ్డిని బేళ్లుగా చేసుకుని నిల్వ ఉంచుకుని పశుగ్రాసంగా వాడుకోవచ్చని తెలిపారు. లేని పక్షంలో డీకంపోజర్ వాడి గడ్డిని కుళ్లిపోయేలా చేసి నేలలో వ్యర్థాలు కలిపితే కర్బన శాతాన్ని పెంచుకుంటుందని వివరించారు. కార్యక్రమంలో పలువురు రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఏడిద గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సమాచార హక్కుచట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం.చింతా జయలక్ష్మీ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సీనియర్ న్యాయవాది వల్లూరి సురేష్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సమాచార హక్కు చట్టం రక్షణ సహచర వేదిక సంయుక్త కార్యదర్శి ఎ.ప్రసాద్ హాజరయ్యారు. నిజ జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఈ చట్టం ద్వారా ఏ విధంగా పరిష్కరించవచ్చో విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'వైద్యకళాశాలలను ప్రైవేటుపరం చేయొద్దు'

ద్రాక్షారామ: రాష్ట్రంలో వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైకాపా ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ముగిసిందని నియోజకవర్గం కన్వీనరు పిల్లి సూర్యప్రకాష్ చెప్పారు. సంతకాలు సేకరించిన ప్రతులను ద్రాక్షారామ నుంచి బుధవారం అమలాపురంలోని జిల్లా కార్యాలయానికి తరలించే కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. కార్యకర్తలు, నాయకుల నుంచి 60 వేల సంతకాల ప్రతులను సేకరించి ప్రత్యేక వాహనంలో అమలాపురానికి తరలించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

శ్యామ్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది

జాతీయ పోటీలకు విద్యార్థి ఎంపిక

కాజులూరు, న్యూస్‌టుడే: బాపట్ల జిల్లా మోదుకూరులో ఈనెల 6 నుండి 8 వరకు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో శ్రీకాకతీయ కళాశాల విద్యార్థి పుక్కల శ్యామ్ తూర్పు గోదావరి జట్టు క్యాచర్‌గా ప్రతిభచాటి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. న్యూఢిల్లీలో 2026 జనవరిలో జరిగే జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడని కరస్పాండెంట్ చెల్లుబోయిన రాంబాబు తెలిపారు. క్రీడాకారుడు శ్యామ్, ట్రైనర్ పీడీ సునీల్‌కుమార్‌లను ప్రిన్సిపల్ గంగాధర్, అధ్యాపకులు బుధవారం అభినదించారు.

పొంచి ఉన్న ప్రమాదం

ద్వారపూడి స్టేట్‌బ్యాంక్ దగ్గర ఉన్న విద్యుత్తు నియంత్రిక చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి ప్రమాదకరంగా ఉన్నాయి. బ్యాంకుకు వచ్చే వినియోగదారులు, స్థానికులు నియంత్రిక పక్క నుంచి ఎక్కువగా రాకపోకలు సాగిస్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వారు భయపడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై విద్యుత్తు శాఖ ఏఈ రవికుమార్‌ను వివరణ కోరగా సిబ్బందిని పంపి పిచ్చి మొక్కలను తొలగిస్తామన్నారు. -న్యూస్‌టుడే, ద్వారపూడి

ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలి

రామచంద్రపురం, న్యూస్‌టుడే: మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా ప్రతీ విద్యార్థి వాటిపై అవగాహన పెంచుకోవాలని.. ప్రశ్నించే తత్వాన్ని అలవాటుగా చేసుకోవాలని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దొమ్మలపాటి సత్యనారాయణ పేర్కొన్నారు. జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన మట్లాడారు. సమాజంలో ఉత్తమపౌరులుగా ఎదగాలని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి చదువులో ముందుండాలని సూచించారు. ఈ సందర్భంగా పలు చట్టాలపై ఆయన అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ పి. నాగశ్రీనివాస్, అధ్యాపకులు ఎ.అనుపమ, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సత్యనారాయణ

ఇంకెన్నాళ్లు.. అద్దె భవనాల్లో చదువులు

పరిశీలన

కపిలేశ్వరపురం మండలంలోని నాగులచెరువు, మాచర మట్టలు ప్రాథమిక పాఠశాలల నిర్మాణాలు నత్తనడకన సాగడంతో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. గత కొన్నేళ్లుగా పనులు సాగుతుండడంతో అద్దె భవనాల్లో చదువులు సాగిస్తున్నారు. ★ నాగులచెరువు మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి నాడు-నేడు రెండో విడతలో రూ.29 లక్షలు మంజూరయ్యాయి. నిధులు అరకొరగా విడుదలవడంతో మూడేళ్ల నుంచి నిర్మాణం సాగుతూనే ఉంది. కనీసం స్లాబు నిర్మాణం కూడా పూర్తవలేదు. దీంతో పాఠశాలలోని విద్యార్థులు స్థానిక పంచాయతీ కార్యాలయంలో విద్యనభ్యసిస్తున్నారు. పంచాయతీ విధులు, పాఠశాల ఒకే చోట నిర్వహించడంతో ఆ ప్రభావం విద్యార్థుల సంఖ్యపై పడింది. ★ మాచరమట్టలులోనూ పాఠశాల నిర్మాణం మూడేళ్ల నుంచి సాగుతూ ఇప్పటికి తుది దశకు చేరింది. ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలు పూర్తికాకపోవడంతో ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో స్థానికంగా ఉన్న బీసీ సామాజిక భవనంలో విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారు. గతంలో ఎక్కువ సంఖ్యలో ఉండే విద్యార్థులు ప్రస్తుతం పదికి లోపే ఉన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి, భవన నిర్మాణాల్ని త్వరితగతిన పూర్తి చేయడానికి తగిన చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. దీనిపై ఎంఈవో కె.తాతారావును వివరణ కోరగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పనులు జరిగేలా చూస్తానన్నారు.
– న్యూస్‌టుడే, అంగర

మాచరమట్టలులో తరగతులు నిర్వహిస్తున్న బీసీ సామాజిక భవనం

నాగులచెరువులో స్లాబు దశలో నిలిచిపోయిన పాఠశాల నిర్మాణం

వేదపండితుడు కృష్ణమూర్తికి కనకాభిషేకం

అనపర్తి గ్రామీణం: అనపర్తి మండలం పెదపర్తిలోని శ్రీపార్వతి సమేత రామలింగేశ్వస్వామి ఆలయంలో మండల దీక్షాయుత మహాకోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చన, సహిత శ్రీరుద్ర, చండీ, నవగ్రహ యాగ కార్యక్రమంలో భాగంగా వేదపండితుడు బ్రహ్మశ్రీ యలమంచిలి కృష్ణమూర్తిశివాచార్యకు బుధవారం కనకాభిషేకం చేశారు. సభాపతి అయ్యన్నపాత్రుడు సమక్షంలో వేదపండితులు, జగదాంబ ఆదిశైవ బిల్వార్చన కమిటీ శిష్యబృందం పాదపూజ చేసి, సత్కరించి, జాపిక అందజేశారు.

యాత్రికులకు తప్పని యాతన

పవిత్ర పుణ్యక్షేత్రం, పంచారామ క్షేత్రమైన ద్రాక్షారామకు నిత్యం వేల మంది భక్తులు దర్శనాలకు వస్తుంటారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారి సౌకర్యార్థం ఉత్తర గోపురం వైపు దాతల సహకారంతో ఏడాది క్రితం తొమ్మిది మరుగుదొడ్లు, మరో తొమ్మిది స్నానపుగదులు నిర్మించారు. అప్పట్లో వేసిన కుళాయి హెడ్‌లు ఊడిపోయి ప్రస్తుతం నీరు వృథాగా పోతోంది. మరుగుదొడ్లలో అమర్చిన పరికరాలు ఊడిపోయి పనికిరాకుండా పోతున్నాయని భక్తులు చెబుతున్నారు. సమస్యను ఆలయ ఈవో దుర్గాభవాని దృష్టికి తీసుకెళ్లగా వెంటనే మరమ్మతులు చేయిస్తామని వివరించారు. – న్యూస్‌టుడే, ద్రాక్షారామ

ఇండోర్ స్టేడియం.. పగటి కలేనా..!

మండపేట, న్యూస్‌టుడే: మండపేట వాసుల ఏళ్లనాటి కల నేటికీ కార్యరూపం దాల్చలేదు. మండపేట మాజీ మున్సిపల్ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు సహకారంతో 2014-19 సమయంలోనే దీనికి అడుగులు పడ్డాయి. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఖాళీ స్థలంలో ఇండోర్ స్టేడియం నిర్మించేందుకు నిర్ణయించారు. భూమి కోసం జీవో 71 సైతం జారీ చేశారు. ఆ తర్వాత ఆగిపోయింది.

గుత్తేదారు అలసత్వం కారణంగా..

ఈ స్థలంలో పూర్వం గుర్రాల చెరువు ఉండేది. దానిని ఉద్యానవనంగా మార్చారు. ఫౌంటెన్లు ఏర్పాటుచేయగా పావురాలు, కుందేళ్లు వంటివి పెంచేవారు. వీటిని చూసేందుకు, సేదదీరేందుకు రోజూ ఉద్యానానికి ఎంతోమంది వచ్చేవారు. ఆ తర్వాత దీని చుట్టూ దుకాణాలు వచ్చాయి. తర్వాత కాలంలో ఈ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఎంతో విలువైన స్థలం వృథా కాకూడదనే ఉద్దేశంతో స్టేడియం నిర్మించేందుకు నిర్ణయించారు. రూ.3.90కోట్లు కేటాయిస్తూ తీర్మానం చేయించారు. 2019 జనవరి 9న శంకుస్థాపన చేశారు. గుత్తేదారు కాలయాపన చేయడంతో ఆ ఒప్పందాన్ని రద్దు చేశారు.

స్టేడియం నిర్మించాలనుకున్న స్థలం

పూర్తయితే ఇవీ ఉపయోగాలు.. ప్రస్తుతం ఇక్కడి క్రీడాకారులు సాధన కోసం అనపర్తి, రామచంద్రపురం, రాజమహేంద్రవరం, కాకినాడ వెళ్తున్నారు. ఇది అందుబాటులోకి వస్తే ఇక్కడే సాధన చేయొచ్చు. షటిల్, టేబుల్ టెన్నిస్, చదరంగం వంటి ఇండోర్ గేమ్స్‌కు నిర్మాణ ప్రతిపాదనలు ఉన్నాయి. రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించవచ్చు.

మళ్లీ ప్రతిపాదన వచ్చింది

రెండు నెలల క్రితం రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ శ్రీవరప్రకాష్‌తో కలిసి అభివృద్ధి పనులపై మాట్లాడారు. ఆ సమయంలో దీనిపై చర్చ జరిగింది. నిర్మాణానికి రూ.5కోట్లు అవసరం. ఈనెల 19న మండపేట పర్యటనకు పురపాలక శాఖా మంత్రి రానున్నారు. అప్పుడు నిధులు కోరతాం. – టీవీ రంగారావు, మున్సిపల్ కమిషనర్, మండపేట

కోనసీమలో సినీ సందడి

పి.గన్నవరం, న్యూస్‌టుడే: రాంకీ మీడియా ప్రయివేటు లిమిటెడ్ బ్యానర్‌పై కోనసీమలో రూపుదిద్దుకుంటున్న 'రాజీ నో కాంప్రమైజ్' సినిమా షూటింగ్ 70 శాతం పూర్తయినట్టు దర్శకుడు గెద్దాడ సత్యవెంకట్ తెలిపారు. బుధవారం పి.గన్నవరం మండలం నాగుల్లంక శివారు గుడ్డాయిలంకలో హీరోయిన్ జయశ్రీపై పాట చిత్రీకరించారు. కుటుంబ కథాచిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రం షూటింగ్ 80 శాతం పూర్తిగా గ్రామీణ వాతావరణంలో మిగిలిన 20 శాతం పట్టణ వాతావరణంలో పూర్తిచేస్తామన్నారు. వచ్చే వేసవిలో ఈ చిత్రం విడుదల చేస్తామని తెలిపారు. హీరో, హీరోయిన్లుగా రాంకీ, జయశ్రీతోపాటు ప్రముఖ నటులు రాజీవ్ కనకాల, పృధ్వీరాజ్ వంటి తారాగణం నటిస్తున్నారు.

(c) eenadu

చరిత్రకు సాక్ష్యం.. చిత్రాంగి రూపం

ఆధ్యాత్మిక కేంద్రం రాజమహేంద్రవరంలో ఆనాటి ప్రాచీన కట్టడాలు నేటికీ సాక్ష్యాలుగా కనువిందు చేస్తున్నాయి. రాజమహేంద్రవరం నగరాన్ని నిర్మించిన చక్రవర్తి రాజరాజ నరేంద్రుడు. ఆయన పాలన కాలంలో భార్య కోసం మరచిపోలేని విలువైన బహుమతిని ఇవ్వాలని భావించారు. ఎంతో ఆసక్తితో మంచి ప్రదేశాన్ని ఎన్నుకొని మరీ ఎత్తయిన నది ప్రాంతంలో నిర్మించిన అందమైన కట్టడమే చిత్రాంగి ప్యాలెస్. అప్పట్లో ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన కట్టడాల్లో దీని స్థానం ప్రత్యేకం.

-న్యూస్‌టుడే, కోటగుమ్మం (రాజమహేంద్రవరం)

శిరోభారం కాదు.. శ్రీరామరక్ష

చైతన్యం కొరవడి..

రాజమహేంద్రవరంలోని శ్రీరామ్‌నగర్‌కు చెందిన సుధాకర్ వై-జంక్షన్ సమీపంలో ద్విచక్ర వాహనంపై వేగంగా వెళ్తూ..అదుపు తప్పి కిందపడిపోవడంతో తలకు గాయమైంది. రూ.2 లక్షల వరకు ఆసుపత్రిలో ఖర్చయింది. శిరస్త్రాణం ధరించి ఉంటే బాగుండేదని ఇప్పుడు మదన పడుతున్నారు.

అవగాహనతో మెలిగి..

కోరుకొండ మండలానికి చెందిన రాజేష్ ఈ నెల 6న ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా క్వారీమార్కెట్ సమీపంలో కారు ఢీకొంది. ద్విచక్రవాహనం నుజ్జునుజ్జయింది. శిరస్త్రాణం ధరించి ఉండడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

న్యూస్‌టుడే, కంబాలచెరువు, కోటగుమ్మం (రాజమహేంద్రవరం)

ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని తరచూ పోలీసులు అవగాహన కల్పిస్తున్నా... కొంత మంది వాహనదారులు శిరోభారంగా భావిస్తున్నారు. చిన్నపాటి పొరపాటే నిండు ప్రాణాలను తీస్తోందని గ్రహించలేకపోతున్నారు. ట్రాఫిక్ అపరాధ రుసుములకు భయపడి కాకుండా చైతన్యంతో వీటిని విధిగా ధరించాలని పోలీసులు సూచిస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

జిల్లాలోని జరిగే రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్న ద్విచక్రవాహన దారుల్లో 90 శాతం మంది శిరస్త్రాణం లేకుండా ఉన్నవారే. ఈ ఏడాది 473 ప్రమాదాలు జరిగితే 60 శాతం వరకు ద్విచక్రవాహన ప్రమాదాలే ఉండడం గమనార్హం. మెదడుకు ఏ చిన్న దెబ్బ తగిలినా ఆ ప్రభావం తీవ్రంగా ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాజమహేంద్రవరం జీజీహెచ్‌కు తలకు తీవ్ర గాయాలతో రావడం, ఎముకలు విరిగిపోవడం వంటి సమస్యలతో వచ్చేవారే 95 శాతం మంది ఉంటున్నారని పేర్కొంటున్నారు.

చూడండి.. మారండి: రాజమహేంద్రవరం నగరంలోని ఓ కూడలిలో శిరస్త్రాణం ధరించని చోదకులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మార్పు రావాలి

పోలీసులు, రవాణాశాఖ అధికారులు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నా మార్పు పెద్దగా కనిపించడం లేదు. కళాశాలలు, వర్సిటీల్లో సదస్సులు సైతం నిర్వహిస్తున్నారు. కొత్త వాహన చట్టం ప్రకారం దీనిని ధరించకుంటే రూ.1,035 అపరాధ రుసుం కట్టాల్సిందే. దీనిపై కూడళ్ల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

సంవత్సరం	2025
ప్రమాదాలు	473
మరణాలు	285
క్షతగాత్రులు	810

శిరస్త్రాణం కేసులు: ● ఏడాది: 2025 ● కేసులు: 24,106 ● అపరాధ రుసుం: రూ.1.24 కోట్లలో

మనోహరం.. జగన్మోహనుడి దర్శనం

ర్యాలి (ఆత్రేయపురం): ప్రసిద్ధి గాంచిన ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజైన బుధవారం మహాశాంతి హోమం, పవిత్రాల ఊరేగింపు, పంచకల్యాణహవనం తదితర కార్యక్రమాలు ఆగమోక్తంగా జరిగాయి. పండితులు శ్రీనివాసుల వెంకటాచార్యుల నేతృత్వంలో అర్చకస్వాములు శ్రీదేవి, భూదేవి సమేత జగన్మోహినీ కేశవమూర్తికి హోమ తిరుమంజనాదులు నిర్వహించారు. రుత్వికులు వెండి పళ్లేల్లో పవిత్రాలను శిరస్సుపై ఉంచుకుని వేదపారాయణం, మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగించారు. ఆలయ పరిసరాలు కేశవనామ స్మరణతో మార్మోగాయి. పాలకమండలి ఛైర్మన్ మెర్ల నాగేశ్వరావు, ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి దంపతులు స్వామి వార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు.

స్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహిస్తున్న అర్చకులు

కనీసం రూ.15వేలు ఉండాల్సిందే!

మద్దతు ధరపై కొబ్బరి రైతులు

అంబాజీపేట: కొబ్బరికి మద్దతు ధర కోసం కోనసీమ రైతులు ఎదురు చూస్తున్నారు. ఈ నెలలో దిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులు, ఉన్నతాధికారులతో కొబ్బరికి మద్దతు ధర పెంపుపై సమావేశం నిర్వహించనున్నారు. క్వింటాకు కనీసం రూ.15 వేలు మద్దతు ధర నిర్ణయించాలని ఇక్కడి రైతులు డిమాండ్ చేస్తున్నారు. కమిషన్ ఫర్ అగ్రికల్చర్ కాస్ట్ అండ్ ప్రైస్ (సీఏసీపీ) చేసిన సిఫార్సులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కొబ్బరికి మద్దతు ధర నిర్ణయిస్తుంది. మంత్రివర్గం నిర్ణయం మేరకు గత ఏడాది డిసెంబరు 21న క్వింటా కొబ్బరికి (మిల్లింగ్ కోప్రా) రూ. 422 పెంచి రూ. 11,582, బంతి కొబ్బరికి రూ. 100 పెంచి రూ. 12,100 చొప్పున మద్దతు ధరలను కేంద్రం నిర్ణయించింది.

ఇప్పుడు మిల్లింగ్ కోప్రా క్వింటాకు రూ.15 వేలు, బంతి కొబ్బరికి రూ.18 వేలు ధర ప్రకటిస్తేనే గిట్టుబాటవుతుందని రైతులు అంటున్నారు.

సాగు ఖర్చుల భారం..

ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో కొత్త కొబ్బరి ధర క్వింటాకు రూ. 17,500 పలుకుతోంది. ధరలు పతనమైనప్పుడు నాఫెడ్ ద్వారా కేంద్రాలు ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేస్తారు. జిల్లాలో 1.26 లక్షల ఎకరాల్లో కొబ్బరి పంట విస్తరించి ఉంది.

21న పల్స్ పోలియో

రాజమహేంద్రవరం వైద్యం: ఈ నెల 21న పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు వైద్యఆరోగ్యశాఖ కసరత్తు చేస్తోంది. బుధవారం రాజమహేంద్రవరంలోని ఆనం కళాకేంద్రంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి డాక్టర్ బి.శ్రీదేవి వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

1,89,550	పోలియో చుక్కలు వేయాల్సిన చిన్నారులు
1,084	పోలియో బూత్‌లు
62	ట్రాన్సిట్ బృందాలు
53	మొబైల్ బృందాలు
4,566	వైద్య సిబ్బంది
116	సూపర్‌వైజర్లు
10	పర్యవేక్షణ అధికారులు

పోరు.. హోరు

సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలు కాకినాడ జేఎన్‌టీయూ క్రీడా మైదానంలో బుధవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన సుమారు 138 జట్లు టోర్నీలో తలపడుతున్నాయి. సుమారు 2 వేల మంది క్రీడాకారులు హాజరయ్యారు. తొలిరోజు ఆంధ్ర విశ్వవిద్యాలయం, తెలంగాణలోని గురునానక్ యూనివర్సిటీ జట్ల క్రీడాకారుల మధ్య పోరులో హోరాహోరీగా క్రీడాకారులు తలపడ్డారు.

-ఈనాడు, కాకినాడ

సూర్యఘర్‌కు కొర్రీలు..!

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం, గోపాలపురం

నిరంతరం విద్యుత్తు వినియోగించుకునే వెసులుబాటు.. వేలాది రూపాయిల బిల్లుల నుంచి ఉపశమనం పొందేందుకు 'సూర్యఘర్ యోజన' సంజీవని అని చెప్పవచ్చు. సౌర విద్యుత్తు వినియోగాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం దీనికి శ్రీకారం చుట్టింది.

జిల్లాలో 26 శాతమే ఏర్పాటు..

క్షేత్రస్థాయిలో వెతలివీ..

❖ ప్రధానంగా ఓ అపార్టుమెంట్‌లో 20 ఫ్లాట్లు ఉంటే ఎవరైనా ఒకరు పెట్టుకోవాలంటే అక్కడ నివసిస్తున్న 10 కుటుంబాల వారు సంతకాలు చేయాల్సి ఉంది. ❖ రైతులు ఆసక్తి చూపించి బ్యాంకులకు వెళితే సిబిల్ స్కోర్, లావాదేవీలు, గతంలో తీసుకున్న రుణాలపై ఆరా తీయడంతో ఆసక్తి తగ్గుతోంది. ❖ అద్దె ఇంట్లో ఉండి సౌర ఫలకం పెట్టుకోవాలని ఉన్నా ఆ ఇంటి యజమాని అంగీకరించకపోవడం. ❖ ఇంటి యజమానికి 60 ఏళ్లు దాటితే కుటుంబ సభ్యుల పేరిట రుణం తీసుకోవాల్సి రావడంతో కొందరు ముందుకు రావడం లేదు. ❖ రుణాలు ఇవ్వాలని బ్యాంకర్ల సమావేశాల్లో మార్గదర్శకాలిస్తున్నా కొందరు అధికారులు పెద్దగా ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. ❖ 'పథకంపై అవగాహన పెంచుతున్నాం. రుణాల విషయంలో బ్యాంకర్లకు సూచలిస్తున్నాం.' అని ఎస్ఈ తిలక్ అన్నారు.

రుణాలు.. రాయితీ ఇలా..

యూనిట్ (కిలోవాట్‌లలో)	వ్యయం (రూ.లక్షల్లో)	రాయితీ (రూ.వేలల్లో)
1	1	30
2	1.40	60
3	2.10	78

✦ అందిన దరఖాస్తులు: 14,624 ✦ ఏర్పాటు చేసుకుంది : 3997 ✦ మొత్తం సామర్థ్యం: 12,989.98 కిలోవాట్‌లు

ఆయ్.. మాకు ఆటలతోనే భవితండీ..!

ఫుట్‌బాల్‌లో విదేశీ విద్యార్థుల ప్రతిభ

శ్యామలా సెంటర్: 'మా దేశంలో క్రీడలకు చాలా ప్రాధాన్యం ఇస్తారు. ముఖ్యంగా మాకు ఆటలే భవితకు వారధులు ...అందుకే ఇక్కడకొచ్చి చదువుతూనే ఫుట్‌బాల్ ఆటలో తర్ఫీదు పొందుతూ.. పోటీల్లో రాణిస్తున్నాం' అని జాంబియా దేశానికి చెందిన విద్యార్థులు పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన అంతరకళాశాలల ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపిన వీరు న్యూస్‌టుడేతో మాట్లాడారు.

క్రీడల ఎంపిక తప్పనిసరి

పాఠశాలల్లో ఆరో తరగతి చదువుతున్నప్పటి నుంచే క్రీడలను తప్పకుండా ఎంపిక చేసుకోవాలి. దీనిలో ఒక ఇండోర్, ఒక అవుట్‌డోర్ ఆట ఉండాలి. ఓ వైపు చదువుతూనే ఎంపిక చేసుకున్న క్రీడలో తర్ఫీదు పొందాలి. ప్లస్ టూ అయ్యేనాటికి ఆ ఆటలో ప్రావీణ్యం సంపాదిస్తాం. - క్లెమింట్

ప్రతిభ చూపితే ఉన్నత విద్య ఉచితం

మా దేశంలో ఫుట్‌బాల్‌కు ప్రాధాన్యం ఇస్తారు. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ఫుట్‌బాల్ ఆడతారు. శని, ఆదివారాలు క్లబ్‌లకు మధ్య తీవ్రస్థాయిలో పోటీ ఉంటుంది. . జాతీయ స్థాయి పోటీల్లో పతకం సాధించిన వారికి ఉన్నత విద్యలో ఉచిత సీట్లు పొందే అవకాశం ఉంది. -డేనియల్

ఉద్యోగ అవకాశాలకు మార్గం

క్రీడల్లో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపితే రక్షణ రంగంలో ఉచితంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. అందుకే మేం ఇక్కడ చదువుతున్నా.. క్రీడలను నిర్లక్ష్యం చేయలేదు. యూనివర్సిటీ నిర్వహించే క్రీడల్లో ఏటా పాల్గొంటున్నాం. ఇక్కడ సాధించే ధ్రువపత్రాలకు మా దేశంలోనూ ప్రాధాన్యం ఇస్తారు. -ఎల్విస్

యథావిధిగా విమాన సర్వీసులు

కోరుకొండ: రాజమహేంద్రవరం విమానాశ్రయం నుంచి ఇండిగో విమాన కార్యకలాపాలు యథావిధిగా జరుగుతున్నాయని, సర్వీసులు సాధారణ స్థితికి చేరాయని విమానాశ్రయం డైరెక్టరు ఎన్‌కే శ్రీకాంత్ తెలిపారు. రోజువారీగా 10 షెడ్యూల్ విమానాలు ఉన్నాయని, వీటిలో 9 సర్వీసులు యథావిధిగా నడుస్తున్నాయన్నారు. ఆపరేషను పరిమితుల కారణంగా దిల్లీ ఎయిర్‌బస్ రాకపోకలను 11 వరకు రద్దు చేశారన్నారు.

ఆదాయ మార్గంవైపు పయనం..!

లీజు ప్రాతిపదికన ఆర్టీసీ ఖాళీ స్థలాలు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

ఆదాయాన్ని పెంచుకునే దిశగా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఏపీఎస్ ఆర్టీసీ) దృష్టి సారించింది. నిరుపయోగంగా ఉన్న సంస్థ ఖాళీస్థలాలను వ్యాపార కార్యకలాపాలకు లీజు ప్రాతిపదికన ఔత్సాహిక వ్యాపారవేత్తలకు ఇవ్వాలని నిర్ణయించింది. ఇప్పటికే ఆయా డిపోల పరిధిలోని బస్టాండ్ల వద్ద ఖాళీ స్థలాలను బీవోటీ కింద షాపింగ్ మాల్స్, వ్యాపార సముదాయ భవనాలు నిర్మించి లీజుకు ఇవ్వడం ద్వారా ప్రతి నెలా అదనపు ఆదాయాన్ని సమకూర్చుకుంటోంది.

ఔత్సాహికులతో ఒప్పందం

తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాల పరిధిలో 13 చోట్ల 57,918 గజాల విస్తీర్ణం మేర ఉన్న ఆర్టీసీ ఖాళీ స్థలాలను 15 ఏళ్లపాటు లీజు ఇవ్వనున్నారు. రాజమహేంద్రవరం లోని ఆర్టీసీ ట్రైనింగ్ కళాశాల వద్ద ఔత్సాహిక వ్యాపారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి జిల్లా నుంచి 14 మంది ఔత్సాహికులు పాల్గొన్నారు.

జిల్లా	ఖాళీ స్థలాలు	విస్తీర్ణం (గజాల్లో)
తూర్పుగోదావరి	04	920
కాకినాడ	07	47,124
కోనసీమ	02	9,874

కొవ్వూరు డిపో వద్ద లీజుకు ఇవ్వనున్న ఆర్టీసీ స్థలం

❖ ఇప్పటికే టెండర్ల ప్రక్రియను ప్రారంభంకాగా బిడ్లు సమర్పించడానికి ఈ నెల 9తో గడువు ముగిసింది. త్వరలో టెండర్లు ఖరారు చేయనున్నారు. లీజు ప్రాతిపదికన ఆర్టీసీ ఖాళీ స్థలాలను టెండర్లలో దక్కించుకున్నవారు వాటిని వారే అభివృద్ధి చేసుకుని నిబంధనల మేరకు వ్యాపార కార్యకలాపాలు సాగించాల్సి ఉంటుంది.

విమానాశ్రయం డైరెక్టర్‌గా శ్రీకాంత్ తిరిగి బాధ్యతలు

కోరుకొండ: రాజమహేంద్రవరం విమానాశ్రయం డైరెక్టర్‌గా శ్రీకాంత్ బుధవారం తిరిగి పూర్తిస్థాయి బాధ్యతలు స్వీకరించారు. నెలరోజుల పాటు ఆయన వ్యక్తిగత పనులపై సెలవులో వెళ్లారు. ఇప్పటివరకు ఇన్‌ఛార్జి ఏపీడీగా మూర్తి బాధ్యతలు తీసుకున్న సంగతి తెలిసిందే. గురువారం నుంచి శ్రీకాంత్ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

చక్కదిద్దాల్సినవి చాలానే..!

అన్నవరం ఈవోకు సమస్యల నివేదన

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో పరిస్థితులు చక్కదిద్దాల్సినవీ చాలానే ఉన్నాయి. ఏడాది వ్యవధిలో ఎన్నో సమస్యలతో పాలన గాడితప్పింది. ఉద్యోగులు, ఈవో మధ్య సమన్వయం కొరవడింది. ఆలయానికి వచ్చే భక్తులు సౌకర్యాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఐవీఆర్ కాల్స్ ద్వారా భక్తుల నుంచి సేకరిస్తున్న అభిప్రాయంలో ఇదే విషయం స్పష్టమవుతుంది. సంతృప్తి స్థాయి చాలా తక్కువగా ఉన్న రెండు ప్రధానాలయాల్లో మెరుగైన సేవలందించాలని కమిషనర్ ఇచ్చిన ఆదేశాల్లో అన్నవరం ఆలయం ఒకటి. ● ఉద్యోగులతో సమన్వయం చేసుకోవాలి. ● భక్తులకు సంతృప్తిగా స్వామి దర్శనం దక్కేలా ప్రణాళిక చేయాలి. ● స్త్రీశక్తి పథకంతో ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో రవాణా, వసతి మెరుగుపర్చాలి. ● దళారులను అరికట్టాలి. ● అధిక ధరలు నియంత్రించాలి. ● వివాహాలు చేసుకునేవారికి సౌకర్యాలు కల్పించాలి. వారి నుంచి ప్రైవేటు గుత్తేదారులు అధిక సొమ్ము వసూలు చేయకుండా చర్యలు చేపట్టాలి. ● రూ.1,500, రూ.2,000 వ్రతమండపాలను అదనంగా ఏర్పాటు చేయాలి. ● నాణ్యమైన ప్రసాదం అందించాలి. ● పారిశుద్ధ్యం మెరుగుపడాలి. ● నిత్యాన్నదానంలో ఆలస్యం లేకుండా భోజనాలు అందించాలి. ● భద్రతపై దృష్టి పెట్టాలి. పలు విభాగాల అధికారుల కంప్యూటర్లను అనధికారికంగా ఓ పొరుగు సేవల ఉద్యోగి పర్యవేక్షించడం ఇటీవల చర్చనీయాంశమైంది. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి సీసీ కెమెరాల పర్యవేక్షణ వెళ్లింది.



బాధ్యతలు స్వీకరిస్తున్న త్రినాథరావు

12న ఉద్యోగ మేళాలు

వి.ఎల్.పురం: జిల్లా వికాస, జిల్లా ఉపాధి కార్యాలయ మోడల్ కెరీర్ సెంటర్ (ఎంసీసీ)ల ఆధ్వర్యంలో వేర్వేరు చోట్ల ఈ నెల 12న ఉద్యోగ మేళాలు నిర్వహించనున్నారు. కలెక్టరేట్ వద్ద ఉన్న వికాస కార్యాలయంలో ఉదయం 9.30 గంటల నుంచి జరిగే మేళాలో ఆయా కంపెనీలో ఉద్యోగాలకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని వికాస పీడీ లచ్చారావు ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 76608 23903 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు. ★ రాజమహేంద్రవరంలోని జిల్లా ఉపాధి కార్యాలయ మోడల్ కెరీర్ సెంటర్(ఎంసీసీ) ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఉద్యోగ మేళా జరుగుతుందని జిల్లా ఉపాధి అధికారి హరిశ్చంద్రప్రసాద్ తెలిపారు. మరిన్ని వివరాలకు 95332 21189 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చన్నారు.

122 గ్రామాల్లో అడుగంటిన జలాలు: కలెక్టర్

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: జిల్లాలో 122 గ్రామాల్లో భూగర్భ జలాలు సగటు కంటే తక్కువగా ఉన్నాయని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. భూగర్భ జలాల పెంపుపై దృష్టి సారిస్తే రూ.5 వేల కోట్ల ఆర్థిక వనరులు పరిరక్షించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. బుధవారం రాజమహేంద్రవరంలోని క్యాంపు కార్యాలయంలో భూగర్భ జల శాఖ, ఇరిగేషన్, డ్వామా, గ్రామ, వార్డు సచివాలయాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంకుడు గుంతల తవ్వకం, వ్యవసాయ కుంటల పునరుద్ధరణ వంటి పనులకు సంబంధించి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జల సంరక్షణ పద్ధతులను చేపట్టాల్సి ఉందన్నారు.

కళాశాల రుణం తీర్చుకుంటున్నారు..

ఆదర్శం

దేవీచౌక్: తమకు విద్యా బుద్ధులు నేర్పించి ప్రయోజకులను చేసిన కళాశాలకు రుణం తీర్చుకుంటున్నారు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థులు. కళాశాల అభివృద్ధికి తమ సహకారాన్ని అందిస్తూ దాతృత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. గత కొన్నేళ్లల్లో రూ.లక్షలు విలువైన వసతులు సమకూర్చారు. పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధికి తమ వంతు సాయం చేస్తున్నారని ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు తెలిపారు.

కొన్ని ప్రధాన సౌకర్యాలు..

❖ పూర్వ విద్యార్థి నున్న తిరుమలరావు రూ. 42 లక్షలతో ఎనిమిది తరగతి గదులు నిర్మించారు. ❖ పూర్వ విద్యార్థి గంగా భవానీ బుద్ధ భవన్ సమీపంలో నాలుగు తరగతి గదుల నిర్మాణానికి రూ. 10లక్షల ఆర్థికసాయం అందించారు. ❖ అమెరికాలో స్థిరపడిన డాక్టర్ వీకే రాజు సైన్స్ బ్లాక్‌లో సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ భవనం నిర్మాణానికి రూ.5 లక్షలు ఇచ్చారు. ❖ డాక్టర్ వీకే రాజు, డాక్టర్ గన్ని భాస్కరరావు, శిఘాకోళ్లపు శివరామసుబ్రహ్మణ్యం, చల్లా శంకర్రావులు తదితరులు సైతం పైలాన్, ఆడిటోరియం నిర్మాణానికి తమవంతు సహకారం అందించారు.

ఆర్ట్స్ కళాశాలలో నిర్మించిన తరగతి గదులు

సంఘం ఆధ్వర్యంలో..

కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో కూడా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వేసవిలో క్రీడా శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నారు. పీజీ సెట్‌లో ఒకటి నుంచి 100లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మూడేళ్ల నుంచి ఏటా టంగుటూరి ప్రకాశం పంతులు పేరుతో అవార్డులు, ప్రశంసా పత్రాలు అందిస్తున్నారు. వేసవిలో చిన్నారులకు టెన్నిస్, బాస్కెట్‌బాల్ శిక్షణ ఇస్తున్నారు. వచ్చే ఏడాది నుంచి క్రికెట్‌లో కూడా శిక్షణ ఇచ్చే ఆలోచన చేస్తున్నామని సంఘం అధ్యక్షుడు ముళ్ల మాధవ్ తెలిపారు. కళాశాల ఆవరణలో సొంత నిధులతో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97607

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80082 34669

WANTED DISTRIBUTORS

THE SUPREME INDUSTRIES LTD A WELL REPUTED PLASTIC PIPE MANUFACTURING COMPANY REQUIRES DISTRIBUTORS/ DEALERS FOR BELOW DISTRICTS

1. EAST GODAVARI
2. WEST GODAVARI
3. NELLORE

CONTACT

Supreme People who know plastics best

Email: mk_channamsetti@supreme.co.in

9000822522

SKYCAS, Etcherla

(Affiliated to ANGRAU & Accredited by I CAR)

తే 12-12-2025 దీ నాడు ANGRAU వారు గుంటూరు LAMలో Ag. B.Sc (Hons) కౌన్సిలింగ్ నిర్వహించుచున్నారు. ఈ కౌన్సిలింగ్‌లో EAMCET Registered & Un Registered విద్యార్థులకు అవకాశము కలదు.

ఫీజు రీయంబర్స్‌మెంట్ వర్తిస్తుంది

పూర్తి వివరాలకు సంప్రదించండి

Cell: 93906 11904

వెరికోస్ వెయిన్స్ (సిరల వాపు) ఫైల్స్ & ఫిస్టుల సమస్యలకు

మొట్టమొదటిసారిగా

అత్యాధునికమైన లేజర్ చికిత్స

ఎటువంటి కోత లేకుండా లేజర్ చికిత్స

Dr. Nitin Rimmalapudi, M.S.
Laser & Laparoscopic Surgeon

అపాయింటుమెంట్ కొరకు సంప్రదించండి

93 922 922 00

సోమవారం నుండి శనివారం

APEX HOSPITALS LASER CENTRE

ప్రకాష్ నగర్, రాజమండ్రి | 0883-2449191

(c) eenadu

జీఎస్టీ తగ్గింపుతో మామిడితాండ్ర పరిశ్రమలకు ఊరట

సర్పవరం (కరప): జీఎస్టీ తగ్గింపుతో చిన్న, మధ్య తరహా మామిడితాండ్ర పరిశ్రమలకు ఊరటతో పాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకంగా ఉంటుందని ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ అన్నారు. దిల్లీలో బుధవారం ఆయన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి మామిడి తాండ్రపై జీఎస్టీ తగ్గించడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఏపీలోని కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు మామిడి తాండ్ర పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, రూ.400 కోట్ల టర్నోవర్ కలిగిన ఈ పరిశ్రమ ద్వారా సుమారు 15 వేల మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారని ఆమెకు తెలిపారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సూచనలు, ఫ్రూట్ జెల్లీపై జీఎస్టీ తగ్గించాలనే విజ్ఞప్తిమేరకు మామిడి తాండ్ర పరిశ్రమలను ఆదుకునేలా 5 శాతానికి తగ్గించడం శుభపరిణామమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మరింత పెరిగేందుకు ఇది దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో మాట్లాడుతున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

లోక్ అదాలత్‌లలో 17,073 కేసులు పరిష్కరించాం

కోటగుమ్మం, కంబాలచెరువు (రాజమహేంద్రవరం): ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఈనెల 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తామని జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తెలిపారు. రాజమహేంద్రవరంలోని జిల్లా కోర్టు ఆవరణలో బుధవారం డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మితో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగిన క్రిమినల్, సివిల్ కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ ఏడాది జరిగిన మూడు జాతీయ లోక్ అదాలత్‌లలో 756 సివిల్, 547 రోడ్డు ప్రమాదాల కేసులు, 15,431 రాజీపడే క్రిమినల్ కేసులు, 518 ప్రీలిటిగేషన్ కేసులతో సహా మొత్తం 17,073 కేసులు పరిష్కరించినట్లు వివరించారు. పరిష్కరించిన సొమ్ము విలువ రూ.100.99 కోట్లని వివరించారు. 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌కు 46 బెంచ్‌లు ఏర్పాటు చేశామని, ట్రాఫిక్ చలానాలు సైతం ఇందులో పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ లోక్ అదాలత్‌లో 18,035 కేసులు రాజీ చేసేందుకు గుర్తించామన్నారు.

మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి సునీత, డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీలక్ష్మి

18న కాకినాడలో బీసీ సంఘ రాష్ట్ర సమావేశం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఈ నెల 18న కాకినాడలో బీసీ సంఘ రాష్ట్ర సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు యనమదల రవి తెలిపారు. స్థానిక భానుగుడి సెంటర్‌లోని కార్యాలయంలో బుధవారం జిల్లా సంఘ నాయకులతో కలిసి గోడ పత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సమావేశానికి బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు శౌరి నాగరాజు, సినీ నటుడు సుమన్ హాజరవుతారన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలు, బీసీ జనగణన, బీసీలకు రక్షణ చట్టం అమలు, తదితర అంశాలపై చర్చిస్తామన్నారు. సమావేశంలో విత్తనాల వెంకటరమణ, పెంకే వెంకటలక్ష్మి, శాంతి, వేణుగోపాల్, శివరామకృష్ణ, వీరభద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రికలు, కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బీసీ సంఘ నాయకులు

అన్నవరం ఈవో బాధ్యతల స్వీకరణ

అన్నవరం: అన్నవరం దేవస్థానం ఈవోగా (పూర్తి అదనపు బాధ్యతల్లో) వి.త్రినాథరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆయన సత్యదేవుని దర్శించుకుని పూజలు చేశారు.

బహిరంగ వేలం

తేదీ: 12-12-2025 (శుక్రవారం)

Veh. No.	Vehicle Description	Year
AP39NC3785	MARUTI SWIFT DZIRE VDI BS IV	2016
AP39TN1333	TATA INTRA V30 BS6	2020
AP31TB4797	TATA LPT 3118 CUMMINS FBT	2011
AP07TD9842	AL BOSS 1212 FBT	2015
AP39TM5558	MAHINDRA BOLERO PICK UP LT	2020
AP39TB0079	AL DOST	2017
AP39UG3750	DZIRE VXI BS6	2021
AP07CU2678	MARUTI ERTIGA-P	2016
AP05BW0556	SWIFT VDI DIESEL 5 SEATER	2011
AP05TA4265	AL 3116 IL FBT	2014
AP05TD1356	MAHINDRA BOLERO PICK UP	2014
AP39TS0899	BHARAT BENZ 2823C BS6 FBT	2021
AP39TU2435	AL TUSKER SUPER 2214 FBT	2008
AP31TE4699	FORCE TEMPO TRAVELLER-P	2014
AP05CX5308	SONALIKA DI 745	2015
AP28CK4757	RAPID ELEGANCE (77KW TDICR)BSIV	2014
AP16DP2034	JCB 3DX	2016

వేలం జరుగు ప్రదేశం

శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా Ltd., NH-16, భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా, రాజానగరం, రాజమండ్రి, E.G.Dt.

శ్రీరామ్ ఫైనాన్స్ Ltd., D.No. 54-9-8, A.V.అప్పారావు రోడ్, రాజమండ్రి, 0883-2465088, 98499 81384

కబ్జాలు చూడండి.. కష్టాలు తీర్చండి

ఉమ్మడి జిల్లాలో కాలువలపై 929 ఆక్రమణలు

డ్రెయిన్ల ఆక్రమణలతో నాలుగు నియోజకవర్గాల పరిధిలోని నీరు దిగువకు వెళ్లక రెండు పంట కాలాల్లో వరి చేలు ముంపునకు గురవుతున్నాయి. -అక్టోబరు 29న అల్లవరం మండలం బెండమూర్లంక వద్ద సీఎం చంద్రబాబుతో రైతులు

సుమారు 26 కి.మీ పొడవున్న మలికిపురం మండలంలోని శంకరగుప్తం డ్రెయిన్‌లో 8 కి.మీ మేర పూడిక తీయకపోవడం (డ్రెడ్జింగ్) వల్ల వేల ఎకరాల కొబ్బరి పంట నాశనమైంది. – ఇటీవల మలికిపురం మండలంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

ముమ్మిడివరం మండలం అయినాపురంలో ఇరుమండ డ్రెయిన్.. దీనిని పూడ్చి కొబ్బరితోట వేశారు

ఏటా ప్రకృతి విపత్తులు, ముంపుతో కోనసీమ జిల్లాలోని తీరప్రాంత మండలాల్లో దాదాపు 22 వేల ఎకరాలు సాగుకు దూరమవుతోంది. ఉమ్మడి జిల్లాలో డ్రెయిన్లపై ఏకంగా 929 ఆక్రమణలున్నట్లు ఇటీవల అధికారులు గుర్తించారు.

– ఈనాడు, రాజమహేంద్రవరం

ఈనాడు పరిశీలన

ఎక్కడికక్కడ అడ్డుతగిలి..

● శంకరగుప్తం, వాసాలతిప్ప, వృద్ధ గౌతమి, కూనవరం మురుగు కాలువల్లో పూడిక తీయాలి. ● ఐ.పోలవరం మండలం కేశనకుర్రులోని పెరుమాళ్ల రాజు కాలువ కబ్జాలతో బక్కచిక్కింది. ఇరువైపులా రెండు కి.మీ మేర ఆక్రమణ చెరువులు ఉన్నాయి. వీటిలోని సిల్టును డ్రెయిన్‌లోకి మళ్లించడంతో పూడిపోయి 1,500 ఎకరాలపై ముంపు ప్రభావం కనిపిస్తోంది. ● కాకినాడలో పేటకాలువ, గాడేరు కాలువలపై 15 ఏళ్లుగా నిర్మాణాలున్నాయి. గతంలో వీటిని తొలగించేందుకు అధికారులు సమాయత్తమవగా ప్రజాప్రతినిధులు మోకాలడ్డారు. మరికొందరు న్యాయస్థానాలను ఆశ్రయించడంతో ఆ ప్రక్రియ నిలిచింది. ● కాకినాడ, సామర్లకోట కాలువల ద్వారా మురుగు జలాలు 30 కి.మీ మేర బిక్కవోలు కాలువలో కలుస్తున్నాయి. డ్రెడ్జింగ్ చేస్తేనే ముంపు సమస్య పరిష్కారమవుతుంది. అవుట్‌ఫాల్ స్లూయిస్‌లు సరిగా పనిచేయక వర్షపునీరు పొలాల్లోకి వెళ్లింది. ● అమలాపురంలోని కుమ్మరి కాలువపై పెద్ద ఎత్తున ఆక్రమణలున్నాయి. ● ముమ్మిడివరం మండలం అయినాపురంలో ఇరుమండ కాలువ కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారు.

ఉమ్మడి తూర్పులో డ్రెయిన్లు ఇలా..

ప్రధాన డ్రెయిన్లు..16

మధ్యతరహా..36

చిన్నతరహా.. 200కు పైగా

కాలువలపై ఆక్రమణలు

కోనసీమ..874

కాకినాడ..34

తూర్పు..21

రూ.685 కోట్లతో ప్రతిపాదనలు...

టేకి, తుల్యభాగ, వశిష్ఠ, వైనతేయ పరిధిలో డ్రెడ్జింగ్, నిర్మాణాలు, ఆక్రమణల తొలగింపు, ఆధునికీకరణ పనులకు రూ.685 కోట్లు అవసరమని ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే ప్రారంభిస్తాం. -కిశోర్, ఈఈ, డ్రెయిన్స్ విభాగం, కాకినాడ

పెదపూడిలో మాట్లాడుతున్న సభాపతి అయ్యన్నపాత్రుడు

జిల్లాల్లో వేద పాఠశాలల ఏర్పాటుకు కృషి

శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వంతో మాట్లాడి జిల్లాకో వేదపాఠశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పెదపూడి శ్రీసోమేశ్వర సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఆయన కుటుంబసమేతంగా కలసి ప్రత్యేక పూజలు చేశారు. 41 రోజులుగా సాగుతున్న మహాకోటి బిల్వార్చన, కుంకుమార్చన, చండీయాగం, రుద్రయాగం, నవగ్రహయాగాల్లో ఆఖరి రోజు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భవిష్యత్తు తరాలకు వేదపండితులను తయారు చేసుకోవాలన్నారు. జిల్లాకు వేద పాఠశాలలను ప్రభుత్వం నడిపేలా ప్రోత్సహించాలన్నారు. ఇంజినీర్లు, డాక్టర్లను తయారుచేసినట్లే వేదపండితులను కూడా తయారు చేసుకోవాలన్నారు. హిందూ సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. వేదపాఠశాలల్లో ఆర్థిక ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం కూడా ఆలోచన చేస్తుందన్నారు. కొన్ని ఆలయాల్లో దీపాలు కూడా పెట్టే పరిస్థితి లేదన్నారు. ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, వేగుళ్ల జోగేశ్వరరావు, ఎమ్మెల్సీ సోమువీర్రాజు, గోదావరి తూర్పుడెల్టా కమిటీ ఛైర్మన్ మురాలశెట్టి సునీల్‌కుమార్ పూజల్లో పాల్గొన్నారు.

అస్వస్థతకు గురై ఉపాధి శ్రామికుడు మృతి

గోపాలపురం, న్యూస్‌టుడే: అస్వస్థతకు గురై ఉపాధి హామీ శ్రామికుడు చల్లా సత్యనారాయణ (72) మృతి చెందారు. ఈ ఘటన సంజీవపురం పంచాయతీ పరిధిలోని రేగులకుంటలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన సత్యనారాయణ పనులు చేస్తూ అకస్మాత్తుగా కుప్పకూలిపోవడంతో సహచరులు అతనిని ఇంటి వద్దకు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందాడు.

రుమటాలజిస్ట్ చెన్నై నుండి రాక

డా॥ కవిత M.D, DNB, D.M., SCE (Rheumatology)

కీళ్ళ వాతం, గౌట్, SLE, APLA మొ॥ వ్యాధుల చికిత్సా నిపుణులు

డాక్టరు గారు తేది: 13-12-2025 (శనివారం) విచ్చేయుచున్నారు

అపాయింట్‌మెంట్ కొరకు: 98854 22345, 96662 61803, 08816-223728

A+ అభిరామ్ హాస్పిటల్స్ వాటర్ ట్యాంక్ దగ్గర, జె.పి.రోడ్, భీమవరం

సెజ్ భూముల బదలాయింపు సజావుగా చేపట్టాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి (కేఎస్ఈజడ్)లో రైతులకు భూ బదలాయింపు ప్రక్రియను సజావుగా చేపట్టాలని కలెక్టర్ షాన్‌మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జేసీ అపూర్వభరత్‌తో కలిసి రెవెన్యూ, సెజ్, జాతీయ రహదారుల విభాగం అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని యు.కొత్తపల్లి, తొండంగి మండలాలకు సంబంధించి కేఎస్ఈజడ్ కింద ఉన్న కాకినాడ, పెద్దాపురం డివిజన్లలోని ప్రత్యామ్నాయ భూమి 259.040 ఎకరాలు, రైతులు వదిలేసిన 930.176 ఎకరాల భూమిని 1,545 మందికి త్వరగా బదిలీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ భూములకు రాష్ట్ర ప్రభుత్వం స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు పూర్తిగా మినహాయింపు ఇచ్చిందని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కాకినాడ పోర్టుకు అనుసంధానంగా వాకలపూడి నుంచి అన్నవరం వరకు నిర్మించనున్న సాగరమాల నాలుగు వరుసల రహదారికి భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. డీఆర్వో జె.వెంకటరావు, ఆర్డీవోలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, సెజ్ ఎస్‌డీసీ శ్రీధర్, జనరల్ మేనేజరు శ్రీనివాసు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్, హాజరైన అధికారులు

ఆహా.. అడవి బాదం కాయలు

నల్లజర్లలో ఆనంద బాలుర వసతి గృహం రోడ్డులో ఉన్న అడవి బాదం చెట్టు ఎర్రటి కాయలతో ఆకట్టుకుంటోంది. ఒక్కో రొబ్బకు ఉన్న గెలలకు 10 నుంచి 20 వరకు కాయలు ఉన్నాయి. దూరం నుంచి చూస్తే యాపిల్ పండ్లను తలపిస్తున్నాయి. రోడ్డులో రాకపోకలు సాగించే వారు తమ చరవాణుల్లో చిత్రీకరిస్తున్నారు. – న్యూస్‌టుడే, నల్లజర్ల

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

జోనల్ ఆఫీస్-హైదరాబాద్: 3-6-289, మొదటి అంతస్తు, కరీం మంజిల్, ఓల్డ్ MLA క్వార్టర్స్ రోడ్డు, హైదరాబాద్, తెలంగాణ-500029. ఫోన్: 040-23287211 / 244 / 262.

లీజుకు ఆవరణ సేకరణ కొరకు ప్రకటన

బ్యాంక్ ఆఫ్ బరోడా, జోనల్ ఆఫీస్, హైదరాబాద్ వారు ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లా, వాకలపూడి లో తమ బ్రాంచిను ఏర్పాటు చేయడానికి బ్యాంక్ అవసరాలకు అనుగుణంగా తగినంత విద్యుత్ సహా అన్ని సౌకర్యాలతో కూడిన, 1500-1800 చదరపు అడుగుల ఏరియా గల గ్రౌండ్ ఫ్లోర్‌లోని భవనం కోసం యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ల నుండి ఆఫర్లను బ్యాంక్ వారు ఆహ్వానిస్తున్నారు. ఈ ఆవరణలు వెంటనే లేదా మూడు నెలల లోపు స్వాధీనం చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. ఆసక్తి గలవారు తమ ఆఫర్లను "టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్ బిడ్" అని సూచించిన రెండు వేర్వేరు సీల్డ్ కవర్లలో పైన పేర్కొన్న చిరునామాకు ది.24.12.2025 లోపు పంపాలి. ప్రభుత్వ రంగ సంస్థలు / ప్రభుత్వ విభాగాలకు చెందిన భవనాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. పూర్తి వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల కోసం, దయచేసి మా వెబ్‌సైట్ www.bankofbaroda.com లోని టెండర్ల సెక్షన్‌ను సందర్శించండి. ఎటువంటి కారణం చెప్పకుండా ఏ ఆఫర్‌నైనా అంగీకరించే లేదా తిరస్కరించే హక్కు బ్యాంక్‌కు ఉంది.

దరఖాస్తు సమర్పించడానికి చివరి తేదీ & సమయం: 24.12.2025, మధ్యాహ్నం 03:00 గంటల వరకు.

తేది: 10-12-2025, స్థలం: హైదరాబాద్ జనరల్ మేనేజర్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్

జీఆర్‌టీ జ్యువెలర్స్‌లో వజ్రాభరణాల పండగ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): జీఆర్‌టీ జ్యువెలర్స్‌లో రాయితీలతో 'ది డాజ్లింగ్ డైమండ్ ఫెస్టివల్' వజ్రాభరణాల పండుగను ఆవిష్కరించినట్లు సంస్థ ఎండీలు ఆనంద్ అనంత పద్మనాభన్, రాధాకృష్ణన్ పేర్కొన్నారు. . వజ్రాలు, అన్‌కట్ డైమండ్ విలువపై 25 శాతం, ప్లాటినం ఆభరణాల మేకింగ్‌పై 30 శాతం తగ్గింపు ఇస్తున్నామన్నారు. జీఆర్‌టీలో ప్రతి వజ్రాభరణానికి 'జీఆర్‌టీ డైమండ్ అస్యూరెన్స్' మద్దతు ఉంటుందన్నారు. దీని ద్వారా బరువు ఆధారిత ధర, జీవితకాల నిర్వహణ, క్యారెట్‌హామీ, హెచ్‌యూఐడీ మార్క్‌తో కూడిన సౌకర్యం ఉంటాయన్నారు.

క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

● సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ పోటీలు ప్రారంభం

గాంధీనగర్, న్యూస్‌టుడే: యువత, విద్యార్థులు క్రీడల్లో రాణించడం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వ విప్, విశాఖ వెస్ట్ ఎమ్మెల్యే, ఏపీ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, పి.గణవెంకటరెడ్డి నాయుడు (గణబాబు) అన్నారు. బుధవారం జేఎన్‌టీయూకేలో దక్షిణ భారత అంతర విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. జేఎన్‌టీయూకే ఉపకులపతి సీ.ఎస్.ఆర్.కె.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జ్యోతి వెలిగించి, క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. సుందరమైన కాకినాడ పరిసర ప్రాంతాలను సందర్శించాలన్నారు. అర్జున అవార్డు గ్రహీత, మాజీ వాలీబాల్ క్రీడాకారుడు పి.వెంకటరమణ క్రీడల్లో చివరి సెకను వరకూ కష్టపడి ఆడినవారు ఎప్పటికైనా విజయం సాధిస్తారన్నారు. జిల్లా అదనపు ఎస్పీ దేవ్‌రాజ్ మనీష్ పాటిల్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, అబ్జర్వర్ ఇ.త్రిమూర్తులు, రెక్టార్ పి.సుబ్బారావు, రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు, ఓఎస్‌డి కోటేశ్వరరావు, డైరెక్టర్లు, యూసీఈకే ప్రిన్సిపల్, టోర్నమెంట్ కన్వీనర్ జి.శ్యామ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జి.పి.రాజు, వివిధ రాష్ట్రాల క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్లు, నగర ప్రముఖులు పాల్గొన్నారు. జేఎన్‌టీయూకే స్టేడియంతో పాటు, సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల, అచ్చంపేట రాజీవ్‌గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్ మైదానాల్లో మ్యాచ్‌లు జరుగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మార్చ్ ఫాస్ట్ నిర్వహిస్తున్న క్రీడాకారులు

నర్సింగ్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

మసీదుసెంటర్(కాకినాడ): మనస్తాపంతో జీఎన్ఎం విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. కాకినాడ, అశోక్‌నగర్‌కి చెందిన కర్రి ధర్మతేజ(23) జీజీహెచ్‌లోని స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో జీఎన్ఎం ద్వితీయ ఏడాది చదువుతున్నాడు. అతనికి కంప్యూటర్‌పై పట్టు ఉండడంతో ప్రిన్సిపల్ విమల గతంలో కళాశాలకు సంబంధించి పనులు చేయించేవారు. తర్వాత వేరే వ్యక్తిని నియమించారు. ప్రస్తుతం ధర్మతేజని పిలిచి మళ్లీ కంప్యూటర్ వర్క్ చేయాలని చెప్పారు. తాను చదువుకోవాలని, రాలేనని అతను చెప్పాడు. దీంతో వారు ఈ నెల 9న అతని తల్లిదండ్రులను పిలిపించారు. వారి సమక్షంలో చెప్పిన పని చేయనందుకు సారీ చెప్పమని ధర్మతేజను అడిగారు. తాను ఏ తప్పు చేయలేదని అతను స్పష్టం చేశాడు. త్వరలో పరీక్షలు ఉన్నాయని, బెదిరింపు ధోరణిలో మాట్లాడారు. దీంతో మనస్తాపం చెందిన అతడు బుధవారం అధికమోతాదులో మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేశాడు. వెంటనే జీజీహెచ్‌కు తరలించి చికిత్స అందించారు. పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. దీనిపై ప్రిన్సిపల్ విమలను సంప్రదించగా గతంలో ధర్మతేజ ఇష్టపూర్వకంగా పనిచేశాడని, ఇప్పుడు మళ్లీ అడగగా చేయనని చెప్పాడని పేర్కొన్నారు. దీంతో తామూ ఒత్తిడి చేయలేదని చెప్పారు. అతనికి మానసిక సమస్య ఉందని, అధ్యాపకులపై ఆరోపణలు చేస్తున్నాడని, దాంతో అతని తల్లిదండ్రులను పిలిపించి మాట్లాడానని తెలిపారు. విద్యార్థి చెప్పిన దానిలో వాస్తవం లేదన్నారు.

పురపాలక సంఘ కార్యాలయం, మండపేట

ఆర్.సి. నెం.84/2022 – A1 ది: 09-12-2025

టెండర్ కమ్ బహిరంగ వేలం నోటీసు

మండపేట పురపాలక సంఘమునకు చెందిన వివిధ ప్రాంతములలోని 11 షాపులకు బహిరంగ వేలం మరియు 26 షాపులకు టెండర్ కమ్ బహిరంగ వేలం గెజిట్ 14/2013, ది.11-02-2013 నిబంధనల మేరకు మరియు జి.ఓ.ఎమ్.ఎస్. నెం.56, ది.05-02-2011, జి.ఓ.ఎమ్.ఎస్.నెం.68, ది.31-05-2022ను అనుసరించి స్వాధీనపరచిన కాలం నుండి 3 సంవత్సరముల కాలమునకు లీజుకు ఇచ్చుటకు ది:18-12-2025 గురువారం ఉదయం గం.11.00లకు పురపాలక సంఘ కార్యాలయము నందు నిర్వహించబడును. టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించు షాపులకు టెండర్ షెడ్యూలు తేది.15-12-2025 నుండి 17-12-2025 మధ్యాహ్నం గం.12-00లలోపు రూ.100/-లు చెల్లించి, తేది.17-12-2025న మధ్యాహ్నం గం.3-00 ల నుండి టెండర్ షెడ్యూల్ తీసుకొనవలెను. టెండర్ కమ్ బహిరంగ వేలం నందు పాల్గొను పాటదారులు ధరావత్తు, సాల్వెన్సీ, సాల్వెన్సీకి చెందిన ఇ.సి. మరియు దస్తావేజు నకళ్లు మొదలగునవి సీల్డ్ టెండర్లు తేది: 18-12-2025 ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.00 గంటలలోపు మునిసిపల్ కమిషనర్ ఛాంబర్ వద్ద ఉంచిన సీల్డ్ టెండరు పెట్టెలో వేయవలెను. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళలలో రెవెన్యూ విభాగం నందు స్వయంగా తెలుసుకొనవచ్చును.

కమిషనర్, మండపేట పురపాలక సంఘం

SALE PUBLICATION

IN THE COURT OF THE 3rd ADDL. DISTRICT JUDGE, BHIMAVARAM

E.P.No. 96/2022 in Arbitration Case No. 29/2019

Between:

The Citizen Co-operative Society Ltd, having its Office at D.No. 11-14-336 & 337, Siri Nagar Colony. LB Nagar, Hyderabad - 500 074, T.S., Ph: 040-42617061 rep, by it General Manager ... Petitioner /Claimant

AND

1. Gudala Bhavani @ Gogulamanda Bhavani, W/o. Rajesh Khanna, Occ: Government teacher, H.No. 225, Street No. 400. Municipal Employees Colony, Dirusumarru Road, Bhimavaram-1, W.G.Dt.
2. Gogulamanda Rajesh Khanna, S/o. Dharma Rao, R/o. H.No. 225, Street No. 400, Municipal Employees Colony, Dirusumarru Road, Bhimavaram-1, W.G.Dt.
3. Irrinki Nagaraju, S/o. Krishna Murthy, R/o. H.No. 19-11-12/4, Badugavari Street, Bhimavaram-1, W.G Dt. ...JDRs/Respondents

పై రెండవ డిక్రీ బాకీ గాను 1వ JDR / 1వ రెస్పాండెంట్ తాలూకు పై E.P. షెడ్యూలు దాఖలా 1 to 4 అయిటమ ఆస్తులను ది. 05-01-2026 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥ల నుండి పై కోర్టులో శ్రీ కోర్టు వారు వేలంపాట జరిపించెదరు. కావలసినవారు సదరు వేలం పాటలో పాల్గొని వేలంపాట పాడుకొనవచ్చును.

వేలం జరుగబోయే ఆస్తుల వివరాలు

E.P. SCHEDULE BELONGS TO THE 1ST JDR/1ST RESPONDENT.

1st ITEM: 121.45 Sq. yds. of House site in R.S.No.480/2 of Katari Nagar Bhimavaram situated wherein bearing the D.No.19-19-7 with RCC roof G.F. Building Bhimavaram and Bhimavaram Sub-Division, West Godavari District within the follow boundaries:

East: Dondapati Jeevan Babu 26'.6" (common passage), South: House of Perumalla Jayalakshmi 40'.9", West: House of Talluri Elisha Rao etc., 26'.6', North: Ganireddy Trinadh etc., 41'.9".

2nd ITEM: 145.2 Sq. yds. of house site in R.S. No. 31/2 with RCC roof GF Building situated therein bearing the D.No. 2-25-24 of Bhimavaram and Bhimavaram Sub-Division, West Godavari District, within the following Boundaries.

East: Konala Venkanna, South: Land of Lokanti Seshaveni in the same R.S. number to some extent 3 ft. width of passage to some extent, West: Vanama Raju in the same RS number, North: Land of Vanama Raju.

3rd ITEM: 242.00 Sq. yds. of house site in R.S.No. 508 and 509 of Bhimavaram Town situated therein bearing the Door No 19-16-132, Plot No.6 of Bhimavaram Sub-Division, West Godavari District, within the following Boundaries.

East: Akula Venkata Swamy 64'.00", South: 33' width of Joint passage 34'.8", West: site of the party 64'.10", North: Pachigolla Jayarama Lakshmi 34'.8".

4th ITEM: 217.8 Sq. yds. of vacant house site in R.S.No. 508 and 509 situated therein bearing the Door No.19-16-132, in Plot No.5 of Bhimavaram Town, Bhimavaram Sub-Division, West Godavari District within the following Boundaries:

East: Site of party 64'.10", South: 33' width of Joint passage 30'.1", West: Grandhi Suryanarayana 65'.7", North: Boddu Mohana Rao and Pachilanka Vijayarama Lakshmi 30'.1".

Field Asst, Value	DHR Value	Sub-Registrar value
1st item: Rs. 40,00,000-00	1st item: Rs. 20,00,000-00	1st item: Rs. 27,92,500-00
2nd item: Rs. 30,00,000-00	2nd item: Rs. 25,00,000-00	2nd item: Rs. 47,51,400-00
3rd item: Rs. 40,00,000-00	3rd item: Rs. 25,00,000-00	3rd item: Rs. 48,47,000-00
4th item: Rs. 35,00,000-00	4th item: Rs. 20,00,000-00	4th item: Rs. 43,56,000-00

Sd/- K.V. Suryanarayana, Vegesna Karthik Pavan

Advocates for DHR/claimant, Bhimavaram

నాలుగు వాహనాలు ఢీ.. తప్పిన ప్రమాదం

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ధవళేశ్వరం ఇండస్ట్రియల్ కాలనీ వద్ద జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం మూడు కార్లు ఒకదానిని మరొకటి ఢీకొన్నాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. ఇండస్ట్రియల్ కాలనీ యూ టర్న్ వద్ద బస్సు మలుపు తిరుగుతుండగా వెనుక వస్తున్న మూడు కార్లు జాతీయ రహదారిపై ఆగాయి. అదే సమయంలో రాజమహేంద్రవరం నుంచి వేమగిరి వైపు వెళుతున్న లారీ ఓ కారును ఢీకొంది. ఒకదానికొకటి ఢీకొని మరో రెండు కార్లు ప్రమాదానికి గురయ్యాయి. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. దీంతో కొంతసేపు జాతీయరహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దీనిపై కేసు నమోదు కాలేదని ధవళేశ్వరం పోలీసులు తెలిపారు.

లారీ ఢీకొనడంతో జాతీయరహదారిపై నిలిచిన ట్రాఫిక్

వినాయకుడి ఆలయంలో వెండి వస్తువుల చోరీ

పెద్దాపురం: రాయభూపాలపట్నం గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి రాఘవమ్మ చెరువు ప్రాంతంలోని వినాయకుడి ఆలయంలో చోరీ జరిగింది. సుమారు రూ.5 లక్షల విలువైన 6 కేజీలు వెండి వస్తువులు అపహరణకు గురయ్యాయి. బుధవారం పూజారి రాగా ఆలయ తలుపులు తీసి ఉండడంతో కమిటీ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారి సమాచారంతో డీఎస్పీ డి.శ్రీహరిరాజు, ఇన్‌ఛార్జి సీఐ కృష్ణభగవాన్, పెద్దాపురం ఎస్సై వి.మౌనిక పరిశీలించారు. ఆలయ తాళాలు బద్దలగొట్టి పెద్ద వినాయకుడి వెండి కిరీటం, కనురెప్పలు, చిన్న వినాయకుడి వెండి కవచం తదితర వస్తువులను చోరీ చేసినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేశామని డీఎస్పీ తెలిపారు.

చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీహరి రాజు

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ.లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	17,500
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ.లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్ట్	213-00
స్కిన్‌లెస్	243-00

మారు తాళంతో మాయం చేస్తాడు..!

● ద్విచక్రవాహనాల చోరీ కేసులో నిందితుల అరెస్టు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), కోటగుమ్మం, న్యూస్‌టుడే : రాజమహేంద్రవరం నగరం, డా. బీఆర్‌అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం ప్రాంతాల్లో ద్విచక్రవాహనాలు చోరీ చేసిన కీలక నిందితుడితోపాటు మరో ఇద్దరిని రాజమహేంద్రవరం మూడోపట్టణ పోలీసులు అరెస్టు చేసి 29 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మూడోపట్టణ పోలీసు స్టేషన్‌లో మధ్య మండల డీఎస్పీ శ్రీకాంత్, సీఐ అప్పారావు బుధవారం వివరాలు వెల్లడించారు. క్వారీమార్కెట్ కూడలిలో వాహన తనిఖీ చేస్తుండగా పారిపోతున్న వ్యక్తిని పట్టుకుని విచారించారు. అల్లూరి జిల్లా దేవీపట్నం మండలంలోని ఇందుకూరుపేటకు చెందిన సబ్బు వీరబాబు నగరంలోని పుష్కర్‌ఘాట్‌లో ఉన్న ఓ హోటల్‌లో నైట్‌బాయ్‌గా ఉంటూ.. పగలు వెల్డింగ్ పని చేస్తున్నాడు. నగరంలోని వివిధ ప్రాంతాలతోపాటు, ఆత్రేయపురం మండలంలోని వాడపల్లిలో ద్విచక్రవాహనాలను మారు తాళం చెవితో చోరీ చేశాడు. అనంతరం తన స్నేహితులైన కోసూరి పవన్ కుమార్(కొయ్యూరు మండలం మటంభీమవరం), జార్గాని అప్పన్న (అచ్యుతపురం)లకు విక్రయించాడు. నగరంలోని మూడు, రెండో పట్టణ పోలీసుస్టేషన్లు, ఆత్రేయపురం పోలీసుస్టేషన్లలో ద్విచక్రవాహన చోరీ కేసులు నమోదయ్యాయి.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీకాంత్, చిత్రంలో సీఐ అప్పారావు

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

కాకినాడ జిల్లా, శంఖవరం మండలం, సిద్దావారిపాలెంలో ఎ.3-24 సెం. వ్యవసాయ భూమి అమ్మకం. ఎకరం 20 లక్షలు. డైరెక్ట్ పార్టీలు మాత్రమే సంప్ర|| ✆ 99859 61222.

JOBS

హైదరాబాద్‌లో పనిచేయడానికి M/F కేర్‌టేకర్లు కావలెను. జీతం: 20,000+ భోజనము+వసతి. ఈ జీతం నెల 20లోపు జాయిన్ అయిన వారికి మాత్రమే. +91 76809 22316.

వైజాగ్‌లో ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35వ యువతి యువకులు కావలెను. జీతం 10000-13500 ఫుడ్‌రూము 9704637370, 9949904532.

★ టెలికాలర్స్ M/F ★ కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. Opp: దానవాయిపేట మున్సిపల్ స్కూల్, రాజమండ్రి. జీతం: 12,000 to 25,000/-. ✆ 93461 45948.

అన్ని అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో స్కూల్స్, బ్యాంక్స్, హస్పటల్స్‌కి సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, క్లర్క్స్, హౌస్‌కీపింగ్ కావలెను. Q:10th- డిగ్రీ, MBA, ITI, B.టెక్. జీ:18K - 28K. ✆9121044796, 9573635594.

FACULTY/ TEACHERS

Wanted Teachers for Maths. MSN E.M. High School, Karanamgari junction, Ashok Nagar, Kakinada, Contact Cell: 98858 72666.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-50 పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాజమహేంద్రవరం

12న క్రిస్మస్ వేడుకలు

దేవీచౌక్: రాజమహేంద్రవరం క్వారీ మార్కెట్ సెంటర్ వద్ద ఉన్న ఎంఎస్ఆర్ గ్రౌండ్స్‌లో ఈ నెల 12న తెదేపా ఆధ్వర్యంలో భారీ ఎత్తున క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్, నగర అధ్యక్షుడు రాంబాబు వెల్లడించారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదిరెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో 12న సాయంత్రం 5 గంటల నుంచి కలుమాలకలకోతంగా వేడుకలు జరుగుతాయన్నారు. తెదేపా గ్రాండ్ క్రిస్మస్ వేడుకల ఈ ఏడాది ముందుగానే జరపాలని నిర్ణయించామన్నారు. క్రైస్తవుల ప్రతినిధి నిల్లా ప్రకాశ్, తెదేపా నాయకులు మరుకుర్తి రవియాదవ్, చాపల చిన్నరాజు, సుందర్రావు, కిశోర్ పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: దానవాయిపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలలో సీఆర్ఎంటీలు, ఉపాధ్యాయుల టీచ్‌టూల్ పర్యవేక్షణ శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. డీఈఓ వాసుదేవరావు మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించటంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. వృత్తిగతంగా, వృత్తిపరంగా విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్టు అధికారిణి ఎస్.సుభాషిణి, సీఆర్ఎంటీల జిల్లా అధ్యక్షులు రమునాథ్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ఉ. 10 - మ. 1 83282 39927, 80089 02897

సమస్య: స్థానిక 49వ డివిజన్‌లో మురుగు కాలువలో పెద్ద రాయి అడ్డుగా పడి ఉండటంతో మురుగునీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో దోమలు విజృంభిస్తున్నాయి. - స్వరాజ్యలక్ష్మి

సమస్య: స్థానిక దానవాయిపేట జెట్టి బిల్డింగ్ సమీపంలో టాటా షోరూం వెంట రోడ్డుపై చెత్త పేరుకుపోయింది. - రాయుడు

సమాధానం: సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - విసూత్న, ఎంహెచ్ఓ

సమస్య: నారాయణపురంలో ఖాళీస్థలాల్లో తుప్పలతో దోమలు పెరిగిపోతున్నాయి. - ఆకాష్

ఖాళీస్థలాలు పరిశీలించడంలో ఇబ్బందులు తప్పడం లేదు. - సూర్యారావు

సమాధానం: ఖాళీ స్థలాల యజమానులు తప్పకుండా గ్రీన్ మ్యాట్‌లు ఏర్పాటు చేయాలి. - విసూత్న, ఎంహెచ్ఓ

సమస్య: త్యాగరాజనగర్‌లో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. - లక్ష్మి

సమస్య: ఆనంద్‌నగర్‌లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. - సురేఖ

సమాధానం: వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం. - విసూత్న, ఎంహెచ్ఓ

సమస్య: మున్సిపల్ కాలనీలో - న్యూస్‌టుడే, వి.ఎల్.పురం, టి.నగర్

కాగితాల్లోనే నిషేధం..!

యథేచ్ఛగా ప్లాస్టిక్ వినియోగం

పరిశీలన

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో ప్లాస్టిక్ నియంత్రణ అటకెక్కింది. గోదావరి పరివాహకంలో భాగంగా నదీ తీర ప్రాంతాల్లో నిషేధం చిన్న..

నదిలో కలిపేస్తూ..

ప్లాస్టిక్ వ్యర్థాలు కాలువల ద్వారా చివరకు నదిలోకి చేరుతున్నాయి. దీంతో నీటి కాలుష్యం పెరుగుతోంది. నగరపాలక సంస్థ అధికారులతో కలిసి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినా సాధారణంగానే నెట్టుకొస్తున్నారు. గత పుష్కరాలకు జాతీయ కాలుష్య నియంత్రణ మండలి సర్వే నిర్వహించింది. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నది కాలుష్యం పెరుగుతుందని నిర్ధారణ చేసింది.

అమలు మాత్రం అంతంత మాత్రంగానే ఉంటోంది. విస్తృతంగా తనిఖీలు చేస్తున్నా..పూర్తి స్థాయిలో వినియోగాన్ని అరికట్టలేకపోతున్నారు. స్వచ్ఛ నగరంలో భాగంగా ప్రతి నెలా చివరి వారం స్వచ్ఛత కార్యక్రమాలకు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలోనే సూచించారు.

రీ సైక్లింగ్ అంతంత మాత్రమే

ఉభయగోదావరి జిల్లాలకు ప్రధాన వాణిజ్య కేంద్రంగా ఉన్న నగరంలో ప్లాస్టిక్ హోల్‌సేల్ వ్యాపారం జోరుగా జరుగుతోంది. ప్రతి రోజు 160 టన్నుల చెత్త విడుదలవుతుండగా 40 టన్నుల వరకు ప్లాస్టిక్ వ్యర్థాలే ఉంటున్నాయి. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాల్సి ఉంది. పొడి చెత్తలో వచ్చే వ్యర్థాలను రీ సైక్లింగ్ చేయాల్సి ఉంది. అయితే ఈ ప్రక్రియ ఆశించినంతగా జరగడం లేదు.

గోదావరిలో కలిసిన ప్లాస్టిక్ వ్యర్థాలు

ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటేనే

ఎస్సీసీ మార్కెట్, మెయిన్ రోడ్డు, కోటగుమ్మం, దేవీచౌక్, కంబాలచెరువు ప్రాంతాల్లో ప్లాస్టిక్ వస్తువుల వినియోగ దుకాణాలు ఉన్నాయి. పెళ్లిళ్ల సీజన్‌లో ఎక్కువగా గ్లాసులు, ప్లేట్లు కవర్లు వాడి ఎక్కువగా వినియోగిస్తున్నారు. యంత్రాంగం ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటే ప్రజలు నాటికి వీటికి అడ్డుకట్ట పడే అవకాశం ఉంది.

ఫుట్‌బాల్ పోటీల విజేత కాకినాడ ఐడియల్

మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన విజేతలతో ముఖ్య అతిథులు

శ్యామలాసెంటర్: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పురుషుల ఫుట్‌బాల్ క్రీడా పోటీల్లో కాకినాడ ఐడియల్ కళాశాల జట్టు విజేతగా నిలిచింది. రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ కళాశాల ద్వితీయ, ఏలూరు సీఆర్‌రెడ్డి కళాశాల తృతీయ, రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నాలుగో స్థానంలో నిలిచాయి. రెండు రోజులపాటు రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ కళాశాలలో పోటీలు ఉత్కంఠభరితంగా జరిగాయి. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఫుట్‌బాల్ కప్ అధ్యక్షులు చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి, ఎస్‌కేవీటీ కళాశాల ప్రిన్సిపల్ బీవీ తిరుపాల్యం, హితకారిణి సమాజం సెక్రటరీ డాక్టర్ యార్ల ప్రదీప్ సుకుమార్ పాల్గొన్నారు.

అక్కాతమ్ముళ్లకు మంత్రి ప్రశంసలు

బొమ్మూరు, న్యూస్‌టుడే: చిన్నవయసులో మనోనేత్ర విద్యతో ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం పొందడం గర్వకారణమని మంత్రి కందుల దుర్గేష్ ప్రశంసించారు. బొమ్మూరు ప్రాంతీయంలోకి కడియపులంక మాజీ సర్పంచి రామారావు ఇంటికి బుధవారం దుర్గేష్ వచ్చారు. వారి మనుమలు పుల్లా సాయి దీపక్, సాయి అమృతలను సన్మానించారు. అసాధారణమైన విషయంలో పట్టుదలను సంపాదించడం గొప్ప విషయమన్నారు. మరిన్ని రికార్డులు పొందాలని ఆకాంక్షించారు.

ఏమ్మా.. వైద్యసేవలు ఎలా ఉన్నాయి..?

జీజీహెచ్‌లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి ఆరా

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: రోగులకు వైద్యసేవలందించడంలో తేడా జరిగితే వైద్యులు, సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం జీజీహెచ్‌లోని మాతాశిశు విభాగాన్ని బుధవారం ఆయన సందర్శించారు. గర్భిణులు, బాలింతలతో మాట్లాడి అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. జీజీఎచ్ జీజీహెచ్ మాతాశిశు విభాగంలో ప్రసవానంతరం మహిళ మృతిచెందిన ఘటన కలిచివేసిందన్నారు. జీజీహెచ్‌లో సేవలను మెరుగుపర్చామని, గత ప్రభుత్వంలో ఓపీ సంఖ్య, ప్రస్తుత ఓపీ సంఖ్య గణాంకాలు చూస్తే అర్థమవుతుందన్నారు.

ప్రజా సేవపైనే ధ్యాస..

మాజీ ఎంపీ భరత్ ఏదేదో మాట్లాడుతున్నారని, ఆయన చేసే విమర్శలను పట్టించుకోవద్దన్నారు. ప్రజాసేవపైనే తన ధ్యాస ఉందన్నారు. రాజమహేంద్రవరాన్ని రాష్ట్రంలో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమన్నారు.

గర్భిణులు, బాలింతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

టి.నగర్: మోరంపూడి పై వంతెన వద్ద అప్రోచ్ రోడ్డ మరమ్మతులు ప్రారంభమయ్యాయి. పనులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనవరి 15 నాటికి పనులు పూర్తి చేసి, రోడ్డును అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు.

ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : జేసీ

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): రెవెన్యూ సంబంధిత సేవలు ప్రజలకు అందించే విషయంలో ఆలస్యం జరిగినా, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం జరిగినా సహించేదిలేదని సంబంధిత క్షేత్రస్థాయి అధికారులను జిల్లా సంయుక్త కలెక్టర్ వై.మేఘస్వరూప్ హెచ్చరించారు. తహసీల్దార్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపడం వలన ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, స్వామిత్వ సర్వే పనుల పురోగతి, పౌర సరఫరాలపై సమీక్షించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్షేత్రస్థాయి అధికారులతో జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పీజీఆర్ఎస్‌లో వచ్చే ఫిర్యాదులను సమగ్రంగా విశ్లేషించాలని అధికారులను ఆదేశించారు.

కందుకూరి విద్యా సంస్థల భద్రతకు కృషి

శ్యామలాసెంటర్: ఎస్ఎఫ్ఐ జిల్లా సమావేశం నగరంలోని విజ్ఞానహాల్‌లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో బహిరంగసభ నిర్వహించనున్నారు. అనుమతివ్వకపోవటం దారుణమన్నారు. ప్రజాస్వామ్య హక్కులను ప్రభుత్వం హరిస్తోందన్నారు. కందుకూరి విద్యాసంస్థల భద్రతకు కృషి చేస్తామన్నారు. వాటిని ప్రైవేటీకరణ చేసే ఆలోచనలు చేయటం దారుణమన్నారు. సంఘ నాయకులు కె.జ్యోతిర్మయి, సోమ్య, ఉపాధి, శివబాలాజీ తదితరులు పాల్గొన్నారు.

లేఔట్ల క్రమబద్ధీకరణపై అవగాహన కల్పించండి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: అనధికార భవనాలు, లేఔట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం విధించిన గడువు లోపల పూర్తి చేసే విధంగా అవగాహన కల్పించాల్సి ఉందని నగరపాలక సంస్థ డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు తెలిపారు. బుధవారం రుడా కార్యాలయంలో ప్రణాళిక విభాగం అధికారులు, అర్హత పొందిన సర్వేయర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబంధనలు పాటించని యజమానులను గుర్తించి నోటీసులు జారీ చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లేదంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యువ ప్రతిభావంతులకు ప్రోత్సాహం

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల యువత ప్రతిభను ప్రోత్సహిస్తుందని ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు అన్నారు. ఆర్ట్స్ కళాశాల ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్, బొమ్మూరులోని రతన్ టాటా ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో స్టార్టప్ కార్యక్రమం నిర్వహించారు. దీనికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మక విలువలను పెంపొందిస్తాయన్నారు. విద్యార్థులు స్వయం ఉపాధి ఆధారంగా యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలంకార చేపల పెంపకం తదితర అంశాలు వివరించారు. ఆర్‌టీఐహెచ్ నోడల్ ఆఫీసర్ సూర్యప్రకాశ్, పరి

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు

శ్రమల అధికారి వాణిధర్ రామన్, శ్రీరామచంద్రమూర్తి, గణేష్, ఎం.శ్రీరామ్, ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సమన్వయకర్త బేబీ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోటీ పరీక్షలు : డీఆర్వో

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం కేంద్రంలో ఢిల్లీ పోలీసు, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సుల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి చెన్నై స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సీ) చేపట్టిన పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా రెవెన్యూ అధికారి సీతారామమూర్తి తెలిపారు. బుధవారం స్థానిక జీఎస్ఆర్ ఆన్‌లైన్ అకాడమీలో మొదటి విడతలో జరిగిన పరీక్షకు 61 మంది అభ్యర్థులకు 45 మంది హాజరయ్యారన్నారు. రెండో విడత 61కుగాను 44 మంది పరీక్ష రాశారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు : రాహుల్ మీనా

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: ప్లాన్ విరుద్ధంగా చేపట్టే నిర్మాణాలు గుర్తించి నోటీసులు జారీ చేయాలని కమిషనర్ రాహుల్ మీనా ఆదేశించారు. బుధవారం నగరంలో 12వ డివిజన్‌లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. ఖాళీ స్థలాల్లో మట్టుపెట్టే ప్రజలు చెత్త వేయకుండా యజమానులు గ్రీన్ మ్యాట్‌లు వేయాలన్నారు. లేదంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. గాంధీపురం-3 పార్కు సందర్శించి క్రీడా సామగ్రికి మరమ్మతులు చేయాలని ఆదేశించారు.

ఇంటి నిర్మాణ ప్లాన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

ఆదమరిస్తే అంతే..

కోరుకొండ రోడ్డులో సారంగధర మెట్ట సమీపంలో రహదారిపై మ్యాన్‌హోల్‌పై మూత పాడైపోవడంతో ప్రమాదకరంగా ఉంది. మన్యం నుంచి నగరానికి చేరుకునే ప్రధాన రహదారి ఇదే కావడంతో నిత్యం రద్దీగా ఉంటోంది. వాహనదారులు, పాదచారులు ఈ ప్రాంతంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త మూత ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

విద్యుత్తు వృథా పట్టదా

కోతేరు ప్రాంతంలో పట్టపగలే వెలుగుతున్న వీధి దీపం ఇది. నగరంలో వీధి దీపాల నిర్వహణ అధ్వానంగా ఉంది. పలు ముఖ్య కూడళ్లలో దీపాలు వెలగక అంధకారంలో ఉంటే, చాలా చోట్ల పగలు సైతం నిరంతరం వెలుగులు చిమ్ముతున్నాయి. - న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

మురుగునీటిలోనే మంచినీటి పైపులు

అయ్యప్పనగర్‌లో మురుగు కాలువలో ఉన్న మంచినీటి పైపులివి. నగరంలోని పలు ప్రాంతాల్లో మురుగు కాలువల్లోనే మంచినీటి పైపులైన్లు ఉంటున్నాయి. దీంతో నీటి కలుషితంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. గతంలో డయేరియాతో ఇబ్బందులు పడిన ఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు తక్షణం స్పందించి, మురుగు చెంత ఉన్న పైపులను మార్చాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

చేతికందే ఎత్తులో ప్రమాదం

నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలకు సరైన నిర్వహణ, రక్షణ లేకుండా ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. పాఠశాలల సమీపంలో స్తంభాలు ఒరిగిపోయాయి. ఫ్యూజ్ పెట్టెలు చేతికందే ఎత్తులో ఉన్నాయి. స్తంభాల అడుగు భాగం తుప్పుపట్టి ఎప్పుడు కూలతాయో తెలియని పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు స్పందించి పరిస్థితి చక్కదిద్దాలని నగర ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

'చెత్త' శుద్ధి చూపండి

రాజమహేంద్రవరంలో రోడ్లపై చెత్త వేయకుండా నగరపాలక సంస్థ విస్తృత ఆలోచన చేసింది. రోడ్లపై చెత్త వేయరాదు. తడి, పొడి చెత్త వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి ఇవ్వాలంటూ సూచికలు ఏర్పాటు చేసింది. నిత్యం రోడ్లపై చెత్తవేసే గౌతమి గ్రంథాలయం వీధిలో దీనిని ఏర్పాటు చేశారు. - న్యూస్‌టుడే, దేవీచౌక్

ఆదివాసీల సంక్షేమంపై దృష్టిసారించండి

దేవీచౌక్: ఆదివాసీ హక్కులను మానవ హక్కులుగా గుర్తించాలని ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు అయినాపురపు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం రాజమహేంద్రవరంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదివాసీల అభ్యున్నతికి పాలకులు దృష్టి సారించాలని కోరారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న గిరిజన గ్రామాలను అయిదో షెడ్యూల్‌లో చేర్చి వారికి హక్కులు కల్పించే వరకు న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కాకినాడ జిల్లాలోని 40 గ్రామాలను 5వ షెడ్యూల్ ప్రాంతంలో కలపాలని 1980లోనే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపినా ఇప్పటి వరకు చేర్చలేదన్నారు. జర్తా సరస్వతి, జీవన నాగేశ్వరరావు, కాకర దేవీవరప్రసాద్, జర్తా బాలరాజు, లోతా వెంకటరమణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యంతోనే డిజిటల్ హింసకు అడ్డుకట్ట

కోటగుమ్మం, కంబాలచెరువు (రాజమహేంద్రవరం): మహిళలు, యువతులపై జరుగుతున్న డిజిటల్ హింసను చైతన్యంతోనే అరికట్టవచ్చని అడ్వకేట్‌గామిని రాజమహేంద్రవరం గైనకాలజికల్ సొసైటీ అధ్యక్షురాలు సజ్జా పద్మ పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని ఐఎంఏ హాలులో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. గత నెల 25 నుంచి 16 రోజుల పాటు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చామన్నారు. ఏ వంటి సాంకేతికతతో పిల్లల ఫొటోలు ఉపయోగించి వాటిని ఇబ్బంది పెట్టే పరిస్థితులు ఉన్నాయన్నారు. సంఘం కార్యదర్శి డాక్టర్ కందాల పోలి లలిత, సంయుక్త కార్యదర్శి డాక్టర్ సునీత పరాంకుశం, డాక్టర్ శ్రీజ్యోతి అన్నపర్తి, డాక్టర్ లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

గిట్టుబాటుధర కల్పించాలంటూ ఆందోళన

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద నిరసన వ్యక్తం చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మధు మాట్లాడుతూ కోఆర్డినేటర్ ఆధికారులు, రైతు మిల్లర్లు ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీంతో బస్తాకు రూ.400-500 వరకు రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి రాంబాబు, నగర కార్యదర్శి కొండలరావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

13న వందేమాతర గీతాలాపన


కరపత్రం ఆవిష్కరిస్తున్న సుబ్బారావు తదితరులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నేతాజీ విద్యార్థులో తెలుగు భాష పట్ల మమకారం పెంచడానికి 1008 మంది విద్యార్థులతో శతజ పద్య సహస్రాధిక గళ ధారణ వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని ఈ నెల 13న చాంబర్ భవనంలో జరుగుతుంది. మాతృభాషా సమితి పెరవలి ఆధ్వర్యంలో ఆంధ్రకేసరి యువజన సమితి సహకారంతో కార్యక్రమం జరుగుతుందని సమన్వయకర్తలు నాగభూషణం, దేశిరెడ్డి బలరామ నాయుడు తెలిపారు. దీనికి సంబంధించిన కరపత్రం బుధవారం ఉదయం సరస్వతి వేదిక అధ్యాత్మికవేత్త తోట సుబ్బారావు ఆవిష్కరించారు. శ్రీపాద సీతామహాలక్ష్మి తెలుగు బాలసాహిత్య శతజ విశిష్ట వివరిస్తున్నారు. వివిధ పాఠశాలల యాజమాన్యం భాగస్వామ్యంతో జరిగే కార్యక్రమంలో భాషాభిమానులు పాల్గొనాలని కోరారు. మావిరాజు శ్రీనివాస్, దుర్గాప్రసాద్ సత్యనారాయణ, రఘువాత్సని, సాయిబాబా, గుడిపూడి సునీల్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

నారు మొక్కల తయారీలో పోషకాలు కీలకం

కడియం: నారుమొక్కల తయారీలో రైతులు పోషకాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డాక్టర్ టీడీఎస్ రాజు సూచించారు. వేమగిరిలోని పూలపరిశోధన కేంద్రం వద్ద బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. ఉత్పత్తి సమయంలో చీడపీడలు, తెగుళ్లను సమర్థంగా తట్టుకుని బలపడేలా వాటి నాణ్యతకు కొలమానం అని వివరించారు. మట్టి రహిత విధానంలో వర్మిపొట్టు, పేపరుమిల్లు వ్యర్థాలు వినియోగించి పెంచిన మొక్కలకు ప్రతిస్పందన చారు. ఆర్కిడ్ సాగులో పాటించాల్సిన పద్ధతులను డాక్టర్ రాపోలే తెలిపారు.

రైతులకు సూచనలిస్తున్న శాస్త్రవేత్తలు

శాస్త్రవేత్తలు డాక్టర్ కేశవ, డాక్టర్ మాధవన్ సూచనలు చేశారు. నర్సరీ సంఘం మాజీ అధ్యక్షుడు మల్లు పోలరాజు, ఉద్యాన విస్తరణ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు చేయూత

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం సుబ్బారావుపేటలో అగ్నిప్రమాద బాధితులకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి బుధవారం వంట సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బాధిత కుటుంబాలకు అంతవరకు ఎటువంటి సహాయం చేయలేదని తెలిపారు. తక్షణం అగ్ని ప్రమాద బాధితులకు ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్, బర్రే సుబ్రహ్మణ్యం, డాక్టర్ రాజశేఖర్, దయ్యాల రాజు, బత్తిన చంద్రరావు, దొంతంపల్లి రామకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తితిదే గోశాలకు గ్రాసం తరలింపు

గోకవరం: తితిదే నిర్వహించే గోశాలలో గోవులకు పశుగ్రాసం అందించేందుకు దర్శకులు చేపడుతున్నట్లు తితిదే బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. గోకవరం మండలం ఠాకూర్‌పాలెం గ్రామం నుంచి బుధవారం లారీలో రుద్రంపేటలో ఉన్న గోశాలకు 12 లారీలు తిరుమలకు పంపించారు. ఎమ్మెల్యే నెహ్రూ పార్టీ శ్రేణులు జెండా ఊపి ఈ లారీలను ప్రారంభించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ఆంధ్రప్రదేశ్ ఉషు అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో ఈ నెల 8, 9 తేదీల్లో జరిగిన 'ఖేలో ఇండియా స్టేట్ ఉషు ఉమెన్స్ లీగ్ పోటీల్లో కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ రాఘవ కుమారి తెలిపారు. బీఎస్సీ విద్యార్థినులు సత్యవాణి, జీవన్, కుసుమ, మహాలక్ష్మి, భార్గవి కృష్ణవేణి, కె.స్వర్ణలత, కె.రాజ్యలక్ష్మి, పావని పలు పతకాలు సాధించారన్నారు. బంగారు పతకం సాధించిన విద్యార్థులు జనవరిలో ఛత్తీస్‌గఢ్‌లో నిర్వహించే నేషనల్ ఉమెన్స్ ఉషు ఛాంపియన్‌షిప్ ఆంధ్రప్రదేశ్ తరఫున పాల్గొంటారన్నారు. విజేతలను కళాశాలలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు.

పతకాలు సాధించిన విద్యార్థినులతో ప్రిన్సిపల్ తదితరులు



రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

ప్రతిభ కనబరచి.. ప్రశంసలు అందుకుని..

రంగంపేట: రాజమహేంద్రవరంలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీల్లో రంగంపేట శ్రీవుండవిల్లి సత్యనారాయణ మెమోరియల్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి యామిరెడ్డి వీరమణి నిఖిల్ ప్రతిభ కనబరిచాడు. లాంగ్ జంప్‌లో మొదటి స్థానాన్ని, షార్ట్ పుట్, పరుగు పందెంలోనూ తృతీయస్థానాన్ని కైవసం చేసుకోవడంపై బుధవారం ప్రధానోపాధ్యాయుడు వి. పార్థసారథి, ఉపాధ్యాయులు ప్రశంసించారు. దివ్యాంగులకు శిక్షణ ఇస్తున్న భవిత కేంద్రం ఐఈఆర్టీలు ముద్రగడ ప్రసాద్, అంజలిలను అభినందించారు.

క్రీస్తు జీవితం ఆదర్శం

కడియం: ఏసు క్రీస్తు జీవితం సర్వమానవాళికి ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి కొనియాడారు. కడియం ఆర్సీఎల్ చర్చిలో జరిగిన మండల పాస్టర్స్ ఐక్యక్రిస్మస్ వేడుకలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఫెలోషిప్ అధ్యక్షుడు డీఎల్ మూడీ అధ్యక్షత వహించగా జిల్లా ఉపాధ్యక్షుడు రెవ. ఎం. కరుణాకర్, ప్రాంతీయ ఛైర్మన్ పరంజ్యోతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రసాద్ పాల్గొని శుభవచనాలు పలికారు. పాస్టర్ కొత్తపల్లి పౌలు వాక్యోపదేశాన్ని అందించారు. అనంతరం క్రిస్మస్ కేరల్స్ నిర్వహించి కేక్ కోసి అందరికీ పంచారు. పాస్టర్లు జయశీల్, జీవరత్నం, శామ్యూల్‌రాజు, రత్నదీప్, ఏసురత్నం, ఎంపీపీ సత్యప్రసాద్, ఉపసర్పంచి రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, అనపర్తి: 91000 20947
ఉ. 10 - మ. 1

గుంతల దారిలో వెళ్లేదెలా..!

సమస్య: రాజానగరం ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో పాత జాతీయ రహదారి గుంతలు పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్రవాహనదారుల అవస్థలు అన్నీఇన్నీ కావు. యుద్ధ ప్రాతిపదికన ఈ గుంతలు పూడ్చాలి. - కె.సుబ్బారావు, రాజానగరం

సమాధానం: ఆర్అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి గుంతలు పూడ్చే విధంగా చర్యలు తీసుకుంటాం. - జె.ఎ.ఝాన్సీ, ఎంపీడీవో
- న్యూస్‌టుడే, రాజానగరం

కంగారు పడొద్దు.. కలత చెందొద్దు..

✦ నారుమళ్లకు ముందే యూరియా కోసం ఎదురుచూపులు

బిక్కవోలు మండలంలో యూరియా నిల్వలు

కడియం, న్యూస్‌టుడే: అన్ని రంగాల్లో వినూత్న, సాంకేతిక పద్ధతులు వస్తున్నాయి. వ్యవసాయ రంగంలో కూడా వస్తుండగా అవన్నీ రైతుల వరకు చేరట్లేదనే విమర్శలు ఉన్నాయి. భూమి తల్లినే నమ్ముకున్న అన్నదాతకు అన్నింట్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదే. క్షేత్రస్థాయిలో అది సరిగా అమలు కాకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం రబీ పంటకు నారుమళ్లు సిద్ధం చేసుకునే ప్రక్రియలో రైతులందరూ నిమగ్నమయ్యారు. అందులో భాగంగానే తొలుత వారి వ్యవసాయ క్షేత్రాల్లో దుక్కిదున్నడంపై శ్రద్ధ పెట్టారు. ఈ క్రమంలో రాబోయే రోజుల్లో యూరియా దొరుకుతుందో లేదో అని రైతుసేవా కేంద్రాలకు ఎగబడుతున్నారు. ఇలాంటి తరుణంలో నానో యూరియాపై అవగాహన కల్పిస్తే ప్రయోజనం ఉంటుందని, యూరియా కోసం అవస్థలు పడక్కర్లేదని పలువురు సూచిస్తున్నారు.

నారుమళ్ల కంటే ముందే యూరియా సిద్ధం చేసుకోవాలన్న అంచనాతో రైతులు కేంద్రాలకు పరుగులు పెడుతున్నారు. మరికొందరు ముందుగానే తమ పేర్లను నమోదు చేయాలని పట్టుబడుతున్నారు. దాంతో సొసైటీలకు వచ్చే 10 టన్నుల యూరియా ఒక్కపూటలో ఖాళీ అవుతోంది. ఆ తర్వాత వచ్చే స్టాకు కోసం ఎదురుచూస్తున్నారు. రాజమహేంద్రవరం గ్రామీణం, కడియం, అనపర్తి, బిక్కవోలు, రాజానగరం, రంగంపేటలోని సహకార సంఘాల్లో ఈ పరిస్థితి కనిపిస్తోంది.

10 టన్నులు ఒక్కపూటలో ఖాళీ..

నానో యూరియాపై ఏదీ చైతన్యం

ప్రతి సహకార సంఘం, రైతు సేవా కేంద్రాల వద్ద నానోయూరియా (ద్రవరూప యూరియా) పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంది. దీనిపై అవగాహన లోపించడంతో తీసుకునేందుకు ఎవరూ ఆసక్తి చూపించట్లేదు. ధర, వినియోగంలో అత్యంత ఉపయుక్తంగా ఉండే దీనిపై చైతన్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. క్షేత్రస్థాయిలో వ్యవసాయ క్షేత్రాల వద్ద ప్రయోగాత్మక పరీక్షలు జరిపితే మంచి సత్ఫలితాలు వస్తాయి.

అవగాహన కల్పిస్తున్నాం..

యూరియాతో పాటు రైతులు రబీ పంటకు కాంప్లెక్సు ఎరువులను సిద్ధం చేసుకోవాలి. మితిమీరిన యూరియా వినియోగం భూసాంద్రతను దెబ్బతీస్తుంది. ఎక్కువ వాడితే అధిక దిగుబడి వస్తుందనే అపోహ వీడాలి. నానోయూరియా, దాని ప్రయోజనాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం.
- పి.శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి, కడియం

అవసరం మేరకు యూరియా సరఫరా

బిక్కవోలు: యూరియా కొరత ఎక్కడా లేదని రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. బిక్కవోలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఆయన బుధవారం రాత్రి సందర్శించారు. రైతులతో మాట్లాడారు. రబీ సీజనుకు సంబంధించి ప్రభుత్వం వద్ద అదనపు నిల్వలు ఉన్నాయన్నారు. బిక్కవోలు మండలానికి సంబంధించి 2,600 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందన్నారు. అంతా ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. రైతుల్లో ఆందోళన నెలకొన్న కారణంగా ఒకేసారి రైతులు రావడంతో ఈపోస్ ప్రక్రియ ఆలస్యం అవుతోందన్నారు.

విద్యార్థినికి ఆర్థికసాయం

కోరుకొండ: జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన కోరుకొండ మండలం గాడాల జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన రోజికి కోరుకొండ మండలం జోన్ వ్యాయామోపాధ్యాయ సంఘం రూ.18 వేలు అందజేశారు. బుధవారం విద్యార్థినిని కలిసి ప్రోత్సాహకంగా నగదు అందజేశారు. ఇటీవల ఆమె తండ్రి మృతిచెందారు. ఆమెను భవిష్యత్తులోనూ ఆదుకుంటామని వ్యాయామోపాధ్యాయులు ప్రసాద్, మల్లికార్జునరావు, గణేష్, నాగేశ్వరరావు, కె. సత్యనారాయణ, ఎం. సత్యనారాయణ తెలిపారు.

నియామకం

రాజానగరం: రాజానగరం నియోజకవర్గ కాపు జేఏసీ కన్వీనర్‌గా రాజానగరం మండలం కొత్తతుంగపాడుకు చెందిన యాళ్ల మాసరయ్య నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు జేఏసీ ఛైర్మన్ శ్రీనివాస్‌నాయుడు లేఖ పంపారు. ఈ సందర్భంగా మాసరయ్య మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని వివరించారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

సూచనలు చేస్తున్న డీఆర్‌డీఏ పీడీ మూర్తి

బిక్కవోలు, న్యూస్‌టుడే: మహిళలు పారిశ్రామిక, వ్యాపారవేత్తలుగా ఎదగాలని అందుకోసం ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని డీఆర్‌డీఏ పీడీ ఎన్‌వీవీఎస్ మూర్తి అన్నారు. బిక్కవోలు స్త్రీశక్తి భవనంలో డ్వాక్రా మహిళలకు జరుగుతున్న నాలుగు రోజుల విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలు ఆర్థిక స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. వ్యాపారాలు ఏర్పాటుకు రుణాలు బ్యాంకులు కూడా అందిస్తున్నాయన్నారు. సమావేశంలో ఎంఎస్‌ఓటీవీ యామాల చిన్నమ్ములు, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

నారు మొక్కల తయారీలో పోషకాలు కీలకం

కడియం, న్యూస్‌టుడే: నారుమొక్కల తయారీలో రైతులు పోషకాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డాక్టర్ డీవీఎస్ రాజు సూచించారు. వేమగిరిలోని పూలపరిశోధన కేంద్రం వద్ద బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. ఉత్తమ నాణ్యత గల నారు మొక్కలు తెగుళ్లను సమర్థంగా తట్టుకుని బతకడంపై వాటి నాణ్యతకు కొలమానం అని వివరించారు. మట్టి రహిత నేలలో వరి పొట్టు, పేపరు మిల్లు వ్యర్థాలు వినియోగించి పెంచిన మొక్కలను ప్రదర్శించారు. ఆర్కిడ్స్ సాగులో పాటించాల్సిన పద్ధతులను డాక్టర్ రాంపాల్ రైతులకు వివరించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ శిరీష, డాక్టర్ మాధవన్ సూచనలు చేశారు. నర్సరీ సంఘం మాజీ అధ్యక్షుడు మల్లు పోలరాజు, ఉద్యాన విస్తరణ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు సూచనలిస్తున్న శాస్త్రవేత్తలు

వేడుకగా రామలింగేశ్వరస్వామి కల్యాణం

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: పెదపర్తి శ్రీపార్వతి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా పార్వతీ, రామలింగేశ్వరస్వామివారి కల్యాణాన్ని వేడుకగా నిర్వహించారు. ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, వేగుళ్లజోగేశ్వరరావు, ఎమ్మెల్సీ సోమువీర్రాజు, గోదావరి తూర్పుడెల్టా కమిటీ ఛైర్మన్ మురాలశెట్టి సునీల్‌కుమార్ పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదపండితుడు బ్రహ్మశ్రీ యలమంచిలి కృష్ణమూర్తిశివాచార్యకు కనకాభిషేకం చేశారు. వేదపండితులను సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. పెద్దఎత్తున్న భక్తులు పాల్గొన్నారు.

పుస్తకం ఆవిష్కరణ: నర్సీపట్నానికి చెందిన ఎస్కే ఆర్గనైజేషన్స్ సీఈవో పాణింగిపల్లి సాయి సత్యనారాయణ సాత్విక్ రాసిన 'రా హస్టల్' పుస్తకాన్ని అయ్యన్నపాత్రుడు, రామకృష్ణారెడ్డి, సోము వీర్రాజు ఆవిష్కరించారు.

కృష్ణమూర్తిని సత్కరిస్తున్న సభాపతి అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యేలు నల్లమిల్లి, గోరంట్ల, వేగుళ్ల, ఎమ్మెల్సీ సోమువీర్రాజు తదితరులు

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

కోరుకొండ: కోరుకొండ మండలంలోని పలు గ్రామాల్లోని బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. మధురపూడిలో బొండు రత్నానికి రూ.36 వేలు, బూరుగుపూడిలో బత్తుల సత్యవేణికి రూ.39 వేలు, బుచ్చెంపేటలో మండపాక గన్నమ్మకు రూ.20 వేలు, రాయుడు పాపారావుకు రూ.42 వేలు, కాపవరంలో పచ్చారి యశ్విక్ రామ్‌కు రూ.41 వేలు, మునగాలలో మేడిశెట్టి యశ్వంత్‌కు రూ.20 వేలు, డేగపాటి ద్రోణుడుకు రూ.55 వేలు, కోటిలో చాకలి ధనబాబుకు రూ.30 వేలు చొప్పున ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి అందజేశారు.

ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : జేసీ

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): రెవెన్యూ సంబంధిత సేవలు ప్రజలకు అందించే విషయంలో ఆలస్యం జరిగినా, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం జరిగినా సహించేదిలేదని సంబంధిత క్షేత్రస్థాయి అధికారులను జిల్లా సంయుక్త కలెక్టర్ వై.మేఘాస్వరూప్ హెచ్చరించారు. తహసీల్దార్ల పనితీరుపై ప్రదర్శన సూచికల ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజాఫిర్యాదుల పరిష్కారం, స్వామిత్వ సర్వే, పన్నుల వసూళ్లు, వసతిగృహాల్లో సదుపాయాలు తదితర అంశాలపై బుధవారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్షేత్రస్థాయి అధికారులతో జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఐవీఆర్ఎస్‌లో వచ్చే ప్రజాభిప్రాయాలను సమగ్రంగా విశ్లేషించాలని అధికారులను ఆదేశించారు.

వైద్యసేవలపై అలసత్వం వద్దు: బుచ్చయ్య చౌదరి

సీహెచ్‌సీలో సేవలపై ఆరాతీస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల

కడియం, న్యూస్‌టుడే: ఆసుపత్రికి వచ్చే రోగులపై వైద్యులు అలసత్వం ప్రదర్శించవద్దని గ్రామీణ ఎమ్మెల్యే, ఆసుపత్రి ఛైర్మన్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి సూచించారు. బుధవారం ఉదయం కడియంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యానికి బారులుదీరిన బాధితులను చూసి సిబ్బందికి సత్వర సేవలను అందించాలన్నారు. రోగుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో దానికి అనుగుణంగా వైద్యులు పనిచేయాలన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.రత్నమాధురి వైద్యులతో పాటు పలు విభాగాలకు అవసరమైన సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. నివేదిక సిద్ధం చేసి అందించాలని ఆయన ఆదేశించారు. స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని, అందుకు అవసరమైన పరీక్షలు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచి వెలుగుబంటి రఘురామ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రోడ్డుపై గుంత.. ప్రయాణానికి చింత

బొమ్మూరు ఏపీ ట్రాన్స్‌కో సమీపంలో రోడ్డుపై భారీ వాహనాల రాకపోకలతో గుంతలు పెద్దవిగా మారాయి. ట్రాన్స్‌కోకి వెళ్లే మార్గం గొయ్యిలు ఉండటంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఎదురు వచ్చే వాహనాలు మలుపు వద్దకు వచ్చే సరికి అదుపు తప్పుతున్నాయని వాహనచోదకులు వాపోతున్నారు. మలుపు వద్ద హెచ్చరిక సూచిక లేదని అంటున్నారు. కనీసం మట్టి వేసి చదును చేయాలని కోరుతున్నారు. సమస్యపై ఆర్అండ్‌బీ ఏఈ సిద్ధార్థ్ స్పందిస్తూ ప్రయాణానికి ఇబ్బంది లేకుండా తాత్కాలిక మరమ్మతులు చేయిస్తామన్నారు. - న్యూస్‌టుడే, బొమ్మూరు

చీకట్లో పాముల భయం

కొంతమూరు భవానీనగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి గుంతలతో అధ్వానంగా ఉంది. వీధి దీపాలు లేకుండా రాత్రి సమయంలో ప్రయాణం ప్రమాదకరంగా ఉందని చోదకులు వాపోతున్నారు. రాత్రిపూట రోడ్డుపై పాముల సంచారంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. వానలు పడినప్పుడు సమస్య తీవ్రంగా ఉంటోంది. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, కొంతమూరు

ఏర్పాట్లు సరే.. తాగునీరేది?

కడియంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు తాగునీరు కూడా అందని పరిస్థితి నెలకొంది. ఆ సౌకర్యం కోసం చైనుతో కట్టిన గ్లాసు, నీళ్లసీసాను నిలిపేందుకు బల్ల వంటి ఏర్పాట్లన్నీ చేశారు. తాగునీరు మాత్రం అందుబాటులో ఉంచట్లేదు. ప్రతిఒక్కరూ వచ్చి, నిరాశగా వెనుదిరుగుతున్నారు. ఇప్పటికైనా నిత్యం అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.
- న్యూస్‌టుడే, కడియం

అక్కాతమ్ముళ్లకు మంత్రి ప్రశంసలు

బొమ్మూరు, న్యూస్‌టుడే: చిన్నవయసులో మనోనేత్ర విద్యతో ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం పొందడం గర్వకారణమని మంత్రి కందుల దుర్గేష్ ప్రశంసించారు. బొమ్మూరు ప్రశాంతినగర్‌లో కడియపులంక మాజీ సర్పంచి రామారావు ఇంటికి బుధవారం దుర్గేష్ వచ్చారు. వారి మనుమలు పుల్లా సాయి దీపక్, సాయి అమృతలను సన్మానించారు. అసాధారణమైన విషయాల్లో పరిజ్ఞానం సంపాదించడం గొప్ప విషయమన్నారు. మరిన్ని రికార్డులు పొందాలని ఆకాంక్షించారు.

విద్యుత్తు సమస్యలు పట్టించుకోరా..!

సర్వసభ్య సమావేశంలో చర్చిస్తున్న అధికారులు

సీతానగరం(కోరుకొండ), న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న విద్యుత్తు సమస్యలను పరిష్కరించాలని ప్రజాప్రతినిధులు ఏకరువు పెట్టారు. ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న అధ్యక్షతన బుధవారం జరిగిన సీతానగరం మండల ప్రజాపరిషత్తు సర్వసభ్య సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పలు విద్యుత్తు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. లోవోల్టేజి, తీగలు, స్తంభాలు గురించి సమస్యలపై ఎన్నిసార్లు ప్రస్తావించినా పట్టించుకోవడం లేదని నిలదీశారు. వైద్యం, విద్య, వ్యవసాయం తదితర శాఖల వారీగా ఎంపీడీవో ఎం.భారతి సమీక్షించారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ సత్యం మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

తితిదే గోశాలకు 12 లారీల పశుగ్రాసం తరలింపు

గోకవరం, న్యూస్‌టుడే: తితిదే నిర్వహించే గోశాలలో గోవులకు పశుగ్రాసం అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తితిదే బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డి గ్రామం నుంచి బుధవారం ఎండు గడ్డితో ఉన్న 12 లారీలు తిరుమలకు పంపించారు. ఎమ్మెల్యే నెహ్రూ పార్టీ శ్రేణులతో కలిసి జెండా ఊపి ఈ లారీలను ప్రారంభించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యం గొలుసు దుకాణాలను అరికట్టాలి

గోకవరం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాలలో మద్యం గొలుసు దుకాణాలు అధికమయ్యాయని వీటిని తక్షణమే అరికట్టాలని ఆం.ప్ర. రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు అన్నారు. మద్యం గొలుసు దుకాణాలకు వ్యతిరేకంగా శివరామపట్నం గ్రామంలో బుధవారం ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. తక్షణమే వీటిని అధికారులు గుర్తించి అరికట్టాలని డిమాండ్ చేశారు. రైతు కూలీ సంఘం నాయకులు కె. సతీష్, రామలింగేశ్వరరావు, కుంచే అంజిబాబు, జోకా పెద్దఅర్జున్, రమణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మూడురోజుల జైలు శిక్ష

బిక్కవోలు, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనం నడిపిన కేసులో బిక్కవోలుకు చెందిన జమ్ము శివకు మూడురోజులు జైలు శిక్ష విధించినట్టు ఎస్సై రవిచంద్రకుమార్ తెలిపారు. అనపర్తి జె.ఎఫ్.సి.యం కోర్టులో హాజరు పరచగా కోర్టు ఈ శిక్ష వేసిందన్నారు.

బహుభాషా ఉపన్యాస పోటీలు

రాజానగరం: యూజీసీ చేపట్టిన లెర్న్ వన్ మోర్ భారతీయ భాష కార్యక్రమం సందర్భంగా జీజీయూ, స్కూల్ ఆఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో భాషా సేబంధన్, వాయిసెస్ ఆఫ్ మినీ లాంగ్వేజస్ పేరుతో బహుభాషా ఉపన్యాస పోటీలు బుధవారం నిర్వహించారు. 31 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తమిళం, బెంగాలీ, మలయాళం, ఒరియా, మరాఠీ, అస్సామీ, కన్నడ భాషల్లో ఉపన్యసించారు. స్కూల్ ఆఫ్ సైన్సెస్ డీన్ కె.వల్లీమాధవి, జీజీయూ రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్.శర్మ ప్రారంభించారు. భారతీయ భాషల పట్ల మమకారాన్ని పెంపొందించడం, జాతీయ ఐక్యతను బలపరచడం, భాషల వైవిధ్యాన్ని అభినందించడం ఈ కార్యక్రమం ప్రధానలక్ష్యంగా వారు తెలిపారు. విజేతలకు రూ.2,500 విలువైన బహుమతులు అందజేశారు.

'వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు'

బొమ్మూరు, రాజానగరం: విద్య, వైద్యాన్ని ప్రజలకు దూరం చేస్తున్నారని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు విమర్శించారు. కోటి సంతకాల సేకరణ భాగంగా సంతకాలు చేసిన పత్రాలను బొమ్మూరులోని వైకాపా కార్యాలయానికి బుధవారం తీసుకొచ్చారు. ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి తానేటి వనిత, మాజీ ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, శ్రీనివాస్ నాయుడు, గూడూరి శ్రీనివాస్, గొందేశి శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
✦ రాజానగరంలో జరిగిన కార్యక్రమంలో జక్కంపూడి రాజా మాట్లాడారు.

రంగంపేటలో హైదరాబాద్ వాసి బలవన్మరణం

రంగంపేట: రంగంపేటలో హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గంజి సతీష్‌కుమార్(35)కు వివాహమైంది. కుటుంబమంతా హైదరాబాద్‌లోనే ఉంటుంది. ఆయనొక్కరే ఉపాధి నిమిత్తం కొన్ని నెలల క్రితం రంగంపేట వచ్చారు. స్థానికంగా సిమెంటు పనులు చేస్తున్నారు. కాగా బుధవారం సాయంత్రం స్థానిక ఊరచెరువు గట్టుపై చెట్టుకు ఉరేసుకుని కనిపించడంతో గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వీఆర్వో సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై శివప్రసాద్ తెలిపారు.

సమాజ నిర్మాణంలో మహిళలది ముఖ్యభూమిక

రాజానగరం: నేటి మహిళలు సమాజ నిర్మాణంలో కీలక భూమిక పోషిస్తున్నారని గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జీజీయూ) వీసీ యు.చంద్రశేఖర్ పేర్కొన్నారు. జీజీయూలో ఆంధ్రశక్తి ఆధ్వర్యంలో ల్యాబ్ టు ల్యాండ్ అంశంపై బుధవారం జాతీయ స్థాయి సదస్సు నిర్వహించారు. నన్నయ విశ్వవిద్యాలయం బోటనీ విభాగాధిపతి, ఆంధ్రశక్తి కో ఆర్డినేటర్ పద్మావతి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. జీజీయూ పరిశోధనాభివృద్ధి డైరెక్టర్ ఆర్.ఎస్.రాజు మాట్లాడుతూ వారు విద్యావంతులై, ఆర్థిక ప్రగతి సాధిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందనాన్రు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయ ప్రొ.రామనాథన్, అమృత విశ్వవిద్యాలయం ప్రొ. మృత్యుంజయ గుహ తదితరులు మాట్లాడారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

కడియం, న్యూస్‌టుడే: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) నూతన కార్యవర్గ ఎన్నిక వేమగిరిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా మండల యూటీఎఫ్ కౌన్సిల్ ఎన్నికను సభ్యుల ఆమోదం మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు షరీఫ్, కోశాధికారి ప్రసాద్, కార్యదర్శులు రమేశ్, చిలుకూరి శ్రీనివాసరావు నేతృత్వంలో నిర్వహించారు. గౌరవాధ్యక్షుడిగా రవిశంకర్, అధ్యక్షుడిగా వేదుల ఎస్.ఎన్.శాస్త్రి, ప్రధాన కార్యదర్శిగా బి.అబ్బాయి, ఉపాధ్యక్షులుగా బ్యాలా రత్నం, దొరబాబు, కోశాధికారిగా పీవీవీ గోపాలకృష్ణ, తదితరులు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. తొలుత ఉపాధ్యాయ పోరాట ఉద్యమ వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

యువ ప్రతిభావంతులకు ప్రోత్సాహం

దేవీచౌక్: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్సు కళాశాల యువత ప్రతిభను ప్రోత్సహిస్తుందని ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు అన్నారు. ఆర్ట్సు కళాశాల ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్, బొమ్మూరులోని రతన్ టాటా అండ్ ఇంక్యుబేషన్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో స్పార్క్ కార్యక్రమం నిర్వహించారు. దీనికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మక విలువలను పెంపొందిస్తాయన్నారు. విద్యార్థులు నిర్వహిస్తున్న అరకు కాఫీ స్టాల్, కృత్రిమ ఆభరణాల యూనిట్, అలంకార చేపల పెంపకం తదితర అంశాలు వివరించారు. ఆర్‌టీఐహెచ్ నోడల్ ఆఫీసర్ సూర్యప్రకాష్, పరిశ్రమల అధికారి వాణీధర్ రామన్, శ్రీరామచంద్రమూర్తి, గణేష్, ఎం.శ్రీరామన్, ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సమన్వయకర్త బేబీ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు



(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

మానవ హక్కులను గౌరవించాలి

అధ్యాపకులు విద్యార్థుల ప్రతిజ్ఞ

నల్లజర్ల: స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం మానవహక్కులకు పునాదులని, వీటిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని వైజ్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.అరవిందకుమార్ తెలిపారు. కళాశాలలో బుధవారం మానవహక్కుల దినోత్సవం నిర్వహించారు. వాటి పరిరక్షణకు కృషి చేస్తామని ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులు, నిర్మాణాలకు రూ.28.89 కోట్లు

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు నియోజకవర్గంలో 21 రోడ్ల మరమ్మతులు, నిర్మాణానికి రూ.28.89 కోట్లు ప్రత్యేక పీఆర్ఆర్ కింద మంజూరు చేసినట్లు మంత్రి కందుల దుర్గేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా ఉండ్రాజవరం మండలంలో 9 పనులకు రూ.15.56 కోట్లు, పెరవలి మండలంలో 5 పనులకు రూ.8.71 కోట్లు, నిడదవోలు మండలం 7 పనులకు రూ.4.62 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. జిల్లాలో రూ.72.39 కోట్లతో 125 కి.మీ. గ్రామీణ రహదారుల అభివృద్ధి కానున్నాయన్నారు. నాణ్యతతో రోడ్ల నిర్మాణం, మరమ్మతులు చేయడం ద్వారా రవాణా సదుపాయాలను మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

కానూరు.. పట్టించుకునేదెవరు..?

ఆక్రమణలతో కుంచించుకుపోతున్న కాలువ

న్యూస్‌టుడే, నిడదవోలు

నియోజకవర్గంలోని నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి మండలాల పరిధిలో సుమారు 2,700 ఎకరాలకు సాగునీరు అందించే కానూరు కాలువ ఆక్రమణలకు గురైంది. పంట భూములకు సక్రమంగా సాగునీరు అందడం లేదు. ఆక్రమణదారులకు రాజకీయ అండదండలు ఉండటంతో అధికారులు మిన్నకుండిపోతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిని అలుసుగా తీసుకుని ఆక్రమణలు మరింత ఉద్ధృతమవుతున్నాయి.

గతంలో గోదావరి నుంచే నీరు..

కానూరు కాలువ ఆయకట్టుకు గతంలో కాటన్ ఆనకట్ట వెనుక గోదావరి నుంచి నేరుగా సాగునీరు అందేది. అది గోదావరి వరదలకు పూడుకుపోవడంతో గోవరం గుబ్బాలమ్మ ఆలయం వద్ద నుంచి స్లూయిస్ ద్వారా సాగునీరు అందించేవారు. ఆ సమయంలో ప్రధాన కాలువకు 4 వేల క్యూసెక్కులు విడుదల చేస్తే గాని కానూరు కాలువ ఆయకట్టుకు సాగునీరు అందేది కాదు. అప్పటి ఎమ్మెల్యే శేషారావు కృషి, ఆయకట్టు రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చేయాలనే లక్ష్యంతో పాత కానూరు కాలువను పునరుద్ధరించారు. అయితే అడుగడుగునా ఆక్రమణలు దర్శనమిస్తుండటంతో లక్ష్యం నెరవేరడం లేదు.

ఇళ్లు.. షెడ్లు నిర్మించి..

పరిశీలన

నిడదవోలు మండలం విజ్జేశ్వరానికి వెళ్లే రహదారి నుంచి గుబ్బాలమ్మ ఆలయం వరకు కాలువ గట్టు పై పక్కా భవనాలు, గోవరం నుంచి డి.ముప్పవరం వరకు ఇళ్లు నిర్మించారు. ప్రస్తుతం కాలువ గట్టు పై ఇళ్లున్న వారందరికీ పక్కనే ప్రభుత్వం ఆయా గ్రామాల పరిధిలో స్థలాలు ఇచ్చింది. కొందరు ఆ స్థలాలను విక్రయించుకుని ఇక్కడే నివాసం ఉంటున్నారు. ఇళ్లలో వినియోగించిన చెత్తాచెదారాన్ని కాలువలో వేస్తుండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పక్కనే నిడదవోలు నుంచి రాజమహేంద్రవరం వెళ్లే ప్రధాన రహదారి ఉంది. ఏదైనా ప్రమాదం సంభవిస్తే నేరుగా వాహనాలు ఆ ఇళ్లపైకి దూసుకొచ్చే ప్రమాదం ఉంది. డి.ముప్పవరం నుంచి కలవచర్ల, మునిపల్లి వరకు పలువురు షెడ్లు నిర్మించారు. కొందరైతే అరటి, ఇతర పంటలు సాగు చేస్తున్నారు. కాలువ స్థలాలను ఆక్రమించి కొంతమంది భవనాలు నిర్మించి విక్రయాలు చేస్తుంటే... మరికొందరు షెడ్లు ఏర్పాటు చేసి అద్దెకు ఇస్తున్నారు. ఇలా ప్రభుత్వ భూముల్లో ప్రైవేట్ వ్యక్తులు లాభపడుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కాలువ పొడవునా ఉన్న ఆక్రమణలు తొలగించాలని రైతులు కోరుతున్నారు.

నిడదవోలు నుంచి రాజమహేంద్రవరం వెళ్లే రోడ్డులో మద్దూరు వంతెన సమీపంలో షెడ్లు

తొలగింపునకు చర్యలు..

ప్రస్తుతం పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో ఆక్రమణల తొలగింపు జరుగుతోంది. ప్రతి బుధవారం ప్రజాక్ ప్రకారం అన్ని శాఖల అధికారులతో కలిసి ఈ పనులు చేపడుతున్నాం. కానూరు కాలువపై పరిశీలించి ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.

- సుబ్రహ్మణేశ్వరరావు, ఏఈ, జలవనరులశాఖ

సీనియర్ సిటిజన్స్ సంక్షేమ అధ్యక్షుడిగా రామారావు

నిడదవోలు: స్థానిక బీసీ సామాజిక భవనంలో ఆదాపా సూర్యచంద్రరావు అధ్యక్షతన సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘ సమావేశం బుధవారం జరిగింది. తొలుత పలు అంశాలపై చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా కొత్తపల్లి నాగేశ్వరరావు, అధ్యక్షుడిగా గొన్నాబత్తుల రామారావు, కార్యదర్శిగా శ్రీ అంజనేయులు, కోశాధికారిగా ముంగండ చిట్టిబాబు, కార్యవర్గ సభ్యులుగా పొన్నా సుబ్రహ్మణ్యశర్మ సిద్ధాంతి, బలగం అప్పారావులను ఎన్నుకున్నారు. సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కొండా నిర్మల, ఏఎన్ఓ రాయుడు, బొజ్జా పాపారావు, ఇండపల్లి రంగాచార్యులు, పాల్ పాల్గొన్నారు.

నగదు అందిస్తున్న సెయింట్ క్లారెట్ పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ రెడ్డి

అనాథ వృద్ధుల వసతి గృహానికి విరాళం

నల్లజర్ల: బాలల దినోత్సవం సందర్భంగా నల్లజర్ల సెయింట్ క్లారెట్ విద్యాసంస్థ విద్యార్థులు సేకరించిన రూ. లక్షను దేవరపల్లి మండలం కృష్ణంపాలెంలోని అనాథ వృద్ధుల వసతి గృహానికి విరాళంగా అందజేశారు. ప్రిన్సిపల్ రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు బుధవారం నగదు, దుస్తులు, పండ్లు, కూరగాయలు అందించారు.

CHANGE OF NAME

I JARINA C/o Mohammad Khaja Mohiddin, D.No: 8-5-12/1, Masqe Street, Jamiya Masqe Kovvur, E.G.Dt. A.P., I have changed my Name from JAREENA (Old Name) to JARINA (New Name). Henceforth I am being called JARINA C/o Mohammad Khaja Mohiddin for all purposes.

CHANGE OF NAME

I Mohammad Khaja Mohiddin S/o Shaik Meera Mohiddin, D.No: 8-5-12/1, Masqe Street, Jamiya Masqe Kovvur, E.G.Dt. A.P., I have changed my Name from Mohammed Khaja Mohiddin (Old Name) to Mohammad Khaja Mohiddin (New Name). Henceforth I am being called Mohammad Khaja Mohiddin S/o Shaik Meera Mohiddin for all purposes.

రాజ్యాంగంపై అవగాహన అవసరం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం కలిగితే మానవ హక్కుల కమిషన్‌ను సంప్రదించాలని కొవ్వూరు బార్ అసోసియేషన్ ప్యానెల్ న్యాయవాది పీవీవీ లక్ష్మీ అన్నారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా కొవ్వూరు పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. లక్ష్మి మాట్లాడుతూ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వాలకు మానవ హక్కులు పునాదిగా నిలుస్తాయన్నారు. రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్.సత్యనారాయణ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రబీకి సకాలంలో ఎరువులు

తాళ్లపూడి: రబీ సీజన్‌లో రైతులకు సకాలంలో ఎరువుల సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కొవ్వూరు ఏడీఏ సీహెచ్ శ్రీనివాస్ తెలిపారు. గజ్జరంలో డీసీఎంఎస్ ఎరువుల దుకాణాన్ని బుధవారం తనిఖీ చేశారు. అమ్మకాలు, ఎరువుల నిల్వల దస్త్రాలను పరిశీలించారు.

మహిళలకు అండగా శక్తి యాప్

చాగల్లు: బాలికలు, మహిళల రక్షణకు శక్తి యాప్ అండగా నిలుస్తుందని ఆ బృందం ఎస్సై గంగాధరరావు పేర్కొన్నారు. స్థానిక ఎస్‌వీఆర్‌కే పాఠశాలలో పోక్సో చట్టాలు, 112 అత్యవసర సేవలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ ఎన్.వి.రామారావు, హెచ్ఎం శ్రీనివాస్, శక్తి బృందం సభ్యులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, PENMETSA ANJANEYARAJU S/o. Venkataraju, Resident of 1-67/3, Rajula Veedhi, Singavaram, Nidadavole Mandal, East Godavari District., Andhra Pradesh. Pin - 534 301. have changed my Name from PENUMATSHA ANJANEYA RAJU (OLD NAME) to PENMETSA ANJANEYA RAJU (NEW NAME) Hence forth I am being called as PENMETSA ANJANEYA RAJU (NEW NAME) for all purposes.

CHANGE OF NAME

I, PENMETSA PRAVEEN VARMA S/o. Anjaneya Raju, Resident of 1-67/3, Rajula Veedhi, Singavaram, Nidadavole Mandal, East Godavari District, Andhra Pradesh. Pin - 534 301. have changed my Name from PENUMATSHA PRAVEEN VARMA (OLD NAME) to PENMETSA PRAVEEN VARMA (NEW NAME) Hence forth I am being called as PENMETSA PRAVEEN VARMA (NEW NAME) for all purposes.

CHANGE OF NAME

I, PENMETSA VARALAKSHMI W/o. Anjaneya Raju, Resident of 1-67/3, Rajula Veedhi, Singavaram, Nidadavole Mandal, East Godavari District., Andhra Pradesh. Pin - 534 301. have changed my Name from PENUMATSHA VARALAKSHMI (OLD NAME) to PENMETSA VARALAKSHMI (NEW NAME) Hence forth I am being called as PENMETSA VARALAKSHMI (NEW NAME) for all purposes.

హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

డా॥ R. రవికుమార్ రెడ్డి గారు
MBBS., MD.,
Emergency Physician DEM
(Critical Care Specialist)
శ్రీ ఆర్.ఆర్. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, తాళ్ళపూడి

వైద్యవృత్తే దైవంగా భావిస్తూ...
తన నిరుపమాన వైద్యసేవ ద్వారా అతి తక్కువ కాలంలోనే ప్రజాదరణ పొందిన మంచి మనిషి, మా డాక్టర్ గారు డా॥ శ్రీ R.రవికుమార్ రెడ్డి గార్కి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ...

శ్రీ ఆర్.ఆర్. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ స్టాఫ్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, తాళ్ళపూడి
సెల్: 95533 35108, 08813-294622

यूनियन बैंक Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8 (6) నిబంధనలతో చదివి

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, భీమవరం (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.30.12.2025 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

పాలకొల్లు UBI బ్రాంచ్ (49840) — ఫోన్: 08814-224482

1) 1) ఋణగ్రహీత పేర్లు & చిరునామా: భైనపాలెపు ఈశ్వర దుర్గాప్రసాద్, తండ్రి : నాగరాజు, డి.నెం.3-16-1/2, రజకుల వీధి, శివరావుపేట, భీమవరం-534202
హామీదారుడు: ఇర్రి జయరాజు, తండ్రి : గంటయ్య, గిరిజ ఎన్‌క్లేవ్, వై.ఎన్.కాలేజ్ ఎదురుగా, నర్సాపురం-534275, పశ్చిమ గోదావరి జిల్లా.
బకాయి మొత్తం : రూ.71,05,404.86 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
2) ఋణగ్రహీత పేర్లు & చిరునామా : ఇర్రి జయరాజు, తండ్రి : గంటయ్య, గిరిజ ఎన్‌క్లేవ్, వై.ఎన్.కాలేజ్ ఎదురుగా, నర్సాపురం-534275, పశ్చిమ గోదావరి జిల్లా.
హామీదారుడు: భైనపాలెపు ఈశ్వర దుర్గాప్రసాద్, తండ్రి : నాగరాజు, డి.నెం.3-16-1/2, రజకుల వీధి, శివరావుపేట, భీమవరం-534202
బకాయి మొత్తం : రూ.73,25,016.51 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పరిధిలోని, పాలకొల్లు మండలం, పాలకొల్లు మున్సిపల్ ఏరియా, క్రొత్త వార్డు నెం.18, పాత వార్డు నెం.27, టి.యస్.నెం.424, ఆర్.యస్.నెం.178 వద్ద 508 చ.గ.లు విస్తీర్ణం గల నివాసిత స్థలము యావదాస్థి ఇర్రి జయరాజు గారి పేరున కలదు.
హద్దులు : తూర్పు : ఇర్రి కుమార స్వామి గారి స్థలము, పడమర : రామానుజుల వినోద శాస్త్రి మరియు ఇతరుల స్థలము, ఉత్తరం : పాలపర్తి నాగేశ్వర రావు గారికి చెందిన లే అవుట్ రోడ్డు మరియు ఇతరులు, దక్షిణం : రామానుజుల వినోద శాస్త్రి మరియు ఇతరుల స్థలము.
రిజర్వు ధర : రూ.22,04,000/- | **ధరావత్తు : రూ.2,20,400/-** | **బిడ్ పెంపుదల మొత్తం : రూ.23,000/-**

2) ఋణగ్రహీతల పేర్లు & చిరునామా : శ్రీ ఇర్రి కుమారస్వామి, తండ్రి : ఇర్రి గంటయ్య, ఇ.నెం.6-194, పెద్ద రోడ్డు మోడి, కలవపూడి పోస్ట్, పశ్చిమ గోదావరి జిల్లా-534236,
హామీదారుడు : శ్రీమతి ఇర్రి శ్రీ వెంకటరమణ, భర్త : జయరాజు, 6-194/1, మోడి గ్రామం, కలవపూడి పోస్ట్, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534236.
బకాయి మొత్తం: రూ.70,76,877/-లు + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా-534260, పాలకొల్లు మండలం, పాలకొల్లు మున్సిపల్ ఏరియా, ఆర్.యస్.నెం.178, సమీప డోర్ నెం.47-2-129 వద్ద 504 చ.గ.లు విస్తీర్ణం గల నివాసిత స్థలము యావదాస్థి ఇర్రి కుమార్ స్వామి, తండ్రి : ఇర్రి గంటయ్య గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : పి.వీర్రాజు & ఇతరుల భూమి, పడమర : బి.జయరాజు గారి భూమి, ఉత్తరం: పి. నాగేశ్వరరావు మరియు ఇతరుల భూమి & లే అవుట్ రోడ్డు, దక్షిణం : ఆర్.వినోద శాస్త్రి మరియు ఇతరుల భూమి.
రిజర్వు ధర : రూ.21,87,000/- | **ధరావత్తు : రూ.2,18,700/-** | **బిడ్ పెంపుదల మొత్తం : రూ.22,000/-**

3) ఋణగ్రహీత : శ్రీ ఎలిపిన జాన్ విజయకర్, తండ్రి : చిన్న సుబ్బారావు, డి.నెం.15-10-10, బాపూజీనగర్, కొవ్వూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534350.
హామీదారులు : శ్రీ కట్టా సత్యబిందు, భర్త : వెంకట రామకృష్ణ, డి.నెం.8-12, పిట్టల వేమవరం రోడ్డు, పడలి, పెనుగొండ మండలం, సిద్ధాంతం, పశ్చిమ గోదావరి జిల్లా-534326
బకాయి మొత్తం : రూ.63,55,832.36 /- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం ఎస్ఆర్ఓ & మండలం నందలి కొండ్రుప్రోలు రెవెన్యూ గ్రామము, బంధకవివారిపాము గా పిలువబడే ఆర్ఎస్ నెం.310 వద్దగల మొత్తము ఎ 1.23 సెంట్లు విస్తీర్ణం గల భూమి మరియు ఆర్ఎస్ నెం.309/1 వద్దగల ఎ 0.91 సెంట్లు భూమి ఏలూరు ఆర్.డి.ఓ వారి డి.డిన్ నెం.1882/2014 (ఎన్‌డిటి) తేది.24.11.2014. ద్వారా వ్యవసాయేతర భూమిగా మార్పు చేయబడిన, సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఖాళీ ప్లాటులో గల భూమి యొక్క ఆస్తి.
ఆస్తి -1 నివాసయోగ్యమైన ప్లాటు నెం.1 యొక్క విస్తీర్ణం 299.48 చ॥గ॥లు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.-4 యొక్క స్థలం 7-45", దక్షిణం : 30 అడుగుల వెడల్పు గల రోడ్ 39'-2", పడమర : తాళ్ళప్రగడ వెంకయ్య గారి భూమి 75-0", ఉత్తరం : ఇతరుల భూమి 33-"0".
ఆస్తి -2 నివాసయోగ్యమైన ప్లాటు నెం.2 యొక్క విస్తీర్ణం 220.48 చ॥గ॥లు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.-3 యొక్క స్థలం 46-0", దక్షిణం : ఇతరుల భూమి 45'-5", పడమర : తాళ్ళప్రగడ వెంకయ్య గారి స్థలం 45-2", ఉత్తరం : 30 అడుగుల రోడ్ 41-"8" చ॥గ॥లు.
ఆస్తి -3 నివాసయోగ్యమైన ప్లాటు నెం.3 యొక్క విస్తీర్ణం 169.87 చ॥గ॥లు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.-6 యొక్క స్థలం 46-"8", దక్షిణం : ఇతరుల భూమి 33'-0", పడమర : ప్లాటు నెం.-2 యొక్క స్థలం 46'-0", ఉత్తరం : 30 అడుగుల రోడ్ 33-'0".
ఆస్తి -4 నివాసయోగ్యమైన ప్లాటు నెం.4 యొక్క విస్తీర్ణం 271.77 చ॥గ॥లు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.-5 యొక్క స్థలం 73-"10", దక్షిణం : 30 అడుగుల రోడ్ 33-'0"., పడమర : ప్లాటు నెం.-1 యొక్క స్థలం 74'-5", ఉత్తరం : 33 అడుగుల రోడ్ 33-'0".
ఈ పై హద్దుల మధ్య మొత్తం 961.60 చ॥గ॥లు ఆస్తి నెం.1 నుండి 4 వరకు అన్ని అనుభుక్త హక్కులతో.
రిజర్వు ధర : రూ.29,96,000/- | **ధరావత్తు : రూ.2,99,600/-** | **బిడ్ పెంపుదల మొత్తం : రూ.30,000/-**

4) ఋణగ్రహీత పేరు : శ్రీ జుత్తిగ శ్రీనివాస్, తండ్రి : సూర్యనారాయణ, ఇంటి నెం.ఎమ్ఐజి-1-128, ఏపిహెచ్‌బి కాలనీ, సాయిబాబు గుడి రోడ్డు దగ్గర, భీమవరం-534201, పశ్చిమ గోదావరి జిల్లా. హామీదారు : శ్రీ శీలం సూర్యనారాయణ, తండ్రి : రామస్వామి, 3-12-12, వీవర్స్ కాలనీ, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా
బకాయి సొమ్ము : రూ.74,49,355.86 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్/ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం, గునుపూడి గ్రామం, చినరంగనిపాలెం, వార్డు నెం.23 (క్రొత్త), ఆర్.యస్.నెం.251/7 లోని సమీప డోర్ నెం.ఎమ్ఐజి-162 వద్ద 242.77 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ భూమి జుత్తిగ శ్రీనివాస్ గారి పేరున గల ఆస్తి. హద్దులు : తూర్పు : చినమిల్లి శ్రీనివాస రావు మరియు ఇతరుల స్థలము-48 లింకులు, దక్షిణం : జుత్తిగ శ్రీనివాస్ గారి స్థలము - 105 లింకులు. పడమర : తాటిపర్తి సింహాచలం గారి స్థలము - 48 లింకులు. ఉత్తరం : పి.వెంకటేశ్వర రావు గారి కుటుంబం యొక్క స్థలము -104 లింకులు.
రిజర్వు ధర : రూ.34,38,000/- | **ధరావత్తు : రూ.3,43,800/-** | **బిడ్ పెంపుదల మొత్తం : రూ.35,000/-**

5) ఋణగ్రహీత : శ్రీ మద్దుల సత్యకిషోర్, తండ్రి : మద్దుల సూర్య ప్రభాకరరావు, డి.నెం.6-5-/12, చింతల తోట, 3వ వీధి, పాలకొల్లు - 534260, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
బకాయి మొత్తం : రూ.26,00,039.59 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు, సూర్య తేజాన్ నగర్, డిటిసిపి హైదరాబాద్ అప్రూవ్డ్ బై ఎల్‌పి నెం.11/2000 క్రింద, వైడ్ ప్లాట్ నెంలు.1&2, ఆర్ఎస్ నెం.936/2, 939/1, 939/2లో ఉన్న "అమరావతి అపార్ట్‌మెంట్" 477-55 చ॥గ॥లలో అవిభాజ్యపు అనిర్దిష్టపు 30-00 చ॥గ॥ల గ్రౌండ్ కామన్ రైట్స్ మరియు కార్ పార్కింగ్‌తో గల 3వ ఫ్లోర్‌లోని 920 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియాతో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.401 శ్రీ మద్దుల సత్య కిషోర్ గారి పేరున కలదు. (కవర్డ్ అండర్ రిజిష్టర్డ్ సేల్ డీడ్ దస్తావేజు నెం.2073/2021, తేది: 08.03.2021, పాలకొల్లు యస్ఆర్ఓ) హద్దులు : (477-55 చ॥గ॥ల గ్రౌండ్‌లోని అవిభాజ్యపు అనిర్దిష్టపు 30 చ॥గ॥) తూర్పు : ప్లాట్ నెం. 3 లోని బౌండరీ వాల్, దక్షిణం : 40అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్డు, పడమర : అడపా వెంకటేశ్వరరావు స్థలం, ఉత్తరం : A.S.N.M. గవర్నమెంట్ కాలేజీ బౌండరీ వాల్.
హద్దులు : 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.401నకు హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : కారిడార్ మరియు స్టెయిర్‌కేస్.
రిజర్వు ధర : రూ.22,59,000/- | **ధరావత్తు : రూ.2,25,900/-** | **బిడ్ పెంపుదల మొత్తం : రూ.23,000/-**

6) ఋణగ్రహీత పేరు: మల్లిరెడ్డి అనూష, భర్త : శ్రీ దొరబాబు, డి.నెం.2-163, రెడ్డి వారి వీధి, కాకులల్లింద్రపర్రు, ఇరగవరం, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా-534211.
హామీదారుడు : శ్రీ గుణ వెంకటేశ్వరరావు, తండ్రి : శ్రీ లక్ష్మీనారాయణ, ఇ.నెం.23-14-17/1, కోఆక్సిల్ రోడ్, వార్డు నెం.29, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా-534211
బకాయి మొత్తం : రూ.46,76,244.07 పై. + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు మున్సిపల్ ఏరియా, సమీప డి.నెం.35-4-11, ఆర్.ఎస్.నెం.32/9, రేణుక రెసిడెన్సీ లోని 1070 చ॥అ॥లు విస్తీర్ణంలో గల ఫ్లాట్ నెం.403 యావత్తు ఆస్తి శ్రీ గుణ వెంకటేశ్వరరావు గారి పేరున గలదు. హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై (డక్ట్), దక్షిణం: ఓపెన్ టు స్కై (డక్ట్), తూర్పు : కామన్ కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై
రిజర్వు ధర : రూ.20,65,000/- | **ధరావత్తు : రూ.2,06,500/-** | **బిడ్ పెంపుదల మొత్తం : రూ.21,000/-**

7) ఋణగ్రహీత : మెస్సర్స్ సీతా రామ హోమ్ ఫుడ్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి కేతినీడి ఫణిశ్రీ, డోర్ నెం.: 4-52, యల్లవాని గరువు, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
సహ-ఋణగ్రహీత : శ్రీమతి కేతినీడి ఫణిశ్రీ, భర్త : కేతినీడి నాగ సురేష్, డోర్ నెం: 4-66-/2, యల్లవాని వీధి, ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ వెనుక, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
హామీదారు-1 : శ్రీ కేతినీడి నాగ సురేష్, తండ్రి : సీతా రామారావు, డోర్ నెం: 4-66/2, యల్లవాని వీధి, ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ వెనుక, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర., హామీదారు-2 : శ్రీమతి బలుసు వెంకట మంగ లక్ష్మి కృష్ణారావు, ఇంటి నెం: 4-66, దొడ్డిపట్ల రోడ్డు, యల్లవాని గరువు, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా
బకాయి మొత్తం : రూ.13,79,602.00 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : (పాలకొల్లు యస్ఆర్ఓ నందలి రిజిష్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.3359/2009, తేది.03-08-2009) ఆం.ప్ర., పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, పాలకొల్లు రూరల్ గ్రామ పంచాయితీ ఏరియా, యల్లవాని గరువు, డోర్ నెం.4-52, ప్లాటు నెం.49, పిఆర్ నెం.26, ఆర్.యస్.నెం.140/1, 2 లలోని 163.40 చ.గ.లు విస్తీర్ణం గల స్థలము యావదాస్తి శ్రీమతి కేతినీడి ఫణిశ్రీ, భర్త : నాగసురేష్ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : పడ్డి మోహనరావు గారికి చెందిన ప్లాటు, దక్షిణం : బెల్లం కొండ జయరామారావు గారి స్థలము, పడమర : తాళ్ళూరి హేమ సూర్యకుమారి గారి స్థలము, ఉత్తరం : 12 అడుగులు వెడల్పు లే అవుట్ రోడ్.
రిజర్వు ధర : రూ.19,32,000/- | **ధరావత్తు : రూ.1,93,200/-** | **బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-**

బుధవారం మార్కెట్ బ్రాంచ్, భీమవరం — ఫోన్: 08816-234189

8) ఋణగ్రహీత : శ్రీ ఆకుల బాలాజీ గణేష్, తండ్రి : సత్యనారాయణ, డి.నెం.2-168, కొత్తట, ముత్యాలపల్లి గ్రామం, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
హామీదారు : శ్రీ లింగా యేసు బాబు, తండ్రి : ఆంజనేయులు లింగా, డి.నెం.3-190, కొత్తట, ముత్యాలపల్లి గ్రామం, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
బకాయి మొత్తం : రూ.27,74,132.28 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆంప్ర, పశ్చిమగోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, ముత్యాలపల్లిగ్రామం, ఆర్ఎస్ నెం.5/7 లో సమీప డోర్ నెం.2-168 వద్ద మొత్తము ఎ 3.07 సెంట్లు సందలి ఎ.0.85 సెంట్లుతోగల ఎ.0.10 సెంట్లు లేదా 484 చ॥గ॥లు విస్తీర్ణం తో ఉన్న స్థలం యావత్తు శ్రీ ఆకుల బాలాజీ గణేష్, తండ్రి : సత్యనారాయణ గారి పేరున ఉన్నది హద్దులు : ఉత్తరం : 12'-0" వెడల్పు గల ఉమ్మడి రోడ్. తూర్పు : రోడ్, దక్షిణం : ఎ. సత్యనారాయణ గారికి చెందిన ఆస్తి, పడమర : మిస్సమ్మ హాస్పటల్.
రిజర్వు ధర : రూ.8,96,000/- | **ధరావత్తు : రూ.89,600/-** | **బిడ్ పెంపుదల మొత్తం : రూ.9,000/-**

9) ఋణగ్రహీత : చెన్నూరి సత్యనారాయణ, తండ్రి : రామబ్రహ్మం, డి.నెం.5-137, కాళీపట్నం, మొగల్తూరు మండలం, ప.గో.జిల్లా.
హామీదారు : సింహాద్రి వెంకట నరసింహారావు, తండ్రి : పాండురంగారావు, డి.నెం. 15-137/1, గొల్లగూడెం, మొగల్తూరు మండలం, ప.గో.జిల్లా, ఆం.ప్ర.
బకాయి మొత్తం : రూ.26,00,039.59 పై. + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు
స్థిరాస్తి వివరములు : ప॥గో॥జిల్లా, మొగల్తూరు గ్రామం & మండలం, డోర్ నెం.15-138 సమీపంలో, ఆర్.యస్.నెం.491/2 (పాత ఆర్.యస్.నెం.490) లోని ఎ.7.27 సెంట్లలో ఎకరా.0.08 సెంట్లు లేదా 388 చ.గ.లు విస్తీర్ణం గల యావత్తు ఆస్థి సింహాద్రి వెంకట నరసింహారావు, తండ్రి: పాండు రంగారావు గారి పేరున కలదు.(తేది.29.05.1996 నాటి అమ్మకం దస్తావేజు నెం.972/1996 నందు తెలిపిన ఆస్తి వివరము ప్రకారం)
ఐటమ్ నెం.1 : 242 చ.గ.ల స్థలమునకు హద్దులు : ఉత్తరం : రోడ్డు, దక్షిణం : పర్నాల కాశీ విశ్వనాథం గారి స్థలం, తూర్పు : సింహాద్రి పోతురాజు గారి షెడ్డు మరియు రెండవ ఐటమ్ స్థలం పడమర : వీరా పాండురంగారావు గారి స్థలము. ఐటమ్ నెం.2 : 146 చ.గ.ల స్థలమునకు హద్దులు : ఉత్తరం : రోడ్డు, దక్షిణం : సింహాద్రి పోతురాజు గారి షెడ్, తూర్పు : భీమవరం పోవు మెయిన్ రోడ్డు, పడమర : ఐటమ్ నెం.1 యొక్క ఇంటి స్థలము.
రిజర్వు ధర : రూ.36,92,000/- | **ధరావత్తు : రూ.3,69,200/-** | **బిడ్ పెంపుదల మొత్తం : రూ.37,000/-**

10) ఋణగ్రహీతల పేర్లు & చిరునామా : శ్రీమతి మంతెన లక్ష్మి వెంకట నాగ దేవి, భర్త : మంతెన రవి వర్మ, డోర్ నెం 6-93/2 మునుసాబు గారి వీధి, పాలకోడేరు మండలం, పెన్నాడ అగ్రహారం, పెన్నాడ, పశ్చిమ గోదావరి జిల్లా., ఆం.ప్ర. హామీదారు : శ్రీ మంతెన రవివర్మ, తండ్రి : మంతెన రాజం రాజు, డోర్ నెం.6-93/2 మునుసాబు గారి వీధి పాలకోడేరు మండలం, పెన్నాడ అగ్రహారం, పెన్నాడ, పశ్చిమ గోదావరి జిల్లా. ఆం.ప్ర.
బకాయి మొత్తం : రూ.20,31,570.00 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర., పశ్చిమ గోదావరి జిల్లా, ద్వారకా తిరుమల మండలం, కొమ్మర గ్రామం దక్షిణం వైపు, ఆర్.యస్.నెం.లు 4/2ఎ1, 4/2ఎ2, 4/2ఎ3, 4/2ఎ4, 4/2ఎ5, 4/2ఎ6, 4/2ఎ7, 4/2ఎ8, 4/2ఎ9, 4/2ఎ10, 4/2ఎ11, 4/2ఎ12, 4/2ఎ13, 4/2ఎ14, 4/2ఎ15, 4/2ఎ16, 4/2బి, 4/2సి1, 4/2సి2, 4/2సి3, 4/2సి4, 4/2సి5, 4/2సి6 లలోని టిఎల్‌పి నెం.126/2013/ఆర్ ప్రకారం ప్లాటు నెం.39 లోని 220 చ.గ.లు విస్తీర్ణం శ్రీమతి మంతెన లక్ష్మి వెంకట నాగదేవి, తండ్రి : సత్యనారాయణ రాజు పెనుమత గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : 33 అ.లు వెడల్పు రోడ్డు, పడమర : ప్లాటు నెం.22, ఉత్తరం : ప్లాటు నెం.40, దక్షిణం : ప్లాటు నెం.38.
రిజర్వు ధర : రూ.6,83,000/- | **ధరావత్తు : రూ.68,300/-** | **బిడ్ పెంపుదల మొత్తం : రూ.7,000/-**

11) ఋణగ్రహీత : శ్రీమతి తిరుమల భవాని, భర్త : రామాంజనేయులు, డి.నెం.2-164/4, కాళీపట్నం గ్రామం, రంగా స్టాట్యూ సెంటర్, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
హామీదారులు : 1) శ్రీమతి లక్కు సత్యకుమారి, భర్త : శ్రీనివాస రావు, డి.నెం.25-45, కొత్తకాయలతిప్ప గ్రామం, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. 2) శ్రీ ఆకుల సత్యనారాయణ, తండ్రి : గంగాజలం, డి.నెం.2-166, కొత్తతోట గ్రామం, ముత్యాలపల్లి, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
బకాయి మొత్తం : రూ.27,82,191/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, ముత్యాలపల్లి గ్రామం, డి.నెం.2-168 దగ్గర, ఆర్.యస్.నెం.5/7 లోని సమీప డోర్ నెం.2-168 వద్ద మొత్తము ఎ 3.07 సెంట్లు సందలి ఎ.0.85 సెంట్లుతోగల ఎ.0.20 సెంట్లు లేదా 968 చ॥గ॥లు విస్తీర్ణం తో ఉన్న స్థలం యావత్తు శ్రీమతి తిరుమల భవాని, తండ్రి : ఎ.సత్యనారాయణ గారి పేరున ఉన్నది హద్దులు : తూర్పు : రోడ్, పడమర : మిస్సమ్మ హాస్పటల్, ఉత్తరం : అమ్మకందారుని మిగిలిన ఆస్తి, దక్షిణం : 12" వెడల్పు రోడ్డు.
రిజర్వు ధర : రూ.17,91,000/- | **ధరావత్తు : రూ.1,79,100/-** | **బిడ్ పెంపుదల మొత్తం : రూ.18,000/-**

భీమవరం UBI బ్రాంచ్ (49620) — ఫోన్: 08816-223584, 229203

12) ఋణగ్రహీతల పేర్లు & చిరునామా : శ్రీమతి ద్వారంపూడి రాధ, భర్త : శ్రీనివాస రెడ్డి, డోర్‌నెం.17/3/25, 3వ అంతస్థు, గన్నాబత్తుల వారి వీధి, పోలీస్ స్టాట్యూ దగ్గర, భీమవరం-534201.
హామీదారు / సహ-ఋణగ్రహీదారు : 2) శ్రీ ద్వారంపూడి శ్రీనివాస రెడ్డి, తండ్రి : నాగిరెడ్డి, డోర్‌నెం.17/3/25, 3వ అంతస్థు, గన్నాబత్తుల వారి వీధి, పోలీస్ స్టాట్యూ దగ్గర, భీమవరం-534201
బకాయి మొత్తం : రూ.38,40,562.30 పై. + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, అత్తిలి మండలం & సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, కంచుమర్రు వద్ద, ఆర్.యస్.నెం.173/24 లోని 720 చ.గ.లలో 702 చ.గ.ల విస్తీర్ణం గల ఆస్థి ఈ దిగువ హద్దులలో : హద్దులు : తూర్పు : కలిదిండి జగన్నాథ రాజు & రామకృష్ణం రాజు సోదరుల స్థలము, పడమర : వెలనాల వీర్రెడ్డి & కొత్తపల్లి పర్రాల రాజు గార్ల స్థలము, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : పెన్మెత్స ఇంద్రాణిలయమ్మ & పెన్మెత్స రామబద్రరాజు గార్ల స్థలము.
రిజర్వు ధర : రూ.28,44,000/- | **ధరావత్తు : రూ.2,84,400/-** | **బిడ్ పెంపుదల మొత్తం : రూ.29,000/-**

13) ఋణగ్రహీత/లు : శ్రీమతి కలిదిండి కమలావతి, భర్త : రవీంద్రరాజు, డి.నెం.1-58, వెంప గ్రామం, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.
హామీదారు : శ్రీమతి కలిదిండి రాధాకృష్ణ ప్రియ, భర్త : శ్రీనివాసరాజు, డి.నెం.1-57/1, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర, వెంప గ్రామం, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534207.
మరొక చిరునామా : ఫ్లాట్ నెం: 405, 4వ అంతస్తు, వివిఆర్ టవర్స్, చినఅమిరం, విశ్వకవి స్కూల్ రోడ్, భీమవరం - 534 202, పశ్చిమగోదావరి జిల్లా, ఆం.ప్ర
బకాయి మొత్తం : రూ.1,20,24,024.47 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర., పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, మొగల్తూరు సబ్ రిజిస్ట్రార్, వెంప గ్రామ పంచాయితీ, వెంప గ్రామం, ఆర్.యస్.నెం.128/3, 4 ల వద్ద ఎ.0.76 సెంట్లు (2 భాగములు = ఎ.0.70 సెంట్లు + ఎ.0.06 సెంట్లు) విస్తీర్ణం లేదా రెసిడెన్షియల్ స్థలము శ్రీమతి కలిదిండి కమలావతి గారి పేరున కలదు. హద్దులు : ఐటమ్ నెం.1 : ఎ.0.70 సెంట్లు : తూర్పు : మంతెన కృష్ణంరాజు గారి భూమి, దక్షిణం : పంట బోదె మరియు కలిదిండి కమలావతి, పడమర : కలిదిండి శ్రీనివాస రాజు గారి భూమి, ఉత్తరం : కలిదిండి శ్రీనివాస రావజు గారి భూమి.
ఐటమ్ నెం.2 : ఎ.0.06 సెంట్లు : తూర్పు : కలిదిండి కమలావతి గారి భూమి, దక్షిణం : పంట బోదె, పడమర : కలిదిండి శ్రీనివాస రావజు గారి భూమి, ఉత్తరం : కలిదిండి కమలావతి గారి భూమి.
రిజర్వు ధర : రూ.52,33,000/- | **ధరావత్తు : రూ.5,23,300/-** | **బిడ్ పెంపుదల మొత్తం : రూ.53,000/-**

పేరుపాలెం బ్రాంచ్ (09031)

14) ఋణగ్రహీత/లు : శ్రీ తంగెళ్ల కోటేశ్వర రావు, తండ్రి : సూర్యనారాయణ, ఇంటి నెం: 3-84/3, పెదతోట, తుర్పుటల్లు గ్రామం - 534 280, నరసాపురం మండలం, పశ్చిమగోదావరి జిల్లా. సహ-ఋణగ్రహీత: శ్రీ తంగెళ్ల శ్రీనివాసరావు, తండ్రి : తంగెళ్ల కోటేశ్వరరావు, ఇంటి నెం: 3-84/3, పెదతోట, తుర్పుటల్లు గ్రామం - 534 280, నరసాపురం మండలం, పశ్చిమగోదావరి జిల్లా. హామీదారు : శ్రీ గుబ్బల ఏడుకొండలు, తండ్రి : జి. వెంకటరావు, ఇంటి నెం: 3-114, తంగెళ్లగూడెం, కుమ్మరిపురుగు పాలెం %- 534 280, మొగల్తూరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా
బకాయి మొత్తం : రూ.13,86,778.25 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా సర్సాపురం మండలం తుర్పుటల్లు గ్రామం పెదతోటలోని ఆర్.యస్.నెం 63/3లో డి.నెం.3-84/3లో 454.96 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి రూఫ్‌తో కూడిన నివాస భవనం శ్రీ తంగెళ్ల కోటేశ్వసారరావు తండ్రి : సూర్యనారాయణ పేరిట ఏర్పాటు చేయబడింది. హద్దులు : తూర్పు : కె. రాము ఉన్న స్థలంలో రోడ్డు దక్షిణం : టి.వరలక్ష్మి గారి ఎ షెడ్యూల్ ఆస్తి, పడమర : మేళం గోపాలం గారి స్థలం, ఉత్తరం : టి. శంకరరావు గారి డి షెడ్యూల్ ఆస్తి.
రిజర్వు ధర : రూ.10,16,000/- | **ధరావత్తు : రూ.1,01,600/-** | **బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,000/-**

తణుకు బ్రాంచ్ (49970) — ఫోన్ నెం.08819-228699, 223299

15) ఋణగ్రహీత : 1) మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 2) శ్రీ బలుసు పద్మనాభం, మేనేజింగ్ పార్టనర్, మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 3) శ్రీమతి బలుసు వెంకటరత్నం, తండ్రి : వెంకటరావు, పార్టనర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.1-53, పసలపూడి (గ్రా.), ఉండ్రాజవరం (మం.,), పిన్-534156.,
4) శ్రీమతి బలుసు లలిత, భర్త : శ్రీ బలుసు పద్మానాభం, పార్టనర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 5) ఆలపాటి దేవికరాణి, భర్త : నెక్కలపూడి రమణ, పార్టనర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, సి-407, ప్యాలస్ హైట్స్, టోల్ గేట్ దగ్గర, శివాజీనగర్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం, పిన్-530046.
బకాయి మొత్తం : రూ.9,55,46,983/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం.-1 : ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/1, 2, 4, 5, 6, 7, 8, 18, 19 & 78/2, 3, 4 లలో ఉన్న ఎ.2.82 సెంట్లు రెసిడెన్షియల్ సెమి అర్బన్ ఖాళీ భూమి యావత్తు ఆస్తి శ్రీ బలుసు పద్మనాభం, తండ్రి : వెంకటరావు గారి పేరున ఉన్నది.
ఐటమ్ నెం.1 : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/18లో ఉన్న ఎ 0.22 సెంట్లు భూమి యావత్తు ఆస్తి నకు హద్దులు : ఉత్తరం : శ్రీ గుండం శివ రామిరెడ్డి గారి ద్వారా హక్కుదారునికి అమ్మిన భూమి, తూర్పు : శ్రీ గుండం శివ రామిరెడ్డి గారి ద్వారా హక్కుదారునికి అమ్మిన భూమి, దక్షిణం : రోడ్, పడమర : శ్రీ పోతల చిన్నోడు గారి భూమి.
ఐటమ్ నెం.2ఎ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం నందు మొత్తం ఎ 0.66 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/8లో ఎ 0.30 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/18లో ఎ.0.22 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/1లో ఎ 0.10 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/2లో ఎ 0.04 సెంట్ల భూమి. హద్దులు : తూర్పు : శ్రీ బొడ్డు సింహాచలం మరియు శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : శ్రీ పోతుల చిన్నోడు, శ్రీ పైలా సూరి బాబు మరియు శ్రీ బొడ్డు అప్పలకొండ మరియు ఇతరుల భూములు. ఉత్తరం : శ్రీ గౌరుపూటి అయ్యబాబు మరియు ఇతరుల భూమి, దక్షిణం : శ్రీ బండారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి.
ఐటమ్ నెం.2బి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/5లో ఎ 0.13 సెంట్లు భూమి నకు హద్దులు : తూర్పు : శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : శ్రీ లాలం సన్యాసి మరియు ఇతరుల భూమి, ఉత్తరం : శ్రీమతి గౌరుపూటి దావుడమ్మ మరియు ఇతరుల భూమి, దక్షిణం : శ్రీ పైలా పడికొండ మరయు ఇతరుల భూమి.
ఐటమ్ నెం.2సి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/19లో ఎ 0.24 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : శ్రీ బండారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి, ఉత్తరం : శ్రీ బండారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి, దక్షిణం : కెనాల్ మరియు రోడ్.
ఐటమ్ నెం.2డి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.78/2లో ఎ 0.50 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : పైలా పాడికొండ మరియు శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ బొడ్డు సింహాచలం గారి భూమి, దక్షిణం : రోడ్.
ఐటమ్ నెం.2 ఇ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/6లో ఎ 0.11 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/7లో ఎ 0.16 సెంట్ల భూమి, మొత్తం ఎ 0. 27 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : ట్యాంక్ బండ్, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ గౌరుపూటి సన్యాసి రావు గారి భూమి, దక్షిణం : శ్రీ పైలా యెర్రినాయుడు, శ్రీ గౌరుపాటి సన్యాసి రావు మరియు శ్రీ పైలా రమణబాబు గార్ల భూమి.
ఐటమ్ నెం.2 ఎఫ్ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/4లో ఎ 0.03 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ గౌరుపూటి అయ్యబాబు గారి భూమి, దక్షిణం : శ్రీ లాలం సన్యాసి గారి భూమి.
ఐటమ్ నెం.2 జి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.78/3లో ఎ 0.10 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.78/4లో ఎ 0.67 సెంట్ల భూమి, మొత్తం ఎ 0.77 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : శ్రీ పైలా రాంబాబు మరియు శ్రీ పైలా అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి మరియు శ్రీ బొడ్డు సింహాచలం గార్ల భూమి, దక్షిణం : గెడ్డ.
మొత్తం ఐటమ్‌లు 2ఎ నుండి 2జి వరకు ఎ 2.60 సెంట్ల భూమి, మొత్తం అన్ని ఐటమ్‌లలో ఎ 2.82 సెంట్ల భూమి = 13,648.80 చ॥గ॥ల స్థలం.
రిజర్వు ధర : రూ.3,54,64,000/- | **ధరావత్తు : రూ.35,46,400/-** | **బిడ్ పెంపుదల మొత్తం : రూ.3,55,000/-**

ఇ-వేలం తేది మరియు సమయం: 30.12.2025 మ.12.00 గం.నుండి సా.5.00 గం.వరకు
(10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమున నియమ నిబంధనలు కొరకు దయచేసి https://baanknet.com లింక్‌ను సందర్శించగలరు. (బ్యాంకు యొక్క ఆస్తుల ఉమ్మడి ఫ్లాట్ ఫారం) మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ల సందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: https://baanknet.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 10.12.2025, ప్రదేశం : భీమవరం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

జీఎస్టీ తగ్గింపుతో మామిడితాండ్ర పరిశ్రమలకు ఊరట

సర్పవరం (కాకి): జీఎస్టీ తగ్గింపుతో చిన్న, మధ్య తరహా మామిడితాండ్ర పరిశ్రమలకు ఊరటతో పాటు లాభసాటిగా పరిశ్రమలను ప్రోత్సాహకం ఉంటుందని ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. దిల్లీలో బుధవారం ఆయన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి మామిడి తాండ్రపై జీఎస్టీ తగ్గించడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఏపీలోని కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు మామిడి తాండ్ర పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, రూ.400 కోట్ల టర్నోవర్ కలిగిన ఈ పరిశ్రమ ద్వారా సుమారు 15 వేల మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారని ఆమెకు తెలిపారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సూచనలు, ఫ్రూట్ జెల్లీపై జీఎస్టీ తగ్గించాలనే విజ్ఞప్తిమేరకు మామిడి తాండ్ర పరిశ్రమలను ఆదుకునేలా 5 శాతానికి తగ్గించడం శుభపరిణామమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మరింత పెరిగేందుకు ఇది దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో మాట్లాడుతున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

లోక్ అదాలత్‌లలో 17,073 కేసులు పరిష్కరించాం

కోటగుమ్మం, కంబాలచెరువు (రాజమహేంద్రవరం): ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఈనెల 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తామని జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తెలిపారు. రాజమహేంద్రవరంలోని జిల్లా కోర్టు ఆవరణలో బుధవారం డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మితో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగిన క్రిమినల్, సివిల్ కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ ఏడాది జరిగిన మూడు జాతీయ లోక్ అదాలత్‌లలో 756 సివిల్, 547 రోడ్డు ప్రమాదాల కేసులు, 15,431 రాజీపడే క్రిమినల్ కేసులు, 518 ప్రీలిటిగేషన్ కేసులతో సహా మొత్తం 17,073 కేసులు పరిష్కరించినట్లు వివరించారు. పరిష్కరించిన సొమ్ము విలువ రూ.100.99 కోట్లని వివరించారు. 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌కు 46 బెంచ్‌లు ఏర్పాటు చేశామని, ట్రాఫిక్ చలానాలు సైతం ఐదులో పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ లోక్ అదాలత్‌లో 18,035 కేసులు రాజీ చేసేందుకు గుర్తించామన్నారు.

మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి సునీత, డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీలక్ష్మి

18న కాకినాడలో బీసీ సంఘ రాష్ట్ర సమావేశం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఈ నెల 18న కాకినాడలో బీసీ సంఘ రాష్ట్ర సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ కార్యనిర్వాహక అధ్యక్షుడు యనమదల రవి తెలిపారు. స్థానిక భానుగుడి సెంటర్‌లోని కార్యాలయంలో బుధవారం జిల్లా సంఘ నాయకులతో కలిసి గోడ పత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సమావేశానికి బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కొంతి నాగరాజు, సినీ నటుడు సుమన్ హాజరవుతారన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలు, బీసీ జనగణన, బీసీలకు రక్షణ చట్టం అమలు, తదితర అంశాలపై చర్చిస్తామన్నారు. సమావేశంలో వితనాల వెంకటరమణ, పెంకే వెంకటలక్ష్మి, శాంతి, వేణుగోపాల్, శివరామకృష్ణ, వీరభద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రికలు, కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బీసీ సంఘ నాయకులు

అన్నవరం ఈవో బాధ్యతల స్వీకరణ

అన్నవరం: అన్నవరం దేవస్థానం ఈవోగా (పూర్తి అదనపు బాధ్యతల్లో) వి.త్రినాథరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆయన సత్యదేవుని దర్శించుకుని పూజలు చేశారు.

బహిరంగ వేలం
తేది: 12-12-2025 (శుక్రవారం)

Veh. No.	Vehicle Description	Year
AP39NQ9785	MARUTI SWIFT DZIRE VDI BS IV	2016
AP39TN1333	TATA INTRA V30 BS6	2020
AP31TB4707	TATA LPT 3118 CUMMINS FBT	2011
AP07TD9842	AL BOSS 1212 FBT	2015
AP39TM5538	MAHINDRA BOLERO PICK UP 1.7T	2020
AP30TB0779	AL DOST	2017
AP39JG3750	DZIRE VXI BS6	2021
AP07CU2678	MARUTI ERTIGA-P	2016
AP05BW0599	SWIFT VDI DIESEL 5 SEATER	2011
AP05TA4266	AL 3116 IL FBT	2011
AP05TD1356	MAHINDRA BOLERO PICK UP	2014
AP39TS0699	BHARAT BENZ 2823C BS6 FBT-T	2021
AP31TU2439	AL TUSKER SUPER 2214 FBT	2008
AP31TE4669	FORCE TEMPO TRAVELLER-P	2014
AP05CX5308	SONALIKA DI 745	2015
AP28CK4757	RAPID ELEGANCE (77KW TDICR)BSIV	2014
AP16DP2034	JCB 3DX	2016

వేలం జరుగు ప్రదేశం
శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా Ltd., NH-16, భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా, రాజానగరం, రాజమండ్రి, E.G.Dt.
శ్రీరామ్ ఫైనాన్స్ Ltd.,
D.No. 54-9-8, A.V.అప్పారావు రోడ్, రాజమండ్రి,
0883-2465088, 98499 81384

రుమటాలజిస్ట్ చెన్నై నుండి రాక
డా॥ కవిత M.D, DNB, D.M., SCE (Rheumatology)
కీళ్ళ వాతం, గౌట్, SLE, APLA మొ॥ వ్యాధుల చికిత్సా నిపుణులు
డాక్టరు గారు తేది: 13-12-2025 (శనివారం) విచ్చేయుచున్నారు
అపాయింట్‌మెంట్ కొరకు: 98854 22345, 96662 61803, 08816-223728
A+ అభిరామ్ హాస్పిటల్స్ వాటర్ ట్యాంక్ దగ్గర, జె.పి.రోడ్, భీమవరం

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
జోనల్ ఆఫీస్-హైదరాబాద్: 3-6-289, మొదటి అంతస్తు, కరీం మంజిల్, ఓల్డ్ MLA క్వార్టర్స్ రోడ్డు, హైదర్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500029. ఫోన్: 040-23287211 / 244 / 262.
లీజుకు ఆవరణ సేకరణ కొరకు ప్రకటన
బ్యాంక్ ఆఫ్ బరోడా, జోనల్ ఆఫీస్, హైదరాబాద్ వారు ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లా, వాకలపూడి లో తమ బ్రాంచిను ఏర్పాటు చేయడానికి బ్యాంక్ అవసరాలకు అనుగుణంగా తగినంత విద్యుత్ సహా అన్ని సౌకర్యాలతో కూడిన, 1500-1800 చదరపు అడుగుల ఏరియా గల గ్రౌండ్ ఫ్లోర్‌లోని భవనం కోసం యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ల నుండి ఆఫర్లను బ్యాంక్ వారు ఆహ్వానిస్తున్నారు. ఈ ఆవరణలు వెంటనే లేదా మూడు నెలల లోపు స్వాధీనం చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. ఆసక్తి గలవారు తమ ఆఫర్లను "టెక్నికల్ బిడ్" మరియు "ఫైనాన్ బిడ్" అని సూచించిన రెండు వేర్వేరు సీల్డ్ కవర్లలో పైన పేర్కొన్న చిరునామాకు ది.24.12.2025 లోపు పంపాలి. ప్రభుత్వ రంగ సంస్థలు / ప్రభుత్వ విభాగాలకు చెందిన భవనాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. పూర్తి వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల కోసం, దయచేసి మా వెబ్‌సైట్ www.bankofbaroda.com లోని టెండర్స్ సెక్షన్‌ను సందర్శించండి. ఎటువంటి కారణం చెప్పకుండా ఏ ఆఫర్‌నైనా అంగీకరించే లేదా తిరస్కరించే హక్కు బ్యాంక్‌కు ఉంది.
దరఖాస్తు సమర్పించడానికి చివరి తేదీ & సమయం: 24.12.2025, మధ్యాహ్నం 03:00 గంటల వరకు.
తేది: 10-12-2025, స్థలం: హైదరాబాద్ — జనరల్ మేనేజర్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్

పురపాలక సంఘ కార్యాలయం, మండపేట
ఆర్.ఓ.సి. నెం.84/2022 – A1 — ది: 09-12-2025
టెండర్ కమ్ బహిరంగ వేలం నోటీసు
మండపేట పురపాలక సంఘమునకు చెందిన వివిధ ప్రాంతములలోని 11 షాపులకు బహిరంగ వేలం మరియు 26 షాపులకు టెండర్ కమ్ బహిరంగ వేలం గెజిట్ 14/2013, ది.11-02-2013 నిబంధనల మేరకు మరియు జి.ఓ.ఎమ్.ఎస్. నెం.56, ది.05-02-2011, జి.ఓ.ఎమ్.ఎస్.నెం.68, ది.31-05-2022లను అనుసరించి స్వాధీనపరచిన కాలము నుండి 3 సంవత్సరముల కాలమునకు లీజుకు ఇచ్చుటకు ది:18-12-2025 గురువారం ఉదయం గం.11.00లకు పురపాలక సంఘ కార్యాలయము నందు నిర్వహించబడును. టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించు షాపులకు టెండర్ షెడ్యూల్‌ను తేది.15-12-2025 నుండి 17-12-2025 మధ్యాహ్నం గం.12-00లలోపు రూ.100/-లు చెల్లించి, తేది.17-12-2025న మధ్యాహ్నం గం.3-00 ల నుండి టెండర్ షెడ్యూల్ తీసుకొనవలెను. టెండర్ కమ్ బహిరంగ వేలం నందు పాల్గొను పాటదారులు ధరావత్తు, సాల్వెన్సీ, సాల్వెన్సీకి చెందిన ఇ.సి. మరియు దస్తావేజు నకళ్లు మొదలగునవి సీల్డ్ టెండర్లు తేది: 18-12-2025 ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.00 గంటలలోపు మునిసిపల్ కమిషనర్ చాంబర్ వద్ద వుండే సీల్డ్ టెండరు పెట్టెలో వేయవలెను. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళలలో రెవెన్యూ విభాగం నందు స్వయంగా తెలుసుకొనవచ్చును.
కమిషనర్
మండపేట పురపాలక సంఘం

SALE PUBLICATION
IN THE COURT OF THE 3rd ADDL. DISTRICT JUDGE, BHIMAVARAM
E.P.No. 96/2022 in Arbitration Case No. 29/2019
Between:
The Citizen Co-operative Society Ltd, having its Office at D.No. 11-14-336 & 337, Siri Nagar Colony. LB Nagar, Hyderabad - 500 074, T.S., Ph: 040-42617061 rep, by it General Manager ... Petitioner /Claimant
AND
1. Gudala Bhavani @ Gogulamanda Bhavani, W/o. Rajesh Khanna, Occ: Government teacher, H.No. 225, Street No. 400. Municipal Employees Colony, Dirusumarru Road, Bhimavaram-1, W.G.Dt.
2. Gogulamanda Rajesh Khanna, S/o. Dharma Rao, R/o. H.No. 225, Street No. 400, Municipal Employees Colony, Dirusumarru Road, Bhimavaram-1, W.G.Dt.
3. Irrinki Nagaraju, S/o. Krishna Murthy, R/o. H.No. 19-11-12/4, Badugavari Street, Bhimavaram-1, W.G Dt. ...JDRs/Respondents

పై నెంబరు డిక్రీ బాకీకి గాను 1వ JDR / 1వ రెస్పాండెంట్ తాలూకు యీ దిగువ E.P. షెడ్యూలు దాఖలా 1 to 4 అయిటమ్ ఆస్తులను ది. 05-01-2026 సం॥రం॥ తేదీ ఉదయం 10.30 ని॥ల నుండి పై కోర్టులో శ్రీ కోర్టు వారు వేలంపాట జరిపించెదరు. కావలసినవారు సదరు వేలం పాటలో పాల్గొని వేలంపాట పాడుకొనవచ్చును.

వేలం జరుగబోయే ఆస్తుల వివరాలు
E.P. SCHEDULE BELONGS TO THE 1ST JDR/1ST RESPONDENT.
1st ITEM: 121.45 Sq. yds. of House site in R.S.No.480/2 of Katari Nagar Bhimavaram situated wherein bearing the D.No.19-19-7 with RCC roof G.F. Building Bhimavaram and Bhimavaram Sub-Division, West Godavari District within the follow boundaries:
East: Dondapati Jeevan Babu 26'.6" (common passage), **South:** House of Perumalla Jayalakshmi 40'.9", **West:** House of Talluri Elisha Rao etc., 26'.6', **North:** Ganireddy Trinadh etc., 41'.9".
2nd ITEM: 145.2 Sq. yds. of house site in R.S. No. 31/2 with RCC roof GF Building situated therein bearing the D.No. 2-25-24 of Bhimavaram and Bhimavaram Sub-Division, West Godavari District, within the following Boundaries.
East: Konala Venkanna, **South:** Land of Lokanti Seshaveni in the same R.S. number to some extent 3 ft. width of passage to some extent, **West:** Vanama Raju in the same RS number, **North:** Land of Vanama Raju.
3rd ITEM: 242.00 Sq. yds. of house site in R.S.No. 508 and 509 of Bhimavaram Town situated therein bearing the Door No 19-16-132, Plot No.6 of Bhimavaram Sub-Division, West Godavari District, within the following Boundaries.
East: Akula Venkata Swamy 64'.00", **South:** 33' width of Joint passage 34'.8", **West:** site of the party 64'.10", **North:** Pachigolla Jayarama Lakshmi 34'.8".
4th ITEM: 217.8 Sq. yds. of vacant house site in R.S.No. 508 and 509 situated therein bearing the Door No.19-16-132, in Plot No.5 of Bhimavaram Town, Bhimavaram Sub-Division, West Godavari District within the following Boundaries:
East: Site of party 64'.10", **South:** 33' width of Joint passage 30'.1", **West:** Grandhi Suryanarayana 65'.7", **North:** Boddu Mohana Rao and Pachilanka Vijayarama Lakshmi 30'.1".

Field Asst, Value	DHR Value	Sub-Registrar value
1st item: Rs. 40,00,000-00	1st item: Rs. 20,00,000-00	1st item: Rs. 27,92,500-00
2nd item: Rs. 30,00,000-00	2nd item: Rs. 25,00,000-00	2nd item: Rs. 47,51,400-00
3rd item: Rs. 40,00,000-00	3rd item: Rs. 25,00,000-00	3rd item: Rs. 48,47,000-00
4th item: Rs. 35,00,000-00	4th item: Rs. 20,00,000-00	4th item: Rs. 43,56,000-00

Sd/- **K.V. Suryanarayana, Vegesna Karthik Pavan**
Advocates for DHR/claimant, Bhimavaram

ఈనాడు పరిశీలన
కబ్జాలు చూడండి.. కష్టాలు తీర్చండి
ఉమ్మడి జిల్లాలో కాలువలపై 929 ఆక్రమణలు

● డ్రెయిన్ ఆక్రమణలతో నాలుగు నియోజకవర్గాల పరిధిలోని నీరు దిగువకు వెళ్లక రెండు పంట కాలాల్లో వరి వేలు ముంపునకు గురవుతున్నాయి. –అక్టోబరు 29న అల్లవరం మండలం బెండమూర్లంక సీఎం చంద్రబాబుకి రైతులు

● సుమారు 26 కి.మీ పొడవున్న మలికిపురం మండలంలోని శంకరగుప్తం డ్రెయిన్‌లో 8 కి.మీ మేర పూడిక తీయకపోవడం (డ్రెడ్జింగ్) వల్ల వేల ఎకరాల కొబ్బరి పంట నాశనమైంది. – ఇటీవల మలికిపురం మండలంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

ముమ్మిడివరం మండలం అయినాపురంలో ఐరుమండ డ్రెయిన్.. దీనిని పూడ్చి కొబ్బరితోట వేశారు

ఏటా ప్రకృతి విపత్తులు, ముంపుతో కోనసీమ జిల్లాలోని తీరప్రాంత మండలాల్లో దాదాపు 22 వేల ఎకరాలు ప్రభావితం అవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో డ్రెయిన్లపై ఏకంగా 929 ఆక్రమణలున్నట్లు జలవనరుల అధికారులు గుర్తించారు. – ఈనాడు, రాజమహేంద్రవరం

● శంకరగుప్తం, వాసాలతిప్ప, వృద్ధగౌతమి, కూనవరం ముంపు కాలువల్లో పూడిక తీయాలి. ● ఐ.పోలవరం మండలం కేశనకుర్రులోని పెదమాల్ల రాజు కాలువ కబ్జాలతో ఇబ్బందికరంగా మారింది.

ఎక్కడికక్కడ అడ్డుతగిలి..

రెండు కి.మీ మేర అక్కడ చెరువులు ఉన్నాయి. వీటిలోని సిల్టును డ్రెయిన్‌లోకి మళ్లించడంతో పూడికతో 1,500 ఎకరాలపై ముంపు ప్రభావం కనిపిస్తోంది. కాకినాడలో పేటకాలువ, గాడేరు కాలువలపై 15 ఏళ్లగా నిర్మాణాలున్నాయి. గతంలో వీటిని తొలగించే యత్నం అధికారులు సమాయత్తమవగా ప్రజాప్రతినిధులు మోకాలడ్డారు. మరికొందరు న్యాయస్థానాలను ఆశ్రయించడంతో ఆ ప్రక్రియ నిలిచింది. ● కాకినాడ, సామర్లకోట కాలువల ద్వారా ముంపు జలాలు 30 కి.మీ మేర విస్తీర్ణం కాలువలో కలుస్తున్నాయి. డ్రెడ్జింగ్ చేస్తేనే మూడు మండలాల్లో ముంపు సమస్య పరిష్కారమవుతుంది. అయినవిల్లి పరిధిలోని కాలువ పూడికతో పొలాలోకి వెళ్లింది. ● అమలాపురంలోని కుమ్మరి కాలువపై పెద్ద ఎత్తున ఆక్రమణలున్నాయి. ● ముమ్మిడివరం మండలం అయినాపురంలో ఐరుమండ కాలువ కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారు.

ఉమ్మడి తూర్పులో డ్రెయిన్లు ఇలా..
ప్రధాన డ్రెయిన్లు..16
మధ్యతరహా..36
చిన్నతరహా.. 200కు పైగా
కాలువలపై ఆక్రమణలు
కోనసీమ..874
కాకినాడ..34
తూర్పు..21

రూ.685 కోట్లతో ప్రతిపాదనలు...
టెకీ, తుల్యభాగ, వశిష్ఠ వైనతేయ పరిధిలో డ్రెడ్జింగ్, నిర్మాణాలు, ఆక్రమణల తొలగింపు, ఆధునికీకరణ పనులకు రూ.685 కోట్లు అవసరమని ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే పనులు ప్రారంభిస్తాం. –కిశోర్, ఈఈ, డ్రెయిన్స్ విభాగం, కాకినాడ

పెదపూడిలో మాట్లాడుతున్న సభాపతి అయ్యన్నపాత్రుడు

జిల్లాల్లో వేద పాఠశాలల ఏర్పాటుకు కృషి
శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు

అనపర్తి (గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వంతో మాట్లాడి జిల్లాకో వేదపాఠశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పెదపూడి శ్రీపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఆయన కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. 41 రోజులుగా సాగుతున్న మహాకోటి బిల్వార్చన, కుంకుమార్చన, చండీయాగం, రుద్రయాగం, నవగ్రహయాగాల్లో ఆఖరి రోజు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భవిష్యత్తు తరాలకు వేదవిద్యను అందించేందుకు వేదపండితులను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాకు వేద పాఠశాలలను ప్రభుత్వం నడిపేలా ప్రోత్సహించాలన్నారు. ఇంజినీర్, డాక్టర్లను తయారుచేసినట్లే వేదపండితులను కూడా తయారు చేసుకోవాలన్నారు. హిందూ సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి రాబోయే తరాలకు అందించాలనే ఉద్దేశంతో పూజలు నిర్వహించినట్లు చెప్పారు. వేదపాఠశాలలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ప్రభుత్వం కూడా ఆర్థికంగా ఆదుకునేలా కృషి చేస్తానన్నారు. కొన్ని ఆలయాల్లో దీపాలు కూడా పెట్టే పరిస్థితి లేదన్నారు. ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, వేగుళ్ల జోగేశ్వరరావు, ఎమ్మెల్సీ సోమువీర్రాజు, గోదావరి తూర్పుడెల్టా కమిటీ ఛైర్మన్ ముదాలశెట్టి సునీల్‌కుమార్ పూజల్లో పాల్గొన్నారు.

సెజ్ భూముల బదలాయింపు సజావుగా చేపట్టాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి (కేఎస్ఈజెడ్)లో రైతులకు భూ బదలాయింపు ప్రక్రియను సజావుగా చేపట్టాలని కలెక్టర్ షాన్‌మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జేసీ అపూర్వభరత్‌తో కలిసి రెవెన్యూ, సెజ్, జాతీయ రహదారుల విభాగం అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని యు.కొత్తపల్లి, తొండంగి మండలాలకు సంబంధించి కేఎస్ఈజెడ్ కింద ఉన్న భూముల్లో ప్రత్యామ్నాయ భూమి 259.040 ఎకరాలు, రైతులకు పరిహారం 930.176 ఎకరాల భూమిని 1,545 మందికి త్వరగా బదిలీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ భూములకు రాష్ట్ర ప్రభుత్వం స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు పూర్తిగా మినహాయింపు ఇచ్చిందని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కాకినాడ పోర్టుకు అనుసంధానంగా వాకలపూడి నుంచి అన్నవరం వరకు నిర్మించనున్న సాగరమాల నాలుగు వరుసల రహదారికి భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. డీఆర్వో జె.వెంకటరావు, ఆర్డీవోలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, సెజ్ ఎస్‌డీసీ శ్రీధర్, జనరల్ మేనేజరు శ్రీనివాసు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్, హాజరైన అధికారులు

ఆహా.. అడవి బాదం కాయలు

నల్లజర్లలో ఆనంద బాలుర వసతి గృహం రోడ్డులో ఉన్న అడవి బాదం చెట్టు ఎర్రటి కాయలతో ఆకట్టుకుంటోంది. ఒక్కో రొబ్బకు ఉన్న గెలలకు 10 నుంచి 20 వరకు కాయలు ఉన్నాయి. దూరం నుంచి చూస్తే యాపిల్ పండ్లను తలపిస్తున్నాయి. రోడ్డులో రాకపోకలు సాగించే వారు తమ చరవాణుల్లో చిత్రీకరిస్తున్నారు. – న్యూస్‌టుడే, నల్లజర్ల

అస్వస్థతకు గురై ఉపాధి శ్రామికుడు మృతి

గోపాలపురం, న్యూస్‌టుడే: అస్వస్థతకు గురై ఉపాధి హామీ శ్రామికుడు చల్లా సత్యనారాయణ (72) మృతి చెందారు. ఈ ఘటన సంజీవపురం పంచాయతీ పరిధిలోని రేగులకుంటలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన సత్యనారాయణ పనులు చేస్తూ అకస్మాత్తుగా కుప్పకూలిపోవడంతో సహచరులు అతనిని ఇంటి వద్దకు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందాడు.

పాడి రైతుల సంక్షేమమే లక్ష్యం

గోపాలపురం : పాడిరైతుల సంక్షేమమే లక్ష్యమని, పశువుల గర్భధారణకు అవసరమైన మేలురకం వీర్యం అందించేందుకు కృషి చేస్తున్నామని పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు. పెద్దాపురంలో బుధవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. రైతు సేవా కేంద్రాల్లో పశువులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండడం లేదని రైతులు ఆయన దృష్టికి తెచ్చారు. పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి ఎల్‌వోసీ

గోపాలపురం: స్నేహితులతో ఆడుకుంటూ గాయపడి రాజమహేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజంపాలేనికి చెందిన ఆరేళ్ల హఫీజా చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే వెంకటరాజు రూ. 2.25 లక్షల ఎల్‌వోసీ పత్రాన్ని బుధవారం అందజేశారు.

అదనపు కట్నం తేవాలని వేధింపులు

పోలవరం : ఆడపిల్ల పుట్టిన తరువాత అధిక కట్నం కోసం భర్తతోపాటు అత్తమామలు వేధిస్తున్నారంటూ ఏలూరు జిల్లా పోలవరం మండలం ఎల్ఎన్డీపేటకు చెందిన కొడమంచిలి చంద్రదీపిక ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడికి చెందిన అరుణ్‌కుమార్ హైదరాబాద్‌లోని ఫార్మా కంపెనీలో హెచ్‌ఆర్‌గా పని చేస్తున్నారు. ఆయనకు రూ.పది లక్షలు కట్నం, కాసు ఉంగరం, ఆడపడుచు కట్నం రూ.50 వేలు ఇచ్చి చంద్రదీపికతో 2024లో వివాహం చేశారు. వీరు హైదరాబాద్‌లో కాపురం పెట్టారు. పాప పుట్టిన నాటి నుంచి అరుణ్‌కుమార్ మరో రూ.2 లక్షలు కట్నం తీసుకురావాలంటూ చంద్రదీపికను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నాడు. ఆయన కుటుంబ సభ్యులు సైతం ఇబ్బంది పెడుతున్నారని చంద్రదీపిక బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీలు స్వాధీనం

కొవ్వూరు పట్టణం : రశీదులు లేకుండా ఇసుక తరలిస్తున్న నాలుగు లారీలను డివిజన్ టాస్క్‌ఫోర్స్ బృందం పట్టుకుని పట్టణ స్టేషనులో అప్పగించినట్లు సీఐ పి.విశ్వం తెలిపారు. వాడపల్లి ర్యాంపు నుంచి వెళుతున్న లారీలను టాస్క్‌ఫోర్స్ బృందం బుధవారం తనిఖీ చేస్తున్న సమయంలో వీటిని గుర్తించి స్టేషనుకు తీసుకొచ్చారు.

జూద స్థావరాలపై దాడి

నల్లజర్ల, న్యూస్‌టుడే: పోతవరం శివారులోని జూద స్థావరంపై బుధవారం దాడి చేసి ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు నల్లజర్ల సీఐ రాంబాబు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.40,130 నగదు, 11 ద్విచక్రవాహనాలు, 6 చరవాణులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

నిడదవోలు : మండలంలోని కోరుమామిడిలో జూద శిబిరంపై బుధవారం దాడి చేసినట్లు సమిశ్రగూడెం ఎస్సై బాలాజీ సుందరరావు తెలిపారు. నలుగురిని అరెస్టు చేసి, రూ.2020 స్వాధీనం చేసుకున్నామన్నారు.

విద్యుత్తు తీగలుపడి నాలుగు మేకలు మృతి

దేవరపల్లి, న్యూస్‌టుడే: పొలం నుంచి ఇంటికి వెళుతున్న మేకల మందపై విద్యుత్తు తీగలు తెగిపడడంతో నాలుగు మృతి చెందాయి. దేవరపల్లి మండలం అచ్చియ్యపాలేనికి చెందిన గంటా రఘుపతి బుధవారం సాయంత్రం మేకలను ఇంటికి తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.

హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

కొవ్వూరు పట్టణం : పంగిడి రామాలయం వద్ద ఈ నెల 21న నిర్వహించే హిందూ సమ్మేళన కార్యక్రమం కరపత్రాలు, గోడపత్రికను బుధవారం ఆవిష్కరించారు. పంగిడిలో జరిగిన కార్యక్రమానికి డాక్టర్ వీరవల్లి రామ్మోహన్ అధ్యక్షత వహించగా ఆరెస్సెస్ ఖండ కార్యవాహ గోవర్ధనం శ్రీనివాసమూర్తి, సేవా ప్రముఖ్ జి.శ్రీహరి, ఉప మండల ప్రముఖ్ కేవీ సత్యనారాయణ మాట్లాడుతూ మధ్యాహ్నం 2.30 గంటలకు గోపూజ, కలశాలతో మాతృమూర్తుల శోభాయాత్ర, సమావేశం జరగనుందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కరపత్రాలు, గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఆరెస్సెస్ సభ్యులు

ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక

నిడదవోలు, న్యూస్‌టుడే : ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నిడదవోలు యూనిట్ ఎన్నికలు స్థానిక జలవనరులశాఖ కార్యాలయ ఆవరణలో జిల్లా అడ్‌హక్ కమిటీ ఛైర్మన్ మీసాల మాధవరావు, కన్వీనర్ అనిల్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా కె.నందీశ్వరుడు, కార్యదర్శిగా జల్లేపల్లి జయంత్, కోశాధికారిగా పి.వి.మాణిక్యాలరావు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా గోపాలపురం యూనిట్ అధ్యక్షుడు జోడాల వెంకటేశ్వరరావు, సహాయ ఎన్నికల అధికారిగా కొవ్వూరు యూనిట్ కార్యదర్శి వి.శ్రీనివాస్, పరిశీలకులుగా అనిల్ వ్యవహరించారు. నూతన కార్యవర్గ సభ్యులను జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు రామారావు, రాష్ట్ర జేఏసీ సహాయ కార్యదర్శి ఆర్ఎస్ హరనాథ్ అభినందించారు.

హనుమాన్ భక్తుల ద్విచక్ర వాహన ప్రదర్శన

తాళ్లపూడి : మండలంలోని ప్రక్కిలంక భక్తాంజనేయస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన దాశరధి హనుమాన్ దీక్ష పీఠం ఆధ్వర్యంలో బుధవారం ద్విచక్రవాహన ప్రదర్శన నిర్వహించారు. మద్ది ఆంజనేయస్వామి ఆలయం వరకు సాగింది. తీన్‌మార్ వాయిద్యాలు, హనుమాన్ నామస్మరణతో పరిసరాలు మార్మోగాయి. గజ్జరం, అన్నదేవరపేట, చిట్యాల, గోపాలపురం, కొయ్యలగూడెం గ్రామాల భక్తులు వారికి సంఘీభావం ప్రకటించారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు అల్లూరి విక్రమాదిత్య, ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

విజయకేతనం పుస్తకాల పంపిణీ

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పదో తరగతి ఫలితాలు తొలిమెట్టు అని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక అల్లూరి నాగరత్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు తోడ్పడేలా రూపొందించిన 'విజయకేతనం' పుస్తకాన్ని ఉమ్మడి పశ్చిమ జడ్పీ ఛైర్మన్ గంటా పద్మశ్రీ, కొవ్వూరు ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి, డీఈవో వాసుదేవరావులతో కలిసి బుధవారం ఆవిష్కరించి విద్యార్థులకు అందజేశారు. మధ్యాహ్న భోజన పదార్థాల నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. జడ్పీటీసీ సభ్యురాలు బొంతా వెంకటలక్ష్మి, ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణ, సూరపనేని చిన్ని తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి, ప్రజాప్రతినిధులు

పుష్కరాల సమయానికి రోడ్లకు మరమ్మతులు..

చాగల్లు : రానున్న పుష్కరాల సమయానికి నియోజకవర్గంలో అన్ని రోడ్లకు మరమ్మతులు, అవసరమైనచోట్ల కొత్త నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. చిక్కాలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన బుధవారం ప్రారంభించారు. గోపాలపురం నుంచి కాటకోటేశ్వరం వరకు గల రూ. 4.35 కోట్లతో 14 కిలోమీటర్ల రోడ్డు నిర్మిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల పత్రాలు స్వీకరణ

నిడదవోలు: ద్విచక్ర వాహన ప్రదర్శనలో మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు తదితరులు

నిడదవోలు, నల్లజర్ల : ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకిస్తూ నిడదవోలు నియోజకవర్గంలో 56,114 సంతకాలు సేకరించినట్లు మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు తెలిపారు. వాటిని బుధవారం వాహనంలో రాజమహేంద్రవరం తరలించారు. పట్టణం నుంచి రాజమహేంద్రవరం వరకు ద్విచక్ర వాహన ప్రదర్శన నిర్వహించారు. పార్టీ పరిశీలకుడు గిరిజాల బాబు, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి వెంకటసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ● నల్లజర్లలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వెల్లంకి వెంకట సుబ్రహ్మణ్యం నివాసం వద్ద నియోజకవర్గస్థాయిలో ఆయా గ్రామాల నుంచి తీసుకొచ్చిన కోటి సంతకాల పత్రాలను మాజీ మంత్రి తానేటి వనిత స్వీకరించారు. అక్కడి నుంచి ఓపెన్ జీపులో కార్లు, ద్విచక్రవాహనాలతో ర్యాలీగా రాజమహేంద్రవరం చేరుకుని పార్టీ కేంద్ర కార్యాలయంలో అందజేశారు.

ధరవరలు
అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	17,500
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE
LAND FOR SALE
GENERAL
కాకినాడ జిల్లా, శంఖవరం మండలం, సిద్ధావారిపాలెంలో ఎ.3-24 సెం. వ్యవసాయ భూమి అమ్మకం. ఎకరం 20 లక్షలు. డైరెక్ట్ పార్టీలు మాత్రమే సంప్ర|| ✆ 99859 61222.

JOBS
హైదరాబాద్‌లో పనిచేయడానికి M/F కేర్‌టేకర్స్ కావలెను. జీతం: 20,000+ భోజనము+వసతి. ఈ జీతం నెల 20లోపు జాయిన్ అయిన వారికి మాత్రమే. +91 76809 22316.

వైజాగ్‌లో ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35వ యువతి యువకులు కావలెను. జీతం 10000-13500 ఫుడ్‌రూము 9704637370, 9949904532.

★ టెలికాలర్స్ M/F ★ కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. Opp: దానవాయిపేట మున్సిపల్ స్కూల్, రాజమండ్రి. జీతం: 12,000 to 25,000/-. ✆ 93461 45948.

అన్ని అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో స్కూల్స్, బ్యాంక్స్, హస్పటల్స్‌కి సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, క్లర్క్, హౌస్‌కీపింగ్ కావలెను. Q:10th- డిగ్రీ, MBA, ITI, B.టెక్. జీ:18K - 28K. ✆9121044796, 9573635594.

FACULTY/ TEACHERS
Wanted Teachers for Maths. MSN E.M. High School, Karanamgari junction, Ashok Nagar, Kakinada, Contact Cell: 98858 72666.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-50 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

సిద్ధరామయ్యతో కలిసి నివాళి అర్పిస్తున్న లక్ష్మీ హెబ్బాళ్కర్, నజీర్ అహ్మద్ తదితరులు

అపురూప నేత.. నిజలింగప్ప!

బెళగావి, న్యూస్‌టుడే : కర్ణాటక రాష్ట్ర చరిత్రలో దివంగత ముఖ్యమంత్రి ఎస్.నిజలింగప్ప అపురూపమైన నాయకుడని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కొనియాడారు. మొదటి నుంచి చివరి వరకు ఆయన నిజాయతీతో కూడిన రాజకీయాలే చేశారని గుర్తు చేశారు. నిజలింగప్ప జయంతిని పురస్కరించుకుని సువర్ణ సౌధలో ఆయన చిత్రపటానికి నివాళి అర్పించి మాట్లాడారు. అవిభాజిత కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న ఆయన ఇందిరా గాంధీతో అభిప్రాయ బేధాలు వచ్చి వేర్వేరు పార్టీలతో కలిసి కొత్త పార్టీని నెలకొల్పారని తెలిపారు. కర్ణాటక ఏకీకరణకు ఆయన పోరాటం చేశారని తెలిపారు. మంగళవారం రాత్రి నిర్వహించిన సీఎల్పీ సమావేశాల్లో గ్యారంటీ పథకాలపై చర్చించలేదని స్పష్టం చేశారు. ధర్మస్థలలో అనుమానాస్పదంగా వందలాది మరణాలు సంభవించాయని వచ్చిన ఆరోపణలపై సిట్ దర్యాప్తు పూర్తి చేసి, దాఖలు చేసిన అభియోగపత్రాన్ని తాను చూడలేదని స్పష్టం చేశారు. కందికి కనీస మద్దతు ధర ఇవ్వాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి లేఖరాశానని చెప్పారు. ముఖ్యమంత్రిగా కొనసాగుతానా లేదా అన్నది పార్టీ అధిష్ఠానమే తీర్మానిస్తుందని ఒక ప్రశ్నకు బదులుగా స్పందించారు.

ఉత్తర సమస్యలతో తత్తరపాటు

ఉదయమే.. సిద్ధు సభాప్రవేశం

ఈనాడు, బెళగావి : సువర్ణ సౌధ శీతాకాల సమావేశాలు కీలక పర్వానికి తెరలేపాయి. ప్రతి సమావేశాల మాదిరి కాకుండా ఈసారి తమ ప్రాంత సమస్యలపై తొలివారంలో చర్చలకు అవకాశం కల్పించాలని ఉత్తర కర్ణాటక ఎమ్మెల్యేల డిమాండుకు సర్కారు దిగి వచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం బుధవారమే ఉత్తర కర్ణాటక సమస్యలపై చర్చలు ప్రారంభమయ్యాయి. ఇదే సమయంలో రెండు వారాలుగా అధికార పక్షంలో సీఎం పీఠం కోసం సాగుతున్న పోరుకు 'ఉత్తర' సమస్యలతో ముడిపెట్టిన విపక్షాలు సీఎం, డీసీఎంలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశాయి. స్పీకర్ సంయమనంతో వ్యవహరించి, చర్చలు పక్కదారి పట్టకుండా నియంత్రించారు. ఇదే రోజున వివాదాస్పద ద్వేష ప్రసంగాల నియంత్రణ బిల్లును విపక్షాల ఆందోళన మధ్యలోనే సభలో ప్రవేశపెట్టారు.

రాజకీయాలే ముఖ్యమా?

రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజా సమస్యలన్నీ గాలికి వదిలేశారు. శాఖల వారీగా ఎందులోనూ 20 శాతానికి మించిన ప్రగతి కనపడలేదు. 30 శాతానికి మించిన నిధులు వినియోగించలేదంటూ ఉత్తర కర్ణాటక సమస్యలపై మాట్లాడుతున్న సందర్భంగా విపక్ష నేత ఆర్.అశోక్ సర్కారుపై విరుచుకుపడ్డారు. ఆయన చేసిన సుదీర్ఘ ప్రసంగంలో వరద నష్ట పరిహారం, బీమా, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులను విస్మరించిన సర్కారు కేవలం రాజకీయాలకే పరిమితమైనట్లు ఆరోపించారు. ఓ వైపు దేశంలోనే అత్యధికంగా పండించే చెరకు పంటకు మద్దతు ధర ఇవ్వలేని ప్రభుత్వం కేంద్రంపై వేలు చూపుతూ కాలం గడిపిందన్నారు. యడియూరప్ప సర్కారులో రెవెన్యూ మంత్రిగా తాను ప్రకృతి విపత్తులను రోజుల వ్యవధిలోనే పరిష్కరించినట్లు గుర్తు చేశారు. దశాబ్దాల కిందట ఏర్పాటైన నంజుండప్ప సమితి, ఏడాది కిందటి గోవిందరాజ నివేదికలు సకాలంలో తెప్పించుకోలేని సర్కారు ఉత్తర కర్ణాటక ప్రజలపై సవతి తల్లి ప్రేమ చూపుతోందని దుయ్యబట్టారు. సమావేశాలకు సభ్యుల హాజరుపై స్పీకర్‌కు ఉన్న ఆసక్తి తమ మంత్రివర్గ సభ్యులపై ముఖ్యమంత్రికి లేదన్నారు. వారిలో ఎవరూ సమస్యాత్మక ప్రాంతాలను సందర్శించక బెంగళూరులోనే తిష్ట వేసినట్లు ఆరోపించారు.

చేతకాని సర్కారు..

ఉత్తర కర్ణాటక సమస్యలపై భాజపా సభ్యులు బి.వై.విజయేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిపై సర్కారు పూర్తిగా చేతులెత్తేసిందని ఆరోపించారు. ప్రతి చిన్న విషయానికీ కేంద్రాన్ని సాకుగా చేసుకున్న సర్కారు అసలు బాధ్యతను విస్మరించిందన్నారు. మార్కెట్లో మొక్కజొన్నకు క్వింటాళ్ రూ.2,400 ధర ఉన్నా మధ్యవర్తి ద్వారా రూ.1,500లకు సేకరిస్తున్న ప్రభుత్వం రైతుల ఆదాయంపై గండికొడుతోందన్నారు. యడియూరప్ప ప్రభుత్వం ఎన్‌డీఆర్‌ఎఫ్ పరిహారం రూ.లక్షకు మరో రూ.3 లక్షలు చేర్చి మొత్తం రూ.4లక్షలిచ్చిందని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం చెరకు, మొక్కజొన్నకు కేవలం రూ.50 అదనపు ధరను చేర్చిందన్నారు. ఈ సందర్భంగా విజయేంద్ర వివరించిన గణాంకాలపై అధికార పక్షం అభ్యంతరం చెప్పింది.

సభాపర్వంలో విపక్షాల స్వరం

నిండుగా విధానసభ: వీక్షకులు, సభ్యులతో కొత్త కళ

కుర్చీపై హక్కు ఎవరిది?

ఈనాడు, బెళగావి : ఉత్తర సమస్యలపై సువర్ణసౌధలో చర్చల సమయంలో ముఖ్యమంత్రి పీఠంపై రాద్ధాంతం.. చివరికి ఇరుపక్షాల మధ్య వాగ్వాదానికి దారి తీసింది. ఇటీవల ఎమ్మెల్సీ చెన్నరాజ్ హట్టిహొళి తాను డీకే శివకుమార్‌ను స్వాగతిస్తూ చేసిన పోస్టును వెంటనే తొలగించటం, మంత్రి భైరతి సురేశ్ 'కింగ్ ఈజ్ అలైవ్' అంటూ చేసిన వ్యాఖ్యలు, ఎక్స్‌లో చేసిన పోస్టులతో అధికార యంత్రాంగం అయోమయంలో పడింది. అసలు ముఖ్యమంత్రి ఎవరో తెలియక ప్రజలు దంగ్గైపోయారని ఓ సభ్యుడు పెదవి విరిచారు. సమర్థుడైన నాయకుడు లేకనే రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని వాపోయారు. ఉత్తర కర్ణాటక సమస్యలు గోవిందా.. అంటూ ఎద్దేవా చేయటంతో సభలో రాద్ధాంతం మొదలైంది. తాను ముఖ్యమంత్రికి విధేయుడినేనని భైరతి సురేశ్ మరోసారి సమర్థించుకున్నారు. కింగ్ గురించి తాను చేసిన వ్యాఖ్య సీఎం పీఠానికి సంబంధం లేదన్నారు. తాను పార్టీకి విధేయుడిని.. ఆతర్వాత ముఖ్యమంత్రికి అభిమానినని ప్రకటించారు.

కర్ణాటక పారిశ్రామికాభివృద్ధి సంస్థ భూస్వాధీన ప్రక్రియను వ్యతిరేకిస్తూ బెళగావిలో వివిధ రైతు సంఘాల ఆందోళన

అనివార్య రాజకీయాలు

రాజకీయాల్లో నటనతో రాణించలేమని కార్మికశాఖ మంత్రి సంతోశ్‌లాడ్ ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి సువర్ణసౌధలో వ్యాఖ్యానించటం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటి వరకు సినిమాల్లో రాణించిన పవన్ కళ్యాణ్ అనివార్యంగా రాజకీయాల్లోనూ నటిస్తున్నారు. ఇటీవల సనాతన ధర్మం, హిందూతత్వం గురించి ప్రచారం చేసే పవన్. . బౌద్ధ, జైన, మహ్మదీయ మతాలను ఎందుకు ప్రచారం చేయరని ప్రశ్నించారు. విద్య, ఉపాధి పేరిట ప్రధాని మోదీ నుంచి నిధులు తెప్పించుకోవాల్సిన ఆయన.. మతం పేరిట ప్రచారానికి దిగటం సరికాదని హితవు పలికారు.

కీలక బిల్లులకు మోక్షం

ఈనాడు, బెళగావి : ఇటీవలి మంత్రివర్గ సమావేశాల్లో చర్చించి తీర్మానించిన కీలక బిల్లులకు ఏడాది చివరి సమావేశాల్లో మోక్షం దొరికింది. ఇందులో విపక్షాలు పదేపదే వారిస్తున్న ద్వేష ప్రసంగ నియంత్రణ బిల్లు ఒకటి. ఔషధ, లేపనాల నిర్వహణ, కర్ణాటక కార్మిక సంక్షేమం, కర్ణాటక బాడుగదారుల రక్షణ- నిర్వహణ బిల్లు, రాష్ట్ర విశ్వవిద్యాలయాల సవరణలో భాగంగా రాణిచెన్నమ్మ విశ్వవిద్యాలయానికి 'కిత్తూరు రాణి చెన్నమ్మ విశ్వవిద్యాలయం'గా మార్పు, కర్ణాటక చలనచిత్ర, సంస్కృతి కార్యక్రమాలు, కళాకారుల సంక్షేమం, కరవు ప్రాంతాల అభివృద్ధి మండలి, శ్రీచాముండేశ్వరి క్షేత్రాభివృద్ధి, రేణుకాంబ క్షేత్ర అభివృద్ధి ప్రాధికార, మలెమహదేశ్వర క్షేత్ర ప్రాధికార తదితర బిల్లులను ఆయా శాఖల మంత్రులు సభలో ప్రవేశపెట్టగా సభ్యుల ఆమోదం లభించింది.

అవీ..ఇవీ:హూవినహడగలి రైతుల భూసేకరణ కోసం రూ. 8.38 కోట్లు విడుదల చేస్తామని మంత్రి హెచ్‌కే పాటిల్ సభకు వివరించారు.

- శరావతి పంప్డ్ స్టోరేజ్ జల విద్యుత్తు పథకానికి పర్యావరణ, హరిత ధర్మాసనం నుంచి ఎలాంటి అడ్డంకులు లేకపోవటంతో రెండు వేల మెగావాట్ల విద్యుత్తు తయారీకి సిద్ధమని మంత్రి కేజే జార్జి తెలిపారు.
- కుద్రేముఖ్ జాతీయ ఉద్యాన గిరిజనుల పునరావాసానికి రూ.300 కోట్ల విడుదల చేస్తామని మంత్రి ఈశ్వర ఖండ్రే వెల్లడించగా.. మంగళూరు ఐటీబీటీ పార్క్ నిర్మాణంలో ప్రభుత్వం సహేతుకమైన ధరలతో బిడ్డింగ్‌కు ఆహ్వానిస్తామని మంత్రి ప్రియాంక్ ఖర్గే వివరించారు.
- కలబురగి దక్షిణ క్షేత్రంతో పాటు రాష్ట్రంలో పంట నష్ట పరిహారానికి దరఖాస్తులు పెరగటంతో ఆర్థికశాఖ అనుమతి తర్వాత 945 మంది రైతులకు త్వరితగతిన పరిహారం చెల్లిస్తామని మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. కన్నడ సంస్కృతిని పరిరక్షించే కళాకారులు, వారి కుటుంబాలకు పింఛను, ఆర్థిక సాయాన్ని అందించేందుకు రూ.30 కోట్లు విడుదల చేస్తామని, ఇందుకు 11,154 మంది లబ్ధిదారులను గుర్తించామని మంత్రి శివరాజ్ తంగడిగె పలువురి ప్రశ్నలకు బదులిస్తూ హామీనిచ్చారు.
- సభలో బిల్లులు ప్రవేశపెడుతున్న సమయంలో సాంకేతిక కారణాలతో స్పీకర్లు పని చేయకపోవటంతో సభ 10 నిమిషాల పాటు వాయిదా పడగా, ఉత్తర సమస్యలపై మాట్లాడేందుకు కాంగ్రెస్ సభ్యులు శివలింగేగౌడకు అవకాశం ఇవ్వటంతో భాజపా సభ్యులు అభ్యంతరం చెప్పారు. బసవనగౌడ యత్నాళ్ స్పీకర్ పోడియం వద్ద ఆందోళనకు దిగారు.

పులిపిల్లల విషాదాంతం

మైసూరు, న్యూస్‌టుడే : కర్ణాటకలోని నాగరహొళె అభయారణ్యం పరిధి గౌడనకట్టె గ్రామంలోని పొలంలో డిసెంబరు 6, 7వ తేదీల్లో తల్లితో పాటు దొరికిన నాలుగు పులి పిల్లలు మరణించాయి. కూర్గళ్లి పునర్వసతి కేంద్రంలో వాటిని సంరక్షిస్తుండగా, ఆహారం తీసుకోలేక మరణించాయని అధికారులు తెలిపారు. పులి పిల్లలకు మరణోత్తర పరీక్ష నిర్వహించి, వాటి అవయవాలను బెంగళూరులోని ఫోరెన్సిక్ ప్రయోగశాలకు పంపించామని హుణసూరు ప్రాంతీయ అటవీశాఖ విభాగం డీసీఎఫ్ మహ్మద్ యాజుద్దీన్ తెలిపారు. తల్లి పులి ఆరోగ్యంగానే ఉందని ఆయన చెప్పారు.

ముగ్గురిని బలిగొన్న ప్రమాదం

బాగలకోటె, న్యూస్‌టుడే : ముధోళ్ తాలూకా బంటనూరు క్రాస్ వద్ద బుధవారం సంభవించిన రోడ్డు ప్రమాదంలో మల్లికార్జున్ (22), రేవణ్ణ సిద్ధప్ప (20), సురేశ్ (33) అనే వ్యక్తులు మరణించారు. రమేశ్ (22) అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. సిమెంటు రవాణా చేస్తున్న బల్క్ క్యారియర్ మరో ట్రక్కును, పక్కనే మరో వాహనాన్ని ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. ట్రక్కులో నుజ్జయిన ముగ్గురిని బయటకు తీసేందుకు క్రేను సాయాన్ని తీసుకున్నామని జిల్లా ఎస్పీ సిద్ధార్థ గోయల్ తెలిపారు.

అక్రమ వలసదారులకు శిక్ష

ఉడుపి, న్యూస్‌టుడే : అక్రమంగా భారత్‌లోకి చొరబడి, ఉడుపిలో ఉంటూ దొరికిపోయిన పది మంది బంగ్లాదేశ్ యువకులకు తలా రెండేళ్ల కారాగార శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ ఉడుపి జిల్లా న్యాయస్థానం ఆదేశించింది. హకీమ్ అలి, ఎస్‌కే సుజోన్, ఇస్మాయిల్, కరీం, సలాం, రాజికుల్, మహ్మద్ సోజిబ్, రిమోల్, మహ్మద్ ఇమాం షేక్, మహ్మద్ జహంగీర్ ఆలంలను నిందితులుగా గుర్తించారు. గత ఏడాది మల్పె పరిధి వడభాండేశ్వర బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతూ వీరు దొరికిపోయారు. నకిలీ ఆధార్ కార్డులు చేసుకుని ఉడుపి తాలూకా పడుతోన్సె గ్రామంలో ఉంటున్నారని పోలీసులు గుర్తించి, అభియోగపత్రాన్ని దాఖలు చేశారు. శిక్ష పూర్తయిన అనంతరం వారిని బంగ్లాదేశ్‌కు పంపించేందుకు చర్యలు తీసుకోవాలని పోలీసులను న్యాయమూర్తి ఆదేశించారు.

భారీగా మాదక ద్రవ్యాల స్వాధీనం

మాదక ద్రవ్యాలను పరిశీలిస్తున్న సీమంత్ కుమార్ సింగ్

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్న నైజీరియాకు చెందిన ఒబైయసి చిగోజి దవి, సని సాదిక్, కేరళకు చెందిన మహ్మద్ ముస్తఫా అనే వ్యక్తులను నగర పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.4.20 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు జప్తు చేసుకున్నామని నగర పోలీస్ కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు. బాగలూరు, అశోకనగర ఠాణా పోలీసులు, సీసీబీ సిబ్బంది సంయుక్తంగా కార్యాచరణ నిర్వహించారని చెప్పారు. వీరి నుంచి జప్తు చేసుకున్న వాటిలో 1. 120 కిలోల ఎండీఎంఏ గుళికలు, రెండు కిలోల హైడ్రో గంజాయి, మూడు చరవాణులు స్వాధీనం చేసుకున్నారు. కొత్త సంవత్సర వేడుకల సమయంలో మాదక ద్రవ్యాలను విక్రయించకుండా, వినియోగించకుండా, ఇప్పటి నుంచే నిఘాను కట్టుదిట్టం చేశామని చెప్పారు. నగరంలో పలు సంవత్సరాల నుంచి మాదక ద్రవ్యాలు విక్రయిస్తూ వచ్చిన కింగ్‌పిన్ ఎజికె నైగో ఓకాఫార్‌ను ఇటీవల అరెస్టు చేసి రూ.23 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను జప్తు చేసుకున్నామని సింగ్ గుర్తు చేశారు.

హైడ్రో గంజాయి ముఠా ఆటకట్టు

బెంగళూరు (సదాశివనగర): యువతకు హైడ్రో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను బెంగళూరు సంజయనగర ఠాణా పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వీరి నుంచి 1.050 కిలోల హైడ్రోగంజాయి, ఒక కారును జప్తు చేసుకున్నారు. వీటి విలువను రూ.1.05 కోట్లుగా అంచనా వేశారు. వీరితో కలిసి మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్న కేరళకు చెందిన ఓ యువకుడ్ని మొదట ఆవలహళ్లి వద్ద అరెస్టు చేశారు. అతని నుంచి సేకరించిన సమాచారం ఆధారం మిగిలిన ఇద్దరినీ అరెస్టు చేశామని నగర పోలీసు కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు.

కార్వారలో ఖైదీల రగడ

కార్వార, న్యూస్‌టుడే ఉత్తర కన్నడ జిల్లా కేంద్రం.. కార్వార కారాగారంలో ఆరుగురు ఖైదీలు గొడవకు దిగారని సంబంధిత వర్గాలు బుధవారం వెల్లడించాయి. టీవీ, ఇతర వస్తువులను ధ్వంసం చేశారు. వీరంతా మంగళూరుకు చెందిన విచారణ ఖైదీలు. సిబ్బంది అక్కడకు చేరుకుని నిందితులను పట్టుకుని, అందరినీ వేర్వేరు బ్యారక్‌లకు తరలించారు. సిబ్బంది ఫిర్యాదుతో నిందితులపై కార్వార నగర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

బెంగళూరులో దాడులు

బెంగళూరు (జేపీనగర): బెంగళూరులోని పరప్పన అగ్రహార కారాగారంపై పోలీసులు మంగళవారం అర్ధరాత్రి దాడి చేసి, బ్యారక్‌లలో సోదాలు చేపట్టారు. సోదాల్లో 14 చరవాణులు, 9 సిమ్ కార్డులు, 5 ఛార్జర్లు, 2 ఇయర్ ఫోన్లు,10 చాకులను పోలిన పదునైన వస్తువులు లభించాయి. తదుపరి దర్యాప్తు బాధ్యతలను పరప్పన అగ్రహార ఠాణా పోలీసులకు అప్పగించామని కారాగారం సూపరింటెండెంట్ అన్షు కుమార్ తెలిపారు.

ఏలికల సర్వదోష ప్రాయశ్చిత్త యాగం

డీకే శివకుమార్‌కు తలపాగా పెట్టి సత్కరిస్తున్న సిద్ధసేన మహారాజు

బెళగావి, న్యూస్‌టుడే : ఆచార్య బాహుబలి మునిమహారాజు 94వ జయంతి కార్యక్రమాలు బుధవారం బెళగావిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్, ధర్మస్థల ధర్మాధికారి వీరేంద్ర హెగ్గడే తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సర్వదోష ప్రాయశ్చిత్త యాగ విధాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులను జైన ముని సిద్ధసేన మహారాజు, జైన సముదాయం ప్రతినిధులు సత్కరించారు. వేదికపై కూర్చున్నంత సేపు వీరేంద్ర హెగ్గడేతో ముఖ్యమంత్రి ముచ్చటిస్తూ కనిపించారు.

ధైర్యంగా మాట్లాడాను..

ధర్మస్థల ఆలయ ప్రతిష్ఠకు మసిపూసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, అందరికన్నా ముందుగా తనే ఆ విషయాన్ని ప్రకటించానని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ గుర్తు చేశారు. బుధవారం ఇక్కడి సర్క్యూట్ హౌస్ వద్ద తనను కలుసుకున్న విలేకరులతో మాట్లాడుతూ ప్రత్యేక దర్యాప్తు దళం (సిట్) దాఖలు చేసిన అభియోగపత్రాన్ని తాను ఇప్పటి వరకు పరిశీలించలేదన్నారు. ధర్మస్థల చరిత్ర, ప్రాధాన్యం, ప్రాముఖ్యం నాకు తెలుసని చెప్పారు. దాని పేరు దెబ్బతీసేందుకు కుట్ర జరుగుతోందన్నారు. భాజపా, సంఘపరివార్ మధ్య ఉన్న అభిప్రాయ బేధాలు, అంతర్గత పోరుతోనే కొన్ని శక్తులను ఉపయోగించుకుని కుట్రకు తెరతీశారని అభిప్రాయపడ్డారు. సిట్ మరింత లోతుగా దర్యాప్తు చేస్తే మరికొన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు.

ధర్మస్థల ధర్మాధికారి వీరేంద్రహెగ్గడేతో సిద్ధరామయ్య మాటామంతీ

సిద్ధుతో వెంకటేశ్‌ప్రసాద్ చర్చలు

ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న వెంకటేశ్ ప్రసాద్

బెళగావి, న్యూస్‌టుడే : కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నికైన మాజీ క్రికెటర్ వెంకటేశ్ ప్రసాద్ బుధవారం ఇక్కడి సర్క్యూట్ హౌస్‌లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఇతర నేతలతో కలిసి క్రీడాభివృద్ధిపై చర్చించారు. చిన్నస్వామి క్రికెట్ మైదానంలో మ్యాచ్‌ల నిర్వహణకు అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతిపత్రాన్ని అందించారు. గురువారం నిర్వహించే మంత్రివర్గ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆయనకు భరోసా ఇచ్చారు. సంఘం కార్యదర్శి సంతోశ్ మెనన్, ఉపాధ్యక్షుడు సుజిత్ సోమసుందర్, మాజీ కోశాధికారి వినయ్ మృత్యుంజయ తదితరులు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని కలిశారు.

గాంధారి.. కళా సౌరభం!

కళ్లకు గంతలు కట్టుకుని చిత్రాలు వేస్తున్న శమిక

మంగళూరు, న్యూస్‌టుడే : కళ్లకు గంతలు కట్టుకుని చిత్రాలు గీయడం, ఇతర పనులు చేయడాన్ని 'గాంధారి విద్య'గా గుర్తించి.. ఆస్వాదిస్తున్న కళారాధకులెందరో! నాలుగేళ్లగా ఈ గాంధారి విద్యను అభ్యసిస్తున్న శమిక (14) 24 గంటల పాటు 350 చిత్రాలను ఇసుకలో గీసి 'ఆసియా గోల్డెన్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో పేరు నమోదు చేసుకుంది. కర్ణాటక రాష్ట్రం దక్షిణ కన్నడ జిల్లా పుత్తూరులోని వర్ణకుటీర కళా పాఠశాలలో రంగుల ఇసుకతో చిత్రాలు గీయడాన్ని గత కొద్ది రోజులుగా ఆమె అభ్యసిస్తూ వస్తోంది. కరోనా అనంతరం ఆమె ఆన్‌లైన్‌లో ఈ గాంధారి విద్యను నేర్చుకుంది. కళ్లకు గంతలు కట్టుకుని చదవడం, రాయడం, చిత్రాలు వేయడాన్ని అభ్యాసం చేసింది. శనివారం ఉదయం ప్రారంభించి ఆదివారం ఉదయం వరకు.. ప్రతి మూడు గంటలకు ఒక 15 నిమిషాలు విశ్రాంతి తీసుకుంటూ 24 గంటల్లో 300 చిత్రాలు గీయాలని లక్ష్యంగా పెట్టుకున్న ఆమె 350 చిత్రాలు పూర్తి చేసింది. ఒకవైపు గాయకులు పాటలు పాడుతుంటే, ఆ పాటలోని భావానికి అనుగుణంగా ఆమె చిత్రాలు పూర్తి చేసింది. మరింత అభ్యాసం చేసి.. త్వరలో 400 చిత్రాలను పూర్తి చేసే రికార్డుకు ప్రయత్నిస్తానని ఆమె తెలిపింది. చదువుతో పాటు చిత్రలేఖనం, పాటలు పాడడం, కీబోర్డు వాదనలో శమిక చక్కని ప్రతిభ చూపిస్తోందని హిరెబండాడికి చెందిన ఆమె తల్లిదండ్రులు గీతామణి, పీఎం కేశవ తెలిపారు.



రికార్డు ప్రమాణ పత్రాన్ని అందుకుంటున్న బాలిక

కారాగార శాఖాధికారిగా అలోక్‌కుమార్ నియామకం

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : కారాగారాలు, సంస్కరణల శాఖ డీజీపీగా సీనియరు ఐపీఎస్ అధికారి అలోక్ కుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. కారాగార శాఖ ఏడీజీపీ దయానందను శిక్షణ విభాగం ఏడీజీపీగా బదిలీ చేసింది. పరప్పన అగ్రహార, బళ్లారి, మంగళూరు, కార్వార, బెళగావి కారాగారాల్లో మాదక ద్రవ్యాలు, చరవాణుల వినియోగం, సిబ్బందిపై ఖైదీల దాడులు పెరిగిపోవడంతో వాటిని నియంత్రించే దిశలో కఠినంగా వ్యవహరిస్తారన్న పేరున్న అలోక్‌కుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నగర పోలీస్ కమిషనర్‌గానూ ఆయన సమర్థంగా పనిచేసిన చరిత్ర ప్రస్తుత అవసరాలకు ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

పత్తిమిల్లు బుగ్గి

యాదగిరి, న్యూస్‌టుడే: సాద్యపుర గ్రామంలోని శ్రీలక్ష్మీ బాలాజీ పత్తిమిల్లులో మంగళవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకుని రెండు వాహనాలతో అగ్నిమాపకదళ సిబ్బంది అక్కడకు చేరుకునే లోగా రూ.కోటి విలువైన 60 టన్నుల పత్తి పూర్తిగా కాలిపోయింది. మిల్లు యజమాని సాహెల్ ఫిర్యాదుతో శహపుర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తోనే మంటలు మొదలయ్యాయని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు.

ధర్నాలో విద్యార్థినులు, వామపక్షాల నాయకులు

'మానవ హక్కులకు రక్షణ కరవు'

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : జాతీయ స్థాయిలో మూడు కొత్త క్రిమినల్ చట్టాల సవరణతో మానవహక్కుల ఉల్లంఘన తీవ్రరూపం దాల్చిందని ప్రజాతంత్ర హక్కుల, లౌకికవాద పరిరక్షణ వేదిక (సెంటర్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ డెమొక్రటిక్ రైట్స్ అండ్ సెక్యులరిజం) కర్ణాటక శాఖ ఆరోపించింది. విద్యార్థులు, న్యాయవాదులు, సీపీడీఆర్ఎస్ ప్రతినిధులు, వామ పక్షాల కార్యకర్తలు స్వాతంత్ర్య ఉద్యానవనంలో బుధవారం ధర్నాకు దిగారు. మానవ హక్కుల సాధనకు నినదించారు. నిందితులకు శిక్ష విధించే క్రమంలో నిరపరాధులకు అన్యాయం జరగకుండా చూసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆందోళనకారులు నినాదాలు చేశారు.

ఉద్యోగం రాలేదని ఆత్మహత్య

దావణగెరె, న్యూస్‌టుడే : ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రభుత్వ ఉద్యోగం రావడం లేదన్న బాధతో అంజినప్ప (26) అనే యువకుడు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. జగళూరు తాలూకా గుడ్డదలింగణ్ణహళ్లికి చెందిన ఆ యువకుడు డిగ్రీ పూర్తి చేసి పలు పోటీ పరీక్షలకు హాజరయ్యాడు. ఉద్యోగం దొరకడం లేదన్న బాధతో తన నివాసంలో ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు బుధవారం వెల్లడించారు. అతని గది నిండా పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలే ఉన్నాయని జగళూరు గ్రామీణ ఠాణా పోలీసులు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

13న జాతీయ లోక్ అదాలత్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.జి.శాంతి

బళ్లారి, న్యూస్‌టుడే: జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థల ఆదేశాల మేరకు ఈ ఏడాది చివరిగా డిసెంబరు 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నాం. పెండింగ్ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ అధ్యక్షురాలు కె.జి.శాంతి తెలిపారు. బుధవారం జిల్లా న్యాయస్థానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కె.జి.శాంతి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ న్యాయవ్యవస్థలో ఒక భాగం. రెండు పార్టీల పరస్పరం సయోధ్యకు, వేగవంతమైన, న్యాయం కోసం జాతీయ లోక్ అదాలత్ సహాయపడుతుందన్నారు. బళ్లారి జిల్లాలో ఈ నెల 13న ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు 15 న్యాయస్థానాల్లో లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. రెండు పార్టీల వారు చర్చించుకుని రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. గతంలో చెల్లించిన కోర్టు రుసములను కూడా వెనక్కి చెల్లిస్తామని తెలిపారు. బళ్లారి జిల్లాలో మొత్తం 35,533 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో 8,961 రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని గుర్తించాం. 4,378 కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకుంటామని కక్షిదారులు ముందుకు వచ్చినట్లు న్యాయమూర్తి తెలిపారు. వైవాహిక, కుటుంబం, మోటారు ప్రమాదాలు, చెక్‌బౌన్స్, వాణిజ్య, సేవా కేసులు, వినియోగదారులు వివాదాలు డీఆర్‌టీ, భాగస్వామ్యం, రవాణా, ఇతర సివిల్, క్రిమినల్ కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించవచ్చని తెలిపారు. దీని వల్ల డబ్బు, సమయం ఆదా అవుతాయన్నారు. కుటుంబ సభ్యులు ప్రశాంతమైన జీవితాన్ని గడపడం సాధ్యమవుతుందన్నారు.

జరిమానా మొత్తంపై 50 శాతం తగ్గింపు

1991-92, 2019-20 మధ్య పోలీసు శాఖ ఈ-చలానా నమోదైన కేసులు, రవాణా శాఖలో నమోదైనవి, చెల్లింపు కోసం పెండింగ్‌లో ఉన్న కేసుల జరిమానా మొత్తంపై రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం తగ్గింపును ప్రకటించిందన్నారు. ఈ సదుపాయాన్ని 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి రాజేష్ ఎన్.హొసమని పాల్గొన్నారు.

మల్లెపూల నాడులో పోలీస్ శిక్షణ కేంద్రం

హడగలి తాలూకా హులిగుడ్డలో స్థలం ఖరారు

హొసపేటె, న్యూస్‌టుడే: విజయనగర జిల్లా హడగలి తాలూకా హులిగుడ్డ ప్రాంతంలో పోలీస్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే కర్ణాటక పోలీస్ గృహనిర్మాణ కార్పొరేషన్ ఇంజినీర్లు, విజయనగర ఎస్పీ స్థల పరిశీలన చేసి, ఆమోదముద్ర వేశారు. హడగలి తాలూకా హులిగుడ్డ ప్రాంతానికి సమీపంలోని శివలింగనహళ్లిలో శిక్షణ కేంద్రం కోసం వంద ఎకరాల భూమిని ఖరారు చేశారు.

✦ **19 ఏళ్ల నుంచి వాయిదా:** 2006లో అప్పటి సంకీర్ణ ప్రభుత్వంలో హోంమంత్రిగా ఉన్న ఎం.పి.ప్రకాశ్ హులిగుడ్డ వద్ద పోలీస్ శిక్షణ కేంద్రాన్ని మంజూరు చేయించారు. దీనికోసం రూ.3 కోట్ల నిధులను విడుదల చేశారు. రాజకీయ మార్పులు చోటు చేసుకుని రాష్ట్రంలో యడియూరప్ప నేతృత్వంలోని భాజపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ఉమ్మడి బళ్లారి జిల్లా మంత్రులైన గాలి జనార్దన్ రెడ్డి, కరుణాకరరెడ్డి, బి.శ్రీరాములు తీవ్ర ప్రయత్నాలు చేసి, పోలీస్ శిక్షణ కేంద్రాన్ని 2009లో బళ్లారి సమీపం హగరికి తరలించి, దానికి సాయుధ రిజర్వ్ పోలీస్ శిక్షణ కేంద్రంగా పేరు పెట్టారు. హగరి వద్ద నిర్మాణానికి అక్కడి మట్టి సహకరించదని నిపుణులు తేల్చడంతో ఆ పనులు అక్కడికే వాయిదాపడ్డాయి.

✦ **మళ్లీ రెక్కలు:** పోలీస్ శిక్షణ కేంద్రం నిర్మాణానికి ఇప్పుడు మళ్లీ రెక్కలొచ్చాయి. విజయనగర జిల్లా హడగలి తాలూకా హులిగుడ్డ వద్దనే కేంద్రాన్ని నిర్మించాలని ప్రభుత్వం తుది నిర్ణయాలు తీసుకుంది. కేంద్రం నిర్మాణానికి కావాల్సిన ఇతర పనుల కోసం అవసరమయ్యే నిధులకు సంబంధించి డీపీఆర్ సిద్ధం చేయించి త్వరలో ప్రభుత్వానికి సమర్పిస్తామని విజయనగర ఎస్పీ తెలిపారు.

బైకును ఢీకొన్న ఆటో-చోదకుడి మృతి

హొసపేటె: ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొనడంతో కింద పడిన బైకు చోదకుడు రుద్రేశ్ (50) తీవ్ర గాయాలతో మృతి చెందిన ఘటన విజయనగర జిల్లా కొట్టూరులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొట్టూరు వాసి రుద్రేశ్ బైకుపైన గుడికి వెళ్తుండగా ఎదురుగా వచ్చిన ఆటో ఢీకొట్టడంతో కింద పడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడికి స్థానిక ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం కొప్పళ ఆసుపత్రికి తరలించగా, చికిత్స అందుకుంటూ మృతిచెందాడు. ప్రమాదానికి కారణమైన ఆటో చోదకుడు మారుతిపై కొట్టూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాద స్థలంలో గాయాలతో రుద్రేశ్

ప్రసంగాల జోరు.. అభ్యంతరాల హోరు

ఉభయ సభలకు వెళ్లే మార్గంలో పూల కుండీల వద్ద కర్ణాటక పటం ఆకారంలో బొమ్మల అమరిక

ఉదయమే.. నిండుగా కొలువుదీరిన ఎగువ సభ

సువర్ణసౌధ వద్దకు వచ్చే వారి కోసం ఏర్పాటు చేసిన సంగీత కచేరి

ఎగువ సభలో మాట్లాడుతున్న ఐవాన్ డిసోజా

బెళగావి, న్యూస్‌టుడే : బెళగావి వేదికగా సువర్ణసౌధలో బుధవారం కొనసాగిన ఉభయసభల సమావేశాలు ఆద్యంతం ఆసక్తిని రేకెత్తించింది. సభ్యుల హాజరు పూర్తిగా నమోదు చేయాలని స్పీకర్ యూటీ ఖాదర్ చేసిన ప్రయత్నం ఇంకా కార్యరూపం దాల్చలేదు. చర్చల వేడి బాగా పెరిగింది. అధికారపక్ష సభ్యులు, మంత్రులను భాజపా, జనతాదళ్ సభ్యులు వివిధాంశాలపై గట్టిగా నిలదీశారు. విపక్షాల వ్యతిరేకత మధ్యే ద్వేష పూరిత ప్రసంగాలను చేసే వారిని నియంత్రించే, శిక్ష విధించే ముసాయిదాను హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ దిగువ సభలో ప్రవేశపెట్టిన వేళ.. కీలక సభ్యులు సర్కారుపై ఎదురుదాడికి దిగారు. ఈ అంశంపై చర్చను అనివార్యంగా వారు ఆసక్తిగా గమనించారు. విపక్ష నేత ఆర్.అశోక్ నేతృత్వంలో భాజపా సభ్యులు గళం పెంచారు. కాంగ్రెస్ జాలీ జాలీగా ఉండిపోయారు. ఎగువ సభలో మైకులు కొంత సమయం పని చేయకపోవడంతో స్పీకర్ యూటీ ఖాదర్ 15 నిమిషాల సమయం సభను వాయిదా వేశారు. ముసాయిదాలను ప్రవేశపెడుతున్న సమయంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తలకు హెడ్‌సెట్ పెట్టుకుని దీర్ఘాలోచనలో మునిగిపోయారు. దిగువ సభలో ప్రవేశపెట్టిన అన్ని ముసాయిదాలకూ ఆమోదం లభించిందని పాలక పక్షం సంబరపడిపోయింది.

మాట్లాడుతున్న మంత్రి హెచ్.కె.పాటిల్

సభలో మంత్రి మహదేవప్ప

మంత్రి చెలువరాయస్వామి

డాక్టర్ పరమేశ్వర్

దిగువసభలో మంత్రి శివరాజ్ తంగడగి

కార్మిక శాఖ మంత్రి సంతోష్ లాడ్

సభా కలాపాలను వీక్షిస్తున్న విద్యార్థులు

ఇక దళారుల ఆటకట్టు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ప్రాంతీయ ఆర్టీఓ కార్యాలయాల్లో 24 సేవలను కంప్యూటరీకరణ చేయడంతో దళారీ వ్యవస్థ నియంత్రణకు మార్గం సుగమమైందని రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి వెల్లడించారు. సువర్ణ సౌధలో బుధవారం విధానపరిషత్ ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ సభ్యుడు ఐవాన్ డిసోజా అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ దళారులకు అవకాశం కల్పిస్తే అధికారులను బాధ్యులను చేసే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకున్నామని వివరించారు.

మాట్లాడుతున్న రవాణా మంత్రి రామలింగారెడ్డి

నియంత్రణ చర్యలు

బీఎంటీసీ విద్యుత్తు ఆధారిత బస్సులు బెంగళూరు ఇక్కట్లను సృష్టిస్తున్నాయని మంత్రి రామలింగారెడ్డి వివరించారు. నగరంలో 1952 బస్సులు రోడ్డు మధ్యలోనే నిలిచిపోకుండా, ప్రమాదాలకు గురికాకుండా నియంత్రణ చర్యలు చేపట్టామన్నారు. సభ్యుడు గోపీనాథ్ అడిగిన ప్రశ్నకు బదులుగా వివరించారు. ఈ-బస్సులకు ప్రైవేట్ డ్రైవర్లను కేంద్ర ప్రభుత్వమే నియమించినట్లు వెల్లడించారు. వారికి కేంద్రమే వేతనాలు చెల్లిస్తుందన్నారు. ఈ వాహనాల్లో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చినట్లు తెలిపారు.

పరిషత్ సభ్యులతో డీకే మాటామంతీ..

భూపరివర్తన సరళీకృతం..

యశ్వంతపుర, బెళగావి, న్యూస్‌టుడే : భూపరివర్తన నియమాలను సరళీకృతం చేస్తామని రెవెన్యూశాఖ మంత్రి కృష్ణ భైరేగౌడ తెలిపారు. సేద్యం చేసే భూములను, వ్యవసాయేతర అవసరాలకు మార్చుకునేందుకు అనుగుణంగా చట్టంలో సవరణలు చేశామని చెప్పారు. ఎమ్మెల్సీ రామోజీగౌడ అడిగిన ప్రశ్నకు ఆయన పరిషత్‌లో బదులిచ్చారు. ఆ సవరణ అమలు చేసేందుకు ఇతర శాఖలతోనూ చర్చిస్తున్నామన్నారు. చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని వివరించారు.. ఎగువ సభకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి వేర్వేరు స్థానాలకు వెళ్లి, మంత్రులు, సభ్యులతో విడివిడిగా చర్చించారు. రాష్ట్రంలో 37,48,700 మంది నిర్వాసితులు ఉన్నారని గృహ నిర్మాణ శాఖ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ పెద్దల సభలో తెలిపారు. ఆయా పథకాల కింద 7,38,881 ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టగా, వాటిలో 3,27,747 నివాసాల నిర్మాణానికి ఆమోదం లభించిందని వివరించారు.


మాట్లాడుతున్న మంత్రి కృష్ణ భైరేగౌడ

మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్

మానవ హక్కుల పరిరక్షణ సమష్టి బాధ్యత

మాట్లాడుతున్న న్యాయమూర్తి రాజేష్ ఎన్.హొసమని. చిత్రంలో త్రివేణి, మన్నెం శ్రీనివాసులు, వెంకటేశ్వరరావు

బళ్లారి, న్యూస్‌టుడే: మానవ హక్కులకు భంగం కలగకుండా వాటిని రక్షించాలని న్యాయమూర్తి, న్యాయసేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి రాజేష్ ఎన్.హొసమని పేర్కొన్నారు. బళ్లారి న్యాయసేవా ప్రాధికార సంస్థ, మహిళ-శిశు అభివృద్ధి శాఖ, జిల్లా మహిళ రక్షణ శాఖ, బళ్లారి బెస్ట్ పాఠశాల, కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని న్యాయమూర్తి ప్రారంభించి మాట్లాడారు. జీవితంలో మానవ హక్కులు ప్రతి విషయంలో ఉపయోగపడుతాయి. వాటిని రక్షిస్తూ పాటించాలన్నారు. బాలల సంరక్షణ చట్టాల గురించి వివరించారు. మక్కళ కల్యాణ సమితి అధ్యక్షురాలు త్రివేణి బాలల హక్కులు, రక్షణపై విద్యార్థులకు వివరించారు. ప్రధానాచార్యుడు వెంకటేశ్వరరావు, కార్యదర్శి మన్నెం శ్రీనివాసులు, ఉప ఆచార్యులు, శ్రీనివాసరెడ్డి, అధికారులు మంజునాథ్, చెన్నప్ప, పాటీల్, ఈశ్వర్‌రావు, విజయలక్ష్మి, మల్లికార్జున మఠపతి పాల్గొన్నారు.

హొసపేటె, న్యూస్‌టుడే: మానవ హక్కుల సంరక్షణ సమష్టి బాధ్యత అని డీసీ కవితా మన్నికేరి తెలిపారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బుధవారం జిల్లాపాలనా భవనంలో ఏర్పాటు చేసిన మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. స్వేచ్ఛగా జీవించడం, తనకు ఇష్టమైన ధర్మంలో కొనసాగడం, ఉచితంగా విద్యనందుకోవడం లాంటి హక్కులను రాజ్యాంగం మనకు ఇచ్చింది. 1948లో ఐక్యరాజ్య సమితి మానవ హక్కులను అంగీకరించిందని వివరించారు. బుద్ధ, బసవణ్ణ, అంబేడ్కర్, గాంధీజీ మానవహక్కులపై తీవ్ర పోరాటం చేశారని గుర్తు చేశారు. హంపీ కన్నడ వర్సిటీ ఆచార్య వెంకటగిరి దళవాయి, జిల్లా పంచాయతీ ఉపకార్యదర్శి కె.తిమ్మప్ప, కన్నడ,సాంస్కృతిక శాఖ సహాయక సంచాలకుడు సిద్ధలింగేశ రంగణ్ణనవర్ పాల్గొన్నారు.

మానవ హక్కులను పరిరక్షిస్తామని అధికారులతో కలిసి ప్రతినబూనుతున్న డీసీ కవితా మన్నికేరి

వేలాడితేనే..వేళకు వెళ్తాం!

హగరిబొమ్మనహళ్లి హనసి వైపు వెళ్తున్న బస్సు ద్వారంలో వేలాడుతున్న విద్యార్థులు

హొసపేటె, న్యూస్‌టుడే: రోడ్డు రవాణా సంస్థ (ఆర్.టి.సి.)అంటే ఈ ప్రాంతంలో ఓ ప్రతీతి ఉంది. ఆర్ అంటే రాదు, టీ అంటే తెలియదు, సీ అంటే చెప్పలేం. సమయానికి సరిగ్గా బస్సులు అందుబాటులో లేకపోవడం, వచ్చినా ప్రయాణికులతో కిక్కిరిసిపోవడంతో బస్సుల పనితీరుపైన కల్యాణ కర్ణాటక ప్రజలు వ్యంగ్యంగా ఈ ప్రతీతి సిద్ధం చేశారు. ఇప్పటికీ ఈ ప్రాంతాల్లో సమయానికి సరిగ్గా బస్సులు రాకపోవడం, ప్రయాణికులు, పాఠశాల విద్యార్థులు వేళకు గమ్యం చేరుకోకపోవడం సర్వసాధారణ దృశ్యాలు. విజయనగర జిల్లాలో వెనుకబడిన తాలూకా హగరిబొమ్మనహళ్లిలో ఈ సమస్య విపరీతంగా ఉంది. తండాలు, చిన్న గ్రామాలతో నిండిన ఈ తాలూకాలో నేటికీ చాలా ప్రాంతాలకు బస్సుల్లేవు. విద్యార్థులు తాలూకా, ఫిర్కా కేంద్రాలకు చదువుకోవటానికి వెళ్లాలంటే అదో సాహసమే. బుధవారం ఇదే తాలూకా హనసిలో ఉన్న మాధ్యమిక పాఠశాలకు వెళ్లేందుకు చుట్టూ గ్రామాల విద్యార్థులు చేసిన ఫీట్లు, తీసుకున్న రిస్కు ఎంతవారినైనా ఒళ్లు జలదరించేలా చేస్తోంది. సుమారు 20 మంది విద్యార్థులు, విద్యార్థినులు ఆర్టీసీ బస్సు మెట్లమీద వేలాడుతూ హనసి చేరుకున్నారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరలైంది. ప్రజలు ఆర్టీసీ అధికారులకు శాపనార్థాలు పెడుతున్నారు.

హిందూ సంఘ ప్రముఖుడు పునీత్ కెరెహళ్లిపై కేసు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : చెత్తను ఏరుకునే జహంగీర్ ఆలం అనే వ్యక్తిపై దాడి చేసిన ఆరోపణలపై హిందూ సంఘానికి చెందిన కార్యకర్త పునీత్ కెరెహళ్లి, అతని అనుచరులపై చెన్నమ్మనకెరె అచ్చుకట్టు ఠాణా పోలీసులు కేసులు నమోదు చేసి బుధవారం అరెస్టు చేశారు. మయన్మార్‌కు చెందిన ఆలం తన భార్య, పిల్లలతో కలిసి కగ్గలిపురలోని ప్రపంచ సంస్థ నిరాశ్రితుల ఏజెన్సీలో ఉంటున్నాడు. ఆదాయం కోసం చెత్తను ఏరుకునేవాడు. పునీత్ తమను తాము పరిచయం చేసుకుంటూ, నువ్వు దేశంలోకి అక్రమంగా ప్రవేశించావంటూ, ఇష్టం వచ్చినట్లు కొట్టి వెళ్లారు. బాధితుని ఫిర్యాదుతో నిందితులపై కేసు నమోదు చేసి, వారి కోసం గాలింపు చేపట్టారు.

దిగొచ్చిన యాజమాన్యం

ఆందోళన విరమించిన కార్మికులు

బళ్లారి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ఎండీసీకి వ్యతిరేకంగా 13 రోజులుగా ఏఐయూటీయూసీ కార్మిక సంఘాలు చేస్తున్న నిరవధిక సత్యాగ్రహంతో అధికారులు దిగొచ్చారు. డిమాండ్లు పరిష్కరిస్తామని భరోసా ఇవ్వడంతో కార్మికులు బుధవారం ఆందోళన విరమించారు. సంస్థ పరిధిలోకి వచ్చే పెల్లెట్, బెనిఫిషియేషన్ ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న తాత్కాలిక కార్మికులను తొలగించారు. దీన్ని నిరసిస్తూ కార్మిక సంఘాల నేతృత్వంలో కార్మిక నేతలు, కార్మికులు ఆందోళనబాట పట్టారు. తొలగించిన కార్మికులు అందరికి ఉపాధి కల్పిస్తాం. తమ పరిధిలో ప్లాంట్లు మార్చి చివరి నాటికి ఉత్పత్తి ప్రారంభమవుతుంది. కార్మికులకు విడతల వారీగా ఉపాధి కల్పిస్తామని లిఖిత ఒప్పందం పత్రంపై అధికారులు సంతకాలు చేసి వాటిని అందజేశారు. లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్, ఎమ్మెల్యే ఇ.అన్నపూర్ణ పూర్తిగా సహకరించడంతోనే సాధ్యమైందన్నారు. ఆందోళనలో కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సోమశేఖర్, సభ్యులు దేవదాసు, డా.ప్రమోద్, హులిగేష్, సంతోష్, మంజునాథ్, రాజప్ప, బసవరాజ్, దేవా, అవినాష్ పాల్గొన్నారు.

ఆందోళనలో కార్మికులు, చిత్రంలో కార్మిక సంఘం సభ్యులు

భూగర్భ జలాల పెంపుతోనే మనుగడ సాధ్యం

భూగర్భ జలాల పెంపుపై సిద్ధం చేసిన కరపత్రాలను విడుదల చేస్తున్న ప్రధానాచార్యుడు యడవల్లి బసవరాజ్, నిపుణులు, అధ్యాపకులు

బళ్లారి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖ, బళ్లారి బి.ఐ.టి.ఎం. కళాశాల, కేంద్ర భూగర్భజల మండలి, సివిల్ ఇంజినీరింగ్ విభాగం సంయుక్తంగా కళాశాలలో భూగర్భ జల నిర్వహణపై ఏర్పాటు చేసిన కార్యశాలను కేంద్ర భూగర్భ జల మండలి ప్రాంతీయ సంచాలకుడు కృష్ణమూర్తి ప్రారంభించి మాట్లాడారు. ప్రతి నీటిబొట్టు విలువైందని, వాననీటిని భూమిలోకి ఇంకించి, భూగర్భ జలాల పెంపుపై పలు పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భూగర్భ జలశాఖల సహకారంతో విద్యా సంస్థలు పరిశోధనలు చేపట్టాయన్నారు. సాంకేతిక వివరాలు, సవాళ్లపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. బి.ఐ.టి.ఎం. కళాశాల ప్రధాన ఆచార్యుడు డా.యడవల్లి బసవరాజ్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. తమ కళాశాలలోనే భూగర్భ జలాలు పెంచి విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివరిస్తున్నట్లు తెలిపారు. అధికారి ఆంజనేయులు కర్ణాటకలో వాతావరణ వైవిధ్యం, నీటి మట్టం, నాణ్యత అనే అంశాలపై వివరించారు. డా.గోపినాథ్ మాట్లాడుతూ స్థిరమైన భూగర్భ జలాల కోసం గ్రామ స్థాయిలో భూగర్భ జల వనరుల అంచనా, నిర్వహణ అనే అంశంపై వివరించారు. అధికారి బసంత్, శాస్త్రవేత్త దవితురాజ్, గోబినాథ్, మహమ్మద్ ఖాలిద్, తదితరులు పాల్గొన్నారు.

బెంగళూరు విపణిలో మహా యంత్రం

పనితీరును ప్రదర్శిస్తున్న భారీ యంత్రం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : నిర్మాణ రంగానికి ఉపయుక్తమయ్యే 52 టన్నుల కార్యాచరణ చేపట్టే యంత్రాన్ని జేసీబీ సంస్థ బెంగళూరు విపణిలో బుధవారం విడుదల చేసింది. ఇది భారత్‌లో అతి పెద్ద వాహనమని సంస్థ ముఖ్య కార్యనిర్వాహక అధికారి దీపక్ శెట్టి తెలిపారు. నగర శివార్లలోని బెంగళూరు అంతర్జాతీయ వస్తు ప్రదర్శన కేంద్రంలో నిర్వహిస్తున్న ఎక్స్‌కాన్-2025లో 52 టన్నుల యంత్రంతో పాటు, పది రకాల నూతన ఉత్పత్తులను విడుదల చేశారు. నిర్మాణాలు, గనుల్లో తవ్వకాలకు ఉపయోగపడే బ్యాక్, ఫ్రంట్ లోడర్లకు దేశీయ మార్కెట్లతో పాటు దక్షిణాసియా, ఆఫ్రికా, ఆగ్నేయాసియా ప్రాంతంలోని 135 దేశాలకు ఎగుమతి చేస్తున్నామని ఆయన వివరించారు. ఇటీవల విడుదల చేసిన హైడ్రోజన్ చాలిత జెన్‌సెట్‌కు చక్కని డిమాండ్ ఉందని పేర్కొన్నారు.

హంపీ భూగర్భ శివాలయంలో అపశ్రుతి

పురాతన స్తంభం కోసివేత, తరువాత మాయం

హంపీలోని భూగర్భ శివాలయం

హంపీలోని భూగర్భ శివాలయం మరమ్మతు సమయంలో ఊడిపడిన మంటపం స్తంభం. ప్రస్తుతం మాయమైంది

హొసపేటె, న్యూస్‌టుడే: కమలాపుర నుంచి హంపీ వెళ్లే మార్గంలోని భూగర్భ శివాలయం ఆధునికీకరణ పనుల్లో గుత్తేదారు, పురావస్తుశాఖ అధికారుల నిర్లక్ష్యంతో అపశ్రుతి చోటుచేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. శివాలయంలోని మంటపాల ఆధునికీకరణ, మరమ్మతు సమయంలో కార్మికులు పురాతన మంటపానికి చెందిన ఓ రాతి స్తంభాన్ని యంత్రంతో కోసి తొలగించారు. కొందరు స్థానికులు ఈ ఘటన తాలూకా వీడియో క్లిప్పింగులు, ఫొటోలను తీసి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేయడంతో, కోసితీసిన స్తంభాన్ని గుత్తేదారు మాయం చేశారు. హంపీలో ఈ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై కర్ణాటక రక్షణ వేదిక జనసేనాకు చెందిన శివకుమార్ అనే వ్యక్తి గుత్తేదారు, కేంద్ర పురావస్తుశాఖపై హంపీ పోలీస్ ఠాణాలో ఫిర్యాదు కూడా చేశారు. హంపీలో స్మారకాల్ని మరమ్మతు, ఆధునికీకరణ చేయాలన్న యంత్రాలను వాడరాదన్న నియమాలు ఉన్నాయి, గుత్తేదారు యంత్రాలను వాడి ఆధునికీకరణ పనులు చేపట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పనులను పర్యవేక్షించాల్సిన కేంద్ర పురావస్తుశాఖ అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో, కోసి తీసిన స్తంభాన్ని గుత్తేదారు మాయం చేశారని, విచారణ చేపట్టి ఇద్దరిపైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై విచారణ చేస్తున్నామని హంపీ పోలీసులు తెలిపారు.

‘ఈ -పౌతి అభియాన్’ను సద్వినియోగపర్చుకోండి

పింఛను మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్న అదనపు జిల్లా పాలనాధికారి

కంప్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ‘ఈ- పౌతి అభియాన్’ను రైతులు సద్వినియోగపర్చుకోవాలని బళ్లారి అదనపు జిల్లా పాలనాధికారి మహ్మద్ జుబేర్ సూచించారు. కంప్లి తాలూకా ఎమ్మిగనూరులో బుధవారం జరిగిన ‘ఈ -పౌతి అభియాన్, ‘పింఛన్ అభియాన్’ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎమ్మిగనూరు గ్రామంలో 361 పహణీలు మరణించిన వారి పేర్ల మీద ఉన్నాయి. ఈ పహణీలకు పంట నష్టం, బీమా పరిహారం వంటి ప్రభుత్వ సదుపాయాలు అందవు.. రైతులు స్వయంగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి పహణీల పేర్లు మార్చాలనుకుంటే కొంత సమయం పడుతుంది. ఇప్పుడు ప్రభుత్వం ఈ అభియాన్ పేరిట పేర్ల మార్పునకు అవకాశం కల్పించింది. అలాగే భర్త, తండ్రి వంటి పేర్లు లేక ఒకే పేరు ఉన్న పహణీలు గ్రామంలో 196 ఉన్నాయి. వీరు సరైన ఆధారాలు చూపించి భర్త, తండ్రి వంటి పేర్లు రాయించుకోవాలని సూచించారు ఈ అభియాన విషయమై నేను గ్రామాన్ని దత్తత తీసుకున్నానని తెలిపారు. అర్హులకు పింఛను మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. తహసీల్దార్ మంజు నాయక్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

(c) eenadu

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

విద్యార్థులకు ప్రమాణ పత్రాల అందజేత

పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కారటగి, న్యూస్‌టుడే: కారటగి పూర్వ ప్రైమరీ స్థాయి ప్రతిభా కారంజీలో స్థానిక శాంతి నికేతన్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. వేషధారణ, జానపద నృత్యం, భక్తి గీతాలు, తదితర పోటీల్లో ఐదుగురు ప్రథమ, 11 మంది ద్వితీయ, ఆరుగురు విద్యార్థులు తృతీయ స్థానాల్లో నిలిచారు. పాఠశాల ఆవరణలో బుధవారం విజేతలకు ప్రమాణ పత్రాలు అందించి అభినందించారు. పాఠశాల పాలక మండలి సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంప్లిలో నిర్మల తుంగభద్ర అభియాన జాగృతి

జాగృతి కార్యక్రమంలో పాల్గొన్న నిర్మల తుంగభద్ర అభియాన ప్రతినిధులు, రైతు సంఘం నాయకులు

కంప్లి, న్యూస్‌టుడే: నిర్మల తుంగభద్ర అభియాన మూడో విడత జలజాగృతి - జన జాగృతి పాదయాత్ర బుధవారం కంప్లిలో జరిగింది. అభియాన ప్రతినిధులు, రైతు సంఘం నాయకులు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తహసీల్దార్, పోలీస్ ఠాణా తదితర కార్యాలయాల్లో జాగృతి నిర్వహించారు. అభియాన సంచాలకుడు డాక్టర్ బసవరాజ నేసరగి, రైతు సంఘం రాష్ట్ర కార్యాధ్యక్షుడు బి.వి.గౌడ, తాలూకా కార్యాధ్యక్షుడు కొట్టూరు రమేశ్ పాల్గొన్నారు.

హొసపేటె హోంగార్డు అధికారికి కేంద్ర పతకం

హోంగార్డు కమాండెంట్ గిరీశ్

హొసపేటె, న్యూస్‌టుడే: ఉత్తమ సేవలకుగాను హొసపేటె హోంగార్డు కమాండెంట్ ఎస్.ఎం.గిరీశ్‌కు కేంద్ర హోంశాఖ నుంచి కాంస్య పతకం లభించింది. సుమారు 20 ఏళ్ల నుంచి ఆయన హొసపేటెలో అధికారిగా సేవలందిస్తున్నారు. శాంతి, భద్రతల పరిరక్షణ, బందోబస్తుల సమయంలో పోలీస్ శాఖతో సమన్వయం సాధించి, అత్యవసర సందర్భాల్లో చురుగ్గా వ్యవహరించి ప్రజల భద్రతకు నడుం బిగించడంలో ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ పతకానికి ఎంపిక చేశారు. రాష్ట్ర డీజీపీ ప్రశాంత్‌కుమార్ ఠాకూర్ ప్రత్యేకంగా ఉత్తరం రాసి ఆయన్ను అభినందించారు. శనివారం బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో పతకం అందుకున్నారు.

75 అంగన్‌వాడీల్లో ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు

కార్యకర్తలకు శిక్షణ లేక ఇబ్బందులు

బళ్లారి, న్యూస్‌టుడే: మహిళా-శిశు అభివృద్ధి శాఖ జిల్లాలో 75 అంగన్‌వాడీ కేంద్రాల్లో నవంబరు 28న ఎల్‌కేజీ, యూకేజీ (ప్రాథమిక పూర్వ విద్య) తరగతులను ప్రారంభమయ్యాయి. ప్రాథమిక పూర్వ విద్యలో విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించడం పేదలు, సామాన్య ప్రజలకు భారమైంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఆరేళ్లలోపు బాలల కోసం అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ తరగతులను ప్రారంభించారు. బళ్లారి జిల్లా వ్యాప్తంగా 75 అంగన్‌వాడీ కేంద్రాలను గుర్తించి వాటిలో నవంబరు 28న ప్రయోగాత్మకంగా తరగతులను ప్రారంభించారు. రెండో విడతలో కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ తర్వాత మిగిలిన కేంద్రాల్లో ప్రారంభించడానికి సిద్ధం చేసుకుంటున్నారు.

దేవినగరలోని కేంద్రంలో బొమ్మలతో విద్యార్థులకు బోధన

అధికారుల పర్యవేక్షణ లోపం

ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ కరవై ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని కేంద్రాలకు కార్యకర్తలు సరైన సమయంలో హాజరుకాకపోవడంతో పిల్లలను తీసుకుని వచ్చిన తల్లిదండ్రులు కేంద్రాల వద్ద ఆటలాడిస్తున్న దృశ్యాలు 'న్యూస్‌టుడే' పరిశీలనలో కనిపించాయి. ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు ప్రారంభమైన, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎలాంటి మార్పులు కనిపించలేదు. విద్యార్థులు సమవస్త్రాలు, సంచులు, పుస్తకాలు కనిపించలేదు. కేంద్రాలకు పూర్తి స్థాయిలో విద్యార్థులు రావడం లేదు.

తాలూకాల వారీగా కేంద్రాలు

బళ్లారి జిల్లాలో ఐదు తాలూకాలు ఉండగా కంప్లి విజయనగర వ్యాప్తిలోకి ఉంది. మిగిలిన నాలుగు తాలూకాల్లో మొత్తం 75 కేంద్రాల్లో తరగతులను ప్రారంభించారు. వాటిలో బళ్లారి గ్రామీణ-23, బళ్లారి నగరం-20, సండూరు-18, సిరుగుప్ప-14, అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు ప్రస్తుతం పదో తరగతి నుంచి పీజీ పూర్తి చేసిన వారు ఉన్నారు. 75 మంది కార్యకర్తలను ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. సొంత భవనాల్లో 72, ఒకటి అద్దె భవనంలో, రెండు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ప్రారంభించారు. వాటిలో 686 మంది బాలురు, 653 మంది బాలికలు మొత్తం 1339 మంది విద్యాభ్యాసం చేస్తున్నారు.

సమవస్త్రాలు, బ్యాగ్, పుస్తకాల వితరణ

ఎల్‌కేజీ, యూకేజీ తరగతులను అంగన్‌వాడీ కార్యకర్తలు ఛాలెంజ్‌గా తీసుకున్నారు. మూడేళ్ల నుంచి ఆరేళ్లలోపు పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను బోధించనున్నారు. కేంద్రాలకు వచ్చే విద్యార్థులు పౌష్టికాహారంతో పాటు ఉచిత శిక్షణ, సమవస్త్రాలు, సంచి, పుస్తకాలను అందజేయనున్నారు. త్వరలో ఎంపికైన అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి సిద్ధమయ్యారు.

అంగన్‌వాడీ కార్యకర్త రాకపోవడంతో పిల్లలను ఊపుతున్న తల్లి

త్వరలో శిక్షణ ప్రారంభిస్తాం

జిల్లా వ్యాప్తంగా వివిధ తాలూకాల్లో 75 అంగన్‌వాడీ కేంద్రాలను గుర్తించి ఎల్‌కేజీ, యూకేజీ తరగతులను ప్రారంభించాం. ప్రస్తుతం విధులు నిర్వహించే కార్యకర్తలు ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేశారు. వారికే ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో బోధన చేయడానికి అనుకూలంగా ఉంటుంది. **- రామకృష్ణనాయక్, మహిళా-శిశు అభివృద్ధి శాఖ ఉపనిర్దేశకుడు, బళ్లారి**

కంప్లిలో వీధి కుక్కల గుర్తింపు

సమావేశంలో పాల్గొన్న పురసభ ముఖ్యాధికారి ఇతర అధికారులు

కంప్లి, న్యూస్‌టుడే: న్యాయస్థానం ఆదేశం మేరకు వీధి కుక్కల సంతాన నియంత్రణ కోసం పట్టణంలో వాటిని గుర్తించే కార్యక్రమం జరుగుతుందని కంప్లి పురసభ ముఖ్యాధికారి మల్లికార్జున తెలిపారు. కంప్లిలో బుధవారం ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధి ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, ఆసుపత్రులు, సంత మార్కెట్ తదితర చోట్ల ఉంటున్న కుక్కల గుర్తింపు కార్యక్రమం జరుగుతుంది. బ్యానర్ ప్రదర్శన, చెత్త సేకరణ వాహనం ద్వారా ప్రచారం చేస్తున్నాం. షెడ్ ఏర్పాటు చేసి సంతాన నియంత్రణ శస్త్ర చికిత్స ద్వారా వాటి సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేస్తాం. వీధి కుక్కలను పెంచాలనుకునే వారు పురసభ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. పశు వైద్యాధికారి డాక్టర్ కె.యు.బసవరాజ్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ ప్రకాశ్ బాబు, జీవన స్వాతి, ప్రాణి దయ సంఘం జిల్లా సభ్యుడు దేవి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్డీఎంసీ అధ్యక్షుడిగా తిమోతి

ఆనెగుంది నూతన ఎస్డీఎంసీ అధ్యక్షున్ని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

గంగావతి, న్యూస్‌టుడే: ఆనెగుంది ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎస్డీఎంసీ అధ్యక్షునిగా రంగాపురకు చెందిన తిమోతి ఎన్నికయ్యారు. సభ్యులుగా హొన్నప్పనాయక్, ఈశప్ప, నాగరాజ్, నాగరాజ్, రాఘవేంద్ర, బడేసాబ్, సుజాత, సుశీలాబాయి, పూర్ణిమా, కార్యదర్శిగా ప్రధానోపాధ్యాయుడు విజయ కుమార్ ఎన్నికయ్యారు. వీరు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

భక్తిశ్రద్ధలతో మౌనేశ్వర జయంతి

ఊరేగింపులో పాల్గొన్న మహిళలు మౌనేశ్వర సేవా ట్రస్టు సభ్యులు

కారటగి, న్యూస్‌టుడే: కారటగిలో రెండు రోజులుగా జరుగుతున్న జగద్గురువు మౌనేశ్వర జయంతి బుధవారం ముగిసింది. మంగళ వాయిద్యాలు, ముత్తయిదువులు వెంటరాగా ఉదయం పురసభ కార్యాలయం నుంచి మౌనేశ్వర చిత్రపటాన్ని ఆలయం వరకు ఊరేగించారు. ఆలయంలో అభిషేకం, తదితర పూజలు నిర్వహించారు. స్వామీజీలు, మౌనేశ్వర సేవా ట్రస్టు సభ్యులు, సముదాయ ప్రజలు పాల్గొన్నారు.

అంటువ్యాధులతో జాగ్రత్త

జన జాగృతి కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఆరోగ్య శిక్షణ అధికారి రాజానాయ్క

చెళ్లకెర (చిత్రదుర్గం), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో అంటువ్యాధులు వ్యాపించకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఆరోగ్య శిక్షణ అధికారి రాజానాయ్క పేర్కొన్నారు. బుధవారం మఠద కురుబరహట్టి గ్రామంలో అంటువ్యాధులపై జన జాగృతి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటువ్యాధులను నియంత్రించవచ్చన్నారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. తాలూకా ఆరోగ్య శిక్షణ అధికారి మూగప్ప, జబ్బార్, ఆశా, జనస్నేహి ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు అనిల్‌కుమార్, ఉపాధ్యక్షుడు గణేశ్ పాల్గొన్నారు.

13న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

మాన్వి, న్యూస్‌టుడే: ఈ నెల 13న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శివకుమార్ చల్మల్ తెలిపారు. బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన సంఘం సభ్యులతో కలిసి మాట్లాడారు. స్థానిక టీఏపీసీఎంఎస్ మైదానంలో ఉదయం 11గంటలకు సంకల్ప దివ్యాంగుల ఒక్కూట ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కల్మఠ విరూపాక్ష పండితారాధ్య స్వామి, సెయింట్ మేరీస్ చర్చి ఫాదర్ విన్సెంట్ సురేశ్, ముస్లిం మత పెద్ద సయ్యద్ సజ్జద్ మత్వాలే సాన్నిధ్యం వహిస్తారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే హంపయ్యనాయక్ ప్రారంభిస్తారని తెలిపారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

10-12-2025 (ఉ. 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1622.49	1629.41
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	484	3,624
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	15,110	5,173
నీటి నిల్వ (టి.ఎం.సి)	62.715	91.868

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

ధార్వాడ ఘటన దారుణం

ధార్వాడ ఘటనపై పట్టణంలో నిరసన తెలుపుతున్న ఏఐడీఎస్ఓ ప్రతినిధులు

హొసపేటె, న్యూస్‌టుడే: హక్కుల కోసం ధార్వాడలో నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువకులను పోలీసులు అరెస్టు చేయడం దారుణమని అఖిల భారత ప్రజాస్వామ్య విద్యార్థి సంఘటన (ఏఐడీఎస్ఓ) ప్రముఖులు దుయ్యబట్టారు. బుధవారం పట్టణంలో ప్రతినిధులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆందోళనకు నేతృత్వం వహించిన రవికిరణ్, ఉమాదేవి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ధార్వాడలో ఐదు రోజుల క్రితం యువకులు, విద్యార్థులు చేపట్టిన ఆందోళనను పోలీసులు అణగదొక్కే ప్రయత్నాలు చేశారని ధ్వజమెత్తారు. అరెస్టు చేసినవారిపైన పలు కేసులు వేయడం దారుణమన్నారు. దేశ జనాభాలో 60 శాతం యువకులే ఉన్నారు, వారి హక్కులను కాలరాసే అన్ని ప్రయత్నాలను ప్రభుత్వాలు చేస్తున్నాయని మండిపడ్డారు. కె.చంద్ర, ఆకాశ్, జ్ఞానేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సామాజిక నాటకం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి ఆలాప సంగీత కళా ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నడవి మొరార్జీ దేశాయి వసతి పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ట్రస్ట్ అధ్యక్షుడు రమణప్ప భజంత్రి, ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు నాలుగు గోడల మధ్య చదువులకు పరిమితం కాకుండా.. సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల్లోనూ రాణించాలన్నారు. ప్రతిభావంత విద్యార్థులను గుర్తించి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సిరిగేరి మంజునాథ బృందం ప్రదర్శించిన సామాజిక నాటకం ఆకట్టుకుంది. విద్యార్థుల సాంస్కృతిక- ఆలాప సంగీత కళా ట్రస్ట్ ఆధ్వర్యంలో సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు సంతోష్, సుపుత్ర, శశిధర, తిప్పణ్ణ, బసవరాజ్, నందిని, హొన్నూరప్ప పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు

స్పీడ్ స్కేటింగ్‌లో జాతీయ పోటీలకు ఎంపిక

చెళ్లకెర (చిత్రదుర్గం), న్యూస్‌టుడే: చెళ్లకెరలోని ఇండియన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న జీవన్ ఆర్‌ఎస్ అనే విద్యార్థి శివమొగ్గలో స్పీడ్ స్కేటింగ్ సంఘం నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని కంచు పతకాన్ని గెలుపొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంతోష్ కుమార్ తెలిపారు.

స్పీడ్ స్కేటింగ్‌లో జాతీయ పోటీలకు ఎంపికైన జీవన్

బుధవారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. రానున్న జనవరి నెలలో చెన్నైలో జరుగనున్న జాతీయ పోటీల్లో పాల్గొనడానికి జీవన్ ఎంపికయ్యాడు. జీవన్‌ను కోచ్ రవికుమార్, పాఠశాల క్రీడల సంచాలకులు గోవిందరాజు, పరిపాలనాధికారి రఘుచందన్, తదితరులు అభినందించారు.

బీఎంసీఆర్‌సీలో వైద్యులను నియమించరూ

బళ్లారి, న్యూస్‌టుడే: బెళగావి విధానపరిషత్ సమావేశంలో ఎమ్మెల్సీ ఏచరెడ్డి సతీష్ ఉమ్మడి బళ్లారి జిల్లాలో వివిధ అభివృద్ధి పనులపై ప్రశ్నించారు. ప్రధానంగా కల్యాణ కర్ణాటకలో రోగులకు సంజీవనిగా మారిన బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రంలో 288 మంది వైద్య నిపుణులు, 858 మంది ఆరోగ్య సిబ్బంది, సాంకేతిక నిపుణులు, దంత వైద్య కళాశాల, ఆసుపత్రిలో 23 వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేసి రోగులకు మెరుగైన చికిత్స అందజేయాలని వైద్య విద్యాశాఖ మంత్రి డా.శరణప్రకాష్ ఆర్.పాటీల్‌ను కోరారు. దీనిపై మంత్రి సమాధానం ఇస్తూ బి.ఎం.సి.ఆర్.సి.కి మొత్తం 450 మంది వైద్యులను నియమించుకోవడానికి అనుమతి ఇచ్చాం. కేవలం 162 మందిని మాత్రమే భర్తీ చేశారు. 1,071 సిబ్బంది ఖాళీలను మంజూరు చేయగా, వారిలో మంది 213 సిబ్బంది మాత్రమే చేరారు. ఐదేళ్లలో 32 మంది వైద్య నిపుణులు, 31 మంది ఇతర సిబ్బంది విశ్రాంతి పొందారు. దంత వైద్య కళాశాల, ఆసుపత్రిలో 47 మంది వైద్యులకుగాను 24 మందే మాత్రమే చేరారని సమాధానం ఇచ్చారు. బీఎంసీఆర్‌సీ, దంత వైద్య కళాశాలల్లో రిజర్వేషన్ ప్రకారం భర్తీ చేసి రోగులకు మెరుగైన చికిత్స అందజేస్తామని భరోసా ఇచ్చారు.


విధానపరిషత్‌లో ఎమ్మెల్సీ ఏచరెడ్డి సతీష్

స్కేట్ బోర్డింగ్‌లో చిచ్చరపిడుగు హశ్విత్

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు వెంకటేశ్వర క్యాంపునకు చెందిన మల్లిన విశ్వచైతన్య, శామిని దంపతుల తనయుడు హశ్విత్ స్కేట్ బోర్డింగ్‌లో మొదటి ర్యాంకులో నిలిచి బంగారు పతకాన్ని అందుకున్నాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంలో జరిగిన 63వ నేషనల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్‌లో ఈ ఘనత సాధించాడు. ఈ బాలుడు తాలూకా తెలుగు ప్రముఖుడు మల్లిన శేషగిరిరావుకు మనుమడు. ఏడేళ్ల హశ్విత్ హైదరాబాదులోని ఓ స్కూలులో రెండో తరగతి చదువుతున్నాడు. స్కేటింగ్‌పై మక్కువ చూపడంతో తల్లిదండ్రులు రెండేళ్లుగా తర్ఫీదును ఇప్పిస్తున్నారు. విశాఖపట్నం ఉడా పార్కులో కేంద్ర ప్రభుత్వ యువజన మంత్రిత్వ శాఖ, రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఈ నెల 5 నుంచి 15 వరకూ ఏర్పాటు చేసిన 63వ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. ఆరు నుంచి ఎనిమిదేళ్ల వయసు విభాగంలో జరిగిన స్కేట్ బోర్డింగ్‌లో హశ్విత్ మొత్తం మూడు రౌండ్లలో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. లీడర్ బోర్డుపై హశ్విత్ 6.13 స్కోరు నమోదు చేసి ప్రథమ ర్యాంకులో నిలవగా.. ద్వితీయ, తృతీయ ర్యాంకుల బాలురు వరుసగా 3.23, 3.20 స్కోర్లు మాత్రమే సాధించగలిగారు. హశ్విత్ సాధనకు తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బంగారు పతకంతో హశ్విత్

ప్రశాంత ఎన్నికలకు చర్యలు

హొసపేటె, న్యూస్‌టుడే: విజయనగర జిల్లాలో జరిగే సీతారామ తండా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి తెలిపారు. బుధవారం ఆమె గ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. పంచాయతీ పరిధిలో మొత్తం 8 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. 9నుంచి నామపత్రాల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఇప్పటికే గ్రామంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశాము. ఎన్నికల కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించామని తెలిపారు. తండా ప్రజలే ఎక్కువ సంఖ్యలో ఉన్న ఈ గ్రామంలో ఓటరు జాగృతి కార్యక్రమాలు కూడా చేపడతామని తెలిపారు. 21న ఎన్నికలు, 24న ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. అదనపు డీసీ బాలకృష్ణప్ప, తహసీల్దార్ శ్రుతి మళ్లప్పగౌడ్రు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే సీతారామ తండాలో పర్యటించి పరిస్థితిని సమీక్షిస్తున్న డీసీ కవితా మన్నికేరి

దురలవాట్లకు దూరంగా ఉండండి

సింధనూరు, న్యూస్‌టుడే: యువత నిగ్రహశక్తిని పెంచుకుని దురలవాట్లకు దూరంగా ఉండి, చదువుపై ధ్యాసపెడితే ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు పడతాయని సింధనూరు డీఎస్పీ చంద్రశేఖర్ విద్యార్థులకు హితవు పలికారు. స్థానిక వీసీబీ పీయూ కళాశాల, నేషనల్ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు బుధవారం పోలీసు శాఖ ఏర్పాటు చేసిన ప్రమాదాల నియంత్రణ మాసాచరణ కార్యక్రమంలో భాగంగా చర్చాపోటీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కళాశాల విద్యార్థులు తమ తదుపరి జీవితాన్ని అందంగా మలచుకోవాలంటే చదువుపై శ్రద్ధ అవసరమని చెప్పారు. చెడు అలవాట్ల వైపు నడిస్తే వాటికే బానిసలైపోతారని హెచ్చరించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. పాటిల్ విద్యాసంస్థల కార్యదర్శి ఆర్.సి.పాటిల్, వీసీబీ, నేషనల్ విద్యాసంస్థల అధ్యక్ష, కార్యదర్శులు అశోక్, చంద్రశేఖర్ బెన్నూరు, ప్రాచార్యులు రామలింగయ్య, నాగరాజ్ పత్తార్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ చంద్రశేఖర్

విద్యార్థులకు సామాజిక స్పృహ అవసరం

శిబిరాన్ని ప్రారంభిస్తున్న కుబేరప్ప స్వామీజీ

మాన్వి, న్యూస్‌టుడే: విద్యార్థులు సామాజిక స్పృహ కల్గి ఉండాలని రేణుకా ఎల్లమ్మదేవి శక్తిపీఠం కుబేరప్ప స్వామీజీ పేర్కొన్నారు. తమ్మాపూర్‌లో కల్మఠ పదవీ పూర్వ కళాశాల 2025-26 ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు స్వచ్ఛత, ఆరోగ్యం, పొదుపు పట్ల గ్రామీణులకు జన జాగృతి, అవగాహన కల్పించాలన్నారు. సామాజికాభివృద్ధికి దోహదపడేలా విద్యార్థులు కృషి చేయాలన్నారు. ప్రిన్సిపల్ ఎస్.ఎస్.పాటిల్, కార్యక్రమాధికారి నరసణ్ణనాయక్, తమ్మాపూర్ గ్రామపంచాయతీ సభ్యురాలు లక్ష్మీ, ఎస్‌డీఎంసీ అధ్యక్షుడు ఉరుకుందప్ప, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

అందరికీ జీవించే హక్కుంది

మాట్లాడుతున్న న్యాయమూర్తి అశోక్ ఆర్.హెచ్.

సిరుగుప్ప, న్యూస్‌టుడే: సమాజంలో గౌరవంగా జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని న్యాయమూర్తి అశోక్ ఆర్.హెచ్. పేర్కొన్నారు. చట్ట సేవా సమితి, న్యాయవాదుల సంఘం, ప్రభుత్వ యంత్రాంగం సంయుక్తంగా కెంచనగుడ్డ గ్రామ పరిధిలో మొరార్జీ వసతి పాఠశాలలో బుధవారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని ఆచరించారు. న్యాయవాదులు, అధికారులతో కలిసి మొక్కకు నీరు పోసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూప్రపంచంలో పుట్టిన ప్రతి వ్యక్తికీ స్వచ్ఛందంగా జీవించే హక్కు, బలవంతుడు, బలహీనుడు అనే భేదభావం లేకుండా జీవించే హక్కు, చదువుకునే హక్కు, కనీస సౌకర్యాలు పొందే హక్కు, మన అస్తిత్వం కాపాడుకునే హక్కు, తదితర హక్కులు నాగరిక సమాజంలో ఏర్పడ్డాయి. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఉప్పార వెంకోబ, ఉపాధ్యక్షుడు షరీఫ్‌సాబ్, కార్యదర్శి శివకుమార్, ప్రభుత్వ న్యాయవాది శివరాజ్, న్యాయవాదులు, సాంఘిక సంక్షేమ శాఖ సహాయక నిర్దేశకులు రాఘవేంద్ర వర్మ, సిద్ధయ్య పాల్గొన్నారు.

పుట్టుకతో మానవహక్కులు సంక్రమిస్తాయి

కొప్పళలో మానవహక్కుల దినోత్సవంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

గంగావతి: ప్రతి మనిషికీ పుట్టుకతో మానవ హక్కులు సంక్రమిస్తాయని కొప్పళ పాలనాధికారి సురేశ్ హిట్నాళ అన్నారు. ఆయన బుధవారం కొప్పళలో ప్రపంచ మానవహక్కుల దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి మనిషికి రాజ్యాంగ, శాసనబద్ధ, వ్యక్తిగత హక్కులు ఉంటాయన్నారు. వీటిని కాపాడుకోవడం అందరి బాధ్యత అన్నారు. హక్కులతోపాటు బాధ్యతలు సైతం ముఖ్యమన్నారు. రాజ్యాంగంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించారన్నారు. ఇప్పటికీ పలుచోట్ల అస్పృశ్యత ఆచరణ కనిపించడం పట్ల విచారం వ్యక్తంచేశారు. ఇది మానవహక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందన్నారు. న్యాయమూర్తి మహాంతేశ దరగద, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎంపీ కణవి, ఎస్పీ రామ్ అరసిద్ధి, అదనపు జిల్లాధికారి సిద్రామేశ్వర పాల్గొన్నారు.

14న విధానసభ స్పీకర్ బళ్లారికి రాక

బళ్లారి, న్యూస్‌టుడే: కర్ణాటక విధానసభ స్పీకర్ యు.టి.ఖాదర్ ఫరీద్ ఈ నెల 14న బళ్లారి జిల్లాకు రానున్నారు. ఆరోజు ఉదయం 9.50 గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి ఉదయం 10.40 గంటలకు సండూరు తాలూకా తోరణగల్లు విమానాశ్రయానికి చేరుకుని విశ్రాంతి తీసుకుంటారు. మధ్యాహ్నం 3 గంటలకు రోడ్డు మార్గాన కురుగోడు పట్టణంలోని నిర్వహిస్తున్న ఉరుసులో పాల్గొంటారని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

యు.టి.ఖాదర్

(c) eenadu

మఠాధిపతితో చెన్నయ్య చర్చలు?

మంగళూరు, న్యూస్‌టుడే : ధర్మస్థలలో వందలాది మృతదేహాలను ఖననం చేశానని ప్రకటించుకున్న ఒకప్పటి పారిశుద్ధ్య కార్మికుడు చెన్నయ్య గతంలో ఒక మఠాధిపతితో గంటకు పైగా చర్చలు జరిపాడని సహ కార్యకర్త మహేశ్ శెట్టి తిమరోడి వెల్లడించారు. పుత్తూరులో తనను కలుసుకున్న విలేకరులతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళితే నిందితులకు శిక్ష విధించేందుకు ఆయన చర్యలు తీసుకుంటారని మఠాధిపతి హామీ ఇచ్చారని చెప్పారు. ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసినా, ఇప్పటి వరకు అసలు నిందితులను పట్టుకోవడంలో విఫలమైనట్లు పెదవి విరిచారు. ఫిర్యాదుదారులనే వేధించేందుకే ప్రయత్నిస్తోందని విమర్శలు గుప్పించారు.

'ఉచిత' హామీలతో ప్రమాదం

హాసన, న్యూస్‌టుడే : ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ ఉచితాలంటూ చేస్తున్న ప్రకటనలు, ఇస్తున్న హామీలతో ఒకరోజు చట్టసభ ప్రతినిధులకే ఎదురు దెబ్బ తగిలే ప్రమాదం ఉందని ప్రముఖ న్యాయవాది దేవరాజేగౌడ హెచ్చరించారు. అధికార పార్టీ సభ్యులందరినీ అనర్హులుగా ప్రకటిస్తే, ఇతర సభ్యులు కూడా అధికారాన్ని కోల్పోతారని, మళ్లీ ఎన్నికలకు వెళ్లవలసి వస్తుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఉచిత హామీలను ప్రశ్నిస్తూ వేసుకున్న అర్జీని పరిగణనలోకి తీసుకుని సర్వోన్నత న్యాయస్థానం ఇప్పటికే ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు తాఖీదులు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇకపై భవిష్యత్తులో ఎవరూ ఉచిత హామీలు ఇవ్వకుండా సర్వోన్నత న్యాయస్థానం కట్టడి చేయవలసిన అవసరం ఉందన్నారు.

నిప్పులతో భక్తుల ఆటలు

హాసన, న్యూస్‌టుడే : మొక్కులు తీర్చేందుకు హనుమ భక్తులు ఒంటిపైకి నిప్పుల బంతులు విసురుకున్నారు. చెన్నరాయపట్టణ తాలూకా మడబ గ్రామంలోని ఆలయం వద్ద భక్తులు నిప్పుల బంతులు వేయించుకుని మొక్కు తీర్చుకున్నారు. వివాహం, సంతానభాగ్య, చర్మరోగం, భూవివాదాలు, వ్యాపారవృద్ధి తదితరాలకు సంబంధించి భక్తులు మొక్కుకుంటారు. మొక్కు తీరిన అనంతరం ఇలా ఒంటిపై నిప్పుల బంతులు విసిరించుకుంటారు. ఈ వీడియోలు ఇప్పుడు వైరల్‌గా మారాయి.

బాలికను సతాయించిన యువకులకు కటకటాలు

మండ్య, న్యూస్‌టుడే : ఆర్టీసీ బస్సును అడ్డగించి తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థినిని ప్రేమిస్తున్నామంటూ వేధించిన కిరణ్, గిరీశ్ అనే యువకులను కిక్కేరి ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు వడ్డరహళ్లి గ్రామానికి చెందిన వారు. బస్సును అడ్డగించిన యువకులు, బస్సు దిగి తమతో రావాలని ఒత్తిడి చేశారు. ప్రయాణికులు కొందరు వీడియోలు తీసి, పోలీసులకు పంపించారు.

ప్రసంగాల జోరు.. అభ్యంతరాల హోరు

ఉభయ సభలకు వెళ్లే మార్గంలో పూల కుండీల వద్ద కర్ణాటక పటం ఆకారంలో బొమ్మల అమరిక

ఉదయమే.. నిండుగా కొలువుదీరిన ఎగువ సభ

సువర్ణసౌధ వద్దకు వచ్చే వారి కోసం ఏర్పాటు చేసిన సంగీత కచేరి

ఎగువ సభలో మాట్లాడుతున్న ఐవాన్ డిసౌజా

బెళగావి, న్యూస్‌టుడే : బెళగావి వేదికగా సువర్ణసౌధలో బుధవారం కొనసాగిన ఉభయసభల పర్వం ఆద్యంతం ఆసక్తిని రేకెత్తించింది. సభ్యుల హాజరు పూర్తిగా నమోదు చేయాలని స్పీకర్ యూటీ ఖాదర్ చేసిన ప్రయత్నం ఇంకా కార్యరూపం దాల్చకపోయినా.. చర్చల వేడి బాగా పెరిగింది. అధికారపక్ష సభ్యులు, మంత్రులను భాజపా, జనతాదళ్ సభ్యులు వివిధాంశాలపై గట్టిగా నిలదీశారు. విపక్షాల వ్యతిరేకత మధ్యే ద్వేష పూరిత ప్రసంగాలు చేసే వారిని నియంత్రిస్తూ, శిక్ష విధించే ముసాయిదాను హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ దిగువ సభలో ప్రవేశపెట్టిన వేళ.. కీలక సభ్యులు సర్కారుపై ఎదురుదాడికి దిగారు. ఈ అంశంపై చర్చను అన్నివర్గాల వారూ ఆసక్తిగా గమనించారు. విపక్ష నేత ఆర్.అశోక్ నేతృత్వంలో భాజపా సభ్యులు గళం పెంచారు. ఖజానా ఖాళీఖాళీ కాగా.. కాంగ్రెస్ జాలీ జాలీగా ఉందని ఎద్దేవా చేశారు. ఎగువ సభలో మైకులు కొంత సమయం పని చేయకపోవడంతో స్పీకర్ యూటీ ఖాదర్ 15 నిమిషాల సమయం సభను వాయిదా వేశారు. ముసాయిదాలను ప్రవేశపెడుతున్న సమయంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తలకు హెడ్‌సెట్ పెట్టుకుని దీర్ఘాలోచనల్లో మునిగిపోయారు. దిగువ సభలో ప్రవేశపెట్టిన అన్ని ముసాయిదాలకూ ఆమోదం లభించిందని పాలక పక్షం సంబరపడిపోయింది.

సభా కలాపాలను వీక్షిస్తున్న విద్యార్థులు

మాట్లాడుతున్న మాజీ మంత్రి

సభలో మంత్రి మహదేవప్ప

మంత్రి చెలువరాయస్వామి

డాక్టర్ పరమేశ్వర్

దిగువసభలో మంత్రి శివరాజ్ తంగడగి

కార్మిక శాఖ మంత్రి సంతోశ్ లాడ్

ఇక దళారుల ఆటకట్టు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ప్రాంతీయ ఆర్టీఓ కార్యాలయాల్లో 24 సేవలను కంప్యూటరీకరణ చేయడంతో దళారీ వ్యవస్థ నియంత్రణకు మార్గం సుగమమైందని రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి వెల్లడించారు. సువర్ణ సౌధలో బుధవారం విధానపరిషత్ ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ సభ్యుడు ఐవాన్ డిసౌజా అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ దళారులకు అవకాశం కల్పిస్తే అధికారులను బాధ్యులను చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దరఖాస్తులనూ ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకున్నామని వివరించారు.

మాట్లాడుతున్న రవాణా మంత్రి రామలింగారెడ్డి

నియంత్రణ చర్యలు

బీఎంటీసీ విద్యుత్తు ఆధారిత బస్సులు బెంగళూరు ఇక్కట్లను సృష్టిస్తున్నాయని మంత్రి రామలింగారెడ్డి వివరించారు. నగరంలో 1952 బస్సులు రోడ్డు మధ్యలోనే నిలిచిపోకుండా, ప్రమాదాలకు గురికాకుండా నియంత్రణ చర్యలు చేపట్టామన్నారు. సభ్యుడు గోపీనాథ్ అడిగిన ప్రశ్నకు బదులుగా వివరించారు. ఈ-బస్సులకు ప్రైవేట్ డ్రైవర్లను కేంద్ర ప్రభుత్వమే నియమించినట్లు వెల్లడించారు. వారికి కేంద్రమే వేతనాలు చెల్లిస్తుందన్నారు. ఈ వాహనాల్లో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చినట్లు తెలిపారు.

పరిషత్ సభ్యులతో డీకే మాటామంతీ..

భూపరివర్తన సరళీకృతం..

యశ్వంతపుర, బెళగావి, న్యూస్‌టుడే : భూపరివర్తన నియమాలను సరళీకృతం చేస్తామని రెవెన్యూశాఖ మంత్రి కృష్ణ బైరేగౌడ తెలిపారు. సేద్యం చేసే భూములను, వ్యవసాయేతర అవసరాలకు మార్చుకునేందుకు అనుగుణంగా చట్టంలో సవరణలు చేశామని చెప్పారు. ఎమ్మెల్సీ రామోజీగౌడ అడిగిన ప్రశ్నకు ఆయన పరిషత్‌లో బదులిచ్చారు. ఆ సవరణ అమలు చేసేందుకు ఇతర శాఖలతోనూ చర్చిస్తున్నామన్నారు. చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని వివరించారు.. ఎగువ సభకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి వేర్వేరు స్థానాలకు వెళ్లి, మంత్రులు, సభ్యులతో విడివిడిగా చర్చించారు. రాష్ట్రంలో 37,48,700 మంది నిర్వాసితులు ఉన్నారని గృహ నిర్మాణ శాఖ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ పెద్దల సభలో తెలిపారు. ఆయా పథకాల కింద 7,38,881 ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టగా, వాటిలో 3,27,747 నివాసాల నిర్మాణానికి ఆమోదం లభించిందని వివరించారు.

మాట్లాడుతున్న మంత్రి కృష్ణ బైరేగౌడ

మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్

హత్య కేసుల్లో రక్తపరీక్షలే కీలకం

బెంగళూరు (కృష్ణరాజపుర), న్యూస్‌టుడే : హతులు, దాడుల్లో గాయపడిన వారి రక్తం నమూనాలను సేకరించడం, వాటిని పరీక్షించి, రికార్డులో నమోదు చేయడాన్ని తప్పనిసరి చేయాలని పోలీసు డైరెక్టర్ జనరల్, శాంతిభద్రతల విభాగం పోలీసులు, న్యాయశాఖ అధికారులను జస్టిస్ ఆర్.దేవదాస్, జస్టిస్ బి.మురళీధర్ పాయ్ ఆదేశించారు. హత్య సమయంలో నిందితుల నుంచి జప్తు చేసుకున్న వస్తువులు, దుస్తులపై ఉన్న రక్తం మరకలను కూడా పరీక్షిస్తే హత్యకు సంబంధించిన మరిన్ని ఆధారాలను కచ్చితపరచుకోవచ్చని పేర్కొన్నారు. గదగ జిల్లా నరేగల్ పోలీసు ఠాణా పరిధికి చెందిన భీమప్ప రైల్వే పోర్టరు. పుష్కరం కిందట ఉమ అనే అనే యువతిని వివాహం చేసుకున్నాడు. ఆమె మరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకుందని 2019 జనవరి 6న హత్య చేశాడు. విచారణ పూర్తి చేసిన దిగువ న్యాయస్థానం అతనికి జీవిత ఖైదు, భార్యపై క్రౌర్యాన్ని ప్రదర్శించినందుకు అదనంగా మరో రెండేళ్ల కారాగార శిక్షను, రూ.5 వేల జరిమానా విధిస్తూ 2021 డిసెంబరు 30న తీర్పు ఇచ్చింది. తీర్పును ప్రశ్నిస్తూ భీమప్ప ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. మృతుని కుమార్తె, ఇరుగుపొరుగులు ఇచ్చిన సాక్ష్యాన్ని పరిగణనలోకి తీసుకుని దిగువ కోర్టు ఇచ్చిన ఆదేశాలు రద్దు చేయాలని నిందితుని తరఫు న్యాయవాది వేసుకున్న అర్జీని ధర్మాసనం తోసిపుచ్చింది.

చెరకు మద్దతుధరపై స్టే ఇచ్చేందుకు నిరాకరణ

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : రైతుల నుంచి కొనుగోలు చేసే ఒక మెట్రిక్ టన్ను చెరకుకు రూ.3350 మద్దతు ధరను ప్రకటిస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను ప్రశ్నిస్తూ వచ్చిన అర్జీపై స్టే ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ప్రభుత్వ ఆదేశాలను ప్రశ్నిస్తూ సౌత్ ఇండియా షుగర్ మిల్స్ అసోసియేషన్, రేణుకా షుగర్స్, జెమ్ షుగర్స్, కేపీఆర్ షుగర్స్, గోదావరి రిఫైనరీ చక్కెర పరిశ్రమల నిర్వాహకులు అర్జీ వేసుకున్నారు. దీనిపై తదుపరి విచారణను జస్టిస్ సూరజ్ గోవిందరాజ్ ఈనెల 17కు వాయిదా వేశారు.

రాగిపిండి యంత్రంలో నలిగిపోయిన చెయ్యి

చామరాజనగర, న్యూస్‌టుడే : రాగి పిండి యంత్రంలో నాగమ్మ అనే వృద్ధురాలి ఎడమ చెయ్యి చిక్కుకుని రెండుగా ముక్కలైంది. కొళ్లేగాల తాలూకా సత్తేగాల గ్రామ పరిధి ముడిగుండ గ్రామంలో మంగళవారం సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. తెగిన చేతితోనే ఆమెను కొళ్లేగాలలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి చామరాజనగర సిమ్స్‌కు తీసుకువెళ్లి చేర్పించారు. చేతిని మళ్లీ అతికించడం సాధ్యం కాదని చెప్పి, చికిత్స కొనసాగించారు.

కారు ఢీకొని వృద్ధుడి మృతి

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : హెబ్బాళ ఉపరితల వంతెన సమీపంలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో అస్లాం (78) అనే వృద్ధుడు మరణించాడు. మంగళవారం అర్ధరాత్రి రోడ్డు దాటుతున్న సమయంలో వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే మరణించారు. పరారీలో ఉన్న కారు డ్రైవరు కోసం హెబ్బాళ ట్రాఫిక్ ఠాణా పోలీసులు గాలింపు తీవ్రం చేశారు.

మరో ప్రమాదంలో టెకీ..

● స్నేహితునితో కలిసి బైకుపై వెళుతున్న సమయంలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో దీపక్ కుమార్ (33) అనే టెకీ మరణించాడు. అతని స్నేహితుడు కుమార్ చిన్నపాటి గాయాలతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. రహదారి పక్కన నిలిపి ఉంచిన లారీని మంగళవారం రాత్రి వెనుక నుంచి వేగంగా వెళ్లి ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. చిక్కజాల ట్రాఫిక్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నకిలీ దాఖలాలతో నిధులు పక్కదారి

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : వసంతనగరలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అభివృద్ధి మండలి కార్యాలయంపై లోకాయుక్త అధికారులు మంగళవారం దాడి చేశారు. రాత్రి పొద్దు పోయేంత వరకు కార్యాలయంలో సోదాలు చేపట్టారు. ఆయా పథకాలకు రూ.5 లక్షల వరకు రాయితీపై రుణాలు ఇస్తున్న మండలిలో నకిలీ దాఖలాలతో రూ.10 కోట్ల నగదును పక్కదారి పట్టించారని వచ్చిన ఆరోపణలతో దాడులు చేశారు. కార్యాలయం నుంచి పలు దస్త్రాలు జప్తు చేసుకున్నామని ఎస్పీ శివప్రకాశ్ దేవరాజ్ తెలిపారు.

ఆశ్రమ ఆధిపత్యం కోసం అక్క- తమ్ముడి సవాల్

మండ్య, న్యూస్‌టుడే : శ్రీరంగపట్టణ తాలూకా బెళగొళ సమీపంలో కావేరి నది ద్వీపంలో ఉన్న భంభం మఠం పేరిట నిర్వహిస్తున్న సర్వధర్మ ఆశ్రమంపై హక్కుల కోసం అక్క, తమ్ముడి మధ్య గొడవలు మొదలయ్యాయి. పీఠాధ్యక్షుని స్థానం కోసం అక్క మమతమ్మ- తమ్ముడు కరణ్ కబీర్ గొడవకు దిగారు. భక్తులు, అనుయాయిలు తలో గ్రూపులో చేరిపోయారు. తన తమ్ముడు తనను, అనుచరులను కొట్టి ఆశ్రమం నుంచి పంపించాడని మమతమ్మ ఆరోపించింది. ఆశ్రమం వెలుపల దీక్ష ప్రారంభించింది. తన సోదరునిపై చర్యలు తీసుకోవాలని శ్రీరంగపట్టణ గ్రామీణ ఠాణాలో ఫిర్యాదు చేయడంతో బుధవారం దర్యాప్తు ప్రారంభమైంది.

మల్లెపూల నాడులో పోలీస్ శిక్షణ కేంద్రం

హొసపేటె, న్యూస్‌టుడే: విజయనగర జిల్లా హడగలి తాలూకా హులిగుడ్డ ప్రాంతంలో పోలీస్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే కర్ణాటక పోలీస్ గృహనిర్మాణ కార్పొరేషన్ ఇంజినీర్లు, విజయనగర ఎస్పీ స్థల పరిశీలన చేసి, ఆమోదముద్ర వేశారు. హడగలి తాలూకా హులిగుడ్డ ప్రాంతానికి సమీపంలోని శివలింగనహళ్లిలో శిక్షణ కేంద్రం కోసం వంద ఎకరాల భూమిని ఖరారు చేశారు.

● 2006లో అప్పటి సంకీర్ణ ప్రభుత్వంలో హోంమంత్రిగా ఉన్న ఎం.పి.ప్రకాశ్ హులిగుడ్డ వద్ద పోలీస్ శిక్షణ కేంద్రాన్ని మంజూరు చేయించారు. దీనికోసం రూ.3 కోట్ల నిధులను విడుదల చేశారు. రాజకీయ మార్పులు చోటు చేసుకుని రాష్ట్రంలో యడియూరప్ప నేతృత్వంలోని భాజపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ఉమ్మడి బళ్లారి జిల్లా మంత్రులైన గాలి జనార్దన్ రెడ్డి, కరుణాకరరెడ్డి, బి.శ్రీరాములు తీవ్ర ప్రయత్నాలు చేసి, పోలీస్ శిక్షణ కేంద్రాన్ని 2009లో బళ్లారి సమీపం హగరికి తరలించి, దానికి సాయుధ రిజర్వ్ పోలీస్ శిక్షణ కేంద్రంగా పేరు పెట్టారు. హగరి వద్ద నిర్మాణానికి అక్కడి మట్టి సహకరించదని నిపుణులు తేల్చడంతో ఆ పనులు అక్కడికే వాయిదాపడ్డాయి. పోలీస్ శిక్షణ కేంద్రం నిర్మాణానికి ఇప్పుడు మళ్లీ రెక్కలొచ్చాయి.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	55
క్యారెట్-	70
బీరకాయలు-	55
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	80
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	55
టమాటా(సాధారణ)-	45
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(మాములు)-	20
వెల్లుల్లి-	140
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120
పండ్లు, ఫలాలు ధరలు	
వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	265
గ్రీన్ ఆపిల్-	325
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	30
ఆరంజి-	95
బత్తాయి-	65

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

సువర్ణసౌధ ముంగిట ఆందోళనల పర్వం

బెళగావి, న్యూస్‌టుడే : శీతాకాలం శాసనసభ సమావేశాల్లో భాగంగా బుధవారం ఉభయ సభల్లో చర్చలు నిరంతరాయంగా కొనసాగాయి. సభ వెలుపల ఆందోళనకు తావివ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని నగర పోలీస్ కమిషనర్ భూషణ్ బోర్సే తెలిపారు. ఆల్ కర్ణాటక స్టేట్ స్టూడెంట్ అసోసియేషన్ (అక్సా) ధర్నా చేసేందుకు అనుమతులు ఇవ్వలేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సభ లోపల, వెలుపల పరిస్థితులను పోలీసు డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎంఏ సలీం బుధవారం పరిశీలించారు. పంచమసాలి లింగాయతలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ సువర్ణ సౌధను ముట్టడించేందుకు వస్తున్న ఆందోళనకారులను పోలీసులు అడ్డుకున్నారు. జయమృత్యుంజయ స్వామి నేతృత్వంలో ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేశారు. వారి ఆందోళనకు భాజపా మద్దతు పలికింది.

'లైంగిక పటుత్వం' పేరిట వంచన

జప్తు చేసుకున్న నగదును పరిశీలిస్తున్న కొత్వాలు సీమంత్ కుమార్ సింగ్, డీసీపీ అనిత హద్దణ్ణవర్

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : లైంగిక సమస్యను పరిష్కరిస్తామని ఒక సాఫ్ట్‌వేర్ ఇంజినీరును వంచించి రూ.48 లక్షలు కొట్టేసిన గుజరాత్‌కు చెందిన విజయ్ చిత్తోడియా, మనోజ్ సింగ్ అనే వ్యక్తులను జ్ఞానభారతి ఠాణా పోలీసులు బుధవారం అరెస్టు చేశారని నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్ సింగ్ వెల్లడించారు. వీరి నుంచి జప్తు చేసుకున్న నగదును కమిషనర్ కార్యాలయంలో బుధవారం ప్రదర్శించారు. ఆ కేసు వివరాల్లోకి వెళితే.. ఒక టెకీకి 2023లో వివాహమైంది. లైంగిక సమస్యలకు కెంగేరిలోని ఆసుపత్రిలో చికిత్స పొందేవాడు. రహదారి పక్కన లైంగిక సమస్యలకు శీఘ్ర పరిష్కారం.. అని ప్రకటన చూసి, ఒక టెంటులోకి వెళ్లాడు. అక్కడ విజయ్ గురూజీ అనే వ్యక్తి అతని సమస్యను ఆలకించాడు. యశ్వంతపుర ఔషధ దుకాణంలో రూ.1.60 లక్షలు నగదు చెల్లించి, ఒక గ్రాము తూకం ఉన్న 'దేవరాజ బూటి' పేరున్న ఔషధాన్ని కొనుగోలు చేసుకోవాలని సూచించాడు. అప్పటి నుంచి వేర్వేరు ఔషధాలు, చికిత్సల పేరిట అతని నుంచి నగదును రాబట్టుకున్నాడు. చికిత్స మధ్యలో నిలిపితే మరణిస్తావంటూ భయపెట్టాడు. ఈ సమయంలో రక్త పరీక్షలు చేయించుకోగా, తన మూత్రపిండాల ఆరోగ్యం పాడైందని ఆ బాధితుడు గుర్తించి, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మొదట నకిలీ గురూజీని అరెస్టు చేసి, అనంతరం అతని ఇద్దరి సహచరులను అరెస్టు చేశామని డీసీపీ అనితా హద్దణ్ణవర్ తెలిపారు.

దొంగలకే దొంగలు!

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇసాయి రాజ్‌ను.. అతన్ని దారి కాచి దోచుకున్న నలుగురు నిందితులను ఆవలహళ్లి ఠాణా పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. మండూరులోని ఒక ఇంట్లో ఇటీవల దొంగతనం చేసి వస్తున్న ఇసాయి రాజ్‌ను మౌనేశ్ రావు, దర్శన్, చందన్, సునీల్ అనే దుండగులు అడ్డగించి దోపిడీకి పాల్పడి పరారయ్యారు. సాంకేతిక వ్యవస్థల ఆధారంగా వారందరినీ పోలీసులు గుర్తించగలిగారు. నిందితుల నుంచి 447 గ్రాముల ఆభరణాలు, రూ.28,500 నగదు, ఒక ద్విచక్ర వాహనాన్ని జప్తు చేసుకున్నామని ఇన్‌స్పెక్టర్ రీనా సువర్ణ తెలిపారు. చోరీ సొత్తును కమిషనర్ కార్యాలయంలో ప్రదర్శించారు. ఇసాయి రాజ్‌ను అడ్డుపెట్టుకుని, మరికొన్ని ఇళ్లలో దొంగతనాలు చేశారని కొత్వాలు సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు.

వజ్రపు ఉంగరాన్ని పరిశీలిస్తున్న రీనా సువర్ణ

హంపీ భూగర్భ శివాలయంలో అపశ్రుతి

హొసపేటె, న్యూస్‌టుడే: కమలాపుర నుంచి హంపీ వెళ్లే మార్గంలోని భూగర్భ శివాలయం ఆధునికీకరణ పనుల్లో గుత్తేదారు, పురావస్తుశాఖ అధికారుల నిర్లక్ష్యంతో అపశ్రుతి చోటుచేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. శివాలయంలోని మంటపాల ఆధునికీకరణ, మరమ్మతు సమయంలో కార్మికులు పురాతన మంటపానికి చెందిన ఓ రాతి స్తంభాన్ని యంత్రంతో కోసి తొలగించారు. కొందరు స్థానికులు ఈ ఘటన తాలూకా వీడియో క్లిప్పింగులు, ఫొటోలను తీసి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేయడంతో, కోసితీసిన స్తంభాన్ని గుత్తేదారు మాయం చేశారు. హంపీలో ఈ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై కర్ణాటక రక్షణ వేదిక జనసేనాకు చెందిన శివకుమార్ అనే వ్యక్తి గుత్తేదారు, కేంద్ర పురావస్తుశాఖపై హంపీ పోలీస్ ఠాణాలో ఫిర్యాదు కూడా చేశారు. హంపీలో స్మారకాల్ని మరమ్మతు, ఆధునికీకరణ చేయాలన్న యంత్రాలను వాడరాదన్న నియమాలు ఉన్నాయి, గుత్తేదారు యంత్రాలను వాడి ఆధునికీకరణ పనులు చేపట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పనులను పర్యవేక్షించాల్సిన కేంద్ర పురావస్తుశాఖ అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో, కోసి తీసిన స్తంభాన్ని గుత్తేదారు మాయం చేశారని, విచారణ చేపట్టి ఇద్దరిపైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై విచారణ చేస్తున్నామని హంపీ పోలీసులు తెలిపారు.

హంపీలోని భూగర్భ శివాలయం



హంపీలోని భూగర్భ శివాలయం మరమ్మతు సమయంలో ఊడిపడిన మంటపం స్తంభం. ప్రస్తుతం మాయమైంది.

హిందూ సంఘ ప్రముఖుడు పునీత్ కెరెహళ్లిపై కేసు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : చెత్తను ఏరుకునే జహంగీర్ ఆలం అనే వ్యక్తిపై దాడి చేసిన ఆరోపణలపై హిందూ సంఘానికి చెందిన కార్యకర్త పునీత్ కెరెహళ్లి, అతని అనుచరులపై చెన్నమ్మనకెరె అచ్చుకట్టు ఠాణా పోలీసులు కేసులు నమోదు చేసి బుధవారం అరెస్టు చేశారు. మయన్మార్‌కు చెందిన ఆలం తన భార్య, పిల్లలతో కలిసి కగ్గలిపురలోని ప్రపంచ సంస్థ నిరాశ్రితుల ఏజెన్సీలో ఉంటున్నాడు. ఆదాయం కోసం చెత్తను ఏరుకునేవాడు. పునీత్ తమను తాము పరిచయం చేసుకుంటూ, నువ్వు దేశంలోకి అక్రమంగా ప్రవేశించావంటూ, ఇష్టం వచ్చినట్లు కొట్టి వెళ్లారు. బాధితుని ఫిర్యాదుతో నిందితులపై కేసు నమోదు చేసి, వారి కోసం గాలింపు చేపట్టారు.

బెంగళూరు విపణిలో మహా యంత్రం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : నిర్మాణ రంగానికి ఉపయుక్తమయ్యే 52 టన్నుల కార్యాచరణ చేపట్టే యంత్రాన్ని జేసీబీ సంస్థ బెంగళూరు విపణిలో బుధవారం విడుదల చేసింది. ఇది భారత్‌లో అతి పెద్ద వాహనమని సంస్థ ముఖ్య కార్యనిర్వాహక అధికారి దీపక్ శెట్టి తెలిపారు. నగర శివార్లలోని బెంగళూరు అంతర్జాతీయ వస్తు ప్రదర్శన కేంద్రంలో నిర్వహిస్తున్న ఎక్స్‌కాన్-2025లో 52 టన్నుల యంత్రంతో పాటు, పది రకాల నూతన ఉత్పత్తులను విడుదల చేశారు. నిర్మాణాలు, గనుల్లో తవ్వకాలకు ఉపయోగపడే బ్యాక్, ఫ్రంట్ లోడర్లకు దేశీయ మార్కెట్లతో పాటు దక్షిణాసియా, ఆఫ్రికా, ఆగ్నేయాసియా ప్రాంతంలోని 135 దేశాలకు ఎగుమతి చేస్తున్నామని ఆయన వివరించారు. ఇటీవల విడుదల చేసిన హైడ్రోజన్ చాలిత జెన్‌సెట్‌కు చక్కని డిమాండ్ ఉందని పేర్కొన్నారు.

పనితీరును ప్రదర్శిస్తున్న భారీ యంత్రం

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

నేత్ర పరీక్షలకు కృత్రిమ మేధస్సు సహకారం

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే: నేత్ర పరీక్షలకు తాము అభివృద్ధి చేసిన తదుపరి తరం స్మాల్ ఇన్సిషన్ లెంటిక్యూల్ ఎక్స్‌ట్రాక్షన్ (స్మైల్) లేజర్ సాంకేతికత చక్కని పనితీరును అందిస్తోందని ఆచార్య డాక్టర్ శ్రీగణేశ్ తెలిపారు. ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సుప్రియ సమక్‌తో కలిసి అధ్యయనం చేసి రూపొందించిన ఈ సాంకేతికతను వినియోగించి 1500 మందిపై నిర్వహించి క్లినికల్ అధ్యయనంలో అత్యధిక కచ్చితత్వం, చికిత్స చేయించుకున్న రోగి వేగంగా కోలుకునేందుకు అవకాశం కలిగిందన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తక్కువ కోతతో లేజర్ సాంకేతికత ద్వారా మయోపియా, మయోపిక్ ఆస్టిగ్మాటిజం దిద్దుబాటుకు కృత్రిమ మేధస్సు సహకారంతో ఈ సాంకేతికతను అభివృద్ధి చేశామని వివరించారు.

యాప్ ద్వారా ఇంటికే కోడిమాంసం

యాప్‌ను ఆవిష్కరిస్తున్న ఆచార్య ఇంద్రేష్, అధ్యక్షుడు నాగరాజు తదితరులు

బెంగళూరు(యలహంక): కోడి మాంసం కోసం ఆర్డర్ ఇచ్చిన 60నిమిషాల్లో ఇంటి వద్దకు చేర్చే విధంగా ప్రత్యేక యాప్‌ను హెబ్బాళ్‌లోని ప్రభుత్వ పశు విద్యాలయం ఆవరణలో బుధవారం ఇక్కడ రాష్ట్ర కోళ్ల పెంపకదారుల సంఘం అధ్యక్షుడు నాగరాజు, పశువిద్యాలయం కౌన్సిల్ సభ్యుడు ఆచార్య ఇంద్రేష్ తదితరులు తదితరులు కలిసి ఆవిష్కరించారు. సోమవారం మినహా ప్రతి రోజు ఉదయం8 నుంచి రాత్రి9 వరకు ఫ్రెష్ యాప్ అందుబాటులో ఉంటుందని అధ్యక్షుడు నాగరాజు తెలిపారు. బెంగళూరులో విజయవంతమైయితే మిగతా జిల్లా తాలూకా కేంద్రాల్లో యాప్ ప్రారంభిస్తామన్నారు.

హోసూరు కబుర్లు

స్వగ్రామంలో ఘనంగా రాజాజీ జయంత్యుత్సవం

రాజాజీ నివాసంలో జిల్లా కలెక్టరు, సబ్‌కలెక్టరు, ఎమ్మెల్యే, మేయరు, మురళీధరన్ తదితరులు

హోసూరు,న్యూస్‌టుడే: రాజాజీ జయంత్యుత్సవాన్ని జిల్లా యంత్రాంగం బుధవారం ఘనంగా నిర్వహించింది. దక్షిణ పినాకిని నదీ తీరంలోని తొరపల్లి అగ్రహారంలో ఆయన జన్మించారు. దేశ ఉద్ధండ నాయకులైన గాంధీ, నెహ్రూ, వల్లభ్‌భాయ్‌పటేల్, సర్వేపల్లి రాధాకృష్ణ, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ తదితర నాయకులతో ఆయన సన్నిహితంగా మెలిగారు. ఈ సందర్భంగా తొరపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టరు దినేష్‌కుమార్, సబ్‌కలెక్టరు ఆకృతి సేథి, హోసూరు ఎమ్మెల్యే వై.ప్రకాష్, మేయరు ఎస్.ఎ.సత్య, ఉప మేయరు సి.ఆనందయ్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎస్.ఎ.మురళీధరన్, డి.ఎం.కె. యువ విభాగం సహ కార్యదర్శి శ్రీనివాసన్, జిల్లా పౌరసంబంధాలు, సమాచార శాఖ అధికారి మోహన్, డి.ఎం.కె. నాయకులు తొరపల్లి రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల వితరణ

కవి తిరువళ్లువర్ పుస్తకం, జ్ఞాపికను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్

హోసూరు,న్యూస్‌టుడే: పొన్నమ్మాళ్ అప్పావుపిళ్లై స్మృత్యర్థం ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహకాలను ఆయన కుమారుడు మాజీ ఎమ్మెల్యే కె.ఎ.మనోహరన్ బుధవారం అందించారు. హోసూరు గ్రామ పంచాయతీ అధ్యక్షులుగా 35 ఏళ్ల పాటు అప్పావు పనిచేశారు. ఆయన సేవలను గుర్తించిన డి.ఎం.కె. ప్రభుత్వం హోసూరు బస్ స్టాండుకు అప్పావుపిళ్లై పేరు పెట్టింది. మున్సిపల్ కార్యాలయం ఎదుట విగ్రహం నెలకొల్పింది. పొన్నమ్మాళ్ అప్పావుపిళ్లై స్మారకార్థం పేద ప్రతిభావంత విద్యార్థులకు ఉపకార వేతనాలు వితరణ చేయడం సంప్రదాయంగా పాటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్.వి.ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటైన కార్యక్రమంలో మనోహరన్.. మహాకవి తిరువళ్లువర్ పుస్తకాలను హోసూరు, డెంకణీకోట, తాలూకాల్లోని 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా అందజేశారు.

ఆకట్టుకొంటున్న సంక్షేమ పథకాల బ్యానర్

ఆసక్తిగా తిలకిస్తున్న మహిళలు

బర్గూరు (డెంకణీకోట), న్యూస్‌టుడే: గత నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి గ్రామంలో బ్యానర్లు కట్టడంతో స్థానిక మహిళలు ఆసక్తిగా తిలకించారు. బుధవారం ఈ బ్యానర్లు బర్గూరు శివారు అచ్చంపాళయం పంచాయతి గొల్లపల్లి గ్రామంలో రెండు చోట్ల వెలిశాయి. మహిళలకు ఉచిత రుణసాయం, ఉచిత గృహ వసతి, యువకుల అభివృద్ధి సంక్షేమ పథకాలు, ఆరోగ్యం, విద్య, ఉచిత విద్యుత్తు సరఫరా, వికలాంగులకు చేయూత తదితర పథకాల గురించి అవగాహన కల్పించేందుకు బ్యానర్లు కట్టినట్లు తెలిసింది.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు కోదండ రామపురం ఆటల మైదానంలో బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ నెల 12 నుంచి 14 వరకు జరుగనున్నాయి. గ్రామీణ క్రీడ కబడ్డీని ప్రోత్సహించే లక్ష్యంతో యంగ్‌స్టర్స్ కబడ్డీ క్లబ్ ఈ పోటీలను ఏర్పాటు చేసినట్లు సంఘం అధ్యక్షుడు బి.కె.శివరాం తెలిపారు. అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారులైన ఎస్.బి.శివలింగయ్య, చిన్నస్వామిరెడ్డి స్మరణార్థం నిర్వహిస్తున్నామన్నారు. దీపపుకాంతుల్లో (ఫ్లడ్‌లైట్లు) ఈ పోటీలు జరుగనున్నాయి. శివరాం తదితరులు కబడ్డీ పోటీల కప్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ధార్మిక దత్తి శాఖ సమితి సభ్యుడు కె.ఎం.నాగరాజ్, ఎమ్మెల్యే సి.ఎస్.అశ్వత్‌నారాయణ్, మునిరత్ననాయుడు, మాజీ మేయర్ హుచ్చప్ప, అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు హొన్నప్పగౌడ, వసంత చిన్నస్వామిరెడ్డి, అశాసోమశేఖర్ పాల్గొన్నారు. 36 జట్లు పాల్గొంటున్న ఈ పోటీలో విజేత జట్టుకు రూ.75 వేలు, రన్నరప్ జట్టుకు రూ.50వేలు, మూడు, నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు రూ.25వేల నగదు పురస్కారాన్ని అందించనున్నారు.

వీఎస్ఎస్ఎన్ సంఘానికి డైరెక్టర్లు ఎన్నిక

పావగడ,న్యూస్‌టుడే: తాలూకాలోని పోతగానహళ్లి ప్రాథమిక వ్యవసాయ సేవా సహకార సంఘానికి బుధవారం జరిగిన ఎన్నికల్లో మొత్తం 12 మంది డైరెక్టర్లు ఎన్నికయ్యారు. 600 మంది ఓటర్లు 12 మంది డైరెక్టర్లను ఎన్నుకోవాల్సి ఉండగా 17 మంది పోటీలో నిలిచారు. అందులో జయరాం, సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగతా 10 డైరెక్టర్ల స్థానాలకు ఎన్నికలు జరిగినట్లు ఎన్నికల అధికారి సి.వెంకటేశ్ తెలిపారు. గెలుపొందిన వారంతా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే కావడం విశేషం.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న హమాలీలు

పావగడ,న్యూస్‌టుడే: హమాలీల సమస్యలు తీర్చాలని డిమాండు చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఏపీఎంసీ, బస్టాండు హమాలీ సంఘం (కర్ణాటక రాష్ట్ర హమాలీ కార్మికుల సమాఖ్య) బుధవారం తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి అధికారికి ఈమేరకు వినతి పత్రం అందచేశారు. ధర్నానుద్దేశించి బస్టాండ్ హమాలీ కార్మిక సంఘం కార్యదర్శి మద్లేటప్ప మాట్లాడుతూ రాష్ట్రంలోని హమాలీ కార్మికులకు మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాల మాదిరిగా ఉద్యోగ, సామాజిక భద్రత, ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా సహజ మరణానికి రూ.లక్ష, దహన సంస్కారానికి రూ.25 వేలు, పశ్చిమ బెంగాల్ తరహాలో కార్మికులకు భవిష్య నిధి, పెన్షన్ పథకాలు అమలు చేయాలన్నారు.

దరికి చేరుస్తామని దగా

పావగడ,న్యూస్‌టుడే: దంపతులిద్దరినీ దరికి చేరుస్తామని నమ్మబలికి దగా చేసిన ఘటన పట్టణ శివారులోని పళవల్లి చెరువుకట్టపై మంగళవారం మధ్యాహ్నం జరిగింది. పోలీసుల వివరాలు.. తాలూకాలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన ఆదినారాయణ, గుండమ్మ దంపతులు పళవల్లి కట్ట ఆంజనేయ స్వామి పూజారులు కావడంతో ప్రతి రోజు అక్కడికి వచ్చి పోతుంటారు. ఇది పసిగట్టిన దుండగులు పూజ ముగించుకొని తమ స్వగ్రామం పెద్దపల్లికి పోవాలని బస్ కోసం ఎదురు చూస్తున్న దంపతుల దగ్గరకు ఇద్దరు వ్యక్తులు రెండు ద్విచక్ర వాహనాల్లో వచ్చి ..మీ ఊరు మీదనే వెళుతున్నాము .. రండి..వదులుతామని నమ్మబలికి ఎక్కించుకొన్నారు. మార్గంమధ్యలో రహదారి పక్కకు మళ్లించి గుండమ్మ చెవిలోని బంగారు కమ్మలు, మంగళసూత్రాల్ని లాక్కొన్నాడు. గుండమ్మ గట్టిగా అరుస్తు పెనుగులాడడంతో సగ భాగం మంగళసూత్రం, కమ్మలతో దుండగుడు పరారయినట్లు పోలీసులు తెలిపారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

స్వదేశీ విదేశీ సమాగమం

ఎక్స్‌కాన్-2025 ప్రదర్శన షురూ

ప్రదర్శన ప్రారంభిస్తున్న పారిశ్రామికవేత్తలు

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: విజిట్ భారత్‌లో భాగంగా నగర శివార్లలోని తుమకూరు రహదారిలోని బెంగళూరు అంతర్జాతీయ వస్తు ప్రదర్శనలో ఎక్స్‌కాన్-2025 ప్రదర్శన ప్రారంభమైంది. స్వదేశీ విదేశీ కంపెనీలు తయారు చేసిన వస్తువులు, యంత్రాలు తదితర వాటిని ప్రదర్శనలో ఉంచారు. నిర్మాణరంగ వస్తువులను తయారు చేసే స్యాని ఇండియా తన యంత్రాలను ప్రదర్శనలో ఉంచారు. గనులు తవ్వకాలు హెవి డ్యూటీ ఎలక్ట్రిక్ లాజిస్టిక్స్, ఎలక్ట్రానిక్ వస్తువులను ప్రదర్శనలో ఉంచినట్లు ఆసంస్థ ఉపాధ్యక్షుడు దీపక్ గర్గ్ తెలిపారు. మట్టిలో ఉండే ఖనిజాలను వెలికి తీసే యంత్రాలను ప్రదర్శనలో ఉంచినట్లు తెలిపారు. ఉక్కు, రబ్బరు.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన పెద్ద టైర్లు, రేడియల్ టైర్లు, ఉక్కుతో తయారైన టైర్లను తిలకించేందుకు రైతులు ఆసక్తి చూపారు. వ్యవసాయ సాగుతో పాటు మట్టి తవ్వకాల్లో గ్యాలక్సీ టైర్లు ఎక్కువ మన్నిక కల్గి ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ప్రదర్శన నాలుగు రోజులు పాటు సాగుతుందన్నారు. నిర్మాణ రంగానికి సంబంధించిన సివిల్ ఇంజినీర్లు, గుత్తేదారులు, పరిశోధన విద్యార్థులు, రైతులకు ప్రదర్శన ఉపయోగకరంగా కానుంది.

ఉక్కు,రబ్బరుతో తయారైన భారీ టైర్లు

బెళగావి మైదానం భేష్

కేఎస్‌సీఏ నూతన అధ్యక్షుడు వెంకటేశ్‌ప్రసాద్

బెళగావి మైదానాన్ని పరిశీలిస్తున్న వెంకటేశ్‌ప్రసాద్ తదితరులు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: కర్ణాటక క్రికెట్ సంఘం(కేఎస్‌సీఏ)నూతన అధ్యక్షుడు, భారత క్రికెట్ జట్టు మాజీ పేసర్ వెంకటేశ్ ప్రసాద్ బుధవారం బెళగావి విచ్చేశారు. ఈ సందర్భంగా ఇక్కడ క్రీడా మైదానాన్ని సందర్శించారు. బెళగావి గ్రౌండ్ చాలా బావుందని కితాబు ఇచ్చారు. బెంగళూరు చిన్నస్వామి మైదానంలో అంతర్జాతీయస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో చర్చించామని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో చర్చిస్తామని వారు హామీ ఇచ్చినట్లు ఆయన విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి సంతోష్ మెనన్ మాట్లాడుతూ చిన్నస్వామి మైదానంలో క్రికెట్ పోటీలు జరగాలి. ఆట అభివృద్ధికి కేఎస్‌సీఏలో ఉన్న నిధులను వినియోగించుకోనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రతిభ వెలుగులోకి రావాలి. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు వేసుకున్నామని ఉపాధ్యక్షుడు సుజిత్‌సోమసుందర్ తెలిపారు. వీరితో పాటు వినయ్ మృత్యుంజయ, అవినాశ్ తదితరులు ఉన్నారు.

బాలు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: బహుభాషాల నేపథ్య గాయకుడు ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం ఒక ప్రాంతం, భాషకు చెందిన వ్యక్తి కాదని ఆయన అందరివాడని, హైదరాబాద్ రవీంద్రభారతి ఆడిటోరియంలో ఆయన విగ్రహం ఏర్పాటుకు అడ్డంకులు సృష్టించొద్దని కర్ణాటక తెలుగు ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ బొందురామస్వామి తెలంగాణ ఉద్యమకారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.

విజయవంతంగా సంగీత నృత్యోత్సవాలు

సంగీత విదుషి మహాలక్ష్మి నటరాజన్‌ను సన్మానిస్తున్న ముఖ్య అతిథులు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: ఒక వ్యక్తి ఎదుగుదల్లో గురువు కీలక పాత్ర ఉంటుందని ప్రముఖ కర్ణాటక సంగీత విదుషి మహాలక్ష్మి నటరాజన్ పేర్కొన్నారు. స్థానిక అంబాలం ఫౌండేషన్ సంస్థ మల్లేశ్వరం సేవాసదన్ ఆడిటోరియంలో రెండురోజులపాటు సంగీత నృత్యోత్సవాలను విజయవంతంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ఏర్పాటైన సమారంభంలో సన్మానం స్వీకరించి ప్రసంగించిన మహాలక్ష్మి నటరాజన్ ఏ కళనైనా ఆసక్తితో అంకితభావంతో సాధన చేస్తేనే ఉన్నత శిఖరాలను చేరుకోవటం సాధ్యమన్నారు. గురు ముఖంగా నేర్చే విద్యే పరిపూర్ణంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ కూచిపూడి నాట్య విదుషి గురు ఉషాదాతార్‌ను ముఖ్య అతిథులు సన్మానించి గౌరవించారు. సంగీత విద్వాంసుడు టి.వి.రామ్‌ప్రసాద్, ప్రముఖ భరతనాట్య విదుషి ఇందిరా కడాంబి, లలితా రామ్, ప్రమీళా గురుమూర్తి లక్ష్మి గోవిందన్, తదితర విద్వాంసులు, నృత్యకళాకారిణుల ప్రదర్శనలు చర్చాగోష్ఠులు, సంవాదాలు తదితరాల్లో ప్రముఖులతోపాటు విద్యార్థులు కూడా హాజరయ్యారు. పండిత్ అభిజిత్ బృందం, ఆనూరు అనంత కృష్ణశర్మ తదితరుల సంగీత కచేరీలు సభను విశేషంగా అలరించాయి.

ఆత్మ విశ్వాసంతో ఏదైనా సాధ్యమే!

పుస్తకాలు ఆవిష్కరించి, పూల గుత్తి అందుకుంటున్న రామ్ ప్రసాద్ మనోహర్

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే: ఆత్మ విశ్వాసం ఉంటే దేన్నైనా సాధించవచ్చని, ఐఏఎస్ అధికారి, బెంగళూరు జలమండలి అధ్యక్షుడు రామ్ ప్రసాద్ మనోహర్ విద్యార్థులకు సలహా ఇచ్చారు. తన తండ్రి పోస్ట్‌మాస్టర్ కాగా, తల్లి అంగన్‌వాడి కార్యకర్త అని, పేద కుటుంబం నుంచి వచ్చానని చెప్పారు. జీవితంలో కచ్చితమైన లక్ష్యం, కఠిన పరిశ్రమ, క్రమశిక్షణ, నిజాయతీగా వ్యవహరించడంతోనే తాను ఐఏఎస్‌గా ఎంపిక అయ్యానన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మార్గదర్శనం చేసేందుకు విజయనగర ప్రభుత్వ ఫస్ట్‌గ్రేడ్ కళాశాలలో బుధవారం నిర్వహించిన 'అస్పైర్ విత్ రామ్ ఐఏఎస్' కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. సివిల్స్‌కు సిద్ధమవుతూనే, ఒప్పంద పద్ధతిలో పశు వైద్య కళాశాలలో రోజుకు రూ.300 చొప్పున వేతనానికి చేరినట్లు తెలిపారు. చివరకు ఐఏఎస్ అయ్యానని విద్యార్థులకు వివరించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, ఆత్మ విశ్వాసాన్ని ప్రోది చేసుకుంటూ, చక్కని పుస్తకాలను చదవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శుభ, పోటీ పరీక్షల శిక్షణ విభాగం సమన్వయాధికారి డాక్టర్ ఎస్.శోభారాణి తదితరులు విద్యార్థులతో నిర్వహించిన చర్చాగోష్ఠిలో పాల్గొన్నారు.

నైతిక విలువలతో విద్యా బోధన ముఖ్యం

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి నూరున్నీసా

తుమకూరు,న్యూస్‌టుడే: పాఠ్యపుస్తకాలతో పాటు నైతిక విలువలతో కూడిన విద్యను బోధించాల్సిన అవసరం ఎంతో ఉందని జిల్లా సివిల్ న్యాయమూర్తి, జిల్లా కానూను సేవా ప్రాధికార సభ్యులు, కార్యదర్శి నూరున్నీసా అన్నారు. నగరంలోని శిర గేట్‌లోని కె.ఎస్.ఇ.ఎఫ్ కళాశాల్లో బుధవారం ఏర్పాటు చేసిన కానూను అరివు కార్యక్రమాన్ని ప్రారంభించి న్యాయమూర్తి మాట్లాడారు. మానవ హక్కుల పట్ల విద్యార్థుల్లో అవగాహనను పెంపొందించాలని లింగ తారతమ్యాలు, జాతిభేదాలు, ఆస్తులు అంతస్తులు మరచి అందరూ సమైక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. చదువుకొన్న వారు సమాజానికి ఆదర్శంగా జీవించాలన్నారు. కార్యక్రమంలో తుమకూరు తహసీల్దార్ రాజేశ్వరి నగర సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అవినాష్, జిల్లా ఆస్పత్రి డాక్టర్ ఆస్గర్ బేగ్, మానవ హక్కుల జాగృతి దళం జిల్లాధ్యక్షుడు రవీశయ్య, జాగృతి దళం రాష్ట్ర అధ్యక్షురాలు లోకేశ్వర, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా సాంస్కృతికోత్సవం

కార్యక్రమానికి హాజరైన కళాకారులు వివిధ రంగాలకు చెందిన యువత

బెంగళూరు(బాణసవాడి),న్యూస్‌టుడే: నగరంలోని రిట్జ్‌క్రా సమావేశ మందిరంలో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు యువతను ఆకట్టుకున్నాయి. స్వదేశీ, విదేశీ సాంస్కృతిక కార్యక్రమాలు ఇండియన్ సోకేక్-2025 కార్నివల్ ఆఫ్ కలర్స్ పేరుతో నిర్వహించారు. యువత వివిధ సంగీత సాంస్కృతిక కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. వర్ణరంజితమైన కార్యక్రమాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో యువతీ యువకులు వచ్చారు. యోగిస్ ఏంజెల్స్ వైమానిక వెలుగు ప్రదర్శన విశేషంగా ఆకట్టుకున్నట్లు సంచాలకుడు సిరీశ్ కూరాడా తెలిపారు. ఈ సందర్భంగా ఐకాన్ ఆఫ్ ఎక్సలెన్స్ పురస్కారాలను ప్రతిభ చూపించిన కళాకారులకు అందజేశారు.

క్రైం కార్నర్

రైతుపై దాడి చేసిన పులి

చామరాజనగర, న్యూస్‌టుడే: గుండ్లుపేట తాలూకా కుందకెరె గ్రామంలో పొలం పనులు ముగించుకుని వస్తున్న మలియప్ప (60) అనే రైతులపై పులి మంగళవారం సాయంత్రం దాడి చేసి గాయపరచింది. పశువులను మేపుకుంటూ వస్తున్న సమయంలో పొదల్లో నుంచి వచ్చిన పులి ఆయనపై దాడి చేసింది. బాధితుడు కేకలు పెట్టడం, చుట్టుపక్కల ఉన్న రైతులు, కార్మికులు కేకలు వేస్తూ రావడంతో పులి పరారైంది. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో మహదేవగౌడ అనే వ్యక్తికి చెందిన మేక పిల్లను చంపింది. తల, నుదురు, కళ్లకు గాయాలైన బాధితుడ్ని చికిత్స కోసం చామరాజనగర సిమ్స్‌లో చేర్పించారు.

ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన బాలికలు

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే: చిత్రదుర్గకు చెందిన మురుఘా మఠానికి చెందిన మఠాధిపతి, హాస్టల్ వార్డెన్ రష్మి, మఠం ప్రతినిధి ఎజె పరమశివయ్యలపై నమోదైన పోక్సో కేసును దిగువ న్యాయస్థానం కొట్టివేయడాన్ని ప్రశ్నిస్తూ బాధిత బాలికలు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. లైంగిక దౌర్జన్యానికి సంబంధించి తాము పూర్తి వివరాలను దర్యాప్తు అధికారులకు అందించినా, సెషన్స్ న్యాయస్థానం వాటిని పరిగణనలోకి తీసుకోలేదని బాలికల తరపు న్యాయవాది తెలిపారు. త్వరలో తమ అర్జీ విచారణకు వస్తుందని బాధిత బాలికలు ధీమా వ్యక్తం చేశారు.

దర్శన్‌కు టీవీ భాగ్యం

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే: నటుడు దర్శన్ బ్యారక్‌లో కారాగారం అధికారులు టీవీని ఏర్పాటు చేశారు. దిండు, కంబళి, దుప్పటి కోసం దర్శన్ పలుసార్లు న్యాయస్థానం మెట్లు ఎక్కుతూ వచ్చాడు. బెయిలుపై బయటకు వచ్చిన సమయంలో నటించిన డెవిల్ సినిమా నేడు (గురు) విడుదల కానుంది. బెంగళూరులో నేటి ఉదయం 6.30 నుంచి ప్రదర్శనలు ఉంటాయని సినిమా నిర్మాతలు ప్రకటించారు. దర్శన్, గ్యాంగ్ చేతిలో హత్యకు గురైన చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి స్వామి సమాధిని దర్శన్ అభిమానులు తవ్వి ధ్వంసం చేశారని వదంతులు వచ్చాయి. చిత్రదుర్గ జోగిమట్టి రోడ్డులోని వీరశైవ సముదాయం రుద్రభూమిలో తమ కుమారుడి భౌతిక కాయాన్ని ఖననం చేశామని రేణుకాస్వామి తండ్రి శివనగౌడ తెలిపారు. శ్మశానవాటిక అభివృద్ధి పనుల నేపథ్యంలో నిర్వాహకులు అనుమతి తీసుకుని సమాధిని తొలగించే ప్రక్రియను చేపట్టారని ఆయన స్పష్టం చేశారు. మరో వైపు డెవిల్ సినిమా విజయవంతం కావాలని నట, దర్శకుడు రిషబ్ శెట్టితో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

రహదారిపైకి వచ్చిన ఏనుగుల గుంపు

చిక్కమగళూరు, న్యూస్‌టుడే: ముత్తోడి భద్రా అభయారణ్యం పరిధిలో పాతికకు పైగా ఏనుగుల కనిపించాయి. ముత్తోడి వద్ద ఒకవైపు నుంచి మరోవైపుకు రోడ్డు దాటుతున్న ఏనుగులను చూసి వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారు. కొందరు తమ చరవాణులతో వాటిని వీడియో తీసుకున్నారు. తమపాటికి తాము అడవిలోకి వరుసగా వెళుతున్న ఏనుగుల వీడియో ఇప్పుడు స్థానికంగా వైరల్‌గా మారింది.

భూమి పూజ చేసిన కుమారుడు: స్టే తెచ్చిన తల్లి

మైసూరు, న్యూస్‌టుడే: హస్తకళా ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయాలను కల్పించేందుకు దసరా వస్తు ప్రదర్శన ఆవరణలో 6.5 ఎకరాల్లో యూనిటీ మాల్ నిర్మాణానికి ఎంపీ, రాజవంశస్థుడు యదువీర్ ఈ ఏడాది జులై 27న భూమి పూజ చేశారు. ఈ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.193 కోట్ల నిధులు సమకూర్చుతోంది. ఆ భూమి తమ ప్యాలెస్‌కు చెందిందని, అక్కడ నిర్మాణం వద్దంటూ రాజమాత ప్రమోదాదేవి న్యాయస్థానంలో దావా వేసి స్టే తెచ్చుకున్నారు.

చెప్పుల హారం వేసి ఊరేగించారు

హావేరి, న్యూస్‌టుడే: విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తు ఇవ్వవలసిన ఒక ఉపాధ్యాయుడు వారితో అనుచితంగా ప్రవర్తించాడు. సవణూరులోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలకు చెందిన ఆ బోధకుడు విద్యార్థినులను లైంగికంగా వేధించాడు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థినుల తల్లిదండ్రులు, బంధువుల బడికి వచ్చారు. ఉపాధ్యాయుడికి చెప్పులతో దండ వేసి, కొట్టుకుంటూ, ఊరేగింపుగా ఠాణా వరకు తీసుకువచ్చి, పోలీసులకు అప్పగించారు.

ప్రభాకర్ భట్‌కు జామీను

మంగళూరు, న్యూస్‌టుడే: మత ఘర్షణలు రెచ్చగొట్టేలా ప్రసంగాలు చేస్తున్న ఆరోపణలు ఎదుర్కొంటున్న సంఘ పరివార్ నాయకుడు కల్లడ్క ప్రభాకర్ భట్‌కు మంగళూరు న్యాయస్థానం ముందస్తు బెయిలు మంజూరు చేసింది. పుత్తూరులో అక్టోబరు 22న నిర్వహించిన దీపోత్సవంలో ఆయన విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారని ఈశ్వరి పద్మజ అనే మహిళ పుత్తూరు గ్రామీణ ఠాణాలో ఫిర్యాదు చేశారు. అరెస్టు భీతితో ఆయన ముందస్తు బెయిలు తెచ్చుకున్నారు.

మధ్యప్రదేశ్‌లో దొరికారు..

దావణగెరె, న్యూస్‌టుడే: వివాహాలు, శుభ కార్యక్రమాలలో దొంగతనాలకు పాల్పడి పరారైన కరణ్ వర్మ, వినీత్ సిసోడియా అనే నిందితులను మధ్య ప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లా నరసింగ్ సమీపంలో పట్టుకున్నారు. నిందితుల నుంచి రూ.51.49 లక్షల విలువైన 535 గ్రాముల ఆభరణాలను స్వాధీనం చేసుకున్నాత్త్రిమని పోలీసులు తెలిపారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసు బృందాలను ఎస్పీ ఉమా ప్రశాంత్ అభినందించారు.

పుష్కరిణిలో వృద్ధుడి మృతదేహం

ముళబాగిలు, న్యూస్‌టుడే: హొసపాళ్యకు చెందిన దేవరాజప్ప (68) మృతదేహాన్ని బుధవారం విరలకుంటి పుష్కరిణిలో కనుగొన్నారు. వారం రోజుల క్రితం కనిపించకుండా పోయిన ఆయన శవమై తేలారు. చేపలు కొరకడంతో మృతదేహం గుర్తుపట్టలేని విధంగా మారిపోయింది. దేవరాజప్పకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయింది.

నకిలీ బంగారు నిందితులపై కేసుల నమోదు

గోరంట్ల, ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: గోరంట్ల, ఓబుళదేవర చెరువులోని ఎస్‌బీఐ శాఖల్లో మంగళవారం నకిలీ బంగారంతో బ్యాంకు సిబ్బందిని మోసగించి రుణం పొందడానికి యత్నించిన ఘటనలపై రెండుచోట్లా వేర్వేరుగా కేసులు నమోదు చేసినట్లు ఎస్సైలు మల్లికార్జునరెడ్డి, రామచంద్ర తెలిపారు. గోరంట్ల బ్యాంకు సహాయ మేనేజరు ఫిర్యాదుతో బెంగళూరు యలహంకకు చెందిన శంకర, నంజుండప్పతో పాటు గోరంట్లకు చెందిన శంకర అనే నిందితులపై కేసు నమోదైంది. ఓబుళదేవరచెరువు బ్యాంకు మేనేజర్ ఏసుదాసు ఫిర్యాదుతో నలుగురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

వీటీయూ సంచాలకుడికి సత్కారం

డైరెక్టర్ సంగప్పను సత్కరిస్తున్న కమ్మవారి సంఘం పదాధికారులు, అధ్యాపకులు

బెంగళూరు(బాణసవాడి),న్యూస్‌టుడే: నగరంలోని కమ్మవారి సంఘం గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్ డైరెక్టర్, ఈసీఈ విభాగం అధ్యాపకుడు డాక్టర్ సంగప్ప, బెళగావి విశ్వేశ్వరయ్య సాంకేతిక విశ్వవిద్యాలయం డైరెక్టర్‌గా గవర్నరు థావర్‌చంద్ గహ్లోత్ నియమించారు. ఈ సందర్భంగా కె.ఎస్.సాంకేతిక విద్యాలయం యాజమాన్యం, అధ్యాపకులు కలిసి సత్కరించారు. ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఐఎస్‌టీఈ) జాతీయ మండలి సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో సాంకేతిక విద్యలో నాణ్యతను పెంచేందుకు శ్రమిస్తానని డాక్టర్ సంగప్ప తెలిపారు. కమ్మవారి సంఘం పదాధికారులు ఆయనను అభినందించారు.

కొత్త యూనియన్ ప్రకటనపై హర్షం

డెంకణీకోట న్యూస్‌టుడే: కృష్ణగిరి జిల్లాలో తాజాగా అంచెట్టి యూనియన్ ప్రకటన వెలువడ్డంతో సర్వత్రా హర్షం వ్యక్తమయింది. తళి నుంచి 14 పంచాయతీలు, కెలమంగలం యూనియన్ నుంచి 4 పంచాయతీలు కలుపుకొని మొత్తం 18 గ్రామ పంచాయతీలతో కొత్త యూనియన్‌ను బుధవారం ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి స్టాలిన్ గత సెప్టెంబరులో కృష్ణగిరి వచ్చినప్పుడు అంచెట్టిని కొత్త యూనియన్‌గా ప్రకటించారు.

డీఏఎస్‌సీబీ వాలీబాల్ పోటీల ధూంధాం

ఇండోర్ క్రీడాంగణంలో జరుగుతున్న వాలీబాల్ పోటీలు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: ఎనిమిదో అఖిలభారత డిఫెన్స్ డిపార్ట్‌మెంట్ వాలీబాల్ పోటీలను ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐడీఏఎస్ అదనపు సీజీడీఏ ఎ.ఎన్.దాస్, ప్రమోద్‌కుమార్-ఐడీఏఎస్, సీసీడీఏ ప్రారంభించారు. డిఫెన్స్ అకౌంట్స్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్-డీఏఎస్‌సీబీ ఆధ్వర్యంలో బుధవారం నుంచి ఈ పోటీలు షురూ అయ్యాయి. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ క్రమశిక్షణతో విజయం సాధ్యమన్నారు. సమగ్రత, విలువలు క్రీడలతో పాటు, విశాల దృక్పథం సంస్థకు చాలా అవసరమన్నారు. ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ సిబ్బందిలో ఐక్యత, సమగ్ర శ్రేయస్సును పెంపొందించడంలో ఈ టోర్నమెంట్ ఎంతో ఉపయోగకారన్నారు. క్రీడా నైపుణ్యమే కాక క్రమశిక్షణ, స్నేహాన్ని పెంపొందించడంలో డిపార్ట్‌మెంట్ నిబ్బద్ధతను చాటి చెబుతుందన్నారు. డీఏడీ చరిత్రలో తొలిసారిగా డ్రోన్‌లను ఉపయోగించి జెండా ఎగురవేయడం ప్రత్యేకత సంతరించుకొంది. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 21 జట్లు పాల్గొంటున్నాయి. ప్రారంభ వేడుకల్లో సర్వోదయ నేషనల్ పబ్లిక్ పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమం, కర్ణాటక బెటాలియన్‌కు చెందిన ఎన్‌సీసీ కేడెట్ల క్రమశిక్షణ ప్రదర్శన, మద్రాస్ ఇంజినీరింగ్ గ్రూపు సెంటర్ నుంచి ఆర్మీబ్యాండ్ ప్రదర్శన, విశ్రాంత ఐడీఏఎస్ అధికారులను సన్మానించడం వంటి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మూడు రోజుల పాటు ఈ పోటీలు జరుగనున్నాయని జైహింద్ అనే నినాదంలో తొలి రోజు కార్యక్రమాన్ని ముగించారు.

డ్రోన్ సాయంతో జాతీయ జెండా రెపరెపలు

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

మఠాధిపతితో చెన్నయ్య చర్చలు?

మంగళూరు, న్యూస్‌టుడే : ధర్మస్థలలో వందలాది మృతదేహాలను ఖననం చేశానని ప్రకటించుకున్న ఒకప్పటి పారిశుద్ధ్య కార్మికుడు చెన్నయ్య గతంలో ఒక మఠాధిపతితో గంటకుపైగా చర్చలు జరిపాడని సహ కార్యకర్త మహేశ్ శెట్టి తిమరోడి వెల్లడించారు. పుత్తూరులో తనను కలుసుకున్న విలేకరులతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళితే నిందితులకు శిక్ష విధించేందుకు ఆయన చర్యలు తీసుకుంటారని మఠాధిపతి హామీ ఇచ్చారని చెప్పారు. ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసినా, ఇప్పటి వరకు అసలు నిందితులను పట్టుకోవడంలో విఫలమైనట్లు పెదవి విరిచారు. ఫిర్యాదుదారులనే వేధించేందుకే ప్రయత్నిస్తోందని విమర్శలు గుప్పించారు.

యాప్ ద్వారా ఇంటికే కోడిమాంసం

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: కోడి మాంసం కోసం ఆర్డర్ ఇచ్చిన 60నిమిషాల్లో ఇంటి వద్దకు చేర్చే విధంగా ప్రత్యేక యాప్‌ను హెబ్బాళ్‌లోని ప్రభుత్వ పశు విద్యాలయం ఆవరణలో బుధవారం ఇక్కడ రాష్ట్ర కోళ్ల పెంపకదారుల సంఘం అధ్యక్షుడు నాగరాజు, పశువిద్యాలయం కౌన్సిల్ సభ్యుడు ఆచార్య ఇంద్రేష్ తదితరులు కలిసి ఆవిష్కరించారు. ఫాస్ట్‌ఫుడ్, జంక్ ఫుడ్ ఆహార పదార్థాలకు అలవాటు పడిన నేటి యువత ఆయుష్షు తక్కువవుతుందని కోడిమాంసం అన్నింటి కన్నా శ్రేష్ఠమైనదని ఆచార్య ఇంద్రేష్ తెలిపారు. సోమవారం మినహా ప్రతి రోజు ఉదయం8గంటల నుంచి రాత్రి9గంటల వరకు ఫ్రెష్ యాప్ అందుబాటులో ఉంటుందని అధ్యక్షుడు నాగరాజు తెలిపారు. బెంగళూరులో విజయవంతమైతే మిగతా జిల్లా తాలూకా కేంద్రాల్లో యాప్ ప్రారంభిస్తామన్నారు.

హత్య కేసుల్లో రక్తపరీక్షలే కీలకం

బెంగళూరు (కృష్ణరాజపుర), న్యూస్‌టుడే : హతులు, దాడుల్లో గాయపడిన వారి రక్తం నమూనాలను సేకరించడం, వాటిని పరీక్షించి, రికార్డుల్లో నమోదు చేయడాన్ని తప్పనిసరి చేయాలని పోలీసు డైరెక్టర్ జనరల్, శాంతిభద్రతల విభాగం పోలీసులు, న్యాయశాఖ అధికారులను జస్టిస్ ఆర్.దేవదాస్, జస్టిస్ బి.మురళీధర్ పాయ్ ఆదేశించారు. హత్య సమయంలో నిందితుల నుంచి జప్తు చేసుకున్న వస్తువులు, దుస్తులపై ఉన్న రక్తం మరకలను కూడా పరీక్షిస్తే హత్యకు సంబంధించిన మరిన్ని ఆధారాలను కచ్చితపరచుకోవచ్చని పేర్కొన్నారు. గదగ జిల్లా నరేగల్ పోలీసు ఠాణా పరిధికి చెందిన భీమప్ప రైల్వే పోర్టరు. పుష్కరం కిందట ఉమ అనే అనే యువతిని వివాహం చేసుకున్నాడు. ఆమె మరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకుందని 2019 జనవరి 6న హత్య చేశాడు. విచారణ పూర్తి చేసిన దిగువ న్యాయస్థానం అతనికి జీవిత ఖైదు, భార్యపై క్రౌర్యాన్ని ప్రదర్శించినందుకు అదనంగా మరో రెండేళ్ల కారాగార శిక్షను, రూ.5 వేల జరిమానా విధిస్తూ 2021 డిసెంబరు 30న తీర్పు ఇచ్చింది. తీర్పును ప్రశ్నిస్తూ భీమప్ప ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. మృతుని కుమార్తె, ఇరుగు పొరుగులు ఇచ్చిన సాక్ష్యాన్ని పరిగణనలోకి తీసుకుని దిగువ కోర్టు ఇచ్చిన ఆదేశాలు రద్దు చేయాలని నిందితుని తరఫు న్యాయవాది వేసుకున్న అర్జీని ధర్మాసనం తోసిపుచ్చింది.

శిరస్త్రాణం.. శిరోధార్యం

రాబోయే రోజుల్లో తప్పనిసరి

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ద్విచక్ర వాహన చోదకులు శిరస్త్రాణం (హెల్మెట్) ధరించాలన్న నిబంధనను అమలు చేయటానికి పోలీసుశాఖ సమాయత్తం అవుతోంది. తొలుత ప్రజల్లో అవగాహన కల్పించనున్నారు. ఇదే నెలలో జరగనున్న నేరాల నియంత్రణ మాసాచరణ కార్యక్రమంలో శిరస్త్రాణం ప్రాధాన్యంపై చైతన్యం కల్పిస్తారు. గడువు విధిస్తారు. ముగిసిన తర్వాత కూడా పెట్టుకోకపోతే జరిమానా వడ్డనే. ఏడాది ఆరంభంలో తొలుత జారీ చేశారు. వేసవి కాలం దృష్ట్యా కొన్ని నెలలు తనిఖీలు నిలిపివేశారు. జులైలో తిరిగి కొరడా ఝళిపించారు. శిరస్త్రాణం పెట్టుకోని చోదకులకు రూ.500 జరిమానా విధించారు. ప్రజల నుంచి ఉత్తమ స్పందన లభించింది. 90 శాతం మందికి పైగా వాహనదారులు ధరించారు. శిరస్త్రాణాల విక్రయాలు ఒక్కసారిగా ఊపందుకున్నాయి. ప్రముఖ రహదారుల్లో వీధి దుకాణాలు వెలిశాయి. ఆరంభంలో ధరించేందుకు చోదకులు కాస్త ఇబ్బంది పడినా.. రాన్రాను అలవాటు పడిపోయారు. ప్రాణాలను కాపాడేందుకు పోలీసుశాఖ చేపట్టిన చర్యలకు అత్యధికులు సమర్థించారు. కొన్ని వారాలకే తనిఖీలు ఆగిపోయాయి. ప్రస్తుతం వేళ్ల మీద లెక్కపెట్టేంత మంది మాత్రమే పెట్టుకోవడం లేదు. ప్రమాదాలు పెరగడంతో జిల్లా ఎస్పీ పుట్టమాదయ్య ప్రత్యేక దృష్టి సారించారు. జాతీయ, రాష్ట్ర, పట్టణ రహదారుల్లో ప్రమాదానికి కారణమవుతున్న గుంతలను మూసివేసేందుకు, రోడ్లను ఆక్రమించుకుని నిర్మించిన షెడ్లను తొలగించాలని ఇటీవల జరిగిన రహదారి సురక్షతా సమితి సమావేశంలో అధికారులు నిర్ణయించారు.

శిరస్త్రాణం వాడకంపై ప్రచారం

డ్రైవింగ్‌లో చరవాణి..చర్యలేవీ?

చెవిలో చరవాణి ఉంచుకుని మాట్లాడుతూ వాహనాలను నడిపే చోదకులపై గతంలో కఠినంగా వ్యవహరించారు. సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి చర్యలు తీసుకున్నారు. దీని వల్ల కొంత మార్పు వచ్చింది. ఆ తర్వాత పట్టించుకోక వదిలేయడంతో చరవాణిలో మాట్లాడుతూ ప్రయాణించడం సర్వసాధారణంగా మారిపోయింది. ట్రాక్టర్లు, లారీలు, టిప్పర్ల డ్రైవర్లు ఫోన్ పెట్టుకుని నడుపుతున్నందున సంచరించే వారు భయపడుతున్నారు. గతంలో ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించే వారు గత కొంత కాలంగా అడిగే వారు లేరు.

ఆటో డ్రైవర్ల పత్రాల పరిశీలన..!

ఎస్పీ పుట్టమాదయ్య

కొన్ని నెలల క్రితం ఆటో డ్రైవర్ల లైసెన్సు, బీమా, వాహన సామర్థ్య దాఖలాలను పోలీసులు పరిశీలించారు. వీటిని సమకూర్చుకోకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆ తర్వాత ఊసే లేదు. ఆటో చోదకులు సంచార నియమాలను పాటించక పోయినా పట్టించుకోనందున ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది.

నిజలింగప్ప గొప్ప దేశ భక్తుడు

నివాళులు అర్పించిన పెద్దలు

రాయచూరు, న్యూస్‌టుడే: వృద్ధ పౌరుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక నిజలింగప్ప కాలనీలో మాజీ ముఖ్యమంత్రి నిజలింగప్ప 123వ జయంతిని ఆచరించారు. అధ్యక్షుడు విరుపణ గౌడ, ప్రముఖులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విరుపణగౌడ ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం పోరాటంలో కీలక పాత్ర పోషించి, వందలాది మంది యువకులను ఉద్యమం వైపు మళ్లించిన ఆయన గొప్ప దేశభక్తుడని కొనియాడారు. సుదీర్ఘ కాలం సీఎంగా సేవలందించిన నిజలింగప్ప పాలనలో తనదైన ముద్ర వేశారని చెబుతూ కీలక సంస్కరణలకు ఆద్యుడనే ఘనతను సంపాదించుకున్నారని తెలిపారు. వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షుడు శరణ భూపాల నాడగౌడ, ప్రతినిధులు అశోక్ పాటిల్, శివానంద చుక్కి, శరణరెడ్డి తదితరులు హాజరయ్యారు.

ఉచిత హామీలతో ప్రమాదం

హాసన, న్యూస్‌టుడే : ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ ఉచితాలంటూ చేస్తున్న ప్రకటనలు, ఇస్తున్న హామీలతో ఒకరోజు చట్టసభ ప్రతినిధులకే ఎదురు దెబ్బ తగిలే ప్రమాదం ఉందని ప్రముఖ న్యాయవాది దేవరాజేగౌడ హెచ్చరించారు. అధికార పార్టీ సభ్యులందరినీ అనర్హులుగా ప్రకటిస్తే, ఇతర సభ్యులు కూడా అధికారాన్ని కోల్పోతారని, మళ్లీ ఎన్నికలకు వెళ్లవలసి వస్తుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఉచిత హామీలను ప్రశ్నిస్తూ వేసుకున్న అర్జీని పరిగణనలోకి తీసుకుని సర్వోన్నత న్యాయస్థానం ఇప్పటికే ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు తాఖీదులు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇకపై భవిష్యత్తులో ఎవరూ ఉచిత హామీలు ఇవ్వకుండా సర్వోన్నత న్యాయస్థానం కట్టడి చేయవలసిన అవసరం ఉందన్నారు.

లైంగిక పటుత్వం పేరిట వంచన

జప్తు చేసుకున్న నగదును పరిశీలిస్తున్న కొత్వాలు సీమంత్ కుమార్ సింగ్, డీసీపీ అనిత హద్దణ్ణవర్

బెంగళూరు (మహాలక్ష్మీ లేఅవుట్), న్యూస్‌టుడే : లైంగిక సమస్యను పరిష్కరిస్తామని ఒక సాఫ్ట్‌వేర్ ఇంజినీరును వంచించి రూ.48 లక్షలు కొట్టేసిన గుజరాత్‌కు చెందిన విజయ్ చిత్ర, మనోజ్ సింగ్ అనే వ్యక్తులను జ్ఞానభారతి ఠాణా పోలీసులు బుధవారం అరెస్టు చేశారని నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్ సింగ్ వెల్లడించారు. వీరి నుంచి జప్తు చేసుకున్న నగదును కమిషనర్ కార్యాలయంలో బుధవారం ప్రదర్శించారు. ఆ కేసు వివరాల్లోకి వెళితే.. ఒక టెకీకి 2023లో వివాహమైంది. లైంగిక సమస్యలకు కెంగేరిలోని ఆసుపత్రిలో చికిత్స పొందేవాడు. రహదారి పక్కన లైంగిక సమస్యలకు శీఘ్ర పరిష్కారం.. అని ప్రకటన చూసి, ఒక టెంటులోకి వెళ్లాడు. అక్కడ విజయ్ గురూజీ అనే వ్యక్తి అతని సమస్యను ఆలకించాడు. యశ్వంతపుర ఔషధ దుకాణంలో రూ.1.60 లక్షలు నగదు చెల్లించి, ఒక గ్రాము తూకం ఉన్న 'దేవరాజ బూటి' పేరున్న ఔషధాన్ని కొనుగోలు చేసుకోవాలని సూచించాడు. అప్పటి నుంచి వేర్వేరు ఔషధాలు, చికిత్సల పేరిట అతని నుంచి నగదును రాబట్టుకున్నాడు. చికిత్స మధ్యలో నిలిపితే మరణిస్తావని బెదిరించాడు. ఈ సమయంలో రక్త పరీక్షలు చేయించుకోగా, తన మూత్రపిండాల ఆరోగ్యం పాడైందని ఆ బాధితుడు గుర్తించి, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మొదట నకిలీ గురూజీని అరెస్టు చేసి, అనంతరం అతని ఇద్దరి సహచరులను అరెస్టు చేశామని డీసీపీ అనితా హద్దణ్ణవర్ తెలిపారు.

దొంగలకే దొంగలు!

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇసాయి రాజ్‌ను.. అతన్ని దారి కాచి దోచుకున్న నలుగురు నిందితులను ఆవలహళ్లి ఠాణా పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. మందూరులోని ఒక ఇంట్లో ఇటీవల దొంగతనం చేసి వస్తున్న ఇసాయి రాజ్‌ను మౌనేశ్ రావు, దర్శన్, చందన్, సునీల్ అనే దుండగులు అడ్డగించి దోపిడీకి పాల్పడి పరారయ్యారు. సాంకేతిక వ్యవస్థల ఆధారంగా వారందరినీ పోలీసులు గుర్తించగలిగారు. నిందితుల నుంచి 447 గ్రాముల ఆభరణాలు, రూ.28,500 నగదు, ఒక ద్విచక్ర వాహనాన్ని జప్తు చేసుకున్నామని ఇన్‌స్పెక్టర్ రీనా సువర్ణ తెలిపారు. పోలీసు కమిషనర్ కార్యాలయంలో ప్రదర్శించారు. ఇసాయి రాజ్‌ను అదుపులోకి తీసుకుని, మరికొన్ని ఇళ్లలో దొంగతనాలు చేశారని కొత్వాలు సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు.

వజ్రపు ఉంగరాన్ని పరిశీలిస్తున్న రీనా సువర్ణ

హంపీ భూగర్భ శివాలయంలో అపశ్రుతి

హొసపేటె, న్యూస్‌టుడే: కమలాపుర నుంచి హంపీ వెళ్లే మార్గంలో వచ్చు భూగర్భ శివాలయం ఆధునికీకరణ పనుల్లో గుత్తేదారు, పురావస్తుశాఖ అధికారుల నిర్లక్ష్యంతో అపశ్రుతి చోటుచేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. శివాలయంలోని మంటపం ఆధునికీకరణ, మరమ్మతు సమయంలో కార్మికులు పురాతన మంటపానికి చెందిన ఓ రాతి స్తంభాన్ని యంత్రంతో కోసి తొలగించారు. కొందరు స్థానికులు ఈ ఘటన తాలూకా వీడియో క్లిప్పింగులు, ఫొటోలను తీసి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేయడంతో, కోసివేసిన స్తంభాన్ని గుత్తేదారు మాయం చేశారు. హంపీలో ఈ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై కర్ణాటక రక్షణ వేదిక జనసేనకు చెందిన శివకుమార్ అనే వ్యక్తి గుత్తేదారు, కేంద్ర పురావస్తుశాఖపై హంపీ పోలీసు ఠాణాలో ఫిర్యాదు కూడా చేశారు. హంపీలో స్మారకాల్ని మరమ్మతు, ఆధునికీకరణ చేయాలన్న యంత్రాలను వాడరాదన్న నియమాలు ఉన్నాయి, గుత్తేదారు యంత్రాలను వాడి ఆధునికీకరణ పనులు చేపట్టడంపై ఫిర్యాదులో పేర్కొన్నారు. పనులపై పర్యవేక్షించాల్సిన కేంద్ర పురావస్తుశాఖ అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో, కోసి తీసిన స్తంభాన్ని గుత్తేదారు మాయం చేశారని, విచారణ చేపట్టి ఇద్దరిపైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై విచారణ చేస్తున్నామని హంపీ పోలీసులు తెలిపారు.

శివాలయ ప్రాంగణం

ఆశ్రమ ఆధిపత్యం కోసం అక్క- తమ్ముడి సవాల్

మండ్య, న్యూస్‌టుడే : శ్రీరంగపట్టణ తాలూకా బెళగొళ సమీపంలో కావేరి నది ద్వీపంలో ఉన్న భంభం మఠం పేరిట నిర్వహిస్తున్న సర్వ ధర్మ ఆశ్రమంపై హక్కుల కోసం అక్క, తమ్ముడి మధ్య గొడవలు మొదలయ్యాయి. పీఠాధ్యక్షుని స్థానం కోసం అక్క మమతమ్మ-తమ్ముడు కరణ్ కబీర్ గొడవకు దిగారు. భక్తులు, అనుయాయిలు తలో గ్రూపులో చేరిపోయారు. తన తమ్ముడు తనను, అనుచరులను కొట్టి ఆశ్రమం నుంచి పంపించాడని మమతమ్మ ఆరోపించింది. ఆశ్రమం వెలపల దీక్షా ప్రారంభించింది. తన సోదరునిపై చర్యలు తీసుకోవాలని శ్రీరంగపట్టణ గ్రామీణ ఠాణాలో ఫిర్యాదు చేయడంతో బుధవారం దర్యాప్తు ప్రారంభమైంది.

నిప్పులతో భక్తుల ఆటలు

హాసన, న్యూస్‌టుడే : మొక్కులు తీర్చేందుకు హనుమ భక్తులు ఒంటిపైకి నిప్పుల బంతులు విసురుకున్నారు. చెన్నరాయపట్టణ తాలూకా మడబ గ్రామంలోని ఆలయం వద్ద భక్తులు నిప్పుల బంతులు వేయించుకుని మొక్కు తీర్చుకున్నారు. వివాహం, సంతానభాగ్య, చర్మరోగం, భూవివాదాలు, వ్యాపారవృద్ధి తదితరాలకు సంబంధించి భక్తులు మొక్కుకుంటారు. మొక్కు తీరిన అనంతరం ఇలా ఒంటిపై నిప్పుల బంతులు విసిరించుకుంటారు. ఈ వీడియోలు ఇప్పుడు వైరల్‌గా మారాయి.

మానవ హక్కులను కాపాడతాం

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో బుధవారం మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా పాలనాధికారి కార్యాలయం సభా భవనంలో అధికారులు, జిల్లా విద్యాశాఖ కచేరిలో విద్యాశాఖ అధికారి బడిగేరా, పీయూసీ విద్యా విభాగం ఆఫీసులో ఉప నిర్దేశకుడు సోమశేఖరప్ప, ఉద్యానవనాల శాఖ కార్యాలయంలో ఉప నిర్దేశకుడు అహ్మద్ అలీ సిబ్బందితో హక్కులను కాపాడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ హక్కులను అమలు చేయడంలో ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందని వివరించారు.

జిల్లా పాలనాధికారి కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

సమాజ సామరస్యానికి కృషి

రాయచూరు, న్యూస్‌టుడే: సమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని శివశరణ మాదార చెన్నయ్య గురు పీఠం సేవా సమితి రాష్ట్ర గౌరవ సలహాదారుడు రవీంద్ర జల్దార్ కోరారు. నగరంలోని ఒక ప్రైవేటు హోటల్ సభా భవనంలో బుధవారం సమితి జిల్లా ప్రతినిధుల కార్యాచరణ సమితి ప్రథమ సమావేశం జరిగింది. మాదార చెన్నయ్య చిత్రపటానికి ముఖ్య అతిథి రవీంద్ర పుష్పార్చన చేశారు. ఆయన మాట్లాడుతూ గత 23 ఏళ్లుగా మఠం సహకారంతో మాదిగ సామాజిక వర్గం అభ్యున్నతికి శ్రమిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో సేవలను విస్తరిస్తామని వెల్లడించారు. జిల్లా అధ్యక్షుడు మౌనేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఎం.వీరేశ్, స్వామి అత్తనూరు భీమరాయ, మాదిగ సముదాయం ప్రముఖుడు మంచాల భీమణ్ణ, మోచిగార సమాజం జిల్లా అధ్యక్షుడు భీమరాజ హాజరయ్యారు.

చిత్రపటానికి పుష్పార్చన

బాలికను సతాయించిన యువకులకు కటకటాలు

మండ్య, న్యూస్‌టుడే : ఆర్టీసీ బస్సును అడ్డగించి తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థినిని ప్రేమిస్తున్నామంటూ వేధించిన కిరణ్, గిరీశ్ అనే యువకులను కిక్కేరి ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు వడ్డరహళ్లి గ్రామానికి చెందిన వారు. బస్సును అడ్డగించిన యువకులు, బస్సు దిగి తమతో రావాలని ఒత్తిడి చేశారు. ప్రయాణికులు కొందరు వీడియోలు తీసి, పోలీసులకు పంపించారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

10-12-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1620.49	1629.41
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	484	3,624
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	15,110	5,173
నీటి నిల్వ (టి.ఎం.సి)	62.715	91.868

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

స్కేట్ బోర్డింగ్‌లో చిచ్చరపిడుగు

సాధించిన బంగారు పతకాన్ని ఆనందంతో చూపిస్తున్న విజేత

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు వెంకటేశ్వర క్యాంపునకు చెందిన మల్లిన విశ్వచైతన్య, శామిని దంపతుల తనయుడు హశ్విత్ స్కేట్ బోర్డింగ్‌లో మొదటి ర్యాంకులో నిలిచి బంగారు పతకాన్ని అందుకున్నాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంలో జరిగిన 63వ నేషనల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్‌లో ఈ ఘనత సాధించాడు. ఈ బాలుడు తాలూకా తెలుగు ప్రముఖుడు మల్లిన శేషగిరి రావుకు మనుమడు. ఏడేళ్ల హశ్విత్ హైదరాబాదులోని ఓ స్కూలులో రెండో తరగతి చదువుతున్నాడు. స్కేటింగ్‌పై మక్కువ చూపడంతో తల్లిదండ్రులు రెండేళ్లుగా తర్ఫీదు ఇప్పిస్తున్నారు. విశాఖపట్నం ఉడా పార్కులో కేంద్ర ప్రభుత్వ యువజన మంత్రిత్వ శాఖ, రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఈ నెల 5 నుంచి 15 వరకూ ఏర్పాటు చేసిన 63వ నేషనల్ చాంపియన్‌షిప్‌లో వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. ఆరు నుంచి ఎనిమిదేళ్ల విభాగం స్కేట్ బోర్డింగ్‌లో హశ్విత్ మూడు రౌండ్లలో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. లీడర్ బోర్డుపై హశ్విత్ 6.13 స్కోరు నమోదు చేసి ప్రథమ ర్యాంకులో నిలవగా..ద్వితీయ, తృతీయ ర్యాంకుల బాలురు వరుసగా 3.23, 3.20 స్కోర్లు మాత్రమే సాధించారు. పిల్లాడు సాధన పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

13న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

మాన్వి, న్యూస్‌టుడే: ఈ నెల 13న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శివకుమార్ చల్మల్ తెలిపారు. బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన సంఘం సభ్యులతో కలిసి మాట్లాడారు. స్థానిక టీఏపీసీఎంఎస్ మైదానంలో ఉదయం 11గంటలకు సంకల్ప దివ్యాంగుల ఒక్కూట ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కల్మఠ విరూపాక్ష పండితారాధ్య స్వామి, సెయింట్ మేరీస్ చర్చి ఫాదర్ విన్సెంట్ సురేశ్, ముస్లిం మత పెద్ద సయ్యద్ సజ్జద్ మత్వాలే సాన్నిధ్యం వహిస్తారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే హంపయ్యనాయక్ ప్రారంభిస్తారని తెలిపారు.

రెడ్‌క్రాస్ సేవలు ఆదర్శనీయం

డునాంట్‌కు నివాళులర్పిస్తున్న శివానంద తదితరులు

రాయచూరు, న్యూస్‌టుడే: రెడ్ క్రాస్ సంస్థ నిస్వార్థంగా అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని ఆదికవి మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య శివానంద కెళగమని శ్లాఘించారు. విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల ప్రిన్సిపాళ్లకు, యువ రెడ్ క్రాస్ కార్యక్రమ నిర్వాహకులకు బుధవారం విశ్వవిద్యాలయం సభా భవనంలో ఒక రోజు సదస్సు నిర్వహించారు. ఉప కులపతి రెడ్ క్రాస్ సంస్థాపకుడు హెన్రీ డునాంట్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఉపన్యసిస్తూ యువతలో మానవతా విలువలను పెంపొందిస్తూ, ఆరోగ్య, స్వచ్ఛంద సేవలను అందిస్తున్న రెడ్‌క్రాస్ కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాలేజీల్లోని రెడ్‌క్రాస్ సంయోజకులకు శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. సంస్థ రాష్ట్ర నిర్దేశకుడు విజయకుమార్ పాటిల్ మాట్లాడుతూ ఆదర్శ భావాలను నేర్పిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. రాష్ట్ర సంయోజకుడు ఆనంద్, రిజిస్ట్రార్ చెన్నప్ప, ఉప రిజిస్ట్రార్ వెంకటేశ్, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి అతావుల్లా, విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ సంయోజనాధికారి బిరాదార్, ఆచార్యుడు భాస్కర్ పాల్గొన్నారు.

సిద్దు క్షమాపణ చెప్పాల్సిందే

రాయచూరు, న్యూస్‌టుడే: కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఏకవచనంతో సంబోధించి అగౌరవ పరిచిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య క్షమాపణ చెప్పాలని జిల్లా భాజపా మహిళా మోర్చా డిమాండు చేసింది. ఈ మేరకు బుధవారం జిల్లా అధ్యక్షురాలు లలిత, ప్రతినిధులు శరణమ్మ కామరెడ్డి, సుగుణ, సుమ నాయకత్వంలో జిల్లా పాలనాధికారి పాత కార్యాలయం వద్ద ప్రదర్శన చేపట్టారు. అనంతరం అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. సీతారామన్ గురించి సీఎం అవహేళనగా మాట్లాడ్డమంటే.. రాష్ట్ర మహిళలందర్నీ అవమానించినట్లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతీయ సంస్కృతిలో స్త్రీలను పవిత్రంగా భావిస్తారని, ఎక్కడ మహిళల్ని ఆదరిస్తారో అక్కడ దేవతలు ఉంటారని పవిత్రగ్రంథాల్లో ఉందని వివరించారు. ఇవన్నీ తెలిసి కూడా సీఎం మాట్లాడ్డం ఖండనార్హమన్నారు. ఆడపడుచులపై కించిత్తు గౌరవమైనా ఉంటే క్షమాపణ చెప్పాలని కోరారు.

ఆందోళన నిర్వహిస్తున్న మహిళలు

విద్యార్థులకు సామాజిక స్పృహ అవసరం

మాన్వి, న్యూస్‌టుడే: విద్యార్థులు సామాజిక స్పృహ కల్గి ఉండాలని రేణుకా ఎల్లమ్మదేవి శక్తి పీఠం కుబేరప్ప స్వామీజీ పేర్కొన్నారు. తమ్మాపూర్‌లో కల్మఠ పదవీ పూర్వ కళాశాల 2025-26 ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు స్వచ్ఛత, ఆరోగ్యం, పొదుపు పట్ల గ్రామీణులకు జనజాగృతి, అవగాహన కల్పించాలన్నారు. సామాజికాభివృద్ధికి దోహదపడేలా విద్యార్థులు కృషి చేయాలన్నారు. ప్రిన్సిపల్ ఎస్.ఎస్. పాటిల్, కార్యక్రమాధికారి నరసణ్ణనాయక్, తమ్మాపూర్ గ్రామపంచాయతీ సభ్యురాలు లక్ష్మీ, ఎస్‌డీఎంసీ అధ్యక్షుడు ఉరుకుందప్ప, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

శిబిరాన్ని ప్రారంభిస్తున్న కుబేరప్ప స్వామీజీ

ఉద్యమాలను రూపుమాపే కుట్ర

రాయచూరు, న్యూస్‌టుడే: 'ఉద్యోగాల భర్తీ కోసం ధార్వాడలో పోరాటానికి సన్నద్ధమైన ఉద్యోగ ఆకాంక్ష పోరాట సమితి నాయకులకు నోటీసులు ఇవ్వకనే అక్రమంగా నిర్బంధించారు. వారిని వెంటనే విడుదల చేయాలని' జిల్లా ఉద్యోగ పోరాట సమితి డిమాండు చేసింది. సమితి ముఖ్యుడు వినోద్ కుమార్ నేతృత్వంలో బుధవారం నగరంలోని అంబేడ్కర్ కూడలి వద్ద ఆందోళనకు దిగారు. వినోద్ మాట్లాడుతూ ఖాళీలను నింపాలని నిరుద్యోగుల పోరుబాటపై ప్రభుత్వం స్పందించక పోగా అరెస్టులతో ఉద్యమాలను అణగదొక్కేందుకు కుట్ర పన్నుతోందని దుయ్యబట్టారు. సీఎంతో చర్చలు జరిపేందుకు అవకాశం ఇవ్వాలన్న విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోనందునే యువత ఆందోళన బాట పట్టిందన్నారు. నియామక ప్రక్రియ చేపట్టాలని కోరడం నేరమా? అని ప్రశ్నించారు. సర్కారు బెదిరింపులకు లొంగబోమని స్పష్టం చేశారు. న్యాయ సమ్మతమైన కోర్కెలు పరిష్కరించే వరకు తగ్గబోమన్నారు.

అంబేడ్కర్ కూడలి వద్ద నిరసన

(c) eenadu

ఈనాడు ఒడిశా
గురువారం డిసెంబరు 11, 2025

పెరిగిన సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేల జీతభత్యాలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఎంతోకాలంగా తమ జీతభత్యాలు పెంచాలని ఎమ్మెల్యేలు చేస్తున్న డిమాండ్ నెరవేరింది. శాసనసభలో జీతభత్యాల బిల్లు మంగళవారం ఆమోదం పొందిన సంగతి తెలిసిందే. దీంతో శాసనసభ్యులంతా హర్షం వ్యక్తం చేశారు. సెలెక్ట్ కమిటీ జీతభత్యాల బిల్లుకు పచ్చజెండా ఊపడంతో 2024 జూన్ నెల నుంచి పెంచిన జీతభత్యాలు అమల్లోకి వచ్చాయి. 2017లో ఎమ్మెల్యేల వేతనాలు పెంచారు. మూలవేతనం రూ.35 వేలు కాగా, ఇతర అలవెన్సులు కలుపుకొని రూ.లక్ష నెల జీతం అందుతోంది. ఇది ఎటూ సరిపోవడం లేదని సభ్యులంతా ఇటీవల కాలంలో పలుసార్లు అసెంబ్లీలో ప్రస్తావించారు. పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝిని కలిసి దీనిపై వినతిపత్రం సమర్పించారు. అనంతరం పరిశీలన సంఘం ఏర్పాటు కాగా, ఇతర రాష్ట్రాల్లో మంత్రులు, ఎమ్మెల్యేల వేతనాలు అధ్యయనం చేసిన సంఘం నివేదిక సమర్పించింది. దీనిని సెలెక్ట్ కమిటీకి పంపడంతో అంగీకారం తెలిపింది.

పెరిగిన జీతాలు ఇలా...

పదవి	నెల జీతం రూ.లక్షల్లో (అలవెన్సులతో కలిపి)
ముఖ్యమంత్రి	3.74
ఉపముఖ్యమంత్రి	3.68
సభాపతి	3.68
డిప్యూటీ స్పీకర్	3.56
రాష్ట్రమంత్రులు	3.56
క్యాబినెట్ మంత్రులు	3.62
విపక్షనేత	3.62
చీఫ్‌విప్	3.62
డిప్యూటీ చీఫ్‌విప్	3.50
ఎమ్మెల్యే	3.45

మాజీలకు రూ.90 వేలు

ఇంతవరకు మాజీ ఎమ్మెల్యేలకు రూ.35 వేలు చెల్లిస్తుండగా, ఈ మొత్తాన్ని రూ.90 వేలకు పెంచారు. అసెంబ్లీకి రెండు, మూడుసార్లు ఎన్నికైన మాజీ (సీనియర్) ఎమ్మెల్యేలకు చికిత్స వ్యయం కింద రూ.25 వేలు చెల్లిస్తారు.

ఇప్పటికే ఆలస్యం

జీతభత్యాలు పెరగడంపై ఎమ్మెల్యేల్లో హర్షం వ్యక్తమైంది. ఇప్పటికే ఆలస్యమైందని, ప్రజాప్రతినిధులకు ఎన్నో ఖర్చులుంటాయని, ఇదివరకిచ్చిన వేతనాలు ఎటూ సరిపోయేవి కావని బిజద చీఫ్‌విప్ సరోజ్ ప్రధాన్, కాంగ్రెస్ సభాపక్షం నేత రామచంద్ర కదం తదితరులన్నారు.

భువనేశ్వర్‌లో జూనియర్ టీచర్ల ఆందోళన

రాజధానిలో జూనియర్ ఉపాధ్యాయుల నిరసన

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని లోయర్ పీఎంజీ కూడలి వద్ద బుధవారం జూనియర్ టీచర్లు ఆందోళన చేశారు. తమను రెగ్యులర్ (పర్మనెంట్) చేయాలని, తాత్కాలిక ఉపాధ్యాయులు అన్న పదం తొలగించాలని నినాదాలు చేశారు. రెగ్యులర్ టీచర్లతో సమానంగా జూనియర్లు విధులు నిర్వహిస్తున్నారని, దీనిపై ఇదివరకే ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝికి తెలియపరిచి న్యాయం చేయాలని కోరామని, ఆయన సానుకూలంగా తెలిపినా డిమాండ్ నెరవేరలేదన్నారు. దీనిపై అమీతుమీ తేల్చుకునే వరకు ఉద్యమిస్తామన్నారు. ఒడిశాలో గ్రేడ్ పే పెంచాలని ఒప్పంద ఉపాధ్యాయులు భువనేశ్వర్‌లో ధర్నా చేస్తున్న సంగతి తెలిసిందే. వేలాదిమంది ఆందోళన వల్ల పాఠశాలల్లో పిల్లల చదువులకు అంతరాయం నెలకొంది. సమస్యల అధ్యయనానికి సంఘం ఏర్పాటు చేశామని, నివేదిక అందేవరకు వేచి చూడాలని విద్యాశాఖ మంత్రి నిత్యానంద గొండ్ మరోసారి చెప్పారు.

బారాబటి సామర్థ్యం పెంచుతాం

సీఎం మోహన్ చరణ్ మాఝి

ఇరు జట్ల కెప్టెన్లు, ఓసీఏ ప్రతినిధులతో ముఖ్యమంత్రి, మంత్రి సూర్యవంశీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కటక్ బారాబటి స్టేడియం సామర్థ్యం పెంపుతామని, ఆధునికీకరణ పనులు చేపడతామని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. మంగళవారం రాత్రి భారత్, సౌతాఫ్రికా జట్ల క్రికెట్ మ్యాచ్ ముగిసిన తర్వాత విజేతగా నిలిచిన భారత్ జట్టును ఆయన అభినందించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ప్రస్తుతం ఈ క్రీడామైదానంలో 42 వేల మంది కూర్చొనే అవకాశం ఉందని, ఈ సామర్థ్యం పెంచడానికి వీలుగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ఖరారు చేస్తామన్నారు. దీనికి ముందుగా ఒడిశా క్రికెట్ సంఘం (ఓసీఏ) ప్రతినిధులతో మాట్లాడతానని తెలిపారు. అవాంతరాలు లేకుండా మ్యాచ్ జరిగినందుకు ఆనందంగా ఉందని, ఓసీఏ, పోలీసు అధికారులను అభినందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. సీఎం మ్యాచ్ ఆరంభం నుంచి చివరి దాక సతీసమేతంగా వీక్షించారు.

హత్యకు గురైన మహిళ తల లభ్యం

● ఉద్రిక్తతలు తలెత్తకుండా పోలీసుల చర్యలు

మాచ్‌ఖండ్, న్యూస్‌టుడే: మల్కాన్‌గిరి జిల్లాలో హత్య ఉదంతం రెండు గ్రామాల మధ్య రణరంగంగా మారిన విషయం విదితమే. జిల్లాలోని కోరుకొండ సమితి మర్రివాడ పంచాయతీలోని రఖెల్‌గుడ గ్రామానికి చెందిన మహిళ దారుణ హత్య కారణంగా రఖెల్‌గుడ, ఎంవి 26 గ్రామాల వద్ద ఉద్రిక్త పరిస్థితులు కాస్త కుదుటపడ్డాయి. ఇప్పటికే ఎంవి 26 గ్రామంపై దాడి చేసి సుమారు 200 ఇళ్లను ధ్వంసం చేయడంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఈ సమస్యతో మల్కాన్‌గిరి జిల్లా మొత్తం ఇంటర్‌నెట్ సేవలను సోమవారం నుంచి నిలిపివేశారు. ఇరు వర్గాల మధ్య ఘర్షణలు తగ్గించడానికి కలెక్టర్ సోమేశ్‌కుమార్ ఉపాధ్యాయ్, ఎస్పీ వినోద్ పాటిల్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఇరు వర్గాల మధ్య శాంతి కమిటీలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. రఖెల్‌గుడ గ్రామానికి సుమారు 35 కిలోమీటర్ల దూరంలో పొట్టేరు నది ఒడ్డున ఏడు ముక్కలైన తల దొరికింది. దీనిని పరీక్షల నిమిత్తం తరలించినట్లు తెలిపారు. గొడవల కారణంగా ఊరు వదిలి వెళ్లిన ఎంవి 26 గ్రామస్థులు తిరిగి తమ గ్రామానికి వస్తున్నారు. గ్రామాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 80 ప్లటూన్ల పోలీసులు, 15 ప్లటూన్ల సీఆర్పీఎఫ్ బలగాలు పహారా కాస్తున్నాయి. జిల్లాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో మరో 24 గంటలపాటు ఇంటర్‌నెట్ సేవలను నిలిపివేయనున్నారు. ఐజీ జయనారాయణ పంకజ్, డీఐజీ కన్వల్‌విశాల్ సింగ్ జిల్లా కేంద్రంలో మకాం వేసి పర్యవేక్షిస్తున్నారు.

తమకు న్యాయం చేయాలని సంప్రదాయ ఆయుధాలతో గ్రామస్థులు

గ్రామాల్లో పహారా కాస్తున్న కేంద్ర, రాష్ట్ర బలగాలు

నాల్కో విస్తరణ పనులు అడ్డుకున్న నిర్వాసితులు

ఆందోళనలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు, నిర్వాసితులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: దమన్‌జోడిలో నాల్కో కర్మాగారంలో 5వ విస్తరణ పనులు సాగుతుండగా డెంగజానిగుడ గ్రామస్థులు ఈ పనులను వ్యతిరేకిస్తున్నారు. రెండు రోజులుగా ఈ పనులను వారు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. బుధవారం గ్రామానికి చెందిన నిర్వాసితులు చేరుకొని పనులు అడ్డగించారు. నాల్కో కర్మాగారానికి సంబంధించిన రెడ్ మూడ్ పండ్ తమ గ్రామానికి చాలా దగ్గరగా ఉందని, దీని ద్వారా దగ్గరలో చెరువు కలుషితమవుతోందని ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ భూమి నాశనం అవుతోందని, పశువులు, గ్రామస్థులు వివిధ వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు. తమ గ్రామాన్ని వేరే ప్రాంతానికి తరలించాలని, తమకు కర్మాగారంలో శాశ్వత ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. ఏళ్ల తరబడి తమ డిమాండ్లు యాజమాన్యం పట్టించుకోవడంలేదని నిరసనగా పనులను అడ్డుకుంటున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రూపక్ తురుక్, మాజీ ఎమ్మెల్యే నిమయి సర్కార్, నేతలు కృష్ణ కుల్‌దీప్ తదితరులు వారికి మద్దతిచ్చారు. ఈ ఆందోళనలో నిర్మాణ సంస్థకు సంబంధించిన క్యాంప్‌కు నిప్పంటించే సమయంలో అక్కడ నిల్వ చేసిన ఇంధనంలో మంటలు చెలరేగాయి. అనంత్ జానీ శరీరానికి మంట అంటుకొని తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను మతల్‌పుట్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం కొరాపుట్‌లోని లక్ష్మణ్ నాయక్ వైద్య కళాశాలకు తరలించారు. ఈ సంఘటన తర్వాత డెంగజానిగుడకు చెందిన 50 మందిపై దమన్‌జోడి ఠాణాలో కేసు నమోదు చేసినట్లు ఠాణా అధికారిని ప్రమీల బిడికా తెలిపారు.

గాయపడిన అనంత్

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప దీక్షాధారుల 'కన్నె' పూజలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం తొలిసారి అయ్యప్ప దీక్షలు చేపట్టిన స్వాముల 'కన్నె' పూజలు, మహిళల సామూహిక కుంకుమార్చనలు ఘనంగా జరిగాయి. గుసానినువాగాం ఓం విహార్ 9వ లైనులో నిర్వహించిన ఆయా పూజల్ని గురుస్వాములు కె.రామకృష్ణ ఆచారి, గణ స్వాములు నిర్వహించారు. కన్నె పూజల్లో 190 మందికిపైగా అయ్యప్ప స్వాములు పాల్గొనగా, సామూహిక కుంకుమార్చనలకు 300 మంది మహిళలు హాజరయ్యారు.

సామూహిక కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

భక్తచరణ్ పనితీరు నిరాశాజనకం

● రాహుల్ దిశా నిర్దేశం చేయలేకపోయారు
● సోనియాగాంధీకి మహమ్మద్ ముఖిం లేఖ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భక్తచరణ్ దాస్ పీసీసీ అధ్యక్షునిగా పనికిరారని, ఆయన పనితీరు నిరాశాజనకంగా ఉందని, భువనేశ్వర్‌కే పరిమితమైన ఆయన రాష్ట్ర కాంగ్రెస్‌ను బలోపేతం చేయలేరని ఆ పార్టీ అగ్రనేత మహమ్మద్ ముఖిం బుధవారం ఏఐసీసీ నాయకురాలు సోనియాగాంధీకి లేఖ రాశారు. కలహండి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి పరాజయం పాలైన భక్తచరణ్‌కు పీసీసీ అధ్యక్ష పదవి కేటాయించడం పెద్ద పొరపాటు అని పేర్కొన్నారు. బూత్‌స్థాయిలో కాంగ్రెస్ బలహీనంగా ఉన్నా, భక్తచరణ్ కార్యకర్తలను ఒకే తాటిపైకి తేలేకపోతున్నారని, చాలాచోట్ల పార్టీ ఉనికి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. అధ్యక్ష పదవి యువతకు కేటాయించకపోవడం దురదృష్టకరమన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గేనూ ముఖిం విమర్శించారు. 83 ఏళ్ల వృద్ధ నేత పార్టీ నాయకునిగా క్రియాశీలకంగా ఎలా విధులు నిర్వహించగలరని ప్రశ్నించారు. నడవలేని స్థితిలో ఉన్న ఆయన నుంచి ఏం ఆశించగలమన్నారు. కాంగ్రెస్ యువ నేత రాహుల్‌గాంధీ భారత్ జూడో యాత్ర సమయంలో ఒడిశాలో మూడురోజులు పర్యటించారని, నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయలేదన్నారు. కాంగ్రెస్‌కు ఇప్పుడు యువ నాయకత్వం అవసరమని సోనియాకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ అంశాలు ముఖిం కటక్‌లో విలేకర్ల వద్ద కూడా ప్రస్తావించారు.

మహమ్మద్ ముఖిం

మహా వివాదం.. పరిష్కారంపై ఆశాభావం

★ ఏడుగురితో ప్రత్యేక సంఘం

మహానది

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మహానది జల వివాద పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఛత్తీస్‌గఢ్‌తో చర్చలు ముమ్మరమయ్యాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి బుధవారం ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్ అధ్యక్షతన ఏడుగురితో ఉన్నతస్థాయి సంఘం ఏర్పాటు చేశారు. మంత్రులు సురేష్ పూజారి (రెవెన్యూ, విపత్తుల నివారణ), పృథ్వీరాజ్ హరిచందన్ (న్యాయ, ప్రజాపనులు), సంపద్ స్వాయిన్ (పరిశ్రమలు), సీనియర్ ఎమ్మెల్యేలు నిరంజన్ పూజారి, సరోజ్‌ప్రధాన్ (బిజద), జయనారాయణ మిశ్ర (భాజపా), సోఫియా ఫిర్దోస్ (కాంగ్రెస్)లు సంఘంలో సభ్యులు.

అన్ని కోణాల్లో పరిశీలన

మహానది వివాదం రెండు రాష్ట్రాల మధ్య పీటముడిగా మారింది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు కేంద్రం ట్రైబ్యునల్ ఏర్పాటు చేసినా అయిదేళ్లుగా వివాదం పరిష్కారం కాలేదు. విచారణ కొనసాగుతోంది. రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత త్రైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించుకుంటామని సీఎం మోహన్ చెప్పారు. కేంద్రంలో, ఛత్తీస్‌గఢ్‌లో భాజపా అధికారంలో ఉన్నందున సామరస్య పూర్వకంగా జల వివాదం సమసిపోతుందన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా గతంలో రెండు రాష్ట్రాల సీఎంలు మోహన్ (ఒడిశా), విష్ణుదేవ్ సాయ్ (ఛత్తీస్‌గఢ్)లతో మాట్లాడారు. అనంతరం సీఎంలు హస్తినలో ముఖాముఖి చర్చించారు. తర్వాత రెండు రాష్ట్రాల జలవనరుల శాఖ ఇంజినీర్లు, అధికారులు, అడ్వకేట్ జనరల్ (ఏజీ)లు వరుసగా సమావేశాలు నిర్వహించారు. మహానది పరివాహక ప్రాంతాల్లో పరిస్థితి అధ్యయనం చేశారు. తర్వాత రెండు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల మధ్య చర్చలు జరిగాయి. ఇటీవల హస్తినలో ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపించిన అధికారులు తాము స్నేహపూర్వక చర్చలు జరుపుతున్నామని, కొద్ది రోజుల్లో వివాదం పరిష్కారమవుతుందన్నారు. దీనిపై శాసనసభలో సభా వ్యవహారాల శాఖ మంత్రి ముఖేష్ మహాలింగ అసెంబ్లీలో సీఎం మోహన్ తరఫున మాట్లాడుతూ మహానది జల వివాదం త్వరలో పరిష్కారమవుతుందని, చర్చలు తుది దశకు చేరుకున్నాయని పేర్కొన్న సంగతి తెలిసిందే. ఇంతలో సీఎం ఉపముఖ్యమంత్రి సింగ్‌దేవ్ అధ్యక్షతన సంఘం ఏర్పాటు చేశారు. ఇది ఇంతవరకు జరిగిన ప్రగతిని సమీక్షించి తప్పిదాలుంటే సరిదిద్దుతుందన్నారు. అనంతరం దస్త్రాలు ట్రైబ్యునల్ ముందుంచి అంగీకారం కుదిరినట్లు తెలియపరుస్తారు.

పరిష్కారమవుతుంది

సింగ్‌దేవ్ విలేకర్లతో మాట్లాడుతూ ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న జల వివాదం వీడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సంఘం సభ్యుడు జయనారాయణ మాట్లాడుతూ నాటి నవీన్ పట్నాయక్ ప్రభుత్వానికి కేంద్రం చర్చల ద్వారా సమస్య పరిష్కరించుకోవాలని, తాము మధ్యవర్తిత్వం వహిస్తామన్నా పట్టించుకోలేదన్నారు. చివరికి సుప్రీం కోర్టు తలుపు తట్టారని, దాని ఉత్తర్వుల మేరకు ఏర్పాటైన ట్రైబ్యునల్ విచారణ పేరిట కాలయాపన చేసిందన్నారు. రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక చర్చలు జరిగాయన్నారు.

అందరికీ న్యాయం అందాలి

● గవర్నరు హరిబాబు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మానవహక్కులు కీలకమని, ఇవి ఉల్లంఘనకు లోను కారాదని, ఈ దిశగా అందరూ అవగాహన పెంచుకోవాలని గవర్నరు కంభంపాటి హరిబాబు చెప్పారు. బుధవారం సాయంత్రం సంబల్‌పూర్‌లోని తపస్విని భవనంలో ప్రపంచ మానవహక్కుల దినోత్సవం-2025 ప్రారంభ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గవర్నరు మాట్లాడుతూ అందరికీ న్యాయం అందాలని, హక్కుల ఉల్లంఘన జరగరాదని, మన చట్టాలు సక్రమంగా అమలవుతున్నాయా? అన్నది నిపుణులు అధ్యయనం చేయాలి, సమాన న్యాయం దిశగా ఉద్యమించాలన్నారు. పౌరులకు నీరు, ఆహారం, ఆరోగ్య కల్పన, రక్షణకు ప్రాధాన్యత ఉన్న నేపథ్యంలో వీటి సక్రమ అమలుకు ఉద్యమించాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల ముంగిళ్లకు సౌకర్యాలు చేరాలని అభిలషిస్తూ అమలుపరుస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ అధ్యక్షుడు శత్రుఘ్నపూజారి, ప్రముఖ సామాజిక కార్యకర్త, రామన్ మెగసెస్ అవార్డు గ్రహీత బెజవాడ విల్సన్, ఓపీఎస్సీ అధ్యక్షుడు డా. సత్యజిత్ మహంతి, హక్కుల కమిషన్ సభ్యులు అశీం అమితాబ్ దాస్, చిత్తరంజన్ మహాపాత్ర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

దీపం వెలిగించి కార్యక్రమం ప్రారంభిస్తున్న గవర్నరు హరిబాబు, ఇతర అతిథులు

ఒపేరా ప్రదర్శనలో ఉద్రిక్తత

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొరాపుట్ సబ్ డివిజన్ పరిధిలోని లక్ష్మీపూర్‌లో మంగళవారం రాత్రి ఒపేరా ప్రదర్శనలో ఉద్రిక్తత నెలకొంది. వివరాల్లోకి వెళ్తే.. ఈ ప్రదర్శన కొద్దిరోజుల కిందట ఏర్పాటు చేశారు. ప్రతి రోజు రాత్రివేళ ఈ ప్రదర్శన జరుగుతుండగా కొంత ఆదరణ తగ్గడంతో నృత్యకారిణి నిషా మహరణాను ఒపేరా యాజమాన్యం తీసుకువచ్చింది. దీంతో రూ. 200 టికెట్టు రూ.400లు చేశారు. నిషా వేదికపైకి వెళ్తుండగా ఆమెను పోలీసులు అడ్డుకున్నారు. నిషా కోసం వచ్చిన ప్రేక్షకులు నిరాశతో కుర్చీలు, లైట్లు ధ్వంసం చేశారు. పోలీసులు చేరుకుని పరిస్థితి చక్కదిద్దారు. దీంతో ఒపేరా ప్రదర్శన మొత్తం రద్దు చేశారు. నిషా నృత్య ప్రదర్శనతో శాంతిభద్రతలకు భంగం కలుగుతుందనే ఉద్దేశంతో ఆమెను అడ్డుకున్నట్లు ఎస్‌డీపీవో మనోజ్‌కుమార్ పాత్ర్ తెలిపారు.

ఈ స్థలం మాది.. తప్పుకొని వెళ్లడమే మీ విధి

● బ్రహ్మపుర రోడ్లపై గుంపులుగా ఆవులు

బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: అసలే ఇరుకు రహదారులు... ఆపై పశువుల సంచారంతో బ్రహ్మపురలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) పరిధిలోని రహదారుల్లో తిరుగుతున్న ఆవులు, శునకాలతో రోజురోజుకూ సమస్యలు పెరుగుతున్నాయి. నగరంలోని ప్రధాన రోడ్లపై సంచరిస్తూ, అక్కడే నిద్రపోతున్నాయి. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి పశువులు ఆకస్మికంగా వాహనాలకు అడ్డంగా రావడంతో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. రాకపోకలు జరుగుతున్నప్పుడు, నడుస్తూ వెళుతున్న వారికి ఇవి హఠాత్తుగా అడ్డంగా వస్తుండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నగరంలోని రహదారుల్లో తిరుగుతున్న ఆవులను బీఈఎంసీ వాహనంలో ఎక్కించి హుగులపట్టలోని గోశాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని బీఈఎంసీ అధికారులు చెబుతున్నా అవి మాటలకే పరిమితం అయ్యాయని నగరవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. హుగులపట్ట, గుసానినువాగాంలలో ఆవులను ఉంచేందుకు గోశాలలున్నా వాటిని ఇంకా వినియోగించకపోవడం శోచనీయమని స్థానికులు ఆరోపిస్తున్నారు. బెజ్జిపురం, గిరిరోడ్డు, కొమ్మాపల్లి, డైమండ్‌ట్యాంక్ రోడ్డు, రామలింగేశ్వర పార్కు రోడ్డు, గాంధీనగర్, కొత్త బస్టాండ్, అస్కారోడ్డు, ఫస్ట్‌గేట్ తదితర ప్రాంతాల ప్రధాన రహదారుల్లో ఆవులు సంచరిస్తుండడంతో బస్సులు, కార్లు, ద్విచక్రవాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీనిపై బీఈఎంసీ ఉపకమిషనర్ ఆశీర్వాద్ పరిడా 'న్యూస్‌టుడే'కు వివరణ ఇస్తూ. . రహదారులపై తిరుగుతున్న ఆవులను పారిశుద్ధ్య సిబ్బంది ఓ వాహనంలో తీసుకెళ్లి గోశాలలో ఉంచుతున్నారని, వాటి యజమానులు వస్తే జరిమానా వసూలు చేసి వాటిని అప్పగిస్తున్నారని చెప్పారు.

బెజ్జిపురం నుంచి గుసానినువాగాం వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో ఆవుల మంద

డైమండ్ ట్యాంక్ రోడ్డులో ఆవులు

రూ.100 కోట్లతో కళింగ ఘాటీ అభివృద్ధి

కళింగ ఘాటీ ప్రవేశ మార్గం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ఘాట్ రోడ్లలో గంజాం-కొంధమాల్ జిల్లాల సరిహద్దుల్లోని 'కళింగ ఘాటీ' అత్యంత ప్రమాదకరమైనది. విజయవాడ-రాంచీ కారిడార్ అయిన ఈ ఘాటీ గంజాం జిల్లా నుంచి కొంధమాల్, బౌద్ధ్, సుందర్‌గఢ్ (రవుర్కెలా), ఖుర్దా (భువనేశ్వర్), బొలంగీర్, సంబల్‌పూర్ తదితర జిల్లాలకు ప్రధాన మార్గం. దీంతో ఈ ఘాటీ మీదుగా నిత్యం వందలాది సరకు రవాణా లారీలు, ప్రయాణికుల బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు తదితరాలు రాకపోకలు సాగిస్తుంటాయి. భారత జాతీయ రహదారి అథారిటీ పరిధిలోని ఈ ఘాటీ రోడ్డులో ఈ ఏడాది సెప్టెంబరులో కొండ చరియలు విరిగి, భారీ బండరాళ్లు రోడ్డుపై పడ్డాయి. దీంతో నెల రోజులకుపైగా వాహనాల రాకపోకలను అధికారులు నిషేధించారు.

ఘాటీ రోడ్డులో మలుపు వద్ద ప్రమాదాల నియంత్రణకు అమర్చిన 'వెహికల్ సెన్సార్ అలర్ట్' పరికరం (వృత్తంలో)

రాత్రి వేళల్లో మరీ ప్రమాదం

గంజాం-కొంధమాల్ జిల్లాల సరిహద్దుల్లో సుమారు పది కి.మీ. ఈ ఘాటీ మార్గంలో పలు ప్రమాదకర మలుపులున్నాయి. ఈ మార్గంలో పగటిపూట కంటే రాత్రి సమయాల్లో ప్రయాణం అత్యంత ప్రమాదకరం. ఒకవైపు సరైన విద్యుద్దీపాల సౌకర్యం లేదు. మరోవైపు ఇరుకైన రహదారిపై మలుపుల వల్ల రాష్ట్రేతర ప్రాంతాల వాహనాల చోదకులకు దీనిపై అవగాహన లేకపోవడంతో అత్యధికంగా ఆయా వాహనాలు ప్రమాదాలకు గురవుతున్న సంగతి తెలిసింది. దీంతో కళింగ ఘాటీలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఇటీవల అధికారులు మలుపుల వద్ద రహదారికి ఇరువైపులా రెండు 'వెహికిల్ సెన్సార్ అలర్ట్' పరికరాలు అమర్చిన సంగతి తెలిసిందే.

కళింగ ఘాటీలో ఈ ఏడాది సెప్టెంబరులో విరిగి పడ్డ కొండ చరియలు

ముఖ్యమంత్రి దృష్టికి సమస్య



కళింగ ఘాటీలో తరచూ కొండ చరియలు విరిగి పడటం, రోడ్డు ప్రమాదాలు, సమస్యల్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని గంజాం జిల్లా భంజనగర్ ఎమ్మెల్యే **ప్రద్యుమ్న నాయక్** విలేకరులకు చెప్పారు. సీఎం తక్షణం స్పందించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ఈ సమస్యపై మాట్లాడారన్నారు. రూ.100 కోట్లతో కళింగ ఘాటీ అభివృద్ధికి డీపీఆర్ సిద్ధమవుతోందని ఆయన చెప్పారు.

(c) eenadu

శ్రీక్షేత్రంలో దివ్యాంగుల సులభ దర్శనానికి సన్నాహాలు

పాలనాధికారి అరవిందపాడి అధ్యక్షతన సమావేశం

గోపాల్‌పూర్, న్యూస్‌టుడే: పూరీ శ్రీక్షేత్రంలో దివ్యాంగులు జగన్నాథుని సులభ దర్శనం చేసుకోవడానికి యంత్రాంగం సన్నాహాలు ప్రారంభించింది. పాలనాధికారి అరవిందపాడి అధ్యక్షతన సమావేశం జరిగింది. పాలకవర్గ సభ్యులు, 'సేవాయత్' ప్రతినిధులు పాల్గొన్నారు. పాలనాధికారి విలేకర్లతో మాట్లాడుతూ ఉత్తర ద్వారం మీదుగా ఆలయ ప్రవేశం చేయడానికి వీలుగా ర్యాంప్ సౌకర్యం కల్పించి, దివ్యాంగులు ఇబ్బందులు లేకుండా చేయాలని ఇప్పటికే నిర్ణయమైందన్నారు. ఇది ఆచరణ చేపడతామని, ఉత్తర ద్వారం మీదుగా దివ్యాంగుల ప్రవేశం ఉంటుందన్నారు. ఈనెల 16న ధనుస్సంక్రాంతి కాగా శ్రీక్షేత్రంలో ధనుర్మాస 'సేవలు ప్రారంభమవుతాయని, స్వామికి నిత్యం 'పాహిలిభోగ' నైవేద్యం అవుతుందని, ఈ సేవల్లోనే నిర్దిష్ట వేళల్లో సేవలు జరగాలని నిర్ణయమైందని పాడి చెప్పారు.

క్రీడాకారుల్ని ఆదుకుంటాం: డాక్టర్ తిరుపతి

క్రీడాకారులకు చెక్కులు అందజేస్తున్న తిరుపతి, ఇతర అతిథులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: క్రీడల్లో రాణిస్తున్న దివ్యాంగులు, చూపులేని వారికి చేయూతనిచ్చి ప్రోత్సహిస్తామని, అందరినీ ఆదుకుంటామని హైటెక్ గ్రూపు సంస్థల అధినేత డా.తిరుపతి పాణిగ్రాహి చెప్పారు. బుధవారం హైటెక్ మెడికల్ కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మహిళల క్రికెట్ ప్రపంచకప్ పోటీల్లో విజేతలుగా నిలిచిన అంధ క్రీడాకారిణుల జట్టులోని పూలోసారెన్, బసంతి హంసదా, యమునారాణి టుడు, పార్వతి మరాండిలకు పాటు ఒడిశా అంధ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షురాలు జాపర్ ఇక్బాల్‌లను తిరుపతి సత్కరించారు. రూ.20 వేలు చొప్పున నగదు అందజేశారు. సమీప భవిష్యత్తులో అంధ బాలుర, పురుష క్రికెట్ జట్టుకు చెందిన 22 మందికి వసతి, ఆహారం, ప్రాక్టీస్ మ్యాచ్ కోసం మైదానం ఇతర సౌకర్యాలు కల్పిస్తామన్నారు. క్రీడల్లో విరామం తీసుకున్న తర్వాత తమ గ్రూపు సంస్థల్లో ఉపాధి కల్పిస్తామన్నారు. హైటెక్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య దేవానంద మహాపాత్ర, వైస్ ప్రిన్సిపల్ డా.లీనా షడంగి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై కలెక్టరు సమీక్ష

ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న పాలనాధికారి మనోజ్

సిమిలిగుడ, కొరాపుట్: పొట్టంగి సమితిలో పాలనాధికారి మనోజ్ సత్యవాన్ మహాజన్ బుధవారం పర్యటించి, వివిధ పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు సమీక్షించారు. సిపాయిపుట్‌కు వెళ్లి అక్కడ మహిళలు పండించే పూల సాగు చూసి ప్రశంసించారు. అనంతరం పొట్టంగిలో అంగన్‌వాడీ కేంద్రం పరిశీలించారు. అక్కడి అల్లం ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించారు. జిల్లా పరిషత్తు కార్య నిర్వాహక అధికారి దేబ దర్ సబర్, సమితి అభివృద్ధి అధికారి రమాకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ● స్థానిక సద్భావన సభా గృహంలో మంగళవారం రాగుల కొనుగోళ్ల కోసం సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ సాగు రాగుల కొనుగోళ్లు జనవరి 9 నుంచి ప్రారంభించనున్నట్లు, 2లక్షల 41 వేల టన్నుల రాగుల కొనుగోళ్ల లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పాలనాధికారి మనోజ్ సత్యవాన్ మహాజన్, వ్యవసాయ శాఖ అధికారి హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

పోలీసుల సేవలు మరింత విస్తరింపజేయాలి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని పోలీసు వ్యవస్థను బలోపేతం చేసి, సిబ్బంది సేవలను విస్తరింపజేయాలని ఎమ్మెల్యే అప్పలస్వామి కడ్రక డిమాండ్ చేశారు. శాసనసభలో మంగళవారం ఆయన ప్రసంగించిన వీడియో సందేశాన్ని కాంగ్రెస్ శ్రేణులు మీడియాకు విడుదల చేశారు. సమస్యల పరిష్కారం కోసం పట్టణంలో ఒక్క పోలీస్‌స్టేషన్ మాత్రమే ఉండడం వల్ల చాలా మంది బాధితులు ఫిర్యాదు కోసం వేరే ప్రాంతాల్లో ఉన్న స్టేషన్లను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని స్థానిక రాణిగుడాఫారంలో ఆదర్శ మహిళా పోలీసుస్టేషన్, సాయిప్రియనగర్ ప్రాంతంలో పోలీసు అవుట్‌పోస్టు, పిప్పిలిగుడలో మరో అవుట్ పోస్టు ఏర్పాటు చేయాలని అప్పలస్వామి కోరారు.

పశువులు, శునకాల నుంచి విద్యార్థుల రక్షణకు చర్యలు

సీఎస్ మనోజ్ అధికారులతో చర్చలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఉన్నత విద్యాసంస్థలకు పశువులు, శునకాల బెడద తీవ్రమైంది. కళాశాలల్లోకి అవి ప్రవేశించి విద్యార్థులపై కొమ్ములు విసురుతున్నాయి. శునకాలు కాటేస్తున్నాయి. ఇది ఉన్నత విద్యాశాఖ దృష్టికొచ్చింది. బుధవారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) మనోజ్ అహూజా అధ్యక్షతన ఉన్నత విద్యాశాఖ అధికారులంతా సమావేశమై కూలంకషంగా చర్చించారు. అనంతరం ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అరవింద అగర్వాల్ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, గ్రాంట్-ఇన్-ఎయిడ్ కళాశాలల ప్రిన్సిపల్స్‌కు లేఖలు రాశారు. కళాశాలల ప్రధాన ద్వారాలు కట్టుదిట్టంగా నిర్మించాలని, ఆహార వ్యర్థాలు ఎక్కడికక్కడ పారబోయకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ దిశగా విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ప్రతిభకు అద్దం పట్టిన ప్రదర్శనలు

వైజ్ఞానిక అంశాల్ని పరిశీలిస్తున్న బీఈఎంసీ కమిషనర్ రాజేశ్వర్, చిత్రంలో ఇతర అధికారులు, విద్యార్థులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ), సాఫ్ట్‌వేర్ వినియోగం పెరిగిందని, గంజాం జిల్లా విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయమని పురపాలక సంఘం (బీఈఎంసీ) కమిషనర్ ప్రవీణ్ అరవింద్ రావ్ షిర్కె అన్నారు. డీఈవో కార్యాలయం బుధవారం జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, జిల్లాస్థాయి రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ ప్రదర్శనలు ఏర్పాటయ్యాయి. గిరి రోడ్డులోని పీఎం శ్రీ వి.వి.గిరి జీఐ పాఠశాలలో నిర్వహించిన వేడుకను కమిషనర్ రాజేశ్వర్ ప్రారంభించారు. ప్రారంభ సమావేశంలో కమిషనర్ రాజేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్థానిక ఎమ్కేసీజీ వైద్య కళాశాల ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య దుర్గా మాధవ శత్పతి, డీఈవో ఆఖ్య కుమార్ పాత్రో, ఏడీఈవో ప్రభాతి కుమారి మహాపాత్ర, బసంత కుమార్ పండా, తదితరులు పాల్గొన్నారు.

గుండె శస్త్ర చికిత్సలకు ముంబయికి 12 మంది బాలలు

బ్రహ్మపుర రైల్వే స్టేషన్‌లో బాలలు, వారి కుటుంబ సభ్యులు, వైద్యులు, ఆర్‌బీఎస్‌కే అధికారులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ్ (ఆర్‌బీఎస్‌కే) కింద గంజాం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో గుండె సమస్యతో బాధపడుతున్న 12 మంది బాలల్ని గుర్తించారు. వీరికి ముంబయిలోని ఎస్‌ఆర్‌సీసీ ఆసుపత్రిలో శస్త్ర చికిత్సల కోసం ఏర్పాట్లు చేశారు. ఆయా బాలలు, వారి కుటుంబ సభ్యులు మంగళవారం ముంబయికు రైల్లో బయలుదేరారు. వారి వెంట ఆర్‌బీఎస్‌కే ఆయుష్‌కు చెందిన నలుగురు వైద్యులు ముంబయి వెళ్లారని గంజాం జిల్లా ముఖ్య వైద్యం, ప్రజారోగ్య అధికారి (సీడీఎం, పీహెచ్‌ఓ) కార్యాలయం అధికారులు రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. అంతకుముందు బాలల్ని సీడీఎం, పీహెచ్‌వో డాక్టర్ సుశాంత కుమార్ నాయక్ ఇతర వైద్యులు కలిశారని, వారి శస్త్ర చికిత్సలు విజయవంతం కావాలని కాంక్షించారని ఆ ప్రకటనలో వివరించారు.

మండేయి ఉత్సవాలను బహిష్కరించిన కళాకారులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా చందహండి సమితి స్థాయి మండేయి ఉత్సవాలు బుధవారం జరిగాయి. ఉత్సవాల్లో తమ ప్రతిభను ప్రదర్శించేందుకు వచ్చిన కళాకారులను ఉత్సవ మోర్చా సభ్యులు అనుమతించలేదు. గంటల తరబడి వేచి చూసి కళాకారులు నిరాశగా ఇళ్లకు వెనుదిరిగారు. మోర్చా తరపున సమావేశం జరగడంతో ఆలస్యం అయిందని, కళాకారులకు మోర్చా సభ్యులు క్షమాపణలు చెప్పినా వారు ఘర్షణకు దిగి, కొంతసేపటికి తిరిగి వెళ్లిపోయారని బీడీవో తెలిపారు.

బైపాస్ నిర్మాణానికి ప్రణాళిక

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ఎన్నో ఏళ్లుగా పర్లాఖెముండి పట్టణ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి గత ప్రభుత్వం బైపాస్ రహదారి నిర్మాణానికి ప్రణాళికలు చేపట్టింది. బుధవారం డెంకనాల్‌కు చెందిన అరుణ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అఫైర్స్ నుంచి మనోరంజన్ మిశ్ర నేతృత్వంలోని బృందం బైపాస్ రహదారి ప్రదేశాన్ని సందర్శించి స్థానిక రైతులతో మాట్లాడారు. రెండు నెలల్లో కలెక్టర్‌కు దీనిపై నివేదిక అందజేసి, ప్రణాళికలు చేపడతామని మిశ్ర తెలిపారు.

రైతులకు విత్తనాల పంపిణీ

నవరంగపూర్, న్యూస్‌టుడే: టెంటులిఖుంటి సమితిలోని వ్యవసాయ కార్యాలయంలో బుధవారం జిల్లా వ్యవసాయ శాఖాధికారి బరుణ్‌ధన ఫాల్ అధ్యక్షతన 200 మంది రైతులకు వివిధ పప్పు జాతుల విత్తనాలు అందజేశారు. ఎమ్మెల్యే ప్రతినిధి అచ్యుతానంద్‌బిసోయి, మండల అధ్యక్షుడు అభిమన్యు హరిజన్ పాల్గొన్నారు.

ఆర్థిక సంక్షోభంలో ఆరు ప్రభుత్వ సంస్థలు

కృష్ణచంద్ర మహాపాత్ర్

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఆరు ప్రభుత్వ సంస్థలు ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయని కృష్ణచంద్ర మహాపాత్ర్ తెలిపారు. శాసనసభ సమావేశాల్లో మంగళవారం తారాప్రసాద్ వాహినిపతి అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ ఈ వివరాలను వెల్లడించారు. ఈ జాబితాలో గ్రిడ్ కో లిమిటెడ్, కళింగ స్టూడియోస్ లిమిటెడ్, రాష్ట్ర విత్త(ఫైనాన్సియల్) కార్పొరేషన్, గ్రామీణ గృహ నిర్మాణ, అభివృద్ధి కార్పొరేషన్, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, మత్స్యసాగు అభివృద్ధి సంస్థలు ఉన్నాయి. ఇవన్నీ ఆర్థిక సంక్షోభం, నిర్వహణ సవాళ్లను ఎదుర్కొంటున్నాయని మంత్రి పేర్కొన్నారు.

పాత్రికేయులకు ఆరోగ్యబీమా కార్డుల పంపిణీ

అధికారి చేతుల మీదుగా కార్డును అందుకుంటున్న పాత్రికేయుడు

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా సమాచార, ప్రజాసంబంధ శాఖ తరఫున 128 మంది పాత్రికేయులకు బుధవారం శాఖాధికారి మనోజ్‌కుమార్ బెహరా ఆరోగ్య బీమా కార్డులు అందజేశారు.

డిమాండ్లు పరిష్కరించాలని వినతి

బీఈవోకు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఉపాధ్యాయులు

జయపురం, నవరంగపూర్, న్యూస్‌టుడే: సమితిలోని జూనియర్, ప్రాథమిక ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖాధికారిని ఉద్దేశిస్తూ వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బీఈవో చందన్‌కుమార్‌కు బుధవారం అందజేశారు. జూనియర్, ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘ అధ్యక్షులు అజిత్‌కుమార్ బెహర, దేవి ప్రసాద్ దాస్ నేతృత్వంలో వినతిపత్రాన్ని అందజేశారు. ● రాయ్‌ఘర్ సమితి పరచిపర పంచాయతీ దొడ్రసిమడ గ్రామానికి పంచాయతీ స్థాయి కల్పించాలని కోరుతూ బుధవారం డుముడ, మాలపరా, దొడ్రపరా గ్రామస్థులు బీడీఓ రీతుసింగ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అధికారులు దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లాస్థాయి సంగీత పోటీలు

జయపురం, న్యూస్‌టుడే: పరబ్ ఉత్సవాల్లో భాగంగా రెండు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి సంగీత పోటీలు బుధవారం ముగిశాయి. జిల్లా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పురాధ్యక్షుడు నరేంద్ర మహంతి, కృష్ణచంద్రలు పాల్గొన్నారు.

వైద్య శిబిరం

కొరాపుట్, న్యూస్‌టుడే: విశాఖపట్టణంలోని ఒక ప్రైవేట్ ఆరోగ్య కేంద్రానికి చెందిన డాక్టర్ల బృందం, వాల్తేరు డివిజన్ ముఖ్య వైద్యాధికారి డా.డి.శరత్ బహు ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఈస్ట్ కోస్ట్ రైల్వే కొరాపుట్ జంక్షన్ వద్ద బుధవారం నిర్వహించారు. డా.సాంబశివరావు, డా. లలిత కుమారిలు పాల్గొన్నారు.

కుక్క కాటు నుంచి కాపాడండి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురలోని వివిధ వీధుల్లో శునకాలు పాదచారులు, వాహన చోదకులపై దాడి చేస్తున్నాయని, వీటి నుంచి కాపాడాలంటూ ప్రజలు బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) అధికారులకు విన్నవిస్తున్నారు. తాజాగా స్థానిక గుసానినువాగాం బిల్లా వీధి ప్రాంతంలో వారం రోజుల వ్యవధిలో 26 మందిని కుక్కలు కరిచాయని స్థానికులు వాపోయారు. వాటిని పట్టుకుని, తమను కాపాడాలని వీధి ప్రజలు బీఈఎంసీ ఉప మేయరు ఆశీర్వాద పరిడాకు ఇటీవల వినతిపత్రం ఇచ్చామని స్థానికులు విలేకరులకు చెప్పారు.

శ్రీభూ సమేత సత్యనారాయణ స్వామికి తులసి దళాలతో అర్చనలు జరుపుతున్న వేద పండితులు

పురాతన దేవస్థానంలో లక్ష తులసి పూజలు ప్రారంభం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురలోని పురాతన శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో శుక్రవారోత్సవ మహిళా మండలి 65వ వార్షికోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. శ్రీభూ సమేత సత్యనారాయణ స్వామికి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ దేవస్థానం అర్చకులు, వేద పండితులు లక్ష తులసి పూజలు చేపట్టారు. సాయంత్రం ఇదే ఆవరణలోని శ్రీ మహాలక్ష్మి దేవికి లక్ష కుంకుమార్చనలు నిర్వహించారు. శుక్రవారం ఉత్సవాలు ముగుస్తాయి.

సీనియర్ పాత్రికేయుడు కన్నుమూత

నవరంగపూర్, న్యూస్‌టుడే: చందహండి సమితికి చెందిన సీనియర్ పాత్రికేయుడు **దిలీప్ దాస్**(52) బుధవారం తుదిశ్వాస విడిచారు. గత కొద్ది రోజులుగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఆయన ఇంటిలోనే చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆయన మరణానికి పలువురు ప్రముఖులు, అధికారులు, ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన

విద్యార్థినికి ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎస్పీ జేకే పండా

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ జేకే పండా అన్నారు. సైబర్ నేరాలపై కలెక్టర్ కార్యాలయం సమావేశ భవనంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థినులకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయని, జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సబ్ కలెక్టర్ అనూప్ పండా, జిల్లా సంక్షేమ శాఖ అధికారి మనోరమా దేవి, జిల్లా శిశు సంరక్షణ అధికారి అరుణ్‌కుమార్ త్రిపాఠి, రాణా అధికారి ప్రశాంత్ భూపతి పాల్గొన్నారు.

పంట పొలాలకు నీరు అందించాలని వినతి

వినతి పత్రం అందిస్తున్న రైతులు

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: గుణుపురం సమితి పరిధిలో సుమారు 200 ఎకరాల్లో వరి పంటకు బడనాళా నీరు అందించాలని రైతులు కోరారు. ఈ మేరకు బుధవారం గణంత్రి, కోయిరా, ఘటున గ్రామాలకు చెందిన వారు సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అధికారి రజిత బెహరా వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్‌లో నీరు లేక ఆలస్యంగా పనులు ప్రారంభించామన్నారు. అన్ని ప్రాంతాల్లో కోతలు పూర్తయినప్పటికీ తమ పొలాల్లో పంట చేతికి అందే సమయంలో నీరు లేక పంట నష్టం వాటిల్లుతోందని వాపోయారు. పద్మపుర బడనాళా నీరు విడుదల చేయాలని కోరారు.

చిన్నారులకు గుండె శస్త్ర చికిత్స

జయపురం, న్యూస్‌టుడే: రాష్ట్రీయ బాలల ఆరోగ్య కార్యక్రమంలో (ఆర్‌బీఎస్) భాగంగా జయపురం జిల్లా ప్రధానాసుపత్రిలో రెండు రోజుల కిందట వివిధ పరీక్షలు నిర్వహించగా 46 మందికి శస్త్ర చికిత్స చేయాలని నిర్ధారించారు. మొదటి దశలో 32 మందిని బుధవారం విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు.● శారదబిహార్ సరస్వతి శిశు మందిర్‌లో బుధవారం ఆయుర్వేద చికిత్స శిబిరం జరిగింది. ఇందులో 300 మంది చిన్నారులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు జరిపి, అవసరమైన ఔషధాలను అందజేశారు.

రోగులతో ఆర్‌బీఎస్ సిబ్బంది, వైద్య బృందం

ఖైదీల సంరక్షణే ముఖ్య ఉద్దేశం

మాట్లాడుతున్న సూపరింటెండెంట్ కువార్ మారండి

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో స్థానిక సర్కిల్ జైలు ప్రాంగణంలో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో వార్షికోత్సవాన్ని నిర్వహించారు. మానవ హక్కుల, జైళ్ల ఏర్పాటు దినోత్సవాల్ని ఉద్దేశించి జైలు సూపరింటెండెంట్ కువార్ మారండి మాట్లాడుతూ.. జైళ్ల శిక్షలు అమలు చేసే కేంద్రాలు మాత్రమే కాదని, ఖైదీల సంరక్షణకు కూడా పెద్దపీట వేస్తాయన్నారు. ఖైదీల్లో మార్పులు తీసుకొచ్చి వారికి స్వయం ఉపాధి కల్పించడం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

చౌయితి క్రీడలు ప్రారంభం

రాయగడ పట్టణం, రాయగడ, న్యూస్‌టుడే: జీసీడీ క్రీడామైదానంలో ఈ నెల 26 నుంచి నిర్వహించనున్న జిల్లా సాంస్కృతిక ఉత్సవం చౌయితి ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని కలెక్టర్ అశుతోష్ కులకర్ణి అన్నారు. చౌయితీ క్రీడలు బుధవారం ప్రారంభమయ్యాయి. స్థానిక రిలయన్స్ మార్ట్ కూడలి నుంచి హలువా తోట వరకు జరిగిన మారథాన్‌ను అదనపు కలెక్టర్ నవీన్‌చంద్రనాయక్, నిహార్ రంజన్ కొహార్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు.

వేదికపై కొహార్, కలెక్టర్ కులకర్ణి, నాయక్

అమ్మలకు ఆటలు అదరహో

స్పూన్ లెమన్ ఆటలో పాల్గొన్న మహిళలు

రాయగడ పట్టణం, రాయగడ, న్యూస్‌టుడే: స్థానిక సెంచూరియన్ పబ్లిక్ పాఠశాల వార్షిక క్రీడోత్సవాల్లో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించిన క్రీడలు అలరించాయి. మహిళలకు స్పూన్ లెమన్ తదితర ఆటలతో పాటు పురుషులకు పరుగుపందెం వంటి వాటిని నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వారికి పాఠశాల వార్షికోత్సవంలో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.● గుణుపురం గాంధీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన రంగోలి పోటీలకు మంచి స్పందన లభించింది. బుధవారం పాఠశాల ఆవరణలో జరిగిన పోటీల్లో విద్యార్థులు, తల్లులు పాల్గొని సృజనాత్మకంగా ముగ్గులు తీర్చిదిద్దారు.

అంతర కళాశాలల టీటీ శిక్షణ శిబిరం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర విశ్వవిద్యాలయం, క్రీడలమండలి ఆధ్వర్యంలో అంతర కళాశాలల టేబుల్‌టెన్నిస్ శిక్షణ శిబిరం కొనసాగుతోంది. మండలి ఇండోర్ హాల్లో నిర్వహిస్తున్న ఇందులో పీజీ విభాగం (బ్రహ్మపుర విశ్వవిద్యాలయం), చికిటి మహావిద్యాలయ, ఆర్‌సీఎం సైన్స్ కళాశాల (కళ్లికోట)లకు చెందిన ఏడుగురు క్రీడాకారులు శిక్షణ పొందుతున్నారు. వీరిలో ఎంపికైన నలుగురు క్రీడాకారులు బ్రహ్మపుర వర్సిటీ జట్టుగా ఈ నెల 15 నుంచి 19 వరకు రాయ్‌పూర్‌లోని పండిట్ రవిశంకర్ శుక్లా విశ్వవిద్యాలయంలో జరగనున్న ఆలిండియా అంతర వర్సిటీ పోటీలకు వెళతారని కోచ్ దుష్మంత్ పాడి బుధవారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

ఆకట్టుకున్న బాలల విజ్ఞాన సదస్సు

విజ్ఞాన ప్రదర్శనలు చూపుతున్న విద్యార్థులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఐఐటీ ఖరగ్‌పూర్ క్యాంపస్‌లోని పీఎం కేంద్రీయ విద్యాలయంలో మంగళవారం రెండు రోజుల బాలల విజ్ఞాన సదస్సు ఆకట్టుకునే విధంగా సాగింది. వికసిత్ భారత్, ఆత్మ నిర్భర్ భారత్ పథకాల కింద ఈ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కోల్‌కతా రీజనల్ అసిస్టెంట్ కమిషనర్ సంజీవ్ సిన్హా పాల్గొన్నారు.

పథోత్సవంలో 51 స్టాల్స్ ఏర్పాటు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో ఈనెల 14వ తేదీన జరగనున్న పథోత్సవం-5.0లో 51 స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు బుధవారం జరిగిన సమీక్షా సమావేశంలో అధికారులు ప్రకటించారు. సమావేశంలో పురాధ్యక్షుడు నరేంద్రకుమార్ మహంతి, అదనపు ఈవో పూజారౌత్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. ●ఇన్నర్ వీల్ క్లబ్ తరఫున అధ్యక్షురాలు ప్రణతి ఆచార్య ఆధ్వర్యంలో మహిళా రక్షణపై అవగాహన ర్యాలీ బుధవారం చేపట్టారు. జిల్లా మాజీ అధ్యక్షురాలు ప్రియా ఎంబోస్ పాల్గొన్నారు.

ఏనుగు దాడిలో వ్యక్తి మృత్యువాత

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ మిడ్నాపూర్‌లోని గ్వాల్‌తోడ్ పోలీసుస్టేషన్ పరిధి బాదు కులియా గ్రామంలో మంగళవారం ఏనుగు దాడిలో మోహన్ సొరెన్ మృతిచెందాడు.

కళాశాల ప్రిన్సిపల్ అరెస్టు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఖుర్దా జిల్లా బొలొగొడొ పరమానంద కళాశాల ప్రిన్సిపల్ ప్రదీప్తదాస్‌ను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. తర్వాత ఆయనను న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. ప్రిన్సిపల్ తనను ప్రేమించాలంటూ కళాశాలలోని ఒక అధ్యాపకురాలిని వేధించడమే ఇందుకు కారణం. ఆమెకు అశ్లీల సందేశాలు పంపించారు. ఇది తగదని అధ్యాపకురాలు ప్రదీప్తను హెచ్చరించినా ఆయన వినలేదు. వేధింపులు ఎక్కువ కావడంతో బాధితురాలు తండ్రికి తెలియజేసింది. తండ్రి బుధవారం బొలొగొడొ ఠాణా అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన పోలీసులు ప్రిన్సిపల్‌ను అరెస్టు చేశారు.

రోడ్డు ప్రమాదంలో చోదకుడి మృతి


పి.వెంకటరమణ (పాతచిత్రం)

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో వాహన చోదకుడు మృతిచెందిన ఘటన పర్లాఖెముండి పట్టణ ఆదర్శ ఠాణా పరిధిలోని బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని సౌర ఖంజా వీధికి చెందిన పి.వెంకటరమణ(40) కత్తులకవిటి గ్రామం నుంచి ముగ్గురు వ్యక్తులు ఒకే ద్విచక్ర వాహనంపై వస్తున్న సమయంలో గ్రామ సమీపంలో ఉన్న మలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనానికి దారిస్తూ చెట్టుకు ఢీకొన్నారు. ఈ ఘటనలో వెంకటరమణ ఘటనా స్థలంలో మృతిచెందగా, మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను జిల్లా ఆసుపత్రి నుంచి చికిత్స అందిస్తున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

187 ఎకరాల్లో గంజాయి మొక్కల ధ్వంసం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: కొంధమాల్ జిల్లాలోని రెండు ఠాణాల పరిధుల్లో ఒకేరోజు మొత్తం 187 ఎకరాల్లో అక్రమంగా సాగు చేస్తున్న గంజాయి మొక్కల్ని అధికారులు నాశనం చేశారు. ఫుల్బాణీ సదర్ ఠాణా పరిధిలో డుడుకి పంచాయతీలోని సలాగుడ, ఉకుస్‌గండ, మొనిక్‌డెయి గ్రామ శివార్లలో 121 ఎకరాల్లో ఏపుగా పెరిగిన గంజాయి మొక్కల్ని తొలగించామని కొంధమాల్ ఎస్పీ కార్యాలయం అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సారంగడ ఠాణా పరిధిలో పడంగి, గుట్టింగియా పంచాయతీల్లోని అందారపంగ, కంబాగుడ, దారాపిడ గ్రామ శివార్లలోని అటవీ, కొండ ప్రాంతాల్లో మరో 66 ఎకరాల్లో గంజాయి మొక్కల్ని నాశనం చేశామని తెలిపారు.

దోపిడీకి యత్నం: పట్టుబడిన దుండగులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: దోపిడీకి ప్రయత్నిస్తున్న దుండగులను వెంబడించి ఇద్దరిని అరెస్టు చేశారు. మంగళవారం రాత్రి జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కారులో వచ్చిన ముగ్గురు దుండగులు బొలంగీర్‌లోని దోపిడీకి ప్రయత్నిస్తుండగా పోలీసు కంట్రోల్ రూం(పీసీఆర్) వ్యాను గమనించింది. దీంతో దుండగులు కారులో పరారవుతుండగా పోలీసులు వారిని వెంబడించారు. వేగంగా వెళ్లిన కారు సలేపల్లిలో ఓ విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని ప్రమాదానికి గురైంది. ఇంతలోనే ఒకరు పరారు కాగా ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన దుండగులు పుంతియాలా, దేవగావ్ ప్రాంతాలకు చెందిన వారిగా గుర్తించారు. దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడిస్తామన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

రాయగడ, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా చంద్రపూర్ సమితి పిస్కాపంగా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం శుభపాల్కియా, భాస్కర్ కులసిక్‌లు నడుచుకుంటూ ఇంటికి వెళుతుండగా చంద్రపూర్ నుంచి మునిగుడ వైపు ద్విచక్ర వాహనంపై వెళుతున్న అజయ్ గుల్లా ఢీకొన్నాడు. దీంతో శుభ పాల్కియా(53) ఘటనా స్థలంలో మృతిచెందాడు. పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ట్రాలీ స్వాధీనం

జయపురం, న్యూస్‌టుడే: రాజస్థాన్‌కు చెందిన యువకుడు నడుపుతున్న బైక్‌కు జత చేసిన ట్రాలీని జయపురం పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకొని జరిమానా విధించింది. బైక్‌కు ట్రాలీ జత చేసి నడపటం చట్టరీత్యా నేరమని హొషియార్పూర్‌కు చెందిన బుట్టిరామ్ వద్ద ఆ ట్రాలీని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జగన్నాథ్ దారుబ్రహ్మ తెలిపారు.

గేట్ బజార్‌లో చోరీ

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ గేట్‌బజార్ మార్కెట్లో కూల్ డ్రింక్ దుకాణంలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. దుకాణం యజమాని సంతోష్ సాహు దుకాణం ఉదయం తెరిచే చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూ.80 వేల నగదు, విలువైన సామగ్రి చోరీకి గురైనట్లు తెలిపారు. దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విజిలెన్స్‌కు చిక్కిన ఏడీఈవో

అమర్‌బర్ మాలిక్ (పాతచిత్రం)

జయపురం, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకం పనులకు సంబంధించిన వర్క్‌ఆర్డర్‌ను పాస్ చేసేందుకు కాంట్రాక్టర్ వద్ద లంచం తీసుకుంటూ అకౌంటెంట్ కమ్ డేటా ఎంట్రీ ఆపరేటర్(ఏడీఈవో) విజిలెన్స్ అధికారులకు చిక్కారు. విజిలెన్స్ వర్గాల సమాచారం మేరకు.. కొరాపుట్ జిల్లా బొయిపరిగుడ సమితి బొదాపుట్ పంచాయతీలో అమర్‌బర్ మాలిక్ ఏడీఈవోగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఓ వర్క్‌ఆర్డర్‌ను పాస్ చేసేందుకు కాంట్రాక్టర్ నుంచి రూ.20 వేలు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు విజిలెన్స్ అధికారులను ఆశ్రయించగా, మంగళవారం మాలిక్ లంచం తీసుకుంటున్నప్పుడు పట్టుకున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కోరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

మానవ హక్కులను భంగపరచకూడదు

ప్రసంగిస్తున్న శ్రీనివాస్, వేదికపై అతిథులు

రాయగడ, న్యూస్‌టుడే: మన రాజ్యాంగం ప్రతి ఒక్కరికి ప్రాథమిక హక్కులను కల్పించి సమానత్వాన్ని చాటి చెప్పిందని, ఇతరుల హక్కులను భంగపరిచే హక్కు ఎవరికీ లేదని డీఎస్పీ శ్రీనివాస్ ఆచారి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక అటానమస్ కళాశాల గోల్డెన్ జూబ్లీ హాల్‌లో జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రిన్సిపల్ డాక్టర్ సరస్వతి రే, బచ్‌పన్ స్కూల్ డైరెక్టర్ శుశ్రీత దాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపులో ఉద్రిక్తత

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం కస్తూరీనగర్‌లో ఓ ప్రైవేటు స్థలం ఆక్రమణలకు సంబంధించి తొలగింపు పనులు ఉద్రిక్తత పరిస్థితులకు దారి తీశాయి. ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. స్థానిక గాంధీనగర్ నాలుగో లైనుకు చెందిన సీహెచ్.ఎల్లయ్యకు కస్తూరీనగర్‌లో ఓ స్థలం ఉంది. అందులో కొంతభాగాన్ని గతంలో ఇల్లు నిర్మించుకున్న ఓ కుటుంబం ఆక్రమించుకుందని ఎల్లయ్య న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీంతో పలు దఫాలుగా జారీ చేసిన కోర్టు నోటీసులకు అవతలి వర్గం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో జిల్లా సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) న్యాయస్థానం ఆ ఆక్రమణ తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో న్యాయస్థాన అమీన్ మిథున్ స్వయి, పోలీసుల సమక్షంలో తొలగింపునకు ఉపక్రమించారు. దీనిని అవతలి వర్గం అడ్డుకోవడంతో కాసేపు ఉద్రిక్తతకు దారితీసింది. మధ్యవర్తుల సహకారంతో పరస్పర అంగీకారం తెలపడంతో పరిస్థితి సద్దుమణిగింది.

వృద్ధులకు రగ్గులు అందజేత

రగ్గులు అందుకున్న గ్రామస్థులు

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: స్థానిక నాగావళి లయన్స్ క్లబ్ వారు బుధవారం గురుంగుడ గ్రామంలో రగ్గులు పంపిణీ చేశారు. డాక్టర్ ప్రసన్నకుమార్ శత్పథి, రుబిరాణి కుండు, మహిళా కళాశాల ప్రిన్సిపల్ డా.అర్చన పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు. ● గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీలకు ప్రభుత్వం అటవీ భూముల హక్కులతో పాటు రక్షణ బాధ్యత కూడా కల్పించిందని రామన్నగుడ తహసీల్దార్ ప్రాణకృష్ణ పాణిగ్రహి అన్నారు.

(c) eenadu

చెత్తతో ఇక్కట్లు...

జాడుపూడి కాలనీ వద్ద రహదారి పక్కనే చెత్త నిల్వలు పేరుకుపోయాయి. గాలి వీచే సమయంలో దుర్వాసనతోపాటు చెత్త ఎగిరి కళ్లల్లో పడుతోందని వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. ఈ సమయంలో ప్రమాదాలకు గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు వద్ద ప్రస్తావించగా చెత్తను తొలగిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

శిథిలం.. విషసర్పాలకు కేంద్రం

పాతటెక్కలి ఉన్నత పాఠశాలలో 400 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇక్కడ 40 ఏళ్ల నాటి భవనాలు ప్రస్తుతం శిథిలమై నిరుపయోగంగా, ప్రమాదకరంగా మారాయి. వర్షం పడితే గదుల్లో నీరు నిల్వ ఉండి దోమలు, విషసర్పాలకు కేంద్రాలుగా మారుతున్నాయి. ఈ విషయమై ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌ను వివరణ కోరగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

ప్రారంభించారు.. వృథాగా వదిలేశారు

రాజపురంలో వైకాపా హయాంలో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని ఎన్నికల ముందు హడావుడిగా ప్రారంభించి అనంతరం తాళాలు వేశారు. పనులు పూర్తి చేసినట్లు చూపించి బిల్లులూ తీసుకున్నారు. అయినా సేవలు ప్రారంభం కాకపోవడంతో ఎరువులు, విత్తనాలు పంపిణీ, ఇతర సమావేశాల్లో పాల్గొనేటప్పుడు సిబ్బంది, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై పీఆర్ ఏఈ బి.హిమసాగర్‌ను వివరణ కోరగా కాంట్రాక్టర్‌తో మాట్లాడి మిగతా పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ఒడిశా అదనంగా నీటి వాడకం

సమావేశంలో ఇరు రాష్ట్రాల అధికారులు

సీలేరు, న్యూస్‌టుడే: బలిమెల జలాశయం నిర్వహణ, నీటి వాడకంపై ఆంధ్రా, ఒడిశా అధికారులు బుధవారం చిత్రకొండ ఓహెచ్‌పీసీ అతిథిగృహంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం బలిమెల జలాశయంలో 78.40 టీఎంసీల నీరుండగా.. జోలాపుట్‌లో 28.54 టీఎంసీల నీరుందని, మొత్తం 106.94 టీఎంసీలుందని లెక్కలు తేల్చారు. రాబోయే నెలలో సుమారు 6 టీఎంసీల వరకూ రెండు జలాశయాల్లోకి చేరే అవకాశముందని లెక్కగట్టారు. మొత్తం సుమారు 112.94 టీఎంసీల్లో ఒడిశా 43.86, ఏపీ జెన్‌కో 69.08 టీఎంసీలు వాడుకోవడానికి నిర్ణయించారు. నవంబర్ నెలలో ఏపీ 4.13, ఒడిశా 6.86 టీఎంసీలు వాడుకున్నట్లు తెలిపారు. దీని ప్రకారం ఒడిశా అదనంగా 2.72 టీఎంసీల నీటిని వాడుకున్నట్లు లెక్కలు తేల్చారు. ఈ నీటి సంవత్సరంలో ఇప్పటివరకూ ఏపీ 20.35, ఒడిశా 45 56 టీఎంసీలు వినియోగించుకున్నట్లు తేల్చారు. ప్రస్తుతానికి గ్రిడ్ డిమాండ్, విద్యుత్తు అవసరాల నిమిత్తం ఒడిశా 3000 క్యూసెక్కులు, ఏపీ 2000 క్యూసెక్కుల నీటిని బలిమెల నుంచి వాడుకోవడానికి నిర్ణయించారు. ఒడిశా జలవనరుల శాఖ నుంచి ముఖ్యనిర్మాణ ఇంజినీరు తృపాకుమార్ పాత్రో, పర్యవేక్షక ఇంజినీర్లు సనోజ్ సాహు, రామకంత పాత్రో, ఏఈఈ దిలీప్ కుమార్, ఏపీ జెన్‌కో తరఫున ఇన్‌ఛార్జి ఎస్‌ఈ డి.చినకామేశ్వరరావు, డీఈఈ జయపాల్, ఏఈఈ చింతాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒడిశా మాస్టర్స్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

● తలపడుతున్న 16 దేశాలకు చెందిన 284 మంది క్రీడాకారులు

ట్రోఫీ ఫెక్సీ వద్ద క్రీడాశాఖ అధికారులు, కలెక్టరు, బ్యాడ్మింటన్ సంఘాల ప్రతినిధులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: కటక్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ఒడిశా మాస్టర్స్ -2025 బీడబ్ల్యూఎఫ్ టూర్ సూపర్ 100 అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలు మంగళవారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర క్రీడాశాఖ కార్యదర్శి సచిన్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై వీటిని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ తరహా ప్రతిష్ఠాత్మక టోర్నీని ఒడిశాలో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. వివిధ దేశాల నుంచి వచ్చిన పురుషులు, మహిళా క్రీడాకారులు తమ నైపుణ్యంతో కూడిన ఆటతో గుర్తింపు పొందాలన్నారు. ఒడిశా బ్యాడ్మింటన్ సంఘం (ఓఎస్‌బీఏ) అధ్యక్షుడు రాజేష్ ప్రభాకర్ పాటిల్ అధ్యక్షతన ఏర్పాటైన ప్రారంభ వేడుకల్లో క్రీడాశాఖ సంచాలకుడు విజయ్ ఎద్దుల, కటక్ జిల్లా పాలనాధికారి దత్తాత్రేయ భావుసాహెబ్ సింథే, టోర్నీ సంచాలకుడు వేణుగోపాల్ రామలింగం, ఓఎస్‌బీఏ కార్యదర్శి నిలిన్ కుమార్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ప్రపంచ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ (బీడబ్ల్యూఎఫ్), బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బీఏఐ), ఓఎస్‌బీఏ, రాష్ట్ర క్రీడా శాఖల సంయుక్తాధ్వర్యంలో ఈ నెల 14 వరకు నిర్వహిస్తున్న పోటీల్లో 16 దేశాలకు చెందిన 284 మంది (147మంది పురుషులు, 137 మంది మహిళలు) క్రీడాకారులు పోటీపడుతున్నారు. వీరికి సింగిల్స్, డబుల్స్ మ్యాచులు నిర్వహిస్తున్నారు. తొలిరోజు జరిగిన 20 ముఖ్య డ్రా మ్యాచులలో వివిధ దేశాల క్రీడాకారులు తలపడ్డారు. వారంరోజుల టోర్నీలో పదిమంది బీడబ్ల్యూఎఫ్ అఫీసియల్స్, పన్నెండుమంది బీఏఐ అఫీసియల్స్, 46 మంది ఓఎస్‌బీఏ అఫీషియల్స్ ఆయా మ్యాచులను పర్యవేక్షిస్తున్నారు.

ఇండోర్ స్టేడియంలో మ్యాచులు

సెలవుల్లో పార్కులు తెరిచే ఉంటాయి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్ అభివృద్ధి సంస్థ (బీడీఏ) ఆధ్వర్యంలోని పార్కులన్నీ శని, ఆదివారాల్లో, ఇతర సెలవు రోజుల్లో తెరిచే ఉంటాయని బీడీఏ అధికారులు బుధవారం తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8.30 వరకు సందర్శకులు తిలకించగలుగుతారు.. ఇతర రోజుల్లో ఉదయం 5 గంటల నుంచి 11.30 వరకు, మధ్యాహ్నం 3.30 నుంచి రాత్రి 8.30 వరకు తెరుస్తారు. నగరంలో 50 పార్కులున్నాయి.

రైతులకు అధిక ప్రాధాన్యత

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతులకు అధిక ప్రాధాన్యమిస్తుందని పీఏసీఎస్ అధ్యక్షుడు పెదిన బాబ్జీ అన్నారు. తేలుకుంచి రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు.

ఆటలు.. మాటలకే పరిమితం

– న్యూస్‌టుడే, నందిగాం

విద్యార్థి దశలో పిల్లలు ఆటలపై ఆసక్తి చూపుతారు. క్రీడలతో పిల్లల్లో మానసికోల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుంది. చాలా పాఠశాలల్లో మైదానాలు లేకపోవడంతో చిన్నారులు ఆటలకు దూరమవుతున్నారు. పుస్తకాలకే పరిమితమవుతున్నారు.

ఇదీ పరిస్థితి..

నందిగాం మండలంలో 78 ప్రాథమిక, 6 ప్రాథమికోన్నత, 14 జడ్పీ ఉన్నత, 2 గిరిజన ఆశ్రమోన్నత, కేజీబీవీ, అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలున్నాయి. ఆయా విద్యాలయాల్లో సుమారు 6,200 మందికి పైగా చదువుతున్నారు. వీటిల్లో సగానికి పైగా బడుల్లో మైదానాలు లేవు. చిన్నారుల్లో ప్రతిభ ఉన్నా సాధన చేయడానికి చోటు లేకుండా పోయింది. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలు వంటి జాతీయ పండగల సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించాలన్నా.. అవకాశం లేకుండా పోయిందని ఉపాధ్యాయులు వాపోతున్నారు.

ఇతర పాఠశాలల మైదానాల్లో ఆటలు

◆ నందిగాంలోని ప్రాథమిక పాఠశాలకు మూడువైపులా సీతసాగరం ఉంది. ఈ చెరువు ఏడాదిలో 9 నెలల నీటితో నిండి ఉంటుంది. ముందు భాగంలో స్థలం లేకపోవడంతో పిల్లలు ఆడుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. నెలకు ఒకసారి సెలవు రోజుల్లో పక్కనే ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలోకి తీసుకెళ్లి ఆడిస్తున్నామని వాపోతున్నారు. రాంపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులను సుమారు 1.5 కి.మీ. దూరంలో ఉన్న జయపురం బాలుర గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల మైదానానికి తీసుకెళ్తున్నారు.

◆ క్రీడా స్థలాలు లేకపోవడంతో 'నో బ్యాగ్ డే' రోజున విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేస్తున్నారు. కథలు చెప్పి కాలక్షేపం చేయాల్సి వస్తోంది.

క్రీడాస్థలం లేని రాంపురం ప్రాథమిక పాఠశాల

రెవెన్యూ సిబ్బందిని సంప్రదిస్తాం: మండలంలో సగానికి పైగా ప్రాథమిక పాఠశాలలకు క్రీడా మైదానాలు లేవు. రెవెన్యూ సిబ్బందిని సంప్రదించి ఆయా గ్రామాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను మైదానాల ఏర్పాటుకు కేటాయించాలని కోరుతాం.

- జి.నరసింహులు, ఎంఈవో, నందిగాం

స్వచ్ఛ పోలీసు నిలయం

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

వజ్రపుకొత్తూరు మండల పోలీసు ఠాణా స్వచ్ఛతకు నిలయంగా దర్శనమిస్తోంది. స్టేషన్ పరిసరాలు పచ్చని చెట్లతో ఆహ్లాదకరంగా ఉన్నాయి. కేసులు, ఫిర్యాదులతో ఎప్పుడూ గజిబిజీగా ఉండటమే కాదు. అక్కడికి వచ్చే వారిని కాస్తంత ప్రశాంతంగా ఉంచేలా తీర్చిదిద్దుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్సై నిహార్ ఆధ్వర్యంలో స్వచ్ఛత పనులు చేపడుతున్నారు.

పచ్చని చెట్ల మధ్య ఆహ్లాదకరంగా కనిపిస్తున్న వజ్రపుకొత్తూరు పోలీసు ఠాణా

మొక్కల పెంపకంతో ఆహ్లాదం

ప్రహరీ చుట్టూ కొబ్బరి, నీడనిచ్చే వేప, టేకు, తురాయి, కాము, నీలగిరి వంటి చెట్లను సంరక్షిస్తున్నారు. పందూరి, కేసరి, చెరకురసం, బంగినపల్లి వంటి 20 రకాల మామిడి చెట్లు, థాయ్‌లాండ్ తదితర రకాలైన జామ చెట్లు, వీటితో పాటు అరటి, నేరేడు, మారేడు (బిల్వా), బాదం, ఉసరి, సపోటా, ఆపిల్, నిమ్మ, దానిమ్మ వంటి పండ్ల చెట్లను పెంచుతూ ఆరోగ్యకరమైన వాతావరణం కల్పిస్తున్నారు. సువాసనలు వెదజల్లే వివిధ రకాల పూల మొక్కలతో అందంగా తీర్చిదిద్దారు.

గోడప్రతులతో చైతన్యం

నిత్యం ఆవరణ పరిసరాలను శుభ్రపరుస్తున్నారు. కార్యాలయానికి రక్షణ కంచెతోపాటు రంగులద్ది సుందరంగా తయారు చేశారు. నారీ శక్తి, క్యూఆర్ కోడ్ స్కామ్, పరిచయం లేని వ్యక్తుల వీడియో కాల్స్‌తో జాగ్రత్త, మత్తుకు బానిసైతే కలిగే అనర్థాలు, డ్రోన్‌తో నిఘా సంబంధించిన గోడ ప్రతులను అతికించి చైతన్య పరుస్తున్నారు.

✶ ఎస్సై నిహార్ మాట్లాడుతూ.. ఎస్పీ ఆదేశాలతో స్వచ్ఛ కార్యాలయంగా తీర్చిదిద్దేందుకు రోజూ అందరం కలిసి కొంత సమయం కేటాయిస్తున్నామని, సమస్యలు, గొడవలు, కొట్లాట కేసులతో గడపడమే కాకుండా మైత్రీ పోలీసుగా ఉండేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తుపాను గాలులకు నేలకూలిన పలు చెట్ల స్థానంలో పెద్ద సంఖ్యలో మొక్కల నాటి సంరక్షణ చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

ఒప్పందాలపై సంతకాలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రభుత్వం బుధవారం సాయంత్రం రెండు సంస్థలతో ఒప్పందాలు(ఎంఓయూ) కుదుర్చుకుంది. వ్యవసాయ శాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్, మత్స్య, పాడిశాఖల మంత్రి గోకులానంద మల్లిక్, ఇతర అధికారుల సమక్షంలో ఎంఓయూలు కుదిరాయి.. తత్వా టెక్నాలజీ గ్రూపుతో కుదిరిన ఒప్పందం మేరకు రాష్ట్రంలో వ్యవసాయం, అన్నదాతల సంక్షేమం, మత్స్య, పాడి ఉత్పత్తులు పెంచడానికి సంబంధించి శిక్షణ, అవగాహన శిబిరాలు జరుగుతాయి. రెండోది మొబైల్ రంగానికి సంబంధించినది. డిజిటల్ మోడ్‌లో రైతులకు సలహాలు, సూచనలిస్తారు. అల్లం, పసుపు, రాగులు, శ్రీవరి ఉత్పత్తులు పెంచడానికి ఒప్పందాలు కలిసొస్తాయని సింగ్‌దేవ్ చెప్పారు.

విజయనగరానికి 'సౌర' గొడుగు

- న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

విజయనగరంలో రానురానూ కాలుష్యం పెరుగుతోంది. వాహనాల అధిక వినియోగం, పచ్చదనం కరవవడం, పరిశ్రమల నుంచి ఉద్గారాలు పెరగడం తదితర కారణాలతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే 50 వేల మొక్కలు నాటేందుకు ప్రణాళిక వేశారు. మరోవైపు సౌర విద్యుత్తు వినియోగాన్ని పెంచుతున్నారు. పీఎం సూర్యఘర్ ద్వారా ఇప్పటికే నగరపాలిక, గ్రామీణ మండలం పరిధిలో పెద్దఎత్తున ప్లాంట్లు ఏర్పాటయ్యాయి. సబ్‌స్టేషన్ స్థాయిలో సౌర విద్యుత్తును అందిస్తున్నాయి.

1400 ప్లాంట్ల ఏర్పాటు

4.6 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి

10 వేల యూనిట్లు..

ప్రతి నియోజకవర్గంలో 10 వేల వరకు యూనిట్లు ఏర్పాటు చేయించాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశించింది. ఈమేరకు రాయితీలు సైతం ప్రకటించింది. దీంతో విజయనగరం పరిధిలో ఆసక్తి గలవారు ముందుకొస్తున్నారు. అధికారులు పెద్దఎత్తున ప్రచారం చేస్తుండడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు స్పందిస్తున్నారు.

నగరంలో ఏర్పాటైన సోలార్ ప్లాంటు

సౌకర్యాలు ఇలా..

● ప్రభుత్వం మూడు కిలోవాట్ల వరకు రాయితీ ఇస్తోంది. బ్యాంకులు ఆరు శాతం వడ్డీతో 80 శాతం వరకు రుణం అందజేస్తున్నాయి ● ఒక కిలోవాట్‌కు రూ.30 వేలు, 2కేవీ యూనిట్ అయితే రూ.60 వేలు, 3కేవీ అయితే రూ.78 వేల వరకు సబ్సిడీ అందనుంది ● విద్యుత్తు బిల్లుల భారం తగ్గుతుంది ● మిగిలిన యూనిట్లను గ్రిడ్‌కు ఇవ్వడం ద్వారా అదనంగా నగదు పొందొచ్చు ● యూనిట్‌ను రూ.2.50 చొప్పున అమ్ముకోవచ్చు.

ముందుకు వస్తున్నారు..

పలకల ఏర్పాటుకు కనీసం 10 చ.మీ లేదా 100 చ.అడుగుల విస్తీర్ణం ఉండాలి. ఆసక్తి ఉంటే ఈపీడీసీఎల్ సిబ్బందిని సంప్రదించాలి. ప్రస్తుతం నగరంలో 33/11 కేవీ సామర్థ్యంతో కూడిన సబ్‌స్టేషన్ స్థాయిలో సౌర విద్యుత్తు అందుతోంది. జీఎస్టీ స్లాబ్ రేట్ల మార్పుతో ప్యానెళ్ల ధరలు సైతం తగ్గాయి. గ్రీన్ ఎనర్జీ పరిశ్రమల ఏర్పాటుకు గానూ ఔత్సాహికులకు అదనపు సౌకర్యాలుంటాయి.

- పి.త్రినాథరావు, విజయనగరం టౌన్ డివిజన్ ఈఈ, ఏపీఈపీడీసీఎల్

దరఖాస్తులు ఇలా.. వచ్చినవి: 1850, ఏర్పాటైన ప్లాంట్లు: 1400 రిజిస్ట్రేషన్ పూర్తి: 28, చివరి దశలో ఉన్నవి: 31, ఉత్పత్తి: 4.6 మెగావాట్లు

మెప్పించడానికా... నొప్పించడానికా?

మరమ్మతులతో అవస్థలు పడుతున్న ప్రజలు

తారు పోయడంతో ఎత్తు పల్లాలుగా మారిన రోడ్డు

– న్యూస్‌టుడే, సోంపేట, ఇచ్ఛాపురం/గ్రామీణం, మందస

రహదారులు అభివృద్ధి పనుల్లో భాగంగా పలు ప్రాంతాల్లో కొత్తవి నిర్మిస్తుండగా. మరికొన్ని ప్రాంతాల్లో మరమ్మతులు చేపట్టి వదిలేస్తున్నారు. రోడ్డు గుంతలతో అధ్వానంగా తయారైతే వాస్తవంగా వాటిని సరిచేసి పాత రోడ్డుతో సమానంగా మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. ప్రజాప్రతినిధుల ఒత్తిడి, ఇతర కారణాల వల్ల అధికారులు, గుత్తేదారులు రాళ్లు, మిశ్రమ పొడి, తారు వేసి గోతులు కప్పి చేతులు దులుపేసుకుంటున్నారు. ఈ క్రమంలో మార్గం ఎత్తు పల్లాలుగా తయారై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

సగం సగం.. పనులు

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల పరిధిలో ఇలాంటి రహదారులే దర్శనమిస్తున్నాయి. ఇచ్ఛాపురం పురపాలక సంఘం పరిధిలో బెల్లుపడ పాతబజారువీధి, చిన్నకొండవీధి రోడ్లు అతుకుల బొంతలా మారాయి. ఇచ్ఛాపురం మండలం ఎం.తోటూరు నుంచి మండపల్లి, బుడ్డేపేట, మునిభద్ర రహదారి మూడు కిలోమీటర్ల మేర అధ్వానంగానే ఉంది.

● మందస మండలం మందస-హరిపురం, మందస-సోంపేట, వజ్రపుకొత్తూరు మండలం శివరామపురం రహదారి పదేళ్లుగా మెటల్‌తో ఉంది. హుకుంపేట నుంచి రెయ్యిపాడు వరకు ఉన్న రోడ్డుపై మెటల్ వేసి తారు వేయకుండా ఆపేశారు. దీంతో వాహనదారులు, ప్రయాణికులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. గతంలో కంటే ఇప్పుడే ఎక్కువ నరకం చూస్తున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రహదారి మరమ్మతుల పరంగా చేపట్టాల్సిన పనులు నాణ్యతను విస్మరించి ఏదో గోతులు పూడ్చే కార్యక్రమంగా చేపడితే ప్రయోజనం ఉండదని ప్రజలు పేర్కొంటున్నారు. దీనిపై ఆర్అండ్‌బీ జేఈ విక్రమ్‌తో మాట్లాడగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.

సోంపేట ప్రధాన రోడ్డు పరిస్థితి..

సోంపేట ప్రధాన రోడ్డులో కంచిలి రైల్వే పైవంతెన నుంచి జింకిభద్ర వరకు పలుచోట్ల గోతులు ఏర్పడటంతో రెండు నెలల కిందట తవ్వకాలు జరిపి వదిలేశారు. దీనిపై 'ఈనాడు'లో పలు కథనాలు ప్రచురించడంతో మరమ్మతులకు చర్యలు చేపట్టారు. పనుల్లో జాప్యం, సమస్య తీవ్రత పెరుగుతుండటంతో అధికారులు గుత్తేదారుపై ఒత్తిడి పెంచారు. దీంతో నిబంధనలకు విరుద్ధంగా తారు పూసి, గోతులు కప్పి చేతులు దులుపేసుకున్నారు. ప్రస్తుతం మరిన్ని సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులకు అభినందనలు

సోంపేట, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురంలో జరిగిన నియోజకవర్గ స్థాయి గ్రిగ్స్ పోటీల్లో బేసిరామచంద్రపురం ఉన్నతపాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. లాంగ్‌జంప్, 800, 1500 మీటర్ల పరుగుపందెంలో 9వతరగతి విద్యార్థి కె.గణేష్ ప్రథమస్థానంలో నిలిచి వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకున్నాడు. 1500 పరుగులో హరీష్ మహంతి ద్వితీయస్థానంలో నిలవగా, బాలికల విభాగంలో 800 మీటర్ల పరుగులో రుతు మహంతి రెండో స్థానం సంపాదించింది. విద్యార్థులు, వ్యాయామ మోపాధ్యాయురాలు సత్యవతిని ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.

పాత బండి కొంటున్నారా..?

తగిన జాగ్రత్తలు తప్పనిసరి



న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కొత్త ద్విచక్ర వాహనం ధర రూ.లక్షకు చేరువ కావడంతో కొందరు అందులో సగం మొత్తానికే రెండు, మూడేళ్లు తిరిగిన బండ్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. కళాశాల స్థాయి విద్యార్థులు, చిరుద్యోగులు, తాత్కాలిక ఉద్యోగులు, మధ్య తరగతి యువత ఎక్కువగా వీటిపై ఆధారపడుతున్నారు. జిల్లాలో రోజూ వందల సంఖ్యలో సెకండ్ హ్యాండ్ వాహనాల కొనుగోళ్లు, విక్రయాలు జరుగుతున్నాయి. వీటిని కొనేటప్పుడు అవసరమైన జాగ్రత్తలు తీసుకోకుంటే ఇబ్బందులు తప్పవని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

ఇంజిన్ తనిఖీ ప్రధానం

ద్విచక్ర వాహనం కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తగా పరిశీలించాలి. తెలిసిన, నమ్మకమైన మెకానిక్ వద్దకు తీసుకెళ్లి ఇంజిన్ పని తీరు చూడమని కోరాలి. మైలేజీ, గేర్ బాక్సు, విడి భాగాల స్థితి, టైర్లు, దీపాలు తనిఖీ చేయాలి. బండిని కొద్ది దూరం నడిపితే లోపాలు గుర్తించొచ్చు.

అప్రమత్తత అవసరం

జిల్లాలో, ఒడిశాలోనూ ద్విచక్ర వాహనాల చోరీలు ఎక్కువగా జరుగుతున్నాయి. చోరులు పోలీసులకు చిక్కితే 5 నుంచి 10 బండ్లు స్వాధీనం చేసుకుంటున్నారు. చోరీ చేయగానే విడి భాగాలు, రంగులు మార్చేయడం, నంబరు ప్లేట్లు తొలగించడం, ఛాసిస్‌పై పదునైన వస్తువులతో గోకి నంబరు చెరిపేస్తున్నారు. ఈ నేపథ్యంలో బండి కొనే ముందు ఇవన్నీ చూసుకోవాలి.

➤ వాహనంపై పోలీసు కేసులు నమోదయ్యాయా నిర్ధారించుకోవాలి. ట్రాఫిక్ చలానాలు పెండింగ్‌లో ఉన్నాయా అని తెలుసుకోవాలి.

➤ బండిపై రుణాలు, ఫైనాన్స్ క్లియర్ అయిందా చూడాలి. ఇందుకు సంబంధించిన నిరభ్యంతర పత్రాలు, ఒరిజినల్ ఆర్సీ తీసుకోవాలి. అన్ని పత్రాలు పరిశీలించడం, ఆర్సీ కార్డుపై, వాహనంపై ఛాసిస్ నంబరు పరిశీలించాలి. రెండు చోట్లా ఒకే సంఖ్య ఉండాలి.

➤ బండి రిజిస్ట్రేషన్ కొనుగోలుదారు పేరిట చేయించుకోవాలి. ఈ విషయమై రవాణా శాఖ కార్యాలయంలో సంప్రదించాలి. బండి ఇతర రాష్ట్రాలకు చెందినదైతే రిజిస్ట్రేషన్‌కు అదనంగా ఎంత ఖర్చు అవుతుందో తెలుసుకోవాలి. ఇవన్నీ పూర్తయ్యాక సంతృప్తి చెందిన తర్వాతే బండి కొనుగోలు చేయడం ఉత్తమం.

అధికారులను సంప్రదించడం మేలు

సెకెండ్ హ్యాండ్ వాహనం కొనుగోలు చేసే ముందు అన్ని పత్రాలు పరిశీలించుకోవాలి. చోరీకి గురైన బండ్ల జోలికి వెళ్లకూడదు. ఈ విషయమై ఎలాంటి సందేహాలున్నా ఆర్టీవో కార్యాయంలో, పోలీసులను సంప్రదిస్తే సంప్రదించడం మేలు.

–గోవిందరాజు, ప్రాంతీయ రవాణా శాఖాధికారి, ఇచ్ఛాపురం

జిల్లాలో మొత్తం వాహనాలు : 5,00,797 | ద్విచక్ర : 4,28,472 | కార్లు : 28,545 | ప్రయాణికులు, సరకు రవాణా ఆటోలు: 13,614 | ట్రాక్టర్లు : 10,353

విభిన్న పంటలతో ఏడాదంతా ఆదాయం

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల రైతులు ప్రకృతి సాగులో విభిన్న పంటలు సాగు చేస్తే నిరంతర ఆదాయం పొందొచ్చని కలెక్టరు ఎన్.ప్రభాకరరెడ్డి సూచించారు. బుధవారం బందలుప్పిలో కె.మురళి సాగు చేస్తున్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తన 20 సెంట్లలో ఏటీఎం (ఎనీ టైమ్ మనీ) పద్ధతిలో దొండ, చిక్కుడు, మిరప, బంతి, ఆకుకూరలు వంటి బహుళ పంటలను వేశానని మురళీ వివరించారు. వీటి ద్వారా ఏ ఏడాది ఇప్పటివరకు రూ.80 వేలు, పొలం గట్లపై ఇతర పంటలతో రూ.20 వేలు ఆదాయం వచ్చిందన్నారు. ఎటువంటి రసాయనిక ఎరువులు వాడలేదని చెప్పారు. పండ్ల జాతుల్లో అరటి, పనస, రాంఫలం, కంద, మునగ జాతులను కలెక్టరు చూసి.. అందరూ ఇలా సాగు చేస్తే ఏడాది మొత్తం ఆదాయంతో ఆనందంగా ఉంటారన్నారు.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత.. అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట.. మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.. ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..
ప్రకటనలపై జీఎస్టీ 5% శాతం అదనం
నిర్యాణం, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ఈనాడు ప్రకటనల విభాగం
80085 97609

మంజూరు 78.. పూర్తయినవి 0!

నత్తనడకన పంచాయతీ భవనాల నిర్మాణం

న్యూస్‌టుడే, పార్వతీపురం

జనాభా ప్రాతిపదికన కొత్తగా పంచాయతీలు ఏర్పాటు చేశారు. కానీ వాటి నిర్వహణకు భవనాలు లేవు. ఆధునిక సేవలు అందుబాటులోకి తేవాలనే తలంపుతో అన్ని పంచాయతీల్లో సొంత భవనాలు ఉండాలని భావించారు. జాతీయ గ్రామీణ సడక్ అభియాన్(ఆర్జీఎస్ఏ), ఉపాధిహామీ(ఎన్ఆర్ఈజీఎస్) నిధులను అనుసంధానించి 2024-25, 2025-26లో సుమారు రూ.25 కోట్లు భవన నిర్మాణాలకు కేటాయించారు. జిల్లాలో రెండు విడతల్లో 78 పంచాయతీ భవనాలను మంజూరు చేసినప్పటికీ నిర్మాణం నత్తతో పోటీపడుతోంది. ఒక్కటీ పూర్తికాలేదు.

చెల్లింపులు లేక..

ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులకు ఈ ఏడాది మార్చి తర్వాత ఎటువంటి చెల్లింపులు చేయలేదు. దీంతో ఇవి ముందుకు సాగడంలేదు. వీటిపై అధికారులు సమావేశాల్లోనూ కనీసం సమీక్షించడం లేదు. ప్రగతిని పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదన్న విమర్శలున్నాయి.

ఎం.రాజపురంలో స్లాబు స్థాయిలోనే నిలిచిన భవనం

మంజూరు ఇలా..

◆ మొదటి దశలో 2024లో ఆర్జీఎస్ఏ కింద రూ.20 లక్షలు, ఉపాధి పథకం కింద రూ.12 లక్షలు కలిపి ఒక్కోదానికి రూ.32 లక్షలు ఖర్చు చేసేలా జిల్లాలో 71 భవనాలు మంజూరు చేశారు.

◆ పార్వతీపురం పీఆర్ డివిజను పరిధిలో 36, పాలకొండ పీఆర్ డివిజను పరిధిలో 35 మంజూరు కాగా, పాలకొండ డివిజనులో కొంత మేర పనులు ప్రారంభమయ్యాయి.

◆ నాలుగుచోట్ల శ్లాబులు పూర్తి చేశారు. 41 పంచాయతీల్లో పనులు ప్రారంభం కాలేదు. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి.

◆ 2025లో రెండో దశలో ఏడు భవనాలు మంజూరు చేశారు. పార్వతీపురం, సాలూరు మండలాల్లో ఒక్కొక్కటి, సీతంపేట మండలంలో అయిదు భవనాలు కేటాయించారు.

◆ వీటికి ఆర్జీఎస్ఏ కింద రూ.25 లక్షలు, ఉపాధి పథకం కింద రూ.7 లక్షలు వెచ్చించేలా నిధులు కేటాయించారు. ఈ పనుల్లో కదలిక లేదు.

దృష్టి పెట్టాం: పంచాయతీ భవనాలపై దృష్టి పెట్టాం. త్వరితగతిన పూర్తి చేసే దిశగా సిబ్బందిని అప్రమత్తం చేస్తాం. ప్రారంభం కాని పనులను పట్టాలెక్కించాలని ఇంజినీర్లను ఆదేశించాం. – వీఎస్ నగేష్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి

(c) eenadu

రాజాజీకి ఘన నివాళి

రాజాజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న గవర్నర్ ఆర్.ఎన్.రవి

చెన్నై, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయవేత్త, స్వతంత్ర భారతదేశపు మొదటి, చివరి గవర్నర్ జనరల్, ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి రాజాజీ అలియాస్ చక్రవర్తి రాజగోపాలాచారి 147వ జయంతిని ఘనంగా నిర్వహించారు. గిండిలోని లోక్‌భవన్ ప్రాంగణంలో ఉన్న రాజాజీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి బుధవారం గవర్నర్ ఆర్.ఎన్.రవి పుష్పాంజలి ఘటించారు. ప్యారిస్ కార్నర్‌లోని హైకోర్టు ప్రాంగణంలో ఉన్న రాజాజీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి సామినాథన్, చెన్నై మహానగర పాలకసంస్థ మేయర్ ప్రియ, డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్, తమిళ అభివృద్ధి, సమాచారశాఖ కార్యదర్శి రాజారామన్, సమాచార ప్రజా సంబంధాలశాఖ సంచాలకులు వైద్యనాథన్ తదితరులు పుష్పాంజలి ఘటించారు.

రాష్ట్ర ప్రభుత్వం తరఫున..

విజయ్ ఆశకు హద్దులేదు

మంత్రి కోవి చెళియన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: టీవీకే అధ్యక్షుడు, నటుడు విజయ్ ఆశకు హద్దు లేదని ఉన్నతవిద్యాశాఖ మంత్రి కోవి చెళియన్ తెలిపారు. తంజావూర్ జిల్లా ఓరత్తాడు నడువూర్‌లో రూ.70.22 కోట్లతో నిర్మించినున్న వరి సేకరణ గిడ్డంగి పనులను ముఖ్యమంత్రి స్టాలిన్ వీసీ ద్వారా ప్రారంభించారు. మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. విజయ్ మొదట కొన్నిస్థానాల్లో గెలవాలని, ఆ తర్వాత తమిళనాడులో పాలన ఏర్పాటు చేయొచ్చన్నారు. ఆ తర్వాతే విజయ్ పుదుచ్చేరికి వెళ్లాలని తెలిపారు.

సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి స్టాలిన్

ఎన్నికల వేళ అప్రమత్తంగా ఉండాలి

చెన్నై, న్యూస్‌టుడే: 'అహంకారపూరిత దిల్లీకి తమిళనాడు ఎప్పుడూ ఔట్ ఆఫ్ కంట్రోలే' అని ముఖ్యమంత్రి స్టాలిన్ పేర్కొన్నారు. చెన్నై మైలాపూర్ శాసనసభ నియోజకవర్గంలోని ఆళ్వార్‌పేట్‌లో బుధవారం జరిగిన 'ఎన్ వాక్కుచావడి వెట్రి వాక్కుచావడి' సమావేశంలో పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ పాల్గొన్నారు. పార్టీ బీఎల్‌ఏ, బీఎల్‌సీలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల వేళ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. తర్వాత తన 'ఎక్స్' పేజీలో... 'ఏ షా వస్తే ఏమిటి ఎన్ని వ్యూహాలు రచిస్తే ఏమిటి? దిల్లీ బాద్‌షా ఆలోచనతో తమిళనాడుకు రావాలని భావిస్తే ప్రతి పోలింగ్ బూత్‌లోనూ తమ నలువు, ఎదుర్కొనేలా తగిన గుణపాఠం చెబుతుంది. తమిళనాడు ఎప్పుడూ అహంకారపూరిత దిల్లీకి ఔట్ ఆఫ్ కంట్రోలే'నని వెల్లడించారు.

ధాన్యం సేకరణ కేంద్రాలు ప్రారంభం

కేంద్రాలను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి

చెన్నై, న్యూస్‌టుడే: తమిళనాడు పౌరసరఫరాల కార్పొరేషన్ తరఫున నామక్కల్ జిల్లా సేంతమంగలం, నీలగిరి జిల్లా పందలూర్, తిరువణ్ణామలై జిల్లా కీళ్‌పెణ్ణాత్తూర్ తాలూకాల్లో 7వేల మెట్రిక్ టన్నుల పరిమాణం కలిగిన 3 వరి సేకరణ ప్రాంగణాలను రూ.13.97 కోట్లతో నిర్మించారు. వాటిని సచివాలయం నుంచి బుధవారం ముఖ్యమంత్రి స్టాలిన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. తంజావూర్, నాగపట్టినం, మయిలాడుతురై, కడలూర్, తిరువణ్ణామలై, దిండుకల్, కృష్ణగిరి జిల్లాల్లో రూ.332.46 కోట్లతో నిర్మించనున్న పైకప్పు కలిగిన 10 వరి సేకరణ ప్రాంగణాలకు శంకుస్థాపన చేశారు.

ఆట వస్తువులతో ఆదాయం

■ భారీస్థాయిలో తయారీ సంస్థల్ని తెచ్చేలా ప్రత్యేక పాలసీ

ఈనాడు-చెన్నై: ఆనందంతో విజ్ఞానం, తెలివితేటల్ని పెంచే ఆటవస్తువులకు ప్రపంచవ్యాప్తంగా గిరాకీ బాగా పెరుగుతోంది. వచ్చే 3, 4 ఏళ్లలో ఈ మార్కెట్‌కు భారీ అవకాశాలున్నాయనే అంచనాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం భారతదేశ మార్కెట్‌లో ఆటవస్తువుల విక్రయాల వాటా 1శాతం మాత్రమే ఉంది. విదేశాల నుంచి దిగుమతి చేసుకునేవే ఎక్కువ. దీన్నో అవకాశంగా మార్చుకునేందుకు తమిళనాడు ప్రభుత్వం ప్రత్యేకంగా ఆటవస్తువుల తయారీ పాలసీ-2025 తెచ్చింది. తద్వారా పెట్టుబడుల్ని ఆకర్షించడంతో పాటు పెద్దఎత్తున ఉద్యోగావకాశాల కల్పనకు మార్గం చూపాలని అనుకుంటోంది.

స్టెమ్ బొమ్మలకు ప్రాధాన్యం

ఆటవస్తువుల తయారీ యూనిట్లను పెద్దఎత్తున పెంచేందుకు తమిళనాడు ప్రభుత్వం ముందుకొచ్చింది. ప్రత్యేకించి విజ్ఞాన, సాంకేతిక, ఇంజినీరింగ్ గణిత సంబంధ విద్యను ఆటవిడుపుతో నేర్పించే స్టెమ్ ఆటబొమ్మల్ని తేవాలని చూస్తున్నారు. వాటితో పాటు యాక్షన్ ఫిగర్స్, ప్లష్ టాయ్స్, బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ సెట్స్, ఎడ్యుకేషన్ అండ్ మాంటిస్సోరి టాయ్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇంటరాక్టివ్ టాయ్స్, బోర్డ్ గేమ్స్, పజిల్స్, రిమోట్ కంట్రోల్ టాయ్స్, డ్రోన్ టాయ్స్ లాంటి పలురకాల తయారీని తమిళనాడులో వృద్ధి చేయనున్నట్లు చెబుతున్నారు. సంప్రదాయ బొమ్మలకూ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు.

రాయితీలు అందించేలా..

చెన్నైతో పాటు ద్వితీయ, తృతీయశ్రేణి నగరాల్లోనూ తయారీ పరిశ్రమలకు అనువైన ప్రాంతాల్ని ఎంపికచేస్తున్నారు. ఆసక్తిచూపిన కంపెనీలకు 7శాతం నుంచి 12శాతం రాయితీల్ని అందించేలా ప్రతిపాదనలు చేశారు. ఇంకా భూమి కేటాయింపు, శిక్షణలో రాయితీలతో పాటు ఎలక్ట్రిసిటీ ట్యాక్స్ లేకుండా స్టాంప్ డ్యూటీలో ప్రోత్సహకాలు ఇవ్వనున్నారు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, హిజ్రాలు ఏర్పాటుచేసే సంస్థలకు అదనపు కాపిటల్ రాయితీ ఇచ్చేలా పాలసీలో పేర్కొన్నారు. నాణ్యత ధృవీకరణ వ్యవస్థ, విద్యుత్తు బిల్లులో రాయితీలాంటివి ప్రకటించారు.

దుష్ప్రభావాలకు తావివ్వనివి..

సురక్షితమైన బొమ్మలు, నాణ్యత ప్రధానంగా అధికారులు ప్రమాణాల్ని రూపొందిస్తున్నారు. పర్యావరణ బొమ్మలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంటోంది. రీసైక్లింగ్‌కు అనువైన పదార్థాల్ని తయారీలో ఉపయోగించడం, వ్యర్థాల్ని నివారించడం లక్ష్యాలుగా పెట్టుకుంది.

నేటితో ముగియనున్న సర్ ప్రక్రియ

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్) ప్రక్రియ గురువారంతో ముగియనుంది. నవంబరు 4 నుంచి ప్రారంభమవగా డిసెంబరు 4తో ముగియనున్నట్లు తొలుత ప్రకటించినా తర్వాత 11వ తేదీ వరకు పొడిగించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 6.41 కోట్ల మంది ఓటర్లు ఉన్న జాబితాలో మృతులు, ఒకటికిపైగా ప్రాంతాల్లో నమోదు చేసుకున్న ఓటర్లు 45లక్షల మందికిపైగా ఉన్నట్లు లెక్కించారు. 16న నమూనా ఓటర్ల జాబితా విడుదల చేయనున్నారు. ఇందులో పేర్లు లేనివారు అదే రోజు నుంచి జనవరి 15 వరకు పేర్ల చేర్పు, పలు సవరణలు చేపట్టేందుకు అవకాశం కల్పించారు. ఫిబ్రవరి 14న తుది ఓటర్ల జాబితా విడుదల కానుంది. మంగళవారం వరకు 6,40,84,624 ఫారాలను(99.95 శాతం) ఓటర్లకు అందించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చనా పట్నాయక్ తెలిపారు. వాటిలో 6,38,25,877 ఫారాలను (99.55 శాతం) అప్‌లోడ్ చేసినట్లు పేర్కొన్నారు.

తిరుప్పరంకుండ్రం కొండపై పరిశీలన

ప్యారిస్, న్యూస్‌టుడే: తిరుప్పరంకుండ్రం కొండపై ఉన్న రాతి స్తంభాన్ని పురావస్తు శాఖ అధికారులు పరిశీలించారు. ఆ స్తంభంపై కార్తికదీపం వెలిగించాలని మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. కొండపై సికందర్ దర్గాకి దగ్గర్లో రాతిస్తంభం ఉండటంతో శాంతి భద్రతల సమస్యలు ఏర్పడతాయని తెలిపి ప్రభుత్వం తరఫున వ్యతిరేకత తెలిపారు. సుప్రీంకోర్టులోనూ అప్పీల్ చేసింది. ఈ నేపథ్యంలో రాతి స్తంభాన్ని రాష్ట్ర పురావస్తుశాఖ డిప్యూటీ డైరక్టరు యదీష్‌కుమార్, అసిస్టెంట్ డైరక్టరు లోకనాథన్ తదితర ఏడుగురు అధికారులతో కూడిన బృందం బుధవారం పరిశీలించారు. విచారణకు అవసరమైన వివరాలు సేకరించినట్లు తెలిసింది.

నేడు టీవీకే నిర్వాహకుల సమావేశం

చెన్నై, న్యూస్‌టుడే: టీవీకే రాష్ట్ర, జిల్లా నిర్వాహకుల సమావేశం బుధవారం పనైయూర్‌లోని పార్టీ ప్రధానకార్యాలయంలో జరగనుంది. పార్టీ అధ్యక్షుడు తర్వాతి విడత పర్యటనలు, ఎన్నికల ప్రచారం తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిసింది. ఈరోడులో ప్రచారానికి 84 ఆంక్షలు విధించడంతో టీవీకే బహిరంగసభను 2 రోజులు వాయిదా వేయాలని నిర్ణయించినట్లు సెంగోట్టైయన్ తెలిపారు.

విడిపోయిన అన్నాడీఎంకే నాయకులు ఏకం కావాలి: ఓపీఎస్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: విడిపోయిన అన్నాడీఎంకే నాయకులు, నిర్వాహకులందరూ ఏకం కావాలని మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీరుసెల్వం పిలుపునిచ్చారు. బుధవారం తేని జిల్లా బోడిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తమిళనాడు బాగుండాలనే ప్రతిఒక్కరూ విడిపోయిన అన్నాడీఎంకే వర్గాలు కలవాలని కోరుకుంటున్నారని తెలిపారు.

కాంగ్రెస్ ఆశావహులకు దరఖాస్తులు అందజేత

చెన్నై, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది జరగనున్న శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించే ఆశావహులకు కాంగ్రెస్ రాష్ట్ర అధిష్ఠానం దరఖాస్తులు అందిస్తోంది. 234 శాసనసభ నియోజకవర్గాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై ప్రకటించారు. ఆ మేరకు టీఎన్‌సీసీ ప్రధానకార్యాలయం, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయాల్లో దరఖాస్తు ఫారాల అందజేతను బుధవారం ప్రారంభించారు. ఫారాలను పూర్తి చేసి 15వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు టీఎన్‌సీసీ ప్రధాన కార్యాలయం, లేదా జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయాల్లో సమర్పించాలని సూచించారు.

పుదుచ్చేరిలో రేషన్‌కార్డులకు పొంగల్ కానుక: సీఎం రంగసామి

ఆర్కేనగర్: పుదుచ్చేరిలోని అన్ని రేషన్‌కార్డులకు పొంగల్ కానుకను ప్రభుత్వం ప్రకటించింది. దీపావళికి చక్కెర, నూనె తదితర సరకులు రేషన్‌కార్డుదారులకు అందించారు. పొంగల్ బియ్యం, బెల్లం, జీడిపప్పు, యాలకులు, పప్పు సహా రూ.750 విలువైన నిత్యావసరాలు అందించనున్నట్లు ముఖ్యమంత్రి రంగసామి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, గౌరవ రేషన్ కార్డులకు తప్ప మిగిలిన కార్డులకు పొంగల్ కానుక రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయనున్నారు.

న్యాయమూర్తి నాయకుల్లా వ్యవహరించకూడదు

మాట్లాడుతున్న జస్టిస్ హరి పరంధామన్

ప్యారిస్, న్యూస్‌టుడే: తిరుప్పరంకుండ్రం వ్యవహారమై తీర్పు ఇచ్చిన న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్‌పై చర్యలు చేపట్టాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వద్ద అభిశంసించాలని, మత సామరస్యాన్ని ఓ విషయంగా చూడటం లేదని విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ హరి పరంధామన్ తెలిపారు. ఆయన ఆర్‌ఎస్‌ఎస్ ఉద్యమానికి చెందిన వారన్నారు. చెన్నైలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. కోర్టు తీర్పు అమలుచేయడం లేదంటే ఆ రోజే కోర్టు ధిక్కరణ కేసు వేయడం కుదురుతుందా అని ప్రశ్నించారు. కేసు వేయకుండా 144 సెక్షన్ ఉత్తర్వులను జీఆర్ స్వామినాథన్ ఎలా రద్దు చేయడం కుదురుతుందన్నారు. భాజపా సీనియర్ నేత హెచ్.రాజా, గవర్నర్ ఆర్ఎన్ రవిలా వ్యవహరించకూడదన్నారు.

కిలో బంగారు బిస్కెట్, 256 గ్రాముల నగలు

బ్యాంకులో వదిలి వెళ్లిన మహిళ

ప్యారిస్, న్యూస్‌టుడే: బ్యాంకులో కిలో బంగారు బిస్కెట్, నగలు వదిలి వెళ్లిన ఘటన కలకలం సృష్టించింది. చెన్నై వేళచ్చేరి 100 అడుగుల రోడ్డులో ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు ఈనెల 5వ తేదీ షర్మిళా భాను అనే మహిళ వచ్చారు. తన భర్త పేరిట బ్యాంకు ఖాతా ప్రారంభించాలని కోరగా పత్రాలు కావాలని సిబ్బంది చెప్పడంతో తీసుకొస్తానని తెలిపి వెళ్లింది. కొంతసేపటి తర్వాత ఆ మహిళ కూర్చున్న ప్రాంతంలో బ్యాగు ఉండడాన్ని ఓ వ్యక్తి గమనించి బ్యాంకు సిబ్బందికి చెప్పాడు. బ్యాంకు మేనేజరు బ్యాగ్‌ను తనిఖీ చేయగా కిలో బంగారు బిస్కెట్, 256 గ్రాముల నగలు ఉన్నట్లు గుర్తించారు. ఐదు రోజులైనా ఆ మహిళ నగల కోసం రాకపోవడంతో బ్యాంకు మేనేజరు అహ్మద్ కత్తారి వేళచ్చేరి పోలీసులకి ఫిర్యాదు చేశారు.

పార్కు లోపలి భాగం

కోవై సెమ్మొళి పార్కులో నేటి నుంచి సందర్శకులకు అనుమతి

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: కోయంబత్తూరు గాంధీపురంలోని జైలు మైదానంలో 45 ఎకరాల్లో రూ.208 కోట్లతో సెమ్మొళి పార్కును ఇటీవల ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. పార్కులో పలురకాల పూల మొక్కలు, ఇతర సౌకర్యాలు ఉన్నాయి. గురువారం నుంచి ప్రజలు సందర్శించవచ్చు. ప్రవేశ రుసుముగా పెద్దలకు రూ.15, పిల్లలకు 10ఏళ్ల కంటే తక్కువ వయసు ఉన్నవారికి రూ.5, ఫుట్‌పాత్ ఉపయోగించడానికి ఓ వ్యక్తికి(నెలవారీ రుసుము) రూ.100, కెమెరాకు రూ.25, వీడియో కెమెరాకు రూ.50, సినిమా చిత్రీకరణకు(రోజుకు) రూ.25వేలు, షార్ట్‌ఫిలిమ్, ఇతర చిత్రీకరణకు రూ.2వేలు(రోజుకు) వసూలు చేయాలని నిర్ణయించారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు సందర్శించవచ్చు.

వీధి శునకాలతో ఆడుకోవద్దు

☛ పాఠశాల విద్యాశాఖ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: వీధి శునకాలకు ఆహారం పెట్టడం, వాటితో ఆడుకోవడం వంటివి విద్యార్థులు చేయకూడదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూచించాలని పాఠశాల విద్యాశాఖ తెలిపింది. కరోనా వైరస్ వ్యాప్తి తర్వాత తమిళనాడులో వీధి శునకాల సంఖ్య పెరిగినట్లు గణంకాలు తెలియజేస్తున్నాయి. మూడేళ్లుగా వీధి శునకాల దాడిలో గాయపడిన వారి సంఖ్య కూడ పెరిగిందని ఆరోగ్య శాఖ తెలిపింది. వీధి శునకాలు దాడి నుంచి విద్యార్థులు తమను కాపాడుకునేందుకు పాఠశాల విద్యాశాఖ ప్రధానోపాధ్యాయులకు లేఖ పంపింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాటించాల్సిన మార్గదర్శకాలను వివరించింది. రేబిస్ వ్యాధి వ్యాప్తిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, వీధి కుక్కల ముప్పు గురించి అవగాహన బ్యానర్లను పాఠశాల నోటీసు బోర్డులపై అతికించాలని, శునకం కరిస్తే వెంటనే ఉపాధ్యాయుడికి లేదా తల్లిదండ్రులకు తెలియజేయాలని పేర్కొంది.

తూత్తుకుడి నుంచి దిల్లీ, హైదరాబాద్‌కు విమాన సేవలు

ప్యారిస్, న్యూస్‌టుడే: తూత్తుకుడి విమానాశ్రయం నుంచి దిల్లీ, హైదరాబాద్ తదితర నగరాలకు విమాన సేవలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తూత్తుకుడి విమానాశ్రయ డైరక్టరు అనుప్ తెలిపారు. తూత్తుకుడి విమానాశ్రయం నుంచి చెన్నై, బెంగళూరుకు ప్రతిరోజు విమాన సర్వీసులు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో తూత్తుకుడి విమానాశ్రయంలో డైరక్టర్ అనుప్ బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తూత్తుకుడిలో కొత్తగా ప్రారంభించిన టెర్మినల్ రాత్రి సమయంలో విమాన సేవలకు సిద్ధంగా ఉందన్నారు. ఇక్కడి నుంచి 180 మందికి పైగా ప్రయాణించేలా ఏ321 రకం విమానాలు నడిపేందుకు విమాన సంస్థలు పరిశీలిస్తున్నారని చెప్పారు. అదనపు సిబ్బంది, భద్రతా చర్యలను మెరుగుపరిచిన తర్వాత దిల్లీ, ముంబాయి, హైదరాబాద్ మొదలైన నగరాలకు విమాన సేవలు ప్రారంభిస్తారని చెప్పారు.

రాజకీయాల్లో విజయ్‌ది ఎల్‌కేజీ స్థాయి

మాట్లాడుతున్న పొన్ముడి

వేళచ్చేరి, న్యూస్‌టుడే: రాజకీయాల్లో విజయ్ ఇప్పుడే ఎల్‌కేజీలో చేరి చదువుతున్నారని నేర్చుకోవాల్సింది చాలా ఉందని మాజీ మంత్రి, తిరుక్కోవిలూర్ ఎమ్మెల్యే పొన్ముడి అన్నారు. విళుపురం జిల్లా తిరుక్కోవిలూర్ నియోజకవర్గం ఎడప్పాళ్యంలో రూ.60 లక్షలతో వివిధ ప్రాజెక్టుల కింద చేపడుతున్న పనులను బుధవారం పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. పుదుచ్చేరిలో మంగళవారం నిర్వహించిన టీవీకే సభలో నటుడు విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రి పుదుచ్చేరి సీఎంను చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉందన్న వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కరూర్ ప్రజలు చెప్పిన పాఠాల నుంచి కొంతమేర నేర్చుకున్నారని, సరైన సమయానికి వచ్చి వెళుతున్నారని తెలిపారు.

సికందర్ దర్గాకు బాంబు బెదిరింపు

ప్యారిస్, న్యూస్‌టుడే: తిరుప్పరంకుండ్రం సికందర్ దర్గాకు బాంబు బెదిరింపు కలకలం సృష్టించింది. మదురై తిరుప్పరకుండ్రం కొండ దిగువన సుబ్రహ్మణ్యస్వామి ఆలయం, కొండపై కాశీ విశ్వనాథర్ ఆలయం, సికందర్ దర్గా ఉంది. ఈ నేపథ్యంలో సికందర్ దర్గాలో బాంబు ఉన్నట్లు బుధవారం మదురై జిల్లా కలెక్టరు కార్యాలయానికి ఈ మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. అందులో కలెక్టరు కార్యాలయం, మదురై పెరియవీధిలో ఉన్న మసీదుకు కూడా బెదిరింపులకు పాల్పడ్డారు. పోలీసులు, బాంబు స్క్వాడ్ మూడు చోట్ల తనిఖీ చేశారు. కాని ఎలాంటి పేలుడు పదార్థం, అనుమానాస్పదమైన వస్తువు లభించలేదు.

టీవీకే సభకు తుపాకీతో వచ్చిన వ్యక్తి విడుదల

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలో టీవీకే అధ్యక్షుడు విజయ్ ప్రచార బహిరంగసభకు తుపాకీతో వచ్చిన డేవిడ్‌ను పోలీసులు విడుదల చేశారు. శివగంగై ఈస్ట్ జిల్లా టీవీకే కార్యదర్శి ప్రభుకు ఆయన ప్రైవేట్ భద్రతా సిబ్బందిగా వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. ప్రభుత్వ అనుమతితో ప్రభుకు తుపాకీతో కూడిన ఇద్దరు భద్రతా సిబ్బందిని నియమించినట్లు సమాచారం. సీఆర్‌పీఎఫ్‌లో పనిచేస్తూ డేవిడ్ స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నారని తేలింది. కార్యకర్తలు ఉన్న మార్గంలో ఎందుకు తుపాకీతో ఒంటరిగా వచ్చారనే కోణంలో పుదుచ్చేరి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇది ముగిసిన తర్వాతే తుపాకీ అప్పగిస్తామని పోలీసులు తెలిపారు.

బయటికొస్తున్న డేవిడ్

అన్నాడీఎంకే అధికారంలోకి రావడాన్ని అడ్డుకోలేరు

■ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ■ చెన్నైలో పార్టీ సర్వసభ్య సమావేశం

ఎంజీఆర్, జయలలిత చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఎడప్పాడి పళనిసామి

సైదాపేట, న్యూస్‌టుడే: రాబోయే ఎన్నికల్లో అన్నాడీఎంకే అధికారంలోకి రావటాన్ని ఎవరూ అడ్డుకోలేరని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి తెలిపారు. చెన్నై వానగరంలో బుధవారం పార్టీ సర్వసభ్య, కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది. 16 తీర్మానాలు ఆమోదించారు. 2026 ఎన్నికల్లో ఎడప్పాడి పళనిసామిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించటం, కూటమి వ్యవహారంలో ఆయనకే పూర్తి అధికారం ఇవ్వడం తీర్మానాల్లో ముఖ్యమైనవి. సమావేశంలో ఎడప్పాడి పళనిసామి ప్రసంగిస్తూ అన్నాడీఎంకే నేతృత్వంలోని కూటమి 210 నియోజకవర్గాల్లో విజయం సాధించి స్పష్టమైన మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. డీఎంకే ప్రభుత్వంలో అవయవాలను కూడా వదల్లేదని ఆరోపించారు. డ్రగ్స్, కల్తీ సారా మరణాలు, అన్నానగర్ చిన్నారిపై అత్యాచారం, ఆర్మ్‌స్ట్రాంగ్ హత్య తదితర పలు దారుణ ఘటనలు చోటుచేసుకున్నాయని, సీబీఐ విచారణకు డీఎంకే ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. కరెంటు బిల్లు అనే పదం వింటేనే షాక్ కొట్టేలా ఉందన్నారు. అన్ని రకాల పన్నులు పెంచి డీఎంకే ప్రభుత్వం ప్రజలను పీల్చిపిప్పి చేస్తోందని తెలిపారు. జయలలిత కన్నుమూత అనంతరం అన్నాడీఎంకేను లేకుండా చేసేందుకు పలు యత్నాలు జరిగాయని, అవిశ్వాస తీర్మానం తెచ్చినప్పుడు మనతో ఉన్నవారే వ్యతిరేకంగా ఓటేశారని తెలిపారు. ఎంజీఆర్, జయలలిత చిత్రపటాలకు ఈపీఎస్ పుష్పాలతో నివాళులర్పించారు. మృతి చెందిన పార్టీ నేతలకు సంతాపం ప్రకటించారు.

మోసం చేసేవారితో జాగ్రత్త..

మాజీ మంత్రి, ఎంపీ సీవీ షణ్ముగం మాట్లాడుతూ.. శత్రువు, ద్రోహులు ఎవరనేది తెలుసని, మనతోనే ఉంటూ వెన్నుపోటు పొడవాలనుకునే వారితో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎన్నో కుట్రలు, అధికార బలం తదితర పలు సవాళ్లను ఎదుర్కొని అన్నాడీఎంకేను ఎవరూ ఏమీ చేయలేరనే స్థితికి ఈపీఎస్ తెచ్చారని పేర్కొన్నారు.

ద్రోహులూ ఉన్నారు..

కార్యకర్తలు ఉన్నంతవరకు అన్నాడీఎంకేను ఎవరూ ఏమీ చేయలేరని మాజీ మంత్రి వళర్మతి తెలిపారు. ఎంజీఆర్, జయలలితకు శత్రువులు ఉండేవారని, ద్రోహులు లేరన్నారు. ఈపీఎస్‌కు శత్రువులతో పాటు ద్రోహులూ ఉన్నారని చెప్పారు. అన్నాడీఎంకే ప్రిసీడియం ఛైర్మన్ తమిళ్‌మగన్ హుస్సేన్‌కు అనారోగ్యం కారణంగా తాత్కాలిక ప్రిసీడియం ఛైర్మన్‌గా మాజీ మంత్రి కేపీ మునుసామిని ఈపీఎస్ ప్రకటించారు. కేపీ మునుసామి నేతృత్వంలో సర్వసభ్య, కార్యవర్గం సమావేశం జరిగింది.

మాజీ మంత్రులు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక మార్గం ● పాల్గొన్న కార్యవర్గ సభ్యులు

తీర్మానాల్లో కొన్ని..

● ఉమ్మడి శత్రువును ఓడించేందుకు భావసారూప్యత కలిగిన పార్టీలు ఏకం కావాలి. భాజపాతో కూటమి ఏర్పాటు చేసిన ఈపీఎస్ నిర్ణయానికి హృదయపూర్వకంగా ఆమోదం. ● కోయంబత్తూరు, మదురైలలో మెట్రో రైలు పథకాలకు కేంద్ర ప్రభుత్వం అనుమతి వ్వాలి. ● ఓటు హక్కును సమర్థించే ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్)కు మద్దతు.

సైదాపేట: సమావేశానికి హాజరైనవారికి వెజ్‌తో పాటు మటన్ బిర్యానీ, చికెన్ 65, చేపల వేపుడు తదితర పలు రకాల వంటకాలు వడ్డించారు.

రాష్ట్రానికి చేరుకున్న జాలర్లు

వడపళని, న్యూస్‌టుడే: లంక జైలు నుంచి విడుదలైన 33 మంది జాలర్లు బుధవారం రాష్ట్రానికి తిరిగొచ్చారు. మత్స్యశాఖ విభాగ అధికారులు వారికి స్వాగతం పలికి స్వస్థలాలకు పంపారు. నాగపట్టిణం జిల్లాకు చెందిన 30 మంది, మయిలాడుత్తురై జిల్లాకు చెందిన ఒకరు, రామేశ్వరం నుంచి ఒకరు, కొట్టాయంపట్టిన వాసి ఒకరితో మొత్తం 33 మంది నవంబరు 2న నాలుగు పడవల్లో చేపల వేటకు వెళ్లారు. మూడోతేదీ అర్ధరాత్రి చేపల వేటలో ఉండగా శ్రీలంక తీరగస్తీ అధికారులు రాష్ట్ర మత్స్యకారుల మోటార్ పడవలను ఢీకొంది. చేపలు పట్టారన్న ఆరోపణతో 33 మందిని అరెస్టు చేసి పడవలు స్వాధీనం చేసుకున్నారు. లంక జైలులో ఉన్న జాలర్లను విడిపించాలని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌కు లేఖ రాశారు. లంకలోని భారత రాయబారి కార్యాలయం, అక్కడి ప్రభుత్వంతో చర్చలు జరిపాక జైలులో ఉన్నవారిని విడుదల చేశారు. కొందరి వద్ద పాస్‌పోర్టులు లేకపోయినా అత్యవసర సర్టిఫికెట్లను సిద్ధం చేయగా, ఉదయం కొలంబో నుంచి ఎయిరిండియా ద్వారా 33 మంది చెన్నైకి చేరుకున్నారు.

చెన్నై విమానాశ్రయంలో మత్స్యకారులు

(c) eenadu

మహాబలిపురం శిల్పికి జాతీయ అవార్డు ప్రదానం

భాస్కరన్

మహాబలిపురం, న్యూస్‌టుడే: మహాబలిపురానికి చెందిన ప్రముఖ శిల్పి భాస్కరన్ మంగళవారం దిల్లీలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జాతీయ అవార్డు అందుకున్నారు. తంజావూర్ జిల్లా అమ్మాపేట్ ప్రాంతానికి చెందిన భాస్కరన్ మహాబలిపురంలోని ప్రభుత్వ శిల్ప కళాశాలలో రాతి శిల్పకళలో పట్టభద్ర విద్య ముగించారు. అదే కళాశాలలో 4 ఏళ్లపాటు లెక్చరర్‌గా పని చేశారు. తర్వాత ఉద్యోగ విరమణ పొంది మహాబలిపురంలో ప్రత్యేకంగా శిల్పగ్యాలరీ నిర్వహిస్తున్నారు. వినాయకుడు, నృత్యం చేయడం, బ్రహ్మ వాయించడం, కంప్యూటర్ ఉపయోగించడం వంటి అందమైన రాతి శిల్పాలను చెక్కి, ఐల్యాండ్ విక్టర్స్ పార్కులో ఉంచి అంతర్జాతీయ ఖ్యాతి పొందారు. 2024 ఏడాదికి సంబంధించి ఆయన జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. కుండలను చంపే కపిడి రాతి విగ్రహానికి అవార్డు దక్కించుకున్నారు.

కరూర్ మార్గంలో ప్రత్యేక రైళ్లు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: క్రిస్మస్, నూతన ఏడాది పురస్కరించుకొని ప్రయాణికుల సౌకర్యార్థం కరూర్ మార్గంలో ప్రత్యేక రైళ్లు నడపనున్నారు. ఆ ప్రకారం తూత్తుక్కుడి-మైసూర్, మైసూర్-తూత్తుక్కుడి మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతారు. కర్ణాటకలోని మాండ్య నుంచి మద్దూర్, చెన్నపట్టణ, రామనగరం, కెంగేరి, కేఎస్ఆర్ బెంగళూరు, బెంగళూరు సిటీ, బెంగళూరు కంటోన్మెంట్, హోసూరు, ధర్మపురి, సేలం, నామక్కల్, కరూర్, దిండిగల్లు, మదురై, విరుదునగర్, సాత్తూర్, కోవిల్‌పట్టి మార్గంలో తూత్తుక్కుడి వరకు నడుపుతున్న ప్రత్యేక రైలు 23, 27 తేదీలలో సాయంత్రం 6.35 గంటలకు మైసూర్ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11 గంటలకు తూత్తుక్కుడి చేరుకుంటుంది. తూత్తుక్కుడి-మైసూర్ ప్రత్యేక రైలు తూత్తుక్కుడి నుంచి 24, 28 తేదీల్లో మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7.45కు మైసూర్ చేరుతుందని దక్షిణ రైల్వే సేలం డివిజనల్ రైల్వే విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

ఐఐటీఎంలో క్వాంటం కమ్యూనికేషన్ హబ్ ప్రారంభం

వర్చువల్‌గా పాల్గొన్న అభయ్ కరందికర్

వడపళని, న్యూస్‌టుడే: 'నేషనల్ క్వాంటం కమ్యూనికేషన్ హబ్-ఐఐటీఎం ఎన్-డీఓటీ సంస్థ టెక్నాలజీ ఫౌండేషన్‌ను బుధవారం కేంద్ర సైన్స్, టెక్నాలజీ విభాగ కార్యదర్శి, ఆచార్యులు అభయ్ కరందికర్ వర్చువల్‌గా ప్రారంభించారు. క్వాంటం సెక్యూర్ కమ్యూనికేషన్‌లో అగ్రగామిగా ఉండగలదని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక, జాతీయ భద్రతకు కమ్యూనికేషన్ చాలా ముఖ్యమైన అంశంగా మారుతోందని, హబ్ ఏర్పాటుకు ఐఐటీ మద్రాస్ ఎంపికవ్వడం దుకు డీఎస్టీ డైరెక్టర్, ఆచార్యులు వి.కామకోటి కృతజ్ఞతలు తెలిపారు.

కేవైఎన్ హుడ్‌తో సీఎంఆర్ఎల్ ఒప్పందం

వడపళని, న్యూస్‌టుడే: నందనం మెట్రో స్టేషన్ సమీపంలోని వైఎంసీఏ మైదానంలో 13న జరగనున్న 'ది యూనివర్స్ టూర్'(సంగీత కార్యక్రమం)కు వచ్చే వారి కోసం మెట్రో రైలు సంస్థ 'కేవైఎన్ హుడ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్'తో ఒప్పందం కుదుర్చుకుంది. ప్రయాణికులు ఈమెయిల్, వాట్సప్‌ల ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చని కేవైఎన్ హుడ్ బుధవారం ప్రకటన విడుదల చేసింది. ప్రతి క్యూఆర్ కోడ్ మెట్రో పాస్‌ను మెట్రో ప్రయాణ టిక్కెట్‌గా పరిగణిస్తారు. ఈ వెసులుబాటు 13వ తేదీ వరకే పరిమితం. వింకోనగర్ డిపో మెట్రో స్టేషను వచ్చే రైలు నందనం మెట్రోలో అర్ధరాత్రి 12 గంటలకు బయలుదేరనుంది. నందనం నుంచి అర్ధరాత్రి 12.00 గంటలకు ఎయిర్‌పోర్ట్ మెట్రోకు రైలు నడుస్తుంది. ప్రయాణికులు 10 నిమిషాల ముందుగా నందనం స్టేషనుకు చేరుకోవాలి. గ్రీన్‌లైన్‌లో వెళ్లాలనుకునే వారు డాక్టర్ ఎంజీ రామచంద్రన్ సెంట్రల్ మెట్రో స్టేషన్‌లో ఇంటర్ చేంజ్ కావాల్సి ఉంటుంది.

చిరుత సంచారంతో భయాందోళన

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కోత్తగిరి సమీపం ఒరసోలై ప్రాంతంలోని తేయాకు తోటలో చిరుత సంచారంతో జనం భయాందోళన చెందుతున్నారు. చిరుతను బంధించేందుకు అటవీ శాఖ చర్యలు తీసుకోవాలని స్థానికులు, తేయాకు తోట కార్మికులు కోరుతున్నారు.

స్టేషనుకు స్థలం లేదు.. జనాభా తక్కువ

వడపళని, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మెట్రో రైలు ప్రాజెక్టును కోయంబత్తూరు, మదురైలో కూడా అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కేంద్రానికి సమగ్ర నివేదికతో ప్రతిపాదనలు సమర్పించిన సంగతి తెలిసిందే. కేంద్రం ఇటీవల ఐదు రకాల కారణాలను పేర్కొంటూ ప్రాజెక్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రతిపాదనలను కేంద్రం అధికారికంగా తిరస్కరించిందా? అలాంటి నిర్ణయాలకు కారణాలు తెలియజేయాలని రాజ్యసభ ఎంపీ డాక్టర్ కనిమొళి ప్రశ్నకు కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ సహాయమంత్రి టోకన్ సాహు లిఖిత పూర్వక సమాధానమిచ్చారు.

మదురై

ప్రాజెక్ట్ నవీకరణ..

ప్రాజెక్టు ప్రణాళికకు సంబంధించిన సాధ్యాసాధ్యాలు, మౌలిక సదుపాయాల వనరులు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించినప్పుడు కేంద్రం నగరాలు, పట్టణ ప్రాంతాల్లో ఆర్థిక సాయాన్ని కూడా పరిశీలించేలా తీసుకుంటుందని సాహు ఈ సమాధానంలో పేర్కొన్నారు. కోయంబత్తూరు, మదురై మెట్రో కోసం ప్రభుత్వం సమగ్ర నివేదికతో పాటు సమగ్ర మొబిలిటీ ప్రణాళికను కూడా సమర్పించింది. వాటిని పరిశీలించిన కేంద్రం తిప్పి పంపినట్లు మంత్రి తెలిపారు.

కోయంబత్తూరు విహంగ వీక్షణం

మదురై ప్రభుత్వం సమర్పించిన సమగ్ర మొబిలిటీ ప్లాన్‌లో ప్రస్తుత ప్రయాణికుల సంఖ్య బస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్‌కు సమర్థనీయమని స్పష్టంగా నిర్దేశించారు. మదురైకి మెట్రో సేవలందించాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని అని మంత్రి పేర్కొన్నారు.

కోవై, మదురైలో మెట్రో రైలు ప్రతిపాదనలకు కేంద్రం అభ్యంతరం

కారణాలివీ..

● రోడ్డుపై ఉన్న సగటు వాహనాల వేగం, మెట్రో వ్యవస్థకు మోడల్ మార్పు, సమయం ఆదా తక్కువగా ఉన్నందున మెట్రో మార్గానికి అంతగా ఉపయోగకరంగా ఉండదు. ● కోయంబత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు స్థానిక ప్రణాళిక ప్రాంతం జనాభా మెట్రో వ్యవస్థ ద్వారా సేవలందించాలని భావించారు. కార్పొరేషన్ కన్నా స్థానిక ప్రణాళిక ప్రాంత జనాభా అధికముగా ఉండటంతో మెట్రో వ్యవస్థకు అనుకూలించదు. ● 34 కి.మీ వరకు కోయంబత్తూరులో ప్రతిపాదించిన మార్గానికి రోజుకు 5.9 లక్షల మంది ప్రయాణికులుంటారని ప్రతిపాదనలో పేర్కొన్నారు. చెన్నైలోని మహానగరంలో మెట్రో మొదటి దశలో 55 కి.మీ దూరానికి రోజుకు సగటున 4 లక్షల మంది ఉంటున్నందున కోవైకి ప్రతిపాదించిన సంఖ్య ఎక్కువే. ఈ క్రమంలో సమగ్ర నివేదికలో తెలిపిన ప్రయాణికుల సంఖ్య వాస్తవానికి దగ్గరలో లేదు. ● తగినంత రైట్ ఆఫ్ వే అందుబాటులో కూడా లేక పోవడంతో పలు ప్రాంతాల్లో స్టేషన్‌ను నిర్మించడం సాధ్యం కాదు.

కళాకారులకు పురస్కారాలు

పురస్కార గ్రహీతలతో నిర్వాహకులు

వడపళని, న్యూస్‌టుడే: 'శ్రీ త్యాగ బ్రహ్మ గానసభ' వార్షిక మార్గళి సంగీతోత్సవాలు మంగళవారం అయిదుగురు కళాకారులకు సత్కారంతో ప్రారంభమయ్యాయి. 46వ ఇయల్, నాటక విళా, 36వ భరతం వేడుకలను రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి సత్యాజ్ఞానందజీ మహరాజ్ ప్రారంభించారు. కర్ణాటక గాత్ర విద్వాంసురాలు పాపనాశం రుక్మిణి రమణి, వయోలిన్ విద్వాంసుడు హెచ్.ఎన్ భాస్కర్, మృదంగ విద్వాంసుడు తంజావూరు కె. మురుగభూపతి, భరతనాట్య కళాకారిణి రోజా కణ్ణన్, రంగస్థల నటి ధరణి కోమల్ సంగీత విద్వాంసురాలు రాధా భాస్కర్ సంగీత 'వాణి కళా సుధాకర్' పురస్కారాలందుకున్నారు. సంగీతోత్సవాలకు తల్లిదండ్రులు తమ పిల్లలను కూడా వెంట తీసుకురావాలని, అప్పుడే సంప్రదాయ సంగీతం గురించి వారికి తెలుస్తుందని మహరాజ్ తెలిపారు. పి.ఓబుల్‌రెడ్డి, పి.జ్ఞానాంబలస్వామి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. సభ అధ్యక్షుడు దక్కన్ మూర్తి, గౌరవ అధ్యక్షులు, ఇండియన్ బ్యాంకు ఫీల్డ్ జనరల్ మేనేజరు పద్మావతి శ్రీకాంత్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర చీఫ్ జనరల్ మేనేజరు వీపీ శ్రీవత్సవ, బ్యాంక్ ఆఫ్ బరోడా జోనల్ హెడ్, జనరల్ మేనేజరు టీఎన్ సురేష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

28 ఇండిగో విమానాలు రద్దు

వడపళని, న్యూస్‌టుడే: ఇండిగో విమాన సేవలకు తొమ్మిదో రోజు బుధవారం కూడా అంతరాయం కలిగింది. రావాల్సినవి 14, వెళ్లాల్సినవి 14 సహా మొత్తం 28 విమానాలు రద్దయ్యాయి. దిల్లీ, ముంబై, హైదరాబాద్, బెంగళూరు, కొచ్చి, తిరువనంతపురం, భువనేశ్వర్, పట్నా, జైపూర్‌లాంటి ప్రాంతాలకు సర్వీసులు నడవలేదు. సింగపూర్, బ్యాంకాక్, పెనాంగ్ వెళ్లాల్సినవి రద్దయ్యాయి. కొన్ని సర్వీసులు మాత్రమే రద్దవడంతో ప్రయాణికులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. పలు మార్గాలకు ఛార్జీలు బాగా పెరగడంతో డీజీసీఏ చొరవ తీసుకోవడంతో చెన్నై నుంచి మదురై, తిరుచ్చిరాపల్లి, కోయంబత్తూరు, తూత్తుకుడి, సేలం మార్గాలకు టిక్కెట్ ధరలు సాధారణ స్థితికి చేరుకున్నాయి. 15వ తేదీ నాటికి ఇండిగో విమాన సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తాయని అధికారులు పేర్కొన్నారు.

కరూర్ నుంచి చెన్నైకి 'వందే భారత్' నడపాలి

కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు వినతిపత్రం అందిస్తున్న విజయభాస్కర్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: మదురై, కరూర్, సేలం మార్గంలో చెన్నైకి 'వందే భారత్' రైలును నడపాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు అన్నాడీఎంకే మాజీ మంత్రి ఎంఆర్ విజయభాస్కర్ మంగళవారం దిల్లీలో వినతి అందజేశారు. కరూర్ నుంచి నేరుగా రైలు లేని కారణంగా వ్యాపారులు, జౌళి ఎగుమతిదారులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర సహాయ మంత్రి ఎల్.మురుగన్, రాజ్యసభ ఎంపీ తంబిదురై విజయభాస్కర్ వెంట ఉన్నారు.

రైతులకు రక్షణ కవచంగా ప్రభుత్వం

మాట్లాడుతున్న మంత్రి పన్నీర్‌సెల్వం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రక్షణ కవచంగా ఉందని మంత్రులు ఎంఆర్‌కే పన్నీర్ సెల్వం, అర చక్రపాణి పేర్కొన్నారు. కృష్ణగిరిలో తమిళనాడు రైతు సంఘాల సమాఖ్య తరఫున మంగళవారం మహానాడు నిర్వహించారు. అనంతరం మంత్రులు విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సంక్షేమానికి పలు పథకాలు అమలు చేస్తోందన్నారు. ధాన్యంలో తేమ శాతం 22 శాతానికి పెంచాలని ప్రధానికి ముఖ్యమంత్రి స్టాలిన్ లేఖ రాయగా ఎలాంటి స్పందన రాలేదన్నారు.

బిర్యానీ మాస్టర్‌కు రూ.18 కోట్ల జీఎస్టీ నోటీసు

అమీర్‌బాషా

వేలూరు, న్యూస్‌టుడే: తిరుపత్తూరు సమీపంలోని పళనంగుప్పం దురైస్వామి తాలూకాకు చెందిన అమీర్ బాషా(33) బిర్యానీ తయారీ మాస్టర్. ఆయనకు రోజుకు రూ.1,200 కూలీ ఇస్తారు. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అమీర్‌బాషా చెన్నైలో అమీర్ ట్రేడింగ్ కో అనే పేరుతో కంపెనీ నడుపుతున్నాడని, రూ.18కోట్ల జీఎస్టీ ఎగవేశాడని, వెంటనే చెల్లించాలని ఆదాయపుపన్ను శాఖ నోటీసు పంపింది. తనకు తిరుపత్తూరులోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లో మాత్రమే ఖాతా ఉందని, గుర్తు తెలియని వ్యక్తులు తన పాన్‌కార్డు నంబరు ఉపయోగించి మోసానికి పాల్పడినట్లు తెలుస్తోందని ఆవేదన వ్యక్తం చేశాడు. తిరుపత్తూరు కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాల్లో ఫిర్యాదు చేశాడు.

డీఎంకే నేత ఇంట్లో ముగిసిన సోదాలు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: డీఎంకే రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యుడు, కౌన్సిలర్ శంకర్‌కు చెందిన యాలకుల గోదాము సహా అనేకచోట్ల ఆదాయపు పన్నుశాఖ నిర్వహించిన సోదాలు బుధవారం ముగిశాయి. ఎలాంటి డబ్బు లేదా ఆస్తి స్వాధీనం చేసుకోలేదు. 30కి పైగా వాహనాల్లో వచ్చిన ఆదాయపు పన్ను శాఖ అధికారులు కొన్నిపత్రాలు తీసుకెళ్లారు. విచారణకు పిలిచినప్పుడు వ్యక్తిగతంగా హాజరు కావాలని శంకర్‌కు సమన్లు జారీ చేశారు.

మణలిపుదునగర్‌లో విద్యార్థులతో ఎమ్మెల్యే దురైచంద్రశేఖర్ ● విల్లివాక్కంలో సైకిళ్లు అందుకున్న విద్యార్థులతో నిర్వాహకులు

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా మణలిపుదునగర్‌లోని జయగోపాల్ గరోడియా ప్రభుత్వ మహోన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే దురైచంద్రశేఖర్ 300 మందికి సైకిళ్లు అందజేశారు. పాఠశాలలో అదనంగా మరుగుదొడ్లు నిర్మించాలని, వంటగదికి కొత్త భవనం, పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యేకి వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని ఉమామహేశ్వరి, డీఎంకే నాయకులు నారాయణన్, అంగుస్వామి తదితరులు పాల్గొన్నారు.

విల్లివాక్కం: చెన్నై విల్లివాక్కం బస్టాండ్ సమీపంలోని శ్రీ కనకదుర్గా తెలుగు మహోన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత సైకిళ్లు అందజేశారు. ప్లస్‌వన్ చదువుతున్న 100మంది విద్యార్థులకు సైకిళ్లు అందించారు. పాఠశాల కార్యనిర్వాహకుడు డాక్టర్ సీఎం కిషోర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

ఊటీ సమీపంలోని పైకారా సరస్సు దాని పూర్తి సామర్థ్యమైన 100 అడుగులకు చేరుకుంటోంది. బుధవారం ఉత్సాహంగా పడవ ప్రయాణం చేస్తున్న పర్యాటకులు
-విల్లివాక్కం, న్యూస్‌టుడే

జస్టిస్ జీఆర్ స్వామినాథన్ రాజీనామా చేయాలి: తిరుమా

సైదాపేట, న్యూస్‌టుడే: మదురై ధర్మాసనం న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ సామినాథన్ స్వయంగా రాజీనామా చేయాలని వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో.. తిరుప్పరంకుండ్రం సమస్య మరింత క్లిష్టతరం చేసి మతవాద రాజకీయాలను రేకెత్తించేందుకు న్యాయమూర్తి ప్రయత్నిస్తున్నారా అనే అనుమానం కలుగుతోందన్నారు. ఆయనకు వేరే ఏ కేసు విచారణ అప్పగించకూడదని మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

పరువు హత్యల అడ్డుకట్టకు ప్రత్యేక చట్టం అవసరం

విలేకరులతో మాట్లాడుతున్న కౌసల్య

ప్యారిస్, న్యూస్‌టుడే: పరువు హత్యలను అడ్డుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని పరువు హత్య బాధితురాలు కౌసల్య తెలిపారు. చెన్నై ప్రెస్‌క్లబ్‌లో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఉడుమలైపేటలో తన తల్లిదండ్రులు కిరాయి ముఠాతో తన భర్త శంకర్‌ను పరువు హత్య చేయించారన్నారు. న్యాయం దక్కాలని, ప్రత్యేక చట్టం తీసుకురావాలని పోరాడుతున్నట్లు చెప్పారు. ఘటన జరిగిన ప్రాంతంలో ఉన్న వారికి మాత్రమే శిక్ష పడిందని, ఇందులో సంబంధం ఉన్న వారికి ఇప్పటి వరకు శిక్ష పడలేదని చెప్పారు. ప్రభుత్వం తనకు అండగా నిలవలేదన్నారు.

తిరుప్పరంకుండ్రం సమస్యను వివాదాస్పదంగా మారుస్తున్న ప్రభుత్వం

మాట్లాడుతున్న నటి కస్తూరి

వేలూరు, న్యూస్‌టుడే: తిరుప్పరంకుండ్రంలో కార్తిక దీపం వెలిగించే విషయాన్ని డీఎంకే ప్రభుత్వం వివాదాస్పదంగా మారుస్తోందని నటి కస్తూరి ఆరోపించారు. తిరుపత్తూరు సమీపంలోని ఆంబూరు బైపాస్ రోడ్డు పక్కన బుధవారం ఓ ప్రైవేటు ఆస్పత్రి ప్రారంభోత్సవంలో ఆమె మరో నటి కౌస్యలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తమిళనాడు ప్రభుత్వం హిందూ, ముస్లిం, క్రైస్తవులను విభజించేందుకు ప్రయత్నిస్తోందన్నారు.

కొండ చరియల్లో ఇరుక్కున్న ఎలుగుబంటి
రక్షించిన అగ్నిమాపక సిబ్బంది

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లా కోత్తగిరి సమీప కర్నిక్కెయూర్ గిరిజనగ్రామ కొండపైకి తేనె తాగడానికి ఎక్కిన ఎలుగుబంటి రెండు చరియల మధ్య ఇరుక్కుపోయింది. ఆ మార్గంలో వెళుతున్న సోలూర్‌మట్టం ఉద్యానవన శాఖ సిబ్బంది గుర్తించి ఉన్నతాధికారులకు సమాచారం చేరవేశారు. పశువైద్యుడు వచ్చి మత్తు సూది వేయగా అగ్నిమాపక సిబ్బంది రెండు గంటలు శ్రమించి ఎలుగుబంటిని తాడుకట్టి బయటకులాగి రక్షించారు. మత్తు వదిలిన తర్వాత ఎలుగుబంటి అడవిలోకి పరుగుదీసింది.

ప్రైవేటు ఆస్పత్రి సీజ్

పెరియపాళ్యం, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పెరియపాళ్యం సమీపం ఆరణి మల్లింగకుప్పానికి చెందిన జ్యోతిస్ భార్య భువనేశ్వరి నిండు గర్భిణి. గుమ్మిడిపూండిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందింది. నవంబరు 8న చెన్నైలోని ప్రభుత్వాస్పత్రిలో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. పసికందుకు పరీక్షలు నిర్వహించగా శరీర భాగాల్లో లోపం ఉన్నట్లు తేలింది. ఇంతలో ఈనెల 7న పసికందు మృతి చెందింది. పసికందు శరీర భాగాల్లో లోపం ఉండడాన్ని దాచారని ఆరోపిస్తూ భువనేశ్వరి బంధువులు గుమ్మిడిపూండిలోని ప్రైవేటు ఆస్పత్రి ఎదుట ఆందోళన నిర్వహించారు. సంబంధిత శాఖాధికారులు దర్యాప్తు చేపట్టి ఆస్పత్రికి మంగళవారం రాత్రి సీల్ వేశారు.

17 నుంచి వందేభారత్ నరసాపురం వరకు పొడిగింపు

వడపళని: చెన్నై-విజయవాడ వందేభారత్ రైలును నరసాపురం వరకు పొడిగించినట్లు దక్షిణ రైల్వే బుధవారం ప్రకటన విడుదల చేసింది. గతంలో రైల్వే బోర్డు ఆమోదించిన మేరకు జనవరి 12 నుంచి నడపనున్నట్లు తెలిపింది. తాజాగా బుధవారం ప్రకటనలో డిసెంబరు 17 నుంచి ప్రారంభమవుతున్నట్లు పేర్కొంది. ● **20677** డాక్టర్ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్‌లో (మంగళవారం మినహా) 05.30కు బయలుదేరి నరసాపురం 14.10కి చేరుతుంది. ● **20678** నరసాపురంలో 14.50కి బయలుదేరి చెన్నై సెంట్రల్‌కు 23.45 గంటలకు వస్తుంది. రేణిగుంట, నెల్లూరు, ఒంగోలు, తెనాలి, విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్ స్టేషన్లలో ఆగుతుంది. రిజర్వేషన్లు కూడా అందుబాటులో ఉన్నాయి.

ఆదేశాలు అమలుచేయని అధికారులపై చర్యలు చేపట్టాలి

ప్యారిస్, న్యూస్‌టుడే: కోర్టు ఉత్తర్వులు అమలుచేయని అధికారులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని హోంశాఖ కార్యదర్శి, డీజీపీకి మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. చెన్నై జార్జ్ టౌన్‌లో ఉన్న ఆక్రమణలు తొలగించాలని 2024లో హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. వాటిని అమలు చేయలేదని దాఖలైన కోర్టు ధిక్కరణ కేసు మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎస్ఎమ్ సుబ్రహ్మణ్యం, జస్టిస్ కుమరప్పన్ ధర్మాసనంలో మంగళవారం విచారణకు వచ్చింది. ఆక్రమణలు తొలగించేందుకు భద్రత కల్పించాలని పోలీసులకు ఐదుసార్లు లేఖ రాసినా స్పందించలేదని చెన్నై కార్పొరేషన్ తరఫున తెలిపారు. కార్పొరేషన్ రాసిన లేఖ స్పష్టంగా లేదని పోలీసుల తరఫున పేర్కొన్నారు. రెండు శాఖల మధ్య సహకారం అవసరమని, లేదంటే ప్రజలను ప్రభావితం చేస్తుందని న్యాయమూర్తులు తెలిపారు. విచారణ జనవరి 5కి వాయిదా వేశారు.

ఆలయాల్లో దర్శనాల మార్పుపై అభిప్రాయసేకరణ అందరికీ తెలియాలి: హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: ఆలయాల్లో దర్శనం, రుసుముల మార్పుపై అభిప్రాయ సేకరణ ప్రకటించేటప్పుడు భక్తులందరికీ తెలియాలని మద్రాసు హైకోర్టు తెలిపింది. తిరుచ్చెందూర్‌కు చెందిన రామ్‌కుమార్ ఆదిత్తన్ దాఖలు చేసిన పిటిషన్‌లో.. రాష్ట్ర దేవాదాయశాఖ ఆధీనంలో ఉన్న ఆలయాల్లో ప్రత్యేక, బ్రేక్ దర్శనాలు, రుసుముల పెంపుపై అభిప్రాయాలను తెలుసుకునేందుకు సదరు ఆలయం ఉన్న జిల్లాలో మాత్రమే ప్రకటిస్తున్నారని తెలిపారు. ఇతర ప్రాంతాల్లోని భక్తులకు రుసుము పెంపు, దర్శన విధానంలో మార్పు అమల్లోకి వచ్చినప్పుడు మాత్రమే తెలుస్తోందన్నారు. అభిప్రాయ సేకరణ ప్రకటనను దేవాదాయశాఖ, స్థానిక సంస్థలు, జిల్లా యంత్రాంగానికి చెందిన వెబ్‌సైట్‌లలో అప్‌లోడ్ చేయాలని, వార్తా పత్రికల్లో ప్రకటన చేయాలని, అభిప్రాయాన్ని పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తులు జస్టిస్ జయచంద్రన్, రామకృష్ణన్ ధర్మాసనం దేవాదాయశాఖ అదనపు ప్రధాన కార్యదర్శి, కమిషనరుకి నోటీసులు పంపాలని ఉత్తర్వులు ఇచ్చి విచారణ జనవరి 6కి వాయిదా వేసింది.

ఖాళీగా వాణిజ్య సముదాయం

మూసి ఉన్న దుకాణాలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: చెన్నై కొలత్తూర్‌లో రెండంతస్తుల వాణిజ్య సముదాయం దాదాపు ఖాళీగానే ఉంది. 188 దుకాణాలలో ప్రస్తుతం రెండు మాత్రమే పని చేస్తున్నాయి. అక్టోబరులో ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించిన వాణిజ్య సముదాయం నగరంలో అలంకార చేపల వ్యాపారులకు ఏకీకృత కేంద్రంగా ఉంటుందని భావించారు. కింది అంతస్తులో కొన్ని దుకాణాలు మాత్రమే అద్దెకు తీసుకున్నారు. రెండో అంతస్తు పూర్తిగా ఖాళీగానే ఉంది. సౌకర్యాలు కల్పించాల్సి ఉండటంతో ఎవరూ రావడంలేదని వ్యాపారులు తెలిపారు.

రూ.1.89 కోట్లతో సైన్స్ పార్క్


నిర్మాణంలో ఉన్న సైన్స్ పార్క్

మహాబలిపురం, న్యూస్‌టుడే: తాంబరం మున్సిపల్ కార్పొరేషన్ 4వ జోన్‌లోని పెరుంగళత్తూర్‌లో రూ.1.89 కోట్లతో సైన్స్ పార్క్ నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. విద్యార్థులు సైన్స్, గణితం, రసాయన, భౌతిక శాస్త్రాలకు సంబంధించిన విషయాలను సులువుగా అర్థం చేసుకోవడానికి 72 పరికరాలు ఏర్పాటు చేస్తున్నారు. త్వరగా ముగించి అందుబాటులోకి తీసుకొస్తామని కార్పొరేషన్ అధికారులు తెలిపారు.

NOTICE

IN THE COURT OF THE I ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION):: GUNTUR

I.P No: 86 / 2022

BETWEEN :
Tirukuri Venkata Ramana. ...Petitioner
and
Bajaj Fin Serve Pvt Ltd (Personal loan Division) and Others. .... Respondents

To,
R-8: YES bank credit card, Credit card division, YES bank limited tower C, 2nd floor, Kosho one, plot No.14, 3rd main road, Ambathur Industrial estate, Ambathur, Chennai-600058.

The petitioner filed the above numbered I.P. against the respondents herein praying the Hon'ble Court to declare him as an insolvent. The Hon'ble Court ordered notice to Respondent No.8 through paper publication. You are hereby form please attend before the Hon'ble Court on **08-01-2026** at **10.30AM** personally or through your advocate and to file your objections. If you are fail to appear before the Hon'ble Court, you will be set exparte.

G. GANGADHARA RAO
Advocate for Petitioner, Guntur. A.P. Cell: 9000839613

నీలగిరి జిల్లాలో కొత్త గ్రామ పంచాయతీలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లాలోని 35 గ్రామ పంచాయతీల్లో 27 గ్రామ పంచాయతీలను విభజించి 88 కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేశారు. 35 గ్రామ పంచాయతీలను 95 గ్రామ పంచాయతీలుగా విభజించారు. 9 గ్రామ పంచాయతీలను పునర్నిర్మించలేదని చెబుతున్నారు.

బ్యాటరీ వాహనాలు ప్రారంభం

వాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వరలక్ష్మి

మహాబలిపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా కాట్టాంగొళత్తూర్ పంచాయతీ యూనియన్‌లోని ఆప్పూర్, ఒళలూర్, వీరాపురం, మన్నివాక్కం, నెంగుండ్రం సహా 17 పంచాయతీలకు 15వ ఆర్థిక కమిటీ నిధులు రూ.1.12 కోట్లతో చెత్తసేకరణకు 56 బ్యాటరీ వాహనాలు కొనుగోలు చేశారు. వాటిని బుధవారం చెంగల్పట్టు ఎమ్మెల్యే వరలక్ష్మి ప్రారంభించారు. యూనియన్ ఛైర్మన్ ఉదయ తదితరులు పాల్గొన్నారు.

నయినార్‌కు డిపాజిట్ గల్లంతు చేయడమే లక్ష్యం

సెంగోట్టైయన్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: రాష్ట్ర భాజపా అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ ఏ నియోజకవర్గంలో పోటీ చేసినా డిపాజిట్ గల్లంతు చేయడమే తమ లక్ష్యమని టీవీకే నేత సెంగోట్టైయన్ పేర్కొన్నారు. నయినార్ ఎక్కడి నుంచి వచ్చారో, ఎన్ని ఎన్నికల్లో ఓటమి పాలయ్యారో తనకు తెలుసని చెప్పారు. ఈరోడ్‌లో విజయ్ ప్రచారసభ 18న నిర్వహించనున్నారు. పెరుందురై సమీపంలోని విజయమంగళం టోల్‌గేట్ పక్కన సభా స్థలాన్ని సెంగోట్టైయన్ పరిశీలించారు. పోలీసులు విధించిన అన్ని నిబంధనలు పూర్తి చేసిన తర్వాత అనుమతివ్వకపోతే కోర్టును ఆశ్రయించనున్నట్లు ఆయన తెలిపారు.

ప్రైవేటు సంస్థకు చెందిన 30 ప్రాంతాల్లో ఐటీ సోదాలు

సైదాపేట, న్యూస్‌టుడే: వజ్రాభరణాల దుకాణం, ప్రైవేటు సంస్థకు సంబంధించిన 30కి పైగా ప్రాంతాల్లో ఐటీ అధికారులు సోదాలు జరుపుతున్నారు. మంగళవారం ఉదయం నుంచి జరుగుతున్న సోదాల్లో పలు ముఖ్య పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. చెన్నై త్యాగరాయనగర్ బజుల్లా రోడ్డులో ప్రముఖ ప్రైవేటు సంస్థ ఉంది. ఈ సంస్థ రసాయనాలు, పునరుత్పాదక ఇంధనం, ఎలక్ట్రిక్ వాహనాలు, నేలబొగ్గు తదితర వివిధ విభాగాలను నిర్వహిస్తోంది. కాంచీపురంలో ఈ సంస్థ కర్మాగారం ఉంది. సంస్థ పన్ను ఎగవేతకు పాల్పడినట్లు తెలుపుతూ ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారు. చెన్నై నుంగంబాక్కం, టీనగర్‌లోని కార్యాలయాలు, కాంచీపురంలోని ఫ్యాక్టరీ సహా 30కిపైగా ప్రాంతాల్లో వంద మందికి పైగా ఐటీ అధికారులు తనిఖీలు చేపట్టారు. తనిఖీలు పూర్తయ్యాక వివరాలు విడుదల చేస్తామని ఐటీ అధికారులు తెలిపారు.

కడలూర్ జిల్లా విరుద్ధాచలం సమీపంలో గతంలో జరిగిన రహదారి ప్రమాదంలో బాధిత కుటుంబానికి రవాణా సంస్థ పరిహారం అందజేయలేదు. బుధవారం కోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ రవాణా సంస్థకు చెందిన బస్సును జప్తుచేసి కోర్టు ప్రాంగణంలో నిలిపిన కోర్టు సిబ్బంది.
-వేళచ్చేరి, న్యూస్‌టుడే

నేటి నుంచి 13వరకు సబర్బన్ సర్వీసుల్లో మార్పులు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై సెంట్రల్-అరక్కోణం సెక్షన్‌లోని పట్టాభిరాం యార్డులో జరుగుతున్న సాంకేతిక పనుల కారణంగా 11, 12, 13 తేదీల్లో పలు సబర్బన్ సర్వీసులు రద్దు, పాక్షిక రద్దు చేసినట్టు దక్షిణ రైల్వే బుధవారం ప్రకటన విడుదల చేసింది. ● పట్టాభిరాం మిలిటరీ సైడింగ్-ఆవడి 21.50 రైలు 11 నుంచి 13 వరకు రద్దయింది. ● ఎంఎంసీ-పట్టాభిరాం మిలిటరీ సైడింగ్ 22.40 రైలు 11 నుంచి 13 వరకు ఆవడి వరకు నడుస్తుంది.

నెల్లయప్పర్ ఆలయంలో నటుడు ధనుష్

ఆలయానికి వస్తున్న ధనుష్

టీనగర్, న్యూస్‌టుడే: నటుడు ధనుష్ తిరునెల్వేలి జిల్లాలోని చారిత్రక నెల్లయప్పర్-కాంతిమతి అమ్మన్ ఆలయంలో బుధవారం తెల్లవారుజామున ప్రత్యేక పూజలు నిర్వహించారు. 'పోర్ తొళిల్' దర్శకుడు విఘ్నేష్ రాజా దర్శకత్వంలో రూపొందుతున్న తన చిత్రం 'డి54' షూటింగ్ నిమిత్తం ధనుష్ తిరునెల్వేలిలో ఉన్నారు. దర్శకుడితో కలిసి స్వామివారిని దర్శించుకోవడానికి ఆలయానికి వచ్చారు. భక్తులు, సిబ్బంది తమ అభిమాన నటుడితో ఫొటోలు తీసుకున్నారు.

(c) eenadu

కార్యక్రమంలో అర్జున్‌దాస్, అన్నాబెన్, యోగిబాబు తదితరులు

అర్జున్‌దాస్ సినిమా ప్రారంభం

చెన్నై, న్యూస్‌టుడే: వర్ధమాన దర్శకుడు హరీశ్ దురైరాజ్ కథ రాసి దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో అర్జున్ దాస్, మలయాళ నటి అన్నాబెన్, హాస్యనటుడు యోగిబాబు తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. పవర్ హౌస్ పిక్చర్స్ పతాకంపై ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఈ చిత్రం పూజా కార్యక్రమంతో బుధవారం ప్రారంభమైంది. చెన్నై, మంగళూర్, ముంబై తదితర ప్రాంతాల్లో ఒకే షెడ్యూల్‌గా చిత్రీకరణ పూర్తి చేయాలని నిర్ణయించారు. షాన్ రోల్డన్ సంగీతం అందించనున్నారు.

నిర్మాణానంతర పనుల్లో ఆదిత్య భాస్కర్ చిత్రం

చెన్నై, న్యూస్‌టుడే: వర్ధమాన దర్శకుడు రాజ్‌కుమార్ రంగసామి దర్శకత్వంలో రూపొందిన ఇంకా టైటిల్ ఖరారు కాని చిత్రంలో ఆదిత్య భాస్కర్, గౌరి కిషన్, సరస్వతి మేనన్, కె.భాగ్యరాజ్, రెడిన్ కింగ్స్లీ తదితరులు ముఖ్యపాత్రల్లో నటించారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన సినిమాకు ఎం.ఎస్.జోన్స్ రూపర్ట్ సంగీతం అందించారు. ఆరిజిన్ స్టూడియోస్ పతాకంపై కన్నదాసన్ నిర్మించిన ఈ సినిమా చిత్రీకరణ పూర్తై నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి. త్వరలో టైటిల్, ఫస్ట్‌లుక్ విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

చిత్రబృందం

రత్నకుమార్ చిత్రానికి 29 టైటిల్

చెన్నై, న్యూస్‌టుడే: 'మేయాద మాన్' చిత్రం ద్వారా 2017లో తమిళ చిత్రసీమలోకి అడుగుపెట్టిన దర్శకుడు రత్నకుమార్. ప్రస్తుతం దర్శకుడు కార్తిక్ సుబ్బురాజ్‌కు చెందిన స్టోన్ బెంచ్, లోకేశ్ కనగరాజ్‌కు చెందిన జీస్క్వాడ్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రానికి మెగాఫోన్ పట్టుకుంటున్నారు. చెన్నైలో చిత్రీకరణ జరుగుతున్న నేపథ్యంలో టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు. చిత్రానికి '29' టైటిల్ ఖరారు చేశారు.

12న సిరై ట్రైలర్ విడుదల

చెన్నై, న్యూస్‌టుడే: దర్శకులు సురేశ్ రాజకుమారి దర్శకత్వంలో విక్రమ్ ప్రభు, అనంత జంటగా నటించిన చిత్రం 'సిరై'. 'టాణాక్కారన్' దర్శకుడు తమిళ్ యదార్థ ఘటనలతో ఈ చిత్రానికి కథను రాశారు. సెవెన్ స్క్రీన్ స్టూడియో పతాకంపై ఎస్.ఎస్. లలిత్‌కుమార్ నిర్మించారు. ట్రైలర్‌ను 12న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. థియేటర్లలోకి 25న రానుంది. లలిత్‌కుమార్ కుమారుడు ఎల్‌కే అక్షయ్‌కుమార్ నటుడిగా పరిచయమవుతుండగా ఆయనకు జంటగా అనిష్మ నటిస్తున్నారు. జస్టిన్ ప్రభాకర్ స్వరాలు సమకూర్చారు.

చిత్రం పోస్టరు

రాష్ట్రానికి సీఐఐ అవార్డు

సీఐఐ ప్రతినిధి నుంచి అవార్డు అందుకుంటున్న అతుల్య మిశ్రా, జె.మేఘనాథ్‌రెడ్డి

సైదాపేట, న్యూస్‌టుడే: క్రీడా రంగాన్ని ప్రోత్సహించడంలో ఉత్తమ రాష్ట్రంగా గుర్తించి తమిళనాడుకు సీఐఐ అవార్డు ఇచ్చి గౌరవించింది. క్రీడా రంగంలో అత్యుత్తమ విజయాలు సాధించిన వారిని ప్రోత్సహించేలా సీఐఐ(కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) క్రీడా బిజినెస్ అవార్డుల ప్రదాన కార్యక్రమం మంగళవారం దిల్లీలో జరిగింది. క్రీడా రంగానికి ఉత్తమ సహకారం అందించిన రాష్ట్రంగా తమిళనాడు ఎంపికైంది. అవార్డును సీఐఐ ప్రతినిధి నుంచి తమిళనాడు ప్రభుత్వ క్రీడా శాఖ కార్యదర్శి అతుల్య మిశ్రా అందుకున్నారు. తమిళనాడు క్రీడాభివృద్ధి కమిషన్ సభ్య కార్యదర్శి జె.మేఘనాథ్‌రెడ్డి వెంట ఉన్నారు.

నిర్మాణంలో ఉన్న కల్యాణ మండపం

చురుగ్గా కల్యాణ మండపం నిర్మాణం

మహాబలిపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా తిరుప్పోరూర్‌లో ప్రసిద్ధి చెందిన కందసామి ఆలయంలో కల్యాణ మండపం నిర్మాణం చురుగ్గా సాగుతోంది. 500 మంది కూర్చునేలా రూ.2.36 కోట్లతో మండపం, రూ.50లక్షలతో భక్తుల వసతిగృహాలు, రూ.49.80 లక్షలతో భక్తులు వేచి ఉండేందుకు షెల్టర్ నిర్మాణం కొనసాగుతోంది.

మండలాభిషేకం ప్రారంభం

అలంకరణలో ఏలవార్ కుళలి సమేత ఏకాంబరేశ్వరుడు

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురం ఏకాంబరనాథర్ ఆలయంలో దేవదాయశాఖ తరఫున 17 ఏళ్ల తరువాత సోమవారం మహా కుంభాభిషేకం నిర్వహించారు. అదే రోజు రాత్రి ఆలయ ప్రాంగణంలో ఉత్సవ మండపంలో ఏలవార్ కుళలి సమేత ఏకాంబరేశ్వరుడికి కల్యాణోత్సవం నిర్వహించారు. మహాకుంభాభిషేకం తరువాత ఆలయంలో 48 రోజుల పాటు నిర్వహించే మండలాభిషేకం మంగళవారం నుంచి ప్రారంభమైంది. బుధవారం ఉదయం 11 గంటలకు మండలాభిషేకం, సాయంత్రం 5 గంటలకు నవకలశ పూజలను నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ ఈఓ ముత్తులక్ష్మి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పర్యవేక్షిస్తున్నారు.

తయారీరంగంపై దృష్టి సారించాలి

సతీష్‌రెడ్డికి అవార్డు అందిస్తున్న విశ్వనాథన్

వేలూర్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్పత్తుల తయారీపై దృష్టి సారించాలని వీఐటీ కులపతి జి.విశ్వనాథన్ పేర్కొన్నారు. వేలూర్ వీఐటీ ప్రాంగణంలో 19వ వార్షిక గ్లోబల్ ఉత్పత్తి, నిర్వహణ మహానాడు నిర్వహించారు. విశ్వనాథన్ మాట్లాడుతూ తయారీ అనేది దేశాభివృద్ధికి వెన్నెముకలాంటిదన్నారు. విద్యార్థులు ఆర్థిక వ్యవస్థలో తయారీ ప్రాముఖ్యత తెలుసుకోవాలన్నారు. తాను ఉత్పత్తి రంగంలో అగ్రగామిగా ఉన్న జపాన్‌లో వ్యక్తిగత ఆదాయం భారత్ కంటే 12 రెట్లు ఎక్కువని చెప్పారు. ఉత్పాదక రంగం పేదరికాన్ని నిర్మూలించడంతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తుందన్నారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సదాశివం పాల్గొని జీవిత సాఫల్య అవార్డును డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్ జి.సతీష్‌రెడ్డికి, ఉత్తమ పరిశోధనలకు అవార్డును ప్రొఫెసర్ ప్రదీప్‌కు, ఉత్తమ విధి నిర్వహణ అవార్డు ముధుసూదనరెడ్డికి అందించారు. వీఐటీ ఉపాధ్యక్షుడు శేఖర్ విశ్వనాథన్, ట్రస్టీ రమణి బాలసుందరం తదితరులు పాల్గొన్నారు.

29న పాండిచ్చేరి వర్సిటీ స్నాతకోత్సవం

వడపళని, న్యూస్‌టుడే: పాండిచ్చేరి వర్సిటీలో 2021, 2022, 2023, 2024 సంవత్సరాలకు సంబంధించి ఈనెల 29వ తేదీ స్నాతకోత్సవం జరగనుంది. ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని వర్సిటీ బుధవారం ప్రకటనలో పేర్కొంది. వర్సిటీలోని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్, 100 అడుగుల ఎత్తైన జాతీయ పతాక స్తంభాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారన్నారు.

సంక్షేమ బోర్డులపై చర్చ

సైదాపేట, న్యూస్‌టుడే: కార్మిక సంక్షేమశాఖ మంత్రి సీవీ గణేశన్‌ను నేపాల్, శ్రీలంక భవన నిర్మాణ కార్మిక సంఘాలు, యజమానుల సమాఖ్య ప్రతినిధులు బుధవారం చెన్నై సచివాలయంలో కలిశారు. తమిళనాడులో చక్కగా పనిచేస్తున్న పలు సంక్షేమ బోర్డులపై చర్చించారు. మరో కార్యక్రమంలో టీఎన్‌పీఎస్సీ ద్వారా జూనియర్ ఉపాధి అధికారులుగా ఎంపికైన వారికి మంత్రి సీవీ గణేశన్ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో కార్మిక సంక్షేమ, నైపుణ్యాభివృద్ధి శాఖ ప్రభుత్వ కార్యదర్శి కె.వీరరాఘవరావు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి రానున్న రాహుల్, ప్రియాంక

చెన్నై, న్యూస్‌టుడే: దృష్ట్యా కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు రాష్ట్రానికి రానున్నారు. టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై విడుదల చేసిన ప్రకటనలో.. 2026లో జరగనున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ కమిటీ మహానాడుల్లో పాల్గొనేందుకు రాహుల్‌గాంధీ, మహిళా ర్యాలీల్లో పాల్గొనేందుకు ప్రియాంకగాంధీ రానున్నారని తెలిపారు. మహానాడు, ర్యాలీలను సమన్వయం చేసేందుకు కేవీ తంగబాలు, తిరునావుక్కరసర్, కేఎస్ అళగిరి, ఎస్.జ్యోతిమణి తదితరులతో కమిటీలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

కోవై సామూహిక అత్యాచారం కేసులో
ఛార్జిషీట్ కాపీ అందజేత

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరులో కళాశాల విద్యార్థినిపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన కేసులో సతీశ్, కాళీశ్వరన్, తవసి అరెస్టయ్యారు. అదేరోజు మేకల వ్యాపారిని కూడా హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. కోయంబత్తూరు అదనపు మహిళా కోర్టులో విచారణ కొనసాగుతోంది. ముగ్గురి జ్యుడిషియల్ కస్టడీని 17వ తేదీ వరకు పొడిగించారు. ఈ నేపథ్యంలో ముగ్గురికి ఛార్జిషీట్ కాపీ బుధవారం అందించి, 12న కోర్టులో హాజరు కావాలని ఆదేశించారు.

దర్యాప్తులో యువకుడి మృతి వ్యవహారం
పోలీసు అధికారులపై చర్యలు రద్దు

ప్యారిస్, న్యూస్‌టుడే: పోలీసుల దర్యాప్తులో యువకుడు మృతిచెందిన వ్యవహారంలో పోలీసు అధికారులపై చేపట్టిన చర్యలను రద్దు చేస్తూ మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. మదురైకి చెందిన ముత్తు కార్తికైను 2019లో ఓ కేసులో దర్యాప్తు చేసేందుకు ఎస్ఎస్ కాలనీ పోలీసులు తీసుకెళ్లి దాడిచేశారు. తీవ్రంగా గాయపడిన అతను ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ కేసును మదురై ధర్మాసనం సీబీసీఐడీకి బదిలీ చేసింది. కేసు విచారించిన మదురై కోర్టు పోలీస్ ఇన్‌స్పెక్టరు అలెక్స్‌రాజ్, కానిస్టేబుళ్లు రవిచంద్రన్, మరో రవిచంద్రన్, సతీష్‌కుమార్‌లకు తలా 11ఏళ్ల జైలు శిక్ష విధించింది. సక్రమంగా దర్యాప్తు చేయని ఎస్పీ రాజేశ్వరి(ప్రస్తుతం ఐజీగా ఉన్నారు), పోస్టుమార్టం చేయని వైద్యులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని ఉత్తర్వులు ఇచ్చింది. దోషులకు సహాయపడిన ఎస్ఎస్ కాలనీ పోలీస్‌స్టేషన్ ఎస్సై కణ్ణన్, ప్రేమచంద్రన్, అరుణాచలంను కేసులో చేర్చి దర్యాప్తు చేయాలని సీబీసీఐడీకి ఉత్తర్వులు ఇచ్చింది. పోలీసు అధికారులపై చర్యలు చేపట్టాలన్న ఉత్తర్వులను రద్దు చేయాలని సీబీసీఐడీ దాఖలు చేసిన అప్పీల్‌పై విచారణ జరిపింది. కింది కోర్టు ఉత్తర్వులను రద్దు చేసింది. ఐజీ రాజేశ్వరి, పోలీసులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం లేదని తెలిపింది.

కేంద్ర విత్తమంత్రితో డీఎంకే ఎంపీ భేటీ

నిర్మలా సీతారామన్‌కు వినతిపత్రం అందిస్తున్న అరుణ్ నెహ్రూ

చెన్నై, న్యూస్‌టుడే: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో డీఎంకే ఎంపీ అరుణ్ నెహ్రూ దిల్లీలో భేటీ అయ్యారు. రుణాలు పొందే ప్రజలకు న్యాయం, పారదర్శకత, బాధ్యతను నిర్ధారించాలని, పీఏసీఎల్ లిమిటెడ్ మోసంతో నష్టపోయిన వేలాది మందికి తగిన పరిష్కారం లభించడానికి చర్యలు చేపట్టాలని కోరారు. స్థానిక స్వపరిపాలనశాఖలో కాంట్రాక్టులు, ఉద్యోగావకాశాలకు లంచం అంటూ మంత్రి కేఎన్ నెహ్రూ రూ.1,020 కోట్ల అవినీతికి పాల్పడినట్లు రాష్ట్ర డీజీపీకి ఈడీ లేఖ పంపిన నేపథ్యంలో ఆయన కుమారుడు, ఎంపీ అరుణ్ నెహ్రూ నిర్మలా సీతారామన్‌తో భేటీ కావడం రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది.

కోయంబత్తూరులోని మణియక్కారన్‌లో నడిరోడ్డుపై ఓ లారీ గుంతలో ఇరుక్కుపోయింది. ఆ సమయంలో అటువైపు ఎలాంటి వాహనాలు రాకపోవడంతో అదృష్టవశాత్తు ఎవరికీ ప్రమాదం జరగలేదు. నగరంలో పలుచోట్ల డ్రైనేజీ పనులకు తవ్విన గుంతలు సరిగా మూయకపోవడంతో భారీ వాహనాలు వెళ్తున్నప్పుడు తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.
-ట్రిప్లికేన్, న్యూస్‌టుడే

కణితి తొలగింపునకు అధునాతన విధానంలో శస్త్రచికిత్స

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: చెన్నైలోని సిమ్స్ ఆస్పత్రి స్ట్రక్చరల్ తెరవాల్వ్ అవసరం లేకుండా గుండె ఎడమ దిగువ గదిలో పెరుగుతున్న కణితిని తొలగించడానికి తొలిసారిగా ఎండోస్కోపిక్ మినిమల్లీ ఇన్వాసివ్ సర్జరీని విజయవంతంగా నిర్వహించింది. 45 ఏళ్ల మహిళ గుండెలో రక్తాన్ని పంప్ చేసే ప్రధాన గదిలో పెరుగుతున్న కణితిని తొలగించడానికి ఈ అధునాతన ప్రక్రియ ఉపయోగించారు. సిమ్స్ ఆస్పత్రి కార్డియోవాస్కులర్, అడ్వాన్స్‌డ్ కరోనరీ ఆర్టరీ సర్జరీ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ వి.వి.బాషి మార్గదర్శకత్వంలో కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ ఎ.మహమ్మద్ ఇద్రీస్ నేతృత్వంలో బృందం శస్త్రచికిత్స నిర్వహించింది.

దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

టీనగర్, న్యూస్‌టుడే: సేలం నగరపాలక సంస్థలోని తొంగంపట్టి పూంగా మండపంలో బుధవారం దివ్యాంగుల దినోత్సవం ఘనంగా జరిగింది. జిల్లా స్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో వేర్వేరు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 1,200 మంది దివ్యాంగ విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. వారికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రాజేంద్రన్ బహుమతులు అందజేశారు. రూ.కోటి విలువ చేసే ఉపకరణాలు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ బృందాదేవి, నగరపాలక సంస్థ మేయర్ రామచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

అరక్కోణం: రాణిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ చంద్రకళ నేతృత్వంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. మంత్రి ఆర్.గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని 28 మంది దివ్యాంగులకు ఉచిత స్థల పట్టాలు, 115 మందికి రూ.4,105 లక్షల విలువైన ఉపకరణాలను అందజేశారు.

పార్టీ పేరు ప్రకటించిన జోస్ చార్లెస్

జోస్ చార్లెస్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: లాటరీ సంస్థ అధినేత మార్టిన్ కుమారుడు జోస్ చార్లెస్ పుదుచ్చేరిలో తాను ప్రారంభించిన కొత్త పార్టీ పేరును 'లక్ష్య జననాయగ కట్చి'గా ప్రకటించారు. [illegible] మానవహక్కుల మండలిలో ప్రసంగిస్తూ పార్టీ పేరును ఆయన వెల్లడించారు. వచ్చే ఏడాది జరగనున్న పుదుచ్చేరి శాసనసభ ఎన్నికల్లో 30 స్థానాల్లో పోటీకి నిర్ణయించుకున్నారు.

ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేత

నియామక ఉత్తర్వు అందిస్తున్న ముఖ్యమంత్రి

చెన్నై: భూసర్వే రికార్డులశాఖలోని 376 భూ సర్వేయర్లు, 100 డ్రాఫ్ట్స్‌మన్ ఉద్యోగ ఖాళీల భర్తీకి టీఎన్‌పీఎస్సీ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేశారు. వారికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించడానికి సూచనప్రాయంగా సచివాలయంలో 10 మందికి బుధవారం ఉత్తర్వులను ముఖ్యమంత్రి అందించారు.

పాత్రికేయులకు పింఛను ఉత్తర్వులు..

చెన్నై: పత్రికారంగం నుంచి ఉద్యోగ విరమణ పొందిన నిరుపేద స్థితిలోని 42 మంది పాత్రికేయులకు రూ.12వేల చొప్పున నెలవారీ పింఛను ఉత్తర్వుల అందజేతను ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. సమాచార ప్రజా సంబంధాలశాఖ తరఫున సచివాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో సూచనప్రాయంగా 10 మందికి ఉత్తర్వులను అందించారు.

మోటార్ల సాయంతో వర్షపు నీరు తొలగింపు

నీటిని తొలగిస్తున్న దృశ్యం

పొన్నేరి, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో అత్తిపట్టు పుదునగర్‌లోని జనవాసాల్లో మోకాళ్లలోతు వర్షపు నీరు చేరింది. వారం రోజులైనా తగ్గలేదు. మీంజూరు బీడీవోలు రవి, గుణశేఖరన్ చొరవతో బుధవారం మోటార్ల సాయంతో వర్షపునీటిని తొలగించారు. కాలువలు నిర్మించాలని ఆ ప్రాంతవాసులు అధికారులకు వినతిపత్రం అందజేశారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు

వేలూరు, న్యూస్‌టుడే: తంజావూరు జిల్లా కుంభకోణం సమీపంలోని తిరుపువనానికి చెందిన పీఎంకే నాయకుడు రామలింగం(45)ను 2019 ఫిబ్రవరి 5న గుర్తుతెలియని దుండగులు మారణాయుధాలతో నరికి హత్య చేశారు. దర్యాప్తును ఎన్ఐఏకు బదిలీ చేశారు. మొత్తం 18 మందిని నిందితులుగా గుర్తించగా ఇప్పటికే 13 మందిని అరెస్టు చేశారు. మిగిలిన ఐదుగురు నిందితులు పరారీలో ఉన్నారు. నిషేధిత పాపులర్ సభ్యులైన తిరుమంగళకుడికి చెందిన ప్రధాన నిందితుడు మహ్మద్ నబీల్‌హసన్, వడమాంగుడికి చెందిన బుర్హానుద్దీన్ బెంగళూరు నుంచి చెన్నైకి కారులో వస్తున్నట్లు ఎన్ఐఏ అధికారులకు రహస్య సమాచారం అందింది. పల్లికొండా టోల్‌ప్లాజా వద్ద వాహన తనిఖీల చేపట్టారు. రాణిపేట జిల్లా నెమిలి ప్రాంతానికి చెందిన మహ్మద్ ఇమ్రాన్, అబ్బాస్‌తో పాటు నబీల్‌హసన్, బుర్హానుద్దీన్ నలుగురిని అరెస్టు చేసి పల్లికొండా పోలీస్ స్టేషన్‌కు తరలించారు, ఎన్ఐఏ, ఐబీ, ఎస్ఐయూ అధికారులు నిందితులను 12 గంటల పాటు విచారించారు. సాయుధ పోలీసు భద్రత మధ్య చెన్నైకి తరలించారు.

వృద్ధుడి మృతి కేసులో వ్యక్తి..

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా అంబత్తూరుకు చెందిన సారంగన్(70)కు వేప్పంపట్టులో ఇల్లు ఉంది. అందులో వినోద్ అనే వ్యక్తి అద్దెకు ఉంటున్నాడు. 4 నెలలుగా అద్దె చెల్లించకపోవడంతో సారంగన్ మంగళవారం నిలదీశాడు. ఆవేశంతో వినోద్ దాడి చేయడంతో సారంగన్ తీవ్రంగా గాయపడ్డాడు. బంధువులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. చెవ్వాపేట పోలీసులు బుధవారం వినోద్‌ను అరెస్టు చేశారు.

గొలుసు చోరీ చేసిన యువకుడు...

ప్యారిస్, న్యూస్‌టుడే: గొలుసు చోరీ చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. నాగపట్టిణంకు చెందిన 19 ఏళ్ల యువతి చెన్నై తిరువొత్తియూర్‌లో చిన్నమ్మ ఇంటికి గత వారం వచ్చింది. ఈ నేపథ్యంలో ఫేస్‌బుక్ ద్వారా పరిచయమైన వెస్ట్ తాంబరానికి చెందిన ఇళవరసన్‌ను ఈనెల 6వ తేదీ కలిసింది. ఆమె ధరించిన బంగారు గొలుసును తీసి బ్యాగులో వేయమని చెప్పాడు. మరుసటి రోజు సాయంత్రం అతను ఆమెను నాగపట్టిణం బస్సు ఎక్కించేందుకు కోయంబేడు బస్టాండుకు తీసుకెళ్లి వదిలేసి వెళ్లిపోయాడు. ఆమె బ్యాగు లోపల చూడగా గొలుసు లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు ఇళవరసన్‌ను అరెస్టు చేశారు.

మోసం కేసులో మహిళా ఉద్యోగి...

సంగీత

వేలూరు, న్యూస్‌టుడే: రైతు పొలాన్ని తన పేరిట రాసుకుని ఇతరులకు విక్రయించిన మహిళా ఉద్యోగిని పోలీసులు అరెస్టు చేశారు. కృష్ణగిరి జిల్లా మాథూర్ సమీపంలోని మోటూరు ప్రాంతానికి చెందిన పళణి(55)కి తిరుపత్తూరు సమీపంలోని సుందరంపల్లి గ్రామం వద్ద 11 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. సాగు నిమిత్తం, వ్యక్తిగత ఖర్చుల కోసం పలువురి వద్ద అప్పులు చేశాడు. రూ.6 కోట్లకు పొలం తనఖా పెట్టి అప్పు తీర్చాలని భావించిన పళణి చెన్నైలోని ఓ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీని సంప్రదించాడు. అందులో పనిచేస్తున్న సంగీత అనే మహిళ పొలాన్ని స్వయంగా పరిశీలించిన తర్వాత రుణం ఇస్తానని నమ్మించింది. 2025 మార్చిలో ఫైనాన్స్ సంస్థ బృందం పళణి పొలాన్ని పరిశీలించారు. తనపేరుపై రాసివ్వమని సంగీత రైతుకు చెప్పడంతో నమ్మిన పళణి ఆ మేరకు బదిలీ చేశాడు. రూ.35 లక్షల నగదు ఇచ్చి, 4 బ్లాంక్ చెక్కులపై సంతకం చేసిచ్చి వెళ్లిపోయింది. ఫైనాన్స్ కంపెనీలో ఉద్యోగం కూడా ఆమె మానేసింది. ఆమె తన పొలాన్ని ఇతరులకు అమ్మేసిందని గ్రహించిన పళణి తిరుపత్తూరు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. సంగీతను మంగళవారం పోలీసులు చెన్నైలో అరెస్టు చేశారు.

బాలికకు లైంగిక వేధింపులు
వ్యక్తికి జీవిత ఖైదు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: గూడలూర్‌లో బాలికను లైంగికంగా వేధించిన వ్యక్తికి కోర్టు జీవిత ఖైదు విధించింది. నీలగిరి జిల్లా గూడలూర్‌కు చెందిన ఓ రైతు కుమార్తె(15) స్థానిక పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. అదే ప్రాంతానికి చెందిన రైతు స్నేహితుడు ఉస్మాన్ తరచూ ఆయన ఇంటికి వెళ్లేవాడు. 2019లో ఎప్పటిలాగా రైతు ఇంటికి వెళ్లిన ఉస్మాన్ ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికను లైంగికంగా వేధించి ఎవరికైనా చెపితే హత్య చేస్తానని బెదిరించాడు. తరచూ బాలికను లైంగికంగా వేధించాడు. 2020 ఫిబ్రవరి 10న బాలిక స్కూల్‌కు వెళుతుండగా హద్దుమీరిన ఉస్మాన్ బాలికపై దాడికి పాల్పడ్డాడు. ఇంటికి తిరిగొచ్చిన బాలిక జరిగిన విషయాన్ని తల్లిదండ్రులతో చెప్పింది. ఫిర్యాదు మేరకు దేవర్‌చోలై పోలీసులు దర్యాప్తు చేపట్టి పోక్సో చట్టం కింద ఉస్మాన్‌ను అరెస్ట్ చేశారు. ఊటీ మహిళా కోర్టులో విచారణ అనంతరం ఇస్మాన్‌కు జీవిత ఖైదు, రూ.10 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఎం.సెంథిల్‌కుమార్ తీర్పు ఇచ్చారు. బాధిత బాలికకు ప్రభుత్వం రూ.2 లక్షల పరిహారం చెల్లించాలని సూచించారు.

ఇద్దరు విద్యార్థులకు కత్తిపోట్లు
గ్రామస్థుల రాస్తారోకో

రాస్తారోకో చేస్తున్న గ్రామస్థులు

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: పాత కక్షలతో ఇద్దరు కళాశాల విద్యార్థులపై కత్తితో దాడి చేయడంతో గ్రామస్థులు రాస్తారోకో చేశారు. తిరువళ్లూరు జిల్లా ఆర్కేపేట సమీపం సీజీఎన్ కండ్రిగ గ్రామానికి చెందిన భరత్, తులసి తిరుత్తణి కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. వారికి వీసీఆర్ కండ్రిగ గ్రామానికి చెందిన వారి మధ్య పాత కక్షలు ఉన్నాయి. మంగళవారం విద్యార్థులు కళాశాలకు వెళ్లి సాయంత్రం ప్రభుత్వ టౌన్ బస్సులో తిరుగు ప్రయాణమయ్యారు. వీసీఆర్ కండ్రిగ గ్రామానికి చెందిన కొందరు విద్యార్థులు వారిపై కత్తితో దాడిచేశారు. విషయం తెలుసుకున్న సీజీఎన్ కండ్రిగ ప్రజలు తిరుత్తణి-ఆర్కేపేట మార్గంలో మంగళవారం రాత్రి రాస్తారోకో చేశారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న ఆర్కేపేట పోలీసులు అక్కడికి వెళ్లి గ్రామస్థులతో చర్చించడంతో శాంతించారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు... తేని జిల్లా ఉత్తమపాళ్యంకి చెందిన మణికంఠన్(42) డీఎంకే కౌన్సిలర్. ఆయన భార్య సుకన్య(35) ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని. ఇద్దరు మంగళవారం రాత్రి ద్విచక్ర వాహనంలో ఉత్తమపాళ్యం వద్ద వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆమ్నీ బస్సు ఢీకొంది. తీవ్రగాయాలకు గురైన ఇద్దరూ మృతి చెందారు.

ఊయల్లో చిక్కుకొని బాలుడు...

అనిల్‌కుమార్ (పాతచిత్రం)

శ్రీపెరుంబుదూర్: కాంచీపురం జిల్లా శ్రీపెరుంబుదూర్ సమీప ఇరుంగాట్టు కోట ప్రాంతానికి చెందిన దేవి భర్త కొద్ది నెలల క్రితం మృతి చెందాడు. ఈమె కుమారుడు అనిల్ కుమార్(12) మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఊయల కట్టుకొని ఆడుకొంటున్నాడు. ప్రమాదవశాత్తు చీర బాలుడి గొంతుకు చుట్టుకుని స్పృహ కోల్పోయిపడి ఉండగా ఇరుగుపొరుగు వారు గమనించి శ్రీపెరంబుదూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు.

విద్యుదాఘాతంతో హోంగార్డు..

ధర్మేంద్రన్ (పాతచిత్రం)

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా తిరునిండ్రవూరు సమీపం వేప్పంపట్టు వళ్లలార్‌నగర్‌కు చెందిన ధర్మేంద్రన్(45) హోంగార్డుగా పని చేస్తున్నారు. ఈయన స్నేహితుడు బాలసింగ్ పూంగాతమ్మవారి ఆలయ వీధిలో కొత్తగా దుకాణం ఏర్పాటు చేశాడు. ప్రారంభోత్సవం కోసం బ్యానర్ ఏర్పాటుకు ధర్మేంద్రన్ బుధవారం గుంత తవ్వాడు. పైన వేలాడుతున్న తీగ తగలడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కుటుంబ గొడవలతో మహిళ ఆత్మహత్య

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కుటుంబ గొడవలతో మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తిరుప్పూర్‌లో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. వెళ్లకోవిల్ సమీపంలోని సెంగాడుతోట్టం ప్రాంతంలోని బీఏబీ కాలువలో ఓ మహిళ శవంగా తేలాడుతూ ఉండడాన్ని బుధవారం స్థానికులు గుర్తించారు. పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి పోస్ట్‌మార్టంకు తరలించారు. ఆమె కోయంబత్తూర్ జిల్లా సేత్తుపట్టియాన్‌తోట్టంకు చెందిన సెంథిల్‌కుమార్ భార్య మహేశ్వరి(35)గా గుర్తించారు. దంపతుల మధ్య గొడవల కారణంగా మహేశ్వరి తన కుమార్తె కనిష్కాశ్రీతో కలిసి ద్విచక్రవాహనంలో మంగళవారం ఇంటి నుంచి బయలుదేరారు. అనంతరం ఆమె కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు తేలింది. కనిష్కాశ్రీ కోసం గాలిస్తున్నారు.

మనస్తాపంతో విద్యార్థి..

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కడలూర్ సమీప ఆరియ పెరుంబాక్కంకు చెందిన ఓ విద్యార్థి(15) కడలూర్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. బుధవారం అర్ధ వార్షిక పరీక్షల నేపథ్యంలో మంగళవారం పాఠశాలకు సెలవు పెట్టి ఇంట్లో చదువుతున్నాడు. తల్లిదండ్రులు మంచి మార్కులు పొందాలని కోరినట్లు తెలిసింది. మనస్తాపానికి గురైన విద్యార్థి రాత్రి ఇంట్లో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. తిరుప్పాదిరిప్పులియూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మహాదీపం చూసేందుకు వెళ్లిన భక్తుడు హఠాన్మరణం

తిరువణ్ణామలై: తిరువణ్ణామలై ఆలయ కొండపై మహాదీపం చూసేందుకు పెరంబలూరు జిల్లా తొలుదురు గ్రామానికి చెందిన సంతోష్(25) బుధవారం బయల్దేరాడు. సగం దూరం వెళ్లగా స్పృహ కోల్పోయి కింద పడ్డాడు. అటవీశాఖ సిబ్బంది తిరువణ్ణామలై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు ధ్రువీకరించారు.

రూ.11.5 కోట్ల విలువైన బంగారం స్వాధీనం

స్వాధీనం చేసుకున్న బంగారం

వడపళని, న్యూస్‌టుడే: అక్రమంగా రవాణా చేస్తున్న రూ.11.5 కోట్ల విలువైన 9.46 కిలోల బంగారాన్ని విమానాశ్రయ కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కస్టమ్స్ విభాగం బుధవారం విడుదల చేసిన ప్రకటన మేరకు.. దుబాయి నుంచి బంగారం అక్రమంగా రవాణా అవుతున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలకు సమాచారం అందింది. మంగళవారం ఉదయం 8 గంటలకు ఎమిరేట్స్ విమానంలో దుబాయి నుంచి వచ్చిన ప్రయాణికుల లగేజీ తనిఖీ చేయగా విమాన సిబ్బంది ఛాతీ, నడుము చుట్టూ మూడు వెల్క్రో బ్యాండ్‌లు ధరించినట్లు గమనించారు. పరిశీలించగా తెల్ల కాగితంలో ప్యాక్ చేసిన పది ప్యాకెట్ల బంగారు ముద్దలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బంగారాన్ని తీసుకోవడానికి ముగ్గురు వ్యక్తులు, సహకరించిన ఓ వ్యక్తిని విమానాశ్రయ సమీపంలోని హోటల్లో ఉన్నట్లు తెలుసుకుని సిబ్బంది సహా మొత్తం ఐదుగురిని అరెస్టు చేశారు.

భాజపా ప్రముఖుడి నుంచి నగదు..

ప్యారిస్, న్యూస్‌టుడే: భాజపా ప్రముఖుడి నుంచి నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భాజపా తిరునెల్వేలి ఇన్‌ఛార్జి నీల మురళి యాదవ్ మంగళవారం చెన్నై నుంచి వందేభారత్ రైల్లో తిరునెల్వేలికి బయలుదేరారు. ఎలాంటి పత్రాల్లేకుండా పెద్దమొత్తంలో నగదును తీసుకెళ్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దిండుక్కల్ నుంచి ప్రత్యేక దర్యాప్తు బృందం పోలీసులు వెంబడించారు. రైలు కోవిల్పట్టి రైల్వేస్టేషన్‌లో ఆగినప్పుడు దిండుక్కల్, కోవిల్పట్టి ప్రత్యేక దర్యాప్తు బృందం పోలీసులు నీల మురళియాదవ్ వద్ద తనిఖీ చేయగా రూ.9.63 లక్షలు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కోవిల్పట్టి పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి విచారణ చేస్తున్నారు.

ఆందోళనకారులపై కేసు నమోదు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బంది తిరువళ్లూరు కలెక్టరేట్ ఎదుట చెన్నై-తిరుపతి రోడ్డులో మంగళవారం రాస్తారోకోకు దిగారు. సుమారు అర్ధగంట సేపు రాకపోకలకు అంతరాయం కలిగింది. రాకపోకలకు అంతరాయం కలిగించడంతో పోలీసులు 130 మందిపై బుధవారం కేసు నమోదు చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

చక్కటీ ఉపాధి

మెప్మా సభ్యులతో విక్రయాలకు వివరాల సేకరణ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల్లోని పట్టణాల్లో రోజూ లక్షల రూపాయల విలువైన టీ విక్రయాలు జరుగుతున్నట్లు అంచనా. అలాంటి వ్యాపారాన్ని మెప్మా సభ్యులతో నిర్వహించి వారికి ఆర్థిక స్వావలంబన కల్పించడానికి అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. మహిళాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పథకాలు చేపడుతోంది. ఇప్పటికే తృప్తి క్యాంటీన్లు ఏర్పాటు చేసింది. వీధి వ్యాపారులకు ఆహార పదార్థాల తయారీలో జాగ్రత్తలు వివరించారు. వాటి లైసెన్సులు ఇచ్చారు. జీవనోపాధికలైన సభ్యులకు నివాసం ఉండేచోటే ఉపాధి కల్పించేలా ఇప్పుడు టీ విక్రయ దుకాణాలు ఏర్పాటు చేయిస్తున్నారు.

ఎంపిక చేసిన సభ్యులకు 18 రకాల టీల తయారీపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆ తర్వాత చాయ్ రస్తా ఏర్పాటుకు బ్యాంకు రుణ సదుపాయం కల్పిస్తారు. మెనూ, బ్రాండ్, మార్కెటింగ్‌ను డిజిటల్ విధానంలో చేస్తారు. టీ, కాఫీ తయారీకి అధునాతన సాంకేతికతతో యంత్రాలు ఉపయోగిస్తారు. ఆయా సంఘాల్లో ఆరుగురు సభ్యులను ఎంపిక చేస్తారు. వారికి రూ.6 లక్షల వరకు రుణాన్ని మంజూరు చేయిస్తారు.

జిల్లా	మెప్మా సభ్యులు
ఏలూరు	75,000
ప.గోదావరి	95,000

ఎక్కడెక్కడ అంటే.. ప్రయాణికులతో రద్దీగా ఉండే ప్రాంతాలను పట్టణాల్లో గుర్తించారు. ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు ఉండే చోట, విద్యాసంస్థలు, వాణిజ్య కూడళ్లు, ఆసుపత్రులు, మార్కెట్ ప్రాంతాల్లో ఇవి ఏర్పాటు చేస్తారు. ఒక్కో పట్టణంలో 6కు పైగా చాయ్ రస్తాలు ఏర్పాటు చేస్తారు.

టెట్ ప్రారంభం

ఏలూరులో పరీక్ష కేంద్రంలోకి వస్తున్న వారిని తనిఖీ చేస్తూ..

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) బుధవారం ప్రారంభమైంది. ఏలూరు సమీప వట్లూరు సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్‌ఈ పాఠశాలలో ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలు పరీక్షలు జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి అభ్యర్థులు తరలివచ్చారు. ఉదయం 175కి 159 మంది, మధ్యాహ్నం 175కి 154 మంది హాజరయ్యారు. తొలి రోజు 37 మంది గైర్హాజరయ్యారని డీఈవో వెంకట లక్ష్మమ్మ తెలిపారు.

సిరులొలికే గంగానమ్మకు చీరలతో అలంకరణ!

గంగానమ్మ జాతర సందర్భంగా ఏలూరు తూర్పువీధిలోని ఆలయ ఆవరణలోని పైభాగానికి వెయ్యి చీరలతో చేసిన అలంకరణ విశేషంగా ఆకట్టుకుంటోంది. నగరంలోని వివిధ ఆలయాల్లో భక్తులు సమర్పించిన చీరలనే అలంకరణకు వినియోగించారు. దర్శనానికి విచ్చేస్తున్న భక్తులు చరవాణుల్లో చిత్రీకరిస్తున్నారు. **- ఈనాడు, ఏలూరు**

ధాన్యం కొనుగోళ్లలో దోపిడీ!

- తేమశాతం పేరుతో అదనంగా పట్టుబడి
- అధికారులు.. మిల్లర్లు కుమ్మక్కు

పండించిన పంటను ఎంతోకొంతకు తెగనమ్ముకునే స్థితిలో జిల్లా రైతులు ఉన్నారు. ధాన్యం కొనుగోళ్లలో యంత్రాంగం కొర్రీలకు విసిగిపోవటమే ఇందుకు కారణం. ఖరీఫ్‌లో అధిక వర్షాలు.. ఆపై మొంథా తుపాను ప్రభావంతో దిగుబడులు తగ్గాయి. ఆపై తేమ శాతం ఎక్కువగా ఉందని మిల్లర్లు దోచుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో అండగా ఉండాల్సిన యంత్రాంగం కొర్రీలతో రైతుల్ని అవస్థల పాల్జేస్తోంది. మిల్లర్లు ఇచ్చే ఆమ్యామ్యాలకు ఆశపడి కొందరు సిబ్బంది వారితో కుమ్మక్కైపోతున్నారు. దీంతో కర్షకులకు దిక్కుతోచని పరిస్థితి.

☛ ముదినేపల్లి మండలం పెద పాలపర్రు, గురజలో కొందరు రైతుల ధాన్యం తేమశాతం చూడగా 22-23 మధ్య ఉంది. నిబంధనల ప్రకారం 17 శాతం ఉండాలి. అంతకన్నా ఎక్కువ ఉంటే ఆరబెట్టాలి. కానీ అదనంగా ఉన్న శాతానికి పాయింట్‌కు కిలో చొప్పున ధాన్యాన్ని మిల్లర్లు తీసుకున్నారు.

☛ లింగపాలెం మండలం యడవల్లి, చింతలపూడి మండలం యర్రంపల్లిలోనూ తేమశాతం ఎక్కువ ఉందని 2-3 కిలోలు అదనంగా పట్టుకుంటున్నారని రైతులు వాపోయారు.

చక్రం తిప్పుతున్న ఏవోలు.. లింగపాలెం మండలంలో తేమశాతం ఎక్కువ ఉందని ఓ రైతును డబ్బులు డిమాండ్ చేయటం యంత్రాంగం బరితెగింపునకు నిదర్శనం. ఈ విచారణను మసిపూసి మారేడుకాయ చేశారు. అనుభవం లేని ఓ సంస్థకు ధాన్యం సేకరణ బాధ్యతలు కట్టబెట్టారు. ఆ మండలంలో ఓ ప్రముఖ మిల్లుకు సుదూరాల నుంచి ధాన్యం తీసుకొచ్చి విక్రయించేలా యంత్రాంగం బాసటగా నిలుస్తోంది. వ్యవసాయశాఖ అధికారి ఒకరు ఆ మిల్లరుకు బంధువు కావడంతో అక్కడకు ధాన్యం బాగా వస్తోందని మరో అధికారి తెలిపారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా దృష్టికి తీసుకెళ్లగా రైతులను ఇబ్బంది పెట్టేలా ఎవరైనా వ్యవహరించినా.. మిల్లర్లతో కుమ్మక్కైనా సహించేది లేదన్నారు.

తేమశాతం కల్లం వద్ద చూసి ఇంకా ఆరబెట్టాలని చెబితే ఆరబెట్టుకుంటారు. మిల్లుకు చేరేలోపు ఆరతాయని తొలుత బస్తాల్లో నింపిస్తున్నారు. తీరా మిల్లు వద్దకు వెళ్లాక ఇంకా ఆరలేదని చెప్పడంతో వాటిని వెనక్కు తీసుకెళ్లలేక అమ్మేసుకున్నామని అదనంగా ధాన్యం పట్టుకున్నారని యడవల్లికి చెందిన కౌలు రైతు పరశా నాగేశ్వరావు వాపోయారు.

వారి బాధ్యతారాహిత్యంతో... రైతుసేవా కేంద్రానికి సంబంధించిన అగ్రికల్చర్ అసిస్టెంట్ మినహా తేమశాతం చూసేవారు, డేటా ఎంట్రీ ఆపరేటర్, ట్రక్కుషీట్ నమోదు చేసే వారు, మిల్లుకు చేర్చేవారంతా 3-4 నెలలకు నియమితులైన తాత్కాలిక ఉద్యోగులే. దీంతో వారు బాధ్యతగా వ్యవహరించటం లేదు. ఇదే అక్రమార్కులకు కలిసొస్తోంది.

ఈనాడు-ఏలూరు

పల్లె ప్రగతికి రయ్.. రయ్

47 రహదారులకు సాస్కీ నిధులు

చింతలపూడి, కొయ్యలగూడెం గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి సర్కారు పల్లె ప్రగతికి రాచబాట వేయనుంది. వైకాపా ఐదేళ్ల పాలనలో తట్టెడు మట్టీ పోయక అధ్వానంగా తయారైన గ్రామీణ రహదారుల అభివృద్ధికి పచ్చజెండా ఊపింది. సాస్కీ పథకంలో భాగంగా ఏలూరు జిల్లాలో 47 రహదారులను అభివృద్ధి చేయనున్నారు. 154 కి.మీ నిర్మాణానికి రూ.85 కోట్లు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని పంచాయతీరాజ్ ఎస్ఈ రమేష్ తెలిపారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

అధ్వానంగా చింతలపూడి -తెలేసోమవరం రహదారి

నియోజకవర్గం	మొత్తం రహదారులు	నిధులు (రూ.కోట్లలో)
చింతలపూడి	5	10.82
దెందులూరు	7	10.71
కైకలూరు	11	10.65
నూజివీడు	11	19.82
పోలవరం	7	14.88
ఉంగుటూరు	4	8.59
గోపాలపురం (ద్వారకాతిరుమల)	2	10.25

చేతుల్లో బలం.. చేతల్లో ప్రతిఫలం

హ్యాండ్ బాల్‌లో పతకాలు సాధిస్తున్న యువతులు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఆ యువతులు బాల్యం నుంచే ఇటు చదువులో.. అటు క్రీడల్లో రాణిస్తున్నారు. అయిదేళ్లకు పైగా హ్యాండ్‌బాల్‌లో శిక్షణ పొందుతూ.. పతకాలు సాధిస్తున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని.. అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ భళా అనిపిస్తున్నారు. శిక్షకుడు ఉదయ్ కిరణ్‌కుమార్ నేతృత్వంలో మరింత రాటుదేలుతున్నారు. ఆ క్రీడాకారిణులపై కథనం.

రైల్వే కొలువే లక్ష్యం..

నా పేరు చిన్నారి దుర్గారాణి. మా ఊరు పెదవేగి మండలం కె.కన్నాపురం. నాన్న వీరబాబు, అమ్మ సరోజిని. వ్యవసాయమే జీవనాధారం. ఏలూరులో డిగ్రీ ద్వితీయ ఏడాది చదువుతున్నా. హ్యాండ్‌బాల్‌లో జాతీయ స్థాయిలో సబ్ జూనియర్ స్థాయి నుంచి సీనియర్ క్రీడాకారిణి వరకూ రోజురోజుకూ పరిణతి సాధిస్తున్నా. ఖేలో ఇండియా, ఎస్‌జీఎఫ్‌తో పాటు వారణాసి, దిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో నిర్వహించిన పోటీల్లో పతకాలు సొంతం చేసుకున్నా. క్రీడా కోటాలో రైల్వే కొలువు సాధనే లక్ష్యంగా శ్రమిస్తున్నా.

పదేళ్లుగా శిక్షణ..

నా పేరు కర్ణం ఉమామహేశ్వరి. డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నా. నాన్న అప్పలరాజు టైర్ల షోరూంలో టెక్నీషియన్. అమ్మ భవాని హోమియో ఆసుపత్రిలో నర్సు. పదేళ్లుగా హ్యాండ్‌బాల్‌లో శిక్షణ పొందుతున్నా. జాతీయ స్థాయి క్రీడాకారిణిగా ప్రయాణం సాగిస్తున్నా. సబ్ జూనియర్ విభాగంలో లఖ్‌నవూ, దిల్లీ, హరియాణా ప్రాంతాల్లో నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచా. ఆ విజయాలు ఆత్మవిశ్వాసం పెంచాయి. పోలీసు ఇన్‌స్పెక్టర్ కావడమే ధ్యేయంగా ముందుకెళుతున్నా.

జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం..

నా పేరు సొంగా జెస్సీ తన్మయ్. డిగ్రీ రెండో ఏడాది చదువుతున్నా. నాన్న చనిపోయారు. అమ్మ సౌజన్య ప్రైవేటు ఉద్యోగం చేస్తూ చదివిస్తున్నారు. ఆమె కష్టాలు ప్రత్యక్షంగా చూసి.. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నా. జాతీయ స్థాయిలో ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం ఆగ్రా, వారణాసి, లఖ్‌నవూ వేదికగా జరిగిన హ్యాండ్‌బాల్ పోటీల్లో సత్తా చాటా. జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నా. వాయుసేనలో ఉద్యోగం సాధించాలన్నదే ధ్యేయం.

గడువు పెరిగింది.. దరఖాస్తు చేసుకోండి

విద్యుత్‌లోడు క్రమబద్ధీకరణకు ఇంకా అవకాశం

కుక్కునూరు, న్యూస్‌టుడే: ఇళ్లల్లో విద్యుత్తు వినియోగం సాధారణ స్థాయి కంటే అధికంగా ఉంటే బిల్లు పెరుగుతుంది. దీని నుంచి ఉపశమనం పొందేందుకు అదనపు లోడు క్రమబద్ధీకరణ ఒకటే మార్గమని విద్యుత్తు అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది మార్చి నుంచి జూన్ 30 వరకూ 50 శాతం రాయితీతో దీనికి అవకాశం కల్పించారు. పలువురు వినియోగించుకున్నారు. మరింత మందికి లబ్ధి చేయాలనే ఉద్దేశంతో గడువు ఈ నెలాఖరు వరకూ పొడిగించారు.

అపరాధరుసుం.. చాలా మంది వినియోగదారులకు విద్యుత్తు కనెక్షన్ లోడు ఎంత ఉందో తెలియని పరిస్థితులున్నాయి. దరఖాస్తు చేసుకున్న సమయంలో నమోదు చేసిన దానికంటే ఏసీ, ఫ్రిజ్, వాషింగ్‌మిషన్, గీజర్, ఐరన్‌బాక్స్ ..వంటి వస్తువుల వినియోగంతో నియంత్రికలపై భారం పడుతుంది. దీంతో తరచూ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో లోడు క్రమబద్ధీకరించకుండా విద్యుత్తును వాడుకుంటున్న వారిని గుర్తించి అధికారులు అపరాధరుసుం విధిస్తున్నారు. లోడు క్రమబద్ధీకరించుకుంటే ఈ సమస్య ఉండదని అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. గడవు పొడిగింపును వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ అధికారులు ప్రచారం కల్పిస్తున్నారు.

కిలోవాట్స్	రుసుం (రూ.లలో)	రాయితీ పోను చెల్లించాల్సింది
1	2,250	1,250
2	4,450	2,450
3	5,650	3,650
4	8,850	4,850
5	11,050	6,050

35 శాతం రాయితీతో కోకో శుద్ధి కేంద్రాలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: నాణ్యమైన కోకో ఉత్పత్తుల తయారీకి అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో.. శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు 35 శాతం రాయితీనిస్తున్నట్లు జిల్లా ఉద్యాన శాఖాధికారి కె.సాజా నాయక్ తెలిపారు. జిల్లాలో కోకో పంట 44,131 ఎకరాల్లో సాగవుతోందని చెప్పారు. మరిన్ని వివరాలకు రైతు సేవా కేంద్రాల్లోని ఉద్యాన సహాయకులను సంప్రదించాలని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రుమటాలజిస్ట్ చెన్నై నుండి రాక
డా॥ కవిత M.D, DNB, D.M., SCE (Rheumatology)
కీళ్ళ వాతం, గౌట్, SLE, APLA మొ॥ వ్యాధుల చికిత్సా నిపుణులు
డాక్టరు గారు తేది: 13-12-2025 (శనివారం) విచ్చేయుచున్నారు
అపాయింట్‌మెంట్ కొరకు: 98854 22345, 96662 61803, 08816-223728
AH అభిరామ్ హాస్పిటల్స్ వాటర్ ట్యాంక్ దగ్గర, జె.పి.రోడ్, భీమవరం

పెట్రోలు ట్యాంకులో డీజిల్!

- సిబ్బంది నిర్వాకంతో పాడైన వేల లీటర్ల ఇంధనం
- ద్వారకాతిరుమల పీఏసీఎస్‌కు రూ.లక్షల్లో నష్టం

ఈనాడు-ఏలూరు: ద్వారకాతిరుమల ప్రాథమిక సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) ఆధ్వర్యంలో నడిచే పెట్రోలు బంకులో సిబ్బంది నిర్వాకంతో పవర్ పెట్రోలు ట్యాంకులో 5 వేల లీటర్ల డీజిల్ పోశారు. మొత్తంగా సొసైటీకి రూ.లక్షల్లో నష్టం వాటిల్లగా గోప్యంగా ఉంచారు. ఇది జరిగి పది రోజులు కావస్తోంది. ఆయిల్ కంపెనీ నుంచి ట్యాంకర్ రాగా విధుల్లో ఉన్న సిబ్బంది పలానా ట్యాంకులో నింపాలని డ్రైవర్‌కు సూచించినట్లు చెబుతున్నారు. ఆ ప్రకారం డ్రైవర్ తీసుకెళ్లి అందులో నింపారు. తీరా అది డీజిల్ నిల్వ చేసే ట్యాంకు కాదని, పొరపాటు జరిగిందని ఎవరికి వారు ఆందోళన చెంది విషయాన్ని సొసైటీ పాలకవర్గం, కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు.

పెట్రోలు ట్యాంకులో అప్పటికే 3 వేల లీటర్లు ఉందని సమాచారం. అందులో సుమారు 5 వేల లీటర్ల డీజిల్ నింపినట్లు తెలిసింది. రెండూ కలిపి 8 వేల లీటర్ల దాకా ఉంటుంది. ఆ మొత్తం పాడైపోయింది. సొసైటీ అధికారులు ఐవోసీ కంపెనీ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు విచారణ చేశారు. డీజిల్ పోయటంతో పెట్రోలు ట్యాంకే కాదు అందులోని పరికరాలు పాడైపోతాయని ప్రాథమికంగా ఒక అంచనాకు వచ్చారు. జిల్లా ఐవోసీ సేల్స్ అధికారి జగదీష్, ఇతర అధికారుల ఆధ్వర్యంలో ఆ బంకులో రసాయన పరీక్ష చేశారు. సుమారుగా రూ.15 లక్షలకు పైగా నష్టం ఉండొచ్చని అంచనా. దీనిపై సొసైటీ కార్యదర్శి కిశోర్‌ను వివరణ కోరగా విచారణ చేస్తున్నామని, డీజిల్ కలిసిన పవర్ పెట్రోలును విక్రయించకుండా కంపెనీ అధికారుల సూచన మేరకు పక్కన పెట్టేశామని వివరించారు.

వెలిగి 30 ఏళ్లు అలిగి 3 ఏళ్లు

జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రం పేరంటాలపల్లిలో వీధి దీపాలు వెలగక మూడేళ్లుగా అంధకారం వీడటం లేదు. వేలేరుపాడు మండలంలోని గోదావరి పరీవాహకంలోని దట్టమైన అటవీ ప్రాంతంలోనున్న ఈ గ్రామంలో 30 ఏళ్ల కిందట ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పరిధిలోని భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో రూ.లక్షలు వెచ్చించి సౌర ప్లాంటు, వీధి దీపాలు ఏర్పాటు చేశారు. అనంతరం నిర్వహణ లోపంతో మరమ్మతులకు గురయ్యాయి. దీంతో మూడేళ్లుగా గ్రామంలోని వారంతా చీకట్లో కాలం వెళ్లదీస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీవో ఎం.శ్రీహరి మాట్లాడుతూ.. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సౌర వెలుగులు పునరుద్ధరిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, వేలేరుపాడు**

పండగలకు ప్రత్యేక రైళ్లు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: క్రిస్మస్, నూతన సంవత్సరాది సందర్భంగా ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పీఆర్వో కార్యాలయ అధికారులు తెలిపారు. ఈ నెల 24 నుంచి 30 వరకు ప్రతి బుధ, గురువారాల్లో చర్లపల్లి- కాకినాడ టౌన్(07196), ఈ నెల 28 నుంచి 31 వరకు ఆది, బుధవారాల్లో కాకినాడ టౌన్-చర్లపల్లి(07195) రైళ్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, రాజమహేంద్రవరం, సామర్లకోట స్టేషన్లలో రైళ్లు ఆగుతాయని వారు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

SALE PUBLICATION
IN THE COURT OF THE 3rd ADDL. DISTRICT JUDGE, BHIMAVARAM
E.P.No. 96/2022 in Arbitration Case No. 29/2019
Between:
The Citizen Co-operative Society Ltd, having its Office at D.No. 11-14-336 & 337, Siri Nagar Colony. LB Nagar, Hyderabad - 500 074, T.S., Ph: 040-42617061 rep, by it General Manager ... Petitioner /Claimant
AND
1. Gudala Bhavani @ Gogulamanda Bhavani, W/o. Rajesh Khanna, Occ: Government teacher, H.No. 225, Street No. 400. Municipal Employees Colony, Dirusumarru Road, Bhimavaram-1, W.G.Dt.
2. Gogulamanda Rajesh Khanna, S/o. Dharma Rao, R/o. H.No. 225, Street No. 400, Municipal Employees Colony, Dirusumarru Road, Bhimavaram-1, W.G.Dt.
3. Irrinki Nagaraju, S/o. Krishna Murthy, R/o. H.No. 19-11-12/4, Badugavari Street, Bhimavaram-1, W.G Dt. ...JDRs/Respondents
పై నెంబరు డిక్రీ బాకీకి గాను 1వ JDR / 1వ రెస్పాండెంట్ తాలూకు యీ దిగువ E.P. షెడ్యూలు దాఖలా 1 to 4 అయిటము ఆస్తులను ది. 05-01-2026 సం॥రం॥ తేదీ ఉదయం 10.30 ని॥ల నుండి పై కోర్టులో శ్రీ కోర్టు వారు వేలంపాట జరిపించెదరు. కావలసినవారు సదరు వేలం పాటలో పాల్గొని వేలంపాట పాడుకొనవచ్చును.
వేలం జరుగబోయే ఆస్తుల వివరాలు
E.P. SCHEDULE BELONGS TO THE 1ST JDR/1ST RESPONDENT.
1st ITEM: 121.45 Sq. yds. of House site in R.S.No.480/2 of Katari Nagar Bhimavaram situated wherein bearing the D.No.19-19-7 with RCC roof G.F. Building Bhimavaram and Bhimavaram Sub-Division, West Godavari District within the follow boundaries:
East: Dondapati Jeevan Babu 26'.6" (common passage), South: House of Perumalla Jayalakshmi 40'.9", West: House of Talluri Elisha Rao etc., 26'.6', North: Ganireddy Trinadh etc., 41'.9".
2nd ITEM: 145.2 Sq. yds. of house site in R.S. No. 31/2 with RCC roof GF Building situated therein bearing the D.No. 2-25-24 of Bhimavaram and Bhimavaram Sub-Division, West Godavari District, within the following Boundaries.
East: Konala Venkanna, South: Land of Lokanti Seshaveni in the same R.S. number to some extent 3 ft. width of passage to some extent, West: Vanama Raju in the same RS number, North: Land of Vanama Raju.
3rd ITEM: 242.00 Sq. yds. of house site in R.S.No. 508 and 509 of Bhimavaram Town situated therein bearing the Door No 19-16-132, Plot No.6 of Bhimavaram Sub-Division, West Godavari District, within the following Boundaries.
East: Akula Venkata Swamy 64'.00", South: 33' width of Joint passage 34'.8", West: site of the party 64'.10", North: Pachigolla Jayarama Lakshmi 34'.8".
4th ITEM: 217.8 Sq. yds. of vacant house site in R.S.No. 508 and 509 situated therein bearing the Door No.19-16-132, in Plot No.5 of Bhimavaram Town, Bhimavaram Sub-Division, West Godavari District within the following Boundaries:
East: Site of party 64'.10", South: 33' width of Joint passage 30'.1", West: Grandhi Suryanarayana 65'.7", North: Boddu Mohana Rao and Pachilanka Vijayarama Lakshmi 30'.1".

Field Asst, Value	DHR Value	Sub-Registrar value
1st item: Rs. 40,00,000-00	1st item: Rs. 20,00,000-00	1st item: Rs. 27,92,500-00
2nd item: Rs. 30,00,000-00	2nd item: Rs. 25,00,000-00	2nd item: Rs. 47,51,400-00
3rd item: Rs. 40,00,000-00	3rd item: Rs. 25,00,000-00	3rd item: Rs. 48,47,000-00
4th item: Rs. 35,00,000-00	4th item: Rs. 20,00,000-00	4th item: Rs. 43,56,000-00

Sd/- K.V. Suryanarayana, Vegesna Karthik Pavan
Advocates for DHR/claimant, Bhimavaram

బెయిల్‌పై వచ్చి.. బెంబేలెత్తించి!

ఘరానా దొంగల ముఠా అరెస్టు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వారు కరుడుగట్టిన దొంగలు.. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు చోరీలకు పాల్పడ్డారు. ఆయా ప్రాంతాల పోలీసులను ముప్పుతిప్పలు పెట్టారు. ఎట్టకేలకు పోలీసులకు చిక్కి.. సెప్టెంబరు 2న బెయిల్‌పై విడుదలయ్యారు. మళ్లీ చోరీలకు తెగబడ్డారు. మళ్లీ నాలుగో సింహాలకు కంటిపై కునుకు లేకుండా చేశారు. ద్వారకాతిరుమలలోని ఓ ఇంట్లోకి చొరబడి రూ.1.70 లక్షలు, రెండు కాసుల బంగారు నగలు దొంగిలించారు. వారికి ఏలూరు జిల్లా పోలీసులు ముకుతాడు వేశారు. ఏలూరు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావుతో కలిసి ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ కేసు వివరాలు వెల్లడించారు.

స్వాధీనం చేసుకున్న నగలు పరిశీలిస్తున్న ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, చిత్రంలో ఏఎస్పీ సూర్యచంద్రరావు తదితరులు

అంతా ఆరితేరిన వారే.. జంగారెడ్డిగూడెం డాంగేనగర్‌కు చెందిన పోలవరపు నాగదుర్గాప్రసాద్, తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన గుత్తుల రవికుమార్, వీవర్స్ కాలనీకి చెందిన యర్రసాని లక్ష్మణ్, ఏలూరు తంగెళ్లమూడికి చెందిన విశాఖ వసంత పలు కేసుల్లో నిందితులు. వీరంతా జట్టుగా ఏర్పడి చోరీలకు పాల్పడుతున్నారు. నాగదుర్గాప్రసాద్‌పై 90, లక్ష్మణ్‌పై 83, రవి కుమార్‌పై 29 చొప్పున వేర్వేరు కేసులున్నాయి. వీరంతా జట్టుగా 80 నుంచి 90 దొంగతనాలకు పాల్పడ్డారు. చోరీ చేసిన సొత్తును వసంత అమ్మిపెట్టేది. ఈ చోరీ కేసుల్లో నిందితులు దత్తు నవీన్, గొల్లపల్లి సాయికిరణ్, పొందుగుల అరవింద్‌ను గత నెల పోలీసులు అరెస్టు చేశారు.

రూ.35 లక్షలు స్వాధీనం..

తాజాగా ద్వారకాతిరుమల చోరీ ఘటనలో ఆధునిక సాంకేతికతతో మంగళవారం రాత్రి నిందితులను భీమడోలు సీఐ యు.జె.విల్సన్ నేతృత్వంలో ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్ తమ సిబ్బందితో అరెస్ట్ చేశారు. వారిపై వరంగల్, హైదరాబాద్ మహానగరం సనత్‌నగర్, రాజమహేంద్రవరం, చిలకలపూడి, నరసాపురం, జంగారెడ్డిగూడెం పోలీసుస్టేషన్లలోనూ కేసులున్నాయి. నిందితుల నుంచి రూ.22 లక్షల విలువైన బంగారు నగలు, రూ.2 లక్షల నగదు, రూ.11 లక్షల విలువైన 4 ద్విచక్ర వాహనాలు కలిపి మొత్తం రూ.35 లక్షల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

పులులు ఏమైనట్లు

గణనలో కనిపించని ఆనవాళ్లు

గణన కోసం అడవుల్లో అటవీ సిబ్బంది

కుక్కునూరు, న్యూస్‌టుడే: జంతువులున్నాయి.. కానీ జాడే కనిపించలేదు. ఈ నెల మొదటి తేదీ నుంచి ప్రారంభమైన అడవిజంతువుల గణన 8వ తేదీతో ముగిసింది. ఎలుగుబంట్లు, గొర్రగేదెలు, దుప్పులు వంటి జంతువుల జాడ అక్కడక్కడా కనిపించగా, పెద్ద పులులు, చిరుతపులుల ఆనవాళ్లు మాత్రం కానరాలేదని రేంజి అధికారి కృష్ణకుమారి తెలిపారు. కాని పాపికొండల జాతీయ అభయారణ్యంలో పులులు ఉన్నట్లు అనేక సర్వేల్లో తేలిందని వివరించారు.

గణన ఇలా.. నిర్దేశించుకున్న ప్రదేశంలో 5 కిలోమీటర్లు మేర సిబ్బంది నడచి పులులు, ఇతర జంతువుల సంచారానికి సంబంధించిన ఆనవాళ్లు గుర్తించే ప్రక్రియ జరిపారు. చెట్ల రాపిడి తదితర ఆనవాళ్లను గుర్తించేందుకు శ్రమించారు. అడవుల్లో సంచరించే సమీపగ్రామాల ప్రజల అభిప్రాయాలను కూడా తీసుకున్నారు. ఏ రకమైన ఆరాలోనూ పెద్దపులులు, చిరుత పులుల జాడ కనిపించలేదు. అయితే తాగునీటి కోసం అడవులలో ఉండే సెలయేర్లు, గోదావరి నది చెంతకు ఈ జంతువులు వస్తుంటాయి. ఆ ప్రదేశాల్లో ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేస్తే ఫలితాలు మెరుగుగా ఉంటాయనే అభిప్రాయాలు అటవీశాఖ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ఆ మేరకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

పాపికొండల అభయారణ్యం జిల్లాలో కుక్కునూరు, పోలవరం అటవీరేంజిల పరిధిలో ఉండగా.. ఇక్కడ సిబ్బంది జరిపిన గణనలో వాటి తాలూకూ ఆనవాళ్లేమీ కనుగొనలేకపోయారు. అయితే ఆ అభయారణ్యం 1012 చ.కి.మీ.ల వైశాల్యంలో అటు అల్లూరి, ఇటు ఏలూరు జిల్లాల్లో విస్తరించి ఉంది. అంత పెద్ద విస్తీర్ణంలో ఎటువైపు అయినా వాటి సంచారం ఉండి ఉండొచ్చని అటవీ అధికారులు చెబుతున్నారు. నేషనల్ టైగర్ కన్జర్వేషన్, వైల్డ్‌లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా(డెహ్రాడూన్)ల సారథ్యంలో ఆ సంస్థల మార్గదర్శకాల ప్రకారం ఈ గణన నిర్వహించారు.

పచ్చజెండా ఊపుతున్న న్యాయమూర్తి ఇందిరా ప్రియదర్శిని

జీవించే హక్కును కాపాడుకుందాం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: స్వేచ్ఛా, సమానత్వంతో.. ప్రతి పౌరుడు జీవించే హక్కును కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఉమ్మడి జిల్లా రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి ఇందిరా ప్రియదర్శిని అన్నారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా.. స్థానిక న్యాయస్థాన ప్రాంగణం నుంచి న్యాయమూర్తులు, న్యాయవాదులు బుధవారం 1కె వాక్ నిర్వహించారు. ఇందిరా ప్రియదర్శిని పచ్చజెండా ఊపి నడకను ప్రారంభించి మాట్లాడారు. న్యాయమూర్తులు శ్రీనివాసరావు, రత్నప్రసాద్, బుల్లి కృష్ణ, సాయి తేజ, సీడబ్ల్యూసీ ఛైర్మన్ పుచ్చల వెంకటేశ్వరరావు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

WANTED DISTRIBUTORS
THE SUPREME INDUSTRIES LTD A WELL REPUTED PLASTIC PIPE MANUFACTURING COMPANY REQUIRES DISTRIBUTORS/ DEALERS FOR BELOW DISTRICTS
1. EAST GODAVARI
2. WEST GODAVARI
3. NELLORE
CONTACT
Supreme® People who know plastics best
Email: mk_channamsetti@supreme.co.in
9000822522

SKYCAS, Etcherla
(Affiliated to ANGRAU & Accredited by I CAR)
తే 12-12-2025 దీ నాడు ANGRAU వారు గుంటూరు LAMలో Ag. B.Sc (Hons) కౌన్సిలింగ్ నిర్వహించుచున్నారు. ఈ కౌన్సిలింగ్‌లో EAMCET Registered & Un Registered విద్యార్థులకు అవకాశము కలదు.
ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుంది
పూర్తి వివరాలకు సంప్రదించండి
Cell: 93906 11904

(c) eenadu

జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి: ఎంపీ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎంపీ మహేశ్ కుమార్ తెలిపారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో పాల్గొంటున్న తాను. . సమయం దొరికినప్పుడల్లా వివిధ శాఖల మంత్రులను కలుస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో అపరిష్కృత పనులు పూర్తి చేసేందుకు అర్జీలు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏలూరు- జంగారెడ్డిగూడెం రోడ్డును జాతీయ రహదారిగా విస్తరించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, కొవ్వూరు- భద్రాచలం రైల్వే లైన్ డీపీఆర్ ఆమోదించి త్వరితం పనులు ప్రారంభించాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు వినతులు అందజేసినట్లు ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అదనంగా నాలుగు ఆర్వోబీలు..

ఏలూరు అర్బన్: రాష్ట్రంలో ఇప్పటికే మంజూరైన 13 ఆర్వోబీలకు అదనంగా మరో నాలుగు త్వరలోనే రాబోతున్నాయని ఎంపీ మహేశ్ కుమార్ తెలిపారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో బుధవారం ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానమిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు రూ. 11,686 కోట్లు విలువైన 316 ఆర్వోబీలు, లోతట్టు వంతెనలకు అనుమతులిచ్చినట్లు మంత్రి పేర్కొన్నారని ఎంపీ ఒక ప్రకటనలో వివరించారు.

జీవన ప్రమాణాల స్థాయి పెంచుదాం: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పట్టణ పేదల జీవన ప్రమాణాల స్థాయి పెంచేందుకు మెప్మా కృషి చేస్తోందని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో 2024-25 వార్షిక సంచికను పీడీ మాధవితో కలిసి ఆమె బుధవారం విడుదల చేసి మాట్లాడారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

మాకూ ఉంది ప్రణాళిక

చిన్నారుల పఠన, గణన నైపుణ్యాల సాధనపై దృష్టి

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక, ఇంటర్ వారికి సంకల్ప్.. అంటూ వారికేనా ప్రణాళికలు! మాకూ ఒక లక్ష్యం. . దానికో ప్రణాళిక ఉందంటున్నారు ప్రాథమిక తరగతుల చిన్నారులు. అదే పఠన, గణన నైపుణ్యాల సాధన హామీ(గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్) 75 రోజుల ప్రణాళిక. దీనిని సోమవారం నుంచి అమలు చేస్తున్నారు. రోజూ మధ్యాహ్నం భోజన విరామం తర్వాత చదవడం, రాయడం, అర్థం చేసుకుని చెప్పగలగడంతో పాటు లెక్కలు సులభంగా చేయగలిగేలా చిన్నారులను తీర్చిదిద్దడమే దీని ఉద్దేశం.

స్థాయికి అనుగుణంగా..

చిన్నారులకు వారి స్థాయిని బట్టి మూడు గ్రూపులుగా విభజించి, దానికి అనుగుణంగా బోధన ఉంటుంది. మొత్తంగా అక్షరాలతో మొదలయ్యే సాధన చివరి రోజు నాటికి సొంతంగా చదవడం, రాయడం, మాట్లాడ గల నైపుణ్యాలను బుడుగులు సాధించనున్నారు.

అదెలా అంటే..

1.00 - 1.10 గంటల వరకు పిల్లలు ప్రశాంతతను అలవర్చుకోవాలి. 1.10-1.40 వరకు తెలుగు అక్షరాలు, పదాలు చదివించి వివరిస్తారు. 1.40-2.10 వరకు ఆంగ్లంలో పదాల పలుకుబడి(ఫోనిక్స్)ని, అక్షరాలు రాయమనడం, కలిపి పదాలుగా చదవగలగడం నేర్పుతారు. 2.15-2.55 వరకు గణితంలో అంకెలు, సంఖ్యలను గుర్తించడం, కృత్యాధార బోధనతో పాటు కూడికలు, తీసివేతలు, గుణకార, భాగహారాలు నేర్పిస్తారు. 2.55-3.20 మధ్య చిన్న చిన్న పరీక్షలు నిర్వహించి, పిల్లల అభ్యసనను మదింపు చేస్తారు. 3.20-3.35వరకు ఫలితాలపై సమీక్ష, పునశ్చరణ ఉంటుంది. 'ఇప్పటికే ఎఫ్ఎల్ఎన్ బేస్‌లైన్ పరీక్ష నిర్వహించాం. 75 రోజుల ప్రణాళిక పూర్తయిన అనంతరం మరో పర్యాయం పరీక్ష నిర్వహిస్తాం. ఫలితాలను బట్టి పాఠశాల విద్యా శాఖ, సమగ్ర శిక్షా సంయుక్త ఆధ్వర్యంలో తదుపరి కార్యాచరణ ఉంటుంది.' అని ఏలూరు జిల్లా సమగ్ర శిక్షా ఏఎంవో రెడ్డి రామారావు తెలిపారు.

కొయ్యలగూడెం మండల పరిషత్తు(మెయిన్) పాఠశాలలో సాధన చేస్తున్న చిన్నారులు

ఎంపికైన పాఠశాలల వివరాలు

జిల్లా	పాఠశాలలు	విద్యార్థులు
ఏలూరు	1561	46,133
పశ్చిమ గోదావరి	1181	30,858

వ్యసనాలకు బానిసై.. చోరీలు అలవాటై!

ఇద్దరు యువకుల అరెస్టు.. సొత్తు స్వాధీనం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వ్యసనాలకు బానిసలైన యువకులు అడ్డదారులు తొక్కారు. సులభంగా డబ్బు పొందాలన్న ఉద్దేశంతో చోరీకి పాల్పడ్డారు. వారిని పోలీసులు అరెస్టు చేసి రూ.2.40 లక్షల సొత్తు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ బుధవారం కేసు వివరాలు వెల్లడించారు. గణపవరానికి చెందిన నక్కల కృష్ణ కుటుంబ సభ్యులు ఇంటికి తాళమేసి ఊరెళ్లారు. ఇదే అదనుగా దొంగలు తాళం పగులగొట్టి బంగారు నగలు దోచుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన గణపవరం ఎస్సై మణికుమార్ దర్యాప్తు చేపట్టారు. నేరానికి పాల్పడిన గణపవరానికి చెందిన బల్లారపు శ్యాంబాబు, పోలిమాటి కృష్ణకిశోర్‌ను గ్రామంలోని చాణక్య కాలనీ సమీపంలో బుధవారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద సొత్తు రికవరీ చేశారు. కేవలం వ్యసనాలకు బానిసై యువకులు నేరానికి పాల్పడినట్లు ఎస్పీ తెలిపారు.

బిడ్డ పెళ్లికి కొన్న నగలవి సారూ!

నక్కల కృష్ణకు ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ చోరీకి గురైన నగదు అందజేయగా.. బాధితుడు ఆనంద బాష్పాలు రాల్చారు. కూలి పనులు చేసుకుంటూ జీవించే తాము.. కుమార్తె పెళ్లి కొన్న నగలు, వెండి పట్టీలవి సారంటూ కాళ్లు మొక్కారు. అనంతరం ఎస్పీకి పూలదండ వేసి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.

దివ్యాంగుల టీ20 సిరీస్ అంపైర్‌గా నాగేంద్రసింగ్

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: దివ్యాంగుల టీ20 క్రికెట్ సిరీస్ అంపైర్‌గా ఏలూరుకు చెందిన ఆర్.నాగేంద్ర సింగ్ ఎంపికయ్యారు. ఈయన ఏలూరు మండలం శ్రీరామ్ నగర్ ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ నెల 13 నుంచి 15 వరకు ఝార్ఖండ్ రాజధాని రాంచీ వేదికగా భారత్- నేపాల్ మధ్య జరగనున్న మూడో టీ20 అంతర్జాతీయ దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్‌కు అంపైర్‌గా వ్యవహరిస్తారని ఆ బోర్డు ప్రధాన కార్యదర్శి ఆరోన్ రషీద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విధిగా బ్యాంకు ఖాతాల నవీకరణ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని పాస్టర్లు గౌరవ వేతనం పొందుతున్న చర్చిల బ్యాంకు ఖాతాలను విధిగా నవీకరించుకోవాలని మైనార్టీల సంక్షేమ శాఖ ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి సహాయ సంచాలకుడు ప్రభాకరరావు సూచించారు. ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా బ్యాంకు ఖాతాల్లో తేడాలు, విలీన బ్యాంకుల వివరాలు, ఫోన్ నంబర్లను మార్చుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. తేడాలు సరిచేయించుకున్న వారికి మాత్రమే బకాయిలు జమవుతాయని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

12 నుంచి రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ టోర్నీ

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వీరవాసరం ఎంఆర్‌కే జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 12 నుంచి 14 వరకు అండర్ 17 బాలబాలికల అంతర్ జిల్లాల సాఫ్ట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జుత్తిగ శ్రీనివాస్ బుధవారం తెలిపారు. పోటీలకు ఉమ్మడి 13 జిల్లాలకు చెందిన బాలబాలికల జట్ల నుంచి మొత్తం 416 మంది క్రీడాకారులు, 52 మంది శిక్షకులు, మేనేజర్లు హాజరు కానున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శులు పీఎస్ఎన్.మల్లేశ్వరరావు, డి.సునీత తెలిపారు. వివరాలకు 98660 03225 నంబరులో సంప్రదించాలన్నారు.

జాతీయ స్థాయి పరుగు పోటీలకు ఎంపిక

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో పెసా కమిటీల గ్రామాల పరిధిలోని గిరిజన యువతకు విశాఖపట్నంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన క్రీడా ఎంపిక పోటీల్లో ఏలూరు జిల్లా మన్యం నుంచి ముచ్చిక సంధ్య అనే డిగ్రీ విద్యార్థిని 10కె రన్ విభాగంలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు బుట్టాయగూడెం డిప్యూటీ ఎంపీడీవో, జట్టు మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 22న జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థిని గర్భవతిని చేసిన వ్యక్తిపై కేసు

ప్రధానోపాధ్యాయిని, డిప్యూటీ వార్డెన్లకు మెమోలు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: జీలుగుమిల్లి మండలంలోని ఓ ఆశ్రమ పాఠశాల విద్యార్థిని గర్భం దాల్చిన ఘటనపై ఉన్నతాధికారులకు నివేదికలు పంపినట్లు ఐటీడీఏ అధికారులు పేర్కొన్నారు. వైద్యులు, ఐసీడీఎస్ అధికారుల పర్యవేక్షణలో సురక్షితంగా ఉంచినట్లు ఐటీడీఏ పీవో రాములు నాయక్ తెలిపారు. ప్రస్తుతం ఆమెకు ఏడో నెల కావడంతో వైద్య సేవలకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. కాగా సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, డిప్యూటీ వార్డెన్లకు మెమోలు జారీ చేశారు. ఉన్నతాధికారులకు ఈ అంశాన్ని తెలియజేసి నివేదికలు పంపినట్లు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కొయ్యలగూడెం మండలం మంగారెడ్డి అనే వ్యక్తిపై కేసు నమోదు చేస్తున్నట్లు బుట్టాయగూడెం ఎస్సై దుర్గామహేశ్వరరావు తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జగన్నాథరావు బుధవారం ఆ పాఠశాలను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాలను రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మి [illegible] ఆరా తీశారు. ఉపాధ్యాయులు, సిబ్బందితో మాట్లాడారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

[illegible] - 120 లైవ్ 147 [illegible] - 213, [illegible] - 243. [illegible] - 139, 148, 150 [illegible] - 264 [illegible] - 274.

మద్ది ఆదాయం రూ.50,91,526



నగదు లెక్కిస్తున్న సిబ్బంది

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం హుండీల ఆదాయం లెక్కించారు. జిల్లా దేవాదాయ శాఖాధికారి కూచిపూడి శ్రీనివాసు పర్యవేక్షణలో దేవస్థానంలోని హుండీలను తెరిచి సిబ్బంది లెక్కించారు. 63 రోజులకు రూ.50,91,526 ఆదాయం సమకూరినట్లు ఈవో ఆర్వీ చందన తెలిపారు.

92.7 FM Rajamahendravaram Mee FM

ఈఎఫ్ఎం కార్యక్రమాలు సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES — భీమవరం యమహా షోరూమ్ నందు పని చేయుటకు కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్ లీడర్స్ కావలెను. 83677 91999, 97010 51199.

బంగారం బ్యాంకులో/ప్రైవేట్ [illegible] తనఖాలో ఉన్న బంగారు విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) Ph: 81422 92071.

REAL ESTATE / PLOT FOR SALE — సైట్ ప్రోజెక్ట్ వారి ఆఫర్ [illegible] ఆక్రమణలు లేని [illegible] CRDA,RERA 50% బ్యాంక్ లోన్, గ॥ 21500/- Hyma Prasad ✆9959645168

JOBS — SIMPLE & SMART work using Mobile. Work from any where. 1st Importance Marketing Experience. Best Salary, Spl. Incentives. ✆ 99129 55558.

గమనిక — [illegible] ప్రకటనలకు ఈనాడు బాధ్యత వహించదు. [illegible]

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

తణుకు ఆఫీసు: 08819-224254

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India — A Government of India Undertaking

ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8 (6) నిబంధనలతో చదివే

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, భీమవరం (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.30.12.2025 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

పాలకొల్లు UBI బ్రాంచ్ (49840) — ఫోన్: 08814-224482

1) 1) ఋణగ్రహీత పేర్లు & చిరునామా : బైనపాలెపు ఈశ్వర దుర్గాప్రసాద్, తండ్రి : నాగరాజు, డి.నెం.3-16-1/2, రజకుల వీధి, శివరావుపేట, భీమవరం-534202
హామీదారుడు: ఇర్రి జయరాజు, తండ్రి : గంటయ్య, గిరిజ ఎన్‌క్లేవ్, వై.ఎన్.కాలేజ్ ఎదురుగా, నర్సాపురం-534275, పశ్చిమ గోదావరి జిల్లా.
బకాయి మొత్తం : రూ.71,05,404.86 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
2) ఋణగ్రహీత పేర్లు & చిరునామా : ఇర్రి జయరాజు, తండ్రి : గంటయ్య, గిరిజ ఎన్‌క్లేవ్, వై.ఎన్.కాలేజ్ ఎదురుగా, నర్సాపురం-534275, పశ్చిమ గోదావరి జిల్లా.
హామీదారుడు: బైనపాలెపు ఈశ్వర దుర్గాప్రసాద్, తండ్రి : నాగరాజు, డి.నెం.3-16-1/2, రజకుల వీధి, శివరావుపేట, భీమవరం-534202
బకాయి మొత్తం : రూ.73,25,016.51 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పరిధిలోని, పాలకొల్లు మండలం, పాలకొల్లు మున్సిపల్ ఏరియా, క్రొత్త వార్డు నెం.18, పాత వార్డు నెం.27, టి.యస్.నెం.424, ఆర్.యస్.నెం.178 వద్ద 508 చ.గ.లు విస్తీర్ణం గల నివాసిత స్థలము యావదాస్తి ఇర్రి జయరాజు గారి పేరున కలదు.
హద్దులు : తూర్పు : ఇర్రి కుమార స్వామి గారి స్థలము, పడమర : రామానుజుల వినోద శాస్త్రి మరియు ఇతరుల స్థలము, ఉత్తరం : పాలపర్తి నాగేశ్వర రావు గారికి చెందిన లే అవుట్ రోడ్డు మరియు ఇతరులు, దక్షిణం : రామానుజుల వినోద శాస్త్రి మరియు ఇతరుల స్థలము.
రిజర్వు ధర : రూ.22,04,000/- ధరావత్తు : రూ.2,20,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.23,000/-

2) ఋణగ్రహీతల పేర్లు & చిరునామా : శ్రీ ఇర్రి కుమారస్వామి, తండ్రి : ఇర్రి గంటయ్య, ఇ.నెం.6-194, పెద్ద రోడ్డు మోడి, కలవపూడి పోస్ట్, పశ్చిమ గోదావరి జిల్లా-534236, హామీదారుడు : శ్రీమతి ఇర్రి శ్రీ వెంకటరమణ, భర్త : జయరాజు, 6-194/1, మోడి గ్రామం, కలవపూడి పోస్ట్, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534236.
బకాయి మొత్తం: రూ.70,76,877/-లు + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా-534260, పాలకొల్లు మండలం, పాలకొల్లు మున్సిపల్ ఏరియా, ఆర్.యస్.నెం.178, సమీప డోర్ నెం.47-2-129 వద్ద 504 చ.గ.లు విస్తీర్ణం గల నివాసిత స్థలము యావదాస్తి ఇర్రి కుమార్ స్వామి, తండ్రి : ఇర్రి గంటయ్య గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : పి.వీర్రాజు & ఇతరుల భూమి, పడమర : బి.జయరాజు గారి భూమి, ఉత్తరం: పి. నాగేశ్వరరావు మరియు ఇతరుల భూమి & లే అవుట్ రోడ్డు, దక్షిణం : ఆర్.వినోద శాస్త్రి మరియు ఇతరుల భూమి.
రిజర్వు ధర : రూ.21,87,000/- ధరావత్తు : రూ.2,18,700/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.22,000/-

3) ఋణగ్రహీత : శ్రీ ఎలిపిన జాన్ విజయకర్, తండ్రి : చిన్న సుబ్బారావు, డి.నెం.15-10-10, బాపూజీనగర్, కొవ్వూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534350.
హామీదారులు : శ్రీ కట్టా సత్యబిందు, భర్త : వెంకట రామకృష్ణ, డి.నెం.8-12, పిట్టల వేమవరం రోడ్డు, వదలి, పెనుగొండ మండలం, సిద్ధాంతం, పశ్చిమ గోదావరి జిల్లా-534326
బకాయి మొత్తం : రూ.63,55,832.36 /- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం ఎస్ఆర్ఓ & మండలం నందలి కొండ్రుప్రోలు రెవెన్యూ గ్రామము, బంధకవివారిపాము గా పిలుపబడే ఆర్ఎస్ నెం.310 వద్దగల మొత్తము ఎ 1.23 సెంట్లు విస్తీర్ణం గల భూమి మరియు ఆర్ఎస్ నెం.309/1 వద్దగల ఎ 0.91 సెంట్లు భూమి ఏలూరు ఆర్.డి.ఓ వారి డి.డిస్ నెం.1882/2014 (ఎస్‌డిటి) తేది.24.11.2014. ద్వారా వ్యవసాయేతర భూమిగా మార్పు చేయబడిన, సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఖాళీ ప్లాటులో గల భూమి యొక్క ఆస్తి.
ఆస్తి -1 నివాసయోగ్యమైన ప్లాటు నెం.1 యొక్క విస్తీర్ణం 299.48 చ॥గ॥లు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.-4 యొక్క స్థలం 7-45", దక్షిణం : 30 అడుగుల వెడల్పు గల రోడ్ 39'-2", పడమర : తాళ్ళప్రగడ వెంకయ్య గారి భూమి 75-0", ఉత్తరం : ఇతరుల భూమి 33-"0".
ఆస్తి -2 నివాసయోగ్యమైన ప్లాటు నెం.2 యొక్క విస్తీర్ణం 220.48 చ॥గ॥లు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.-3 యొక్క స్థలం 46-0", దక్షిణం : ఇతరుల భూమి 45'-5", పడమర : తాళ్ళప్రగడ వెంకయ్య గారి స్థలం 45-2", ఉత్తరం : 30 అడుగుల రోడ్ 41-"8" చ॥గ॥లు.
ఆస్తి -3 నివాసయోగ్యమైన ప్లాటు నెం.3 యొక్క విస్తీర్ణం 169.87 చ॥గ॥లు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.-6 యొక్క స్థలం 46-"8", దక్షిణం : ఇతరుల భూమి 33'-0", పడమర : ప్లాటు నెం.-2 యొక్క స్థలం 46'-0", ఉత్తరం : 30 అడుగుల రోడ్ 33-'0".
ఆస్తి -4 నివాసయోగ్యమైన ప్లాటు నెం.4 యొక్క విస్తీర్ణం 271.77 చ॥గ॥లు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.-5 యొక్క స్థలం 73-"10", దక్షిణం : 30 అడుగుల రోడ్ 33-'0"., పడమర : ప్లాటు నెం.-1 యొక్క స్థలం 74'-5", ఉత్తరం : 33 అడుగుల రోడ్ 33-'0".
ఈ పై హద్దుల మధ్య మొత్తం 961.60 చ॥గ॥లు ఆస్తి నెం.1 నుండి 4 వరకు అన్ని అనుభుక్త హక్కులతో.
రిజర్వు ధర : రూ.29,96,000/- ధరావత్తు : రూ.2,99,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.30,000/-

4) ఋణగ్రహీత పేరు : శ్రీ జుత్తిగ శ్రీనివాస్, తండ్రి : సూర్యనారాయణ, ఇంటి నెం.ఎమ్ఐజి-1-128, ఏపిహెచ్‌బి కాలనీ, సాయిబాబు గుడి రోడ్డు దగ్గర, భీమవరం-534201, పశ్చిమ గోదావరి జిల్లా. హామీదారు : శ్రీ శీలం సూర్యనారాయణ, తండ్రి : రామస్వామి, 3-12-12, వీవర్స్ కాలనీ, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా
బకాయి సొమ్ము : రూ.74,49,355.86 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్/ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం, గునుపూడి గ్రామం, చినరంగనిపాలెం, వార్డు నెం.23 (క్రొత్త), ఆర్.యస్.నెం.251/7 లోని సమీప డోర్ నెం.ఎమ్ఐజి-162 వద్ద 242.77 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ భూమి జుత్తిగ శ్రీనివాస్ గారి పేరున గల ఆస్తి. హద్దులు : తూర్పు : చినమిల్లి శ్రీనివాస రావు మరియు ఇతరుల స్థలము-48 లింకులు, దక్షిణం : జుత్తిగ శ్రీనివాస్ గారి స్థలము - 105 లింకులు, పడమర : తాటిపర్తి సింహాచలం గారి స్థలము - 48 లింకులు, ఉత్తరం : పి.వెంకటేశ్వర రావు గారి కుటుంబం యొక్క స్థలము -104 లింకులు.
రిజర్వు ధర : రూ.34,38,000/- ధరావత్తు : రూ.3,43,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.35,000/-

5) ఋణగ్రహీత : శ్రీ మద్దుల సత్యకిషోర్, తండ్రి : మద్దుల సూర్య ప్రభాకరరావు, డి.నెం.6-5-/12, చింతల తోట, 3వ వీధి, పాలకొల్లు - 534260, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
బకాయి మొత్తం : రూ.26,00,039.59 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు, సూర్య తేజాస్ నగర్, డిటిసిపి హైదరాబాద్ అప్రూవ్డ్ బై ఎల్‌పి నెం.11/2000 క్రింద, వైడ్ ప్లాట్ నెంలు.1&2, ఆర్ఎస్ నెం.936/2, 939/1, 939/2లో ఉన్న "అమరావతి అపార్ట్‌మెంట్" 477-55 చ॥గ॥లలో అవిభాజ్యపు అనిర్దిష్టపు 30-00 చ॥గ॥ల గ్రౌండ్ కామన్ రైట్స్ మరియు కార్ పార్కింగ్‌తో గల 3వ ఫ్లోర్‌లోని 920 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.401 శ్రీ మద్దుల సత్య కిషోర్ గారి పేరున కలదు. (కవర్డ్ అండర్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ దస్తావేజు నెం.2073/2021, తేది: 08.03.2021, పాలకొల్లు యస్ఆర్ఓ) హద్దులు : (477-55 చ॥గ॥ల గ్రౌండ్‌లోని అవిభాజ్యపు అనిర్దిష్టపు 30 చ॥గ॥) తూర్పు : ప్లాట్ నెం. 3 లోని బౌండరీ వాల్, దక్షిణం : 40అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్డు, పడమర : అడపా వెంకటేశ్వరరావు స్థలం, ఉత్తరం : A.S.N.M. గవర్నమెంట్ కాలేజీ బౌండరీ వాల్.
హద్దులు : 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.401నకు హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : కారిడార్ మరియు స్టెయిర్‌కేస్.
రిజర్వు ధర : రూ.22,59,000/- ధరావత్తు : రూ.2,25,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.23,000/-

6) ఋణగ్రహీత పేరు: మల్లిరెడ్డి అనూష, భర్త : శ్రీ దొరబాబు, డి.నెం.2-163, రెడ్డి వారి వీధి, కాకులల్లింద్రపర్రు, ఇరగవరం, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా-534211.
హామీదారుడు : శ్రీ గుణ వెంకటేశ్వరరావు, తండ్రి : శ్రీ లక్ష్మీనారాయణ, ఇ.నెం.23-14-17/1, కోఆక్సిల్ రోడ్, వార్డు నెం.29, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా-534211
బకాయి మొత్తం : రూ.46,76,244.07 పై. + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు మున్సిపల్ ఏరియా, సమీప డి.నెం.35-4-11, ఆర్.ఎస్.నెం.32/9, రేణుక రెసిడెన్సీ లోని 1070 చ॥అ॥లు విస్తీర్ణంలో గల ఫ్లాట్ నెం.403 యావత్తు ఆస్తి శ్రీ గుణ వెంకటేశ్వరరావు గారి పేరున గలదు. హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై (డక్ట్), దక్షిణం: ఓపెన్ టు స్కై (డక్ట్), తూర్పు : కామన్ కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.
రిజర్వు ధర : రూ.20,65,000/- ధరావత్తు : రూ.2,06,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.21,000/-

7) ఋణగ్రహీత : మెస్సర్స్ సీతా రామ హోమ్ ఫుడ్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి కేతినీడి ఫణిశ్రీ, డోర్ నెం.: 4-52, యల్లవాని గరువు, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
సహ-ఋణగ్రహీత : శ్రీమతి కేతినీడి ఫణిశ్రీ, భర్త : కేతినీడి నాగ సురేష్, డోర్ నెం: 4-66-/2, యల్లవాని వీధి, ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ వెనుక, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
హామీదారు-1 : శ్రీ కేతినీడి నాగ సురేష్, తండ్రి : సీతా రామారావు, డోర్ నెం: 4-66/2, యల్లవాని వీధి, ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ వెనుక, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర., హామీదారు-2 : శ్రీమతి బలుసు వెంకట మంగ లక్ష్మి కృష్ణారావు, ఇంటి నెం: 4-66, దొడ్డిపట్ల రోడ్డు, యల్లవాని గరువు, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా
బకాయి మొత్తం : రూ.13,79,602.00 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : (పాలకొల్లు యస్ఆర్ఓ నందలి రిజిష్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.3359/2009, తేది.03-08-2009) ఆం.ప్ర., పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, పాలకొల్లు రూరల్ గ్రామ పంచాయితీ ఏరియా, యల్లవాని గరువు, డోర్ నెం.4-52, ప్లాటు నెం.49, పిఆర్ నెం.26, ఆర్.యస్.నెం.140/1, 2 లలోని 163.40 చ.గ.లు విస్తీర్ణం గల స్థలము యావదాస్తి శ్రీమతి కేతినీడి ఫణిశ్రీ, భర్త : నాగసురేష్ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : పడ్డి మోహనరావు గారికి చెందిన ప్లాటు, దక్షిణం : బెల్లం కొండ జయరామారావు గారి స్థలము, పడమర : తాళ్ళూరి హేమ సూర్యకుమారి గారి స్థలము, ఉత్తరం : 12 అడుగులు వెడల్పు లే అవుట్ రోడ్.
రిజర్వు ధర : రూ.19,32,000/- ధరావత్తు : రూ.1,93,200/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

బుధవారం మార్కెట్ బ్రాంచ్, భీమవరం — ఫోన్: 08816-234189

8) ఋణగ్రహీత : శ్రీ ఆకుల బాలాజీ గణేష్, తండ్రి : సత్యనారాయణ, డి.నెం.2-168, కొత్తట, ముత్యాలపల్లి గ్రామం, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
హామీదారు : శ్రీ లింగా యేసు బాబు, తండ్రి : ఆంజనేయులు లింగా, డి.నెం.3-190, కొత్తట, ముత్యాలపల్లి గ్రామం, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
బకాయి మొత్తం : రూ.27,74,132.28 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆంధ్ర, పశ్చిమగోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, ముత్యాలపల్లిగ్రామం, ఆర్ఎస్ నెం.5/7 లో సమీప డోర్ నెం.2-168 వద్ద మొత్తము ఎ 3.07 సెంట్లు నందలి ఎ.0.85 సెంట్లుతోగల ఎ.0.10 సెంట్లు లేదా 484 చ॥గ॥లు విస్తీర్ణం తో ఉన్న స్థలం యావత్తు శ్రీ ఆకుల బాలాజీ గణేష్, తండ్రి : సత్యనారాయణ గారి పేరున ఉన్నది హద్దులు : ఉత్తరం : 12'-0" వెడల్పు గల ఉమ్మడి రోడ్, తూర్పు : రోడ్, దక్షిణం : ఎ. సత్యనారాయణ గారికి చెందిన ఆస్తి, పడమర : మిస్సమ్మ హాస్పటల్.
రిజర్వు ధర : రూ.8,96,000/- ధరావత్తు : రూ.89,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.9,000/-

9) ఋణగ్రహీత : చెన్నూరి సత్యనారాయణ, తండ్రి : రామబ్రహ్మం, డి.నెం.5-137, కాళీపట్నం, మొగల్తూరు మండలం, ప.గో.జిల్లా.
హామీదారు : సింహాద్రి వెంకట నరసింహారావు, తండ్రి : పాండురంగారావు, డి.నెం. 15-137/1, గొల్లగూడెం, మొగల్తూరు మండలం, ప.గో.జిల్లా, ఆం.ప్ర.
బకాయి మొత్తం : రూ.26,00,039.59 పై. + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు
స్థిరాస్తి వివరములు : ప॥గో॥జిల్లా, మొగల్తూరు గ్రామం & మండలం, డోర్ నెం.15-138 సమీపంలో, ఆర్.యస్.నెం.491/2 (పాత ఆర్.యస్.నెం.490) లోని ఎ.7.27 సెంట్లలో ఎకరా.0.08 సెంట్లు లేదా 388 చ.గ.లు విస్తీర్ణం గల యావత్తు ఆస్తి సింహాద్రి వెంకట నరసింహారావు, తండ్రి: పాండు రంగారావు గారి పేరున కలదు.(తేది.29.05.1996 నాటి అమ్మకం దస్తావేజు నెం.972/1996 నందు తెలిపిన ఆస్తి వివరము ప్రకారం)
ఐటమ్ నెం.1 : 242 చ.గ.ల స్థలమునకు హద్దులు : ఉత్తరం : రోడ్డు, దక్షిణం : పర్నాల కాశీ విశ్వనాథం గారి స్థలం, తూర్పు : సింహాద్రి పోతురాజు గారి షెడ్డు మరియు రెండవ ఐటమ్ స్థలం పడమర : వీరా పాండురంగారావు గారి స్థలము. ఐటమ్ నెం.2 : 146 చ.గ.ల స్థలమునకు హద్దులు : ఉత్తరం : రోడ్డు, దక్షిణం : సింహాద్రి పోతురాజు గారి షెడ్, తూర్పు : భీమవరం రోవు మెయిన్ రోడ్డు, పడమర : ఐటమ్ నెం.1 యొక్క ఇంటి స్థలము.
రిజర్వు ధర : రూ.36,92,000/- ధరావత్తు : రూ.3,69,200/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.37,000/-

10) ఋణగ్రహీతల పేర్లు & చిరునామా : శ్రీమతి మంతెన లక్ష్మి వెంకట నాగ దేవి, భర్త : మంతెన రవి వర్మ, డోర్ నెం 6-93/2 మునుసాబు గారి వీధి, పాలకోడేరు మండలం, పెన్నాడ అగ్రహారం, పెన్నాడ, పశ్చిమ గోదావరి జిల్లా., ఆం.ప్ర. హామీదారు : శ్రీ మంతెన రవివర్మ, తండ్రి : మంతెన రాజం రాజు, డోర్ నెం.6-93/2 మునుసాబు గారి వీధి పాలకోడేరు మండలం, పెన్నాడ అగ్రహారం, పెన్నాడ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
బకాయి మొత్తం : రూ.20,31,570.00 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర., పశ్చిమ గోదావరి జిల్లా, ద్వారకా తిరుమల మండలం, కొమ్మర గ్రామం దక్షిణం వైపు, ఆర్.యస్.నెం.లు 4/2ఎ1, 4/2ఎ2, 4/2ఎ3, 4/2ఎ4, 4/2ఎ5, 4/2ఎ6, 4/2ఎ7, 4/2ఎ8, 4/2ఎ9, 4/2ఎ10, 4/2ఎ11, 4/2ఎ12, 4/2ఎ13, 4/2ఎ14, 4/2ఎ15, 4/2ఎ16, 4/2బి, 4/2సి1, 4/2సి2, 4/2సి3, 4/2సి4, 4/2సి5, 4/2సి6 లలోని టిఎల్‌పి నెం.126/2013/ఆర్ ప్రకారం ప్లాటు నెం.39 లోని 220 చ.గ.లు విస్తీర్ణం శ్రీమతి మంతెన లక్ష్మి వెంకట నాగదేవి, తండ్రి : సత్యనారాయణ రాజు పెనుమత గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : 33 అ.లు వెడల్పు రోడ్డు, పడమర : ప్లాటు నెం.22, ఉత్తరం : ప్లాటు నెం.40, దక్షిణం : ప్లాటు నెం.38.
రిజర్వు ధర : రూ.6,83,000/- ధరావత్తు : రూ.68,300/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.7,000/-

11) ఋణగ్రహీత : శ్రీమతి తిరుమల భవాని, భర్త : రామాంజనేయులు, డి.నెం.2-164/4, కాళీపట్నం గ్రామం, రంగా స్టాట్యూ సెంటర్, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
హామీదారులు : 1) శ్రీమతి లక్కు సత్యకుమారి, భర్త : శ్రీనివాస రావు, డి.నెం.25-45, కొత్తకాయలతిప్ప గ్రామం, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. 2) శ్రీ ఆకుల సత్యనారాయణ, తండ్రి : గంగాజలం, డి.నెం.2-166, కొత్తతోట గ్రామం, ముత్యాలపల్లి, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
బకాయి మొత్తం : రూ.27,82,191/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, ముత్యాలపల్లి గ్రామం, డి.నెం.2-168 దగ్గర, ఆర్.యస్.నెం.5/7 లోని సమీప డోర్ నెం.2-168 వద్ద మొత్తము ఎ 3.07 సెంట్లు నందలి ఎ.0.85 సెంట్లుతోగల ఎ.0.20 సెంట్లు లేదా 968 చ॥గ॥లు విస్తీర్ణం తో ఉన్న స్థలం యావత్తు శ్రీమతి తిరుమల భవాని, తండ్రి : ఎ.సత్యనారాయణ గారి పేరున ఉన్నది హద్దులు : తూర్పు : రోడ్, పడమర : మిస్సమ్మ హాస్పటల్, ఉత్తరం : అమ్మకందారుని మిగిలిన ఆస్తి, దక్షిణం : 12" వెడల్పు రోడ్డు.
రిజర్వు ధర : రూ.17,91,000/- ధరావత్తు : రూ.1,79,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.18,000/-

భీమవరం UBI బ్రాంచ్ (49620) — ఫోన్: 08816-223584, 229203

12) ఋణగ్రహీతల పేర్లు & చిరునామా : శ్రీమతి ద్వారంపూడి రాధ, భర్త : శ్రీనివాస రెడ్డి, డోర్‌నెం.17/3/25, 3వ అంతస్థు, గన్నాబత్తుల వారి వీధి, పోలీస్ స్టాట్యూ దగ్గర, భీమవరం-534201. హామీదారు / సహ-హామీదారు : 2) శ్రీ ద్వారంపూడి శ్రీనివాస రెడ్డి, తండ్రి : నాగిరెడ్డి, డోర్‌నెం.17/3/25, 3వ అంతస్థు, గన్నాబత్తుల వారి వీధి, పోలీస్ స్టాట్యూ దగ్గర, భీమవరం-534201
బకాయి మొత్తం : రూ.38,40,562.30 పై. + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, అత్తిలి మండలం & సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, కంచుమర్రు వద్ద, ఆర్.యస్.నెం.173/24 లోని 720 చ.గ.లలో 702 చ.గ.ల విస్తీర్ణం గల ఆస్తి ఈ దిగువ హద్దులలో : హద్దులు : తూర్పు : కలిదిండి జగన్నాథ రాజు & రామకృష్ణం రాజు సోదరుల స్థలము, పడమర : వెలనాల వీర్రెడ్డి & కొత్తపల్లి పర్రాల రాజు గార్ల స్థలము, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : పెన్మెత్స ఇంద్రాణిలయమ్మ & పెన్మెత్స రామభద్రరాజు గార్ల స్థలము.
రిజర్వు ధర : రూ.28,44,000/- ధరావత్తు : రూ.2,84,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.29,000/-

13) ఋణగ్రహీత/లు : శ్రీమతి కలిదిండి కమలావతి, భర్త : రవీంద్రరాజు, డి.నెం.1-58, వెంప గ్రామం, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.
హామీదారు : శ్రీమతి కలిదిండి రాధాకృష్ణ ప్రియ, భర్త : శ్రీనివాసరాజు, డి.నెం.1-57/1, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర, వెంప గ్రామం, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534207. మరొక చిరునామా : ఫ్లాట్ నెం: 405, 4వ అంతస్తు, వి.ఆర్ టవర్స్, చినఅమిరం, విశ్వకవి స్కూల్ రోడ్, భీమవరం - 534 202, పశ్చిమగోదావరి జిల్లా, ఆం.ప్ర.
బకాయి మొత్తం : రూ.1,20,24,024.47 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర., పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, మొగల్తూరు సబ్ రిజిష్ట్రార్, వెంప గ్రామ పంచాయితీ, వెంప గ్రామం, ఆర్.యస్.నెం.128/3, 4 ల వద్ద ఎ.0.76 సెంట్లు (2 భాగములు = ఎ.0.70 సెంట్లు + ఎ.0.06 సెంట్లు) విస్తీర్ణం లేదా రెసిడెన్షియల్ స్థలము శ్రీమతి కలిదిండి కమలావతి గారి పేరున కలదు. హద్దులు : ఐటమ్ నెం.1 : ఎ.0.70 సెంట్లు : తూర్పు : మంతెన కృష్ణంరాజు గారి భూమి, దక్షిణం : పంట బోదె మరియు కలిదిండి కమలావతి, పడమర : కలిదిండి శ్రీనివాస రాజు గారి భూమి, ఉత్తరం : కలిదిండి శ్రీనివాస రావజు గారి భూమి. ఐటమ్ నెం.2 : ఎ.0.06 సెంట్లు : తూర్పు : కలిదిండి కమలావతి గారి భూమి, దక్షిణం : పంట బోదె, పడమర : కలిదిండి శ్రీనివాస రావజు గారి భూమి, ఉత్తరం : కలిదిండి కమలావతి గారి భూమి.
రిజర్వు ధర : రూ.52,33,000/- ధరావత్తు : రూ.5,23,300/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.53,000/-

పేరుపాలెం బ్రాంచ్ (09031)

14) ఋణగ్రహీత/లు : శ్రీ తంగెళ్ళ కోటేశ్వర రావు, తండ్రి : సూర్యనారాయణ, ఇంటి నెం: 3-84/3, పెదతోట, తుర్పుటల్లు గ్రామం - 534 280, నరసాపురం మండలం, పశ్చిమగోదావరి జిల్లా . సహ-ఋణగ్రహీత: శ్రీ తంగెళ్ళ శ్రీనివాసరావు, తండ్రి : తంగెళ్ళ కోటేశ్వరరావు, ఇంటి నెం: 3-84/3, పెదతోట, తుర్పుటల్లు గ్రామం - 534 280, నరసాపురం మండలం, పశ్చిమగోదావరి జిల్లా. హామీదారు : శ్రీ గుబ్బల ఏడుకొండలు, తండ్రి : జి. వెంకటరావు, ఇంటి నెం: 3-114, తంగెళ్ళగూడెం, కుమ్మరిపురుగు పాలెం %- 534 280, మొగల్తూరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా
బకాయి మొత్తం : రూ.13,86,778.25 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం మండలం తుర్పుటల్లు గ్రామం పెదతోటలోని ఆర్.యస్.నెం 63/3లో డి.నెం.3-84/3లో 454.96 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి రూఫ్‌తో కూడిన నివాస భవనం శ్రీ తంగెళ్ళ కోటేశ్వరరావు తండ్రి : సూర్యనారాయణ పేరిట ఏర్పాటు చేయబడింది. హద్దులు : తూర్పు : కె. రాము ఉన్న స్థలంలో రోడ్డు దక్షిణం : టి.వరలక్ష్మి గారి ఎ షెడ్యూల్ ఆస్తి, పడమర : మేళం గోపాలం గారి స్థలం, ఉత్తరం : టి. శంకరరావు గారి డి షెడ్యూల్ ఆస్తి.
రిజర్వు ధర : రూ.10,16,000/- ధరావత్తు : రూ.1,01,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,000/-

తణుకు బ్రాంచ్ (49970) — ఫోన్ నెం.08819-228699 , 223299

15) ఋణగ్రహీత : 1) మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 2) శ్రీ బలుసు పద్మనాభం, మేనేజింగ్ పార్ట్‌నర్, మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 3) శ్రీమతి బలుసు వెంకటరత్నం, తండ్రి : వెంకటరావు, పార్ట్‌నర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.1-53, పసలపూడి (గ్రా.), ఉండ్రాజవరం (మం.,), పిన్-534156.,
4) శ్రీమతి బలుసు లలిత, భర్త : శ్రీ బలుసు పద్మానాభం, పార్ట్‌నర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 5) అలపాటి దేవికరాణి, భర్త : నెక్కలపూడి రమణ, పార్ట్‌నర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, సి-407, ప్యాలస్ హైట్స్, టోల్ గేట్ దగ్గర, శివాజీనగర్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం, పిన్-530046.
బకాయి మొత్తం : రూ.9,55,46,983/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం.-1 : ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/1, 2, 4, 5, 6, 7, 8, 18, 19 & 78/2, 3, 4 లలో ఉన్న ఎ.2.82 సెంట్లు రెసిడెన్షియల్ సెమి అర్బన్ ఖాళీ భూమి యావత్తు ఆస్తి శ్రీ బలుసు పద్మనాభం, తండ్రి : వెంకటరావు గారి పేరున ఉన్నది.
ఐటమ్ నెం.1 : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/18లో ఉన్న ఎ 0.22 సెంట్లు భూమి యావత్తు ఆస్తి నకు హద్దులు : ఉత్తరం : శ్రీ గుండం శివ రామిరెడ్డి గారి ద్వారా హక్కుదారునికి అమ్మిన భూమి, తూర్పు : శ్రీ గుండం శివ రామిరెడ్డి గారి ద్వారా హక్కుదారునికి అమ్మిన భూమి, దక్షిణం : రోడ్, పడమర : శ్రీ పోతల చిన్నోడు గారి భూమి.
ఐటమ్ నెం.2ఎ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం నందు మొత్తం ఎ 0.66 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/8లో ఎ 0.30 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/18లో ఎ.0.22 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/1లో ఎ 0.10 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/2లో ఎ 0.04 సెంట్ల భూమి. హద్దులు : తూర్పు : శ్రీ బొడ్డు సింహాచలం మరియు శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : శ్రీ పోతుల చిన్నోడు, శ్రీ పైలా సూరి బాబు మరియు శ్రీ బొడ్డు అప్పలకొండ మరియు ఇతరుల భూములు. ఉత్తరం : శ్రీ గొరుపూటి అయ్యబాబు మరియు ఇతరుల భూమి, దక్షిణం : శ్రీ బండారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి.
ఐటమ్ నెం.2బి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/5లో ఎ 0.13 సెంట్లు భూమి నకు హద్దులు : తూర్పు : శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : శ్రీ లాలం సన్యాసి మరియు ఇతరుల భూమి, ఉత్తరం : శ్రీమతి గొరుపూటి దావుదమ్మ మరియు ఇతరుల భూమి, దక్షిణం : శ్రీ పైలా పడికొండ మరయు ఇతరుల భూమి.
ఐటమ్ నెం.2సి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/19లో ఎ 0.24 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : శ్రీ బండారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి, ఉత్తరం : శ్రీ బండారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి, దక్షిణం : కెనాల్ మరియు రోడ్.
ఐటమ్ నెం.2డి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.78/2లో ఎ 0.50 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : పైలా పాడికొండ మరియు శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ బొడ్డు సింహాచలం గారి భూమి, దక్షిణం : రోడ్.
ఐటమ్ నెం.2 ఇ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/6లో ఎ 0.11 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/7లో ఎ 0.16 సెంట్ల భూమి, మొత్తం ఎ 0. 27 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : ట్యాంక్ బండ్, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ గొరుపూటి సన్యాసి రావు గారి భూమి, దక్షిణం : శ్రీ పైలా యెర్రినాయుడు, శ్రీ గొరుపాటి సన్యాసి రావు మరియు శ్రీ పైలా రమణబాబు గార్ల భూమి.
ఐటమ్ నెం.2 ఎఫ్ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/4లో ఎ 0.03 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ గొరుపూటి అయ్యబాబు గారి భూమి, దక్షిణం : శ్రీ లాలం సన్యాసి గారి భూమి.
ఐటమ్ నెం.2 జి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.78/3లో ఎ 0.10 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.78/4లో ఎ 0.67 సెంట్ల భూమి, మొత్తం ఎ 0.77 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : శ్రీ పైలా రాంబాబు మరియు శ్రీ పైలా అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి మరియు శ్రీ బొడ్డు సింహాచలం గార్ల భూమి, దక్షిణం : గెడ్డ.
మొత్తం ఐటమ్‌లు 2ఎ నుండి 2జి వరకు ఎ 2.60 సెంట్ల భూమి, మొత్తం అన్ని ఐటమ్‌లలో ఎ 2.82 సెంట్ల భూమి = 13,648.80 చ॥గ॥ల స్థలం.
రిజర్వు ధర : రూ.3,54,64,000/- ధరావత్తు : రూ.35,46,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.3,55,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 30.12.2025 మ.12.00 గం.నుండి సా.5.00 గం.వరకు (10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమున నియమ నిబంధనలు కొరకు దయచేసి https://baanknet.com లింక్‌ను సందర్శించగలరు. (బ్యాంకు యొక్క ఆస్తుల ఉమ్మడి ప్లాట్ ఫారం) మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: https://baanknet.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 10.12.2025, ప్రదేశం : భీమవరం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

‘టెట్’ నుంచి మినహాయించండి

అచ్యుత్ అంబరీశ్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.సుభాషిణి, ఆర్.రవికుమార్ విజ్ఞప్తి చేశారు. స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్‌ను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. టెట్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ వేయాలన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

స.హ.చట్టంపై విస్తృత ప్రచారం

ప్రదర్శనలో పాల్గొన్న డీఎంహెచ్‌వో, వైద్య సిబ్బంది

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టంపై విస్తృత ప్రచారం చేయాలని డీఎంహెచ్‌వో పీజే అమృతం పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో.. స్థానిక జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి కార్యాలయంలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డీఎంహెచ్‌వో పాల్గొని చట్టంపై అవగాహన కల్పించారు. అనంతరం అవగాహన ప్రదర్శన చేపట్టారు. వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమర్థ సేవలందించండి: ఏఎస్పీ

సూచనలిస్తున్న సూర్యచంద్రరావు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: హైవే పెట్రోలింగ్ సిబ్బంది సమర్థ సేవలందించి, రోడ్డు ప్రమాదాలు నివారించాలని ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు అన్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో బుధవారం హైవే పెట్రోలింగ్ సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. జాతీయ రహదారుల పక్కన వాహనాలు నిలుపుదల చేయకుండా చూడాలన్నారు. భారీ వాహనాలు నిర్దేశించిన స్థలంలోనే పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటించేలా చూడాలన్నారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. డీఎస్పీ శ్రావణ్ కుమార్, సీఐలు విల్సన్, రజనీ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కదలని బండి.. కలవరమండి!

➡ పద్మవ్యూహాన్ని తలపిస్తున్న ట్రాఫిక్
➡ అల్లాడిపోతున్న నగర వాసులు

☛ ఏలూరు నగరం అంబికా కూడలిలో బుధవారం ఉదయం పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయిన దృశ్యమిది. ఇక్కడ ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులు ఉండటం లేదు. త్వరగా వెళ్లాలన్న ఉద్దేశంతో.. వాహనదారులు అడ్డదిడ్డంగా దూరేస్తున్నారు. ఫలితంగా ఎక్కువ సమయం వాహనాలు స్తంభించిపోతున్నాయి.

‘ఒకటి, రెండో పట్టణాలకు అనుసంధానమైన రాజీవ్ స్నేహ కింది వంతెన మరమ్మతులు చేస్తున్నారు. ఈ వారధి కింద వాహన రాకపోకలు నిలిపేశారు. దీంతో సమస్య మరింత జటిలంగా తయారైంది.’

పవరుపేట(ఏలూరు వన్‌టౌన్), న్యూస్‌టుడే: నగరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరిగిపోయింది. ఆర్ఆర్ పేట, ఎన్ఆర్ పేట, పత్తేబాద తదితర ప్రాంతాల్లో భారీ దుకాణాలు వెలుస్తున్నాయి. అక్కడ వాహనాల నిలుపుదలకు చోటు లేకపోవడం సమస్యకు మూలమవుతోంది. దీనికితోడు కొందరు ఆటోవాలాలు, చోదకులు రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలు నిలిపేస్తున్నారు. కొన్నిచోట్ల పార్కింగ్ సూచికలున్నా.. బేఖాతరు చేస్తున్నారు. గంటల తరబడి వాహనాలు తీయకపోవడంతో.. ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించే నగరవాసులు అల్లాడిపోతున్నారు. పవరుపేట, జీఎన్‌టీ రోడ్లపైనే మోటారు వాహనాలకు మరమ్మతులు చేస్తుండటంతో.. వాహనదారులు నరకం చూస్తున్నారు.

జాతర ప్రాంతాల్లో.. ఏలూరు నగరంలో ఏడేళ్లకోసారి జాతర జరుగుతుంది. ఈ సంవత్సరం పడమర వీధి, దక్షిణపు వీధి, తూర్పు వీధి, తంగెళ్లమూడి ప్రాంతాల్లో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆయా ప్రాంతాల్లో కొలువైన గంగానమ్మను దర్శించుకునేందుకు రోజూ వేలాది మంది భక్తులు వస్తుంటారు. దాంతో విపరీత రద్దీ నెలకొంటోంది. దీనికితోడు ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులతో.. ప్రధాన ప్రాంతాలు, కూడళ్లలో ట్రాఫిక్ నిలిచిపోతోంది.

పోలీసు జాడేది? జాతర ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలో ఉదయం, సాయంత్రం వేళ పోలీసుల జాడ కనిపించడం లేదు. ట్రాఫిక్ క్రమబద్ధీకరించాల్సిన సిబ్బంది.. ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. ‘నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. జాతరకు ఎక్కడికక్కడ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం. రద్దీ ప్రాంతాల్లో వాహనాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటాం’ అని ట్రాఫిక్ సీఐ లక్ష్మణరావు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? హనుమాన్ నగర్‌లోని రామాలయం వీధిలో విద్యుద్దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ అంధకారం అలముకుంటోంది. చీకట్లో బయటకొచ్చేందుకు పిల్లలు, వృద్ధులు భయపడుతున్నారు. **- రామకృష్ణ, స్థానికుడు**

✔ సిబ్బందిని పంపి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. అవసరమైతే కొత్తవి వేయిస్తాం. **- పవన్, విద్యుత్తు ఏఈ**

దెందులూరు, న్యూస్‌టుడే: ? కొవ్వలి చెరువు గట్టు ఉద్యానంలో చెత్తాచెదారం, వ్యర్థాలు పేరుకుపోయాయి. అంతటా అపరిశుభ్రత నెలకొనడంతో.. పిల్లలు, పెద్దలు అటువైపు వెళ్లలేకపోతున్నారు. **- వెంకటేశ్వరరావు, స్థానికుడు**

✔ చెత్తాచెదారం తొలగింపజేస్తాం. పిల్లల ఆడుకునేలా తీర్చిదిద్దుతాం. **- ఆదిలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి**

సేంద్రియ సాగుతో అదనపు ఆదాయం

పొలంలో శిక్షణనిస్తున్న డీపీఎం వెంకటేశ్

దెందులూరు, న్యూస్‌టుడే: సేంద్రియ పద్ధతుల్లో ఆరోగ్యకర కూరగాయలు పండించడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని డీపీఎం బి.వెంకటేశ్ అన్నారు. పెదవేగి మండలం అంకన్నగూడెంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది 150 మందితో బుధవారం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ఆదర్శ రైతు పొలంలో అమలు చేస్తున్న ఏటీఎం, ఏ గ్రేడ్ డ్రాగన్ ఫ్రూట్స్, అంతర పంటల్లో పూలు, కూరగాయల సాగును పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయంలోని సీడ్ పెలెటైజేషన్, ఘన జీవామృతం, బీజామృతం, నీమాస్త్రం తదితరాల తయారీపై అవగాహన కల్పించారు. ఏటీఎం ద్వారా 25 రకాలకు పైగా తీగ, దుంపజాతి, సుగంధ ద్రవ్యాలు, కూరగాయలు, ఆకుకూరలు తదితర విభిన్న పంటలు నిరంతరం సాగు చేసుకోవచ్చని వెంకటేశ్ తెలిపారు.

బాల్య వివాహాల రహితంగా మారుద్దాం: పీడీ

మాట్లాడుతున్న శారద

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాను బాల్య వివాహాల రహితంగా మారుద్దామని ఐసీడీఎస్ పీడీ పి.శారద పిలుపునిచ్చారు. ‘బాల్ వివాహ్ ముక్త్ భారత్’ వంద రోజుల జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా.. స్థానిక సుబ్బమ్మదేవి పాఠశాల ఆవరణలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ.. ఆర్థిక, సామాజిక పరిస్థితులు, ఆచారాల పేరిట కొందరు తల్లిదండ్రులు బాలికలకు పెళ్లిళ్లు చేస్తున్నారన్నారు. ఈ వివాహాల కారణంగా అనేక అనర్థాలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య పథకాలపై డీపీపీవో సూర్య చక్రవేణి అవగాహన కలిగించారు. సీడీపీవో ఎ.పద్మావతి, జిల్లా సమన్వయకర్త కామేశ్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

‘తెల్ల కాగితం’ చిత్రీకరణ

నిడమర్రు, న్యూస్‌టుడే: పెదనిండ్రకొలనులో బుధవారం తెల్ల కాగితం సినిమా చిత్రీకరణ చేపట్టారు. గ్రామ పంచాయతీ సమీప మెడికల్ దుకాణానికి కథానాయకుడు రోషన్ సైకిల్‌పై వెళ్లే సన్నివేశాలు తీశారు. కథానాయిక వైష్ణవి సైతం పలు సన్నివేశాలు తీశారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి.. సినిమా చిత్రీకరణను తిలకించారు. చిత్రాన్ని కృష్ణ నిర్మిస్తుండగా, రమేశ్ దర్శకత్వం వహిస్తున్నారు.

గ్రామాభివృద్ధికి సహకారం అభినందనీయం

రిబ్బన్ కత్తిరిస్తున్న ధర్మరాజు

నాచుగుంట(ఉంగుటూరు), న్యూస్‌టుడే: కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం గ్రామాభివృద్ధికి సహకరించడం అభినందనీయమని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. నాచుగుంట పంచాయతీ యర్రమళ్లకు చెందిన పిచ్చుకుల సూరన్న, పద్మావతి దంపతుల జ్ఞాపకార్థం.. వారి కుమారుడు వెంకటేశ్వరరావు, పద్మావతి దంపతులు రూ.25 లక్షలతో శ్మశానవాటికను ఆధునికీకరించారు. దీన్ని ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించి మాట్లాడారు. ఎంపీ నిధులతో నియోజకవర్గంలోని అన్ని శ్మశానాల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం శ్మశానంలో మొక్కలు నాటి నీరు పోశారు. ఎంపీటీసీ సభ్యురాలు గంటా ఉషారాణి, మాజీ ఎంపీపీ చిట్టూరి హరిబాబు, పిచ్చుకుల వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి స్పందన.. గణపవరం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీచింతలపాటి వరప్రసాద మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన బుధవారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ముఖ్య అతిథిగా శిబిరాన్ని ప్రారంభించారు. ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి వైద్య బృందం పాల్గొని.. పలువురిని పరీక్షించి, ఉచితంగా మందులు అందజేసింది. లయన్స్ క్లబ్ ప్రతినిధులు సత్యనారాయణ, నరేశ్, గణేశ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సదుపాయాల కల్పనకు కృషి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్

దెందులూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో దెందులూరు, ఏలూరు గ్రామీణ మండలాల విస్తృత స్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తదితరాలపై చర్చించారు. పెదపాడు- వట్లూరు రహదారికి రూ.3.74 కోట్లు, విజయరాయి- సూర్యారావుపేట రోడ్డుకు రూ.55 లక్షలు, దుగ్గిరాల- మట్టగుంట రహదారికి రూ.2 కోట్లు మంజూరు చేసామన్నారు. రూ.1.13 కోట్లతో కట్లంపూడి రహదారి, కొమడవోలు ఇందిరమ్మ కాలనీ అనుసంధాన రోడ్డుకు రూ.73 లక్షలు, చల్లచింతలపూడి- కంద్రిగ నరసింహాపురం మార్గానికి రూ1.38 కోట్లు, జాతీయ రహదారి నుంచి ఉండ్రాజవరం రోడ్డుకు రూ.1.17 కోట్లు విడుదలయ్యాయని తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పేదల అభ్యున్నతికి తోడ్పాటు

ఎల్‌వోసీ పత్రాలు చూపుతున్న లబ్ధిదారులు

భీమడోలు, న్యూస్‌టుడే: పేదల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం తోడ్పాటునిస్తోందని పలువురు నాయకులు పేర్కొన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో నియోజకవర్గంలోని 31 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి రూ.13,69,197 మంజూరైంది. ఈ మొత్తానికి సంబంధించిన ఎల్‌వోసీని నాయకులు బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. వారు మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు నుంచి దరఖాస్తు చేసుకున్న వారందరికీ సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీలు రావడం ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు.

కర్రసాములో పతకాల పంట

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: గుంటూరులో ఇటీవల నిర్వహించిన దక్షిణ ప్రాంతీయ కర్రసాము ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఏలూరు క్రీడాకారులు సత్తా చాటారు. మొత్తం 12 స్వర్ణ, 4 రజత పతకాలు సొంతం చేసుకున్నారు. చక్రధర్, అభిజిత్, సృజన మనస్విని, భగవత్, సాహిత్, చైతన్య, మంజూష, శాంత, బంగారు నాయుడు, వెంకట భువనేశ్వర్, మాధురి మహిత, శ్రావణ్‌కుమార్ గుప్తా బంగారు; సూర్యజ, జుహిత్ విజయ్, భార్గవ సూర్య, సౌజన్య రజత పతకాలు సొంతం చేసుకున్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: సత్రంపాడు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో 1981లో అయిదో తరగతి చదివిన విద్యార్థులు బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బాల్య స్మృతులను నెమరు వేసుకున్నారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సత్కరించారు. పాఠశాలకు రూ.20 వేల విలువైన మైక్ సెట్ బహూకరించారు.

దారంట.. మట్టంట!

ఏలూరు పత్తేబాద నుంచి సుబ్బమ్మదేవి ఉన్నత పాఠశాల, చేపలతూము వరకున్న రోడ్డు అధ్వానంగా తయారైంది. ఇటీవల తాగునీటి పైపులైన్ల మరమ్మతులకు తీసిన గోతుల్ని పూడ్చకుండా వదిలేశారు. మట్టికుప్పలు దారంతా నిండిపోయి ప్రమాద కారకాలుగా మారాయి.
- న్యూస్‌టుడే, ఏలూరు

నియంత్రిక.. రక్షణ లేక

పెదవేగి మండలం భోగాపురం ఎస్సీ కాలనీలో విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. నియంత్రిక పరిసరాలు సైతం అధ్వానంగా ఉన్నాయి. చేతికందే ఎత్తులో తీగలు వేలాడుతుండటంతో.. స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.
- న్యూస్‌టుడే, పెదవేగి

కొమ్మలు అడ్డంట.. మొదలు నరికేశారంట!

ఉంగుటూరు నుంచి నాచుగుంట వరకు ఏలూరు కాలువ గట్టు వెంబడి భారీ వృక్షాలున్నాయి. కొన్ని కొమ్మలు కాలువలోకి వాలిపోయి నీటి ప్రవాహానికి ఆటంకంగా మారాయి. తొలగింపు పనులను గుత్తేదారుకు అప్పగించగా.. ఆయన కొమ్మలు కాకుండా మొదళ్ల వరకు చెట్లు నరికివేశారు.
- న్యూస్‌టుడే, ఉంగుటూరు

నీరు నిలిచిపోయి.. రంగు మారిపోయి!

భీమడోలు మండలం సూరప్పగూడెంలో మంచినీటి చెరువు నిర్వహణ అధ్వానంగా తయారైంది. పెద్దఎత్తున నాచు పేరుకుపోయి నీరు పచ్చగా రంగుమారింది. చెరువును వెంటనే శుభ్రం చేయిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పి.సుబ్రహ్మణ్యం తెలిపారు. **- న్యూస్‌టుడే, భీమడోలు**

ఒకే రిక్షా.. ఎందుకీ శిక్ష

నిడమర్రు మండలం పెద నిండ్రకొలనులో ఇంటింట చెత్త సేకరణకు నాలుగు రిక్షాలు కేటాయించారు. అందులో మూడు మరమ్మతులకు గురై మూలకు చేరాయి. ప్రస్తుతం ఒకే రిక్షాపై చెత్తనంతా సేకరించడం ఇబ్బంది అవుతోంది. మిగతా రిక్షాలను వినియోగంలోకి తేవాల్సి ఉంది.
- న్యూస్‌టుడే, నిడమర్రు

ప్రజా శాంతికి భంగం కలిగించొద్దు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రజా శాంతికి భంగం కలిగిస్తే చర్యలు తప్పవని గ్రామీణ ఎస్సై నాగబాబు హెచ్చరించారు. స్థానిక గ్రామీణ పోలీసుస్టేషన్‌లో బుధవారం రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. జాతర నేపథ్యంలో రౌడీషీటర్లపై మరింత నిఘా పెట్టామన్నారు. ఎవరైనా ఎక్కడైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

సీఆర్ రెడ్డి జీవితం ఆదర్శప్రాయం

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: విద్యారంగాభివృద్ధికి కృషి చేసిన కట్టమంచి రామలింగారెడ్డి జీవితం ఆదర్శప్రాయమని యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖాచార్యుడు ఎన్.ఈశ్వర్‌రెడ్డి అన్నారు. స్థానిక సీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో బుధవారం సీఆర్ రెడ్డి జయంతి వేడుక నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు పుష్పాంజలి ఘటించారు. కరస్పాండెంట్ విష్ణుమోహన్, ప్రధానాచార్యుడు కేపీ రామరాజు, ఉప ప్రధానాచార్యుడు కె.విశ్వేశ్వరరావు, తెలుగు శాఖాధిపతి ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	కొదమసింహం
అంబిక మినీ	రాజు వెడ్స్ రాంబాయి
సాయిబాలాజీ	దురంధర్
బాలాజీ	జుటోపియా
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	మఫ్టీ పోలీస్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	ఆంధ్రా కింగ్ తాలూకా
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	అమరకావ్యం
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	ఆంధ్రా కింగ్ తాలూకా
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	ప్రేమంటే
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	12ఏ రైల్వేకాలనీ

ఆడాలని ఉన్నా.. ఆడలేకున్నా!

✦ మైదానాల్లేక తరగతి గదులకే పరిమితం
✦ క్రీడలకు దూరంగా విద్యార్థులు

❖ భీమడోలు ఎస్సీ కాలనీలోని ప్రాథమిక-4 పాఠశాల భవనమిది. దీన్ని ముందున్న కొద్దిపాటి స్థలాన్ని క్రీడా మైదానంగా చూపుతున్నారు. ఈ స్థలంలో పిల్లలు ఆటలాడలేక ఇబ్బందులు పడుతున్నారు.

❖ భీమడోలు మండలం పోలసానిపల్లి-2, గుండుగొలను పాత సంత మార్కెట్ వద్దనున్న పాఠశాలలకు క్రీడా మైదానాల్లేవు. ఇక్కడి విద్యార్థులు ఆటలకు దూరంగా ఉంటున్నారు. నియోజకవర్గంలోని సింహభాగం పాఠశాలల్లో ఇదే పరిస్థితి.

భీమడోలు, న్యూస్‌టుడే: బడి పిల్లలకు చదువుతోపాటు ఆటలూ ముఖ్యమే. పాఠశాలల్లో ఆడుకునేందుకు తగినంత జాగా లేకపోవడంతో పిల్లలు తరగతి గదులకే పరిమితమవుతున్నారు. శారీరక, మానసిక వికాసానికి దోహదపడే క్రీడలకు దూరమవుతున్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో నాలుగు మండలాలున్నాయి. మొత్తం 199 ప్రభుత్వ పాఠశాలల్లో.. 14 వేల మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. ఆయా బడుల్లో విశాలమైన క్రీడా మైదానాలున్నవి అతి తక్కువే. జడ్పీ ఉన్నత పాఠశాలలకు మాత్రం క్రీడా స్థలాలుండగా.. ప్రాథమిక, ప్రాథమికోన్నత బడులకు ఆట స్థలం నేతి బీరకాయ చందమే.

సాధనకు చోటేదీ? పాఠశాల ముందున్న కేవలం కొన్ని గజాల ఖాళీ ప్రదేశాన్ని ఆట స్థలంగా నమోదు చేస్తున్నారు. ఈ జాగాలో పిల్లలు ఆడింది లేదు.. వారిని ఉపాధ్యాయులు ఆడించింది అంతకన్నా లేదు. ఫలితంగా విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తి రోజురోజుకూ సన్నగిల్లుతోంది. ఆయా పాఠశాలల్లో వివిధ కార్యక్రమాల నిర్వహణకూ స్థలాలు లేకపోవడంతో.. పిల్లలను ఆరుబయటే నిలబెడుతున్నారు. ఖాళీ స్థలాలు లేకపోవడంతో ‘నో బ్యాగ్ డే’ రోజున సైతం విద్యార్థులను గదులకే పరిమితం చేస్తున్నారు. ‘పాఠశాలల్లో అందుబాటులోని ఖాళీ స్థలాల్లో విద్యార్థులతో ఆటలాడిస్తున్నాం. కొన్ని బడులకు తగినంత స్థలం లేకపోవడం వాస్తవమే. విషయాన్ని స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం’ అని భీమడోలు ఎంఈవో-2 భాస్కరకుమార్ తెలిపారు.

ఎస్సై బాధ్యతల స్వీకరణ


హరి గోపాల్

పెదవేగి న్యూస్‌టుడే: పెదవేగి ఎస్సైగా మడాల హరిగోపాల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సత్వర న్యాయం చేస్తానని తెలిపారు. అనంతరం ఏలూరు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ప్రతాప్ శివకిశోర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

చట్టాలపై అవగాహన అవసరం

దెందులూరు, న్యూస్‌టుడే: చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని పెదవేగి సీఐ రాజశేఖర్ అన్నారు. రామారావుగూడెంలో బుధవారం రాత్రి గ్రామసభ నిర్వహించారు. మహిళలకు రక్షణ, పోక్సో, బాలల హక్కులు, బాల్య వివాహాల నివారణ, సైబర్ మోసాలు, ట్రాఫిక్ నిబంధనలు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం తదితరాలపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు గురైతే టోల్‌ఫ్రీ నంబరును 1930కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

12న అంగన్‌వాడీల ధర్నా

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్థానిక కలెక్టరేట్ ఎదుట ఈ నెల 12న అంగన్‌వాడీలు నిర్వహించ తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ నగరాధ్యక్షుడు బి.సోమయ్య పిలుపునిచ్చారు. స్థానిక సంఘ కార్యాలయంలో బుధవారం నగర ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. అంగన్‌వాడీ వేతనాలను పీఆర్సీకి అనుసంధానం చేయాలని, గుజరాత్ న్యాయస్థానం తీర్పునకు అనుగుణంగా జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు.

ప్రేమకు రూపం ఏసుక్రీస్తు

నాచుగుంట(ఉంగుటూరు), న్యూస్‌టుడే: ప్రేమకు ఏసుక్రీస్తు ప్రతిరూపమని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. నాచుగుంట శివారు కొత్తగూడెంలో ఉంగుటూరు పాస్టర్స్ ఫెలోషిప్(యూపీఎఫ్) ఆధ్వర్యాన గ్రాండ్ పాస్టర్స్ ఫ్యామిలీ క్రిస్మస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యూపీఎఫ్ అధ్యక్షుడు విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు సత్య ప్రకాశ్, కార్యదర్శి శాంతరాజు, కోశాధికారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ హితంతో దేశ ప్రగతి

మాట్లాడుతున్న రత్నప్రసాద్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమాజాభివృద్ధి, హితంతోనే దేశ ప్రగతి సాధ్యమవుతుందని ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. వట్లూరు బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మానవ హక్కుల చట్టంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. చట్టం మనిషికి ఆయుధం లాంటిదన్నారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. పిల్లలను సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఆయన పేర్కొన్నారు. గురుకుల పాఠశాలల సమన్వయకర్త బి.ఉమాదేవి, ప్రధానాచార్యురాలు మేరీ ఝాన్సీరాణి, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.వి.ఎన్.మునేశ్వరరావు, మాస్టర్ ట్రైనీ రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

జానంపేట(పెదవేగి), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. ఏలూరు నగరం అమీనాపేటకు చెందిన సాయికృష్ణ, వరప్రసాద్(19) శుభకార్యాలకు అలంకరణ పనులు చేస్తూ.. జీవనం సాగిస్తున్నారు. బుధవారం జానంపేటలోని స్నేహితుడి వద్దకు ద్విచక్ర వాహనంపై బయల్దేరారు. చింతలపూడి రోడ్డులోని ఎఫ్‌సీఐ ధాన్యం గోదాము సమీపాన ముందు వెళ్తున్న కారును అధిగమించే క్రమంలో ఎదురొస్తున్న మరో కారును ఢీకొన్నారు. ఈ ఘటనలో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ వరప్రసాద్ మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై హరిగోపాల్ తెలిపారు.

జూదరుల అరెస్టు

ఏలూరు నేరవార్తలు: స్థానిక సత్యనారాయణపేటలో జూదమాడుతున్నారన్న సమాచారంతో.. ఒకటో పట్టణ సీఐ సత్యనారాయణ, ఎస్సై సుధాకర్ తమ సిబ్బందితో బుధవారం రాత్రి దాడి చేశారు. అయిదుగురు జూదరులను అరెస్టు చేసి.. వారి వద్ద నుంచి రూ.13 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు.

నిందితుడికి మూణ్నెల్ల జైలు

భీమడోలు: అన్నేవారిగూడెనికి చెందిన తుంగ రాంబాబు ఇంట్లో అదే గ్రామానికి చెందిన గుర్రాల సురేశ్ 2021లో చోరీకి పాల్పడ్డారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు అప్పట్లో కేసు నమోదు చేశారు. బుధవారం న్యాయమూర్తి ఎన్.ఎస్.ప్రియదర్శిని తుది విచారణ చేపట్టారు. నేరం రుజువు కావడంతో.. నిందితుడికి మూడు నెలల జైలు, రూ.500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

గృహోపకరణాల దగ్ధం

దెందులూరు న్యూస్‌టుడే: కొవ్వలిలో విద్యుత్తు సరఫరాలో హెచ్చుతగ్గుల కారణంగా గృహోపకరణాలు దగ్ధమవుతున్నాయి. రహదారుల వెంబడి చెట్ల కొమ్మలు విద్యుత్తు తీగలకు తగిలి హెచ్చుతగ్గులు వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా అల్ప విద్యుత్తు సరఫరాతో ఓ ఇంట్లో టీవీ దెబ్బతింది. నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు చర్యలు తీసుకుంటామని ఏఈ శ్రీనివాసరావు తెలిపారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు



ర్యాలీ నిర్వహిస్తున్న వైకాపా శ్రేణులు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ.. నగరంలో వైకాపా నాయకులు బుధవారం ర్యాలీ చేపట్టారు. అగ్నిమాపక కేంద్రం కూడలిలోని రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. తొలుత పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఏడు శాసనసభ నియోజకవర్గాల్లో సేకరించిన సంతకాల సేకరణ పత్రాలను దూలంకు అందజేశారు. ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్, మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, నాయకులు కారుమూరి సునీల్ కుమార్, వెంకట రమణ, జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పోలవరం

•పోలవరం •చింతలపూడి

లక్ష్యాల సాధనకు కృషి చేయండి: ఏఎస్పీ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థినులు చిన్ననాటి నుంచే భవిష్యత్తు లక్ష్యాలను నిర్ణయించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని ఏఎస్పీ సుస్మిత అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని డా.బీ.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్య అనేది భవిష్యత్తును మార్చే శక్తి అని, నేడు బాలికలు, మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారన్నారు. కఠోర శ్రమ, లక్ష్యం, కృషి తోడైతే విజయం సొంతమవుతుందన్నారు. సీఐ ఎంవీ సుభాశ్, ఎస్సై వీరప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

డ్రెయిన్ పనులు ప్రారంభం

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం పంచాయతీ పరిధిలో జడ్పీ నిధులు రూ.50 లక్షలతో పలు చోట్ల డ్రెయిన్ల నిర్మాణ పనులు బుధవారం ప్రారంభించారు. ప్రధాన రహదారి వెంబడి, రింగ్‌బండ్‌ను అనుకుని డ్రెయినేజీలు కడుతున్నారు. మొత్తం 11 చోట్ల డ్రెయిన్ నిర్మిస్తున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గంగరాజు తెలిపారు.

ధనుర్మాస ఉత్సవాలకు ఏర్పాట్లు

మండపాన్ని శుభ్రం చేస్తున్న సిబ్బంది

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 16 నుంచి జరిగే ధనుర్మాస ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం పాదుకా మండపం దగ్గర ఉన్న ధనుర్మాస మండపాన్ని కడిగి శుభ్రం చేశారు. ఇందులో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. అలాగే పాదుకా మండపాన్ని సైతం శుభ్రం చేశారు.

ట్యాంకంత నిర్లక్ష్యం!

పరిశీలన

- శిథిలమై, అధ్వానంగా మంచినీటి పథకాలు
- కలుషిత జలంతో ప్రజల ఇబ్బందులు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, చింతలపూడి, కామవరపుకోట, వేలేరుపాడు గ్రామీణ, ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే:

గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి ట్యాంకుల నిర్వహణ అధ్వానంగా ఉంది. చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల పరిధిలోని పలు గ్రామాల్లో మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయకపోవడం, ట్యాంకులు శిథిలస్థితికి చేరడం, పైపుల లీకులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ట్యాంకును శుభ్రం చేసిన తేదీ, ట్యాంకుకు సంబంధించిన వివరాలు నమోదు చేయాల్సి ఉండగా.. ఎక్కడా కనిపించడం లేదు. 'జంగారెడ్డిగూడెం సబ్‌డివిజన్ పరిధిలోని శిథిల, మరమ్మతులకు గురైన ట్యాంకులను గుర్తించి.. ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు నివేదించాం.' అని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ సురేశ్ తెలిపారు.

జంగారెడ్డిగూడెం మండలం చల్లవారిగూడెంలోని మంచినీటి ట్యాంకు ఎప్పుడు కూలిపోతుందో అని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ట్యాంకు ఎక్కడికక్కడ బీటలువారి నీరు కారిపోతోంది. చుట్టూ నాచు పట్టి అధ్వానంగా ఉంది. మెట్ల మార్గం సైతం పాడవడంతో ట్యాంకు శుభ్రం చేసే పనులు అటకెక్కాయి.



వేలేరుపాడు మండలం వసంతవాడలో పిచ్చి మొక్కలతో ఇలా..

కామవరపుకోట మండలం తడికలపూడి ఎస్సీ కాలనీలో ఓవర్‌హెడ్ ట్యాంక్ పైకి వెళ్లే మెట్లు శిథిలమయ్యాయి. ఎప్పుడు కూలిపోతుందో తెలియని దుస్థితి. సుమారు 300 కుటుంబాలకు ఈ ట్యాంకు నీరే ఆధారం.

వేలేరుపాడు మండలం వసంతవాడలోని మంచినీటి ట్యాంకు పైపులు పాడవ్వడంతో నీరు లీకవుతున్నాయి. పరిసరాలు మురుగుతో దర్శనమిస్తోంది. దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు వాపోతున్నారు. క్లోరినేషన్ కూడా సరిగా చేయడంలేదు.

చింతలపూడి మండలం పాతిమాపురంలోని మంచినీటి ట్యాంకు పూర్తిగా పాడైంది. మెట్లు శిథిలం కావడంతో సిబ్బంది పైకి వెళ్లి శుభ్రం చేసేందుకు వీలులేకుండా ఉంది. సుమారు 200కు పైగా కుటుంబాలకు ఈ ట్యాంకు నుంచే నీరు సరఫరా చేస్తున్నారు.

ద్వారకాతిరుమల మండలం ఐఎస్ రాఘవాపురం కాలనీ, పి.కన్నాపురం శివారు చిన ఎగ్గేపల్లిలోని మంచినీటి ట్యాంకులు అధ్వాన స్థితిలో ఉన్నాయి. ట్యాంకుకు పైభాగంలో మూతలు లేకపోవడంతో చెత్తాచెదారాలు చేరుకుని నీరు అపరిశుభ్రంగా మారుతున్నాయి.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ? లక్కవరంలో పోలీస్‌స్టేషన్ సమీపంలోని మురుగు కాలువలు అధ్వానంగా మారాయి. తీవ్ర దుర్వాసన వస్తోంది. - **రాజేశ్, లక్కవరం**

✔ చర్యలు తీసుకుంటాం. - **కొండలరావు, కార్యదర్శి**

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ? కొయ్యలగూడెంలో పందుల సంచారం ఎక్కువగా ఉంది. ఇళ్ల మధ్య తిరుగుతూ పరిసరాలను పాడు చేస్తున్నాయి. ఇబ్బంది పడుతున్నాం. - **బాపూజీ, కొయ్యలగూడెం**

✔ పందుల పెంపకందారులను హెచ్చరిస్తాం. పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - **జగదీశ్ విశ్వనాథ్, పంచాయతీ కార్యదర్శి**

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? మోడల్ కాలనీ శివారు చెరువు గట్టుపై ఉన్న కాలనీలో తాగునీటి సక్రమంగా సరఫరా కావడంలేదు. పక్క వీధుల్లోకి వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నాం. - **ఆదియ్య, స్థానికుడు**

✔ తాగునీటి సరఫరాకు ఆటంకాలు తొలగించి పరిశుభ్రమైన తాగునీటిని సరఫరా చేస్తాం. - **రాంబాబు, కమిషనర్**

రేవు శుభ్రం

స్పందనకు వందనం

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం పంచాయతీ పరిధిలోని ఆంజనేయస్వామి గుడి రేవు చెత్తతో అధ్వానంగా ఉందని బుధవారం 'ఈనాడు'లో 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికతో ప్రచురితమైన సమస్యకు పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ స్పందించి సిబ్బందిని పంపి రేవు శుభ్రం చేయించారు.

ప్రగతే ధ్యేయంగా పని చేయండి

మాట్లాడుతున్న ఎంపీపీ విజయలక్ష్మి

కామవరపుకోట, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధిలో అధికారులు శ్రద్ధగా పని చేయాలని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి అన్నారు. బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. పలు ప్రభుత్వ శాఖల అధికారులు అభివృద్ధి పనులు వివరించారు. ప్రజాప్రతినిధులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాల సమాచారం తెలియజేయడం లేదని సీడీపీవో బ్యూలాను వీరిశెట్టిగూడెం సర్పంచి రామ్మోహన్‌రావు ప్రశ్నించారు. సెంటర్లలో పిల్లల నమోదుకు రికార్డుల్లో చేస్తున్న నమోదుకు తేడా ఉంటుందన్నారు. అవినీతికి పాల్పడకుండా పేదలకు పంపిణీ జరిగేలా చూడాలన్నారు. ఉద్యానవన శాఖ అధికారిణి రత్నమాల మాట్లాడుతూ.. కోకో సాగు అభివృద్ధికి ప్రభుత్వం రాయితీలు అందిస్తోందన్నారు. జడ్పీటీసీ సభ్యుడు కడిమి రమేశ్, ఎంపీడీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించండి

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: రైతుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ నాయకులు చింతలపూడి తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకుడు బాబు మాట్లాడుతూ.. వరి, మొక్కజొన్న, పత్తి పంటలకు మద్దతు ధర ప్రకటించాలన్నారు. కౌలు రైతులకు ప్రభుత్వ సాయం అందించాలన్నారు.

పాఠశాలకు వితరణ

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: ఐడీబీఐ బ్యాంకు జంగారెడ్డిగూడెం శాఖ ఆధ్వర్యంలో ములగలంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు బీరువా, కంప్యూటర్, బెంచీ, కలర్ ప్రింటర్, సౌండ్ సిస్టం, కుర్చీలను బుధవారం వితరణగా అందించారు. బ్యాంకు రీజినల్ హెడ్ కన్వదేవ్ దాసు, జంగారెడ్డిగూడెం శాఖ హెడ్ సూర్యవరప్రసాద్, రీజనల్ కో-ఆర్డినేటర్ సతీశ్, సూర్య కళాశాల అధినేత శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు జి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు, శ్రీనివాసులు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. బయ్యనగూడెం నుంచి గోపాలపురం మండలం రేగులకుంట వెళ్లే రహదారి నిర్మాణ పనులను ఆయన బుధవారం ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సుమారు దశాబ్ద కాలంగా అభివృద్ధికి నోచుకోని ఈ రహదారి నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి.. సంక్రాంతి కల్లా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ అధ్యక్షుడు పారేపల్లి రామారావు, జనసేన మండల అధ్యక్షుడు తోట రవి, తెదేపా మండలాధ్యక్షుడు పారేపల్లి నరేశ్, వామిశెట్టి మధు, దాకరపు మధు, సుకర రాజేశ్ మద్దు తేజ పాల్గొన్నారు.

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో సమకూర్చిన సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యావంతులు కావాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచించారు. కొయ్యలగూడెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అమెరికాలో ఉంటున్న ప్రవాస భారతీయుల దాతృత్వంతో బూసరాజుపల్లి గిరిజన గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లు, నిర్మించిన సీసీ రహదారులు, కాన్ఫరెన్స్ హాల్ తదితరాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఐటీడీఏ పీవో రాములు నాయక్, రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ కల్యాణ చక్రవర్తి, క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ దత్తా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో ఎమ్మెల్యే మొక్క నాటారు. విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

ఉపాధి అవకాశాలు వినియోగించుకోండి

మాట్లాడుతున్న శ్రీలత

చింతలపూడి, న్యూస్‌టుడే: నాటు సారా తయారీ విడనాడి ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని అబ్కారీ, మద్య నిషేధ శాఖ జిల్లా డిప్యూటీ కమిషనర్ శ్రీలత అన్నారు. నవోదయం 2వో కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన పాత ముద్దాయిలకు లింగపాలెం మండల పరిషత్తు కార్యాలయంలో ఎక్సైజ్ అధికారులు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో నాటు సారా తయారీ, అమ్మకంలో భాగమై ఇప్పుడు ఆ వృత్తిని విడనాడిన వ్యక్తులకు వివిధ స్వయం సమృద్ధి పథకాల ద్వారా జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సమాజంలో గౌరవప్రదమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమం ద్వారా స్త్రీనిధి, ఉన్నతి తదితర ప్రభుత్వ పథకాల ద్వారా రుణాలను మంజూరు చేస్తామన్నారు. అవసరమైన వ్యక్తులు ఎక్సైజ్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు. ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ప్రభుకుమార్, ఎక్సైజ్ సీఐ అశోక్, ఎంపీడీవో కె.వాణి, ఎక్సైజ్ ఎస్సైలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి అవసరం

చింతలపూడి, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు విద్యార్థుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని రాఘవాపురం పీఏసీఎస్ అధ్యక్షుడు మాటూరి వెంకట్రామయ్య అన్నారు. రాఘవాపురంలోని ఆదర్శ పాఠశాలలో సత్తుపల్లికి చెందిన న్యూస్టార్ పిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడియాట్రీషియన్ రామల సురేశ్ ఆధ్వర్యంలో 300 మంది చిన్నారులను పరీక్షించారు. వీరిలో అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

రహదారి నిర్మాణానికి నిధుల మంజూరు

పోలవరం, న్యూస్‌టుడే: రేపల్లెవాడ-పోలవరం ర.భ.శాఖ రహదారికి ఎట్టకేలకు మోక్షం లభించనుంది. ఈ రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేశారు. ఈ మార్గం గోతుల మయం కావడంతో స్థానికులతో పాటు దూరప్రాంతాల నుంచి వచ్చే వారు ఇబ్బందులు పడేవారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడి గాయాలపాలైన ఘటనలున్నాయి. ఈ విషయమై జంగారెడ్డిగూడెం ర.భ.శాఖ డీఈ హరికృష్ణ మాట్లాడుతూ.. ట్రైబల్ ఉప ప్రణాళికలో రేపల్లెవాడ నుంచి ఇటుకలకోట వరకు ఏడు కిలోమీటర్ల పొడవునా తారు రోడ్డు నిర్మాణానికి రూ.3.30 కోట్లు మంజూరు చేశారని, టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. మిగిలిన 2.50 కిలోమీటర్లకు ప్రతిపాదనలు పంపుతామని, నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ సీనియర్ నాయకుడు ఎండీ మునీర్ డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర సమితి సభ్యుడు కారం దారయ్య, మండల కార్యదర్శి బాడిశ రాము తదితరులు పాల్గొన్నారు.

చోరీ సొత్తు అప్పగింత

బంగారు వస్తువులు అందిస్తున్న ఏఎస్పీ సుస్మిత

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ఇంట్లోకి చొరబడి వృద్ధ దంపతులను కొట్టి బంగారం, వెండి వస్తువులను దొంగిలించిన కేసుకు సంబంధించి చోరీ సొత్తును బాధిత కుటుంబానికి పోలీసులు అందించారు. ఈ మేరకు జంగారెడ్డిగూడెం పోలీస్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి ఏఎస్పీ సుస్మిత వివరాలు వెల్లడించారు. జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామానికి చెందిన వందనపు రుక్కయ్య, లక్ష్మీ అంజకుమారి ఇంట్లో నిద్రిస్తుండగా.. ఈ ఏడాది సెప్టెంబర్ 23న అర్ధరాత్రి ముగ్గురు దొంగలు ఇంట్లోకి చొరబడి వారిని కొట్టి 40 కాసుల బంగారం, రెండు కిలోల వెండిని చోరీ చేశారు. ఈ కేసులో ఆ ముగ్గురు నిందితులతో పాటు సహకరించిన మరో ఇద్దర్ని పోలీసులు అరెస్టు చేసి కటకటాలకు పంపారు. అయితే వీరి వద్ద స్వాధీనం చేసుకున్న బంగారు, వెండి వస్తువులను జంగారెడ్డిగూడెం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఉత్తర్వుల మేరకు బుధవారం బాధితులు రుక్కయ్య, అంజకుమారి దంపతులకు ఏఎస్పీ అందించారు. సీఐ సుభాశ్, లక్కవరం, జంగారెడ్డిగూడెం ఎస్సైలు జబీర్, వీరప్రసాద్, ఏఎస్సై భాస్కరరావు సిబ్బంది పాల్గొన్నారు.

కాలనీకెళ్లి.. కష్టాలు చూసి..

'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్ విత్ కమిషనర్

ఈనాడు మీతోడు

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి పట్టణం 8 వార్డులో 'ఈనాడు' ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వాక్ విత్ కమిషనర్ కార్యక్రమంలో కమిషనర్ రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులతో మాట్లాడుతూ.. సమస్య ఏదైనా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందిస్తానని, అందరినీ కలుస్తానని, అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఆర్కే నగర్, ప్రధాన రహదారి వెంబడి నడుస్తూ.. ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆర్కేనగర్, బోసు బొమ్మ కూడలిలో దోమలు, మురుగుతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీ శివారులో వీధి దీపాలు, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

? **సమస్య:** ఆర్కేనగర్‌లో వీధులన్నీ ఇరుకుగా ఉన్నాయి. చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఎదురుగా వాహనాలు వస్తే తప్పించే మార్గం ఉండటం లేదు. రహదారులు వెడల్పు చేయాలి.
- నారాయణరావు, వ్యాపారి

? ప్రధాన రహదారికి ఇరువైపులా దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. సాయంత్ర వేళల్లో ఆ ప్రాంతాల్లో రద్దీగా ఉంటోంది. ఆక్రమణలు తొలగించాలి.
- కుమార్, ఆర్కేనగర్

స్థానికులతో మాట్లాడుతున్న రాంబాబు

? ఆర్కేనగర్ శివారులో తాగునీటి పైపులైన్లు లీకవుతున్నాయి. ఫలితంగా నీరు కలుషితమవుతోంది. వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. **- విజయలక్ష్మి, గృహిణి**

? ఆర్కేనగర్, వద్రుగూడెం మధ్య చాలా చోట్ల వీధి దీపాలు లేవు. ఉన్న కొన్ని వెలగడం లేదు. దీంతో రాత్రి వేళల్లో ఇబ్బంది పడుతున్నాం. **- బుచ్చిబాబు, వద్రుగూడెం**

? వద్రుగూడెం, వైఎస్సార్ కాలనీలో డ్రెయినేజీలు లేక నివాసాల్లో వాడుకునే నీటితో పాటు వరదనీరు రహదారులపై పారుతోంది. పట్టణంలో డ్రెయినేజీల అవసరం చాలా ఉంది. నిర్మించండి.
- ముత్యాలరావు, యువకుడు

? ఆర్కేనగర్, వద్రుగూడెం, భట్టువారిగూడెంలో డ్రెయినేజీ వ్యవస్థ అంతంతమాత్రంగానే ఉంది. రోజుల తరబడి మురుగునీరు నివాసాల మధ్య నిలుస్తోంది. దోమలు విజృంభిస్తున్నాయి. **- రాణి, గృహిణి**

పరిశీలించి.. అన్నీ పరిష్కరిస్తాం..

'వీధి దీపాలు, డ్రెయినేజీ, తాగునీటి సమస్యలు పరిష్కరిస్తాం. కాలనీల్లో మురుగు నిల్వకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. ఆర్కేనగర్‌లో ఆక్రమణలు తొలగిస్తాం. దోమల నివారణకు మందు పిచికారీ చేయిస్తాం. కాలనీల్లోని అన్నీ సమస్యలు పరిష్కరిస్తాం.' అని కమిషనర్ రాంబాబు తెలిపారు.

విద్యార్థుల ప్రదర్శన

పౌరుల రక్షణకే హక్కులు

కామవరపుకోట, న్యూస్‌టుడే: మానవులంతా ఒక్కటే, ప్రతి ఒక్కరికి సహజ సిద్ధమైన గౌరవం, శాశ్వత హక్కులు ఉంటాయని హైకోర్టు అడ్వకేట్ టి.శ్రీనివాసరావు తెలిపారు. మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకుని బుధవారం ఆడమిల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో చట్టాల ప్రాముఖ్యతను వివరించారు. తమ హక్కులకు భంగం వాటిల్లితే బాధితులు మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించవచ్చన్నారు. అనంతరం అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రిన్సిపల్ మల్లేశ్వరరావు, అధ్యాపకులు శ్రీనివాసరావు, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

సౌర విద్యుత్తుతో అదనపు ఆదాయం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: గృహ విద్యుత్తు వినియోగదారులంతా సోలార్ పవర్‌ను వాడటంతో విద్యుత్తు బిల్లులు తగ్గించుకోవడంతో పాటు అదనపు ఆదాయం పొందవచ్చని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంలో ఆదర్శ గ్రామంగా ఎంపికైన యర్రంపేటలో బుధవారం సాయంత్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమడుగు రవికుమార్, సొసైటీ అధ్యక్షుడు దుగ్గిరాల బోస్ తదితరులు పాల్గొన్నారు.

పోలవరంలో వాహన తనిఖీలు

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం ఏటిగట్టు సెంటర్‌లో బుధవారం సాయంత్రం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేకుండా, గతంలో అపరాధ రుసుం విధించినా.. నేటికీ కట్టని వాహనదారులను గుర్తించి వారి నుంచి రుసుం వసూలు చేయడంతో పాటు అయిదు వాహనాలపై చలనాలు రాసినట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

అధిక కట్నం తేవాలంటూ వేధింపులు

పోలవరం, న్యూస్‌టుడే: ఆడపిల్ల పుట్టిన తరువాత అధిక కట్నం కోసం భర్తతో పాటు అత్తమామలు వేధిస్తున్నారంటూ ఎల్ఎన్డీపేట గ్రామానికి చెందిన కొడమంచిలి చంద్రదీపిక ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితులు, పోలీసుల కథనం ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి గ్రామానికి చెందిన అరుణ్‌కుమార్ హైదరాబాద్‌లోని ఫార్మా కంపెనీలో హెచ్ఆర్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు రూ.పది లక్షలు కట్నం, కాసు ఉంగరం, ఆడపడుచు కట్నం రూ.50వేలు ఇచ్చి చంద్రదీపికతో 2024లో వివాహం చేశారు. వీరు హైదరాబాద్‌లో కాపురం పెట్టారు. పాప పుట్టిన నాటి నుంచి అరుణ్‌కుమార్ మరో రూ.2 లక్షలు కట్నం తీసుకురావాలంటూ చంద్రదీపికను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నాడు. ఆయన కుటుంబ సభ్యులు సైతం ఇబ్బంది పెడుతున్నారని చంద్రదీపిక బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

విద్యుత్తు విజిలెన్స్ దాడులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం విద్యుత్తు డివిజన్ పరిధిలోని పలు సబ్ స్టేషన్ల పరిధిలో మంగళ, బుధవారాల్లో నిర్వహించిన దాడుల్లో 19 అనధికారిక విద్యుత్తు సర్వీసులు గుర్తించినట్లు ఈఈ పీర్ అహ్మద్ తెలిపారు. వీరు చేస్తున్న విద్యుత్తు చౌర్యంపై కేసులు నమోదు చేశామన్నారు. రూ.2.10లక్షల అపరాధ రుసుం విధించినట్లు చెప్పారు. విజిలెన్స్ అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలు ఈ తనిఖీలు జరిపాయన్నారు.

తీగ, దుంప జాతి పంటల సాగుతో లాభాలు

పంటను పరిశీలిస్తున్న రిసోర్స్‌పర్సన్లు

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: రైతులు తీగ, దుంప జాతులకు చెందిన పంటలను సేంద్రియ పద్ధతిలో సాగు చేసి నాణ్యమైన దిగుబడులతో మంచి ఆదాయం సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయ విభాగ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బి.వెంకటేశ్ సూచించారు. జిల్లాలోని పలువురు రిసోర్స్‌పర్సన్ల బృందంతో కలిసి జీలుగుమిల్లి మండలం అంకన్నగూడెం గ్రామాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఇక్కడ రైతులు సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న పలు రకాల తీగ, దుంప జాతి పంటలను పరిశీలించారు.

'టెట్' నుంచి మినహాయించండి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.సుభాషిణి, ఆర్.రవికుమార్ విజ్ఞప్తి చేశారు. స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్‌ను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు.

చెరువు కట్టే.. రోడ్డంట..

కామవరపుకోట పంచాయతీ కొమ్ముగూడెం వెళ్లాలంటే గుర్రాల చెరువు, అమ్మగారి కుంట రెండు చెరువుల గట్ల మీదుగా ప్రయాణించాలి. గుంతలు పడి, అండలు జారిన చెరువు గట్ల మీదుగా.. చేసే కిలోమీటరు ప్రయాణం ప్రమాదకరంగా మారింది. వర్షాకాలం బురద కారణంగా వాహనాలు ప్రమాదాలకు గురవుతుంటాయి. చాలా చోట్ల గట్టు ఇరుకుగా ఉండి ఎదురెదురుగా వాహనాలు వస్తే.. తప్పుకొనే యత్నంలో చెరువులోకి పడిపోయే ప్రమాదం ఉంది. గతంలో ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి. నూతన రహదారి నిర్మించి అవస్థలు తీర్చాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కామవరపుకోట**

ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ఐటీడీఏ యాజమాన్యపు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వెంటనే వేతనాలు చెల్లించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.సతీశ్ కోరారు. పదో తేదీ వచ్చినా ఇంతవరకు వేతనాలు చెల్లించకపోవడంతో ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలలుగా ఇదే విధంగా జాప్యం అవుతోందన్నారు.

కొత్త జిల్లాలో కలపాలని విజ్ఞప్తి

టి.నరసాపురం, న్యూస్‌టుడే: పోలవరం నియోజకవర్గంలోని ఎస్టీ మండలాలు, మైదాన ప్రాంతంలోని షెడ్యూల్ గ్రామాలను పోలవరం జిల్లాలో కలపాలని జేఏసీ నాయకుడు నిరీక్షణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం మర్రిగూడెం సచివాలయంలో వినతిపత్రం అందజేశారు.

క్రీడా దుస్తులు, సామగ్రి అందజేత

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: తెదేపా పట్టణ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిశోర్ జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడాకారులు ఇద్దరికి క్రీడా దుస్తులు, క్రీడా సామగ్రిని బుధవారం అందజేశారు. రగ్బీ జాతీయ పోటీలకు ఎంపికైన దివ్య, వాలీబాల్ జాతీయ పోటీలకు ఎంపికైన రామ్ చైతన్యలకు కిశోర్ వాటిని అందించారు. ప్రధానోపాధ్యాయుడు సోమశేఖర్, పీఎంసీ ఛైర్మన్ చిక్కాల సత్యనారాయణ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెండు నియోజకవర్గాలు కలిసుంటేనే ప్రయోజనం

కుక్కునూరు, న్యూస్‌టుడే: రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటవుతున్న పోలవరం జిల్లాలో ఏలూరు జిల్లాలోని మన్యం మండలాలు, మైదాన ప్రాంతంలోని ఆదివాసీ గ్రామాలను కలపాలని ఆదివాసీ సత్యాగ్రహ యాత్ర డిమాండ్ చేసింది. ఆ యాత్ర బుధవారం కుక్కునూరు మండలంలోని పలు గ్రామాల్లో సాగింది. ఈ సందర్భంగా సత్యాగ్రహ రథసారథి రామారావు దొర మాట్లాడుతూ.. రంపచోడవరం, పోలవరం నియోజకవర్గాలు రెండు ఒకే భావస్వారూప్యం గల ప్రాంతాలన్నారు. ఎక్కువ శాతం గిరిజన జనాభా ఉన్న ఈ రెండు నియోజకవర్గాలు ఒక జిల్లాగా ఏర్పాటువడంతో ఆదివాసీలకు పలు ప్రయోజనాలు చేకూరతాయన్నారు.



పీవోకు విస్తర్లు అందజేస్తున్న మహిళలు

విస్తర్ల తయారీ యంత్రం మంజూరుకు వినతి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: అడ్డాకులతో భోజనం విస్తర్లు, ప్రసాదం కప్పులు తయారీలో శిక్షణ పొందిన తమకు యంత్రం మంజూరు చేయాలని వేలేరుపాడు మండలం మేడేపల్లికి చెందిన వన్‌ధన్ వికాస కేంద్రం శబరి బృందం గిరిజన మహిళలు కోరారు. ఈ మేరకు కేఆర్‌పురం ఐటీడీఏలో బుధవారం గిరిజన దర్బార్‌లో పీవో రాములు నాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. వీరు తయారు చేసిన విస్తర్లు, కప్పులను చూపించారు. ఆర్అండ్ఆర్, తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గిరిజన దర్బార్‌లో పలువురు వినతులు అందజేశారు.

'వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు'

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదని, చింతలపూడి నియోజకవర్గంలో ఇప్పటివరకు 50 వేల మంది నుంచి సంతకాలు సేకరించామని వైకాపా నియోజకవర్గ కన్వీనర్ విజయరాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజల నుంచి సేకరించిన సంతకాలను బుధవారం ఏలూరులో పార్టీ జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావుకు అందజేశామన్నారు.

15న ఏలూరులో ప్రదర్శన

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: వైకాపా నిర్వహించిన కోటి సంతకాల సేకరణ పూర్తయిందని, ఈ సందర్భంగా ఈ నెల 15న ఏలూరులో నిర్వహించనున్న జిల్లా స్థాయి ప్రదర్శనను విజయవంతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనరు, మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ స్థాయిలో కొయ్యలగూడెంలో జరిగిన కోటి సంతకాల ప్రదర్శనలో బుధవారం ఆయన పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది
ఏలూరు జిల్లా, కామవరపుకోట మండలం వీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన కాసరనేని రాజేష్ S/o మల్లికార్జునరావు అను నాకు సంబంధించిన గుంటుపల్లి గ్రామంలో RS No: 257/1C లో ఎ.4.06 సెంట్లు పొలం ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ నెం: 410/2015 తేది: 11-03-2015 ది.2-12-2025 తేదీన ఇంటి వద్ద నుండి జంగారెడ్డిగూడెం వస్తుండగా కామవరపుకోట - తడికలపూడి మధ్యలో పడిపోయినది. కావున ఎవరికైనను దొరికిన యెడల క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు.
79956 13899

(c) eenadu

నేడు డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల ఆటల పోటీలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల ఆటల పోటీలు ఈనెల 11, 12 తేదీల్లో నూజివీడు ఎస్ఆర్ఆర్.పాఠశాల, అన్నవరం క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు ఎస్ఆర్ఆర్.పాఠశాల ప్రధానోపాధ్యాయిని పుష్పలత తెలిపారు. బుధవారం పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న వివిధ క్రీడల ఏర్పాట్లను వ్యాయామోపాధ్యాయులతో కలిసి పరిశీలించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

సంతోషపురం (కలిదిండి), న్యూస్‌టుడే: ఇండియన్ ఆర్మీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు మద్దిరాల జోజిబాబు ఆధ్వర్యంలో మీనాక్షి ప్రాథమిక కంటి ఆసుపత్రి సౌజన్యంతో సంతోషపురంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 120 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. సర్పంచి దోనాద్రి నాగలక్ష్మి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నూజివీడు

•నూజివీడు •కైకలూరు

బాల్య వివాహాలు నేరం

ముసునూరు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేయడం నేరమని ఏలూరు జిల్లా మ్యారేజ్ జిల్లా కోఆర్డినేటర్ వినోద్ అన్నారు. బుధవారం ముసునూరు మండలం గోపవరం ఆర్మీనియన్ సెయింట్ యూనియన్ పాఠశాలలో ప్రిన్సిపల్, రెవరెండ్ ఫాదర్ జేమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సహకారానికి- వంద రోజుల ప్రణాళిక పేరిట ప్రతిజ్ఞ చేయించారు.

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

కలిదిండి, న్యూస్‌టుడే: మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని కైకలూరు సీనియర్ సివిల్ జడ్జి వీవీఎస్ఎస్ లక్ష్మి సూచించారు. కలిదిండిలోని సుగుణ డిగ్రీ కళాశాలలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగా మానవ హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల వైస్ ప్రెసిడెంట్ ఫాదర్ రాజబాబు, ప్రిన్సిపల్ తట్టుగోళ్ల వెంకటేశ్వరరావు, న్యాయవాదులు పత్తి ప్రసన్నకుమార్, పిచ్చుకల పవన్‌కాంత్, ఏఎస్సై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి లక్ష్మి

అన్యాయం ఎక్కడ జరిగినా ప్రశ్నించండి.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: అన్యాయం ఎక్కడ జరిగినా ఎదిరించి తప్పు అని ప్రశ్నించాలని నూజివీడు రెండో అదనపు జూనియర్ సివిల్‌జడ్జి కె. శ్రావణి సూచించారు. బుధవారం హ్యూమన్ రైట్స్ డేను పురస్కరించుకుని శారద డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ మానవ హక్కుల గురించి మనకు ఎక్కడైనా ప్రశ్నించే హక్కు ఉంటుందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఐ.సత్యప్రకాష్, అడ్వకేట్ ఎస్‌కేడీ.ప్రసాద్, కళాశాల అధినేత కె.శంకరరావు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న న్యాయమూర్తి శ్రావణి

బాల్ పట్టుకుంటే గోల్ వేయాల్సిందే!

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఈ క్రీడాకారులు బాల్ పట్టారంటే గోల్ వేసి పాయింట్ సాధించాల్సిందే. ఇందుకోసం నిత్యం కఠోర సాధన చేస్తుంటారు. నూజివీడు వీజీఏపీలో శిక్షణ పొంది వారు నాగరాజు పర్యవేక్షణలో తర్ఫీదు పొందుతున్నారు. రాష్ట్ర స్థాయి వరకు జరిగిన వివిధ పోటీల్లో అనేక పతకాలు సాధించి పలువురి ప్రశంసలు అందుకున్నారు. వారు సాధించిన విజయాలు, భవిష్యత్తు లక్ష్యాలను గురించి ఇలా వివరించారు.

సాధనలో క్రీడాకారులు

బాస్కెట్ బాల్‌లో రాణిస్తున్న క్రీడాకారులు

క్రీడా కోటాలో ఉద్యోగం

క్రీడల కోటాలో ఉద్యోగం సాధించే లక్ష్యం. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచి సాధన చేస్తున్నా. ఇప్పటికే స్కూల్ గేమ్స్, అసోసియేషన్ గేమ్స్, మినీ అసోసియేషన్‌లలో ఆడా. జాతీయ స్థాయిలో మధ్యప్రదేశ్‌లో జరిగే పోటీలకు హాజరవుతున్నా. - కె.డానియేల్ న్యాష్

ఆర్మీలో సేవలందించాలని..

తొమ్మిదో తరగతి చదువుతున్నా. ఐదో తరగతి నుంచి బాస్కెట్‌బాల్ ఆడటం మొదలు పెట్టా. అండర్ 14 విభాగంలో పలు పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు, ఇతర పతకాలను కైవసం చేసుకున్నా. జాతీయ స్థాయిలో మధ్యప్రదేశ్‌లో జరిగే బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యా. ఆర్మీలో చేరి దేశానికి సేవ చేయడమే నా లక్ష్యం.

జాతీయ స్థాయి పోటీలకు కెప్టెన్‌గా..

నేను 8వ తరగతిలో ఉండగా నా హైట్‌ను చూసి బాస్కెట్ బాల్ ఆడితే బాగుంటుందని కోచ్ ప్రోత్సహించారు. మార్టేరులో అండర్ 17 విభాగంలో నిర్వహించిన పోటీల్లో ప్రథమ స్థానం సాధించా. యూత్ పోటీల్లో పాల్గొన్నా. మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు కెప్టెన్‌గా ఎంపికయ్యా. ఆర్మీలో ఉద్యోగ సాధనే నా లక్ష్యం. - పి.రేవంత్



నిత్యం సాధన చేస్తున్నా



అండర్ 14, 17 పోటీల్లో జట్టు సభ్యులతో కలిసి విజయకేతనం ఎగురవేశా. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యా. పోలీసు శాఖలో ఉద్యోగ సాధనే లక్ష్యం. ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా సాధన చేస్తున్నా. - బి.శ్రీహరినాథ్

ఉపన్యసించి.. బహుమతులు గెలిచి

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో శారద జూనియర్ కళాశాలలో బుధవారం 'కృత్రిమ మేధ భవిష్యత్తు తరాల్లో తెచ్చే మార్పులు' అనే అంశంపై ఉపన్యాస పోటీ నిర్వహించారు. ఎం.బెస్లీషాలోమ్(ఇంటర్ ప్రథమ బైపీసీ), వి.లావణ్య(ఇంటర్ ప్రథమ హెచ్ఈసీ), ఎం.సాయి సంజన(ప్రథమ ఎంపీసీ)లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ నాగబాబు, అధ్యాపకులు జి.దేవకుమార్, ఎం.వేణు బహుమతులు అందించారు.

శారద కళాశాలలో విజేతలతో ప్రిన్సిపల్ నాగబాబు తదితరులు

నూజివీడులోని బాలికోన్నత పాఠశాలలో 'విద్యార్థులపై సెల్ ఫోన్ ప్రభావం' అనే అంశం పై ఉపన్యాస పోటీ నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను వరుసగా పి.దక్షిత సోనాక్షి(9వ తరగతి), జి.దర్శనీనాయుడు(9వ తరగతి), బి.అర్చన నాయక్ (8వ తరగతి) దక్కించుకున్నారు. కార్యక్రమాన్ని వ్యాయామోపాధ్యాయులు సరళ, స్వప్న పర్యవేక్షించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని బి.అనూరాధ బహుమతులు అందించారు.

అంగన్‌వాడీలకు కొత్త చరవాణులొచ్చేశాయ్!

నూజివీడు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు పోషణ్ ట్రాకర్, బాల సంజీవని యాప్‌లలో పలు వివరాలు ప్రతి రోజూ నమోదు చేయాల్సి ఉంటుంది. గత వైకాపా ప్రభుత్వం ఇచ్చిన 4జీ చరవాణుల్లో వివరాలు నమోదుకు ఫోన్ల వేగం సరిపోక తరచూ మొరాయించేవి. దీంతో వారి విధులకు ఆటంకాలు ఏర్పడేవి. మరోవైపు ఇంటింటా సరకుల పంపిణీ (టీహెచ్ఆర్), పిల్లల హాజరు, బరువు, ఎత్తు కొలతల నమోదు తదితర రోజువారీ ప్రక్రియ ఆగిపోయేది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలకు ఖరీదైన 5జీ చరవాణులు అందించనుంది. నూజివీడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని 319 మంది కార్యకర్తలకు చరవాణులు వచ్చాయి. వాటిని ఈనెల 11 నుంచి పంపిణీ చేయనున్నట్లు ఐసీడీఎస్ సీడీపీవో విజయకుమారి తెలిపారు.

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు: మంత్రి

ముసునూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. బుధవారం ముసునూరు మండలం గుళ్లపూడి, ముసునూరు గ్రామాల్లో రూ.1.54 కోట్లతో యాదవుల కమ్యూనిటీ హాలు, సీసీ రోడ్లు, జలజీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే ఎన్నో విజయాలు సాధించామన్నారు. కూటమి ప్రభుత్వంలో రోడ్ల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అనంతరం ముసునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వైద్య సిబ్బంది మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆసుపత్రికి కావాల్సిన మౌలిక సదుపాయాలను సమకూరుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు గద్దె రఘు, తోట శ్రీనివాసరావు, గార్లపాటి నరసింహారావు, కొండేటి బాబీ పాల్గొన్నారు.

సామాజిక భవనం శంకుస్థాపనలో పాల్గొన్న పార్థసారథి

యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రదర్శన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలోని యూటీఎఫ్ ఆధ్వర్యంలో నూజివీడు పట్టణంలో బుధవారం ప్రదర్శన నిర్వహించారు. టెట్‌ను రద్దు చేయాలని కోరుతూ నూజివీడు సబ్‌కలెక్టరుకు మెమోరాండం అందించారు. ఉపాధ్యాయులు బి.అనూరాధ, చెన్నారావు, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో విధిగా తనిఖీలు చేయండి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు డివిజన్ పరిధిలో ఉన్న పరిశ్రమల్లో విధిగా తనిఖీలు నిర్వహించాలని పరిశ్రమల శాఖ అధికారులను నూజివీడు సబ్‌కలెక్టరు బి.వినూత్న ఆదేశించారు. పరిశ్రమల్లో అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం నూజివీడులోని సబ్‌కలెక్టరు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పరిశ్రమ అగ్నిమాపక పరికరాల ఏర్పాటుతో పాటు పరిసర గ్రామాల ప్రజలతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. పరిశ్రమలు గ్రామాలకు ఎంత దూరంలో ఉన్నాయో ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఆరునెలలకు ఒక సారి మాక్ డ్రిల్ నిర్వహించాలన్నారు. ప్రతి నెల రెండో బుధవారం సబ్‌కలెక్టరు కార్యాలయంలో సమావేశం నిర్వహించాలని పరిశ్రమల శాఖ అధికారికి సూచించారు. గైర్హాజరైన పోలీసుల అధికారుల విషయంపై జిల్లా ఎస్పీకి ఒక లేఖ ద్వారా సమాచారం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ కె.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వినూత్న

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

కైకలూరు, న్యూస్‌టుడే: వ్యవసాయశాఖ ఇంటర్నల్ స్క్వాడ్ అధికారులు బుధవారం కైకలూరులోని పలు ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. కేఆర్.పురం ఏడీఏ బుజ్జిబాబు ఆధ్వర్యంలో తనిఖీ బృందం దుకాణాల్లో నిల్వలు, గోదాముల అనుమతులు, క్రయ, విక్రయాలకు సంబంధిచిన దస్త్రాలను పరిశీలించారు. ఈ-పోస్ యంత్రంలో నిల్వలు, గోదాముల్లో నిల్వలో వ్యత్యాసాలను క్షుణ్నంగా తనిఖీలు చేశారు. ఈక్రమంలో పలు దుకాణాల్లో ఫారం 'ఓ' లేని కారణంగా 14.8 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారు. ప్రతి దుకాణం వద్ద స్టాకు నిల్వలను ప్రదర్శిస్తూ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారిణి ఆర్.దివ్య తదితరులు పాల్గొన్నారు.

కైకలూరు: దుకాణంలో ఎరువులు, దస్త్రాలను పరిశీలిస్తున్న అధికారులు

కలిదిండి, న్యూస్‌టుడే: ఎరువుల విక్రయాల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని జంగారెడ్డిగూడెం ఏడీఏ బుజ్జిబాబు హెచ్చరించారు. కలిదిండిలోని ఎరువుల మందుల దుకాణాల్లో ఏవో విద్యాసాగర్‌తో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కొన్ని దుకాణాల్లో ఎరువుల బస్తాలపై ముద్రణ సక్రమంగా లేకపోవడంతో ఆయా కంపెనీల ఎరువుల విక్రయాన్ని నిలిపివేయాలని వ్యాపారులకు సూచించారు. తగు చర్యల నిమిత్తం నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని వివరించారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని పలు ఎరువుల దుకాణాలను బుధవారం అంతర్గత స్క్వాడ్ బృందం తనిఖీ చేసింది. కైకలూరు ఏడీఏ ఎ.పార్వతీ ముదినేపల్లిలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు.

ఆక్వారంగ అభివృద్ధికి చేయూత అవసరం

కైకలూరు, న్యూస్‌టుడే: ఆక్వా రంగంలో వస్తున్న సంక్షోభాలను ఎదుర్కొనేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూత నివ్వాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొడ్డు నోబుల్, సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.రవి అన్నారు. ట్రంప్ సుంకాలు, నష్టనివారణ చర్యలు వంటి అంశాలతో సీపీఎం ఆధ్వర్యంలో ఈనెల 13న కలిదిండిలో ఆక్వాసదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈమేరకు బుధవారం స్థానిక ఎన్జీవోస్ కాలనీలోని నోబుల్ నివాసంలో సదస్సుకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మహంకాళిరావు, రైతు సంఘ నాయకులు వీరవల్లి భాస్కరరావు, గద్దె అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజం నిర్మిద్దాం

ముసునూరు, న్యూస్‌టుడే: అయిదు సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని డీఎస్‌వో వైద్యాధికారి నరేంద్రకృష్ణ అన్నారు. బుధవారం ముసునూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పల్స్ పోలియోపై అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలియో చుక్కలపై సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. తద్వారా పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. వైద్యురాలు షకీనా ఇవాంజెలిన్, భవాని, సూపర్‌వైజర్ మురళీమోహన్ పాల్గొన్నారు.

ఎన్జీవో ఏరియా ఉపాధ్యక్షుడిగా కోటేశ్వరరావు

చాట్రాయి, న్యూస్‌టుడే: ఏపీఎన్జీజీవో సంఘం విస్సన్నపేట తాలుకా(ఎన్టీఆర్ జిల్లా) ఏరియా ఉపాధ్యక్షుడిగా చనుబండ సచివాలయం-2 డిజిటల్ సహాయకుడు మేశపాం కోటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా ఎన్నికల అధికారి కె.శివలీల బుధవారం తెలిపారు. విస్సన్నపేటలో బుధవారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆమె మాట్లాడారు.

సమన్వయంతో పనిచేయండి

చాట్రాయి, నూస్‌టుడే: క్షేత్రస్థాయిలో తెదేపా బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేయాలని ఏలూరు ఉప మేయర్ ఉమామహేశ్వరరావు కోరారు. చిత్తపూరు, పోలవరం, పోతనపల్లి గ్రామాల్లో ఆయన గ్రామీణాభివృద్ధి ఛైర్మన్ శివప్రసాద్, నాయకుడు రెడ్డి నాగరాజుతో కలిసి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. తెదేపా మండల అధ్యక్షుడు ఇజ్జగాని వెంకటేశ్వరరావు, నాయకులు ఎం.వెంకటేశ్వరరావు, కొత్తపల్లి రామదాసు, తేళ్లూరి శేఖర్, ఉయ్యాల దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

సమావేశంలో పరిశీలకుడు ఉమామహేశ్వరరావు తదితరులు

సారం తెలిసేదెలా.. సాగు చేసేదెలా..?

అన్నదాతకు అందని భూ ఆరోగ్య పత్రాలు

నూజివీడు, న్యూస్‌టుడే: పంటల సాగులో భూసారం కీలక భూమిక పోషిస్తుంది. నేల స్వభావం.. సూక్ష్మపోషకాల లోటును గుర్తించి.. ఆ మేరకు ఎరువులు వాడటం ద్వారా పంటలు అధిక దిగుబడులు ఇచ్చే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వ్యవసాయ అధికారులు మాత్రం దీనిపై దృష్టి సారించడం లేదు. నూజివీడు నియోజకవర్గ పరిధిలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి మట్టి నమూనాలు సేకరించారు. వాటిని జిల్లా కేంద్రంలోని భూసార పరీక్ష కేంద్రాలకు పంపారు. వాటి ఫలితాలకు సంబంధించిన భూ ఆరోగ్య పత్రాలను ఇంతవరకు రైతులకు పంపిణీ చేయలేదు. ఖరీఫ్ కరిగిపోయింది. రబీ సాగు మొదలై రెండు నెలలవుతున్నా..అధికారులు పత్రాల పంపిణీపై శ్రద్ధ పెట్టడం లేదు.

నియోజకవర్గ సమాచారం ఇలా..		
మండలం	సాగు విస్తీర్ణం	సేకరించిన నమూనాలు
నూజివీడు	23,200	1500
ఆగిరిపల్లి	25,378	1500
ముసునూరు	17,612	1200
చాట్రాయి	18,153	1250

84,343 ఎకరాల్లో..

నియోజకవర్గంలోని నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి మండలాల్లో 84,343 వేల ఎకరాల్లో వరితోపాటు పలు పంటలు సాగు చేస్తున్నారు. ఏప్రిల్ నెల చివరి నాటికి 5,450 మట్టి నమూనాలు సేకరించి పరీక్ష కేంద్రాలకు పంపారు.

మట్టి నమూనాలు పరిశీలిస్తున్న అధికారులు

కిట్ల పంపిణీ ఎప్పుడో.. భూసార పరీక్షల ద్వారా పొలంలో ఏ పోషకాలు ఎంత మోతాదులో ఉన్నాయో తెలుస్తుంది. ఫలితాల ఆధారంగా సూక్ష్మ పోషకాలు తక్కువగా ఉన్న భూములకు ఆయా పోషకాలతో కూడిన ఎరువుల కిట్లను పంపిణీ చేస్తామని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇంతవరకు భూ ఆరోగ్య కార్డులనే పంపిణీ చేయలేదు. సూక్ష్మ పోషకాల కిట్లు ఇంకెప్పుడిస్తారని అన్నదాతలు ప్రశ్నిస్తున్నారు.

త్వరలో పంపిణీకి చర్యలు.. మట్టి నమూనాలను భూసార పరీక్ష కేంద్రాల్లో విశ్లేషిస్తున్నారు. ఫలితాల కార్డులను త్వరలోనే రైతులకు అందించేందుకు చర్యలు తీసుకుంటాం. **- సుబ్బారావు, ఏడీఏ, నూజివీడు**

నినాదాలు చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

హక్కులతో దేశాల అభివృద్ధి సాధ్యం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: సమాజంలో మానవ హక్కుల ద్వారానే దేశాల అభివృద్ధి సాధ్యమవుతుందని మద్దాయకుంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దారపురెడ్డి భాస్కరరావు తెలిపారు. బుధవారం పాఠశాలలో మానవహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రిటీష్ ప్రభుత్వాన్ని ఎదిరించిన జాతిపిత మహాత్మాగాంధీ, దయకరుణను పరిచయం చేసిన మదర్ థెరిసా తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివిధ హక్కులకు సంబంధించిన నినాదాలను విద్యార్థులతో చెప్పించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐఫోన్ దాచేశాడంటూ ఫిర్యాదు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ షాపింగ్ ద్వారా వచ్చిన ఐఫోన్‌ను వినియోగదారుడికి ఇవ్వకుండా డెలివరీ బాయ్ దాచేశాడంటూ పోలీసుస్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సింగరాయపాలెంలోని సెవెన్ హిల్స్ వండర్ అనే ఆన్‌లైన్ సైట్ల డెలివరీ సంస్థలో కమలాపురానికి చెందిన పోతన రామనాగబాబు టీం లీడరుగా పనిచేస్తున్నారు. గతనెల 29న సుమారు రూ.77 వేల విలువ చేసే ఐఫోన్‌ను వినియోగదారుడికి ఇవ్వాలని కృత్తివెన్ను మండలం పాచ్చాపురానికి చెందిన డెలివరీ బాయ్ బొల్లా రాజేంద్రప్రసాద్‌కు ఇచ్చారు. అయితే ఆ ఫోన్‌ను తనదగ్గరే ఉంచుకుని, ఊటుకూరు వైపు వెళ్లగా ఎక్కడో పడిపోయిందని రాజేంద్రప్రసాద్ అబద్ధం చెబుతున్నారని రామనాగబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్సై వీరభద్రరావు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆక్రమణ తొలగించాలని నిరసన

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని సీతనపల్లిలో వరదర్లపాడు వెళ్లే ప్రధాన మార్గం వెంబడి పంటకాలువ సమీపంలో జలవనరులశాఖకు చెందిన స్థలాన్ని గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఆక్రమించారు. అందులో పూరిపాక నిర్మించి తినుబండారాలు, శీతలపానీయాల విక్రయ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇటీవల చిన్నగా ఉన్న పాకను పెద్దదిగా మార్పు చేశారు. రాకపోకలు చేసేందుకు అవస్థలు పడుతున్నామని గ్రామస్థులు తెలిపారు. ఈమేరకు వారు బుధవారం దుకాణదారుని వద్దకు వెళ్లి తొలగించాలని కోరడంతో స్వల్ప వివాదం జరిగింది. అనంతరం గ్రామస్థుల ఫిర్యాదుతో రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నోటీసులు అందించి దుకాణం తొలగించేలా చూస్తామని అధికారులు చెప్పారు. తక్షణం తొలగించాల్సిందేనని గ్రామస్థులు పట్టుబట్టారు. ఈ మేరకు మహిళలు, యువత రహదారిని దిగ్బంధించి కొన్ని గంటల పాటు ఆందోళన నిర్వహించారు. పోలీసులు సీతనపల్లి చేరుకుని గ్రామస్థులకు నచ్చజెప్పారు. దుకాణదారుడు కొంతమేర దుకాణం తొలగించి రెండురోజుల్లో పూర్తిగా తొలగిస్తానని చెప్పడంతో వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది.

కులధ్రువీకరణ పత్రాలివ్వాలంటూ ఆందోళన

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలంటూ ఎస్టీలు గురజలో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద బుధవారం ఆందోళన నిర్వహించారు. సర్పంచి మంచాల సరస్వతి మాట్లాడుతూ అయిదు దశాబ్దాల క్రితమే బొబ్బిలి నుంచి తమ తాతముత్తాతలు ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారని తెలిపారు. ఇప్పుడు ఇక్కడ ఉన్నవారిని అక్కడ నుంచి మైగ్రేషన్ సర్టిఫికెట్లు తెచ్చుకోమంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల దాదాపు అయిదు వందల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని వాపోయారు.

రౌడీషీటర్ల బైండోవర్.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: రానున్న పండుగ సీజన్ దృష్టిలో ఉంచుకుని మండలంలోని 11 మంది రౌడీషీటర్లను బైండోవర్ చేసినట్లు రూరల్ ఎస్ఐ జ్యోతిబాస్ తెలిపారు.

దస్తావేజులు పోయినవి

నర్రా కృష్ణమోహనరావు S/o రాఘవయ్య అడవినెక్కలం, ఆగిరిపల్లి మండలం అను నాకు అడవినెక్కలం గ్రామములోని భూమికి సంబంధించి డాక్యుమెంట్ నెం. 2021/1980ను ది. 2-12-2025న మా గ్రామము నుండి ఆగిరిపల్లి బ్యాంక్ లోను నిమిత్తం వెళ్ళుచుండగా పడిపోయినవి. కావునా దొరికిన వారు పై అడ్రస్‌లో గాని ఈ క్రింది సెల్ నెంబరుకు గాని తెలియపరచగలరని మనవి చేస్తూ...

సెల్: 99591 88869

మిత్రపురుగుల సంరక్షణతో మేలు .. మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం గన్నవరంలో ఏలూరు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు కే.ఫణికుమార్, ఎన్.నాగేంద్రబాబు మినుము పంటపై బుధవారం అవగాహన కల్పించారు. మినుము పంటలో అధిక దిగుబడులు సాధించాలంటే తప్పక మిత్రపురుగులను సంరక్షించి, చీడపీడలను నాశనం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ వెంకటమణి, ఏవో శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గన్నవరంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త ఫణికుమార్

కలుపు యాజమాన్యం తప్పనిసరి.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: రబీలో మినుము సాగులో కలుపు యాజమాన్య పద్ధతులు తప్పక పాటించాలని జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఫణికుమార్ సూచించారు. దాకరంలో బుధవారం కలుపు యాజమాన్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం రైతులకు మినుము విత్తన కిట్లు పంపిణీ చేశారు. డాట్ సెంటరు శాస్త్రవేత్త ఎన్.నాగేంద్రబాబు, జిల్లా వనరుల కేంద్రం ఏవో ఉషాకుమారి, ఏడీఏ జి.వెంకటమణి, ఏవో వేణుమాధవ్, వీఏఏలు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని సుంకొల్లులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దారు బద్రు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు కేంద్రం పని తీరును అడిగి తెలుసుకున్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. మండల వ్యవసాయాధికారి చెన్నారావు, ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

అవి ఇవి అన్నీ

విద్యార్థులకు మట్టి నమూనాల సేకరణపై అవగాహన.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో స్కూల్ పాయింట్ హెల్త్ ప్రోగ్రాంలో భాగంగా మట్టి నమూనాల సేకరణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి పలగాని చెన్నారావు మట్టి పరీక్షలతో రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు.

సైబర్ నేరాలపై.. కైకలూరు, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై పోలీసులు, ప్రభుత్వం ఎన్నో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నా కొందరు అవగాహన రాహిత్యంతో వాటి బారిన పడుతున్నారని వైఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ కన్వీనర్ జ్ఞానప్రసూనాంబ అన్నారు. గ్రామ సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శి ప్రియాంక ఆధ్వర్యంలో స్థానిక కళాశాలలో బుధవారం సైబర్ నేరాలు, సోషల్ మీడియా ప్రభావంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

చిన్నారుల ఉన్నతికి పథకాల అమలు.. మండవల్లి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన పూర్వవిద్యను అందిస్తున్నట్లు సీడీపీవో దీప్తి తెలిపారు. మండవల్లి ప్రధాన సెంటర్లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సర్పంచి ఝాన్సీతో కలిసి బుధవారం పరిశీలించారు.

గ్రంథాలయ పుస్తకాలతో పోటీ పరీక్షల్లో విజయం..

కలిదిండి, న్యూస్‌టుడే: పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి గ్రంథాలయ పుస్తకాలు ఉపయోగపడతాయని ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో బుధవారం ఇంటర్ విద్యార్థులకు జనరల్ స్టడీస్, అర్థమెటిక్, రీజనింగ్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. గ్రంథాలయాధికారి జాజుల రమేశ్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత.. భాస్కరరావుపేట (కలిదిండి), న్యూస్‌టుడే : భాస్కరరావుపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు బుధవారం బడికి ప్రింటర్‌ను వితరణగా అందించారు. సర్పంచి ఆనంద్‌బాబు, పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మంతెన సుబ్బరాజు, హెచ్ఎం ఎం.సునీలా జ్యోతి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అధ్యయన సామగ్రి అందజేత.. ముసునూరు, న్యూస్‌టుడే: పదో తరగతిలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచాలని ప్రధానోపాధ్యాయురాలు శైలజ అన్నారు. బుధవారం ముసునూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ రూపొందించిన రూ.8 వేల విలువైన పుస్తకాలను పాఠశాల ఉపాధ్యాయులు ఫ్రాన్సిస్, వెంకటేశ్వరావు వితరణ చేశారు. నాయకులు గుడిమెళ్ల రాంబాబు, పద్మకిశోర్, కాసాని గంగాయేడు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

కీ॥శే॥ శ్రీమతి మల్లంపల్లి సరోజని గారు

మీ ఐదుగురు బిడ్డల అభ్యున్నతికై దివారాత్రులు శ్రమించి, వారి అభివృద్ధిని కళ్లారా చూసి ఆనందించి, మూడు తరాల వారితో గడిపి, దేవుడిచ్చిన పూర్తి జీవితాన్ని అనుభవించి ప్రభువు పిలుపునందుకుని ఆయన సన్నిధిలో ఉన్న మిమ్ములను స్మరించుకుంటూ ముకుళిత హస్తాలతో దేవుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ శ్రీమతి మల్లంపల్లి సరోజని గారు
W/o M. శిఖామణి గారు (లేటు)
జననం: 01-01-1935 మరణం: 01-12-2025
నూజివీడు

కుమారులు:		కోడళ్ళు:
మల్లంపల్లి జయరాజు (లేటు)	-	బేబిమనోహరజోషి
మల్లంపల్లి జార్జిరాజు	-	స్వర్ణలతా దేవి (లేటు)
మల్లంపల్లి రాజు	-	నిర్మల రాణి
మల్లంపల్లి విజయ భాస్కరరాజు	-	విజయకుమారి
మల్లంపల్లి విజయ శ్యామలరాజు	-	విజయ నిర్మలరాణి

మనుమలు - మనుమరాండ్రు- మునిమనుమలు- మునిమనుమరాండ్రు

(c) eenadu

పోరు.. హోరు



సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలు కాకినాడ జేఎన్‌టీయూ క్రీడా మైదానంలో బుధవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన సుమారు 138 జట్లు టోర్నీలో తలపడుతున్నాయి. సుమారు 2 వేల మంది క్రీడాకారులు హాజరయ్యారు. తొలిరోజు ఆంధ్ర విశ్వవిద్యాలయం, తెలంగాణలోని గురునానక్ యూనివర్సిటీ జట్ల క్రీడాకారుల మధ్య పోరులో హోరాహోరీగా క్రీడాకారులు తలపడ్డారు. – ఈనాడు, కాకినాడ

మనోహరం.. జగన్మోహనుడి దర్శనం

స్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహిస్తున్న అర్చకులు

ప్రసిద్ధి గాంచిన ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజైన బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. పండితుడు శ్రీనివాసుల వెంకటాచార్యులు నేతృత్వంలో అర్చకస్వాములు శ్రీదేవి, భూదేవి సమేత జగన్మోహినీ కేశవమూర్తికి హోమ తిరుమంజనాదులు నిర్వహించారు. రుత్వికులు వెండి పళ్లేల్లో పవిత్రాలను శిరస్సుపై ఉంచుకుని వేదపారాయణం, మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగించారు. పాలకమండలి ఛైర్మన్ మెర్ల నాగేశ్వరావు, ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి దంపతులు స్వామివార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. గురువారం పవిత్రోత్సవాలు పరిసమాప్తం అవుతాయి. – న్యూస్‌టుడే, ర్యాలి (ఆత్రేయపురం)

18 మందికి స్క్రబ్‌టైఫస్ పాజిటివ్

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: జిల్లాలో ఈనెల 1 నుంచి 10వ తేదీ వరకూ 155 మందికి స్క్రబ్ టైఫస్ పరీక్షలు చేయగా 18 మందికి పాజిటివ్‌గా తేలిందని డీఎంహెచ్‌వో తెలిపారు. బాధితులకు ప్రత్యేక చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

స్కానింగ్ కేంద్రాలపై నిరంతర నిఘా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలపై నిరంతరం నిఘా పెట్టాలని కలెక్టర్ షాన్‌మోహన్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం ఆయన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం(పీసీపీఎన్‌డీటీ) జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆడ శిశువు పట్ల వివక్షతతో జరిగే భ్రూణహత్యలను నివారించాలన్నారు. లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏప్రిల్ నుంచి నవంబరు వరకు నిర్వహించిన తనిఖీలపై సమీక్షించారు. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. డీఎంహెచ్‌వో నరసింహనాయక్, డీఎస్పీ కేవీ సత్యనారాయణ, డీసీహెచ్‌ఎస్ కామేశ్వరరావు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

విద్యుత్తు వాహనం ఇక రయ్ రయ్

ప్రభుత్వ కార్యాలయాల స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు

కాలుష్య నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలక్ట్రిక్ వాహన (ఈవీ) వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. దీంతో విద్యుత్తు వాహనాల వినియోగం పెరుగుతోంది. అదే సమయంలో ఛార్జింగ్ కేంద్రాలకూ డిమాండ్ నెలకొంది. తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ (ఈపీడీసీఎల్) పీఎం ఈ-డ్రైవ్ పథకంలో భాగంగా వీటి ఏర్పాటుకు కసరత్తు చేస్తోంది. తొలుత ప్రభుత్వ కార్యాలయాల్లోని ఖాళీ స్థలాల్లో అందుబాటులోకి తెస్తారు. – ఈనాడు, కాకినాడ

కాకినాడలోని ఓ ప్రైవేట్ స్టేషన్లో కారు ఛార్జింగ్

జిల్లాలో ఈవీల వినియోగం ఇలా..

ద్విచక్ర వాహనాలు	13,268
ఆటో రిక్షాలు	1,893
కార్లు	2,172
ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు	18

ఒక కారు ఛార్జింగ్‌కు వాడే విద్యుత్తు: సుమారు 30 యూనిట్లు
ఒక యూనిట్‌కు ఛార్జి: రూ.21 నుంచి రూ.23

గణనీయ వృద్ధి..

కాకినాడ జిల్లాలో 2021-22లో అన్ని రకాల విద్యుత్తు వాహనాల విక్రయాలు 2,984 ఉండగా 2024-25కు 13,870కు పెరిగాయి. బడ్జెట్ వాహనాలు తక్కువగా ఉండడం, ఛార్జింగ్ కేంద్రాలు సరిపడా లేక విక్రయాలు అనుకున్నంతగా పెరగలేదని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం 45 ఛార్జింగ్ స్టేషన్లు ఉన్నాయి. అందులో ఫాస్ట్ ఛార్జింగ్ కేంద్రాలు 18 మాత్రమే. ఈవీ విక్రయాల వృద్ధికి అనుగుణంగా వీటి ఏర్పాటుకు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు అడుగులు వేస్తున్నాయి.

కొత్త ప్రతిపాదనలతో ముందుకు..

● మొదట్లో ఛార్జింగ్ స్టేషన్లకు వంద శాతం రాయితీ ఇస్తామనడంతో కాకినాడ జిల్లాలో 107 చోట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వెళ్లాయి. తాజాగా 80 శాతం రాయితీ ఇస్తామని, మిగతాది డిస్కంలు పెట్టుకోవాలని పేర్కొన్నారు. వాహనాల రద్దీ, పార్కింగ్ స్థలాల లభ్యత చూసుకొని కొత్త ప్రతిపాదనలు పంపుతున్నారు.

జిల్లాలో ఈవీ ఛార్జింగ్ కేంద్రాలు..

జగ్గంపేట: 26, పెద్దాపురం: 11, కాకినాడ టౌన్: 08

కేటగిరి 'ఎ' ప్రాంతాలు

కలెక్టరేట్, నగరపాలక సంస్థ, రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ కార్యాలయాలు, ప్రభుత్వ కళాశాలలు, జేఎన్‌టీయూ, ఐటీఐ, ప్రభుత్వ ఆసుపత్రుల పరిసరాల్లో ఛార్జింగ్ స్టేషన్లు పెడతారు.

కేటగిరి 'బి' ప్రాంతాలు

మున్సిపల్ పార్కింగ్ స్థలాలు, విద్యుత్తు సబ్‌స్టేషన్లు, గ్రంథాలయాలు, ప్రభుత్వ అతిథి గృహాలు, రైల్వేస్టేషన్లు, పెట్రోల్ స్టేషన్లు, బస్ డిపోలు, టోల్ ప్లాజాలను రెండో జాబితాలో చేర్చనున్నట్లు ఈపీడీసీఎల్ ఎస్ఈ ప్రసాద్ తెలిపారు.

1.64 లక్షల టన్నుల ధాన్యం సేకరణ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఇప్పటివరకు రైతుల నుంచి 1.64లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించామని సంయుక్త కలెక్టర్ అపూర్వభరత్ తెలిపారు. బుధవారం ఆయన రెవెన్యూ, పౌరసరఫరాలు, వ్యవసాయశాఖ అధికారులతో సమీక్షించారు. సేకరించిన ధాన్యానికి వెంటనే ఎఫ్‌టీవోలు జారీ చేయాలని, 48 గంటల వ్యవధిలో రైతుల ఖాతాల్లో సొమ్ములు జమయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తేమ నిర్ధారణ విషయంలో అధికారులకు, సీఎంఆర్ రైస్ మిల్లుల వద్ద వ్యత్యాసాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డీఆర్వో వెంకటరావు, జేడీఏ విజయ్‌కుమార్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు దేవులనాయక్, డీఎస్‌వో సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

పొదుపునకు మరింత ప్రోత్సాహం

కొత్త డ్వాక్రా సంఘాలకు పునరుత్పాదక నిధి

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

జిల్లాలో ఇలా..

మండలాలు	20
డ్వాక్రా సంఘాలు	38,521
సభ్యులు	3,85,510
గ్రామైక్య సంఘాలు	1,123

డ్వాక్రా సంఘాల ఏర్పాటుతో మహిళల ఆర్థికాభ్యున్నతికి బాటలు వేసిన సీఎం చంద్రబాబు వారికి మరింత ప్రోత్సాహాన్ని అందించాలని నిర్ణయించారు. ప్రతి మహిళా కుటుంబానికి ఆర్థిక ఆసరాగా నిలవాలనే లక్ష్యంతో కొత్త డ్వాక్రా సంఘాలకు ఊతమిస్తున్నారు. పొదుపు ద్వారా బ్యాంకుల లింకేజీ రుణాలు పొంది స్వయం ఉపాధి పొందడమే లక్ష్యంగా తోడ్పాటును అందిస్తున్నారు. దీనిలో భాగంగా 2024, ఆగస్టు 2 నుంచి 2025 నవంబరు 30 వరకు కొత్తగా ఏర్పడిన గ్రామీణ ప్రాంతాల్లోని డీఆర్‌డీఏ-సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించే డ్వాక్రా సంఘాలకు రివాల్వింగ్ ఫండ్(పునరుత్పాదక నిధి) మంజూరు చేశారు. ఒక్కో సంఘానికి రూ.15వేలు చొప్పున ఖాతాలకు జమ చేశారు. నిర్దేశించిన కాలంలో జిల్లాలో 24 డ్వాక్రా సంఘాలు ప్రారంభించగా, వీటికి రూ.3.60లక్షలు విడుదల చేశారు. తుని మండలంలో 7, ప్రత్తిపాడు మండలంలో 6, రౌతులపూడి మండలంలో 5, తొండంగి మండలంలో 2, గండేపల్లి, జగ్గంపేట, పిఠాపురం, యు.కొత్తపల్లి మండలాల్లో ఒక్కొక్కటి చొప్పున డ్వాక్రా సంఘాలు స్థాపించారు.

రూ.20లక్షల వరకు రుణం

డ్వాక్రా సంఘంలో ప్రతి సభ్యురాలు నెలకు రూ.100 చొప్పున పొదుపు చేస్తారు. ఆరు నెలల తర్వాత రివాల్వింగ్ ఫండ్‌ను పరిగణనలోకి తీసుకుని బ్యాంకులు రూ.75వేల వరకు రుణం మంజూరు చేస్తారు. సంఘం సీనియారిటీ ఆధారంగా రూ.20 లక్షల వరకు రుణం కల్పిస్తారు. తద్వారా పొదుపు మహిళలు వివిధ స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పడం ద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ప్రభుత్వం సహకారం అందిస్తోంది.

పట్టణ సంఘాల ఎదురుచూపు

జిల్లాలోని కాకినాడ నగరపాలక సంస్థతో పాటు తుని, పిఠాపురం, పెద్దాపురం, సామర్లకోట పురపాలక సంఘాలు, గొల్లప్రోలు, ఏలేశ్వరం నగర పంచాయతీల్లో నిర్దేశించిన కాలంలో 71 కొత్త పొదుపు సంఘాలు ఏర్పడ్డాయి. మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సంఘాలు రివాల్వింగ్ ఫండ్ కోసం ఎదురుచూస్తున్నాయి.

వెంకన్న దర్శనానికి వేగంగా..

వాడపల్లి రహదారి విస్తరణకు పచ్చజెండా

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

వాడపల్లి కొత్త వంతెన నుంచి వజ్రకూడలి వరకు రహదారి (డ్రోన్ చిత్రం)

కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రధాన రహదారిని విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రతి శనివారం ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ఆర్టీసీ బస్సులు 60కి పైగా వస్తున్నాయి. ప్రైవేటు వాహనాలు వేలాదిగా వస్తుండటంతో ఇరుకు రహదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు జిల్లా కలెక్టర్, ఆర్డీవో, దేవాదాయ ఉన్నత అధికారులు చర్చించారు. ఈ విషయాన్ని సంబంధిత మంత్రి వద్ద ప్రస్తావించడంతో సానుకూలంగా స్పందించారు. అవసరమైన భూమిని సేకరించేందుకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గోవింద నగర్ కొత్త వంతెన నుంచి వజ్ర కూడలి, గోశాల వరకు ఉన్న 1.2 కి.మీ మేర రహదారిని 10 మీటర్ల నుంచి 18 మీటర్ల వెడల్పున విస్తరించాలని యోచిస్తున్నారు. దేవాదాయ భూమి కాకుండా 27 మంది రైతులకు చెందిన 3.748 ఎకరాలు అవసరమని గుర్తించారు. డివైడర్, సెంట్రల్ లైటింగ్‌తో రెండు వరుసలుగా నిర్మించేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల ఉప ముఖ్యమంత్రి రూ.7 కోట్లు నిధులు ఇవ్వడంతో జొన్నాడ వంతెన నుంచి వాడపల్లి వరకు ఏటిగట్టు మీదుగా మరో రోడ్డు వేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

చక్కదిద్దాల్సినవి చాలానే..!

అన్నవరం ఈవోకు సమస్యల నివేదన

సంతకం చేసి బాధ్యతలు స్వీకరిస్తున్న త్రినాథరావు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో పరిస్థితులు చక్కదిద్దాల్సినవి చాలానే ఉన్నాయి. ఏడాది వ్యవధిలో ఎన్నో సమస్యలతో పాలన గాడితప్పింది. ఉద్యోగులు, ఈవో మధ్య సమన్వయం కొరవడింది. ఆలయానికి వచ్చే భక్తులు సౌకర్యాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఐవీఆర్ కాల్స్ ద్వారా భక్తుల నుంచి సేకరిస్తున్న అభిప్రాయంలో ఇదే విషయం స్పష్టమవుతుంది. సంతృప్తి స్థాయి చాలా తక్కువగా ఉన్న రెండు ప్రధానాలయాల్లో మెరుగైన సేవలందించాలని కమిషనర్ ఇచ్చిన ఆదేశాల్లో అన్నవరం ఒకటి. ● ఉద్యోగులతో సమన్వయం చేసుకోవాలి. ● భక్తులకు సంతృప్తిగా స్వామి దర్శనం దక్కేలా ప్రణాళిక చేయాలి. ● స్త్రీశక్తి పథకంతో ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో రవాణా, వసతి మెరుగుపర్చాలి. ● దళారులను అరికట్టాలి. ● అధిక ధరలు నియంత్రించాలి. ● నాణ్యమైన ప్రసాదం అందించాలి. ● పారిశుద్ధ్యం మెరుగుపడాలి. ● నిత్యాన్నదానంలో ఆలస్యం లేకుండా భోజనాలు అందించాలి. ● భద్రతపై దృష్టిపెట్టాలి. పలు విభాగాల అధికారుల కంప్యూటర్లను అనధికారికంగా ఓ పొరుగుసేవల ఉద్యోగి పర్యవేక్షించడం ఇటీవల చర్చనీయాంశమైంది. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి సీసీ కెమెరాల పర్యవేక్షణ వెళ్లింది. ఇటువంటి పరిస్థితులకు ఆస్కారం లేకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలి.

● వివాహాలు చేసుకునేవారికి సౌకర్యాలు కల్పించాలి. వారి నుంచి ప్రైవేటు గుత్తేదారులు అధిక సొమ్ము వసూలు చేయకుండా చర్యలు చేపట్టాలి.
● రూ.1,500, రూ.2,000 వ్రతమండపాలను అదనంగా ఏర్పాటు చేయాలి.

పాలిచ్చే గది.. నిర్వహణ తీరిది!

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాకినాడ నగరంలోని పలు ప్రాంతాల్లో చంటి పిల్లలకు అత్యవసర పరిస్థితుల్లో పాలిచ్చేందుకు వీలుగా 'బేబీ ఫీడింగ్ రూమ్'లను ఏర్పాటు చేశారు. నిర్వహణ పట్టించుకోకపోవడంతో రామారావు పేట యూపీహెచ్‌సీ వద్ద ఉన్న గది ఆవరణ ఇలా పిచ్చి మొక్కలు, పొదలతో నిండిపోయి చిట్టడవిని తలపిస్తోంది. –న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

బాల్య వివాహం అడ్డుకో.. భవితను తీర్చిదిద్దుకో!

కాకినాడ ఐడియల్ డిగ్రీ కళాశాలలో 'బాల్య వివాహ్ ముక్త్ భారత్'పై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, వీటిని అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఐసీడీఎస్ అధికారులు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. పీడీ సీహెచ్ లక్ష్మి, అధ్యాపకులు అధికారులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

వంతెన శిథిలం.. ప్రయాణం భయం

కాకినాడ నగరవాసుల రాకపోకలకు అత్యంత ముఖ్యమైన భానుగుడి పైవంతెన ఇరువైపులా రక్షణ గోడలు శిథిలావస్థకు చేరి ధ్వంసమయ్యాయి. కొన్ని చోట్ల పూర్తిగా పడిపోయి లోపల ఉన్న ఇనుప చువ్వలు దర్శనమిస్తున్నాయి. దీంతో వాహనదారులు, పాదచారులు ఎప్పుడు ఏ ప్రమాదం వస్తుందో అంటూ బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు సాగిస్తున్నారు. మరోవైపు ఇరువైపులా రావి, పిచ్చిమొక్కలు మొలచి వంతెనను బలహీనపరుస్తున్నా పట్టించుకునే నాథుడు కరవయ్యారు. – ఈనాడు, కాకినాడ

తొలిరోజు సజావుగా టెట్

కాకినాడలో పరీక్ష కేంద్రంలోకి వెళుతున్న అభ్యర్థులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) జిల్లాలో తొలిరోజు బుధవారం సజావుగా సాగింది. కాకినాడ అయాన్ డిజిటల్ జోన్, రాయుడుపాలెం సాఫ్ట్ టెక్నాలజీ, సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగు కళాశాలల్లో ఏర్పాటు చేసిన 5 కేంద్రాలలో మొత్తం 365 మంది అభ్యర్థులకు 334 మంది హాజరయ్యారని డీఈవో రమేష్ తెలిపారు.

యథావిధిగా విమాన సర్వీసులు

కోరుకొండ, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం విమానాశ్రయం నుంచి ఇండిగో విమాన కార్యకలాపాలు యథావిధిగా జరుగుతున్నాయని, సర్వీసులు సాధారణ స్థితికి చేరాయని విమానాశ్రయం డైరెక్టరు ఎన్‌కే శ్రీకాంత్ తెలిపారు. బుధవారం రాత్రి ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. రోజువారీగా 10 షెడ్యూల్ విమానాలు ఉన్నాయని, వీటిలో 9 సర్వీసులు యథావిధిగా నడుస్తున్నాయన్నారు. అలయన్స్ ఎయిర్ సంస్థకు చెందిన తిరుపతి విమాన సర్వీసు కొనసాగుతుందన్నారు. ఆపరేషను పరిమితుల కారణంగా దిల్లీ ఎయిర్‌బస్ విమాన రాకపోకలను ఈనెల 11 వరకు రద్దు చేశారన్నారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు.

కబ్జాలు చూడండి.. కష్టాలు తీర్చండి

ఉమ్మడి జిల్లాలో కాలువలపై 929 ఆక్రమణలు

ఈనాడు పరిశీలన

డ్రెయిన్ల ఆక్రమణలతో నాలుగు నియోజక వర్గాల పరిధిలోని నీరు దిగువకు వెళ్లక రెండు పంట కాలాల్లో వరి చేలు ముంపునకు గురవుతున్నాయి. –అక్టోబరు 29న అల్లవరం మండల బెండమూర్లంక వద్ద సీఎం చంద్రబాబుతో రైతులు

సుమారు 26 కి.మీ పొడవున్న మలికిపురం మండలంలోని శంకరగుప్తం డ్రెయిన్‌లో 8 కి.మీ మేర పూడిక తీయకపోవడం (డ్రెడ్జింగ్) వల్ల వేల ఎకరాల కొబ్బరి పంట నాశనమైంది. – ఇటీవల మలికిపురం మండలంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

ముమ్మిడివరం మండలం అయినాపురంలో ఇరుమండ డ్రెయిన్.. దీనిని పూడ్చి కొబ్బరితోట వేశారు

ఏటా ప్రకృతి విపత్తులు, ముంపుతో కోనసీమ జిల్లాలోని తీరప్రాంత మండలాల్లో దాదాపు 22 వేల ఎకరాలు సాగుకు దూరమవుతోంది. ఉమ్మడి జిల్లాలో డ్రెయిన్లపై ఏకంగా 929 ఆక్రమణలున్నట్లు ఇటీవల అధికారులు గుర్తించారు. – ఈనాడు, రాజమహేంద్రవరం

ఎక్కడికక్కడ అడ్డుతగిలి..

● శంకరగుప్తం, వాసాలతిప్ప, వృద్ధ గౌతమి, కూనవరం మురుగు కాలువల్లో పూడిక తీయాలి. ● ఐ.పోలవరం మండలం కేశనకుర్రులోని పెరుమాళ్లరాజు కాలువ కబ్జాలతో బక్కచిక్కింది. ఇరువైపులా రెండు కి.మీ మేర ఆక్వా చెరువులు ఉన్నాయి. వీటిలోని సిల్టును డ్రెయిన్‌లోకి మళ్లించడంతో పూడిపోయి 1,500 ఎకరాలపై ముంపు ప్రభావం కనిపిస్తోంది. ● కాకినాడలో పేటకాలువ, గాడేరు కాలువలపై 15 ఏళ్లుగా నిర్మాణాలున్నాయి. గతంలో వీటిని తొలగించేందుకు అధికారులు సమాయత్తమవగా ప్రజాప్రతినిధులు మోకాలడ్డారు. మరికొందరు న్యాయస్థానాలను ఆశ్రయించడంతో ఆ ప్రక్రియ నిలిచింది. ● కాకినాడ, సామర్లకోట కాలువల ద్వారా మురుగు జలాలు 30 కి.మీ మేర బిక్కవోలు కాలువలో కలుస్తున్నాయి. డ్రెడ్జింగ్ చేస్తేనే ముంపు సమస్య పరిష్కారమవుతుంది. అవుట్‌ఫాల్ స్లూయిస్‌లు సరిగా పనిచేయక వర్షపునీరు పొలాల్లోకి వెళ్తోంది. ● అమలాపురంలోని కుమ్మరి కాలువపై పెద్ద ఎత్తున ఆక్రమణన్నాయి. ● ముమ్మిడివరం మండలం అయినాపురంలో ఇరుమండ కాలువ కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టేశారు.

ఉమ్మడి తూర్పులో డ్రెయిన్లు ఇలా..

ప్రధాన డ్రెయిన్లు	16
మధ్యతరహా	36
చిన్నతరహా	200కు పైగా

కాలువలపై ఆక్రమణలు

కోనసీమ	874
కాకినాడ	34
తూర్పు	21

రూ.685 కోట్లతో ప్రతిపాదనలు...

టేకి, తుల్యభాగ, వశిష్ఠ, వైనతేయ పరిధిలో డ్రెడ్జింగ్, నిర్మాణాలు, ఆక్రమణల తొలగింపు, ఆధునికీకరణ పనులకు రూ.685 కోట్లు అవసరమని ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే ప్రారంభిస్తాం. -కిశోర్, ఈఈ, డ్రెయిన్స్ విభాగం, కాకినాడ

చర్లపల్లి-కాకినాడ టౌన్‌కు ప్రత్యేక రైళ్లు

సాంబమూర్తినగర్(కాకినాడ): చర్లపల్లి-కాకినాడ టౌన్(07196)కు ఈనెల 24 నుంచి 30వ తేదీ వరకు, కాకినాడ టౌన్-చర్లపల్లి(07195)కు ఈనెల 28 నుంచి 31వ తేదీ వరకు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇవి నల్గొండ, గుంటూరు, విజయవాడ, గుడివాడ మీదుగా వెళతాయి.

WANTED DISTRIBUTORS
THE SUPREME INDUSTRIES LTD A WELL REPUTED PLASTIC PIPE MANUFACTURING COMPANY REQUIRES DISTRIBUTORS/ DEALERS FOR BELOW DISTRICTS
1. EAST GODAVARI
2. WEST GODAVARI
3. NELLORE
CONTACT
Supreme® People who know plastics best
Email: mk_channamsetti@supreme.co.in
9000822522

సంస్కరణ.. పర్యవేక్షణ

పంచాయతీరాజ్‌లో కొత్తగా డిప్యూటీ ఎంపీడీవోల నియామకం

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీరాజ్ శాఖలో పలు కీలక సంస్కరణలు తెస్తున్నారు. డివిజన్ స్థాయిలో గ్రామాలు, మండలాల్లో పాలనను పర్యవేక్షించేందుకు డీఎల్‌డీవో వ్యవస్థను అమల్లోకి తెచ్చారు. ఆర్డీవో కార్యాలయాల మాదిరిగా వారికి ప్రత్యేక కార్యాలయాలను ఏర్పాటు చేసి పాలనను మెరుగుపరిచారు. కొత్తగా ఉప మండల అభివృద్ధి అధికారులు(డిప్యూటీ ఎంపీడీవోలు)ను నియమించారు. వీరికి మండల జీఎస్‌డబ్ల్యూఎస్ (గ్రామ, వార్డు సచివాలయాల) పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు.

ఉద్యోగోన్నతితో ఉత్సాహం

పంచాయతీరాజ్ శాఖలో జూనియర్ అసిస్టెంట్లుగా విధుల్లోకి చేరిన ఉద్యోగులు సీనియర్ అసిస్టెంట్లుగానే ఉద్యోగ విరమణ చేయాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి పవన్ కల్యాణ్ పలు సంస్కరణలు తెచ్చారు. పంచాయతీలల్లో గ్రేడ్-1 కార్యదర్శులు, డీపీవో, జడ్పీ, మండల పరిషత్ కార్యాలయాల్లో సీనియర్ అసిస్టెంట్లకు ఉద్యోగోన్నతులు కల్పించి, డిప్యూటీ ఎంపీడీవోలుగా నియమించారు. ఇలా కాకినాడ జిల్లాలో 20 మందికి అవకాశం కలిగింది.

పారదర్శకతకు పెద్దపీట

గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగులపై ఇంత వరకు సరైన పర్యవేక్షణ లేదు. మరోవైపు చాలా మంది గైర్హాజరవుతుండేవారు. కొందరు పనిచేయకుండా కాలక్షేపం చేసేవారు. వారిపై ఫిర్యాదులు ఎవరికి ఇవ్వాలో తెలియదు. ఇప్పుడా పరిస్థితి ఉండదు. సచివాలయాల్లో అన్ని విభాగాల అధికారులు సక్రమంగా పనిచేసేలా గ్రామ, వార్డు సచివాలయ అధికారి పర్యవేక్షిస్తారు. ఫిర్యాదులపైనా విచారించి, ఉన్నతాధికారులకు నివేదిస్తారు. దీంతో సచివాలయ వ్యవస్థలో పర్యవేక్షణ, పారదర్శకతకు అవకాశమేర్పడుతుంది.

త్వరలో జిల్లా అధికారులకూ...

గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను పర్యవేక్షించేందుకు త్వరలో జిల్లా స్థాయి అధికారులు రానున్నారు. జడ్పీ సీఈవో, డిప్యూటీ సీఈవో, డీపీవో స్థాయి అధికారులకు పదోన్నతులు కల్పించి వారికి జిల్లా జీఎస్‌డబ్ల్యూఎస్ పర్యవేక్షణాధికారులుగా నియమించనున్నారు. ప్రస్తుతం ఇన్‌ఛార్జులను నియమించారు. కాకినాడ జిల్లాకు సంబంధించి డీపీవో రవికుమార్ జీఎస్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

వెరికోస్ వెయిన్స్ (సిరల వాపు) ఫైల్స్ & ఫిస్టులు సమస్యలకు
మొట్టమొదటిసారిగా అత్యాధునికమైన లేజర్ చికిత్స
ఎటువంటి కోత లేకుండా లేజర్ చికిత్స
Dr. Nitin Rimmalapudi, M.S.
Laser & Laparoscopic Surgeon
అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి 93 922 922 00 సోమవారం నుండి శనివారం
APEX HOSPITALS LASER CENTRE
ప్రకాష్ నగర్, రాజమండ్రి | 0883-2449191

(c) eenadu

జీఎస్టీ తగ్గింపుతో మామిడితాండ్ర పరిశ్రమలకు ఊరట

సర్పవరం (కరప): జీఎస్టీ తగ్గింపుతో చిన్న, మధ్య తరహా మామిడితాండ్ర పరిశ్రమలకు ఊరటతో పాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకంగా ఉంటుందని ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ అన్నారు. దిల్లీలో బుధవారం ఆయన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి మామిడి తాండ్రపై జీఎస్టీ తగ్గించడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఏపీలోని కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు మామిడి తాండ్ర పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, రూ.400 కోట్ల టర్నోవర్ కలిగిన ఈ పరిశ్రమ ద్వారా సుమారు 15 వేల మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారని ఆమెకు తెలిపారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సూచనలు, ఫ్రూట్ జెల్లీపై జీఎస్టీ తగ్గించాలనే విజ్ఞప్తిమేరకు మామిడి తాండ్ర పరిశ్రమలను ఆదుకునేలా 5 శాతానికి తగ్గించడం శుభపరిణామమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మరింత పెరిగేందుకు ఇది దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో మాట్లాడుతున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

లోక్ అదాలత్‌లలో 17,073 కేసులు పరిష్కరించాం

కోటగుమ్మం, కంబాలచెరువు (రాజమహేంద్రవరం): ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఈనెల 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తామని జాతీయ న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తెలిపారు. రాజమహేంద్రవరంలోని జిల్లా కోర్టు ఆవరణలో బుధవారం డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మితో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగిన క్రిమినల్, సివిల్ కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ ఏడాది జరిగిన మూడు జాతీయ లోక్ అదాలత్‌లలో 756 సివిల్, 547 రోడ్డు ప్రమాదాల కేసులు, 15,431 రాజీపడే క్రిమినల్ కేసులు, 518 ప్రీలిటిగేషన్ కేసులతో సహా మొత్తం 17,073 కేసులు పరిష్కరించినట్లు వివరించారు. పరిష్కరించిన సొమ్ము విలువ రూ.100.99 కోట్లని వివరించారు. 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌కు 46 బెంచ్‌లు ఏర్పాటు చేశామని, ట్రాఫిక్ చలానాలు సైతం ఇందులో పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ లోక్ అదాలత్‌లో 18,035 కేసులు రాజీ చేసేందుకు గుర్తించామన్నారు.

మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి సునీత, డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీలక్ష్మి

18న కాకినాడలో బీసీ సంఘ రాష్ట్ర సమావేశం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఈ నెల 18న కాకినాడలో బీసీ సంఘ రాష్ట్ర సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు యనమదల రవి తెలిపారు. స్థానిక గుడి సెంటర్‌లోని కార్యాలయంలో బుధవారం జిల్లా సంఘ నాయకులతో కలిసి గోడ పత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు.

గోడ పత్రికలు, కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బీసీ సంఘ నాయకులు

ఆయన మాట్లాడుతూ సమావేశానికి బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు శౌరి నాగరాజు, సినీ నటుడు సుమన్ హాజరవుతారన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలు, బీసీ జన గణన, బీసీలకు రక్షణ చట్టం అమలు, తదితర అంశాలపై చర్చిస్తామన్నారు. సమావేశంలో విత్తనాల వెంకటరమణ, పెంకే వెంకటలక్ష్మి, శాంతి, వేణుగోపాల్, శివరామ కృష్ణ, వీరభద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రా శబరిమలలో ప్రజ్ఞానంద బాలసరస్వతి పూజలు

శంఖవరం: పెనుగొండ వాసవీ శాంతిధాం పీఠాధిపతి ప్రజ్ఞానంద బాలసరస్వతి స్వామి బుధవారం ఆంధ్రా శబరిమల అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు. ఆలయ వ్యవస్థాపకులు కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణ అంతా పరిశీలించి భవిష్యత్తులో ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో అయ్యప్పమాలధారులు వచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆవరణలో అన్నదానం జరిగింది.

DOCUMENT LOST

I Manda Venkata Sridevi D/o Manda Venkata Rama Gopala Rao, Address: 16-33-36 1st Street Sambhamurthy Nagar Kakinada Urban Kakinada East Godavari District Andhra Pradesh Pin Code 533001 Loss of Document For Janakamma Thota Document Number **1483/2013** Date: 10-January 2013 Mobile **6303221464** House Shifting From The Aadhar Card above Address To Building Number -13 FF-5, 17-16 13/13 Parlovpeta, Ramanayyapeta East Godavari District Andhra Pradesh, Pin Code -533005

రుమటాలజిస్ట్ చెన్నై నుండి రాక

డా॥ కవిత M.D, DNB, D.M., SCE (Rheumatology)

కీళ్ళ వాతం, గౌట్, SLE, APLA మొ॥ వ్యాధుల చికిత్సా నిపుణులు

డాక్టరు గారు తేది: 13-12-2025 (శనివారం) విచ్చేయుచున్నారు

అపాయింట్‌మెంట్ కొరకు: 98854 22345, 96662 61803, 08816-223728

A+H అభిరామ్ హాస్పిటల్స్ వాటర్ ట్యాంక్ దగ్గర, జె.పి.రోడ్, భీమవరం

SALE PUBLICATION

IN THE COURT OF THE 3rd ADDL. DISTRICT JUDGE, BHIMAVARAM

E.P.No. 96/2022 in Arbitration Case No. 29/2019

Between:

The Citizen Co-operative Society Ltd, having its Office at D.No. 11-14-336 & 337, Siri Nagar Colony. LB Nagar, Hyderabad - 500 074, T.S., Ph: 040-42617061 rep, by it General Manager ... Petitioner /Claimant

AND

1. Gudala Bhavani @ Gogulamanda Bhavani, W/o. Rajesh Khanna, Occ: Government teacher, H.No. 225, Street No. 400. Municipal Employees Colony, Dirusumarru Road, Bhimavaram-1, W.G.Dt.
2. Gogulamanda Rajesh Khanna, S/o. Dharma Rao, R/o. H.No. 225, Street No. 400, Municipal Employees Colony, Dirusumarru Road, Bhimavaram-1, W.G.Dt.
3. Irrinki Nagaraju, S/o. Krishna Murthy, R/o. H.No. 19-11-12/4, Badugavari Street, Bhimavaram-1, W.G Dt. ...JDRs/Respondents

పై నెంబరు డిక్రీ బాకీకి గాను 1వ JDR / 1వ రెస్పాండెంట్ తాలూకు యీ దిగువ E.P. షెడ్యూలు దాఖలా 1 to 4 అయిటము ఆస్తులను దీ. 05-01-2026 సం॥రం॥ తేదీ ఉదయం 10.30 ని॥ల నుండి పై కోర్టులో శ్రీ కోర్టు వారు వేలంపాట జరిపించెదరు. కావలసినవారు సదరు వేలం పాటలో పాల్గొని వేలంపాట పాడుకొనవచ్చును.

వేలం జరుగబోయే ఆస్తుల వివరాలు

E.P. SCHEDULE BELONGS TO THE 1ST JDR/1ST RESPONDENT.

1st ITEM: 121.45 Sq. yds. of House site in R.S.No.480/2 of Katari Nagar Bhimavaram situated wherein bearing the D.No.19-19-7 with RCC roof G.F. Building Bhimavaram and Bhimavaram Sub-Division, West Godavari District within the follow boundaries:
East: Dondapati Jeevan Babu 26'.6" (common passage), **South:** House of Perumalla Jayalakshmi 40'.9", **West:** House of Talluri Elisha Rao etc., 26'.6', **North:** Ganireddy Trinadh etc., 41'.9".

2nd ITEM: 145.2 Sq. yds. of house site in R.S. No. 31/2 with RCC roof GF Building situated therein bearing the D.No. 2-25-24 of Bhimavaram and Bhimavaram Sub-Division, West Godavari District, within the following Boundaries.
East: Konala Venkanna, **South:** Land of Lokanti Seshaveni in the same R.S. number to some extent 3 ft. width of passage to some extent, **West:** Vanama Raju in the same RS number, **North:** Land of Vanama Raju.

3rd ITEM: 242.00 Sq. yds. of house site in R.S.No. 508 and 509 of Bhimavaram Town situated therein bearing the Door No 19-16-132, Plot No.6 of Bhimavaram Sub-Division, West Godavari District, within the following Boundaries.
East: Akula Venkata Swamy 64'.00", **South:** 33' width of Joint passage 34'.8", **West:** site of the party 64'.10", **North:** Pachigolla Jayarama Lakshmi 34'.8".

4th ITEM: 217.8 Sq. yds. of vacant house site in R.S.No. 508 and 509 situated therein bearing the Door No.19-16-132, in Plot No.5 of Bhimavaram Town, Bhimavaram Sub-Division, West Godavari District within the following Boundaries:
East: Site of party 64'.10", **South:** 33' width of Joint passage 30'.1", **West:** Grandhi Suryanarayana 65'.7", **North:** Boddu Mohana Rao and Pachilanka Vijayarama Lakshmi 30'.1".

Field Asst, Value	DHR Value	Sub-Registrar value
1st item: Rs. 40,00,000-00	1st item: Rs. 20,00,000-00	1st item: Rs. 27,92,500-00
2nd item: Rs. 30,00,000-00	2nd item: Rs. 25,00,000-00	2nd item: Rs. 47,51,400-00
3rd item: Rs. 40,00,000-00	3rd item: Rs. 25,00,000-00	3rd item: Rs. 48,47,000-00
4th item: Rs. 35,00,000-00	4th item: Rs. 20,00,000-00	4th item: Rs. 43,56,000-00

Sd/- **K.V. Suryanarayana, Vegesna Karthik Pavan**
Advocates for DHR/claimant, Bhimavaram

ఉపాధి.. యువత అభ్యున్నతి

● జాబ్‌మేళాలతో అవకాశాలు కల్పిస్తున్న మంత్రి

● ఏడాదిన్నర కాలంలో 40 ఏర్పాటు.. 3,620 మందికి అవకాశం

న్యూస్‌టుడే, రామచంద్రపురం

చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఉపాధి మేళాలకు శ్రీకారం చుట్టారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రామచంద్రపురం నియోజకవర్గం నుంచే ఎంపిక శిబిరాలు ప్రారంభించారు. గత ఏడాది జులై 20న రామచంద్రపురంలోని వీఎస్ఎం కళాశాలలో మెగా జాబ్‌మేళా ఏర్పాటుచేసి సుమారు 1000 మందికిపైగా యువతకు పలు కంపెనీల్లో ఉపాధి కల్పించారు. నియోజకవర్గంలో 7 మెగా జాబ్‌మేళాలు నిర్వహించి మొత్తం 2,300 మందికి ఉపాధి కల్పించారు. అనంతరం మండపేట రోడ్డులోని ఆర్డీవో కార్యాలయం సమీపంలో అద్దె భవనాన్ని తీసుకుని దాన్ని ఉపాధి భవనంగా మార్చేశారు. ఇందులో ఇప్పటివరకు 33 మేళాలు నిర్వహించి 1,320 మందికి ఉద్యోగావకాశాలు కల్పించారు.

నెలలో రెండు లేదా మూడు..

ప్రతి నెలా రెండు లేదా మూడు మేళాలను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో నిర్వహించేలా ఏర్పాట్లుచేశారు. ఉపాధి భవనంలో ప్రత్యేకంగా ఓ వ్యక్తిని పీఆర్వోగా నియమించి పలు కంపెనీలతో సంప్రదింపులు చేస్తూ ఉద్యోగావకాశాలు చూపుతున్నారు.

101 మందికి కార్పొరేట్ విద్య..

మంత్రి సుభాష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని 101 మంది నిరుపేద విద్యార్థులను ఎంపికచేసి వారికి ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల్లో వారు కోరిన విద్య అందిస్తున్నారు. పాఠశాలల్లో 20 మంది, కళాశాలల్లో 81 మంది తమకు ఇష్టమైన విద్యా సంస్థల్లో.. ఎంపికచేసుకున్న కోర్సులు అభ్యసిస్తున్నారు. వీరికి పలు రంగాల్లోని దాతలు రూ.25 లక్షలు సమకూర్చగా రూ.35 లక్షల నిధులను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ తరపున సమకూర్చి మొత్తం రూ.60 లక్షలతో విద్యావకాశాలు కల్పిస్తున్నారు.

మెగా జాబ్ మేళాలో ఉద్యోగావకాశాలు పొందిన అభ్యర్థులు (పాతచిత్రం)

మళ్లీ అవకాశం..

మేళాలో ఉద్యోగాలకు ఎంపికైనవారు అనివార్య కారణాలు, దూరాభారంతో చేరకపోతే వారికి తదుపరి నిర్వహించే మేళాల్లో అవకాశం కల్పిస్తున్నారు. ఇలా నియోజకవర్గంలోని ఆసక్తి, అర్హత కలిగిన యువతకు అవకాశం కల్పిస్తున్నారు. ఏడాదికి రూ.4.5 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు గరిష్ఠ వేతనంగా పొందుతున్నవారు 500 మంది వరకు వీరిలో ఉన్నారు.

అర్హతలున్నవారికి అవకాశాలు..

నియోజకవర్గ ప్రజలకు అండగా నిలవాలని భావించి వారికి అవకాశాలు కల్పిస్తున్నాను. చదువుకున్న ప్రతి ఒక్కరూ వారికి తగిన అర్హతలతో ఉద్యోగాల్లో చేరుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సూచనలు తీసుకుంటూ యువతకు అవకాశాలు కల్పిస్తున్నాం..

- వాసంశెట్టి సుభాష్, కార్మిక శాఖ మంత్రి

ఆరు ఆసుపత్రులకు పురస్కారాలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జాతీయ వైద్య ప్రమాణాల నాణ్యత సర్వేలో జిల్లాలోని ఆరు ఆసుపత్రులు అవార్డులు దక్కించుకున్నాయి. ఎన్‌క్యూఏఎస్ బృందం ఈ ఏడాది జూన్, జులైలో జిల్లాలోని రెండు ఏరియా ఆసుపత్రులు, 46 పీహెచ్‌సీలు, 21 యూపీహెచ్‌సీలు, 7 సీహెచ్‌సీలు, 421 వెల్‌నెస్ సెంటర్లలో పరిశీలించింది. వీటిలో తుని ఏరియా ఆసుపత్రి, కాకినాడ నగరంలోని రామారావుపేట, ప్రతాప్‌నగర్ యూపీహెచ్‌సీలు, పండూరు పీహెచ్‌సీ పరిధిలోని నేమాం, వేట్లపాలెం పీహెచ్‌సీ పరిధిలోని పెద బ్రహ్మదేవం-1, పెదబ్రహ్మదేవం-2 వెల్‌నెస్ సెంటర్లను అవార్డులకు ఎంపిక చేశారు. రోగులకు వైద్యసేవా సదుపాయాలు, హక్కులను కాపాడటం, అంటువ్యాధుల నియంత్రణ, వైద్య సేవల నాణ్యతా ప్రమాణాలు, అనుశీలన సేవలను పరిగణలోకి తీసుకుని ఈ పురస్కారాలను ప్రకటించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఈ అవార్డులను సంబంధిత వైద్యాధికారులకు కలెక్టర్ షాన్‌మోహన్ అందజేశారు. డీఎంహెచ్‌వో నరసింహనాయక్ పాల్గొన్నారు.

ఏడుగురు వీఆర్వోలకు షోకాజ్ నోటీసులు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ఏడుగురు వీఆర్వోలకు, కార్యాలయ సబార్డినేట్‌కు కాకినాడ ఆర్డీవో జారీచేసిన షోకాజ్ నోటీసులను అమలు చేసినట్లు తహసీల్దార్ రామ్‌కుమార్ బుధవారం తెలిపారు. ఈనెల 7న గొల్లప్రోలు కొత్తపేట వీధిలో అధిక సంఖ్యలో ప్రజలు ఆందోళన నిర్వహించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నా స్థానిక వీఆర్వోలు అధికారులకు సమాచారం అందించకపోవడంతో షోకాజ్ నోటీసు జారీ చేశారని తెలిపారు. వీటికి వివరణ ఇవ్వని పక్షంలో క్రమశిక్షణా చర్యలు చేపడతామన్నారు. రెండు రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. ముందు రోజు రాత్రి తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించిన ఆఫీస్ సబార్డినేట్ 7వ తేదీ ఉదయం విధులకు వచ్చే సిబ్బందికి తాళాలు అందించకపోవడంపై షోకాజ్ నోటీసు జారీచేశారు. రెండు రోజుల్లోగా సమాధానమివ్వాలని ఆదేశించారు.

సెజ్ భూముల బదలాయింపు సజావుగా చేపట్టాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి (కేఎస్ఈజడ్)లో రైతులకు భూ బదలాయింపు ప్రక్రియను సజావుగా చేపట్టాలని కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జేసీ అపూర్వభరత్‌తో కలిసి రెవెన్యూ, సెజ్, జాతీయ రహదారుల విభాగం అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని యు.కొత్తపల్లి, తొండంగి మండలాలకు సంబంధించి కేఎస్ఈజడ్ కింద ఉన్న కాకినాడ, పెద్దాపురం డివిజన్లలోని ప్రత్యామ్నాయ భూమి 259.040 ఎకరాలు, రైతులు వదిలేసిన 930.176 ఎకరాల భూమిని 1,545 మందికి త్వరగా బదిలీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ భూములకు రాష్ట్ర ప్రభుత్వం స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు పూర్తిగా మినహాయింపు ఇచ్చిందని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కాకినాడ పోర్టుకు అనుసంధానంగా వాకలపూడి నుంచి అన్నవరం వరకు నిర్మించనున్న సాగరమాల నాలుగు వరుసల రహదారికి భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. డీఆర్వో జె.వెంకటరావు, ఆర్డీవోలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, సెజ్ ఎస్‌డీసీ శ్రీధర్, జనరల్ మేనేజరు శ్రీనివాసు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్, హాజరైన అధికారులు

ఉన్నత విలువలు ప్రోత్సహించాలి

గాంధీనగర్: విద్యార్థుల్లో ఉన్నత విలువలను ప్రోత్సహించాలని అమెరికాలోని ఇంటర్నల్ మెడిసిన్, ప్రిస్బిటేరియన్ ఆసుపత్రుల డాక్టర్ సమత వెల్లంకి అన్నారు. సురేష్‌నగర్‌లోని శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాల వార్షికోత్సవం బ్లిడ్జ్‌కు బుధవారం ముఖ్యఅతిథులుగా ఐఐఎఫ్‌టీ హెడ్ వి.రవీంద్రసారథి, డాక్టర్ సమత హాజరయ్యారు. పాఠశాల డైరెక్టర్ సి.హెచ్.విజయప్రకాష్ మాట్లాడుతూ కళలు, సంస్కృతి, ఆధునిక శాస్త్రవిజ్ఞానాన్ని కూడా సమ ప్రాధాన్యమిస్తూ ముందుకుసాగాలని సూచించారు. విద్యార్థులు యోగా, జిమ్నాస్టిక్స్, తైక్వాండో వంటి యుద్ధ కళలను ప్రదర్శించారు. ప్రిన్సిపల్ ఎంవీవీఎస్.మూర్తి, కాకినాడ సినర్జీ ప్రిన్సిపల్ యం.శ్రీదేవి, కోఆర్డినేటర్ విశ్వనాథ్ పాల్గొన్నారు.

డాక్టర్ సమత వెల్లంకిని సత్కరిస్తున్న విజయప్రకాష్

14న జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీలు

మసీదుసెంటర్: కాకినాడ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14న తొండంగి మండలం, జి.ముసలయ్యపేటలో జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ మీట్ ఎంపికలు నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు టీవీఎస్ రంగారావు, సుబ్రహ్మణేశ్వరరావు తెలిపారు. అండర్-16 బాలబాలికలకు 2 కిమీ. పరుగుపందెం, అండర్- 18 బాలురుకు 6 కి.మీ., బాలికలకు 4 కి.మీ., అండర్-20లో పురుషులకు 8 కి.మీ., మహిళలకు 6 కి.మీ., సీనియర్స్‌లో పురుషులు, మహిళలకు 10 కి.మీ. పరుగు పందెం పోటీలు నిర్వహిస్తామన్నారు. క్రీడాకారులు ఈనెల 13న మధ్యాహ్నం 3గంటలకు రిపోర్టు చేయాలని చెప్పారు. కాకినాడ కల్పనాసెంటర్ నుంచి అద్దరిపేట-తుని వెళ్లే బస్సు ఎక్కి జి.ముసలయ్యపేట వద్ద దిగాలని సూచించారు.

క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

● సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ పోటీలు ప్రారంభం

గాంధీనగర్, న్యూస్‌టుడే: యువత, విద్యార్థులు క్రీడల్లో రాణించడం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వ విప్, విశాఖ వెస్ట్ ఎమ్మెల్యే, ఏపీ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, పి.గణవెంకటరెడ్డి నాయుడు (గణబాబు) అన్నారు. బుధవారం జేఎన్‌టీయూకేలో దక్షిణ భారత అంతర విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. జేఎన్‌టీయూకే ఉపకులపతి సీ.ఎస్.ఆర్.కె.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జ్యోతి వెలిగించి, క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. సుందరమైన కాకినాడ పరిసర ప్రాంతాలను సందర్శించాలన్నారు. అర్జున అవార్డు గ్రహీత, మాజీ వాలీబాల్ క్రీడాకారుడు పి.వెంకటరమణ క్రీడల్లో చివరి సెకను వరకూ కష్టపడి ఆడినవారు ఎప్పటికైనా విజయం సాధిస్తారన్నారు. జిల్లా అదనపు ఎస్పీ దేవ్‌రాజ్ మనీష్ పాటిల్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, అబ్జర్వర్ ఇ.త్రిమూర్తులు, రెక్టార్ పి.సుబ్బారావు, రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు, ఓఎస్‌డి కోటేశ్వరరావు, డైరెక్టర్లు, యూసీఈకే ప్రిన్సిపల్, టోర్నమెంట్ కన్వీనర్ జి.శ్యామ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.పి.రాజు, వివిధ రాష్ట్రాల క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్లు, నగర ప్రముఖులు పాల్గొన్నారు. జేఎన్‌టీయూకే స్టేడియంతో పాటు, సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల, అచ్చంపేట రాజీవ్‌గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్ మైదానాల్లో మ్యాచ్‌లు జరుగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మార్చ్ ఫాస్ట్ నిర్వహిస్తున్న క్రీడాకారులు

నర్సింగ్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

మసీదుసెంటర్(కాకినాడ): మనస్తాపంతో జీఎన్ఎం విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. కాకినాడ, అశోక్‌నగర్‌కి చెందిన కర్రి ధర్మతేజ(23) జీజీహెచ్‌లోని స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో జీఎన్ఎం ద్వితీయ ఏడాది చదువుతున్నాడు. అతనికి కంప్యూటర్‌పై పట్టు ఉండడంతో ప్రిన్సిపల్ విమల గతంలో కళాశాలకు సంబంధించి పనులు చేయించేవారు. తర్వాత వేరే వ్యక్తిని నియమించారు. ప్రస్తుతం ధర్మతేజని పిలిచి మళ్లీ కంప్యూటర్ వర్క్ చేయాలని చెప్పారు. తాను చదువుకోవాలని, రాలేనని అతను చెప్పాడు. దీంతో వారు ఈ నెల 9న అతని తల్లిదండ్రులను పిలిపించారు. వారి సమక్షంలో చెప్పిన పని చేయనందుకు సారీ చెప్పమని ధర్మతేజను అడిగారు. తాను ఏ తప్పు చేయలేదని అతను స్పష్టం చేశాడు. త్వరలో పరీక్షలు ఉన్నాయని, బెదిరింపు ధోరణిలో మాట్లాడారు. దీంతో మనస్తాపం చెందిన అతడు బుధవారం అధికమోతాదులో మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేశాడు. వెంటనే జీజీహెచ్‌కు తరలించి చికిత్స అందించారు. పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. దీనిపై ప్రిన్సిపల్ విమలను సంప్రదించగా గతంలో ధర్మతేజ ఇష్టపూర్వకంగా పనిచేశాడని, ఇప్పుడు మళ్లీ అడగగా చేయనని చెప్పాడని పేర్కొన్నారు. దీంతో తాము ఒత్తిడి చేయలేదని చెప్పారు. అతనికి మానసిక సమస్య ఉందని, అధ్యాపకులపై ఆరోపణలు చేస్తున్నాడని, దాంతో అతని తల్లిదండ్రులను పిలిపించి మాట్లాడానని తెలిపారు. విద్యార్థి చెప్పిన దానిలో వాస్తవం లేదన్నారు.

వినాయకుడి ఆలయంలో వెండి వస్తువుల చోరీ

చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీహరి రాజు

పెద్దాపురం: రాయభూపాలపట్నం గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి రాఘవమ్మ చెరువు ప్రాంతంలోని వినాయకుడి ఆలయంలో చోరీ జరిగింది. సుమారు రూ.5 లక్షల విలువైన 6 కేజీలు వెండి వస్తువులు అపహరణకు గురయ్యాయి. బుధవారం పూజారి రాగా ఆలయ తలుపులు తీసి ఉండడంతో కమిటీ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారి సమాచారంతో డీఎస్పీ డి.శ్రీహరిరాజు, ఇన్‌ఛార్జి సీఐ కృష్ణభగవాన్, పెద్దాపురం ఎస్సై వి.మౌనిక పరిశీలించారు. ఆలయ తాళాలు బద్దలగొట్టి పెద్ద వినాయకుడి వెండి కిరీటం, కనురెప్పలు, చిన్న వినాయకుడి వెండి కవచం తదితర వస్తువులను చోరీ చేసినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేశామని డీఎస్పీ తెలిపారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	17,500
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda

జోనల్ ఆఫీస్-హైదరాబాద్: 3-6-289, మొదటి అంతస్తు, కరీం మంజిల్, ఓల్డ్ MLA క్వార్టర్స్ రోడ్డు, హైదర్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500029. ఫోన్: 040-23287211 / 244 / 262.

లీజుకు ఆవరణ సేకరణ కొరకు ప్రకటన

బ్యాంక్ ఆఫ్ బరోడా, జోనల్ ఆఫీస్, హైదరాబాద్ వారు ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లా, వాకలపూడి లో తమ బ్రాంచిను ఏర్పాటు చేయడానికి బ్యాంక్ అవసరాలకు అనుగుణంగా తగినంత విద్యుత్ సహా అన్ని సౌకర్యాలతో కూడిన, **1500-1800 చదరపు అడుగుల** ఏరియా గల గ్రౌండ్ ఫ్లోర్‌లోని భవనం కోసం యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ల నుండి ఆఫర్లను బ్యాంక్ వారు ఆహ్వానిస్తున్నారు. ఈ ఆవరణలు వెంటనే లేదా మూడు నెలల లోపు స్వాధీనం చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. ఆసక్తి గలవారు తమ ఆఫర్లను "టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్ బిడ్" అని సూచించిన రెండు వేర్వేరు సీల్డ్ కవర్లలో పైన పేర్కొన్న చిరునామాకు **ది.24.12.2025** లోపు పంపాలి. ప్రభుత్వ రంగ సంస్థలు / ప్రభుత్వ విభాగాలకు చెందిన భవనాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. పూర్తి వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల కోసం, దయచేసి మా వెబ్‌సైట్ **www.bankofbaroda.com** లోని టెండర్స్ సెక్షన్‌ను సందర్శించండి. ఎటువంటి కారణం చెప్పకుండా ఏ ఆఫర్‌నైనా అంగీకరించే లేదా తిరస్కరించే హక్కు బ్యాంక్‌కు ఉంది.

దరఖాస్తు సమర్పించడానికి చివరి తేదీ & సమయం: 24.12.2025, మధ్యాహ్నం 03:00 గంటల వరకు.

తేది: 10-12-2025, స్థలం: హైదరాబాద్ — జనరల్ మేనేజర్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్

పురపాలక సంఘ కార్యాలయం, మండపేట

ఆర్.ఓ.సి. నెం.84/2022 - A1 ది: 09-12-2025

టెండర్ కమ్ బహిరంగ వేలం నోటీసు

మండపేట పురపాలక సంఘమునకు చెందిన వివిధ ప్రాంతములలోని 11 షాపులకు బహిరంగ వేలం మరియు 26 షాపులకు టెండర్ కమ్ బహిరంగ వేలం గెజిట్ 14/2013, ది:11-02-2013 నిబంధనల మేరకు మరియు జి.ఓ.ఎమ్.ఎస్. నెం.56, ది.05-02-2011, జి.ఓ.ఎమ్.ఎస్.నెం.68, [illegible] 18-12-2025 [illegible] 10.30 [illegible] 12.00 [illegible]

కమిషనర్, మండపేట పురపాలక సంఘం

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	మ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

ఇండియన్ బ్యాంక్ Indian Bank | **అన్నవరం బ్రాంచ్**

రైల్వేస్టేషన్ రోడ్, శంఖవరం మండలం, కాకినాడ జిల్లా

అపెండిక్స్-IV-A (నిబంధన 8(6) అంశాలు చూడండి)

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన

[illegible]

రిజర్వు ధర	రూ.88,82,000/-
ధరావత్తు సొమ్ము	రూ.8,88,200/-
బిడ్ పెంపు	రూ.10,000/-
ఇ-వేలం తేది మరియు సమయం	తేది.17-01-2026, ఉదయం గం.10.00 నుండి సాయం. 4.00 గంటలకు
ఐడి నెం.	IDIB3238213565

బ్యాంక్ వెబ్‌సైట్ www.indianbank.in | ఇ-వేలం వెబ్‌సైట్ | డాక్యుమెంట్స్ | ఆస్తి గుర్తు ప్రదేశం | ఆస్తి వీడియో | ఆస్తి ఫోటోలు

[illegible] PSB Alliance Pvt. Ltd. [illegible] www.baanknet.com [illegible]

తేది: 06.12.2025, ప్రదేశం: అన్నవరం — సం/-అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

కాకినాడ జిల్లా, శంఖవరం మండలం, సిద్ధావారిపాలెంలో ఎ.3-24 సెం. వ్యవసాయ భూమి అమ్మకం. ఎకరం 20 లక్షలు. డైరెక్ట్ పార్టీలు మాత్రమే సంప్ర|| ✆ 99859 61222.

JOBS

హైదరాబాద్‌లో పనిచేయడానికి M/F కేర్‌టేకర్స్ కావలెను. జీతం: 20,000+ భోజనము+వసతి. ఈ జీతం నెల 20లోపు జాయిన్ అయిన వారికి మాత్రమే. +91 76809 22316.

వైజాగ్‌లో ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35వ యువతి యువకులు కావలెను. జీతం 10000-13500 ఫుడ్‌రూము 9704637370, 9949904532.

★ టెలికాలర్స్ M/F ★ కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. Opp: దానవాయిపేట మున్సిపల్ స్కూల్, రాజమండ్రి. జీతం: 12,000 to 25,000/-. ✆ 93461 45948.

అన్ని అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో స్కూల్స్, బ్యాంక్స్, హస్పటల్స్‌కి సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, క్లర్క్, హౌస్‌కీపింగ్ కావలెను. Q:10th- డిగ్రీ, MBA, ITI, B.టెక్. జీ:18K - 28K. ✆9121044796, 9573635594.

FACULTY/ TEACHERS

Wanted Teachers for Maths. MSN E.M. High School, Karanamgari junction, Ashok Nagar, Kakinada, Contact Cell: 98858 72666.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-50 పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కాకినాడ

రైతుబజార్‌లో నిన్నటి కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్: టమాటా- 25, వంకాయలు- 26, 35, 36, 40, బెండకాయలు- 58, పచ్చిమిర్చి- 44, 48, కాకరకాయ- 50, బీర- 68, క్యాలీఫ్లవర్- 25, 30, క్యాబేజీ- 34, క్యారెట్- 36, 46, దొండకాయలు- 40, బంగాళాదుంపలు- 23, 26, ఉల్లి- 22, 27, దోసకాయలు- 24, చిక్కుళ్లు- 46, 56, చేమదుంపలు- 32, బీట్‌రూట్- 36, కీరదోస- 32, బీన్స్‌కాయలు- 80, అల్లం- 74, క్యాప్సికం- 66, బొబ్బర్లు- 48, చిలకడదుంపలు- 34, ఒకటి చొప్పున ఆనపకాయ- 30, 35, పొట్లకాయ- 25, 30, అరటికాయ-5, 6, మునగకాడ- 18, 20, మామిడికాయ- 15, 20, నిమ్మకాయలు(డజన్) - 24, 30.

తెరపై ఈనాడు

గాంధీనగర్: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- ఆంధ్ర కింగ్ తాలూకా, దురంధర్, అఖండ 2(రాత్రి), దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- ఆంధ్ర కింగ్ తాలూకా, అమరకావ్యం,అఖండ 2(రాత్రి), లక్ష్మి- అమరకావ్యం, అఖండ 2(రాత్రి), సత్యగౌరి - ఆంధ్ర కింగ్ తాలూకా, అఖండ 2(రాత్రి), తిరుమల- బైసన్, సీఅండ్‌సీ 1- దురంధర్, సీఅండ్‌సీ 2- బిజినెస్‌మేన్, అఖండ 2(రాత్రి), శ్రీప్రియ - ఆంధ్ర కింగ్ తాలూకా, అఖండ 2(రాత్రి), పద్మప్రియ- రాజు వెడ్స్ రాంబాయి,అఖండ 2(రాత్రి), సూర్య1(వాకలపూడి) - రాజు వెడ్స్ రాంబాయి, అఖండ 2(రాత్రి).

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

వరాహాలతో ఇక్కట్లు

స్థానిక గాంధీనగర్ ప్రాంతంలో పందులు విచ్చలవిడిగా తిరుగుతుండటంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. కాలువల్లో దొర్లడుతూ దుర్గంధాన్ని వ్యాపింపజేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటివల్ల దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, పందులను దూర ప్రాంతాలకు తరలించాలని భాజపా 41వ డివిజన్ నాయకులు గోడి వెంకట్ తదితరులు కోరుతున్నారు.

కొమ్ములు తరలించండి..

రెండో డివిజన్ పరిధిలోని వైద్యనగర్ ప్రధాన రహదారిలో చెట్టు కొమ్ములు నరికి అక్కడే పడేశారు. రోజులు గడుస్తున్నా వాటిని తరలించడం లేదు. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోయారు. అధికారులు స్పందించి తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

పతకాల కిక్

కరాటే పోటీల్లో బాలికల ప్రతిభ

న్యూస్‌టుడే, గాంధీనగర్

బాలికలు ఓ వైపు చదువులోనూ రాణిస్తూనే తమకిష్టమైన కరాటేలో సత్తా చాటుతున్నారు. ప్రతి రోజూ సాయంత్రం పాఠశాల పూర్తయిన తర్వాత కాకినాడలోని బాలభవన్‌లో వీరు సాధన చేస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధిస్తూ అబ్బుర పరుస్తున్నారు.

ఆత్మ విశ్వాసం పెంపు

ఇంద్రపాలేనికి చెందిన పి.హవంతిక ప్రస్తుతం శ్రీనగర్ మున్సిపల్ హైస్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతోంది. తండ్రి కొండబాబు తాపీపని చేస్తుంటారు. అమ్మ సుబ్బలక్ష్మి గృహిణి. కరాటేతో శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని, ఆత్మరక్షణకు ఉపయుక్తమని టీవీలో చెబుతుంటే చూసి శిక్షణ ప్రారంభించింది. ఇప్పటి వరకూ రాష్ట్రస్థాయిలో బంగారు, జాతీయ స్థాయిలో రెండు రజతాలు, విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ స్థాయి పోటీల్లో రజతం, స్కూల్ గేమ్స్‌లో కాంస్య పతకం సాధించింది. విశాఖలో జరిగిన స్టేట్ కరాటే పోటీల్లో బంగారు పతకంతో మెరిసింది. కరాటే సాధనతో ఆత్మవిశ్వాసం పెరిగిందని, ఐపీఎస్ కావాలనేది తన లక్ష్యమని చెబుతోంది.

నాన్న ప్రోత్సాహంతో..

ఇసరపు నందిని గాంధీనగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. తండ్రి దుర్గాప్రసాద్ పెయింటర్, తల్లి రమాదేవి గృహిణి. నాన్నకు కరాటే ఇష్టం కావడంతో బాలభవన్‌లో శిక్షణకు చేర్పించారు. అప్పటి నుంచి సాధన చేస్తూ మెలకువలు నేర్చుకుంటోంది. పలు పోటీల్లో సత్తా చాటింది. జాతీయ స్థాయిలో రెండు బంగారు పతకాలు, ఇటీవల రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్‌లో కాంస్య పతకం సాధించింది. విశాఖలో జరిగిన సౌత్‌జోన్ కరాటే పోటీల్లోనూ సత్తా చాటింది. పాఠశాలలో జరిగే సాంస్కృతిక వేడుకల సమయంలో కరాటే ప్రదర్శనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. కరాటేతో మానసికంగా ఎంతో ఉత్సాహం కలుగుతోందని, దీంతో చదువులోనూ రాణించగలుగుతున్నానని నందిని చెబుతోంది. భవిష్యత్తులో అంతర్జాతీయ పోటీల్లో పతకం సాధిస్తానని ధీమా వ్యక్తం చేస్తోంది.

జాతీయస్థాయిలో రాణించాలని..

బచ్చు శ్రీలక్ష్మి తొమ్మిదో తరగతి చదువుతోంది. తండ్రి శ్రీనివాసరెడ్డి కూరగాయల వ్యాపారి. తల్లి దేవి గృహిణి. 2019 బాలభవన్‌లో గాత్రసంగీతం నేర్చుకునేందుకు చేరి, తోటి మిత్రులంతా కరాటే సాధన చేయడం చూసి తానూ మక్కువ చూపింది. కరాటే మాస్టర్ మూర్తి ప్రోత్సాహంతో ఆరునెలల్లోనే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని మూడో స్థానం సాధించింది. ఇప్పటివరకు రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీల్లో 20 బంగారు పతకాలు సాధించింది. ఈ ఏడాది విశాఖపట్నంలో జరిగిన సౌత్‌జోన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో స్వర్ణంతో మెరిసింది. జాతీయస్థాయి కరాటే పోటీల్లో రాణించడమే లక్ష్యంగా సాధన చేస్తోంది.

పాఠశాలల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు దరఖాస్తులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్వరలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన జట్లతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు తలాటం హరీష్, నక్కా వెంకటేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల నుంచి ఒక జట్టు రావాలని, ఈ నెల 15లోపు దరఖాస్తు అందజేయాలని సూచించారు. మ్యాచ్‌లు కాకినాడ ఆర్ఎంసీ క్రీడా మైదానంలో జరుగుతాయన్నారు. వివరాలకు 90631 68999 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

మత్తులో వాహనాలు నడిపిన 22 మందికి జైలు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనం నడిపిన 22 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా జైలు శిక్ష విధిస్తూ కాకినాడ స్పెషల్ మొబైల్ అదనపు జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి ఉషాలక్ష్మీకుమారి తీర్పు చెప్పారు. 22 మందిలో ఒకరికి 6 రోజులు, ముగ్గురికి 4 రోజులు, 11 మందికి 3 రోజులు, 7 మందికి రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించారని ట్రాఫిక్ సీఐలు ఎన్.రమేష్, రామారావు తెలిపారు.

'వైద్యకళాశాలల ప్రైవేటీకరణపై వ్యతిరేకత'

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు తీసుకున్న నిర్ణయంపై తీవ్ర ప్రజావ్యతిరేకత వ్యక్తమైందని జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు పేర్కొన్నారు. కాకినాడ నగర నియోజకవర్గం పరిధిలో వైకాపా ఆధ్వర్యంలో సేకరించిన సంతకాల ప్రతులను బుధవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయం నుంచి ప్రత్యేక వాహనంలో జిల్లా పార్టీ కార్యాలయానికి తరలించారు. మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డితో కలిసి ఆయన జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించారు. మాజీ మేయర్, వైకాపా నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, కుడా మాజీ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, పసుపులేటి వెంకటలక్ష్మి, సుంకర విద్యాసాగర్, రాగిరెడ్డి బన్నీ, జేడీ పవన్‌కుమార్, బత్తుల భీమారావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి సరకుల అందజేత

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక 36వ డివిజన్, వెంపటివారి వీధిలో నివాసముంటున్న బోయి నారాయణమ్మకు గత మూడు నెలలుగా రేషన్ సరకులు అందలేదు. సాంకేతిక కారణాలతో ఆమెకు సరకులు దక్కకపోవడంతో ఈ విషయాన్ని డివిజన్ తెదేపా ఇన్‌ఛార్జి నల్లూరి శ్రీనివాస్ దృష్టికి స్థానికులు తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన సంబంధిత డీలరుతో సమస్యపై చర్చించారు. బుధవారం ఆమెకు ఇంటి వద్ద మూడు నెలలకు సంబంధించి రేషన్ సరకులకు సిబ్బందితో కలిసి అందించారు.

సీఐటీయూ మహాసభల జయప్రదానికి పిలుపు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఈనెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకూ విశాఖపట్నంలో జరగనున్న సీఐటీయూ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ నగర కన్వీనర్ మలక వెంకటరమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం జీజీహెచ్‌లో శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు విజయకుమార్ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ లేబర్ కోడ్‌లు తీసుకురావడం తగదన్నారు. దీనిపై మహాసభల్లో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. శానిటేషన్ వర్కర్స్ యూనియన్ కమిటీ సభ్యులు శేషు, రమేష్, ఏసు, వాసు, కల్యాణ్, కృష్ణవేణి, మంగతాయారు, శారద, శ్రీకాంత్, దుర్గాప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

తవ్వి వదిలేశారిలా..!

కాకినాడ టౌన్ రైల్వేస్టేషన్ రహదారిలో గుంతలతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతను తవ్వి రోజులు గడుస్తున్నా ఇంత వరకు సరిచేయలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారని, సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

ఫుట్‌బాల్‌లో ప్రథమం

ఈనెల 9, 10 తేదీల్లో జరిగిన ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ అంతర్ జిల్లాల ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోటీల్లో కాకినాడ ఐడియల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి ట్రోఫీ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కిరణ్, ప్రిన్సిపల్ డా.టి.సత్యనారాయణ తదితరులు విద్యార్థులను అభినందించి, సత్కరించారు. – న్యూస్‌టుడే, కాకినాడ నగరం

వాలింది.. కూలిందో!

కాకినాడ దుమ్ములపేట రైల్వేగేటు నుంచి కుంభాభిషేకం రేవుకు వెళ్లే దారిలో రెండు విద్యుత్తు స్తంభాలు ఓ పక్కకు ఒరిగి ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని వాహనదారులు, మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

వీధుల్లో అంధకారం

కాకినాడ భానుగుడి ప్రధాన రహదారి మధ్యలో పలు వీధిదీపాలు వెలగక పోవడంతో చీకట్లు అలుముకున్నాయి. గతకొన్ని రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. ఆ రహదారి గుండా రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

ఉత్తమ సేవలకు పురస్కారం..

రోగులకు ఉత్తమసేవలందించినందుకు బుధవారం కాకినాడలో కలెక్టర్ షాన్‌మోహన్ నుంచి అవార్డు అందుకుంటున్న కాకినాడ, ప్రతాప్‌నగర్ యూపీహెచ్‌సీ వైద్యుడు అజీజ్, రామారావుపేట యూపీహెచ్‌సీ వైద్యురాలు జ్యోత్స్న, అధికారులు. - న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

క్రీడోత్సాహం..

కాకినాడలోని జేఎన్‌టీయూ క్రీడా మైదానంలో జరిగిన సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీల సందర్భంగా మార్చ్ ఫాస్ట్ చేస్తున్న క్రీడాకారుల నుంచి వాలీబాల్ మాజీ ప్లేయర్ పీవీ రమణ, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, వీసీ సీఎస్ఆర్‌కే ప్రసాద్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఎస్పీడీవో మనీష్ దేవరాజ్ పాటిల్ తదితరులు వందనం స్వీకరించారు. క్రీడాకారులు జ్యోతిని వెలిగించి పోటీలు ప్రారంభించారు. - న్యూస్‌టుడే, గాంధీనగర్

జాతీయ పోటీలకు విద్యార్థి ఎంపిక

కాజులూరు, న్యూస్‌టుడే: బాపట్ల జిల్లా మోదుకూరులో ఈనెల 6 నుంచి 8 వరకు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో శ్రీకాకతీయ కళాశాల విద్యార్థి పుక్కల శ్యామ్ తూర్పు గోదావరి జట్టు క్యాచర్‌గా ప్రతిభచాటి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. న్యూదిల్లీలో 2026 జనవరిలో జరిగే జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడని కరస్పాండెంట్ చెల్లుబోయిన రాంబాబు తెలిపారు. క్రీడాకారుడు శ్యామ్, ట్రైనర్ పీడీ సునీల్‌కుమార్‌లను ప్రిన్సిపల్ గంగాధర్, అధ్యాపకులు బుధవారం అభినందించారు.



ఉపాధ్యాయులకు సౌండ్ సిస్టం అందజేస్తున్న పైడా ట్రస్ట్ సభ్యులు

పాఠశాలకు సౌండ్ సిస్టం బహూకరణ

కాకినాడ నగరం: జగన్నాథపురం ఘాటీ సెంటర్ నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలకు పైడా వెంకటనారాయణ, సుశీలమ్మ అకాడమీ తరఫున రూ.50 వేల విలువైన సౌండ్ సిస్టం బుధవారం బహూకరించారు. పైడా శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి, పరదేశమ్మపేట పాఠశాల హెచ్‌ఎం ఎన్ఎస్ఎస్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వందేమాతరం గేయాన్ని అవమానించింది కాంగ్రెస్సే

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: వందేమాతరం గేయాన్ని అవమానించింది కాంగ్రెస్సేనని రాజ్యసభ సభ్యుడు (ఎంపీ) సానా సతీష్‌బాబు పేర్కొన్నారు. అటువంటి చేదు ఘటన కాకినాడలో జరగటం దురదృష్టకరమన్నారు. వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా రాజ్యసభలో జరిగిన ప్రత్యేక చర్చలో బుధవారం ఎంపీ మాట్లాడారు. 1923లో కాకినాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ (ఏఐసీసీ) సమావేశంలో వందేమాతరం గీతాన్ని ఆలపించకుండా అప్పటి కార్యక్రమాల అధ్యక్షుడు మౌలానా మొహ్మద్ అలీ జవహర్ సభ నుంచి వాకౌట్ చేసి అవమానించారన్నారు. అక్కడి వీధికి అప్పటి కాంగ్రెస్ నాయకులు మౌలానా అలీ పేరును నామకరణం చేశారని ఎంపీ గుర్తుచేశారు. వందేమాతరం 150 ఏళ్ల వేడుకలో భాగంగా ఇటీవల అక్కడ వీధికి 'వందేమాతర మార్గ్'గా నామకరణం చేశామని తెలిపారు. దీంతో చరిత్రలో జరిగిన తప్పును సరిద్దామనే సంతృప్తి కలిగిందన్నారు.

రాజ్యసభలో మాట్లాడుతున్న ఎంపీ సతీష్‌బాబు

16.98 లక్షల మెట్రిక్ టన్నుల సముద్ర ఉత్పత్తుల ఎగుమతి

కాకినాడ నగరం: భారత్ తరఫున విదేశాలకు 16.98 లక్షల మెట్రిక్ టన్నుల సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఇందులో ఏపీ వాటాయే అత్యధికమని ప్రకటించింది. రాజ్యసభలో బుధవారం ఎంపీ సానా సతీష్‌బాబు అడిగిన ప్రశ్నకు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ ఈ వివరణ ఇచ్చింది. ఈ విషయాన్ని ఎంపీ స్థానిక విలేకరులకు తెలిపారు.

ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ మినహాయించాలని ధర్నా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా యూటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. స్థానిక బాలాజీచెరువు కూడలి నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి, నిరసన తెలిపారు. సంఘం నాయకులు మాట్లాడుతూ దీనిపై తక్షణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. ఏకోపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని, బదిలీ పొందిన ఉపాధ్యాయులను కొత్తస్థానాలకు పంపించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో ఎస్.మల్లిబాబుకు వినతి పత్రం అందజేశారు. యూటీఎఫ్ ప్రతినిధులు టి.రవిచక్రవర్తి, సీహెచ్. సూరిబాబు, జేవీవీ నగేశ్, జి.ప్రభాకవర్మ, బి.నాగమణి, పీవీఎన్ గణేశ్వరరావు, టి.సీతారామయ్య, ఆర్.జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

12న సంక్షేమ బోర్డు పథకాల అమలుకు సదస్సు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఏపీ బిల్డింగ్, కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ సంఘం(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాల అమలుకు ఈనెల 12న సాంబమూర్తినగర్ పీఆర్ భవన్‌లో జరిగే సదస్సును జయప్రదం చేయాలని సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని నిర్మాణరంగ కార్మికుల అడ్డాలైన కొండయ్యపాలెం, గ్లాస్‌హౌస్ సెంటర్లలో సదస్సు కరపత్రాలు ఆవిష్కరించారు. ఎన్.బాలకృష్ణ, సత్యనారాయణ, వినోద్‌కుమార్, త్రినాథ్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సంఘ జిల్లా కార్యదర్శి తోకల ప్రసాద్ తదితరులు

వైద్యాధికారులు బాధ్యతతో పనిచేయాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యాధికారులు బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ షాన్‌మోహన్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆయన వివిధ అంశాలపై వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని సూచించారు. జిల్లాలో మాతృశిశు మరణాలు కనిష్ఠస్థాయికి తగ్గించడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ప్రమాదకరస్థాయిలో ఉన్న గర్భిణుల విషయంలో ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, సకాలంలో మెరుగైన వైద్యానికి పెద్దాసుపత్రులకు పంపించాలని చెప్పారు. అనంతరం ఆయన ఈనెల 21న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమం, వివిధ సర్వేలకు సంబంధించిన ప్రగతి, ఆశా, ఏఎన్ఎంల యాప్‌ల పనితీరుపై సమీక్షించారు. డీఎంహెచ్‌వో నరసింహనాయక్, డీసీహెచ్ఎస్ కామేశ్వరరావు, జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయకర్త రాధాకృష్ణ, డిప్యూటీ డెమో కె.సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పాదగయ హుండీ ఆదాయం రూ.24.73 లక్షలు

పిఠాపురం: పిఠాపురంలోని రాజరాజేశ్వరి సమేత ఉమా కుక్కుటేశ్వరస్వామి (పాదగయ క్షేత్రం) ఆలయంలో హుండీలను బుధవారం లెక్కించారు. దేవాదాయశాఖ సహాయ కమిషనర్, ఈవో జగన్మోహన్ శ్రీనివాస్, డీఈవో కనపర్తి నాగేశ్వరరావు, ఆలయ పర్యవేక్షణాధికారి వడ్డి ఫణీంద్ర కుమార్ ఆధ్వర్యంలో హుండీలను తెరిచారు. 68 రోజులకుగాను హుండీల్లో రూ.23,32,155, అన్నదానం హుండీల ద్వారా రూ.1,41,215 వచ్చిందన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలి

పీఆర్ ఎస్ఈ శ్రీనివాస్

కాకినాడ నగరం: పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగ పర్యవేక్షణలో చేపట్టే అభివృద్ధి పనుల విషయంలో నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలని పంచాయతీరాజ్ శాఖ జిల్లా ఎస్ఈ ఏవీఎస్ శ్రీనివాస్ అన్నారు. పీఎంజీఎస్‌వై పథకం ప్రారంభమై 25 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా స్థానిక జేఎన్‌టీయూ ఆడిటోరియంలో నిర్వహించిన రెండో రోజు సెమినార్‌లో శ్రీనివాస్ పాల్గొని పీఆర్ విభాగానికి చెందిన ఏఈలు, డీఈలు, ఈఈలకు దిశానిర్దేశం చేశారు. ప్రధానంగా రోడ్లు, వంతెనలు పదికాలాల పాటు మన్నేలా నాణ్యతకు పెద్దపీట వేయాలన్నారు. ఈఈలు సీతయ్య, బాలకృష్ణ, పులి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పీఎంజీఎస్‌వై ద్వారా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 20 ఏళ్ల కిందట నిర్మించిన రోడ్లు ఇప్పటికీ అనేక చోట్ల పదిలంగా ఉన్నాయని పేర్కొన్నారు.

మానవ హక్కులను కాపాడుకోవాలి

సర్పవరం(కరప): రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాపాడుకోవాలని న్యాయవాది డా.వై.వసంత అన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ప్రతి వ్యక్తికి స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందన్నారు. అడబాల రత్నప్రసాద్, బి.సత్యనారాయణరాజు, సీహెచ్ సుబ్బారావు, ఎన్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఏఎస్‌డీ కళాశాలలో నోబెల్ డే

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో నోబెల్ డే ఘనంగా నిర్వహించారు. రసాయన శాస్త్రంలో వివిధ విభాగాలకు సంబంధించిన మోడల్స్ ప్రదర్శన పోటీలు నిర్వహించారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. జగ్గంపేట ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు ప్రథమ, ఏఎస్‌డీ విద్యార్థినులు ద్వితీయ బహుమతి సాధించారు. ప్రిన్సిపల్ డా.వి.అనంతలక్ష్మి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ వసంతలక్ష్మి, అధ్యాపకులు వి.మల్లికార్జునశర్మ, జి.పావని, డా.బి.సూర్యనారాయణదేవర, పి.లీనా, కె.అనిత, కె.ఝాన్సీలక్ష్మి, ఎం.సుబ్బలక్ష్మి, ఎం.సులక్షణ తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనను తిలకిస్తున్న ప్రిన్సిపల్ అనంతలక్ష్మి, అధ్యాపకులు

చౌక దుకాణాల్లో తనిఖీలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు బి.కాంతారావు బుధవారం కాకినాడ అర్బన్ మండలంలోని పలు చౌక దుకాణాలను తనిఖీ చేశారు. నగరంలోని 2, 3, 74 చౌక దుకాణాల్లో సరకుల పంపిణీని ఆయన పరిశీలించారు. సరకులను తూకం వేయించి, పరిశీలించారు. కార్డుదారులతో మాట్లాడారు. సకాలంలో దుకాణాలు తెరుస్తున్నారా? అదనపు సొమ్ములు వసూలు చేస్తున్నారా? అని ఆరా తీశారు. తరుగుకు, అదనపు సొమ్ముల వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు చేపడతామని డీలర్లను హెచ్చరించారు. సహాయ సరఫరా అధికారిణి తుమ్మల ప్రసన్నలక్ష్మీదేవి, మండల సరఫరా అధికారి అనిల్ ఉన్నారు.

దుకాణంలో పరిశీలిస్తున్న రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కాంతారావు

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు

పెదపూడి, కరప: ప్రకృతి వ్యవసాయంతో లాభాలు తీసుకురావచ్చని రైతు సాధికార సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జె.ఎలియాజర్ అన్నారు. బుధవారం మండలంలోని రామేశ్వరంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. బీ సాగులో అధికారుల సూచనలతో మేలైన పద్ధతులు అవలంబిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏవో ఇమ్మిడిశెట్టి సత్య సూచించారు. కరపమండలం జడ్.భావారంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించి రైతులకు సూచనలు చేశారు.

వివాదంపై రెండు వర్గాలతో చర్చలు

గొల్లప్రోలు: గొల్లప్రోలు కొత్తపేట వీధిలో రెండు చర్చిల విషయమై నెలకొన్న వివాదం నేపథ్యంలో రెండు వర్గాలకు చెందిన ప్రతినిధులతో తహసీల్దార్ రామ్‌కుమార్ బుధవారం చర్చించారు. హిందూ సంఘాల ప్రతినిధులు, చర్చిలకు చెందిన పాస్టర్లతో వేరువేరుగా చర్చించి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈనెల 7న వివాదం నెలకొని ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో రెండు చర్చిల్లో కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేస్తూ కాకినాడ ఆర్డీవో ఉత్తర్వులు ఇచ్చారు. రెండు వర్గాల ప్రతినిధుల అభిప్రాయాలను ఆర్డీవోకు నివేదిస్తామని తహసీల్దార్ తెలిపారు. ఎస్సై రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

రోడ్ల నిర్మాణ పనులు పరిశీలన

పనులు పరిశీలిస్తున్న శిక్షణ కలెక్టర్ మనీషా

పిఠాపురంలోని జగ్గయ్యచెరువులో సీసీ రోడ్ల నిర్మాణ పనులు శిక్షణ కలెక్టర్ మనీషా పరిశీలించారు. బుధవారం రోడ్డు నిర్మాణానికి వినియోగిస్తున్న సామగ్రి, నాణ్యత ప్రమాణాలపై అధికారులతో చర్చించారు. మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న కార్యకలాపాలపైనా ఆరా తీశారు. కమిషనర్ రాజు, ఏఈ అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

పాదగయ హుండీ ఆదాయం రూ.24.73 లక్షలు

పిఠాపురం: పిఠాపురంలోని రాజరాజేశ్వరి సమేత ఉమా కుక్కుటేశ్వరస్వామి(పాదగయ) ఆలయంలో హుండీలను బుధవారం లెక్కించారు. ఈవో జగన్మోహన్ శ్రీనివాస్, డీఈవో నాగేశ్వరరావు ఆధ్వర్యంలో హుండీలను తెరిచారు. 68 రోజులకుగాను హుండీల్లో రూ.23,32,155, అన్నదానం హుండీల ద్వారా రూ.1,41,215 వచ్చిందన్నారు.

మరిడమ్మకు పంచామృతాభిషేకం

పెద్దాపురం: మరిడమ్మవారికి బుధవారం పంచామృతాభిషేకం నిర్వహించారు. స్వర్ణ, రజత పుష్పాలతో అమ్మవారిని అలంకరించారు. దేవాలయం వేదపండితులు వేంకటశాస్త్రి, ప్రసాదశర్మ, విజయ్, నాని ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

పాఠశాలల్లో ఆర్వో ప్లాంటుకు మరమ్మతులు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: పాఠశాలల్లో నిరుపయోగంగా ఉన్న ఆర్వో ప్లాంటు మరమ్మతులు చేపట్టి విద్యార్థులకు శుద్ధజలం అందుబాటులోకి వచ్చేలా అధికారులు చర్యలు చేపట్టారు. 'మస్తారా.. హెచ్చెం ఎక్కడండీ' శీర్షికన బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి విద్యాశాఖ అధికారులు స్పందించారు. గొల్లప్రోలు జడ్పీ బాలికోన్నత పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న ఆర్వో ప్లాంటును మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెచ్చారు.

ఈనాడు కథనాలకు స్పందన

పైపులైన్‌కు.. పిఠాపురం: పిఠాపురంలోని కుంతీమాధవస్వామి కోనేరు వద్ద ర.భ.శాఖ రహదారిపై పగిలిన పైపులైన్‌కు మరమ్మతు పనులు చేపట్టారు. ఈ నెల 8న 'పైపు పగిలింది' శీర్షికన ఈనాడులో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన మంచినీటి పర్యవేక్షణాధికారి జనార్దన్ బుధవారం పైపులైన్ లీకేజీని గుర్తించి, మరమ్మతులు చేయించారు.

సేకరించారు.. వదిలేశారు

నిరుపయోగంగా ఇళ్ల స్థలాలు

పరిశీలన

పిఠాపురం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఇష్టం లేని, ఊరికి దూరంగా నిరుపయోగంగా ఉండే ప్రాంతాల్లో పేదవాళ్ల ఇళ్ల స్థలాలు సేకరించారు. అప్పట్లో ఎకరాకు రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు వెచ్చించి మరి వాటిని తీసుకున్నారు. సుమారు అయిదేళ్లు అవుతున్నా వాటిని చదును చేసి లబ్ధిదారులకు అప్పగించలేదు. దీంతో వీటిపై ప్రతి సోమవారం పీజీఆర్ఎస్, కాకినాడ కలెక్టరేట్‌కు వినతులు అందుతూనే ఉన్నాయి. అయినా వాటిని చదును చేసి అప్పగించకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. సమస్యను పిఠాపురం, కొత్తపల్లి తహసీల్దార్లు గోపాలకృష్ణ, చిన్నారావుల దృష్టికి తీసుకెళ్లగా గత ప్రభుత్వంలో సేకరించి, నిరుపయోగంగా ఉన్న స్థలాలు గుర్తించామన్నారు. చదును చేసేందుకు అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు పంపామన్నారు.

పిఠాపురం పట్టణంలో..

పిఠాపురం పట్టణంలో ఇళ్ల స్థలాలు అప్పట్లో 4 వేల మంది లబ్ధిదారులను గుర్తించారు. వారికి ఇచ్చేందుకు ప్రభుత్వ స్థలాలు అనువుగా లేకపోవడంతో ఎకరాకు రూ.60 లక్షలు వెచ్చించారు. మూడు కిలో మీటర్ల దూరంలోని సంసింగ్‌పురంలో స్థలం సేకరించి 2,228 మందికి ఇచ్చేలా ప్రణాళిక చేశారు. కాని లోతట్టుగా ఉన్న ఆ స్థలం చదును చేసేందుకు సుమారు రూ.10 కోట్లు ఖర్చవుతుందని తేలడంతో నిరుపయోగంగా వదిలేశారు.

కరపలో 50 ఎకరాలు..

కాకినాడ గ్రామీణ నియోజకవర్గంలోని కరపలో పేదలకు ఇళ్ల స్థలాల కోసం 130 ఎకరాలు సేకరించారు. ఇందులో 50 ఎకరాల స్థలం చదును చేయకుండా వదిలేశారు. ఇందులో సుమారు 1,500 మందికి స్థలాలు ఇచ్చేందుకు గుర్తించి, పట్టాలు కూడా ఇచ్చారు. కాని ఆ స్థలం అయిదేళ్లుగా వదిలేయడంతో రూ.కోట్లు వృథా అవుతున్నాయి. లబ్ధిదారులు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.

కొత్తపల్లి మండలంలో..

కొత్తపల్లి మండలంలోని నాగులాపల్లిలో పేదలకు ఇళ్ల స్థలాల కోసం 7.40 ఎకరాల స్థలాన్ని సేకరించి 539 మందికి ఇవ్వాలని నిర్ణయించారు. ఈ స్థలం చదును చేయకుండా, లబ్ధిదారులకు అప్పగించకుండా వదిలేశారు. ఇప్పటికే పట్టాలు తీసుకున్న వారు తమ స్థలాలు చూపించాలని అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

సిబ్బందికి అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

తల్లిపాల సేకరణ

పెదపూడి: జి.మామిడాడ లయన్స్ క్లబ్ శ్రీ సూర్య ఆధ్వర్యంలో సేకరించిన తల్లిపాలను కాకినాడ సామాజిక ఆసుపత్రి తల్లిపాల బ్యాంకుకు అందించామని అధ్యక్షుడు సబ్బెళ్ల శ్రీనివాసరెడ్డి బుధవారం తెలిపారు. క్లబ్ సభ్యులు అచ్చిబాబు కుమార్తె ఈదల శాంతాదేవి గత 30రోజులుగా తల్లిపాలను సేకరించారన్నారు. వాటిని లయన్స్ క్లబ్ జిల్లా 316 రెండవ ఉప గవర్నర్ పెద్దిరెడ్డి ఉమామహేశ్వరరావు చేతుల మీదుగా సిబ్బందికి అందించామన్నారు. రూ.25 వేలు జి.మామిడాడలో కేన్సర్‌తో బాధపడుతున్న అర్జున్ కుటుంబానికి అందించారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:

కాకినాడ గ్రామీణం: 80085 74325

పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

కాలువలు శుభ్రం

సమస్య: స్థానిక సుబ్బయమ్మపేటలో మురుగు కాలువలో నీరు నిలిచిపోయి రాత్రులు దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం. – వెంకట్రావు, స్థానికుడు

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలపగా కాలువలను శుభ్రం చేయించారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: గొల్లప్రోలు కరణంగారితోట వీధిలో రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయి ఇబ్బందులు పడుతున్నాం. – స్థానికులు

పరిష్కారం: ఇన్‌చార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో చెత్తను తొలగింపజేశారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: పిఠాపురంలోని జగ్గయ్యచెరువులో మురుగుకాలువ అధ్వానంగా ఉంది. – సతీష్

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌కు చెప్పగా కార్మికులతో పనులు చేయించారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

సమస్య: కరపమండలం వేళంగి గుణ్ణందిబ్బ కాలనీలో వీధిదీపాలు సరిగా వెలగడం లేదు. – సురేష్

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరి దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందితో విద్యుద్దీపాలకు మరమ్మతులు చేయించారు. – న్యూస్‌టుడే, కరప

వ్యర్థాలు తొలగించాలి

సమస్య: బ్రౌన్‌పేట అంబేడ్కర్ పార్కు వద్ద వ్యర్థాలు వేస్తున్నారు. – వెంకటరమణ, స్థానికుడు

సమాధానం: తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – రాజశేఖర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, సామర్లకోట

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు

పెదపూడి, కరప: ప్రకృతి వ్యవసాయంతో లాభాలు తీసుకురావచ్చని రైతు సాధికార సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జె.ఎలియాజర్ అన్నారు. బుధవారం మండలంలోని రామేశ్వరంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ★ సాగులో అధికారుల సూచనలతో మేలైన పద్ధతులు అవలంబిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏవో ఇమ్మిడిశెట్టి సత్య సూచించారు. కరపమండలం జడ్.భావారంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించి రైతులకు సూచనలు చేశారు.

అంకితభావంతో విధులు నిర్వర్తిస్తేనే గుర్తింపు

కరప, న్యూస్‌టుడే: ప్రతి ఉద్యోగి అంకితభావంతో విధులు నిర్వర్తిస్తే గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ శ్రీలక్ష్మి అన్నారు. కరప మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం ఆమె డిప్యూటీ ఎంపీడీవోగా ఉద్యోగోన్నతి పొంది బదిలీ అయిన వీరభద్రరావు, బ్రహ్మానందంలతోపాటు గ్రేడ్-1 కార్యదర్శులుగా ఉద్యోగోన్నతి పొందిన ఉమామహేశ్వరి, నిర్మలాదేవి, సురేష్‌లను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. బదిలీపై వెళ్తున్న ఉద్యోగులంతా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అంకిత భావంతో సేవలందించారన్నారు. ఎంపీడీవో జె.శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో కె.శ్రీనివాస్, ఏవో బీఎల్ నరసింహం, పెంకే సత్తిబాబు, నాగేంద్రకుమార్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

● రోగులకు ఉత్తమ సేవలందించినందుకు బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ షాన్‌మోహన్ నుంచి అవార్డు అందుకుంటున్న నేమాం వెల్‌నెస్ సెంటర్ సిబ్బంది(కాకినాడ గ్రామీణ నియోజకవర్గం) ● పెదబ్రహ్మదేవం-2 వెల్‌నెస్ సెంటర్ సిబ్బంది, ● పెదబ్రహ్మదేవం-I వెల్‌నెస్ సెంటర్ సిబ్బంది(పెద్దాపురం నియోజకవర్గం)(కుడి నుంచి ఎడమ) –న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

దివ్యాంగులను ఆదరించాలి

తాళ్లరేవు: ప్రతి ఒక్కరూ దివ్యాంగ పిల్లలను ప్రేమతో ఆదరించాలని ఎంఈవో-2 మోకా ఉమ అన్నారు. గాడిమొగ పంచాయతీ లక్ష్మీపతిపురం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలోని నాన్ భవిత కేంద్రంలో ఐఆర్‌పీలు ఎం.ఆశీర్వాదం, జి.నారాయణరావు ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. సర్పంచి కామాడి గోవలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచి, ఎంఈవో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లంక గోవిందరాజుల సమక్షంలో కేకు కోశారు. పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులను అందించారు. కాకిలేటి శ్రీనివాస్ 100 మంది చిన్నారులకు భోజన ఏర్పాట్లు చేశారు.

చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప

పేదల ఆరోగ్యానికి పెద్దపీట

సామర్లకోట: కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. బుధవారం సామర్లకోటలోని తెదేపా కార్యాలయంలో 26 మందికి రూ.20.60 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్‌లను ఆయన పంపిణీ చేశారు. పట్టణ తెదేపా అధ్యక్షుడు శ్రీకాంత్, కుమారస్వామి, వాసు, జగదీష్ మోహన్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

గర్భిణులకు పండ్లు, పౌష్టికాహారం అందజేస్తున్న కమిషనర్ శ్రీవిద్య, నాయకులు అప్పలకొండ

మానవ హక్కులను అందరూ తెలుసుకోవాలి

సామర్లకోట, సర్పవరం(కరప), పిఠాపురం, తాళ్లరేవు: మానవహక్కులను అందరూ తెలుసుకోవాలని సామర్లకోట పురపాలిక కమిషనర్ శ్రీవిద్య అన్నారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో మానవహక్కుల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులకు పండ్లు, పౌష్టికాహారం, రొట్టెలు పంపిణీ చేశారు. సంఘ నాయకులు జుత్తక అప్పారావు, నానిబాబు, వల్లీభాషా తదితరులు పాల్గొన్నారు. ■ రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాపాడుకోవాలని న్యాయవాది డా.వై.వసంత అన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ప్రతి వ్యక్తికి స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందన్నారు. అడబాల రత్నప్రసాద్, బి.సత్యనారాయణరాజు, సీహెచ్ సుబ్బారావు, ఎన్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ■ నరసింగపురంలోని ప్రభుత్వ పాఠశాలలో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ప్రజల హక్కులకు భంగం వాటిల్లితే న్యాయ సహాయం ఉచితంగా ఏ విధంగా పొందవచ్చో న్యాయవాది కొంగు నూకరాజు వివరించారు. ■ మాధవరాయునిపేటలోని బీమా బాయి మహిళా మండలి ప్రధాన కార్యాలయంలో సంఘ అధ్యక్షురాలు వాసంశెట్టి నందివర్ధిని మాట్లాడారు. అనంతరం మానవ హక్కులపై అవగాహన ర్యాలీ చేశారు.

వందేమాతరం గేయాన్ని అవమానించింది కాంగ్రెస్సే

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: వందేమాతరం గేయాన్ని అవమానించింది కాంగ్రెస్సేనని రాజ్యసభ సభ్యుడు (ఎంపీ) సానా సతీష్‌బాబు పేర్కొన్నారు. అటువంటి చేదు ఘటన కాకినాడలో జరగటం దురదృష్టకరమన్నారు. వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా రాజ్యసభలో జరిగిన ప్రత్యేక చర్చలో బుధవారం ఎంపీ మాట్లాడారు. 1923లో కాకినాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ (ఏఐసీసీ) సమావేశంలో వందేమాతరం గీతాన్ని ఆలపించకుండా అప్పటి కార్యక్రమాల అధ్యక్షుడు మౌలానా మొహ్మద్ అలీ జవహర్ సభ నుంచి వాకౌట్ చేసి అవమానించారన్నారు. అక్కడి వీధికి అప్పటి కాంగ్రెస్ నాయకులు మౌలానా అలీ పేరును నామకరణం చేశారని ఎంపీ గుర్తుచేశారు. వందేమాతరం 150 ఏళ్ల వేడుకలో భాగంగా ఇటీవల అక్కడ వీధికి 'వందేమాతర మార్గ్'గా నామకరణం చేశామని తెలిపారు. దీంతో చరిత్రలో జరిగిన తప్పును సరిద్దామనే సంతృప్తి కలిగిందన్నారు.

రాజ్యసభలో మాట్లాడుతున్న ఎంపీ సతీష్‌బాబు

తూడు తొలగక ఇబ్బంది

జి.రాగంపేట, వడ్లమూరు రెండు గ్రామాల్లో కాలువలు పిచ్చి మొక్కలతో పూడుకుపోయాయి. కాలువలను శుభ్రం చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఎంపీడీవో సూర్యనారాయణ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం ద్వారా పిచ్చి మొక్కలను తొలగింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

ట్రాఫిక్‌తో అవస్థలు

పిఠాపురంలోని రాజుగారికోటలోని పలు ప్రైయివేటు పాఠశాలలు, కళాశాలలున్నాయి. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు కోటగుమ్మం సెంటర్ నుంచి ఆయా పాఠశాలకు వేలాది మంది విద్యార్థులు వెళ్తుంటారు. ఈ నేపథ్యంలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, బస్సుల రాకపోకల కారణంగా రోజూ ట్రాఫిక్ సమస్య నెలకొంటుంది. సీఐ శ్రీనివాస్ కానిస్టేబుల్స్ పంపించి ట్రాఫిక్ సమస్య లేకుండా చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

మూత లేక.. తాగునీరు వృథా

కరపమండలం గురజనాపల్లిలోని వీధి కొళాయికి మూతలేకపోవడంతో నిత్యం తాగునీరు వృథాగా పోతుంది. దీనికి మూత ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ సమస్యను డిప్యూటీ ఎంపీడీవో ఎస్‌వీ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా కార్యదర్శితో మాట్లాడి మూతలు ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కరప

రక్తదానంతో ప్రాణాలు కాపాడొచ్చు

సామర్లకోట: రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చని రోటరీ క్లబ్ వైద్యుడు కామరాజు అన్నారు. బుధవారం సామర్లకోట వైఆర్ఎల్ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని కళాశాల డైరెక్టర్ రవిచంద్ ప్రారంభించారు. 85 మంది విద్యార్థులు రక్త దానం చేశారు. దాతలకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ప్రతినిధులు బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ లావణ్య, ఏవో దుర్గాప్రసాద్, అధ్యాపకులు, రోటరీ క్లబ్ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న విద్యార్థినులు

జాతీయ పోటీలకు విద్యార్థి ఎంపిక

ఎంపికైన శ్యామ్‌తో ఉపాధ్యాయులు

కాజులూరు, న్యూస్‌టుడే: బాపట్ల జిల్లా మోదుకూరులో ఈనెల 6 నుంచి 8 వరకు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సాఫ్ట్ బాల్ పోటీల్లో శ్రీకాకతీయ కళాశాల విద్యార్థి పుక్కల శ్యామ్ తూర్పు గోదావరి జట్టు క్యాచర్‌గా ప్రతిభచాటి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. న్యూదిల్లీలో 2026 జనవరిలో జరిగే జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడని కరస్పాండెంట్ చెల్లుబోయిన రాంబాబు తెలిపారు. క్రీడాకారుడు శ్యామ్, ట్రైనర్ పీడీ సునీల్‌కుమార్‌లను ప్రిన్సిపల్ గంగాధర్, అధ్యాపకులు బుధవారం అభినందించారు.

కారు, ట్రాక్టర్ ఢీకొని ఇద్దరికి స్వల్పగాయాలు

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం మండలం జె.తిమ్మాపురం వద్ద బుధవారం రాత్రి కారు, గడ్డి ట్రాక్టర్ ఢీకొని కారులో ఉన్న ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు. ఒక కార్పొరేట్ కంపెనీకి గడ్డి సరఫరా చేసే ట్రాక్టర్, కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించిందని పోలీసులు తెలిపారు.

వివాదంపై రెండు వర్గాలతో చర్చలు

గొల్లప్రోలు: గొల్లప్రోలు కొత్తపేట వీధిలో రెండు చర్చిల విషయమై నెలకొన్న వివాదం నేపథ్యంలో రెండు వర్గాలకు చెందిన ప్రతినిధులతో తహసీల్దార్ రామ్‌కుమార్ బుధవారం చర్చించారు. హిందూ సంఘాల ప్రతినిధులు, చర్చిలకు చెందిన పాస్టర్లతో వేరువేరుగా చర్చించి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈనెల 7న వివాదం నెలకొని ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో రెండు చర్చిల్లో కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేస్తూ కాకినాడ ఆర్డీవో ఉత్తర్వులు ఇచ్చారు. రెండు వర్గాల ప్రతినిధుల అభిప్రాయాలను ఆర్డీవోకు నివేదిస్తామని తహసీల్దార్ తెలిపారు. ఎస్సై రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తికి రూ.5 వేల జరిమానా

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: పాతకక్షల నేపథ్యంలో ఒక వ్యక్తిపై దాడిచేసి గాయపరిచిన కర్రి నారాయణరావుకు రూ.5 వేలు జరిమానా విధిస్తూ పిఠాపురం అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ వి.వెంకటఅపర్ణ బుధవారం తీర్పునిచ్చారు. ఈ కేసు వివరాలను ఎస్సై రామకృష్ణ తెలిపారు. 2021 మే 26న గొల్లప్రోలు 13వ వార్డులో ఇంటిస్థలం వివాదం పరిష్కరించేందుకు వచ్చిన వడిసెల సత్తిబాబుపై అదే గ్రామానికి చెందిన నారాయణరావు ఇటుకతో దాడి చేశాడు. సత్తిబాబు ఫిర్యాదుపై అప్పటి ఎస్సై రామలింగేశ్వరరావు కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో నారాయణరావు జరిమానా చెల్లించని పక్షంలో 15 రోజులు జైలు శిక్ష అనుభవించాలని తీర్పునిచ్చారన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు

సర్పవరం(కరప), పిఠాపురం, పెద్దాపురం: వైద్య విద్యపై కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. రమణయ్యపేటలో బుధవారం ఆయన వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణలో భాగంగా ద్విచక్రవాహన ర్యాలీని ప్రారంభించారు. ● కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన వచ్చిందని మాజీ ఎంపీ వంగా గీత అన్నారు. సంబంధిత పత్రాలను కాకినాడ వైకాపా కార్యాలయానికి పంపించారు. స్థానిక రాజుగారి కోటలోని కార్యాలయం నుంచి ఉప్పాడ సెంటర్ వరకు ర్యాలీ చేశారు. ● పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో వైకాపా ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రబాబు, సురేష్, సత్తిబాబు పాల్గొన్నారు.

హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

పెద్దాపురం: హిందూ ఐక్యత సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26న పెద్దాపురం పట్టణంలో నిర్వహించనున్న సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సమ్మేళనం అధ్యక్షుడు వల్లూరి సత్య శ్రీరామ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక రాజుగారివీధిలోని మట్టే ఆదినారాయణ, నాగమణి ఆర్యవైశ్య సేవా సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

నిధుల కేటాయింపుపై హర్షం

తాళ్లరేవు: పటవల పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి నుంచి రామన్నపాలెం వరకు రహదారి నిర్మాణానికి రూ.58 లక్షలు, కోరింగ పంచాయతీ పరిధిలోని బొడ్డు వానిలంక వెళ్లే అత్రేయ గోదావరిపై వంతెన నిర్మాణానికి రూ.13 కోట్ల కేటాయింపుపై శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, ధూళిపూడి వెంకటరమణ, పినపోతు శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.

అవీ ఇవీ అన్నీ

సరకులు సక్రమంగా అందజేయాలి

సర్పవరం(కరప): ప్రజలకు నిత్యావసర సరకులు సక్రమంగా అందజేసేలా రేషన్ దుకాణ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు బి.కాంతారావు సూచించారు. ఇంద్రపాలెంలోని ఆయన చౌకధర దుకాణాలను, అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం తనిఖీ చేశారు.

ఎరువుల కార్డుల ద్వారా యూరియా పంపిణీ

పెదపూడి: రైతులకు ఎరువుల కార్డుల ద్వారానే యూరియా పంపిణీ చేస్తున్నామని మండల వ్యవసాయాధికారి ఎన్.సత్యప్రసాద్ అన్నారు. బుధవారం చ్యుతాపురత్రయం సొసైటీలో రైతులకు యూరియాను పంపిణీ చేశారు. ఈ-క్రాప్ నమోదు చేసుకున్న ప్రతి రైతుకు కార్డు ఇస్తున్నామన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

పిఠాపురం: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు అన్నారు. బుధవారం పిఠాపురం ఏడీఏ స్వాతికి ఇబ్బందులపై వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ రబీ సాగుకు సిద్ధమవుతున్న అన్నదాతలకు యూరియా, ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు.

టెన్నిస్ డబుల్స్‌లో ద్వితీయం

పెద్దాపురం: మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో బుధవారం జరిగిన జాతీయస్థాయి టెన్నిస్ సీనియర్స్ డబుల్స్ ఫైనల్స్‌లో పట్టణానికి చెందిన టెన్నిస్ క్రీడాకారులు రాజాసూరిబాబురాజు, ఏఆర్ రావు ద్వితీయ స్థానంలో నిలిచారు. పట్టణానికి చెందిన పలువురు టెన్నిస్ క్రీడాకారులు వారిని అభినందించారు.

పిల్లల్లో న్యూమోనియా ప్రబలకుండా చర్యలు

గొల్లప్రోలు: శీతాకాలంలో పిల్లలకు న్యూమోనియా ప్రబలకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని వైద్యఆరోగ్యశాఖ పర్యవేక్షణాధికారి అహ్మద్ బాషా సూచించారు. తాటపర్తిలోని కొత్తపేట ప్రాంతంలో బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులకు జలుబు, దగ్గు, జ్వరం ఉంటే సిబ్బందిని, వైద్యులను సంప్రదించి వైద్యం అందించాలన్నారు.

అలంకారప్రాయంగా సంపద తయారీ కేంద్రాలు

● రహదారుల పక్కన వ్యర్థాల గుట్టలు

కరప, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర మిషన్ కింద పంచాయతీల్లో ఇళ్ల నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు తరలించాల్సిన అధికారులు వాటిని తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారు. దీంతో ఏ గ్రామంలో చూసిన సంపద తయారీ కేంద్రాలు అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. గ్రామాల్లో సేకరించిన చెత్తను రహదారులు, కాలువగట్ల వెంబడి వేస్తుండటంతో పేరుకుపోతున్నాయి. కాకినాడ గ్రామీణ నియోజకవర్గ పరిధిలోని కరప, గ్రామీణ మండలాల్లో ప్రతి గ్రామంలోను చెత్త సంపద కేంద్రాలను నిర్మించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు సంపద సృష్టి కేంద్రాలను సత్వరమే అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం ఆదేశిస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఇవి అలంకారప్రాయంగానే ఉన్నాయి.

అవగాహన కల్పించడం లేదు..

ఇంటింటి చెత్త సేకరణ చేసి, వాటిని సంపద తయారీ కేంద్రాలకు తరలించి ఆ వివరాలు యాప్‌లో పొందుపరచాలి. వీటిపై పంచాయతీ కార్మికులకు, కార్యదర్శులకు ఆదేశాలు ఉన్నా ఆ విధంగా పనులు జరగడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. పల్లెల్లో వ్యర్థాలు సేకరించడం మాట ఎలా ఉన్నా కనీసం అవగాహన కల్పించలేకపోతున్నారు. దీంతో కంపుకొడుతున్న వ్యర్థాలతో గ్రామాలు స్వాగతం పలుకుతున్నాయి. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో అధికారులు వీటిని నీరుగారుస్తున్నారని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. ఆయా గ్రామ కార్యదర్శులు, ఉన్నతాధికారుల ఒత్తిడితో ఎరువు తయారు చేస్తున్నట్లు రెండు తట్టల మట్టి, పశువుల పెంట తెచ్చిపోస్తున్నారు. జిల్లాస్థాయి ఉన్నతాధికారులు వచ్చినప్పుడు వాటిని చూపిస్తున్నారు. పేరుకుపోయిన వ్యర్థాలకు నిప్పు పెట్టడంతో పొగ వ్యాప్తి చెంది అనారోగ్యాల బారిన పడాల్సివస్తోందని ఆయా ప్రాంత ప్రజలు వాపోతున్నారు. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకట శ్రీనివాసరావును వివరణ కోరగా ప్రతి పంచాయతీలో ఇంటింటా చెత్త సేకరణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.

కొరిపల్లిలో నిరుపయోగంగా కేంద్రం

నగర పంచాయతీ భవన నిర్మాణానికి కృషి

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు నగర పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి చర్యలు చేపడతామని కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. 'పాతదైన భవనం.. పైపెచ్చు భయం' శీర్షికతో బుధవారం ఈనాడులో వచ్చిన కథనానికి ఆయన స్పందించారు. కార్యాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు, స్థల కేటాయింపు, తరువాత చోటుచేసుకున్న పరిణామాలపై అధికారులతో సమీక్షించి దస్త్రాలు పరిశీలించారు. నగర పంచాయతీ సాధారణ నిధుల నుంచి రూ.24 లక్షలు కేటాయించేందుకు తీర్మానించారు. భవన నిర్మాణం చేపట్టేందుకు గుత్తేదారునికి ఉత్తర్వులు సైతం జారీచేశారని చెప్పారు.

నాణ్యతతో మండప నిర్మాణం చేపట్టాలి

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలులోని సీతారామస్వామి దేవస్థానం (విష్ణాలయం)లో రూ.1.32 కోట్లతో చేపడుతున్న ప్రాకార మండపం నాణ్యతతో నిర్మించేలా అధికారులు పర్యవేక్షించాలని జనసేన నాయకులు, భక్తులు కోరారు. ప్రాకార మండప నిర్మాణ పనులను బుధవారం దేవాదాయశాఖ ఇంజినీరింగ్ అధికారులు పరిశీలించారు. ప్రాకార మండపం పునాదిలో బొండ ఇసుకకు బదులు గ్రావెల్‌ను వేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపాదనలో ఉన్న విధంగా ఇసుకను ఉపయోగించాలని కోరారు. బొండ ఇసుక లభ్యంకాక గ్రావెల్‌ను ఉపయోగిస్తున్నట్లు దేవాదాయశాఖ ఈఈ దుర్గేష్‌కుమార్ తెలిపారు. డీఈఈ హృదయ్‌కుమార్, ఏఈ శివ, ఈవో సూర్యనారాయణ, ఛైర్మన్ దర్శిపూడి వీరరాఘవులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

(c) eenadu

16 నుంచి ధనుర్మాస దీక్షలు

కోటనందూరు: కొట్టాంలో శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో 16 నుంచి దీక్షలు ప్రారంభిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. 16 నుంచి 30 రోజుల దీక్ష, 25వ తేదీ నుంచి 21 రోజుల దీక్ష, వచ్చే ఏడాది జనవరి 4 నుంచి 11 రోజుల దీక్ష ప్రారంభమవుతుందన్నారు.

జేజేఎం పనులు ప్రారంభం

రౌతులపూడి: బలరామపురం గ్రామంలో బుధవారం జేజేఎం పనులను సర్పంచి పైల సీత, ఎంపీటీసీ సభ్యుడు సోమరౌతు రవి ప్రారంభించారు. ఇంటింటికి కొళాయి అందించే లక్ష్యంతో ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రూ. 37.7 లక్షల నిధులను పనులకు కేటాయించారన్నారు. పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు, గ్రామపెద్దలు యగదాసు నాగేశ్వరరావు, కొరుప్రోలు సత్తిబాబు, ధనాజీ తదితరులు పాల్గొన్నారు.

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

ప్రత్తిపాడు, జగ్గంపేట గ్రామీణం, తొండంగి, న్యూస్‌టుడే: ప్రతి పౌరుడు తోటివారిని గౌరవించడంలోనే హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుందని జూనియర్ సివిల్ జడ్జి, ఎల్.గోపీనాథ్ స్పష్టం చేశారు. మానవహక్కుల దినోత్సవాన్ని ప్రత్తిపాడు కోర్టులో బుధవారం నిర్వహించారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ● గుర్రంపాలెం రోడ్డులో స్వామి వివేకానంద పాఠశాల, తొండంగి కేపీపురం డిగ్రీ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు.

సదస్సులో మాట్లాడుతున్న జడ్జి గోపీనాథ్

మేమున్నాం.. మీకు తోడుగా

మీ సమస్యలను వాట్సప్ ఫోటో నంబరు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 9866962946 జగ్గంపేట: 8008622066 ఉ. 10 - మ. 1

సమస్య: మండలంలోని రావికంపాడు పలు వీధుల్లో వీధి దీపాలు వెలగడం లేదు. వీధి దీపాలు వేయాలి. - బాబ్జి, గ్రామస్థుడు

సమాధానం: వీధి దీపాలు వేయించి సమస్య పరిష్కరిస్తాం. - రామారావు, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, తొండంగి

చెత్తను తొలగించారు

సమస్య: జి.కొత్తపల్లి చేరుకునే ప్రధాన మార్గంలో చెత్తతో దుర్వాసన వస్తున్న రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. -కృష్ణ, స్థానికుడు.

సమాధానం: సమస్య తెలియగానే రహదారికిరువైపులా జేసీబీ యంత్రంతో చెత్తను తొలగించి శుభ్రం చేయించాం. -వీరబాబు, పంచాయతీ కార్యదర్శి, జి.కొత్తపల్లి. - న్యూస్‌టుడే, శంఖవరం

శీత బాధలు..!

• మెట్టలో చలిగాలుల తీవ్రత
• అనారోగ్యంతో అవస్థలు

న్యూస్‌టుడే-ప్రత్తిపాడు, జగ్గంపేట గ్రామీణం

బారెడు పొద్దెక్కినా మంచు వదలని తీరు. సాయంత్రం 5 గంటలకే చలిగజగజ. శీతలగాడ్పులు పెరిగాయి. ఇంట్లో ఏ వస్తువును తాకినా మంచుగడ్డలా ఉంటోంది.. పగలు కురచగా రోజంతా చలితో జనాన్ని సతాయిస్తోంది. అన్ని వయస్సుల వారి ఆరోగ్యానికి చలిగాలులు సవాలు విసురుతున్నాయి.

మెట్టలో పరిస్థితి ఇదీ..

మెట్ట ప్రాంతం కొండలు, మైదాన ప్రదేశాలు ఉపప్రణాళిక మన్యం 40 శాతం విస్తరించి ఉన్నాయి. ఏజెన్సీతో సమానంగా చలి ఉంటుంది. కనిష్ఠ ఉష్ణోగ్రత 17-20 డిగ్రీల మధ్య ఉంటోంది. బావురువాక, మాసంపల్లి, వేళంగి.. బురదకోట.. ఇలా మారుమూల ప్రాంతాల్లో చలి వణికిస్తోంది. మంచుతెరలు పల్లెలను కప్పేస్తున్నాయి.

ఒమ్మంగిలో చిన్నారులను పరీక్షిస్తున్న డా.గీతా సుధ

●ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లో 3 సీహెచ్‌సీలు, 10 పీహెచ్‌సీలు, 30 ఆరోగ్య ఉపకేంద్రాలు నియోజకవర్గంలో ఉన్నాయి. గత నెలరోజులుగా ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య వందకు పైగా ఉంటోంది. వీరిలో 40 శాతం జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లు నొప్పులు, శ్వాసకోశ వ్యాధుల వారు ఉంటున్నారు.

వణుకుతూనే వ్యాయామం

ఉదయపు నడకే గ్రామీణంలో ఎక్కువ మంది వ్యాయామం. రహదారులు, పుంతలు, చెరువు గట్లపై నడక సాగిస్తున్నారు. పొగమంచు బారిన పడకుండా రక్షణ చర్యలతో కొందరు నడుస్తుంటే. . మరికొందరు శీతల గాలులకు భయపడి నడక మానేశారు. కొందరు నడకను సాయంత్రానికి మార్చుకున్నారని ప్రత్తిపాడు వాకర్స్ ప్రతినిధి ఆర్.తాతాజీ తెలిపారు. దారి కనిపించనంతగా మంచు అడ్డుపడుతోందన్నారు.

వీరికి మరీ ఇబ్బంది..!

చలికాలంలో పిల్లలు, వృద్ధుల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని రాచపల్లి పీహెచ్‌సీ డా.గీతాసుధ చెపుతున్నారు. నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు, గర్భిణులు అప్పుడే పుట్టిన శిశువులు, చిన్నారులకు శీతలగాలుల బారిన పడకుండా ఇంటింటికీ వెళ్లి అప్రమత్తం చేస్తున్నామన్నారు. కాళ్ల పగుళ్లు, చేతులు బిరుసు కట్టడం వంటి సమస్యలతో మహిళలు ఆసుపత్రికి వస్తున్నారని ఉపశమన మార్గాలను సూచిస్తున్నామన్నారు. బడికెళ్లే పిల్లలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా ఆసుపత్రిలో సంప్రదించాలన్నారు.

జగ్గంపేట రోడ్డుపై మంచులో ప్రయాణం

ముమ్మరంగా.. సాన్స్ ప్రచారం

చలికాలంలో ఐదేళ్లలోపు చిన్నారులను న్యూమోనియా నుంచి రక్షించేందుకు వైద్య ఆరోగ్యశాఖ సామాజిక అవగాహన కార్యక్రమంగా సాన్స్ (ఎస్ఏఏఎన్ఎస్) ప్రచారాన్ని ప్రతి పీహెచ్‌సీ పరిధిలో ముమ్మరంగా నిర్వహిస్తోంది. ఆశ కార్యకర్త, ఆరోగ్య సిబ్బందితో పాటు వైద్యులు ఇళ్లకు వెళ్లి పిల్లల్లో న్యూమోనియా లక్షణాలుంటే సొంత వైద్యం చేసుకోకుండా ఆసుపత్రి సేవలు పొందేలా అప్రమత్తం చేస్తున్నారు.

అన్నవరం ఈవో బాధ్యతల స్వీకరణ

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానం ఈవోగా (పూర్తి అదనపు బాధ్యతల్లో) వి.త్రినాథరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆయన సత్యదేవుని దర్శించుకుని పూజలాచరించారు. అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. దర్శనం అనంతరం అనివేటి మండపంలో వేదపండితులు ఆశీర్వచనం గావించారు. అక్కడే సీటీపై సంతకం చేశారు. ఈవో కార్యాలయానికి చేరుకుని సుబ్బారావు నుంచి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పలు విభాగాల అధికారులతో సమీక్షించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అంతా ఐక్యంగా పనిచేయాలన్నారు. మాతృశాఖకు వెళ్తున్న సుబ్బారావును సత్కరించారు.

ప్రాథమిక పాఠశాల తనిఖీ

కోటనందూరు: టి.జె నగరంలో ప్రాథమిక పాఠశాలను ఎంఈవో శ్రీనివాస్ బుధవారం తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల సామర్థ్యం పెంపు, మధ్యాహ్న భోజనం తదితర అంశాలపై సిబ్బందితో చర్చించారు.

రోగులకు ఉత్తమసేవలందించినందుకు కలెక్టర్ షాన్‌మోహన్ నుంచి కలెక్టరేట్‌లో బుధవారం అవార్డు అందుకుంటున్న తుని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సృష్టి - కాకినాడ కలెక్టరేట్

రోడ్ల నిర్మాణం.. పల్లెవాసుల హర్షం..

ఏలేశ్వరం, ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కృషితో పలు గ్రామాలకు చెందిన రహదారుల నిర్మాణానికి రూ.3.26 కోట్ల నిధులు విడుదలయ్యాయని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, తెదేపా మండల అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు బుధవారం చెప్పారు. మర్రివీడు రహదారి నిర్మాణానికి రూ.1.04 కోట్లు, చిన్నింపేట- చిన శంకర్లపూడి రోడ్డుకు రూ.2.22 కోట్ల నిధులను ఎమ్మెల్యే సత్యప్రభ పంచాయతీరాజ్ శాఖ నుంచి మంజూరు చేయించారన్నారు. దీర్ఘకాలంగా ప్రధాన సమస్యగా ఉన్న ఈ మార్గాల అభివృద్ధి చేస్తుండడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.●జాతీయ రహదారి అడ్డరోడ్డు కూడలి నుంచి ఒమ్మంగి వరకు రోడ్డు నిర్మాణానికి రూ.2.5కోట్లు మంజూరయ్యాయని మండల తెదేపా అధ్యక్షుడు, శరభవరం సర్పంచి అమరాది వెంటక్రావు తెలిపారు. ఏపీఆర్ఆర్ఎస్పీ నిధులతో 3.5కి.మీ మేర నిర్మించే రోడ్డు పనులు త్వరలో ప్రారంభం అవుతాయన్నారు.

ప్రమాదకరంగా చిన్నింపేట-చినశంకర్లపూడి రహదారి

పిల్లల అభ్యసనా సామర్థ్యం పెరగాలి: డీఈవో

తొండంగి, న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగకపోతే ప్రభుత్వ పాఠశాలలు మూతపడే ప్రమాదం ఉందని డీఈవో రమేష్ అన్నారు. తొండంగి అక్షర విద్యాలయంలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, హెచ్ఎంలు, ఉన్నత పాఠశాలల హెచ్ఎంలతో బుధవారం ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. ఎపీఎల్ఎస్ 75 రోజుల ప్రణాళిక గురించి వివరించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, అంకెలు, బేసిక్స్ కచ్చితంగా రావాలన్నారు. విద్యార్థులకు ఐటీఎల జరిగిన ఎఫ్ఏ 1, 2, ఎస్ఏ 1 లో విద్యార్థులకు వచ్చిన గ్రేడ్స్‌పై ఆరా తీశారు. విద్యార్థుల చేతిరాతపై దృష్టి సారించాలన్నారు. కొమ్మనాపల్లి ఉన్నత పాఠశాలలో ఆర్ట్ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న గౌరీప్రియ వివిధ రకాల రంగుల పెన్సిల్లతో డీఈవో రమేష్ చిత్రాన్ని గీసి బహూకరించారు. ఎంఈవోలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈవో రమేష్

లక్ష్య సాధనకు కృషి చేయాలి..

ఏలేశ్వరం: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధన కోసం కృషి చేయాలని ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.సునీత సూచించారు. స్వీడిష్ రసాయన శాస్త్రవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి సందర్భంగా బుధవారం కళాశాలలో సమావేశాన్ని నిర్వహించారు. రసాయన శాస్త్రవేత్త, ఆవిష్కర్త, డైనమైట్‌ను కనుగొన్న మహోన్నత వ్యక్తి నోబెల్ అని ప్రిన్సిపల్ అన్నారు. సమావేశంలో వైస్ ప్రిన్సిపల్ కె.వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పీవో ప్రగడ ప్రయోగమూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

జగ్గంపేట గ్రామీణం: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ చెన్నారావు ఆధ్వర్యంలో రసాయన, భౌతికశాస్త్రం విభాగాలతో 'కెమిస్ట్రీ డే' నిర్వహించారు. కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. ఆల్ఫ్రెడ్ నోబెల్ వీలునామా ప్రకారం వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి డిసెంబరు 10న నోబెల్ బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందన్నారు. ఏలేశ్వరం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డా.డి.సునీత మాట్లాడుతూ.. వివిధ రంగాల్లో నోబెల్ బహుమతి అందుకున్న వారి కృషిని వివరించారు.

సివిల్ సర్వీస్ ఉద్యోగాలపై అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రామచంద్రుడు

తొండంగి, న్యూస్‌టుడే: కేపీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు సివిల్ సర్వీస్ ఉద్యోగాలకు ఎలా సిద్ధమవ్వాలి, ఇప్పటి నుంచి ఏ విధమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి తదితర విషయాలపై అవగాహన కల్పించారు. సివిల్ సర్వీస్ శిక్షణ నిర్వాహకుడు, తాడేపల్లిగూడెం డిగ్రీ కళాశాల తెలుగు విభాగాధిపతి రామచంద్రుడు హాజరై పలు అంశాలపై వివరించారు. కార్యాచరణ, స్ఫూర్తి, ప్రేరణలతో పాటు నిపుణుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మెహర్, అధ్యాపకులు కృష్ణారావు, రాము, విజయవర్ధన్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

తితిదే గోశాలకు పశుగ్రాసం తరలింపు

గోకవరం, న్యూస్‌టుడే: తితిదే నిర్వహించే గోశాలలో గోవులకు పశుగ్రాసం అందించేందుకు రైతులు చేపడుతున్నట్లు తితిదే బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. గుమ్మళ్లదొడ్డి గ్రామం నుంచి బుధవారం ఎండు గడ్డితో ఉన్న 12 లారీలు తిరుమలకు పంపించారు. ఎమ్మెల్యే నెహ్రూ పార్టీ జెండాతో కలిసి జెండా ఊపి ఈ లారీలను ప్రారంభించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.50 లక్షలతో కేపీపురంలో డ్రైనేజీ

తొండంగి, న్యూస్‌టుడే: కేపీపురం పంచాయతీ బుచ్చియ్యపేట నుంచి పెరుమాళ్లపురం సెంటర్ వరకు మండల పరిషత్తు నిధులు రూ.50 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నట్లు ఎంపీపీ సామినీడి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం తెదేపా నాయకుడు యనమల రాజేష్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కేపీపురం గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే దివ్య ఆదేశాల మేరకు అంచనాలు వేశామని త్వరలో వాటి నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. కాలువ నిర్మాణానికి అడ్డుగా ఉన్న షెడ్లను గ్రామస్థులు అధికారులకు సహకరించి తొలగించాలన్నారు. చొక్కా అప్పారావు, కాలిబోయిన చంద్రరావు, మనిమెల కొండబాబు, యాదాల రామకృష్ణ, పాల్గొన్నారు.

సౌత్‌జోన్ వాలీబాల్ పోటీలు

గండేపల్లి: ఆదిత్య విశ్వవిద్యాలయంలో బుధవారం సౌత్ జోన్ ఇంటర్ విశ్వవిద్యాలయం వాలీబాల్ పోటీలు ప్రారంభమైనట్లు డిప్యూటీ ప్రోఛాన్సలర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. జెఎన్‌టీయుకె, ఆదిత్య, గాంధీ కళాశాలలు సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం వరకు జరిగే పోటీల్లో 138 జట్లు పాల్గొంటున్నాయని అన్నారు. పోటీలు నాకౌట్ కమ్ లీగ్ ఫార్మట్‌లో నిర్వహిస్తారని అన్నారు. బుధవారం జరిగిన పోటీల్లో మొదటి రౌండ్‌లో కన్నూర్ విశ్వవిద్యాలయం, తమిళనాడులోని మధురై కామరాజు విశ్వవిద్యాలయం, జెఎన్‌టీయు హైదరాబాద్, వెల్‌టెక్ చెన్నై జట్లు నిలిచాయన్నారు.

పోటీల్లో తలపడుతున్న పోటీదారులు

పొగతో ప్రయాణికుల పాట్లు

బెండపూడి-తమ్మయ్యపేట జాతీయ రహదారి మధ్య రోజూ చెత్తకుప్పలకు నిప్పు పెడుతున్నారు. దీంతో అటుగా వెళ్లే ప్రయాణికులు వాహనచోదకులు వ్యర్థాల నుంచి వచ్చే పొగతో అవస్థ పడుతున్నారు. పొగకు ముందున్న వాహనాలు కనిపించడం లేదని వారు వాపోతున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి. - న్యూస్‌టుడే, తొండంగి

తాగునీరు.. రోడ్డుపాలు..!

జగ్గంపేట శ్రీరామ్‌నగర్‌లో వీధికుళాయి నుంచి తాగునీరు వృథాగా పోతోంది. కాలనీలో ప్రజల సౌకర్యార్థం తాగునీరు పట్టుకునేందుకు కుళాయి ఏర్పాటు చేసి సిమెంటు దిమ్మ నిర్మించారు. కుళాయి చుట్టూ అపరిశుభ్రంగా ఉంది. టాప్‌హెడ్‌కు లీకులు ఏర్పడి నీరు వృథాగా పోతున్నా పంచాయతీ సిబ్బందికి పట్టింపులేదు. – న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

రేయింబవళ్లు వెలుగులే..

మల్లేపల్లి నీలకుండీల తోటలోని వీధి దీపాలు పగలు వెలుగుతున్నాయి. అధికారులకు తెలిపినా పట్టింపులేదు. ఉన్నతాధికారులు విద్యుత్తు వృథాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.– న్యూస్‌టుడే, గండేపల్లి

జగనన్న కాలనీలో అక్రమ నిర్మాణాల తొలగింపు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గంపేటలో ఏర్పాటైన జగనన్న కాలనీలో అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు తొలగిస్తున్నారు. ఇళ్లస్థలాలు పోను కొంత స్థలాన్ని కామన్ సైట్‌గా ఉంచారు. ఈ స్థలం చాలా రోజులుగా ఖాళీగా ఉండడంతో స్థానికంగా ఉండే ఇద్దరు వ్యక్తులు అక్రమంగా 15 దుకాణాల నిర్మాణం చేపట్టారు. రెవెన్యూ, పంచాయతీ అధికారుల నుంచి ఎటువంటి అనుమతుల్లేకుండా బోరు ఏర్పాటు, విద్యుత్తు మీటరు సమకూర్చుకున్నారు. దీనిపై అభ్యంతరాలు రావడంతో రెవెన్యూ అధికారులు దృష్టిసారించారు. తహసీల్దార్ జేవీఆర్ రమేష్ దుకాణాలను నిర్మిస్తున్న వ్యక్తులను పిలిచి అనుమతిపత్రాలను చూపాలని కోరారు. వారి వద్ద ఏ పత్రాలు లేకపోవడంతో రెవెన్యూ సిబ్బంది, కూల్చే చర్యలు చేపట్టారు.

జగ్గంపేటలో జగనన్న కాలనీలో దుకాణాల కూల్చివేత

పార్టీ జిల్లా కార్యాలయానికి సంతకాల సేకరణ ప్రతులు

కిర్లంపూడి, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతమైందని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి 60 వేల మంది సంతకాలు చేసినట్లు తెలిపారు. నాయకులు గిరిబాబు, తదితరుల సమక్షంలో వీటిని ప్యాకింగ్ చేసి జిల్లా పార్టీ కార్యాలయానికి పంపుతున్నట్లు తెలిపారు.

సంతకాల ప్రతులను చూపుతున్న మాజీ మంత్రి ముద్రగడ

రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా మేలు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించినట్లు డీఆర్‌డీఏ పీడీ జి.శ్రీనివాసరావు తెలిపారు. మండల మహిళా సమైఖ్య కార్యాలయంలో డ్వాక్రా సంఘ సభ్యులతో బుధవారం ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మండల రైతు ఉత్పత్తిదారుల సంఘం నూతన కార్యవర్గాన్ని నియమించారు. అధ్యక్షురాలిగా తమరాన వరలక్ష్మీ, కార్యదర్శిగా రాము, కోశాధికారిగా నిర్మలకుమారిని ఎంపిక చేశారు. తేటగుంటలోని నాటుకోళ్లఫారం పరిశీలించి పెట్టుబడి వచ్చే రాబడి తదితర అంశాలపై ఆరా తీశారు. డీపీఎం బాబురావు, ఏపీఎం అనీల్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

తేటగుంటలో కోళ్లఫారంను పరిశీలిస్తున్న పీడీ శ్రీనివాసరావు

తుని నుంచి గౌరీపట్నానికి పాదయాత్ర

తుని పట్టణం: ఎన్నికల సమయంలో చేసుకున్న తన మొక్కులు చెల్లించుకోవడానికి పురపాలక మాజీ కౌన్సిలర్ సిద్ధాంతపు సత్తిబాబు తుని నుంచి గౌరీపట్నం పాదయాత్ర చేపట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, తునిలో ఎమ్మెల్యేగా యనమల దివ్య గెలుపొందాలని ఎన్నికల వేళ మొక్కుకున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలోని రామకృష్ణాకాలనీ నుంచి బుధవారం ఉదయం యాత్ర ప్రారంభించగా మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్‌బాబు, తెదేపా నాయకులు మోతుకూరి వెంకటేష్, తోలెంప్రసాద్, నెల్లిపూడి రాజుబాబు, దండెం నాగు తదితరులు ఆయనను పూలమాలలతో సత్కరించి అభినందించారు.

రెండు రోజుల్లోనే ఖాతాలో సొమ్ములు

కోటనందూరు, న్యూస్‌టుడే: రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని తుని వ్యవసాయ సహాయ సంచాలకుడు చంద్రశేఖర్ అన్నారు. విక్రయించిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో సొమ్ములు జమచేస్తామన్నారు. కోటనందూరు, కాకరపల్లి గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'లో పాల్గొన్నారు.

పంచాయతీరాజ్‌శాఖలో ఆనందోత్సవాలు

జగ్గంపేట గ్రామీణం: పంచాయతీరాజ్ శాఖను బలోపేతం చేసేందుకు ఆ శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ తీసుకుంటున్న నిర్ణయాలతో ఆ శాఖ అధికారుల్లో ఆనందోత్సవాలు వెల్లివిరుస్తున్నాయి. గ్రామాభివృద్ధిలో అధికారులు, కార్యదర్శుల కృషిని గుర్తించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ బుధవారం మంగళగిరిలో అధికారులతో నిర్వహించిన మాటామంతి కార్యక్రమాన్ని ఎంపీడీవో కార్యాలయంలో వీక్షించారు.

సగరుల సంఘ ఎన్నికల ప్రచారం

ప్రత్తిపాడు: సగర సామాజిక వర్గం రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందడానికి ఐక్యంగా ఉండాలని రాష్ట్ర సగర సంఘం మాజీ అధ్యక్షుడు ములికి సత్యనారాయణ పిలుపునిచ్చారు. చినశంకర్లపూడిలో బుధవారం సమావేశం నిర్వహించారు. 14న జరిగే సంఘ ఎన్నికల్లో ఉభయ గోదావరి జిల్లాల అధ్యక్షునిగా గుర్రం మహాలక్ష్మిని గెలిపించాలని కోరారు.

డాగ్ షెల్టర్ ఏర్పాటుకు చర్యలు

తుని: సుప్రీంకోర్టు, ప్రభుత్వ ఆదేశాలతో పెంటకోట రోడ్డులో డాగ్ షెల్టర్ ఏర్పాటునకు చర్యలు తీసుకుంటున్నామని పురపాలక కమిషనర్ ఎ.వెంకట్రావు తెలిపారు. ప్రత్యేకంగా షెడ్లు నిర్మించి, వీధి కుక్కల కోసం ఆయా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఇప్పటికే రోజుకు 10 కుక్కలకు కు.ని. ఆపరేషన్లు చేయించే ప్రక్రియ పశువుల ఆసుపత్రిలో ప్రారంభమైందన్నారు.

అవీ ఇవీ అన్నీ

ఉద్యమ్ ఆధార్‌పై అవగాహన

రౌతులపూడి: మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం ఉద్యమ్ ఆధార్‌పై అవగాహన కల్పించారు. బ్యాంకుల నుంచి రుణాలు పొందాలంటే ఉద్యమ్ ఆధార్ ఉండాలని రాజేష్, త్రినాధమ్మ, విజయలక్ష్మి వివరించారు.

పేదలను ఆదుకునేందుకే సీఎంఆర్ఎఫ్

జగ్గంపేట గ్రామీణం: పేదలను ఆదుకునేందుకే సీఎంఆర్ఎఫ్ ఉందని తెదేపా జిల్లా అధ్యక్షుడు నవీన్ పేర్కొన్నారు. రావులమ్మ నగర్‌లో 27 మంది లబ్ధిదారులకు రూ.17.78 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

తొండంగి, జగ్గంపేట గ్రామీణం, ఏలేశ్వరం:: బెండపూడి విద్యుత్తు ఫీడర్‌పై మరమ్మతుల దృష్ట్యా గురువారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు తొండంగి, ఏలేశ్వరం మండలంలోని సిరిపురం, చిన్నింపేట, జగ్గంపేట గ్రామీణంలోని గొల్లలగుంట, గుర్రంపాలెం, రామవరం కాండ్రేగుల, నరేంద్రపట్నం గ్రామాల్లో సరఫరా ఉండదని ఈఈ వీరభద్రరావు తెలిపారు.

వృద్ధులకు కళ్లజోళ్ల పంపిణీ

కిర్లంపూడి, న్యూస్‌టుడే: మండలంలోని గోనేడలో కోరమండల్ కంపెనీ సహకారంతో బుధవారం ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించారు. గోనేడ, తామరాడ, సోమరాయణంపేట, పాలెం తదితర గ్రామాలకు చెందిన ప్రజలకు వైద్యసేవలు అందజేశారు. 150 మందికి సంస్థ సిబ్బంది మోహన్‌కుమార్, పృథ్వీలాల్, సచిన్ చేతుల మీదుగా ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు శరకణం రాజబాబు, అల్లు శివరామకృష్ణ, సత్యనారాయణ, గోకాడ దుర్గా నాగేంద్ర రాజా, రాజేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులు నిలపాలని నిరసన

కిర్లంపూడి: రాజుపాలెం సెంటర్‌లో బుధవారం ఉదయం కళాశాల విద్యార్థులు ఆర్టీసీ బస్సులను అడ్డగించి నిరసన వ్యక్తం చేశారు. కిర్లంపూడి, రాజుపాలెం, వీరవరం, ముక్కొల్లు పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పెద్దాపురం, కాకినాడ ప్రాంతాలకు ప్రతిరోజు కళాశాలకు బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఈ మార్గంలో ప్రయాణించే ఆర్టీసీ బస్సులు గత కొంతకాలంగా నిలుపుదల చేయకుండా వెళ్లిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కళాశాలకు సకాలంలో వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెలా ఆర్టీసీ నుంచి రూ.800 వరకు వెచ్చించి బస్సు పాసులు తీసుకుంటున్నామని అయితే విద్యార్థులున్న చోట బస్సులు ఆపకుండా వెళ్లిపోతున్నాయని కళాశాలకు వెళ్లేదెలా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు దృష్టిసారించి విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

రాజుపాలెంలో బస్సును అడ్డగించి నిరసన తెలుపుతున్న విద్యార్థులు

రబీ సాగుకు సన్నద్ధం

గండేపల్లి, రౌతులపూడి, న్యూస్‌టుడే: ప్రకృతి వైపరీత్యాలు తుపాన్, వర్షాలను అధిగమించి ఖరీఫ్ పంట ప్రస్తుతం అన్నిచోట్ల నాట్లు పూర్తయ్యాయి. ప్రస్తుతం అన్ని మండలాల్లో రెండో పంటకు రైతులు సన్నద్ధమవుతున్నారు. కొన్ని మండలాల్లో ఇప్పటికే వరి నారుమళ్లు వేయగా కొన్నిచోట్ల నాట్లు సైతం ముమ్మరంగా సాగుతున్నాయి. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడినిచ్చే సన్నాల పంటపై రైతులు మొగ్గు చూపుతున్నారు.

ముందస్తుగా వరినాట్లు

గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం వరి నాట్లు ముందుగానే వేస్తున్నట్లు రైతులు తెలియజేస్తున్నారు. ఖరీఫ్ నవంబర్ నెలాఖరుకు పూర్తయ్యి, రబీ డిసెంబరు, జనవరిలో ప్రారంభమయ్యేవి. ప్రస్తుతం ఇప్పటికే ఖరీఫ్ పంటను పూర్తిచేసి, రబీ వరి నారుమళ్లను ఎక్కడికక్కడే రైతులు సిద్ధం చేశారు. జిల్లాలో ఎప్పటి మాదిరిగానే గండేపల్లి మండలంలో ముందుగా సుమారు సగం రబీ వరి నాట్లు పూర్తయ్యాయి. జగ్గంపేట, కిర్లంపూడి, రౌతులపూడి మండలాల్లో వరి నారుమళ్లు సిద్ధమవుతున్నాయి.

రబీ వరి నాట్లుకు దమ్ముచేస్తున్న ట్రాక్టర్

మండలాల్లో రబీ ఇలా (ఎకరాల్లో)

మండలం	లక్ష్యం	పూర్తయినవి
గండేపల్లి	4,307	1,850
కిర్లంపూడి	11,907	0
జగ్గంపేట	4,370	38
రౌతులపూడి	300	0

రబీలో అధికంగా సన్నాల వైపు..

ఎక్కువగా రైతులు సన్నాలు వేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం బీపీటీ 5204, కెఎన్ఎం 7715, ఎంటీయు 1121, ఎన్ఎల్ఆర్, సంపత్ స్వర్ణ, సాదన, వంటి రకాలను సాగు చేస్తున్నారు. గండేపల్లి మండలంలో నెలాఖరుకు వరి నాట్లు పూర్తవుతాయి.
– లక్ష్మి, వ్యవసాయ అధికారి, గండేపల్లి

గుర్తుతెలియని వృద్ధుడి మృతి

గండేపల్లి: హైవే పక్కన గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై శివనాగబాబు తెలిపారు. వివరాలివీ.. గండేపల్లి మండలం మురారి రహదారి పక్కన గుర్తుతెలియని సుమారు 75 ఏళ్ల వృద్ధుడు మృతిచెంది ఉన్నాడన్నారు. కాలుకు గాయం ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

(c) eenadu

అధికారుల అద్దెరువు

• ఏటా రూ.2 కోట్లకు పైగా గండి
• పౌరసరఫరాల శాఖ నిర్వాకం

ఈనాడు, కర్నూలు: పౌర సరఫరాల సంస్థ అధికారుల నిర్వాకంతో ప్రభుత్వ ఖజానాకు ఏటా రూ.2 కోట్లకుపైగా గండి పడుతోంది. కేంద్ర ప్రభుత్వ గోదాములు కాదని ప్రైవేటు గోదాములు అద్దెకు తీసుకొన్నారు. నిర్వాహకులకు రూ.కోట్లు చెల్లిస్తుండటం వివాదాస్పదంగా మారింది.

● ఆదోనిలో కేంద్ర గిడ్డంగుల సంస్థ(సీడబ్ల్యూసీ) గోదాము అందుబాటులో ఉంది. వైకాపా హయాంలో గోదాముల అద్దె పేరుతో భారీఎత్తున అక్రమాలు జరగడంతో, అందులో బియ్యం మాయమైన నేపథ్యంలో ప్రభుత్వ గోదాముల్లోనే బియ్యాన్ని నిల్వ చేయడానికి అగ్రప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఆయా ఆదేశాలను కర్నూలు జిల్లా 'పౌరసరఫరాల కార్పొరేషన్' అధికారులు బేఖాతరు చేస్తున్నారు.

● ప్రైవేటు గోదాముల్లో అద్దె తక్కువైనా రవాణా ఛార్జీలు భారీగా ఉండడంతో ప్రభుత్వ ఖజానాపై భారీ ఆర్థిక భారం పడుతోంది. దీంతోపాటు ఆదోని గూడ్స్ షెడ్ దగ్గర సరకు దించడం, లారీల్లోకి నింపడానికి ప్రైవేటు గోదాముల నిర్వాహకులు అధికంగా వసూలుచేస్తున్నారు. బియ్యం సంచులు గోదాము దగ్గరకు తీసుకొచ్చిన తర్వాత వాటిని దించడానికి ప్రైవేటు గోదాముల నిర్వాహకులు భారీగా వసూలు చేస్తున్నారు.

● ఒక్క రేక్‌లో వచ్చే సుమారు 55 వేల బ్యాగులను నిల్వ చేయడానికి అన్ని ఖర్చులు కలిపితే ప్రైవేటు గోదాముకు అదనంగా ఏకంగా రూ.5.85 లక్షలు అదనంగా చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. ఏకంగా ఏటా రూ.2.10 కోట్లు నష్టపోవాల్సిన దుస్థితి దాపురించింది.

● ఆదోనిలోని రైల్వే స్టేషన్ నుంచి సీడబ్ల్యూసీ గోదాము 4 కి.మీ.ల దూరంలో ఉండగా ప్రైవేటు గోదాము 8 కి.మీ.ల దూరంలోని ధనాపురంలో ఉంది. మెట్రిక్ టన్ను బియ్యాన్ని ప్రైవేటు గోదాముకు రవాణా చేయడానికి సుమారు రూ.314.60 వ్యయం చేయాల్సి వస్తోంది. రైల్వే గూడ్స్ షెడ్‌కు తక్కువ దూరంలో ఉన్న సీడబ్ల్యూసీకి అయితే టన్నుకు రూ.187.40 వ్యయం చేస్తే సరిపోతుంది.

బస్తాపురం భద్రమేనా

ఆదోని పురవాసుల దాహార్తి తీరుస్తున్న బసాపురం నీటి కుంట కుంగింది. లోపలి భాగంలో మూడు చోట్ల 330 మీటర్లు మేర కట్ట దెబ్బతింది. రూ.1.16 కోట్లు వెచ్చించి మరమ్మతులు చేపడుతున్నారు. ఓ వైపు ఇసుక సంచులు అడ్డుకట్టలా వేశారు. ఎల్లెల్సీ కాల్వకు జనవరి 10 నుంచి నీటి సరఫరా నిలిపివేయనున్నారు. అప్పటి వరకు బసాపురం కుంటను నింపాల్సి ఉంటుంది. పూర్తిస్థాయి నీటిని నిల్వ చేస్తే ఇసుక బస్తాలు ఏమేరకు భద్రమో అధికారులకే తెలియాలి.
– న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం

కాలుజారితే కళాశాలకు కష్టమే

ఎమ్మిగనూరు- దైవందిన్నె మార్గంలో విద్యార్థి సర్వీసు నడుపుతున్నారు. నిత్యం వంద మందికిపైగా విద్యార్థులు వెళ్తుంటారు. సీట్లు చాలక ఇలా ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

చెరువుల్లో అవినీతి మేటలు

• నీరుగారిన రూ.కోట్లు

పశ్చిమ ప్రాంతంలోని చెరువుల్లో అవినీతి మేటలు వేసింది. హంద్రీనీవా కాల్వ నీటితో ఉమ్మడి జిల్లాలోని మద్దికెర, తుగ్గలి, పత్తికొండ, కృష్ణగిరి, డోన్, ప్యాపిలి తదితర మండలాల్లోని 68 చెరువులను నీటితో నింపాలని సంకల్పించారు. పత్తికొండలో మూడు చెరువులు, తుగ్గలిలో 12, మద్దికెరలో ఒక చెరువు అభివృద్ధి చేసేందుకు గత సర్కారు నిధులు మంజూరు చేసింది. రూ.కోట్లు వెచ్చించినా ఎందుకు నీళ్లు చేరడం లేదని 'కూటమి' ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. – న్యూస్‌టుడే, పత్తికొండ, తుగ్గలి

పనుల ఆనవాళ్లే లేవు

మద్దికెర, తుగ్గలి మండలాల పరిధిలో 13 చెరువులు అభివృద్ధి చేసేందుకు గత వైకాపా ప్రభుత్వం రూ.26.50 కోట్లు మంజూరు చేసింది. మద్దికెర మండలం మదనంతపురం చెరువుకు రూ.4.50 కోట్లు, తుగ్గలి మండలంలోని రాతన చెరువుకు రూ.3.80 కోట్లు, జొన్నగిరి చెరువుకు రూ.5.50 కోట్లు, మిగిలిన 10 చెరువులకు రూ.12.70 కోట్లు వెచ్చించారు. రూ.కోట్లు వెచ్చించినా చెరువుల వద్ద పనుల జాడే లేదు.

ముళ్లపొదలే మిగిలాయి

తుగ్గలి మండలం రాతన చెరువు 120 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఈ చెరువు అభివృద్ధి కోసం రూ.3.80 మంజూరు కాగా అందులో రూ.కోటి మేర పనులు చేపట్టి మిగతా సొమ్ము కాజేశారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. నిండా రాళ్లు, ముళ్లపొదలతో నిండిపోయింది.

రూ.2.80 కోట్లు కాజేశారు – కృష్ణమూర్తిచౌదరి, రాతన

రాతన చెరువు అభివృద్ధికి రూ.3.80 కోట్లు ఖర్చు చేశామంటున్నారు. నీటి పారుదల శాఖ అధికారులు, గుత్తేదారులు కుమ్మక్కై కొంత వరకు మట్టి పనులు చేసి ఆపై వదిలేశారు. రూ.2.80 కోట్ల మేరకు నిధులు మింగేశారు. రైతులకు చెరువు పక్కన వెయ్యి ఎకరాలకు పైగా సాగు భూమి ఉంది. చెరువులోనే పొలాలకు దారి ఉండేది. గుంతలు తవ్వి వదిలేశారు. మేము పొలాలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది.

కట్టకు ఏదీ భద్రత

తుగ్గలి మండలం జొన్నగిరి చెరువు కింద 120 ఎకరాల ఆయకట్టు ఉంది. దీని అభివృద్ధికి రూ.5.5 కోట్లు వెచ్చించారు. గ్రామం వైపు ఉన్న కట్టను పటిష్ఠం చేయడంతో పాటు, చెరువులో ముళ్లపొదలు తొలగించి తూములు, పంట కాల్వలు అభివృద్ధి చేయాలి. ఎక్కడా ఆ పనులు చేసిన ఆనవాళ్లే లేవు. ఇప్పటికే చెరువు కట్ట పూర్తిగా దెబ్బతినడంతో కట్ట నుంచి పలు చోట్ల నీరు లీకవుతూ గ్రామంలోకి వస్తోంది. "జొన్నగిరి చెరువులో లీకేజీ కట్టడికి ఎమ్మెల్యే నిధుల కింద రూ.7 లక్షల ప్రతిపాదనలు పంపించాం. సమాధానం రాగానే మరమ్మతులు చేస్తామని" ఏఈ ధర్మేంద్ర తెలిపారు.

ఫుట్‌బాల్‌లో ఎవిన్ గోల్

కర్నూలు వైద్య కళాశాల విద్యార్థి ఎవిన్ విల్సన్ క్రీడల్లోనూ సత్తా చాటుతున్నారు. ఫుట్‌బాల్ క్రీడపై మక్కువతో నేర్చుకుని, నిత్య సాధనతో పట్టు సాధించారు. సెంటర్ మిడ్‌లో ఆడుతూ గెలుపు 'గోల్' వైపు దూసుకెళ్తున్నారు. ఈనెల 24వ తేదీ నుంచి కేరళ రాష్ట్రం కోజికోడ్‌లో జరుగనున్న దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ పోటీల్లో ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం జట్టుకు ఎంపికయ్యారు.

● కేరళ రాష్ట్రంలోని వయనాడ్ ఎవిన్ స్వగ్రామం. ప్రస్తుతం కర్నూలు మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. 2019 నుంచి 2022 వరకు కేరళలో రాష్ట్రస్థాయిలో జరిగిన పది ఫుట్‌బాల్ టోర్నమెంట్లలో పాల్గొన్నారు. మూడు సార్లు జట్టును విజేతగా నిలిపారు. ఏడు రన్నర్స్ ట్రోఫీలు అందించారు.

● ఈనెల 5వ తేదీన ఏలూరులోని సెయింట్ జోసెఫ్ డెంటల్ కళాశాల మైదానంలో జరిగిన పోటీల్లో సత్తా చాటారు. దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ పోటీల్లో రాణించేందుకు కళాశాల వ్యాయామ అధ్యాపకుడు రామకృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్నట్లు వెల్లడించారు.

● 2025 నవంబరు 28 నుంచి ఈనెల 1వ తేదీ వరకు రాజమహేంద్రవరంలోని జీఎస్ఎల్ మెడికల్ కళాశాల మైదానంలో జరిగిన అంతర్ వైద్య కళాశాలల ఫుట్‌బాల్ పోటీల్లో కర్నూలు మెడికల్ కళాశాల జట్టు రన్నర్స్ ట్రోఫీ సాధించడంలో కీలకపాత్ర పోషించారు. – న్యూస్‌టుడే, కర్నూలు క్రీడలు

ట్రంప్ సుంకం.. కర్షకుల్లో కలవరింత

భారత్ నుంచి దిగుమతయ్యే బియ్యంపై అదనపు సుంకాలు విధించే యోచనలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉన్నట్లు వార్తలు రావడంతో జిల్లా రైతులు కల'వరి'ంతకు గురవుతున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో సాగయ్యే కర్నూలు, నంద్యాల సోనా మసూరి బియ్యానికి ఎంతో ఆదరణ ఉంది.. సన్నగా ఉండే ఈ బియ్యం నాణ్యతగా.. రుచికరంగా ఉంటాయని పేరుంది. విదేశాల్లోనూ డిమాండ్ ఉంటోంది. వ్యాపారులు ఇక్కడ బియ్యం కొనుగోలు చేసి విదేశాలకు రవాణా చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 20 మంది బడా వ్యాపారులు ఎగుమతి చేస్తుంటారు.

ఆర్థిక సంవత్సరం	కర్నూలు	నంద్యాల
	దిగుబడులు (క్వింటాళ్లు)	
2022-23	2.78 లక్షలు	18.78 లక్షలు
2023-24	1.42 లక్షలు	13.79 లక్షలు
2024-25	3.24 లక్షలు	14.76 లక్షలు

● తుంగభద్ర దిగువ, గాజులదిన్నె, కేసీ కాలువ, తెలుగుగంగ, ఎస్సార్బీసీ, హంద్రీనీవా కింద సోనా రకాలు 2.07 లక్షల హెక్టార్లలో సాగు చేస్తుంటారు. ప్రస్తుతం అమెరికాలోని సూపర్ మార్కెట్‌లో ఒక పౌండ్ (453 గ్రాములు) బియ్యం ఒక డాలర్ (మన దేశ కరెన్సీలో రూ.90) పలుకుతోంది. కిలో (వెయ్యి గ్రాములు) దాదాపుగా రూ.200 వరకు పలుకుతోంది.

● ట్రంప్ చర్యలను ఆసరా చేసుకొని వ్యాపారులు ధరలను తగ్గిస్తారని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది క్వింటా ధర రూ.1500 దాటలేదు. ఇప్పుడు మరీ అధ్వానంగా 78 కేజీల (సంచితో కలిపి) వడ్ల బస్తా రూ.1400 నుంచి 1450 (క్వింటా రూ.1820 - రూ.1880లోపు) మధ్యలోనే దళారులకు విక్రయిస్తున్నారు

● "అమెరికాలో ఉన్నా మన బియ్యం లేకపోతే ముద్ద దిగదు. ఇప్పటికీ సంప్రదాయ భోజనం అలవాట్లు కొనసాగిస్తూనే ఉన్నాం. మా ఇంటికి నెలకు కనీసం 30 కిలోల సన్న బియ్యం కొనుగోలు చేస్తాం. కిలో బియ్యం రూ.210- రూ.220 వరకు ఉందని" న్యూజెర్సీలో ఉంటున్న ఆళ్లగడ్డ వాసి గౌరు రామకృష్ణారెడ్డి తెలిపారు.
– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

ఆదోని.. ఆందోళన

ఆదోని ప్రాంతాన్ని జిల్లా చేయాల్సిందేనని పశ్చిమ ప్రాంత ప్రజలు పట్టుబట్టారు. ఆదోని బంద్ నేపథ్యంలో బుధవారం ఐకాస నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. – న్యూస్‌టుడే, ఆదోని ఎస్కేడీ కాలనీ

సిమెంటు, ఇనుము, బిల్లులు రాలేదా.. ఫోన్ చేయండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలోని గృహ నిర్మాణ లబ్ధిదారులు ఇంటి నిర్మాణ సామగ్రి సిమెంటు, స్టీలు, పెండింగ్ బిల్లుల గురించి ఎలాంటి సందేహాలున్నా 08518-257481 నంబరుకు ఫోన్ చేయాలని జిల్లా హౌసింగ్ పీడీ టి.చిరంజీవి సూచించారు. కర్నూలు కలెక్టరేట్‌లోని హౌసింగ్ పీడీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ నంబరుకు ప్రతి గురువారం ఉదయం 10 నుంచి 11 గంటల మధ్య ఫోన్ చేసి సమస్యలు చెప్పాలన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నా అనేవారు దూరమై.. ఒంటరితనం చేరువై

చిన్నారులు మమత, సందీప్

ఆకలి తీర్చే అమ్మలేదు.. కన్నీరు తుడిచే నాన్న లేరు.. ఇన్నాళ్లు తాతయ్య ఒడిలో తలదాచుకున్నారు. ఆయనా దూరం కావడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఏం చేయాలో తోచక ఒంటరిగా మిగిలారు ఇద్దరు చిన్నారులు. దేవనకొండ మండలం తెర్నేకల్‌కు చెందిన మహేశ్(62) అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. ఆయనకు ముగ్గురు కుమారులు. వీరిలో ఇద్దరు దూర ప్రాంతాలకు వలసవెళ్లి అక్కడే స్థిరపడిపోయారు. ఓ కుమారుడు సతీశ్ 2017లో అనారోగ్య సమస్యలతో మరణించారు. కోడలు రంగవేణి 2023లో మృతిచెందారు. వారి పిల్లలు సందీప్, మమత బాగోగులు మహేశ్ చూసేవారు. వ్యవసాయ పనులు చేస్తూ పిల్లలను కంటికి రెప్పలా కాపాడుతూ వచ్చారు. తాత మృతితో మనవడు, మనవరాలు ఒంటరిగా మిగిలారు. – న్యూస్‌టుడే, దేవనకొండ

ఇంతికి రుణం.. ఇంటికి వెలుగు

	సంఘాలు	రివాల్వింగ్ ఫండ్ (లక్షలు)
నంద్యాల	95	14.25
కర్నూలు	161	24.15

మహిళల ఆర్థిక స్వావలంబనకు.. వారి జీవనోపాధులు మెరుగుపరిచే దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోంది.. స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించి వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసేందుకు కృషి చేస్తోంది. కొత్తవారితో పాటు పాత గ్రూపుల వారు మరింత మెరుగుకు రుణాలు కల్పిస్తోంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో కొత్తగా పొదుపు సంఘాల ఏర్పాటు అటకెక్కించారు. నూతనంగా ఏర్పాటైన పొదుపు సంఘాల మహిళలకు మరింత ఉత్సాహంగా, ప్రోత్సాహకరంగా ఉండేందుకు కూటమి ప్రభుత్వం రివాల్వింగ్ ఫండ్ రూపంలో రూ.15 వేలు అందజేయనుంది. ఉమ్మడి కర్నూలు జిల్లాకు రూ.38.40 లక్షలు మంజూరు చేశారు. – న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

● 2024 నుంచి 2025 మధ్యలో ఏర్పడిన కొత్త పొదుపు సంఘాలను అర్హులుగా పరిగణిస్తారు.
● ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొన్న సంఘాలకే ప్రాధాన్యం ఇస్తారు.
● రూ.15 వేలు పొదుపు ఖాతాలో జమ చేయనున్నారు.
● ఖాతాలో పొదుపు నిధులు పెరిగితే బ్యాంకర్లు అధిక రుణం మంజూరు చేస్తారు.

వినరు..పలకరు

• ఈఎన్‌టీ.. ఈ దౌర్భాగ్యమేంటి
• పెద్దాసుపత్రిలో రోగుల అవస్థ

పరిశీలన

కర్నూలు సర్వజన వైద్యశాలలోని ఈఎన్‌టీ విభాగంలో వైద్యుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. రోజుకు సుమారు 200 మంది రోగులు వైద్యం కోసం వస్తున్నారు. వీరికి ఓపీ సేవలు ఆలస్యంగా అందుతున్నాయి. కొంతకాలంగా శస్త్రచికిత్సల సంఖ్య తగ్గిపోయింది. ఈ విభాగంలో ఎనిమిది వైద్యులకు గాను ఇద్దరే ఉన్నారు. దీంతో ఓపీ, ఐపీ సేవలు, శస్త్రచికిత్సలు చేయడం కష్టంగా మారింది. ఇక్కడ మొక్కుబడి వైద్యం చేస్తుండటంతో రోగులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఈఎన్‌టీ వైద్యం ఖర్చుతో కూడుకున్నది కావడంతో పేదలపై ఆర్థిక భారం పడుతోంది.
– న్యూస్‌టుడే, కర్నూలు వైద్యాలయం

ఈఎన్‌టీ విభాగంలో ఓపీ కోసం వేచి ఉన్న రోగులు

ఆరు నెలలుగా ఇద్దరే దిక్కు

ఈఎన్‌టీ విభాగంలో ఇద్దరు ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు ఇద్దరు, నలుగురు అసిస్టెంట్లు చొప్పున ఎనిమిది మంది వైద్యులు ఉండాలి. ప్రస్తుతం ఒక అసోసియేట్, ఇద్దరు అసిస్టెంట్లు మాత్రమే ఉన్నారు. వీరిలో ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ మెడికల్ లీవ్‌లో వెళ్లడంతో ఆరు నెలలుగా ఇద్దరు వైద్యులు మాత్రమే ఉన్నారు. వారు పీజీ విద్యార్థుల సహకారంతో వైద్య సేవలు అందిస్తున్నారు.
● రోజూ ఓపీ, ఐపీ చూడటంతో పాటు వారంలో రెండుసార్లు సదరం క్యాంపులు నిర్వహించడం, శస్త్రచికిత్సలు చేయడం వీరికి కష్టంగా మారింది.

తగ్గిపోయిన శస్త్రచికిత్సలు

సర్వజన వైద్యశాల ఈఎన్‌టీ ఓపీకి రోజుకు 150 నుంచి 200 మంది చొప్పున నెలకు 5 వేల మందికిపైగా రోగులు వస్తుంటారు. ఈ విభాగంలో రోజూ 200 నుంచి 250 మంది ఐపీ సేవలు పొందేవారు. ప్రతి నెలా ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద 150కి పైగా శస్త్రచికిత్సలు చేసేవారు. గత ఆరు నెలలుగా ఓపీ తగ్గ అడ్మిషన్లు లేవు. శస్త్రచికిత్సలు కూడా 80కే పరిమితం అయ్యాయి. దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం

– డాక్టర్ హరికిషన్, ఈఎన్‌టీ హెచ్‌వోడీ

జీజీహెచ్ ఈఎన్‌టీ విభాగంలో పనిచేస్తున్న వైద్యులు పదోన్నతులపై వెళ్లిపోయారు. ఐదు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఒకరు మెడికల్ లీవ్‌లో ఉన్నారు. పీజీలు, సీనియర్ రెసిడెన్సీల సహకారంతో వైద్య సేవలు అందిస్తున్నాం. వైద్యుల కొరత గురించి డీఎంఈ దృష్టికి తీసుకెళ్లాం.

పీజీలపై తీవ్ర ప్రభావం

ఈఎన్‌టీ విభాగానికి 8 పీజీ సీట్లు ఉన్నాయి. మూడేళ్లకు గాను సుమారు 24 మంది పీజీలు ఉన్నారు. ఇద్దరు ప్రొఫెసర్లు, ఒక అసోసియేట్ లేకపోవడంతో ఉన్న ఒక్క అసోసియేట్ ప్రొఫెసరే పీజీ విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. పాఠాలు చెప్పేవారు లేకపోవడంతో రాబోయే రోజుల్లో ఎన్ఎంసీ నుంచి ఉన్న పీజీ సీట్లు పోయే ప్రమాదం ఉంది.

నాలుగు నెలలు రూ.2.34 లక్షల ఆదాయం

15 కిలోల బరువున్న నాలుగు నెలల పొట్టేలు (ఒక్కోదానికి రూ.7 వేలు) పిల్లలను కొనుగోలు చేసి నాలుగు నెలల్లో రూ.2.34 లక్షల ఆదాయం పొందొచ్చు.. అది ఎలా సాధ్యం అవుతుంది.. పొట్టేళ్లు, గొర్రెలు, నాటుకోళ్లు వంటి సన్న జీవాల పెంపకంతో ఊర్లోనే ఉపాధి అవకాశాలు ఎలా మెరుగుపరుచుకోవచ్చు తదితర అంశాలపై ప్యాపిలి మండలం హుస్సేనాపురంలోని వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలోని షెపర్డ్ ట్రైనింగ్ కేంద్రంలో ఉచిత శిక్షణ ఇస్తున్నారు.

● 30 మందికి ఒక బ్యాచ్ చొప్పున మూడు రోజుల పాటు 'జీవన' పాఠాలు చెబుతారు. అక్కడ వసతి సౌకర్యం కల్పిస్తారు. డిప్యూటీ డైరెక్టర్, ఇద్దరు అసిస్టెంట్ డైరెక్టర్లు, ముగ్గురు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు వివిధ అంశాలపై మెలకువలు నేర్పిస్తారు. రెండు రోజులు పాఠాలు చెప్పి మూడో రోజు యాగంటిపల్లెలోని కేవీకేకి తీసుకెళ్లి ప్రత్యక్ష అవగాహన కల్పిస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా.రామసుబ్బారెడ్డి తెలిపారు. – న్యూస్‌టుడే, ప్యాపిలి, డోన్ పట్టణం

● తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి, రాయచూర్, బీదర్, కలబురగి తదితర ప్రాంతాల నుంచి పలువురు శిక్షణ పొందుతున్నారు. ఇప్పటి వరకు 600 మందికిపైగా అవగాహన పొందారు. వీరందరికీ కలిపి వాట్సప్ గ్రూప్ తయారు చేసి సలహాలు, సూచనలు ఇస్తున్నారు. మరిన్ని వివరాల కోసం 879 099 7538 నంబరులో సంప్రదించొచ్చు.

ప్రత్యేక రైలులో శబరి యాత్ర

'అయ్యప్ప'లు శబరి యాత్రకు సన్నద్ధమవుతున్నారు.. ఉమ్మడి జిల్లాలో ఈ ఏడాది 25 వేల మందికి పైగా మాల ధారణ ధరించారు. వీరంతా కేరళలోని శబరిమల క్షేత్రంలో దీక్ష విరమణకు వెళ్లనున్నారు.. దూర ప్రాంతం కావడంతో చాలామంది రైలు ప్రయాణానికే ఆసక్తి చూపుతుంటారు. వీరికితోడు సివిల్ దుస్తుల్లో వెళ్లేవారు అధికంగానే ఉంటున్నారు. ఈ నేపథ్యంలో రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు నడిపిస్తోంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రధాన స్టేషన్లు కర్నూలు, డోన్, ఆదోని, నంద్యాల మీదుగా వెళ్తుంటాయి.
– న్యూస్‌టుడే, డోన్ పట్టణం, నంద్యాల రైతు నగరం, ఆదోని విద్య

ఆదోని నుంచి

● చర్లపల్లి- కొల్లం ఎక్స్‌ప్రెస్ రైలు (07113) ప్రతి బుధవారం సాయంత్రం 6.53 గంటలకు ఆదోనికి వస్తుంది.
● పుణె- కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్ (16381) నిత్యం ఉదయం ఉదయం 8.38 గం.కు ఆదోనికి చేరుతుంది. ఇందులో ఎక్కి చెంగన్నూరు వద్ద దిగి, అక్కడి నుంచి 84 కి.మీ. పలు వాహనాల్లో శబరిమలకు చేరుకోవచ్చు.

కర్నూలు.. డోన్ మీదుగా

● కాచిగూడ- మురుడేశ్వర్ మంగళూరు ఎక్స్‌ప్రెస్ (12789) ప్రతి మంగళ, శుక్రవారాల్లో నడుస్తుంది. కర్నూలుకు ఉదయం 9:48 గంటలకు డోన్‌కు 11:05 గం. చేరుతుంది. ఇందులో ఎక్కి కోయంబత్తూరులో దిగి చెంగన్నూరు లేదా కొట్టాయంకు మరో రైలులో వెళ్లొచ్చు.
● నాందేడ్- కొల్లం ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ (07111) ప్రతి గురువారం కర్నూలుకు రాత్రి 8.25 గం., డోన్‌కు 10.15 గం. వస్తుంది. ఈ నెల 11, 18, 25 తేదీల్లో, 2026 జనవరిలో 1, 8, 15 తేదీల్లో తిరుగుతుంది.

నంద్యాల నుంచి..

● మచిలీపట్నం- కొల్లం ప్రత్యేక ఎక్స్‌ప్రెస్(07103) ప్రతి శుక్రవారం వెళ్తుంది. డిసెంబరు 12, 19, 26 తేదీల్లో వెళ్తుంది. నంద్యాలకు రాత్రి 8:35 గం. చేరుకుని మరుసటి రోజు రాత్రి 10 గం. కొల్లంకు వెళ్తుంది. చెంగన్నూరు వద్ద దిగి అక్కడి నుంచి 84 కి.మీ. మేర ఇతర వాహనాల్లో శబరిమలకు వెళ్లొచ్చు.

మొదలైన టెట్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ప్రారంభమైంది. ఈనెల 21వ తేదీ వరకు జరగనుంది. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు విడతల్లో పరీక్ష నిర్వహిస్తున్నారు. –న్యూస్‌టుడే, కర్నూలు విద్య

పల్లెకు చేరని పద్దు

■ స్టాంపు డ్యూటీ నిధులు ఎగనామం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీలకు రావాల్సిన స్టాంపు డ్యూటీ నిధులు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల కార్యాలయాల్లోనే ఉండిపోయాయి. ఎప్పటికప్పుడు సంబంధిత గ్రామ పంచాయతీలకు జమ కావాల్సి ఉండగా.. నెలల తరబడి పేరుకుపోయాయి. కొన్ని గ్రామాలకైతే రూ.లక్షల్లో నిధులు రావాల్సి ఉంది. ఫలితంగా చిన్న పనికీ నిధులు లేక గ్రామాలు విలవిలలాడుతున్నాయి.

ఆర్థిక ఏడాది	నంద్యాల	కర్నూలు
	రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం(రూ.కోట్లు)	
2019-20	97.75	109.21
2020-21	111.14	121.76
2021-22	151.66	161.45
2022-23	156.87	165.34
2023-24	171.12	182.23

ప్రగతిపై ప్రభావం

ఒక్కో ఏడాది ట్రాన్స్‌ఫర్ డ్యూటీ నిధులు రూ.లక్షల్లో వచ్చే పరిస్థితి ఉంటుంది. సోలార్ తదితర పరిశ్రమల నిర్మాణం, నీటి పారుదల ప్రాజెక్టులు, జాతీయ రహదారులు ఇతర అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణ సమయంలో భూసేకరణ జరిగితే పెద్ద ఎత్తున ఆయా పంచాయతీలకు ఈ నిధులు వస్తాయి. ప్రస్తుతం కల్వకుర్తి-జమ్ములమడుగు జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా సేకరించిన భూముల ట్రాన్స్‌ఫర్ నిధులు జమ కాలేదు. నంద్యాల జిల్లా నుంచి ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1.20 కోట్లు, కర్నూలు జిల్లా నుంచి రూ.1.67 కోట్లు గ్రామ పంచాయతీలకు అందాల్సి ఉంది.

స్థానిక సంస్థలకు 1.5 శాతం

▸▸ ఉమ్మడి కర్నూలు జిల్లాలో 973 గ్రామాలు, 24 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. గ్రామ పంచాయతీల పరిధిలో పొలాలు, స్థలాల రిజిస్ట్రేషన్ జరిగినప్పుడు ఆస్తుల విలువలో 7.5 శాతం స్టాంపు డ్యూటీగా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో చెల్లించాల్సి ఉంటుంది. ఇందులో 5 శాతం స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు, 1.5 శాతం ట్రాన్స్‌ఫర్ డ్యూటీ కింద, ఒక శాతం రిజిస్ట్రేషన్ ఫీజు కింద తీసుకుంటున్నారు.
▸▸ ట్రాన్స్‌ఫర్ డ్యూటీ కింద వసూలు చేసే 1.5 శాతం స్థానిక సంస్థలకు చెందుతుంది. ఆస్తులు మున్సిపల్ పరిధిలోనివి అయితే మున్సిపల్ కార్యాలయాలకు, గ్రామాల్లోని అయితే ఆయా గ్రామ పంచాయతీలకు జమ చేయాల్సి ఉంది.

కదలని దస్త్రం

▸▸ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ట్రాన్స్‌ఫర్ డ్యూటీ వసూలు చేసిన వెంటనే జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్తుంది. అక్కడ ఆమోద ముద్ర పడి తిరిగి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు చేరుతుంది. అక్కడి నుంచి ఖజానా శాఖ, పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఆయా గ్రామ పంచాయతీలకు చేరుతుంది. కానీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే నిధులు ఆగిపోయాయి.
▸▸ ఈ ఏడాది మే నుంచి ఇప్పటి వరకు నిధుల బదలాయింపు గ్రామాలకు జరగలేదు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు ఒక సారి నంద్యాల జిల్లాలో రూ.71 లక్షలు, కర్నూలు జిల్లాలో రూ.68 లక్షల బదలాయింపు జరిగింది.

(c) eenadu

మాన్యంలో మైనింగ్ మాయ

బనగానపల్లి, న్యూస్‌టుడే: ఆలయ మాన్యంపై అక్రమార్కులు కన్నేశారు. ఆ భూముల్లో నాపరాతి గనులు ఉండటంతో యథేచ్ఛగా తవ్వకాలు సాగిస్తున్నారు. విషయం అధికారులకు తెలిసినా తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇదే అవకాశంగా విలువైన రాయిని తరలించేస్తున్నారు. బనగానపల్లి మండలం పలుకూరులో రామేశ్వరస్వామి ఆలయానికి గ్రామ సమీపంలోని సర్వే నంబరు 308లో నాలుగెకరాల్లో నాపరాతి గనులు ఉన్నాయి.

ఏటా రూ.22 లక్షలు

మాన్యంపై కన్నేసిన కొందరు అక్రమార్కులు నిత్యం 5 నుంచి 10 ట్రాక్టర్లలో రూ.లక్షల విలువచేసే నాపరాయిను తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. మొత్తం నాలుగెకరాల్లో ఓ వైపు నుంచి రెండెకరాల్లో తవ్వకాలు సాగుతున్నాయి. కూలీలను పెట్టి రేయింబవళ్లు తవ్వకాలు చేస్తున్నా అధికారులు దృష్టి సారించడం లేదు. ఏటా రూ.22 లక్షలకుపైగా నాపరాతిని అమ్మేసుకుంటున్నట్లు అంచనా. ఈ ఆలయానికి సర్వే నంబరు 308లో మొత్తం పదెకరాలు ఉండగా 2011లో ఆరెకరాలు విక్రయించగా రూ.4లక్షల ఆదాయం వచ్చింది. మిగిలిన నాలుగెకరాల వ్యవసాయ భూమి ప్రస్తుతం ఆక్రమణకు గురైంది.

లీజుకిస్తే ప్రయోజనం

అక్రమార్కుల చెరలో సుమారు రూ.2 కోట్ల విలువైన భూమి ఉంది. ఈ భూములను లీజుకిస్తే సుమారు రూ.5 కోట్లకుపైగా విలువ చేసే నాపరాయి వెలికితీసే అవకాశముంది. దేవాదాయ శాఖకు పెద్దఎత్తున ఆదాయం సమకూరుతుంది. ఐదేళ్ల కిందట ఈ పొలాన్ని ఎకరా రూ.25 లక్షలతో వేలం వేయాలని అధికారులు పాట మొదలు పెట్టారు. అయితే కొందరు కుమ్మక్కై వేలం వేయాలంటే రూ.10 లక్షలతో మొదలు పెట్టాలని కోరారు. దీంతో చేసేది లేక అప్పటి అధికారులు తిరిగి ప్రభుత్వానికి నివేదిక పంపి తర్వాత వేలం వేస్తామని చెప్పి వెళ్లి పోయారు. ఇంతలో అప్పటి అధికారులు బదిలీపై వెళ్లడంతో పట్టించుకునే నాథుడు కరవయ్యాడు. ఆ తర్వాత ఎవరూ దీనిపై దృష్టి సారించకపోవడంతో తిరిగి గత రెండేళ్లుగా ఇష్టానుసారంగా నాపరాళ్లను వెలికి తీస్తున్నారు.

ఫిర్యాదు చేసినా.. ప్రయోజనం శూన్యం

ఆలయ భూముల్లో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయంటూ పూజారి భాస్కరయ్య పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవలే జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ప్రయోజనం శూన్యమే. కొందరు అధికారులు మాత్రం తూతూమంత్రంగా ఆలయ భూముల్లో పర్యటించి ఎలాంటి తవ్వకాలు జరగడం లేదంటూ నివేదికలిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. వారు వస్తున్నట్లు అక్రమార్కులకు సమాచారం అందడం.. ఆ సమయంలో గని గుంతల్లో పనులు ఆపేయడం.. వారు వెళ్లిపోయాక తిరిగి ప్రారంభించడం షరా మామూలైంది.

"మైనింగ్‌పై ఏళ్లుగా ఎంతో మంది ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశానని, అధికారులు తూతూమంత్రంగా వచ్చి పరిశీలించి వెళ్తున్నారే కానీ కఠిన చర్యలు తీసుకోలేక పోతున్నారని, గనిని వేలం వేస్తే ఆలయానికి ఆదాయం వస్తుందని ఆలయ పూజారి భాస్కరయ్య" తెలిపారు.

"అక్రమ మైనింగ్‌పై ఉన్నతాధికారులకు నివేదిక పంపామని, గనిని వేలం వేయాలని రాష్ట్రస్థాయి కార్యాలయానికి నివేదిక ఇచ్చామని ఆలయ ఈవో బ్రహ్మానందరెడ్డి" తెలిపారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలందించండి

తాగునీటి కేంద్రంలో నీరు తాగుతున్న కలెక్టర్ సిరి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని, బస్టాండు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. నగరంలోని ఆర్టీసీ బస్టాండును బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండు పైకప్పు పెచ్చులు ఊడిపోడం గుర్తించి ప్రమాదాలు జరగక ముందే మరమ్మతులు చేయించాలని చెప్పారు. డార్మెటరీలు, మరుగుదొడ్ల శుభ్రం చేయించాలన్నారు. తాగునీటి కేంద్రం ద్వారా సరఫరా చేస్తున్న నీటిని తాగి చూశారు. వెనుక నుంచి వచ్చే దుర్వాసన వస్తోందని, వెంటనే శుభ్రం చేయించాలని చెప్పారు. తినుబండారాలు, శీతలపానీయాలను అధిక ధరలకు విక్రయించే షాపులపై చర్యలు తీసుకోవాలన్నారు. స్త్రీశక్తి పథకం అమలుతీరుపై మహిళా ప్రయాణికులను ఆరా తీశారు. ప్రజా రవాణా అధికారి శ్రీనివాసులు, డిపో మేనేజర్లు ఉన్నారు.

ఘనంగా మారెమ్మ అవ్వ జాతర

జాతరకు హాజరైన భక్తులు

పూజలందుకున్న మారెమ్మ అవ్వ

కోసిగి, న్యూస్‌టుడే: మండలంలోని కామనదొడ్డి గ్రామంలో వెలసిన శ్రీ మారెమ్మ అవ్వకు దేవర మహోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి నుంచే అమ్మవారికి అర్చకులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. గ్రామ ప్రజలు అమ్మవారికి మొక్కుబడి కింద ప్రతి ఇంటి నుంచి కుంభాలతో నైవేద్యం తీసుకొచ్చి సమర్పించారు. కలశాలు, డప్పు వాయిద్యాల ఊరేగింపుతో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

ఇల కైలాసంలో.. డిజిడల్ సేవలు

శ్రీశైలం, నంది సర్కిల్, న్యూస్‌టుడే: ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రంలో డిజిటల్ చెల్లింపులు అందుబాటులో లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దేవస్థానంలో వసతి విభాగం, దర్శనం టికెట్లు, ప్రసాదాలు, టోల్‌గేట్, పెట్రోల్ బంకు తదితరాల్లో డిజిటల్ సేవలు అందుబాటులో లేవు. క్షేత్ర పరిధిలోని సత్రాలు సైతం ఈ దూరంగా ఉన్నాయి. వ్యాపార సంస్థలు కొన్నింటికి మాత్రమే డిజిటల్ సేవలు ఉండగా మరికొన్నింటికి లేవు. సెల్‌ఫోన్ సిగ్నల్స్ సరిగా ఉండకపోవడంతో సర్వర్లు పనిచేయక డిజిటల్ సేవలు అందడంలేవు. క్షేత్ర పరిధిలో సిగ్నల్స్‌ను పెంచేందుకు దేవస్థానం అధికారులు, నెట్‌వర్క్ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

ఆర్జిత సేవలు: రూ.150 నుంచి రూ.5వేల వరకు ఆర్జిత సేవలు, దర్శనాలు అందుబాటులో ఉన్నాయి. రూ.5వేలు గర్భాలయ అభిషేకం, రూ.1000 అమ్మవారి కుంకుమార్చన, చండీహోమాలు, రుద్రహోమం, స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం తదితర సేవలకు ఆన్‌లైన్‌లోనే తీసుకోవాల్సి ఉంటుంది. దర్శనానికి వెళ్లేందుకు రూ.150, 300, 500, వీఐపీలకు సీఆర్‌వో ఆఫీసులో ఇచ్చే స్పర్శ దర్శనం టికెట్లకు సైతం డిజిటల్ సేవలు అందుబాటులో లేవు. తప్పనిసరిగా నగదు చెల్లించాల్సిందే.

ప్రైవేటు సత్రాలు: క్షేత్ర పరిధిలో సుమారు 60 వరకు ఉన్న కుల సత్రాల్లోనూ డిజిటల్ సేవలు లేవు.

శ్రీశైలంలో భక్తుల అవస్థలు

డిజిటల్ సేవలు అందుబాటులో లేని టోల్‌గేట్

పెట్రోల్ బంకు: క్షేత్ర పరిధిలో రెండు పెట్రోల్ బంకులు ఉన్నాయి. దేవస్థానం నిర్వహిస్తున్న భారత్ పెట్రోల్ బంకులో రోజుకు రూ.లక్షల విలువైన ఇంధన విక్రయాలు జరుగుతున్నా.. డిజిటల్ సేవలకు అనుమతి లేదు. మరోటి ఐవోసీ(ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్) నిర్వహించడంతో డిజిటల్ సేవలు అనుమతిస్తున్నారు.

వసతి విభాగం: క్షేత్ర పరిధిలో దేవస్థానానికి వందల సంఖ్యలో గదులు ఉన్నాయి. నిత్యం రూ.లక్షల్లో జరుగుతున్న లావాదేవీలకు నగదు రూపంలోనే చెల్లించాల్సి ఉంది.

ప్రసాద విక్రయ కేంద్రాలు: నిత్యం 50వేలకు పైగా అమ్ముడు పోయే ప్రసాదాలతోపాటు స్వామి అమ్మవార్ల ప్రచురణల కేంద్రం, విభూది, కుంకుమ తదితర విక్రయ కేంద్రాల్లో సైతం నగదు చెల్లింపులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

ఆదాయంగా మార్చుకొని: క్షేత్ర పరిధిలోని ఏటీఎంలు అంతంత మాత్రంగానే పని చేస్తున్నాయి. దీంతో భక్తులు నగదు తీసుకునేందుకు స్థానిక వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా రూ.వెయ్యికి రూ.30 నుంచి రూ.100 వరకు వసూలు చేస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

టోల్‌గేట్: శ్రీశైలం దేవస్థానం టోల్‌గేట్ వద్ద ప్రైవేటు బస్సులకు రూ.200, తెలంగాణ, కర్ణాటక ఆర్టీసీ బస్సులకు రూ.125, లోడ్‌తో వచ్చే లారీలకు రూ.500, ఖాళీగా వచ్చే లారీలకు రూ.200, కారు, జీపు తదితర వాహనాలకు రూ.100, ఆటోలకు రూ.30 వసూలు చేస్తారు. నిత్యం వెయ్యికి పైగా వాహనాలు వస్తాయి. ఇక్కడ కూడా డిజిటల్ సేవలు అందుబాటులో లేవు.

ఉరుకుంద ఈరన్న హుండీ ఆదాయం రూ.83 లక్షలు

హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉరుకుంద నరసింహ ఈరన్న స్వామి ఆలయంలో 32 రోజులకు సంబంధించి హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కింపు చేపట్టారు. భక్తులు రూ.83,71,517 నగదు, 55.1 గ్రాముల బంగారం, 9.810 కిలోల వెండిని కానుకలుగా సమర్పించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనరు వాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి సుధాకర్ రెడ్డి, ఆలయ పర్యవేక్షకుడు వెంకటేశ్వరరావు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లోని రైల్వే ప్రాజెక్టులను ఆమోదించండి



రైల్వే మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ శబరి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల పార్లమెంట్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులను ఆమోదించాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ఎంపీ డా.బైరెడ్డి శబరి కోరారు. బుధవారం దిల్లీలో రైల్వే మంత్రి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దూపాడు-బేతంచర్ల కొత్త రైల్వేలైన్ పనులు త్వరగా ప్రారంభించాలని కోరినట్లు వెల్లడించారు. దీంతో ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్ బలోపేతంతో పాటు కర్నూలు-నంద్యాల మధ్య దూరం తగ్గుతుందన్నారు. నర్సాపూర్-గుంటూరు డైలీ ఎక్స్‌ప్రెస్ రైలు పొడిగింపు, విజయవాడ-గుంతకల్లు మధ్య పగటి పూట రైళ్లను పెంచాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. చామరాజనగర్-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను నంద్యాల వరకు పొడిగించాలని చెప్పినట్లు వివరించారు.

నేడు బాక్సింగ్ ఎంపిక పోటీలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో గురువారం ఉదయం 10 గంటలకు సీనియర్ విభాగంలో జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు సురేష్ గౌడ్, ఛైర్మన్ పి.విజయ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు 19 నుంచి 40 ఏళ్లలోపు క్రీడాకారులు అర్హులన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన వారు ఈనెల 13, 14 తేదీల్లో విజయవాడలో జరిగే సీనియర్ బాక్సింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. వివరాలకు 9063012013 నంబరుకు సంప్రదించాలని సూచించారు.

వినియోగదారులకు అందుబాటులో ఉండాలి

మాట్లాడుతున్న ఎస్ఈ ప్రదీప్‌కుమార్. చిత్రంలో ఎస్ఏవో చిన్నరాఘవులు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : పట్టణ, మండల, గ్రామ కార్యాలయాల్లో విద్యుత్తు అధికారులు, సిబ్బంది వినియోగదారులకు నిత్యం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కర్నూలు జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ఈ ఆర్.ప్రదీప్‌కుమార్ ఆదేశించారు. నగరంలోని విద్యుత్తు భవన్‌లో బుధవారం ఆయన ఎస్ఏవో చిన్నరాఘవులుతో కలిసి ఈఈ, డీఈఈ, ఏఈ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ.. విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే సహించేది లేదని హెచ్చరించారు. విద్యుత్తు నియంత్రికల వైఫల్యాలను తగ్గించాలన్నారు. లోవోల్టేజీ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. రైతులు దరఖాస్తు చేసుకున్న వెంటనే వ్యవసాయ కనెక్షన్ ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో ఈఈ టెక్నికల్ వై.వి.మహేశ్వర రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మైదానం కాదు.. మురుగుకూపం

పట్టణంలోని గాంధీనగర్‌లోని ఇళ్ల పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో నీరు చేరి పిచ్చి మొక్కలు పెరిగి మురుగు కుంటలా మారింది. ఇందులో ఏడాదంతా నీరు నిల్వ ఉంటోంది. దీన్ని దూరం నుంచి చూసే వారికి పచ్చికతో నిండిన క్రీడామైదానంటా కనిపిస్తుంది. దగ్గరికెళ్తేగానీ తెలీదు అది మురుగు కూపమని.. దీంతో విషపురుగులు, దోమల బెడదతో సమస్యలు ఎదుర్కొంటున్నామని స్థానికులు వాపోతున్నారు. సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

తిరుమల తరహాలో శ్రీశైలంలో విజిలెన్స్ ఏర్పాటు చేయాలి

● సీఎంకు వినతి పత్రం అందజేసిన ఛైర్మన్

రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబుతో ఛైర్మన్ రమేష్‌నాయుడు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: తిరుమల తరహాలో శ్రీశైల దేవస్థానంలో డీఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో విజిలెన్స్ విభాగం ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబును దేవస్థానం ఛైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు కోరారు. రాష్ట్ర సచివాలయంలో సీఎంను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ప్రసాదాలు, శేష వస్త్రాలను సీఎంకు బహూకరించారు. శ్రీశైలంలో నెలకొన్న పలు సమస్యలను వివరించారు. దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం డిజిటల్ చెల్లింపుల విధానాన్ని అమలు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా శ్రీశైలంలోని నివాసాలను సున్నిపెంటకు తరలించేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలని విజ్ఞప్తి చేశారు. క్షేత్రంలో పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. వినతులపై సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఛైర్మన్ తెలిపారు.

తాగునీటి సమస్య తీర్చండి

సి.బెళగల్ గ్రామీణం, న్యూస్‌టుడే: తాగునీటి ఎద్దడిపై మండల కేంద్రంలోని మహిళలు బుధవారం ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించారు. చాకలి వీధి, డాక్టర్ నాయుడు వీధి, కమ్మరి ఆచారి వీధి ప్రాంతాల మహిళలు కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. తమ వీధుల్లో 120కి పైగా గృహాలు ఉన్నాయని.. మూడు నెలల నుంచి కుళాయిలు వేస్తామని చెప్పి ఇంతవరకు ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. నీటి కోసం ఇతర కాలనీలకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తోందని ఆందోళన వెలిబుచ్చారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి తాగునీటిని తెచ్చుకుంటున్నామని తెలిపారు.

ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

పశ్చిమాన నిరసన బావుటా

◆ కదిలొచ్చిన వివిధ వర్గాలు
◆ ఆదోని బంద్ విజయవంతం

ఆదోనిలో ఐకాస ఆధ్వర్యంలో ప్రదర్శన

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధన కోసం పశ్చిమ ప్రాంత ప్రజలు కదం తొక్కారు. ఆదోని జిల్లా సాధన ఐకాస ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన ఆదోని బంద్ కార్యక్రమం విజయవంతమైంది. ప్రజాగళాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినిపించాలని ఐకాస నాయకులు పేర్కొన్నారు. ఐకాస నాయకులు బుధవారం తెల్లవారు జామున 4.30 గంటలకే ఆదోని ఆర్టీసీ డిపో వద్దకు చేరుకున్నారు. బస్సులు డిపో నుంచి బయటకు రాకుండా రహదారిపై అడ్డంగా బైఠాయించి నిరసన తెలిపారు. ఉదయం 7.50 గంటల వరకు ఒక్క బస్సును బయటకు రాకుండా చేశారు. అనంతరం పోలీసుల రంగ ప్రవేశంతో కాస్త ఉద్రిక్తంగా మారింది. నిరసన తెలుపుతున్న ఐకాస నాయకులను సీఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్సై రామనాథ్, పోలీసు సిబ్బంది అక్కడి నుంచి పక్కకు నెట్టేశారు. పోలీసులు, నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. ఆందోళనకారులను పోలీసులు అదుపులో తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఆదోని డీఎస్పీ మర్రిపాటి హేమలత ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

■ జిల్లా సాధనకు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు బుధవారం 25వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో ఆదోని పట్టణానికి క్రైస్తవ సంఘాల నాయకులు కూర్చొని తమ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు, అశోకానందరెడ్డి, ఆదినారాయణరెడ్డి, దస్తగిరినాయుడు, ప్రకాశ్‌జైన్, నూర్అహ్మద్, కోదండ, తిరుమలేశు, టి.వీరేశ్, దేవిశెట్టి ప్రకాశ్, కుంకునూరు వీరేశ్, విరుపాక్షి, శ్రీనివాస ఆచారి, సాయిరాం పాల్గొన్నారు. బంద్‌కు తెదేపా, భాజపా, జనసేన, వైకాపా నాయకులు మద్దతు తెలిపారు.

ఆందోళనకారులను పక్కన లాగుతున్న పోలీసులు

ఆదోని జిల్లా అంశంపై మంత్రితో సమావేశం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని జిల్లాగా ప్రకటించాలని ఐకాసా ఆధ్వర్యంలో చేపడుతున్న ఆందోళన నేపథ్యంలో బుధవారం విజయవాడలో రెవెన్యూ శాఖ మంత్రి సత్యప్రసాద్‌తో కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఆదోని ఎమ్మెల్యే డా.పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు సమావేశమయ్యారు. ఆదోని డివిజన్ ప్రాంతం చాలా వెనుకబడిందని, జిల్లాగా ప్రకటిస్తే అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

★ సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు రామకృష్ణ

ప్రసంగిస్తున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు రామకృష్ణ

ఆస్పరి, న్యూస్‌టుడే: రైతులు పండించిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ డిమాండు చేశారు. సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య ఆధ్వర్యంలో బుధవారం పెద్దఎత్తున ఆస్పరి బస్టాండు నుంచి కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ కూడలిలో నాలుగు రహదారులను దిగ్బంధం చేశారు. రామకృష్ణ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు కావస్తున్నా.. రైతులకు చేసిందేమీ లేదన్నారు. రైతులు దిల్లీలో సుమారు 12 నెలలు ఆందోళన చేసినా. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పట్టించుకోలేదని విమర్శించారు. కర్నూలు జిల్లాలో ఉల్లి రైతులను ఆదుకొనేందుకు ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాస్తుమని చెప్పింది. కానీ నేటికీ ఎలాంటి సాయం అందించలేకపోయిందన్నారు. ఆలూరు నియోజకవర్గంలో సాగు, తాగు నీటికి సైతం ఇబ్బందులు తప్పడం లేదన్నారు.

విద్యుత్తు అధికారులపై చర్యలకు ఆదేశం

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : విద్యుత్తు కనెక్షన్ ఇవ్వకుండానే బిల్లు పంపిన ఏపీఎస్పీడీసీఎల్ అధికారులపై చర్యలు చేపట్టాలని జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఆదేశించింది. రుద్రవరం మండలం పేరూరులోని శ్రీసత్యనారాయణస్వామి ఆలయ ధర్మకర్త గంగిశెట్టి రమేష్ 2019లో రూ.10,035 చెల్లించి విద్యుత్తు కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు విద్యుత్తు కనెక్షన్ ఇవ్వకపోగా 2022-23లో విద్యుత్తు వినియోగించారంటూ బిల్లు పంపారు. దీంతో ఆయన జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌ను ఆశ్రయించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన కమిషన్ అధ్యక్షుడు కరణం కిషోర్‌కుమార్, సభ్యులు నారాయణరెడ్డి, నజీమా కౌసర్ ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు సేవా లోపాన్ని గుర్తించారు. ఫిర్యాదుదారుకు 45 రోజుల్లోగా విద్యుత్తు కనెక్షన్ ఇవ్వాలని, మానసిక ఆవేదనకు గురిచేసినందుకు రూ.15 వేలు, కోర్టు ఖర్చుల కింద మరో రూ.5 వేలు ఇవ్వాలని ఆదేశించారు. కనెక్షన్ ఇవ్వకుండా బాధ్యతారహితంగా వ్యవహరించిన అధికారులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు.

బీమా సంస్థకు జరిమానా

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : ఇంటి పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబానికి బీమా సొమ్ము చెల్లించకుండా జాప్యం చేస్తున్న సంస్థకు వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ జరిమానా విధించింది. జిల్లేడుబుడకలకు చెందిన వెంకటేశ్వర్లు లారీ డ్రైవర్‌గా పనిచేసేవారు. ఆయన చోళమండలం ఎంఎస్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలో బీమా చేశారు. 2023 మే 31న జరిగిన రహదారి ప్రమాదంలో ఆయన మృతి చెందారు. అతని భార్య వెంకటేశ్వరమ్మ పత్రాలను సమర్పించి పరిహారం కోసం క్లెయిమ్ చేసుకున్నారు. బీమా సంస్థ వివిధ కారణాలతో ఏడాది పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆమె జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. పూర్వాపరాలను పరిశీలించిన కమిషన్ అధ్యక్షుడు కె.కిషోర్‌కుమార్, సభ్యులు బీమా సంస్థది సేవా లోపమని నిర్ధారించారు. రూ.15 లక్షల క్లెయిమ్‌ను 9 శాతం వడ్డీతో చెల్లించడంతో పాటు మానసిక ఆవేదనకు గురిచేసిందనకు రూ.25 వేలు, కోర్టు ఖర్చుల కింద మరో రూ.5 వేలు 45 రోజుల్లో చెల్లించాలని ఆదేశించారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

తొగర్చేడు (కృష్ణగిరి), న్యూస్‌టుడే: కృష్ణగిరి మండలం తొగర్చేడు గ్రామానికి చెందిన రైతు బీవై రాజశేఖర్ (37) అప్పుల బాధ భరించలేక ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై జి.కృష్ణమూర్తి, కుటుంబ సభ్యులు తెలిపారు. రాజశేఖర్ గ్రామ పరిధిలోని ఆరెకరాల పొలంతో పాటు మరో నాలుగెకరాలు కౌలుకు తీసుకొన్నారు. పదెకరాల్లో సాగుకు, కుటుంబ అవసరాలకు సుమారు రూ.10 లక్షలు అప్పులు చేశారు. ఈ ఏడాది వానలు అధికంగా కురవడంతో పంటలు సరిగా పండలేదు. అప్పులు ఎలా తీర్చాలో తెలియక దిగులు చెందారు. మంగళవారం రాత్రి తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతునికి భార్యమంగమ్మ, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు మృతుడి భార్య మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కారు ఢీకొని యువకుడి దుర్మరణం

ఓర్వకల్లు న్యూస్‌టుడే: కారు ఢీకొట్టడంతో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన కాల్వబుగ్గ వద్ద జాతీయ రహదారిపై బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై సునీల్‌కుమార్ వివరాల మేరకు.. కాల్వబుగ్గకు చెందిన ఎం.వెంకటేశ్వర్లు(36) పని నిమిత్తం రహదారిని దాటుతుండగా.. నంద్యాల నుంచి కర్నూలు వైపు వెళుతున్న కారు అతడిని ఢీకొట్టింది. ప్రమాదంలో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అగ్నిప్రమాదంలో 30 క్వింటాళ్ల పత్తి దగ్ధం

☛ రూ.2.5 లక్షల నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన

మంటల్లో కాలిపోయిన పత్తి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని అల్వాల గ్రామంలో బుధవారం అగ్నిప్రమాదం జరిగి 30 క్వింటాళ్ల పత్తి కాలిపోయింది. బాధిత రైతు వి.ఎల్లయ్య ఆచారి, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన వి.ఎల్లయ్య ఆచారి వడ్రంగి పనితో పాటు వ్యవసాయం చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో ఐదు ఎకరాల్లో పత్తి సాగు చేశారు. పండిన 30 క్వింటాళ్ల పత్తి దిగుబడిని ఇంట్లో నిల్వ చేసుకున్నారు. పత్తి దిగుబడిని సీసీఐ మార్కెటుకు తరలించేందుకు బుధవారం ఇంటి ఎదుట సీసీరోడ్డుపై ఆరబెట్టారు. విద్యుత్తు షార్టు సర్క్యూట్ వల్ల వచ్చిన నిప్పులతో అగ్నిప్రమాదం సంభవించిందని చెప్పారు. మంటలను అదుపు చేసేలోపు విలువైన పత్తి దిగుబడంతా పూర్తిగా కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదం వల్ల రూ.2.5 లక్షల వరకు నష్టం వాటిల్లిందని వాపోయారు. నష్టాన్ని గుర్తించి అధికారులు ఆర్థికసాయం చేసి బాధితుడిని ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

JOBS

కర్నూల్ జిల్లా కిమ్స్ హాస్పిటల్ నందు పేషెంట్ దగ్గర హెల్పర్ గా ఉండి వార్డ్ బాయ్‌గా పనిచేయుటకు అబ్బాయిలకు 4 పోస్టులు - హౌస్ కీపింగ్‌లో మహిళలకి 4 పోస్టులు, సెక్యూరిటీలో అనుభవం ఉన్నవారికి 6 పోస్టులు కలవు. వార్డ్ బాయ్స్‌కి చదువు అవసరం లేదు. మిషన్‌లో బట్టలు ఉతుకుటకు 2 పురుషులకు పోస్టులు కలవు. జీతం 12 వేలు/- చేతికి వచ్చును. యుగంధర్: 99499 66477.

ప్రముఖ SML షోరూంలో మండలాల వారిగా పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్, ఎలక్ట్రిషియన్ కావలెను. కర్నూలు. సం||.7075184999, 9059855449.

FACULTY/ TEACHERS

Wanted Maths Teacher to teach 8th to 10th in CBSE School at Jadcherla. Please Contact ✆ 94904 10009, 99853 46485.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని
• ఆదోని • ఆలూరు • పత్తికొండ

భూసార పరీక్ష ఆవశ్యకతపై అవగాహన

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పంటల సాగు సమయంలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై విద్యార్థులకు అవగాహన అవసరమని జిల్లా భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయాధికారిణి హరిప్రియ అన్నారు. పత్తికొండ ఆదర్శపాఠశాలలో బుధవారం భూసార పరీక్ష ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ కర్నూలు ప్రాంతీయ మేనేజర్ మారుతీయశ్వంత్, పాఠశాల సైన్సు ఉపాధ్యాయుడు విష్ణు, వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనాథ్, రైతు సేవా కేంద్రం సిబ్బంది శివలింగ, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మద్దికెర, న్యూస్‌టుడే: భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన ఎంతో అవసరమని వ్యవసాయ అధికారి రవి, ఏఈవోలు పేర్కొన్నారు. మద్దికెరలోని ఆదర్శ పాఠశాల ఆవరణలో బుధవారం పది, ఇంటరు విద్యార్థులకు మట్టి నమూనాల సేకరణ, పరీక్షలపై వారు వివరించారు. కార్యక్రమంలో ఏఈవో బోజరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రక్త పరీక్షలు

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే : ఆలూరులోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించినట్లు మొలగవల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి రవి తెలిపారు. పాఠశాలలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. ప్రధానోపాధ్యాయుడు జమ్మన్న, ల్యాబ్ టెక్నీషియన్ పురుషోత్తం, ఎంసీహెచ్‌పీఎస్ రజిత, కృపాస్వామి, ఉమ, ఏఎన్ఎం విజయలక్ష్మి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: చిప్పగిరిలోని తిమ్మారెడ్డి, గోవిందప్పస్వామి, రెడ్డీ కాలనీల్లో విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయలేదు. వీధి దీపాలు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రిపూట బయటకు రాలేని పరిస్థితి.
- కొట్టం రమేష్, చిప్పగిరి

✔: కొత్త కాలనీలకు విద్యుత్తు స్తంభాలు కావాలని ప్రతిపాదనలు పంపాం. మంజూరు కాగానే విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేస్తాం.
- హనుమేష్, విద్యుత్తు శాఖ, చిప్పగిరి

హొళగుంద, న్యూస్‌టుడే:?: హొళగుంద ప్రధాన రహదారి బళ్లారికి వెళ్లే మార్గంలో వీధి దీపాలు నిరంతరంగా వెలుగుతున్నాయి, దీపాలు వెలగడం వల్ల విద్యుత్తు వృథా అవుతోంది. **- ప్రసాద్, హొళగుంద**

✔: విద్యుత్తు స్తంభానికి స్విచ్‌లు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తాం. **- రంగమ్మ సర్పంచి హొళగుంద**

మద్దికెర, న్యూస్‌టుడే: ?:మద్దికెరలోని సాయినగర్ కాలనీలో మినీ ట్యాంకు కుళాయిల నుంచి నీరు వృథా అవుతోంది. **- శ్రీనివాసులు, మద్దికెర**

✔:పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
- విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి, మద్దికెర

ఆర్టీసీ చోదకుడి నిజాయతీ

ఆర్టీసీ డ్రైవర్ శ్రీనివాసులును సన్మానిస్తున్న ఎస్సై నరేష్

వెల్దుర్తి, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికురాలు మరచిపోయిన ఆభరణాల బంగారు ఆర్టీసీ బస్సు డ్రైవర్ శ్రీనివాసులు తిరిగి అందించి నిజాయతీ చాటుకున్నారు. చెరుకులపాడు గ్రామానికి చెందిన రామాంజనమ్మ పాలుకుర్తి వెళ్లేందుకు దేవరకు వెల్దుర్తిలో కోడుమూరు బస్సు (డోన్ డిపో) బస్సులో ఎక్కారు. కోడుమూరు మార్గమధ్యలో కొత్తగూ రోడ్డు వస్తుండటంతో ప్రయాణికులను వెంటపెట్టుకొని దింపారు. పాలుకుర్తి వెళ్లిన తర్వాత ఆమె తనతో తెచ్చుకున్న ఆభరణాల బంగారు వస్తువు ఉన్న సంచి కనిపించలేదు. బస్సులో పోగొట్టుకున్నట్లు గుర్తించారు. దీంతో ఆమె వెల్దుర్తి పోలీసులను ఆశ్రయించారు. ఇదే క్రమంలో డ్రైవర్ శ్రీనివాసులు బస్సును డిపోకు తీసుకెళ్లి ఉంచేందుకు తనిఖీచేశారు. బంగారు ఆభరణాలు ఉన్న బాక్సు కనిపించింది. వీటిని డిపో మేనేజర్ వెంకటాచలపతికి అప్పగించారు. ఇదే విషయాన్ని డిపో మేనేజర్ వెల్దుర్తి పోలీసులకు సమాచారం అందించారు. బాధితులు సైతం పోలీసులను ఆశ్రయించడంతో బంగారాన్ని వారికి అందించారు. డ్రైవర్ శ్రీనివాసులును ఎస్సై నరేష్ సన్మానించారు.

వెలుగులో కమ్ముకున్న చీకట్లు

★ వీవోఏల చేతి వాటం ★ లోపించిన పర్యవేక్షణ

ఆదోని గ్రామీణం, ఎస్కేడి కాలనీ, న్యూస్‌టుడే: పొదుపు లక్ష్మి మహిళలు అన్ని విధాలా ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. బ్యాంకు, స్త్రీ నిధి రుణాలు అందిస్తూ మహిళల అభ్యున్నతికి పాటుపడుతోంది. అతివల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తోంది. ఇలాంటి తరుణంలో కొందరు అక్రమార్కులు తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. మహిళల రుణ వాయిదాల డబ్బును కొంత మంది వీవోఏ (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్)లు స్వాహా చేస్తున్నారు. వెలుగు విభాగంలో అవినీతి అక్రమాలు సాగుతున్నాయి. పర్యవేక్షించాల్సిన వెలుగు అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలూ లేకపోలేదు. బ్యాంకు రుణాలు ఇప్పిస్తే.. కొంత మొత్తం చెల్లించక తప్పదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీవోఏల ఆగడాలతో పొదుపు సంఘాల మహిళలు ఆర్థికాభివృద్ధికన్నా నష్టమే జరుగుతోందని చెబుతున్నారు.

ఆదోని మండలంలో పొదుపు మహిళల సమావేశం (పాతచిత్రం)

ఇవిగో వాస్తవాలు

మండలం	: ఆదోని
పొదుపు సంఘాలు	: 2300
సభ్యులు	: 22,800

● ఆదోని మండలం మాంత్రికి గ్రామంలో గతంలో పనిచేసిన వీవోఏ (గ్రామ సంఘం సహాయకులు) పొదుపు మహిళలకు సంబంధించిన రూ.3.72లక్షలు బ్యాంకులో చెల్లించకుండా సొంత అవసరాలకు వినియోగించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తమ డబ్బు తిరిగి చెల్లించాలని ఇటీవల మహిళలు పెద్ద తుంబళం పోలీసులను ఆశ్రయించారు.

● ఆదోని మండలం నారాయణపురం గ్రామ వీవోఏ రూ.4లక్షలకు పైగా పొదుపు మహిళల డబ్బు స్వాహా చేసినట్లు తెలుస్తోంది. మహిళలు నిలదీస్తే.. తిరిగి చెల్లించేందుకు ఒప్పుకొన్నారు. ఇప్పటి వరకు డబ్బులు తిరిగి చెల్లించలేదు. దీంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు.

● గతంలో ఆదోని మండలం పెద్దహరివాణం, పెద్దతుంబళం గ్రామాల్లో కూడా వీవోఏలు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు. పెద్దహరివాణం మహిళలు ఇస్వీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో స్వాహా చేసిన డబ్బులు తిరిగి చెల్లించిన దాఖలాలు లేవు. ఇలాంటి ఘటనలు చాలా గ్రామాలు ఉన్నాయి.

పట్టించుకోని అధికారులు

గ్రామాల్లో పొదుపు లక్ష్మి సంఘాలు, వీవోఏల పని తీరు పర్యవేక్షించాల్సిన అధికారులు కార్యాలయాలకు పరిమితం అవుతున్నారు. ఎవరూ పట్టించుకోకపోవడంతో అందినంత దోచుకుంటున్నారు. ఉన్నతాధికారుల తనిఖీలు కూడా అంతంత మాత్రంగానే ఉంటున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా స్పందించి అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేసి మహిళల అభ్యున్నతికి పాటుపడాలి.

ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాం

- వీరన్న, వెలుగు ఏపీఎం, ఆదోని

సొంత అవసరాలకు డబ్బులు వినియోగించుకున్న వీవోఏలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాం. మాంత్రికి వీవోఏ రూ.3.75లక్షలు, నారాయణపురం వీవోఏ రూ.4లక్షలు వాడుకున్నారు. తిరిగి చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. పొదుపు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటాం.

విద్యుత్తు నియంత్రికకు దిమ్మె నిర్మాణం

స్పందనకు వందనం

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో కౌడల్‌పేట కూడలిలో విద్యుత్తు నియంత్రికకు ఆ శాఖ వారు కొత్తగా దిమ్మె నిర్మించారు. గతంలో ఉన్న దిమ్మె శిథిలావస్థకు చేరి, కూలిపోయే స్థితిలో ఉండేది. దీనిపై గత నెల 9న 'ఈనాడు'లో ప్రచురితమైన 'సరఫరా స్తంభించి ప్రాణపాయం పొంచి' అనే కథనానికి విద్యుత్తు శాఖ అధికారులు స్పందించారు.

ఆదోనిలోనే కొనసాగించండి

నిరసన తెలుపుతున్న విలీన గ్రామాల నాయకులు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: పెద్దహరివాణం మండలంలో మా గ్రామాలను విలీనం చేయొద్దని, ఆదోనిలోనే కొనసాగించాలని తెదేపా సీనియర్ నాయకులు గోనేహాళ్ గోపాల్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు విరుపాక్షి, మల్లికార్జున, రాము, రమేష్, శేషన్న, ఈరన్నగౌడు, సుజ్ఞానమ్మ, నారాయణ అన్నారు. ఆదోని పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం 16 గ్రామాల నాయకులు, ప్రజలు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. పెద్దహరివాణం కర్ణాటక సరిహద్దులో ఉందని, తమ గ్రామాల నుంచి వెళ్లడం ఇబ్బంది ఉంటుందన్నారు. సుమారు 25 - 35 కి.మీ. దూరం ప్రయాణం చేయాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం స్పందించి గ్రామాల సమస్యను పరిష్కరించి, న్యాయం చేయాలన్నారు.

దారంతా గోతులు.. వాహనదారుల వెతలు

ఆదోని పట్టణంలోని ఆలూరు-శిరుగుప్ప బైపాస్ రహదారి అధ్వానంగా మారింది. రోడ్డుపై కంకర చెదిరిపోయి సుమారు వంద గుంతలు ఏర్పడ్డాయి. ఈ దారిలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రివేళల్లో గుంతలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఆదోని నేరవార్తలు**

నిర్మించి పదేళ్లైనా.. 'నీరు'పయోగమే

మండల కేంద్రంలోని పశు వైద్యకేంద్రం పక్కన మంచినీటి ట్యాంకు నిర్మించి పదేళ్లు అవుతోంది. రెండేళ్ల పాటు నీరు నింపి, సరఫరా చేసేవారు. ఆ తర్వాత ఎనిమిదేళ్ల నుంచి నిరుపయోగంగా ఉంది. రెండు నెలల కిందట దేవనకొండలో అప్పటి కలెక్టర్ రంజిత్ బాషా పర్యటించి మంచి నీటి ట్యాంకును వినియోగంలోకి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు. జలజీవన్ మిషన్ నిధులతో పనులు చేపడతామని చెప్పిన అధికారులు ఇప్పటి వరకు పనులు చేపట్టలేదు. **- న్యూస్‌టుడే, దేవనకొండ**

అసంపూర్తి పనులు.. తప్పని తిప్పలు

ఎల్లార్తి గ్రామంలో సచివాలయం భవనాన్ని 2023లో సుమారు రూ.20 లక్షలతో నిర్మించారు. అప్పటి ప్రభుత్వం నిధులు విడుదల చేయక పోవడంతో గుత్తేదారులు అసంపూర్తిగా వదిలేశారు. భవనానికి తలుపులు, విద్యుత్తు కనెక్షన్, రంగులు, నల్లపరుపు బండలను వేసి వినియోగంలోకి తెస్తే ప్రజలకు అనుకూలంగా ఉంటుంది. ప్రస్తుతం సచివాలయ ఉద్యోగులు పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, హొళగుంద**

పూర్తి చేయాలి.. అవస్థలు తీర్చాలి

హాలహర్వి మండలం చింతకుంట గ్రామ శివారులో జాతీయ రహదారి వంతెన పనులు నత్తతో పోటీ పడుతున్నాయి. ఇప్పటి నుంచైనా పనులు ముమ్మరంగా జరిగితే వేసవికాలం ముగిసేలోపు పూర్తయ్యే అవకాశం ఉంది. ఇలాగే కొనసాగితే వర్షాకాలం వచ్చినా వంతెన నిర్మాణం పూర్తి కాదు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చింతకుంట(హాలహర్వి)**

అనుమతి లేని ఇళ్ల నిర్మాణదారులపై చర్యలు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: కుడా అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. వెల్దుర్తిలోని పలు ఇంటి నిర్మాణాల సముదాయాలను బుధవారం ఆయన పరిశీలించారు. కుడా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన వారిని గుర్తించి తాఖీదులు జారీచేయాలని పంచాయతీ ఈవో లక్ష్మీనాథ్‌కు సూచించారు. అనుమతులు తీసుకుని నిర్మాణాలు సాగించాలని ఆయన కోరారు.

ఇసుక రవాణాకు అనుమతులు తప్పనిసరి

హొళగుంద, న్యూస్‌టుడే: అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలించినా.. నిల్వ ఉంచినా కఠిన చర్యలు తప్పవని హొళగుంద ఎస్సై దిలీప్ కుమార్ బుధవారం అన్నారు. ముద్దటమాగి గ్రామానికి చెందిన మల్లికార్జున హగరి వేదవతి నుంచి అక్రమంగా ఇసుకను తరలించి, నిల్వ చేసుకున్నారు. సమాచారం మేరకు ఆర్ఐ ఇన్‌స్పెక్టర్ మహేశ్, వీఆర్వో సురాంజనేయులు తో కలిసి సీజ్ చేసి, రెవెన్యూ శాఖకు అప్పగించినట్లు తెలిపారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం

దేవనకొండ, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన ఎర్రగోటి అంజి రూ.50,116 ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రామకృష్ణ, భక్తులు సదాశివ, నాగేశ్, గోవింద్, జనార్దన్, వీరేశ్ పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక పథకాలు

దేవనకొండ, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులకు కూటమి ప్రభుత్వం ఉచిత బస్సుతో సహా ఆరు రకాల పథకాలు మంజూరు చేయడం అభినందనీయమని ఆలూరు తెదేపా ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి, వాల్మీకి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బొజ్జమ్మ అన్నారు. వారు విభిన్న ప్రతిభావంతులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండల కన్వీనర్ విజయ్, మాజీ సర్పంచి ఉచ్చీరప్ప, నాగరాజు, రంగస్వామి పాల్గొన్నారు.

కదిలొచ్చిన పోరాట కడలి

అందరి గొంతుకలు పలికాయి ఒకటే నినాదం.. అందరి అడుగులు సాగాయి జిల్లా సాధనే లక్ష్యం.. అన్ని పిడికిళ్లు బిశాయి ఒకే సంకల్ప బలం.. ఆదోని జిల్లా కావాల్సిందేనని అంతా ఒక్కటై రహదారులపైకి చేరారు. ఎవరికి వారు వారి తీరులో నిరసన వ్యక్తం చేశారు. వృద్ధులు, యువకులు, పిల్లలు తేడా లేకుండా.. ముందడుగు వేశారు. కదం తొక్కుతూ.. గళం విప్పారు. ఆదోనిలో బుధవారం నిర్వహించిన బంద్‌కు సకల జనులూ మద్దతు తెలిపారు.
- న్యూస్‌టుడే, ఆదోని ఎస్కేడీ కాలనీ, పాతపట్టణం

రిలే నిరాహారదీక్షలో ఆదోని క్రైస్తవ సంఘాల ప్రతినిధులు

మద్దతుగా కదలివచ్చిన విద్యార్థులు

రోడ్డుపై బైఠాయించిన తెదేపా నాయకులు

పట్టణంలో ద్విచక్ర వాహనాల ర్యాలీ

న్యాయవాదుల నిరసన ప్రదర్శన

గ్రామీణ రహదారులకు మహర్దశ

మాట్లాడుతున్న వైకుంఠం జ్యోతి

బంటుపల్లి (దేవనకొండ) న్యూస్‌టుడే : దేవనకొండ మండలంలో బంటుపల్లి, బేతపల్లి, బండపల్లి గ్రామ పంచాయతీల నూతన భవనం నిర్మాణానికి తెదేపా ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి, వాల్మీకి ఫెడరేషన్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బొజ్జమ్మ భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక్కో పంచాయతీ భవనానికి రూ.32 లక్షల వెచ్చించనున్నట్లు తెలిపారు. ఆలూరు నియోజకవర్గంలో దేవనకొండ, చిప్పగిరి, హలహర్వి, హొళగుంద గ్రామాల్లో రహదారుల పనులకు ప్రభుత్వం రూ.9కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, నాయకులు విజయ్, ఉచ్చీరప్ప, రామచంద్రనాయుడు, వెంకటేశ్‌గౌడ్, మహేశ్వరరెడ్డి, మల్లయ్య, రామారావు పాల్గొన్నారు.

వైద్యవిద్య కళాశాలల ప్రైవేటీకరణ సరికాదు

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 17 వైద్యవిద్య కళాశాలలను ప్రైవేటుకు అప్పగించడం చాలా దారుణమని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి విమర్శించారు. బుధవారం ప్రైవేటుకు కళాశాలలను అప్పగించడాన్ని నిరసిస్తూ చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా 60వేలు సంతాల ప్రతులను ఆర్‌అండ్‌బీ అతిథిగృహం నుంచి కర్నూలుకు తరలించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రామకృష్ణ, మండల కన్వీనరు మల్లికార్జున, మాజీ మండల కన్వీనరు చిన్నఈరన్న, జిల్లా ఉపాధ్యక్షుడు గిరి, ఎల్లప్ప, దానాల రాజు, పత్తికొండ రాజు, రొక్కప్ప, తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల ప్రతులతో ఎమ్మెల్యే, వైకాపా నాయకులు

నెట్టేకల్‌లో తీసుకెళ్తున్న భక్తులు

వైభవంగా పెద్దమ్మ అవ్వ దేవర

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మండలం నెట్టేకల్ గ్రామంలో బుధవారం పెద్దమ్మ, సుంకులమ్మ అవ్వ దేవర ఉత్సవాలు వైభవంగా జరిగాయి. అమ్మ వార్లకు కుంభోత్సవం నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, మంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆదోని తాలుకా సీఐ నల్లప్ప ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

భక్తి శ్రద్ధలతో విళక్కు పూజ

దేవనకొండ, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో విళక్కు పూజ అయ్యప్ప భక్తులు, గ్రామస్తులు బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కలశాలతో చిన్నారులు, భక్తులు పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలో అన్నదానం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

హక్కులు సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి జ్యోత్స్నదేవి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ ఇతరుల హక్కులకు భంగం కలగకుండా వ్యవహరించాలని పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి జ్యోత్స్నదేవి అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే ప్రోత్సాహకాలను వినియోగించుకొని తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలన్నారు. సామాన్యుల నుంచి రాష్ట్రపతి వరకూ న్యాయం దృష్టిలో సమానమేనన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. వారికి జరిగిన అన్యాయంపై కోర్టులను ఆశ్రయించినప్పుడు పేదరికం కారణంగా న్యాయవాదులను నియమించుకోలేని వారికి ఉచిత న్యాయం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు అభ్యసన సామగ్రిని ఆమె చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది దామోదర్‌ఆచారి, అధ్యాపకులు హనుమంతరెడ్డి, శ్రీనివాసరావు, రామాంజనేయులు, షంషాబీ, షబానా, శశిధర్, శివ తదితరులు పాల్గొన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి యు.కారుమంచి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ బుధవారం సాయంత్రం పత్తికొండ అంబేడ్కర్ కూడలిలో సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు పి.భీమలింగప్ప, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు పెద్దఈరన్న, గురుదాసు, సురేంద్ర, కృష్ణయ్య, రాజాసాహెబ్, నెట్టేకంఠయ్య, జొహరాపురం కాశీ, సిద్ధలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి, న్యూస్‌టుడే: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. పాతబస్టాండులోని రహదారిపై బైఠాయించి రైతులకు మద్దతుగా నినాదాలు చేశారు.

ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

అవినీతి పునాదులు

☛ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు
☛ ఆన్‌లైన్‌లో నమోదు కాకముందే ఆక్రమణ

పునాదుల కోసం తవ్విన గుంతలు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఇళ్లులేని నిరుపేదలకు స్థలాలు ఇచ్చి వారికి ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. మరో వైపు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ మేరకు పేదలకు ఇళ్ల పట్టాలు అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు కొంత మంది లబ్ధిదారులను అధికారులు ఎంపిక చేసి జాబితాను సిద్ధం చేస్తున్నారు. కొన్ని నెలల కిందట మ్యాన్యువల్ పట్టాలు పొందిన కొందరు కేటాయించిన స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారు.

ఇదీ పరిస్థితి..

పత్తికొండ మండల పరిధిలోని జూటూరు రెవెన్యూ పరిధిలోని ఆర్.మండగిరి పంచాయతీలోని 616-2లో 90 సెంట్ల విస్తీర్ణంలో సుమారు 35 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చేలా అధికారులు జాబితా రూపొందించారు. ఆన్‌లైన్ ప్రకియ కొనసాగుతుండగానే ఈ లోపే కొందరు లబ్ధిదారులు తమ వద్ద ఉన్న పట్టాల ఆధారంగా బండలు పాతి, పునాదుల కోసం గుంతలు తవ్వడం చేపట్టారు. తమకు పది నెలల కిందటే పట్టాలు అందాయని, రెవెన్యూ, సర్వే అధికారులు కొలతల అనంతరమే బండలు నాటామని లబ్ధిదారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా సంబంధిత స్థలంలో కొందరు లబ్ధిదారులు బండలు పాతారన్న సమాచారం మేరకు ఆర్డీవో భరత్‌నాయక్, ఇతర రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులు స్థలాన్ని పరిశీలించారు.

మ్యాన్యువల్ పట్టాలు చెల్లవు - ఎస్.భరత్‌నాయక్, పత్తికొండ ఆర్డీవో

గతంలో అధికారులు ఇచ్చిన మ్యాన్యువల్ పట్టాల ఆధారంగా ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు. పట్టాలు ఉన్నవారు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్ కాకముందే నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టిన తర్వాతే ఆన్‌లైన్ జాబితాలో పేర్లు ఉన్న వారు మాత్రమే ఇళ్ల నిర్మాణానికి అర్హులవుతారు. విచారణ చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను తొలగిస్తాం. అక్రమంగా పట్టాలు పొందారని తేలితే వాటిని రద్దు చేస్తాం.

పోలీసు శాఖ పెట్రోలు బంక్ ప్రారంభం నేడు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని రెండో పట్టణ పోలీసు స్టేషన్ వద్ద పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన పెట్రోలు బంకును గురువారం ప్రారంభిస్తున్నట్లు రెండో పట్టణ సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

పశు సంపద అభివృద్ధికి కృషి

చిప్పగిరి, న్యూస్‌టుడే : రైతుకు రెండు కళ్ల లాంటి వ్యవసాయం, పశు సంపద అభివృద్ధికి కృషి చేస్తానని రామదుర్గం సహకార సంఘం ఛైర్మన్‌గా కురువ లక్ష్మీకాంత్ అన్నారు. ఆయనతో పాటు సంఘం డైరెక్టర్లుగా పరమేష్, ముసలప్ప బాధ్యతలు బుధవారం స్వీకరించారు. ఛైర్మన్ మాట్లాడుతూ.. అభివృద్ధికి రాయితీ రుణాలు తీసుకోస్తామన్నారు. కార్యక్రమంలో ఏబీసీ డీసీ ఛైర్మన్ నగరడోణ క్రిష్టప్ప, బెల్డోణ సహకార సంఘం అధ్యక్షుడు కొండా రామాంజనేయులు, తెదేపా సీనియర్ నాయకుడు తిమ్మయ్య, మాధవులు, పులికొండ, మండల కన్వీనర్ కొండా పురుషోత్తం పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న రామదుర్గం సొసైటీ ఛైర్మన్ లక్ష్మీకాంత్, సభ్యులు

(c) eenadu

అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయాధికారి రవిప్రకాశ్

పంట మార్పిడితో లాభసాటి వ్యవసాయం

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కెట్‌లో అధికంగా డిమాండ్ ఉన్న పంటలనే రైతులు సాగు చేయాలని మండల వ్యవసాయాధికారి రవిప్రకాశ్ తెలిపారు. వర్కూరు, కల్లపరిలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో కంది అధికంగా సాగు చేశామని, మద్దతు ధర కల్పించాలని రైతులు కోరారు. స్పందించిన ఎంఏవో మాట్లాడుతూ.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కంది కోతలు మొదలవటంతో పంటతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.6,890

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ. 6,890, మధ్యస్థ ధర రూ. 4,590, కనిష్ఠ ధర రూ. 4,371లకు వ్యాపారులు కొన్నారు. ఆముదాలు క్వింటా గరిష్ఠ, మధ్యస్థ, కనిష్ఠ ధర రూ. 5,900 పలికింది.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని హులికన్వి గ్రామంలో చాలా రోజుల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. రాత్రి పూట దోమల బెడదతో అల్లాడుతున్నాం. - **ఈరన్న, హులికన్వి**

✓: గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రత సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం. పంచాయతీలో నిధులను అనుసరించి పారిశుద్ధ్య పనులు చేపడతాం. - **ప్రభావతిదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు**

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: గూడూరు రహదారిలో విద్యుత్తు స్తంభాలు వేశారు. వీధి దీపాలు అమర్చండి. - **రంగన్న, కాలనీవాసి**

?: వెంకటాపురంలో పై వీధిలో కుళాయిలు ఉన్నా నీళ్లు రావడం లేదు. - **వీరేష్, కాలనీవాసి**

✓: సిబ్బందితో వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం. నీటి కుళాయిల సమస్యను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. - **నీరజ, డీఈ**

?: గాంధీనగర్ రహదారిలో కల్వర్టు దెబ్బతిని ప్రమాదకరంగా ఉంది. సత్వరం మరమ్మతులు చేయించాలి. - **వెంకటేశు, గాంధీనగర్**

✓: మరమ్మతులు చేయిస్తాం. - **గంగిరెడ్డి, పురపాలక కమిషనర్**

హక్కులు కాపాడుకుంటే ఉజ్వల భవిష్యత్తు

ప్రసంగిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి హేమ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి హక్కులను కాపాడుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మిగనూరు జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షురాలు హేమ అన్నారు. ఎర్రకోట సెయింట్ జాన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం మానవహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. హక్కులను గురించి ప్రతి ఒక్కరిలో చైతన్యం తేవాలన్నారు. మనకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులను కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యార్థులకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే సమాచారం అందించాలన్నారు. ఈ నెల 13వ తేదీన మెగా లోక్‌అదాలత్ కార్యక్రమం ఉంటుందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్, ట్రైనీ ఎస్సై మల్లికార్జున, బార్ అసోసియేషన్ న్యాయవాదులు లింగమూర్తి, విమల, సిబ్బంది మహేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు

ముఖ్యమంత్రి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న విభిన్న ప్రతిభావంతులు

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల 66వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లప్ప ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దివ్యాంగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో సీఎం చంద్రబాబు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. అనంతరం కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామకృష్ణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గంగాధర్‌నాయుడు, శీలం కృష్ణ, చనుగొండ్ల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణ.. కొలువుకు నిచ్చెన

◆ స్కిల్ హబ్ ద్వారా సాంకేతిక అంశాల్లో తర్ఫీదు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు నైపుణ్యాలు నేర్పించి ఉద్యోగాలు కల్పించేందుకు కళాశాలల్లో ఏర్పాటు చేసిన 'స్కిల్ హబ్' కేంద్రాలు కొలువు కల సాకారం చేసుకునేందుకు దోహదపడుతున్నాయి. కంప్యూటర్‌లో మెలకువలు నేర్చుకుంటున్నారు. ప్రాంగణ ఎంపికల్లో తమ ప్రతిభతో కొలువు సాధిస్తున్నారు. ఎమ్మిగనూరు మహాయోగిలక్ష్మమ్మ అవ్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ హబ్ ద్వారా శిక్షణ పొందిన పలువురు ఇటీవల జరిగిన ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. శిక్షణలో భాగంగా డేటా ఎంట్రీ ఆపరేటర్, ఆర్కిటెక్, మార్కెటింగ్, సైబర్ సెక్యూరిటీ తదితర అంశాలపై పట్టు సాధించి ఎంపికల్లో అబ్బురపరుస్తున్నారు. కొందరు రెండేసి ఉద్యోగాలకు ఎంపికైనా ఉన్నత స్థాయి ఉద్యోగానికి సాధన చేస్తున్నారు. మంచి వేతనాలతో ఉద్యోగాలకు ఎంపికై పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. పలు రకాల కంప్యూటర్ కోర్సులతో పాటు సాఫ్ట్ స్కిల్స్‌పై ఇక్కడ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. తమలో నైపుణ్యాలను పెంచుకుని ధైర్యంగా ముందడుగు వేస్తున్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు పలువురు ఇప్పటికే ఉద్యోగాలకు ఎంపికై స్థిరపడ్డారు. వెనుకబడిన ప్రాంతంలో ఈ శిక్షణ కేంద్రం నిరుద్యోగ యువతకు వరంలా మారింది. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు చదువుతోపాటు నైపుణ్య శిక్షణ అవసరమని చెబుతున్నారు.

శిక్షణ ఎంతో ఉపయోగకరం

రఘువీర

నేను డిగ్రీ చదువుతూనే ఉద్యోగం సాధించాలనే లక్ష్యం పెట్టుకుని విజయం సాధించా. స్కిల్ హబ్‌లో వివిధ రాష్ట్రాల కంపెనీల ఉద్యోగాలకు అనుగుణంగా శిక్షణ ఇచ్చారు. గతంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఒక కంపెనీలో ఉద్యోగం సాధించా. మళ్లీ మెరుగైన కంపెనీ కోసం ఇంటర్వ్యూలకు సిద్ధమవుతున్నాను.

పోటీ పరీక్షల్లో రాణిస్తా – మనోహర్, బీకాం చివరి సంవత్సరం

మాది వ్యవసాయ కుటుంబం. నేను కళాశాలలో బీకాం చదివాను. స్కిల్‌హబ్‌లో శిక్షణ తీసుకున్నారు. సాంకేతిక రంగంలో ఉన్న మార్పులను తెలుసుకున్నా. గతంలో ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగానికి ఎంపికైనా అందులో చేరలేదు. పోటీ పరీక్షల్లో రాణించాలనేది నా లక్ష్యం. అందుకు అనుగుణంగా సాధన చేస్తున్నా.

నిరుద్యోగులకు మంచి అవకాశం – మహబూబ్‌బాషా, ప్రిన్సిపల్, ఎస్ఎంఎల్ కళాశాల

స్కిల్ హబ్ కేంద్రంలో యువతి, యువకులకు ప్రత్యేకంగా కంప్యూటర్ కేంద్రాలను ఉన్నాయి. వీటిలో ఎంతోమంది ఉచితంగా శిక్షణ పొందుతున్నారు. ఇటీవల నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో దాదాపు 45 మంది 16 కంపెనీలకు ఎంపికయ్యారు. ఈ శిక్షణ నిరుద్యోగులకు చక్కని అవకాశం. సద్వినియోగం చేసుకోవాలి.

ముళ్లపొదల తొలగింపు

శివన్ననగర్ కాలనీలో ముళ్లపొదల పనులను పరిశీలిస్తున్న కమిషనర్

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి నాటికి పేదలకు సొంత ఇళ్లు పంపిణీ చేసేందుకు సిద్ధం చేసినట్లు పురపాలక కమిషనర్ గంగిరెడ్డి అన్నారు. పట్టణంలో శివన్ననగర్ కాలనీలో ముళ్లపొదలు, అసంపూర్తి పనులను బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాలనీలో అన్నీ ఇళ్లను పంపిణీ చేస్తామన్నారు. తాగునీటి కోసం కొత్తగా బోర్లు వేసి పైపులైన్ ద్వారా సరఫరా చేస్తామన్నారు. ఆయన వెంట డీఈ నీరజ, సిబ్బంది ఉన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గరుసు ట్రాక్టర్ల పట్టివేత

కోడుమూరు, న్యూస్‌టుడే: అక్రమంగా ట్రాక్టర్లలో గరుసును తరలిస్తున్నట్లు కోడుమూరు పోలీసులకు సమాచారం రావడంతో దాడి చేసి నాలుగు ఎర్ర గరుసు ట్రాక్టర్లను పట్టుకున్నారు. పట్టుబడిన వాహనాలను స్థానిక కోడుమూరు స్టేషన్‌కు తరలించారు. గత కొంత కాలంగా వైకాపాకు చెందిన ఓ నేత అక్రమ దందా సాగిస్తున్నట్లు సమాచారం. పట్టుబడిన ట్రాక్టర్లను కర్నూలు మైనింగు శాఖ అధికారులకు అప్పగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తొట్టెల నిర్వహణకు నిధుల కొరత

మండలంలోని గాజులదిన్నె జలాశయం పరిధిలో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం ఉంది. తొట్టెల నిర్వహణ ఒకప్పుడు బాగుండేది. నిధుల కొరత, నిర్వహణ లోపంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. అలాగే సిబ్బంది కొరత వేధిస్తోంది. కూటమి ప్రభుత్వంలోనైనా నిధులు విడుదల చేసి వినియోగంలోకి తీసుకురావాలని మత్స్యకారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గోనెగండ్ల

దారి.. అధ్వానంగా మారి

అమడగుంట్ల గ్రామంలో పారిశుద్ధ్యం తీసికట్టుగా మారింది. ఏళ్ల తరబడి మురుగుకాలువలు లేక పోవటంతో ఈ పరిస్థితి నెలకొంది. ఇళ్లలోని మురుగు దారిపైనే ప్రవహిస్తుండటంతో పాదచారులు అవస్థలు పడుతున్నారు. ఆవరణలో దోమలు పెరిగిపోయి దుర్గంధం వ్యాపిస్తోంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి మురుగు పారుదల వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోడుమూరు గ్రామీణం

ఇళ్లపై యమపాశాలు

మండలంలోని కల్లుకుంట గ్రామంలోని తెలుగు వారి గేరిలో విద్యుత్తు తీగలు ఇళ్లపై నుంచి వెళుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. సమస్యను పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. సత్వరం ప్రమాదకర విద్యుత్తు లైన్ మార్పు చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కల్లుకుంట(పెద్దకడబూరు)

పర్యవేక్షణ కరవై.. అపరిశుభ్రతకు నెలవై

పట్టణంలోని మునగాలకు వెళ్లే దారిలో గల బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఆవరణ అపరిశుభ్రంగా మారింది. కార్యాలయం నిర్వహణ ప్రస్తుతం సరిగా లేదు. కోడుమూరు కేంద్రం నుంచే కార్యకలాపాలు సాగిస్తున్నారు. దీంతో కార్యాలయం పరిసరాల్లో పాములు, విష కీటకాల సంచారం అధికంగా ఉందని సమీప కాలనీవాసులు వాపోతున్నారు. పలుసార్లు అధికారులకు విన్నవించినప్పటికి స్పందన లేదన్నారు. – న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

జిల్లా సాధనతోనే పశ్చిమ ప్రాంతాల అభివృద్ధి

కౌతాళంలో జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా కేంద్రం చేసేందుకు ఉద్యమాలు చేపట్టాలని ఆదని జిల్లా సాధన జేఏసీ గౌరవ అధ్యక్షుడు గణేష్ పిలుపునిచ్చారు. ఎమ్మిగనూరు పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్‌లో బుధవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంతంలో ఆదోని ప్రాంతం పూర్తిగా వెనుకబడిపోయిందని.. అయినా రాష్ట్ర ప్రభుత్వం చూసీ చూడనట్లు వ్యవహరిస్తోందన్నారు. పశ్చిమ ప్రాంతమైన ఆదోని నియోజకవర్గంలో ప్రజలకు ఉపాధి లేక వలస బాట పడుతున్నారన్నారు. ఆదోనిని జిల్లా చేస్తేనే పశ్చిమ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రజాసంఘాలు, విద్యార్థులు ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మల్లెల అల్‌ఫ్రెడ్‌రాజు, సత్యనారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి, శేఖర్‌నాయుడు, ఉదయ్, కృష్ణ, అఫ్రిది, రఘు, ఖాజా, విష్ణు, దేవేంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణాన్ని ప్రత్యేక జిల్లా చేయాలంటూ పెద్దకడబూరు మండలంలోని దొడ్డిమేకలలో యువకులు నిరవధిక సమ్మెకు దిగారు. గ్రామంలోని బస్టాండు కూడలిలో శిబిరం ఏర్పాటు చేశారు. ఆదోని జిల్లాగా ప్రకటించేంత వరకు సమ్మె విరమించబోమన్నారు. సమ్మెలో విరుపాక్షి, గిడ్డయ్య, వీరేశ్, బజారి, మహేశ్, రామాంజినేయులు, హనుమేశ తదితరులు పాల్గొన్నారు.

కౌతాళం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధనకు మద్దతుగా బుధవారం కౌతాళంలో జేఏసీ ఆధ్వర్యంలో ప్రజలు, వ్యాపారులు, విద్యాసంస్థలు, వివిధ పార్టీల నాయకులు, ర్యాలీ చేపట్టారు. ఆదోనిని జిల్లా కేంద్రంగా ప్రకటించేవరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా, వైకాపా నాయకులు, సర్పంచి పాల్‌దినకర్, ఖాదర్ లింగా దర్గా పీఠాధిపతి మున్నాపాషా తదితరులు పాల్గొన్నారు.

రిలే దీక్షలకు మద్దతు తెలపండి

మంత్రాలయం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధనకు ఈ నెల 12న మంత్రాలయంలో నిర్వహించనున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలిపాలని నాయకులు వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదీప్ రెడ్డిని కోరారు. ఎమ్మిగనూరులో ఆదోని సాధన సమితి నాయకులు స్వామినాధం, ఆదాములులు బుధవారం ఆయనకు వినతి పత్రం అందజేశారు.

ఘనంగా దుర్గాదేవి గ్రామోత్సవం

కౌతాళం, న్యూస్‌టుడే: జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో మంగళవారం అర్ధరాత్రి నుంచి గ్రామదేవత ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. కౌతాళం మండలంలోని గోతులదొడ్డిలో దుర్గాదేవి, పొదలకుంటలో గ్రామదేవత మారెమ్మ అమ్మవారి కుంభోత్సవ కార్యక్రమాలు గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. కుంభాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించారు. గ్రామదేవత ఉత్సవాల వేళ బంధువులు, సన్నిహితుల రాకతో గ్రామాల్లో సందడి నెలకొంది. అమ్మవార్ల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

కుంభాలతో ఆలయానికి వస్తున్న గ్రామస్థులు, మహిళలు

పూజలందుకుంటున్న అమ్మవారు

విద్యార్థికి గాయాలు

కోసిగి, న్యూస్‌టుడే: మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థి సాంబారు పాత్రలో పడి గాయపడిన ఘటన మండలంలోని దుద్ది గ్రామ పాఠశాలలో బుధవారం జరిగింది. మధ్యాహ్న భోజనం సమయంలో సాంబారు చేసి చల్లారేందుకు పాత్రపై ఉన్న మూత తీసి పక్కన పెట్టారు. ఆ సమయంలో గ్రామానికి చెందిన తలారి శ్రీనివాసులు కుమారుడు పునీత్ ఆడుకుంటూ ఆ పాత్రలో పడటంతో గాయాలయ్యాయి. విద్యార్థిని ఉపాధ్యాయులు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. ఘటన గురించి తెలిసి వంట ఏజెన్సీ నిర్వాహకులు, ఉపాధ్యాయులపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

కౌలు రైతులకు పథకం వర్తింపజేయాలి

మంత్రాలయం, న్యూస్‌టుడే: కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ యాదవ్ డిమాండ్ చేశారు. పత్తి మొక్కజొన్న, అరటి, తదితర పంటలకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో పాటు బోనస్ ప్రకటించి, కొనుగోలు చేయాలన్నారు. ఈ మేరకు రైతులతో కలిసి బుధవారం తహసీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు.

'వారికి తెదేపా సభ్యత్వాలు ఉంటే నిరూపించండి'

కార్యక్రమంలో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

సి.బెళగల్ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కంబదహల్ గ్రామంలోని 150 కుటుంబాలు తెదేపా నుండి వైకాపాలోకి చేరాయని వస్తున్న వార్తలపై తెదేపా మండల నాయకులు స్పందించారు. పార్టీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. గ్రామం నుంచి ఏ ఒక్క తెదేపా కార్యకర్త కుటుంబం వైకాపాలో చేరలేదన్నారు. వైకాపా కార్యకర్తలనే మళ్లీ చేర్చుకున్నారని తెలిపారు. కేడీసీసీబీ ఛైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి నాయకత్వంలో మండల అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బురద రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. 150 కుటుంబాలు తెదేపా నుంచి వైకాపాలో చేరారని అంటున్నారని.. వారికి తెదేపా సభ్యత్వాలు ఉంటే నిరూపించాలని సవాలు విసిరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఈరన్నగౌడ్, పోలకల్ అమర్నాథ్, ధనుంజయ, గౌస్, కొత్తకోట హరికృష్ణ, ఈరన్న, డిష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

మంత్రాలయం, న్యూస్‌టుడే: తెదేపా కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని తెదేపా పట్టణ అధ్యక్షుడు వరదరాజులు అన్నారు. ఆ పార్టీ నాయకుడు గుడిసె రాజు తండ్రి గుడిసె భీమయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెదేపా ఇన్‌ఛార్జి రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు వరదరాజులు, ఎంపీటీసీ సభ్యుడు మేకల వెంకటేశులు, పాఠశాల కమిటీ ఛైర్మన్ నరసింహులు, అశోక్‌రెడ్డి, రఘు తదితరులతో కలిసి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మట్టి ఖర్చులకు రూ. 5 వేల రూపాయలను అందజేశారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రామచంద్రయ్య ఆరోపించారు. పట్టణంలో సీపీఐ, రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం భారీ ఎత్తున ర్యాలీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్‌లో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని అందుకు రూ.6 కోట్ల 70 లక్షల గోనె సంచులు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం ప్రగల్భాలు పలికిందన్నారు. క్షేత్రస్థాయిలో కూటమి ప్రభుత్వం రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయలేదని ఆరోపించారు. పత్తి కొనుగోలు విషయంలో సీసీఐ యాప్‌లు, తేమ శాతం పేరుతో రైతులను తిప్పి పంపిస్తున్నారన్నారు. వ్యవసాయ, ఉద్యాన పంటలతో పాటు ఆక్వారైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ రంగన్న, పంపన్నగౌడ్, జబ్బార్, సోమేశ్వర్‌రెడ్డి, రాజీవ్, మద్దిలేటినాయుడు, చిన్నన్న, విరూపాక్షి, మల్లికార్జునగౌడ్, దాదావలి తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి రాజు కోరారు. కోట్ల కూడలిలో బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. అధిక వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయని, రైతులకు ఎకరానికి రూ.50 వేలు నష్ట పరిహారం అందించాలన్నారు. క్వింటా పత్తిని రూ.12 వేలు చొప్పున కొనుగోలు చేయాలన్నారు. రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను మాఫీ చేయాలన్నారు. నిరసనలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి చిన్నరాముడు, మధు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సన్నిధిలో శ్రీమఠం పీఠాధిపతి

తితిదే ఈవో శ్యామలరావుతో సుబుదేంద్ర తీర్థులు, సిబ్బంది

మంత్రాలయం: శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు బుధవారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. ముందుగా ఆయనకు తితిదే ఈవో శ్యామలరావు, అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏడాదికోసారి కల్పించే ఆనార్ దర్శనంలో భాగంగా పీఠాధిపతితో పాటు దాదాపు 1000 మందికి పైగా వచ్చిన భక్తులకు మొదటి తలుపు వద్ద నుంచే శ్రీవారి దర్శనభాగ్యం కల్పించారు. ఈవోకు పీఠాధిపతి శేష వస్త్రం కప్పి ఫలమంత్ర అక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు.

ఆదాయముంది.. నిర్వహణ పట్టకుంది

◆ మార్కెట్ యార్డులో అపరిశుభ్రత ◆ రూ.లక్షలు ఖర్చు చేస్తున్నా ఫలితం శూన్యం

యార్డులో చెత్తదిబ్బలు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు మార్కెట్ కమిటీలో ఏటా వందల కోట్ల రుపాయల విలువైన పంట దిగుబడుల విక్రయాలు జరుగుతాయి. రైతులు తెచ్చే ఉత్పత్తులు కుప్పగా పోసి టెండర్ నిర్వహిస్తారు. యార్డును పరిశుభ్రంగా ఉంచేందుకు ఏటా రూ. లక్షల్లో నిధులు ఖర్చు చేస్తున్నారు. అయినా క్షేత్రస్థాయిలో మాత్రం చెత్త చెదారం, మట్టి దిబ్బలతో అధ్వాన పరిస్థితులు దర్శనమిస్తున్నాయి.

రూ.800 కోట్ల వ్యాపారం

జిల్లాలో రెగ్యులర్ మార్కెట్‌లలో ఎమ్మిగనూరు మార్కెట్ పేరుగాంచింది. ముఖ్యంగా వేరుసెనగ దిగుబడులు విక్రయించేందుకు జిల్లా పశ్చిమ ప్రాంతంలోని వందలాది గ్రామాల రైతులతో పాటు సరిహద్దులో ఉన్న అనంతపురం, తెలంగాణ రాష్ట్రం గద్వాల జిల్లా నుంచి రైతులు వస్తారు. ఇక్కడ ఏడాదికి రూ.800 కోట్ల వ్యాపారం జరుగుతుంది. దీని ద్వారా మార్కెట్‌కు రూ. 8 కోట్ల ఆదాయం వస్తుంది. ఇంత వ్యాపారం జరుగుతున్నా పారిశుద్ధ్యం గురించి పట్టించుకునే వారు కానరావడం లేదు. వర్షాకాలంలో పరిస్థితి పరిస్థితి మరీ అధ్వానంగా మారుతోంది. చెత్త తొట్టి వద్ద పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి.

చెత్త నిర్వహణ అధ్వానం

యార్డును పరిశుభ్రంగా ఉంచేందుకు నెలకు రూ. 70 వేల నుంచి రూ.90 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. మొత్తంగా చెత్త శుభ్రం పేరిట ఏడాదికి రూ. 8 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వ్యయం చేస్తున్నారు. చెత్తా చెదారం తొలగించినట్లు దస్త్రాల్లో చూపి నిధులు పక్కదారి పట్టిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. యార్డు పరిసరాలను శుభ్రం చేయకుండా రోజుల తరబడి అలాగే వదిలేస్తున్నారు. దీంతో లోపల ఎక్కడ చూసినా మట్టి కుప్పలు దర్శనమిస్తున్నాయి. యార్డు శుభ్రంగా లేకపోవడంతో టెండర్‌కు పెట్టిన దిగుబడుల్లో చెత్తాచెదారం చేరుతోంది. దీని వల్ల వ్యాపారులు ధర తగ్గించి కొంటారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యార్డును పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

తప్పిన ప్రమాదం

పట్టణంలో ఉపఖజానా కార్యాలయంలో బుధవారం ప్రమాదం తప్పింది. కార్యాలయంలో అధికారి రఘునందన విధులు నిర్వహిస్తుండగా.. లోపల గదిలో పై కప్పు పెచ్చులూడి పడ్డాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. గంట వరకు అక్కడే ఉన్న అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పెచ్చులూడిన భవనాల్లో విధులు నిర్వహించాలంటేనే భయపడుతున్నారు. కార్యాలయానికి వచ్చే వారికి ముప్పు తప్పదు. అధికారులు చొరవ తీసుకొని మరమ్మతులు చేయించాలని అధికారులు, ప్రజలు కోరుతున్నారు. –ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే:

అలరించిన నృత్య ప్రదర్శన

కళాకారిణికి ప్రశంసా పత్రాలు అందించిన నిర్వాహకుడు పద్మనాభాచార్

మంత్రాలయం, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రం కార్వార్ జిల్లా బీకే హళ్లికి చెందిన దుర్గా నాట్యశాల నిర్వాహకురాలు శ్రీశక్తి అశోక్ మైత్రి ఆధ్వర్యంలో ప్రదర్శించిన భరతనాట్యం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. బుధవారం శ్రీమఠం యజ్ఞమండపంలో చేపట్టిన నృత్య ప్రదర్శన భక్తులను కనువిందు చేసింది. శ్రీమఠం నాదనమనె సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహకుడు పద్మనాభాచార్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన కళాకారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

క్రిస్మస్ సందర్భంగా క్రికెట్ పోటీలు

కోసిగి, న్యూస్‌టుడే: క్రిస్మస్ పండగ సందర్భంగా కోసిగి గ్లోబల్ ఇండియా జట్టు ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఎస్.ఈరేష్, జె.రాజు తెలిపారు. మొదటి బహుమతి రూ.15,116, రెండో బహుమతి రూ.10,116 ఉంటుందని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల జట్లు ఈ నెల 14వ తేదీ లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కోసం 9642006392, 8886145066 నంబర్లలో సంప్రదించాలన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం సారథి శర్మ అన్నారు. ఈ నెల 9న కర్నూలులో నగరంలోని ఢిల్లీ ప్లబిక్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర పాఠశాల క్రీడా పోటీల్లో గూడూరు బాలికల జట్టు ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి ప్రథమ స్థానం దక్కించుకుందన్నారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు, పీడీలు శ్రీనివాసులు, సిరాజ్‌లను ఉపాధ్యాయ బృందం, తదితరులు అభినందించారు.



విద్యార్థులకు కప్పును అందజేస్తున్న ఉపాధ్యాయ బృందం

సమ్మేళనం సభా స్థలం పరిశీలన

కమిషనర్‌కు ప్రాంగణ ఏర్పాట్ల గురించి వివరిస్తున్న సురేష్

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలో ఈ నెల 13న జరగనున్న హిందూ సమ్మేళనం సభా ప్రాంగణాన్ని బుధవారం నగర పంచాయతీ కమిషనర్ రమేష్‌బాబు పరిశీలించారు. అనంతరం నిర్వహణ ప్రముఖ్ దమాం సురేష్ మాట్లాడుతూ. . కార్యక్రమానికి సంబంధించి తాగునీటి వసతి, మొబైల్ టాయిలెట్లు సమకూర్చడానికి కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

నేడు అభివృద్ధి పనులకు భూమిపూజ

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండలంలోని గంగులపాడు, బాపులదొడ్డి గ్రామాల్లో నూతన గ్రామ సచివాలయ భవనాల నిర్మాణాలకు గురువారం భూమి పూజ నిర్వహిస్తున్నట్లు తెదేపా రైతు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రమాకాంత రెడ్డి, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టరు గంగులపాడు బాబురావు తెలిపారు.

(c) eenadu

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

మానవ హక్కులపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న న్యాయమూర్తి లీలా వెంకటశేషాద్రి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : మానవ హక్కులపై ప్రతిఒక్కరు అవగాహన కలిగుండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి సూచించారు. నగరంలోని క్లస్టర్ యూనివర్సిటీలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పౌర, రాజకీయ హక్కుల గురించి వివరించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరామచంద్రరావు, వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు నగరంలో విద్యుత్తు అంతరాయం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : నగరంలో గురువారం ఉదయం 7 నుంచి 9 గంటల మధ్య విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కర్నూలు డివిజన్ ఈఈ శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా మహాలక్ష్మినగర్, సోమప్పకాలనీ, ఎన్‌సీసీ క్యాంటీన్ తదితర ప్రాంతాల్లో సరఫరాలో ఉండదని వెల్లడించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632,
కర్నూలు గ్రామీణం : 85010 05408
ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ : ?: ప్రకాష్‌నగర్, రోజావీధిలో మురుగు కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. సక్రమంగా శుభ్రం చేయడం లేదు. - **సునీల్**

?: జొహరాపురంలో వీధిదీపాలు వెలగడం లేదు. రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నాం. - **స్థానికులు**

✔ : కాలువల్లో పూడిక తీయిస్తాం. వీధిదీపాలను బాగుచేయిస్తాం. - **నగరపాలక అధికారులు**

ఉపన్యసించారు.. బహుమతులు సాధించారు

పోటీలో పాల్గొన్న విద్యార్థిని

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా నగరంలోని హైదరాబాద్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో బుధవారం 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కె.తనుశ్రీ (ఏడో తరగతి), కె.శైలజ (తొమ్మిదో తరగతి), ఎం.పూజిత (ఏడో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ ఎస్.ఫయాజ్ అహ్మద్, ప్రిన్సిపల్ రాఘవలక్ష్మి బహుమతులు అందజేశారు.

విజేతలతో ఉపాధ్యాయులు

ఓటరు జాబితా ప్రక్షాళన.. ఒట్టిమాటేనా

○ నత్తనడకన సాగుతున్న మ్యాపింగ్ ప్రక్రియ ○ సచివాలయాల్లో కూర్చునే కానిస్తున్న సిబ్బంది

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఓటర్ల జాబితా ప్రక్షాళనకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. వలసలు వెళ్లిన వారు, పెళ్లయిన యువతులు, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు, రెండు, మూడేసి నియోజకవర్గాల్లో ఓటుహక్కు కలిగున్న వారు.. మృతుల పేర్లను జాబితా నుంచి తొలగించి.. ఒక వ్యక్తికి ఒకే చోట ఓటు ఉండేలా చూసేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్)ను చేపట్టింది. బీఎల్వోలు క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాల వారీగా ఇంటింటికీ వెళ్లి జాబితాలోని ఓటర్ల వివరాలు మ్యాపింగ్ చేయాల్సి ఉంది. 2026 జనవరి నాటికి 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలనేది కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం. కానీ క్షేత్రస్థాయిలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ నత్తనడకన సాగుతోంది.

ఇటీవల ఓ సచివాలయంలో ఓటరు జాబితా ప్రక్షాళనపై బీఎల్వోలతో సమావేశమైన అధికారులు

ఈనెల 10వ తేదీ నాటికి మూడు నియోజకవర్గాల్లో ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ ఇలా..

నియోజకవర్గం	మొత్తం ఓటర్లు	మ్యాపింగ్ పూర్తయింది
కర్నూలు	2,74,733	36,759
పాణ్యం	3,34,252	83,704
కోడుమూరు	2,49,684	90,894

క్షేత్రస్థాయికి వెళ్లకుండానే..

కర్నూలు, కోడుమూరు నియోజకవర్గాల్లో 250 మందికి పైగా, పాణ్యం నియోజకవర్గంలో 300 మందికి పైగా బీఎల్వోలు ఉన్నారు. వీరంతా ఇంటింటికి తిరుగుతున్నారా లేదా అని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయడం లేదు. దీంతో వారంతా సచివాలయాల గడపదాటడం లేదన్న ఆరోపణలున్నాయి. దీంతో గ్రామాలు, పట్టణాల్లో ఓటర్ల జాబితాల ప్రక్షాళన ముందుకు సాగడం లేదు. నియోజకవర్గ ఈఆర్వోలు, ఏఈఆర్వోలు బీఎల్వోలకు ఆదేశాలు జారీ చేస్తున్నాసరే మ్యాపింగ్ ప్రక్రియ వేగం అందుకోవడం లేదు.

కొత్త తప్పులకు ఆస్కారం

బోగస్ ఓట్లు, మృతుల పేర్లను తొలగించేందుకు బీఎల్వోలు క్షేత్రస్థాయికి వెళ్తేనే వాస్తవాలు తెలుస్తాయి. కానీ చాలామంది 2002, 2025కు సంబంధించిన ఓటరు జాబితాలను ముందేసుకుని వాటిలో పేర్లు సరిగా ఉంటే మ్యాపింగ్ చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. సచివాలయంలో కూర్చొనే ఈ పని చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల జాబితాలో కొత్త తప్పులు చోటుచేసుకునే ఆస్కారముంది. గతంలో ఓ ప్రాంతంలో ఓటర్లుగా నమోదైన వారు.. ప్రస్తుతం ఆ చిరునామాలో ఉన్నారో లేదో క్షేత్రస్థాయికి వెళ్తేనే తెలుస్తుంది. ఇంటింటికి వెళ్లకుంటే స్థానికేతరులకు ఓటు హక్కు కల్పించినట్లవుతుంది. ఈఆర్వోలు, ఏఈఆర్వోలు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయండని.. టెలీ కాన్ఫరెన్సులు, వీడియో కాన్ఫరెన్సులు నిర్వహిస్తున్నారే తప్ప.. నిజంగా బీఎల్వోలు ఇంటింటికీ తిరిగి ఓటరు జాబితాను ప్రక్షాళన చేస్తున్నారా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించడం లేదు. దీంతో వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ధ్రువపత్రాల వివాదం పరిష్కారం

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : శాశ్వత లోక్ అదాలత్ చర్యలతో కర్నూలుకు చెందిన ఇమ్రాన్‌కు విద్యార్హతకు సంబంధించి ధ్రువపత్రాలు అందాయి. నంద్యాలలోని ఆర్‌జీఎం కళాశాలలో 2023లో ఇమ్రాన్ ప్రభుత్వం కోటా కింద ఇంజినీరింగ్ సీటు పొందారు. అతడు ఒక సంవత్సరం మాత్రమే కళాశాలకు హాజరయ్యారు. తర్వాత తన తండ్రి అనారోగ్య పరిస్థితుల కారణంగా గైర్హాజరయ్యారు. తన ఎస్‌ఎస్‌సీ, ఇంటర్ సర్టిఫికెట్లను ఇవ్వాలని కళాశాల నిర్వాహకులను కోరారు. మూడేళ్లకు సంబంధించిన రూ.3 లక్షల రుసుము చెల్లిస్తేనే ఇస్తామని కళాశాల నిర్వాహకులు డిమాండ్ చేశారు. అంత మొత్తం చెల్లించలేని స్థితిలో ఉన్న ఇమ్రాన్ పలుమార్లు కోరినా కళాశాల నిర్వాహకుల నుంచి స్పందన లేకపోవడంతో ఆయన శాశ్వత లోక్‌అదాలత్‌ను ఆశ్రయించారు. ఇరువురికీ నోటీసులు ఇచ్చి పిలిపించిన శాశ్వత లోక్‌అదాలత్ అధ్యక్షులు ఎం.వెంకటహరినాథ్, సభ్యులు శివశంకర్‌రెడ్డి, డి.రాజుబాబు వారి వాదనలు విన్నారు. ఇరువురికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని సూచించి రాజీ కుదుర్చారు. కళాశాల నిర్వాహకులు ఇమ్రాన్‌కు సర్టిఫికెట్లు అప్పగించడంతో వివాదం సమసిపోయింది.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. బాల్య వివాహాల నిర్మూలనకు ఉద్దేశించిన వంద రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం నిర్వహణపై కర్నూలు కలెక్టరేట్‌లో బుధవారం మహిళా శిశు సంక్షేమశాఖ, పోలీసు, విద్య, మున్సిపల్, పంచాయతీరాజ్, డీఆర్డీఏ తదితర శాఖల జిల్లా అధికారులతో కలిసి ఆమె తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు తదితరులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. నవంబరు 27న ప్రారంభమైన వంద రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం వచ్చే ఏడాది మార్చి 8వ తేదీ వరకు మూడు దశల్లో కొనసాగుతుందని వివరించారు. సమీక్ష అనంతరం వంద రోజుల ప్రచార కార్యక్రమంపై అధికారులతో ప్రతిజ్ఞ చేయించి, ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ డా.ఎ.సిరితో పాటు అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధించిన బ్యానర్‌పై సంతకాలు చేశారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ విజయ, డీటీసీ శాంతకుమారి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు జుబేదా బేగం, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ అధికారిణి రాధిక, బీసీ సంక్షేమాధికారిణి ప్రసూన, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, సీడీపీవోలు పాల్గొన్నారు.

బ్యానర్‌పై సంతకం చేస్తున్న కలెక్టర్ డా.సిరి

బాలలు బాస్కెట్‌బాల్‌లో విజేతలు

■ జాతీయస్థాయిలో రాణిస్తున్న కర్నూలు విద్యార్థులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : కర్నూలు నగరానికి చెందిన విద్యార్థులు జీవన్, మోక్షిత్ బాస్కెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపుతున్నారు. మక్కువతో ఆట నేర్చుకున్న వీరు.. పట్టుదలతో సాధన చేసి నైపుణ్యం సాధించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించి పతకాలు, ప్రశంసలు అందుకుంటున్నారు. త్వరలో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో ఆడనున్న ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికయ్యారు. జాతీయస్థాయి పోటీల్లో ఏపీకి ట్రోఫీ అందించడమే లక్ష్యంగా బాస్కెట్‌బాల్ శిక్షకుడు షాబీర్ అలీ వద్ద ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు.

జీవన్.. ధనాధన్

నగరంలోని సి.క్యాంపు సెంటర్‌కు చెందిన గీత, రామాంజనేయులు దంపతుల కుమారుడు జీవన్. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్నాడు. బాస్కెట్‌బాల్ క్రీడాకారుడైన తండ్రి రామాంజినేయులు ప్రోత్సాహంతో ఆటలో శిక్షణ తీసుకుని పోటీలకు సిద్ధమయ్యాడు. ★ 2024 సెప్టెంబరు 15న కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ జాతీయ అండర్-14 బాస్కెట్‌బాల్ ఎంపిక పోటీల్లో ఫార్వర్డ్ పొజిషన్‌లో సత్తా చాటాడు. ★ 2024 అక్టోబరు 30న నరసరావుపేటలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-14 రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు ఆడి ఉత్తమ ప్రదర్శన చేశాడు. ★ 2024 డిసెంబరులో ఛత్తీస్‌ఘడ్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-14 జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ★ 2025 అక్టోబరు 26న కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-17 జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో ఉత్తమ ప్రదర్శన చేశాడు. ★ 2025 నవంబరు 21 నుంచి 23వ తేదీ వరకు కృష్ణా జిల్లా నూజివీడులో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-17 రాష్ట్రస్థాయి పోటీల్లో పార్వర్డ్ పొజిషన్‌లో ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ★ 2026 జనవరి 9 నుంచి 16వ తేదీ వరకు ఛత్తీస్‌గఢ్‌లో జరుగనున్న జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ఐ అండర్-17 పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు ట్రోఫీ అందించడమే ధ్యేయంగా శిక్షణ పొందుతున్నట్లు జీవన్ చెబుతున్నాడు.

మోక్షిత్.. ఉత్తమ క్రీడాకారుడు

నగరంలోని నంద్యాల చెక్‌పోస్టు ప్రాంతానికి చెందిన సుజాత, సుధాకర్ దంపతుల కుమారుడు మోక్షిత్. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న ఈ విద్యార్థి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో బాస్కెట్‌బాల్ క్రీడలో శిక్షణ తీసుకుని పోటీల్లో రాణిస్తున్నాడు. ★ 2025 ఏప్రిల్ 30న కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి అసోసియేషన్ బాస్కెట్‌బాల్ ఎంపిక పోటీల్లో సత్తా చాటాడు. ★ 2025 మే 1 నుంచి 3వ తేదీ వరకు చిత్తూరులో జరిగిన సబ్‌జూనియర్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఫార్వర్డ్ పొజిషన్‌లో ఆడి జిల్లా జట్టును మూడో స్థానంలో నిలిపాడు. ★ 2025 అక్టోబరు 26న కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-14 జిల్లాస్థాయి పోటీల్లో సత్తా చాటి బంగారు పతకం అందుకున్నాడు. ★ 2025 నవంబరు 23 నుంచి 26వ తేదీ వరకు మదనపల్లెలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-19 రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసి ఉత్తమ క్రీడాకారుడిగా ఎంపికయ్యాడు. ★ ఈనెల 23 నుంచి 28వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్‌పుర్‌లో జరుగనున్న ఎస్‌జీఎఫ్ఐ అండర్-14 జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఆడనున్నాడు.

సంక్షిప్త సమాచారం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : వెనుకబడిన కర్నూలు జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర విడిపోయిన తర్వాత ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో కర్నూలు జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయించడం లేదని పేర్కొన్నారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : అర్హులకు కొత్త పింఛన్లు మంజూరు చేయాలని, పేదల సొంతింటి కల నెరవేర్చాలని రోజా మహిళా ఐక్య వేదిక సంఘం నగర అధ్యక్షురాలు మీసాల సుమలత కోరారు. స్థానిక 48వ వార్డులో వృద్ధులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పింఛను రాని వృద్ధులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లా స్త్రీశిశు సంక్షేమశాఖలో మిషన్ వాత్సల్య పథకంలో ఖాళీగా ఉన్న పోస్టులకు డీఆర్వో వెంకటనారాయణమ్మ కమిటీ సభ్యుల సమక్షంలో బుధవారం ముఖాముఖి నిర్వహించారు. తొమ్మిది పోస్టులకు 23 మంది అభ్యర్థులు హాజరయ్యారు. రెండు పోస్టులకు దరఖాస్తులు రాలేదు. డీఆర్వోతో పాటు ఐసీడీఎస్ పీడీ విజయ పాల్గొన్నారు.

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : సి.క్యాంపు రైతుబజార్‌లో రైతులకు స్థలాలు కేటాయించాలని త్రీటౌన్ పోలీసులు, ఎస్టేట్ అధికారిణి కల్యాణి, హార్టికల్చర్ కన్సల్టెంట్ శివకుమార్ వ్యాపారులకు, దళారులకు సూచించారు. బుధవారం వారు రైతుబజార్‌లో పర్యటించి వ్యాపారులు, దళారులతో మాట్లాడారు.

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం ఎండుమిర్చి క్వింటా గరిష్ఠ ధర రూ.14,409 పలికింది. వేరుసెనగకాయలు రూ.8,040, ఆముదాలు రూ.5,929, మొక్కజొన్నలు రూ.1,880, కందులు రూ.6,900, కందుల వడకలు రూ.3,026, ఉల్లి రూ.1,515, మినుములు రూ.7,119, సోయాబీన్స్ రూ.4,297, సజ్జలను రూ.2,731తో వ్యాపారులు కొనుగోలు చేశారు.

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నగరంలో మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ తనిఖీల్లో పట్టుబడిన 12 మంది మందుబాబులను కర్నూలు ట్రాఫిక్ పోలీసులు బుధవారం స్థానిక కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించినట్లు సీఐ మన్సూరుద్దీన్ తెలిపారు.

నన్నూరులో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న జేసీ నూరుల్ ఖమర్

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఓర్వకల్లు న్యూస్‌టుడే : అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించాలని జేసీ నూరుల్ ఖమర్ ఆదేశించారు. మండలంలోని నన్నూరు గ్రామ సచివాలయాన్ని, అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు తప్పనిసరిగా పోషకాహారం అందించాలని సూచించారు. సచివాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలన్నారు. ప్రజల ఇచ్చే వినతులను పరిశీలించి త్వరగా పరిష్కారం చూపాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు విద్యాసాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

భూ సేకరణ వేగవంతం చేయండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ స్పెషల్ సీఎస్ జి.సాయిప్రసాద్ జేసీలను ఆదేశించారు. విజయవాడలోని రాష్ట్ర జలవనరుల శాఖ ప్రధాన కార్యాలయం నుంచి బుధవారం ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌తో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. కాన్ఫరెన్సులో ఉప కలెక్టర్లు కొండయ్య, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిని జిల్లా చేయాలని సీఎంకు వినతి

ముఖ్యమంత్రి చంద్రబాబుతో అరుణకుమారి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని తెదేపా రాష్ట్ర మాజీ కార్యదర్శి, సీనియర్ నాయకురాలు డా.సి.అరుణకుమారి బుధవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదోనిని ప్రత్యేక జిల్లా చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆమె తెలిపారు. పార్టీ బలోపేతం కోసం పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని విన్నవించామన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, స్వయం సహాయ సంఘాల మహిళలను ఆర్థిక చేయూతనివ్వాలని సీఎంను కోరినట్లు ఆమె వివరించారు.

సెపక్‌తక్రా సమాఖ్య జాతీయ అధ్యక్షుడిగా శ్రీనివాసులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : సెపక్‌తక్రా సమాఖ్య జాతీయ అధ్యక్షుడిగా కర్నూలు నగరానికి చెందిన గువ్వా శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దిల్లీలో జరిగిన సమాఖ్య అత్యవసర సమావేశంలో సభ్యులు ఈయన్ను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా జిల్లా ఒలింపిక్ సంఘం ఛైర్మన్ కేఈ ప్రభాకర్, సీఈవో విజయ్‌కుమార్, క్రీడా సంఘం ప్రతినిధి నాగరత్నమయ్య తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

వసతిగృహ విద్యార్థినులకు దుప్పట్ల పంపిణీ

కర్నూలు సంక్షేమం, న్యూస్‌టుడే : ఎస్‌బీఐ విశ్రాంత పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కలెక్టరేట్ సముదాయంలోని బీసీ బాలికల వసతిగృహంలో ఉంటున్న పదో తరగతి విద్యార్థినులకు బుధవారం దుప్పట్లు వితరణగా అందజేశారు. విద్యార్థినులు చలికి ఇబ్బంది పడకుండా దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. వసతిగృహంలోకి దోమలు ప్రవేశించకుండా కిటికీలకు మెష్‌లు కూడా ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. వసతిగృహ అధికారిణి శైలజ, పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యుడు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా చూస్తాం

వినియోగదారులతో మాట్లాడుతున్న ఎస్ఈ ప్రదీప్‌కుమార్

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు సరఫరాలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని విద్యుత్తుశాఖ ఎస్ఈ ఆర్.ప్రదీప్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక విద్యుత్తు భవన్ కార్యాలయంలో బుధవారం డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 14 మంది వినియోగదారులు తమ సమస్యలను ఎస్ఈ దృష్టికి తీసుకొచ్చారు. వాటిని త్వరగా పరిష్కరిస్తామని ఎస్ఈ చెప్పారు.

కొనసాగుతున్న వైకాపా సంతకాల సేకరణ

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైకాపా ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో కర్నూలులో బుధవారం కూడా కొనసాగింది. స్థానిక ఇందిరాగాంధీ కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయమనోహరి, 43వ వార్డు కార్పొరేటర్ మునెమ్మ, పార్టీ నాయకులు ఇంటింటికీ తిరిగి సంతకాలు సేకరించారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

రైతులతో కలిసి నినాదాలు చేస్తున్న రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణయాదవ్ డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ గేట్ ముందు బుధవారం ధర్నా చేశారు. రామకృష్ణ మాట్లాడుతూ.. వ్యాపారులు తక్కువ ధరకే కొనుగోలు చేస్తుండటంతో రైతులకు పెట్టుబడి కూడా రావడం లేదని వాపోయారు. జి.శింగవరం సర్పంచి నారాయణ, నాయకులు రాఘవేంద్ర, వీరన్న, నరేంద్ర, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

31 నుంచి సీఐటీయూ మహాసభలు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్ పేర్కొన్నారు. కల్లూరులోని సూర్యనారాయణ భవన్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖలో జరగనున్న సీఐటీయూ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలన్నారు.

ఉప ముఖ్యమంత్రితో మాటామంతి

ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ బుధవారం నిర్వహించిన 'మాటామంతి' కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఉద్యోగులు వర్చువల్‌గా హాజరయ్యారు. అమరావతి నుంచి నిర్వహించిన కార్యక్రమాన్ని జడ్పీ కార్యాలయ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఏవోలు జితేంద్రకుమార్, బసవరాజు, పుల్లయ్య, నాగప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి ప్రసంగం స్ఫూర్తినిచ్చిందని, గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తామని ఇటీవల డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతి పొందిన చేతన్‌కుమార్, మారుతీప్రసాద్ చెప్పారు.

– న్యూస్‌టుడే, కర్నూలు జడ్పీ

మురుగు కుంటలతో తంటాలు

నగరంలోని కార్ల్‌మార్క్స్ నగర్ సమీపంలో ఖాళీ స్థలాలు మురుగు కుంటలను తలపిస్తున్నాయి. దుర్వాసన, దోమల బెడద తీవ్రమయ్యాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాములు, విష పురుగుల సంచారం పెరిగిందని.. అపరిశుభ్రత కారణంగా రోగాలు ప్రబలుతున్నాయని చెబుతున్నారు. నగరపాలక అధికారులు స్పందించి శుభ్రం చేయించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలక సంస్థ

రాణా దూరం.. భద్రత ప్రశ్నార్థకం

☛ ప్రజలకు అందుబాటులో లేని తాలూకా పోలీసు స్టేషన్

బి.తాండ్రపాడులోని కర్నూలు తాలూకా పోలీసు స్టేషన్

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ అందుబాటులో లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీని పరిధిలో 24 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో కొన్ని అతి సున్నిత గ్రామాలున్నాయి. ఈ ప్రాంతాల్లో ఏదైనా సమస్య తలెత్తినప్పుడు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. స్టేషన్‌కు చేరుకునేందుకు అష్టకష్టాలు ఎదుర్కోవాల్సి వస్తోందని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఫిర్యాదు చేయాలంటే పాట్లే..

కర్నూలు మండల పరిధిలోని ఆర్.కొంతలపాడు, ఎదురూరు, ఆర్కే.దుద్యాల, తొలిసాపురం, దేవమాడ, గొందిపర్ల, ఇ.తాండ్రపాడు, పూడురు వంటి గ్రామాలు కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్‌కు సుమారు 30 కి.మీ దూరంలో ఉన్నాయి. ఆయా గ్రామాల ప్రజలు స్టేషన్‌ను ఆశ్రయించాలంటే రెండు బస్సులు మారాల్సి వస్తోంది. ప్రయాణానికే సుమారు రెండు గంటల సమయం పడుతోంది. తీరా ఠాణాకు చేరుకున్నాక అక్కడ పోలీసు అధికారులు అందుబాటులో లేకుంటే ఆ రోజంతా వృథా అవుతోందని ప్రజలు వాపోతున్నారు.

☛ తాలూకా పోలీసు స్టేషన్ గతంలో కర్నూలు నగరంలోని ఆర్డీవో కార్యాలయం సమీపంలో ఉండేది. చాలా గ్రామాలకు అందుబాటులో ఉండేది. దీనిని సుమారు ఆరేళ్ల కిందట నగరానికి దూరంగా బి.తాండ్రపాడు సమీపంలో ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఫిర్యాదుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కొరవడిన నిఘా

ఈ పోలీసు స్టేషన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర సరిహద్దు, తుంగభద్ర తీర ప్రాంతం ఉండటంతో మద్యం, రేషన్‌బియ్యం, ఇతర నిషేధిత ఉత్పత్తుల అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు అధికంగా జరుగుతున్నాయి. వాటిపై స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చినా వారు ఆయా ప్రాంతాలకు చేరుకునేందుకు ఎక్కువ సమయం పడుతుంది. ఈలోగా అక్రమార్కులు తప్పించుకుంటున్నారు. గ్రామీణ మండల పరిధిలోని పల్లెలపై నిఘా కొరవడటంతో నేరాల కట్టడి సాధ్యం కావడం లేదు. ఈ సమస్య పరిష్కారానికి పోలీసు శాఖ ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

బీఈడీ కళాశాలలపై చర్యలకు వినతి

వినతిపత్రం ఇస్తున్న విద్యార్థి నాయకులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలో నిబంధనలు పాటించని బీఈడీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం సంఘం నాయకులతో కలిసి ఆర్‌యూ రిజిస్ట్రారు విజయ్‌కుమార్‌నాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలపై చర్యలు చేపట్టకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్పీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు, నాయకులు మధు, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులోని ఎస్‌బీఐ కాలనీకి చెందిన బీసన్న (45) చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈనెల 7వ తేదీన కర్నూలు మండలం ఉల్చాల వద్ద ఈయన్ను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. బుధవారం కర్నూలు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అన్ని పంటలకు మద్దతు ధర ప్రకటించాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : రైతులు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధర ప్రకటించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద బుధవారం ధర్నా చేశారు. కార్యక్రమానికి సీపీఐ నగర సహాయ కార్యదర్శి సి.మహేశ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కె.జగన్నాథం మాట్లాడుతూ. అన్నదాతల కష్టాలను తీర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఉల్లి, పత్తి, మిరప, వరి, ఇతర వాణిజ్య పంటలకు మద్దతు ధరల్లేక రైతులు నష్టాల్లో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు డి.శ్రీనివాసరావు, బీసన్న, నాగరాజు, నల్లన్న, కల్లూరు రైతు సంఘం కార్యదర్శి రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న సీపీఐ, ఏపీ రైతు సంఘం నాయకులు

(c) eenadu

జన ఔషధికి తాళం

నంద్యాల రైల్వేస్టేషన్ ప్రాంగణంలో కొన్ని నెలల క్రితం ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి కేంద్రం ఏర్పాటు చేశారు. కానీ దీని చుట్టూ పార్కింగ్ నిర్వాహకులు ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేస్తుండటంతో దీన్ని ప్రారంభించలేదు. రైల్వే స్టేషను ఎదురుగా నూతనంగా నిర్మించిన ప్రదేశంలో వాహనాల పార్కింగ్‌ను మారిస్తే, జన ఔషధి కేంద్రం తెరవడానికి వీలవుతుందని ప్రజలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, నంద్యాల రైతు నగరం

మైదానం కాదు.. మురుగుకూపం



పట్టణంలోని గాంధీనగర్‌లో ఇళ్ల పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో నీరు చేరి పిచ్చి మొక్కలు పెరిగి మురుగు కుంటలా మారింది. ఇందులో ఏడాదంతా నీరు నిల్వ ఉంటోంది. దీన్ని దూరం నుంచి చూసే వారికి పచ్చికతో నిండిన క్రీడామైదానంలా కనిపిస్తుంది. దగ్గరికెళ్తేగానీ తెలీదు అది మురుగు కూపమని.. దీంతో విషపురుగులు, దోమల బెడదతో సమస్యలు ఎదుర్కొంటున్నామని స్థానికులు వాపోతున్నారు. సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

ఈనాడు నంద్యాల
గురువారం డిసెంబరు 11, 2025

మాన్యంలో మైనింగ్ మాయ

బనగానపల్లి, న్యూస్‌టుడే: ఆలయ మాన్యంపై అక్రమార్కులు కన్నేశారు. ఆ భూముల్లో నాపరాతి గనులు ఉండటంతో యథేచ్ఛగా తవ్వకాలు సాగిస్తున్నారు. విషయం అధికారులకు తెలిసినా తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇదే అవకాశంగా విలువైన రాయిని తరలించేస్తున్నారు. బనగానపల్లి మండలం పలుకూరులో రామేశ్వరస్వామి ఆలయానికి గ్రామ సమీపంలోని సర్వే నంబరు 308లో నాలుగెకరాల్లో నాపరాతి గనులు ఉన్నాయి.

ఏటా రూ.22 లక్షలు

మాన్యంపై కన్నేసిన కొందరు అక్రమార్కులు నిత్యం 5 నుంచి 10 ట్రాక్టర్లలో రూ.లక్షల విలువచేసే నాపరాయిను తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. మొత్తం నాలుగెకరాల్లో ఓ వైపు నుంచి రెండెకరాల్లో తవ్వకాలు సాగుతున్నాయి. కూలీలను పెట్టి రేయింబవళ్లు తవ్వకాలు చేస్తున్నా అధికారులు దృష్టి సారించడం లేదు. ఏటా రూ.22 లక్షలకుపైగా నాపరాతిని అమ్మేసుకుంటున్నట్లు అంచనా. ఈ ఆలయానికి సర్వే నంబరు 308లో మొత్తం పదెకరాలు ఉండగా 2011లో ఆరెకరాలు విక్రయించగా రూ.4లక్షల ఆదాయం వచ్చింది. మిగిలిన నాలుగెకరాల వ్యవసాయ భూమి ప్రస్తుతం ఆక్రమణకు గురైంది.

లీజుకిస్తే ప్రయోజనం

అక్రమార్కుల చెరలో సుమారు రూ.2 కోట్ల విలువైన భూమి ఉంది. ఈ భూములను లీజుకిస్తే సుమారు రూ.5 కోట్లకుపైగా విలువ చేసే నాపరాయి వెలికితీసే అవకాశముంది. దేవాదాయ శాఖకు పెద్దఎత్తున ఆదాయం సమకూరుతుంది. ఐదేళ్ల కిందట ఈ పొలాన్ని ఎకరా రూ.25 లక్షలతో వేలం వేయాలని అధికారులు పాట మొదలు పెట్టారు. అయితే కొందరు కుమ్మక్కై వేలం వేయాలంటే రూ.10 లక్షలతో మొదలు పెట్టాలని కోరారు. దీంతో చేసేది లేక అప్పటి అధికారులు తిరిగి ప్రభుత్వానికి నివేదిక పంపి తర్వాత వేలం వేస్తామని చెప్పి వెళ్లి పోయారు. ఇంతలో అప్పటి అధికారులు బదిలీపై వెళ్లడంతో పట్టించుకునే నాథుడు కరవయ్యాడు. ఆ తర్వాత ఎవరూ దీనిపై దృష్టి సారించకపోవడంతో తిరిగి గత రెండేళ్లుగా ఇష్టానుసారంగా నాపరాళ్లను వెలికి తీస్తున్నారు.

ఫిర్యాదు చేసినా.. ప్రయోజనం శూన్యం

ఆలయ భూముల్లో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయంటూ పూజారి భాస్కరయ్య పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవలే జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ప్రయోజనం శూన్యమే. కొందరు అధికారులు మాత్రం తూతూమంత్రంగా ఆలయ భూముల్లో పర్యటించి ఎలాంటి తవ్వకాలు జరగడం లేదంటూ నివేదికలిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. వారు వస్తున్నట్లు అక్రమార్కులకు సమాచారం అందడం.. ఆ సమయంలో గని గుంతల్లో పనులు ఆపేయడం.. వారు వెళ్లిపోయాక తిరిగి ప్రారంభించడం షరా మామూలైంది.

"మైనింగ్‌పై ఏళ్లుగా ఎంతో మంది ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశానని, అధికారులు తూతూమంత్రంగా వచ్చి పరిశీలించి వెళ్తున్నారే కానీ కఠిన చర్యలు తీసుకోలేక పోతున్నారని, గనిని వేలం వేస్తే ఆలయానికి ఆదాయం వస్తుందని ఆలయ పూజారి భాస్కరయ్య" తెలిపారు.

"అక్రమ మైనింగ్‌పై ఉన్నతాధికారులకు నివేదిక పంపామని, గనిని వేలం వేయాలని రాష్ట్రస్థాయి కార్యాలయానికి నివేదిక ఇచ్చామని ఆలయ ఈవో బ్రహ్మానందరెడ్డి" తెలిపారు.

ఫుట్‌బాల్‌లో ఎవిన్ గోల్

కర్నూలు వైద్య కళాశాల విద్యార్థి ఎవిన్ విల్ఫీ క్రీడల్లోనూ సత్తా చాటుతున్నారు. ఫుట్‌బాల్ క్రీడపై మక్కువతో నేర్చుకుని.. నిత్య సాధనతో పట్టు సాధించారు. సెంటర్ మిడ్‌లో ఆడుతూ గెలుపు 'గోల్' వైపు దూసుకెళ్తున్నారు. ఈనెల 24వ తేదీ నుంచి కేరళ రాష్ట్రం కోజికోడ్‌లో జరగనున్న దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ పోటీల్లో తలపడే ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం జట్టుకు ఎంపికయ్యారు.

- కేరళ రాష్ట్రంలోని వయనాడ్ ఎవిన్ స్వగ్రామం. ప్రస్తుతం కర్నూలు మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. 2019 నుంచి 2022 వరకు కేరళలో రాష్ట్రస్థాయిలో జరిగిన పది ఫుట్‌బాల్ టోర్నమెంట్లలో పాల్గొన్నారు. మూడు సార్లు జట్టును విజేతగా నిలిపారు. ఏడు రన్నర్స్ ట్రోఫీలు అందించారు.
- 2025 నవంబరు 28 నుంచి ఈనెల 1వ తేదీ వరకు రాజమహేంద్రవరంలోని జీఎస్ఎల్ మెడికల్ కళాశాల మైదానంలో జరిగిన అంతర్ వైద్య కళాశాలల ఫుట్‌బాల్ పోటీల్లో కర్నూలు మెడికల్ కళాశాల జట్టు రన్నర్స్ ట్రోఫీ సాధించడంలో కీలకపాత్ర పోషించారు. – న్యూస్‌టుడే, కర్నూలు క్రీడలు
- ఈనెల 5వ తేదీన ఏలూరులోని సెయింట్ జోసఫ్ డెంటల్ కళాశాల మైదానంలో జరిగిన ఎంపిక పోటీల్లో సత్తా చాటారు. దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ పోటీల్లో రాణించేందుకు కళాశాల వ్యాయామ అధ్యాపకుడు రామకృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్నట్లు వెల్లడించారు.

ట్రంప్ సుంకం.. కర్షకుల్లో కలవరింత

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: భారత్ నుంచి దిగుమతయ్యే బియ్యంపై అదనపు సుంకాలు విధించే యోచనలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉన్నట్లు వార్తలు రావడంతో జిల్లా రైతులు కలవరపడుతున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో సాగయ్యే బియ్యం, నంద్యాల సోనా మసూరి బియ్యానికి ఎంతో ఆదరణ ఉంది.. సన్నగా ఉండే ఈ బియ్యం నాణ్యత.. రుచికరంగా ఉంటాయని పేరుంది. విదేశాల్లోనూ డిమాండ్ ఉంటోంది. వ్యాపారులు ఇక్కడ బియ్యం కొనుగోలు చేసి విదేశాలకు రవాణా చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 20 మంది బడా వ్యాపారులు ఎగుమతి చేస్తుంటారు.

వడ్ల బస్తాలను లారీలో ఎక్కిస్తున్న రైతు

ఆర్థిక సంవత్సరం	కర్నూలు	నంద్యాల
	దిగుబడులు (క్వింటాళ్లు)	
2022-23	2.78 లక్షలు	18.78 లక్షలు
2023-24	1.42 లక్షలు	13.79 లక్షలు
2024-25	3.24 లక్షలు	14.76 లక్షలు

1 తుంగభద్ర దిగువ, గాజులదిన్నె, కేసీ కాలువ, తెలుగుగంగ, ఎస్సార్బీసీ, హంద్రీనీవా కింద కర్నూలు, నంద్యాల సోనా రకాలు 2.07 లక్షల హెక్టార్లలో సాగు చేస్తుంటారు. ప్రస్తుతం అమెరికాలోని సూపర్ మార్కెట్‌లో ఒక పౌండ్ (453 గ్రాములు) బియ్యం ఒక డాలర్ (మన దేశ కరెన్సీలో రూ.90) పలుకుతోంది. కిలో (వెయ్యి గ్రాములు) దాదాపుగా రూ.200 వరకు పలుకుతోంది.

2 "అమెరికాలో ఎన్ని రకాలు ఉన్నా మన బియ్యం లేకపోతే ముద్ద దిగదు. ప్రతిరోజు సంప్రదాయ భోజనం అలవాట్లు కొనసాగిస్తూనే ఉన్నాం. మా ఇంటికి నెలకు కనీసం 30 కిలోల సన్న బియ్యం కొనుగోలు చేస్తాం. కిలో బియ్యం రూ.210- రూ.220 వరకు ఉంటాయి" అని న్యూజెర్సీలో ఉంటున్న ఆళ్లగడ్డ వాసి గౌరు రామకృష్ణారెడ్డి తెలిపారు.

3 ఒక్కసారిగా మన బియ్యంపై సుంకాలను పెంచడంతో బియ్యం ధరలు పెరుగుతాయని అమెరికాలోని ప్రజలు, దీన్నిసాకుగా చూపి మన వద్ద వ్యాపారులు ధరలను తగ్గిస్తారని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో నంద్యాల జిల్లాలో 2.10 లక్షల ఎకరాల్లో పంట సాగు చేశారు. కోతలు ప్రారంభమై 25 రోజులైనా ధర మాత్రం రూ.1500 దాటలేదు. ఇప్పుడు మరీ అధ్వానంగా 78 కేజీల (సంచితో కలిపి) వడ్ల బస్తా రూ.1400 నుంచి 1450 (క్వింటా రూ.1820 - రూ.1880లోపు) మధ్యలోనే దళారులకు విక్రయిస్తున్నారు

నా అనేవారు దూరమై.. ఒంటరితనం చేరువై

చిన్నారులు మమత, సందీప్

ఆకలి తీర్చే అమ్మలేదు.. కన్నీరు తుడిచే నాన్న లేరు.. ఇన్నాళ్లు తాతయ్య ఒడిలో తలదాచుకున్నారు. ఆయనా దూరం కావడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఏం చేయాలో తోచక ఒంటరిగా మిగిలారు ఇద్దరు చిన్నారులు. దేవనకొండ మండలం తెర్నేకల్‌కు చెందిన మహేశ్(62) అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. ఆయనకు ముగ్గురు కుమారులు. వీరిలో ఇద్దరు దూర ప్రాంతాలకు వలసవెళ్లి అక్కడే స్థిరపడిపోయారు. ఓ కుమారుడు సతీశ్ 2017లో అనారోగ్య సమస్యలతో మరణించారు. కోడలు రంగమ్మ 2023లో మృతిచెందారు. వారి పిల్లలు సందీప్, మమత బాగోగులు మహేశ్ చూసేవారు. వ్యవసాయ పనులు చేస్తూ పిల్లలను కంటికి రెప్పలా కాపాడుతూ వచ్చారు. తాత మృతితో మనవడు, మనవరాలు ఒంటరిగా మిగిలారు. సందీప్ తెర్నేకల్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి, మమత ఎనిమిదో తరగతి చదువుతున్నారు. –న్యూస్‌టుడే, దేవనకొండ

ఇంతికి రుణం.. ఇంటికి వెలుగు

	సంఘాలు	రివాల్వింగ్ ఫండ్ (లక్షలు)
నంద్యాల	95	14.25
కర్నూలు	161	24.15

మహిళల ఆర్థిక స్వావలంబనకు.. వారి జీవనోపాధులు మెరుగుపరిచే దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోంది.. స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించి వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసేందుకు కృషి చేస్తోంది. కొత్తవారితో పాటు పాత గ్రూపుల వారు మరింత మెరుగుకు రుణాలు కల్పిస్తోంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో కొత్తగా పొదుపు సంఘాల ఏర్పాటు అటకెక్కించారు. నూతనంగా ఏర్పాటైన పొదుపు సంఘాల మహిళలకు మరింత ఉత్సాహంగా, ప్రోత్సాహకరంగా ఉండేందుకు కూటమి ప్రభుత్వం రివాల్వింగ్ ఫండ్ రూపంలో రూ.15 వేలు అందజేయనుంది. ఉమ్మడి కర్నూలు జిల్లాకు రూ.38.40 లక్షలు మంజూరు చేశారు. – న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

- 2024 నుంచి 2025 మధ్యలో ఏర్పడిన కొత్త పొదుపు సంఘాలను అర్హులుగా పరిగణిస్తారు.
- ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొన్న సంఘాలకే ప్రాధాన్యం ఇస్తారు.
- రూ.15 వేలు పొదుపు ఖాతాలో జమ చేయనున్నారు.
- ఖాతాలో పొదుపు నిధులు పెరిగితే బ్యాంకర్లు అధిక రుణం మంజూరు చేస్తారు.

నాలుగు నెలలు రూ.2.34 లక్షల ఆదాయం

15 కిలోల బరువున్న నాలుగు నెలల పొట్టేలు (ఒక్కోదానికి రూ.7 వేలు) పిల్లలను కొనుగోలు చేసి నాలుగు నెలల్లో రూ.2.34 లక్షల ఆదాయం పొందొచ్చు.. అది ఎలా సాధ్యం అవుతుంది.. పొట్టేళ్లు, గొర్రెలు, నాటుకోళ్లు వంటి సన్న జీవాల పెంపకంతో ఊర్లోనే ఉపాధి అవకాశాలు ఎలా మెరుగుపరుచుకోవచ్చు తదితర అంశాలపై ప్యాపిలి మండలం హుస్సేనాపురంలోని వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలోని షెపర్డ్ ట్రైనింగ్ కేంద్రంలో ఉచిత శిక్షణ ఇస్తున్నారు.

- 30 మందికి ఒక బ్యాచ్ చొప్పున మూడు రోజుల పాటు 'జీవన' పాఠాలు చెబుతారు. అక్కడ వసతి సౌకర్యం కల్పిస్తారు. డిప్యూటీ డైరెక్టర్, ఇద్దరు అసిస్టెంట్ డైరెక్టర్లు, ముగ్గురు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు వివిధ అంశాలపై మెలకువలు నేర్పిస్తారు. రెండు రోజులు పాఠాలు చెప్పి మూడో రోజు యాగంటిపల్లెలోని కేవీకేకి తీసుకెళ్లి ప్రత్యక్ష అవగాహన కల్పిస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా.రామసుబ్బారెడ్డి తెలిపారు. – న్యూస్‌టుడే, ప్యాపిలి, డోన్ పట్టణం
- తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి, రాయచూర్, బీదర్, కలబురగి తదితర ప్రాంతాల నుంచి పలువురు శిక్షణ పొందుతున్నారు. ఇప్పటి వరకు 600 మందికిపైగా అవగాహన పొందారు. వీరందరికీ కలిపి వాట్సప్ గ్రూప్ తయారు చేసి సలహాలు, సూచనలు ఇస్తున్నారు. మరిన్ని వివరాల కోసం 879 099 7538 నంబరులో సంప్రదించొచ్చు.

తిరుమల తరహాలో శ్రీశైలంలో విజిలెన్స్ ఏర్పాటు చేయాలి

- సీఎంకు వినతి పత్రం అందజేసిన ఛైర్మన్

రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబుతో ఛైర్మన్ రమేష్‌నాయుడు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: తిరుమల తరహాలో శ్రీశైల దేవస్థానంలో డీఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో విజిలెన్స్ విభాగం ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబును దేవస్థానం ఛైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు కోరారు. రాష్ట్ర సచివాలయంలో సీఎంను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ప్రసాదాలు, శేష వస్త్రాలను సీఎంకు బహూకరించారు. శ్రీశైలంలో నెలకొన్న పలు సమస్యలను వివరించారు. దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం డిజిటల్ చెల్లింపుల విధానాన్ని అమలు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా శ్రీశైలంలోని నివాసాలను సున్నిపెంటకు తరలించేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలని విజ్ఞప్తి చేశారు. క్షేత్రంలో పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. వినతులపై సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఛైర్మన్ తెలిపారు.

ఇల కైలాసంలో.. డిజిడల్ సేవలు

శ్రీశైలం, నంది సర్కిల్, న్యూస్‌టుడే: ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రంలో డిజిటల్ చెల్లింపులు అందుబాటులో లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దేవస్థానంలో వసతి విభాగం, దర్శనం టికెట్లు, ప్రసాదాలు, టోల్‌గేట్, పెట్రోల్ బంకు తదితరాల్లో డిజిటల్ సేవలు అందుబాటులో లేవు. క్షేత్ర పరిధిలోని సత్రాలు సైతం ఈ దూరంగా ఉన్నాయి. వ్యాపార సంస్థలు కొన్నింటికి మాత్రమే డిజిటల్ సేవలు ఉండగా మరికొన్నింటికి లేవు. సెల్‌ఫోన్ సిగ్నల్స్ సరిగా ఉండకపోవడంతో సర్వర్లు పనిచేయక డిజిటల్ సేవలు అందడంలేవు. క్షేత్ర పరిధిలో సిగ్నల్స్‌ను పెంచేందుకు దేవస్థానం అధికారులు, నెట్‌వర్క్ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

ఆర్జిత సేవలు: రూ.150 నుంచి రూ.5వేల వరకు ఆర్జిత సేవలు, దర్శనాలు అందుబాటులో ఉన్నాయి. రూ.5వేలు గర్భాలయ అభిషేకం, రూ.1000 అమ్మవారి కుంకుమార్చన, చండీహోమాలు, రుద్రహోమం, స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం తదితర సేవలకు ఆన్‌లైన్‌లోనే తీసుకోవాల్సి ఉంటుంది. దర్శనానికి వెళ్లేందుకు రూ.150, 300, 500, వీఐపీలకు సీఆర్‌వో ఆఫీసులో ఇచ్చే స్పర్శ దర్శనం టికెట్లకు సైతం డిజిటల్ సేవలు అందుబాటులో లేవు. తప్పనిసరిగా నగదు చెల్లించాల్సిందే.

ప్రైవేటు సత్రాలు: క్షేత్ర పరిధిలో సుమారు 60 వరకు ఉన్న కుల సత్రాల్లోనూ డిజిటల్ సేవలు లేవు.

శ్రీశైలంలో భక్తుల అవస్థలు

డిజిటల్ సేవలు అందుబాటులో లేని టోల్‌గేట్

పెట్రోల్ బంకు: క్షేత్ర పరిధిలో రెండు పెట్రోల్ బంకులు ఉన్నాయి. దేవస్థానం నిర్వహిస్తున్న భారత్ పెట్రోల్ బంకులో రోజుకు రూ.లక్షల విలువైన ఇంధన విక్రయాలు జరుగుతున్నా.. డిజిటల్ సేవలకు అనుమతి లేదు. మరోటి ఐవోసీ(ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్) నిర్వహించడంతో డిజిటల్ సేవలు అనుమతిస్తున్నారు.

వసతి విభాగం: క్షేత్ర పరిధిలో దేవస్థానానికి వందల సంఖ్యలో గదులు ఉన్నాయి. నిత్యం రూ.లక్షల్లో జరుగుతున్న లావాదేవీలకు నగదు రూపంలోనే చెల్లించాల్సి ఉంది.

ప్రసాద విక్రయ కేంద్రాలు: నిత్యం 50వేలకు పైగా అమ్ముడు పోయే ప్రసాదాలతో పాటు స్వామి అమ్మవార్ల ప్రచురణల కేంద్రం, విభూది, కుంకుమ తదితర విక్రయ కేంద్రాల్లో సైతం నగదు చెల్లింపులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

ఆదాయంగా మార్చుకొని: క్షేత్ర పరిధిలోని ఏటీఎంలు అంతంత మాత్రంగానే పని చేస్తున్నాయి. దీంతో భక్తులు నగదు తీసుకునేందుకు స్థానిక వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా రూ.వెయ్యికి రూ.30 నుంచి రూ.100 వరకు వసూలు చేస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

టోల్‌గేట్: శ్రీశైలం దేవస్థానం టోల్‌గేట్ వద్ద ప్రైవేటు బస్సులకు రూ.200, తెలంగాణ, కర్ణాటక ఆర్టీసీ బస్సులకు రూ.125, లోడ్‌తో వచ్చే లారీలకు రూ.500, ఖాళీగా వచ్చే లారీలకు రూ.200, కారు, జీపు తదితర వాహనాలకు రూ.100, ఆటోలకు రూ.30 వసూలు చేస్తారు. నిత్యం వెయ్యికి పైగా వాహనాలు వస్తాయి. ఇక్కడ కూడా డిజిటల్ సేవలు అందుబాటులో లేవు.

ప్రత్యేక రైలులో శబరి యాత్ర



'అయ్యప్ప'లు శబరి యాత్రకు సన్నద్ధమవుతున్నారు.. ఉమ్మడి జిల్లాలో ఈ ఏడాది 25 వేల మందికి పైగా మాల ధారణ ధరించారు. వీరంతా కేరళలోని శబరిమల క్షేత్రంలో దీక్ష విరమణకు వెళ్లనున్నారు.. దూర ప్రాంతం కావడంతో చాలామంది రైలు ప్రయాణానికే ఆసక్తి చూపుతుంటారు. వీరికితోడు సివిల్ దుస్తుల్లో వెళ్లేవారు అధికంగానే ఉంటున్నారు. ఈ నేపథ్యంలో రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు నడిపిస్తోంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రధాన స్టేషన్లు కర్నూలు, డోన్, ఆదోని, నంద్యాల మీదుగా వెళ్తుంటాయి.

– న్యూస్‌టుడే, డోన్ పట్టణం, నంద్యాల రైతు నగరం, ఆదోని విద్య

ఆదోని నుంచి

- చర్లపల్లి- కొల్లం ఎక్స్‌ప్రెస్ రైలు (07113) ప్రతి బుధవారం సాయంత్రం 6.53 గంటలకు ఆదోనికి వస్తుంది.
- పుణె- కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్ (16381) నిత్యం ఉదయం ఉదయం 8.38 గం.కు ఆదోనికి చేరుతుంది. ఇందులో ఎక్కి చెంగన్నూరు వద్ద దిగి, అక్కడి నుంచి 84 కి.మీ. పలు వాహనాల్లో శబరిమలకు చేరుకోవచ్చు.

కర్నూలు.. డోన్ మీదుగా

- కాచిగూడ- మురుడేశ్వర్ మంగళూరు ఎక్స్‌ప్రెస్ (12789) ప్రతి మంగళ, శుక్రవారాల్లో నడుస్తుంది. కర్నూలుకు ఉదయం 9:48 గంటలకు డోన్‌కు 11:05 గం. చేరుతుంది. ఇందులో ఎక్కి కోయంబత్తూరులో దిగి చెంగన్నూరు లేదా కొట్టాయంకు మరో రైలులో వెళ్లొచ్చు.
- నాందేడ్- కొల్లం ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ (07111) ప్రతి గురువారం కర్నూలుకు రాత్రి 8.25 గం., డోన్‌కు 10.15 గం. వస్తుంది. ఈ నెల 11, 18, 25 తేదీల్లో, 2026 జనవరిలో 1, 8, 15 తేదీల్లో తిరుగుతుంది.

నంద్యాల నుంచి..

- మచిలీపట్నం- కొల్లం ప్రత్యేక ఎక్స్‌ప్రెస్(07103) ప్రతి శుక్రవారం వెళ్తుంది. డిసెంబరు 12, 19, 26 తేదీల్లో వెళ్తుంది. నంద్యాలకు రాత్రి 8:35 గం. చేరుకుని మరుసటి రోజు రాత్రి 10 గం. కొల్లంకు వెళ్తుంది. చెంగన్నూరు వద్ద దిగి అక్కడి నుంచి 84 కి.మీ. మేర ఇతర వాహనాల్లో శబరిమలకు వెళ్లొచ్చు.

మొదలైన టెట్

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఆర్జీఎం, శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల టెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ఎంఈవోలు కోటయ్య, శ్రీనివాసులు తెలిపారు. శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాలలో 100 మంది అభ్యర్థులకు 96 మంది, ఆర్జీఎం కళాశాలలో 100 మందికి 92 మంది హాజరైనట్లు తెలిపారు.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో నివేదించడం తప్ప
స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
కర్నూలు: 99899 97628
80080 12489
నంద్యాల: 90007 66039, ఆదోని: 80087 09793

పల్లెకు చేరని పద్దు

- స్టాంపు డ్యూటీ నిధులు ఎగనామం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీలకు రావాల్సిన స్టాంపు డ్యూటీ నిధులు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల కార్యాలయాల్లోనే ఉండిపోయాయి. ఎప్పటికప్పుడు సంబంధిత గ్రామ పంచాయతీలకు జమ కావాల్సి ఉండగా.. నెలల తరబడి పేరుకుపోయాయి. కొన్ని గ్రామాలకైతే రూ.లక్షల్లో నిధులు రావాల్సి ఉంది. ఫలితంగా చిన్న పనికీ నిధులు లేక గ్రామాలు విలవిలలాడుతున్నాయి.

ఆర్థిక ఏడాది	నంద్యాల	కర్నూలు
	రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం(రూ.కోట్లు)	
2019-20	97.75	109.21
2020-21	111.14	121.76
2021-22	151.66	161.45
2022-23	156.87	165.34
2023-24	171.12	182.23

ప్రగతిపై ప్రభావం

ఒక్కో ఏడాది ట్రాన్స్‌ఫర్ డ్యూటీ నిధులు రూ.లక్షల్లో వచ్చే పరిస్థితి ఉంటుంది. సోలార్ తదితర పరిశ్రమల నిర్మాణం, నీటి పారుదల ప్రాజెక్టులు, జాతీయ రహదారులు ఇతర అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణ సమయంలో భూసేకరణ జరిగితే పెద్ద ఎత్తున ఆయా పంచాయతీలకు ఈ నిధులు వస్తాయి. ప్రస్తుతం కల్వకుర్తి-జమ్మలమడుగు జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా సేకరించిన భూముల ట్రాన్స్‌ఫర్ నిధులు జమ కాలేదు. నంద్యాల జిల్లా నుంచి ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1.20 కోట్లు, కర్నూలు జిల్లా నుంచి రూ.1.67 కోట్లు గ్రామ పంచాయతీలకు అందాల్సి ఉంది.

స్థానిక సంస్థలకు 1.5 శాతం

- ఉమ్మడి కర్నూలు జిల్లాలో 973 గ్రామాలు, 24 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. గ్రామ పంచాయతీల పరిధిలో పొలాలు, స్థలాల రిజిస్ట్రేషన్ జరిగినప్పుడు ఆస్తుల విలువలో 7.5 శాతం స్టాంపు డ్యూటీగా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో చెల్లించాల్సి ఉంటుంది. ఇందులో 5 శాతం స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు, 1.5 శాతం ట్రాన్స్‌ఫర్ డ్యూటీ కింద, ఒక శాతం రిజిస్ట్రేషన్ ఫీజు కింద తీసుకుంటున్నారు.
- ట్రాన్స్‌ఫర్ డ్యూటీ కింద వసూలు చేసే 1.5 శాతం స్థానిక సంస్థలకు చెందుతుంది. ఆస్తులు మున్సిపల్ పరిధిలోనివి అయితే మున్సిపల్ కార్యాలయాలకు, గ్రామాల్లోని అయితే ఆయా గ్రామ పంచాయతీలకు జమ చేయాల్సి ఉంది.

కదలని దస్త్రం

- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ట్రాన్స్‌ఫర్ డ్యూటీ వసూలు చేసిన వెంటనే జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్తుంది. అక్కడ ఆమోద ముద్ర పడి తిరిగి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు చేరుతుంది. అక్కడి నుంచి ఖజానా శాఖ, పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఆయా గ్రామ పంచాయతీలకు చేరుతుంది. కానీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే నిధులు ఆగిపోయాయి.
- ఈ ఏడాది మే నుంచి ఇప్పటి వరకు నిధుల బదలాయింపు గ్రామాలకు జరగలేదు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు ఒకసారి నంద్యాల జిల్లాలో రూ.71 లక్షలు, కర్నూలు జిల్లాలో రూ.68 లక్షల బదలాయింపు జరిగింది.

వైకుంఠ సమారాధన

మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, అందరి మన్ననలు పొంది మా కుటుంబ ఉన్నతికై అహర్నిశలుగా శ్రమించిన కీ॥శే॥ పట్నం రంగమ్మ (శారద) గారి మరణం మాకు తీరనిలోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
భర్త: కీ॥శే॥ P.నర్సప్ప గారు Retd. హెడ్ మాస్టర్
కుమారుడు - కోడలు: P.శివకుమార్ - P.పద్మజ
మనవళ్ళు: D.క్రాంతి కుమార్, కృష్ణ కార్తీక్, P.అభిజ్ఞ, K.భవషణ్ముఖ
కీ॥శే॥ పట్నం రంగమ్మ (శారద) గారు
Retd. Nursing Principal
జననం: 15-8-1946 మరణం: 30-11-2025
కుమార్తెలు - అల్లుళ్లు: P.సౌజన్య - కీ॥శే॥ మల్లికార్జున కుమార్, డా॥ P.చందన - డా॥ K.V.కోటేశ్వర రావు
మనవరాళ్ళు: డా॥ P.మనస్విని, K.రూపిక, S.సింధూరి, P.S.గౌతమి
మునిమనవళ్ళు & మునిమనవరాళ్ళు
పెద్దకర్మ: 11-12-2025 గురువారం మా స్వగృహంన ఉ. 11-00 గం॥ పెద్దకర్మ చేయబడును. H.No. 49-1-2N, లక్ష్మీనగర్, కర్నూలు. సెల్: 99660 08636.

(c) eenadu

సూచికలు.. కనిపిస్తే ఒట్టు

ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు నిరుపయోగంగా మారాయి. గండ్లేరు నుంచి అహోబిలం వరకు అటవీ ప్రాంతంలో ముళ్లపొదలు, చెట్లు ఏపుగా పెరగడంతో ప్రమాద, వేగ నియంత్రికలను సూచించే బోర్డులు కనిపించడం లేదు. ఫలితంగా సూచికలకు అనుగుణంగా వేగనిరోధకాల వద్ద వాహనాలను అదుపు చేయలేక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు సూచికలు కనిపించేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

రక్షణ లేని ప్రయాణం

బనగానపల్లి మండలం పెద్దరాజుపాలెం గ్రామ శివారులోని జుర్రేరువాగు నిర్మించిన వంతెన ప్రమాదకరంగా మారింది. వంతెనకు రక్షణ గోడలు ఏర్పాటు చేయలేదు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇదే దారిలో పెద్దరాజుపాలెం, ఖాలేనాయక్‌తండా వాసులు రాకపోకలు సాగిస్తుంటారు. గతంలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. వంతెనకు రక్షణ గోడలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

చిన్న వాహనం.. ప్రమాదాలు కనం

అహోబిలం దర్శనానికి వచ్చే భక్తులు ప్రమాదకర ప్రయాణాలు సాగిస్తున్నారు. శని, ఆదివారాల్లో వేలాది మంది భక్తులు ప్రత్యేక వాహనాల్లో అహోబిలానికి వస్తుంటారు. దూర ప్రాంతాల నుంచి స్వామి దర్శనానికి వచ్చే భక్తులు వాహనాల్లో పరిమితికి మించి కూర్చొని ప్రయాణిస్తున్నారు. ఎగువ అహోబిలం అటవీ ప్రాంతంలో ప్రమాదకర మలుపులు ఉన్నాయి. మినీ ఆటో టాపుపై, వెనుక నిల్చొని ప్రయాణిస్తున్న భక్తులను చిత్రంలో చూడవచ్చు. - న్యూస్‌టుడే, అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం)

ఘనంగా మారెమ్మ అవ్వ జాతర

జాతరకు హాజరైన భక్తులు



పూజలందుకున్న మారెమ్మ అవ్వ

కోసిగి, న్యూస్‌టుడే: మండలంలోని కామన దొడ్డి గ్రామంలో వెలసిన శ్రీ మారెమ్మ అవ్వకు దేవర మహోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి నుంచే అమ్మవారికి అర్చకులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. గ్రామ ప్రజలు అమ్మవారికి మొక్కుబడి కింద ప్రతి ఇంటి నుంచి కుంభాలతో నైవేద్యం తీసుకొచ్చి సమర్పించారు. కలశాలు, డప్పు వాయిద్యాల ఊరేగింపుతో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

పెండింగ్‌లోని రైల్వే ప్రాజెక్టులను ఆమోదించండి



రైల్వే మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ శబరి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల పార్లమెంట్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులను ఆమోదించాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ఎంపీ డా.బైరెడ్డి శబరి కోరారు. బుధవారం దిల్లీలో రైల్వే మంత్రి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దూపాడు-బేతంచర్ల కొత్త రైల్వేలైన్ పనులు త్వరగా ప్రారంభించాలని కోరినట్లు వెల్లడించారు. దీంతో ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్ బలోపేతంతో పాటు కర్నూలు-నంద్యాల మధ్య దూరం తగ్గుతుందన్నారు. నర్సాపూర్-గుంటూరు డైలీ ఎక్స్‌ప్రెస్ రైలు పొడిగింపు, విజయవాడ-గుంతకల్లు మధ్య పగటి పూట రైళ్లను పెంచాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. చామరాజనగర్-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను నంద్యాల వరకు పొడిగించాలని చెప్పినట్లు వివరించారు.

పతకం లక్ష్యం.. సాధనే సోపానం

జాతీయస్థాయిలో రాణిస్తా - నిరంజన్, తొమ్మిదో తరగతి

ఖాకీ కొలువు సాధిస్తా - వెంకటసుశాంత్, ఎనిమిదో తరగతి

"గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో సాధన చేస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయుల్లో మెరుస్తున్నారు. చాగలమర్రి పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బేస్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరుస్తూ జాతీయస్థాయికి ఎంపికవుతున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల వద్ద ప్రత్యేక తర్ఫీదు పొంది సత్తా రాణిస్తున్నారు. జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైన గ్రామీణ విద్యార్థులపై కథనం."

చాగలమర్రి పట్టణానికి చెందిన తెల్లన్న, వీరలక్ష్మి దంపతులు వ్యవసాయ కూలీలు. వీరి కుమారుడైన నిరంజన్ చాగలమర్రి జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. విద్యార్థి చదువుతో పాటు బేస్‌బాల్‌పై ఆసక్తితో వివిధ స్థాయుల్లో రాణిస్తున్నాడు. 2024 ఆగస్టులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి ప్రశంసాపత్రాన్ని పొందాడు. 2024 సెప్టెంబరులో ఒంగోలులో జరిగిన బేస్‌బాల్ అండర్-17 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటాడు. 2024 డిసెంబరులో నంద్యాలలో జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. 2025 నవంబరులో అహోబిలంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. వచ్చే ఏడాది జనవరిలో దిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించనున్నాడు. జాతీయస్థాయిలో రాణించి ఎయిర్‌ఫోర్సులో కొలువు సాధిస్తానని చెబుతున్నాడు నిరంజన్.

చాగలమర్రి పట్టణానికి చెందిన సి.సుబ్బయ్య, సుహాసిని దంపతుల కుమారుడు వెంకటసుశాంత్ చాగలమర్రి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. సుబ్బయ్య ప్రైవేటు పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. తండ్రి ప్రోత్సాహంతో సుశాంత్ బేస్‌బాల్ క్రీడలో రాణిస్తున్నాడు. గతేడాది నంద్యాలలో జరిగిన జిల్లాస్థాయి బేస్‌బాల్ అండర్-14 విభాగంలో ప్రతిభ చూపాడు. 2024 ఆగస్టులో గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 బేస్‌బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపాడు. 2024 సెప్టెంబరులో ఒంగోలులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటాడు. 2025లోనూ జిల్లా, రాష్ట్ర స్థాయుల్లో ప్రతిభ చూపాడు. ఇటీవల అహోబిలంలో జరిగిన 69వ రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్‌లో భాగంగా అండర్-14 పోటీల్లో అద్భుతంగా ఆడి జాతీయస్థాయికి ఎంపికయ్యాడు. త్వరలో దిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థి ఆడనున్నాడు. ఆటల్లో రాణించి భవిష్యత్తులో పోలీసు కొలువు సాధిస్తానని చెబుతున్నాడు వెంకటసుశాంత్.

- న్యూస్‌టుడే, చాగలమర్రి

మెరుగైన విద్యుత్తు సేవలందిస్తాం

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఈ సుధాకర్

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని విద్యుత్తుశాఖ తరఫున వినియోగదారులు, రైతులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తామని నంద్యాల జిల్లా విద్యుత్తుశాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్(ఎస్ఈ) సుధాకర్ పేర్కొన్నారు. స్థానిక విద్యుత్తుశాఖ కార్యాలయంలో బుధవారం అధికారులతో ఏర్పాటైన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పలు దస్త్రాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వినియోగదారుల నుంచి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రైతులకు ఇచ్చే విద్యుత్తులో సమస్యలు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఈఈ కమలాకర్, డిప్యూటీ ఈఈలు మధుసూధన్‌రెడ్డి, నాగేంద్ర, ఏఈలు నాగేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, శివ, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తీర్చండి

సి.బెళగల్ గ్రామీణం, న్యూస్‌టుడే: తాగునీటి ఎద్దడిపై మండల కేంద్రంలోని మహిళలు బుధవారం ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించారు. చాకలి వీధి, డాక్టర్ నాయుడు వీధి, కమ్మరి ఆచారి వీధి ప్రాంతాల మహిళలు కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. తమ వీధుల్లో 120కి పైగా గృహాలు ఉన్నాయని.. మూడు నెలల నుంచి కుళాయిలు వేస్తామని చెప్పి ఇంతవరకు ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. నీటి కోసం ఇతర కాలనీలకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తోందని ఆందోళన వెలిబుచ్చారు. సదరు ప్రాంతాలకు వెళ్లి తాగునీటిని తెచ్చుకుంటున్నామని తెలిపారు.

ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

పంట మార్పిడి పద్ధతులను ప్రోత్సహించాలి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, భూమి ఆరోగ్య సంరక్షణ, ప్రకృతి వనరుల సుస్థిర వినియోగాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చేపట్టే 'ధర్తీ మాత బచావో' అభియాన్ కార్యక్రమంపై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ ఉత్పాదకతను పెంచడంతో పాటు మట్టి ఆరోగ్యాన్ని కాపాడే శాస్త్రీయ పద్ధతుల వైపు రైతులను మళ్లించాల్సిన అవసరం ఉందన్నారు. రసాయన ఎరువుల అధిక వినియోగం మట్టి సారాన్ని హరించడమే కాకుండా పంటల నాణ్యతను దెబ్బతీస్తుందన్నారు. దశల వారీగా రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ సహజ ఎరువులను ప్రోత్సహించాలన్నారు. వరి, మొక్కజొన్న వంటి పంటల సాగుతో పాటు పంట మార్పిడి పద్ధతులు అనుసరించడం ద్వారా మట్టిలో పోషకాలు సమతుల్యమవుతాయని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, యాగంటిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా.ధనలక్ష్మీ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారించండి

దస్త్రాలు పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్

గడివేముల, న్యూస్‌టుడే: గడివేముల పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లో దస్త్రాలను పరిశీలించి నమోదైన కేసుల వివరాలపై ఆరా తీశారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ట్యాబ్‌ల వినియోగంపై ఆరా తీశారు. వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. రహదారి ప్రమాదాల నియంత్రణకు జాగ్రత్తలు తీసుకోవాలని, మైనర్లు వాహనాలు నడపకుండా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. సమస్యాత్మక గ్రామాలపై నిరంతరం నిఘా ఉంచాలని, అల్లర్లు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు అందుబాటులో ఉండాలి

మాట్లాడుతున్న ఎస్ఈ ప్రదీప్‌కుమార్. చిత్రంలో ఎస్ఏవో చిన్నరాఘవులు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : పట్టణ, మండల, గ్రామ కార్యాలయాల్లో విద్యుత్తు అధికారులు, సిబ్బంది వినియోగదారులకు నిత్యం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కర్నూలు జిల్లా విద్యుత్తుశాఖ ఎస్ఈ ఆర్.ప్రదీప్ కుమార్ ఆదేశించారు. నగరంలోని విద్యుత్తు భవన్‌లో బుధవారం ఆయన ఎస్ఏవో చిన్నరాఘవులుతో కలిసి ఈఈ, డీఈఈ, ఏఈ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ.. విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే సహించేది లేదని హెచ్చరించారు. విద్యుత్తు నియంత్రికల వైఫల్యాలను తగ్గించాలన్నారు. లోవోల్టేజీ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. రైతులు దరఖాస్తు చేసుకున్న వెంటనే వ్యవసాయ కనెక్షన్ ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో ఈఈ టెక్నికల్ వై.వి. మహేశ్వరరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

★ సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు రామకృష్ణ

ప్రసంగిస్తున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు రామకృష్ణ

ఆస్పరి, న్యూస్‌టుడే: రైతులు పండించిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ డిమాండు చేశారు. సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య ఆధ్వర్యంలో బుధవారం పెద్దఎత్తున ఆస్పరి బస్టాండు నుంచి కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ కూడలిలో నాలుగు రహదారులను దిగ్బంధం చేశారు. రామకృష్ణ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు కావస్తున్నా.. రైతులకు చేసిందేమీ లేదన్నారు. రైతులు దిల్లీలో సుమారు 12 నెలలు ఆందోళన చేసినా. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పట్టించుకోలేదని విమర్శించారు. కర్నూలు జిల్లాలో ఉల్లి రైతులను ఆదుకొనేందుకు ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాస్తుమని చెప్పింది. కానీ నేటికీ ఎలాంటి సాయం అందించలేకపోయిందన్నారు. ఆలూరు నియోజకవర్గంలో సాగు, తాగునీటికి సైతం ఇబ్బందులు తప్పడం లేదన్నారు.

విభిన్న ప్రతిభావంతుల ఆర్థికాభివృద్ధికి కృషి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా రాణించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో అందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం స్థానిక పీజీఆర్ఎస్ హాల్‌లో 66వ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విభిన్న ప్రతిభావంతుల కోసం 'ఇంద్ర ధనస్సు' పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. భవిత కేంద్రాలకు వచ్చే చిన్నారుల తల్లిదండ్రులకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నారాయణ స్వామి మాట్లాడుతూ ఇంద్ర ధనస్సు పథకంలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, టిడ్కో గృహాల్లో గ్రౌండ్ ఫ్లోర్ కేటాయింపు, రాయితీ రుణాలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ పదవుల్లో రిజర్వేషన్, జిల్లాలో దివ్యాంగ భవన్ ఏర్పాటు వంటి వరాలు ఉన్నాయన్నారు. అనంతరం విభిన్న ప్రతిభావంతుల ఉద్యోగులను సన్మానించారు. నవజీవన్ చెవిటి పిల్లల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఛైర్మన్ గడుపూటి నారాయణస్వామి, ఉమ్మడి జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ అధికారి రయిజ్ ఫాతిమా, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, సెట్కూరు సీఈవో వేణుగోపాల్, జిల్లా ఉపాధికల్పనా అధికారిణి కళ్యాణి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్‌రెడ్డి, కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంఘాల నాయకులు మస్తాన్ వలి, మహేశ్వరరెడ్డి, లక్ష్మీ ఓబులేసు, సుబుల్ బాషా, రమణయ్య, బాలసుబ్బయ్య, గంగాధర్, నాగన్న, సుబ్బారావు, సుబ్రహ్మణ్యం, రామకిశోర్, మరియాదాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం.. సేవా భావం

★ భక్తుల ఆకలి తీరుస్తున్న అన్నదాన సత్రం

భక్తులకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

టంగుటూరు (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామాల్లో గ్రామ దేవతలకు ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తుంటారు. బనగానపల్లి మండలం టంగుటూరు గ్రామంలోని పొలిమేరలో కొలువైన పెద్దమ్మతల్లికి భక్తులు 30 ఏళ్ల క్రితం ఆలయం నిర్మించారు. కాలక్రమేణా భక్తుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో భక్తులకు మధ్యాహ్నం అన్నదానం ఇవ్వాలనే తలంపుతో నారాయణరెడ్డి తదితరులు పెద్దమ్మ నిత్యాన్నదాన సత్రాన్ని ఏర్పాటు చేశారు.

ఎనిమిదేళ్లుగా..

టంగుటూరు గ్రామంలోని పెద్దమ్మ నిత్యాన్నదాన సత్రం భక్తుల ఆకలితీరుస్తోంది. తొమ్మిది మంది సభ్యులున్న కమిటీ ఆధ్వర్యంలో 2017 ఆగస్టు 2వ తేదీన సత్రాన్ని నిర్మించారు. నారాయణరెడ్డి సత్రం అధ్యక్షుడిగా, రామగంగిరెడ్డి కార్యదర్శిగా మరో ఏడుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశారు. భక్తుల విరాళాలతో అన్నదానం నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు 200 నుంచి 300 మంది భక్తులకు భోజనం అందిస్తున్నారు. భోజనంలో పాయసం, అన్నం, పప్పు, రసం, మజ్జిగ పెడుతున్నారు. టంగుటూరు గ్రామంలో నిత్యాన్నదాన సత్రానికి ఐదేళ్ల క్రితం భవన నిర్మాణం ప్రారంభించారు. దాతల విరాళాలతో భవన నిర్మాణం కొనసాగిస్తున్నారు. దీంతో ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని భక్తులు చెబుతున్నారు.

ప్రజల విరాళాలతో ఏర్పాటు

- రామగంగిరెడ్డి, పెద్దమ్మ నిత్యాన్నదాన సత్రం కార్యదర్శి

ఏటా మార్చిలో పెద్దమ్మ జాతర నిర్వహిస్తారు. కమిటీ ఆధ్వర్యంలో ఆలయం వద్ద నిత్యాన్నదాన సత్రం ఏర్పాటు చేశాం. వివిధ ప్రాంతాల నుంచి ప్రతి రోజు 200 నుంచి 300 మంది భక్తులు వస్తారు. కార్తిక మాసంలో ప్రతి రోజు 500 మంది భక్తులు వస్తుంటారు. భక్తుల ఆకలి తీరుస్తున్న సత్రంగా పేరుంది.

ప్రజల సంతృప్తి స్థాయిని మెరుగుపర్చాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో ప్రజల సంతృప్తి స్థాయిని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ప్రజల సంతృప్తి స్థాయిపై మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా, ఆలస్యం చేయకుండా ప్రతి శాఖ అధికారి బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ప్రభుత్వ పనితీరును అంచనా వేయడానికి థర్డ్ పార్టీ ధ్రువీకరణ కూడా జరుగుతుందన్నారు. అనంతరం ప్రజాభిప్రాయ సేకరణ కోసం రూపొందించిన ప్రశ్నావళిపై అవగాహన కల్పించారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డీఆర్వో రామునాయక్, సర్వే ఏడీ రామ్మోహన్, పీజీఆర్ఎస్ ప్రత్యేకాధికారి ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సీఐ దురుసుగా ప్రవర్తించారని మహిళ ఆత్మహత్యాయత్నం

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: నంద్యాల ఒకటో పట్టణ సీఐ సుధాకర్‌రెడ్డి దురుసుగా ప్రవర్తించారని బుధవారం పట్టణంలోని ఫరూక్ నగర్‌కు చెందిన దివ్యాంగురాలు షమీం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమెను కుటుంబ సభ్యులు చికిత్స కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ఆమె మాట్లాడుతూ.. నడిగడ్డకు చెందిన హుసేన్ తనకు రూ.4 లక్షలు అప్పు చెల్లించాల్సి ఉండగా ఇవ్వకపోవడంతో పీజీఆర్ఎస్ ఫిర్యాదు చేశానన్నారు. స్టేషన్‌కు వెళ్లగా సీఐ తన పట్ల అసభ్యంగా మాట్లాడి దురుసుగా వ్యవహరించారని ఆరోపించారు. దీంతో మనస్తాపం చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు చెప్పారు. దీనిపై సీఐ సుధాకర్ రెడ్డి స్పందిస్తూ.. షమీం ఫిర్యాదు మేరకు మంగళవారం సాయంత్రం హుసేన్‌ను, షమీంను స్టేషన్‌కు పిలిపించి విచారించగా.. సివిల్ వివాదంగా తెలిసిందన్నారు. డబ్బులు ఇప్పించలేదని తనపై ఆరోపణలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆమె పట్ల దురుసుగా, అసభ్యంగా ప్రవర్తించలేదని పేర్కొన్నారు.

ఫైనాన్స్ సంస్థ మేనేజర్‌పై కేసు నమోదు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డలోని ఎంవీనగర్ పరిధిలో 'ఒరిగో ఫైనాన్స్ ప్రైవేటు లిమిటెడ్' సంస్థ మేనేజర్‌పై పట్టణ పోలీసు స్టేషన్లో కేసు నమోదైంది. సీఐ యుగంధర్ తెలిపిన వివరాల మేరకు. . ఇదే సంస్థలో ఏరియా మేనేజర్‌గా పనిచేస్తున్న ఇమ్మానుయేల్ వినియోగదారులు చెల్లించాల్సిన మొత్తాన్ని వసూలు చేసి అందులో పనిచేసే ఉద్యోగులకు అప్పగించారు. సదరు ఉద్యోగులు సొమ్మును మేనేజర్ నారాయణరెడ్డికి ఇవ్వగా ఆయన ఆ మొత్తాన్ని సంస్థ ముఖ్య ఖాతాలో జమ చేయకుండా సొంతానికి వాడుకున్నాడు. వినియోగదారులు తమ చెల్లింపును పరిశీలించగా మేనేజర్ డబ్బును సంస్థ ఖాతాలో జమ చేయనట్లు తేలింది. ఈ ఘటనపై ఇమ్మానుయేల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నారాయణరెడ్డిపై ఎస్సై నగీనా కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

బీవై రాజశేఖర్ (పాతచిత్రం)

తొగర్చేడు (కృష్ణగిరి), న్యూస్‌టుడే: కృష్ణగిరి మండలం తొగర్చేడు గ్రామానికి చెందిన రైతు బీవై రాజశేఖర్ (37) అప్పుల బాధ భరించలేక ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై జి.కృష్ణమూర్తి, కుటుంబ సభ్యులు తెలిపారు. రాజశేఖర్ గ్రామ పరిధిలోని ఆరెకరాల పొలంతో పాటు మరో నాలుగెకరాలు కౌలుకు తీసుకొన్నారు. పదెకరాల్లో సాగుకు, కుటుంబ అవసరాలకు సుమారు రూ.10 లక్షలు అప్పులు చేశారు. ఈ ఏడాది వానలు అధికంగా కురవడంతో పంటలు సరిగా పండలేదు. అప్పులు ఎలా తీర్చాలో తెలియక దిగులు చెందారు. మంగళవారం రాత్రి తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతునికి భార్యమంగమ్మ, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు మృతుడి భార్య మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మహిళ బలవన్మరణం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడంతో ఓ మహిళ మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై మల్లికార్జునరెడ్డి తెలిపిన వివరాల మేరకు.. బండిఆత్మకూరు గ్రామానికి చెందిన రామేశ్వరమ్మ(50) కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడంతో మానసికంగా బాధపడుతున్నారు. బుధవారం విష ద్రావణం తాగి కోవెలకుంట్లలో ఉన్న చెల్లి ఇంటి దగ్గరకు వచ్చి బయట వాంతులు చేసుకోవడంతో గుర్తించిన బంధువులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై మృతురాలి కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

హెచ్‌కొట్టాలలో ఉరేసుకొని..

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని హెచ్‌కొట్టాలలో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన చల్లా తిరుమలేష్(31) తల్లి రెండేళ్ల కిందట, అన్న మూడేళ్ల కిందట మృతిచెందారు. భార్య మంజుల కాన్పు కోసం పుట్టింటికి వెళ్లింది. తల్లి, అన్న మృతిని జీర్ణించుకోలేక జీవితంపై మనస్తాపం చెంది బుధవారం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఫ్యానుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు బేతంచెర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తండ్రి వెంకటరాముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

అగ్నిప్రమాదంలో 30 క్వింటాళ్ల పత్తి దగ్ధం

రూ.2.5 లక్షల నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన

మంటల్లో కాలిపోయిన పత్తి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని అల్వాల గ్రామంలో బుధవారం అగ్నిప్రమాదం జరిగి 30 క్వింటాళ్ల పత్తి కాలిపోయింది. బాధిత రైతు వి.ఎల్లయ్య ఆచారి, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన వి.ఎల్లయ్య ఆచారి వడ్రంగి పనితో పాటు వ్యవసాయం చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో ఐదు ఎకరాల్లో పత్తి సాగు చేశారు. పండిన 30 క్వింటాళ్ల పత్తి దిగుబడిని ఇంట్లో నిల్వ చేసుకున్నారు. పత్తి దిగుబడిని సీసీఐ మార్కెటుకు తరలించేందుకు బుధవారం ఇంటి ఎదుట సీసీరోడ్డుపై ఆరబెట్టారు. విద్యుత్తు షార్టు సర్క్యూట్ వల్ల వచ్చిన నిప్పులతో అగ్నిప్రమాదం సంభవించిందని చెప్పారు. మంటలను అదుపు చేసేలోపు విలువైన పత్తి దిగుబడంతా పూర్తిగా కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదం వల్ల రూ.2.5 లక్షల వరకు నష్టం వాటిల్లిందని వాపోయారు. నష్టాన్ని గుర్తించి అధికారులు ఆర్థికసాయం చేసి బాధితుడిని ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

FACULTY/ TEACHERS

Wanted Maths Teacher to teach 8th to 10th in CBSE School at Jadcherla. Please Contact ✆ 94904 10009, 99853 46485.

JOBS

కర్నూల్ జిల్లా కిమ్స్ హాస్పిటల్ నందు పేషెంట్ దగ్గర హెల్పర్ గా ఉండి వార్డ్ బాయ్‌గా పనిచేయుటకు అబ్బాయిలకు 4 పోస్టులు - హౌస్ కీపింగ్‌లో మహిళలకి 4 పోస్టులు, సెక్యూరిటీలో అనుభవం ఉన్నవారికి 6 పోస్టులు కలవు. వార్డ్ బాయ్స్‌కి చదువు అవసరం లేదు. మిషన్‌లో బట్టలు ఉతుకుటకు 2 పురుషులకు పోస్టులు కలవు. జీతం 12 వేలు/- చేతికి వచ్చును. యుగంధర్: 99499 66477.

ప్రముఖ SML షోరూంలో మండలాల వారీగా పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్, ఎలక్ట్రీషియన్ కావలెను. కర్నూలు. సం॥ 7075184999, 9059855449.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల
•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఎంపిక పోటీలు ప్రారంభం

పోటీలు ప్రారంభిస్తున్న రవి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఎంపిక పోటీలు ప్రారంభమయ్యాయి. నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి పోటీలను ఆ కళాశాల ఇన్‌ఛార్జి ప్రధానాచార్యులు రవి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ పోటీల్లో గెలుపొందిన వారు జిల్లాస్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అవుతారన్నారు. కార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఫయాజ్, కళాశాల పీడీ ఆసిఫ్‌బాషా, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న పేదలకు నష్టపరిహారం ఇవ్వాలని సీపీఎం నాయకులు రత్నమయ్య, రామచంద్రుడు, రాజులు అన్నారు. బుధవారం బండిఆత్మకూరు మండలంలోని ఏ.కోడూరు గ్రామం వద్ద జరుగుతున్న రహదారి నిర్మాణ పనుల వద్దకు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. దళితులు భూములను కోల్పోవడం జరిగిందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: వెంకటేశ్వర స్వామి దేవాలయం ఎదురుగా పైపులైను మరమ్మతుల కోసం గుంత తవ్వారు. ప్రధాన రహదారి కావటంతో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. -నాగరాజు, వాహనదారుడు.

?: ఎస్సీజీ పాలెంలోని పబ్లిక్ కుళాయిలకు బిరడాలు లేవు. నీళ్లు వృథాగా పోతున్నాయి. -డేవిడ్, స్థానికుడు.

✔: కుళాయిలకు బిరడాలు అమర్చుతాం. మరమ్మతులు చేసి గుంత పూడ్చివేయిస్తాం. -షాహీర్‌బాషా, పురపాలక ఏఈ.

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని నందమూరినగర్‌లో వీధిదీపం వెలగడం లేదు. - రమణ, స్థానికుడు

✔: నూతన దీపాన్ని ఏర్పాటు చేస్తాం. - పవన్‌కుమార్, పురపాలక డీఈ

?: పట్టణంలోని రోజకుంటలో కుక్కల బెడద అధికమైంది. - గోపాల్, స్థానికుడు

?: పట్టణంలోని సాయిబాబానగర్‌లో కాల్వలు శుభ్రం చేయడం లేదు. దోమల బెడద అధికమైంది. - విశ్వనాథ్, స్థానికుడు

✔: సిబ్బంది పంపి కాలువలు శుభ్రం చేయిస్తాం. బ్లీచింగ్ చల్లించి ఫాగింగ్ చేయిస్తాం. కుక్కలను పట్టించి సమస్యను పరిష్కరిస్తాం. - లక్ష్మీనారాయణ శర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మిడుతూరు, న్యూస్‌టుడే: ?: మిడుతూరు కూడలిలో విద్యార్థుల సౌకర్యార్థం బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలి. - విశ్వనాథ్, గ్రామస్థుడు

?: మిడుతూరు కూడలిలో ఉన్న మరుగుదొడ్డికి మరమ్మతులు చేయాలి. - విజయలక్ష్మి, గ్రామస్థురాలు

✔: సమస్యలను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - కల్యాణ్‌సింగ్, తాత్కాలిక కార్యదర్శి, మిడుతూరు

రాయలసీమ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: రాయలసీమ ప్రాజెక్టులైన గాలేరునగరి, హంద్రీనీవా తదితర ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య డిమాండు చేశారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం జిల్లా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీపీఐ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు. శత వసంతాల వేడుకల్లో భాగంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రంగనాయుడు, బాబాఫక్రుద్దీన్, సుంకయ్య, భాస్కర్, రమేష్ పాల్గొన్నారు.

సుస్థిర వ్యవసాయం లాభదాయకం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: సుస్థిర వ్యవసాయం లాభదాయకమని సీనియర్ శాస్త్రవేత్త ధనలక్ష్మి అన్నారు. నల్లకాల్వ గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం యాగంటిపల్లి, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో సుస్థిర వ్యవసాయ విధానాలపై శిక్షణ ఇచ్చారు. నవధాన్యాల సాగు, పంట అవశేషాలు కలియ దున్నడం, జీవ ఎరువులు వాడటం వంటి పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. కేవీకే శాస్త్రవేత్తలు బాలరాజు, రవిగౌడ్, మండల వ్యవసాయాధికారి హేమలత, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

■ 'ఫోన్ ఇన్'లో ఆర్టీసీ డీఎం మాధవీలత

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు నంద్యాల ఆర్టీసీ డీఎం మాధవీలత పేర్కొన్నారు. మానిటరింగ్ సిస్టం ద్వారా బస్సుల కండిషన్‌తో పాటు పరిశుభ్రంగా ఉంచేలా రోజూ ఒక అధికారికి విధులు కేటాయించినట్లు తెలిపారు. బస్టాండులో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ఆర్టీసీ డీఎం మాధవీలత 'ఫోన్ ఇన్' నిర్వహించగా ప్రయాణికులు పలు సమస్యలు ఆమె దృష్టికి తెచ్చారు. వాటిని సత్వరం పరిష్కరిస్తానని డీఎం హామీ ఇచ్చారు.

ఫోన్‌లో సమస్యలు వింటున్న మాధవీలత

?: బస్టాండు ఆవరణ అంతా అపరిశుభ్రంగా ఉంది. దుర్వాసన వెదజల్లుతోంది. – కావ్య, నంద్యాల

✔: ఈ నెలాఖరులోగా కాలువ పనులు పూర్తి చేస్తాం.

?: గాజులపల్లె మెట్ట వద్ద బస్సులు నిలపడం లేదు. – శ్రీనివాసులు, గాజులపల్లె

✔: అధికారులు, సిబ్బందితో మాట్లాడి బస్సులు నిలిపేలా చర్యలు తీసుకుంటాం.

?: బస్టాండులో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. నిఘా పెంచాలి. –తులసి, నంద్యాల

✔: బస్టాండులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. చోరీల నివారణకు సెక్యూరిటీని పెంచుతాం.

?: బస్టాండులోని దుకాణాల్లో అధిక ధరలు వసూలు చేస్తున్నారు. – జగన్, నంద్యాల

✔: కంట్రోలర్‌కు ఫిర్యాదు చేయండి. దుకాణదారులపై చర్యలు తీసుకుంటాం.

?: బస్టాండులోని మూత్రశాలలు సరిగా శుభ్రం చేయక దుర్వాసన వస్తున్నాయి. – రాజు, పోలూరు

✔: మూత్రశాలలను శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటాం.

?: నంద్యాల-కర్నూలు సర్వీసుల్లో రద్దీ అధికంగా ఉంటోంది. బస్సుల సంఖ్యను పెంచాలి. – సుబ్రహ్మణ్యం, నంద్యాల

✔: కొత్త బస్సులు కావాలని నివేదిక పంపాం. వచ్చే ఏడాది నంద్యాల డిపోనకు కొత్త ఆర్టీసీ బస్సులు వస్తాయి.

?: అయ్యలూరు మెట్ట సమీపంలో ఎస్వీఆర్ కళాశాల వద్ద బస్సులు నిలపడం లేదు. –శ్రావణ్, విద్యార్థి

✔: ఆయా బస్సు నంబర్లను నమోదు చేసుకొని ఫిర్యాదు ఇవ్వండి.

?: పాత బస్టాండులో ప్రయాణికులు కూర్చోవడానికి సరిపడా కుర్చీలు లేవు. – రమేష్‌నాయుడు, నంద్యాల

✔: త్వరలోనే కొత్త కుర్చీలు ఏర్పాటు చేయిస్తాం.

?: నంద్యాల-ఆత్మకూరు మార్గంలో బస్సుల్లో రద్దీ అధికంగా ఉంది. కొత్త బస్సులు నడపాలి. –సురేంద్ర, నంద్యాల

✔: ప్రయాణికుల రద్దీని బట్టి అవసరమైతే ఎక్కువ ట్రిప్పులు తిప్పుతాం.

వక్తృత్వ పోటీలతో వ్యక్తిత్వ వికాసం

ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న విద్యార్థి

బహుమతులు అందజేస్తున్న పాఠశాల కరస్పాండెంట్ రాజశేఖర్

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు వక్తృత్వ పోటీల్లో పాల్గొనడం వల్ల వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని నారాయణ విద్యా విహార్ కరస్పాండెంట్ గంజి రాజశేఖర్ స్పష్టం చేశారు. బుధవారం ఆత్మకూరులోని నారాయణ విద్యావిహార్ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన హర్ష, ఆరిఫా, హేమంత్‌లకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది గంజి శ్రీచరిత, నాగలక్ష్మి, రేఖ పాల్గొన్నారు.

ఉపన్యసిస్తున్న విద్యార్థిని

విజేతలతో ఉపాధ్యాయులు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: ఉపన్యాస పోటీలు భావ వ్యక్తీకరణకు దోహదపడుతాయని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి అన్నారు. నందికొట్కూరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన ఎం.లహరి, ఈ.మమత, ఎస్.సనాసుల్తానకు ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు.

టెట్ మినహాయింపు ఇవ్వాలి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ముర్తుజావలి డిమాండు చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం నిరసన చేపట్టారు. తహసీల్దార్ శ్రీనివాసులుకు

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న యూటీఎఫ్ నాయకులు

వినతిపత్రం అందజేశారు. మండల నాయకుడు వెంకట ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకుడు చిన్నరాజు, మనోహర్, వెంకటేశ్వర్లు, జగదీష్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆమ్‌వా) రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్రాన్ పాషా, గౌరవాధ్యక్షుడు అబులైస్ కోరారు. పట్టణంలోని ఆమ్‌వా కార్యాలయంలో బుధవారం ఆమ్‌వా నాయకులు సమావేశం నిర్వహించారు. నబీ రసూల్, అమీరుద్దీన్, మీర్జా మాలిక్ బేగ్, సయ్యద్ మునీర్ అహ్మద్ పాల్గొన్నారు.

పని భారంతో మానసిక ఒత్తిడి

నంద్యాల విద్య, నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పీవీ ప్రసాదు

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని బొమ్మలసత్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు శని, ఆదివారాల్లో పనిచేస్తూ తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో రామకృష్ణుడు, నరసింహారెడ్డి, ఖాసీం, గోపాల్, రమణ, వెంకటేశ్వర్లు, తాతయ్య, సోమన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

10 శాతం రిజర్వేషన్ రాజ్యాంగ విరుద్ధం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కుల ఆధారిత జనగణనలో 52%-60% ఉన్న ఓబీసీలకు ఈడబ్ల్యూఎస్‌లో 10శాతం రిజర్వేషన్ అమలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని బామ్‌సెఫ్ సంస్థ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్, వైద్యులు, క్రాంతి, నాగన్న, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘురాముడు యాదవ్ అన్నారు. ఆత్మకూరులోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో చర్చావేదిక నిర్వహించారు. ఈ నెల 14న కర్నూలు జిల్లా పరిషత్ హాల్‌లో నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు.

చట్టాన్ని సమర్థంగా అమలు చేయాలి

మాట్లాడుతున్న నంద్యాల సీడీపీవో చంద్రకళ

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: చట్టాలను సమర్థంగా అమలు చేయాలని, తద్వారా బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందని నంద్యాల సీడీపీవో చంద్రకళ, జిల్లా బాలల హక్కుల సంరక్షణ విభాగం కౌన్సిలర్ సునీల్ అన్నారు. పట్టణంలోని సీడీపీవో కార్యాలయంలో బుధవారం నంద్యాల మండలంలోని మండల వీఆర్వోలు, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, అంగన్‌వాడీ కార్యకర్తలకు బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి సరోజ, జిల్లా బాలల సంరక్షణ విభాగం మేనేజరు శశి, లీగల్ అధికారి సుదర్శన్‌రెడ్డి, నోడల్ అధికారిణి ఉమ, పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు చట్టం తీసుకురావాలి

జెండా ఆవిష్కరిస్తున్న ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం సమగ్రమైన చట్టాన్ని తీసుకురావాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు నాగేశ్వరరావు డిమాండు చేశారు. స్థానిక జైకిసాన్ పార్కులో బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. జెండా ఆవిష్కరించి నాయకులు మాట్లాడారు. వ్యవసాయాన్ని ఆధారంగా జీవనం సాగిస్తున్న వ్యవసాయ కార్మికుల కోసం చట్టం తీసుకువస్తే వారి జీవన విధానంలో మార్పులు వస్తాయన్నారు. వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: సున్నిపెంటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ పద్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తికి మానవ హక్కులు అత్యంత ముఖ్యమైనవన్నారు. ప్రతి పౌరుడు హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా.ఎం.బుచ్చయ్య, డా.కె.రాజన్న, టి.ఇందిరా ప్రియదర్శిని, షాహిదా, డా.వై.కిరణ్‌కుమార్, మీనాక్షి, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్యాంకు ఎక్కేదెలా.. శుభ్రం చేసేదెలా!

నంద్యాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నీటి ట్యాంకు నిచ్చెనకు తీగజాతి చెట్లు అల్లుకున్నాయి. కొన్ని నెలలుగా నీటి ట్యాంకు ఎక్కేందుకు వీలు లేకుండా మొక్కలు కమ్మేశాయి. ఉపయోగపడని మొక్కలను తొలగించకుండా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుకుంటున్నారు.
–న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

పెచ్చులూడుతున్నా పట్టించుకోరా

నందికొట్కూరు ఆర్టీసీ బస్టాండు భవనం పైకప్పు పెచ్చులూడుతోంది. నిత్యం వందల సంఖ్యలో ప్రయాణికులు ఈ బస్టాండ్ నుంచి ప్రయాణం సాగిస్తుంటారు. ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నందికొట్కూరు గ్రామీణం

అల్లుకున్న పచ్చని పందిరి

నంద్యాల నుంచి మహానందికి వెళ్లే రహదారిలో తమడపల్లె నుంచి అల్లీనగరం వరకు రోడ్డుకు ఇరువైపులా ఏపుగా చెట్లు పెరిగాయి. నంద్యాల మండలం చాపిరేవుల నుంచి పాండురంగాపురానికి వెళ్లే దారిలో కూడా పచ్చని చెట్లు రహదారులపై పచ్చని పందిళ్లుగా కప్పేశాయి. మహానందికి వెళ్లే భక్తులు ఈ మార్గంలోని పచ్చని అందాలను చూసి చెట్లకింద సేద తీరుతున్నారు.
–న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

రబీలో ఆరుతడి పంటలు వేయండి

గోస్పాడు, న్యూస్‌టుడే: రైతులు రబీలో ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం గోస్పాడులో పంట కోత ప్రయోగాన్ని ఆయన పర్యవేక్షించారు. కొలతల ప్రకారం ఎకరాకు 36 బస్తాలు దిగుబడి వస్తుందన్నారు. రబీలో డిమాండ్ ఉన్న పంటలు వేయాలని, పంట అవశేషాలు కాల్చితే నష్టమని, భూమిలోకి దున్నేస్తే మేలన్నారు. కార్యక్రమంలో ఏవో స్వప్నిక, ఏఈవో రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

పంటకోతను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: బండిఆత్మకూరు మండలం లింగాపురం గ్రామానికి చెందిన ఆదీశ్వర్(22) అనే యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్థానికులు గుర్తించి బయటకు తీసేలోగా మృతి చెందాడు. చేతికి వచ్చిన కొడుకు మరణించడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై విచారణ జరుపుతున్నామని ఎస్సై జగన్మోహన్ తెలిపారు.

క్రిస్మస్ మహోత్సవాన్ని విజయవంతం చేయండి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: క్రైస్తవ యువకులు క్రిస్మస్ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని పాస్టర్ పేతురు అన్నారు. బుధవారం ఆల్ డినామినేషన్స్ పాస్టర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 17న నిర్వహించనున్న యునైటెడ్ క్యాండిల్ లైట్ సర్వీస్ కరపత్రాలను విడుదల చేశారు.

సంక్షిప్త సమాచారం

మహానంది, న్యూస్‌టుడే: మహానంది గ్రామపంచాయతీలోని ఈశ్వర్‌నగర్ కాలనీలోని అగ్ని ప్రమాద బాధితులు నాసరి రాజు కుటుంబానికి పలువురు దాతలు ఆర్థిక, నిత్యావసర వస్తువులను అందజేశారు.

మహానంది, న్యూస్‌టుడే: రైతులకు 120 టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయాధికారి బీ.నాగేశ్వరరెడ్డి తెలిపారు. గాజులపల్లె, తిమ్మాపురం, తమడపల్లె, సీతారామాపురం గ్రామాల్లో యూరియా అందజేశారు.

బుక్కాపురం: పంట వ్యర్థాలను కాల్చరాదని, దుబ్బులను పొలంలో కలియ దున్నాలని మండల వ్యవసాయాధికారి నాగేశ్వరరెడ్డి తెలిపారు.

నంద్యాల విద్య, నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: బేతంచర్ల పట్టణానికి చెందిన పేద విద్యార్థి జగదీశ్వరికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందించినట్లు కేఆర్ జిల్లా అడ్మిన్ చెన్నంశెట్టి శ్రీనివాసులు తెలిపారు.

పాణ్యం గ్రామీణం:కొండజూటూరు గ్రామంలో ఇంటి బయట ఉంచిన ద్విచక్రవాహనం చోరీకి గురైనట్లు బాధితుడు పుష్పాల సుబ్బయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిపై అధికారులు దృష్టి పెట్టాలని ఎంపీపీ ఉసేన్‌బీ అన్నారు. మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలు సమస్యలపై ప్రజాప్రతినిధులు చర్చించారు.

పాణ్యం గ్రామీణం: పాణ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక రంగాల్లో పరిశోధనలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ అల్లు అమర్నాథ్‌రెడ్డి పలు విషయాలను వివరించారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయ ఆధునికీకరణపై రైతులకు విద్యార్థులు అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపల్ జయచంద్రప్రసాద్ తెలిపారు. కౌలూరు గ్రామంలో ఆర్జీఎం ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు.

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాలలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన దివ్యాంగురాలైన మహిళకు పోలీసులు న్యాయం చేయాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్ వలి పేర్కొన్నారు.

సున్నిపెంట సర్కిల్: ఎక్కువ ధరకు మద్యం అమ్ముతున్నారని ప్రశ్నించినందుకు సున్నిపెంటలోని మద్యం దుకాణంలో కొంత మంది వ్యక్తులు దాడి చేసినట్లు సతీష్‌కుమార్ తెలిపారు. దీనిపై రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

హక్కులు లేని మనిషి బానిసతో సమానం

విజేతలకు బహుమతులు అందజేస్తున్న వేణుగోపాల్

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: హక్కులు లేని మనిషి బానిసతో సమానమని సెట్కూర్ సీఈవో డా.వేణుగోపాల్ అన్నారు. మండలంలోని అయ్యలూరిమెట్టలో ఉన్న ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా సెమినార్ నిర్వహించారు. మనిషి స్వతంత్రంగా జీవించేందుకు హక్కులు అనివార్యమని అన్నారు. కళాశాల ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ మానవ హక్కుల గురించి తెలుసుకోవడమే కాదు వాటిని సద్వినియోగ పర్చుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపల్ హరిప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నంద్యాలలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ, రైతు సంఘం నాయకులు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: తుపాను వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు అన్నారు. నంద్యాల మార్కెట్ యార్డు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు సీపీఐ, ఏపీ రైతు సంఘం నాయకులు ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న, వరి, టమాటా, ఉల్లి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. గిట్టుబాటు ధర లేక దళారులు ఇష్టానుసారం పంటలను కొనుగోలు చేయడంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బాబాఫకృద్దీన్, సుబ్బారెడ్డి, సోమన్న, భాస్కర్, సుంకయ్య తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో ఇష్టం.. పతకాలు కైవసం

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: ఇష్టానికి పట్టుదల, కష్టం తోడైతే అనుకున్నది సాధించవచ్చని నిరూపిస్తున్నాడు నంద్యాల పట్టణం మాల్దారుపేటకు చెందిన వాసిద్ అలీ. 9వ తరగతి చదువుతున్న విద్యార్థికి ఆటలంటే మక్కువ. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ ఇష్టమైన తైక్వాండోలో రెండేళ్ల నుంచి శిక్షకుడు బిలాల్‌బాషా వద్ద శిక్షణ తీసుకుంటున్నాడు. రోజూ రెండు గంటల పాటు సాధన చేస్తూ జాతీయ స్థాయిలో రాణిస్తున్నాడు.

సాధించిన విజయాలు

★ 2024 నవంబరులో నంద్యాలలో జరిగిన అసోసియేషన్ మీట్ జిల్లా స్థాయి పోటీల్లో బంగారు పతకం.

★ 2024 నవంబరులో కాకినాడలో జరిగిన అసోసియేషన్ మీట్ రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం.

★ 2025 అక్టోబరులో కర్నూలులో ఎస్‌జీఎఫ్ పోటీల్లో జిల్లా స్థాయిలో బంగారు పతకం.

★ 2025 అక్టోబరులో గుంటూరులో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలో బంగారు పతకం.

★ 2025 అక్టోబరులో జమ్మూలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి పోటీల్లో ప్రశంసాపత్రం.

★ 2025 నవంబరులో కర్నూలులో నిర్వహించిన అసోసియేషన్ మీట్‌లో జిల్లాస్థాయి పోటీల్లో బంగారు పతకం.

★ 2025 నవంబరులో 15, 16 తేదీల్లో కాకినాడలో నిర్వహించిన అసోసియేషన్ మీట్‌లో రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం.

★ 2025 నవంబరులో పంజాబ్‌లో నిర్వహించిన జాతీయస్థాయి అసోసియేషన్ మీట్‌లో ప్రశంసాపత్రం.

పాడి రైతులకు తోడ్పాటు

● పశువులకు రాయితీ దాణాతో మెరుగైన ఫలితాలు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పశు సంపదలో ఉత్పత్తిని పెంచి పశు పోషకులు ఆర్థికంగా ఎదగడానికి కూటమి ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో పశువుల నుంచి అధికంగా పాల ఉత్పత్తిని సాధించటానికి ప్రభుత్వం రాయితీపై దాణా సరఫరాను పునఃప్రారంభించింది. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో రాయితీ దాణా పొందాలనుకునే పాడి రైతులు తమ గ్రామంలోని పశువైద్య అధికారులను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలి. ఆత్మకూరు ప్రాంతీయ పశుసంవర్ధకశాఖ పరిధిలో గత నెలలో తొమ్మిది టన్నుల రాయితీ దాణా సరఫరా చేశారు. గత ప్రభుత్వం దాణా విషయం పట్టించుకోలేదు.

ప్రయోజనాలు

☛ ఒక బస్తాపై 50శాతం రాయితీ రూపంలో రైతులకు అందజేస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో రూ.1,110 విలువైన దాణా సంచిని రూ.555లకు అందజేస్తున్నారు.

☛ దాణాలోని పోషక పదార్థాల వల్ల పశువుల్లో పాల ఉత్పత్తి పెరుగుతుంది. రోజుకు రెండు లీటర్ల చొప్పున నెలకు 60 లీటర్ల ఉత్పత్తి పెరుగుతుంది.

☛ రాయితీ దాణా వినియోగించిన తర్వాత వెన్న శాతం తొమ్మిదికి చేరుతుందని వైద్యులు చెబుతున్నారు.

☛ పాల చిక్కదనం పెరుగుతుంది.

దాణా పంపిణీ చేస్తున్న పశు వైద్యాధికారులు

ప్రస్తుతం మార్కెట్‌లో నీళ్లు కలిపిన ఒక లీటరు పాలు రూ.60 ధర పలుకుతోంది. అదే నీళ్లు కలపని చిక్కటి ఒక లీటరు పాలధర రూ.70లకు విక్రయిస్తున్నారు.

ఆత్మకూరు ప్రాంతీయ ఆసుపత్రి వివరాలు	
పశువైద్య ఆసుపత్రులు: 07	రాయితీ దాణా పరిమాణం: 09 టన్నులు
సబ్ సెంటర్లు: 03	పశువైద్యశాలలకు దాణా: 02 టన్నులు
	అందుకున్న రైతులు: 160

అటకెక్కించిన వైకాపా ప్రభుత్వం

పాడి రైతులకు ప్రయోజనకరమైన రాయితీ దాణాను వైకాపా ప్రభుత్వం అటకెక్కించింది. అయిదేళ్లలో ఒక్క కిలో దాణా పంపిణీ చేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించింది. ప్రతి పశువైద్యశాలకు దాదాపు రెండు టన్నుల దాణా కేటాయించారు. మొదటి విడతలో ఒక్కో రైతుకు ఒక బస్తా దాణా పంపిణీ చేశారు.

రైతులు పేర్లు నమోదు చేసుకోవచ్చు

–ఆకుల వెంకటేశ్వర్లు, పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు, ఆత్మకూరు

రాయితీ దాణా కోసం ఆసక్తి చూపించే రైతులు పశువైద్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవచ్చు. ప్రభుత్వం నుంచి రాయితీ దాణా వచ్చిన వెంటనే రైతులకు తెలియజేస్తాం. దీని వల్ల ఆర్థిక ప్రయోజనంతో పాటు పాల ఉత్పత్తి పెరుగుతుంది.

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

విద్యుత్తు సరఫరాలో నేడు అంతరాయం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: డోన్ పట్టణం, 132 కేవీ సబ్‌స్టేషన్‌లో నూతన బ్రేకర్లు ఏర్పాటు చేస్తున్నట్లు డోన్ విద్యుత్తుశాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నాగేంద్ర, ఏఈ నాగేశ్వరరెడ్డిలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా పట్టణంలోని ఎల్ఐసీ, వెంకటాపురం పీడీలు, మండలంలోని పేరంటాలమ్మ గుడి, యు.కొత్తపల్లి, మల్యాల, దేవరబండ, గుండాల సబ్‌స్టేషన్ల పరిధిలో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందన్నారు. రైతులకు ఇచ్చే త్రీఫేజ్ విద్యుత్తు తెల్లవారుజామున 5 గంటల నుంచి 10 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఉంటుందన్నారు. ఈ విషయాన్ని గమనించి ప్రజలు తమకు సహకరించాలని కోరారు.

ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలన

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం కర్నూలు నుంచి వచ్చిన క్వాలిటీ అండ్ క్లీనింగ్ అధికారి మురళీజావలి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆళ్లగడ్డ: 8008 574916 డోన్ పట్టణం: 94408 57790 బనగానపల్లి: 80085 73763

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: యర్రగుంట్ల బీసీ కాలనీలో రహదారిపై వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలి. - సంజమ్మ, స్థానికురాలు
✔: త్వరలో వేగ నియంత్రికల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. - సుబ్బలక్ష్మి, గ్రామ కార్యదర్శి.

ప్యాపిలి, న్యూస్‌టుడే: ?: పోతుదొడ్డి గ్రామంలో వంతెన పక్కనే చెత్తాచెదారం వేస్తుండటంతో అపరిశుభ్రత నెలకొంది. - లక్ష్మీదేవి, పోతుదొడ్డి.
✔: సిబ్బందితో పరిశుభ్రం చేయిస్తాం. - ముంతాజ్ బేగం, పంచాయతీ కార్యదర్శి.
?: హుస్సేనాపురంలో సచివాలయం సమీపంలో నీటి ట్యాంకు నిండి నీరు నిత్యం వృథాగా పోతోంది. - కుమార్, హుస్సేనాపురం.
✔: నీరు వృథా కాకుండా చూస్తాం. - మనోహర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ.

బనగానపల్లి (గ్రామీణం), న్యూస్‌టుడే: ?: ఎర్రగుడి గ్రామ బీసీ కాలనీలో మురుగు రహదారిపై ప్రవహిస్తోంది. - రాముడు, కాలనీవాసి, ఎర్రగుడి.
✔: సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - నాగరాజు, ఎంపీడీవో, బనగానపల్లి.

అవుకు, న్యూస్‌టుడే: ?: శింగనపల్లెలో ఏర్పాటు చేసిన శుద్ధజల కేంద్రం పనిచేయడం లేదు. - చంద్ర, శింగనపల్లె.
✔: పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. - శ్రీనివాసులు, ఈఓఆర్డీ, అవుకు.

కోటకందుకూరు(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ?: కోటకందుకూరు గ్రామంలో ఎంపీపీ ప్రాథమిక పాఠశాల సమీపంలో ప్రధాన రహదారి కాల్వలు పూడికకు గురయ్యాయి. - షరీఫ్, కోటకందుకూరు
✔: పూడిక తొలగింపు చర్యలు చేపడతాం. - అశ్విన్, ఈవోపీఆర్డీ.

బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోట్ల, అధికారులు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి సస్య ప్రియదర్శిని పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో డివిజనల్ స్థాయి అధికారులకు బాల్య వివాహ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని ఆర్డీవో నరసింహులు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు బాలికలకు వివాహం చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. బాలిక విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కిశోర బాలికలతో గ్రూపులను తయారు చేసి బాల్యవివాహాలపై కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, ఐసీడీఎస్ సీడీపీవో శంషాదీబేగం, పర్యవేక్షకురాలు శోభారాణి పాల్గొన్నారు.

మైనారిటీల విద్యాభివృద్ధికి సహకారం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: మైనారిటీల విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఉడుములపాడు గ్రామ సమీపంలో నూర్-ఉల్-ఇస్లాం మదరసా నిర్మాణానికి సంబంధించి ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి బుధవారం ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు. మదరసా నిర్వహణ, వసతుల కల్పనకు రూ.లక్ష విరాళాన్ని ప్రకటించారు. నాయకులు అన్వర్‌బాషా, షేక్ దస్తగిరి, షాలు రఫి, మాబువలి, జాకీర్ పాల్గొన్నారు.

ఏటా ఆదాయం సమకూరుతున్నా.. పరిశీలన అరకొర నిధులు.. నిలిచిన మార్కెట్ యార్డు పనులు
అసంపూర్తి నిర్మాణాలు
కూటమి ప్రభుత్వం మీదే ఆశలు

ఆరుగాలం కష్టపడి సాగు చేసిన రైతులకు స్థానికంగా దిగుబడులు అమ్ముకునే సౌలభ్యం లేకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ప్రభుత్వానికి ఆదాయాన్నిచ్చే వ్యవసాయ మార్కెట్ యార్డులు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇక్కడికి వచ్చే రైతులకు సరైన సౌకర్యాలు కల్పించడంలో గత వైకాపా ప్రభుత్వం విఫలమైంది. కూటమి ప్రభుత్వమైనా సమస్యలను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. కోవెలకుంట్ల, బేతంచెర్ల పట్టణాల్లోని అసంపూర్తిగా ఉన్న మార్కెట్ యార్డులపై కథనం.

కోవెలకుంట్లలోని వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల మండలాలు ఉన్నాయి. మార్కెట్ యార్డుకు ఏటా రూ.1.30 కోట్ల ఆదాయం సమకూరుతోంది. మార్కెట్ యార్డు ఆవరణలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో వెయ్యి మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాము నిర్మాణ పనులు చేపట్టారు. గోడల వరకు నిర్మాణం చేపట్టి మధ్యలో వదిలేశారు. పైకప్పు, బండపరుపు వంటి పనులు, సిమెంటు పూత, విద్యుత్తు వంటి పనులు మిగిలిపోయాయి. మూడేళ్ల కిందట నిలిచిపోయిన నిర్మాణం పూర్తయితే ధాన్యం నిల్వలు చేసుకునేందుకు ఉపయోగపడుతుందని రైతులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కోవెలకుంట్ల

బేతంచెర్ల పట్టణంలో కొలుములపల్లె రహదారిలో రైతులు పండించిన పంటలను అమ్ముకునేందుకు అవసరమైన మార్కెట్ యార్డు గత ప్రభుత్వం మంజూరు చేసింది. మార్కెట్ నిర్మాణంలో రెండు షెడ్ల నిర్మాణం చేపట్టారు. మార్కెట్ నిర్మాణానికి స్పెషల్ గ్రాంట్ కింద సుమారు రూ.60 లక్షలు మంజూరు చేసింది. నిధులు మంజూరు కావడంతో గుత్తేదారుడు పనులు చేపట్టారు. ఇప్పటి వరకు సుమారు రూ.36.50 లక్షలు బిల్లు వచ్చింది. ఇంకా రూ.24 లక్షలు బిల్లులు రావాల్సి ఉంది. బిల్లులు రాకపోవడంతో పనులు మధ్యలోనే నిలిపి వేయాల్సి వచ్చిందని గుత్తేదారు పేర్కొన్నారు. విద్యుత్తు సౌకర్యం, మరుగుదొడ్ల తదితర నిర్మాణానికి రూ.10 లక్షలతో 2023 మార్చిలో టెండర్ వేశారు. నిధులు మంజూరు కాకపోవడంతో పూర్తి కాలేదు. కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే పనులు చేపట్టే అవకాశం ఉంది. ఇక్కడి సంత మార్కెట్ నుంచి 13 లక్షల ఆదాయం వస్తోంది. - న్యూస్‌టుడే, బేతంచెర్ల

దారి వేయమంటే.. మూసేశారు!

ఆళ్లగడ్డ శివార్లలోని 40వ జాతీయ రహదారికి కడప రోడ్డు వైపు అనుసంధానమయ్యే సర్వీసు రోడ్డును హైవే అథారిటీ అధికారులు మూసేశారు. శోభా ఘాట్ వద్ద రోడ్డు గోతులమయంగా మారి అధ్వానంగా తయారైంది. దీంతో ఈ రోడ్డుపై రాకపోకలు సాగించడం కష్టంగా మారింది. ప్రభుత్వం తక్షణం స్పందించి రహదారికి మరమ్మతులు చేసి రాకపోకలకు సౌకర్యవంతంగా చేయాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

సంపద సృష్టి.. అంతా భ్రాంతి

బేతంచెర్ల మండలంలో గ్రామ పంచాయతీలు సొంతంగా వనరులు సమకూర్చుకుని, అభివృద్ధి చేసేందుకు గతంలో తెదేపా ప్రభుత్వం ఏర్పాటు చేసిన చెత్తతో సంపద సృష్టి తయారీ కేంద్రాల నిర్వహణకు ప్రస్తుతం నిధుల లేక నిర్వీర్యంగా మారాయి. మండలంలో మొత్తం 19 గ్రామ పంచాయతీల్లో ఒక్కో కేంద్రానికి రూ.8 నుంచి రూ.14 లక్షల వ్యయంతో నిర్మించారు. ఆర్ఎస్ రంగాపురంలో సంపద సృష్టి కేంద్రం నిర్మాణం పూర్తికాక మధ్యలో ఆగిపోయింది. చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బేతంచెర్ల

ముళ్లపొదలు.. రాకపోకలకు ఇబ్బందులు

ఆళ్లగడ్డ మండలం నందింపల్లె గ్రామ సమీపంలో రహదారికి ఇరువైపులా ముళ్లపొదలు రాకపోకలకు అడ్డంకిగా మారాయి. మలుపుల వద్ద ముళ్లపొదలు ఏపుగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ప్రజలు వాపోతున్నారు. రాత్రి సమయాల్లో ప్రయాణం ప్రమాదకరంగా మారిందని చెబుతున్నారు. అధికారులు రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, ముళ్ల చెట్లు తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నందింపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం)

కూర్చోవడానికి బెంచీలు లేవాయె!

డోన్ పట్టణం సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కూర్చోవడానికి ఏర్పాటు చేసిన బెంచీలను తొలగించడంపై పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వ్యాయామం, క్రీడా సాధన కోసం వచ్చే యువత, ప్రముఖులు రోజూ వస్తుంటారు. వారి సౌకర్యార్థం కూర్చొనేందుకు ఉన్న బెంచీలను తొలగించడం సబబుకాదని పేర్కొంటున్నారు. కళాశాల యాజమాన్యం స్పందించి వాటిని తిరిగి ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, డోన్‌పట్టణం

లక్ష్య సాధనకు నిరంతర శ్రమ అవసరం

విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న బీసీ రాజారెడ్డి

బనగానపల్లి, న్యూస్‌టుడే: లక్ష్య సాధనకు నిరంతర శ్రమ అవసరమని, అలా చేస్తే తప్పకుండా విజయం వరిస్తుందని మాజీ సర్పంచి బీసీ రాజారెడ్డి అన్నారు. పేద విద్యార్థుల తలరాత మారాలంటే చదువు ఒక్కటే మార్గం అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ చదువుకునే విద్యార్థినులకు రూ.3.50 లక్షల విలువ చేసే దుప్పట్లను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, వాణిజ్య విభాగం తెదేపా జిల్లా అధ్యక్షుడు టంగుటూరి శీనయ్య, ఉప సర్పంచి బురానుద్దీన్, బానుముక్కల సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్‌కలాం పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలతో ప్రయోజనం

ఆలమూరు(రుద్రవరం), న్యూస్‌టుడే: రైతులందరూ మొక్కజొన్న పంటకు ప్రత్యామ్నాయంగా కూరగాయల పంటలు సాగు చేయాలని నంద్యాల జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు రైతులకు సూచించారు. బుధవారం ఆలమూరు గ్రామంలో ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్నదాతలకు రాయితీతో బిందు సేద్యం పరికరాలు అందిస్తోందన్నారు. కావాల్సిన వారు రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ జిల్లా ప్రాజెక్టు శ్రీనివాసులు, ఏవో సుమతి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

పనుల్లో నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని అన్ని శాఖలకు సంబంధించి అభివృద్ధి పనుల అమలు, లోపాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, పనుల పురోగతి మందగించడంపై ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని శాఖల్లో పురోగతి కన్పించేలా చేసి రాష్ట్రస్థాయిలో డోన్ నియోజకవర్గాన్ని ముందు వరుసలో ఉండేలా చేయాలని అధికారులకు సూచించారు.

స్థానికులకు ఉపాధి కల్పించాలి

మాట్లాడుతున్న జేసీ కార్తీక్

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పరిశ్రమల్లో స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పించాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ పేర్కొన్నారు. పట్టణ శివారులోని గులాం అలియాబాద్‌లో జీఎంఆర్ స్టోన్ క్రషర్ పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి 2.5 హెక్టార్ల స్థల సేకరణపై బుధవారం పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి హాజరైన జేసీ కార్తీక్ మాట్లాడుతూ.. పరిశ్ర ఏర్పాటుకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలుంటే చెప్పాలని స్థానికులకు సూచించారు. కార్యక్రమంలో పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి ఇంజినీరు కిశోర్‌రెడ్డి, తహసీల్దారు నారాయణరెడ్డి, గాలి మద్దిలేటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ఇంటి, కుళాయి పన్నులను సంబంధిత యజమానులు ఆన్‌లైన్ ద్వారానే చెల్లింపులు జరపాలని ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప పేర్కొన్నారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఎస్సై చిన్న పీరయ్య తన సిబ్బందితో కలిసి సైబర్ నేరాలపై బుధవారం ప్రజలకు అవగాహన కల్పించారు.

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: న్యాయబద్ధమైన తమ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేష్ కోరారు.

దొర్నిపాడు, న్యూస్‌టుడే: దొర్నిపాడులో గురువారం మండల కోఆప్షన్ మెంబర్ ఎన్నికకు అధికారులు సిద్ధం చేశారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ ఛైర్మన్ చలంరెడ్డి అన్నారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని స్వామినగర్ కాలనీకి చెందిన వాలీబాల్ క్రీడాకారులకు బనగానపల్లి మార్కెట్ యార్డు ఛైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి వాలీబాల్ కిట్‌ను వితరణ చేశారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయవద్దని, ప్రైవేటీకరణను కూటమి ప్రభుత్వం విరమించుకోవాలని వైకాపా నియోజకవర్గ పరిశీలకుడు సుధాకర్‌రెడ్డి డిమాండు చేశారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: డోన్, ప్యాపిలి మండలాల్లో వెలుగు శాఖలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకుడు రంగనాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నంద్యాలలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్‌కు వినతిపత్రాన్ని అందించారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: గ్రామాల్లో రైతులు సేంద్రియ ఎరువులను వాడటం వల్ల భూమి సారవంతంగా మారుతుందని మండల వ్యవసాయ అధికారి రంగనేతాజీ తెలియజేశారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: రాజ్యాంగ పరంగా పౌరులందరికీ అనేక హక్కులు కల్పించారని, వాటిని పొందేందుకు చట్టపరంగా పోరాడవచ్చని డీఐఈవో శంకర్‌నాయక్ పేర్కొన్నారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు.

అవుకు, న్యూస్‌టుడే: మండల దీక్ష సమయం సమీపించడంతో అవుకులో బుధవారం భవానీ భక్తుల సందడి కొనసాగింది. దాదాపు 50 మంది భక్తులు యాత్రగా విజయవాడకు బయల్దేరారు.

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఉయ్యాలవాడ మండల ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు ప్రభాకరమ్మ అన్నారు.

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పలుకూరు గ్రామంలో బుధవారం 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం అధికారి డాక్టర్ సరళమ్మ రైతులకు పలు సూచనలు చేశారు.

ఎక్సైజ్ సీఐ మృతికి నివాళి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐగా విధులు నిర్వహిస్తున్న తాఖీ బాషా (61) అనారోగ్యంతో బుధవారం కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా మధుమేహంతో బాధపడుతూ రెండు నెలలపాటు మెడికల్ సెలవు పెట్టి స్వగ్రామమైన కర్నూలులోనే ఉంటున్నారు. ఈయనకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. మృతికి ఎక్సైజ్ సిబ్బంది తదితరులు నివాళి అర్పించారు.

హక్కుల రక్షణకు ప్రత్యేక చట్టాలు

ఆళ్లగడ్డ: మాట్లాడుతున్న న్యాయమూర్తి టి.భాస్కర్

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: సమాజంలో గౌరవంగా జీవించేందుకు మానవ హక్కులను రాజ్యాంగ కల్పించిందని ఆళ్లగడ్డ జూనియర్ సివిల్ న్యాయమూర్తి టి.భాస్కర్ అన్నారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా పురపాలక కార్యాలయంలో న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకు రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో పురపాలక మేనేజర్ ఆనంద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరామిరెడ్డి, ప్యానెల్ న్యాయవాదులు సుబ్బయ్య, మోహన్ పాల్గొన్నారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: మానవ హక్కులు అనేవి అన్ని మానవుల గౌరవాన్ని గుర్తించి, రక్షించే ప్రమాణాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వినోద్ పేర్కొన్నారు. డోన్ మండల న్యాయసేవా సమితి ఆధ్వర్యంలో న్యాయ సేవా సదస్సును బుధవారం కొత్తపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.

డోన్ పట్టణం: ప్రసంగిస్తున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వినోద్

బనగానపల్లి, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించిందని జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ప్రతిమ అన్నారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మండల లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.

బనగానపల్లి: మాట్లాడుతున్న జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ప్రతిమ

క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

కోవెలకుంట్ల: విద్యార్థులను అభినందిస్తున్న సీఐ

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని సీఐ హనుమంతనాయక్ సూచించారు. ఈనెల 7న బనగానపల్లిలో నిర్వహించిన కరాటే రాష్ట్రస్థాయి పోటీల్లో బహుమతులు సాధించిన జ్యోతి, సుమంత్, శశాంక్, కేశవరెడ్డి, చరణ్, శిక్షకుడు సుధీర్‌లను సీఐ అభినందించారు.

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: పగిడ్యాలలో ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి ఖోఖో పోటీల్లో ఉయ్యాలవాడ జడ్పీ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి దేవేంద్రగౌడ్ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు విజయకుమార్ తెలిపారు. ఈ నెలాఖరులో గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థి పాల్గొంటారన్నారు.

పలుకూరు(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: పలుకూరు గ్రామ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు కరాటే పోటీల్లో ప్రతిభ చాటారు. ఇటీవల కర్నూలులో జరిగిన సౌత్ స్టేట్ కరాటే పోటీల్లో విద్యార్థులు లక్ష్మీప్రియ, మనోజ్, పల్లకి, రాజేశ్వరి, చరణ్, సుశాంత్, నాగపూర్ణిమ పాల్గొని పతకాలు సాధించారు.

ఇష్టపడి చదివితేనే మంచి ఫలితాలు

సంజామల, ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారిణి మాధవీలత పేర్కొన్నారు. పేరుసోముల, ఉయ్యాలవాడలోని జడ్పీ ఉన్నత పాఠశాలలను ఆమె బుధవారం తనిఖీ చేసి పదోతరగతి విద్యార్థులతో చర్చించారు. మంచి మార్కులు సాధించాలంటే ఇష్టపడి చదవాలన్నారు. అనంతరం కంప్యూటర్ ల్యాబ్‌లో విద్యార్థులు పొందుతున్న ప్రత్యేక శిక్షణను పరిశీలించారు.

ఉయ్యాలవాడ: పరీక్ష తీరుతెన్నులను పరిశీలిస్తున్న మాధవీలత

బాలల హక్కులపై అవగాహన

చాగలమర్రి, న్యూస్‌టుడే: సమాజంలో బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని సీడీపీవో తేజేశ్వరి తెలియజేశారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాల్య వివాహ నిరోధక అధికారుల శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించడానికి అధికారులందరూ బాధ్యతాయుతంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

క్రమశిక్షణతో ఉజ్వల భవిష్యత్తు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకుంటే అది ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడుతుందని ఎన్‌సీసీ గ్రూప్ కమాండర్ కల్నల్ అలోక్ త్రిపాఠి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రజ్ఞ కళాశాలలో ఎన్‌సీసీ శిబిరం జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీ ధ్రువీకరణ పత్రాలతో విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అందుతాయన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ సీవో శశికుమార్, కళాశాల ప్రిన్సిపల్ శివరామిరెడ్డి, సీటీవో నాగేంద్ర పాల్గొన్నారు.

విద్యార్థులతో కల్నల్ అలోక్ త్రిపాఠి, అధ్యాపకులు

ఇంటి పట్టాలు ఇవ్వాలని ఆందోళన

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలను ఇటీవల రెవెన్యూ అధికారులు కూల్చివేయడం దుర్మార్గమని సీపీఎం పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్ పేర్కొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో గుడిసెవాసులు బుధవారం తహసీల్దారు కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని నిర్వహించారు. సీఐటీయూ నాయకులు రామాంజనేయులు, మాణిక్యం శెట్టి, చిన్నరహిమాన్, శివరాం, భాస్కర్‌రెడ్డి దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలకు ఇంటి పట్టాలు ఇచ్చి, పక్కా గృహాలను మంజూరు చేసి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షమీంబేగం, నక్కిహరి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణకు ప్రజలు వ్యతిరేకం

బనగానపల్లి: మాట్లాడుతున్న కాటసాని రామిరెడ్డి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: వైద్యకళాశాలల ప్రైవేటీకరణకు ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి అన్నారు. బుధవారం వైకాపా కార్యాలయం నుంచి కోటి సంతకాల వినతిపత్రాలతో కూడిన వాహనాన్ని పచ్చజెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా కిశోర్‌రెడ్డి, గంధం రాఘవరెడ్డి, గజ్జల రాఘవేంద్రరెడ్డి, నరసింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: కోటి సంతకాల సేకరణ విజయవంతమైందని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్తు ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం వైకాపా కార్యాలయంలో నియోజకవర్గంలో సేకరించిన సంతకాల ప్రతులను జెండా ఊపి జిల్లా పార్టీ ప్రత్యేక వాహనంలో కార్యాలయానికి తరలించారు.

అన్నదమ్ములు.. ఆటల్లో అదుర్స్!

ఓబులంపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు క్రీడల్లో రాణిస్తున్నారు. చిన్నప్పటి నుంచి ఆటలపై ఉన్న ఆసక్తి వారిని విజయాల వైపు నడిపిస్తోంది. ఆళ్లగడ్డ మండలంలోని ఓబులంపల్లె గ్రామానికి చెందిన అన్నదమ్ములు యశ్వంత్, ఓబులేసు జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. పతకాలు సాధించి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

సైన్యంలో చేరడమే లక్ష్యం - పి.యశ్వంత్, పదో తరగతి

ఆళ్లగడ్డ మండలంలోని ఓబులంపల్లె గ్రామానికి చెందిన పెన్నేకంటి యశ్వంత్ జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు లక్ష్మీదేవి, పుల్లయ్య. చిన్నప్పటి నుంచి ఆటల్లో చురుకుగా ఉండటంతో క్రీడల్లో ప్రోత్సహించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి విద్యార్థి ఆసక్తిని దృష్టిలో ఉంచుకొని బేస్‌బాల్‌లో తర్ఫీదు ఇచ్చారు. విరామ సమయాల్లో శిక్షణ తీసుకుని క్రీడా పోటీలకు సన్నద్ధమయ్యాడు. జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలు నంద్యాలలో నవంబర్‌లో జరగడంతో అందులో పాల్గొని మంచి ప్రదర్శన ఇచ్చాడు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో మరింత శ్రద్ధతో తర్ఫీదు పొందాడు. నవంబర్ 27 నుంచి 29వ తేదీల్లో అహోబిలంలో జరిగిన 69వ ఎస్‌జీఎఫ్ బేస్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో అండర్-17 విభాగంలో మూడో బేస్‌లో మెరుగైన ప్రదర్శన ఇచ్చి జట్టు విజయానికి కృషి చేశాడు. మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాడు. ఆర్మీలో చేరడం లక్ష్యమని యశ్వంత్ చెబుతున్నాడు.

జాతీయ స్థాయిలో రాణిస్తా - పి.ఓబులేసు, ఇంటర్మీడియట్

ఓబులేసు యశ్వంత్‌కు అన్న. ఆళ్లగడ్డ పట్టణంలోని కె.వి. సుబ్బారెడ్డి కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. చదువుతో పాటు ఆటల్లో చురుకుగా ఉండటంతో విద్యార్థిని పోటీల్లో పాల్గొనేందుకు ప్రోత్సహించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు సుబ్బయ్య శిక్షణలో బేస్‌బాల్ నేర్చుకుని పోటీలకు సన్నద్ధమయ్యాడు. జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలు నవంబర్‌లో కర్నూలులో జరగడంతో అందులో పాల్గొని మెరుగైన ఆట తీరుతో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. మరింత శ్రమించి మెలకువలు నేర్చుకొని రాష్ట్ర స్థాయి పోటీలకు సిద్ధమయ్యాడు. నవంబర్ 17 నుంచి 19 వరకు వైఎస్సార్ కడప జిల్లా కోడూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్-19 విభాగంలో మెరుగైన ఆట తీరు కనబరిచాడు. రెండో స్థానంలో నిలిచి రజత పతకం సాధించాడు. జాతీయ స్థాయిలో పోటీల్లో పతకం సాధించడమే లక్ష్యమని ఓబులేసు చెబుతున్నాడు.

(c) eenadu

కోటప్పకొండ సాక్షిగా
మన నర్సరావుపేటలో
సరికొత్త కళతో
సరికొత్త కలక్షన్స్‌తో స్వాతి రెడి...
మీతో సందడికి నేను రెడి...
నేడే ప్రారంభం
ప్రత్యేక అతిథి:
అనసూయ భరద్వాజ్ గారు
swathi
స్వాతి
షాపింగ్ మాల్
కోట సెంటర్, నరసరావుపేట
SAREES
హ్యాండ్లూమ్ ప్రింటెడ్ శారీస్ 5 ₹125
బనారస్ ఫ్యాన్సీ శారీస్ 5 ₹999
జైపూర్ కాటన్ ప్రింటెడ్ శారీస్ 3 ₹999
వింటేజ్ పట్టు శారీస్ 2 ₹3999
దేవర పట్టు శారీస్ 2 ₹2499
బెనారస్ లెహంగా ₹1399 ₹699
LADIES READYMADE
లేడీస్ కుర్తి ₹49
జైపూర్ డ్రెస్ మెటీరియల్స్ 6 ₹999
లేడీస్ టీ-షర్ట్ 5 ₹499
లేడీస్ వెస్ట్రన్ టాప్స్ 4 ₹999
KIDS WEAR
గర్ల్స్ టీ - షర్ట్స్ 6 ₹499
గర్ల్స్ బబుల్ టాప్స్ 3 ₹249
బాయ్స్ జీన్స్ 3 ₹999
బాయ్స్ బాబా సూట్ 2 ₹1499
బాయ్స్ షర్ట్స్ 2 ₹349
T&C Apply*
MENS WEAR
కాటన్ లైక్రా ప్యాంట్స్ 3 ₹999
మెన్స్ షర్ట్స్ 4 ₹999
మెన్స్ టీ-షర్ట్స్ 5 ₹499
HOME FURNISHING & HANDLOOMS
పిల్లో ₹39
బెడ్ షీట్ 5 ₹499
ప్రింటెడ్ లుంగీ 5 ₹499
టవల్స్ 5 ₹249
VISHAKAPTNAM ▪ VIJAYAWADA ▪ GUNTUR ▪ ONGOLE ▪ CHIRALA ▪ NARASARAOPET

(c) eenadu

ఈనాడు పల్నాడు

గురువారం డిసెంబరు 11, 2025 5

'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నేడు

గుంటూరులోని శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహణ

ఈనాడు, అమరావతి: విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. గుంటూరు లక్ష్మీపురంలోని శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం ఉదయం 9.30 గంటలకు ఈ మెగా సైన్స్ ఫెయిర్ ప్రారంభమవుతుంది. గుంటూరు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ముఖ్యఅతిథిగా హాజరై ఉదయం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి చేతులమీదుగా సాయంత్రం విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ ప్రాజెక్టులతో పాల్గొంటున్నారు. సుమారు 100 ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారు. విద్యార్థులను వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహించడం 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' ముఖ్య ఉద్దేశం.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

పట్టణంలోని కోడెల శివప్రసాదరావు స్టేడియంలో బుధవారం ప్రత్యేక అవసరాల పిల్లల జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. పరుగు పందెం తదితర పోటీల్లో బాలలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వారిని ప్రోత్సహించారు. - న్యూస్‌టుడే, నరసరావుపేట క్రీడలు

పసిడి మెరుపు.. కనులకు ఇంపు

యడ్లపాడు మండలం లింగారావుపాలెం నడిబొడ్డున ఉన్న కొలువుదీరిన పురాతన సీతారామస్వామి ఆలయాన్ని గ్రామస్థులు, దాతలు రూ.లక్షలు వెచ్చించి అభివృద్ధి చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు సకల సౌకర్యాలు కల్పించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. తాజాగా ఆలయ గోపురానికి బంగారు రంగు విద్యుద్దీపాలతో అలంకరించారు. రాత్రిళ్లు పసిడి వర్ణంలో కాంతులీనుతున్న ఆలయ గోపుర ప్రతిబింబం పక్కనే ఉన్న చెరువు నీటిలో మెరిసిపోతూ వీక్షకులను మంత్రముగ్ధులను చేస్తోంది. - న్యూస్‌టుడే, యడ్లపాడు

ఆలయ భూమిని అమ్మేశారు

వైకాపా హయాంలో కబ్జా

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే

చెన్నకేశవస్వామి ఆలయ భూమి పరిరక్షణకు దేవాదాయ శాఖ చర్యలు చేపట్టింది. సర్వేతో ఆక్రమణలు గుర్తించి, వాటిని తొలగించేందుకు కసరత్తు చేస్తోంది. కారంపూడిలో సర్వే నంబరు 551లో 4.76 ఎకరాల మాన్యం భూమి ఉంది. దీన్ని వర్షాధారంగా సాగు చేస్తున్న క్రమంలో కొంతమంది అక్రమార్కుల కన్ను పడింది. 2019లో వైకాపా హయాంలో కొందరు నాయకులు ఆక్రమించి, ప్లాట్లుగా విభజించి 3 సెంట్లను రూ.2 లక్షల చొప్పున అమ్మేశారు. అప్పట్లో రాజకీయ ఒత్తిడితో అధికారులు చర్యలు తీసుకునేందుకు వెనుకాడారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మాన్యం భూమి పరిరక్షణకు చర్యలు తీసుకుంటోంది.

ఆక్రమణకు గురైన భూమిలో దేవాదాయశాఖ ఏర్పాటు చేసిన బోర్డు

ఇళ్ల నిర్మాణాలు.. మాన్యం భూమిలో వందకు పైగా ప్లాట్లు వేసి విక్రయించారు. సుమారు రూ.2 కోట్ల లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. 25కు పైగా ఇళ్లు నిర్మించారు. వీటిల్లో 15 పెద్ద భవంతులున్నాయి. భూమి సర్వే చేయించి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం కోరడంతో దేవాదాయ శాఖ అధికారులు కదిలారు.

రెండు కేసుల్లో తీర్పు

మాన్యం భూమి ఆక్రమణలను తొలగించి, స్వాధీనం చేసుకునేందుకు దేవాదాయ శాఖ అధికారులు కోర్టులో కేసులు నమోదు చేశారు. మూడు కేసులు వేయగా.. రెండు కేసుల్లో తీర్పు వచ్చింది. ఈ క్రమంలో ఆక్రమణదారులపై చర్యలకు రంగం సిద్ధం చేస్తున్నారు. దీనిపై దేవాదాయ శాఖ ఈవో హనుమంతరావు మాట్లాడుతూ చెన్నకేశవ ఆలయ భూమి ఆక్రమణలపై చర్యలు తీసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కోర్టులో మరో కేసు పెండింగ్‌లో ఉందని, ఆ తీర్పు వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో ఆక్రమణలు తొలగిస్తామని వివరించారు.

విద్యార్థులూ.. ప్రధానితో మాట్లాడతారా!

రఘురామ్‌నగర్ (సత్తెనపల్లి), నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే

పబ్లిక్ పరీక్షల ముందు విద్యార్థుల్లో ఉండే భయాలు, ఒత్తిడి, ఆందోళనను తొలగించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చ' కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారు. పండగ వాతావరణంలో పరీక్షలు రాసేలా పిల్లల్లో ప్రేరణ నింపుతున్నారు. విద్యార్థులు తమ సందేహాలు, అనుభవాలు, ప్రశ్నలు, పరీక్షలకు సన్నద్ధతతో పాటు వివిధ అంశాలపై నేరుగా ప్రధానమంత్రి నరేంద్రమోదీతో మాట్లాడే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోంది. వచ్చే నెలలో పరీక్షా పే చర్చ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులూ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నారు.

రిజిస్ట్రేషన్లకు ఆఖరు తేదీ : జనవరి 11, 2026

కార్యక్రమం నిర్వహించేది జనవరి 26, 2026

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు : 710

మొత్తం విద్యార్థుల సంఖ్య : 2,16,168

ఇంటర్మీడియట్ కళాశాలలు : 132

మొత్తం విద్యార్థులు 32,500

నరసరావుపేటలో విద్యార్థుల వివరాలు నమోదు చేస్తున్న ఉపాధ్యాయులు

❖ **కార్యక్రమం :** పరీక్షా పే చర్చ ❖ **ఎవరు అర్హులు :** 6 నుంచి 12 తరగతుల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు. ❖ **ప్రశ్న :** గరిష్ఠంగా 500 అక్షరాలకు మించకూడదు.

❖ **రిజిస్ట్రేషన్ ఇలా:** innovateinadia1.mygov.in వెబ్‌సైట్‌లో పార్టిసిపేట్ బటన్‌పై క్లిక్ చేసి విద్యార్థి, టీచర్, తల్లిదండ్రుల్లో ఒక ఆప్షన్ ఎంచుకోవాలి. చరవాణి లేదా ఈ-మెయిల్‌తో లాగిన్ అయి వివరాలు నమోదుచేయాలి.

❖ **ప్రతిభతో అవకాశం.. లేకున్నా గుర్తింపు :** వివరాలు నమోదు చేసిన తర్వాత తెరపై కనిపించే చిన్న మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రతిభ ఆధారంగా ప్రధాన మంత్రితో మాట్లాడే అవకాశం కల్పిస్తారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరికి ప్రశంసాపత్రాలు అందిస్తారు. విజేతలకు నేరుగా ప్రధానితో మాట్లాడే అవకాశం కల్పిస్తారు. వారికి ఎగ్జామ్ వారియర్స్ కిట్లను బహుమతిగా అందజేస్తారు.

పట్టణంలో పల్లెటూరు!

రచ్చబండలపై జనం కబుర్లు.. ఇళ్ల ముందు పాడి గేదెలు.. స్వేదం చిందించే రైతులు.. విశాల ఇంటి లోగిళ్లు.. వీటన్నింటిని చూస్తే ఇది ఏ పల్లెటూరో అనుకోవడం సర్వసాధారణం. సత్తెనపల్లి పట్టణంలోని వడ్డవల్లి ప్రాంతం పల్లెటూరును తలపించేలా ఉంటుంది. 12 నుంచి 18 వార్డుల పరిధిలోని వడ్డవల్లిలో సుమారు 2,400 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఆ ప్రాంతానికి వెళ్తే పల్లెటూరిలో ఉన్న అనుభూతి కలుగుతుంది. - న్యూస్‌టుడే, సత్తెనపల్లి

కోటప్పకొండ ఆలయ పాలకవర్గ సభ్యుల సంఖ్య పెంపు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కోటప్పకొండపై ఉన్న త్రికోటేశ్వరస్వామి ఆలయ పాలకవర్గ సభ్యుల సంఖ్యను పెంచుతూ దేవాదాయ శాఖ కమిషనర్ హరిజవహర్‌లాల్ బుధవారం నోటిఫికేషన్ జారీ చేశారు. పదకొండు మంది సభ్యులతో పాలకవర్గం ఏర్పాటు చేసేందుకు అక్టోబర్లో నోటిఫికేషన్ ఇచ్చారు. అయితే నిబంధనలు, ఆలయ వార్షిక ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని 13 మంది సభ్యులు, ప్రధాన అర్చకుడు ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా పాలక మండలి ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. తద్వారా మరి కొందరికి అవకాశం దక్కనుంది.

పగలే వెన్నెల ఉండదిక

వీధి దీపాలకు స్మార్ట్ మీటర్లు

నరసరావుపేట, న్యూస్‌టుడే: పట్టణాలు, గ్రామాల్లో చాలాచోట్ల పగలే విద్యుత్తు దీపాలు వెలుగుతూ కనిపిస్తుంటాయి. ఒకసారి వీధి దీపం ఆన్ అయితే మళ్లీ ఆఫ్ కాని పరిస్థితి చాలాచోట్ల ఉంటుంది. తద్వారా విద్యుత్తు వృథా అవుతుంది. పగలే వెన్నెల ఇక కనిపించకుండా సాంకేతిక పరిజ్ఞానంతో వృథాకు అడ్డుకట్ట వేసేందుకు ఏపీసీపీడీసీఎల్ చర్యలు తీసుకుంది.

సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రారంభిస్తున్న ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి

పల్నాడు, బాపట్ల జిల్లాల్లో నూతన పరిజ్ఞానాన్ని అమలు చేసేందుకు రంగం సిద్ధమైంది. వీధి దీపాలన్నింటికి స్మార్ట్ మీటర్లు అమర్చారు. వాటిని రాష్ట్ర, జిల్లా కార్యాలయాలకు అనుసంధానం చేశారు. వీధి దీపాల ఆన్ అండ్ ఆఫ్‌నకు వీధి దీపం వద్దకు సిబ్బంది వెళ్లాల్సిన అవసరం లేదు. కార్యాలయం నుంచే ఆన్ అండ్ ఆఫ్ చేయవచ్చు. సాయంత్రం 6 గంటలకు వీధి దీపాలన్నింటిని ఒకేసారి ఆన్ చేసేలా.. మరుసటిరోజు ఉదయం 6 గంటలకు ఆఫ్ చేసేలా సాంకేతిక పరిజ్ఞానానికి రూపకల్పన చేశారు. దీపాలకు స్మార్ట్‌మీటర్ల ఏర్పాటుతో విద్యుత్తు వృథాను అరికట్టే చర్యలను విజయవాడలో ప్రయోగాత్మకంగా అమలు చేశారు. అది విజయవంతం కావడంతో ఏపీసీపీడీసీఎల్ పరిధి అంతటా అమలుకు చర్యలు తీసుకున్నారు.

జిల్లా	స్మార్ట్ మీటర్లు
పల్నాడు	2,567
బాపట్ల	2,724
సీఆర్‌డీఏ	1,816

ఇక స్మార్ట్‌గా అంగన్‌వాడీ సేవలు

కార్యకర్తలు, సూపర్‌వైజర్లకు నూతన 5జీ ఫోన్లు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : మాతాశిశు సంరక్షణలో కీలకమైన అంగన్‌వాడీ కేంద్రాల సేవలు ఇక నుంచి స్మార్ట్‌గా మారనున్నాయి. యాప్‌సోపాలు, సర్వర్, సిగ్నల్ సమస్యలు తొలగిపోనున్నాయి. గత ప్రభుత్వంలో అంగన్‌వాడీలకు ఇచ్చిన 4జీ ఫోన్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోరే వివరాల్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయలేకపోతున్నామని, ముఖ ఆధారిత హాజరు నమోదు, టీహెచ్‌ఆర్ పంపిణీకి ఇబ్బందులు ఉన్నాయని అంగన్‌వాడీ కార్యకర్తలు కొన్నాళ్ల కిందట ఆందోళనలు చేశారు. క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీల సమస్యల్ని గుర్తించిన కూటమి ప్రభుత్వం వారికి 5జీ స్మార్ట్‌ఫోన్లు అందించేలా చర్యలు తీసుకుంది.

సామ్‌సంగ్ ఫోన్‌తోపాటు 64 జీబీ మెమొరీ కార్డు, డీసీ, బీసీ, అడాప్టర్, టెంపర్ గ్లాస్, పౌచ్‌లు అందించనుంది. ఇప్పటికే జిల్లాలోని తొమ్మిది ఐసీడీఎస్ కార్యాలయాలకు కొత్త ఫోన్లు చేరాయి.

జిల్లావ్యాప్తంగా 2,031 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, 67 మంది ఐసీడీఎస్ సూపర్‌వైజర్లకు తొలివిడతలో స్మార్ట్ ఫోన్లు అందించనున్నారు. రెండోవిడతలో సీడీపీవోలు, ఏసీడీపీలు, ఇతర పర్యవేక్షక అధికారులకు అందించే ఆలోచన చేస్తున్నారు. ప్రభుత్వం అందించిన స్మార్ట్ ఫోన్లతో అంగన్‌వాడీ కేంద్రాల సేవలు మరింత మెరుగవుతాయని ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

ప్రకృతి మెచ్చేలా.. పంట దక్కేలా

ఖరీఫ్‌లో 30 వేల ఎకరాల్లో వరి సాగు

భారీ వర్షాలు కురిసినా సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన వరి పంట నేలవాలదని.. ఎలాంటి తెగుళ్లు ఆశించవని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది విస్తృత ప్రచారం నిర్వహించారు. వారు చెప్పిన మాటలు మొంథా తుపాను తర్వాత నిజమయ్యాయని వ్యవసాయాధికారుల పరిశీలనలో తేలింది.

ఎన్జీవో కాలనీ (నరసరావుపేట), న్యూస్‌టుడే

జిల్లాలో ప్రకృతి సేద్యం చేసే రైతుల సంఖ్య పెరిగింది. కొంత దిగుబడి తగ్గినా. . స్థానికంగానే ఆయా ఉత్పత్తులకు గిరాకీ ఉండటంతో మంచి ధర లభిస్తోంది. జిల్లాలో 82 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయ విధానంలో వివిధ పంటల్ని సుమారు 40 వేల మంది కర్షకులు సాగు చేస్తున్నారు. ప్రస్తుత ఖరీఫ్‌లో 30 వేల ఎకరాల్లో వరి పంటను 15 వేల మంది సాగు చేశారు. బెల్లంకొండ, రాజుపాలెం, రొంపిచర్ల, ఈపూరు, నరసరావుపేట, యడ్లపాడు, ముపాళ్ల, నకరికల్లు తదితర మండలాల్లో వరి సాగు చేశారు.

బలమైన వేర్ల వ్యవస్థతో.. మొంథా తుపానుతో వేలాది ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లగా.. ప్రకృతి సేద్యం అనుసరించిన వారి పంట బాగుందని వ్యవసాయాధికారుల పరిశీలనలో తేలింది. ఈ విధానంలో పచ్చిరొట్ట పంటలు భూమిలో కలపడం ద్వారా సారం పెరుగుతుందని, నాట్లు వేసిన తరువాత బలమైన కాండం, వేర్ల వ్యవస్థ ఏర్పడుతుందని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమలకుమారి తెలిపారు. విపత్తులు ఉరిమినా, ఈదురుగాలులు వీచినా చేలు తట్టుకొని నిలబడతాయని వివరించారు.

భూ సమీకరణ ప్రక్రియ వేగవంతం

నేటి నుంచి రెవెన్యూ మేళాలు

అమరావతి, న్యూస్‌టుడే

రాజధాని అమరావతి మహానగర విస్తరణకు రెండో దశ భూసమీకరణకు ప్రభుత్వం కార్యాచరణ వేగవంతం చేసింది. ఏడు గ్రామాల్లో 16,666 ఎకరాలను తీసుకోనున్నారు. ఇటీవల మంత్రి నారాయణ అమరావతి మండలం యండ్రాయిలో పర్యటించి రైతులతో సమావేశమయ్యారు. ఎంత మేర భూములు అవసరం, ఏయే ప్రాజెక్టులు నెలకొల్పనున్నారు తదితర అంశాలను వివరించారు. రైతులు సానుకూలంగా స్పందించి భూములు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారు. అదే సమయంలో గ్రామసభల్లో రైతులు రెవెన్యూ సమస్యలపై ఏకరవు పెట్టారు. భూసమీకరణకు ముందే వాటిని పరిష్కరించేలా అధికారులు సమాయత్తమయ్యారు.

సిబ్బందికి అవగాహన.. గ్రామసభల్లో వచ్చిన సమస్యలే కాకుండా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించేందుకు అధికారులు రెవెన్యూ మేళాకు శ్రీకారం చుట్టారు. ఈ నెల 11 నుంచి 17 వరకు భూసమీకరణ గ్రామాలైన వైకుంఠపురం, పెదమద్దూరు, యండ్రాయి, కర్లపూడి గ్రామాల్లో మేళాలు నిర్వహించనున్నారు. ఇందుకు ప్రత్యేకంగా 30 మంది వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లను కేటాయించారు. వారికి ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి, ఏవో చంద్రారెడ్డి, తహసీల్దార్ డానియేలు రెండ్రోజులుగా సిబ్బందికి అవగాహన కల్పించారు. అదనపు సిబ్బంది 11 నుంచి గ్రామ సచివాలయాల్లో అందుబాటులో ఉండి రైతుల సమస్యలను అర్జీల రూపంలో తీసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. రైతుల పొలాలకు సంబంధించి భూసర్వే, అడంగల్, పట్టాదారు పాసు పుస్తకాలు, మ్యుటేషన్, భూమార్పిడి సమస్యలను వెంటనే పరిష్కరించనున్నట్లు అధికారులు తెలిపారు.

ఈనాంపై కసరత్తు.. వైకుంఠపురం, పెదమద్దూరు గ్రామాల్లో ఈనాం, సర్వీసు ఈనాం భూములున్నాయి. ఇవి దశాబ్దాలుగా పలువురి చేతులు మారి పట్టాదారు పాసుపుస్తకాలు కూడా తీసుకున్నారు. వాటిని 22ఏలో పెట్టడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఈ భూముల సమస్యల పరిష్కారానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. వైకుంఠపురంలో ఈనాం 359, సర్వీసు ఈనాం 389, పెదమద్దూరులో ఈనాం 91, సర్వీసు ఈనాం 37 ఎకరాలు ఉన్నాయి.

పేటకు అరకు కాఫీ వచ్చేస్తోంది!

మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా డీఆర్‌డీఏ అధికారులు నరసరావుపేట మండలం జొన్నలగడ్డకు చెందిన ఒకరు, శావల్యాపురానికి చెందిన మరొకరితో అరకు కాఫీ షాపులు ఏర్పాటు చేయిస్తున్నారు. జిల్లా కేంద్రం నరసరావుపేట ఆర్టీసీ బస్టాండు, కలెక్టర్ కార్యాలయం సమీపంలో వీటిని ఏర్పాటు చేస్తారు. ఇందుకు ఇప్పటికే కంటైనర్లు తెచ్చి ఉంచారు. మాచర్ల, పిడుగురాళ్ల, చిలకలూరిపేటలోనూ కాఫీ షాపుల ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు పంపించారు. ఈ నెలాఖరుకు ప్రారంభం.. అరకు కాఫీని ప్రజలకు అందించాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని, అందులో భాగంగా నరసరావుపేటలో నేటివ్ అరకు కాఫీ షాపులు ఏర్పాటు చేస్తున్నామని డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి తెలిపారు. ఒక్కో షాపు రూ.12 లక్షలతో ఏర్పాటు చేస్తున్నామని, 35 శాతం రాయితీ ఉంటుందన్నారు. నరసరావుపేటలో రెండు షాపులు ఈ నెలాఖరుకు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

ఆర్టీసీ బస్టాండ్ వద్ద దుకాణం ఏర్పాటుకు తెచ్చిన కంటైనర్

\- న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్

ఎస్సై సమందర్‌వలీ విధుల నుంచి తొలగింపు?

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: ఎస్సై సమందర్‌వలీని విధుల నుంచి తొలగించినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. మొన్నటివరకు మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి ఎస్సైగా పనిచేశారు. పలు ఆరోపణలు రావడంతో ప్రస్తుతం వీఆర్‌లో ఉన్నారు. గతంలో ప్రకాశం జిల్లా కనిగిరిలో బాలికపై అత్యాచారం చేసిన ఘటనలో ఇతనిపై పోక్సో కేసు నమోదైంది. గుంటూరులో ఎస్సైగా పనిచేస్తున్నప్పుడు ఓ మహిళను భూవ్యవహారంలో మోసం చేశారు. భూములు కొనుగోలు చేయించినట్లు నకిలీ డాక్యుమెంట్లు ఇచ్చి రూ.లక్షల్లో మోసగించారు. ఆమె కుమారుడు విదేశాల నుంచి వచ్చిన తర్వాత భూ మోసం వెలుగుచూసింది. దీనిపై గుంటూరులో కేసు నమోదైంది. ఈ రెండు కేసులపై విచారణ చేపట్టగా మోసం చేసినట్లు నిరూపణ కావడంతో సమందర్‌వలీని విధుల నుంచి తొలగించినట్లు తెలిసింది. అయితే ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రావాల్సి ఉందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.

బాలలు భళా

కోలాటం ఆడుతూ..

విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో అమరావతి బాలోత్సవం ఉత్సాహంగా కొనసాగుతోంది. రెండో రోజు బుధవారం ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు సందడి చేశారు. చిత్రలేఖనం పోటీల్లో సృజన చాటారు. మరో వేదికపై తెలుగు భాష ఔన్నత్యం, గొప్పతనాన్ని ఆవిష్కరించారు. బృందాలుగా ఏర్పడి లయబద్ధంగా కోలాటం ఆడుతూ ఆకట్టుకున్నారు. జానపద నృత్యాలతో అలరించారు. - న్యూస్‌టుడే, విజయవాడ సిటీ

ఆకట్టుకున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

తొలిరోజు సజావుగా టెట్

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఏపీ టెట్ బుధవారం ప్రారంభమైంది. నరసరావుపేటలోని 4 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు సాగాయి. తొలిరోజు 530 మంది అభ్యర్థులకు గాను 491 మంది హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను డీఈవో చంద్రకళ, సహాయ కమిషనర్ హుస్సేన్ తనిఖీ చేశారు. అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించామని డీఈవో తెలిపారు. పరీక్షలు నిర్వహించే కేంద్రాలకు ఎంఈవోలను సూపరింటెండెంట్లుగా నియమించామన్నారు.

పిల్లల ఆరోగ్యం పదిలమేనా..?

నిర్ధారణకు పరీక్షలు

నేటి బాలలే రేపటి పౌరులు. వారు ఆరోగ్యంగా ఉంటేనే బలవర్ధక భారతం రూపుదిద్దుకుంటుంది. రక్తహీనత, పోషకాహార లోపం, జన్యుపరమైన సమస్యలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాల్యం సతమతమవుతోంది. ఈ నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పదిలంగానే ఉందా? లేదా? అని గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. నాలుగు అంశాల పరీక్షలతో చిన్నారులు, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను నిర్ధారిస్తోంది. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సకాలంలో మెరుగైన చికిత్స అందించేలా ప్రణాళికలు రూపకల్పన చేసింది.

సత్తెనపల్లి, పిడుగురాళ్ల, న్యూస్‌టుడే

రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమం(ఆర్‌బీఎస్‌కే)లో భాగంగా చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్నారు. ప్రధానంగా నాలుగు రకాల వ్యాధులకు(4డి) పరీక్షలు చేస్తున్నారు. పుట్టుకతో వచ్చే లోపాలు, బాల్యంలో వ్యాధులు, పోషకాహార లోపాలు, ఎదుగుదల లోపం సమస్యలను గుర్తిస్తున్నారు.

సమగ్ర పరీక్షలు.. పద్దెనిమిదేళ్లలోపు బాలబాలికలు వైద్యాధికారుల పర్యవేక్షణలో పరీక్షలు చేస్తున్నారు. ఏఎన్ఎంలు, మిడ్ లెవల్ ప్రొవైడర్లు విద్యార్థుల వద్దకు వెళ్లి రక్తహీనత, ఎత్తు, బరువు, కంటి చూపు, వినికిడి పరీక్షలు, మానసిక రుగ్మతలు, దంత సమస్యలు, కాలానుగుణ, చర్మ సంబంధిత వ్యాధులకు పరీక్షలు చేస్తున్నారు. తల వెంట్రుకల నుంచి కాలి గోటి వరకు స్క్రీనింగ్ చేసి ఆ వివరాలను ఏపీ హెల్త్ యాప్‌లో నమోదు చేస్తున్నారు. పిల్లల్లో గుర్తించిన వ్యాధుల తీవ్రతను బట్టి వారిని సామాజిక వైద్యశాలలు, ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రులకు పంపేలా చర్యలు తీసుకుంటున్నారు.

చిన్నారి బరువు తూస్తున్న ఆరోగ్య సిబ్బంది

ప్రత్యేక శ్రద్ధ అవసరం.. పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపించాలని ఆర్‌బీఎస్‌కే జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రాజరాజేశ్వరి సూచించారు. రక్తహీనత, పోషకాహార లోపం, కంటి చూపు, వినికిడి, దంత సమస్యలు, శారీరక.. మానసిక రుగ్మతుల్ని స్క్రీనింగ్‌తో గుర్తిస్తున్నామన్నారు. కొందరు పిల్లల్లో దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు బయటపడుతున్నాయని తెలిపారు.

విద్యాలయాలు	సంఖ్య	విద్యార్థుల సంఖ్య	పరీక్షలు చేసింది	ఆరోగ్యంగా ఉన్నవారు	సమస్యలతో బాధపడేవారు
పాఠశాలలు	1,583	1,72,305	1,03,156	41,371	19,009
అంగన్‌వాడీ కేంద్రాలు	2,031	1,60,235	1,36,251	35,270	21,790

ఏకోపాధ్యాయ బడులు 361

ఏవైనా కారణాలతో బడికి గురువు రాకుంటే విద్యా శాఖ ప్రత్యామ్నాయాల్ని యుద్ధప్రాతిపదికన ఏర్పాటుచేయాల్సిన దుస్థితి జిల్లాలో ఉంది. జిల్లాలో ఏకోపాధ్యాయ బడులు 361 ఉన్నాయి. పది మందిలోపు విద్యార్థులున్న పాఠశాలలకైతే ఒకే గురువున్నా బోధనకు ఇబ్బందులు ఉండవు. అదే 20, 30 మంది.. ఆపై విద్యార్థులున్నచోట సమస్యలు తలెత్తుతున్నాయి. జిల్లాలో అత్యధికంగా బొల్లాపల్లి, చిలకలూరిపేట, నరసరావుపేట మండలాల్లోని 24 చొప్పున బడుల్లో ఏకోపాధ్యాయుడు ఉన్నారు. నూజండ్లలో 20, అమరావతిలో 17, అచ్చంపేటలో 17, మాచర్లలో 16, సత్తెనపల్లిలో 16, రొంపిచర్ల, పెదకూరపాడు మండలాల్లో 15 పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడి సేవలందిస్తున్నారు. మెగా డీఎస్సీతో కొన్ని ఏకోపాధ్యాయ బడుల్లో బోధన సమస్యలు తీరుస్తాయని భావించినా ఖాళీల భర్తీలో వాటికి ప్రాధాన్యం ఇవ్వలేదు. ఏకోపాధ్యాయ బడుల్లో బోధనాపరమైన ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంఈవోలు తెలిపారు.

ఫణిదం ఎంపీపీఎస్(ఎల్‌ఈ)లో బోధన

\- న్యూస్‌టుడే, సత్తెనపల్లి, అచ్చంపేట

(c) eenadu

దివ్యాంగులకు ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతుల అవసరాల దృష్ట్యా వారికి ప్రత్యేక వసతులు, సమయం కేటాయించి వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి నెలా నాలుగో శనివారం కలెక్టరేట్‌లో ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహిస్తామని, దానిని వినియోగించుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా పిలుపునిచ్చారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నేపథ్యంలో స్థానిక కోడెల శివప్రసాద్ క్రీడా ప్రాంగణంలో విభిన్న ప్రతిభావంతుల కోసం బుధవారం నిర్వహించిన క్రీడా పోటీల కార్యక్రమ ప్రారంభంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరుకాగా.. ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్ పర్సన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో రెండేళ్ల పాటు దివ్యాంగుల సంక్షేమశాఖకు డైరెక్టర్‌గా పనిచేయడం వల్ల దివ్యాంగుల సంక్షేమం తనకు ప్రాధాన్యత అంశంగా మారిందన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న కలెక్టర్ కృతికాశుక్లా, గోనుగుంట్ల, జిల్లా ఏడీ దుర్గాబాయి తదితరులు

దిగువ అంతస్తులోనే ఇళ్లు.. జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు టిడ్కో ఇళ్లను గ్రౌండ్ ఫ్లోర్‌లోనే మంజూరయ్యేలా చూస్తామని కలెక్టర్ తెలిపారు. ఎవరికీ మంజూరు చేయని టిడ్కో ఇళ్లలో విభిన్న ప్రతిభావంతులకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. క్రీడల్లో రాణించిన దివ్యాంగులకు జాతీయ స్థాయి, పారా ఒలింపిక్స్ వంటి అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సహకారం అందిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విభిన్న ప్రతిభావంతులకు ఇచ్చిన వరాలు సరిగా అమలయ్యేలా చూస్తామన్నారు. వీరి కోసం ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

భారీ ర్యాలీ.. ఇంద్రధనుస్సు పేరుతో ముఖ్యమంత్రి వరాలు ప్రకటించినందుకు విభిన్న ప్రతిభావంతులు పట్టణంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చంద్రబాబు చిత్రపటానికి ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల సంఘం అధ్యక్షుడు పూదోట సునీల్ తదితరులు పాలాభిషేకం నిర్వహించారు.

SATTENAPALLE MUNICIPALITY : SATTENAPALLE
e-Procurement Tender Notice
Tender Notice No.25/2025-26/E1/SAPMPLTY, Dt.10-12-2025

1	No.of works	10 Nos
2	Total Value of Works	53.55 Lakhs
3	Bid Document Download Starting Date	11/12/2025 11:00AM
4	Bid Document Download End Date	26/12/2025 1:00PM
5	Last Date & Time for receipt of bids	26/12/2025 2:00PM
6	Bid Opening Date	26/12/2025 3:00PM

Further details can be seen @ e-Procurement market place at **www.tender.apeprocurement.gov.in**

Sd/- Commissioner, SATTENAPALLE MUNICIPALITY : SATTENAPALLE

పల్లెటూరి యువత.. ఆటల్లో సత్తా

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే

వారంతా పల్లెటూరి యువకులు. చిన్నప్పటి నుంచి ఆటలంటే మక్కువ. పాఠశాల స్థాయి నుంచే సాఫ్ట్‌బాల్ పోటీల్లో సత్తా చాటుతున్నారు. నిత్యం సాధన చేస్తూ ఆటలో నైపుణ్యాన్ని పెంచుకుంటున్నారు. రాష్ట్ర, జాతీయ పోటీల్లో బంగారు పతకాలు సాధించి జిల్లా ఖ్యాతిని దేశ నలుమూలలకు చాటుతున్నారు. ఈనెల 14 నుంచి 18వ తేదీ వరకు పశ్చిమబెంగాల్ రాష్ట్రం దత్తపులియలో జరిగే జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర పురుషుల జట్టు సభ్యులు పట్టణంలోని స్కాలర్స్ డిగ్రీ కళాశాల ఆవరణలో శిక్షణ పొందారు. కోచ్ వెంకట్రావు మెలకువలు నేర్పారు. రాష్ట్రానికి బంగారు పతకం సాధిస్తామని జట్టు సభ్యులు ధీమాతో ఉన్నారు.

18 బంగారు పతకాలు

మా ఊరు మామిళ్లపల్లి. ఎనిమిదో తరగతి నుంచి సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ ఆటల్లో సాధన చేస్తున్నా. 15 ఏళ్లుగా సాఫ్ట్‌బాల్ ఆటను రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆడుతున్నా. మొత్తం 21 మెడల్స్ వచ్చాయి. అందులో 18 బంగారు పతకాలు సాధించా. నాగార్జున విశ్వవిద్యాలయం సాఫ్ట్‌బాల్ జట్టులో పదిసార్లు ఆడాను. పశ్చిమ బెంగాల్‌లో జరిగే పోటీల్లో ఆంధ్ర జట్టు కెప్టెన్‌గా వ్యవహరించనున్నా. సాఫ్ట్‌బాల్‌కు కోచ్ లేరు. వారిని నియమిస్తే మరిన్ని పతకాలు వస్తాయి. **- టైసన్‌బాబు**

అంతర్జాతీయ పోటీలకు ఎంపిక

నాది తుమ్మలచెరువు. పల్నాడు జిల్లాలో పోలీసు కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నా. చిన్నప్పటి నుంచి ఆటలంటే ఇష్టం. పీడీ నరసింహారెడ్డి ప్రోత్సాహంతో సాఫ్ట్‌బాల్‌ను 2009 నుంచి నేర్చుకుంటున్నాను. 19 స్టేట్‌మీట్‌లు ఆడాను. 11 బంగారు పతకాలు వచ్చాయి. జాతీయ స్థాయిలో ఏడుసార్లు పోటీల్లో పాల్గొన్నా. థాయిలాండ్‌లో జరిగే అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యాను. ఆర్థిక కారణాలతో ఆ పోటీల్లో పాల్గొనలేకపోయా. **- అనిల్ కుమార్**

జట్టు గెలుపునకు కృషి

నాది విజయనగరం జిజిల్లా కువారిపేట గ్రామం. డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్నా. పదేళ్ల నుంచి సాఫ్ట్‌బాల్ ఆట ఆడుతున్నా. 31 స్టేట్‌మీట్‌లు ఆడి 25 పతకాలు సాధించాను. జాతీయస్థాయి పోటీల్లో 18 సార్లు పాల్గొని 14 పతకాలు సాధించాం. రాష్ట్ర సీనియర్ పురుషుల జట్టుకు ఎంపికైన వారికి పదిరోజులు పిడుగురాళ్ల, అంతకు ముందు గుంటూరులో శిక్షణ ఇచ్చారు. నిత్యం జట్టు సభ్యులు పదిగంటలు కఠోర సాధన చేశాం. రాష్ట్ర జట్టు గెలుపునకు కృషి చేస్తాం. **- ఎం.దుర్గాప్రసాద్**

కఠోర సాధన చేస్తున్నాం

నాది శ్రీకాకుళం. బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నా. ఓ వైపు చదువుతూనే.. మరో వైపు ఆటల పోటీల్లో పాల్గొంటున్నా. ఏడేళ్లుగా పన్నెండు స్టేట్‌మీట్‌లు ఆడాను. నాలుగుసార్లు పతకాలు వచ్చాయి. మూడుసార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నా. ప్రస్తుత జట్టు కూర్పు బాగుంది. అందరూ సీనియర్ జట్టు సభ్యులే. కఠోర సాధన చేస్తున్నాం. బంగారు పతకం సాధిస్తామనే నమ్మకం ఉంది. **- శివరామకృష్ణ**

పీబీసీకి 520 క్యూసెక్కుల నీరివ్వాలి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : పెదనందిపాడు బ్రాంచి కెనాల్ (పీబీసీ)కు 520 క్యూసెక్కుల నీరు వెంటనే విడుదల చేయాలని ఆ కాలువ పరిధిలోని 22, 21 డీసీ కమిటీ ఛైర్మన్లు కల్లూరి కుసుమ, నెల్లూరి రామారావు డిమాండ్ చేశారు. చిలకలూరిపేటలోని ఎన్నెస్పీ కార్యాలయం వద్దకు వారు బుధవారం ఆయకట్టు రైతులతో కలిసి వచ్చి డీఈ పులి మల్లికార్జునరావును కలిసి పరిస్థితిని వివరించారు. నల్లబర్లీ పొగాకు రైతులు తీవ్రంగా నష్టపోవడంతో పాటు శనగకు ధర లేకపోవడంతో పీబీసీ ఆయకట్టు పరిధిలోని 53వేల ఎకరాల్లో ఎక్కువమంది మొక్కజొన్న సాగు చేశారన్నారు. మొక్కజొన్న పూర్తయ్యే వరకు 3 దఫాలుగా నీరు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అయితే ప్రస్తుతం జీబీసీ నుంచి పీబీసీకి కాలువకు ముప్పాళ్ల వద్ద 520 క్యూసెక్కుల నీరు ఇవ్వాల్సి ఉంటే 350 నుంచి 370 క్యూసెక్కుల మాత్రమే ఇస్తున్నారన్నారు. అవి 41 కి.మీ. దూరం ప్రవహించి అక్కడ నుంచి అన్నపర్రు, మల్లాయపాలెం, కాకుమాను మేజర్లకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. చివరికి చేరేసరికి 100 క్యూసెక్కులు కూడా లేకపోవడంతో మొక్కజొన్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డీఈకి వివరించారు. 22డీసీ కమిటీ వైస్ ఛైర్మన్ మండవ శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంటనే నీటి సరఫరా పెంచకపోతే రైతులంతా ఎన్నెస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కల్లూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వెంటనే నీటిని విడుదల చేయాలని కోరారు.

ఎన్నెస్పీ డీఈ మల్లికార్జునరావుతో మాట్లాడుతున్న డీసీ ఛైర్మన్లు కల్లూరి కుసుమ, రామారావు

ప్రతి కుటుంబం నుంచి పారిశ్రామికవేత్త రావాలి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని ప్రతి కుటుంబం నుంచి పారిశ్రామికవేత్త రావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ కృతికాశుక్లా అన్నారు. జిల్లా పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం ఆలోచనలకు అనుగుణంగా వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానాన్ని విజయవంతం చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. సింగిల్‌డెస్క్ ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులకు వేగంగా మంజూరు చేయాలన్నారు. అలాగే పీఎంఈజీపీ ద్వారా వచ్చిన దరఖాస్తులను బ్యాంకర్లకు పంపాలని చెప్పారు. ఆర్‌ఏఎంపీ కార్యక్రమాలను ప్రతి నియోజకవర్గంలో నిర్వహించాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమలకు సంబంధించిన రాయితీ క్లెయిమ్‌లకు రూ.8.68 కోట్లు మంజూరు చేశారు. ఏపీఐఐసీ అధికారి నవీన్, డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు, ఉద్యానశాఖ అధికారి వెంకట్రావు తదితరులు సమావేశంలో ఉన్నారు

ముక్త్యాలరాజా కృషితోనే సాగర్ ప్రాజెక్టు నిర్మాణం

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: శ్రీరాజా వాసిరెడ్డి రామగోపాల కృష్ణ మహేశ్వర ప్రసాద్ (ముక్త్యాలరాజా) కృషి లేకపోతే నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం సాధ్యమయ్యేది కాదని సాగర్ ప్రాజెక్టు గేట్స్ డీఈ శ్రీకాంత్ అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాలతో బుధవారం విజయపురిసౌత్‌లో కూటమి నేతలు, ప్రాజెక్టు అధికారులు ముక్త్యాలరాజా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఈ మురళీధర్, తెదేపా నాయకుడు బొజ్జ వెంకటేశ్వర్లు, జనసేన నాయకుడు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

రాజా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

575.90 అడుగులకు చేరిన నీటిమట్టం.. నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం బుధవారం సాయంత్రం 7 గంటలకు 575.90 అడుగులకు చేరింది. ఇది 271.3763 టీఎంసీలకు సమానం. శ్రీశైలం నుంచి 50,623 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

13న డబుల్స్ ఓపెన్ షటిల్ టోర్నమెంట్

గణపవరం(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల మండలం గణపవరం సీఆర్ కళాశాల ఇండోర్ స్టేడియంలో ఈనెల 13న ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల స్థాయితో పాటు చిలకలూరిపేట నియోజకవర్గ స్థాయిలో రెండు విభాగాల్లో డబుల్స్ ఓపెన్ షటిల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సీఆర్ కళాశాల షటిల్ అసోసియేషన్ పర్యవేక్షిస్తారన్నారు. పోటీలను కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు ప్రారంభిస్తారన్నారు. ఉమ్మడి జిల్లాల స్థాయిలో విజేతలైన వారికి ప్రథమ బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి రూ.7వేలు అందజేస్తారన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ రూ.8వేలు, తృతీయ బహుమతి రూ.6వేలు, చతుర్థ బహుమతి రూ.4వేలు అందజేస్తున్నారు. వివరాలకు ఫోన్ నెం: 8886564747ను సంప్రదించాలన్నారు.

యూనియన్ బ్యాంక్ Union Bank of India
చిలకలూరిపేట బ్రాంచి-00771
ఫోన్: 8375889234
Email : ubin0800775@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇ-వేలం తేది మరియు సమయం: 30-12-2025 ఉ. 12.00 గం.ల నుండి సా. 5.00 గం.లు (10 ని.ల అపరిమిత స్వయం పొడిగింపుతో)

స్థిరాస్తి వివరములు

సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: సర్కారు డొంక, దక్షిణం: పచ్చవ వాణి భూమి, పడమర: మాలెంపాటి నరసింహారావు, ఉత్తరం: మాలెంపాటి రామచంద్రరావు వగైరాల భూమి.

(గమనిక: పైన తెలిపిన షెడ్యూలు ఆస్తి బ్యాంక్ యొక్క నిర్మాణాత్మక స్వాధీనంలో కలదు.)

రిజర్వుధర : రూ.1,37,90,000/- ధరావత్తు సొమ్ము : రూ.13,79,000/- బిడ్ పెంపుదల : రూ.1,38,000/-

విక్రయమునకు సంబంధించిన నియమ నిబంధనల వివరములకు దయచేసి బ్యాంక్ సంబంధించిన లింక్ www.unionbankofindia.co.in/https://baanknet.com ను దర్శించగలరు.

ప్రదేశం: చిలకలూరిపేట, తేది: 10-12-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిలకలూరిపేట బ్రాంచి, పల్నాడు జిల్లా.

పొక్లెయిన్‌పై విరిగిపడిన కొండ చరియలు

ఝార్ఖండ్ వాసికి తీవ్ర గాయాలు

నకరికల్లు, న్యూస్‌టుడే: నకరికల్లు మండలం త్రిపురాపురం గ్రామ పరిధిలోని కొండలను తొలిచి భారీగా మట్టి తరలిస్తున్నారు. 10 పొక్లెయిన్లు, 50 టిప్పర్లు, 150 మంది కార్మికులతో తవ్వకాలు చేస్తున్నారు. బుధవారం మట్టి తవ్వుతుండగా కొండ చరియలు విరిగి పొక్లెయిన్‌పై పడ్డాయి. దీంతో డ్రైవర్, ఝార్ఖండ్‌కు చెందిన హన్సోర్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని వెంటనే నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు. మట్టి తవ్వకాలపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. 15 ఎకరాల్లో తవ్వకాలకు 2017 మైనింగ్ అధికారులు అనుమతులు ఇచ్చారు. కొండర హద్దులు దాటి రాత్రి, పగలు తేడా లేకుండా మట్టి రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పోలీసుల అదుపులోనే నిందితులు

ఆ రోజు కారు నడిపింది వెంకటనాయుడే

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, చిలకలూరిపేట (గ్రామీణ): చిలకలూరిపేట బైపాస్ రహదారిలో ప్రమాదానికి కారకులైన ఐదుగురు నిందితులు పోలీసుల అదుపులోనే ఉన్నట్లు తెలిసింది. నకరికల్లు మండలం నర్సింగపాడుకు చెందిన భానుప్రకాశ్ ఆ రోజు ఘటనలో లేనట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన సమయంలో కారు నడిపింది వెంకటనాయుడేనని పోలీసుల విచారణలో తేలింది. ప్రమాదం జరిగిన మరుసటి రోజే నిందితులంతా పోలీసుల అదుపులోకి వచ్చారు. చిలకలూరిపేట గ్రామీణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదై ఉంది. నిందితుల వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేశారు. మరో కారును తప్పుడు నంబరు ప్లేటుతో వినియోగించినట్లు తేలింది.

రాష్ట్ర ఉన్నతే లక్ష్యంగా లోకేశ్ పర్యటన

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ఆర్థిక ప్రగతి, యువతకు ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా మంత్రి లోకేశ్ అమెరికా పర్యటన సాగుతోందని తెదేపా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ తెలిపారు. రాష్ట్రాన్ని సాంకేతిక రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రంలో డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పటిష్ఠం చేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఇప్పటికే విశాఖ సదస్సు ద్వారా రూ.13లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. వచ్చే ఎన్నికల నాటికి 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. వైకాపా నేతలు ఏపీ బ్రాండ్‌పై దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.

ఓటు విలువ తెలుసుకో.. నాయకుడిని ఎన్నుకో!

ఎన్నిక ప్రక్రియ పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

ఓటు వేస్తున్న విద్యార్థి

ఈ చిత్రాల్లో విద్యార్థిని, విద్యార్థులు పోలింగ్ అధికారులుగా, ఓటర్లుగా తమ పాత్రలు చక్కగా పోషించి చూపరులను అబ్బురపరిచారు. మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకుని బొల్లాపల్లి మండలం బండ్లమోటు జడ్పీ పాఠశాల విద్యార్థులకు ప్రజాస్వామ్యం, హక్కులు - బాధ్యతలు అనే అంశాలపై పూర్తి అవగాహన కల్పించినట్లు ప్రధానోపాధ్యాయురాలు జి.బ్యూలా హోసన్నా తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులందరికీ ఓటు హక్కు కల్పించి విద్యార్థి నాయకుల ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పాఠశాల విద్యార్థి నాయకుడిగా ఎం.హనుమాన్ నాయక్ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ ప్రక్రియను ఉపాధ్యాయులు చంద్రజిత్ యాదవ్, పవిత్ర, ప్రకాష్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, బొల్లాపల్లి**

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూపు, GNT, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 91540 85588, 91549 35588

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

ప్రైడ్ ప్రోజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16ఎ|| ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ. రోడ్‌ఫేసింగ్ CRDA, RERA 50% బ్యాంక్ లోన్, గ|| 21500/- Hyma Prasad ✆ 9959645468

గుంటూరు, పేరేచర్ల NRI ITకాలేజి ప్రక్కన ORR కి మధ్య APCRDA ప్లాట్లుకలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

WANTED

GENERAL

గుంటూరులో ప్లే స్కూల్ కోసం డూప్లెక్స్ లేదా 500 గజాలు ఉన్న Independent House ఇల్లు లీజ్‌కు కావలెను. Cell: 9667899196

TO LET

TRIPLEX VILLA
Luxury A Type 4 BHK Villa for Rent and available in Premium Gated Community Raintree Park. Opp Nagarjuna University.
9848112678

JOBS

Panini Granites Pvt. Ltd., Guntur - Vacancies A reputed Granite Export Unit invites applications for the following positions: 1. Accounts 2. Marketing & Blocks Marking 3. Quality Supervisor Eligibility: Any Graduate, 0-3 years experience Salary: Rs.15,000 - Rs.25,000 Send CV to: contact@paninigranites.com Contact: 8008511287

Wanted exp female Telecallers in educational consultancy in lakshmipuram, Guntur. Sal:10 to 15k. Qual: Degree. 90529 75353.

Jayalakshmi Nexa Hiring for Autonagar Guntur. Good opertunity for Freshers / Experienced. Whatsapp: 91007 87054.

కావలెను: Vicks & Tide కంపెని నందు పనిచేయుటకు Sales Executives & Delivery Boys ★ Location: Guntur & Sattenapalli ★ Attractive Salary + Incentives. ✆ 97051 23436, 95812 34542.

గుంటూరు, లక్ష్మీపురం నందు క్రొత్తగా ప్రారంభించిన బోటిక్ నందు పనిచేయుటకు Sitching వర్క్ వచ్చిన లేడీస్ కావలెను. 80192 08772.

ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో రైతుల వద్ద వారు పండించిన సరుకు కొని లారీలలో లోడింగ్ చేయించుటకు ఫీల్డ్ స్టాఫ్ కావలెను . 77310 66066

30-65Yrs బ్యాంక్ అనుబంధ సంస్థలో జీతం+Inc 35వేలు టీంమేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్. Q:10th, డిగ్రీ. రిటైర్డ్ బిజినెస్ ఇన్సూరెన్స్ ఏజంట్స్ మ్యూచువల్‌ఫండ్స్. నోటార్గెట్. ✆90524 70111

SHO కు MLT, DMLT,BSc - MLT, ANM, GNM లు కావలెను. జీతం 8-10 వేలు. సంప్ర: SHO, 2/1 బ్రాడీపేట, గుంటూరు. ✆: 98483 91212.

రఘు రామ్ క్లినిక్, బ్రాడీపేట, గుంటూరు నందు పని చేయుటకు అనుభవమున్న ల్యాబ్ టెక్నీషియన్స్, ల్యాబ్ శాంపిల్ బాయ్స్, కావలెను 95508 92787.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5 % జి.ఎస్.టి. అదనం

మంగళగిరిలో కొత్తగా ప్రారంభించిన భారత పెట్రోలియం బంకులో పనిచేయుటకు పంపు గర్ల్స్ మరియు స్వీపర్స్ కావలెను. ఫోన్ : 98495 82369.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50) టెలీకాలర్స్ (10) DDOలు (10) కావలెను. 99920 82456.

SECURITY GUARDS

సెక్యూరిటిగార్డులు కావలెను. నరసరావుపేటలో 30రోజులు పనిచేయుటకు. రోజుకి రూ|| 550/- . ఏజ్: 20-50. ✆ 80994 44758/ 63012 23697.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

ఎదురెదురుగా వాహనాలు ఢీకొని వ్యక్తి దుర్మరణం

అచ్చిబాబు (పాత చిత్రం)

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: నూజండ్ల మండలం పాత చెరువు కొమ్ముపాలెంకు చెందిన ఈదర అచ్చిబాబు (42) వ్యవసాయంతో పాటు ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు. వినుకొండలో ఆటోకు మరమ్మతులు చేయించుకుని స్వగ్రామం వెళ్తుండగా శ్రీశైలం నుండి విజయవాడ వెళ్తున్న టెంపో వాహనం చీకటిగలపాలెం వద్ద ఎదురుగా ఢీకొంది. ఈ ప్రమాదంలో అచ్చిబాబు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలిసి ప్రమాద స్థలానికి వెళ్లిన పోలీసులు మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి మృతి చెందడంతో వారు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ ప్రభాకర్ తెలిపారు.

ఉరేసుకుని వివాహిత బలవన్మరణం

హత్య కేసులో భర్త, తల్లి అరెస్టు కావడమే కారణం?

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట పెద్దచెరువుకు చెందిన త్రోవగుంట శ్రీలక్ష్మి (35)కి, అదే ప్రాంతానికి చెందిన బాల సుబ్రహ్మణ్యాచారితో 15 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి సంతానం కలగలేదు. కొన్నినెలల క్రితం తనకు పరిచయమైన కొండలరావుపేటకు చెందిన పెద్దబాజీతో ఆమె సన్నిహితంగా మెలిగేది. విషయం తెలుసుకున్న ఆమె భర్త అతనిపై కక్ష పెంచుకున్నాడు. దీంతో గత నెల 24న ఎస్‌ఆర్‌కేటీ కాలనీకి వెళ్తున్న పెద్దబాజీని అత్త (మృతురాలి తల్లి) రాంబాయమ్మతో కలిసి కత్తితో దాడి చేసి హత్య చేశాడు. ఈ కేసులో సుబ్రహ్మణ్యాచారి, రాంబాయమ్మను కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు. తల్లి, భర్త తన కారణంగానే జైలుకు వెళ్లారని మనస్తాపంతో పెద్దచెరువులోని తన సోదరుడి ఇంట్లో రేకుల షెడ్డుకున్న ఇనుప రాడ్డుకు చున్నీతో ఉరేసుకుని శ్రీలక్ష్మి ఆత్మహత్యకు పాల్పడింది. దీనిపై ఆమె సోదరుడు రెండో పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అయ్యప్ప భక్తుడి మృతి

చక్రవర్తి (పాత చిత్రం)

దాచేపల్లి, న్యూస్‌టుడే: శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప మాలధారి మృతి చెందాడు. శంకరాపురం గ్రామానికి చెందిన సమ్మెట చక్రవర్తి (40) 41 రోజుల దీక్షను పూర్తి చేసి, గత సోమవారం ఇరుముడితో బస్సులో శబరిమలకు పయనమయ్యాడు. మంగళవారం అర్ధరాత్రి బస్సులో ప్రయాణిస్తుండగా ఛాతిలో నొప్పి రావడంతో కుప్పకూలి అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. అతడి మరణ వార్త విన్న బంధువులు శోకసంద్రంలో మునిగారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

కౌలు రైతు ఆత్మహత్య

కృష్ణనాయక్ (పాత చిత్రం)

వెల్దుర్తి, న్యూస్‌టుడే: అప్పులబాధ తాళలేక కౌలు రైతు బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల సమాచారం మేరకు.. కొత్తపుల్లారెడ్డిగూడేనికి చెందిన రైతు బాణావత్ కృష్ణనాయక్ (41) మూడేళ్ల నుంచి అయిదెకరాల పొలం కౌలుకు తీసుకుని పంటలు సాగుచేశాడు. మిరపలో తెగుళ్లతో సుమారు రూ.8 లక్షల నష్టం వాటిల్లింది. అప్పులు తీర్చే దారిలేక బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకున్నాడు. కౌలు రైతుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

గురజాల సబ్‌డివిజన్‌లో 144 సెక్షన్ అమలు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: వెల్దుర్తి మండలంలో జంట హత్యల కేసులో నిందితులైన పిన్నెల్లి సోదరులు గురువారం కోర్టులో లొంగిపోనున్న నేపథ్యంలో గురజాల సబ్‌డివిజన్ పరిధిలో 144 సెక్షన్, 30 పోలీసు యాక్ట్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. గుండ్లపాడుకు చెందిన జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావుల హత్య కేసులో ఏ6 పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏ7 పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిల ముందస్తు బెయిల్ రద్దు చేస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో వారిద్దరూ మాచర్ల కోర్టులో లొంగిపోనున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా 144 సెక్షన్, 30 పోలీసు యాక్ట్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.

భూమి ఆక్రమించారని బొల్లాపై ఫిర్యాదు

వినుకొండ, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తమ భూమి ఆక్రమించారని బొప్పూడి జోసెఫ్‌ఫ్రెడ్రిక్, క్రిస్టన్‌సన్ ఆరోపించారు. ఈమేరకు తహసీల్దార్ సురేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. కారంపూడి రోడ్డులోని చెక్కవాగు సమీపంలో 309/1-3బీలో తన తల్లి మీరమ్మ ద్వారా సంక్రమించిన రెండెకరాలను ఇతరులతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. దాని పక్కన తనకున్న నాలుగెకరాలతో పాటు రెండెకరాలు కలిపి మొత్తం ఆరు ఎకరాలను ఇతరులకు విక్రయించారని పేర్కొన్నారు. ఇటీవల దానిని కొనుగోలుదారులు చదును చేస్తుండగా అడ్డుకున్నామని తమ వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించి న్యాయం చేయాలని వారు వినతిపత్రంలో కోరారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, రిటైల్ ధర - 152, చికెన్ విత్‌స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

22న వినుకొండలో మెగా జాబ్ మేళా

నరసరావుపేట అర్బన్: జిల్లాలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్‌మేళాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ఈ నెల 22న వినుకొండలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాగోడపత్రికలను బుధవారం ఆవిష్కరించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు మాట్లాడుతూ 18-35 ఏళ్ల మధ్య వయసు ఉండి, పది నుంచి పీజీ వరకు చదువుకున్న నిరుద్యోగులు అర్హులన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

ఆలయాల అభివృద్ధికి సహకరించండి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: నరసరావుపేట నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి నిధులు ఇచ్చి సహకరించాలని ఎమ్మెల్యే అరవిందబాబు కోరారు. ఈ మేరకు రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని విజయవాడ క్యాంప్ కార్యాలయంలో బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కోటప్పకొండలో మహాశివరాత్రి సందర్భంగా తిరునాళ్లను రాష్ట్ర పండగగా ప్రభుత్వం గుర్తించిందని అందుకు ఏటా రూ.30లక్షలు నిధులు ఇవ్వాల్సి ఉందన్నారు. బకాయిలు రూ.2.10 కోట్లు, నియోజకవర్గంలో ఆలయాల జీర్ణోద్ధరణకు రూ.8 కోట్లు మంజూరు చేయాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో ఈవో చంద్రశేఖరావు ఉన్నారు.

భావవ్యక్తీకరణలో భళా

ఉత్సాహంగా 'ఈనాడు' ప్రతిభాపాటవ పోటీలు

విజేతలతో ప్రధానోపాధ్యాయుడు ఇస్మాయిల్‌ఖాన్, ఉపాధ్యాయులు

ప్రకాశ్‌నగర్ (నరసరావుపేట అర్బన్), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న 'ఈనాడు' ప్రతిభాపాటవ పోటీలకు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను చాటుతున్నారు. పోటీల్లో భాగంగా పట్టణంలో ప్రకాశ్‌నగర్‌లోని సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పోటీల్లో 9వ తరగతికి చెందిన విద్యార్థులు కౌశల్‌కుమార్, షేక్ నాజియా, సయ్యద్ అర్షియా ఫిరదోస్ రాణించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల డైరెక్టర్ సీబీ అబ్రహం, ప్రధానోపాధ్యాయుడు ఇస్మాయిల్‌ఖాన్ బహుమతులు అందజేసి అభినందించారు. ఉపాధ్యాయుడు వెంకట్ ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156

యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలో టిడ్కో గృహ సముదాయాల వద్ద వ్యర్థాలను తొలగించడం లేదు. దీంతో కుక్కలు చెల్లాచెదురు చేస్తున్నాయి. ఆ ప్రాంతంలో దుర్వాసన వెదజల్లడంతో పాటు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. **- రమేష్** ✔ టిడ్కో సముదాయం వద్ద వ్యర్థాలను తొలగించి అక్కడ నివాసం ఉండే వారికి ఇబ్బంది లేకుండా చూస్తాం. **- రమణారావు, పారిశుద్ధ్య అధికారి**

– న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

? పట్టణంలో చెక్‌పోస్టు సెంటర్‌లో నూజండ్ల వైపు వెళ్లే మూల మలుపులో తోపుడుబండ్లపై వ్యాపారాలతో రోడ్డు ఇరుకై ప్రమాదాలకు నిలయంగా మారింది. **- కర్నాటి శ్రీను, గుర్రపునాయుడుపాలెం** ✔ వెంటనే అక్కడ బండ్లు తొలగించి ఆక్రమణలు లేకుండా చేస్తాం. నిత్యం పర్యవేక్షణ ఉండేలా చూస్తాం. **- ప్రభాకర్, పట్టణ సీఐ**

– న్యూస్‌టుడే, వినుకొండ రూరల్

నాలుగు కేంద్రాలున్నా.. ఒక్క గింజా కొనలేదు

తీవ్ర ఆవేదనలో అన్నదాతలు

శావల్యాపురం, న్యూస్‌టుడే

ఓ రైస్ మిల్లు వద్ద ఆరబోసిన ధాన్యం

ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతన్నకు సరైన గిట్టుబాటు ధర లభించక తీవ్ర ఆవేదన చెందుతున్నాడు. ఈ ఏడాది ఖరీఫ్‌లో శావల్యాపురం మండలంలో 5900 ఎకరాల్లో వరి సాగు చేశారు. ప్రస్తుతం వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. చేతికొచ్చిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయిద్దామంటే కొనేవారు లేరని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం 17 తేమ శాతం కలిగిన ధాన్యానికి రూ.1780 మద్దతు ధర నిర్ణయించింది. అంతకన్నా తగ్గితే ఆరబెట్టుకొని రావాలని తిప్పి పంపుతున్నారని ఆవేదన చెందుతున్నారు. దీంతో చేసేది లేక 75 కిలోల బస్తాను రూ. 1330 నుంచి రూ.1350 చొప్పున దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉందని చెబుతున్నారు.

ప్రారంభం కాని కొనుగోళ్లు : మండలంలో శావల్యాపురంలో వెలుగు, పోట్లూరు, శానంపూడిలో మార్క్‌ఫెడ్, కారుమంచిలో సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని అధికారులు చెబుతున్నారు. అక్కడ కేవలం ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు తప్ప, వాటిపై ధాన్యం మద్దతు ధర కూడా నమోదు చేయలేదు. అంతే కాకుండా కొనుగోలుకు సంబంధించి గోతాలు, కాటాలు ఇచ్చిన పరిస్థితి లేదు. నేటికీ ఆయా కేంద్రాల వద్ద ఒక్క గింజ ధాన్యం కొనకపోవడం గమనార్హం.

నిబంధనల మేరకు కొంటాం : ఈ విషయమై మండల వ్యవసాయ ధికారి రామినేని రామారావును వివరణ అడగ్గా రైతులు దళారులను ఆశ్రయించవద్దన్నారు. పంట కోసిన తరువాత మూడ్రోజులు ఎండబెట్టి, ఎంపిక చేసిన రైతు సేవా కేంద్రంలో సిబ్బందితో తేమశాతాన్ని పరిశీలించుకోవాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లర్లతో కొనుగోలు చేయిస్తామన్నారు.

అదనపు భారంతో అనాసక్తి

ప్రభుత్వం ద్వారా ధాన్యం విక్రయించినా గోతాలు, కూలీల ఖర్చు తొలుత రైతులే భరించాలని అధికారులు చెబుతున్నారు. తరువాత ఆ మొత్తాన్ని ధాన్యం డబ్బులతో కలిపి జమ చేస్తామని అంటున్నారు. గతేడాది కూడా ఇదే విధంగా ఖర్చంతా రైతు భరించి మిల్లు వద్దకు తీసుకుని వెళ్లారు. తీరా డబ్బులు ఇచ్చే సమయంలో కేవలం రవాణా ఛార్జీలు మాత్రమే ఇచ్చారని, మిగిలిన మొత్తం ఇంతవరకు రాలేదని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావడానికి ఆసక్తి చూపడం లేదు.

29 నుంచి రావిపాడులో శిక్షణ

నరసరావుపేటసెంట్రల్, న్యూస్‌టుడే: గ్రామీణ స్వయం శిక్షణ ఉపాధి సంస్థ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 29 నుంచి మండలంలో రావిపాడులోని శిక్షణ కేంద్రంలో సెల్‌ఫోన్ మరమ్మతు, మగ్గం వర్క్, జూట్ బ్యాగ్ తయారీ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ నిలోఫర్ తెలిపారు. శిక్షణ 30 రోజుల పాటు ఉంటుందని, 19 నుంచి 50 ఏళ్లలోపు చదవటం, రాయటం వచ్చిన మహిళలు, పురుషులు అర్హులన్నారు. శిక్షణ సమయంలో ఉచిత భోజన సదుపాయం ఉంటుందన్నారు.

13న మెగా కంటి వైద్యశిబిరం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ సహకారంతో ఈనెల 13న శనివారం మెగా ఉచిత నేత్ర వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రాజాగారికోటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు వైద్యశాలలో శిబిరం ఉంటుందని పేర్కొన్నారు. కంటి సమస్యలు ఉన్న వారు ఆ రోజు ఉదయం 9గంటలకు ఆధార్‌కార్డులతో శిబిరానికి హాజరు కావాలని సూచించారు. నేత్రాలయ వైద్యులు కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేస్తారన్నారు. గతంలో శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి కళ్లజోళ్ల పంపిణీ ఉంటుందన్నారు. నరసరావుపేట పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

రేషన్ పంపిణీలో అక్రమాలకు తావీయొద్దు

గోదాములో బియ్యం తూకం పరిశీలిస్తున్న ఫుడ్ కమిషన్ సభ్యుడు లక్ష్మీరెడ్డి

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: కార్డుదారులకు నాణ్యమైన సరకులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆహార భద్రత కమిషన్ సభ్యుడు లక్ష్మీరెడ్డి అన్నారు. పట్టణంలోని మార్కెట్‌యార్డులో పౌరసరఫరాల గోదామును బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీరెడ్డి గోడౌన్‌లోని రేషన్ బియ్యం, పంచదార, నూనె తదితర వస్తువులను నిశితంగా పరిశీలించారు. ప్రభుత్వ సూచనల మేరకు బియ్యం నిల్వలున్నాయా లేవా అని తనిఖీ చేశారు. రేషన్ బియ్యం బస్తాలను తూకం వేసి చూసి తేడాలు లేకుండా చూడాలని తూనికల కొలతల శాఖ అధికారులు, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారులకు సూచించారు. రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. ఆయన వెంట డీఎస్‌వో కె.వి ప్రసాద్, తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీకర్ తదితరులున్నారు.

బీపీఎస్ సద్వినియోగం చేసుకోండి

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : చిలకలూరిపేట పురపాలకసంఘ పరిధిలో ఇంటి యజమానులు అనధికార భవనాల క్రమబద్ధీకరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పురపాలకసంఘ కమిషనర్ శ్రీహరిబాబు బుధవారం కోరారు. అనుమతులు తీసుకోకుండా గృహాలు నిర్మించుకున్న వారు, ఇంటి ప్లాన్లకు విరుద్ధంగా నిర్మాణాలు చేసుకున్నవారు ఈ పథకం ద్వారా సరిచేసుకునే వెసులుబాటు ఉందన్నారు. సరిచేసుకోకుంటే నిబంధనల మేరకు నిర్మాణం కూల్చివేస్తామని, కుళాయి కనెక్షన్ తొలగిస్తామన్నారు.

క్రీస్తుమార్గం అనుసరణీయం

ఈపూరు: ప్రార్థనలో చీఫ్ విప్ ఆంజనేయులు, నాయకులు

ఈపూరు, నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: సమాజంలో ప్రజలు శాంతి, సోదరభావం మానవత్వంతో కలిసి మెలిసి ఉండాలని చెప్పిన క్రీస్తుమార్గం అనుసరణీయమని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఈపూరు మండల తెదేపా ఎస్సీ నాయకుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాస్టర్లు ప్రార్థనా గీతాలు ఆలపించారు. కొవ్వొత్తులు వెలిగించి, కేక్ కోశారు. కార్యక్రమంలో ఏపీ సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టరు రాపర్ల జగ్గారావు, బొల్లా వెంకటకోటయ్య, తెదేపా ఎస్సీ నాయకులు మీసాల ప్రసాదు, నంబూరి మోషే, పాస్టర్లు జాన్‌మోజెస్, ఆశీర్వాదం, ఇస్రాయేలు పాల్గొన్నారు.

★ మానవాళికి కరుణ, ప్రేమ, మానవతా విలువలను ఏసుక్రీస్తు ప్రబోధించారని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. పట్టణంలోని కోటప్పకొండ రోడ్డులో చర్చ్ ఆఫ్ క్రైస్ట్‌లో బుధవారం యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేకు కోశారు. సంఘం నేతలు పాల్గొన్నారు.

ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దు

వినుకొండ, న్యూస్‌టుడే: ఏదైనా పని కోసం వచ్చే ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా గడువులోపు వారి సమస్యకు పరిష్కారం చూపాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అధికారులకు సూచించారు. భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుందని గత ఏడాది జూన్ 15లోపు ద్వారా కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీకరించుకునేందుకు అనుమతించిందని గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. రూ.100కే వారసత్వ భూములకు రిజిస్ట్రేషన్ చేయడం మరో శుభ పరిణామమన్నారు. మున్సిపల్ కౌన్సిల్ హాలులో బుధవారం నియోజకవర్గ స్థాయి రెవెన్యూ అధికారుల సమీక్ష సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పలు అంశాలను ప్రస్తావించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో ఆరు అగ్రహారం భూముల సర్వేతో పాటు సెటిల్‌మెంట్ పూర్తి చేసి వచ్చే నెల నాటికి సాగుదారులకు పాసుపుస్తకాలు పంపిణీ చేయాలని నిర్ణయించారు. నరసరావుపేట ఆర్డీవో మధులత మాట్లాడుతూ బొల్లాపల్లి మండలంలో 500 ఎకరాలను సర్వేచేసి సాగుదారులకు పట్టాలు ఇవ్వడంతో ప్రతిపాదనలు పంపించామని తహసీల్దార్ సురేశ్‌కు ఆదేశించారు. నకిలీ పత్రాలు సృష్టించి భూములు కాజేయాలనుకునే వారిని కఠినంగా శిక్షించాలని ఆయన అధికారులను సూచించారు. సమావేశంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాసరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కె.నాగశ్రీనివాసరావు, ఆయా మండలాల తహసీల్దార్లు, సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ములకలూరులో మట్టి అక్రమ తవ్వకాలు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మండలంలోని ములకలూరు గ్రామంలో సర్వే నంబర్ 673లోని ప్రభుత్వ భూమిలో కొందరు అక్రమార్కులు మట్టి తవ్వకాలు చేపట్టారు. మంగళవారం రాత్రి నుంచి మట్టి తరలించడం ప్రారంభించారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు మట్టి తవ్వకాలు జరుపుతున్న ప్రాంతానికి చేరుకోవడంతో తవ్వకాలు నిలిపివేసి ట్రాక్టర్లతో అక్రమార్కులు వెళ్లిపోయారు. ఘటనాస్థలిలో ఉన్న రెండు జేసీబీలను స్వాధీనం చేసుకున్నట్లు ఆర్ఐ రమేష్, వీఆర్వో రామకృష్ణ తెలిపారు.

మానవ హక్కులపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న న్యాయాధికారి మధుస్వామి

నరసరావుపేట లీగల్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ప్రధాన సీనియర్ సివిల్ న్యాయాధికారి కె.మధుస్వామి తెలిపారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మానవహక్కుల పట్ల సమాజంలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, తద్వారా హక్కులకు భంగం కలిగించకుండదని సూచించారు. వ్యక్తిగత హక్కులను గౌరవించాలని, వారి పట్ల వివక్షత చూపరాదని చెప్పారు. ఉచిత న్యాయ సహాయం పొందే విధి విధానాలను వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు అబ్దుల్‌రజాక్, ఏడుకొండలు, సిబ్బంది పాల్గొన్నారు.

నూజెండ్ల, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం కల్పించిన హక్కులతోనే స్వేచ్ఛగా జీవించగల్గుతున్నాం అని ప్రధానోపాధ్యాయుడు గంటా నాగేశ్వరరావు అన్నారు. పెద్దవరం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం అవగాహన ప్రదర్శన నిర్వహించారు. జ్ఞాభివృద్ధి చెందే హక్కులో భాగంగా బాలలందరికీ విద్యా హక్కు కల్పించిందని వివరించారు.

రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ ధ్వంసం

దెబ్బతిన్న ఇంజన్

రొంపిచర్ల, న్యూస్‌టుడే: వరి గడ్డి లోడుతో వస్తున్న ట్రాక్టర్‌ను లారీ ఢీకొనడంతో ట్రాక్టర్ ఇంజన్ ధ్వంసమైన సంఘటన అద్దంకి- నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారి పరిధిలో సంతగుడిపాడు వద్ద బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. రొంపిచర్లకు చెందిన శిరిచెట్ల అంకారావు తన ట్రాక్టర్‌లో నకరికల్లు మండలం చల్లగుండ్లలో వరిగడ్డిని ఎత్తుకొని బయలుదేరాడు. సంతగుడిపాడు సమీపంలోకి రాగానే వెనుక నుంచి వచ్చిన లారీ ట్రాక్టర్ ట్రక్కును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ అదుపు తప్పింది. ఇంతలో లారీ రెండో సారి బలంగా తాకడంతో ట్రాక్టర్ ఇంజన్ పూర్తిగా ధ్వంసం అయింది. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాకపోవటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

'మొంథా' మిగిల్చిన కష్టం

జిల్లా కేంద్రం నరసరావుపేటలో రామిరెడ్డిపేట నుంచి పాలపాడు వెళ్లే దారిలో భూగర్భ డ్రెయినేజీ కాలువ కొట్టుకుపోయింది. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు ఈ పరిస్థితి ఏర్పడటంతో మురుగు నీరు రహదారిపైనే ప్రవహిస్తోంది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే 200 వరకు ద్విచక్రవాహన చోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. రాత్రిళ్లు పొరపాటున ఈ మార్గంలో వచ్చే చోదకులు ప్రమాదానికి గురవుతున్నారని మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై పారిశుద్ధ్య అధికారి రామకోటయ్యను వివరణ కోరగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, అరండల్‌పేట (నరసరావుపేట టౌన్)**

శనగ, మొక్కజొన్నలో సస్యరక్షణ తప్పనిసరి

వేలూరు(చిలకలూరిపేట గ్రామీణ), రొంపిచర్ల, వినుకొండ రూరల్, న్యూస్‌టుడే : మొక్కజొన్నలో ఆకులు నీలి రంగుగా మారితే భాస్వరం లోపం అని గుర్తించాలని, దాని నివారణకు నానో డీఏపీ లేదా 19.19.19 పిచికారీ చేసుకోవాలని నరసరావుపేట ఏడీఏ శ్రీనివాసరావు సూచించారు. రొంపిచర్ల మండలం విప్పర్ల, పరగటిచర్లలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న ఏడీఏ, ఏవో శివలలిత మొక్కజొన్న పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. రొంపిచర్ల మండలంలో ఏడు క్లస్టర్లలో రైతుసేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఎవరూ తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోవద్దని కోరారు.

★ చిలకలూరిపేట మండలం వేలూరు, కుక్కపల్లివారిపాలెం గ్రామాల్లో శనగ, మొక్కజొన్న పంటలను వ్యవసాయాధికారి సీహెచ్ సరిత బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శనగలో వేరుకుళ్లు అక్కడక్కడ గమనించామని వెంటనే మొక్క దగ్గర బ్లైటాక్స్‌ను వేరు వ్యవస్థ తడిసేలా నాజిల్ తీసి మొక్క చుట్టూ పిచికారీ చేసుకోవాలన్నారు. నల్లబర్లీ పొగాకు సాగు చేయరాదని రైతులకు సూచించారు. మొక్కజొన్న 25 నుంచి 30 రోజుల దశలో ఉందని, దీనిపై కాండం తొలిచే పురుగు ఆశించే అవకాశం ఉందని, దీని నివారణకు మోనోక్రోటోఫాస్ 36ఎస్ఎల్ ఎకరాకు 320 ఎంఎల్ లేదా క్లోరాం ట్రినిలిప్రోల్ 200 లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. ఉద్ధృతి ఎక్కువగా ఉంటే కార్బోఫిరాన్ 3జి గుళికలను ఎకరాకు 3 కిలోల చొప్పున పైరు మొలకెత్తిన 25 నుంచి 30 రోజులకు ఆకుల సుడులలో వేయడం ద్వారా నివారించుకోవచ్చునన్నారు. ఏఈవో ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

★ వినుకొండ మండలం కొప్పుకొండ, తండాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఏవో వరలక్ష్మి మాట్లాడుతూ రైతులు పంట నమోదు చేయించుకుని పండించిన పంటను కొనుగోలు కేంద్రం ద్వారా కనీస మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు.

ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శికి సన్మానం

చిలకలూరిపేట పట్టణం: రష్యాలో ప్రపంచ డెమొక్రటిక్ యూత్ జనరల్ కౌన్సిల్ సమావేశాలకు వెళ్తున్న ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభానిని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ.మారుతిప్రసాద్ చిలకలూరిపేట పార్టీ కార్యాలయంలో బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ యువజన ఉద్యమాలకు, అంతర్జాతీయ చైతన్యానికి సమాజ మార్పులకు ఈనెల 12నుంచి వారం రోజులపాటు రష్యాలో సమావేశాలు జరుగుతున్నాయన్నారు. యువజనుల మేధోభద్రత, సామాజిక చైతన్యానికి ఇవి వేదికగా నిలుస్తాయన్నారు. సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు, సీపీఐ నాయకులు చెరుకుపల్లి నిర్మల, శ్రీనివాసరావు, బొంత తిరుపతయ్య తదితరులు సుభానిని సన్మానించిన వారిలో ఉన్నారు.

మిగులు భూములు పేదలకు పంచరూ!

వినుకొండ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో మిగులు భూములు పేదలకు పంచాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు మున్సిపల్ కౌన్సిల్ హాలులో బుధవారం నిర్వహించిన రెవెన్యూ అధికారుల సమావేశంలో ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, నరసరావుపేట ఆర్డీవో మధులతను కలిసి వినతిపత్రం అందజేశారు. అగ్రహారం గ్రామాల్లో మిగులు భూములను పేదలకు కేటాయించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోటానాయక్, పీడీఎం నాయకులు వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

గ్రామీణ రోడ్లకు రూ.8.61 కోట్లు మంజూరు

వినుకొండ, న్యూస్‌టుడే: వినుకొండ నియోజకవర్గంలో దెబ్బతిన్న గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ. 8.61కోట్లు మంజూరయ్యాయని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖాధికారులు పనులు నాణ్యతతో చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. వైకాపా పాలనలో నిధులు ఇవ్వక రహదారులు గుంతలుగా మారాయని వాటిని కూటమి ప్రభుత్వం బాగు చేస్తుందని ఆయన చెప్పారు.

విద్యార్థులకు మానసిక ఆరోగ్యం ముఖ్యం

పసుమర్రు(చిలకలూరిపేట గ్రామీణ), నూజండ్ల, న్యూస్‌టుడే : విద్యార్థులకు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమని జిల్లా మెంటల్ హెల్త్ అండ్ కెరియర్ గైడెన్స్ కౌన్సిలర్ సీహెచ్ ఫణీంద్రకుమార్ సూచించారు. మండలంలోని పసుమర్రు జడ్పీ ఉన్నత పాఠశాలలో మూడ్రోజుల పాటు విద్యార్థులకు వివిధ అంశాలకు సంబంధించి బృంద, వ్యక్తిగత కౌన్సెలింగ్ నిర్వహించారు. బుధవారం ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రవర్తన, అలవాట్లు తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో ఏ విధంగా ప్రవర్తించాలో, సమాజంతో ఏ విధంగా నడుచుకోవాలి? విద్య విషయాలలో ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించడం వంటి అంశాలను వివరించారు. హెచ్ఎం వై.హనుమంతరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

★ నూజండ్ల కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వైద్యురాలు పవిత్ర మాట్లాడుతూ పరీక్షల భయం, జ్ఞాపకశక్తి సమస్యలు, ఒంటరితనం, సర్దుబాటు సమస్యలపై అవగాహన కల్పించారు. అత్యవసరమైతే 14416 టోల్‌ఫ్రీ నంబరులో సంప్రదించాలని సూచించారు. ప్రిన్సిపల్ ఉష తదితరులు పాల్గొన్నారు.

టీఈసీ ఆచార్యుడికి అభినందన

జగదీష్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణ

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: తిరుమల ఇంజినీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ టి.జగదీష్‌కు ఎన్ఐటీ రూర్కెలా డాక్టరేట్ ప్రదానం చేసిందని ప్రిన్సిపల్ డాక్టర్ వైవీ నారాయణ తెలిపారు. ఐఐటీ ముంబయి స్పాన్సర్‌షిప్‌తో 'సిస్టమేటిక్ ఎక్స్‌ట్రాక్షన్ ఔట్ బర్స్ట్ సక్సెసిబిలిటీ అసెస్‌మెంట్ ఆఫ్ గ్లేసియర్స్ లేక్స్ బై యూజింగ్ శాటిలైట్ ఇమేజెస్' అనే అంశంలో జగదీష్ పరిశోధన చేశారన్నారు. ఇదే అంశంపై ఆయన పలు జర్నల్స్‌లో పత్రాలు సమర్పించారని వివరించారు. ఈ సందర్భంగా ఆయనను కళాశాల అధ్యక్షుడు బొల్లా బ్రహ్మనాయుడు, కార్యదర్శి రావెల సత్యనారాయణ అభినందించారు.

పేదల ఆరోగ్య సంజీవని

మూడేళ్లుగా చిలకలూరిపేట రోటరీ క్లబ్ సేవలు

పండరీపురం (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే

ప్రస్తుత పరిస్థితుల్లో పేదలకు వైద్యం అందని ద్రాక్షగా మారుతోంది. ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నా ఇంకా ఎంతో మంది వైద్య సేవలకు దూరంగానే ఉంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చిలకలూరిపేట రోటరీ క్లబ్ మూడేళ్లుగా రోటరీ ఉచిత ఆరోగ్య కేంద్రం పేరుతో సేవలందిస్తూ పేదల ఆరోగ్యానికి భరోసాగా నిలుస్తోంది. పట్టణంలో నరసరావుపేట వెళ్లే మార్గంలోని బ్యాంక్‌కాలనీలో పెట్రోల్ బంక్ పక్కన ఉన్న రోటరీ భవనంలో ఈ సేవలు అందిస్తున్నారు. విశ్రాంత ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ కందుల రంగారావు మంగళవారం మినహా ప్రతిరోజు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇక్కడ రోగులను క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పుటూరి ప్రసాద్, బోడి రామసుబ్బారావు నిరంతరం సేవలను పర్యవేక్షిస్తున్నారు.

నిరంతరాయంగా కొనసాగిస్తాం..

రోటరీ ఉచిత ఆరోగ్య కేంద్రాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తాం. క్లబ్ సభ్యులు, దాతల సమష్టి సహకారంతో రోగులకు ఉచితంగా మందులు అందించగలుగుతున్నాం. దీనికోసం ప్రతినెలా రూ.40 నుంచి రూ.50వేలు ఖర్చవుతోంది. నెలకు సుమారు 900 నుంచి 1000 మంది వరకు వైద్య సేవలు పొందుతున్నారు.

- దండా లక్ష్మీనారాయణ, తొట్టింపూడి వెంకటేశ్వరరావు, రోటరీ సేవకులు (విశ్రాంత అధ్యాపకులు)

ప్రాణాలు కాపాడుతున్నారు

నా వయసు 65 సంవత్సరాలు. నడుము, కాళ్లు, కీళ్ల నొప్పులతో పాటు రక్తపోటు, గ్యాస్, థైరాయిడ్ సమస్యలు ఉన్నాయి. రెండేళ్లుగా ఇక్కడికి వచ్చి ఉచిత వైద్యం పొందుతున్నాను. ఒక్క రూపాయి కూడా తీసుకోరు. పది రోజులకోసారి మందులు ఇస్తున్నారు. ప్రతినెలా నాకు ఇచ్చే మందుల ఖర్చు రూ.2వేల వరకు ఉంటుంది. రోటరీ ఉచిత ఆరోగ్య కేంద్రం నా ప్రాణాలను కాపాడుతుంది. **- కోటేశ్వరమ్మ, పండరీపురం**

రక్తపోటు పరీక్షిస్తున్న డాక్టర్ రంగారావు

ఎప్పటికీ రుణ పడి ఉంటా

కూలి పనులకు వెళ్తాను. రోజంతా పనిచేస్తే కుటుంబం గడుస్తుంది. వచ్చే డబ్బులు ఇంటి ఖర్చులకు సరిపోతున్నాయి. ఏడాదిన్నరగా రక్తపోటుతో ఇబ్బంది పడుతున్నాను. రోటరీ ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు తీసుకుంటున్నాను. ఎప్పటికీ రుణపడి ఉంటాను.

- వంశీ, పురుషోత్తమపట్నం

వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలి



జ్యోతి వెలిగిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: పల్నాడు ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని ప్రముఖ సంస్థలు నరసరావుపేట కేంద్రంగా వ్యాపారాలు ప్రారంభించడమే దానిని నిదర్శనమని ఎమ్మెల్యే అరవింద బాబు అన్నారు. పల్నాడు రోడ్డులో బుధవారం సంతోష్ హోండా ద్విచక్ర వాహనాల షోరూంను ప్రారంభించారు. ఎమ్మెల్యే జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధునాతన పరిజ్ఞానంతో యువత మెచ్చే వాహనాలను అందుబాటులోకి తేవడం అభినందనీయమన్నారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలని సూచించారు. స్మార్ట్ వర్క్‌షాప్‌ను రీజినల్ బిజినెస్ సౌత్ సీఎన్ ఎంఎస్ శ్రీవాత్సవ ప్రారంభించారు. జోనల్ ఏపీ సేల్స్ ఇన్‌ఛార్జి శరత్ ఉండ్రే, జోనల్ ఇన్‌ఛార్జిలు గణేష్‌ప్రసాద్, రోహిత్‌సింగ్, ఏరియా ఇన్‌ఛార్జి పఠాన్ సుభాని, తెదేపా నేతలు కపలవాయి విజయ్ కుమార్, సుబ్బరాయగుప్తా, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వనమా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర కోరుతూ నిరసన

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ.మారుతివరప్రసాద్ కోరారు. రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చిలకలూరిపేట పట్టణంలోని ఎన్నార్టీ సెంటర్‌లో బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని, అందుకుగాను 6.70 కోట్లు గోనె సంచులు అందుబాటులోకి ఉంచుతామని చెప్పిన ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. తేమ శాతం పేరుతో, ధాన్యం రంగు మారిందని ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు, పట్టణ కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, వేలూరు గ్రామ కార్యదర్శి ఎల్లికా శ్రీనివాసరావు, వేలూరు సర్పంచి బొంత తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, నాయకులు

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

విద్యుత్తు చౌర్యంపై చర్యలు

సిబ్బందికి సూచనలిస్తున్న విజిలెన్స్ అధికారులు మూర్తి, విజయకుమార్ తదితరులు

అచ్చంపేట, న్యూస్‌టుడే: విద్యుత్తు చౌర్యం సామాజిక నేరమని, ఎవరైనా చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని విద్యుత్తు విజిలెన్స్ ఎస్ఈ కె.వి.ఎల్.ఎన్.మూర్తి (విజయవాడ), జిల్లా ఎస్ఈ విజయకుమార్ హెచ్చరించారు. బుధవారం అచ్చంపేట మండలంలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేశారు. పది గ్రామాల్లో 3263 సర్వీసులను తనిఖీ చేసి, రూ.3.52 లక్షల అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. ఏఈ శ్రీనివాసరెడ్డి, విజిలెన్స్ ఈఈ కరీం, ఆపరేషన్స్ ఈఈ రాంబొట్ల, డీఈఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగంతో ఆకట్టుకుని.. ప్రశంసలు అందుకుని

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

మాచర్ల (కారంపూడి): కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ప్రసంగ పోటీలు నిర్వహించారు. ఇందులో విద్యార్థులు డి.సర్వజ్ఞలక్ష్మి, జి.వాసవి, ఎం.తేజస్విని మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ హనుమంతరావు, నిర్మల, సైదారావు, కోమలి బహుమతులు ప్రదానం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? ముప్పాళ్లలోని ముస్లింకాలనీలో మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. శుభ్రత చర్యలు చేపట్టాలి. **- స్థానికులు**

✔ కాలువలను వెంటనే శుభ్రం చేయిస్తాం. **- శివాజీ, కార్యదర్శి** – న్యూస్‌టుడే, ముప్పాళ్ల

? కంచరగుంట గ్రామంలో పలు చోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. **- శ్రీనివాసరావు**

✔ సర్పంచి దృష్టికి తీసుకువెళ్లి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. **- నాగులు నాయక్, పంచాయతీ కార్యదర్శి**

? ధర్మవరంలో మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. మురుగు నిలిచి దుర్వాసన వస్తోంది. **- వెంకటేశ్వర్లు, గ్రామవాసి**

✔ మురుగు కాలువలో పూడిక తొలగించేందుకు కృషి చేస్తా. **- గజేంద్రనాథ్, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, దుర్గి**

సరకు ఎత్తలేం.. లారీ నడపలేం

పన్నుల భారంపై యజమానుల ఆవేదన

గురజాల, న్యూస్‌టుడే

కేంద్ర ప్రభుత్వం పెంచిన లారీల టెస్టింగ్, ఫిట్‌నెస్ ఫీజులు భారీగా ఉండటంతో యజమానులు గగ్గోలు పెడుతున్నారు. 12 ఏళ్లు దాటిన లారీకి ఫిట్‌నెస్ చేయాలంటే రూ.23 వేల నుంచి రూ.25 వేల వరకు చెల్లించాల్సి వస్తుంది. 20 ఏళ్లు దాటిన వాహనానికి రూ.33 వేలు పన్ను చెల్లించాలి. ఇది లారీ యజమానులకు భారం కాగా.. వినియోగదారులపైనా ప్రభావం చూపనుంది. రవాణా ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. పల్నాడు జిల్లాలోని గురజాల, మాచర్ల, పిడుగురాళ్ల, నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ, సత్తెనపల్లి ప్రాంతాల్లో లారీలు ఎక్కువగా ఉన్నాయి. 12 ఏళ్లు నిండిన వాహనాలు 900 వరకు ఉండవచ్చని అంచనా.

కిస్తీలు కట్టలేని పరిస్థితి

కేంద్ర ప్రభుత్వం పెంచిన పన్నులు చెల్లించే పరిస్థితి లేదు. ఒక్కసారిగా పెంపుదల చేస్తే లారీ కిస్తీలు కట్టుకోలేం. బాడుగలు తగ్గిపోతున్న నేపథ్యంలో పన్నుల పెంపు సరికాదు. పాత లారీలు కొనుగోలు చేసి జీవనం చేసే నాలాంటి వారికి కుటుంబ పోషణ కూడా కష్టమే. **- మోహన్, గురజాల**

లారీ అమ్ముకోవాల్సిందే

పన్నుల భారంతో 12, 20 ఏళ్లు దాటిన లారీలు తిప్పే పరిస్థితి లేదు. ఇప్పటికే లారీలకు సరైన బాడుగలు లేక ఇబ్బందులు పడుతున్నాం. మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మారింది. రూ.33 వేలు పన్ను చెల్లించాలంటే కష్టమే. లారీ అమ్ముకోవాల్సిందే. **- ఆంజనేయులు**

ప్రభుత్వం స్పందిస్తేనే..

పన్నుల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని గ్రీన్ ట్యాక్స్‌లు తగ్గించిన విధంగా తగ్గిస్తేనే ఉపయోగంగా ఉంటుంది. లారీలు ఆగకుండా నడపాలంటే ప్రభుత్వం స్పందించాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పన్ను పెంపు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలి. **- థామస్**

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

సర్వే మ్యాప్‌లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు 'ప్రజల వద్దకు ప్రవీణ్' కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. బుధవారం ఆయన క్రోసూరు మండలం అందుకూరులో పర్యటించారు. ఈ సందర్భంగా రెవెన్యూ రికార్డుల్లో తేడాలు, సర్వేనంబర్లు మార్పు తదితర సమస్యలపై రైతులు విన్నవించారు. వాటిపై అధికారులతో మాట్లాడి, వెంటనే పరిష్కరించాలని కోరారు. గ్రామానికి రూ.8.41 కోట్ల అభివృద్ధి, సంక్షేమ నిధులు అందజేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో రవికుమార్, మాజీ ఎంపీపీ అప్పారావు, నాయకులు తిరుమలరావు, వాసు, వెంకట్రావు, మండల తెదేపా అధ్యక్షుడు మొగల్‌జాన్ పాల్గొన్నారు.

పీపీపీ విధానంపై వివరిస్తాం రండి

వైద్య కళాశాలలపై రగడ చేస్తున్న వైకాపా నాయకులు సీఎం చంద్రబాబు వద్దకు వస్తే పీపీపీ విధానం గురించి వివరిస్తారని ఎమ్మెల్యే అన్నారు. అందుకూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైకాపా నాయకులు కల్లు తాగిన కోతి లాగా వ్యవహరిస్తున్నారన్నారు. వారికి ప్రజాసమస్యలు పట్టవన్నారు.

మాచర్లలో సెమీక్రిస్మస్

కేకు కోస్తున్న అధికారులు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: మాచర్లలోని పెన్షనర్స్ భవనంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ట్రెజరర్ రామూనాయక్, బ్యాంకు మేనేజర్ సతీష్‌కుమార్, రబ్బాని, రామకృష్ణ, మర్రెడ్డి, కిరిటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చర్చి ఉత్సవాలు

వేడుకలో బిషప్ చిన్నబత్తిని భాగ్యయ్య, గురువులు

రెంటచింతల, న్యూస్‌టుడే: పునీత థామస్ సేవలో ప్రతి ఒక్కరూ నిమగ్నం కావాలని గుంటూరు ఆర్‌సీఎం బిషప్ చిన్నాబత్తిని భాగ్యయ్య కోరారు. తుమృకోట పునీత థామస్ చర్చి ఆధునికీకరణ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ప్రత్యేక దివ్యపూజాబలి నిర్వహించారు. ఫాదర్ పవిత్రంతోపాటు పలువురు గురువులు, విశ్వాసులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్‌జీజీవో జిల్లా ఉపాధ్యక్షుడికి అభినందనలు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ఏపీ ఎన్‌జీజీవో (నాన్ గెజిటెడ్ అండ్ గెజిటెడ్ ఆఫీసర్స్) జిల్లా ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన వెంకట అప్పారావును బుధవారం నరసరావుపేటలో ఎన్నుకున్నారు. పిడుగురాళ్ల పట్టణ తాలూకా ఎన్‌జీజీవో అధ్యక్షుడు పట్టాభి, కార్యదర్శి శ్రీనివాసరావు, సత్తెనపల్లి అధ్యక్షుడు మణిరావు, కార్యదర్శి అంబేడ్కర్, క్రోసూరు అధ్యక్షుడు జానీబాషా తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల కోసం పోరాడతామన్నారు.

రెండు ఆలయాల్లో చోరీ

శివాలయంలో ఆధారాలు సేకరిస్తున్న క్లూస్‌టీం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రముఖ ఆలయాల్లో కొన్ని గంటల వ్యవధిలో చోరీలు జరగడం కలకలం రేపింది. వీటిపై సీఎంవో ఆరా తీసింది. ప్రధాన రహదారి పక్కనే ఐదులాంతర్ల సెంటర్‌లోని వేణుగోపాలస్వామి ఆలయంలోకి మంగళవారం అర్ధరాత్రి ఇద్దరు దొంగలు చొరబడ్డారు. హుండీని కట్టర్‌తో కట్‌చేసి అందులోని నగదు దొంగిలించారు. హుండీల పక్కనే వాచ్‌మెన్ నిద్రిస్తుండగానే చోరీ చేయడం విశేషం. ఈ దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. ఇదే ఆలయంలో ఈ ఏడాది ఆగస్టు 19న చోరీ జరిగింది. నాలుగు నెలల వ్యవధిలో రెండోసారి చోరీ జరగడంతో పట్టణవాసుల్లో భయాందోళన నెలకొంది.

★ స్థానిక అచ్చంపేట రోడ్డులోని శివాలయంలో బుధవారం తెల్లవారుజామున 1.45 గంటలకు చోరీ జరిగింది. వేణుగోపాలస్వామి ఆలయంలో చోరీ చేసిన దొంగలే ఇక్కడా గోడ దూకి ఆలయంలోకి ప్రవేశించి హుండీని కట్టర్‌తో కోసి దొంగతనం చేశారు. రెండు ఆలయాల్లో ఆగస్టులో హుండీలో నగదు లెక్కించారు. అనంతరం భక్తులు వేసిన కానుకలను చోరీ చేశారు. ఒక్కో హుండీలో రూ.30 వేలు చొప్పున ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈవో కోటిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగమల్లేశ్వరరావు చెప్పారు. ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి, తహసీల్దార్ చక్రవర్తి పరిశీలించారు. క్లూస్‌టీం ఆధారాలు సేకరించింది.

వందేళ్ల వేడుక.. ఆనంద వీచిక

కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్లు, విశ్వాసులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: వందేళ్ల వేడుకల మధుర జ్ఞాపకంగా నిలిచిపోయేలా నిర్వహించాలని సెంట్రల్ గుంటూరు ఏఈఎల్‌సీ బిషప్ రెవ డాక్టర్ జోహన్ బాబురావు అన్నారు. బుధవారం స్థానిక సీయోను లూథరన్ దేవాలయ శతవార్షిక మహోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆధ్యాత్మిక మార్గంలో పయనించడం తోనే ఇహ, పరలోకాల్లో సుఖసంతోషాలు సిద్ధిస్తాయన్నారు. చర్చి వందేళ్ల వేడుకల్లో పాల్గొనడం ఆనందదాయకంగా ఉందన్నారు. లోకరక్షకుడు ఏసుక్రీస్తు చూపించిన మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలన్నారు. ప్రజలు సన్మార్గంలో నడిచేలా సీయోను లూథరన్ దేవాలయ కార్యక్రమాలు ఉండాలన్నారు.

క్రీడల్లో రాణిస్తే చక్కటి భవిత

క్రీడా జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే భవిత బంగారుమయం అవుతుందని, కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని తెదేపా జిల్లా కార్యదర్శి అర్తిమళ్ల రమేష్ అన్నారు. పెదకూరపాడు జీఆర్‌సీఆర్‌కె శ్రీచైతన్య పాఠశాలలో మండది శివరామ కాళిబాబు, రాయపూడి పాపయ్య-వెంకట సుబ్బమ్మ, తుమూలురి ఆదినారాయణ మెమోరియల్ రాష్ట్ర స్థాయి కబడ్డీ, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. 26 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. శ్రీచైతన్య పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ శ్రీకాంత్, క్రీడల నిర్వాహకులు గుత్తా కవిత, రాము మాస్టారు, మండల తెదేపా అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రోసూరులో వైజ్ఞానిక ప్రదర్శన

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: క్రోసూరు జడ్పీ పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రదర్శనను ఎంఈవో కృష్ణ ప్రారంభించారు. దొడ్లేరు జడ్పీ పాఠశాల విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు వచ్చాయి. వ్యక్తిగత విభాగంలో క్రోసూరు ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రాజెక్టు ఎంపికైందని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు సురేష్ పేర్కొన్నారు.

అటవీ భూముల హద్దులు గుర్తింపు

అమరావతి, న్యూస్‌టుడే: రాజధాని అమరావతికి రెండో దశ భూసమీకరణ నేపథ్యంలో కర్లపూడిలోని అటవీ భూముల హద్దులను అధికారులు గుర్తించారు. బుధవారం రెవెన్యూ, అటవీ అధికారులు అటవీ ప్రాంతంలో పర్యటించి హద్దులను పరిశీలించారు. తహసీల్దార్ డానియేలు, డీఏవో చంద్రారెడ్డి, సర్వేయర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టెట్ నుంచి మినహాయించాలి

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: ఇన్‌సర్వీసు టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని మండల ఫ్యాప్టో ఉపాధ్యాయులు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు విన్నవించారు. సీఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

పిడుగురాళ్ల: ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్‌ను మినహాయించాలని యూటీఎఫ్ నాయకులు బుధవారం తహసీల్దారు మధుబాబుకు వినతిపత్రం అందజేశారు. నాయకులు ఖాసిం పీరా, జమాల్, సాంబశివరావు, ప్రసాదరావు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

రుచికర భోజనం వడ్డించాలి

నకరికల్లు, న్యూస్‌టుడే: మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులకు రుచికర భోజనం వడ్డించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు లక్ష్మీరెడ్డి ఆదేశించారు. పరిసరాలు, వంటగది ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

55 వేల సంతకాల సేకరణ

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్యకళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నియోజకవర్గం నుంచి 55 వేల మందితో సంతకాలు సేకరించి జిల్లా పార్టీ కార్యాలయానికి పంపుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే, వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి నంబూరు శంకరరావు తెలిపారు. బుధవారం ఆయన క్రోసూరులో పర్యటించి మాట్లాడారు.

పడిపోతున్నా.. పట్టించుకోరా?

ఆకులగణపవరంలో పొలాలకు వెళ్లే రాస్తా డొంకలో విద్యుత్తు స్తంభం పడిపోయే స్థితిలో ఉంది. ఈ మార్గంలో నిత్యం వందలాది మంది రైతులు, కూలీలు రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులు స్పందించి స్తంభాన్ని తొలగించాలని వారు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రాజుపాలెం**

ఎవరెలా పోతే మాకేం!

భారీ లోడ్‌తో వచ్చే టిప్పర్లు ప్రజల పాలిట ప్రాణసంకటంగా మారాయి. టిప్పర్లలో ఇసుక, డస్టు తరలించే సమయంలో పట్టలు కప్పకుండా పోతుండటంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. డస్టు, ఇసుక రేణువులు ద్విచక్ర వాహన చోదకుల కళ్లలో పడుతున్నాయి. ఈ క్రమంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. **- న్యూస్‌టుడే, కారంపూడి**

నీరివ్వని ట్యాంకులు ఎందుకు?

ప్రజల దాహార్తి తీర్చేందుకు 2014లో పేటసన్నెగండ్ల పరిధి పోతురాజుగుట్టలో ప్రధాన కూడలిలో రూ.60 వేల వంతున రెండు ట్యాంకులను నిర్మించారు. తొలినాళ్లలో ఏడాది మాత్రమే వీటి నుంచి కాలనీ వాసులకు నీరందింది. ఆ తర్వాత పార్టీల రంగులు వేసుకునేందుకు తప్ప నిరుపయోగంగా ఉన్నాయి. ఆ ప్రాంత వాసులు విద్యుత్తు ఉన్నపుడు మాత్రమే నీటిని బోరు నుంచి పట్టుకుంటున్నారు. ట్యాంకులకు నీటిని నింపితే 24 గంటలపాటు ప్రజల అవసరాలు తీరుస్తాయి. పంచాయతీ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పేటసన్నెగండ్ల (కారంపూడి)**

ప్రకృతి వ్యవసాయంతో భూమి ఆరోగ్యం

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో భూమి ఆరోగ్యం మెరుగుపడటంతో దిగుబడులు గణనీయంగా పెరుగుతాయని రాష్ట్ర రిసోర్స్ పర్సన్ రామచంద్రన్ చెప్పారు. నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ పథకంలో భాగంగా మండల ఐసీఆర్‌పీలు, ప్రాజెక్టు మాస్టర్ ట్రైనర్లు, జిల్లా మోడల్ మేకింగ్ ట్రైనర్లకు మండలంలోని నార్నెపాడులో బుధవారం శిక్షణ ఇచ్చారు. సహజ పద్ధతుల్లో సాగు చేస్తున్న వరి, మిరప పొలాలను సందర్శించారు. మాదలలో డీసీ ఛైర్మన్ గోగినేని కోటేశ్వరరావుకు చెందిన గోశాలను పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమలకుమారి, అదనపు ప్రాజెక్టు మేనేజర్ ప్రేమ్‌రాజ్, ఏడీఏ రవిబాబు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

[illegible] కవరు కోసం ఎంత వెతికినను, విచారించినను దొరికి యుండలేదు. సదరు దస్తావేజులు గల కవరు ఎవరికైనా దొరికినయెడల నాకు గాని, నా క్లయింట్లకు గాని అందజేసినవారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

ఆర్. కె. శ్రీనివాసమూర్తి, అడ్వకేట్
2/11, బ్రాడీపేట, గుంటూరు

'సమావేశానికి గైర్హాజరు సరికాదు'

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మండలాధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరుకాకపోవడం మంచి పద్ధతి కాదని ఎంపీపీ సంజీవరెడ్డి హితవుపలికారు. బుధవారం వెల్దుర్తిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాబునాయక్ మాట్లాడుతూ అమృత్, జల్‌జీవన్ మిషన్ పనులు రెండేళ్లలో పూర్తవుతాయన్నారు. ఏవో గంగాధర్ బాలాజీ మాట్లాడుతూ నల్లబర్లీ పొగాకు సాగు చేయవద్దని రైతులకు సూచించారు. పొగాకు, మొక్కజొన్న సాగుచేసే రైతులు సంబంధిత కంపెనీల నుంచి బాండ్లు కలిగి ఉండాలన్నారు. ఎంపీడీవో నరసింహారావు, ఏవో ప్రసాద్, ఈవోపీఆర్డీ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

ఆలయ ప్రగతికి సహకరిస్తాం

ఆలయ మ్యాప్ పరిశీలిస్తున్న ఛైర్మన్ బాలాజీ, సభ్యులు

కారంపూడి, న్యూస్‌టుడే: దేవాలయ అభివృద్ధికి తనవంతు సహకరిస్తానని ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ ఛైర్మన్ నూకసాని బాలాజీ అన్నారు. బుధవారం పేటసన్నెగండ్ల శివారులోని సింగరుట్ల లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు అర్చకులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వం నుంచి విడుదలైన రూ.1.36 కోట్లతో చేపట్టనున్న పనులపై ఆరా తీశారు. ధర్మకర్త మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు, ఈవో శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలలు.. ఆటల్లో విజేతలు

విజేతగా నిలిచిన వాలీబాల్ జట్టు

రెంటచింతల, న్యూస్‌టుడే: రెంటచింతలలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న విజ్ఞాన్ బాలోత్సవ క్రీడా పోటీల్లో 70 పాఠశాలల నుంచి 170 జట్లు పాల్గొన్నట్లు కన్వీనర్ రమేష్‌నాయుడు తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించారు. పలు జట్లు సత్తా చాటాయి. విజేతలకు ఫాదర్ గోవింద బాలస్వామి బహుమతులు అందజేశారు.

భట్రాజు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌కు సత్కారం

వెంకటేశ్వరరాజును సత్కరిస్తున్న నాయకులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర భట్రాజు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా విజయవాడలోని బీసీ భవన్‌లో బుధవారం బాధ్యతలు స్వీకరించిన సరికొండ వెంకటేశ్వరరాజును ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సత్కరించారు. ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అలాగే నియోజకవర్గ నాయకుడు మన్నెం శివనాగమల్లేశ్వరరావు తదితరులు సన్మానించారు.

యువతకు సేవాభావం అవసరం

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: యువతకు సేవా భావం ఎంతో అవసరమని మాచర్ల మండల ఎంఈవో కోటేశ్వరరావు అన్నారు. బ్రహ్మానందపురం తండాలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఏపీఆర్‌డీసీ ప్రిన్సిపల్ నయాంబాను మాట్లాడుతూ ఏడు రోజులపాటు జరిగే కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమ సమన్వయకర్త బాషా తదితరులు పాల్గొన్నారు.

పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలి

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ బుధవారం మండల సీపీఐ కార్యదర్శి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో క్రోసూరు నాలుగురోడ్ల కూడలిలో ధర్నా నిర్వహించారు. నకిలీ విత్తనాలను అరికట్టాలని కోరారు. కార్యక్రమంలో నాగరాజు, వెంకయ్య, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
పిడుగురాళ్ల బ్రాంచ్ (02783), పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522413

బహిరంగ ప్రకటన

ఋణగ్రహీత (లు) : M/s లక్ష్మి చెన్న కేశవ ఫెర్టిలైజర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్-1 : శ్రీ భవిరిశెట్టి కాశీ విశ్వనాథం, తండ్రి : కోటయ్య, పార్ట్‌నర్-2 : శ్రీ భవిరిశెట్టి సుబ్బా రావు, తండ్రి : నాగేశ్వరరావు, డోర్ నెం. 12-180, జానపాడు రోడ్, పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522413. హామీదారు (లు) : 1. శ్రీ భవిరిశెట్టి కాశీ విశ్వనాథం, తండ్రి : కోటయ్య, డోర్ నెం.15-71, నేతాజీ నగర్, పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా-522413. 2. శ్రీ భవిరిశెట్టి సుబ్బారావు, తండ్రి : నాగేశ్వరరావు, డోర్ నెం.16-71, కుమ్మరిపాలెం, పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా-522413. 3. శ్రీమతి భవిరిశెట్టి హైమావతి, భర్త : కాశీ విశ్వనాథం, డోర్ నెం.15-71, నేతాజీ నగర్, పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా-522413.

M/s లక్ష్మి చెన్న కేశవ ఫెర్టిలైజర్స్ నందు గల స్టాక్స్, ఎరువులు, పురుగు మందులు సదరు బ్యాంకు వారు స్వాధీనం చేసుకొనియున్నారు. ఋణగ్రహీతలు ఈ నోటీసు ప్రచురితమైన 7 రోజుల లోపుల బ్యాంకు వారిని సంప్రదించవలసినదిగా కోరుచున్నాము. లేని పక్షంలో బ్యాంకు వారు తదుపరి చర్యలు తీసుకొనబడును.

సం/- అధీకృత అధికారి, పిడుగురాళ్ల బ్రాంచ్

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India A Government of India Undertaking

భృగుబండ బ్రాంచి-02431
డి.నెం.2-103, వార్డు నెం.5, మెయిన్ రోడ్డు, భృగుబండ, సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522403, ఫోన్: 9010484321, Email: ubin0802433@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు)/ సహహామీదారు(లు) లకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధంగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము 09-12-2025 నాటికి రూ.5,61,733.97 పై॥ (అక్షరాల ఐదు లక్షల అరవైఒక్క వేల ఏడు వందల ముప్పైమూడు రూపాయలు మరియు తొంభైఏడు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భృగుబండ బ్రాంచి వారిచే ఇ-వేలం" ద్వారా ది.30-12-2025 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

ఇ-వేలం తేది మరియు సమయం : 30-12-2025 ఉ॥ 12.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ లు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపుతో)

ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు)/ సహ-హామీదారు(లు): 1. శ్రీ సింగది నాగేశ్వరరావు, తండ్రి: గురవయ్య, డి.నెం.426, మొక్కపాడు గ్రామం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 2. శ్రీమతి సింగది నరసమ్మ, భర్త: నాగేశ్వరరావు, డి.నెం.426, మొక్కపాడు గ్రామం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్. హామీదారు(లు): శ్రీ [illegible] హనుమంతరావు, తండ్రి: గోవిందయ్య, భృగుబండ, సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

రిజర్వుధర మరియు జమచేయవలసిన ధరావత్తు వివరములు [illegible] గుణిజాలలో తమ ఆఫర్‌లను తెలియజేస్తారు. రిజర్వుధర కంటే [illegible]

స్థిరాస్తి వివరములు

ఆంధ్రప్రదేశ్, పల్నాడు జిల్లా, రాజుపాలెం సబ్ జిల్లా రిజిస్ట్రేషన్, రాజుపాలెం మండలం, మొక్కపాడు గ్రామ పంచాయతీ [illegible] నాగేశ్వరరావు, తండ్రి: గురవయ్య(ఆస్తి యజమాని) [illegible] సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: పంచాయతీ [illegible] యొక్క ఆస్తి, ఉత్తరం : పంచాయతీ బజార్.

(గమనిక: పైన తెలిపిన పెయ్యల అస్తి బ్యాంక్ యొక్క నిర్మాణాత్మక స్వాధీనంలో కలదు.)

రిజర్వుధర: రూ.8,83,000/- ధరావత్తు సొమ్ము: రూ.88,300/- బిడ్ పెంపుదల: రూ.9,000/-

విక్రయమునకు సంబంధించిన నియమ నిబంధనల వివరములకు దయచేసి బ్యాంక్ సంబంధించిన లింక్ www.unionbankofindia.co.in/https://baanknet.com ను దర్శించగలరు.

ప్రదేశం: భృగుబండ, తేది: 10-12-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భృగుబండ బ్రాంచి, పల్నాడు జిల్లా.

పురపాలక సంఘం మాజీ ఛైర్మన్ మృతి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పురపాలక సంఘం మాజీ ఛైర్మన్ ముమ్మడి బలరామకృష్ణ గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. 2005లో పిడుగురాళ్ల మేజర్ పంచాయతీని నగర పంచాయతీగా ఏర్పాటు చేశారు. ప్రథమ నగర పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ఆయన పోటీ చేసి గెలుపొందారు. ప్రథమ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారు. ఆయన మృతి పట్ల కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు నివాళులర్పించారు.

మాచవరం రాజకీయం.. రసవత్తరం

నేడు మండల అధ్యక్ష ఎన్నిక

మాచవరం, న్యూస్‌టుడే

మండల ప్రజా పరిషత్తు కార్యాలయం

మాచవరం మండల ప్రజా పరిషత్తు అధ్యక్ష పదవికి జరిగే (ఎంపీపీ) ఎన్నిక రసవత్తరంగా మారింది. తెదేపా, వైకాపాలు తమ ఎంపీటీసీ సభ్యులను ప్రత్యేక శిబిరాలకు తరలించాయి. మొత్తం 15 మంది సభ్యులు ఉన్నారు. వైకాపా సభ్యులు 13, తెదేపాకు చెందిన సభ్యులు ఇద్దరు ఉన్నారు. మోర్జంపాడు-2 ఎంపీటీసీ సభ్యురాలు దారం అంబులమ్మను 2021లో ఎంపీపీగా ఎన్నుకున్నారు. ఆమె గత నెల 24న అనారోగ్య కారణాలతో మృతి చెందారు. దీంతో ఎంపీపీ ఎన్నిక అనివార్యమైంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసింది. గురువారం ఎన్నిక నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఎంపీపీ పదవిని చేజిక్కించుకునేందుకు తెదేపా, వైకాపా నేతలు ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా తమ సభ్యులను రహస్య ప్రాంతానికి తరలించారు. పోలీసులు, అధికార పార్టీ శ్రేణుల నుంచి ఇబ్బంది ఎదురవుతుందనే భావనతో వైకాపా నాయకులు తమ సభ్యులకు రక్షణ కల్పించాలని కోరుతూ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసినట్లు తెలిసింది. మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలున్నాయి. ఏప్రిల్ 8, 2021న జరిగిన ఎన్నికల్లో వైకాపా నుంచి 13 మంది, తెదేపా తరపున ఇద్దరు గెలుపొందారు. దారం అంబులమ్మ చనిపోవడంతో ప్రస్తుతం సభ్యుల సంఖ్య 14కు చేరింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైకాపా నుంచి మండల పరిషత్తు ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న చల్లగుండ్ల లక్ష్మయ్య (కొత్తగణేశునిపాడు ఎంపీటీసీ సభ్యుడు) తెదేపాలో చేరారు. దాంతో తెదేపా బలం మూడుకు చేరింది.

ఏర్పాట్లు పూర్తి

ఎంపీపీ పదవి ఎన్నికకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల పర్యవేక్షణ, మండల ప్రత్యేకాధికారి శ్రీకృష్ణదేవరాయలు చెప్పారు. గురువారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్తు కార్యాలయంలో అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని, ఒంటి గంటకు ఎన్నిక నిర్వహిస్తామని తెలిపారు. గొడవలు, అల్లర్లు జరగకుండా పోలీస్ బందోబస్తుతో పాటు, 144 సెక్షన్ అమలులో ఉంటుందని వెల్లడించారు.

వచ్చేశాడు.. ఓ చిట్టి స్నేహితుడు!!

విద్యార్థినులు తయారు చేసిన రోబో

సీతంపేట మండలం హడ్డుబంగి బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బుధవారం పలు రోబోలు సందడి చేశాయి. ఈ విద్యాలయంలో ఏటీఎల్(అటల్ టింకరింగ్ ల్యాబ్) ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు రోబోటిక్ కార్యశాల జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల యంత్రాలను తయారు చేసి, ప్రదర్శించారు. రూపకల్పన, అవసరమైన యంత్రాలు, ఆపరేటింగ్ విధానం, ఉపయోగాలను వివరించారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించినట్లు ప్రధానోపాధ్యాయురాలు బి.ఉమావాణి తెలిపారు. సైన్స్ ఉపాధ్యాయినులు ఉషశ్రీ, శిల్ప, ఏటీఎల్ మెంటర్ లక్ష్మి పాల్గొన్నారు.

కొండలనైనా ఎక్కేస్తుంది..

మన్యంలో గిరిశిఖర గ్రామాలు ఎక్కువ. అత్యవసర సమయాల్లో కొండలపైకి ఎక్కేందుకు చాలామంది వెనకడుగు వేస్తారు. ఈక్రమంలో మందులు, ఆహార సరఫరాలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ సమస్యను తమ చిట్టి రోబో అధిగమిస్తుందని చెబుతున్నారు తొమ్మిదో తరగతి విద్యార్థినులు సుస్మిత, రాణి, మౌనిక తదితరులు. ఆరు చక్రాలతో కూడిన ఈ యంత్రం మందులు, భోజనాలను సరఫరా చేయగలదని, ట్రాకర్ల ద్వారా ఎక్కడికైనా పంపించవచ్చని పేర్కొంటున్నారు. – న్యూస్‌టుడే, సీతంపేట

అమ్మభాషకు అందలం.. అందుకే ఈ అవధానం

– న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

'దేశ భాషలందు తెలుగు లెస్స' అన్నారు విజయనగరం రాజు శ్రీకృష్ణదేవరాయులు. తెలుగు భాష గొప్పదనం, దాని మాధుర్యం అంత గొప్పదని తన ఆముక్తమాల్యద కావ్యంలో పేర్కొన్నారు. అంతటి మాతృభాష రానురానూ దూరమవుతోంది. దీంతో నాటి వెలుగును తెచ్చేందుకు పూనుకొన్నారు ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు అష్టావధానులు. నేరుగా పాఠశాలలకు వెళ్లి పిల్లలకు పాఠాలు చెబుతున్నారు. అమ్మ భాష మాధుర్యాన్ని అందిస్తున్నారు.

అష్టావధానుల వినూత్న ప్రయత్నం

పిల్లలకు తెలుగు పాఠాలు

ఏం చేస్తున్నారంటే..

విజయనగరానికి చెందిన పలువురు అష్టావధానులు ప్రతి నెలా పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సంగీతం, సాహిత్య, పఠనం, రచనలపై అవగాహన కల్పిస్తున్నారు. పరీక్షలను ఎదుర్కోవడం, ఎలాంటి ప్రశ్న ఇచ్చినా సులువుగా జవాబు రాయగలగడం, ప్రశ్నలను తయారు చేయడం, పద్యాలను సులువుగా నేర్చుకోవడం.. తదితర అంశాలపై సూచనలు చేస్తున్నారు. ఇప్పటివరకు నగరంలో 40 విద్యాలయాల్లో కార్యక్రమాలు జరిగాయి. పార్వతీపురం, సాలూరు, రాజాంలోనూ ఈ ప్రక్రియలు సాగుతున్నాయి.

అవగాహన అవసరం..

కట్టమూరి చంద్రశేఖరమ్

'అవధానం అనేది ఏకాగ్రతను కలిగిస్తుంది. తెలుగు భాష ఎంతో గొప్పది. కనుమరుగు కాకుండా ఉండేందుకు పిల్లలకు పాఠాలు చెబుతున్నాం. చాలామందిలో మార్పు వస్తోంది. మాతృభాష వస్తే ఎన్నో విషయాలపై అవగాహన ఏర్పడుతుంది' అని **విజయనగరానికి చెందిన ప్రముఖ అష్టావధాని కట్టమూరి చంద్రశేఖరమ్** అన్నారు. నైతిక విలువలతో ముందుకెళ్లాలనే భావనతో సేవలు అందిస్తున్నట్లు **సాహితీవేత్త ఎ.గోపాలరావు** పేర్కొన్నారు.

నగరంలో విజయభావన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అష్టావధానంలో పాల్గొన్న పండితులు

సంస్థల సేవలు ఇలా..

- మహాభారతం, రామాయణం, విలువలు, తెలుగు గొప్పదనం గురించి చెప్పేందుకు భారతీయ సమాఖ్య ఆధ్వర్యంలో ఇప్పటికే 18 సాంస్కృతిక సంస్థలు కృషి చేస్తున్నాయి.
- పిల్లల్లో వెలుగులు నింపేలా, యువతను దారిలో పెట్టేందుకు ప్రభుత్వం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు సేవలను వినియోగించుకుంటోంది
- ఉమ్మడి జిల్లాలో గురజాడ సాంస్కృతిక సమాఖ్య, రాజాం రచయితల వేదిక, అభ్యుదయ రచయితల సంఘం, విజయభావన, విజయనగరం రీడ్స్, బాల సాహితీ సంస్థ, సాహితీ స్రవంతి తదితర సంస్థల ప్రతినిధులు బాలలకు మాతృభాష గురించి వివరిస్తున్నారు.

ఆన్‌లైన్ ద్వారా..

ఈ చిన్నారుల పేర్లు విరాద్య కోమల్, ఎల్.హస్విత కోమల్. నగరంలో ఒకరు యూకేజీ, మరొకరు మూడో తరగతి చదువుతున్నారు. భగవద్గీతలో అన్ని శ్లోకాలను సులువుగా చెప్పగలరు. తెలుగు, సంస్కృతంపై పట్టు సాధించారు. ఇటీవల చిన్మయ మిషన్ నిర్వహించిన శ్లోక పోటీల్లో ప్రతిభ చూపారు. ఆన్‌లైన్‌లో అష్టావధానం నేర్చుకుంటున్నామని, ఎక్కడ కార్యక్రమాలైనా వెళ్తుంటామని ఈ చిన్నారులు చెబుతున్నారు.

విరాద్య కోమల్

హస్విత కోమల్

అడ్డంగా వచ్చారు.. అడ్డు తగిలారు

వైకాపా ర్యాలీలో చిక్కుకున్న 108

రాష్ట్రంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలంటూ బుధవారం పార్వతీపురం జిల్లా కేంద్రంలో వైకాపా శ్రేణులు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి నుంచి పార్టీ కార్యాలయం వరకు పెద్దఎత్తున గుమిగూడారు. ఈ సమయంలో రోగిని ఆసుపత్రికి తరలిస్తున్న 108 వాహనం చిక్కుకుంది. నాయకుల మధ్య ఇరుక్కుపోవడంతో పోలీసులు చేరుకుని.. వారిని పక్కకు పంపి, వాహనానికి దారి ఇచ్చారు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్ ప్రాంగణం

జీవనాడిపై కారుమబ్బులు

– న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

గిరిజనులకు ప్రధాన జీవనాధారం జీడి. ఏటా ప్రకృతి వైపరీత్యాలతో తెగుళ్లు వెంటాడడంతో ఆదాయం కోల్పోతున్నారు. తోటలతో ఆశలు చిగురిస్తున్నా.. తెగుళ్ల దెబ్బకు చేతికందని పరిస్థితి. మన్యంలో సుమారు 68 వేల ఎకరాల్లో పంట సాగవుతోంది. 12- 15 వేల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేసినప్పటికీ సగం కంటే తక్కువే చేతికి అందుతోంది. కన్నీళ్లూ అదే పరిస్థితి ఉన్నా.. పట్టించుకున్న నాథుడు లేడని గిరిజనులు వాపోతున్నారు.

గుమ్మలక్ష్మీపురం మన్యంలో తెగుళ్ల బారిన పడిన జీడి తోట

ఏటా డిసెంబరులో పూతకు వచ్చే దశలో అధికంగా టీ దోమ ఆశిస్తోంది. అధికారులు ముందుగానే రైతులకు అవగాహన కల్పించి సస్యరక్షణ చర్యలు చేపట్టాల్సి ఉంది. కానీ తీరిగ్గా ఫిబ్రవరి, మార్చిలో పురుగులను గుర్తిస్తున్నారు. అప్పటికే పూత, పిందెను తిని నాశనం చేస్తున్నాయి. 1990 నుంచి 2015 వరకు ఉచితంగా 90 శాతం రాయితీపై కొమ్మకత్తిరించే పరికరాలు, పిచికారీ మందులు, స్ప్రేయర్లు అందించేవారు. ఆ పథకాలన్నీ నిలిచిపోయాయి.

- 2019-20లో టీ దోమ సోకడంతో పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని అయిదు మండలాల్లో సుమారు 15 వేల ఎకరాల్లో పూర్తిగా దిగుబడే రాలేదు.
- 2020-21లో తెగుళ్ల ప్రభావానికి తీవ్ర నష్టం వాటిల్లినా పరిహారం అందలేదు
- 2021-22లో సుమారు 14 వేల ఎకరాల్లో పంట దెబ్బతింది.
- 2022-23 ఏడాదిలో 40 శాతం వరకు తోటలు తెగుళ్ల బారిన పడ్డాయి

నిరుపయోగంగా..

మద్దతు ధర కల్పించేందుకు కురుపాం, గుమ్మలక్ష్మీపురం, సాలూరు, మక్కువ మండలాల్లోని పలు గ్రామాల్లో రూ.24 లక్షల చొప్పున వెచ్చించి జీడి ప్రాసెసింగ్ కేంద్రాలను నిర్మించారు. రూ.8 లక్షల వ్యయంతో వాటికి పరికరాలు సమకూర్చినా.. వినియోగంలోకి తీసుకురాలేదు. ప్రస్తుతం క్వింటా జీడి రూ.15 వేల వరకు పలుకుతున్నా చేసేది లేక రైతులు ప్రైవేటు వర్తకులకు తక్కువ ధరకే అమ్ముతున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి, సమస్యలను తెలుసుకుంటామని పీహెచ్‌వో మణిభూషణరావు తెలిపారు. తెగుళ్ల నివారణపై దృష్టిసారిస్తామన్నారు.

కాళ్లకు బొబ్బలు.. టైర్లకు ప్యాచీలు

సాలూరు మండలంలోని గొందివలసకు వెళ్లే దారి రాళ్లు తేలి అధ్వానంగా తయారైంది. దీని నిర్మాణానికి గతంలో మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర శంకుస్థాపన చేశారు. రూ.1.60 లక్షలు మంజూరైనా పనులు జరగలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రారంభమయ్యాయి. ఏడాదిన్నర దాటినా పూర్తి కాలేదు. దీంతో రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతున్నామని గిరిజనులు వాపోతున్నారు. పిక్కలు గుచ్చుకుంటున్నాయని, వాహనాలు పాడవుతున్నాయని చెబుతున్నారు. మరో రూ.40 లక్షలు కావాలని మంత్రి సంధ్యారాణి కలెక్టర్‌కు లేఖ రాశారని, నిధులు విడుదలైతే పనులు పూర్తి చేస్తామని ఐటీడీఏ డీఈఈ సంతోష్‌కుమార్ చెప్పారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

అ.. ఆలు కాదు.. అంబా అని వినిపిస్తోంది!!

సాలూరు మండలం నెలిపర్తి పంచాయతీ దుగ్ధసాగరం గ్రామంలోని పాఠశాలిది. పక్కనే రోజూ ఇలా పశువులను కడుతున్నారు. దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర దుర్వాసన వస్తోంది. కాలువలు సైతం లేకపోవడంతో మురుగు, వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. వద్దని చెప్పినా వాటి యజమానులు పట్టించుకోవడం లేదని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శబ్దాల కారణంగా తరగతుల సమయంలో ఇబ్బందులు తప్పడం లేదని పేర్కొంటున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి ప్రేమ్‌కుమార్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. స్థానికులకు అవగాహన కల్పిస్తామని, అక్కడ కట్టకుండా చూస్తామన్నారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

విహరిద్దామా.. విహంగంలో!!

అందుబాటులో పాస్‌పోర్టు సేవలు

గత రెండేళ్లలో.. జారీ చేసినవి..

సంవత్సరం	పీసీసీ	పాస్‌పోర్టులు
2024- 25	1081	7288
2025- 26 (ఈ ఏడాదిలో ఇప్పటివరకు)	440	4606

– న్యూస్‌టుడే, కోట, కొత్తవలస

విదేశాల్లో రాకపోకలు, దేశంలో పలు అవసరాలకు పాస్‌పోర్టు తప్పనిసరి. గతంలో వీటిని పొందేందుకు కష్టపడాల్సి వచ్చేది. రెండు, మూడు జిల్లాలకో కేంద్రం మాత్రమే అందుబాటులో ఉండేది. దరఖాస్తు చేస్తే ఆరు నెలలకో, ఏడాదికో అందేది. ఇప్పుడా పరిస్థితి మారింది. ప్రతి జిల్లాలోనూ తపాలా శాఖ ప్రధాన కార్యాలయాల్లో సేవలు కొనసాగుతున్నాయి. నెల రోజుల్లోనే ప్రక్రియ పూర్తవుతోంది. తత్కాల్ విభాగంలో నమోదు చేస్తే మరింత వేగంగా అందుకోవచ్చు.

దరఖాస్తు ఎలాగంటే..

- www.passportindia.gov.in వెబ్‌సైట్‌లో గానీ, పాస్‌పోర్టు సేవా యాప్ ద్వారా ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. సాధారణ, తత్కాల్ విధానాల్లో జారీ చేస్తారు.
- సాధారణమైతే 20 నుంచి 30 రోజుల్లో అందుతుంది. దరఖాస్తు సమయంలో అపాయింట్‌మెంట్ తేదీ, సమయాన్ని ఎంపిక చేసుకునే అవకాశాన్ని కల్పిస్తారు.
- ఒరిజినల్ ధ్రువపత్రాలు, ఒక సెట్ జెరాక్స్ పత్రాలతో కార్యాలయానికి వెళ్లాలి.
- పుట్టిన తేదీ నిర్ధారణకు పదో తరగతి మార్కుల జాబితా తప్పనిసరి. పాన్, ఆధార్, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బీమా పాలసీ ఉంటే ఏదో ఒక బాండు అవసరం
- విశ్రాంత ఉద్యోగులైతే పింఛను పేమెంట్ ఆర్డర్‌ను విధిగా తీసుకెళ్లాలి
- తల్లిదండ్రులకు పాస్‌పోర్టులు ఉంటే.. వాటి జెరాక్స్‌లతో వారి పిల్లలు సైతం సులువుగా పొందొచ్చు. వారికి ఎలాంటి ధ్రువపత్రాలు అవసరం లేదు
- వివాహమైతే మ్యారేజ్ సర్టిఫికెట్ ఇవ్వాలి.

విజయనగరంలోని కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేస్తున్న సిబ్బంది

తప్పులుంటే చిక్కే..

'అన్ని పత్రాల్లో పేర్లు, చిరునామా స్పష్టంగా, సరిగా ఉండాలి. తప్పులుంటే ముందుగానే సరిచేసుకోవాలి. అసలు పత్రాలు వచ్చాక ఏడాది లోపు రెండు సార్లు అపాయింట్‌మెంట్ తీసుకోవచ్చు. రీషెడ్యూల్‌కు ఫీజు తీసుకోరు. అప్పటికీ స్పందించకుంటే తిరస్కరిస్తారు'.

ఈ ప్రాంతాల్లో

తపాలాశాఖ విశాఖ రీజియన్ పరిధిలో విజయనగరంతో పాటు విశాఖ, శ్రీకాకుళం, అరకు, యలమంచిలి, కాకినాడ, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాల్లో కేంద్రాలున్నాయి.
- విజయనగరంలో రోజుకు 40 పాస్‌పోర్టులు, 5 పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్లు(పీసీసీ) అందిస్తున్నారు.

- దరఖాస్తు దారులు స్వగ్రామంలో కాకుండా వేరేచోట ఉంటే.. నేరుగా అక్కడికే పంపిస్తారు. ఆ ప్రాంత పోలీసులే విచారణ చేపడతారు. దరఖాస్తు సమయంలోనే చిరునామాను స్పష్టంగా పేర్కొనాలి. సంబంధిత ధ్రువపత్రాలను అందించాలి

ఫీజులు ఇలా..

- సాధారణ వినియోగదారులు రూ.1500 చెల్లించాలి
- మైనర్లు అయితే రూ.1000 కట్టాలి
- సీనియర్ సిటిజన్లకు 10 శాతం రాయితీ ఉంటుంది. వీరికి పునరుద్ధరణ సేవలు ఉచితం
- తత్కాల్ అయితే ఇంకా వేగంగానే పొందవచ్చు. అయితే విశాఖ వెళ్లాల్సి ఉంటుంది. రూ.3500 కట్టాలి

ఎక్కడుంటే అక్కడికే..

- కొన్ని దేశాల్లో పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ అడుగుతారు. పాస్‌పోర్టు కేంద్రం ద్వారానే దీనిని పొందవచ్చు. రూ.500 కడితే సరిపోతుంది
- ఒక్కసారి జారీ అయితే పదేళ్ల వరకు వాడుకోవచ్చు. కాలపరిమితి ముగిశాక వెబ్‌సైట్‌లో అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోవచ్చు. ఏ కేంద్రానికి వెళ్లినా చాలు.

సంక్రాంతి నాటికి గోతుల్లేని రహదారులు

పార్వతీపురం, న్యూస్‌టుడే: సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని రహదారులపై గుంతల్లేకుండా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని రహదారులు, భవనాల శాఖ ప్రధాన ఇంజినీరు, జాతీయ రహదారుల విభాగం ముఖ్య ఇంజినీరు వి.రామచంద్ర చెప్పారు. బుధవారం విజయనగరం, మన్యం జిల్లాల్లో పర్యటించి రహదారుల స్థితిగతులను పరిశీలించిన ఆయన పార్వతీపురం కార్యనిర్వాహక ఇంజినీరు కార్యాలయంలో 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. గుత్తేదారులు చెల్లింపులపై ఆందోళన చెందాల్సిన పనిలేదని, త్వరలోనే రూ.400 కోట్లు విడుదల చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. పనులు పూర్తయ్యేనాటికి మరో రూ.400 కోట్లు వస్తాయన్నారు.

'న్యూస్‌టుడే'తో ర.భ.శాఖ ఈఎన్సీ రామచంద్ర

కేటాయింపులు ఇలా..

మన్యం జిల్లాలో 1,030 కి.మీ మేర ప్రధాన రహదారులున్నాయి. ఇందులో 50 శాతం మెరుగైన స్థితిలో కనిపిస్తున్నాయి. ప్రస్తుతం రూ.1.75 కోట్లతో 354 కి.మీ మేర పనులు జరుగుతున్నాయి. ఇటీవల 108 కి.మీ పొడవున 19 ప్రాంతాల్లో ఉన్న రహదారుల్లో గుంతలు పూడ్చేందుకు వీలుగా రూ.15 కోట్ల నిధులు మంజూరు చేశాం. టెండర్లు ఖరారు చేయాల్సి ఉంది. విజయనగరం జిల్లాలో 770 కి.మీకు రూ.140 లక్షలతో పనులు జరుగుతున్నాయి. కొత్తగా 258 కి.మీ పొడవున మెరుగుపరిచేందుకు రూ.20 కోట్లు మంజూరు చేశాం. సంక్రాంతి నాటికి అన్నీ బాగవుతాయి. ఆ దిశగా గుత్తేదారులను సిద్ధం చేస్తున్నాం.

ఎన్‌హెచ్‌కు ప్రతిపాదనలు

మన్యం జిల్లాలో చిలకపాలెం- రాయగడ, కళింగపట్నం- పార్వతీపురం మార్గాలను జాతీయ రహదారులుగా మార్చాలనే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాం. శ్రీకాకుళం జిల్లా మూలపేటలో పోర్టు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న దృష్ట్యా ఈ రహదారులపై సరకు రవాణా వాహనాల సంఖ్య పెరుగుతుందని అంచనా వేస్తున్నాం. ప్రస్తుతం ఉన్న సామర్థ్యం చాలదు. అందువల్ల భవిష్యత్తు అవసరాల మేరకు జాతీయ రహదారి స్థాయిలోనే పనులు చేపట్టాల్సి ఉంది. ఈ ప్రతిపాదనలకు మోక్షం వచ్చేలా ఉన్నతస్థాయిలో ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఇళ్లు పొందేందుకు దరఖాస్తు చేశారా!!

ఈనెల 14 వరకు గడువు

భామిని, న్యూస్‌టుడే: సొంత ఇంటి స్థలం ఉన్నవారికి గృహాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.2.50 లక్షల ఆర్థిక సాయం అందించనున్నాయి. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గతనెల 30తోనే ముగిసింది. ఇంకా చాలామంది ముందుకొస్తుండడంతో ఈనెల 14 వరకు గడువు పెంచారు. జిల్లాలో గతనెల చివరి నాటికి 31,308 మంది దరఖాస్తులు చేయగా.. 16,736 మందిని పథకానికి అర్హులుగా గుర్తించారు.

మండలాల వారీగా సర్వే..

వచ్చిన దరఖాస్తుల ఆధారంగా క్షేత్రస్థాయిలో గృహనిర్మాణ శాఖ, సచివాలయాల సిబ్బంది సర్వే చేస్తున్నారు. తిరస్కరించిన వాటిల్లో 14,572 వరకు రీవెరిఫికేషన్‌కు వచ్చాయి. ఇందులో 8,100 దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక జనవరిలో మంజూరు పత్రాలు అందించనున్నట్లు ఆ శాఖ ఏఈ వినోద్‌కుమార్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ఒంటరి మహిళలు, వితంతువులకు ప్రాధాన్యం ఇస్తున్నామని, సొంత స్థలం ఉంటే వేగంగా మంజూరవుతుందని చెప్పారు.

భామినిలో సర్వే చేస్తున్న గృహ నిర్మాణశాఖ సిబ్బంది

దివ్యాంగులకు చేయూత

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులకు చేయూత అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ఉన్నత చదువులకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకురాలు బి.శైలజ అన్నారు. గురువారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 16,442 మంది దివ్యాంగులు ఉన్నారని, వారందరికీ పింఛను సదుపాయం కల్పించామని వెల్లడించారు. గత మూడేళ్లలో 8 మందికి రూ.22 లక్షల రుణ సదుపాయం, 58 మందికి మూడు చక్రాల సైకిళ్లు, 20 మందికి చరవాణులు, 17 మందికి ల్యాప్‌టాప్‌లు, 41 మందికి వినికిడి పరికరాలు, 40 మందికి మూడు చక్రాల స్కూటీలు, 13 మందికి వీల్‌ఛైర్లు అందించామన్నారు. వైద్యశాఖ ధ్రువీకరించిన అర్హతపత్రాలతో ఆయా సేవలను పొందవచ్చన్నారు.

ఇంకా కావాలి.. పనులు సాగాలి

– ఈనాడు, పార్వతీపురం మన్యం

ఉమ్మడి జిల్లాలో జలవనరులు, జాతీయ రహదారులు, ఇతర ప్రాజెక్టుల నిర్మాణాలు చివరి దశలో నెమ్మదించాయి. అవసరమైన భూ సేకరణ ప్రక్రియలో జాప్యం జరుగుతుండడంతో ఈ పరిస్థితి కనిపిస్తోంది. సారవంతమైన వ్యవసాయ పొలాలను వదులుకోమని.. నష్టపరిహారం అదనంగా ఇవ్వాలని కొందరు యజమానులు కోర్టుకెక్కడం.. న్యాయపరంగా సకాలంలో పరిష్కరించుకోకపోవడం.. ప్రభుత్వ విధానాల్లో మార్పులు.. నిధుల కొరత వంటి సమస్యలు వెంటాడుతున్నాయి. వాటి తాజా పరిస్థితిని 'ఈనాడు' పరిశీలించింది.

ప్రాజెక్టుల భూసేకరణలో జాప్యం

చివరి దశలో ఆగిన పనులు

విమానాశ్రయానికి..

అవసరం: 2,752.5
సేకరణ: 2,751.70 (ఎకరాల్లో)

- ★ అదనంగా రావాడ- జమ్మయ్యపేట మధ్య ప్రత్యామ్నాయ రోడ్డు అనుసంధానానికి 1.19 ఎకరాలు కావాలి
- ★ సవరవిల్లి, ఎ.రావివలస, గూడెపువలస గ్రామాల్లో ప్రధాన యాక్సెస్ రోడ్డుకు ఇరువైపులా 30 అడుగుల రైట్ ఆఫ్ వే(ఆర్‌వోడబ్ల్యూ) నిర్మాణానికి 13.94 ఎకరాలు అవసరం. ఇందుకు రూ.13.95 కోట్లు వ్యయం అవుతుందని ఏపీఏడీసీఎల్‌కు రెవెన్యూ అధికారులు నివేదించారు
- ★ కంచేరులో నాలుగు వరుసల రోడ్డు కనెక్టివిటీకి 7.389 ఎకరాలు కావాలి.

పెందుర్తి రోడ్డుకు..

- అవసరం: 307.57 ఎకరాలు
- అప్పగింత: 270.42 ఎకరాలు
- 37.15 ఎకరాల సేకరణ ప్రక్రియ సాగుతోంది

హరిత రహదారి..

అవసరం: 1529.57
సేకరణ: 1476.99 (ఎకరాల్లో)

- ★ 34.86 ఎకరాలకు సంబంధించి పరిహారం చాలదని భూ యజమానులు వెనక్కి తగ్గారు
- ★ కొత్తవలస మండలం ఉత్తరాపల్లి, చిన్నిపాలెం పరిధిలో 16.44 ఎకరాలకు చెల్లించాల్సిన పరిహారానికి ఆమోదం లభించింది
- ★ ఇదే మండలంలోని దట్టి, వీరభద్రపురం పరిధిలో ఇంకా 1.28 ఎకరాలు సేకరించాలి.

ఇంకా కొన్ని.. (ఎకరాల్లో)

- నెల్లిమర్లలో మురుగునీటి శుద్ధి ప్లాంటు నిర్మాణానికి- 1.60
- కొత్తవలస మండలం రెల్లిలో గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రానికి అదనంగా- 15.42
- భోగాపురం మండలంలో ఆతిథ్య రంగంలో నిర్మిస్తున్న స్టార్ హోటళ్లకు రోడ్డు నిర్మాణానికి- 1.82
- ఎల్.కోట మండలంలో మహామాయ పరిశ్రమకు- 59.33
- బొబ్బిలి పట్టణంలో మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణానికి- 3.72
- విజయనగరం- సంబల్‌పూర్ మధ్య రైల్వే మూడో లైను ఏర్పాటు పనులకు- 1.29
- కొత్తవలస- విజయనగరం రైల్వే మార్గంలో: 44.06
- ఖుర్దా లైన్: 3.60(సమీకరణకు స్థల పరిశీలన పూర్తయింది)
- ఆర్వోబీల నిర్మాణానికి: 6.03

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత.. అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట.. మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.. ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..

ప్రకటనలపై ఇంటీ 5% శాతం అదనం
నిర్యాణం, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ఈనాడు ప్రకటనల విభాగం
9000866020, 8008597609

(c) eenadu

అలరించిన నృత్య ప్రదర్శన



మాట్లాడుతున్న చిన్నస్వామి

చిన్నారుల డ్యాన్స్ ప్రదర్శన

కొత్తవలస, న్యూస్‌టుడే: మాతృభూమిపై మమకారం, కృతజ్ఞత కలిగి ఉండాలని నెల్లిమర్ల సమతానంద దుర్గా మహాపీఠం పీఠాధిపతి శ్రవణ చైతన్యానంద చిన్నస్వామి తెలిపారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళ పాలెం శ్రీగురుదేవ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ రాపర్తి జగదీశ్ కుమార్ సారథ్యంలో కొత్తవలసలోని భారత్ డిఫెన్స్ ప్రాంగణంలో బుధవారం హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందుత్వ గొప్పతనం సనాతన ధర్మం గురించి వివరించారు. ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచార ప్రముఖ్ భయ్యా వాసు ఆర్ఎస్ఎస్ వందేళ్ల నిరంతర కృషిని వివరించారు. శత వసంతాల ఉత్సవం సందర్భంగా ఇచ్చిన 'పంచ పరివర్తన్' గురించి తెలియజేశారు. పలువురిని సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఎల్.కోట విజ్ఞానభారతి పాఠశాల ప్రిన్సిపల్ కె.సత్యనారాయణ ప్రదర్శించిన ఏకపాత్రాభినయం, కొత్తవలస విజ్ఞానభారతి పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఉపాధ్యక్షుడు ఎం.వి.అప్పారావు, చీడివలస మాజీ సర్పంచి ఎం.రామలక్ష్మి, ఎం.రమణ, మాజీ సర్పంచి ఎ.అప్పారావు, ఎల్.రామన్న పాత్రుడు, కార్యదర్శి సి.నాగరాజు తదితరులు ఉన్నారు. అధిక సంఖ్యలో హిందువులు హాజరయ్యారు.

ప్లాంటు మూలకు.. పాట్లు పిల్లలకు

చిన్నారుల తాగునీటి అవసరాలు తీర్చేందుకు బొబ్బిలి పట్టణంలోని వేణుగోపాల పురపాలక ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్లాంటు విని మూలకు చేరింది. విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత ఏజెన్సీకి తెలిపినా పట్టించుకోవడంలేదని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు మరమ్మతులు చేసినా మెరుగుపడలేదన్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని ప్రధానోపాధ్యాయుడు జగదీశ్ తెలిపారు. - న్యూస్‌టుడే, బొబ్బిలి

నిర్లక్ష్యపు చెదలు!

అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా పురపాలికలో విలువైన దస్త్రాలకు చెదలు పట్టాయి. సాలూరు పురపాలిక కార్యాలయం కౌన్సిల్ హాలు పక్కనున్న గదిలో గత 15ఏళ్లుగా భద్రపరిచిన ఎన్నికలు, కార్యాలయ దస్త్రాలు, పైకప్పు నుంచి వస్తున్న వర్షం నీటికి తడిచి పూర్తిగా చెదలు పట్టాయి. మూడు నెలల్లో ఎన్నికలు రానుండడంతో బుధవారం మేనేజరు శివప్రసాద్ ఆధ్వర్యంలో తొలగించి శుభ్రం చేశారు. సచివాలయాలకు ప్రత్యేకాధికారిగా ఆర్వో ప్రసాదరావును నియమించడంతో ఆయనకు గది కేటాయించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. - న్యూస్‌టుడే, సాలూరు

ఇతరుల హక్కులనూ గౌరవించాలి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: మానవ హక్కుల ఉల్లంఘనలను అరికట్టడానికి పౌరసమాజం, అధికార యంత్రాంగం సమష్టి కృషి అవసరమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత అన్నారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయ సహాయ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ప్రతి వ్యక్తికి హక్కులు పుట్టుకతో వచ్చినవేనని తెలిపారు. వీటిని కాపాడడంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ముందుంటుందన్నారు. ఇతరుల హక్కులను గౌరవించే బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికారిక సంస్థ విధులు, జాతీయ లోక్‌అదాలత్ సందేశాన్ని ప్రజలకు తెలియజేసే సంచార వాహనాన్ని ప్రారంభించారు. న్యాయమూర్తులు, బార్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

సంచార వాహనాన్ని ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బబిత

పనుల్లో నాణ్యత కొరవడితే చర్యలు

పాతబొబ్బిలి వద్ద పనులు పరిశీలిస్తున్న ర.భ.శాఖ చీఫ్ ఇన్ ఇంజినీర్ రామచంద్ర

బొబ్బిలి, న్యూస్‌టుడే: రహదారుల పనుల్లో నాణ్యత కొరవడితే చర్యలు తప్పవని ర.భ.శాఖ చీఫ్ ఇన్ ఇంజినీర్ రామచంద్ర అధికారులను హెచ్చరించారు. బుధవారం చిలకపాలెం- రామభద్రపురం- రాయగడ రోడ్డులో బొబ్బిలి నియోజకవర్గంలోని ఉత్తరావల్లి కూడలి నుంచి పాతబొబ్బిలి వరకు రూ.4.50 కోట్లతో మరమ్మతులు చేపట్టారు. ఆ పనులు పరిశీలించి, సిబ్బందికి సూచనలు ఇచ్చారు. తారును ఏ రకంగా మిక్సింగ్ చేస్తున్నారో పరిశీలించారు. రోడ్డు రోలర్ డ్రైవర్‌తో మాట్లాడారు. ర.భ.శాఖ ఎస్ఈ కాంతిమతి, ఈఈ జేమ్స్, డీఈ వెంకటరావు, జేఈ అప్పలరాజు పాల్గొన్నారు.

వ్యవసాయం పెరగాలి.. రైతు మురవాలి

న్యూస్‌టుడే- రాజాం

ఖరీఫ్ పంట చేతికందడంతో అందరి చూపు రబీ సాగుపై ఉంది. సాధారణ విస్తీర్ణానికి మించి సాగవుతుందని లెక్కలు కట్టినా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. ముఖ్యంగా రబీలో మొక్కజొన్న, పెసర, మినుము, చెరకు, నువ్వు పంటలపైనే కీలకం. వీటి సాగు విస్తీర్ణం తగ్గితే ఉత్పత్తిపై గణనీయమైన ప్రభావం పడుతుంది.

ప్రధాన పంటల సాగు పరిస్థితి ఇదీ..

పంట రకం	సాధారణం (హెక్టార్లలో)	సాగైంది (హెక్టార్లలో)
మొక్కజొన్న	21,126	5,907
రాగులు	1,058	365
ఉలవలు	910	114
పెసర	9,136	4,253
మినుము	18,479	7,888
చెరకు	3,097	90
నువ్వులు	1,103	0
వరి	2,070	32
ఇతర పంటలు	706	261

రాజాం మండలం ఎంజేవలసలో పెసర సాగు

విస్తీర్ణం పెంపుపై ప్రణాళిక

నిరాశాజనకంగా రబీ సాగు

జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయపోవడం, ధరలు బెడద పెరిగిపోవడం, మద్దతు ధర అందజేయకపోవడంతో రైతులు అదితాలి అవుతున్నారు. సాధారణంగా అక్టోబరులో రబీ సీజన్ మొదలై మార్చికి దాదాపుగా పంట చేతికి అందుతుంది.

జిల్లాలో ఈ ఏడాది రబీలో 57,661 హెక్టార్లు సాధారణ విస్తీర్ణంగా వ్యవసాయశాఖ అంచనా వేసింది. దీనికి మించి విస్తీర్ణంలో నేలలు పచ్చదనంతో మురిస్తేనే సాగు ఆశాజనకంగా ఉన్నట్లు లెక్క. తగ్గితే మాత్రం ఇబ్బందుల్లో ఉన్నట్లే. రబీ మొదలై అప్పుడే రెండున్నర నెలలు కావస్తోంది. 18,910 హెక్టార్లలో సాగైనట్లు గుర్తించారు.

జిల్లాలో చెరకు కీలకం

జిల్లాలో చెరకు సాగు కీలకంగా మారింది. సాగు విస్తీర్ణం పెరగకపోతే రేగిడి మండలం సంకిలి షుగర్ ఫ్యాక్టరీ పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. ఈనెల 4న జరిగిన జిల్లా సమీక్ష కమిటీ సమావేశం (డీఆర్సీ)లోనూ దీనిపై చర్చ జరిగింది. సరిపడా ఉత్పత్తి లేకపోతే పరిశ్రమ మూత పడుతుందని, రైతులు నష్టపోతారని చర్చకు తెచ్చారు. కొనుగోలు, మద్దతు ధర పైనా మంత్రులు అనిత, శ్రీనివాస్ ప్రశ్నించారు. డిసెంబరు, జనవరిలో విత్తు నాటుతారు. దీర్ఘకాల పంట కావడంతో రైతుల ఆసక్తి కీలకం. రైతులకు సహాయ సహకారాలు అందిస్తున్నామని జిల్లా వ్యవసాయాధికారి వీటీ రామారావు తెలిపారు.

బాడంగి మండల పరిషత్తు అధ్యక్ష, ఉపాధ్యక్షుల తొలగింపు

విజయనగరం అర్బన్, బాడంగి: బాడంగి మండల పరిషత్తు అధ్యక్ష, ఉపాధ్యక్షులు భోగి గౌరి, బి.రమేష్‌లను పదవుల నుంచి తొలగిస్తూ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. అక్టోబరులో వీరిపై సభ్యులు అవిశ్వాస తీర్మానం పెట్టగా, తొలగించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహిస్తామని జడ్పీ సీఈవో సత్యనారాయణ తెలిపారు.

'పరీక్షా పే' చర్చకు నమోదు చేసుకోవాలి

నెల్లిమర్ల: ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థులతో నిర్వహించే పరీక్షా పే చర్చ కార్యక్రమానికి రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియ కొనసాగుతోందని జిల్లా డైట్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణారావు తెలిపారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పరీక్షల ఒత్తిడిని తగ్గించడానికి, సమర్థవంత అభ్యాస పద్ధతులను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. దరఖాస్తుకు జనవరి 11వ తేదీ వరకు గడువు ఉందన్నారు. రిజిస్ట్రేషన్ కోసం ఆరో తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అర్హులని చెప్పారు. వివరాలు innovate-india1.mygov.in వెబ్‌సైట్‌లో నమోదు చేయాలన్నారు.

విభిన్న పంటలతో ఏడాదంతా ఆదాయం

పంటలను పరిశీలిస్తున్న కలెక్టరు ప్రభాకరరెడ్డి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల రైతులు ప్రకృతి సాగులో విభిన్న పంటలు సాగు చేస్తే నిరంతర ఆదాయం పొందొచ్చని కలెక్టరు ఎన్.ప్రభాకర రెడ్డి సూచించారు. బుధవారం బందలుప్పిలో కె.మురళి సాగు చేస్తున్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తన 20 సెంట్లలో ఏటీఎం (ఎనీ టైమ్ మనీ) పద్ధతిలో దొండ, చిక్కుడు, మిరప, బంతి, ఆకుకూరలు వంటి బహుళ పంటలను వేశానని మురళీ వివరించారు. వీటి ద్వారా ఈ ఏడాది ఇప్పటివరకు రూ.80 వేలు, పొలం గట్లపై ఇతర పంటలతో రూ.20 వేలు ఆదాయం వచ్చిందన్నారు. ఎటువంటి రసాయనిక ఎరువులు వాడలేదని చెప్పారు. పండ్ల జాతుల్లో అరటి, పనస, రాంఫలం, కంద, మునగ జాతులను కలెక్టరు చూసి.. అందరూ ఇలా సాగు చేస్తే ఏడాది మొత్తం ఆదాయంతో ఆనందంగా ఉంటారన్నారు. జిల్లా వ్యవసాయాధికారిణి అన్నపూర్ణ, జిల్లా ఉద్యానశాఖ అధికారి సత్యనారాయణ, ఏవో అశోక్, ప్రకృతి వ్యవసాయ డీపీఎం శ్రావణ్, డీపీఎం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నేలబావిలో పడి ఒకరి మృతి

మురళి (పాత చిత్రం)

రామభద్రపురం, న్యూస్‌టుడే: బహిర్భూమికి వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు నేలబావిలో పడి మృతిచెందిన ఘటన రామభద్రపురం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై ప్రసాదరావు వివరాల ప్రకారం.. రామభద్రపురం గ్రామానికి చెందిన రేజేటి మురళీ (33) మార్కెట్‌లో బస్తాలు కుట్టే పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పదేళ్ల క్రితం వివాహం జరిగి భార్యకు విడాకులు ఇచ్చి, ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లా కింజంగి గ్రామానికి చెందిన పెంటమ్మను వివాహం చేసుకున్నాడు. బుధవారం సాయంత్రం ఎస్సీ కాలనీ ఆవరణలో ఉన్న నేలబావి వద్దకు బహిర్భూమికి వెళ్లి, ప్రమాదవశాత్తు పడిపోయాడు. చుట్టుపక్కల వారు గమనించి, కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని బయటకు తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరికి గాయాలు

తలకు గాయంతో గర్భిణి సాయి

కాలి గాయంతో ఆసుపత్రిలో గణేశ్

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో గర్భిణి, మరో యువకుడు తీవ్రగాయాలపాలైన సంఘటన సీబిల్లి పెద్దవలస గ్రామసమీపంలో బుధవారం చోటు చేసుకుంది. బాధితులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మావుడి గ్రామానికి చెందిన, చోడిపల్లి గణేశ్(22) ద్విచక్రవాహనంపై గర్భిణి అయిన పిన్ని సాయిని మామిడిపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాడు. తిరుగు ప్రయాణంలో పెద్దవలస గ్రామసమీపంలో నంద నుంచి ఎదురుగా వస్తున్న బస్సు ఢీకొని పడిపోవడంతో ఇరువురికి గాయాలయ్యాయి. వారిని 108 ద్వారా సాలూరు ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆమె తలకి గాయం కావడంతో విజయనగరం ఆసుపత్రికి తరలించారు. గణేశ్ కుడికాలు విరిగిపోయింది.

13 తులాల బంగారు ఆభరణాల చోరీ

రేగిడి: రేగిడి మండలం బాలకవివలసలో 13 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం.. బాలకవివలసకు చెందిన కిలారి రమణ, కమల ఈనెల 5న ఇంటికి తాళం వేసి, పొలం పనులకు వెళ్లారు. ఆ సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి లోపలికి చొరబడ్డారు. ఇంట్లోని తాళాలతో బీరువా తెరిచి, అందులోని బంగారు ఆభరణాలు మాయం చేశారు. గొలుసు, పుస్తెలతాడు, హారం, చెవిదుద్దులు, ఉంగరం తదితర వస్తువులు పోయినట్లు కమల బుధవారం పోలీసులకు వివరించారు. సీఐ ఉపేంద్ర, ఎస్సై బాలకృష్ణ ఘటనాస్థలిని పరిశీలించి, కేసు నమోదు చేశారు. క్లూస్ టీంతో ఆధారాలు సేకరించామని, దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

పూరిల్లు దగ్ధం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే : మండలంలోని తిమిడి గ్రామంలో బుధవారం ఉదయం అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో రూ.2లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు అగ్నిమాపకాధికారి మదీనా తెలిపారు. తహసీల్దార్ డి.శ్రీనివాసరావు, సర్పంచి వబ్బిన త్రినాథమ్మ, జనసేన నియోజకవర్గ నాయకుడు సన్యాశినాయుడు బాధితులను పరామర్శించి తాత్కాలిక సాయం కింద రూ.2,000, నిత్యావసర సరకులు అందించారు. ★ పట్టణంలోని పెద్దవీధిలో మంగళవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో పశువులశాల దగ్ధం అయింది. ఎవ్వరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	142	254	264

SKYCAS, Etcherla
(Affiliated to ANGRAU & Accredited by I CAR)
తే 12-12-2025 దీ నాడు ANGRAU వారు గుంటూరు LAMలో Ag. B.Sc (Hons) కౌన్సిలింగ్ నిర్వహించుచున్నారు. ఈ కౌన్సిలింగ్‌లో EAMCET Registered & Un Registered విద్యార్థులకు అవకాశము కలదు.
ఫీజు రీయంబర్స్‌మెంట్ వర్తిస్తుంది
పూర్తి వివరాలకు సంప్రదించండి
Cell: 93906 11904

ప్రభుత్వ ఆధీనంలోనే వైద్య, విద్య వ్యవస్థలుండాలి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బొత్స

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలను పీపీపీ విధానం నుంచి వెనక్కి తీసుకునే వరకూ పోరాటం ఆగదని, ప్రభుత్వం ద్వారానే వైద్య, విద్య వ్యవస్థల సేవలు అందాలని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ డిమాండు చేశారు. వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయొద్దన్నారు. బుధవారం వైకాపా జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం నిర్వహించడం వల్ల సామాన్యులకు నష్ట కలుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 18న అధినేత జగన్‌తోపాటు వెళ్లి గవర్నర్‌ను కలిసి సమస్య వివరిస్తామన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక చేసిన అప్పుపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండు చేశారు. విమానయాన శాఖ తీరుతో ఎవరికైనా ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత అని ప్రశ్నించారు. ప్రజల అంగీకారం మేరకు చీపురుపల్లిలో స్టీల్ ప్లాంటు పెట్టాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు వీరభద్రస్వామి, శ్రీనివాసరావు, అప్పలనర్సయ్య, రాజేష్, అప్పలనాయుడు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఇంటి దొంగ పనే

ప్రైవేటు సంస్థలో అర కిలో బంగారం మాయం

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: విజయనగరంలోని ఎంజీ.రోడ్డులో ఉన్న ముత్తూట్ ఫిన్‌కార్ప్‌లో సుమారు అర కిలో బంగారం మాయమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై ఒకటో పట్టణ పోలీసుస్టేషన్ ఎస్సై రవి తెలిపిన వివరాల ప్రకారం... నగరంలోని ముత్తూట్ సంస్థలో గోల్డ్ అప్రైజర్(గోల్డ్ ఇన్‌స్పెక్టర్)గా విధులు నిర్వహిస్తున్న కె.మనోహర్, బ్రాంచి మేనేజర్ శ్రవణ్‌కుమార్‌తో కలిసి గత నెల 29న శాఖలో ఆభరణాల తనిఖీ నిర్వహించారు. బీఎం అప్రమత్తంగా లేని సమయంలో ఏడు బంగారం ఆభరణాలు ఉన్న ప్యాకెట్ల (సుమారు 500 గ్రాములు)ను జేబులో వేసుకున్నాడు. బెట్టింగ్‌లకు అలవాటు పడిన మనోహర్ ఆ బంగారాన్ని వేరే శాఖలో తాకట్టు పెట్టి వచ్చిన నగదును ఆడి పోగొట్టుకున్నాడు. ఎప్పటికైనా నిజం తెలిసిపోతుందన్న భయంతో తనపై చర్యలకు యత్నిస్తే, ఆత్మహత్య చేసుకుంటానని బీఎంకు లేఖ పంపాడు. వెంటనే మేనేజర్ సీసీ ఫుటేజీ పరిశీలించి, దొంగతనం జరిగినట్లు గుర్తించారు. సంస్థ ఉన్నతాధికారుల సూచనలతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ప్రస్తుతం మనోహర్ పరారీలో ఉన్నాడని, అతని ఆచూకీ కోసం వెతుకుతున్నామని ఎస్సై తెలిపారు.

గిరిజనులకు అవగాహన కల్పించండి

పార్వతీపురం, న్యూస్‌టుడే: అటవీ హక్కుల చట్టంపై గిరిజనులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యతను సేవా సంస్థలు (ఎన్జీవో)లు తీసుకోవాలని ఐటీడీఏ పీవో యశ్వంత్‌కుమార్‌రెడ్డి కోరారు. బుధవారం ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో పార్వతీపురం ఐటీడీఏ పరిధి ఎన్జీవోలతో సమావేశమై, మాట్లాడారు. 2005కు పూర్వం నుంచి అటవీ భూముల్లో పోడు వ్యవసాయం చేస్తున్న వారికి చట్టప్రకారం హక్కులు కల్పించాలని, 2008 నుంచి పట్టాలు ఇస్తున్నామని చెప్పారు. 2005 నాటికి పుట్టని వారు కూడా తమకు అటవీ భూమిపై హక్కు కల్పించాలని అర్జీలు పెడుతున్నారని చెప్పారు. ఈ సమాచారాన్ని గిరిజనులకు చేరవేయాలని, సామాజిక హక్కులు కల్పించేందుకు అవకాశాలపై గ్రామాల్లో చర్చించాలని కోరారు. ఏపీవో మురళీధర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 9121314141.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

JOBS

అర్జెంటుగా కావలెను, కాంట్రాక్ట్/ ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, రికార్డ్ & జూనియర్ అసిస్టెంట్స్ డేటా & కంప్యూటర్ ఆపరేటర్స్, అటెండర్స్ డ్రైవర్స్ Q:10th, ఇంటర్, ITI, ఆల్ బి.టెక్, ఎనీ డిగ్రీ, ఎనీ డిప్లొమో M/F జీ: 20 to 45K ✆9908656555

వైజాగ్‌లో ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35వ యువతి యువకులు కావలెను. జీతం 10000-13500 ఫుడ్‌రూము 9704637370, 9949904532.

విజయనగరంలో ప్రముఖ షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువతి యువకులు కావలెను. జీతం - 10,000 - 13,500. Ph: 9030588502, 9154296345.

ఆర్మీ NAVY ఎయిర్‌ఫోర్స్ రైల్వే, SSC, బ్యాంకులలో ఉద్యోగావకాశాలు. అర్హత:10th-డిగ్రీ. Age:16-25. శిక్షణ 3నెలలు శిక్షణాకాలంలో హాస్టల్, 10th, ఇంటర్, డిగ్రీ డిస్టెన్స్ కోర్స్‌లు కలవు. *ముందుగా ఎటువంటి ఫీజులేదు * క్రిస్టియన్ డిఫెన్స్ అకాడమీ, వైజాగ్. 9121232326.

FACULTY/ TEACHERS

Required Social, Physics Teachers for 6th to 10th (Experienced & English Spoken skills must) Vizianagaram. C: 8341356488.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తొట్టెలు నిర్మించారు.. బిల్లులు మరిచారు

దాంపురంలో నిర్మించిన నీటి తొట్టె

నాలుగు నెలలుగా ఎదురుచూపులు

న్యూస్‌టుడే, శృంగవరపుకోట

మూగజీవాల తాగునీటి ఇక్కట్లు తొలగించడానికి ప్రభుత్వం ఉపాధి పథకంలో చేపట్టిన నీటి తొట్టెల నిర్మాణాలకు నాలుగు నెలలైనా బిల్లులు చెల్లించలేదు. ఫలితంగా అవి అందుబాటులోకి రాలేదు సరికదా.. పనులు చేసిన రైతులు, కూలీలు, నాయకులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామాల్లో పశువులు మేత నుంచి తిరిగొచ్చే సమయంలో నీరు అందుబాటులో ఉంచేందుకు వీలుగా నీటి వనరులు ఉన్నచోట వీటి నిర్మాణం వేసవిలో చేపట్టారు. ఈ ఏడాది వేసవిలో నీటితొట్టెలు నిర్మించాలంటూ జిల్లా అధికారులు హడావుడి చేసి పనులు ప్రారంభించారు.

నియోజకవర్గాల వారీగా పూర్తయినవి పరిశీలిస్తే..

1.	బొబ్బిలి	- 40
2.	గజపతినగరం	-59
3.	చీపురుపల్లి	-53
4.	నెల్లిమర్ల	-38
5.	ఎస్.కోట	-22
6.	రాజాం	-12
7.	విజయనగరం	-4

జిల్లాలో 228 నిర్మాణం

విజయనగరం జిల్లాలో 27 మండలాల్లోని 776 పంచాయతీల్లో ఒక్కో తొట్టె రూ.30 వేల నుంచి రూ.35 వేల చొప్పున రూ.1.96 కోట్లతో మొత్తం 601 నీటి తొట్టెలు నిర్మించాలని మంజూరు చేశారు. ఇందులో 293 వరకు ఇప్పటికీ నిర్మాణాల్లో ఉండగా, 13 మాత్రం ఇటుకుల పని పూర్తయింది. 228 నిర్మాణాలు పూర్తయ్యాయి. పనులు పూర్తయిన వాటికి రూ.74,10,000 బిల్లులు చెల్లించాల్సి ఉంది. ఇప్పటికీ ఇవ్వలేదు.

బిల్లులు అందక ఇక్కట్లు

గ్రామాల్లో పాడిరైతులు ఎక్కువ. మూగజీవాల సమస్య పరిష్కారం అవుతుందని భావించిన రైతులు, ప్రజాప్రతినిధులు,ఉపాధి కూలీలు వీటి నిర్మాణం చేపట్టారు. బోర్లు, రక్షిత మంచినీటి పథకాలకు సమీపంలో వీటిని నిర్మించారు. బోర్ల నీటితో నింపి నిల్వ చేయాలని భావించారు.

త్వరలో బిల్లులు చెల్లిస్తాం..

మార్చి నెలాఖరు వరకు జరిగిన పనులకు బిల్లులన్నీ చెల్లించాం. ఏప్రిల్ నుంచి పూర్తయిన పనులకు చెల్లించాల్సి ఉంది. త్వరలో బకాయి బిల్లులు చెల్లిస్తాం.

- శారదాదేవి, పీడీ, గ్రామీణ ఉపాధి హామీ పథకం

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

భవిత బంగారమయ్యేలా..

సహిత విద్య మెరుగుపర్చేందుకు అభిప్రాయాల సేకరణ

వివరాలు సేకరించిన పత్రాలను ప్రదర్శిస్తున్న కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రత్యేక అవసరాల పిల్లల సంక్షేమం, విద్యా బోధనపై ప్రత్యేక శ్రద్ధచూపుతుంది. భవిత కేంద్రాలను బలోపేతం చేయడం, కేంద్రాలకు వచ్చే పిల్లలకు ప్రోత్సాహకం అందజేత, ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీ వంటివి అందుబాటులోకి తెచ్చి విద్యార్థులు చదువుకునేలా దృష్టిసారించింది. అక్కడితో ఆగకుండా చేయాల్సిన మార్పులపై సమగ్ర సర్వేకు శ్రీకారం చుట్టింది. జిల్లాలో సహిత విద్య అమలుపై ప్రత్యేక బృందం ఉపాధ్యాయుల అభిప్రాయాలు సేకరిస్తోంది.

జిల్లాలోని 15 మండలాల్లో సహిత విద్య సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో అమలు చేస్తున్నారు. భవిత కేంద్రాలను సమీప పాఠశాలల్లో విలీనం చేసి సాధారణ పిల్లలతో కలిసి చదివేలా ఏర్పాట్లు చేశారు. జిల్లాలో 1820 మంది ప్రత్యేక అవసరాల పిల్లలున్నారు. ఇందులో భవిత కేంద్రాలకు 290 మంది వస్తున్నారు. వీరికి వివిధ రకాల సేవలు అందిస్తూ... విద్యను అభ్యసిస్తున్నారు. వీరికి సేవలు అందించేందుకు ఐఈఆర్టీలు 26 మంది, ప్రత్యేక రెగ్యులర్ ఉపాధ్యాయులు 12 మంది ఉన్నారు.

సర్వే సాగుతోందిలా..

సహిత విద్య పూర్తి వివరాలను ఆన్‌లైన్ చేయాలన్న లక్ష్యంతో సమగ్ర శిక్షా అధికారులు సర్వేపై దృష్టి సారించారు. జిల్లాలోని ప్రత్యేక అవసరాల పిల్లలు, భవిత కేంద్రాలు, చదువు, ఇతర వివరాలను పార్వతీపురం, విజయనగరం జిల్లాల రీసెర్చ్ సూపర్‌వైజర్, బాడంగి జడ్పీ పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయుడు కె.ఈశ్వరరావు ఆధ్వర్యంలో వివరాలు సేకరిస్తున్నారు. ఈనెల 6నుంచి 13వ తేదీ వరకు ఈ సర్వే చేపట్టనున్నారు. ప్రస్తుతం అందుతున్న సేవలు, ఏఏ అంశాలు మెరుగుపర్చాలి తదితర అంశాలను తెలుసుకుంటున్నారు. లోటు పాట్లు గుర్తించి రాష్ట్రస్థాయిలో మరింత సమర్థంగా విద్యా విధానాలు రూపొందించనున్నారు. బుధవారం పట్టణంలోని డీవీఎంఎం, టీఆర్ఎంఎం పాఠశాలలు, మరిపివలస, సీతానగరం జడ్పీ పాఠశాలల్లో సర్వే చేపట్టినట్లు ఈశ్వరరావు తెలిపారు.

(c) eenadu

నాలుగేళ్లుగా సా..గుతూనే ఉన్నాయి

మండలంలోని కొఠియా వివాదాస్పద గ్రామాల్లో ఒకటైన నేరెళ్లవలస సంత ప్రాంతంలో గతంలో నిర్మించిన షెడ్లు శిథిలావస్థకు చేరాయి. దీంతో గత ప్రభుత్వ హయాంలో భూమి పూజ చేసి నూతన షెడ్లకు శ్రీకారం చుట్టారు. అప్పటినుంచి ఇప్పటివరకూ వాటి నిర్మాణం కొనసాగుతూనే ఉంది. బిల్లుల జాప్యంతో గుత్తేదారు పనులను అర్థాంతరంగా ఆపేశారు. చేసేది లేక సంత రోజున వ్యాపారులు అనధికారికంగా వాటిల్లో దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. త్వరలోనే పనులు పూర్తిచేస్తామని ఐటీడీఏ డీఈఈ సంతోష్‌కుమార్ చెప్పారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

ఎటు వెళ్లాలి..?

పాలకొండ పట్టణంలో ట్రాఫిక్ కష్టాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఇరుకైన రోడ్లకు తోడు భారీ వాహనాల కారణంగా సమస్య తీవ్రమైంది. దీంతో రోడ్డెక్కాలంటే పాదచారులు, ద్విచక్ర వాహన చోదకులు భయపడుతున్నారు. రానున్న పండగ రోజుల్లో రద్దీ మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంది. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అధికార యంత్రాంగం చొరవ చూపాల్సి ఉంది. ప్రత్యేక సిబ్బందిని నియమించి రాకపోకలు సాఫీగా జరిగేట్లు చూస్తామని డీఎస్పీ ఎం.రాంబాబు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

ఎండ.. వానకు నిల్చోవాల్సిందే

ఉమ్మడి జిల్లాలో పెద్ద గ్రామం నర్సిపురం. 10 వేలకు పైగా జనాభా, 6,570 ఓటర్లున్న పంచాయతీ. ఇక్కడ రైల్వే హాల్టు ఉంది. ఐదేళ్ల క్రితం స్టేషన్‌లో ప్లాట్‌ఫారాలు బాగు చేశారు. కానీ ప్రయాణికుల షెడ్ల నిర్మాణం చేపట్టలేదు. దీంతో రైళ్ల కోసం నిరీక్షించే వారు ఎండ, వానలో అవస్థలు పడుతున్నారు. దీనిపై ఇటీవల ఎమ్మెల్యే విజయచంద్ర విశాఖ డీఆర్ఎంతో చర్చించారు. చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

నెలలు గడుస్తున్నా.. పట్టదా?

పాలకొండ పట్టణ పరిధిలో వడమ రహదారిలో రక్షిత పథకం పైపులైను లీకులు ఏర్పడడంతో నీరు వృథాగా పోతోంది. దీంతో ఎగువ ప్రాంతాలకు పూర్తిస్థాయిలో నీరందని పరిస్థితి. నెలలు గడుస్తున్నా అధికారులు మరమ్మతులు చేయడం లేదు. తాగునీరు వృథాగా అవుతోందని, ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు. పాలకవర్గంలో చర్చించి పరిష్కరిస్తామని నగర పంచాయతీ కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ

ఊరికే వస్తాం.. కొనుగోలు చేస్తాం

నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడంతోపాటు గిరిజనులకు ఇబ్బందులు తగ్గించేందుకు గ్రామస్థాయిలో అటవీ ఉత్పత్తుల కొనుగోలుకు శ్రీకారం చుట్టారు. గుమ్మలక్ష్మీపురం మండలం మారుమూల ప్రాంతమైన పంచాయతీ ఇజ్జాకలులో జీసీసీ పార్వతీపురం బ్రాంచి ప్రబంధకుడు సాంబశివరావు ఆధ్వర్యంలో సుమారు 50 క్వింటాళ్ల కర్పూరాలను కొనుగోలు చేశారు. అమ్మకాలకు అవస్థలు తప్పాయని గిరిజనులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? పాలకొండ మండలం రామ కామందర్ వీధి రోడ్డు అధ్వానంగా ఉంది - **ప్రసాద్, ఉడ్కోగ్గి** ❖ నూతన రహదారి నిర్మిస్తాం - **దేవీవరప్రసాద్, నగర పంచాయతీ ఏఈ** – న్యూస్‌టుడే, పాలకొండ

? పాలకొండ గ్రంథాలయ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. **-జగన్, పారశురు** ❖ సమస్యను పరిష్కరిస్తాం. - **రత్నరాజ్, కమిషనర్** – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

? వీలిపురం-అంటివలస రోడ్డు బాగు చేయాలి. పక్కా రహదారి నిర్మాణం మధ్యలో ఆగింది. - **రామారావు, అంటివలస** ❖ పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. - **నాగేశ్వరరావు, డీఈఈ, పీఆర్ ప్రాజెక్టు** – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

? నిడగల్లు కాలనీలో యాదవ వీధి మలుపు వద్ద కల్వర్టు లేకపోవడంతో మురుగు నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. - **మరియదాసు, స్థానికుడు** ❖ కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపించాం.
- ధనలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి
– న్యూస్‌టుడే, సీతానగరం

విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి

యోగా, సూర్య నమస్కారాలు చేయిస్తున్నాం

గిరిజన సంక్షేమ విద్యా సంస్థల్లో విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నామని, యోగా, సూర్య నమస్కారాలు చేయించాలని వ్యాయామ శిక్షకులను ఆదేశించామని ఆ శాఖ ఉప సంచాలకురాలు (డీడీ) ఎ.విజయశాంతి తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. విద్యార్థులను పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నామన్నారు. పాఠశాలల్లో చేసిన కార్యక్రమాలను ప్రతిరోజు వాట్సప్‌లో సమర్పించేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం

20,846 రగ్గులు వచ్చాయి

గిరిజన సంక్షేమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల చలికి తట్టుకునేలా.. దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేశాం. జిల్లాకు 20,846 రగ్గులు, 20,900 బెడ్‌షీట్లు వచ్చాయి. పోస్టుమెట్రిక్ వసతి గృహాల్లో ఉన్న వారికి వీటిని అందించే విషయంలో ఆదేశాలు లేవు. ఆశ్రమ పాఠశాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్థానికంగా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించాం.

యాప్‌లో యోగా సాధనకు సంబంధించిన సమాచారం చూపిస్తున్న డీడీ విజయశాంతి

అనారోగ్య సమస్యలు తగ్గాయి

గత మూడు నెలల్లో ఎదురైన ఆరోగ్య సమస్యలను గమనించాం. పాఠశాలల్లో అవసరమైన ఏర్పాట్లు చేశాం. పిల్లలకు వైద్య పరీక్షలు అందుబాటులో ఉంచాం. క్రమం తప్పకుండా వైద్యులు, వైద్య సిబ్బంది తనిఖీలు చేస్తున్నారు. పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే పిల్లలకు ప్రభుత్వం అందించే నిధులు లోటుకి ప్రత్యేకంగా వారు కోరిన ఆహారాన్ని పరీక్ష కాలంలో అందించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నాం. వందరోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేస్తున్నాం. ప్రతిరోజు సాయంత్రం పరీక్షలు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించాం. 'ముస్తాబు' కార్యక్రమాన్ని గి.సం.శాఖలో అమలు చేస్తున్నాం.

సృజనాత్మకత పెంచేందుకు..

పిల్లల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించే లక్ష్యంతో 'హౌస్ యాక్టివిటీ'ని నిర్వహించాలని ఐటీడీఏ పీవో అధికారుల్ని ఆదేశించారు. అన్ని పాఠశాలల్లో ప్రతి శనివారం ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఏదైనా ముడిసరకును వినియోగించి, వాటి ఆధారంగా వినూత్న వస్తువులు తయారుచేసేలా పిల్లలను ప్రోత్సహిస్తున్నాం. వారానికి ఒక అంశాన్ని తీసుకుంటున్నాం.. సత్ఫలితాలిస్తోంది.

సంక్షేమ సహాయకుల సీనియార్టీ జాబితా తయారీ

జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖకు అనుబంధంగా ఉన్న సచివాలయ సంక్షేమ కార్యదర్శుల అనుభవ క్రమ జాబితాను సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆ మేరకు జిల్లాలో పనిచేస్తున్న వారి సీనియార్టీ లిస్టును తయారు చేసి పంపిస్తున్నాం. వారి పదోన్నతులకు సంబంధించి ఇంకా ఏ సమాచారం లేదు. గిరిజన సంక్షేమ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు కల్పించే ప్రక్రియను త్వరలోనే చేపడతాం.

ప్రసంగం వినిపించారు.. ప్రతిభ చూపారు

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ పోటీల ద్వారానే వెలుగులోకి వస్తుందని పాలకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రేణుక అన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం కళాశాలలో 'విద్యార్థులపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. మొదటి ఏడాదికి చెందిన పి.మీనాక్షి (ఎంపీసీ), ఎన్.జీవిత (హెచ్ఈసీ), ఎస్.రాధ (ఎంపీసీ) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్, అధ్యాపకులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. – న్యూస్‌టుడే, పాలకొండ

పాత విధానం అమలుకు విన్నపం

పార్వతీపురం, న్యూస్‌టుడే: 2004 సెప్టెంబరు ఒకటి నుంచి ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమితులైన వారందరికీ పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని కోరుతూ సీపీఎస్ పింఛను విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులు కోరారు. ఈ మేరకు పార్వతీపురం కలెక్టరు కార్యాలయంలో జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డిని కలిసిన ఆ సంఘం ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు.

బాధితులకు అండగా బీహెచ్ఆర్‌సీ

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: అన్యాయానికి గురైన బాధితులకు అండగా ఉంటామని భారతీయ మానవ హక్కుల సంఘం (బీహెచ్ఆర్‌సీ) ఛైర్మన్ పూర్ణచంద్ర సాహూ తెలిపారు. గుమ్మలక్ష్మీపురంలో సంఘ మండల అధ్యక్షులు గిరిబాబు, సుమన్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎవర్కైనా హక్కులకు భంగం కలిగితే తమను సంప్రదించాలని, న్యాయస్థానాన్ని ఆశ్రయించి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు. వివిధ రంగాల్లో సేవలు అందించిన పలువురుకి ప్రశంసా పత్రాలు అందించారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రతినిధులు చంద్రద్వాజ్ పండా, దేవ్‌నాథ్, రమణారావు ఉన్నారు.

సమన్వయంతోనే పార్టీ బలోపేతం

మాట్లాడుతున్న విప్ జగదీశ్వరి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: ఎటువంటి బేధాభిప్రాయాలు లేకుండా సమన్వయంతో పని చేసి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి నాయకులకు సూచించారు. గరుగుబిల్లి మండల పార్టీ కన్వీనర్ నారాయణస్వామి నాయుడు ఆధ్వర్యంలో బుధవారం గుమ్మలక్ష్మీపురంలో నాయకులతో సమావేశమై, మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. మధుసూధనరావు, రాంబాబు, సుమన్, రామారావు తదితరులు ఉన్నారు. ❖ అనంతరం జగదీశ్వరి ప్రజాదర్బార్ నిర్వహించి వినతులు స్వీకరించారు. కన్నపుదొరవలసకు రహదారి నిర్మించాలని, తల్లికి వందనం, ఫీజు రియింబర్స్‌మెంట్ మంజూరు చేయాలని పలువురు వినతులు అందించారు. ఏఎంసీ ఛైర్మన్ కళావతి, మండల కన్వీనర్ నరేష్ ఉన్నారు.

బాధితులకు కిట్ల పంపిణీ

పాదరక్షకలు అందిస్తున్న లెప్రా, హిందుస్థాన్ షిప్‌యార్డు సభ్యులు

బలిజిపేట, న్యూస్‌టుడే: చిలకలపల్లి, పెదపెంకి, బలిజిపేట, నారాయణపురం గ్రామాల్లోని బోద వ్యాధి గ్రస్థులకు లెప్రా సొసైటీ, హిందూస్థాన్ షిప్‌యార్డు సంయుక్తంగా పాదరక్షకలు, సంరక్షణ కిట్లు పంపిణీ చేశారు. బలిజిపేట సచివాలయంలో సర్పంచి బి.రాగలత, సాలూరు మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎం.ఈశ్వరరావు, లెప్రా సొసైటీ కో-ఆర్డినేటరు రమణ చేతులమీదుగా 71 మంది బాధితులకు వీటిని అందజేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి మాధురి, సచివాలయ ఉద్యోగులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు వద్దే వద్దు

బీజేపురంలో విద్యార్థుల ప్రతిజ్ఞ

జియ్యమ్మవలస, గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు మంచిది కాదని, వీటిని నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉందని కురుపాం ఐసీడీఎస్ పీవో జి.రజనీ దుర్గ అన్నారు. బుధవారం బీజేపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో బాలికలకు అవగాహన కల్పించారు. చిన్నతనంలో పెళ్లి వల్ల నష్టాలను వివరించారు. బాల్య వివాహాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు శ్రావణి, మహిళా పోలీసు వెంకటరత్నం, అంగన్‌వాడీ కార్యకర్త సుభద్ర తదితరులు ఉన్నారు. ❖ గుమ్మలక్ష్మీపురం వెలుగు కార్యాలయంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎంఎ నాయుడు ఆధ్వర్యంలో ర్యాలీ, ప్రతిజ్ఞ చేయించారు. బాలల సంరక్షణ విభాగం అందిస్తున్న సేవల గురించి అవగాహన కల్పించారు. ఎంపీవో లక్ష్మి, సీడీపీవో విజయగౌరి, పర్యవేక్షకులు ఉన్నారు.

పనులు సకాలంలో పూర్తి చేయాలి

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ప్రాంతీయాసుపత్రి అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. బుధవారం ప్రాంతీయ, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యతా లోపం ఉండకూడదన్నారు. ప్రాంతీయాసుపత్రి పర్యవేక్షకుడు బి.శ్రీనివాసరావు, డీఈ సిమ్మన్న, ఏఈ ఇంద్రసేన ఉన్నారు. ❖ భామిని: పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి అదనపు తరగతులు నిర్వహించాలని పీవో అన్నారు. భామిని ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుడు రవి కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

శుభ్రత గురించి ప్రసంగిస్తున్న విద్యార్థి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం సాధ్యమని ఆర్బీఎస్‌కే పీవో జగన్మోహనరావు తెలిపారు. బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ప్రధానోపాధ్యాయుడు వరప్రసాద్, ఉపాధ్యాయులతో సమీక్షించారు. విద్యార్థులతో శుభ్రత అనే అంశంపై మాట్లాడించారు. రామచంద్ర, గిరిబాబు, వాసుదేవరావు పాల్గొన్నారు.

భవితను వ్యసనాలకు తాకట్టు పెట్టొద్దు

అభ్యుదయ సైకిల్ ర్యాలీలో జయకృష్ణ తదితరులు

వీరఘట్టం, పాలకొండ, న్యూస్‌టుడే: యువకులు మత్తు జోలికి వెళ్లి భవిష్యత్తును తాకట్టు పెట్టొద్దని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. వీరఘట్టం జడ్పీ ఉన్నత పాఠశాలలో అభ్యుదయ సైకిల్ యాత్ర సదస్సులో మాట్లాడారు. మంచి మిత్రులు, ఉపాధ్యాయుల నుంచి సలహాలు తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని తెలిపారు. అనంతరం వీరఘట్టం పట్టణంలో అభ్యుదయ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఎస్సైలు జి.కళాధర్, అనీష్, ఏఎస్సై కృష్ణమోహన్, బృంద నాయకుడు సీహెచ్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు. పాలకొండ పట్టణంలో ఎస్సై కె.ప్రయోగమూర్తి, శిక్షణ ఎస్సై హేమలత యాత్రకు స్వాగతం పలికారు.

'పని చేయకపోతే వెళ్లిపోండి'

పాలకొండ, న్యూస్‌టుడే: పనిచేయకపోతే సచివాలయ సిబ్బంది వెళ్లిపోవచ్చని, ప్రజల కోసం చిత్తశుద్ధితో పనిచేయక తప్పదని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తెలిపారు. బుధవారం రామకళామందిర్, వీవర్స్‌కాలనీ, భాసూరువారి వీధి పరిధిలో ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా తల్లికి వందనం రాలేదన్న ఫిర్యాదుపై ఆరా తీశారు. సిబ్బంది విద్యార్థుల వివరాలు తప్పుగా నమోదు చేయడంతోనే పథకం నిలిచిపోయినట్లు చెప్పడంతో.. ఇకపై తప్పులు లేకుండా చూడాలని చెప్పారు. కమిషనర్ రత్నరాజ్, తహసీల్దార్ రాధాకృష్ణమూర్తి, సంతోష్, సత్తిబాబు, రాజేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

పారా క్రికెట్‌లో సత్తా

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పారా క్రికెట్ పోటీల్లో జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలిచిందని శిక్షకుడు శ్రీను తెలిపారు. ఉత్తమ బ్యాట్స్‌మెన్, బౌలర్‌గా సతీష్ నిలిచారని ఆయన చెప్పారు.

భోజన నాణ్యతపై విచారణ

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనంపై బుధవారం పాలకొండ డిప్యూటీ డీఈవో పి.కృష్ణమూర్తి విచారణ చేపట్టారు. ఈనెల 5న మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో కొంతమంది తల్లిదండ్రులు పాఠశాల భోజనం బాగోలేదని, పిల్లలు కడుపునొప్పితో బాధపడుతున్నట్లు అధికారులను నిలదీశారు. దీనిపై విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టారు. బుధవారం తల్లిదండ్రులు, విద్యార్థుల నుంచి వివరాలు సేకరించారు. కొంతమంది విద్యార్థులు భోజనం బాగోలేదని చెప్పినట్లు తెలిసింది. బాలికోన్నత పాఠశాలలో హెచ్ఎం, కొంతమంది ఉపాధ్యాయుల మధ్య విబేధాలు ఉన్నట్లు అధికారుల దృష్టికి వెళ్లింది. తల్లిదండ్రులు ఆ రోజే ఎందుకు అంతలా గొడవ చేశారనే కోణంలో విచారిస్తున్నారు.

వైద్యుల నియామకానికి చర్యలు

పాలకొండ, న్యూస్‌టుడే: పాలకొండ ప్రాంతీయాసుపత్రిలో జనరల్ మెడిసిన్ వైద్యుల నియామకానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. బుధవారం జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో 'ఈనాడు'లో 'ఆసుపత్రికి సుస్తీ... అభివృద్ధి నాస్తి' అనే కథనంపై చర్చ జరిగింది. అభివృద్ధి కమిటీ సభ్యుడు జవరాజు, తెదేపా పట్టణ అధ్యక్షుడు గంటా సంతోష్‌లు కథన అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన ప్రాంతీయాసుపత్రిలో సేవలందించేందుకు ఆసక్తి ఉన్న వైద్యుల వివరాలు అందించాలన్నారు. నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ యూనిట్ వచ్చే ఏడాది ఆగస్టుకి అందుబాటులోకి వస్తుందన్నారు. డీసీహెచ్ఎస్ జి.నాగభూషణరావు, ఆసుపత్రి సూపరింటెండెంటు కె.చిరంజీవి, నగర పంచాయతీ అధ్యక్షురాలు మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఆసుపత్రికి మంజూరైన రూ.3 కోట్ల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన మండల క్రీడాకారులు బి.వినీత, జి.లాస్యప్రియను ఎమ్మెల్యే బి.విజయచంద్ర బుధవారం ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల రాజమండ్రిలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో వీరు పతకాలు సాధించారని శిక్షకుడు ఉమామహేశ్వరరావు తెలిపారు.

'పేదలకు వైద్యాన్ని దూరం చేస్తున్నారు'

వాహనాన్ని ప్రారంభిస్తున్న పుష్పశ్రీవాణి, నాయకులు

కురుపాం గ్రామీణం, పాలకొండ గ్రామీణం, సాలూరు, న్యూస్‌టుడే: పేదలకు ప్రభుత్వం వైద్య సేవలను దూరం చేస్తోందని మాజీ ఉప ముఖ్యమంత్రి పి.పుష్పశ్రీవాణి విమర్శించారు. బుధవారం కురుపాం మండల కేంద్రంలో కోటి సంతకాల సేకరణ పత్రాలను తరలించేందుకు ఏర్పాటు చేసిన వాహనానికి జెండా ఊపి ప్రారంభించారు. పాలకొండ పట్టణంలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే వి.కళావతి, సాలూరులో మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. నాయకులు ఉన్నారు.

సేవాభావం అవసరం

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవడం అవసరమని గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీవరం అన్నారు. జేకేపాడులో ఎన్ఎస్ఎస్ పీవో రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా శిబిరం ముగింపు సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులు పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని, అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. తహసీల్దారు శేఖర్, అధ్యాపకులు ఉన్నారు. ❖ **బలిజిపేట:** బలిజిపేట, పలగర గ్రామాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు ప్రకృతి-భూమిని కాపాడుదాం అంటూ అవగాహన ర్యాలీ నిర్వహించారు.

సబ్ కలెక్టర్ పరిశీలన

అధికారులతో చర్చిస్తున్న వైశాలి

సాలూరు గ్రామీణం: మండలంలోని శిఖరాగ్రాన ఉన్న గ్రామాలకు చెందిన సర్వే చేయని భూములను.. సర్వే చేయాలన్న కోర్టు ఆదేశాల మేరకు సబ్‌కలెక్టర్ వైశాలి తోపాటు, రెవెన్యూ, అటవీశాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. కోనదార, కుడకారు, శిఖపరువు, ముడకారు పరిధిలో రెండు శాఖల అధికారులతో పర్యటించారు. గురువారం సంయుక్తంగా సర్వే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

పంట కోత ప్రయోగం

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: పంట కోత ప్రయోగంతో ముందుగానే దిగుబడి అంచనా వేయొచ్చని రస్తాకుంటుబాయి కేవీకే సమన్వయకర్త ఎస్.ధ్రువ అన్నారు. కురుపాం, పెదమేరంగి గ్రామాల్లో రైతులు పండించిన వరి పంటకోత ప్రయోగం చేపట్టారు. కేవీకే శాస్త్రవేత్తలు అనంతవిహారి, స్రవంతి, రైతులు పాల్గొన్నారు.

అయిదుగురి అరెస్టు.. జియ్యమ్మవలస: సింగనాపురం సమీపంలో గ్నొర్రె పందేలు నిర్వహిస్తున్న అయిదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై అనీష్ తెలిపారు.

బెల్లం ఊట ధ్వంసం.. సీతంపేట: కర్రగూడ గ్రామం సమీపంలో నాటుసారా తయారీకి ఉంచిన 1,400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్సై వై.అమ్మనరావు చెప్పారు.

వార్షిక తనిఖీ

సీతానగరం: సీతానగరం పోలీసు స్టేషన్ వార్షిక తనిఖీలో భాగంగా బుధవారం ఏఎస్పీ మనీషా సందర్శించారు. వివిధ కేసులకు సంబంధించిన దస్త్రాలను, ఠాణా పరిసరాలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి వ్యక్తిగత సమస్యలను తెలుసుకున్నారు. సీఐ రంగనాథ్, ఎస్సై రాజేష్, సిబ్బంది ఉన్నారు.

చిరుధాన్యాల సాగు పెంచాలి

పాచిపెంట, న్యూస్‌టుడే: చిరుధాన్యాల సాగు విస్తీర్ణం పెంచాలని సాలూరు ఏఎంసీ ఛైర్మన్ ముఖి సూర్యనారాయణ తెలిపారు. సతాబి గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏవో తిరుపతిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల పాత్రే కీలకం

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: గ్రామాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి వెలుగు సంఘాల మహిళలే కీలకమని ఏఎస్సై షేక్ ఫకృద్ధీన్ అన్నారు. వెలుగు సంఘాల మహిళలకు ఉపాధి అవకాశాలు, ఆర్థిక అభివృద్ధి, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఏపీఎం పి.అప్పలనాయుడు, సీసీలు బి.రామినాయుడు, సీహెచ్‌లు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Vizianagaram Branch-I, Vizianagaram,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. SUBHAN BASHA SHAIKE** S/o Ahamedkhaleel Basha Shaik by keeping the below mentioned schedule property **SMT. SHAIKE SHABANA BEGUM** W/o Subhan Basha Shake as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Parvathipuram Manyam District, Parvathipuram Mandalam, Parvathipuram Sub-District, Balagudaba Panchayat and village accounts covered by S.Nos. 16 & 17 part, site measuring East to West 72 feet or 21.96 meters and North to South 25 feet or 7.62 meters totaling 200 Sq. yards or 168 Sq. meters of vacant site bounded by: **EAST:** 20 feet wide road; **SOUTH:** 20 feet wide road; **WEST:** 40 feet wide road; **NORTH:** Vacant site of Bugata Appala Naidu

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu bazar, Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam **Mobile No.9885166648**
Dt.10.12.2025 **Mail: sreenivaskoduri@gmail.com**

యూటీఎఫ్ నిరసన

పార్వతీపురం, న్యూస్‌టుడే: విధుల్లో ఉన్న ఉపాధ్యాయులకు 'టెట్' పరీక్ష నిర్వహించాలనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం రాత్రి ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య సబ్ కలెక్టరు కార్యాలయం ఎదుట నిరసన చేపట్టింది. 2009లో విద్యా హక్కు చట్టం వచ్చిందని, అంతకంటే ముందు విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మురళీమోహన్ డిమాండు చేశారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.భాస్కరరావు, అధ్యక్షుడు టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతులను దహనం చేస్తున్న ఉపాధ్యాయులు

జీతాలు పెంచాలని డిమాండు

కొమరాడలో ఏపీవోకు వినతి పత్రం అందిస్తున్న క్షేత్రసహాయకులు

కొమరాడ, గుమ్మలక్ష్మీపురం, గరుగుబిల్లి, సీతానగరం, బలిజిపేట, పాచిపెంట: ఉపాధిహామీ క్షేత్ర సహాయకుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరమణ, షేక్ మస్తాన్ అన్నారు. బుధవారం కొమరాడ ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. వేతనాలు పెంచాలంటూ ఏపీవో భానుప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందించారు. గుమ్మలక్ష్మీపురంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బీవీ రమణ, గరుగుబిల్లిలో ఎన్.ఆదినారాయణ, ఎం.శంకరరావు, జియ్యమ్మవలసలో అల్లు సత్యనారాయణ, జి.రవి, బలిజిపేటలో జె.దాలెమ్మ, శ్రీనివాసరావు, సీతానగరంలో సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటరమణ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పాచిపెంట ఎంపీడీవో కార్యాలయం సీనియర్ సహాయకులు కిషోర్‌కు క్షేత్ర సహాయకులు వినతిపత్రం అందజేశారు.

మానవ హక్కులపై అవగాహన

కురుపాంలో న్యాయశాఖ సిబ్బంది, విద్యార్థుల ర్యాలీ

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: మానవ హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కుమారస్వామి సూచించారు. అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కురుపాం కోర్టులో లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, విద్యార్థులు అవగాహన ర్యాలీ చేపట్టారు. న్యాయవాదులు చంద్రమౌళి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ❖ **బెలగాం, పార్వతీపురం గ్రామీణం:** విద్యార్థులు మానవ హక్కుల గురించి తెలుసుకోవాలని లోక్ అదాలత్ సభ్యుడు, న్యాయవాది టి.జోగారావు అన్నారు. ఎం.ఆర్.నగరం జడ్పీ ఉన్నత పాఠశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. న్యాయవాదులు ఎం.వెంకటరమణ, బి.సత్యనారాయణ, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు వై.రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. ❖ **సీతంపేట:** ప్రతి ఒక్కరూ ఎలాంటి వివక్షత లేకుండా, ఇతరులతో గౌరవంగా మెలగాలని సీతంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుశాంత్ జనా, వైస్ ప్రిన్సిపల్ వి.ప్రభాకరరావు అన్నారు. ఎలాంటి బేధాలు లేకుండా స్వేచ్ఛగా జీవించాలనేదే మానవ హక్కుల ఉద్దేశమన్నారు. ❖ **పార్వతీపురం గ్రామీణం:** విద్యార్థినులు ప్రాథమిక దశ నుంచే రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని శక్తి ప్రతినిధి లావణ్య సూచించారు. కవిటిభద్ర కేజీబీవీ కళాశాలలో శక్తి బృందం జిల్లా ప్రతినిధి శ్రీనివాసారావు బృందం సదస్సు నిర్వహించారు. ❖ **పాలకొండ గ్రామీణం:** పాలకొండ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎం.శ్యాంబాబ్ హక్కులపై అవగాహన కల్పించారు. వీరఘట్టం ప్రభుత్వ ఎస్‌వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి, ఉప ప్రధానాచార్యురాలు బి.జయమణి తదితరులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

12న మంత్రి నిమ్మల రాక

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు పరిశీలించేందుకు ఈ నెల 12వ తేదీన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రానున్నారు. ఉదయం 8.30 దోర్నాల మండలం కొత్తూరు సమీపంలోని వెలిగొండ రెండో సొరంగం వద్దకు చేరుకుని పనులను పరిశీలిస్తారు. అనంతరం అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించనున్నట్లు మంత్రి కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది.

అంబాపురంలో స్క్రబ్ టైఫస్ కలకలం

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: కొనకనమిట్ల మండలం అంబాపురంలో స్క్రబ్ టైఫస్ కేసు వెలుగు చూసింది. గ్రామానికి చెందిన ఓ మహిళ జ్వరంతో బాధపడుతూ స్థానిక ప్రభుత్వాసుపత్రికి రాగా, పరీక్షల్లో స్క్రబ్ టైఫస్ పాజిటివ్ వచ్చింది. దీంతో ఆమెను ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించి వైద్యసేవలు అందిస్తున్నట్లు కొనకనమిట్ల ప్రభుత్వ వైద్యురాలు సురేఖ తెలిపారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వ్యాధికి చికిత్స అందుబాటులో ఉందన్నారు. తీవ్ర జ్వర లక్షణాలతో బాధపడేవారు తమను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు.

పునరావాసం.. పరిహాసం!

- వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసిత కాలనీల్లో కానరాని వసతులు
- రూ.4 కోట్లు ప్రజాధనం వృథా.. పట్టించుకోని అధికారులు

అసంపూర్తిగా నిలిచిన భవన నిర్మాణాలు

పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. అటు ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తికాక, ఇటు పునరావాస కాలనీల్లో కనీస మౌలిక వసతులు లేక నిర్వాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అర్ధవీడు మండలం కాకర్ల గ్యాప్ పరిధిలోని ప్రాజెక్టు ముంపు గ్రామాలైన లక్ష్మీపురం, కృష్ణా నగర్, సాయిరాంనగర్, వాసులకు బేస్తవారపేట మండలం ఒందుట్ల సమీపంలో 117 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారు. అక్కడ మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం రూ.12.84 కోట్లు కేటాయించింది. ఇప్పటివరకు కేవలం రూ.4 కోట్ల మేర పనులు మాత్రమే పూర్తి చేశారు. నేటికి ఒక్క గృహ నిర్మాణం జరగలేదు. అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను నిర్లక్ష్యంగా వదిలేయడంతో చిల్లచెట్లు పెరిగిపోయి అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయి. పునరావాస కాలనీల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు సమకూరకపోవడంతో నిర్వాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- న్యూస్‌టుడే, బేస్తవారపేట

అన్నీ అరకొర పనులే

● అంతర్గత రహదారుల నిర్మాణానికి రూ.3.7 కోట్లు కేటాయించగా, ఇప్పటివరకు రూ.1.70 కోట్లతో పనులు పూర్తిచేశారు. ● తాగునీటి సరఫరా నిమిత్తం రూ.49.5 లక్షలు మంజూరైనా రూ.25 లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంకు మాత్రమే నిర్మించారు. ● చిన్నపిల్లల పార్కు ఏర్పాటుకు రూ.35.5 లక్షలు కేటాయిస్తే ఇప్పటివరకు రూ.17.5 లక్షల పనులు చేపట్టి వదిలేశారు. ● రూ.33 లక్షలతో చేపట్టిన పశువైద్యశాల భవన నిర్మాణం పునాది స్థాయిలోనే నిలిచిపోయింది. ● తపాలా శాఖ కార్యాలయ భవనం ఏర్పాటుకు రూ.20 లక్షలు కేటాయించగా, ఇప్పటివరకు రూ.3.53 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. ● గ్రంథాలయ భవనం నిర్మాణానికి రూ.27.5 లక్షలు కేటాయించగా ఇంతవరకు పూర్తికాలేదు. ● ముఖద్వారం, పశువుల నీటి తొట్టెలు, బస్టాండు నిర్మాణానికి మొత్తం రూ.19 లక్షలు కేటాయించారు. వీటికి అధికారులు టెండర్లు పిలిచినా ఎవరూ ముందుకు రాని పరిస్థితి నెలకొంది.

ధాన్యం కొనుగోలులో ఇబ్బందులా..?

'ఈనాడు' ఆధ్వర్యంలో నేడు 'జేసీతో ఫోన్‌ఇన్'

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణ ప్రక్రియకు సంబంధించి జిల్లాలో ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఇప్పటికే రైతు సేవా కేంద్రాల్లో అవగాహన సదస్సులు నిర్వహించేందుకు ప్రణాళిక చేశారు. ఈ నేపథ్యంలో ఆర్‌ఎస్‌కేల్లో పేర్ల నమోదు నుంచి ధాన్యం కొనుగోలు సిబ్బందితో ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా..? గోతాలు అందుబాటులో ఉన్నాయా..? తేమ శాతంపై ఏమైనా సందేహాలున్నాయా..? తదితర సమస్యలపై సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణతో 'ఈనాడు' ఆధ్వర్యంలో నేడు ఫోన్‌ఇన్ కార్యక్రమం జరగనుంది. మీరు చేయాల్సిందిగా పేరు, గ్రామం, సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లడం ద్వారా పరిష్కార మార్గం చూపనున్నారు.

తేది: 11-12-2025 (గురువారం) | సమయం: ఉదయం 11 నుంచి 12 గంటల వరకు | ఫోన్ చేయాల్సిన నంబరు: 08592-232815

కార్మికుల సంక్షేమమే ముఖ్యం: కలెక్టర్

గ్రానైట్ క్వారీలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే విజయ్‌కుమార్, అధికారులు, క్వారీల ప్రతినిధులు

చీమకుర్తి, న్యూస్‌టుడే: గ్రానైట్ క్వారీ కార్మికుల సంక్షేమం, ఆరోగ్యమే ముఖ్యమని, వీటిపై యాజమాన్యాలు దృష్టిసారించాలని కలెక్టర్ పి.రాజాబాబు సూచించారు. చీమకుర్తి మండలం రామతీర్థంలోని గ్రానైట్ క్వారీలతోపాటు పాలిషింగ్ యూనిట్లను బుధవారం ఆయన సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రానైట్ గనుల ద్వారా గతేడాది ప్రభుత్వానికి రూ.180 కోట్ల మేర ఆదాయం సమకూరిందని, ఈ ఏడాది రూ.220 కోట్ల రాబడి లక్ష్యంగా నిర్దేశించినట్లు వివరించారు. వ్యర్థాల నిర్వహణకు తగిన చర్యలు చేపట్టడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చునని, వ్యర్థాలను డంప్ చేసేందుకు ప్రత్యేక స్థలాన్ని అధికారులు గుర్తిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని పరిష్కరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం ముందుంటుందన్నారు. ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేవిధంగా గనుల కార్యకలాపాలు ఉండాలని సూచించారు. వీరివెంట గనుల శాఖ అధికారులు, క్వారీ యజమానులు తదితరులున్నారు.

ఆరు నూరైనా సాధించాల్సిందే!

● కేజీబీవీల్లో ఉత్తీర్ణత పెంపునకు ప్రత్యేక కార్యాచరణ

కొత్తపట్నం కేజీబీవీలో పదోతరగతి విద్యార్థినులకు నిర్వహిస్తున్న స్టడీ అవర్

జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో ఈ ఏడాది పదోతరగతి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. వంద రోజుల ప్రణాళిక అమలు చేయడంతోపాటు అర్ధ సంవత్సర పరీక్ష ఫలితాల్లో వెనుకబడిన విద్యార్థులను సన్నద్ధం చేయడానికి ప్రతి కేంద్రానికి ఇద్దరేసి చొప్పున ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించారు. ఈ నెల 6 నుంచి వంద రోజుల ప్రణాళిక ప్రకారం రోజువారీ స్లిప్ టెస్టులు నిర్వహిస్తున్నారు. వీటిలో వస్తున్న మార్కులను బట్టి ఆయా విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. జిల్లాలో టైప్-3 కేజీబీవీలు 28 ఉండగా, టైప్-4 ఎనిమిది ఉన్నాయి. రెండో రకం కేంద్రాలు ఉన్నత పాఠశాలలకు అనుబంధంగా నిర్వహిస్తున్నారు. - న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

పెరిగిన విద్యార్థులు...

గతేడాది మొత్తం 1,023 మంది బాలికలు పదోతరగతి పరీక్షలు రాయగా 87 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. అత్యల్పంగా తాళ్లూరు కేంద్రంలో 53 శాతం, తరువాత కొమరోలులో 60 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ విధంగా తక్కువమంది ఉత్తీర్ణులైన కేంద్రాలను తరచూ అధికారులు సందర్శించి ఉత్తీర్ణత పెంపునకు చర్యలు తీసుకుంటారు. తాళ్లూరుతో పాటు మరికొన్ని కేంద్రాల్లో 10 మంది వరకు ఉపాధ్యాయుల కొరత ఉంది. వీరి స్థానంలో అతిథి ఉపాధ్యాయులను తీసుకోనున్నారు. ఈ ఏడాది 1,077 మంది పదోతరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు.

వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

ఈ ఏడాది వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రతి కేజీబీవీ, ఉన్నత పాఠశాలల్లో ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ఉన్నందున ఉపాధ్యాయుల కొరత ఉన్నచోట సమీపంలోని ఉన్నత పాఠశాలల్లోని పాఠాలను కేజీబీవీ విద్యార్థినులు వినే విధంగా ఏర్పాట్లు చేశాం. ఉదయం, రాత్రి తప్పనిసరిగా స్టడీ అవర్స్ నిర్వహించాలని ఆదేశించాం. విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందించడంతోపాటు వారి ఆరోగ్య పరిస్థితిపై అప్రమత్తంగా ఉండాలని సూచించాం.

- అనిల్‌కుమార్, ఏపీవో, సమగ్రశిక్ష

ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణానికి 44.31 ఎకరాలు

నెన్నూరుపాడులో ఎంఎస్ఎంఈ పార్కు స్థల నమూనా పరిశీలిస్తున్న జేసీ

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కొండపి మండలం నెన్నూరుపాడు గ్రామంలో ఎంఎస్ఎంఈ పార్కు నిర్మిత స్థలాన్ని బుధవారం జేసీ గోపాలకృష్ణ పరిశీలించారు. ఈ స్థల నమూనాను పరిశీలించి ఏపీఐఐసీ సిబ్బంది, తహసీల్దారు శ్రీనివాసరావు, సర్వేయర్ రాజులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణానికి 44.31 ఎకరాలు కేటాయించామన్నారు. అనంతరం విద్యుత్తు, రెవెన్యూశాఖల అధికారులతో సమీక్షించారు. వీరివెంట ఆర్డీవో లక్ష్మీప్రసన్న, తెదేపా నాయకులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి తదితరులున్నారు.

వరి...ఆశలు ఆవిరి!

● మొలకెత్తని విత్తనాలతో అన్నదాతలకు నష్టం

పలచగా మొలకెత్తిన వరి నారు

విత్తు నుంచి పంట దశ వరకు అన్నదాతలు పలు రకాలుగా మోసాలకు గురవుతూ అన్ని విధాలా నష్టాలపాలవుతున్నారు. త్రిపురాంతకం మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన రైతులు పల్నాడు జిల్లా వినుకొండలోని ఓ ప్రైవేటు విత్తన దుకాణంలో ఎంటీయూ-1010 రకం వరి విత్తనాలు 30 కిలోల బస్తా రూ.1,200 చొప్పున 72 బస్తాలు కొనుగోలు చేశారు. ఖరీఫ్ వరి కోతలు కోసే ముందుగా నారుమడిని సిద్ధం చేసి పొలంలో చల్లిన వరి విత్తనాల మొలక శాతం తగ్గింది. దీంతో 30 కిలోల సంచి విత్తనాలను నారుమడిగా పెంచితే ఎకరాకు సరిపోవాల్సి ఉండగా, అరకొరగా మొలకెత్తడంతో అర ఎకరాకు కూడా సరిపోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే దుకాణంలో కొన్న మరో రకం వరి విత్తనాల నారుమడి ఏపుగా పెరిగి మెండుగా ఉందని రైతులు అంటున్నారు. మొలక శాతం క్షీణించిన ఎంటీయూ-1010 రకం వరి విత్తనాలతో నష్టపోయిన వారికి పరిహారం ఇవ్వాలని బాధిత రైతులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, త్రిపురాంతకం గ్రామీణం

తీవ్రంగా నష్టపోయా..

రబీలో 13 ఎకరాల్లో వరి సాగు చేసేందుకు ఎంటీయూ-1010 రకం వరి విత్తనాలు 13 బస్తాలు రూ.15,600కు కొన్నాను. పొలంలో విత్తనాలు చల్లగా మొలకశాతం తగ్గడంతో నారు పలచగా మొలిచింది. దుకాణదారునికి విషయం చెప్పడంతో పరిహారం ఇప్పిస్తానని చెప్పి ఇంతవరకు పట్టించుకోలేదు. దీంతోపాటు దుక్కులు, విత్తనాల కొనుగోలు ఖర్చులు సైతం నష్టపోవాల్సి వచ్చింది. - బద్దిగం వెంకటేశ్వరరెడ్డి, బాధిత రైతు

హిందీ పరీక్షలో గట్టెక్కేందుకు..

మెటీరియల్ రూపొందించిన కొత్తపట్నం ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి

మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో కిరణ్‌కుమార్, ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి (కుడి నుంచి మూడో వ్యక్తి), డైట్ ప్రిన్సిపల్ సుబ్బారావు తదితరులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పదోతరగతి హిందీ పరీక్షలో సులభంగా మెరుగైన మార్కులు సాధించడానికి వీలుగా కొత్తపట్నం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పల్లె కృష్ణమూర్తి మెటీరియల్ రూపొందించారు. విద్యాశాఖ ఇచ్చిన బ్లూప్రింట్, వంద రోజుల ప్రణాళికకు అనుగుణంగా తక్కువ సంఖ్యలో పాఠ్యాంశాలు, ప్రశ్నలను పొందుపరుస్తూ మార్కులు పొందడానికి కొన్ని చిట్కాలు పొందుపరిచారు. ఆయన రూపొందించిన మెటీరియల్‌ను పరిశీలించిన డీఈవో ఎ.కిరణ్‌కుమార్ అభినందించి పుస్తకాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి మాట్లాడుతూ పదోతరగతిలో మెరుగైన మార్కులు సాధించడానికి, వెనుకబడిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేందుకు ఉపయోగపడుతుందని, ఏపీ ఎస్‌సీఈఆర్‌టీ రూపొందించిన హిందీ పాఠ్యపుస్తకం ఆధారంగా తయారు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపల్ సామా సుబ్బారావు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేద్దాం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఈ నెల 21న నిర్వహించనున్న పల్స్ పోలియోకు సంబంధించి వైద్య సిబ్బందికి బుధవారం శిక్షణ ఇచ్చారు. జీజీహెచ్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా సర్వైలెన్స్ వైద్యాధికారిణి డాక్టర్ భవాని, ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కమల మాట్లాడారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలన్నారు. మొదటి రోజు కేంద్రాలకు రాని పిల్లలకు... రెండు, మూడో రోజున వారి ఇళ్లకు వెళ్లి చుక్కల మందు వేయాలన్నారు. గిరిజన గూడేలు, తీరప్రాంతంలో నివాసం ఉండే కుటుంబాలను ప్రత్యేకంగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు పాల్గొన్నారు.

మట్టి పోశారు.. ముప్పు తెచ్చారు

రహదారి మధ్యలో కనిపిస్తున్న మట్టి దిబ్బ

జిల్లా కేంద్రం ఒంగోలు నగరంలోని అన్నవరప్పాడు నుంచి రామ్‌నగర్ కాలనీకి వెళ్లే రహదారిలోనిది. రహదారి మధ్యలో గుంత పడడంతో గుంతను పూడ్చడానికి మట్టిని పోసి చదును చేయకుండా ఇలా వదిలేశారు. దీంతో రాత్రి వేళల్లో ద్విచక్రవాహనదారులకు అది కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారు. గుంతను కూడా సరిగా పూడ్చకుండా వదిలేశారని, గుంతను పూడ్చి దిబ్బగా పోసిన మట్టిని సరిచేయాలని వాహనచోదకులు, కాలనీవాసులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, అంజయ్యరోడ్డు (ఒంగోలు)

ఏమార్చి.. సేవలు మరిచి

- 8 నెలలుగా అందని పశువైద్య మందులు
- జిల్లావ్యాప్తంగా వేధిస్తున్న వైద్యుల కొరత

వెలిగండ్ల పశువైద్యాధికారి హనుమాన్ సాహెబ్ అదే మండలంలోని మొగులూరుతోపాటు పామూరు, ఆర్వీపల్లె వైద్యశాలల వైద్యాధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పీసీపల్లి పశువైద్యాధికారి ఆవులరెడ్డి అదే మండలంలోని పెద అలవలపాడు వైద్యశాల ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్నారు. దొనకొండ మండలం మల్లంపేట వైద్యాధికారి అరుణ్‌కుమార్ దొనకొండతోపాటు కురిచేడు ప్రాంతీయ వైద్యశాలకు ఇన్‌ఛార్జిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

-న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

జిల్లాలో పశువైద్యుల పోస్టుల ఖాళీతోపాటు మందుల కొరత పశు పోషకులను ఇబ్బందులకు గురిచేస్తోంది. జిల్లా వ్యాప్తంగా 84 పశువైద్యశాలలు, మరో 18 ప్రాంతీయ పశువైద్యశాలలున్నాయి. ప్రస్తుతం 18 పశువైద్యాధికారి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గతేడాదిగా రెండు, మూడు వైద్యశాలలకు ఇన్‌ఛార్జి వైద్యులే కొనసాగుతుండడంతోపాటు పారా సిబ్బంది, అటెండర్లే పశువులకు వైద్యం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. అవసరమైన మందులు సైతం నెలల తరబడి అందుబాటులో లేవు. వీటి కోసం పట్టణాలకు పరుగులుతీయాల్సి వస్తోందని పాడిరైతులు వాపోతున్నారు.

సూరారెడ్డిపాలెం పశు వైద్యశాలలో అరకొర మందులు

మార్చిలో సరఫరా

జిల్లాలోని పశు వైద్యశాలలకు మూడు నెలలకొకసారి మందులు సరఫరా చేస్తున్నారు. చివరిసారిగా ఈ ఏడాది మార్చిలో మందులు సరఫరా చేశారు. ఇప్పటికీ ఎనిమిది నెలలు గడిచినా సరఫరా ఊసేలేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పారిశుద్ధ్యం కొరవడి గేదెలకు ఎక్కువగా పొదుగు వాపు వ్యాధి వచ్చింది. ఇందుకు 'బ్రాడ్ స్పెక్ట్రమ్' యాంటీ బయాటిక్స్ వాడతారు. ప్రస్తుతం అందుబాటులో లేవు. భారీ వర్షాలకు గొర్రెలకు కాళ్ల మధ్య పాచి పట్టి నొప్పులతో కుంటుతున్నాయి. దీని నివారణకు 'నెలాక్షకమ్' ఇంజెక్షన్‌తోపాటు అక్సిటెట్రాసైక్లిన్ యాంటీ బయాటిక్ వాడాల్సి ఉంటుంది. త్వరగా మానేందుకు బొరిక్‌యాసిడ్‌తోపాటు పలు రకాల ఆయింట్‌మెంట్లు అవసరం కాగా అందుబాటులో లేవు.

ఆవులు: 56,332	గేదెలు : 6,71,812	గొర్రెలు: 15,67,122	మేకలు: 4,17,589



ప్రమాణ స్వీకారం చేసిన నూతన అధ్యక్షుడు శిద్దా సుధీర్‌కుమార్, కార్యవర్గ సభ్యులు

గ్రానైట్ క్వారీ యజమానుల సంఘం కార్యవర్గం ఎన్నిక

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలు నగరంలో బుధవారం గెలాక్సీ గ్రానైట్ క్వారీ యజమానుల సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. అధ్యక్షునిగా శిద్దా సుధీర్‌కుమార్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా శ్రీధర్ ఆనంద్, శిద్దా భరత్, శిల్పారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రవిచంద్రన్, సంయుక్త కార్యదర్శులుగా భాస్కర్‌రెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి, కోశాధికారిగా బదరీనారాయణతోపాటు ఎగ్జిక్యూటివ్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సుధీర్‌కుమార్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గనుల శాఖ డీడీఎం రాజశేఖర్, ఏడీఎం రామచంద్ర, ఏజీ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

తాబేళ్ల సంరక్షణతో సముద్ర తీరానికి అభయం

నెల్లూరు (అటవీ విభాగం), న్యూస్‌టుడే: సముద్ర తీరం మనుగడకు ఆలివ్‌రిడ్లే తాబేళ్లు కీలకంగా వ్యవహరిస్తాయని గుంటూరు సర్కిల్ ఫారెస్ట్ కన్జర్వేటరు ఐకేవీ రాజు పేర్కొన్నారు. తాబేళ్ల పరిరక్షణపై నెల్లూరులో బుధవారం వివిధ తీర ప్రాంత జిల్లాల అటవీ శాఖ అధికారులు, మత్స్య, మెరైన్ శాఖల సిబ్బంది, గ్రీన్ టీ స్వచ్ఛంద సంస్థ సభ్యులకు ప్రాంతీయ వర్క్‌షాపు నిర్వహించారు. సముద్రంలోని నాచు తిని, పగడపు దిబ్బలను కదిలించి చేపలకు ఆక్సిజన్ అందేవిధంగా తాబేళ్లు ఉపయోగపడతాయన్నారు. దీంతో మత్స్య సంపద పెరిగి మత్స్యకారులకు ఉపాధి దొరుకుతుందన్నారు. రాష్ట్రంలోకి అక్రమంగా తమిళనాడు జాలర్లు హైస్పీడ్ బోట్లతో వేట సాగిస్తున్నారని, దీంతో మత్స్యకారుల వలలు తెగిపోవడమే కాకుండా తాబేళ్లు మృతి చెందుతున్నాయన్నారు. కార్యక్రమంలో తిరుపతి, ప్రకాశం, శ్రీకాకుళం, బాపట్ల, విజయనగరం, సూళ్లూరుపేట డీఎఫ్‌వోలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు.. రహదారి భద్రత బృందాలు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసుశాఖ చర్యలకు ఉపక్రమించింది. ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా ప్రతి పోలీసుస్టేషన్ పరిధిలో రోడ్‌సేఫ్టీ వారియర్ టీమ్స్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. బృందంలో పోలీసులు, జాతీయ రహదారి నిర్వహణ సిబ్బంది, సమీప గ్రామస్థులు, సామాజిక కార్యకర్తలు ఉంటారు. బృందాలు ప్రజలకు రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పిస్తాయి. జిల్లా వ్యాప్తంగా 534.7 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులున్నాయి. ఆయా రహదారుల్లో ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించడంతోపాటు ఏఏ సమయాల్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయో విశ్లేషిస్తారు. ఇటీవల కాలంలో జాతీయ రహదారుల నుంచి గ్రామాలకు కనెక్టివిటీ ఉన్న ప్రాంతాల నుంచి సరిగా గమనించకుండా ద్విచక్ర వాహనాలు, కార్లు అకస్మాత్తుగా రహదారులపైకి వస్తుండడంతో ప్రమాదాలు జరుగు తున్నట్లు గుర్తించారు. ఇటువంటి ప్రాంతాల్లో తక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాల నివారణకు కృషి చేయనున్నారు. శీతాకాలంలో పొగమంచు కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో వాహనారులు రహదారి అంచుల్లో నిలపకుండా దూరంగా వాహనాలు ఆపాలని, తమ వాహనాల లైటింగ్‌ను తనిఖీ చేసుకుని సురక్షిత ప్రయాణాలు సాగించాలని పోలీసులు సూచిస్తున్నారు.

సింగరాయకొండలో బ్లాక్‌స్పాట్లను పరిశీలిస్తున్న ఒంగోలు డీఎస్పీ శ్రీనివాసరావు, పోలీసులు

ఇక్కడ ఫిట్‌నెస్ లేదు!

- ఏటీఎస్‌ను సిద్ధం చేయని ప్రైవేటు ఏజెన్సీ
- పక్క జిల్లాలకు వాహనచోదకుల పయనం

ఫిట్‌నెస్ సర్టిఫికెట్ (ఎఫ్‌సీ).. వాహనాలకు సంబంధించి అత్యంత కీలక పత్రం. ఏదైనా వాహనం రోడ్డెక్కాలంటే రవాణాశాఖ జారీ చేసే ఈ పత్రం తప్పనిసరి. రవాణా, వ్యక్తిగత వాహనాలకు ప్రతి ఏటా తప్పకుండా ఎఫ్‌సీ చేయించాల్సిందే. ఇందుకోసం జిల్లాలోని రవాణా శాఖ కార్యాలయాల్లో నిత్యం వాహనాలు బారులుతీరుతాయి. గత వారం రోజులుగా జిల్లాలో ఎఫ్‌సీ జారీ ప్రక్రియ నిలిచిపోయింది. ఎఫ్‌సీ జారీ చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం రవాణాశాఖ నుంచి వేరు చేసి ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించడమే కారణమని తెలుస్తోంది.

-న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్‌లో సిద్ధం కాని టెస్ట్ సెంటర్

ఏర్పాటు పూర్తి కాలేదు

జిల్లాలో ఎఫ్‌సీ జారీ చేసే ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ (ఏటీఎస్)ను ఓ ప్రైవేటు ఏజెన్సీకి ప్రభుత్వం అప్పగించింది. దీనిని మద్దిపాడు మండలం గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్‌లో ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. నిబంధనల మేరకు డిసెంబరు 1వ తేదీ నుంచి ఎఫ్‌సీ జారీ ప్రక్రియ ఏటీఎస్ సెంటర్ ద్వారా జరగాల్సి ఉంది. జిల్లాకు కేటాయించిన ఏటీఎస్ సెంటర్ ఇప్పటికీ సిద్ధం కాకపోవడంతో జిల్లాలోని వాహనాలకు ఎఫ్‌సీ జారీ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. నవంబరు నెలాఖరులోపు స్లాట్ బుక్ చేసుకున్న వాహనాలకు ఒంగోలులోని డీటీసీ కార్యాలయంలోనే ఎఫ్‌సీలు జారీ చేయాల్సి ఉంది. సాంకేతిక సమస్య తలెత్తడంతో పత్రాల జారీ ప్రక్రియ ముందుకు సాగడంలేదు. దీంతో వాహన యజమానులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

తప్పని ఇబ్బందులు

ఏదైనా వాహనం ఎఫ్‌సీ లేకుండా రోడ్డు మీదకు రావడం నేరం. ఈ క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే వాహన యజమాని, చోదకుడు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రమాదంలో ఎవరైనా మరణిస్తే బీమా సైతం వర్తించదు. దీంతో ఈ ఏడాది డిసెంబరులో ఎఫ్‌సీ పొందాల్సిన వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో ఏటీఎస్ కేంద్రం ఇప్పటికీ సిద్ధం కాకపోయినప్పటికీ ఒంగోలు డీటీసీ కార్యాలయంలో ఎఫ్‌సీ జారీ చేసే ప్రక్రియను నిలిపివేశారు. దీంతో వాహనదారులు ఎఫ్‌సీ కోసం సమీప ప్రాంతాలైన గుంటూరు, నెల్లూరుతో పాటు పశ్చిమ ప్రాంత వాసులు నంద్యాల, కడప జిల్లాలకు పరుగులు తీయాల్సి వస్తోంది. గుండ్లాపల్లిలోని ఏటీఎస్ కేంద్రం పూర్తిస్థాయిలో సిద్ధం కాకపోవటంతోనే ఈ పరిస్థితి తలెత్తిందని ఉపరవాణా కమిషనర్ ఆర్.సుశీల చెబుతున్నారు.

(c) eenadu

అధికారులతో మాట్లాడుతున్న జేసీ గోపాలకృష్ణ

అర్హులైన పేదలకు గ్యాస్ కనెక్షన్లు : జేసీ

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి యోజన కింద ఎల్‌పీజీ గ్యాస్ లేని నిరుపేద కుటుంబాల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని జేసీ రోణంకి గోపాలకృష్ణ తెలిపారు. జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, సంబంధిత అధికారులతో ప్రకాశం భవన్‌లో బుధవారం నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. అర్హుల జాబితా తయారు చేసి వెంటనే కనెక్షన్లు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఐవీఆర్ఎస్ సర్వేలో గ్యాస్ డెలివరీ బాయ్‌ల తీరు సరిగా లేదన్న అభిప్రాయం వ్యక్తమైనందున తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్పు రాని పక్షంలో సదరు ఏజెన్సీలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. డీఎస్వో పద్మశ్రీ, ఐవోసీఎల్ విక్రయాల అధికారి రోహితాష్ బగోరియా, ఏఎస్వో పుల్లయ్య పాల్గొన్నారు.

దివ్యాంగులకు పెట్రోలు రాయితీ మంజూరు

ఒంగోలు గ్రామీణం: మూడు చక్రాల మోటార్ వాహనాలు కలిగిన అర్హులైన దివ్యాంగులకు పెట్రోలు రాయితీ మంజూరైనట్లు జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ఏడీ సువార్త తెలిపారు. ఈ నెల 17లోగా కలెక్టరేట్‌లోని కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

విత్తన బంతుల తయారీని వివరిస్తున్న సిబ్బంది, పక్కన డీపీఎం సుభాషిణి

సేంద్రియ ఉత్పత్తులతో చక్కటి ఆరోగ్యం

ముండ్లమూరు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను తీసుకోవడంతో ఆరోగ్యంగా ఉంటామని డీపీఎం సుభాషిణి అన్నారు. ముండ్లమూరులో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిన తోటలక్షేత్ర ప్రదర్శన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ మంది రైతులు 'సేంద్రియ వ్యవసాయం'లో సాగు చేస్తున్నారని తెలిపారు. సహజ సిద్ధంగా లభించే వాటితోనే సాగు చేపట్టడం జరుగుతుందన్నారు. రైతు సోమరాజు ముండ్లమూరులో కూరగాయలు, ఆకుకూరల స్టాల్ ఏర్పాటు చేసి రైతులు విక్రయిస్తున్నారని తెలిపారు. విత్తన బంతులు, కషాయాలు, తయారీపై వివరించారు. కార్యక్రమంలో జిల్లాకు చెందిన 120 మంది ప్రకృతి సిబ్బంది పాల్గొన్నారు.

దర్శిని మార్కాపురంలో కలపాలని వినతి

మార్కాపురం పట్టణం: మార్కాపురం జిల్లాలో దర్శి నియోజకవర్గాన్ని కలపాలని కోరుతూ మేధావులు, విద్యావంతుల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు నాయకులు వినతిపత్రాలు సమర్పించి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయిదు నియోజకవర్గాలతో జిల్లా ఏర్పాటు చేస్తామని చెప్పి, తరువాత నాలుగు నియోజకవర్గాలకు పరిమితం చేయడం మంచి విధానం కాదన్నారు. దొనకొండ ప్రాంతం లేకుంటే మంచి ఆదాయ వనరులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి దర్శిని మార్కాపురంలో కలపాలని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేధావుల సంఘం నాయకులు మల్లిక్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న మేధావులు, విద్యావంతులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9701112824
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008535779

సైబర్ మోసం.. అప్రమత్తతే ముఖ్యం

❖ బ్యాంకు ఖాతాలు, నంబర్ల గోప్యత అవసరం

న్యూస్‌టుడే, త్రిపురాంతకం

ఆన్‌లైన్ మోసాలు జిల్లాలోనూ రోజురోజుకు మితిమీరుతున్నాయి. సగటు ప్రజానీకంలో ఉండే బలహీనతను ఆసరా చేసుకుని సైబర్ నేరగాళ్లు చెలరేగిపోతున్నారు.

1930కు సమాచారం ఇవ్వాలి..

ఇప్పుడు బ్యాంకు ఖాతాలన్నీ ఫోన్ నంబర్లకు అనుసంధానమై ఉండడంతో వారి నగదును తస్కరించడం నిందితులకు చాలా తేలికగానే ఉంటోంది.

❖ ఏదైనా సైబర్ సైబర్ నేరాలు జరిగినప్పుడు వెంటనే 1930కి ఫోన్ చేయడం ద్వారా తమ నగదు నిందితుల ఖాతాల్లోకి వెళ్లకుండా ఆపవచ్చు.

నిపుణుల సూచనలు..

❖ ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలు వంటి లింకులు సామాజిక మాధ్యమాల్లో వచ్చినప్పుడు వాటిని ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయకుండా తిరస్కరించాలి.

❖డెబిట్, క్రెడిట్ కార్డుల వివరాలు ఎవరితో పంచుకోవద్దు.

❖ ఎస్‌బీఐ రివార్డులు, పీఎం కిసాన్ పేరిట వచ్చే ఏపీకే ఫైళ్లను ఇన్‌స్టాల్ చేయొద్దు.

❖ పలు బ్యాంకుల నుంచి క్రెడిట్ కార్డులు ఇస్తామంటూ వచ్చే అనవసర ఫోన్‌లు మాట్లాడకుండా తిరస్కరించాలి.

అనుమానం వస్తే పోలీసులకు తెలపండి

సైబర్ నేరాల్లో ఎక్కువగా సాంకేతికతపై అవగాహన ఉన్న వాళ్లే చిక్కుతున్నారు. ఏమాత్రం అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు తెలియజేయాలి.

– జి.అస్సాన్, సీఐ, త్రిపురాంతకం.

కొన్ని ఉదాహరణలు..

❖ ఇటీవల త్రిపురాంతకం పట్టణంలో ఓ యువకుడికి ఫలానా బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నాం.. మీకు రూ.5 లక్షల లిమిట్‌తో క్రెడిట్ కార్డు ఇవ్వాలనుకుంటున్నాం. అందుకు మీరు మీ ఆధార్, పాన్, బ్యాంకు వివరాలను మాతో పంచుకోవాలని చెప్పడంతో ఆ యువకుడు స్క్రీన్ షేర్ ద్వారా ఫోన్ మాట్లాడుతుండగా ఒక్కసారిగా ఓటీపీ వచ్చింది. అంతలోనే తేరుకున్న ఆ యువకుడు ఫోన్ కట్ చేసిన వెంటనే అకౌంట్‌లోని రూ.35 వేలు తస్కరించినట్లు మెసేజ్ వచ్చింది. ఆ వెంటనే అతని క్రెడిట్ కార్డు ద్వారా ఏకంగా రూ.5 లక్షల విలువైన ఫోన్‌లు ఆర్డర్ చేసుకున్నాడు.

❖ మార్కాపురం డివిజన్ పరిధి గణపవరం గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ఇటీవల మీ క్రెడిట్ లిమిట్ పెంచుతున్నామని ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. ఓటీపీ ద్వారా రూ.99 వేలు తస్కరించారు.

ఎమ్మెల్యే ఇంటివద్ద యువకుడి హల్‌చల్

❖ పోలీసుల నిర్లిప్తతతో నాలుగుసార్లు హడావుడి

❖ స్టేషన్ సమీపంలో మహిళపైనా దాడి

ఒంగోలు నేర విభాగం, న్యూస్‌టుడే: ఓ యువకుడు అర్ధరాత్రి వేళ ఎమ్మెల్యే ఇంటి వద్ద పలుమార్లు హల్‌చల్ చేసి లోపలకు చొరబడేందుకు ప్రయత్నించినా పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించి వదిలేశారు. తరువాత అతడు ఓ మహిళపై తీవ్రంగా దాడి చేసి గాయపరిచాడు. ఈ మొత్తం వ్యవహారంలో పోలీసుల తీరు తీవ్ర విమర్శలకు తావిచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. మిట్టమీదపాలేనికి చెందిన ఓ యువకుడు మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో మంగమూరు రోడ్డు మర్రిచెట్టు సమీపంలోని సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ నివాసానికి వచ్చాడు. ఎమ్మెల్యే ఆర్థికంగా బలంగా లేరని, తన వద్ద వేల కోట్లు ఉన్నందున ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించాలంటూ హల్‌చల్ చేశాడు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది సమాచారంతో తాలూకా స్టేషన్ బ్లూకోల్ట్స్ సిబ్బంది అక్కడకు చేరుకుని అతడిని తీసుకెళ్లారు. మతిస్థిమితం లేదని భావించి సోనియాగాంధీ కాలనీలోని ఇంటి వద్ద విడిచిపెట్టారు. సదరు యువకుడు తెల్లవారుజాము మూడు గంటల సమయంలో మరోసారి ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని గోడదూకి లోపలకు ప్రవేశించాడు. కాపలా సిబ్బంది గుర్తించి అతడిని బయటకు పంపారు. అయిదు గంటల సమయంలో మరోసారి చొరబడేందుకు యత్నించగా భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. బుధవారం ఉదయం 8.30 గంటల సమయంలోనూ మరోసారి ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని హల్‌చల్ చేశాడు. ఎమ్మెల్యే వ్యక్తిగత భద్రతా సిబ్బంది సమాచారంతో తాలూకా పోలీసులు అతడిని తీసుకెళ్లారు. కుటుంబీకులను ఫోన్‌లో సంప్రదించగా... అతడికి మతిస్థిమితం సరిగా లేకపోవటంతో మందుల కోసం హైదరాబాద్ వెళ్లినట్లు చెప్పారు. దీంతో మరోసారి అతడిని వదిలేశారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో సదరు యువకుడు పద్మా టవర్స్ సమీపంలోని ఓ డెయిరీ కార్యాలయానికి వెళ్లాడు. 'మీ భర్త ఎక్కడున్నారు'ని అక్కడి ఉద్యోగినిని అడిగాడు. మీకెందుకని ఆమె ప్రశ్నించడంతో... రక్తం వచ్చేలా ముఖంపై దాడి చేశాడు. అక్కడి సిబ్బంది పట్టుకునేందుకు ప్రయత్నించగా పరారయ్యాడు. అర్ధరాత్రి వేళ పదేపదే ఎమ్మెల్యే ఇంటికెళ్లి హల్‌చల్ చేసిన వ్యక్తి పట్ల పోలీసులు నిర్లిప్తంగా వ్యవహరించడం విమర్శలకు తావిచ్చింది. ప్రజాప్రతినిధుల భద్రతనూ ప్రశ్నార్థకం చేసింది.

ఘనంగా అయ్యప్ప అంబలి పూజ

స్వాములకు స్వాగతం పలుకుతున్న మహిళలు

పామూరు, న్యూస్‌టుడే: పామూరులో బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి దేవస్థానంలో అంబలిపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఐదు అశ్వాలపై వినాయకుడు, అయ్యప్ప స్వామి, సుబ్రహ్మణ్య స్వామి, వెంకటేశ్వరుడు, లక్ష్మీదేవి విగ్రహాలను అలంకరించి ఊరేగించారు. వందలాది మంది మహిళలు కలశాలతో పాల్గొన్నారు. దేవస్థానం ప్రాంగణం నుంచి భగత్ సింగ్ రోడ్డు మీదుగా ఊరేగింపు సాగింది. కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ కావేటి సుబ్బయ్య, గుత్తిరాజ తదితరులు పాల్గొన్నారు.

టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

కనిగిరి, న్యూస్‌టుడే: 'టెట్' నుంచి టీచర్స్‌కు మినహాయింపు ఇవ్వాలంటూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కనిగిరి పట్టణంలో ఉపాధ్యాయులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా నాయకులు రాము, రమణారెడ్డి, ఖాజారహంతుల్లా మాట్లాడుతూ టెట్ ఉత్తీర్ణులు కావాలనే నిబంధన పెట్టడం వల్ల ఉపాధ్యాయులు ఆందోళనకు గురౌతున్నారన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల ఎంఈవో రామిరెడ్డి, యూటీఎఫ్ నాయకులు పట్నం నరసింహులు, జిలాని, సుబ్బారెడ్డి, ఆచారి, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

12న ఖోఖో జట్ల ఎంపిక

చీమకుర్తి: జిల్లా బాలికల ఖోఖో జట్ల ఎంపిక పోటీలు ఈ నెల 12న చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఖోఖో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.రఘుబాబు, కె.హనుమంతరావు తెలిపారు. ఈ నెల 31 నాటికి 18 ఏళ్లు మించని వారు అర్హులన్నారు. పూర్తి వివరాలకు 98398 56656 నంబరులో సంప్రదించవచ్చని సూచించారు.

ప్రచారపత్రాలను ప్రదర్శిస్తున్న బీసీ సంఘాల నాయకులు

'చలో దిల్లీ' విజయవంతానికి విజ్ఞప్తి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: రిజర్వేషన్ల సాధనకు ఈ నెల 15, 16 తేదీల్లో దిల్లీలో చేపట్టనున్న మహా ధర్నాకు బీసీలంతా తరలిరావాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకరరావు పిలుపునిచ్చారు. ఒంగోలులోని మేదర సంఘ భవన్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. చట్ట సభల్లో దామాషా పద్ధతిలో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. పలు బిల్లులను పాలక, ప్రతిపక్ష జాతీయ పార్టీలు ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 'హలో బీసీ... చలో దిల్లీ' ప్రచారపత్రాలను ఆవిష్కరించారు. ధర్నా, పార్లమెంట్ ముట్టడిలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. మొత్తం రిజర్వేషన్లు యాభై శాతానికి మించరాదన్న సుప్రీం కోర్టు ఉత్తర్వులను అధిగమించేందుకు పార్లమెంట్‌లో చట్టం చేయాలన్నారు. సమావేశంలో మేదర, ముదిరాజ్, వడ్డెర, రజక, నాయీబ్రాహ్మణ, జంగమ, కృష్ణబలిజ, సూర్యబలిజ సంఘాల ప్రతినిధులు కేతా చలపతిరావు, గోగు శివుడు, తన్నీరు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, డి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: ఐజీ

పాల్గొన్న డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు

ఒంగోలు డివిజన్ సిబ్బందితో మాట్లాడుతున్న ఐజీ త్రిపాఠి, పక్కన ఎస్పీ హర్షవర్ధనరాజు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలు డివిజన్ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు చేపట్టాలని పోలీసు సిబ్బందికి గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి సూచించారు. సింగరాయకొండ సర్కిల్ కార్యాలయంలో ఆయన బుధవారం నిర్వహించిన సమావేశంలో ఒంగోలు డివిజన్ పరిధిలోని దర్శి, కనిగిరి, ఒంగోలు సర్కిల్ పోలీసు స్టేషన్లలోని కీలక దస్త్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారణకు హెచ్చరిక బోర్డులు, నిత్యం రద్దీగా ఉండే ప్రదేశాలలో వాహన తనిఖీలు చేపట్టాలని తెలిపారు. మహిళలు, మైనర్ బాలికలు, చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడేవారిపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నేరాల దర్యాప్తునకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని, విధుల్లో నైపుణ్యం ప్రదర్శించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, ఒంగోలు, దర్శి, కనిగిరి డీఎస్పీలు ఆర్.శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, సాయిఈశ్వర్ యశ్వంత్, సీఐలు హజరత్తయ్య, నాగరాజు, రామారావు, ప్రసాద్, రాజేష్‌కుమార్, ఆయా సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండులో గంజాయి పట్టివేత

ఒంగోలు నేరవిభాగం: ఒంగోలు ఆర్టీసీ బస్టాండులో బుధవారం... ఒక వ్యక్తి నుంచి కిలో గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడుకు చెందిన ఓ వ్యక్తి ఒడిశా సరిహద్దు ప్రాంతం నుంచి గంజాయితో రైలులో ప్రయాణిస్తున్నాడు. అతడి వద్ద టికెట్ లేకపోవడంతో ఒంగోలు స్టేషన్‌లో రైలు నుంచి టీసీ దించేశారు. దీంతో రోడ్డుమార్గంలో తమిళనాడు వెళ్లేందుకు ఆర్టీసీ బస్టాండుకు చేరుకున్నాడు. అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో పోలీసులు తనిఖీ చేశారు. గంజాయిని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అతడు పాత నేరస్థుడని సమాచారం.

అయిదు ఆలయాల్లో వరుస చోరీలు

❖ హుండీలు పగులగొట్టి నగదు, నగల అపహరణ

అన్నపురెడ్డిపల్లిలోని ఆలయంలో వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్ టీం

పీసీపల్లి, న్యూస్‌టుడే: ఒకే రోజు మూడు గ్రామాల్లో.. ఐదు ఆలయాల్లో హుండీలు పగుల గొట్టి నగదు, నగలు చోరీ చేసిన సంఘటన పీసీపల్లి మండలంలో మంగళవారం రాత్రి జరిగి తీవ్ర కలకలం రేపింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అడివిలోపల్లిలో దుర్గమ్మ, రామాలయం, అన్నపురెడ్డిపల్లిలో బ్రహ్మేంద్ర స్వామి, రామాలయం, కోదండరామాపురంలో ఆంజనేయస్వామి ఆలయాల్లో మంగళవారం అర్ధరాత్రి దొంగలుపడ్డారు. ప్రధాన తాళాలు, హుండీలకు వేసిన తాళాలు, బీరువాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. విగ్రహాలపై ఉన్న విలువైన బంగారు, వెండి ఆభరణాలు, హుండీ, బీరువాల్లో ఉన్న నగదును అపహరించుకుపోయారు. ఉదయం ఆలయాలను తెరిచేందుకు వచ్చిన పూజారులు, కమిటీ సభ్యులు చోరీ జరిగిన విధానాన్ని చూసి నిర్ఘాంతపోయారు. వెంటనే పోలీసులు ఫిర్యాదు చేశారు. క్లూస్ టీంతో కలిసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

❖ పాఠశాలపై ట్యాంకు శుభ్రం చేస్తుండగా ఘటన

చీమకుర్తి, న్యూస్‌టుడే: చంద్రపాడు ఎస్సీ కాలనీకి చెందిన అనపర్తి రవి (35) విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల భవనం పై ఉన్న మంచి నీటి ట్యాంకును శుభ్రం చేసే సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ట్యాంకులోకి దిగే క్రమంలో పక్కనే ఉన్న 11 కేవీ తీగలు తగలడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం తెలుసుకున్న కాలనీ వాసులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకున్నారు. రవి మృతితో ఆ కుటుంబం జీవనాధారం కోల్పోయిందని... తగిన పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి... కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ డి.ప్రసాద్ తెలిపారు.

వాహనం అదుపు తప్పి యువకుడి దుర్మరణం

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. ఉప్పుగుండూరు సమీపంలో బుధవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం తిమ్మనపాలెం ఎస్సీ కాలనీకి చెందిన బోజేపల్లి కోటయ్య (32)... వ్యక్తిగత పని నిమిత్తం ఉప్పుగుండూరు వచ్చి బుధవారం రాత్రి స్వగ్రామానికి తిరుగు పయనమయ్యారు. బైపాస్ సమీపంలోని శీతల గిడ్డంగి వద్ద ఆయన ద్విచక్ర వాహనం అదుపుతప్పి... రహదారి పక్కనున్న చెట్టును బలంగా ఢీకొంది. తీవ్రగాయాలు కావడంతో ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని వివరాలను సేకరించారు. మృతదేహాన్ని ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. కోటయ్యకు మూడు రోజుల క్రితమే తొలి సంతానంగా పాప జన్మించింది. ఆ ఆనందంలో ఉండగానే ఇలా విషాదం చోటుచేసుకోవడంతో కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 125, రిటైల్ లైవ్ - 152, చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్- 251

యూకో బ్యాంక్

ఒంగోలు బ్రాంచ్, డి నెం.7-330(12A), గ్రౌండ్ ఫ్లోర్, ఆంజనేయ స్వామి బొమ్మ ఎదురుగా, మంగమూరు జంక్షన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523002.
ఫోన్ : 92305 02274, ఇ-మెయిల్ : ongole@ucobank.in

స్థిరాస్తి కొరకు ఇ-వేలం అమ్మకం యొక్క బహిరంగ ప్రకటన

స్థిరాస్తుల అమ్మకం కొరకు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యొక్క చట్టం 2002 లోని రూల్ 9(1) క్రింద 15 రోజుల ప్రకటన

బ్యాంక్ యొక్క అధీకృత అధికారి SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ఒక డిమాండ్ నోటీసును జారీచేశారు మరియు ఆ తరువాత SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద యూకో బ్యాంక్ నకు తనఖా పెట్టబడిన ఆస్తులను SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ స్వాధీనపర్చుకున్నారు మరియు యూకో బ్యాంకు వారు "ఎక్కడ ఉన్నది అక్కడ" మరియు "ఏది ఎక్కడ ఉంటే అలానే ప్రాతిపదికన" ఆస్తులను ఇ-వేలం విక్రయించాలని అధీకృత అధికారి హోదాలో దిగువ సంతకందారు నిర్ణయించినారు.

ఋణగ్రహీతలు/హామీదారుల పేర్లు	స్థిరాస్తి వివరములు	బకాయి మొత్తం	ఇ-వేలం వివరములు
1) శ్రీమతి చల్లా రమాదేవి, భర్త : కృష్ణం రాజు, 1-633T, బలరాం కాలనీ, ఒంగోలు, ప్రకాశం (జిల్లా) 2) శ్రీ చల్లా కృష్ణం రాజు, తండ్రి : సుబ్బారావు, 1-633T, బలరాం కాలనీ, ప్రకాశం జిల్లా, ఒంగోలు ప్రకాశం (జిల్లా)	రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.2553/2018 తేది.31.03.2018 ప్రకారం షెడ్యూల్ ఆస్తి : ప్రకాశం జిల్లా, ఒంగోలు ఎస్ఆర్ఓ, ఒంగోలు టౌన్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, వార్డు నెం.1, బ్లాక్-14, టి.ఎస్.నెం.704, రాజీవ్ నగర్ మెయిన్ రోడ్డు దగ్గర, రాజీవ్ నగర్ ఎక్స్‌టెన్షన్ నందు విస్తీర్ణం 1750 చ॥గ॥లు లోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 35 చ॥గ॥లు గల ఆస్తి శ్రీమతి చల్లా రమాదేవి గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : 40 అ॥ల వెడల్పు రోడ్డు - ఇటు వైపున 75', దక్షిణం : ఇతరుల ఆస్తి - ఇటు వైపున 210', పడమర : ఇతరుల ఆస్తి - ఇటు వైపున 75', ఉత్తరం : 20 అ॥ల వెడల్పు రోడ్డు - ఇటు వైపున 210'.	డిమాండ్ నోటీసు తేది.31.12.2021 నోటీసు ప్రకారం బకాయి: రూ.26,39,565.02 పై ప్లస్ వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥వి. స్వాధీనత నోటీసు తేది.06.05.2022 ప్రస్తుత బకాయి : రూ.27,86,252.92 పై ప్లస్ తేది.29.06.2020 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి	రిజర్వు ధర రూ.25,05,000/- ధరావత్తు రూ.2,50,500/- బిడ్ పెంపుదల మొత్తం రూ.15,000/-
పైన చెప్పబడిన హద్దుల యందు విస్తీర్ణం 1080 చ॥అ॥లోని ఫ్లాట్ నందు కె.ఆర్.ఆర్ హైట్స్ అపార్ట్‌మెంట్ అను పేరుతో ఉన్న అపార్ట్మెంట్ (ప్లింత్ ఏరియా 980 చ॥అ॥లు + కామన్ ఏరియా 50 చ॥అ॥లు + కార్ పార్కింగ్ ఏరియా 50 చ॥అ॥లు). హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, దక్షిణం : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై			
1) శ్రీ షేక్ అల్లా బక్ష, తండ్రి : ఖాదర్ వలీ, డి నెం.2-77, నవాబ్‌పేట, మసీదు ఎదురుగా చీమకుర్తి, ప్రకాశం (జిల్లా). 2) శ్రీమతి షేక్ కరీమున్నీసా బేగం, భర్త : షేక్ అల్లా బక్ష, డి నెం. 2-77, నవాబ్‌పేట, మసీదు ఎదురుగా చీమకుర్తి, ప్రకాశం (జిల్లా). 3) శ్రీ షేక్ యెస్దాన్ వలి (హామీదారు), తండ్రి : ఖాదర్ వలి, డి నెం.2-116, 2వ వార్డు, చీమకుర్తి, ప్రకాశం (జిల్లా)	రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.969/2012 తేది.21.05.2012 ప్రకారం షెడ్యూల్ ఆస్తి : ప్రకాశం జిల్లా, చీమకుర్తి నగర పంచాయితీ, సర్వే నెం. 168, 169/1 మరియు 169/3, డి నెం.14-3-107 దగ్గర, చిరంజీవి వాటర్ ప్లాంట్, వడ్డెరపాలెం నందు స్థలం విస్తీర్ణం 146.625 చ॥గ॥లు మరియు ప్లింత్ ఏరియా 704 చ॥అ॥లుతో భవనం శ్రీ షేక్ అల్లా బక్ష గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : 15 అ॥ల వెడల్పు బజార్ - ఇటు వైపున 39', దక్షిణం : నూది సాంబయ్య గారి స్థలం - ఇటు వైపున 37', పడమర : కొల్లా రామాంజనేయులు గారి స్థలం - ఇటు వైపున 37'6", ఉత్తరం : పోతూరి రామకృష్ణ గారి స్థలం - ఇటు వైపున 32'.	డిమాండ్ నోటీసు తేది.10.07.2015 నోటీసు ప్రకారం బకాయి : రూ.20,43,852/- ప్లస్ వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥వి. స్వాధీనత నోటీసు తేది.18.09.2015 ప్రస్తుత బకాయి : రూ.18,98,323.86 పై ప్లస్ తేది.31.12.2014 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి	రిజర్వు ధర రూ.19,27,000/- ధరావత్తు రూ.1,92,700/- బిడ్ పెంపుదల మొత్తం రూ.15,000/-
ఇ-వేలం తేది మరియు సమయం : 29.12.2025 ఉ॥ 11:00 గం॥ల నుండి సా॥ 05:00 గం॥ల వరకు			
బిడ్లు సమర్పించడానికి చివరి తేదీ: BAANKNET మార్గదర్శకాల ప్రకారం			
ఆస్తి తనిఖీ కొరకు తేది & సమయం : 22.12.2025 నుండి 26.12.2025 వరకు ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 05:00 గం॥ల వరకు (అన్ని పనిదినములలో)			
ప్రతి 10 నిముషముల అపరిమిత పొడిగింపుతో విక్రయం ముగిసేవరకు			
తదుపరి వివరముల కొరకు సంప్రదించుటకు : 08592-282827			

విక్రయ నియమ నిబంధనల కొరకు దయచేసి బ్యాంక్ వెబ్ సైట్ http://BAANKNET.com/education-psb/home లేదా https://BAANKNET.com లను దర్శించగలరు. మరియు ఆసక్తి గల బిడ్డర్లు ఒంగోలు బ్రాంచ్, డి నెం.7-330(12A), గ్రౌండ్ ఫ్లోర్, ఆంజనేయ స్వామి బొమ్మ ఎదురుగా, మంగమూరు జంక్షన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523002. ఆఫీస్ పనివేళలలో ముందస్తు అనుమతితో సంప్రదించగలరు. ఫోన్ నెం.: 08592-282827 సంప్రదించగలరు.

తేది : 09.12.2025, ప్రదేశం : ఒంగోలు

సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్

రెండు ఇండస్ట్రియల్ మిక్స్ ఆయిల్ ట్యాంకర్ల జప్తు

స్వాధీనం చేసుకున్న వాహనాలతో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: చీమకుర్తిలోని గ్రానైట్ పరిశ్రమల వినియోగానికి చెన్నై నుంచి అక్రమంగా తరలిస్తున్న రెండు ఇండస్ట్రియల్ మిక్స్ ఆయిల్ ట్యాంకర్లను విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఆ విభాగం ఎస్పీ కొల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సీఐ రాఘవరావు, ఎస్సై నాగేశ్వరరావు, పౌరసరఫరాల ఏఎస్వో పుల్లయ్య, సిబ్బంది... ట్రిపుల్ ఐటీ సమీపంలో బుధవారం దాడులు నిర్వహించి వీటిని పట్టుకున్నారు. 40 వేల లీటర్ల ఆయిల్‌ను చెన్నై నుంచి ఒంగోలులోని శ్రీనివాస ల్యూబ్రికెంట్స్ పేరిట రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. డీజిల్‌కు బదులుగా దీనిని తక్కువకు విక్రయించి... క్వారీలు, క్రషర్లలోని వాహనాలకు వినియోగిస్తున్నట్లు తేలింది. తక్కువ పరిమాణానికి వే బిల్లులు తీసుకుని... సుమారు రూ.2.70 లక్షలు జీఎస్టీ చెల్లించకుండా తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ విషయమై ఏల్చూరి శ్రీనివాసరావు (శ్రీనివాస లూబ్స్ అండ్ ఆయిల్ ప్రొడక్ట్స్, ఒంగోలు), ఎర్లా నారాయణ (చీమకుర్తి), రాజమణి (దివ్య ఇండస్ట్రీస్, తిరువణ్ణామలై, చెన్నై)లపై ఒంగోలు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో కేసు దాఖలు చేసినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. పన్ను ఎగవేతపై చర్యలు తీసుకొనేందుకు వాణిజ్య పన్నుల శాఖకు సమాచారం ఇచ్చినట్లు చెప్పారు.


మాట్లాడుతున్న ఎస్ఈ వెంకటేశ్వర్లు

విద్యుత్తు చౌర్యానికి అడ్డుకట్ట వేస్తాం: ఎస్ఈ

రాచర్ల, న్యూస్‌టుడే : విద్యుత్తు శాఖ అధికారులు 43 బృందాలుగా ఏర్పడి బుధవారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతున్న, అదనపు లోడు వినియోగిస్తున్న వినియోగదారులకు రూ. 3.25 లక్షల జరిమానా విధించినట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. ఎస్ఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యుత్తు చౌర్యం నేరమని చెప్పారు. సోలార్ వినియోగంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఈఈ నాగేశ్వరరావు, విజిలెన్స్ డీఈ హైమావతి, ఏడీఈలు శేషగిరిరావు, నాయక్, శ్రీనివాసరెడ్డి, కోటేశ్వరరావు, ఏఈ బాలగురవయ్య తదితరులు పాల్గొన్నారు.

గురువుకు లేదు సమయపాలన... బడి విద్యార్థుల యోగా సాధన..!

చిత్రంలో కనిపిస్తున్నవారు గిద్దలూరు మండలం తంబళ్లపల్లె మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు. పాఠశాల ఉపాధ్యాయుడు సమయానికి హాజరుకాకపోవడంతో బుధవారం ఉదయం వీరందరూ ఇలా ఆరుబయట వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఉపాధ్యాయుడు సమయ పాలన పాటించకపోవడంతో బడి ఆవరణలో యోగా సాధన చేస్తూ కనిపించారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సక్రమంగా హాజరవుతున్నారా లేదా అని పర్యవేక్షించాల్సిన మండల విద్యాశాఖాధికారులు పాఠశాలల వైపు కన్నెత్తి చూడటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉపాధ్యాయులు సమయపాలన పాటించేవిధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

JOBS

ఒంగోలు కర్నూలురోడ్డులోని న్యూ గ్రానైట్ ఆఫీసు నందు పనిచేయుటకు డిగ్రీ అర్హతగల వివాహమైన లేడీ అకౌంటెంట్ కావలెను. ఒంగోలు వారు మాత్రమే సంప్ర॥ 98664 18899

ఒంగోలులోని ప్రముఖ విద్యాసంస్థ నందు పనిచేయుటకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ JLs కావలెను. అర్హత: M.Sc ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ ✆ 87126 95615

హైదరాబాద్/ గుంటూరులోని CCTV కంపెనీకి ఫ్రెషర్స్ కావలెను, శాలరీ: 14000/-. సంప్రదించండి: 9731722666, 9731567105.

ఒంగోలు, గుంటూరురోడ్‌లోని A1 కళ్యాణమండపంలో సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు చదువుకున్న మహిళ కావలెను. ✆ 98494 49012.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

THE EENADU CLASSIFIEDS WAY
అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/w 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు
80087 09902
మార్కాపురం
80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

మార్కాపురం
•మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

ప్రత్యేక జిల్లాతోనే అభివృద్ధి సాధ్యం

పొదిలిలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న తెదేపా నాయకులు

పొదిలి, న్యూస్‌టుడే: ప్రత్యేక జిల్లా తోనే పశ్చిమ ప్రాంతం అభివృద్ధి సాధ్యమని గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తున్నారని తెదేపా నాయకులు అన్నారు. బుధవారం మూగచింతలలో తెదేపా ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే కె. నారాయణరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. వెనుకబడిన ప్రాంతాలైన గిద్దలూరు, యర్రగొండపాలెం, మార్కాపురం ప్రజల చిరకాల స్వప్నాన్ని కూటమి ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. కొత్త సంవత్సరం నుంచి అభివృద్ధి ఫలాలు ఈ ప్రాంత ప్రజలకు అందుతాయన్నారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు డి.అంజిరెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ సయ్యద్ ఇమాం సాహెబ్, వై.వెంకటేశ్వరరెడ్డి, టి.వెంకట్రావు, ఖుద్దూస్, యాసిన్, కాలేషా, గ్రామ తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దర్శిని కలపాలి: కంభం: దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురం జిల్లాలో కలపాలని కోరుతూ స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్‌కు బుధవారం జిల్లా సాధన సమితి సభ్యులు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ అన్ని వనరులతో జిల్లా ఏర్పాటు చేస్తామని గతంలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందనున్న దొనకొండ, కురిచేడు మండలాలనైనా మార్కాపురం జిల్లాలో కలపాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సాధన సమితి సభ్యులు దేవిరెడ్డి నాగేంద్రుడు, దాసరిరెడ్డి, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కిరణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న జిల్లా సాధన సమితి సభ్యులు

తర్లుపాడు: జగన్‌కు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని దివాళా తీయించారని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి విమర్శించారు. సీతానాగులవరంలో బుధవారం 'రైతన్నా..మీకోసం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా మహిళలు చంద్రబాబు, పవన్, లోకేశ్‌ల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గోపీనాథ్, ఒంగోలు పార్లమెంటరీ తెదేపా ఉపాధ్యక్షుడు కంచర్ల కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల కష్టాలు తీర్చడమే లక్ష్యం

భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి, తదితరులు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పేదల ఆకలి తీర్చేందుకే ప్రభుత్వం అన్న క్యాంటీన్లను అమలుచేస్తోందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్నం వడ్డించి రుచి, శుచి, నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ పేదలు, కార్మికుల కష్టాలు తీర్చేందుకే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందని, దూరప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చే అభాగ్యులను ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఈయన వెంట మార్కెట్ యార్డు ఛైర్మన్ ఎం.వెంకటరెడ్డి, పట్టణ తెదేపా అధ్యక్షుడు పఠాన్ ఇబ్రహీం ఖాన్, కార్యదర్శి రంగస్వామి గౌడ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి

మాట్లాడుతున్న మార్కెట్ యార్డు ఛైర్మన్ బాలయ్య

కొమరోలు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు దృష్టి సారించి పరిష్కరించాలని గిద్దలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ బి.బాలయ్య కోరారు. కొమరోలు మండల సర్వసభ్య సమావేశం బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కామూరి అమూల్య అధ్యక్షతన జరిగింది. 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఇంటింటి రేషన్ అందించడం లేదని నల్లగుంట్ల ఎంపీటీసీ సభ్యుడు చెన్నారెడ్డి వాపోయారు. కొత్త కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే తిరస్కరిస్తున్నారని మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు గోడి ఓబుల్‌రెడ్డి తెలిపారు. బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటిని నియంత్రించాలని ఎంపీపీ కామూరి అమూల్య ఐసీడీఎస్ అధికారులను కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యం, ఉప తహసీల్దారు వెంకటయ్య, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

15న సెమీ క్రిస్మస్ వేడుకలు

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: యర్రగొండపాలెంలో ఈ నెల 15న నియోజకవర్గ స్థాయి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ పాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు సన్నెపోగు సుందరరాజు బుధవారం తెలిపారు. స్థానిక ఎన్జీవో కాలనీ మైదానంలో జరుగుతుందన్నారు. హైదరాబాద్ నుంచి ముఖ్య ప్రసంగీకులు వస్తారన్నారు. ఈ సందర్భంగా దుస్తుల పంపిణీ, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

మంత్రి రామనారాయణరెడ్డితో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

రామస్వామి దేవస్థానానికి నిధుల విడుదల

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : కొమరోలు మండలం పురుషోత్తంపల్లె గ్రామంలోని పట్టాభి రామస్వామి దేవస్థానానికి రూ.33.33 లక్షల సీజీఎఫ్ నిధులు విడుదల చేస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సచివాలయంలో దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పురాతన దేవాలయాలకు నిధులు కేటాయించాలని కోరారు.

గౌతవరంలో పనుల పరిశీలన

రాచర్ల, న్యూస్‌టుడే: గౌతవరంలో జరుగుతున్న మ్యాజిక్ డ్రైన్ పనులను ఎంపీడీవో వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ యోగానంద్ బుధవారం పరిశీలించారు. గ్రామంలోని మంచినీటి ట్యాంకులను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

రూ.1.5 లక్షల నగదు బుగ్గిపాలు

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లోని గృహోపకరణాలు, నగదు దగ్ధమయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..మేడపికి చెందిన షేక్ అబ్దుల్ రజాక్ దంపతులు రెండు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి వెళ్లారు. మంగళవారం రాత్రి ఇంట్లోంచి పొగలు రావడంతో చుట్టుపక్కల వారు తాళం పగులగొట్టి చూడగా..గృహోపకరణాలు కాలిపోయి ఉన్నాయి. వృద్ధ దంపతులు తమ వైద్యం కోసం దాచుకున్న రూ.1.50 లక్షల నగదుతో పాటు ఇతర ఉపకరణాలు బుగ్గి పాలయ్యాయని బాధితులు వాపోయారు.

ఇక గ్రామీణ రోడ్లకు మోక్షం

నవీకరణకు ప్రభుత్వం నిధులు

న్యూస్‌టుడే, కొమరోలు గ్రామీణం, పెద్దారవీడు

గుంతల రోడ్లకు త్వరలో మోక్షం కలగనుంది. కొమరోలు మండలంలోని గోపాలిపల్లె-సూరావారిపల్లె పీఆర్ రహదారిని పదేళ్ల క్రితం తారురోడ్డుగా నిర్మించారు. ఆ తర్వాత నిర్వహణ పట్టించుకోకపోవడంతో ఎక్కడికక్కడే శిథిలమైంది. దీంతో రెండు కి.మీ రహదారి నిర్మాణానికి రూ.1.17 కోట్లు మంజూరు చేశారు. తాటిచెర్ల-బేస్తవారపేట మార్గం నుంచి ముత్రాసుపల్లె వరకు గల రహదారికి రూ.69 లక్షలు మంజూరయ్యాయి.

గుంతలమయమైన సూరావారిపల్లె రహదారి

పాలనా అనుమతుల మంజూరు..

పెద్దారవీడు: నియోజకవర్గంలో నూతనంగా రహదారుల నిర్మాణానికి పాలనా అనుమతులు మంజూరుచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. త్రిపురాంతకం మండలం గణపవరం - సంగంతండా రోడ్డుకు రూ.4.35 కోట్లు, పెద్దారవీడు మండలం బద్వీడు చెర్లోపల్లి - చట్లమిట్ల రోడ్డుకు 3.70 కోట్లు మంజూరు చేసింది. రేగుమానుపల్లి - పోతంపల్లి గ్రామానికి రూ.2.59 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. దీంతో ఏళ్లనాటి రహదారి సమస్యలు పరిష్కారం కానున్నాయి.

కంభం : గుంతలతో ఉన్న మట్టి రహదారి

ఈ మట్టిదారులను చూడరూ..

కంభం: హజరత్‌గూడెం పంచాయతీలోని జాతీయ రహదారి పక్కన మధుప్రియా రెస్టారెంట్, ఈశ్వర్ లాడ్జిల పక్కనున్న మట్టి రహదారులు అధ్వానంగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో వందల సంఖ్యలో గృహాలున్నాయి. కొత్తగా పలువురు ఇళ్లు నిర్మించుకుంటున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా ఆ మార్గంలో నడవడం కష్టంగా ఉంది. మట్టిదారులు కావడంతో గుంతలు పడ్డాయి. దాంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్డుకు రెండువైపులా చిల్లచెట్లు పెరిగిపోయాయి. సర్పంచితో మాట్లాడి రోడ్లు బాగు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని పీఆర్ జేఈ డేవిడ్ తెలిపారు.

ఆర్టీసీ బస్సు వేళల పరిశీలన

బేస్తవారపేట, న్యూస్‌టుడే: బేస్తవారపేటలోని స్థానిక జడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులను తహసీల్దార్ జితేంద్రకుమార్ స్వయంగా ఆర్టీసీ బస్సుల్లో ఎక్కించి ఇళ్లకు పంపారు. పాఠశాలలు ముగిసే సమయానికి బస్సులు అందుబాటులో ఉంటున్నాయా లేదా అనే విషయంపై బుధవారం స్థానిక బస్టాండ్ వద్ద రెవెన్యూ, పోలీసు సిబ్బందితో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి ఆరా తీశారు.

మంచినీటి పరీక్షల నిర్వహణ

బేస్తవారపేట, న్యూస్‌టుడే: రక్షిత తాగునీటి పథకాల పరిశుభ్రత కాపాడాలని ఎంపీడీవో రంగనాయకులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తావు నాయక్ తెలిపారు. బుధవారం చెట్టిచర్లలో పలు రక్షిత తాగునీటి పథకాలను పరిశీలించి పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించి క్లోరినేషన్ చేయించి నీటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం స్థానిక సచివాలయాన్ని తనిఖీ చేసి పలు దస్త్రాలు పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మనోరాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చెట్టిచర్లలో నీటి ట్యాంకు శుభ్రం చేయిస్తున్న అధికారులు

అభ్యసన సామగ్రితో విద్యార్థులు, దాత, ఉపాధ్యాయులు

విద్యార్థులకు సైనికోద్యోగి చేయూత

బేస్తవారపేట: గలిజేరుగుళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు చేయూతనందించారు. గలిజేరుగుళ్లకు చెందిన సైనికోద్యోగి యు.నరేష్ బుధవారం అభ్యసన సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ

పొదిలి, న్యూస్‌టుడే: సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని తహసీల్దార్ కృష్ణారెడ్డి చెప్పారు. బుధవారం తలమళ్ల సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రకాల దస్త్రాలు పరిశీలించారు. ఆయన వెంట ఆర్ఐ నరసింహారావు ఉన్నారు.

భోజనం ప్లేట్ల అందజేత

కంభం: విద్యార్థులు మానవ హక్కులపై అవగాహన పెంచుకోవాలని ఎంఈవో -1 అబ్దుల్ సత్తార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం అవగాహన సదస్సులో మాట్లాడారు. అనంతరం యామా వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, పాఠశాల గణిత ఉపాధ్యాయుడు లక్ష్మీశ్రీనివాసులు 40 మంది విద్యార్థులకు భోజనం ప్లేట్లు అందజేశారు.

ప్రజారోగ్యానికి 'పొగ'

పొదిలి పుల్లరపేట సమీపంలో చెత్తకు నిప్పు పెడుతుండటంతో ఆ మార్గంలో ప్రయాణం ఓ సాహసంలా మారుతోంది. వంతెన సమీపంలో పేరుకుపోయిన చెత్తకు నిప్పు పెడితే ఉదయం నుంచి సాయంత్రం వరకూ పొగ కమ్ముకుని ఉంటోంది. అక్కడే ఇరువైపుల కాలనీల్లో పెద్దఎత్తున నివసిస్తున్న వృద్ధులు దహనం చేయకుండా తరలించాలని స్థానికులు కోరుతున్నారు. - పొదిలి, న్యూస్‌టుడే

ముస్తాబవుతున్న అన్న క్యాంటీన్

పేదలందరికీ నామమాత్ర రుసుముతో నాణ్యమైన భోజనం అందించే అన్న క్యాంటీన్ భవనానికి తుది మెరుగులు దిద్దుతున్నారు. యర్రగొండపాలెం ప్రధాన రహదారి పక్కన పంచాయతీ కార్యాలయం వెనుక ఈ మేరకు చురుగ్గా పనులు జరుగుతున్నాయి. జనవరిలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. బుధవారం ఎంపీడీవో శ్రీనివాసులు, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు, మండల తెదేపా అధ్యక్షుడు వెంగళరెడ్డి పర్యవేక్షించారు.
-యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే

చిల్లచెట్లతో మూసుకుపోయి..

కొత్తపల్లి నుంచి తువ్వపాడు వెళ్లే రహదారి అంతా చిల్లచెట్లతో మూసుకుపోయింది. సుమారు ఐదు కి.మీ మేర ఇదే పరిస్థితి నెలకొంది. ఎదురుగా వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి పూట మూల మలుపుల వద్ద వాహనాలు అదుపుతప్పి పడిపోతున్నారు. పీఆర్ ఏఈ శ్రీనివాసరెడ్డిని వివరణ కోరగా, రహదారి మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించామని, నిధులు మంజూరైతే పరిష్కరిస్తామన్నారు. - కొనకనమిట్ల, న్యూస్‌టుడే

సంపు వద్దకొస్తేనే దాహార్తి తీరేది..

పొదిలి పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో వారానికోసారి కూడా తాగునీరు సరఫరా కావడం లేదు. దీంతో తెల్లవారుజాము నుంచి డబ్బాలతో పాతూరులోని ఎన్ఏపీ సంపు వద్దకు వెళ్లి బారులు తీరుతున్నారు. దర్శి నుంచి వారానికి మూడు రోజులు మాత్రమే పొదిలికి తాగునీరు సరఫరా అవుతుండగా..ఆ నీటిని సంపుల్లో నింపి పట్టణంలో సరఫరా చేస్తున్నారు. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో పట్టణవాసులతో పాటు పరిసర గ్రామాల్లోని వారు వాహనాల్లో సంపు వద్దకు వచ్చి నీటిని తీసుకెళ్తున్నారు. – పొదిలి, న్యూస్‌టుడే

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

?: తోకపల్లి నుంచి వైడీపాడుకు వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా పిచ్చిచెట్లు ఏపుగా పెరిగి వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందిగా మారింది. సమస్యను పరిష్కరించగలరు.
– రాజు యాదవ్, తోకపల్లి

✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి, పంచాయతీ సిబ్బందిని పంపించి, రెండు రోజుల్లో పరిష్కరిస్తాం.
– జాన్ సుందరం, ఎంపీడీవో, పెద్దారవీడు

?: మునగపాడు పంచాయతీలోని బసాపురంలో ఇంటి మురుగు కాలువలు ఏర్పాటు చేసి వాటిపై మూతలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.
– వెంకటయ్య, బసాపురం

✓: కాలువలపై మూతలు త్వరలో గుత్తేదారులతో ఏర్పాటు చేయిస్తాం.
– జ్యోతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

?: పట్టణంలోని పేరం బజార్‌తో పాటు పరిసర కాలనీల్లో గత కొద్ది రోజులుగా మురుగు కాలువలను శుభ్రం పరచడం లేదు. దీంతో ఎక్కడి మురుగు అక్కడ నిలిచి దుర్వాసన వ్యాపిస్తోంది. దీనిపై మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలి.
–పి.కుమార్, పట్టణవాసి

✓: ఆ సమస్య మా దృష్టికి రాలేదు. పట్టణంలో పారిశుద్ధ్యంపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం. ఈ సమస్యను కూడా అలాగే పరిష్కరించేందుకు సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తాం. –నారాయణరావు, మున్సిపల్ కమిషనర్, మార్కాపురం

- న్యూస్‌టుడే, పెద్దారవీడు, కొనకనమిట్ల, మార్కాపురం పట్టణం

ఉపాధి పనుల గుర్తింపు సభ

కంభం, న్యూస్‌టుడే : మండలంలోని ఎల్.కోట గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పనుల గుర్తింపు గ్రామ సభ నిర్వహించారు. పీఆర్ఏ పటం ద్వారా పనులను ఏపీవో జీవరత్నం గుర్తించారు. ఎంపీడీవో వీరభద్రాచారి మాట్లాడుతూ నీటి నిల్వ పనులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. సచివాలయాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో టీఏలు మహమ్మద్ రఫీ, వెంకటరెడ్డి, సందీప్‌రెడ్డి, బీఎఫ్‌టీ రాజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు తోడ్పాటు

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: దివ్యాంగులకు తోడ్పాటు అందించాలని ఎంపీడీవో రాజ్‌కుమార్ అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో బుధవారంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగులను వేధింపులకు గురిచేయకూడదన్నారు. భవిత కేంద్రాల సిబ్బందిని ఆయన అభినందించారు. ఎంఈవోలు కేటీ మల్లికార్జున నాయక్, టి.రాజశేఖరరెడ్డి, ఫిజియోథెరపీ వైద్యులు అంకారావు, ఐఈఆర్టీలు బాల విజయ, హుస్సేనీ తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాలలో ఆర్టీసీ సేవల మెరుగు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: దిగువ శ్రీశైలంగా పేరొందిన పెద్దదోర్నాలలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మించి సేవలు మెరుగుపరుస్తామని రీజినల్ మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ప్రస్తుతం ఆర్టీసీ బస్టాండు నిర్మాణానికి 94 సెంట్ల స్థలం సమకూరడంతో ఆయన బుధవారం పరిశీలించి, స్వాధీనం చేసుకున్నారు. ఆయన వెంట డీఎమ్ నరసింహులు, ఏఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఆర్‌అండ్‌బీ స్థలం 51 సెంట్లు వచ్చేలా కృషిచేసిన నియోజకవర్గ తెదేపా బాధ్యుడు గూడూరి ఎరిక్షన్‌బాబును ఆర్టీసీ స్థల పరిరక్షణ కమిటీ సభ్యులు బుధవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ సభ్యులు మాజీ ఎంపీపీ వేదాంత ప్రభాకర్, తంగిరాల రామిరెడ్డి, నాయకులు మల్లారెడ్డి, నారాయణరెడ్డి ఆయన్ను సత్కరించారు.

దస్త్రాన్ని పరిశీలిస్తున్న ఆర్ఎం సత్యనారాయణ

పొదిలిలో ఉపాధ్యాయుల నిరసన

'టెట్' నుంచి మినహాయింపు ఇవ్వాలని ర్యాలీ

పొదిలి: సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పి.బాలవెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పొదిలిలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులందరూ నిర్ణీత వ్యవధిలో టెట్ తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలని, లేకుంటే చర్యలు చేపడతామన్న నిబంధన సరికాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు తగు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు బుజ్జిబాబు, సుబ్బారావు, సంజీవరావు, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిర్మూలనకు కృషిచేయాలని అంగన్‌వాడీ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ సువర్ణ అన్నారు. బుధవారం వై.పాలెం ప్రాజెక్టు అంగన్‌వాడీల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలో నిరక్షరాస్యత కారణంగా బాల్య వివాహాలు జరుగుతుంటాయన్నారు. సీడీపీవో హేమలతా భాస్కర్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

దరగాలో పల్లెనిద్ర

కంభం, న్యూస్‌టుడే : మండలంలోని దరగా గ్రామంలో మంగళవారం రాత్రి ఎస్సై నరసింహారావు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ నేరాలు, చోరీలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ నాయకులపై దాడి గర్హనీయం

మాట్లాడుతున్న ఎస్సీ నేత భాస్కర్

కంభం, న్యూస్‌టుడే : ఎస్సీ నాయకులపై దాడి గర్హనీయమని తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు తోట శ్రీనివాసరావు, ఆ పార్టీ ఎస్సీ నాయకులు కటికల భాస్కర్, రవికుమార్ అన్నారు. తెదేపా నాయకుడు గోన చెన్నకేశవులపై వైకాపా నాయకుడు చెన్నారెడ్డి మంగళవారం దాడి చేసి దూషించడాన్ని ఖండిస్తూ స్థానిక తెదేపా కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాక్షి పత్రికలో అక్రమ [illegible] న్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి అక్రమ కేసులు పెట్టలేదన్నారు. ఫ్లెక్సీలు ఉంటే వాటిని అధికారుల ద్వారా తీయించాలని, దాడి చేయడం ఎంత వరకూ న్యాయమని ప్రశ్నించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కేతం శ్రీను, ఆరేపల్లి మల్లికార్జున, కొత్తపల్లి శ్రీనివాసులు, టి.శ్రీను, కోటయ్య, అత్తర్‌రోడ్, తదితరులు పాల్గొన్నారు.

భజనలతో ఆధ్యాత్మిక శోభ

పొదిలి, న్యూస్‌టుడే: భవానీ, అయ్యప్ప స్వాముల భజనలతో వివిధ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పొదిలిలోని పార్వతీ సమేత నిర్మమహేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో భవానీ స్వాముల భజన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. గురుస్వాములు అమ్మవారిని [illegible] అలంకరించారు. వందలాదిమంది సకల మాలధారణ స్వాములు ఇందులో పాల్గొన్నారు. అమ్మవారి పాటలు, గేయాలతో స్వాములు పరవశించిపోయారు.

అమ్మవారికి పూజ చేస్తూ..

రాచర్లలో అయ్యప్పస్వాములు..

రాచర్ల: స్థానిక పంచాయతీలో బుధవారం అయ్యప్పస్వామి గ్రామోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి విశిష్ట సేవ చేశారు. స్వామివారిని ప్రత్యేక పల్లకిలో కొలువుదీర్చి ఉత్సవాన్ని నిర్వహించారు. మహిళల కోలాటం ఆకట్టుకుంది. మాలధారులు స్వామివారి పాటలు పాడుతూ నృత్యం చేశారు. అయ్యప్పస్వామి నామస్మరణతో ఆ ప్రాంతం మార్మోగింది.

స్వామివారి గ్రామోత్సవం

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ప్రకాశం జిల్లా, కంభం మండలం, కంభం గ్రామం (1) మోదాల ప్రసాద్ తండ్రి లేట్ పద్మనాభశెట్టి (2) ఈయన భార్య ఆరవీటి స్వర్ణలత (3) మోదాల సాయిరాం తండ్రి లేట్ పద్మనాభశెట్టి (4) ఈయన భార్య మోదాల శిరీషగార్ల తరపున సరియైన సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయు నోటీసు.

షెడ్యూలు దాఖలా ఆస్తులు నా క్లయింటు యొక్క స్వార్జితపు ఆస్తులై ఉంటున్నవి. సదరు ఆస్తులను నా క్లయింటు ప్రకాశం జిల్లా, కంభం మండలం, కాగితాలగూడెం గ్రామస్థుడైన తాడవ పిచ్చయ్య కుమారుడు వెంకటేశ్వర్లుకు విక్రయించుటకు ఒప్పుకొని ఆయన ద్వారా అడ్వాన్స్ పైకం తీసుకొని ఆయన [illegible]

[illegible] సర్వే నెం: 682-1, 682-2, 682-3, 682-4, 683-1, 683-2, 683-3, 679-51 [illegible]

ఇట్లు: S.V. నాగేంద్రబాబు, అడ్వకేటు, గిద్దలూరు

(c) eenadu

కనిగిరి

• కనిగిరి • దర్శి • కొండపి

కనిగిరి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తోడ్పాటు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, పక్కనే తెదేపా నాయకులు

కనిగిరి, న్యూస్‌టుడే: అయిదేళ్ల కనిగిరి అభివృద్ధి మరిచిన వైకాపా నాయకులు ఇప్పుడేమో రోడ్డెక్కి దొంగ నాటకాలు వేస్తున్నారని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాత్రి స్థానిక అమరావతి మైదానంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.. ప్రజా సమస్యల కోసం నోరు తెరవని వైకాపా నేతలు కేవలం పదవులకోసం ఇలా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో కనిగిరికి రూ.వేలది కోట్లు నిధులు మంజూరు చేయించుకున్నామన్నారు. అభివృద్ధిపై ఎలాంటి చర్చకైనా సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వి.వి.మనోహరరావు, కొండార్కు ష్టారెడ్డి, వెంకటరెడ్డి, తిరిపాలు, షరీఫ్, రోషన్ సందాని, ఎస్.తిరుపతిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర సహాయకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

టంగుటూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న క్షేత్ర సహాయకులకు కనీస ఉద్యోగ భద్రత కల్పించాలని టంగుటూరు ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ సభ్యులు కోరారు. బుధవారం ఎంపీడీవో దేవసేన కుమారికి యూనియన్ సభ్యులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ గ్రామాల్లో సుస్థిరమైన, శాశ్వత వనరులను అభివృద్ధి పరచడంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పాత్ర కీలకమైనదన్నారు. ప్రస్తుతం ఫీల్డ్ అసిస్టెంట్లుగా ఉన్న వారి గౌరవ వేతనం రూ.5,745 లతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని, అందుకుగాను కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టంగుటూరు మండల ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ అధ్యక్షుడు నంబూరి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు పవన్, ఏపీఓ జానీబాబు, వెంకట్రావు, హర్ష, వెంకట్రావు, రత్నమ్మ పాల్గొన్నారు.

ఎంపీడీవోకు వినతి పత్రాన్ని ఇస్తున్న క్షేత్ర సహాయకులు

766 పొగాకు బేళ్ల కొనుగోలు

కొండపి గ్రామీణం, పొన్నలూరు, న్యూస్‌టుడే: కొండపి వేలం కేంద్రంలో బుధవారం 766 పొగాకు బేళ్లను కొనుగోలు చేసినట్లు నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. బోర్డు పరిధిలోని జువ్విగుంట, అయ్యవారిపాలెం, జాళ్లపాలెం, తంగెళ్ల, ధర్మవరం, కోయవారిపాలెం, వెంకట కృష్ణాపురం, ముక్కోడిపాలెం, చౌటపాలెం, దాదానాయుడు పాలెం, దాసిరెడ్డిపాలెం, కొండి, పోలిరెడ్డిపాలెం, రామాయపాలెం, జగ్గరాజుపాలెం, ఎస్.ఎస్ కండ్రిక, పెట్లూరు, వర్ధినేనివారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు కేంద్రానికి 1556 బేళ్లను అమ్మకానికి తీసుకురాగా, అందులో 766 కొనుగోలు చేశారు. మిగిలిన 790 బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.306, కనిష్ఠ ధర రూ.50 పలికిందన్నారు.

వల్లూరమ్మ ఆలయానికి రూ.9 లక్షల ఆదాయం

టంగుటూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వల్లూరమ్మ ఆలయానికి రూ.9 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో బి.రమేష్ తెలియజేశారు. ఆలయంలో భక్తులు మొక్కుల కింద సమర్పించిన చీరలు, రవికలు పోగు చేసుకునేందుకు బుధవారం బహిరంగ వేలం ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వ్యాపారులు వేలంలో పాల్గొని రూ.9,07,000లకు సొంతం చేసుకున్నారు. వేలం ప్రక్రియలో ఆలయ ధర్మకర్తలు సుమన్, రాజేష్‌లు. పర్యవేక్షణ అధికారి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఆలయంలో వేలం నిర్వహణ

స్క్రబ్ టైఫస్‌పై ఆందోళన వద్దు!

- డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.ఆరణి సుజన

ముఖాముఖి

న్యూస్‌టుడే, కనిగిరి: రాష్ట్ర వ్యాప్తంగా.. చాపకింద నీరులా స్క్రబ్ టైఫస్ జ్వరాలు వ్యాపిస్తున్నాయి. ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సమయంలో ఏ విధమైన జాగ్రత్తలు అవసరమనే విషయమై 'న్యూస్‌టుడే' కనిగిరి డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. ఆరణితో 'ముఖాముఖి' నిర్వహించింది. ఈ సందర్భంగా ఆమె.. దీనిపై అవగాహన ఉంటే తీవ్రమైన సమస్యేమీ కాదన్నారు. ఈ జ్వరం వచ్చిన సందర్భంలో వెంటనే గుర్తించి చికిత్స తీసుకుంటే త్వరగా తగ్గిపోతుందన్నారు. ఇతర ముఖ్యాంశాలు ఆమె మాటల్లోనే ఇలా..

వైద్య సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న డా.ఆరణి సుజన

నల్లిని పోలిన కీటకం కుట్టడమే కారణం

స్క్రబ్ టైఫస్ ప్రధానంగా నల్లిని పోలిన చిన్న కీటకం కుడితే శరీరంలో బ్యాక్టీరియా పెరిగి స్క్రబ్ టైఫస్‌గా మారుతుంది. కీటకం కుట్టిన చోట కురుపు మాదిరిగా శరీరం కమిలిపోతుంది. కొన్ని రోజులకు నల్లని మచ్చతో పాటు దుద్దుర్లు ఏర్పడతాయి. వైరస్ శరీరంలో పెరిగినా రెండురోజులు గడిచిన తర్వాత విపరీతమైన జ్వరం వస్తుంది. తలనొప్పి, అలసట వాంతులు ఉంటాయి. టైఫాయిడ్, మలేరియా మాదిరిగా జ్వరం కనిపిస్తుంది.

సకాలంలో నిర్ధారణ పరీక్షలు అవసరం

స్క్రబ్ టైఫస్ గురించి అవగాహన ఉంటే తీవ్రమైన సమస్య కాదు. . సకాలంలో జ్వర లక్షణాలను బట్టి వ్యాధిని గుర్తిస్తే ఐదు రోజుల్లో చికిత్స చేసి తగ్గించవచ్చు. అజిత్రోమైసిన్, డాక్సైక్లిన్ మందులు వాడితే చాలు చాలా వరకు తగ్గి పోతుంది. గర్భవతులు, పిల్లలు అయితే అజిత్రో మైసిన్ వాడితే చాలు. ఇంతవరకు కనిగిరి డివిజన్ పరిధిలో ఎలాంటి కేసులు నమోదు కాలేదు. ● చంటి పిల్లల పట్ల, అప్రమత్తంగా ఉండాలి. చల్లనివి తినిపించకూడదు. జలుబు, దగ్గు, జ్వరం వచ్చే లక్షణాలుంటే పిల్లలకు దాహం వేసినపుడు గోరు వెచ్చని నీటిని మాత్రమే తాగించాలి.

జల సంరక్షణ సేవలకు గుర్తింపు

దర్శి, న్యూస్‌టుడే: జల సంరక్షణలో సేవలు అందించి రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ అవార్డు అందుకున్న పొదిలి రాజశేఖర రాజును ప్రజాసంఘాల నాయకులు బుధవారం ఘనంగా సత్కరించారు. దర్శి పొట్టిశ్రీరాములు డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, సీపీఎం, ప్రజాసంఘాల నాయకులు సత్కరించి జల సంరక్షణకు తగిన గుర్తింపు లభించిందన్నారు. మాజీ ఎస్ఎఫ్ఐ నాయకుడిగా విద్యార్థుల సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం చేశారని, ప్రస్తుతం గ్రామీణ ప్రాంత ప్రజలకు నీటి సంరక్షణపై చక్కటి అవగాహన కల్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు రంగారావు, వెంకటేశ్వరరావు, నాగరాజు, పిచ్చయ్య, శ్రీనివాసులరెడ్డి, ఇతరులు పాల్గొన్నారు.

రాజశేఖర రాజును సత్కరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

పాఠశాలకు నీటిశుద్ధి పరికరం వితరణ

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: మండలంలోని సి. నాగులవరం మండల పరిషత్తు ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు సి. నాగులవరం గ్రామానికి చెందిన గుంటిమడుగు రాధాకృష్ణంరాజు నీటిశుద్ధి పరికరం వితరణగా ఇచ్చారు. ఆయన బుధవారం రూ.20 వేలు విలువచేసే నీటిశుద్ధి పరికరాన్ని పాఠశాలకు తీసుకువచ్చి ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాసరాజుకి అందజేశారు. ఈ సందర్భంగా దాతకు ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులుపాదుషా, కె.మహేశ్వరరెడ్డి, నారాయణమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరాజుకి నీటిశుద్ధి పరికరం ఇస్తున్న దాత రాధాకృష్ణంరాజు

అర్జీకి అధిక ధర వసూలు చేస్తే చర్యలు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: గ్రామ సచివాలయాల్లో దరఖాస్తుకు నిర్ణీత ధర కంటే ఎక్కువ వసూలు చేస్తే చర్యలు తప్పవని తహసీల్దారు ఎల్.లక్ష్మీనారాయణ హెచ్చరించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బుధవారం వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్లు, గ్రామ సర్వేయర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండలంలోని నూజెళ్లపల్లి గ్రామ సచివాలయం సందర్శించి రికార్డులు పరిశీలించి పని తీరు మెరుగు పరుచుకోవాలని చెప్పారు.

మాట్లాడుతున్న తహసీల్దారు లక్ష్మీనారాయణ

చుట్టూ అపరిశుభ్రం.. రోగాలకు అవకాశం

న్యూస్‌టుడే, కనిగిరి: కనిగిరి పట్టణంలోని ఎన్ఏపి మంచి నీటి పథకానికి సంబంధించిన కుళాయిల వద్ద ప్లాట్ ఫారాలు పూర్తిగా దెబ్బతిని, నీరంతా లీకవుతోంది. దీంతో నీటిని పట్టుకోవడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

● దర్శి నుంచి కనిగిరికి పైపుల ద్వారా సరఫరా అయ్యే సాగర్ నీరు నేరుగా పథకానికి వస్తాయి. పట్టణ ప్రజలు పథకం కుళాయిల వద్దకు వచ్చి నీరు పట్టుకుని వెళ్తారు. 20 వరకు కుళాయిలు ఉంటే అన్నింటికీ మరమ్మతులు చేపట్టాల్సి ఉంది.

అధ్వాన కుళాయిల వద్ద నీళ్లు పట్టుకుంటున్న స్థానికుడు

పూర్తిగా శిథిలమయ్యాయి

ఇక్కడ ప్లాట్ ఫారాలు శిథిలావస్థకు చేరాయి. కుళాయిల టాప్‌లు లీకులు ఏర్పడి నీరంతా వృథాగా నేలపాలౌతూ ఈ ప్రాంతమంతా అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోంది. లీకులు వల్ల వచ్చే వృథా నీరు మొత్తం ఇక్కడే నిలిచి మురుగు తయారౌతోంది. ఫలితంగా నీరు కలుషితమయ్యే అవకాశం ఏర్పడుతోంది. వెంటనే ఆర్ డబ్ల్యూఎస్, మున్సిపల్ అధికార్లు స్పందించి ప్లాట్ ఫారాలు నిర్మించి మురుగు లేకుండా చూడాలని, నీటి లీకేజీలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ విశ్వనాథరెడ్డిని వివరణ కోరగా మున్సిపల్ అధికార్లతో మాట్లాడి మరమ్మతులు చేయించి, మురుగు లేకుండా పరిశుభ్రం చేయిస్తామన్నారు.

పంటల అవశేషాలతో బహుళ ప్రయోజనాలు

తాళ్లూరు, న్యూస్‌టుడే : పర్యావరణ పరిరక్షణకోసం, నేల సారాన్ని కాపాడుకునేందుకు రైతలందరూ విధిగా పంట వ్యర్థాలను భూమిలో కలియదున్నాలని ఏఓ బి.ప్రసాదరావు సూచించారు. తాళ్లూరులోని ఆరెస్కే-1,2 పరిధిలో బుధవారం పంట పొలాలు పరిశీలించిన తదుపరి రైతులకు మెలకువలు తెలియజేసి అవగాహన కల్పించారు. పంట వ్యర్థాలను పశువులు, గొర్రెలు, మేకలకు మేతగానూ, బెడ్డింగ్‌గానూ ఉపయోగించవచ్చన్నారు. కంపోస్టు తయారీలో మూల పదార్థంగా, పుట్ట గొడుగుల పెంపకంలోనూ, నేల తేమను పరీక్షించే మల్చింగ్‌గానూ ఉపయోగించవచ్చన్నారు. నేల భూ భౌతిక స్థితి మారటానికి, బాగా గుల్లబారి సేంద్రియ కర్బనం పెరగడానికి, వ్యర్థాలు ఉపయోగించుకోవచ్చని తెలియజేశారు. వీఏఏ సాయి, రైతులు పాల్గొన్నారు.

మొక్కజొన్న కండెలు కోస్తున్న కూలీలు

ఎఫ్‌ఎల్‌ఎన్ ప్రమాణాల సాధింపు తప్పనిసరి

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ప్రాథమిక స్థాయి విద్యార్థులకు అమలు చేస్తున్న ఎఫ్ఎన్ఎల్ ప్రమాణాలు కచ్చితంగా సాధించాలని ఎంఈవో రాజాల కొండారెడ్డి సూచించారు. స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని బుధవారం ఆయన నిర్వహించి మాట్లాడారు. వెలిగండ్ల ఎంఈవో డి.రామిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, సీఎంఆర్‌టీలు పాల్గొన్నారు.

ఎరువుల మోతాదు మించొద్దు

మిరప పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి కాశీవిశ్వనాథ్

జరుగుమల్లి: మండలంలోని ఎడ్లూరపాడు, జెజి కండ్రిక గ్రామాలలోని రైతులతో మండల వ్యవసాయ అధికారి కాశీవిశ్వనాథ్ బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మిరప పంటలో దోమలు నివారించడానికి ఎల్లో, బ్లూ జిగురు అట్టలు వాడుకోవాలని, అలాగే ఎరువులు ఎక్కువ మోతాదులో కాకుండా, అధికారులు తెలిపిన విధంగా తగిన మోతాదులో పిచికారీ చేయాలని తెలిపారు. రైతులు, ఉద్యాన సహాయకులు శ్రీను పాల్గొన్నారు.

నేడు పశువైద్య శిబిరం

సి.ఎస్.పురం: మండలంలోని ముండ్లపాడు గ్రామంలో నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుగణాభివృద్ధి సంస్థ ఒంగోలు వారి సౌజన్యంతో పశువులలో గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి షేక్ మునీర్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: దొనకొండ మండలంలోని గంగదేవిపల్లి గ్రామంలోని ట్యాంక్‌కు సాగర్‌నీరు రాకపోవటంతో మంచినీరు దొరక్క ఫ్లోరిన్ నీటిని తాగుతున్నాం. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా ఏదోఒక కారణం చెబుతారే తప్ప దాహం తీర్చటం లేదు. వెంటనే చర్యలు తీసుకోగలరు. – శివకృష్ణ, గంగదేవిపల్లి

✓: పైపులైనుకు లీకులు ఉండటంతో సరఫరా చేసినా నీరు వృథాగా పోతోంది. మరమ్మతులు చేస్తున్నాం. త్వరలోనే నీరు అందేలా చర్యలు తీసుకుంటాం. – కిరణ్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

?: టంగుటూరు నుంచి ఆలకూరపాడు వెళ్లే రోడ్డులో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంటోంది. ఏడేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేయాలని కోరుతున్నాం. - సునీల్, ఆలకూరపాడు గ్రామస్థుడు

✓: టంగుటూరు-ఆలకూరపాడు రోడ్డుకి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరయ్యాయి. త్వరలో రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తాం. – సింగరాయకొండ పంచాయతీరాజ్ పీఐయూ డీఈ రమణయ్య

?: మండల కేంద్రం హెచ్.ఎం.పాడులో కోతుల బెడద ఎక్కువగా ఉంది. వీధుల్లో యథేచ్ఛగా తిరుగుతూ చిన్నారులు, వృద్ధులపై దాడులు చేస్తున్నాయి. వాటిని దూరంగా తరిమే ఏర్పాటు చేయగలరు. – ఎస్.మౌలాలీ, మాజీ కోఆప్షన్ సభ్యులు, గ్రామస్థులు

✓: ఆర్థిక సంఘం నిధులు సరిపోవడంలేదు. ప్రజలు సహకరిస్తే కొంత పంచాయతీ నిధులు వెచ్చించి వాటిని దూరంగా తరిమేందుకు చర్యలు తీసుకుంటాం. – కత్తి రాజారావు, సర్పంచి

?: మండలంలోని గార్లపేట ఎస్సీ కాలనీలో బోరు మరమ్మతు కావటంతో నీటికి ఇబ్బందిగా ఉంది. వెంటనే పరిష్కరించగలరు. – ఏడుకొండలు, గార్లపేట.

✓: బోరు మెకానిక్‌తో మాట్లాడి వెంటనే మరమ్మతు చేయిస్తాం. – నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి

?: సి.ఎస్.పురం గ్రామంలో ఏనిమెట్టవీధిలో మురుగు కాలువలు లేకపోవడంతో సిమెంట్ రహదారి చిత్తడిగా బురదమయంగా తయారవుతోంది. ఏళ్ల తరబడి రహదారికి ఇరువైపులా డ్రైనేజీ కాలువలు నిర్మించక పోవడంతో చిత్తడిగా ఉన్న రహదారిపై నిత్యం పాదచారులు, విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. త్వరితగతిన మురుగు కాలువలు నిర్మించాలి. – ఎం.మాలకొండయ్య, సి.ఎస్.పురం.

✓: పంచాయతీలో నిధులు లభ్యతను బట్టి త్వరితగతిన కాలువలు నిర్మించేలా చర్యలు తీసుకుంటాం. రహదారిపైకి గృహాల్లోని వృథానీటిని వదలకుండా చూస్తాం. – వి.బ్రహ్మానందరెడ్డి, ఉప ఎంపీడీవో, సి.ఎస్.పురం.

?: మండలంలోని పడమర నాయుడుపాలెం పంచాయతీలోని వి.వై. కాలనీలో కొన్ని రోజులుగా దోమల బెడద ఎక్కువగా ఉంది. వ్యాధులు ప్రబలుతున్నాయి. వాటి నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం. – అనిల్, స్థానికుడు

✓: నాలుగు రోజుల్లో దోమల నివారణకు చర్యలు చేపడతాం. – మహేష్, సర్పంచి

- న్యూస్‌టుడే, దొనకొండ, టంగుటూరు, హనుమంతునిపాడు, మర్రిపూడి, సి.ఎస్.పురం, కురిచేడు

రోడ్లే కాలువలు.. మురుగుతో ఇక్కట్లు

మండల కేంద్రమైన జరుగుమల్లిలో కొన్ని ప్రాంతాలలో కాలువలు లేకపోవడంతో స్థానికులు గృహ అవసరాల కోసం వాడుతున్న మురుగు నీరు రోడ్డు మీదకి వస్తున్నాయి. దీంతో దుర్గంధం పెరిగిపోతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువలు ఉన్న ప్రాంతాల్లో కూడా చాలా కాలంగా పూడిక తీయక పోవడంతో మురుగు నీరు కదలని పరిస్థితి నెలకొంది. సర్పంచి, ప్రజా ప్రతినిధులు ఉన్నప్పటికీ సమస్యలు పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరారు. **- న్యూస్‌టుడే, జరుగుమల్లి**

పగలే వెలుగులు..పట్టించుకోండి సారూ..

సీఎస్.పురం మండలంలోని ఆనికాలపల్లి, కోవిలంపాడు, సి.ఎస్.పురం తదితర పంచాయతీల్లో నిరంతరం వీధి దీపాలు వెలుగుతున్నాయి. పంచాయతీ వారు స్విచ్‌లను ఏర్పాటు చేసుకుని వాటిని తెల్లవారే సరికి ఆపితే పగటి వేళల్లో దీపాలు వెలగవు. అధికారులు, పాలకులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఉప ఎంపీడీవో ఎంవీ రమణయ్య మాట్లాడుతూ తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. **- న్యూస్‌టుడే, సి.ఎస్.పురం**

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

దర్శి గురుకుల పదో తరగతి విద్యార్థులకు దాతల సాయంతో యూటీఎఫ్ తయారు చేసిన మెటీరియల్‌ను బుధవారం పంపిణీ చేశారు. కాశయ్య, యలమంద సాయంతో 70 మంది విద్యార్థులకు గురుకుల జిల్లా కోఆర్డినేటర్ జయ చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మీరాసాహెబ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, దర్శి**

విద్యార్థులు ధైర్యంగా ఉండాలి

తాళ్లూరు, న్యూస్‌టుడే: వసతి గృహాల్లోని విద్యార్థులు మనోధైర్యంగా ఉండాలి. రాబోయే రోజుల్లో పేద కుటుంబాలకు వారు ఆసరాగా ఉంటారని ఇందుకోసం వన్ ఆఫీసర్- వన్ ఇనిస్టిట్యూట్ కార్యక్రమం దోహదపడుతుందని మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు అన్నారు. ఆయన తాళ్లూరులోని ఎస్సీ బాలుర వసతిగృహానికి మంగళవారం సాయంత్రం విచ్చేసి అక్కడి బాలురతో ముచ్చటించారు. ఎంఈఓ జి.సుబ్బయ్య, వసతి గృహం సంక్షేమాధికారి బి.నరసింహారావు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులతో ఏఓ ప్రసాదరావు

చప్టా కట్టండి.. తిప్పలు తీర్చండి

న్యూస్‌టుడే, హనుమంతునిపాడు: హనుమంతునిపాడు మండలంలోని కొండారెడ్డిపల్లి పంచాయతీ రసీదుపురం - నాయుడుపేట రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు తెగిపోయింది. దీంతో నాయుడుపేట వెళ్లాలంటే దాసరిపల్లి మీదుగా 3.కి.మీ. చుట్టూ తిరిగి లింగారెడ్డిపల్లి మీదుగా రావాల్సి వస్తోంది. రసీదుపురం క్రాస్‌రోడ్డు నుంచి నాయుడుపేట రోడ్డువరకు వెళ్లాలంటే దారంతా రాళ్లుతేలిపోయింది. తెగిపోయినచోట ఒకప్పుడు నేలచప్టా ఉండేది. ప్రస్తుతం అదికూడా కొట్టుకుపోయింది. ఈదారిలో కనీసం ఆటోలుకూడా రావడంలేదు. దీంతో ఆయాగా గ్రామాల ప్రజలు మండలకేంద్రం హెచ్‌ఎంపాడుకు రావలంటే నడిచి వస్తున్నారు. కొట్టుకు పోయిన చప్టావద్ద కొత్తగా చప్టా వేయాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ ఏఈ బ్రహ్మయ్యను వివరణ కోరగా మండలంలో అంతర్గత రహదారుల ఆవశ్యకతను గుర్తించి అంచనాలు వేసామని నిధులొస్తే పనులు చేస్తామన్నారు.

రసీదుపురం - నాయుడుపేట రోడ్డులో తెగిపోయిన నేలచప్టా

మానవ హక్కులపై అవగాహన పెంచుకోవాలి

దర్శి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని హెచ్ఎం రవి అన్నారు. బుధవారం దర్శి మండలం సామంతపూడిలో ఎంపీపీ పాఠశాల ఆధ్వర్యంలో 'ప్రపంచ మానవహక్కుల దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో అవగాహనా ర్యాలీ, మానవహారం ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు మోహన్, ముక్కాలరెడ్డి, ఇతరులు పాల్గొన్నారు.

దర్శి: సామంతపూడిలో మానవ హక్కులపై అవగాహన ర్యాలీ

రహదారి అభివృద్ధికి నిధుల మంజూరు

స్పందనకు వందనం

తాళ్లూరు, న్యూస్‌టుడే: దొనకొండ నుంచి గజ్జలకొండ వరకూ ఉన్న రహదారి అధ్వానంగా తయారై రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. ఈ విషయమై 'ఈనాడు'లో బుధవారం 'ప్రధాన దారి... అభివృద్ధి ఏదీ' శీర్షికన ప్రచురితమైన కథనానికి జిల్లా ఉన్నతాధికారులు స్పందించారు. విచారించి నివేదిక పంపాలని తాళ్లూరులోని పీయూ సబ్ డివిజన్ అధికారులను ఆదేశించారు. దీంతో డీఈ వెంకటేశ్వరరెడ్డి సూచనలతో ఏఈ యు.శ్రీనివాసులరెడ్డి రహదారిని పరిశీలించారు. దొనకొండ నుంచి గజ్జలకొండ వరకూ 8.42 కిలోమీటర్ల మేర రహదారి అభివృద్ధికి రూ.1.98 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఉన్నతాధికారులు తెలిపారు.

మహిళలు, చిన్నారుల రక్షణకు కఠిన చట్టాలు చేయాలి

దర్శి, న్యూస్‌టుడే: మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అకృత్యాల కట్టడికి కఠిన చట్టాలు అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) దర్శి పట్టణ కార్యదర్శి తాండవ లక్ష్మి అన్నారు. మహిళలపై జరుగుతున్న లైంగిక హింసకు వ్యతిరేకంగా ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార ఉద్యమంలో భాగంగా బుధవారం పలు కాలనీల్లో కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో పద్మ, రంగమ్మ, రమాదేవి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఐద్వా పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మి

మూడు రోడ్లకు రూ.10.17 కోట్లు విడుదల

తాళ్లూరు, న్యూస్‌టుడే: దర్శి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ప్రధాన రహదారులను పూర్తిస్థాయిలో అభివృద్ధి పర్చేందుకు సుమారు రూ.40 కోట్లమేరకు నిధులు మంజూరు చేయించాలని ముఖ్యమంత్రికి విన్నవించామని, కానీ వాటిలో మూడు రహదారులకు రూ. 10.17 కోట్ల నిధులను మంజూరు చేయించారని దర్శి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. ఇందుకోసం సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

దర్శి...ట్రాఫిక్ చిక్కులు తొలగేనా..

న్యూస్‌టుడే, దర్శి: నియోజకవర్గ కేంద్రమైన దర్శిలో ట్రాఫిక్ చిక్కులు ప్రజలను, వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పెరుగుతున్న జనాభాకు, వాహనాలకు అనుగుణంగా మార్పులు చేయకపోవటంతో పట్టణంలో పలు చోట్ల ట్రాఫిక్ చిక్కులు పెరిగిపోతున్నాయి.

గ్రేడ్-2 మున్సిపాలిటీగా మారినా..

దాదాపు 42 వేల జనాభా కలిగిన దర్శి ప్రస్తుతం గ్రేడ్ -2 మున్సిపాలిటీగా మార్పు జరిగింది. విస్తరిస్తున్న పరిస్థితులకు అనుగుణంగా రోడ్ల విస్తరణ, నిబంధనల అమలు వంటి కారణాలతో సమస్య తీవ్రంగా మారింది.

● గడియార స్తంభం కూడలితో పాటు, లంకోజనపల్లి రోడ్డు, పొదిలి, కురిచేడు రోడ్లలో బ్యాంకులు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద రద్దీ సమస్య తీవ్రంగా కనిపిస్తుంది. ఉదయం, సాయంత్రం సమయంలో పాఠశాలల ప్రారంభం, విడిచిన సమయంలో, ఉద్యోగులు విధులకు హాజరయ్యే సమయంలో ట్రాఫిక్ సమస్య పెరిగిపోతోంది.

❖ చొరవచూపని అధికారులు

వాగ్దానాలు, ప్రకటనలకే పరిమితం

దర్శి పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీర్చటానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు పలుమార్లు చెప్పిన మాటలు, వాగ్దానాలు ప్రకటనలకే పరిమితమయ్యాయని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

● తోపుడు బండ్ల వ్యాపారులకు ట్రాఫిక్ లేని ప్రాంతంలో వ్యాపారం చేసుకునేలా చర్యలు చేపడతామని చెప్పిన మాటలు అమలు జరగలేదు.

● మున్సిపల్, రెవెన్యూ, పోలీసు, రవాణా శాఖల సమన్వయంతో కమిటీ ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను నియంత్రిస్తామని చెప్పిన ప్రకటనలు కూడా అమలుకు నోచుకోలేదు.

దర్శి గడియార స్తంభం కూడలిలో సాయంత్రం సమయంలో ఇష్టారీతిన వాహనాల నిలిపివేత

● ట్రాఫిక్ నియంత్రణకు గడియారస్తంభం కూడలిలో ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ పరిస్థితులు పర్యవేక్షణ చేస్తున్నారు తప్ప మిగిలిన ప్రాంతాల్లో నియంత్రణ కనిపించటం లేదు.

● ప్రజలు బాధ్యతారాహిత్యంగా రోడ్డుపైనే ద్విచక్ర వాహనాలు నిలపటం, ఆటోలు రోడ్డుపైనే నిలిపి ప్రయాణికులను ఎక్కించుకోవటం చేస్తున్నా నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోవటం లేదు. ఇప్పటికైనా అధికారుల స్పందించి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు

దర్శి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తోందని ఆరోపించటంతో పాటు దానికి వ్యతిరేకంగా వైకాపా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం చేపట్టింది. సేకరించిన సంతకాల ప్రతులను వాహనంలో బుధవారం ఒంగోలు తరలించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీస్
భాగ్యనగర్, ఒంగోలు, ఆం.ప్ర-523001.
ఫోన్ : 08592-228811

ఖాతాదారులకు మరియు లాకర్ హోల్డర్స్‌కి బహిరంగ ప్రకటన

మా ప్రియతమ ఖాతాదారులకు తెలియజేయునది ఏమనగా ఓల్డ్ జీటి రోడ్డు, టంగుటూరు (65140) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖను టంగుటూరు మెయిన్ (09831) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు విలీనం చేయబడును. కనుక మా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులందరూ వారి బ్యాంక్ లావాదేవీలను దిగువ తెలుపబడిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టంగుటూరు మెయిన్ (09831) బ్రాంచ్ నందు జరుపుకొనవలసిందిగా కోరడమైనది. లాకరు ఖాతాదారులు లాకర్ లోని వస్తువులను స్వాధీనం చేసుకొని మరలా బదిలీ ప్రక్రియ పూర్తి అయిన తరువాత తిరిగి డిపాజిట్ చేయగోరుచున్నాము.

సం/- రీజనల్ హెడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఓల్డ్ జి.టి రోడ్డు బ్రాంచ్, టంగుటూరు, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర. ఫోన్ : 91374 65140

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు •సంతనూతలపాడు

మొంథా సైనికులకు సత్కారం

ప్రశంసాపత్రాలు అందుకున్న సిబ్బందితో ఎమ్మెల్యే జనార్దన్, మేయర్ సుజాత, ఒడా ఛైర్మన్ రియాజ్ తదితరులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా విశేష సేవలందించిన నగర పాలక సంస్థ సిబ్బందిని బుధవారం ఘనంగా సత్కరించారు. కమిషనర్ కె.వెంకటేశ్వరరావు అధ్యక్షతన బాలాజీ రావు కల్యాణమండపంలో బుధవారం నిర్వహించిన వేడుకకు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, మేయర్ సుజాత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మొత్తం 230 మంది సిబ్బందిని సన్మానించారు. వీరిలో వంద మంది పారిశుద్ధ్య కార్మికులు, 33 మంది ఇంజినీరింగ్ వర్కర్లు, 82 మంది సచివాలయ సిబ్బంది, 25 మంది ఉద్యోగులు ఉన్నారు. ప్రతికూల పరిస్థితులను లెక్క చేయకుండా ప్రజల కోసం అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. వారి కృషి వల్లే ప్రాణ, ఆస్తినష్టం లేకుండా.. .. తుపాను వెలసిన తరువాతి రోజుకే సాధారణ పరిస్థితులు తేగలిగామన్నారు. ఈ సందర్భంగా 150 మంది కార్మికులకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా నిత్యావసర సరకులు అందజేశారు. కార్మికుల సంక్షేమానికి ప్రతి మూడు నెలలకు ఓసారి వైద్యశిబిరాలు నిర్వహిస్తామన్నారు. జనవరి నుంచి ప్రతి మూడు నెలలకోసారి పని తీరు మదింపు చేసి ప్రతి డివిజన్ నుంచి ఇద్దరిని ఎంపిక చేసి ఒక నెల వేతనాన్ని బోనస్‌గా ఇస్తామని ప్రకటించారు. సహాయ కమిషనర్ రాంభూపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 5కే రన్

జెండా ఊపి పరుగును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం... చదలవాడ నుంచి నాగులుప్పలపాడు వరకు నిర్వహించిన 5కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో ఔత్సాహికులు పాల్గొన్నారు. నాగులుప్పలపాడు బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించి... ప్రతిజ్ఞ చేశారు. రన్‌లో వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన 12 మందికి బహుమతులు అందజేశారు. ఎంపీడీవో తేళ్ల రవికుమార్ నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంఈవో రమణయ్య, తెదేపా మండల అధ్యక్షుడు తేళ్ల మనోజ్‌కుమార్, నాయకులు సుబ్బయ్య, జాన్సన్, ఆయా శాఖల అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

12న అంగన్‌వాడీల ధర్నా

ఒంగోలు కలెక్టరేట్: ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపు మేరకు సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 12న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ తెలిపారు. ఆ రోజున నిర్వహించనున్న ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సమావేశాలను వాయిదా వేయాలని కోరారు. ఈ మేరకు డీఆర్వో ఓబులేసుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఐసీడీఎస్ పీడీ సువర్ణకు ధర్నా నోటీసు ఇచ్చినా తీసుకోలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పల్లె రహదారులకు మహర్దశ

❖ పది మార్గాల అభివృద్ధికి రూ.19.65 కోట్లు మంజూరు

గుంతలతో అధ్వానంగా ఉన్న పెళ్లూరు – యరజర్ల రహదారి

న్యూస్‌టుడే – ఒంగోలు గ్రామీణం, సంతనూతలపాడు

గ్రామీణ ప్రాంత రహదారుల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల పరిధిలో మొత్తం పది మార్గాల అభివృద్ధికి రూ.19.65 కోట్ల మేర నిధులు మంజూరయ్యాయి. ఏపీ రూరల్ రోడ్స్ స్ట్రెంథనింగ్ ప్రాజెక్టు (ఏపీఆర్ఆర్ఎస్‌పీ) కింద ఈ మొత్తం కేటాయించారు.

గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సరిచేస్తూ...

గత వైకాపా ప్రభుత్వం రహదారుల నిర్వహణను పూర్తిగా గాలికొదిలేసింది. దీంతో ఆర్అండ్‌బీ, గ్రామీణ రహదారులు గుంతలమయంగా మారాయి. కనీస మరమ్మతులూ చేపట్టక చాలా మార్గాలు శిథిలావస్థకు చేరాయి. ఈ నేపథ్యంలో దశలవారీగా రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. అన్నట్టుగానే అధికారంలోకి రాగానే తొలివిడతలో ప్రధాన రహదారుల బాగుకు నిధులు మంజూరు చేసింది. పంచాయతీ రాజ్‌శాఖ ఆధ్వర్యంలో పల్లెల్లో సిమెంట్ రోడ్లతో పాటు మురుగు కాలువల నిర్మాణానికి అధిక ప్రాధాన్యమిచ్చింది. అందులో భాగంగా పల్లె పండగ కింద గత ఏడాది ఉపాధి హామీ పథకం అనుసంధాన నిధులతో నియోజకవర్గానికి రూ.15 కోట్లు చొప్పున కేటాయించి పనులు చేపట్టింది. తాజాగా గ్రామీణ రహదారుల బలోపేతానికి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించనున్నారు.

రోడ్డు	నిడివి (కి.మీ.ల్లో)	నిధులు (రూ.కోట్లలో)
పెళ్లూరు-యరజర్ల-కొణిజేడు	11.10	5.47
ఉలిచి - పాతపాడు	4.97	2.73
వజ్జిరెడ్డిపాలెం-పట్టపుపాలెం	1.71	1.19
ఎస్.ఎన్.పాడు - మైనంపాడు	3.13	1.72
నిడమానూరు, అగ్రహారం	2.61	1.03
కనపర్తి-యానాది సంఘం	1.52	0.84
మల్లవరం-చిన మల్లవరం	1.37	0.76
పిడతలపూడి-చినరావిపాడు	8.49	1.83
చీమకుర్తి-పెద కొత్త కాలువ	3.36	2.08
నిప్పట్లపాడు-ఓబచెత్తపాలెం	3.35	2.00

జీజీహెచ్‌లో కుర్చీల ఏర్పాటు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జీజీహెచ్‌లోని ముఖ్యమైన విభాగాల్లో రోగులు కూర్చునేందుకు వీలుగా కుర్చీలు ఏర్పాటు చేశారు. కలెక్టర్ రాజాబాబు ఇటీవల ఆసుపత్రిని సందర్శించిన సమయంలో... ఓపీలు చూసే వైద్యుల గదుల వద్ద రోగులు నిల్చునే నిరీక్షించడం గమనించి కుర్చీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆ మేరకు జనరల్ మెడిసిన్, ఓబీజీ తదితర విభాగాల్లో వీటిని ఏర్పాటు చేసినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు తెలిపారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ చొరవతో కొందరు దాతలు వీల్‌ఛైర్లు, ఫ్రీజర్, స్ట్రెచర్లు అందజేశారన్నారు.

పశు వైద్యశాలల్లో మందుల కొరత

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: గొర్రెల బీమా పథకానికి నిధులు విడుదల చేయాలని ఏపీ గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి ఎన్.వెంకటేశ్వరరావుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. తుపాను ప్రభావంతో అంటువ్యాధులు ప్రబలి జీవాలు చనిపోతున్నట్లు తెలిపారు. పశు వైద్యశాలల్లో ప్రాథమిక మందులు సైతం అందుబాటులో లేవని... గత ఎనిమిది నెలలగా మందులు రాక పోషకులు ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. వైద్య శిబిరాల ఏర్పాటుతో పాటు అవసరమైన టీకాలు అందుబాటులో ఉంచాలని కోరారు. సంఘం జిల్లా కార్యదర్శి టి.తిరుపతిరావు, ప్రతినిధులు కె.జయరాం, ఎం.రామరాజు పాల్గొన్నారు.

పగిలిన పైపులైను

అగ్రహారం రోడ్డులోని రైల్వే అండర్‌పాస్ నిర్మాణ పనుల వద్ద బుధవారం... తాగునీటి పైపులైను పగలటంతో అక్కడ తవ్విన గుంతలోకి పెద్ద ఎత్తున నీరు చేరి పనులకు అంతరాయం కలిగింది. సమాచారం తెలుసుకున్న కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది వెంటనే మరమ్మతులు చేపట్టారు. సాయంత్రానికి పైపులైన్ మార్గంతో పనులు పునః ప్రారంభమయ్యాయి. ఈ కారణంగా రైల్వే లైనుకు అవతల ఉన్న కాలనీలకు నీటి సరఫరాకు తాత్కాలికంగా అంతరాయం ఏర్పడింది.– న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

వాల్వు లీకుతో వృథా

ఒంగోలు రామ్‌నగర్ ఏడో లైన్‌లో వాల్వు దెబ్బతిని... సరఫరా సమయంలో ఇలా నీరు వృథాగా పోతోంది. రోడ్డుపై పారుతుండడంతో రాకపోకలకూ ఇబ్బంది తలెత్తుతున్నాయి. నెల రోజులకు పైగా సమస్య కొనసాగుతోందని... సంబంధిత సిబ్బంది స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు

వ్యర్థాలు తరలించరూ!

చీమకుర్తి మండలం పాటిమీదపాలెం ఎస్సీ కాలనీలో పదిహేను రోజుల క్రితం కాలువలు శుభ్రం చేశారు. తొలగించిన వ్యర్థాలను రహదారి పైనే పోసి వదిలేశారు. దుర్వాసన వెదజల్లుతుండంతో పాటు రాకపోకలకూ ఇబ్బంది కలుగుతోందని స్థానికులు వాపోతున్నారు. వెంటనే తరలించాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, చీమకుర్తి

స్వచ్ఛతకు తుప్పు

గ్రామాల్లో చెత్త సేకరణకు అప్పటి తెదేపా ప్రభుత్వం సమకూర్చిన విద్యుత్తు ఆటోలివి. తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటిని పంపిణీ చేయకపోవడంతో తుప్పు పట్టి పూర్తిగా పాడయ్యాయి. ఆయా వాహనాల్లోని విలువైన బ్యాటరీలు, ఇతర విడి భాగాలు చోరీకి గురయ్యాయి. ప్రస్తుతం నాగులుప్పలపాడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఇలా నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి.– న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు

తవ్వి వదిలేయడంతో చిక్కులు

రైల్వేస్టేషన్‌కు వెళ్లే కూడలిలో పైపులైను మరమ్మతుల కోసం గుంత తవ్వారు. తరువాత సరిగా పూడ్చకుండా వదిలేయడంతో సమస్యగా మారింది. నిత్యం వందలాది వాహనాలు తిరిగే మార్గం కావడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా రాత్రివేళ సరిగా కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. పరిస్థితిని చక్కదిద్దాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఒంగోలు కర్నూలురోడ్డు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?:ఒంగోలు అంజయ్యరోడ్డు: సుందరయ్య భవన్ రోడ్డులో అక్కడక్కడా గుంతలు పడి రాకపోకలకు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.– శంకరరావు

✓: త్వరలోనే గుంతలు పూడ్చి సమస్య పరిష్కరిస్తాం.– ఏసయ్య, మున్సిపల్ ఇంజినీర్

?: మద్దిపాడు: ఘడియాపూడి పునరావాస కాలనీలో దారులకు ఇరువైపులా చిల్లచెట్లు పెరిగి పాదచారులూ తిరగలేని పరిస్థితి ఉంది. – కె.సుబ్బారావు

✓: సిబ్బందిని పంపి శుభ్రత పనులు చేయిస్తాం.– సురేష్, పంచాయతీ కార్యదర్శి

?:మద్దిపాడు: తెల్లబాడు ఎస్సీ కాలనీలోని కాలువలు వ్యర్థాలతో పూడిపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయి. దోమల సమస్య పెరిగింది.– మేరిగ రామాంజి

✓: కాలువల్లో పూడిక తీయించి, దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం.
– రాజారమేష్, పంచాయతీ కార్యదర్శి

అన్ని ప్రాంతాలకు రక్షిత జలాల సరఫరా: కలెక్టర్

పాటిమీదపాలెంలో స్థానికులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే విజయ్‌కుమార్

చీమకుర్తి, న్యూస్‌టుడే: అందరికీ సురక్షిత జలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్‌తో కలిసి చీమకుర్తి చెరువులోని రక్షిత పథకాన్ని పరిశీలించారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో మాట్లాడి నీటి శుద్ధి, క్లోరినేషన్ తదితర అంశాలు తెలుసుకున్నారు. పాటిమీదపాలెంలో స్థానికులతో మాట్లాడారు. స్క్రబ్ టైఫస్‌పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జ్వరం, ఇతర అనుమానిత లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. రోజు వారీ మెనూ అమలుపై ఆరా తీశారు. ఎస్‌డీసీ విజయజ్యోతి, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, గనుల శాఖ అధికారి రాజశేఖర్, డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎంసీ ఛైర్‌పర్సన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, తహసీల్దారు బ్రహ్మయ్య, ఎంపీడీవో రాఘవేంద్ర, కమిషనర్ రామకృష్ణయ్య, ఎంఈవోలు నరసింహరావు, శివాజి తదితరులు పాల్గొన్నారు.

బాలుర వసతి గృహం తనిఖీ

ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న డీఆర్వో ఓబులేసు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలులోని గిరిజన బాలుర వసతి గృహాన్ని డీఆర్వో ఓబులేసు బుధవారం రాత్రి తనిఖీ చేశారు. వంటగది, ఇతర పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మెనూ అమలుపై ఆరా తీశారు. నీళ్లు సరిగా రావడం లేదని, వర్షాల సమయంలో స్లాబ్ కారుతోందని, పారిశుద్ధ్యం నిర్వహణ సరిగా లేదని ఆయన దృష్టికి తెచ్చారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి వరలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా జీజీహెచ్‌లో పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ మాణిక్యరావు పాల్గొన్నారు.

మాటలతో మెప్పించారు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కళాశాల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు

ఒంగోలు విద్య, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా పేర్నమిట్ట లోని శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఉపన్యాస పోటీలు ఉత్సాహంగా సాగాయి. 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో భవిష్యత్తులో రాబోయే మార్పులు' అన్న అంశంపై... ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రసంగించారు. కె.హర్షిత, కె.సాహితి, డి.శ్రీచరణ్.. . ప్రతిభ చాటి తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి కళాశాల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

రేడియో స్టేషన్ ఏర్పాటుకు ఎంపీ వినతి

ఒంగోలు గ్రామీణం: ఆలిండియా రేడియో ఏడీజీ దీపక్ కపాడియాను దిల్లీలోని కార్యాలయంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలులో రేడియో స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

ద్విచక్ర వాహనదారుడికి గాయాలు

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. ఉప్పుగుండూరులో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఎస్టీ కాలనీకి చెందిన కట్టా వెంకటేశ్వర్లు మట్టిగుంట రహదారిలోని బంకులో పెట్రోలు పోయించుకొని బయటకు వస్తున్నారు. అదే సమయంలో ముప్పాళ్లకు చెందిన ఎన్.కోటేశ్వరరావు ఉప్పుగుండూరు వస్తున్నారు. ఈ రెండు వాహనాలు పరస్పరం ఢీకొనడంతో కోటేశ్వరరావుకు గాయాలయ్యాయి. ఆయనను 108 వాహనంలో ఒంగోలు వైద్యశాలకు తరలించారు.

ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరు

నారాయణస్వామి స్తూపం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

మైనంపాడు(సంతనూతలపాడు), న్యూస్‌టుడే: సామ్రాజ్యవాద, ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా పోరు సాగించాలని సీపీఐ న్యూడెమోక్రసీ (ఎంఎల్) రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మైనంపాడులోని గుండ్లవాగు వద్ద బుధవారం నిర్వహించిన మాదాల నారాయణ స్వామి వర్ధంతి సభలో మాట్లాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పోరాడిన గొప్ప వ్యక్తి నారాయణస్వామి అని కొనియాడారు. జిల్లా కార్యదర్శి సి.ఎస్.సాగర్ మాట్లాడుతూ ఖనిజ, అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎస్.భారతి, పీడీఎస్‌యూ నాయకులు రాజశేఖర్, దారా సుబ్బారావు, వి.రామ్మోహన్, సీహెచ్ పద్మ, రామలింగయ్య, శ్యాం, మోజేష్, తిరుమలరావు, చిన్నమ్మాయి, తదితరులు పాల్గొన్నారు. స్తూపం వద్ద నివాళులర్పించారు.

మణికంఠుడికి ప్రత్యేక పూజలు

ఉత్సవమూర్తిని ఊరేగింపుగా తెస్తున్న ప్రతినిధులు

చీమకుర్తి, న్యూస్‌టుడే: హరిహర క్షేత్రంలో కొలువుదీరిన అయ్యప్ప స్వామి నగరోత్సవం సందర్భంగా బుధవారం ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, పాండురంగారావు, సుధీర్‌కుమార్, సుధాకర్, సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో గంగపూజ తదితరాలు చేపట్టారు. రాత్రి... ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామివారిని కొలువుదీర్చి కనులపండువగా నగరోత్సవం చేపట్టారు. బాలికలు జ్యోతులతో ముందు సాగారు. మహిళల కోలాట ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పెద్ద సంఖ్యలో అయ్యప్ప, భవానీ భక్తులు పాల్గొన్నారు.

ట్యాంకుల శుభ్రతకు చర్యలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రక్షిత జలాలు సరఫరా చేయాలని ఎంపీడీవో రాజశేఖర్ పేర్కొన్నారు. మండువవారిపాలెంలోని రక్షిత పథకాన్ని బుధవారం పరిశీలించారు. జల సురక్ష మాసంలో భాగంగా ఈ నెలాఖరులోగా గ్రామాల్లోని ట్యాంకులు శుభ్రం చేయడంతో పాటు క్లోరినేషన్ చేపట్టనున్నట్లు తెలిపారు. సర్పంచి వెంకట సుబ్బయ్య, గ్రామ కార్యదర్శి సంజయ్ కృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చలో దిల్లీ జయప్రదానికి విజ్ఞప్తి

ఒంగోలు అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే: బీసీల సమస్యలపై ఈ 16న చేపట్టనున్న చలో దిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దులూరి శ్రీనివాసులు కోరారు. అంజయ్యరోడ్డులోని శాలివాహన సామాజిక భవనంలో బుధవారం నిర్వహించిన బీసీ కులాల సమావేశంలో... .. సంఘం, సమితుల రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నరసింహారావు, కానుగుల నాగేశ్వరరావు మాట్లాడారు. 17న కేంద్ర ప్రభుత్వ నేతలకు వినతులు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతినిధులు కేతా చలపతిరావు, రామాంజనేయులు, తిరుపతయ్య, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

రుద్రవరంలో అధికారుల పరిశీలన

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్‌తో రుద్రవరానికి చెందిన వార్డు సభ్యురాలు కోయ నాగేంద్రం మృతి చెందిన నేపథ్యంలో... జిల్లా మలేరియా అధికారి మధుసూదనరావు, రిమ్స్ వైద్యాధికారులు గ్రామంలో బుధవారం పర్యటించారు. వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. అనుమానిత లక్షణాలుంటే వెంటనే ప్రభుత్వ వైద్యులను సంప్రదించాలన్నారు. రిమ్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రదీప్, ఎపిడమాలజిస్ట్ విక్టర్ తదితరులు పాల్గొన్నారు. ❖ పారిశుద్ధ్యం, తాగునీరు తదితర అంశాలపై ఎంపీడీవో సురేష్‌బాబు, తహసీల్దార్ నారాయణరెడ్డిలు సమీక్షించారు. నాగేంద్రమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కూకట్ల శరత్‌బాబు కోరారు. తెదేపా మండలాధ్యక్షుడు హరిబాబు, నాయకులు హరనాథ్, సుబ్బారావు, చలపతిరావు, పంచాయతీ కార్యదర్శి మమత పాల్గొన్నారు.

ఎర పంటలతో మిరపకు మేలు

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: సమగ్ర యాజమాన్య పద్ధతులతో మిరపలో అధిక దిగుబడులు సాధించవచ్చని వైఎస్సార్ యూనివర్సిటీ శాస్త్రవేత్త రవీంద్రబాబు తెలిపారు. నాగులుప్పలపాడు, కండ్లగుంట గ్రామాల్లోని మిరప తోటలను జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్‌తో కలిసి పరిశీలించారు. తామర, తెల్లనల్లి ఆశించడంతో నివారణ చర్యలు తెలియజేశారు. పసుపు, నీలిరంగు జిగురు అట్టల ఏర్పాటు, పొలం చుట్టూ రెండు వరుసల్లో జొన్న, మొక్కజొన్న వేయాలని సూచించారు. ఎర పంటగా తోటలో బంతి మొక్కలు నాటాలన్నారు. అవసరం మేరకే మందులు పిచికారీ చేయాలన్నారు. ఉద్యాన అధికారిణి సంధ్య, సహాయకులు ప్రగతి, పద్మిని, జనిత, ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త రవీంద్రబాబు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు

విత్తన కేంద్రంలో వరి కొనుగోళ్లు

మద్దిపాడు, న్యూస్‌టుడే: వరి సాగు చేసే రైతులు తమ పంట ఉత్పత్తిని గ్రామంలో ఏర్పాటు చేసిన వరి విత్తన కేంద్రంలోనే విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు పేర్కొన్నారు. దొడ్డవరంలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడారు. ఏ-గ్రేడ్ క్వింటాకు రూ.2389, సాధారణ గ్రేడ్‌కు రూ.2369 మద్దతు ధర చెల్లిస్తారన్నారు. ఏడీఏ రమేష్‌బాబు మాట్లాడుతూ సాగుదారులు పంట వివరాలను ఈ-క్రాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం రైతు చెన్నుపాటి రామాంజనేయులుకు చెందిన ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఏవో స్వర్ణలత, ఏఈవో శేషయ్య, వీఏఏలు రవితేజ, స్పందన పాల్గొన్నారు.

పది విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

చీమకుర్తి, న్యూస్‌టుడే: దేవరపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు బూచేపల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ పుస్తకాలు అందజేశారు. జడ్పీ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి బుధవారం వీటిని పంపిణీ చేశారు. మాజీ మంత్రి నాగార్జున, ఎంపీపీ వై.శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీఐటీయూ మహా సభలకు తరలిరండి

నాగులుప్పలపాడు: ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖలో జరగనున్న మహా సభలను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శులు ఉమామహేశ్వరరావు, ముజఫర్ హమ్మద్, దయా రమాదేవి కోరారు. సంబంధిత గోడ ప్రతులను ఉప్పుగుండూరులో బుధవారం ఆవిష్కరించారు. కార్మిక హక్కులు హరించేలా కేంద్రం లేబర్ కోడ్‌లు తెచ్చిందని విమర్శించారు. మహా సభలకు కార్మికులు, ఉద్యోగులు, కర్షకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, బసవపున్నయ, టి.శ్రీకాంత్, రామారావు, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సందడిగా సెమీ క్రిస్మస్ వేడుక

ఒంగోలు గ్రామీణం: సుజాతనగర్ ఒకటో లైన్‌లోని మన్నా చర్చి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సంఘ కాపరి ఎస్.సుదర్శన్‌రావు దైవ సందేశం వినిపించారు. క్రిస్మస్ తాత, దేవదూతల వేషధారణలో చిన్నారులు అలరించారు. పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

వేడుకలో పాల్గొన్న సంఘ పెద్దలు, విశ్వాసులు

(c) eenadu

నిరీక్షణ ఏల.. స్లాట్ బుకింగ్ ఉందిగా!

న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్) : పారదర్శకతకు పెద్దపీట వేయడంతో పాటు సేవలను సులభతరం చేసేలా రిజిస్ట్రేషన్ శాఖ స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకొచ్చింది. తద్వారా ప్రజలకు అనుకూలమైన సమయంలో రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటును కల్పించింది. ఈ విధానంలో పబ్లిక్ డేటా ఎంట్రీ సిస్టం(పీడీఈ)తో ఎవరి దస్తావేజును వారే రూపొందించుకునే సౌలభ్యం ఉండటం మరో విశేషం.

అందుబాటులో నమూనా పత్రాలు.. నమూనా పత్రాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచారు. ముందస్తు బుకింగ్‌కు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. బుక్ చేసుకుని రద్దు చేసుకుంటే మాత్రం రూ. 100, సంబంధిత స్లాట్‌ను వాయిదా వేసుకుంటే రూ. 200 రుసుం చెల్లించాల్సి ఉంటుంది. ఈ విధానంతో సమయం ఆదా కావడంతో దళారుల ప్రమేయం తగ్గుతుంది. వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని నెల్లూరు సబ్ రిజిస్ట్రార్-1 విజయరాణి, సబ్ రిజిస్ట్రార్-2 సింహాద్రినాయుడు కోరారు.

వెబ్‌సైట్‌లోకి వెళ్లి... ఏపీ రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్ registraion.ap.gov.in లోకి వెళ్లి.. సంబంధించిన ఆస్తి(భూమి, ఇల్లు) తదితర వివరాలు నమోదు చేయగానే.. దరఖాస్తు ఐడీ వస్తుంది. దీని ఆధారంగా స్టాంపు డ్యూటీ, ఇతర ఫీజులు చెల్లించాలి. రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లేందుకు అనుకూలమైన తేదీ, సమయం ఎంచుకోవాలి. ఇది పూర్తయిన తర్వాత క్యూఆర్ కోడ్‌తో డిజిటల్ టోకెన్ వస్తుంది. స్లాట్ సమయం ప్రకారం రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళితే ప్రక్రియ పూర్తి చేస్తారు.

మీ స్ఫూర్తి అబ్బురం

ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో బుధవారం నిర్వహించిన కె. నారాయణ మెమోరియల్ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు.. ఆటలకు వయసు అడ్డు కాదని నిరూపించాయి. పలువురు పురుషులు, మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించగా... హేమర్ త్రో, డిస్కస్ త్రో, లాంగ్‌జంప్, హైజంప్, పరుగు పందేల్లో పాల్గొని అబ్బురపరిచారు. - ఈనాడు, నెల్లూరు

మాటల్లో పరిష్కారం.. చేతల్లో తిరస్కారం!

రీసర్వే సమస్యలతో బాధితుల ప్రదక్షిణలు

ఇదీ పరిస్థితి

రెవెన్యూ గ్రామాలు: 737

రీసర్వే చేసినవి 431

చేయాల్సినవి 281

అప్పీళ్లు, ఫిర్యాదులు 950

ఇప్పటి వరకు పరిష్కరించినవి 130

- కలిగిరి మండలం లక్ష్మీపురంలో గతంలో ప్రభుత్వం ఇవ్వగా.. పేదలు సాగు చేసుకుంటున్న 16.2 ఎకరాల భూమిని రీసర్వేలో కొండ పోరంబోకుగా నమోదు చేశారు. దాంతో తమ హక్కు పోయిందని లబ్ధిదారులు వాపోతున్నారు.
- కావలి మండలం మన్నంగిదిన్నెను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి.. నాలుగేళ్ల కిందట రీసర్వే చేశారు. ఆ క్రమంలో చోటు చేసుకున్న లోపాలపై బాధితులు ఇప్పటికీ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది

ఆన్‌లైన్ ట్రాకింగ్ లేకపోవడంతో...

జిల్లాలో 737 రెవెన్యూ గ్రామాలు ఉండగా- వైకాపా ప్రభుత్వ హయాంలో 329 చోట్ల రీసర్వే పూర్తయినట్టు ప్రకటించారు. ప్రస్తుత కూటమి పాలనలో తొలి విడత 35, రెండో విడత 34, మూడోసారి 33 గ్రామాల్లో రీసర్వే చేశారు. ఈ గ్రామాల్లో గ్రౌండ్ ట్రూత్(జీటీ), రికార్డుల పరిశీలన అనంతరం గ్రామసభలు సజావుగా జరగలేదు. అదే సమయంలో బాధితులు అప్పీళ్లు చేసుకునే అవకాశం లేకుండా పోయింది. సర్వే సమయంలో సిబ్బందికి ఆన్‌లైన్ ట్రాకింగ్ లేకపోవడం సమస్యలకు తావిచ్చింది.

కావలి, న్యూస్‌టుడే: ఆద్యంతం హడావుడిగా జరిగిన రీసర్వేలో పలు తప్పిదాలు చోటు చేసుకున్నాయి. విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు, భూ స్వరూపం మారిపోవడం.. యజమానుల పేర్ల నమోదులో పొరపాట్లు, భూ కొలతల్లో తేడాలు.. ఇలా ఎన్నో సమస్యలు ఉత్పన్నమవుతున్నా.. పరిష్కారం దిశగా మాత్రం ఆశించిన అడుగులు పడటం లేదు. రికార్డుల్లో తప్పులు సరిచేయాలని బాధితులు అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఇందుకు నిదర్శనం.. కలిగిరి మండలం లక్ష్మీపురానికి చెందిన మాజీ సైనికుడు బెల్లంకొండ సుబ్బానాయుడు ఉదంతం. ఈయనకు పాతికేళ్ల కిందట ప్రభుత్వం మంజూరు చేసిన భూమిని.. రీసర్వేలో కొండ పోరంబోకుగా నమోదు చేశారు. ఆ సమస్యను సరిదిద్దాలని ఎన్నిసార్లు అధికారులను కలిసినా మోక్షం కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాజమాన్య హక్కు పోయిందని వాపోతున్నారు.

● దీనిపై సర్వే విభాగం ఏడీ రఘు రామరాజు మాట్లాడుతూ.. జిల్లాలో రీసర్వేకు సంబంధించి ఎలాంటి లోపాలకు తావివ్వకుండా చూస్తున్నాం. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. అప్పీళ్లన్నీ తహసీల్దారు స్థాయిలోనే పరిష్కరించాలి. ఫిర్యాదులు రాకుండా చూడాలని ఆదేశిస్తున్నాం అని అన్నారు.

ఆట ఏదైనా.. అపర్ణ విజయ సంతకం

పేద కుటుంబంలో పుట్టినా చదువులో, క్రీడలు రెండింటిలో రాణిస్తూ.. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పోటీల్లో రెండేళ్లు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారు చిన్నపట్టపుపాలేనికి చెందిన వాయల అపర్ణ. కావలి జవహర్ భారతి కళాశాలలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఈ యువతి.. ఇటీవల జరిగిన విశ్వవిద్యాలయ స్థాయి క్రీడల్లో.. అథ్లెటిక్స్ విభాగంలో 400, 800, 1500 మీటర్ల పరుగు పోటీల్లో, లాంగ్‌జంప్‌లో విజేతగా నిలిచారు. ట్రిపుల్ జంప్‌లో ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రస్తుత పోటీల్లో 23 పాయింట్లు, గత ఏడాది 25 పాయింట్లతో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారు. గతంలో అండర్ 19, రాష్ట్ర, జాతీయ స్థాయి, 2022లో మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. అదే ఏడాది జరిగిన, 2023లో జరిగిన రాష్ట్రస్థాయి స్పోర్ట్స్‌మీట్‌లోనూ రాణించారు. చదువు, ఆటల్లో మరింత రాణించి.. క్రీడా కోటాలో పోలీసు అధికారి కావడమే తన లక్ష్యమని అంటున్నారు. - న్యూస్‌టుడే, కావలి

అమ్మ బాబోయ్

కందుకూరు పడమటి వడ్డెపాలెంలో బుధవారం అనూహ్యంగా ఓ విద్యుత్తు స్తంభం విరిగి రోడ్డుపై వెళ్తున్న ఆటోపై పడింది. డ్రైవర్ వెంటనే అప్రమత్తమై పక్కకు దిగేశాడు. ఆ సమయంలో ప్రయాణికులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఆటో ధ్వంసమైంది. స్థానికులు వెంటనే విద్యుత్తుశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సరఫరా నిలిపివేసి.. పరిస్థితిని చక్కదిద్దారు. - న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

అతివ.. స్వావలంబనకు తోవ!

విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణ సద్వినియోగం

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: సీటీఆర్ఐ ఆవరణలోని కృషి విజ్ఞాన కేంద్రం మహిళలకు తోడ్పాటుగా నిలుస్తోంది. పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాలతో విలువ ఆధారిత పదార్థాల తయారీపై ఉచిత శిక్షణ ఇస్తోంది. వాటి మార్కెటింగ్‌పైనా కేవీకే శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తుండగా- ఇప్పటికే పలువురు మహిళలు సద్వినియోగం చేసుకుని.. జీవనోపాధిని మెరుగుపరచుకున్నారు.

పసుపు ప్రాసెసింగ్‌పై.. పసుపుతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. అందులోని యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. దీంతో తాజాగా పసుపుకొమ్ములతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై మూడు రోజులపాటు శిక్షణ ఇచ్చారు. దీనికి తెట్టు, బింగినపల్లి, పాలూరు, ఓగూరు, మహదేవపురం, అనంతసాగరం తదితర గ్రామాల నుంచి 22 మంది హాజరయ్యారు. వీరికి పసుపు కొమ్ములను ప్రాసెసింగ్ చేయడంతో పాటు పసుపుతో పన్నీరు, లడ్డూ, కోవా, బర్ఫీ, ఊరగాయ, బిస్కెట్లు, చాకెట్ల తయారీపై ప్రయోగాత్మకంగా తర్ఫీదు ఇచ్చారు. బుధవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి.ప్రసాద్ బాబు, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త నిహారిక సర్టిఫికెట్లు అందజేశారు. స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునే వారికి ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా 35 శాతం రాయితీతో యంత్రాలు మంజూరు చేయిస్తామని వారు తెలిపారు.

పసుపుతో పదార్థాల తయారీపై శిక్షణ పొందుతున్న మహిళలు

కుటుంబానికి ఆసరాగా ఉండాలని...

మాది వ్యవసాయ కుటుంబం. నాకు ముగ్గురు పిల్లలు. గతంలో మిరప సాగు చేసేవాళ్లం. నష్టాలు వస్తున్నాయని ఈ ఏడాది ఆపేశాం. ఆర్గానిక్ ఫుడ్స్ దుకాణం పెట్టుకుని.. వచ్చిన ఆదాయంతో కుటుంబానికి ఆసరాగా ఉండాలని నిర్ణయించుకున్నా. ఆ మేరకు కేవీకేలో శిక్షణ తీసుకున్నా. లడ్డూ, చాక్లెట్, పచ్చళ్ల తయారీ తెలుసుకున్నా. - కె. పద్మ, అనంతసాగరం

అదే పంథా.. గ్రావెల్ దందా!

నెల్లూరుపాళెం జగనన్న కాలనీకి ఆనుకుని ఉన్న తిప్ప ప్రాంతంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలివి. మొంథా, దిత్వా తుపాన్లతో కురిసిన వర్షాలకు ఇంతకు ముందు తవ్విన చోట నీరు చేరడంతో.. ఈ తిప్పపై కన్నేసి యథేచ్ఛగా కొల్లగొడుతున్నారు.

ఆత్మకూరు, న్యూస్‌టుడే

ఆత్మకూరు నియోజకవర్గంలో గ్రావెల్ తవ్వకాలకు అడ్డుకట్ట పడటం లేదు. పురపాలక పరిధిలోని నెల్లూరుపాళెం తిప్పల ప్రాంతంలో యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. బోయిళ్ల చిరువెళ్ల నుంచి నెల్లూరుపాళెం వరకు ఈ తిప్పలు విస్తరించి ఉండగా- నారంపేట ఎంఎస్ఎంఈ పార్కు నుంచి నెల్లూరుపాళెం వరకు పది ప్రాంతాలకు పది ప్రాంతాలకు ఈ తవ్వకాలు విస్తరించాయి. లేఅవుట్ల అవసరాలకు తరలిస్తున్నారు. అనంతసాగరం మండలం ముత్తుకూరులోని ఉత్తర కాలువ సమీపంలో, మంచాలపల్లి, సంజీవనగరం, చేజర్ల, అనుమసముద్రంపేట, సంగం మండలాల్లోనూ ఇదే పరిస్థితి. దీనిపై ఆర్డీవో పావని మాట్లాడుతూ.. నెల్లూరుపాళెం ప్రాంతంలో గ్రావెల్ తవ్వకాలకు నిర్దుష్టమైన సర్వే నంబర్లతో ఎవరికీ అనుమతులు ఇవ్వలేదు. పోలీసులు ఆపితే అనుమతులు చూపారని అంటున్నారు. అవేమీ మా వద్దకు రాలేదని స్పష్టం చేశారు.

నేరాల నియంత్రణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

ఆరు బృందాల ఏర్పాటు

టాస్క్‌ఫోర్స్ బృందాలకు సూచనలు చేస్తున్న ఐజీ త్రిపాఠి, చిత్రంలో ఎస్పీ అజిత

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. రెండు రోజులుగా జిల్లాలో పర్యటిస్తున్న గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. ఇటీవల నెల్లూరులో జరిగిన పరిణామాలపై రాష్ట్ర పోలీసు అధికారులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. దాంతో జిల్లాలోనే మకాం వేసిన ఐజీ.. బుధవారం ఆరు ప్రత్యేక బృందాలను నియమించారు. ఒక్కో దానికి ఎస్సై స్థాయి అధికారి నాయకత్వం వహిస్తారు. సాధారణ విధులతో పాటు కొత్త బాధ్యతలు చూస్తారు.

రోజంతా దిశా నిర్దేశం

నూతన టాస్క్‌ఫోర్స్ బృందాలతో పోలీసు కార్యాలయంలో ఎస్పీ అజిత వేజెండ్లతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఐజీ- వారికి వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా గంజాయి విక్రయం, వినియోగం, రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారాంతాలు, పండగ రోజుల్లో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించి.. ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. అనుమానిత ప్రాంతాల్లో కార్డెన్ సెర్చ్‌లు ముమ్మరం చేయాలని ఆదేశించారు. అంతకుముందు ఐజీ, ఎస్పీ నవాబుపేట, సంతపేట, బాలాజీ నగర్ పోలీసు స్టేషన్లను తనిఖీ చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దన్నారు. ఫిర్యాదుదారులతో మాట్లాడారు. మహిళా సంరక్షణ కార్యదర్శులతో వీక్షణ సమావేశం ద్వారా మాట్లాడారు. పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మహిళల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. నగర ఇన్‌ఛార్జి డీఎస్పీ ఎం.గిరిధర్, ఇన్‌స్పెక్టర్లు వేణుగోపాల్‌రెడ్డి, సోమయ్య, సాంబశివరావు తదితరులు ఉన్నారు.

ఈ- ఫైళ్ల పరిష్కారంలో కలెక్టర్ భేష్

నెల్లూరు (కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఈ- ఫైల్స్ పరిష్కారంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచారు. కలెక్టర్ల పనితీరును బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్షించారు. ఆ సందర్భంగా సెప్టెంబరు 9 నుంచి డిసెంబరు 9వ తేదీ వరకు మూడు నెలల్లో 682 ఫైళ్లకుగాను 628 పరిష్కరించిన కలెక్టర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ విషయంలో కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మొదటి స్థానంలో నిలవగా- జిల్లా కలెక్టర్ రెండో స్థానంలో నిలిచారు. ఇదే స్ఫూర్తితో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సీఎం కలెక్టర్‌కు సూచించారు.

WANTED DISTRIBUTORS
THE SUPREME INDUSTRIES LTD A WELL REPUTED PLASTIC PIPE MANUFACTURING COMPANY REQUIRES DISTRIBUTORS/ DEALERS FOR BELOW DISTRICTS
1. EAST GODAVARI
2. WEST GODAVARI
3. NELLORE
CONTACT
Supreme®
People who know plastics best
Email: mk_channamsetti@supreme.co.in
9000822522

మూణ్నాళ్ల ముచ్చటేనా!

దశాబ్దకాలంగా నిరుపయోగంగా ఉన్న పొదలకూరు ఆర్టీసీ బస్టాండ్‌ను ఇటీవలే రూ. లక్షలు వెచ్చించి తీర్చిదిద్దారు. కుర్చీలు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు కల్పించారు. అనతి కాలంలోనే రోడ్లు ధ్వంసం కాగా- ఇటీవల కురిసిన వర్షాలకు ప్రాంగణం ఇలా బురదమయంగా మారింది. దాంతో లోపలికి వచ్చేందుకు ప్రయాణికులు ఇబ్బంది పడుతుండగా- బస్సులు సైతం బయట నుంచి వెళ్లిపోతున్న పరిస్థితి. ఉన్నతాధికారులు దృష్టిసారించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

అంగన్‌వాడీ.. అవస్థలు తీరి !

5జీ ఫోన్ల పంపిణీ

ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు, ముత్తుకూరు: అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త మొబైల్ ఫోన్లు అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. తద్వారా యాప్‌లో వివరాల నమోదుకు ఇప్పటి వరకు కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపింది. అంగన్‌వాడీలు పోషణ్ ట్రాకర్, బాల సంజీవని యాప్‌ల్లో రోజూ కేంద్రాలకు సంబంధించిన వివరాలు నమోదు చేయాల్సి ఉంది. 4జీ నెట్‌వర్క్ కొనసాగుతున్న సమయంలో.. గత ప్రభుత్వం 2జీ చరవాణులను అందజేసింది. దాంతో సంకేతాలు సక్రమంగా అందక వారు ఇబ్బందులు పడ్డారు. ఆ క్రమంలోనే మూడు నెలల కిందట జిల్లా వ్యాప్తంగా నిరసన తెలిపారు. ఐసీడీఎస్ కార్యాలయాల్లో మూకుమ్మడిగా వాటిని అప్పగించారు. స్పందించిన ప్రభుత్వం మూడు నెలల్లో కొత్తవి ఇస్తామని చెప్పడంతో పాటు సీడీపీవో కార్యాలయాల నుంచి వెనక్కు తీసుకున్నారు. చెప్పినట్లుగానే కార్యకర్తలతో పాటు పర్యవేక్షకులకు 5 జీ చరవాణులు ఇచ్చింది. విజయవాడలో మంత్రి సంధ్యారాణి మంగళవారం లాంఛనంగా పంపిణీని ప్రారంభించారు. జిల్లాలోనూ రెండు రోజుల్లో అందించనున్నారు. దీనిపై ఐసీడీఎస్ పీడీ హేనా సుజన్ మాట్లాడుతూ.. చరవాణుల సమస్య వాస్తవమేనని, ప్రభుత్వ నిర్ణయంతో ఆన్‌లైన్‌లో నమోదుకు ఇబ్బందులు తొలగుతాయన్నారు.

ఐసీడీఎస్ ప్రాజెక్టులు : 12 | అంగన్‌వాడీ కేంద్రాలు : 2934 | మెయిన్ : 2,705 | మినీ : 229 | పంపిణీ చేయనున్న ఫోన్లు: 2,934

పశువైద్యం.. పట్టించుకోరేం!

ఏఎస్‌పేట : శిథిలావస్థలో పశువైద్యశాల

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), మర్రిపాడు, న్యూస్‌టుడే: పశుగణాభివృద్ధికి తోడ్పాటు అందించాల్సిన పశు వైద్యశాలలు సమస్యలకు నిలయంగా మారాయి. అత్యధికం శిథిల భవనాల్లో కునారిల్లుతుండగా- అధికారులు, సిబ్బంది, మందుల కొరతతో సకాలంలో సేవలు సక్రమంగా అందని దుస్థితి నెలకొంది. జిల్లాలో వ్యవసాయం తర్వాత అత్యధికులు ఆధారపడేది పాడి పరిశ్రమపైనే.. అందునా చిన్న, సన్నకారు రైతులే. ఆ క్రమంలో తెల్ల పశువులు 57,774, బర్రెలు 6.46 లక్షలు, గొర్రెలు, మేకలు(జీవాలు) మొత్తంగా 14 లక్షలు ఉన్నాయి. వీటికి వైద్యం అందించేందుకు జిల్లా కేంద్రంలోని ప్రధాన కార్యాలయంలో బహువిధ పశువైద్యశాల ఉండగా.. ఇక్కడ రోగ నిర్ధారణ పరీక్షలు జరుగుతాయి. నెల్లూరు, కావలి, కందుకూరు డివిజన్ల పరిధిలో 19 ప్రాంతీయ పశువైద్యశాలలు(ఏవీహెచ్ఎస్), వెటర్నరీ డిస్పెన్సరీలు(వీడీ) 89 ఉన్నాయి. వీటితో పాటు పశు గణన కేంద్రాలు(ఆర్ఎల్‌యూ) 61, రైతు సేవా కేంద్రాలు 554 వరకు ఉన్నాయి. ఇన్ని ఉన్నా.. సమస్యల కారణంగా సంతృప్తికర స్థాయిలో సేవలు అందడం లేదన్న మాట పశుపోషకుల నుంచి వినిపిస్తోంది. దీనిపై పశుసంవర్ధకశాఖ నెల్లూరు డివిజన్ డీడీ నాగమణి మాట్లాడుతూ... సమస్యల వివరాలు తెలపాలని ఉన్నతాధికారులు ఆదేశించారని, ఆ మేరకు ఇప్పటికే నివేదించామన్నారు.

“ఏవీహెచ్ఎస్‌ల్లో ఏడీ పోస్టులు 19 ఉండగా- 4 ఖాళీగా ఉన్నాయి. వీడీల్లో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు 97కు 73 మందే ఉన్నారు. వీఎల్‌వోలు 2, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ 8, వెటర్నరీ అసిస్టెంట్ 28 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. డేటా ఆపరేటర్, అటెండర్ తదితరాలదీ అదే పరిస్థితి.”

“జిల్లాలో 90 శాతం భవనాలు శిథిలావస్థకు చేరాయి. చిన్నపాటి వర్షం కురిసినా పశువుల ఆసుపత్రుల్లోకి వెళ్లలేని పరిస్థితి. తెదేపా ప్రభుత్వ హయాంలో ఆర్ఐడీఎఫ్ పథకం కింద కొన్ని ఆసుపత్రి, కార్యాలయ భవనాలు కట్టగా.. వైకాపా ప్రభుత్వంలో నాడు-నేడు కింద నిర్మిస్తామన్న మాట.. ప్రకటనలకే పరిమితమైంది.”

ఎప్పుడైనా.. రేషన్‌కార్డు!

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: పిల్లల ఉన్నత చదువులు.. ఎన్టీఆర్ వైద్య సేవ.. సంక్షేమ పథకాలు.. ఇలా దేనికైనా రేషన్ కార్డు ముఖ్యం. అందుకే.. పేదలు, అర్హులు వాటికోసం కాళ్లరిగేలా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగేవారు. ఆ ఇబ్బందులను గుర్తించిన కూటమి ప్రభుత్వం.. తొలగింపునకు చర్యలు చేపట్టింది. రేషన్ కార్డుకు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునేలా సచివాలయాల్లో కొత్త వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చింది. డిజిటల్ సహాయకులకు బాధ్యతలు అప్పగించింది. జనవరి నుంచి జూన్ వరకు దరఖాస్తు చేసుకున్న వారికి జులైలో, జులై నుంచి డిసెంబరు వరకు దరఖాస్తు చేసుకున్న వారికి జనవరిలో కొత్తవి అందించనుంది.

కొత్త దంపతులకు... పెళ్లయిన దంపతులు కార్డుకు దరఖాస్తు చేసుకోవాలంటే గతంలో పెద్ద ప్రక్రియే ఉండేది. ముందుగా మహిళను తల్లిదండ్రుల కార్డు నుంచి తొలగించి తదుపరి ప్రక్రియ చేపట్టేవారు. ఈ వ్యవధిలో లబ్ధి కోల్పోయేవారు. ఇకపై భార్యాభర్తల ఇద్దరి ఆధార్, భర్త పాత రేషన్‌కార్డు, పెళ్లి ధ్రువీకరణ పత్రం తీసుకుని సచివాలయానికి వెళితే.. వెబ్‌సైట్‌లో మ్యారేజీ స్ప్లిట్ ఆప్షన్‌లో నమోదు చేస్తారు. వారికో నంబరు కేటాయించి.. దాని ఆధారంగా ఈకేవైసీ చేస్తారు. వీఆర్వో, తహసీల్దారు పరిశీలనకు పంపుతారు. అక్కడ నుంచి అనుమతి పొందగానే కార్డును మంజూరు చేస్తారు. ఈ మధ్యలో అత్త వారింట్లో రేషన్ అందజేస్తారు. పిల్లల పేర్ల చేర్పును సరళతరం చేశారు. పూర్తి వివరాలకు సచివాలయాల్లో సంప్రదించాలని జిల్లా పౌరసరఫరాల అధికారిణి లీలారాణి తెలిపారు.

ఆరు నెలలుగా వచ్చినవి..

మొత్తం దరఖాస్తులు	2,04,256
చిరునామా మార్పు	4,886
ఆధార్ తప్పులు	2,471
సభ్యులు చేర్పులు	1,27,650
పేర్లు తొలగింపు	18,353
కొత్త రేషన్‌కార్డులు	27,514
విభజనలు	21,883

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 800 800 1790

ముఖద్వారమే.. చూడముచ్చటగా..

ప్రఖ్యాతి గాంచిన నగరంలోని బారాషహీద్ దర్గా ముఖ ద్వారం ఆకట్టుకుంటోంది. రూ.కోటికి పైగా నిధులతో దర్గాకు రెండు ముఖ ద్వారాల నిర్మాణాలను చేపట్టారు. ప్రధాన మార్గంలో పనులు పూర్తి రంగులతో అందంగా తీర్చిదిద్దారు. రెండో ముఖద్వారం పనులను బుధవారం ప్రారంభించారు. - న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

ఎర్ర జెండా.. ప్రమాదాలు జరగకుండా..!

నరసాపురం నుంచి తోటపల్లిగూడూరుకు వెళ్లే మార్గంలో ఆర్‌అండ్‌బీ రోడ్డు మధ్యలో గుంత ఏర్పడింది. వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులను అప్రమత్తంచేసేందుకు స్థానికులు గుంతలో ఎర్రజెండా ఏర్పాటు చేశారు. అధికారులు స్పందించి పూడ్చాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

చెరువుకు జలకళ

ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులు జలకళ సంతరించుకున్నాయి. ఏఎస్‌పేట మండలంలో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. వరి నాట్లు వేసే దుక్కి పొలాల కొరత ఏర్పడుతోంది. ఇప్పటికే కొన్ని గ్రామాల రైతులు వరి నారు ముదిరిపోతుండటంతో బయటి ప్రాంతాల నుంచి తెచ్చుకున్నారు. మండలంలో 30 చెరువులుండగా ఏడువేల హెక్టార్లకు సాగునీరు అందే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. - న్యూస్‌టుడే, ఏఎస్‌పేట

హోరాహోరీగా రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలు

బుచ్చి పురపాలక పరిధిలో రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ క్రీడాపోటీలు రెండో రోజు హోరాహోరీగా జరిగాయి. స్కూల్ గేమ్స్ సెక్రటరీ బీవీ రమణయ్య ఆధ్వర్యంలో బుధవారం వివిధ విభాగాల్లో గెలుపొందిన విజేతలకు అతిథులు, అధికారులు పతకాలు అందించారు. సాబీర్, ఫాయిల్ విభాగంలో బాలికలు, బాలురు పతకాలు సాధించారు. - న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

నిమ్మ రైతులకు గిట్టుబాటు ధరలు : కలెక్టర్

నెల్లూరు(కలెక్టరేట్): నిమ్మ రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ హిమాన్షుశుక్లా తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఉద్యానవన, మార్కెటింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో 35 వేల ఎకరాల్లో నిమ్మ తోటలు ఉన్నాయని, ఈ సీజన్‌లో 25 వేల ఎకరాల్లో కాపు వస్తుందని అధికారులు వివరించారు. తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో విస్తీర్ణం బాగా పెరిగినందున జిల్లా నుంచి పంపించే నిమ్మ కాయలకు డిమాండ్ లేక ధరలు తగ్గాయని తెలిపారు. స్పందించిన ఆయన రాష్ట్రంలో గిరాకీ ఉన్న కర్నూలు, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల కలెక్టర్లతో ఫోన్ చేసి మాట్లాడారు. వెంటనే ఆయా జిల్లాలకు పంపించి రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, మార్కెటింగ్ శాఖ ఏడీ అనిత తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా

అమృత ఆరోగ్య పథకం విస్తరణ

నెల్లూరు(కలెక్టరేట్): డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలో భాగంగా అనాథలు, నిరాశ్రయులు, సీనియర్ సిటిజన్ల కోసం అమలు చేస్తున్న అమృత ఆరోగ్య పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరింత విస్తరించనుందని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో 59 మంది లబ్ధిదారులకు ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత 518 మంది పథకం పరిధిలో ఉన్నారన్నారు. గుర్తించిన వారందరికీ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో అనుసంధానించిన ఆసుపత్రుల ద్వారా ఉచితంగా చికిత్స అందించాలన్నారు.

నెలలుగా క్లోరినేషన్ చేస్తే ఒట్టు!

పట్టించుకోని పంచాయతీ కార్యదర్శులు.. పర్యవేక్షించని అధికారులు

వరుస విపత్తులతో జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి... మొన్న మొంథా... నిన్న దిత్వా ఇలా వరుసగా భారీ వర్షాలతో కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి, ఆత్మకూరు, ఉదయగిరి, నెల్లూరు రూరల్ తదితర ప్రాంతాల్లో పంట కాలువలు.. వాగులు పొంగి జనజీవనం స్తంభించింది. నీరు సరఫరా చేసే ట్యాంకులు క్లోరినేషన్ చేయకపోవడంతో ఎక్కువ మంది వ్యాధుల బారిన పడుతున్నారు.. శుభ్రం చేసి తేదీలు వేయాల్సి ఉన్నా డీఎల్‌పీవో, డీపీవో క్షేత్రస్థాయిలో పరిశీలించకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. పదిహేను రోజులకోసారి చేయాల్సి ఉన్నా కొన్ని నెలలుగా చేయడం లేదని గ్రీవెన్స్‌లో విన్నవిస్తున్నా పట్టించుకునే వారే లేరని ప్రజలు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, పొదలకూరు, టీపీగూడూరు, కోవూరు, రాపూరు

సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలంలో 54 పీడబ్ల్యూఎస్, 2 సీపీడబ్ల్యూఎస్ పథకాలు, 628 తాగునీటి బోర్ల ద్వారా తాగునీరందుతుంది. పంచాయతీ కార్యదర్శులు నిత్యం పరిశీలించి శుద్ధి నీరందించాలి. కొన్ని ట్యాంకులకు ఏళ్లుగా నిచ్చెనలు లేకపోతే ఏర్పాటు చేసుకోలేదు. ఎలా చేస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ట్యాంకులు శుభ్రం చేయాలని తీర్మానించినా ఎక్కడా చేయడం లేదు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్ మాట్లాడుతూ.. నిచ్చెనలు లేని చోట్ల తాత్కాలికంగా ఏర్పాటు చేసుకొని శుభ్రం చేస్తున్నామన్నారు.

పొదలకూరులో మెట్లు లేకుండా ఎక్కేదెలా..

● తోటపల్లిగూడూరు మండలంలోని 22 పంచాయతీల్లో 40 తాగు నీటి ట్యాంకులున్నాయి. 50 చోట్ల డైరెక్ట్ పంపింగ్ ద్వారా సరఫరా చేస్తున్నారు. ప్రతి గ్రామ సచివాలయానికి నీటి పరీక్ష కిట్లను ప్రభుత్వం అందజేసినా వినియోగించడం లేదు. ముత్తుకూరు, వెంకటాచలం, మనుబోలు, కసుమూరు, సర్వేపల్లి, చెముడుగుంట, కాకుటూరు, కొమ్మలపూడి, కృష్ణపట్నం, మామిడిపూడి, గొలగమూడి, తాళ్లపూడి, పంటపాళెం, పైనాపురం గ్రామాల్లో మొక్కుబడి తంతుగా జరుగుతోంది. డ్రెయిన్ల వెంట పైపు లైన్ల లీకేజీల కారణంగా కలుషిత జలాలు సరఫరా అవుతున్నాయని పలువురు వాపోతున్నారు.

● మారుమూల ప్రాంతాలైన రాపూరు, సైదాపురం, కలువాయి మండల కేంద్రాల్లో మురుగు కాలువల్లో తాగునీటి పైపులైన్లు ఉన్నాయి. తలుపూరు, కలిచేడు, వాగాలం, గిద్దలూరు, రామసాగరం, లింగసముద్రం, బీకవోలు, తెగచర్ల, గోనుపల్లి, గుండవోలు, సిద్దవరం, జోరేపల్లి, పంగిలి, కట్టూరు, దాచూరు, తెలుగురాయపురం పరిధిలోని ట్యాంకులను ఏడాదిగా శుభ్రం చేసిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి అధికారులు మొక్కుబడి పర్యటనలకు పరిమితం కాకుండా ప్రతి గ్రామంలో ట్యాంకులు పరిశీలించి.. శుభ్రం చేయించి తేదీలు వేయాలని పలువురు విన్నవిస్తున్నారు.

విడవలూరు: శిథిలావస్థలో వాటర్ ట్యాంకు

● కోవూరు, ఇందుకూరుపేట, కొడవలూరు, విడవలూరు, బుచ్చి మండలాల్లో తాగునీటి ట్యాంకులు శిథిలావస్థలో ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో డైరెక్ట్ పంపింగ్ ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నారు. పోతిరెడ్డిపాళెం, పాటూరు, గుమ్మళ్లదిబ్బ, ఇనమడుగు, పడుగుపాడు, వేగూరు, రేగడిచెలిక, నార్త్ రాజుపాళెం, యల్లాయపాళెం, కొత్తవంగల్లు, గండవరం, తలమంచి, కమ్మపాళెం, రామన్నపాలెం, జగదేవిపేట, కొమరిక, రావూరు, కొత్తూరు, నిడిముసలి, పల్లిపాడు గ్రామాల్లో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి క్లోరినేషన్ చేయించాల్సి ఉండగా ఎక్కడా అమలు కావడం లేదు. విడవలూరు మండలంలో దాదాపు 20 తాగునీటి పథకాలు ఉన్నాయి. వాటిలో సగానికి పైగా ట్యాంకులు శిథిలావస్థకు చేరాయి.

వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీవో పావని

భారతమాల రోడ్డు టన్నెల్ పనుల పరిశీలన

సీతారామపురం: సీతారామపురం- పోరుమామిళ్ల ఘాట్ రోడ్డు మార్గంలో భారతమాల ఆరు లైన్ల జాతీయ రహదారి (గ్రీన్‌ఫీల్డ్ హైవే)లో భాగంగా జరుగుతున్న టన్నెల్ పనులను బుధవారం ఆత్మకూరు ఆర్డీవో పావని పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. టన్నెల్ పనుల్లో భాగంగా బ్లాస్టింగ్ చేసే సందర్భంగా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

బస్సు నుంచి దూకి యువకుడి దుర్మరణం

భయభ్రాంతులకు గురైన ప్రయాణికులు

చేజర్ల, న్యూస్‌టుడే: పశ్చిమ బెంగాల్ నుంచి వలస కార్మికుడిగా చేజర్లకు వచ్చిన యువకుడికి ఏ కష్టమొచ్చిందో..ఏమో ఒక్కసారిగా బస్సు నుంచి దూకి తనువు చాలించిన విషాద ఘటన చేజర్ల మండల పరిధిలో జరిగింది. మెట్ట ప్రాంతంలో వరినాట్లు మొదలు కావడంతో పశ్చిమబెంగాల్ రాష్ట్రం నదియా జిల్లా కరాయగచ్చాకు చెందిన సుజాన్‌శాంత్రా (34) వలస కార్మికులతో కలిసి చేజర్ల మండలానికి వచ్చారు. కండక్టరు గోవిందమ్మ, ప్రయాణికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి... బుధవారం మధ్యాహ్నం ఆదూరుపల్లి నుంచి నెల్లూరు వెళుతున్న బస్సెక్కాడు. కండక్టరును తదుపరి స్టేజీకి టికెట్ ఇవ్వాల్సిందిగా కోరారు. వెనుక సీట్లో కూర్చొన్న యువకుడు తన బ్యాగును అక్కడే ఉంచాడు. బస్సు నూతకివారి కండ్రిక సమీపించే సమయంలో సీటు నుంచి లేచి వచ్చి ద్వారం నుంచి కిందికి దూకేశాడు. ఒక్కసారిగా డ్రైవర్ బస్సు ఆపి చూశారు. మృతుడు తన బ్యాగును బస్సులోనే వదిలి ఆత్మహత్యకు పాల్పడటంతో ఆందోళనకు గురైన ప్రయాణికులు పేలుడు పదార్థాలు ఉన్నాయోమోనన్న భయంతో కిందకు దిగేశారు. డ్రైవర్ వెంటనే 108కు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. ఆర్టీసీ సిబ్బంది ఫిర్యాదు మేరకు చేజర్ల పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత సమాజంగా నిర్మిద్దాం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత సమాజంగా నిర్మిద్దామని జనవిజ్ఞాన వేదిక నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని జర్నలిస్టు భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో జేవీవీ జిల్లా అధ్యక్షులు చలపతి మాట్లాడుతూ ఇటీవల నగరంలో గంజాయి మాఫియాకు బలైన సంఘటనలు చూస్తే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారన్నారు. ఈనెల 12న శుక్రవారం ఉదయం 10 గంటలకు వెయ్యి మంది విద్యార్థులకు కస్తూర్బా కళాక్షేత్రంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

చికెన్ వ్యర్థాలు తరలిస్తున్న వాహనం పట్టివేత

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: చేపల చెరువులకు చికెన్ వ్యర్థాలను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నామని ఎస్సై సంతోష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం జొన్నవాడలో ఉన్న చేపల గుంతల్లో వేసేందుకు తరలిస్తుండగా స్వాధీనం చేసుకొని వాహనం సీజ్ చేశామని పేర్కొన్నారు.

బహిరంగ వేలం

డిసెంబర్ నెల తేది : 11-12-2025

Vehicle No.	Description	Year
AP26TL-1632	MAHINDRA BOLERO MAXI TRUCK PLUS	2018
AP26BL-5166	ETIOS D 4D VD DIESEL 5 SEATER	2015
AP39GU-5219	SWIFT LDI DIESEL 5 SEATER	2017
AP27BG-9662	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2016
AP21AU-0144	VERNA (FLUDIC) CRDI SX 1.6 VGT DIESEL 5 SEATER	2013
AP39KR-7256	ETIOS D 4D GD DIESEL 5 SEATER	2017
AP16TJ-7776	BHARAT BENZ 2523 FBT-T	2014
AP26TL4157	MAHINDRA 475 DI	2018
AP39T7219	MAHINDRA 275 DI	2018
AP39TT6199	AL 3116 IL FBT	2012

గమనిక : పైన తెలిపిన వాహనముల యొక్క రుణగ్రహీత(లు) / హామీదారులు మా యందు ఋణం పొంది వాహనము కొనుగోలుచేసి ఋణము చెల్లించనందువలన పలుమార్లు నోటీసులను పంపడమైనది. కాని ఖాతరు చేయనందువలన పలుమార్లు నోటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందున పై వాహనములను వేలము ద్వారా విక్రయించి ఋణము రాబట్టుకొనుటకు కంపెనీ నిర్ణయించడమైనది. షరతులు వర్తిస్తాయి.
వేలము జరుగు ప్రదేశం : శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, వెంకటాచలం, సర్వేపల్లి రోడ్డు, రైల్వేగేట్ దగ్గర, నెల్లూరు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
డి.నెం.53-54, శ్రీనగర్‌కాలనీ, శ్రీనివాస కాంప్లెక్స్, మాగుంట లేఔట్, డమ్రో షోరూం దగ్గర, నెల్లూరు, ఫోన్ : 9849981316, 9849981418.

80 శాతం రాయితీపై వరి విత్తనాలు

పొదలకూరు, న్యూస్‌టుడే: దిత్వా తుపాను ప్రభావంతో దెబ్బతిన్న నారుమడి రైతులకు 80 శాతం రాయితీపై వరి విత్తనాలు అందిస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి అన్నారు. బుధవారం సాయంత్రం మరుపూరులో రైతులకు రాయితీ విత్తనాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ 25 కిలోల వరి విత్తనాలు అసలు ధర రూ.1070 కాగా 80 శాతం రాయితీ అంటే రూ.855 ప్రభుత్వం భరిస్తోందన్నారు. రైతు కేవలం 20 శాతం అంటే రూ.215 చెల్లిస్తే చాలన్నారు. ఆధార్‌కార్డు, పాసుపుస్తకం ఆర్‌ఎస్‌కేల్లో చూపించి రాయితీ విత్తనాలు పొందవచ్చన్నారు. ఛాంపియన్ రైతు శ్రీనివాసులురెడ్డికి వంద శాతం రాయితీపై ముడి జింకు 10 కిలోలు, బోరాన్ ఒక కిలో, చిలేటెడ్ జింకు ఒక కిలో వంతున పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏడీఏ శివనాయక్, సొసైటీ అధ్యక్షులు మస్తాన్‌బాబు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పంపిణీ చేస్తున్న జేడీఏ సత్యవాణి

12న కొబ్బరిలో తెల్లదోమ నియంత్రణపై శిక్షణ

నెల్లూరు(నవాబుపేట): కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కొబ్బరిలో తెల్లదోమ నియంత్రణపై ఈనెల 12వ తేదీ రైతులకు శిక్షణ కార్యక్రమం జరుగుతుందని ఆ కేంద్రం సమన్వయకర్త డాక్టర్ జి.ఎల్.శివజ్యోతి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉద్యాన పరిశోధన కేంద్రం అంబాజీపేటకు చెందిన శాస్త్రవేత్తతో యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తామన్నారు. జగదేవిపేట కమిటీ హాల్‌లో జరిగే శిక్షణను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కోళ్ల వ్యర్థాలు వేసిన చేపల చెరువులపై కొరడా

మత్స్యశాఖ జేడీ ఆకస్మిక తనిఖీ.. విద్యుత్తు కనెక్షన్ల తొలగింపు

సంగం: కోళ్లవ్యర్థాలు వేసి చేపల చెరువులు సాగు చేస్తున్న యజమానులపై ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. సంగం మండలంలో చేపల చెరువుల్లో విచ్చలవిడిగా కోళ్ల వ్యర్థాలు వేస్తుండడంపై మత్స్యశాఖ జేడీ శాంతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుమారు 20 మందికి పైగా సాగు చేస్తున్న 200 ఎకరాలకు విద్యుత్తు సరఫరా తొలగించడంతో పాటు, అనుమతులు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. పడమటిపాళెంలో పరిశీలించి కోళ్ల వ్యర్థాలు భారీగా ఉండడంతో విస్తుపోయారు. స్థానిక మత్స్యశాఖ సిబ్బంది ద్వారా యజమానుల వివరాలు సేకరించి, క్షణాల వ్యవధిలో డిస్కం సిబ్బందికి చెప్పి విద్యుత్తు సరఫరా తొలగించారు. ఆమె మాట్లాడుతూ సంగం, బుచ్చిరెడ్డిపాళెం మండలాల్లో కోళ్ల వ్యర్థాల వినియోగం ఎక్కువగా ఉందని, వేయొద్దని అవగాహన కల్పించినా నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాలో ఉప్పు, మంచి నీటితో కలిసి 39 వేల ఎకరాల్లో చేపలు, రొయ్యల సాగవుతోందని, ఇప్పటి వరకు 20 వేల ఎకరాల్లో మాత్రమే అధికారికంగా నమోదు చేసుకున్నారని చెప్పారు. మిగిలినవారికి రెండు నెలలుగా నోటీసులిచ్చినా స్పందించలేదని, అటువంటి వారిని గుర్తించామని, ఎకరానికి రూ. వెయ్యి వంతున జరిమానా విధిస్తామన్నారు. మత్స్య శాఖ ఏడీ చాంద్‌భాషా, డిస్కం సబ్ ఇంజినీరు శ్రీనివాసులురెడ్డి తదితరులు ఉన్నారు.

చేపల చెరువుల వద్ద పరిశీలిస్తున్న మత్స్యశాఖ జేడీ శాంతి

తాబేళ్ల సంరక్షణతో తీరానికి అభయం

అటవీ శాఖ కన్జర్వేటర్ ఐకేవీ రాజు

నెల్లూరు (అటవీ విభాగం), న్యూస్‌టుడే: తీర ప్రాంత మనుగడకు ఆలివ్‌రిడ్లీ తాబేళ్లు కీలకంగా వ్యవహరిస్తాయని గుంటూరు సర్కిల్ ఫారెస్ట్ కన్జర్వేటరు ఐకేవీ రాజు పేర్కొన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం వివిధ తీర ప్రాంత జిల్లాల అటవీ శాఖ అధికారులు, మత్స్య, మెరైన్ శాఖల సిబ్బంది, గ్రీన్ టీ స్వచ్ఛంద సంస్థ సభ్యులకు నగరంలోని ఓ కన్వెన్షన్ హాలులో తాబేళ్ల పరిరక్షణపై ప్రాంతీయ వర్క్ షాపు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సముద్రంలోని నాచు తిని, పగడపు దిబ్బలను కదిలించి చేపలకు ఆక్సిజన్ అందేలా తాబేళ్లు ఉపయోగపడతాయన్నారు. దీంతో మత్స్య సంపద పెరిగి మత్స్యకారులకు ఉపాధి దొరుకుతుందన్నారు. ఈనేపథ్యంలో వీటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోకి అక్రమంగా తమిళనాడుకు చెందిన జాలర్లు హైస్పీడ్ బోట్లతో వేట సాగిస్తున్నారని, దీంతో మత్స్యకారుల వలలు తెగిపోవడమే కాకుండా తాబేళ్లు మృతి చెందుతున్నాయన్నారు. నిబంధనలు అతిక్రమించే వారిపై మత్స్య శాఖ, మెరైన్, అటవీ శాఖలు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలన్నారు. సముద్ర తాబేళ్ల, ఇతర జంతువుల నమూనా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి మహబూబ్‌బాషా, మత్స్య శాఖ జేడీ శాంతి, గ్రీన్ టీ ఛైర్‌పర్సన్ సుప్రజాధరణి, మత్స్యకార సొసైటీ ఛైర్మన్ కొండూరు పోలిశెట్టి, రేంజర్లు, డిప్యూటీ రేంజర్లు, తిరుపతి, ప్రకాశం, శ్రీకాకుళం, బాపట్ల, విజయనగరం, సూళ్లూరుపేట డీఎఫ్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కన్జర్వేటరు ఐకేవీ రాజు

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 12,303
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 98,424
వెండి గ్రాము :	రూ. 196.30

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	148
లేయర్	125
బ్రాయిలర్స్	266
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	290
లేయర్ మాంసం	212

దస్త్రాలు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో సుజాత

రాత్రి వేళల్లో వైద్యులు అందుబాటులో ఉండాలి

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో సుజాత హెచ్చరించారు. జగదేవిపేటలోని పీహెచ్‌సీని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పీహెచ్‌సీల్లో సిబ్బంది రాత్రి సమయాల్లో సరిగా ఉండడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఆరోగ్య కేంద్ర పరిధిలోని వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధుల్లో ఉండాలని పేర్కొన్నారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈనెల 21, 22, 23వ తేదీల్లో దేశవాప్తంగా నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు.

EENADU Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

NH5, పడుగుపాడు, భారత్ బెంజ్ షోరూం పక్కన 240 అం॥ల నుడా కమర్షియల్ ప్లాట్ అపార్ట్‌మెంట్స్ కట్టుకొని డెవలప్‌మెంట్‌కు కానీ /సేల్స్‌కు కలదు. ✆9030650916

నెల్లూరు, మూలాపేట, గొల్లవీధి మొదట్లో 12 అం॥ స్థలం (పాత కట్టుబడి) అంకణం: 3,25,000/-.లకు అమ్మబడును. సంప్ర॥ ✆ 91008 26595, 98666 92102

TO LET

నెల్లూరు వేదాయపాళెంలో HDFC బ్యాంక్ మిద్దెపైన 1st Floor, 4500 Sft ఆఫీసుకు, ఫుల్ ఫర్నిచర్, లీజు / Rent. Contact Number ✆ 9489080646, 8610093509

JOBS

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు అందమైన, కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన లేడీ టెలికాలర్ కావలెను. Contact ✆ 99595 90545, 70951 99909

B.Com, M.Com, చదివిన వాళ్లు, CA ఇంటర్, CMA ఇంటర్ లేటెస్ట్ పాస్ అభ్యర్థులు నెల్లూరులో ఆడిటర్ ఆఫీసులో పనిచేయుటకు కావలెను. ✆ 99497 98044

లలితమ్మ డయాగ్నోస్టిక్ సెంటర్ నందు పనిచేయుటకు డ్రైవర్ కావలెను, జీతం: 12,000 to 15,000. Contact Number : 79893 11973, 63024 51781.

కోవూరులోని ఫీడ్ ఫ్యాక్టరీలో పని చేయుటకు సూపర్‌వైజర్స్‌గా ఇంటర్ పాస్/ఫెయిల్, హిందీ భాష తెలిసిన వారు కావలెను.(Two వీలర్ ఉండాలి) సంప్ర॥ 9701515664

TOURS AND TRAVELS

వేదవిద్యా పరిషత్‌వారిచే కాశీయాత్ర ప్రతినెల & మహాశివరాత్రి ప్రత్యేక యాత్ర రుద్రహోమంతో.. 2) బద్రి-కేదార్ మొ॥ చార్‌దామ్‌యాత్ర 2026 సం॥ నమోదు రూ. 1000/- ఇతర యాత్రలకై సంప్ర॥ కాల్ & వాట్సాప్ Contact Number 9873790017, 9394142516.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మూడు నెలలు గడుస్తున్నా పంపిణీ ఎన్నడో..!

కుట్టు మిషన్ల కోసం మహిళల ఎదురుచూపు

శిక్షణ తీసుకున్న మహిళలు వివరాలు..

సర్వేపల్లి..	215
ఆత్మకూరు..	402
కోవూరు..	266
నెల్లూరు రూరల్..	66
నెల్లూరు నగరం..	44
ఉదయగిరి..	271
కావలి..	245
కందుకూరు..	249

న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు, కోవూరు

మహిళలు ఇంటివద్దే స్వయం ఉపాధి పొందడానికి కుట్టు, అల్లికలు చక్కటి మార్గం.. అందుకే కూటమి ప్రభుత్వం మహిళలకు మూడు నెలల పాటు వీటిపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. జీవనోపాధి పొందేలా మిషన్లు సైతం ఉచితంగా అందిస్తామని ముందే ప్రకటించడంతో కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. వేలాది మంది మహిళలు శిక్షణ పూర్తి చేసుకొని మూడు నెలలు గడుస్తున్నా వీరికి కుట్టు మిషన్లు ఇవ్వకపోవడంతో మహిళల ఆశలు అడియాశలుగా మారాయి.

శిక్షణ తీసుకుంటున్న మహిళలు

31 కేంద్రాల్లో 1808 మందికి శిక్షణ..

జిల్లాలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎనిమిది నియోజకవర్గాలతో పాటు వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల్లోని 31 కేంద్రాల్లో 1808 మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చారు. మూడు నెలల పాటు రోజూ రెండు విడతలుగా నేర్పించారు. డిజైన్ ఆధారంగా దుస్తులు కత్తిరించడం, మెలకువలతో ఎలా కుట్టాలి, తదితర అంశాలపై నైపుణ్యం గల శిక్షకులతో తర్ఫీదు ఇచ్చారు. 75 శాతం హాజరు ఉన్నవారికి ఉచితంగా పంపిణీ చేస్తామని అధికారులు ప్రకటించారు. డిజిటల్ విధానంలో ప్రతిరోజూ హాజరు నమోదు చేశారు. శిక్షణ పూర్తి చేసుకున్నవారు కుట్టు మిషన్లు, ధ్రువపత్రాలు ఎప్పుడు ఇస్తారోనని ఎదురు చూస్తున్నారు. చదువు, అర్హతతో సంబంధం లేకుండా శిక్షణ పూర్తిచేసుకున్న మహిళకు 50 శాతం రాయితీతో ప్రభుత్వం రూ.2 లక్షల వరకు రుణాలివ్వనుందని గతంలో ప్రకటించారు.

● బీసీ కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి మాట్లాడుతూ.. కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళల జాబితా తయారు చేసి ప్రభుత్వానికి పంపించామన్నారు. కుట్టు మిషన్లు రాగానే పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

అయ్యో పాపమనుకుంటే. దాడికి తెగబడ్డారు

నెల్లూరు (నేర విభాగం): ఇద్దరు యువకులు పూటుగా మద్యం తాగారు. మత్తు తలకెక్కడంతో వాహనంపై ఎటు పోతున్నారో తెలియలేదు. వంతెన మెట్లపైకెక్కించగా పడిపోయారు. వెనుక వస్తున్న వ్యక్తి గమనించి వారిని లేపేందుకు యత్నించారు. ఆగ్రహించిన మందు బాబులు అతనిపై కత్తితో దాడికి తెగబడ్డారు. ఈఘటన నెల్లూరు నగరంలోని వెంకటేశ్వరపురం వంతెనపై బుధవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. పూటుగా మద్యం తాగిన ఇద్దరు యువకులు బైక్‌పై వెంకటేశ్వరపురం వంతెన చివర నుంచి రాంగ్ రూట్‌లో వెళుతూ.. స్పీడ్‌బ్రేకర్లను ఎక్కించే క్రమంలో బైక్ అదుపు తప్పడంతో కింద పడ్డారు. వెనుక బైక్‌పై వస్తున్న అదే ప్రాంతానికి చెందిన షేక్ బాబు వారిని గుర్తించారు. కాపాడాలని లేపే ప్రయత్నం చేయగా.. వారు అతనిపై కత్తితో దాడి చేశారు. స్థానికులు అడ్డుకోబోగా వారిని కూడా బెదిరించారు. ఈ విషయం ఎవరికైనా చెప్పినా, కేసులు పెట్టినా చంపేస్తామని బెదిరిస్తూ పరారయ్యారు. సమాచారం అందుకున్న నవాబుపేట పోలీసులు వచ్చి బాధితుడిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిందితులు జనార్దన్‌రెడ్డి కాలనీకి చెందిన వారని తేలడంతో వారి కోసం గాలిస్తున్నారు.

వివాహిత బలవన్మరణం

కావలి, న్యూస్‌టుడే: కుటుంబ కలహాల నేపథ్యంలో వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం కావలి పట్టణంలో జరిగింది. వివరాల మేరకు వైకుంఠపురానికి చెందిన దిలీప్, మునగాబత్తిన అనూష (28)దంపతులు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. దిలీప్ గుంటూరు జిల్లాలో భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నారు. నెలకోసారి ఇంటికి వచ్చి వెళుతూ పోషణ ఖర్చులన్నీ చూసుకుంటున్నారు. స్థానికంగానే ఏవైనా పనులు చేసుకోవాలంటూ ఆమె, బంధుమిత్రులు ఆయన్ను కోరుతుండేవారు. ఈక్రమంలో భార్యాభర్తల మధ్య కలహాలు వచ్చాయి. దీంతో ఎవరూ లేని సమయంలో ఆమె ఇంటిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని మృతి చెందినట్లు సమాచారం. రెండో పట్టణ ఎస్సై గౌస్‌బాషా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వివరాలు సేకరించారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: వివాహేతర సంబంధం నేపథ్యంలో ఓ వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితుడిని నెల్లూరు గ్రామీణ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు.. నగరంలోని దేవరపాలెంలో తాపీ పనులు చేసే మాచనూరు శేషయ్య (48) ఈ ఏడాది మార్చి 27న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. 31న దేవరపాలెంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఓ సంపులో మృతదేహం ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. పోలీసులు వచ్చి దర్యాప్తు నిర్వహించి శేషయ్యగా నిర్ధారించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేయగా.. అదే ప్రాంతానికి చెందిన వెంకటరమణయ్య హత్య చేసినట్లు నిర్ధారించారు. వివాహేతర సంబంధం నేపథ్యంలో శేషయ్యను గొంతు నులిమి హత్య చేసి రోడ్డు పక్కనే ఉన్న నీటి సంపులో పడేసినట్లు దర్యాప్తులో తేలడంతో అరెస్టు చేసినట్లు ఈ మేరకు ఇన్‌స్పెక్టర్ జి.వేణు తెలిపారు.

చోరీ కేసుల్లో నలుగురికి మూడేళ్ల జైలు

నెల్లూరు (లీగల్): చోరీ కేసుల్లో నేరం రుజువు కావడంతో నిందితులైన తమిళనాడుకు చెందిన ఎం.మణి, ఎం.సురేష్, మణికంఠ, తిరుపతికి చెందిన ఎస్.కుమార్‌కు మూడేళ్ల వంతున జైలుశిక్ష, ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున జరిమానా విధిస్తూ నెల్లూరు రెండో అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శారదారెడ్డి బుధవారం తీర్పు చెప్పారు. నెల్లూరు మూలాపేట ఇరుగాళమ్మ సంఘం సాయినగర్‌లో 2025 జూలై 19వ తేదీ అశ్వనీబాయ్, ఉమాకాంత్‌సింగ్ ఇంట్లో బంగారు నగలు, రూ.30 వేల నగదు చోరీ జరిగింది. అదే రోజు మనుమసిద్ధినగర్‌లోని మద్దులూరి సోమేశ్వరి ఇంట్లో రూ.10 లక్షల విలువైన బంగారు, వెండి నగలు, నగదు చోరీ చేశారు. బాధితులు చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసిన పోలీసులు తమ దర్యాప్తులో నలుగురు నిందితులు పాల్గొన్నారని గుర్తించారు. వీరిని అరెస్టు చేసిన పోలీసులు చోరీ సొత్తు స్వాధీనం చేసుకుని కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో నిందితులకు న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

(c) eenadu

కావలి
• కావలి • ఉదయగిరి • కందుకూరు

గంజాయి విక్రయాలు తగ్గుముఖం: ఐజీ

కావలి: గతంతో పోలిస్తే గంజాయి విక్రయాలు కావలి డివిజన్‌లో తగ్గుముఖం పట్టినట్లు గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. బుధవారం కావలిలో ఆయన పర్యటించారు. స్థానిక పోలీసుభవనం నుంచి డీజీపీతో జరిగిన వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఎస్పీ అజిత వేజెండ్లతో కలిసి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. క్రైం రికార్డులు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. డీఎస్పీ శ్రీధర్ సహా పలువురు సీఐలు పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

అల్లూరు: అల్లూరు మండల యూటీఎఫ్ కార్యవర్గం బుధవారం ఎన్నికైంది. జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ ఆధ్వర్యంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించగా.. అధ్యక్షుడిగా పరిటాల రవిచంద్ర, గౌరవ అధ్యక్షుడిగా శ్రీనివాసులురెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.వెంకయ్య, కోశాధికారిగా వెంకటయ్య ఇతర సభ్యులు ఎన్నికయ్యారు.

అంకితభావంతో పనిచేస్తేనే సమ సమాజ స్థాపన

కావలి: సమ సమాజ స్థాపనకు అంకితభావంతో పనిచేయాలని కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్‌రావు అన్నారు. బుధవారం న్యాయస్థాన ప్రాంగణంలో జాతీయ మానవహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవించేటప్పుడు అందరికీ స్వేచ్ఛ, హక్కులు సమానమేనన్నారు. కార్యక్రమంలో అదనపు ప్రథమశ్రేణి న్యాయమూర్తి జీ విక్రమసింహ, ప్రత్యేక మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి పరశురాం పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: కావలి పట్టణం ముసునూరులో వీధి దీపాలు వెలగడం లేదు.–శివసుందరం
సమాధానం: సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తాం. – శ్రావణ్‌కుమార్, పురపాలక కమిషనర్ – న్యూస్‌టుడే, కావలి

? కావలి పట్టణంలోని ఉత్తర జనతాపేటలో తరచుగా నీటి సరఫరాను నిలిపివేస్తున్నారు. చర్యలు తీసుకోవాలి. – షేక్ బీబీజాన్
✓ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. – శ్రావణ్‌కుమార్, కమిషనర్, – న్యూస్‌టుడే, కావలి

? మండలంలోని పెదకొండూరు నుంచి తిమ్మారెడ్డిపాలెం గ్రామానికి వెళ్లే మార్గంలో వాగు ప్రాంతంలో వంతెన నిర్మించాలి. – హజరత్
✓ ఈ విషయమై అధికారులకు నివేదిస్తాం. – రవీంద్ర, పీఆర్ ఏఈ – న్యూస్‌టుడే, కలిగిరి

? స్థానిక ఒకటో సచివాలయం వీధిలో రాత్రిళ్లు వీధి దీపాలు వెలగడం లేదు.–ధనుష్
✓ పరిశీలించి దీపాలు వెలిగేలా చూస్తాము. – నరేశ్, పంచాయతీ కార్యదర్శి. గుడ్లూరు

? కలవళ్ల గ్రామంలో శివాలయం ముందు వీధి దీపం వెలగడం లేదు. – ప్రసాదు, స్థానికుడు
✓ పరిశీలించి కొత్త దీపాన్ని ఏర్పాటు చేయిస్తాను. – వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి – న్యూస్‌టుడే, వలేటివారిపాలెం

ట్యాంకులు శిథిలం.. పొంచి ఉన్న ప్రమాదం

న్యూస్‌టుడే, లింగసముద్రం

ఆర్.ఆర్.పాలెం శిథిలావస్థకు చేరిన ట్యాంక్

మంచినీటి ట్యాంక్‌లు నిర్మించి ఏళ్లు గడిచాయి. అవికాస్త శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు కూలి ప్రమాదాలకు కారణమవుతాయే అనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. లింగసముద్రం మండలంలో 35 పైగా తాగు నీరు సరఫరా చేసే ట్యాంకులు ఉన్నాయి. వాటిలో కొన్ని నిర్మించి 30ఏళ్లు అయింది.

● అన్నేబోయినపల్లి గ్రామంలో ఉన్న తాగునీటి పథకం పాఠశాల ఆవరణలో ఉంది. తరుచూ పెచ్చులూడుతోంది. పిల్లలకు ప్రమాదం పొంచి ఉందని వారి తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. కొత్త ట్యాంక్ నిర్మాణం కోసం గతంలో నిధులు విడుదల చేశారు. అయినా నిర్మించేందుకు ఎవరూ ముందుకు రాక నిధులు నిరుపయోగంగా మారాయి.

● పెదపవని, ఆర్.ఆర్.పాలెం, మొగిలిచర్ల, చినపవని గ్రామాల్లో కూడా మరమ్మతులకు గురయ్యాయి. ఇవన్నీ జన వాసాల మధ్యలో ఉన్నాయి. వాటి స్థానంలో కొత్త వాటిని నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం
రాజశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ

కొన్ని గ్రామాల్లోని ట్యాంకులు పైభాగంలో పెచ్చులూడుతున్నాయి. వాటి వల్ల ఎలాంటి ప్రమాదం లేదు. అన్నేబోయినపల్లి ట్యాంకును పరిశీలించి ఉన్నతాధికారులకు సమస్యను నివేదిస్తాం.

ఆక్రమణలు తొలగించి.. అభివృద్ధికి బాటలు వేసి

న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

కందుకూరు పట్టణంలో ఓవీరోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా జరుగుతున్న ఆక్రమణల తొలగింపు కార్యక్రమం పట్ల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ రోడ్డులో రూ.కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాలు దశాబ్దాల తరబడి కొంతమంది తమ కబంధ హస్తాల్లో ఉంచుకున్నారు. ఇప్పటివరకు అధికారంలో ఎవరున్నా.. వీటి జోలికి వెళ్లకపోవడం గమనార్హం. కాగా కూటమి ప్రభుత్వం వచ్చాక అక్రమార్కుల చెర నుంచి విడిపించి.. ప్రధాన రోడ్లు వెడల్పుతోపాటు డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది.

దశాబ్దాల తరబడి..

కందుకూరు నుంచి సింగరాయకొండ వైపు ఓవీరోడ్డు వెళ్తుంది. 2001వ సంవత్సరంలో ఈ ప్రధాన మార్గాన్ని సీసీ రోడ్డుగా ఏర్పాటు చేశారు. దాదాపు 140 అడుగుల వెడల్పుతో ఉండాల్సిన ఈ రోడ్డు అప్పట్లోనే సబ్‌కలెక్టర్ బంగ్లా నుంచి క్లబ్‌రోడ్డు కూడలి వరకు ఇరువైపులా కబ్జాకు గురైంది. అప్పట్లో ఆక్రమణలు తొలగించకుండానే కాలువలు, సీసీ రోడ్డు ఏర్పాటు చేశారు.

రూ.నాలుగు కోట్లతో పనులు

కూటమి ప్రభుత్వం వచ్చాక పట్టణంలోని రహదారుల అభివృద్ధిపై దృష్టి సారించింది. ఇప్పటికే పామూరురోడ్డులో పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే ఓవీరోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, డివైడర్ ఏర్పాటుకు రూ.4 కోట్లతో టెండర్లు పిలిచారు. ప్రస్తుతం ఈ మార్గంలోని కోటారెడ్డి కూడలి నుంచి వాసవీనగర్ చప్టా వరకు ఇరువైపులా సుమారు 30 అడుగులు మేర కట్టడాలను తొలగించి పజేసి కాలువల నిర్మాణం చేపట్టారు. రోడ్డు విశాలంగా కనపడుతుండడంతో ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. అయితే ఇరువైపులా మరో 10 నుంచి 15 అడుగుల వరకు ఇంకా కబ్జా కోరల్లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వాటిని కూడా తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ కె.అనూష మాట్లాడుతూ కోటారెడ్డికూడలి వరకు పూర్తిగా ఆక్రమణలు తొలగించి విస్తరణ పనులు చేస్తున్నట్లు తెలిపారు.

● ఈ మార్గంలోనే పెట్రోల్‌బంకు పక్కన ఓ ప్రముఖ వ్యక్తి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఏకంగా దుకాణాలు నిర్మించి నెలకు రూ.60 వేలు చొప్పున అద్దెకిచ్చేశాడు. నియోజకవర్గంలో మాజీ ప్రజాప్రతినిధికి సన్నిహితుడు కావడంతో ఆవైపు కన్నెత్తి చూసే నాథుడే కరవయ్యారు. దాదాపు 20 ఏళ్ల పాటు ఈ తంతు సాగింది.

● సబ్‌కలెక్టర్ బంగ్లాకు సంబంధించిన కొంత స్థలాన్ని ఆక్రమించుకుని శాశ్వత నిర్మాణాలు చేసినా.. ఏ ఒక్కరూ పట్టించుకోలేదు. పట్టణంలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై గతంలో అసెంబ్లీ హౌస్‌కమిటీ ప్రశ్నించినా.. రెవెన్యూ, మున్సిపల్ అధికారుల నుంచి స్పందన కరవవడం గమనార్హం.

ఆక్రమణలు తొలగించి ఏర్పాటు చేస్తున్న పెద్దకాలువ

ప్రణాళికతో బోధిస్తే ఉత్తమ ఫలితాలు

ఉదయగిరి, న్యూస్‌టుడే: స్థానిక స్త్రీశక్తి భవనంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ 75 రోజుల ప్రణాళికపై బుధవారం ఎంఈవోలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు సమావేశం నిర్వహించారు. ఎఫ్ఎల్ఎన్ సర్వే ప్రకారం విద్యార్థుల స్థాయిలను గుర్తించి అందుకనుగుణంగా ప్రణాళికతో బోధన చేయాలన్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు డ్యూటీలు వేస్తే తప్పనిసరిగా వెళ్లాలన్నారు. 1-5 తరగతుల విద్యార్థులకు ఎఫ్ఎల్ఎన్ షెడ్యూల్స్ ప్రకారం బోధన చేస్తూ 75 రోజుల ప్రణాళికను విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లుగా ఎంపికైన ఇద్దరు ఎస్జీటీలు, ఒక స్కూల్ అసిస్టెంట్‌కు నియామక పత్రాలు అందజేశారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఈనెల 21, 22, 23 తేదీల్లో జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి విజయవంతం చేయాలని గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శివకల్పన పేర్కొన్నారు. స్థానిక పాత సామాజిక ఆరోగ్య కేంద్ర భవనంలో బుధవారం అంగన్‌వాడీ, ఆశ, వైద్య సిబ్బంది రీ ఓరియంటేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 21న మండలంలోని గ్రామాల్లో నిర్దేశించిన కేంద్రాల్లో 0-5 ఏళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలన్నారు. 22, 23 తేదీల్లో ఇంటింటా తిరిగి పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులను గుర్తించి వారికి పోలియో చుక్కలు వేయాలన్నారు.

విత్తనశుద్ధిపై అవగాహన

విత్తనాల గురించి వివరిస్తున్న కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రసాద్

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వరి సాగుకు పెరిగిపోతున్న ఖర్చులు, ధరలను దృష్టిలో ఉంచుకుని పెట్టుబడి ఖర్చులు తగ్గించుకుంటూ నికర ఆదాయం సాధించే విధానాలను రైతులకు అలవర్చుకోవాలని కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డా.జి.ప్రసాద్ సూచించారు. మాచవరంలో డ్రమ్‌సీడర్ విధానంతో నేరుగా విత్తే విధానంపై రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనశుద్ధి చేసిన తర్వాత 24 గంటలు నానబెట్టి విత్తుకోవాలని సూచించారు. దుక్కిలో ఎకరానికి ఒక కట్ట యూరియా, నాలుగు బస్తాల సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్, 25 కిలోల మ్యూరెట్‌ఆఫ్ పొటాష్ వేసుకోవాలన్నారు. 100కిలోల చీకిన పశువుల ఎరువులో కెఎస్‌బి, పిఎస్‌బి, ట్రైకోడెర్మా, సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్‌ను 500మి.లీ కలిపి దుక్కిలో వేయటం వల్ల పంటకు సారవంతమైన పోషకాలు లభిస్తాయన్నారు. ఏవో అబ్దుల్‌రహీం, శాస్త్రవేత్తలు డా.వెంకటేష్, వివేక్ కామత్, రైతులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై అధికంగా అర్జీలు

బారులుదీరిన అర్జీదారులు

వింజమూరు, న్యూస్‌టుడే: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో బుధవారం కావలి ఆర్డీవో వంశీకృష్ణ నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌కు అర్జీలు వెల్లువలా వచ్చాయి. బారులు తీరిన ప్రజలు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అర్జీలు ఇచ్చారు. భూ సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ భూముల మంజూరు కోసం, పట్టాలు ఇవ్వాలని, హద్దులు చూపాలని, దస్త్రాల్లో తప్పులు ఇలా పలు సమస్యలపై అర్జీలు ఇచ్చారన్నారు. కాలపరిమితి ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని సిబ్బందికి సూచించామన్నారు. త్వరలో మరో గ్రీవెన్స్ నిర్వహించి పరిష్కారాలపై సమీక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు హమీద్, ఎంపీడీవో కె. శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతతో నేరాలకు అడ్డుకట్ట

ఉదయగిరి, న్యూస్‌టుడే: సైబర్, ఇతర నేరాల పట్ల గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు నిత్యం అప్రమత్తంగా ఉండి ప్రజలను చైతన్యం చేయాలని సీఐ ఎన్.వెంకట్రావు పేర్కొన్నారు. స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో బుధవారం మహిళా సంరక్షణ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న వారి సమాచారాన్ని అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎస్సైలు ఇంద్రసేనారెడ్డి, ఆదిలక్ష్మి, శివకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **వరికుంటపాడు:** వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎస్సై రఘునాథ్ తెలిపారు. బుధవారం మండలంలోని భోగ్యంవారిపల్లె కూడలిలో 565 జాతీయ రహదారిపై పలువురు వాహనదారులకు అవగాహన కల్పించారు.

పర్యాటకంగా అభివృద్ధి చేయాలి

ఉదయగిరి, న్యూస్‌టుడే: శతాబ్దాల చరిత్ర ఉన్న ఉదయగిరి దుర్గాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయటంతోపాటు సందర్శకులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఉదయగిరి అభివృద్ధి ఫోరం ప్రతినిధి ఎండీ ఖాజా కోరారు. బుధవారం నెల్లూరు టూరిజం కార్యాలయంలో జిల్లా పర్యాటక అధికారి ఉషశ్రీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఉదయగిరి- దుర్గంపల్లి రోడ్డు నుంచి మెట్ల వరకు కోటను సందర్శించేందుకు ఉన్న మట్టి రోడ్డును సీసీ రోడ్డుగా మార్చేందుకు రూ. 96 లక్షలు మంజూరై తొమ్మిది నెలలు గడుస్తున్నా పనులు మొదలు కాలేదన్నారు. పర్యాటకులు కనీసం బైక్‌పై కూడా అటు వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ఉలవపాడు, న్యూస్‌టుడే: మండలంలోని విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఉప డీఈ యుగంధర్ బుధవారం తెలిపారు. మన్నేటికోట ఉపకేంద్రం నుంచి భీమవరం ఫీడరు వరకు ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

అప్రోచ్ రోడ్డు అధ్వానం

పట్టణంలోని గుండంకట్ట వీధి నుంచి వరపర్లవారిపాలెం, గుర్రంవారిపాలెం, డంపింగ్‌యార్డు, పోతురాజుమిట్ట ప్రాంతాలకు వెళ్లే ప్రారంభ కూడలిలో అప్రోచ్ రోడ్డు అధ్వానంగా ఉంది. రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

నిఘా నేత్రం.. నిస్తేజం

పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల సత్వర ఛేదన కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు కొద్ది నెలలుగా పనిచేయడం లేదు. ఎమ్మెల్యేతో పాటు దాతల సహకారంతో దాదాపు 50 కెమెరాలను పట్టణంలోని అన్ని ప్రధాన వీధులు, కూడళ్లలో ఏర్పాటు చేశారు. నిర్వహణ లేక ప్రస్తుతం దాదాపు 90 శాతం మూలన పడ్డాయి.
–న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

అంచులు కోసుకుపోయి.. గుంత ఏర్పడి

స్థానిక శివాలయం వద్ద పూరేటిపల్లి రహదారి కోసుకుపోయి గుంత ఏర్పడడంతో ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ పరిస్థితి వచ్చింది. వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. దీనికితోడు రాళ్లపాడు తాగునీటి పథకం పైపులైను దర్శనమిస్తోంది. ప్రమాదవశాత్తు వాహనాలు తగిలితే..సన్నని పైపు పగిలి నీరు వృథాగా పోయే అవకాశం ఉంది. –న్యూస్‌టుడే, గుడ్లూరు

సమస్యల వలయంలో భోగ్యంవారిపల్లి

వరికుంటపాడు, న్యూస్‌టుడే: గ్రామంలోకి అడుగుపెడితే సమస్యలే ఎదురవుతున్నాయి. కనీసం అంతర్గత రహదారులు సైతం సక్రమంగా లేవు. మట్టిరోడ్లే దర్శనమిస్తున్నాయి. తాగి నీటి చేతిపంపు ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోలేదు. ఈ పరిస్థితి వరికుంటపాడు మండలం భోగ్యంవారిపల్లిలో నెలకొంది. గ్రామంలో సుమారు 550 మంది నివసిస్తున్నారు. దారులు పిచ్చి మొక్కలతో మూసుకుపోయాయి. చినుకు పడితే రోడ్డుపై అడుగు పెట్టలేని పరిస్థితి. కనీసం సీసీరోడ్లు లేవు.

అధ్వానంగా గ్రామంలో రోడ్డు

చేతిపంపునకు హెడ్ తీసి పట్ట కప్పి ఏళ్లు అయింది. కరెంటు లేని సమయంలో, బోరుమోటారు నుంచి నీరు సరఫరా లేని సమయంలో నీళ్లు తెచ్చుకునే పరిస్థితి లేక ఇబ్బంది పడుతున్నారు. పారిశుద్ధ్యం అధ్వానంగా మారడంతో చీకటి పడితే దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. 'డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం వల్ల రోడ్లపైకి వృథా నీటిని వదిలి వేస్తున్నారు. సీసీ రోడ్లు మంజూరుకు ప్రతిపాదనలు పంపాం. విడతల వారీగా నిర్మించేలా చూస్తాం.' అని పీఆర్ ఏఈ మనోహర్ తెలిపారు. నీళ్లు పుష్కలంగా ఉండటంతో చేతిపంపునకు హెడ్ బిగించలేదని పంచాయతీ కార్యదర్శి కె.ప్రభుదాస్ తెలిపారు.

పూటుగా కొట్టారు.. పోలీసులు జరిమానా విధించారు

కావలి: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడంతోపాటు వాహనాలు నడుపుతున్న వ్యక్తులకు కావలి గ్రామీణ స్టేషన్ పోలీసులు జరిమానాలు విధించారు. బుధవారం సీఐ గుడి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న ముగ్గురిపై కేసులు నమోదు చేశారు. ఒక్కొక్కరి నుంచి రూ.10వేలు చొప్పున జరిమానాలు వేసి వసూళ్లు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న 50 మంది నుంచి రూ.500 చొప్పున జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు.

రహదారి ప్రమాదంలో లారీ చోదకుడి మృతి

గుడ్లూరు, న్యూస్‌టుడే: ముందు వెళ్తున్న లారీని వెనుకగా వచ్చిన మరో లారీ ఢీకొనడంతో చోదకుడు మృతిచెందారు. ఈ సంఘటన బుధవారం మండల పరిధిలోని మోచర్ల వద్ద జాతీయ రహదారిపై జరిగింది. ఎస్సై వెంకట్రావు వివరాల ప్రకారం చెన్నైకు చెందిన పెరుమాళ్(47) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో చెన్నైకు వెళ్తుండగా లారీ టైరు పంక్చరు కావడంతో అదుపుతప్పి ముందు వెళుతున్న లారీని వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పెరుమాళ్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న గుడ్లూరు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం కందుకూరు ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గేదె అడ్డురావడంతో ఇద్దరికి గాయాలు

దగదర్తి: ద్విచక్రవాహనంపై వెళుతూ గేదె అడ్డురావడంతో దాన్ని తప్పించబోయి ఇద్దరికి గాయాలైన ఘటన మండలంలోని లయన్స్‌నగర్ వద్ద బుధవారం జరిగింది. నెల్లూరుకు చెందిన రమణయ్య, రవికుమార్‌లు కావలివైపు నుంచి వస్తుండగా.. ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న హైవే మొబైల్ సిబ్బంది వారికి ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం నెల్లూరులోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

వలేటివారిపాలెంలో జూదరుల అరెస్ట్

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: వలేటివారిపాలెం ఎస్టీ కాలనీలో జూదం ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై మరిదినాయుడు తెలిపారు. బుధవారం తమకు అందిన సమాచారం మేరకు ఈ దాడి చేశామన్నారు. వారి వద్ద నుంచి రూ.11720 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

బిలకూటక్షేత్రం.. పరిశుభ్రంగా ఉంచుదాం

ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

బిట్రగుంట, న్యూస్‌టుడే: కొండబిట్రగుంటలోని బిలకూటక్షేత్ర పరిసరాలను పరిశుభ్రం, పచ్చదనంగా ఉంచేందుకు బుధవారం ఆర్ఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు శ్రమదానం చేపట్టారు. వారం రోజులపాటు ఈ కార్యక్రమాన్ని చేయనున్నారు. ఈ సందర్భంగా కొండ దిగువ పరిసరాల్లో చెత్తను పోగుచేసి దూరప్రాంతాలకు చేరవేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పీవీఎన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కౌలురైతులకు పెట్టుబడి సాయం అందించాలి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: కౌలు రైతులకు సైతం అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలని సీపీఐ నాయకులు బుధవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ధాన్యం, పత్తి, మొక్కజొన్న, అరటి పంటలకు కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలన్నారు. అనంతరం సబ్‌కలెక్టర్ హిమవంశీకి వినతి పత్రం అందజేశారు. నాయకులు బి.సురేష్‌బాబు, ఆనంద్‌మోహన్, దుర్గాప్రసాద్, బాలబ్రహ్మాచారి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న నాయకులు, ఉప్పుచెరువు ప్రాంత స్థానికులు

పొగాకు పంటకు.. సస్యరక్షణ చర్యలు!

లింగసముద్రం: పొగాకు పంటలో సస్యరక్షణ చర్యలు పాటించడం ద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని కందుకూరు వేలం కేంద్రం నిర్వాహణాధికారి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని వి.ఆర్.కోటలో సస్యరక్షణ, అవశేషాలు, ఎన్‌టీఆర్ఎం నిర్మూలనపై రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గ్రేడింగ్ అధికారి రాజగోపాల్ మాట్లాడుతూ అన్యపదార్థాలు లేని పంటను పండించడం ద్వారా మంచి ధర వస్తుందన్నారు. కార్యక్రమంలో సిసీంద్రి, జ్యోత్స్న, మౌష్మీన్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పనులు నాసిరకంగా చేస్తే సహించం: వైకాపా

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో జరిగే అభివృద్ధిని వైకాపా స్వాగతిస్తుందని, అభివృద్ధి పేరుతో పనులు నాసిరకంగా చేస్తే ఏమాత్రం సహించబోమని వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీఎమ్మెల్యే బుర్రామధుసూదన్ అన్నారు. పట్టణంలోని వైకాపా కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై నియోజకవర్గంలో చేపట్టిన సంతకాల సేకరణ విజయవంతమైందన్నారు.
ఉదయగిరి: మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన కోటి సంతకాల ప్రతులను ఉదయగిరిలో వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి నాయకులతో కలిసి జెండా ఊపి ప్రత్యేక వాహనంలో నెల్లూరు పంపారు.

బాలికపై కుక్కల దాడి

కావలి: పాఠశాల నుంచి ఇంటికి వస్తున్న అయిదేళ్ల చిన్నారిపై బుధవారం సాయంత్రం కుక్కలు దాడి చేశాయి. కావలి దక్షిణ జనతాపేట తొలివీధిలో కొండపల్లి అమూల్య బ్లెస్సీ అనే చిన్నారి ఇంటికి వస్తుండగా మూడు వీధి కుక్కలు గుంపుగా వచ్చి ముఖం, శరీరంపై తీవ్రంగా గాయపరిచాయి. స్థానికులు బాలికను ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. కావలి కమిషనర్ జీ శ్రావణ్ కుమార్, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ బషీర్‌లు స్పందిస్తూ కుక్కలబెడద నియంత్రించేలా కార్యాచరణ చేపడుతున్నట్లు చెప్పారు.

వృథాగా తరలిన సాగునీరు

తూము నుంచి వృథాగా పోతున్న చెరువు నీరు

ఉలవపాడు,న్యూస్‌టుడే: వీరేపల్లి చెరువు తూము తలుపులు ఒక్కసారిగా తెరుచుకోవడంతో బుధవారం నీరు వృథాగా పోయింది. స్థానిక రైతులు అందించిన వివరాల ప్రకారం.. కొందరు రైతులు పొలాలకు నీరు పెట్టేందుకు తూము షట్టర్లపైకి లేపారు. అదే సమయంలో అక్కడ ఉన్న రాళ్లు షట్టరు కింద పడటంతో అది కిందికి దిగలేదు. దీంతో నీరు వృథాగా పోయింది. సమాచారం అందుకున్న గ్రామంలోని పలువురు రైతులు, డీఈ హజరత్తయ్య, జేఈ సీతారామయ్యలు అక్కడికి చేరుకున్నారు. గడ్డిమోపులు, ఇసుక బస్తాలు, గడ్డకట్టిన సిమెంటు బస్తాలతో అడ్డుకట్ట వేశారు. నీరు బయటకు వెళ్లకుండా నిరోధించారు. నీరు కొంత తగ్గిన తర్వాత షట్టర్ల మరమ్మతులకు వీలుంటుందని డీఈ హజరత్తయ్య తెలిపారు.

రోడ్ల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

బిట్రగుంట, న్యూస్‌టుడే: చెంచులక్ష్మీపురం-విశ్వనాధరావుపేటల మధ్య ప్రమాదకరంగా తయారైన ర.భ రోడ్డును చక్కదిద్దించేందుకు కృషి చేస్తానని కావలి ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి అన్నారు. ఆయన బుధవారం బోగోలు బేతనీపేట చర్చిలో ఐతెదేపా అధ్యక్షుడు జి.సంజయ్ తల్లి స్నేహలత ఆదరణ కూటమిలో ఆయన పాల్గొన్నారు. ఆమె చిత్రపటం వద్ద పుష్పాలు ఉంచి నివాళులర్పించారు.

మృతుల కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం

జలదంకి: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే తెదేపా నాయకుడు గొట్టిపాటి ప్రసాద్ నాయుడు హత్యకు గురవటం బాధాకరమని, ఆయన కుటుంబానికి అండగా నిలుస్తామని కావలి ఎమ్మెల్యే డీవీకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం చింతలపాలెంలో ప్రసాద్ నాయుడు ఉత్తర క్రియలకు హాజరయ్యారు. **ఉదయగిరి:** సంజీవరాజుపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు సంజీవరాజు మృతి చెందడంతో భౌతికాయాన్ని మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఆయన భార్య శాంతికుమారిలు సందర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.50 వేలు ఆర్థికసాయం అందజేశారు.

ఏసీబీ దాడులంటూ ప్రచారం.. విధులకు డుమ్మా?

లింగసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలపై ఏసీబీ దాడులు చేయవచ్చనే ఊహాగానాల నేపథ్యంలో ప్రభుత్వ సిబ్బందిలో కొందరు విధులకు డుమ్మాకొట్టినట్లు బుధవారం ప్రచారం జరిగింది. దీంతో తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయాలు వెలవెలబోయాయి. కొంతమంది సిబ్బంది తమకు అనుకూలమైన వ్యక్తులను గ్రామాల్లో ఇన్‌ఫార్మర్లుగా ఏర్పాటు చేసుకుని ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తుంటే తక్షణం తెలియజేయాలంటూ కోరినట్లు సమాచారం. ఎంపీడీవో శ్రీనివాసులు స్పందిస్తూ అలాంటిది ఏమి లేదన్నారు.

ప్రచారం అదిరింది.. ఆదాయమే లేకుంది!

అనుమతుల్లేకుండా ఫ్లెక్సీ, హోర్డింగుల ఏర్పాటు

న్యూస్‌టుడే, కలిగిరి

గ్రామ పంచాయతీలకు స్థానికంగా ఆదాయం సమకూరే మార్గాలెన్నో ఉన్నా.. ఆ దిశగా పాలకవర్గాలు ముందుకు సాగడం లేదు. ప్రచార బోర్డుల ఏర్పాటుకు సంబంధించి మున్సిపాల్టీల్లో ఆదాయం సమకురుతున్నా.. గ్రామపంచాయతీలకు వచ్చేసరికి ఒక్కరూపాయి కూడా వసూలు కావడం లేదు. కళ్లముందే బోర్డులు కనిపిస్తున్నా. . మనకెందుకులే అనే విధానంలో ఎవరికివారు మిన్నకుండిపోతున్నారు. దాంతో రోడ్ల పక్కన ఎక్కడ జాగా కనిపిస్తే అక్కడ ప్రచార బోర్డులు, ఫ్లెక్సీలు విరివిగా ఏర్పాటు చేస్తున్నారు.

ప్రమాదాలు తప్పడం లేదు

ఉదయగిరి నియోజకవర్గంలో 143 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీనిలో సుమారు 3లక్షలకు పైగా జనాభా ఉంది. మండల కేంద్రాల నుంచి గ్రామాల్లోని కూడళ్ల వరకు ఎక్కడ చూసినా షాపింగ్‌మాల్స్, బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్ దుకాణాలు, హాస్పిటల్స్, వివిధ ప్రైవేటు విద్యాసంస్థలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, సినీ హీరోల అభిమానులు, రాజకీయ నాయకులు, కొన్ని రసాయనిక ఎరువుల కంపెనీల వారు ఇలా.. ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలు, బోర్డులు, భారీ హోర్డింగ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. పంచాయతీల అనుమతి తీసుకోకుండానే ఏళ్ల తరబడిగా ఈ తంతు జరుగుతోంది. కొందరైతే రహదారుల పక్కనే శాశ్వతంగా ఉండేలా కాంక్రీటు, ఇనుప కడ్డీలతో బోర్డులు వేశారు. ఇష్టానుసారంగా ఏళ్ల తరబడి ఉంచడంతో భారీవర్షాలకు, గాలులకు రాకపోకలు చేసే వారిపై పడి ప్రమాదాలు జరిగిన సంఘటనలూ ఉన్నాయి.

● దీనిపై డీఎల్పీవో వెంకటరమణ స్పందిస్తూ.. ఫ్లెక్సీలు, బోర్డుల ఏర్పాటు విషయమై పంచాయతీల కార్యదర్శులు బాధ్యతగా వ్యవహరించాలి. వారితో సమీక్ష జరుపుతాం. అనుమతి లేని వాటిపై చర్యలు తీసుకుంటాము.

కలిగిరిలో రోడ్ల పక్కన ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

నిబంధనలు ఉల్లంఘన

ఎవరైనా బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలంటే స్థానిక పంచాయతీ అనుమతి తప్పనిసరి. అవి ఏర్పాటుచేసే ప్రాంతం, కొలతలు, రోజుల ప్రకారంగా నిర్ణయించిన రుసుం చెల్లించాలి. గడువు తీరిన వెంటనే వాటిని తొలగించాలి. లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకునే అధికారం పంచాయతీ అధికారులకు ఉంది. అలాగే భవనాల మీద ఏర్పాటుచేస్తే ఆయా భవన యజమానులతోపాటు స్థానిక సంస్థల నుంచి కూడా అనుమతి తీసుకోవాలి. విద్యుత్తు స్తంభాలకు ఏర్పాటు చేస్తే ఆ శాఖ అధికారుల అనుమతి తప్పనిసరి. ఈ విధివిధానాలు ఎక్కడా అమలు కావడం లేదు. ఫలితంగా పంచాయతీల ఆదాయానికి గండి పడుతోంది.

బహిరంగ వేలం ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, అల్లూరు మండలం, నార్తుఆములూరు గ్రామ పంచాయితీ పరిధిలోని పెద్దచెరువు చేపలు పట్టుకొనే హక్కుకై 1435 ఫసలీ కాలమునకు తేది: 17–12–2025న ఉదయం 11–00 గంటలకు నార్తుఆములూరు గ్రామ పంచాయితీ కార్యాలయం నందు వేలం పాట నిర్వహించబడును. ప్రభుత్వ మద్దతు ధర రూ.1,25,000/– ఆసక్తి కలవారు డిపాజిట్ రూ. 20,000/– చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చును. షరతులకు లోబడి వేలంపాట నిర్వహించబడును. ఇతర వివరములకు కార్యాలయ పని దినములలో పంచాయితీ కార్యదర్శి వారిని సంప్రదించగలరు.

ఇట్లు: పంచాయితీ కార్యదర్శి, నార్తుఆములూరు, సెల్ నెం: 99492 25737

(c) eenadu

తిరుపతి జిల్లాలో కలిపితే అవస్థలే..

రిలే దీక్షలో నినాదాలు చేస్తున్న వికాస నాయకులు

కలువాయి, న్యూస్‌టుడే: కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లాలో కలిపితే ప్రజలకు అవస్థలు తప్పవని సీపీఐయం నాయకులు తెలిపారు. కలువాయిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు బుధవారం అంగన్‌వాడీ వర్కర్లు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. భాజపా రాష్ట్ర కార్యదర్శి సబ్బయ్య, ఎస్‌ఎస్‌ఆర్‌నాయుడు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. కలువాయిలోని ఎస్‌వీఎస్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు దీక్షలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

ఓటర్ల మ్యాపింగ్ సక్రమంగా చేయండి

సైదాపురం, న్యూస్‌టుడే: ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తిచేయాల్సిన బాధ్యత బీఎల్‌వోలపై ఉందని తహసీల్దారు సుభద్ర సూచించారు. సైదాపురం మండలంలోని బీఎల్‌వోలతో బుధవారం ఆమె సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వెంకటగిరి నియోజక వర్గం ఈఆర్‌వో ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. అనంతరం గ్రామాల వారీగా ఓటర్ల వివరాలను, కొత్తఓటర్ల చేర్పులు, తొలగింపులపై చర్చించారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి :80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య : పొదలకూరు రూరల్ పరిధిలోని రత్నగిరిలో సైడు కాలువలు లేకపోవడంతో గృహాల్లో వినియోగించే నీరు రోడ్లపైకి వస్తోంది. – పవన్, స్థానికుడు

సమాధానం : నిధులు మంజూరైతే నిర్మాణం చేపడతాం. – నరసింహారావు, ఎంపీడీవో

? ఆత్మకూరు మండలం మహిమలూరులోని బీసీ కాలనీ, పడమటి వీకెకాలనీల్లో వీధుల్లో నీరు చేరి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. – రమణారెడ్డి, మహిమలూరు

✓ మురుగు కాలువల నిర్మాణం చేపట్టి సమస్య పరిష్కరిస్తాం. – దిలీప్, ఎంపీడీవో

? మర్రిపాడు మండలం పరిధిలోని నన్దిపాడులో రోడ్డు వెంట దుకాణదారులు వ్యర్థాలు వేస్తున్నారు. –రమణయ్య, స్థానికుడు

✓ సమస్య పరిశీలించి తొలగిస్తాం. – నాగేశ్వర ప్రసాద్, ఎంపీడీవో

? సంగంలో తిరుమలనత్త ఎస్టీ కాలనీకి నెల్లూరు-ముంబయి జాతీయరహదారి నుంచి వెళ్లే మార్గం ప్రారంభంలోనే వర్షపు నీటి నిల్వతో రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా ఉంది. – ఆంజనేయులు, సంగం

✓ సమస్య పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
– నరసయ్య, పంచాయతీ కార్యదర్శి

? అనంతసాగరం మండలం లక్కరాజుపల్లిలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. విష కీటకాలు, సర్పాలతో రాత్రి వేళల్లో గ్రామస్థులు సంచరించాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. –ప్రసాద్

✓ పరిశీలించి వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. –కృష్ణకుమారి, పంచాయతీ కార్యదర్శి

? పొదలకూరు మండలం బిరదవోలు గ్రామ ప్రధాన రహదారిపై ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు ఏర్పడ్డాయి.– చంద్రశేఖర్

✓ నిధులు మంజూరైన వెంటనే మరమ్మతులు చేయిస్తాం.–శ్రీనివాసులు, ర.భ ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం వెంకన్నపాలెం పట్టపుపాలెం రోడ్డు అధ్వానంగా ఉంది. రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. –వెంకటరావు స్థానికుడు

✓ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదిక పంపించాం. అనుమతులు రాగానే పనులు చేపడతాం – రమేశ్, పీఆర్ ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం సాలిపేట వద్ద వంతెనకు ఇరువైపుల గోడలు లేవు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. – సురేష్, స్థానికుడు

✓ పరిశీలించి మరమ్మతులు చేపడతాం, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం. – నరేశ్, ర.భ ఏఈ

? పొదలకూరు రూరల్ పరిధిలోని వరదాపురం రహదారి వెంట చెత్త వేస్తున్నారు. రాకపోకల సమయంలో దుర్వాసనతో సతమతమవుతున్నాం. – లోకేశ్, స్థానికుడు

✓ సిబ్బందికి చెప్పి శుభ్రం చేయిస్తాం.
– నరసింహారావు, ఎంపీడీవో

దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

మహిళకు బ్యాటరీ సైకిల్ అందజేస్తున్న సోమిరెడ్డి

వెంకటాచలం, న్యూస్‌టుడే : దివ్యాంగుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయని సోమిరెడ్డి వెల్లడించారు. మండలంలోని దివ్యాంగులకు ప్రాంతీయ సంయుక్త కేంద్రంలో బుధవారం జరిగిన అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దివ్యాంగులకు ఉపకరణ పరికరాలు అందజేసి మాట్లాడారు. సీఆర్‌సీలో దివ్యాంగులకు అందిస్తున్న సేవలు బాగున్నాయని, దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. * మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామితో సోమిరెడ్డి అమరావతిలో సమావేశమయ్యారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ముత్తుకూరు, కొరుపల్లిలోని గురుకుల పాఠశాలతో పాటు, అన్ని వసతిగృహాలకు అదనపు భవనాల నిర్మాణం, మరమ్మతులు, వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు

కోవూరు, న్యూస్‌టుడే: రౌడీయిజం, మాదకద్రవ్యాలు, గంజాయి సంబంధిత నేరాలకు పాల్పడితే నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రౌడీషీటర్ శ్రీకాంత్ గ్యాంగ్‌తో ఉంటూ వివిధ కేసుల్లో ఉన్న పోతిరెడ్డిపాళెం చంద్రశేఖర్‌రావుకు చెందిన ఆంటి రాజాపై పీడీ యాక్టు కింద కేసు నమోదు చేసి మంగళవారం జైలుకు పంపినట్లు పేర్కొన్నారు.

ఏటా వరద ముప్పు.. ఏదీ కనువిప్పు

జాతీయ రహదారిపై నీరు నిలుస్తున్నా పట్టించుకోని అధికారులు

● ఇటీవల కురిసిన వర్షాలకు వెంకటాచలం సమీపంలోని జగనన్న కాలనీ, చెముడుగుంట సమీపంలోని పవన్ కాలనీ వద్ద జాతీయ రహదారిపైకి భారీగా వరద నీరు చేరింది. దీంతో ఆమార్గంలో వాహనాలు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. రహదారిపై భారీగా నీరు చేరడంతో చెరువులా మారిందని వాహనదారులు వాపోయారు. ఆమార్గంలో వాహనాలు నిలిపేసి... ఒకే మార్గంలో వాహనాల రాకపోకలు సాగించారు. వర్షాలు వచ్చిన ప్రతి సారి ఇక్కడ ఇదే పరిస్థితి నెలకొంది. ఇలాగే కొనసాగితే వర్షాల సమయంలో మరింత ముప్పు తప్పదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

న్యూస్‌టుడే, వెంకటాచలం

వర్షాలొస్తున్నాయంటే వెంకటాచలం, మనుబోలు మండలాల పరిధిలోని జాతీయ రహదారిపై వాహనాలను ఎక్కడిక్కడ నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. ఆ సమయంలో వరద నీరు జాతీయ రహదారిని ముంచెత్తుతోంది. వరదల సమయంలో హడావుడి చేసి తాత్కాలిక పనులు చేపడుతున్న అధికారులు శాశ్వత చర్యలు తీసుకోవడంలో మాత్రం విఫలమవుతున్నారు. ● బురాన్‌పూర్ నుంచి చెముడుగుంట వరకు ఆక్రమణలు తొలగిస్తేనే..చెముడుగుంట పంచాయతీ పవన్ కాలనీలో బురాన్‌పూర్ చెరువు వద్ద జాతీయ రహదారిపై వర్షాలకు భారీగా నీరు నిలుస్తుంది. రెండున్న దశాబ్దాల్లో గతంలో ఇక్కడ నీరు నిలిచిన దాఖలాలు లేవు. పైనుంచి వచ్చే నీరు రహదారి పక్క నుంచి కాలువల ద్వారా అవతల ఉన్న చెరువులోకి వెళ్లేది. ఇటీవల రహదారి పక్కన ఉన్న పొలాలను స్థిరాస్తి వెంచర్లుగా మార్చి ఎక్కడికక్కడ ప్రహరీలు నిర్మించడంతో కాలువలు కనుమరుగయ్యాయి. దీంతో పైనుంచి వచ్చిన నీరు కూడా రహదారిపై నిలవడంతో జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు ఆటంకంగా మారింది. ఇవన్నీ తాత్కాలికంగా చేస్తున్నారు. మళ్లీ వర్షం పడితే అదే పరిస్థితి నెలకొంటోందని వాహనదారులు, స్థానికులు వాపోతున్నారు. బుజబుజనెల్లూరు నుంచి చెముడుగుంట వరకు కాలువలు పూడ్చి చేపట్టిన నిర్మాణాలను తొలగించాలి. అలా చేయకపోవడంతో వారం రోజుల క్రితం వచ్చిన వరద నీరు రహదారిపై చేరడంతో రెండు రోజులు రాకపోకలు నిలిపేశారు.

కాలువలు పూడ్చేయడంతో...

వెంకటాచలంలో జాతీయ రహదారికి పడమర వైపున కనుపూరు చెరువు, తూర్పు వైపున పొలాలు న్నాయి. చెరువు పూర్తి స్థాయిలో నిండితే పైపుల ద్వారా పొలాల్లోకి నీరు చేరుతోంది. ప్రస్తుతం పొలాలకు సమీపంలో జగనన్న కాలనీ నిర్మించారు. ఇందుకోసం రహదారి పక్కనే ఉన్న కాలువను పూడ్చారు. కాలువ పూడ్చడంతో వర్షం పడితే నీటి ప్రవాహనికి ఆటంకం ఏర్పడి ఎక్కడికక్కడ నిలిచిపోయి జాతీయ రహదారిపై నాలుగైదు అడుగులు చేరిపోతుంది. దీంతో ఆ సమయంలో జాతీయ రహదారితో పాటు, జగనన్న కాలనీలోకి వెళ్లే పరిస్థితి లేదు. యంత్రాల సహాయంతో కాలువలు తీసి నీటిని బయటకు పంపిన తరువాత రాకపోకలు సాగించాల్సి ఉంది. ఇటీవల వర్షాలకు ఈప్రాంతంలో ఇదే పరిస్థితి నెలకొంది.

● వర్షాల సమయంలో ఈ రెండు ప్రాంతాల్లోని ప్రజలతోపాటు, రోడ్డుపై వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ఈప్రాంతాల్లో నీరు నిలవకుండా శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

నిమ్మ రైతులకు అండగా ఉంటాం

మార్కెట్‌లో నిమ్మ నాణ్యత పరిశీలిస్తున్న జేసీ

పొదలకూరు, న్యూస్‌టుడే: దిగజారుతున్న నిమ్మ ధరలతో కోతకూలీలు కూడా గిట్టుబాటు కాక ఇబ్బందులు పడుతున్న రైతులను వ్యాపారులు ఆదుకోవాలని జేసీ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పొదలకూరు నిమ్మయార్డులో రైతులు, వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. గతేడాది కిలో రూ.2500 పైగా ఉండే ధర ప్రస్తుతం రూ.1100 మాత్రమే ఉందని కిలో ధర ఎనిమిది రూపాయలకు మించక పోవడంతో గిట్టుబాటు కాక రైతులు దెబ్బతిన్నారని పలువురు జేసీ దృష్టికి తెచ్చారు. జేసీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలతో జేసీ మార్కెట్‌కు తెచ్చిన నిమ్మ కాయలు కిలో రూ.15 వంతున రెండు నెలలపాటు కొనుగోలు చేయాలని కోరారు. దేశమంతా చలి వాతావరణం ఉండడంతో డిమాండ్ లేదని వ్యాపారులు జేసీ దృష్టికి తెచ్చారు. నిమ్మ సాగులో రాణిస్తున్న పాయలు కల్పించాలని రైతులు కోరారు. జిల్లా ఉద్యానాధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. నవంబరు నుంచి వర్షాలు ఎక్కువ పడడంతో నాణ్యత తగ్గిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్‌శాఖ ఏడీ అనితాకుమారి, ఇలియాజ్, ఆనంద్, రైతులు, వ్యాపారులు పాల్గొన్నారు.

భూములు కోల్పోయిన వారిని ఆదుకోండి

తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

మనుబోలు, న్యూస్‌టుడే : పవర్‌గ్రిడ్ నిర్మాణానికి భూముల కోల్పోయిన గిరిజనులకు పరిహారం ఇప్పించాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసీ పెంచలయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పవర్‌గ్రిడ్ నిర్మాణానికి పిడూరులోని సీతారామపురం కాలనీ, లక్ష్మీ నరసింహపురం కాలనీలకు చెందిన గిరిజనులకు చెందిన భూములను తీసుకున్నారని తెలిపారు. వాటికి సంబంధించిన నష్టపరిహారం నేటికీ బాధితులకు అందలేదన్నారు. పలుమార్లు అధికారుల దృష్టి తీసుకెళ్లిన ప్రయోజనం లేదన్నారు. దస్త్రాలను పరిశీలించి న్యాయం చేస్తామని తహసీల్దారు రమాదేవి హామీ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి తిరివీధి సతీష్ చంద్ర, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రమేశ్, మహిళా అధ్యక్షురాలు ఉష తదితరులు పాల్గొన్నారు.

వరి విత్తనాల అందజేత

సంగం : తరుణవాయిలో 57 మంది రైతులకు 167 ఎకరాలకు అవసరమైన వరివిత్తనాలను వ్యవసాయ శాఖ సిబ్బంది పంపిణీ చేశారు. బుధవారం వర్షాలకు దెబ్బతినడంతో 80 శాతం రాయితీతో అందించారు. సంగం పీఏసీఎస్ అధ్యక్షులు శ్రీనివాసులుయాదవ్, వ్యవసాయాధికారి శశిధర్ హాజరయ్యారు.

జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న అధికారులు

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ఇందుకూరుపేట: మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం నాబార్డు ఆధ్వర్యంలో అరటి వ్యర్థాలతో ఉత్పత్తుల తయారీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ నాగరాజ కుమారి అన్నారు. మండల కేంద్రంలోని సంఘమిత్ర కార్యాలయంలో బుధవారం నాబార్డు ప్రతినిధులతో కలిసి మెదటి రోజు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టుగా ఇక్కడి అరటి చెట్ల వ్యర్థాలతో హ్యాండ్ బ్యాగులు, డోర్ కర్టన్లు, మ్యాట్ల తయారీపై 30 రోజుల శిక్షణ ఉంటుందన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సచివాలయానికి రావాలంటే గండం దాటాల్సిందే..

కోవూరు పట్టణంలోని చిన్నపడుగుపాడు బండారుమాన్యం సచివాలయం-3 ఎదుట మరమ్మతులు చేసేందుకు నెల రోజుల క్రితం తవ్వారు. సచివాలయానికి వెళ్లేందుకు కొంచెం దారి వదిలి గుంత తవ్వారు. ఇంత వరకు పనులు పూర్తికాలేదు. సచివాలయానికి వచ్చే వృద్ధులు, దివ్యాంగులకు అవస్థలు తప్పడం లేదు. పంచాయతీ, మండల అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు.– న్యూస్‌టుడే, కోవూరు

చెత్తకు నిప్పు.. ఆరోగ్యానికి ముప్పు

కోవూరు మండలం గంగవరంలో ప్రాథమిక పాఠశాల సమీపంలో చెత్త కుండీ వద్ద నిప్పుపెట్టడంతో పొగ దట్టంగా అల్లుకుంటోంది. సమీప గృహాలవారు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ సిబ్బంది నిప్పు పెట్టకుండా చెత్త సంపద కేంద్రాలకు తరలించాలని స్థానికులు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, కోవూరు

గృహాల మధ్య మురుగు కూపం

పొదలకూరు పట్టణ పరిధిలోని శ్రీనివాసనగర్, సంగం రోడ్డులోని పలు కాలనీల్లో ఖాళీ ప్లాట్లలో నీరు చేరి దుర్వాసన వస్తోంది. వర్షపునీరు బయటకెళ్లే మార్గం లేక సమీప గృహాలవారు దోమల బెడదతో సతమతమవుతున్నారు. విష పురుగులు సమీపంలో నివాసాలున్న ఇళ్లలోకి వస్తున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. స్థల యజమానులతో పంచాయతీ అధికారులు మాట్లాడి చర్యలు తీసుకోవాలని పలువురు విన్నవిస్తున్నారు.– న్యూస్‌టుడే, పొదలకూరు

అంధకారం

కలువాయి మండల కేంద్రంలోని సుసర్ల వీధిలో ఒక్క వీధిదీపం వెలగక పోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా రోజులుగా సమస్య ఉన్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పలు ప్రాంతాల్లో కూడా దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
–న్యూస్‌టుడే,కలువాయి

గుంతలు పూడ్చినా మళ్లీ అక్కడే..

ఆత్మకూరు-నెల్లూరుపాళెం ప్రధాన రహదారిపై పురపాలక కార్యాలయానికి సమీపంలో రోడ్డు గుంతలతో ప్రమాదకరంగా ఉంది. వీటిని తప్పించాలనే ప్రయత్నంలో వాహనాలు ఒకదానికి మరొకటి ఎదురుపడి ఢీకొంటున్నాయి. వర్షాలకు ముందు మరమ్మతులు చేసినా.. మళ్లీ అక్కడే గుంతలు ఏర్పడ్డాయి. అధికారులు స్పందించి గుంతలు పూడ్చి ప్రమాదాలు నివారించలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆత్మకూరు

తూముకు అడ్డుగా ఉన్న గోడ తొలగింపు..!

చెరువు వద్ద తొలగిస్తున్న అధికారులు

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరు చెరువు ఒకటో నెంబరు తూము నుంచి నీరు బయటకు రాకుండా గుర్తు తెలియని వ్యక్తులు అడ్డంగా గోడను కట్టారు. రెండేళ్లుగా చెరువు కింద సాగు చేయకపోవడంతో తూము గురించి ఎవరూ పట్టించుకోలేదు. అయితే ఈ ఏడాది ముందుగానే వర్షాలు కురవడంతో చెరువు నిండి కలుజు పారుతోంది. రైతులు సాగుకు సన్నహాలు చేస్తూ తూము గుండా నీరు రాకపోవడాన్ని గుర్తించి బుధవారం నీటిపారుదల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఏఈ అనిల్‌కుమార్, ఆయకట్టు రైతులతో కలిసి తూమును పరిశీలించారు. తూము షట్టరు కూడా తుప్పు పట్టి ఇరుక్కుపోయింది. నీరు వృథాగా పోకుండా చెరువు లోతట్టు ప్రాంతంలో ఇసుక బస్తాలు వేసి తూముకు అడ్డంగా నిర్మించిన గోడను తొలగిస్తామని తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

విద్యార్థులతో ఉపాధ్యాయులు

ముత్తుకూరు, న్యూస్‌టుడే: మండలంలోని బ్రహ్మదేవం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు చిలకపాటి నిహారిక, మన్నేపల్లి శ్రీ చందన్ పవన్‌లు ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన కౌశల్ క్విజ్ ఆన్‌లైన్ పోటీల్లో విజేతలుగా నిలిచి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు. 27న తిరుపతిలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొననున్నారు. బుధవారం పాఠశాలలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రధానోపాధ్యాయురాలు టాన్యా, ఉపాధ్యాయులు ఫణికుమార్ విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు.

వేరుసెనగలో సస్యరక్షణ చర్యలు కీలకం

విడవలూరు, న్యూస్‌టుడే: వేరు సెనగ, వరి పంటలలో సస్యరక్షణ, కలుపు యాజమాన్య చర్యలు కీలకమని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు విజయకుమార్, కిరణ్‌కుమార్ సూచించారు. విడవలూరు మండలం ఊటుకూరు, గాదెలదిన్నె వరి, వేరు సెనగ పంటల సాగుపై శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత, కృషి విజ్ఞాన కేంద్ర కోఆర్డినేటర్ శివజ్యోతి, ఏవో లక్ష్మీ, జడ్పీటీసీ సభ్యులు తుమ్మల లక్ష్మయ్య, వీఏఏలు పాల్గొన్నారు.

దెబ్బతిన్న నారుమడుల పరిశీలన

కొడవలూరు, న్యూస్‌టుడే: తుపానుతో దెబ్బతిన్న నారుమడులను వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త వినీత పరిశీలించారు. బుధవారం మిక్కిలింపేటలో నారుమడులను పరిశీలించారు. ఆమె వెంట ఆత్మ పీడీ మురళీ, జిల్లా వనరుల కేంద్రం సహాయసంచాలకులు రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: పరిష్కార వేదికతో ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని ఛైర్‌పర్సన్ సుప్రజ తెలిపారు. బుచ్చి పురపాలక పరిధిలోని రామచంద్రాపురంలో ప్రశాంతమ్మ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం బుధవారం నిర్వహించారు. 20వ వార్డులోని పలువురు సమస్యలు విన్నవించారు. వాటిని పరిశీలించి పరిష్కరించేలా అధికారులకు పంపుతామని వారికి హామీ ఇచ్చారు. ఎక్కడైనా సమస్యలంటే నేరుగా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మానవ హక్కులపై అవగాహన

విడవలూరు, న్యూస్‌టుడే: మానవ హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని విడవలూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుజాత పేర్కొన్నారు. మానవ హక్కుల దినోత్సవం రాజనీతి విభాగం అధ్యాపకులు ప్రియాంక బుధవారం నిర్వహించారు. ● ఫిజిక్స్ విభాగంలో నూతన ప్రవేశ పెట్టిన 'సోలార్ విద్యుత్తు' సర్టిఫికెట్ కోర్సు గురించి వివరించారు. వైస్‌ప్రిన్సిపల్ మధు,అధ్యాపకులు పాల్గొన్నారు.

రక్షణ గోడ నిర్మించాలని వినతి

కోవూరు, న్యూస్‌టుడే: కోవూరు మండల పరిధిలోని రామనాథపురంలో రామాలయం వద్ద వేగూరు కాలువకు రక్షణ గోడ నిర్మించాలని సీపీఐ ఆధ్వర్యంలో నిరసన బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ, కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లీలామోహన్ మాట్లాడుతూ ప్రతి ఏడాది వర్షాకాలంలో వేగూరు కాలువ పొంగి గ్రామంలోకి వరద వస్తోందన్నారు. ముంపునకు గురై గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరద నీరు గ్రామంలోకి రాకుండా గోడ నిర్మించాలని కోరుతూ తహసీల్దారు సుబ్బయ్యకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే భవిత

కొడవలూరు పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

కొడవలూరు, న్యూస్‌టుడే: కష్టపడి చదివితే ఉజ్వల భవిత ఉంటుందని ఎంఈవో 1, 2లు వసంతకుమారి, అంకయ్యలు తెలిపారు. పదో తరగతి విద్యార్థులు యూటీఎఫ్ రూపొందించిన మోడల్ టెస్ట్ పేపర్లను వినియోగించుకోవాలని కోరారు. కొడవలూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం అందజేశారు. యూటీఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ

వెంకటాచలం, న్యూస్‌టుడే: కసుమూరు ఉర్దూ, మోడల్ ప్రాథమిక పాఠశాలలను బుధవారం ఉర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి ఖాజామొహిద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు.. విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకునేందుకు వారితో మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులకు సూచనలు చేశారు.

ద్విచక్రవాహనం బోల్తా.. యువకుడికి తీవ్ర గాయాలు

అనంతసాగరం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో యువకుడికి తీవ్ర గాయాలైన ఘటన బుధవారం మండల పరిధిలోని గౌరవరం గ్రామ శివారులో జరిగింది. స్థానికుల వివరాల మేరకు.. మర్రిపాడు మండలం పల్లవోలుకు చెందిన వెంకటేశ్వర్లు పని నిమిత్తం అనంతసాగరం మండలం సంజీవ నగరం గ్రామానికి ద్విచక్రవాహనంపై బయల్దేరారు. గౌరవరం శివారులోకి రాగానే మలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో వెంకటేశ్వర్లు తలకు తీవ్ర గాయాలవడంతో స్థానికులు 108 ద్వారా ఆత్మకూరు వైద్యశాలకు తరలించి వైద్యసేలందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి నెల్లూరుకు తరలించారు.

విద్యుత్తు నియంత్రికలు ధ్వంసం

అనంతసాగరం, న్యూస్‌టుడే: అనంతసాగరం మండలం పరిధిలోని మంచాలపల్లిలో గుర్తు తెలియని దుండగులు రెండు విద్యుత్తు నియంత్రికలను చోరీ చేసిన ఘటన బుధవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. మంచాలపల్లి శివారులోని ప్రభుత్వ లేఅవుట్లో ఏర్పాటు చేసిన రెండు విద్యుత్తు నియంత్రికలను ధ్వంసం చేసి అందులోని కాపర్ వైర్, ఆయిల్‌ను అపహరించారు. విద్యుత్తు అధికారులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.

అక్రమాలకు తావివ్వకుండా.. సులువుగా చెల్లించేలా..!

పొదలకూరు రూరల్, కోవూరు న్యూస్‌టుడే

నియోజకవర్గాల వారీగా పంచాయతీలు	కోవూరు	సర్వేపల్లి	ఆత్మకూరు	వెంకటగిరి
	81	116	132	82

రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల్లో పారదర్శకత పాలనకు శ్రీకారం చుట్టింది. పన్ను చెల్లింపుల్లో ఎక్కడా అవినీతికి తావు లేకుండా ఉండేందుకు స్వర్ణ పంచాయతీ యాప్ తీసుకొచ్చింది. గ్రామాల్లో పన్ను చెల్లింపుదారులకు ముందుగా యాప్ ద్వారా సంక్షిప్త సమాచారం పంపిస్తారు. లబ్ధిదారులు పోర్టల్ ద్వారా నగదు చెల్లించవచ్చు. అవగాహన లేని వారు పంచాయతీ సిబ్బందిని ఆశ్రయిస్తే యాప్‌లో వివరాలు సరి చూసుకుని క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా డిజిటల్ చెల్లింపులు చేసే వెసులుబాటు ఉంది. ఇల్లు, కుళాయి పన్నులు, వ్యాపారాలకు సంబంధించిన ఫీజు తదితర వాటిని చెల్లించవచ్చు. దీనిపై అవగాహన ఉన్న వారు కార్యాలయానికి రాకుండా ఇంటి దగ్గర, దూర ప్రాంతంలో ఉన్నా చెల్లించే అవకాశం కల్పించారు.

ఇలా చేస్తే సులభతరం..

● యాప్ అందుబాటులోకి రావడంతో గ్రామీణ ప్రజలు ఇంటి నుంచే సేవలు పొందే అవకాశం మెరుగుపడింది. స్వర్ణ పంచాయత్.ఏపీపీఎల్ ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్‌కి వెళ్లి పేమెంట్ ఆప్షన్ మీద క్లిక్ చేస్తే మొత్తం ఏడు రకాల పన్నుల వివరాలు కనిపిస్తాయి. ● వాటిల్లో చెల్లించాల్సిన దానిపై క్లిక్ చేస్తే సంవత్సరం, జిల్లా, మండలం, పంచాయతీ గ్రామం వివరాలు నమోదు చేయాలి. ● అసెస్‌మెంట్ నంబరు, యజమాని పేరు చూపిస్తుంది. తరువాత పూర్తి వివరాలతో పేమెంట్ క్లిక్ ద్వారా నగదు చెల్లించవచ్చు. కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లో చెల్లింపులు జరుగతున్నాయి.● పొదలకూరు ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ. . యాప్ ద్వారా చెల్లించిన ప్రతి పైసా నేరుగా పంచాయతీ ఖాతాల్లోకి జమవుతుందన్నారు. 30 పంచాయతీల్లో క్యూఆర్ కోడ్ సౌకర్యం అందుబాటులో ఉందని, దీనిపై గ్రామల్లోని ప్రజలకు సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారన్నారు. లబ్ధిదారుడు ఎక్కడ నుంచైనా చెల్లింపులు చేయొచ్చు.ప్రతి ఒక్కరు దీనిని తమ చరవాణిలో ఇన్‌స్టాల్ చేసుకుని సులువుగా పన్నులు చెల్లించవచ్చని పేర్కొన్నారు.

వావింటపర్తిలో పన్ను చెల్లింపు రసీదును అందిస్తున్న కార్యదర్శి

చెరువుల మరమ్మతులకు నిధుల మంజూరు

సైదాపురం, న్యూస్‌టుడే: సైదాపురం మండలంలో చెరువుల బాగుకోసం రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు తెదేపా మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు తెలిపారు. మండలానికి సంబంధించి చెరువు కట్టలపై కంపచెట్ల తొలగింపు, వరవ కాలువల మరమ్మతులు, తూములు, కలుజు బాగుచేసేందుకు గాను మండలంలో 44 పనులు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు.

CHANGE OF NAME
I, **SHAIK MUNTAJ BEGUM** (Old name), Residing at D.No. 20-1a-4-200-21, Vasudha Nagar3, Opp: Stanns School, Kothuru, Nellore-524004, SPSR Nellore Dt., AP. Here by declare that I have changed my name as **SHAIK MUNTAZ BEGUM** (New name) **W/o. SHAIK JAFAR SADIK AHAMED BASHA.** here by declare that both names are one and the same person



(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

ప్రజలతో మాట్లాడుతున్న ఎస్పీ అజిత

ప్రజలతో ఎస్పీ మాటామంతీ

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: ఎస్పీ అజిత వేజెండ్ల నగర రోడ్లపై బుధవారం ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకున్నారు. మేమున్నామని భరోసా కల్పిస్తూ పర్యటించారు. ఆమెతో పాటు పోలీసు అధికారులు, ఇన్‌స్పెక్టర్లు మద్రాసు బస్టాండు నుంచి వీఆర్సీ సెంటరు వరకు, అక్కడి నుంచి తిరిగి మద్రాసు బస్టాండు వద్దకు నడుచుకుంటూ చేరుకున్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

మూలస్థానేశ్వరుడి ఆదాయం రూ.20.27 లక్షలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నగరంలోని మూలాపేట మూలస్థానేశ్వర స్వామి హుండీలను బుధవారం లెక్కించారు. దేవాదాయ శాఖ కార్యాలయ పర్యవేక్షణాధికారి శ్రీనివాసబాబు, రెవెన్యూ, పోలీసు సిబ్బంది, గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సమక్షంలో ఈ లెక్కింపు జరిగింది. ఈ ఏడాది ఏప్రిల్ 17 నుంచి డిసెంబరు 10వ తేదీ వరకు హుండీల ద్వారా రూ. 20,27,968ల నగదు, 45 గ్రాముల బంగారం, 355 గ్రాముల వెండి సమకూరింది.

మానవ హక్కులపై విద్యార్థులకు అవగాహన

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : నగరంలోని డీకే ప్రభుత్వ మహిళా కళాశాలలో మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆ కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ రమణరావు మాట్లాడారు.

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: నగరంలోని రామ్మూర్తినగర్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వీధుల్లో గుంపులుగా తిరుగుతూ ప్రజలపై దాడులు చేస్తున్నాయి. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. – నరసింహారావు

సమాధానం: కుక్కలను పట్టించేందుకు వెంటనే చర్యలు చేపడతాం.

– డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

? నగరంలోని అంబేడ్కర్ నగర్‌లో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. – అశ్వని

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం.

– డాక్టర్ కనకాద్రి, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి

– న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

సుపరిపాలన యాత్ర విజయవంతం చేయాలి

నెల్లూరు(పద్మావతి సెంటర్), న్యూస్‌టుడే: అటల్- మోదీ సుపరిపాలన యాత్ర విజయవంతం చేయాలని భాజపా జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి కోరారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు నగరంలోని అయ్యప్ప గుడి కూడలి నుంచి ప్రారంభమై వంతెన మీదుగా బి.వి. నగర్, కొండాయపాలెం, అన్నమయ్య సర్కిల్ మీదుగా ముత్తుకూరు రోడ్డులో హరనాథపురం కూడలికి చేరుకుంటుందన్నారు. అక్కడ బహిరంగ సభ జరుగుతుందన్నారు. దీనికి ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ పాల్గొంటారన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలతో మహిళలకు మేలు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: మహిళల ఆరోగ్యం మెరుగుపడాలని థైరాయిడ్, షుగర్, విటమిన్ లోపం, క్యాన్సర్, ఎనీమియా, ప్రొటీన్ లోపం తదితర 16 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మెప్మా పీడీ లీలారాణి తెలిపారు. బుధవారం నగరంలోని గాంధీనగర్, రామచంద్రపురం అర్బన్ హెల్త్ సెంటర్లలో మహిళలకు సఖి సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మెప్మా అధికారులు కాంతయ్య, జరీనా, కవిత, లక్ష్మీప్రసన్న, హైమావతి, కామాక్షయ్య, శైలజ, రూప్సి, గీత తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

క్రమబద్ధీకరణ.. ఉపయోగించుకుంటే వరం

న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ) అనధికార నిర్మాణాలు, లేఅవుట్ల క్రమబద్ధీకరణకు అవకాశమిచ్చింది. దీన్ని ఉపయోగించుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. సుమారు 40 ఏళ్ల నుంచి నిర్మించిన నిర్మాణ క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. జిల్లాలో అయిదేళ్లలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు వెలిశాయి. నగరంలో లెక్కకు మిక్కిలిగా ఉన్నాయి. అయితే క్షేత్రస్థాయిలో ప్రచారం లేకపోవడం, తెలిసినా కొందరు యజమానులు ముందుకు రాకపోవడంతో దరఖాస్తులు రావడం లేదు. 1985 జనవరి 1 నుంచి ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీ వరకు నిర్మించిన అక్రమ కట్టడాలు, అనధికార లేఅవుట్లలో ఉన్న ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలని నగరపాలకసంస్థ అధికారులు సూచిస్తున్నారు. ఈ విధానాన్ని సద్వినియోగం చేసుకుంటే అనేక రకాల ప్రయోజనాలు ఉంటాయని వివరిస్తున్నారు.

నెల్లూరు నగరం

గతంలో అనేక అక్రమ నిర్మాణాలు

క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడం, రాజకీయ పలుకుబడితో అనేక మంది అక్రమ నిర్మాణాలు చేపట్టారు. అనుమతులు, ప్లాన్లు లేకుండానే అంతస్తుపై అంతస్తు వేశారు. కొందరు తమ భూములను ప్లాట్లుగా చేసి విక్రయించారు. వీటిపై అప్పటి అధికారులు పెద్దగా దృష్టి సారించకపోవడంతో క్రయవిక్రయాలు జోరుగా సాగాయి. వీటిని కొనుగోలు చేసిన వారు ఇళ్ల నిర్మాణం చేసుకోవాలన్నా.. ప్లాటు విక్రయించాలన్నా వీలుకాక ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బీపీఎస్), ల్యాండ్ రెగ్యులరైజేషన్ (ఎల్‌ఆర్‌ఎస్) విధానం అమల్లోకి తీసుకురావడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది క్షేత్రస్థాయిలో ఇంకా సర్వే చేస్తున్నారు.

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

భవనాలు, ప్లాట్లు క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం మంచి అవకాశం కల్పించింది. ప్రజలు తమ వద్ద దస్త్రాలు, భవనం ప్లాన్, ఇతర పత్రాలు వచ్చే ఏడాది మార్చి 11వ తేదీ నాటికి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి దరఖాస్తు చేసుకోవాలి. బీపీఎస్‌కు ప్రాథమికంగా రూ.10 వేలు రుసుము దరఖాస్తుతో పాటు చెల్లించాలి.

– వైవో నందన్, కమిషనర్

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నెల్లూరు (విద్య): నగరంలోని వెంకటేశ్వరపురం సబ్ స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగిస్తున్నందున గురువారం విద్యుత్తు నిలిపేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.శ్రీధర్ బుధవారం తెలిపారు. గాంధీనగర్ గిరిజన కాలనీ, వెంకటేశ్వరపురం, జనార్దన్‌రెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు ఉండదన్నారు.

రిజర్వేషన్ల సాధనకు పార్లమెంట్ ముట్టడి

గోడపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : స్థానిక సంస్థలు, చట్టసభల్లో ఓబీసీలకు జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు కేటాయించే బిల్లును శీతాకాల సమావేశాల్లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు కోరారు. బుధవారం నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో చలో దిల్లీ కార్యక్రమం గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15, 16 తేదీల్లో దిల్లీలో జరగనున్న మహా ధర్నా, పార్లమెంట్ ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు పలమాల శ్రీహరి రావు, రాష్ట్ర నాయకులు క్రాంతికుమార్, రాష్ట్ర మహిళా కార్యదర్శి ముంగర శైలజ, నాగశయనరావు, రాము గౌడ్, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలకు నిలయంగా నగరం : సీపీఎం

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర నాయకురాలు రమాదేవి

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : గంజాయి మూకలతో నెల్లూరు హత్యలకు నిలయంగా మారిందని సీపీఎం రాష్ట్ర నాయకురాలు రమాదేవి ఆరోపించారు. బుధవారం నగరంలోని ఆర్‌టీడీ కాలనీలో గంజాయి ముఠా చేతిలో హత్యకు గురైన పెంచలయ్య సంతాప సభ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ కుటుంబాన్ని ఆదుకొని రూ. 50 లక్షలు నష్ట పరిహారం, భార్యకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు. గంజాయి ముఠాను రాజకీయ నాయకులు పెంచి పోషిస్తున్నారని, యువతను దీనికి బానిసలుగా చేస్తున్నారని ఆగ్రహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, మాదాల వెంకటేశ్వర్లు, గ్రామీణ కార్యదర్శి కొండా ప్రసాద్, మోహన్‌రావు, జి. నాగేశ్వరరావు, గోగుల శ్రీనివాసులు, జనసేన నాయకులు గనుకుల కిషోర్, షాహినాబేగం, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

రేపు డీకే కళాశాలలో జాబ్‌మేళా

నెల్లూరు (విద్య): నగరంలోని డీకే ప్రభుత్వ మహిళా కళాశాలలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆ కళాశాల జేకేసీ ఆధ్వర్యంలో జాబ్‌మేళా జరుగుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ డి. గిరి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిగ్రీ ఫైనలియర్ చదువుతున్న వారు, 2023, 24, 25 సంవత్సరాల్లో ఉత్తీర్ణులైన ఈ కళాశాల విద్యార్థినులు మాత్రమే ఇందులో పాల్గొనాలన్నారు. బయోడేటా, ధ్రువపత్రాలతో హాజరుకావాలని తెలిపారు.

గంజాయి మూకలను అణచివేస్తాం: కోటంరెడ్డి

పెంచలయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: కలిసొచ్చే రాజకీయ పార్టీలను కలుపుకొని గంజాయికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆర్‌డీటీ కాలనీలో రూ. 50 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పెంచలయ్య ఉత్తర క్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెంచలయ్య కుటుంబానికి సీపీఎంతో కలిసి అండగా ఉంటామన్నారు. గంజాయి మూకలను ఉక్కుపాదంతో అణచివేస్తామన్నారు. కార్యక్రమంలో నగర మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జి కనపర్తి గంగాధర్, తెదేపా, భాజపా, జనసేన నాయకులు అరవ శ్రీనివాసులు, యరబోలు రాజేష్, గునుకుల కిషోర్ పాల్గొన్నారు.

నిధుల మంజూరుకు వినతి: నగరంలో అంబేడ్కర్ స్టడీ సర్కిల్ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామిని తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కోరారు. బుధవారం ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి అమరావతిలో ఆయన్ను కలిశారు. పొట్టేపాలెం కలుజుపై వంతెన మంజూరు చేసినందుకు ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును కలిసి డొంక రోడ్లకు నిధులు మంజూరు చేయాలని కోరారు. పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్‌ను కలిసి ఆమంచర్లలో ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుచేయాలని విన్నవించారు.

మురుగునీరు పారేదెలా..!

నగరంలోని ముత్యాలపాలెంలో కాలువలు పూడికతో నిండిపోయాయి. ప్లాస్టిక్ కవర్లు, చెత్తాచెదారం పేరుకుపోయింది. మురుగునీరు ముందుకు కదలడం లేదు. దోమలు వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కాలువలను శుభ్రం చేయించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు (టౌన్)

పంట కాలువ కాదు.. దారే!

నగరంలోని మనుమసిద్ధినగర్‌లో వీధులు పంట కాలువలను తలపిస్తున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖాళీ స్థలాలు, వీధుల్లో చేరిన నీటితో చెరువులను తలపిస్తున్నాయి. మోకాలి లోతు నీటిలో నడిచి వెళ్లాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

ఫుట్‌పాత్ ఇలా - రాకపోకలు ఎలా?

నగరంలోని పెన్నానది వంతెనపై ఫుట్‌పాత్ అస్తవ్యస్తంగా తయారైంది. బండలు పగిలిపోయి గుంతలు పడ్డాయి. పాదచారులు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (మార్కెట్ సెంటర్)

స్తంభం ఎప్పుడు పడుతుందో!

నగరంలోని ఆర్టీసీ ప్రధాన బస్టాండ్‌లో ఓ ఇనుప స్తంభం ప్రమాదకరంగా ఉంది. దానికి తీగలు లేకపోయినా, రహదారిపై వెలుతురు పడేలా ఓ లైటు ఏర్పాటు చేశారు. అయితే ఈ స్తంభం పూర్తిగా ఒరిగిపోవడంతో దానికి ఆసరాగా ఓ రాడ్డు ఉంచారు. అనుకోకుండా అది పడితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది.

– న్యూస్‌టుడే,నెల్లూరు (మార్కెట్ సెంటర్)

ఆటో.. అటో.. ఇటో!

ఈ ఆటో చూశారా! ఇదేమిటి అయిదారు మంది పిల్లలు వెళ్లాల్సిన ఇందులో పది మంది కంటే ఎక్కువగా వెళుతున్నారని భయపడుతున్నారు కదూ! ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలు ఇలా ప్రమాదంగా వెళుతున్నారు. గుంతలతో బ్రేక్ వేస్తే కింద పడిపోయే ప్రమాదం ఉంది. – న్యూస్‌టుడే, నెల్లూరు (వేదాయపాలెం)

శివలింగం మాదిరే జగన్నాథుడి రూపం

చాగంటి కోటేశ్వరరావును సన్మానిస్తున్న నిర్వాహకులు

నెల్లూరు (మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: శివలింగం రూపం లాగే జగన్నాథస్వామికి చేతులు, కాళ్లు కనపడవని ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ఉద్బోధించారు. నగరంలోని టౌన్‌హాల్‌లో జగన్నాథ అష్టకంపై జరుగుతున్న చాగంటి ప్రవచనాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా జగన్నాథుడికి పూజలు నిర్వహించిన ఆయన శ్రీమద్భాగవతంలోని శ్రీకృష్ణ లీలలను వివరించారు. భరద్వాజ రుద్రాభిషేక సంఘం సభ్యులు చాగంటిని సత్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మొదటి రోజు టెట్

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : జిల్లాలో బుధవారం టెట్ ప్రశాంతంగా సాగింది. అభ్యర్థులు కేంద్రాలకు ముందుగా చేరుకున్నారు. నిర్వాహకులు క్షుణ్ణంగా పరిశీలించి గదుల్లోకి అనుమతించారు. జిల్లా వ్యాప్తంగా కేటాయించిన ఆరు కేంద్రాల్లో మొదటిరోజు 709 మంది హాజరుకావాల్సి ఉండగా 677 మంది పరీక్షకు వచ్చినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.బాలాజీరావు వెల్లడించారు. ఆలస్యంగా వచ్చిన వారిని అనుమతించలేదు.

మోసంపై కేసు నమోదు

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: వ్యాపారిని మోసం చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. మన్సూర్ నగర్‌కు చెందిన నజీర్‌బాషా రామలింగాపురంలో ఇంపోర్ట్, ఎక్స్‌పోర్ట్స్ బిజినెస్ కార్యాలయం నిర్వహిస్తున్నారు. డెకరేషన్ మెటీరియల్ పంపిస్తానని ఒడిశా రాష్ట్రానికి చెందిన శివబెహరా ఈ ఏడాది జూన్‌లో నజీర్‌బాషాతో ఒప్పందం చేసుకుని రూ. 23.50 లక్షలు తీసుకున్నాడు. రోజులు గడుస్తున్నా మెటీరియల్ పంపకపోగా.. ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు. దీంతో మోసపోయినట్లు గుర్తించిన ఆయన బుధవారం చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్రేమ పేరుతో దగా.. వ్యక్తి అరెస్టు

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: యువతిని ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసిన వ్యక్తిని నెల్లూరు గ్రామీణ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు.. నగరంలోని ఓ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఓ యువతిని అదే ప్రాంతానికి చెందిన అకీబ్ పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి ప్రేమించాడు. పెళ్లి చేసుకోమని యువతి నిలదీయగా ముఖం చాటేశాడు. దీంతో బాధితురాలు నెల్లూరు గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిని బుధవారం అరెస్టు చేశారు.

ఎం.I సినిమాస్: స్క్రీన్.1. అఖండ 2 (తెలుగు) 9.50 పిఎం స్క్రీన్.2. అఖండ 2(తెలుగు) 9.30 పిఎం స్క్రీన్.3. ఆంధ్రా కింగ్ తాలూకా(తెలుగు), అఖండ 2 (తెలుగు) 10.10పిఎం **స్పైస్.సినిమాస్:** స్క్రీన్.1. ఆంధ్రా కింగ్ తాలూకా (తెలుగు), అఖండ 2(తెలుగు) 10.10పిఎం స్క్రీన్.2. ధురంధర్(హిందీ), అమరకావ్యం (తెలుగు), అఖండ 2 (తెలుగు) 10.35పిఎం స్క్రీన్.3. ధురంధర్(హిందీ), అమరకావ్యం (తెలుగు), అఖండ 2 (తెలుగు) 10.25పిఎం స్క్రీన్.4. అఖండ 2(తెలుగు) 9.50పిఎం స్క్రీన్.5. అఖండ 2(తెలుగు) 9.30పిఎం **రెయిన్ సినిమా:** స్క్రీన్.1. ధురంధర్(హిందీ), అఖండ 2 (తెలుగు) స్క్రీన్.2. ధురంధర్(హిందీ), అఖండ 2 (తెలుగు) స్క్రీన్.3. ఆంధ్రా కింగ్ తాలూకా (తెలుగు), అఖండ 2 (తెలుగు)

అడ్డగోలు తవ్వకాలు.. ప్రజలకు అవస్థలు

ఛిద్రంగా తయారైన శాంతినగర్ రోడ్డు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయంటే.. ఎవరైనా సంతోషిస్తారు. ఆ పనులతో నాలుగు రోజులు ఇబ్బంది కలిగినా భరిస్తారు. అయితే ఆ ఇబ్బందులు ఏడాదంతా ఉంటే సహనం నశిస్తోంది. అందుకు నిదర్శనమే నగరంలో జరుగుతున్న కొన్ని పనులు. 365 రోజులు చేస్తున్నారు. ఒక శాఖ పని పూర్తయిన తర్వాత రోడ్డు వేయడం.. మరుసటి రోజే మరొకరు తవ్వేస్తున్నారు. దీంతో నగరవాసులు ఇబ్బందులు పడుతున్నారు.

నగరంలో 54 డివిజన్లు ఉండగా.. 10 లక్షల మంది జనాభా నివాసం ఉంటున్నారు. రూ. 1100 కోట్లతో గత పదేళ్లుగా భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పథకం పనులు జరుగుతున్నాయి. ఇవి పూర్తికాకుండానే సిమెంటు రోడ్లు నిర్మించారు. ప్రస్తుతం ఎక్కడికక్కడ పగలగొట్టి పనులు చేస్తున్నారు. మరో వైపు గ్యాస్ పైపులైను కోసం నెట్‌వర్క్ సంస్థ తమ లైన్లను భూగర్భంలో వేసేందుకు రహదారులను తవ్వేస్తోంది. నేరుగా భూగర్భంలో నుంచి కేబుళ్లను వేస్తున్నారు. నగరంలోని శాంతినగర్, వాకర్స్ రోడ్డు, బాలాజీనగర్, స్టోన్‌హౌస్‌పేట, మినీబైపాస్ రోడ్డు, వెంగళరావునగర్, జీఎన్‌టీ రోడ్డు తదితర ప్రాంతాల్లో యథేచ్ఛగా తవ్వేస్తున్నారు. ఇళ్ల ముందు తవ్వకాలతో బయటకు రావడానికి నివాసితులు అవస్థలు పడుతున్నారు. వీటితో ఏర్పడిన గోతులు నగరవాసుల సహనానికి పరీక్ష పెడుతున్నాయి. రాత్రిళ్లు వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయించాలని నగరవాసులు కోరుతున్నారు.

క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి

మాట్లాడుతున్న మెడికవర్ ఆసుపత్రి వైద్యులు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: లక్షణాలు కనబడకుండానే గుండె వ్యాధులు అభివృద్ధి చెందుతాయని మెడికవర్ సీనియర్ కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ పి. విజయ్‌కుమార్ సూచించారు. మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో పొదలకూరు కాకతీయ డిగ్రీ కళాశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, హెమటాలజీ, ఆంకాలజీ విభాగాల నిపుణుల ఉచిత కన్సల్టేషన్‌తో పాటు ఎత్తు, బరువు, జీఆర్‌బీఎస్, ఈసీజీ, పాప్‌స్మియర్ (స్త్రీలకు) తదితర పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యానికి సంబంధించి చిన్న చిన్న మార్పులనైనా సమయానికి, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీలు పరీక్షలు చేయించుకోవాలన్నారు. కన్సల్టెంట్ మెడికల్ హెమాటో ఆంకాలజిస్ట్ డాక్టర్ మౌనికారెడ్డి మాట్లాడుతూ రక్త సంబంధిత క్యాన్సర్లు, ఇతర రకాలు ప్రారంభ దశలో గుర్తిస్తే నయమవుతాయన్నారు. కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్ పి. రాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా అయ్యప్ప మండల పూజలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నగరంలోని వేదాయపాలెంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజలు వేడుకగా సాగుతున్నాయి. గురువారం స్వామికి క్షీరాభిషేకం, మహాగణపతి హోమం, పుష్పాభిషేకం, హరిహరాసనం తదితర పూజలు ఘనంగా నిర్వహించారు. ఉభయకర్తలుగా బట్టేపాటి శ్రీనివాసులురెడ్డి, స్నేహలతమ్మ దంపతులు, బట్టేపాటి రంగారెడ్డి, ఆషితమ్మ దంపతులు వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు శేషగిరిరావు, కార్యదర్శి వెంకటరత్నం, కోశాధికారి రత్నయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సీపీఐ రైతుసంఘం నాయకులు

ట్రేడ్ లైసెన్సులు వసూలు తప్పనిసరి

నెల్లూరు(నగరపాలకసంస్థ): నగరపాలకసంస్థకు చెల్లించాల్సిన ట్రేడ్ లైసెన్సు బకాయిలను తప్పనిసరిగా వసూలు చేయాలని కమిషనర్ వైవో నందన్ ఆదేశించారు. బుధవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో పారిశుద్ధ్య విభాగంతో సమావేశం నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ విధులకు సకాలంలో హాజరై వీధులను శుభ్రం చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆరోగ్యాధికారి డాక్టర్ కనకాద్రి, వెటర్నరీ అధికారి మదన్‌మోహన్, మలేరియా అధికారిణి డాక్టర్ జిజియా పాల్గొన్నారు.

మేయర్ పీఠం.. రసవత్తరం

అవిశ్వాస తీర్మానంపై తెదేపా అప్రమత్తం ● కార్పొరేటర్లు జారిపోకుండా గోవాకు తరలింపు

ఎల్‌ఆర్‌ఎస్‌కు వచ్చిన దరఖాస్తులు: 3112
బీపీఎస్: 290

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరపాలకసంస్థ రాజకీయం వేడెక్కింది. క్యాంపు రాజకీయాలకు తెర లేసింది. ఈనెల 18వ తేదీ నగర మేయర్ పొట్లూరి స్రవంతిపై అవిశ్వాస తీర్మానంపై కౌన్సిల్ సమావేశం జరగనుండడంతో రాజకీయ వేడి మొదలైంది. కార్పొరేటర్లను ఆకట్టుకొనేందుకు ప్రలోభాలకు తెరలేపారు. మేయర్‌కు తమ పార్టీకి సంబంధం లేదని వైకాపా జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రత్యక్షంగా ప్రకటించారు. వైకాపాకు చెందిన ఓ మాజీ మంత్రి తాయిలాలు ప్రకటిస్తున్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీకి 42 మంది మద్దతు ఉంది. అవిశ్వాస తీర్మానానికి తెదేపాకు అనుకూలంగా ఓటు వేయవద్దని కార్పొరేటర్ల ఇళ్ల చుట్టూ తమ అనుచరులను పంపిస్తున్నారు. తెదేపాకు మద్దతుగా ఓటు వేయకపోతే ఎన్నికల్లో కార్పొరేటర్ సీటు ఇస్తామని, రూ.20 లక్షల వరకు నగదు ఇస్తామని చెబుతున్నట్లు సమాచారం. ఎలాగైనా ఎనిమిది మంది కార్పొరేటర్ల మద్దతు కూడగడితే అవిశ్వాసం వీగిపోతుందని విశ్వప్రయత్నాలు ప్రారంభించారు. మరో వైపు తెదేపా ఒక్కో కార్పొరేటర్‌కు నగదు, డివిజన్లలో అభివృద్ధి పనులకు కోట్లలో నిధులు ఇస్తామని చెప్పినట్లు సమాచారం.

నాయకుల దృష్టికి.. : వైకాపా పెడుతున్న ప్రలోభాలను పలువురు కార్పొరేటర్లు మంత్రి నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అప్రమత్తమైన తెదేపా క్యాంపు రాజకీయాలను ప్రారంభించింది. ఈనెల 14వ తేదీన 42 మంది కార్పొరేటర్లను గోవాకు తరలించేందుకు ఏర్పాట్లుచేశారు. ఇప్పటికే విమాన టిక్కెట్లను బుక్ చేశారు. నెల్లూరు నుంచి ప్రత్యేక బస్సుల్లో చెన్నై విమానాశ్రయానికి తీసుకెళ్లి అక్కడి నుంచి శిబిరాలకు తరలించనున్నారు. ఇందుకు గోవాలో ఏర్పాట్లు చేశారు. 18న అక్కడి నుంచి నేరుగా కౌన్సిల్ సమావేశానికి తీసుకురానున్నారు. దీంతో రాజకీయం రసకందాయంగా మారింది.

రైతులను ఆదుకోవాలి: సీపీఐ

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: వరుస తుపాన్లతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి కోరారు. ఈవిషయమై రైతుసంఘం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ హిమాన్షు శుక్లాకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 వేల ఎకరాల్లో నారుమడులు, 1.15 లక్షల ఎకరాల్లో వరినాట్లు, 200 ఎకరాల్లో వేరుసెనగ దెబ్బతిన్నాయన్నారు. రైతుల అవసరాల మేరకు యూరియా లేదన్నారు. 50 శాతం సబ్సిడీతో ఎరువులు, పురుగు మందులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గంగపట్నం రమణయ్య, ఎస్కే షాన్‌వాజ్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లాలో కలిపితే అవస్థలే..

కలువాయి, న్యూస్‌టుడే: కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లాలో కలిపితే ప్రజలకు అవస్థలు తప్పవని సీఐటీయూ నాయకులు తెలిపారు. కలువాయిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు బుధవారం అంగన్‌వాడీ వర్కర్లు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్ఎస్ఆర్‌నాయుడు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. కలువాయిలోని ఎస్వీఎన్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు దీక్షలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.

వీల్‌ఛైర్ అందిస్తున్న జనసేన నాయకులు

కార్యకర్తలకు జనసైనికుల చేయూత

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: పార్టీ కోసం కష్టపడి పనిచేసి ఆపదలో ఉన్న కార్యకర్తలకు జనసైనికులు నగరంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో సాయం అందజేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు పిడుగుపడగా.. జనసేన వీర మహిళ వాణి టైలరింగ్ దుకాణం దెబ్బతినగా.. ఆమెకు రూ. 26 వేలు సాయం చేశారు. న్యూరాలజీ సమస్యతో కదల్లేని స్థితిలో ఉన్న మొహిద్దీన్‌కు వీల్‌ఛైర్ అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నూనె మల్లికార్జునయాదవ్, గునుకుల కిషోర్, ఏఎంసీ డైరెక్టర్ సురేష్ పాల్గొన్నారు.

(c) eenadu

ధర్మవరంలో నేడు వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ

మధ్యప్రదేశ్ సీఎం మోహన్‌యాదవ్ రాక

సభాస్థలిని పరిశీలిస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్ తదితరులు

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరంలో భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ ఏర్పాట్లను భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్ పరిశీలించారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కూడలి వద్ద ఏర్పాటు చేసిన వాజ్‌పేయీ కాంస్య విగ్రహాన్ని గురువారం మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఆవిష్కరించనున్నారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో బహిరంగ సభ జరగనుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, భాజపా ముఖ్య నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి శ్రేణులు పాల్గొననున్నారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మవరం నుంచి అటల్ మోదీ సుపరిపాలన యాత్ర ప్రారంభిస్తున్నామన్నారు. 2087 మంది పదోతరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తామన్నారు. మాధవ్ మాట్లాడుతూ వాజ్‌పేయీ విగ్రహావిష్కరణకు ప్రజలు తరలిరావాలన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం ప్రాంత అభివృద్ధికి పాటుపడుతున్నారని కొనియాడారు. మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు, భాజపా జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, దేవానంద్, సాకే ఓబిలేసు, జింకా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కర్ర జారితే.. ప్రాణాలకే ప్రమాదం

కదిరి మండలం బత్తలపల్లితండాలో బోరుబావి నుంచి ఓ ఫంక్షన్‌హాల్ వరకు దాదాపు అర కిలోమీటరు దూరం కర్రల సాయంతో విద్యుత్తు తీగలు లాగారు. పశువుల కాపరులు, రైతులు పొలాలకు ఈ మార్గంలోనే వెళ్తుంటారు. కొన్ని కర్రలు విరిగిపోవడం వల్ల తీగలు నేలను తాకుతున్నాయి. ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి తీగలను తొలగించాలని వారు కోరుతున్నారు. సమస్యను విద్యుత్తుశాఖ ఏఈ శ్రీనివాసనాయక్ దృష్టికి తీసుకెళ్లగా కర్రలపై ఏర్పాటు చేసిన తీగలను తొలగించి ప్రమాదానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, కదిరి పట్టణం**

మార్కెట్ యార్డు నిర్మాణం.. చదునులో మాయాజాలం

14.10 ఎకరాలకు రూ.2.85 కోట్ల వ్యయం

ఈనాడు, పుట్టపర్తి, న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం: కొన్ని నిర్మాణాలు ప్రజలకు ఉపయోగపడేవైతే.. మరికొన్ని పనులు కొందరి జేబులు నింపుకొనేందుకు పనికొస్తాయి. నల్లమాడలో నిర్మిస్తున్న పుట్టపర్తి మార్కెట్‌యార్డు పనులే ఇందుకు నిదర్శనం. ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని చదును చేయడానికే రూ. కోట్లు ఖర్చు చేశారంటే.. దీనివెనుక ఎలాంటి ప్రయోజనం ఉందో అందరికీ అర్థమవుతోంది.

నల్లమాడలో మార్కెట్‌యార్డు నిర్మిస్తున్న స్థలం, చిత్రంలో భవనం

గత వైకాపా ప్రభుత్వం పుట్టపర్తికి వ్యవసాయ మార్కెట్ యార్డును కేటాయించింది. అప్పటికే కొత్తచెరువులో ఉప వ్యవసాయ మార్కెట్ ఉండటంతో పుట్టపర్తికి సంబంధించి నల్లమాడలో నిర్మించాలని ఏఎంసీ నిర్ణయించింది. తీర్మానం మేరకు స్థల సేకరణ చేపట్టారు. అరవవాండర్లపల్లి తండా వద్ద సర్వే నంబర్లు 1363, 1364, 1365లో మొత్తం 14.10 ఎకరాలను 2020లో కేటాయించారు.

నిధులు కరిగినా.. కనిపించని ప్రయోజనం

మార్కెట్ యార్డు నిర్మాణానికి కేటాయించిన ప్రాంతంలో స్థలం చదునుకు రూ.3 కోట్లు, భవనం నిర్మాణానికి రూ.50 లక్షలు, ప్రహరీకి రూ.2.50 కోట్లతో 2021లో ప్రతిపాదనలు పంపారు. గుట్ట ప్రాంతంలో స్థలం కేటాయించడంతో చదును చేసే పనిని కడపకు చెందిన ఓ గుత్తేదారుకు అప్పగించారు. సదరు గుత్తేదారు మొస్తరుగా చదును చేసి రూ.2.85 కోట్లు బిల్లు చేసుకున్నాడు. ఎకరాకు దాదాపు రూ.20.21 లక్షలు ఖర్చు చేశారన్నమాట. చదును పేరుతో నాడు కొందరు వైకాపా నాయకులు నిధులు కొట్టేసేందుకు ఇలా చేశారనే ఆరోపణలున్నాయి.

పరిహారం ఊసేదీ?

సదరు భూమిని తమకు ప్రభుత్వం 1987లో ఇచ్చిందని, పరిహారం ఇవ్వాలని 11 మంది రైతులు 2020 నుంచి ఆందోళన చేస్తున్నారు. నేటికీ భూములు తమ పేరుమీదే ఉన్నాయని, న్యాయం చేయలేదని కోరుతున్నారు. పలుమార్లు కలెక్టరేట్‌లోనూ ఫిర్యాదులు అందించారు.

స్వాధీనం చేసుకోలేని పరిస్థితి

పనులు దక్కించుకున్న గుత్తేదారు భవన నిర్మాణ పనులను మరొకరికి సబ్ కాంట్రాక్టుకు ఇచ్చినట్లు తెలిసింది. సదరు గుత్తేదారు 2023లోనే భవన నిర్మాణం పూర్తి చేసినా.. భూమి చదును పనుల్లో జరిగిన అవకతవకలు తేలనిదే బిల్లులు ఇవ్వలేమని మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. గుట్ట వాలు ప్రాంతంలో ఉండటంతో ప్రహరీ నిర్మాణం సాధ్యం కాదని ఇంజినీర్లు తేల్చి చెప్పడంతో ప్రభుత్వం సదరు పనులూ రద్దు చేసింది. కూటమి ప్రభుత్వంలోనైనా విజిలెన్స్, రెవెన్యూ అధికారులు స్పందించి అవకతవకలు తేల్చి రైతులకు పరిహారం చెల్లించాల్సిన అవసరం ఉంది.

విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశాం

- నరసింహామూర్తి, జిల్లా మార్కెటింగ్‌శాఖ ఏడీ

భూమి చదును వ్యవహారంపై ఈ ఏడాది ఏప్రిల్ 24న విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశాం. మరోసారి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం. వారి ఆదేశాల మేరకు భవనం స్వాధీనం చేసుకుంటాం. రైతుల పరిహారం విషయం రెవెన్యూశాఖ పరిధిలో ఉంది.

అంగన్‌వాడీలకు తీపికబురు

ఉమ్మడి జిల్లాకు 5354 కొత్త సెల్‌ఫోన్లు

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఎప్పటి నుంచో నిరీక్షిస్తున్న అంగన్‌వాడీలకు కొత్త స్మార్ట్ ఫోన్లు ఉమ్మడి అనంత జిల్లాకు చేరాయి. రెండు జిల్లాలకు కలిపి 5354 మొబైళ్లు వచ్చాయి. సామ్‌సంగ్ కంపెనీకి చెందిన ఏజెన్సీ నుంచి నేరుగా క్షేత్ర స్థాయిలోని ఐసీడీఎస్ ప్రాజెక్టులకు సరఫరా అయ్యాయి. రెండు మూడు రోజుల్లో అంగన్‌వాడీ కార్యకర్తలకు పంపిణీ చేసే ప్రక్రియ మొదలు కానుంది. ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త, సూపర్‌వైజర్, బ్లాక్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ (బీపీసీ)లకు సెల్‌ఫోన్లను ఇవ్వనున్నారు. అనంత జిల్లాకు 2,404, శ్రీసత్యసాయి జిల్లాకు 2,950 ప్రకారం చేరాయి.

5జి నెట్‌వర్క్‌తో..

అంగన్‌వాడీలు ప్రతి రోజూ బాల సంజీవని, పోషణ్ ట్రాకర్, మాతృవందన యోజన.. తదితర యాప్‌ల ఆధారంగా విధులు నిర్వర్తించాలి. పిల్లల పోషణ, బరువు, ఎత్తు కొలతలు.. వంటి వాటిని నమోదు చేయాలి. స్మార్ట్ ఫోన్ లేనిదే పని జరగని పరిస్థితి ఉంది. గత వైకాపా ప్రభుత్వం ఇదే కంపెనీ మొబైళ్లు ఇచ్చినా పట్టుమని ఆరు నెలలు పని చేయలేదు. 2జీ ఫోన్లను ఇవ్వడంతో సమస్యలు తలెత్తాయి. దీంతో నాలుగేళ్లుగా నానా అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం 64 జీబీ మెమరీ కార్డు, 5జి నెట్‌వర్క్ కలిగిన స్మార్ట్‌ఫోన్లను ఇవ్వనున్నారు.

దేవాదాయ శాఖలో ఇంటి దొంగలు

కఠిన చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు విఫలం

ఈనాడు, అనంతపురం: కంచే చేను మేసిన చందంగా ఆలయాలను పరిరక్షించాల్సిన దేవాదాయశాఖలోని కొందరు అధికారులు, సిబ్బందే అక్రమాలకు తెగపడుతున్నారు. నిస్సిగ్గుగా చోరీలకు పాల్పడుతూ సదరు శాఖకు తలవొంపులు తీసుకొస్తున్నారు. ఉన్నతాధికారుల ఉదాసీనత, నిర్లక్ష్యం కారణంగానే కిందిస్థాయి సిబ్బంది రెచ్చిపోతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఉమ్మడి అనంత జిల్లాలోని ప్రముఖ ఆలయాల్లో ఇటీవల జరిగిన ఘటనలే ఇందుకు నిదర్శనం. ఆలయాన్ని కాపాడాల్సిన భద్రత అధికారే హుండీని దోచేయడం.. ఈవో స్థాయి అధికారే దొంగతనానికి పాల్పడటం వంటి ఘటనలు దేవాదాయశాఖకు మాయని మచ్చగా మిగిలిపోతున్నాయి. తాము దేవుడికి విరాళంగా ఇచ్చిన సొమ్ము, ఆభరణాలు భద్రంగా ఉంటాయనే నమ్మకం భక్తుల్లో రోజురోజుకు సన్నగిల్లుతోంది.

ఉరవకొండ కేంద్రంగా ఉన్న గవి మఠానికి కర్ణాటకలోని తుమకూరులో వాణిజ్య భవన సముదాయం ఉంది. కొన్నేళ్లుగా అద్దె సొమ్మును మఠం ఖాతాలో జమ చేయడం లేదు. చర్యలు తీసుకోవాలని మూడేళ్లుగా ఆర్‌జేసీ స్థాయి అధికారి ఆదేశాలిస్తున్నా ఇక్కడి అధికారుల్లో స్పందన లేదు. అక్రమార్కులతో కుమ్మక్కయ్యారనే ఆరోపణలకు బలం చేకూర్చేలా అధికారుల తీరు ఉండటం గమనార్హం.

గతేడాది డిసెంబరులో ఓ భక్తురాలు తన నగలన్నింటినీ మూటకట్టి పెన్నహోబిలం ఆలయ హుండీలో వేశారు. ఈ ఏడాది మార్చిలో హుండీలో కానుకలు లెక్కిస్తుండగా నగల మూట మాయమైనట్లుగా పూజారి గుర్తించారు. విషయం బయటకు పొక్కడంతో దొంగిలించిన బంగారు మూటను మళ్లీ హుండీలో వేశారు. ఇంత జరిగినా ఆలయ ఈవో ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం. 50 రోజుల తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇప్పటివరకు సమగ్ర విచారణ చేయకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

2023, సెప్టెంబరులో కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయంలో చీఫ్ సెక్యూరిటీ అధికారే హుండీలో నగదు దోచుకోవడం కలకలం రేపింది. భద్రతా అధికారిగా ఉన్న కృష్ణారెడ్డి సుమారు 8 సార్లు హుండీలో దొంగతనం చేసినట్లు సీసీ కెమెరాల్లో రికార్డయింది. చోరీ జరిగిన వెంటనే సీసీ టీవీలు పరిశీలించకపోవడం, నిందితుడు పారిపోయేందుకు అవకాశం ఇవ్వడంపై ఇప్పటికీ స్పష్టత లేదు.

కదిరి గ్రామీణం పరిధిలోని గంగమ్మ ఆలయంలో ఏకంగా ఈవో మురళీకృష్ణ అమ్మవారి నగలను కాజేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. గుడిలో 5 కిలోల వెండి, చీరలు, విలువైన వస్తువులను తీసుకెళుతుండగా భక్తులు పట్టుకున్నారు.

అక్రమాలపై ఉదాసీనత

పలుచోట్ల ఈవోల కనుసన్నల్లోనే అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతోపాటు రాజకీయ సిఫార్సులతో ఆలయాల్లో తిష్టవేసిన కొందరు కిందిస్థాయి సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వారి అవినీతిపై చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులు సైతం వెనకాడుతున్నారు. పలుచోట్ల ఈవోలు వారితో చేతులు కలిపి అందినకాడికి దేవుడి సొమ్మును దోచుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఇటీవల జరిగిన ఘటనల్లో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొక్కుబడిగా కేసులు నమోదు చేసి పూర్తిస్థాయిలో విచారించకుండానే చేతులు దులుపుకొంటున్నారు.

సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక లోపం

గార్లదిన్నె స్టేషన్‌లో ఆగిన కుర్లా ఎక్స్‌ప్రెస్

అనంతపురం(రైల్వే), న్యూస్‌టుడే: సిగ్నలింగ్ వ్యవస్థలో తలెత్తిన సాంకేతిక లోపంతో కుర్లా ఎక్స్‌ప్రెస్ రైలు గార్లదిన్నె సమీపంలో బుధవారం మధ్యాహ్నం ఆగిపోయింది. 2 గంటలకు గార్లదిన్నె స్టేషన్ సమీపానికి చేరుకున్న రైలు ఎదురుగా స్తంభంపై ఎరుపు, ఆకుపచ్చ రెండు రంగుల లైట్లు వెలుగుతుండటంతో లోకో డ్రైవర్ రైలును ఆపేశాడు. సాధారణంగా ఆకుపచ్చ రంగు లైటు వెలిగితే రైలును ముందుకు నడపాలని సంకేతం. ఎరుపు రంగు లైటు వెలిగితే ఆపాలని సంకేతం. కానీ గార్లదిన్నె సమీపంలో సిగ్నల్ వ్యవస్థ సరిగా పని చేయకపోవడంతో రెండు రంగుల లైట్లు వెలిగాయి. దీంతో రైలు వెళ్లాలా? లేక ఆపాలా? అనే సందేహం రావడంతో లోకోపైలెట్ ఆపేశాడు. సుమారు 20 నిమిషాల తర్వాత సిగ్నల్‌ను సరి చేసిన తర్వాత రైలును అనంతపురానికి పంపాడు. ఈ రైలు లోక్‌మాన్యతిలక్ నుంచి కోయంబత్తూరుకు వెళుతుండగా (11013) ఈ ఘటన చోటు చేసుకుంది. భద్రతా విభాగంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇలాంటి పొరపాట్లు జరుగుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు.

నకిలీ బంగారంతో బ్యాంకుల్లో రుణానికి యత్నం

నిందితులపై కేసులు నమోదు

గోరంట్ల, ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: గోరంట్ల, ఓబుళదేవరచెరువులోని ఎస్‌బీఐ శాఖల్లో మంగళవారం నకిలీ బంగారంతో బ్యాంకు సిబ్బందిని మోసగించి రుణం పొందడానికి యత్నించిన సంఘటనలపై రెండుచోట్లా వేర్వేరుగా కేసులు నమోదు చేసినట్లు ఎస్సైలు మల్లికార్జునరెడ్డి, రామచంద్ర తెలిపారు. గోరంట్ల బ్యాంకు సహాయ మేనేజరు ఫిర్యాదుతో బెంగళూరు యలహంకకు చెందిన శంకర, నంజుండప్పతో పాటు గోరంట్లకు చెందిన శంకర అనే నిందితులపై కేసు నమోదైంది. ఓబుళదేవరచెరువు బ్యాంకు మేనేజర్ ఏసుదాసు ఫిర్యాదుతో నలుగురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

రామగిరి ఎంపీపీ ఉపఎన్నిక నేడే

రామగిరి, న్యూస్‌టుడే : ప్రతిష్ఠాత్మకంగా మారిన రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికలను నిర్వహించడానికి అధికారులు సర్వం సిద్ధం చేశారు. గురువారం జరగనున్న ఎంపీపీ ఉప ఎన్నికలకు రామగిరి మండల పరిషత్ సమావేశ భవనంలో ఏర్పాట్లు చేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహణకు చర్యలు చేపట్టారు. కొంతకాలంగా రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికలు ఉమ్మడి జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. తరచూ నోటిఫికేషన్ విడుదల కావడం వాయిదా పడటంతో అందరి దృష్టి రామగిరి వైపు మళ్లింది. ఈ నేపథ్యంలో గురువారం జరగనున్న ఎంపీపీ ఉప ఎన్నికలపై ప్రజలు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. కుంటిమద్ది వైకాపా ఎంపీటీసీ సభ్యురాలు కప్పల సాయిలీల ఇప్పటికే తెదేపాలో చేరుతున్నట్లు ప్రకటించడంతో ఎన్నికలపై ఇంకా ఆసక్తి పెరిగింది. ఎంపీపీ మహిళా రిజర్వేషన్ కావడంతో ముగ్గురు సభ్యులున్న ఎంపీపీని ఎన్నుకోవడానికి నిబంధనలు సడలించడంతో తెదేపా మద్దతు ఎంపీటీసీల బలం నలుగురికి చేరింది. వైకాపా రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు వెల్లడించిన విషయం తెలిసిందే. గురువారం నిర్వహించనున్న ఉప ఎంపీపీ ఎన్నికల్లో నసనకోట, మాదాపురం, పేరూరు-1, కుంటిమద్ది ఎంపీటీసీలు హాజరై తెదేపా మద్దతుతో కుంటిమద్ది ఎంపీటీసీ సభ్యురాలు కప్పల సాయిలీల ఎంపీపీ ఏకగ్రీవంగా అయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఏది ఏమైనా రామగిరి ఎంపీపీ ఎన్నికలకు గురువారంతో తెరపడనుంది. గురువారం ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించి, అనంతపురం ఎంపీపీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ-బస్సులు వచ్చేస్తున్నాయ్!

డీజిల్ వాహనాలకు కాలం చెల్లినట్లే..

అనంతపురం డిపోలో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే ప్రాంతం

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే : ఆర్టీసీలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టనున్నారు. ప్రయోగాత్మకంగా ఇంధన కొరతను అధిగమించడానికి ఈ-బస్సులను తీసుకురానున్నారు. రాబోయే రోజుల్లో రహదారులపై ఈ-బస్సులు రయ్ రయ్ అంటూ సేవలు అందివ్వనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన జిల్లాలకు మాత్రమే ఈ-బస్సులను మొదట అందజేస్తారు. ఆతర్వాత దశలవారీగా ఇతర అత్యవసరం అయిన డిపోలకు స్క్రాబ్ అయిన వాటి స్థానంలో కొత్తవి అందజేస్తారు. ఉమ్మడి అనంతపురం ప్రాతిపదికన పరిగణనలోకి తీసుకొని మొదట అనంతపురానికి మాత్రమే ఇవ్వాలని నిర్ణయించారు.

అనంత డిపోలో ఛార్జింగ్ స్టేషన్లు

ఈ-బస్సులు ఉంచడానికి నిబంధనల ప్రకారం కనీసం ఎకరా స్థలం ఉండాలి. అనంతపురం డిపోలో స్థలం ఉన్నా కూడా ఇప్పటికే షెడ్లు ఏర్పాటు చేశారు. ఈక్రమంలో కొంత స్థలం తక్కువ అయ్యే అవకాశం ఉండటంతో ప్రస్తుతం తర్జన భర్జన పడుతున్నారు. ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. డిపోలో ఖాళీగా ఉన్న ప్రదేశంలో ప్రహరీ చుట్టూ ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంది. అయితే కొంత స్థలం తక్కువ వస్తుంటంతో ఏమి చేయాలని తర్జన భర్జన పడుతున్నారు. ★ ఆర్‌ఎం కార్యాలయం సమీపంలో ఖాళీ ప్రదేశం ఉన్నా అక్కడ ఏర్పాటు చేయడానికి రక్షణ ఉండదన్న యోచనలో ఉన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రధాన కేంద్రాలకు రూట్లు అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలోని అన్ని ప్రధాన కేంద్రాలకు ఈ-బస్సులను అనంతపురం డిపో కేంద్రంగా రూట్లు ఏర్పాటు చేయబోతున్నారు.

డిపో : అనంతపురం
రానున్న ఈ-బస్సులు : 50
ప్రస్తుతం ఉన్న బస్సులు : 104

ఏయే మార్గాల్లో తిప్పుతారంటే?

అనంతపురం పరిధిలోని తాడిపత్రి, గుంతకల్లు, గుత్తి, ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం, శ్రీసత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, హిందూపురం ప్రాంతాలకు ఈ-బస్సులు వెళ్లే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

అత్యవసరం ఉన్న డిపోలకు సర్దుబాటు

అనంతపురం జిల్లాలోని అన్ని డిపోల్లో 15 ఏళ్లు దాటిన ఆర్టీసీ బస్సులను తుక్కుకు పంపనున్నారు. అనంతపురం డిపోలో ఇటీవలే నాలుగు బస్సులను తుక్కుకు పంపారు. ఏప్రిల్, మే నెలల్లో మరో 3 బస్సులకు 15 ఏళ్లు పూర్తవుతాయి. ఆలోగా ఈ-బస్సులు వచ్చే అవకాశం ఉంది. గడువు ముగిసిన బస్సులను వినియోగించకుండా ఉంటారో ఆ డిపోలకు అనంతపురంలో మిగులులో ఉన్న డీజిల్ బస్సులను ఆయా ప్రాంతాలకు సర్దుబాటు చేస్తారు.

రాబోయేది అనంతపురానికి మాత్రమే..

-శ్రీలక్ష్మి, జిల్లా ప్రజారవాణా అధికారిణి

రాబోయే రోజుల్లో ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే కొత్తవి రాబోతున్నాయి. గడువు ముగిసిన డీజిల్ బస్సులు ఉండవు. అనంతపురానికి మాత్రమే ఈ-బస్సులు రాబోతున్నాయి. ఇంకా విధి విధానాలు రావాల్సి ఉంది.

నీట్‌గా చెబుతున్నారు

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రత్యేక తరగతులు

ధర్మవరం పట్టణం, తాడిమర్రి, న్యూస్‌టుడే: ఎంసెట్, జేఈఈ, నీట్ కోచింగ్ విధానమంతా కార్పొరేట్ కళాశాలలకే పరిమితం. వాటిల్లో ర్యాంకులు సాధించేందుకు ఆ కళాశాలల్లో ఏడాదిపాటు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తుంటారు. ఈ పరీక్ష ఫలితాల్లో 98 శాతం ప్రైవేట్ కళాశాలల విద్యార్థులే అర్హత సాధిస్తారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు అరకొరగా ఎంసెట్‌లో ర్యాంకులు పొంది ఇంజినీరింగ్ విభాగంలో చేరుతుంటారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ విద్యా వ్యవస్థలపై ప్రత్యేక దృష్టిసారించింది. ఎంసెట్, నీట్, జేఈఈ పరీక్షల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించేందుకు శిక్షణ తరగతులు నిర్వహిస్తోంది.

రాష్ట్ర విద్యాశాఖ టైమ్‌టేబుల్ అమలు చేస్తోంది. అవసరమైన మేరకు ఆన్‌లైన్ బోధన కూడా అందుబాటులోకి తెచ్చింది. ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ఎంసెట్, జేఈఈ, నీట్ పుస్తకాలు పంపిణీ చేసింది. గతంలో ప్రాక్టికల్స్‌కు సంబంధించిన రికార్డు పుస్తకాలను విద్యార్థులే కొనుగోలు చేసుకునేవారు. వారిపై ఆర్థిక భారం పడేది. రాష్ట్ర ప్రభుత్వం ఈ పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందజేసింది.

జిల్లా: శ్రీసత్యసాయి
ప్రభుత్వ జూనియర్ కళాశాలలు: 21
ఎంపీసీ విద్యార్థులు : 579
బైపీసీ విద్యార్థులు : 495

తాడిమర్రి కళాశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రిన్సిపల్ మధుసూదన్

ర్యాంకులు సాధించేలా శిక్షణ ఇస్తున్నాం

- చెన్నకేశవ పసాద్, జిల్లా ఇంటర్మీడియట్ వృత్తి విద్యాధికారి

ఎంసెట్, జేఈఈ, నీట్‌లో చేరాలంటే ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు చాలా కష్టంగా ఉండేది. ప్రభుత్వమే జూనియర్ కళాశాలల్లో వీటిపై ప్రత్యేకంగా శిక్షణ ఇప్పిస్తూ.. తరగతులు నిర్వహిస్తోంది. విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించేలా అధ్యాపకులు బోధన సాగిస్తున్నారు.

మరొకరికి 'స్క్రబ్ టైఫస్' పాజిటివ్

జిల్లా సచివాలయం: 'స్క్రబ్ టైఫస్' మహమ్మారి క్రమేణా అలజడి రేపుతోంది. ఇన్నాళ్లూ జ్వర ప్రభావం లేదని భావించారు. రెండు రోజులుగా బాధితుల సంఖ్య తెరపైకి వస్తోంది. మొన్న ఇద్దరు బాలికలకు స్క్రబ్ టైఫస్ జ్వరం సోకినట్లు నిర్ధారణ అయింది. తాజాగా.. మరొకరికి పాజిటివ్ తేలింది. హిందూపురం మండలం కిరికెర గ్రామానికి చెందిన మహిళకు ఈ జ్వరం సోకినట్లు నిర్ధారించారు. ప్రస్తుతం అనంతపురం సర్వజన ఆస్పత్రి ఐసీయూలో ఆమె చికిత్స పొందుతున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి దాకా 102 మంది అనుమానితుల నుంచి రక్తనమూనాలను పరీక్షించారు. వారిలో ఆరుగురికి పాజిటివ్ ఉన్నట్లు తేలింది. ఇప్పటి దాకా రాప్తాడు, అనంత నగరం, గుమ్మఘట్ట, ముదిగుబ్బ, హిందూపురం ప్రాంతాల నుంచి పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి.

టెట్‌కు 866 మంది హాజరు

అనంతపురం విద్య: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)లు బుధవారం ఆరంభమయ్యాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 7 కేంద్రాల్లో జరిగాయి, మొదటి రోజు 866 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 940 మందిని కేటాయించగా 74 మంది గైర్హాజరయ్యారు. అనంతలక్ష్మి, గేట్స్, సీవీ రామన్, ఎస్ఆర్ఐటీ, ఎస్వీఐటీ, నేషనల్ చర్చ్, తాడిపత్రి ఇంజినీరింగ్ కళాశాలల్లో పరీక్షలు నిర్వహించారు. ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలు పరీక్షలు జరిగాయి. రెండు విడతల్లో కలిపి 92.13 శాతం హాజరయ్యారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల రహదారులు బాగుపడనున్నాయి. అధ్వానంగా మారిన రోడ్లకు మోక్షం కలుగనుంది. జిల్లా వ్యాప్తంగా 205 కిలోమీటర్లకు పైగా రహదారులను అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం రూ.106.85 కోట్లు మంజూరు చేసింది. సిమెంటు, తారు రోడ్లకు మరమ్మతులతో పాటు సింగిల్ బీటీగా అభివృద్ధి చేయనున్నారు. నిర్మాణంలో నూతన పరిజ్ఞానం వినియోగించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. దెబ్బతిన్న రహదారులను జియో పోర్టల్ ద్వారా గుర్తించి అభివృద్ధికి ఎంపిక చేశామని, త్వరలోనే టెండర్లు నిర్వహించి పనులు చేపట్టనున్నట్లు పంచాయతీరాజ్ శాఖ ఈఈ మురళీ తెలిపారు. అత్యధికంగా పుట్టపర్తి నియోజవర్గానికి 19 పనులకుగాను 72.297 కిలోమీటర్ల మేరకు రూ.33.83 కోట్లు కేటాయించారు.

నియోజకవర్గాల వారీగా ఇలా..

నియోజకవర్గం	పనులు	కిలోమీటర్లు	వ్యయం (రూ.కోట్లలో)
ధర్మవరం	08	27.981	19.08
హిందూపురం	07	18.49	9.26
కదిరి	02	24.95	11.28
మడకశిర	06	22.614	10.96
పెనుకొండ	10	37.769	20.94
పుట్టపర్తి	19	72.297	33.83
రాప్తాడు	02	1.335	రూ.0.78 లక్షలు

(c) eenadu

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు(గురువారం) ఉదయం 10 గంటలకు శ్రీవారికి ఆర్జిత కల్యాణం. 6 గంటలకు సాధారణ దర్శనం. 7 నుంచి తొమ్మిది గంటల మధ్య స్వర్ణకవచ, అభిషేక పూజలు ఉంటాయి. తర్వాత 9 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8.30 వరకు భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుంది.

నేడు సీపీఐ వందేళ్ల సంబరం

ఆజాద్‌నగర్ (అనంతపురం),న్యూస్‌టుడే: అనంతపురం జిల్లా కేంద్రంలో గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) వందేళ్ల వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించనున్నాయి. నగరంలోని లలిత కళా పరిషత్ వేడుకలకు వేదిక కానుంది. ఈ వేడుకల్లో పాల్గొనడానికి జాతీయ అగ్రనాయకులతో పాటు రాష్ట్ర నాయకులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీష్ బుధవారం నగరంలోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అనంతపురం జిల్లా సమితి ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో సమాజ మార్పునకు కృషి చేసిన యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మానం చేస్తామన్నారు. వేడుకలకు కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు.

అధిక లాభాలంటూ.. అమాంతం దోపిడీ!

సైబర్ నేరగాళ్ల వలలో పలువురు విలవిల

▶ అనంత నగరానికి చెందిన ఓ ప్రైవేటు ఉద్యోగికి ఇటీవల స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల కోసం చూస్తుండగా.. ఫేస్‌బుక్‌లో ఏ4 ఆనంద్ రాఠీ స్టాక్ గ్రూప్ అని కనపడింది. అందులో చేరాడు. మోసగాళ్లు బ్లాక్ ట్రేడింగ్‌లో మార్గనిర్దేశం చేసి, లాభాలు వస్తాయని నమ్మబలికారు.' ఫుజియామా పవర్ సిస్టమ్స్'లో పెట్టుబడి పెట్టాలంటూ ప్రోత్సహించారు. తొలుత రూ.10 లక్షలు పంపమని అడిగారు. రెండు గంటల తర్వాత రూ.3 లక్షలు లాభాలు పొందారనీ... డ్రా చేసుకోవడానికి మరో రూ.7.8 లక్షలు పంపమని డిమాండ్ చేశారు. దీంతో మోసపోయానని గుర్తించిన బాధితుడు బ్యాంకు ఖాతాను పరిశీలించగా మొత్తం నగదు కాజేశారు.

▶ నగరానికి చెందిన ఓ ఉద్యోగి విధుల్లో ఉండగా వాట్సప్‌కు 'పీఎం కిసాన్' పేరుతో 'ఏపీకే' ఫైల్ వచ్చింది. దాన్ని క్లిక్ చేశాడు. కాసేపటికి తన బ్యాంకు ఖాతా హ్యాక్ అయినట్లు గుర్తించాడు. అప్పటికే రూ. 18 వేలు తన ఖాతా నుంచి మరో ఖాతాకు బదిలీ అయింది.

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే : కష్టపడి సంపాదించిన డబ్బును ఒక్క క్లిక్‌తో సైబర్ మోసగాళ్ల పాలవుతోంది. ఇటీవల ఇన్వెస్టుమెంటు ఫ్రాడ్, ఏపీకే ఫైళ్ల మోసాలు అధికంగా జరుగుతున్నాయి. వాట్సప్ ద్వారా వచ్చే ఎస్బీఐ రివార్డ్సు, పీఎం కిసాన్ సబ్సిడీలే కాకుండా ప్రభుత్వ లేదా బ్యాంకింగ్ ఆఫర్ల పేరిట వచ్చే ఏపీకే ఫైల్స్‌పై క్లిక్ చేయడం చాలా ప్రమాదకరం. అలా చేయడం వల్ల ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా వ్యక్తిగత సమాచారం హ్యాకర్ల చేతికి వెళ్లే అవకాశం ఉంది.

● హ్యాకర్లు తయారు చేసిన ఏపీకే ఫైళ్లలో మాల్‌వేర్ లేదా స్పైవేర్‌లు ఉంటాయి. ఇన్‌స్టాల్ చేసిన వెంటనే ఫోన్‌లో ఉన్న ఎస్ఎంఎస్, బ్యాంకింగ్ ఓటీపీ, పాస్‌వర్డులు గుర్తిస్తాయి. స్క్రీన్ రికార్డింగ్, కీ లాగింగ్ వంటివి చేస్తూ బ్యాంక్ యాప్‌లను మోసపూరితంగా యాక్సెస్ చేస్తాయి. అలాగే యూపీఐ యాప్‌లు ద్వారా డబ్బులు లాగేస్తారు.

మూడు నెలల్లో 200లకు పైగా...

అనంతపురం జిల్లాలో ఈ ఏడాది ఆగస్టు నుంచి డిసెంబరు మొదటి వారం వరకు 73 ఏపీకే ఫైల్స్, 128 ఇన్వెస్టుమెంటు ఫ్రాడ్ కేసులు రిజిస్టర్ అయ్యాయి. అవగాహన ఉన్న వారే ఫిర్యాదులు చేస్తున్నారు. కొందరు ఫిర్యాదు చేయడానికి ముందుకు రావడం లేదు.

అనవసర యాప్‌లు, ఫైళ్ల జోలికెళ్లొద్దు

ప్రజల అవసరాలను ఆసరా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. పలు ఫైల్స్, లింక్‌లను పంపుతుంటారు. వాటిని క్లిక్ చేస్తే వినియోగదారుడి ఖాతా ఖాళీ అయినట్లే. వాటిని గుర్తించి డిలీట్ చేయాలి. ఏదైనా సైబర్ నేరం జరిగితే 1930 అనే నంబరుకు ఫిర్యాదు చేయాలి. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. సైబర్‌క్రైమ్. జీవోవీ.ఇన్ అనే వెబ్‌సైటు ద్వారా సైబర్ నేరాన్ని నివేదించవచ్చు.

- జగదీశ్, ఎస్పీ, అనంతపురం జిల్లా

సేంద్రియ సాగు శ్రేయస్కరం

రైతులకు పరికరాలు అందజేసిన టింబక్టు ప్రతినిధులు

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: సేంద్రియ సాగు శ్రేయస్కరమని, రైతులంతా ఆ దిశగా దృష్టి సారించాలని టింబక్టు కలెక్టివ్ వ్యవస్థాపకురాలు మేరీ వటమన్నల్, ఈడీ సుకన్య పేర్కొన్నారు. మండల కేంద్రానికి సమీపంలోని సంస్థ కేంద్ర కార్యాలయ ఆవరణలో ముష్టికోవెల పంచాయతీలోని మూడు గ్రామాలు, రామగిరి మండల రైతులు 46 మందికి తుంపర సేద్యపు పరికరాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక్కో యూనిట్ రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ కార్యక్రమం ద్వారా అందించామన్నారు. ఒక్కో యూనిట్‌లో 41 పైపులు, స్ప్రింక్లర్లు ఉంటాయన్నారు. యూనిట్ ధర రూ. 35,600 కాగా అందులో ప్రభుత్వ రాయితీ 50 శాతం పోను మిగతా సొమ్ములో రైతు వాటాగా రూ. 4450 చెల్లించగా, సంస్థ ద్వారా రూ.13,350 చెల్లించామన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ మహేష్, శ్రీకాంత్, రమేష్, అర్జున్ మేనేజర్ దుహిత, జయశ్రీ, ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

చెక్కు అందజేస్తున్న పరిటాల శ్రీరామ్

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలోని ఎనుములవారిపల్లి గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త గంగులప్ప జూన్‌లో రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. తెదేపా సభ్యత్వం ఉండటంతో ప్రమాద బీమా కింద రూ. 5 లక్షలు మంజూరైంది. బుధవారం అనంతపురంలోని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ చేతుల మీదుగా గంగులప్ప భార్య రాములమ్మకు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి మనోహర్, నాయకులు నరసింహులు, మల్లికార్జున పాల్గొన్నారు.

పీఏబీఆర్‌కు తగ్గిన ఇన్‌ఫ్లో

రెండు గేట్ల ద్వారా దిగువకు వెళ్తున్న నీరు

ఉరవకొండ, న్యూస్‌టుడే: పీఏబీఆర్‌కు ఇన్‌ఫ్లో తగ్గింది. బుధవారం లింకు కాలువ, హంద్రీనీవా ద్వారా కేవలం 250 క్యూసెక్కుల మాత్రమే జలాశయంలోకి చేరాయి. రెండు గేట్ల ద్వారా దిగువకు 800 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగింది. కుడికాలువ ఎమ్ఎస్‌ఛానల్ ద్వారా ఎంపీఆర్‌కు 150 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రస్తుతం జలాశయంలో 5.180 టీఎంసీల నీరు నిల్వ ఉందని జలాశయ అధికారులు తెలిపారు.

21న హిందూ సమ్మేళనం

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరంలో ఈనెల 21న హిందూ సమ్మేళనం నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రచార గోడపత్రాలను ఎన్డీఏ కార్యాలయంలో బుధవారం విశ్వహిందూ పరిషత్ నాయకులతో కలిసి మంత్రి సత్యకుమార్‌యాదవ్ ఆవిష్కరించారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నామని విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి పులిశెట్టి వేణుగోపాల్ అన్నారు. కార్యక్రమంలో సమ్మేళన నిర్వహణ కార్యదర్శి సీకే విజయానంద, శింగనమల కిశోర్, భాజపా జాతీయ కార్యవర్గ సభ్యుడు అంబటి సతీష్ పాల్గొన్నారు.

కోర్టు నిర్వహణలో ఉద్యోగుల పాత్ర కీలకం

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు తదితరులు

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే : కోర్టు నిర్వహణలో ఉద్యోగుల పాత్ర కీలకమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు అన్నారు. ఆయన బుధవారం జిల్లా కోర్టులోని తన ఛాంబర్‌లో న్యాయశాఖ ఉద్యోగుల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు మాట్లాడుతూ ఉద్యోగులు ఐక్యతతో తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. హక్కులను కాపాడుకుంటూ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. కక్షిదారులకు న్యాయ సహాయం సులభంగా అందేలా ఉద్యోగులు కృషి చేయాలన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పదోన్నతుల కోసం కృషి చేస్తామన్నారు. న్యాయశాఖ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు అశోక్‌రెడ్డి, నారాయణ, మహబూబ్‌బాష, రాధాకృష్ణ, కెంచప్ప, ప్రసాద్, గోపాలకృష్ణ, నాగప్ప, సూర్యనారాయణ, సందీప్, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు, గోవింద తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంకు/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నచో మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్/ఫిక్సెడ్ గోల్డ్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

REAL ESTATE

HOUSE FOR SALE

అనంతపురం సాక్షి Office Opposite ఉన్న రాజహంస స్వీట్‌హోమ్స్ నందు House No.28. స్థలం 3.85 Cents 1750 Sqft Construction 3 BHK Duplex House అమ్మబడును. ✆: 9948266888

WANTED

హిందూపూర్ చుట్టూ లేఅవుట్‌కు అనువైన 10 నుండి 15 ఎకరాల భూమి అవసరం. ✆ : 9663614614

JOBS

ప్రముఖ SML షోరూంలో మండలాల వారీగా పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్, ఎలక్ట్రీషియన్స్ కావలెను. అనంతపురం. ✆ : 7075183999, 7075184999

Online Mktg. Executive (F) - Degree, అనుభవం 1-3, కంప్యూటర్ జ్ఞానం తప్పనిసరి, Sales Executive (M) - ఫీల్డ్ వర్క్, Degree /MBA. అనుభవం 1 & above Yrs. ఉన్న అభ్యర్థులు అవసరం. # మేరైన్ వాటర్ సొల్యూషన్స్ కంపెనీ, ✆ : 9100703123.

అనంతపురం నందు పనిచేయుటకు యువతి/ యువకులు కావలెను. Qualification: డిగ్రీ, 8,000 to 25,000. Contact: 8500242049.

కసాపురం ఆలయ మాస్టర్‌ప్లాన్‌పై ఆరా

కసాపురంలో ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్, ఈవో

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : కసాపురంలో నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయాన్ని కలెక్టర్ ఓ.ఆనంద్ సందర్శించి ఆలయాభివృద్ధి మాస్టర్ ప్లాన్‌పై చర్చించారు. ఆలయం వెనక ఉన్న మురుగు కాలువను పరిశీలించారు. నిధుల విషయమై ఈవో విజయరాజు కలెక్టర్‌కు వివరించారు. ఉచిత దర్శనం కోసం ఏర్పాటు చేసిన ఇనుప లైన్‌ను తొలగించి స్టీల్‌లైన్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్నదాన సత్రాన్ని పరిశీలించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ఆలయాధికారులు పాల్గొన్నారు.

పగలు రెక్కీ.. రాత్రివేళ చోరీలు

● ఐదుగురు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్టు ● రూ.40లక్షల విలువైన నగలు, వెండి సామగ్రి స్వాధీనం

నిందితుల వివరాలు తెలుపుతున్న ఎస్పీ సతీశ్‌కుమార్, చిత్రంలో డీఎస్పీ, సీఐలు

హిందూపురం, న్యూస్‌టుడే: తాళం వేసిన ఇళ్లు ఎక్కడెక్కడ ఉన్నాయో పగలంతా రెక్కీలు నిర్వహించి, రాత్రివేళల్లో చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యులున్న అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 40లక్షల విలువచేసే బంగారు, వెండి ఆభరణాలు, మూడు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం జిల్లా ఎస్పీ సతీశ్‌కుమార్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులకు వివరాలు తెలిపారు. గుంటూరుకు చెందిన ప్రస్తుతం పరిగి మండలం గొల్లపల్లిలో ఉంటున్న నిందితుడు రత్నరాజు జైళ్లలో పరిచయమైన వారితో ముఠా ఏర్పాటు చేశాడు. అలా ఏర్పడిన ముఠాలోని సభ్యులే హిందూపురం గ్రామీణ మండలం హనుమేపల్లికి చెందిన ఎన్విన్ బాబుప్రసాద్, సంతేబిదనూరు గంగరాజు, సురేశ్, కర్ణాటకలోని గౌరిబిదనూరుకు చెందిన సిద్దిక్‌సాబ్. వీరందరూ పగలు రెక్కీలు జరిపి రాత్రులు చోరీలకు పాల్పడేవారు. హిందూపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో 2023 నుంచి ఇప్పటివరకు అనేక ఇళ్లల్లో దొంగతనాలు చేశారు. పాత నేరస్థులపై నిఘా ఉంచిన నేపథ్యంలో ఈ ముఠా బయటపడింది. నిందితుల నుంచి రూ.40 లక్షల విలువచేసే 30.9 తులాల బంగారు నగలు, 3.020 కేజీల వెండి సామగ్రి, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామని, ప్రధాన నిందితుడు రత్నరాజుపై కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లో 55 కేసులు నమోదైనట్లు ఎస్పీ వివరించారు. చోరీ సొత్తును ఎవరూ కొనకూడదని, కొన్నవారిపై కఠినచర్యలు తప్పవన్నారు. ప్రజలు ఇళ్లు, వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ముఠా అరెస్టులో కీలకపాత్ర పోషించిన డీఎస్పీ మహేశ్, అప్‌గ్రేడ్ సీఐ ఆంజనేయులు, ఎస్సైలు మునిప్రతాప్, సీఐలు రాజగోపాలనాయుడు, అబ్దుల్‌కరీం, ఎస్సైలు శ్రీధర్, తులసి, సిబ్బంది శివప్రసాద్, సుబ్రహ్మణ్యం, షెక్షావలి, జనార్దన్, రవిలను ఎస్పీ అభినందించి రివార్డులు అందజేశారు. సమావేశంలో గ్రామీణ సీఐ జనార్దన్ పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకొన్న బంగారు, వెండి ఆభరణాలు

DISTRICT PROCUREMENT COMMITTEE
SRI SATHYA SAI DISTRICT
Short Tender Notification No. 12/2025

Sealed Tenders are invited from the reputed Firms/Authorized Distributors for supply of the following items to the Area Hospital Dharmavaram, Sri Sathya Sai District.

Sl.No.	Name of the Component	No.of items required	To be utilized in the Departments of
1.	Medical Equipment	23 items	All departments in Area Hospital Dharmavaram

The Tenders forms can be obtained from the office of the DCHS, Sri Sathya Sai District opposite to Super Speciality Hospital, Puttaparthy, Sri Sathya Sai District from 12-12-2025 to 19-12-2025 at 02.59 PM on payment of Rs. 5,000/- by way of Demand Draft in favour of Medical Superintendent, Area Hospital Dharmavaram, Sri Sathya Sai District. The tendr details and other Terms and Conditions have been uploaded in the District website: www.srisathyasai.ap.gov.in (Notices-Tenders)

Sd/- Dr. B.Madhusudan., M.S., G.S.,: I/c District Coordinator of Hospital Services, Sri Sathya Sai District, Puttaparthi.

Sd/- M.Mourya Bharadwaj, I.A.S., Joint Collector & Chairman, District Procurement Committee, Sri Sathya Sai District.

పుట్టపర్తి పురపాలక సంఘము
"ఇ" ప్రొక్యూర్‌మెంట్

టెండరు నోటీసు నెం. 65/2025/E1 తేది: 10-12-2025
క్రింద తెలిపిన పనులకు అర్హులైన వారి నుండి టెండర్లు పిలవడమైనది.

పనిపేరు	పనుల సంఖ్య	అంచనా మొత్తము
DMF నిధులు	1 నెం	31.00 లక్షలు

ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 11-12-2025 ఉ|| 10-30 గం||లకు
ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ చివరి తేది : 19-12-2025 సా|| 5-00 గం||లకు
బిడ్ తెరిచే తేది : 19-12-2025 సా|| 5-30 గం||లకు
తదుపరి వివరములకు https://tender.apeprocurement.gov.in/ "ఇ" ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.
ఆఫీసు చిరునామా:- కమిషనర్, పుట్టపర్తి పురపాలక సంఘము, ఫోన్ నెం. 9515133115
Note: Any Addendum/ Corrigendum / Bid Clarification/ Time Extension shall be issued on the website only. No separate process Notification shall be issued.
సం/- కమిషనర్, పుట్టపర్తి మునిసిపాలిటి

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS
5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు : 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ఉమ్మడి జిల్లాలోనే అత్యుత్తమ చిన్నారుల దంత వైద్యశాల
9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గత 9 సంవత్సరములుగా ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజలకు తమ విశిష్టమైన సేవలు అందిస్తున్న మీ "విజయ సూపర్ స్పెషాలిటి డెంటల్ హాస్పిటల్" మీ అందరి ఆశీస్సులతో 10వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభవేళ మీ తోడ్పాటు, సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతలతో.. మీ..
సాయినగర్ 5వ క్రాస్‌లో గల నూతన భవనము నందు
డా|| సందీప్ చిలమకూరి M.D.S Paediatric Dentist Cell: 9491829224
డా|| రాణి సంయుక్త గజ్జెల M.D.S. రూట్‌కెనాల్ ట్రీట్‌మెంట్ నిపుణులు
విజయ దంత వైద్యశాల
12-03-209, సాయినగర్ 5వ క్రాస్, పావని హాస్పిటల్ లైన్, అనంతపురము- 515001. ఫోన్: 08554-221456
With Best wishes From Smt. G.Vijayalakshmi Retired DAO
Dr. C.R.Bhanu Kiran (M.Ch Urology), Dr. Jyothi Sinha M.D., Anesthesia

నేడు, రేపు ఆహార కమిషన్ సభ్యురాలి పర్యటన

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వ ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం జిల్లాకు రానున్నారు. ఈ విషయాన్ని ఐసీడీఎస్ ఇన్‌ఛార్జి పీడీ చల్లా లలిత తెలిపారు. ఈనెల 9,10వ తేదీల్లో ఆమె శ్రీసత్యసాయి జిల్లాలో పర్యటించారు. ఇదే నెల 11,12వ తేదీల్లో అనంత జిల్లాలోని పలు ప్రాంతాలను పరిశీలిస్తారు. 11న ఆత్మకూరు, బెళుగుప్ప, కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాలు, 12న పామిడి, గుత్తి, పెద్దవడుగూరు ప్రాంతాలను తిరుగుతారు. ఇక్కడ అంగన్‌వాడీ కేంద్రాలు, వసతి గృహాలు, గురుకులాలు, పాఠశాలలు, చౌకధాన్యపు దుకాణాలు.. తదితర వాటిలో అమలు అవుతున్న ఆహార సంక్షేమ పథకాలను పరిశీలించనున్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్పీ

గోడపత్రాలు విడుదల చేస్తున్న ఎస్పీ జగదీశ్, ఏఐవైఎఫ్ నాయకులు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే : మనిషి ఆరోగ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఎస్పీ జగదీశ్ బుధవారం పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా యువతలో వేగంగా పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం, గుట్కా, గంజాయి, మద్యం వంటి చెడు వ్యసనాల ప్రభావాన్ని అరికట్టే కార్యక్రమంలో భాగంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. 'హలో యువత మేలుకో- చెడు వ్యసనాల నుంచి నిన్ను నువ్వు కాపాడుకో' పేరుతో ప్రచారం చేయనుంది. ఈ నేపథ్యంలో ప్రచార పోస్టర్లను ఎస్పీ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..మత్తు పదార్థాల వినియోగం, వాటి అనర్థాలపై ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం తమ శాఖ ద్వారా పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తోందన్నారు. సామాజిక బాధ్యతతో యువజన, ప్రజా సంఘాలు సైతం తమ వంతు అవగాహన కల్పించడం ప్రశంసనీయమన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోశ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కళాశాల, గ్రామం, నగరాల్లో యువజన విద్యార్థి వర్గాల్లో విస్తృత ప్రచారం ప్రారంభిస్తామన్నారు. ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు ఆనంద్, కార్యదర్శి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సురేంద్ర, తేజ పాల్గొన్నారు.

అగ్రికల్చర్ ఏడీకి బెదిరింపులు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఏసీబీ ఇన్‌ఫార్మర్ పేరుతో అనంతపురం అగ్రికల్చర్ అసిస్టెంటు డైరెక్టరు (ఏడీఏ)ను బెదిరిస్తున్న ఓ వ్యక్తిని రెండో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల మేరకు.. ఏడీఏ మహబూబ్ అల్తాఫ్ అలీఖాన్‌కు నాలుగు రోజుల నుంచి గార్లదిన్నె మండలం కోటంక గ్రామానికి చెందిన గాండ్ల సురేశ్ ఫోన్ చేసి ఏసీబీ అధికారులకు ఇన్‌ఫార్మర్‌గా పనిచేస్తున్నానని పరిచయం చేసుకున్నాడు. 'నగరంలో కళ్యాణదుర్గం రోడ్డులో మూడు ఆటోల్లో రవాణా చేస్తున్న నిత్యావసర వస్తువులను సక్రమంగా తనిఖీ చేయకుండా లంచం తీసుకుని మీరు వదిలిపెట్టారు' నీ మీద ఏసీబీ నిఘా' పెట్టిందని, ఏసీబీ నుంచి తప్పించుకోవాలంటే నాకు డబ్బులు ఇవ్వాలనీ లేకపోతే అధికారులకు పట్టిస్తానని బెదిరింపు కాల్స్ చేశాడు. బుధవారం కూడా మరో సారి ఫోన్‌లో బెదిరించాడు. దీంతో ఏడీఏ టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

'విద్యావ్యతిరేక విధానాల్ని తిప్పికొడదాం'

ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐఎస్‌బీ నాయకులు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే : విద్యారంగ పరిరక్షణకు ఉద్యమం చేపడదామని ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీ, ఏఐఎస్‌బీ నేతలు పిలుపునిచ్చారు. అఖిలభారత విద్యార్థి బ్లాక్ (ఏఐఎస్‌బీ) 3వ రాష్ట్ర మహాసభలు బుధవారం అనంత నగరంలో ఆరంభమయ్యాయి. ఆర్ట్స్ కళాశాల నుంచి ఎల్కేపీ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎల్కేపీలో జరిగిన మహాసభల్లో ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సుందరరామరాజు, జయవర్ధన్, ఏఐఎస్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వీ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. సమాజంలో విద్యార్థి సంఘాలు కీలకంగా వ్యవహరించాలన్నారు. విద్యారంగంపై ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకించాలన్నారు. విద్యార్థులు, ప్రభుత్వానికి సంఘాలు వారధిగా నిలవాలన్నారు. నాయకులు రాజేంద్రప్రసాద్, పోతులయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, రామచంద్ర, విజయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అప్పులు తీర్చలేక రైతు ఆత్మహత్య



నరసింహారెడ్డి

తాడిమర్రి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పూలఓబయపల్లి గ్రామంలో రైతు శెట్టిపల్లి నరసింహారెడ్డి (58) అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కృష్ణవేణి తెలిపారు. రైతుకు గ్రామంలో ఆరు ఎకరాల పొలం ఉంది. గత నాలుగేళ్లుగా పంటలు సాగు చేయగా నష్టాలు వచ్చాయని మదనపడేవాడు. పంటల సాగుకు చేసిన అప్పులు ఎక్కువ కావడంతో వాటిని తీర్చలేక బుధవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయనకు భార్య కాంతమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రాజ్యాంగంపై అవగాహన అవసరం

ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గేయానంద్

ఎస్కేయూ, న్యూస్‌టుడే: రాజ్యాంగాన్ని అవగాహన చేసుకొన్నప్పుడే పరిరక్షించుకోగమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని న్యాయశాస్త్ర విభాగంలో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో 'రాజ్యాంగాన్ని అర్థం చేసుకొందాం' అనే అంశంపై సదస్సు జరిగింది. వక్తలుగా మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, మానవహక్కుల వేదిక రాష్ట్రనాయకులు చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమర్థవంతమైన రాజ్యాంగంతోనే దేశాభివృద్ధి చెందుతుందన్నారు. నవంబరు 26 నుంచి జనవరి 26 వరకు రాజ్యాంగంపై జేవీవీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు. రాజ్యాంగాన్ని రూపొందించుకోవడానికి ముందు సుదీర్ఘంగా స్వాతంత్ర్య పోరాటం జరిగిందన్నారు. 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. న్యాయశాస్త్ర విభాగం కో-ఆర్డినేటర్ శ్రీరాములు, జేవీవీ నాయకులు వీర్రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బాలికపై లైంగిక వేధింపులు

పోలీసుల అదుపులో నిందితుడు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం నగరంలో ఓ కాలనీకి చెందిన బాలికపై తండ్రి వయసున్న ఓ వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. ఓ కాలనీకి చెందిన బాలిక ఎనిమిదో తరగతి చదువుతోంది. బాలిక పది రోజుల కిందట కిరాణా కొట్టుకు వెళ్లి ఇంటికి వెళ్తుండగా, మునీర్ అనే వ్యక్తి అమ్మాయిని ఆపాడు. కాసేపు మాట్లాడిన తర్వాత బాలికను అసభ్యకరంగా తాకుతూ వేధింపులకు గురి చేశాడు. ఇంటికి వెళ్లిన బాలిక మరుసటి రోజు ఇంట్లో ముభావంగా ఉంటూ పాఠశాలకు వెళ్లేందుకు నిరాకరించి ఏడవడం ప్రారంభించింది. దీంతో తల్లి ఏమి జరిగిందని అడిగింది. బాలిక అసలు విషయం వివరించింది. విషయం బయటకు పొక్కితే పరువు పోతుందని ఎవరికీ తెలియనీయలేదు. కుటుంబ సభ్యులు, బంధువుల సహకారంతో బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు స్థానికంగా ఉన్న సీసీ పుటేజీలను స్వాధీనం చేసుకున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి భవన నిర్మాణ గుత్తేదారుడు కాగా, అతడు కాంట్రాక్టు తీసుకున్న పనులకు బాలిక తల్లిదండ్రులు పనులకు వెళ్తుంటారు. పోలీసులు గుత్తేదారుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

బాలుడిపై పోక్సో కేసు నమోదు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రికి చెందిన ఓ బాలిక గర్భం దాల్చి ప్రసవించిన ఘటనలో ఆమెను మోసం చేసిన బాలుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై గౌస్ మహమ్మద్ తెలిపారు. ప్రేమ పేరుతో సదరు బాలుడు బాలికను మోసం చేయడంతో, ఇటీవల ఆమె గర్భం దాల్చి బిడ్డకు జన్మనిచ్చింది. ఈవిషయం తెలుసుకున్న ఛైల్డ్‌లైన్ సంస్థ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా సదరు బాలుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆసుపత్రిపై దాడి ఘటనలో సచివాలయ ఉద్యోగి అరెస్టు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం నగరంలోని సాయినగర్ మూడో క్రాస్‌లో గత నెలలో శ్రీనివాస మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిపై దాడి జరిగిన ఘటన కేసులో మరొకరిని టూటౌన్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ధ్వంసం చేసిన వారిలో కొందరు ఇప్పటికే రిమాండ్‌లో ఉండగా, కంబదూరు మండల కేంద్రానికి చెందిన సాకే ఆంజనేయులు పరారీలో ఉన్నాడు. ఇతడు ఉరవకొండ మండలం పీసీ ప్యాపిలీలో గ్రామ సచివాలయంలో హార్టికల్చర్ అసిస్టెంటుగా విధులు నిర్వహిస్తున్నాడు. నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి జిల్లా కోర్టు ఎదుట హాజరు పరచగా, కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

వేమన విగ్రహ ఏర్పాటుకు రూ.లక్ష విరాళం

పట్టణంలోని హిందూపురం రోడ్డులో యోగి వేమన విగ్రహ ఏర్పాటుకు మండలపల్లి సర్పంచి ప్రమీళమ్మ కుటుంబం రూ.లక్ష విరాళం అందజేసింది. ఈ మొత్తాన్ని ఆమె భర్త ముసలిరెడ్డి బుధవారం విగ్రహ ఏర్పాటు పనులను పర్యవేక్షిస్తున్న రెడ్డి సామాజికవర్గ నాయకులకు అందజేశారు. -న్యూస్‌టుడే, గోరంట్ల

టెట్ నుంచి మినహాయింపునకు వినతి

పెనుకొండ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని సుప్రీం కోర్టులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ వేయాలని యూటీఎఫ్ నాయకులు కోరారు. వారు బుధవారం ఆర్డీవో కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆర్డీవో ఆనంద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ర్యాలీలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, కార్యదర్శులు నరేశ్‌కుమార్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

మడకశిర, న్యూస్‌టుడే: మడకశిరలో యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు కె.భూతన్న ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తమకు టెట్ వద్దంటూ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దారు చక్రవర్తికి వినతిపత్రం అందజేశారు.

రైతుల పంటలను ప్రభుత్వమే కొనాలి

సోమందేపల్లి, న్యూస్‌టుడే: రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంట దిగుబడులను ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు కొనాలని సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాలరాజు, రాజగోపాల్, అంజనమ్మ, శ్రీకాంత్ తదితరులు డిమాండ్ చేశారు. వారు బుధవారం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఉప తహసీల్దార్ రెడ్డిశేఖర్‌కు అందజేసి మాట్లాడారు. రాష్ట్రంలో పత్తి, అరటి, మొక్కజొన్న తదితర పంటలను కర్షకులు అధిక విస్తీర్ణంలో సాగు చేశారని, వెంటనే కొనుగోలు కేంద్రాలు తెరవాలని కోరారు. రైతన్నలకు కనీసం సంచులు, పంటలను వానల నుంచి కాపాడుకునేందుకు టార్పాలిన్ పట్టలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు

ఉప తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

గుంతల రహదారులకు మోక్షం

నిధులు విడుదల చేసిన సర్కారు

దుస్థితిలో కేఎస్‌తండా-నీలకంఠాపురం రోడ్డు

మడకశిర, మడకశిరగ్రామీణం, న్యూస్‌టుడే: మడకశిర నియోజకవర్గంలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల పాటు నిర్లక్ష్యానికి గురైన రహదారుల పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కనీసం రోడ్లపై పడిన గుంతలను పూడ్చకపోవడంతో ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. ఎందరో వాహనచోదకులు గుంతల్లో పడి గాయాలపాలయ్యారు. మరికొందరు ప్రాణాలు కోల్పోయారు. చిన్నపాటి వాన కురిసినా రోడ్లపై గుంతలు పంట కుంటలను తలపిస్తాయి. కొన్నిచోట్ల రోడ్డు ఎక్కడుందనేది వెదుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ దుస్థితిని గుర్తించిన ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో త్వరలోనే రహదారులు బాగుపడనున్నాయి.

విడుదలైన నిధులు, బాగుపడనున్న రోడ్లు ఇవే..

మండలం	మరమ్మతులు చేయనున్న రోడ్లు	కిలోమీటర్లు	నిధులు (రూ.కోట్లలో)
మడకశిర	హిందూపురం-ఎల్లోట	3.21	1.77
మడకశిర	కేఎస్‌తండా-రఘునాథపురం-నీలకంఠాపురం	3.06	1.69
గుడిబండ	దాసరపల్లి-బుల్లేపల్లి	4.32	2.15
గుడిబండ	మందలపల్లి-ముతుకూరు	4.07	2.07
అగళి	ముత్తెనహళ్లి-హళ్లికెర, లక్ష్మీపురం-చింతకుంట	5.21	1.79
అగళి	పి.బ్యాడిగెర-హెచ్‌డీహళ్లి, మధూడిరోడ్డు-కెంకెర	2.71	1.49

టెండర్లు పూర్తవగానే పనులు

నియోజకవర్గంలో బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. త్వరలోనే టెండర్లు పిలుస్తాం. ఆ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. గుంతలు పడి అధ్వానంగా మారిన రోడ్లను అద్దంలా మారుస్తాం. -వెంకటేశులు, డీఈఈ, పీఆర్, మడకశిర

పీఎం జీవన్‌జ్యోతి బీమా ఆసరా

అంబికకు చెక్కు అందజేస్తున్న ఆర్ఎం రమేశ్

మడకశిర (గ్రామీణం), న్యూస్‌టుడే: కష్టకాలంలో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ఆసరాగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ మేనేజరు టి.రమేశ్ తెలిపారు. ఆయన బుధవారం నీలకంఠాపురంలోని గ్రామీణ బ్యాంకు వద్ద పీఎంజేజేబీవైపై అవగాహన కల్పించారు. 18 నుంచి 50 ఏళ్లలోపు వారు ఈ బీమా చేసుకోవాలన్నారు. అనుకోని పరిస్థితుల్లో కుటుంబ పెద్ద మరణిస్తే బీమా ద్వారా డబ్బులు వస్తాయన్నారు. గోవిందాపురానికి చెందిన వెంకటేశ్ ఈ బీమా కింద రూ.436లు కంతు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఇటీవల సహజ మరణం పొందారన్నారు. ఆయన భార్య అంబికకు పథకం కింద రూ.2లక్షలు వచ్చాయని చెబుతూ చెక్కు అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజరు భరత్, సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: పట్టణంలోని సూగూరు ఆంజనేయ స్వామి ఆలయం నుంచి ప్రశాంతనగర్‌కు వెళ్లే రోడ్డు మొదట్లో మురుగు నీరు నిల్వ ఉంటూ భరించలేని దుర్వాసన వస్తోంది. -అనిల్‌కుమార్, స్థానికుడు

సమాధానం: పారిశుద్ధ్య కార్మికులను పంపించి శుభ్రం చేయిస్తాం. -శంకర్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ -న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం

సమస్య: బేవనహళ్లి పంచాయతీ సంజీవరాయ నిమ్మలో కాలువలను శుభ్రం చేయడం లేదు. దోమల బెడద తీవ్రంగా ఉంది. -భైలప్ప, స్థానికుడు

సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి కాలువలను శుభ్రం చేయించి, దోమల నియంత్రణకు చర్యలు చేపడతాం. -శివకుమార్, ఉప ఎంపీడీవో

సమస్య: చౌళూరు పంచాయతీ వెంకటాపురం లోని శివారు ప్రాంతాల్లో వీధిదీపాలు వెలగడం లేదు. -రమేశ్, గ్రామస్థుడు

సమాధానం: రెండురోజుల్లో కొత్త వీధిదీపాలు అమర్చుతాం. -నంజప్ప, సర్పంచి -న్యూస్‌టుడే, హిందూపురం గ్రామీణం

కొబ్బరి సాగుపై అవగాహన

వేదికపై మాట్లాడుతున్న కొబ్బరి బోర్డు అధికారి శ్రీశరత్

అమరాపురం, న్యూస్‌టుడే: రైతులు కొబ్బరి సాగుపై తప్పనిసరిగా అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని సెంట్రల్ కోకోనట్ బోర్డు ఆంధ్ర, తెలంగాణ అభివృద్ధి అధికారి శ్రీశరత్ అన్నారు. ఆయన మండలంలోని గౌనికనుంట ప్రాథమిక పాఠశాలలో బుధవారం వక్క, సుగంధద్రవ్యాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు ఉగ్రనరసింహ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. కేంద్రం కొబ్బరి రైతులకు అనేక రాయితీలతో పాటు బీమా సౌకర్యం కల్పిస్తోందన్నారు. ఒక్కో కొబ్బరి మొక్కను రెండేళ్ల పాటు సంరక్షించుకోవడానికి రూ.350లు ఇస్తుందన్నారు. రైతులు సంఘంగా ఏర్పడి 25 హెక్టార్లలో కొబ్బరి సాగు చేస్తే రూ.42వేలు విలువైన ఎరువులు ఉచితంగా ఇస్తామని చెప్పారు. కేరా సురక్ష పథకం కింద తోటలో పనిచేసే కూలీలు ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి పడి మరణిస్తే రూ.7లక్షల బీమా సొమ్ము వస్తుందన్నారు. కొబ్బరి ఉత్పత్తుల పరిశ్రమ ఏర్పాటు చేసే రైతులకు రూ.3కోట్ల వరకు రుణ సౌకర్యంతో పాటు రాయితీలు వర్తిస్తాయన్నారు.

ఎరువుల వాడకంలో జాగ్రత్తలు అవసరం

సోమందేపల్లి, న్యూస్‌టుడే: పంటల అధిక దిగుబడులకు రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడేటప్పుడు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఏవో విజయభారతి సూచించారు. ఆమె బుధవారం తుంగోడు, వెలిదడకల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి పలు సూచనలు చేశారు. అధిక మోతాదులో ఎరువులు వాడితే భూసారం దెబ్బతిని దిగుబడులు తగ్గుతాయన్నారు. సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలని, ప్రకృతి వ్యవసాయం చేయాలని, వీటిపై అన్నదాతలకు శిక్షణ ఇస్తామని చెప్పారు.

సీఐ అనుచిత వ్యాఖ్యలపై ఆందోళన

రోడ్డుపై బైఠాయించిన న్యాయవాదులు

హిందూపురం, న్యూస్‌టుడే: కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఓ కేసు విచారణకు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన న్యాయవాది అబ్దుల్లాను సీఐ రాజగోపాలనాయుడు అనుచిత వ్యాఖ్యలతో అవమానించడం తగదంటూ బుధవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి ధర్నాకు దిగారు. అంబేడ్కర్ కూడలి నుంచి ర్యాలీగా వెళ్లి రోడ్డుపై బైఠాయించారు. బార్ సంఘం అధ్యక్షుడు వన్నూరప్ప మాట్లాడుతూ న్యాయవాదిని గౌరవించని సీఐపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాదాపు గంటసేపు ధర్నా చేయడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. అనంతరం డీఎస్పీ కార్యాలయం వద్దకు చేరుకొని సీఐపై చర్యలు తీసుకోవాలంటూ డీఎస్పీ మహేశ్‌కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన డీఎస్పీ సీసీ ఫుటేజీలు పరిశీలించి తగు చర్యలు తీసుకొంటామని న్యాయవాదులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బార్ సంఘం కార్యదర్శి రామచంద్రప్ప, సభ్యులు రామచంద్రారెడ్డి, ఇందాద్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీలు

అగళి, న్యూస్‌టుడే: ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలందించాలని డీఎంహెచ్‌వో ఫైరోజ్ బేగం వైద్యులను ఆదేశించారు. ఆమె బుధవారం అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి మందుల నిల్వ, ల్యాబ్, వివిధ రికార్డులు, గర్భిణుల వివరాలు పరిశీలించి మాట్లాడారు. కమలేపల్లి సచివాలయంలో మంజూరైన 3,981 ఎన్‌టీఆర్ జనన ధ్రువీకరణ పత్రాలు రద్దు చేయడానికి సంబంధించి రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చాయని చెప్పారు. గ్రామంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శులను టీవీలో విచారించినట్లు తెలిపారు. పీహెచ్‌సీ పనితీరు మెరుగుపడాలని, 24 గంటలూ వైద్యులు సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.

గుడిబండ, న్యూస్‌టుడే: గుడిబండ పీహెచ్‌సీని డీఎంహెచ్‌ఓ ఫైరోజాబేగం తనిఖీ చేశారు. అక్కడి రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరాతీశారు.

ఆడబిడ్డలకు విరాళాల వెల్లువ

పరిగి, న్యూస్‌టుడే: తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన ఆడబిడ్డలకు పలువురు దాతల నుంచి విరాళాలు వెల్లువలా వస్తున్నాయి. పరిగికి చెందిన భజంత్రీ గోపాల్, ఆయన భార్య అనితలు అనారోగ్యంతో ఒకరి తర్వాత ఒకరు మృతి చెందడంతో వారి కుమార్తెలు అనాథలుగా మారారు. ఈ నేపథ్యంలో యూటీఎఫ్ శాఖ తరపున బాలికలకు రూ.32వేలు ఆర్థిక సాయమందింది. గోపాల్ చిన్ననాటి మిత్రుడు, అమెరికాలో స్థిరపడిన కొండూరు ప్రవీణ్ తన అన్న నవీన్ ద్వారా రూ.10వేలు అందజేశారు.

కాలనీలో సమస్యల పరిశీలన

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు కాలనీలో కొత్త రోడ్లు వేస్తామని, డ్రైనేజీ సౌకర్యం కల్పిస్తామని పురపాలిక ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ తెలిపారు. ఆయన బుధవారం పురపాలిక అధికారులతో కలిసి పాండురంగనగర్‌లో పర్యటించారు. కాలనీవాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్ల క్రితం వేసిన రోడ్లు గుంతలు పడడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, కాలువలు లేవని వాపోయారు. ఆయన వెంట కౌన్సిలర్ నాగేంద్రమ్మ, డీఈఈ మదన్‌కుమార్, ఏఈలు శంకర్, ధీరజ్ తదితరులున్నారు.

ప్రతిభావంత విద్యార్థులకు అభినందన

రాష్ట్రస్థాయి కౌశల్ పోటీలకు తమ విద్యార్థులు నలుగురు అర్హత సాధించడం ఆనందంగా ఉందని కొట్నూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శోభ తెలిపారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు టి.రామ్‌చరణ్, ఎస్.సాదియాభాను, ఎస్.రుఖియా భాను, పూజితను అభినందించారు. -న్యూస్‌టుడే, హిందూపురం గ్రామీణం

త్వరలో బాలికల హాస్టల్‌కు శ్రీకారం

గుడిబండ, న్యూస్‌టుడే: గుడిబండలో త్వరలో కేజీబీవీ కళాశాల బాలికల కోసం హాస్టల్‌ను ప్రారంభిస్తామని జీసీడీఓ అనిత తెలిపారు. ఆమె బుధవారం కేజీబీవీ కళాశాలను సందర్శించి మాట్లాడారు. వసతిగృహంలో 9, 10, 11, 12 తరగతుల బాలికలు ఉండొచ్చన్నారు. అనంతరం కరికెర కస్తూర్బా విద్యాలయాన్ని పరిశీలించారు. బాలికలకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని వార్డెన్ వెంకటేశ్‌కు సూచించారు.

మడకశిర గ్రామీణం: గుండుమల కేజీబీవీ కళాశాలను ఏజీసీడీఓ అనిత సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వివిధ రికార్డులు పరిశీలించారు. సమస్యలపై నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామన్నారు.

ఎన్జీఓ తాలూకా కమిటీ ఎన్నిక

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏపీ ఎన్జీఓ సంఘం కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జక్కల మాధవ్ అన్నారు. స్థానిక ఆర్అండ్‌బీ విశ్రాంతి భవనంలో బుధవారం సంఘం తాలుకా కమిటీ ఎన్నికలు జరిగాయి. తాలుకా అధ్యక్షుడిగా ఎల్.రాము, అసోసియేట్ అధ్యక్షుడిగా ఎస్.అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులుగా రంగనాథ్, నళినాక్షి, రాజేష్‌బాబు, సంయుక్త కార్యదర్శులుగా దిలీప్‌కుమార్, సిఫాకౌసర్, మల్లప్ప తదితరులు ఎన్నికయ్యారు. ఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు లింగారామ్మోహన్ ఎన్నికను పర్యవేక్షించారు. -న్యూస్‌టుడే, మడకశిర

అర్అండ్‌బీ స్థలం రక్షణకు చర్యలు

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల-హిందూపురం ప్రధాన రహదారిలో ఎస్సీ వసతిగృహం ఎదురుగా ఉన్న దాదాపు ఐదు సెంట్ల ఆర్అండ్‌బీ స్థలం చుట్టూ కొందరు వేసిన ఫెన్సింగ్‌ను బుధవారం పంచాయతీ కార్యదర్శి సంజయ్‌నాయక్ ఆదేశాలతో సిబ్బంది తొలగించారు. వసతిగృహం ప్రహరీ, ప్రధాన రహదారి మధ్యనున్న ఈ స్థలం రహదారి విస్తరణ చేపడితే పోతుంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో సెంటు స్థలం రూ.25లక్షల వరకు పలుకుతుండడంతో అందరి కన్ను దీనిపైనే ఉంది.

కాలం చెల్లిన వస్తువులు వాడొద్దు

లేపాక్షి, న్యూస్‌టుడే: కాలం చెల్లిన వస్తువులను వాడకుండా వెంటనే వెనక్కు పంపాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి సూచించారు. ఆమె బుధవారం స్థానిక జ్యోతిబా పులె బీసీ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. వంట గది, భోజనాన్ని పరిశీలించారు. కూరగాయల నాణ్యత, బియ్యం నిల్వలు, మెనూ తదితరాలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ప్రిన్సిపల్ సుందర్‌రాజు, ఎంఈవోలు నాగరాజునాయక్, కుల్లాయప్ప తదితరులున్నారు.

అందుబాటులో ఆధార్ సేవలు

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్వీడీ రోడ్డులోని టెలిఫోన్ కార్యాలయంలో గతంలో నిలిచిన ఆధార్ సేవలు గురువారం నుంచి అందుబాటులోకి వచ్చినట్లు డీఈ అబ్బాస్, ఎస్‌డీ హరినాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్‌లో సెల్‌ఫోన్ నంబర్లు, చిరునామా, జన్మదినం తేదీ మార్పులు తదితరాలు చేసుకోవచ్చని అందులో పేర్కొన్నారు.

దివ్యాంగుల హక్కుల చట్టం పుస్తకావిష్కరణ

హిందూపురం, న్యూస్‌టుడే: ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవంలో ఎస్పీ సతీష్‌కుమార్ 'దివ్యాంగుల హక్కు చట్టం పుస్తకాన్ని' ఆవిష్కరించారు. తొలుత గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో ఆయన కేకు కోసి అందరికీ పంచారు. 2016 హక్కుల చట్టంలోని సెక్షన్ 92 అమలయ్యేలా పోలీసులకు అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ మహేశ్, సీఐలు ఆంజనేయులు, రాజగోపాలనాయుడు, అబ్దుల్‌కరీం, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ పేరిట బాలికకు వేధింపులు

చిలమత్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన రామాంజి అనే యువకుడు, అదే గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలికను కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. బాలికను 8వ తేదీన ఓ ప్రార్థన స్థలం పక్కకు తీసుకెళ్లి చేతులు పట్టుకొని ప్రేమించాలని వేధించాడు. ఆ సమయంలో అక్కడున్న కొంతమంది చూసి అతడిని హెచ్చరించడంతో పారిపోయాడు. బాలిక తల్లి ఫిర్యాదుతో మంగళవారం పోక్సో చట్టం కింద రామాంజిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చేతిపంపును బాగు చేయరూ..

మండలంలోని కొంకల్లు గ్రామ సమీపంలో ఏర్పాటుచేసిన చేతిపంపు పాడైనా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. చెరువు నిండుగా ఉండడంతో బోరులో పుష్కలంగా నీరుందని, మరమ్మతులు చేయిస్తే గ్రామానికి ఉపయోగకరంగా ఉంటుందంటున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే సిబ్బందిని పంపించి బాగు చేయిస్తామని తెలిపారు. -న్యూస్‌టుడే, గుడిబండ

కూలితేనే పట్టించుకుంటారా?

మండలంలోని తురకలపట్నం నుంచి సానిపల్లికి వెళ్లే మార్గంలోని ఓ వాగుపై తాత్కాలికంగా రాళ్లతో నిర్మించి కల్వర్టు ప్రమాదకరంగా మారింది. భారీ వాహనాలు వెళితే కూలిపోయే అవకాశం ఉంది. కొత్త కల్వర్టు నిర్మించాలని స్థానికుడు కోరుతున్నారు. దీనిపై మండల ఇంజినీరు వెంకటనారాయణ దృష్టికి తేగా, కల్వర్లు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. -న్యూస్‌టుడే, రొద్దం

తవ్వుతారు.. మరిచిపోతారు

పట్టణంలోని బెంగుళూరు రోడ్డులో రాముడి ఆలయ సమీపంలో మూడురోజుల క్రితం గొయ్యి తవ్వి పని పూర్తిచేశారు. తర్వాత దాన్ని పూడ్చకపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. దీనిపై మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున దృష్టికి తేగా, సంబంధిత అధికారులతో మాట్లాడి గుంతను పూడ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. -న్యూస్‌టుడే, హిందూపురం గ్రామీణం

పాచిపట్టినా.. పట్టదాయె

మండలంలోని భీమరాయునిపల్లిలోని తాగునీటి ట్యాంకు చుట్టూ పాచిపట్టి అపరిశుభ్రంగా ఉంది. ఏడాదిగా దాన్ని శుభ్రం చేయకపోవడంతో నీరున్నా ఉపయోగించడం లేదు. వెంటనే ట్యాంకు చుట్టూ శుభ్రం చేసి వినియోగంలోకి తేవాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ వెంటనే ట్యాంకును శుభ్రం చేయించి వినియోగంలోకి తెస్తామన్నారు. -న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం

భార్య ఆత్మహత్య కేసులో భర్త అరెస్టు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని మండ్లికి చెందిన వివాహిత ప్రశాంతి ఆత్మహత్య కేసులో భర్త మారుతిని బుధవారం అరెస్టు చేసినట్లు సీఐ రాఘవన్ తెలిపారు. పెళ్లి జరిగి మూడేళ్లయినా పిల్లలు కలగలేదంటూ అల్లుడు మారుతి వేధింపులకు గురిచేయడంతో ప్రశాంతి 8న ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆమె తల్లి జయమ్మ ఫిర్యాదు చేసినట్లు సీఐ చెప్పారు. ఈమేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. పెనుకొండ కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని సీఐ వివరించారు.

ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గోరంట్ల, న్యూస్‌టుడే: మండలంలోని బూదిలి సమీపంలో బుధవారం రాత్రి జరిగిన ద్విచక్రవాహన ప్రమాదంలో కొత్తచెరువుకు చెందిన తేజ, పుట్టపర్తి మండలం ఇరగరాజుపల్లి వాసి చరణ్ తీవ్రంగా గాయపడ్డారు. వీరిరువురూ గోరంట్ల వైపు వస్తూ జాతీయ రహదారి పనుల నేపథ్యంలో రోడ్డుపక్కనున్న మట్టికుప్పపై వాహనాన్ని ఎక్కడించడంతో ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను 108 వాహనంలో చికిత్స నిమిత్తం గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరిలో తేజ పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యాధికారి వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో చికిత్సలు అందజేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ఆసుపత్రికి పంపారు.

కొబ్బరిబోండాల దుకాణం దహనం

పరిగి, న్యూస్‌టుడే: మండలంలోని కాలువపల్లి శివాలయ సమీపంలో రోడ్డు పక్కనున్న కొబ్బరిబోండాల దుకాణాన్ని కొందరు కాల్చివేసిన ఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పరిగి ఎస్సై రంగడు యాదవ్ తెలిపిన వివరాల మేరకు.. అలివేలమ్మ అనే మహిళ రోడ్డు పక్కన గుడిసె వేసుకుని కొబ్బరిబోండాలు విక్రయిస్తూ జీవనం సాగిస్తోంది. మంగళవారం రాత్రి 10.30 గంటల ప్రాంతంలో గిరీష్, ఆనందరెడ్డితో పాటు మరో ఇద్దరు వ్యక్తులు ఆమె గుడిసెపై పెట్రోలు పోసి నిప్పంటించారు. ఫలితంగా రెండువేల బోండాలతో పాటు ద్విచక్ర వాహనం, దుకాణంలో ఉన్న సరకులు, రూ.3.25లక్షల నగదు కాలిబూడిదైంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సేవాభావం.. వాసవీక్లబ్ లక్ష్యం

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తూ..

హిందూపురం గ్రామీణం, సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణం, గ్రామీణ ప్రాంతాలు అనే తారతమ్యం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు హిందూపురం వాసవీక్లబ్ సభ్యులు సేవలు అందిస్తున్నారు. సామాజిక బాధ్యతను కర్తవ్యంగా ఎంచుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు. దేశ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వేలాది క్లబ్‌లను స్ఫూర్తిగా తీసుకొని ఈ ప్రాంతంలోని పేద ఆర్యవైశ్యులకు తమవంతు సహాయం చేయాలనే ఉద్దేశంతో 1998లో క్లబ్‌ను ప్రారంభించారు. మొదట్లో ఏడాదిపాటు ఆర్యవైశ్యులకే సేవలందించేవారు. తర్వాత అన్నివర్గాలకు అందుబాటులోకి తెచ్చి, 27 ఏళ్లుగా విస్తృతపరిచారు.

వడ్డీలేని రుణాలు సమకూరుస్తున్నాం

మా సంస్థలో అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులతో పాటు 120 మంది వివిధ హోదాల్లో సభ్యులుగా ఉంటూ సేవలు అందిస్తున్నాం. చిరు వ్యాపారులకు 2020లో వడ్డీలేని రుణాలు ఇవ్వడం ప్రారంభించాం. నేడు వందలాది మంది వ్యాపారులుగా మారి జీవనం సాగిస్తున్నారు. దాతల సహకారంతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తాం.

-రాజేంద్రనాథ్, వాసవీక్లబ్ అధ్యక్షుడు, హిందూపురం

చేపట్టిన సేవా కార్యక్రమాలు..

- 150 ఉచిత దంత వైద్యశిబిరాలు నిర్వహించి 75వేల మందికి చికిత్సలు.
- 40 సాధారణ వైద్య శిబిరాలు నిర్వహణ.. 9 వేలమందికి సేవలు
- ప్రతి ఏటా పాఠశాలల్లో చదివే వెయ్యి మంది విద్యార్థులకు రాత పుస్తకాలు, 250 మందికి పాఠ్యపుస్తకాల పంపిణీ.
- ప్రతి సంవత్సరం వాసవీ మాత జయంతిన 100 మంది తల్లులుకు వారి బిడ్డల చేత పాదపూజలు.
- 2020, 21లో కరోనా బాధితుల కోసం రూ.3లక్షల విలువచేసే ఆక్సిజన్ 4 యూనిట్లు తెప్పించి, 86 మందికి సమకూర్చారు.

CHANGE OF NAME

I, Nagendra Prasad Bandaru, S/o Bandaru Pedda Shivaya, resident of Muddireddy Palli, Hindupur - 515201, Sri Sathya Sai (D), AP, Was previously known as Prasad Bandaru. I have now changed my name to Nagendra Prasad Bandaru.

CHANGE OF NAME

I, Kamalamma Bandaru, W/o Nagendra Prasad Bandaru, resident of Muddireddypalli, Hindupur - 515201, Sri Sathya Sai (D), AP, Was previously known as Kamalamma. I have now changed my name to Kamalamma Bandaru.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: MADAKASIRA
O.S.298 Of 2023

Between:
V.Y.Vimala and others ....Plaintiffs
And
V.Y.Thippeswamy and others ...Defendants

Summons to Defendant No.5

To
V.Y.Nanjamma W/o K.C.Thyara Mallesh, Hindu, House wife, aged 60 years, R/o Pavagada Town, Tumkur District, Karnataka State.

Please take summons that the plaintiffs filed a suit against you and others for partition and separate possession on the file of Junior Civil Judge Court Madakasra in O.S.No.298 of 2023 and the same is posted to 23-12-2025 for yours' appearance if you got any objections you can appear either in person or through any Advocate at working hours 10:30 AM to 5:00 PM in the above said court otherwise you will be made an ex-party.

Hearing dt.23-12-2025
Advocate for Plaintiffs
H.S.Kristappa, Advocate, Madakasira.

(c) eenadu

తెదేపా నాయకులకు ఎమ్మెల్యే పరామర్శ

తనకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాలకు చెందిన తెదేపా నాయకులు ప్రమాదాల్లో గాయపడిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ బుధవారం వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. రెడ్డివారిపల్లికి చెందిన హరినాథరెడ్డి, తనకల్లు మార్కెట్‌యార్డు ఛైర్‌పర్సన్ భర్త జయకుమార్‌నాయక్ రోడ్డు ప్రమాదాల్లో గాయపడటంతో వారిని పరామర్శించారు. పోమేనాయక్‌తండాకు చెందిన బి.రమణనాయక్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు. పాపిరెడ్డిపల్లిలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు ములకలచెరువు మండలంలో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మండల కన్వీనర్ రెడ్డిశేఖర్‌రెడ్డి, నాయకులు శంకరనాయుడు, రాజారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, బాగేపల్లి చలపతి, నాగభూషణ తదితరులు ఉన్నారు.

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం • కదిరి •రాప్తాడు

సామాజిక న్యాయం, సమానత్వంతోనే స్వేచ్ఛ

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: రాజ్యాంగబద్ధంగా కల్పించిన మానవ హక్కులను ప్రతి ఒక్కరు పరిరక్షించాలని, సామాజిక న్యాయం, సమానత్వంతో అందరు స్వేచ్ఛగా జీవించే అవకాశం ఉంటుందని ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, శ్రీసాయి డిగ్రీ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ లీగల్ సెల్ ఉపాధ్యక్షురాలు సుమలత మాట్లాడుతూ పౌరుల హక్కులపై యువతకు అవగాహన ఉండాలని, వాటిని ఆచరించే బాధ్యతను సక్రమంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పట్టణ మహిళా హక్కుల అధ్యక్షురాలు ఫర్హాన్ బేగం, కళాశాల ఇన్‌ఛార్జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: ధర్మవరం పట్టణంలోని కదిరి గేట్ వద్ద మాంసం దుకాణాల యజమానులు చికెన్ వ్యర్థాలను పడేస్తున్నార ు. భరించలేని దుర్వాసన వస్తుంది. వెంటనే శుభ్రం చేయించి, మరోసారి వ్యర్థాలు పడేయకుండా చర్యలు చేపట్టాలి. **- వాహనచోదకులు**

సమాధానం: దుకాణాల యజమానులకు నోటీసులు జారీ చేసి, వ్యర్థాలను తొలగిం చేస్తాం.

సమస్య: ధర్మవరం పట్టణంలోని తారకరామాపురంలోని పలు వీధుల్లో చెత్త పేరుకుంటోంది. ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలకు వెళ్లే ప్రధాన రహదారిపై చెత్త, వ్యర్థాల కుప్పలను తొలగించాలి.

సమాధానం: ప్రతిరోజూ చెత్త సేకరణ చేయాలని పారిశుద్ధ్య కార్మికులను ఆదేశిస్తాం.
- శ్యామ్‌సన్, శానిటేషన్ అధికారి
– న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం

క్రికెట్‌లో దూసుకెళ్తున్నారు..

అండర్-17 జిల్లా జట్టుకు ఎంపిక

ధర్మవరం పట్టణం: ధర్మవరం పట్టణానికి చెందిన గోవర్ధన్, గోపిచందన, బృందా అనే క్రీడాకారులు క్రికెట్‌లో రాణిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ఈ ముగ్గురు క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ చూపడంతో అండర్-17 విభాగంలో జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. కోచ్ రాజశేఖర్ పర్యవేక్షణలో ఆర్డీటీ సహకారంతో వీరు గత మూడేళ్లుగా శిక్షణ పొందుతున్నారు. ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగుతున్న క్రీడాకారుల గురించి కథనం.

విరాట్ కోహ్లి ఆదర్శం

ధర్మవరం పట్టణానికి చెందిన వెంకటేష్, లతా దంపతుల కుమారుడు గోవర్ధన్‌నాయుడు, కుమార్తె గోపిచందన క్రికెట్‌లో రాణిస్తున్నారు. వీరిద్దరూ ఆర్డీటీ అకాడమీకి ఎంపికై శిక్షణ పొందుతున్నారు. గోవర్ధన్ అండర్-12 విభాగంలో జిల్లా జట్టుకు ఎంపికై ఆర్డీటీ ఆధ్వర్యంలో జరిగిన రూరల్ క్రికెట్ లీగ్ పోటీల్లో అత్యధిక పరుగులు సాధించి టోర్నీ ఆఫ్ ది ప్లేయర్ అవార్డు అందుకున్నాడు. ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికై పలు టోర్నీల్లో అత్యధిక పరుగులు సాధించాడు. ఈ ఏడాది అండర్-17 జట్టుకు ఎంపికై త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నాడు. టీం ఇండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లి తనకు ఆదర్శమని.. భారత జట్టుకు ఆడాలన్నదే లక్ష్యమని గోవర్ధన్ చెప్పాడు.

బౌలింగ్‌లో సత్తా

గోపిచందన బౌలింగ్‌లో సత్తా చాటుతోంది. ఏటా నిర్వహించే బాలికల రూరల్ లీగ్ క్రికెట్ పోటీల్లో ఉత్తమంగా రాణించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సొంతం చేసుకుంది. అండర్-15 విభాగంలో సౌత్‌జోన్ క్రికెట్ జట్టుకు ఎంపికై టోర్నీలో అత్యధిక వికెట్లు తీసింది. ఈ ఏడాది జరిగే అండర్-17 జిల్లా జట్టుకు ఎంపికైంది. మిథాలిరాజ్‌లా సేవలు అందించాలన్నదే తన లక్ష్యమని తెలిపింది.

క్రీడా కోటాలో ఉద్యోగమే లక్ష్యం

చేనేత కార్మికులైన రాధాకృష్ణ, గాయత్రి దంపతుల కుమార్తె బృందా బౌలింగ్‌లో రాణిస్తోంది. గత మూడేళ్లుగా ఆర్డీటీ మైదానంలో ప్రత్యేక శిక్షణ తీసుకుంటోంది. ఉమ్మడి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుండటంతో అనేక టోర్నీల్లో బౌలింగ్‌లో అత్యధిక వికెట్లు తీసి పలు అవార్డులు సొంతం చేసుకుంది. అండర్-17 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టుకు ఎంపికైంది. క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే తన లక్ష్యమని, శిక్షకురాలిగా బాలికల జట్టుకు పని చేయాలని ఉందని బృందా తెలిపింది.

మానవ హక్కుల పరిరక్షణలో ప్రపంచానికి భారత్ ఆదర్శం

పుట్టపర్తి పట్టణం: మానవ హక్కుల పరిరక్షణలో భారతదేశం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో జాతీయ మానవహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను సవ్యంగా పాటిస్తే మానవ హక్కులకు ఎలాంటి నష్టం వాటిల్లదన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగిరెడ్డి, న్యాయవాదులు రెహమాన్, యదుభూషణ, నాగేంద్ర, ప్రసాద్ సతీష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, వాటిని **ఈనాడు**తో పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.

అర్హత: డిగ్రీ, **వయస్సు:** 30 సంవత్సరాల లోపు
అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక - రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.
న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు

అమడగూరు

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తిగలవారు 13-12-2025 తేదీన (శనివారం) మధ్యాహ్నం 2 గం.లకు ఈ కింది చిరునామాలో రాతపరీక్షకు హాజరు కాగలరు.

గతంలో హాజరైనవారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్
C/o ఈనాడు కార్యాలయం, బెంగుళూరు రోడ్, రాప్తాడు, అనంతపురం జిల్లా

న్యాయవాదులు విధుల బహిష్కరణ

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: న్యాయవాది అబ్దుల్‌రహీమ్‌పై హిందూపురం రెండోపట్టణ సీఐ చేయి చేసుకోవడానికి నిరసనగా రెండు రోజులపాటు విధులు బహిష్కరించనున్నట్లు కదిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చౌదప్ప తెలిపారు. హిందూపురం రెండో పట్టణ పోలీసులు భూ వివాదంలో తలదూర్చడం, కక్షిదారుడి తరఫున ప్రశ్నించిన న్యాయవాది రహీమ్‌పై చేయిచేసుకోవడాన్ని ఖండిస్తున్నట్లు బార్‌అసోసియేషన్ సభ్యులు తెలిపారు. సీఐ, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురు, శుక్రవారం విధులు బహిష్కరిస్తున్నట్లు న్యాయవాదుల సంఘం తెలిపింది.

దీర్ఘకాలిక లక్ష్యాలపై ప్రణాళిక రూపొందించండి : కలెక్టర్

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి ధనధాన్య కృషి యోజన పథకం ద్వారా జిల్లాలో దీర్ఘకాలిక లక్ష్యాలు, ప్రయోజనాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, డ్వామా, డీఆర్‌డీఏ, ఇతర అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి నియోజకవర్గంలో భౌగోళిక, పంటల సాగు విధానం, నీటి వనరులు, నేలస్వభావం వంటి వాటిపై క్షేత్రస్థాయి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఉద్యానశాఖ పరిధిలో జరుగుతున్న కార్యక్రమాలపై సమీక్షిస్తూ సూక్ష్మసేద్యం పథకం పురోగతిని వేగవంతంగా పూర్తి చేయాలని, పెండింగ్ పనులు వెంటనే ముగించాలని సూచించారు. మహిళలకు వివిధ రుణాలు అందించి, స్వశక్తితో రాణించేలా ఆర్థిక భరోసా కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి చంద్రశేఖర్, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, డ్వామా పీడీ విజయేంద్రప్రసాద్, పశుసంవర్ధక శాఖ అధికారి శుభదాస్ పాల్గొన్నారు.

సుపరిపాలనకు నిలువుటద్దం వాజ్‌పేయీ

కదిరి, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ సుపరిపాలనకు నిలువుటద్దమని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తెలిపారు. గురువారం ధర్మవరం నుంచి అటల్, మోదీ సుపరిపాలన యాత్ర ప్రారంభం కానుంది. ఆ వాహనాలకు బుధవారం కదిరి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాత్ర గురువారం ప్రారంభమై ఈ నెల 25న అమరావతిలో ముగుస్తుందన్నారు. అటల్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఆయన శతజయంతిని వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆయనను పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో భాజపా నాయకులు ఎం.ఎస్.పార్థసారథి, విష్ణువర్ధన్‌రెడ్డి, వంశీకృష్ణ, రామకృష్ణ, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాధవ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

ఎరువుల దుకాణాల తనిఖీ

తనకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని కొక్కంటి క్రాస్, తనకల్లులో ఎరువుల దుకాణాలను ధర్మవరం ఏడీఏ లక్ష్మీనాయక్, మండల వ్యవసాయాధికారి భారతి బుధవారం తనిఖీ చేశారు. రూ.3.5 లక్షల ఎరువుల విక్రయాలను నిలుపుదల చేశారు. ధర్మవరం వ్యవసాయాధికారి ముస్తఫా, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని పూసలబజారుకు చెందిన తండ్రి కుమారుడు వెంకటరమణ, రమేష్‌లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. వారి కుటుంబానికి తెదేపా నాయకులు బుధవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. నాయకులు దండే రవి, పాలగిరి బాష, వంకమద్ది రవి, రెడ్డెప్ప, రమణ పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

తలుపుల, న్యూస్‌టుడే: తలుపుల స్త్రీశక్తి భవనంలో ఎంపీపీ మహమ్మద్ రఫీనాయక్ అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. సమావేశానికి నలుగురు సర్పంచులు మినహా మిగిలిన వారు గైర్హాజరయ్యారు. పలుశాఖల అధికారులు, కార్యదర్శులు హాజరు కాలేదు. వచ్చిన వారితోనే శాఖల వారీగా అభివృద్ధి, చేపట్టాల్సిన పనులు తదితర వాటిపై చర్చించారు. ఎంపీడీవో నసీమా, ఎంఈవో వెంకటరాముడు, పీఆర్ జేఈ షేక్ అఖిలాబాను, ఏపీఎం రమణమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ జయమ్మ, ఆర్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యుత్తు స్తంభాన్ని తొలగించరూ..

ధర్మవరం పట్టణంలోని హిందూ శ్మశానవాటిక దారి మలుపులో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉంది. రెండు నెలల కిందట డివైడర్ మధ్యలోని స్తంభాన్ని తొలగించి రైల్వేగోడకు ఆనుకొని పెట్టారు. రెండు రోజుల కిందట అది రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. వాహనదారులు మలుపులో రాకపోకలు సాగించే క్రమంలో స్తంభాన్ని గమనించకపోతే కిందపడే అవకాశం ఉంది. విషయాన్ని పురపాలిక డీఈ వీరేష్ దృష్టికి తీసుకెళ్లగా స్తంభాన్ని తొలగించేస్తామన్నారు. – న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం

అంగన్‌వాడీ నిర్వహణ, మధ్యాహ్న భోజనం భేష్

కొత్తచెరువు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ, మధ్యాహ్న భోజనం నాణ్యత, రుచి, శుభ్రత బాగుందని ఏపీ ఫుడ్‌కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి ప్రశంసించారు. కొత్తచెరువులోని గాంధీనగర్ పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం-1ని బుధవారం ఆమె తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కేంద్రం నిర్వహణ, రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారని సూపర్‌వైజర్లు రజిత, భారతి, అంగన్‌వాడీ టీచర్ షర్మిల భానును అభినందించారు. కేంద్రంలో ఏర్పాటు చేసిన సామూహిక సీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ ప్రతినిధులు సరస్వతి, రేవతి, జయను శాలువాలతో సన్మానించారు. జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల స్థితిగతులపై జిల్లా విద్యాశాఖ ఏడీ వినయ్ మోహన్, ఎంఈవోలు జయచంద్ర, హెచ్‌ఎం శివయ్యతో విచారించారు. అంతకు ముందు రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసి, బఫర్ నిల్వలను పరిశీలించారు. కార్యక్రమంలో పెనుకొండ డీవైఈవో జాన్‌రెడ్డెప్ప, సీఎస్‌డీటీ రామకృష్ణ, ఎంఈవో సోమశేఖర్‌నాయుడు, హెచ్‌ఎం నూర్జహాన్, ఉపాధ్యాయులు శైలజ, భాగ్యమ్మ, అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి: మున్సిపాలిటీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రం, గోవిందపేటలోని చౌక దుకాణాన్ని ఏపీ ఫుడ్‌కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి అధికారులతో కలిసి తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో రిజిస్టర్, ఫిజికల్ స్టాక్‌ను పరిశీలించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న గంజిమల దేవి

దంప్‌యార్డు కాదు.. పాఠశాల మైదానమే

కదిరి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానం డంప్‌యార్డును తలపిస్తోంది. కొందరు పాత భవనాల శిథిలాలను తెచ్చి ఇక్కడ పడేస్తున్నారు. దాదాపు 600 మంది విద్యార్థులు మైదానంలో ఆడుకుంటుంటారు. వీరితోపాటు పట్టణవాసులు ఉదయం, సాయంత్రం నడకకు వస్తుంటారు. మైదానాన్ని శుభ్రంగా ఉంచాలని వారు కోరుతున్నారు. సమస్యను మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా శిథిలాల దిబ్బలను వెంటనే తొలగిస్తామన్నారు. సీసీ ఫుటేజీ ఆధారంగా వ్యర్థాలను వదిలే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కదిరి పట్టణం

గర్భిణులకు అన్నదానం

తలుపుల, న్యూస్‌టుడే: తలుపుల ఆసుపత్రిలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్షా అభియాన్ పథకంలో భాగంగా వైద్యపరీక్షలకు వచ్చిన గర్భిణులకు బుధవారం భోజన వసతి కల్పించారు. ఆసుపత్రిలో ప్రతి నెలా 9న వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. అందులో భాగంగానే కదిరి ఆర్డీవో వీవీఎస్ శర్మ పాల్గొని పలువురు గర్భిణులకు భోజనం వడ్డించారు. మహిళలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో వైద్యులు ఆశ్రిత, ఆఫ్తాఫ్, వైద్యఆరోగ్యశాఖ అధికారులు, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జీవన్‌జ్యోతి ఆంగ్ల మాధ్యమ పాఠశాలకు చెందిన ఉషశ్రీ, మనుస్మృతి సాయి రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం సుజాత తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఇద్దరు విద్యార్థినిలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా హాకీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారన్నారు. ఈ నెల 11 నుంచి 13 వరకు నెల్లూరులో జరిగే పోటీల్లో జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పాఠశాల అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్ చోరీ

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని లింగశెట్టిపాళ్యంలో బుధవారం సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని మౌళిక ఇంట్లో ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్ చోరీకి గురయ్యాయి. బల్లపై ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్ పెట్టి పని నిమిత్తం ఇంటిపైకి వెళ్లి కిందికి వచ్చేసరికి అవి కనిపించలేదని బాధితురాలు బుధవారం ధర్మవరం వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

గుంతల దారులకు మరమ్మతులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో గురువారం వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమానికి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రులు సత్యకుమార్‌యాదవ్, సవిత, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పలువురు ఎమ్మెల్యేలు హాజరవుతున్నారు. దీంతో పట్టణంలోని గుంతల దారులకు మోక్షం కలిగింది. బుధవారం కదిరిగేట్ వద్ద గుంతలను ర.భ.శాఖాధికారులు తారుతో పూడ్చివేయించారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని వాటర్‌షెడ్ ఏపీడీ చైతన్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వాటర్‌షెడ్ ద్వారా రూ.2 కోట్ల పనులు చేశామన్నారు. మొండెంవారిపల్లిలోనూ మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఆనందవర్ధన్, పీఓ రవీంద్రారెడ్డి, వాటర్‌షెడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మొక్క నాటి నీరు పోస్తున్న ఏపీడీ చైతన్య

కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మహర్దశ

కనగానపల్లి, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మహర్దశ పట్టిందని, వైకాపా ప్రభుత్వంలో గుంతలు పడిన రోడ్లకు కనీసం ప్యాచ్‌లు కూడా వేయలేని వారు ఇప్పుడు మాట్లాడుతున్నారని రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. బుధవారం మండలంలోని సీఎన్ కోట నుంచి తూంచెర్ల మీదుగా తగరకుంట వరకు చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులను స్థానికులతో కలిసి పరిశీలించారు. ఎంపీడీఓ అనిల్‌కుమార్, తహసీల్దార్ ప్రసాద్, డీసీఎంఎస్ ఛైర్మన్ నెట్టెం వెంకటేశు, మార్కెట్ యార్డు ఛైర్మన్ సుధాకర్ నాయుడు, మండల కన్వీనర్ యాతం పోతలయ్య, సర్పంచులు రేణుక, మాధవరాజు, రామాంజినేయులు, ఆదెప్ప, బాలశివ పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించాలి

ధర్మవరం పట్టణం: ఆర్డీవో మహేష్‌కు వినతి పత్రం అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, కార్యదర్శి రామకృష్ణనాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ధర్మవరం పట్టణంలో వారు ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీఓ మహేష్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ డివిజన్ నాయకులు ఆంజనేయులు, నారాయణరెడ్డి, లక్ష్మయ్య, రామాంజనేయులు, శ్రీలత, నాగేంద్రమ్మ, యాస్మిన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

కదిరి: ఇన్ సర్వీసు ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని యూటీఎఫ్ జిల్లా నాయకులు శ్రీనివాసులు, తాహిర్‌వలి డిమాండ్ చేశారు. కదిరిలో బుధవారం ఆర్అండ్‌బీ అతిథి భవనం నుంచి నిరసన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు సుబ్బారెడ్డి, మల్లికార్జున, సంతోష్‌కుమార్, మధుసూదన్, రెడ్డిరాజేష్, రమణనాయక్, ఖాదర్‌బాషా, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి పట్టణం: పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట యూటీఎఫ్ నాయకులు నిరసన తెలిపారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో సువర్ణకు అందజేశారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు లక్ష్మీనారాయణ, శివ, నాయకులు బాబు, ఆదినారాయణ, పర్వతయ్య తదితరులు పాల్గొన్నారు.

కదిరిలో..

టీవీఎస్ ఎన్‌టార్క్ 150 ప్రారంభం

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని టీవీఎస్ షోరూమ్‌లో బుధవారం టీవీఎస్ ఎన్‌టార్క్ 150 స్కూటర్‌ను ధర్మవరం మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాణి ప్రారంభించారు. టీవీఎస్ మోటార్స్ కంపెనీ ప్రతినిధి సయ్యద్ కరీముల్లా మాట్లాడుతూ నూతనంగా మార్కెట్‌లోకి వచ్చిన ఈ స్కూటరులో సాంకేతిక ఫీచర్లు ఉన్నాయన్నారు. బ్రాంచ్ మేనేజర్ ప్రసాద్, మేనేజర్ అశోక్, కొనుగోలుదారులు పాల్గొన్నారు.

స్కూటర్‌ను ప్రారంభిస్తున్న మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాణి

ప్రవాహ ఉద్ధృతికి రోడ్డు కోత

15 రోజులుగా రైతులకు తిప్పలు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువు నుంచి గోరంట్లపల్లికి వెళ్లే మార్గంలో చిత్రావతి ప్రవాహ ఉద్ధృతికి రోడ్డు కోతకు గురవడంతో రాకపోకలు స్తంభించాయి. వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు, గ్రామస్థులు అష్టకష్టాలు పడుతున్నారు. చెరువు మరువ పారినా ఈ ప్రదేశంలో రోడ్డు కోతకు గురవడం సాధారణంగా మారింది. వందలాది ఎకరాల చెరువు ఆయకట్టు పొలాలకు వెళ్లేందుకున్న ఏకైక మార్గం కావడంతో అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో ఇక్కడ తారురోడ్డు మంజూరైంది. వైకాపా ప్రభుత్వ హయాంలో రోడ్డు పనులు ప్రారంభించారు. మట్టి పనులు చేసి కంకర తరలించారు. తర్వాత పనులు సాగలేదు. 15 రోజులుగా చెరువు మరవ ప్రవాహంతో మట్టి కొట్టుకుపోయి పైపులు తేలాయి. ప్రవాహాన్ని దాటే క్రమంలో ఇటీవల పలువురు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడ్డారు. ఈ నేపథ్యంలో రైతులు, తెదేపా నాయకులు రామకృష్ణ, సురేంద్రబాబు, లక్ష్మీనారాయణ, రాజు, వెంకటరెడ్డి, సాగునీటి సంఘం డైరెక్టర్ మధు తదితరులు ఎమ్మెల్యే సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. గుర్రాల రోడ్డులో చిత్రావతిపై వంతెన నిర్మించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. కలెక్టర్ దృష్టికి తెచ్చి వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే రైతులకు హామీ ఇచ్చారు. మరెప్పుడు వంతెన మొదలవుతుందో.. రోడ్డు నిర్మిస్తారో వేచిచూడాల్సిందే.

కోతకు గురైన రోడ్డును పరిశీలిస్తున్న తెదేపా నాయకులు, రైతులు

'జీతభత్యాల బాధ్యత వారిదే'

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల జీతభత్యాలు, సేవా పుస్తకాల నిర్వహణ బాధ్యతలు ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది చూడాల్సి ఉందని ఎస్టీయూ జిల్లా కార్యదర్శి హరిప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు జనార్దన్, ఎంఈఓ గోపాల్‌నాయక్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం వారు ఎంపీడీఓ పార్థసారథికి వినతి పత్రం అందించారు.

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మండలంలోని ఎగువ తూపల్లి గ్రామానికి రోడ్డు నిర్మాణానికి బుధవారం స్థానిక సర్పంచి చంద్రకళ, తహసీల్దారు దేవేంద్రనాయక్ భూమిపూజ చేశారు. ప్రజల సహకారంతో రోడ్డు పనులు చేపట్టినట్లు తెదేపా మండల కన్వీనర్ చంద్రశేఖర్‌నాయుడు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పార్థసారథి, ఈఓఆర్డీ మాధవరెడ్డి, తెదేపా నాయకులు నరసింహులు, రమేష్, అంజనప్పనాయుడు, రమణారెడ్డి, శ్రీరాములునాయుడు పాల్గొన్నారు.

పుట్టపర్తి ప్రతిష్ఠను పెంచేలా ముందడుగు వేద్దాం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పుట్టపర్తికి అంతర్జాతీయ ఖ్యాతి లభించేలా సమష్టిగా ముందడుగు వేద్దామని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తిలో ట్రాఫిక్ సమస్యలపై ఆటో కార్మికులు, పూల వ్యాపారులతో బుధవారం డీఎస్పీ విజయ్‌కుమార్ అధ్యక్షతన సాయికరుణ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అటోలు క్రమపద్ధతిలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సత్యసాయి శతజయంతి వేడుకలు మనమంతా నిర్వహించామని, అందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన ప్రజలు, ట్రస్ట్ ఆర్జేదార్లు, కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్‌ను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ విజయ్‌కుమార్, ఆర్డీవో సువర్ణ, కమిషనర్ క్రాంతికుమార్, సీఐలు శివాంజనేయులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

వైకుంఠ సమారాధన

మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి, మా అందరి హృదయాలలో ముద్రవేసుకొని మమ్ములను దుఃఖసాగరంలో ముంచి మీరు వైకుంఠవాసిని చెందుట చేసినారని తెలుపుటకు చింతిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ని ప్రార్థిస్తూ..

ది.శే. శ్రీ తిరువీధుల నాగభూషణ గారు
ఏలుకుంట్ల గ్రామం, ధర్మవరం మం.
జననం: 14-11-1975 మరణం: 03-12-2025

అమ్మ: శ్రీమతి టి.వెంకటలక్ష్మి
నాన్న: టి.చెన్నడు

భార్య: టి.పుష్పలత, కుమారులు: టి.మురళీ మనోహర్‌నాయుడు, టి.వెంకటేష్ నాయుడు
తమ్ముడు: టి.చంద్రశేఖర్, మరదలు: టి.శాంతి, కూతురు: టి.చాతుర్య
అక్క: ఎం.లలితమ్మ - బావ: ఎం.శ్రీనివాసులు
చెల్లెలు: జి.మంజుల - బావ: జి.సుబ్రమణ్యం

గమనిక: 11-12-2025 గురువారం ఉదయం 10 గంటలకు ఏలుకుంట్ల గ్రామం, మా స్వగృహం నందు పెద్దకర్మ, మరియు వైకుంఠ సమారాధన జరుగును.

న్యూస్‌టుడే, పాతబస్టాండ్

'ఎన్నో సివిల్, క్రిమినల్ కేసులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంటాయి. ఇరువర్గాలు పట్టువీడక పోవడంతో సుదీర్ఘ కాలం పాటు విచారణలు జరుగుతాయి. అలా పేరుకుపోయిన కేసులకు పరిష్కారం దొరకాలన్నా.. సత్వర న్యాయం పొందాలన్నా లోక్ అదాలత్‌తోనే సాధ్యం. అదే సరైన వేదిక' అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా పేర్కొన్నారు. ఈ నెల 13న జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ జరగనుంది. దానికి సంబంధించిన ఏర్పాట్లు, ఇతర అంశాలను 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో ఆయన వివరించారు. **ముఖాముఖి**

రాజీకి రండి.. సత్వర న్యాయం పొందండి..!

6,056 కేసులు గుర్తించాం..

లోక్ అదాలత్ నిర్వహణపై ఇప్పటికే అధికారులతో చర్చించాం. కార్మిక శాఖ, రెవెన్యూ, మున్సిపల్, బ్యాంకులు, బీమా, ఆర్టీసీ, చిట్‌ఫండ్ సంస్థల ప్రతినిధులతో సమావేశమై అవగాహన కల్పించాం. జిల్లా పరిధిలో పరిష్కారానికి అవకాశమున్న 6,056 కేసులను ఇప్పటి వరకు గుర్తించాం. జిల్లా బార్ అసోసియేషన్, న్యాయవాదుల సమన్వయంతో వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా కృషి చేస్తాం. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 50 అవగాహన సదస్సులు నిర్వహించాం.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా

- ఈ ఏడాది నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లు: 3
- ఎప్పుడెప్పుడు: మార్చి 8న, జులై 5న, సెప్టెంబర్ 13న
- ఏర్పాటు చేసిన బెంచ్‌లు: 15
- పరిష్కరించిన కేసులు: 9,711
- వాహన ప్రమాదాలకు సంబంధించినవి: 146
- బాధితులకు అందించిన పరిహారం: రూ. 8.95 కోట్లు
- బ్యాంకు రికవరీలు, బీమా సెటిల్‌మెంట్లు: రూ. 1,26 కోట్లు

ఇవన్నీ పరిష్కరించుకోవచ్చు..

కుటుంబ కలహాలు, రహదారి ప్రమాదాలు, బీమా పరిహారాలు, రుణ వివాదాలు, ట్రాఫిక్ కేసులు, భార్యాభర్తలు, ఆస్తి గొడవలు, చెక్ బౌన్స్ వ్యవహారాలు, రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులను ఈ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చు.

రాలేని వారికి వీసీ అవకాశం..

లోక్ అదాలత్‌కు రావడం వీలుపడని వారికి వీడియో కాన్ఫరెన్స్(వీసీ) ద్వారా అవకాశం కల్పిస్తున్నాం. న్యాయవాది సాయంతో కేసు పరిష్కరించుకోవచ్చు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు సైతం.. ఏ బెంచ్ నుంచైనా ఈ అవకాశం వినియోగించుకోవచ్చు. ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నంబరు 1500ను సంప్రదించొచ్చు.

పొదరిల్లు కాదండీ..!



ఈ చిత్రంలో పచ్చని తీగ జాతి మొక్కల్ని చూసి ఇదేదో పొదరిల్లు అనుకుంటే మీరు పొరబడినట్లే. ఇది గార మండలం తూలుగు సచివాలయం వద్ద అసంపూర్తిగా ఉన్న ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం. వైకాపా హయాంలో పనులు ప్రారంభించారు. గుత్తేదారుకు బిల్లులు చెల్లించకపోవడంతో మధ్యలో వదిలేశారు. దీంతో ప్రస్తుతం పరిస్థితి ఇలా తయారైంది. ఈ విషయమై మండల ఇంజినీరు పి.గోవిందరావు మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేశామని, పనులు పూర్తి చేయిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, గార

ఇంకెన్నాళ్లు సార్.. ఈ అసంపూర్తి పాఠం..!

ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే, బృందం

సర్కారు బడుల రూపురేఖలు మారుస్తామని వైకాపా హయాంలో చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులు నేటికీ కొలిక్కిరాలేదు. అసంపూర్తి నిర్మాణాలు.. ఇరుకు గదులతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా పనులపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఇప్పటికైనా స్పందించి నిర్మాణాలు పూర్తి చేయాలని అంతా కోరుతున్నారు.

ఇచ్ఛాపురం గ్రామీణ మండలం డొంకూరు జడ్పీ హైస్కూల్‌లో 309 మంది చదువుతున్నారు. నాడు-నేడులో అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.1.31 కోట్లు గతంలో మంజూరయ్యాయి. నిధులు విడుదలకాకపోవడంతో గుత్తేదారులు పనులు మధ్యలో ఆపేశారు. ప్రస్తుతం అసంపూర్తి భవనంలోనే విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు. గదుల్లో విద్యుత్తు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

జిల్లాలో సుమారు 2600 పాఠశాల భవనాలున్నాయి. వాటిలో 2.10 లక్షల మంది వరకు చదువుకుంటున్నారు. గత ప్రభుత్వం 'నాడు-నేడు' (ప్రస్తుతం మన బడి-మన భవిష్యత్తు)లో భాగంగా పనులు చేపట్టేందుకు 2,012 బడులను గుర్తించింది. ఆ మేరకు మొదటి దశలో 958 భవనాలకు మరమ్మతులు చేశారు. రెండో దశలో కొత్త భవనాలు నిర్మించేందుకు 1,054 పాఠశాలలు గుర్తించినా ఎక్కడా పనులు పూర్తి కాలేదు.

ప్రభుత్వ పాఠశాలల్లో నిలిచిన అభివృద్ధి పనులు

ఇదీ పరిస్థితి..

- బిల్లులు చెల్లించకపోవడంతో మూడేళ్ల నుంచి నిర్మాణాలు అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి.
- చాలా చోట్ల అసంపూర్తి భవనాల్లో గోడలు బీటలు వారి.. పనికిరాని మొక్కలు పెరిగి శిథిలావస్థకు చేరుతున్నాయి.
- సిమెంటు బస్తాలు వినియోగించకపోవడంతో గట్టి కట్టుకుపోయాయి.
- గతంలో చేసిన పనుల్లో నాణ్యత లోపించింది. కూటమి సర్కారు వీటిపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

ఉన్నతాధికారులకు నివేదించాం.. బడుల్లో నిలిచిన పనుల వివరాలను ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదించాం. నిధులు మంజూరైన వెంటనే యుద్ధప్రాతిపదికన పనులు జరిగేలా చర్యలు తీసుకుంటాం. – స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కలెక్టర్

రెండో దశ వివరాలిలా (రూ.కోట్లలో)..	
మంజూరైన నిధులు:	416.89
విడుదల చేసినవి:	156.46
ఖర్చు:	166.01
బకాయిలు:	170.31

ఇక ఎంచక్కా ఆడుకోవచ్చు..!

- సర్కారు బడులకు క్రీడా కిట్ల పంపిణీ

న్యూస్‌టుడే, పాతబస్టాండ్, కంచిలి, ఇచ్ఛాపురం గ్రామీణం

విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది. వారికి అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తోంది. ఆ మేరకు క్రీడా పరికరాలు సిద్ధం చేసింది. మండలాలవారీగా అధికారులు పంపిణీ చేస్తున్నారు. జిల్లాలోని అన్ని బడులకు క్రీడా కిట్లు అందిస్తారు. ఉన్నత పాఠశాలకు రూ.30 వేల విలువైన కిట్లు, ప్రాథమికోన్నతకు రూ.14 వేలు, ప్రాథమిక బడులకు రూ.7.5 వేల విలువైన కిట్లు ఇస్తారు. విద్యార్థుల ఆసక్తి మేరకు మొత్తం 31 రకాల ఉపకరణాలు పంపించారు. స్కూల్ కాంప్లెక్సుల నుంచి కిట్లను పాఠశాలలకు చేర్చే బాధ్యతను సీఆర్పీలకు అప్పగించారు.

గోకర్ణపురం పాఠశాలకు చేరిన క్రీడా పరికరాలు

జిల్లాలో వివరాలిలా..	
మండలాలు	: 30
ఉన్నత పాఠశాలలు	: 454
ప్రాథమిక	: 1,950
ప్రాథమికోన్నత	: 269
విద్యార్థుల సంఖ్య	: 2,66,915

ఏమేం ఇస్తున్నారంటే..

డిస్క్, హైజంప్ పోల్స్, జావెలిన్, షార్ట్‌పుట్, బ్యాడ్మింటన్ కాక్, నెట్స్, షటిల్ రాకెట్లు, బాల్ బ్యాడ్మింటన్ రాకెట్లు, క్యారమ్ బోర్డు సెట్, చెస్ బోర్డు సెట్, క్రికెట్ బ్యాట్‌లు, స్టంప్స్, సాఫ్ట్ టెన్నిస్ బాల్స్, ఉడెన్ స్టంప్ సెట్‌లు, ఫుట్‌బాల్ పంప్, ఫుట్‌బాల్స్, కబడ్డీ యాంకిల్ క్యాప్స్, నీ ప్యాడ్స్, వెయింగ్ మిషన్లు, స్కిప్పింగ్ రోప్స్, టెన్నికాయిట్ రింగ్స్, త్రోబాల్, వాలీబాల్ పరికరాలు, యోగా మ్యాట్లు, టేప్.

నిర్వహణ నీరుగార్చేశారు..!

శ్రీకాకుళం నగరంలోని కేంద్ర గ్రంథాలయంలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్లాంట్ ఇది. ప్రారంభించిన కొంత కాలం బాగానే ఉపయోగపడింది. అనంతరం నిర్వహణను గాలికొదిలేయడంతో మూలకు చేరింది. ఇక్కడికి నిత్యం 600 మంది వరకు పాఠకులు వస్తుంటారు. ఎంతో మంది సుదూర ప్రాంతాల నుంచి వచ్చి చదువుకుంటారు. తాగునీటికి ఇబ్బంది పడాల్సి వస్తోందని, అధికారులు స్పందించి దీన్ని అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

టెట్ ప్రారంభం

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) జిల్లాలో బుధవారం ప్రారంభమైంది. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు షిఫ్టుల్లో జరిగాయి. ఎచ్చెర్ల మండలంలో తొలి రోజు శ్రీ శివానీ ఇంజినీరింగ్ కళాశాల కేంద్రంలో 220 మందికి 205 మంది హాజరుకాగా, శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో 200 మందికి 184 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ నెల 21 వరకు కొనసాగనున్నాయి. వెంకటేశ్వర కళాశాలలో హాల్‌టికెట్ పరిశీలించి అభ్యర్థులను అనుమతిస్తున్న సిబ్బందిని చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

21న ఘంటసాల నీరాజనం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలో అంబేడ్కర్ ఆడిటోరియంలో ఈ నెల 21న ఘంటసాల నీరాజనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు కిన్నెర ఆర్ట్ థియేటర్ సంస్థ కోశాధికారి కె.సుబ్బారావు తెలిపారు. పీఎన్ కాలనీలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆరాధనోత్సవంలో 60 మంది గాయకులు 120 పాటలు పాడుతారన్నారు. హైదరాబాద్‌కు చెందిన గాయకుడు కారుణ్యకు ఘంటసాల పురస్కారం ప్రదానం చేస్తామన్నారు.

నా పేరు ఏపీకే.. క్లిక్ చేస్తే కష్టాలే..!

- జలుమూరు మండలంలో ఓ సచివాలయ ఉద్యోగిని చరవాణికి రెండు నెలల కిందట ఏపీకే ఫైల్ వచ్చింది. దాన్ని క్లిక్ చేస్తే సైబరు నేరగాళ్లు ఫోన్‌ను హ్యాక్ చేసి బ్యాంకు ఖాతాలోని రూ.2.12 లక్షలు దోచేశారు. తర్వాత విషయం తెలుసుకుని లబోదిబోమంటూ ఆమె పోలీసులను ఆశ్రయించారు.
- టెక్కలికి చెందిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగికీ ఇలాగే జరిగింది. ఏపీకే ఫైల్‌ను క్లిక్ చేసి రూ.7.18 లక్షలు పోగొట్టుకున్నారు. వెంటనే విషయం ఎవరికీ చెప్పుకోలేదు. మూడు రోజుల తర్వాత సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

హాయ్ అందరికీ..

సాంకేతిక పరిభాషలో నన్ను ఏపీకే (ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్) ఫైల్ అంటారు. ఈ మధ్య అన్ని చోట్లా నా పేరు బాగానే వినిపిస్తోంది. ఎందుకంటారా..! కొందరు సైబర్ నేరగాళ్లు నా ద్వారా మీ బ్యాంకు ఖాతాల్లోని నగదును క్షణాల్లో మాయం చేస్తున్నారంట.. చాకచక్యంగా ఓటీపీలు తెలుసుకుని మోసగిస్తున్నారంట. అందుకే కొంచెం జాగ్రత్తగా ఉండండి. వాళ్లు ఏం చేస్తున్నారో.. మీ ఫోన్‌లో నేను కనిపిస్తే ఏం చేయాలో చెబుతాను రండి..

ఏం చేస్తారంటే..

ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలు, షేర్లు, లాటరీల పేరుతో వాట్సప్, టెలిగ్రాం వంటి యాప్‌లు, సామాజిక మాధ్యమాల్లోని గ్రూప్‌ల్లో వీటిని షేర్ చేస్తారు. దాన్ని క్లిక్ చేస్తే వ్యక్తిగత సమాచారంతో పాటు ఫొటోలు, వీడియోలు, ఇతర సమాచారం మోసగాళ్ల ఆధీనంలోకి వెళ్తాయి.

ఇలా గుర్తించండి..

కొత్త నంబర్ల నుంచి ఫైల్స్, వీడియో లింకులు వచ్చినపుడు జాగ్రత్తగా ఉండాలి. పొరపాటున ఏపీకే ఫైల్‌పై క్లిక్ చేస్తే స్క్రీన్‌పై అది ప్రమాదకరమైనదని సందేశం వస్తుంది. అలా వచ్చిన వెంటనే అప్రమత్తం కావాలి.

క్రెడిట్ కార్డు, బ్యాంకు ఖాతా నుంచి అనుమతి లేకుండా నగదు బదిలీ అవుతున్నట్లు గుర్తించి సమాచారం ఇస్తే ఆ నంబర్ల నుంచి విదేశీ ఖాతాలకు నగదు మళ్లించకుండా అడ్డుకోవచ్చు. నిందితుల ఖాతాలకు డబ్బు మళ్లించకుండా నిరోధించొచ్చు.

ఇవి గుర్తుంచుకోండి...

- ప్రమాదం పొంచి ఉందని గుర్తించినా.. నష్టపోయినా తక్షణమే 1930 నంబరుకు సమాచారమివ్వండి.
- అనుమానాస్పద ఫోన్ నంబరు.. మెయిల్ గానీ వస్తే www.cyber-crimegov.in వెబ్‌సైట్‌కు వెళ్లి చెక్ సబ్జెక్టు విభాగంలో తనిఖీ చేయొచ్చు.

1.55 లక్షల మందికి చుక్కల మందు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: జిల్లాలో ఈ నెల 21 నుంచి మూడు రోజుల పాటు పల్స్ పోలియో నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. బుధవారం టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. సుమారు 1.55 లక్షల మంది చిన్నారులకు చుక్కల మందు వేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తొలి రోజు బూత్‌ల్లో, రెండు రోజుల పాటు ఇళ్ల వద్ద చుక్కల మందు వేయాలని.. ప్రక్రియను పర్యవేక్షించాలని డీఎంహెచ్‌వో కె.అనితను ఆదేశించారు.

తాను గెలుస్తూ.. తండ్రిని గెలిపిస్తూ..

- వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో రాణిస్తున్న క్రీడాకారుడు

న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

తండ్రి దగ్గరే శిక్షణ పొందుతున్నాడు. నాన్న ఆశయ సాధనకు కృషి చేస్తున్నాడు. వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతున్నాడు. అంతర్జాతీయస్థాయిలో సత్తా చాటేందుకు సన్నద్ధమవుతున్నాడు శ్రీకాకుళం నగరానికి చెందిన ముద్దాడ తరుణ్‌కుమార్. ఈ క్రీడాకారుడి విజయప్రస్థానం గురించి తెలుసుకుందాం రండి..

తరుణ్

శ్రీకాకుళం నగరంలోని ముద్దాడపేట(పెద్దపాడు)కు చెందిన ముద్దాడ తరుణ్ విశాఖపట్నంలో డిగ్రీ చదువుతున్నాడు. తండ్రి ముద్దాడ సూర్యారావు వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుడు. అప్పట్లో సరైన వసతులు, శిక్షకులు లేక అవకాశాలు అందిపుచ్చుకోలేకపోయారు. తాను అనుకున్నది కుమారుడి రూపంలో సాధించాలని.. శిక్షకుడిగా మారి తర్ఫీదునిస్తున్నారు. 2019 నుంచి తరుణ్ వెయిట్ లిఫ్టింగ్ సాధన చేస్తున్నాడు. అరంగ్రేటంలోనే రాష్ట్రస్థాయి పోటీల్లో పసిడి పతకం సాధించాడు.

- ఈ ఏడాది బిహార్‌లో జరిగిన యూత్ ఖేలో ఇండియా పోటీల్లో 286 కిలోలు ఎత్తి ద్వితీయ స్థానం సొంతం చేసుకున్నాడు. పంజాబ్‌లో ఎల్‌పీయూలోనూ ఉత్తమ ప్రదర్శనతో సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు.

సాధించిన విజయాలు...

- గతేడాది రాజస్థాన్‌లో జరిగిన ఖేలో ఇండియా అంతర విశ్వవిద్యాలయ పోటీల్లో ద్వితీయస్థానం, హిమాచల్‌ప్రదేశ్‌లో రజతం, శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 275 కిలోల బరువు ఎత్తి పసిడి పతకాలను కైవసం చేసుకున్నాడు.
- ఇటీవల ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగిన పోటీల్లోనూ సత్తా చాటాడు. 88 కిలోల విభాగంలో పాల్గొని స్నాచ్‌లో 130 కిలోలు, క్లీన్ అండ్ జర్క్ 160 కిలోలు మొత్తంగా 290 కిలోల బరువెత్తి ప్రథమస్థానంలో నిలిచాడు. అంతరవర్సిటీ సౌత్‌జోన్ పోటీలకు ఎంపికయ్యాడు.

కామన్‌వెల్త్‌లో పతకమే లక్ష్యం.. గతేడాది త్రుటిలో కామన్‌వెల్త్ పోటీల్లో పాల్గొనే అవకాశం దూరమైంది. ఈసారి ఎలాగైనా అర్హత సాధించి.. నాన్న కలను నెరవేర్చడంతో పాటు దేశానికి పతకం తీసుకురావాలన్నదే లక్ష్యంగా సాధన చేస్తున్నాను. – ముద్దాడ తరుణ్‌కుమార్

న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

ఇదేం పని గురూ..!

- బీఆర్ఏయూలో మిగులు సీట్ల భర్తీలో గందరగోళం
- నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లకు పాల్పడిన అధ్యాపకులు

డా. బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో స్పెషల్ బీఈడీ, ఎంబీఏ కోర్సుల్లో ప్రవేశాల్లో గందరగోళం నెలకొంది. విద్యావ్యవస్థకే మచ్చ తెచ్చేలా కొన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు వ్యవహరించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎలాంటి ప్రకటనలు ఇవ్వకుండానే మిగులు సీట్ల భర్తీకి విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

- ఎడ్‌సెట్-2025లో రెండు విడతల్లో జరిగిన కౌన్సెలింగ్ అనంతరం స్పెషల్ బీఈడీ కోర్సులో పది సీట్లు, ఎంబీఏలో పదికిపైగా సీట్లు మిగిలిపోయాయి. నిబంధనల ప్రకారం.. ఎడ్‌సెట్, ఐసెట్ కన్వీనర్ మార్గదర్శకాల మేరకు మిగులు సీట్లు భర్తీకి తక్షణ ప్రవేశాల ప్రకటన ఇచ్చి, ఆసక్తి ఉన్న అభ్యర్థులను కౌన్సెలింగ్ పిలవాలి. అనంతరం హాజరైన విద్యార్థుల్లో ర్యాంక్ మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ, అన్ని ధ్రువపత్రాలు పరిశీలించాక సీట్లు భర్తీ చేయాలి. సీటు పొందాక కోర్సుకు నిర్దేశించిన రుసుం వసూలు చేయాలి. అలా చేయకుండా రకరకాల పేర్లతో ఫీజులు వసూలు చేశారు. ఇప్పుడు సీటు ఖరారు కాకపోతే చెల్లించిన డబ్బులు ఏమవుతాయో.. తిరిగిచ్చినా ఎంతిస్తారోనని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.
- ఇటీవల వర్సిటీలో న్యాయశాస్త్రం కోర్సులో మిగులు సీట్లు భర్తీ చేసుకోవచ్చని ఉన్నతవిద్యా మండలి మార్గదర్శకాలు ఇవ్వకపోయినా అధికారులు ప్రకటన ఇచ్చేశారు. ఎన్ని సీట్లు ఉన్నాయో అందులో పేర్కొనలేదు. విద్యార్థుల నుంచి వ్యతిరేకత రావడంతో ప్రవేశాలు వాయిదా వేశారు.

తిరిగి చెల్లిస్తాం.. స్పెషల్ బీఈడీ, ఎంబీఏ కోర్సుల్లో మిగులు సీట్ల భర్తీకి ప్రభుత్వం ఇంకా అనుమతి ఇవ్వలేదు. ఇస్తారనే ఉద్దేశంతో కొందరితో డబ్బులు కట్టించుకున్నాం. ప్రొఫెషనల్ కోర్సుల్లో మిగులు సీట్లు భర్తీ చేయొద్దని ఉత్తర్వులిచ్చింది. విద్యార్థులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు. ఫీజులు తిరిగి చెల్లిస్తాం. – బిడ్డికి అడ్డయ్య, రిజిస్ట్రార్, డా. బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయం

పర్యావరణం.. పరిరక్షించుకుందాం..!

చేనేత వస్త్ర ధారణలో బాలుడు

పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన సిక్కోలు హరిత మహోత్సవం కొనసాగుతోంది. జిల్లా కేంద్రంలో శ్రీకాకుళం అసోసియేషన్ ఆఫ్ పిడియాట్రిక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా బుధవారం విద్యార్థులకు చిత్రలేఖనం, వేషధారణ పోటీలు నిర్వహించారు. చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వివిధ స్టాళ్లను సందర్శించి ఉత్పత్తులు పరిశీలించారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

ఉత్పత్తులను తిలకిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

15 నుంచి అభ్యుదయం సైకిల్ యాత్ర

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: అభ్యుదయం సైకిల్ యాత్ర విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 15 నుంచి 29 వరకు నిర్వహించనున్న ఈ యాత్ర లక్ష్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కలిసికట్టుగా పని చేయాలన్నారు. యువత పెద్దఎత్తున పాల్గొనేలా చూడాల్సిన బాధ్యత విద్యా శాఖపై ఉందని సూచించారు. గోడప్రతులు, ప్లకార్డులు, అవగాహనకు వివిధ కార్యక్రమాలు రూపొందించాలన్నారు. అంబులెన్సులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా జిల్లా వైద్య శాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక మాధ్యమాల ప్రభావశీలురు నుంచి వచ్చిన సూచనలు పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. డీఎస్పీ వివేకానంద, డీఎంహెచ్‌వో కె.అనిత, ఆర్డీవో సాయిప్రత్యూష, విద్యా శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సీఐలు పాల్గొన్నారు.

కార్యాచరణ ప్రణాళికపై చర్చిస్తున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

చెట్లుంటే చాలు.. చట్టంతో పనేంటి..?

- యథేచ్ఛగా వృక్షాల నరికివేత, అక్రమ రవాణా

న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు, కాశీబుగ్గ

పచ్చని అడవులను అక్రమార్కులు కొల్లగొట్టేస్తున్నారు. జిల్లాలోని తీర, మెట్టు ప్రాంతాల్లో సరుగుడు, నీలగిరి, అకేశు, టేకు, వెదురు, మద్ది తదితర చెట్లను ఇష్టారీతిన నరికేస్తున్నారు. అటవీ, రెవెన్యూశాఖాధికారుల నిఘా కొరవడటంతో రాత్రి వేళ లారీలు, ట్రాక్టర్లలో పొరుగు ప్రాంతాలకు తరలిస్తున్నారు. అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో దర్జాగా వ్యాపారం చేసుకుంటూ.. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారు.

కిడిసింగి - వజ్రపుకొత్తూరు మధ్య రహదారి సమీపంలో సరుగుడు దుంగలు

ఆపకుంటే ముప్పే..

ఇప్పటికే పదేళ్లలో అడవుల విస్తీర్ణం 24 వేల హెక్టార్ల మేర తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోంది. వాతావరణంలో పెను మార్పులతో పాటు ప్రకృతి విపత్తులు, భూగర్భ జలాల క్షీణతకు అవే కారణమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వన్యప్రాణులు సైతం జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి. అరుదైన జాతులు అంతరించిపోతున్నాయి. అధికారులు నిఘాను కట్టుదిట్టం చేసి అడవుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- జిల్లాలో పదేళ్ల ముందు అడవుల విస్తీర్ణం: 68 వేల హెక్టార్లు
- ప్రస్తుతం: 44 వేల హెక్టార్లు

ఇక్కడి నుంచే ఎక్కువ..

వజ్రపుకొత్తూరు, కంచిలి, నందిగాం, పోలాకి, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, నరసన్నపేట, లావేరు, రణస్థలం, ఎచ్చెర్ల, ఆమదాలవలస, సారవకోట, జలుమూరు, కొత్తూరు, జి.సిగడాం, పాతపట్నం, హిరమండలం, ఎల్ఎన్‌పేట, మెళియాపుట్టి, మందస, టెక్కలి ప్రాంతాలతో పాటు మహేంద్రగిరుల నుంచి విలువైన కలప అక్రమంగా తరలిపోతోంది.

- టేకు కర్ర అడుగు రూ.3 వేలు, అకేశు కర్ర రూ.2 వేలలోపు ధర పలుకుతుండటంతో వ్యాపారులు దందా కొనసాగిస్తున్నారు.

అప్రమత్తం చేస్తాం.. కలప అక్రమ రవాణా విషయంలో సిబ్బందిని అప్రమత్తం చేస్తాం. ఆధారాలు, సమగ్ర సమాచారం ఉంటే తప్పకుండా బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. కొన్ని రకాల చెట్ల విషయంలో సడలింపు ఉంది. అడవుల సంరక్షణకు కృషి చేస్తాం. – ఎస్.వెంకటేశ్, జిల్లా అటవీశాఖాధికారి

జ్ఞాపకాల మదిలో...

జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి

మీరు చూపిన ఆత్మీయత.. అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట.. మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.. ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప...



ప్రకటనలపై ప్రత్యేక 5% రాయితీ

నిర్యాణం, వర్ధంతి, జయంతి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ఈనాడు ప్రకటనల విభాగం

80085 97609

19న వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలో ఈ నెల 19న మాజీ ప్రధాని వాజ్‌పేయీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని భాజపా జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు తెలిపారు. ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వాజ్‌పేయీ జయంత్యుత్సవాల్లో భాగంగా భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ఆధ్వర్యంలో సూర్యమహల్ కూడలి వద్ద నిర్వహించనున్న కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొననున్నారని చెప్పారు. అనంతరం అటల్-మోదీ సుపరిపాలన యాత్ర విజయవంతానికి కార్యాచరణ రూపొందించారు. ఇటీవల నియమితులైన మోర్చాల అధ్యక్షులను సత్కరించారు. ఏపీ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పీఎంజే బాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాలం, జిల్లా ఇన్‌ఛార్జి విజయానంద్, మాజీ అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, అట్టాడ రవిబాబ్జీ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు

సమస్యలు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్లు

గార, న్యూస్‌టుడే: రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని.. సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించేలా సమన్వయంతో పని చేయాలని సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. గార మండలం శ్రీకూర్మం, తండ్యాలపేట, దువ్వపేట, శ్రీకూర్మం కూడలి, గారలో ఎరువుల దుకాణం, రైతు సేవా కేంద్రాలు, ధాన్యం మిల్లులను బుధవారం ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ట్రక్ షీట్ జారీ చేస్తున్న తీరును తనిఖీ చేశారు. శ్రీకూర్మంలో ఎరువుల దుకాణం ఎందుకు మూసివేసి ఉందని ప్రశ్నించారు. గార రైసు మిల్లు వద్ద రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దారు ఎం.చక్రవర్తి, ఏవో పద్మావతి, ఏఈవో దుర్గాప్రసాద్ ఉన్నారు.

శ్రీకూర్మంలో రైతులతో మాట్లాడుతున్న జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

సామాజిక బాధ్యత విస్మరించొద్దు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: హక్కులు సంరక్షించుకోవడానికి చట్టాలున్నాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం నగరంలోని మెప్మా కార్యాలయంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యతను విస్మరించకూడదని సూచించారు. వివిధ చట్టాలు, హక్కుల ప్రాధాన్యం, రాజ్యాంగం కల్పించిన అధికారాలను పలువురు వక్తలు వివరించారు. మెప్మా పీడీ ఎస్.వెంకటరావు, లయన్ వావిలపల్లి జగన్నాథనాయుడు, డా.చింతాడ కృష్ణమోహన్, మణిశర్మ, సీనియర్ న్యాయవాదులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు

ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు, న్యాయవాదులు

అవగాహన లోపం..
అదనపు సాయానికి దూరం!

న్యూస్‌టుడే, పాతపట్నం

సొంతింటి కల సాకారం చేసుకోవడానికి ప్రభుత్వం అదనంగా చేస్తున్న సాయాన్ని కొందరు లబ్ధిదారులు అందుకోవడం లేదు. కేటాయించిన స్థలంలో నిర్మాణాలు పూర్తి చేయడానికి సహకారం అందిస్తున్నప్పటికీ లక్ష్యం మేరకు పనులు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. పథకాన్ని సద్వినియోగం చేసుకుంటే మెరుగైన వసతుల కల్పనకు అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఈ పథకంపై చైతన్యం తీసుకొస్తేనే ఇళ్ల నిర్మాణాలు వేగవంతమవుతాయని నిపుణులు సూచిస్తున్నారు.

మౌలిక వసతుల కొరత

● వైకాపా హయాంలో గ్రామాలకు దూరంగా, కొండ ప్రాంతం, మారుమూల ప్రదేశాల్లో స్థలాలు కేటాయించి పట్టాలు పంపిణీ చేశారు. ● కొన్నిచోట్ల నాయకుల ఒత్తిడితో గృహ నిర్మాణాలు ప్రారంభించారు. ఆయా కాలనీలకు రహదారులు, కాలువలు, విద్యుద్దీపాలు, ఇతర మౌలిక వసతులు లేకపోవడంతో పలువురు పనులు చేపట్టడానికి ముందుకు రాలేదు.

● చాలా మంది అసంపూర్తిగా నిలిపివేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే క్షేత్రస్థాయి పరిస్థితిపై నివేదిక తెప్పించుకుని సమీక్షించింది.

● అర్హులకు అదనపు సాయం అందజేయాలని నిర్ణయించి నిధులు మంజూరు చేసింది. కాలనీల్లో నివాసం ఉండటానికి అనువైన వసతులు కల్పిస్తామని అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తే కొంతమేర కదలిక వచ్చే అవకాశం ఉంది.

చైతన్యం తీసుకొస్తేనే ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

హిరమండలం వద్ద కాలనీలో కాలువలు లేక నిలిచిన వర్షపు నీరు

అరకొరగా పనులు

వైకాపా పాలనలో వేల సంఖ్యలో గృహ నిర్మాణాలు చేపట్టినప్పటికీ అరకొరగా పనులు జరిగాయి. చాలావరకు వివిధ కారణాలతో అర్ధాంతరంగా నిలిపివేశారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడగానే బీసీ, ఎస్సీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, ఆర్థికంగా వెనకబడిన గిరిజనులకు రూ.లక్ష చొప్పున అదనంగా నిధులు మంజూరు చేశారు.

మార్చిలోనే సొమ్ము విడుదలైనా కొందరే సద్వినియోగం చేసుకుని గృహాలు నిర్మించుకున్నారు. మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. ఎక్కువ మంది దూరంగా ఉన్నారు.

అదనపు సాయానికి అర్హులైన లబ్ధిదారులు:	17,086
ఇప్పటి వరకు అందుకున్న వారు:	6,067
అందజేసిన మొత్తం: రూ.	14.37 కోట్లు

సద్వినియోగం చేసుకోవాలి..

ప్రభుత్వం అందిస్తున్న అదనపు సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి. అర్హులందరూ గృహ నిర్మాణ సంస్థ అధికారులను సంప్రదించాలి. అసంపూర్తిగా ఉన్న ఇళ్ల పనులను కొలిక్కి తీసుకురావాలి. ఈ విషయమై క్షేత్రస్థాయి సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించాం.

– డి.రామాకాంతరావు, పీడీ, గృహ నిర్మాణ సంస్థ, శ్రీకాకుళం

ఆంగ్లంపై పట్టు..
విజయానికి మెట్టు!

న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి చర్యలు చేపట్టింది. నాణ్యమైన ఏకరూప దుస్తులు అందించడం, ఇంటర్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, రుచికరమైన మధ్యాహ్న భోజనం అందజేయడం వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. బడుల్లో చదివే విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించడానికి రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్‌లో భాగంగా మండల, జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి స్పెల్ బీ క్విజ్ పోటీలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది.

12 నుంచి స్పెల్ బీ క్విజ్ పోటీలు

అంశాలు..

● స్పెల్లింగ్ రౌండ్ (పదాలు చెప్పడం, రాయడం) ● మీనింగ్ రౌండ్ (పదాల అర్థాలు, వాటి ఉపయోగాలు చెప్పాలి) ● రీడింగ్ రౌండ్ (పద ఉచ్ఛారణ పరీక్షిస్తారు)

ఎంపిక ఇలా...

● ఈ నెల 12న మండల స్థాయిలో అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో స్పెల్ బీ క్విజ్ పోటీలు నిర్వహిస్తారు. అనంతరం మండల విద్యాధికారి ఆధ్వర్యంలో 2-5 తరగతుల నుంచి 12 మంది, 6-12 తరగతుల వరకు ఏడుగురిని ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపుతారు.

● ఈ నెల 27న జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించి 2 నుంచి 5 తరగతుల వరకు 24 మందిని, 6 నుంచి 12 తరగతుల వరకు ఏడుగురిని జోనల్‌కి ఎంపిక చేస్తారు.

● వచ్చే ఏడాది జనవరి 22న సంయుక్త ప్రాంతీయ అధికారి ఆధ్వర్యంలో పోటీలు జరుగుతాయి. అదే నెల 31న నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు జట్టును ఎంపిక చేస్తారు. పోటీల నిర్వహణకు జిల్లాకు రూ.లక్ష చొప్పున ప్రభుత్వం మంజూరు చేసింది.

ఏర్పాట్లు పూర్తి.. మండల స్థాయిలో నిర్వహించనున్న స్పెల్ బీ క్విజ్ పోటీలు విధి విధానాలను ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులకు వివరించాం. ఈ నెల 12న అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఆంగ్లంలో ప్రతిభావంతుల ఎంపికకు ఏర్పాట్లు పూర్తి చేశాం. – ఎ.రవిబాబు, డీఈవో, శ్రీకాకుళం

ఉపాధ్యాయుడిపై గ్రామస్థుల ఆగ్రహం

విద్యార్థినిపై అసభ్యకరంగా ప్రవర్తించారంటూ ఆరోపణ

రణస్థలం, న్యూస్‌టుడే: రణస్థలం మండలం కొవ్వాడ మత్స్యలేశం ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడు ఓ విద్యార్థినిపై ఈ నెల 8న తరగతి గదిలో అసభ్యకరంగా ప్రవర్తించాడని ఆరోపిస్తూ గ్రామస్థులు బుధవారం ఆయన్ను నిలదీశారు. జరిగిన ఘటనపై చుట్టుముట్టి గట్టిగా ప్రశ్నించారు. దీంతో పాఠశాల వద్ద కొంతసేపు గందరగోళ వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న జేఆర్‌పురం ఎస్సై చిరంజీవి ఉపాధ్యాయుడిని తీసుకెళ్లి పోలీసుస్టేషన్‌లో ఉంచారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై తెలిపారు. బాధిత విద్యార్థిని నుంచి డిప్యూటీ డీఈవో విజయకుమారి, ఎంఈవో-2 లావణ్య వాంగ్మూలం తీసుకున్నారు.

శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలలు/కళాశాలల్లో పదో తరగతి, ఇంటర్‌లో శత శాతం ఫలితాలు సాధించాలని గురుకుల విద్యాలయాల జిల్లా సమన్వయకర్త వై.యశోధలక్ష్మి అన్నారు. ఎచ్చెర్ల గురుకుల పాఠశాలలో బుధవారం గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు ఉపాధ్యాయులకు కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తరగతిలో విద్యార్థుల అభ్యసన స్థాయిలకు అనుగుణంగా బోధించాలన్నారు. ఎచ్చెర్ల, దుప్పలవలస గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్.పద్మజ, బి.బుజ్జిరాజు తదితరులు పాల్గొన్నారు.

పెళ్లికి దూరం చేశారనే దారుణం!

మరదలిని హతమార్చిన నిందితుడి అరెస్టు

మాట్లాడుతున్న తూర్పు మండలం డీసీపీ బాలస్వామి, చిత్రంలో అదనపు డీసీపీ నర్సయ్య, ఏసీపీ శశాంక్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రెడ్డి

సికింద్రాబాద్, న్యూస్‌టుడే: బాపూజీనగర్‌లో యువతి దారుణ హత్య కేసులో నిందితుడిని వారాసిగూడ పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి రూ.1.10 లక్షల నగదు, మృతురాలి ఆధార్, పాన్, రెండు బ్యాంకు కార్డులను స్వాధీనం చేసుకున్నారు. చిలకలగూడ ఏసీపీ కార్యాలయంలో బుధవారం అడిషనల్ డీసీపీ నర్సయ్య, ఏసీపీ శశాంక్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రెడ్డి, డీఐ పురేందర్‌రెడ్డిలతో కలిసి తూర్పుమండల డీసీపీ బాలస్వామి మీడియాకు వివరాలు వెల్లడించారు. పలాసకు చెందిన కాంతారావు, లక్ష్మి దంపతుల పెద్దమ్మాయి పవిత్ర(19) ఇంటర్ పూర్తిచేసింది. పదేళ్ల కిందట ఉపాధి కోసం నగరానికి వచ్చిన వీరి కుటుంబం ముషీరాబాద్ బాపూజీనగర్‌లో ఉంటున్నారు. కాంతారావు అక్క కొడుకు ఉమాశంకర్(25) ఇక్కడే రహ్మత్‌నగర్‌లో ఉంటూ టైల్స్‌ఫ్లోరింగ్ పనులు చేస్తున్నాడు. పవిత్రతో ఉమాశంకర్ పెళ్లికి తొలుత పెద్దలు అంగీకారం తెలిపారు. పెళ్లి నిశ్చయమయ్యాక ఉమాశంకర్ ప్రవర్తనలో మార్పు వచ్చింది. నిత్యం మద్యం తాగటం, జులాయిగా తిరగడంతోపాటుగా మద్యం మత్తులో కూతురికి ఫోన్ చేసి వేధిస్తుండటంతో, మేనల్లుడితో సంబంధం తెగతెంపులు చేసుకున్నారు. ఇదే విషయాన్ని అతడికి పలుమార్లు చెప్పారు. తాను పవిత్రను ప్రేమిస్తున్నానని ఒత్తిడి తెచ్చినా ఫలితం లేకపోయింది.

అడిగాక వద్దంటే.. చంపేద్దామని

మరోసారి పెళ్లి విషయం మాట్లాడి.. కాదనే సమాధానం వస్తే మరదలిని హత్య చేసేందుకు ఉమాశంకర్ పథకం వేశాడు. అందులో భాగంగానే కత్తి కొనుగోలు చేసి ఈ నెల 8న మేనమామ ఇంటికి వెళ్లాడు. మేనత్త లక్ష్మితో వాగ్వాదానికి దిగి.. గతంలో తాను ఇచ్చిన డబ్బు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఆమె తన వద్ద ఉన్న రూ.1.10 లక్షల నగదు ఇచ్చి అతడితో తమ కుటుంబానికి ఎటువంటి సంబంధం లేదని తెగేసి చెప్పింది. తర్వాత లక్ష్మి మంచినీరు తాగేందుకు ఇంట్లోకి వెళ్లింది. అదే అదనుగా ఉమాశంకర్ కత్తితో పవిత్ర గొంతులో పొడిచి ఘటనాస్థలంలోనే కత్తి, సెల్‌ఫోన్ వదిలేసి పారిపోయాడు. సీసీ టీవీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా నిందితుడు పద్మారావునగర్‌లోని బంధువుల ఇంటికి చేరినట్లు పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలి మృతి

పోలాకి, న్యూస్‌టుడే: మండలంలోని బెలమర గ్రామంలో దండుపాటి అప్పమ్మ (68) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వృద్ధురాలి భర్త కొంత కాలం కిందట మృతి చెందారు. స్థానిక చాకలి వీధిలో కుమారుడు వెంకటరమణతో కలిసి ఉంటున్నారు. బుధవారం ఉదయం 9 గంటల సమయంలో కుమారుడు ఇంటి నుంచి బయటకు వచ్చి తల్లి చనిపోయిందని వీధిలో వాళ్లకు చెప్పారు. ఏం జరిగిందో అన్న అనుమానంతో ఎవరూ అక్కడకు వెళ్లలేదు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై రంజిత్ కుమార్, సిబ్బంది గ్రామానికి చేరుకుని వివరాలు సేకరించారు. సీఐ శ్రీనివాసరావు మృతదేహాన్ని పరిశీలించారు. అప్పమ్మ కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతోందని గ్రామస్థులు పోలీసులకు చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసన్నపేట ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై చెప్పారు.

10.5 కిలోల గంజాయితో ముగ్గురి అరెస్టు

నరసన్నపేట, న్యూస్‌టుడే: మడపాం టోల్‌ప్లాజా వద్ద పోలీసుల తనిఖీల్లో 10.5 కిలోల గంజాయితో ముగ్గురు పట్టుబడ్డారు. సీఐ ఎం.శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 9న రాత్రి ఎస్సై శేఖరరావు తనిఖీలు చేస్తుండగా, ఒడిశా నుంచి గంజాయి రవాణా చేస్తున్న రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన జల్లి శివకుమార్, చైతన్యపురికి చెందిన ఆశారాణి దాస్‌తో పాటు ఒడిశాలోని బాలాసోర్ జిల్లా అనంతపూర్‌కు చెందిన ముక్తి రంజన్ మల్లిక్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి సరకుతో పాటు మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని సీఐ చెప్పారు.

జైల్లో స్నేహం.. చోరీలకు పథకం

కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ వివేకానంద, పోలీసు అధికారులు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: బూర్జ ప్రధాన వీధిలో నివాసం ఉంటున్న చెన్నూరు రమేశ్ ఇంట్లో ఈ నెల 1న రాత్రి చోరీకి పాల్పడిన నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శ్రీకాకుళం డీఎస్పీ వివేకానంద ఆయన కార్యాలయంలో బుధవారం విలేకరులకు తెలిపారు. 'బాధితుడి నుంచి ఫిర్యాదు అందగానే ఆమదాలవలస సీఐ సత్యనారాయణ, బూర్జ ఎస్సై ఎం.ప్రవల్లిక ప్రత్యేక బృందాలతో పలు ప్రాంతాల్లో క్లూస్ టీం సాయంతో గాలించారు. విశాఖపట్నం జిల్లా గాజువాకకు చెందిన ఉండ్ర నాగరాజును గుర్తించి వివరాలు రాబట్టారు. మరో నలుగురికి భాగస్వామ్యం ఉందని చెప్పాడు. బూర్జ గ్రామానికి చెందిన మాటూరు శ్రీను జైలులో పాత పరిచయాలను ఉపయోగించుకుని గాజువాకకు చెందిన చాపల ఆనంద్, ఉండ్రు నాగరాజు, మద్దిల చంటిబాబు, శుభం మిశ్రాలతో కలిసి చోరీకు పథకం వేశాడు. పలు కేసుల్లో నిందితులైన వీరంతా వివిధ ప్రాంతాల నుంచి గాజువాక చేరి స్థిరపడ్డారు. బూర్జలో రమేష్ ఇంటి తాళాన్ని గునపంతో పగలగొట్టి బంగారం, వెండి వస్తువులు, నగదు కాజేశారు. అరెస్టు సమయంలో నిందితుల నుంచి సుమారు రూ.27.30 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, రూ.1.41 లక్షల విలువైన వెండి వస్తువులు, రూ.83,700 నగదు స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు పోలీసు స్టేషన్లలో నాగరాజుపై 21, చాపల ఆనంద్‌పై 21, శ్రీను, చంటిబాబు, మిశ్రాలపై రెండేసి కేసులు నమోదయ్యాయి. తాళం వేసి ఉన్న ఇళ్లలో కాజేసిన సొత్తును పంచుకుని జల్సా చేస్తుంటారు. పాతపట్నం, మెళియాపుట్టి, పొందూరు, బూర్జలో గొలుసు చోరీ కేసుల్లో వీరి భాగస్వామ్యం ఉంది' అని డీఎస్పీ వివరించారు. చోరీ కేసును ఛేదించిన పొందూరు ఎస్సై బాలరాజు, కానిస్టేబుళ్లు రాజు, రాధాకృష్ణ, రామకృష్ణ, రమేష్‌కుమార్, సురేష్, దేవీప్రసన్నలను ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

తీరం.. నయనానందకరం

ఎగిసి పడుతున్న అలలు..కోటి లింగాలను పోలినట్లు కనిపించే బండ రాళ్లతో కూడిన ఈ ప్రాంతం మందస తీరంలో ఉంది. ఇక్కడ ఎలుగుబంట్లు, అడవి పందులు సంచరిస్తుండటంతో సందర్శకులు సముద్ర స్నానానికి దిగకుండా కొంత దూరం నుంచే ప్రకృతి అందాలను చూస్తూ నయనానందాన్ని పొందుతున్నారు. – న్యూస్‌టుడే, హరిపురం (మందస)

విద్యార్థులతో మాట్లాడుతున్న డైట్ ప్రధానాచార్యులు గౌరీశంకరరావు

జనవరి 11 వరకు పరీక్షా పే ధ్రువీకరణ

గార (బందరువానిపేట), న్యూస్‌టుడే: ప్రధాని మోదీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పరీక్షా పే చర్చ కార్యక్రమానికి సంబంధించి జనవరి 11 వరకు ధ్రువీకరణ చేసుకోవచ్చని జిల్లా ఉపాధ్యాయ విద్య శిక్షణ సంస్థ ప్రధానాచార్యులు ఎ.గౌరీశంకరరావు అన్నారు. గార మండలం బందరువానిపేట, కళింగపట్నం ప్రాంతాల్లోని ఉన్నత పాఠశాలలను బుధవారం ఆయన సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అధ్యాపకులతో కలిసి కొందరి పేర్లు పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేయించారు.

ఉద్యోగోన్నతుల ప్రక్రియలో అక్రమాలపై విచారణ చేపట్టాల్సిందే

నిరసన తెలుపుతున్న దళిత, ఆదివాసీ ఐకాస నాయకులు

శ్రీకాకుళం నగరం, బలగ, న్యూస్‌టుడే: జిల్లా వైద్యారోగ్య శాఖలో గ్రేడ్-3 ఏఎన్ఎంల ఉద్యోగోన్నతుల్లో దళితులు, ఆదివాసీలకు చోటు కల్పించలేదని.. ఈ ప్రక్రియలో చోటుచేసుకున్న అక్రమాలపై విచారణ చేపట్టాలని జిల్లా దళిత ఆదివాసీ ఐకాస నాయకుడు కృష్ణయ్య తదితరులు డిమాండ్ చేశారు. శ్రీకాకుళం నగరంలోని కలెక్టరేట్ వద్ద బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. రాజ్యాంగబద్ధంగా ఎస్సీ, ఎస్టీలకు రావాల్సిన రూల్ ఆఫ్ రిజర్వేషన్లను వైద్యారోగ్య శాఖ అధికారులు తుంగలో తొక్కారని విమర్శించారు. అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని కోరారు. అనంతరం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీఎంహెచ్‌వో అనిత తదితరులకు వినతిపత్రాలు అందజేశారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	160	275	295

రబీ సాగుపై ఆశలు..!

ఉత్సాహంగా సిద్ధమవుతున్న అన్నదాతలు

న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

జిల్లాలో రబీ సాగుకు కర్షకులు సిద్ధమయ్యారు. ఖరీఫ్ దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో ఉత్సాహంగా ఉన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడంతో చెరువులు, కాలువలు, గెడ్డలు, వాగులు జలకళ సంతరించుకున్నాయి. ఈ నేపథ్యంలో సాగు విస్తీర్ణం పెరగొచ్చని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు. రైతు సేవా కేంద్రాల్లో రాయితీపై విత్తనాలు పంపిణీ చేస్తున్నారు. మినుములు, పెసర, నువ్వులు, మొక్కజొన్న, వేరుశనగ, కట్టెజనుము, రాగులు విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు.

వజ్రపుకొత్తూరు మండలం రిట్టపాడు వద్ద సాగుకు సిద్ధం చేసిన పొలం

ఇదీ పరిస్థితి

జిల్లాలో ఎక్కువగా వర్షాలపై ఆధారపడి సాగు చేస్తున్నారు. వంశధార శివారులో రెండో పంటకు వెళ్లే దాఖలాలు లేవు. ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. ఇప్పటికే కోతలు పూర్తి చేసిన పొలాల్ని రబీ సాగుకు సిద్ధం చేస్తున్నారు. గతేడాదికి కంటే విస్తీర్ణం పెరిగేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. అవసరమైన విత్తనాలు, పురుగు మందులు సకాలంలో రైతులకు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నారు.

పంట	సాగు విస్తీర్ణం (హెక్టార్లలో)
వరి	8,460
రాగులు	2,170
మినుము	28,136
పెసర	18,658
మొక్కజొన్న	15,265
నువ్వు	908
వేరుశనగ	4,264
జినుగులు	5,576

రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించండి

గతేడాది రబీలో 90 వేల హెక్టార్లలో సాగు చేయాలని లక్ష్యం పెట్టుకోగా 1.04 లక్షల హెక్టార్లలో పంటలు వేశారు. ఈసారి లక్ష్యం లక్ష హెక్టార్లు కాగా మరో 20 వేల హెక్టార్లలో అదనంగా సాగయ్యే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి విత్తనాలు సిద్ధం చేయగా పంపిణీ ప్రక్రియ మొదలైంది. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఎలాంటి సమస్యలున్నా సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించాలి.

– కె.త్రినాథస్వామి, జేడీ, వ్యవసాయ శాఖ, శ్రీకాకుళం

SKYCAS, Etcherla
(Affiliated to ANGRAU & Accredited by I CAR)
తే 12-12-2025 దీ నాడు ANGRAU వారు గుంటూరు LAMలో Ag. B.Sc (Hons) కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు. ఈ కౌన్సిలింగ్‌లో EAMCET Registered & Un Registered విద్యార్థులకు అవకాశము కలదు.
ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుంది
పూర్తి వివరాలకు సంప్రదించండి
Cell: 93906 11904

EENADU Classifieds

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 9121314141.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE

FLAT FOR SALE

శ్రీకాకుళం టౌన్ PNకాలనీ జంక్షన్ దగ్గర్లో వెంటనే దిగుటకు ప్రీమియమ్ డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్స్ తక్కువ ధరకే లభించును ✆ 9827707719.

JOBS

అర్జెంటుగా కావలెను, కాంట్రాక్ట్/ ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, రికార్డ్ & జూనియర్ అసిస్టెంట్స్ డేటా & కంప్యూటర్ ఆపరేటర్స్, అటెండర్స్ డ్రైవర్స్ Q:10th, ఇంటర్, ITI, ఆల్ బి.టెక్, ఎనీ డిగ్రీ, ఎనీ డిప్లొమా M/F జీ: 20 to 45K ✆9908656555

వైజాగ్‌లో ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35వయుపతి యువకులు కావలెను. జీతం 10000-13500 ఫుడ్‌రూము 9704637370, 9949904532.

శ్రీకాకుళం, నరసన్నపేట షాపింగ్ మాల్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువతి యువకులు కావలెను. జీతం: 10,500-12,000. Ph: 9154296345, 9030588502.

ఆర్మీ NAVY ఎయిర్‌ఫోర్స్ రైల్వే, SSC, బ్యాంకులలో ఉద్యోగావకాశాలు. అర్హత:10th-డిగ్రీ. Age:16-25. శిక్షణ 3నెలలు శిక్షణాకాలంలో హాస్టల్, 10th, ఇంటర్, డిగ్రీ డిస్టెన్స్ కోర్స్‌లు కలవు. *ముందుగా ఎటువంటి ఫీజులేదు * క్రిస్టియన్ డిఫెన్స్ అకాడమీ, వైజాగ్. 9121232326.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

పలాస వాసులూ.. సమస్యలు వేధిస్తున్నాయా..?

రేపు 'డయల్ యువర్ కమిషనర్'

ఈనాడు మీతోడు

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో పౌర సేవలు అందడం లేదా? పురపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్యం క్షీణించిందా? కాలువలు శుభ్రం చేయడం లేదా? దోమలు విజృంభిస్తున్నాయా? వీధి దీపాలు వెలగడం లేదా? కుక్కల బెడద ఎక్కువగా ఉందా? తాగునీరు అందడం లేదా? చెత్త తొలగించడం లేదా? ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ఇంకెందుకు ఆలస్యం..! మీ సమస్యను నేరుగా పలాస-కాశీబుగ్గ పుర కమిషనర్ ఇ.శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లే అవకాశం కల్పిస్తోంది 'ఈనాడు'. మీరు చేయాల్సిందల్లా కింద పేర్కొన్న నంబరుకు వాట్సప్‌లో సమస్యల చిత్రాలు పంపించి, శుక్రవారం ఉదయం 11 నుంచి 12 గంటలలోగా దిగువ నంబరుకు ఫోన్ చేయడమే. – న్యూస్‌టుడే, పలాస

తేదీ: 12.12.2025 (శుక్రవారం) | ఫోన్ నంబరు: 98499 05790

(ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు).. సమస్యల చిత్రాలు పంపాల్సిన వాట్సప్ నంబరు: 80085 74279

12న ఎంఐజీ లేఅవుట్ లాటరీ

పలాస: బొడ్డపాడు ఎంఐజీ లేఅవుట్ లాటరీ ఈనెల 12న నిర్వహిస్తున్నట్లు సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. లేఅవుట్-1లో ప్లాట్లు మంజూరు కాని వారికి లేఅవుట్-2లో అవకాశం కల్పించామన్నారు. పలాస సబ్‌ట్రెజరీ కార్యాలయం వద్ద ఉదయం 10గంటలకు 150, 240 గజాల స్థలాలకు లాటరీ ఉంటుందని పేర్కొన్నారు. 200 గజాల స్థలాలకు లాటరీ తేదీ తర్వాత ప్రకటిస్తామన్నారు.

నేటి నుంచి అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు

వజ్రపుకొత్తూరు: నగరంపల్లి ఉన్నత పాఠశాలలో ఈ నెల 11, 12 తేదీల్లో 76వ పలాస నియోజకవర్గ అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు జరగనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు హేమరావు తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఉపన్యసించి.. అబ్బుర పరిచి

విద్యార్థుల ఉపన్యాసాలు అబ్బుర పరిచాయని కాశీబుగ్గ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై. చిన్నంనాయుడు అన్నారు. పాఠశాల ఆవరణలో బుధవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 7, 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. ఇందులో తేజస్విని పాత్ర (8వ తరగతి), హెచ్. హేమలత (7వ తరగతి), టి. త్రివేణి (9వ తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు ఎస్.వెంకటరావు, టి.మన్మథరావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస

బాలికా నేర్చుకో.. భవితను తీర్చిదిద్దుకో

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో నాణ్యమైన బోధనతోపాటు వారి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో బాలికలకు ఉపకరించే వృత్తివిద్య కోర్సులను అమలు చేస్తున్నారు. స్వయం ఉపాధి దిశగా సాగి, జీవితంలో ఆర్థిక స్వావలంబన సాధించేలా విద్యార్థినులను తీర్చిదిద్దుతున్నారు. బాలికలు కూడా ఈ కోర్సులు నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో 25 కేజీబీవీలుండగా 20 విద్యాలయాల్లో ఆరు రకాల వృత్తివిద్యల్లో శిక్షణ ఇస్తున్నట్లు ఏపీసీ అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పి.వేణుగోపాల్ తెలిపారు.

★ ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో ఇచ్ఛాపురం, కంచిలిలో ఆహారం, పానీయాలు, సోంపేట, మందసలో బ్యూటీ అండ్ వెల్‌నెస్ శిక్షణ ఇస్తున్నారు. కవిటి (బల్లిపుట్టుగ)లో ఐటీ, ఐటీఈఎస్ కోర్సుల్లో తర్ఫీదు ఇస్తున్నారు. ఆయా పాఠశాలల్లో 9 నుంచి ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం వరకు చదువుతున్న బాలికలు ఈ శిక్షణను పొందుతున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక శిక్షకురాలిని నియమించారు.

కేజీబీవీల్లో వృత్తివిద్య

కోడిగుడ్డుతో అల్పాహారం తయారీ శిక్షణలో బాలికలు

★ పదో తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరాల విద్యార్థులకు పబ్లిక్ పరీక్షతోపాటు వృత్తివిద్య కోర్సులకు సంబంధించిన పరీక్షలూ ఉంటాయి. ఉత్తీర్ణులైన వారికి ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రశంసాపత్రాలు అందిస్తుంది. సెలవుల్లో బయట సంస్థల్లో ఇంటర్న్‌షిప్ కల్పించి, స్టైపండ్ ఇప్పిస్తారు.

మంచి కోర్సులు

వివిధ కారణాలతో చదువు మధ్యలో ఆగిపోయిన బాలికలను తిరిగి చదివించేందుకు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు తోడ్పడుతున్నాయి. వీరికి చదువుతో పాటు భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా వృత్తివిద్య కోర్సులు సహకరిస్తున్నాయి. ఇచ్ఛాపురంలో శిక్షణ పొందుతున్న బాలికలు చక్కగా నేర్చుకుని, బడిలోనే ఆయా పదార్థాలను తయారుచేసి, ప్రదర్శిస్తున్నారు. – డా.పొన్నాడ శిరీష, ఎస్‌వో, కేజీబీవీ, ఇచ్ఛాపురం

స్వయం ఉపాధికి ఊతం.. విద్యార్థినులు చదువుకునే సమయంలో పొందిన వృత్తివిద్య ధ్రువపత్రాలు రానున్న రోజుల్లో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు పొందేందుకు ఉపకరిస్తాయి. ప్రభుత్వం స్వయం ఉపాధి యూనిట్లను నెలకొల్పేందుకు రాయితీతో కూడిన రుణాలు కల్పిస్తోంది. ఆ విధంగా కూడా సంస్థలు స్థాపించి, మరికొందరికి ఉపాధి కల్పించే వీలుంటుంది. – పి.వేణుగోపాల్, అదనపు ప్రాజెక్ట్ సమన్వయకర్త, ఏపీసీ, శ్రీకాకుళం

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

సమస్య: ఇచ్ఛాపురం పుర పరిధి సంతపేటలో వీధి దీపాలు మూడు చోట్ల వెలగడం లేదు. – ఎస్.దేవయాని, ఇచ్ఛాపురం

సమాధానం: సమస్యకు త్వరలో పరిష్కారం చూపుతాం. – ఐ.కిషోర్, ఏఈ, ఇచ్ఛాపురం – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచండి

దస్త్రాలు పరిశీలిస్తున్న ఏడీఏలు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: రబీలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, దస్త్రాలు సక్రమంగా నిర్వహించాలని సోంపేట, పలాస ఏడీఏలు భవానీశంకర్, రామారావు ఆదేశించారు. ఇచ్ఛాపురం ప్రాథమిక వ్యవసాయ సహాయ సంఘం కార్యాలయంలో దస్త్రాలు, గోదాములో ఉన్న ఎరువులు బుధవారం పరిశీలించారు. బజారువీధిలో ఉన్న ఎరువుల ప్రైవేటు విక్రేత దుకాణం, గోదాం పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఏవో అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఇరుకు.. రాకపోకలకు బెరుకు

జాడుపూడి రైల్వేస్టేషన్ నుంచి బొరివంకకు వెళ్లే రోడ్డు ఇరుకుగా ఉంది. దీంతో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుండటంతో, రాకపోకలకు అవస్థలు పడుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కన దుకాణాలు తొలగించి రోడ్డును వెడల్పు చేయాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీరాజ్ శాఖ ఏఈ ధనంజయను వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ప్రహరీ అసంపూర్ణం.. పరిసరాలు అధ్వానం

మెట్టూరు ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులు అసంపూర్తిగా వదిలేశారు. దీంతో పశువులు, కుక్కల సంచారంతో పాఠశాల పరిసరాలు అధ్వానంగా తయారవుతున్నాయి. చదువు, ఆటలకే కాకుండా మధ్యాహ్న భోజనానికి ఇబ్బందులు తప్పడం లేదు. ఈ ప్రాంతంలో ఎలుగుబంట్ల బెడద అధికంగా ఉండటంతో తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. పరిశీలించి ప్రహరీ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఎంఈవో దశరథ తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

తుప్పల్లో తుప్పు పడుతోంది

కవిటిలో ఎన్టీఆర్ సుజల పథకం మదర్‌ప్లాంట్ గతేడాది కాలంగా పని చేయడం లేదు. అక్కడ ప్లాంటుకు విద్యుత్తు లేని సమయంలో వాడుకునేందుకు జనరేటర్‌ను ఏర్పాటు చేశారు. అది ఇప్పుడు తుప్పల మధ్య తుప్పుపడుతోంది. అధికారులు స్పందించి జనరేటర్‌ను సురక్షిత ప్రాంతంలో ఉంచాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై ఎన్టీఆర్ సుజల ప్రాజెక్టు అధికారి రవిశంకర్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ఇది రోడ్డేనండి..

మందస మండలం కిల్లోయి నుంచి కుమామూరింగి వెళ్లే రహదారి ఇది. బంజరుయువరాజపురం వద్ద గెడ్డకు రెండు వైపులా ర్యాంపుల్లో సిమెంటు రహదారులను పదేళ్ల కిందట నిర్మించారు. అవి శిథిలమై అసౌకర్యంగా మారాయి. మరమ్మతులకు ప్రతిపాదనలు పెట్టామని, నిధులు వచ్చాక పనులు చేపడతామని ఐటీడీఏ ఏఈఈ ఇబ్రహీం తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

పర్యవేక్షణ లోపం.. గిరిజనులకు శాపం

మందస మండలం డబార్సింగిలో ప్రధానమంత్రి జన్‌మన్ కార్యక్రమంలో భాగంగా బాలికలకు వసతి గృహం నిర్మిస్తున్నారు. జులై 29న ఎమ్మెల్యే గౌతు శిరీష శంకుస్థాపన చేశారు. నిర్మాణ పనుల్లో నాణ్యత లేదని, సిమెంటు, బూడిద మిశ్రమంతో తయారైన నాణ్యత లేని ఇటుకలు వినియోగిస్తున్నారని గిరిజనులు ఆరోపిస్తున్నారు. సమగ్ర శిక్షా అధికారులు శ్రీకాకుళంలో ఉండటంతో గుత్తేదారుడు తోచిన విధంగా పనులు చేపడుతున్నారు. కాంక్రీటు పనులు జరిగేటప్పుడు దగ్గరుండి కాంక్రీట్ వేయిస్తామని సమగ్రశిక్ష డీఈఈ రామారావు తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

మెప్మా అవని సంచికను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే శిరీష

పలాస, న్యూస్‌టుడే: మహిళలు ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆకాంక్షించారు. పలాసలో బుధవారం మెప్మా అవని సంచికను ఆవిష్కరించారు. అనంతరం పట్టణ సమాఖ్య ఎన్నికలు నిర్వహించారు. పట్టణ సమాఖ్య అధ్యక్షురాలిగా త్రిపురాన రాజ్యలక్ష్మి, ఉపాధ్యక్షురాలిగా బి.జయలక్ష్మి, కోశాధికారిగా పుష్పవతి, కార్యదర్శిగా సునీత, సహాయ కార్యదర్శిగా సంధ్యలను ఎన్నుకున్నారు. పుర కమిషనర్ ఇ.శ్రీనివాసులు, సీఎంఎం మోహన్, నాయకులు పి.విఠల్, గాలి కృష్ణారావు, నరేంద్రబాబు, రవిశంకర్‌గుప్తా, శ్రీకాంత్, కామేశ్వరరావు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పలాస, మందస: పలాస మండలం ఆఫ్‌షోర్ రిజర్వాయర్ నిర్వాసితుల లేఅవుట్‌లో కాలువలు, రహదారుల కోసం రూ.7.76 కోట్లతో బుధవారం శంకుస్థాపన చేశారు. పలాస మండల అధ్యక్ష, కార్యదర్శులు కె.లక్ష్మణ్‌కుమార్, డి.సంతోష్‌నాయుడు పాల్గొన్నారు. మందస మండలం చీపి నుంచి బుడంబొ వెళ్లే రహదారిలో చీపి గెడ్డపై, బొందికారి వద్ద గెడ్డపై ఒక్కో దానికి రూ. 60 లక్షల నిధులతో చేపడుతున్న నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శిరీష భూమిపూజ చేశారు.

తాత్కాలికంగా తరగతుల నిర్వహణ

పలాస, న్యూస్‌టుడే: పలాస కేంద్రంగా తాత్కాలికంగా కేంద్రీయ విద్యాలయం నిర్వహణ ఏర్పాట్లకు పలాస రైల్వేకాలనీలో పాత మిక్సిడ్ హైస్కూల్(ప్రస్తుతం ఆర్‌పీఎఫ్ బ్యారక్‌గా నడుస్తోంది)ను ఎమ్మెల్యే శిరీష, విశాఖపట్నం కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు పరిశీలించారు. అనంతరం కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిన స్థలాన్ని సందర్శించారు. రానున్న రెండేళ్లలో పనులు పూర్తిచేసేలా, అంతవరకు తాత్కాలికంగా విద్యాలయంలో తరగతులు నడిపించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఆర్డీవో జి. వెంకటేశ్, తహసీల్దార్ కల్యాణచక్రవర్తి పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

పలాసలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మాధురి

మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యతని జిల్లా అదనపు కోర్టు జడ్జి కిశోర్‌బాబు, పలాస జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి అన్నారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సోంపేట ఎంపీడీవో కార్యాలయం, పలాస కోర్టు ఆవరణలో బుధవారం ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఇచ్ఛాపురం ఆదిత్య డిగ్రీ, బారువ డిగ్రీ కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇచ్ఛాపురంలో మంగళవారం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి కళాశాలల వారీగా బహుమతులు అందజేశారు. ఏపీపీ రమేష్, ఏజీపీ వెంకటరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పయాజ్ అహ్మద్, బార్ అధ్యక్షుడు శైలేంద్ర, న్యాయవాదులు రాజేశ్వరరావు, సర్వేశ్వరరావు, కల్యాణి, మానవహక్కుల కౌన్సిల్ ఇచ్ఛాపురం నియోజకవర్గ అధ్యక్షుడు కృష్ణమూర్తిరెడ్డి పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, సోంపేట, కాశీబుగ్గ, ఇచ్ఛాపురం

సోంపేట: న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా అదనపు కోర్టు జడ్జి కిశోర్‌బాబు

సీఎం సహాయ నిధి పేదలకు వరం

బాధితుడికి చెక్కు అందజేస్తున్న ప్రభుత్వ విప్ అశోక్

ఇచ్ఛాపురం/గ్రామీణం, కవిటి గ్రామీణం, కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: సీఎం సహాయనిధి నిరుపేద కుటుంబాలకు వరం లాంటిదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు రామయ్యపుట్టుగ క్యాంపు కార్యాలయంలో బుధవారం ఇచ్ఛాపురం మండలంలోని లొద్దపుట్టి గ్రామానికి చెందిన కొరెడ్డి హరికి రూ.4,77,247, కంచిలి మండలం ఎంఎస్‌పల్లికి చెందిన బామ్మ గణేష్‌కు రూ.6 లక్షలు, కవిటి మండలం ఇద్దివానిపాలేనికి చెందిన కొండ రుద్రయ్యకు చెక్కులు అందజేశారు. రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ వైస్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ కామేశ్వరరావు, మాజీ ఎంపీపీ చక్రపాణి ఢిల్లీరావు, ప్రసాద్, దుర్యోధన పాల్గొన్నారు. ★ ఇచ్ఛాపురం పరిసర ప్రాంతాల్లోని మేదర సామాజికవర్గ ప్రజలు తమ సంఘ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు పట్టణంలో స్థలం కేటాయించాలని కోరారు. గురువుగారి అభ్యుదయ సేవాసమితి రామారావు, జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆశి లీలారాణి ఆధ్వర్యంలో సంఘ సభ్యులు ప్రభుత్వ విప్‌ను కోరారు. అనంతరం విప్‌ను సత్కరించారు.

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

వజ్రపుకొత్తూరు గ్రామీణం: దేవునల్తాడలో ఉద్దానం అభ్యుదయ సేవాసమితి నేతృత్వంలో శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో బుధవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. 90 మందికి పరీక్షలు నిర్వహించగా 20 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. సంఘ వ్యవస్థాపకుడు లక్ష్మణరావు, ఆసుపత్రి మేనేజరు రామారావు పాల్గొన్నారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

కంచిలి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను హరించేలా చేపడుతున్న విధానాలపై పోరాడేందుకు ఈనెల 31 నుంచి 5 రోజులపాటు విశాఖలో చేపట్టనున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలంటూ ఆ శాఖ కంచిలి మండల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తేజేశ్వరరావు ఆధ్వర్యంలో కంచిలిలో గోడప్రతులు ఆవిష్కరించారు.

'సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ వద్దు'

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: టెట్ నుంచి సీనియర్ ఉపాధ్యాయులను మినహాయించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లండ బాబూరావు డిమాండ్ చేశారు. ఇచ్ఛాపురం తహసీల్దారు కార్యాలయ ఆవరణలో బుధవారం యూటీఎఫ్ సమావేశాన్ని నిర్వహించారు. పట్టణ సంఘ అధ్యక్షులు చంటిబాబు, జి.శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సేవలతోనే గుర్తింపు

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు వారందించిన సేవలే గుర్తింపునిస్తాయని మండల విద్యాధికారి ఎస్.శివరాంప్రసాద్ అన్నారు. కత్తివరం ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తించి ఇటీవల బదిలీపై వేరే పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులు మాధవి బెహరా, పుణ్యవతి, శ్రీదేవి, రవికుమార్‌లకు గ్రామస్థులు, ఉపాధ్యాయులు బుధవారం సన్మానం చేశారు.

నీటి గంట.. మోగక తంటా

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపరిచేందుకు ప్రవేశ పెట్టిన నీటి గంట కార్యక్రమం సక్రమంగా అమలు కావడం లేదు. పర్యవేక్షణ లోపాలతో ఇది ఎక్కడా మోగడం లేదని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి దశ నుంచే పిల్లలతో తగినంత నీరు తాగించి పలు రుగ్మతలు దూరం చేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టారు.

★ ఇది ఐదేళ్ల కిందట వరకు పక్కాగా అమలయ్యేది. కొవిడ్ సమయంలో మరుగునపడింది. మరోవైపు పాఠశాలల్లో శుద్ధి చేసిన నీరు సక్రమంగా అందడం లేదు. ప్రభుత్వంతోపాటు దాతలు, పలు స్వచ్ఛంద సంస్థలు బడుల్లో నీటి శుద్ధి యంత్రాలు అమర్చినా అనేకచోట్ల అవి పనిచేయక నిరుపయోగంగా మారాయి. దీంతో విద్యార్థులు ఇంటి నుంచే నీటి సీసాలు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

ఇంటి నుంచి తెచ్చుకున్న సీసాలతో భోజనం చేస్తున్న విద్యార్థులు

ఇదీ పరిస్థితి..: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం, సోంపేట మండలాల్లో 30,597 మంది విద్యార్థులు చదువుతున్నారు. వాస్తవంగా తగినంత మోతాదులో నిర్ణీత సమయం ప్రకారం నీరు తాగడం అలవాటు చేసుకోవాలి. పాఠశాలలో ఉదయం, మధ్యాహ్నంతోపాటు స్వల్ప విరామ సమయంలో విద్యార్థులు నీరు తాగేలా చర్యలు చేపట్టాలి. ఉదయం 10, 11.15 గంటలు, మధ్యాహ్నం 2 గంటలు, చివరగా 3 గంటలకు నీటి గంట విధానాన్ని అమలు చేయాలని విద్యారంగ నిపుణులతో పాటు వైద్యులు సూచిస్తున్నారు.

అమలయ్యేలా చర్యలు

పలు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యంతో బడి గంట కార్యక్రమాన్ని సరిగా అమలు చేయడం లేదు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బడి గంట పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటాం. – ధనంజయ మజ్జి, ఎంఈవో, కవిటి

నియోజకవర్గ వివరాలు

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
కవిటి	102	8,169
ఇచ్ఛాపురం	70	9,943
కంచిలి	101	5,973
సోంపేట	79	6,512

ప్రతిభకు అభినందన

సోంపేట: విజేతలతో ఉపాధ్యాయులు

కవిటి మండలం బొరివంకలో..

సోంపేట, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం నియోజకవర్గ స్థాయి గ్రిగ్స్ పోటీల్లో బేసిరామచంద్రపురం, బొరివంక పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. విజేతలను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఎంపీడీవో ధనంజయ పాల్గొన్నారు.

సీఆర్ఎంటీలను రెగ్యులర్ చేయాలని వినతి

విద్యాశాఖలో సీఆర్ఎంటీలను విలీనం చేసి రెగ్యులర్ చేయాలని సీఆర్ఎంటీలు కోరారు. ఈ మేరకు పలాస మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద బుధవారం నిరసన వ్యక్తం చేసి, ఎంఈవోలు సీహెచ్.శ్రీనివాసరావు, డి.సత్యంలకు వినతిపత్రం అందజేశారు. శేషగిరి, అప్పలరాజు, సునీల్‌బాబు, దుర్యోధన, శంకరరావు, భాస్కరరావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస

లింగ సమానత్వంతో ప్రగతి

లింగ సమానత్వంతో ఆర్థిక ప్రగతిని సాధించొచ్చని, ఆ దిశగా అందరూ కృషి చేయాలని ఏపీఎం ప్రసాదరావు సూచించారు. మండల వెలుగు కార్యాలయంలో బుధవారం అవగాహన సమావేశం నిర్వహించి ర్యాలీ చేపట్టారు. ఎంఎంఎస్ ప్రతినిధులు చంద్రకళ, సీసీలు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

బాల్ బ్యాడ్మింటన్ కోర్టు ప్రారంభం

మందస, న్యూస్‌టుడే: సొండిపూడి ఉన్నత పాఠశాల మైదానంలో బాల్ బ్యాడ్మింటన్ కోర్టును హెచ్‌ఎం సుందర్ సోలమన్ బుధవారం ప్రారంభించారు. పీఈటీ విజయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భాజపా మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలిగా పద్మ

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీ ఇచ్ఛాపురం మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలిగా సాలిన పద్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్.ఢిల్లీరావు నివాసంలో జరిగిన ఈ ఎన్నికలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పైడి సింధూర పాల్గొన్నారు. మహిళా మోర్చా కార్యాచరణ, చేయాల్సిన పనులపై స్థానిక కార్యకర్తలకు అవగాహన కల్పించారు. జిల్లా కోశాధికారి వి.కృష్ణప్రసాద్, కార్యవర్గ సభ్యులు నీలవేణి, స్వప్న, గౌరి పాల్గొన్నారు.

రైతులకు అధిక ప్రాధాన్యం.. ఇచ్ఛాపురం గ్రామీణం: కూటమి ప్రభుత్వం రైతులకు అధిక ప్రాధాన్యమిస్తుందని పీఏసీఎస్ అధ్యక్షుడు పెదిన బాబ్జీ అన్నారు. తేలుకుంచి రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు.

గౌతు కుటుంబ హయాంలో అభివృద్ధి

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన గౌతు శివాజీ, ప్రస్తుత ఎమ్మెల్యే శిరీష హయాంలో ఉద్దాన, తీర ప్రాంతాలకు చెందిన మారుమూల రహదారులు అభివృద్ధి చెందాయని, వారికి మండల ప్రజలు ఎంతో రుణపడి ఉంటారని తెదేపా మండలాధ్యక్షుడు మోహనరావు, జిల్లా ఉపాధ్యక్షుడు సాంబమూర్తి అన్నారు. ఈ మేరకు బుధవారం రాజాం కాలనీ నుంచి బాతుపురం వరకు పంచాయతీరాజ్ శాఖ నిధులు రూ.2.23 కోట్లతో బీటీ రహదారి అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేసిన మాజీ, ప్రస్తుత ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యా సామగ్రి వితరణ.. సోంపేట, మందస: రామయ్యపట్నం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఎన్.గోపాల్, మందస ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన వ్యాపారి వి.గోపాల్ విద్యా సామగ్రి వితరణ చేశారు. బుధవారం ప్రధానోపాధ్యాయుడు మోహన్‌రావు, యూటీఎఫ్ మండల శాఖ నేతృత్వంలో వీటిని అందజేశారు.

ప్రైవేటీకరణ సరికాదు

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: వైద్య కళాశాలలను ప్రైవేటీకరించడం సరైన నిర్ణయం కాదని మాజీ మంత్రి డా.సీదిరి అప్పలరాజు అన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైకాపా చేపట్టిన సంతకాల సేకరణకు సంబంధించిన పత్రాలను బుధవారం శ్రీకాకుళం వ్యాన్ ద్వారా పంపించారు. పుర ఉపాధ్యక్షుడు బి.కృష్ణారావు, నాయకులు హెచ్.వెంకటరావు, శ్రీనివాసరావు, ఉదయ్‌కుమార్, దానయ్య, గోపి, చిన్నారావు పాల్గొన్నారు.

జెండా ఊపి వ్యాన్‌ను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి అప్పలరాజు

కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు

ఇచ్ఛాపురం: సుదీర్ఘకాలంగా భైరిపురం వాసులు ఎదుర్కొంటున్న కమ్యూనికేషన్ సిగ్నల్ సమస్యను పరిష్కరించిన కేంద్ర కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపినట్లు రైజ్ సంస్థల అధినేత డా.ప్రవీణ్ పుల్లట తెలిపారు. దిల్లీలోని డాక్‌భవన్‌లో బుధవారం మంత్రిని కలిశారు.

రుణాలు అందించండి.. కవిటి గ్రామీణం: బ్యాంకు ద్వారా ప్రభుత్వం ఇస్తున్న రుణాలను బీసీలకు అందజేయాలని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ల రాజేష్ కోరారు. జిల్లా కేంద్రంలోని బీసీ భవన్‌లో బుధవారం నిర్వహించిన ఆదరణ, ఆధారణ సదస్సులో బీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్ గద్దెమ్మ దృష్టికి పలు సమస్యలు తీసుకెళ్లారు.

సేవలు ఆదర్శనీయం.. ఇచ్ఛాపురం: వీకేపేటలోని భారతీయ స్టేట్‌బ్యాంక్ శాఖ సెక్రటరీ ప్రసాద్‌రెడ్డి సేవలు ఆదర్శనీయమని బ్యాంకు చీఫ్ మేనేజర్ నీలకంఠ సాహూ అన్నారు. ప్రసాద్‌రెడ్డి బదిలీ అయిన సందర్భంగా బుధవారం వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి శాలువతో సత్కరించి, జ్ఞాపికలను అందించారు.

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

లింగ వివక్షతను రూపుమాపుదాం

నందిగాం, న్యూస్‌టుడే: లింగ వివక్షతను రూపు మాపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏపీఎం మనోరత్నం అన్నారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులతో ఆమె సమావేశం నిర్వహించారు. అనంతరం నందిగాం పుర వీధుల్లో అవగాహన ర్యాలీ చేపట్టారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ప్రదర్శన చేపడుతున్న మహిళా సంఘాల సభ్యులు

అటవీ హక్కులపై అవగాహన

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: గిరిజనులు అటవీ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని కొత్తూరు వెలుగు స్వచ్ఛందసంస్థ సమన్వయకర్తలు నాగరాజు, రంగారావు అన్నారు. బుధవారం మెళియాపుట్టి మండలం గొట్టిపల్లి పంచాయతీ చందనగిరి గ్రామంలో స్థానికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి చట్టాలపై చైతన్యం కల్పించారు. హరిశ్చంద్రుడు, కల్యాణి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

?: హుద్‌హుద్ తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు మదనాపురంలోని భగవాన్ పట్నాయక్ చెరువు మదుము కొట్టుకుపోయింది. ఇప్పటికీ దాన్ని నిర్మించక పోవడంతో నీరు వృథాగా పోతుంది. దీంతో 80 ఎకరాల ఆయకట్టు రైతులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. **- పిట్ట అప్పారావు, మదనాపురం**

● ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే నిర్మాణ పనులు చేపడతాం. **- లోకేశ్, ఏఈ, నీటి పారుదలశాఖ, సారవకోట** – న్యూస్‌టుడే, సారవకోట

?: నందిగాం మండలం బోరుభద్ర పంచాయతీ కామధేనువు గ్రామంలో కాలువల్లో పూడిక పేరుకుపోయి మురుగు కదలడం లేదు. దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం. పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. **- పద్మనాభం, స్థానికుడు**

● సిబ్బందికి తెలియజేసి, కాలువలు శుభ్రం చేయిస్తాం. **- మీనమ్మ, పంచాయతీ కార్యదర్శి, బోరుభద్ర** – న్యూస్‌టుడే, నందిగాం

ఉత్సాహంగా ఉపన్యాస పోటీలు

పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని ప్రధానోపాధ్యాయుడు ఎస్.వైకుంఠరావు పిల్లలకు సూచించారు. రేష్మ బిశ్వాల్ (9వ తరగతి), కె.దేవిక (10వ తరగతి), ఎం.సంధ్య (10వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ప్రధానోపాధ్యాయుడితో పాటు ఉపాధ్యాయులు తిరుపతిరావు, సుధారాణి, గీతాంజలి పండా, కోటేశ్వరరావు విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. – న్యూస్‌టుడే, పాతపట్నం

పసిమొగ్గలు మగ్గిపోవాల్సిందేనా..?

– న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

అంగన్‌వాడీ కేంద్రాలు అగచాట్లకు నిలయాలుగా మారాయి. కొన్నిచోట్ల అద్దె భవనాల్లో నడుస్తుండగా, మరికొన్నిచోట్ల పరాయి పంచన, ఇంకొన్ని వృథాగా పడి ఉన్న ప్రభుత్వ పాత భవనాల్లో నిర్వహిస్తున్నారు. దీంతో చిన్నారులతో పాటు గర్భిణులు, బాలింతలకు కష్టాలు తప్పడం లేదు. గతంలో తెదేపా హయాంలో నిధులు కేటాయించి ప్రారంభించిన నిర్మాణాలను జగన్ సర్కార్ పక్కన పెట్టడంతో లక్ష్యం నెరవేరలేదు.

టెక్కలిలోని భవానీనగర్‌లో అసంపూర్తిగా అంగన్‌వాడీ భవన నిర్మాణం

తప్పని అవస్థలు

టెక్కలి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 546 మంది గర్భిణులు, 651 మంది బాలింతలు, 7 నెలల నుంచి మూడేళ్లలోపు చిన్నారులు 2,936 మంది, మూడేళ్ల నుంచి ఆరేళ్లలోపు చిన్నారులు 5,041 మందితో కలిపి మొత్తం 6,211 మంది లబ్ధిదారులున్నారు. శిథిల స్థితిలో ఉన్న భవనాలు, ఇతర సమస్యల కారణంగా కేంద్రాలకు చిన్నారుల్ని పంపించాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు.

ఏళ్లుగా అసంపూర్తిగా..

2018లో తెదేపా హయాంలో టెక్కలి భవానీనగర్, పెద్దబ్రాహ్మణవీధి, చిరుతనాపల్లి, చిన్నకేదారి, లంకపాడు, చిన్ననారాయణపురం, నందిగాం మండలం కైజోల, హుకుంపేట, కర్లపూడి, పెంటూరు-2, కొండతెంబూరు, కాపుతెంబూరు-1, 2, పెద్దలవునుపల్లి, కోటిపల్లి, సైలాడలో ఒక్కో కేంద్రానికి రూ.7.5 లక్షల ఉపాధిహామీ నిధుల్ని కేటాయించారు. దాదాపు అన్ని చోట్ల శ్లాబ్ స్థాయి వరకు నిర్మాణం పూర్తిచేశారు. ప్రభుత్వం మారిపోవడంతో పనులు పక్కన పెట్టేశారు. దీంతో అవన్నీ స్థానికులు పాత సామగ్రి నిల్వ చేసుకునేందుకు వినియోగించుకుంటున్నారు.

పూర్తిచేయాలని కోరుతున్నాం

ఉపాధిహామీ, నాడు- నేడు కింద నిర్మాణం ప్రారంభించి అసంపూర్తిగా ఉండిపోయిన కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నాం. టెక్కలి, నందిగాం ఎంపీడీవోలతో సంప్రదింపులు జరిపి ఇటీవల ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించాం. మరో 47 కేంద్రాలకు మరమ్మతులు జరపాలని కోరుతున్నాం. వచ్చే బడ్జెట్‌లోనైనా నిధులు కేటాయింపులు జరిగి నిర్మాణాలు పూర్తయితే ఇబ్బందులు తీరుతాయి. – ఎస్.విద్య, ఐసీడీఎస్ పీవో, టెక్కలి

నాడు- నేడు.. అదే గోడు

2021లో నాడు- నేడులో భాగంగా ఒక్కో కేంద్రానికి రూ.13 లక్షలు కేటాయించారు. టెక్కలిలోని తెలుగుబ్రాహ్మణవీధి, పెద్దభీంపురం, విశ్వనాథపురం, బూరగాం-1 కేంద్రాలతో పాటు నందిగాం మండలం మణిగాం, హరిదాసుపురం-2, పెద్దలవునుపల్లి, కాశీరాజుకాశీపురం, పెద్దగురువూరు, భర్తుపురం కేంద్రాల నిర్మాణాలు దాదాపు పూర్తయినప్పటికీ ఫ్లోరింగ్, పెయింటింగ్, తలుపులు అమర్చడం వంటి చిన్న చిన్న పనులు పూర్తవక పోవడంతో ప్రారంభానికి నోచుకోలేదు.

★ ఐసీడీఎస్ ప్రాజెక్టు పేరు	: టెక్కలి
★ మండలాలు	: టెక్కలి, నందిగాం
★ అంగన్‌వాడీ కేంద్రాలు	: 231
★ సొంత భవనాలు ఉన్నవి	: 81
★ అద్దె భవనాల్లో కొనసాగుతున్నవి	: 80
★ ఇతర చోట్ల నిర్వహిస్తున్నవి	: 70

సమయపాలన పాటించాలి

ఆహారాన్ని పరిశీలిస్తున్న సచివాలయాధికారిణి ప్రజ్ఞాశిరీష

హిరమండం, న్యూస్‌టుడే: ఉద్యోగులు తప్పనిసరిగా సమయ పాలన పాటించాలని గ్రామ, వార్డు సచివాలయాధికారిణి పి.ప్రజ్ఞాశిరీష అన్నారు. బుధవారం గులుమూరు సచివాలయాన్ని తనిఖీ చేసి, దస్త్రాలు పరిశీలించారు. అనంతరం ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. గ్రామంలోని జడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

క్రీడాకారిణికి అభినందన

పాతపట్నం, న్యూస్‌టుడే: సాఫ్ట్ టెన్నిస్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన దొర లక్ష్మీప్రసన్నకు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అభినందించారు. సదరు బాలిక పెద్దలోగిడి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతోంది. ఈ సందర్భంగా బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో క్రీడాకారిణి, ఉపాధ్యాయులను ప్రశంసిస్తూ రూ.పది వేలు నగదును ఆయన అందించారు.

నగదు అందిస్తున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ

నరసన్నపేట, న్యూస్‌టుడే: ఇటీవల గుంటూరులో జరిగిన సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు సత్తా చాటారు. పదో తరగతి బాలికలు ఎం.పుష్ప, ఎం.మోక్ష, ఎస్.సంగీత ప్రతిభ చూపడంతో వారిని వైఎంసీఏ అధ్యక్షుడు గొద్దు చిట్టిబాబు, ప్రధానోపాధ్యాయుడు పి.వెంకటరావు, పీడీలు రమణ, గణపతి అభినందించారు.

మిల్లర్ల తీరుపై అసహనం

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్ల తీరుపై టెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బుధవారం చాపరలోని మిల్లులను ఆయన పరిశీలించారు. ధాన్యం బస్తాకు అదనంగా 2 కిలోలు చొప్పున వసూలు చేస్తున్నారని తెలుసుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా ఆఫ్‌షోర్ జలాశయం నిర్మాణ పనులను పరిశీలించారు. తహసీల్దారు పాపారావు, ఆఫ్‌షోర్ ఈఈ రాజశేఖర్ ఉన్నారు.

ఆఫ్‌షోర్ పనులను పరిశీలిస్తున్న ఆర్డీవో కృష్ణమూర్తి

భవన నిర్మాణానికి స్థల పరిశీలన

సారవకోట, న్యూస్‌టుడే: లక్ష్మీపురం గ్రామంలో పంచాయతీ భవనం నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ వీరన్నాయుడు బుధవారం స్థల పరిశీలన చేశారు. డీఈఈ సత్యంనాయుడు, ఏఈ భార్గవి ఆయన వెంట ఉన్నారు. అనంతరం కుమ్మరిగుంట గ్రామంలో సచివాలయ భవనాన్ని పరిశీలించారు.

క్రీడా పోటీలతో నైపుణ్యాలు మెరుగు

కొత్తూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలు మెరుగు పరిచేందుకు ప్రభుత్వం గ్రిగ్స్ పోటీలు నిర్వహిస్తోందని ఎమ్మెల్యే గోవిందరావు అన్నారు. బుధవారం కొత్తూరు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో పీఎంశ్రీ నిధులు రూ.6.5 లక్షలతో నిర్మించిన ఆర్వో ప్లాంటు, కిచెన్ గార్డెన్‌లకు శుభారంభం చేశారు. తెదేపా మండలాధ్యక్షుడు మాధవరావు, ఉప ఎంపీపీ తులసీవరప్రసాద్, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.గాంధీ, అరుణ్, ప్రధానోపాధ్యాయుడు గోవిందరావు పాల్గొన్నారు.

నూర్పిడి యంత్రంలో పడి వ్యక్తికి గాయాలు

సారవకోట, న్యూస్‌టుడే: గుమ్మపాడులో వరి నూర్పిడి యంత్రంలో ప్రమాదవశాత్తూ మంగళవారం జారిపడిన కత్తిరి అప్పారావు అనే వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రమాదంలో ఆయన ఎడమకాలు నుజ్జయిందని హెచ్‌సీ విజయ్‌కుమార్ తెలిపారు. స్థానికులు హుటాహుటిన శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించారు.

అంకిత భావంతో పనిచేయాలి.. సారవకోట, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేయాలని పశుసంవర్ధకశాఖ ఏడీ మంచు కరుణాకర్ సూచించారు. సారవకోట మండల పరిషత్తు సమావేశ భవనంలో సారవకోట, హిరమండలం మండలాలకు చెందిన పశువైద్య సహాయకులతో బుధవారం సమావేశమయ్యారు. పశువైద్యాధికారులు కిశోర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మించండి మహాప్రభో

సారవకోటలో పశువుల ఆసుపత్రికి ప్రహరీ లేకపోవడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరిసరాల్లో కొందరు మల విసర్జన చేస్తుండటంతో దుర్గంధంతో కిటికీలు మూసుకొని విధులు నిర్వహిస్తున్నామని వారు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రక్షణ గోడతో పాటు మరుగుదొడ్లు నిర్మించాలని కోరుతున్నారు. చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేకాధికారి లోకనాథం అన్నారు. – న్యూస్‌టుడే, సారవకోట

అనుసంధానంపై అంతులేని నిర్లక్ష్యం



కొత్తూరు మండలంలోని బమ్మిడి- వెంకటాపురం గ్రామాలను అనుసంధానం చేసే రహదారిపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీన్ని 20 ఏళ్ల కిందట నిర్మించారు. నాటి నుంచి పట్టించుకునే వారే లేకపోవడంతో రోడ్డు స్వరూపం మారిపోయింది. వర్షం కురిస్తే బురదమయంగా మారుతోందని రాకపోకలు చేసే వారు వాపోతున్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తామని పంచాయతీరాజ్ శాఖ ఏఈ దుర్గాప్రసాద్ తెలిపారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

అపరిశుభ్రతకు చిరునామా..!

హిరమండలం పరిధిలోని పింద్రువాడ కాలనీలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. కాలువల్లో పూడిక పేరుకుపోయి మురుగు కదలడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసన, దోమల బెడదతో అవస్థలు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. రోగాలు ప్రబలక ముందే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుతున్నారు. సిబ్బందికి తెలియజేస్తామని డిప్యూటీ ఎంపీడీవో గోవిందరావు చెప్పారు. – న్యూస్‌టుడే, హిరమండలం

అందినంత ఎత్తులో అపాయం

పోలాకి మండల కేంద్రంలోని పెద్ద వీధిలో విద్యుత్తు స్తంభానికి అమర్చిన ఫ్యూజ్ బాక్స్ ప్రమాదకరంగా ఉంది. మూత లేకపోవడంతో పాటు తక్కువ ఎత్తులో ఉండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలా రోజులుగా పరిస్థితి ఇలాగే ఉన్నా విద్యుత్తు శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. సమస్యను పరిష్కరిస్తామని ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసరావు పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, పోలాకి

సచివాలయానికి దారేదీ..?

కొత్తపేట సచివాలయం వద్ద బుధవారం ఉదయం 11 గంటలకు కనిపించిన దృశ్యం ఇది. ఓ వైపు చేపల అమ్మకాలు.. మరోవైపు అడ్డదిడ్డంగా పెట్టిన ద్విచక్రవాహనాలతో కనీసం వెళ్లలేని పరిస్థితి. ఇక లోపలున్న స్థలంలో చెత్త తరలించే రిక్షాలు, సిబ్బంది వాహనాలున్నాయి. దీంతో వివిధ సేవల కోసం వచ్చే వారు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. సిబ్బందికి ఆదేశాలిస్తామని ఎంపీడీవో కుప్పిలి ఫణీంద్రకుమార్ స్పష్టంచేశారు. – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

వైద్య ఖర్చులకు చేయూత

నందిగాం, న్యూస్‌టుడే: స్థానిక మండల వనరుల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అటెండర్ మోహన్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆయనకు ఆర్థికసాయం అందించేందుకు మండలంలోని ఉపాధ్యాయులు రూ.64,100 సేకరించారు. ఎంఈవో జి.నరసింహులు చేతుల మీదుగా బుధవారం నగదు ఇచ్చారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

టెక్కలి పట్టణం: చట్టాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని వన్‌స్టాప్ సెంటర్ కేస్ వర్కర్ ప్రసన్నరాణి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రిన్సిపల్ టి.గోవిందమ్మ, వైస్ ప్రిన్సిపల్ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కొత్తూరు, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకం క్షేత్ర సహాయకుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆ సంఘం నాయకులు కోరారు. బుధవారం కొత్తూరు మండల పరిషత్తు కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు ఎస్.ప్రసాద్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన నవ చండీయాగం

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: సుబ్బారావుపేట వెంకటేశ్వరస్వామి ఆలయంలో పది రోజులుగా నిర్వహిస్తున్న నవ చండీయాగ మహోత్సవాలు బుధవారంతో ముగిశాయి. నిర్వాహకులు రాజాబాబు, శ్రీనుబాబు నేతృత్వంలో పురోహితులు సుసరాపు ప్రదీప్‌కుమార్, శరత్‌మణికుమార్‌శర్మ పూజలు చేశారు.

వరి చేను దగ్ధం

నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వెంకటాపురంలో పాండ్రంకి సూరోడమ్మకు చెందిన సుమారు 50 సెంట్ల వరి చేను బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో కాలి బూడిదైంది. రైతులు పంట వ్యర్థాలకు నిప్పు పెట్టడంతో మంటలు వ్యాపించి చేను కాలిపోయిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు.

భక్తిశ్రద్ధలతో సన్ని పూజలు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కోటబొమ్మాళి, కిష్టుపురం, అక్కయ్యవలస, పాకివలస గ్రామాల్లో భవానీ దీక్షాపరులు సన్ని పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకునేందుకు బయలుదేరే ముందు భక్తులకు తాంబూలాలు సమర్పించారు.

ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడతాం

టెక్కలి పట్టణం, పాతపట్నం, నరసన్నపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడతామని వైకాపా నాయకులు అన్నారు. బుధవారం టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గ కేంద్రాల్లో కోటి సంతకాల ప్రతులతో ర్యాలీలు నిర్వహించారు. ప్రధాన రహదారుల పైకి చేరుకోగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో నాయకులు వారితో వాగ్వాదానికి దిగారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లామని, అనూహ్య స్పందన వచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, మాజీ సభాపతి తమ్మినేని సీతారాం, నాయకులు రవిబాబు, రెడ్డి శాంతి, పేరాడ తిలక్ పాల్గొన్నారు.

నరసన్నపేటలో ర్యాలీని ప్రారంభిస్తున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లయిన శ్రీకాకుళం జిల్లా, పొందూరు మండలం, పట్టుశాలి వీధి రెండవ లైన్ పొందూరు వాస్తవ్యులు మలిపెద్ది కృష్ణ పాప D/o లేటు పార్వతీశం W/o సందుల రామకృష్ణ మరియు శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట మండలం, నరసన్నపేట టౌన్, బజారు వీధి వాస్తవ్యురాలు అయిన మలిపెద్ది లత D/o లేటు పార్వతీశం ఇచ్చిన భోగట్టాపై యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా!

ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తులు, నా క్లయింట్ల తండ్రిగారైన మలిపెద్ది పార్వతీశం గారి యొక్క వారసత్వ ఆస్థిని సంపూర్ణ హక్కు అనుభవంలో ఉన్నవి. సదరు నా క్లయింట్ల తండ్రి గారికి (1) మలిపెద్ది ఆనందరావు (2) మలిపెద్ది మురళీధర్ S/o లేటు పార్వతీశం. (3) మలిపెద్ది కృష్ణపాప D/o లేటు పార్వతీశం W/o సందుల రామకృష్ణ (4) మలిపెద్ది లత D/o లేటు పార్వతీశం నలుగురు సంతానం అయి ఉన్నారు. ఇట్లుండగా నా క్లయింట్ల తండ్రిగారైన మలిపెద్ది పార్వతీశం చనిపోయారు. ఈ దరిమిలా మల్లిపెద్ది ఆనందరావు మరణించినారు, సదరు పార్వతీశం మరణానంతరం పార్వతీశం గారి నలుగురు పిల్లలకు చెందిన ఉమ్మడి ఆస్థిని నా క్లయింట్లకు తెలియకుండా మలిపెద్ది మురళీధర్ మరియు మలిపెద్ది పార్వతి W/o లేటు ఆనందరావు కుట్రపన్ని నా క్లయింట్లను నష్టపర్చాలనే దుర్దేశ్యంతో వారి స్వలాభం కోసం ఇతరులకు విక్రయించుటకు ప్రయత్నం చేస్తున్నట్లు నా క్లయింట్లకు రూఢీగా తెలిసినది. కావున ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్థి ఉమ్మడి కుటుంబ ఆస్థి కావున నా క్లయింట్ల అనుమతి లేకుండా ఎట్టి క్రయ విక్రయాలు, ఆర్థిక లావాదేవీలు జరుపరాదనియూ అట్లు చేసినా అవి చట్టప్రకారం చెల్లనేరవనియూ అట్టి వ్యవహారంలు నా క్లయింట్ల హక్కులకు బంధింప జాలవని అట్టి వారిపై నా క్లయింట్లు తగు సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుందు రనియు ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూల్ ఆస్తి వివరంలు

1వ ప్రతి: శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట మండలం, బజారువీధిలో గల ప్రక్క ప్రక్కన మూడు షాపులు 1. ఎసెస్‌మెంట్ నంబర్లు (1) 3845(పొడవు 10 అడుగులు x వెడల్పు 8 అడుగులు) (2) ఎసెస్‌మెంట్ నంబరు 3842(పొడవు 10 అడుగులు x వెడల్పు 8 అడుగులు) (3) ఎసెస్‌మెంట్ నంబరు 3841 (పొడవు 11 అడుగులు x వెడల్పు 11 అడుగులు). **హద్దులు:** తూర్పు: కాకర్ల విశ్వనాథం ఖాళీ స్థలం, ఉత్తర: మార్వాడి గారి గోల్డ్‌షాపు, పడమర: సీసీ రోడ్డు బజారువీధి రాజమార్గం, దక్షిణ: మలిపెద్ది పార్వతీశం గారి ఇల్లు.

రెండవ ప్రతి: శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట మండలం లక్ష్మన్నపేటలో ఉన్న పెంకుటిల్లుకి కొలతలు, హద్దులు: వెడల్పు 8 అడుగులు, పొడవు 100 అడుగులు. తూర్పు: మలిపెద్ది అప్పలనరసయ్య S/o సిమ్మప్పడు ఆస్థి. పడమర: కలివరపు సురేష్ ఆస్థి, ఉత్తరం: మలిపెద్ది పార్వతీశం ఆస్థి. దక్షిణ: లక్ష్మన్నపేట వీధి రోడ్డు.

మూడవ ప్రతి: శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట మండలం, నరసన్నపేట పట్టణం, బజారువీధిలో గల అసెస్‌మెంట్ నంబరు 3843 డాబా ఇంటికి కొలతలు, హద్దులు: వెడల్పు 20 అడుగులు x పొడవు 100 అడుగులు. తూర్పు: కాకర్ల విశ్వనాథం గారి ఖాళీ స్థలం, పడమర: మలిపెద్ది పార్వతీశం గారి ఇల్లు. ఉత్తర: మలిపెద్ది కృష్ణవేణి W/o పార్వతీశం గారి షాపులు. దక్షిణ: సీసీ రోడ్డు, బజారువీధి రోడ్డు.

నాల్గవ ప్రతి: శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట మండలం, నరసన్నపేట పట్టణం బజారువీధిలో గల అసెస్‌మెంట్ నంబరు 3844 డాబా ఇంటికి హద్దులు, కొలతలు: పొడవు 100 అడుగులు x వెడల్పు 8 అడుగులు, తూర్పు: మలిపెద్ది కృష్ణవేణి W/o పార్వతీశం గారి ఆస్థి, పడమర: దుంపా లక్ష్మీగారి ఆస్థి, ఉత్తర: సీసీ రోడ్డు, బజారువీధి రాజమార్గం, దక్షిణ: సీసీ రోడ్డు, బజారువీధి, రాజమార్గం.

సంపతిరావు వాసుదేవరావు, అడ్వకేట్,
కమలా హాస్పిటల్ వెనుక, ఇలిసిపురం, శ్రీకాకుళం. 94405 13541

అనుభవ పాఠాలతో ముందుకెళ్లండి

రజతోత్సవ ప్రారంభ కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు

టెక్కలి: పాతికేళ్ల అనుభవం నేర్పిన పాఠాలతో ముందుకెళ్లాలని సింబయోసిస్ టెక్నాలజీస్ సీఈవో నరేష్‌కుమార్ అన్నారు. ఐతమ్‌లో రజతోత్సవ లోగోను బుధవారం ఆవిష్కరించారు. కళాశాల ఛైర్మన్ సోమేశ్వరరావు, డైరెక్టర్ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మానవహక్కుల ప్రాధాన్యాన్ని గుర్తించాలి

టెక్కలి పట్టణం: పౌరులు మానవహక్కుల ప్రాధాన్యాన్ని గుర్తించాలని సీనియర్ న్యాయవాది వైకుంఠరావు పాణిగ్రహి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్లు అందజేత

కొత్తూరు, న్యూస్‌టుడే: బడిగాం గ్రామస్థులకు బుధవారం ఉప ఎంపీపీ తులసీవరప్రసాద్ ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేశారు. ప్రభుత్వ అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రమాదాన్ని అరికట్టరా.. కూలితేనే కడతారా..?

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం, పోలాకి, జలుమూరు, సారవకోట

చోడవరం సమీపంలో రక్షణ గోడ కూలిన వంతెన

వైకాపా హయాంలో రహదారుల అభివృద్ధిని గాలికొదిలేశారు. శిథిల వంతెనల గురించి కనీసం పట్టించుకోలేదు. దీంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. నరసన్నపేట నియోజకవర్గంలో దశాబ్దాల కిందట నిర్మించిన సేతువులు నేడో, రేపో కూలేలా ఉన్నాయి. దీంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వమైనా స్పందించాలని కోరుతున్నారు.

ఇదీ పరిస్థితి..

★ సారవకోట మండలంలో వడ్డినవలస- చీడిపూడి రహదారిలో కిన్నెరవాడ వద్ద వంశధార ఎడమ కాలువపై 50 ఏళ్ల క్రితం నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. బైదలాపురం వారధి ఇప్పటికే కూలింది. మాకివలస- బద్రి మార్గంలో కోదడ్డపనస సేతువుకు ఇరువైపులా రక్షణ గోడలు కూలిపోయాయి. 5 ఏళ్లు అవుతున్నా పట్టించుకునే వారే లేకుండా పోయారని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ నరసన్నపేట మండలంలోని లుకలాం- కొమనాపల్లి రహదారిలో చోడవరం వద్ద పోలాకి కాలువపై ఐదు దశాబ్దాల కిందట నిర్మించిన వంతెన పునాదులు కుంగి, రక్షణ గోడలు శిథిలమయ్యాయి. పలుమార్లు ఈ రహదారిని అభివృద్ధి చేసినా మసి పూసి మారేడు కాయ చేసిన చందాన అధికారులు వారధికి మరమ్మతులు చేసి చేతులు దులుపుకొన్నారు. ఇది కూలితే నరసన్నపేట, జలుమూరు మండలాల మధ్య రాకపోకలు నిలిచి పోతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కొబగాం సమీపంలో మబగాం కాలువపై దశాబ్దాల క్రితం నిర్మించిన వారధి పరిస్థితి ఇలాగే ఉంది.

★ పోలాకి మండలం డీపీఎన్ రహదారిలో సుసరాం వద్ద, కొల్లివలస ఓపెన్ హెడ్ కాలువపై, అంపలాం- కొత్తరేవు మార్గంలో రేవు అంపలాం వంతెనలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి.

★ జలుమూరు మండలంలో కరకవలస- కిట్టాలపాడు, సుబ్రహ్మణ్యంపురం- కిల్లివానిపేట మార్గాల్లో, జలుమూరు- కరవంజి రహదారిలో తమ్మయ్యపేట వద్ద వంశధార ప్రధాన ఎడమ కాలువ పైన సేతువులు దెబ్బతిన్నాయి. జర్జంగి- పింద్రువాడ రోడ్డులో కరకవలస దగ్గర 10ఆర్ కాలువపై వారధి పరిస్థితి ఇలాగే ఉంది.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం

నియోజకవర్గంలో శిథిలమైన వంతెనలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతాం. – తిరుపతిరావు, డీఈఈ, ర.భ.శాఖ

అపరాల పంటలతో మేలు

జలుమూరు, పోలాకి, న్యూస్‌టుడే: అపరాల పంటలతో రైతులకు మేలు జరుగుతుందని వ్యవసాయాధికారి కె.రవికుమార్ అన్నారు. లింగాలవలసలో బుధవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ★ పోలాకి మండలం చీడివలసలో ఏడీ ఎల్.వి.మధు రబీలో సాగు చేయనున్న పంటలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు తెలియజేశారు. ధాన్యం తేమ లేకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. మండల పరిషత్తు సలహాదారుడు బైరాగినాయుడు, ఏవో చిరంజీవి పాల్గొన్నారు.

లింగాలవలసలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో శ్రీదేవి కోరారు. మండలంలోని ఎస్‌కే బాలేరు గ్రామంలో వెలుగు అసోసియేషన్, చైతన్య రైతు సంఘం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏపీఎం విజయకుమారి పాల్గొన్నారు.

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

అదే కథ.. మారని వ్యథ..!

పొందూరు నుంచి రాజాం, శ్రీకాకుళం వెళ్లే ఆర్టీసీ బస్సు సర్వీసులు తక్కువగా ఉండటంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఉదయం 7.30 నుంచి 8.30 గంటల సమయంలో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు విద్యార్థులు ఒక్కసారిగా బస్సులు ఎక్కి, ప్రమాదకరంగా ప్రయాణం చేయాల్సి వస్తోంది. బుధవారం ఉదయం 7.30 గంటల సమయంలో కళాశాల విద్యార్థి ఆర్టీసీ బస్సు ఎక్కే సమయంలో ఫుట్‌బోర్డుపై కాలుజారి గాయాలైన ఘటన చోటుచేసుకుంది. అధికారులు చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పొందూరు

తెరపై ఈనాడు

● మారుతి: మరువ తరమా ● సరస్వతి: ఆంధ్ర కింగ్ తాలూకా ● కిన్నెర : అమర కావ్యం ● కీర్తన: దురంధర్ ● సన్‌మ్యాక్స్ : మమ్మీ ఈజ్ బ్యాక్ ● ఎస్‌వీసీ(రామలక్ష్మణ): ది గర్ల్ ఫ్రెండ్ ● సూర్యమహల్: రాజు వెడ్స్ రాంబాయి

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యులదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: శ్రీకాకుళం రోడ్డు ఉసవానిపేట వద్ద తరచూ రైలుగేటు వేయడంతో ఇబ్బందులు పడుతున్నాం. - రామకృష్ణ, స్థానికుడు

● త్వరలోనే రైలుగేటు వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుంది. - ఉమామహేశ్వరరావు, రైల్వేస్టేషన్ మేనేజర్, శ్రీకాకుళం రోడ్డు

?: జగ్గుశాస్త్రులపేట వద్ద టిడ్కో గృహాలకు ఇంటి పట్టాలిచ్చారు. నేటికీ పనులు జరగక పోవడంతో ఇళ్లు అప్పగించడం లేదు. - వద్దేశ్వరరావు, స్థానికుడు.

● త్వరలోనే పనులు పూర్తిచేస్తున్నాం, ఇళ్లు అందజేస్తాం. - టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస.

- న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

?: సింగుపురం ప్రధాన రహదారి కూడలి నుంచి తోటవాడ, టీడీఆర్‌రాజుపేట, అన్నంపేట, తిమడాం గ్రామాలకు చేరుకునే రహదారిలో రాత్రి వీధిదీపాలు లేక చీకటిమయంగా ఉంటుంది. దీంతో ప్రయాణం ఇబ్బందికరంగా ఉంది. విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలి. - తోటవాడ, టీడీఆర్‌రాజుపేట, అన్నంపేట గ్రామస్థులు

● ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తాం. - ఆర్.తిరుపతిరావు, ఎంపీడీవో, బూర్జ

ఆలోచింపజేశారు.. ఆకట్టుకున్నారు

శ్రీకాకుళం నగరంలోని శ్రీసాయికృష్ణ జూనియర్ కళాశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పలువురు ముందుకొచ్చి, వారి అభిప్రాయాలను వెల్లడించారు. కె.ఝాన్సీ (మొదటి సంవత్సరం), ఐ.రమ్య (ద్వితీయ సంవత్సరం), సీహెచ్ ప్రసన్నలక్ష్మి (మొదటి సంవత్సరం) వరుస స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ సత్యంనాయుడు, అధ్యాపకులు బహుమతులు అందజేశారు. – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

వైభవంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద సీఆర్‌ఎఫ్ చర్చిలో ఎల్‌హెచ్ ప్రేయర్, గాస్పెల్ బృందం ఆధ్వర్యంలో ఆరాధన, ప్రార్థన చేశారు. ఎన్.సురేష్ ఐజక్ సమక్షంలో డీఎస్‌వీఎస్ కుమార్ క్రీస్తు సందేశమిచ్చారు. ఎమ్మెల్యే గొండు శంకర్ సతీమణి స్వాతి కేకు కోశారు. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఎన్జీవో హోంలో అప్ రూం చర్చి నిర్వహణలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుజ్ఞానరావు, వెస్లీ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు జరిగాయి.

కీస్టోన్ చర్చిలో ప్రార్థన చేస్తున్న విశ్వాసులు

9 రోడ్లు.. రూ.17.19 కోట్లు..!

–న్యూస్‌టుడే, లావేరు

కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంత రహదారులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. గతంలో వేసిన తారురోడ్లు మరమ్మతులకు గురికావడంతో వాటి స్థానంలో బీటీదారులు వేసేందుకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ నిధులు మంజూరు చేసింది. ఎచ్చెర్ల నియోజకవర్గం నాలుగు మండలాల పరిధిలో 9 రహదారులు 52.54 కిలోమీటర్ల పొడవున రూ.17.19 కోట్లతో నిర్మించనున్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తామని ఆ శాఖ అధికారులు చెబుతున్నారు.

ఎచ్చెర్ల నియోజకవర్గంలో పల్లెదారులకు మోక్షం

తీరనున్న 60 గ్రామాల ప్రజల కష్టాలు..

ప్రభుత్వం మంజూరు చేసిన రహదారులు పూర్తిస్థాయిలో అందుబాటులోకొస్తే సుమారు 60 గ్రామాల ప్రజల కష్టాలు తీరనున్నాయి. ప్రస్తుతం ఎక్కడికక్కడే గోతులమయంగా మారాయి. చిన్నపాటి వర్షం కురిస్తే నడవలేని పరిస్థితి. రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అధ్వానంగా బొంతుపేట కూడలి నుంచి గుమ్మడాం, కృష్ణాపురం గ్రామాలకు వెళ్లే రహదారి

★ లావేరు మండలం జాతీయ రహదారి బొంతుపేట కూడలి నుంచి బుడతవలస, మెట్టవలస, గుమ్మడాం, వాళ్లేపేట మీదగా రణస్థలం మండలం కృష్ణాపురం కూడలి వరకు 7.05 కిలోమీటర్ల పొడవునా ఉన్న రహదారిలో సుమారు వంద వరకు గుంతలు పడ్డాయి. దీని మీదుగా సుమారు 20 గ్రామాలు ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు.

మంజూరు ఇలా...

మండలం	ఈ గ్రామాల మధ్య నిర్మాణం	కి.మీ	రూ.(కోట్లలో)
★ రణస్థలం	పాతర్లపల్లి, పోతయ్యపేట - చిల్లపేటరాజాం	7.73	2.77
★ లావేరు	బొంతుపేట కూడలి - కృష్ణాపురం	7.05	1.43
★ జి.సిగడాం	పొగిరి కూడలి నుంచి జాడ వరకు	14.3	1.58
	టి.డి.వలస - గెదెలపేట	2.83	1.74
	వీపీ రోడ్డు - దేవరవలస	1.27	0.84
★ ఎచ్చెర్ల	తోటపాలెం - మత్స్యలేశం, ముద్దాడ, రామజోగిపేట, అజ్జాం	9.84	3.10
	పొన్నాడ - కమ్మపేట, కొంగరాం	3.61	2.13
	కొయ్యాం - బడివానిపేట, నిమ్మవానిపేట	3.14	1.77
	భగీరథపురం - మూసవానిపేట, కొయ్యాం	2.77	1.83

నెరవేరిన కల..

నియోజకవర్గ పరిధిలో రోడ్ల మరమ్మతులకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నిధులు మంజూరు చేశారు. ఆయా గ్రామాల ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరనుంది. రహదారులు త్వరితగతిన పూర్తికి చర్యలు తీసుకుంటాం.

-ఎన్.ఈశ్వరరావు, ఎమ్మెల్యే, ఎచ్చెర్ల

రహదారుల నిర్మాణానికి రూ.9.69 కోట్లు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.9.69 కోట్లు విడుదల చేసినట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సరుబుజ్జిలి మండలం జేజే రోడ్డు నుంచి చిగురువలస వరకు రూ.0.88 కోట్లు, పొందూరు మండలం కింతలి నుంచి బొడ్డేపల్లి, సింగూరు గ్రామం వరకు రూ.2.70 కోట్లు, పెనుబర్తి నుంచి తోలాపి వరకూ రూ.1.73 కోట్లు, బూర్జ మండలం సీఎస్పీ నుంచి బొమ్మిక వరకు రూ.1.48 కోట్లు, తోటవాడ నుంచి నీలకరాపురం వరకు రూ.0.74 కోట్లు, ఆమదాలవలస మండలం కాలపర్తి నుంచి బొబ్బిలిపేట, చింతలపేట వరకు రూ.2.16 కోట్లు నిధులు విడుదలైనట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

శ్రీవారి ఆదాయం రూ.4,18,187

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరం పీఎన్ కాలనీలోని నారాయణ తిరుమల వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం హుండీల్లో కానుకలు లెక్కించారు. ఉమారుద్ర కోటేశ్వరాలయం ఈవో ఎం.సుకన్య పర్యవేక్షణలో నారాయణ తిరుమల ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. 85 రోజులకు రూ.4,18,187 ఆదాయం సమకూరిందని ఈవో పి.శ్యామలరావు తెలిపారు.

కాలువలు లేక అవస్థలు

శ్రీకాకుళం నగరం ఫ్రెండ్స్ కాలనీలో కాలువలు, రహదారులు లేక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఖాళీ స్థలాల్లో వాడుక నీరు నిలిచిపోతోంది. దుర్వాసన, దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు తెలిపారు. ఈ విషయమై నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ బి.శ్రీనివాసులును 'న్యూస్‌టుడే' సంప్రదించగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

వీధిలోకి మురుగు..

ఆమదాలవలస పట్టణ పరిధి గేదెలవానిపేట శివారు వీధిలోకి మురుగునీరు చేరడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారికి ఇరువైపులా కాలువలు లేకపోవడంతో కొందరు ఇళ్లలోని మురుగునీరు రోడ్డుపైకి విడిచిపెడుతున్నారు. దీంతో రాకపోకలకు స్థానికులు అవస్థలు పడుతున్నారు. దోమలు ఎక్కువగా ఉన్నాయని వాపోతున్నారు. పుర అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు. సమస్యను మున్సిపల్ కమిషనర్ టి.రవి దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే కాలువలు నిర్మిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

పొంచి ఉన్న ప్రమాదం

గార మండలం అంపోలు వద్ద మలుపు ప్రమాదకరంగా ఉంది. ఇక్కడ పంట కాలువకు ఆనుకుని ఉండడంతో కోతకు గురైంది. రక్షణ గోడ నిర్మించి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ శాఖ ఏఈ గోవిందరావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, గార (అంపోలు)

అంతిమ కష్టాలు..

పొందూరు మండల కేంద్రంలోని స్వర్గధామంలోకి వెళ్లాలంటే అవస్థలు తప్పడం లేదు. దహన సంస్కారాల నిమిత్తం లోపలకు వెళ్లేందుకు వీలులేకుండా పనికిరాని మొక్కలు, ముళ్లపొదలు దట్టంగా పెరగడంతో నడిచేదారి సరిగాలేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు మాట్లాడుతూ సమస్య పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు.

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

ఆసుపత్రి.. అధ్వాన స్థితి..

జి.సిగడాం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలు పనికిరాని మొక్కలతో నిండి ఉండడంతో పాటు చెత్త ఆసుపత్రి వెనుక భాగంలో నిల్వ చేయడంతో పాములు బెడద అధికంగా ఉండటంతో సిబ్బంది విధులు నిర్వహించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలమైతే మరీ ఇబ్బందికరంగా ఉంటుందని వాపోతున్నారు. విషయంపై వ్యవసాయాధికారిణి యశ్వంత్‌తో ప్రస్తావించగా పరిసరాలు పరిశుభ్రం చేసే చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, జి.సిగడాం

గర్భిణులకు అన్నప్రసాదం

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పరీక్షలకు హాజరైన గర్భిణులు, వారి సహాయకులకు సత్యసాయి సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు రఘుపాత్రుని లక్ష్మణరావు ఆధ్వర్యంలో సభ్యులు బుధవారం అన్నప్రసాదం అందించారు. పీహెచ్‌సీ వైద్యులు గంగా ప్రియదర్శిని, ఎం.ఉషశ్రీ గర్భిణులకు మందులు అందజేశారు. జెమ్స్ ఆసుపత్రి వైద్యులు ఉచిత స్కానింగ్, మధుమేహం, రక్తపోటు వంటి పరీక్షలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఎస్.రామచంద్రరరావు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకానికి ప్రతిపాదనలు

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే:మండలంలోని రొట్టవలస వద్ద ఎత్తిపోతల పథకం నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపించనున్నట్లు నీటిపారుదలశాఖ ఈఈ ఎం.కామరాజు తెలిపారు. బుధవారం రొట్టవలస వద్ద రైతులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఆయన మాట్లాడుతూ పథకం నిర్మిస్తే సుమారు 100 ఎకరాల వరకు వర్షాధార భూములకు సాగునీరందుతుందన్నారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు తాడేల వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

క్షేత్ర సహాయకుల సమస్యలు పరిష్కరించాలి

రణస్థలం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో ఈశ్వరరావుకు బుధవారం వినతిపత్రం అందించారు. చాలీ చాలని జీతాలతో పనిచేస్తున్నామని, నిబంధనల పేరుతో అదనపు పనిభారం పడుతుందని, జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు.

సంక్షిప్త సమాచారం

వైకాపా నాయకుల వ్యాఖ్యలు గర్హనీయం

గార (కళింగపట్నం-మత్స్యలేశం), న్యూస్‌టుడే: ఇండిగో అంశాన్ని సాకుగా చూపి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు రాజీనామా చేయాలంటూ వైకాపా నాయకులు వ్యాఖ్యలు చేయడం గర్హనీయమని తెదేపా మండల అధ్యక్షుడు ఎల్.రాధాకృష్ణారెడ్డి అన్నారు. గార మండలం కళింగపట్నం-మత్స్యలేశంలో బుధవారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినా ఆ పార్టీ శ్రేణులు రాద్ధాంతం చేయడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు.

వంద రోజుల ప్రణాళిక సక్రమంగా నిర్వహించాలి

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: పదో తరగతిలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వంద రోజులు ప్రణాళికను ఉపాధ్యాయులు సక్రమంగా అమలు చేయాలని ఎంఈవో-2 కె.శ్రీనివాసరావు అన్నారు. సరుబుజ్జిలి, కొత్తకోట జడ్పీ ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న ప్రణాళికను బుధవారం పరిశీలించారు. విద్యార్థులను ప్రశ్నించి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

ఆలయాలకు నిధులివ్వండి

దేవాదాయ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే ఈశ్వరరావు

రణస్థలం, న్యూస్‌టుడే : కొండములగాం కొండపై నిర్మించ తలపెట్టిన వెంకటేశ్వరస్వామి ఆలయం, ఎచ్చెర్ల మండలం డి.మత్స్యలేశంలో అసంపూర్తిగా నిలిచిన రాములవారి గుడి నిర్మాణం, నియోజకవర్గంలోని వివిధ ఆలయాలకు దూపదీప నైవేద్యం కోసం పెట్టిన దరఖాస్తులను పరిష్కరించాలని కోరుతూ కమిషనరు రామచంద్రమోహన్‌కు వినతిపత్రం అందించారు. జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడుని కలిసి నియోజకవర్గంలోని తోటపల్లి, మడ్డువలస కాలువలు ఆధునికీకరణ పనులు చేపట్టాలని కోరారు. ఫిషింగ్ హార్బరు పనులు పూర్తిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు.

మాతృదేవతారాధనలోనే మానవ చరిత్ర మూలాలు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: మాతృదేవతారాధనలోనే మానవ చరిత్ర మూలాలున్నాయని రచయిత్రి ఆచార్య శ్రీపద్మ అన్నారు. శ్రీకాకుళం నగరం ఏడు రోడ్ల కూడలి వద్ద ఓ హోటల్‌లో ఇంటాక్ సంస్థ శ్రీకాకుళం శాఖ ఆధ్వర్యంలో శ్రీపద్మ రాసిన గ్రామ దేవత ఆవిష్కరణ, పుస్తక పరిచయం కారక్రమం నిర్వహించారు. శ్రీముఖలింగం, శ్రీకూర్మం, ఉమారుద్రకోటేశ్వరాలయాల్లో శిల్ప సంపద, విశిష్టతను విశదీకరించారు. ఇంటాక్ విజయవాడ శాఖ కన్వీనర్ సాయి పాపినేని మాట్లాడుతూ రచయిత్రి శ్రీపద్మ వివిధ జిల్లాల్లో పర్యటించి పురాతన దేవాలయాలు, గ్రామ దేవతల సంప్రదాయాలు, శాసనాలు, స్థానిక చరిత్రను జోడించి దేవాతారాధన మూలాలను పుస్తకంలో వివరించారని తెలిపారు. ఇంటాక్ జిల్లా శాఖ అదనపు కన్వీనర్ వావిలపల్లి జగన్నాథంనాయుడు, పర్యాటక శాఖాధికారి ఎన్.నారాయణరావు, ఇంటాక్ ప్రతినిధులు ఆనంద్, రాధాప్రసాద్, నటుకుల మోహన్, సురంగి మోహనరావు, వరలక్ష్మి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రచయిత్రి శ్రీపద్మ

మహాసభలు విజయవంతం చేయాలి

పొందూరు, న్యూస్‌టుడే: విశాఖలో ఈ నెల 31 నుంచి జరిగే అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సీహెచ్.అమ్మన్నాయుడు తెలిపారు. పొందూరు కూడలి వద్ద ఇందుకు సంబంధించిన గోడప్రతులను బుధవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సభలో అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజనం సిబ్బంది పాల్గొనాలని కోరారు. సీఐటీయూ మండల కన్వీనర్ పి.అప్పలనాయుడు, త్రినాథ పాల్గొన్నారు.

ఖోఖోలో ప్రతిభ.. రణస్థలం: అనకాపల్లి జిల్లా లంకెలపాలెంలో డిసెంబరు 28 నుంచి 30 తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో జిల్లా నుంచి పాల్గొన్న అండర్-14 ఖోఖో జట్టు తృతీయ స్థానం సాధించింది. ఇందులో మరువాడ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడోతరగతి విద్యార్థిని భాగస్వామ్యమైందని వ్యాయామోపాధ్యాయురాలు పైల సత్యవతి తెలిపారు. ఈమేరకు విద్యార్థిని బుధవారం ఉపాధ్యాయులు అభినందించారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.. శ్రీకాకుళం నగరం: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పోలినాయుడు కోరారు. ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో బుధవారం ఐద్వా ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐద్వా నాయకులు లక్ష్మి, నాగమణి, ప్రవీణ పాల్గొన్నారు.

కేకేరాజపురంలో విద్యార్థుల మానవహారం

బాల్య వివాహాలతో అనర్థాలు

బూర్జ, గార, జి.సిగడాం, న్యూస్‌టుడే : బాల్య వివాహాలతో అనర్థమని ఐసీడీఎస్ బూర్జ సీడీపీవో ఎస్.గీతారాణి పేర్కొన్నారు. కేకే రాజపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని వై.మాలతి ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జి.సిగడాం మండలం డి.బొండపల్లి ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ సూపర్‌వైజరు టి.లక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. గార మండలం శాలిహుండంలోని కేజీబీవీలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలతో కలిగే అనర్థాలు వివరించారు.

విద్యార్థులకు అవగాహన

రణస్థలం, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాలు, మైనర్ల డ్రైవింగ్, పోక్సో చట్టం, మహిళల సంబంధించిన కేసులపై శక్తి బృందం సభ్యులు ఉమారాణి, బి.ఈశ్వరమ్మ శాంతినికేతన్ జూనియర్ కళాశాలలో బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆదినారాయణ పాల్గొన్నారు.

శిక్షణతో మహిళల ఉపాధి అవకాశాలు మెరుగు

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు మండలం తండ్యాం శ్రీరాంనగర్ కాలనీలో వీవర్స్ సర్వీస్ సెంటరు విజయవాడ ఆధ్వర్యంలో నిర్వహించిన సమర్థ పథకం కింద గత నెలలో ప్రారంభించిన హ్యాండ్‌లూమ్ డిజైనింగ్ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. 30 రోజుల పాటు చేనేత కళాకారులకు శిక్షణతో పాటు రోజూ రూ.300 చొప్పున గౌరవ వేతనం అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. చేనేత వస్త్రాలపై డిజైనింగ్ ముద్రించే విధానం గురించి వివరించామని, దీని ద్వారా మహిళల ఉపాధి అవకాశాలు బలోపేతమవుతాయన్నారు. దుర్గా మల్లేశ్వర చేనేత సహకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మద్యం దుకాణం సీజ్

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: సరుబుజ్జిలిలో పీఆర్ వైన్స్ దుకాణాన్ని ఆమదాలవలస ఎక్సైజ్ అండ్ ప్రొబిషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం సీజ్ చేశారు. గత నెల 28న నిర్వహించిన దాడుల్లో నీళ్లు కలిపి విక్రయిస్తూ ఇద్దరు వ్యక్తులు అధికారులకు పట్టుబడ్డారు. షాపు యజమానితో పాటు ఇద్దరు నిర్వాహకులను అరెస్టు చేసి రిమాండ్‌కి పంపించారు. పూర్తి విచారణ తర్వాత తనిఖీలు నిర్వహించి సీజ్ చేశారు. ఆమదాలవలస ఎక్సైజ్ ఎస్సై కుమార్ మాట్లాడుతూ దుకాణాన్ని తాత్కాలికంగా మూసివేసినట్లు తెలిపారు.

దాటాలంటే దడే..!

ప్రమాదకరంగా ఆర్‌అండ్‌బీ వంతెనలు

– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం, సరుబుజ్జిలి, బూర్జ

ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలోని ఆమదాలవలస, సరుబుజ్జిలి, బూర్జ, పొందూరు మండలాల్లో ఆర్‌అండ్‌బీ రహదారులపై నిర్మించిన వంతెనలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రమాదకరంగా మారినా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఎప్పుడు కూలుతాయోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఇవి కూలితే వందలాది గ్రామాలకు రాకపోకలు సైతం అంతరాయం ఏర్పడుతుంది.

ఏళ్ల కాలం నాటివి..

◆ బూర్జ మండలం నారాయణపురం ఆనకట్ట ఎడమ కాలువపై వంతెన నిర్మించి దశాబ్దాల కాలం దాటిపోయింది. గుత్తవెల్లి-కాలపర్తి మధ్యలో ఉన్న ఇది ఏ క్షణం కూలుతుందోనని భయపడాల్సిన పరిస్థితి. కిందభాగం పెచ్చులూడి ఇనుప ఊచలు బయటకొచ్చేశాయి. 150 గ్రామాల ప్రజలకు దీనిపై ప్రయాణం సాగిస్తారు.

బూర్జ మండలం నారాయణపురం వద్ద వంతెన దుస్థితి

◆ ఆమదాలవలస మండలం దూసి గ్రామానికి వెళ్లేదారిలో తోటాడ కూడలి వద్ద బురద గెడ్డపై నిర్మించిన వంతెన శిథిలమైంది. కొత్తవలస దారిలో చీమలవలస వద్ద ఉన్న వారధి అంతే. చెవ్వాకుల పేట రోడ్డులో నైర ఛానల్‌పై కట్టిన నిర్మాణమూ భయపెడుతోంది.

◆ సరుబుజ్జిలి మండలంలో రొట్టవలస-పురుషోత్తపురం గ్రామాల మధ్య నిర్మించిన వంతెనతో పాటు అలికాం-బత్తిలి రహదారిలో నక్కలపేట కూడలి, చిన్నషలంత్రి, పెద్దషలంత్రి, సలవళాపురం కూడలి, అమృతలింగానగరం, బప్పడాం కూడళ్ల వద్ద వంతెనలు శిథిలస్థితికి చేరాయి.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లా..: నియోజకవర్గంలో చాలాచోట్ల వంతెనలు, కల్వర్టులు శిథిలమైన మాట వాస్తవమే. కొత్తవి నిర్మాణానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. నిధులు మంజూరైన వెంటనే నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

- కూన రవికుమార్, ఎమ్మెల్యే, ఆమదాలవలస

(c) eenadu

కొండగుట్టలు.. కరకరా

కరిగిపోతున్న పాకాల మండలం ఊరగాయలగుట్ట

ప్రకృతి సంపదపై అక్రమార్కుల పంజా అంతకంతకూ విస్తరిస్తోంది. కొండలు, గుట్టలు కొల్లగొడుతూ రూ.కోట్లకు పడగలెత్తుతున్నారు. టిప్పర్ మట్టిని రూ.8-10 వేలవరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. కూటమి సర్కారు వచ్చిన తరువాత అయినా దందా ఆగుతుందని భావించినా తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. గృహనిర్మాణ వెంచర్లను చదును చేసేందుకు, సీసీ రహదారుల నిర్మాణాలకు, ఇళ్ల ముందు గుంతలు పూడ్చేందుకు, ఇతర మరమ్మతులకు భారీఎత్తున మట్టిని ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. ఆర్సీపురం పరిధిలో అక్రమార్కుల జోరు మరింత ఎక్కువగా ఉంది. అదేమిటని అడిగితే పట్టా ఉందని బుకాయిస్తున్నారు. రెవెన్యూ అధికారులు లోపాయికారీగా వ్యవహరిస్తుండటంతో మట్టి దందా నిరాటంకంగా కొనసాగుతోంది. - న్యూస్‌టుడే, పాకాల, రామచంద్రాపురం

రామచంద్రాపురం : గుండిడికణం గుట్ట తవ్వకాలు

గంగల ప్రాభవం.. జాతర వైభవం

శ్రీకాళహస్తిలో ఏడు గంగల జాతర అంగరంగ వైభవంగా సాగుతోంది. ముక్కంటి ఆలయానికి అనుబంధంగా ఉన్న ఏడుగంగల అమ్మవారి ఆలయంలో అర్ధరాత్రి అమ్మవారికి విశేష అభిషేకాలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. బుధవారం వేకువ జామున ఏడుగంగలు పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో కొలువుదీరారు. ఆయా గంగమ్మ కమిటీల నిర్వాహకులు గంగమ్మలను, వెనుక ప్రభలను ముస్తాబు చేసి ఊరేగించారు. రాత్రి ఏడుగంగల ఆలయం వద్ద అమ్మవార్ల నిమజ్జనంతో ఉత్సవాలను ముగించారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

ఈనాడు పరిశీలన

మంగళవారం తడుకుపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నుజ్జయిన కారు

» వడమాలపేట మండలం తడుకు రైల్వే స్టేషన్ వద్ద నవంబరు 12న సాయంత్రం రోడ్డు పక్కన నిలబడి ఉండగా కర్నూలు నుంచి తిరుత్తణికి సిమెంట్ లోడ్‌తో వెళ్తున్న లారీ అతివేగంగా ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారు.

» నగరి మండలం తడుకుపేట వద్ద రెండు కార్లు ఢీకొన్న ఘటనలో తిరుచానూరుకు చెందిన ఇద్దరు, తమిళనాడుకు చెందిన ఒకరు మృతి చెందడంతో ఆ కుటుంబాల్లో విషాదం నెలకొంది.

» ఇటీవల పుత్తూరు బైపాస్ రోడ్డులో ట్రాక్టర్ అదుపుతప్పి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు విద్యార్థులను ఢీకొనగా ఇద్దరూ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు.

రక్తం చూడని రోజుందా..!

- అతివేగమే ప్రమాదాలకు కారణం
- సర్వేలతోనే అధికారుల కాలయాపన
- నిత్య ప్రమాదాలతో కుటుంబాలు ఛిద్రం

అతివేగం.. పొగమంచు.. దీనికితోడు కొందరు మద్యం తాగి వాహనాలు నడపడం.. మానవ తప్పిదాలు వెరసి నిత్యం ఏదో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం రోడ్డు భద్రతా వారోత్సవాలు, అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నా ప్రమాదాలు మాత్రం తగ్గడం లేదు. - న్యూస్‌టుడే, పుత్తూరు

డేంజర్ జోన్లు.. ● తిరుపతి- చెన్నై హైవేలో కేఎల్ఎం సర్కిల్ నుంచి తమిళనాడు సరిహద్దు వరకు నిత్యం చిన్నాచితకా ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి. ● ఈ హైవేకు అనుసంధానంగా ఉన్న పూతలపట్టు- నాయుడుపేట హైవేలో కేఎల్ఎం జంక్షన్ నుంచి తూకివాకం, కలెక్టరేట్ సహా పశ్చిమాన సి.మల్లవరం, చంద్రగిరి, ముంగిళిపట్టు, ఆర్సీపురం జంక్షన్, పేరూరు, కొంగరవారిపల్లె, గడ్డకింద పల్లె, పనబాకం, రమణప్పగారిపల్లె వద్ద ఇదే పరిస్థితి.

ఉమ్మడి జిల్లాలో గత మూడేళ్లలో..

సంవత్సరం	ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
2022-23	812	292	852
2023-24	912	312	986
2024-25	895	335	1055

పనుల జాప్యమూ ఓ కారణం..

జాతీయ రహదారుల పనులు దక్కించుకున్న గుత్తేదారుల తప్పిదాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. పనులు అస్తవ్యస్తంగా చేస్తుండటంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. నాలుగు లైన్ల రోడ్డు మార్గం వల్ల అతివేగంగా వాహనాలు నడుపుతున్నారు. ఫలితంగా ప్రమాదాల సంఖ్య అధికమవుతోంది. ఎన్నో కుటుంబాలకు తీరని శోకం మిగులుతోంది.

అప్రమత్తం చేస్తాం.. ఆర్టీఓ, డీటీ, మోటారు వాహనాల తనిఖీ అధికారులు, మేం సర్వే చేశాం. ప్రమాద సూచికలు ఏర్పాటు చేస్తాం. హైవేల్లో వేగనియంత్రికలు ఏర్పాటు చేయరాదనే నిబంధన ఉంది. - రవికుమార్, డీఎస్పీ, పుత్తూరు

నాణ్యత.. నవ్యత.. చరిత

☛ ట్రెండ్‌కు అనుగుణంగా కలంకారీ వస్త్రోత్పత్తులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: హస్తకళలకు ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తిలో కలంకారీ నూతనోత్పత్తులకు డిమాండ్ పెరుగుతోంది. మార్పునకు తగ్గట్టుగా మహిళా కళాకారులు తమదైన నేర్పుతో అద్భుతమైన డిజైన్లతో ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు. ప్రధానంగా పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రస్తుతం కళాకారులు చారిత్రక ఘట్టాలతో నాణ్యత.. నవ్యతతో తయారు చేస్తున్న వస్త్రోత్పత్తులకు ఆదరణ పెరుగుతోంది.

మహిళలు ఎక్కువగా ఉపయోగించే మనీ పర్సులు

కళాకారుల్లో నేర్పు..

కలంకారీ అంటే ఇతిహాస ఘట్టాలు, పక్షులు, తీగజాతులు, గజరాజులు, నాట్య మయూరాల చిత్రాలకు డిమాండ్ ఉండేది. అవీ తక్కువ మోతాదులోనే అమ్ముడవుతున్నాయి. కాస్త మార్పుతో ట్రెండ్‌కు తగ్గట్టుగా కలంకారీ చీరలు, చుడిదార్లు, పంజాబీ డ్రెస్‌లకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం ఎక్కువ మంది కళాకారులు ఇలాంటి వస్త్రోత్పత్తులను తయారు చేస్తూ ఉపాధిని పొందుతున్నారు. తాజాగా చరవాణి సంచులు, చేతి సంచులు, కార్యాలయ బ్యాగులు, ప్రయాణాలకు అవసరమైన బ్యాగులకు ఆదరణ ఉంది.

పర్యావరణ పరిరక్షణ..

ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంత తగ్గించాలని ప్రభుత్వాలు స్పష్టం చేస్తున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా కలంకారీ ఉత్పత్తులకు ఆదరణ పెరుగుతోంది. గోనె సంచులతో తయారయ్యే సంచులకు కలంకారీ కళను మేళవించి స్థానికంగా ఉన్న భానోదయా కలంకారీ సంస్థ అద్భుతంగా తయారు చేస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం వచ్చే భక్తులు వస్త్రంతో చేసిన సంచులు ఎక్కువగా కొనుగోలు చేస్తుండటం విశేషం.

వస్త్రాలపై డిజైన్‌లు వేస్తున్న మహిళలు

ప్రయాస లేకుండా చేతికి పత్రం

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన వారు ఏటా జీవన ప్రమాణ పత్రం పొందాలి. వాటి కోసం పింఛనుదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ నానా తంటాలు పడేవారు. ఆ పద్ధతికి స్వస్తి పలికేందుకు కేంద్ర ప్రభుత్వం 'జీవన్ ప్రమాణ్ యాప్'ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దాని ద్వారా సులువుగా ధ్రువపత్రాన్ని పొందేలా ప్రణాళిక సిద్ధం చేసింది.

రిజిస్ట్రేషన్ విధానం ఇదీ...

» గూగుల్ ప్లే స్టోర్‌లో 'జీవన్ ప్రమాణ్' యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. » ఆధార్, చరవాణి నంబరు, ఈ మెయిల్ ఐడీ నమోదు చేసి లాగిన్ అవ్వాలి. » చరవాణికి వచ్చిన ఓటీపీ ఎంటర్ చేయగానే ముఖ ధ్రువీకరణ అడుగుతుంది. » అనంతరం పచ్చటి గీతతో సర్కిల్ వచ్చి సక్సెస్ అనే సందేశం వస్తే రిజిస్ట్రేషన్ పూర్తయినట్లే.



ధ్రువపత్రం పొందడం ఇలా..

» యాప్‌లో ఆధార్ సంఖ్య, చరవాణి నంబరు, ఈ మెయిల్ ఐడీ నమోదు చేయగానే పింఛనుదారుల పూర్తి వివరాలు ప్రత్యక్షమవుతాయి. » పేరు, పీపీవో సంఖ్య, బ్యాంకు డిపార్ట్‌మెంట్, పింఛను మంజూరు ఏజెన్సీ వివరాలు పొందుపరచాలి. » తర్వాత ఫేస్ స్కాన్ చేస్తే లైవ్ సర్టిఫికెట్ జనరేట్ అనే సందేశం వస్తుంది. » గతంలో జీవన పత్రం పొందిన వారు వివరాలను కొత్తగా నమోదు చేయాల్సి ఉంటుంది.

వీరికి ఊరట..

గూడూరు, సూళ్లూరుపేట, సత్యవేడు ఇతర దూర ప్రాంతాల నుంచి వృద్ధులు ఈ పత్రాల కోసం సమీప పట్టణాలకు వస్తుంటారు. యాప్ రావడంతో వారికి ప్రయాస తగ్గనుంది.

మూడు ప్రత్యేక కౌంటర్లు..

డిసెంబర్‌లోగా కేంద్ర, ఫిబ్రవరిలోగా రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులు పత్రాలు సమర్పించాలి. తిరుపతి జిల్లా ఖజానా కార్యాలయంలో జనవరి నుంచి 3 ప్రత్యేక నమోదు కేంద్రాలు, యూనియన్ ప్రతినిధులు వేరేగా కౌంటర్లు ఏర్పాటు చేస్తారు. - లక్ష్మీకర్ రెడ్డి, డీటీఓ

జిల్లాలో వివరాలు..
ఉప ఖజానా కార్యాలయాలు - 12
పింఛనుదారులు - 17,626

సఖి సురక్ష.. అతివకు ఆరోగ్యరక్ష

సఖి సురక్ష పోస్టర్ ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వర్

☛ నేటి నుంచి పట్టణాలు, నగరాల్లోని మహిళలకు వైద్య పరీక్షలు

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: మహిళల ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సు కీలకమని భావించిన కూటమి ప్రభుత్వం మహిళలకు 'సఖి సురక్ష' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. నగరాలు, పట్టణాల్లో 35 సంవత్సరాలు పైబడిన మహిళా స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు 16 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు.

■ **లక్ష్యం..** రాష్ట్రవ్యాప్తంగా ఏడాదిలో లక్షమంది, జిల్లాలో తొలివిడతగా 4,547 మంది.

■ **పరీక్షలు ఇలా :** రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, కొలెస్ట్రాల్, గుండె సంబంధిత, రక్తహీనత, విటమిన్, పోషకాహార లోపాల పరీక్షలతో పాటు రొమ్ము, గర్భాశయం, నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, నాలుగు రకాల మానసిక ఆరోగ్య సమస్యలకు కౌన్సెలింగ్.

■ **ప్రయోజనాలు** పరీక్షలు పూర్తయిన మహిళల అవసరాలను బట్టి ఆయుష్మాన్ భారత్, టెలీ కన్సల్టేషన్ సేవలు, డిజిటల్ ఆరోగ్య రికార్డులు వంటి ప్రయోజనాలు కల్పించనున్నారు.

● గురువారం నుంచి వైద్య పరీక్షలు ప్రారంభం అవుతాయని మెప్మా పీడీ ఎఫ్రాయిమ్ తెలిపారు.

వైద్య పరీక్షలు జరగనున్న తేదీ, ప్రాంతాలు

11న : యూపీహెచ్‌సీ, బూసితోట, వెంకటగిరి **12న :** సీఆర్పీ భవనం, అర్బన్ హెల్త్ సెంటర్, తిరుపతి- శ్రీచైతన్య పాఠశాల, సనత్‌నగర్, గూడూరు **13న :** తహసీల్దార్ కార్యాలయ సమీపంలోని సీఎల్‌సీ భవనం, తిరుపతి- శ్రీకాళహస్తి పురపాలిక కార్యాలయం **15న:** సీఆర్పీ భవనం, యూపీహెచ్, జీవకోన **16న:** పురపాలిక కార్యాలయం, పుత్తూరు.

ఆయిల్ పామ్ సాగులో రాయితీల పంట

మొక్కలు నాటుతున్న జిల్లా ఉద్యాన అధికారులు

☛ జిల్లాకు 900 హెక్టార్ల లక్ష్యం

తిరుపతి (వ్యవసాయం), న్యూస్‌టుడే: రైతుకు ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం రైతులకు అనేక ప్రోత్సాహకాలు ఇస్తోంది. ఒకసారి నాటితే పాతికేళ్ల వరకు రైతులకు నిరంతర ఆదాయం ఇస్తుంది. 2025-26లో కేంద్రం 50,000 హెక్టార్ల లక్ష్యం రాష్ట్రానికి కేటాయించగా అందులో తిరుపతి జిల్లాకు 900 హెక్టార్లు, రూ.3.71 కోట్ల నిధులు కేటాయించారు. జిల్లాలో 650 హెక్టార్లు సాగైంది.

ప్రోత్సాహకాలు ఇలా..

● మొక్కలు నాటేటప్పుడే ప్రైవేటు కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం చేస్తుంది. ● మొక్కల సరఫరాకుగాను హెక్టారుకు గరిష్ఠంగా రూ.29 వేల వరకు, 150 మొక్కలు అందజేస్తారు. ● మొదటి నాలుగేళ్లపాటు నిర్వహణకు హెక్టారుకు రూ.21 వేలు, అంతర పంటల సాగుకు హెక్టారుకు రూ.21 వేలు, వర్మికంపోస్ట్ యూనిట్‌కు రూ.15 వేలు, డీజిల్, ఎలక్ట్రికల్ పంపుసెట్ల యూనిట్‌కు రూ.10 వేలు, యంత్రాలు, పంటకోత పరికరాలపై 50 శాతం రాయితీ ఉంటుందని జిల్లా ఉద్యానాధికారి దశరథరామిరెడ్డి తెలిపారు.

రొయ్యో మొర్రో!

☛ వైరస్‌లతో ఆక్వా రైతులకు రూ.20 కోట్ల నష్టం

కోట, గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: దిత్వా తుపాను, మంచు కారణంగా విబ్రియో, వైట్‌స్పాట్ వైరస్‌తో రొయ్యలు చనిపోతున్నాయి. చెరువుల నీటిపై పొరలు కమ్ముకొన్నాయి. ఏరియోటర్ల ద్వారా ఆక్సిజన్ అందిస్తున్నా.. వైరస్‌తోపాటు వాతావరణ మార్పులతో.. 30-40 రోజులు లోపలే పట్టేస్తున్నారు. ఎకరాకు రూ.1.50 లక్షలకుపైగా నష్టపోతున్నారు. ● చిట్టమూరు మండలం పిట్టివానిపల్లెలో శ్రీనివాసులు లీజ్‌కు 5 ఎకరాల్లో రొయ్యల సాగు చేశారు. విబ్రియో వైరస్ సోకి రొయ్యలు మృతి చెందుతున్నాయి. 30 రోజుల్లోనే అతి తక్కువ కౌంట్‌తో పట్టేశారు. రూ.10 లక్షల వరకు నష్టపోయారు.

వాకాడు మండలం కొండూరుపాలెంలోని రొయ్యల చెరువు

నివారణ చర్యలు తీసుకోవాలి.. ఉష్ణోగ్రత తగ్గినప్పుడు మేత ఆపడమో, తగ్గించడమో చేయాలి. విటమిన్ బీ, సీ కాంప్లెక్స్ ఔషధాలు, ఎంజైమ్‌లు అందించాలి. - రెడ్యానాయక్, ఎఫ్‌డీవో

జిల్లాలోని సాగు గ్రామాలు: 50
రైతుల సంఖ్య: 2 వేలు
ఎకరాలు: 9 వేలు
తక్కువ కౌంట్‌తో పట్టివేత: 40 శాతం
ఏర్పడ్డ నష్టం: రూ.20 కోట్లు

టికెట్లు.. గందరగోళ ఇక్కట్లు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: వాయులింగేశ్వరుని దర్శనార్థం వచ్చే భక్తులకు టికెట్లతో ఇబ్బందులు తలెత్తకూడదని అధికారులు చేస్తున్న ప్రయోగాత్మక నిర్ణయాలను దళారులు వాళ్లకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. స్వామి, అమ్మవార్ల దర్శనాలకు రూ.500 టికెట్‌తో అంతరాలయ దర్శనాలు అందుబాటులోకి తీసుకువచ్చారు. దళారుల ఆటకట్టించేందుకు వీలుగా ఆన్‌లైన్ ద్వారా ఇచ్చేలా చర్యలు చేపట్టారు. ఇందుకు భక్తులు ఆధార్ జిరాక్స్‌లు అందజేయాల్సి ఉంది. తెల్లకాగితంపై కంప్యూటర్ ద్వారా ప్రింట్‌అవుట్ తీసిన టికెట్‌ను భక్తులకు అందజేస్తున్నారు. కొందరు దళారులు రెండు ఇలాంటి ఆన్‌లైన్ టికెట్లు తీసుకోవడం, వాటి వెనుక ఆధార్ జిరాక్స్‌లను ఉంచుకుని దర్శనాలకు తీసుకెళ్తున్నారు. రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు సిబ్బంది తెల్లకాగితాలను చూసి పంపేస్తున్నారు. ఒక దఫా స్కాన్ అయిన టికెట్లను మళ్లీ వచ్చే విషయాన్ని సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.

పాండవుల గూళ్లు.. అలనాటి ఆనవాళ్లు

ద్వాపర యుగంలో పాండవులు వనవాసానికి వచ్చినప్పుడు బైరెడ్డిపల్లె మండలం బాపలనత్తం అటవీ ప్రాంతంలోని గుట్టపై గూళ్లు నిర్మించారని స్థానికులు చెబుతుంటారు. ఆ గూళ్లలోనే పాండవులు జీవనం సాగించారని అంటుంటారు. మనుషులు ఎత్తలేని 10 నుంచి 15 అడుగుల పొడవు, వెడల్పు కలిగిన రాళ్లతో వాటిని నిర్మించడం ఆశ్చర్యానికి గురిచేస్తాయి. వీటిలో కొన్నింటికి అంతరంగిక గదిలాంటి నిర్మాణం, లోపలికి వెళ్లడానికి ప్రవేశ ద్వారంగా పెద్ద రంధ్రం ఉంటుంది. రెండు దశాబ్దాల కిందటి వరకు వందల సంఖ్యలో ఉన్న గూళ్లు ప్రస్తుతం పదుల సంఖ్యలోనే ఉన్నాయి. స్థానికులు ఇళ్ల నిర్మాణాలు, ఇతర అవసరాలకు వీటిని ధ్వంసం చేస్తున్నారు. పురావస్తుశాఖ వీటిపై సమగ్ర అధ్యయనం చేసి కాపాడాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, బైరెడ్డిపల్లె

సర్వదర్శనానికి 10 గంటలు



తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 10 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో దర్శనం లభించనుంది. మంగళవారం శ్రీవారిని 70,901 మంది భక్తులు దర్శించుకున్నారు. ● శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు బుధవారం 10 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి గురువారం ఉదయం 11 నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం జరగనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు మరో రెండువేల టోకెన్లు జారీ చేశారు.

అంగన్‌వాడీలకు 4616 చరవాణులు

చిత్తూరు (జిల్లా పంచాయతీ): గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సేవల్ని మరింత వేగంగా అందించేందుకు ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం చరవాణులను అందించనుంది. ఉమ్మడి జిల్లాలోని 24 ప్రాజెక్టు పరిధిలో 4616 మందికి సామ్‌సంగ్ కంపెనీకి చెందిన 5జీ సెల్‌ఫోన్‌లను ఇవ్వనున్నారు. ఒక్కో సెల్‌ఫోన్‌ను రూ.12,500 వెచ్చించి కొనుగోలు చేశారు. రెండు రోజుల క్రితం సీడీపీవోల కార్యాలయాలకు చేరుకున్నాయి. వాటిని ప్రజా ప్రతినిధుల ద్వారా ఆయా నియోజకవర్గాల్లో పంపిణీ చేయనున్నారు. తిరుపతి జిల్లాలో 12 ప్రాజెక్టులు, 2131 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. అందులో 361 మినీ కేంద్రాలు కాగా మిగిలినవి ప్రధాన కేంద్రాలు. ఆ జిల్లాకు 2164 సెల్‌ఫోన్లు సీడీపీవో కార్యాలయాలకు చేరాయి.

తిరుపతికి ఔటర్ రింగ్‌రోడ్డు

సర్వే ప్రక్రియను ప్రారంభించిన తుడా

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక నగరం తిరుపతి భవిష్యత్తు అవసరాలు, ట్రాఫిక్ నియంత్రణ కోసం తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) ఔటర్‌రింగ్ రోడ్డు ప్రతిపాదనలు తెరపైకి తెచ్చింది. తుడా ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి అధికారులతో కలిసి బుధవారం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. తిరుపతి గ్రామీణ, చంద్రగిరి, రామచంద్రాపురం, రేణిగుంట, వడమాలపేట మండలాలను కలుపుతూ ఔటర్ రింగ్ రోడ్డు పేరుతో (కొత్త మాస్టర్ ప్లాన్ రోడ్డు) నిర్మాణానికి సర్వే ప్రక్రియ ప్రారంభించారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వైకుంఠమాల పేరుతో చేపట్టదలచిన ఔటర్ రింగ్‌రోడ్ ప్రతిపాదనలకు తిరిగి ఊపిరి పోసేలా కసరత్తు చేస్తున్నారు. తుడా ప్రణాళిక విభాగం, సర్వే, ఇంజినీరింగ్, భూసేకరణ విభాగాల అధికారులు ఆయా మండలాల అధికారులతో సమన్వయం చేసుకోనున్నారు. ప్రభుత్వ భూములు ఎక్కువగా వినియోగిస్తూ ఔటర్‌రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడంపై దృష్టిసారించారు.

ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూములు పరిశీలిస్తున్న తుడా ఛైర్మన్ సి.దివాకర్ రెడ్డి, అధికారులు

90 కి.మీ. పరిధిలో.. వడమాలపేట సమీపం నుంచి అప్పలాయగుంట, అనుప్పల్లి, రామచంద్రాపురం, పనపాకం, ఐతేపల్లి, నారావారిపల్లి, కల్యాణి డ్యామ్, జూపార్క్, అలిపిరి, కరకంబాడి రోడ్డు మీదుగా మల్లవరం, పాదిరేడు తదితర ప్రాంతాలు.

ఆ రెండు శాఖలపైనే అసంతృప్తి!

☛ ప్రజల అర్జీలపై ఆడిట్

ఈనాడు- తిరుపతి: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తరచూ ఆదేశిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జనాల నుంచి వచ్చిన అర్జీల్లో సింహభాగం పరిష్కరించామని నివేదికలు ఇస్తుండటంతో అధికారుల్లో జవాబుదారీతనం పెంచడానికి వాటిని ఆడిట్ చేయిస్తున్నారు. నేరుగా దరఖాస్తుదారుడికే ఫోన్ చేసి వాస్తవ పరిస్థితిని తెలుసుకుంటున్నారు.

అమ్మో.. గూడూరు గ్రామీణ పోలీస్‌స్టేషనా!

తిరుపతి జిల్లావ్యాప్తంగా సంతృప్తస్థాయి తక్కువగా ఉన్న కార్యాలయాల గురించి ఆడిట్ చేయగా.. ఇందులో మూడు పోలీస్ స్టేషన్లే ఉండటం గమనార్హం. గూడూరు గ్రామీణ సర్కిల్ స్టేషన్ పరిధిలో ఫిర్యాదులు పరిష్కారానికి నోచుకోవడంలేదు. ఈ ఠాణాకు సంబంధించి 40 దరఖాస్తులు పరిష్కారమయ్యాయని పేర్కొనగా 37 మందికి ఫోన్లు చేయగా 21 మంది తాము అసంతృప్తిగా ఉన్నామని కుండబద్దలు కొట్టారు. అంటే ఏకంగా 56.75 శాతం మంది నిరాసక్తత వ్యక్తం చేశారు. బీఎన్‌కండ్రిగ సర్కిల్‌లోనూ 33 మందిని ఆరా తీయగా 17 మంది పోలీసుల తీరు సరిగా లేదని చెప్పారు. శ్రీకాళహస్తి ఎంపీడీవో కార్యాలయం పరిధిలో 34 మంది అభిప్రాయం తెలుసుకోగా 16 మంది అసంతృప్తిగా ఉన్నామన్నారు. వాకాడు స్టేషన్‌లో 30 మందికిగాను 14 మంది పోలీసుల వ్యవహారశైలి బాగా లేదన్నారు. గూడూరు ఆర్డీవో కార్యాలయం పరిధిలో 330 మంది దరఖాస్తులు ఆడిట్ చేయగా 148 మంది అసంతృప్తిగా ఉన్నారు.



తిరుపతి జిల్లాలో మే నుంచి అక్టోబరు వరకు పరిష్కరించిన దరఖాస్తులు, ఆడిట్, సంతృప్తి ఇలా..

శాఖ	పరిష్కరించిన దరఖాస్తులు	ఆడిట్ జరిగినవి	సంతృప్తి	అసంతృప్తి
పోలీసు	3,821	2,552	2,007	545
రెవెన్యూ	9,059	7,305	6,479	826
సర్వే	1,604	1,182	1,053	129
పురపాలక	1,823	1,599	1,452	147
పంచాయతీరాజ్	1,604	1,182	1,053	129

బిర్యానీ.. ప్రాణాలకు మీదకు తెచ్చింది

కళాశాల పైనుంచి కిందపడిన ఇంటర్ విద్యార్థి

చంద్రగిరి, న్యూస్‌టుడే: అగరాల సమీపంలోని కార్పొరేట్ కళాశాల వసతిగృహం రెండో అంతస్తు నుంచి కిందపడిన ఓ విద్యార్థి అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఘటన చోటుచేసుకుంది. కళాశాలతోపాటు వసతిగృహం నిర్వహిస్తుండగా ఇంటర్ ద్వితీయసంవత్సరం చదువుతున్న మహిధర్‌రెడ్డి, హర్షవర్ధన్, శ్రావణ్, ప్రథమ సంవత్సరం చదువుతున్న తేజేష్, దినేష్‌లు మంగళవారం రాత్రి జాతీయ రహదారిలోని హోటల్‌లో బిరియాని తినేందుకు వసతిగృహం కిటికీ కమ్మీలు ఊడతీసి నాలుగో అంతస్తు నుంచి పైపుల ద్వారా రెండో అంతస్తుకు చేరుకున్నారు. ఈక్రమంలో మహిధర్‌రెడ్డి కిందపడి తీవ్రంగా గాయపడటంతో వెంటనే అంబులెన్స్‌లో రుయా ఆసుపత్రికి తరలించారు. ఎస్సై అనిత, ఏఎస్సై నాగమణి కళాశాలకు చేరుకుని పరిశీలించారు. ఘటనపై వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి, చెంగల్‌రెడ్డి, వినోద్, ప్రేమ్‌కుమార్, యశ్వంత్‌రెడ్డి తదితరులు బుధవారం కళాశాల ఎదుట ఆందోళన చేశారు. విద్యార్థులకు భద్రత, రుచికరమైన ఆహారం అందించడంలేదని ఆరోపించారు. విద్యార్థులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

104FM Tirupati
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

(c) eenadu

అతివ.. ఆర్థిక స్వావలంబన

రాణిస్తున్న మహిళలు

పుత్తూరు, న్యూస్‌టుడే: ఒకప్పుడు మహిళలు వంటింటికే పరిమితమయ్యే వారు.. ఎక్కడో కాస్త చదువుకున్న మహిళలు మాత్రం ఉద్యోగాలు, వ్యాపారాలు సాగించి రాణించేవారు.. నేడు కాలం మారింది.. స్వయం సహాయక సంఘాల పుణ్యామాని ప్రతి మహిళా ఆర్థికంగా స్థిరపడి ఇంటి యజమానికి సమానంగా సంపాదించి కుటుంబ జీవన ప్రమాణాలు పెరిగేందుకు దోహదపడుతున్నారు.. పుత్తూరు పట్టణ పరిధిలో పలువురు మహిళలు వ్యాపారాల్లో రాణిస్తూ ఆర్థికంగా బలపడి ఆదర్శంగా నిలిచారు.

కట్టెల బ్యాగుల తయారీతో..

గేటుపుత్తూరులోని గుండ్లపుత్తూరుకు చెందిన చంద్రశేఖర్, శివపూర్ణ భార్యాభర్తలు. పనులకు వెళ్తే గానీ పూట గడవని దయనీయ స్థితి. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నేపథ్యంలో శివపూర్ణ రాస్ సంఘంలో సభ్యురాలిగా చేరి పొదుపు చేశారు. రాస్ సంస్థ నిర్వహిస్తున్న చేతివృత్తుల శిక్షణలో భాగంగా టైలరింగ్ నేర్చుకున్నారు. తద్వారా చిన్నచిన్న పనులు చేస్తూ వచ్చారు. అనంతరం ఆమె బ్యాంకులో రుణం పొంది కట్టెల బ్యాగుల తయారు చేయడం మొదలు పెట్టారు. తద్వారా ఆమె ఆదాయం రెట్టింపైంది. తీసుకున్న రుణం సకాలంలో చెల్లించడంతో ఆమెకు బ్యాంకు అధికారులు కట్టెల బ్యాగులు తయారు చేసే యంత్రం కొనుగోలుకు రుణం మంజూరు చేశారు. ప్రస్తుతం ఆమె తయారు చేసిన ఈ బ్యాగులు పుత్తూరు, తిరుపతి పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. నెలకు రూ.20 వేలు ఆదాయం సంపాదిస్తూ ఆర్థికంగా ఎదిగి నిలదొక్కుకున్నానని ఆమె పేర్కొన్నారు.

ఆర్యా వర్క్స్‌తో..

పుత్తూరు పట్టణం బెస్తవీధికి చెందిన జయసుధ పనుల్లేక ఇబ్బందులు పడేవారు. 2008లో స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా చేరి పొదుపు ప్రారంభించారు. ఆర్యావర్క్ నేర్చుకున్నారు. అలా నేర్చుకున్నాక బ్యాంకులో రూ.4.50 లక్షలు రుణం తీసుకుని వ్యాపారం ప్రారంభించారు. ప్రస్తుతం ఆమె అన్ని ఖర్చులు పోను నెలకు రూ.25 వేలు ఆదాయం ఆర్జిస్తున్నారు. మరో ఇద్దరికి ఉపాధి కల్పించి ఆదర్శంగా నిలిచారు. నేడు కుటుంబం ఎలాంటి ఆర్థిక సమస్య లేకుండా ఆనందంగా గడుపుతున్నానని జయసుధ పేర్కొన్నారు.

కాలువల కబ్జా.. అక్రమార్కుల దర్జా

❖ కనుమరుగైన జలవనరులు
❖ పురపాలికల్లో ఇదీ పరిస్థితి

గూడూరు పట్టణం, వెంకటగిరి, న్యూస్‌టుడే: చెరువుల నుంచి పొలాలకు సాగునీరు అందించే పంట కాలువలు కనుమరుగయ్యాయి. గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట, నాయుడుపేట పురపాలికల్లో జనావాసాల మధ్య పంట కాలువలు విస్తరించి ఉన్నాయి. ఆక్రమణదారులు చొచ్చుకొచ్చి కాలువలపై నిర్మాణాలు చేపట్టారు. ఇటీవల మొంథా, దిత్వా తుపాన్లకు వరద పారే వీలులేక ముంపుతో పట్టణ ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. ఇరిగేషన్, పురపాలక శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆక్రమణదారుల ఆటలు జోరుగా సాగుతున్నాయి.

గూడూరులో కలుజు వద్ద ఆక్రమణలు

పరిశీలించి తొలగిస్తాం

కాలువలపై అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి ఇప్పటికే నోటీసులు జారీ చేశాం. ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆక్రమణలు తొలగించే చర్యలు తీసుకుంటాం.

- వెంకటేశ్వర్లు, కమిషనర్, గూడూరు

రూ.20 కోట్ల స్థలాల ఆక్రమణ

గూడూరు పురపాలక సంఘంలో సుమారు 5 కి.మీ విస్తీర్ణంలో పంట కాలువలు ఉన్నాయి. గూడూరు రెండో పట్టణం రావిచెరువు నుంచి ఒకటో పట్టణం సనత్‌నగర్ వరకు ఒక కాలువ గతంలో ఉండేది. చెరువు కలుజు కింద రెండు కాలువలు ఉన్నాయి. నాయుడు కాలువ కూడా ఉంది. ఇవి ప్రస్తుతం దాదాపు కాలువకు ఇరువైపులా ఆక్రమణలతో కుంచించుకుపోయాయి.

- రాణిపేట, పూలతోట, తూర్పువీధి, సత్రపువీధి, సనత్‌నగర్, వాల్యానందపురం, ఆర్టీసీ, కలుజు ప్రాంతం తదితర ప్రాంతాల్లో కాలువల వెడల్పు 20 అడుగులకు పైగా ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 5-10 అడుగులు మాత్రమే ఉంది. ఒక్క గూడూరులోనే సుమారు రూ.20 కోట్లకు పైగా కబ్జాకు గురైనట్లు అంచనా.
- వెంకటగిరిలో బొప్పాపురం నుంచి ఎర్ర చెరువు కాలువ.. అక్కడి నుంచి వరద ప్రవహించి జంగాలపల్లి చెరువుకు వెళ్లే వరద కాలువ పూర్తి ఆక్రమణకు గురైంది.
- సూళ్లూరుపేటలో నెర్రికాలువ, నాయుడుపేటలో విన్నమాల, జువ్వలపాలెం, అన్నమేడు తదితర చెరువుల నుంచి పట్టణం గుండా కాలువలు ఉన్నాయి. విలువైన వీటిని ఆక్రమణదారులు యథేచ్ఛగా ఆక్రమించేశారు.

నగదు వసూలు చేస్తే చర్యలు

తిరుపతి (రెవెన్యూ), న్యూస్‌టుడే: గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన బిల్లులో ఉన్న నగదు కంటే అధికంగా వినియోగదారుల నుంచి వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌ఛార్జి జేసీ మౌర్య హెచ్చరించారు. నగరపాలిక కార్యాలయంలో బుధవారం జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల యాజమాన్యాలతో సమీక్ష నిర్వహించారు. ఐవీఆర్ఎస్ సర్వేలో జిల్లాలో 28 గ్యాస్ డీలర్ల వరకే ఎక్కువగా పాజిటివ్ కాల్స్ వచ్చాయని, డెలివరీ బాయ్స్ బిల్లు కంటే ఎక్కువగా నగదు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులు అందుతున్నాయని, వారికి నియమ నిబంధనలు వివరించాలన్నారు. జిల్లా సరఫరా అధికారి శేషాచలం రాజు పాల్గొన్నారు.

జిల్లాలో పలువురు తహసీల్దార్ల బదిలీ

తిరుపతి (కలెక్టరేట్): జిల్లాలో పలువురు తహసీల్దార్లను బదిలీ చేస్తూ బుధవారం కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి గ్రామీణ తహసీల్దార్‌గా పనిచేస్తున్న రామాంజుల నాయక్‌ను కలెక్టరేట్ ఏవోగాను, ఇక్కడ పని చేస్తున్న లక్ష్మీనారాయణను బీఎన్‌కండ్రిగకు నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీదేవిని శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయ ఏవోగా నియమించారు. శ్రీకాళహస్తిలో పనిచేస్తున్న జనార్దన్‌రాజును తిరుపతి గ్రామీణానికి నియమించారు.

అంతరాయంలోనూ ప్రయాణికులకు సేవలు

రేణిగుంట, న్యూస్‌టుడే: ఇండిగోలో ఏర్పడిన సంక్షోభం కారణంగా ఏర్పడిన అంతరాయంలోనూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించినట్లు విమానాశ్రయ సంచాలకుడు భూమినాథన్ తెలిపారు. విమానాశ్రయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబరు 5, 6 తేదీల్లో ఇండిగో విమానాల రాకపోకల్లో తీవ్ర అంతరాయాలు చోటుచేసుకున్నట్లు తెలిపారు. ఆ సమయంలో ప్రత్యామ్నాయ ప్రయాణ సేవలను అందించినట్లు వివరించారు. డిసెంబర్ 7 నుంచి ఇండిగో కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకున్నట్లు తెలిపారు. బుధవారం ఇక్కడ పరిస్థితిని డీజీసీఏ నుంచి డీడీజీ దొరైరాజ్ ప్రత్యేకంగా పరిశీలించారన్నారు. ఆక్యుపెన్సీ కారణంగా ఇండిగో సంస్థ సాయంత్రం వేళల్లో హైదరాబాద్ నుంచి ఇక్కడికి రాకపోకలు సాగించే సర్వీసును రద్దు చేసినట్లు తెలిపారు. సీఐఎస్ఎఫ్ సీఏఎస్‌వో అనురాగ్‌యాదవ్, విమానాశ్రయ అధికారులు హేమంత్ కశ్యప్, ప్రణయ్‌రెడ్డి, మన్‌దీప్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీడీ భూమినాథన్, అధికారులు

మంత్రాలయం పీఠాధిపతికి తితిదే పెద్దమర్యాద

తిరుమల, న్యూస్‌టుడే: మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్ర మఠం పీఠాధిపతి శ్రీసుబుదేంద్ర తీర్థకు తితిదే పెద్ద మర్యాద చేసింది. బుధవారం స్థానిక రావిచెట్టు వద్దకు ముందుగా చేరుకున్న పీఠాధిపతికి తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి శ్రీబేడి ఆంజనేయస్వామి అనంతరం శ్రీవారి మూలమూర్తి దర్శనం చేయించారు.

ల్యాబ్‌ను పరిశీలిస్తున్న శ్రీసిటీ ఎండీ, కంపెనీ ప్రతినిధులు

శ్రీసిటీలో నీటి నాణ్యత పరీక్షల ల్యాబ్ ప్రారంభం

శ్రీసిటీ(వరదయ్యపాలెం), న్యూస్‌టుడే: శ్రీసిటీలోని పేక్స్ ఎన్విరాన్‌మెంటల్ టెక్నాలజీ ఇండియా (ప్రై.లి) నూతనంగా ఏర్పాటు చేసిన నీటి(తాగునీరు, మురుగునీరు) నాణ్యత పరీక్షల ల్యాబ్‌ను కంపెనీ ఎండీ సంగమేశ్వరన్, శ్రీసిటీ ఎండీ డా.రవీంద్రసన్నారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీంద్రసన్నారెడ్డి మాట్లాడుతూ శ్రీసిటీని క్లీన్, గ్రీన్ పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దే క్రమంలో పరిశ్రమలకు త్వరితగతిన విశ్వసనీయమైన నీటి పరీక్ష సేవలు అందించేందుకు ఈ ల్యాబ్ దోహదపడుతుందన్నారు. సంస్థ వైస్ ప్రెసిడెంట్ గణేష్ చిదంబరం తదితరులు పాల్గొన్నారు.

‘అది రక్తపాతం లేని నరమేధం’

మాట్లాడుతున్న పరకాల ప్రభాకర్

తిరుపతి (నగరం): ఓటర్ల జాబితా నుంచి పౌరులను తొలగించడమంటే రక్తపాతం లేకుండా చేసే రాజకీయ నరమేధమేనని ప్రముఖ విశ్లేషకుడు డా.పరకాల ప్రభాకర్ విమర్శించారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం తిరుపతిలో జరిగిన పౌరహక్కుల వేదిక ప్రథమ రాష్ట్రస్థాయి సదస్సులో ఆయన మాట్లాడారు. ఓటు హక్కులను ఉల్లంఘించడం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని ఉద్ఘాటించారు. రెండేళ్లుగా మణిపూర్ మండుతుంటే... పట్టించుకునేవారే లేకుండాపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చొరబాటుదారులను ఏరివేయడానికి 'సర్' ఏర్పాటు చేశామని చెబుతున్నా... ఎన్నికల కమిషన్‌కు పౌరులెవరో కాదో తేల్చే బాధ్యత ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో పౌరహక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు వాకా ప్రసాద్, రాఘవ, నాయకులు ఓంకార్, రాంబ్, పరమేశ్వరరావు పాల్గొన్నారు.

తాళాలను పేష్కార్ రామకృష్ణకు అందిస్తున్న దాతలు

తితిదేకు రెండు కార్ల వితరణ

తిరుమల, న్యూస్‌టుడే: తితిదేకు తిరుపతికి చెందిన లోటస్ ఎలక్ట్రిక్ ఆటో వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పేరుతో అర్జున్ కొల్లికొండ రూ.10 లక్షలు, చెన్నైకు చెందిన శరవణన్ కరుణాకరన్ అనే భక్తుడు రూ.9 లక్షల విలువైన కార్లను విరాళంగా అందించారు. ఈ మేరకు దాతలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పేష్కార్ రామకృష్ణకు వాటి తాళాలు అందజేశారు.

ఉపాధ్యాయుల టెట్‌కు 919 మంది హాజరు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: జిల్లా పరిధిలో బుధవారం జరిగిన ఉపాధ్యాయుల టెట్‌కు ఉదయం 714 మందికిగాను 659 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం 297 మంది అభ్యర్థులకుగాను 260 మంది హాజరయ్యారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ, బయోమెట్రిక్ విధానంలో పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ తెలిపారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని పలువురు ప్రముఖులు బుధవారం దర్శించుకున్నారు. సుప్రభాతసేవలో సినీనటి శ్రియ, ఉదయం వీఐపీ బ్రేక్‌లో ఐపీఎస్ అధికారి విశాల్ గున్ని, కర్ణాటక మాజీ మంత్రి కె.ఈశ్వరప్ప, తితిదే బోర్డు సభ్యుడు నరేష్‌కుమార్ దర్శించుకున్నారు.

ఆలయం ఎదుట సినీనటి శ్రియ

నిధుల మంజూరుపై సీఎంకు కృతజ్ఞతలు

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబుకు బుధవారం శాప్ ఛైర్మన్ రవినాయుడుతో కలిసి శ్రీతాతయ్యగుంట గంగమ్మ గుడి పాలకమండలి ఛైర్మన్ మహేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళగిరిలోని సచివాలయంలో సీఎంను కలిసివారు ఆలయ అభివృద్ధికి రూ.2.50 కోట్ల విడుదలకు ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. గంగమ్మ గుడిని అన్ని విభాగాల్లో అభివృద్ధి చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం, తితిదే నుంచి తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలని, భక్తుల మనోభావాలకు పెద్దపీట వేయాలని సీఎం సూచించినట్లు మహేష్ యాదవ్ తెలిపారు. అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను వారు కలిశారు.

సీఎం చంద్రబాబుతో శాప్ ఛైర్మన్ రవినాయుడు, గంగమ్మ గుడి ఛైర్మన్ మహేష్ యాదవ్

నీటిలో తడవాలి.. గమ్యం చేరాలి

ఇటీవల వర్షాలకు కోట మండలం రాఘవాపురం-చిల్లకూరు మండలం చిన్నకట్టవపల్లె మధ్యలో ఉన్న చెరువు కలుజు ఉద్ధృతంగా పారుతోంది. కోట, చిల్లకూరు మండలాల్లోని 20 గ్రామాల ప్రజలు మోకాలి లోతు నీటిలోనే రాకపోకలు సాగిస్తున్నారు. రోడ్డు డ్యామ్ నిర్మాణం 20 ఏళ్లుగా ప్రతిపాదన లకే పరిమితమైంది. మరో వర్షం కురిసి కలుజు ప్రవాహం పెరిగితే రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి.

- న్యూస్‌టుడే, కోట

కుప్పంలో ఇంతే.. ప్రజలకు చింతే!

ప్రభుత్వ కార్యాలయాలను పార్కింగ్ స్థలాలుగా మార్చేసుకుంటున్నారు కొందరు ఉద్యోగులు. మరికొందరు ఎలక్ట్రిక్ వాహనాలను ఛార్జింగ్ చేసుకుంటున్నారు. కుప్పం మండల కార్యాలయంలో సమావేశపు గది సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలను ఇలా పార్కింగ్ చేయడంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

15న డాక్ అదాలత్

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి డివిజన్ పరిధిలోని తపాలా కార్యాలయాల ద్వారా అందించే సేవలకు సంబంధించిన ఫిర్యాదులు, ఇతర ప్రజాఫిర్యాదులను స్వీకరించేందుకు ఈనెల 15న ప్రత్యేక డాక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తపాలా శాఖ సీనియర్ సూపరింటెండెంట్ మేజర్ సయ్యద్ తన్వీర్ తెలిపారు. నేరుగా పాల్గొనేందుకు అవకాశం లేని ఫిర్యాదుదారులు ఈనెల 13 తేదీలోపు పోస్టు ద్వారా డాక్ అదాలత్ కోసం అని కవర్ పైన రాసి తమ ఫిర్యాదులను పంపవచ్చని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

EENADU Classifieds

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 93812 87629.

FINANCIAL SERVICES

INTEREST FREE TRADE Loans Arranged from Shriram and Kapil Chits & 2nd Mortgage Loans also arranged. Ph: 70136 98363.

JOBS

తిరుపతిలోని ప్రముఖ కంపెనీకి బిజినెస్, రిట్రైర్డ్‌పర్సన్స్, వివాహితులు & యువత కావలెను. Age: 30 to 65, Qua: Inter to PG ✆ 7675095860

తిరుపతిలో గవర్నమెంట్ సెక్టార్‌లో నడుపు ఎలక్ట్రికల్ కన్‌స్ట్రక్షన్ వర్క్‌లో పనిచేయుటకు ఎలక్ట్రీషియన్స్ కావలెను. Con: 95421 94369.

మార్కెటింగ్ సేల్స్‌మెన్ & MIS సిస్టమ్ ఆపరేటర్ కావలెను. శ్రీ వినాయక ఏజెన్సీస్, చిత్తూరు, తిరుపతి. వయస్సు: 20 నుండి 25 రియల్‌మీ, నోకియా, ఇన్‌ఫినిక్స్, నాయిస్, mi. Cont: 9704707019, 9885211199.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మామిడిలో సస్యరక్షణ చర్యలు ఇవే

మాట్లాడుతున్న దశరథరామరెడ్డి

తిరుపతి (వ్యవసాయం): మామిడి సాగులో ఆధునిక యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణపై రైతులకు అవగాహన అవసరమని జిల్లా ఉద్యాన శాఖాధికారి దశరథరామిరెడ్డి అన్నారు. బయోట్రిమ్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సదస్సు నిర్వహించారు. చీనీ, నిమ్మ పరిశోధన స్థానం కీటకశాస్త్ర విభాగం శాస్త్రవేత్త డి.శ్రీనివాస్‌రెడ్డి పూత సమయంలో చేపట్టాల్సిన పిచికారీ ప్రణాళికలు వివరించారు. పూతను ఉత్తేజపరచడానికి 13-0-45ని పది గ్రాములు, అర్కమాంగో స్పెషల్ ఐదు గ్రాములు, క్లోరోపైరిఫాస్ 2.5 గ్రాములు, మాంగోజెబ్ 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. పచ్చిపూత దశలో తేనెమంచు పురుగు నివారణకు భూప్రొఫెజైన్ 2 గ్రాములు, హెక్సాకొనజోల్ 2 మి.లీ. ఒక లీటరు నీటికి పిచికారీ చేయాలన్నారు. నాణ్యమైన దిగుబడుల కోసం కాయలకు కవర్లు తొడగాలన్నారు. పండు ఈగ నివారణకు ఎర బుట్టలను ఎకరాకు ఎనిమిది ఏర్పాటు చేసుకోవాలన్నారు. డా.బి.దశరథరామిరెడ్డి ఉద్యానశాఖలో అమలవుతున్న పథకాలను వివరించారు.

క్లికర్‌తో క్లిక్..

❖ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై దృష్టి
❖ లీప్ యాప్‌లో తల్లిదండ్రులకు హోంవర్క్

తిరుపతి, చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: తరగతి గదిలో బోధన ఎంత మంది విద్యార్థులు ఏ స్థాయిలో విన్నారో.. విన్నదాన్ని ఏ మేరకు అవగాహన చేసుకున్నారో.. పాఠం మరోసారి బోధించాలా?.. ఎవరికి మరోసారి బోధన అవసరం.. తదితర అంశాలను, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు తెలుసుకోవడానికి విద్యాశాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వినియోగిస్తున్న లీప్ యాప్‌ను అనుసంధానం చేసి వారి చరవాణికి నోటిఫికేషన్లు ఇవ్వనున్నారు. ఆ నోటిఫికేషన్‌లో తరగతి గదిలో పాఠ్య బోధనను చూపనున్నారు. విద్యార్థులు, మొబైల్ నోటిఫికేషన్ ద్వారా సంక్షిప్త సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ఇది విద్యార్థి మదింపు తెలుసుకోవడానికి వీలుంటుంది. అందులో భాగంగా బుధవారం చిత్తూరు నగరంలోని సంతపేట నగరపాలకోన్నత పాఠశాల, తవణంపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా పరిశీలించారు. తిరుపతి, గూడూరు పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. ఇతర పాఠశాలల్లో దశల వారీగా అమలు చేయనున్నారు. అభివృద్ధి చెందిన దేశాల పాఠశాలల్లో ఈ విధానాన్ని ఇప్పటికే అమలు చేస్తున్నారు. తరగతి గదిలో బోధనను క్లికర్ ఆధారంతో తల్లిదండ్రులు కూడా తమ పిల్లల స్థాయి అంచనా వేయడానికి వీలుంటుంది.



తిరుపతిలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రయోజనాలు ఇలా..

- తరగతిలోని ప్రతి విద్యార్థి స్పందన తెలుసుకోవచ్చు.
- పిల్లల అభ్యసన సామర్థ్యం, అవగాహన స్థాయిపై అంచనా వేయొచ్చు.
- తప్పు జవాబు చెప్పిన విద్యార్థికి అవసరమైతే ఆ పాఠ్యాంశాన్ని మరోసారి బోధించాలి.

అదృశ్యమై.. హత్యకు గురై?

చంద్రగిరి, మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే: మదనపల్లె మండలం మాలేపాడు పంచాయతీ రామాపురం గ్రామానికి చెందిన నరసింహులు (35) హత్యకు గురైనట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు తెలిసింది. వ్యవసాయంతో జీవనం సాగిస్తున్న నరసింహులుకు భార్య విజయలక్ష్మి, పిల్లలు యమున, త్రిష, హితేష్ ఉన్నారు. అతను అక్టోబరు 27న మదనపల్లెకు వెళ్తున్నట్లు చెప్పి తిరిగి రాకపోవడంతో భార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ నెల 3వ తేదీన అదృశ్యం కేసు నమోదు చేశారు. ఆఖరుసారి నరసింహులు కలిసినట్లు తెలిసి గడ్డఎత్తుపల్లెకు చెందిన నాగరాజును అదుపులోకి తీసుకుని విచారించారు. విభిన్న కోణాల్లో విచారించగా నరసింహులు హత్యకు గురైనట్లు ప్రాథమికంగా గుర్తించారు. చంద్రగిరి సమీపాన మామిడితోపులో మృతదేహాన్ని పూడ్చిపెట్టినట్లు తెలుసుకున్నారు. గురువారం ఉదయం రూరల్ పోలీసులు చంద్రగిరికి వెళ్లనున్నట్లు తెలిసింది.

నరసింహులు (పాతచిత్రం)

జీఆర్‌టీలో డాజ్లింగ్ డైమండ్ ఉత్సవాలు

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: ఆకర్షణీయమైన ఆభరణాల బ్రాండ్లతో వినియోగదారులను మరింత ఆకట్టుకొనేందుకు జీఆర్‌టీ జ్యువెలర్స్ ‘ది డాజ్లింగ్ డైమండ్ ఫెస్టివల్’ను ఘనంగా ఆవిష్కరించింది. ఈ సీజన్‌లో ఆకర్షణీయమైన ఆఫర్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించింది. డైమండ్, అస్కిట్ డైమండ్ విలువపై (సాలిటైర్స్ మినహా) 25% వరకు ఆకర్షణీయమైన తగ్గింపును, అలాగే ప్లాటినం ఆభరణాల మేకింగ్ ఛార్జీలపై ఫ్లాట్ 30% తగ్గింపును పొందవచ్చని, ఇతర విభాగాల్లోనూ రాయితీలు అందుపుచ్చుకోవాలని సంస్థ ఎండీలు ఆనంద్ అనంత పద్మనాభన్, రాధాకృష్ణన్‌లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

కోటి సంతకాల పత్రాలు అందజేత

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైకాపా చేపట్టిన కోటి సంతకాల పత్రాలను బుధవారం జిల్లా పార్టీ కార్యాలయానికి చేరవేశారు. మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరు నియోజకవర్గంలో సేకరించిన సంతకాల పత్రాలతోపాటు ఇతర నియోజకవర్గాల సమన్వయకర్తలు సేకరించిన పత్రాలను జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డికి అందజేశారు.

పత్రాలను వైకాపా జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డికి అందజేస్తున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులు



10వ వర్ధంతి

మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన కీ॥శే॥ డా॥ కంటిపులి జనార్థన్ గారు మా నుండి దూరమై నేటికి 10సం॥ లు గడిచినను మీ జ్ఞాపకాలు మా మదిలో పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య : డా॥ కంటిపులి సుగుణమ్మ Retd. R.M.O, Govt. Maty. Hospital, Tirupati
కుమారుడు: కె.రిషి అరవింద్ M.Tech.,
కోడలు : కె.కరుణశ్రీ B.Tech.,
కుమార్తెలు : అల్లుళ్ళు :
డా॥ కె.సుజన M.D., OBG. - డా॥ జి.సురేష్ M.D., STD & Derm
డా॥ కె.శృతిభాగ్యం M.S., Opth. - డా॥ బి.శ్రీనివాసరావు M.D., SVIMS
మనుమలు- మనుమరాండ్రు

కీ॥శే॥ డా॥ కంటిపులి జనార్థన్ గారు
Retd. Regional Director, Medical & Health Services, Guntur
జననం: 07.10.1949 - మరణం: 11.12.2015

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు

తిరుపతి (కలెక్టరేట్): ప్రజాసమస్యల పరిష్కార వేదికకు అత్యధికంగా వస్తున్న రెవెన్యూ సమస్యల పరిష్కారంపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. బుధవారం ఆయన సమీక్షించారు. కుల ధ్రువపత్రాలను సకాలంలో అందించాలని సూచించారు. డివిజన్, మండలస్థాయి రెవెన్యూ అధికారులపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రీసర్వే, 22ఏ, అసైన్‌మెంట్, ఇనాం, ఆర్‌ఓఆర్ వెబ్‌ల్యాండ్ అంశాలపై దిశానిర్దేశం చేశారు. శిక్షణ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ, డీఆర్వో నరసింహులు, ఆర్డీవోలు రామ్మోహన్, భానుప్రకాష్‌రెడ్డి, కిరణ్మయి, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ దేవేంద్రరెడ్డి, జిల్లా సర్వే అధికారి అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాలిక అపహరణ, అత్యాచారం కేసులో 20 ఏళ్ల జైలు

చిత్తూరు(న్యాయవిభాగం), న్యూస్‌టుడే: బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ బుధవారం స్థానిక జిల్లా పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎం.శంకరరావు తీర్పు చెప్పారు. ప్రత్యేక పీపీ మోహనకుమారి కథనం మేరకు వెదురుకుప్పం మండలం కాపుమొండి వెంగనపల్లెకు చెందిన మణి(32) మేస్త్రీ. అదే మండలానికి చెందిన ఓ బాలికను ప్రేమిస్తున్నానని, తన వినకపోతే తల్లిదండ్రులను చంపేస్తానని బెదిరించాడు. 2020 డిసెంబరు 10న భాకరాపేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో బాలికను బలవంతంగా పెళ్లి చేసుకున్నాడు. ఆపై పలుమార్లు అత్యాచారం చేశాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు వెదురుకుప్పం పోలీసులు మణిని అరెస్టు చేసి పోక్సో కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. పూర్వపరాలు పరిశీలించాక నేరం రుజువు కావడంతో నిందితుడికి 20 ఏళ్ల జైలుశిక్ష, రూ.4,500 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

అనుచిత ప్రవర్తన.. చితకబాదిన భక్తులు

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతీ అమ్మవారి దర్శనానికి వచ్చిన ఓ యువ వైద్యురాలి పట్ల ఓ భక్తుడు అనుచితంగా ప్రవర్తించడంతో అతన్ని చితకబాదారు. బుధవారం బెంగళూరుకు చెందిన వైద్యురాలు కుటుంబ సభ్యులతో కలిసి దర్శనానికి వచ్చారు. ఆమె క్యూలైన్‌లో వెళ్లే సమయంలో ఖమ్మంకు చెందిన రమేష్ అనే భక్తుడు వెనుక నుంచి ఆమెను తాకుతూ అనుచితంగా ప్రవర్తించాడు. గమనించిన భక్తులు అతడిని బయటకు తీసుకొచ్చి చితకబాది తిరుచానూరు పోలీసులకు అప్పగించారు. యువతి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసేందుకు ఆసక్తి చూపకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేయలేదు. గతంలోనూ ఇదేతరహా ఆరోపణలు ఆలయంలో పనిచేసే సిబ్బంది ఎదుర్కొన్నారు. భక్తులకు తీర్థం అందించే ఓ యువకుడు, ఆలయంలో పనిచేసే మరో ఉద్యోగి అనుచితంగా ప్రవహించిన ఘటనలు ఉన్నాయి. తితిదే విజిలెన్స్ విభాగం కఠిన చర్యలు తీసుకోకపోవడంతో తరచూ ఇలాంటి ఘటనలతో ఆలయ పవిత్రత దెబ్బతినే అవకాశం ఉంది.

తిరుపతి

• తిరుపతి • చంద్రగిరి

ఎస్సైగా ధర్మారెడ్డి

రేణిగుంట, న్యూస్‌టుడే: రేణిగుంట పట్టణ ఎస్సైగా ధర్మారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల పోలీసు శాఖ చేపట్టిన సాధారణ బదిలీలో భాగంగా ఆయన వడమాలపేట నుంచి ఇక్కడికి వచ్చారు. గతంలో ధర్మారెడ్డి రేణిగుంట డివిజన్‌లోని గాజులమండ్యం ఎస్సైగా పని చేశారు. బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

చర్యల కొనసాగింపునకు ఉత్తర్వులు

తిరుపతి (నగరపాలిక): తిరుపతి ప్రణాళిక విభాగంలో పనిచేస్తున్న గురునాథం అనే అధికారిపై 2006లో విజిలెన్స్ విచారణ జరిగింది. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా పెన్షన్‌లో నిర్ణీత శాతాన్ని నిలిపివేసి వివరణ కోరగా.. సదరు అధికారి ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదని భావించిన ప్రభుత్వం పెన్షన్ నిలుపుదల శాతాన్ని కొనసాగించాలని బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

ఆర్చరీ క్రీడాకారుడికి అభినందనలు

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: నాయుడుపేటకు చెందిన గణేష్ ఇటీవల జరిగిన త్రైపీ ఆర్చరీ పోటీల్లో బంగారు పతకం సాధించాడు. బుధవారం కలెక్టర్ డా.వెంకటేశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా క్రీడాకారుడిని కలెక్టర్ అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి: 80085 74561
పాకాల : 80085 74563

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: **సమస్య:** జి.కార్ స్ట్రీట్‌లో పార్కింగ్ పెద్ద సమస్యగా ఉంది. దుకాణాల ముందు బయటి వ్యక్తులు వాహనాలు ఆపుతున్నారు. వన్‌వే అమలులో ఉన్నా ఎదురుగా వాహనాలు వస్తుంటాయి. రోడ్డు మొత్తం ఇరుకుగా మారింది.
- జలందర్, వేశాలమ్మగుడి వీధి

సమాధానం: పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించి సమస్యను పరిష్కరిస్తాం. **- అమరయ్య, ఉప కమిషనర్**

సమస్య: ఎస్వీయూ మైదానం ప్రహరీని ఆనుకుని ఉన్న ఖాళీ ప్రదేశాల్లో చిరు వ్యాపారులు చెత్తను వేస్తున్నారు. కొందరు దానిని అక్కడే కాల్చి బూడిద చేస్తున్నారు. మరి కొందరు కాలువల్లో పడేస్తుండటంతో దుర్వాసన వస్తోంది.
- దామోదర్, విద్యార్థి

సమాధానం: వ్యాపారులకు అవగాహన కల్పించి చెత్త సేకరణ జరిగేలా జాగ్రత్తలు తీసుకుంటాం.
- డా.యువ అన్వేష్, నగరపాలిక వైద్యాధికారి

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: **సమస్య:** మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ సముదాయంలో తిరుపతి - పచ్చికాపల్లం ప్రధాన రహదారి రోడ్డు కోతకు గురై గుంతలు ఏర్పడ్డాయి. వర్షాలకు గుంతల్లో నీరు నిల్వచేరి చిన్నపాటి కుంటలను తలపిస్తున్నాయి.
- నరేష్, ద్విచక్ర వాహన చోదకుడు

సమాధానం : సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం
- శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ

గంగమ్మకు కూటమి నేతల సారె

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో వెలసిన శ్రీపాచికాల్వ గంగమ్మకు కూటమి పార్టీ నాయకులు సారె సమర్పించారు. గ్రామదేవత శ్రీ పాచికాల్వ గంగమ్మ జాతరను పురస్కరించుకుని బుధవారం తెదేపా తిరుమల అధ్యక్షుడు రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నాయకులు నరసింహ యాదవ్, సుగుణమ్మ, శ్రీధర్‌వర్మ, ఆర్సీ మునికృష్ణ, పులిగోరు మురళీకృష్ణారెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

తితిదే నిధులు కేటాయించండి



ఈవో సింఘాల్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే నాని

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో 2021 వరదల సమయంలో దెబ్బతిన్న నాలుగు వంతెనల నిర్మాణం, పలు ఆలయాల జీర్ణోద్ధరణ, మరమ్మతులకు ఆర్థిక సహకారం అందించాలని ఎమ్మెల్యే పులివర్తి నాని బుధవారం తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను కోరారు. స్థానిక పరిపాలనా భవనంలోని ఈవో కార్యాలయంలో ఆయన్ను కలిసి సమస్యలపై చర్చించారు. యర్రావారిపాలెం, పాకాల, తిరుపతి గ్రామీణ మండలాల్లోని ఆలయాల అభివృద్ధికి, ముక్కపూడి, పాడిపేట, రామాపురం, తనపల్లి వంతెనల నిర్మాణం కోసం తితిదే నుంచి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. తలకోనలోని ఆలయ పునర్నిర్మాణానికి రూ.22 కోట్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ నిధులు త్వరితగతిన విడుదల చేయాలని కోరారు. కొత్తగా నిర్మిస్తున్న కోనేరుకు అదనపు నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. చంద్రగిరిలోని మూలస్థాన ఎల్లమ్మ దేవాలయంలో నిర్మిస్తున్న కొండ చుట్టు ఇత్తవారిని తితిదే నిధులు మంజూరు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం బాసరలో నిర్వహిస్తున్న అక్షరాభ్యాస తరహాలో వకుళమాత ఆలయంలోనూ చేపట్టాలని కోరారు.

అక్కడ ఆగి.. ఇక్కడ మొదలై

- ✦ టోకెన్లు వేయిస్తామంటూ భక్తులకు ప్రలోభాలు
- ✦ లాడ్జీల నిర్వాహకులు, ట్యాక్సీ, ఆటోవాలాల దందా

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శన టోకెన్ల పేరుతో దోపిడీ మళ్లీ మొదలైంది. శ్రీనివాస మంగాపురం వేదికగా గతంలో పెద్దఎత్తున నడిచిన అక్రమాలు ప్రస్తుతం శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్సుల వద్ద కొనసాగుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ట్యాక్సీ, ఆటో డ్రైవర్లు తిష్టవేసి భక్తులను బురిడీ కొట్టిస్తున్నారని, క్యూలైన్లలోకి వెళ్లకుండానే ఎస్‌ఎస్‌డీ టోకెన్లు వేయిస్తామంటూ ప్రలోభాలకు పాల్పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తిరుపతి నగరంలో ప్రస్తుతం మూడు కేంద్రాల వంద టోకెన్ల పంపిణీ నడుస్తోంది. యాత్రికుల రద్దీకి అనుగుణంగా రోజువారీ కోటాను తితిదే విడుదల చేస్తోంది. పంపిణీ కేంద్రాల వద్ద పనిచేసే కొందరు సిబ్బంది లాలూచీ పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో శ్రీనివాసమంగాపురం వద్ద ఇలాగే నడక మార్గంలో వెళ్లే భక్తులను ట్యాక్సీ, ఆటో డ్రైవర్లు నిలువునా దోపిడీకి గురిచేసేవారు. రూ.వేలల్లో వసూలు చేసేవారు. ప్రస్తుతం తిరుపతిలోని మూడు కేంద్రాల వద్దకు మకాం మార్చిన వారు భక్తుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తితిదే విజిలెన్స్ సిబ్బంది ఆయా కేంద్రాల వద్ద ఉన్నప్పటికీ స్పందించడం లేదనే విమర్శలు ఉన్నాయి. కేంద్రాల వద్ద పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని, వాటిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం లేదని దేవస్థానం సిబ్బంది బహిరంగంగానే పేర్కొంటున్నారు.

లోటుపాట్లు ఇలా..

మధ్యాహ్నం అనంతరం టోకెన్లు జారీ చేస్తున్నారు. బస్సులు, రైళ్లలో దిగిన వెంటనే ప్రయాణికులను హడావుడికి గురిచేస్తున్నారు. సమీపంలోని పంపిణీ కేంద్రాల వద్దకు వారిని తీసుకువచ్చి అక్కడి సిబ్బంది సహకారంతో అడ్డదారుల్లో టోకెన్లు వేయిస్తున్నారు. స్థానిక పోలీసులు, రెవెన్యూ, నగరపాలక అధికారులు, తితిదే కిందిస్థాయి సిబ్బంది మొదట తమ అవసరాలకు వారిని వాడుకుంటుండటంతో తదనంతరం అక్కడి సిబ్బంది కొందరు ఆటోవాలాలు, లాడ్జీల నిర్వాహకులతో చేతులు కలిపి దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉన్నవారు ఇబ్బందులు పడుతున్నట్లు స్పష్టమవుతోంది. నిఘా పెంచి భక్తులను దళారుల నుంచి కాపాడాలంటూ పలువురు కోరుతున్నారు.

కమాండ్ కేంద్రం సేవలపై ఆరా

సేవలను సుబుధేంద్ర తీర్థకు వివరిస్తున్న వెంకయ్య చౌదరి

తిరుమల, న్యూస్‌టుడే: మంత్రాలయం పీఠాధిపతి శ్రీసుబుధేంద్ర తీర్థ స్వామీజీ బుధవారం రాత్రి తితిదే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భక్తులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైకుంఠం క్యూకాంప్లెక్స్‌-1లోని ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించారు. భక్తులకు ఎప్పటికప్పుడు మెరుగైన సేవలు అందించేందుకు ఉపయోగించే చర్యలు తీసుకోవడం అభినందనీయమని అదనపు ఈవో వెంకయ్యచౌదరిని అభినందించారు. అనంతరం యాత్రికుల వసతి సముదాయం (పీఏసీ-5)ను సందర్శించారు. మంత్రాలయంలోనూ ఈ తరహా చర్యలు చేపడతామని పీఠాధిపతి తెలిపారు.

'హలో బీసీ- చలో దిల్లీ' గోడప్రతుల ఆవిష్కరణ

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

తిరుపతి (గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: ఓబీసీలకు జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు కేటాయించే బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా చట్టాలు చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు డిమాండ్ చేశారు. దిల్లీలో మహాధర్నా, పార్లమెంట్ ముట్టడి కార్యక్రమ గోడపత్రికలను తిరుపతిలోని ప్రైవేట్ హోటల్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ శీతాకాల సమావేశాల్లోనే బిల్లును ఆమోదించి చట్టం చేసిన తరువాతే ఎన్నికలు జరిపేలా సామాజిక న్యాయానికి కట్టుబడాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 15న దిల్లీ జంతర్ మంతర్ వద్ద మహాధర్నా, పార్లమెంట్ ముట్టడి, 16న ప్రధాని, కేంద్ర మంత్రులు, ప్రతిపక్ష నేతలకు, పార్లమెంట్ సభ్యులకు విజ్ఞాపన పత్రాలు అందజేస్తామన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్కే యాదవ్, కార్యదర్శి లోకయ్య, జిల్లా అధ్యక్షుడు నాగరాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ ఆచారి, ఉపాధ్యక్షుడు మధు, నాయకులు నాగేంద్ర, వాసు, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: సీజనల్ వ్యాధులపట్ల అవగాహన పెంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల వైద్యాధికారి శ్రీనివాసులు సూచించారు. శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్‌-17 యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం కొత్త శానంబట్ల గ్రామస్థులకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రోగ్రాం అధికారిణి శాంతిశ్రీ పాల్గొన్నారు. బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు సంచాలకురాలు పేర్కొన్నారు. వర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్- 22 యూనిట్ ప్రత్యేక శిబిరంలో భాగంగా బ్రాహ్మణపట్టులో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ లలితకుమారి, ప్రోగ్రాం అధికారిణి భారతి పాల్గొన్నారు.

మానవ హక్కుల దినోత్సవం

మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

పాకాల, న్యూస్‌టుడే: అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని మండలంలోని మొగరాల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం సుమలత అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. పౌరుల హక్కులు, బాధ్యతలను విద్యార్థులకు వివరించడంతోపాటు హక్కులకు భంగం కలిగితే ఎలా రక్షణ పొందవచ్చో తెలియజేశారు. అవగాహన ర్యాలీ, మానవహారం అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులందించారు. ఉపాధ్యాయులు వెంకటసిద్ధులు, ఆదికేశవులు, బాబు, ప్రబోధిని, నీరజ, రామ్మూర్తి పాల్గొన్నారు.

రూ.2.24 కోట్లతో సీసీ రోడ్లు

నిర్మాణానికి భూమిపూజ చేసిన తెదేపా నేతలు

తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే: వేదాంతపురం పంచాయతీలో రూ.2.24 కోట్లతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెదేపా కమిటీ అధ్యక్షుడు పరంధామయాదవ్ పేర్కొన్నారు. బుధవారం రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. రాయలచెరువు రోడ్డు ఆయిల్‌మిల్ వద్ద నుంచి చెంచులక్ష్మికాలనీ వరకు, కొండోళ్లకాలనీ వద్ద ఉన్న ఆరు రోడ్లను (సుమారు 3,300 మీటర్లు) సీసీ రోడ్లుగా నిర్మించనున్నట్లు వెల్లడించారు. నాయకులు శ్యామ్‌బాబు, చంద్ర, చిరంజీవి, ప్రసాద్, సాయి సాయి, రఘురామిరెడ్డి, కుమార్‌స్వామి పాల్గొన్నారు.

విద్యార్థినులకు రక్షణ అవసరం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఒడిశా రాష్ట్రానికి చెందిన విద్యార్థిని లైంగిక వేధింపులకు గురవడం దారుణమని, ఇతర విద్యార్థులు ఈ తరహా అమానుష ఘటనలు ఎదుర్కొంటున్నారా అనే కోణంలోనూ విచారణ జరిపి అలాంటి వారిని కఠినంగా శిక్షించాలని తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి కోరారు. బుధవారం వర్సిటీ వీసీ కృష్ణమూర్తిని కలిసి మాట్లాడారు. రక్షణ కల్పించాల్సిన విశ్వవిద్యాలయంలో అభద్రతాభావంలో విద్యార్థులు గడపడం మంచిది కాదని, విద్యార్థులు అధైర్యపడకుండా తమను ఇబ్బందిపెట్టే వారి వివరాలు ముందుకొచ్చి ధైర్యంగా తెలపాలని, దోషులకు శిక్షలు పడాలని ఆయన పేర్కొన్నారు.

నూతన రిజిస్టర్ల పంపిణీ

వరదయ్యపాలెం: ఇటీవల డీఎస్సీ-2025 ద్వారా ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం సేవాపుస్తకాలను(సర్వీస్ రిజిస్టరు) పంపిణీ చేశారు. వారికి యూటీఎఫ్ సభ్యత్వం అందించి సభ్యులుగా సంఘంలో చేర్చుకున్నట్లు ప్రధాన కార్యదర్శి సురేష్‌భగవాన్ తెలిపారు.

టోకెన్లు పొందాలంటే గండాలు దాటాలి

అలిపిరి గరుడ కూడలి నుంచి నంది కూడలికి వెళ్లే మార్గంలో బాలాజీ లింకు బస్టాండ్ వద్ద భక్తులు ప్రమాదకరంగా రోడ్డును దాటాల్సి వస్తోంది. ఇక్కడి భూదేవి కాంప్లెక్స్ ప్రత్యేక కౌంటర్లలో దర్శన టోకెన్లు ఇస్తుండటంతో నిత్యం వేలమంది భక్తులు రాకపోకలు సాగిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. **-ఈనాడు, తిరుపతి**

ఆరోగ్య సాధనకు ఆచరిద్దాం

సూర్య నమస్కారాలు.. యోగా వంటివి క్రమం తప్పకుండా ప్రతిరోజూ చేయాలని.. చూసైనా చేస్తారనే లక్ష్యంతో.. నగరపాలిక అధికారులు నిత్యం విద్యార్థులు, ప్రముఖులు, స్థానికుల రాకపోకలతో రద్దీ ఉండే మహిళా విశ్వవిద్యాలయం కూడలిలో వాటిని ఏర్పాటు చేసింది. **- ఈనాడు, తిరుపతి**

ఆరు రెమ్మలు.. వంద కాయలు

ఆర్సీపురం మండలంలోని టీవీ సఫర్ల గ్రామంలో అరుదైన బొప్పాయి చెట్టు ఆకట్టుకుంటోంది. సహజంగా బొప్పాయి ఒకటి లేక రెండు కొమ్మలు, కాయలతో కనిపిస్తుంది. కానీ ఈ చెట్టు మాత్రం ఆరు కొమ్మలు సుమారు వందకు పైగా కాయలు విరగ కాసింది. దీంతో పలువురు ఆసక్తిగా తిలకిస్తున్నారు.
- న్యూస్‌టుడే, రామచంద్రాపురం

బ్లాక్‌స్పాట్లలో ఏం చేద్దాం?

శ్రీనివాసమంగాపురం నుంచి భాకరాపేట వరకు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. బ్లాక్‌స్పాట్లను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలను విశ్లేషించారు. రాత్రిపూట లారీ డ్రైవర్లను రంగంపేట వద్ద ఆపి సూచనలు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పీడీ వెంకటేశ్వర్లు, ఆర్టీవో శ్రీనివాసరావు, డీఎస్పీ ప్రసాద్ పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, చంద్రగిరి గ్రామీణ**

ఎస్టీయూ నూతన కార్యవర్గం

బాకరాపేట, న్యూస్‌టుడే: ఎస్టీయూ చిన్నగొట్టిగల్లు మండల నూతన కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది. మండల అధ్యక్షుడిగా శ్రీరాములు, ప్రధాన కార్యదర్శిగా రెడ్డెప్పరెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా సుబ్రహ్మణ్యం, మహిళా కన్వీనర్‌గా సునీతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ప్రకాష్ కుమార్, చెంగల్‌రాయ ఆచారి, వెంకట కుమారి, ప్రధాన కార్యవర్గ సభ్యులుగా చంద్రశేఖర్ రాజు, పుష్పలత, విజయకుమారి, ఆర్థిక కమిటీ సభ్యులుగా చంద్రకళ, గీత, సీపీఎస్ కన్వీనర్ మారుతితో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ఐతేపల్లిలో నడివీధి గంగమ్మ జాతర

చంద్రగిరి, న్యూస్‌టుడే: ఐతేపల్లి గ్రామంలో నడివీధి గంగమ్మ జాతర మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కాంట్రాక్టర్ ఏవీ రమణమూర్తి, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు సరిత, ఎంపీటీసీ సభ్యులు ఏసీ శేఖర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గౌస్‌బాషా, తెదేపా మండల అధ్యక్షుడు బాలకృష్ణమూర్తి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

భాకరాపేట: గ్రామీణ యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని భాజపా యువనేత పృథ్వీరెడ్డి అన్నారు. అటల్ బిహారీ వాజపేయి స్మారక వాలీబాల్ పోటీలు ఎగువూరు పంచాయతీ బొగ్గలవారిపల్లి వద్ద బుధవారం ఆయన ప్రారంభించారు. విజేతలకు రూ.30 వేలు, రూ.15 వేలు, రూ.5 వేలు చెల్లించనున్నారు. భాజపా మండల అధ్యక్షుడు కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు

పాకాల, న్యూస్‌టుడే: మండలంలోని మారుమూల గ్రామాల్లో సైతం పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో వాసుదేవరావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఉప్పరపల్లి పంచాయతీలో ఆయన పర్యటించారు. అంటువ్యాధులు రాకుండా చేపట్టాల్సిన చర్యలపై గ్రామ పంచాయతీ, వైద్యారోగ్యశాఖ సిబ్బందికి సూచనలిచ్చారు. పంచాయతీ కార్యదర్శి శ్రీలేఖ, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

కళత్తూరు బాధితులను ఆదుకోవాలి

తిరుపతి (నగరం) : కళత్తూరు గ్రామస్థులు సర్వం కోల్పోయి నెలరోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించకపోవడం దారుణమని సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అన్నారు. బుధవారం కలెక్టర్ డా.వెంకటేశ్వర్‌ను సీపీఎం ఆధ్వర్యంలో బాధితులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం అందిన రూ.పది వేల ఆర్థిక సహాయం ఏమాత్రం సరిపోదన్నారు. నాయకులు జనార్దన్, వెంకటేష్, హేమలత, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

శిరస్త్రాణం తప్పనిసరి

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని ఎస్సై భక్తవత్సలం అన్నారు. బుధవారం మండల కూడలిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ చినబాబు పాల్గొన్నారు.

హక్కులతోపాటు బాధ్యతలు గుర్తించాలి

తిరుపతి (మహిళా వర్సిటీ): పౌరులు తమ హక్కులతోపాటు బాధ్యతలను గుర్తించి మెలగాలని తిరుపతి క్రైం బ్రాంచ్ డీఎస్పీ డాక్టర్ శ్యాంసుందర్ పేర్కొన్నారు. శ్రీపద్మావతి మహిళా వర్సిటీ న్యాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం న్యాయ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎస్పీ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలను వినియోగించేటప్పుడు విద్యార్థినులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సైబర్ సేఫ్టీపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. అనంతరం సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య వాణి మాట్లాడుతూ మానవ హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. న్యాయ విభాగాధిపతి సీతాకుమారి విద్యార్థినులచే మానవ హక్కుల ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. అధ్యాపకులు మాధురి పరదేశి, ఇందిరా ప్రియదర్శిని, విద్యార్థినులు పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధిపై సీఎంకు విన్నపాలు

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌ను క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పలు వినతులను ముఖ్యమంత్రి చంద్రబాబుకు శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు అందజేశారు. రాష్ట్రంలోని యువ క్రీడాకారులు మరింత రాణించేలా వారికి ప్రోత్సాహకాలు త్వరితగతిన విడుదల చేయాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రతిభావంతులైన క్రీడాకారులు అంతర్జాతీయ ప్రమాణాలతో శిక్షణ పొందేందుకు రాష్ట్రవ్యాప్తంగా కొత్త అకాడమీలు ఏర్పాటు చేయాలని, క్రీడారంగంలో నైపుణ్యం పెంపొందించేందుకు అత్యవసరమైన శిక్షకుల నియామకాలు తక్షణం చేపట్టాలని, 1993, 94, 99లో నియమితులైన శిక్షకులకు పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ అమలు చేయాలని కోరారు. తిరుపతిలో స్పోర్ట్స్ సిటీ కోసం 28 ఎకరాలు కేటాయించినందుకు ముఖ్యమంత్రికి రవి నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం తిరుపతిని ప్రధాన క్రీడా కేంద్రంగా నిలపనుందని వివరించారు.

నెహ్రూపై మోదీ వ్యాఖ్యలు తగవు

చింతామోహన్

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: జవహర్‌లాల్ నెహ్రూపై ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ పేర్కొన్నారు. బుధవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. జనగణమన గీతాన్ని గాంధీ ఆలోచనతోనే జాతీయగీతంగా చేశారని, ఇవేమీ తెలియని మోదీ అనవసర వ్యాఖ్యలు చేయడం మంచిది కాదన్నారు. తితిదే ప్రతిష్ఠను పెంచింది స్థానికులు, కాంగ్రెస్ పార్టీ అని, ప్రాంతీయ పార్టీల వల్ల అభివృద్ధి జరగలేదని ఆయన అన్నారు. స్థానికులకు, సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇవ్వకుండా కూటమి నేతలు వీఐపీ బ్రేక్ దర్శనాలు పొందుతున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యార్లపల్లి గోపిగౌడ్, రవి, తేజోవతి, శాంతి యాదవ్, మునిశోభ, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భద్రతా నియమాలు పాటించండి

వాహన చోదకులకు సూచనలు చేస్తున్న పోలీసు అధికారులు

చంద్రగిరి, న్యూస్‌టుడే: వాహన చోదకులు రహదారి భద్రతా నియమాలు విధిగా పాటించాలని పోలీసు అధికారులు పౌరులకు సూచించారు. తొండవాడ, నాగాలమ్మ మలుపు, శ్రీనివాసమంగాపురం, చంద్రగిరి బస్టాండు కూడలి వద్ద బుధవారం రాత్రి పోలీసు అధికారులు వేర్వేరుగా వాహనాల తనిఖీ నిర్వహించారు. సీఐ సురేష్‌కుమార్ మాట్లాడుతూ ద్విచక్రవాహన చోదకులు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. కారులో ప్రయాణిస్తున్న వారు సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ఎస్సైలు అనిత, రవీంద్రనాథ్, ఏఎస్సై నాగమణి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అకస్మాత్తుగా ఆగిన లారీ

- వెనుక నుంచి ఢీకొన్న బస్సు
- తొమ్మిది మందికి గాయాలు

లారీని ఢీకొన్న బస్సు

వి.కోట, న్యూస్‌టుడే: లారీ అకస్మాత్తుగా ఆగడంతో వెనుక వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో తొమ్మిది మంది ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఘటన వి.కోట మండలంలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. సీఐ సోమశేఖర్‌రెడ్డి కథనం మేరకు.. కుప్పం డిపో బస్సు విజయవాడ నుంచి ప్రయాణికులతో వస్తోంది. రాజుపేట రోడ్డు సమీపంలో జీడిమిట్ట వద్ద ముందు వస్తున్న లారీ ఒక్కసారిగా ఆగిపోవడంతో బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న హోసూర్‌కు చెందిన రాధా, జయమ్మ, రాధాక్రిష్ణ, తిరుపతికి చెందిన రేఖ, చిన్నారి సుమంత్, నగరికి చెందిన జ్యోతి, సురేష్, కుప్పానికి చెందిన శ్రీజ, కడపకు చెందిన పార్థసారథిలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం కుప్పానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

మళ్లీ బాంబు బెదిరింపులు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: ఎస్వీ వ్యవసాయ కళాశాలకు మళ్లీ బాంబు బెదిరింపులు వచ్చాయి. బుధవారం ఉదయం పది గంటలకు కళాశాల మెయిల్ ఐడీకి బెదిరింపు ఈ మెయిల్ అందింది. ఏడు ఆర్‌డీఎక్స్ పేలుడు పదార్థాలు కళాశాల పరిసరాలు, వాష్‌రూమ్‌లో పెట్టినట్లు అందులో పేర్కొన్నారు. సమాచారాన్ని కళాశాల యాజమాన్యం పోలీసులకు ఇవ్వడంతో ప్రత్యేక బృందాలు కళాశాలకు చేరుకుని తనిఖీలు చేపట్టాయి. ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని నిర్ధారించారు. కేసు నమోదు చేసి ఈ మెయిల్ మూలాలను గుర్తించే ప్రక్రియ కొనసాగుతుందని సీఐ చిన్నగోవిందు తెలిపారు.

బయోట్రిమ్‌లో కారు దగ్ధం

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: తిరుపతి- కరకంబాడి మార్గంలోని బయోట్రిమ్‌లో బుధవారం ఆపి ఉన్న ఇన్నోవా కారు ఇంజిన్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. ఉద్యానశాఖ నిర్వహించిన సదస్సుకు వరదయ్యపాలెం రైతులు హాజరయ్యారు. వారి ఇన్నోవా కారును ప్రాంగణంలో ఆపి ఉంచగా ఘటన జరిగింది. అలిపిరి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

అభ్యర్థి కోసం పోటీ

ఏర్పేడు : మండలం ఎంపీపీ అభ్యర్థిని దక్కించుకునేందుకు రాజకీయ పార్టీలు తీవ్రంగా పోటీ పడుతున్నాయి. గతంలో ఎంపీపీగా ఉన్న గీత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజీనామా చేసింది. తర్వాత వైస్ ఎంపీపీ శ్రీనివాసులు యాదవ్‌కు బాధ్యతలు అప్పగించారు. ఎస్టీ మహిళ కోటాలో గురువారం ఎన్నిక నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో వైకాపా నేతలు బుధవారం పంగూరు సభ్యురాలైన ఆదిలక్ష్మి నివాసానికి చేరుకుని బెదిరింపులకు దిగారని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రక్షణ కల్పించారు. తదనంతరం తెదేపా నేతలు ఆమెను రహస్య ప్రాంతానికి తరలించి రక్షణ కల్పించారని స్థానికులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికకు అధికారులు పక్కా చర్యలు చేపట్టారు.

అధికారుల అలక్ష్యం.. వంతెనకు శాపం

అధికారుల నిర్లక్ష్యం భవిష్యత్తులో ఊహించని ప్రమాదాలకు కారణం కావచ్చు. ఈ విషయాన్ని రేణిగుంటలోని వంతెనను చూస్తే గుర్తు వస్తుంది. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించే రేణిగుంట వంతెన పూర్తయి పది సంవత్సరాలు మాత్రమే. అయితే సంబంధిత అధికారులు చిన్నపాటి మరమ్మతులు చేయక పోవడంతో వంతెనకు ఇరువైపులా మొక్కలు పెరిగిపోతున్నాయి. ఫలితంగా బీటలు వారే పరిస్థితి ఏర్పడుతోంది. **- న్యూస్‌టుడే, రేణిగుంట**

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE : TIRUPATI
O.S.No. 295 of 2022
Between:
Canara Bank, I.S.Mahal, Tirupati Branch, Rep., by its Senior Manager ... *Plaintiff*
Vs
1) M/s JP Catering, Rep by its prop. M.Srinivasulu son of M.Subbaiah.
2) M. Srinivasulu son of M. Subbaiah. ... Defendents
SUIT SUMMONS TO DEFENDANTS
D1. M/s JP Catering, Rep by its prop. M.Srinivasulu son of M.Subbaiah, Hindu, aged about 38 years, business at D.No. 18-1-771, Devendra Theatre Road, Tirupati, Tirupati Urban Mandal. **D2.** M. Srinivasulu son of M. Subbaiah, Hindu aged about 38 years residing at D.No. 6-3-242, Manchala Street, Tirupati, Tirupati Urban mandal.
Please take notice that the plaintiff filed the above suit against you for realization of the suit amount and the matter is posted for your appearance before the above said Hon'ble Court on 22-12-2025 at 10:30AM either in person or through your counsel. In the event of your failure to appear the matter will be decided ex-Parte.
Hearing Date: 22-12-2025
(By Order of the Court)
NAGARAM SUNIL KUMAR,MS,BL,
Advocate, Kummarithopu, Tirupati
Cell: 9440259259

(c) eenadu

శ్రీకాళహస్తి
•శ్రీకాళహస్తి •సత్యవేడు

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

బీఎన్‌కండ్రిగ: మండలంలోని మూడు వసతి గృహాల్లోని విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీడీవో వెంకటరత్నమ్మ, ఎంఈవో రవీంద్రనాథ్ సూచించారు. బుధవారం రాత్రి మూడు వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి పరీక్షలకు వంద రోజుల ప్రణాళికను తప్పనిసరిగా అమలుచేసి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని వసతి గృహ పర్యవేక్షకులకు సూచించారు.

'వైద్యవిద్యను వ్యాపారం చేయవద్దు'

నాగలాపురం: పేదవారికి వైద్యవిద్యను దూరం చేసేలా ప్రభుత్వం వ్యాపార ధోరణిని అవలంబించడం దారుణమని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ పేర్కొన్నారు. కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో సేకరించిన వినతి పత్రాలను సమన్వయ కర్తకు బుధవారం నాగలాపురంలో అందించారు. అపరంజిరాజు, చిన్నదురై, గవర్లకృష్ణయ్య పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో శ్రియశరణ్

కుమార్తెతో సినీనటి శ్రియశరణ్

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: తెలుగు సినీ నటి శ్రియ శరణ్ కుమార్తెతో కలసి వాయులింగేశ్వరుని దర్శనార్థం వచ్చారు. ఆలయంలో స్వామి, అమ్మవార్ల దర్శనం పూర్తయ్యాక తీర్థ ప్రసాదాలను అందజేశారు. సినీనటితో ఫొటోలు తీసుకునేందుకు పలువురు అభిమానులు ఆసక్తి కనబరిచారు.

తహసీల్దార్ బదిలీ

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి తహసీల్దార్ జనార్దన్‌రాజు తిరుపతి రూరల్‌కు బదిలీ అయ్యారు. అయితే ఇక్కడ తహసీల్దార్‌గా ఎవరినీ నియమించలేదు.

నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లు పంపిణీ

సేవాపుస్తకాలతో నూతన ఉపాధ్యాయులు, యూటీఎఫ్ ప్రతినిధులు

వరదయ్యపాళెం: ఇటీవల డీఎస్సీ-2025 ద్వారా ఎంపికైన 11 మంది నూతన ఉపాధ్యాయులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం సేవాపుస్తకాలను(సర్వీస్ రిజిస్టరు) పంపిణీ చేశారు. వారికి యూటీఎఫ్ సభ్యత్వం అందించి సభ్యులుగా సంఘంలో చేర్చుకున్నట్లు ప్రధాన కార్యదర్శి సురేష్‌భగవాన్ తెలిపారు. అధ్యక్షుడు శశికుమార్, ఉపాధ్యక్షుడు రుషేంద్రబాబు, ప్రతినిధులు తిరుపతినాయుడు, కొండలరావు, గోవిందరావు, వెంకటనాయుడు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలి.. నారాయణవనం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు సేవాభావం అలవర్చుకోవాలని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బ్రాహ్మణ తాంగేల్ గ్రామంలో కళాశాలకు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. డిజిటల్ లావాదేవీలు, సైబర్ సెక్యూరిటీ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణ, వీధుల్లో పిచ్చి మొక్కలను తొలగించి ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రజలను చైతన్యం చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు సురేష్, ప్రసాద్, ప్రిన్సిపల్స్ జనార్దన్‌రాజు, రమేష్ పాల్గొన్నారు.

ఛిద్రం.. ఇక భద్రం..

పంగూరు-మద్దిలేడు రహదారిపై కన్పిస్తున్న గుంతలు

- రహదారుల అభివృద్ధికి నిధులు
- తీరనున్న గుంతల కష్టాలు

✦ ఆమోదించిన పనులు: 08
✦ రహదారుల పొడవు: 36.3 కిలోమీటర్లు
✦ నిధులు: రూ.14.96 కోట్లు

నారాయణవనం, శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: వర్షాలకు దెబ్బతిన్న రహదారుల అభివృద్ధికి తక్షణ ప్రాధాన్యతగా ప్రభుత్వం నిధులు మంజూరుకు ఆమోదం తెలిపింది. వైకాపా హయాంలో రోడ్ల అభివృద్ధిని పూర్తిగా గాలికి వదిలేశారు. కనీసం మరమ్మతులకు నిధులు వ్యయం చేయని కారణంగా రోడ్లన్నీ ఛిద్రమయ్యాయి. అందులోనూ వర్షాలకు మరింతగా దుస్థితికి చేరాయి. శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజక వర్గాలపరిధిలో రూ.14.96 కోట్లతో రోడ్లు బాగుచేయనున్నారు.

సత్యవేడు నియోజకవర్గంలో.. ● బుచ్చినాయుడుకండ్రిగ మండలం కె.టి.రోడ్డు నుంచి జంబుగోళం వరకు 6.3 కిలోమీటర్లకు రూ.3.47 కోట్లు, కె.టి.రోడ్డు నుంచి రాంపురం మీదుగా ఆలత్తూరు వరకు 4.5 కిలోమీటర్లకు రూ.2.86 కోట్లు, కె.టి.రోడ్డు నుంచి ఆలత్తూరు వరకు 5.7 కిలోమీటర్లకు రూ.2.24 కోట్లు నిధులు మంజూరుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ● నాగలాపురం మండలం ఎన్‌హెచ్-5 నుంచి ఎన్.టి.కండ్రిగ, డీఎస్ఎన్ కండ్రిగల మీదుగా పీఎన్‌బీ రోడ్డు వరకు 5.09 కిలోమీటర్లకు రూ.2.38 కోట్లతో అభివృద్ధి చేపట్టనున్నారు.

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో.. ● శ్రీకాళహస్తి మండలం పంగూరు రోడ్డు నుంచి ఊరందూరు యానాదికాలనీ మీదుగా మద్దిలేడు వరకు 5.2 కిలోమీటర్లకు రూ.1.32 కోట్లు. ● తొట్టంబేడు మండలం కె.టి.రోడ్డు నుంచి పాండవ వేణుగోపాలపురానికి 3.5 కిలోమీటర్లకు రూ.1.07 కోట్లు. ● ఏర్పేడు మండలం వైసీ రోడ్డు నుంచి మల్లంపల్లి మీదుగా అముడూరు వరకు 2.9 కిలోమీటర్లకు రూ.94 లక్షలు. ● తొట్టంబేడు మండలం కె.టి.రోడ్డు నుంచి కనపర్తి ఎస్సీ కాలనీ వరకు 2.3 కిలోమీటర్లకు రూ.68 లక్షలు.

హక్కులపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ

శ్రీకాళహస్తి: మానవ హక్కులపై అందరికీ అవగాహన అవసరమని జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ అన్నారు. మానవహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సబ్‌జైలులో సమావేశాన్ని ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా అర్జీల రూపంలో తెలియజేయవచ్చన్నారు. న్యాయ సలహాల కోసం 15100 నంబర్‌కు డయల్ చేయాలని కోరారు. కార్యక్రమంలో సబ్‌జైలు సిబ్బంది, న్యాయవాదులు, పారాలీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ● మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయవాదులు పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని బుధవారం న్యాయస్థానం నుంచి పలు వీధుల్లో ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాజేశ్వరరావు, కమల్‌కుమార్, మల్లికార్జునయ్య, లీగల్ ఎయిడ్ సిబ్బంది పాల్గొన్నారు.

నిజమండి.. ఈ నీరే దిక్కండీ..!

సర్కారు పాఠశాలల్లో కనీస వసతులు కరవై విద్యార్థులకు తిప్పలు తప్పడంలేదు. రూ.కోట్లు ఖర్చు చేసినా విద్యార్థులకు కనీస సౌకర్యాలు అందుబాటులోకి రావడంలేదు. మండలంలోని లింగమనాయుడుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో చేపట్టిన నాడు-నేడు పనుల్లో ఏమాత్రం ప్రగతి లేక ఇక్కట్లు పడుతున్నారు. ఇక్కడి విద్యార్థులకు శుద్ధి చేసిన తాగునీరు కథ అటుంచితే ఇప్పటికీ వాష్ బేషిన్ సౌకర్యం లేదు. పాఠశాల ఆవరణలో ఏర్పాటైన పాచిపట్టిన ప్లాస్టిక్ నీటి ట్యాంకులో నీటినే విద్యార్థులు తాగేందుకు వినియోగించాల్సిన దుస్థితి నెలకొంది. **- న్యూస్‌టుడే, తొట్టంబేడు**

అవకాశాలను అందిపుచ్చుకుంటే ప్రగతి సాధ్యం

మాట్లాడుతున్న డీఆర్డీఏ పీడీ శోభన్‌బాబు

పిచ్చాటూరు: మహిళలు వెలుగు పథకంలోని అవకాశాలను అందిపుచ్చుకుంటే ఆర్థిక, సామాజిక ప్రగతి సాధ్యం చేసుకోవచ్చని డీఆర్డీఏ పీడీ శోభన్‌బాబు పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో ఎంసీఎల్ఎఫ్, సీఐఎఫ్ స్థాయిలలో విజన్ బిల్డింగ్‌పై స్వయం సహాయక సంఘాలకు బుధవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళా సంఘాల అభివృద్ధితోనే గ్రామీణ భారతం ఆర్థిక పరిపుష్టి సాధిస్తుందన్నారు. వెలుగులోని పొదుపు, స్త్రీనిధి, బ్యాంకు లింకేజీలతో పాటు పలు రకాల పథకాల్లో అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీపీఎం వెంకటేష్, ఏపీఎంలు రాధమ్మ, చంద్రబాబు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

నిత్యావసర వస్తువులను అందిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

నారాయణవనం, న్యూస్‌టుడే: చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. బుధవారం మండలంలోని పాలమంగలం ఉత్తరంలో జరిగిన కార్యక్రమంలో తుపాను కారణంగా జీవనోపాధి కోల్పోయిన 110 మంది చేనేత కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం విడుదల చేసిన 50 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కోనేటి సుమన్‌కుమార్, ఎంపీడీవో అరుణ, డిప్యూటీ తహసీల్దారు భానుచందర్, ఈవోపీఆర్డీ వేనయ్య, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అల్లుకున్న నిర్లక్ష్యం

స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ఆవరణ, పలు శాల భవనాల పరిసరాల్లో పిచ్చి మొక్కలు పెరిగి అధ్వానంగా మారింది. ముళ్ల చెట్లు, తీగ మొక్కలు కళాశాల భవనంపైకి పాకుతున్నాయి. తరగతి గదుల్లోకి విష పురుగులు చొరబడుతున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల పార్కింగ్ చేసే స్థలంలో పాములు రావడంతో విద్యార్థులు, అధ్యాపకులు బెంబేలెత్తిపోయారు. **- న్యూస్‌టుడే, సత్యవేడు**

ఆర్భాటం ఆవిరైంది

రేణిగుంట పంచాయతీ కార్యాలయంలో గతంలో పని చేసిన ఒక అధికారి చెత్త సేకరించేందుకు తోపుడు బండ్లను ఆర్భాటంగా కొనుగోలు చేసి హంగామా సృష్టించాడు. సుమారు రూ.8.5 లక్షల వరకు పంచాయతీ నిధులను హడావుడిగా ఖర్చు చేశాడు. నెల రోజులకే తోపుడు బండ్లు దుస్థితికి చేరుకున్నాయి. కనీసం మరమ్మతు చేయలేక పక్కన పడేశారు. పంచాయతీ కార్యదర్శి రమేష్‌బాబును వివరణ కోరగా బాగు చేయిస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, రేణిగుంట**

తెదేపా నాయకులతో ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారి

కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వంపై 95శాతం ప్రజలు సంతృప్తిగా ఉన్నారని రాష్ట్ర ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టరు పూరిమిట్ల కుమారి అన్నారు. పార్టీ పటిష్టతకై బూత్ స్థాయి పరిశీలనలో భాగంగా ఆమె బుధవారం మండలంలోని వితయ్యపాళెం, వరదయ్యపాళెం, సీఎల్ఎన్ పల్లి, కాంబాక్కం, పాండూరులలో పర్యటించారు. కూటమి పాలనపై అభిప్రాయ సేకరణ చేపట్టారు. నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు సాధు, పార్టీ అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి, స్థానిక నాయకులు అయ్యప్పరెడ్డి, రవిరెడ్డి, మహిధర్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, మునిభూషణమ్మ, నాగరాజు యాదవ్, ప్రతాప్‌రెడ్డి, రమణయ్య పాల్గొన్నారు.

డప్పు కళాకారులను ఆదుకోవాలి

తొట్టంబేడు: డప్పు కళాకారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంక్రాంతి వెంకటయ్య ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పుల్లప్పరెడ్డి సుందరయ్య భవనంలో బుధవారం డప్పు కళాకారుల సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, ఆరుణాచలం, సురేష్, నారాయణ పాల్గొన్నారు.

లారీ బోల్తా.. రేణిగుంట: గాజులమండ్యం జాతీయ రహదారిపై పైవంతెన వద్ద లారీ బోల్తా పడింది. బుధవారం రాత్రి లారీ ప్యాకెట్ పరిశ్రమ నుంచి చెన్నై వెళ్తున్న లారీ సర్వీసు రోడ్డు మధ్యలో గుంతలను గమనించక పోవడంతో అదుపు తప్పి బోల్తా పడింది.

ఇంట్లో చోరీ.. వరదయ్యపాళెం: చెన్నవారిపాలెం ఎస్సీకాలనీలో విజయ్ కుమార్ ఇంట్లో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు రూ.1.50 లక్షల విలువైన బంగారు ఆభరణాలను అపహరించుకుపోయారు. బాధితుని ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై మల్లికార్జున్ తెలిపారు.

అధికారుల అలక్ష్యం.. వంతెనకు శాపం

అధికారుల నిర్లక్ష్య ధోరణి భవిష్యత్తులో ఊహించని ప్రమాదాలకు కారణం కావచ్చు. ఈ విషయాన్ని రేణిగుంటలోని వంతెనను చూస్తే గుర్తు వస్తుంది. నిత్యం వేల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగించే రేణిగుంట వంతెన పూర్తయి పది సంవత్సరాలు మాత్రమే. అయితే సంబంధిత అధికారులు చిన్నపాటి మరమ్మతులు చేయక పోవడంతో వంతెన ఇరువైపులా మొక్కలు పెరిగిపోతున్నాయి. ఫలితంగా బీటలు వారే పరిస్థితి ఏర్పడుతోంది. **- న్యూస్‌టుడే, రేణిగుంట**

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

శ్రీకాళహస్తి(గ్రామీణం(ఏర్పేడు), న్యూస్‌టుడే: **సమస్య:** శ్రీకాళహస్తి మండలంలోని రామాపురంలో మురుగునీరు వీధుల మీద ప్రవహిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాల్సి ఉంది. **- గిరి**

సమాధానం: సంబంధిత పంచాయతీ కార్యదర్శితో చర్చించి వెంటనే సమస్యను పరిష్కరిస్తాం. **- పద్మజ, ఎంపీడీవో, శ్రీకాళహస్తి**

రేణిగుంట, న్యూస్‌టుడే: **సమస్య:** కరకంబాడి పంచాయతీ వెంగారెడ్డిపల్లెలో కాలువలు అపరిశుభ్రంగా ఉన్నాయి. వ్యర్థాలతో నీరు నిలిచిపోయింది. **- వెంకటేష్**

సమాధానం: వెంటనే శుభ్రం చేయిస్తాం. **- రమేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి**

కుమారుడిపై కత్తితో దాడి

తొట్టంబేడు: కుమారుడిపై తండ్రి కత్తితో దాడి చేసి గాయపరిచిన ఘటన మండలంలోని శేషమనాయుడు కండ్రిక దళితవాడలో బుధవారం చోటు చేసుకుంది. మద్యం మత్తులో దాడి చేయడంతో తీవ్రంగా గాయ పడినట్లు స్థానికులు పేర్కొన్నారు. క్షతగాత్రుడిని శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

● అంకాళమ్మ, రాజగోపురం ● పొన్నాలమ్మ, పెళ్లిమండపం ● అంకమ్మ, గాంధీవీధి ● భువనేశ్వరి, కొత్తపేట ● కావమ్మ, జయరామారావు వీధి ● నల్లగంగమ్మ, తేరువీధి

ఆద్యంతం.. గంగ రంగ వైభవం

గంగమ్మలకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

శ్రీకాళహస్తి: ఏడుగంగల జాతర ఆద్యంతం అంగ రంగ వైభవంగా ముగిసింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమైన వేడుకలు బుధవారం అర్ధరాత్రితో ముగిశాయి. సహస్ర కళ్ల దుత్తల్లో గండ దీపాలను వెలిగించుకుని, వేపాకు వస్త్రాలతో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. గంగమ్మలకు రాత్రి కుంభం నివేదన పూర్తయ్యాక మళ్లీ నిమజ్జనానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఏడుగంగల ఉత్సవమూర్తుల రాకతో ముత్యాలమ్మగుడి వీధి భక్తులతో కిక్కిరిసిపోయింది. పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో పురపాలక సంఘం, బందోబస్తు దృష్ట్యా పోలీసు శాఖ విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టడంతో జాతర మహోత్సవం ప్రశాంతంగా ముగిసింది. ఆయా గంగమ్మల కమిటీ సభ్యులు జాతరను విజయవంతం చేయడంలో తమదైన రీతిలో శ్రమించారు.


భువనేశ్వరి, కొత్తపేట


ముత్యాలమ్మ, బేరివారి మండపం

అభ్యర్థి కోసం పోటీ

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఏర్పేడు మండలం ఎంపీపీ అభ్యర్థిని దక్కించుకునేందుకు రాజకీయ పార్టీలు తీవ్రంగా పోటీ పడుతున్నాయి. గతంలో ఎంపీపీగా ఉన్న గీత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజీనామా చేసింది. తర్వాత కాలంలో వైస్ ఎంపీపీ శ్రీనివాసులు యాదవ్‌కు ఆపదధర్మ ఎంపీపీగా బాధ్యతలు అప్పగించారు. అయితే ఎస్టీ మహిళా రిజర్వేషన్ కావడంతో గురువారం ఎన్నిక నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో ఎస్టీ రిజర్వేషన్‌కు చెందిన పంగూరు ప్రాదేశిక సభ్యురాలు ఆదిలక్ష్మి ఇక్కట్లే. పట్టుసాధించేందుకు వైకాపా నేతలు ప్రణాళికలు రచించి బుధవారం పంగూరు ఎస్టీకాలనీలోని ఆదిలక్ష్మి నివాసానికి చేరుకుని బెదిరింపులకు దిగారని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రక్షణ కల్పించారు. అయితే కొంత సమయానికి ఆదిలక్ష్మి కనిపించడం లేదనే డ్రామాకు తెరదీశారు. అయితే తెదేపాకు చెందిన నేతలే ఆమెను రహస్య ప్రాంతానికి తరలించి రక్షణ కల్పించారని స్థానికులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎంపీపీ ఎన్నికను పగడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

గ్రామీణం ఎస్సైగా వెంకటేష్

శ్రీకాళహస్తి(గ్రామీణం(ఏర్పేడు), న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి గ్రామీణం పోలీసు స్టేషన్ ఎస్సైగా వెంకటేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్సై నరసింహారావు అలిపిరికి బదిలీ కావడంతో పిచ్చాటూరులో పని చేస్తున్న వెంకటేష్ శ్రీకాళహస్తి గ్రామీణంకు వచ్చారు. ఈ సందర్భంగా సీఐ నాగార్జునరెడ్డి ఎస్సైల ఇద్దరిని అభినందించారు.

రేణిగుంటకు ధర్మారెడ్డి .. రేణిగుంట, న్యూస్‌టుడే: రేణిగుంట పట్టణ ఎస్సైగా ధర్మారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల పోలీసు శాఖ చేపట్టిన సాధారణ బదిలీలో భాగంగా ఆయన వడమాలపేట నుంచి ఇక్కడికి వచ్చారు. గతంలో ధర్మారెడ్డి రేణిగుంట డివిజన్‌లోని గాజులమండ్యం ఎస్సైగా పని చేశారు. బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

సాంకేతిక సేద్యానికి ఎస్బీఐ సాయం

సూచనలిస్తున్న దేవప్రసాద్

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: వ్యవసాయంలో సాంకేతికంగా సేద్యం చేయటానికి అనువుగా ఎస్బీఐ విరివిగా రుణాలతో రైతులకు సహాయ పడుతుందని చీఫ్ మేనేజర్ దేవప్రసాద్ పేర్కొన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా స్థానిక శాఖలో రైతులతో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మేనేజర్ అంజాద్అలీ, ఆర్బీలో మేనేజర్ హరిప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కౌశల్ పోటీలకు వరుణ్‌రెడ్డి

వరుణ్‌రెడ్డి, సుబ్బరామయ్యను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: భారతీయ విజ్ఞానమండలి, ఏపీ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కౌశల్ ప్రతిభాన్వేషన్ క్విజ్ పోటీల్లో వరదయ్యపాళెం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన కలాడి వరుణ్‌రెడ్డి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ నెల 27వ తేదీన తిరుపతిలోని సాంస్కృతిక విశ్వవిద్యాలయంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకున్న వరుణ్‌రెడ్డిని, తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు రామసుబ్బయ్యను ప్రధానోపాధ్యాయుడు రమణయ్య, ఉపాధ్యాయులు సన్మానించారు.

ఏడాదిన్నర పాలనలో ఎంతో ప్రగతి

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: ఏడాదిన్నర కూటమి పాలనలో పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలతోపాటు, వివిధ అభివృద్ధి పనులతో గ్రామాలు ప్రగతి సాధిస్తున్నట్లు నియోజకవర్గ తెదేపా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కూరపాటి శంకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కువ్వాకుల్లిలో బుధవారం రూ.30లక్షలతో నూతన పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ నందకిషోర్‌రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రతినిధి పవన్, నాయకులు దశరథన్, నాగరాజుయాదవ్, కరుణాకర్‌నాయుడు, చలపతినాయుడు, ఉమామహేశ్వరి, బాబు రెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయ భవనానికి భూమిపూజ చేస్తున్న శంకర్‌రెడ్డి, నాయకులు

తెదేపా కార్యాలయ స్థల పరిశీలన

సత్యవేడు: మండల కేంద్రంలో తెదేపా కార్యాలయ నిర్మాణానికి కూరపాటి శంకర్‌రెడ్డి నాయకులతో కలిసి బుధవారం స్థానిక తెలుగుగంగ కాలువ సమీపంలో స్థలాలను పరిశీలించారు. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, నాయకులు క్రిష్టయ్య, షణ్ముగం, చిన్నా, గిరి, గణేష్ పాల్గొన్నారు.

మహిళలు.. మహారాణులు

రాస్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు

శ్రీకాళహస్తి(గ్రామీణం (ఏర్పేడు), న్యూస్‌టుడే: పాపానాయుడుపేట రాష్ట్రీయసేవా సమితి (రాస్ స్వచ్ఛంద) సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధిపై శిక్షణ కల్పిస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు. రాస్ ఏర్పడిన 44ఏళ్ల కాలంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాతో పాటు తిరుత్తణి ప్రాంతాల్లో సుమారు 25వేల మంది మహిళలకు టైలరింగ్, బ్యూటీపార్లర్, అల్లికలపై శిక్షణ కల్పిస్తున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధిస్తూ ఆదర్శవంతంగా నిలుస్తున్నారు.

పేదలకు కుట్టు యంత్రాల పంపిణీ

గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత శిక్షణ నిర్వహించడంతో పాటు పూర్తి చేసిన వారికి అర్హత పత్రాలు, కుట్టు యంత్రాలు, బ్యూటీపార్లర్‌లకు అవసరమైన కిట్లు వితరణగా అందజేస్తున్నారు. వ్యాపారాభివృద్ధికి నగదును రుణాల రూపంలో అందజేస్తుండటం గమనార్హం. దీంతో కుటుంబ ఆర్థికాభివృద్ధిలోనూ మహిళలు భాగస్వాములుగా మారుతున్నారు.

ఆర్థిక ప్రగతి

ఇంటి పని చేసుకోవడంతో పాటు ఖాళీ సమయంలో టైలరింగ్ చేసుకునే అవకాశం లభించింది. దీంతో మా గ్రామంలోని మహిళల వస్త్రాలు, పిల్లల యూనిఫారం వంటివి కుట్టే విధంగా ప్రణాళికలు చేయడంతో ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నా. **- మోహన**

మరి కొందరికి శిక్షణ

రాస్ ఆధ్వర్యంలో 30 మంది మహిళలం శిక్షణ పొందాం. మేము మా కుటుంబ సభ్యులతో పాటు గ్రామంలోని మరికొందరికి టైలరింగ్‌పై శిక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకున్నాం. దీంతో గ్రామంలోని మహిళలందరు స్వయం ఉపాధి పొందే అవకాశం ఉంది. **- పద్మ**

సులభంగా టైలరింగ్

రాస్ ఆధ్వర్యంలో గ్రామంలోనే టైలరింగ్ శిక్షణ ఇస్తుండటంతో సులభతరంగా నేర్చుకున్నా. దీంతో ఇంటి నుంచే ఉపాధి పొందేందుకు ఎంతగానో దోహదపడుతుంది. రానున్న రోజుల్లో టైలరింగ్ దుకాణం ఏర్పాటు చేయాలన్నదే నా ఆకాంక్ష. **- సుభాషిణి, చెల్లూరు**

శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం

దేవదాయ శాఖ, సురుటుపల్లి గ్రామం, నాగలాపురం మండలం, తిరుపతి జిల్లా

తేది: 15-12-2025 నాడు టెండరు ప్రకటన

తిరుపతి జిల్లా, నాగలాపురం మండలం, సురుటుపల్లి గ్రామములో వెలసియుండు శ్రీ పల్లికొండేశ్వరస్వామి దేవస్థానము నందు తేది: 07-02-2026 నుండి 17-02-2026 వరకు జరగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవములకు ఈ క్రింది తెలిపిన ఐటములకు సీల్డు టెండరులు పిలవబడుచున్నవి 1.) ఉత్సవమూర్తి స్వామి, అమ్మవార్ల ఊరేగింపునకు అలంకరణకు మరియు దేవతామూర్తులకు అలంకరణకు పూలమాలలు సరఫరా చేయుటకు 2.) దేవస్థానం ప్రాకారం లోపల, సన్నిధి నందు, ప్రదోష మండపం నందు 2 సార్లు ప్రత్యేక పుష్పాలంకరణ (బెంగుళూరు పువ్వులతో) చేయుటకు, 3.) 11 రోజులకు ప్రత్యేక విద్యుత్ అలంకరణ చేయుటకు 4.) ఆలయము లోపల వెలుపల సున్నపు రంగులు వేయుటకు రంగులు & లేబరు సప్లై చేయుటకు 5) చలువ పందిళ్ళు, టేబుల్, ఛైర్స్ సప్లై చేయుటకు 6.) 11 రోజులకు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తి ఊరేగింపునకు మోత కూలీలు సప్లై చేయుటకు 7.) 11 రోజులకు ప్రత్యేక పూజలకు అర్చకులను సప్లై చేయుటకు 8.) 11 రోజులకు నిత్య అన్నదానము తయారుచేయుటకు లేబరు (బ్రాహ్మణులు మాత్రమే) 9.) 11 రోజులకు నిత్య ప్రసాదం తయారుచేయుటకు లేబరు (బ్రాహ్మణులు మాత్రమే) 10.) స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తి అలంకరణకు కొరకు (బ్రాహ్మణులు మాత్రమే) సప్లై చేయుటకు సీల్డు కొటేషన్లను సమర్పించుటకు రు.500/- చెల్లించి ఫారం పొందగలరు. చివరి తేది: 14.12.2025 సాయంత్రం 5:00 గం॥ల వరకు గడువు విధించడమైనది. సదరు కొటేషన్‌లను దేవదాయశాఖ అధికారుల సమక్షములో తేది: 15-12-2025 ఉదయం 11:00 గం.లకు తెరచి తక్కువ కొటేషన్ దారుని వివరములు తెలుపబడును.

ఇట్లు, సం/- కార్యనిర్వహణాధికారిణి, సంప్రదించుటకు: 7382005038

(c) eenadu

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

రెవెన్యూ సమస్యలపై ఎక్కువ వినతులు

డక్కిలి, న్యూస్‌టుడే: డక్కిలిలో బుధవారం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ వినతులు స్వీకరించారు. రెవెన్యూ సమస్యలపై ఎక్కువ వినతులు అందాయి. వైకాపా పాలనలో భూముల రీసర్వే పేరిట రైతులకు సమస్యలు సృష్టించారని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఉపాధ్యాయుల మండల స్థాయి ఆటలపోటీలను ప్రారంభించారు. ఎంపీపీ రాజశేఖర్, తెదేపా నేతలు ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, పోలంరెడ్డి కోటిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

అర్జీ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్ (రైతు ధర)	148
లేయర్	125
బ్రాయిలర్స్	266
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	290
లేయర్ మాంసం	212

ఉచిత నేత్ర వైద్య శిబిరం

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడులోని ఎస్‌ఏఎల్‌సీఈఎఫ్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బుధవారం ఎంవీరావ్ ఫౌండేషన్ ఆధ్వర్యాన నెల్లూరుకు చెందిన రమేష్ ఐ కేర్ నేత్ర వైద్యులు రమేష్ సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 166 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 10 మందిని శస్త్ర చికిత్సలు చేసేందుకు ఎంపిక చేసినట్లుగా ఫౌండేషన్ ఛైర్మన్ లీలామోహన్‌కృష్ణ తెలిపారు.

కొత్తగుంటలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

నెల్లూరు జిల్లాలో కలపాలని ర్యాలీ

కోట, న్యూస్‌టుడే: కోట, చిట్టమూరు మండలాల్లో బుధవారం గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని కోరుతూ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు, పలు పార్టీల నాయకులు శాంతియుత ప్రదర్శనలు నిర్వహించారు. కోట మండల కేంద్రంలో ఎంవీరావ్ ఫౌండేషన్ ఛైర్మన్ లీలామోహన్‌కృష్ణ ఆధ్వర్యాన శాంతియుత ప్రదర్శన చేశారు. చిట్టమూరు మండలం కొత్తగుంటలో టీఎంఆర్ స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మానవహారం చేపట్టారు. పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు రెండు మండలాల్లో ర్యాలీలు చేశారు. ● **గూడూరు పట్టణం:** గూడూరును నెల్లూరులో విలీనం చేయాలని బుధవారం గూడూరులో చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది.

మూడు మండలాలు తిరుపతి జిల్లాలో కలపొద్దు

వెంకటగిరి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని, తిరుపతి జిల్లాలో కలపొద్దని భాజపా కన్వీనర్ ఎస్ఎస్ఆర్ నాయుడు అన్నారు. బుధవారం భాజపా కార్యాలయంలో నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 14న తిరుపతికి భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ రానున్నారని, ఆయనకు ఈ సమస్యను వివరిస్తామన్నారు.

అతుకుల దారులకు నిధుల మోక్షం

వెంకటగిరి గ్రామీణం, నాయుడుపేట, న్యూస్‌టుడే: రెండున్నర దశాబ్దాలుగా నిర్వహణ లేక అధ్వానంగా తయారైన పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ రోడ్లకు ఎట్టకేలకు నిధుల మోక్షం కలిగింది. వెంకటగిరి సబ్‌డివిజన్‌లో ఆరు రహదారులకు సంబంధించి 16.1 కిలోమీటర్ల దూరం పాటు రూ.8.56 కోట్లతో తారురోడ్ల పునరుద్ధరణకు కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ● వెంకటగిరి మండలం ఎర్రగుంట రైల్వేస్టేషన్ నుంచి నీలకంఠాపురం మీదుగా కలవలపూడికి 4 కి.మీ. దూరం కలిపి రూ.2.05 కోట్లు, యాతలూరు నుంచి కె.ఉప్పరపల్లి మధ్య 2.5 కి.మీ. దూరం తారు రోడ్డు పునరుద్ధరణకు రూ.1.13 కోట్లు మంజూరయ్యాయి. ● వెంకటగిరి-నాయుడుపేట రహదారి నుంచి పెట్టూరుకు ఉండే రెండు మార్గాలకు సంబంధించి 5 కి.మీ.కుపైగా ఉన్న పురాతన రోడ్డుకు రూ.2.91 కోట్లు, పారవోలు పంచాయతీ చింతలచెరువు కండ్రిగకు రూ.1.19 కోట్లు మంజూరయ్యాయి. ● బాలాయపల్లి మండలం వెంగమాంబాపురం నుంచి దక్షిణ మండలం వెంగమనాయుడుపల్లి మీదుగా శ్రీపురానికి వెళ్లే 2.3 కి.మీ. దూరం రోడ్డుకు రూ.1.28 కోట్లు వచ్చాయి. ● పనుల అంచనాల మేరకు టెండర్లు నిర్వహించి గడువులోగా పనులు పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ డీఈఈ లక్ష్మీనారాయణ తెలిపారు. ● సూళ్లూరుపేట నియోజకవర్గంలో 18.743 కి.మీ. మేర 5 రోడ్లకు రూ.9.32 కోట్లు మంజూరు చేశారు.

మరమ్మతులు చేయనున్న వేణుంబాక రోడ్డు

మండలం	మరమ్మతులు చేయనున్న రహదారులు	దూరం (కి.మీ)	నిధులు (రూ.కోట్లలో)
తడ	సీకే రోడ్డు నుంచి సీకే రోడ్డు అండగుండల	5.014	2.01
సూళ్లూరుపేట	ఐటీ రోడ్డు ఎంఎం రోడ్డు వయా సుద్దమడుగు తాగేలి	4.122	2.41
పెళ్లకూరు	పీఎన్ రోడ్డు చవటకండ్రిగ	0.960	0.71
ఓజిలి	ఓజీ రోడ్డు నుంచి కోటంబేడు వయా జయంపు	3.715	1.48
దొరవారిసత్రం	సీకే రోడ్డు నుంచి వేణుంబాక వరకు	4.932	2.71

గూడూరు నియోజకవర్గంలో

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు నియోజకవర్గంలో 9 రోడ్ల అభివృద్ధికి రూ.10.27 కోట్ల నిధులు మంజూరయ్యాయి. గూడూరు మండలంలో ఎంసీ రోడ్డు నుంచి పోటుపాలెం రోడ్డు వరకు రూ.2.13 కోట్లతో 3.87 కి.మీ నిర్మాణం చేపట్టనున్నారు. ● కోట మండలంలో తూపిలిపాలెం రోడ్డు నుంచి దొరువులపల్లి బీచ్‌రోడ్డు అల్లంపాడు మీదుగా రూ.2.61 కోట్లతో 4.30 కి.మీ, గోవిందపల్లి-దొరువులపల్లి రోడ్డు రూ.81 లక్షలతో 1.47 కి.మీ, చిరాక్షిస్రత్రం-తిమ్మనాయుడుపాలెం వెంకన్నపాలెం మీదుగా రూ.42 లక్షలతో 0.76 కి.మీ, ర.భ. రోడ్డు నుంచి వజ్జావ హరిజనవాడ వరకు రూ.39లక్షలతో 0.67 కి.మీ రోడ్డు పనులు చేపట్టనున్నారు. ● వాకాడు మండలంలో జీటీ రోడ్డు నుంచి దుగ్గరాజ కోడివాక మీదుగా రూ.1.53 కోట్లతో 2.68 కి.మీ నిర్మాణం జరగనుంది. ● చిట్టమూరు మండలంలో ఆలేటి పాడు-వాకాడు-చిట్టమూరు రోడ్డు వరకు రూ.90 లక్షలతో 1.64 కి.మీ, ఓడి రోడ్డు నుంచి ఆలేటిపాడు వరకు రూ.72 లక్షలతో 1.32 కి.మీ, గుణపాటిపాలెం నుంచి పెళ్లకూరు వరకు రూ.76 లక్షలతో 1.37 కి.మీ రోడ్డు నిర్మించనున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు: 85002 02046
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని బనిగీసాహెబ్‌పేట ప్రాంతంలో రోడ్డుపై చెత్తాచెదారాలు ఉండడంతో దుర్వాసన భరించలేకున్నాం. **– మౌలాలీ, గూడూరు**

సమాధానం: చెత్తాచెదారాలను సిబ్బందితో వెంటనే తొలిగించే చర్యలు తీసుకుంటాం. **– వెంకటేశ్వర్లు, కమిషనర్**

వెంకటగిరి, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని 16వ వార్డు తూర్పు వీధిలోని జడ్పీ బాలికోన్నత పాఠశాల ముందు ఉన్న కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. మురుగునీరు సాఫీగా ముందుకు సాగడం లేదు. **–ఆరిఫ్, వెంకటగిరి**

సమాధానం: కాలువలో వ్యర్థాలు తొలగించి మురుగు సాఫీగా వెళ్లేలా చూస్తాం. **–రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

విద్యుత్తు స్తంభాన్ని సరిచేశారు

స్పందనకు వందనం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: దామానెల్లూరు నుంచి వెలగలపొన్నూరు వెళ్లే మార్గంలో రహదారి పక్కనే వాలిన స్తంభాన్ని సరిచేశారు. సమస్యపై బుధవారం 'ఈనాడు'లో 'స్తంభం వాలి.. ప్రమాదం పొంచి' శీర్షికన వచ్చిన వార్తకు ఏఈ జగదీష్ స్పందించి.. సిబ్బందితో స్తంభాన్ని సరిచేయించారు.

హక్కులపై అవగాహన పెంచుకోండి

వెంకటగిరి, న్యూస్‌టుడే: మానవ హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ప్యానల్ న్యాయవాది గాంధీ అన్నారు. పట్టణంలోని చైతన్య పాఠశాలలో బుధవారం విద్యార్థులకు మానవ హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పరంధామయ్య, న్యాయవాది లావణ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాహనదారుల కళ్లల్లో దుమ్ము

చిట్టమూరు మండలం తాడిమేడు-అడ్డరోడ్డు సమీపంలోని రోడ్డు పక్కనే ఉన్న రైస్‌మిల్లు నుంచి రక్షణ లేకుండా వరిపొట్టును వదలడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. గాలులకు ఈ మార్గంలో వెళ్లే వాహనచోదకుల కళ్లలో, ఒంటిపై పొట్టు పడుతోంది. రాత్రిళ్లు ప్రమాదాలకు గురవుతున్నారు. తహసీల్దారు నరేష్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. **-న్యూస్‌టుడే, చిట్టమూరు**

దారి వెతుక్కో.. గమ్యం చేరుకో

సూళ్లూరుపేట మండలంలోని దామానెల్లూరు నుంచి మతకామూడి గ్రామానికి వెళ్లే భారీ గుంతలతో దారుణంగా మారింది. దీంతో రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పెద్దవి కావడంతో ద్విచక్ర వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం

చెత్తతో రాకపోకలకు అంతరాయం

పట్టణంలోని కోళ్లమిట్ట రహదారికి ఇరువైపులా రోడ్డుపై చెత్త వేయడం వల్ల రాకపోకలు సాగించేవారు ఇబ్బంది పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే రోడ్డుపై చెత్త వేయడంతో ఇక్కడికి పశువులు వస్తున్నాయి. దీంతో వాహనదారులకు అంతరాయం కలుగుతోంది. దుర్వాసన భరించలేకపోతున్నారు. అధికారులు వ్యర్థాలు తొలగించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, సూళ్లూరుపేట**

వేళ్లూనుకున్నా పట్టింపు లేదు

అక్కంపేట ఆదర్శ పాఠశాలకు అనుబంధంగా ఏడేళ్ల కిందట వసతి గృహ నిర్మాణం చేపట్టారు. అప్పటి నుంచి వినియోగంలోకి తెస్తామని పాలకులు అదిగో ఇదిగో అంటున్నారు. ప్రహరీ లేకపోవడంతో ఆకతాయిలు కిటికీ అద్దాలు పగులగొట్టారు. పర్యవేక్షణ లేకపోవడంతో ఏకంగా గదుల్లో మొక్కలు మొలిచి వేళ్లూనుకున్నాయి. అలాగే వదిలేస్తే గోడలు సైతం కూలిపోయే ప్రమాదం ఉంది. **–న్యూస్‌టుడే, తడ**

నిర్లక్ష్యం వీడలేదు.. రంగు మారలేదు

మినమలమూడి సమీపంలో రహదారి పక్కన ఉన్న తాగునీటి పథకం ట్యాంకు నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం వీడలేదు.. వైకాపా రంగులు మారలేదు. వైకాపా పాలనలో ఈ ట్యాంకుకు పార్టీ రంగులేశారు. కూటమి ప్రభుత్వం వచ్చినా రంగులు తొలగించలేదు. ట్యాంకు పైభాగంలో 4 అడుగులు ఎత్తున్న మొక్క దర్శనమిస్తోంది. ఇది పెద్దదైతే ట్యాంకుకు ప్రమాదం పొంచి ఉంది. **-న్యూస్‌టుడే, దొరవారిసత్రం**

ఏళ్లుగా అయ్యప్పలకు భిక్ష సంతర్పణ

వెంకటగిరి, న్యూస్‌టుడే: కార్తిక మాసంలో అయ్యప్ప మాలధారులకు ఉచిత అన్నదానాలు చేస్తూ ఆధ్యాత్మికత చాటుతున్నారు. పట్టణంలోని కుమ్మరిగుంట అయ్యప్ప స్వామి ఆలయ నిర్వాహకులు 2016 నుంచి స్వాములకు 41 రోజులు పాటు ఉచితంగా అన్నప్రసాద వితరణ చేపడుతున్నారు. దాదాపు 9 సంవత్సరాలుగా నిత్యం 350 మందికి ఉచితంగా భిక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతి సోమ, బుధ, శనివారాల్లో స్వామికి రాత్రిపూట పడి పూజ సహా భిక్ష నిర్వహిస్తున్నారు.

కుమ్మరిగుంట అయ్యప్పస్వామి ఆలయంలో భిక్ష చేస్తున్న స్వాములు

సేవలో ధర్మశాస్త్ర బృందం

పట్టణంలోని ధర్మశాస్త్ర భక్తబృందం ఆధ్వర్యంలో 14 సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. వీరు కార్తిక మాసంలో ఉచిత అన్నప్రసాద కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నిత్యం 350 మందికి పైగా స్వాములకు అన్న ప్రసాదం అందిస్తున్నారు. ఓ భక్తుడు అందించిన ఉచిత స్థలంలో భవన నిర్మాణం చేపట్టి పూజా కార్యక్రమాలు సహా ఉచిత అన్నదానం నిర్వహిస్తున్నారు. అంతేగాక విద్యార్థులకు ఏటా రాత పుస్తకాలు, విద్యా సామగ్రి అందిస్తున్నారు. నిరుపేదలకు చలికాలంలో దుప్పట్లు పంపిణీ, వేసవి కాలంలో పలు ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీరుస్తున్నారు. తిరుమలకు పాదయాత్రగా వెళ్లే వారికి భోజన సౌకర్యం, పేదలు, చిన్నారులకు పాదరక్షలు, గొడుగుల వితరణ వంటివి చేపట్టారు. దాతలు అందించిన సహకారంతో పాటు భక్తబృందంలోని సభ్యులు తమవంతుగా నగదు సమకూర్చి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

సంప్రదాయబద్ధంగా వంటకాలు

మాలధారులకు సంప్రదాయబద్ధంగా వంటలు చేసి వడ్డిస్తారు. అన్నం, పులిహోర, సాంబారు, తాలింపు, పెరుగు, మిఠాయిలు, అరటి పండు తదితర పదార్థాలు అందిస్తున్నారు. రాత్రి పూట భిక్ష సమయంలో ఇడ్లీ, వడ, కిచిడీ, ఉప్మా వంటి అల్పాహారం వడ్డిస్తారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన స్వాములు సైతం ఇక్కడికి వచ్చి భిక్ష స్వీకరిస్తారు.

క్యూలో నిల్చుని భోజనం తీసుకుంటున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

పేదలకు ఆకలి బాధ తీరింది

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: అన్న క్యాంటీన్ ద్వారా రోజూ వందల మంది పేదల ఆకలి బాధలు తగ్గాయని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని అన్న క్యాంటీన్‌లో బుధవారం క్యూలైన్‌లో నిల్చొని భోజనం తీసుకుని రుచి చూశారు. పలువురిని భోజనం రుచిపై ఆరా తీశారు. కమిషనర్ వెంకటేశ్వర్లు, నాయకులు కిరణ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, చెంచురామయ్య, శ్రీనివాసులు, రహీమ్ పాల్గొన్నారు.

ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలి

నాయుడుపేట, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విషయంలో కూటమి ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. బుధవారం ఆయన వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నాయుడుపేటలో తలపెట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర.భ.శాఖ అతిథి భవనం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు వైకాపా నాయకులతో ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు ఆయన ఓజిలి మండలం వెంకటరెడ్డిపాళెం ఏకలవ్య గురుకుల పాఠశాలకు వెళ్లారు. ఇటీవల ఉపాధ్యాయుడి దురుసు తనంతో గాయపడిన విద్యార్థులను పరామర్శించారు.

ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య, నాయకులు

బహిరంగ వేలం

డిసెంబర్ నెల తేది : 11-12-2025

Vehicle No.	Description	Year
AP27TW5870	AL DOST	2013
AP39TH-4678	AL U 3123 FBT-T	2019

గమనిక : పైన తెలిపిన వాహనముల యొక్క ఋణగ్రహీత(లు) / హామీదారులు మా యందు ఋణం పొంది వాహనము కొనుగోలుచేసి ఋణము చెల్లించనందువలన పలుమార్లు నోటీసులను పంపడమైనది. కాని ఖాతరు చేయనందువలన పలుమార్లు నోటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందున పై వాహనములను వేలము ద్వారా విక్రయించి ఋణము రాబట్టుకొనుటకు కంపెనీ నిర్ణయించడమైనది. షరతులు వర్తిస్తాయి.

వేలము జరుగు ప్రదేశం : శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, వెంకటాచలం, సర్వేపల్లి రోడ్డు, రైల్వేగేట్ దగ్గర, నెల్లూరు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

డి.నెం.53-54, శ్రీనగర్‌కాలనీ, శ్రీనివాస కాంప్లెక్స్, మాగుంట లేఔట్, డమ్రో షోరూం దగ్గర, నెల్లూరు. ఫోన్ : 9849981316, 9849981418.

దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో సాగాలి

వాకాడు, న్యూస్‌టుడే: దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని.. అప్పుడే లక్ష్యాలు నెరవేరుతాయని భవిత జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. వాకాడు మండలం వెంకటరెడ్డిపాళెంలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు ఆటలు పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఎంఈవోలు ఆనందం, నసీమ్‌అలీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారికి ప్రశంసాపత్రం అందజేస్తున్న అధికారులు

భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు

వెంకటగిరి, న్యూస్‌టుడే: బోగస్ పట్టాలతో భూములు, స్థలాలు కొనుగోలు చేసిన వారికి భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని వైకాపా సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం వివాదస్పదంగా మారిన అంబేడ్కర్ స్థలాన్ని పరిశీలించి బహుజన నేతలతో మాట్లాడారు. వివాదాస్పదంగా మారిన అంబేడ్కర్ స్థలంపై కలెక్టర్‌తో చర్చిస్తామన్నారు.

ఎల్ఐని సన్మానిస్తున్న యూనియన్ నాయకులు

సేవలు అభినందనీయం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖలో వినియోగదారులకు 23 సంవత్సరాలుగా మెరుగైన సేవలు అందించడంలో లైన్ ఇన్‌స్పెక్టర్ మహేశ్వరయ్య కృషి అభినందనీయమని డిస్కం ఈఈ నరేంద్రరెడ్డి తెలిపారు. పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో ఎల్ఐ మహేశ్వరయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా ఏపీఈఈ యూనియన్ 1104 గూడూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆయన్ను సత్కరించారు. నెల్లూరు ఈఈ పరంధామయ్య, విశ్రాంత ఈఈ అనీల్‌కుమార్, డీఈలు ప్రసాద్, చిన్నయ్య, యూనియన్ నాయకులు శ్రీనివాసులు, శ్రీధర్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్‌లో రాణించి.. బహుమతి సాధించి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: సర్కారు పాఠశాల విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారు. గూడూరు పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో పాల్గొన్నారు. హ్యాండ్‌బాల్, వాలీబాల్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో రాణించి సత్తా చాటారు. వీరిని ప్రధానోపాధ్యాయురాలు మాధవీలక్ష్మి, పీడీ కల్పన, ఉపాధ్యాయులతోపాటు పలువురు అభినందిస్తున్నారు.

దివ్యమైన విజయం

గూడూరులోని శ్రామిక్‌నగర్‌కి చెందిన కె.తిరుపతి, సంగీతల కుమార్తె కె.దివ్య. పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. అండర్-14 విభాగంలో హ్యాండ్‌బాల్ క్రీడలో రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి బహుమతి సాధించింది. అలాగే వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడల్లోనూ రాణిస్తోంది. భవిష్యత్తులో పోలీసు శాఖలో ఉద్యోగం సాధించి, మహిళలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

శెభాష్ భానుశ్రీ

చిల్లకూరు మండలం రెట్టపల్లి గ్రామానికి చెందిన ఎం.కోటేశ్వరరావు, నాగమ్మల కుమార్తె ఎం.భానుశ్రీ. 9వ తరగతి చదువుతోంది. అండర్-14 విభాగంలో హ్యాండ్‌బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో సత్తా చాటి విజయం సాధించింది. పరుగుపందెం, ఖోఖో తదితర క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తోంది. భవిష్యత్తులో సివిల్ సర్వీసులో ఉద్యోగం సాధించి, పేదలకు సేవ చేయాలనే ధ్యేయంతో కష్టపడుతోంది.

జాస్మిన్ ప్రతిభ

గూడూరు పట్టణానికి చెందిన ఎస్కే మహ్మద్ ఖాన్, సైనాబేగం కుమార్తె జాస్మిన్. 9వ తరగతి చదువుతోంది. అండర్-17 విభాగం హ్యాండ్‌బాల్, వాలీబాల్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో గెలుపొందింది. వీటితో పాటు కబడ్డీ, పరుగుపందెం, టెన్నికాయిట్ క్రీడల్లో విశేష ప్రతిభ చూపుతోంది. భవిష్యత్తులో ప్రభుత్వ కొలువు సాధించి, సేవా కార్యక్రమాలు చేయాలనే పట్టుదలతో ఉంది.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక రజక కాలనీకి చెందిన బాధిత కుటుంబానికి బుధవారం కూటమి నాయకులు నెలవల రాజేష్, షేక్ రఫీ, ఉయ్యాల ప్రవీణ్ రూ.50వేలు ఆర్థిక సాయం చేశారు. బాలాజీ అనే యువకుడు ఇటీవల బ్రెయిన్ ట్యూమర్‌తో మృతిచెందాడు. దీంతో అతని కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర సరకులు, ఆర్థిక సాయం అందజేశారు. కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

నిత్యావసరాల పంపిణీ

చిల్లకూరు, న్యూస్‌టుడే: తిప్పగుంటపాలెంలో జలదిగ్బంధంలో చిక్కుకున్న బాధితులకు చేడిమాల గ్రామానికి చెందిన రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసరాలను పంపిణీ చేశారు. ట్రస్టు ప్రతినిధులు రామానాయుడు, బాబు, స్థానికులు వెంకటేశ్వర్లురెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని బుధవారం ఆర్డీవో కార్యాలయం వద్ద సీపీఐ నాయకులు నిరసన తెలిపారు. అనంతరం ఏవో రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

వృద్ధుడి దుర్మరణం

డక్కిలి, న్యూస్‌టుడే: లింగసముద్రం హరిజనవాడ వద్ద బుధవారం రాత్రి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకట్రామయ్య(60) మృతి చెందాడు. రోడ్డు దాటుతున్న సమయంలో డక్కిలి నుంచి మోపూరు గ్రామం వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్న శివ, మాధవయ్య వెంకట్రామయ్యను ఢీకొన్నారు.

తాబేళ్ల సంరక్షణతో అభయం

నెల్లూరు(అటవీ విభాగం): తీర ప్రాంత మనుగడకు ఆలివ్‌రిడ్లీ తాబేళ్లు కీలకంగా వ్యవహరిస్తాయని గుంటూరు సర్కిల్ ఫారెస్ట్ కన్జర్వేటరు ఐకేవీ రాజు పేర్కొన్నారు. తీర ప్రాంత జిల్లాల అటవీ శాఖ అధికారులు, మత్స్య, మెరైన్ శాఖల సిబ్బందికి నెల్లూరులో కార్యశాల నిర్వహించారు.



ఈనాడు
విశాఖపట్నం
గురువారం 11 డిసెంబరు 2025 సిటీ 5

అక్రమార్కుల గుప్పిట్లో చెరువులు

రేవిడిలో ఈ చెరువుకే పాసు పుస్తకం మంజూరు చేశారు

★ నిర్భీతిగా హక్కుల కల్పన
★ వైకాపా ప్రభుత్వంలో తహసీల్దార్ నిర్వాకం

ఈనాడు, విశాఖపట్నం, పద్మనాభం, న్యూస్‌టుడే: చెరువులకు రక్షణగా ఉండాల్సిన రెవెన్యూ యంత్రాంగం గత ప్రభుత్వంలో వైకాపా నేతలకు దాసోహమైంది. పద్మనాభం మండలంలో జలవనరులను ప్రైవేటు భూములుగా మార్చేశారు. ఈ నేపథ్యంలో నాటి తహసీల్దార్ ఎంవీఎస్ లోకేశ్వరరావుపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వం ఆదేశించింది. సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్‌ను విచారణాధికారిగా నియమించింది. లోకేశ్వరరావు ప్రస్తుతం అల్లూరి జిల్లా పాడేరులోని గిరిజన సంక్షేమశాఖలో ప్రత్యేక ఉప కలెక్టరుగా ఉన్నారు.

రేవిడిలో ఏడెకరాలు: రేవిడి గ్రామంలో సర్వే సంఖ్య 73/2లో 7.76 ఎకరాల్లో యాతవాని చెరువు ఉంది. ఆయకట్టుగా వెంకటాపురం రైతుల భూములున్నాయి. పాండ్రంగికి చెందిన పి. శ్రీనివాసరావు పేరు మీద ఆ చెరువుని రెవెన్యూ దస్త్రాల్లో మార్చేశారు. కొందరు వైకాపా నేతలు ఆయన్ని ముందుంచి ఈ అక్రమాలకు పాల్పడ్డట్టు సమాచారం. రేవిడి, వెంకటాపురం రైతులు నాడు నిరసన తెలిపినా అధికారులు పట్టించుకోలేదు.

పాట్నూరులో 20 ఎకరాలు: పాట్నూరులో గవర్రాజు చెరువుపై కన్నేసిన నేతలు ప్లాట్లు వేసి అమ్మేసుకోవాలనుకున్నారు. ఎం.వెంకట జగన్నాథం పేరుతో పాసుపుస్తకం సిద్ధం చేసి వన్‌బీలు సృష్టించగా అధికారులు సహకరించారు.

పని చేసింది ఆరు నెలలే: **లోకేశ్వరరావు** పద్మనాభం తహసీల్దార్‌గా కేవలం ఆరు నెలలే పనిచేశారు. ఈ స్వల్ప కాలంలోనే ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తుల చేతిలో పెట్టేశారు. అప్పట్లో వీటిపై ఫిర్యాదులు వచ్చినా ఉన్నతాధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు.

ప్రజల వద్దకే పాస్‌పోర్టు సేవలు

కరాస, న్యూస్‌టుడే : ప్రజల వద్దకే పాస్‌పోర్టు సేవలు అందించాలనే లక్ష్యంతో 'మొబైల్ వ్యాన్ క్యాంపు'లను నిర్వహిస్తున్నట్లు విశాఖ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి **డాక్టర్ సుయాష్ యశ్వంత రావు చవాన్** అన్నారు. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఈ మొబైల్ వ్యాన్ క్యాంపులను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఈనెల 13వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలోని వైఎన్ కాలేజీరోడ్డులో, 14వ తేదీ ఆకివీడులోని ఐసీఐసీఐ బ్యాంకు సమీపంలోని జేఎస్ఆర్ టవర్స్ వద్ద క్యాంపులు పెడుతున్నామన్నారు. పాస్‌పోర్టు కావాల్సిన వారు **www.passportindia.gov.in**లో తమ పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. పాస్‌పోర్టు స్లాట్ పొందిన వారు తమకు చెందిన సంబంధిత అసలు ధ్రువపత్రాలతో పైన తెలిపిన ప్రాంతాలకు స్లాట్‌లో ఇచ్చిన సమయానికి హాజరుకావాలన్నారు

ఈ చేపలు.. షాక్ కొడతాయ్..!

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ తీరంలో బుధవారం మత్స్యకారుల వలలకు తిమురు చేపలు చిక్కాయి. ముట్టుకుంటే విద్యుత్తు షాక్ కొట్టినట్లుగా అనిపించే వీటిని తినడానికి ఎవరూ ఆసక్తి చూపరని జాలర్లు పేర్కొన్నారు. సాగర జలాల్లో చాలా లోపల మనుగడ సాగించే ఈ చేపలు ఆహార అన్వేషణలో భాగంగా పైకి వచ్చి సంద్రాల్లో వలలకు చిక్కుతాయన్నారు.

ఈ ఆశ.. అంత గగనమా!!

ఈనాడు, విశాఖపట్నం: విశాఖ విమానాశ్రయం నుంచి వివిధ నగరాలకు రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికుల సంఖ్య పెరుగుతోంది. ఇక్కడి నుంచి గోవా, పుణె, కోయంబత్తూరు, కొచ్చి తదితర నగరాలకు సర్వీసులు నడపాలని ప్రయాణికులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. విమానాశ్రయ అభివృద్ధి కమిటీ సమావేశాల్లోనూ వాటి గురించి చర్చిస్తున్నారు. ఆ తర్వాత వాటి గురించి పట్టించుకోవట్లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రయాణికులు ఇక్కడి నుంచి ఇతర నగరాలకు వెళ్లి దేశీయ, అంతర్జాతీయ సర్వీసులు అందుకుంటున్నారు.

కీలక ప్రాంతాలకు విమాన సర్వీసులేవీ?

విశాఖ నుంచి పెరుగుతున్న డిమాండ్

★ 2019-2020లో దేశీయంగా 25,37,748 మంది రాకపోకలు సాగించారు. కొవిడ్ సమయంలో రాకపోకలు భారీగా తగ్గినా.. తర్వాత మళ్లీ పరిస్థితి ఆశాజనకంగా మారింది. 2024-25లో ఆ సంఖ్య 28,33,007కు చేరింది.

ఉత్తరాంధ్ర, ఒడిశా ప్రజలకు..

విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఎక్కువగా నగరంతో పాటు ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఒడిశాలోని రాయగడ, కొరాపుట్, గంజాం, గజపతి తదితర జిల్లాల ప్రజలకు ఆ రాష్ట్రంలోని భువనేశ్వర్ విమానాశ్రయంతో పోలిస్తే విశాఖే దగ్గర. దీంతో ఇక్కడి నుంచి ఏ నగరానికి సర్వీసులు ప్రారంభించినా.. ఆక్యుపెన్సీ రేషియో పెరుగుతుంది.

★ గతంలో గోవా, పుణెలకు సర్వీసులు నడిచేవి. అప్పట్లో వాటిలో 80 నుంచి 90 శాతం సీట్లు నిండేవి. గతేడాది జనవరిలో గోవా, అక్టోబరులో పుణె సర్వీసు నిలిచిపోయాయి.

★ ప్రస్తుతం విశాఖ నుంచి వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్న సర్వీసుల్లో ఆక్యుపెన్సీ సంతృప్తికరంగా ఉంది. ప్రస్తుతం ఇక్కడి నుంచి హైదరాబాద్‌కు ఎనిమిది, ముంబయికి ఒక సర్వీసు రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రస్తుతమున్న డిమాండ్ దృష్ట్యా మరిన్ని సర్వీసులు అవసరం.

నిలిచిన అంతర్జాతీయ సర్వీసులు

గతంలో విశాఖ నుంచి కౌలాలంపూర్ (మలేసియా), బ్యాంకాక్‌కు నేరుగా సర్వీసులు నడిచేవి. తక్కువ ధరలో ఆయా ప్రాంతాలకు వెళ్లి వచ్చేందుకు వీలుగా ఉండేది. గతంలో ఓసారి ఈ సర్వీసులు నిలిపివేయాలని ఎయిర్‌లైన్స్ యాజమాన్యం భావించగా.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడి చొరవతో కొద్దిరోజులు కొనసాగించారు. అయినప్పటికీ ఈ ఏడాది మే నుంచి ఆయా సర్వీసులు నిలిచిపోయాయి.

అందుకేనా..

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ప్రయాణికుల సంఖ్యకు తగ్గట్టుగా ఎప్పటికప్పుడు సర్వీసులు పెరుగుతున్నాయి. విశాఖ నుంచి ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ.. ఆ స్థాయిలో సర్వీసులు ఉండటం లేదు. కొద్ది నెలల్లో భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి రానున్నందునే ఎవరూ పట్టించుకోవట్లేదనే విమర్శలు వస్తున్నాయి.

ఐటీ సంస్థలొస్తున్నా.. అడ్డంకులెన్నో!

'కాగ్నిజెంట్' సమీప రహదారి విస్తరణకు అంతరాయం

రహదారి నిర్మాణానికి ఆటంకమిక్కడే

ఈనాడు–విశాఖపట్నం, కొమ్మాది–న్యూస్‌టుడే: ఐటీ దిగ్గజ సంస్థ 'కాగ్నిజెంట్'కు కేటాయించిన భూములకు సమీపంలో అభివృద్ధి చేయ తలపెట్టిన బృహత్తర ప్రణాళికలోని కీలక రోడ్డు పనులకు అంతరాయం ఏర్పడింది. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వచ్చేలోపు నగరం నుంచి అక్కడికి వెళ్లేందుకు ట్రాఫిక్ ఇక్కట్లు లేకుండా వీఎంఆర్డీఏ ఏడు మాస్టర్‌ప్లాన్ రోడ్లు నిర్మిస్తోంది. జాతీయ రహదారిపై శివశక్తినగర్ నుంచి 'హరిత' నివాస సముదాయానికి వెళ్లే 80 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు కూడా ఇందులో ఉంది. ఈ 'హరిత' పక్కనే 'కాగ్నిజెంట్'కు 22.19 ఎకరాలు కేటాయించారు. శుక్రవారం ఇక్కడ సీఎం చంద్రబాబు భూమి పూజ చేయనున్నారు. కాగ్నిజెంట్‌కు సమీపంలోని మాస్టర్‌ప్లాన్ రోడ్డు చాలా కీలకమైంది. రోడ్డు విస్తరణకు తీసుకోదలిచిన భూములకు 21 మంది యజమానులున్నారు. ముగ్గురికి ఇప్పటికే టీడీఆర్‌లు ప్రతిపాదించి స్థలాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పది మంది స్థలాలిచ్చేందుకు ముందుకొచ్చారు. మరో ఏడుగురు సానుకూలంగా స్పందించారు. అయితే వైకాపా మాజీ కార్పొరేటర్ కుటుంబానికి సుమారు 250 గజాల స్థలం ఉంది. ఈ ఒక్కరు స్థలం ఇవ్వడానికి ఆసక్తి చూపకపోవడంతో విస్తరణకు అడ్డంకులు ఏర్పడ్డాయి. ఈ స్థలం వదిలి మిగిలిన చోట విస్తరణ పనులు త్వరలో చేపడుతామని వీఎంఆర్డీఏ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. ఈ మాస్టర్ ప్లాన్ రోడ్డు పూర్తయితే... ట్రాఫిక్ మళ్లింపునకు ఎంతో ఉపయోగపడుతుంది.

నగరంలో 'బే సిటీ'!

★ పర్యాటక ప్రాంతాల అనుసంధానం
★ 40 చ.కి.మీ. పరిధిలో అభివృద్ధి దిశగా ప్రణాళిక
★ ఈ నెల 12న సీఎం చంద్రబాబు సమీక్ష

ఈనాడు, విశాఖపట్నం: గ్రేటర్ నగరం విశాఖను ప్రపంచస్థాయిలో అభివృద్ధి చేసేందుకు వ్యూహాత్మక ప్రణాళిక సిద్ధమవుతోంది. అంతర్జాతీయంగా ప్రముఖ నగరాల సరసన చేర్చేందుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇందుకు ఇక్కడి వనరులను సద్వినియోగం చేసుకుని 'బే సిటీ'గా తీర్చిదిద్దాలని కసరత్తు సాగుతోంది.

★ నీతిఆయోగ్ ఆధ్వర్యంలో 'విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఈఆర్‌డీఏ)' ఇందుకు ప్రణాళిక రచిస్తోంది. విశాఖ మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) కీలక పాత్ర పోషించనుంది. ఈ ప్రాజెక్టును ఎలా ముందుకు తీసుకువెళ్లాలనే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ఈ నెల 12న చర్చించనున్నారు.

తీరంలో.. అనేక రకాలుగా..

★ విశాఖ తీరాన్ని ఆధారంగా చేసుకుని 'బే సిటీ' అభివృద్ధి చేస్తారు. నగర పరిధిలోని 40 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని ఎంపిక చేశారు. ఇందులో దాదాపుగా సగం తీరానికి సమీపంలోనే ఉంది.

★ ప్రస్తుతం ఆర్కేబీచ్, రుషికొండ బీచ్‌లు రద్దీగా ఉంటున్నాయి. సందర్శకులు వీటి వద్దకే కాకుండా మిగిలిన ప్రాంతాలకు వెళ్లేలా కొత్తగా ఐదు బీచ్‌లను అందుబాటులోకి తెస్తారు. పర్యాటక వసతులు మెరుగుపరచనున్నారు.

★ రుషికొండ నుంచి జల క్రీడల హబ్‌గా అభివృద్ధి చేస్తారు. ఇప్పటికే రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ కలిసి రెండు చోట్ల జల విన్యాసాల కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. కయాకింగ్, స్కూబా డైవింగ్, సర్ఫింగ్ వంటివి ఉంటాయి.

ఎక్కడెక్కడ ఎలా అనే వివరాలతో..

40 చ.కి.మీ. విస్తీర్ణం.. అందులో ప్రణాళికపై సీఎంకు వివరించేందుకు పూర్తిస్థాయి నివేదిక సిద్ధం అయింది. ఆ పరిధిలో నిర్మిత భవనాలు, ఖాళీ స్థలాలు, ప్రభుత్వ స్థలాలు, అక్కడ ఏ రకమైన నిర్మాణాలున్నాయి, ఆ భూముల తాజా స్థితిని అందులో వివరించారు. రిజిస్ట్రేషన్‌శాఖ లెక్కల ప్రకారం మార్కెట్ విలువ ఆ ప్రాంతాల్లో ఎంతుందో పేర్కొన్నారు. ఎక్కడైనా వివాదాలుంటే ఆ వివరాలూ సిద్ధం చేశారు. ఇప్పటికే పర్యాటక ప్రాంతాల్లో ఎంత భూమి ఉంది, అక్కడ ఏ రకమైన కార్యకలాపాలు చేయొచ్చో పేర్కొన్నారు. తీరానికి చేరువగా నిర్మించే భవనాలు, నిర్మాణాల తీరు మార్చడం వంటి వాటిపైనా చర్చించనున్నారు.

శోభాయమానంగా అలంకరణ

భీమిలి మండలంలోని చిప్పాడ గ్రామ దేవత సుత్తమ్మ తల్లిని తామర గింజలు(పూల్ మఖానా)తో బుధవారం ప్రత్యేకంగా అలంకరించారు. ఈ గింజలకు పసుపు, కుంకుమ, పలు రంగులు అద్ది అమ్మవారిని శోభాయమానంగా ముస్తాబు చేశారు. పరిసర ప్రాంతాల ప్రజలు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. –న్యూస్‌టుడే, తగరపువలస

జలజల.. తళతళ

నగరానికి తలమానికంగా నిలుస్తున్న పార్కుల్లో శివాజీ పార్కు ఒకటి. జీవీఎంసీ రూ.కోట్లు వెచ్చించి దీన్ని ఆధునికీకరించింది. సందర్శకులను ఆకట్టుకునేలా వివిధ ఆకృతుల్లో బొమ్మలు, ఫౌంటెయిన్లు ఏర్పాటు చేశారు. స్కేటింగ్ రింక్ కూడా అందుబాటులోకి తెచ్చారు. పచ్చటి మొక్కలతో సుందర ఉద్యానవనంలా తీర్చిదిద్దారు. రాత్రి వేళల్లో ఫౌంటెయిన్ల నుంచి వచ్చే రంగుల జలవిన్యాసాలు చూపరులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. – ఈనాడు, విశాఖపట్నం



13న జాతీయ లోక్‌అదాలత్

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : ఈనెల 13న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు బుధవారం ఓ ప్రకటనలో కోరారు. పెండింగ్‌లో ఉన్న అన్ని సివిల్ వివాదాలు, రాజీకి అర్హత ఉన్న క్రిమినల్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ అన్ని రకాల ట్రాఫిక్ ప్రీలిటిగేషన్ వివాదాలు, కార్మిక, కుటుంబ వివాదాలు (విడాకులు మినహా), ట్రాఫిక్ జరిమానాలను రాజీ ద్వారా పరిష్కరించుకునే వీలుంటుందన్నారు. ఇతర వివరాలకు జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవాసదన్ కార్యదర్శిని సంప్రదించాలని సూచించారు.

16 నుంచి.. ధనుర్మాసోత్సవాలు

అప్పన్న ఆలయ దర్శన వేళలు, ఆర్జిత సేవల్లో మార్పులు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్నస్వామి దేవాలయంలో ఈ నెల 16వ తేదీ నుంచి వచ్చే ఏడాది జనవరి 19 వరకు ధనుర్మాసోత్సవాలు, ఇతర ప్రత్యేక ఉత్సవాలు జరుగుతాయని ఈవో ఎన్.సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా సందర్భాల్లో దర్శన వేళలు, ఆర్జిత సేవల్లో మార్పులు చేశామన్నారు.

★ 'ఈ నెల 16న మధ్యాహ్నం 1.01గంటకు నెలగంట సందర్భంగా ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు దర్శనాలు నిలిపివేస్తారు.

★ 16 నుంచి 19వ తేదీ వరకు సుప్రభాత సేవ, ఉదయం ఆరాధన టికెట్లు రద్దు.

★ 20 నుంచి వచ్చే నెల 20వరకు పగల్ పత్తు ఉత్సవాల సందర్భంగా అన్నిరకాల ఆర్జిత సేవలు రద్దు.

★ 30 నుంచి జనవరి 9వ తేదీ వరకు రాపత్తు ఉత్సవాల నేపథ్యంలో రాత్రి 7గంటల తర్వాత దర్శనాలు నిలిపివేత.

★ ఈనెల 30 నుంచి జనవరి 19 వరకు సహస్రనామార్చన ఆర్జిత సేవ రద్దు.

ఈఎన్‌సీ చీఫ్ తమిళనాడు పర్యటన

తమిళనాడు సీఎం ఎం.కె.స్టాలిన్‌ను కలిసిన ఈఎన్‌సీ చీఫ్ వైస్అడ్మిరల్ సంజయ్‌భల్లా

సింధియా, న్యూస్‌టుడే : తమిళనాడులో పౌర సైనిక సహకారం మరింత బలోపేతం చేసేందుకు తూర్పు నావికాదళం కృషిచేస్తోందని.. అందులో భాగంగా ఈఎన్‌సీ చీఫ్, వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా ఆ రాష్ట్రంలో పర్యటించినట్లు నేవీ వర్గాలు తెలిపాయి. తమిళనాడు సీఎం ఎం.కె.స్టాలిన్, గవర్నర్ ఆర్.ఎన్.రవితో భేటీ అయ్యారన్నారు. రాష్ట్రంలో నౌకాదళం చేపడుతున్న నిర్మాణాలు, వ్యవస్థల పనితీరుపై చర్చించారన్నారు.

చక్రాలపై కాళ్లు.. లక్ష్యంపై కళ్లు..!

విశాఖ నగరంలో జరుగుతున్న జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీల్లో భాగంగా బుధవారం తొట్లకొండ వద్ద డౌన్‌హిల్ విభాగంలో నిర్వహించిన పోటీలు ఉత్సాహంగా సాగాయి. వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన క్రీడాకారులు కొండ పైనుంచి కిందకు స్కేటింగ్ విన్యాసాలు చేసి, ఔరా అనిపించారు. పైచేయి సాధించేందుకు ఒకరితో మరొకరు పోటీ పడ్డారు. –ఈనాడు, విశాఖపట్నం

JOB OPPORTUNITY
A Well Established ORG. Wanted the Below Positions in Vizag Branch.
✦ REGIONAL MANAGERS: M/F - Posts - 2
Qlf: Retd. Grade-1 Officers
Monthly Package: 1,50,000/- to 2 Lakhs (Negotiable)
✦ MANAGERS: M/F Posts-7
Qlf: Working/Retd.; would be Retired with in 3 Months Managers and above Cadres Govt. & Private Sector.
Monthly Package: 70,000/- to 1 Lakh
✦ BACK END MANAGERS: only Female Posts-2
Qlf: Any Degree, Age: 30 Years and above
Monthly Package: 50,000/- to 70,000/- (Negotiable)
Interviews on : 11th & 12th -Dec-25
Con: N.SRINIVASA RAO
DOCTORS COLONY, VSP
Ph: 9290441547, 8247222349

అగ్నికి వాయువు తోడయ్యే...!

బహుళ అంతస్తు భవనంలో చెలరేగిన మంటలు

అపార్ట్‌మెంట్ నుంచి వెలువడుతున్న పొగ, మంట

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ఇంట్లో పూజ గదిలో వెలిగించిన దీపం నుంచి ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో నివాసితులు భయాందోళనకు గురైన ఘటన బుధవారం విశాఖలో చోటు చేసుకుంది. ఆర్కేబీచ్ రోడ్డు పక్కనే ఉన్న ఫార్చ్యూన్ బీచ్ ఫ్రంట్ బై ఎంపైర్ డెవలపర్స్ అపార్ట్‌మెంట్ పదో అంతస్తులోని ఫ్లాట్‌లో 70 ఏళ్ల వృద్ధురాలు ఒంటరిగా ఉంటున్నారు. ఉదయం 7.30 గంటల సమయంలో పూజ చేసుకుని, దీపం వెలిగించారు. ఆ తర్వాత మరో గదిలోకి వెళ్లారు. ఇంతలో కిటికీలు తెరిచి ఉండడంతో బీచ్‌వైపు నుంచి వేగంగా వీచిన గాలికి దీపం నేలకొరిగింది. దీంతో ఫ్లోర్‌పై ఉన్న మ్యాట్, సోఫా, కుర్చీలకు మంట వ్యాపించి, పొగ కమ్మేసింది. ప్రమాదాన్ని గమనించిన వృద్ధురాలు గట్టిగా కేకలు వేయడంతో పక్క ఫ్లాట్‌లో ఉన్న మరో మహిళ పరుగున వచ్చి, వృద్ధురాలిని బయటకు తీసుకెళ్లారు. భారీస్థాయిలో మంట, పొగ వ్యాపించడంతో ఇతర ఫ్లాట్లలో ఉన్న వారంతా ఆందోళనకు గురై కిందికి దిగిపోయారు. కాపలాదారులు విద్యుత్తు సరఫరా నిలిపేశారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అప్పటికే ప్రమాదం జరిగిన ఫ్లాట్‌లో సామగ్రి పూర్తిగా దగ్ధమైంది. విశాఖ సీపీ శంఖబ్రతబాగ్చీ ప్రమాద ఘటనపై ఆరా తీశారు. అపార్ట్‌మెంట్‌లో కాలం చెల్లిన అగ్నిమాపక యంత్రాలు ఉండడంతో సీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అపార్ట్‌మెంట్ నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని సీపీ పేర్కొన్నారు.

సంక్షోభం సమసిపోనుంది..

విశాఖ విమానాశ్రయ డైరెక్టర్ పురుషోత్తం

సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్ పురుషోత్తం

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే : ఇండిగో సంస్థలో నెలకొన్న సంక్షోభం సమసిపోయి రెండురోజుల్లో పూర్తిస్థాయి సేవలు అందుబాటులోకి వస్తాయని విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయ డైరెక్టర్ పురుషోత్తం అన్నారు. బుధవారం విమానాశ్రయంలో విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈనెల 3 నుంచి 10వ తేదీ వరకు 125 విమాన సర్వీసుల రాకపోకలు రద్దుకాగా.. ఇందులో ఇండిగో సర్వీసులు 122 ఉన్నాయన్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా మంచినీరు, ఆహారం, ఇతర సదుపాయాలు కల్పించామన్నారు. 7వ తేదీ నుంచి విమాన సర్వీసుల రద్దు క్రమంగా తగ్గుతూ వస్తోందన్నారు. ప్రయాణికులకు 21 లగేజీలు అప్పగించామని.. ఇంకో ఆరు బ్యాగులు డోర్ డెలివరీ ద్వారా ఇండిగో అందిస్తుందన్నారు. విమానం రద్దు అయిన ప్రయాణికులకు రిఫండ్ మొత్తాన్ని చెల్లించారన్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిత్యం ప్రయాణికులకు విమాన సర్వీసులపై సమాచారం అందిస్తున్నామన్నారు. విలేకరుల సమావేశంలో జాయింట్ జనరల్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

నేషనల్ సిల్క్ ఎక్స్‌పో
డైరెక్ట్ వీవర్స్ ప్రదర్శన మరియు అమ్మకం
వివాహ సీజన్ ప్రత్యేకం
డిసెంబర్ 11 నుండి 16 వరకు
హోటల్ గ్రీన్ పార్క్
వాల్తేరు మెయిన్ రోడ్డు, విశాఖపట్నం
భారతదేశం నలుమూలల గల 150+ సిల్క్ వీవర్స్ & బెస్ట్ డిజైనర్స్ నుండి
భారతదేశం నలుమూలలా ప్రామాణికమైన & నమ్మకమైన సిల్క్ & కాటన్ చీరలు వీవర్స్ ధరకు మాత్రమే
అన్ని లేటెస్ట్ వెరైటీలు & కొత్త డిజైన్‌లు
సిల్క్ & కాటన్ శారీ | డిజైనర్ వేర్ | ఎథ్నిక్ వేర్ |
కుర్తీ & డ్రెస్సెస్ | ఫ్యాషన్ జ్యూయలరీ | హ్యాండ్ క్రాఫ్టెడ్ టెక్స్‌టైల్స్
UP TO 50% DISCOUNT
M: 9441987009 | Entry Free | All UPI Online / Debit & Credit Cards Accepted

మూగ 'మనసు ప్రశాంతం'

సాగర్‌నగర్‌కు చెందిన **ఫహీమ్** ప్రతి రోజు ఉద్యోగ రీత్యా ఆర్కే బీచ్ వరకు ద్విచక్ర వాహనంలో వెళుతుంటారు. మార్గమధ్యలో దాదాపు ఎనిమిది కిలోమీటర్ల పరిధిలో పలు చోట్ల ఆగుతూ మూగజీవుల, పక్షుల ఆకలి తీర్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకు బిస్కెట్లు, గింజలు, భోజనం, నీళ్ల సీసాలు, చిన్నచిన్న గ్లాసులు రెండు బ్యాగుల్లో తీసుకువెళుతుంటారు. గత ఐదేళ్లుగా ఇలా చేస్తున్న సేవతో ఎంతో ప్రశాంతత కలుగుతుందని బుధవారం తెన్నేటి పార్కు వద్ద పేర్కొన్నారు. – ఈనాడు, విశాఖపట్నం

సైనికులు వచ్చారు.. ట్రాఫిక్ పనిపడతారు!

గాజువాక, న్యూస్‌టుడే: నగరంలో రోజురోజుకు ట్రాఫిక్ పెరిగిపోతుంది. కూడళ్లు పద్మవ్యూహాలను తలపిస్తున్నాయి. క్రమబద్ధీకరణకు అనుకున్నస్థాయిలో సిబ్బంది లేరు. ఈ సమస్యను అధిగమించడానికి గాజువాక ట్రాఫిక్ పోలీసులు ప్రయోగాత్మకంగా ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నారు. ఔత్సాహికులను ఈ విధులకు ఆహ్వానించగా.. 50 మంది ముందుకు వచ్చారు. వీరిలో 15 మంది మహిళలు ఉన్నారు. 'ట్రాఫిక్ సోల్జర్స్' పేరుతో వీరు ట్రాఫిక్ విధులకు నిర్వహిస్తున్నారు.

గాజువాకలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు

అవగాహన కూడా: ప్రతి ట్రాఫిక్ సోల్జర్స్‌కు పోలీసుశాఖ నుంచి ట్రాఫిక్ జాకెట్, టోపీ ఇచ్చారు. కేవలం ట్రాఫిక్ నియంత్రణ మాత్రమే కాకుండా.. విద్యాసంస్థల్లో ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమాల్లోనూ పాల్గొంటారు.

★ హెల్మెట్ ధరించడం, సీటుబెల్టు పెట్టుకోవడం, ఓవర్ లోడు నియంత్రణ, బస్‌స్టాప్‌ల వద్ద ఆటోలు ఆపకుండా చూడడం వంటి బాధ్యతలు కూడా ఉన్నాయి.

వారంలో 2 రోజులు..: ట్రాఫిక్ సోల్జర్స్ వారంలో తమకు నచ్చిన రెండు రోజుల్లో.. రోజుకు 2 గంటల చొప్పున రోడ్లు, కూడళ్లలో విధుల్లో పాల్గొంటారు. వేళలు... ఉదయం 7 నుంచి 9, సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకూ నిర్ణయించారు.

ట్రాఫిక్ సోల్జర్స్

★ ఈ ప్రయోగం విజయవంతం అయితే నగరవ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలోనూ ట్రాఫిక్ సోల్జర్స్‌ను నియమించుకోవాలని సీపీ శంఖబ్రత బాగ్చీ పేర్కొన్నారు. పోలీసుల కష్టాలను చూసి సాయపడడానికి ముందుకు వచ్చామని, ప్రజా భాగస్వామ్యంతోనే ట్రాఫిక్ నియంత్రణ సాధ్యమవుతుందని కొత్తగా వచ్చిన సోల్జర్స్ చెప్తున్నారు.



మావంతుగా: 'ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిన బాధ్యత మనదే. కానీ విస్మరిస్తాం. అందుకే పోలీసులకు ఎంతోకొంత సాయం చేద్దామని ఈ బాధ్యతల్లోకి స్వచ్ఛందంగా వచ్చాం' అని సింహగిరి కాలనీకి చెందిన **లక్కోజు దేవి** పేర్కొన్నారు.

ప్రజాభాగస్వామ్యం అవసరం: 'ఏపని విజయవంతం కావాలన్నా ప్రజా భాగస్వామ్యం అవసరం. దానిని దృష్టిలో ఉంచుకొని గాజువాకలో ప్రయోగాత్మకంగా ట్రాఫిక్ సోల్జర్స్ విధానం తీసుకువచ్చాం. ఇప్పటికే సోల్జర్స్ విధుల్లోకి వచ్చారు' అని గాజువాక ట్రాఫిక్ సీఐ **హుస్సేన్** పేర్కొన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

బస్సు ఢీకొని చుక్కల జింక మృతి

ఎండాడ, న్యూస్‌టుడే: ఎండాడ జాతీయ రహదారిపై బస్సు ఢీకొని చుక్కల జింక మృతి చెందింది. సమీప కంబాలకొండపై నుంచి బుధవారం ఓ జింక రోడ్డుపైకి హఠాత్తుగా రావడంతో అటుగా వస్తున్న బస్సు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందింది. కంబాలకొండ నుంచి ఇలా రోడ్డెక్కిన జింకలు తరచూ ప్రమాదాలబారిన పడి ప్రాణాలు కోల్పోతున్నాయి. అరణ్యం చుట్టూ ప్రహరీ లేకపోవడంతోనే ఇలా జరుగుతోందని జంతు ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతి చెందిన జింకను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

మృతి చెందిన జింక

PUBLIC NOTICE

All the public in general are hereby informed through this public notice that one of my clients, intending to enter into a Development agreement with GPA in respect to the below schedule property with **Mycherla Appala Nooka Venkata Prasad**, who said to have got through a partition deed no. 2805/2025 registered Dwarakanagar SRO. Hence, if any one has any objections or encumbrances, attachments, agreements etc., may raise the same within 5 days from the date of this notice in writing to the under mentioned.

SCHEDULE : All that site measuring 179.31 Sq.yds, covered by S.No. 53 of Akkayyapalem, NGGOS Colony area, with a house bearing Door Nos. 49-35-40 & 49-35-40/1, within the limits of GVMC, Dwarakanagar SRO, Visakhapatnam and bounded by: *East:- House of Babu Rao; South: House of Thrinadha Rao; West: 30' Road; North: House of P Subba Rao.*

M. HARI MEHAR
Advocate, 54-11-20, Opp.Veeru Babu Temple, Isukathota, Visakhapatnam, Ph.No. 9246625646

ANDHRA UNIVERSITY VISAKHAPATNAM
No.UE/e-PTN (14)/AU/VSP/2025-26. Date:10-12-2025
TENDER NOTICE
Bids are invited through e-procurement for the following Disposal of scrap (Iron, Copper, Aluminium etc.,) accumulated broken furniture, unused equipment etc., in various departments. e-procurement A.U. Last Date for submission is : 26-12-2025, Time: 04:00 PM
For details visit: https://tender.apeprocurement.gov.in.
Sd/- Registrar

PUBLIC NOTICE

All the public in general are hereby informed through this public notice that one of my clients, intending to enter into a Development agreement with GPA in respect to the below schedule property with PULLABHATLA MURALI SUDHIR, PULLABHATLA SRIKANTH, PULLABHATLA BALA SUBRAMANYAM SANTOSH, who said to have got it as intestate after demise of their father Late P.Venkata Ramana, who got title through a Will dated 25-1-1996, registered at Visakhapatnam SRO as no. 6/1996 Bk3 and also will get a proposed settlement deed from the other co-sharers. Hence, if any one has any objections or encumbrances, attachments, agreements etc., may raise the same within 5 days from the date of this notice in writing to the under mentioned.

SCHEDULE : All that site measuring 173.3 Sq.yds, plot no. 76, covered by TP No. 64/61 in S.No. 159 of Akkayyapalem, with a house bearing Door No.49-35-39, within the limits of GVMC, Dwarakanagar SRO, Visakhapatnam and bounded by: East:- Property of Babu Rao; South: Plot No. 77; West: 30' Road; North: Plot No. 75.

M. HARI MEHAR
Advocate, 54-11-20, Opp.Veeru Babu Temple, Isukathota, Visakhapatnam, Ph.No. 9246625646

IN THE HON'BLE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATHI
W.P No. 4617 OF 2025
Between:
India First Life Insurance Co. Ltd & Others .... Petitioner
And
The National Consumer Disputes Redressal Commission & Others .... Respondents
To
Ms. Shaik Mumtaj, W/o Shaik Mokther Basha, D/o Shaik Ansar Vally, R/o 12-12-41, Sarada Nagar Library Street, Opp old Bus Stand, Anakapally, Visakhapatnam- 531001.
The above-named petitioner filed the above numbered Writ Petition against you as respondent no.4 and the said writ petition is posed on 20-01-2026 for hearing. I therefore call upon you to appear either in person or through your counsel or else the matter will be decided exparte.
HEARING ON 20-01-2026
(By Order of the Hon'ble Court)
SHAIK ASIF, Advocate, Flat No. 215, Block D, Amaravati Icon Apartments, Tadepalli - 522501.

APSRTC
టెండరు ప్రకటన
P.4797(04)/2025-DPTO/VSP, Dt:09-12-2025

ANDHRA PRADESH HOUSING BOARD
Visakhapatnam Division, Visakhapatnam
NOTIFICATION FOR e-TENDER (1st Call)
e-Tender Notice Nos. 1 & 2 /APHB/HD/EE/2025-26 dated 10-12-2025 planning to take up Providing Fencing with RCC Poles and GI Chain Link Mesh to all-round the Old Division Office Land at Isukathota, Visakhapatnam and Construction of Boundary pillars to APHB land and DILL Lands at various locations in Visakhapatnam. e-Tenders can be downloaded from the website **https://apeprocurement.gov.in/** from 15-12-2025 and further details can be had from the undersigned contact **Ph: 9951947770.**
Executive Engineer, APHB, Visakhapatnam

ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఈనెల 12న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విశాఖ పర్యటనకు పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆదేశించారు. బుధవారం ఉదయం ఆయన కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సమావేశమై, పలు సూచనలు చేశారు. ఎక్కడా సమన్వయ లోపం లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆ రోజు కాగ్నిజెంట్ క్యాంపస్ భూమి పూజ, ఐటీ సంస్థల ప్రతినిధుల సమావేశం, విశాఖ ఎకనామిక్ రీజియన్‌పై సమీక్ష... తదితర కార్యక్రమాల్లో సీఎం పాల్గొంటారన్నారు. ★ అనంతరం కలెక్టర్, సీపీ శంఖబ్రత బాగ్చీ, ఇతర అధికారులు సీఎం పర్యటించే ప్రాంతాలకు చేరుకుని.. క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు పరిశీలించారు. జేసీ మయూర్‌అశోక్, కమిషనర్ కేతన్‌గార్గ్, డీసీపీ మణికంఠ, ఆర్డీఓ సంగీత్ మాథుర్, తదితరులు పాల్గొన్నారు.

నగర పోలీసు కమిషనర్‌తో కలిసి ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

జిల్లా కోర్టు ప్రాంగణంలో నూతన క్యాంటీన్

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : జిల్లా కోర్టు ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ను బుధవారం ఉదయం జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు ప్రారంభించారు. దాదాపు ఐదేళ్ల నుంచి క్యాంటీన్ లేకపోవడంతో కక్షిదారులు, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది అసౌకర్యానికి గురయ్యేవారు. ఈ సమస్యపై పలు వినతులు అందుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి చొరవతో నూతన క్యాంటీన్ ఏర్పాటైంది. కార్యక్రమంలో మెట్రోపాలిటన్ సెషన్స్ న్యాయస్థానం న్యాయమూర్తి ఎం.వెంకటరమణ, ప్రధాన కుటుంబ న్యాయస్థానం న్యాయమూర్తి కె.రాధారత్నం, అదనపు కుటుంబ న్యాయస్థానం న్యాయమూర్తి పి.రాజారామ్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం.కె.శ్రీనివాస్, బార్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.కృష్ణమోహన్, పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు. ★ జిల్లా కోర్టు ప్రాంగణంలోని దిగువ న్యాయస్థానాల నుంచి నూతన న్యాయస్థానాల భవనంవైపు నిర్మించిన నడకదారిని బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టిరాజు ప్రారంభించారు.

క్యాంటీన్ ప్రారంభోత్సవంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజు, చిత్రంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం.కె.శ్రీనివాస్, తదితరులు

వైకాపాలో వర్గపోరు

కార్పొరేటర్ లావణ్య.. ఆమె తండ్రి కృష్ణపై దాడి

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : విశాఖ పశ్చిమ వైకాపాలో వర్గపోరు భగ్గుమంది. ఒక వర్గం నాయకులు మరో వర్గానికి చెందిన మహిళా కార్పొరేటర్ మీద, ఆమె తండ్రి మీద దాడిచేశారు. గాజువాక పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మాజీ ఎమ్మెల్యే, పశ్చిమ నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త మళ్ల విజయ్‌ప్రసాద్ మంగళవారం రాత్రి గాజువాక నియోజకవర్గం మింది గ్రామంలోని ఆయన స్టూడియోలో పశ్చిమ నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ వంటి అంశాలపై మాట్లాడుకున్నారు. సమావేశ అనంతరం 58వ వార్డుకు చెందిన వంగ శ్రీను, చిన్న సత్యనారాయణరెడ్డి వర్గీయులకు, అదే వార్డు మహిళా కార్పొరేటర్ గులిగిందల లావణ్య వర్గీయుల మధ్య విభేదాలు తలెత్తాయి. ఆమె కార్పొరేటర్ అయ్యాక ఒక వర్గానికే ప్రాధాన్యం ఇస్తున్నారని.. పార్టీలో కష్టపడే నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వట్లేదని వాదనకు దిగారు. దీనికి కార్పొరేటర్ వర్గీయులు కూడా గట్టిగా సమాధానం ఇవ్వడంతో ఇరు వర్గాలు దుర్భాషలాడుకున్నాయి. దీంతో ఆగ్రహానికి గురయిన వంగ శ్రీను, సత్యనారాయణరెడ్డి కార్పొరేటర్ లావణ్యను, ఆమె తండ్రి కృష్ణను నెట్టడంతో వారు కిందకు పడిపోయారు. వారికి గాయాలు కాగా.. హుటాహుటిన స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కార్పొరేటర్ లావణ్య తలకు కుట్లు పడ్డాయి. ఆమె తండ్రికి బలమైన గాయాలు కావడంతో ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. కార్పొరేటర్ కుటుంబ సభ్యులు మరోవర్గానికి చెందిన శ్రీను, సత్యనారాయణరెడ్డిలపై గాజువాక పోలీస్‌స్టేషన్‌లో లిఖిత పూర్వక ఫిర్యాదు ఇచ్చారు. వారితో మా కుటుంబానికి ప్రాణహాని ఉందని.. తమకు రక్షణ కల్పించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. సీఐ ఎ.పార్థసారథి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతున్న కార్పొరేటర్ లావణ్య

జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న గుత్తేదారులు

బిల్లుల చెల్లింపునకు డిమాండ్

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ గుత్తేదారులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు తక్షణమే చెల్లించాలని గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీవీ.నాగరాజు కోరారు. బుధవారం సంఘం ఆధ్వర్యంలో గుత్తేదారులంతా జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడారు. 13 నెలలుగా బిల్లుల చెల్లింపు లేకపోవడంతో, రూ. 400 కోట్ల బకాయిలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే ఆందోళనలు ఉద్ధృతం చేస్తామన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.సంజీవరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.రమేష్, కోశాధికారి ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మూడో 'గురువారం' పూజలకు ఏర్పాట్లు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మార్గశిర మాసం మూడో గురువారం పూజలకు ఏర్పాట్లు చేశారు. కనీసం 40 వేల నుంచి 50 వేల మంది భక్తులు వస్తారని ఆలయ అధికారులు, పోలీసు వర్గాలు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తులు ఎక్కువసేపు క్యూలైన్లలో నిరీక్షించకుండా అధికారులు చర్యలు చేపట్టారు. అయితే వీఐపీ ప్రవేశ మార్గం ద్వారా అనధికార భక్తుల తరలింపును అడ్డుకోవాలని పలువురు కోరుతున్నారు. ★ పోలీసుల సూచన మేరకు అమ్మవారి ఆవరణలో ఉండే నాలుగు ప్రసాదం కౌంటర్లను బురుజుపేట వద్దకు తరలించారు. జగన్నాథస్వామి ఆలయం వద్ద అన్నదానం చేయనున్నారు. బుధవారం ఆలయ ఈఓ శోభారాణి, ఈఈ సీహెచ్.వి.రమణ, డీఈఈ రామరాజు, ఇతర అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఈఈ రమణ, డీఈఈ రామరాజు తదితరులు

మహిళా సాధికారతకు ప్రాధాన్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : మహిళల స్వయం సాధికారతకు దోహదపడేలా సరస్ (సేల్ ఆఫ్ ఆర్టికల్ ఆఫ్ రూరల్ ఆర్టిజాన్స్ సొసైటీ) ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సరస్ గోడపత్రికలను, ప్రచార సామగ్రిని విడుదల చేశారు. ఈనెల 15 నుంచి 26 వరకు ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ జరుగుతుందన్నారు. వివిధ ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయాలకు వీలుగా 600 మహిళా స్వయం సహాయక గ్రూపుల సభ్యుల ఆధ్వర్యంలో 250 స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ మేరకు అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు ప్రారంభించామన్నారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి తదితరులు

స్టీలుప్లాంటు డైరెక్టర్ (ఫైనాన్స్)గా వినయ్‌కుమార్

ఈనాడు-విశాఖపట్నం: రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) డైరెక్టర్ (ఫైనాన్స్)గా వినయ్‌కుమార్ నియమితులయ్యారు. వినయ్‌కుమార్ సెయిల్‌లో ప్రస్తుతం జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. విశాఖ స్టీలు ప్లాంటుకు ఫైనాన్స్ డైరెక్టర్‌గా తాజాగా ఎంపికయ్యారు. ఈమేరకు ఉక్కు మంత్రిత్వశాఖ నుంచి ఉత్తర్వులు బుధవారం వచ్చాయి. డైరెక్టర్‌గా ఐదేళ్లు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఫైనాన్స్ డైరెక్టర్ గణేశ్ పదవీ విరమణ పొందారు. అప్పటి నుంచి 'డైరెక్టర్ కమర్షియల్'కు అదనపు బాధ్యతలిచ్చారు. అదేవిధంగా డైరెక్టర్ పర్సనల్ పోస్టు మూడు నెలలుగా ఖాళీ ఉంది. ఆ స్థానంలో పనిచేసిన పాండే పదవీ విరమణ పొందారు. 'డైరెక్టర్ (ప్రాజెక్ట్స్)' ఏకే బాగ్చీకి అదనపు బాధ్యతలిచ్చారు. ఈ స్థానంకు ఎన్టీపీసీ నుంచి ఒకరు ఎంపికైనప్పటికీ ఇంత వరకు పోస్టింగ్ ఇవ్వలేదని తెలుస్తోంది.

సీఎండీకి లీగల్ నోటీసులు: స్టీలు ప్లాంటు సీఎండీ పోస్టులో ఇన్‌ఛార్జిగా ఉన్న సక్సేనాకు కార్మిక, ఉద్యోగ సంఘాలు తాజాగా లీగల్ నోటీసులిచ్చాయి. చట్టాలకు విరుద్ధంగా ఉత్పత్తికి ముడిపెడుతూ జీతాలు ఇస్తుండటంపై లీగల్ నోటీసు ఇచ్చారు. ఇటీవల అదనపు ఖర్చుతో కొనుగోలు చేసిన పెల్లెట్స్‌ను ద్రవపు ఇనుముగా తయారు చేసి 2వేల టన్నులు నేలపాలు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇన్‌ఛార్జి సీఎండీ పోస్టులో సక్సేనాను మరో మూడు నెలలు కొనసాగించేందుకు ఉక్కు మంత్రిత్వశాఖ యత్నిస్తుండటంపైనా అభ్యంతరాలు వస్తున్నాయి.

చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్‌గా గుప్తాకు అదనపు బాధ్యతలు: ఆర్ఐఎన్ఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్‌గా కరుణరాజు ఇప్పటి వరకు పనిచేశారు. ఈయన కేంద్ర సర్వీసుకు వెనక్కి వెళ్లగా ఏడాదిపాటు సత్యనారాయణ్ గుప్తాను ఇన్‌ఛార్జిగా నియమించారు. ఈ మేరకు బుధవారం డైరెక్టర్ సాక్షిమిత్తల్ ఉత్తర్వులు విడుదల చేశారు.

ఆగస్టు 31లోపు నిర్మాణాలకే బీపీఎస్ వర్తింపు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్) బీపీఎస్(బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్)లను సద్వినియోగం చేసుకోవాలని వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ కోరారు. సిరిపురం వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో బుధవారం ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎల్‌టీపీలకు నిర్వహించిన కార్యశాలలో ఆయన మాట్లాడారు. ఆయా పథకాలకు అర్హులైన స్థల, భవన యజమానుల చేత దరఖాస్తు చేయించే బాధ్యత ఎల్‌టీపీలదేనన్నారు. 11 నుంచి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు పర్యటించి అనధికార లేఅవుట్లు, భవన నిర్మాణాలను గుర్తించాలన్నారు. బీపీఎస్.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 2025 ఆగస్టు 31లోపు నిర్మాణం చేపట్టిన భవనాలు, ప్లాన్లో మార్పులు చేసిన వాటికి కూడా ఈ పథకం వర్తిస్తుందన్నారు. దరఖాస్తు చేయడానికి 2026 జనవరి 23వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు తెలిపారు. వీఎంఆర్డీఏ కార్యాలయం గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఎల్ఆర్ఎస్, బీపీఎస్ సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జాయింట్ కమిషనర్ రమేష్, ప్రధాన ప్రణాళిక అధికారిణి శిల్ప, తదితరులు పాల్గొన్నారు.

కార్యశాలలో మాట్లాడుతున్న వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్

160 కేంద్రాల్లో ఇంటర్ ప్రయోగ పరీక్షలు

హాజరుకానున్న 35,404 మంది విద్యార్థులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఇంటర్ ద్వితీయ సంవత్సరం సైన్సుగ్రూపు విద్యార్థులకు ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు నాన్ జంబ్లింగ్ విధానంలో ప్రయోగ పరీక్షలు నిర్వహించనున్నామని ఇంటర్మీడియట్ జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి (ఆర్.ఐ.ఒ.) పి.మురళీధర్ తెలిపారు. బుధవారం ఆయన ప్రయోగ పరీక్షలకు సంబంధించిన వివరాలను 'న్యూస్‌టుడే'కు వెల్లడించారు. విశాఖ జిల్లాలో మొత్తం 160 కేంద్రాలు ఏర్పాటు చేశాం. ఎంపీసీ 30,433 మంది, బైపీసీ 4,971 మంది మొత్తం 35,404 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.★ ఇంటర్ ఒకేషనల్ ప్రథమ, ద్వితీయ విద్యార్థులకు మూడు విడతల్లో ప్రయోగ పరీక్షలు జరుగుతాయి. 15 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రథమ 1760 మంది, ద్వితీయ 1501 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం. ఒక్కో కేంద్రంలో నాలుగు ప్రయోగశాలలు ఉంటాయి.

పి.మురళీధర్, ఆర్.ఐ.ఒ.

'ఎన్జీఓ' నగర కమిటీ ఎన్నిక

వన్‌టౌన్, న్యూస్‌టుడే: 'ఎన్జీఓ' సంఘం నగర కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. బుధవారం ఉదయం ఎన్జీఓ సంఘం కార్యాలయంలో నామపత్రాలు స్వీకరించారు. ఆయా పదవులకు ఒక్కొక్కరే నామపత్రాలు దాఖలు చేయడంతో, ఎన్నిక ఏకగ్రీవమైందని ఎన్నికల అధికారి ఏవీఎస్ ఎస్‌వీ.సుబ్రహ్మణ్యం ప్రకటించారు. అధ్యక్షుడిగా వై.నారాయణరావు, కార్యదర్శిగా జి.చంద్రరావు, కోశాధికారిగా డి.రామారావు, సహ అధ్యక్షుడిగా నగేష్ పట్నాయక్, కార్యనిర్వాహక కార్యదర్శిగా పి.ఆనందరెడ్డి, ఉపాధ్యక్షులుగా డి.శ్రీనుబాబు, జి.రామ్‌ప్రసాద్, ఎండీ గౌస్, పి.సురేష్‌కుమార్, పి.భవానీ (మహిళా విభాగం), సంయుక్త కార్యదర్శులుగా ఎ.మన్‌మోహన్, కె.సురేష్, ఎ.మంగరాజు, ఎస్.అచ్చిబాబు, సీహెచ్.బంగారురాజు, మరో ఏడుగురు కార్యనిర్వాహక కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. వారిని సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.ఈశ్వరరావు, ఆర్.రవిశంకర్ అభినందించారు. రాష్ట్ర కమిటీ తరపున పరిశీలకులుగా పి.అప్పలరాజు, వి.సత్యనాగమణి హాజరయ్యారు.

ఎన్నికైన వారితో జిల్లా, రాష్ట్ర కమిటీ ప్రతినిధులు

IGNOU NAVY EDUCATIONAL PROJECT (INEP)
COMMAND EDUCATION OFFICE
HEADQUARTERS EASTERN NAVAL COMMAND, VISAKHAPATNAM
TENDER NOTICE

Sl. No.	NAME OF THE WORK	DATE FOR SUBMISSION OF BIDS	BID OPENING DATE
1	Construction of IGNOU Navy Educational Project (INEP) -Skill Development & Learning Centre with Library at Navy Children School, SVN Colony, Visakhapatnam	22 December 2025, 1100 hrs	Technical Bid: 22 December 2025 at 1500 hrs. Financial Bid: Only for technically qualified bidders (date will be intimated separately).

For detailed terms and conditions, go to the link: https://ncsvizagsvn.nesnavy.in/tenders.
Sd/- Director, NCS (SVN)

EENADU e Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 9121314141.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ మం. గోవిందపురం రోడ్డు, హైవేకి 1/2km తా.రోడ్డు ఫెన్సింగ్, 9ఎకరాలు కొబ్బరితోట &13ఎకరాలు 100' రోడ్డు ఉన్న స్థలం సేల్. ✆ 9440255187

PLOT FOR SALE

BHOGAPURAM

సంక్రాంతి ఆఫర్ సేల్స్. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వైజాగ్ పరిధిలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ దగ్గర VMRDA, చెల్లూరు NH-26 దగ్గర్లో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్స్‌లో ప్లాట్లు కంపెనీ ధరలో అమ్మబడును. ఈ అవకాశం సంక్రాంతి వరకు మాత్రమే. Phone No: 9492342274 / 8074112636.

GENERAL

Urgent sale two VUDA Plots for sale near Gollalapalem (V), Sabbavaram (M) total 350+350=700 Sqyds south facing ✆9347929479.

JOBS

Wanted Chartered Certified Accountant or Chartered Accountant for BVK With 2Years Experience in Financial Accounting. Apply on or Before 14-12-2025. Mail: bvkvsp@gmail.com. ✆ 90146 46936.

బుద్ధ శివాజీ గారి పెట్రోల్ బంక్ Prop. Buddha Vindhyadevi. Bharat Petroleum. WANTED STAFF. Opening Shortly. TULASAMMA ENTERPRISES. AUTHORISED DEALER FOR BPCL. Ph: 90003 57788. Gavarapalem South-2, NH-16, Near Diet College, Anakapalli.

అర్జెంటుగా కావలెను, కాంట్రాక్ట్/ ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, రికార్డ్ & జూనియర్ అసిస్టెంట్స్ డేటా & కంప్యూటర్ ఆపరేటర్స్, అటెండర్స్ డ్రైవర్స్ Q:10th, ఇంటర్, ITI, ఆల్ బి.టెక్, ఏనీ డిగ్రీ, ఏనీ డిప్లొమా M/F జీ: 20 to 45K ✆9030022830.

వైజాగ్ నేవల్‌డాక్‌యార్డ్‌లో పని చేయుటకు వర్కర్స్ కావలెను. జీతం: 15,000/- 8 Hrs. Duty. Day Shift. PVC ఉండవలెను. ✆ 9441085598.

గృహిణులకు ఉద్యోగావకాశం. వైజాగ్‌లో నివసిస్తున్న గృహిణులు, స్త్రీలకు ప్రాధాన్యత. సంవత్సరానికి 6-12 లక్షలు సంపాదించుకొనే అవకాశం. అర్హత: ఇంటర్ & ఆపైన. చక్కగా తెలుగు మాట్లాడాలి, ఇంగ్లీషు, హిందీ వచ్చే ప్రాధాన్యత. ✆ 9492342274.

ప్రముఖ సంస్థలో పనిచేయుటకు టెలికాలర్స్ - 5 & 30 సం॥ హైబడిన హౌస్‌వైఫ్స్ -5 కావలెను. ఇంటర్వ్యూ: 11, 12, 13 Dec. ✆ 9014737483.

హైదరాబాద్‌లో పనిచేయడానికి M/F కేర్‌టేకర్స్ కావలెను. జీతం: 20,000+ భోజనము+వసతి. ఈ జీతం నెల 20లోపు జాయిన్ అయిన వారికి మాత్రమే. +91 76809 22316.

వైజాగ్‌లో ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35వ యువతి యువకులు కావలెను. జీతం 10000-13500 ఫుడ్‌రూము 9704637370, 9949904532.

ప్రైవేటు బ్యాంకులోకి 10th, ఇంటర్, All (డిగ్రీ, B.Tech, Dip. & ITI) కావలెను. Sal:18-25K Age: 35లోపు, స్పాట్ జాయిన్. ✆ 7995439539.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ వైజాగ్ బ్రాంచ్‌లో 40 సం॥లు పైబడి M/F మార్కెటింగ్‌కు, ఏజెంట్లు, AGMsగా వర్క్ చేయడానికి రిటైర్డ్ పర్సన్స్ కావలెను. (MFI+ఇన్సెంటివ్స్ T&C). Contact Ph: 93980 33529.

వెల్ సెటిల్ ఉద్యోగ అవకాశం. * డిప్యూటీ మేనేజర్ : M/F. స్టేట్/ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయీస్, బ్యాంకింగ్, ఎల్ఐసి, గవర్నమెంట్ టీచర్స్, రైల్వే, ఏనీ బిజినెస్ పర్సన్స్ అర్హులు. జీతం: 55,000/- + 25,000/- ఇన్సెంటివ్ (కంపెనీ నిబంధనల ప్రకారం) వయస్సు: 30+, మినిమం డిగ్రీ. ✆ 7330811149.

FACULTY/ TEACHERS

Wanted Teachers I-V Mat, Eng, Sci, PT/ FT, Sal: 10K- 20K Tutors 5PM-7PM. Sal: 3K- 5K Anubav EM School, Opp: Maddilapalem. Contact Ph: 9848686863.

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డులు కావలెను. గాజువాక, అనకాపల్లి, గోపాలపట్నం ఏరియాల్లో 30 రోజులు పని చేయుటకు రోజుకి రూ॥ 550/-. వయస్సు: 20-50 సం॥ ✆ 9963157250 / 9381533726.

సెక్యూరిటీగార్డులు కావలెను RTC కాంప్లెక్స్, జగదాంబ ఏరియాలో 30రోజులు పనిచేయుటకు. రోజుకి రూ॥ 550/-. వయస్సు: 20-50 సం॥. సంప్ర: 9603216460, 6301352727.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పలు విమానాలు రద్దు

ఎన్ఏడీ కూడలి, న్యూస్‌టుడే : దేశవ్యాప్తంగా నెలకొన్న ఇండిగో సంక్షోభం నేపథ్యంలో బుధవారం విశాఖపట్నం విమానాశ్రయంలో ఐదు విమాన సర్వీసుల రాకపోకలు పూర్తిగా రద్దయినట్లు స్థానిక విమానాశ్రయం డైరెక్టర్ పురుషోత్తం తెలిపారు. అలాగే గురువారం ఆరు విమానాలు రద్దు చేసినట్లు ప్రకటించారు.

ముస్సోరీ పర్యటనకు జేసీ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ముస్సోరీలో ఈనెల 15 నుంచి 19 వరకు నిర్వహించే శిక్షణకు విశాఖ జిల్లా సంయుక్త కలెక్టర్, ఇన్‌ఛార్జి డీఆర్వో కె.మయూర్ అశోక్ వెళ్లనున్నారు. 12వ తేదీ రాత్రి ఆయన బయలుదేరుతారని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జేసీ పర్యటన మొత్తం పది రోజులు ఉండడంతో, గృహ నిర్మాణ శాఖ పీడీ సత్తిబాబు అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు.

'జీఆర్‌టీ'లో ప్రత్యేక రాయితీలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : 'జీఆర్‌టీ' జ్యువెలర్స్‌లో ప్రత్యేక రాయితీలు అందుబాటులో ఉన్నాయని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ ఎండీలు జీఆర్.ఆనంద్ అనంత పద్మనాభన్, జీఆర్ రాధాకృష్ణన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. డైమండ్, అన్‌కట్ డైమండ్ విలువపై 25 శాతం, ప్లాటినం ఆభరణాల తయారీ ఛార్జీపై 30 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. వీటితో పాటు బంగారు ఆభరణాలపైనా రాయితీలు ఉన్నాయన్నారు.

లక్ష్యంతో చదివితే ఉజ్వల భవిష్యత్తు

భవనం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, డీఈవో ప్రేమకుమార్, అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ చిరంజీవిరావు అన్నారు. బుధవారం కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన అదనపు గదుల భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గతంలో సర్వ శిక్ష అభియాన్ నిధులతో నిర్మించిన భవనం మధ్యలో నిలిచిపోవడంతో అమ్మ ఫౌండేషన్ ముందుకు వచ్చి ఆరు గదుల భవనాన్ని పూర్తి చేసిందన్నారు. గ్రంథాలయాన్ని కూడా అందుబాటులోకి తేవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, డీఈవో ఎన్.ప్రేమకుమార్, అధికారులు చంద్రశేఖరరావు, ఆర్.నర్సింగరావు, వైజాగ్ ప్రొఫైల్స్ డైరెక్టర్ వీవీ కృష్ణారావు, అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు కోగంటి లెనిన్‌బాబు, ఎ.దీప్తి, గోగినేని శ్రీహరి, రావూరి శివశంకర్, మూర్తి, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు నర్సింహరావు, అధ్యాపకులు, వార్డు నాయకులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	121	120
లైవ్	148	140
డ్రెస్డ్	215	250
స్కిన్‌లెస్	244	260

బ్యాంక్ ఆఫ్ బరోడా / बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

ఆశీల్‌మెట్ట బ్రాంచ్, డి నెం.47-7-1, 4వ లేన్, ద్వారకానగర్, డైమండ్ పార్క్ దగ్గర, శంకరమఠం రోడ్డు, విశాఖపట్నం-530016, ఆంధ్రప్రదేశ్. ఫోన్: 0891-2754240, 2703643, ఇ-మెయిల్: asilme@bankofbaroda.com

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
APPENDIX- IV-A [SEE PROVISO TO RULE 6 (2) & 8 (6)]

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తి అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు)కు తెలియచేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తనఖా / ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తిని "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(లు)/ సెక్యూర్డ్ అసెట్స్/లు/బకాయిలు/రిజర్వ్ ధర/ఇ-వేలం తేది & సమయం, ఐయానా మరియు బిడ్ పెంపుదల మొ॥వి మొత్తం వివరాలు ఈ దిగువున పేర్కొనబడినవి.

వ. నెం.	ఋణగ్రహీతలు / హామీదారుల / తనఖాదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు	బకాయి మొత్తము	ఇ-వేలం తేది & సమయం	రిజర్వు ధర, ధరావత్తు & బిడ్ పెంపుదల మొత్తం
1	ఋణగ్రహీత : శ్రీ వాసుపల్లి యెల్లాజీ రావు, తండ్రి : లేటు వి. రంగయ్య, R/o 14-15-93, భీమునిపట్నం, విశాఖపట్నం జిల్లా-531163. సహ-ఋణగ్రహీత / తనఖాదారు : శ్రీ వాసుపల్లి ధర్మ తేజ, తండ్రి : శ్రీ వాసుపల్లి యెల్లాజీ రావు, R/o 14-15-93, భీమునిపట్నం, విశాఖపట్నం జిల్లా-531163.	విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం ఎస్ఆర్ఓ, భీమునిపట్నం తాలూక మరియు మునిసిపాలిటీ, సంగివలస రెవెన్యూ గ్రామం, మామిడిపాలెం రోడ్డు, ఎమ్.ఇ స్కూల్ దగ్గర, వార్డు నెం.15, బ్లాక్ నెం.39, సమీప డోర్ నెం.10-39-1, అసెస్‌మెంట్ నెం.1089008241, జిరాయితీ మెట్ట ఖాళీ భూమి పట్టా నెం.27, సర్వే నెం.125/13 సందు విస్తీర్ణం 0.35 సెంట్లు లేదా 1694 చ॥గ॥లు లేదా 1422.96 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం. ఖాళీ భూమి హద్దులు : తూర్పు : పుడికల రఘు బాబు గారికి చెందిన ఆస్తి యొక్క భాగం మరియు గెడ్డ యొక్క భాగం, దక్షిణం : నీటి గెడ్డ, పడమర : మున్సిపల్ రోడ్డు, ఉత్తరం : పుడికల గురువులు గారికి చెందిన ఖాళీ జిరాయితీ మెట్ట భూమి.	తేది.31.10.2024 నాటికి రూ.48,63,316.26 పై ఫ్లస్ వసూలు చేయని వడ్డీ రూ.1,92,924.80 పై & వర్తించని వడ్డీ రూ.2,01,041.05 పై ఫ్లస్ తేది.01.11.2024 నుండి చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలు ఏమైనా ఉన్నచో కలిపి మొత్తం బకాయితో కలిపి చెల్లించవలెను.	తేది. 31-12-2025 మ॥ 02.00 గం.ల నుండి సా॥ 06.00 గం.ల వరకు (వేలం ముగిసేవరకు ప్రతీ 10 నిమిషాలకు ఒకసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును)	రిజర్వు ధర: రూ. 94,67,000/- (అక్షరాల తొంభై నాలుగు లక్షల అరవై ఏడు వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు: రూ. 9,46,700/- (అక్షరాల తొమ్మిది లక్షల నలభై ఆరు వేల ఏడు వందల రూపాయలు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే)

స్వాధీనం యొక్క స్వభావము: భౌతికంగా స్వాధీనం ; ఆస్తి తనిఖీ యొక్క తేది & సమయం: తేది.29.12.2025, ఉ॥ 11:00 గం॥ నుండి సా॥ 4:00 గం॥ వరకు

అమ్మకం యొక్క పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ లింకును https://www.bankofbaroda.bank.in/e-auction.htm రిఫర్/చూడండి మరియు ఆన్‌లైన్ అమ్మకం పోర్టల్ Baanknet.com ను కూడా చూడవచ్చును. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి: ఫోన్ : 79955 65141 నందు సంప్రదించవచ్చును.

తేది: 10.12.2025 ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1
రాజు వెడ్స్ రాంబాయి
స్క్రీన్-2 - ఆంధ్ర కింగ్ తాలూకా

రేపు కాలభైరవ జయంతి

పెదగాడి (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం పెదగాడి గ్రామంలో కొలువైన స్వర్ణాకర్షణ కాలభైరవ స్వామి ఆలయంలో శుక్రవారం కాలభైరవ జయంతి వైభవంగా జరుగుతుందని విశ్వసాయి గురూజీ తెలిపారు. ఆ రోజు ఉదయం 8గంటల నుంచి రుద్ర పాశుపత అష్టోత్తర సుగంధ ద్రవ్య అభిషేకం, సహస్రనామార్చన, అఖండ హారతి, తదితర వైదిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

19న ఎన్జీవోల సంఘం కార్యవర్గ ఎన్నిక

సబ్బవరం, న్యూస్‌టుడే: ఈనెల 19వ తేదీన సబ్బవరం ఏపీఎన్జీవోల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక జరుగుతుందని అనకాపల్లి జిల్లా అడ్‌హక్ కమిటీ ఛైర్మన్ పేల సూర్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఎన్నికల షెడ్యూల్‌ను గత నెల 20వ తేదీన ఎన్నికల అధికారి కె.శ్రీనివాసరావు విడుదల చేశారన్నారు. ఈ నెల 12వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. అదే రోజు పరిశీలించి ఆమోదించిన నామినేషన్లను ప్రకటిస్తారన్నారు. ఈ నేపథ్యంలో సబ్బవరం తాలూకా యూనిట్ (సబ్బవరం, పరవాడ మండలాలు) పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ ఈ ప్రక్రియలో పాల్గొనాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలం బల్లిపాలెం నుంచి నారపాడు వరకు సుమారు 3 కి.మీ. రహదారి శిథిలమై రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - ఆర్.శ్రీనివాసరావు, బల్లిపాలెం, ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - వి.సూర్యకుమారి, ఎంపీడీవో, సబ్బవరం
?: సబ్బవరం మండల ప్రధాన కేంద్రంలో తాగునీరు క్లోరినేషన్ చేయకుండా సరఫరా చేస్తున్నారు. - జె.శ్రీనివాసరావు, సబ్బవరం ✓: వెంటనే పరిశీలించి క్లోరినేషన్ ప్రక్రియ చేపడతాం. - పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం మరికివానిపాలెం చెరువు రహదారి మరమ్మతులు చేపట్టకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. - రవి, స్థానికుడు ✓: ప్రతిపాదనలు పంపాం. నిధులు వచ్చిన వెంటనే పనులు చేపడతాం. - లలిత, ఏఈ, ఆర్‌అండ్‌బీ

పెందుర్తి, న్యూస్‌టుడే: ?: పెందుర్తి నటరాజ్ థియేటర్ వెనుక ప్రాంతంలో 16T/7 స్తంభానికి ఉన్న వీధిదీపం వెలగక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. - అనంత్, పెందుర్తి, ✓: త్వరలో మరమ్మతు చేయించి సమస్య పరిష్కరిస్తాం. - సోమేశ్, విద్యుత్ నిర్వహణ ఏఈ, 96వ వార్డు

వేపగుంట, న్యూస్‌టుడే : ?: వేపగుంట ఎస్సీకాలనీలో కాలువలు శిథిలమై వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. - బాబూరావు, ఎస్సీకాలనీ, వేపగుంట ✓: ఇంజినీరింగ్ అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కరిస్తాం. - అప్పలనాయుడు, ఏఎంహెచ్‌ఓ, జోన్-8

అవీ ఇవీ

■ **మానవ హక్కుల దినోత్సవం**

కృష్ణానగర్(వేపగుంట), న్యూస్‌టుడే: కృష్ణానగర్‌లోని ఐండో హ్యూమన్‌రైట్స్ కేర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మానవహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. సంస్థ ఛైర్మన్ రాజన ప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వక్తలు మానవ హక్కుల గురించి వివరించారు. అనంతరం సంస్థ ఆధ్వర్యంలో కృష్ణానగర్ నుంచి పెందుర్తి వరకు, నగరంలోని పలు ప్రాంతాల్లో బిచ్చగాళ్లకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. కాలుష్యరహిత సమాజం కోసం సంస్థ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. రాజు, ఎం.అప్పారావు, ఆర్.ఇషిత, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

■ **బాలిక అదృశ్యంపై ఫిర్యాదు**

పెందుర్తి, న్యూస్‌టుడే: ఓ బాలిక అదృశ్యమైనట్లు పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపారు. ఆ వివరాలిలా.. సంబంధిత బాలిక జీవీఎంసీ95వ వార్డు కాలనీలోని మేనత్త ఇంట్లో నివాసం ఉంటోంది. ఈ క్రమంలో ఇంట్లో పనులు సక్రమంగా చేయడం లేదని మందలించడంతో ఆమె 2025 సెప్టెంబరు 23వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయింది. అప్పటి నుంచి ఎంత గాలించినా ఆచూకీ లభించకపోవడంతో బాలిక తల్లి పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదృశ్యం కేసు నమోదు చేసి ఎస్‌ఐ దేముడునాయుడుకు దర్యాప్తు బాధ్యతలు అప్పగించినట్లు సీఐ పేర్కొన్నారు.

■ **'రికార్డుల తారుమారు'పై విచారణ**

పెన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ కలెక్టరేట్ ఎఫ్-సెక్షన్‌లో రికార్డుల తారుమారు వ్యవహారంపై జిల్లా సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్ బుధవారం నిర్వహించిన విచారణకు నాటి అధికారులు హాజరయ్యారు. హాజరైన వారిలో దర్శ చంద్రారెడ్డి, డి.అనిత, ప్రమీలా గాంధీ, సుబ్బారావు ఉన్నారు. వీరంతా ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో ఉప కలెక్టర్లుగా పని చేస్తున్నారు. అలాగే డీటీలుగా పని చేస్తున్న బి.రవికుమార్, కె.విజయభాస్కర్, ఆర్‌వీ.మురళీధరరావు హాజరయ్యారు. అందరి వాంగ్మూలాలను జేసీ నమోదు చేశారు. ఆయా వివరాలను ప్రభుత్వానికి అందజేయనున్నారు. ★ అలాగే భీమిలి మండల తహసీల్దార్ కార్యాలయంలో 2020లో అ.ని.శా జరిపిన ఆకస్మిక తనిఖీల నేపథ్యంలో అభియోగాలు ఎదుర్కొన్న వారిపైనా జేసీ విచారణ చేశారు. విచారణకు అప్పటి తహసీల్దార్‌తో సహా 21 మంది ఉద్యోగులు హాజరయ్యారు. వారి వాంగ్మూలాలను జేసీ నమోదు చేశారు.

క్రీడల్లో రాణించి.. పతకాలు సాధించి...

పరవాడ, న్యూస్‌టుడే

పరవాడ మండలంలోని పలు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో క్రీడల్లో తర్ఫీదు పొందుతూ నైపుణ్యాలు పెంచుకుని సత్తా చాటుతున్నారు. లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మైదానం వేదికగా ఈనెల 9వ తేదీన సింహాద్రి ఎన్టీపీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో సత్తా చాటి కప్పులు, జ్ఞాపికలు అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురి మనోగతం వారి మాటల్లోనే..

వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

■ చదువుతో పాటు క్రీడలు అవసరమని ఉపాధ్యాయులు చెప్పడంతో ఆసక్తి పెంచుకున్నా. పినమడక జిల్లా పరిషత్తు హైస్కూల్లో 9వతరగతి చదువుతున్నా. స్వగ్రామం దొండాక. తండ్రి నూకరాజు పెయింటర్. తల్లి చినతల్లి కంపెనీలో కార్మికురాలు. త్రోబాల్ పోటీల్లో పట్టు సాధించి రాణిస్తున్నా. నాలుగేళ్లుగా సాధన చేస్తూ క్రీడా పోటీల్లో పాల్గొంటున్నా. గతేడాది జరిగిన ఎన్టీపీసీ కబడ్డీ, త్రోబాల్ పోటీల్లో ద్వితీయస్థానం సాధించా. మున్ముందు క్రీడల్లో దేశం తరఫున ఆడాలన్నది లక్ష్యం. - కరణం లహరి

బాల్యం నుంచి క్రీడలంటే ఇష్టం. స్వగ్రామం పెదముషిడివాడ. చదువుతో పాటు మూడేళ్లుగా ఆటలకు ప్రాధాన్యమిచ్చి సాధన చేస్తున్నా. నాన్న వెంకటరమణ ఆటోడ్రైవర్. తల్లి కనకమహాలక్ష్మి గృహిణి. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్నా. ఎన్టీపీసీ కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచా. జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించా. వాలీబాల్ పోటీల్లో రెండో స్థానం సాధించా. మున్ముందు క్రీడల్లో మరింత రాణించి ప్రొ-కబడ్డీ ఆడడమే లక్ష్యం. - సేనాపతి దినేష్‌కుమార్

■ అమ్మ, నాన్నల ప్రోత్సాహంతో చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించా. క్రీడల్లో ఆల్‌రౌండర్ కావడమే లక్ష్యంగా సాధన చేస్తున్నా. లంకెలపాలెం జెడ్పీ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్నా. తండ్రి సూర్యారావు ఫార్మాలో కార్మికుడు. తల్లి దేవి కార్మికురాలు. ఎన్టీపీసీ క్రీడా పోటీల్లో పరుగు, లాంగ్‌జంప్, కబడ్డీలో ప్రథమ, ఖోఖో, 4x100 రిలేలో ద్వితీయ స్థానం సాధించి 5 జ్ఞాపికలు పొందడం సంతోషాన్నిచ్చింది. - జుత్తాడ సంధ్య

■ పరవాడ జెడ్పీ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్నా. స్వగ్రామం గొర్లెవానిపాలెం. తండ్రి తిరుమలరావు ఫార్మాలో కార్మికుడు. తల్లి జ్యోతి గృహిణి. ఎన్టీపీసీ షాట్‌పుట్, లాంగ్‌జంప్ పోటీల్లో ప్రథమస్థానం సాధించా. 200 మీటర్ల పరుగు పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచా. గతేడాది పోటీల్లో 200 మీటర్ల పరుగులో ప్రథమ, 800 మీటర్ల పరుగులో, షాట్‌పుట్, లాంగ్‌జంప్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచా. క్రీడల్లో మరింత శ్రమించి జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యం. - కార్తీక్

ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

సబ్బవరం, న్యూస్‌టుడే: 88వ వార్డు పరిధి వెదుళ్లనరవలోని ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురవుతున్న నేపథ్యంలో తహసీల్దార్ బి.చిన్నికృష్ణ ఆదేశాల మేరకు ఆర్ఐ వీరయ్య ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం ఆ ప్రదేశంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. అదే విధంగా కబ్జాకు గురవుతున్న బంజరు భూమిలో కూడా బోర్డు పెట్టారు. సంబంధిత బోర్డులను ఎవరైనా తొలగిస్తే కఠిన చర్యలు తప్పవని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

శిథిల మార్గానికి మోక్షమెప్పుడో?

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలోని ఐసీడీఎస్, పంచాయతీరాజ్ తదితర కార్యాలయాలకు వెళ్లే రహదారి శిథిలమైంది. ఎక్కడికక్కడ గోతులు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ మార్గాన్ని బీటీ రోడ్డుగా మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

మాజీ ఎమ్మెల్యేకు నివాళి

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మాజీ ఎమ్మెల్యే పైలా అప్పలనాయుడు వర్ధంతి బుధవారం పరవాడ సంతబయలు వద్ద నిర్వహించారు. స్థానిక నాయకులు అప్పలనాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు; రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

మహిళా సాధికారతకు కృషి

పరవాడ, న్యూస్‌టుడే: మహిళా సాధికారత, సుస్థిరత సాధించడమే 'సెర్ప్' లక్ష్యమని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పి.వెంకటరమణ అన్నారు. పరవాడ మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం 2026-27 వార్షిక ప్రణాళిక (విజన్-1)పై ఏర్పాటు చేసిన 4రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆరోగ్యం, విద్య, సామాజిక భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వెలుగు ఏపీఎం బి.రంగారావు, సీసీలు గణేశ్, అబ్దుల్, విజయకుమారి, పైడమ్మ, గ్రామ సంఘాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న డీపీఎం వెంకటరమణ

క్రీడల్లో ప్రతిభావంతులకు అభినందన

పరవాడ, న్యూస్‌టుడే: ఈనెల 9వ తేదీన లంకెలపాలెం మైదానంలో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో పరవాడ మండలం తానాం గురుకుల బాలికలు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన బాలికలు ఖోఖోలో (ప్రథమ), కబడ్డీ (ద్వితీయ), రిలే పరుగు(ప్రథమ), షాట్‌పుట్ (ప్రథమ), 200 మీటర్ల పరుగు (ద్వితీయ), లాంగ్‌జంప్(తృతీయ) స్థానాల్లో విజయం సాధించినట్లు పీఈటీ గౌరీ తెలిపారు. ఈ మేరకు బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సంబంధిత విద్యార్థులను ప్రిన్సిపల్ రమామోహిని తదితరులు అభినందించారు. సహాయ ప్రిన్సిపల్ పి.చంద్రకళ, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ రమామోహిని

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

సబ్బవరం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి చట్టాల గురించి అవగాహన పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని సబ్బవరం సీఐ రామచంద్రరావు అన్నారు. ఆర్కిడ్ స్కూల్‌లోని 14-18 సంవత్సరాల మధ్య వయసు గల విద్యార్థులకు బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చూపే మార్గంలో పయనించి మంచి ప్రవర్తనతో మెలగాలని అన్నారు. బాలికలు, మహిళలు ప్రయాణాల్లో ఇబ్బందులకు గురైతే 100కు ఫోన్ చేయాలని, సైబర్ నేరాల నియంత్రణ, రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఎస్.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ రామచంద్రరావు

ముమ్మరంగా వరికోతలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలంలో వరికోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్‌లో వర్షాలు విస్తారంగా పడడంతో పంట ఆశాజనకంగా ఎదుగుదలకు వచ్చింది. పరవాడ, రావాడ, కలపాక, స్వయంభూవరం, తానాం, భరణికం తదితర గ్రామాల్లో సుమారు 350 ఎకరాల్లో రైతులు వరిపంట వేశారు. పంట కోత దశకు రావడంతో రైతులు గ్రామాల్లో ముమ్మరంగా వరికోతలు చేపట్టి కుప్పలుగా వేస్తున్నారు. ఇదిలా ఉంటే చెరువుల్లో ప్రస్తుతం నీరు పుష్కలంగా ఉన్నందున రబీపంట వేయడానికి సన్నద్ధమవుతున్నామని రైతులు చెబుతున్నారు.

రైతులు భూమిని రక్షించుకోవాలి

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: రైతులు రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించుకుని భూమిని రక్షించాలని వ్యవసాయ శాఖ ఏడీఏ మాణిక్యాంబ సూచించారు. పెందుర్తి మండలం రాంపురం గ్రామంలో బుధవారం ఏవో చంద్రావతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాణిక్యాంబ తదితరులు మాట్లాడారు. భూమి పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ రెడ్డి నారాయణరావు, ఏఈవో సలోమి, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ మాణిక్యాంబ

శిరస్త్రాణంతో చోదకులకు రక్షణ

అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ నరసింగరాజు

పురుషోత్తపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చునని పెందుర్తి ట్రాఫిక్ ఎస్ఐ నరసింగరాజు పేర్కొన్నారు. పురుషోత్తపురం వద్ద బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత నియమాలు, శిరస్త్రాణం ఆవశ్యకతపై వాహన చోదకులకు అవగాహన కల్పించారు.

పాఠశాలకు వాటర్ ఫిల్టర్ వితరణ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం భరణికం పంచాయతీ బాపడుపాలెం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలకు బుధవారం ఎన్టీపీసీ ఉద్యోగి రాజలింగం తన సొంత నిధులు వెచ్చించి వాటర్‌ఫిల్టర్ వితరణగా అందజేశారు. ఈ మేరకు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వాటర్ పిల్టర్‌ను ఉపాధ్యాయుడు గంగాధర్‌రావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను ఉపాధ్యాయుడు, గ్రామపెద్దలు అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

వాటర్‌ఫిల్టర్ అందజేస్తున్న ఎన్టీపీసీ ఉద్యోగి రాజలింగం

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

పెందుర్తి, న్యూస్‌టుడే: సమాజంలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో కృషి చేయాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారిణి రామలక్ష్మి పేర్కొన్నారు. 'బాల్యవివాహ ముక్త్ భారత్' కార్యక్రమంలో భాగంగా బుధవారం పెందుర్తి మండలం రాంపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ★ పురుషోత్తపురం సమీప మహతి పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ డి.మానస పాల్గొని విద్యార్థులకు బాల్య వివాహ చట్టంపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

రాంపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, తదితరులు

ప్రతిజ్ఞ చేస్తున్న మహతి పాఠశాల విద్యార్థులు

జగన్మాతకు జేజేలు

ఎస్ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురం గ్రామంలో కొలువైన కనకదుర్గ అమ్మవారికి మంగళవారం రాత్రి జ్యోతులతో ఆరాధన జరిగింది. ఆలయ ధర్మకర్త కాయితి ఎర్రిబాబు ఆధ్వర్యంలో మహిళలు దీపాలతో గ్రామంలో ఊరేగింపు చేపట్టారు. అమ్మవారి గరగలతో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద అర్చకులు జగన్మాతకు ప్రత్యేక పూజలు చేసి హారతులిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

హోరాహోరీగా టేబుల్ టెన్నిస్ పోటీలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ వర్సిటీ వేదికగా దక్షిణ మండల (సౌత్‌జోన్) అంతర విశ్వవిద్యాలయాల మహిళల టేబుల్ టెన్నిస్ (టీటీ పోటీలు) హోరాహోరీగా జరుగుతున్నాయి. రెండోరోజు బుధవారం కేరళ వ్యవసాయ, గుల్బర్గా (కర్ణాటక) విశ్వవిద్యాలయాల జట్లపై గీతం వర్సిటీ, ఏయూ, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయాల జట్లు విజయం సాధించాయని గీతం క్రీడా విభాగ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, విశాఖ టీటీ అసోసియేషన్ అధ్యక్షుడు డీవీఎస్‌వై శర్మ, కోచ్ వి.దినేష్‌కుమార్ తెలిపారు. ఈ నెల 11న జరిగే ఫైనల్స్ పోటీల్లో విజేతలుగా నిలిచే జట్లు త్వరలో ఉస్మానియా విశ్వవిద్యాలయం (తెలంగాణ)లో జరగనున్న ఏఐయూ అఖిల భారత మహిళల టీటీ ఛాంపియన్ షిప్ పోటీలకు అర్హత సాధిస్తాయని పేర్కొన్నారు.

ఎదురుచూపులు ఇంకెన్నాళ్లు!

టిడ్కో గృహాలు అందక లబ్ధిదారుల ఆందోళన

వేపగుంట, న్యూస్‌టుడే

■ నేను కూలి చేసుకుని వేపగుంటలో ఓ అద్దె ఇంటిలో నివశిస్తున్నా. 2014లో టిడ్కో ఇంటి కోసం జీవీఎంసీకి రూ.50వేలు చెల్లించా. నేటికీ ఇల్లు దక్కలేదు. దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. - జ్యోతి, వేపగుంట

■ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెదేపా హయాంలో టిడ్కో గృహం కోసం జీవీఎంసీకి నేను చెల్లించిన డబ్బులు తిరిగిచ్చేశారు. తర్వాత లబ్ధిదారులందరికీ ఉచితంగా ఇళ్లు మంజూరు చేస్తామని జగన్ సర్కారు ప్రకటించినా కార్యరూపం దాల్చలేదు. - శ్రీదేవి, నాయుడుతోట

చీమలాపల్లిలో అసంపూర్తిగా నిలిచిపోయిన టిడ్కో ఇళ్ల సముదాయం

★ చీమలాపల్లిలో మూడు విభాగాల్లో 1200 ఇళ్లు నిర్మించాలని నిర్ణయించి 2014లో పనులు ప్రారంభించారు. అందులో 300 చదరపు అడుగుల విభాగంలో 144 ఇళ్లు, 365 చదరపు అడుగుల విభాగంలో 240, 430 చదరపు అడుగుల విభాగంలో 816 ఇళ్లు తొలిదశలో ప్రారంభించి 80శాతం పూర్తి చేశారు. తర్వాత జగన్ సర్కారు అధికారంలోకి రావడంతో వీటిని నిర్లక్ష్యంగా వదిలేశారు.

★ జీవీఎంసీ జోన్-8 పరిధిలో సుమారు 4వేల టిడ్కో ఇళ్లు మంజూరు చేసేందుకు అప్పటి తెదేపా ప్రభుత్వం లబ్ధిదారులను గుర్తించింది. వాటిలో 1200 ఇళ్లు 95వవార్డు పరిధి చీమలాపల్లిలోనే కేటాయించారు. ఆ మేరకు 2014లో ప్రభుత్వం పనులు ప్రారంభించి లబ్ధిదారులకు అర్హత పత్రాలు కూడా అందజేసింది. 2019లో వైకాపా ప్రభుత్వం వచ్చాక టిడ్కో గృహాలను పూర్తిగా గాలికొదిలేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇటీవల టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ ఈ గృహాల స్థితిగతులను పరిశీలించి వెంటనే పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించినా కార్యరూపం దాల్చక పోవడంతో ఎదురు చూపులు ఇంకెన్నాళ్లు అంటూ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ ఈ విషయం జోన్-8 జోనల్ కమిషనర్ శంకర్రావు వద్ద ప్రస్తావించగా.. ఉన్నతాధికారులకు పూర్తి స్థాయి నివేదిక పంపించామని, అక్కడి నుంచి ఆదేశాలు రాగానే పనులు చేపట్టి లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అందజేస్తామని పేర్కొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India A Government of India Undertaking

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8 (6) నిబంధనలతో చదివే

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, భీమవరం (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.30.12.2025 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

తణుకు బ్రాంచ్ (49970) **ఫోన్ నెం.08819-228699 , 223299**

1) ఋణగ్రహీత : 1) మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 2) శ్రీ బలుసు పద్మనాభం, మేనేజింగ్ పార్టనర్, మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 3) శ్రీమతి బలుసు వెంకటరత్నం, తండ్రి : వెంకటరావు, పార్టనర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.1-53, పసలపూడి (గ్రా.), ఉండ్రాజవరం (మం.,), పిన్-534156., 4) శ్రీమతి బలుసు లలిత, భర్త : శ్రీ బలుసు పద్మానాభం, పార్టనర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 5) అలపాటి దేవికరాణి, భర్త : నెక్కలపూడి రమణ, పార్టనర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, సి-407, ప్యాలస్ హైట్స్, టోల్ గేట్ దగ్గర, శివాజీనగర్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం, పిన్-530046.

బకాయి మొత్తం : రూ.9,55,46,983/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు

స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం.-1 : ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/1, 2, 4, 5, 6, 7, 8, 18, 19 & 78/2, 3, 4 లలో ఉన్న ఎ.2.82 సెంట్లు రెసిడెన్షియల్ సెమి అర్బన్ ఖాళీ భూమి యావత్తు ఆస్తి శ్రీ బలుసు పద్మనాభం, తండ్రి : వెంకటరావు గారి పేరున ఉన్నది.

ఐటమ్ నెం.1 : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/18లో ఉన్న ఎ 0.22 సెంట్లు భూమి యావత్తు ఆస్తి నకు హద్దులు : ఉత్తరం : శ్రీ గుండం శివ రామిరెడ్డి గారి ద్వారా హక్కుదారునికి అమ్మిన భూమి, తూర్పు : శ్రీ గుండం శివ రామిరెడ్డి గారి ద్వారా హక్కుదారునికి అమ్మిన భూమి, దక్షిణం : రోడ్, పడమర : శ్రీ పోతల చిన్నోడు గారి భూమి.

ఐటమ్ నెం.2ఏ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం సందు మొత్తం ఎ 0.66 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/8లో ఎ 0.30 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/18లో ఎ.0.22 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/1లో ఎ 0.10 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/2లో ఎ 0.04 సెంట్ల భూమి. హద్దులు : తూర్పు : శ్రీ బొడ్డు సింహాచలం మరియు శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : శ్రీ పోతుల చిన్నోడు, శ్రీ పైలా సూరి బాబు మరియు శ్రీ బొడ్డు అప్పలకొండ మరియు ఇతరుల భూములు. ఉత్తరం : శ్రీ గౌరుపూటి అయ్యబాబు మరియు ఇతరుల భూమి, దక్షిణం : శ్రీ బండారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి.

ఐటమ్ నెం.2బి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/5లో ఎ 0.13 సెంట్లు భూమి నకు హద్దులు : తూర్పు : శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : శ్రీ లాలం సన్యాసి మరియు ఇతరుల భూమి. ఉత్తరం : శ్రీమతి గౌరుపూటి దావుదమ్మ మరియు ఇతరుల భూమి, దక్షిణం : శ్రీ పైలా పడికొండ మరయు ఇతరుల భూమి.

ఐటమ్ నెం.2సి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/19లో ఎ 0.24 సెంట్ల భూమి సకు హద్దులు : తూర్పు : తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : శ్రీ బండారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి, ఉత్తరం : శ్రీ బండారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి, దక్షిణం : కెనాల్ మరియు రోడ్.

ఐటమ్ నెం.2డి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.78/2లో ఎ 0.50 సెంట్ల భూమి సకు హద్దులు : తూర్పు : పైలా పాడికొండ మరియు శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ బొడ్డు సింహాచలం గారి భూమి, దక్షిణం : రోడ్.

ఐటమ్ నెం.2 ఇ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/6లో ఎ 0.11 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం. 79/7లో ఎ 0.16 సెంట్ల భూమి, మొత్తం ఎ 0. 27 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : ట్యాంక్ బండ్, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ గౌరుపూటి సన్యాసి రావు గారి భూమి, దక్షిణం : శ్రీ పైలా యెర్రినాయుడు, శ్రీ గౌరుపాటి సన్యాసి రావు మరియు శ్రీ పైలా రమణబాబు గార్ల భూమి.

ఐటమ్ నెం.2 ఎఫ్ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/4లో ఎ 0.03 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ గౌరుపూటి అయ్యబాబు గారి భూమి, దక్షిణం : శ్రీ లాలం సన్యాసి గారి భూమి.

ఐటమ్ నెం.2 జి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.78/3లో ఎ 0.10 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం. 78/4లో ఎ 0.67 సెంట్ల భూమి, మొత్తం ఎ 0.77 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : శ్రీ పైలా రాంబాబు మరియు శ్రీ పైలా అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి మరియు శ్రీ బొడ్డు సింహాచలం గార్ల భూమి, దక్షిణం : గెడ్డ.

మొత్తం ఐటమ్‌లు 2ఏ నుండి 2జి వరకు ఎ 2.60 సెంట్ల భూమి, మొత్తం అన్ని ఐటమ్‌లలో ఎ 2.82 సెంట్ల భూమి = 13,648.80 చ॥గ॥ల స్థలం.

రిజర్వు ధర : రూ.3,54,64,000/- ధరావత్తు : రూ.35,46,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.3,55,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 30.12.2025 మ.12.00 గం.నుండి సా.5.00 గం.వరకు (10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమున నియమ నిబంధనలు కొరకు దయచేసి https://baanknet.com లింక్‌ను సందర్శించగలరు. (బ్యాంకు యొక్క ఆస్థుల ఉమ్మడి ప్లాట్ ఫారం) మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ల్ సందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: https://baanknet.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 10.12.2025, ప్రదేశం : భీమవరం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

భీమిలి

సి ని మా లు
చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే
గణేశ్- **మఫ్టీ పోలీస్**
రాములమ్మ- **అమర కావ్యం**
తాతా- **రాజు వెడ్స్ రాంబాయి**
సప్తగిరి- **ఆంధ్ర కింగ్ తాలుకా**

13న జాతీయ లోక్ అదాలత్

భీమునిపట్నం, న్యూస్‌టుడే : భీమిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో ఈనెల 13న జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. భీమునిపట్నం, ఆనందపురం, పద్మనాభం, పోతినమల్లయ్యపాలెం పోలీస్‌స్టేషన్ల పరిధిలోని కేసుల పరిష్కారానికి అవకాశం ఉంటుందని, అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని భీమిలి మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి డి.సౌజన్య సూచించారు.

తీర ప్రాంత పరిరక్షణ.. అందరి బాధ్యత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : తీర ప్రాంత పరిరక్షణ అందరి బాధ్యత అని ఐఎఫ్‌ఎస్ (ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్) డైరెక్టర్ ఇ.వెంకటరెడ్డి అన్నారు. బుధవారం హోటల్ గ్రీన్‌పార్క్‌లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ బయోడైవర్సిటీ ఆధ్వర్యంలో 'మడ అడవులు, తీర ప్రాంత పర్యావరణ వ్యవస్థల పునరుద్ధరణ, నిర్వహణ'పై ప్రాంతీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటరెడ్డి.. తీరప్రాంత వ్యవస్థల ప్రాధాన్యం వివరించారు. ఏయూ విశ్రాంత ఆచార్యులు ఎండీ.వజీర్ పలు అంశాలపై మాట్లాడారు. సమావేశంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లు రాజేశ్‌శర్మ, కాంచన్‌దేవి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, పీఎంపాలెం, న్యూస్‌టుడే: ?: వైఎల్పీలేఅవుట్(ఎండాడ)లో, మిథిలాపురి వుడా కాలనీ(మధురవాడ)లో సత్యసాయి అపార్ట్‌మెంట్ వద్ద వీధి దీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నాం. – **అనీల్(ఎండాడ), మిథిలాపురి కాలనీ వాసులు** ✓: త్వరలో వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. – **సాయిరాం, గాయత్రి విద్యుత్ ఏఈలు**

?: వివేకానంద్‌నగర్(ఎండాడ) పొట్లూరు అపార్ట్‌మెంట్ పరిసరాల్లో చెత్త పేరుకుపోయి పరిసరాలు అధ్వానంగా మారాయి. – **అపార్ట్‌మెంట్ వాసులు.** ✓: వెంటనే సిబ్బంది చేత చెత్తను తొలగిస్తాం. – **రవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

?: మిథిలాపురి వుడాకాలనీ(మధురవాడ) సినీపోలీస్ పరిసరాల్లో కాలువల్లో పూడిక తీయడం లేదు. **–రాజు, స్థానికుడు.** ✓: కాలువల శుభ్రతకు చర్యలు తీసుకుంటాం. – **సంతోష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

?: సాంకేతిక కళాశాల(పీఎంపాలెం) దారిలో స్పీడ్ బ్రేకర్స్ లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. **–పీఎంపాలెం వాసులు.** ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – **పీఎంపాలెం, ట్రాఫిక్ పోలీసులు.**

?: సన్‌కళాశాల(సాగర్‌నగర్) ఎదురుగా బీచ్ రోడ్డులో ఉన్న పరిసరాలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయి. **–సాగర్‌నగర్ వాసులు.** ✓: క్షేత్ర స్థాయిలో దృష్టి సారించి చర్యలు తీసుకుంటాం. – **ఆరిలోవ గస్తీ పోలీసులు**

ఉత్తరాంధ్ర బస్సులు.. ఊర్లోకి రావాయే..!

రద్దీకి తగ్గ సేవలేవీ..

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే:

తగరపువలస పట్టణంలోకి పలు బస్సు సర్వీసులు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జాతీయ రహదారి ఆరు వరుసల విస్తరణకు ముందు ఉత్తరాంధ్ర జిల్లాల మధ్య తిరిగే అన్ని ఎక్స్‌ప్రెస్, సూపర్ లగ్జరీ, ఇతరత్రా సర్వీసులు తగరపువలస బైపాస్ కూడలిలో నిలిచేవి. ఈ జిల్లాల నుంచి నగరానికి నడిచే సిటీ, మెట్రో, పల్లెవెలుగు, ఆర్డినరీ బస్సులు తగరపువలస అంబేడ్కర్ కూడలి వద్దనున్న బస్టాప్‌లో ఆగి ప్రధాన రోడ్డు మీదుగా హైవేలోకి వెళ్లేవి.

జాతీయ రహదారి మీదుగానే రాకపోకలు..: ★ శ్రీకాకుళం నుంచి విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్‌కి వెళ్లే పల్లె వెలుగు బస్సు అటు నుంచి వచ్చినపుడు హైవే మీదుగా, నగరం నుంచి శ్రీకాకుళం వెళ్లేటప్పుడు గ్రామంలోకి రాకుండా సర్వీసు రోడ్డులో వెళ్లిపోతున్నాయి. కూర్మన్నపాలెం నుంచి విజయనగరం పోయే 111వీ సిటీ బస్సులు కూడా జాతీయ రహదారి ఫ్లైఓవర్ మీదుగా రాకపోకలు సాగిస్తున్నాయి. గాజువాక నుంచి సింధియా, రైల్వేస్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్‌ల మీదుగా విజయనగరం వెళ్లే 411వీ బస్సు సర్వీసులది కూడా ఇదే బాట. విశాఖ

తగరపువలస గ్రామంలోకి రాకుండా హైవే పైనుంచి వెళ్లిపోతున్న బస్సు

రైల్వేస్టేషన్- విజయనగరం మధ్య తిరిగే 211 నంబరు బస్సులు కూడా తగరపువలస ప్రజలకు అందుబాటులో ఉండడం లేదు. విజయనగరం నుంచి విశాఖకు పోయేటప్పుడు జాతీయ రహదారి మీదుగా, అటు నుంచి తిరిగి వచ్చేటప్పుడు కొన్నిసార్లు సర్వీసు రోడ్డు లేదా జాతీయ రహదారి పైనుంచి వెళ్లిపోతున్నాయి.

తగరపువలస, చిట్టివలస, సంగివలస ప్రాంతాల్లో ఇంజినీరింగ్, వైద్య, ఫార్మసీ, డెంటల్ కళాశాలలు, ఆసుపత్రులు, వివిధ కంపెనీలు ఉన్నాయి. విశాఖ - విజయనగరం జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లోని దాదాపు వందకిపైగా గ్రామాల్లోని ప్రజలు తగరపువలస పట్టణ కేంద్రంగానే కార్యకలాపాలు సాగిస్తారు. మార్కెట్ పరంగానూ ఈ ప్రాంతం నిత్యం రద్దీగా ఉంటుంది. దీనికి అనుగుణంగా సర్వీసులు నడపకపోవడంతో వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శ్రీకాకుళం, విజయనగరం ప్రాంతాల నుంచి విశాఖకి వచ్చే పల్లె వెలుగులు, 211, 411, 111వీ సర్వీసులు తగరపువలస వాసులకు అందుబాటులో ఉండడం లేదు. జాతీయ రహదారిపై బస్సులు నిలపడంతో వారంతా ప్రమాదకరంగా రెయిలింగ్ దాటుకుని చాలాదూరం నడుచుకుని రావాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.

తవ్వారు...వదిలేశారు

మధురవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 8వ వార్డు పరిధిలోని పలు కాలనీల్లో భూగర్భ విద్యుత్తు పనుల్లో భాగంగా ఆరు నెలల క్రితం రోడ్లు తవ్వి అసంపూర్తిగా విడిచి పెట్టారు. దీంతో స్టేడియం ఎదురుగా ఉన్న చాణక్యపురి లేఅవుట్, బింద్రా నగర్, షిప్‌యార్డు లేఅవుట్, మిథిలాపురి వుడాకాలనీ తదితర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వాహనాలు, పాఠశాలల బస్సుల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాత్రి వేళ పలువురు ద్విచక్రవాహనదారులు, ప్రమాదాలకు గురవుతున్నారు.

చాణక్యపురి లేఅవుట్‌లో ఓ రహదారిపై ఇలా..

చాణక్యపురి లేఅవుట్‌లో ఇటీవల రాత్రి వేళ స్కూటీపై వస్తున్న భార్యాభర్తలు రోడ్డుపై ఉన్న మట్టి కుప్ప ఎక్కించడంతో వాహనం బోల్తా పడి ఇద్దరూ గాయపడ్డారు. ఈపీడీసీఎల్ అధికారులు సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ఎండాడ, న్యూస్‌టుడే: శ్రీనివాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (సిమ్స్), హెచ్‌సీజీ క్యాన్సర్ ఆసుపత్రి సంయుక్తంగా గొల్లల ఎండాడ సామాజిక భవనం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. రోగులకు పలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. సిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వి.సాయి ప్రశాంత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి జి.సుధాకర్ పాల్గొన్నారు.

వాల్‌గార్డెన్‌కు నిర్లక్ష్యపు చీడ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ బీచ్‌రోడ్డు ప్రధాన కూడలిలోని రక్షణ గోడకు ఏర్పాటు చేసిన వర్టికల్ వాల్ గార్డెన్ సంరక్షణను గాలికి వదిలేశారు. రుషికొండ వైపు రాకపోకలు సాగించేవారికి మురుగు కాలువ కనిపించకుండా రక్షణ గోడపై నెలకొల్పిన మూడు వాల్‌గార్డెన్స్‌లో ఒకటి ధ్వంసమై నేలకొరిగింది. గత నెలలో సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా చేపట్టిన బీచ్‌రోడ్డు సుందరీకరణ పనుల్లో భాగంగా జీవీఎంసీ ఉద్యాన విభాగాధికారులు కొత్తగా మరో వాల్ గార్డెన్‌ను ఏర్పాటు చేశారు. సంరక్షణను పట్టించుకోకపోవడంతో ఎండిపోతున్నాయి. బీచ్‌రోడ్డు ప్రాధాన్యత దృష్ట్యా మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

బీచ్‌రోడ్డులో వాల్‌గార్డెన్ ఇలా..

● **నేటి నుంచి జయంత్యుత్సవాలు**

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి శ్రీరాధ రామకృష్ణ సంఘం మందిరంలో ఈనెల 11 నుంచి 13 వరకు శారదామణిదేవి జయంత్యుత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా 11న కూచిపూడి నృత్య ప్రదర్శనలు, 12న భక్తి సంగీతం, 13న లక్ష కుంకుమార్చన, సంగీత విభావరి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

● **14న ఐక్య క్రిస్మస్ వేడుకలు**

భీమునిపట్నం, న్యూస్‌టుడే : భీమిలికి చెందిన యంగ్‌మెన్ క్రిస్టియన్ అసోసియేషన్ (వైఎంసీఏ) శాఖ ఆధ్వర్యంలో ఈనెల 14న బీచ్ రోడ్డులోని జీవీఎస్ పార్కు వద్ద ఐక్య క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రైస్తవులు పాల్గొనాలని వైఎంసీఏ అధ్యక్షుడు కె.ఎస్.సుధాకర్ కోరారు.

● **అపార్ట్‌మెంట్‌లో అగ్ని ప్రమాదం**

సంగివలస(తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస పరిధి సంగివలస మార్వెల్‌లాక్ అపార్ట్‌మెంట్‌లో బుధవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఫ్లాట్ నెంబరు 316లో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగిందని చిట్టివలస అగ్నిమాపక కేంద్రం అధికారి శ్రీనివాసరాజు తెలిపారు. ఆయన సిబ్బందితో వచ్చి మంటలను అదుపు చేశారు. ఈ అపార్ట్‌మెంట్‌లో 90 ఫ్లాట్లు ఉన్నాయి. కాగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని, ఇంట్లోని కొద్దిపాటి సామగ్రి కాలిపోవడం మినహా పెద్దగా ఆస్తి నష్టం కూడా సంభవించలేదని ఆయన పేర్కొన్నారు.

● **కారు డ్రైవర్ బలవన్మరణం**

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఓ కారు డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడినట్లు పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ తెలిపారు. ఆ వివరాలిలా.. మధురవాడ వాంబే కాలనీకి చెందిన **నుల్లి జగదీష్**(30) కారు డ్రైవర్‌గా పనిచేస్తూ భార్య సంతోషి, ముగ్గురు పిల్లలతో నివసిస్తున్నాడు. కొంత కాలంగా మద్యానికి బానిసై సక్రమంగా విధులకు వెళ్లడం లేదు. దాంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఇంటి వద్దే ఉండి బాగా మద్యం తాగాడు. సాయంత్రం 6 గంటల సమయంలో భార్య, పిల్లలను బయటకు పంపించి ఇంటి తలుపులు వేసుకున్నాడు. కొద్ది సేపటి తర్వాత ఇంటికి చేరుకున్న భార్య తలుపు కొట్టగా స్పందన లేకపోవడంతో ఆందోళనకు గురైంది. బంధువులకు సమాచారం అందించి బలవంతంగా తలుపులు తెరిచి చూడగా ఫ్యాన్ హుక్కుకు ఉరేసుకుని విగతజీవిగా కనిపించాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

● **వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు**

పద్మనాభం, న్యూస్‌టుడే: రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు అందినట్లు పద్మనాభం పోలీసులు తెలిపారు. రెడ్డిపల్లి రాజీవ్ నగర్ వీధికి చెందిన **సుంకర అప్పలరాజు**(34) కొంత కాలంగా మానసిక సమస్యలతో బాధపడుతున్నాడు. ఈనెల 4న బహిర్భూమి కోసం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. చుట్టు పక్కల ప్రాంతాల్లో, బంధువులను వాకబు చేసినా ఎటువంటి ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. అప్పలరాజు తల్లి నారాయణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

● **కోటి సంతకాల ర్యాలీ**

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తగరపువలసలో వైకాపా నాయకులు బుధవారం కోటి సంతకాల సేకరణ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ కూడలి నుంచి బైపాస్ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహం వరకూ ర్యాలీ చేశారు. నియోజకవర్గం ఇన్‌ఛార్జి మజ్జి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీ నేతలు జగ్గుపల్లి ప్రసాద్, అక్కరమాని రామునాయుడు, గాడు శ్రీను, మజ్జి వెంకటరావు, గండ్రెడ్డి శ్రీను, డబ్బీరు ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

ఫేషియల్ దంత వైద్యులకు డిమాండ్

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: నోటి ఆరోగ్యం (ఓరల్ హెల్త్) ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన పెరుగుతోందని అసోసియేషన్ ఆఫ్ ఓరల్ మాక్సిల్లో ఫేషియల్ సర్జన్స్ ఆఫ్ ఇండియా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఆర్.మణికంఠన్, డాక్టర్ ఎస్.గిరీష్‌రావు తెలిపారు. ముఖ్యంగా మాక్సిల్లో ఫేషియల్ (నోరు, దవడ, ముఖం, మెడకు సంబంధించిన దంత వైద్య శస్త్రచికిత్స) నిపుణులకు డిమాండ్ ఉన్న దృష్ట్యా వైద్యులు మరిన్ని నైపుణ్యాల్ని పెంపొందించుకోవాలని సూచించారు. గీతం దంత వైద్యకళాశాల ఆసుపత్రిలో బుధవారం ఏర్పాటు చేసిన అసోసియేషన్ ఆఫ్ ఓరల్ మాక్సిల్లో ఫేషియల్ సర్జన్స్ ఆఫ్ ఇండియా 49వ వార్షిక సమావేశాల్ని వీరు ప్రారంభించారు. సమావేశ నిర్వాహక కమిటీ ఛైర్మన్ డాక్టర్ ఎల్.కృష్ణప్రసాద్, కార్యదర్శులు డాక్టర్ ఎ.భగవాన్‌దాస్ రాయ్, ఎస్.కిరణ్‌కుమార్, గీతం వీసీ ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా, జీమ్సర్ ఆసుపత్రి డీన్ ఎస్.పి.రావు, ప్రిన్సిపల్ వి.వి.నరసింహారావు, ఎన్‌వీవీ సత్యనారాయణ మాట్లాడారు. ఈనెల 13వ తేదీ వరకు జరిగే ఈ సమావేశాల్లో వైద్యులకు పలు అంశాలపై స్వల్పకాలిక శిక్షణ ఉంటుందన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 200 మంది దంత వైద్య నిపుణులు పాల్గొన్నారు.

సమావేశాన్ని ప్రారంభిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం

భీమునిపట్నం, న్యూస్‌టుడే : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా తెదేపా శ్రేణులు పని చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన భీమిలి పార్టీ కార్యాలయంలో భీమిలి గ్రామీణం, పద్మనాభం, ఆనందపురం మండలాలకు చెందిన పార్టీ నాయకులతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ★ అనంతరం ఆయన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల విలీనం, వార్డుల విభజనపై కమిషనర్ కేతన్‌గార్గ్, మున్సిపల్‌శాఖ మంత్రి పి.నారాయణతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేయిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో భీమిలి జెడ్పీ అయ్యప్పనాయుడు, తహసీల్దార్ పి.రామారావు, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, తెదేపా నాయకులు అప్పారావు, రమణ, విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

మానవ హక్కులపై అవగాహన

మధురవాడ, న్యూస్‌టుడే: పీఎంపాలెం ఆల్వార్ దాస్ గ్రూప్ విద్యా సంస్థల ప్రాంగణంలోని శ్రీనివాసరావు కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాశాల ఆఫ్ లా ఆచార్యులు వి.రాజ్యలక్ష్మి మాట్లాడారు. మానవహక్కుల ప్రాధాన్యత, అభివృద్ధి, వాటి రక్షణలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పాత్ర వంటి అంశాల్ని వివరించారు. మానవ హక్కుల రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు ఎన్‌వీ రమణ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ రాజ్యలక్ష్మి

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

మధురవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ ఏడో వార్డు పరిధి మొగదారమ్మ కాలనీలో వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ సూచన మేరకు తెదేపా రాష్ట్ర వాణిజ్య విభాగం నిర్వాహక కార్యదర్శి పిల్లా వెంకటరావు, వార్డు అధ్యక్షుడు కానూరి అచ్యుతరావు తదితరులు బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురి నుంచి వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం అభివృద్ధి పనులు పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి దుర్గారావు, వార్డు కార్యదర్శి బైపిల్లి శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తుకు దూరంగా ఉండాలి

కొమ్మాది, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయాలని పీఎంపాలెం పోలీసు స్టేషన్ ఎస్సై డి.రాము అన్నారు. యాక్ట్స్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో కొమ్మాది సమీప సాయిరాం కాలనీలో బుధవారం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఎస్సై పాల్గొని ప్రసంగించారు. ప్రిన్సిపల్ ఎం.పద్మారావు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ యు.వెంకటరమణ, గ్రామ పెద్ద గోవింద్, వాలంటీర్లు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ఎస్సై రాము తదితరులు

బాల్య వివాహాల నిర్మూలనే ధ్యేయం

పద్మనాభం, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కె.వి.రామలక్ష్మి అన్నారు. ప్రభుత్వ మహిళా శిశు సంక్షేమ శాఖ, రూపాకుల విశాలాక్షి ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో రేవిడి గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలనపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా గ్రామ సచివాలయం నుంచి పీహెచ్‌సీ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రూపాకుల రవికుమార్, ఆవాల గంగరాజు, కర్రి రమణ, పి.అప్పలనాయుడు, హంస మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కె.వి.రామలక్ష్మి

'పరీక్షా పే చర్చ'పై అవగాహన

భీమునిపట్నం, న్యూస్‌టుడే : భారత ప్రధాని మోదీ పాల్గొనే 'పరీక్షా పే చర్చ' కార్యక్రమంపై బుధవారం భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. డైట్ అధ్యాపకులు ఎస్కె.అల్లావుద్దీన్, ఎం.వెంకటలక్ష్మణ ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. జీవన నైపుణ్యాలు, పరీక్ష సన్నద్ధత, కెరీర్ గైడెన్స్ వంటి అంశాలను ఎలాంటి ప్రశ్నలు రూపొందించుకోవాలో సూచించారు. పరీక్ష రూపకల్పనకు ఈనెల 11తో గడువు ముగుస్తుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.రమణ, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సూచనలు ఇస్తున్న డైట్ అధ్యాపకులు

ఫుట్‌బాల్ పోటీల్లో బాలికల జట్టు సత్తా

చేపలుప్పాడ (గ్రామీణ భీమిలి), న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో విశాఖ బాలికల జట్టు సత్తాచాటి నెల్లూరుపై విజయం సాధించి మూడో స్థానంలో నిలిచింది. చినఉప్పాడ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని వాళ్ల తేజస్విని గోల్ కీపర్‌గా జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. మజ్జివలసకి చెందిన ప్రవల్లిక, మజ్జిపేటకి చెందిన గ్రీష్మ ప్రతిభ చూపారు. వీరిని ఎంఈవో శివరాణి, ప్రధానోపాధ్యాయురాలు కవిత, పీఈటీ కె.శ్రీనివాస్ అభినందించారు.

విశాఖ జట్టుకు ట్రోఫీ అందిస్తున్న నిర్వాహకులు

కనులపండువగా నరహరి నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి నిత్య కల్యాణోత్సవం బుధవారం సింహగిరిపై కనులపండువగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని కమనీయంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు.



ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

'రికార్డుల తారుమారు'పై విచారణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ కలెక్టరేట్ ఎఫ్-సెక్షన్‌లో రికార్డుల తారుమారు వ్యవహారంపై జిల్లా సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్ బుధవారం నిర్వహించిన విచారణకు నాటి అధికారులు హాజరయ్యారు. హాజరైన వారిలో ధర్మచంద్రా రెడ్డి, డి.అనిత, ప్రమీలా గాంధీ, సుబ్బారావు ఉన్నారు. వీరంతా ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో ఉప కలెక్టర్లుగా పని చేస్తున్నారు. అలాగే డీటీలుగా పని చేస్తున్న బి.రవికుమార్, కె.విజయభాస్కర్, ఆర్‌వీ.మురళీధరరావు హాజరయ్యారు. అందరి వాంగ్మూలాలను జేసీ నమోదు చేశారు. ఆయా వివరాలను ప్రభుత్వానికి అందజేయనున్నారు. ★ అలాగే భీమిలి మండల తహసీల్దార్ కార్యాలయంలో 2020లో అ.ని.శా జరిపిన ఆకస్మిక తనిఖీల నేపథ్యంలో అభియోగాలు ఎదుర్కొన్న వారిపైనా జేసీ విచారణ చేశారు. విచారణకు అప్పటి తహసీల్దార్‌తో సహా 21 మంది ఉద్యోగులు హాజరయ్యారు. వారి వాంగ్మూలాలను జేసీ నమోదు చేశారు.

అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 98వ వార్డు పరిధి సింహగిరి పునరావాసకాలనీ గోశాల లేఅవుట్‌లో కొలువైన శ్రీఉమామహేశ్వరి పాదాలమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం బుధవారం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా సాయంత్రం శివ పార్వతుల కల్యాణోత్సవం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అర్చకులు పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను శోభాయమానంగా అలంకరించి వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ పరిణయ వేడుకను జరిపించారు.

26న వంగవీటి రంగా వర్ధంతి

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ఈనెల 26న ఆర్కేబీచ్ వద్ద వంగవీటి మోహన్‌రంగా వర్ధంతి సభ నిర్వహిస్తామని రాధా రంగా రాయల్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదె బాలాజీ తెలిపారు. బుధవారం హోటల్ మేఘాలయలో నిర్వహించిన కార్యక్రమంలో సభ ప్రచారపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఏ రాజకీయ పార్టీకి, కులానికి, మతానికి, ప్రాంతానికి సంబంధం లేకుండా సభ నిర్వహిస్తామని, రంగా అభిమానులంతా హాజరుకావాలని కోరారు. సంఘం ప్రతినిధులు సుధాకర్ నాయుడు, గుడివాడ ప్రభాకర్, శ్రీనివాసరావు, కేవీపీఎస్.భాస్కర్, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వల నిండా కవ్వళ్లు..

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గుడ్లవానిపాలెం అమ్మవార్ల ఆలయాల తీరంలో బుధవారం మత్స్యకారుల వలకు రుచికరమైన కవ్వళ్ల చేపలు ఎక్కువగా చిక్కాయి. వీటిని విక్రయించడానికి ఫిషింగ్ హార్బర్‌కు తరలించారు.

లక్ష్మీనాయుడికి తెలుగు అకాడమీ ఆహ్వానం



అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: తెలుగు, సంస్కృత అకాడమీ రూపొందించబోతున్న మాస పత్రికకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఆచార్యులు, రచయితల నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తున్నారు. ఆ మేరకు 98వ వార్డు అడివివరం గ్రామానికి చెందిన రచయిత లోగిశ లక్ష్మీనాయుడికి అకాడమీ నుంచి ఆహ్వానం అందింది. మంగళగిరిలోని అకాడమీ భవనంలో గురువారం జరిగే సమావేశంలో పాల్గొంటున్నట్లు లక్ష్మీనాయుడు తెలిపారు.

● **నూతన నియామకం**

మధురవాడ, న్యూస్‌టుడే: భాజపా మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా మధురవాడకు చెందిన **తాటిపూడి ప్రదీప్‌కుమార్** మరోమారు నియమితులయ్యారు. ఈ క్రమంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.మధుకర్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు షేక్ సయ్యద్‌బాషా, జిల్లా పార్టీ అధ్యక్షుడు పరశురామ్ తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన పదవికి న్యాయం చేస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ప్రదీప్ పేర్కొన్నారు.

క్రీడా పోటీలకు ఎంపిక

కొమ్మాది, న్యూస్‌టుడే: కాకినాడ వేదికగా ఈనెల 10 నుంచి 15వ తేదీ మధ్య జరగనున్న జేఎన్‌టీయూ జీవీ సౌత్‌జోన్ ఇంటర్ వర్సిటీ వాలీబాల్ పోటీలకు చైతన్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఎ.బ్రైనార్డ్ (ఏఐఎంఎల్ ఆఖరి సంవత్సరం), వి.సంతోష్‌కుమార్ (ఈసీఈ, 3వ ఏడాది) ఎంపికయ్యారు. ఈ మేరకు విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ కె.సురేష్, ఫైనాన్స్ డైరెక్టర్ పి.మాధవి, వ్యాయామ విభాగం సంచాలకులు ప్రసన్నకుమార్, వేణుగోపాలరావు బుధవారం అభినందనలు తెలిపారు.

భీమునిపట్నం, న్యూస్‌టుడే : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపిన భీమిలి సన్ స్కూల్ విద్యార్థి **సీహెచ్.కార్తీక్** జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. పదో తరగతి చదువుతున్న కార్తీక్... అక్టోబరులో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో, ఈనెల 7 నుంచి 9 వరకు పల్నాడు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటాడు. వచ్చే జనవరి 12 నుంచి 16 మధ్య హరియాణాలో జరిగే జాతీయస్థాయి పోటీలకు వెళ్తున్న కార్తీక్‌ను బుధవారం పాఠశాల కరస్పాండెంట్ కె.శ్రీనివాస్, తదితరులు అభినందించారు.

అమరావతి నిర్మాణానికి రూ.2 లక్షల సాయం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: అమరావతిలో రాజధాని నిర్మాణానికి ఆటోనగర్‌కు చెందిన బీహెచ్‌పీవీ విశ్రాంత ఉద్యోగి గోగినేని శివరామకృష్ణయ్య, శ్యామల దంపతులు రూ.2లక్షలు విరాళంగా ఇచ్చారు. బుధవారం గాజువాకలోని తెదేపా కార్యాలయంలో రాష్ట్ర తెదేపా అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు శివరామకృష్ణయ్య దంపతులు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, పారిశ్రామికవేత్త రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకి రూ.2 లక్షల చెక్కును అందజేస్తున్న శివరామకృష్ణయ్య దంపతులు

హోరాహోరీగా టేబుల్ టెన్నిస్ పోటీలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ వర్సిటీ వేదికగా దక్షిణ మండల (సౌత్ జోన్) అంతర విశ్వవిద్యాలయాల మహిళల టేబుల్ టెన్నిస్ (టీటీ పోటీలు) హోరాహోరీగా జరుగుతున్నాయి. రెండోరోజు బుధవారం కేరళ వ్యవసాయ, గుల్బర్గా, మంగుళూరు విశ్వవిద్యాలయాల జట్లపై గీతం వర్సిటీ, ఏయూ, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయాల జట్లు విజయం సాధించాయని గీతం క్రీడా విభాగ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, విశాఖ టీటీ అసోసియేషన్ అధ్యక్షుడు డీవీఎస్‌వై శర్మ, కోచ్ వి.దినేష్‌కుమార్ తెలిపారు. ఈ నెల 11న జరిగే ఫైనల్స్ పోటీల్లో విజేతలుగా నిలిచే జట్లు త్వరలో ఉస్మానియా విశ్వవిద్యాలయం (తెలంగాణ)లో జరగనున్న ఏఐయూ అఖిల భారత మహిళల టీటీ ఛాంపియన్‌షిప్ పోటీలకు అర్హత సాధిస్తాయని పేర్కొన్నారు.

పోటీల్లో తలపడుతున్న క్రీడాకారిణులు

● **రాగుల సాగుతో అధిక లాభాలు**

పద్మనాభం, న్యూస్‌టుడే: రాగుల సాగుతో అధిక లాభాలు పొందవచ్చునని మండల వ్యవసాయాధికారి ఎం.వి.ఎస్.చలం రైతులకు సూచించారు. అనంతవరం గ్రామంలో రైతులు సాగు చేస్తున్న రాగుల పంటను బుధవారం ఆయన పరిశీలించారు. రబీ సీజన్లో రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఈ పంటను సాగు చేయాలన్నారు. తక్కువ పెట్టుబడితో రెండు మూడు నీటి తడులతో పంట చేతికొస్తుందన్నారు. రాగులకు ప్రభుత్వం రూ.4886 మద్దతు ధర ఇస్తోందని పేర్కొన్నారు.

(c) eenadu

విశాఖ తూర్పు

'రికార్డుల తారుమారు'పై విచారణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ కలెక్టరేట్ ఎఫ్-సెక్షన్‌లో రికార్డుల తారుమారు వ్యవహారంపై జిల్లా సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్ బుధవారం నిర్వహించిన విచారణకు నాటి అధికారులు హాజరయ్యారు. హాజరైన వారిలో ధర్మచంద్రారెడ్డి, డి.అనిత, ప్రమీలా గాంధీ, సుబ్బారావు ఉన్నారు. వీరంతా ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో ఉప కలెక్టర్లుగా పని చేస్తున్నారు. అలాగే డీటీలుగా పని చేస్తున్న బి.రవి కుమార్, కె.విజయ్యార్యా, ఆర్‌వీ.మురళీధరరావు హాజరయ్యారు. అందరి వాంగ్మూలాలను జేసీ నమోదు చేశారు. ఆయా వివరాలను ప్రభుత్వానికి అందజేయనున్నారు. * అలాగే భీమిలి మండల తహసీల్దార్ కార్యాలయంలో 2020లో అ.ని.శా జరిపిన ఆకస్మిక తనిఖీల నేపథ్యంలో అభియోగాలు ఎదుర్కొన్న వారిపైనా జేసీ విచారణ చేశారు. విచారణకు అప్పటి తహసీల్దార్‌తో సహా 21 మంది ఉద్యోగులు హాజరయ్యారు. వారి వాంగ్మూలాలను జేసీ నమోదు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: జోడుగుళ్లపాలెం తీరం నుంచి హనుమంతువాక వరకు ప్రధాన రహదారిలో గుంతలు పడ్డాయి. రాకపోకలకు అవస్థలు పడుతున్నాం. - నల్ల రవి కుమార్, సంజీవనగర్ కాలనీ. ✓: యూజీడీ మ్యాన్‌హోళ్ల వద్ద గుంతలు పడినట్లు గుర్తించాం. త్వరలో సమస్యను పరిష్కరిస్తాం. - వెంకటరావు, జీవీఎంసీ డీఈ

ఇందిరానగర్ (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: పాతడెయిరీఫారం, గ్రామీణ తహసీల్దారు కూడలిలో ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉంటోంది. సిబ్బంది లేకపోవడంతో వాహనచోదకులు అడ్డదిడ్డంగా రాకపోకలు సాగిస్తున్నారు. - స్థానికులు ✓: సిబ్బంది తక్కువగా ఉండటంతో కొన్ని ప్రదేశాలలో నియమించలేకపోతున్నాం. త్వరలో సమస్యను పరిష్కరిస్తాం. - కనకారావు, ఆరిలోవ ట్రాఫిక్ ఎస్సై

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 12వ వార్డు శ్రీకాంత్‌నగర్ వీధుల్లో యూజీడీ మ్యాన్‌హోళ్లు కుంగిపోయి గోతులు పడ్డాయి. వాహనచోదకులకు ఇబ్బందిగా ఉంది - సాయి సుధాకర్, శ్రీకాంత్‌నగర్ ✓: యూజీడీలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాసరావు యూజీడీ ఇన్‌ఛార్జి ఏఈ.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 15వ వార్డు సింహపురిప్రాంతంలో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోంది. - ప్రశాంత్, సింహపురం. ✓: తక్షణమే సిబ్బందితో వ్యర్థాలను తొలగిస్తాం. - కిషోర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

స్పందనకు వందనం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: విశాలాక్షినగర్ రెవెన్యూ పార్కు వెనుక వీధిలో వారం రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు 'ఈనాడు మేమున్నాం మీకుతోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై బుధవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. వీధిదీపాల విభాగ పర్యవేక్షకుడు రామ్‌శంకర్ స్పందించి సిబ్బందితో దీపాలకు మరమ్మతులు చేయించారు.

పతకాల వేటలో దూసుకెళ్తూ..!

స్కేటింగ్‌లో రాష్ట్ర క్రీడాకారుల ప్రతిభ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే

నగరంలోని పుడాపార్కు, స్కేటింగ్ రింక్, శివాజీ పార్కుల్లో జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. క్రీడాకారులు కాళ్లకు చక్రాల బూట్లు, తలకు హెల్మెట్ ధరించి పతకాల వేటకు రింక్‌పై దూసుకెళ్తున్నారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు తలపడుతున్నారు. వీరిలో రాష్ట్రానికి చెందిన పలువురు క్రీడాకారులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా తాము సాధించిన విజయాల గురించి వివరించారు.

పుడాపార్కు రింక్‌లో దూసుకెళ్తున్న స్కేటర్లు

అంతర్జాతీయస్థాయిలో రాణించాలని..: గత ఆరేళ్లుగా స్కేటింగ్‌లో శిక్షణ పొందుతున్నా. తండ్రి ప్రైవేటు ఉద్యోగి, తల్లి గృహిణి. పుడా పార్కులో జరిగిన జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో కాంస్య పతకం సాధించా. గతంలో రాష్ట్రస్థాయిలో 5 స్వర్ణ, 5 రజత పతకాలు కైవసం చేసుకున్నా. అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో సాధన చేస్తున్నా. - అద్య, సర్పవరం.

ఏషియన్ గేమ్స్‌లో పాల్గొనాలని కోరిక: ప్రతిరోజు ఉదయం 4గంటలకు లేచి సాధన చేస్తా. గత నాలుగేళ్లుగా జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో వరుసగా స్వర్ణ పతకాలు సాధిస్తున్నా. తండ్రి సివిల్ ఇంజినీర్‌గా పని చేస్తున్నారు. తల్లి గృహిణి. పుడా పార్కులో జరుగుతున్న జాతీయస్థాయి ఛాంపియన్ షిప్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించా. జాతీయ స్థాయి పోటీల్లో 5 స్వర్ణ, 15 రజత పతకాలను సొంతం చేసుకున్నా. ఏషియన్ గేమ్స్‌లో సత్తా చాటడమే లక్ష్యం. - కెల్ల భవ్యశ్రీ, రాజమహేంద్రవరం

రాష్ట్రస్థాయిలో 27 స్వర్ణాలు: ఆరేళ్లుగా శిక్షణ పొందుతున్నా. తండ్రి నిర్మాణ వ్యాపారి, తల్లి గృహిణి. ఇప్పటి వరకు జరిగిన జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో 3 స్వర్ణ పతకాలు సాధించా. రాష్ట్రస్థాయిలో 27 స్వర్ణ పతకాలు దక్కించుకున్నా. అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించాలన్న లక్ష్యంతో శిక్షణ పొందుతున్నా. - డాన్యుల్, విజయవాడ

భారత్ తరఫున ఆడటమే లక్ష్యం: గత ఆరేళ్లుగా రోలర్ స్కేటింగ్‌లో శిక్షణ పొందుతున్నా. తండ్రి డ్రైవర్ ఉద్యోగి, తల్లి గృహిణి. జాతీయ రోలర్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని కాంస్య పతకం సాధించా. ఇటీవల జరిగిన 9వ ర్యాంకింగ్ పోటీల్లో ఒక రజతం, రెండు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నా. కోచ్ శరత్ వద్ద శిక్షణ పొందుతున్నా. భారత్ తరఫున ఆడాలనే లక్ష్యంతో శిక్షణ పొందుతున్నా. - రతన్ రాజ్, విజయవాడ

ఘనంగా పట్టభద్రుల వేడుక

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: గ్రామీణ తహసీల్దారు కార్యాలయం పక్కన గల ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో బుధవారం పట్టభద్రుల ఉత్సవం(గ్రాడ్యుయేషన్ డే) ఘనంగా నిర్వహించారు. డిప్లొమా ఇన్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, బేకరీ అండ్ కన్ఫెక్షనరీ మేనేజ్‌మెంట్ కోర్సులు పూర్తిచేసిన రక్షణ రంగ ఉద్యోగులకు ధ్రువపత్రాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా 22మంది రక్షణ రంగ ఉద్యోగులు ధ్రువపత్రాలు అందుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటరమణ, అధ్యాపకులు పార్థసారథి, విశ్రాంత వింగ్ కమాండర్ పీవీ శేఖర్, సిబ్బంది వైకుంఠరావు, దివ్య, రాజేంద్ర, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కోర్సుపూర్తి చేసిన రక్షణరంగ ఉద్యోగులతో అధ్యాపకులు

85 మందికి గృహమంజూరు పత్రాల అందజేత

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: బీఎల్‌సీ-పీఎంఏవై పథకానికి ఎంపికైన పెదజాలరిపేట, శివగణేష్‌నగర్, జాలరి ఎండాడ ప్రాంతాల్లోని మత్స్యకార లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించుకోవడానికి నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.2.50 లక్షల నిధులు మంజూరు చేయగా అందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.లక్ష ఉన్నాయన్నారు. అనంతరం 85 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. అదే విధంగా 9 మందికి సెంటు భూమి హామీ పత్రాలు అందించారు. వార్డు తెదేపా అధ్యక్షుడు పోలారావు, నేతలు బైరెడ్డి పోతన్న రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంజూరుపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

శిథిల కాలువల్లో మురుగు పారేదెలా..

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: తొమ్మిదోవార్డు పరిధి జోడుగుళ్లపాలెంలో దశాబ్దాల క్రితం నిర్మించిన కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో మురుగునీరు పారుదలగాక దుర్వాసనతోపాటు దోమలు వ్యాపిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. భూగర్భ మురుగు వ్యవస్థపై స్థానికులకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం కావడంతో ఇంట్లోని వాడుక నీరు కాలువల్లోకే వదిలేస్తున్నారు. వ్యర్థాలు సైతం వేసేస్తున్నారు. తక్షణం అధికారులు కాలువల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

దర్పణం

వీధి రోడ్లకు ఎట్టకేలకు మోక్షం

ఆరిలోవ అన్న క్యాంటీన్ వద్ద సీసీ రోడ్డు నిర్మాణం

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆరిలోవ ప్రాంతంలో శిథిలమైన వీధి రోడ్లకు ఎట్టకేలకు మోక్షం కలుగుతోంది. ఆరిలోవ అన్న క్యాంటీన్ వద్ద గోతులు నిండిన వీధిలో బుధవారం సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టారు. 'వీధి రోడ్లు ఛిద్రం.. ఇక్కట్ల జీవనం' శీర్షికతో బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు స్పందించారు. ఇప్పటికే విడుదలైన నిధులతో బాగా దెబ్బతిన్న రోడ్లను యుద్ధప్రాతిపదికన నిర్మిస్తున్నామని వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత తెలిపారు.

తాగునీటి వనరులో వ్యర్థాల మేటలు

ఆరిలోవ, న్యూస్‌టుడే: ముడసర్లోవ రిజర్వాయరులో వ్యర్థాలు కుప్పలుగా పేరుకుపోయి ఉన్నాయి. ముడసర్లోవ డంపింగ్‌యార్డు రహదారిలో కల్వర్టు కింద నుంచి రిజర్వాయరులోకి నీరు ప్రవహిస్తూ ఉంటుంది. ఇక్కడ పలువురు వ్యర్థ పూజా సామగ్రి, ఇతర వ్యర్థాల మూటలు వేస్తున్నారు. అవి కుళ్లిపోయి కలుషితనీరు రిజర్వాయరులోకి వెళ్తోంది. సుమారు 50వేల మంది ప్రజలకు తాగునీరు అందిస్తున్న రిజర్వాయరులో వ్యర్థాలు వేయకుండా జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ముడసర్లోవ రిజర్వాయరు నీటిలో వ్యర్థాలు

ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు చెక్కు అందజేస్తున్న శివరామకృష్ణయ్య దంపతులు

అమరావతి నిర్మాణానికి రూ.2 లక్షల సాయం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: అమరావతిలో రాజధాని నిర్మాణానికి ఆటోనగర్‌కు చెందిన బీహెచ్‌పీవీ విశ్రాంత ఉద్యోగి గోగినేని శివరామకృష్ణయ్య శ్యామల దంపతులు రూ.2లక్షలు విరాళంగా ఇచ్చారు. బుధవారం గాజువాకలోని తెదేపా కార్యాలయంలో రాష్ట్ర తెదేపా అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు శివరామకృష్ణయ్య దంపతులు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, పారిశ్రామికవేత్త అట్లూరి రమేష్, నాయకులు పాల్గొన్నారు.

19 నుంచి పంచవైష్ణవ క్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఈనెల 15 నుంచి ధనుర్మాసం ప్రారంభం కానుండటంతో పంచవైష్ణవ క్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నామని విశాఖపట్నం డిపో ఇన్‌ఛార్జి మేనేజర్ ఎ.మణిమాధురి తెలిపారు. బుధవారం ఆమె 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. 'ఈనెల 19, 26, జనవరి 2, జనవరి 9న సాయంత్రం విశాఖ నుంచి పంచవైష్ణవ క్షేత్రాలకు బస్సులు నడుస్తాయి. 'శుక్రవారం సాయంత్రం విశాఖలో బయల్దేరిన బస్సులు ద్వారకాతిరుమల, అంతర్వేది, గొల్లల మామిడాడ, అప్పన్నపల్లి, అన్నవరం ఆలయాల దర్శనాల అనంతరం ఆదివారం తెల్లవారుజామున విశాఖ చేరుకుంటాయి. టికెట్ ఒక్కొక్కరికి సూపర్‌లగ్జరీ, అల్ట్రాడీలక్స్ రూ.1,800గా నిర్ణయించాం. వచ్చే ఏడాది సంక్రాంతికి విశాఖపట్నం డిపో నుంచి 200 సర్వీసులు నడుపుతాం.

ఎ.మణిమాధురి

✦ ఉత్తరాంధ్ర తీర్థయాత్ర కింద శ్రీకాకుళంలోని శ్రీముఖలింగం, శ్రీకూర్మం, అరసవల్లి విజయనగరం జిల్లా నెల్లిమర్ల సమీపంలోని రామతీర్థాలు, రామబాణాలు క్షేత్రాల దర్శనానికి వెళ్లే భక్తులు బృందాలుగా ఏర్పడితే బస్సు బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నాం. టికెట్ ధర డీలక్స్ బస్సుకు రూ.750, సూపర్‌లగ్జరీకి రూ.800గా నిర్ణయించాం. ✦ 30-40 మంది అయ్యప్పస్వాములు, తీర్థయాత్రలకు వెళ్లే భక్తులు ముందుగా బుక్ చేసుకుంటే అద్దె ప్రాతిపదికన బస్సులు అందజేస్తాం. మరిన్ని వివరాలకు 99592 25594, 83092 65666 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలి.

ఆకట్టుకున్న వేంకటేశ్వరస్వామి వైభవం ప్రచనం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర స్వామి ప్రతి ఒక్కరిని రక్షించే కలియుగ దైవమని ఆధ్యాత్మిక వేత్త ఆకెళ్ల విభీషణశర్మ అన్నారు. రుషి పీఠం విశాఖపట్నం సత్సంగ్ ఆధ్వర్యంలో ఎంవీపీకాలనీ సెక్టార్-6 భద్రం సామాజిక భవనంలో బుధవారం వేంకటేశ్వర స్వామి వైభవంపై ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ భక్త జన సంరక్షణ కోసమే తిరుమలలో వేంకటేశ్వర స్వామి కొలువై ఉన్నారన్నారు. ఆ స్వామిని దర్శించుకుంటే కలియుగ దోషాలు తొలగిపోతాయని పేర్కొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ప్రవచిస్తున్న విభీషణశర్మ

నేవీ పైలట్ల శిక్షణ పూర్తి

సింధియా, న్యూస్‌టుడే : భారత నౌకాదళానికి చెందిన పైలట్ల శిక్షణ పూర్తయిన సందర్భంగా అరక్కోణంలో 'ఐఎన్ఎస్ రజాలి' వద్ద ముగింపు వేడుకలు నిర్వహించినట్లు బుధవారం ఈస్ట్రన్ నేవల్ కమాండ్ వర్గాలు తెలిపాయి. ఈ వేడుకల్లో ఈఎన్‌సీ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా పాల్గొన్నారన్నారు. పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఈఎన్‌సీ చీఫ్ పైలెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారన్నారు. అనంతరం ట్రైనింగ్‌లో ప్రతిభ చూపిన వారికి రోలింగ్ ట్రోఫీని అందించారు. వేడుకల్లో రజాలి అధికారులు, పలువురు పైలెట్లు పాల్గొన్నారు.

పాసింగ్ అవుట్ పరేడ్‌లో గౌరవ వందనం సమర్పిస్తున్న నేవీ పైలట్లు

ఏయూ ప్రగతికి కట్టమంచి దార్శనికతే కారణం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఈ స్థాయిలో ఉండడానికి వ్యవస్థాపక ఉపకులపతి కట్టమంచి రామలింగారెడ్డి దార్శనికతే కారణమని వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ అన్నారు. కట్టమంచి రామలింగారెడ్డి జయంతి వేడుకలు బుధవారం ఏయూలో ఘనంగా నిర్వహించారు. పరిపాలనా భవనం, స్నాతకోత్సవ మందిరం, టి.ఎల్.ఎన్.సభహాల్ వద్దనున్న కట్టమంచి విగ్రహాలకు వీసీ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆంధ్ర విశ్వకళాపరిషత్ ఏర్పడటానికి ఆయన చేసిన కృషి, అందించిన సేవలను కొనియాడారు. కట్టమంచి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ప్రిన్సిపాళ్లు, డీన్లు, ఆచార్యులు, పరిశోధకులు పాల్గొన్నారు.

కట్టమంచి రామలింగారెడ్డి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ తదితరులు

తెలుగు సాహిత్యంలో ప్రత్యేక గుర్తింపు

తెలుగు విభాగంలో జరిగిన కార్యక్రమంలో ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య నరసింహారావు మాట్లాడుతూ కట్టమంచి రాసిన ముసలమ్మ మరణం, నవ యామిని, కవిత్వతత్త్వ విచారము, పంచమి, వ్యాస మంజరి, అర్థశాస్త్రము మొదలైన గ్రంథాలు తెలుగు సాహిత్యంలో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాయన్నారు. తెలుగు విభాగాధ్యక్షులు ఆచార్య జర్రా అప్పారావు, ఆచార్య యోహన్ బాబు, దామెర వెంకటసూర్యారావు, ఆచార్య వెలమల సిమ్మన్న, తదితరులు పాల్గొన్నారు.

ఏయూ సమాచారం

బాస్కెట్‌బాల్ జట్టుకు జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందిస్తున్న ఆచార్య విజయమోహన్ తదితరులు

బాస్కెట్‌బాల్ విజేత.. ఏవీఎన్ కళాశాల

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం అంతర కళాశాలల మహిళల బాస్కెట్‌బాల్ పోటీల విజేతగా ఏవీఎన్ కళాశాల నిలిచింది. ద్వితీయ స్థానంలో అనిట్స్ కళాశాల, తృతీయ స్థానంలో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల నిలిచాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏయూ వ్యాయామ విద్యా విభాగ సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్ విజేతలకు బహుమతులు అందించారు. ఆయా కళాశాలల పీడీలు గోపీకృష్ణ, లక్ష్మణరెడ్డి, వేణుగోపాల్, ప్రవీణ్, దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఒంటరిగా వెళ్లి.. వసతిగృహాలు తనిఖీ చేసి..!

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ ఒంటరిగా వెళ్లి విభాగాలు, మైదానాలు, వసతిగృహాలను తనిఖీ చేస్తున్నారు. బుధవారం ఉదయం ఏడు గంటల సమయంలో ఏయూలోని బాస్కెట్ బాల్ మైదానం, న్యాయ కళాశాల, ఫార్మసీ కళాశాల, బాలయోగి పరిశోధక విద్యార్థుల వసతిగృహం ఇతర విభాగాలు, వసతి గృహాలను బయట నుంచే పరిశీలించారు. ఆ సమయంలో పారిశుద్ధ్య సిబ్బంది ఎవరి పనుల్లో వారు ఉండడంతో వీసీని గమనించలేదు. అలాగే విభాగాల వద్ద ఉన్న సెక్యూరిటీ సిబ్బంది కూడా గుర్తించకపోవడం గమనార్హం. గతంలో ఏ వీసీ రక్షణ లేకుండా బయటకు అడుగుపెట్టిన సందర్భం లేదు. దీంతో వీసీ ఒంటరిగా వస్తారని ఎవరూ భావించలేదు.

తనిఖీలకు వెళ్తున్న ఉపకులపతి ఆచార్య రాజశేఖర్

ప్రజలందరికీ సమానంగా హక్కులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని బుధవారం ఏయూ విద్యా విభాగంలో నిర్వహించారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం, ఏయూ విద్యా విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.సీతామాణిక్యం మాట్లాడుతూ జీవించే హక్కు ప్రజలందరికీ సమానంగా ఉందన్నారు. ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు మాట్లాడుతూ మానవ హక్కులు ఏర్పడటానికి ప్రధాన కారణాలను వివరించారు. విద్యా విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు, మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఎ.పల్లవి మాట్లాడారు. ముందుగా దుర్గాబాయి దేశముఖ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.

✦ ఏయూ న్యాయ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య కె.సీతామాణిక్యం, దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య వి.కేశవరావు, ఆచార్య వి.రాజ్యలక్ష్మి మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

దుర్గాబాయి దేశ్‌ముఖ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సీతామాణిక్యం, నరసింహారావు తదితరులు

హోరాహోరీగా టేబుల్ టెన్నిస్ పోటీలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ వర్సిటీ వేదికగా దక్షిణ మండల (సౌత్‌జోన్) అంతర విశ్వవిద్యాలయాల మహిళల టేబుల్ టెన్నిస్ (టీటీ పోటీలు) హోరాహోరీగా జరుగుతున్నాయి. రెండోరోజు బుధవారం కేరళ వ్యవసాయ, గుల్బర్గా, మంగుళూరు విశ్వవిద్యాలయాల జట్లపై గీతం వర్సిటీ, ఏయూ, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయాల జట్లు విజయం సాధించాయని గీతం క్రీడా విభాగ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, విశాఖ టీటీ అసోసియేషన్ అధ్యక్షుడు డీవీఎస్‌వై శర్మ, కోచ్ వి.దినేష్‌కుమార్ తెలిపారు. ఈ నెల 11న జరిగే ఫైనల్స్ పోటీల్లో విజేతలుగా నిలిచే జట్లు త్వరలో ఉస్మానియా విశ్వవిద్యాలయం (తెలంగాణ)లో జరగనున్న ఏఐయూ అఖిల భారత మహిళల టీటీ ఛాంపియన్‌షిప్ పోటీలకు అర్హత సాధిస్తాయని పేర్కొన్నారు.

పోటీల్లో తలపడుతున్న క్రీడాకారిణులు

వినియోగదారుల హక్కులపై అవగాహన

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: వినియోగదారుల హక్కుల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆసరా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు శత్రుఘ్నుడు అన్నారు. బుధవారం డాక్టర్ వీఎస్‌కృష్ణ ప్రభుత్వ కళాశాలలో ఎన్‌సీసీ యూనిట్, ఆసరా స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అవగాహన ర్యాలీ చేపట్టారు. ప్రిన్సిపల్ బి.సుజాత, కళాశాల ఎన్‌సీసీ అధికారి బి.సన్యాసిరావు, అధ్యాపకులు వేదవ్యాస్, ఆర్వీ నాయుడు, మురళీకృష్ణ, బాలమురళీ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

26న వంగవీటి రంగా వర్ధంతి

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ఈనెల 26న ఆర్కే బీచ్ వద్ద వంగవీటి మోహన్‌రంగా వర్ధంతి సభ నిర్వహిస్తామని రాధా రంగా రాయల్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదె బాలాజీ తెలిపారు. బుధవారం హోటల్ మేఘాలయలో నిర్వహించిన కార్యక్రమంలో సభ ప్రచారపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏ రాజకీయ పార్టీకి, కులానికి, మతానికి, ప్రాంతానికి సంబంధం లేకుండా సభ నిర్వహిస్తామని, రంగా అభిమానులంతా హాజరుకావాలని కోరారు. సంఘం ప్రతినిధులు సుధాకర్ నాయుడు, గుడివాడ ప్రభాకర్, శ్రీనివాసరావు, కేవీపీఎస్. భాస్కర్, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం చోరీ కేసులో నిందితుడి అరెస్టు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం చోరీ కేసులో ఎంవీపీ పోలీసులు నిందితుడ్ని అరెస్టు చేశారు. ఎంవీపీ నేరవిభాగ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్న నమ్మి చంద్రశేఖర్ నవంబర్ 23న ఓ హాస్టల్లో నిద్రపోవడానికి వెళ్లి తన ద్విచక్రవాహనాన్ని బయట పార్కింగ్ చేశారు. అదే హాస్టల్లో ఉంటున్న ఎరుబండి శ్రీరాజ్(24), నిద్రిస్తున్న చంద్రశేఖర్ జేబులో నుంచి తాళాలు తీసుకొని ద్విచక్ర వాహనాన్ని తీసుకొని పరారయ్యాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు సీఐ చక్రధరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బుధవారం వెంకోజీపాలెం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా చోరీ అయిన వాహనాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు శ్రీరాజ్‌ను అరెస్టు చేశారు.

20న వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: అటల్-మోదీ సుపరిపాలన పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర నిర్వహించనున్నట్లు భాజపా జిల్లా అధ్యక్షుడు ఎం.ఎం.ఎన్. పరశురామరాజు తెలిపారు. లాసన్స్‌బేకాలనీ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధర్మవరం నుంచి ప్రారంభమైన యాత్ర ఈనెల 20న విశాఖ చేరుకుంటుందన్నారు. ఈ సందర్భంగా నగరంలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయీ విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ హాజరవుతారన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసినీ ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు దానేశ్వరరావు, దామోదర యాదవ్, మీడియా ఇన్‌ఛార్జి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి వాటిని **ఈనాడు**తో పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.

అర్హత: డిగ్రీ, **వయస్సు:** 30 సంవత్సరాల లోపు.

అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక, రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.

న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు:

బీచ్ రోడ్, అబిద్‌నగర్, ఉషోదయకూడలి, రైల్వేన్యూకాలనీ, మహారాణిపేట, మర్రిపాలెం, సాంస్కృతికం

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తి గలవారు డిసెంబరు 12, 2025 శుక్రవారం ఉదయం 10.30 గం.లకు ఈక్రింది చిరునామాలో రాత పరీక్షకు హాజరు కాగలరు. **గతంలో హాజరైన వారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.**

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్

C/o. ఈనాడు ప్రాంతీయ కార్యాలయం, రత్నమాల రెసిడెన్సీ, Door No. 45-40-42, 3rd Floor, Near Union Bank, Opp. More Super Market, అక్కయ్యపాలెం మెయిన్‌రోడ్, విశాఖపట్నం

(c) eenadu

పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి

మాట్లాడుతున్న కమిషనర్ కేతన్‌గార్గ్

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలో ఆస్తి పన్ను వసూళ్లపై దృష్టి సారించాలని కమిషనర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నులు వెంటనే వసూలు చేయాలన్నారు. ప్రజల సౌకర్యార్థం అదనంగా సౌకర్యం కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ అంశంపై క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలన్నారు. సమావేశంలో రెవెన్యూ ఉప కమిషనర్ సత్తారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉత్తరం

• విశాఖ ఉత్తరం • విశాఖ దక్షిణం

రూ.48 లక్షలతో విద్యుత్తు దీపాల ఏర్పాటు

కంచరపాలెం, తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: తాటిచెట్లపాలెం నుంచి కంచరపాలెం మెట్టు వరకు రూ.48 లక్షలతో ఏర్పాటు చేయనున్న వీధి దీపాల పనులకు బుధవారం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రాధాన్యం ఉన్న ఈ రోడ్డులో ఇప్పటివరకు సరైన విద్యుత్తు దీపాలు లేకపోవడాన్ని గుర్తించి, ఇక్కడ ఆధునిక సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీటితో ప్రజలకు మరింత భద్రత ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శశికళ, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఈతలపాక సుజాత, నాయకులు బండి రంజిత్, ఈతలపాక విజయలక్ష్మి, ఆడారి శంకర్, పార్వతి, లక్ష్మి, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు, స్థానిక నేతలు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్ దరి సాయిబాబా మందిరం మార్గంలో వేగ నియంత్రికలు లేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. – విజయ్ ✓: జీవీఎంసీ అధికారులతో సంప్రదించి ఏర్పాటు చేస్తాం. – రామారావు, ద్వారకా ట్రాఫిక్ ఎస్సై

మాధవధార, న్యూస్‌టుడే: ?: 50వ వార్డు మాధవధార ప్రధాన గెడ్డలో గత కొన్ని రోజులుగా వ్యర్థాలు నిల్వ ఉన్నాయి. మురుగు నిలిచి, తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. – ఆర్.రామారావు ✓: సిబ్బందిని పంపించి గెడ్డను శుభ్రం చేయిస్తాం. – బి.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మురళీనగర్, న్యూస్‌టుడే: ?: సెక్టార్-8 ఎగువ ప్రాంతంలో వ్యర్థాలు తరలించకపోవడంతో దుర్వాసనతో పాటు గాలికి ఎగిరి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. – సాయి ఆదిత్య ✓: సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. – సుధాకర్, 50వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

న్యూస్‌టుడే, జగదాంబకూడలి: ?: జీవీఎంసీ 37వ వార్డు నేవల్ కోస్టల్ బ్యాటరీ ఎదురుగా ఉన్న పైపులైన్ లీకై, ఎక్కువ మొత్తంలో నీరు వృథాగా పోతుంది. –ప్రభాకర్, స్థానికుడు ✓: పరిశీలించి, మరమ్మతులు చేయిస్తాం. –వెల్లన్, మండలినీటి విభాగం ఏఈ

న్యూస్‌టుడే, అల్లిపురం: ?: జీవీఎంసీ 33వ వార్డు నేరెళ్లకోనేరు, వెంకటేశ్వరమెట్ట తదితర ప్రాంతాల్లోని కాలువల్లో వ్యర్థాలు శుభ్రం చేయడం లేదు. –సత్యనారాయణ, అల్లిపురం ✓: సిబ్బందిని పంపి, శుభ్రత పనులు చేయిస్తాం. –డాక్టర్ కృష్ణంరాజు, ఏఎంహెచ్‌ఓ

స్పందనకు వందనం

కాలువలో పూడికతీత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 31వ వార్డు చాకలి పేటలో భూగర్భ డ్రైనేజీ నిండిపోయి, మురుగునీరంతా రోడ్డుపైకి చేయడంతో స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ కామేశ్వరరెడ్డి స్పందించి, తమ సిబ్బందితో శుభ్రత పనులు చేయించారు.

నిర్వహణ లేక నిరుపయోగం..!

వాహన చోదకులకు ట్రాఫిక్ అవస్థలు

ప్రకాశరావుపేట నుంచి డాబాగార్డెన్స్‌కు వెళ్లే కూడలిలో..

జగదాంబకూడలి, న్యూస్‌టుడే

విశాఖ నగరంలోని కేజీహెచ్, కలెక్టరేట్, జగదాంబకూడలి, కనకమహాలక్ష్మి ఆలయం, డాబాగార్డెన్స్ పరిసర ప్రాంత రహదారులు నిత్యం వాహన రాకపోకలతో రద్దీగా ఉంటాయి. ఆసుపత్రులు, షాపింగ్‌మాల్స్, మొబైల్‌షాప్స్‌తో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాలు ఉండడంతో... అనేక మంది ప్రయాణిస్తుంటారు. అంతటి ప్రాధాన్యం ఉన్న రహదారుల్లోని కొన్ని కూడళ్లలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్‌కు సరైన నిర్వహణ లేక నిరుపయోగంగా మారాయి. దీంతో తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతూ, వాహన చోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు.

ఇదీ పరిస్థితి..!

★ జగదాంబకూడలి నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్‌కు, డాబాగార్డెన్స్‌కు, పాతనగరానికి వెళ్లే రోడ్డులోని ప్రకాశరావుపేట వద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ గత కొద్ది రోజుల నుంచి పని చేయడం లేదు. దీంతో తరచూ వాహనాలు నిలిచిపోతున్నాయి. ఆ సమయంలో కేజీహెచ్‌తో పాటు, స్థానిక ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లే అంబులెన్స్‌లు, 108 వాహనాలు ముందుకెళ్లే వీల్లేక ఎక్కడికక్కడ చిక్కుకుపోతున్నాయి. ఆయా కూడళ్లలో కనీసం ట్రాఫిక్ సిబ్బంది పర్యవేక్షణ ఉండడం లేదు.

★ అలాగే లీలామహల్, పూర్ణమార్కెట్, టౌన్ కొత్తరోడ్డు, కలెక్టరేట్ కూడళ్లలోనూ ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయడం లేదు.

లీలామహల్ పెట్రోల్‌బంకు సమీపంలో..

★ ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

మాధవధార, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను నిర్మూలించేందుకు అంగన్‌వాడీ కార్యకర్తలు కృషి చేస్తున్నారని, దీనిపై నిరంతరం మరింత అప్రమత్తంగా ఉండాలని శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారిణి రామలక్ష్మి పేర్కొన్నారు. జీవీఎంసీ 53వ వార్డు ఆర్‌అండ్‌బీ వద్ద ఐసీడీఎస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన బాల్య వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సమాజంలో లింగ సమానత్వం, బాలిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లా బాలల సంరక్షణాధికారి కె.హరికృష్ణ మాట్లాడుతూ బాల్య వివాహ రహిత దేశంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం 100 రోజులు పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో అర్బన్ సీడీపీఓ నీలిమ, దాసరి చంద్రశేఖర్, మమత పలువురు సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు

వంతెన ఆక్రమించి.. వ్యాపారాలు..!

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 26వ వార్డు పరిధి చిన్నూరు మసీదు ప్రాంతంలోని 80 అడుగుల రోడ్డుపైనున్న వంతెనను కొంతమంది ఆక్రమించి తమ వ్యాపారాల కోసం వినియోగించుకుంటున్నారు. దీంతో చిన్నూరు నుంచి శంకర మఠం రోడ్డుకు వెళ్లే పాదచారులు చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. వివిధ రకాల వస్తువులను ఎగుమతి, దిగుమతి చేసే ఓ సంస్థ అట్ట పెట్టెలను, మరొక సంస్థ సెకెండ్ హ్యాండ్ కార్లు నిలిపి ఉంచుతున్నారు. దీంతో ఆయా కాలనీవాసులు ఇటువైపు వచ్చేందుకు మార్గం లేకపోవడంతో వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జీవీఎంసీ, ట్రాఫిక్ విభాగం అధికారులు చర్యలు చేపట్టి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

వంతెనపై ఉంచిన పెట్టెలు, వాహనాలు

పోతన భాగవతంపై ప్రసంగం

సీతంపేట, న్యూస్‌టుడే: రాజేంద్రనగర్‌లోని ప్రిజమ్ కళాశాల ఆవరణలో బుధవారం సాయంత్రం పోతన భాగవతంలోని రుక్మిణీ కల్యాణం గురించి రాంభట్ల నృసింహశర్మ ప్రసంగించారు. సహృదయ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సహృదయ సాహితీ ప్రధాన కార్యదర్శి సీహెచ్ చినసూర్యనారాయణ సభకు అధ్యక్షత వహించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన డి.వి.సూర్యారావు మాట్లాడుతూ స్వామిఅమ్మవార్ల వివాహం మట్టం అత్యంత మనోహరమైనదన్నారు. కార్యక్రమంలో మేడా మస్తాన్ రెడ్డి, కేవీఎస్ మూర్తి, కందాళ కనక మహాలక్ష్మి, సీహెచ్ నిర్మలాదేవి, చల్లా రాంబాబు సుబ్బయ్య, బి.రాధారాణి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాంభట్ల నృసింహశర్మ

సీజనల్ వ్యాధులపై అవగాహన

మురళీనగర్, న్యూస్‌టుడే: మాధవధారలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో బుధవారం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మలేరియా విభాగం సౌజన్యంతో జరిగిన కార్యక్రమంలో వై.ఇ.రాజు కళాబృందం జానపద గీతాలతో అవగాహన కల్పించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను దృశ్య రూపకాలతో వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.హేమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రాయింగ్ పోటీల్లో ప్రతిభ

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: విశాఖ బాలోత్సవంలో భాగంగా నిర్వహించిన కార్టూన్ డ్రాయింగ్ పోటీల్లో రైల్వేన్యూకాలనీలోని హరిసోపాల్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని ఎస్.నేహ ప్రతిభ చూపి మొదటి బహుమతి సాధించింది. ఈ సందర్భంగా నేహను బుధవారం పాఠశాల ప్రిన్సిపల్ టి.శంకర్రావునాయుడు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ టి.కనకమహాలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేహను అభినందిస్తున్న ప్రిన్సిపల్ టి.శంకర్రావు నాయుడు

26న వంగవీటి రంగా వర్ధంతి

ప్రచారపత్రం ప్రదర్శిస్తున్న నిర్వాహకులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ఈనెల 26న ఆర్కేబీచ్ వద్ద వంగవీటి మోహన్‌రంగా వర్ధంతి సభ నిర్వహిస్తామని రాధా రంగా రాయల్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదె బాలాజీ తెలిపారు. బుధవారం హోటల్ మేఘాలయలో నిర్వహించిన కార్యక్రమంలో సభ ప్రచారపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఏ రాజకీయ పార్టీకి, కులానికి, మతానికి, ప్రాంతానికి సంబంధం లేకుండా సభ నిర్వహిస్తామని, రంగా అభిమానులంతా హాజరుకావాలని కోరారు. సంఘం ప్రతినిధులు సుధాకర్ నాయుడు, గుడివాడ ప్రభాకర్, శ్రీనివాసరావు, కేవీపీ ఎస్. భాస్కర్, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన గృహ నిర్మాణ పనులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పేదల గృహ నిర్మాణ పనులను వేగవంతం చేసి, లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్‌లో గృహనిర్మాణశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరు నాటికి నిర్మాణ పనులు పూర్తి చేయాల్సి ఉన్నందున, ఇప్పటి నుంచే రోజుకు 200 చొప్పున ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. మార్చి నాటికి ఇంటి నిర్మాణ పనులు పూర్తి కాకపోతే పట్టా రద్దవుతుందన్న సమాచారం లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. గృహ నిర్మాణ శాఖ పీడీ సత్తిబాబు, భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

అ'పూర్వ'కలయిక.. ఆత్మీయ వేడుక

సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం మహాత్మాగాంధీ మున్సిపల్ (ఎంజీఎం) ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం బుధవారం ఇరువాడలో జరిగింది. 1978-80 మధ్య కాలంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు హాజరై.. నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. సంఘం ఆధ్వర్యంలో సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగించాలని నిర్ణయించారు. ప్రతినిధులు డీఎస్ఎన్.గుప్తా, పీవీఎన్.మూర్తి, ఎన్.సత్యనారాయణ, పి.కూర్మేష్, వి.మణిరామ్ తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ విజేత.. 'ఏవీఎన్ కళాశాల'

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : ఏయూ అంతర్ కళాశాల (మహిళలు) బాస్కెట్‌బాల్ పోటీల్లో ఏవీఎన్ కళాశాల జట్టు విజేతగా నిలిచింది. జ్ఞానాపురం దరి సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో బుధవారం నిర్వహించిన పోటీలను ప్రిన్సిపల్ సిస్టర్ షైజీ ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య విజయమోహన్ మాట్లాడుతూ... మహిళల క్రీడాభివృద్ధికి ఇలాంటి పోటీలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. పలు కళాశాలల జట్టు పోటీ పడగా... ఏవీఎన్ కళాశాల, ఎన్‌బీఎమ్ కళాశాల, డాక్టర్ ఎల్.బి.కళాశాల జట్టు వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. విజేతలకు బహుమతులు అందించారు. కళాశాల పీడీ ప్రవీణ్ కుమార్, పీకే జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

తొలి మూడు స్థానాల్లో నిలిచిన జట్లతో నిర్వాహకులు

సచివాలయాల్లో కౌశలం రెండో విడత పరీక్షలు

పరీక్షలో పాల్గొన్న అభ్యర్థిని

మాధవధార, న్యూస్‌టుడే: కౌశలం పేరుతో ఇంటికే ఉద్యోగం(వర్క్ ఫ్రం హోం) సంబంధించిన రెండో విడత పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. నియోజకవర్గంలోని 89 సచివాలయాల్లో ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా ఇద్దరికి చొప్పున పరీక్షలు నిర్వహిస్తున్నారు. మొదటి విడతలో సర్వర్ల మొరాయింపు, స్థానికంగా లేకపోవడం, అనివార్య కారణాలతో పరీక్షలు రాయలేని అభ్యర్థులు కొందరు రీ షెడ్యూల్ చేసుకున్నవారికి పరీక్షలు రాసేందుకు అవకాశం కల్పించారు. రెండో విడతలో 1100 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్ష రాసే అభ్యర్థికి వారం రోజుల ముందుగానే సంక్షిప్త సమాచారం ద్వారా తెలియజేస్తున్నారు.

అమరావతి నిర్మాణానికి రూ.2 లక్షల సాయం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: అమరావతిలో రాజధాని నిర్మాణానికి ఆటోనగర్‌కు చెందిన బీహెచ్‌పీవీ విశ్రాంత ఉద్యోగి గోగినేని శివరామకృష్ణయ్య, శ్యామల దంపతులు రూ.2లక్షలు విరాళంగా ఇచ్చారు. బుధవారం గాజువాకలోని తెదేపా కార్యాలయంలో రాష్ట్ర తెదేపా అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు శివరామకృష్ణయ్య దంపతులు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, పారిశ్రామికవేత్త అట్లూరి రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐఎఫ్‌సీ డైరెక్టర్ వెంకటరెడ్డి

తీర ప్రాంత పరిరక్షణ.. అందరి బాధ్యత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : తీర ప్రాంత పరిరక్షణ అందరి బాధ్యత అని ఐఎఫ్‌సీ (ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్) డైరెక్టర్ ఇ.వెంకటరెడ్డి అన్నారు. బుధవారం హోటల్ గ్రీన్‌పార్క్‌లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ బయోడైవర్సిటీ ఆధ్వర్యంలో 'మడ అడవులు, తీర ప్రాంత పర్యావరణ వ్యవస్థల పునరుద్ధరణ, నిర్వహణ'పై ప్రాంతీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటరెడ్డి.. తీరప్రాంత వ్యవస్థల ప్రాధాన్యం వివరించారు. ఏయూ విశ్రాంత ఆచార్యులు ఎండీ.వజీర్ పలు అంశాలపై మాట్లాడారు. సమావేశంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లు రాజేశ్‌శర్మ, కాంచన్‌దేవి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా...'కేక్ మిక్సింగ్'

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీప సన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో క్రిస్మస్, నూతన సంవత్సరం వేడుకల్ని పురస్కరించుకుని బుధవారం కేక్ మిక్సింగ్ చేశారు. ప్రిన్సిపల్ రాజేశ్వరి, హెచ్‌ఓడీ లక్ష్మి మాట్లాడుతూ.. ఏటా మాదిరిగానే క్రిస్మస్, నూతన సంవత్సరం రోజుల్లో ఇన్‌స్టిట్యూట్ విద్యార్థుల చేతుల మీదుగా అనాథ ఆశ్రమాలు, వసతి గృహాలు, చిల్డ్రన్ హోమ్స్‌లో ఉండే వారికి కేక్‌ను పంచుతామన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు

నైపుణ్యాల మెరుగుతో ఉపాధి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి చదువుతో పాటు మెరుగైన నైపుణ్యాలను సొంతం చేసుకుంటేనే... ఉపాధి అవకాశాలు దక్కుతాయని విశాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.మంజుల అన్నారు. జవహర్ నాలెడ్జ్ కేంద్రం, నాంది ఫౌండేషన్, మహేంద్ర రైజ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వారం రోజులుగా 'ఎంప్లాయిబిలిటీ స్కిల్స్-2025' పేరిట సర్టిఫికేట్ కోర్సు నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసిన 213 మంది విద్యార్థులకు బుధవారం ధ్రువపత్రాలు అందజేశారు. సమావేశంలో శిక్షకులు హరికృష్ణ, కళాశాల వైస్ ప్రిన్సిపల్ వై.లక్ష్మి, అధ్యాపకులు గీతాంజలి, వి.ఎన్.రాజు, ప్రజ్ఞా పాల్గొన్నారు.

ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థినులతో అధ్యాపకులు

రోడ్లపై వ్యర్థాలు పారబోస్తే చర్యలు

పూర్ణమార్కెట్(అల్లిపురం), న్యూస్‌టుడే : రహదారులపై చెత్త పారబోస్తే జరిమానా తప్పదని జెడ్సీ ఎం.మల్లయ్యనాయుడు హెచ్చరించారు. బుధవారం ఆయన 29, 35, 36వ వార్డుల్లో పర్యటించి, శుభ్రత పనులపై ఆరా తీశారు. ఇంటింటా తడి, పొడి చెత్తను సేకరించాలని, కాలువల్లో పూడికలు తీయాలని సిబ్బందికి సూచించారు. అలాగే పరిశుభ్రత చర్యలపై నివాసితులకు అవగాహన కల్పించారు. వార్డు ఇన్‌స్పెక్టర్లు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

శుభ్రత పనులను పరిశీలిస్తున్న జెడ్సీ మల్లయ్యనాయుడు

'రికార్డుల తారుమారు'పై విచారణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ కలెక్టరేట్ ఎఫ్-సెక్షన్‌లో రికార్డుల తారుమారు వ్యవహారంపై జిల్లా సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్ బుధవారం నిర్వహించిన విచారణకు నాటి అధికారులు హాజరయ్యారు. హాజరైన వారిలో ధర్మచంద్రారెడ్డి, డి.అనిత, ప్రమీలా గాంధీ, సుబ్బారావు ఉన్నారు. వీరంతా ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో ఉప కలెక్టర్లగా పని చేస్తున్నారు. అలాగే డీటీలుగా పని చేస్తున్న బి.రవికుమార్, కె.విజయభాస్కర్, ఆర్‌వీ.మురళీధరరావు హాజరయ్యారు. అందరి వాంగ్మూలాలను జేసీ నమోదు చేశారు. ఆయా వివరాలను ప్రభుత్వానికి అందజేయనున్నారు. * అలాగే భీమిలి మండల తహసీల్దార్ కార్యాలయంలో 2020లో అ.ని.శా జరిపిన ఆకస్మిక తనిఖీల నేపథ్యంలో అభియోగాలు ఎదుర్కొన్న వారిపైనా జేసీ విచారణ చేశారు. విచారణకు అప్పటి తహసీల్దార్‌తో సహా 21 మంది ఉద్యోగులు హాజరయ్యారు. వారి వాంగ్మూలాలను జేసీ నమోదు చేశారు.

CHANGE OF NAME

I, JONNALAGADDLA PARVATHAMMA W/o NISTALA KRISHNA, Previously called as JONNALAGADDA PARVATHAMMA residing at D.No.49-9-14-A-3, Lalithanagar, 2nd Floor, Flat No.201, Visakhapatnam District-530016, Andhra Pradesh, Changing my Name from JONNALAGADDA PARVATHAMMA (Old Name) to JONNALAGADDLA PARVATHAMMA (New Name), henceforth I am being called JONNALAGADDLA PARVATHAMMA (New Name), for all purposes

ఎరుకుమాంబకు జలాభిషేకం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: దొండపర్తి సమీపంలోని ఎరుకుమాంబ అమ్మవారికి భక్తులు బుధవారం ప్రత్యేక జలాలలో అభిషేకం చేశారు. పసుపు, కుంకుమ కలిపిన నీటిని 1 నుంచి 116, 516 బిందెలతో వారి మొక్కులు మేరకు అమ్మవారికి అభిషేకాలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీనివాస్ మంత్రోచ్ఛారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ఈవో సురేష్‌బాబా దగ్గరుండి పర్యవేక్షించారు.

నీటి బిందెలు పట్టుకుని వరుసలో నిల్చున్న భక్తులు

కనకమహాలక్ష్మి అమ్మవారికి పూజలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారికి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. త్రికాల సమయంలో నిర్వహించిన పంచామృతాభిషేకం సేవలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఆలయ అనివేటి మండపంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

వైభవుడి హుండీ ఆదాయం లెక్కింపు

మురళీనగర్, న్యూస్‌టుడే: ఎన్‌జీజీఓస్‌కాలనీ కప్పరాడ వైభవ వేంకటేశ్వరుడి దివ్యక్షేత్రంలో బుధవారం హుండీ ఆదాయాన్ని లెక్కించారు. గత 56 రోజులకుగాను రూ.6,66,111లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో బండారు ప్రసాద్ తెలిపారు. శ్రీవారి సేవా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ లెక్కింపులో పర్యవేక్షణ అధికారిగా డి.వి.సురేష్‌బాబా వ్యవహరించగా ఆలయ అర్చకులు, సిబ్బంది, రెవెన్యూ, వీఆర్వో, పోలీసులు హాజరయ్యారు.

నగదు లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఆలయ అధికారులు

మానవ హక్కులు అందరికీ సమానమే

మాట్లాడుతున్న జిల్లా విశ్రాంత న్యాయమూర్తి వై.వీర్రాజు

సీతంపేట, న్యూస్‌టుడే: జన్మించిన ప్రతి వ్యక్తికి మానవ హక్కులు సమానంగా ఉంటాయని జిల్లా విశ్రాంత న్యాయమూర్తి, పోలీస్ కంప్లైంట్ అథారిటీ ఛైర్మన్ వై.వీర్రాజు అన్నారు. విశాఖ పౌర గ్రంథాలయంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్యామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వీర్రాజు మాట్లాడుతూ ప్రజలకు తమ హక్కులపై అవగాహన కల్పించాలన్నారు. సిక్కిం విశ్రాంత డీజీపీ ఎ.సుధాకర్ మాట్లాడుతూ ప్రజల హక్కులను కాపాడేందుకు మానవ హక్కుల కమిషన్ విశేష కృషి చేస్తోందన్నారు. తమ హక్కులపై ప్రజలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ కళాశాల వ్యవస్థాపక ఉపకులపతి ఆచార్య వై.సత్యనారాయణ అన్నారు. మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు పి.జగన్మోహనరావు, ఆచార్య భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

కంచరపాలెం, న్యూస్‌టుడే: ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదికవి నన్నయ వర్సిటీ మాజీ వీసీ ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు మాట్లాడుతూ మానవ హక్కుల ప్రాధాన్యం, సమానత్వం తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. నరవ ప్రకాశరావు, ప్రిన్సిపల్ కె.వి.రమణ, బాబ్జీ, హుస్సేన్ మాట్లాడారు.

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : మానవ హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆచార్య జే.రామారావు అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన రామారావు మాట్లాడుతూ... ప్రజలకు జీవన, వ్యక్తిగత స్వేచ్ఛ, విద్య తదితర అంశాల్లో పూర్తి హక్కులు ఉంటాయని, వాటిని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు కె.మాణిక్యకుమారి, ప్రమీలా రాణి, సిస్టర్ షైజీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆచార్య ముత్యాలనాయుడు చిత్రంలో ప్రిన్సిపల్ కె.వి.రమణ తదితరులు

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి వాటిని **ఈనాడు**తో పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.

అర్హత: డిగ్రీ, **వయస్సు:** 30 సంవత్సరాల లోపు.

అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక, రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.

న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు:

బీచ్ రోడ్, అబిద్‌నగర్, ఉషోదయకూడలి, రైల్వేన్యూకాలనీ, మహారాణిపేట, మద్దిపాలెం, సాంస్కృతికం

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తి గలవారు డిసెంబరు 12, 2025 శుక్రవారం ఉదయం 10.30 గం.లకు ఈక్రింది చిరునామాలో రాత పరీక్షకు హాజరు కాగలరు. **గతంలో హాజరైన వారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.**

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్

C/o. ఈనాడు ప్రాంతీయ కార్యాలయం, రత్నమాల రెసిడెన్సీ, Door No. 45-40-42, 3rd Floor, Near Union Bank, Opp. More Super Market, అక్కయ్యపాలెం మెయిన్‌రోడ్, విశాఖపట్నం

(c) eenadu

గాజువాక

● గాజువాక ● విశాఖ పశ్చిమం

'ముఖద్వారం' పడకముందే పట్టించుకోండి..

గాజువాక, న్యూస్‌టుడే: జాతీయ రహదారి శ్రీనగర్ వద్ద ఆటోనగర్‌కు వెళ్లే మార్గంలో ఏపీఐఐసీ ఐలా ఏర్పాటు చేసిన ముఖద్వారం (ఆర్చ్) కొంతభాగం ధ్వంసమైంది. భారీ వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గంలో ఆర్చ్ అడ్డ స్ట్రక్చర్ సగం విరిగిపోయి గాల్లో ఊగుతోంది. కేవలం ఇనుపరాడ్ల ఆధారంగా నిలబడింది. అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు ఇది ఎవరినెత్తిన పడుతుందోనని ఆందోళన చెందుతున్నారు. భారీ స్ట్రక్చర్ కావడంతో పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని, తక్షణం ఆర్చ్‌ను పునరుద్ధరించాలని పలువురు కోరుతున్నారు.



సగం విరిగిన ముఖద్వారం

నౌకాదళం పైలట్ల శిక్షణ పూర్తి

సింధియా, న్యూస్‌టుడే : భారత నౌకాదళానికి చెందిన పైలట్ల శిక్షణ పూర్తయిన సందర్భంగా అరక్కోణంలో 'ఐఎన్ఎస్ రజాలి' వద్ద ముగింపు వేడుకలు నిర్వహించినట్లు బుధవారం ఈస్టర్న్ నేవల్ కమాండ్ వర్గాలు తెలిపాయి. ఈ వేడుకల్లో ఈఎన్‌సీ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా పాల్గొన్నారన్నారు. పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఈఎన్‌సీ చీఫ్ పైలట్ల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారన్నారు. అనంతరం ట్రైనింగ్‌లో ప్రతిభ చూపిన వారికి రోలింగ్ ట్రోఫీని అందించారు. వేడుకల్లో రజాలి అధికారులు, పలువురు పైలట్లు పాల్గొన్నారు.

గౌరవ వందనం స్వీకరిస్తున్న వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే : **సమస్య :** కూర్మన్నపాలెం రాజీవ్‌నగర్ సత్య సాయి టెంపుల్ రోడ్డులో 6బీ-3-3 వీధిదీపం వెలగడం లేదు. ఈ దారిలో అక్కడక్కడ దీపాలు వెలుగుతున్నాయి. పెదగంట్యాడ సత్య నారాయణపురంలోనూ ఇదే పరిస్థితి. –దేవాడ పోతురాజు, కూర్మన్నపాలెం, అప్పలనాయుడు, పెదగంట్యాడ **సమాధానం :** సిబ్బందితో దీపాలను పునరుద్ధరిస్తాం. –శివ, వీధి దీపాల నిర్వాహకుడు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 52వ వార్డు పాతకరాసలో ఇంటింటా చెత్తతరలింపులో నిర్లక్ష్యం వహిస్తున్నారు. – అనంతరావు, పాతకరాస, ✔: ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడతాం. – మూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, ?: జీవీఎంసీ 89వ వార్డు చంద్రనగర్ ప్రధాన రహదారిలో వీధిదీపాల నిర్వహణ అధ్వానంగా ఉంది. – శ్రీలక్ష్మి, చంద్రనగర్ ✔: దీపాల మరమ్మతులు చేపడతాం. – గోవిందరావు, వీధిదీపాల నిర్వాహకులు

హమ్మయ్య! మురుగు పారింది

స్పందనకు వందనం

శ్రీనగర్(గాజువాక), న్యూస్‌టుడే : మూసుకుపోయిన గాజువాక శివార్లలోని డ్రైనేజీలకు మంచి రోజులు వచ్చాయి. బుధవారం 'ఈనాడు'లో 'మురుగు సమస్య నుంచి విముక్తెప్పుడో..?' శీర్షికన వార్త వచ్చిన సంగతి తెలిసిందే. స్పందించిన జోన్-6 ప్రజారోగ్య విభాగం సిబ్బంది గ్యాంగ్ వర్కు పేరుతో పూడిక, మట్టితో నిండిన కాలువలను పునరుద్ధరించారు.

ఆరోగ్యం.. అవగాహన.. విద్యాబోధన..!

సర్కారు బడి.. సరికొత్త ఒరవడి!!

నడుపూరు హైస్కూల్లో అవగాహన బోర్డులు

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే : విద్యా బోధనలో సరికొత్త మార్పులు తీసుకువస్తూ నడుపూరు, గాజువాక, యారాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో నూతన ఒరవడి దిశగా ఉపాధ్యాయులు అడుగులు వేస్తున్నారు. తరగతి గదిలో ఎంతసేపూ పాఠాలు బట్టీ పట్టించడం, నోట్సు రాయించడంతో సరి పెట్టుకోకుండా బాలలకు సులువుగా, ఆహ్లాదకర వాతావరణంలో పాఠ్యాంశాలు తలకెక్కేలా వివిధ ప్రయోగాలు చేస్తున్నారు. నడుపూరు హైస్కూల్లో బాలబాలికల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ పోషకాహార ప్రాధాన్యం, రక్తహీనతకు కారణాలు, ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిత్వ వికాసం, జీవన విధానాన్ని తెలియజేసే బోర్డులను ఆరుబయట పెట్టి ఆడుతూ, పాడుతూ పిల్లలు వాటిని చదువుకుంటూ ఉండేలా ఏర్పాట్లు చేశారు. పాఠశాల హెచ్ఎం రాచకొండ శ్రీనివాస్ ముందు చూపుతో ఈ విధానం చేపట్టడంతో ఇటీవల పీటీఎంలో తల్లిదండ్రుల ప్రశంసలు అందుకున్నారు.

★ అలాగే గాజువాక హైస్కూల్లోనూ విద్యార్థులకు దేశ, జాతి నేతల జీవిత విశేషాల చిత్రాలు, చార్టుబోర్డులు, జీవిత చరిత్ర కథలను ప్రచారం చేస్తూ అవగాహన కలిగిస్తున్నారు. డ్రిల్ పిరియడ్‌లో తరగతుల నుంచి ఆరుబయటకు వచ్చే బాలలు ఈ ప్రచార బోర్డులను చదువుకుని తమను తాము తీర్చిదిద్దుకుంటున్నారు.

★ గంగవరం, యారాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లోనూ విద్యార్థులు వివిధ బోధనా కృత్యాలు తయారుచేసి ప్రత్యేక స్టాళ్లను ప్రదర్శించి తమ ప్రతిభను చాటిచెబుతున్నారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులు రూపొందించిన విద్య, వైజ్ఞానిక అంశాలను అందరికీ అర్థమయ్యేలా ప్రత్యేక ప్రదర్శనగా ఉంచారు. కౌమార దశ బాలికలకు ఆరోగ్య జాగ్రత్తలను తెలియ జేసే బోర్డులు పెట్టారు. వీటిని చూసిన తల్లిదండ్రులు పాఠశాలల యాజమాన్యాలను అభినందిస్తున్నారు.

గంగవరం హైస్కూల్లో వైజ్ఞానిక ప్రదర్శన

హడావుడి పనులు.. ఒకటే దిగులు..!

ఫోకస్

గాజువాక, న్యూస్‌టుడే : విద్యుత్తు తీగల పనుల పేరుతో బీసీరోడ్డులో ఎక్కడికక్కడ గోతులు తవ్వేయగా ప్రజల నుంచి పదేపదే విమర్శలు రావడంతో హడావుడిగా పనులు పూర్తిచేసి మట్టితో గోతులు కప్పేశారు. వికాస్‌నగర్ నుంచి కేవెల్‌రావు నగర్ వరకూ దారి పక్కన మట్టిదిబ్బలు, రాళ్ల గుట్టలు వేసి చేతులు దులిపేసుకోవడంతో నివాసితులు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. గుట్టలను దాటుకుని ఇళ్లలోకి రావాల్సి వస్తోందని, ఇబ్బందులు తీర్చాలని వీరంతా విద్యుత్తు అధికారులను కోరుతున్నారు.

అందరి సహకారంతో అభివృద్ధి

బీసీ రోడ్డు(పెదగంట్యాడ), న్యూస్‌టుడే: అందరి సహకారంతో 65వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దనున్నట్లు వార్డు కార్పొరేటర్ బొడ్డ నర్సింహపాత్రుడు అన్నారు. బుధవారం కేవెల్‌రావునగర్‌లో హనుమాన్ టవర్స్ నివాసిత సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నర్సింహపాత్రుడు మాట్లాడుతూ.. వార్డులో రూ. 8 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా నివాసితులు కార్పొరేటర్‌ను ఘనంగా సత్కరించారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : ఇంటి నుంచి బయటకు వెళ్లిన తన భర్త తిరిగిరాలేదని న్యూపోర్టు పోలీసులకు బుధవారం భార్య ఫిర్యాదు చేసింది. సీఐ కామేశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెదగంట్యాడ అశోక్‌నగర్‌కు చెందిన కె.అరుణ్‌కుమార్ స్థానికంగా ప్రైవేటు పనులు చేస్తుంటారు. మంగళవారం ఇంటి వద్ద సెల్‌ఫోన్, బైక్ వదిలేసి వెళ్లి ఇప్పటికీ తిరిగిరాలేదని భార్య అమల ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.

నేటి నుంచి సుపరిపాలన బస్సుయాత్ర

పాతకర్నవానిపాలెం(గాజువాక), న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నేతృత్వంలో ఈనెల 11 నుంచి 25 వరకూ జరగనున్న అటల్ మోదీ సుపరిపాలన బస్సు యాత్ర విజయవంతం చేయాలని భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. యాత్ర ధర్మవరంలో ప్రారంభమై అమరావతితో ముగుస్తుందన్నారు. పారిశ్రామిక ప్రాంత ప్రజలంతా సన్నద్ధం కావాలని కోరారు. ఈ మేరకు వాడవాడలా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆధార్ కేంద్రం ప్రారంభం

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి కూడలిలో నూతనంగా ఆధార్ కేంద్రం ఏర్పాటైంది. బుధవారం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధార్ సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి, కేంద్రం నిర్వాహకుడు డి.ప్రసాద్, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

పురస్కారం అందుకుంటున్న దిలీప్‌కుమార్

గాజువాక, న్యూస్‌టుడే : ఔరంగాబాద్‌లో బుధవారం నిర్వహించిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ 10వ వార్షికోత్సవంలో గాజువాకకు చెందిన సామాజిక సేవా కార్యకర్త బి.దిలీప్‌కుమార్‌కు ప్రైడ్ ఆఫ్ భారత్ అవార్డు వరించింది. హ్యూమన్ రైట్స్ సంస్థ నేషనల్ వైస్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్న దిలీప్‌కుమార్ సమాజసేవ, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో దశాబ్దకాలంగా అందించిన సేవలకు గాను ఈ అవార్డు అందించినట్లు సంస్థ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ జాతీయ అధ్యక్షుడు ఎంఆర్ అన్సారీ, ప్రోగ్రాం ఛైర్మన్ నిర్దేశ్ సాహూ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

ముగిసిన భజన యజ్ఞం పోటీలు

చినగంట్యాడ (గాజువాక), న్యూస్‌టుడే: త్రిశక్తి భజన మండలి, భజరంగీ భజన మండలి, హిందూధర్మ ప్రచార మండలి ఆధ్వర్యంలో చినగంట్యాడ త్రిశక్తి ఆలయ ప్రాంగణంలో గత 9 రోజులుగా నిర్వహిస్తున్న భజన యజ్ఞం పోటీలు బుధవారం రాత్రితో ముగిశాయి. భజన పోటీల్లో తొలి మూడు స్థానాలను సాయిదుర్గ భజన మండలి(శ్రీనగర్), సప్తస్వర భక్తి గీతాంజలి(అగనంపూడి), మురళీకృష్ణ భక్తి గీతాంజలి(గాజువాక)లకు దక్కాయి. అలాగే చిన్నారుల భగవద్గీత పోటీలు, బాలల కోలాట పోటీలు, నృత్య పోటీల విజేతలకు అతిథులు, నిర్వాహకులు బహుమతులు అందజేశారు. భజనయజ్ఞం నిర్వాహకులు బి.రాజారావు, అమ్మాజీ తదితరులు జ్ఞాపికలు, సర్టిఫికెట్లను అందజేశారు.

చిన్నారుల కోలాట ప్రదర్శన

సామాజిక సేవలతో గుర్తింపు: సీపీ

గాజువాక, న్యూస్‌టుడే: స్వచ్ఛంద సంస్థలు సామాజిక సేవల ద్వారా గుర్తింపు తెచ్చుకోవాలని నగర సీపీ శంఖబ్రత బాగ్చీ అన్నారు. గాజువాక క్లబ్‌లో బుధవారం సమాజ్ వికాస్ సంస్థ దశమ వార్షికోత్సవం, అవినీతి వ్యతిరేక దినం పురస్కరించుకుని ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గాజువాక క్లబ్, లయన్స్ క్లబ్, వాయిస్ ఆఫ్ గాజువాక సంస్థల సౌజన్యంతో జరిగిన కార్యక్రమంలో సీపీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. యువత, సామాజిక సేవా కార్యకర్తలు అవినీతికి వ్యతిరేక పోరులో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజ్ వికాస్ అధ్యక్షుడు టి.వి. నాగేశ్వరరావు, సౌత్ ఏసీపీ శ్రీనివాసరావు, కస్టమ్స్ జగదీష్ ప్రసాద్, సంస్థల ప్రతినిధులు చిక్కా సత్యనారాయణ, సున్న శ్రీనివాస్, బందరు సత్యారావు, పరశురామ్ తదితరులు మాట్లాడారు. అనంతరం ఉత్తమ సేవలందించిన పలువురు ఉద్యోగులను ఘనంగా సత్కరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

నేలవాలినా.. మళ్లీ చిగురించే..

నేటి చిత్రం

సింధియా, న్యూస్‌టుడే: జీవీఎంసీ 60వ వార్డు జవహర్‌నగర్ శివారు పాత సామాజిక భవనం వద్ద ఉన్న పెద్ద చెట్టు ఇటీవలి మొంథా తుపానుకి వేళ్లతో సహా పడిపోయింది. తర్వాత పూర్తిగా ఎండిపోయింది. అయితే నేలవాలిన చెట్టు మళ్లీ చిగురిస్తోంది. అటు వెళ్లేవారి దృష్టిని ఆకర్షిస్తోంది.

గోపాలపట్నంలో సినిమాలు

శ్రీనరసింహ : ఆంధ్రకింగ్ తాలూకా

ఎస్టీబీఎల్‌లో: స్క్రీన్-1: రోడ్డు టు రివేంజ్

స్క్రీన్-2: 12ఏ రైల్వే కాలనీ

స్క్రీన్-3: రాజు వెడ్స్ రాంబాయి

స్క్రీన్-4: ప్రేమంటే

వార్డులో అభివృద్ధి పరుగుపెడుతోంది : ఎమ్మెల్యే పల్లా

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 87వ వార్డులో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కణితి కాళింగవీధివద్ద వడ్లపూడి ప్రధాన రహదారి, ఫుట్‌పాత్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని వడ్లపూడి ప్రధాన రహదారికి సుమారు రూ.7 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఫుట్‌పాత్, రహదారి కూడా నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్‌లు బొండా జగన్, మొల్లి ముత్యాలునాయుడు, కూటమి నాయకులు రాజన్‌రాజు, విజయరామరాజు, బొండా ఎల్లాజీరావు, వి.రామ్మోహన్‌కుమార్, శ్రీనివాసవర్మ, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

సభలో 'ఉక్కు' ప్రస్తావన..: ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రసంగిస్తుండగా ఉక్కు కర్మాగారంలో కార్మికుల తొలగింపు, నిర్వాసితుల ఉపాధి అవకాశాలపై పలువురు మహిళలు ప్రశ్నించడంతో ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు. ఉక్కు కర్మాగారం పునర్జీవానికి సుమారు రూ.15వేల కోట్లు ఆర్థిక సాయం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. పరిశ్రమ మూత పడకుండా ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాటు పడుతున్నాయని తెలిపారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, కార్పొరేటర్ జగన్

పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలో ఆస్తి పన్ను వసూళ్లపై దృష్టి సారించాలని కమిషనర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నులు వెంటనే వసూలు చేయాలన్నారు.

★ ప్రజల సౌకర్యార్థం అదనంగా సౌకర్యం కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ అంశంపై క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలన్నారు. సమావేశంలో రెవెన్యూ ఉప కమిషనర్ సత్తారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత చిన్నారికి సాయహస్తం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : గాజువాకకు చెందిన జి.గంగులనాయుడు, హేమ దంపతుల ఏడాది చిన్నారి లివర్ సమస్యతో ఇబ్బందులు పడుతుండగా.. ఆర్క ఫౌండేషన్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు వైద్యఖర్చుల నిమిత్తం రూ.40 వేలు ఆర్థిక సాయం చేశారు. పెదగంట్యాడలో డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి చేతుల మీదుగా చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ట్రస్ట్ ప్రతినిధులు టి.సత్యనారాయణ, కె.జగదీశ్, ఆనందరెడ్డి, యశ్వంత్‌లు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, తదితరులు

'అల్లూరి' పార్కులో వెలుగు జిలుగులు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : గాజువాక 76వ వార్డు హౌసింగ్‌బోర్డుకాలనీలో జీవీఎంసీ నిధుల నుంచి సుమారు రూ.11 కోట్లతో నిర్మించిన అల్లూరి సీతారామరాజు ఉద్యానవనం ప్రారంభానికి చురుగ్గా సన్నాహాలు జరుగుతున్నాయి. రెండు రోజుల క్రితం 7 అడుగుల ఎత్తయిన 300 కిలోల బరువుగల అల్లూరి కాంస్య విగ్రహాన్ని ఫౌంటెయిన్ పార్కులో ఏర్పాటు చేయగా.. బుధవారం ఎల్ఈడీ దీపాల వెలుగుల్లో పార్కు అందాలు ఆకట్టుకున్నాయి. సుమారు 400లకు పైగా దీపాలను అమర్చారు. ట్రయల్ రన్ వేసి ఉద్యానవన విభాగం అధికారులు పరిశీలించారు. ముఖద్వారం వద్ద హైమాస్ట్ దీపాలు వేయాల్సి ఉంది. ఈనెలాఖరులోగా ప్రారంభించే యోచనలో ఉన్నారు.

పార్కులో విద్యుత్తు వెలుగులు

బాల్య వివాహాలు అరికట్టాలి

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న సీడీపీవో నీలవేణి, సూపర్‌వైజర్ రుక్సానా బేగం

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : బాల్య వివాహాలను అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అంగన్‌వాడీ సీడీపీవో డి.నీలవేణి అన్నారు. బుధవారం ఫకీరుతక్యా అంగన్‌వాడీ కేంద్రంలో 'బాల్ వివాహ్ ముక్త్ భారత్', 'బేటీ బచావో... బేటీ పడావో' కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమన్నారు. బాల్య వివాహాల వల్ల అనారోగ్య సమస్యలు వెంటాడుతాయన్నారు. కార్యక్రమంలో పెందుర్తి సెక్టార్ సూపర్‌వైజర్ రుక్సానా బేగం, ఎంపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గెడ్డలో పూడికతీత

ఈనాడు కథనానికి స్పందన

న్యూస్‌టుడే, సింధియా: పారిశ్రామిక ప్రాంతం సెయింట్ ఆన్స్ కాలేజీ ప్రహరీ చెంత ఉన్న గెడ్డలో బుధవారం వార్డు శానిటరీ విభాగం సిబ్బంది పూడిక తొలగించారు. కొన్ని రోజులుగా పూడిక తీయక పెద్దఎత్తున గెడ్డలో వ్యర్థాలు పేరుకుపోయాయి. మురుగు పారుదలకు తీవ్ర ఆటకం కలిగి మురుగు కూపంగా మారింది. ఈ సమస్యపై బుధవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. ఉదయం వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సతీష్ పర్యవేక్షణలో గెడ్డ మొత్తం శుభ్రం చేశారు. స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ తప్పనిసరి

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని లీ ఫార్మా డైరెక్టర్ లీలారాణి అన్నారు. జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలోని శ్రీ సాయి శార్వాణి పాఠశాల ఆవరణలో లీ ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో పాఠశాల సహకారంతో ఉచిత వైద్య శిబిరం జరిగింది. గ్రామంలోని ప్రజలకు, పిల్లలకు ఉచితంగా పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు నాయకులు సంద్రాన నూకరాజు, వైద్యులు రాధిక కిరణ్, మాధురి, సరోజిని, పాఠశాల డైరెక్టర్ బి.చంద్రమౌళి, ప్రిన్సిపల్ భార్గవి, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు, నాయకులు, రోగులు

ముందు వాహనాలు... వెనుక గోతులు

దర్పణం

సింధియా (నెహ్రూనగర్), న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతంలో ప్రయాణికుల వెతలు అన్నీఇన్నీ కావు. కోరమాండల్ బస్ స్టాప్ వద్ద సింధియావైపు వెళ్లే ప్రయాణికులు రోజుల తరబడి నరకయాతన చవిచూస్తున్నారు. బుధవారం ఉదయం 8 నుంచి 9 గంటల మధ్య పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. బస్‌లు, ఆటోల కోసం కొంచెం ముందు నిలబడాలంటే వాహనాల ఢీకొంటాయని భయపడుతున్నారు. అలాగే కొద్దిగా వెనక్కి ఒక అడుగు వేస్తే తవ్విన గోతిలో పడే అవకాశం ఉంది. కనీసం బస్‌స్టాప్‌ల వద్దయినా అత్యవసర పనులుగా పూర్తి చేయాలని కోరుతున్నారు.

కోరమాండల్ బస్‌స్టాప్ వద్ద పరిస్థితి..

జ్ఞాపకశక్తితో ఉన్నత శిఖరాలకు

శ్రీనగర్(గాజువాక), న్యూస్‌టుడే: విద్యార్థులు జ్ఞాపకశక్తిని వృద్ధి చేసుకోవడం ద్వారా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పద్మజా హాస్పిటల్ ఎండీ డాక్టర్ జి.సింహాచలం, దంత వైద్య నిపుణులు డాక్టర్ టి.ప్రసాదరావు పిలుపునిచ్చారు. బుధవారం శ్రీనగర్ యాపిల్ ఐ పాఠశాలలో నిర్వహించిన జ్ఞాపకశక్తి పోటీల విజేతలకు రూ.1.04 లక్షల నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. శ్రీకృష్ణ అకాడమీ కరస్పాండెంట్ తలశిల బలరామకృష్ణ, ప్రిన్సిపల్ జైశ్రీ శర్మ, వైస్ ప్రిన్సిపల్ ఎస్.భారతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెక్కులు అందుకున్న విజేతలతో కరస్పాండెంట్ బలరామకృష్ణ, డాక్టర్ సింహాచలం, డాక్టర్ ప్రసాదరావు, తదితరులు

తీర ప్రాంత పరిరక్షణ.. అందరి బాధ్యత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : తీర ప్రాంత పరిరక్షణ అందరి బాధ్యత అని ఐఎఫ్‌సీ (ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్) డైరెక్టర్ **ఇ.వెంకటరెడ్డి** అన్నారు. బుధవారం హోటల్ గ్రీన్‌పార్క్‌లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ బయోడైవర్సిటీ ఆధ్వర్యంలో 'మడ అడవులు, తీర ప్రాంత పర్యావరణ వ్యవస్థల పునరుద్ధరణ, నిర్వహణ'పై ప్రాంతీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటరెడ్డి.. తీరప్రాంత వ్యవస్థల ప్రాధాన్యం వివరించారు. ఏయూ విశ్రాంత ఆచార్యులు ఎండీ.వజీర్ పలు అంశాలపై మాట్లాడారు. సమావేశంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లు రాజేశ్‌శర్మ, కాంచన్‌దేవి తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రణాళిక

గోపాలపట్నం(ఆర్.ఆర్.వి.పురం), న్యూస్‌టుడే : పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా కార్యాచరణ చేయాలని జిల్లా గురుకుల పాఠశాలల సమన్వయ అధికారిణి జి.గ్రేస్ అన్నారు. జీవీఎంసీ 92వ వార్డు మేహాద్రిగెడ్డ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో పది, ఇంటర్ తరగతుల విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రిన్సిపల్ ఎ.మృదులప్రియదర్శిని, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా గురుకుల పాఠశాలల సమన్వయ అధికారిణి జి.గ్రేస్

జైల్లో స్నేహం.. చోరీలకు పథకం

బూర్జ కేసులో నిందితుల అరెస్టు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: బూర్జ ప్రధాన వీధిలో నివాసం ఉంటున్న చెన్నూరు రమేష్ ఇంట్లో ఈ నెల 1న రాత్రి చోరీకి పాల్పడిన నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శ్రీకాకుళం డీఎస్పీ వివేకానంద ఆయన కార్యాలయంలో బుధవారం విలేకరులకు తెలిపారు. 'బాధితుడి నుంచి ఫిర్యాదు అందగానే ఆమదాలవలస సీఐ సత్యనారాయణ, బూర్జ ఎస్సై ఎం.ప్రవల్లిక ప్రత్యేక బృందాలతో పలు ప్రాంతాల్లో క్లూస్ టీం సాయంతో గాలించారు. విశాఖపట్నం జిల్లా గాజువాకకు చెందిన ఉంద్ర నాగరాజును గుర్తించి వివరాలు రాబట్టారు. మరో నలుగురికి భాగస్వామ్యం ఉందని చెప్పాడు. బూర్జ గ్రామానికి చెందిన మాటూరు శ్రీను జైలులో పాత పరిచయాలను ఉపయోగించుకుని గాజువాకకు చెందిన చాపల ఆనంద్, ఉండ్రు నాగరాజు, మద్దిల చంటిబాబు, శుభం మిశ్రాలతో కలిసి చోరీకు పథకం వేశాడు. పలు కేసుల్లో నిందితులైన వీరంతా వివిధ ప్రాంతాల నుంచి గాజువాక చేరి స్థిరపడ్డారు. బూర్జలో రమేష్ ఇంటి తాళాన్ని గునపంతో పగలగొట్టి బంగారం, వెండి వస్తువులు, నగదు కాజేశారు. అరెస్టు సమయంలో నిందితుల నుంచి సుమారు రూ.27.30 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, రూ.1.41 లక్షల విలువైన వెండి వస్తువులు, రూ.83,700 నగదు స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు పోలీసు స్టేషన్లలో నాగరాజుపై 21, చాపల ఆనంద్‌పై 21, శ్రీను, చంటిబాబు, మిశ్రాలపై రెండేసి కేసులు నమోదయ్యాయి. తాళం వేసి ఉన్న ఇళ్లలో కాజేసిన సొత్తును పంచుకుని జల్సా చేస్తుంటారు.

అమరావతి నిర్మాణానికి రూ.2 లక్షల సాయం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: అమరావతిలో రాజధాని నిర్మాణానికి ఆటోనగర్‌కు చెందిన బీహెచ్‌పీవీ విశ్రాంత ఉద్యోగి గోగినేని శివరామకృష్ణయ్య, శ్యామల దంపతులు రూ.2లక్షలు విరాళంగా ఇచ్చారు. బుధవారం గాజువాకలోని తెదేపా కార్యాలయంలో రాష్ట్ర తెదేపా అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు శివరామకృష్ణయ్య దంపతులు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, పారిశ్రామికవేత్త అట్లూరి రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకి రూ.2 లక్షల చెక్కు అందజేస్తున్న శివరామకృష్ణయ్య దంపతులు

త్వరితగతిన గృహ నిర్మాణ పనులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పేదల గృహ నిర్మాణ పనులను వేగవంతం చేసి, లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో గృహనిర్మాణశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఏడాది మార్చి నెలాఖరు నాటికి నిర్మాణ పనులు పూర్తి చేయాల్సి నేపథ్యంలో, ఇప్పటి నుంచే రోజుకు 200 చొప్పున ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు.

15వ వర్ధంతి

అందరి హృదయాలలో చెరగని ముద్రవేసిన మీరు మా నుండి దూరమై 15 సం॥లు గడిచినను మీ మధుర స్మృతులు, జ్ఞాపకాలు మాలోనే ఉన్నాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారుడు : కోనాడ శ్రీనివాసరావు
కోడలు : కోనాడ నాగమణి
మనుమడు : కోనాడ పూర్ణచంద్
మనుమరాళ్ళు : బొడ్డు నవ్యశ్రీ - పవన్

కీ॥శే॥ కోనాడ తాతారావు గారు
భార్య: పోలమ్మ (లేటు)
Sr. Foreman (AVN)
Indian Oil Corporation
జననం: 15-05-1951 మరణం: 11-12-2010

కుటుంబ సభ్యులు & బంధుమిత్రులు
డ్రైవర్స్ కోలని, పాతగాజువాక

(c) eenadu

రాళ్లు మనవే.. మొక్కలే ఎడారివి

విజయనగరం నగరపాలిక పరిధిలోని రాక్ గార్డెన్‌లో బండలపై నిర్మాణం

విజయనగరం.. రాజులకే కాదు.. రాళ్లకూ పేరొందింది. అదేంటని అనుకుంటున్నారా.. ఇక్కడి రాక్ గార్డెన్‌తో ఆ గుర్తింపు దక్కింది. సహజ సిద్ధంగా ఏర్పడిన రాళ్ల పార్కు నగరంలో ఎంతో ప్రత్యేకం. దీనికి రాణి అప్పలకొండయాంబ అని పేరు పెట్టారు. గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో 2016-17లో రూ.1.68 కోట్ల నిధులతో సుందరీకరించారు. రాజస్థాన్, కోల్‌కతా, బెంగళూరు, కడియం తదితర ప్రాంతాల నుంచి 200 రకాల ఎడారి మొక్కలను తీసుకొచ్చారు. అవన్నీ రాళ్లు, కంకర, ఇసుక నేలల్లో పెరిగేవే. నీరు తక్కువగా తీసుకుంటాయి. 2019 నుంచి సందర్శకుల సంఖ్య పెరిగింది. ప్రస్తుతం నిత్యం కనిపిస్తున్నారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

అమ్మభాషకు అందలం.. అందుకే ఈ అవధానం

'దేశ భాషలందు తెలుగు లెస్స' అన్నారు విజయనగరం రాజు శ్రీకృష్ణదేవరాయులు. భాష గొప్పదనం, దాని మాధుర్యం అంత గొప్పదని తన ఆముక్తమాల్యద కావ్యంలో పేర్కొన్నారు. అంతటి మాతృభాష రాను రానూ దూరమవుతోంది. దీంతో నాటి వెలుగును తెచ్చేందుకు పూనుకొన్నారు ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు అష్టావధానులు. నేరుగా పాఠశాలలకు వెళ్లి పిల్లలకు పాఠాలు చెబుతున్నారు. అమ్మ భాష మాధుర్యాన్ని అందిస్తున్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

అష్టావధానంలో పాల్గొన్న పండితులు

అష్టావధానుల వినూత్న ప్రయత్నం | పిల్లలకు తెలుగు పాఠాలు

ఏం చేస్తున్నారంటే..

విజయనగరానికి చెందిన పలువురు అష్టావధానులు ప్రతి నెలా పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సంగీతం, సాహిత్య, పఠనం, రచనలపై అవగాహన కల్పిస్తున్నారు. పరీక్షలను ఎదుర్కోవడం, ఎలాంటి ప్రశ్న ఇచ్చినా సులువుగా జవాబు రాయగలగడం, ప్రశ్నలను తయారు చేయడం, పద్యాలను సులువుగా నేర్చుకోవడం.. తదితర అంశాలపై సూచనలు చేస్తున్నారు. ఇప్పటివరకు నగరంలో 40 విద్యాలయాల్లో కార్యక్రమాలు జరిగాయి. పార్వతీపురం, సాలూరు, రాజాంలోనూ ఈ ప్రక్రియలు సాగుతున్నాయి.

సంస్థల సేవలు ఇలా..

- ఉమ్మడి జిల్లాలో గురజాడ సాంస్కృతిక సమాఖ్య, రాజాం రచయితల వేదిక, అభ్యుదయ రచయితల సంఘం, విజయభావన, విజయనగరం రీడ్స్, బాల సాహితీ సంస్థ, సాహితీ ప్రవంతి తదితర సంస్థల ప్రతినిధులు బాలలకు మాతృభాష గురించి వివరిస్తున్నారు.
- పిల్లల్లో వెలుగులు నింపేలా, యువతను దారిలో పెట్టేందుకు ప్రభుత్వం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు సేవలను వినియోగించుకుంటోంది
- మహాభారతం, రామాయణం, విలువలు, తెలుగు గొప్పదనం గురించి చెప్పేందుకు భారతీయ సమాఖ్య ఆధ్వర్యంలో ఇప్పటికే 18 సాంస్కృతిక సంస్థలు కృషి చేస్తున్నాయి.

అవగాహన అవసరం..

'అవధానం అనేది ఏకాగ్రతను కలిగిస్తుంది. తెలుగు భాష ఎంతో గొప్పది. కనుమరుగు కాకుండా ఉండేందుకు పిల్లలకు పాఠాలు చెబుతున్నాం. చాలామందిలో మార్పు వస్తోంది. మాతృభాష వస్తే ఎన్నో విషయాలపై అవగాహన ఏర్పడుతుంది' అని **విజయనగరానికి చెందిన ప్రముఖ అష్టావధాని కట్టమూరి చంద్రశేఖరమ్** అన్నారు. నైతిక విలువలతో ముందుకెళ్లాలనే భావనతో సేవలు అందిస్తున్నట్లు **సాహితీవేత్త ఎ.గోపాలరావు** పేర్కొన్నారు.

ఆన్‌లైన్ ద్వారా..

ఈ చిన్నారుల పేర్లు విరాద్య కోమల్, ఎల్.హస్విత కోమల్. నగరంలో ఒకరు యూకేజీ, మరొకరు మూడో తరగతి చదువుతున్నారు. భగవద్గీతలో అన్ని శ్లోకాలను సులువుగా చెప్పగలరు. తెలుగు, సంస్కృతంపై పట్టు సాధించారు. ఇటీవల చిన్మయ మిషన్ నిర్వహించిన శ్లోక పోటీల్లో ప్రతిభ చూపారు. ఆన్‌లైన్‌లో అష్టావధానం నేర్చుకుంటున్నామని, ఎక్కడ కార్యక్రమాలైనా వెళ్తుంటామని ఈ చిన్నారులు చెబుతున్నారు.

విరాద్య కోమల్

హస్విత కోమల్

ఈ అవస్థలకు ఇక సెలవు!!

– న్యూస్‌టుడే, గజపతినగరం

గజపతినగరం మండలం మర్రివలస సమీపంలోని చంపావతి నదిపై వంతెన నిర్మాణానికి ఎట్టకేలకు అనుమతి దక్కింది. పనులు చేపట్టేందుకు రూ.6.50 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చినట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రకటించారు. దీంతో సమీప ప్రాంతాలవారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చంపావతినదిపై వేసిన తాటిదుంగ మీదుగా నడుస్తున్న స్థానికులు

వెంటాడిన 'ఈనాడు'..

మర్రివలసతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఉంటున్న వేల మంది రాకపోకలు సాగించేందుకు ఈ నది దాటాల్సిన పరిస్థితి. ఏటా వర్షాల సమయంలో ప్రవాహం పెరుగుతుండడంతో రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో జన జీవనం స్తంభిస్తోంది. కళాశాలలు, పాఠశాలలకు వెళ్లేందుకు విద్యార్థులు ముప్పుతిప్పలు పడుతున్నారు. ప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. వారి కష్టాలను 'ఈనాడు' కథనాల రూపంలో అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లింది. మార్చి 20న 'వారధులన్నారు.. వేదన మిగిల్చారు', జులై 18న 'వంతెన... ఎన్నాళ్లయినా ఇంతేనా?', అక్టోబరు 23న 'నడుములోతు యాతన.. నడిచి వెళ్లలేక వేదన', నవంబరు 1న 'అడుగు జారితే ప్రమాదం' తదితర శీర్షికల పేరిట కథనాలు వచ్చాయి. దీంతో అధికారులు స్పందించారు.

ఈనాడు కథనానికి స్పందన

త్వరితగతిన పనులు..

గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో 2017లో వారధి నిర్మాణానికి రూ.5.10 కోట్లు మంజూరయ్యాయి. వైకాపా రాకతో పనులన్నీ ఆగిపోయాయి. దీంతో ఇబ్బందులు తీవ్రమయ్యాయి. స్థానికుల ఆందోళనలు మిన్నంటాయి. దీంతో ఎట్టకేలకు కదలిక వచ్చింది. త్వరితగతిన పనులు జరిగేలా చూస్తామని మంత్రి కొండపల్లి తెలిపారు. ఇప్పటికే ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడామన్నారు.

ఆయుధ డిపోకు 1,796 ఎకరాలు

ఈనాడు, విజయనగరం: బాడంగిలో నావికాదళ ఆయుధ డిపో సహా ఎయిర్ స్ట్రిప్(చిన్న విమానాశ్రయం) నిర్మాణానికి 1,796 ఎకరాలు అవసరమని అధికారులు గుర్తించారు. సేకరణకు రూ.492 కోట్లు కావాలని ప్రాథమికంగా లెక్కతేల్చారు. యుద్ధ అవసరాలు, సరకుల రవాణాకు కొన్నేళ్ల క్రితమే ఇక్కడ ఎయిర్ స్ట్రిప్ నిర్మించారు. అప్పట్లో 227 ఎకరాల్లో చిన్న రన్‌వే, ఏటీసీ, బంకర్లు ఏర్పాటు చేశారు. ప్రస్తుత అవసరాల దృష్ట్యా వాటన్నింటినీ పునరుద్ధరించాలని భావిస్తున్నారు. ఫైటర్ ఫైలట్ ఫ్లీట్ సహా ఆయుధ నిల్వ కేంద్రంగా తీర్చిదిద్దాలని యోచిస్తున్నారు.

కాసులిస్తే ప్రక్రియ మొదలు..

నావికా దళానికి చెందిన 227 ఎకరాలు బాడంగి, కోడూరు, పూడివలస, ముగడ గ్రామాల పరిధిలో ఉన్నాయి. మిగిలిన భూములను ముగడ, మల్లంపేట, పూడివలస, రామచంద్రపురం, కోడూరులో సేకరించాల్సి ఉంది. ప్రస్తుత ప్రభుత్వ భూమి 411.64 ఎకరాలు. మిగిలిన 1384.43 ఎకరాలకు నష్టపరిహారం చెల్లించి, యజమానుల నుంచి తీసుకోవాల్సి ఉంది. ఈమేరకు రూ.492 కోట్లు డిపాజిట్ చేయాలని ఆయుధ డిపో చీఫ్ జనరల్ మేనేజరుకు జిల్లా అధికారులు లేఖ రాశారు. స్పందిస్తే ప్రక్రియ ముందుకు సాగనుంది.

ఉత్తిపోతల పథకాలు

– న్యూస్‌టుడే, బొబ్బిలి, రామభద్రపురం

మెట్టభూముల రైతుల కష్టాలు తీర్చేందుకు గతంలో ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాలు సక్రమంగా పనిచేయడం లేదు. ఏళ్ల తరబడి మరమ్మతులకు గురై ఉన్నా.. పట్టించుకునే నాథుడే కరవయ్యారు. వైకాపా హయాంలో కనీసం కన్నెత్తి చూడలేదు. కూటమి ప్రభుత్వంలో కదలిక వచ్చినా జాప్యం జరుగుతోంది.

ఉన్నవి 20.. పనిచేస్తున్నవి 2

రామభద్రపురం మండలం కొట్టక్కిలో పథకం వద్ద పాడైన బావి, పైపులు

ఇదీ పరిస్థితి..

★ ఎస్‌కోట మండలం వేములాపల్లి పథకం ద్వారా 300 ఎకరాలకు సాగునీరు అందించాలి. కొన్నేళ్లుగా పనిచేయడం లేదు. రైతులు ఫిర్యాదులు చేస్తున్నారు.

★ కొట్టక్కి, పెద్ద వేగావతి నది ఒడ్డున్న పథకం మూడేళ్లుగా పనిచేయడం లేదు. సుమారు 300 ఎకరాల్లో పంటలేసిన రైతులు ఆయిల్ ఇంజిన్లతో నెట్టుకొస్తున్నారు.

గాలికొదిలేసిన వైకాపా..

పథకాలను రైతులే చూసుకోవాలని గత ప్రభుత్వం ప్రతిపాదన తీసుకొచ్చింది. నిర్వహణకయ్యే ఖర్చులో 20 శాతం కర్షకులు భరిస్తే.. మిగతా 80 శాతం అందిస్తామని చెప్పింది. విద్యుత్తు ఛార్జీలు భారంగా మారడంతో అన్నదాతలు వదిలేశారు. తెర్లాం మండలం లోచర్ల, బొబ్బిలి మండలం రాముడువలస వద్ద తోటపల్లి ప్రధాన కాలువపై పథకాలు నిర్మించాలని ప్రతిపాదించారు. అప్పట్లో తెదేపా హయాంలోనే నిధులు మంజూరయ్యాయి. అనంతరం వైకాపా గాలికొదిలేసింది. ఆధునికీకరణకు ప్రతిపాదనలు పంపించామని **ఎత్తిపోతల విభాగం ఏఈ అనురాధ్** తెలిపారు.

★ గజపతినగరం మండలం లింగాలవలసలో మోటార్లు తుప్పుపట్టాయి. 250 ఎకరాలకు సాగునీరు ఇవ్వాల్సి ఉన్నా ఏనాడూ అందలేదు.

★ బాడంగి మండలం వాడాడలో అంతంతమాత్రంగానే పనిచేస్తోంది.

★ మిగిలిన ప్రాంతాల్లో పరిస్థితి మరింత ఘోరం. చాలావరకు మూలకు చేరాయి.

జిల్లాలో ఇలా.. పథకాలు: **20** | మరమ్మతులకు గురైనవి : **18** | ఆధునికీకరణకు కావాల్సిన నిధులు: **రూ.21.05 కోట్లు** | ఆయకట్టు: **5,500 ఎకరాలు**

జాలువారుతూ.. జలకాలాడుతూ

నెల్లిమర్ల, డెంకాడ తదితర మండలాల మీదుగా వెళ్తున్న చంపావతి నది పలు గ్రామాల పరిధిలో ఆహ్లాదాన్ని నింపుతోంది. డెంకాడ మండలం డి.కొల్లాం సమీపంలో ఉన్న ఆనకట్ట వద్ద జల సిరి జాలువారుతోంది. దీంతో సందర్శకులు తరలి వస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రద్దీ కనిపిస్తోంది. యువతీ, యువకులు సెల్ఫీలు తీసుకుని ఆనందంగా గడుపుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లిమర్ల

'టెట్' పరీక్షలు ప్రారంభం

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో టెట్(ఉపాధ్యాయ అర్హత పరీక్ష) పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు లెండి, సీతం, ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాలల్లో నిర్వహించారు. ఉదయం, మధ్యాహ్నం వేళల్లో రెండు సెషన్లుగా నిర్వహించిన పరీక్షకు 1151 మందికిగానూ 1049 మంది హాజరైనట్లు అధికారులు ప్రకటించారు. కేంద్రాలను డీఈవో యు.మాణిక్యం నాయుడు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ పర్యవేక్షించారు.

16న కొత్త కానిస్టేబుళ్లకు నియామకపత్రాలు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: పోలీసుశాఖ చేపట్టిన నియామకాల్లో కానిస్టేబుళ్లుగా ఎంపికైనవారు ఈనెల 15న విజయనగరంలోని పోలీసు కార్యాలయానికి రావాలని ఎస్పీ దామోదర్ కోరారు. ఆ రోజు ఉదయం 5 గంటలకు మరో ఇద్దరి(తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు లేదా దగ్గర బంధువులు)తో కలిసి హాజరు కావాలన్నారు. ఇక్కడి నుంచి విజయవాడ తీసుకెళ్తామని, 16న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖాముఖి నిర్వహించి, నియామక పత్రాలను అందజేస్తారని చెప్పారు. తిరిగి సురక్షితంగా తీసుకొస్తామన్నారు. 22వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభం కానుందని, అభ్యర్థులకు కేటాయించిన పీటీసీ, డీటీల్లో 21న రిపోర్టు చేయాలన్నారు.

విహరిద్దామా.. విహంగంలో!!

– న్యూస్‌టుడే, కోట, కొత్తవలస

విదేశాల్లో రాకపోకలు, దేశంలో పలు అవసరాలకు పాస్‌పోర్టు తప్పనిసరి. గతంలో వీటిని పొందేందుకు కష్టపడాల్సి వచ్చేది. రెండు, మూడు జిల్లాలకో కేంద్రం మాత్రమే అందుబాటులో ఉండేది. దరఖాస్తు చేస్తే ఆరు నెలలకో, ఏడాదికో అందేది. ఇప్పుడా పరిస్థితి మారింది. ప్రతి జిల్లాలోనూ తపాలా శాఖ ప్రధాన కార్యాలయాల్లో సేవలు కొనసాగుతున్నాయి. నెల రోజుల్లోనే ప్రక్రియ పూర్తవుతోంది. తత్కాల్ విభాగంలో నమోదు చేస్తే మరింత వేగంగా అందుకోవచ్చు.

గత రెండేళ్లలో.. జారీ చేసినవి..

సంవత్సరం	పీసీసీ	పాస్‌పోర్టులు
2024- 25	1081	7288
2025- 26 (ఈ ఏడాదిలో ఇప్పటివరకు)	440	4606

అందుబాటులో పాస్‌పోర్టు సేవలు

దరఖాస్తు ఎలాగంటే..

- www.passportindia.gov.in వెబ్‌సైట్‌లో గానీ, పాస్‌పోర్టు సేవా యాప్ ద్వారా ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. సాధారణ, తత్కాల్ విధానాల్లో జారీ చేస్తారు.
- సాధారణమైతే 20 నుంచి 30 రోజుల్లో అందుతుంది. దరఖాస్తు సమయంలో అపాయింట్‌మెంట్ తేదీ, సమయాన్ని ఎంపిక చేసుకునే అవకాశాన్ని కల్పిస్తారు.
- ఒరిజినల్ ధ్రువపత్రాలు, ఒక సెట్ జెరాక్స్ పత్రాలతో కార్యాలయానికి వెళ్లాలి.
- పుట్టిన తేదీ నిర్ధారణకు పదో తరగతి మార్కుల జాబితా తప్పనిసరి. పాన్, ఆధార్, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బీమా పాలసీ ఉంటే ఏదో ఒక బాండు అవసరం
- విశ్రాంత ఉద్యోగులైతే పింఛను పేమెంట్ ఆర్డర్‌ను విధిగా తీసుకెళ్లాలి
- తల్లిదండ్రులకు పాస్‌పోర్టులు ఉంటే.. వాటి జెరాక్స్‌లతో వారి పిల్లలు సైతం సులువుగా పొందొచ్చు. వారికి ఎలాంటి ధ్రువపత్రాలు అవసరం లేదు
- వివాహమైతే మ్యారేజ్ సర్టిఫికెట్ ఇవ్వాలి.

విజయనగరంలోని కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేస్తున్న సిబ్బంది

తప్పులుంటే చిక్కే..

'అన్ని పత్రాల్లో పేర్లు, చిరునామా స్పష్టంగా, సరిగా ఉండాలి. తప్పులుంటే ముందుగానే సరిచేసుకోవాలి. అసలు పత్రాలు వచ్చాక ఏడాది లోపు రెండు సార్లు అపాయింట్‌మెంట్ తీసుకోవచ్చు. రీషెడ్యూల్‌కు ఫీజు తీసుకోరు. అప్పటికీ స్పందించకుంటే తిరస్కరిస్తారు'.

ఈ ప్రాంతాల్లో

తపాలాశాఖ విశాఖ రీజియన్ పరిధిలో విజయనగరంతో పాటు విశాఖ, శ్రీకాకుళం, అరకు, యలమంచిలి, కాకినాడ, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాల్లో కేంద్రాలున్నాయి.

◆ విజయనగరంలో రోజుకు 40 పాస్‌పోర్టులు, 5 పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్లు(పీసీసీ) అందిస్తున్నారు.

ఫీజులు ఇలా..

- సాధారణ వినియోగదారులు రూ.1500 చెల్లించాలి
- మైనర్లు అయితే రూ.1000 కట్టాలి
- సీనియర్ సిటిజన్లకు 10 శాతం రాయితీ ఉంటుంది. వీరికి పునరుద్ధరణ సేవలు ఉచితం
- తత్కాల్ అయితే ఇంకా వేగంగానే పొందవచ్చు. అయితే విశాఖ వెళ్లాల్సి ఉంటుంది. రూ.3500 కట్టాలి

ఎక్కడుంటే అక్కడికే..

- దరఖాస్తు దారులు స్వగ్రామంలో కాకుండా వేరేచోట ఉంటే.. నేరుగా అక్కడికే పంపిస్తారు. ఆ ప్రాంత పోలీసులే విచారణ చేపడతారు. దరఖాస్తు సమయంలోనే చిరునామాను స్పష్టంగా పేర్కొనాలి. సంబంధిత ధ్రువపత్రాలను అందించాలి
- కొన్ని దేశాల్లో పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ అడుగుతారు. పాస్‌పోర్టు కేంద్రం ద్వారానే దీనిని పొందవచ్చు. రూ.500 కడితే సరిపోతుంది
- ఒక్కసారి జారీ అయితే పదేళ్ల వరకు వాడుకోవచ్చు. కాలపరిమితి ముగిశాక వెబ్‌సైట్‌లో అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోవచ్చు. ఏ కేంద్రానికి వెళ్లినా చాలు.

మిల్లర్ల అడ్డదార్లు..!

బీజీలివ్వకుండా ధాన్యం సేకరణ | బొబ్బిలి, దత్తిరాజేరులో ఆరుగురికి నోటీసులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: రైతుల నుంచి మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయాలంటే బ్యాంకు గ్యారెంటీలివ్వాలి. వీటిని అందజేయకుండా కొందరు అడ్డదారిలో ధాన్యాన్ని సేకరిస్తున్నారు. ఈ విషయం అధికారులు గుర్తించడంతో వారిపై చర్యలు చేపట్టారు. జిల్లాలో ఇప్పటికే చీపురుపల్లిలో ఒక మిల్లును డీ ట్యాగ్ చేశారు. అంటే సదరు యాజమాన్యం ఇక నుంచి పంటను కొనుగోలు చేయకూడదు. మరోవైపు బొబ్బిలి, దత్తిరాజేరులో ఆరుగురు యజమానులకు నోటీసులు జారీ చేశారు. వారిచ్చే వివరణ ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

దత్తిరాజేరులో మిల్లును తనిఖీ చేస్తున్న జేసీ తదితరులు

లక్ష్యాలకు ఆమడ దూరంలో..

ధాన్యం కొనుగోలుకు మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీ(బీజీ)లిచ్చే విషయంలో జాప్యం జరుగుతోంది. గత సంవత్సరాలతో పోల్చితే ఈ సారి తక్కువ సంఖ్యలో బీజీలొచ్చాయి. ఇప్పటివరకు రూ.172.84 కోట్లు అందింది. గతేడాది ఇదే సమయానికి రూ.220 కోట్లు వచ్చాయి. నిర్దేశించిన లక్ష్యాన్ని బట్టి రూ.300 కోట్లకు చేరాలి. కానీ ఆ దిశగా చర్యల్లేవు. 4 లక్షల మెట్రిక్ టన్నుల పంటను కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటివరకు 17,578 మంది నుంచి రూ.1.08 లక్షల టన్నులు సేకరించారు. దీంతో చాలామంది దళారులకే పంటను ఇచ్చేస్తున్నారు. కొందరు మిల్లర్లు బీజీలు లేకుండా కొనుగోలు చేస్తున్నారు.

అధికంగా తీసుకున్నా..

అన్నదాతల దగ్గర అధికంగా ధాన్యాన్ని తీసుకున్నా మిల్లులు డీ ట్యాగ్ చేయనున్నారు. ఈ మేరకు బుధవారం వర్చువల్ విధానంలో నిర్వహించిన సమావేశంలో జేసీ సేధుమాధవన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సాంకేతిక సహాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. గన్నీ సంచుల సరఫరాపై సూచనలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని **పౌరసరఫరాల సంస్థ జిల్లా ప్రబంధకురాలు శాంతి** హెచ్చరించారు.

మూడేళ్ల బాలికకు స్క్రబ్ టైఫస్

గజపతినగరం, న్యూస్‌టుడే: బొండపల్లి మండలంలోని మరువాడ గ్రామానికి చెందిన మూడేళ్ల బాలిక స్క్రబ్ టైఫస్ బారిన పడినట్లు వైద్యులు బుధవారం నిర్ధారించారు. గ్రామానికి చెందిన బాలిక(3) కొన్ని రోజులుగా జ్వరంతో బాధపడుతోంది. సోమవారం విజయనగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రాథమిక చికిత్స అందించారు. తర్వాత గజపతినగరం ప్రాంతీయాసుపత్రిలో చిన్నపిల్లల వైద్యుడు ప్రవీణ్‌కు చూపించారు. ర్యాపిడో, ఎలీసా పరీక్షలు నిర్వహించగా స్క్రబ్ టైఫస్ లక్షణాలు ఉన్నట్లు నిర్ధారించారు. వైద్యం అందిస్తున్నామని, ఆరోగ్యం బాగానే ఉందని ఆసుపత్రి పర్యవేక్షకుడు జగదీశ్ తెలిపారు. వైద్యులతో మాట్లాడినట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.

MANAGEMENT SEATS AVAILABLE
BA . LLB 5 years
Cont : 7382478328, 9491606933

ఇంకా కావాలి.. పనులు సాగాలి

– ఈనాడు, విజయనగరం

ఉమ్మడి జిల్లాలో జలవనరులు, జాతీయ రహదారులు, ఇతర ప్రాజెక్టుల నిర్మాణాలు చివరి దశలో నెమ్మదించాయి. అవసరమైన భూ సేకరణ ప్రక్రియలో జాప్యం జరుగుతుండడంతో ఈ పరిస్థితి కనిపిస్తోంది. సారవంతమైన వ్యవసాయ పొలాలను వదులుకోమని.. నష్టపరిహారం అదనంగా ఇవ్వాలని కొందరు యజమానులు కోర్టుకెక్కడం.. న్యాయపరంగా సకాలంలో పరిష్కరించుకోకపోవడం.. ప్రభుత్వ విధానాల్లో మార్పులు.. నిధుల కొరత వంటి సమస్యలు వెంటాడుతున్నాయి. వాటి తాజా పరిస్థితిని 'ఈనాడు' పరిశీలించింది.

విమానాశ్రయానికి..

★ అదనంగా రావాడ- జమ్మయ్యపేట మధ్య ప్రత్యామ్నాయ రోడ్డుఅనుసంధానానికి 1.19 ఎకరాలు కావాలి

★ సవరవిల్లి, ఎ.రావివలస, గూడెపువలస గ్రామాల్లో ప్రధాన యాక్సెస్ రోడ్డుకు ఇరువైపులా 30 అడుగుల రైట్ ఆఫ్ వే(ఆర్‌వోడబ్ల్యూ) నిర్మాణానికి 13.94 ఎకరాలు అవసరం. ఇందుకు రూ.13.95 కోట్లు వ్యయం అవుతుందని ఏపీఏడీసీఎల్‌కు రెవెన్యూ అధికారులు నివేదించారు

★ కంచేరులో నాలుగు వరుసల రోడ్డు కనెక్టవిటీకి 7.389 ఎకరాలు కావాలి.

బౌడారా రోడ్డుకు..

- అవసరం: **307.57** ఎకరాలు
- అప్పగింత: **270.42** ఎకరాలు
- **37.15** ఎకరాల సేకరణ ప్రక్రియ సాగుతోంది

హరిత రహదారి..

అవసరం: **1529.57**
సేకరణ: **1476.99** (ఎకరాల్లో)

★ 34.86 ఎకరాలకు సంబంధించి పరిహారం చాలదని భూ యజమానులు వెనక్కి తగ్గారు

★ కొత్తవలస మండలం ఉత్తరాపల్లి, చిన్నిపాలెం పరిధిలో 16.44 ఎకరాలకు చెల్లించాల్సిన పరిహారానికి ఆమోదం లభించింది

★ ఇదే మండలంలోని దట్టి, వీరభద్రపురం పరిధిలో ఇంకా 1.28 ఎకరాలు సేకరించాలి.

మరికొన్ని ఇలా.. (ఎకరాల్లో)

◆ నెల్లిమర్లలో మురుగునీటి శుద్ధి ప్లాంటు నిర్మాణానికి- **1.60** ◆ కొత్తవలస మండలం రెల్లిలో గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రానికి అదనంగా- **15.42** ◆ భోగాపురం మండలంలో ఆతిథ్య రంగంలో నిర్మిస్తున్న స్టార్ హోటళ్లకు రోడ్డు నిర్మాణానికి- **1.82** ◆ ఎల్.కోట మండలంలో మహామాయ పరిశ్రమకు- **59.33** ◆ బొబ్బిలి పట్టణంలో మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణానికి- **3.72** ◆ విజయనగరం- సంబల్‌పూర్ మధ్య రైల్వే మూడో లైను ఏర్పాటు పనులకు- **1.29** ◆ కొత్తవలస- విజయనగరం రైల్వే మార్గంలో: **44.06** ◆ ఖుర్దా లైన్: **3.60**(సమీకరణకు స్థల పరిశీలన పూర్తయింది) ◆ ఆర్వోబీల నిర్మాణానికి: **6.03**

జ్ఞాపకాల మదిలో...

మీరు చూపిన ఆత్మీయత.. అనురాగం మా అభ్యున్నతికి వేసిన పూబాట.. మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్టే ఉంది.. ఏమిచ్చి రుణం తీర్చుకోను మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..
నిర్యాణం, వర్ధంతి, జయంతి
ఈనాడు ద్వారా తెలియజేయండి
ఈనాడు ప్రకటనల విభాగం
9000866020, 8008597609

(c) eenadu

అలరించిన నృత్య ప్రదర్శన



మాట్లాడుతున్న చిన్నస్వామి

చిన్నారుల డ్యాన్స్ ప్రదర్శన

కొత్తవలస, న్యూస్‌టుడే: మాతృభూమిపై మమకారం, కృతజ్ఞత కలిగి ఉండాలని నెల్లిమర్ల సమతానంద దుర్గా మహాపీఠం పీఠాధిపతి శ్రవణ చైతన్యానంద చిన్నస్వామి తెలిపారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళపాలెం శ్రీగురుదేవ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ రాపర్తి జగదీశ్ కుమార్ సారథ్యంలో కొత్తవలసలోని భారత్ డిఫెన్స్ ప్రాంగణంలో బుధవారం హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందుత్వ గొప్పతనం సనాతన ధర్మం గురించి వివరించారు. ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచార ప్రముఖ్ భయ్యా వాసు ఆర్ఎస్ఎస్ వందేళ్ల నిరంతర కృషిని వివరించారు. శత వసంతాల ఉత్సవం సందర్భంగా ఇచ్చిన 'పంచ పరివర్తన్' గురించి తెలియజేశారు. పలువురిని సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఎల్.కోట విజ్ఞానభారతి పాఠశాల ప్రిన్సిపల్ కె.సత్యనారాయణ ప్రదర్శించిన ఏకపాత్రాభినయం, కొత్తవలస విజ్ఞానభారతి పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఉపాధ్యక్షుడు ఎం.వి.అప్పారావు, చీడివలస మాజీ సర్పంచి ఎం.రామలక్ష్మి, ఎం.రమణ, మాజీ సర్పంచి ఎ.అప్పారావు, ఎల్.రామన్న పాత్రుడు, కార్యదర్శి సి.నాగరాజు తదితరులు ఉన్నారు. అధిక సంఖ్యలో హిందువులు హాజరయ్యారు.

ప్లాంటు మూలకు.. పాట్లు పిల్లలకు

చిన్నారుల తాగునీటి అవసరాలు తీర్చేందుకు బొబ్బిలి పట్టణంలోని వేణుగోపాల పురపాలక ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్లాంటు విని మూలకు చేరింది. విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత ఏజెన్సీకి తెలిపినా పట్టించుకోవడంలేదని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు మరమ్మతులు చేసినా మెరుగుపడలేదన్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని ప్రధానోపాధ్యాయుడు జగదీశ్ తెలిపారు. - న్యూస్‌టుడే, బొబ్బిలి

నిర్లక్ష్యపు చెదలు!

అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా పురపాలికలో విలువైన దస్త్రాలకు చెదలు పట్టాయి. సాలూరు పురపాలిక కార్యాలయం కౌన్సిల్ హాలు పక్కనున్న గదిలో గత 15ఏళ్లుగా భద్రపరిచిన ఎన్నికలు, కార్యాలయ దస్త్రాలు, పైకప్పు నుంచి వస్తున్న వర్షం నీటికి తడిచి పూర్తిగా చెదలు పట్టాయి. మూడు నెలల్లో ఎన్నికలు రానుండడంతో బుధవారం మేనేజరు శివప్రసాద్ ఆధ్వర్యంలో తొలగించి శుభ్రం చేశారు. సచివాలయాలకు ప్రత్యేకాధికారిగా ఆర్వో ప్రసాదరావును నియమించడంతో ఆయనకు గది కేటాయించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. - న్యూస్‌టుడే, సాలూరు

ఇతరుల హక్కులనూ గౌరవించాలి

సంచార వాహనాన్ని ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బబిత

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: మానవ హక్కుల ఉల్లంఘనలను అరికట్టడానికి పౌరసమాజం, అధికార యంత్రాంగం సమిష్టి కృషి అవసరమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత అన్నారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయ సహాయ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ప్రతి వ్యక్తికీ హక్కులు జన్మతః వచ్చినవేనని తెలిపారు. వీటిని కాపాడడంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ముందుంటుందన్నారు. ఇతరుల హక్కులను గౌరవించే బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికారిక సంస్థ విధులు, జాతీయ లోక్‌అదాలత్ సందేశాన్ని ప్రజలకు తెలియజేసే సంచార వాహనాన్ని ప్రారంభించారు. న్యాయమూర్తులు, బార్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత కొరవడితే చర్యలు

పాతబొబ్బిలి వద్ద పనులు పరిశీలిస్తున్న ర.భ.శాఖ చీఫ్ ఇన్ ఇంజినీర్ రామచంద్ర

బొబ్బిలి, న్యూస్‌టుడే: రహదారుల పనుల్లో నాణ్యత కొరవడితే చర్యలు తప్పవని ర.భ.శాఖ చీఫ్ ఇన్ ఇంజినీర్ రామచంద్ర అధికారులను హెచ్చరించారు. బుధవారం చిలకపాలెం- రామభద్రపురం- రాయగడ రోడ్డులో బొబ్బిలి నియోజకవర్గంలోని ఉత్తరావల్లి కూడలి నుంచి పాతబొబ్బిలి వరకు రూ.4.50 కోట్లతో మరమ్మతులు చేపట్టారు. ఆ పనులు పరిశీలించి, సిబ్బందికి సూచనలు ఇచ్చారు. తారును ఏ రకంగా మిక్సింగ్ చేస్తున్నారో పరిశీలించారు. రోడ్డు రోలర్ డ్రైవర్‌తో మాట్లాడారు. ర.భ.శాఖ ఎస్ఈ కాంతిమతి, ఈఈ జేమ్స్, డీఈ వెంకటరావు, జేఈ అప్పలరాజు పాల్గొన్నారు.

వ్యవసాయం పెరగాలి.. రైతు మురవాలి

న్యూస్‌టుడే- రాజాం

ఖరీఫ్ పంట చేతికందడంతో అందరి చూపు రబీ సాగుపై ఉంది. సాధారణ విస్తీర్ణానికి మించి సాగవుతుందని లెక్కలు కట్టినా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. ముఖ్యంగా రబీలో మొక్కజొన్న, పెసర, మినుము, చెరకు, నువ్వు పంటలు ప్రధాన పాత్ర కీలకం. వీటి సాగు విస్తీర్ణం తగ్గితే ఉత్పత్తిపై గణనీయమైన ప్రభావం పడుతుంది. ముఖ్య

రాజాం మండలం ఎంజేవలసలో పెసర సాగు

జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయపోవడం, ధరలు బెడద పెరిగిపోవడం, మద్దతు ధర అందకపోవడంతో రైతులు ఆదితాది ఆందోగుస్తున్నారు. సాధారణంగా అక్టోబరులో రబీ సీజన్ మొదలై మార్చికి దాదాపుగా పంట చేతికి అందుతుంది. జిల్లాలో ఈ ఏడాది రబీలో 57,661 హెక్టార్లు సాధారణ విస్తీర్ణంగా వ్యవసాయశాఖ అంచనా వేసింది. దీనికి మించి విస్తీర్ణంలో నేలలు పచ్చదనంతో మురిస్తేనే సాగు ఆశాజనకంగా ఉన్నట్లు లెక్క. తగ్గితే మాత్రం ఇబ్బందుల్లో ఉన్నట్లే. రబీ మొదలై అప్పుడే రెండున్నర నెలలు కావస్తోంది. 18,910 హెక్టార్లలో సాగైనట్లు గుర్తించారు.

ప్రధాన పంటల సాగు పరిస్థితి ఇదీ..

పంట రకం	సాధారణం (హెక్టార్లలో)	సాగైంది (హెక్టార్లలో)
మొక్కజొన్న	21,126	5,907
రాగులు	1,058	365
ఉలవలు	910	114
పెసర	9,136	4,253
మినుము	18,479	7,888
చెరకు	3,097	90
నువ్వులు	1,103	0
వరి	2,070	32
ఇతర పంటలు	706	261

జిల్లాలో చెరకు కీలకం

జిల్లాలో చెరకు సాగు కీలకంగా మారింది. సాగు విస్తీర్ణం పెరగాలంటే రేగిడి మండలం సంకిలి ప్యారీ చక్కెర పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. ఈనెల 4న జరిగిన జిల్లా సమీక్ష కమిటీ సమావేశం (డీఆర్‌సీ)లోనూ దీనిపై చర్చ జరిగింది. సరిపడా ఉత్పత్తి లేకపోతే పరిశ్రమ మూత పడుతుందని, రైతులు నష్టపోతారని చర్చకు తెచ్చారు. కొనుగోలు, మద్దతు ధర పైనా మంత్రులు అనిత, శ్రీనివాస్ ప్రశ్నించారు. డిసెంబరు, జనవరిలో విత్తు నాటుతారు. దీర్ఘకాల పంట కావడంతో రైతుల ఆసక్తి కీలకం. రైతులకు సహాయ సహకారాలు అందిస్తున్నామని జిల్లా వ్యవసాయాధికారి వీటీ రామారావు తెలిపారు.

బాడంగి మండల పరిషత్తు అధ్యక్ష, ఉపాధ్యక్షుల తొలగింపు

విజయనగరం అర్బన్, బాడంగి: బాడంగి మండల పరిషత్తు అధ్యక్ష, ఉపాధ్యక్షులు భోగి గౌరి, బి.రమేష్‌లను పదవుల నుంచి తొలగిస్తూ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. అక్టోబరులో వీరిపై సభ్యులు అవిశ్వాస తీర్మానం పెట్టారు. తొలగించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎన్నిక నిర్వహిస్తామని జడ్పీ సీఈవో సత్యనారాయణ తెలిపారు.

'పరీక్షా పే' చర్చకు నమోదు చేసుకోవాలి

నెల్లిమర్ల: ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థులతో నిర్వహించే పరీక్షాపే చర్చ కార్యక్రమానికి రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియ కొనసాగుతోందని జిల్లా డైట్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణారావు తెలిపారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పరీక్షల్లో ఒత్తిడిని తగ్గించడానికి, సమర్థమైన అభ్యాస పద్ధతులను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. దరఖాస్తుకు జనవరి 11వ తేదీ వరకు గడువు ఉందన్నారు. రిజిస్ట్రేషన్ కోసం ఆరో తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అర్హులని చెప్పారు. వివరాలు innovate-india1.mygov.in వైబ్‌సైట్‌లో నమోదు చేయాలన్నారు.

స్వయం శక్తి సంఘాల సొమ్ము స్వాహా

బ్యాంకు వద్ద మహిళలు

రేగిడి, న్యూస్‌టుడే: బ్యాంకు మిత్ర అని నమ్మి సొమ్ము చెల్లిస్తే రుణ, పొదుపు ఖాతాలకు చెందిన నగదు స్వాహా చేశాడని రేగిడి మండలం తునివాడకు చెందిన స్వయం శక్తి సంఘాల సభ్యులు బుధవారం రేగిడి యూనియన్ బ్యాంకు వద్ద ఆందోళన చేపట్టారు. న్యాయం చేయాలని బ్యాంకు మేనేజర్ రాజేష్‌కు ఫిర్యాదు అందజేశారు. వారి వివరాల ప్రకారం. . తునివాడలో అల్లు శ్రీధర్ బ్యాంకు మిత్రగా పనిచేస్తున్నాడు. గ్రామంలోని 39 స్వయం శక్తి సంఘాలకు సంబంధించిన రుణ వాయిదాలు, పొదుపు మొత్తాలు అతని ద్వారా చెల్లించేవారు. రసీదులు ఇచ్చేవాడు కాదని, కొన్ని ఫెయిలైన రసీదులు ఇచ్చేవాడని సభ్యులు ఆరోపించారు. సర్వర్ లోపమని చెప్పేవాడన్నారు. బ్యాంకు పుస్తకాలు లేకపోవడంతో గుర్తించేసరికి ఆలస్యమైందంటున్నారు. ఇలా పొదుపు ఖాతాలకు చెలించాల్సి రూ.3,95,210.., రుణ ఖాతాలకు చెల్లించాల్సిన రూ.37,46,830.. మొత్తం రూ.41,42,040 బ్యాంకుకు చెల్లించలేదని వాపోతున్నారు. ఎందుకు బ్యాంకుకు జమచేయలేదని ప్రశ్నించేందుకు వెళ్తే అందుబాటులో ఉండడంలేదని సాయిలక్ష్మీ గ్రామైక్య సంఘం సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. వెలుగు శాఖ అంతర్గత విచారణలోనూ అక్రమం జరిగినట్లు తేలిందని సమాచారం. దర్యాప్తు నిర్వహించి, చర్యలు తీసుకుంటామని బీఎం రాజేష్ తెలిపారు.

నేలబావిలో పడి ఒకరి మృతి

మురళి (పాత చిత్రం)

రామభద్రపురం, న్యూస్‌టుడే: బహిర్భూమికి వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు నేలబావిలో పడి మృతిచెందిన ఘటన రామభద్రపురం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై ప్రసాదరావు వివరాల ప్రకారం.. రామభద్రపురం గ్రామానికి చెందిన రేజేటి మురళీ (33) మార్కెట్‌లో బస్తాలు కుట్టే పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పదేళ్ల క్రితం వివాహం జరిగి భార్యకు విడాకులు ఇచ్చి, ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లా కింజంగి గ్రామానికి చెందిన పెంటమ్మను వివాహం చేసుకున్నాడు. బుధవారం సాయంత్రం ఎస్సీ కాలనీ ఆవరణలో ఉన్న నేలబావి వద్దకు బహిర్భూమికి వెళ్లి, ప్రమాదవశాత్తు పడిపోయాడు. చుట్టుపక్కల వారు గమనించి, కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని బయటకు తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ట్రాక్టరు పైనుంచి జారిపడి యువకుడి దుర్మరణం

ఘటనాస్థలిలో చోదకుడు ఎర్రయ్య నుంచి వివరాలు సేకరిస్తున్న ఎస్సై

మెంటాడ, న్యూస్‌టుడే: సిమెంటు ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టరు పైనుంచి యువకుడు జారి అదే వాహనం చక్రం కింద పడడంతో అక్కడికక్కడే మృతిచెందిన ఘటన మెంటాడ మండలం గుర్ల గ్రామ సమీపంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. ఆండ్ర పోలీసుల వివరాల ప్రకారం... అనంతగిరి మండలం రొంపల్లి పంచాయతీ మూలవలసకు చెందిన కోటపర్తి గణేష్, రామవరపు ఎర్రయ్య, మరో వ్యక్తి గజపతినగరం నుంచి అనంతగిరి మండలంలోని కోటపర్తివలసకు సిమెంటు ఇటుకల లోడుతో ట్రాక్టరుపై వెళ్తున్నారు. గుర్ల సమీపానికి వచ్చేసరికి ఇంజనుపై కూర్చున్న గణేష్(18) అదుపుతప్పి జారి పడ్డాడు. ట్రాక్టరు చక్రం అతని తలపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆండ్ర ఎస్సై సీతారాం ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. గణేష్‌కు తల్లి ఉన్నారు. కేసు నమోదు చేయాల్సి ఉందని ఎస్సై తెలిపారు.

13 తులాల బంగారు ఆభరణాల చోరీ

రేగిడి: రేగిడి మండలం బాలకవివలసలో 13 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం. . బాలకవివలసకు చెందిన కిలారి రమణ, కమల ఈనెల 5న ఇంటికి తాళం వేసి, పొలం పనులకు వెళ్లారు. ఆ సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి లోపలికి చొరబడ్డారు. ఇంట్లోని తాళాలతో బీరువా తెరిచి, అందులోని బంగారు ఆభరణాలు మాయం చేశారు. గొలుసు, పుస్తెలతాడు, హారం, చెవిదుద్దులు, ఉంగరం తదితర వస్తువులు పోయినట్లు కమల బుధవారం పోలీసులకు వివరించారు. సీఐ ఉపేంద్ర, ఎస్సై బాలకృష్ణ ఘటనాస్థలిని పరిశీలించి, కేసు నమోదు చేశారు. క్లూస్ టీంతో ఆధారాలు సేకరించామని, దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

పూరిల్లు దగ్ధం

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	142	254	264

శృంగవరపుకోట, న్యూస్‌టుడే : మండలంలో తిమిడి గ్రామంలో బుధవారం ఉదయం అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో రూ.2లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు అగ్నిమాపకాధికారి మదీనా తెలిపారు. తహసీల్దార్ డి.శ్రీనివాసరావు, సర్పంచి వబ్బిన త్రినాథమ్మ, జనసేన నియోజకవర్గ నాయకుడు సన్యాసినాయుడు బాధితులను పరామర్శించి తాత్కాలిక సాయం కింద రూ.2,000, నిత్యావసర సరకులు అందించారు. ★ పట్టణంలోని పెద్దవీధిలో మంగళవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో పశువులశాల దగ్ధం అయింది. ఎవ్వరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.

SKYCAS, Etcherla
(Affiliated to ANGRAU & Accredited by I CAR)
తే 12-12-2025 దీ నాడు ANGRAU వారు గుంటూరు LAMలో Ag. B.Sc (Hons) కౌన్సిలింగ్ నిర్వహించుచున్నారు. ఈ కౌన్సిలింగ్‌లో EAMCET Registered & Un Registered విద్యార్థులకు అవకాశము కలదు.
ఫీజు రీయంబర్స్‌మెంట్ వర్తిస్తుంది
పూర్తి వివరాలకు సంప్రదించండి
Cell: 93906 11904

ఇంటి దొంగ పనే

ప్రైవేటు సంస్థలో అర కిలో బంగారం మాయం

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: విజయనగరంలోని ఎంజీ.రోడ్డులో ఉన్న ముత్తూట్ ఫిన్‌కార్ప్‌లో సుమారు అర కిలో బంగారం మాయమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై ఒకటో పట్టణ పోలీసుస్టేషన్ ఎస్సై రవి తెలిపిన వివరాల ప్రకారం... నగరంలోని ముత్తూట్ సంస్థలో గోల్డ్ అప్రైజర్(గోల్డ్ ఇన్‌స్పెక్టర్)గా విధులు నిర్వహిస్తున్న కె.మనోహర్, బ్రాంచి మేనేజర్ శ్రవణ్‌కుమార్‌తో కలిసి గత నెల 29న శాఖలో ఆభరణాల తనిఖీ నిర్వహించారు. బీఎం అప్రమత్తంగా లేని సమయంలో ఏడు బంగారం ఆభరణాలు ఉన్న ప్యాకెట్ల (సుమారు 500 గ్రాములు)ను జేబులో వేసుకున్నాడు. బెట్టింగ్‌లకు అలవాటు పడిన మనోహర్ ఆ బంగారాన్ని వేరే శాఖలో తాకట్టు పెట్టి వచ్చిన నగదును ఆడి పోగొట్టుకున్నాడు. ఎప్పటికైనా నిజం తెలిసిపోతుందన్న భయంతో తనపై చర్యలకు యత్నిస్తే, ఆత్మహత్య చేసుకుంటానని బీఎంకు లేఖ పంపాడు. వెంటనే మేనేజర్ సీసీ ఫుటేజీ పరిశీలించి, దొంగతనం జరిగినట్లు గుర్తించారు. సంస్థ ఉన్నతాధికారుల సూచనలతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ప్రస్తుతం మనోహర్ పరారీలో ఉన్నాడని, అతని ఆచూకీ కోసం వెతుకుతున్నామని ఎస్సై తెలిపారు.

ప్రభుత్వ ఆధీనంలోనే వైద్య, విద్య వ్యవస్థలుండాలి


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బొత్స

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలను పీపీపీ విధానం నుంచి వెనక్కి తీసుకునే వరకూ పోరాటం ఆగదని, ప్రభుత్వం ద్వారానే వైద్య, విద్య వ్యవస్థల సేవలు అందాలని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ డిమాండు చేశారు. వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయొద్దన్నారు. బుధవారం వైకాపా జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం నిర్వహించడం వల్ల సామాన్యులకు నష్ట కలుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 18న అధినేత జగన్‌తోపాటు వెళ్లి గవర్నర్‌ను కలిసి సమస్య వివరిస్తామన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక చేసిన అప్పుపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండు చేశారు. విమానయాన శాఖ తీరుతో ఎవరికైనా ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత అని ప్రశ్నించారు. ప్రజల అంగీకారం మేరకు చీపురుపల్లిలో స్టీల్ ప్లాంటు పెట్టాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు వీరభద్ర స్వామి, శ్రీనివాసరావు, అప్పలనర్సయ్య, రాజేష్, అప్పలనాయుడు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

తొట్టెలు నిర్మించారు.. బిల్లులు మరిచారు

దాంపురంలో నిర్మించిన నీటి తొట్టె

నాలుగు నెలలుగా ఎదురుచూపులు

న్యూస్‌టుడే, శృంగవరపుకోట

మూగజీవాల తాగునీటి ఇక్కట్లు తొలగించడానికి ప్రభుత్వం ఉపాధి పథకంలో చేపట్టిన నీటి తొట్టెల నిర్మాణాలకు నాలుగు నెలలైనా బిల్లులు చెల్లించలేదు. ఫలితంగా అవి అందుబాటులోకి రాలేదు సరికదా.. పనులు చేసిన రైతులు, కూలీలు, నాయకులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామాల్లో పశువులు మేత నుంచి తిరిగొచ్చే సమయంలో నీరు అందుబాటులో ఉంచేందుకు వీలుగా నీటి వనరులు ఉన్నచోట వీటి నిర్మాణం వేసవిలో చేపట్టారు. ఈ ఏడాది వేసవిలో నీటి తొట్టెలు నిర్మించాలంటూ జిల్లా అధికారులు హడావుడి చేసి పనులు ప్రారంభించారు.

జిల్లాలో 228 నిర్మాణం

విజయనగరం జిల్లాలో 27 మండలాల్లోని 776 పంచాయతీల్లో ఒక్కో తొట్టె రూ.30 వేల నుంచి రూ.35 వేల చొప్పున రూ.1.96 కోట్లతో మొత్తం 601 నీటి తొట్టెలు నిర్మించాలని మంజూరు చేశారు. ఇందులో 293 వరకు ఇప్పటికీ నిర్మాణాల్లో ఉండగా, 13 మాత్రం ఇటుకల పని పూర్తయింది. 228 నిర్మాణాలు పూర్తయ్యాయి. పనులు పూర్తయిన వాటికి రూ.74,10,000 బిల్లులు చెల్లించాల్సి ఉంది. ఇప్పటికీ ఇవ్వలేదు.

నియోజకవర్గాల వారీగా పూర్తయినవి పరిశీలిస్తే..

1.	బొబ్బిలి	- 40
2.	గజపతినగరం	-59
3.	చీపురుపల్లి	-53
4.	నెల్లిమర్ల	-38
5.	ఎస్.కోట	-22
6.	రాజాం	-12
7.	విజయనగరం	-4

బిల్లులు అందక ఇక్కట్లు

గ్రామాల్లో పాడిరైతులు ఎక్కువ. మూగజీవాల సమస్య పరిష్కారం అవుతుందని భావించిన రైతులు, ప్రజాప్రతినిధులు,ఉపాధి కూలీలు వీటి నిర్మాణం చేపట్టారు. బోర్లు, రక్షిత మంచినీటి పథకాలకు సమీపంలో వీటిని నిర్మించారు. బోర్ల నీటితో నింపి నిల్వ చేయాలని భావించారు.

త్వరలో బిల్లులు చెల్లిస్తాం..

మార్చి నెలాఖరు వరకు జరిగిన పనులకు బిల్లులన్నీ చెల్లించాం. ఏప్రిల్ నుంచి పూర్తయిన పనులకు చెల్లించాల్సి ఉంది. త్వరలో బకాయి బిల్లులు చెల్లిస్తాం. **- శారదాదేవి, పీడీ, ఉపాధి పథకం**

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ SHRIRAM Finance — **స్వాధీనత ప్రకటన**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
జోనల్ కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది, ఎన్.సి.ఎల్.టి. బెంచ్-II, చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది. మరియు శ్రీరామ్‌ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొంది కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నది మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032 వద్ద దీని రిజిస్టర్డు ఆఫీసు కలిగి, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్ ను నడుపుటకు ఆర్.బి.ఐ.వద్ద కూడా రిజిస్టరై ఉన్నది, **డో.నెం.8-12-5 రెండవ అంతస్తు, పిఎస్ఎన్. ఎస్టేట్, లోయర్ ట్యాంక్ బాండ్ రోడ్, విజయనగరం-535003.** సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 లో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దీని అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ పట్టికలోని వివరాలుగల రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు.

రుణగ్రహీతలు సదరు **(వెంపడాపు శివరాజన్ & వెంపడాపు శ్రీదేవి, వెంపడాపు సుమంత్)** మొత్తాన్ని తిరిగి చెల్లించనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువు కోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని **6-12-2025** తేదీన స్వాధీన పర్చుకున్నారు.

ఋణగ్రస్తుని పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీస్ ప్రకారం బకాయిపడిన మొత్తం
R1. వెంపడాపు శివరాజన్ S/o వి. సురేష్, చిన్న వీధి, అయ్యన్నపేట గ్రామం, కనపాక, విజయనగరం టౌన్ & జిల్లా. సెల్ : 9494972889. R2. వెంపడాపు శ్రీదేవి W/o వి. సురేష్, చిన్న వీధి, అయ్యన్నపేట గ్రామం, కనపాక, విజయనగరం టౌన్ & జిల్లా. సెల్ :7036722179. R3. వెంపడాపు సుమంత్ S/o వి. కృష్ణారావు, చిన్న వీధి, అయ్యన్నపేట గ్రామం, కనపాక, విజయనగరం టౌన్ & జిల్లా. సెల్ :8886090752. R4. మార్పినా సత్యనారాయణ S/o అప్పల నాయుడు, డో.నెం.C-6, రుంకనా వీధి కొట్టక్కి గ్రామం, రామభద్రపురం మండలం, విజయనగరం జిల్లా. సెల్ : 90100113551.	రూ. 29,11,272/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల పదకొండు వేల రెండు వందల డెబ్బై రెండు మాత్రమే) ఋణ ఖాతా నెం ప్రకారం:- VZNGRTF1803240001. డిమాండ్ నోటీసు తేదీ:- 12.09.2025

ఋణగ్రహీత తనఖా ఉంచిన స్థిరాస్థి వివరణ డాక్యుమెంట్ నెంబర్ 4652/2017 ప్రకారము గల స్థిరాస్థి
విజయనగరం జిల్లా, విజయనగరం పడమర ఉప-జిల్లా, కనపాక గ్రామపంచాయతీ ప్రస్తుతం విజయనగరం మున్సిపాలిటీ ప్రాంతం కనపాక మధుర అయ్యన్నపేట గ్రామం కిలారి వీధి లో గల సర్వేనెంబర్ 72/2 పార్ట్ లో గలవిస్తీర్ణము 87 చదరపు గజములకు గల కొలతలు : తూర్పు నుండి పడమరకు 14 1/2 అడుగులు లేదా 4.42 మీటర్లు మరియు ఉత్తరము నుండి దక్షిణమునకు 54 అడుగులు లేదా 16.47 మీటర్లు గల విస్తీర్ణంలో ఉన్న RCC భవనముతో ఉన్న స్థిర ఆస్తికి గల డోర్ నెంబర్ 2-48లో గల 493 చదరపు అడుగుల గల ఆస్తికి సరిహద్దులు: **తూర్పు:** వెంపడాపు అప్పారావు గారికి చెందిన ఇల్లు **దక్షిణం:** రహదారి (రోడ్డు,) **పడమర:** తాళ్లపూడి గురుమూర్తి గారికి చెందిన ఇల్లు, **ఉత్తరం:** బి షెడ్యూల్ ప్రకారం గల ఆస్తి

సాధారణ ప్రజానీకం అంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా, ఇందులో పైన తెలిపిన స్థిరాస్థిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు. మరియు ఈ నోటీసు అందిన తరువాత ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ముందస్తు లిఖితపూర్వక సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదైనా సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగాను బదిలీ చేయరాదు, లావాదేవీలు జరుపరాదు / అన్యాక్రాంతములు చేయరాదు.
స్థలం : శ్రీకాకుళం; తేదీ : 6.12.2025 — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

EENADU Classifieds

FINANCIAL SERVICES
ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలపై ఫైనాన్స్ లేదా లోన్స్ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/ నో బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 9121314141.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

JOBS
అర్జెంటుగా కావలెను, కాంట్రాక్ట్/ ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, రికార్డ్ & జూనియర్ అసిస్టెంట్స్ డేటా & కంప్యూటర్ ఆపరేటర్స్, అటెండర్స్ డ్రైవర్స్ Q:10th, ఇంటర్, ITI, ఆల్ బి.టెక్, ఎనీ డిగ్రీ, ఎనీ డిప్లొమో M/F జీ: 20 to 45K ✆ 9908656555

వైజాగ్‌లో ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35వ యువతి యువకులు కావలెను. జీతం 10000-13500 ఫుడ్‌రూము 9704637370, 9949904532.

విజయనగరంలో ప్రముఖ షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువతి యువకులు కావలెను. జీతం - 10,000 - 13,500. Ph: 9030588502, 9154296345.

ఆర్మీ NAVY ఎయిర్‌పోర్స్ రైల్వే, SSC, బ్యాంకులలో ఉద్యోగావకాశాలు. అర్హత:10th-డిగ్రీ. Age:16-25. శిక్షణ 3నెలలు శిక్షణాకాలంలో హాస్టల్, 10th, ఇంటర్, డిగ్రీ డిస్టెన్స్ కోర్సులు కలవు. *ముందుగా ఎటువంటి ఫీజులేదు * క్రిష్టియన్ డిఫెన్స్ అకాడమీ, వైజాగ్. 9121232326.

FACULTY/ TEACHERS
Required Social, Physics Teachers for 6th to 10th (Experienced & English Spoken skills must) Vizianagaram. C: 8341356488.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

బొబ్బిలి

●బొబ్బిలి ●రాజాం ●గజపతినగరం ●చీపురుపల్లి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి- 80085 74348

? కొర్లాం చెరకు కాటా వద్ద కాలువలు పూడికతో నిండిపోయాయి. - **స్థానికులు** ★ చర్యలు తీసుకుంటాం. - **విజయ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో** – గంట్యాడ గ్రామీణం

? ఆనందపురంలో అంగన్‌వాడీ కేంద్రానికి మరుగుదొడ్ల సదుపాయం లేదు. - **స్థానికులు** ★ నిధుల కోసం ప్రభుత్వానికి నివేదిస్తాం. - **ఆరుద్ర, సీడీపీవో** – న్యూస్‌టుడే, గుర్ల

? విజయరాంపురం ప్రధాన రహదారిపైకి వాడుక నీరు వచ్చేస్తోంది. - **వాహనదారులు** ★ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. - **కె.మురళీబాబు, జేఈఈ, ర.భ. శాఖ** – న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం

? రాజాం పురపాలిక పరిధి పొనుగుటివలస రజక వీధిలో వ్యర్థాలు నిల్వ ఉంటున్నాయి. దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. - **స్థానికులు** ★ వెంటనే వ్యర్థాలు తొలగించేలా చూస్తాం. - **ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్** – రాజాం పట్టణం

ఆక్రమణలపై చర్యలు

స్పందనకు వందనం

రాజాం గ్రామీణం న్యూస్‌టుడే: పొనుగుటివలస రాంబట్ల చెరువు ఆక్రమణలతో రూపు కోల్పోయింది. దీనిపై ఈనెల 1న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. రెవెన్యూ అధికారులు స్పందించారు. సంతకవిటి తహసీల్దార్ సుదర్శనరావు ఆధ్వర్యంలో చెరువులోని ఆక్రమణలను తొలగించి, హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

మెంటాడ, వంగర, న్యూస్‌టుడే: బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని గజపతినగరం సీడీపీవో రాజేశ్వరి తెలిపారు. బుధవారం మెంటాడలో గ్రామైక్య సంఘాల అధ్యక్ష, కార్యదర్శులతో మాట్లాడారు. అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహాలు చేయాలన్నారు. బాల్యవివాహాలు ప్రోత్సహించినవారిపై చర్యలు తప్పవన్నారు. ★ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మేరీ అరసాడ ఉన్నత పాఠశాలలో అవగాహన కల్పించారు.

నేరాల నియంత్రణే ధ్యేయం

ముఖాముఖి

న్యూస్‌టుడే- బొబ్బిలి

బొబ్బిలి సబ్ డివిజన్ పరిధిలో నేరాల కట్టడి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని డీఎస్పీ జి.భవ్యా రెడ్డి అన్నారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో మాట్లాడారు. బొబ్బిలి పట్టణం, గ్రామీణం, గజపతినగరం సర్కిళ్ల పరిధిలోని తొమ్మిది పోలీస్‌స్టేషన్లలో నమోదవుతున్న నేరాలు, తీసుకుంటున్న చర్యలపై మాట్లాడారు.

తాగి వాహనం నడిపితే జైలుకే..

మద్యం తాగి వాహనాలు నడపడం నేరం. చాలామంది ప్రమాదాలకు గురై మృతి చెందుతున్నారు. కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నాం. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన వారికి వెంటనే శిక్షలు పడుతున్నాయి. డివిజన్ పరిధిలో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 734 మందిపై కేసులు నమోదు చేశాం. 23 మందికి జైలు శిక్ష పడింది. 194 మందికి అపరాధ రుసుము విధించాం. పండగలు వస్తున్న నేపథ్యంలో తనిఖీలు కట్టుదిట్టం చేస్తున్నాం. తాగి నడిపిన వారితో పాటు వెనుక కూర్చున్న వారిపై కేసులు నమోదు చేస్తాం.

బ్లాక్ స్పాట్లు గుర్తించాం..

జనవరి నుంచి ఇప్పటివరకు 87 ప్రమాదాలు జరిగాయి. 35 మంది మృతి చెందారు. 52 మంది క్షతగాత్రులయ్యారు. బొబ్బిలి స్టేషన్ పరిధిలోని టీఆర్‌కాలనీ, పైవంతెన, జీఎస్‌ఆర్‌పురం.. గజపతినగరం పరిధిలోని గుడివాడ, మరుపల్లి.. బొండపల్లి పరిధిలోని గొట్లాం, అంబటివలస, నెలివాడ, బొండపల్లి, బోడసింగిపేట.. రామభద్రపురం పరిధిలోని కొట్టక్కి గ్రామాల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. బ్లాక్ స్పాట్లుగా గుర్తించాం. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశాం.

మోసాలపై అప్రమత్తంగా ఉండాలి..

మహిళల భద్రత, రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాం. శక్తి యాప్‌ను ప్రవేశపెట్టాం. 8,850 మంది మహిళల చరవాణుల్లో డౌన్‌లోడ్ చేయించాం. సబ్ డివిజన్‌లో 149 పాఠశాలల్లో అవగాహన తరగతులు నిర్వహించాం. విద్యార్థినుల ఆత్మరక్షణ కోసం ప్రత్యేకంగా శిక్షకులను పెట్టి, తైక్వాండో తరగతులు నిర్వహిస్తున్నాం. ఆన్‌లైన్ మోసాలు ఎక్కువయ్యాయి. చాలామంది అవగాహనా రాహిత్యంతో మోసపోతున్నారు. బ్యాంకర్ల పేరుతో అకౌంట్ నంబర్లు, ఓటీపీలు అడిగితే ఎవరూ చెప్పవద్దు. అలాంటి వారితో మాట్లాడవద్దు.

గస్తీకి ప్రత్యేక బృందాలు..

ఈ ఏడాది ఇప్పటివరకు 70 చోరీలు జరిగాయి. 47 కేసులను ఛేదించాం. రానున్న పండగ రోజుల్లో ఇలాంటివి జరగకుండా పగలూ, రాత్రి గస్తీ నిర్వహిస్తాం. ప్రతి పీఎస్ పరిధిలో రెండు నుంచి మూడు బృందాలు ఉన్నాయి. ముఖ్యంగా గంజాయి అక్రమ రవాణా కట్టడికి ప్రత్యేకంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాం. ఇంజినీరింగ్, డిగ్రీ, ఇంటర్ కళాశాలల్లో సదస్సులు ఏర్పాటు చేసి, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం. మరిన్ని చర్యలు తీసుకుంటాం.

కొనుగోలు వేగవంతం చేయాలి

సిబ్బందితో మాట్లాడుతున్న జేసీ సేధుమాధవన్

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు ప్రక్రియ పక్కాగా నిర్వహించి, ట్రక్కు షీట్లు వేగంగా జారీ చేయాలని జేసీ సేధుమాధవన్ అధికారులకు సూచించారు. బుధవారం పెదమానాపురం రైతుసేవా కేంద్రాన్ని సందర్శించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓ రైస్ మిల్లును తనిఖీ చేసి, గోనె సంచులు, ట్రక్కు షీట్లు పరిశీలించారు. తహసీల్దారు హరికిరణ్, సీఎస్‌డీటీ సత్యనారాయణ, ఏవో గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

వసతుల కల్పన బాధ్యత యాజమాన్యాలదే

మాట్లాడుతున్న నాయమూర్తి శారదాంబ

రాజాం, న్యూస్‌టుడే: కార్మికులు పనులు చేసే ప్రదేశంలో స్వచ్ఛమైన నీరు, గాలి, పరిశుభ్రమైన వాతావరణం, తగిన ఉష్ణోగ్రతలు ఉండాలని, ఈ బాధ్యత యాజమాన్యాలదేనని సీనియర్ సివిల్ జడ్జి కె.శారదాంబ అన్నారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం రాజాంలోని కేశవ జూట్ మిల్లులో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. మానవహక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందన్నారు. కార్మిక కార్యాలయం నుంచి గుర్తింపు కార్డులను కార్మికులు పొందాలని సూచించారు. గ్రామీణ సీఐ హెచ్.ఉపేంద్ర, న్యాయవాదులు ఆర్.విజయ్‌కుమార్, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'పురపాలిక నిధులు దుర్వినియోగం'

బొబ్బిలి, న్యూస్‌టుడే: పురపాలికలో సాధారణ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని సీటూ జిల్లా ఉపాధ్యక్షుడు పి.శంకరరావు, నాయకులు గోపాలం, వాసు ఆరోపించారు. బుధవారం బొబ్బిలి సీటూ కార్యాలయంలో మాట్లాడారు. ఏడో వార్డు చాకలివీధిలో బోరు పేరుతో రూ.1.20 లక్షలు కేటాయించి తినేశారన్నారు. కాలువల్లో పూడిక తీయడానికి రూ.8.70 లక్షలు కేటాయించి, పనులు చేయకుండా దోచేశారన్నారు. పురపాలికలో పనిచేస్తున్న ఓ అధికారికి మూడు అంతస్తుల భవనం ఉంటే.. ఒక అంతస్తుకే పన్ను వేస్తున్నారన్నారు. అవసరం లేని పనిలో కార్మికులను నియమించి, రూ.4 నుంచి రూ.5 లక్షలు తీసుకుంటున్నారని ఆరోపించారు. విచారణ చేపట్టాలని డిమాండు చేశారు.

ప్రభుత్వ బడికి రక్షణ కరవు

రాజాం పట్టణంలోని వస్త్రపురి కాలనీ ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రాజాం- రామభద్రపురం ప్రధాన రహదారి సమీపంలో ఉండడంతో విద్యార్థులు ఒక్కసారిగా బయటికి వెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశముందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రక్షణ గోడ నిర్మించాలని కోరుతున్నారు. విషయం ఎంఈవో ప్రవీణ్‌కుమార్ వద్ద ప్రస్తావించగా.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. – న్యూస్‌టుడే రాజాం పట్టణం

విద్యార్థులకు అవగాహన అవసరం

విద్యార్థులతో ర్యాలీలో గజపతినగరం కోర్టు న్యాయమూర్తి విజయరాజ్‌కుమార్

గజపతినగరం, న్యూస్‌టుడే: మానవ హక్కులపై విద్యార్థులు అవగాహనతో ఉండాలని గజపతినగరం న్యాయమూర్తి బి.విజయరాజ్‌కుమార్ అన్నారు. బుధవారం మానవహక్కుల దినోత్సవం సందర్భంగా మరుపల్లి కస్తూర్బా విద్యార్థినులకు గుడ్ టచ్- బ్యాడ్ టచ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మానవ హక్కులపై పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం విద్యార్థినులతో ర్యాలీలో పాల్గొన్నారు. న్యాయవాది సూర్యనారాయణ, పాఠశాల ప్రత్యేక అధికారి హైమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధాన్యం మిల్లుల పరిశీలన

కృష్ణాపురంలో మిల్లు యజమానితో మాట్లాడుతున్న అధికారులు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు బొబ్బిలి మండలం కోమటిపల్లి, కృష్ణాపురం, గొల్లపల్లి గ్రామాల్లో ధాన్యం మిల్లులను శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల సాంకేతిక సహాయ మేనేజర్లు శ్రీరామ్, విజయరాజు, విశాఖ జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత బుధవారం పరిశీలించారు. ధాన్యం మరాడితే ముక్కలవుతుందని, తేమశాతం ఎక్కువగా ఉందని, అదనంగా ధాన్యం ఇవ్వాలని మిల్లర్లు అడుగుతున్నారని వెళ్లిన ఫిర్యాదుల మేరకు ప్రభుత్వం స్పందించింది. పరిశీలించి వాస్తవం తేల్చాలని మూడు జిల్లాల సాంకేతిక అధికారులను నియమించింది. వారు మిల్లులను పరిశీలించారు. ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు.

అమ్మవారి హుండీ ఆదాయం లెక్కింపు

చీపురుపల్లి: చీపురుపల్లి కనక మహాలక్ష్మీ అమ్మవారి హుండీ ఆదాయం లెక్కింపు బుధవారం జరిగింది. సెప్టెంబర్ 10 నుంచి మొత్తం రూ.4,91,807 ఆదాయం వచ్చిందని దేవాదాయశాఖ ఈవో జి.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు గవిడి నాగరాజు, పొట్నూరు త్రినాథరావు, పాలక వర్గ సభ్యులు, చీపురుపల్లి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నానాజీబాబు తదితరులు పాల్గొన్నారు.

పనులు పూర్తయ్యేదెన్నడో?

మెరకముడిదాం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న సమావేశ భవనం పనులు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.80 లక్షలు ఉపాధిహామీ పథకం నిధులు దీనికి కేటాయించారు. పనులు ప్రారంభమై ఏడాది దాటింది. గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో మధ్యలోనే వదిలేశారు. పూర్తిచేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. విషయాన్ని ఏఈ హరికృష్ణ వద్ద ప్రస్తావించగా.. బిల్లులు విడుదలైన వెంటనే పనులు ప్రారంభించి, పూర్తి చేయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, మెరకముడిదాం

ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం

హాజరైన ఉపాధ్యాయులు

రేగిడి, న్యూస్‌టుడే: అంబేడ్కర్ గురుకులాల్లో చదువుతున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని గురుకుల కళాశాలల సమన్వయకర్త ఎం.మాణిక్యం అన్నారు. బుధవారం రేగిడి మండలం ఉంగరాడ మెట్ట గురుకుల కళాశాలలో కార్యశాల నిర్వహించారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పలు అంశాలపై చర్చించారు. సబ్జెక్టులపై ఉపాధ్యాయులు బృందాలుగా విడిపోయి మాట్లాడారు. ఉంగరాడ మెట్ట ప్రిన్సిపల్ రఘురాంనాయుడు, వైస్ ప్రిన్సిపల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

ప్రమాదాల నియంత్రణకు చర్యలు

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి నుంచి చీపురుపల్లి మీదుగా రాజాం వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు ఎస్పీ ఆదేశాల మేరకు సిబ్బంది చర్యలు చేపట్టారు. పాత టైర్లకు రేడియం స్టిక్కర్లు అతికించి, ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాల్లో ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేశారు. వీటిని గరివిడి పోలీసుస్టేషన్‌లో చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు, సీఐ శంకరరావు, ఎస్సై లోకేశ్వరరావు బుధవారం పరిశీలించారు. రహదారి భద్రతా నిబంధనలపై చోదకులకు అవగాహన కల్పించాలని డీఎస్పీ సూచించారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలోని మల్లికార్జునకాలనీకి చెందిన వృద్ధురాలు ఎస్.విజయరత్నం (78) ఈనెల 6న ఉదయం దీపం పెడుతుండగా.. చీరకు నిప్పు అంటుకుని గాయపడ్డారు. ముఖం, శరీరంపై తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు విశాఖలోని ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ.. బుధవారం వేకువ జామున మృతిచెందినట్లు రాజాం పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

యువకుడికి తీవ్రగాయాలు

గంట్యాడ గ్రామీణం: రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడిన ఘటన గంట్యాడ మండలంలో చోటుచేసుకుంది. రావివలస గ్రామానికి చెందిన ఆర్.ఆదినారాయణ ద్విచక్రవాహనంపై కొండతామరాపల్లి నుంచి రావివలస వెళ్తుండగా గింజేరు కూడలి వద్ద జాతీయరహదారిపై బుధవారం రాత్రి మేకలను ఢీకొట్టాడు. రెండు మేకలు మృతిచెందాయి. ద్విచక్రవాహనదారుడు తలకు తీవ్రగాయాలై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. స్థానికులు 108లో విజయనగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందలేదని ఎస్సై సాయికృష్ణ తెలిపారు.

అయిదు ఎకరాల గడ్డివాము దగ్ధం

గరివిడి: కాపుశంభాంలో బుధవారం అయిదు ఎకరాల గడ్డివాము దగ్ధమైంది. స్థానిక నివాసితురాలు వెలిగించిన దీపం కారణంగా మంటలు చెలరేగినట్లు బాధితుడు మజ్జి శ్రీను తెలిపారు. మంటలను అదుపు చేశామని రాజాం అగ్నిమాపక అధికారి ఆశోక్ తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మెంటాడ: మహిళలు అన్ని రంగాల్లో రాణించి, సొంతంగా ఆర్థిక స్వేచ్ఛ సాధించాలని వెలుగు ఏపీఎం అన్నపూర్ణ అన్నారు. బుధవారం మండలంలోని వెలుగు సమావేశ మందిరంలో గ్రామైక్య సంఘాల వీవోలు, వీవోఏలు, వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్షించారు. సేంద్రియ ఎరువుల వినియోగం ద్వారా కలిగే లాభాలు, పిల్లలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం, పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

మంత్రి చొరవతో వంతెన మంజూరు

గజపతినగరం: చంపావతి నదిపై మర్రివలస గ్రామానికి వంతెన నిర్మాణానికి నిధులు ఉన్నా.. గత ప్రభుత్వం పనులు చేపట్టకపోవడంతో అవి రద్దయ్యాయని, మంత్రి కొండపల్లి చొరవతో మళ్లీ రూ.6.50 కోట్లు మంజూరయ్యాయని ఏఎంసీ అధ్యక్షుడు పీవీవీ గోపాలరాజు అన్నారు. బుధవారం ఆ పార్టీ మండలాధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి తదితరులు వంతెన ప్రాంతాన్ని పరిశీలించారు.

కార్మిక కోడ్లు రద్దు చేయాలి

రాజాం: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలని పీపుల్ ఫర్ ఇండియా కన్వీనర్ మక్క అప్పలనాయుడు, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కార్యదర్శి ఎం.శ్రీనివాసం డిమాండు చేశారు. బుధవారం రాజాం జీవిత బీమా కార్యాలయంలో నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. నాలుగు కోడ్లను రద్దు చేసి, 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరారు. జీవిత బీమా డివిజన్ నాయకులు పి.ప్రభాకర్, దేవి, రెడ్డి మోహనరావు, కె.సురేష్ పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

గరివిడి: వెదుళ్లవలసలో 25 మంది మహిళలకు కేంద్ర ప్రభుత్వం ఉజ్వల యోజన కింద ఉచితంగా ఇచ్చిన గ్యాస్ పొయ్యి, సిలిండర్, రెగ్యులేటర్, పైపులను బుధవారం పంపిణీ చేశారు. భాజపా నియోజకవర్గ ఉప కన్వీనరు ఎం.శ్రీనివాసరావు, మండలాధ్యక్షుడు జి.త్రినాథ్ రామ్, మాజీ సర్పంచి ఎం.సూర్యనారాయణ, పీఏసీఎస్ డైరక్టర్ ఎన్.రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సేవలు ఎనలేనివి

బొబ్బిలి, న్యూస్‌టుడే: పురపాలికలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివని పురపాలిక అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు, కమిషనర్ రామలక్ష్మి అన్నారు. బుధవారం సాయంత్రం గ్రీన్‌బెల్ట్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీను సత్కరించారు. స్వచ్ఛ పురపాలిక అవార్డు అందుకోవడం వెనుక సిబ్బంది కృషి గొప్పదన్నారు. గ్రీన్‌బెల్ట్ అధ్యక్షుడు ఎస్.వి.రమణమూర్తి, ప్రముఖ కంటి వైద్య నిపుణుడు కేవీ అప్పారావు, ఆర్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జాబితాల్లో లోపాలుంటే తెలియజేయాలి

నేతలతో మాట్లాడుతున్న ప్రమీలా గాంధీ

గజపతినగరం, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితాల్లో లోపాలుంటే వెంటనే బీఎల్వోలకు తెలియజేసి, వాటిని సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ఓటర్ల జాబితాల సవరణ అధికారిణి ప్రమీలా గాంధీ అన్నారు. బుధవారం తహసీల్దారు కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. మృతులు, శాశ్వత వలసదారులను గుర్తించి, వివరాలు తొలగించేందుకు దరఖాస్తు చేయాలన్నారు. తహసీల్దారు రత్నకుమార్, రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు ఎస్.ఓ.పి. 9/2025లో తే 05-12-25 నాడు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఇందుమూలముగా తెలియపర్చునది ఏమనగా విజయనగరం జిల్లా, బొబ్బిలి మున్సిపాలిటీలో పాకీవీధి కాపరస్తుడు అయిన గంట్రేటి కురమయ్య కుమారుడు గంట్రేటి పోలరాజు, సదరు కోర్టులో శ్రీమతి గంట్రేటి అసిరమ్మ తన జీవిత కాలములో ఇతనిని చిన్నతనంలో దత్తతు తీసుకొనినది అని, ఆమె మరణాంతరం ఆమెకు ఇతడే వారసుడు అని, ఆమె యొక్క బ్యాంకులో గల నిల్వ ధనం వసూలు చేయు నిమిత్తం, అతనిని వారసుడిగా ధృవీకరించుతూ సక్సేషన్ సర్టిఫికేట్ వానికి ఇప్పించమని కోరుతూ సదరు కోర్టులో SOP 9/2025 దాఖలు చేసి యున్నారు. సదరు కేసు వాయిదా తే. 22-01-26 నాటికి అయి ఉన్నది. సదరు విషయంలో ఎవ్వరికైన ఎవ్విదమైన అభ్యంతరములు ఉన్న యెడల వ్యక్తిగతంగా కానీ, వకీలు మూలకంగా కాని సదరు వాయిదా నాడు సదరు తేదీని అనగా తే. 22-01-2026 ది నాడు హాజరు అయి గలందులకు తెలియపర్చడమైనది. అటుల కాని ఎడల పరోక్షముగా అతని తర్పున తీర్పు చెప్పబడునని ఈ నోటీసు ద్వారా తెలియపర్చడమైనది.

మత్స ఆనంద్‌కుమార్
పిటిషనర్ తర్పు న్యాయవాది
బొబ్బిలి. 9440253243
బొబ్బిలి
11-12-25

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి.. గంట్యాడ గ్రామీణం: కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతోందని తెదేపా మండలాధ్యక్షుడు కొండపల్లి భాస్కరరావు అన్నారు. బోనంగి గ్రామంలో రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మంత్రి కొండపల్లి ఇచ్చిన హామీ ప్రకారం బోనంగి మదనాపురం రహదారికి రూ.2.61 కోట్లు, పెదమజ్జిపాలెం గింజేరు గ్రామానికి రూ.2.16 కోట్లు మంజూరు చేశారన్నారు.

వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు.. గంట్యాడ గ్రామీణం: బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ నీలకంఠేశ్వరరెడ్డి అన్నారు. గంట్యాడ పీహెచ్‌సీలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ సమస్యలను తెలుసుకోవాలన్నారు.

హక్కుల పరిరక్షణకు పాటుపడాలి

మాట్లాడుతున్న న్యాయమూర్తి రోహిణీరావు

బొబ్బిలి, న్యూస్‌టుడే: మానవ హక్కుల పరిరక్షణకు అందరూ పాటుపడాలని అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోహిణీరావు అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బొబ్బిలిలో అవగాహన కార్యక్రమం జరిగింది. పట్టణ సీఐ సతీష్‌కుమార్, మానవ హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు మానస, న్యాయవాదులు పి.రామనరసింహరావు, ఎం.రంగసాయిరెడ్డి, కళింగ వైశ్య సంఘ రాష్ట్ర డైరెక్టర్ సాయిరమేష్ తదితరులు పాల్గొన్నారు.

టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

బొబ్బిలిలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: టెట్ నుంచి ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని యూటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం బొబ్బిలి ఉప విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. రాష్ట్రం ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని రాష్ట్ర నాయకులు విజయగౌరి డిమాండు చేశారు. ★ చీపురుపల్లి, గజపతినగరం, రాజాం: చీపురుపల్లి మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు మీసాల అప్పలనాయుడు, గజపతినగరంలో జిల్లా కోశాధికారి సీహెచ్.భాస్కరరావు, రాజాంలో రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహనరావు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.

'వైద్య కళాశాలల ప్రైవేటీకరణ దారుణం'

చీపురుపల్లిలో ర్యాలీ చేస్తున్న నాయకులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయడం దారుణమని మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ వైకాపా చేపట్టిన సంతకాల సేకరణ పత్రాలను బుధవారం విజయనగరం తరలించారు. మూడు రహదారుల కూడలి నుంచి ఆంజనేయపురం వరకు ర్యాలీ నిర్వహించారు. నాయకులు బొత్స సందీప్, అనూష తదితరులు పాల్గొన్నారు ★ గజపతినగరం: మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ఆధ్వర్యంలో గజపతినగరంలోని సంతకాల ప్రతులను తరలించారు. ★ రాజాం: ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, వైకాపా రాజాం నియోజకవర్గ సమన్వయకర్త తలే రాజేష్ సంతకాల ప్రతులను ప్రత్యేక వాహనంలో జిల్లా కేంద్రానికి పంపారు. ★ బొబ్బిలి: మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

కనీస పింఛను ఇవ్వాలని నిరసన

గరివిడి, న్యూస్‌టుడే: ఈపీఎఫ్ కనీస పింఛను రూ.9 వేలు చెల్లించాలని, ఉచిత వైద్యం, ప్రయాణ రాయితీ కల్పించాలని పింఛనుదారులు డిమాండు చేశారు. బుధవారం గరివిడి మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. తహసీల్దారు బంగార్రాజుకు వినతిపత్రం అందజేశారు. పింఛనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓఎస్ఎన్ మూర్తి, అధ్యక్షుడు విశ్వనాథరాజు, ఉపాధ్యక్షుడు కంది రామారావు, కోశాధికారి గౌరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పది రహదారులకు రూ.9.70 కోట్లు

మాట్లాడుతున్న రామ్ మల్లిక్ నాయుడు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామీణ ప్రాంతాల రహదారులను మెరుగు పరుస్తామని చెప్పిన మాటను సీఎం చంద్రబాబునాయుడు అమలు చేశారని తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్‌నాయుడు అన్నారు. బుధవారం చీపురుపల్లిలో విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో పది రహదారులకు రూ.9.70 కోట్లు మంజూరు చేయడంతో ప్రజలందరి తరఫున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. నాయకులు రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు, పైల బలరాం, ముల్లు రమణ తదితరులు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అప్రమత్తం

స్థానికులతో మాట్లాడుతున్న వైద్య బృందం

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి పట్టణంలోని రామేశ్వర కాలనీలో తొమ్మిదేళ్ల బాలిక స్క్రబ్ టైఫస్ లక్షణాలతో ఆసుపత్రిలో చేరడంతో వైద్యారోగ్య శాఖ అప్రమత్తమైంది. రాపిడ్ రెస్పాన్స్ టీమ్ బుధవారం కాలనీలో పర్యటించింది. స్థానికులతో మాట్లాడారు. ప్రజలను అప్రమత్తం చేసేందుకు అవగాహన శిబిరాలు నిర్వహించాలని పీహెచ్‌సీ వైద్యాధికారులకు సూచించారు. ఇంటింటికీ వెళ్లి సర్వే చేపట్టారు. బాలిక కోలుకుంటోందని పీహెచ్‌సీ వైద్యాధికారి రాజ్యలక్ష్మి తెలిపారు.



(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

మాట్లాడుతున్న మేజిస్ట్రేట్ కనకలక్ష్మి

ర్యాలీలో పాల్గొన్న న్యాయమూర్తి విజయ చందర్

ప్రశ్నించేతత్వం అలవాటు చేసుకోవాలి

విజయనగరం విద్యావిభాగం: జిల్లాలోని పలు ప్రాంతాల్లో మానవ హక్కుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి ఎ.కృష్ణ ప్రసాద్ మహారాజా స్వయంప్రతిపత్తి కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఎస్సై ప్రసన్నకుమార్, ప్రిన్సిపల్ ఎం.సాంబశివరావు, ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారి జి.చంద్రశేఖర్, ప్రోగ్రాం అధికారులు సి.హెచ్.చిన్నం నాయుడు, పీబీఎన్‌బీ శర్మ, ఎస్.వై.విష్ణు పాల్గొన్నారు. ❖ కొత్తవలస: జూనియర్ సివిల్ జడ్జి కె.విజయ చందర్ మానవ హక్కుల దినోత్సవాన్ని మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో కోర్టు వద్ద నిర్వహించారు. ఏజీపీ ఎం.వి.ఎస్.గిరిబాబు, న్యాయవాదుల సంఘం అధ్యక్షురాలు డీవీఎల్ దేవి, సీనియర్ న్యాయవాదులు ఎన్.శ్రీరామమూర్తి, కె.మహేశ్వరరావు, డి.శ్రీనివాసరావు, న్యాయవాదులు, ఎక్సైజ్ శాఖ సీఐ రాజశేఖర్ నాయుడు, ఎస్సై జోగారావు, పీడీ కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ❖ ఎస్.కోట: శ్రీవివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా, మండల న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి బి.కనకలక్ష్మి, న్యాయవాది బి.రామకృష్ణ, హెచ్ఆర్‌సీఐ జిల్లా కార్యదర్శి యల్లపు సన్యాసిరావు, న్యాయవాదులు, లోక్‌అదాలత్ సభ్యుడు బి.సత్యనారాయణ, సీనియర్ న్యాయవాది ఆర్.సత్యనారాయణ, కళాశాల కరస్పాండెంటు సీహెచ్ఆర్‌కే ప్రసాద్, ప్రిన్సిపల్ ఎం.భాస్కరరావు, ఎస్సై గోవిందరావు పాల్గొన్నారు. ❖ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ సీహెచ్ కేశవరావు అధ్యక్షతన జరిగింది.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఎ.కృష్ణ ప్రసాద్

నవోదయ ప్రవేశ పరీక్షపై అవగాహన

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: మండలంలోని కిల్తంపాలెం పీఎంశ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశానికి ఈనెల 13న నిర్వహించే ప్రవేశ పరీక్ష నిర్వహణపై సిబ్బందికి ఓరియెంటేషన్ కార్యక్రమం జరిగింది. విజయనగరం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో బుధవారం నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ వి.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పరీక్ష విధానం, ప్రశ్నాపత్రం నిర్మాణం, పాటించాల్సిన నియమాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు.

ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్

తెరపై ఈనాడు
❖ ఎన్సీఎస్ : ఆంధ్రాకింగ్ తాలూకా ❖ శ్రీకృష్ణ : రాజు వెడ్స్ రాంబాయి ❖ ఆదిత్య : మాస్ జాతర ❖ లీలామహల్ : రివాల్వర్ రీటా ❖ రంజనీ స్క్రీన్– 1 : ఆంధ్రాకింగ్ తాలూకా ❖ శివరంజనీ స్క్రీన్–2 : అమరకావ్యం ❖ సప్తగిరి : 12ఎ రైల్వే కాలనీ
– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

అదనంగా అడిగితే ఫిర్యాదు చేయండి

❓ పీఎం కిసాన్ డబ్బులు నా బ్యాంకు ఖాతాలో జమకాలేదు. – చప్పా నాయుడు, భాస్కరరావు, రేవళ్లపాలెం, ఎస్.కోట, – పి.లక్ష్మణరావు, పత్తికాయవలస, చీపురుపల్లి **ఏడీ నాగభూషణరావు:** మీ ఆధార్ నంబరు పట్టుకుని ఆర్ఎస్‌కేలో వీఏఏను సంప్రదించి ఏపీఎఫ్ఆర్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. లింక్డ్ ఫోన్‌నెంబర్, 1బీ, బ్యాంకు పాస్ పుస్తకం తీసుకెళ్లాలి. మీ చరవాణికి నాలుగు సార్లు ఓటీపీ వస్తుంది. నమోదుచేయగానే సమస్య పరిష్కారమవుతుంది. ❖ లక్ష్మణరావుకు సంబంధించి వివరాలు పరిశీలించాం. ఏపీఎఫ్ఆర్ వివరాలు నమోదు చేయండి. ఆర్ఎస్‌కేలో వీఏఏ ఈ ప్రక్రియ పూర్తిచేస్తారు.

ప్రభుత్వ పథకాల నగదు రాకపోతే సమస్య పరిష్కరించే బాధ్యత తీసుకుంటామని **వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు ఏ.నాగభూషణరావు, మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరావు** చెప్పారు. సాంకేతిక కారణాలతో నగదు కొందరి ఖాతాల్లో జమ కావడం లేదని, ఇబ్బందులున్న వారు రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలన్నారు. మిల్లర్లు రైతుల నుంచి అదనంగా ధాన్యం డిమాండు చేస్తే ఫిర్యాదు చేయాలన్నారు. బుధవారం 'ఈనాడు' 'ఫోన్‌ఇన్' కార్యక్రమంలో అన్నదాతల ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దన్నారు. ఆర్ఎస్‌కేలకు ఇచ్చిన ధాన్యానికి నగదు 48 గంటల్లో వారి ఖాతాల్లో వేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.
– న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

❓ అన్నదాత సుఖీభవ నగదు నా ఖాతాలో జమ కాలేదు, గోనె సంచులు అందలేదు. – సబ్బవరపు లక్ష్మి, సూరినాయుడు, డెంకాడ, – యడ్ల సన్యాసమ్మ, దెందులూరు ❖ ఆధార్ నంబర్‌తో భూమి వివరాలు లింక్ చేసుకోవాలి. 1బీ, పాస్‌బుక్‌తో వీఆర్వోను సంప్రదించండి. గోనెలు మీ దగ్గర ఉంటే వినియోగించుకోవచ్చు. ప్రభుత్వం డబ్బులిస్తుంది. ట్రక్‌షీటులో ఆ వివరాలు నమోదు చేయాలి. ❖ సన్యాసమ్మకు సంబంధించి మీ ఇంట్లో ఒక వ్యక్తికి నిధులు జమవుతున్నాయని, హౌస్‌హోల్డ్ మ్యాపింగ్, జీఎస్‌డబ్ల్యూలో మార్పులు చేసుకోవాలి. పంచాయతీ కార్యదర్శిని సంప్రదించండి.

❓ పథకంలో మాకు వచ్చిన సొమ్ము బ్యాంకు ఖాతాలో పడలేదు. – బి.సీతారాం, జొన్నవలస – కె.సూరమ్మ, రాములమ్మ చెల్లూరు, సిరియాలపేట, – పి.అప్పలనాయుడు, పత్తికాయవలస ❖ ఏడీ, ఏవో: మీ పూర్తి వివరాలను పరిశీలించగా, సాగుచేస్తున్న భూమిని ముందుగా మ్యుటేషన్ చేయించుకుంటే సమస్య పరిష్కారం అవుతుంది. ❖ సూరమ్మ, రాములమ్మల ఆధార్ ఆధారంగా వివరాలను పరిశీలించాం. వీఆర్వోను సంప్రదించాలి. మీ భూములను మీ పేరుతో మార్చుకుంటే సమస్య పరిష్కారమవుతుంది. ❖ అప్పలనాయుడుకు పది సెంట్లు కంటే తక్కువ భూమి ఉంది. వెబ్‌ల్యాండ్‌లో మీ పేరు కనిపించట్లేదు, వీఆర్వోను సంప్రదించండి

❓ మిల్లరు క్వింటాకు అదనంగా అయిదు కిలోల ధాన్యం అడుగుతున్నారు? – గొర్లె లక్ష్మణరావు, పత్తికాయవలస, చీపురుపల్లి ❖ లిఖితపూర్వకంగా తహసీల్దారుకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటారు. రైతులు అదనంగా ధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదు.

❓ టార్పాలిన్లు లేకపోవడంతో వర్షాలు కురిస్తే నష్టపోతున్నాం? – సిరిపురపు అప్పలస్వామినాయుడు, కోరుకొండ ❖ వ్యవసాయఅధికారి శ్రీనివాసరావు: సరఫరాకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. వచ్చిన వెంటనే ఆర్ఎస్‌కేల ద్వారా అందిస్తాం.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
విజయనగరం పట్టణం- 80089 02900
విజయనగరం గ్రామీణం-80085 74317
ఎస్.కోట -80085 74326
భోగాపురం -70959 54646

?: అయ్యప్పనగర్‌లో కాలువలు శుభ్రం చేయడం లేదు. **- ఉమారాణి, స్థానికురాలు**
★ సిబ్బందిని పంపించి, కాలువలు శుభ్రం చేయిస్తాం. **- పి.నల్లనయ్య, కమిషనరు**
– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం
?: చెల్లూరు నుంచి గొల్లలపేట వెళ్లే మార్గంలో వీధి దీపాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. **- స్థానికులు** ★ పరిశీలించి కొత్తవి ఏర్పాటు చేస్తాం. **- శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ** – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

పరిసరాలు శుభ్రం

స్పందనకు వందనం

కొత్తవలస, న్యూస్‌టుడే: పట్టణంలోని శివాజీనగర్‌లోని కాలువలను సిబ్బంది శుభ్రం చేశారు. ఇక్కడి డ్రైనేజీలు పూడికపోవడంతో దుర్గంధం ఎక్కువై ఇబ్బంది పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. పంచాయతీ శానిటరీ మేస్త్రి ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా.. కార్మికులతో మంగళవారం శుభ్రం చేయించారు.

రోడ్డు, కల్వర్టుల నిర్మాణం

విజయనగరం పట్టణం: నగరంలోని సంతోష్‌నగర్‌లో కల్వర్టులు, రోడ్డు పాడయ్యాయని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. సమస్యపై నగరపాలిక అధికారులు స్పందించి, పనులు చేయించారు.

ఎట్టకేలకు చెత్త తొలగింపు

కొత్తవలస, న్యూస్‌టుడే: మండలంలోని తుమ్మికాపల్లి సచివాలయానికి సమీపంలో ఉన్న చేతిపంపు వద్ద పేరుకుపోయిన చెత్తను ఎట్టకేలకు తొలగించారు. దీనిపై 'బోరు' మంటోంది' శీర్షికన బుధవారం ఈనాడులో కథనం ప్రచురితమయింది. స్పందించిన సచివాలయ కార్యదర్శి రాజ్‌కుమార్ చర్యలు తీసుకున్నారు.

చెత్తశుద్ధి చేసేదెన్నడో...?

నెల్లిమర్ల మండలం కొత్తపేట గ్రామంలో ఉన్న చెత్తశుద్ధి నిర్వహణ కేంద్రం అసంపూర్తిగానే మిగిలింది. గ్రామంలో చెత్త సేకరించి తడి, పొడి వేరుచేయకుండా ఖాళీగా వదిలేశారు. వర్మీ కంపోస్టు తయారీ కూడా నామమాత్రంగానే ఉంది. రైతులకు అవసరమైన సేంద్రియ ఎరువును తయారు చేసేందుకు తగిన సిబ్బంది లేక ఇబ్బందులు తప్పడం లేదు. దీనిపై ఎంపీడీవో కె.రామకృష్ణరాజును వివరణ కోరగా వర్మీ కంపోస్టు తయారీకి చర్యలు చేపట్టనున్నామని, రైతుల అవసరం మేరకు ఎరువులను సరఫరా చేస్తున్నామన్నారు. – న్యూస్‌టుడే, నెల్లిమర్ల

అధ్వానం.. అవస్థలమయం

పట్టణంలో చింతవీధి దెప్పి ప్రాంతం పూర్తిగా అధ్వానంగా మారింది. పలువురు తమ ఇళ్లలోని వ్యర్థాలను ఇక్కడే పడేస్తున్నారు. దీంతో మార్గమంతా వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. రాకపోకలు సాగించడానికి తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విషయం పంచాయతీ శానిటరీ మేస్త్రీ నానిగిరి కృష్ణ వద్ద ప్రస్తావించగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, శృంగవరపుకోట

ర్యాలీతో ట్రాఫిక్‌కు అంతరాయం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం వైద్య కళాశాలను ప్రైవేటీకరిస్తోందంటూ వైకాపా నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంతో నగరంలోని మూడులాంతర్ల వద్ద పైడితల్లి ఆలయం సమీపంలో బుధవారం గంట పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. అఖిల పార్టీ చేపట్టిన బైక్ ర్యాలీని మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభించారు. ఆ మార్గంలో ప్రయాణికులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మేయర్ విజయలక్ష్మి, నాయకులు రాజేష్, సత్యంత, బంగారునాయుడు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

పైడి తల్లి ఆలయం దారిలో నిలిచిన ట్రాఫిక్

నాణ్యమైన విద్య విద్యార్థుల హక్కు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: నాణ్యమైన విద్యనభ్యసించే హక్కు ప్రతి విద్యార్థికి ఉందని ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు. భవిష్యత్తును నిర్దేశించేది చదువేనన్న విషయాన్ని విద్యార్థులు గుర్తించాలన్నారు. మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకుని బుధవారం సెయింట్ ఆన్స్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. సాంకేతికతపై పట్టు సాధిస్తే ఉజ్వల భవిత ఉంటుందన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎ.కృష్ణప్రసాద్, ఏబీ ఛారిటబుల్ ట్రస్ట్ డా.ఎం.ఎస్.స్వరూప్, సెట్విజ్ సీఈవో హమ్సిక, డీఈవో యు.మాణిక్యంనాయుడు, డీఎస్పీ గోవిందరావు, ఆర్ఐవో ఎస్.తవిటినాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ దామోదర్

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

జామి, న్యూస్‌టుడే: జడ్డేటివలస గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే లలితకుమారి, రాంప్రసాద్ బుధవారం ఆవిష్కరించారు. మాజీ సర్పంచి ఆర్.ముత్యాలనాయుడు జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు నిర్మించిన బస్సు షెల్టరును ప్రారంభించారు. తెలుగు ప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే కొనియాడారు. తెదేపా మండలాధ్యక్షుడు వర్రి రమణ, స్వామినాయుడు, గనివాడ ఎర్నాయుడు, దాసరి కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట రత్నాజి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి దంపతులు

రోడ్డుప్రమాదంలో వ్యక్తికి గాయాలు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలైన ఘటన మండలంలో చోటుచేసుకుంది. 108 వాహన సిబ్బంది తెలిపిన వివరాల మేరకు.. సోంపురానికి చెందిన జి.బాలాజీ గోల్డ్‌స్టార్ కూడలిలో రోడ్డుపై తిరుగుతూ ఉండగా.. అటుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. స్థానికుల సమాచారంతో క్షతగాత్రుడిని ఎస్.కోట ఆసుపత్రికి తరలించినట్లు వాహన సిబ్బంది చెప్పారు. ఎలాంటి కేసు నమోదు కాలేదు.

మృతుని వివరాలు లభ్యం

ఎల్.కోట: రంగరాయపురం సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పితాని అప్పారావు (65) వివరాలు లభించినట్లు ఎస్సై నవీన్‌పడాల్ తెలిపారు. సబ్బవరం దగ్గర ఇరువాడకు చెందిన అతను కూలి పనుల నిమిత్తం విజయవాడ వెళ్లిపోయారు. రంగాపురంలో ఉన్న సోదరిని చూసేందుకు వెళ్తుండగా, వెనుక నుంచి వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో అప్పారావు అక్కడికక్కడే మృతి చెందారు. అతని వద్ద ఉన్న పత్రాలతో కుటుంబసభ్యులకు సమాచారం అందించినట్లు పేర్కొన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.

అదాలత్ కేసులను పర్యవేక్షించాలి

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: లోక్ అదాలత్‌లో పరిష్కారమయ్యే కేసులను ప్రతి రోజు డీఎస్పీ, సీఐలు పర్యవేక్షించాలని ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. ఈ నెల 13న జిల్లాలో జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ల్లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

మానవత్వం చాటుకున్న డీఎస్పీ

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని విజయనగరం ఆర్మ్‌డ్ డీఎస్పీ ఇ.కోటిరెడ్డి బుధవారం ఆసుపత్రికి తరలించారు. గంట్యాడ మండలం రామవరం వైపు నుంచి విజయనగరం వస్తున్న క్రమంలో అదుపుతప్పి రోడ్డు పడిపోయాడు. ఆ సమయంలో అటుగా వెళ్తున్న డీఎస్పీ వాహనం ఆపి బాధితుడికి సపర్యలు చేసి స్థానికుల సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడి వివరాలు తెలియాల్సి ఉంది.

ఆబ్కారీ కార్యాలయంలో వైద్యశిబిరం

అయ్యన్నపేట: ఆబ్కారీ శాఖ కార్యాలయంలో మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆ శాఖ డీసీ వై.శ్రీనివాస్ చౌదరి తెలిపారు. సీఐ, ఎస్సై, సిబ్బంది మొత్తం 59 మందిని పరీక్షించినట్లు చెప్పారు. రెండ్రోజుల పాటు శిబిరం అందుబాటులో ఉంటుందన్నారు. అధికారులు రామచంద్రరావు, బి.శ్రీనాథుడు, ఎస్.దొర, కె.మన్మధరావు పాల్గొన్నారు.

తహసీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

టెట్ వద్దంటూ ఉపాధ్యాయుల నిరసన

శృంగవరపుకోట: టెట్ పరీక్ష నుంచి ఇన్ సర్వీసు ఉపాధ్యాయులను మినహాయించాలని, సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బుధవారం తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. తహసీల్దారు డి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. ఉపాధ్యాయులు ఎంవీఎస్ నారాయణ, శ్రీనివాసరావు, రమణ, వెంకటరావు, దేముడు, లక్ష్మి, రాము తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా ఉండాలి

విజయనగరం ఉడాకాలనీ, కంటోన్మెంటు: విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అండగా ఉండాలని, వారి కనీస అవసరాలు తీర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ కోరారు. బుధవారం శ్రీవిజయదుర్గ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దవడ కొండబాబు అధ్యక్షతన సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. సంఘం ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగ్ తయారీ కేంద్రంలో శిక్షణ పొందిన వారికి ధ్రువపత్రాలు అందజేశారు.

మాట్లాడుతున్న బాబ్జీ

సమస్యలకు పరిష్కారం ఎప్పుడో?

విజయనగరం పట్టణం న్యూస్‌టుడే: నగరంలోని ఝాన్సీనగర్, సంతోష్‌నగర్, గాంధీనగర్, గణేష్‌నగర్‌లలో సమస్యలు తిష్ఠ వేశాయి. మూడు డివిజన్లు, 35, 36, 37 వార్డులకు సంబంధించిన శ్మశాన వాటిక రహదారి అభివృద్ధికి నోచుకోక అధ్వానంగా ఉంది. దారి పొడవునా చెత్త కుప్పలు పేరుకుపోయాయి. ఆ మార్గంలో బహిరంగ మలమూత్ర విసర్జనలతో దుర్గంధం వెదజల్లుతోంది. వీటీ అగ్రహారం కూడలిలో గతంలో ఉండే బస్సు షెల్టరును తొలగించారు. వీటీ అగ్రహారం, కొత్తమజ్జిపేటకు వెళ్లే రోడ్డు గోతులమయంగా మారింది. దీంతో వాహనచోదకులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. సమస్యలున్న ఆయా ప్రాంతాలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ పి.నల్లనయ్య తెలిపారు.

శ్మశానవాటికకు వెళ్లే రహదారి దుస్థితి ఇదీ..

ప్రతి ఒక్కరూ మానవ హక్కులను కాపాడాలి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ మానవ హక్కులను కాపాడాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కందుల సురేఖ అన్నారు. బుధవారం నెల్లిమర్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. హక్కుల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. కళాశాల ఆవరణలో మానవహారంగా ఏర్పడ్డారు.

మానవహారంగా విద్యార్థులు, అధ్యాపకులు

స్క్రబ్‌టైఫస్ జ్వరాలపై అవగాహన

కొత్తవలస, న్యూస్‌టుడే: వియ్యంపేటలో డా.బి.ఆర్.అంబేడ్కర్ బాలికల గురుకులం విద్యార్థులకు స్క్రబ్‌టైఫస్ జ్వరాలపై బుధవారం వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి గోపాలకృష్ణ ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ ఎస్.వి.ఎస్.లక్ష్మి ఆధ్వర్యంలో పలు విషయాలను వివరించారు. పీహెచ్సీ ఆరోగ్య పర్యవేక్షకుడు ఈశ్వరరావు, ఆరోగ్య సహాయకుడు ఎల్.సత్యారావు తదితరులు ఉన్నారు.

అవీ.. ఇవీ.. అన్నీ

వంద రోజుల ప్రణాళికపై అవగాహన

వేపాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రానికి సమీపంలోని బక్కునాయుడుపేట కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులకు వంద రోజుల ప్రణాళికపై ఎంఈవో పి.బాలభాస్కరరావు బుధవారం అవగాహన కల్పించారు. వార్షిక పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కిరణ్మయి పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విజయనగరం బాబామెట్ట న్యూస్‌టుడే: రెడ్‌క్రాస్ సొసైటీ, సత్య డిగ్రీ కళాశాల వారు సంయుక్తంగా రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ కే.ఆర్.డి.ప్రసాద్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం సత్యా కళాశాలలో బుధవారం ఏర్పాటుచేశారు. పూర్వ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొని 63 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. వారికి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సౌజన్యంతో ప్రోత్సాహక బహుమతులు అందించారు. దీనిలో రెడ్‌క్రాస్ సిబ్బంది, ఇతర అధికారులు సాయికుమార్, సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నిల్వల పరిశీలన

భోగాపురం, న్యూస్‌టుడే: భోగాపురం సర్కిల్ పోలీస్ స్టేషను పరిధిలో గత కొద్దిరోజులుగా పట్టుబడిన గంజాయి నిల్వలను ఏఆర్ డీఎస్పీ కోటరెడ్డి మంగళవారం పరిశీలించారు. ఇప్పటివరకు పట్టుబడిన గంజాయిని తూకం వేసి 250 కిలోలు ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐ దుర్గాప్రసాద్, ఎస్సై పాపారావు, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనులకు రగ్గుల అందజేత

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: పట్టణ శివారు రేగపుణ్యగిరి గిరిశిఖర గ్రామంలో 45 కుటుంబాలకు బుధవారం పట్టణానికి చెందిన 'స్నేహ' స్వచ్ఛంద సంస్థ వారు రగ్గులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టరు పి.వరలక్ష్మి, డాక్టరు రంధి త్రినాథరావు, మల్లా రామకృష్ణ, విన్నకోట శ్రీరామ్మూర్తి, పీడీ పి.శ్రీరాములు, ఎంఎస్ఎన్ మూర్తి, కోశాధికారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణల తొలగింపు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: పట్టణంలో వన్ వే ట్రాఫిక్ కూడలి వద్ద రోడ్డుకిరువైపులా ఆక్రమణలను జేసీబీ సాయంతో పోలీసులు బుధవారం తొలగించారు. సీఐ వి.నారాయణ మూర్తి సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

వేపాడ, న్యూస్‌టుడే: మండలంలోని కరకవలస పంచాయతీలోని ఏడు కిలోమీటర్ల ఎత్తైన కొండల్లో ఉన్న మారిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు చలికాలంలో ఇబ్బంది పడకూడదని వల్లంపూడి యువకులు బుధవారం స్వెటర్లు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఉద్యోగులు రుద్ర హరి, జి.ప్రసాదు, ఎస్.జ్యోతి తదితరులు 27 మంది విద్యార్థులకు రూ.10 వేలు విలువ చేసే స్వెటర్లు అందించారు. ఉపాధ్యాయులు రమేష్, రాంబాబుతో పాటు పిల్లల తల్లిదండ్రులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.



కొబ్బరి పరిశ్రమలతో ఆర్థికాభివృద్ధి

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: కొబ్బరి పరిశ్రమల స్థాపనతో మహిళలు, యువత ఆర్థికంగా వృద్ధి చెందే అవకాశం ఉందని ఎమ్మెల్యే లోకం మాధవి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో కోయిర్ బోర్డ్ ఆఫ్ ఇండియా వారు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ కొబ్బరి పీచుతో తయారయ్యే ఉత్పత్తులపై చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ఈ శిక్షణ ఉపకరిస్తుందన్నారు. కోయిర్ బోర్డ్ అధికారి వెంకటేశ్వర్రావు, డిప్యూటీ డైరెక్టర్ దాడిశెట్టి శ్రీనివాసరావు, ఎంపీడీవో రాధిక, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే లోకం మాధవి

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: మండలంలో పెదఖండేపల్లి, రాజీపేట గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు బుధవారం ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పెదఖండేపల్లి గ్రామంలో మండల పరిషత్తు నిధులు రూ.4 లక్షలతో ఆధునికీకరించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం రూ.2లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డుకు, రాజీపేటలో రూ.2 లక్షలతో పాఠశాల ప్రహరీ గోడ పనులకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వర్రావు, ఉప ఎంపీపీ సుబ్బలక్ష్మి, సర్పంచి వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు దేముడు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆదిబాబు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు

నామమాత్రంగా సాధారణ సమావేశం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: శృంగవరపుకోట మేజరు పంచాయతీ సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం నామమాత్రంగా నిర్వహించారు. సర్పంచి గనివాడ సంతోషికుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రం వద్ద బోరు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దేవీగుడి కూడలిలో అంబేడ్కర్ విగ్రహం పక్కన, పాత బస్టాండు వద్ద బస్టాపులు నిర్మించాలని వార్డు సభ్యుడు చిప్పాడ శేషగిరి కోరారు. ఇక్కడ ఈవోగా పనిచేస్తూ పదోన్నతిపై గంట్యాడ మండలానికి డిప్యూటీ ఎంపీడీవోగా బదిలీ అయిన అనురాధను సర్పంచి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, కార్యాలయ, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఈవో అనురాధను సత్కరిస్తున్న సిబ్బంది

రాష్ట్రస్థాయి కౌశల్ పోటీలకు విద్యార్థులు

విజేతలతో డీఈవో మాణిక్యం నాయుడు తదితరులు

జరజాపుపేట(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి కౌశల్ పోటీలకు జిల్లా నుంచి 12 మంది విద్యార్థులు ఎంపికైనట్లు డీఈవో యు.మాణిక్యం నాయుడు తెలిపారు. వారికి బుధవారం విజయనగరంలో జిల్లా కౌశల్ సమన్వయకర్త బంగారయ్య, జాయింట్ సమన్వకర్త శంకరరావు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. పి.నక్షిత్ర, ఎన్.సారథి, పి.తనుష్, ఎస్.తేజ, ఎం.లావణ్య, బి.భానుకిరణ్, సీహెచ్.సూర్యప్రకాష్, డి.మేఘన, ఎ.భవ్య, డి.తనూశ్రీ, జి.భార్గవి, ఎ.సాయివర్షిణి డిసెంబర్ 27న తిరుపతి సాంస్కృతిక విశ్వవిద్యాలయంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రణాళిక పక్కాగా అమలు కావాలి

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఒకటి నుంచి అయిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాలను మరింత మెరుగుపరచడానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న 75 రోజుల ప్రణాళిక పక్కాగా అమలు కావాలని ఎంఈవో సీహెచ్ కూర్మారావు తెలిపారు. ఎల్.కోటలో బుధవారం ఉపాధ్యాయులతో సమావేశమై ఆయన మాట్లాడారు.

మాట్లాడుతున్న ఎంఈవో

25 Years Silver Jubilee Greetings
శ్రీ గౌరీ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్
MLA
K.VENKATA RAMU Head Master
K.SANYASINAIDU Correspondent

(c) eenadu

సిరులొలికే గంగానమ్మకు చీరలతో అలంకరణ!

గంగానమ్మ జాతర సందర్భంగా ఏలూరు తూర్పువీధిలోని ఆలయ ఆవరణలోని పైభాగాన్ని వెయ్యి చీరలతో చేసిన అలంకరణ విశేషంగా ఆకట్టుకుంటోంది. నగరంలోని వివిధ ఆలయాల్లో భక్తులు సమర్పించిన చీరలను అలంకరణకు వినియోగించారు. దర్శనానికి వస్తున్న భక్తులు చరవాణుల్లో చిత్రీకరిస్తున్నారు. - ఈనాడు, ఏలూరు

టెట్ ప్రారంభం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో టెట్ బుధవారం ప్రారంభమైంది. భీమవరం, తాడేపల్లిగూడెం, నరసాపురంలో ఏర్పాటు చేసిన 8 కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. భీమవరంలోని కేంద్రాలను జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. ఈ నెల 21 వరకు పరీక్షలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. తొలిరోజు పరీక్షకు మొత్తం 829 మందికి 762 మంది హాజరయ్యారని డీఈవో ఇ.నారాయణ తెలిపారు.

ఈనాడు పశ్చిమగోదావరి

సెలవుల్లోనూ బడి బువ్వ

'పది' విద్యార్థులకు వంద రోజుల ప్రణాళికలో అమలు

పాలకొల్లు, న్యూస్‌టుడే: పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా అమలు చేస్తున్న వంద రోజుల ప్రణాళికలో భాగంగా అన్ని ఉన్నత పాఠశాలల్లో సెలవు రోజుల్లోనూ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ తరగతులకు హాజరయ్యే పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బంది పడకూడదనే యోచనతో కూటమి ప్రభుత్వం వారికి సెలవు రోజుల్లోనూ బడిలోనే మధ్యాహ్న భోజనం అందించాలని నిర్ణయించింది. ఈ నెల 7వ తేదీ నుంచి జిల్లాలో అన్ని ఉన్నత పాఠశాలల్లో దీనిని అమల్లోకి తీసుకొచ్చారు.

12,836 మందికి లబ్ధి

పశ్చిమగోదావరి జిల్లాలో ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల నుంచి 12,836 మంది విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్నారు. వీరంతా తాజా నిర్ణయంతో లబ్ధి పొందనున్నారు. క్రిస్మస్, భోగి, సంక్రాంతి పండగ రోజుల్లో మినహా ఆదివారాలు, రెండో శనివారం కలిపి మార్చి 16 వరకు 19 సెలవులు వచ్చాయి. మహాశివరాత్రి, హోలీ సెలవులు పరీక్షల తేదీకి ముందు రావడంతో మొత్తంగా 25 రోజుల వరకు అదనంగా మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందుతుందని అధికారులు చెబుతున్నారు.

ఎదురు చూస్తున్నాం.. ఓ దారికి తెస్తారని!

ఏళ్ల తరబడి దుస్థితిలోనే పట్టణ మార్గాలు

నరసాపురం, భీమవరం పట్టణం, తణుకు, పాలకొల్లు, తాడేపల్లిగూడెం వన్ టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలోని పురపాలక సంఘాల్లో అంతర్గత రహదారులతో పాటు కొన్ని ప్రధాన మార్గాలు ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోవడం లేదు. వైకాపా ప్రభుత్వ హయాంలో వీటి అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేశారు. ఇప్పటికీ కొత్త నిర్మాణాలు లేకపోగా.. ఉన్నవి కూడా గుంతలతో అధ్వానంగా మారిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక రహదారులకు మరమ్మతులు చేపట్టడంతో కాస్త ఊరట లభించినా ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోని అంతర్గత మార్గాలు ఎన్నో ఉన్నాయి. ఏడాదిన్నర గడిచినా వీటి పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదు.

పరిశీలన

● భీమవరం జనాభా 1.75 లక్షలు

ఈ పట్టణంలో సుమారు 200 కిలోమీటర్ల మేర అంతర్గత మార్గాలు, 18 కిలోమీటర్ల పొడవున ప్రధాన రహదారులు ఉన్నాయి. మావుళ్లమ్మనగర్, ఇందిరమ్మ కాలనీ, గొల్లవానితిప్ప రోడ్డు ప్రాంతాల్లో 20 ఏళ్లుగా ఎలాంటి రహదారుల నిర్మాణం చేయలేదు. విస్సాకోడేరు వంతెన నుంచి వైపుల చెరువు వరకు రహదారి నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోవడంతో పాలకోడేరు, వేండ్ర, నవుడూరు, మోగల్లు తదితర గ్రామాల ప్రజలకు అవస్థలు తప్పడం లేదు.

భీమవరం: బస్టాండు ప్రాంతంలో అభివృద్ధికి నోచుకోని అంతర్గత రోడ్డు

● పురపాలక కార్యాలయం నుంచి ఇరగవరం కాలనీ వరకు, డీఎల్ రోడ్డు, రాష్ట్రపతి రోడ్డు మరమ్మతులకు గురయ్యాయి. అజ్జరం, ఇరగవరం కాలనీలు, ఇతర శివారు ప్రాంతాల్లో అంతర్గత మార్గాలు అభివృద్ధి చేయాల్సి ఉంది.

తణుకు 1.05 లక్షలు

తణుకు: రాళ్లు తేలిన ఇరగవరం కాలనీ రహదారి

తాడేపల్లిగూడెం 1.10లక్షలు

కడకట్ల, హౌసింగ్ బోర్డు, మహాలక్ష్మినగర్, సవిత్యపేట, యాగర్లపల్లి తదితర ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో అంతర్గత రహదారుల నిర్మాణం జరగలేదు.

నరసాపురం 65 వేలు

అంబేడ్కర్ కూడలి నుంచి శివాలయం సెంటరు, పంజా కూడలి, మిషన్ హైస్కూలు, ప్రాంతీయ ఆసుపత్రి మీదుగా రుస్తుంబాద శివారు వరకు రోడ్లు పలుచోట్ల ధ్వంసమయ్యాయి.

పాలకొల్లు 90 వేలు

మారుతీ థియేటర్, బుధవారపు వీధి, త్యాగరాజుపల్లివారి వీధి తదితర ప్రాంతాల్లో అంతర్గత రహదారులు దెబ్బతిన్నాయి.

సాధారణ నిధులతో పాటు ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్లతో రహదారులను అభివృద్ధి చేయాల్సి ఉంది. ఈ దిశగా పురపాలక అధికారులకు సూచనలు ఇస్తాం. **- సీహెచ్ నాగనరసింహారావు, పురపాలకఆర్డీ**

గోల్ వైపు గురి

జాతీయస్థాయిలో గ్రామీణ క్రీడాకారిణి

పెద్దిరెడ్డి దుర్గా భవాని

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టుదల ఉంటే క్రీడ ఏదైనా సుసాధ్యమే అంటుంది భీమవరంలోని డాక్టర్ బీవీరాజు డిగ్రీ కళాశాల విద్యార్థిని పెద్దిరెడ్డి దుర్గాభవాని. పాలకోడేరు మండలం శృంగవృక్షం గ్రామానికి చెందిన భవాని నాలుగో తరగతి చదువుతున్నప్పుడు హాకీ ఆటలో ప్రవేశించింది. గ్రామీణ వాతావరణంలో పెరిగినప్పటికీ నాన్న మురళీకృష్ణ, అమ్మ రజిత ఇచ్చిన ప్రోత్సాహంతో ముందుకుసాగింది. శిక్షకుల నుంచి మెలకువలు నేర్చుకుని ఆటలో దూసుకెళ్తోంది.

ఏపీ జట్టులో స్థానం : జిల్లా, రాష్ట్రస్థాయిలో 14కుపైగా పోటీల్లో పాల్గొంది. మిడ్ ఫీల్డర్‌గా సత్తా చాటుతూ స్టిక్‌తో బంతిని గోల్‌గా మలుచుతూ జట్టు విజయాల్లో కీలకంగా వ్యవహరిస్తోంది. రాష్ట్రజట్టు ఎంపికలు నెల్లూరులో జరగ్గా తొలిదశలోనే స్థానం సంపాదించింది. దిల్లీలో ఈ ఏడాది మార్చిలో జరిగిన జాతీయ స్థాయి మహిళా టోర్నమెంట్‌లో ఏపీ జట్టు తరపున ఆడింది. త్వరలో జరిగే అంతర్ విశ్వవిద్యాలయాల హాకీ పోటీల్లో పతకంపై గురిపెట్టింది. 'క్రీడాకోటాలో పోలీసుశాఖలో ఉద్యోగం నా లక్ష్యం. ఆటలో నేను నేర్చుకున్న మెలకువలు ఇంకొందరికి నేర్పించాలనేది నా తపన. జాతీయస్థాయికి చేరానంటే హాకీ అసోసియేషన్, శిక్షకుల ప్రోత్సాహమే కారణం' అని దుర్గాభవాని చెబుతోంది.

బెయిల్‌పై వచ్చి.. బెంబేలెత్తించి ఘరానా దొంగల ముఠా అరెస్టు 6లో

రుమటాలజిస్ట్ చెన్నై నుండి రాక

డా॥ కవిత M.D, DNB, D.M., SCE (Rheumatology)

కీళ్ళ వాతం, గౌట్, SLE, APLA మొ॥ వ్యాధుల చికిత్సా నిపుణులు

డాక్టరు గారు తేది: 13-12-2025 (శనివారం) విచ్చేయుచున్నారు

అపాయింట్‌మెంట్ కొరకు: 98854 22345, 96662 61803, 08816-223728

AH అభిరామ్ హాస్పిటల్స్ వాటర్ ట్యాంక్ దగ్గర, జె.పి.రోడ్, భీమవరం

SALE PUBLICATION

IN THE COURT OF THE 3rd ADDL. DISTRICT JUDGE, BHIMAVARAM

E.P.No. 96/2022 in Arbitration Case No. 29/2019

Between:

The Citizen Co-operative Society Ltd, having its Office at D.No. 11-14-336 & 337, Siri Nagar Colony. LB Nagar, Hyderabad - 500 074, T.S., Ph: 040-42617061 rep, by it General Manager ... Petitioner /Claimant

AND

1. Gudala Bhavani @ Gogulamanda Bhavani, W/o. Rajesh Khanna, Occ: Government teacher, H.No. 225, Street No. 400. Municipal Employees Colony, Dirusumarru Road, Bhimavaram-1, W.G.Dt.
2. Gogulamanda Rajesh Khanna, S/o. Dharma Rao, R/o. H.No. 225, Street No. 400, Municipal Employees Colony, Dirusumarru Road, Bhimavaram-1, W.G.Dt.
3. Irrinki Nagaraju, S/o. Krishna Murthy, R/o. H.No. 19-11-12/4, Badugavari Street, Bhimavaram-1, W.G Dt. ...JDRs/Respondents

పై నెంబరు డిక్రీ బాకీకి గాను 1వ JDR / 1వ రెస్పాండెంట్ తాలూకు యీ దిగువ E.P. షెడ్యూలు దాఖలా 1 to 4 అయిటము ఆస్తులను ది. 05-01-2026 సం॥రం॥ తేదీ ఉదయం 10.30 ని॥ల నుండి పై కోర్టులో శ్రీ కోర్టు వారు వేలంపాట జరిపించెదరు. కావలసినవారు సదరు వేలం పాటలో పాల్గొని వేలంపాట పాడుకొనవచ్చును.

వేలం జరుగబోయే ఆస్తుల వివరాలు

E.P. SCHEDULE BELONGS TO THE 1ST JDR/1ST RESPONDENT.

1st ITEM: 121.45 Sq. yds. of House site in R.S.No.480/2 of Katari Nagar Bhimavaram situated wherein bearing the D.No.19-19-7 with RCC roof G.F. Building Bhimavaram and Bhimavaram Sub-Division, West Godavari District within the follow boundaries:
East: Dondapati Jeevan Babu 26'.6" (common passage), **South:** House of Perumalla Jayalakshmi 40'.9", **West:** House of Talluri Elisha Rao etc., 26'.6', **North:** Ganireddy Trinadh etc., 41'.9".

2nd ITEM: 145.2 Sq. yds. of house site in R.S. No. 31/2 with RCC roof GF Building situated therein bearing the D.No. 2-25-24 of Bhimavaram and Bhimavaram Sub-Division, West Godavari District, within the following Boundaries.
East: Konala Venkanna, **South:** Land of Lokanti Seshaveni in the same R.S. number to some extent 3 ft. width of passage to some extent, **West:** Vanama Raju in the same RS number, **North:** Land of Vanama Raju.

3rd ITEM: 242.00 Sq. yds. of house site in R.S.No. 508 and 509 of Bhimavaram Town situated therein bearing the Door No 19-16-132, Plot No.6 of Bhimavaram Sub-Division, West Godavari District, within the following Boundaries.
East: Akula Venkata Swamy 64'.00", **South:** 33' width of Joint passage 34'.8", **West:** site of the party 64'.10", **North:** Pachigolla Jayarama Lakshmi 34'.8".

4th ITEM: 217.8 Sq. yds. of vacant house site in R.S.No. 508 and 509 situated therein bearing the Door No.19-16-132, in Plot No.5 of Bhimavaram Town, Bhimavaram Sub-Division, West Godavari District within the following Boundaries:
East: Site of party 64'.10", **South:** 33' width of Joint passage 30'.1", **West:** Grandhi Suryanarayana 65'.7", **North:** Boddu Mohana Rao and Pachilanka Vijayarama Lakshmi 30'.1".

Field Asst, Value	DHR Value	Sub-Registrar value
1st item: Rs. 40,00,000-00 2nd item: Rs. 30,00,000-00 3rd item: Rs. 40,00,000-00 4th item: Rs. 35,00,000-00	1st item: Rs. 20,00,000-00 2nd item: Rs. 25,00,000-00 3rd item: Rs. 25,00,000-00 4th item: Rs. 20,00,000-00	1st item: Rs. 27,92,500-00 2nd item: Rs. 47,51,400-00 3rd item: Rs. 48,47,000-00 4th item: Rs. 43,56,000-00

Sd/- **K.V. Suryanarayana, Vegesna Karthik Pavan**
Advocates for DHR/claimant, Bhimavaram

పోలీసు క్రికెట్ విజేత ఎస్పీ ఎలెవన్ జట్టు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్ పోటీలు బుధవారం డీఎన్నార్ కళాశాల ఆవరణలోని గన్నాబత్తుల క్రీడా మైదానంలో నిర్వహించారు. జిల్లాలోని వివిధ ఠాణాలకు చెందిన అధికారులు, సిబ్బంది జట్లుగా ఏర్పడి క్రీడా స్ఫూర్తితో సత్తా చాటారు. ఫైనల్స్‌లో ఎస్పీ అద్నాన్ నయిం అస్మి ఆధ్వర్యంలోని ఎస్పీ ఎలెవన్ జట్టు, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ జట్టుపై విజయం సాధించింది.

ఎస్పీ నయిం అస్మిని ఎత్తుకుని ఆనందోత్సాహాల్లో పోలీసు అధికారులు

శభాష్..

విభిన్నప్రతిభావంతులతో జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బుధవారం బహుమతులు ప్రదానం చేశారు. భీమవరం డీఎన్నార్ కళాశాల గన్నాబత్తుల క్రీడా మైదానంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం విభిన్న ప్రతిభావంతుల సంఘం నాయకులు ఇచ్చిన వినతులు స్వీకరించారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకుడు బి.రామ్‌కుమార్, పర్యవేక్షకుడు కె.కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

చక్కటీ ఉపాధి

మెప్మా సభ్యులతో విక్రయాలకు వివరాల సేకరణ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల్లోని పట్టణాల్లో రోజూ లక్షల రూపాయల విలువైన టీ విక్రయాలు జరుగుతున్నట్లు అంచనా. అలాంటి వ్యాపారాన్ని మెప్మా సభ్యులతో నిర్వహించి వారికి ఆర్థిక స్వావలంబన కల్పించడానికి అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

మహిళాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పథకాలు చేరువ చేస్తుంది. ఇప్పటికే తృప్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయగా... వీధి వ్యాపారులకు ఆహార పదార్థాల తయారీలో జాగ్రత్తలు వివరించారు. వాటి లైసెన్సులు ఇచ్చారు. ఔత్సాహికులైన సభ్యులకు నివాసం ఉండేచోటే ఉపాధి కల్పించేలా ఇప్పుడు టీ విక్రయ దుకాణాలు ఏర్పాటు చేయిస్తున్నారు.

జిల్లా	మెప్మా సభ్యుల సంఖ్య
ఏలూరు	75,000
పశ్చిమగోదావరి	95,000

ఎక్కడెక్కడ అంటే.. ప్రయాణికులతో రద్దీగా ఉండే ప్రాంతాలను పట్టణాల్లో గుర్తించారు. బస్టాండు, ప్రభుత్వ కార్యాలయాలు ఉండేచోట, విద్యాసంస్థలు, వాణిజ్య కూడళ్లు, ఆసుపత్రులు, మార్కెట్ ప్రాంతాల్లో ఇవి ఏర్పాటు చేస్తారు. ఒక్కో పట్టణంలో 6కు పైగా చాయ్ రస్తాలు ఏర్పాటు చేస్తారు.

శిక్షణ, రుణ సదుపాయం

ఎంపిక చేసిన సభ్యులకు 18 రకాల టీల తయారీపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆ తర్వాత చాయ్ రస్తా ఏర్పాటుకు బ్యాంకు రుణ సదుపాయం కల్పిస్తారు. మెనూ, బ్రాండ్, మార్కెటింగ్‌ను డిజిటల్ విధానంలో చేస్తారు. టీ, కాఫీ తయారీకి అధునాతన సాంకేతికతతో యంత్రాలు ఉపయోగిస్తారు. ఆయా సంఘాల్లో ఆరుగురు సభ్యులను ఎంపిక చేస్తారు. వారికి రూ.6 లక్షల వరకు రుణాన్ని మంజూరు చేయిస్తారు.

అంగన్‌వాడీలకు 5జీ చరవాణులు

ఆచంట, న్యూస్‌టుడే: మెరుగైన సేవలు, పారదర్శకత కోసం అంగన్‌వాడీ సిబ్బందికి 5జీ చరవాణులను పంపిణీ చేయనున్నారు. గతంలో ఫోన్లు అందించగా... వాటిలో కొన్ని మరమ్మతులకు గురయ్యాయి. సాంకేతిక సమస్యలు కూడా ఉన్నాయి. ఇటీవల ముఖ ఆధారిత హాజరు, ఇతర కొత్త విధానాలు ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో నెట్‌వర్క్ సమస్యలు అధిగమించడానికి కొత్త ఫోన్లు ఉపయోగపడతాయి. జిల్లాలో 1696 మంది అంగన్‌వాడీ కార్యకర్తలతో పాటు సూపర్‌వైజర్లకు కూడా కొత్త ఫోన్లు ఇవ్వనున్నారు. జిల్లాకు అందించే ఈ ఫోన్ల విలువ రూ.2.2 కోట్లు ఉంటుందని అంచనా. సేవల వేగవంతానికి, వివిధ యాప్‌లలో సమాచార నమోదుకు ఇవి దోహదపడతాయని ఐసీడీఎస్ సీడీపీవో ఎ.కృష్ణకుమారి తెలిపారు.

దేవుడా.. నీ కోవెల దారిలో..

ఈనాడు డిజిటల్, భీమవరం, భీమవరం సాంస్కృతికం, పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:

'భక్తులకు మెరుగైన సేవలందించడంలో ఆలయ అధికారులు విఫలమవుతున్నారు. తాగునీరు, ఇతర మౌలిక వసతులు, పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. సేవల విషయంలో మార్పు రావాలి' -ఇటీవల దేవాదాయ శాఖ అధికారులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్న మాటలివి. ఉమ్మడి జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. పోలవరం మొదలుకొని నరసాపురం వరకు ఎన్నో ప్రసిద్ధ ఆలయాలుండగా.. వాటిలో మెరుగైన సేవలు కల్పించాల్సి ఉంది.

కూర్చొనే చోటు లేక.. భీమవరం మావుళ్లమ్మను రోజుకు సరాసరిన 3వేల మంది దర్శనం చేసుకుంటారు. శుక్ర, ఆదివారాల్లో ఆ సంఖ్య రెట్టింపు ఉంటుంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారి కోసం మరుగుదొడ్లు లేవు. కనీసం కూర్చుని విశ్రాంతి తీసుకునేందుకు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారు.

పాలకొల్లు : ఆలయం మార్గంలో రాకపోకలకు అవస్థలు

భక్తులకు వసతుల కొరతే స్వాగతం

సేవల మెరుగుపై దృష్టి అవసరం

ఉమ్మడి జిల్లాలోని ప్రముఖ ఆలయాలను సందర్శించడానికి నిత్యం వేలాదిగా వచ్చే భక్తులు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.

దర్శనం, తాగునీరు, వసతి, ఇతరత్రాపై అసంతృప్తిగా ఉన్నారు. పంచారామక్షేత్రాల్లో ఒక్కటైన భీమవరంలోని సోమేశ్వర జనార్దన స్వామి ఆలయంలో పరిశుభ్రత కరవైనట్లు భక్తులు చెబుతున్నారు. ఆలయాల్లో మెరుగైన సేవలు కల్పిస్తే భక్తుల రాక పెరగడంతో పాటు దేవాలయాలకు ఆదాయం పెరుగుతుంది. సంబంధిత అధికారులు, ఇటీవల కొలువైన కమిటీలు దృష్టి సారించాల్సిన అవసరముంది.

● ఆలయాల్లో వసతుల మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామని పశ్చిమ, ఏలూరు ఏసీలు హరి సూర్యప్రకాశ్, శ్రీనివాస్ తెలిపారు.

రోడ్లపై నిలపాల్సిందే

● పాలకొల్లు క్షీరరామలింగేశ్వర స్వామి దర్శనానికి రోజూ వెయ్యి మందికి పైగా వస్తుంటారు. సోమవారం సప్త ప్రదక్షిణలు చేసేటప్పుడు, పండగలు, పర్వదినాల్లో ఆ సంఖ్య వేలల్లో ఉంటుంది. ఆలయం చుట్టూ ఆక్రమణలు పెరిగి దుకాణాలు వెలిశాయి. పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో ఆలయానికి వచ్చిన భక్తులు అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. గంటల తరబడి వాహనాలను రోడ్లపైనే నిలపాల్సి వస్తోంది.

జిల్లాలో మొత్తం ఆలయాలు	990
గుర్తింపు పొందినవి	520
కేటగిరీల వారీగా	ఎ -7, బి -70, సి- 442, డి -1

13న నవోదయ ప్రవేశ పరీక్ష

పెదవేగి న్యూస్‌టుడే: స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో 2026-27 సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 13న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఏలూరులో 8, పశ్చిమలో 12, తూర్పు గోదావరి జిల్లాల్లో 2 చొప్పున పరీక్ష కేంద్రాలు కేటాయించారు. మొత్తం 4,393 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. www.navodaya.gov.in లేదా cbseitms.nic.in వెబ్‌సైట్ల నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

పులులు ఏమైనట్లు

గణనలో కనిపించని ఆనవాళ్లు

గణన కోసం అడవుల్లో అటవీ సిబ్బంది

కుక్కునూరు, న్యూస్‌టుడే: జంతువులున్నాయి.. కానీ జాడే కనిపించలేదు. ఈ నెల మొదటి తేదీ నుంచి ప్రారంభమైన అడవిజంతువుల గణన 8వ తేదీతో ముగిసింది. ఎలుగుబంట్లు, గొర్రగేదెలు, దుప్పులు వంటి జంతువుల జాడ అక్కడక్కడా కనిపించగా, పెద్ద పులులు, చిరుతపులుల ఆనవాళ్లు మాత్రం కానరాలేదని రేంజి అధికారి కృష్ణకుమారి తెలిపారు. కాని పాపికొండల జాతీయ అభయారణ్యంలో పులులు ఉన్నట్లు అనేక సర్వేల్లో తేలిందని వివరించారు.

గణన ఇలా.. నిర్దేశించుకున్న ప్రదేశంలో 5 కిలోమీటర్ల మేర సిబ్బంది నడచి పులులు, ఇతర జంతువుల సంచారానికి సంబంధించిన ఆనవాళ్లు గుర్తించే ప్రక్రియ జరిపారు. చెట్ల రాపిడి తదితర ఆనవాళ్లను గుర్తించేందుకు శ్రమించారు. అడవుల్లో సంచరించే సమీపగ్రామాల ప్రజల అభిప్రాయాలను కూడా తీసుకున్నారు. ఏ రకమైన ఆరాలోనూ పెద్దపులులు, చిరుత పులుల జాడ కనిపించలేదు. అయితే తాగునీటి కోసం అడవులలో ఉండే సెలయేర్లు, గోదావరి నది చెంతకు ఈ జంతువులు వస్తుంటాయి. ఆ ప్రదేశాల్లో ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేస్తే ఫలితాలు మెరుగుగా ఉంటాయనే అభిప్రాయాలు అటవీశాఖ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ఆ మేరకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

పాపికొండల అభయారణ్యం జిల్లాలో కుక్కునూరు, పోలవరం అటవీరేంజిల పరిధిలో ఉండగా.. ఇక్కడ సిబ్బంది జరిపిన గణనలో వాటి తాలూకూ ఆనవాళ్లేమీ కనుగొనలేకపోయారు. అయితే ఆ అభయారణ్యం 1012 చ.కి.మీ.ల వైశాల్యంలో అటు అల్లూరి, ఇటు ఏలూరు జిల్లాల్లో విస్తరించి ఉంది. అంత పెద్ద విస్తీర్ణంలో ఎటువైపు అయినా వాటి సంచారం ఉండి ఉండొచ్చని అటవీ అధికారులు చెబుతున్నారు. నేషనల్ టైగర్ కన్జర్వేషన్, వైల్డ్‌లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా(డెహ్రాడూన్)ల సారథ్యంలో ఆ సంస్థల మార్గదర్శకాల ప్రకారం ఈ గణన నిర్వహించారు.

బ్యాంకుల బాట పట్టిన డ్వాక్రా మహిళలు

కొనసాగుతున్న విచారణ

ఖాతా వివరాలు తెలుసుకుంటూ..

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులో డ్వాక్రా సంఘాల సభ్యులను ఒక యానిమేటర్ రూ.లక్షల్లో బురిడీ కొట్టించగా మరో యానిమేటర్ కూడా అదే మార్గంలో నడిచి రూ.లక్షల్లో స్వాహా చేసిన ఘటన వెలుగు చూసిన విషయం తెలిసిందే. దీనిపై ఇటు మెప్మా అధికారులు, అటు బ్యాంకు అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. బుధవారం కూడా డ్వాక్రా మహిళలు ఆకివీడులోని రుణాలు పొందిన బ్యాంకులకు వెళ్లి తీసుకున్న రుణం ఎంత? జమ చేసింది ఎంత? పొదుపులో ఎంత నిల్వ ఉందో స్టేట్‌మెంట్ ఇవ్వాలని అధికారులను కోరుతూ వారి ఖాతాల లావాదేవీలు పరిశీలించుకున్నారు. అవకతవకలు జరిగినట్లు గుర్తించిన డ్వాక్రా సంఘాల సభ్యులు మెప్మా, బ్యాంకు అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం విజిలెన్స్ అధికారులు ఖాతాలను నిశితంగా పరిశీలించి విచారణ చేస్తున్నారని యూనియన్ బ్యాంకు మేనేజర్ నాగరమేశ్, మెప్మా జిల్లా అధికారులు నానిబాబు, మోహన్ తెలిపారు.

WANTED DISTRIBUTORS

THE SUPREME INDUSTRIES LTD A WELL REPUTED PLASTIC PIPE MANUFACTURING COMPANY REQUIRES DISTRIBUTORS/ DEALERS FOR BELOW DISTRICTS

1. EAST GODAVARI
2. WEST GODAVARI
3. NELLORE

CONTACT

Supreme® People who know plastics best

Email: mk_channamsetti@supreme.co.in
9000822522

SKYCAS, Etcherla

(Affiliated to ANGRAU & Accredited by I CAR)

తే 12-12-2025 దీ నాడు ANGRAU వారు గుంటూరు LAMలో Ag. B.Sc (Hons) కౌన్సిలింగ్ నిర్వహించుచున్నారు. ఈ కౌన్సిలింగ్‌లో EAMCET Registered & Un Registered విద్యార్థులకు అవకాశము కలదు.

ఫీజు రీయంబర్స్‌మెంట్ వర్తిస్తుంది

పూర్తి వివరాలకు సంప్రదించండి

Cell: 93906 11904

వంతెన చిన్నది.. సమస్యే పెద్దది

భీమవరం ప్రకాశం కూడలిలోని పెద్ద వంతెనకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వాసుపత్రి వద్ద ఉన్న యనమదుర్రు కాలువపై నిర్మించిన వంతెనపై పాట్లు తప్పడం లేదు. ఇరుకుగా ఉండడంతో ఉదయం, సాయంత్రం సమయాల్లో కార్యాలయాలు, విద్యాసంస్థల నుంచి రాకపోకలు చేసేవారితో కిక్కిరిసిపోతోంది. ప్రయాణికుల్లో కొందరు ఎదురెళ్తుండడంతో వాహనాలు ఇరుక్కుంటున్నాయి. కాలువపై 150 అడుగులు పొడవున ఉన్న ఈ వంతెన దాటాలంటే అరగంట పడుతోందంటే సమస్య తీవ్రత ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వంతెనకు కూత వేటు దూరంలో ట్రాఫిక్ సీఐ కార్యాలయం ఉన్నా ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని వాహనదారులు వాపోతున్నారు.

– న్యూస్‌టుడే, భీమవరం పట్టణం

13వ తేదీన నరసాపురం మరియు 14వ తేదీన ఆకివీడు నందు పాస్‌పోర్ట్ మొబైల్ వ్యాన్ శిబిరం

ఈ నెల 13వ తేదీన నరసాపురం మరియు 14వ తేదీన ఆకివీడు నందు పాస్‌పోర్ట్ మొబైల్ వ్యాన్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం, విశాఖపట్నం తెలిపింది. అపాయింట్‌మెంట్స్ కావాల్సినవారు పాస్‌పోర్ట్ ఇండియా వెబ్‌సైట్ **http://www.passportindia.gov.in**లో నమోదు చేసుకోవాలి. అపాయింట్‌మెంట్స్ పొందినవారు తగిన ధ్రువపత్రములతో **13వ తేదీన నర్సాపురం నందు YN కాలేజీ రోడ్, నరసాపురం, Dist. వెస్ట్ గోదావరి,** ఆంధ్రప్రదేశ్- 534275 మరియు **14వ తేదీన ఆకివీడు** JSR టవర్స్, Landmark-ICICI బ్యాంకు, ఆకివీడు మండలం, Dist. వెస్ట్‌గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 534235 దగ్గర హాజరు కావల్సినదిగా కోరుచున్నాము. **Dr. సుయాశ్ చవాన్, పాస్‌పోర్ట్ ఆఫీసర్ విశాఖపట్నం**

(c) eenadu

కాళ్ల(భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: శాసనసభ ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజును కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన బహుజన సేన రాష్ట్ర సమన్వయకర్త గుంపుల సత్యకృష్ణపై

ఉప సభాపతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు

కేసు నమోదు చేశామని పశ్చిమ గోదావరి జిల్లా కాళ్ల ఎస్సై ఎన్.శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. తాడేపల్లిగూడెంలో ఈ నెల 6న జరిగిన కార్యక్రమంలో సత్యకృష్ణ మాట్లాడుతూ రఘురామకృష్ణరాజును అత్యంత అవమానకర, చట్టవిరుద్ధమైన, మర్యాదలేని పదజాలంతో దూషించడంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కాళ్ల గ్రామానికి చెందిన ఎంపీటీసీ మాజీ సభ్యుడు కొవ్వాడ రాజారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. దీంతోపాటు ఉండి, ఆకివీడు, పాలకోడేరు పోలీస్ స్టేషన్లలో ఆయా మండలాల కూటమి నాయకులు ఫిర్యాదు చేశారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

ప్రాంతీయ కార్యాలయం : భీమవరం
2వ అంతస్తు, జె.పి. రోడ్డు, చిన్నమీరాం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534204.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీ గడుగొయ్యిల ధన బాబు, తండ్రి : నరసింహ మూర్తి,** డి నెం.3-33, వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర, అర్ధునుడు పాలెం, ఇరగవరం మండలం, పశ్చిమ గోదావరి-534217. **సహ-దరఖాస్తుదారు : శ్రీమతి గారపాటి వియల్ శాంత కుమారి,** C/o ధన బాబు, డి నెం.3-33, వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర, అర్ధునుడు పాలెం, ఇరగవరం మండలం, పశ్చిమ గోదావరి-534217. **హామీదారు : శ్రీ సుంకర పాండురంగారావు, తండ్రి : ఆది నారాయణ,** హెచ్ నెం.31-8/1, చిత్తూరి వారి వీధి, పెనుగొండ మండలం, చెరుకువాడ, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534320 వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ.16,36,275.75/-** (అక్షరాల పదహారు లక్షల ముప్పై ఆరు వేల రెండు వందల డెబ్బై ఐదు రూపాయలు మరియు డెబ్బై ఐదు పైసలు మాత్రమే) మొత్తంను నోటీసు అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **15.09.2025న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **08.12.2025వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీతకు మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్,** పెనుగొండ బ్రాంచ్ వారికి తేది 24.11.2025 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.16,09,181.75/- (అక్షరాల పదహారు లక్షల తొమ్మిది వేల నూట ఎనభై ఒకటి రూపాయలు మరియు డెబ్బై ఐదు పైసలు)** + వడ్డీ మరియు కలిపి మొత్తమునకు లోబడి వుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

[సెక్యూరిటీ ఐడి: 400061527116]: ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, ఇరగపాలెం మండలం, ఇరగపాలెం గ్రామ పంచాయితీ పరిధి, అర్ధునుడుపాలెం గ్రామం, ఇరగవరం గ్రామ రెవెన్యూ డివిజన్, సర్వే నెం.566/1, డోర్ నెం.1-136 దగ్గర విస్తీర్ణం ఎకరా 0.36 సెంట్లులోని దక్షిణం వైపున ఎకరా 0.11 సెంట్లులోని విస్తీర్ణం ఎకరా 0.03 7/12 సెంట్లులోని తూర్పు వైపున స్థలం విస్తీర్ణం 124.10 చ॥గ॥లులోని ఇంటి ఆస్తితో పాటు జి+1 ఆర్‌సిసి భవనం కలదు. **హద్దులు : తూర్పు :** గడుగొయ్యిల నరసింహ మూర్తి గారి స్థలం – 40.06, **పడమర :** పిండి కృష్ణ గారి స్థలం – 40.06, **ఉత్తరం :** సాదనాల నాగేశ్వర రావు గారి గోడ – 27.09, **దక్షిణం :** పిండి శ్రీను గారి ప్రహరీ గోడ – 27.09. **టైటిల్ హోల్డర్ పేరు :** శ్రీ గడుగొయ్యిల ధన బాబు, తండ్రి: నరసింహ మూర్తి.

తేది : 08.12.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : పెనుగొండ కెనరా బ్యాంక్

బెయిల్‌పై వచ్చి.. బెంబేలెత్తించి!

ఘరానా దొంగల ముఠా అరెస్టు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వారు కరుడుగట్టిన దొంగలు.. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు చోరీలకు పాల్పడ్డారు. ఆయా ప్రాంతాల పోలీసులను ముప్పుతిప్పలు పెట్టారు. ఎట్టకేలకు పోలీసులకు చిక్కి.. సెప్టెంబరు 2న బెయిల్‌పై విడుదలయ్యారు. మళ్లీ చోరీలకు తెగబడ్డారు. మళ్లీ నాలుగో సింహాలకు కంటిపై కునుకు లేకుండా చేశారు. ద్వారకాతిరుమలలోని ఓ ఇంట్లోకి చొరబడి రూ.1.70 లక్షలు, రెండు కాసుల బంగారు నగలు దొంగిలించారు. వారికి ఏలూరు జిల్లా పోలీసులు ముకుతాడు వేశారు. ఏలూరు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావుతో కలిసి ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ కేసు వివరాలు వెల్లడించారు.

స్వాధీనం చేసుకున్న నగలు పరిశీలిస్తున్న ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, చిత్రంలో ఏఎస్పీ సూర్యచంద్రరావు తదితరులు

అంతా ఆరితేరిన వారే.. జంగారెడ్డిగూడెం డాంగేనగర్‌కు చెందిన పోలవరపు నాగదుర్గాప్రసాద్, తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన గుత్తుల రవికుమార్, వీవర్స్ కాలనీకి చెందిన యర్రసాని లక్ష్మణ్, ఏలూరు తంగెళ్లమూడికి చెందిన విశాఖ వసంత పలు కేసుల్లో నిందితులు. వీరంతా జట్టుగా ఏర్పడి చోరీలకు పాల్పడుతున్నారు. నాగ దుర్గాప్రసాద్‌పై 90, లక్ష్మణ్‌పై 83, రవి కుమార్‌పై 29 చొప్పున వేర్వేరు కేసులున్నాయి. వీరంతా జట్టుగా 80 నుంచి 90 దొంగతనాలకు పాల్పడ్డారు. చోరీ చేసిన సొత్తును వసంత అమ్మిపెట్టేది. ఈ చోరీ కేసుల్లో నిందితులు దత్తు నవీన్, గొల్లపల్లి సాయికిరణ్, పొందుగుల అరవిందన్‌ను గత నెల పోలీసులు అరెస్టు చేశారు.

రూ.35 లక్షలు స్వాధీనం.. తాజాగా ద్వారకాతిరుమల చోరీ ఘటనలో ఆధునిక సాంకేతికతతో మంగళవారం రాత్రి నిందితులను భీమడోలు సీఐ యు.జె.విల్సన్ నేతృత్వంలో ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్ తమ సిబ్బందితో అరెస్టు చేశారు. వారిపై వరంగల్, హైదరాబాద్ మహానగరం సనత్‌నగర్, రాజమహేంద్రవరం, చిలకలపూడి, నరసాపురం, జంగారెడ్డిగూడెం పోలీసుస్టేషన్లలోనూ కేసులున్నాయి. నిందితుల నుంచి రూ.22 లక్షల విలువైన బంగారు నగలు, రూ.2 లక్షల నగదు, రూ.11 లక్షల విలువైన 4 ద్విచక్ర వాహనాలు కలిపి మొత్తం రూ.35 లక్షల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

పంట బోదెలోకి దూసుకెళ్లిన బస్సు

విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని ఓ విద్యా సంస్థకు చెందిన బస్సు పంట బోదెలోకి దూసుకెళ్లింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. బుధవారం 40 మందికి పైగా విద్యార్థులతో వెళ్తున్న బస్సు బోదెలోకి దిగబడి పోయి ఆగిందన్నారు. విద్యార్థులు వెంటనే స్పందించి బస్సు అద్దాలు పగలగొట్టి బయటకు దూకేశారు. అదనపు తరగతుల పేరుతో రాత్రి వరకు విద్యా సంస్థలోనే విద్యార్థులను ఉంచడం, విద్యాసంస్థ నుంచి సుదూర ప్రాంతాలకు చెందిన విద్యార్థులను ఆగమేఘాలపై తీసుకెళ్లే క్రమంలో ఇలాంటి ప్రమాదాలు కొనసాగుతున్నాయని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

కీచక ఉపాధ్యాయుడు అరెస్టు

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: గొల్లవానితిప్ప ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ.. లైంగికంగా వేధించిన ఘటనలో ఉపాధ్యాయుడు సుధీర్‌బాబు సస్పెండ్ అయిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.మల్లికార్జున్ గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సుధీర్ బాబును బుధవారం అరెస్టు చేశామని ఎస్సై వీర్రాజు తెలిపారు.

12 నుంచి రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ టోర్నీ

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వీరవాసరం ఎంఆర్‌కే జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 12 నుంచి 14 వరకు అండర్ 17 బాలబాలికల అంతర్ జిల్లాల సాఫ్ట్ బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జుత్తిగ శ్రీనివాస్ బుధవారం తెలిపారు. పోటీలకు ఉమ్మడి 13 జిల్లాలకు చెందిన బాలబాలికల జట్ల నుంచి మొత్తం 416 మంది క్రీడాకారులు, 52 మంది శిక్షకులు, మేనేజర్లు హాజరు కానున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శులు పీఎస్ఎన్.మల్లేశ్వరరావు, డి.సునీత తెలిపారు. వివరాలకు 98660 03225 నంబరులో సంప్రదించాలన్నారు.

క్రీడా జట్ల ఎంపిక ప్రారంభించండి: జేసీ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: గోదావరి క్రీడా సంబరాల్లో పాల్గొనే క్రీడా జట్ల ఎంపిక ప్రారంభించాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దీనిపై సంబంధిత అధికారులతో ఆయన బుధవారం గూగుల్‌మీట్ ద్వారా సమీక్షించారు. క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు ఇప్పటి వరకు జిల్లాలో 3,300 మంది అధికారులు, ఉద్యోగులు నమోదు చేయించుకున్నారని వెల్లడించారు. డివిజన్ స్థాయిలో నిర్వహించే పోటీలకు మైదానాలు, క్రీడా సామగ్రిని సిద్ధం చేసుకోవాలని ఆర్డీవోలకు సూచించారు. డీఆర్వో శివన్నారాయణరెడ్డి, ఆర్డీవోలు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాస్‌పోర్టు సేవలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : ప్రజల వద్దకే పాస్‌పోర్టు సేవలు అందించాలనే లక్ష్యంతో మొబైల్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు విశాఖ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి డాక్టర్ సయాష్ యశ్వంతరావు చవాన్ అన్నారు. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఈ మొబైల్ వ్యాన్ క్యాంపులను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఈనెల 13వ తేదీన నరసాపురంలోని వైఎన్ కాలేజీ రోడ్డులోని, 14వ తేదీ ఆకివీడులోని ఐసీఐసీఐ బ్యాంకు సమీపంలోని జేఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద క్యాంపులు పెడుతున్నామన్నారు. పాస్‌పోర్టు కావాల్సినవారు http://www.passportindia.gov.in లో తమ పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. పాస్‌పోర్టు స్లాట్ పొందిన వారు తమకు చెందిన సంబంధిత అసలు ధ్రువపత్రాలతో పైన తెలిపిన ప్రాంతాలకు స్లాట్‌లో ఇచ్చిన సమయానికి హాజరుకావాలన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ॥లలో)

వెన్నెఫ్: బ్రాయిలర్ ఫారం కోళ్లు ధర -120 లైవ్ ధర 147 చికెన్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243. ఆమాయక పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం కోళ్ల ధర - 139, 148, 159 చికెన్ స్కిన్ - 264 చికెన్ స్కిన్‌లెస్ - 274.

విధిగా బ్యాంకు ఖాతాల నవీకరణ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని పాస్టర్లు గౌరవ వేతనం పొందుతున్న చర్చల బ్యాంకు ఖాతాలను విధిగా నవీకరించుకోవాలని మైనార్టీల సంక్షేమ శాఖ ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి సహాయ సంచాలకుడు ప్రభాకరరావు సూచించారు. ఓటీపీఎంఎస్ పోర్టల్ ద్వారా బ్యాంకు ఖాతాల్లో తేడాలు, విలీన బ్యాంకుల వివరాలు, ఫోన్ నంబర్లను మార్చుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. తేడాలు సరిచేయించుకున్న వారికి మాత్రమే బకాయిలు జమవుతాయని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

92.7 FM Rajamahendravaram ఈఎఫ్ఎం కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES
భీమవరం యమహా షోరూమ్ నందు పని చేయుటకు కస్టమర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, టీమ్ లీడర్స్ కావలెను. ✆ 83677 91999, 97010 51199.

బంగారం బ్యాంకులో/ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టు ఉన్నచో విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) Ph: 81422 92071.

REAL ESTATE
PLOT FOR SALE
స్టైల్ ప్రాజెక్ట్ ఆఫ్ఆఫర్స్ వెన్యూ 16ఎ, ఓపెన్ ప్లాట్స్ & విల్లాస్ గన్నవరం నుండి పునరుత్పాదకత లేని 100%, CRDA,RERA 50% బ్యాంక్ లోన్, గ॥ 21500/- Hyma Prasad ✆ 9959645468

JOBS
SIMPLE & SMART work using Mobile. Work from any where. 1st Importance Marketing Experience. Best Salary, Spl. Incentives. ✆ 99129 55558.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాం. ప్రకటనదారుల వ్యాపార ప్రమాణాలకు ఈనాడు బాధ్యత వహించదు.

నేక్ సూచించిన కోడిగ్రుడ్డ ధర
★ For the Information of Trade & Industry ★ గోదావరి జోన్ ఫ్లాక్ ట్రేల్ నం సరఫరా చేసే ఫారం గేట్ గ్రుడ్డు ధర రూ. 6.50 పై॥ తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India A Government of India Undertaking

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూల్ 8 (6) నిబంధనలతో చదివే

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేయు సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూరిటీ క్రెడిటర్ వద్దకు తనఖా/ ఛార్జ్ చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూరిటీ క్రెడిటర్ అధీకృత అధికారి భౌతిక స్వాధీనంలోకి తీసుకున్నారు. సదరు ఆస్తులు ఋణగ్రహీతలు & హామీదారుల నుండి బకాయి కొరకు "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే", "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తం + వడ్డీ & ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.30.12.2025 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయబడును నిర్ణయించారు. రిజర్వు ధర & ధరావత్తు మొత్తం దిగువ తెలపబడినవి.

పాలకొల్లు UBI బ్రాంచ్ (49840) ఫోన్ : 08814-224482

1) ఋణగ్రహీత పేర్లు & చిరునామా : శ్రీమతి ఉత్తర దుర్గాప్రసాద్, తండ్రి : నాగరాజు, డి.నెం.3-16-1/2, రజకుల వీధి, శివరావుపేట, భీమవరం-534202
హామీదారు : శ్రీ జి జయరాజు, తండ్రి : గుంటయ్య, గిరిజ ఎన్‌క్లేవ్, ఫ్లాట్ ఎస్.ఎన్.కాలేజ్ ఎదురుగా, నర్సాపురం-534275, పశ్చిమ గోదావరి జిల్లా
బకాయి మొత్తం : రూ.71,05,404.86 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
2) ఋణగ్రహీత పేర్లు & చిరునామా : శ్రీ జి జయరాజు, తండ్రి : గుంటయ్య, గిరిజ ఎన్‌క్లేవ్, ఎస్.ఎన్.కాలేజ్ ఎదురుగా, నర్సాపురం-534275, పశ్చిమ గోదావరి జిల్లా.
హామీదారు : శ్రీమతి ఉత్తర దుర్గాప్రసాద్, తండ్రి : నాగరాజు, డి.నెం. 3-16-1/2, రజకుల వీధి, శివరావుపేట, భీమవరం-534202
బకాయి మొత్తం : రూ.73,25,016.51 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పెరిచెర్ల, పాలకొల్లు మండలం, పాలకొల్లు మున్సిపల్ ఏరియా, ఆర్.యస్.నెం.18, పాత వార్డు నెం.27, డి.యస్.నెం.424, అర్.యస్.నెం.178 వద్ద 608 చ.గ.లు విస్తీర్ణం గల నివాసిత స్థలము యావత్తు ఆస్తి ఉత్తర దుర్గాప్రసాద్ పేరున గలదు.
హద్దులు : తూర్పు : ఆర్ కుమార్ స్వామి గారి స్థలం, పడమర : రామానుజం ఎవిరిక రోడ్ ప్లాట్ మరియు ఇతరుల స్థలం, ఉత్తరం : పాలపర్తి నాగేశ్వర రావు గారికి చెందిన లే అవుట్ రోడ్డు, దక్షిణం : రామానుజుల వినోద శాస్త్రి మరియు ఇతరుల స్థలం.
రిజర్వు ధర : రూ.22,04,000/- ధరావత్తు : రూ.2,20,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.23,000/-

2) ఋణగ్రహీత పేర్లు & చిరునామా : శ్రీ జి జమరయ్యాను, తండ్రి : బర్రి గంగయ్య, ఇ.నెం.6-194, పెద్ద రోడ్డు మిడి గ్రామం, కలవపూడి పోస్ట్, పశ్చిమ గోదావరి జిల్లా-534236,
హామీదారు : శ్రీమతి బర్రి వెంకటరమణ, భర్త : జయరాజు, 6-194/1, మోడి గ్రామం, కలవపూడి పోస్ట్, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534236.
బకాయి మొత్తం : రూ.70,76,877/-లు + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా-534260, పాలకొల్లు మండలం, పాలకొల్లు మున్సిపల్ ఏరియా, ఆర్.యస్.నెం.178, సమీప డోర్ నెం.47-2-129 వద్ద 504 చ.గ.లు గల నివాసిత స్థలము యావత్తు ఆస్తి జిల్లా శ్రీ బర్రి జమరయ్యాను గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : పి.చిర్రాజు & ఇతరుల భూమి, పడమర : వి.జయరాజు గారి భూమి, ఉత్తరం : పి. నాగేశ్వరరావు మరియు ఇతరుల భూమి, దక్షిణం : ఆర్.వెంకట శాస్త్రి మరియు ఇతరుల భూమి.
రిజర్వు ధర : రూ.21,87,000/- ధరావత్తు : రూ.2,18,700/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.22,000/-

3) ఋణగ్రహీత : శ్రీ ఏలిసెట్టి వీర విజయకుమార్, తండ్రి : చిన్న సుబ్బారావు, డి.నెం.15-10-10, బాపూజీనగర్, కొవ్వూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534350.
హామీదారులు : శ్రీ కట్టా సుధాకర్, భర్త : వెంకట కామయ్య, డి.నెం.8-12, శివరావుపేట, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534326
బకాయి మొత్తం : రూ.63,55,832.36 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం ఎస్‌ఆర్‌ఓ, & మండలం సంబంధి కొండ్రప్రోలు రెవెన్యూ గ్రామం, బంధకమానగరం వద్ద మార్కెట్ ఆర్.ఎస్.నెం.310 విస్తీర్ణం మొత్తం ఎ 1.23 సెంట్లు విస్తీర్ణం గల భూమి యందు ఆర్‌ఎస్ నెం.309/1 వద్దగల ఎ 0.91 సెంట్లు భూమి ఏలూరు ఆర్.డి.ఓ వారి డి.ఓ.నెం.1882/2014 (ఎన్‌డిటి) తేదీ.24.11.2014 ద్వారా వ్యవసాయేతర భూమిగా మార్చిన దానిలోనే, సమీప వస్తువులలో గల ప్రస్తుతము శివ అండ్ ఆనంద అపార్ట్‌మెంట్ గల భూమి యొక్క వివరాలు.
ఆస్తి – 1 నివాసయోగ్యమైన ప్లాటు నెం.1 యొక్క విస్తీర్ణం 299.48 చ॥గ॥లు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.-4 యొక్క స్థలం 7–45", దక్షిణం : 30 అడుగుల వెడల్పు గల రోడ్ 39'–2", పడమర : కార్యకలాపాల భూమి 75–0", ఉత్తరం : ఇతరుల భూమి 33–0".
ఆస్తి – 2 నివాసయోగ్యమైన ప్లాటు నెం.2 యొక్క విస్తీర్ణం 220.48 చ॥గ॥లు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.-3 యొక్క స్థలం 46–0", దక్షిణం : ఇతరుల భూమి 45'–5", పడమర : కార్యకలాపాల భూమి 45–2", ఉత్తరం : 30 అడుగుల రోడ్ 41–"8" చ॥గ॥లు.
ఆస్తి – 3 నివాసయోగ్యమైన ప్లాటు నెం.3 యొక్క విస్తీర్ణం 169.87 చ॥గ॥లు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.-6 యొక్క స్థలం 46–"8", దక్షిణం : ఇతరుల భూమి 33'–0", పడమర : ప్లాటు నెం.-2 యొక్క స్థలం 46'–0", ఉత్తరం : 30 అడుగుల రోడ్ 33–0".
ఆస్తి – 4 నివాసయోగ్యమైన ప్లాటు నెం.4 యొక్క విస్తీర్ణం 271.77 చ॥గ॥లు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.-5 యొక్క స్థలం 73–"10", దక్షిణం : 30 అడుగుల రోడ్ 33–0", పడమర : ప్లాటు నెం.-1 యొక్క స్థలం 74'–5", ఉత్తరం : ఇతరుల భూమి 33'–0".
ఈ పై నాలుగు ప్లాటుల మొత్తం విస్తీర్ణం 961.60 చ॥గ॥లు ఆస్తి నెం.1 నుండి 4 వరకు అన్నిటికీ అనుభుక్త హక్కుతో.
రిజర్వు ధర : రూ.29,96,000/- ధరావత్తు : రూ.2,99,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.30,000/-

4) ఋణగ్రహీత : శ్రీ జుత్తిగ శ్రీనివాస్, తండ్రి : సూర్యనారాయణ, ఇంటి నెం.ఎమ్‌జి-1-128, ఏపి హౌసింగ్ బోర్డ్ కాలనీ, సాయిబాబు గుడి రోడ్డు దగ్గర, భీమవరం-534201, పశ్చిమ గోదావరి జిల్లా. హామీదారు : శ్రీ శీలం సూర్యనారాయణ, తండ్రి : రామస్వామి, 3-12-12, వీవర్స్ కాలనీ, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా
బకాయి సొమ్ము : రూ.74,49,355.86 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్/ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం, గునుపూడి గ్రామం, చినరంగనిపాలెం, వార్డు నెం.23 (క్రొత్త), ఆర్.యస్.నెం.251/7 లోని సమీప డోర్ నెం.ఎమ్‌జి-162 వద్ద 242.77 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ భూమి జుత్తిగ శ్రీనివాస్ గారి పేరున గల ఆస్తి. హద్దులు : తూర్పు : చినమిల్లి శ్రీనివాస రావు మరియు ఇతరుల స్థలము-48 లింకులు, దక్షిణం : జుత్తిగ శ్రీనివాస్ గారి స్థలము – 105 లింకులు, పడమర : తాటిపర్తి సింహాచలం గారి స్థలము – 48 లింకులు, ఉత్తరం : పి.వెంకటేశ్వర రావు గారి కుటుంబం యొక్క స్థలము -104 లింకులు.
రిజర్వు ధర : రూ.34,38,000/- ధరావత్తు : రూ.3,43,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.35,000/-

5) ఋణగ్రహీత : శ్రీ మద్దుల సత్యకిషోర్, తండ్రి : మద్దుల సూర్య ప్రభాకరరావు, డి.నెం.6-5-/12, చింతల తోట, 3వ వీధి, పాలకొల్లు – 534260, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
బకాయి మొత్తం : రూ.26,00,039.59 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు, సూర్య తేజాస్ నగర్, డిటిసిపి హైదరాబాద్ అప్రూవ్డ్ బై ఎల్‌పి నెం.11/2000 క్రింద, వైడ్ ప్లాట్ నెంలు.1&2, ఆర్‌ఎస్ నెం.936/2, 939/1, 939/2లో ఉన్న "అమరావతి అపార్ట్‌మెంట్" 477-55 చ॥గ॥లలో అవిభాజ్యపు అనిర్దిష్టపు 30-00 చ॥గ॥ల గ్రౌండ్ కామన్ రైట్స్ మరియు కార్ పార్కింగ్‌తో గల 3వ ఫ్లోర్‌లోని 920 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.401 శ్రీ మద్దుల సత్య కిషోర్ గారి పేరున కలదు. (కవర్డ్ అండర్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ దస్తావేజు నెం.2073/2021, తేది: 08.03.2021, పాలకొల్లు యస్‌ఆర్‌ఓ) హద్దులు : (477-55 చ॥గ॥ల గ్రౌండ్‌లోని అవిభాజ్యపు అనిర్దిష్టపు 30 చ॥గ॥) తూర్పు : ప్లాట్ నెం. 3 లోని బౌండరీ వాల్, దక్షిణం : 40అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్డు, పడమర : అడపా వెంకటేశ్వరరావు స్థలం, ఉత్తరం : A.S.N.M. గవర్నమెంట్ కాలేజీ బౌండరీ వాల్.
హద్దులు : 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.401నకు హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : కారిడార్ మరియు స్టెయిర్‌కేస్.
రిజర్వు ధర : రూ.22,59,000/- ధరావత్తు : రూ.2,25,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.23,000/-

6) ఋణగ్రహీత పేరు: మల్లిరెడ్డి అనూష, భర్త : శ్రీ దొరబాబు, డి.నెం.2-163, రెడ్డి వారి వీధి, కాకులల్లింద్రపర్రు, ఇరగవరం, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా-534211.
హామీదారుడు : శ్రీ గుణ వెంకటేశ్వరరావు, తండ్రి : శ్రీ లక్ష్మీనారాయణ, ఇ.నెం.23-14-17/1, కోఆక్సిల్ రోడ్, వార్డు నెం.29, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా-534211
బకాయి మొత్తం : రూ.46,76,244.07 పై. + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు మున్సిపల్ ఏరియా, సమీప డి.నెం.35-4-11, ఆర్.ఎస్.నెం.32/9, రేణుక రెసిడెన్సీ లోని 1070 చ॥అ॥లు విస్తీర్ణంలో గల ఫ్లాట్ నెం.403 యావత్తు ఆస్తి శ్రీ గుణ వెంకటేశ్వరరావు గారి పేరున గలదు. హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై (డక్ట్), దక్షిణం: ఓపెన్ టు స్కై (డక్ట్), తూర్పు : కామన్ కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.
రిజర్వు ధర : రూ.20,65,000/- ధరావత్తు : రూ.2,06,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.21,000/-

7) ఋణగ్రహీత : మెస్సర్స్ సీతా రామ హోమ్ ఫుడ్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి కేతినీడి ఫణిశ్రీ, డోర్ నెం.: 4-52, యల్లవాని గరువు, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
సహ-ఋణగ్రహీత : శ్రీమతి కేతినీడి ఫణిశ్రీ, భర్త : కేతినీడి నాగ సురేష్, డోర్ నెం: 4-66-/2, యల్లవాని వీధి, ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ వెనుక, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
హామీదారు-1 : శ్రీ కేతినీడి నాగ సురేష్, తండ్రి : సీతా రామారావు, డోర్ నెం: 4-66/2, యల్లవాని వీధి, ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ వెనుక, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర., హామీదారు-2 : శ్రీమతి బలుసు వెంకట మంగ లక్ష్మి కృష్ణారావు, ఇంటి నెం: 4-66, దొడ్డిపట్ల రోడ్డు, యల్లవాని గరువు, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా
బకాయి మొత్తం : రూ.13,79,602.00 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : (పాలకొల్లు యస్‌ఆర్‌ఓ నందలి రిజిస్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.3359/2009, తేది.03-08-2009) ఆం.ప్ర., పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, పాలకొల్లు రూరల్ గ్రామ పంచాయితీ ఏరియా, యల్లవాని గరువు, డోర్ నెం.4-52, ప్లాటు నెం.49, పిఆర్ నెం.26, అర్.యస్.నెం.140/1, 2 లలోని 163.40 చ.గ.లు విస్తీర్ణం గల స్థలము యావదాస్థి శ్రీమతి కేతినీడి ఫణిశ్రీ, భర్త : నాగసురేష్ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : పద్ది మోహనరావు గారికి చెందిన ప్లాటు, దక్షిణం : బెల్లం కొండ జయరామారావు గారి స్థలము, పడమర : తాళ్ళూరి హేమ సూర్యకుమారి గారి స్థలము, ఉత్తరం : 12 అడుగులు వెడల్పు లే అవుట్ రోడ్.
రిజర్వు ధర : రూ.19,32,000/- ధరావత్తు : రూ.1,93,200/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

బుధవారం మార్కెట్ బ్రాంచ్, భీమవరం ఫోన్ : 08816-234189

8) ఋణగ్రహీత : శ్రీ ఆకుల బాలాజీ గణేష్, తండ్రి : సత్యనారాయణ, డి.నెం.2-168, కొత్తట, ముత్యాలపల్లి గ్రామం, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
హామీదారు : శ్రీ లింగా యేసు బాబు, తండ్రి : ఆంజనేయులు లింగా, డి.నెం.3-190, కొత్తట, ముత్యాలపల్లి గ్రామం, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
బకాయి మొత్తం : రూ.27,74,132.28 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర, పశ్చిమగోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, ముత్యాలపల్లిగ్రామం, ఆర్ఎస్ నెం.5/7 లో సమీప డోర్ నెం.2-168 వద్ద మొత్తము ఎ 3.07 సెంట్లు నందలి ఎ.0.85 సెంట్లుతోగల ఎ.0.10 సెంట్లు లేదా 484 చ॥గ॥లు విస్తీర్ణం తో ఉన్న స్థలం యావత్తు శ్రీ ఆకుల బాలాజీ గణేష్, తండ్రి : సత్యనారాయణ గారి పేరున ఉన్నది
హద్దులు : ఉత్తరం : 12'-0" వెడల్పు గల ఉమ్మడి రోడ్, తూర్పు : రోడ్, దక్షిణం : ఎ. సత్యనారాయణ గారికి చెందిన ఆస్తి, పడమర : మిస్సమ్మ హాస్పటల్.
రిజర్వు ధర : రూ.8,96,000/- ధరావత్తు : రూ.89,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.9,000/-

9) ఋణగ్రహీత : చెన్నూరి సత్యనారాయణ, తండ్రి : రామబ్రహ్మం, డి.నెం.5-137, కాళీపట్నం, మొగల్తూరు మండలం, ప.గో.జిల్లా.
హామీదారు : సింహాద్రి వెంకట నరసింహారావు, తండ్రి : పాండురంగారావు, డి.నెం. 15-137/1, గొల్లగూడెం, మొగల్తూరు మండలం, ప.గో.జిల్లా, ఆం.ప్ర.
బకాయి మొత్తం : రూ.26,00,039.59 పై. + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు
స్థిరాస్తి వివరములు : ప॥గో॥జిల్లా, మొగల్తూరు గ్రామం & మండలం, డోర్ నెం.15-138 సమీపంలో, ఆర్.యస్.నెం.491/2 (పాత ఆర్.యస్.నెం.490) లోని ఎ.7.27 సెంట్లలో ఎకరా.0.08 సెంట్లు లేదా 388 చ.గ.లు విస్తీర్ణం గల యావత్తు ఆస్తి సింహాద్రి వెంకట నరసింహారావు, తండ్రి: పాండు రంగారావు గారి పేరున కలదు.(తేది.29.05.1996 నాటి అమ్మకం దస్తావేజు నెం.972/1996 నందు తెలిపిన ఆస్తి వివరము ప్రకారం)
ఐటమ్ నెం.1 : 242 చ.గ.ల స్థలమునకు హద్దులు : ఉత్తరం : రోడ్డు, దక్షిణం : పర్నాల కాశీ విశ్వనాథం గారి స్థలం, తూర్పు : సింహాద్రి పోతురాజు గారి షెడ్డు మరియు రెండవ ఐటమ్ స్థలం పడమర : వీరా పాండురంగారావు గారి స్థలము. ఐటమ్ నెం.2 : 146 చ.గ.ల స్థలమునకు హద్దులు : ఉత్తరం : రోడ్డు, దక్షిణం : సింహాద్రి పోతురాజు గారి షెడ్, తూర్పు : భీమవరం పోవు మెయిన్ రోడ్డు, పడమర : ఐటమ్ నెం.1 యొక్క ఇంటి స్థలము.
రిజర్వు ధర : రూ.36,92,000/- ధరావత్తు : రూ.3,69,200/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.37,000/-

10) ఋణగ్రహీతల పేర్లు & చిరునామా : శ్రీమతి మంతెన లక్ష్మి వెంకట నాగ దేవి, భర్త : మంతెన రవి వర్మ, డోర్ నెం 6-93/2 మునుసాబు గారి వీధి, పాలకోడేరు మండలం, పెన్నాడ అగ్రహారం, పెన్నాడ, పశ్చిమ గోదావరి జిల్లా., ఆం.ప్ర. హామీదారు : శ్రీ మంతెన రవివర్మ, తండ్రి : మంతెన రాజం రాజు, డోర్ నెం.6-93/2 మునుసాబు గారి వీధి పాలకోడేరు మండలం, పెన్నాడ అగ్రహారం, పెన్నాడ, పశ్చిమ గోదావరి జిల్లా. ఆం.ప్ర.
బకాయి మొత్తం : రూ.20,31,570.00 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర., పశ్చిమ గోదావరి జిల్లా, ద్వారకా తిరుమల మండలం, కొమ్మర గ్రామం దక్షిణం వైపు, ఆర్.యస్.నెం.లు 4/2ఎ1, 4/2ఎ2, 4/2ఎ3, 4/2ఎ4, 4/2ఎ5, 4/2ఎ6, 4/2ఎ7, 4/2ఎ8, 4/2ఎ9, 4/2ఎ10, 4/2ఎ11, 4/2ఎ12, 4/2ఎ13, 4/2ఎ14, 4/2ఎ15, 4/2ఎ16, 4/2బి, 4/2సి1, 4/2సి2, 4/2సి3, 4/2సి4, 4/2సి5, 4/2సి6 లలోని టిఎల్‌పి నెం.126/2013/ఆర్ ప్రకారం ప్లాటు నెం.39 లోని 220 చ.గ.లు విస్తీర్ణం శ్రీమతి మంతెన లక్ష్మి వెంకట నాగదేవి, తండ్రి : సత్యనారాయణ రాజు పెనుమత్స గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : 33 అ.లు వెడల్పు రోడ్డు, పడమర : ప్లాటు నెం.22, ఉత్తరం : ప్లాటు నెం.40, దక్షిణం : ప్లాటు నెం.38.
రిజర్వు ధర : రూ.6,83,000/- ధరావత్తు : రూ.68,300/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.7,000/-

11) ఋణగ్రహీత : శ్రీమతి తిరుమల భవాని, భర్త : రామాంజనేయులు, డి.నెం.2-164/4, కాళీపట్నం గ్రామం, రంగా స్టాట్యూ సెంటర్, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
హామీదారులు : 1) శ్రీమతి లక్కు సత్యకుమారి, భర్త : శ్రీనివాస రావు, డి.నెం.25-45, కొత్తకాయలతిప్ప గ్రామం, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. 2) శ్రీ ఆకుల సత్యనారాయణ, తండ్రి : గంగాజలం, డి.నెం.2-166, కొత్తతోట గ్రామం, ముత్యాలపల్లి, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
బకాయి మొత్తం : రూ.27,82,191/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, ముత్యాలపల్లి గ్రామం, డి.నెం.2-168 దగ్గర, ఆర్.యస్.నెం.5/7 లోని సమీప డోర్ నెం.2-168 వద్ద మొత్తము ఎ 3.07 సెంట్లు నందలి ఎ.0.85 సెంట్లుతోగల ఎ.0.20 సెంట్లు లేదా 968 చ॥గ॥లు విస్తీర్ణం తో ఉన్న స్థలం యావత్తు శ్రీమతి తిరుమల భవాని, తండ్రి : ఎ.సత్యనారాయణ గారి పేరున ఉన్నది హద్దులు : తూర్పు : రోడ్, పడమర : మిస్సమ్మ హాస్పటల్, ఉత్తరం : అమ్మకందారుని మిగిలిన ఆస్తి, దక్షిణం : 12" వెడల్పు రోడ్డు.
రిజర్వు ధర : రూ.17,91,000/- ధరావత్తు : రూ.1,79,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.18,000/-

భీమవరం UBI బ్రాంచ్ (49620) ఫోన్ : 08816-223584, 229203

12) ఋణగ్రహీతల పేర్లు & చిరునామా : శ్రీమతి ద్వారంపూడి రాధ, భర్త : శ్రీనివాస రెడ్డి, డోర్‌నెం.17/3/25, 3వ అంతస్తు, గన్నాబత్తుల వారి వీధి, పోలీస్ స్టాట్యూ దగ్గర, భీమవరం-534201.
హామీదారు / సహ-హామీదారు : 2) శ్రీ ద్వారంపూడి శ్రీనివాస రెడ్డి, తండ్రి : నాగిరెడ్డి, డోర్‌నెం.17/3/25, 3వ అంతస్తు, గన్నాబత్తుల వారి వీధి, పోలీస్ స్టాట్యూ దగ్గర, భీమవరం-534201
బకాయి మొత్తం : రూ.38,40,562.30 పై. + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, అత్తిలి మండలం & సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, కంచుమర్రు వద్ద, ఆర్.యస్.నెం.173/24 లోని 720 చ.గ.లలో 702 చ.గ.ల విస్తీర్ణం గల ఆస్థి ఈ దిగువ హద్దులలో : హద్దులు : తూర్పు : కలిదిండి జగన్నాధ రాజు & రామకృష్ణం రాజు సోదరుల స్థలము, పడమర : వెలనాల వీర్రెడ్డి & కొత్తపల్లి పద్రాల రాజు గార్ల స్థలము, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : పెన్మెత్స ఇంద్రాణిలయమ్మ & పెన్మెత్స రామబద్రరాజు గార్ల స్థలము.
రిజర్వు ధర : రూ.28,44,000/- ధరావత్తు : రూ.2,84,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.29,000/-

13) ఋణగ్రహీత/లు : శ్రీమతి కలిదిండి కమలావతి, భర్త : రవీంద్రరాజు, డి.నెం.1-58, వెంప గ్రామం, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.
హామీదారు : శ్రీమతి కలిదిండి రాధాకృష్ణ ప్రియ, భర్త : శ్రీనివాసరాజు, డి.నెం.1-57/1, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర, వెంప గ్రామం, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534207. మరొక చిరునామా : ఫ్లాట్ నెం: 405, 4వ అంతస్తు, వి.ఆర్ టవర్స్, చినఅమిరం, విశ్వకవి స్కూల్ రోడ్, భీమవరం – 534 202, పశ్చిమగోదావరి జిల్లా, ఆం.ప్ర.
బకాయి మొత్తం : రూ.1,20,24,024.47 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర., పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, మొగల్తూరు సబ్ రిజిస్ట్రార్, వెంప గ్రామ పంచాయితీ, వెంప గ్రామం, ఆర్.యస్.నెం.128/3, 4 ల వద్ద ఎ.0.76 సెంట్లు (2 భాగములు = ఎ.0.70 సెంట్లు + ఎ.0.06 సెంట్లు) విస్తీర్ణం లేదా రెసిడెన్షియల్ స్థలము శ్రీమతి కలిదిండి కమలావతి గారి పేరున కలదు. హద్దులు : ఐటమ్ నెం.1 : ఎ.0.70 సెంట్లు : తూర్పు : మంతెన కృష్ణంరాజు గారి భూమి, దక్షిణం : పంట బోదె మరియు కలిదిండి కమలావతి, పడమర : కలిదిండి శ్రీనివాస రాజు గారి భూమి, ఉత్తరం : కలిదిండి శ్రీనివాస రావజు గారి భూమి. ఐటమ్ నెం.2 : ఎ.0.06 సెంట్లు : తూర్పు : కలిదిండి కమలావతి గారి భూమి, దక్షిణం : పంట బోదె, పడమర : కలిదిండి శ్రీనివాస రావజు గారి భూమి, ఉత్తరం : కలిదిండి కమలావతి గారి భూమి.
రిజర్వు ధర : రూ.52,33,000/- ధరావత్తు : రూ.5,23,300/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.53,000/-

పేరుపాలెం బ్రాంచ్ (09031)

14) ఋణగ్రహీత/లు : శ్రీ తంగెళ్ల కోటేశ్వర రావు, తండ్రి : సూర్యనారాయణ, ఇంటి నెం: 3-84/3, పెదతోట, తుర్పుటల్లు గ్రామం – 534 280, నరసాపురం మండలం, పశ్చిమగోదావరి జిల్లా . సహ-ఋణగ్రహీత: శ్రీ తంగెళ్ల శ్రీనివాసరావు, తండ్రి : తంగెళ్ల కోటేశ్వరరావు, ఇంటి నెం: 3-84/3, పెదతోట, తుర్పుటల్లు గ్రామం – 534 280, నరసాపురం మండలం, పశ్చిమగోదావరి జిల్లా. హామీదారు : శ్రీ గుబ్బల ఏడుకొండలు, తండ్రి : జి. వెంకటరావు, ఇంటి నెం: 3-114, తంగెళ్లగూడెం, కుమ్మరిపురుగు పాలెం %- 534 280, మొగల్తూరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా
బకాయి మొత్తం : రూ.13,86,778.25 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం మండలం తుర్పుటల్లు గ్రామం పెదతోటలోని ఆర్.యస్.నెం 63/3లో డి.నెం.3-84/3లో 454.96 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి రూఫ్‌తో కూడిన నివాస భవనం శ్రీ తంగెళ్ల కోటేశ్వరరావు తండ్రి : సూర్యనారాయణ పేరిట ఏర్పాటు చేయబడింది. హద్దులు : తూర్పు : కె. రాము ఉన్న స్థలంలో రోడ్డు దక్షిణం : టి.వరలక్ష్మి గారి ఎ షెడ్యూల్ ఆస్తి, పడమర : మేళం గోపాలం గారి స్థలం, ఉత్తరం : టి. శంకరరావు గారి డి షెడ్యూల్ ఆస్తి.
రిజర్వు ధర : రూ.10,16,000/- ధరావత్తు : రూ.1,01,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,000/-

తణుకు బ్రాంచ్ (49970) ఫోన్ నెం.08819-228699, 223299

15) ఋణగ్రహీత : 1) మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 2) శ్రీ బలుసు పద్మనాభం, మేనేజింగ్ పార్టనర్, మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 3) శ్రీమతి బలుసు వెంకటరత్నం, తండ్రి : వెంకటరావు, పార్టనర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.1-53, పసలపూడి (గ్రా.), ఉండ్రాజవరం (మం.,), పిన్-534156.,
4) శ్రీమతి బలుసు లలిత, భర్త : శ్రీ బలుసు పద్మనాభం, పార్టనర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 5) అలపాటి దేవికరాణి, భర్త : నెక్కలపూడి రమణ, పార్టనర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, సి-407, ప్యాలస్ హైట్స్, టోల్ గేట్ దగ్గర, శివాజీనగర్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం, పిన్-530046.
బకాయి మొత్తం : రూ.9,55,46,983/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం.-1 : ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/1, 2, 4, 5, 6, 7, 8, 18, 19 & 78/2, 3, 4 లలో ఉన్న ఎ.2.82 సెంట్లు రెసిడెన్షియల్ సెమి అర్బన్ ఖాళీ భూమి యావత్తు ఆస్తి శ్రీ బలుసు పద్మనాభం, తండ్రి : వెంకటరావు గారి పేరున ఉన్నది.
ఐటమ్ నెం.1 : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/18లో ఉన్న ఎ 0.22 సెంట్లు భూమి యావత్తు ఆస్తి నకు హద్దులు : ఉత్తరం : శ్రీ గుండం శివ రామిరెడ్డి గారి ద్వారా హక్కుదారునికి అమ్మిన భూమి, తూర్పు : శ్రీ గుండం శివ రామిరెడ్డి గారి ద్వారా హక్కుదారునికి అమ్మిన భూమి, దక్షిణం : రోడ్, పడమర : శ్రీ పోతల చిన్నోడు గారి భూమి.
ఐటమ్ నెం.2ఎ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం నందు మొత్తం ఎ 0.66 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/8లో ఎ 0.30 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/18లో ఎ.0.22 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/1లో ఎ 0.10 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/2లో ఎ 0.04 సెంట్ల భూమి. హద్దులు : తూర్పు : శ్రీ బొడ్డు సింహాచలం మరియు శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : శ్రీ పోతుల చిన్నోడు, శ్రీ పైలా సూరి బాబు మరియు శ్రీ బొడ్డు అప్పలకొండ మరియు ఇతరుల భూములు. ఉత్తరం : శ్రీ గౌరుపూటి అయ్యబాబు మరియు ఇతరుల భూమి, దక్షిణం : శ్రీ బందారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి.
ఐటమ్ నెం.2బి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/5లో ఎ 0.13 సెంట్లు భూమి నకు హద్దులు : తూర్పు : శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : శ్రీ లాలం సన్యాసి మరియు ఇతరుల భూమి, ఉత్తరం : శ్రీమతి గౌరుపూటి దాపుడమ్మ మరియు ఇతరుల భూమి, దక్షిణం : శ్రీ పైలా పడికొండ మరయు ఇతరుల భూమి.
ఐటమ్ నెం.2సి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/19లో ఎ 0.24 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : శ్రీ బందారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి, ఉత్తరం : శ్రీ బందారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి, దక్షిణం : కెనాల్ మరియు రోడ్.
ఐటమ్ నెం.2డి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.78/2లో ఎ 0.50 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : పైలా పాడికొండ మరియు శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ బొడ్డు సింహాచలం గారి భూమి, దక్షిణం : రోడ్.
ఐటమ్ నెం.2 ఇ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/6లో ఎ 0.11 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/7లో ఎ 0.16 సెంట్ల భూమి, మొత్తం ఎ 0. 27 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : ట్యాంక్ బండ్, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ గౌరుపూటి సన్యాసి రావు గారి భూమి, దక్షిణం : శ్రీ పైలా యెర్రినాయుడు, శ్రీ గౌరుపాటి సన్యాసి రావు మరియు శ్రీ పైలా రమణబాబు గార్ల భూమి.
ఐటమ్ నెం.2 ఎఫ్ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/4లో ఎ 0.03 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ గౌరుపూటి అయ్యబాబు గారి భూమి, దక్షిణం : శ్రీ లాలం సన్యాసి గారి భూమి.
ఐటమ్ నెం.2 జి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.78/3లో ఎ 0.10 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.78/4లో ఎ 0.67 సెంట్ల భూమి, మొత్తం ఎ 0.77 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : శ్రీ పైలా రాంబాబు మరియు శ్రీ పైలా అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి మరియు శ్రీ బొడ్డు సింహాచలం గార్ల భూమి, దక్షిణం : గెడ్డ.
మొత్తం ఐటమ్‌లు 2ఎ నుండి 2జి వరకు ఎ 2.60 సెంట్ల భూమి, మొత్తం అన్ని ఐటమ్‌లలో ఎ 2.82 సెంట్ల భూమి = 13,648.80 చ॥గ॥ల స్థలం.
రిజర్వు ధర : రూ.3,54,64,000/- ధరావత్తు : రూ.35,46,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.3,55,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 30.12.2025 మ.12.00 గం.నుండి సా.5.00 గం.వరకు
(10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమున నియమ నిబంధనలు కొరకు దయచేసి https://baanknet.com లింక్‌ను సందర్శించగలరు. (బ్యాంకు యొక్క ఆస్తుల ఉమ్మడి ప్లాట్ ఫారం) మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: https://baanknet.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 10.12.2025, ప్రదేశం : భీమవరం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

భీమవరం

• భీమవరం • ఉండి

పంచాయతీగా విభజించండి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం మండలంలోని రామాయణపురాన్ని ప్రత్యేక పంచాయతీగా గుర్తించాలని కోరుతూ ఆ ప్రాంతానికి చెందిన పలువురు ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. గొల్లవానితిప్ప, దిర్సుమర్రు పంచాయతీల్లో ఉన్న ఈ గ్రామంలో 700 మంది ఓటర్లున్నారన్నారు.

హిందూ సమ్మేళనం విజయవంతానికి పిలుపు

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ఈనెల 13న జరిగే తాడేరు హిందూ సమ్మేళనం కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని తుందుర్రు, వెంప గ్రామాల్లో బుధవారం నిర్వహించారు. ఎందరో ప్రముఖులు విచ్చేసే ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కార్యక్రమం నిర్వహణ సమితి అధ్యక్షుడు పెంటపాటి మురళీకృష్ణ కోరారు.

అమ్మవారికి ఆభరణాల సమర్పణ

పూజా కార్యక్రమంలో భక్తులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం కిరాణా వర్తకుల సంఘం భవనంలోని వాసవీ అమ్మవారికి రూ. 1.80 లక్షలు విలువైన వెండి కిరీటం, పాదుకలను అయ్యప్ప కిరాణా ట్రేడర్స్ అధినేత, గునుపూడి వాసవీ క్లబ్ అధ్యక్షుడు టంగుటూరి వెంకట సత్యనారాయణ, సీత దంపతులు బుధవారం అందజేసినట్లు సంఘం కార్యదర్శి అద్దంకి శివప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి ప్రసాదాలు పంపిణీ చేశారు. సంఘం గౌరవాధ్యక్షుడు గునుపూటి తిరుపాల్, నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	10 AM to 1 PM
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

రహదారికి మరమ్మతులు..

స్పందనకు వందనం

ఉండి, న్యూస్‌టుడే: అర్తమూరు నుంచి ఉండి వచ్చే రహదారిపై ఏర్పడిన భారీ గుంతలను సరిదిద్దే పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. ఈనెల 3న 'మేమున్నాం .. మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్పందించారు. పొక్లెయిన్‌తో గుంతలను చదును చేసి వాహనాలు ముందుకెళ్లేలా చర్యలు తీసుకున్నారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు మండలం కాళింగగూడెంలోని 5వ వార్డు పరిధిలో అల్ప విద్యుత్తు సమస్య పరిష్కారం కోసమని నెల రోజుల కిందట తీసుకొచ్చిన 16 కేవీ డబ్బా పరివర్తకాన్ని బిగించి కనెక్షన్ ఇవ్వడం లేదని 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో ఈ నెల 9న ప్రచురితమైన వార్తకు విద్యుత్తుశాఖ ఏడీఈ శ్రీనివాసరావు స్పందించి పరివర్తకానికి కనెక్షన్ ఇచ్చి వినియోగంలోకి తీసుకొచ్చారు.

పల్లెకు జ్వరమొచ్చింది

- వాతావరణ మార్పులతో వెంటాడుతున్న అనారోగ్య సమస్యలు
- ఆసుపత్రులకు పరుగులు తీస్తున్న బాధితులు

న్యూస్‌టుడే, వీరవాసరం, భీమవరం గ్రామీణ: చలిపులి, పొగ మంచు కారణంగా ఏర్పడిన వాతావరణ మార్పులతో ప్రజల్ని అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. దీనికితోడు పల్లెల్లో తాండవిస్తున్న అపరిశుభ్రత, దోమల ఉద్ధృతి, కలుషిత తాగునీటి కారణంగా విష జ్వరాల బారిన పడుతున్నామని పలువురు వాపోతున్నారు. జ్వరం, జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులు తదితర సమస్యలతో బాధితులు ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో బారులు తీరుతున్నారు. రెండు వారాలుగా భీమవరం నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగుల సంఖ్య పెరిగింది.

ఈ నెల 9న ఓపీ వివరాలు ఇలా..

పీహెచ్‌సీ	ఓపీ
వీరవాసరం	70
కొణితివాడ	92
తుందుర్రు	73
గొల్లవానితిప్ప	85

వీరవాసరం పీహెచ్‌సీలో రక్త నమూనాలు సేకరిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్

భీమవరం నియోజకవర్గంలో వీరవాసరం, కొణితివాడ, తుందుర్రు, గొల్లవానితిప్ప గ్రామాల్లో నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. ఇటీవల మొంథా తుపాను ప్రారంభమైనప్పటి నుంచి చలి తీవ్రత పెరగడంతో చాలా మంది జలుబు, దగ్గు, జ్వరం తదితర అనారోగ్య సమస్యలకు గురయ్యారు. తుపాను తీరం దాటిన తరువాత నుంచి జిల్లా వ్యాప్తంగా చలిగాలుల తీవ్రత పెరిగింది.

సిబ్బంది లేక

నియోజకవర్గంలోని పలు పీహెచ్‌సీలో ఆరోగ్య సిబ్బంది లేకపోవడంతో బాధితులు చాలా మంది ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తూ ఇల్లు, ఒళ్లు గుల్ల చేసుకుంటున్నారు. వీరవాసరం పీహెచ్‌సీలో వైద్యుడు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కొణితివాడ పీహెచ్‌సీ వైద్యురాలు తాత్కాలికంగా వీరవాసరంలో పని చేస్తున్నారు. లంకలకోడేరు పీహెచ్‌సీకి చెందిన ల్యాబ్ టెక్నీషియన్ రెండు రోజులకోసారి వీరవాసరం వచ్చి పని చేస్తున్నారు. గొల్లవానితిప్ప పీహెచ్‌సీ పరిధిలోని లోసరి, దొంగపిండి ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఏఎన్‌ఎం ఉద్యోగాలు, తుందుర్రు పీహెచ్‌సీలో స్టాఫ్ నర్సు, ఫార్మసిస్టు పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

అశ్రద్ధ చేయకండి

జ్వరాలు, జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులతో రోగులు ఆసుపత్రులకు వస్తున్నారు. రెండు నుంచి మూడు రోజులకంటే జ్వరం ఉంటే అశ్రద్ధ చేయకుండా పీహెచ్‌సీల్లో తప్పనిసరిగా ఫీవర్ ప్రొఫైల్ పరీక్షలు చేయించుకోవాలి. ఇంటి పరిసరాల్లో దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కాచి చల్లార్చిన నీటిని వినియోగించాలి.

- డాక్టర్ యు.నవనీత్, కొణితివాడ పీహెచ్‌సీ వైద్యుడు

ఆలయ పునర్నిర్మాణానికి రూ.2 కోట్లు

శిథిలావస్థకు చేరిన దేవాలయం

మహదేవపట్నం (ఉండి), న్యూస్‌టుడే: మహదేవపట్నంలో శిథిలావస్థకు చేరిన పురాతన రామలింగేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరయ్యాయని ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ వేగేశ్న శివరామరాజు తెలిపారు. దాదాపు 90 ఏళ్ల కిందట నిర్మించిన ఆలయానికి చెందిన గోడలు బీటలు వారి దెబ్బతింటున్నాయని చెప్పారు. స్వామికి 12 ఎకరాల పంట భూమి ఉందన్నారు. ఆ భూమి ద్వారా ఏడాదికి రూ. 5 లక్షల ఆదాయం వస్తుంది. శిథిలమైన ఆలయ దుస్థితిని ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు దృష్టికి తాము తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకున్నారన్నారు. మ్యాచింగ్ కంట్రిబ్యూషన్ రూ.66.67 లక్షలు డిపాజిట్ చేశామన్నారు. దేవాదాయశాఖ సీజీఎఫ్ నుంచి రూ.1.33 కోట్లతో కలిపి మొత్తంగా రూ.2 కోట్ల నిధులు సమకూరేలా ఉప సభాపతి కృషి చేశారని చెప్పారు. ప్రహరీతోపాటు పాత ఆలయాల కట్టడాలన్నీ తొలగింపు పనులు త్వరలో చేపడతామన్నారు. నూతన ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దే పనులకు రూ.3 కోట్లకు మించి ఖర్చవుతుందని అంచనా వేస్తున్నామని కమిటీ ఛైర్మన్ శివరామరాజు తెలిపారు.

మానవ హక్కులకు భంగం కలిగించొద్దు

మాట్లాడుతున్న జడ్జి సుధారాణి

వీరవాసరం, న్యూస్‌టుడే: మానవ హక్కులకు భంగం కలిగేలా ఎవరూ ప్రవర్తించరాదని భీమవరం సివిల్ జడ్జి ఎం.సుధారాణి అన్నారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం వీరవాసరం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. భీమవరం న్యాయస్థానాల ప్రాంగణంలో డిసెంబర్ 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచి చికిలే మంగతాయారు, ఎంపీడీవో కేఎం.వైభవతి, ఎస్సై ఎం.రాజ్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యేలేటి యోహాను, న్యాయవాది పి.అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

దుంపగడప (ఆకివీడు), న్యూస్‌టుడే: దుంపగడప వీవీగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కె. సుజాత మాట్లాడుతూ పౌర హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. యు.శ్రీనివాసరావు తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ : జేసీ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: పురపాలక సంఘాల పరిధిలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో ఆయన బుధవారం కలెక్టరేట్ నుంచి గూగుల్‌మీట్ నిర్వహించి మాట్లాడారు. పారిశుద్ధ్య నిర్వహణపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. డ్రెయిన్లలో పూడిక, భూముల ఆక్రమణ, పీజీఆర్ఎస్ ఫిర్యాదులు, భవన నిర్మాణ అనుమతులు, ప్లాస్టిక్ నిషేధం తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు.

పురపాలక స్థలం పరిశీలన

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం రెండో పట్టణంలోని శివరావుపేటలోని పురపాలక స్థలాన్ని కమిషనర్ కె.రామచంద్రారెడ్డి బుధవారం పరిశీలించారు. ఆక్రమణకు గురైందన్న ఫిర్యాదులపై స్థలాన్ని కొలతలు వేయించామన్నారు. ఈ స్థలానికి కంచె నిర్మించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. గతంలో ఇక్కడ దంతులూరి నారాయణరాజు పేరుతో గ్రంథాలయం ఉండేదని, భవనం శిథిలావస్థకు చేరడంతో కొత్త భవనం నిర్మిస్తున్నామన్నారు. ఈ మేరకు టెండరు ఖరారైందన్నారు, వాటి పనులు వెంటనే చేపట్టాలని గుత్తేదారుకు చెప్పాలని అధికారులకు సూచించారు.

21న పల్స్ పోలియో

పాలకోడేరు, న్యూస్‌టుడే: పోలియో రహిత సమాజమే లక్ష్యంగా ఈ నెల 21న మండలంలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని ఇన్‌ఛార్జి తహసీల్దారు రఘు కోరారు. బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో పోలియో కార్యక్రమం సన్నద్ధతపై మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 0-5 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. మండల వైద్యాధికారి గులాబ్ రాజకుమార్, ఎంపీడీవో వి. రెడ్డియ్య, సీహెచ్‌వో సత్యనారాయణ, ఎంఈవో శివనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు పాలు ఇచ్చే గది ఏర్పాటు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: శిశువులకు పాలు ఇద్దామంటే జన సంచారంలో తల్లులకు చాలా కష్టం. అలాంటి వారికోసం భీమవరం పట్టణంలోని మావుళ్లమ్మ గుడి ప్రాంగణంలో మండపంపైన ప్రత్యేకంగా ఓ గది ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులు, ఎవరైనా సరే శిశువులకు పాలు ఇవ్వడానికి చేసిన ఏర్పాట్లను సద్వినియోగం చేసుకోవచ్చు.

కాలువలు ఇలా..నీరు తాగేదెలా?

భీమవరం పట్టణం మీదుగా ప్రవహించే కొమరాడ పంట కాలువ చెత్తతో పేరుకుపోయింది. దీని ద్వారా సుమారు 6 వేల మందికి తాగునీరు, 2 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ నీటినే కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్నారని.. ఎక్కడ రోగాల బారిన పడతామోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. తక్షణం కాలువలోని చెత్త తొలగించాలని కోరుతున్నారు. దీనిపై జలవనరులశాఖ ఏఈ ప్రసాదరాజు వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా చెత్త తొలగించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, భీమవరం గ్రామీణ

రాజగోపాల స్వామికి అభిషేకాలు



నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలో రుక్మిణీ సత్యభామ సమేత రాజగోపాల స్వామి, కుమ్మరి వీధిలోని కోదండ రామలయాల్లో బుధవారం పంచామృతాభిషేకాలు, తోమాల సేవ, సహస్ర నామార్చనలు నిర్వహించారు. అష్ట బుధ వార ప్రదక్షిణ దీక్షలో భాగంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు రాజగోపాల స్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామికి అటుకులు, బెల్లం సమర్పించారు.

సీఆర్ రెడ్డికి నివాళి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విద్యావేత్త, రచయిత, కవి, సాహిత్య విమర్శకుడు సర్ కట్టమంచి రామలింగారెడ్డి(సీఆర్ రెడ్డి) జయంతిని భీమవరంలోని ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో బుధవారం నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయ స్థాపనలో కీలక పాత్ర పోషించి తొలి ఉప కులపతిగా విశిష్ట సేవలు అందించారన్నారు. గ్రంథాలయ అధికారి ఎస్.వెంకటేశ్వరరావు, జిల్లా ట్రెజరీ, అకౌంట్స్ కార్యాలయ సీనియర్ అకౌంటెంట్ వి.సాయి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న గ్రంథాలయ అధికారులు, తదితరులు

వంతెన నిర్మించాలని ధర్నా

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: గరగపర్రులో పంట కాలువపై శిథిలావస్థలో ఉన్న వంతెన స్థానంలో కొత్తది నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ.గోపాలన్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో నాయకులు ధర్నా నిర్వహించారు. 92 ఏళ్ల కిందట నిర్మించిన గరగపర్రు వంతెన శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు కూలుతుందోనని ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. భారీ వాహనాలు ప్రయాణించే భీమవరం - తాడేపల్లిగూడెం రహదారిలో పలు మార్లు వంతెనపై భారీ వాహనాలు నిలిచిపోయి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. ప్రయాణికులకు ఆటంకం లేకుండా ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేసి నూతన వంతెన నిర్మించాలన్నారు. శేషపు అశ్రియ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు

విద్యార్థులకు అవగాహన

గొల్లవానితిప్ప(భీమవరం (గ్రామీణ), న్యూస్‌టుడే: డీఎన్నార్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ శిబిరం బుధవారం గొల్లవానితిప్పలో నిర్వహించారు. ఉన్నత విద్య ప్రయోజనాలపై స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. పది తరగతి తర్వాత అందుబాటులో ఉన్న కోర్సులు చదివితే కలిగే ఉపయోగాల గురించి వివరించారు. శేఖర్‌బాబు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో భర్త ఆత్మహత్య

హైదరాబాద్, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన ఘటన కేపీహెచ్‌బీ ఠాణా పరిధిలో జరిగింది. ఎస్సై లింగం కథనం ప్రకారం.. ఉండి మండలం చెరుకువాడకు చెందిన క.వెంకన్న(45) ఉపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చారు. కేపీహెచ్‌బీలో నివాసం ఉంటూ ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-2లోని అపార్ట్‌మెంట్ కాపలాదారుడిగా పనిచేస్తున్నారు. భార్యతో గొడవ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం వెంకన్న గదిలోకి వెళ్లాడు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో తలుపులు పగులకొట్టి చూడగా.. ఉరేసుకుని కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలోత్సవానికి ప్రముఖులకు ఆహ్వానం

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఈ నెల 12, 13 తేదీల్లో భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించే బాలోత్సవానికి జిల్లా ఉన్నతాధికారులు, రాజకీయ ప్రముఖులను ఆహ్వానిస్తున్నామని నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిల్లల్లో సృజనాత్మకత, దేశభక్తి, సేవా దృక్పథం పెంచేందుకు బాలోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ అధ్యక్షుడు ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు.

శిథిల భవనాలు.. సిబ్బంది కొరత

అరకొర సేవలతో జనానికి అవస్థలు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు నగర పంచాయతీలోని 20 వార్డుల పరిధిలో సుమారు 45 వేల మంది జనాభా నివసిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనులు పర్యవేక్షించేందుకు 5 వార్డు సచివాలయాలు ఏర్పాటు చేశారు. శిథిలావస్థలో ఉన్న భవనాల్లో, ఇరుకు గదుల్లో వాటిని నిర్వహిస్తున్నారు. మరోవైపు ఉద్యోగుల కొరతతో పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఏళ్ల తరబడి పరాయి పంచన

ఆకివీడులోని ఒకటో వార్డు సచివాలయం శిథిలావస్థలో ఉన్న సామాజిక సంక్షేమశాఖ భవనంలో నిర్వహిస్తున్నారు. దీని పైకప్పు పెచ్చులూడి పడిపోతోంది. మరుగుదొడ్డి కూడా లేదు. 2వ వార్డు సచివాలయాన్ని ఇరుగ్గా ఉన్న అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. కనీసం కుర్చీలు, టేబుళ్లు సర్దుకునే అవకాశం లేక వాటిని అటకెక్కించారు. మూడు, ఐదో వార్డు సచివాలయాలను కూడా అద్దె భవనాల్లో కొనసాగిస్తున్నారు. 4వ వార్డు కార్యాలయాన్ని పాత ప్రభుత్వాసుపత్రి భవనంలో నిర్వహిస్తున్నారు. ఇరుగ్గా ఉన్న ఈ భవనం కూడా శిథిలావస్థకు చేరుకుంది.

ఒకటో వార్డు సచివాలయం దుస్థితి

★ కొన్ని సచివాలయాల్లో కీలకమైన వార్డు కార్యదర్శులు, డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వీఆర్వో, శానిటేషన్ తదితర విభాగాల్లో సిబ్బంది కొరత ఇబ్బందిగా మారింది. ఎక్కువశాతం ఉద్యోగులు అందుబాటులో లేకపోవడంతో, ఉన్నవారిలో ఇతర మండలాల నుంచి వచ్చి పనిచేస్తున్నవారే ఎక్కువగా ఉన్నారు. దీంతో వివిధ అవసరాల కోసం పలుమార్లు తిరుగాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇబ్బందులు తెలియజేస్తున్నాం

సిబ్బంది కొరతపై ఉన్నతాధికారులకు విన్నవిస్తున్నాం. శిథిల భవనాల్లోని సచివాలయాలను సౌకర్యాలున్న అద్దె భవనాల్లోకి మారుస్తాం. సొంత భవనాల నిర్మాణానికి కృషి చేస్తాం. - కృష్ణమోహన్, కమిషనర్, ఆకివీడు నగర పంచాయతీ

విద్యాహక్కు చట్టానికి సవరణలు చేయాలి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: టెట్‌కు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రిట్ పిటిషన్ వేయాలని యూటీఎఫ్ నాయకులు కోరారు. ఆ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బుధవారం రాత్రి ప్రకాశం కూడలి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. యూటీఎఫ్ నాయకులు పట్టాభిరామయ్య, రామకృష్ణంరాజు, రామకృష్ణప్రసాద్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

రాపాక విమల W/o. నరేష్, 17-16/10, సిద్ధాపురం రోడ్, ఆకివీడు, [illegible] 534 235. నా పాస్‌పోర్టు నెం: T2653377 ది.20.11.2025 [illegible]

రాపాక విమల W/o. నరేష్
Cell: 95739 48814

సత్యకృష్ణపై చర్యలు తీసుకోండి

ఉండి పోలీసులకు వినతిపత్రం అందజేస్తున్న కూటమి నాయకులు

ఉండి, న్యూస్‌టుడే: ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజును కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన బహుజన సేన రాష్ట్ర సమన్వయకర్త గుంపుల సత్యకృష్ణపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కూటమి నాయకులు కోరారు. ఈ మేరకు స్థానిక పోలీసుస్టేషన్ ఎదుట బుధవారం సాయంత్రం నిరసన తెలిపారు. తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొల్లా జాన్ కెనడీ విక్టర్ బాబు, తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు కన్నెగంటి రూత్‌కళ, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాండ్రు సందీప్, ఎస్సీ నాయకులు పలువురు మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో ఈ నెల 6న జరిగిన కార్యక్రమంలో రఘురామపై సత్యకృష్ణ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

పాలకోడేరు, న్యూస్‌టుడే: రఘురామకృష్ణరాజును అత్యంత అవమానకర, చట్టవిరుద్ధమైన, మర్యాదలేని పదజాలంతో గుంపుల సత్యకృష్ణ దూషించారని తెదేపా జిల్లా గిరిజన సంఘం అధ్యక్షుడు శలా మల్లేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తక్షణమే కేసు నమోదు చేసి సత్యకృష్ణను అరెస్టు చేయాలని కోరారు. తెదేపా మండల అధ్యక్షుడు కొత్తపల్లి బాబు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: కులమతాలను రెచ్చగొట్టేలా మాట్లాడిన సత్యకృష్ణను అరెస్టు చేయాలని తెదేపా సీనియర్ నాయకుడు మోటుపల్లి రామవరప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ బొల్లా వెంకట్రావు, తెదేపా పట్టణ అధ్యక్షుడు గంధం ఉమా ఇతర నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కొత్తపల్లిని సత్కరిస్తున్న పాస్టర్లు

ప్రజల బాగుకు ప్రత్యేక ప్రార్థనలు

ఉండి, న్యూస్‌టుడే: ప్రజలందరి నివాసాల్లో క్రిస్మస్ వెలుగులు నింపాలనే సంకల్పంతో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నామని ఉండి నియోజకవర్గ యునైటెడ్ పాస్టర్ల సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి మెల్కిషెడక్ తెలిపారు. గణపవరం రహదారిలోని విద్యుత్తు ఉప కేంద్రానికి సమీపంలో వాగ్దాన ప్రేయర్ మినిస్ట్రీస్ ప్రాంగణంలో పాస్టర్ల గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు బుధవారం నిర్వహించారు. మెల్కిషెడక్ మాట్లాడుతూ సంఘ పరిధిలోని పాస్టర్ల సంక్షేమం కోసం రూ.10 లక్షల ప్రమాద బీమా ప్రీమియాన్ని తనే స్వయంగా చెల్లించానని చెప్పారు. సంఘం ఉపాధ్యక్షుడు కె.సత్యానందం, కార్యదర్శి ఎం.శ్యామ్, సంయుక్త కార్యదర్శి బి.లాజర్, కోశాధికారి జాన్ వెస్లీ, సలహాదారులు యోహాను, మార్టిన్ తదితరులు క్రిస్మస్ ప్రాధాన్యం వివరిస్తూ మాట్లాడారు. క్రిస్మస్ కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. వస్త్రాలు పంపిణీ చేశారు.

దంపతులపై దాడి : ముగ్గురిపై కేసు

ఉండి, న్యూస్‌టుడే: పాత వివాదాల నేపథ్యంలో భార్యాభర్తలపై దాడి చేసి కొట్టి గాయపరిచారనే ఆరోపణపై ముగ్గురిపై బుధవారం రాత్రి కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. ఈ నెల 7న ఉండి కళింగపేటలో ఇంటి వద్ద ఉన్న తనను సనపాల రాము, మరో ఇద్దరు వ్యక్తులు బయటకు రమ్మని పిలిచి దుర్భాషలాడుతూ కింద పడేసి గాయపరచడమే కాకుండా రవిక చించివేశారని బాధితురాలు పుజారి అరుణ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తన భర్త వెంకన్నను కూడా ఆ ముగ్గురు గాయపరిచారని, భీమవరం ప్రభుత్వాసుపత్రి నుంచి బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఏఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

గంజాయి ముఠాపై చర్యలు తీసుకోండి

తోకతిప్ప(భీమవరం (గ్రామీణ), న్యూస్‌టుడే: నెల్లూరులో ప్రజాగాయకుడు, సీపీఎం యువ నాయకుడు పెంచలయ్యను హత్య చేసిన గంజాయి ముఠాను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఇంజేటి శ్రీనివాస్ కోరారు. దీనిపై తోకతిప్పలో బుధవారం నిరసన తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ ప్రజల్ని చైతన్యం చేస్తున్న పెంచలయ్యను అంతం చేయడం దారుణమన్నారు. లక్ష్మీపతి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాలికను తీసుకెళ్లిన నిందితుడి అరెస్టు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పట్టణానికి చెందిన బాలికకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లిన కేసులో నిందితుడ్ని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. బాలిక(17) ఈ నెల 2 నుంచి ఆచూకీ లేదని తల్లి ఫిర్యాదు చేయగా సీఐ జి. కాళీచరణ్ కేసు నమోదు చేశారు. బాలికను ఆకివీడు ప్రాంతానికి చెందిన టి.అశోక్ తీసుకెళ్లినట్లు తెలియడంతో బుధవారం అరెస్టు చేశామని డీఎస్పీ జి.శ్రీవేద తెలిపారు.

దారి అభివృద్ధిపై కినుకు.. ప్రయాణమంటే వణుకు

ప్రమాదకరంగా పిప్పర - భీమవరం రహదారి

ఉండి, న్యూస్‌టుడే : పిప్పర - భీమవరం మధ్య రాష్ట్రీయ రహదారి వివిధ చోట్ల ప్రమాదకరంగా తయారైంది. ఈ మార్గం మీదుగా రాకపోకలు సాగించాలంటేనే ప్రయాణికులు హడలిపోతున్నారు. వాహనాలు గుంతల్లో పడి ఒళ్లు హూనమవుతోందని వాపోతున్నారు. ఈ దారి ఇంకెన్నాళ్లకు పూర్తిస్థాయిలో బాగుపడుతుందంటూ ఆవేదన చెందుతున్నారు.

జిల్లా కేంద్రానికి చేరాలంటే..

తాడేపల్లిగూడెం నుంచి భీమవరానికి చేరుకునేందుకు పిప్పర మార్గమే బాగా దగ్గర. ఉండి ప్రధాన పంట కాలువ గట్టుకు ఆనుకొని ఉన్న ఈ మార్గంలో కేశవరం, అప్పన్నవీడు, ఉణుదుర్రు, యండగండి తదితర ప్రాంతాల్లో రహదారి బాగా దెబ్బతింది. ఉండి నియోజకవర్గ పరిధిలో కాలువ గట్లు జారిపోతున్న చోట్ల రక్షణ గోడల నిర్మాణం, రహదారి విస్తరణ పనులకు ఏడాది కిందట రూ.25 కోట్లు మంజూరు చేశారు. ఈ పనులకు రాష్ట్ర వాటా మంజూరు కావాల్సి ఉంది. దీంతో రహదారికి ఆనుకొని కాలువ గట్టు బాగా దెబ్బతిన్నచోట్ల సర్వీబాదులు నిలిపి తడికెలతో తాత్కాలిక పనులు చేశారు. ఆయా చోట్ల ఒకేసారి రెండు వాహనాలు తప్పించుకోలేని పరిస్థితి.

భారీ వాహనాలతో మరింత ముప్పు

గతంలో ఈ మార్గంలో రోజుకు 18 వేలకు మించి రాకపోకలు సాగించిన వాహనాల్లో నేడు సగానికి తగ్గిపోయాయి. ఇటీవల కాలంలో 30-40 టన్నుల బరువుండే కంటైనర్లు, టిప్పర్ల రాకపోకలు బాగా పెరిగాయి. అసలే అంతంతమాత్రంగా ఉన్న ఈ దారి భారీ వాహనాల రాకపోకలతో వివిధ చోట్ల దిగబడిపోతూ ప్రమాదకరంగా మారుతోంది. తక్షణం రక్షణ చర్యలు చేపట్టాలని ప్రయాణికులు మొరపెట్టుకుంటున్నారు. రహదారి అంచులు దెబ్బతిన్న చోట్ల తాత్కాలిక మరమ్మతులు చేశామని అధికారులు వివరిస్తున్నారు.

యండగండి-ఉణుదుర్రు మధ్య బలహీనంగా పిప్పర రాష్ట్రీయ మార్గం

చేపల చెరువు నందు చేపలు పెంపకము చేసుకొను లైసెన్సు హక్కునకు టెండరు-కమ్-బహిరంగ వేలంపాట ప్రకటన

ప.గో.జిల్లా, ఉండి మండలం, మహదేవపట్నం గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము హక్కు భుక్తములో గల దిగువ నుదహరించిన చేపల చెరువులు స్వాధీన పరచిన తేదీ నుండి అగు 3 సంవత్సరముల కాలము చేపలు పెంపకము చేసుకొను లైసెన్సు హక్కు పొందుటకు ది.22.12.2025 తేదీ సోమవారం ఉదయం గం.10.00లకు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షమున సదరు దేవస్థానం ఛైర్మన్ వారిచే టెండరు-కమ్-బహిరంగ వేలం పాట నిర్వహించబడును. ఆసక్తిగలవారు పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

వ. నెం.	చేపల చెరువుయున్న గ్రామం	రీ.సర్వే. నెం	విస్తీర్ణం య. సెం.	ధరావత్తు మొత్తం రూ.
1	మహాదేవపట్నం గ్రామం, ఉండి మండలం	69	6.00	60,000/-
2	మహాదేవపట్నం గ్రామం, ఉండి మండలం	69	3.30	40,000/-

ముఖ్య షరతులు: 1.) హెచ్చుపాటదారుడు పాట పూర్తి అయిన వెంటనే ఒక సంవత్సరము శిస్తు మొత్తము దేవస్థానం వార్కి చెల్లించు నిర్ణయం. 2.)పాటలో పాల్గొనదలచిన వారు పాటకు ముందు ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీని సమర్పించవలెను. ప్రతీ పాటదారు తనకు గల స్థితిగతులు వగైరాలు తెలుపుచూ స్థిరాస్తికి సంబంధించిన సాల్వెన్సీ సర్టిఫికెటును సంబంధిత అధికారుల నుండి తీసుకొని ఒరిజినల్ దస్తావేజులు, పట్టాదారు పాస్ బుక్‌లతో సహగా దాఖలు చేసి పాటలో పాల్గొను నిర్ణయం. 3.)మిగిలిన పాట షరతులు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారిని అడిగి తెలుసుకొనవలెను.

గ్రామం:- మహాదేవపట్నం, సం/- వేగేశ్న శివరామ రాజు
తేది.09.12.2025 ఛైర్మన్

చేపల చెరువు నందు చేపలు పెంపకము చేసుకొను లైసెన్సు హక్కునకు టెండరు-కమ్-బహిరంగ వేలంపాట ప్రకటన

ప.గో.జిల్లా., ఆకివీడు మండలం, కుప్పనపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మదన గోపాల స్వామి వారి దేవస్థానము హక్కు భుక్తములో గల దిగువ నుదహరించిన చేపల చెరువులు స్వాధీన పరచిన తేదీ నుండి అగు 3 సంవత్సరముల కాలము చేపలు పెంపకము చేసుకొను లైసెన్సు హక్కు పొందుటకు ది.20.12.2025 తేదీ శనివారం ఉదయం గం.11.00లకు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షమున సదరు దేవస్థానం ఛైర్మన్ వారిచే టెండరు-కమ్-బహిరంగ వేలం పాట నిర్వహించబడును. ఆసక్తిగలవారు పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

వ. నెం.	భూమి ఉన్న గ్రామం	రీ.సర్వే. నెం	విస్తీర్ణం య. సెం.	ప్రథమ ధరావత్తు మొత్తం రూ.
1	కుప్పనపూడి గ్రామం, ఆకివీడు మండలం	273/1 273/2 275/1 275/2 మొత్తం	4.74 0.22 3.81 0.51 9.28	1,00,000/-
2	కాళ్ళకూరు గ్రామం, కాళ్ళ మండలం	99/4	0.26	5,000/-

ముఖ్య షరతులు 1.) హెచ్చుపాటదారుడు పాట పూర్తి అయిన వెంటనే ఒక సంవత్సరము శిస్తు మొత్తము దేవస్థానం వార్కి చెల్లించు నిర్ణయం. 2.) పాటలో పాల్గొన దలచిన వారు ముందు ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీని సమర్పించవలెను. ప్రతీ పాటదారు తనకు గల స్థితిగతులు వగైరాలు తెలుపుచూ స్థిరాస్తికి సంబంధించి సాల్వెన్సీ సర్టిఫికెటును సంబంధిత అధికారుల నుండి తీసుకొని ఒరిజినల్ దస్తావేజులు, పట్టాదారు పాస్ బుక్‌లతో సహగా దాఖలు చేసి పాటలో పాల్గొను నిర్ణయం. 3.) మిగిలిన పాట షరతులు దేవస్థానం ఛైర్మన్ వారిని అడిగి తెలుసుకొనవలెను.

గ్రామం:- కుప్పనపూడి సం/- రాయపురెడ్డి చంద్రరావు
తేది.09.12.2025 ఛైర్మన్

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

సమస్యలు పరిష్కరించరూ..!

ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న క్షేత్ర సహాయకులు

మొగల్తూరు, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు ఎంపీడీవో త్రిశూలపాణికి వినతిపత్రం అందించారు. మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం ఎంపీడీవోకు క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు. జాబ్ కార్డులకు ఈకేవైసీ పూర్తిచేయాలని ఆయన సూచించారు. అనంతరం సిబ్బంది ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు.

కమిషనర్ బదిలీ కోరుతూ వినతి

సంపత్‌కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఛైర్‌పర్సన్ దంపతులు

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం పురపాలక కమిషనర్‌ను బదిలీ చేయాలని పాలకమండలి ఛైర్‌పర్సన్ బర్రె శ్రీవెంకటరమణ, కౌన్సిలర్ బర్రె జయరాజు దంపతులు రాష్ట్ర పురపాలక పరిపాలన కమిషనర్, డైరెక్టర్ (సీడీఎంఏ) సంపత్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని ఆ శాఖ కార్యాలయంలో ఆయనను బుధవారం కలిసిన ఛైర్‌పర్సన్ దంపతులు ఈ మేరకు వినతిపత్రం అందించారు. పురపాలక నిధులను దుర్వినియోగం చేస్తున్నారని, పాలకమండలి ప్రతిపాదించిన పనులు చేయకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.

పాడి రైతులకు దాణా పంపిణీ

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం సగంచెరువు, గోరింటాడ, అరట్లకట్ట గ్రామాల్లో పాడి రైతులకు 50శాతం రాయితీపై పశువుల దాణాను కూటమి నాయకులు బుధవారం పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఏఎంసీ ఛైర్మన్ కోడి విజయభాస్కర్, నాయకులు రజినీకుమార్, రామచంద్రరాజు పాల్గొన్నారు.

14న కాపు ఆత్మీయ వన సమారాధన

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మహిళా నాయకులు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: సీతారాపురం సౌత్ గ్రామంలో ఈ నెల 14న నియోజకవర్గ స్థాయిలో కాపు ఆత్మీయ వన సమారాధన నిర్వహిస్తున్నట్లు తెదేపా నాయకురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి తెలిపారు. సీతారాంపురంలో బుధవారం ఆమె ఈ వివరాలు వెల్లడించారు. ఈ వేడుకలో భాగంగా మహిళలు, పిల్లలకు ఆటల పోటీలు నిర్వహిస్తామని, పేద కుటుంబాల విద్యార్థులకు ఉప కార వేతనాలు అందజేసి సత్కరిస్తామని పేర్కొన్నారు. అనంతరం కాపు సంఘం మహిళా నాయకులతో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు.

పూడిక మేటేసి.. తూడు కమ్మేసి!

నరసాపురం గ్రామీణ, పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సాగు, తాగు నీటి అవసరాలకు ప్రధాన ఆధారమైన పంట కాలువలు నిర్వహణ లేమితో రూపు మారుతున్నాయి. మట్టి పూడికకు తోడు ఎక్కడ చూసినా తూడు, వ్యర్థాలు పేరుకుపోవడంతో కాలువల్లో నీరు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. రబీ సాగుకు సన్నద్ధమవుతున్న తరుణంలో పంట, ఉప కాలువలను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

ప్రక్షాళనకు నోచుకోని పంట కాలువలు

సిద్ధాంతం వద్ద ఇలా..

ఇదీ పరిస్థితి.. నరసాపురం ప్రధాన పంట కాలువతో పాటు తీర ప్రాంత గ్రామాలకు వెళ్లే వేములదీవి, రామన్నపాలెం, సగంచెరువు గ్రామ పరిధి నుంచి సరిపల్లి, మల్లవరం పెదలంక వరకు వెళ్లే ఉప కాలువలు తూడు, డెక్కతో నిండిపోయాయి.

● పెనుగొండ మండలంలో వేలాది ఎకరాల ఆయకట్టుకు నీరందించే ప్రధాన పంట కాలువలో ఎక్కడికక్కడ వ్యర్థాలు పేరుకుపోయి నీరు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. మండలంలోని ఉప కాలువల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

● సీతారామపురం, రాజుగారితోట, మల్లవరం పెదలంక నుంచి కొప్పర్రు, మొగల్తూరు మండలం శేరేపాలెం, కొత్తపాలెం వరకు విస్తరించి ఉన్న పంట కాలువల్లోనూ తూడు నిండిపోయింది.

నరసాపురం ప్రధాన పంట కాలువలో పలు చోట్ల ఇలా తూడు పేరుకుపోయి నీరు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే రబీలో సాగునీటి ఇబ్బందులు తప్పవని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పనులు ప్రారంభించాం.. ప్రధాన, ఉప కాలువల్లో తూడు, డెక్క తొలగింపు ప్రక్రియను ఇప్పటికే చేపట్టాం. సాగునీటి సంఘాల పర్యవేక్షణలో ఈ పనులు జరుగుతాయి. రబీ సాగుకు ముందే అన్ని కాలువల్లోనూ తూడు, డెక్క తొలగింపు పనులు చేయిస్తాం.

- ఆర్ శ్రీనివాసరావు, జలవనరులశాఖ, ఏఈ

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	: 80085 74504	ఆచంట	: 90631 44737
పాలకొల్లు	: 80085 74510	పెనుగొండ	: 80085 74469
పోడూరు	: 90631 44741	పెనుమంట్ర	: 91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? జోశ్యులవారి వీధిలో డ్రెయిను పూడికను సక్రమంగా తొలగించడం లేదు. మురుగు నిలిచిపోతోంది. **- ఎ.సత్యనారాయణ, నరసాపురం**

✔ డ్రెయిన్లలో పూడిక తొలగిస్తాం. **- పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

పెనుగొండ, న్యూస్‌టుడే: ? కొవ్వూరి వారి వీధి డ్రెయిన్ పూడిపోయి మురుగు నిలిచిపోతోంది. దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నాం. **- సత్యనారాయణరెడ్డి, స్థానికుడు**

✔ చర్యలు తీసుకుంటాం. **- టి.సూర్యనారాయణమూర్తి, ఎంపీడీవో**

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? ముత్యాలపల్లిలో జాతీయ రహదారి పక్కన తాగునీటి పైపులైను నెల రోజుల కిందట ధ్వంసమైంది. శుద్ధిజలాలు వృథాగా పోతున్నాయి. **- రాంబాబు**

✔ మరమ్మతులు చేయిస్తాం. **- మోహనరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ**

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? పాలకొల్లు మండలం వెదుళ్లపాలెంలో మురుగునీరు రహదారిపై నిలిచిపోతోంది. రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. **- శివ, స్థానికుడు**

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- రాజేశ్, పంచాయతీ కార్యదర్శి**

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ? పాలకొల్లు కారుమూరి వారి వీధిలో వీధి దీపాలు వెలగడం లేదు. **- చందు, స్థానికుడు**

✔ పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. **- రాజ్‌కుమార్, పురపాలక డీఈ**

ఉపాధ్యాయుల నిరసన

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: రెండేళ్ల సర్వీసు ఉన్న ఉపాధ్యాయులు టెట్‌లో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ప్రభుత్వం వెంటనే రివ్యూ పిటిషన్ వేయాలని యూటీఎఫ్ నాయకులు కోరారు. ఆ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బుధవారం రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దారు ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. ప్రభుత్వం జాప్యం చేస్తే తాము నష్టపోతామని ఆందోళన వ్యక్తం చేశారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు సి.కృష్ణకుమారి, కె.బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

పెనుగొండ, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో డిసెంబరు 31 నుంచి వచ్చే ఏడాది జనవరి 4వ తేదీ వరకు నిర్వహించే సీఐటీయూ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం పెనుగొండలో నిర్వహించిన కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం వివిధ సంఘాల నాయకులతో కలిసి మహాసభల గోడ పత్రాలను ఆవిష్కరించారు.

అదనపు నైపుణ్యాలతో ఉజ్వల భవిత

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు అదనపు నైపుణ్యాలు పెంపొందించుకొంటే ఉజ్వల భవిష్యత్తు సొంతం చేసుకోవచ్చని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. నరసాపురంలోని ఆదిత్య ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. ఈ పోటీల్లో ఎం.అమృత (తొమ్మిదో తరగతి), ఎస్.శ్రీజ (తొమ్మిదో తరగతి), ఎంపీవీఎన్ సూర్య (ఎనిమిదో తరగతి) వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు కె.రాజేశ్ బహుమతులు అందజేశారు.

బహుమతులు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయుడు

● రుస్తుంబాద పురపాలక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో ఎం.బిందుశ్రీ (తొమ్మిదో తరగతి), బి.ప్రవంతి (ఎనిమిదో తరగతి), పి.నవితశ్రీ (ఏడో తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు పీవీఎస్ఎస్ రాజు బహుమతులు అందజేశారు.

● నారాయణ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో గాజుల దార్విక్షణ (తొమ్మిదో తరగతి), వేంద్ర గీతాషజ్ఞవి (తొమ్మిదో తరగతి), పుల్లేటికుర్తి జయవర్ధన (ఎనిమిదో తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ చెన్నా లక్ష్మీ రమేశ్, సీనీ లక్ష్మీమాధవి బహుమతులు అందజేశారు.

చెత్త తొలగింపు పనుల్లో నాయకర్

అందరి సహకారంతోనే స్వచ్ఛత

నరసాపురం, న్యూస్‌టుడే: స్వచ్ఛ నరసాపురం సాకారానికి ప్రజలు, ప్రతిపక్ష పార్టీల నాయకులు సహకరించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పిలుపునిచ్చారు. ఆయన పట్టణంలో పలు ప్రాంతాల్లో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణ పనుల తీరును పరిశీలించారు. కార్మికులతో కలిసి కొద్ది సేపు చెత్త తొలగింపు పనులు చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. చెత్తను రహదారులపై, డ్రెయిన్లలో వేయవద్దని ప్రజలకు సూచించారు. పట్టణంలో పేరుకుపోయిన వ్యర్థాలను వేగంగా తరలించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని నాయకర్ తెలిపారు. పురపాలక కమిషనర్ ఎం.అంజయ్య, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని తదితరులు ఆయన వెంట ఉన్నారు.

మాట్లాడుతున్న ఆర్డీవో రాజు

భూసారం పెంచేలా కార్యాచరణ

నరసాపురం, న్యూస్‌టుడే: రసాయన ఎరువుల వినియోగం తగ్గించి భూసారం పెంచేలా రైతులను చైతన్యపరచాలని ఆర్డీవో దాసి రాజు సూచించారు. పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో బుధవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. భూసార పరిరక్షణకు కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. ప్రతి గ్రామం పరిధిలో కమిటీలను నియమించి భూసార పరిరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఏడీఏలు పి.మురళీకృష్ణ, పీఎన్‌వీబీ ప్రసాద్, ఏవోలు ఎ.జ్యోషిల, అబ్దుల్ రెహ్మాన్, బాలాత్రిపురసుందరి పాల్గొన్నారు.

రాజగోపాల స్వామికి తోమాల సేవ

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలో రుక్మిణి సత్యభామ సమేత రాజగోపాల స్వామి, కమ్మవీధిలోని కోదండ రామాలయాల్లో బుధవారం పంచామృతాభిషేకాలు, తోమాల సేవ, సహస్ర నామార్చనలు నిర్వహించారు. అష్ట బుధవార ప్రదక్షిణ దీక్షలో భాగంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు రాజగోపాల స్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామికి అటుకులు, బెల్లం సమర్పించారు.

అయ్యప్పస్వామికి అభిషేకాలు

శంఖవరం, న్యూస్‌టుడే: పెనుగొండలోని వాసవీ శాంతిధాం పీఠాధిపతి ప్రజ్ఞానంద బాలసరస్వతి స్వామి బుధవారం కాకినాడ జిల్లాలో ఆంధ్రా శబరిమలగా పేరొందిన శంఖవరంలో అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు. అనంతరం అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకాలతో అభిషేకాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన అయ్యప్ప మాలధారణ భక్తులు వచ్చి స్వామీజీని దర్శించుకున్నారు.

ముచ్చటైన బొమ్మలు.. ఆకట్టుకునేలా పాఠాలు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాఠ్యాంశాల బోధనను విద్యార్థులకు ఆసక్తికరంగా మార్చేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానాలకు శ్రీకారం చుట్టింది. పిల్లలు చూడగానే ఆకర్షణీయంగా ఉండేలా పాఠశాల ప్రాంగణాలు, తరగతి గదుల్లో గోడలను పాఠ్యాంశాలకు సంబంధించిన చిత్రాలతో తీర్చిదిద్దుతున్నారు. పాలకొల్లు పట్టణంలో ఒకటి, మండలంలో ఏడు ప్రాథమిక పాఠశాలల్లో సమగ్రశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో 'బాల ఆభ్యాస్' పేరిట ఈ పనులు చేపట్టారు. తొలుత పాలకొల్లు జీవీఎస్‌వీఆర్ఎం ప్రాథమిక పాఠశాలలో ఈ ప్రక్రియను ప్రారంభించినట్లు హెచ్‌ఎం ఆర్.భవానీప్రసాద్ తెలిపారు.

★ పాఠ్యాంశాలపై విద్యార్థుల్లో ఆసక్తి పెంచడానికి, సంబంధిత అంశాలపై పరిజ్ఞానం పెంచేలా, పిల్లల మనో వైజ్ఞానిక వికాసానికి ఈ విధానం దోహదపడుతుందని అధికారులు చెబుతున్నారు.

ఫలితాల ఆధారంగా భవిష్యత్తులో అన్ని పాఠశాలలకు ఈ విధానాన్ని అమలు చేసే అవకాశం ఉందని పాలకొల్లు ఎంఈవో వీరాస్వామి తెలిపారు.

దివ్యాంగులకు సేవలు పుణ్యకార్యం

పోడూరు, న్యూస్‌టుడే: మానసిక వైకల్యంతో బాధపడుతున్న చిన్నారులు దైవంతో సమానమని, అలాంటి చిన్నారులకు సేవ చేయడం పుణ్యకార్యంగా భావించాలని సమగ్ర శిక్షా జిల్లా అధికారి టి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం పోడూరు భవిత కేంద్రంలో చిన్నారులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఎన్ఆర్ఐ రుద్రరాజు అన్నపూర్ణమ్మ సమకూర్చిన విరాళంతో విద్యార్థి పరమేశ్‌కు రూ.65 వేల విలువైన కృత్రిమ కాళ్లు అందజేశారు.

విద్యార్థికి కృత్రిమ కాళ్లు అందించిన శ్రీనివాసరావు

పారిశుద్ధ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ : జేసీ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: పురపాలక సంఘాల పరిధిలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో ఆయన బుధవారం కలెక్టరేట్ నుంచి గూగుల్ మీట్ నిర్వహించి మాట్లాడారు. పారిశుద్ధ్య నిర్వహణపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు.

కొలువులకు 63 మంది ఎంపిక

ఆచంట, న్యూస్‌టుడే: యువత అందివచ్చిన అవకాశాలను వినియోగించుకోవాలని ఐటీఐ ప్రిన్సిపల్ ఐవీ సత్యనారాయణరాజు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి పి.లోకమాన్ సూచించారు. బుధవారం ఆచంటలోని ప్రభుత్వ ఐటీఐలో నిర్వహించిన ఉద్యోగ మేళాకు 169 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. ముఖాముఖీల అనంతరం 63 మంది వివిధ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు వారు తెలిపారు.

ఛాంబర్స్ కళాశాలలో పాస్‌పోర్టు శిబిరం

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు ఛాంబర్స్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల సౌకర్యార్థం బుధవారం పాస్‌పోర్టు నమోదు శిబిరాన్ని నిర్వహించారు. పురపాలక కమిషనర్ బి.విజయ సారథి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. యువత అదనపు నైపుణ్యాలు పెంపొందించుకొంటే ఉత్తమ ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. కళాశాల ఛైర్మన్ కేవీఆర్ నరసింహారావు, ప్రిన్సిపల్ డి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యంతో హక్కుల పరిరక్షణ

మాట్లాడుతున్న సూర్య ప్రకాశ్

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మానవ హక్కుల పరిరక్షణకు న్యాయ వ్యవస్థ కృషి చేస్తోందని నరసాపురం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెన్నా సూర్య ప్రకాశ్ అన్నారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా కొత్త నవరసపురంలో సర్పంచి ఈదా జగ్జీవన్‌రావు అధ్యక్షతన బుధవారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రజా చైతన్యంతో హక్కుల పరిరక్షణ సాధ్యమన్నారు. న్యాయవాది పూరెళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాయమూర్తి వాసంతి ఆదేశాల మేరకు మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. మరో న్యాయవాది వై.నాగేంద్ర ఫణికర్ మాట్లాడుతూ మానవ హక్కుల ఆవశ్యకతను వివరించారు. అఖిల భారత మానవ హక్కుల సంఘం మండల కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు చిందాడి నిరీక్షణ రావు, కార్యదర్శి కేశవరావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పాలిథిన్ వినియోగంతో అనర్థాలు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: పాలిథిన్ వినియోగంతో తలెత్తే అనర్థాలపై స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చిట్టవరంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాలిథిన్ స్థానంలో వస్త్ర సంచులు వాడాలని గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం కళాశాల యాజమాన్యం సమకూర్చిన జనపనార సంచులను గ్రామస్థులకు ఉచితంగా పంపిణీ చేశారు.

డీసీఎంఎస్‌ల అభివృద్ధికి వినతి

నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: సహకార వ్యవస్థ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా చేయూత అందించాలని ఉమ్మడి జిల్లా డీసీసీబీ ఛైర్మన్ చాగంటి చిన్న కోరారు. ఈ మేరకు మంత్రి అచ్చెన్నాయుడుకు అమరావతిలో బుధవారం వినతిపత్రం అందించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఎరువుల యాజమాన్యం తప్పనిసరి

పోడూరు, ఆచంట, న్యూస్‌టుడే: సాగులో ఎరువుల యాజమాన్యాన్ని తప్పనిసరిగా పాటించాలని భూసార పరీక్షల కేంద్రం (తాడేపల్లిగూడెం) ఏడీఏ లక్ష్మీదేవి పేర్కొన్నారు. జిన్నూరు, ఆచంట వేమవరం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు బుధవారం నిర్వహించిన సదస్సుల్లో ఆమె మాట్లాడారు. ఎరువుల వినియోగం, భూసార పరీక్షలు, పంట దిగుబడి, పంటపై తెగుళ్ల దాడి తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

తహసీల్దారుకు సభ్యత్వ రసీదు అందజేస్తున్న సంఘ నాయకులు

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

పోడూరు, న్యూస్‌టుడే: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎన్జీజీవో అసోసియేషన్ కృషి చేస్తోందని తహసీల్దారు సయ్యద్ మహ్మద్ ఫాజిల్ అన్నారు. పోడూరులో ఎన్జీజీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం జరిగింది. తహసీల్దారు, మండల పరిషత్తు, విద్యాశాఖ, ఐసీడీఎస్ కార్యాలయాల ఉద్యోగులు పలువురు సంఘం సభ్యత్వాలు స్వీకరించారు. అసోసియేషన్ పోడూరు తాలూకా అధ్యక్షుడు గుడాల హరిబాబు, నాయకులు కేబీకే రమేశ్‌రెడ్డి, జి. సత్యనారాయణ, ఎంఆర్‌కే రాజు, గుబ్బల ప్రసాద్ పాల్గొన్నారు.

ఆచంట, న్యూస్‌టుడే: ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఎన్జీవో అసోసియేషన్ సమర్థంగా పనిచేస్తోందని ఎంపీడీవో కృష్ణ మోహన్ అన్నారు. ఆచంటలో ఆ అసోసియేషన్ పాలకొల్లు యూనిట్ నాయకులు సభ్యత్వ నమోదు చేశారు. తహసీల్దారు సోమేశ్వరరావు, పూర్ణబాబ్జి, రాజు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి సరఫరాకు సమగ్ర ప్రణాళిక

కాటన్ విగ్రహం వద్ద కమిటీ సభ్యులు, నాయకులు, అధికారులు

మార్టేరు, న్యూస్‌టుడే: శివారు ఆయకట్టుకు సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా సాగు నీరు అందేలా చర్యలు తీసుకున్నట్లు మార్టేరు వాటర్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ ఛైర్మన్ జక్కంశెట్టి సత్యనారాయణ తెలిపారు. రబీ సాగు- సాగునీటి సరఫరా అంశంపై కమిటీల సభ్యులు, జలవనరులు, డ్రెయిన్ల శాఖాధికారుల సంయుక్త సమావేశం మార్టేరులో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి సరఫరాకు సంబంధించి సమగ్ర ప్రణాళిక రూపొందించామని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాలువల్లో తూడు, ఇతర వ్యర్థాల తొలగింపునకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జలవనరుల శాఖ డీఈఈ సీహెచ్ వెంకటనారాయణ వేసవిలో చేపట్టాల్సిన పనులపై సభ్యులతో చర్చించారు. తొలుత కాటన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కమిటీ వైస్ ఛైర్మన్ ఇంటి రాముడు, సభ్యులు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

దుర్గానంద్ రచనలు అజరామరం

పెనుగొండ, న్యూస్‌టుడే: తెలుగు భాషలో అమిత ప్రజాదరణ పొందిన కవుల్లో దుర్గానంద్ ఒకరని, ఆయన రచనలు చిరస్థాయిగా నిలుస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. దుర్గానంద్ రచించిన 'అంతర్గోళాలు' కావ్యాన్ని ఇటీవల పునర్ముద్రించారు. ఈ పుస్తకాలను పెనుగొండ ఎస్‌వీకేపీ విద్యాసంస్థల ప్రాంగణంలో బుధవారం ఆవిష్కరించారు. విద్యా సంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కలిదిండి రామచంద్రరాజు మాట్లాడుతూ 43 ఏళ్ల తరువాత ఈ పుస్తకాన్ని పునర్ముద్రించి ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. ప్రిన్సిపల్ వైవీవీ అప్పారావు, పాలకవర్గ అధ్యక్షుడు తాడి నాగిరెడ్డి, సినీ గేయ రచయిత రసరాజు, విశ్రాంత తెలుగు ఆచార్యుడు రంకిరెడ్డి రామ్మోహనరావు, దక్షిణ భారత హిందీ ప్రచార సభ సభ్యుడు పేరిశెట్టి శ్రీనివాసరావు, దుర్గానంద్ కుమారుడు, రచయిత హర్షవర్ధన్ రాజు, కవి, సినీ దర్శకుడు చక్రాల విపిన్ సూర్య, ప్రముఖ రచయిత్రి బి.వెంకట రమాదేవి పాల్గొన్నారు.

పుస్తకాలు ఆవిష్కరిస్తున్న రామచంద్రరాజు, రసరాజు తదితరులు

పేదలకు చేయూత అభినందనీయం

నరసాపురం, న్యూస్‌టుడే: పేదలకు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆర్డీవో దాసి రాజు అన్నారు. పట్టణంలో 25వ వార్డు పరిధి వీవర్స్ కాలనీలో మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన 191 కుటుంబాలకు సినర్జ్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సహాయ సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

రామలింగారెడ్డికి నివాళి

పోడూరు, న్యూస్‌టుడే: ప్రముఖ రచయిత, హేతువాది కట్టమంచి రామలింగారెడ్డి జయంతి వేడుకను జిన్నూరు శాఖాగ్రంథాలయంలో బుధవారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సహాయ కార్యదర్శి ఆచంట సాయిరామ్ పూలమాల వేసి నివాళులర్పించారు.

నేడు కాళీపట్నంపడమరలో గ్రామసభ

మొగల్తూరు, న్యూస్‌టుడే: కాళీపట్నం పడమర పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఉదయం 10 గంటలకు రైతులకు గ్రామ సభ నిర్వహించనున్నట్లు తహసీల్దారు కె.రాజకిశోర్ తెలిపారు. కాళీపట్నం జమిందారీ భూముల సర్వేపై నిర్వహించనున్న ఈ సభకు రైతులు వారి వద్ద ఉన్న భూమి పత్రాలతో హాజరు కావాలని సూచించారు.

బాలోత్సవానికి ప్రముఖులకు ఆహ్వానం

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఈ నెల 12, 13 తేదీల్లో భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించే బాలోత్సవానికి జిల్లా ఉన్నతాధికారులు, రాజకీయ ప్రముఖులను ఆహ్వానిస్తున్నామని నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వైద్య కళాశాల ప్రైవేటీకరణ సరికాదు: వైకాపా

పోడూరు, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైకాపా ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ విజయవంతమైందని, యువత, రైతులు, మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేశారని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో నాయకులు తూర్పుపాలెంలో వైకాపా కార్యాలయం నుంచి భీమవరంలో పార్టీ కార్యాలయానికి బుధవారం ర్యాలీగా వెళ్లి సంతకాల ప్రతులను అందజేసిన సందర్భంగా శ్రీరంగనాథరాజు మాట్లాడారు. ప్రైవేటీకరణ నిర్ణయం సరికాదని పేర్కొన్నారు.

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: వైకాపా పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల శ్రీహరిగోపాలరావు ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో పార్టీ కార్యాలయం నుంచి పూలపల్లి వరకు ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంతకాల ప్రతులను భీమవరంలోని పార్టీ కార్యాలయంలో అందజేశారు.

వ్యాను ఢీకొని వృద్ధుడి మృతి

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరు మండలం పేరుపాలెంసౌత్‌లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతిచెందారు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బోణం నరసింహారావు (75) కొబ్బరికాయల ఒలుపు కార్మికుడిగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆయన బుధవారం ఉదయం సైకిల్‌పై గ్రామ కూడలికి వెళ్లి తిరిగి వస్తుండగా తన ఇంటికి సమీపాన వ్యాను ఢీకొట్టి కొద్ది దూరం ఈడ్చుకువెళ్లింది. ఈ ఘటనలో ఆయన అక్కడికక్కడే ప్రాణాలొదిలారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. ఈ ఘటనపై ఆయన కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వై.నాగలక్ష్మి తెలిపారు. వెంకటరత్నం కుటుంబాన్ని రైతు సంఘం నాయకుడు అందె ఫణీంద్రనాథ్ పరామర్శించారు.



నరసింహారావు (పాతచిత్రం)

గతంలో కుమారుడు.. నరసింహారావు దంపతులకు ముగ్గురు కుమారులు. పెద్ద కుమారుడు పదేళ్ల వయసులో మృతిచెందారు. మరో కుమారుడు ఐదేళ్ల కిందట జరిగిన రహదారి ప్రమాదంలో మృతి చెందారు. బుధవారం జరిగిన ప్రమాదంలో నరసింహారావు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

మనస్తాపంతో దివ్యాంగుడి ఆత్మహత్య

మొగల్తూరు, న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యలతో మనస్తాపానికి గురైన దివ్యాంగుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వై.నాగలక్ష్మి తెలిపారు. ఆమె కథనం ప్రకారం.. ఎల్‌బీచర్లకు చెందిన దివ్యాంగుడు వెంకటరత్నంకు వివాహం కాలేదు. గత 40 ఏళ్ల నుంచి ఆయన బాగోగులను సోదరుడు వీరరాఘవులు చూస్తున్నారు. కొద్ది రోజులుగా వెంకటరత్నానికి కాళ్లు, చేతులు సహకరించడం లేదు. దీంతో మనస్తాపానికి గురై మంగళవారం రాత్రి పురుగుల మందు తాగారు. బంధువులు, కుటుంబ సభ్యులు ఆయనను నరసాపురం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

రద్దీకి అనుగుణంగా సర్వీసులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక ఏపీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ పి.దానమ్మ ఆధ్వర్యంలో బుధవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం జరిగింది. పలువురు ప్రయాణికులు వివిధ ప్రాంతాల నుంచి ఫోన్ చేసి ఎదుర్కొంటున్న ఇబ్బందులను డిపో మేనేజర్ దృష్టికి తీసుకువచ్చారు. వీరిలో ఒక వ్యక్తి మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నుంచి రాజమహేంద్రవరానికి నల్లజర్ల, దేవరపల్లి మీదుగా బస్సు సర్వీసులు ప్రారంభించాలని కోరగా.. సర్వీసు నడిపే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మరో వ్యక్తి అర్ధవరం నుండి గణపవరం గ్రామానికి బస్సు సర్వీసును పునరుద్ధరించాలని కోరగా.. పరిశీలించి సర్వీసును ప్రారంభిస్తామన్నారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 12 మంది ఫోన్ చేసి సమస్యలను విన్నవించుకున్నారు.

ఎరువులు అధిక ధరకు అమ్మితే చర్యలు

దుకాణాన్ని తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారులు

ఇరగవరం, న్యూస్‌టుడే: ఎరువులు అధిక ధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తాడేపల్లిగూడెం వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఎ.గంగాధరరావు హెచ్చరించారు. ఇరగవరం మండలం కంతేరులో దీవెన ఆగ్రో కెమికల్స్ ఎరువుల దుకాణాన్ని బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, దుకాణంలో ఉన్న నిల్వలను పరిశీలించారు. రైతు కొనుగోలు చేసిన ప్రతి బస్తాకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు. మండల వ్యవసాయాధికారి వై.రామచంద్రరావు ఆయన వెంట ఉన్నారు.

మధుమేహ నిర్ధారణ పరీక్షలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: నేటి కాలంలో ఎక్కువ మందిని పట్టిపీడిస్తున్న వ్యాధి మధుమేహమని దీనిపై అందరూ అవగాహన పెంచుకుని చక్కటి పౌష్టికాహారం తీసుకోవాలని లయన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు సూచించారు. స్థానిక ఆర్ అండ్ బి గ్రౌండ్‌లో డైమండ్స్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మద్దుకూరి మెహెర్‌ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం 25 మందికి ఉచితంగా మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

బీమాతో రైతులకు ధీమా

మాట్లాడుతున్న బాలకృష్ణ

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: సహకార సంఘాల ఆర్థిక లావాదేవీలు డిజిటల్ దశకు మారనున్న నేపథ్యంలో రైతులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి జీవన జ్యోతి, సురక్ష, అటల్ పెన్షన్ బీమా యోజన పథకాల్లో చేరాలని ఉమ్మడి జిల్లా సహకార సంఘాల సహాయ, సూచనల అధికారి జి. బాలకృష్ణ సూచించారు. బుధవారం మండలంలోని పెదతాడేపల్లిలోని సొసైటీ ప్రాంగణంలో సొసైటీ అధ్యక్షుడు పరిమి వెంకటకృష్ణ(సురేశ్) అధ్యక్షతన రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సంఘానికి చెందిన ఎంతో కొంత సహకార బ్యాంకుల్లో పొదుపు చేసే సరైన సమయంలో అక్కరకొస్తుందన్నారు. కార్యక్రమంలో ఏలూరు సహాయ జనరల్ మేనేజర్ శంకరనారాయణ, తాడేపల్లిగూడెం బ్రాంచి మేనేజర్ బసవ సత్యనారాయణ, సూపర్‌వైజర్ దివ్య, సొసైటీ కార్యదర్శి మారిశెట్టి సత్యశ్రీనివాస్, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

ధర్నా విజయవంతానికి పిలుపు

గోడపత్రికలు చూపుతున్న కార్యకర్తలు

తణుకు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ వేతనాల పెంపు, ఇతర సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12న జరిగే కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే మహా ధర్నా విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్ విజ్ఞప్తి చేశారు. అంగన్‌వాడీ చలో కలెక్టర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం డిమాండ్లతో కూడిన గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. గత 42 రోజులు సమ్మె చేసినప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అంగన్‌వాడీలకు అమలు చేయాలని, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి యం.మధుశీల, జి.కనకదుర్గ, యం.ధనలక్ష్మి పాల్గొన్నారు.

చిట్టి శాస్త్రవేత్తలు.. గట్టి పరిశోధనలు

తణుకు, న్యూస్‌టుడే: చదువంటే పాఠ్యపుస్తకాలు, పరీక్షలు, మార్కులే కాదు పర్యావరణ స్పృహ, సాంకేతిక నైపుణ్యం కూడా. అప్పుడే వారి వికాసం సాధ్యమవుతుంది. సరిగ్గా ఇదే దశలో సాగుతున్నారు కొందరు విద్యార్థులు. తరగతిలో నేర్చుకున్న విజ్ఞానాన్ని ఉపయోగించి శాస్త్ర సాంకేతిక రంగాల్లో పరిశోధన ప్రాజెక్టులను రూపొందించి ఔరా అనిపిస్తున్నారు. తణుకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో పలు విద్యార్థులు రూపొందించిన నమూనాలు ఆకట్టుకున్నాయి.

ఏకీకృత వ్యవసాయం

'పర్యావరణహిత వ్యవసాయం' అనే థీమ్‌ను ఎంపిక చేసుకుని ఏకీకృత వ్యవసాయం ప్రాజెక్టును రూపొందించాం. ఇది ఒక స్థిరమైన వ్యవస్థ. పంటలు, పశువులు, చేపల పెంపకం వంటి వివిధ విభాగాలను మిళితం చేసి వనరుల సామర్థ్యాన్ని పెంచడానికి, వ్యర్థాలను తగ్గించడానికి ఉపయోగపడుతుంది. -జి.సృజిత, కె. దీక్షిత. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల

గ్రీన్ ఎనర్జీ..

అనుకూల పునరుత్పాదక శక్తిని పెంపొందించేందుకు గ్రీన్ ఎనర్జీ పేరిట ప్రాజెక్టు రూపొందించాం. సౌర, పవన, జలశక్తి, జీవ పదార్థాలను వినియోగించుకుని విద్యుత్తు ఉత్పత్తి చేసే శిలాజ ఇంధనాల వినియోగం తగ్గి కాలుష్యం తగ్గుతుంది. ప్రస్తుతం అన్ని రంగాల్లో విద్యుత్తు వినియోగం పెరుగుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని పర్యావరణ పరిరక్షణ -ఎం.ఉమాశంకర్, బి.రేశ్వంత్, దువ్వ జడ్పీ ఉన్నత పాఠశాల

కాలుష్యం అరికట్టేందుకు..

పరిశ్రమల నుంచి వెలువడే పొగ ద్వారా వెలువడే కాలుష్యాన్ని అరికట్టేందుకు 'కర్మాగారాలు, పరిశ్రమల్లో కర్బన శుద్ధి' ప్రాజెక్టు రూపొందించాం. పొగగొట్టం ద్వారా వెలువడే కలుషితాలను కార్బన్ అబ్జార్బర్ ద్వారా అరికట్టి బయటకు వదలడం ద్వారా పర్యావరణానికి హాని ఉండదు. -డి దీపేశ్, షేక్ సాహేద్. పైడిపర్రు జడ్పీ ఉన్నత పాఠశాల

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99488 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? కడకట్ల శివారు ప్రాంతాల్లో అంతర్గత రహదారులు లేక స్థానికులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు - రవీంద్ర, స్థానికుడు

✔ అంతర్గత రహదారుల నిర్మాణానికి చర్యలు చేపడతాం - ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్

? తాడేపల్లిగూడెం మసీదు సెంటరులోని కల్వర్టు వద్ద వ్యర్థాలు పేరుకుని నీరు నిల్వ ఉండటంతో భరించలేని దుర్వాసన వస్తోంది - బషీర్, స్థానికుడు

✔ వ్యర్థాలు తొలగించి నీరు సాఫీగా ముందుకు సాగేలా చేస్తాం - సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

భాషల ప్రాముఖ్యాన్ని గుర్తించాలి

ప్రసంగిస్తున్న మురళి

తణుకు, న్యూస్‌టుడే: మారుతున్న కాలంలో భాషల ప్రాముఖ్యాన్ని అందరూ గుర్తించాలని డీవైఈవో ఎం.మురళి సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పీఎంశ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని కె.పద్మావతి అధ్యక్షతన భారతీయ భాష అన్వేషణ క్లబ్ ఏర్పాటు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భాషలో సాంకేతిక పదాల అన్వేషణ, పటుత్వం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా భాషల ప్రాధాన్యం, తదితర అంశాలపై పలువురు వక్తలు ప్రసంగించారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులు ఎస్.పురుషోత్తం, వి.వెంకయ్య, పి.నిరీక్షణరాజు, టి కామేశ్వరిని నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో-2 బి.ఆంజనేయులు, తాతపూడి మారుతీరావు, ఎస్ఎంసి సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో సమస్యల పరిష్కారం దిశగా కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. జనసేన మంగళగిరి కార్యాలయంలో బుధవారం రాష్ట్రంలోని ప్రజలు తమ సమస్యలు పరిష్కారానికి ఫిర్యాదులు ఇవ్వగా వాటిని అందుకుని పరిష్కార దిశగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లాకు చెందిన యువకుడు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం రుసుము కట్టలేక ఇబ్బందులు పడుతున్నానని తెలపగా.. తన సొంత నిధులతో విద్యార్థికి రూ.12 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సహకార సంఘాల అభివృద్ధికి కృషి

ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని సహకార సంఘాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఏపీ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ అన్నారు. పెంటపాడు మండల రాచర్ల గ్రామంలో బుధవారం నిర్వహించిన సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా సహకార సంఘాల ద్వారా మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్, సభ్యులు అడ్డగర్ల గంగరాజు, చింతన విశ్వనాథం, దంగేటి శ్రీనివాస్‌లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని పట్టణంలోని శశి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రోగ్రామ్ సమన్వయ అధికారిణి సూర్య చక్రవేణి పాల్గొని మాట్లాడారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు బాల్య వివాహాలు, స్త్రీలపై జరుగుతున్న హింసపై అవగాహన కల్పించారు.

నేల సారం దిగుబడికి ఆధారం

జిన్నూరు ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, అధికారులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్షలు ఆధారంగా ఎరువుల వినియోగం మొదలైన అంశాలపై వ్యవసాయాధికారులు తాడేపల్లిగూడెం, ఆచంట మండలం వేమవరం, పోడూరు మండలం జిన్నూరు గ్రామాల్లో పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో మట్టి నాణ్యత పరిరక్షించుకోవడం, నమూనా సేకరణ విధానం, మొబైల్ యాప్‌లో రైతుల వివరాలు నమోదు వంటి పలు విషయాలను సహాయ వ్యవసాయ సంచాలకులు వివరించారు.

మానవ హక్కులపై అవగాహన

తణుకు, న్యూస్‌టుడే: రాజ్యాంగం ప్రతి ఒక్కరికి హక్కులు, బాధ్యతలు కల్పించిందని వాటిని ఎదుటి వారికి ఇబ్బంది పెట్టేందుకు వినియోగించకూడదని తణుకు ప్యానెల్ న్యాయవాదులు పేర్కొన్నారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా తణుకు 4వ అదనపు న్యాయమూర్తి డి.సత్యవతి ఆదేశాల మేరకు బుధవారం స్థానిక సబ్ జైలులోని రిమాండ్ ముద్దాయిలకు తణుకు ప్యానెల్ న్యాయవాదులు మానవ హక్కులపై అవగాహన కల్పించారు.

మీ హక్కులను తెలుసుకోండి.. తణుకు, న్యూస్‌టుడే: ప్రతి పౌరుడు తన హక్కులను తెలుసుకొని జీవించాలని ఎస్సీఐఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాధ్యాపకుడు సీహెచ్.ఏడుకొండలు పేర్కొన్నారు. బుధవారం కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు యన్.విష్ణువర్ధన్ మాట్లాడుతూ హక్కులు బాధ్యతల సమన్వయం అవసరమన్నారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్నివీర్‌కు ఎంపికైన విద్యార్థికి అభినందన

తణుకు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలుర వసతిగృహంలో విద్యార్థి తానేటి రత్నకుమార్ 'అగ్నివీర్ ఆర్మీ-2025 రిక్రూట్మెంట్'కు ఎంపికైనట్లు వసతి గృహాధికారి జి.ఫణికుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం అభినందన సభ ఏర్పాటు చేసి రత్నకుమార్‌ను సత్కరించి మాట్లాడారు.

పెంటపాడు మండల పరిషత్తుపై కూటమి పాగా!

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పెంటపాడు మండల పరిషత్తుపై కూటమి పాగా వేసేందుకు నాయకులు సర్వం సిద్ధం చేశారు. అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటే తప్ప గురువారం నిర్వహించే ఎంపీపీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయం దాదాపు ఖరారైనట్లే. మండలంలో 19 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా.. గత వైకాపా ప్రభుత్వంలో దాసరి హైమావతి ఎంపీపీగా చేశారు. వైకాపాకు 15 మంది, తెదేపా, జనసేనకు ఇద్దరు సభ్యులు చొప్పున ఉండేవారు. అనంతరం వైకాపాకు చెందిన ఒకరికి ప్రభుత్వ కొలువు రావడంతో తన పదవికి రాజీనామా చేశారు. అప్పటి నుంచి ఆ స్థానానికి ఎన్నికలు నిర్వహించలేదు. ఇటీవల వైకాపా నాయకులు 10 మంది జనసేన తీర్థం పుచ్చుకోవడంతో కూటమి బలం 14కు పెరిగింది. ముదునూరు, పెంటపాడు-2, పడమరవిప్పర్రు, పెంటపాడు-(దాసరి హైమావతి) ఎంపీటీసీ సభ్యులు వైకాపాలో కొనసాగుతున్నారు. మెజార్టీ వర్గం ఇటీవల ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం పెట్టగా.. ఆర్డీవో ఖతీఫ్ కౌసర్‌బానో సమక్షంలో నెగ్గింది. ఈ నెల 4న రాష్ట్ర ఎన్నికల కమిషన్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు గురువారం ఎంపీపీ పదవికి ఎన్నిక నిర్వహించనున్నారు. కూటమి అభ్యర్థిగా ఇటీవల జనసేనలో చేరిన కట్టుబోయిన వెంకటలక్ష్మిని నాయకులు ఖరారు చేసినట్లు తెలిసింది.

రోడ్డు చెరువైంది.. స్పందన కరవైంది

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక ఎఫ్.సి.ఐ.కాలనీ 3వ వీధిలో మురుగునీరు బోదెలు మూసుకుపోవడంతో మురుగునీరు మొత్తం రోడ్డుపైకి వచ్చి చెరువును తలపిస్తోంది. ఆ ఏరియాలో ఉన్న స్థానికులు మురుగుబోదెను వారి ఇష్టారీతిన తవ్వేయడంతో మురుగునీరు ముందుకు పారకుండా రోడ్డుపైకి చేరింది. దోమల బెడదతోపాటు దుర్గంధం వ్యాపిస్తోందని, మురుగునీటిలోనే నడవాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది స్పందించి మురుగుబోదెను బాగుచేయాలని కోరుతున్నారు.

సక్షం.. నిర్లక్ష్యం

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే : పెంటపాడు మండల పరిధిలోని అలంపురం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు స్వచ్ఛమైన తాగు నీరందించేందుకు కేంద్ర ప్రభుత్వం సక్షం పథకం కింద మినీ ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేశారు. పదిహేను లీటర్ల సామర్థ్యం కలిగిన ఈ ఆర్వో యంత్రాల ఏర్పాటు, నిర్వహణ ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించారు. ప్రస్తుతం ఆర్వో యంత్రం పాడై నెలల గడుస్తున్నా పట్టించుకునే నాథుడే లేడు. సత్వరమే మరమ్మతులు చేసి వినియోగించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

గోతుల దారి అవస్థగా మారి

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మంచిలి రైల్వే గేటు సమీపంలో రహదారిపై గోతులతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయాల్లో వాహనచోదకులు ప్రమాదాలబారిన పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు సహకారంతో గోతులకు మరమ్మతులు చేపట్టినా కొంతకాలానికి మళ్లీ యథాతథ స్థితికి వచ్చిందని వాపోయారు. ర.భ.శా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇంట్లో మంటలు

తణుకు, న్యూస్‌టుడే: షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం చోటుచేసుకున్న ఘటన పట్టణంలో తెల్లవారుజామున చోటుచేసుకొంది. తణుకు అగ్నిమాపక అధికారి అజయ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని సజ్జాపురానికి చెందిన ఆకుల రత్తయ్య ఇంట్లో తెల్లవారుజామున సుమారు 3 గంటల ప్రాంతంలో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు వ్యాపించాయి. దీంతో ఫ్రిజ్, వాషింగ్‌మిషన్లు పెద్ద శబ్దంతో పేలడంతో రత్తయ్య, కుటుంబ సభ్యులు ఉలిక్కిపడి లేచే చూసేసరికి పెద్ద ఎత్తు మంటలు ఎగిసిపడటంతో అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న సిబ్బంది మంటలను అదుపు చేశారు.. ఈ ఘటనలో సుమారు రూ.1.50లక్షలు ఆస్తినష్టం సంభవించినట్లు అంచనా వేస్తున్నారు.

స్పందించిన ఎమ్మెల్యే.. సజ్జాపురంలో అగ్నిప్రమాదం చోటుచేసుకున్న విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ స్పందించారు. కూటమి నాయకులను ఘటనస్థలానికి పంపించి రూ.15వేలు ఆర్థిక సాయంతో పాటు, నిత్యావసరాలు అందజేశారు. అలాగే తెదేపా నాయకులు, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మరో రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

'వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు'

తణుకు, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయొద్దంటూ కోటి సంతకాల కార్యక్రమంలో ప్రజలు వెల్లువలా వచ్చి సంతకాలు చేశారని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. కోటి సంతకాల సేకరణలో భాగంగా తణుకు నియోజకవర్గంలో సేకరించిన సంతకాల ప్రతులను బుధవారం స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా భీమవరం తీసుకెళ్లారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రభుత్వం నడిపితేనే పేదలకు నాణ్యమైన వైద్యం ఉచితంగా అందుతుందన్నారు. ప్రైవేటుపరం అయితే లక్షలాది రూపాయిలు వెచ్చించి సీట్లు కొనుక్కోవాల్సిందేనని, ప్రజలు పెద్ద ఎత్తున సంతకాలు చేశారన్నారు. ప్రజాభిప్రాయంతో సర్కారు దిగిరావాల్సిందేనని హెచ్చరించారు.

సౌత్‌జోన్ క్రికెట్ పోటీలకు ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్

తణుకు, న్యూస్‌టుడే: సౌత్‌జోన్ క్రికెట్ ఇంటర్ యూనివర్శిటీ (ఉమెన్) పోటీలకు స్థానిక మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినిలు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సుందరీబాయ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3న భీమవరంలో జరిగిన ఆదికవి నన్నయ యూనివర్శిటీ క్రికెట్ (ఉమెన్), ఇంటర్ కాలేజియట్ కమ్ యూనివర్సిటీ సెలక్షన్స్‌లో బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న బి.రేవతి, ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎమ్.మౌనిక సౌత్ జోన్‌కు ఎంపికైనట్లు తెలిపారు. వీరు వచ్చే ఏడాది జనవరి 12 నుంచి 16 వరకు తమిళనాడులోని అన్నా యూనివర్సిటీలో జరిగే పోటీల్లో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తరపున ప్రాతినిధ్యం వహిస్తారని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పలువురు అభినందించారు.

శుద్ధజలం సరఫరాకు ఆదేశం

సూచనలిస్తున్న సుభాశ్

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పెంటపాడు మండలం రావిపాడులో క్లోరినేషన్ జరిగిన తాగునీరు సరఫరా చేయాలని జిల్లా మలేరియా వైద్యాధికారి గాతల సుభాశ్ ఆదేశించారు. బుధవారం ముదునూరు ఆరోగ్య సిబ్బందితో కలిసి నీటి కాలుష్యంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గురించి అడిగి తెలుసుకున్నారు. దీంతో గ్రామాన్ని సందర్శించి నీటి సరఫరా వ్యవస్థ, మెడికల్ క్యాంప్, తాగునీటి సరఫరా ట్యాంకు, సమస్య ఉన్న ప్రాంతాలను, రోగులకు అందించిన వైద్య రికార్డులను, పైపులైన్ లీకేజీలను పరిశీలించారు.

శ్రద్ధాంజలి

మంచి మనిషి స్నేహశీలి మాకు అత్యంత ఆత్మీయులు శ్రీ వల్లూరి రామకృష్ణ గారి ఆకస్మిక మరణమునకు చింతిస్తూ, వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

శ్రీ వల్లూరి రామకృష్ణ గారు కోరుమిల్లి

గారపాటి ఉదయభాస్కరరావు సర్పంచ్, కోరుమిల్లి	పిచికల వెంకటేశ్వరరావు
చుండూరి సత్యనారాయణ రావు	చుండూరి గాంధీ
వుండవల్లి నాగవీరవెంకటసత్యనారాయణ	గన్నెన వెంకట రాంబాబు
వల్లూరి బుధసత్యనాగప్రసాద్	వల్లూరి నరసింహారావు
వల్లూరి మురళీకృష్ణ	నిమ్మలపూడి జశ్వంత్‌కుమార్ PACS సెక్రటరీ
కొండ్రెడ్డి వెంకటసాయిరామ్ PACS గుమస్తా	కోరుమిల్లి గ్రామపంచాయతీ సిబ్బంది

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని తాడేపల్లిగూడెం మండల విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాధికారి పి.హనుమ మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాల్లో విధులు నిర్వహిస్తున్నారని, సహచర ఉద్యోగులతో వారిని సమానంగా చూడాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని దివ్యాంగ బాలలను చదివించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు రాజు, మండల సీఆర్పీ, నానిబాబు, ప్రత్యేక ఉపాధ్యాయిని చంద్రకుమారి, తదితరులు పాల్గొన్నారు.

సేవా భావం ప్రశంసనీయం

తణుకు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్ఎమ్.వి.ఎమ్ పాలిటెక్నిక్ కళాశాలలోని ఎన్‌సీసీ క్యాడెట్లు బుధవారం 'ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ఫండ్' సేకరించారు. రూ.20వేలు నిధిని పోగుచేసి ఏలూరులోని జిల్లా సైనిక్ సంక్షేమ కార్యాలయానికి పంపించారు. సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం క్యాడెట్లు చూపుతున్న సేవా భావం ప్రశంసనీయమని ప్రిన్సిపల్ తులసీ రాధ అన్నారు.

అవి ఇవి అన్నీ

తరగతుల్లో పాల్గొన్న మహిళలు

డ్వాక్రా ప్రతినిధులకు శిక్షణ

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలంలోని స్వయం సహాయక సంఘాల ప్రతినిధులకు శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. భవిష్యత్తులో మహిళలు సాధికారత సాధించే విధంగా ప్రతినిధులు దిశా నిర్దేశం చేస్తున్నారని అత్తిలి మండల ఏపీఎం అహ్మద్ తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో 46 గ్రామ సంఘాల ప్రతినిధులు, వీవోఏలు సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల వితరణ

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కడియద్ద జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్, మదనమోహన అగర్వాల్ ఆధ్వర్యంలో బుధవారం 40 జతల క్రీడా దుస్తులు అందజేశారు.

అయ్యప్పకు ప్రత్యేక పూజలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలోని అయ్యప్పస్వామికి బుధవారం ప్రత్యేక పూజలు, విశేష అభిషేకాలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ఇరగవరం, న్యూస్‌టుడే: మండలంలో 95 శాతం కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశామని సీఎస్ఆర్ఐ కె. సత్యనారాయణ బుధవారం తెలిపారు. మొత్తం 20,560 కుటుంబాలకు కార్డులు అందించాల్సి ఉండగా, 19,603 కుటుంబాలకు పంపిణీ చేశామన్నారు. మిగిలిన 957 కుటుంబాలకు వెంటనే కార్డులు అందేలా చర్యలు తీసుకొంటామన్నారు.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) TANUKU
E.A.No. 1/2025, E.A.No. 2/2025 & E.A.No. 3/2025
in E.P.No. 35/2024 in O.S. 98/2016

Between:
Koripalli Ramachandra Rao ... Petitioner/Decree-Holder
And
Nukavalli Satyanarayana (died) & Others ... Respondents/JDRs
2. Nukavalli Venkata Lakshmi W/o Late. Nukavalli Satyanarayana,
3. Nukavalli Jaya Lakshmi D/o Late. Nukavalli Satyanarayana,
4. Nukavalli Jagadeswari D/o Late. Nukavalli Satyanarayana,
5. Nukavalli Arun Kumar S/o Late. Nukavalli Satyanarayana,
All are residents of D.No. 20-59 Krishna Nagar, Velpuru, Tanuku Mandal

డిక్రీ హోల్డర్/పిటిషనర్ తరఫున వేయించిన ప్రకటన

ఇందుమూలముగా నూకవల్లి సత్యనారాయణకు మిమ్మలను వారసులుగా జేర్చమని L.R, Abetment & Section 5 పిటిషన్లలో i.e., E.A.No. 1/2025, E.A.No. 2/2025 & E.A. No. 3/2025 లలో కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు నోటీసు పేపరు ప్రకటన ద్వారా ఆర్డరు వేసియున్నారు. కావున ది. 19-12-2025 తేదీన ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, లాయరు ద్వారా గానీ హాజరు అయి అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున పిటిషన్లను విచారణ చేసి తీర్మానం చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

తణుకు
ది. 10-12-2025

సం/- **గుడిమెట్ల వీర్రెడ్డి,**
పిటిషనరు తరఫు న్యాయవాది, Cell: 94406 07793



శ్రద్ధాంజలి

ఆప్యాయత అనురాగాలతో మమ్ములను పెంచి, మా ఉన్నతికి అహర్నిశలు పాటుపడిన మహోన్నత వ్యక్తి, మా ఇంటి దైవం శ్రీ వల్లూరి రామకృష్ణ గారి మరణం మాకు ఎన్నటికీ తీరని లోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ..

శ్రీ వల్లూరి రామకృష్ణ గారు
కోరుమిల్లి, నిర్యాణం: 29-11-2025

భార్య: శ్రీమతి వరలక్ష్మి

కుమారుడు: వల్లూరి సాయిరమేష్ కోడలు: పద్మజలక్ష్మి
కుమార్తె: మేకా సాయిప్రశాంతి అల్లుడు: వెంకట శ్రీనివాస్
చెల్లి: జాస్తి సక్కుబాయి బావ: ప్రసాదు
మనుమలు: వల్లూరి అఖిల్‌కృష్ణ, నవ్యశ్రీ, మేకా రేవంత్, సూర్యవంశీ

పెద్దకార్యం: ది. 11-12-2025 గురువారం పెంటపాడు మండలం కోరుమిల్లి గ్రామంలో మా స్వగృహం నందు జరుపబడును.

(c) eenadu

సూక్తి మొక్కావళి

రాజుపాళెం, న్యూస్‌టుడే: మొక్కకో సూక్తి చొప్పున కనిపిస్తున్న ఈ చిత్రం రాజుపాళెం మండలంలోని వెలవలి జడ్పీ పాఠశాలలో ఆవరణలోనిది. ఆ పాఠశాల ఛైర్మన్ జాకీర్ హుస్సేన్ దాతల సాయంతో ఆవరణలో మొక్కల పెంపకం చేపట్టారు. మొక్కల చెంత రాళ్లు ఏర్పాటు చేసి వాటిపై సూక్తులు రాయించారు. దీంతో పలువురు వీటికి ఆకర్శితులవుతున్నారు. మొక్కల పెంపకం. పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యాన్ని తెలుసుకుంటున్నారు.

ఒంటిమిట్ట చెరువులో జాంబవంతుడు



ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: శ్రీరామ దివ్యక్షేత్రం ఒంటిమిట్టను పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని తితిదే నిర్ణయించింది. అందుకుగాను భక్తుల మది దోచేలా చెరువు మధ్యలో 108 అడుగుల రాముడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తొలుత భావించింది. అది కార్యరూపం దాల్చలేదు. ఆ తర్వాత సత్రపాళెం గుట్టపై జాంబవంతుడి విగ్రహాన్ని 108 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రామాలయం గోపురాల కంటే ఎత్తులో చేపట్టరాదని భావించి మళ్లీ వెనక్కి తగ్గారు. తాజాగా ఒంటిమిట్ట చెరువులో ఏర్పాటుకు అనుమతించింది. పనులకు రూ. 16.50 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ నిర్మాణంపై సివిల్ విభాగం సాంకేతిక నిపుణులు ప్రస్తుతం కసరత్తు చేస్తున్నారు. కడప-రేణిగుంట జాతీయ రహదారి, చెన్నై-ముంబయి రైలు మార్గం మధ్యలో చెరువు ఉంది. ఈ ప్రాంతాన్ని సుందరీకరణ చేయాలని తితిదే సివిల్ విభాగం సాంకేతిక నిపుణులు నిర్ణయించారు.

ఆ చర్చికి 200 సంవత్సరాలు



నాగరాజుపేట(కడప), న్యూస్‌టుడే: కడప నగరం పాత రిమ్స్ ప్రధాన ద్వారానికి పక్కనున్న కాంగ్రిగేషనల్ టౌన్ చర్చి ద లండన్ మిషన్ సొసైటీ ఆధ్వర్యంలో 1824లో ఏర్పాటైంది. అప్పటి మద్రాస్ రాష్ట్రంలోని తెలుగు ప్రాంతంలో నిర్మించిన మొట్టమొదటి చర్చిగా చెబుతుంటారు. దాదాపు 200 సవంత్సరాలకు పైబడిన ఈ చర్చిలో ఇప్పటి వరకు 41 మంది ఫాదర్లు పని చేశారు. 1867లో విలియం హావెల్ అనే ప్రభుత్వ సర్వేయర్ కడప ప్రాంతంలో పలువురికి చర్చి పరిసర ప్రాంతాల్లో నివాస స్థలాలు సమకూర్చి నివసించేందుకు అవకాశం కల్పించారు. అదే కాలక్రమేణా క్రిస్టియన్ లైన్‌గా పేరొందింది.

జిల్లావ్యాప్తంగా టెట్ మొదలు

కడప విద్య, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) జిల్లా వ్యాప్తంగా నిర్దేశించిన కేంద్రాల్లో బుధవారం ప్రారంభమైంది. ఉదయం అయిదు కేంద్రాల్లో 709 మంది అభ్యర్థులకుగాను 673 మంది, మధ్యాహ్నం మూడు కేంద్రాల్లో 440 మందికిగాను 411 మంది హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్ పలు పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు.

చెరువుల బంధాన్ని తెంపేస్తున్నారు

ఇష్టారీతిన ఆక్రమణలు
పట్టించుకోని అధికారులు

బలిజపల్లె చెరువు వంకలో పోసిన మట్టి, రాళ్లు

గాలివీడు, న్యూస్‌టుడే: 'భూ'చోళ్ల ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదు. అక్రమార్కులు పేట్రేగిపోతున్నారు. కొండలు, గుట్టలు, కాలువ గట్టులు, జల వనరులను చెరబడుతున్నారు. గాలివీడు మండలం పరిధిలో ఖాళీ జాగా కనిపిస్తే చాలు పాగా వేస్తున్నారు. ముఖ్యంగా అనుసంధాన చెరువుల బంధాన్ని తెంపేస్తున్నారు. ఎక్కడికక్కడ ఆక్రమిస్తున్నారు. వరద జలాలు చెరువులను చేరకుండా సాగు సమస్యలకూ కారణమవుతున్నారు. అయినా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పటిష్ఠ చర్యలకు ఉపక్రమించడం లేదు. విమర్శలు వచ్చినప్పుడు నామమాత్రపు చర్యలతో సరిపెడుతున్నారు.

చెరబట్టినా.. చలించరేం! .. గాలివీడు మండల పరిధిలోని గాలివీడు, తూముకుంట, గోపనపల్లె, తలముడిపి, అరవీడు, గోరాన్‌చెరువు, తూముకుంట చెరువులు గ్రామాలకు అతి సమీపంలో ఉన్నాయి. గోపనపల్లె నుంచి బలిజపల్లె చెరువుకు సంబంధించి ఒక్కొక్కచోట ఒక్కో వెడల్పుతో వంకలున్నాయి. గోరాన్ చెరువు నుంచి గాలివీడు పెద్ద చెరువుకు అనుసంధాన వంకలు ఉన్నాయి. పెద్ద చెరువు వంక పలుచోట్ల ఆక్రమణదారుల కన్ను పడింది. మట్టి, రాళ్లు పోసి ఆక్రమించారు. బలిజపల్లె చెరువు వంకనూ చెరబట్టారు. ఇప్పటికే ఆ ప్రాంతాన్ని చదును చేశారు. గాలివీడు పెద్దచెరువు అలుగు రెండు వైపులా ఆక్రమించి ఏకంగా నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. తూముకుంట నేరేడు చెరువునూ ఆక్రమించేందుకు పోటీ పడుతున్నారు.

పీఠం ముడి వీడింది!

మేయర్ ఎన్నికపై హైకోర్టు ఆదేశాలు ● ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

కడప నగరపాలక కార్యాలయంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధం చేసిన ఏర్పాట్లు

● కార్పొరేషన్ పాలకవర్గంలో ఓటర్లు: 51 మంది
● వైకాపా నుంచి తెదేపాలోకి చేరిక: 8 మంది

● తెదేపా కార్పొరేటర్: 01	● వైకాపా కార్పొరేటర్లు: 39
● తెదేపా ఎక్స్ అఫీషియో సభ్యులు: 02	● ఎక్స్‌అఫీషియో సభ్యులు: 01
● మొత్తం బలం: 11	● మొత్తం బలం: 40

కడప నగరపాలక, న్యూస్‌టుడే: కడప నగర మేయర్ ఎన్నిక నిర్వహించాలని ఆదేశిస్తూ హైకోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేయడంతో ఉత్కంఠకు తెర పడింది. గురువారం ఎన్నికల నిర్వహణ పక్కా అని తేలడంతో వైకాపా మేయర్ అభ్యర్థి ఎంపికకు తెర తీసింది. తెదేపా తరఫున బరిలో నిలవడం లేదని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఈ నిర్ణయంతో వైకాపా అభ్యర్థి మేయర్‌గా ఎంపిక కావడం లాంఛనంగా మారినట్లైంది.

వైకాపా అభ్యర్థిగా పాకా సురేష్

మూడు నెలల మేయర్ పదవిని వైకాపా నాయకులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో ఆ పార్టీలో ఈ పదవిపై రాజకీయ వేడి పెరిగింది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి 47వ డివిజన్ కార్పొరేటర్ పాకా సురేష్ ఆ పార్టీ అగ్రనాయకులతో పాటు కార్పొరేటర్లతో మంతనాలు సాగిస్తూ వచ్చారు. కొందరు తీవ్రంగా వ్యతిరేకించి ఇతరులను తెర పైకి తేవడం ఆ పార్టీలో రాజకీయంగా కాక పెంచింది. చివరికి ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథరెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, నియోజకవర్గ బాధ్యుడు అంజాద్‌బాషా, మాజీ మేయర్ సురేష్ బాబు పాకా అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు.

భారీ బందోస్తు ఏర్పాటు..

కడప నేర వార్తలు, న్యూస్‌టుడే: కోర్టు తీర్పుతో ఎన్నిక అనివార్యం కావడంతో నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. కేఎంసీ కార్యాలయానికి 200 మీటర్ల వరకు 144 సెక్షన్ విధించారు. గురువారం ఉదయం 11 గంటలకు జేసీ ఆధ్వర్యంలో ఎన్నిక ఉంటుంది. అనంతరం మేయర్‌గా గెలుపొందిన వారితో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. భారీ పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు. ఒక డీఎస్పీ, నలుగురు సీఐలతో పాటు ఎస్సైలు, సిబ్బంది మొత్తం 50 మంది బందోబస్తు విధుల్లో పాల్గొంటారు. డీఎస్పీ కార్యాలయం, ట్రాఫిక్ ఠాణా, కార్పొరేషన్ కార్యాలయంలోకి వెళ్లే దారిలో బారికేడ్లు ఏర్పాటు చేశారు. కార్పొరేటర్లతో పాటు అతి కొద్ది మందిని మాత్రమే అనుమతిస్తున్నారు.

లక్షణం.. మేకపోతు గాంభీర్యం

రామసముద్రం, న్యూస్‌టుడే: సాధారణంగా మేకపోతులు రూ. వేలల్లో ధర పలుకుతుంటాయి. రామసముద్రం మండలం తిరుమలరెడ్డిపల్లెకు చెందిన అన్సర్‌బాషా అనే రైతు జమునపురి హైబ్రిడ్ రకం మేకల పెంపకం చేపట్టారు. ఏడాది వయస్సున్న ఈ మేకపోతును మైసూరు మార్కెట్‌లో రూ. లక్షకు కొనుగోలు చేశారు. జాతి ఉత్పత్తి పెంపు కోసం(బ్రీడింగ్) ఈ పోతును ఉపయోగిస్తున్నారు. యాభై కిలోల వరకు బరువు పెరుగుతుందని.. వయస్సు పెరిగితే ధర మరీ ఎక్కువగా ఉంటుందని సదరు రైతు తెలిపారు.

బ్రహ్మ మలచిన ద్వీపము

బ్రహ్మంగారి మఠంలోని బ్రహ్మ సాగర్ జలాశయం పూర్తి సామర్థ్యంతో కళకళలాడుతోంది. ప్రస్తుతం 16 టీఎంసీలు ఉండటంతో జలాశయం మధ్యలోని కొండ చుట్టూ నీళ్లు చేరాయి. దీంతో ఆ ప్రాంతం చిన్నపాటి ద్వీపాన్ని తలపిస్తోంది. జలాశయానికి సమీపంలోనే పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవ సమాధి అయిన క్షేత్రం ఉండటంతో నిత్యం భక్తులు వస్తుంటారు. వీరిలో పలువురు జలాశయాన్ని సందర్శిస్తున్నారు. గతంలో ఇక్కడ పార్కులు, బోటు షికారు ఉండేవి. గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో అవి మూలకు చేరాయి. కూటమి ప్రభుత్వం తిరిగి పట్టాలెక్కిస్తే సందర్శకులకు ఆహ్లాదం కలుగుతుందని.. స్థానికులకు ఉపాధి దొరుకుతుందని పలువురు కోరుతున్నారు. **- ఈనాడు, కడప, న్యూస్‌టుడే, బ్రహ్మంగారి మఠం**

తనిఖీలకు రాని బడి బస్సులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా కడప, బద్వేలు, ప్రొద్దుటూరు, పులివెందుల రవాణా శాఖ కార్యాలయాల పరిధిలో 910 వరకు బడి బస్సులున్నాయి. విద్యాసంవత్సరం ప్రారంభం నాటి వీటిని తనిఖీ చేసి ఎఫ్‌సీ జారీ చేశారు. ముందు జాగ్రత్త చర్యగా రవాణా శాఖ అధికారులు బడి బస్సులను మళ్లీ తనిఖీ చేస్తున్నారు. అందులో భాగంగా నవంబరు 28 నుంచి ప్రారంభించిన ప్రక్రియ డిసెంబరు 4తో ముగిసింది. మొత్తం 910 బస్సుల్లో 380 మాత్రమే తనిఖీలకు పాఠశాలల యాజమాన్యాలు తీసుకొచ్చాయి. మిగిలిన 530 బస్సులను మార్గమధ్యంలో తనిఖీ చేస్తామని ఇన్‌ఛార్జి డీటీసీ వీర్రాజు తెలిపారు.

ఆ ఊళ్లు మునిగి ఐదేళ్లు!

తాళ్లప్రొద్దుటూరు గ్రామాన్ని ఖాళీ చేస్తున్న ముంపు వాసులు(పాత చిత్రం)

కొండాపురం, న్యూస్‌టుడే: గండికోట ప్రాజెక్ట్‌లో గత వైకాపా ప్రభుత్వం నీటి మట్టం పెంచింది. దీంతో రెండో విడత ముంపు గ్రామాలైన తాళ్లప్రొద్దుటూరు, ఎర్రగుడి, చామలూరు గ్రామాల్లోకి నీరు చేరింది. 2020 డిసెంబరు 10న ముంపు గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. దీంతో నిర్వాసితులు ఊళ్లను ఖాళీ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. తాళ్లప్రొద్దుటూరు గ్రామస్థులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, పునరావాస కాలనీల్లో మౌలిక వసతులు కల్పించిన తర్వాతే ఖాళీ చేస్తామని సుమారు 63 రోజులు ధర్నా చేశారు. నాడు నిర్వాసితుల బాధను పట్టించుకోకుండా ఇళ్లను ఖాళీ చేయించారు. గ్రామాలు ఖాళీ చేసి పునరావాస కాలనీల్లో నిర్వాసితులు చేరినా గత ప్రభుత్వం పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించలేదు. అలాగే కొందరు నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ పరిహారం సొమ్ములు కూడా అందలేదు. కూటమి ప్రభుత్వంలోనైనా కాలనీల్లో అభివృద్ధి చేయాలని, పరిహారం అందనివారికి మంజూరు చేయాలని ఆయా గ్రామాల నిర్వాసితులు కోరుతూనే ఉన్నారు.

మిగిలింది ఆ ఇద్దరు!

◆ నకిలీ మద్యం కేసులో కొనసాగుతున్న అరెస్టులు
◆ లొంగుబాటుకు జయచంద్రారెడ్డి, గిరిధర్‌రెడ్డి ప్రయత్నాలు!

అన్బురాసు

ఈనాడు, కడప, న్యూస్‌టుడే, ములకలచెరువు: ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ సంచలనం రేపింది. అక్రమార్కులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపేలా పటిష్ఠ చర్యలు చేపట్టింది. దీంతో అరెస్టుల పరంపర కొనసాగుతోంది. ఇప్పటికే 31 మంది నిందితులను ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. తాజాగా కీలక నిందితుడు కేసులో ఏ 19గా ఉన్న ఏ19 అన్బురాసు(బాబు)ను ములకలచెరువు ఎక్సైజ్ పోలీసులు బెంగళూరులో బుధవారం అరెస్టు చేశారు. ఇతను తెదేపా బహిష్కృత నాయకుడు జయచంద్రారెడ్డి ఇంటిలో పనిచేసేవారు. అన్బురాసు దాదాపు రెండు నెలల పాటు ఎక్సైజ్ పోలీసులకు చిక్కకుండా పరారీలో ఉన్నాడు. ఎట్టకేలకు అతన్ని మదనపల్లె ఎక్సైజ్ కార్యాలయానికి తీసుకొచ్చి విచారించారు. పలు కీలక విషయాలను రాబట్టారు. తంబళ్లపల్లె కోర్టు న్యాయాధికారి ఉమర్ ఫరూక్ ఎదుట హాజరు పరచగా.. 14 రోజులు రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు మదనపల్లె సబ్ జైలుకు నిందితుడిని తరలించారు.

జోగి కస్టడీకి పిటిషన్ దాఖలు

నకిలీ మద్యం తయారీ కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ సోదరులతో పాటు.. కింగ్‌పిన్‌గా వ్యవహరించిన జనార్దన్‌రావు సోదరులను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో జయచంద్రారెడ్డి, ఆయన బామ్మర్ది గిరిధర్‌రెడ్డి మాత్రమే ఇంకా పరారీలో ఉన్నారు. వీరి కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. దీంతో వారు కోర్టులో లొంగిపోవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నట్లుగా ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉంటే ములకలచెరువుతో పాటు ఇబ్రహీంపట్నం కేసులో నిందితులుగా ఉన్న వైకాపా మాజీ మంత్రి జోగి రమేష్, ఆయన సోదరుడు జోగి రాములను కస్టడీకి కోరుతూ ఎక్సైజ్ పోలీసులు తంబళ్లపల్లె కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

విద్యార్థినులు చేయగలేని సాహసం గలదే

● సాహస ప్రయాణాన్ని ఆస్వాదించాను: అడ్వెంచర్ క్యాంప్‌లో కొత్త విషయాలు నేర్చుకున్నాను. రాక్ క్లైంబింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్నాను. పర్వత ప్రమాదాలు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలు నేర్చుకున్నాను. సహచరులతో కలిసి ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ సాహస ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తిచేశాను.
- పావని, బీఎస్సీ తృతీయ సంవత్సరం

కడప విద్య, న్యూస్‌టుడే: ముదితల్ నేర్వగరాని విద్య గలదే ముద్దార నేర్పించినన్.. అని నిరూపించారు కడప నగరం కోటిరెడ్డి మహిళా కళాశాల విద్యార్థినులు పావని, జాహ్నవి. పర్వతారోహణ, రివర్ క్రాసింగ్ వంటి అంశాల్లో ప్రతిభ చూపారు. ధైర్యం ప్రదర్శించి పర్వతారోహణను పూర్తిచేశారు. ట్రెక్కింగ్, రాపెల్లింగ్, వాల్ క్లైంబింగ్, రుక్ - సాక్ క్లైంబింగ్, ప్యాకింగ్ వంటి విషయాలపై అవగాహన పెంపొందించుకున్నారు. ఇందుకు మనాలిలోని అడ్వెంచర్ క్యాంప్ వేదికైంది. ఈ ఇద్దరు విద్యార్థినులు విశ్వవిద్యాలయ స్థాయిలో నిర్వహించిన ఎంపికల్లో సత్తా చాటి నవంబరు 22 నుంచి డిసెంబరు 1 వరకు సాగిన శిక్షణకు హాజరయ్యారు. మొత్తంగా 65 కిలో మీటర్ల ట్రెక్కింగ్, ఎనిమిది వేల అడుగుల ఎత్తైన పర్వతారోహణను పూర్తి చేశారు.



అడ్వెంచర్ క్యాంప్‌లో విద్యార్థినుల సాహసాలు

● భయాన్ని జయించాను: రాపెల్లింగ్ సాధనలో భయాన్ని జయించి దిగువకు సురక్షితంగా దిగడం నేర్చుకున్నాను. అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలో తెలుసుకున్నాను. వాల్ క్లైంబింగ్‌లో మంచి నైపుణ్యం సాధించాను. రివర్ క్రాసింగ్ నాలో ధైర్యాన్ని పెంచింది. ఎత్తైన ప్రాంతాలకు అలవాటు పడే సామర్థ్యం పెరిగింది.
-జాహ్నవి, బీఎస్సీ తృతీయ సంవత్సరం

పదిలమైన ఫలితాలకు ప్రణాళిక

కడప విద్య, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది మార్చి 16 నుంచి పదో తరగతి పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. దీంతో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యాశాఖాధికారులు ప్రణాళిక రూపొందించారు. పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకాలు కూడా చేపట్టనున్నారు.

ఇదీ కార్యాచరణ

● ఉదయం 8 నుంచి 9 గంటల వరకు రెమెడియల్ తరగతులు. ● 9.15 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నాలుగు సెషన్స్‌లో నాలుగు సబ్జెక్ట్‌ల బోధన. ● సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకూ ప్రతిరోజూ ఒక సబ్జెక్ట్‌లో పరీక్ష నిర్వహణ. ● శని, ఆదివారాలు, సెలవు రోజుల్లోనూ ఈ ప్రణాళిక అమలు చేస్తారు. ● జనవరి 13, 14, 15 తేదీల్లో మాత్రమే సెలవులు ఇచ్చారు.

జిల్లాలో పదో తరగతి విద్యార్థులు: **28,110** (బాలురు: 14,416 బాలికలు: 13,694 మంది)

కొత్తగా అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు

జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయుల కొరత తీర్చేలా అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించనున్నారు. జిల్లాలో 42 మంది స్కూల్ అసిస్టెంట్లు, 12 మంది ఎస్జీటీల స్థానంలో వీరు సేవలందిస్తారు. కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా విద్యార్థులపై ప్రత్యేకదృష్టి సారించనుండటంతో వీరి నియామకంతో మిగతా తరగతులకు ఎటువంటి ఇబ్బందులుండవు..

● **మెరుగైన ఫలితాలు సాధిస్తాం:** పదో తరగతిలో ఈ విద్యాసంవత్సరం మెరుగైన ఫలితాలు సాధించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళికను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పక్కాగా అమలుచేస్తాం. వెనుకబడిన విద్యార్థులు బాగా చదివేలా, నిరంతరం పర్యవేక్షణ కొనసాగేలా చేస్తాం. **- షంషుద్దీన్, జిల్లా విద్యాశాఖాధికారి**

ఉల్లి.. కన్నీరే మిగిల్చి

చెన్నూరు, న్యూస్‌టుడే: ఉల్లి.. వంటకు కోసే వారినే కాదు సాగు చేసిన రైతులతోనూ ఈ ఏడాది కన్నీరు పెట్టిస్తోంది. వరుస తుపాన్ల నేపథ్యంలో సాగు చేసిన పంట చేతికందకుండా పోయింది. ప్రకృతి వైపరీత్యాలకు ఎదురొడ్డి సాగు చేశారు. ఎకరాకు సుమారు రూ. 2 లక్షల వరకు ఖర్చు చేశారు. కొక్కరాయపల్లెకు చెందిన ఓ కౌలు రైతు ఐదు ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేశారు. వర్షాలతో కొంత దిగుబడిని చేలోనే వదిలేయగా.. మరికొంత కోసినప్పటికీ మొలకెత్తడంతో చేసేది లేక పారబోశారు.

బుల్లిపిట్ట.. బుజ్జిపిట్ట.. కనిపించేదెప్పుడంట!

◆ ఇంకా ప్రత్యక్షంగా కనిపించని కలివికోళ్లు
◆ నాలుగు దశాబ్దాలుగా దాగుడు మూతలు

సిద్దవటం, న్యూస్‌టుడే: అరుదైన పక్షిగా కలివికోడి గుర్తింపు పొందింది. శతాబ్దాల కిందట అంతరించిపోయిందని అంతర్జాతీయ పరిశోధక సంస్థ భావించిన నేపథ్యంలో సిద్దవటం అటవీ రేంజ్‌లో అనూహ్యంగా కనిపించింది. పక్షి శాస్త్రవేత్తలు, అటవీ అధికారులను ఊరించి కొన్ని రోజులకే చనిపోయింది. ఆ తర్వాత నుంచి కలివికోడి ఆచూకీ గుర్తించేందుకు సుమారు 39 ఏళ్లుగా అన్వేషణ సాగుతూనే ఉంది. ఇప్పటి వరకు సుమారు రూ. 50 కోట్ల వరకు ఖర్చు అయింది. అయినా ఇంకా ప్రత్యక్షంగా కనిపించలేదు. ఇటీవల ఇతర రాష్ట్రాలకు చెందిన పక్షి ప్రేమికులు కూతను రికార్డు చేశామంటూ అంతర్జాలంలో పోస్టు చేయడం.. అది కాస్తా సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడం చర్చనీయాంశంగా మారింది.

● సిద్దవటం రేంజ్ పరిధి అట్లూరు మండలంలోని కొండూరు బీట్ అటవీ ప్రాంతంలో 1986 జనవరి 26న అరుదైన కలివికోడి కనిపించింది. కొన్ని రోజులకే మృతిచెందింది.

● ఆ జాతి పక్షులను తిరిగి కనిపెట్టి సంతతిని పెంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ, రాయల్, లండన్ సొసైటీలు నడుం బిగించాయి.

● పాద ముద్రల సేకరణ, కెమెరాలతో ఫొటోల చిత్రీకరణ, కూత రికార్డు, మరి కొన్ని రకాలుగా అన్వేషణ పనులు సాగిస్తున్నారు.

● 2002లో సీనియర్ పక్షి శాస్త్రవేత్త జగన్నాథం సిద్దవటం రేంజ్‌లో కలివికోడి కూతను రికార్డు చేశారు. తర్వాత నుంచి ఎలాంటి ఆనవాళ్లు కన్పించలేదు. ● ఇటీవల అటవీ శాఖ ఉన్నతాధికారులు కొత్తగా అడ్వాన్స్ ఆడియో మాత్ అనే అధునాతన పరికరాలతో ప్రయోగాత్మకంగా గాలింపు చర్యలు చేపట్టారు. నిక్షిప్తమైన డేటాను పదిహేను రోజులకొకసారి పరిశీలిస్తున్నారు. ● ఫ్లాష్ రాకుండా చిత్రాలు తీసే 20 అధునాతన కెమెరాలను అడవిలో అమర్చారు.

కలివికోడి లేదని చెప్పలేం - వినీత్ కుమార్, డీఎఫ్‌వో, కడప

కలివికోడి ఆచూకీ గుర్తించేందుకు అన్వేషిస్తున్నాం. పక్షి ఏదో ఒక ప్రాంతంలో కచ్చితంగా ఉంటుంది. గోదావరి నుంచి పెన్నానది వరకు ఎక్కడైనా ఉండే అవకాశం ఉంది. ఇటీవల ప్రైవేట్ వ్యక్తులు రికార్డు చేసి అంతర్జాలంలో ఉంచినది కలివికోడి కూతగా నిర్ధారణ కాలేదు. అనుమతి లేకుండా ఎవరైనా అటవీ ప్రాంతంలోకి వెళ్లి గాలింపు చర్యలు చేపట్టినా, కెమెరాలతో ఫొటోలు తీసినా నేరమవుతుంది.

తంబళ్లగొంది సమీప పొలాల్లో కలివికోడి భూముల పరిహార విషయమై పరిశీలిస్తున్న జీఎన్ఎస్ఎస్ ప్రత్యేక కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఆర్డీవో చంద్రమోహన్

కలివికోడి భూముల సేకరణపై పరిశీలన

అట్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని తంబళ్లగొంది రెవెన్యూ పొలంలో అపరిష్కృతంగా ఉన్న కలివికోడి భూముల సేకరణపై జీఎన్ఎస్ఎస్ ప్రత్యేక కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ బుధవారం పరిశీలించారు. కలివికోడి సంచారానికి భంగం కలగకుండా 2008లో సుమారు మూడు వేల ఎకరాలను రైతుల నుంచి అటవీ అధికారులు సేకరించారు. అందుకు సంబంధించి పరిహారం అందకపోవడంతో కొందరు రైతులు కోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు భూముల స్థితిగతులను ప్రత్యేక కలెక్టర్ బృందం పరిశీలించింది. ఇందులో బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, ఎస్డీసీ నీలమయ్య, ఇన్‌ఛార్జి తహసీల్దార్ శిరీష, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

(c) eenadu

ప్రొద్దుటూరు పాఠశాలలో జిల్లా జడ్జి విచారణ

పాఠశాలలో విచారిస్తున్న జిల్లా జడ్జి యామిని

ప్రొద్దుటూరు విద్య: ప్రొద్దుటూరు పట్టణం వసంతపేట పురపాలిక ఉన్నత పాఠశాలలో గత నెల 28న మధ్యాహ్న భోజనం తిని విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై బుధవారం జిల్లా జడ్జి యామిని పాఠశాలకు చేరుకుని విచారణ చేశారు. మొదటగా లీగల్‌సెల్ అథారిటీ జిల్లా కార్యదర్శి బాబాఫక్రుద్దీన్ విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా జడ్జి యామిని పాఠశాలకు చేరుకుని హెచ్ఎం గుర్రప్ప, అనాడు మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసిన ఉపాధ్యాయులు, భోజనం తిని అస్వస్థతకు గురైన విద్యార్థులతో పాటు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ హరిత, పురపాలిక కమిషనర్ రవిచంద్రారెడ్డి, ఎమ్మార్వో గంగయ్య, జిల్లా ఆసుపత్రి వైద్యుడు ఆనందబాబులతో విచారించి వివరాలు సేకరించారు. డీఈవో షంషుద్దీన్, ఎంఈవోలు సావిత్రమ్మ, శోభారాణి పాల్గొన్నారు.

పశుగ్రాస పథకం.. పాడి రైతుకు వరం

గోపవరం, న్యూస్‌టుడే: పాడి-పంట రైతులకు రెండు కళ్లు. సన్న, చిన్నకారు రైతులకు పశుపోషణ రోజువారీగా ఆదాయాన్ని సమకూరుస్తోంది. పశువులు, జీవాలు ఆరోగ్యంగా

జిల్లాలో పరిస్థితి ఇదీ

- దరఖాస్తు చేసుకున్న రైతులు : 354 మంది
- అధికారులు అనుమతి ఇచ్చింది : 284 మందికి
- ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న భూమి : 51.75 ఎకరాలు
- ప్రభుత్వం ఇచ్చే మొత్తం :

విస్తీర్ణం (సెంట్లు)	సామగ్రికి ఇచ్చే మొత్తం (రూ.ల్లో)	వేతనం (రూ.ల్లో)	మొత్తం
10	3,559	3,000	6,559
20	7,197	6,000	13,197
30	10,795	9,000	19,795
40	14,394	12,000	26,394
50	17,992	15,000	32,992

ఉండాలంటే వాటికి మేతగా ఇచ్చే పశుగ్రాసమే కీలకం. పచ్చి మేత కొరత రాకుండా అండగా నిలవాలని ప్రభుత్వం ముందుకొచ్చింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా వంద శాతం రాయితీతో నిధులిచ్చి ఔత్సాహిక రైతుల వెన్నుతట్టి ప్రోత్సాహం అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

లబ్ధి పొందాలిలా:

- ఒక్కో రైతుకు గరిష్ఠంగా 50 సెంట్ల వరకు పశుగ్రాసం సాగుకు అనుమతి ఉంది.
- జాబ్ కార్డు కలిగిన ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకోవాలి.
- అయిదెకరాల్లోపు భూమి కలిగిన చిన్న సన్నకారు రైతులు, ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు చెందిన వారు అర్హులు.
- దరఖాస్తు చేసిన రైతుల వద్దకు సిబ్బంది

లక్కవారిపల్లెలో ఏపుగా పెరిగిన పశుగ్రాసం

వచ్చి జాబ్‌కార్డ్, పాసు పుస్తకం పరిశీలించి పశుగ్రాసానికి అనుమతులు ఇస్తారు.

సద్వినియోగం చేసుకోవాలి

పాడి పశువులకు కావాల్సినంత పశుగ్రాసం లభిస్తుంది. పాల ఉత్పత్తి పెరిగితే రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చు. విత్తనాలు, ఎరువులు, ఖర్చులకు ప్రభుత్వం పూర్తి రాయితీ అందిస్తోంది.

\- ఆదిశేషారెడ్డి, డ్వామా పీడీ, కడప

ప్రాథమిక హక్కులకు రక్షణ

కడప న్యాయవిభాగం, న్యూస్‌టుడే: మానవుల ప్రాథమిక హక్కులకు భారత రాజ్యాంగం రక్షణ కల్పిస్తుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. జిల్లా కోర్టులోని న్యాయసేవా సదన్ భవనంలో బుధవారం ప్రపంచ మానవుల హక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కడప తాలూకా పోలీసు స్టేషన్, మాసాపేట, రహమదీయ ఫంక్షన్ భవనంలోనూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వైవీయూ వీసీ రాజశేఖర్, పోలీసు అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయసదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి బాబా ఫక్రుద్దీన్

అన్నదాత పక్షపాతి కూటమి ప్రభుత్వం

కడప మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లతో ఎమ్మెల్యే మాధవి, తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి తదితరులు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే మాధవిరెడ్డి అన్నారు. కడప వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం రాత్రి నూతన పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డితో కలిసి ఆమె హాజరయ్యారు. తిరుమల తొలి గడప ఫైలాన్ కూడలి నుంచి ప్రదర్శనగా మార్కెట్ యార్డుకు కమిటీ పాలకవర్గం, ఎమ్మెల్యే తదితరులు వచ్చారు. అనంతరం కమిటీ ఛైర్మన్ ఉస్మాన్ ఘని, ఉప ఛైర్మన్ వెంకటసుబ్బారెడ్డిలతో పాటు పలువురు సభ్యులను మార్కెట్ కమిటీ ఎంపిక శ్రేణి కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే సత్కరించారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికే పదవులు వరించాయన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, కమిటీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

బాధ్యతలు సమానంగా స్వీకరించాలి

మాట్లాడుతున్న వైవీయూ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్

వైవీయూ, న్యూస్‌టుడే: పుస్తక పరిజ్ఞానంతో పాటు విద్యార్థులు సామాజిక అంశాల పట్ల అవగాహన పొంది హక్కుల బాధ్యతలను సమానంగా స్వీకరించాలని వైవీయూ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. రాజకీయ శాస్త్రం, ప్రజా పరిపాలన విభాగం సహా ఆచార్యులు సతీష్‌బాబు అధ్యక్షతన స్థానిక అన్నమాచార్య సెనెట్ హాల్లో బుధవారం 75 సంవత్సరాల మానవ హక్కులు అనే అంశంపై హైదరాబాద్‌కు చెందిన స్వతంత్ర పరిశోధకులు, ఆల్ ఇండియా ఫెమినిస్ట్ అలయన్స్ సభ్యురాలు డాక్టర్ సునీత కీలక ఉపన్యాసం చేశారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య పద్మ, ప్రిన్సిపల్ శ్రీనివాస్, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి ప్రమీల, డాక్టర్ సునీత, అధ్యాపకులు పాల్గొన్నారు.

అన్నమయ్యలో ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలు కలపొద్దంటూ ఆందోళన

ఒంటిమిట్టలో ర్యాలీ నిర్వహిస్తున్న ఐకాస నాయకులు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలను కడప జిల్లాలో కొనసాగించాలని.. లేని పక్షంలో అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాజంపేటకు మార్చాలని ఐకాస నాయకులు కూటమి నేతలతో కలిసి సమరోత్సాహంతో పోరుబాట పట్టారు. ఒంటిమిట్టలో వీరితో పాటు ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు బుధవారం పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. మానవ హక్కుల దినోత్సవం వేళ తాము హక్కుల కోసం రోడ్డెక్కాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజంపేట రెవెన్యూ డివిజన్‌లో రెండు మండలాలను విలీనం చేస్తూ ప్రభుత్వం ప్రాథమిక రాజపత్రం జారీ చేయడం అన్యాయమన్నారు. తమ విన్నపాన్ని పరిగణనలోకి తీసుకోకుండా వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటే ఎంతటి త్యాగాలకైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. తమ ప్రాంత ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాయచోటి వద్దు.. కడప ముద్దు, మాకు కావాలి న్యాయం అంటూ ప్లకార్డులతో నినాదాలు చేశారు. ఒంటిమిట్ట బస్టాండు, దర్జిపల్లి రోడ్డు, మెయిన్‌బజార్, దిగువ వీధి, రామాలయం మాడ వీధుల మీదుగా ర్యాలీ నిర్వహించారు. వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. తహసీల్దారు కార్యాలయం ఎదుట కడప-రేణిగుంట జాతీయ రహదారిపై బైఠాయించి కొద్దిసేపు నిరసన తెలిపారు. వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. అనంతరం ఆర్.ఐ భాస్కర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. జడ్పీటీసీ సభ్యుడు అద్దలూరు ముద్దు కృష్ణారెడ్డి, తెదేపా మండల శాఖ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆలూరి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

హలధారీ.. ఆందోళన వొద్దు

కడప వ్యవసాయం న్యూస్‌టుడే: ప్రభుత్వం కల్పించిన బీమా విషయంలో అన్నదాతలు ఆందోళన పడాల్సిన అవసరం లేదని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రానాయక్ బుధవారం ఓ ప్రకటనలో సూచించారు. రబీ 2025-26 కాలానికి సంబంధించిన ప్రధానమంత్రి ఫసల్ బీమా సవరించిన వాతవారణ బీమా పథకాల్లో నిర్దేశించిన పంటల బీమా కోసం ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ గడువును ఈ నెల 15వ తేదీ వరకు ఇచ్చిన సంగతి విదితమేనన్నారు. ప్రీమియం చెల్లించేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఎన్‌సీఐపీ పోర్టల్‌ను ప్రభుత్వం ప్రారంభించలేదన్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం మేరకు ఇచ్చే గడువు, ఇతర వివరాలు త్వరలోనే తెలియచేస్తామన్నారు.

జీవించే హక్కు అందరికీ అవసరమే

అరవిందనగర్ (కడప): సమాజంలో జీవించే హక్కు, చట్టాలను తెలుసుకునే హక్కు అందరికీ అవసరమని సద్వినియోగం చేసుకోవాలని గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్‌నెస్ అసోసియేషన్ జాతీయ ఛైర్మన్ కాసల కోనయ్య పిలుపునిచ్చారు. కడప శంకరాపురంలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో బుధవారం ప్రపంచ మానవహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కోసి ప్రతినిధులకు పంచిపెట్టారు. జిల్లా అధ్యక్షుడు లోకేశ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు జీవీ రమణ, నాయకులు పాల్గొన్నారు.

త్వరలో పోలీసు కానిస్టేబుళ్ల శిక్షణ ప్రారంభం

పోలీసు శిక్షణా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, చిత్రంలో డీఎస్పీ అబ్దుల్ కరీం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: త్వరలో పోలీసు కానిస్టేబుళ్ల శిక్షణ ప్రారంభం కానున్న దృష్ట్యా శిక్షణా కేంద్రంలో అన్ని రకాల వసతులు కల్పించాలని శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ అబ్దుల్‌కరీంను ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశించారు. ఈ మేరకు బుధవారం కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. కానిస్టేబుళ్ల వసతి, తరగతి గదులు, మైదానం, అంతర్గత రహదారులు, వంట గది తదితర వాటిని పరిశీలించారు. త్వరలో శిక్షణ ప్రారంభం కానున్న సందర్భంగా వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో సీఐ వినయ్‌కుమార్, ఆర్ఎస్సై అప్పలనాయుడు పాల్గొన్నారు.

ఉపాధి కార్యాలయంలో రక్తపు మరకల కలకలం

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న జాతీయ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం కార్యాలయంలో రక్తపు మరకలు కలకలం రేపాయి. రోజులానే సిబ్బంది బుధవారం ఉదయం కార్యాలయం తలుపులు తెరచి లోనికి వెళ్లగా ఆ గదిలో రక్తపు మడుగును చూసి భయాందోళనకు గురయ్యారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలపడంతో వారు అక్కడికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి పశువైద్యులకు తెలపగా వారు ఆ రక్తాన్ని పరిశీలించి జంతువులకు సంబంధించిందని నిర్ధారించారు. అయినా అనుమానంతో స్థానిక ఎస్సై శివప్రసాద్ కాపలాదారుడుని విచారించి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. సమీపంలో కుక్క గాయాలతో మృతిచెంది ఉండటాన్ని గమనించి ఈ రక్తం గాయాలతో మరణించిన కుక్కదని నిర్ధారించారు.

పాఠశాలకు ఇనుప బల్లల వితరణ

పాఠశాలలో నూతన ఇనప బెంచీలు

సిద్దవటం, న్యూస్‌టుడే: సిద్దవటంలోని ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి డాక్టర్ సుబ్బారావు రూ. లక్ష విలువ చేసే ఇనుప బల్లలను వితరణ చేశారు. అట్లూరు మండలం చెండువాయి గ్రామానికి చెందిన ఆయన 1970-71లో ఇక్కడ పదో తరగతి చదివారు. చిన్నపిల్లల వైద్య నిపుణుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. ప్రస్తుతం గుంటూరులో నివాసం ఉంటున్న ఆయన ఇటీవల తాను చదివిన సిద్దవటంలోని జడ్పీ పాఠశాలను సందర్శించారు. జ్ఞాపకార్థంగా రూ. లక్ష విలువ చేసే 25 ఇనుప బెంచీలను వితరణ చేసినట్లు పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం సునీత తెలిపారు. ఆయనకు ఉపాధ్యాయులు, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు.

ఫిర్యాదును పోలీసులు పట్టించుకోవాలి

మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: తాను పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులపై కేసులు నమోదు చేయడం లేదని వైకాపా సోషల్ మీడియా ప్రతినిధి వర్రా రవీందర్‌రెడ్డి ఆరోపించారు. కడపలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాను ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలన్నారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ఆమె తల్లి విజయమ్మలపై సోషల్‌మీడియలో పోస్టులు పెట్టిన వారిని 41ఏ నోటీసులు ఇచ్చి వదిలేశారన్నారు. ఈ కేసులో తనకు ఎలాంటి సంబంధంలేదని ఎస్పీ సైతం తెలిపారన్నారు. ఇప్పటి వరకు ఈ కేసులో పోలీసులు ఎందుకు ఛార్జిషీట్ వేయలేదని ప్రశ్నించారు. తానెప్పుడూ వైఎస్ కుటుంబాన్ని దూషించలేదని చెప్పారు. ఇప్పటికైనా పోలీసులు అసలైన నిందితులను పట్టుకుని ప్రజలకు తెలిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైఎస్ షర్మిలమ్మ, మాజీ మంత్రి వివేకానందరెడ్డి కుమార్తె సునీతలు కూటమి ప్రభుత్వాన్ని కోరి కేసులో పురోగతి సాధించేలా చూడాలని కోరారు.

డిజిటల్ మార్కెటింగ్‌లో ఎస్సీ యువతకు ఉచిత శిక్షణ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: కడపలోని మోడల్ కెరీర్ సెంటర్‌లో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ నిరుద్యోగ యువతకు డిజిటల్ మార్కెటింగ్ అసిస్టెంట్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ అసిస్టెంట్ డైరెక్టర్ రాకేష్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పదో తరగతి ఆపై విద్యార్హత కలిగి 18 ఏళ్ల నుంచి 40 ఏళ్లలోపున్న వారు శిక్షణకు అర్హులన్నారు. మధ్యాహ్న భోజనంతో పాటు తర్ఫీదు ఇస్తామన్నారు. రెండు నెలల పాటు శిక్షణ ఇచ్చి ఆయా రంగాల్లో ఉపాధి కల్పిస్తామన్నారు. ఈ మేరకు ఆసక్తి కలిగిన వారు కలెక్టరేట్‌లోని న్యాక్ సెంటర్‌లో సంప్రదించాలన్నారు.

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

ఎంపికైన వారితో డీఎస్‌డీవో గౌస్‌బాషా, అసోసియేషన్ సభ్యులు

కడప క్రీడలు, న్యూస్‌టుడే : కడప మున్సిపల్ స్టేడియంలో బుధవారం జిల్లా స్థాయి బాక్సింగ్ క్రీడాకారుల ఎంపికలు చేపట్టారు. బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, కార్యదర్శి విజయభాస్కర్‌రెడ్డిలు పర్యవేక్షించారు. 50-55 కేజీల విభాగంలో తిరుపతి ఆంజనేయులు, 55-60 కేజీల విభాగంలో షేక్ మహమ్మద్ అలీ, 60-65 విభాగంలో శ్రీనివాసులు, 70-75 విభాగంలో రవికాంత్‌లు రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ... జిల్లా స్థాయిలో సత్తాచాటిన వారు ఈ నెల 13, 14 తేదీల్లో విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుందన్నారు. డీఎస్‌డీవో షేక్ గౌస్‌బాషా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వారిని అభినందించారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our **CUDDAPAH BRANCH.**

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT VV	50	2,00,000	1,00,00,000
FT D	40	50,000	20,00,000
FT N	40	12,500	5,00,000

Please Contact Branch Manager **Mr.D.SESHUBABU,** for further details.
Mobile No. 80089-33522, Landline: 08562-244606, 241977.

రైలు కింద పడి గుర్తు తెలియని మహిళ మృతి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప శివారులోని కనుమలోపల్లె-భాకరాపేట మార్గ మధ్యలో బుధవారం రైలు కింద పడి గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు కడప రైల్వే పోలీసులు తెలిపారు. ఆమె వయసు 45 ఏళ్లు ఉంటాయని భావిస్తున్నారు. కుడి చేతిపై రాములు అనే పేరుతో పచ్చబొట్టు ఉందని.. నీలం రంగు చీర ధరించి ఉన్నారు. ఆమె ఆచూకీ తెలిసిన వారు కడప రైల్వేపోలీసులను సంప్రదించాలని పోలీసులు కోరారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న ద్విచక్రవాహనం

- ఇద్దరు యువకుల దుర్మరణం

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సును ద్విచక్రవాహనం ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన ఎర్రగుంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మహారాష్ట్రలోని చంద్రాపుర్‌కు చెందిన వినాయక్ శర్వాన్ చౌద్రి(34), కరన్ విలాస్ తెలంగే (23) తుమ్మలపల్లె గ్రామంలోని గుత్తేదారుడు బాబయ్య వద్ద పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారిద్దరూ ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ముద్దనూరు వైపు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో వారు అక్కడికక్కడే మరణించారు. ఈ మేరకు ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

ఆరడుగుల స్థలానికి అగచాట్లు

- రోడ్డు పక్కన గ్రామస్థులకు శ్మశానం

రోడ్డుపక్కనే అంత్యక్రియలు నిర్వహిస్తున్న బయనపల్లె గ్రామస్థులు

బద్వేలు, న్యూస్‌టుడే: మనిషి పుట్టినప్పటి నుంచి ఎన్నో ఒడిదొడుకలను ఎదుర్కొంటూ జీవనం సాగించి మరణాన్ని అయినా ప్రశాంతంగా పొందాలనుకుంటారు. అయితే ఆ ఊరిలో మాత్రం మరణానంతరం కూడా కష్టాలను ఎదుర్కొనాల్సిన పరిస్థితి. బద్వేలు మండలం బయనపల్లెలో వర్షాల కురిసిన సమయంలో చెరువులు నిండి సమీపంలోని శ్మశానం కూడా మునిగిపోయేది. దీంతో ఆ గ్రామస్థులు బద్వేలు-కడప రహదారిపక్కనే దహనసంస్కారాలు చేస్తుంటారు. చెరువులో నీరు లేనప్పుడు శ్మశానంలోనే అంత్యక్రియలు నిర్వహిస్తుంటారు. కానీ ఇప్పుడు చెరువులో నీరు ఉండడంతో అక్కడికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. బుధవారం ఓ వ్యక్తి మృతి చెందగా.. ఆయన మృత దేహానికి అంత్యక్రియలు నిర్వహించడానికి ఆరు అడుగుల స్థలం లేక రోడ్డు పక్కనే దహనసంస్కారాలు చేయాల్సివచ్చింది. అధికారులు స్పందించి గ్రామానికి శాశ్వత శ్మశానవాటికకు స్థలాన్ని కేటాయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

హస్తకళలు వారసత్వానికి ప్రతీకలు

ఇత్తడి బొమ్మలను పరిశీలిస్తున్న పసుపులేటి హరిప్రసాద్

మైదుకూరు, న్యూస్‌టుడే: హస్తకళలు వారసత్వానికి ప్రతీకని వాటిని అంతరించి పోకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని హస్తకళల అభివృద్ధి సంస్థ రాష్ట్ర ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. జాతీయ హస్తకళల వారోత్సవం సందర్భంగా బుధవారం మైదుకూరు మండలం వనిపెంటలో ఇత్తడి పని కార్మికుల మౌలిక వసతుల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతితో తయారు చేసిన వస్తువులకు చాలా డిమాండు ఉందని, వాటికి ప్రచారం కల్పించి విలువను పెంచే ప్రయత్నం చేస్తామన్నారు. గురుశిష్య పథకం కింద వనిపెంటలోని 30 మంది కార్మికులకు రెండు నెలలపాటు ఇచ్చే శిక్షణలో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. ఒక జిల్లా ఒక ఉత్పత్తి అనుకోగా రాష్ట్రంలో 36 హస్తకళలను గుర్తించామని అందులో వనిపెంట ఒకటి అని చెప్పారు. సమావేశంలో వనిపెంట ఇత్తడి పని కార్మికుల సంఘ అధ్యక్షుడు ఎఫ్.ఎం.ఇస్మాయిల్, హస్తకళాభివృద్ధి సంస్థ అధికారి లక్ష్మీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

1,300 గ్రాముల గంజాయి పట్టివేత

పులివెందుల, న్యూస్‌టుడే: అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఓ బాలుడిని అరెస్ట్ చేసినట్లు బుధవారం పోలీసులు తెలిపారు. పట్టణంలో అక్రమంగా గంజాయిని తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో పట్టణానికి చెందిన ఆ బాలుడు వద్ద గంజాయిని గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 1,300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

విమర్శనాగ్రేసరులు కట్టమంచి

వైవీయూ, న్యూస్‌టుడే: విమర్శనాగ్రేసరులు కట్టమంచి రామలింగారెడ్డి అని సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య పార్వతి, రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో బుధవారం డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, డాక్టర్ చింతకుంట శివారెడ్డి, గ్రంథాలయ సహాయకులు రమేష్‌రావు, హరిభూషణరావు, రచయిత రామాంజనేయులు, సీపీబ్రౌన్ గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రామలింగారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మూల మల్లికార్జున రెడ్డి, తదితరులు

యురేనియం ప్రభావిత ప్రజలకు న్యాయం చేస్తాం

బాధితులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్, చిత్రంలో తెదేపా పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి

ఈనాడు, కడప: యురేనియం ప్రభావిత ప్రాంతాల ప్రజలకు న్యాయం చేస్తామని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అన్నారు. కేకే కొట్టాల గ్రామ బాధితులను తెదేపా పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి కడపలోని కలెక్టర్ వద్దకు బుధవారం తీసుకొచ్చారు. ఈ భేటీకి యురేనియం కార్పొరేషన్ అధికారులతో పాటు పులివెందుల ఆర్డీవో చిన్నయ్యను పిలిపించి బాధితుల సమక్షంలో సమీక్షించారు. యురేనియం ప్రాజెక్టు కారణంగా ఆరు గ్రామాలు ప్రభావితం అవుతున్నాయని.. బాధితుల ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించి కేంద్రానికి నివేదించి న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కొత్త టెయిల్ పాండ్ నిర్మాణానికి ముందే భూసేకరణ కమిటీని ఏర్పాటు చేసి భూసేకరణకు చర్యలు తీసుకుంటామన్నారు. నోటిఫికేషన్ జారీ చేసేలోపు పాత టెయిల్ పాండ్ ఎత్తు పెంపునకు, మరమ్మతులకు అవకాశాలను పరిశీలించాలని యురేనియం ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పరిహారం చెల్లింపు, ఉద్యోగ అవకాశాల కల్పనను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఇచ్చిన హామీలు, చేపట్టిన చర్యలు సంతృప్తినిచ్చాయని బీటెక్ రవి అన్నారు.

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

CHANGE OF NAME

I, Surasura Ramesh, S/o Surasura Venkata Ramana, R/o D.No.36/304, ST Colony, Chinnachowk, Kadapa City, YSR Kadapa Dist., A.P. I have changed my Daughter name from S.Vaishnavi Priya (Old Name) to Surasura Vaishnavi Priya (New Name), D/o Surasura Ramesh for future all purposes.

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

REAL ESTATE

HOUSE FOR SALE

ఇల్లు అమ్మబడును, ఇండిపెండెంట్ ఇల్లు (గ్రౌండ్‌ఫ్లోర్ & ఫస్ట్‌ఫ్లోర్), కడప, ఎర్రముక్కపల్లి, పి.ఎఫ్.ఆఫీసు డౌన్, గరుడాద్రి అపార్ట్‌మెంట్ దగ్గర. సంప్ర: 9963451132.

SECOND SALE

కడప టౌన్‌లో సూపర్‌మార్కెట్ ఫర్నిచర్స్ సేల్‌కు కలదు. 29+ ఎక్స్‌ట్రా ర్యాక్స్, 1 క్యాష్ కౌంటర్, 1 బిల్ కౌంటర్, 3 ఫ్యాన్స్, 6 పెద్ద బల్బులు, 1(4+1)గ్లాస్ డోర్, 1 ఆఫీస్ టేబుల్, 6 షాపింగ్ బాస్కెట్స్, 3 ప్రకటనలబోర్డ్స్, మొత్తం: 3,50,000. ✆ 9966019872, 9491037836.

JOBS

కడపటౌన్ లోని ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు నర్సింగ్ స్టాఫ్, ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. Contact: 9014808283.

ప్రముఖ SMLషోరూం నందు మండలాల వారీగా పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. కడప. Cont: 7075183999, 7075184999.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే

Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

సబ్‌జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు

అవగాహన కల్పిస్తున్న ప్రొద్దుటూరు రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి సత్యకుమారి

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పట్టణంలోని సబ్‌జైలులో ప్రొద్దుటూరు రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి కె.సత్యకుమారి మానవ హక్కుల దినోత్సవంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రిమాండ్ ఖైదీల హక్కులను వివరించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ పథకాలు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నంబరు 15100, ఉచిత న్యాయ సహాయం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జైలు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

డివిజన్ స్థాయి క్రీడా పోటీలు నేడు

మైదానాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో చిట్టిబాబు, ఉపాధ్యాయులు

చాపాడు, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు క్రికెట్, త్రోబాల్ పోటీలను డివిజన్ స్థాయిలో గురువారం మండలంలోని సీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రారంభిస్తున్నట్లు డిప్యూటీ డీఈవో మీనాక్షి తెలిపారు. జమ్మలమడుగు డివిజన్‌లోని మైలవరం, పెద్దముడియం, కొండాపురం, ముద్దనూరు, ఎర్రగుంట్ల, ప్రొద్దుటూరు, రాజుపాళెం, చాపాడు, దువ్వూరు మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు పోటీలుంటాయన్నారు. ఈ నెల 11 నుంచి 15 వరకు క్రీడలు నిర్వహిస్తుండగా బుధవారం మైలవరం ఎంఈవో చిట్టిబాబు, ఐడీపీఎస్ ప్రిన్సిపల్ రవీంద్ర మైదానాన్ని పరిశీలించారు.

మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్

దువ్వూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు వెంటనే మధ్యంతర భృతి ప్రకటించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దువ్వూరు మండలంలోని ప్రాథమిక, జడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులతో సమస్యలపై చర్చించి సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల నుంచి మినహాయించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్‌రెడ్డి, దువ్వూరు మండల శాఖ అధ్యక్షుడు సుబహాన్, నారాయణరెడ్డి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు పత్రాలను అందజేస్తున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి

దిగజారుతున్న ధాన్యం ధరలు

చాపాడు, న్యూస్‌టుడే: కేసీ కాలువకు ఈ ఏడాది సకాలంలో సాగు నీరందడంతో జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్‌లో 86,131 ఎకరాలు, రబీలో ఇప్పటివరకు 1,801 ఎకరాలు వరిని రైతు సాగు చేశారు. అత్యధికంగా కుందూ, పెన్నా పరివాహక ప్రాంతమైన చాపాడు మండలంలో వరి ఎక్కువగా సాగుచేస్తుంటారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ పంటలో వరి ధాన్యం అంతా తడిసిపోవడంతో రైతులు ఇళ్ల వద్ద కల్లాల్లో నిల్వ చేసుకుని ఆరబోసుకుంటున్నారు. గతేడాది పుట్టి(32బస్తాలు) రూ.14 వేలు పైగా ధర పలికిందని, ఇపుడది రూ.11 వేలు మాత్రమే పలుకుతుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఇప్పటి భూముల్లో వరి తప్ప ఇతర పంటలు పండేందుకు అనుకూలించవు. అయినా బోరు కింద మరిసింత వరినాట్లు రైతులు సన్నద్ధమవుతున్నారు. కనీసం పశుగ్రాసమైనా లభిస్తుందని మరికొందరు పాడి రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఇంటి ముందు ధాన్యాన్ని ఆరబోస్తున్న రైతు

నిరుడు వడ్లున్నాయి

నిరుడు దాచుకున్న వడ్లు 20 పుట్లున్నాయి. మంచి ధర వస్తుందని ఆశతో ఉంటుంటే ఈ ఏడాది ధర ఇంకా పతనమయ్యింది. దీంతో చేసేది ఏమీ లేక ఇళ్ల ముందే సిమెంటు రోడ్లపై ఆరబోసుకుంటున్నాం. ప్రభుత్వం స్పందించి కాస్త ధర పెంచితే రైతులకు మేలు జరుగుతుంది. **- జయపార్వతి, రైతు, రాజువారిపేట**

ధాన్యాన్ని కొనేవారే లేరు

గతంలో వడ్లు కొనేందుకు దళారులు పొలాల్లోకి వచ్చేవారు. ఈసారి అడిగేవారు లేరు. మా ఊర్లో ఎన్‌డీఎల్ ఆర్ రకం ఎక్కువగా పంట వేశారు. చాలామంది అనారోగ్యాలతో అన్నం తినడంలేదని, ధాన్యానికి ధర రాలేదంటున్నారు. **- పుల్లారెడ్డి, రైతు, రాజువారిపేట**

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం

జిల్లా వ్యాప్తంగా 29 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేశాం. ప్రభుత్వం క్వింటాకు రూ.2,389 ధర ప్రకటించింది. రైతులు దళారుల వద్ద మోసపోకుండా కాస్త ఆరబెట్టిన ధాన్యం వేస్తే గిట్టుబాటు లభిస్తుందని చెప్పారు. **- వ్యవసాయశాఖ జేడీ చంద్రనాయక్**

తాగునీటి ఎద్దడి తీర్చండి

మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకటరమణయ్య

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో వెంకటరమణయ్య సిబ్బందికి సూచించారు. పట్టణంలోని స్థానిక కార్యాలయంలో ఉపాధ్యక్షులు మల్లు మోహన్‌రెడ్డి, పొన్నాశ్రీను అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా అధికారులు తమ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం పలువురు సభ్యులు గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మహాధర్నా విజయవంతానికి వినతి

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వీఆర్‌ఏలు కోరారు. బుధవారం ఎర్రగుంట్ల తహసీల్దారు కార్యాలయం వద్ద జేఏసీ ఆధ్వర్యంలో వీఆర్‌ఏల సమావేశం నిర్వహించి కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ నెల 16న మంగళగిరిలోని సీసీఎల్‌ఏ (ఛీప్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) కార్యాలయం వద్ద నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీ వీఆర్‌ఏ జేఏసీ రాష్ట్ర వైస్ ఛైర్మన్ నల్లపోగు నాగేశం, రాష్ట్ర కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారమయ్యేనా

నేడు మండల సమావేశం

అంధకారంగా ఉన్న మండల కేంద్రం

చాపాడు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల ప్రజలను చాలా కాలంగా పలు సమస్యలు వెంటాడుతున్నాయి. మండల కేంద్రం చాపాడులో ప్రధాన రహదారులపై, తహసీల్దారు కార్యాలయం వెళ్లే దారి వీధి దీపాలు లేక అంధకారంగా మారింది. స్థానిక ఇందిరమ్మ కాలనీలో గత కొన్నేళ్లుగా విద్యుత్తు సౌకర్యం కల్పించలేదు. ఇక్కడే ఇలా ఉంటే మారుమూల గ్రామాల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఇదివరకు పనిచేసిన విద్యుత్‌శాఖ ఏఈ అవినీతికి పాల్పడి తొలగించబడ్డారు. ఆ సొమ్మును ఇప్పటికీ వసూలు చేయలేదు. ఆ స్థానంలో గత 15 నెలలుగా ఇన్‌ఛార్జి ఏఈతో కాలం గడుపుతున్నారు. అయ్యవారిపల్లె గ్రామపంచాయతీ భవనంపై నీటి ట్యాంకు లీకేజీ ఉందని, మరుగుదొడ్ల తలుపులు సరిగ్గా లేవని సిబ్బంది మదనపడుతున్నారు. తాము పనిచేస్తున్నచోట అసౌకర్యాలతో ఉంటే ఇక ప్రజలకు ఏం సదుపాయాలు కల్పిస్తారని అధికారులు తమలోతాము చర్చించుకుంటున్నారు. ఇటీవల జడ్పీ సీఈవో ఓబుళమ్మ మైదుకూరు-ప్రొద్దుటూరు రహదారిపై వెళ్తూ విశ్వనాథపురంలో పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. సంబంధిత పంచాయతీ పొరుగు గ్రామాల్లో ముళ్లపొదలు పెరిగి, వర్షం నీరు నిలిచి పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్యలపై ఎంపీడీవో వీరకిషోర్‌ను వివరణ కోరగా సంబంధిత శాఖాధికారులతో చర్చించి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.

అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు

భవనాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో సాయిశ్రీ, డీఎస్పీ వెంకటేశ్వరరావు తదితరులు

అట్లూరు, న్యూస్‌టుడే: స్థానిక పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ రాజేంద్రప్రసాదు బుధవారం తనిఖీ చేశారు. రానున్న స్థానిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. అనంతరం ఆయన దస్త్రాలను పరిశీలించారు.

ముద్దనూరు: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని బుధవారం జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, డీఎస్పీ వెంకటేశ్వరరావు పరిశీలించారు. అయితే గురువారం ముద్దనూరులోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో ఎన్నిక భవనం, వసతులను పరిశీలించామని వారు తెలిపారు. అనంతరం ఎన్నిక నిర్వహణపై ఎంపీడీవో రాధాకృష్ణవేణికి పలు సూచనలు ఇచ్చారు.

మైక్రోవాటర్ షెడ్ కమిటీ ఎన్నిక

ముద్దనూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని బోందలకుంట గ్రామంలో బుధవారం మైక్రో వాటర్‌షెడ్ కమిటీ ఏర్పాటుకు 20 మంది సభ్యులను గ్రామ సభలో ఎన్నుకున్నట్లు వాటర్‌షెడ్ ప్రాజెక్టు అధికారి వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2022వ సంవత్సరంలో బోందలకుంట గ్రామ పంచాయితీని మైక్రో వాటర్‌షడ్‌గా ఎంపిక చేశారు. అప్పుడు 10 మంది కమిటీ సభ్యులను అధికారులు ఎన్నుకున్నామన్నారు. అయితే గ్రామ సర్పంచ్ మునీశ్వరీ లేకుండానే ఈ కమిటీ ఏర్పటు చేయడంతో సర్పంచ్ కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు స్టే ఇవ్వడంతో పనులు నిలిచిపోయాయి. వాటర్‌షెడ్ పనులు వచ్చే ఏడాది మార్చికి ముగుస్తుందని, దాదాపు కోటి రూపాయల మేర పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

ప్రపంచ మానవహక్కుల దినోత్సవం



మాట్లాడుతున్న న్యాయమూర్తి ఖాజామొయినుద్దీన్

మైదుకూరు, న్యూస్‌టుడే: రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులకు ఎవరూ భంగం కలిగించొద్దని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి ఖాజామొయినుద్దీన్ అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా కోర్టు వద్ద మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రాథమిక హక్కులకు అనుగుణంగా ప్రతిఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. హక్కులతోపాటు బాధ్యతలు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు జ్వాలా నరసింహశర్మ, జేకేచారి, ఇమాంబాషా, కేజే భాస్కర్, నారాయణరెడ్డి, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల: మానవ హక్కుల రక్షణ అవసరమని ఎస్సై కొండారెడ్డి, ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్యాముల్ డేవిడ్ రాజు అన్నారు. పోరుమామిళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో బుధవారం ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న ఆధ్వర్యంలో ప్రపంచ మానవహక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. మానవ హక్కులను పరిక్షించుకోవడం ఎలా అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మానవ హక్కుల పరిరక్షణకు పనిచేస్తున్న గంగన్నను వారు అభినందించారు. విద్యార్థులకు మానవ హక్కుల రక్షణపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామిరెడ్డి, ఎంఈవో వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు: షిరిడీ సాయి జూనియర్ కళాశాలలో హాజరైన విద్యార్థులు

జమ్మలమడుగు: విద్యార్థులు తప్పనిసరిగా రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, విధులు తెలుసుకుని ఉండాలని లాయర్లు కిశోర్, దివాకర్ సూచించారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి భార్గవి ఆదేశాల మేరకు బుధవారం స్థానిక షిరిడీ సాయి జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు

ద్విచక్ర వాహన ర్యాలీలో పాల్గొన్న వైకాపా నాయకులు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైకాపా గెలుస్తుందని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక వైకాపా కార్యాలయంలో మెడికల్ కళాశాలలపై కోటి సంతకాల వినతి పత్రాల ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో సేకరించిన 50 వేల సంతకాల పేపర్లను జిల్లా పార్టీ కార్యాలయానికి తరలించారు.

మైదుకూరు : వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ బుధవారం మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు పట్టణంలో ద్విచక్ర వాహనాలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. కోటి సంతకాల సేకరణలో భాగంగా నియోజకవర్గం నుంచి సేకరించిన 70వేల సంతకాలతో కూడిన పత్రాలను వైకాపా జిల్లా అధ్యక్షుడికి అందజేయడంలో భాగంగా ఈ ర్యాలీ నిర్వహించారు.

ఆ లింకులు క్లిక్ చేయొద్దు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: సైబర్ నేరాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని చిన్నచౌక్ ఎస్సై రాజరాజేశ్వరరెడ్డి అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు నేరాల నివారణపై అవగాహన కల్పించారు. జిల్లాలోని పలు కాలనీలు, గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. అనవసరమైన లింకులు క్లిక్ చేయవద్దని సూచించారు.

సకాలంలో వేతనాలు చెల్లించాలి

వినతి పత్రాన్ని అందజేస్తున్న చలపతి తదితరులు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక పరిధిలో శ్రీనివాసనగర్‌లో పారిశుద్ధ్య కార్మికులకు ఎనిమిది నెలలుగా వేతనాలు రాలేదని భాజపా ఎస్సీ మోర్చా పట్టణ నాయకుడు వై.చలపతిరావు అన్నారు. ఈ మేరకు బుధవారం పురపాలక కమిషనర్ రవిచంద్రారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. వేతనాలు రాకపోవడంతో కార్మికులు అప్పులు చేసుకొని జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వెంకటనారాయణ, కంబగిరి, కార్మికులు ఉన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

పరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం

ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: బద్వేలు నియోజకవర్గంలో తుపాన్‌తో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరశేఖర్ అన్నారు. బద్వేలులోని ఆర్డీవో కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాన్ ఫలితంగా వరి, ఆరటి, బొప్పాయి పంటలు దెబ్బతిని రైతులు చాల మంది నష్టపోయారని చెప్పారు. రైతులకు న్యాయం చేయకపోతే పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో మస్తాన్, రమణ, ఇమ్మానుయేల్, నాగరాజు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

జమ్మలమడుగు గ్రామీణ: తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చూడాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్ కోరారు. ఈ మేరకు బుధవారం కార్యాలయం పరిపాలనాధికారి ఇక్బాల్‌భాషాకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై బురదజల్లేందుకే తప్పుడు ప్రచారం

మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగారెడ్డి పక్కన నాయకులు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో సాగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని వైకాపా తప్పుడు ప్రచారాలకు దిగుతోందని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగారెడ్డి ఆరోపించారు. ప్రొద్దుటూరులోని తన కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వంలో వైద్య కళాశాలలను పూర్తిచేయలేకపోయిందని ప్రస్తుతం పీపీపీ విధానంలో సాగుతుంటే ప్రైవేటుపరం చేస్తున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ విషయంలో వైకాపా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో నిజాయితీ లేదన్నారు. ప్రజలెవ్వరూ సంతకాలు పెట్టడంలేదని వారి నాయకులు, కార్యకర్తలే 40, 50 దొంగ సంతకాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రస్తుతం ఇండిగో విమానాల రద్దు విషయంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమానయాన శాఖామంత్రి రామ్మోహన్‌నాయుడును రాజీనామా చేయమనడం, విమాన సర్వీసులను ప్రభుత్వం నడపాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్యక్రమంలో తెదేపా మహిళా నాయకురాలు లక్ష్మీప్రసన్న, నాయకులు రామనాయుడు, టప్పా బాషా, కామిశెట్టి బాబు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, KORRAPATI KAMBAIAH (Old Name), S/o KAMBAGIRI, residing at D.No.4/144, B.C.Colony, Thallampuram Village, Proddatur mandal, YSR Kadapa District, AP-516362 hereby declare that I have changed my name as KORRAPATI KANNA (New Name) for all future purposes.

పబ్లిక్ నోటీస్

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా నా క్లయింట్ అయిన చిలమల నారాయణ, తండ్రి రామయ్య, హిందూ, వయసు 53 సంవత్సరములు, వ్యవసాయం, శ్రీరామ నగర్, మల్లేపల్లి గ్రామం, బి.మఠం మండలం. వై.ఎస్.ఆర్. కడప జిల్లా వారి ఇన్‌స్ట్రక్షన్ మేరకు కడప జిల్లా, బి.మఠం మండలం, మల్లేపల్లి గ్రామం పొలం హద్దులో ఉన్న సర్వే నెంబర్ 193/A భూమికి హక్కులు, టైటిల్ విషయంపై కుటుంబ సభ్యుల మధ్య వివాదము జరుగుచున్నది. పై సర్వే నెంబర్ 193/A పై వివాదము జరుగుతున్నందున మూడవ పార్టీకి అనగా ఇతరులకు ఆస్తిపై ఎలాంటి సంబంధము లేదు. ఎవరైనా ఇతరులకు అమ్మినను కొనినను ఎలాంటి లీజు ఇచ్చుటకు హక్కు బాధ్యతలు లేవు. గతంలో లీజుకు ఇచ్చివున్నను చెల్లదు. ప్రస్తుతం దీనికి సంబంధించి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, బద్వేల్ నందు విచారణ జరుగుచున్నది.

ఎవరైనా అతిక్రమించిన యెడల మా క్లయింట్ తీసుకొనబోవు చర్యలకు బాధ్యులగుదురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూల్

వై.ఎస్.ఆర్. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం, మల్లేపల్లి గ్రామం హద్దులో ఉన్న సర్వే నెంబర్ 193/A సంబంధించిన దిక్కులు **తూర్పు-** పోరుమామిళ్ల టు మైదుకూరు మెయిన్ రోడ్డు, **పడమర-** చిలమల బాల నరసింహులు పొలం, **ఉత్తరం-** రస్తా, **దక్షిణం-** బోలా సుబ్రమణ్యంకు అమ్మిన 12 సెంట్ల భూమి. టోటల్ భూమి 53 సెంట్లు మిగిలిన భూమి 41 సెంట్లు

యం.చక్రపాణి రాజు, B.A., B.L., అడ్వకేట్, కడప.

In the Court of the Junior Civil Judge, Mydukur

O.S. No.333/2023

Tanguturu Nagaraju, S/o Naga Bhushi, aged 43 years, Hindu, Cultivation, R/at D.No.9/142-1, Seetha Ramanjaneyapuram, Nandyala Road, Mydukur Mandal, Kadapa District. ...Plaintiff

Vs

Pillakaddula Thimmaiah @ Pedda Thimmaiah, S/o Chinna Thimmaiah, aged 53 years, Hindu, Business, R/at D.No.1/148, Patimidapalli Village, Badripalli Post, Chapadu Mandal, Kadapa District. ...Defendant

ప్రకటన

పై నెంబరు దావాలోని వాది, ప్రతివాదిపైన ప్రామిసరి నోటు బాకీ నిమిత్తం పైన తెలిపిన కోర్టు నందు దావా దాఖలు చేసి వున్నారు. అట్టి దావా నందు ప్రతివాది అయిన మీరు రాజశ్రీ కోర్టు వారి సమక్షు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడం ఏమనగా మీరు పైన తెలిపిన కోర్టు నందు 23.12.2025న ఉదయం 10.30 గం॥లకు మీరు గానీ మీ వకీలు ద్వారా హాజరై ఏమన్నా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవచ్చును. లేనంతట మిమ్మల్ని ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేదీ: 23.12.2025

By Order of the Court

Sri B.C.Madaiah
Advocate, Proddatur.

పరిసరాల శుభ్రతతో వ్యాధులు దూరం

పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతో అంటువ్యాధులు దూరం అవుతాయని డాక్టరు వై శ్రీనివాసులు, మలేరియా సబ్‌యూనిట్ అధికారి సుబ్బరాయుడు అన్నారు. బద్వేలు పట్టణంలోని సురేంద్రనగర్‌లో ఎస్‌బీవీఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు, సచివాలయ సిబ్బంది బుధవారం ర్యాలీ నిర్వహించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు.

నకిలీ బిల్లులపై జీఎస్టీ అధికారికి ఫిర్యాదు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక గోపవరం పంచాయతీలో 2019వ సంవత్సరం నుంచి 2021 వరకు మొత్తం రూ.15.12 లక్షలకు సంబంధించి బ్లీచింగ్, సున్నం, ఎలక్ట్రికల్ సామగ్రి కొనుగోలుకు సమర్పించిన నకిలీ బిల్లులను విచారించాలని ప్రొద్దుటూరు జీఎస్టీ అధికారి-2 అధికారికి ఫిర్యాదు చేసినట్లు సీపీయూఎస్ఐ జిల్లా కార్యదర్శి ప్రతాప్ బుధవారం తెలిపారు. అప్పటి పంచాయతీ కార్యదర్శితోపాటు ఉన్నతాధికారుల ప్రమేయంతోనే అక్రమాలు జరిగినట్లు పేర్కొన్నారు. ఒకే రసీదును మళ్లీ నకిలీ పత్రాలను సమర్పించి గోల్‌మాల్ చేసినట్లు తెలిపారు. రూ.లక్షల ప్రజాధనం దుర్వినియోగం చేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ఖాజీపేట, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో ఒకరు తీవ్రంగా గాయపడిన ఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానిక మండలానికి చెందిన శివకుమార్ వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్రవాహనంపై చెర్లోపల్లె గ్రామానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సీఐ వంశీధర్‌ను వివరణ కోరగా ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

వృద్ధాశ్రమంలో వైద్య శిబిరం

ఖాజీపేట, న్యూస్‌టుడే: స్థానిక మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ములపాక గ్రామంలోని పునీత్ లారెన్స్ వృద్ధాశ్రమంలో బుధవారం జాతీయ వృద్ధుల ఆరోగ్య సంరక్షణ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ఇలియారాణి ఆధ్వర్యంలో వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అందుబాటులో నాణ్యమైన మిఠాయిలు

ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు ఆర్టీసీ బస్టాండు సమీపంలో ఏర్పాటు చేసిన నిర్మల బేకరి, ఫుడ్ రెస్టారెంట్ నూతన బ్రాంచ్‌ను బుధవారం నిర్వాహకులు ఎంఆర్. రజ్జీస్, ఎంఆర్. రగ్గీష్ ప్రారంభించారు. మొదట వారు దేవతా చిత్రాలకు పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో నిర్మల బేకరి పేరుతో 40 ఏళ్ల పాటు అన్ని రకాల స్వీట్లు, ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచి ప్రజల మన్ననలను పొందామన్నారు.

ప్రారంభిస్తున్న నిర్వాహకులు

స్టీల్ మాయమైనట్లు తప్పుడు ప్రచారం

మైదుకూరు, న్యూస్‌టుడే: మైదుకూరు గృహ నిర్మాణ శాఖ గిడ్డంగిలో స్టీల్ మాయమైనట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆశాఖ పీడీ రాజారత్నం అన్నారు. తనిఖీకి ఎవరు వచ్చినా రికార్డు చూపేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. బుధవారం స్థానిక శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆశాఖకు చెందిన కొందరు తప్పుడు పత్రాలతో తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని వివరించారు.

మురుగు కూపం.. ప్రమాదకరం

పైకప్పులు లేక ప్రమాదాల బారిన పడుతున్న ప్రయాణికులు

దిగువపట్నం కాలనీలో పైకప్పు లేక ప్రమాదకరంగా మారిన కాలువ

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగు పట్టణంలో పలు చోట్ల పైకప్పు లేని మురుగు కాలువలు దర్శనమిస్తున్నాయి. ఆ కాలువలు రహదారికి సమీపానే ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పట్టణంలోని చాలా ప్రాంతాల్లో కాల్వలపై పలకలు లేకపోవడం, మరికొన్ని చోట్ల సగానికి విరిగి పోయినవి ఉండటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల కాలంలో కన్నెలూరు మోటులో కాల్వలో పడి ఒకరు మరణించిన ఘటన స్థానికులను కలచివేస్తోంది. ● ముద్దనూరు రహదారిలో పలు చోట్ల పూర్తి స్థాయిలో పలకలు లేవు. దిగువపట్నం కాలనీలో పైకప్పు లేని కాలువ ప్రమాదకరంగా మారింది. నెహ్రూనగర్‌లో ఇలాంటి డ్రైనేజీ పక్కనే అంగన్వాడీ కేంద్రం ఉండడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్ పక్కన ప్రధాన రోడ్డు నుంచి జాన్ స్కూల్‌కు వెళ్లే దారిలో ఇలాంటి కాలువే ఉండడం గమనార్హం. ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరిగి గాయపడ్డ సంఘటనలున్నాయి. నాగులకట్ట ప్రాంతంలోని పలు వీధుల్లో కప్పు లేని కాలువలు ఉన్నాయి. వర్షాకాలంలో డ్రైనేజీలు పొంగి పొర్లుతుంటాయి. ఏ కాలువలు ఎక్కడ ఉన్నాయో గుర్తించక అందులో పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. పురపాలిక అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ● ఈ ఏడాది సెప్టెంబరు 23వ తేదీన కన్నెలూరు మోటు వద్ద ప్రమాదవశాత్తు మురికి కాలువలో పడి ప్రభుత్వ ఉపాధ్యాయుడు చనిపోయిన ఘటన చోటుచేసుకుంది. కాల్వలో పడిన తర్వాత స్పృహ కోల్పోవడంతో పాటు, నీళ్లలో ఊపిరాడక చనిపోయారని తేల్చారు. ● జమ్మలమడుగు ఆర్టీసీ బస్టాండ్ పక్కన జాన్ స్కూల్ వెళ్లే దారిలో కాలువకు పైకప్పు లేక పోవడంతో తరచూ వాహనదారులు అదుపుతప్పి అందులో పడుతున్నారు.

మున్సిపాలిటీ వివరాలు ఇలా ఉన్నాయి

నివాసాలు	: 12,516
జనాభా	: 55,743
విస్తీర్ణం	: 4.64 చ.కి.మీ
వార్డులు	: 20
డ్రైనేజీ విస్తీర్ణం	: 110 కి.మీ

చర్యలు తీసుకుంటాం: ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్‌ను వివరణ కోరగా... పట్టణంలో పైకప్పులేని కాల్వలు ఇప్పటికే గుర్తించాం. ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాల్లో పైకప్పులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి వివరించారు.

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

వ్యాసరచన పోటీలో ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సలీంబాషా, అధ్యాపకులు

కడప విద్య: నగరంలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రధానాచార్యులు డాక్టర్ సలీంబాషా మాట్లాడుతూ మానవ హక్కుల ప్రాధాన్యం, సామాజిక సమానత్వం, గౌరవం వంటి అంశాలపై విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. సయ్యద్ సానియా, ప్రహర్షిత, చైత్రలకు బహుమతులు అందించారు.

స్వచ్ఛ నగరం అందరి బాధ్యత

నగరంలోని ఓ వీధిలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మాధవి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: స్వచ్ఛ కడప అందరి బాధ్యత అని ఎమ్మెల్యే మాధవి అన్నారు. నగరంలోని 7వ డివిజన్ పరిధిలోని శంకరాపురంలోని పలు ప్రాంతాల్లో బుధవారం మన కడప స్వచ్ఛ కడప కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు వీధుల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. వారి సమస్యలను ఆలకించారు. శుభ్రత పరిస్థితులు, డ్రైనేజీ, చెత్త నిర్వహణ, పౌరసౌకర్యాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. నాయకులు మలిరెడ్డిచంద్రశేఖర్‌రెడ్డి, శిలాస్, అదనపు కమిషనర్ రాకేష్, ట్రాన్స్‌ఫార్మర్ శ్రీను, షాషావలి పాల్గొన్నారు.

కడపలోనే కొనసాగించాలని రిలే దీక్షలు

రిలే దీక్షలో ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, అతికారి కృష్ణ, పలు పార్టీల నాయకులు, విశ్రాంత ఉద్యోగులు, న్యాయవాదులు

సిద్దవటం, న్యూస్‌టుడే: సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్, అప్పన్న, ఉప్పా, అప్సా రాష్ట్ర అధ్యక్షులు రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణారెడ్డిలు డిమాండ్ చేశారు. సిద్దవటంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట బుధవారం విశ్రాంత ఎంఈవో పాలెం నారాయణ, విశ్రాంత ప్రిన్సిపల్ బండారు రాజగోపాల్‌రెడ్డి, జేఏసీ ప్రతినిధుల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ దీక్షకు జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అతికారి కృష్ణ సంఘీభావం తెలిపారు. భాకరాపేటలో పలు గ్రామాలకు చెందిన నాయకులు, ప్రజలు రిలేనిరాహార దీక్ష నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ జహురాబాషా, సంజీవరెడ్డి, ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలను కడపలోనే కొనసాగించాలని అఖిల పక్ష నాయకులు ఆయిదో రోజు బుధవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. పాటూరు గంగిరెడ్డి, గుర్రంకొండ శ్రీనివాసులు, పందేటి గురుశేఖర్, నంద్యాల వెంకటేష్, షేక్ అమానుల్లా, పి. మల్లేష్ యాదవ్, దేరంగుల రమయ్య, జి.వెంకటయ్య, దున్నూతల రమురామిరెడ్డి, వెన్నం సుబ్బారెడ్డి నిరసన చేశారు. ఉద్యమం ఉప్పెనలా ఎగసిపడుతుందని, ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు.

నిలపబోతే బస్టాండ్‌లో స్థలమేదీ!

పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు

పార్కింగ్ కోసం ఏర్పాటు చేసిన స్థలంలో అంగళ్లు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో వాహనాల పార్కింగ్ సమస్య గత కొన్నేళ్ల నుంచి పట్టి పీడిస్తోంది. వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు స్థలాలు లేకపోవడంతో గోకుల్, ఎస్ఎఫ్ఎస్ వీధుల్లో రోడ్ల మధ్యనే పార్కింగ్ చేస్తున్నారు. నగరంలో దాదాపు రెండు లక్షల ద్విచక్ర వాహనాలు, ఆరు వేల కార్లు, తొమ్మిది వేల ఆటోలు వీటితో పాటు ఇతరత్రా వాహనాలున్నాయి. నగరంలో అక్కడక్కడ ఏర్పాటు చేసిన వాహనాల పార్కింగ్ స్థలాలను కూడా ఇతర వ్యాపారాలు అన్యాక్రాంతం చేశారు.

● సుమారు రెండేళ్ల కిందట అప్పటి ట్రాఫిక్ డీఎస్పీ బాలస్వామిరెడ్డి నగరంలో వాహనాల పార్కింగ్ స్థలాల కోసం అన్వేషణ చేశారు. ఎలాగో పెద్ద పెద్ద పార్కింగ్ స్థలాలు కేటాయించలేం. ఉన్న వాటిల్లో కనీసం ద్విచక్ర వాహనదారులకైన పార్కింగ్ స్థలాలు కేటాయించాలనే లక్ష్యంతో నగరంలో అక్కడక్కడ 20 పార్కింగ్ స్థలాలు కేటాయించి అక్కడ బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. 20 పార్కింగ్ స్థలాలకు ఆయన ఎంతో శ్రమించి స్థలాలు ఏర్పాటు చేశారు.

మూణ్నాళ్ల ముచ్చటే

నగరంలో పాతబస్టాండ్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, రైతుబజార్ కూడలి, జడ్పీ వద్ద, మురళి థియేటర్ కూడలి ఇలా పలు చోట్ల 20 పార్కింగ్ స్థలాలు కేటాయించారు. కానీ అవి మున్నాళ్ల ముచ్చటగా మారాయి. పార్కింగ్ స్థలాలను వివిధ రకాల వ్యాపారులు అన్యాక్రాంతం చేశారు. పాతబస్టాండ్ వద్ద ఉన్న పార్కింగ్ స్థలంలో పూల దుకాణాలు, మురళి థియేటర్ వద్ద తోపుడు బండ్లు, జడ్పీ వద్ద లగేజీ ఆటోలు, రైతుబజార్ వద్ద చిరు వ్యాపారులు ఇలా పలువురు అన్యాక్రాంతం చేశారు.

వెంటనే పరిశీలిస్తాం..

వెంటనే నగరంలో ఎక్కడెక్కడ పార్కింగ్ స్థలాలు ఉన్నాయో వాటన్నింటిని పరిశీలిస్తాం. పార్కింగ్ స్థలాలను వ్యాపారులు ఆక్రమించినట్లు తేలితే తగు చర్యలు తీసుకుంటాం. అవసరమైన చోట స్థలాలు కేటాయిస్తాం.

- సురేష్‌రెడ్డి, కడప ట్రాఫిక్ సీఐ, కడప

హిందువులు ఏకం కావాలి

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: సనాతన ధర్మ పరిరక్షణ కోసం సమాజంలోని హిందువులంతా ఏకం కావాలని హిందూ సమ్మేళన సమితి కడప నగర అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. కడప ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరులతో మాట్లాడారు.. కడప నగరాన్ని 48 బస్తీలుగా ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 28 వరకు ప్రతి బస్తీలో హిందువులను జాగృతం చేసే కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామన్నారు. హిందూ సమ్మేళన సమితి నాయకులు శ్రీధర్‌శర్మ, సతీష్‌కుమార్, కీర్తిచంద్రారెడ్డి, హేమంత్‌కుమార్ ఉన్నారు.

బీసీలను ఎదగనివ్వని వైకాపా

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: వైకాపాలో బీసీలను ఎదగనివ్వరని అందుకు నిదర్శనం కడప మేయర్ ఎన్నికే అని తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. కడపలోని తన నివాసంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మేయర్ అవినీతికి పాల్పడ్డారని తాము ఆరోపించామని ఆ దిశగా ఆయన్ను ప్రభుత్వం తొలగించిందన్నారు. అందులో భాగంగానే కొత్తగా మేయర్ ఎన్నికకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇస్తే వద్దంటూ ఆయన కోర్టుకు వెళ్లారన్నారు.

In the Court of IV Additional Junior Civil Judge, Kadapa
O.S. No.1085/2022
Karnataka Bank represented by its Senior Branch Manager, Kadapa ...Plaintiff
(Vs)
M/s Aqua Labs represented by its Proprietor Mr. Sunku Nagendra Prasad ...Defendant
Notice to Defendant
M/s Aqua labs, Proprietorship firm represented by its Proprietor Mr. Sunku Nagendra Prasad, S/o Bala Varadaiah, aged 42 years, D.No.11/766, Habibullah Street, Kadapa.
The above case is posted to **12/12/2025** for your appearance before the above court at 10:30 A.M on that day either in person or through an advocate and if you fail to appear before the above court on the above said date and time the case will be heard Exparte.
(By Order of the Court)
Sd/- **A.Raja Sekhar**
Advocate for Plaintiff, Kadapa.

అర్హులకు బిందు సేద్య పరికరాలు

వేముల, న్యూస్‌టుడే: అర్హులైన రైతులందరికీ బిందు, తుంపర సేద్య పరికరాలను అందిస్తామని ఏపీఎంఐపీ పీడీ వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. వి.కొత్తపల్లె, గొందిపల్లెలో రాయితీతో అమర్చిన పరికరాలను బుధవారం ఆయన పరిశీలించారు. ప్రభుత్వం రాయితీతో మంజూరుచేస్తున్న పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆ లింకులు క్లిక్ చేయొద్దు

మహిళలకు అవగాహన కల్పిస్తున్న చిన్నచౌకు ఎస్సై రాజరాజేశ్వరరెడ్డి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: సైబర్ నేరాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని చిన్న చౌక్ ఎస్సై రాజరాజేశ్వరరెడ్డి అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు నేరాల నివారణపై అవగాహన కల్పించారు. జిల్లాలోని పలు కాలనీలు, గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. అనవసరమైన లింకులు క్లిక్ చేయవద్దని సూచించారు.

ENDOWMENTS DEPARTMENT
Sri Eswara & Sri Venugopala Swamy Temple, Thonduru (V & M), Kadapa District
e-Procurement Tender
NIT.No. P/COE/1141/2025 Dt: 03/10/2025
E-Tenders are invited through the e-Procurement portal for **Improvements to Temple.** Interested bidders may visit the official website **www.apeprocurement.gov.in** for detailed information, eligibility criteria, and submission guidelines...
Executive Officer

చట్టాలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న న్యాయమూర్తి మధుసూదనరావు

కమలాపురం, పులివెందుల, వేంపల్లె, న్యూస్‌టుడే: సమాజంలో న్యాయంపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా ప్రజలు తమ హక్కులను రక్షించుకోగలరని న్యాయమూర్తి మధుసూదనరావు అన్నారు. తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని విలేజ్‌క్లినిక్ వద్ద మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో బుధవారం మానవహక్కుల దినోత్సవం నిర్వహించారు. పులివెందులలోని ఏపీ ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు సీఐ సీతారామిరెడ్డి పోలీసు సేవలపై అవగాహన కల్పించారు. వేంపల్లిలో వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్రాంత జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ గోపాల్ పాల్గొని మాట్లాడారు.

13న రాజ్యాంగ హక్కులపై సదస్సు

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: రాజ్యాంగ హక్కులు, లేబర్ కోడ్లపై ఈ నెల 13వ తేదీన కడపలో సెమినార్ నిర్వహిస్తున్నట్లు సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ జిల్లా కన్వీనర్ రఘునాథరెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా తెలిపారు. కడపలోని ఎల్ఐసీ యూనియన్ కార్యాలయంలో బుధవారం ఉద్యోగ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినాలు చరిత్ర గర్భంలో కలిసిపోతాయన్నారు. డీసీసీ బ్యాంకు మీటింగ్‌హాల్‌లో నిర్వహించే కార్యక్రమంలో వివిధ సంఘాల నేతలు పాల్గొంటారని వారు చెప్పారు.

హిందూ సమ్మేళనం జయప్రదానికి వినతి

వేంపల్లె: హిందువుల్లో ఐక్యత కోసమే ఈ నెల 13న పట్టణంలో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సమితి ప్రతినిధులు చక్రపాణి రెడ్డి, నేతి శంకర్ పేర్కొన్నారు. స్థానిక కల్యాణ మండపంలో బుధవారం హిందూ సమ్మేళన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.

కలెక్టరేట్ వద్ద ఆందోళనలు రేపు

మారుతీనగర్, న్యూస్‌టుడే: పెరుగుతున్న నిత్యావసరాల ధరలకు అనుగుణంగా అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని 12వ తేదీ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగసుబ్బారెడ్డి, మనోహర్‌లు అన్నారు. స్థానిక హోచిమెన్ భవన్‌లో బుధవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు తెలిపారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ, సీఐటీయూసీ జిల్లా కార్యదర్శులు మంజుల, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

త్వరలో వేమన అంతర్ కళాశాలల పోటీలు

వైవీయూ, న్యూస్‌టుడే: యోగివేమన విశ్వవిద్యాలయ అంతర కళాశాలల స్త్రీ, పురుషులకు క్రీడా పోటీలు 13వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు నిర్వహిస్తున్నట్లు క్రీడా బోర్డు కార్యదర్శి డాక్టర్ రామసుబ్బారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. వ్యాయామ విద్య క్రీడా శాస్త్ర విభాగంలో వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, పురుషుల బెస్ట్ ఫిజిక్ పోటీలు ఉంటాయన్నారు. పాల్గొనే క్రీడాకారులు సంబంధిత ఒరిజినల్, జిరాక్స్ పత్రాలతో హాజరు కావాలన్నారు.

స్టెప్ ఆధ్వర్యంలో అవగాహన

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: మానవ హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని విశ్రాంత మేజిస్ట్రేట్ వరప్రసాద్ అన్నారు. రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆదేశాల మేరకు స్టెప్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. వరప్రసాద్ మాట్లాడుతూ... చాలా మందికి మానవ హక్కులపై సరైన అవగాహన లేకపోవడం వల్ల నష్టపోతున్నారన్నారు. స్టెప్ మేనేజరు వి.వి.సుబ్బరాయుడు మాట్లాడుతూ... ఏటా డిసెంబరు 10న మానవ హక్కుల దినోత్సవాన్ని జరుపుకొంటామన్నారు. సదస్సులో ప్రిన్సిపల్ డా.సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

హాకీ కోలాహలం

పులివెందుల, న్యూస్‌టుడే: అండర్-17 రాష్ట్రస్థాయి హాకీ పోటీలు పులివెందులలోని క్రీడా ప్రాంగణంలో రెండో రోజైన బుధవారం సందడిగా కొనసాగాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులు విజయం కోసం హోరాహోరీ తలపడ్డారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో సత్తా

వేముల, న్యూస్‌టుడే: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన **ఉదయశ్రీ** రాష్ట్రస్థాయిలో జరిగిన ఫుట్‌బాల్ పోటీల్లో రెండోస్థానంలో నిలిచారు. ఈ నెల ఏడో తేదీ నుంచి 9వ తేదీ వరకు నరసరావుపేటలో జరిగిన పోటీల్లో పాల్గొన్నట్లు పీఈటీ మనోరమ, ప్రత్యేకాధికారి శారదలు తెలిపారు.

ట్రిపుల్ ఐటీలో సెమినార్

వేంపల్లె, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీ విద్యార్థులు రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని పరీక్షల విభాగం అధికారి అరుణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ట్రిపుల్ ఐటీలో సోమవారం జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) 1, 6, 12వ విభాగాల ఆధ్వర్యంలో బుధవారం మానవహక్కులు-రోజూవారి అంశాలు' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ దీప్తి, ఎన్ఎస్ఎస్ అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు

కమలాపురం, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదని వైకాపా నియోజకవర్గ బాధ్యుడు నరేన్‌రామాంజులరెడ్డి అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయం నుంచి కోటి సంతకాల ప్రతులను కె.అప్పాయపల్లె వరకు బుధవారం ర్యాలీ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేపట్టాలని హితవు పలికారు. నియోజకవర్గ పరిశీలకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని గాయాలు

వల్లూరు, న్యూస్‌టుడే: రోడ్డు దాటుతున్న వ్యక్తిని ద్విచక్ర వాహనం ఢీకొట్టిన ఘటన కడప-తాడిపత్రి ప్రధాన రహదారి వల్లూరు బస్టాండు సమీపంలోని దుర్గమ్మ గుడి వద్ద బుధవారం చోటుచేసుకుంది. వల్లూరుకు చెందిన గంగన్న (72) వ్యక్తిగత పనుల నిమిత్తం అచ్చింతల ఓబాపల్లెకు వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా ప్రమాదం జరిగింది. స్థానికులు ఆయన్ను కడప రిమ్స్‌కు తరలించారు.

సమస్యల పోరాటానికి సిద్ధం

లింగాల, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలని మండల వైకాపా కన్వీనర్ బాబురెడ్డి అన్నారు. బుధవారం గుణకనపల్లెలో ఏర్పాటు చేసిన బూత్ కమిటీల ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు ప్రకృతి వైపరీత్యాలకు పంటలు కోల్పోయి తీవ్రంగా నష్టపోయారని వారికి అండగా నిలవాలన్నారు.

రైతులను ఆదుకోవాలని వినతి

కమలాపురం, న్యూస్‌టుడే: ఈ ఏడాది కురిసిన అధిక వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై డీటీ అహల్యకు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు.

తెగుళ్లపై రైతులను అప్రమత్తం చేయండి

మాట్లాడుతున్న ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు రవిచంద్రబాబు

పులివెందుల, న్యూస్‌టుడే: రైతులకు అరటి పంటను ఆశించే తెగుళ్లపై అప్రమత్తం చేయాలని ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు పి.రవిచంద్రబాబు అన్నారు. పులివెందులలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం గ్రామ ఉద్యాన సహాయకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అరటి పరిశోధన సంస్థ ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ రవీంద్రకుమార్ అరటిపంటకు ఆశించే ఆకుమచ్చ తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో పులివెందుల ఉద్యాన అధికారి రాఘవేంద్రారెడ్డి, పులివెందుల నియోజకవర్గంలోని గ్రామ ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సేవా భావం ఉండాలి

మొక్క నాటి నీరు పోస్తున్న లతారెడ్డి

పులివెందుల, న్యూస్‌టుడే: విద్యార్థులలో సేవాభావం ఉండాలని పులివెందుల జడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి లతారెడ్డి అన్నారు. పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లెలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పులివెందుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు చేపట్టిన ఎన్ఎస్ఎస్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మొక్క నాటి నీరు పోశారు. మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, తెదేపా నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దివ్యాంగులను ప్రోత్సహించాలి

పెండ్లిమర్రి: దివ్యాంగులను ప్రేమానురాగాలతో చూడాలని ఎంఈవో సుజాత, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఇందిరా అన్నారు. స్థానిక ఎంఈవో కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. తెదేపా మండల సమన్వయకర్త ఎస్పీ గంగిరెడ్డి, సర్పంచి నాగమల్లారెడ్డి, హెచ్‌ఎం కళావతి పాల్గొన్నారు.

దాహం తీర్చండి మహాప్రభో!

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలోని వైఎస్ జయమ్మ కాలనీలో పది రోజులుగా తాగునీరు సరఫరా అవ్వలేదని స్థానిక మహిళలు బుధవారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయమై పురపాలక సిబ్బందిని అడిగితే నీరు వచ్చినప్పుడే పట్టుకోండంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి సమస్యను తీర్చాలని వారు కోరుతున్నారు.

ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న జయమ్మ కాలనీ మహిళలు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.me. బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.42/107-1, ఓబుల్‌రెడ్డి కాంప్లెక్స్, అప్సర సర్కిల్, జయనగర్ కాలనీ, కడప

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు బ్రాంచ్ కార్యాలయం : కడప-2 (ఇకపై కంపెనీ / లెండర్‌గా వ్యవహరించబడుతుంది) నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ **(SCUF)** యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించ వలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **డి.10.12.2025** న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) **కె.సుబ్బారావు,** తండ్రి కె.రంగయ్య, హిందువు, వయస్సు 42 సం॥లు, నివాసం: డి.నెం.17/162, మండి బజార్, కడప టౌన్ & జిల్లా. **వ్యాపారం: మంద మెడి & ఫ్యాన్సీ,** డి.నెం.19/234, మండి బజార్, కడప టౌన్& జిల్లా
2) **మాదాలపల్లి వాసుదేవకుమార్** తండ్రి ఎం.సుబ్బారావు, డి.నెం. 7-724 మోచంపేట, కడప జిల్లా

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.49,76,726/- (నలభై తొమ్మిది లక్షల డెబ్బై ఆరు వేల ఏడు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే)
ఋణ ఖాతా నెంబరు : CUDP4TF1305310005
డిమాండ్ నోటీసు తేది: 25.09.2025

స్థిరాస్తుల వివరములు
వై.యస్.ఆర్.కడప జిల్లా, కడప రూరల్ సబ్ జిల్లా, మునుపటి గూడూరు గ్రామపంచాయతీ మరియు లేట్ తాడిగొట్ల గ్రామ పంచాయతీ మరియు ప్రస్తుత క్రిష్ణాపురం పంచాయతీ, చింతకొమ్మదిన్నె మండలం, టి.రామచంద్రాపురం సోత్రియం, ఫైమాషి నెంబరు 45,46 మరియు 50 లో ఎ.14.38 సెంట్లు మరియు సర్వే అనంతరం సర్కారు మెట్ట నెం.16 లో ఎ.14.38 సెంట్లు ఇందున ఎ.12.60 సెంట్లలో ఎ.0.05 1/2 సెంట్లు లేదా 0.022 హెక్టార్లలోని ప్లాటు నెం.36 భూమి, హద్దులు: తూర్పు: 33అ. వెడల్పు గల రోడ్డు, పడమర:ప్లాటు నెం.45 స్థలం, ఉత్తరం: ప్లాటు నెం.37లోని స్థలం, దక్షిణం: ప్లాటు నెం.35లోని స్థలం. ఈ హద్దుల మధ్య స్థలానికి కొలతలు: తూర్పు సుండి పడమర: 60అ. లేదా 18.30 మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 40అ. లేదా 12.20మీ. వెరశి మొత్తం విస్తీర్ణం 266.66 చ.గ. లేదా ఎ.0.05 1/2 సెంట్లు లేదా 0.022 హెక్టార్ల ఖాళీ స్థలం మాత్రమే.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా **(SFL)** అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ **SFL** వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: కడప /జోనల్ కార్యాలయం
తేది: 10.12.2025
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.me. బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.42/107-1, ఓబుల్‌రెడ్డి కాంప్లెక్స్, అప్సర సర్కిల్, జయనగర్ కాలనీ, కడప

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు బ్రాంచ్ కార్యాలయం : కడప-2 (ఇకపై కంపెనీ / లెండర్‌గా వ్యవహరించబడుతుంది) నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ **(SCUF)** యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 సందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించ వలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **డి.10.12.2025** న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) **ప్రసాద్ కోట,** తండ్రి కె.సుబ్బరాయుడు, హిందువు, వయస్సు 50 సం॥లు నివాసం: డి.నెం.17/205, మండి బజార్, కడప టౌన్ & జిల్లా, **వాసవి ట్రేడర్స్,** డి.నెం.17/205, మండి బజార్, కడప టౌన్ & జిల్లా,
2) **కె.సుజాత** భర్త కె.ప్రసాద్ వయస్సు 45 సం॥లు నివాసం: డి.నెం.17/205, మండి బజార్, కడప టౌన్ & జిల్లా,
3) **కె.సుబ్బారావు,** తండ్రి కె.రంగయ్య వయస్సు 42 సం॥లు నివాసం: డి.నెం. 17/162 మండి బజార్, కడప టౌన్ & జిల్లా. **వ్యాపారం: మంద మెడి & ఫ్యాన్సీ,** డి.నెం.19/234, మండి బజార్, కడప టౌన్& జిల్లా

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.82,56,920/- (ఎనభై రెండు లక్షల యాభై ఆరు వేల తొమ్మిది వందల ఇరవై రూపాయలు మాత్రమే)
ఋణ ఖాతా నెంబరు : CUDP4TF1303300012
డిమాండ్ నోటీసు తేది: 25.09.2025

స్థిరాస్తుల వివరములు
కడప జిల్లా, కడప సబ్ జిల్లా, కడప మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, చిన్నచౌక్ గ్రామ మజరా, బుద్ధాయపల్లి ఏరియా, వార్డునెం.3, చిన్నచౌక్ గ్రామ లెక్కదాఖలా సర్వేనెం.366 లో ఎ.0.98 సెంట్లలో ఎ.3.78 సెంట్లు, సర్వేనెం.367 లో ఎ.3.85 సెంట్లు, ఇందున ఎ.1.92 1/2 సెంట్లలో ఎ.1.40 సెంట్లు మరియు సర్వేనెం.365/2 లో ఎ.2.90 సెంట్లు ఇందున ఎ.2.58 సెంట్లలో ఎ.0.52 సెంట్లలో ప్లాటు నెం.35 స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 60 లింకులు లేదా 12.07 మీ. ఉత్తరం నుండి దక్షిణం: 64 లింకులు లేదా 12.87 మీ. వెరశి మొత్తం విస్తీర్ణం ఎ.0.03 సెంట్లు 840 చ.లింకులు లేదా 185.86 చ.గలు మరియు పడమర వైపు ఉన్న రోడ్డులోని దారి హక్కులు, అన్ని ఈజ్‌మెంటరీ హక్కు లతో సహా. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.36 స్థలం, పడమర: 45 లింకుల వెడల్పు గల రోడ్డు, ఉత్తరం : ప్లాటు నెం.45 స్థలం, దక్షిణం: ఇతరుల స్థలం

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా **(SFL)** అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ **SFL** వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: కడప /జోనల్ కార్యాలయం
తేది: 10.12.2025
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu